మన్యంలో తగ్గని చలి తీవ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో చలి తీవ్రత కొనసాగుతోంది. జి.మాడుగులలో మంగళవారం 7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 7.1, ముంచంగిపుట్టులో 7.8, డుంబ్రిగుడలో 8.2, పెదబయలులో 9.9, చింతపల్లిలో 10.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు.

హద్దు మీరితే చర్యలు : ఎస్పీ

పాడేరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో హద్దుమీరి ప్రవర్తిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని ఎస్పీ అమిత్‌బర్దర్ స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ.. ఇళ్ల వద్ద కుటుంబ సభ్యులతో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడవద్దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

కోదండ రామునికి లక్షపుష్పార్చన

ముక్కోటి ఏకాదశి సందర్భంగా చింతపల్లి రామాలయంతోపాటు అంతర్ల, బౌడ శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అంతర్ల శివాలయం వద్ద సీతారాముల విగ్రహాలకు లక్షపుష్పార్చన చేశారు.

వైటీసీలో పోలవరం కలెక్టరేట్

ఈనాడు డిజిటల్, పాడేరు – న్యూస్‌టుడే, రంపచోడవరం: ప్రత్యేక జిల్లా కావాలన్న రంపచోడవరం గిరిజనుల కోరిక నెరవేరింది. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం మంగళవారం తుది ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు జిల్లా కార్యాలయం ఏర్పాటుకు ముమ్మర చర్యలు చేపట్టారు. రంపచోడవరం యువజన శిక్షణ కేంద్రం (వైటీసీ)లో నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని బుధవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించనున్నారు. బుధవారం నుంచే జిల్లా పాలన కొనసాగించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమైంది. కానీ.. ఎస్పీ కార్యాలయం నెలకొల్పడానికి ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదు.

● నూతన కలెక్టరేట్ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఎమ్మెల్సీ అనంత బాబు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డితోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్, సబ్‌కలెక్టర్ శుభం నొఖ్వాల్, సహాయ కలెక్టర్ సాహిత్ తదితరులు పాల్గొననున్నారు.

● అల్లూరి జిల్లా అధికారులనే పోలవరం ఇన్‌ఛార్జి అధికారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కలెక్టర్‌గా దినేష్‌కుమార్, ఎస్పీగా అమిత్ బర్దార్, జేసీగా తిరుమణి శ్రీపూజ ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తారు.

ముస్తాబవుతున్న రంపచోడవరం వైటీసీ

ఇదీ స్వరూపం..

జిల్లా పేరు: పోలవరం
జిల్లా కేంద్రం: రంపచోడవరం
రెవెన్యూ డివిజన్లు: రంపచోడవరం, చింతూరు
మండలాలు: 12 (గుర్తేడుతో కలిపి)
అసెంబ్లీ సెగ్మెంట్: 1 (రంపచోడవరం)
పంచాయతీలు : 186
గ్రామాలు : 827

జనాభా	పురుషులు	ఓటర్లు	పురుషులు	మహిళలు	ఇతరులు
3,49,799	1,70,465	2,55,313	1,22,664	1,32,638	11

నేటి నుంచే ప్రారంభం కానున్న కొత్త జిల్లా పాలన

మారనున్న గిరిజనుల తలరాతలు

కొంతకాలంగా మంత్రివర్గ ఉపసంఘం కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల సరిహద్దుల మార్పు, చేర్పులు, కొత్త డివిజన్ల ఏర్పాటుపై కసరత్తు చేస్తోంది. సీఎం చంద్రబాబు సోమవారం మంత్రులు, అధికారులతో మరోసారి సమీక్షించారు. పోలవరం జిల్లా ఏర్పాటుపై ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో మార్గం సుగమమైంది. దీంతో జిల్లా కేంద్రం దూరం తగ్గి రంపచోడవరంలోని నియోజకవర్గంలో గిరిజనుల కష్టాలు తీరనున్నాయి. ప్రభుత్వం నిర్ణయంతో ఆదివాసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అల్లూరిలో 11 మండలాలే..

పాలనా సౌలభ్యం మరింత మెరుగు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో అంతర్భాగంగా ఉన్న రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజను వేరుచేసి 'పోలవరం' పేరుతో జిల్లా ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. నోటిఫికేషన్ విడుదలైన మరుక్షణమే కొత్త జిల్లా ఆవిర్భావం, పాలన పట్టాలెక్కనుంది.

★ ఇంతవరకు జిల్లా కేంద్రమైన పాడేరు రావాలంటే రంపచోడవరం డివిజన్ ప్రజలు 220 కిలోమీటర్లు పైగా ప్రయాణించాల్సి వచ్చింది. విలీన మండలాల ప్రజలకు మరింత ఇబ్బందిగా ఉండేది. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజల డిమాండు మేరకు కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబు పచ్చజెండా ఊపారు. గతంలో మాదిరి రెవెన్యూ డివిజన్లతో ఉన్న అల్లూరి జిల్లా ఇకపై పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాలకే పరిమితం కానుంది. జిల్లా విస్తీర్ణం తగ్గడంతోపాటు పాలన సులభతరం అవుతుంది.

★ అరకులోయ, పాడేరు నియోజకవర్గాల్లోని మొత్తం పదకొండు మండలాల్లో కొయ్యూరు, అనంతగిరి మండలాలకు మాత్రమే జిల్లా కేంద్రం దూరంగా ఉంటుంది. గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) అందుబాటులో ఉండటంతో పాలన సౌలభ్యం మరింత మెరుగుపడనుంది. జిల్లా అధికారులకు పర్యవేక్షణ సులువు కానుంది.

తాజా స్వరూపం ఇలా..

జిల్లా : అల్లూరి సీతారామరాజు
కేంద్రం : పాడేరు, మండలాలు: 11
అసెంబ్లీ నియోజకవర్గాలు : 2 పాడేరు, అరకులోయ
రెవెన్యూ డివిజన్ : పాడేరు
పంచాయతీలు : 244
జనాభా : 6,04,007
విస్తీర్ణం : 6,293 చ.కి.మీ.
చ.కి.మీ. జనాభా : 384

వాడీవేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ (జడ్పీ) సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా జరిగింది. వివిధ అంశాలకు సంబంధించి అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల హాజరు నుంచి ఆశ్రమ పాఠశాలల్లో వసతుల వరకు పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. సభ్యుల ప్రశ్నలకు జిల్లా అధికారులు సంతృప్తికర స్థాయిలో సమాధానాలు ఇవ్వలేకపోయారు. ఆయా సందర్భాల్లో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్ జోక్యం చేసుకుని సర్ది చెప్పడంతో సభ్యులు శాంతించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు మొదలైన సమావేశం మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.1631 కోట్లతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను జడ్పీ సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

★ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఇతర అధికారిక కార్యక్రమాలకు సంబంధించి పలువురు అధికారులు ప్రొటోకాల్ అంశం పరిగణలోకి తీసుకోవడం లేదని జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు.

★ నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అనర్హులైన వారు పింఛన్లు పొందుతున్నారని, కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, దేవాదాయ శాఖ పరిధిలో అనకాపల్లిలో ఓ గుత్తేదారు ఆలయాలు నిర్మించి, మరికొంత చెక్కులు అందించారని ఆరోపించారు.

★ ఇటీవల మృతి చెందిన కొయ్యూరు జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజుకు సభ్యులు సమావేశంలో నివాళి అర్పించారు.

నూకరాజు మృతికి సంతాపం తెలుపుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, చిత్రంలో జడ్పీ సీఈఓ నారాయణమూర్తి, కలెక్టర్లు

ఐదొందల మీటర్లకే పది కి.మీ. తగ్గిందా?

జాతీయ రహదారి 516ఈ నిర్మాణం అనంతరం దూరాలను తెలుపుతూ ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డుల్లో చిత్రవిచిత్రాలు చోటు చేసుకున్నాయి. బోర్డులపై కిలోమీటర్లు సక్రమంగా లేకపోవడంతో వాహనచోదకులు తికమకపడుతున్నారు. ఈ రహదారి నిర్మాణం అనంతగిరి మండలం వెంకయ్యపాలెం వరకు పూర్తయింది. ప్రధాన నగరాలు, పట్టణాలకు చేరుకునేందుకు దూరాలను తెలుపుతూ బోర్డులను ఏర్పాటు చేశారు. అల్లూరి సీతారామరాజు - విజయనగరం జిల్లాల సరిహద్దు గ్రామమైన బొడ్డవర వద్ద ఆర్చి ఆకారంలో ఏర్పాటు చేసిన బోర్డుపై విశాఖపట్నం 61 కి.మీ.లుగా, అక్కడకు 500 మీటర్ల దూరంలో కూడలి వద్ద ఏర్పాటు చేసిన బోర్డుపై 51 కి.మీ.లుగా పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి బోర్డులపై దూరాన్ని సరిచేయాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, అనంతగిరి

అంచుల్లేని అంతర్రాష్ట్ర రహదారి

నాలుగు రాష్ట్రాలను కలిపే అంతర్రాష్ట్ర రహదారి అంటే నమ్మశక్యంగా లేదా. రాజమహేంద్రవరం నుంచి మారేడుమిల్లి మీదుగా చింతూరు వెళ్లే భద్రాచలం రహదారి ఇది. దశాబ్దాలుగా వాహన చోదకులకు ప్రత్యక్ష నరకం చూపుతోంది. వర్షాలకు రోడ్డు అంచులు కోతకు గురవడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకోవడం కష్టమవుతోంది. ఈ దారిలో విలీన మండలాలతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు వాహనాలు వెళ్తుంటాయి. అటవీ ప్రాంతం మీదుగా ప్రయాణించాల్సి ఉండటంతో ఈ రహదారిని గతంలోనే రెండు వరసలుగా విస్తరించారు. మారేడుమిల్లి నుంచి వాలమూరు మధ్యలో అటవీ శాఖ అభ్యంతరాల కారణంగా సుమారు 1.5 కి.మీ. విస్తరణ పనులు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని కలెక్టర్ దినేష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా రహదారిని విస్తరణకు చర్యలు చేపడతామని చెప్పినా.. ఇప్పటి వరకు కదలిక లేదు.

– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

2న దమ్మక్క సేవకు రామయ్య రాక

ఎటపాక, న్యూస్‌టుడే: రాపత్తు ఉత్సవ సేవలో భాగంగా దమ్మక్క సేవకు భద్రాద్రి రామయ్య పురుషోత్తపట్నం రానున్నారు. రాష్ట్ర విభజనకు ముందు నుంచీ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సమయంలో శ్రీరాముని ఉత్సవ విగ్రహాన్ని భద్రాచలం నుంచి ఇక్కడకు తీసుకువచ్చి దమ్మక్క మండపంలో ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ 20 నుంచి జనవరి 9 వరకు వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జనవరి 2న భద్రాద్రి రాముడు ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోని రామాలయంలో దమ్మక్క మండపానికి చేరుకోనున్నారు. భద్రాద్రి రామాలయం నుంచి స్వామి వారిని కాలినడకన ఊరేగింపుగా పురుషోత్తపట్నం తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పురుషోత్తపట్నంలో దమ్మక్క మండపం

87 శాతం వినతులకు పరిష్కారం

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే

సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతూ జిల్లా యంత్రాంగం ప్రజలకు చేరువవుతోంది. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక - పీజీఆర్ఎస్'కు వచ్చే వినతులను శాఖల వారీగా ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తూ జిల్లాను ప్రగతి పథంలోకి తీసుకెళ్తున్నారు. భూసంబంధ సమస్యల్లో 87 శాతం పరిష్కరించి రెవెన్యూ శాఖ ప్రథమ స్థానంలో నిలిచింది. పాలనాపరంగా రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖలే కీలకం. ప్రజా వేదిక ద్వారా అందుతున్న వినతులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. భూవివాదాలు, రీసర్వేలో లోటుపాట్లపై కలెక్టర్, సంయుక్త కలెక్టర్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి నిర్మాణం తుది దశకు చేరుకుంది. రహదారి నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు త్వరితగతిన పరిహారం చెల్లించడంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపారు. మ్యూటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు కుల, ఆదాయ, వారసత్వ ధ్రువీకరణ పత్రాలను తక్షణమే జారీ చేస్తున్నారు.

శాఖలు	వినతులు	పరిష్కారం
రెవెన్యూ	24,567	21,579
సర్వే	2,511	2,285
పీఆర్	1,309	1,009
పోలీసు	687	584

అలా అరకులోయకు.. చలో లంబసింగికి!

చింతపల్లి, అనంతగిరి, న్యూస్‌టుడే

నూతన సంవత్సర ప్రారంభ వేళ అన్ని పర్యాటక ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ నెలకొంది. ఇటు అనంతగిరి మొదలు.. అటు మారేడుమిల్లి వరకు ఎక్కడా రిసార్టులు ఖాళీ లేవు. ఏటా సంవత్సరాంతంలో రద్దీ ఉండేదే అయినా.. ఈసారి మాత్రం విపరీతంగా ఉంది. పర్యాటక ప్రాంతాల సామర్థ్యానికి మించి రావడంతో ఎక్కడా ఖాళీ ఉండటం లేదు. ప్రయాణంలో విపరీతమైన జాప్యం జరుగుతోంది.

ప్రకృతి రమణీయత, ఎటుచూసినా జీవవైవిధ్యంతో సహజసిద్ధ అందాలతో మన్యం అలరారుతోంది. రాష్ట్రంలోని అతి శీతల ప్రాంతాలన్నీ జిల్లాలోనే ఉన్నాయి. అందుకే నూతన సంవత్సర వేడుకలు మన్యంలో జరుపుకోవాలని సందర్శకులు ఉవ్విళ్లూరుతున్నారు. సాధారణంగా అక్టోబరు నెల మన్యానికి పర్యాటకుల సీజన్ మొదలై ఫిబ్రవరి వరకూ కొనసాగుతుంది. వారాంతపు సెలవులు, పండగలు, పర్వదినాల సమయాల్లో రద్దీ అధికంగా ఉంటుంది. ఈ ఏడాది క్రిస్మస్ పండగ ముందు నుంచి రద్దీ అనూహ్యంగా పెరిగింది. సందర్శకుల్లో అత్యధికులు సొంత వాహనాలతో వస్తున్నారు. దీంతో అన్నిచోట్లా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అరకు-విశాఖపట్నం ఘాట్‌లో వాహనాల రద్దీ నియంత్రణకు శని, ఆదివారాల్లో వాహనాలను కేవలం ఒకవైపు మాత్రమే అనుమతించారు. తిరుగు ప్రయాణం చేసేవారందరినీ 100 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి పాడేరు మీదుగా వెళ్లాల్సిందిగా ఆదేశించారు. గతంలో ఎప్పుడూ ఇలా వన్‌వే అమలు చేయాల్సిన అవసరం తలెత్తలేదు.

చెరువులవెనం వ్యూపాయింట్ వద్ద కిక్కిరిసిన పర్యాటకులు

గదులు ఖాళీలేవు

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థకు (ఏపీటీడీసీ) అరకు, అనంతగిరి, టైడా, లంబసింగిలో అతిథి గృహాలున్నాయి. వీటిలో అన్నిచోట్లా జనవరి మొదటివారం వరకు గదులన్నీ నిండిపోయాయి. అరకు, పాడేరు, లంబసింగిలోని ప్రైవేట్ వసతిగృహాల్లో చాలాచోట్ల గదులు ఖాళీలేవనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొందరు పర్యాటకులు విశాఖ, నర్సీపట్నంలోని హోటళ్లలో గదులను అద్దెకు తీసుకుని సొంత వాహనాల్లో పర్యాటక ప్రాంతాలకు వచ్చి సాయంత్రం తిరిగి వెళ్తున్నారు.

పర్యాటక ప్రాంతాలకు విపరీతమైన తాకిడి

★ కాశీపట్నం టోల్‌గేట్ వద్ద సాధారణ రోజుల్లో 250 నుంచి 300 వరకు వాహనాలు దాటుతుంటాయి. వారాంతాల్లో ఈ సంఖ్య 500 వరకు ఉంటుంది. ప్రస్తుతం రోజుకు 1500పైనే వాహనాలు రాకపోకలు సాగిస్తుండటం రద్దీకి అద్దం పడుతుంది. ఈ కారణంగా చిలకలగెడ్డ నుంచి అరకు చేరే సమయం సాధారణం కంటే రెట్టింపు అవుతోంది.

★ బొర్రా గుహలకు రోజువారీ సందర్శకుల సంఖ్య 1,500 వరకు ఉంటుంది. ఈ వారాంతంలో రోజూ 10 వేలకు పైగా సందర్శించడం విశేషం. ఈనెల 25 నుంచి 29 వరకు ప్రవేశ టికెట్ల రూపేణా రూ. 41.86 లక్షల ఆదాయం లభించింది. ఇది గతేడాది కంటే రూ. 4 లక్షలు అధికం. గతేడాది రెస్టారెంట్ ఆదాయం కలిసి ఉండగా.. ఈసారి మరమ్మతు పనుల నిమిత్తం మూసివేసినా ఆదాయం పెరగడం గమనార్హం. అరకు మ్యూజియంలోనూ కొద్దిరోజులుగా రెండింతల రద్దీ కొనసాగుతోంది.

జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

ఎటపాక, న్యూస్‌టుడే: కరీంనగర్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో నల్లకుంట ఆశ్రమ గిరిజన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగిరెడ్డి సత్తా చాటారు. షాట్‌పుట్, 100 మీటర్ల పరుగు, జావెలిన్‌త్రోలో ఒకటి స్వర్ణం, రెండు రజత పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాజస్థాన్‌లో జనవరి 30 నుంచి జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయన్ను అభినందించారు.

పతకాలు సాధించిన నాగిరెడ్డి



ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మిత్రులు, ఆత్మీయులు శ్రీ V.B.P.V. విజయకుమార్ గారు విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీమతి & శ్రీ V.B.P.V. విజయకుమార్ గారు
అసిస్టెంట్ ఇంజినీరు, RWS & S.G. మాడుగుల
D. LATCHIRAJU
Rtd. Asst. Engineer, Visakhapatnam

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
RWS & S విభాగంలో అసిస్టెంట్ ఇంజినీరుగా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీమతి & శ్రీ V.B.P.V. విజయకుమార్ గారు
అసిస్టెంట్ ఇంజినీరు, RWS & S, G. మాడుగుల
మోదమాంబ కాంట్రాక్టర్స్ యూనియన్
RWS & S, పాడేరు

ఘాట్‌రోడ్‌లో పనులను పరిశీలిస్తున్న డీఎస్పీ అభిషేక్

ఘాట్‌రోడ్డులో ప్రమాదాల నివారణకు చర్యలు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ ఘాట్‌రోడ్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకి ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు డీఎస్పీ అభిషేక్ తెలిపారు. అరకులోయ-విశాఖ ఘాట్‌రోడ్‌లో ఇరువైపులా రక్షణగోడలు, చెట్లకి సున్నం వేసే పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఘాట్‌రోడ్‌లో జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా ముందస్తు నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అరకులోయకి వచ్చే పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రక్షణగోడలు రాత్రివేళ సైతం వాహనదారులకు కనిపించాలనే ఉద్దేశంతో గోడలు, చెట్లకి తెలుపు రంగు వేస్తున్నామన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి రహదారికి అడ్డంగా ఇప్పటికే స్టాపర్లు ఏర్పాటు చేశామన్నారు. అరకు సందర్శనార్థం వచ్చే పర్యాటకులు సైతం వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఆయన సూచించారు. విహారయాత్రలను విషాదంగా మారకుండా చూసుకోవాలన్నారు. సీఐ హిమగిరి, ఎస్ఐ గోపాలరావు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభకు అభినందనలు

విశాఖపట్నం: అంధ మహిళల టీ-20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో మెరిసిన క్రీడాకారిణి పి.కరుణకుమారిని మంగళవారం జడ్పీ కార్యాలయంలో సత్కరించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, జడ్పీ సీఈఓ నారాయణమూర్తి ఆమె ప్రతిభను ప్రశంసించారు.

మరువలేని జ్ఞాపకాలతో వీడ్కోలు 2025

ఈనాడు డిజిటల్, అనకాపల్లి న్యూస్‌టుడే అచ్యుతాపురం

మరికొద్ది గంటల్లో 2025 సంవత్సరం వీడ్కోలు పలుకుతోంది. కాలగమనంలో కరిగిపోయే ఈ సంవత్సరం ఎన్నెన్నో జ్ఞాపకాలను కానుకగా అందించింది. ముఖ్యంగా జిల్లా ప్రగతి పథంలో నడిచేలా కొన్ని అడుగులు పడ్డాయి. సంక్షేమాలు కూడా ప్రజలకు విరివిగా అందాయి. అలాగే కొన్ని మరిచిపోలేని విషాదాలనూ ఈ సంవత్సరంలో చూడాల్సి వచ్చింది.

ప్రగతిపథం

జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి కీలక అడుగులు పడ్డాయి. విశాఖలో ఇటీవల జరిగిన పెట్టుబడుల సదస్సులో జిల్లాలో 11 పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పలు కంపెనీలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. అచ్యుతాపురం మండలంలో పూడిమడక వద్ద రూ. 1.2 లక్షల కోట్లతో 60 వేలమంది ఉపాధి కల్పించే గ్రీన్ హైడ్రోహబ్‌కు స్వయంగా దేశ ప్రధాన నరేంద్రమోదీ విశాఖ నుంచి వర్చువల్‌గా జనవరి నెలలో శంకుస్థాపన చేశారు. అచ్యుతాపురంలో నాన్ సెజ్‌లో ఆరు పరిశ్రమల నిర్మాణానికి భూమిపూజ చేయడంతోపాటు మూడు పరిశ్రమలను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

సీఎం చంద్రబాబు వరాల జల్లు

జిల్లాల ఆవిర్భావం తర్వాత అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నేపథ్యంలో పాడేరులో గిరిజనులతో సీఎం మమేకం అయ్యారు. అరకు కాఫీని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పలు పర్యాటక, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనకాపల్లి జిల్లాలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో భాగంగా డిసెంబర్ 20న తాళ్లపాలెంలో సీఎం పర్యటించారు. సాంఘిక సంక్షేమ వసతిగృహ విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లా నుంచే 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోజంతా తాళ్లపాలెంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముంచిన మొంథా ...

అక్టోబర్ చివరిలో అనకాపల్లి, అల్లూరి జిల్లాలను మొంథా తుపాను మూడు రోజులు ఉక్కిరిబిక్కిరి చేసింది. ఎక్కడికక్కడ జనజీవనం స్తంభించింది. అల్లూరి జిల్లాలోని అరకు, పాడేరు, మారేడుమిల్లి ఘాట్‌రోడ్లలో చెట్లు, విద్యుత్తు స్తంభాలు ఎక్కడికక్కడ నేలకొరిగాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భారీగా పంట నష్టం వాటిల్లింది. పలు మండలాల్లో మట్టి ఇళ్లు వర్షానికి నాని.. నేలమట్టం అయ్యాయి. అనకాపల్లిలోని శారదానది ఉగ్రరూపం దాల్చింది. 65 చోట్ల గండ్లు పడ్డాయి. గండ్లు పూడ్చటానికి రూ.58 కోట్లు అవసరమని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేశారు. మొత్తం 1,011 హెక్టార్ల పంట నీటమునిగింది. రోడ్లు, విద్యుత్తు స్తంభాలు విరిగిపడ్డాయి.

పర్యాటక కళ

ఆంధ్ర ఊటీగా పేరుగాంచిన అరకులోయకు ఈ ఏడాది సరికొత్త అనుభూతులను పంచింది. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో కారవాన్ టూరిజంను ప్రారంభించింది. అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాల్లో ఇందుకు స్థలం కేటాయించింది. పర్యాటకులకు కొత్త అనుభూతులను పరిచయం జనవరిలో అరకులో జరిగిన చలి ఉత్సవాలు అంబరాన్నంటాయి. వీటితో పాటు వంజంగి కొండపై రూ. 25 లక్షలతో వ్యూపాయింట్ అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గిరిజన బాలలు యోగా ప్రదర్శనలో గిన్నిస్ రికార్డు నెలకొల్పారు.

● అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో నవంబర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో మావోయిస్టు కీలక నేత హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు మరో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. తర్వాత రోజు కూడా పోలీసు బలగాలు కూంబింగ్ చేసి.. మరో ఏడుగురు మావోయిస్టులను హతమార్చారు. ఈ ఎన్‌కౌంటర్ రాష్ట్రంలోనే కలకలం రేపింది. దీంతో కొన్నాళ్లు మారేడుమిల్లి పర్యాటక ప్రాంతాలకు సందర్శకులు రాలేదు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

మాట్లాడుతున్న ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, సీఐ శ్రీనివాసరావు

త్వరలోనే ఎల్ఎల్ఆర్ మేళా

కొయ్యూరు, న్యూస్‌టుడే: డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసేందుకు కొయ్యూరులో ఎల్ఎల్ఆర్ మేళా త్వరలో నిర్వహించేందుకు చర్యలు చేపడతామని చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా చెప్పారు. సీఐ కార్యాలయం, కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లను మంగళవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఎస్సైలు కిశోర్‌వర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

చింతపల్లి, న్యూస్‌టుడే: అడవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చింతపల్లి అటవీ రేంజ్ అధికారి అప్పారావు సూచించారు. డీఎఫ్ఓ ఆదేశాలతో రేంజ్ పరిధిలోని కొండ సంత వద్ద అడవుల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం అవగాహన కల్పించారు. సిబ్బంది ప్రియాంజలి, శ్వేత పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ వైద్య సేవలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. ఇది వేగవంతమైన ప్రక్రియ కావడంతో ఒకే రోజులో ఎక్కువ మంది రోగులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ వైద్య విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతిరోజు కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

టోమోథెరపీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీభరత్, ఆసుపత్రి వైద్యులు

బ్యాట్‌తో పరుగులు... బంతితో వికెట్లు..!

రసవత్తరంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)- 2025'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025' టోర్నీలో భాగంగా మంగళవారం నిర్వహించిన సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో పోటీలు ఉత్కంఠగా సాగాయి. 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా గీతం డీమ్డ్ యూనివర్సిటీ బ్యాటర్ పి.శ్యామ్(సీనియర్స్ విభాగంలో..) నిలిచాడు.

▲ **డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 'వర్సెస్' గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు (సీనియర్స్):** మొదట గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 122 పరుగుల భారీ స్కోర్ చేసింది. పి.శ్యామ్ 56, కె.సాయివర్ధన్ 31 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్ వి.రాజు ఓ వికెట్ తీశాడు. తర్వాత డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 71 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో సీహెచ్.హరీష్ 21 పరుగులు చేశాడు. గీతం జట్టు బౌలర్లు మోహన్, శ్యామ్ చెరో వికెట్ తీశారు.

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

పి.శ్యామ్ (సీనియర్స్)

గెలుపొందిన గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు (సీనియర్స్)

▲ **గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ 'వర్సెస్' ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు- శొంఠ్యాం (సీనియర్స్):** తొలుత గాయత్రి జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. ఎండీ. సాల్మన్ 34 పరుగులు చేశారు. ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు బౌలర్ జి.ఉదయ్ ఓ వికెట్ తీశాడు. తర్వాత ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు క్రీడాకారులు 9.3 ఓవర్లలో 63 పరుగులు చేసి, ఆలౌటైయ్యారు. జట్టులో జి.ఉదయ్ 16 పరుగులు చేశాడు. గాయత్రి జట్టు బౌలర్లు ఎండీ. సాల్మన్, అఖిల్ చెరో రెండు వికెట్లు తీశారు.

విజయం సాధించిన గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు (సీనియర్స్)

సత్తా చాటిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ జట్టు (జూనియర్స్)

▲ **శ్రీ కశ్యప్ జూనియర్ కళాశాల 'వర్సెస్' విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కాలేజ్ (జూనియర్స్):** శ్రీ కశ్యప్ జూనియర్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. వి.సాయివర్ధన్ 29, సీహెచ్. బనీత్ 25 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్ కె.వర్ధన్ 2 వికెట్లు తీశాడు. తర్వాత విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. జట్టులో కె.వర్ధన్ 34, పవన్ 17 పరుగులు చేశారు. శ్రీ కశ్యప్ జట్టు బౌలర్ సీహెచ్.బనీత్ ఓ వికెట్ తీశాడు.

నేటి మ్యాచ్‌లు (31-12-25)

▲ **ఉదయం 8 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ డిగ్రీ అండ్ పీజీ × బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(సీనియర్స్) ▲ **10 గంటలకు :** అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ కాలేజ్- ఎంవీపీ(సీనియర్స్) ▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఆంధ్ర మెడికల్ కాలేజ్(సీనియర్స్)

01-01-2026 నాటి మ్యాచ్‌లు

▲ **ఉదయం 8 గంటలకు :** గీతం డీమ్డ్ యూనివర్సిటీ × గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్-దువ్వాడ (సీనియర్స్) ▲ **10 గంటలకు :** కైట్స్ జూనియర్ కాలేజ్ × గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కాలేజ్ (జూనియర్స్) ▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏపీటీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజ్-చింతపల్లి × సాంకేతిక పాలిటెక్నిక్ కాలేజ్- పీఎం పాలెం (జూనియర్స్)

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Gift Partner
KL UNIVERSITY (DEEMED TO BE)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు

నేరాలు తగ్గాయి.. సైబర్ మోసాలు పెరిగాయి!

వార్షిక పోలీస్ నివేదిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో సాంకేతిక, ఇతర నేరాలు తగ్గి.. సైబర్ మోసాలు పెరిగాయి. 2025 వార్షిక పోలీస్ నివేదికను ఎస్పీ తుహిన్‌సిన్హా వెల్లడించారు. జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ 2024తో పోలిస్తే 2025లో నేరాలు 23 శాతం తగ్గాయన్నారు. సైబర్ మోసాలు 61 నుంచి 76కు చేరి 25 శాతం పెరుగుదల సూచిస్తున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు సైబర్ నేరాలు అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

తగ్గుదల నమోదైన అంశాలివి..

	గతేడాది	ఈ ఏడాది
మహిళలపై..	387	291
పోక్సో కేసులు	44	43
ప్రాణహాని	591	417
మాదక ద్రవ్యాలు	162	128
రోడ్డు ప్రమాదాలు	699	531

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

■ ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు 54 శాతం మేర, మోసపూరిత, నమ్మక ద్రోహం కేసులు తగ్గుముఖం పట్టాయి. ఆస్తి సంబంధిత నేరాలు పెరిగాయి. ఈ ఏడాది మూడు విడతలుగా మొబైల్ రికవరీ మేళా ద్వారా 1,880 సెల్‌ఫోన్లు బాధితులు అందించినట్లు వెల్లడించారు.

■ కిడ్నాప్ కేసులు 85శాతం, వరకట్న వేధింపులు 11 శాతం తగ్గుముఖం పట్టాయి. సబ్బవరం మండలం బాటజంగాలపాలెంలో జరిగిన వివాహిత హత్య, కశింకోటలో ట్రాన్స్‌జెండర్ హత్య కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి జైలుకు పంపేలా పోలీస్ సిబ్బంది చొరవ చూపారన్నారు.

■ మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఈ ఏడాది 128 కేసులు నమోదు చేసి 411 మందిని అరెస్ట్ చేశారు. ఆరుగురు నేరస్థులపై పీడీ ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి ఆస్తులను స్వాధీన చర్యలు చేపట్టారు. మొత్తం 312 మంది నిందితులపై అనుమానితుల జాబితా కింద నమోదు చేశారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలే పడ్డాయి. ఒకరికి మరణశిక్ష, ఇద్దరికి జీవిత ఖైదు, రెండు కేసుల్లో ఇద్దరికి 20 ఏళ్ల జైలు, 10 మందికి పదేళ్ల జైలుశిక్ష పడింది.

■ జిల్లాలో కొత్తగా 3,579 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. పారిశ్రామిక భద్రతలో భాగంగా అచ్యుతాపురం, పరవాడ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ, అత్యవసర సాయం కోసం జియో ట్యాగ్ రిసోర్స్ మ్యాపింగ్, డ్రోన్ల వినియోగాన్ని చేపట్టామన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు ఎస్పీలు దేవప్రసాద్, మోహనరావు, డీఎస్పీలు శ్రావణి, పి.శ్రీనివాసరావు, జి.ఆర్.ఆర్.మోహన్, ఈ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫీడర్ అంబులెన్సులో గర్భిణి ప్రసవం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణి ఫీడర్ అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. సొలభం పంచాయతీ తాసరుబయలు గ్రామానికి చెందిన గర్భిణి పాంగి ప్రియాంకకు పురిటినొప్పులు ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఫీడర్ అంబులెన్స్ అందుబాటులో ఉండటంతో అందులో ఆమెను జి.మాడుగుల పీహెచ్‌సీకి తీసుకెళ్తుండగా నొప్పులు ఎక్కువయ్యాయి. జి.మాడుగుల పంచాయతీ కొత్తూరు రహదారి సమీపంలో వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి ఈఎంటీ మహేష్, ఆశా కార్యకర్త సహకారంతో ప్రసవం చేశారు. అనంతరం తల్లీబిడ్డను జి.మాడుగుల పీహెచ్‌సీకి తరలించారు. ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్య సిబ్బంది చెప్పారు.

శిశువును తల్లికి అందజేస్తున్న ఈఎంటీ మహేష్, ఆశా కార్యకర్త

ఆసుపత్రికి తరలిస్తుండగా రోగి మృతి

పెదబయలు గ్రామీణం: పెదబయలు పీహెచ్‌సీలో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో డయాలసిస్ రోగి మృతి చెందాడు. ఒడిశాలోని నందాపూర్ బ్లాక్ ఒండ్రగెడ్డకు చెందిన గంపరాయి రామారావు (31) కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులు పెదబయలు పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. అప్పటికే ఆయన పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో పాడేరు ఆసుపత్రికి తరలించేందుకు యత్నిస్తుండగా మృతి చెందారని కిలాడ పీహెచ్‌సీ వైద్యుడు నిఖిల్ చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నూనెగింజల సాగుపై రైతులకు శిక్షణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కొండెంపూడి కృషివిజ్ఞాన కేంద్రంలో రైతులకు మంగళవారం నూనెగింజల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీ శ్రీధర్ మాట్లాడుతూ రబీలో అపరాలు, నూనె గింజల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. శాస్త్రవేత్త రాజకుమార్, ఏవో విజేత, సౌజన్య, కిషోర్, బాబు పాల్గొన్నారు.

రోలుగుంట : ఈ ఏడాది ఖరీఫ్‌సాగు ఆశాజనకంగా ముగిసిందని దీనిలోభాగంగానే సాగువిస్తీర్ణం కూడా గణనీయంగా పెరిగిందని వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. మండలంలో 24 పంచాయతీల్లో సగటు విస్తీర్ణం 1550 హెక్టార్లు కాగా ఈ ఏడాది 2273 హెక్టార్లలో రైతులు దిగుబడులు ఆశాజనకంగా సాధించారన్నారు.

చిన్ని గుండెకు పెద్ద కష్టం

ఎమ్మెల్యే స్పందిస్తే సీఎం సహాయ నిధి మంజూరు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గుండె సంబంధ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెలల చిన్నారిని ఆదుకోవాలంటూ గిరిజన దంపతులు వేడుకుంటున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో రూ.లక్షల్లో ఖర్చు చేసి వైద్యం చేయించలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారేడుమిల్లి పంచాయతీ మూసూరు గ్రామానికి చెందిన కుండ్ల సూర్యనారాయణరెడ్డి, వెంకటలక్ష్మి దంపతులకు ఏడు నెలల మగ బిడ్డ (అశ్విక్). కొద్దిరోజుల కిందట అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు బాలుడి గుండెకు రెండు రంధ్రాలున్నాయని, శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం విజయవాడలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. శస్త్రచికిత్సకు రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని, అంత మొత్తం సమకూర్చలేక ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి స్పందించి సీఎం సహాయ నిధి నుంచి సాయం అందేలా చూడాలని కోరుతున్నారు.

విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు

వైద్యుల పోస్టుల భర్తీకి చర్యలు

సీలేరు: పాడేరు ఏజెన్సీలో ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు ఏడీఎంహెచ్‌ఓ ప్రతాప్ చెప్పారు. సీలేరులో మంగళవారం మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు బదిలీ అయిన స్థానాల్లో వేరొకరిని నియమించేందుకు రెండుసార్లు కౌన్సిలింగ్ నిర్వహించినా ఎవరూ రాలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. సిబ్బంది పోస్టులనూ భర్తీ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం సీలేరు బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని నందిని మృతిపై విచారణ నిర్వహించారు. విద్యార్థినులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. పీహెచ్‌సీ వైద్యులు నారాయణరావు, బాబ్జీ, వసతిగృహ నిర్వాహకురాలు శకుంతల పాల్గొన్నారు.

విద్యార్థులను విచారిస్తున్న ఏడీఎంహెచ్‌వో ప్రతాప్

రెండు బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు - పాడేరు రహదారిపై జైపూర్ కూడలిలో మంగళవారం రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. డుంబ్రిగుడ మండలం గుంటగన్నెల, గేదలబందకు చెందిన ఇద్దరు బైక్‌లపై అరకులోయ వైపు వెళ్తూ ఒకరినొకరు పక్కపక్కన ఢీకొన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 వాహన సిబ్బంది అక్కడకు చేరుకుని క్షతగాత్రులను అరకులోయ ఆసుపత్రికి తరలించారు.

నిప్పుల కుంపటితో దంపతులకు అస్వస్థత

సీలేరు, న్యూస్‌టుడే: చలిని తట్టుకోలేక ఏర్పాటు చేసిన నిప్పుల కుంపటి ప్రాణాల మీదకు తీసుకువచ్చింది. ఈ ఘటన గూడెంకొత్తవీధి మండలం నక్కలమెట్టలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. నక్కలమెట్టకు చెందిన కొర్రా రాంబాబు, లక్ష్మి దంపతులు చలి నుంచి ఉపశమనం కోసం నిప్పుల కుంపటి పెట్టుకుని సోమవారం రాత్రి నిద్రకు ఉపక్రమించారు. చలి లోపలకు రాకుండా కిటికీలు, తలుపులు మూసేయడంతో కుంపటి నుంచి పొగ బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో వారిద్దరూ అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఉదయం స్థానికులు గమనించి వారిని గూడెంకొత్తవీధి పీహెచ్‌సీకి, అక్కడి నుంచి నర్సీపట్నం ఆసుపత్రికి తరలించారు.

ఏడీపై కాఫీ రైతుల ఆగ్రహం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పెంచిన కాఫీ ధరలు చెల్లిస్తామని చెప్పి పాత ధరే ఇవ్వడంతో ఆ శాఖ సహాయ సంచాలకులు బొంజుబాబుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ బ్యాంకులో ఖాతా నంబర్ల మార్పు కారణంగా కొంతమంది రైతులకు నగదు జమ కాలేదు. వారికి జి.మాడుగుల కాఫీ కార్యాలయంలో మంగళవారం ఏడీ బొంజుబాబు నగదు చెల్లింపులు చేశారు. పాడేరు ఐటీడీఏ, చింతపల్లి మాక్స్ ఆధ్వర్యంలో రైతుల నుంచి కాఫీ పండ్లను కొనుగోలు చేశారు. గతంలో కేజీ గ్రేడ్ 'ఎ' కాఫీ రూ.60 చొప్పున కొనుగోలు చేయగా.. తర్వాత ధర రూ. 70కి పెంచారు. రైతుల ఖాతాల్లో కేజీకి రూ.60 చొప్పున జమ చేశారు. పెరిగిన ధర ప్రకారం చెల్లింపులు చేయాలని రైతులు డిమాండు చేశారు. కేజీకి రూ. 10 చొప్పున త్వరలోనే బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని ఏడీ వారికి హామీ ఇచ్చారు. దళారులు కేజీ రూ. 80 నుంచి రూ.100 చొప్పున కొనుగోలు చేస్తున్నారని, ఐటీడీఏ ద్వారా తక్కువ ధరకు కొనుగోలు చేయడం వల్ల తామంతా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఏడాది ఐటీడీఏకు కాఫీ విక్రయించేది లేదని స్పష్టం చేశారు. మాక్స్ సొసైటీ అధ్యక్షుడు సింహాచలం, లైజన్ వర్కర్లు, కాఫీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడీ బొంబుబాబును నిలదీస్తున్న రైతులు

సమతుల్యత ద్వారానే దేశాభివృద్ధి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: దేశం, ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని ఎంపీ, గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ముఖ్యంగా పర్యాటకం, మైనింగ్ అవసరాలు, రహదారుల నిర్మాణంలో అటవీ ప్రాంతాలను తొలగించే సందర్భాల్లో అడవుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కేంద్ర యువజన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీలో గిరిజన యువ సమ్మేళనం మంగళవారం ప్రారంభమైంది. పలు రాష్ట్రాల యువతతో జరిగిన ముఖాముఖీలో వారి సందేహాలను నివృత్తి చేశారు. అభివృద్ధి పేరుతో చేపట్టే కార్యక్రమాలను ప్రజల సహకారంతోనే అమలు చేయాలన్నారు.

✦ ఐఏఎస్, ఐపీఎస్ వంటి సర్వీసుల్లోకి ప్రవేశించాలంటే ఉన్నత లక్ష్యంతో చదువు పూర్తిచేసి పోటీ పరీక్షల ద్వారా ఎంపిక కావాలన్నారు. గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించి గీతంలో ఉన్నత విద్యను అందిస్తున్నామని.. దీనికి గీతం ప్రవేశపరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఏపీలోని గిరిజన విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పలు కోర్సుల్లో సైతం గిరిజన విద్యార్థులు పరీక్ష ద్వారా చేరొచ్చన్నారు. డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ తీరానికి బోటు తరలింపు

నక్కపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట-బోయపాడు తీరాల మధ్య సోమవారం ఒడ్డుకు కొట్టుకొచ్చిన భారీ బోటును మంగళవారం తిరిగి సముద్ర మార్గంలో కాకినాడ తరలించారు. కాకినాడకు ప్రాంతానికి చెందిన బోటును గుర్తు తెలియని వ్యక్తులు తీసుకొచ్చి సముద్రం మధ్యలో వదిలేయడంతో ఇక్కడి తీరానికి కొట్టుకొచ్చినట్లు పోలీసులు సదరు బోటు యజమాని ద్వారా తెలుసుకున్నారు. కాగా బోటు యజమాని దీన్ని తీసుకెళ్లేందుకు మరో మూడు బోట్లను తీసుకుని మంగళవారం తీరానికి చేరుకన్నా వారి ప్రయత్నం ఫలించలేదు. స్థానిక మత్స్యకార నాయకులు వాసుపల్లి నూకరాజు తదితరులు ఇక్కడి బల్క్‌డ్రగ్ పనులు చేస్తున్న ఎస్.ఆర్.ఆర్. ప్రతినిధి రమేష్‌తో మాట్లాడగా ఆయన పొక్లెయిన్ పంపించారు. దీని సాయంతో చాలాసేపు శ్రమించి ఒడ్డున చిక్కుకున్న బోటును సముద్రంలోనికి నెట్టారు. దీంతో బోటు ఇక్కడి నుంచి కాకినాడ బయలుదేరి వెళ్లింది.

బోటును సముద్రంలోకి నెడుతున్న పొక్లెయిన్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయిలు కాజేసిన వ్యక్తిపై విశాఖపట్నం నాలుగో పట్టణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. సీఐ ఉమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. కోటా అరుణ్‌కుమార్ అనే వ్యక్తి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు (మిలటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్), రైల్వేలో డ్రైవర్, వంట మాస్టర్ వంటి ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి యువతను నమ్మబలికాడు. ఈ మేరకు సుమారు 70 మంది నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేశాడు. అనంతరం వీరికి నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాడు. నాటి నుంచి ఉద్యోగంలో చేరేందుకు కాలయాపన చేయడంతో ఆయన్ను నిలదీశారు. స్పందించకపోవడంతో మోసపోయామని గ్రహించి బాధితులంతా నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

గంగవరం, న్యూస్‌టుడే: సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ గంగవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జిదొర, రామకృష్ణరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో మంగళవారం సాయంత్రం యూటీఎఫ్ మండల శాఖ సమావేశం జరిగింది. మహిళా అధ్యక్షురాలు రుక్మిణీదేవి, గౌరవాధ్యక్షుడు రాంబాబు, కోశాధికారి సత్యకిరణ్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, వెంకన్నదొర, కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జిదొర

లైంగిక దాడి కేసులో 20 ఏళ్ల జైలు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.52 వేల జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఆ జరిమానా సొమ్ములో రూ.50 వేలను బాధితురాలికి ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ మంగళవారం అందించిన కేసు వివరాలివి. విశాఖ ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న కె.నరసమ్మ అలియాస్ నరసింగ్ (35) ఓ బాలిక(8)కు మాయమాటలు చెప్పి, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఏడాది మార్చిలో బాలికకు రక్తస్రావం జరగడంతో, కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు.

ముగ్గురు సైబర్ నిందితుల అరెస్టు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టు పేరిట సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా ముఠాగా ఏర్పడి టెలిగ్రామ్ ద్వారా వివిధ వ్యక్తుల నుంచి బ్యాంకు ఖాతాలను సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా డిజిటల్ అరెస్టు పేరిట భయభ్రాంతులకు గురి చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టి విశాఖలో బ్యాంక్ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. నగరానికి చెందిన పార్థపు పైడిరాజు, బి.రాజు, ఆసనాల జాన్సన్‌ను అదుపులోకి తీసుకున్నారు. డెబిట్ కార్డులు, బ్యాంక్ ఖాతా పుస్తకాలు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.

క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు..

క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు నిందితులను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన బొడ్డపాటి రాజేష్‌బాబు, విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన అడపాక రామకోటేశ్వరరావు, ఉండ్రాళ్ల అప్పలరాజులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పునరావాస కాలనీల్లో సమస్యలతో ఇక్కట్లు

దేవీపట్నం, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రత్యేక చట్టం ప్రకటించాలని ఆదివాసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతం ఆదివాసీ సత్యాగ్రహ యాత్రలో భాగంగా మంగళవారం దేవీపట్నం మండలం చిన్నారిగండి ఆర్అండ్ఆర్ కాలనీలోని మూలమెట్ట, మెట్టవీధి, పెనికలపాడులో నిర్వాసితులతో సమావేశమయ్యారు. జేఏసీ ఉపాధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ.. 2013 భూసేకరణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. పునరావాస కాలనీల్లో నిర్వాసితులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదివాసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రామారావుదొర, రామన్నదొర, నాగేశ్వరరావు, ప్రసాద్, రాజు, గజేంద్ర పాల్గొన్నారు.

పెనికలపాడు పునరావాస కాలనీలో ఆదివాసీ సత్యాగ్రహ యాత్రపై అవగాహన కల్పిస్తున్న చిత్రం

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	131	130
లైవ్	158	150
డ్రెస్డ్	229	270
స్కిన్‌లెస్	261	280

4 కి.మీ. దూరం.. అవస్థల ప్రయాణం

సీకరి పంచాయతీ చిట్టంరాయి గ్రామం పెదబయలు మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. రహదారి సదుపాయం లేక గ్రామస్థులు మండల కేంద్రానికి రావాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తోంది. రోడ్డు నిర్మాణం కోరుతూ అధికారులు, ఎమ్మెల్యేకు విన్నవించినా.. ఒక్కరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లలేక నాటు వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోంది. తాగునీటి వసతి లేక ఊట నీటిని సేకరిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. స్థానికంగా అంగన్‌వాడీ కేంద్రం లేదని, వీధి దీపాలు లేక రాత్రుళ్లు అంధకారంలో ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణంతోపాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెదబయలు

చిట్టంరాయి వెళ్లే రహదారి ఇలా..

ఉన్నవి శిథిలం.. కొత్తవి ఊసే లేదు

పెదబయలు, న్యూస్‌టుడే

గిరిజనులకు నిత్యావసర సరకులందించే గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డిపోల భవనాలు దశాబ్దం క్రితం నిర్మించినవి కావడంతో దాదాపుగా అన్నీ అరకొర వసతుల మధ్యనే ఉన్నాయి. పెదబయలు మండలంలోని 23 పంచాయతీల్లో సుమారు 32 నుంచి 40 వరకు జీసీసీ డిపోలున్నాయి. వీటిలో సగానికి పైగా వాటికి సొంత భవనాలు లేకపోగా ఉన్నవి దాదాపుగా శిథిలస్థితికి చేరి మరమ్మతుకు ఎదురుచూస్తున్నాయి.

అరధకోటలో శిథిలమైన జీసీసీ డిపో పైకప్పు

■ పెదబయలు, సీకరి, అరధకోట, గంపరాయి, లక్ష్మీపేట, అడుగులపుట్టు, పెదకోడాపల్లి తదితర వాటికి సొంత భవనాలున్నా ఇవన్నీ కొన్నేళ్లుగా మరమ్మతుకోసం ఎదురు చూస్తున్నాయి. వైకాపా ప్రభుత్వ పాలనలో ఎండీఎం వాహనాలతో ఇంటింటికి రేషన్ పేరుతో సరకులు పంపిణీ చేయడంతో దాదాపుగా ఈ డిపోలు మూలకు చేరాయి. ఈ భవనాలు వినియోగానికి దూరంగా ఉండటంతో మరింతగా అధ్వానస్థితిలో ఉండేవి.

సీకరిలో జీసీసీ డిపో ఇలా..

■ కూటమి ప్రభుత్వం వచ్చాక రేషన్ డిపోలు, డీలర్ల ద్వారానే నిత్యావసర సరకుల పంపిణీ చేయడంతో ఈ డిపోలకు జీవం పోసినట్లయింది. మూసుకున్న డిపోలన్నీ తెరుచుకున్నా పక్కా భవనాలు లేకపోవడం, సొంత భవనాలు మరమ్మతులకు నోచుకోక, అద్దెభవనాలు కారిపోతూ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు.

■ అల్లూరి జిల్లాకు చెందిన కిడారి శ్రావణ్‌కుమార్ జీసీసీ ఛైర్మన్ కావడంతో ఆయనే స్పందించి మన్యంలోని అన్ని మండలాల్లో ఉన్న జీసీసీ డిపోలని మరమ్మతులు చేసి భవనాలులేనివాటికి భవనాలు మంజూరుచేసి ప్రజలకు ఇబ్బందులు లేని నిత్యావసర సరకులు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఇరుకు గదిలో చదివేదెలా..

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండలంలోని కరిముఖిపుట్టు పంచాయతీ నందిమెట్ట, తాంగుల, వెచ్చంగి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు పక్కా భవనాలు సమకూరక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గిరిజన సంఘం మండల నాయకులు జీనబందు తదితరులు అన్నారు. ఈ గ్రామాల్లో పాఠశాలలను మంగళవారం వీరు సందర్శించారు. ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాంగులలో 31 మంది విద్యార్థులు చదువుతున్నారని, నాడు.. నేడు కింద రూ.12 లక్షలు మంజూరైన 80శాతం పనులు పూర్తి చేయకుండా వదిలేశారన్నారు. వెచ్చంగిలో 33 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ 70శాతం పనులు పూర్తి చేయక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నందిమెట్టలో పాఠశాల భవన నిర్మాణం పూర్తిచేయక వంటషెడ్డులో ఇరుకుగదిలో అవస్థలు పడుతున్నారని అన్నారు. నారాయణ, సీతారామ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నందమెట్టలో ఇరుకు గదిలో విద్యార్థులు

దుడుమకు పర్యాటకుల తాకిడి

ఆంధ్ర, ఒడిశా సరిహద్దులోని దుడుమ జలపాతం సందర్శనకు వచ్చే పర్యటకుల సంఖ్య పెరుగుతోంది. వైకుంఠ ఏకాదశి కావడంతో ఏవోబీలోని గుప్తేశ్వరం శైవ క్షేత్రానికి వెళ్లే వారంతా ఇక్కడకు వస్తున్నారు. - న్యూస్‌టుడే, ముంచంగిపుట్టుగ్రామీణం

పాఠశాలకు పైకప్పు లేక అవస్థలు

అరకులోయ, న్యూస్‌టుడే: మాదల పంచాయతీ తుంగగెడ్డ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనానికి పైకప్పు లేకపోవటంతో విద్యార్థులు అవస్థలు పడాల్సి వస్తోంది. భవనానికి పైకప్పు సగం వరకు లేదు. గతంలో తుపానుకు రేకులు ఎగిరిపోయాయి. వర్షానికి తడుస్తూ, చలికి వణుకుతూ చదువులు సాగించాల్సిన పరిస్థితి. అధికారులు స్పందించి పైకప్పుగా రేకులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ముప్పు ఉన్నా.. పట్టదేం?

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పర్రెడ పంచాయతీ లక్ష్మీపురం గ్రామ కల్వర్టు సమీపంలో ఐదేళ్ల కిందట కోతకు గురవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి మీదుగా నిత్యం వందలాది వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదాలు జరుగుతాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మీదుగా బొంగరం వరకు బస్సు నిత్యం రాకపోకలు సాగిస్తున్నా... ఆరు నుంచి పది అడుగుల లోతు ఏర్పడినా అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.



అటకెక్కిన చెత్త సేకరణ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా ఇంటింటా చెత్త సేకరణ, తరలింపు అటకెక్కింది. వీధులు, రోడ్ల పక్కన వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. పంచాయతీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ప్రతి నెలా నాలుగో శనివారం స్వచ్ఛత, స్వచ్ఛ్ దివస్ అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలకే అధికారులు పరిమితం అవుతున్నారు. సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ఈవోఆర్డీ నరసింహమూర్తి చెప్పారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉపకేంద్రం వార్షిక మరమ్మతు నేపథ్యంలో బుధవారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ వెంకటరమణ చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

టోకూరుకు జీసీసీ ఛైర్మన్ రాక నేడు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని టోకూరులో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ హాజరుకానున్నారని తెదేపా నాయకులు గాలి నరసింహమూర్తి తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు టోకూరు చేరుకుంటారని.. వృద్ధులు, వింతువులకు పింఛన్లు పంపిణీ చేస్తారని తెలిపారు.

ఉత్తరద్వార దర్శనం.. భక్తజన పావనం

ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

సీలేరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పాడేరు, చింతపల్లి, జి.మాడుగుల, సీలేరు, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తరద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. పాడేరు సుండ్రుపుట్టులోని వెంకటేశ్వరస్వామి, గుడివాడలో భూదేవి శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి, పాడేరు గిరికొండ క్షేత్రంలో వైదిక వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. చింతపల్లిలోని రామాలయంతోపాటు అంతర్ల, బౌడ శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అంతర్ల శివాలయం వద్ద సీతారాముల విగ్రహాలకు లక్ష పూలతో పూజలు చేశారు. సింగర్ల పంచాయతీ గొర్లుబూసుల గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సీలేరులోని వెంకటేశ్వర ఆలయంలో పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

అరకులోయ పట్టణం: అరకులోయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు స్వామి వారిని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు.

శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి

వరరామచంద్రాపురం: శ్రీరామగిరి ఆలయంలో మూలవరులు, ఉత్సవరులకు అభిషేకం, అలంకరణ, అర్చనల అనంతరం ఉత్తరద్వారం నుంచి భక్తులకు దర్శనం కల్పించారు.

రంపచోడవరం: స్థానిక నారాయణగిరిపై వెంకటేశ్వరాలయంలో ఆలయంలో స్వామి ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. ఏజ్ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఐ.పోలవరంలోని గోవిందగిరిపై భక్తులకు అన్నదానం జరిగింది.

మోతుగూడెం: స్థానిక కోదండ రామాలయంలో స్వామి వారిని సీలేరు కాంప్లెక్స్ ఓఅండ్‌ఎం ఎస్ఈ చిన కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, సివిల్ ఈఈ నాగ శ్రీనివాసరావు, ఏడీఈ కొండబాబు దర్శించుకున్నారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగిలో శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. పుష్పాలంకరణలో స్వామి, అమ్మవార్లు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. జడ్డంగిలో వేంకటేశ్వరాలయంలోనూ ఉత్తర ద్వారం నుంచి దర్శనం కల్పించారు.

మోతుగూడెం కోదండ రామాలయంలో..

శ్రీరామగిరిలో స్వామి దర్శనంలో భక్తులు

అధికారులు రాకుండా సమావేశాలు ఎందుకు?

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: అధికారులు హాజరుకాకుండా ఎన్ని సమావేశాలు నిర్వహించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఏర్పాటైంది. ఎంపీపీ మాట్లాడుతూ.. గత సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు. పీహెచ్‌సీ వైద్యులు, అటవీ శాఖ అధికారులు సమావేశానికి హాజరుకాలేదని, నాడు-నేడు కింద చేపట్టిన పనులు నేటికీ పూర్తికాలేదని ఎంపీటీసీ సభ్యుడు కుంజం వంశీ ప్రస్తావించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పట్నుంచే చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి సూచించారు. ఎంపీడీవో ప్రసాద్, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, ఎంఈవో శ్రీనివాసరావు, సీడీపీవో ఉమ, గిరిజన సంక్షేమశాఖ ఏఈ సత్యనారాయణ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

సామూహిక వివాహాలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

పాడేరు, న్యూస్‌టుడే: త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగనున్న సామూహిక కల్యాణోత్సవాల్లో మన్యం ప్రజలందరూ భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కోరారు. పాడేరులో వివాహ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం ప్రారంభించారు. డీవీడీ ప్రసాద్, శ్రీను, రాజు, విజయరాణి, వెంకటరమణ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న స్వయం సేవక్ సంఘ సభ్యులు

■ వనుగుపల్లి పంచాయతీ చింతగున్నలో క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి హాజరయ్యారు. సంఘ సభ్యులతో కలిసి ప్రార్థనలు చేశారు. నృత్య ప్రదర్శనలను తిలకించారు. అనంతరం పేద మహిళలకు ఆర్థిక సాయం అందజేశారు.

పత్రాలను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తదితరులు

హిందూ సమ్మేళనం కరపత్రాల విడుదల

చింతూరు, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా చింతూరులో జనవరి 3న హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రచార కర పత్రాలను విప్లేశ్వరాలయంలో మంగళవారం విడుదల చేశారు.

రహదారి భద్రత నియమాలు పాటించాలి

గంగవరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారి భద్రత నియమాలు విధిగా పాటించాలని అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, గంగవరం ఎస్సై వెంకటేష్ వాహనచోదకులకు సూచించారు. గంగవరం వైకూడిలో మంగళవారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. రికార్డుల్లేని వారి నుంచి అపరాధ రుసుము వసూలు చేశారు. సిబ్బంది పుండరీనాథ్, రాంబాబు, జగదీష్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గంజాయి, మత్తు పదార్థాల వినియోగంతో వాటిల్లే నష్టాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అవగాహన కల్పించి విజేతలకు బహుమతులు అందజేశారు.

జనన నిరీక్షణ కేంద్రం పనులు ప్రారంభం

అరకులోయ, న్యూస్‌టుడే: సుంకరమెట్టలో జనన నిరీక్షణ కేంద్రం నిర్మాణ పనులు పునఃప్రారంభమయ్యాయి. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో చేపట్టిన పనులను గుత్తేదారు స్లాబ్ దశలో నిలిపివేశారు. ప్రభుత్వం తాజాగా నిధులు మంజూరు చేయడంతో మళ్లీ పనులు చేపట్టారు.

పెంపకందారులకే అనుమతులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మన్యంలో పచ్చదనంపై గొడ్డలి వేటు పడుతోంది. కలప అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతుండటంపై అటవీ శాఖ అధికారులు స్పందించారు. 'యథేచ్ఛగా కలప రవాణా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైన నేపథ్యంలో అటవీ అధికారి అప్పన్న మాట్లాడుతూ.. పట్టా భూమి ఉన్న రైతులు తోటల అమ్మకానికి దరఖాస్తు చేస్తే పరిశీలించి అనుమతులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

చెత్త కుండీల ఏర్పాటు

అనంతగిరి/గ్రామీణం, న్యూస్‌టుడే: చిలకలగెడ్డ పంచాయతీ కేంద్రంలో దుకాణదారులు, కాలనీవాసులతో సర్పంచి అప్పారావు, కార్యదర్శి లావణ్య మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా కుండీల్లో వేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కొమరం సేవలు మరువలేనివి

కూనవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో కొమరం లక్ష్మీనారాయణ అందించిన సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరరావు గుర్తు చేశారు. అభిచర్లలో మంగళవారం లక్ష్మీనారాయణ స్తూపం వద్ద 13వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ప్రసాద్, బొర్రయ్య, శంకర్, ప్రభాకర్, రామకృష్ణ, ఉదయ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

ఎటపాక, న్యూస్‌టుడే: గన్నవరం పంచాయతీలో ఎంపీటీసీ సభ్యుడు రాజు అధ్యక్షతన ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనులపై మంగళవారం గ్రామసభ జరిగింది. పంచాయతీ కార్యదర్శులు సురేష్‌బాబు, విజయ, టీఏ పద్మ, ఎఫ్ఏ సీతారావమ్మ, మహిళా పోలీస్ లక్ష్మి, సంక్షేమ సహాయకురాలు విజయ, వెటర్నరీ సిబ్బంది వెంకన్నబాబు పాల్గొన్నారు.

మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రం సందర్శన

ముంచంగిపుట్టుగ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశా జలవిద్యుత్తు శాఖ ఆర్థిక సంచాలకుడు ప్రణబ్‌కుమార్ మహంతి మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈఈ (జనరేషన్) గోవిందరాజులు తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. వించ్ మార్గంలో విద్యుత్కేంద్రానికి చేరుకుని ఉత్పత్తి జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూంలో ఇంజినీర్లతో సమావేశమై సమస్యలపై చర్చించారు. ఒడిశా జల విద్యుత్తు శాఖ జనరల్ మేనేజర్ నిర్మల్‌కుమార్ షడంగి, మాచ్‌ఖండ్ ఈఈ (సివిల్) కురేషప్రధాన్, డిప్యూటీ ఈఈలు చిరంజీవి, వెంకటమధు, చంద్ర ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్కేంద్రం కంట్రోల్ రూంలో ఒడిశా సంచాలకుడు

మానసిక ఒత్తిడిని జయించాలి

చింతపల్లి, న్యూస్‌టుడే: ధ్యానం, ప్రాణాయామం, వ్యాయామం చేస్తూ మానసిక ఒత్తిడిని జయించాలని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసపాత్రుడు విద్యార్థులకు సూచించారు. కళాశాలలో విద్యార్థులకు రెండు రోజులపాటు మానసిక ఒత్తిడి, ఆరోగ్యకర జీవనశైలికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వర్క్‌షాపు నిర్వహించారు. ప్రవీణ్, రవీంద్రనాయక్, ఈశ్వరరావు, శ్రీనివాసరాజు, జగదీష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉషాశ్రీనివాస్

ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

కొయ్యూరు, నూస్‌టుడే: విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సీఎంఎస్ స్కిల్ సెంటర్ సీనియర్ శిక్షకులు ఉషాశ్రీనివాస్ సూచించారు. మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సుధ, వైస్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా మెరుగ్గా పారిశుద్ధ్యం

రంపచోడవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం మెరుగుపై దృష్టిసారించాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ సూచించారు. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక డీడీవో కార్యాలయం నుంచి డీపీవో చంద్రశేఖర్, డీడీవో కోటేశ్వరరావు, ఏడు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు సమావేశానికి హాజరయ్యారు. సంక్రాంతి వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

డీడీవో కార్యాలయం నుంచి వీక్షిస్తున్న ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: అనుమతుల్లేకుండా అనధికారికంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. తహసీల్దారు కార్యాలయం పరిధిలోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని మంగళవారం తొలగించారు. ఆర్ఐ భాస్కరరావు, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

నిర్మాణాన్ని తొలగిస్తున్న సిబ్బంది

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై ఎండీ యాసీన్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబరాలు పురస్కరించుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులకు చెప్పామని చెబుతూ కొందరు అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్నారని, వారిపై కఠిన చర్యలుంటాయని ఎస్సై యాసీన్ హెచ్చరించారు.

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

పెదబయలు, న్యూస్‌టుడే: గలగండ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పెసా కమిటీ సభ్యులు, గ్రామస్థులు మంగళవారం చెప్పారు. 2019 నుంచి 2025 వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.23 లక్షలు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచి ఎలాంటి తీర్మానాలు లేకుండా ఖర్చు చేశారని ఆరోపించారు. సిరసపల్లి గ్రామంలో పనులు చేయకుండా చేసినట్లు చూపి రూ.7.93 లక్షలు ఉపసంహరించారన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యల్లేవని పెసా కమిటీ అధ్యక్షుడు బొజ్జయ్య, కార్యదర్శి నాగేశ్వరరావు, చెప్పారు. ఈ విషయమై డీఎల్‌పీవో కుమార్‌ను సంప్రదించగా.. నిధుల దుర్వినియోగంపై గతంలో ఫిర్యాదు రాగా.. విచారణ చేపట్టామన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ

ఎటపాక, న్యూస్‌టుడే: నల్లకుంటలో నవంబర్ 10న విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో రెండు తాటాకు ఇళ్లు దగ్ధం కాగా.. బాధిత కుటుంబాలకు జేకేసీ ట్రస్టు ఆర్థికంగా అండగా నిలిచింది. తెల్లం శ్రీను, సత్యరాజు కుటుంబాలకు ట్రస్టు ఛైర్మన్ జమాల్‌ఖాన్ మంగళవారం సిమెంటు రేకులు, ఇనుప పైపులు అందజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు పుల్లయ్య, ట్రస్టు సభ్యులు సల్మాన్ రాజ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సామగ్రి అందజేస్తున్న జమాల్‌ఖాన్

బాధిత కుటుంబాలకు ఓదార్పు

కూనవరం, న్యూస్‌టుడే: నర్సింగపేటలో ప్రమాదవశాత్తూ నీటి గుంతలోపడి తండ్రి, కొడుకులు మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబ సభ్యులను జమాల్‌ఖాన్ ట్రస్టు బృందం మంగళవారం పరామర్శించింది. ట్రస్టు తరఫున రూ.6 వేలు అందజేశారు. పల్లూరులో అనారోగ్యంతో భార్యను కోల్పోయిన దాసరి నాగేశ్వరరావును పరామర్శించి, రూ.3 వేలు సాయం చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు భాస్కర్, ఉమామహేశ్వరరావు, అప్పారావు, భాస్కర్, వెంకటేశ్వర్లు, భాస్కరరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	రంపచోడవరం: 94908 77172

సమస్య: రూఢకోటలో పక్కపక్కనే సచివాలయం, రైతుసేవా కేంద్రాల భవనాల అసంపూర్తిగా ఉన్నాయి. మారుమూల రైతులకు మేలుకలిగేలా వీటిని తక్షణమే పూర్తిచేయాలి. - గణేష్, రూఢకోట, ✓: అసంపూర్తిగా ఉన్న రైతుసేవాకేంద్రాలు, సచివాలయాల నిర్మాణాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే పనులు ప్రారంభించి పూర్తిచేయిస్తాం. - తతత.శ్యాంసుందర్‌రావు, ఎంపీడీవో, పెదబయలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి బొడ్లంక మీదుగా గుర్తేడు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉంది. రహదారి నిర్మాణం చేపట్టినప్పటికీ మధ్యమధ్యలో సీసీ రోడ్డు వేసేందుకు వదిలేశారు. - ప్రేమ్‌కుమార్‌రెడ్డి, బొడ్లంక, ✓: మారేడుమిల్లి - గుర్తేడు రోడ్డు నిర్మాణం పూర్తికి చర్యలు చేపడతాం. - చైతన్య, డీఈఈ, గి.సం.శాఖ

స్పందనకు వందనం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: రంపచోడవరం - మారేడుమిల్లి రహదారిపై వంతెన వద్ద రాకపోకలకు అడ్డుగా ఉన్న మట్టిని తొలగించారు. 'ఇలా వదిలేస్తే ఎలా...?' శీర్షికతో ఈనెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరించారు.

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబయలు మండలం బంగారుమెట్ట నుంచి సంపంగిపుట్టు వరకు రహదారిని విస్తరించనున్నట్లు ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాస్ చెప్పారు. 'ఐదు కి.మీ. అవస్థల ప్రయాణం' శీర్షికన ఈ నెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ప్రస్తుతానికి ఐదు కి.మీ. దూరం రహదారిని విస్తరిస్తామన్నారు.

స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తి చేయండి

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ శత శాతం పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయం నుంచి మంగళవారం పౌరసరఫరాల శాఖ అధికారులతో వీసీలో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లు, రీ సర్వే సంబంధ సమస్యలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. పీఎం జన్‌మన్ పథకంలో మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. చింతూరు ఇన్‌ఛార్జి పీవో శుభమ్ నొఖ్వాల్, సహాయ కలెక్టర్ సాహిత్, ఇన్‌ఛార్జి డీఆర్వో అంబేడ్కర్, పాడేరు ఇన్‌ఛార్జి ఆర్డీవో లోకేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఐటీడీఏ కార్యాలయంలో ఐక్యోపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) నూతన డైరీ, క్యాలెండర్‌ను పీవో స్మరణ్‌రాజ్ మంగళవారం ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విశ్వరాజ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ విల్సన్‌బాబు, కార్యదర్శి సూరిబాబు, మహేష్ పాల్గొన్నారు.

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఉమానీలకంఠేశ్వస్వామి సన్నిధిలో బ్రహ్మకుమారీస్ క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు రమాదేవి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న పీవో స్మరణ్‌రాజ్

(c) eenadu

ఈనాడు అమరావతి
గుంటూరు

బుధవారం డిసెంబరు 31, 2025

వెంకటపాలెంలో..



మంగళగిరిలో..

వైకుంఠవాసా.. శ్రీవిష్ణుదేవా..

మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు, న్యూస్‌టుడే: మంగళగిరిలో శ్రీలక్ష్మీనృసింహుని వైకుంఠ దర్శనానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం గ్రామోత్సవం వైభవంగా జరిగింది. శ్రీకృష్ణదేవరాయల ముఖమండపంలో దక్షిణావృత బంగారు శంఖం నుంచి భక్తులు తీర్థం స్వీకరించారు. సుమారు 35 వేల మంది తరలివచ్చారు. తీర్థం తీసుకునేందుకు రెండున్నర గంటల సమయం పట్టింది. రాజధానిలోని వెంకటపాలెంలోని శ్రీవారి ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి స్వామివారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించారు. అనంతరం కొండపై శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి పంచామృతాలతో తితిదే వేద పండితులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

'పల్లె'వించిన సృజన.. పరిష్కారాల ఖజానా

అబ్బురపరిచిన గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్ల ఆవిష్కరణలు

అమరావతి, న్యూస్‌టుడే

పల్లె సీమలే వారికి ప్రయోగశాల. అక్కడ ఎదురయ్యే సమస్యలే వారికి చోదక శక్తి. పరిష్కారం చూపాలనే పట్టుదలే వారికి గురువు. పీహెచ్‌డీలు చేయకపోయినా.. పరిశోధనల్లో ఆరితేరకపోయినా తమ బుర్రలతో అద్భుత ఆవిష్కరణలకు ప్రాణం పోశారు. తమ సృజనతో 'గ్రాస్ రూట్ ఇన్నోవేటర్ల సమ్మిట్'లో నిపుణులను సైతం ఔరా అనిపించారు. వీరిలో కొంత మంది పేటెంట్ హక్కులను కూడా పొందారు.

స్టాల్స్ పరిశీలిస్తున్న ఆర్టీఐహెచ్ సీఈఓ ధాత్రిరెడ్డి

మోటార్లు కాలిపోకుండా

– కొల్లి నాగశ్రీనివాస్, భీమవరం, ప.గో జిల్లా

మా ప్రాంతంలో రైతులు నీటి మోటర్ల వాడకం ఎక్కువ. మోటారు ఆన్ చేసిన రైతులు ఆపడం మర్చిపోతే అవి కాలిపోతున్నాయి. దీంతో రూ.వేలల్లో నష్టపోతున్నారు. దీనికి పరిష్కారంగా 'నీటి పంపు సురక్ష' పరికరాన్ని తయారు చేశాం. నీరు ఆగిపోయినప్పుడు ఈ సురక్ష ట్యాంకులో ఉన్న బ్యాలెన్సింగ్ ద్వారా మోటారు దానికదే ఆగిపోతుంది.

రైతుల కోసం గాలిమర – పఠాన్ సైదా, చిలకలూరిపేట

గ్రామాలలో కరెంటు పోతే పంటలకు నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టీవీ మెకానిక్‌గా పనిచేస్తూ రైతుల ఇబ్బందులు తొలగించాలని ఆలోచన చేశాను. అందులో నుంచి పుట్టిందే ఈ గాలిమర దీని ద్వారా 24 గంటలు విద్యుత్తు, ఇంధనం అవసరం లేకుండా గాలి సహాయంతో పంటలకు నీరు అందించవచ్చు.

రైతుకు నేస్తం.. క్రాప్ సింక్

– గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, కృష్ణా జిల్లా

రైతులు రాత్రి సమయంలో పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి. అనేక ప్రమాదాల బారిన పడుతున్నారు. దానికి ప్రత్యామ్నాయ మార్గంగా మూడేళ్లు శ్రమించి 'క్రాప్ సింక్' పరికరాన్ని ఆవిష్కరించాం. దీని సెన్సార్లు భూమిలో తేమ శాతం తగ్గగానే గుర్తించి.. ఆటోమేటిక్‌గా మోటార్లు ఆన్ అయ్యేలా చేస్తాయి. దీని వల్ల పంటకు నీరు అందుతుంది. రైతులకు శ్రమ తగ్గుతుంది. దీన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చేలా వ్యాపార భాగస్వామిని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

'పట్టు'దల.. లాభాలు కురిసేలా.. – గురుమూర్తి, ఏడూరు, చిత్తూరు జిల్లా

గత కొన్నేళ్ల నుంచి పట్టు సాగు చేస్తున్నాను. నెలకు 600 కిలోలు పట్టు బయటకు తీస్తాను. ఒక సారి మార్కెట్‌కు ఆలస్యంగా వెళ్లినందుకు రూ.20 వేలు నష్టం వచ్చింది. అప్పుడు నాకు అందుబాటులో ఉన్న వస్తువులతో సెరికల్చర్ కకూన్ హార్వెస్టర్ తయారు చేశాను. గతంలో రోజుకు 35 మంది కూలీలు పడితే ఇప్పుడు ఈ యంత్రం ద్వారా ఏడుగురు సరిపోతున్నారు. కూలీ ఖర్చు తగ్గడంతో పాటు త్వరగా పట్టు కండెలను సిద్ధం చేసి మార్కెట్‌కు తరలించగలుగుతున్నా.

సృజనకు పదును పెట్టాలి – [illegible]



పల్లెల్లో ఉన్న జ్ఞానాన్ని ఉపయోగించుకొని గ్రామీణ ప్రాంత వాసులు ఆవిష్కరణలు చేస్తున్నారు. వారి సృజనకు మరింత పదును పెట్టేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి.

ఘనంగా సీఆర్డీఏ ఆవిర్భావ దినోత్సవం

వేడుకల్లో పాల్గొన్న అదనపు కమిషనర్ భార్గవ తేజ, అధికారులు, సిబ్బంది

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాయపూడి సమీపంలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో మంగళవారం సీఆర్డీఏ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 2014 డిసెంబర్ 10న ఏర్పడిన సీఆర్డీఏ.. ఈ ఏడాది 11 సంవత్సరాల మైలురాయిని దాటింది. అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజతో పాటు అధికారులు, సిబ్బంది కేక్ కోశారు. ఆఫీస్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రయాణంలో సీఆర్డీఏ అనేక ఘనతలు సాధించిందన్నారు. ఉ ప్రతి ఒక్కరూ ఒక కుటుంబం మాదిరిగా పనిచేయాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

వీవీఐటీ మహిళా జట్టు

ఈఎస్‌ఎల్ విజేతలు వీరే

గుంటూరు (క్రీడలు), తాడికొండ, న్యూస్‌టుడే: మోతడక వద్ద చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన ధనక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్‌ఎల్)-2025 క్రికెట్ జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. జూనియర్స్‌లో హిందూ కళాశాల, సీనియర్స్‌లో కె.ఎల్ విశ్వవిద్యాలయం, మహిళల విభాగంలో వీవీఐటీ విశ్వవిద్యాలయం జట్లు విజేతలుగా నిలిచాయి. రన్నర్స్‌గా మహిళల విభాగంలో ఏసీఆర్ కళాశాల, సీనియర్స్ విభాగంలో జేసీ లా కళాశాల, జూనియర్స్‌లో ఎన్‌ఆర్‌ఐటీ జట్టు నిలిచాయి. విజేతలకు ఏఎస్పీ ఏటీవీ రవి కుమార్ బహుమతులు అందజేశారు. ధనక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ కె.సాంబశివరావు, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఆంజనేయులు, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కేఎల్‌యూ (సీనియర్స్)

హిందూ కళాశాల (జూనియర్స్)

దారి మళ్లిన వినియోగ ఛార్జీలు

- రూ.16.92 లక్షలను సొంతానికి వాడుకున్న సిబ్బంది
- 394 మందికి నోటీసులు

న్యూస్‌టుడే, కలెక్టరేట్, జిల్లా పరిషత్తు

జిల్లావ్యాప్తంగా దాదాపు 394 మంది గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది రూ.16.92 లక్షల వరకు వినియోగ ఛార్జీలను దారి మళ్లించేశారు. వీరిని గుర్తించిన యంత్రాంగం మంగళవారం సాయంత్రం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

పౌరసేవలను వినియోగించుకున్నప్పుడు ప్రభుత్వం వినియోగ ఛార్జీలు వసూలు చేస్తుంటుంది. ఈ మొత్తాన్ని క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది రెండు రోజుల్లోగా ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. కానీ.. చాలామంది పట్టించుకోలేదు. నిబంధనలకు విరుద్ధంగా నెలల తరబడి సొమ్మును తమ వద్దనే ఉంచుకుని సొంతానికి వాడుకున్నారు. అధికారులు ప్రతీ వారం సమీక్ష సమావేశాల్లో బకాయిల గురించి ప్రశ్నించినప్పుడు సాంకేతిక కారణాలను సాకుగా చూపించి తప్పించుకునే వారు. బకాయిల వసూళ్లపై ప్రభుత్వస్థాయిలో సమీక్షించి అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నా.. క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి స్పందన రావడం లేదు. పలు దఫాలు సూచనలు చేసినా వారెవరూ పట్టించుకోలేదు. చివరకు ప్రభుత్వం జోక్యం చేసుకోవడంతో జిల్లా అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. నిధులు దుర్వినియోగం చేసినవారందరికీ శ్రీముఖాలు పంపించారు. చాలామంది రెండు నెలలుగా పెండింగ్‌లో పెట్టారు. జీఎంసీ పరిధిలో ఈ మొత్తం ఎక్కువగా ఉందని చెబుతున్నారు.

నిర్దేశిత సమయంలోగా జమ చేయాల్సిందే

– సీహెచ్ కృష్ణ, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి

యూజర్ ఛార్జీలను నిర్దేశిత సమయంలోగా కచ్చితంగా ప్రభుత్వ ఖజానాకు జమ చేయాల్సిందే. అలా చేయకుంటే ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్టే. సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూనే ఉన్నాం. స్పందించని వారికి నోటీసులు జారీ చేశాం.

పింఛన్ల పంపిణీ నేడు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పింఛన్లు అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రతి నెలలో ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తుండగా నూతన సంవత్సరం జనవరి 1 కావడంతో డిసెంబరు 31నే పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని నిధులు విడుదల చేసింది. జిల్లాలో 2,55,240 మంది లబ్ధిదారులకు రూ.111.24 కోట్లు విడుదల చేయడంతో మంగళవారం సంబంధిత అధికారులు బ్యాంకుల్లో నగదు డ్రా చేసి సిబ్బందికి అందజేశారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన 4,431 మంది ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేయనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పింఛన్ సొమ్ము పంపిణీ చేయాలని సిబ్బందిని అధికారులు ఆదేశించారు.

గతం నుంచి.. భవిష్యత్తులోకి..

ఈనాడు – అమరావతి

కాలచక్రంలో మరో అంకం ముగిసిపోతోంది. గతానుభవాల పునాదులపై జిల్లా యంత్రాంగం కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది. 2025లో మొంథా తుపాను రైతులకు నష్టాలు మిగల్చడం. డెల్టాలో మురుగునీటిపారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం.. అధికవర్షాలు, తెగుళ్లకు పత్తి దిగుబడులు తగ్గిపోవడం.. మిర్చితోపాటు ధరలు ఆశాజనకంగా లేకపోవడంతోపాటు.. అటు పరిశ్రమలు, సేవల రంగంలో పెద్దగా వృద్ధి నమోదు కాకపోవడం ఈ ఏడాది మిగిల్చిన చేదు జ్ఞాపకాలు. ప్రభుత్వం వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు దన్నుగా నిలబడడం ఊరటనిచ్చే అంశం. కొత్త ఏడాదిలో ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా తలసరి ఆదాయాన్ని పెంచడంతోపాటు ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలని యంత్రాంగం నిర్దేశించుకుంది. రంగాలవారీగా ప్రణాళికను సిద్ధం చేసింది.

ముంచిన మొంథా తుపాను..

- దెబ్బతిన్న రైతులు : 3,140 మంది
- ధ్వంసమైన పంటల విస్తీర్ణం : 2,125 హెక్టార్లు
- నష్టపోయిన ఉత్పత్తి : 3,778 టన్నులు
- నష్టం విలువ (రూ.) : 11.85 కోట్లు
- దెబ్బతిన్నవి: వరి, పత్తి, సోయాబీన్, మినుము, కంది

ఐటీపార్కును అభివృద్ధి చేయడం, అంకుర సంస్థలను ప్రోత్సహించడం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఐటీలో పెట్టుబడులొచ్చేలా కార్యాచరణ ప్రణాళికతో ముందు కెళ్లడం.

కొత్త ఆర్వోబీల నిర్మాణం పూర్తి చేయడం, రహదారుల విస్తరణ, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ నిర్మాణం పూర్తి చేయడం, ప్రజారవాణాను మెరుగుపరచడం.

వ్యవసాయ పరిశ్రమల హబ్, ఆహార పదార్థాల శుద్ధి, ఆర్గానిక్ సాగు, ఆధునిక పద్ధతుల్లో ఆక్వాకల్చర్‌ను లాభసాటిగా మార్చడం.

మెడికల్ టూరిజాన్ని విస్తరించడం. వైద్యరంగంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి.

కాలువల ద్వారా పుష్కలంగా సాగునీరందే పరిస్థితి ఉండడంతో వ్యవసాయ, ఉద్యాన, వాణిజ్య పంటల అభివృద్ధితోపాటు పాడి పరిశ్రమ వృద్ధి ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుంది.

బలమైన రిటైల్ మార్కెట్, పరిపాలనాపరమైన మౌలిక వసతులు, పట్టణీకరణ వల్ల యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించడం.

కొత్త పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం, సౌరశక్తి వినియోగం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పర్యావరణహితమైన పరిశ్రమలను స్థాపించేలా చూడడం.

పెదకాకాని, వైకుంఠపురం, మంగళగిరి, వెంకటపాలెంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని వృద్ధి చేయడం. ఉండవల్లి గుహలు, ఉప్పలపాడు పక్షుల కేంద్రం ద్వారా పర్యాటకాభివృద్ధికి చర్యలు.. తద్వారా రవాణా, ఆతిథ్య రంగాలకు ఊతమివ్వడం.

రాజధాని అమరావతి నిర్మాణంతో రహదారి, రైలు, వాయు మార్గాల విస్తరణకు మార్గం సుగమమైంది. లాజిస్టిక్ రవాణాకు అవకాశాలు మెరుగయ్యాయి.

పండుగలు, ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహణతో పాటు ఫుడ్ స్ట్రీట్స్ ఏర్పాటు చేయడం.

ఆటోనగర్, మిర్చియార్డు, గోల్డ్ క్లస్టర్లు, మంగళగిరి చేనేత వస్త్ర పరిశ్రమ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం.

ఇదీ ప్రణాళిక..

కొత్త సంవత్సరంలో లక్ష్యాలు (రూ. కోట్లలో)

రంగాలు	2025-26	2026-27
వ్యవసాయం	12,667	13,721
పరిశ్రమలు	22,132	25,779
సేవలు	48,486	56,641

రాష్ట్రంలో తలసరి ఆదాయంలో జిల్లా మూడో ర్యాంకులో కొనసాగుతోంది

తలసరి ఆదాయ లక్ష్యం ఇలా...

సంవత్సరం	రూపాయల్లో..
2023-24	2,69,825
2024-25	3,07,490
2025-26	3,53,026

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన జిన్నింగ్, స్పిన్నింగ్, రైస్ మిల్లులు, శీతలగోదాముల వల్ల సేవల రంగం విస్తరిస్తోంది.

8న జడ్పీ స్థాయీ సంఘాలు, సర్వసభ్య సమావేశం..

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాపరిషత్తు 1, 7వ స్థాయీ సంఘాల సమావేశాలతోపాటు సర్వసభ్య సమావేశాన్ని గుంటూరులోని జడ్పీ కార్యాలయంలో జనవరి 8న నిర్వహించనున్నట్లు జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు 11.30 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో సాధారణ సర్వసభ్య సమావేశం క్రిస్టినా నిర్వహిస్తారన్నారు.

అక్రమాల తాకిడికి... ఆదాయం గాలికి

జీఎంసీలో ప్రదర్శన బోర్డుల ఏర్పాటులో మాయాజాలం

ఈనాడు – అమరావతి

అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయి... ఆదాయం ఆర్జించే అవకాశాలున్నాయి.. అయినా గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో అక్రమార్కులు కొత్తదారులు ఎంచుకుంటున్నారు. దీనికో ఉదాహరణ ప్రదర్శనల బోర్డుల ఏర్పాటులో మాయాజాలం.

అధికారిక లెక్కల ప్రకారం 42 ప్రకటనల ఏజెన్సీలున్నాయి. అనధికారికంగా రెట్టింపు ఉన్నాయి. సుమారు 1,400 డిస్‌ప్లే బోర్డులు ఉన్నట్టు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అంతకుమించి ఉన్న విషయం బహిరంగ రహస్యమే. నగరంలో డిస్‌ప్లే.. గ్యాంట్రీ.. ఇలా ఏ తరహా బోర్డులు ఏర్పాటు చేయాలన్నా జీఎంసీ అనుమతి తప్పనిసరి. ఇందుకు నిర్ణీత రుసుం చెల్లించాలి. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది.

ఇదీ సమస్య.. ఒకదానికి అనుమతి పొంది ఆ పేరుతో రెండుమూడు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కొందరైతే అసలేమాత్రం అనుమతులేకుండానే రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి పని కానిచ్చేస్తున్నారు. వారు రూ.లక్షల్లో ఆదాయం ఆర్జిస్తున్నా.. కార్పొరేషన్‌కు మొండిచేయి చూపుతున్నారు. మరోవైపు అనుమతులు తీసుకున్న ఏజెన్సీలు ఏళ్ల తరబడి బకాయిలు చెల్లించడం లేదు. అవి రూ.కోట్లలో పేరుకుపోయాయి. దీనిపై కౌన్సిల్ సమావేశాల్లో చర్చ జరుగుతున్నా.. అధికారులు మిన్నకుండిపోతున్నారు.



గుంటూరు నగరంలోని ప్రదర్శన బోర్డులు

★ 2024-25లో కొత్తగా బోర్డులు నెలకొల్పడానికి అనుమతులివ్వలేదని మూడు నెలల క్రితం అధికారికంగానే ప్రకటించారు. కానీ.. డిస్‌ప్లే డివైజ్ ఫీజు కింద అరియర్స్‌తో కలిపి రూ.15.18 కోట్ల డిమాండ్‌కుగాను రూ.10.20 కోట్లు వసూలు చేసినట్టు చూపించారు. ఇంకా రూ.5 కోట్ల మేర బకాయిలున్నట్టు గత కౌన్సిల్‌లో ప్రస్తావించారు. ఒక సంస్థ రూ.3.77 లక్షలు, మరో సంస్థ రూ.27 లక్షల బకాయి ఉన్నట్టు తాజా కౌన్సిల్ సమావేశంలో లెక్కలు చూపించారు.

పేర్లు మార్చి.. ఏమార్చి.. బకాయిలు ఎగ్గొట్టడానికి కొంతమంది గుత్తేదారులు తమ సంస్థల పేర్లు మార్చేసి కొత్తగా దరఖాస్తు చేస్తున్నారు. అధికారులు దీన్ని పట్టించుకోకుండా ఆమోదించేస్తున్నారు. మరికొంతమందైతే కాసులకు కక్కుర్తి పడి అక్రమాలకు సహకారం అందిస్తున్నారు. ప్రభుత్వం తాజాగా అమల్లోకి తెచ్చిన నిబంధనలను ఇక్కడ ఏమేరకు అమలు చేస్తారన్నది ప్రశ్న.

కూలే స్థితిలో... నగరంలో చాలా బోర్డులకు స్ట్రక్చర్ స్టెబిలిటీ లేదు. ఏ బోర్డు కూలుతుందో.. ఎవరి నెత్తిన పడుతుందో తెలియని పరిస్థితి.

అలా తగ్గించేస్తున్నారు!

జీఎంసీలో పేరుకుపోయిన అన్‌కలెక్టబుల్ డిమాండ్ రూ.80 కోట్లు

తొలిదశలో పరిశీలించి రూ.33 కోట్లు తొలగింపు

ఈనాడు – అమరావతి

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయిన రూ.80 కోట్లకుపైగా బకాయిలను సరిచేయడంపై అధికారులు దృష్టి పెట్టారు. తొలిదశలో రూ.33 కోట్ల విలువైన 4,337 అసెస్‌మెంట్ల వివరాలు సరిచేశారు. జీఎంసీలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను ఖజానాకు కీలకమన్న విషయం తెలిసిందే. ఏటా సుమారు రూ.300 కోట్ల మేర డిమాండ్ ఉంటుండగా.. వసూళ్లు 50 నుంచి 60 శాతానికే పరిమితమవుతున్నాయి. దీనికి సిబ్బంది నిర్లక్ష్యం ప్రధాన కారణం. అన్‌కలెక్టబుల్ డిమాండ్ సైతం కీలకంగా ఉంటోంది. ఇది ఏటా పెరుగుతూ వచ్చి రూ.80 కోట్లకు చేరింది. డిమాండ్‌కు తగ్గట్టుగా వసూళ్లు చేయలేకపోవడంపై అధికారులు దృష్టి పెట్టారు.

అన్‌కలెక్టబుల్ డిమాండ్ అంటే..

పొరపాటుగా పన్ను ఎక్కువగా వేయడం, ఇల్లు పడిపోవడం, ఒక ఇంటికి రెండు పన్నులు విధించడం, ఆస్తి కనబడకపోవడం, భవనాన్ని తొలగించి అపార్ట్‌మెంట్ నిర్మించినప్పుడు దీనికి పన్ను విధించి పాతదానికి తొలగించకపోవడం, చాలా ఏళ్లుగా ఇళ్లకు తాళాలు వేసి ఉండడం, కోర్టు ఉత్తర్వుల ప్రకారం పన్ను తగ్గించడం, రెండు అసెస్‌మెంట్ల నంబర్లను కలిపి పన్ను వేసి ఒకటి తొలగించకపోవడం.

ఇప్పుడేం చేస్తున్నారంటే..

డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వుల మేరకు అసెస్మెంట్లను సరిదిద్దుతున్నారు. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, రెవెన్యూ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయి పరిస్థితిని గుర్తించగా.. అధికారులు తనిఖీ చేసి 4,337 అసెస్‌మెంట్లకుగాను రూ.33.62 కోట్లు తగ్గించాలని నిర్ణయించారు. ఈ మొత్తాన్ని రద్దు చేసి, ప్రొసీజర్ నుంచి తొలగించడానికి ఇటీవల కౌన్సిల్ ఆమోదం తీసుకున్నారు.

పెద్ద మనసు చూపారా?

అసెస్మెంట్ల మదింపుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పక్కాగా చేశారా.. ఎక్కడైనా 'పెద్దమనసు' చూపించి అస్మదీయులకు లబ్ధి చేకూర్చారా.. అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

జిల్లా సరస్ మస్కట్‌గా మిరపకాయ

సరస్ మస్కట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టరు తమీమ్ అన్సారియా, చిత్రంలో జిల్లా అధికారులు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో 2026 జనవరి 6 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్ జాతీయ ప్రదర్శనను గుంటూరు జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు, విశిష్టతను చాటి చెప్పటానికి వేదికగా మలచాలని కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో సరస్‌కు సంబంధించిన మస్కట్‌గా ఎంపిక చేసిన గుంటూరు మిరపకాయను ఆవిష్కరించారు. కలెక్టరు మాట్లాడుతూ నగరంలోని నరసరావుపేట రహదారిలోని రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో సరస్ ప్రదర్శనశాల ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి సరస్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఉచిత ప్రవేశంతో పాటు పార్కింగ్ సదుపాయం ఉందన్నారు. దేశం నలుమూలల నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులు, కళాకారులు పాల్గొంటున్నందున వారి రక్షణ, భద్రత మన బాధ్యత అన్నారు.

గతి తప్పితే కేసులే: ఎస్పీ జిందాల్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బుధవారం రాత్రి నగరంలో ప్రత్యేకంగా శ్వాస పరీక్షలు నిర్వహిస్తామని, మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన కూడళ్లలో పోలీసు పికెట్లు, తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. రాత్రి గస్తీతోపాటు డ్రోన్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామన్నారు. అర్ధరాత్రి తరువాత అనవసరంగా రోడ్లపై తిరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పార్టీలు, డీజే శబ్దాలు, రహదారులపై కేక్ కటింగ్, నృత్యాలు చేసినా.. మందుగుండు కాల్చినా చర్యలు తప్పవన్నారు. నిర్దేశించిన సమయానికి మించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేట్ కార్యక్రమాలకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. వాహనాల సైలెన్సర్లు తొలగించి భారీ శబ్దాలు చేయకూడదన్నారు. అవాంఛనీయ ఘటనలు, ఇబ్బందులు కలిగితే డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
పల్నాడు జిల్లా శాఖ
నరసరావుపేట - 522 601

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వారు ఆర్.ఈ.సీ. ఫౌండేషన్ సహకారంతో పల్నాడు జిల్లాలో మూడు సంవత్సరాల కాలానికి అమలు చేయనున్న "మీ ఇంటికి - మీ డాక్టర్" ప్రాజెక్ట్ కోసం ఈ కింది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1. డాక్టర్ - అర్హత: ఎం.బి.బి.ఎస్/ఎం.డి., నెలవారి వేతనం రూ. 80,000/-
2. నర్స్ - అర్హత: జి.ఎన్.ఎం./బీఎస్సీ, నెలవారి వేతం రూ. 25,000/-
3. ఫార్మసిస్ట్ - అర్హత: బి.ఫార్మా/డిప్లమో ఇన్ ఫార్మసీ, నెలవారి వేతనం రూ. 18,000/-
4. డ్రైవర్ - అర్హత: హెవీ వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, కనీసం ఐదు సంవత్సరాల అనుభవం అవసరం. నెలవారి వేతనం రూ. 18,000/-

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయో-డేటాతో కూడిన దరఖాస్తులను
palnaduredcrosssociety@gmail.com
redcrossap@gmail.com
అనే ఈమెయిల్ ఐడీలకు 15 జనవరి 2026 లోపు పంపవలసిందిగా కోరడమైనది.

జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఐ.ఆర్.సి.ఎస్., పల్నాడు జిల్లా

INDIAN RED CROSS SOCIETY
PALNADU DISTRICT BRANCH
NARASARAOPET - 522 601

Applications are invited for the posts of
1) Doctor with the qualification of MBBS/ MD, with a Monthly remuneration Rs. 80,000/-
2) Nurse with Qualification of GNM/ B.Sc., with a monthly remuneration Rs. 25,000/-
3) Pharmacist with qualification of B.Pharma/ Diploma in Pharmacy, with a monthly remuneration of Rs. 18,000
4) Driver with licence for driving heavy vehicles with five years experience with a monthly remuneration of Rs.18,000/- for the "MEE INTIKI - MEE DOCTOR" project to be implemented in Palnadu District, by the IRCS A.P. State Branch with the Support of the REC Foundation for a period of three years.

Application with Bio - Data may be sent in the email ids of
palnaduredcrosssociety@gmail.com
redcrossap@gmail.com
by January 15th, 2026

District Collector & President, IRCS, Palnadu District

(c) eenadu

విజ్ఞాన్స్‌లో సాంగ్ విడుదల సంతోషకరం

పొన్నూరు, న్యూస్‌టుడే: సంక్రాంతికి విడుదల అవుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' ప్రేక్షకులను మెప్పిస్తుందని దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. చిత్రంలోని 'మెగా విక్టరీ' మాస్ సాంగ్‌ను గుంటూరు జిల్లా చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం చిత్ర బృందం విడుదల చేసింది. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. చిరంజీవి, వెంకటేష్ కలిసి నటించిన చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. మాస్ సాంగ్ విడుదల కోసం విజ్ఞాన్స్‌కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ... అత్యుత్తమ నిర్మాణ విలువలు, భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించామన్నారు. సినిమా మంచి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మాస్ సాంగ్‌కు దర్శకుడు డ్యాన్స్ వేసి వారిని ఉత్తేజపరిచారు.

విద్యార్థులతో కలిసి డ్యాన్స్ వేస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి

సమస్య నుంచి పరిష్కారం కనుక్కునేవారే 'గ్రాస్ రూట్ ఇన్నోవేటర్లు'

అమరావతి: సమస్య నుంచే పరిష్కారం కనుగొనే వారే 'గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్లు' అని ఐహబ్ సీఈవో ధాత్రిరెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఉన్న రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్)లో 'గ్రాస్ రూట్ ఇన్నోవేటర్ల సమ్మిట్-2025'ను మంగళవారం ఏర్పాటు చేశారు. దీనికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆవిష్కర్తలు హాజరై, తమ ప్రాజెక్టులను స్టాళ్లలో ప్రదర్శించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ధాత్రిరెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. ఇన్నోవేటర్లకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆవిష్కర్తలకు మద్దతుగా 'పల్లె సృజన', 'గేమ్', 'బీట్', 'బీటీస్' వంటి సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చాం... అంతా కలిసి పనిచేసే విధంగా ఈ సమ్మిట్ రూపకల్పన చేశామన్నారు. భవిష్యత్తులో 'క్లినిక్' పేరుతో మరికొన్ని సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, దీని ద్వారా ఆవిష్కర్తలు తయారు చేసిన వస్తువులను ప్రమోట్ చేసేందుకు వీడియోలు, లోగో డిజైన్, మార్కెటింగ్ సహకారం, వ్యాపార భాగస్వాములను ఏర్పాటు చేయడం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ హబ్ 'హెడ్ ఆఫ్ ది ఇంక్యుబేషన్' రవితేజ ఆవిష్కర్తలను కలిసి, వారికి ఎలాంటి సహాయం కావాలో తెలుసుకున్నారు.

మాట్లాడుతున్న ఐహబ్ సీఈవో ధాత్రిరెడ్డి

జాతీయ షూటింగ్‌లో రజతం

గుంటూరు(క్రీడలు): దిల్లీలో జరుగుతున్న 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నేలపల్లి మహేష్ మరో రజత పతకం సాధించారు. 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ విభాగంలో మహేష్ 600 పాయింట్లకు 569 పాయింట్లు సాధించారు. ఈ టోర్నమెంట్‌లో ఆయనకు ఇది రెండో పతకం. గత శుక్రవారం మహేష్ 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగానికి రజత పతకం సాధించారు.

గృహనిర్మాణంలో లక్ష్యాలను పూర్తి చేయాల్సిందే

కలెక్టరేట్: గృహ నిర్మాణ లక్ష్యాలను మార్చి నాటికి పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆప్షన్-3 కింద గృహాల్లో స్టేజ్ డివిజన్ ఉన్నవాటిని గుర్తించి వాటిని సరిచేసి పనులు వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లు ఒప్పందం మేరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫైనాన్సుల వద్ద నిలుపుదల ఉన్న వాటిని సరఫరా చేయాలని సమావేశం నుంచే జిందాల్ సంస్థకు ఫోన్‌లో మాట్లాడి సరఫరాకు సంస్థ అంగీకారం తెలిపినట్లు వివరించారు. గృహనిర్మాణ సంస్థ పీడీ ప్రసాద్ మాట్లాడుతూ ఆప్షన్-3 కింద 30 వేల ఇళ్లు ఉన్నాయని, ఎక్కువ గృహాలకు పిల్లింగ్ చేయకుండా డివిజన్ ఉన్నాయని గుర్తించినట్లు వివరించారు.

జీజీహెచ్‌లో వాహన పార్కింగ్ గుత్తేదారుకు తాఖీదులు

ఈనాడు, అమరావతి: గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో పార్కింగ్ ఫీజు వసూళ్ల కోసం గుత్తసంస్థ సిబ్బంది రోగులను ఇబ్బంది పెట్టడం, అవమానకరంగా మాట్లాడుతున్నారని మంగళవారం 'ఈనాడు'లో 'పీడించి.. పిండేస్తూ..' శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించిన కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణను వివరణ కోరారు. ఆయన సంబంధిత గుత్తేదారును పిలిపించి మాట్లాడారు. రోగులను ఇబ్బంది పెట్టడంపై ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ తాఖీదులు జారీ చేశారు. బాధ్యులైన సిబ్బందిని తొలగించామని గుత్తేదారు చెప్పినట్లు సమాచారం.

ప్లాన్ ప్రకారమే మృత్యుంజయరావు హత్య

చేబ్రోలు, న్యూస్‌టుడే: ప్లాన్ ప్రకారం నత్తల మృత్యుంజయ రావు హత్య జరిగిందని పొన్నూరు గ్రామీణ సీఐ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం రాత్రి చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో ఆయన నిందితుల వివరాలు వెల్లడించారు. నారాకోడూరు ఎస్సీ కాలనీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడు నత్తల రమేష్ అదే ప్రాంతానికి చెందిన పెరికల రమణయ్యకు మూడు నెలలుగా వివాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రమణయ్య పెద్ద కుమారుడు శ్రీకర్ అలియాస్ శ్రీను తమ్ముడైన మృత్యుంజయరావును హతమార్చాలని కాలనీలో తమకు ఎదురు ఉండదని భావించారు. దీంతో శ్రీకర్ అతని తమ్ముడు వరుణ్, తండ్రి రమణయ్య, తూమాటి సుమన్, వెంకటేష్‌తో కలిసి కుట్రపన్నారు. గుంటూరుకు చెందిన బంధుమిత్రుడైన రాజాకు నగదు ఇచ్చి హత్య చేయించేందుకు ప్లాన్ చేశారు. దీంతో భాగంగా మారుతీ కారు కొనుగోలు చేసి కొత్తరెడ్డిపాలెం చెందిన ఇంటూరి అభినాష్‌ను డ్రైవర్‌గా పెట్టుకున్నారు. వారం రోజులుగా ఓ బాలుడి సహాయంతో మృత్యుంజయరావు కదలికలను కనిపెట్టారు. ఈ నెల 27న బుధవారం బైపాస్ వద్ద రెండు కత్తులు కొనుగోలు చేసి వేజెండ్ల అడ్డరోడ్డు వద్ద కాపుకాశారు. ఈ క్రమంలో మృత్యుంజయరావు స్పిన్నింగ్ మిల్లు నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నట్లు బాలుడు ఇచ్చిన సమాచారం మేరకు కాపుకాశారు. అక్కడ అతని ద్విచక్రవాహనాన్ని కారుతో ఢీకొట్టి.. కారు నుంచి కిందకు దిగిన రాజా, శ్రీకర్‌లు మృత్యుంజయరావుపై విచక్షణ రహితంగా దాడిచేయడంతో అక్కడికక్కడే మృతి చెందారు. చేబ్రోలు సమీపంలో రమణయ్య, అతని కుమారులు శ్రీకర్, వరుణ్, కారు డ్రైవర్ అవినాష్, గుంటూరుకు చెందిన రాజా, మరో బాలుడు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో పొన్నూరు గ్రామీణ, చేబ్రోలు ఎస్సైలు శ్రీహరి, వీరనారాయణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ కృష్ణయ్య, ఎస్సైలు

మత్తు బారి నుంచి బాలుడికి విముక్తి

కుమారుడు బానిసయ్యాడని తల్లి ఆవేదన

స్పందించిన ఈగల్ ఐజీ రవికృష్ణ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: మత్తుకు బానిసైన ఓ బాలుడిని పోలీసులు నిర్వహిస్తున్న అవగాహన సదస్సు కాపాడింది. వివరాల్లోకి వెళితే ఇటీవల గుంటూరులోని జేకేసీ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఈగల్ విభాగ ఐజీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. వాటిని ఎవరైనా ఉపయోగిస్తున్నట్లు టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓ విద్యార్థిని ఐజీ ప్రసంగంతో ప్రేరణ పొందారు. తన 14 ఏళ్ల సోదరుడు మత్తుకు బానిసగా మారినట్లు తెలుసుకుంది. అతని ఆరోగ్యం పాడైపోతుండటంతో కాపాడుకోవాలంటూ తల్లికి సూచించింది. రెండు రోజుల కిందట తల్లి చేత టోల్ ఫ్రీ నంబర్ 1972కు ఫోన్ చేయించింది. విషయం తెలుసుకున్న ఐజీ రవికృష్ణ గుంటూరులోని ఈగల్ విభాగ అధికారులు, సిబ్బందిని మంగళవారం ఆ బాలుడి ఇంటికి పంపించి కౌన్సెలింగ్ ఇప్పించారు. అతడిని ఆసుపత్రిలో చేర్పించి మానసిక వైద్యులకు చూపించారు. వారి సూచనలతో పునరావాస కేంద్రానికి పంపించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఈగల్ అధికారులు పర్యవేక్షిస్తూ అతని కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు.

దుర్భాషలాడిన మాజీ ఎంపీపీ భార్య

మనస్తాపంతో వృద్ధుడి ఆత్మహత్య

ముట్లూరు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: తనను ఓ మహిళ దుర్భాషలాడిందని మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఇది. వట్టిచెరుకూరు సీఐ రామనాయక్ తెలిపిన వివరాల మేరకు.. ముట్లూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకురాలు, మాజీ ఎంపీపీ గేరా సుబ్బారావు భార్య అంతోనమ్మ, ఓ గొడవ విషయంలో అదే ప్రాంతానికి చెందిన మేదర వెంకటేశ్వర్లు(65)ను దుర్భాషలాడింది. దీంతో మనస్తాపం చెందిన ఆ వృద్ధుడు.. ఈ నెల 29న గడ్డి నివారణ మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. స్థానికులు ఆయన్ను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

పెదకూరా: బ్రాయిలర్ ఫారం లైవ్ రూ.145, లైవ్ రిటైల్ రూ.172, చికెన్ విత్‌స్కిన్ - 249, చికెన్ స్కిన్‌లెస్ - 284.

కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం లైవ్ రూ.140, రిటైల్ రూ.167, విత్ స్కిన్ - 242, స్కిన్‌లెస్ - 276.

అమరావతి స్నేహ ఫార్మ్స్ & ఫుడ్స్ వెబ్‌సైట్ ఆధారంగా: బ్రాయిలర్ ఫారం లైవ్ రూ.152, 161, 172 విత్ స్కిన్ - 280 స్కిన్‌లెస్ - 300.

91.9FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్	ఉ. 7 - ఉ. 11
న్యూ వేవ్	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

FOOD & FUN

ADVT Special Feature

పట్టాభిపురం: నూతన సంవత్సర వేడుకల వేళ నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంలో విందులు, వినోదాలకు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు సిద్ధమయ్యాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ..కొంగొత్త ఆశలతో..ఉప్పొంగే ఉత్సాహంతో...నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఒక్కొక్కరూ ఒక్కొక్క ప్రత్యేకతతో ఏర్పాట్లు చేస్తున్నారు. విందుకు వచ్చిన వారికి వినోదాన్ని పంచేందుకు సిద్ధమవుతున్నారు. డీజే మ్యూజిక్‌తో బఫెట్ విందులో అన్నిరకాల రుచులను అందుబాటులో ఉంచనున్నారు.

తియ్యటి వేడుక

నూతన సంవత్సరం వేళ అందరికీ తీపిని పంచి శుభాకాంక్షలు తెలుపుకోవాలనుకున్న వారికి వివిధ రకాల మిఠాయిలను సిద్ధం చేస్తున్నారు. సంప్రదాయ బద్ధమైన తియ్యని మిఠాయిల నుంచి నేటి తరం యువత ఇష్టపడే నూతన రకం స్వీట్స్ వరకు అన్నింటినీ నగర వాసుల ముంగిటకు తెచ్చేస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా ఆహ్వానించాలనుకుని ప్రత్యేకంగా పార్టీలు చేసుకునే వారికి వెసులుబాటు

వినోదాలు...విందులు...హంగామాలకు సర్వం సిద్ధం

నూతన సంవత్సరం వేళ నోరూరించే రుచులు

కల్పిస్తున్నాయి. తక్కువ మంది సభ్యులు ఉన్న వారికి అందుకు తగినట్లు, ఎక్కువ మంది సభ్యులు ఉన్న వారికి అందుకు తగ్గట్లుగా సకల సరంజామాను హోటళ్లు, రెస్టారెంట్లు సమకూరుస్తున్నాయి. ఇప్పటికే ఆర్డర్లు కూడా తీసుకుంటున్నారు. ప్రజలను మరింతగా ఆకట్టుకునేలా కిట్టీ పార్టీలకు హోటళ్లలో వంటకాలతో సరిపెట్టకుండా ఇతర ప్రాంతాల నుంచి ప్రత్యేక వంటకాలను సైతం అందుబాటులో ఉంచుతున్నారు.

హోరెత్తించే మ్యూజిక్..

నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామంటే పిల్లలు, కుర్రకారు చేసే హంగామా అంతా ఇంతా కాదు. అర్ధరాత్రి దాటే వరకూ మేల్కొని ఉంటూ సమయం వచ్చినప్పుడు కేకు కోసుకుంటూ మిఠాయిలు తినిపించుకుంటారు. హోరెత్తించే మ్యూజిక్, అందుకు తగిన విధంగా నృత్యాలు, సరదాలు, సంతోషాలకు కొదవే ఉండదు. అందుకే హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు యువతను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తున్నారు.

నూతన వంటకాలు.. నోరూరించే రుచులు

నూతన సంవత్సరం రోజునే పుట్టిన రోజు, పెళ్లిరోజు జరుపుకునే వారి కోసం ప్రత్యేక ప్యాకేజీలతో హోటళ్లు స్వాగతం పలుకుతున్నాయి. సాదాసీదా రోజుల కంటే జనవరి ఒకటో తేదీ అంటే ప్రత్యేకం కదా...అందుకే ఆరోజు స్నేహితులు, సన్నిహితులతో సంతోషంగా గడిపేందుకు ప్రత్యేక గదులు, చిన్నపాటి బాంకెట్ హాల్స్‌తో హోటళ్లు నూతన శోభను సంతరించుకుంటున్నాయి. విభిన్న రకాల వంటకాలతో జిహ్వాచాపల్యాన్ని తీర్చేందుకు నగరంలోని రెస్టారెంట్లు సిద్ధమయ్యాయి. సామాన్య మధ్యతరగతి, ధనిక..ఇలా అన్ని వర్గాల వారికి నోరూరించే వంటకాలను అందుబాటు ధరల్లో అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ధమ్ బిర్యానీ, కుండ బిర్యానీ ఇలా ఎన్నో రకాల బిర్యానీతో పాటు ఎక్కువ వంటకాలు ఆర్డర్ చేసిన వారికి కొన్ని వంటకాలు ఉచితంగా అందిస్తున్నారు. మరి కొన్ని రెస్టారెంట్లు శీతలపానీయాలు ఉచితంగా ఇస్తున్నాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రెస్టారెంట్లు, హోటళ్లు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. విద్యుత్తు దీపాలతో చూడముచ్చటగా అలంకరిస్తున్నారు. నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు నూతన రుచులు, పసందైన వంటకాలను సిద్ధంగా ఉంచుతున్నారు. వివిధ ఫ్లేవర్లతో కూడిన కేకులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఫిబ్రవరి 5 ,6, 7 తేదీల్లో విజ్ఞాన్స మహోత్సవ్-2కే26

పొన్నూరు: చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో జాతీయస్థాయి మహోత్సవ్-2కే26 నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారం దర్శకుడు అనిల్ రావిపూడి, విజ్ఞాన్స్ ప్రతినిధులు గోడ పత్రిక ఆవిష్కరించారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. విజ్ఞాన్స్ వర్సిటీలో నిర్వహించిన మహోత్సవ్‌లో చలో తిరుపతి స్కిట్‌తో తన సినీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. ఈ మహోత్సవ్‌లో 80 రకాల పోటీలు నిర్వహిస్తారని.. పోటీల్లో గెలుపొందిన వారికి రూ. 15 లక్షలు విలువ చేసే బహుమతులు అందజేస్తారని వెల్లడించారు.

2026 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ నవీన స్వీట్స్ వారి మెగా ఆఫర్
1kg కేక్ కొనుగోలుపై 1 లీ॥ Thums Up ఫ్రీ
1/2 kg కేక్ కొనుగోలుపై 750m.l Thums Up ఫ్రీ
1kg ఆల్ వెరైటీ స్వీట్స్ కొనుగోలుపై 1 లీ॥ Thums Up ఫ్రీ
శ్రీ నవీన స్వీట్స్ & బేకరి 9247441731 9618335976
★ పట్టాభిపురం మెయిన్ రోడ్ ★ నగరాలు ★ నగరంపాలెం

కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
2026 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నూతన సంవత్సరం సందర్భంగా శుచి, శుభ్రతలకు పేరుగాంచిన సిటీ స్వీట్స్ నోరూరించే ఎన్నోరకాల స్వీట్స్‌తో కస్టమర్లకు స్వాగతం పలుకుతోంది.
మా వద్ద స్వీట్స్ & బేకరి ఐటమ్స్, పచ్చళ్ళు, కారప్పొడులు, ఫాస్ట్‌ఫుడ్ స్పెషల్ ఆఫర్లలలో లభించును
1 కే.జి కూల్ కేక్ రూ.299/- నుండి ప్రారంభం
సిటీ స్వీట్స్ వారి స్పెషల్ ధమాకా ఆఫర్స్
1kg కేక్ కొనుగోలుపై 1 లీ॥ థమ్సప్ ఫ్రీ
1/2 kg కేక్ కొనుగోలుపై 500 మి.లీ. కూల్‌డ్రింక్ ఫ్రీ
1kg ఆల్ వెరైటీ స్వీట్స్ కొనుగోలుపై 1 లీ॥ థమ్సప్ ఫ్రీ
సిటీ స్వీట్స్ & మోడరన్ ఫుడ్స్
పాత మార్కెట్ సెంటర్, కొరిటెపాడు, గుంటూరు. ఫోన్ : 9246481993, 9246451993
బ్రాంచ్ : రత్నగిరి నగర్, పలకలూరు రోడ్, గుంటూరు. ఫోన్ : 9948874477

2026 నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలతో...
క్యాటరింగ్ రంగంలో ఉత్తమం.. సర్వీసులో అత్యుత్తమం...
గత 27 సంవత్సరాలుగా దినదిన ప్రవర్ధమానంగా కస్టమర్ల మన్ననలు పొందుతున్న "మీ" (మా) సంస్థ
శ్రీ మౌర్య క్యాటరర్స్ (MOURYA)
బృందావన్ గార్డెన్స్, 4వ లైన్, గుంటూరు.
విందులకు, వినోదాలకు ఆధునిక హంగులతో ఏర్పాటు చేయబడిన
శ్రీ మౌర్య కన్వెన్షన్
జేకేసీ కాలేజి రోడ్, గుంటూరు.
ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, యావన్మందికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ప్రొ॥ పొనకల బాలసుబ్రహ్మణ్యం
సెల్: 99899 55535
Customer Satisfaction is Our Strength

గత 40 సం॥లుగా ఆదరించి అభిమానిస్తున్న ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
2026 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసిన రుచికరమైన స్వీట్స్ లభించును. అన్ని శుభకార్యాలకు ఆర్డర్లపై సప్లై చేయబడును.
శ్రీ మహాలక్ష్మీ స్వీట్స్
★ లాడ్జి సెంటర్, B.Ed. కాలేజీ ఎదురు, గుంటూరు. ✆ 99488 19097
★ బ్రాంచి : ముత్యాలరెడ్డి నగర్, 4వ లైను, గుంటూరు. ✆ 96869 56189
గమనిక : ఈ రెండు మినహా మాకు ఏ ఇతర బ్రాంచీలు లేవు

HAPPY NEW YEAR 2026
కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు యావన్మందికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
★ 49 Rooms ★ 3 Board Rooms
★ 3 Function Halls
★ Veg. & Non Veg Restaurants
★ Bar & Restaurants
★ Out Door Catering available
31-12-2025 & 01-01-2026 Take away 1000/- above 10% Discount
Sindoori Pure Veg. Family Restaurant Breakfast & Pure Vegetarian Cuisine
Society BAR & Multicuisine Restaurant
Multicuisine Family Restaurant Serving Veg. & Non- Veg. Food
Grand Summit Centrally Air Conditioned Conference hall with capacity upto 125 Pax
Sri KRISHNAVENI FUNCTION HALL & Parties upto 150 Pax
AMARAVATHI For Large Banquet Function and Parties upto 500 Pax
Hotel Sindoori
(A Unit of Krishnaveni Constructions Pvt. Ltd.)
4/7, Brodipet, GUNTUR. ✆ 0863-2245599, 9397119377

అతిథిగృహఫుడ్స్ వారి
మన ఊరు.. మన బ్రాండ్..
35th ANNIVERSARY
ATHITHI TASTE OF ANDHRA
వ వార్షికోత్సవం సందర్భంగా..
నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు..
స్వీట్స్, కార పిండివంటలు, వెజ్ పచ్చళ్ళు, కారంపొడులు, నాన్‌వెజ్ పచ్చళ్ళు, ఇన్‌స్టాంట్ రెడిమిక్స్ మొ॥
ALL PRODUCTS SCAN QR CODE
లక్ష్మీపురం, 3వ లైను, హరిహర పెట్రోల్ బంక్ దగ్గర, గుంటూరు.
Ph : 93969 71898, 98489 10000
Buy Online : athithigruhafoods.in

తెలుగును ప్రేమించండి అమ్మదయవుంటె అన్నీ వున్నట్లే స్త్రీలను గౌరవించండి
Happy New Year 2026
నాగసిరి టేస్టీ ఫుడ్ (వెజ్)
నాటుకోడి రాగి ముద్ద (గుంటూరు కారం)
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఆదరించండి... సహకరించండి..... బహుపసందైన రుచులకు ఆహ్వానం...
నాటుకోడి తినండి అంటు వ్యాధులను తరిమికొట్టండి.
ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్-2, ఆర్‌టిఒ ఆఫీస్ దగ్గర, గుంటూరు. ఫోన్ : 6300726891

హిమని®
★ ఘీ స్వీట్స్ ★ ఐస్‌క్రీమ్స్ ★ కూల్‌డ్రింక్స్
2026 మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
హిమని వారి నేతి మిఠాయిలు గిఫ్ట్ ప్యాకింగ్‌తో రూ. 140/- ల నుండి రూ. 560/- వరకు
1 కేజి కేకు కొనండి 1.25 లీ॥ కూల్ డ్రింక్ ఉచితం
1/2 కేజి కేకు కొనండి 750 మి॥లీ॥ కూల్ డ్రింక్ ఉచితం
బల్క్ ఆర్డర్లకై సంప్రదించండి : 9441121025, 0863-2221770
మెయిన్ బ్రాంచి
మెయిన్ రోడ్, మంగా డీలక్స్ దగ్గర, జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. ఫోన్ : 9441121025
బ్రాంచి
మెయిన్ రోడ్, హిందూ కాలేజి హైస్కూల్ కాంప్లెక్స్, మార్కెట్ సెంటర్, గుంటూరు. ఫోన్ : 0863-2221770

2026 మా కస్టమర్లు, మిత్రులు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
సిరి ... ఓ తియ్యటి ప్రపంచం
★ స్వీట్స్ ★ హాట్స్ ★ హోమ్ ఫుడ్స్ ★ పచ్చళ్ళు కారప్పొడులు
మా కస్టమర్లకు సిరి సంపదలు, ఆరోగ్యం, విజయము మరియు శుభం చేకూరాలని కోరుకుంటూ...
మా నూతన బ్రాంచి
జెకెసి కాలేజి క్యాంపస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, గుంటూరు. ఫోన్ : 9394839479
బ్రాంచి
సిరి బిల్డింగ్స్, లైబ్రరీ దగ్గర, హనుమయ్య నగర్ రోడ్, కొరిటెపాడు, గుంటూరు-6. ఫోన్ : 8374825444
మెయిన్ బ్రాంచి
ఎన్.టి.ఆర్. స్టేడియం కాంప్లెక్స్, షాపు నెం.13, బృందావన్ గార్డెన్స్ గుంటూరు-7. ఫోన్ : 8374815999
సెల్ : 9347166699 Email: siriasweetworld9@gmail.com

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026 DASPALLA GROUP
గత 52 సంవత్సరాలుగా శ్రీ మండవ రాఘవేంద్రరావు గారి సారథ్యంలో విజయవంతంగా ప్రజల మన్ననలు, ఆదరాభిమానాలతో, నాణ్యత, సేవ మా ప్రధాన లక్ష్యంగా నడుపబడుతున్న మీ హోటల్ గీతా రీజెన్సీ/గీతా కేఫ్ తరపున అందరికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
Nagarjuna Veg. Restaurant
Dharani Non-Vegetarian with Multi cuisine Restaurant
Bhavana For Technician Sales in Meeting Hall
Samskruthi Marriage & Function Hall
గీతా కేఫ్/ HOTEL Geetha REGENCY
a place with unique features....
4/1, అరండల్‌పేట, గుంటూరు-2. ఫోన్ : 2219101 (8 లైన్లు) సెల్ : 98663 19730
Website:www.daspallahotels.com, E-Mail: geetharegency@rediffmail.com

(c) eenadu

తెనాలి
•తెనాలి •పొన్నూరు

ఫైన్ ఆర్ట్స్ విభాగాన్ని సందర్శించిన ఏయూ ప్రిన్సిపల్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగాన్ని ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జాలాది రవి మంగళవారం సందర్శించారు. విభాగంలోని విద్యార్థులు గీసిన చిత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఏయూ, ఏఎన్‌యూ కలిసి పనిచేస్తే అద్భుత ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు డాక్టర్ దేవకాంత్, డాక్టర్ జాన్ రత్నబాబు, డాక్టర్ కొండలరావు, హిందీ విభాగాధిపతి డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రవిని సత్కరిస్తున్న అధ్యాపకులు

అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం

ఎన్‌యూ: అమెరికాకు చెందిన మాగ్నస్ గ్రూప్ సంస్థ వచ్చే ఏడాది మార్చిలో సింగపూర్‌లో నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాధిపతి ఆచార్య మల్లికార్జునకు ఆహ్వానం పంపింది. '10వ గ్లోబల్ కాంగ్రెస్ ఆన్ ప్లాంట్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ' పేరుతో మార్చి 26 నుంచి 28 వరకు సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో ఆచార్య మల్లికార్జున ప్రసంగించనున్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం:	2800
అత్యల్పం:	1200
సగటు:	1700

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

★ తెనాలి పట్టణ గాంధీనగర్‌లో మురుగు కాలువలు పూడిపోయాయని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించి.. మురుగు పారుదలకు చర్యలు తీసుకున్నారు. ★ తెనాలి ఈటీ కాలనీలో వీధి దీపాలు వెలుగుతూ ఆరుతూ ఉన్నాయనే ఫిర్యాదు మేరకు మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది సాంకేతిక సమస్యను సరిచేశారు.

★ తెనాలి చెంచుపేట ఈద్గా రోడ్డు చివర మురుగు కాలువల్లో పారుదల లేదని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించి.. సమస్య పరిష్కరించారు.

★ తెనాలి పట్టణ యడ్లలింగయ్య కాలనీలో తరుచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందనే ఫిర్యాదు మేరకు విద్యుత్తు విభాగ అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పొన్నూరు 7వ వార్డులో రహదారి పగుళ్లిచ్చింది. మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. - అనీల్‌బాబు, 7వ వార్డు ✔ రహదారికి మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు

? పొన్నూరు 2వ వార్డు శివారులో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. - ఎస్ రాఘవరావు, 2వ వార్డు ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి

★ పట్టణ పరిధి సాంబశివనగర్‌లోని మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో శుభ్రం చేయించారు. ★ 12వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

చిక్కితే తుక్కే..!

పోలీస్‌స్టేషన్లలో సీజ్ చేసిన వాహనాల రక్షణ ప్రశ్నార్థకం

న్యూస్‌టుడే, తెనాలి టౌన్

వివిధ సందర్భాల్లో పోలీసులు వాహనాలను సీజ్ చేస్తూ ఉంటారు. పలు కేసులు, ప్రమాదాలు, చోరీకి గురై తిరిగి దొరికిన వాహనాలు వీటిల్లో ఉంటాయి. వాహనదారుల్లో కొంత మందికి కేసులతో నేరుగా సంబంధం ఉంటుంది. మరి కొంతమంది వాహనదారులకు ఎలాంటి ప్రమేయం ఉండదు.. కానీ నిందితుడి వద్ద వాహనం ఉండడం వంటి అంశాలతో సీజ్ అవుతుంది. మొత్తం మీద కారణం ఏదైనా బండి పోలీస్ స్టేషన్‌కు చేరితే అది తుక్కుగా మారడం ఖాయం అన్న పరిస్థితులు తెనాలి సబ్ డివిజన్‌లో కొనసాగుతున్నాయి.

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

దాదాపుగా ఏ స్టేషన్‌లోనూ వాహనాలకు నిలువ నీడ లేదు. ఆవరణలో గుట్టలుగా పడి ఉండి.. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కేవలం నెలల వ్యవధిలోనే ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. కొన్ని వాహనాల విడి భాగాలు అదృశ్యం అయిన తీరు.. పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పకనే చెబుతోంది. కేవలం ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు, కార్లు వంటివి కూడా ఇదే తీరులో నష్టపోతున్నాయి. ఆయా సందర్భాల్లో న్యాయస్థానాల నుంచి అనుమతి తీసుకుని తిరిగే ఇచ్చే నిబంధనలు ఉన్నా.. వాటి అమలు సరైన విధంగా లేదు. పోలీస్ స్టేషన్ల ఆవరణల్లో లేదా గుర్తించిన మరో ప్రాంతంలో సీజ్ చేసిన వాహనాల రక్షణకు షెడ్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన సంవత్సరాలుగా మాటల్లోనే వినిపిస్తుంది తప్ప అమలు కావడం లేదు. అన్ని పోలీస్ స్టేషన్ల వద్ద కళ్ల ముందు కనిపిస్తున్న సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఇలా..

అభివృద్ధి.. సంక్షేమం.. శాంతి భద్రతలకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. మంగళవారం పొన్నూరు తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలు లోపే రైతుల ఖాతాలో నగదు జమ చేసిందని వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో దేవాలయాలను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో పొన్నూరు మెప్మాలో బినామీ పేర్లతో రూ.6 కోట్లకు పైగా రుణాలు స్వాహా చేశారని, రుణాలు చెల్లించాలని గడువు ఇచ్చామని, చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఏడాదిలో 635 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.6.50 కోట్లు అందజేశామని చెప్పారు. వివిధ ప్రమాదాల్లో మరణించిన 14 కుటుంబాలకు రూ.32 లక్షలు అందించి వారి కుటుంబాలకు అండగా నిలిచామని తెలిపారు. పొన్నూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి రూ.6.10 కోట్లు నిధులు మంజూరు చేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 1176 మందికి నూతన రేషన్ కార్డులు అందించామన్నారు. పొన్నూరులో ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

వీవీఐటీయూలో 'శక్తి పరిరక్షణ వాతావరణ మార్పు'పై సదస్సు

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: నంబూరులోని వీవీఐటీయూకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం 'శక్తి పరిరక్షణ వాతావరణ మార్పు'పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు వర్సిటీ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ చెప్పారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ 'అనేరా ఈ-మొబిలిటీ' వ్యవస్థాపకుడు డాక్టర్ వెంకటరమణ, సీబిఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ ఏపీ చాప్టర్ చైర్ ఉమెన్ చాందిని హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రికల్ వాహనాలను పెంచాలన్నారు. బ్యాటరీ మేనేజ్‌మెంట్ వ్యవస్థతో దాని కాలపరిమితిని పెంచి, శక్తి వినియోగాన్ని మెరుగుపరిచే అవకాశం ఉందన్నారు. బొగ్గు, చమురు, సహజవాయువును మండించడం ద్వారా గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయని చెప్పారు. రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, ఐఈఐ సభ్యుడు సి.శ్రీరామ్, డైరెక్టర్ డాక్టర్ రావెల నవీన్, డాక్టర్ ఏపీ నరేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

వక్తలను సత్కరిస్తున్న మల్లికార్జునరెడ్డి, శ్రీరామ్, నవీన్ తదితరులు

విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఏజీపీ వట్టికూటి లీలాప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణ పరిధి జీబీసీ రహదారిలోని వివేక కిడ్స్ వరల్డ్, వివేక స్కూల్ నిర్వహించిన ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అనేక అంశాలపై ఇష్టం చూపుతారని, వాటిని గమనించి అందుకు అనుగుణంగా బాటలు వేస్తే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని అభిప్రాయపడ్డారు. స్కూల్ డైరెక్టర్ సుకుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ఏజీపీ వట్టికూటి లీలాప్రసాద్

ఏఎన్‌యూలో ప్రాంగణ ఎంపికలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. జెస్ విడ్ క్రియో టెక్నాలజీస్ సంస్థ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ ఇంటర్వ్యూలో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన వారికి జనవరి 26 నుంచి మే 2 వరకు ఇంటర్న్‌షిప్ ఇస్తారని వర్సిటీ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ తౌసిఫ్ అహ్మద్ చెప్పారు. ఇంటర్న్‌షిప్ పూర్తయిన తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగం ఇస్తారని తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు, సహాయ ప్రిన్సిపల్ డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఇంటర్వ్యూ చేస్తున్న ప్రతినిధులు

సమాజ ప్రగతిలో గ్రామీణాభివృద్ధి కీలకం

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఆనందకుమార్, అధికారులు, అతిథులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సమాజ ప్రగతిలో గ్రామీణాభివృద్ధి కీలకమని.. స్వచ్ఛ భారత్ మిషన్ ఈ విషయంలో పెను మార్పులు తీసుకు వచ్చిందని గుంటూరు సీజీఎస్టీ ఆడిట్ కమిషనరేట్, కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ ఆనందకుమార్ పేర్కొన్నారు. గుంటూరు జీఎస్టీ ఆడిట్ సర్కిల్ ఆధ్వర్యంలో తెనాలి మండలం మల్లెపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పాత, కొత్త శ్మశానాల అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తమ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ సర్పంచి భారతీదేవి, అసిస్టెంట్ కమిషనర్ సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు అధికారులు, అతిథులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు మురుగునీటి శుద్ధి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలోని కంపోస్టు యార్డు, మురుగునీటి శుద్ధి ప్లాంటు నిర్వహణ పనులు మెరుగుపరచాలని సబ్ కలెక్టర్ సంజనాసింహ సూచించారు. ఆమె మంగళవారం వాటిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంటు ఉద్యోగులు పట్టణ మురుగునీటిని శుద్ధి చేసే ప్రక్రియలోని వివిధ దశలను చూపించగా.. లక్ష్యం మేరకు మురుగునీటిని శుద్ధి చేయాలని ఆమె పేర్కొన్నారు. వివిధ రకాల ఎరువుల తయారీ, మున్సిపల్ వ్యర్థాల బయో మైనింగ్ పనులు ఎంత మేరకు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. తొలుత బయో మైనింగ్ పనుల టెండర్ పిలిచేందుకని లెక్కించిన వ్యర్థాల టన్నులకు, కొంత మేరకు చేసిన తర్వాత మిగిలిన వ్యర్థాలకు మధ్య పొంతన లేదని కమిషనర్ రామ అప్పలనాయుడు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

పెదకాకాని, న్యూస్‌టుడే: నంబూరులోని మూడు ఎరువుల దుకాణాల్లో మంగళవారం గుంటూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎన్.మోహనరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'మన గ్రోమోర్ సెంటర్' దుకాణంలో సరైన అనుమతి పత్రాలు లేని 96 ఎరువుల బస్తాల (రూ.76,032) అమ్మకాలు నిలిపివేసినట్లు చెప్పారు. ఈ రబీ సీజన్‌కు సంబంధించి సరిపడా ఎరువుల నిల్వలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని, రైతులు ఆందోళన చెంది అధిక ధరకు కొనుగోలు చేయొద్దని సూచించారు. ఏవో రమణకుమార్, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

బస్తా తూకాన్ని పరిశీలిస్తున్న మోహనరావు, రమణకుమార్

ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని న్యాయ కళాశాలలో ఈ ఏడాది అక్టోబరులో నిర్వహించిన ఎల్ఎల్ఎం నాలుగో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ మంగళవారం విడుదల చేశారు. 111 మంది పరీక్ష రాయగా 78 మంది ఉత్తీర్ణులయ్యారు. మరోవైపు ఎంబీఏ రెండో సెమిస్టర్, ఎంబీఏ ఐబీ రెండో సెమిస్టర్, ఎల్ఎల్‌బీ నాలుగో సెమిస్టర్, ఎనిమిదో సెమిస్టర్, ఎమ్మెస్సీ ఫుడ్, న్యూట్రిషన్, బయో కెమిస్ట్రీ రీవాల్యుయేషన్ ఫలితాలను సీఈ మంగళవారం విడుదల చేశారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించనున్న సీఐటీయూ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి దండ లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులకు పోటీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ గంగానమ్మపేటలోని నారాయణ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం మాస్టర్ ఓరియేటర్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీనారాయణ, జయంతిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. శివనాగరాజు, వెంకటేశ్వరరావు, శ్రీని, బేబిరాణి, శిరీష, నాగలక్ష్మి, శ్రీనివాసరావు, సత్యప్రసాద్, భాగ్యరాణి, భార్గవీదేవి, సాదిక్ అహ్మద్ తదితరులు పర్యవేక్షించారు.

10 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం చేబ్రోలులోని పలు దుకాణాల్లో తనిఖీ నిర్వహించినట్లు ఏవో ప్రియదర్శిని తెలిపారు. ఈ సందర్భంగా రెండు ఎరువుల దుకాణాల్లో సరైన పత్రాలు లేకుండా విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. రూ.1,71,030 విలువ చేసే 10 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేశామన్నారు. అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు చేస్తే రైతులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో ప్రియదర్శిని

చలో విశాఖను జయప్రదం చేయండి

చేబ్రోలు, న్యూస్‌టుడే: జనవరి 4న జరిగే చలో విశాఖకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం తెనాలిలో ప్రారంభమైన జాత కొల్లిపర, దుగ్గిరాల మీదుగా చేబ్రోలుకు చేరుకుంది. ఈ సందర్భంగా వడ్లమూడిలోని కేంద్ర గిడ్డంగులు, చేబ్రోలు బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయడానికి డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరిగే మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఓటమి విజయానికి తొలిమెట్టు

విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న అర్బన్ సీఐ వీరనాయక్

పొన్నూరు, న్యూస్‌టుడే: ఓటమి విజయానికి తొలి మెట్టు లాంటిందని పొన్నూరు అర్బన్ సీఐ వీరనాయక్ పేర్కొన్నారు. మంగళవారం పాత పొన్నూరులో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఆయన నగదు, బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. నేటి యువత తప్పనిసరిగా క్రీడల్లో భాగస్వాములు కావాలని కోరారు. మొదటి స్థానంలో చెన్నై, రెండో స్థానంలో ఏటికొప్పాక విజేతలుగా నిలిచాయని నిర్వాహకులు వెల్లడించారు.

నేత్రపర్వం.. ముక్కోటి వైభవం..

తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని పలు ఆలయాల వద్ద మంగళవారం నిర్వహించిన ముక్కోటి వైభవం నేత్రపర్వంగా సాగింది. ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీపద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయానికి 40 వేల మంది భక్తులు వచ్చారు

- న్యూస్‌టుడే బృందం


స్వర్ణ వేంకటేశ్వర స్వామి

రంగనాయక స్వామి సేవలో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

నంబూరు దశావతార వేంకటేశ్వరస్వామి..

జనంతో రద్దీగా వైకుంఠుని ఆలయ ప్రాంగణం..

దర్శనం కోసం క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు...

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రభుత్వరంగ బ్యాంకుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వారంలో ఐదు రోజుల పనిదినాలు కల్పించాలని, ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెనాలి ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిరసన తెలిపారు, ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, విజయకుమార్, శివన్నారాయణ తదితరులు పర్యవేక్షించారు. సమస్యల పరిష్కారానికి జనవరి మూడో వారంలో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ప్రయాణికుల్లా ఎక్కుతారు.. దొరికిందంతా దోచేస్తారు

❖ అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ ❖ రూ.75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బస్సులు, ఆటోల్లో ప్రయాణిస్తూ ప్రయాణికుల సంచుల్లో ఉన్న బంగారు నగలు దొంగిలించే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. ముద్దనూరు-కడప ప్రధాన రహదారి మధ్యలో వలసపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. దొంగల ముఠా వివరాలను మంగళవారం తన కార్యాలయంలో ఎస్పీ వెల్లడించారు. ఇటీవల ఎర్రగుంట్లలో ఓ చోరీ కేసు నమోదైందన్నారు. దాని ఆధారంగా జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పోలీసు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారన్నారు. గాలింపు చర్యల్లో భాగంగా తొమ్మిది మంది అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగదు, ఒకటిన్నర కిలో వెండి, రూ.61 వేలు నగదు, ఒక కారు, రెండు చరవాణులు జప్తు చేశారు. ఈ ముఠాపై కడప జిల్లాలో 23 కేసులు నమోదయ్యాయి. ఈ ముఠాలో పదుల సంఖ్యలో కేసులు నమోదైన ముగ్గురిపై మొదటిసారిగా జిల్లా పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నారు. అరెస్టైన వారిలో తూర్పుగోదావరి జిల్లా గోకవరం, టి.నగర్‌కు చెందిన పోసమ్మ, పోతురాజు, అంబటి లక్ష్మీ అలియాస్ పిచ్చిలక్ష్మీ, పులివెందులకు చెందిన అరుణ, చేబ్రోలు మండలం వడ్లమూడికి చెందిన పాల శ్రీకాంత్, పాలసుమతి, పాలవంశీ, పాల ప్రేమ్‌కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరానికి చెందిన నాగళ్ల శివకుమార్‌లు ఉన్నారు. అరెస్టైన వారిలో పోషమ్మపై 15 కేసులు, ఆమె భర్త పోతురాజుపై 42, అంబటి సీత అలియాస్ పిచ్చి లక్ష్మీపై 10 కేసులు, కావేటి అరుణ, పాల శ్రీకాంత్‌పై ఒక్కో కేసు చొప్పు నమోదయ్యాయని చెప్పారు. ముఠాలో మొదటి సారిగా జిల్లా పోలీసులు పోషమ్మ, ఆమె భర్త పోతురాజు, వీరి అనుచరురాలు అంబటి సీత అలియాస్ పిచ్చి లక్ష్మీలపై పీడీ యాక్టు నమోదు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ విశ్వనాథ్‌రెడ్డి ఎస్సై నాగమురళి, ఏఎస్సై రాజారెడ్డి, సిబ్బంది అల్ఫ్రెడ్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్, వీర పోతులూరయ్య, మునీంద్ర, రామచంద్ర, చంద్ర, జయంతి, వల్లీ, ఉన్నారు.

లోపాలను గుర్తించేందుకే ప్రజావేదిక

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో లోపాలు గుర్తించడానికే బహిరంగ ప్రజావేదిక ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. తెనాలి మండలంలోని 18 గ్రామాల్లో గతేడాది కాలంగా జరిగిన పనులకు సంబంధించి క్షేత్ర పరిశీలన అనంతరం తుది నివేదిక రూపకల్పనలో భాగంగా తెనాలి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ప్రజావేదిక నిర్వహించారు. పలు గ్రామాల ప్రతినిధులు తెలిపిన అంశాలను నమోదు చేసుకున్నారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

విచారణాధికారిగా ఎస్ఈ భాస్కర్ నియామకం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి పురపాలక టీపీవో కె.వెంకటేశ్వరరావు, ఏఈ కె.నాగభూషణం సంయుక్తంగా నిర్వహించిన పనుల వల్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు అందిన ఫిర్యాదు మేరకు.. విజిలెన్స్ అధికారులు విచారించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీనిపై పి.వి.కె.భాస్కర్ ఎస్ఈ, సీఆర్డీఏను విచారణాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఘనంగా ఎన్ఎస్ఎస్ పురస్కారాల ప్రదానం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలంలో జాతీయ సేవా పథకం ఉత్తమ వాలంటీర్ల పురస్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి ఆచార్య సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్‌లో చేరితే క్రమశిక్షణ గల జీవితం అలవాటు అవుతోందని, విద్యతో పాటు సామాజిక బాధ్యతలను నేర్పిస్తోందని చెప్పారు. ఆచార్య సుధాకర్ మాట్లాడుతూ.. యువత సేవాభావంతో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. రెక్టార్ శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ఓఎస్డీ ఆచార్య రవికుమార్, ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య, ఆచార్య సురేష్‌కుమార్, పాల్‌కుమార్, లింగరాజు, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త ఆచార్య తేజోమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకుంటున్న ఐశ్వర్య

అవార్డు గ్రహీతలు వీరే.. ఉత్తమ ఎన్ఎస్ఎస్ అధికారులుగా గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల అధ్యాపకులు డాక్టర్ ధాత్రికుమారి, చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల నుంచి డాక్టర్ సుబ్బారావు, రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి డాక్టర్ ఎం దాసు, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల నుంచి అంకపనాయుడు, మంగళగిరి వీజే డిగ్రీ కళాశాల అధ్యాపకులు శంకరయ్య, చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసులు అవార్డులు అందుకున్నారు. ☆ ఉత్తమ వాలంటీర్లుగా గుంటూరు టీజేపీఎస్ కళాశాల విద్యార్థినులు ఐశ్వర్య, షరీన్, మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు సంజన, కార్తికేయ శ్రీరామ్, ఏఎన్‌యూ ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థి తిరుపతి కల్యాణ్, ఏఎన్‌యూ ఫార్మసీ కళాశాల విద్యార్థి మస్తాన్ వలి అవార్డులు అందుకున్నారు.

ఆదాయ పన్నులశాఖ విశ్రాంత అధికారి రామ్మోహన్‌రావు మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత అధికారి కాకుమాను రామ్మోహన్‌రావు (77) తెనాలి ఐతానగర్‌లోని స్వగృహంలో మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన గతంలో ఉత్తమ పని తీరుకు పలు పురస్కారాలు అందుకున్నారు. మాజీ సీవీసీ కె.వి.చౌదరికి వ్యక్తిగత సహాయకులుగా కొంత కాలం సేవలు అందించారు. పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు.

చికిత్స పొందుతూ యువకుడు..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం ఖాజీపేటకు చెందిన నాగం పవన్ (24) ఈ నెల 24న పొలానికి వెళ్తూ పట్టాలు దాటుతున్న క్రమంలో రైలు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారని రైల్వే పోలీసులు మంగళవారం తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్లు జైలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధించిన కేసులో నిందితుడైన వినయ్‌కు రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తెనాలి పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించినట్లు త్రీ టౌన్ పోలీసులు మంగళవారం తెలిపారు. 2022లో ఈ కేసు నమోదైందని చెప్పారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

చిరు వ్యాపారులకు చేయూత

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు మండలం మాజీ తెదేపా అధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ ఆర్థిక సహకారంతో దొండపాడు, వెలగపూడి, మందడం, తుళ్లూరు గ్రామాలకు చెందిన 17 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన చిరు వ్యాపారులకు మంగళవారం గ్రామంలో 15 తోపుడు బండ్లు, 2 టిఫిన్ బండ్లు పంపిణీ చేశారు. విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు. తెదేపా నాయకులు జమ్ముల అనిల్ కుమార్, కొల్లి నరేంద్ర, నల్లూరి మధు, గద్దె వెంకటేశ్వరరావు, త్రిపురనేని సుబ్బారావు, ఇడుపులపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తోపుడు, టిఫిన్ బండ్లు పంపిణీ చేస్తున్న కిరణ్ కుమార్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: ★ మంగళగిరి మండలం నీరుకొండలో మురుగు కాలువలపై పిచ్చి పెరిగాయని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి సత్యసాయి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి కాలువల వెంబడి గడ్డిమందు పిచికారీ చేయించారు.
★ మంగళగిరి మండలం కురగల్లు గ్రామ ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకల వల్ల దుమ్ము, ధూళి వచ్చి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి శేఖర్ స్పందించి.. ప్రధాన రహదారి వెంబడి నీటిని చల్లించారు. **-మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే**

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ దుకాణాల్లో రికార్డులు సరిగా లేకుండా నిల్వ ఉన్న రూ.95,940 విలువగల 16.2 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపేసినట్లు ఏవో అజయ్ బాబు తెలిపారు. మంగళవారం వివిధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించామన్నారు. అమ్మకాల్లో అవకతవకలు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

'కిల్కారి' సేవలపై అవగాహన

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కాజ గ్రామ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతల సంక్షేమం కోసం కిల్కారి కాల్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు పేర్కొన్నారు. మాతా శిశు మరణాలను కట్టడి చేయడమే దీని లక్ష్యమన్నారు. గర్భిణులు, బాలింతలు 14423 లేదా 18005321255 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి తగు సూచనలు పొందవచ్చన్నారు. ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్త ఇందిర పాల్గొన్నారు.

సేవలు వివరిస్తున్న రాజు

మంచులో వణుకుతూ.. ఎండలో మాడుతూ..

బస్‌షెల్టర్‌లు లేక జనం తిప్పలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి గ్రామీణం పరిధిలో పలు కూడళ్ల వద్ద బస్ షెల్టర్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మకూరు జంక్షన్ వద్ద నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు, ప్రయాణికులు బస్సులు ఎక్కుతుంటారు. షెల్టర్ లేకపోవడంతో గంటల కొద్దీ ఎండలో, తెల్లవారుజామున అయితే మంచులో ఎదురుచూడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు, విజయవాడలకు వెళ్లేవారికి ఇది కీలక ప్రాంతం. ఇక్కడ జనం రద్దీ ఉండడంతో ప్రైవేటు వాహనాలు చేరుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ★ చినకాకాని గ్రామ పరిధిలో ఎన్ఆర్ఐ ఆసుపత్రికి రాకపోకలు సాగించే ప్రజలు కూడా బస్‌షెల్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రోగులు, వారి కోసం సహాయకులు ఇలా నిత్యం వేల సంఖ్యలో జనం ఇక్కడికి వస్తుంటారు. రోడ్డు పక్కన నిలబడుతుంటే చిరువ్యాపారులు ఊరుకోవడం లేదని పలువురు వాపోయారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన వేగ నిరోధకాలు ఇప్పుడు లేవు. దీనికి తోడు తోపుడు బళ్లు రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేస్తుండడంతో ప్రయాణికులు వేచి ఉండేందుకు తిప్పలు తప్పడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఉదయం నుంచి ఉద్యోగాలు, పనులు చేసి సాయంత్రం బస్సుల కోసం నిలబడలేకపోతున్నామని, సంబంధిత అధికారులు స్పందించి షెల్టర్లు ఏర్పాటు చేయాలని కార్మికులు, ఉద్యోగులు కోరుతున్నారు. ఆత్మకూరు, ఎన్ఆర్ఐ, పట్టణ పరిధిలోని రత్నాల చెరువు, పెదవడ్లపూడి ప్రాంతాలలో వీటిని అందుబాటులోకి తీసుకొస్తే ఉపశమనంగా ఉంటుందని వారు చెబుతున్నారు.

ఆత్మకూరు కూడలి వద్ద ఇలా..

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

నగదు బహుమతి అందజేస్తున్న తెదేపా నాయకులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 పోటీలు నగరంలోని నారా లోకేశ్ ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో మంగళవారం ఉత్సాహంగా సాగాయి. యూసీ లెవెన్, అంబేడ్కర్ ఫాలోయర్స్, కెప్టెన్ క్లబ్, ఎల్లో వారియర్స్, వింగ్స్ లెవెన్ జట్లు విజయం సాధించినట్టు తెలిపారు. ప్రతి మ్యాచ్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ రూ.3000 నగదు బహుమతిగా అందజేశారు.

బాధితులకు అండగా ఉంటాం

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: గొల్లపాలెంలో క్వారీ పేలుళ్ల ఘటనలో బాధితులను జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు మంగళవారం పరామర్శించారు. పేలుళ్ల ధాటికి ప్రజలు ప్రాణభయంతో బతుకుతున్నారని, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. క్వారీలు మూసివేసే వరకు, బాధితులకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తడవర్తి కేశవరావు, జిల్లా కార్యదర్శి బంధనాధం జ్యోతి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి

గుంటూరు గ్రామీణం: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బేస్‌బాల్ జట్టులో స్థానం పొందిన విద్యార్థులు జనవరి 2 నుంచి 6 వరకు పుణెలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఏఎన్‌యూ బేస్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ఐదుగురు యూనివర్సిటీ బేస్‌బాల్ జట్టుకు ఎంపికవటం గర్వకారణమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.


విద్యార్థులతో ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు

దాతల దాతృత్వం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనంతోపాటు శంఖు తీర్థం తీసుకునేందుకు వచ్చిన వేలాది మంది భక్తులకు మంగళగిరి నియోజకవర్గ తెదేపా ఆధ్వర్యంలో 5 క్వింటాళ్ల పులిహోర, 100 కిలోల గుగ్గిళ్లు ప్రసాదంగా సుమారు 10 వేల మందికి పంపిణీ చేశారు. పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్, పట్టణ కార్యదర్శి షేక్ రియాజ్, నాయకులు చావలి ఉల్లయ్య, నల్లగొర్ల బాబు, గోవాడ రవి, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ★ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు పందేటి సాంబశివరావు నేతృత్వంలో దాదాపుగా 20 వేల మంది భక్తులకు పులిహోరా, చక్కెర పొంగలి, రవ్వకేసరి, తాగునీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. ★ న్యాయవాది అంజా శివరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో బ్రహ్మాజీ, భార్గవ్, పోతినేని మోహనరావు ఫ్రెండ్ సర్కిల్స్, వాసు స్టూడియో, ప్రణవి ఆర్థోసెంటర్ సంయుక్తంగా పులిహోర, రవ్వకేశరి, పొంగలి ప్రసాదంగా అందజేశారు. ★ క్యూలైన్లోని భక్తుల సౌకర్యార్థం చిన్నపిల్లలకు, వృద్ధులకు విజయవాడ సుప్రీం లైన్స్‌క్లబ్, హెల్పింగ్‌హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ వేడి పాలు పంపిణీ చేసింది. మంగళగిరి వికాస తరంగిణి కార్యదర్శి డోగిపర్తి శ్రీనివాసరావు, జవంగుల వెంకటనారాయణరావు, కిషోర్ సంయుక్తంగా ప్రసాదాలు సమకూర్చారు.

ఆలయం వద్ద నారా లోకేశ్ సహకారంతో ప్రసాదాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

జనవరి 2 నుంచి భూముల రీ సర్వే

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి నుంచి చిలువూరు, పెనుమూలి, గొడవర్రులలో సమగ్ర భూ సర్వే జరుగుతుందని తహసీల్దార్ సునీత తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం చిలువూరులో గ్రామసభ నిర్వహించారు. చిలువూరులో 4408 ఎకరాలు, పెనుమూలిలో 3484 ఎకరాలు, గొడవర్రులో 1589 ఎకరాలు రీ సర్వే చేస్తున్నట్లు ప్రకటించారు. చిలువూరులో ఎంపీపీ షేక్ జబీన్‌తో కలిసి గ్రామ ప్రదర్శన నిర్వహించారు. సర్పంచి చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ సభ్యురాలు మరియమ్మ జమ్మి, కార్యదర్శి శరత్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఇప్పటంలో ఈ నెల 24వ తేదీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వచ్చిన సందర్భంలో తన కుటుంబానికి చెందిన సమస్యను తెలిపేందుకు, వైద్య ఖర్చులు అందించాలని కోరేందుకు కందుమేని లావణ్య అనే బాలిక ప్రయత్నించింది. సాధ్యం కాకపోవడంతో ఆ బాలిక సమస్య 'ఈనాడు ఈటీవీ' దృష్టికి తీసుకొచ్చింది. ఈ నెల 25వ తేదీ 'ఈనాడు'లో ఆ సమస్య ప్రచురితం కావడంతో స్పందించిన గ్రామానికి చెందిన జనసేన సెంట్రల్ ఆంధ్రాజోన్ సభ్యుడు తిరుమలశెట్టి నరసింహారావు మంగళవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులోనూ అండగా నిలుస్తామని తెలిపారు.

మంగళగిరిలో కూచిపూడి నృత్యం చేసిన చిన్నారులు

మంగళగిరిలో శంఖు తీర్థం తీసుకుంటున్న భక్తులు

సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో

హరేకృష్ణ గోకుల క్షేత్రంలో..


దుగ్గిరాల చెన్నకేశవస్వామి ఆలయంలో..

వింజనంపాడులో..

శ్రీహరి సన్నిధి.. భక్తులకు పెన్నిధి

న్యూస్‌టుడే బృందం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళగిరి, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల వ్యాప్తంగా వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి ఉత్తర ద్వారం గుండా దర్శించుకుని భక్తులు పులకించారు. సీతానగరంలోని చిన్నజీయర్‌స్వామి నేతృత్వంలోని కొండపై కొలువైన విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో సీతారాములు, వేంకటేశ్వరుడు, గోదారంగనాథ స్వాములు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. జీయర్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, వేదపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదనాచార్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. మంగళగిరిలో భక్తులకు ఎస్పీవీ సహకారంతో తీర్థం బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు, చిన్నారి దివ్యశ్రీ చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. డీఎస్పీ మురళీకృష్ణ నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్ స్వామివారిని దర్శించుకుని శంకు తీర్థం తీసుకున్నారు.

వట్టిచెరుకూరులో సీతారామస్వామి

ఫిరంగిపురంలో వేణుగోపాలుడికి పూజలు

సీతానగరంలోని కోదండ రామస్వామి ఆలయంలో..

మంగళగిరి నృసింహుని ఆలయానికి పాలక వర్గం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో పానకాల శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి పాలకవర్గ సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు దేవాదాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మల్లాది వేదావతి, బల్లా ఉమామహేశ్వరరావు, భీమవరపు శేషరెడ్డి, మాజేటి కృష్ణకుమారి, మేకల మోహన్‌రావు, పేరం లీలావతి, కొక్కెరపాటి పూర్ణచంద్రరావు, గుర్రపుశాల శ్రీలక్ష్మీ, సీహెచ్ వీరవెంకట సత్యనారాయణ, దామర్ల నాగలక్ష్మీ, తులిమిల్లి రామకృష్ణ, రుద్రు త్రిశూల నియమితులయ్యారు.

జూదరుల అరెస్టు

తాడేపల్లి, మంగళగిరి: నీరుకొండలో మంగళవారం సాయంత్రం ఐదుగురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.70వేలు నగదు, అయిదు ద్విచక్ర వాహనాలతోపాటు అయిదు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు గ్రామీణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని గ్రామీణ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి చర్యలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సునీత మంగళవారం ప్రకటించారు. దుగ్గిరాలలో 2472, డీవీ అగ్రహారంలో 173, చింతలపూడిలో 875, తుమ్మపూడిలో 932, మోరంపూడిలో 857, కంఠంరాజుకొండూరులో 1620, శృంగారపురంలో 625 పుస్తకాలు సంబంధిత వీఆర్వోల ద్వారా అందజేస్తామని తెలిపారు.

కాకుమాను, న్యూస్‌టుడే: అప్పాపురం, రేటూరు గ్రామాల్లో జనవరి 2వ తేదీన రీసర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దారు వెంకట స్వామి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. గరికపాడులో పౌర హక్కుల దినోత్సవంలో హక్కుల గురించి వివరించారు. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పోటీల్లో సత్తా

ఫిరంగిపురం న్యూస్‌టుడే: వేమూలూరిపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని హెచ్ఎం సాంబయ్య మంగళవారం తెలిపారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఈర్ల జ్యోతిర్మయి, భీమనాధుని అనుశ్రీ 'స్మార్ట్ ఆక్సిడెంట్ డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ సిస్టం' అనే ప్రాజెక్టును రూపొందించి రాష్ట్రస్థాయిలో వర్చువల్‌గా జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్‌లో మంగళవారం ప్రదర్శించగా ద్వితీయ స్థానం లభించిందన్నారు. గతంలో వీరు పలు సైన్స్ ప్రదర్శనల్లో సత్తా చాటారు. గైడ్ ఉపాధ్యాయుడు రామాంజనేయులు, విద్యార్థులను డీఈవో, గ్రామస్థులు అభినందించారు.


విద్యార్థినులతో ఉపాధ్యాయుడు

ఎరువుల అమ్మకం నిలిపివేత

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడులోని పురుగు మందు, ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మోహన్ ట్రేడర్స్‌లో దస్త్రాలు పరిశీలించారు. రూ. 6.39 లోల విలువ గల డీఏపీ అమ్మకాలను నిలుపుదల చేశారు. పీపీఎల్ రూ. 3.59 లక్షలు, రూ. 2.80 లక్షల గల 20-20-0-13 ఎరువును నిలిపివేశారు. సరైన దస్త్రాలు చూపించని కారణంగా గొట్టిపాడులోని పవన్ కల్యాణ్ ఎంటర్ ప్రైజెస్‌లో రూ. 1.27 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

రెచ్చిపోయిన జేబు దొంగలు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి వచ్చిన పలువురు భక్తుల పర్సులను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని తన బ్యాగ్‌లో ఉన్న రూ. 3 వేల నగదుతోపాటు బ్యాంక్ ఏటీఎం కార్డులను దుండగులు అపహరించారు. దీంతో సదరు విద్యార్థి కన్నీళ్ల పర్యంతమై పోలీసులను ఆశ్రయించింది. మంగళగిరికి చెందిన మరో వ్యక్తి జేబులోని పర్సును కొట్టేశారు. అందులో రూ.7 వేలు నగదు ఉన్నట్లు పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఇటీవల జనసంచారం ఎక్కువగా ఉండే కార్యక్రమాలను లక్ష్యంగా చేసుకుని జేబు దొంగలు రెచ్చిపోతున్నారు. ఇటీవల ఇప్పటంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనలో సమయంలోనూ పలువురు తెదేపా, జనసేన నాయకులకు చెందిన పర్సులను ఇదే విధంగా దుండగులు చోరీ చేశారు ఇప్పటి వరకు వారి ఆచూకీ లభించలేదు. ఈలోగా మరోసారి దొంగలు తమ చేతి వాటం చూపారు.

దుగ్గిరాలను అభివృద్ధి పథంలో నడిపిద్దాం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ అండగా ఉన్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలు విన్పించారు. నీటి తీరువా రైతులందరూ చెల్లించేలా ప్రజాప్రతినిధులు తోడ్పాటు ఇవ్వాలని తహసీల్దార్ సునీత అన్నారు. ఔటర్‌రింగ్‌రోడ్డు ప్రధాన రహదారి ఈమని, చింతలపూడి మీదుగా దానికి అనుబంధంగా పెనుమూలి, కంఠంరాజుకొండూరు, చిలువూరుల మీదుగా వస్తుందని, ఆయా సర్వే నంబర్లను కార్యాలయంలో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఎన్నాళ్లో ఎదురుచూసిన ఈమని ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు, రైతులకు ఎరువులు అందుబాటులో తెచ్చినందుకు మంత్రి నారా లోకేశ్‌కు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు మండలపరిషత్తు ఉపాధ్యక్షురాలు పసుపులేటి సాయిచైతన్య ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, మండలపరిషత్తు మరో ఉపాధ్యక్షుడు మరీదు రాము, ఏఎంసీ ఛైర్మన్ ఉన్నం రూన్సీ రాణి తదితరులున్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ షేక్ జబీన్, వేదికపై అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఉత్తమ సేవలతో ఎంఈవో-2 కాజ లక్ష్మీనారాయణ గుర్తింపు పొందారని ఎంఈవో-1, మంగళగిరి, తాడేపల్లి ఎంఈవో-2లు కాజ శ్రీనివాసరావు, బాబు, నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఉద్యోగ విరమణ చేయనున్న లక్ష్మీనారాయణకు స్థానిక విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఆయన చేసిన సేవల్ని వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.కామాక్షి, బి.చలపతిరావు, ఉన్నం ప్రసాద్, వి.నాగేశ్వరరావు, సీహెచ్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ దంపతుల్ని ఘనంగా సన్మానించారు.

లక్ష్మీనారాయణ దంపతులను సత్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

అప్పులు తీర్చలేక ఆత్మహత్య

పెదనందిపాడు, న్యూస్‌టుడే: అప్పులపాలై వాటిని తీర్చే మార్గం లేకపోవడంతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెదనందిపాడు మండలం అబ్బినేనిగుంటపాలేనికి చెందిన కొమ్మూరు సోమయ్య (45) కూలి పనులకు వెళ్తుంటారు. పలు కారణాలతో చేసిన అప్పులు పేరుకుపోయి. . వాటిని తీర్చలేక మద్యం తాగి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నారు. సంఘటన ప్రదేశాన్ని సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సత్యనారాయణ పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బంధువులకు బాలిక అప్పగింత

మేడికొండూరు, న్యూస్‌టుడే: తప్పిపోయిన బాలికను పోలీసులు బంధువులకు అప్పగించారు. ప్రకాశం జిల్లా మార్కాపురం రామచంద్రాపురానికి చెందిన 18 ఏళ్ల బాలిక ఇంటర్ రెండో ఏడాది చదువుతోంది. అప్పుడప్పుడు మానసిక ప్రవర్తన సక్రమంగా ఉండదు. వైద్య పరీక్షల నిమిత్తం బాలికను సోమవారం గుంటూరులోని ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ వద్ద తప్పిపోయింది. మంగళవారం సదరు బాలిక పేరేచర్లలో తిరుగుతుండగా స్థానికులు గమనించి మేడికొండూరు పోలీసులకు సమాచారం అందించారు. బాలిక నుంచి వివరాలు తెలుసుకుని బంధువులకు క్షేమంగా అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

అదుపు తప్పి లారీ బోల్తా

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: మండలంలోని రేపూడి పీఎన్‌సీ కాలేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయిల్ లోడు లారీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్‌పీఎన్ కంపెనీకి చెందిన లారీ గుంటూరు వైపు నుంచి సూర్యాపేట వైపు వెళుతుండగా అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. డ్రైవర్ కల్లం గౌడ్ తలకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహన సిబ్బంది పసల రవి, పైలట్ షేక్ సత్తార్ ప్రథమ చికిత్స అందించి క్షతగాత్రుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వివరాలు సేకరించారు.

కుక్క అడ్డొచ్చి..ప్రాణం మీదకు తెచ్చి..

ఫిరంగిపురం న్యూస్‌టుడే: కుక్క అడ్డురావడంతో బైక్ అదుపు తప్పి యువతికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నరసరావుపేట నుంచి గుంటూరు వైపు వెళ్తున్న బైక్‌కు ఫిరంగిపురంలోని గోకుల్ టీస్టాల్ వద్ద కుక్క అడ్డురావడంతో వాహనం అదుపుతప్పింది. ఈ క్రమంలో దానిపై ఉన్న యువతి కింద పడిపోగా తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను 108 వాహనంలో గుంటూరులోని ఆసుపత్రికి తరలించారు.

ఆటో దగ్ధంపై కేసు

ముట్లూరు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ముట్లూరు గ్రామంలో ఆటో దగ్ధంపై వట్టిచెరుకూరు పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. సీఐ రామనాయక్ తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన మోపర్తి కృష్ణసాగర్ ఈ నెల 27వ తేదీ రాత్రి ఆటోను ఇంటి వద్ద నిలిపారు. ఈ క్రమంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆటోకు నిప్పుపెట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ఆటో డ్రైవర్‌కు జైలు.. జరిమానా

ముట్లూరు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ఓ వ్యక్తి మృతికి కారణమైన ఆటో డ్రైవర్‌కు మంగళవారం గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి 22 నెలలు జైలు, రూ.10 వేల జరిమానా విధించారు. వట్టిచెరుకూరు సీఐ రామ నాయక్ తెలిపిన వివరాల మేరకు.. పాలపర్తి సత్యనారాయణ 2018 అక్టోబర్ 7వ తేదీ చేబ్రోలు నుంచి ముట్లూరుకు నిర్లక్ష్యంగా అతి వేగంగా ఆటో నడుపుకొంటూ వస్తూ. . ద్విచక్ర వాహనంపై వెళుతున్న ముట్లూరు గ్రామానికి చెందిన కొచ్చర్ల హృదయరాజును ఢీకొట్టాడు. తీవ్ర గాయాలైన బాధితుడు చికిత్స పొందుతూ అదే నెల 12వ తేదీన మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన జడ్జి నిందితుడికి శిక్ష విధించారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

తాడేపల్లి, పెదనందిపాడు, వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: జీవితంలో ఉన్నత స్థితికి చేర్చేది విద్య ఒక్కటేనని ఎస్పీ వకుల్‌జిందాల్ అన్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో పోలీసుశాఖ ఆధ్వర్యాన 'సంకల్పం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ బారి నుంచి విద్యార్థులను కాపాడటమే దీని లక్ష్యమని ఎస్పీ తెలిపారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అనర్థాలు, చట్టప్రకారం పడే శిక్షలను వివరించారు. జిల్లాలో గత మూడు నెలల్లో 200 మందిని డ్రగ్స్ కేసుల్లో అరెస్టు చేశామన్నారు. వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, అదనపు ఎస్పీలు రమణమూర్తి, రవికుమార్, హనుమంత్, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు పాల్గొన్నారు. ★ పెదనందిపాడు-చిలకలూరిపేట రహదారిలోని శీతలగిడ్డంగిలలో ఎస్సై సత్యనారాయణ, పుల్లడిగుంట ప్రియదర్శిని, మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలల్లో డీఎస్పీ భానోదయ, సీఐ రామనాయక్, ఎస్సై బాబురావులు 'సంకల్పం' కార్యక్రమాల్లో పాల్గొని డ్రగ్స్ అనర్థాలను విద్యార్థులకు వివరించారు.


ఎస్పీ వకుల్‌జిందాల్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న కేఎల్‌యూ వీసీ డాక్టర్ పార్థసారథివర్మ

సృజన వెలికితీసేందుకే 'బాలోత్సవం'

పెదనందిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలోత్సవం దోహదపడుతుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం తేళ్లనారాయణ విజ్ఞాన కేంద్రం, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పెదనందిపాడు, కాకుమాను మండలాల స్థాయిలో బాలోత్సవాలను ఆయన, ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డి. శేషగిరిరావు డ్రమ్ము మోగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. విద్యతో పాటు నైపుణ్యాలు సాధిస్తేనే జీవితంలో మనగలిగేందుకు వీలవుతుందన్నారు. శేషగిరిరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో బాలోత్సవాలు నిర్వహించడం ఎంతో విశేషమన్నారు. వివిధ రకాల నృత్యాలు, కోలాటం, తెలుగు పద్యాలు, క్విజ్, చిత్రలేఖనం, ఏకపాత్రాభినయనం, ఫ్యాన్సీ డ్రస్, చేతివ్రాత, వ్యాసరచన, స్పెల్‌బీ పోటీలను నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందజేశారు. బాలోత్సవ కమిటీ గౌరవఅధ్యక్షుడు కృష్ణమూర్తి, రాఘవయ్య, నర్రాబాలకృష్ణ, ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్ర మేనేజింగ్ ట్రస్టీ పి. రామారావు, కమిటీ సమన్వయకర్త ఎం. జవహర్‌రాణి, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేఎస్ లక్ష్మణరావు, వేదికపై ప్రతినిధులు

గుంటూరు తూర్పు

మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి, మాదక ద్రవ్యాలపై మంగళవారం జిల్లావ్యాప్తంగా పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించారు. మత్తు పదార్థాల వల్ల దుష్ప్రభావాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయించినా, రవాణా చేసినా 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. డీఎస్పీలు అరవింద్, భానోదయ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా పాలనాధికారి తమీమ్ అన్సారియా

గుంటూరు విద్య: విజయవాడలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శకు ఎంపికైన చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం కేసీ హైస్కూల్ విద్యార్థులు జి.చందుసాయి, ఎస్.విజయ్, గైడ్ టీచర్ చల్లా శివశంకర్‌రెడ్డి, డీఈవో సలీంబాషాను జిల్లా పాలనాధికారి ఎ.తమీమ్ అన్సారియా మంగళవారం కలెక్టరేట్‌లో అభినందించారు. ఎంపికైన ప్రాజెక్టు స్మార్ట్ డస్ట్ బిన్ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్‌మీరా, హెచ్‌ఎం వి.మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం.. ★ గాంధీనగర్ రెండోలైన్ సైడుకాల్వలో పూడిక చేరి మురుగు పారుదలకు ఆటంకంగా ఉండడంతో దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్థానికులు ప్రసాద్ 'మేమున్నాం..మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సిబ్బందిని పంపి కాల్వల్లో పూడికలు తొలగింపజేశారు.

★ ఆనందపేట 8వ లైన్‌లో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు అహ్మదుల్లా 'మేమున్నాం.. మీకుతోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయడంతో ట్రాక్టర్ పంపి చెత్తకుప్పలు తీయించి తరలించారు.

★ సంజీవయ్యనగర్ ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు రెండు రోజులుగా తీయడం లేదు. దీంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు నరేష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు తరలించారు.

★ బాలాజీనగర్ 5వ లైన్‌లో సైడుకాలులు తీయకపోవడంతో మురుగునీటి పారుదలకు ఆటంకం ఏర్పడి దోమల వ్యాప్తి అధికంగా ఉంటోందని భానుప్రకాష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదులు చేశారు. ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సిల్ట్ తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ

విపత్తుల సమయాల్లో ముందుండేలా..

జాతీయ సాహస శిబిరంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు శిక్షణ

న్యూస్‌టుడే - గుంటూరు విద్య

జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) వాలంటీర్లు అంటేనే క్రమశిక్షణ, సేవా భావంతో సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి విధులు నిర్వర్తిస్తుంటారు. వీటితోపాటు విపత్తుల సమయాల్లోనూ ముందుంటామని సమాయత్తమవుతున్నారు. ఇటీవల జాతీయ స్థాయిలో హిమాచల్‌ప్రదేశ్‌లోని కులూ, మనాలిలో నిర్వహించిన జాతీయ సాహస శిబిరానికి (అడ్వంచర్ క్యాంప్) గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 నుంచి బి.కీర్తి, కె.ఎస్తేరు రాణి హాజరయ్యారు. శిబిరాన్ని డిసెంబరు 9 నుంచి 18 వరకు నిర్వహించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ నుంచి ఇద్దరు, టీజేపీఎస్ కళాశాల నుంచి ఒకరు చొప్పున పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా విపత్తుల సమయాల్లో సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది.

శిబిరంలో భాగంగా వాలంటీర్లకు వివిధ సాహస కృత్యాలపై శిక్షణ ఇచ్చారు. రివర్ బోటింగ్, మంచు కొండల్లో ట్రెక్కింగ్, కొండలపై జిప్‌లైనర్, రోప్ వేసి నదులు దాటడం వంటి వాటిలో విద్యార్థినులు శిక్షణ పొందారు. మనాలిలో స్నోఫాల్ పాయింట్, హిడింబి ఆలయం, అక్కడ మార్కెట్ కార్యకలాపాలు, ప్రజల ఆచార వ్యవహారాలు పరిశీలించారు. విద్యార్థినులు కీర్తి, ఎస్తేరురాణి క్యాంప్‌నకు సంబంధించి ధ్రువపత్రాలు పొందారు. వారిని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ జ్యోత్స్నకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారిణి సంతోష్‌కుమారి ప్రత్యేకంగా అభినందించారు.


రోప్‌తో నది దాటుతున్న ఎస్తేరురాణి

బోటింగ్ శిక్షణలో కీర్తి

పేదలకు అండగా నిలబడదాం

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనకు అందరూ తమ వంతు సాయం చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ గుంటూరు జిల్లా మాజీ క్యాబినెట్ సెక్రటరీ కొంజేటి వెంకట నగేష్ పిలుపునిచ్చారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుంటూరు సహకారంతో సోమవారం రాత్రి ఏటుకూరురోడ్డు, హిమనిసెంటర్ ప్రాంతాల్లో రోడ్లపై ఉంటున్న వందమందికి దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటనగేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందరూ ముందుకు రావాలన్నారు. ఈ తరహా సేవా కార్యక్రమాల్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పేదలకు సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సుప్రభాతం క్లబ్ అధ్యక్షురాలు మాధవీలత, సెక్రటరీ యోగానంద సుదీప్, ఆంజనేయులు, సురేష్, బాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హిమనిసెంటర్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ గుంటూరు జిల్లా మాజీ క్యాబినెట్ సెక్రటరీ కొంజేటి వెంకటనగేష్, మాధవీలత, సుదీప్ తదితరులు

సురక్షిత ప్రయాణంపై డ్రైవర్లకు అవగాహన

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం సూచించారు. బస్టాండులోని శిక్షణ సమావేశ మందిరంలో డ్రైవర్ల శిక్షణ తరగతుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను ఆమె వివరించారు. సమావేశంలో గుంటూరు-2 డిపో మేనేజర్ సీహెచ్ సునీత, డ్రైవర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగుల వయో పరిమితి పెంచాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించనున్న జాబ్ కేలండర్‌లో గ్రూప్-1, గ్రూప్-2లతోపాటు, వివిధ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయాలని హైకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస యాదవ్ విజ్ఞప్తి చేశారు. పొన్నూరురోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో న్యాయపరమైన చిక్కులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 2018 నుంచి 2025 వరకు ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురు చూసి వయోపరిమితి కోల్పోయిన వారికి ఒక అవకాశం కల్పించాలన్నారు.

స్వచ్ఛ రథాలతో పారిశుద్ధ్యం మెరుగు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాలోని 10 మండలాల్లో స్వచ్ఛ రథం వాహనాల ద్వారా పొడి చెత్త, వ్యర్థాలను సేకరించటం వలన పారిశుద్ధ్యం మెరుగు పడనుందని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. మంగళవారం జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవోలతో స్వచ్ఛ రథం వాహనాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే గ్రామీణ గుంటూరు మండలంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం వల్ల ప్రజలు చెత్తను రహదారులపై వేయడం లేదన్నారు.

అవసరమైన సబ్జెక్టుల్లో అదనపు తరగతులు

విద్యార్థినులతో మాట్లాడుతున్న పాలనాధికారి తమీమ్ అన్సారియా. చిత్రంలో డీఈవో సలీంబాషా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: భవిష్యత్తులో ఉన్నత చదువులకు పదో తరగతి కీలకమని జిల్లా పాలనాధికారి ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం ఏటి అగ్రహారంలోని ఎస్‌కేబీఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. పదోతరగతి విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన తీరు, పరీక్షలకు సన్నద్ధత గురించి ఆరా తీశారు. విద్యార్థుల లక్ష్యాలేమిటో అడిగి తెలుసుకున్నారు. పదోతరగతిలో సాధించిన మార్కులు భవిష్యత్తులో ఉన్నత చదువులకు, ఉపాధి అవకాశాలకు కీలకమవుతాయని తెలిపారు. పదోతరగతిలో ప్రత్యేకంగా దృష్టిసారించాలని, సమస్యలేమైనా ఉంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అసైన్మెంట్ పరీక్షలు, బుక్‌లెట్ కాకుండా మాక్ టెస్ట్ పరీక్షలు ప్రత్యేకంగా నిర్వహించాలని కొంతమంది విద్యార్థులు కోరారు. గణితం, జీవశాస్త్రం, హిందీ తరగతులు అదనంగా నిర్వహించాలని, సాయంత్రం ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ మాక్‌టెస్ట్‌లు ప్రత్యేకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లోనూ అవసరమైన సబ్జెక్టుల్లో అదనపు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశించారు. విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఈవో డాక్టర్ సలీంబాషా, ఎంఈవో ఖుద్దూస్, పాఠశాల హెచ్ఎం ఖాజావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చైర్మన్ పదవికి ఇద్దరు ప్రమాణస్వీకారం

చర్చనీయాంశంగా గీతా మందిరం వ్యవహారం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏటుకూరురోడ్డులోని గీతా మందిరం ఛైర్మన్ పదవికి మంగళవారం ఇరు వర్గాల వారు ప్రమాణ స్వీకారం చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. గతంలో ఛైర్మన్‌గా పని చేసిన వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ మూడేళ్ల పదవీ కాలం పూర్తి కావటంతో ఈసారి ఈ పదవి ఎవరిని వరిస్తుందా? అని ఆర్యవైశ్యులు తీవ్ర ఉత్కంఠతో ఎదురుచూశారు. తనే కొనసాగాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ అధికారికంగా నియామక ఉత్తర్వులు ఇచ్చారని ఇప్పటికే అభయశ్రీ రత్నప్రసాద్ చెప్పుకొచ్చారు. మంగళవారం ఉదయం ఆయనతోపాటు మరికొంతమంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సాయంత్రం మరో వర్గం నుంచి జుజ్జూరి శ్రీనివాసరావు ఛైర్మన్‌గా మరికొంతమంది సభ్యులు ఎమ్మెల్యే నసీర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. చివరకు ఎవరు ఛైర్మన్‌గా కొనసాగుతారన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

'పాత కమిటీనే కొనసాగాలన్నారు'


గీతామందిరం కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న రవీంద్రకుమార్

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు గీతా మందిరం కమిటీ నియామక ప్రక్రియ కొనసాగుతుందని ఆర్యవైశ్య మహాసభ గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ రవీంద్రకుమార్ స్పష్టం చేశారు. ఏటుకూరురోడ్డులోని గీతామందిరంలో వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులుగా టి.శ్రీనివాసబాబు, ఎవిఎస్ఎస్ రమేష్, కేజేఎస్ఎస్ ప్రసాద్, ఎల్ఎన్ రవికుమార్, బి.బాపారావు, ఎం.గోపీశంకర్, ఎన్.హరీష్, జి.శ్రీమన్, కె.వెంకటేశ్వర్లు, ఐ.ప్రమీలారాణి, ఏ.వసుంధరలతో రవీంద్రకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాత కమిటీనే కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అధ్యక్షుడు అభయశ్రీ రత్నప్రసాద్ మాట్లాడుతూ గీతామందిరం అభివృద్ధిలో భాగంగా త్వరలో నూతన కల్యాణ మండపాన్ని తన సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో లింగమల్లి రమేష్, ఇమిడిశెట్టి సత్యనారాయణ, పబ్బిశెట్టి లక్ష్మీనారాయణ, చక్రపాణి, రంగన్నశ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నసీర్, రాకేశ్ ఆధ్వర్యంలో....

నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న డూండి రాకేశ్

పట్నంబజారు, న్యూస్‌టుడే: గీతా మందిరం అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారం అందిస్తానని ఎమ్మెల్యే నసీర్ హామీ ఇచ్చారు. ఏటుకూరురోడ్డులోని గీతామందిరంలో మంగళవారం సాయంత్రం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షుడుగా జుజ్జూరి శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్‌గా టంగుటూరి అర్జునరావులతోపాటు, 10 మంది సభ్యులతో ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేశ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జుజ్జూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యుల సహాయ, సహకారాలతో గీతామందిరం ఉన్నతికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ కోశాధికారి కొనకళ్ల సత్యం, భాజపా రాష్ట్ర నాయకులు కె.వి.సుబ్బారావు, జనసేన నాయకులు చామర్తి ఆనంద సాగర్ తదితరులు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్‌లున్నా కాలువల్లోనే వ్యర్థాలు

గుంటూరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా అధికారులు వాణిజ్య సముదాయలు, దుకాణాల ఉన్న ప్రాంతాల్లో డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా ఇందుకు నిధులు భారీగా ఖర్చు చేస్తున్నారు. పజలు మాత్రం డస్ట్‌బిన్స్‌లో వ్యర్థాలు వేయకుండా కాలువల్లో పడేస్తున్నారు. మెట్రో ఎదురుగా ఉన్న రెండో డివిజన్ పరిధిలోని సీతారామనగర్‌కు వెళ్లే రోడ్డులో డస్ట్‌బిన్ ఉన్నా అక్కడ వ్యాపారులు, వినియోగదారులు వ్యర్థాలను కాల్వలో పడేస్తున్నారు. వీటితో మురుగు ప్రవాహం నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వ్యర్థాలు డస్ట్‌బిన్స్‌లో వేసి స్వచ్ఛ నగరానికి సహకరించాల్సిన బాధ్యత నగర పౌరులపై ఉంది. **న్యూస్‌టుడే, గుంటూరు నగరం**

తొలగని ఫ్లెక్సీలు.. తప్పని ప్రమాదాలు

ప్రమాదకరంగా డివైడర్‌లో ఫ్లెక్సీలు

రాజకీయ నేతలు, కార్యకర్తల జన్మదినాలు వస్తే నగర పౌరులు బెంబేలెత్తుతున్నారు. జన్మదినాలు, జయంతుల పేరిట నగరంలో వీధివీధినా వెలుస్తున్న ఫ్లెక్సీలతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. కొత్తపేటలో వందల సంఖ్యలో ప్రైవేటు వైద్యశాలలు ఉన్నాయి. ఇక్కడకు ప్రతి రోజూ వేలమంది రోగులు వైద్యం కోసం వస్తుంటారు. రద్దీగా ఉండే కొత్తపేట రోడ్డులో డివైడర్‌లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు తగిలి ఒకరిద్దరు వాహనచోదకులు కిందపడిన సంఘటనలున్నాయి. వైకాపా నేత ఎమ్మెల్యే జగన్మోహన రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కొత్తపేటలోని డివైడర్లలో పాతిన భారీ ఫ్లెక్సీలు వారం గడిచినా తొలగించకపోవడం ఏమిటని పౌరులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న వీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నగరం**

రహదారిపైకి మురుగు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : కొత్తపేట శివాలయం ఎదుట మ్యాన్‌హోల్ లీకై మురుగునీరు రహదారిపై ప్రవహించడంతో ఇబ్బందిగా ఉన్నదని స్థానికులు వాపోతున్నారు. అటుగా వాహనాలు వెళుతున్న క్రమంలో మురుగునీరు పక్కనే వెళుతున్న పాదచారులపై చింది పడుతోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి నుంచి దుర్గంధం రావడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొద్ది రోజులుగా సమస్య ఉందని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

వైభవంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభం

కోమలపల్లి తాయారు సమేత సారంగపాణి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నసీర్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఆయిశెట్టి సీతారామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లో మంగళవారం సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వేదికపై కోమలపల్లి తాయారు సమేత సారంగపాణి స్వామివారి భారీ విగ్రహాలను కొలువు తీర్చారు. జనవరి 17 వరకు నిత్యపూజలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

నయనానందకరం.. ఉత్తర ద్వార దర్శనం

లాలాపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో..

నందివెలుగురోడ్డు వస్త్రనగర్‌లో వేంకటేశ్వరస్వామి. .


సంగడిగుంట మంత్రివారివీధిలోని దాసాంజనేయస్వామి దేవస్థానంలో...

వేణుగోపాలస్వామి ఆలయంలో..

నెహ్రూనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో..

నగరవ్యాప్తంగా ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తులను ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. సంగడిగుంట మంత్రి వారివీధిలోని శ్రీ దాసాంజనేయస్వామి, లాలాపేటలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం, జగన్నాథస్వామి, కొత్తపేట శివాలయం, వేణుగోపాలస్వామి, నాజ్‌కూడలిలోని ఆంజనేయస్వామి దేవస్థానంతోపాటు బుచ్చయ్యతోట, నెహ్రూనగర్, రైలుపేట, ఆర్కేటీకూడలి, ఆర్టీసీ బస్టాండ్, అరుంధతినగర్, మోతీలాల్‌నగర్, శ్రీనగర్, వసంతరాయపురం, మంగళదాస్‌నగర్, సీతానగర్ తదితర ప్రాంతాల్లోని ఆలయాలు తెల్లవారుజాము నుంచే కిక్కిరిశాయి.
- న్యూస్‌టుడే, పట్నంబజారు, నెహ్రూనగర్

ప్రత్యేక అలంకరణలో జగన్నాథస్వామివార్లు

ఇంటింట చెత్త సేకరణ నూరుశాతం చేయాల్సిందే

స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో మైక్రోప్యాకెట్ల వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, మధ్యాహ్నం వేళ కాలువల్లో పూడికతీతకు గ్యాంగ్‌వర్కులు చేయించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఆయన ఆర్టీసీ కాలనీ, రెడ్లబజారు, బాలాజీనగర్, యాదవ బజారు ప్రాంతాల్లో పర్యటించారు. పీజీఆర్ఎస్, డీవైసీల్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇంటింట చెత్త సేకరణ పక్కాగా జరగకపోతే కార్మికులు, వార్డు సచివాలయం కార్యదర్శులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రెడ్లబజారులో అపారిశుద్ధ్యానికి కారణమైన సంబంధిత కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార హోర్డింగ్‌లు, బోర్డులు, బ్యానర్లు తొలగించాలని ప్రణాళిక సిబ్బందిని ఆదేశించారు. నందివెలుగురోడ్డు నుంచి సుద్దపల్లి డొంకవైపు ఉన్న రహదారిని విస్తరించేందుకు ఆర్డీపీ సిద్ధం చేయాలని ఏసీపీని ఆదేశించారు. ఎంహెచ్‌వో లక్ష్మీనారాయణ, డీఈఈ హనీఫ్, ఎస్ఎస్ సాంబయ్య, అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ★ బస్టాండ్ వద్ద ఉన్న అన్నక్యాంటీన్‌ను కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు.

గంజాయి విక్రేత అరెస్టు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న చుట్టుగుంటకు చెందిన వాసిమళ్ల వంశీకృష్ణను అరెస్టు చేసినట్టు డీఎస్పీ అరవింద్ చెప్పారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ.. నిందితుడిపై నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉందని తెలిపారు. జల్సాలకు అలవాటుపడి విశాఖ నుంచి గంజాయి తెచ్చి గుంటూరులో విక్రయిస్తున్నాడని చెప్పారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై రాంబాబు సిబ్బందితో కలిసి కృష్ణబాబు కాలనీలో ఆకస్మికంగా తనిఖీ చేసి వంశీకృష్ణను అరెస్టు చేశారు. రెండు కిలోల గంజాయిని జప్తు చేశారు. ఇతనిపై పలు పోలీస్‌స్టేషన్లలో 14 కేసులు, ఏడు నాన్ బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయన్నారు.

పీపీపీ విధానానికి స్వస్తి పలకాల్సిందే

సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: పీపీపీ విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వమే 10 వైద్య కళాశాలలను, ఆసుపత్రులను నిర్వహించాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. జనచైతన్య వేదిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వమే నిబంధనలు ఉల్లంఘిస్తూ రూ.వందల కోట్ల విలువైన వైద్య కళాశాలలు, ఆసుపత్రులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనుకోవటం సరికాదన్నారు. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 9న విజయవాడలోని ధర్నా చౌక్‌లో తలపెట్టిన సామూహిక నిరసన దీక్షను కమిటీ ఛైర్మన్ డాక్టర్ పీవీ రమేష్ ప్రారంభిస్తారన్నారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, లక్ష్మణరెడ్డి, వినయ్ కుమార్, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి

విద్యార్థులతో ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు

గ్రామీణ గుంటూరు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బేస్‌బాల్ జట్టులో స్థానం పొందిన విద్యార్థులు జనవరి 2 నుంచి 6 వరకు పుణెలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఏఎన్‌యూ బేస్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ఐదుగురు యూనివర్సిటీ బేస్‌బాల్ జట్టుకు ఎంపికవటం గర్వకారణమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యపరచాలి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్, పీసీబీ ఈఈ నజీనాబేగం తదితరులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యపరచాలని, అందుకు విరివిగా కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ అన్నారు. జిల్లాకోర్టులోని న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో మంగళవారం పాన్ ఇండియా పర్యావరణ చట్టపరమైన అక్షరాస్యత, సమాజ రక్షణపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎండీ నజీనాబేగం పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు.

సయ్యద్ చాంద్‌బాషాకు ఉద్యోగుల అభినందనలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ చాంద్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాంతీయ ప్రయోగశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వి.రాజారావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని బాషాను అభినందించారు.

భారతదేశపు అతిపెద్ద మరియు అత్యంత విశ్వసనీయమైన సహజ ఫైబర్ ఉత్పత్తులు

ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి పట్టుచీరల ఫెస్టివల్

వివాహ సీజన్ & సంక్రాంతి పండుగల సందర్భంగా

100% స్వచ్ఛమైన చేనేత వస్త్రాల ప్రదర్శన & అమ్మకం

50% వరకు డిస్కౌంట్

చివరి 2 రోజులు మాత్రమే 1st జనవరి 2026 వరకు

వేదిక: శుభం కన్వెన్షన్ సెంటర్, రింగ్‌రోడ్, రాజేంద్రనగర్ 1వ లేన్, గుంటూరు.

బనారసి ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బోటిక్ వస్తువులు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరి / మహేశ్వరి / కోటా రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బీహార్ & జార్ఖండ్ టస్సార్ వస్త్రాల మెటీరియల్స్ | గద్వాల్ | కలంకారి | కాంచీపురం | పైతాని చీరలు | వెంకటగిరి / ఉప్పాడ జమ్దాని చీరలు మరియు కాటన్ దుస్తులు మెటీరియల్స్ | బెడ్ లినెన్లు | ఆభరణాలు

సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 Info@indiansilkgallery.com

(c) eenadu

గుంటూరు పశ్చిమ



అన్న క్యాంటీన్లకు రూ.50 వేల విరాళం

ఏపీ ఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస రావు వ్యక్తిగతంగా అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ.50 వేల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందించారు. సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ సభలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ సమక్షంలో చెక్కు అందించారు.
- కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే

ప్రతిభ చూపారు.. ప్రశంసలు పొందారు

విజేతలతో శ్రీవిజేత హైస్కూల్ డైరెక్టర్ చెరుకూరి శ్రీహరి

గెలుపొందిన విద్యార్థులతో భాష్యం కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.సుమలత

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పలు విద్యాలయాల్లో మంగళవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలపై క్విజ్ పోటీలు జరిగాయి. ఏటీ అగ్రహారంలోని శ్రీవిజేత హైస్కూల్ విద్యార్థులు కె.కాత్యాయనీ ప్రథమ, ఎం.శ్రీసాయి కార్తికేయ ద్వితీయ, ఎస్‌కే అమీన్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు హైస్కూల్ డైరెక్టర్ చెరుకూరి శ్రీహరి, ప్రిన్సిపల్ అన్నపూర్ణ ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు.

★ నగరంలోని గోరంట్లలోని భాష్యం(ధన్వంతరి) కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం వర్తమాన వ్యవహారాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పి.జోత్స్న వెంకటనాగశ్రీ, కె.ఆదితి, జి.ప్రవల్లికలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ కె.సుమలత బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేసిన జీకేఆర్ స్కూలు ప్రిన్సిపల్ సుశీల

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ఏటీ అగ్రహారంలోని జీకేఆర్ పాఠశాలలో మంగళవారం క్విజ్‌పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివేకానందరెడ్డి ప్రథమ, షారన్ ద్వితీయ, ఉత్తేజ్‌సింగ్ తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ సుశీల బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో కేఎల్‌పీ పాఠశాల కార్యదర్శి కృష్ణప్రసాద్

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: గుంటూరు జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కె.రోహిత్, సి.హెచ్.మహేష్, టి.ఉత్తేజ్‌రెడ్డి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఇంటింట చెత్త సేకరణ నూరుశాతం చేయాల్సిందే

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో మైక్రోప్యాకెట్ల వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, మధ్యాహ్నం వేళ కాలువల్లో పూడిక తీతకు గ్యాంగ్‌వర్కులు చేయించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఆయన నగరంలో పర్యటించారు. పీజీఆర్‌ఎస్, డీవైసీల్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇంటింట చెత్త సేకరణ పక్కాగా జరగకపోతే కార్మికులు, వార్డు సచివాలయం కార్యదర్శులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రెడ్ల బజారులో అపారిశుద్ధ్యానికి కారణమైన సంబంధిత కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదార్లలో స్వీపింగ్‌పై అసంతృప్తి వ్యక్తంచేస్తూ కార్యదర్శులు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

అరండల్ పేట మోహనరంగనాయక స్వామి దేవాలయంలో..

బ్రాడీపేట ఓంకార క్షేత్రంలో..

మల్లారెడ్డినగర్‌లో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

గోరంట్లలో..

స్తంభాలగరువు శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో..

ఎస్వీఎన్ కాలనీలో..

ముక్కోటి.. పోటెత్తిన భక్తకోటి

న్యూస్‌టుడే బృందం: ముక్కోటి ఏకాదశి పర్వదినం మంగళవారం నగరమంతటా వైభవంగా జరిగింది. వైష్ణవాలయాలన్నీ తెల్లవారుజామున మూడు గంటల నుంచే భక్తజనసందోహంతో కిటికిటలాడాయి. ఆలయాల నిర్వాహకులు సోమవారం రాత్రికే భక్తుల కోసం సౌకర్యాలను సిద్ధం చేసి ఉంచారు. ఆలయాల ఉత్తర ద్వారాల వద్ద ఉత్సవమూర్తులను అందంగా పూలమాలలతో అలంకరించి పీఠంపై స్వామి ఆసీనుడై ఉన్నట్టు ఆకర్షణీయంగా అలంకరించారు. మరికొన్ని చోట్ల ఆలయ సంప్రదాయ రీతులు అనుసరించి స్వామి, దేవేరుల ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారం దగ్గర వేంచేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీవారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో..

తీర్థం ఇస్తున్న అర్చకులు

కృష్ణనగర్‌లో శ్రీవారికి చూడ ముచ్చటగా అలంకారం..

స్వీయ అవగాహనతో బాల్య వివాహాల నివారణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: చదువుకునే దశలో బాల్య వివాహాలు చేసేందుకు తల్లిదండ్రులు ప్రయత్నాలు ప్రారంభించనపుడు స్వీయ అవగాహనతో నివారించేలా బాలికలు ఎదగాలని గుంటూరు తూర్పు సెక్టార్-1 ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.కె.రహిమున్ అన్నారు. మంగళవారం మణిపురం ఎంపీయూపీ, బొర్రా నాగేశ్వరరావు ఉన్నత పాఠశాలల్లో బాల్య వివాహాల నివారణపై ప్రచార కార్యక్రమం జరిగింది. బాల్య వివాహాలు కలిగే నష్టాల గురించి రహిమున్ వివరించారు. బాలల హక్కుల సంరక్షణ గురించి జిల్లా బాలల సంక్షేమ కమిటీ సమన్వయకర్తలు వెంకట్, సమీర్ తెలిపారు. సమావేశంలో సెక్టార్ అంగన్‌వాడీలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

జిల్లాకు వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో నిర్వహించనున్న సరస్ జాతీయ ప్రదర్శన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు నరేందర్, పంకజ్‌కుమార్ జిల్లాకు మంగళవారం చేరుకున్నారు. దిల్లీ నుంచి గుంటూరు వచ్చిన ఇద్దరు అధికారులు జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి సరస్ జాతీయ ప్రదర్శన నిర్వహణపై చర్చించారు. బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టరు సూచించారు. కలెక్టరును కలిసిన వారిలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు వి.విజయలక్ష్మి, ఏపీడీ కిరణ్‌కుమార్, వెలుగు డీపీఎం టి.అశోక్‌కుమార్ ఉన్నారు.

అలరించిన గాత్ర కచేరి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక బ్రాడీపేట 2/13 లోని ఓంకార క్షేత్రంలో మంగళవారం రాత్రి జరిగిన గాత్ర కచేరి అలరించింది. తపాలాశాఖ విశ్రాంత అధికారి ఆర్వీఎల్ నరసింహారావు ఈ కచేరీ చేశారు. కటక రాజు వెంకట సాయిబాబు శర్మ సహకారం అందించారు. మృదంగంపై కేవీ రామకృష్ణ, కీబోర్డుపై నోరి కోదండరాం, వైలెన్‌పై నోరి ప్రజ్ఞేశ్వరి సహకరించారు. కార్యక్రమం అనంతరం క్షేత్రం పక్షాన నారాయణమూర్తి కళాకారులను సత్కరించారు.

జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి

విద్యార్థులతో ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు

గ్రామీణ గుంటూరు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బేస్‌బాల్ జట్టులో స్థానం పొందిన విద్యార్థులు జనవరి 2 నుంచి 6 వరకు పుణెలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఏఎన్‌యూ బేస్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ఐదుగురు యూనివర్సిటీ బేస్‌బాల్ జట్టుకు ఎంపికవటం గర్వకారణమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

బ్యాంకుల్లో సరిపడా సిబ్బందిని నియమించాలి

నగరంపాలెం ఎస్‌బీఐ వద్ద నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని, తగినంత సిబ్బందిని నియమించాలని, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని బ్యాంకు ఉద్యోగులు నినదించారు. యూఎఫ్‌బీయూ పిలుపు మేరకు మంగళవారం నగరంపాలెంలోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ప్రదర్శనలో గుంటూరు మాడ్యూల్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ చీఫ్ రీజనల్ సెక్రటరీ కె.ఆర్.వి.జయకుమార్, స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.కోటిరెడ్డి, నాయకులు వి.నరేంద్రకుమార్, పి.ఎస్.రంగసాయి, యూఎఫ్‌బీయూ సలహాదారు పి.కిషోర్, అధ్యక్షులు ఇ.రవిచంద్రారెడ్డి, కన్వీనర్ మహమ్మద్ సయ్యద్ బాషా, యూబీఐ ఆఫీసర్స్ కార్యదర్శి ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యపరచాలి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్, పీసీబీ ఈఈ నజీనాబేగం తదితరులు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యపరచాలని, అందుకు విరివిగా కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ అన్నారు. జిల్లాకోర్టులోని న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో మంగళవారం పాన్ ఇండియా పర్యావరణ చట్టపరమైన అక్షరాస్యత, సమాజ రక్షణపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. నేడు భద్రంగా ఉంచుదాం.. రేపటిని రక్షిద్దాం అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పర్యావరణ క్షీణత, గాలి, నీటి కాలుష్యం వంటి సమస్యలపై ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో గాలి, నీటి కాలుష్యం అధికంగా ఉంటుందని, ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కాలుష్య నివారణ ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎండీ నజీనాబేగం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అందరి సంయుక్త బాధ్యత అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, పర్యావరణ ఇంజినీర్ అనీల్, ప్యానల్ న్యాయవాది కట్టా కాళిదాసు, మీడియేషన్ న్యాయవాది వసుమతి పూర్ణిమ, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ భూసేకరణ త్వరితగతిన చేపట్టాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరు ఛానల్ పొడిగింపునకు కేటాయించిన నిధులతో భూసేకణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహన్ కోరారు. మంగళవారం భూసేకణ అధికారి కె.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందన

గుంటూరు విద్య: విజయవాడలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శకు ఎంపికైన చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం కేసీ హైస్కూల్ విద్యార్థులు జి.చందుసాయి, ఎస్.విజయ్, గైడ్ టీచర్ చల్లా శివశంకర్‌రెడ్డి, డీఈవో సలీంబాషాను జిల్లా పాలనాధికారి ఎ.తమీమ్ అన్సారియా మంగళవారం కలెక్టరేట్‌లో అభినందించారు.

వంతెనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో నిర్మితమవుతున్న వంతెన నిర్మాణంపై జేఏసీ, అఖిల పక్షంతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైకాపా జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు నగరంలో గందరగోళం పరిస్థితి ఉంటే కనీసం వాటిపై చెప్పేది వినటానికి కూడా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, నగర అధ్యక్షురాలు నూరిఫాతిమా, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగనిర్ధారణ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గర్భస్థ లింగ నిర్ధారణ చట్టాన్ని స్కానింగ్, ఏఆర్‌టీ, సరోగసి కేంద్రాలు పాటించాలని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం, ఏఆర్‌టీ, సరోగసీపై జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఆయా కేంద్రాలు చట్ట ప్రకారం పనిచేస్తున్నాయా లేదా అన్న అంశాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిబంధనల ఉల్లంఘించకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సూచించారు. నూతన స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ కోసం 8 దరఖాస్తులు, రెన్యువల్‌కు 14, ఏఆర్‌టీ 2, సరోగసి 1 దరఖాస్తులు రాగా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మూడో అదనపు జిల్లా జడ్జి సిహెచ్ వెంకట నాగశ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉల్లాస్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ అక్షర ఆంధ్రపై అధికారులతో సమీక్షించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

నగరంపాలెం: సైబర్ నేరాలు అధికమయ్యాయని, వాటి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐడీ ప్రాంతీయ కార్యాలయ ఇన్‌ఛార్జ్ అధికారి, డీఎస్పీ బి.సునీల్ అన్నారు. మంగళవారం గుంటూరు వైద్య కళాశాలలో విద్యార్థులకు డిజిటల్ సేఫ్టీ, ఆన్‌లైన్ ఫ్రాడ్, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ బి.సునీల్ మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారాన్ని అనవసరంగా ఇతరులతో పంచుకోకూడదని, తెలియని నంబర్ల నుంచి వచ్చే వాట్సప్ వీడియో కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. డీఎస్పీ గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలన్నారు. సీఐడీ ప్రత్యేక కోర్టు సీనియర్ అదనపు పీపీ ఎస్ఎస్ సుకుమార్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ డీవీడీ ప్రసాద్‌రావు, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ ఆర్.అశ్వథ్‌నారాయణలు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ నిమ్మకూరి వెంకటేశ్వరరావు, ఎస్సై రాజవర్ష, వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, ఆచార్య నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరకొర పనులతో అవస్థలు

గార్డెన్స్ ప్రధాన రహదారిలో పరిస్థితిదీ..

గార్డెన్స్ సెంటర్‌లో మంచినీటి బోస్టర్‌ను తీసివేసి వ్యర్థాలు తొలగించకుండా వదిలేశారిలా..

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ అధికారులు చేసే కొన్ని పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముందుచూపు కొరవడడం, ప్రణాళికా లోపం వల్ల ప్రజలు పడుతున్న వెతలు అన్నీ ఇన్నీ కావు. ప్రస్తుతం బృందావన్ గార్డెన్స్ ప్రధాన రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఓ వైపు నుంచి ప్రారంభించి పద్ధతి ప్రకారం చేయకుండా సగం.. సగం పనులు చేస్తున్నారు. మూడు, నాలుగు నెలల క్రితమే అయ్యప్పస్వామి దేవాలయం ఎదుట ఆక్రమణలు తొలగించారు. కొంత మేరకు మాత్రమే ఈ పనులు చేపట్టారు. తర్వాత చాలా రోజులు ఒక్క అడుగు కూడా విస్తరణ పనులు ముందుకు సాగలేదు. రెండు నెలల క్రితం డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించి వదిలేశారు.

❖ బృందావన్ గార్డెన్స్ పెట్రోల్ బంకు సెంటర్‌లో ఎప్పటి నుంచో మంచినీటి బూస్టర్ ఉంది. చివరకు దానిని కూడా తొలగించారు. ఇక్కడ ఫ్రీలెఫ్ట్‌లో బూస్టర్ ఉండడం వల్ల రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఇది తీసివేశాక కూడా వెతలు తప్పడం లేదు. ఎందుకంటే పూర్తిగా పనులు చేయకుండా వ్యర్థాలను వదిలేశారు. రాళ్లు, రప్పలు, పైపులైన్లు తొలగించకుండా అంతే ఉంచారు. దీంతో రాకపోకలకు వాహనచోదకులు నానా యాతన పడుతున్నారు.

❖ రహదారి విస్తరణ పనులు క్రమపద్ధతిలో జరగడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఓ వైపు పూర్తిగా విస్తరించి కొంత మేరకైనా రీఫిల్లింగ్ చేసి రాకపోకలకు అనువుగా ఉంచితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

'ప్రభుత్వ విజయాలను జీర్ణించుకోలేకపోతున్న వైకాపా'

పట్టాభిపురం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే సాధిస్తున్న విజయాలు, చేస్తున్న అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఉనికి కోల్పోతామన్న భయంతో జీర్ణించుకోలేక వైకాపా నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మాణిక్యరావు మాట్లాడుతూ జగన్ అసమర్థ విధానాలు, అవినీతి, అరాచకాలు వల్ల ఎన్నికల్లో వైకాపాను 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నిలబెట్టిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కింది. మౌజన్లకు రూ.5000, ఇమామ్‌లకు రూ.10000 గౌరవ వేతనం కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వరరావు మాట్లాడారు. సమావేశంలో తెదేపా నాయకులు కంచర్ల శివరామయ్య, షేక్ హస్సన్ బాషా, చిట్టాబత్తిన చిట్టిబాబు, మద్దిరాల గంగాధర్, నాయుడు ఓంకార్, శనక్కాయల రాజకుమారి పాల్గొన్నారు.

సూపర్ స్పీడ్‌తో సూపర్-6 హామీలు

పట్టాభిపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమం రెట్టింపు అయింది. అంతకు మించి అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. సూపర్-6 హామీలు సూపర్ స్పీడ్‌తో అమలవుతున్నాయని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా తయారైంది. అప్పులు, విధ్వంసం, దోపిడీ, దౌర్జన్యాలు పాలసీలుగా పాలన సాగించారని మోహనకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తున్న వైకాపా శ్రేణులు'

అరండల్‌పేట, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో మూగజీవాలను కోసి వాటి రక్తంతో జగన్ ఫ్లెక్సీలకు అభిషేకం చేసి వైకాపా శ్రేణులు ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దుర్మార్గమని భాజపా రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గుంటూరులో మీడియాతో మాట్లాడారు. రామకృష్ణ మాట్లాడుతూ వైకాపా అభిమానుల తీరును ఏ ఒక్క నాయకుడు ఖండించలేదన్నారు.

మిర్చి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

కుర్రా అప్పారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చి రైతులు సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు. మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో ఆనందబాబును కలిశారు. అప్పారావును ఆనందబాబు అభినందించారు. రైతులకు సేవ చేసే అవకాశం లభించింది. సమర్థంగా సక్రమంగా పని చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కూడా అప్పారావు కలిసి సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ తట్టుకోళ్ల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

అన్‌క్లెయిమ్ ఖాతాలను గుర్తించాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి సీఈఓ ఫణికుమార్, నాబార్డు డీడీఎం శరత్

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: బ్యాంకు పరిధిలో సంవత్సరాలు అన్‌క్లెయిమ్ ఖాతాదారులను గుర్తించి వారి ఖాతాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని జిల్లాకేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధికారులను ఆదేశించారు. బ్రాడీపేటలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిపాలన భవనంలో మంగళవారం బోర్డు సమావేశం జరిగింది. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ త్వరితగతిన ఖాతాదారులను గుర్తించి వినియోగించని ఖాతాలను క్లోజింగ్ చేయించాలన్నారు. బ్యాంకు నుంచి ఇచ్చిన రుణాలకు సంబంధించి రికవరీలపై దృష్టి సారించాలని సూచించారు. నిర్దేశిత సమయంలోగా రికవరీలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బ్యాంకు ఇన్‌ఛార్జి సీఈఓ ఫణికుమార్, నాబార్డు డీడీఎం శరత్, ఆప్కాబ్ డీజీఎం బాలాజీరావు పాల్గొన్నారు.

ఏపీ జీఈఏ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ మంగళవారం విజయవాడలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌కుమార్, నాగసాయి, వెంకటేశ్వరరెడ్డి, టి.వి.రామిరెడ్డి, నాగేశ్వరరావు, పెద్ద రత్తయ్య, కరీముల్లా షా ఖాదరి, బి.కోటేశ్వరరావు, హేమలత పాల్గొన్నారు.

భాజపా కిసాన్‌మోర్చా జిల్లా కమిటీ నియామకం

నగరంపాలెం: జిల్లా భాజపా కిసాన్‌మోర్చా కమిటీని ప్రకటించినట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు తుల్లిమల్లి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరేకోటి చంద్రశేఖర్‌రెడ్డి, శంకరరావు, ఎం.గంగాధరరావు, వి.రోశయ్య, ప్రధాన కార్యదర్శులుగా కె.భానుకిషోర్, తన్నీరు శివరామకృష్ణ, కార్యదర్శులుగా మురళీశెట్టి శ్రీరామయ్య, వి.సుబ్బారావు, బి.సుధాకర్‌తో పాటు జిల్లా కార్యవర్గసభ్యులను ప్రకటించారు.

స్వచ్ఛ రథం వాహనాలతో పారిశుద్ధ్యం మెరుగు

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని 10 మండలాల్లో స్వచ్ఛ రథం వాహనాల ద్వారా పొడి చెత్త, వ్యర్థాలను సేకరించటం వలన పారిశుద్ధ్యం మెరుగు పడనుందని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. మంగళవారం గుంటూరులోని జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవోలతో స్వచ్ఛ రథం వాహనాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఈవో మాట్లాడుతూ ఇప్పటికే గ్రామీణ గుంటూరు మండలంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం ద్వారా పొడి చెత్త, వ్యర్థాలను సేకరించిన తర్వాత గ్రామస్థులకు నిత్యావసరాలను అందజేయడంతో ప్రజలు చెత్తను రహదారులపై వేయడం లేదన్నారు. స్వచ్ఛ రథం వాహనాల ఆపరేటర్ల నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేసి మండలాల్లో వాహనాలను నడపాలని స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందన: నగరంపాలెం, న్యూస్‌టుడే ★ నగరంపాలెం జెండా చెట్టు వీధిలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలు తరలింపజేశారు.

★ సంపత్ నగర్ ప్రధాన వీధుల్లోని కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడడంతో సమస్యను 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా స్థానికులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాల్వల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపజేశారు.

సామాజిక సేవ అభినందనీయం

పట్టాభిపురం,న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. దాక్షిణ్య పాఠశాల 30వ వార్షికోత్సవం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నృత్యాలు చేసిన దివ్యాంగులను ఆయన అభినందించారు. దాక్షిణ్య పాఠశాల ఎంతో మంది నిర్భాగ్యులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో దాక్షిణ్య వ్యవస్థాపకులు డాక్టర్ టీవీ రావు తదితరులు పాల్గొన్నారు.

its@eenadu.in
ఈనాడు

జేబులోని స్మార్ట్‌ఫోన్, బల్ల మీది డెస్క్‌టాప్, ఒడిలోని ల్యాప్‌టాప్, మణికట్టుకు చుట్టిన స్మార్ట్‌వాచ్, చెవిలో ఇయర్‌బడ్స్.. ఏ పరికరాలైనా కావొచ్చు. అన్నింటిలో ఒదిగిపోయి, సంచలనం సృష్టించిన ఈ ఏటి మేటి పరిజ్ఞానం కృత్రిమ మేధే. ఇవి ఒకరకంగా మన రోజువారీ పనులను పునర్ నిర్వచించాయన్నా అతిశయోక్తి కాదు. మరి ఏఐతో కూడిన ఇలాంటి డిజిటల్ పరికరాల్లో బాగా ఆకట్టుకున్నవేంటో చూద్దామా.

పరికరం టెక్కు

ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ అభిమానుల అంచనాలకు తగినట్టుగానే అవతరించింది. పూర్తి కొత్త హార్డ్‌వేర్‌తో పలకరించింది. వినూత్న ఏ19 ప్రొ చిప్ సామర్థ్యం ఆకట్టుకుంది. భారీ గేమ్స్‌ను ఆడినా, 8కే వీడియోలను ఎడిట్ చేసినా అంతరాయమనేదీ లేదు. మూడు 48ఎంపీ లెన్సులతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల స్థాయిలో ఫొటోలు వీడియోలు, తీసుకోవచ్చు. 24 ఎంపీ సెల్ఫీ కెమెరాతో కూడా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన కెమెరా బటన్, రోజంతా వచ్చే బ్యాటరీ మరింతగా ఆకర్షించాయి.

వన్‌ప్లస్ 13ఎస్

ఇదో కంప్యూటర్ ఫోన్. భారీ గ్రాఫిక్స్‌తో కూడిన గేమ్స్, ఒకేసారి పలు పనులకు వీలు కల్పించే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో వన్‌ప్లస్ 13ఎస్ టెక్ ప్రియులను బాగా ఆకట్టుకుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే దాదాపు రోజున్నర వరకూ వచ్చే 5850ఎంఏహెచ్ బ్యాటరీ కాలం మరో ఆకర్షణ. 80డబ్ల్యూ ఛార్జర్‌తో సత్వరం ఛార్జ్ అవుతుంది. ఆక్సిజన్‌ఓఎస్ 15తో కూడిన ఇది కొద్ది థర్డ్ పార్టీ యాప్స్‌తో క్లీన్‌గా కనిపిస్తుంది. షార్ట్ కట్స్‌ను తేలికగా వాడుకోవటానికి తోడ్పడే ప్లస్ కీ, తక్కువ కాంతిలో స్పష్టమైన చిత్రాలు తీసే 2ఎక్స్ టెలిఫొటో కెమెరా యూజర్లకు నచ్చాయి.

గూగుల్ పిక్సెల్ బడ్స్ 2ఏ

ఇవి గూగుల్ పరిచయం చేసిన రెండో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్. ఎక్కువకాలం పనిచేస్తాయి. ఫాస్ట్ పెయిరింగ్, మల్టీపాయింట్ కనెక్టివిటీ, ఆడియో స్విచింగ్, స్పేషియల్ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సెలేషన్ వంటి ఫీచర్లు.. ప్రీమియం లుక్‌తో అదరగొట్టాయి.

సామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7

ఇది ఫోన్ మాత్రమే కాదు, ట్యాబ్లెట్ అనీ అనుకోవచ్చు. వినూత్న మడత ఫోన్లలో ఓ మైలురాయిగా పేరు తెచ్చుకుంది మరి. పలుచగా, తేలికగా ఉండటమే కాకుండా పెద్ద తెరతో ఆకట్టుకుంది. తెరచినప్పుడు 8 అంగుళాల డైనమిక్ ఎమోలెడ్ 2ఎక్స్ తెర మినీ ల్యాప్‌టాప్‌ను తలపిస్తుంది. ఫ్లెక్స్ మోడ్‌తో తెరను వేర్వేరు పనుల కోసం విభజించుకోవచ్చు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో కూడిన దీని బ్యాటరీ సామర్థ్యం 4400ఎంఏహెచ్. ఒకసారి ఛార్జ్ చేస్తే 12 గంటలకన్నా ఎక్కువసేపు వాడుకోవచ్చు.

ఐకూ 13

గేమర్స్‌ను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇది అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, 16జీబీ ర్యామ్, 50ఎంపీ ట్రిపుల్ కెమెరా, 120డబ్ల్యూ ఛార్జింగ్ సపోర్టు గల 6000ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో ఆకట్టుకుంది.

గూగుల్ పిక్సెల్ 10

ఇది ఏఐ పవర్‌హౌజ్. వచ్చీ రావటంతోనే టెన్సర్ జీ5 చిప్, 12జీబీ ర్యామ్, 48ఎంపీ మెయిన్ కెమెరా, 4970ఎంఏహెచ్ బ్యాటరీతో అలరించింది. ఫొటోగ్రఫీ, సాఫ్ట్‌వేర్ మీద ప్రత్యేక దృష్టిసారించింది.

ఎయిర్‌పాడ్స్ ప్రొ 3

ఇవి ఇయర్‌బడ్స్ మాత్రమే కాదు, ఆరోగ్య పరికరం కూడా. వీటిల్లోని హార్ట్ రేట్ సెన్సర్ వ్యాయామం చేస్తున్నప్పుడు గుండె వేగాన్ని పసిగడుతుంది. అంతేకాదు, కేలరీలు ఖర్చవుతున్న తీరునూ గమనిస్తుంది. ఇక సౌండ్ విషయానికి వస్తే నాణ్యతకు పెట్టింది పేరు. లైవ్ ట్రాన్స్‌లేషన్ కూడా చేస్తుంది.

మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4

వ్యక్తిగత, వృత్తిగత పనులేవైనా తేలికగా చేసుకోవటానికి తోడ్పడే యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 మంచి పేరు కొట్టేసింది. ఎం4 చిప్‌తో కూడిన దీని డిస్‌ప్లే చాలా షార్ప్‌గా, శోభాయమానంగా ఉండటంతో పాటు బ్యాటరీ లైఫ్ కూడా యూజర్లకు నచ్చింది. విద్యుత్తు కట్ అయినా నిరంతరాయంగా గంటల కొద్దీ వాడుకోవచ్చు.

సైన్స్ @ 2025

ఒకవైపు మానవ ఆసక్తి, అవసరాలు. మరోవైపు జ్ఞానాన్వేషణ, అభివృద్ధి. అన్నీ కలిసి శాస్త్రరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. పలు రంగాల్లో మన అవగాహనను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలకు పురుడు పోస్తున్నాయి. ఈ సంవత్సరంలో వెలుగుచూసిన అద్భుతమైన శాస్త్రీయ ఆవిష్కరణలే ఇందుకు నిదర్శనం. వైద్యం, అంతరిక్షం, పర్యావరణం, సాంకేతిక రంగాల్లో ఇవెలాంటి ప్రభావం చూపుతున్నాయో ఓసారి మననం చేసుకుందాం.

ఆరోగ్యం అద్భుతం

- ఆయా రోగులకు అనుగుణంగా క్యాన్సర్ చికిత్స చేయటంలో పరిశోధకులు గొప్ప ముందడుగు వేశారు. అరుదైన అండాశయ క్యాన్సర్ కోసం కొత్త టార్గెటెడ్ మందుల మిశ్రమానికి అమెరికాలో ఆమోదం లభించింది. మరోవైపు తీవ్ర ప్రోస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు సూచికలను లాలాజల పరీక్షతోనే గుర్తించగల 'ఉమ్మి పరీక్ష' మీద పెద్ద ఎత్తున ప్రయోగ పరీక్షలు మొదలయ్యాయి. అంతేనా? రక్తక్యాన్సర్ చికిత్సలో జన్యు సవరణ కార్-టి సెల్స్ అద్భుతంగా పనిచేస్తున్నట్టూ తేలింది.
- నెలసరి నిలిచిన మహిళల్లో తలెత్తే వేడి ఆవిర్ల వంటి ఇబ్బందులను తొలగించటానికి హార్మోన్లతో సంబంధం లేని కొత్త మాత్ర 'ఎలింజానెటాంట్'కు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతించింది. హార్మోన్ చికిత్సకు సరిపడనివారికిది ప్రత్యామ్నాయ ఔషధంగా ఉపయోగ పడుతుంది.
- ప్రాణాంతక జీవక్రియ జబ్బుతో బాధపడుతున్న ఒక శిశువుకు ప్రత్యేక క్రిస్పర్ జన్యు సవరణ విధానంతో చికిత్స చేయటంలో వైద్యులు విజయం సాధించారు. ఐవీ ఇన్ఫ్యూషన్ ద్వారా ఎల్ఎన్‌పీ-ప్యాకేజ్డ్ క్రిస్పర్ చికిత్సను చేయటం ద్వారా కీలకమైన సీపీఎస్1 ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేసేలా పురికొల్పారు. అరుదైన జన్యు సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి వారి అవసరాలకు అనుగుణమైన చికిత్సలను రూపొందించటానికిది కొత్త ద్వారాలు తెరిచింది.
- ప్రయోగశాలలో వృషణాల కణాల నుంచి 'టెస్ట్ ట్యూబ్ టెస్టిస్'ను పరిశోధకులు సృష్టించారు. సంతానలేమి చికిత్సలో ఇది కొత్త అవకాశాలకు ఆస్కారం కలిగించ నుంది.

సాంకేతికం రయ్ రయ్

- క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శాస్త్రవేత్తలు గొప్ప ముందడుగులు వేశారు. క్వాంటమ్ తప్పులను సరిచేయటంలో, క్యూబిట్ల స్థిరత్వంలో పురోగతి సాధించారు. ఔషధాల ఆవిష్కరణ, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ ఆచరణీయ అప్లికేషన్లకు ఇది దారి చూపింది.
- ఐబీఎం సంస్థ 'క్వాంటమ్ సెంట్రిక్ సూపర్‌కంప్యూటర్' ఆర్కిటెక్చర్‌ను ప్రదర్శించింది. ఇది సంప్రదాయ సీపీయూలు, జీపీయూలతో పలు క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను అనుసంధానం చేస్తుంది.
- మైక్రోసాఫ్ట్ సంస్థ మజోరానా 1 అనే క్వాంటమ్ చిప్‌ను రూపొందించింది. పరిశ్రమల స్థాయిలో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపేలా దీన్ని రూపొందించారు. వైరింగ్ విభాగంలో పురోగతుల మూలంగా 10వేల క్యూబిట్ ప్రాసెసర్స్ రూపకల్పన సాధ్యమైంది.

నవోన్మేష అంతరిక్షం

- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అంతరిక్షానికి సంబంధించి అద్భుత చిత్రాలను, సమాచారాన్ని అందిస్తూనే ఉంది. పాలపుంత ఆవల సుదూర అంతరిక్షంలోని మంచులో కర్బన అణువులను గుర్తించింది. ఈ టెలిస్కోప్ సాయంతో శాస్త్రవేత్తలు 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే2-18బీ అనే గ్రహం వాతావరణం గుండా సాగుతున్న నక్షత్ర కాంతిని విశ్లేషించి.. మిథేన్, కార్బన్ డయాక్సైడ్ గుణాలను పసిగట్టారు. దాని ఉపరితలం సముద్రంతో కూడి ఉండొచ్చని నమ్ముతున్నారు. సముద్రజీవుల నుంచి పుట్టుకొచ్చే డైమిథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లనూ కనుగొన్నారు.
- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఇంతకుముందు మనకు తెలియని మామ్-జడ్14 అనే సుదూర నక్షత్ర మండలాన్నీ గుర్తించింది. యురేనస్ చుట్టూ తిరుగుతున్న ఎస్/2025 యూ 1 అనే చిన్న చంద్రుడి జాడనూ పసిగట్టింది.
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసా అంగారకుడి అయస్కాంత క్షేత్రం, వాతావరణ వివరాలను సేకరించటానికి బ్లూ, గోల్డ్ అనే అంతరిక్ష వాహనాలతో కూడిన ఎస్కాపేడ్ ప్రయోగాన్ని చేపట్టింది. మున్ముందు మానవ సహిత ప్రయోగాలకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని సంగ్రహించటం దీని ఉద్దేశం.
- మన సౌర మండలం ఆవలి నక్షత్రం చుట్టూ భ్రమిస్తున్న గ్రహాల సంఖ్య 6వేలకు దాటింది. శని గ్రహం చుట్టూ 128 కొత్త చంద్రుళ్లనూ ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు మరి. దీంతో శని గ్రహం చంద్రుళ్ల సంఖ్య 274కు చేరుకుంది.
- బెన్నూ గ్రహశకలం నుంచి సేకరించిన నమూనాల్లో ఆర్ఎన్ఏ, జీవులకు అత్యవసరమైన రైబోజ్ వంటి చక్కెరలు ఉన్నట్టు బయటపడటం గమనార్హం. జీవం పుట్టుకకు అవసరమైన అంశాలు సౌరవ్యవస్థ తొలిదశలో ఎలా ఏర్పడ్డాయో రుజువు చేసుకోవటానికిది ఉపయోగపడుతోంది.

పర్యావరణం భేష్

- ఇంగ్లాండ్‌లోని సఫోల్క్ ప్రాంతంలో ఆదిమ మానవులు మంటను పుట్టించటానికి 4లక్షల ఏళ్ల క్రితం ఉపయోగించిన పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఊహిస్తున్న దాని కన్నా చాలా ఏళ్ల కిందటే మానవులు మంటను వాడుకున్నట్టు ఇది రుజువు చేస్తోంది.
- కొత్తరకం సోడియం అయాన్, సాలిడ్ స్టేట్ బ్యాటరీలను శాస్త్రవేత్తలు రూపొందించారు. విద్యుత్ వాహనాల్లో వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీలకు ఇవి సురక్షితమైన, చవకైన ప్రత్యామ్నాయాలు కావటం గమనార్హం.
- పాత ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి బీఏఈటీఏ పదార్థాన్ని సృష్టించారు. ఇది గాలిలోంచి కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించటానికి తోడ్పడుతుంది.
- అతి చల్లటి -15 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత గల మంచులోనూ ఆల్గే కదులుతున్నట్టు పరిశోధకులు కనుగొన్నారు. ఇంత చల్లటి ఉష్ణోగ్రత వద్ద సంక్లిష్ట కణాల్లో కదలికలను గుర్తించటం ఇదే తొలిసారి. జీవుల పరిమితిని మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఇది నిరూపించింది. ఐస్‌ల్యాండ్‌లో అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావా చల్లబడిన కొద్ది గంటల్లోనే అందులో సూక్ష్మ క్రిములు వృద్ధి చెందటం మొదలైనట్టూ పరిశోధకులు గుర్తించారు.

అద్విక కేసులో మరో ఏజెంట్ అరెస్టు

విజయవాడ, న్యూస్‌టుడే: అద్విక ట్రేడింగ్ కంపెనీ మోసం కేసులో మరో ఏజెంట్‌ని సిట్ పోలీసులు అరెస్టు చేశారు. గుంటూరుకు చెందిన రామిరెడ్డి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అక్కడ సుమారు 140 మందితో అద్విక ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడి పెట్టించారు. దాదాపు రూ.2 కోట్ల మేర కమీషన్ రూపంలో లబ్ధి పొందాడు. లబ్ధి పొందిన నగదు తిరిగి ఇచ్చేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సిట్ పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను. 82.5KV కెపాసిటిగల Kirloskar, Cummins, Ashok Leyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

గుంటూరు సిటీ లిమిట్స్ నుండి కేవలం 5Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రా వారి Luxurio. 105ప్రీమియం 4BHK విల్లాలు, 4 వైవిధ్య భరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్ ఎంట్రన్స్ ఆర్చ్ 40 అ|| CC రోడ్స్ కాంపౌండ్‌వాల్ సోలార్‌ఫెన్సింగ్‌తో, CC TV, CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్. బ్యాంక్‌లోన్ కలదు. 9866833383, 8142223456.

JOBS

WANTED exp MBA-Marketing graduates to work in a well reputed real estate company. Age below 35yrs. 2wheeler is must & willing to travel extensively with in Guntur limits. Attractive salary & Inc. mail:h4hanumanth@gmail.com. ✆ 9553155743.

గుంటూరు సిటీ ప్రజలకు న్యూ ఇయర్ & సంక్రాంతి శుభాకాంక్షలు. KKR ఫుడ్ కోర్ట్, బ్రాడీపేట 5/14, గుంటూరు. స్వచ్ఛమైన నేతి జీడిపప్పు మటన్ & చికెన్ బిర్యానీలు లభించును. డ్రింక్ ఫ్రీ. ఆర్డర్స్ కొరకు. 6301895461.

అకౌంటెంట్ మరియు గుమస్తా కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. జీ: 18 to 28 వేలు. KK డిస్ట్రిబ్యూటర్, బ్రాడీపేట్ 4/2, GNT. 9393922448.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకొరకు సంప్ర. ✆ 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీ: 14000/- నుండి 21000/- వరకు. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరముల కొరకు సంప్ర. ✆ 9248713335.

అకౌంట్స్ మేనేజర్ కావలెను. బికాం, 4సం||లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ వేయగలిగిన వారు kamathamjob@gmail.com కు పంపగలరు. వేతనం: రూ. 25,000/- నుండి రూ.30,000/-.

గుంటూరు, బ్రాడీపేటలో గల మా నెట్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న లేడీ కావలెను. ✆ 72868 42671.

గుంటూరు బార్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, వెయిటర్లు, సప్లయర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. ✆ 81431 98968, 70753 38338.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

విజేతలు హిందూ కళాశాల, కేఎల్, వీవీఐటీ విశ్వవిద్యాలయాల జట్లు

ముగిసిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్

EENADU SPORTS LEAGUE 2025

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే

క్రీడల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ పేర్కొన్నారు. మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల, సీనియర్స్ విభాగంలో కె.ఎల్ విశ్వవిద్యాలయం, మహిళల విభాగంలో వీవీఐటీ విశ్వవిద్యాలయం జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలు క్రికెట్ పోటీల్లో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. ఇటీవల భారత్ మహిళల జట్టు ప్రపంచ కప్ సాధించిందని గుర్తుచేశారు. ఈనాడు గత 15 ఏళ్లుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడం అభినందనీయమన్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ కె.సాంబశివరావు మాట్లాడుతూ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారన్నారు. చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో మ్యాచ్‌లు జరిగాయన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 విజయవంతంగా జరగడానికి సహకరించిన చలపతి విద్యాసంస్థలు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు క్రీడల్లో స్ఫూర్తి పెంచేందుకే ఈనాడు ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ఫైనల్‌లో తలపడుతున్న కేఎల్‌యూ, ఎన్ఆర్ఐటీ సీనియర్స్ జట్లు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

సీతారామ్ ఆదిత్య రుచిత

మాట్లాడుతున్న ఏఎస్పీ రవికుమార్, వేదికపై ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ప్రతినిధి సాంబశివరావు, చలపతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

జూనియర్స్‌లో హిందూ కళాశాల జట్టు విజేత

జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల(గుంటూరు)-ఎన్నారైటీ కళాశాల(విశదల)జట్ల మధ్య ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఎన్నారైటీ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 6 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. బరిలోకి దిగిన హిందూ కళాశాల జట్టు 8.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సీతారామ్ 2 కీలక వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు.

సీనియర్స్ విభాగంలో కేఎల్ యూనివర్సిటీ బృందం సత్తా

సీనియర్స్ విభాగంలో జేసీ లా కళాశాల జట్టు(గుంటూరు)-కేఎల్ యూనివర్సిటీ(వడ్డేశ్వరం) జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కేఎల్ యూనివర్సిటీ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. అనంతరం 124 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జేసీ లా కళాశాల జట్టు వరుస వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలో 70 పరుగులకే పరిమితమైంది. ఆదిత్య 18 బంతులకు నాలుగు ఫోర్లు, నాలుగు సిక్స్‌లు కొట్టి 46 పరుగులు చేశాడు. 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఓ వికెట్ తీసి జట్టు గెలుపునకు ప్రధాన కారకుడయ్యాడు. అఖిల్ వరుసగా మూడు ఫోర్లు కొట్టాడు.

వీవీఐటీ యూనివర్సిటీ మహిళా జట్టుదే ట్రోఫీ

మహిళల విభాగంలో వీవీఐటీ యూనివర్సిటీ(నంబూరు)-ఏఎంరెడ్డి(నరసరావుపేట) జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఏఎంరెడ్డి కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన వీవీఐటీ జట్టు 10 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసింది. 119 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఏఎంరెడ్డి జట్టు 10 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. 54 పరుగుల తేడాతో వీవీఐటీ జట్టు విజయం సాధించింది. రుచిత 3 ఫోర్లతో 21 పరుగులు చేసి, ఒక వికెట్ తీసి జట్టు గెలుపునకు కారణమైంది.

రన్నరప్ జట్లు

ఏఎంరెడ్డి మహిళా జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

సీనియర్స్: జేసీ లా కళాశాల జట్టు

జూనియర్స్: ఎన్‌ఆర్‌ఐటీ జట్టు

(c) eenadu

ఇల వైకుంఠం.. ఇదే వైభోగం..

సర్వాలంకరణలో గుడ్లవల్లేరు సత్యనారాయణస్వామి మూలవిరాట్టు

జిల్లాలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు వేకువజామునే స్వామివారి దర్శనానికి బారులుదీరారు. శ్రీకాకుళంలో గరుడ వాహనంపై స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు - న్యూస్‌టుడే, గుడ్లవల్లేరు, ఘంటసాల

స్కానింగ్ పాయింట్ వద్ద లడ్డూల పంపిణీ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రి భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా రూ.500 టికెట్ తీసుకున్న భక్తులకు టికెట్ స్కాన్ చేసిన వెంటనే రెండు లడ్డూలు అందించే ప్రక్రియను మంగళవారం ప్రారంభించారు. గతంలో భక్తులకు టికెట్లు ఇచ్చిన తర్వాత వారు తిరిగి ఆ కౌంటరు వద్దకు వచ్చినప్పుడు మాత్రమే లడ్డూలను అందజేసేవారు. కొంత మంది భక్తులు ప్రసాదం తీసుకోకుండా వెళ్లినప్పటికీ వాటి లెక్క తేలక పోవడాన్ని పరిగణనలోకి తీసుకొని స్కానింగ్ పాయింట్ వద్ద మాత్రమే లడ్డూ ప్రసాదాలు భక్తులకు అందజేయాలని సిబ్బందికి ఈవో శీనానాయక్ ఆదేశించారు. దీంతో రూ.500 టికెట్ తీసుకున్న ప్రతి ఒక్కరికి రెండు లడ్డూలు అందుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేరాలు తగ్గించి.. న్యాయాన్ని దరిచేర్చి..

ఎన్టీఆర్ కమిషనరేట్ వార్షిక నేర గణాంక నివేదిక విడుదల

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ నేరవార్తలు

ఈ ఏడాది ఎన్టీఆర్ కమిషనరేట్‌లో నేరాల సంఖ్య తగ్గింది. గత సంవత్సరంతో పోలిస్తే 2025లో 21.66శాతం తక్కువ నమోదైంది. గతేడాది మొత్తం 11,977 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది 9,503 కేసులే రిజిస్టర్ అయ్యాయి. వార్షిక నేర గణాంకాలను ఎన్టీఆర్ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో విడుదల చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం ద్వారా తగ్గించగలిగామని సీపీ వివరించారు. గత ఏడాదితో పోలిస్తే.. ప్రాపర్టీ నేరాలు 39.83 శాతం తగ్గాయి. భౌతిక దాడులు.. 12.53 శాతం, మహిళలపై నేరాలు.. 15.11 శాతం, పోక్సో కేసులు.. 23.64 శాతం, రోడ్డు ప్రమాదాలు.. 23.39 శాతం, సైబర్ నేరాలు 45.05 శాతం మేర తగ్గాయి. ఆర్థిక నేరాలు 12.68 శాతం, నార్కోటిక్స్ కేసులు 19.57 శాతం పెరిగాయి.

☛ నేరం చేసిన నిందితులకు శిక్షలు పడే శాతంలో గణనీయమైన మెరుగుదల నమోదైంది. ప్రతి రెండో కేసులో శిక్ష పడుతోంది. 2024లో మొత్తం 1,395 శిక్షలు పడ్డాయి. శిక్షల శాతం 37శాతం ఉంది. 2025లో గణాంకాలు మెరుగయ్యాయి. 2,123 శిక్షలు పడ్డాయి. దీంతో శిక్షల శాతం 50కు పెరిగింది. యావజ్జీవ, మరణించే వరకు శిక్షలు తొమ్మిది కేసుల్లో పడ్డాయి. పదేళ్లు అంతకంటే ఎక్కువ.. 18 కేసుల్లో, 3 నుంచి 7 ఏళ్లు.. 27 కేసుల్లో శిక్షలు పడ్డాయి. ✦ రోడ్డు ప్రమాదాల్లో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని చనిపోయిన, గాయపడిన కుటుంబాలకు పరిహారం మంజూరులో కమిషనరేట్ దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.

'గ్లింప్సెస్ ఆఫ్ 2025' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీ రాజశేఖరబాబు తదితరులు

పెరుగుదల/తగ్గుదల	2024	2025	శాతం
భౌతికదాడులు			
హత్యలు	39	34	-14.71
నేరపూరిత హత్య	7	4	-75
అల్లర్లు	11	4	-175
కిడ్నాప్	54	46	-17.39
గాయపరచటం	87	71	-22.54
స్వల్పంగా "	733	655	-11.91
హత్యాయత్నం	84	88	+4.55
మహిళలపై నేరాలు			
వివాహ సంబంధ	877	796	-10
అత్యాచారం	106	103	-3
వ్యక్తిత్వానికి భంగం	823	670	-19
రోడ్డు ప్రమాదాలు			
తీవ్రమైనవి	428	357	-16.58
మరణాలు	454	366	-19.38
సాధారణ	937	738	-21.23

సైబర్ క్రైం..

	2024	2025
1930కి ఫిర్యాదులు	4797	4308
ఆపిన సొమ్ము (రూ.కోట్లు)	8.26	9.54

సైబర్ నేరాలపై పోలీసు అధికారులు విస్తృతంగా ప్రచారం చేశారు. కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాంకర్లతో కలిసి డిజిటల్ అరెస్టు, పెట్టుబడుల మోసాలు వంటి సైబర్ నేరాలపై పోస్టర్లు ముద్రించి విస్తృతంగా ప్రచారం చేశారు. గత ఏడాదితో పోలిస్తే సైబర్ నేరాల సంఖ్య తగ్గింది. రికవరీ/ ఫ్రీజ్ చేసిన సొమ్ము పెరిగింది. మొత్తం 328కు గాను 238 కేసుల్లో రూ.2కోట్ల మేర పరిహారం మంజూరైంది. ✦ 'డ్రోన్ కమాండ్ కంట్రోల్ సెంటర్' అనే డ్యాష్‌బోర్డును కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అభివృద్ధి చేశారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని డ్రోన్లను దీని ద్వారా పర్యవేక్షణకు వీలవుతుంది. ఇవి చిత్రీకరించే దృశ్యాలనూ వీక్షించేందుకు అవకాశం కలిగింది.

మృతుల్లో ద్విచక్ర వాహన చోదకులే ఎక్కువ

2025లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 366 మంది మరణించగా వారిలో పాదచారులు 107 మంది, ద్విచక్ర వాహన చోదకులు 209 మంది ఉన్నారు. వీరుకాక త్రీవీలర్స్ 18, నాలుగు చక్రాల వాహనచోదకులు 13, హెవీ వెహికల్స్ 4, ఇతర వాహనాలపై మరణాలు 15 ఉన్నాయి.



ఇటువంటి వినూత్న సాంకేతిక ఆవిష్కరణల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. తద్వారా వీరి సృజనను వివిధ అవసరాలకు వినియోగించుకునేందుకు వీలు కలుగుతోంది.

నార్కోటిక్స్

	2024	2025
నమోదు చేసిన కేసులు	111	138
పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ నమోదు	0	22

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈగల్ బృందాలు, టాస్క్‌ఫోర్స్, శాంతిభద్రతల విభాగం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టడంతో కేసులు పెరిగాయి. గంజాయి విక్రయాలతో పోలీసులకు సవాలుగా నిలిచిన వారిపై పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించారు.

అందరి మద్దతుతో గుడివాడ అభివృద్ధి

'ఐ లవ్ గుడివాడ' సుందరీకరణ దీపాలను ప్రారంభించిన అనంతరం నేతలతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ నియోజకవర్గం అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.237.65 కోట్ల నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏజీకే ఉన్నత పాఠశాల వద్ద పట్టణ సుందరీకరణ పనులలో భాగంగా 'ఐ లవ్ గుడివాడ' విద్యుత్ దీపాల ఫొటోస్పాట్‌ను మంగళవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రజలు ఇస్తున్న మద్దతు తనలో ఆత్మస్థైర్యాన్ని పెంచిందన్నారు. గుడివాడలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్, నేతలు దింట్యాల రాంబాబు, పిన్నమనేని బాబ్జి, డాక్టర్ సత్యనారాయణ, గణేష్, నిమ్మగడ్డ సత్యసాయి, సుధారాణి, తులసీ రాణి, రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతీవారం కు.ని. చికిత్సలు చేయాలి

ఈనాడు కథనానికి స్పందించిన డీఎంహెచ్‌వో

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మూతపడి ఉన్న పీపీ యూనిట్‌ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ ఆకస్మికంగా సందర్శించారు. 'కు.ని. కుంటుపడి' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరగకపోవడంపై వివరాలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న డాక్టర్, సిబ్బందిని ఇక నుంచి ప్రతి వారం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయాలని ఆదేశించారు. పీపీ యూనిట్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అవనిగడ్డ పీపీ యూనిట్‌కు కు.ని.కేసులను తీసుకువచ్చి శస్త్ర చిత్సలు చేయించాలని ఆదేశించారు. వార్డును పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. డాక్టర్ మహేష్, డాక్టర్ సాయికిరణ్, పర్యవేక్షకుడు కె.తారక రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలిస్తున్న యుగంధర్

కూచిపూడిలో 51వ నాట్య పతాకోత్సవం మంగళవారం నిర్వహించారు. దాదాపు 100 మంది కళాకారులు పాల్గొని నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. - కూచిపూడి, న్యూస్‌టుడే

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ నేడే

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ బాలాజీ సూచనలతో జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జిల్లా వ్యాప్తంగా బుధవారం పంపిణీ చేస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

కొత్త ఏడాదికి.. పాసు పుస్తకాల కానుక

జనవరి 2-9 వరకు పంపిణీ



వైకాపా రంగులు.. జగన్ చిత్రాలతో పట్టాదారు పాసుపుస్తకాన్ని గత వైకాపా సర్కారు భ్రష్టు పట్టించింది. ఇందుకు భిన్నంగా పార్టీలు, రాజకీయాల ప్రమేయం లేకుండా రాజముద్రతో, 'రైతులు, రైతు కూలీల క్షేమం- ప్రభుత్వ ధ్యేయం' నినాదంతో పాసుపుస్తకాలు అందించేందుకు కూటమి సర్కారు రంగం సిద్ధం చేసింది.

గ్రామ సభలే వేదికగా.. రీసర్వే పూర్తి చేసిన గ్రామాల్లో జనవరి 2 నుంచి 9వ వరకు మంజూరైన ప్రాంతాల్లో పంపిణీ చేయాలని నిర్ణయించారు. గతంలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన పత్రాలు మొత్తం వెనక్కి తీసుకుని ఈ పాస్‌పుస్తకాలు ఇస్తారు. పంపిణీకి గ్రామసభలు పెట్టి అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేస్తారు. రైతులు ఇవి తీసుకున్నట్లు బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న వివరాల ప్రకారం తప్పులు లేని పాసుపుస్తకాలనే ఇస్తారు. డివిజన్ల నుంచి మండల కేంద్రాలకు, గ్రామాలకు సరఫరా చేస్తారు. దాదాపు 10 నెలలుగా పాసు పుస్తకాలు లేక రుణాలు, క్రయవిక్రయాల విషయంలో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రభుత్వ నిర్ణయంతో ఊరట దక్కనుంది. - **ఈనాడు, అమరావతి**

ఆకుపచ్చ కవచం.. ఆపేను ప్రమాదం..

నాలుగు, ఆరు వరుసల జాతీయ రహదారుల మధ్యలో డివైడర్ నిర్మాణానికి నిబంధన మేరకు స్థలం వదిలి అందులో మొక్కలు పెంచుతారు. దీనివల్ల పక్క వరుసలో వచ్చే వాహనాల లైట్లు ఇటు వెళ్లే వారి కళ్లపై పడకుండా రక్షణ కల్పిస్తాయి. రాత్రివేళ ప్రయాణం సాఫీగా సాగుతుంది. జాతీయ రహదారుల్లోని వంతెనపై ఇంత ఖాళీ స్థలం వదిలే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇలా రేడియం స్టిక్కర్లు ఉండే గ్రీన్ ప్యాడ్లు అమర్చుతున్నారు. **-ఈనాడు, అమరావతి**

రోడ్డు దాటాలంటే.. నిత్యం గండమే..

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిలో సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మొదలుకొని ఈడ్పుగల్లు వరకు రోడ్డుకు ఇరువైపులా పాఠశాలలు, కళాశాలలు అనేకం ఉన్నాయి. సాయంత్రం 4గంటల నుంచి 6గంటల మధ్య విద్యార్థులు రోడ్డు దాటాలంటే భయపడుతున్నారు. ఆటోలను రోడ్డు మధ్యలో నిలిపేస్తున్నారు. వాహనాలు తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గంగూరు, ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జంక్షన్ల వద్ద ఈ పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో కానిస్టేబుల్‌ను పెట్టి ట్రాఫిక్‌ను నియంత్రిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. **-ఈనాడు, కృష్ణా**

అక్రమాల జలధార

వైకాపా హయాంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో జలగలు

ఈనాడు, అమరావతి

గ్రామీణ నీటి సరఫరా శాఖలో కొందరు అధికారులు వైకాపా పాలనలో అడ్డగోలుగా దోచుకున్నారు. పైపులైన్ల పనుల చాటున ఇష్టారాజ్యంగా స్వాహా చేశారు. నాణ్యతకు నీళ్లొదిలి, నిబంధనలు గాలికొదిలారు. నాసిరకం పనులు చేయించి కొందరు గుత్తేదారులకు అక్రమంగా బిల్లులు చేయించి వారి ద్వారా లబ్ధి పొందారు.

స్వాహాకార పర్వం.. ✹ జి.కొండూరు మండలం గడ్డమణుగులో గుత్తేదారులు కొనుగోలు చేసిన పైపులకు నాణ్యతా ధ్రువపత్రాలు లేవు. ఐజీఎస్టీ చెల్లింపు పత్రాలు, బిల్లులు సవ్యంగా లేవు. అధికారులు గుత్తేదారులతో కుమ్మక్కై బిల్లులు మంజూరు చేయించి రూ.70లక్షలు స్వాహా చేశారు. ✹ గన్నవరం డివిజన్‌లోని ఎన్‌ఏ పేటలో సిన్‌టెక్స్ ట్యాంకుల నిర్మాణంలో 5వేల లీటర్లకు బదులు రూ.3వేల లీటర్ల సామర్థ్యంలో నిర్మాణం చేపట్టి సొమ్ము చేసుకున్నారు. గంపలగూడెం మండలం తునికిపాడులో జడ్పీ, ఎంపీ నిధులు అనుసంధానం చేసి చేపట్టాల్సిన పైపులైను పనులకు ఎంపీ నిధులు మాత్రమే మంజూరు కాగా జడ్పీ నిధులు మంజూరు కాకుండానే టెండర్లు పిలిచారు. పనులు చేయించి గుత్తేదారులు చెల్లించే టెండర్ల డిపాజిట్ మొత్తం నుంచి రూ.లక్షల్లో బిల్లులు చెల్లించినా ఇప్పటికీ చర్యలు లేవు. ✹ పోరంకి పంచాయతీ నుంచి పురపాలికలో చేరినా ప్రజారోగ్య విభాగం చేయాల్సిన పనులను పంచాయతీ చేస్తున్నట్లు మాయ చేసి 2లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణ పనులకు రూ.58లక్షల మంజూరు చేయించారు. విషయం బయటికి రాకుండా ఆన్‌లైన్ టెండర్‌కు బదులు బాక్స్ టెండర్ పిలిచి భారీగా దోచుకున్నారు. ✹ అప్పట్లో జిల్లాలో బోర్లు, మోటార్లు ఏర్పాటు చేశారు. రూ.5లక్షలు దాటితే టెండర్లు పిలవాలని, పనుల విలువను రూ.86,500 రూ.40,290, రూ.49,000, రూ.1,81,620 విడదీసి నామినేషన్ పద్ధతిలో అక్రమంగా వారికి నచ్చిన వారితో చేయించుకున్నారు. నామినేషన్ పద్ధతిలో పనులు చేయించినా అడ్డగోలుగా రూ.13.62శాతం కాంట్రాక్టర్ ప్రాఫిట్ పేరుతో పక్కదారి పట్టించారు.

తిలాపాపం..

వైకాపా పాలనలో పని చేసిన మైలవరం, విజయవాడ, గన్నవరం డివిజన్ల పరిధిలోని ఈఈ, డీఈ, ఏఈలు అకౌంట్స్ అధికారులలో కొందరు కథ నడిపించారు. మిగిలిన వారితో పోలిస్తే ఓ ఈఈ అడ్డదిడ్డంగా దోచుకున్నారు. అప్పట్లో ఉద్యోగ విరమణ దగ్గరలో ఉండడంతో గుత్తేదారుల నుంచి రూ.లక్షల్లో మింగేసి బిల్లుల మంజూరు చేశారు. విజయవాడ నడిబొడ్డున రూ.3కోట్లతో విల్లా కొన్నారు. చివరికి కార్యాలయంలో టీవీ ఎత్తుకుపోయాడు.. తాజాగా ప్రభుత్వం ఈ అక్రమాలపై విచారణకు ఆదేశించడంతో అధికారుల గుండెల్లో గుబులు పుడుతోంది.

వంశీ కోసం ముమ్మరంగా గాలింపు

ఈనాడు - అమరావతి: వైకాపా నేత వల్లభనేని వంశీ, అతని అనుచరుల కోసం నగర పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. గన్నవరం తెదేపా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అనుచరులపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో మాచవరం పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఇందులో వంశీతో పాటు ఆయన అనుచరులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో అరెస్టు కాకుండా తప్పించుకునేందుకు గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్నారు. వైకాపా నేతను అరెస్టు చేసేందుకు మొత్తం మూడు బృందాలు రంగలోకి దిగాయి. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరులో పోలీసులు గాలిస్తున్నారు. ఈ నగరాల్లో తలదాచుకునే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. వంశీ సన్నిహితులు, బంధువుల ఫోన్లపై నిఘా పెట్టారు. వారికి వస్తున్న కాల్స్‌ను విశ్లేషిస్తున్నారు. ఫోన్ ఉపయోగించడం లేదని భావిస్తున్నారు. ఇతరుల ఫోన్ల ద్వారా కొందరితో టచ్‌లో ఉన్నారన్న అనుమానంతో నిఘా పెట్టారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న అతని అనుచరులు కూడా ఫోన్లు స్విచాఫ్ చేసి గన్నవరం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

ఉన్నత చదువుకు.. 'విద్యాలక్ష్మి' ఆసరా

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ప్రతిభ ఉన్న విద్యార్థుల చదువు ఆర్థిక సమస్యల కారణంగా ఆగిపోకూడదన్న లక్ష్యంతో వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యాలక్ష్మి పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా రుణం ఎలా పొందాలి? ఎవరిని సంప్రదించాలి? ఏయే పత్రాలు ఉండాలో తెలుసుకుందాం.

ఎప్పుడైనా దరఖాస్తు చేయవచ్చు...

ఈ పథకానికి ఇప్పట్లో తుది గడువు అంటూ ఏమీలేదు. అవసరం ఉన్నవారు ఎప్పుడైనా దరఖాస్తు చేయవచ్చు. పేద విద్యార్థులు సైతం వినియోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. కేంద్ర ఆర్థిక శాఖ, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలు ఈ పథకం అమలుకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తెచ్చాయి. ఆసక్తిగల విద్యార్థులు www.vidyalakshmi.co.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి అడిగిన పూర్తి వివరాలు నమోదు చేయాలి. ఒక విద్యార్థి ఒకేసారి గరిష్ఠంగా మూడు బ్యాంకులకు రుణం కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. మనకు నచ్చిన బ్యాంకులు ఎంపిక చేసుకున్న తరువాత రుణ సమాచారం చరవాణి, ఈ-మెయిల్‌కు ఎప్పటికప్పుడు వస్తుంది. ఈ పథకంలో 36కు పైగా బ్యాంకులు నమోదై ఉన్నాయి. ఎస్‌బీఐ, కెనరా బ్యాంకు, ఐవోబీ, యూనియన్, సెంట్రల్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెడీఎఫ్‌సీ, ఇలా అనేక బ్యాంకుల నుంచి రుణాలు పొందవొచ్చు.

రూ.10 లక్షల వరకు..

ఈ పథకంలో రూ.10 లక్షల వరకు రుణం పొందడానికి అవకాశం ఉంది. రూ.4.5 లక్షల రుణం వరకు కేంద్ర ప్రభుత్వమే వడ్డీ భరిస్తుంది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.4లక్షల లోపు ఉండి డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ ఇలా వివిధ కోర్సులు చదివే వారు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏ పత్రాలు సమర్పించాలి..

విద్యా సంస్థ అందించే టీసీ, మార్కుల జాబితా, ఇప్పటి వరకు ఏవైనా ఉపకారవేతనాలు పొందితే ఆ వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన ర్యాంకు కార్డు, ప్రవేశ అనుమతి పత్రాలు, కోర్సుకు సంబంధించిన ఫీజుల అంచనా వివరాలు, తల్లిదండ్రులు, సంరక్షకుని వివరాలు అందజేయాలి. విద్యార్థి పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ప్రభుత్వ ఉద్యోగులైతే వేతన ధ్రువపత్రాలు అందించాల్సి ఉంటుంది. వీటితో పాటు నివాస ధ్రువపత్రం లేదా ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు జతచేయాలి.

పతకాల మోత... బహుమతుల ఈత

షూటింగ్.. ఆక్వాటిక్స్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

విజయవాడకు చెందిన క్రీడామణులు 2025లో జాతీయ స్థాయిలో సత్తా చాటారు. అంతర్జాతీయ వేదికపై రాణించడమే లక్ష్యంగా ముందుకు సాగారు. కుటుంబ సభ్యుల సహకారంతో సాధన చేస్తూ. . భవిష్యత్తులో అనుకున్నది సాధించాలని నిత్యం శ్రమించారు. ఒకరు షూటింగ్‌లో పతకాల మోత మోగించగా.. మరొకరు ఆక్వాటిక్స్‌లో అదరగొట్టారు. 2025లో మెరిసిన ఇద్దరి క్రీడాకారిణులపై 'న్యూస్‌టుడే' కథనం.

- న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు

కాకినాడ నుంచి నగరానికి వచ్చి..

ఇంటర్ చదువుతున్న **అక్షయ దాయం** కాకినాడకు చెందిన దాయం రాజేంద్రం, శాంతకుమారి దంపతుల కుమార్తె. కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు వద్ద శిక్షణ తీసుకుంటోంది. అందు కోసం తల్లి విజయవాడలోనే ఉంటూ ప్రోత్సహిస్తున్నారు. 2023లో కేరళలోని తిరుచునాపల్లిలో జరిగిన జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడి మిక్స్‌డ్ యూత్ కేటగిరీలో పసిడి సాధించింది. ఈ ఏడాది జూన్‌లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలో సీనియర్స్, జూనియర్స్ (అండర్-19) విభాగాల్లో రెండు రజతం, యూత్ (అండర్-17) విభాగంలో పసిడి సొంతం చేసుకుంది. అక్టోబరులో ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో తలపడి 10 మీ. పీప్ సైట్ ఈవెంట్‌లో పసిడి సాధించింది. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు 6 పసిడి, 4 రజత పతకాలు కైవసం చేసుకుంది. వచ్చే నెల 1న నుంచి 10వ తేదీ వరకు భోపాల్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తోంది

అంతర్జాతీయ వేదికపై మెరవడమే లక్ష్యం..

ఉండవల్లికి చెందిన నడకుదిటి టీటీ, గాయిత్రి శ్రీదేవి దంపతుల కుమార్తె **పావని సరయు** (16). 2013లో ఆక్వాటిక్‌లో శిక్షణ ప్రారంభించింది. అహ్మదాబాద్‌లో ఆగస్టులో జరిగిన జాతీయ స్థాయి పోటీలో 200 మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో రజతం సాధించింది. డిసెంబరు 12న దిల్లీలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీల్లో తలపడి 200 మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో రజతం కైవసం చేసుకుంది. మంగళూరులో డిసెంబరు 20 నుంచి 22వ తేదీ వరకు జరిగిన జాతీయ ఫిన్ స్విమ్మింగ్ పోటీలో 200 మీ. 'బై ఫిన్'లో పసిడి, 50 మీ. 'అప్నియా'లో రజతం, 200 మీ. 'సర్ఫేస్'లో కాంస్యం సాధించింది. ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో సుమారు 90 పసిడి, 7 రజత పతకాలు, జాతీయ స్థాయిలో సుమారు పది పసిడి, ఏడు రజత, మూడు కాంస్య పతకాలు గెలుచుకుంది. ప్రస్తుతం మంగుళూరులో కోచ్ పి. అభిలాష్ వద్ద శిక్షణ పొందుతోంది.

కొత్త విధానంలో.. ఇంటర్ పరీక్షలు

ప్రథమ ఏడాది విద్యార్థులకే మార్పులు

ఇంటర్ ప్రథమ ఏడాది విద్యార్థులకు పరీక్ష విధానంలో నూతన మార్పులు తీసుకొచ్చారు. ప్రశ్నపత్రం రూపొందించే తీరు మారింది. పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ఇప్పటికే విడుదల చేసింది. కొత్త పద్ధతి విద్యార్థులకు ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.

– ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

32 పేజీలతో బుక్‌లెట్..

భౌతిక, రసాయన శాస్త్రాలకు 85 మార్కుల ప్రశ్నపత్రం ఇస్తారు. ప్రస్తుత విధానంలో 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నలకు జవాబులు రాయాలి. ★ గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలు, చరిత్ర, కామర్స్, రాజనీతి శాస్త్రం, ఎకనామిక్స్ పరీక్ష రాసే వారికి 32 పేజీలతో కూడిన బుక్‌లెట్ ఇస్తారు. గతంలో 24 పేజీలే ఉండేవి. ప్రశ్నల సంఖ్య పెరగడంతో ఈ మార్పులు చేశారు. ★ భౌతిక, రసాయన, జీవ శాస్త్రాల్లో 29 (85) మార్కులు వస్తే ఉత్తీర్ణత సాధించనట్టే.

☆ జిల్లాలో ప్రభుత్వ కళాశాలలు: 08 ☆ ప్రైవేటు: 110 ☆ సాంఘిక సంక్షేమం: 5 ☆ ప్లస్ వన్: 38 ☆ ఏపీఆర్జేసీ: 1 ☆ ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులు: 24,173

100 మార్కులకే గణితం

గతంలో 150 మార్కులకు ఉండేది. ఆ తరువాత గణితం-1ఏ, 1బీగా మార్చి 75 మార్కులకు ఒక్కో పేపర్ చొప్పున ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అమలు చేశారు. ప్రస్తుతం మొదటి ఏడాది విద్యార్థులకు గణితంలో ఒకే పేపర్ విధానాన్ని తెచ్చారు. 100 మార్కులకు కుదించారు.

నమూనా పరీక్షలు నిర్వహించాం

ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు కొత్త విధానంపై అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే పలు మార్లు నమూనా పరీక్షలు నిర్వహించాం.

- ప్రభాకర్ ఆర్‌ఐవో, ఉమ్మడి కృష్ణా జిల్లా

(c) eenadu

ఏఎన్నార్ కళాశాలకు ఎ.ఎస్.నారాయణ రూ.లక్ష విరాళం

డాక్టర్ ఎ.ఎస్.నారాయణను సత్కరిస్తున్న వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస్

గుడివాడ, న్యూస్‌టుడే: అక్కినేని నాగేశ్వరరావు కళాశాలకు హైదరాబాద్‌కు చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎ.ఎస్. నారాయణ రూ.లక్ష విరాళం ఇచ్చారని కళాశాల వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్‌లో నారాయణను ఆయన మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావుకు సన్నిహితుడైన నారాయణ కళాశాల వజ్రోత్సవాలకు రాలేక పోయారన్నారు. కళాశాల అభివృద్ధికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అక్కినేని నాగేశ్వరరావు స్వగ్రామం అయిన రామాపురంలో కూడా గతంలో నారాయణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకాకుళేశ్వరస్వామి 'ఉత్తర ద్వార దర్శనం'

శ్రీకాకుళం(ఘంటసాల), న్యూస్‌టుడే: 'వైకుంఠ ఏకాదశి'ని పురస్కరించుకుని శ్రీకాకుళంలోని రాజ్యలక్ష్మి సమేత శ్రీకాకుళేశ్వరస్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకాకుళం సమీపంలోని కృష్ణా నదిలో తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. చల్లపల్లి రాజా వంశీయులు యార్లగడ్డ శివరామప్రసాద్ దంపతులు, కుటుంబ సభ్యులు దేవతామూర్తులకి పూజలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన డొక్కు లక్ష్మీనారాయణ, శివపార్వతి దంపతులు, కుమారులు వెంకటసాంబ శివచలం, సత్య రఘు రామాంజనేయ ఆధ్వర్యంలో స్వామివారికి పుష్పాలంకరణ జరిగింది. హరినామ స్మరణలతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, తదితర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేసి గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవంలో పాల్గొన్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు, ఈవో తోట చెన్నకేశవరావు పర్యవేక్షించారు. జడ్పీ మాజీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కూటమి నాయకులు మత్తి వెంకటేశ్వరరావు, తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, తాడికొండ చిన్నా, తదితరులు పూజలు చేశారు.

వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోండి: ఎస్పీ

విద్యాసాగర్‌నాయుడు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు సూచించారు. వేడుకల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, కేకులు కోయడం, అశ్లీల నృత్యాలు, డీజేలు వాడకం, ద్విచక్ర వాహనాలపై పీట్స్ చేయకూడదని స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీస్ పికెట్లు, గస్తీ బృందాల పర్యవేక్షణ, ముఖ్య కూడళ్లలో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలన్నారు. నూతన సంవత్సరంలో అందరూ క్షేమంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

బైపాస్ అనుసంధాన పనులు ప్రారంభం

చిన్నఆవుటపల్లి వద్ద చేపడుతున్న పనులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చిన్నఆవుటపల్లి నుంచి గొల్లపూడి వరకు నూతనంగా నిర్మించిన పశ్చిమ బైపాస్‌ను చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి అనుసంధాన పనులు తాజాగా ప్రారంభమయ్యాయి. గత నాలుగు న్నరేళ్లుగా నత్తనడకన నడిచాయి. చిన్నఅవుటపల్లి జీరో పాయింట్ వద్ద ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులను పూర్తి చేశారు. హైవేను దారి మళ్లించి పనులను వేగవంతం చేశారు. పొక్లెయిన్ల సాయంతో అనుసంధాన మార్గంలో మెరక, ఇతర లెవలింగ్ పనులను చేపడుతున్నారు. వీలైనంత త్వరలో పనులను పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు గుత్తేదారులు తెలిపారు.

న్యూస్‌టుడే- విజయవాడ క్రీడలు

కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 జిల్లా స్థాయి పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. మంగళవారం జరిగిన సెమీ ఫైనల్స్‌లో వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, నలంద డిగ్రీ కళాశాల జట్లు సీనియర్స్ విభాగంలో ఫైనల్స్‌కు ప్రవేశించగా.. జూనియర్ విభాగంలో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు తుదిపోరుకు చేరుకుంది. ఇప్పటికే ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల జట్టు ఫైనల్‌కు చేరింది.

KAMINENI HOSPITALS VIJAYAWADA

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

ఎస్.సుజన్ | జె.బన్నీ | సీహెచ్ వైభవ్ రాజ్

14 పరుగుల తేడాతో విజయం

తొలి మ్యాచ్‌లో వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 14 పరుగుల తేడాతో పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన పొట్టి శ్రీరాములు జట్టు బౌలింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన వీఆర్ సిద్ధార్థ జట్టు పది ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 71 పరుగులు చేసింది. ఎం.కుమారస్వామి 18, ఎస్.తరుణ్ సాయి 14 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్లు పి.ప్రభు ఏడు పరుగులు ఇచ్చి రెండు, పి.నిఖిల్ తొమ్మిది పరుగులు ఇచ్చి రెండు వికెట్లు కూల్చారు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన పొట్టి శ్రీరాములు కళాశాల జట్టు అయిదు వికెట్ల నష్టానికి 57 పరుగులే చేసింది. పి.ప్రభు 16 పరుగులు చేశాడు. ప్రత్యర్థి బౌలర్ ఎస్.సుజన్ పది పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎస్.సుజన్ ఎంపికయ్యాడు.

ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ.. తుది పోరు నేడే

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Digital Partner: ETV BHARAT, ఈనాడు.నెట్
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Organised by ఈనాడు

బ్యాటింగ్.. బౌలింగ్‌లో రాణించి...

రెండో మ్యాచ్‌లో నలంద డిగ్రీ కళాశాల జట్టు 26 పరుగుల తేడాతో శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నలంద జట్టు పది ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. బి.నిఖిల్ 18 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. జె.బన్నీ 12 పరుగులు జోడించాడు. ప్రత్యర్థి బౌలర్ జె.రోహిత్‌బాబు పది పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీవాసవి జట్టు అయిదు వికెట్లు కోల్పోయి 54 పరుగులకే పరిమితమైంది. ఎస్కే రాకిత్ 20 పరుగులు చేయగా.. ప్రత్యర్థి బౌలర్లు సీహెచ్ గోకుల్, జె.బన్నీ చెరో వికెట్ పడగొట్టారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా జె.బన్నీ ఎంపికయ్యాడు.

7.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకొని..

మూడో మ్యాచ్‌లో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు ఏడు వికెట్ల తేడాతో విశ్వశాంతి జూనియర్ కళాశాల జట్టుపై గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన విశ్వశాంతి జట్టు పది ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. ఎస్.హేమనాథ్ సాయి 14, వరుణ్ కిండో 12 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ సీహెచ్ వైభవ్‌రాజ్ ఆరు పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐ జట్టు 7.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సీహెచ్ వైభవ్ రాజ్ 20 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్లు ఎండీ సిద్ధిక్, ఎ.తనూజ్‌రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సీహెచ్ వైభవ్ రాజ్ ఎంపికయ్యాడు.

నేటి ఫైనల్ మ్యాచ్‌ల వివరాలు (జిల్లా స్థాయి)

- ★ నలంద డిగ్రీ కళాశాల × వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల (మొదటి మ్యాచ్)
- ★ ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల × ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల (రెండో మ్యాచ్)

స్వామి ఆదాయం రూ.6.64 లక్షలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి మంగళవారం భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. మొక్కులు తీర్చుకున్నారు. వివిధ సేవల రూపేణా రూ.6,64,137 ఆదాయం వచ్చినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్ పూజల ద్వారా రూ.1.20లక్షల ఆదాయం సమకూరిందన్నారు.

సేవానిరతితో జేజేలు అందుకున్న నాయకుడు కృష్ణారావు


కృష్ణారావు విగ్రహావిష్కరణలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ సురేష్ కుమార్, ఎమ్మెల్యే మండలి తదితరులు

టి.కొత్తపాలెం(నాగాయలంక), న్యూస్‌టుడే: సేవా నిరతితో ప్రపంచ వ్యాప్తంగా జేజేలు అందుకున్న గొప్ప నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం నాగాయలంక మండలం టి.కొత్తపాలెం గ్రామంలో మాజీ మంత్రి కృష్ణారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానులతో కలసి ఆవిష్కరించారు. టి.కొత్తపాలెం గ్రామ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కమిటీ నిర్వాహకులు బండ్రెడ్డి హరి ఆధ్వర్యంలో విజయవాడ హెల్ప్ హాస్పిటల్, రేపల్లె పోకస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ బస్ సేవలు అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉప్పెన కాళరాత్రి దివిసీమ అతలాకుతలమై శవాల దిబ్బగా మారిన నేపథ్యంలో తన సేవా నిరతితో కృష్ణారావు జేజేలు అందుకున్నారన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచ పటంపైకి తీసుకు వెళ్లేందుకు కృషి చేశారన్నారు. అధికారాన్ని తృణప్రాయంగా భావించి గాంధేయవాదాన్ని ఆచరించి చూపిన గొప్ప మనిషి అన్నారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, రాష్ట్రఅగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మండల బాలవర్ధిరావు మాట్లాడారు. నిరుపేదలకు వస్త్రదానం చేశారు. ప్రవాస భారతీయులు చందు శ్రీనివాసరావు, కిరణ్‌ప్రభ, సమ్మెట ప్రసాద్, డీసీ ఛైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, సర్పంచులు ఉదయభాస్కర్, శ్యాంప్రసాద్, రాజేష్, అంకాలు, తహసీల్దారు వీరాంజనేయప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆపద వేళ అండగా..

మానవత్వం చాటుతున్న నాల్గో ట్రాఫిక్ పోలీసులు

రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు న్యూస్‌టుడే

ఈ ఏడాది సెప్టెంబర్‌లో 30 మంది విద్యార్థులను ఎక్కించుకుని కళాశాలకు తీసుకువెళ్తున్న బస్సు డ్రైవర్ వీరాస్వామికి ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. జాతీయ రహదారి పక్కన ఉన్న గ్రీనరీ పెన్సింగ్‌ను ఢీకొట్టి సీటులో పడిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్సై రాజేష్ వెంటనే స్పందించి బస్సులోకి ఎక్కి డ్రైవర్‌కు సీపీఆర్ చేసి వెంటనే ఆసుపత్రికి తరలించారు. సకాలంలో సీపీఆర్ చేసి ఆసుపత్రికి తరలించడంతో డ్రైవర్ ప్రాణాలతో బయట పడ్డారు.

ఈ ఏడాది జనవరిలో డ్రైవర్ టి.కుమార్‌కు లారీ నడుపుతూ గుండెపోటు రావడంతో ప్రసాదంపాడు వద్ద జాతీయ రహదారిపై లారీ పక్కన నిలిపివేశాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీనివాస్ గమనించి వెళ్లి చూడగా.. డ్రైవర్ కుమార్ లారీ క్యాబిన్‌లో ఛాతీలో నొప్పితో పడిపోయి ఉన్నాడు. కానిస్టేబుల్ శ్రీనివాస్ విషయాన్ని నాల్గో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేష్ కుమార్‌కు తెలుపగా ఆయన వెంటనే గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించడంతో కోలుకున్నారు.

డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ పర్యవేక్షిస్తున్న సీఐ రమేష్ (పాత చిత్రం)

- విధినిర్వహణలో ఎంతో కఠినంగా ఉండే పోలీసులు ఆపద సమయాల్లో మానవత్వం చాటుతున్నారు. ప్రత్యేకంగా నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై విధులు నిర్వహిస్తున్న నాల్గో ట్రాఫిక్ పోలీసులు విధి నిర్వహణకే పరిమితం కాకుండా ప్రాణాలు రక్షిస్తున్నారు.

గ్రీన్ ఛానల్ ఏర్పాటు..

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాద బాధితులను గ్రీన్ ఛానల్ ద్వారా నిమిషాల వ్యవధిలో ఆసుపత్రిలో చేర్చుతున్నారు. రోడ్డు దాటలేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, మహిళలకు స్వయంగా సహాయం చేస్తున్నారు. డ్రోన్ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ రద్దీ గమనిస్తూ దాని ప్రకారం ట్రాఫిక్ మళ్లింపులు చేపడుతున్నారు.

అవగాహన సదస్సులు..

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం.. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం.. రాత్రి పూట వాష్ అండ్ గో అనే కార్యక్రమం ద్వారా నిద్ర సమయాల్లో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ సేవలకు పోలీస్ ఉన్నతాధికారుల నుంచి అనేక బహుమతులు, క్యాష్ రివార్డులు అందుకున్నారు.

తిరుమలకు 10 టన్నుల కూరగాయల విరాళం

కూరగాయల లారీకి జెండా ఊపుతున్న నరేంద్ర బాబు తదితరులు

రామవరప్పాడు న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం పది టన్నుల కూరగాయలను విరాళంగా పంపింది. పాఠశాల వైస్ ఛైర్మన్ పరిమి నరేంద్ర బాబు, డైరెక్టర్ సునంద జెండా ఊపి లారీని తిరుమలకు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండవ కుటుంబరావు స్ఫూర్తితో ఏటా ముక్కోటి ఏకాదశికి తితిదేకు కూరగాయల వితరణ చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ సేవను కొనసాగిస్తామన్నారు. స్కూల్ ఛైర్మన్ పరిమి పవన్ చందు, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజ్, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

సమ్మోహనం.. కూచిపూడి నాట్య పతాకోత్సవం

సన్మాన గ్రహీతలతో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ సభ్యులు, నాట్య గురువులు

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలం కూచిపూడిలో 51వ నాట్య పతాకోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీసిద్ధేంద్రయోగి నాట్య కళావేదికపై బొక్కా కుమారస్వామి స్మృత్యర్థం ఏర్పాటు చేసిన నాట్య ప్రదర్శనలను కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ గౌరవాధ్యక్షులు పసుమర్తి రామలింగశాస్త్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. హంసధ్వని కూచిపూడి నృత్యాలయం డైరెక్టర్ సీహెచ్ అజయ్‌కుమార్(విజయవాడ) శిష్యులు గణపతి ప్రార్థన చేశారు. డాక్టర్ సౌజన్య రాజన్(హైదరాబాద్), ఇందిరా పరాశరం(హైదరాబాద్), సుధా కామేశ్వరీ వేమూరి(కెనడా), కేఎన్ రాజేశ్వరి శ్రీధర్(హైదరాబాద్), పావని నరేంద్ర(విజయవాడ)ల శిష్యులు ప్రదర్శించిన పతాకగీతం, దశావతారాలు, దుర్గా తరంగం, జిమ్..జిమ్ తనన.. పూజా నృత్యం, అష్టలక్ష్మీ వైభవం తదితర ప్రదర్శనలు అలరించాయి. దాదాపు 100 మంది కళాకారులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. కూచిపూడి నృత్య గురువులైన నాట్య విశారద భాగవతుల మోహనరావు, యక్షగాన కంఠీరవ పసుమర్తి శేషుబాబులను సత్కరించారు. శ్రీసిద్ధేంద్రయోగి నాట్య కళాపీఠం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సొసైటీ ఉపాధ్యక్షులు వెంపటి సత్యప్రసాద్, శ్రీబాలత్రిపురసుందరి ఆలయ కమిటీ కోశాధికారి జె. మోహనరావు, అఖిల భారత కూచిపూడి నాట్య కళా మండలి వ్యవస్థాపకులు పసుమర్తి మృత్యుంజయశర్మ తదితరులు పాల్గొని కళాకారులకు, గురువులకు జ్ఞాపికలు అందజేశారు. సర్పంచి వెంకటరమణ విజయలక్ష్మి, రాధేశ్యామ్, డాక్టర్ రామలింగశాస్త్రి, నాట్య అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ వెంకటరమణ, కళాపీఠం అసిసెంట్ ప్రొ.శ్రీనివాసులు, మృదంగ విద్వాంసులు హరనాథశాస్త్రి పాల్గొన్నారు.

ఐక్యంగా ఉందాం.. హక్కులు సాధించుకుందాం

ఏపీ ఎన్జీవోస్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకుందామని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని ఎన్జీవో భవన్‌లో అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆకూరి శ్రీనివాసరావు, వి.సీతారామయ్య, అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.సునీల్‌కుమార్, ఉపాధ్యక్షులు పి.భాస్కర్, మాషియత్‌అలీ, ఎ.సునీల్‌కుమార్, ఎ.భాస్కరరావు, కేవీవీ సురేష్‌బాబు, మహిళా ఉపాధ్యక్షురాలు జహురున్నీసాబేగం, కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.హేమప్రకాష్, సంయుక్త కార్యదర్శులు కె.రమాదేవి, కేవీ కోటేశ్వరరావు, ఎం.మధుబాబు, జి.చంటిబాబు, ఎస్.రమేష్, మహిళా సంయుక్త కార్యదర్శి ఎం.రజిని, కోశాధికారి పి.శోభన్‌బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. ఎన్జీవో భవన నిర్మాణానికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఎన్నిక ప్రక్రియకు ముందు సంఘ నాయకులు, ఉద్యోగులు, మచిలీపట్నం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ లక్ష్మీశ్రీనివాస్, శ్రీధర్, వివిధ మండలాలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు నగరంలోని బస్టాండ్ సెంటర్ నుంచి పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. నూతన కార్యవర్గానికి రాష్ట్ర నాయకులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు. కార్యక్రమ అనంతరం నూతన కమిటీ సభ్యులు కలెక్టర్ డీకే బాలాజీ, జేసీ ఎం.నవీన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

మహిళలకు బాసటగా జీఆర్సీలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: లింగ వివక్షతో మహిళలపై హింసకు పాల్పడడం, వారి అభ్యున్నతిని అడ్డుకోవడం సమంజసం కాదని, మహిళలకు రక్షణ కల్పించేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్(జీఆర్సీ)లను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని డీఆర్డీఏ పీడీ వై.హరిహరనాథ్ పేర్కొన్నారు. కృష్ణాజిల్లా పరిధిలో తొలి కేంద్రాన్ని బాపులపాడు వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. డీఆర్డీఏ, సెర్ప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం జీఆర్సీలను ఏర్పాటు చేస్తుందన్నారు. మహిళలు లింగ వివక్ష, గృహహింస కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు తెలియజేస్తే చర్యలు చేపడతామన్నారు. ఎంపీడీవో జోగేశ్వరరావు, ఏవో త్రినాథ్ తిరుమల రావు, ఏపీఎం శ్రీనివాస్, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, 166, 177 చికెన్ విత్ స్కిన్ - 304 చికెన్ స్కిన్‌లెస్ - 314.

రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల అందజేత

ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ మండలం పులిగడ్డ, నాగాయలంక మండలం నాచుగుంట గ్రామంలో ఫైబర్ బోట్లు కొనుగోలు చేసి చేపల వేట సాగించుకుంటున్న 37 మంది మత్స్యకారులకు మంగళవారం రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ ఆర్.ప్రతిభ, ఎఫ్‌డీవో వి.సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, మండలి వెంకటశేషగిరిరావు, నాయకులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్‌కి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 93939 59907.

SHOP FOR SALE

మచిలీపట్నం AXIS బ్యాంకు ఎదుట గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 షాప్స్ & UPSTAIRSతో సహా అమ్మబడును. ✆ 98665 02268.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

COMMERCIAL

AC Sheet Shed With Varanda 3700 S.Ft With 60HP Power @Nidamanuru Opp: Ele. Substation, Vijayawada. ✆ 97034 24999.

JOBS

Wanted Telecallers for Gates Institute of Management & Sciences, VJA. Qual: Inter / Degree. Contact: ✆ 86449 93322

విజయవాడ సిటీ, ఆటోనగర్, కానూరు ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. 85004 05004, 89854 22255.

VJA అమ్మ కళ్యాణ మండపం దగ్గరలో ఉన్నGOVT. ఆఫీసర్ గారి కారు నడుపుటకు 10సం॥ అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను ✆ 98485 27537

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు & హెల్పర్లు కావలెను. విజయవాడ MG రోడ్‌లో ప్రముఖ షోరూమ్‌లో పనిచేయుటకు. జీతము గార్డ్స్‌కు 15,000/- & హెల్పర్లుకు 12,000/-. ఇతర సదుపాయాలు కలవు. ✆ 80994 44758 / 96401 48367.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

గ్రామ సభలో అధికారులు

భూ వివాదాల పరిష్కారానికే రీసర్వే

పెడన: భూ సంబంధిత వివాదాల పరిష్కారానికి స్వామిత్వ సర్వే దోహదపడుతుందని తహసీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. భూ సర్వే చేపట్టనున్న మడక గ్రామంలో అధికారులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విస్తీర్ణం, సరిహద్దులు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రీసర్వే ద్వారా కచ్చితమైన దస్త్రాలు రూపొందించవచ్చని పేర్కొన్నారు. మండల సర్వేయర్ ప్రభుదాస్, డీటీ సల్మా, ఆర్ఐ ఈడే విజయలక్ష్మి, సచివాలయాల సర్వేయర్లు పాల్గొన్నారు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ధర వరలు

టమాట 46, వంగ 20, బెండ 36, పచ్చిమిర్చి 40, కాకర 50, క్యాబేజీ 22, క్యారెట్ 34, దొండ 38, బంగాళదుంప 25, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 40, దోస 40, సొర 20,18, అరటికాయ 7,8, చిక్కుళ్లు 30, బీర 36, చామదుంప 26, మునగ 15/14, కంద 44, బీట్‌రూట్ 32, కీరదోస 34, బీన్స్ 76, క్యాప్సికం 58, అలసందలు 40, చిలకడదుంప 35, కొత్తిమీర 14/07, పుదీనా 15/05 బుధవారం రైతుబజారుకు సెలవు, గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలి చక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు. - మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: ఈషా
మినీరేవతి: శంబాల
సిరికృష్ణ: అఖండ-2
సిరివెంకట్: ఛాంపియన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

❖ నగరంలోని జిల్లా కోర్టు సెంటర్ నుంచి నాయర్ బడ్డీ కూడలికి వెళ్లే రహదారి పక్కన చెత్త తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ బాపిరాజు స్పందించారు. సిబ్బంది పంపి సమస్య పరిష్కరించారు.

❖ నగరంలోని సుకర్లాబాదలో అంతర్గత డ్రెయిన్ పూడిపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. ప్రజారోగ్యవిభాగం అధికారులు స్పందించి.. సమస్య పరిష్కరించారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

సర్వే పూర్తయ్యేనా.. భూముల లెక్కతేలేనా..?

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:

నగరంలో వందేళ్ల క్రితం నిర్వహించిన సర్వే మేరకు ఇప్పటికీ కార్యకలాపాలు నడుస్తున్నాయి. ప్రస్తుతం అనేక మార్పులు చోటుచేసుకోవడంతో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ భూములు, ప్రైవేటు స్థలాలపై స్పష్టత కరవైంది. పట్టణ విస్తీర్ణం అంతా 7 సర్వే నంబర్లలో ఉంది. ఆయా సంఖ్యలకు అనుగుణంగా ఎక్కడెక్కడ ఏమున్నాయో గుర్తించి, హద్దులు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో 50 డివిజన్ల పరిధిలో ఒక్కో ప్లానింగ్ సెక్రటరీతో పాటు మొత్తం ఐదుగురు ఉద్యోగులతో బృందాలు ఏర్పాటు చేశారు. ఆ పనులు రెండేళ్ల వరకు సరిగా సాగలేదు. అనంతరం ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో డ్రోన్ సర్వే చేసి ఆపేశారు. మ్యాప్‌లకు అనుగుణంగా చేయాల్సిన క్షేత్ర స్థాయి సర్వే ప్రారంభించనే లేదు.

ప్రజల్లో అనుమానాలు

తెదేపా హయాంలో ఇళ్లతో పాటు వివిధ ప్రాంతాల్లోని దుకాణాలు, అపార్ట్‌మెంట్లు, ఖాళీ స్థలాలు, డ్రెయిన్ల విస్తీర్ణం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, పైపులైన్లు, కుళాయిలు, మార్కెట్లు, సినిమాహాళ్లు, పార్కులు, రోడ్లు ఇలా.. పూర్తిస్థాయి సమాచారం సేకరించి.. భౌగోళిక పటం తయారు చేసేలా ఏర్పాట్లు చేశారు. రీ సర్వేలో అన్ని వివరాలు సేకరించడంతో పాటు దస్త్రాల్లో నమోదైన వాటితో సరిపోల్చి వాస్తవ లెక్కలు నమోదు చేయాల్సి ఉన్నా.. ఆ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో అసలు సర్వే పూర్తి చేస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నగర విస్తీర్ణం	: 26.67 చ.కి
విభాగం	అసెస్‌మెంట్లు
ప్రైవేటు	49,822
రాష్ట్ర ప్రభుత్వం	256
కేంద్ర ప్రభుత్వం	87
ఖాళీ స్థలాలు	3,326

అనేక సమస్యలు.. ఆందోళనలో ప్రజలు

నగర వ్యాప్తంగా ఇళ్లకు డోర్ నంబర్లు ఉన్నాయి కానీ సర్వే సంఖ్యలు లేవు. ఈ కారణంగా క్రయ విక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్లకు సర్వే పత్రాలు ఉండాలన్న నిబంధన విధించారు. చాలా మంది పిత్రార్జితపు ఆస్తులు ఇంకా పూర్వీకుల పేరిట ఉండటంతో మార్పు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. భూముల క్రయ, విక్రయాల సమయంలోనూ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సర్వే ప్రక్రియ పూర్తయితే కానీ ఈ సమస్యలు అన్నీ పరిష్కారం కాని పరిస్థితి.

ఉద్యోగ మేళాలో 23 మంది ఎంపిక

పెడన: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పెడనలో ఉద్యోగ మేళా నిర్వహించారు. మొత్తం 108 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 23 మంది తదుపరి ముఖాముఖిలకు ఎంపికయ్యారు. ఈ మేళాలో పదో తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన వారు పాల్గొన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.నరేశ్‌కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు, స్థానిక నైపుణ్య కేంద్రం సమన్వయకర్త వంగా బాబు, ప్లేస్‌మెంట్ అధికారి మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేళాకు హాజరైన నిరుద్యోగులు

సాంకేతికత అందిపుచ్చుకోవాలి

బంటుమిల్లి: నూతన సాంకేతికతను విద్యార్థులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జగన్మోహనరావు అన్నారు. ప్రధాన మంత్రి ఉచ్చతార్ శిక్షా అభియాన్‌లో భాగంగా త్రీడీలో సూక్ష్మ వస్తువుల ముద్రణపై విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ మేరకు ధ్రువపత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ బండి దేవ జయరాజు, అధ్యాపకులు హిమాలీ దేవి, రామారావు, ఆనందకుమార్, జోత్స్న, రత్నం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ జగన్మోహనరావు, అధ్యాపకులు

కేసుల విచారణ వేగవంతం చేయండి

గూడూరు: కేసుల విచారణ వేగవంతం చేయాలని డీఎస్పీ సీహెచ్ రాజా అన్నారు. మంగళవారం ఉదయం గూడూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. వివిధ దస్త్రాలను పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. స్నేహపూర్వక పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై కేవీఎస్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కోయడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డీఎస్పీ రాజాకి మొక్క అందజేస్తున్న ఎస్సై సత్యనారాయణ

ప్రజా రవాణా శాఖ బలోపేతానికి కృషి: కొనకళ్ల

మచిలీపట్నం (గొడుగుపేట): విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తెలిపారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం(214) ఆత్మీయ సమ్మేళనం మంగళవారం సాయంత్రం నగరంలోని బెల్ కంపెనీ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా నారాయణరావు హాజరై ప్రసంగించారు. ప్రజా రవాణా శాఖ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. సుదీర్ఘ కాలం సేవలు అందించిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఆర్టీసీ అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. డిపో మేనేజరు టి.పెద్దిరాజు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులకు శాఖాపరంగా అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో కేఆర్ ఆంజనేయులు, మాధవరావు, సనకా భాస్కరరావు, సుంకర రాఘవరావు తదితరులు మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న నారాయణరావు

దారి.. దారుణంగా తయారై..!

గూడూరు: మండల పరిధిలోని పర్ణశాల నుంచి తుమ్మలపాలెం వరకు రోడ్డు అధ్వానంగా మారింది. ఈ మార్గాన్ని సగం మేర అభివృద్ధి చేసి వదిలేశారు. ఈ విషయమై వైకాపా హయాంలో అనేక సార్లు మొరపెట్టుకున్నా.. పట్టించుకున్న దాఖలాలు లేవు. గూడూరు, తుమ్మలపాలెం, పర్ణశాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు.. వ్యవసాయ అవసరాలతో పాటు ఆయా గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి దారి అస్తవ్యస్తంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది.

రోడ్డు వెంట వ్యర్థాలు.. సమస్యతో తంటాలు!

గూడూరు నుంచి కోకనారాయణపాలెం వెళ్లే దారిలో గూడూరు శివారు ప్రాంతంలో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. క్రమంగా రోడ్డుపైకి చొచ్చుకొస్తున్నాయి. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చెత్త, చెట్ల కొమ్మల వ్యర్థాలు ఎప్పటి నుంచో అలాగే ఉంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గూడూరు

వంతెనపై గోతులు.. రాకపోకలకు అవస్థలు

మచిలీపట్నం-చిన్నాపురం రహదారిలో గుండేరుపై నిర్మించిన వంతెన గోతుల మయంగా మారింది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గోతులు తప్పించే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొనే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చిన్నాపురం (మచిలీపట్నం రూరల్)

ఉన్నా.. ఉపయోగం లేక!

నగర వాసులతో పాటు ప్రయాణికుల మరుగు సమస్యను పరిష్కరించేందుకు రెండు సంచార మరుగుదొడ్లను నగరపాలక సంస్థ అందుబాటులోకి తెచ్చింది. అయితే వాటిని నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ప్రారంభంలో రోజుకో ప్రాంతం చొప్పున రద్దీ కూడళ్లు, ధర్నాచౌక్ తదితర ప్రాంతాల్లో ఉంచేవారు. ప్రస్తుతం అవి పంప్ హౌస్ ప్రాంతంలో మూలకు చేరాయి. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నగరానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు. ధర్నాచౌక్ వద్ద నిరసనలు తెలియజేయడానికి వచ్చే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

ఉత్తర ద్వార దర్శనం.. సర్వపాప హరణం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం బచ్చుపేట వేంకటేశ్వరస్వామి, రంగనాయకస్వామి, భద్రాద్రిరామాలయం, చలరస్తా సెంటర్ వేణుగోపాలస్వామి తదితర వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. యతిరాజభవనంలో శ్రీదేవి భూదేవి కల్యాణ వేంకటేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి ఆలయం, ఈడేపల్లి, గొడుగుపేట తదితర ప్రాంతాలు, జగన్నాథపురంలోని జగన్నాథస్వామి ఆలయం, రామాలయం, డాబాల సెంటర్ కోదండరామస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బలరామునిపేట శ్రీరామానుజసంస్థాన్‌లో 108 దేశాల పెరుమాళ్ల విగ్రహాలను దర్శించుకునే అవకాశం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బచ్చుపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు అందుకున్న దేవతామూర్తులు

చిన్నాపురంలో..

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం రూరల్ పరిధిలో పలు వైష్ణవ ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. చిన్నాపురం వేంకటాచలుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని అలంకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పెరవలి సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ❖ చిట్టిపాలెం రామాలయంలో స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారు. అనంతరం గ్రామోత్సవం అట్టహాసంగా నిర్వహించారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: మాట్లం, లాకుల వద్ద ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీపురం వేంకటేశ్వరస్వామిని భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు.

ఈడేపల్లి జోడుగుళ్ల ఆలయంలో..

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లి పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి, సీతారామస్వామి ఆలయాల్లో, పాశ్చాపురంలోని సువర్చలా సమేత ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బంటుమిల్లిలో వేంకటేశ్వరస్వామి, అమ్మవార్లను గరుడ వాహనంపై ఊరేగించారు.

పెడన, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పెడనలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వైష్ణవాలయాలకు భక్తులు తరలివెళ్లి స్వామివార్లను ఉత్తర ద్వారం నుంచి దర్శించుకున్నారు. స్థానిక గుడివాడ రోడ్డులోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

శ్రీరామానుజసంస్థాన్‌లో ..

లక్ష్మీపురం లాకుల వద్ద ..

బంటుమిల్లిలో..

పెడన: వేణుగోపాలస్వామి ఆలయంలో..

డిమాండ్లు నెరవేర్చకుంటే ఉద్యమం ఉద్ధృతం

మచిలీపట్నం కార్పొరేషన్: తమ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని 104 ఉద్యోగులు హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు.. మంగళవారం సాయంత్రం ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, సంఘ నాయకులు బూర సుబ్రహ్మణ్యం, లింగం ఫిలిప్, ఓఎల్‌రావు, ఫణికుమార్, మురళీకృష్ణ తదితరులు మాట్లాడుతూ.. వేతనాల్లో కోత విధించిన నగదు తిరిగి చెల్లించాలని, సాధారణ సెలవుల పునరుద్ధరణ, విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి తీసుకోవాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ప్రతినెలా సక్రమంగా వేతనాలు అందించాలని కోరారు.

నిరసనలో నాయకులు, ఉద్యోగులు

ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: మంచి ఆదాయంతో పాటు పర్యావరణ హితంగా ఉండే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం మండల వ్యవసాయాధికారులు, సహాయకులతో ప్రకృతి వ్యవసాయంపై వీసీ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంతో పాటు మద్దతు ధర కల్పిస్తున్నా.. రైతులు ఆశించిన ఆదాయం పొందలేకపోతున్న విషయాన్ని గుర్తించాలన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గించుకుని.. మంచి దిగుబడులు సాధించేలా.. ప్రకృతి సాగువైపు వారు దృష్టి సారించేలా అవగాహన కల్పించాలన్నారు. రసాయనిక ఎరువులు వేయకుండా చేపట్టిన సాగు.. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవడంతో పాటు ఆయా ఉత్పత్తులు ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు. గూడూరు మండలం పినగూడూరులంకలో అభ్యుదయ రైతు విజయరామ్.. సౌభాగ్య విధానంలో చేస్తున్న సాగును పరిశీలించేలా చూడాలన్నారు. అవసరాన్ని బట్టి శిక్షణ ఇప్పించాలన్నారు. అభ్యుదయ రైతు విజయరామ్ మాట్లాడుతూ సౌభాగ్య సాగు అనుభవాలు, ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పద్మావతి, జ్యోతి, ఏపీ ప్రకృతి వ్యవసాయ డీపీఎం పార్థసారథి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వీసీ ద్వారా వ్యవసాయాధికారులకు దిశానిర్దేశం చేస్తున్న కలెక్టర్ బాలాజీ

అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు

పెడన, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలో పికెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై గంట్ల సత్యనారాయణ తెలిపారు. బుధవారం సాయంత్రం 6గం.ల నుంచి అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని చెప్పారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామన్నారు. సంప్రదాయ రీతిలో వేడుకలు జరుపుకోవాలని, అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

కాలువలో కూలి.. అవరోధంగా మారి!

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తుమ్మలపాలెంలో రహదారి పక్కన ఉన్న చెట్టు తుపాను సమయంలో నేలవాలి పక్కనే ఉన్న కాలువలో పడింది. దీంతో నీటి ప్రవాహానికి ఆటంకంగా మారింది. చెట్టు కూలిన ప్రాంతంలో రోడ్డు కూడా కోతకు గురై ప్రమాదకరంగా తయారైంది. నెలలు గడుస్తున్నా.. సమస్య పరిష్కరించడం లేదని ఆ ప్రాంత రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

కౌన్సిల్ తీర్మానం మేరకే ప్రభుత్వ నిర్ణయం

పెడన, న్యూస్‌టుడే: కలంకారీ క్లస్టర్‌కు భూకేటాయింపుల్లో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానానికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వైకాపా కౌన్సిల్ అభిప్రాయపడింది. కౌన్సిల్ అత్యవసర సమావేశం ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అజెండాలోని 6 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, మున్సిపల్ ఆస్తులను ఇవ్వటం సాధ్యంకాదని, ప్రభుత్వం భూసేకరణ చేసి ఏర్పాటు చేయాలని తీర్మానం చేశామని కౌన్సిలర్ కటకం ప్రసాద్ తెలిపారు.

సమావేశంలో ఛైర్‌పర్సన్ నాగకుమారి, పక్కన అధికారులు

నకిలీ చలానాలతో నీటి విక్రయంపై చర్చ

నకిలీ చలానాలతో ట్యాంకర్ల ద్వారా నీరు విక్రయిస్తున్నారని, దీనిపై సహచట్టం కింద అడిగితే మున్సిపల్ మేనేజరు అరకొరగా సమాచార మిస్తున్నారని 12వ వార్డు జనసేన కౌన్సిలర్ మట్టా శివపావనీ ఆరోపించారు. దీనిపై మేనేజరు రాజా స్పందిస్తూ.. ఈ వ్యవహారంపై విచారణకు ప్రత్యేకాధికారిని నియమించాలని ప్రజారోగ్యశాఖ ఎస్ఈకి ఇప్పటికే లేఖ రాశామని చెప్పారు. పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని, దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ సమాధానం చెప్పాలని కౌన్సిలర్ గరికిముక్కు చంద్రబాబు డిమాండ్‌చేశారు

రూ.2 కోట్లతో అభివృద్ధి: పురపాలక శాఖ మంత్రి నారాయణ పెడనలో పర్యటించిన సమయంలో మంజూరు చేసిన రూ.2 కోట్లతో పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపట్టనున్న పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రధానంగా రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, లైటింగ్‌కు నిధులు కేటాయించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

శ్రద్ధాంజలి

జననం ది. 06-02-1949
మరణం ది. 23-12-2025

కీ.శే. శ్రీ చుక్కా జయరాజు గారు
ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ (రిటైర్డ్), మచిలీపట్నం

మనసంతా మమతల మాధుర్యం, మనిషి అంతా మంచితనం..
ఎదలోని వాత్సల్యం... అసలు సిసలు హృదయం...
మా ఉనికి, ఊపిరి, ఉత్సాహం అన్నీ నువ్వే.. మా ప్రగతి, ప్రేరణ అంతా నువ్వే.. మా అందరికీ అన్నీ నువ్వే.. మా అంతటా నువ్వే..
కనుపాపలా కాపాడింది నువ్వే.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. బాధాతప్త హృదయాలతో...

పెద్దకర్మ: ది. 31-12-2025 బుధవారం మచిలీపట్నం లక్ష్మణరావుపురంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

స్ఫూర్తి చాటారు.. బహుమతులు అందుకున్నారు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ నాగరాణి, ఉపాధ్యాయులు

తాడిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ కనకదుర్గ, ఉపాధ్యాయిని...

పెనమలూరు, న్యూస్‌టుడే : పోటీతత్వంతో ప్రతిభ చాటి బహుమతులు అందుకున్నారు పెనమలూరు కూడలిలోని వికాస్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు. 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించగా ఎన్.నాగవినయ్, కె.సమీర్, ఎ.చాణిక్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ చిగురుపాటి వివేకానంద, ప్రిన్సిపల్ నాగరాణి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

తాడిగడప (కానూరు), న్యూస్‌టుడే : తాడిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు కరెంట్ అఫైర్స్ జనరల్ నాలెడ్జిపై నిర్వహించిన క్విజ్ పోటీలో రిషిత, శ్రీనాగ భవ్యశ్రీ, కరిష్మానీ హాహత్ వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ కనకదుర్గ వారికి బహుమతులు అందించారు.

సమస్యల సాధనకు ఐక్యతే ప్రధానం

కాలమానిని ఆవిష్కరిస్తున్న వైవీబీ తదితరులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికి సంఘ ఐక్యతే ప్రధానమని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆయన కార్యాలయంలో ఉయ్యూరు ఏరియా భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా బిల్డింగ్ వర్కర్ల సంఘం 2026 కాలమానిని ఆయన మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సిద్ధినేని వెంకటప్రసాద్, కార్యదర్శి ఆడపాక రాంబాబు, కోశాధికారి మస్తాన్, మాజీ అధ్యక్షుడు పల్లె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అడ్డంకులు దాటి.. విజయం వైపు నడిచి..

కాలచక్రం గిర్రున తిరిగి.. 2025 ఏడాది ముగియబోతోంది. 2026 సంవత్సరానికి అందరు స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నారు. కానీ.. 2025లో జిల్లాకు చెందిన ఇద్దరు తమ ప్రతిభతో అవార్డులు సాధించి.. స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా తమ విజయగాథలు పంచుకున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని.. 2026లో విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని.. ఆ దిశగా కృషి చేయాల్సి ఉంది.

కానూరు, పోరంకి, న్యూస్‌టుడే

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అవార్డు అందుకుంటున్న అయ్యర్ విజయలక్ష్మి

90 దశకంలో ఇంజినీరింగ్ అంటే మహాక్రేజ్.. కానీ అందుకు భిన్నంగా ఆర్కిటెక్చర్ రంగంపై ఆసక్తి పెంచుకున్నారు చెన్నైకి చెందిన అయ్యర్ విజయలక్ష్మి. చిన్ననాటి నుంచి మంచి ఆర్కిటెక్చర్ రంగంలో రాణించాలని కలలు కన్నారు. 16ఏట తండ్రి ఆనుకోకుండా మృతి చెందారు. కుటుంబంలో ముగ్గురు పిల్లలు. వారి భారం మొత్తం తల్లి లలితపై పడింది. ఆమె పిల్లలను చక్కగా చదివించారు. తల్లి కష్టాన్ని గుర్తించిన విజయలక్ష్మి చదువులో రాణించి ఆర్కిటెక్చర్ రంగంలో పీహెచ్‌డీ చేశారు. 53 వయసులో 28 ఏళ్ల బోధన పదవిలో మంది విద్యార్థులను ఈ రంగంలో నిష్ణాతులను చేశారు. ఆమె కృషికి ఉన్నత విద్య కేటగిరిలో నేషనల్ అవార్డు ఫర్ టీచర్స్-2025 దక్కింది.

కుటుంబ నేపథ్యం.. విద్యాభ్యాసం

అధ్యాపకురాలిగా, అసోసియేటివ్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా అంచెలంచెలుగా రాణిస్తూ విద్యార్థులకు నైపుణ్యమైన విద్య బోధన చేస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

సాధించిన విజయాలు..

28 ఏళ్లలో ఆమె చేసిన జర్నల్స్ 150 వరకు ప్రచురితమయ్యాయి. అలాగే ఈ రంగంలో ఆమె అంతర్జాతీయ స్థాయిలో 5 పుస్తకాలు రచించారు. వీటితో పాటు ఎన్‌పీటీఈఎల్ స్వయంకోర్సులో 4 సబ్జెక్టులను బోధిస్తారు. 2022లో ఆమెకు సోలార్ డెక్లథాన్ అవార్డు వచ్చింది. అప్పుడు సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్రమంత్రి జితేంద్ర కుమార్ ద్వారా ఆమె దీన్ని అందుకున్నారు.

గిన్నిస్ అవార్డు మూడుసార్లు వరించింది

సాధించిన గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డులతో పామర్తి శివనాగరావు

శివ రూపొందించిన అతిసూక్ష్మమైన వాక్యూమ్ క్లీనర్

తాడిగడపకు చెందిన ప్రముఖ చిత్రకారుడు స్వతహాగా ఆర్టిస్టు.. ఆయన బొమ్మలు వేస్తూ.. అతి సూక్ష్మమైన వస్తువులు రూపొందిస్తూ ఉంటారు. అతి చిన్నదైన వాక్యూమ్ క్లీనర్ రూపొందించి ఏకంగా మూడుసార్లు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సాధించారు. ఆయనే పామర్తి శివనాగరావు. ఆయనకు చిన్ననాటి నుంచే బొమ్మలు గీయటం ఆసక్తి. 10వ తరగతిలో ఉత్తీర్ణ పరీక్ష తప్పారు. తర్వాత చదువు కొనసాగించలేక చిత్రలేఖనంపై దృష్టి సారించారు. ఓ చిన్న షాపు ప్రారంభించి అందులో చిత్రకారుడిగా రాణించారు.

జీవితాన్ని మార్చిన బుద్ధుని బొమ్మ

2014లో కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శివ పురికొసతో గౌతమ బుద్ధుని బొమ్మ వేశారు. దీనికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సుతో పాటు ఏకంగా ఈ బొమ్మ 23 అవార్డులు సాధించి పెట్టింది. ఈ క్రమంలోనే మైక్రోఆర్టింగ్ (సూక్ష్మ చిత్రాల రూపకల్పన)పై ఆయన దృష్టి సారించారు. పెన్సిల్ ముక్కపై బొమ్మలు చెక్కడం, బియ్యపు గింజపై పేర్లు చెక్కడం, బొమ్మలుగా రూపొందించడం, కాకర గింజలపై బొమ్మలు వేయటం, సబ్బులపై ప్రముఖుల చిత్రాలు వేయటం సాధన చేశారు. ఇందులో భాగంగా 2018 నుంచి చిన్న వాక్యూమ్ క్లీనర్ రూపొందించటం ప్రారంభించారు. దీనికి ఆయన రూపొందించిన అతి సూక్ష్మమైన వాక్యూమ్ క్లీనర్‌తో (1.4 సెంటీమీటర్లు) 2021 సంవత్సరంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సాధించారు. మళ్లీ దాని కంటే చిన్నది (0.855 సె.మీ.) రూపొందించి 2022లో, 2025లో (0.552 సె.మీ.ఎత్తుతో) రూపొందించి గిన్నిస్ రికార్డుల్లో హ్యాట్రిక్ అవార్డులు సాధించారు. - కానూరు, తాడిగడప, న్యూస్‌టుడే

భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. హనుమాన్‌జంక్షన్‌కు చెందిన మాదల బాబూరావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె కాకాని సత్యవాణి ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు, అర్చకులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కానూరు, న్యూస్‌టుడే : పరిశ్రమల ఏర్పాటు నిమిత్తం భూకేటాయింపులు జరిగి.. అనుమతులు మంజూరు చేసిన యూనిట్ల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మంగళవారం కానూరు వంద అడుగుల రోడ్డులోని అన్నే వారి కల్యాణ మండపంలో జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, అధికారులతో కలిసి పారిశ్రామికవాడల్లో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవేత్తల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని, తన పరిధిలో లేని వాటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఒక ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. జిల్లాలోని పారిశ్రామికవాడల్లో మౌలిక వసతులు కల్పించి.. పలు ప్రభుత్వ రాయితీలను అందించి ప్రోత్సహిస్తున్నామని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు వీరపనేనిగూడెం, మల్లవల్లి, పారిశ్రామికవాడల్లో మౌలిక వసతులు కల్పించాలని, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు నిర్మించాలని కోరారు. సిబ్బందికి నివాస భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా సమీపంలో ప్రభుత్వ భూములు పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్.వెంకటరావు, మల్లవల్లి పారిశ్రామికవాడ ఛైర్మన్ రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దంత వైద్యుల జిల్లా కార్యవర్గ ఎన్నిక

ఉయ్యూరు: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ) జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఉయ్యూరులో నిర్వహించారు. సౌభాగ్య దంత వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దంత వైద్యుల సంఘం జిల్లా నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా డాక్టర్ ఆర్.సుధాకర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత వైద్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, దంత వైద్యుల్ని సమన్వయ పర్చడం అసోసియేషన్ లక్ష్యమని అన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటున్నూ కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రేమల్లె గ్రామంలోని శ్రీ కోదండ రామ దేవాలయం, రేమల్లె గౌరవ ఛైర్మన్ ట్రస్టీ శ్రీ దేవినేని నాన్నారామ్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీ యనమదల సుధాకరరావు గార్ల సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా!

నా క్లయింటు, దేవాలయమునకు కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రేమల్లె గ్రామంలోని రీసర్వే నెంబరు : 186/2 (సమీప డోరు నెంబరు: 1-74)లో 262.74 చదరపు గజముల స్థలము కలిగియుండి, అందున సదరు దేవాలయం వుండియున్నదనిన్నూ, ప్రస్తుతం సదరు దేవాలయం పునఃనిర్మాణం చేయ నిర్ణయించియున్నారనిన్నూ, సదరు స్థలం దేవాలయమునకు సుమారు 125 సం॥లకు పూర్వమే దాతలు బహూకరించినారనిన్నూ, కానీ సదరు దాతల వివరములు ఏమియూ లభ్యముగా లేనందున, యీ స్థలము నా క్లయింటు దేవాలయమునకే చెంది పూర్తిహక్కులు కలిగియున్నదనిన్నూ యావన్మందికీ తెలియజేయడమైనది. ఈ విషయమై ఎవరికైననూ ఆక్షేపణలు కానీ, అభ్యంతరములు కానీ వున్న యెడల యీ ప్రకటన జరిపిన 15 రోజులలోగా నాకు కానీ నా క్లయింటుకు గానీ స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ తెలియజేయగలరు. సదరు విధంగా ఏవిధమైన ఆక్షేపణలు కానీ, అభ్యంతరములు కానీ రాని యెడల సదరాస్తి నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా పరిగణించడబడును. గడువు దాటిన తరువాత వచ్చు ఆక్షేపణలు, అభ్యంతరములు పరిగణలోనికి తీసుకొనబడవు. అట్టివి సదరాస్తిలో నా క్లయింటుకు గల హక్కులను భంగపర్చజాలవని యావన్మందికీ తెలియజేయడమైనది.

ఇట్లు: **పల్లగాని రాంబాబు**
న్యాయవాది, నూజివీడు, సెల్: 98481 53188.
నూజివీడు, తేదీ: 30-12-2025.

ప్రకటన

మా క్లయింటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచవరం బ్రాంచి విజయవాడ వారి తరపున బ్రాంచి మేనేజర్ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ, రైల్వేస్టేషన్ రోడ్, డోర్ నెం. 10-81 కాపురస్తులు భవిరిశెట్టి దుర్గాప్రసాద్ గారి కుమారుడు భాను ప్రకాశ్ గారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కృష్ణా జిల్లా పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ, వరలక్ష్మీపురం 3వ రోడ్, డోర్ నెం. 14-105/1, కాపురస్తులైన యర్నేని రంగారావు గారి కుమారుడు రత్నప్రసాద్, మరియు వీరి భార్య కొరివి శిరీష గార్ల నుంచి క్రయము పొందుటకు ఏర్పాటు చేసుకొని విక్రయ ఖరారు అగ్రిమెంటు పొందియున్నారు. అందు నిమిత్తము లోను కొరకు మా క్లయింటు బ్యాంకుకు దరఖాస్తు చేసుకొనియున్నారు.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది. 30-5-1956వ తేదీన కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామ కాపురస్తులైన ముప్పవరపు శ్రీనివాసరావు గారు మరియు వారి సోదరుడైన సత్యనారాయణ గార్లకు రిజిస్టర్డ్ సరండర్ దస్తావేజు నెం: 2326/1956, ద్వారా సంక్రమించి దరిమిలా 1957వ సంత్సరములో వారిరివురు ముజువాణిగా విభజించుకొనగా సదరు శ్రీనివాసరావు గారి వాటాకు సంక్రమించి వారి స్వాధీన హక్కుభుక్తములలో కలిగి ది.10-8-1987న సదరు శ్రీనివాసరావు గారు వారి కుటుంబ సభ్యులు విభజించుకొనగా వారి కుమారుడైన వరప్రసాద్ గారికి ఈ దిగువ షెడ్యూలు ఆస్తి వారి వాటాకు రాబడి వారి స్వాధీన హక్కు భుక్తములలో కలదని దరిమిలా సదరు శ్రీనివాసరావు గారి కుమారుడు వర ప్రసాద్ మరియు వారి కుమార్తె అయిన ముప్పవరపు దీపిక, కుమారుడైన రేవంత్ గారలు ది. 11-4-2013న రిజిస్టర్డ్ పార్టీషన్ దస్తావేజు నెం. 4110/2013 ద్వారా విభజించుకోగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి, మరికొంత ఆస్తి సదరు దీపిక గారికి సంక్రమించి ది. 23-11-2013న ముప్పవరపు దీపిక గారు శ్రీ సుమశ్రీ కన్‌స్ట్రక్షన్స్ విజయవాడ తరపున మేనేజింగ్ పార్టనర్ సుమశ్రీ గారికి వారి ఆస్తి అభివృద్ధి నిమిత్తం రిజిస్టర్డ్ డవలప్‌మెంట్ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం. 7867/2013, ద్వారా ఇచ్చియున్నారు. సదరు డవలప్‌మెంట్ అగ్రిమెంట్ కం- జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ప్రకారం శ్రీ హనుమాన్ హైట్స్ పేరుతో నిర్మించిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి బిల్డర్/ డవలపర్ వాటాకు రాబడి ది. 29-9-2014న పై విక్రయదారులైన కొరివి శిరీష మరియు యర్నేని రత్నప్రసాద్ గారలు రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నెం. 7574/2014 ద్వారా క్రయము పొంది తదాది వారి స్వాధీన హక్కుభుక్తములలో కలదని తెలియజేయుచున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు, క్లయిములు, హక్కులు, తనఖాలు, బాగలబ్ద తగాయిదాలు, కోర్టు జప్తులు, మరి ఏవిధమైన లావాదేవీలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయితు 7 రోజులలోగా తగిన ఆధారములతో రిజిస్టర్ పోస్టు ద్వారా ఈ దిగువ అడ్రస్‌కు తెలియపర్చగలరు. గడువు లోపు ఎట్టి అభ్యంతరములు రానియెడల మా క్లయింటు బ్యాంక్ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని నిర్వివాదమైన ఆస్తిగా భావించి సదరు భానుప్రకాశ్ గారికి లోను మంజూరు చేయుదురు. గడువు దరిమిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు మా క్లయింటు బ్యాంకును బైండు చేయజాలవు.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ ఏరియా ఆర్.ఎస్. నెం. 209/4B, దాఖలా చ.గ.1609-79లు నివేశన స్థలముకు **హద్దులు. తూర్పు:** ముప్పవరపు వరప్రసాద్ గారి ఆస్తి, **దక్షిణం:** అ॥ 33-0లు వెడల్పు గల రోడ్ కొంతవరకు, ఇతరుల ఆస్తి కొంతవరకు, **పడమర:** మాచినేని సత్యనారాయణ వగైరాలు యితరులకు విక్రయించిన ఆస్తి, **ఉత్తరం:** మాచినేని వెంకాయమ్మ కృష్ణమూర్తి వగైరాల ఆస్తి. ఈ హద్దుల మధ్య చ॥గ॥ 1609-79 నివేశన స్థలములో అనిర్దిష్టపు జాయింటు చ॥గ॥ 80.48లు నివేశన స్థలమున్ను, మరియు పై స్థలములో శ్రీ హనుమాన్ హైట్స్ పేరుతో నిర్మించిన అపార్టుమెంట్ నందలి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. 101కు **హద్దులు: తూర్పు; దక్షిణం;** మరియు **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్ మరియు ఓపెన్ టు స్కై

Ketineni Venkateswara Rao, B.A., B.L.
Ketineni Bharathi, B.Com., B.L. Advocates
31-4-29, Flat No: Gf 1B, Surya Paradise, GPR Street, Maruthi Nagar, Vijayawada- 520 004,
e- mail: advocatekethineni@gmail.com
Cell: 98491 41199, 94922 41199

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నాయకులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని వేల్పూరులో రూ.25 లక్షల నిధులతో రహదారి ఏర్పాటు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండగ నాటికి గ్రామాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ అభివృద్ధి కనిపించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు రావాలంటే భయపడేవారని.. ప్రస్తుతం కనీస మౌలిక వసతులైన రహదారులు, తాగునీరు, మురుగు కాలువలు, వీధి దీపాలు వేయించడంతో పాటు ప్రజలకు అవసరమైన సామాజిక భవనాలు, విద్య, వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అన్నే ధనయ్య, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జంపాన వెంకటేశ్వరరావు, పీతా గోపీచంద్, సర్పంచి చెన్నుబోయిన శివనాగేంద్రం, మాజీ సర్పంచి జయరాం, సంగెపు రంగారావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు చీలి అజయ్, నేతలు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్తలే వారధులు

పెనమలూరు : ప్రభుత్వానికి, ప్రజలకు నడుమ వారధులు తెదేపా కార్యకర్తలేనని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడం, పార్టీ పటిష్ఠత, ప్రజల్లో పథకాలకు అవగాహన కల్పించడంలో చురుగ్గా వ్యవహరించిన నియోజకవర్గంలోని 55 మంది ముఖ్యనేతలు, కార్యకర్తలను పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంపిక చేసింది. వీరిని ఎమ్మెల్యే పోరంకిలోని తన కార్యాలయంలో మంగళవారం సత్కరించి సన్మానించారు.

ఆరోగ్య కేంద్రానికి విద్యుత్తు ఉపకరణాల అందజేత

ఫ్రిడ్జ్ అందిస్తున్న ప్రభాకరరావు, పాల్గొన్న డాక్టర్ మంజుల

మడిచర్లలో దుప్పట్ల పంపిణీ

పోరంకి, న్యూస్‌టుడే : పోరంకి ఆరోగ్య కేంద్రానికి అనుమోలు ఆదరణ ట్రస్టు ఛైర్మన్, తెదేపా నాయకుడు అనుమోలు ప్రభాకరరావు విద్యుత్తు ఉపకరణాలు అందించారు. మంగళవారం ఆసుపత్రిలో మందులు భద్రపరచడానికి ఫ్రిడ్జ్, ఆసుపత్రి ప్రాంగణంలోని అన్ని గదులకు 5 ఫ్యాన్లు, ట్యాబ్‌లైట్లు, రోగులు కూర్చోవటానికి కుర్చీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించటానికి తాను సిద్ధంగా ఉంటానని చెప్పారు. పీహెచ్‌సీ వైద్యురాలు ఎస్.మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

హనుమాన్ జంక్షన్ : బాపులపాడు మండలం మడిచర్లకు చెందిన కొనసాని దిలీప్‌కుమార్, మైత్రి దంపతులు అమెరికాలో స్థిర పడి ఇటీవలే ఉద్యోగం సాధించారు. మైత్రి తన తొలి జీతాన్ని సమాజ సేవకు కేటాయించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా స్వగ్రామంలోని మండల పరిషత్తు పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.లక్ష విలువైన దుప్పట్లను 210 మంది విద్యార్థులకు దిలీప్‌కుమార్ తల్లిదండ్రులు కొనసాని వెంకటేశ్వరరావు, వరలక్ష్మి అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి పాల్గొన్నారు.

వృద్ధులకు చేయూత

హనుమాన్ జంక్షన్ : పేదరికంతో ఇబ్బందులు పడుతున్న పెరికీడుకు చెందిన ఓ వృద్ధ కుటుంబానికి కానుమోలు రాణా వెల్ఫేర్ సొసైటీ (ఆర్డీసీ) నిర్వాహకుడు సుంకర సాంబశివ రాయల్ చేయూతనిచ్చారు. హైదరాబాద్‌కు చెందిన మేడిద సుబ్బయ్య ట్రస్ట్ సహకారంతో మంగళవారం పడాల కామయ్య కుటుంబానికి నిత్యావసర సరకులు అందజేశారు. ఆర్డీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ వీటిని పంపిణీ చేశారు. దాతను పలువురు అభినందించారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం

తాడిగడప శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

నవనీత అలంకరణలో స్వామి

పోరంకి కరణంగారి తోటలో

న్యూస్‌టుడే, బృందం : జిల్లాలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఈ సందర్భంగా భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామి వార్లను దర్శించుకుని పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గన్నవరం వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

ఈడుపుగల్లు శ్రీనివాసపురం కాలనీలో..

హనుమాన్ జంక్షన్‌లో..

సాయిపురంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి పూజలు

అవీ ఇవీ

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి అవసరం

నున్న: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధించేందుకు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ తెలిపారు. మంగళవారం నున్న జడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల హాజరు క్రమం తప్పకుండా ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలను చూశారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కనాటారు. హైస్కూల్ ఫస్ట్ ఇన్‌ఛార్జి గోపినాథ్, స్టాఫ్ సెక్రటరీ పి.నాగేశ్వరరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ జి.కుమార్ పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై స్పందించండి

నెప్పల్లి (కంకిపాడు) : తెదేపా జిల్లా కార్యదర్శిగా ఇటీవల నియమితులైన నెప్పల్లి మాజీ సర్పంచి బత్తుల కామేశ్వరరావును మాల మహానాడు ప్రతినిధులు మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా బత్తుల సానుకూలంగా స్పందించారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు, జిల్లా ప్రతినిధులు దాసరి రంగనాథ్, శిరివెళ్ల చిట్టిబాబు, బేతాళ అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

హద్దు మీరితే చట్టపరమైన చర్యలు

కంకిపాడు గ్రామీణం : డిసెంబర్ 31ని ప్రతి ఒక్కరూ ఆనందంగా చేసుకోవాలని ఎస్సై సందీప్ అన్నారు. ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా డీజేలు, ద్విచక్ర వాహన ర్యాలీలు, రహదారులపై కేకులు కోసి... బాణసంచా పేల్చి ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని.. మంచి వాతావరణంలో వేడుకలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హనుమాన్ జంక్షన్ : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని సీఐ ఎల్.రమేష్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సాధారణ జనజీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు మేరకు సంబరాలు చేసుకోవాలన్నారు. రహదారులపై దూకుడుగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ గందరగోళం సృష్టించడం, మద్యం తాగి వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

అసాంఘిక చర్యలు వద్దని బ్యానర్లు

కంకిపాడు గ్రామీణం : కంకిపాడు, గొడవర్రు, ఉప్పులూరు, ఈడుపుగల్లులో సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించే కోడి పందేలు, జూద శిబిరాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని గతంలో పందేలు నిర్వహించిన ప్రదేశాల్లో పోలీసులు బ్యానర్లు ఏర్పాటు చేశారు.

బాల్య వివాహాలు నివారించాలి

హనుమాన్ జంక్షన్: బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యూన్నీరాణి పేర్కొన్నారు. మంగళవారం వీరవల్లి హైస్కూల్‌లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్రాన్ని బాల్య వివాహ రహితంగా మార్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, అందరూ దీనికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాల వివరాలు తెలిస్తే 112, 181 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయిని నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఒప్పందం

నున్న: రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో వికాస్ ఇంజినీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకుందని హబ్ సీఈఓ జి.కృష్ణన్ తెలిపారు. నున్న వికాస్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ స్థాయి టెక్ ఎక్స్‌పో అన్‌సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్, ఇన్నో వికాస్-2025 కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రదర్శించిన ఆవిష్కరణలను తమ సంస్థ ద్వారా మెరుగు పరిచి స్టార్టప్ కంపెనీలుగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి, డైరెక్టర్ నరెడ్ల కీర్తి, ప్రిన్సిపల్ పరమేశ్వరరావు, కన్వీనర్ డా.పవన్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేసుకున్న పలువురిపై కేసు

పెనమలూరు : గంగూరు వద్ద జాతీయ రహదారిపై గొడవకు దిగిన పలువురిపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈనెల 28న రాత్రి పలువురు వ్యక్తులు గంగూరు కూడలిలో జాతీయ రహదారిపై గొడవకు దిగి కొట్టుకొన్నారు. పోలీసులకు సమాచారం అందగా వెళ్లి ఆరా తీశారు. కొట్లాటకు దిగిన గొల్లగూడెం, నగరానికి చెందిన పోతు అనుదీప్, సిరివెళ్ల మనోహర్, అలుగు శివ, ఉదయన బాలకృష్ణ, కరిమెరికల వాసు, అలుగు నారాయణరావుపై మంగళవారం కేసు నమోదు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పదవీ విరమణ శుభాకాంక్షలు
గత 42 సంవత్సరాలు విజయవాడ ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయంలో వివిధ హోదాలలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన మా ఆత్మీయ సోదరులు, శ్రేయోభిలాషులు
శ్రీ రావి భాస్కరరావు గారు
నేడు పదవీవిరమణ చేయుచున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
కాసరనేని మురళి
Ex. సర్పంచ్, ఉయ్యూరు Ex.MPTCo
93921 20399
శ్రీమతి & శ్రీ రావి భాస్కరరావు - సునీత గారు
ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయం, ముత్యాలంపాడు, విజయవాడ

పదవీవిరమణ శుభాకాంక్షలు
గత 42 సంవత్సరాలు విజయవాడ ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయంలో వివిధ హోదాలలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు కృషిచేసిన మా
శ్రీ రావి భాస్కరరావు గారు
నేడు పదవీవిరమణ చేయుచున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ..
శ్రీమతి & శ్రీ రావి భాస్కరరావు - సునీత గారు
ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయం, ముత్యాలంపాడు, విజయవాడ
తమ్ముడు: రావి సాంబశివరావు, AP GENCO, VTPS
మరదలు: కనకదుర్గ
తమ్ముడు కుమారుడు: రావి చైతన్య ఫణిసాయి
కుమార్తె: రావి నాగ సిరివల్లి
చెల్లెలు: కన్నెగంటి శ్రీలక్ష్మి
బావ: రవీంద్రబాబు
మేనకోడలు: కన్నెగంటి భానుశ్రీ, US - వెలగా ప్రదీప్‌చౌదరి, US
మేనకోడలు కుమార్తె: అన్వి, US
కన్నెగంటి సింధుశ్రీ - నిల్లాని సుధాకృష్ణ
మేనకోడలు కుమార్తె: నిషిత

పదవీవిరమణ శుభాకాంక్షలు
గత 42 సంవత్సరాలు విజయవాడ ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయంలో వివిధ హోదాలలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన మాకు అత్యంత ఆత్మీయులు, శ్రేయోభిలాషులు
శ్రీ రావి భాస్కరరావు గారు
నేడు పదవీవిరమణ చేయుచున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుతూ..
శ్రీమతి & శ్రీ రావి భాస్కరరావు - సునీత గారు
ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయం, ముత్యాలంపాడు, విజయవాడ

బొబ్బా గోపాలకృష్ణ	యార్లగడ్డ వెంకటేశ్వరరావు (వాసు)
కంఠంనేని శివప్రసాద్	రావి కోటేశ్వరరావు (బుజ్జి)
కంఠంనేని సుబ్రహ్మణ్యం (బాబు)	కాసరనేని సత్యనారాయణ
మల్లిపెద్ది శ్రీనివాసరావు	రావి సత్యనారాయణ, Ex. మెంబర్
రావి శ్రీనివాసరావు (వాసు)	బొందలపాటి వసంతకుమార్
సుంకర రమేష్	యార్లగడ్డ చంద్రశేఖర్
సజ్జ శివ నాగేంద్ర వర ప్రసాద్	పర్వతనేని లక్ష్మీ నారాయణ
కాసరనేని రామ	గొంది అశోక్‌కుమార్
బొబ్బా రామబ్రహ్మం	బొబ్బా సత్యప్రసాద్
రావి వసంతరావు	అలవర్తి శ్రీనివాసరావు
పరుచూరి శ్రీనివాసరావు	గూడూరు రాంబాబు
బలుసు శ్రీనివాసరావు	ఐనంపూడి సురేష్‌కుమార్

మిత్రబృందం, వణుకూరు

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం

శిక్షణార్థులతో అసిస్టెంట్ డైరెక్టర్ జ్ఞానశేఖర్ తదితరులు

ఘంటసాల, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని విజయవాడ చేనేత సేవా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ జ్ఞానశేఖర్ అన్నారు. మంగళవారం ఘంటసాలలో మహిళలకు వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణను ప్రారంభించారు. చేనేత సేవా కేంద్రం సూపరింటెండెంట్ ఢిల్లీబాబు, మచిలీపట్నం చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి రామయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

'చలో విశాఖపట్నం' విజయవంతం చేయండి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనవరి 4న విశాఖపట్నంలో నిర్వహించనున్న అఖిల భారత సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వై.నరసింహారావు కోరారు. చల్లపల్లిలోని గుంటూరు బాపనయ్య భవన్‌లో నేతలతో కలిసి 'చలో విశాఖపట్నం' కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. నేతలు మహమ్మద్ కరీముల్లా, శీలం నారాయణరావు, యద్దనపూడి మధు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకా రామచంద్రరావు, మేడంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, తదితరులు

పాత్రికేయ మిత్ర పురస్కారాల ప్రదానం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గాంధీక్షేత్రంలో మంగళవారం దాసరి ఆళ్వార్ స్వామి రచించిన 'పాత్రికేయ రంగంలో నా అనుభవాలు' అనే పుస్తకాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, సీఆర్ (ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు ఆలపాటి సురేష్ కుమార్, తదితరులు ఆవిష్కరించారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలలో భాగంగా ఆయన పేరుపై ఏర్పాటు చేసిన పాత్రికేయ మిత్ర పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. దాసరి ఆళ్వార్ స్వామి పాత్రికేయ రంగంలో పొందిన అనుభవాలు నేటి యువ జర్నలిస్టులకు మార్గదర్శకమని చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత ఆకాశవాణి సంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి, కౌముది సంపాదకులు కిరణ్‌ప్రభ, పాత్రికేయులు మోదుమూడి రామారావు, చలాది పూర్ణచంద్రరావు, నిమ్మరాజు చలపతిరావు, టీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

నిబంధనలు అనుసరించి వేడుకలు నిర్వహించుకోవాలి

చల్లపల్లి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో చట్ట నిబంధనల మేరకు నిర్వహించుకోవాలని చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కోయడం, అశ్లీల నృత్యాలు చేయడం, బహిరంగంగా పార్టీలు నిర్వహించడం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు పెట్టవద్దని హెచ్చరించారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చోటివ్వొద్దు

మోపిదేవి, న్యూస్‌టుడే: డిసెంబరు 31, జనవరి 1వ తేదీన మోపిదేవిలో ఉన్న లాడ్జీలు, రెస్టారెంట్లపై పోలీసుల నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్.ఐ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. దేవాలయ పవిత్రతకు ప్రాధాన్యమిస్తూ నిర్వాహకులు నడుచుకోవాలన్నారు. సీసీ కెమెరాలు విధిగా ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సామాజిక ఆసుపత్రి రాకతో.. ఆరోగ్య సేవలు మెరుగు!

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే

సీహెచ్‌సీ నమూనా

పల్లె ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తెదేపా వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ జన్మస్థలమైన పామర్రు మండలం నిమ్మకూరులో ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీని 30 పడకల సీహెచ్‌సీ (సామాజిక ఆరోగ్య కేంద్రం)గా మార్పుచేస్తూ నాబార్డు ఆర్ఐడీఎఫ్ నుంచి రూ.6కోట్లు మంజూరు చేసింది. దీంతో ఇటీవల ఎన్టీఆర్ తనయ నారా భువనేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఏడాది లోపు భవన నిర్మాణ పనులు పూర్తిచేయాల్సి ఉండగా ప్రభుత్వం ఇచ్చిన గడువుకు ముందుగానే ఐదారు నెలల్లో ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లా కలెక్టర్‌తో సైతం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది పూర్తయితే నిమ్మకూరు, పరిసర ప్రాంతాలైన పామర్రు, మొవ్వ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 50వేల మందికి మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

➡ ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ వైద్య విభాగం(ఓపీడీ), స్త్రీ రోగ విభాగం(ఓపీడీ), శిశు వైద్యవిభాగం(ఓపీడీ), శస్త్ర చికిత్స గది, సమావేశ మందిరం, ఐసీటీసీ గది వంటివి అందుబాటులోకి రానున్నాయి. గైనకాలజిస్టు, జనరల్ సర్జన్, ఎమ్డీ జనరల్ మెడిసిన్, పిల్లలు, మత్తు వైద్యులు ఈ ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్నారు.

జీవితాన్ని మార్చేది విద్యే

ఈనాడు ఆధ్వర్యంలో వసతి గృహ బాలికలకు దుప్పట్ల పంపిణీ

విద్యార్థినికి దుప్పటి అందజేస్తున్న ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, దాతలు శామ్యూల్, శంకర్

గుడివాడ, న్యూస్‌టుడే: పేద, బలహీన వర్గాల వారి జీవితాలను మార్చేది విద్యే అని, ఆడపిల్లలు అవకాశాలను అందిపుచ్చుకుని ఎదగాలని గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. లింగవరం రోడ్డులోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల ప్రభుత్వ వసతి గృహంలో 'ఈనాడు మీతోడులో' భాగంగా మంగళవారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. కారుణ్య ఫౌండేషన్ వారు, కుడకా సోమేశ్వరరావు స్మృత్యర్థం వారి మనుమడు కుడకా కృష్ణ చైతన్యలు అందించిన 50 దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కారుణ్య ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ నేలపాటి శామ్యూల్, లార్సన్ శామ్యూల్, కుడకా పార్వతీశం, కుడకా శంకర్, సయ్యద్ గఫార్, వసతి గృహ సంక్షేమ అధికారిణి మాగంటి లలిత తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి తెదేపా తొలి ప్రాధాన్యం

ప్రసంగిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి తొలి ప్రాధాన్యత ఇస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి చెప్పారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తమ కార్యకర్తలను సత్కరించే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడిచిన 19 నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమాన్ని, అభివృద్ధిని మేళవించి ప్రజల మన్ననలు పొందుతూ పాలన సాగిస్తోందని చెప్పారు. గత వైకాపా పాలనతో పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, కూటమి ప్రభుత్వంలో విదేశీ పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 వేల మంది ఉపాధ్యాయులను, పోలీసులను నియమించారన్నారు. అనంతరం సుపరిపాలనతో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 53 మంది కార్యకర్తల్ని ఘనంగా సత్కరించారు. తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, నడకుదిటి జనార్దన్‌రావు, రావి రత్నగిరి, కొల్లూరి ఇమ్మానియేలు, వి.పాప, బండే కనకదుర్గ, పైడిపాముల కృష్ణకుమారి, లకనం నాగాంజనేయులు, ఎం.జయలక్ష్మీ, రావి నాగేశ్వరరావు, బోలెం నాగమణి పాల్గొన్నారు.

ఘనంగా పతాకోత్సవం

కూచిపూడి, న్యూస్‌టుడే: తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలతో పాటు కూచిపూడి నాట్యానికి ప్రాధాన్యం ఇవ్వడమే పతాకోత్సవ ముఖ్య ఉద్దేశమని కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ గౌరవాధ్యక్షులు పసుమర్తి రామలింగశాస్త్రి అన్నారు. కూచిపూడిలో 50 అడుగుల స్తూపాన్ని ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం నాట్య పతాకాన్ని ఎగురవేశారు. సొసైటీ ఉపాధ్యక్షుడు వెంపటి సత్యప్రసాద్, వేదాంతం రామలింగశాస్త్రి, రాధేశ్యామ్, రవిబాలకృష్ణ, శ్రీనివాసులు, మృత్యుంజయ శర్మ, శేషుబాబు, భవానీ, హరనాథ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీకి స్పందన

విజేతలతో ప్రిన్సిపల్ దొరబాబు

విజేతలతో ప్రధానోపాధ్యాయిని జి.సంధ్య, ఉపాధ్యాయులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన లభించింది. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు పోటీపడ్డారు. బండి నాగసౌమ్య ప్రథమ, మహ్మద్ మెహర్ జహా ద్వితీయ, కె.దుర్గాభవానీ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ సి.దొరబాబు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, తదితరులు పర్యవేక్షించారు.

గుడివాడ, న్యూస్‌టుడే: క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని బేతవోలు ఎస్జీవీఎస్జీ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సంధ్య పేర్కొన్నారు. పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. మానస ప్రథమ, వి.విద్య ద్వితీయ, ఎం.వర్ష తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. విజేతలకు హెచ్ఎం, ఉపాధ్యాయులు పి.మల్లిక, కె.సతీష్ కుమార్ బహుమతులు అందజేశారు.

రహదారి అధ్వానం.. తప్పని ప్రయాణాలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అవనిగడ్డ - పులిగడ్డ చౌరస్తా రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. రహదారిపై కంకర లేచి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. పులిగడ్డ మలుపు నుంచి చౌరస్తా వరకు కిలోమీటరు పైగా రోడ్డు అధ్వానంగా ఉంది. వాహనదారులు ప్రయాణమంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మూడేళ్లుగా పాటలు లేవు.. ఆదాయం రాదు

పెదకళ్లేపల్లి (మోపిదేవి), న్యూస్‌టుడే: పెదకళ్లేపల్లి శ్రీదుర్గా పార్వతి సమేత నాగేశ్వరస్వామి దేవాలయానికి 20ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. వాటిలో చేపలు పెంచుకుని అనుభవించే హక్కు కోసం మూడేళ్లుగా బహిరంగ వేలం పాట జరుపుతూనే ఉన్నారు. పాడే వారు పాల్గొంటున్నా ఎవరూ ఖాయం చేసుకోవటం లేదు. 2022లో రూ.4 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. 2023 నుంచి 2025 వరకు వేలం జరుపుతున్నా.... పాటలో పాల్గొనే పాటదారులు చెరువు మేట వేసిందని పూడిక తీయాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ అది జరగడం లేదు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సహాయ నిధి లబ్ధిదారులతో ఎమ్మెల్యే రాము

గుడివాడ, న్యూస్‌టుడే: పేద ప్రజల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి ఇచ్చిన మాటకు తెదేపా ఎప్పుడూ కట్టుబడి ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న 31 మందికి స్థానిక ప్రజావేదికలో రూ.17 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.3.58 కోట్ల నగదును పంపిణీ చేశామన్నారు. నేతలు రావి వెంకటేశ్వరరావు, బూరగడ్డ శ్రీకాంత్, రవికుమార్, వాసే మురళీ, పంద్రాజు సాంబయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం కాలమానిని ఆవిష్కరణ

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థానం 2026 సంవత్సర కాలమానిని మంగళవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, దేవస్థాన ఛైర్మన్ ఈడే మోహన్, ఈవో కె.కొండలరావు పాల్గొన్నారు. అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

8 మంది జూదరుల అరెస్టు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణం బేతవోలు తాగునీటి ట్యాంకు వెనక పొలాల్లో జూదం ఆడుతున్న వారిపై గుడివాడ వన్‌టౌన్ పోలీసులు దాడి చేసి మంగళవారం 8 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2800 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ సాయం

చల్లపల్లి, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో నివసిస్తున్న చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన కొండూరు సురేష్‌కుమార్ వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాకి మహేష్ కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులను, ఆర్థికసాయాన్ని అందించారు. ఉద్యోగ సంఘం రాష్ట్రనేత దేవరపల్లి సురేష్‌బాబు, మేడేపల్లి సుబ్బారావు, కాకి విజయకుమారి, పల్లికొండ సుధాకర్, హేమలత పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

గుడ్లవల్లేరు: కూరాడ పాత ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థిని పులి ప్రశాంతి విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌లు, నీళ్ల సీసాలను అందజేశారు. గుడ్లవల్లేరు ఆర్‌సీఎం చర్చిఫాదర్ మాధ్యూ, పులి ప్రభుదాస్, రజినీ రాణి, ఎమ్మార్పీ నాగరాజు పాల్గొన్నారు.

ట్రస్టు ఆవిర్భావ దినోత్సవం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎలకుర్రులో కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య నేషనల్ ట్రస్టు ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ట్రస్టు కార్యదర్శి కాశీనాథుని నాగేశ్వరరావు, యూనియన్ బ్యాంకు మేనేజర్ పి.రాజేష్, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

చల్లపల్లిలో..

పులిగడ్డలో..

కోడూరులో..


భూషణగుల్లలో..

గుడివాడలో శ్రీవేంకటేశ్వర స్వామివారి అలంకరణ

పామర్రులో..

పెరిసేపల్లిలో..

భక్తితో ముక్కోటి ఏకాదశి

గుడివాడ, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జాము నుండే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైభవంగా పూజలు జరిగాయి. స్వామి వారు ముత్యాల అంగీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

దోకిపర్రు వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద క్యూలైన్‌లో భక్తులు

తోట్లవల్లూరులో..

అవనిగడ్డ విష్ణాలయంలో..

శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో..

ఉల్లిపాలెంలోని శ్రీమన్నారాయణస్వామివారి ఆలయంలో..

పెదప్రోలులో..

కళాకారులతో అకాడమీ శిక్షకులు

బృంద నాట్యంలో స్థానిక కళాకారులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి కళావైభవం మహా బృంద నాట్యం-2లో స్థానిక ఈశ్వర్ డాన్స్ అకాడమీ కళాకారులు పాల్గొన్నారు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన ఈ కార్యక్రమంలో అకాడమీ కళాకారులు భాగస్వాములు అవడం పట్ల అధ్యక్షురాలు పి.విశ్వ, డైరెక్టర్ ఈశ్వర్ సంతోషాన్ని వెలిబుచ్చారు.

అచలేశ్వరుని సన్నిధిలో పూజలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: జనసేన ఎన్.టి.ఆర్.జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మంగళవారం చల్లపల్లి మండలం పాగోలులోని శ్రీకమలాత్మిక సహిత అచలేశ్వరస్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ట్రస్టీ మేకా బంగారుబాబు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర వెంకటేశరరావు, బొందలపాటి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలో డిసెంబర్ 31 రాత్రి మద్యం తాగి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనేవారు పోలీసువారి నియమ నిబంధనలు పాటించాలన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు

అవార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు, పెదపారుపూడి, న్యూస్‌టుడే: పార్టీ కోసం నిరంతరం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విశేషంగా పనిచేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

18 నెలల్లో రూ.225 కోట్ల అభివృద్ధి పనులు

పామర్రు, న్యూస్‌టుడే: గత 18 నెలల్లో రూ.225 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. రూ.25కోట్లతో 675 సీసీ, 27 ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. మరో 17 రోడ్లకు రూ.30కోట్లు మంజూరయ్యాయన్నారు. శిథిలావస్థ, మరమ్మతులకు గురైన 8 వంతెనల నిర్మాణాలకు రూ.37 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వి.గణేశ్, ఏఎంసీ ఛైర్మన్ శోభన్‌బాబు, పట్టణ అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: తెదేపా పార్లమెంటరీ కార్యదర్శిగా ఎన్నికైన పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామానికి చెందిన గొరిపర్తి రవికుమార్‌ను ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం మండల బీసీ తెదేపా నాయకులు ఎమ్మెల్యేను సత్కరించారు.



విద్యార్థుల వినూత్న ప్రదర్శన

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక జుజ్జవరం ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు మంగళవారం 2025 సంవత్సరానికి వినూత్నంగా వీడ్కోలు పలికారు. పాఠశాల ఆవరణలో అంతా కలిసి 'గుడ్ బై 2025' ఆంగ్ల అక్షర రూపంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ రఫీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

మహిళా రైతులకు శిక్షణ

పమిడిముక్కల, న్యూస్‌టుడే: సమైక్య మహిళా రైతు ఉత్పత్తిదారుల సహకార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మహిళా రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. డీఆర్‌డీఏ వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజరు సుధాకర్, ఏపీఎంలు శ్రీనివాసులు, డి.వెంకటేశ్వర్లు, కల్లుగడి సంస్థ ప్రతినిధులు అనిల్, జ్యోషిలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

కోసూరు(కూచిపూడి), న్యూస్‌టుడే: స్థానిక కోసూరులో సోమవారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక ఇల్లు పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.2.50లక్షల ఆస్తి నష్టం జరిగిందని మండల అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

పెదపారుపూడి ఇన్‌ఛార్జి కార్యదర్శిగా కృష్ణవేణి

పెదపారుపూడి: పెదపారుపూడి ఇన్‌చార్జి కార్యదర్శిగా నక్కా కృష్ణవేణిని నియమించినట్లు ఎంపీడీవో విమాదేవి మంగళవారం తెలిపారు. జన్ను ఈశ్వర కుమారి బదిలీపై వెళ్లడంతో కృష్ణవేణిని నియమించారు.

రీసర్వేకు సహకరించాలి

మొవ్వ(కూచిపూడి): రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ మస్తాన్ కోరారు. జనవరి 2 నుంచి నిర్వహించే కార్యక్రమంపై మంగళవారం రైతులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచి పూర్ణచంద్రరావు, కార్యదర్శి సోమేశ్వరరావు, సచివాలయ సర్వేయర్ షేక్ అబ్దుల్ అలీమ్ పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచి కృష్ణప్రసాద్ మృతి

కూచిపూడి: కూచిపూడి మాజీ ఉప సర్పంచి బోలెం కృష్ణప్రసాద్(67) అనారోగ్యంతో మృతి చెందారు. ప్రముఖులు కొండవీటి అమరబాలేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, శొంఠి వెంకటేశ్వరరావు, పామర్తి శివకుమార్ తదితరులు నివాళులర్పించారు.

విష్ణు సహస్రనామ పారాయణం

అవనిగడ్డ: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని స్థానిక గీతామందిరంలో మంగళవారం విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం భగవద్గీత 18 అధ్యాయాలను సామూహికంగా పారాయణం చేశారు.

భూసర్వేకు రైతులు సహకరించాలి

తాడంకి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: భూసర్వేకు రైతులు సహకరించాలని జిల్లా సర్వేయరు శివరామప్రసాద్ కోరారు. మంగళవారం తాడంకి, లంకపల్లి, ముళ్లపూడి, చోరగుడి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు.

శ్రద్ధాంజలి
శ్రీ సూరపనేని రాఘవేంద్రరావు గారు
ది.12-12-2025 శుక్రవారం నాడు స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...
శ్రీ సూరపనేని రాఘవేంద్రరావు గారు DE(Retd.)/APGENCO
ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, విజయవాడ-10.

శ్రద్ధాంజలి
కల్మషమెరుగని మంచి మనస్సుతో అందరి మంచి కోరే వ్యక్తి కీ॥శే॥ తిమ్మన చెంచు వెంకట సుబ్బారావు గారు మరణం మాకు తీరని లోటు..
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ..
కీ॥శే॥ తిమ్మన చెంచు వెంకట సుబ్బారావు గారు
Rtd., LFL., H.M., అవనిగడ్డ
జననం: 06-07-1958 మరణం: 19-12-2025
కార్తికేయ వాటర్ ప్లాంట్
ఓల్డ్ ఎల్ఐసి బజార్, అవనిగడ్డ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
గత 31 సంవత్సరములుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ అధికారులు, సహోద్యోగులు అందరి మన్ననలు పొందిన గౌ॥ శ్రీ పెరికల పాల్ గారు నేడు అనగా ది.31-12-2025న ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భముగా వారికి మా హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ...
శ్రీ పెరికల పాల్ - శ్రీమతి మేరీమదన గార్లు
UGDPED P.E.T., ZPHS B.Sc., B.Ed.
నార్త్ వల్లూరు, తోట్లవల్లూరు మండలం
ZPHS ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది నార్త్ వల్లూరు, తోట్లవల్లూరు మండలం

P. శ్రీ రంగనాయకుడు, PGT	N. అజయ్ కుమార్, S.A. (Eng)
Sk. రియాజ్ భాషా, S.A. (Social)	K. నాంచారయ్య, S.A. (P.S.)
P.P. అహ్మద్ బాబు, S.A. (Mat)	G. జాన్ పీటర్సన్, S.A. (Hindi)
V. శ్రీనివాసరావు, S.A. (Spl. Edn.)	L. మేరి, PGT
K. శ్రీరామ లక్ష్మి, PGT	D. నాగలక్ష్మి, PGT
K. ఉజ్వల, PGT	K. పావని, S.A. (Tel)
V. శ్రీదేవి, S.A. (Tel)	Sk. వహీదాబేగం, S.A. (Tel)
B. శ్రీలక్ష్మి, S.A. (Mat)	Sk. రెహానాబేగం, S.A. (Hin)
P. అనూష, S.A. (B.S.)	I. లక్ష్మి, Library Assistant

(c) eenadu

its@eenadu.in

ఈనాడు

జేబులోని స్మార్ట్‌ఫోన్, బల్ల మీది డెస్క్‌టాప్, ఒడిలోని ల్యాప్‌టాప్, మణికట్టుకు చుట్టిన స్మార్ట్‌వాచ్, చెవిలో ఇయర్‌బడ్స్.. ఏ పరికరాలైనా కావొచ్చు. అన్నింటిలో ఒదిగిపోయి, సంచలనం సృష్టించిన ఈ ఏటి మేటి పరిజ్ఞానం కృత్రిమ మేధే. ఇవి ఒకరకంగా మన రోజువారీ పనులను పునర్ నిర్వచించాయన్నా అతిశయోక్తి కాదు. మరి ఏఐతో కూడిన ఇలాంటి డిజిటల్ పరికరాల్లో బాగా ఆకట్టుకున్నవేంటో చూద్దామా.

పరికరం టెక్కు

ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ అభిమానుల అంచనాలకు తగినట్టుగానే అవతరించింది. పూర్తి కొత్త హార్డ్‌వేర్‌తో పలకరించింది. వినూత్న ఏ19 ప్రొ చిప్ సామర్థ్యం ఆకట్టుకుంది. భారీ గేమ్స్‌ను ఆడినా, 8కే వీడియోలను ఎడిట్ చేసినా అంతరాయమనేదీ లేదు. మూడు 48ఎంపీ లెన్సులతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల స్థాయిలో ఫొటోలు వీడియోలు, తీసుకోవచ్చు. 24 ఎంపీ సెల్ఫీ కెమెరాతో కూడా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన కెమెరా బటన్, రోజంతా వచ్చే బ్యాటరీ మరింతగా ఆకర్షించాయి.

వన్‌ప్లస్ 13ఎస్

ఇదో కంప్యూటర్ ఫోన్. భారీ గ్రాఫిక్స్‌తో కూడిన గేమ్స్, ఒకేసారి పలు పనులకు వీలు కల్పించే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో వన్‌ప్లస్ 13ఎస్ టెక్ ప్రియులను బాగా ఆకట్టుకుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే దాదాపు రోజున్నర వరకూ వచ్చే 5850ఎంఏహెచ్ బ్యాటరీ కాలం మరో ఆకర్షణ. 80డబ్ల్యూ ఛార్జర్‌తో సత్వరం ఛార్జ్ అవుతుంది. ఆక్సిజన్‌ఓఎస్ 15తో కూడిన ఇది కొద్ది థర్డ్ పార్టీ యాప్స్‌తో క్లీన్‌గా కనిపిస్తుంది. షార్ట్ కట్స్‌ను తేలికగా వాడుకోవటానికి తోడ్పడే ప్లస్ కీ, తక్కువ కాంతిలో స్పష్టమైన చిత్రాలు తీసే 2ఎక్స్ టెలిఫొటో కెమెరా యూజర్లకు నచ్చాయి.

గూగుల్ పిక్సెల్ బడ్స్ 2ఏ

ఇవి గూగుల్ పరిచయం చేసిన రెండో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్. ఎక్కువకాలం పనిచేస్తాయి. ఫాస్ట్ పెయిరింగ్, మల్టీపాయింట్ కనెక్టివిటీ, ఆడియో స్విచింగ్, స్పేషియల్ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ వంటి ఫీచర్లు.. ప్రీమియం లుక్‌తో అదరగొట్టాయి.

సామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7

ఇది ఫోన్ మాత్రమే కాదు, ట్యాబ్లెట్ అనీ అనుకోవచ్చు. వినూత్న మడత ఫోన్లలో ఓ మైలురాయిగా పేరు తెచ్చుకుంది మరి. పలుచగా, తేలికగా ఉండటమే కాకుండా పెద్ద తెరతో ఆకట్టుకుంది. తెరచినప్పుడు 8 అంగుళాల డైనమిక్ ఎమోలెడ్ 2ఎక్స్ తెర మినీ ల్యాప్‌టాప్‌ను తలపిస్తుంది. ఫ్లెక్స్ మోడ్‌తో తెరను వేర్వేరు పనుల కోసం విభజించుకోవచ్చు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో కూడిన దీని బ్యాటరీ సామర్థ్యం 4400ఎంఏహెచ్. ఒకసారి ఛార్జ్ చేస్తే 12 గంటలకన్నా ఎక్కువసేపు వాడుకోవచ్చు.

ఐకూ 13

గేమర్స్‌ను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇది అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, 16జీబీ ర్యామ్, 50ఎంపీ ట్రిపుల్ కెమెరా, 120డబ్ల్యూ ఛార్జింగ్ సపోర్టు గల 6000ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో ఆకట్టుకుంది.

మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4

వ్యక్తిగత, వృత్తిగత పనులేవైనా తేలికగా చేసుకోవటానికి తోడ్పడే యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 మంచి పేరు కొట్టేసింది. ఎం4 చిప్‌తో కూడిన దీని డిస్‌ప్లే చాలా షార్ప్‌గా, శోభాయమానంగా ఉండటంతో పాటు బ్యాటరీ లైఫ్ కూడా యూజర్లకు నచ్చింది. విద్యుత్తు కట్ అయినా నిరంతరాయంగా గంటల కొద్దీ వాడుకోవచ్చు.

గూగుల్ పిక్సెల్ 10

ఇది ఏఐ పవర్‌హౌజ్. వచ్చీ రావటంతోనే టెన్సర్ జీ5 చిప్, 12జీబీ ర్యామ్, 48ఎంపీ మెయిన్ కెమెరా, 4970ఎంఏహెచ్ బ్యాటరీతో అలరించింది. ఫొటోగ్రఫీ, సాఫ్ట్‌వేర్ మీద ప్రత్యేక దృష్టిసారించింది.

ఎయిర్‌పాడ్స్ ప్రొ 3

ఇవి ఇయర్‌బడ్స్ మాత్రమే కాదు, ఆరోగ్య పరికరం కూడా. వీటిల్లోని హార్ట్ రేట్ సెన్సర్ వ్యాయామం చేస్తున్నప్పుడు గుండె వేగాన్ని పసిగడుతుంది. అంతేకాదు, కేలరీలు ఖర్చవుతున్న తీరునూ గమనిస్తుంది. ఇక సౌండ్ విషయానికి వస్తే నాణ్యతకు పెట్టింది పేరు. లైవ్ ట్రాన్స్‌లేషన్ కూడా చేస్తుంది.

సైన్స్ @ 2025

ఒకవైపు మానవ ఆసక్తి, అవసరాలు. మరోవైపు జ్ఞానాన్వేషణ, అభివృద్ధి. అన్నీ కలిసి శాస్త్రరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. పలు రంగాల్లో మన అవగాహనను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలకు పురుడు పోస్తున్నాయి. ఈ సంవత్సరంలో వెలుగుచూసిన అద్భుతమైన శాస్త్రీయ ఆవిష్కరణలే ఇందుకు నిదర్శనం. వైద్యం, అంతరిక్షం, పర్యావరణం, సాంకేతిక రంగాల్లో ఇవెలాంటి ప్రభావం చూపుతున్నాయో ఓసారి మననం చేసుకుందాం.

ఆరోగ్యం అద్భుతం

● ఆయా రోగులకు అనుగుణంగా క్యాన్సర్ చికిత్స చేయటంలోనే పరిశోధకులు గొప్ప ముందడుగు వేశారు. అరుదైన అండాశయ క్యాన్సర్ కోసం కొత్త టార్గెటెడ్ మందుల మిశ్రమానికి అమెరికాలో ఆమోదం లభించింది. మరోవైపు తీవ్ర ప్రోస్టేట్ క్యాన్సర్లకు సంబంధించిన జన్యు సూచికలను లాలాజల పరీక్షతోనే గుర్తించగల 'ఉమ్మి పరీక్ష' మీద పెద్ద ఎత్తున ప్రయోగ పరీక్షలు మొదలయ్యాయి. అంతేనా? రక్తక్యాన్సర్ చికిత్సల్లో జన్యు సవరణ కార్-టి సెల్స్ అద్భుతంగా పనిచేస్తున్నట్టు తేలింది.

● నెలసరి నిలిచిన మహిళల్లో తలెత్తే వేడి ఆవిర్ల వంటి ఇబ్బందులను తొలగించటానికి హార్మోన్లతో సంబంధం లేని కొత్త మాత్ర 'ఎలింజానెటాంట్'కు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతించింది. హార్మోన్ చికిత్సకు సరిపడనివారికిది ప్రత్యామ్నాయ ఔషధంగా ఉపయోగ పడుతుంది.

● ప్రాణాంతక జీవక్రియ జబ్బుతో బాధపడుతున్న ఒక శిశువుకు ప్రత్యేక క్రిస్పర్ జన్యు సవరణ విధానంతో చికిత్స చేయటంలో వైద్యులు విజయం సాధించారు. ఐవీ ఇన్ఫ్యూషన్ ద్వారా ఎల్ఎన్‌పీ-ప్యాకేజ్ క్రిస్పర్ చికిత్సను చేయటం ద్వారా కీలకమైన సీపీఎస్1 ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేసేలా పురికొల్పారు. అరుదైన జన్యు సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి వారి అవసరాలకు అనుగుణమైన చికిత్సలను రూపొందించటానికిది కొత్త ద్వారాలు తెరిచింది.

● ప్రయోగశాలల్లో వృషణాల కణాల నుంచి 'టెస్ట్ ట్యూబ్ టెస్టిస్'ను పరిశోధకులు సృష్టించారు. సంతానలేమి చికిత్సల్లో ఇది కొత్త అవకాశాలకు ఆస్కారం కలిగించనుంది.

సాంకేతికం రయ్ రయ్

● క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శాస్త్రవేత్తలు గొప్ప ముందడుగులు వేశారు. క్వాంటమ్ తప్పులను సరిచేయటంలో, క్యూబిట్ల స్థిరత్వంలో పురోగతి సాధించారు. ఔషధాల ఆవిష్కరణ, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ ఆచరణీయ అప్లికేషన్లకు ఇది దారి చూపింది.

● ఐబీఎం సంస్థ 'క్వాంటమ్ సెంట్రిక్ సూపర్‌కంప్యూటర్' ఆర్కిటెక్చర్‌ను ప్రదర్శించింది. ఇది సంప్రదాయ సీపీయూలు, జీపీయూలతో పాటు క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్లను అనుసంధానం చేస్తుంది.

● మైక్రోసాఫ్ట్ సంస్థ మజోరానా 1 అనే క్వాంటమ్ చిప్‌ను రూపొందించింది. పరిశ్రమల స్థాయిలో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపేలా దీన్ని రూపొందించారు. వైరింగ్ విభాగంలో పురోగతుల మూలంగా 10వేల క్యూబిట్ ప్రాసెసర్ రూపకల్పన సాధ్యమైంది.

నవోన్మేష అంతరిక్షం

● జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అంతరిక్షానికి సంబంధించి అద్భుత చిత్రాలను, సమాచారాన్ని అందిస్తూనే ఉంది. పాలపుంత ఆవల సుదూర అంతరిక్షంలోని మంచులో కర్బన అణువులను గుర్తించింది. ఈ టెలిస్కోప్ సాయంతో శాస్త్రవేత్తలు 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే2-18బీ అనే గ్రహం వాతావరణం గుండా సాగుతున్న నక్షత్ర కాంతిని విశ్లేషించి.. మిథేన్, కార్బన్ డయాక్సైడ్ గుణాలను పసిగట్టారు. దాని ఉపరితలం సముద్రంతో కూడి ఉండొచ్చని నమ్ముతున్నారు. సముద్రజీవుల నుంచి పుట్టుకొచ్చే డైమిథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లనూ కనుగొన్నారు.

● అమెరికా అంతరిక్ష సంస్థ నాసా అంగారకుడి అయస్కాంత క్షేత్రం, వాతావరణ వివరాలను సేకరించటానికి బ్లూ, గోల్డ్ అనే అంతరిక్ష వాహనాలతో కూడిన ఎస్కపేడ్ ప్రయోగాన్ని చేపట్టింది. ముమ్ముందు మానవ సహిత ప్రయోగాలకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని సంగ్రహించటం దీని ఉద్దేశం.

● మన సౌర మండలం ఆవలి నక్షత్రం చుట్టూ భ్రమిస్తున్న గ్రహాల సంఖ్య 6వేలకు దాటింది. శని గ్రహం చుట్టూ 128 కొత్త చంద్రుళ్లనూ ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు మరి. దీంతో శని గ్రహం చంద్రుళ్ల సంఖ్య 274కు చేరుకుంది.

● బెన్నూ గ్రహశకలం నుంచి సేకరించిన నమూనాల్లో ఆర్ఎన్ఏ, జీవులకు అత్యవసరమైన రైబోజ్ వంటి చక్కెరలు ఉన్నట్టు బయటపడటం గమనార్హం. జీవం పుట్టుకకు అవసరమైన అంశాలు సౌరవ్యవస్థ తొలిదశలో ఎలా ఏర్పడ్డాయో రుజువు చేసుకోవటానికిది ఉపయోగపడుతోంది.

జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఇంతకుముందు మనకు తెలియని మూన్-జడ్14 అనే సుదూర నక్షత్ర మండలాన్నీ గుర్తించింది. యురేనస్ చుట్టూ తిరుగుతున్న ఎస్/2025 యూ 1 అనే చిన్న చంద్రుడిని జాడనూ పసిగట్టింది.

పర్యావరణం భేష్

● ఇంగ్లాండ్‌లోని సఫోల్క్ ప్రాంతంలో ఆదిమ మానవులు మంటను పుట్టించటానికి 4లక్షల ఏళ్ల క్రితం ఉపయోగించిన పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఊహిస్తున్న దాని కన్నా చాలా ఏళ్ల కిందటే మానవులు మంటను వాడుకున్నట్టు ఇది రుజువు చేస్తోంది.

● కొత్తరకం సోడియం అయాన్, సాలిడ్ స్టేట్ బ్యాటరీలను శాస్త్రవేత్తలు రూపొందించారు. విద్యుత్ వాహనాల్లో వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీలకు ఇవి సురక్షితమైన, చవకైన ప్రత్యామ్నాయాలు కావటం గమనార్హం.

● పాత ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి బీఏఈటీఏ పదార్థాన్ని సృష్టించారు. ఇది గాలిలోంచి కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించటానికి తోడ్పడుతుంది.

● అతి చల్లటి -15 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత గల మంచులోనూ ఆల్గే కదులుతున్నట్టు పరిశోధకులు కనుగొన్నారు. ఇంత చల్లటి ఉష్ణోగ్రత వద్ద సంక్లిష్ట కణాల్లో కదలికలను గుర్తించటం ఇదే తొలిసారి. జీవుల పరిమితిని మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఇది నిరూపించింది. ఐస్‌ల్యాండ్‌లో అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావా చల్లబడిన కొద్ది గంటల్లోనే అందులో సూక్ష్మక్రిములు వృద్ధి చెందటం మొదలైనట్టూ పరిశోధకులు గుర్తించారు.

12న మన శంకర వరప్రసాద్ గారు వస్తున్నారు..

మాట్లాడుతున్న దర్శకుడు అనిల్ రావిపూడి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : మన శంకర వరప్రసాద్ గారు.. పండగకి వస్తున్నారు చిత్రం ప్రచారంలో భాగంగా దర్శకుడు అనిల్ రావిపూడి నగరానికి వచ్చారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో విలేకరుతో మాట్లాడారు. జనవరి 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని వెల్లడించారు. దర్శకుడిగా చిరంజీవితో సినిమా తీయడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. చిరంజీవిలోని అద్భుతమైన కామెడీ టైమింగ్‌ని బయటకు తీశామని తెలిపారు. నయనతార శశిరేఖ పాత్రలో జీవించిందని ప్రశంసించారు. చివరి 13 నిమిషాల్లో విక్టరీ వెంకటేష్ ప్రేక్షకులను ఆకట్టుకుంటారని పేర్కొన్నారు. త్వరలో ట్రైలర్ విడుదల చేస్తామని చెప్పారు. భగవంత్ కేసరి తరహాలో మరో డ్రామా చిత్రాన్ని నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. టికెట్ ధరల విషయమై ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమకు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున నాలుగు స్తంభాల్లాంటి వారని పేర్కొన్నారు. వారిలో ముగ్గురితో చిత్రాలు చేశానని, నాగార్జునతో హలో బ్రదర్ తరహా సినిమా చేయాలని ఉందన్నారు. ప్రభాస్ నటించిన రాజా సాబ్ చిత్రం కూడా హిట్ కావాలని ఆకాంక్షించారు.

అధికారుల్లో సమన్వయం అవసరం

దుర్గగుడి విద్యుత్తు వివాదంపై మంత్రి సూచన

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : దుర్గగుడి, విద్యుత్తు శాఖల మధ్య బిల్లుల చెల్లింపుల విషయంలో ఏర్పడ్డ వివాదంపై.. రెండు శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రెండు శాఖల అధికారులు భేటీ అయ్యారు. మంత్రి వారితో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న విషయం కావటంతో.. సమన్వయం చేసుకోవాలని చెప్పారు. సౌర విద్యుత్తును తీసుకునే విషయమై.. విద్యుత్తు శాఖాధికారులు చెప్పిన రెండు విధానాల్లో ఒక దానిని ఎంపిక చేసుకుని, వివాదాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని మంత్రి సూచించినట్లు సమాచారం. త్వరలో దీనికి ముగింపు పలకాలని మంత్రి సూచించటంతో.. అధికారులు అంగీకరించారు. తుది నిర్ణయం తీసుకుని, మరోసారి సమావేశమయ్యేందుకు వారు నిర్ణయించుకున్నారు.

ట్రాఫిక్ చలాన్ పేరుతో రూ.లక్షల్లో టోకరా

ఏపీకే ఫైల్స్ పంపి క్రెడిట్ కార్డుల హ్యాక్

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఈ-చలాన్ పేరుతో ఏపీకే ఫైల్స్ పంపి క్రెడిట్ కార్డులను హ్యాక్ చేసి సైబర్ నేరగాళ్లు దోచేస్తున్నారు. తాజాగా నగరంలో ఈ తరహా మోసాలు వెలుగులోకి వచ్చాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. కృష్ణలంకకు చెందిన ఓ వ్యక్తి (47) ఫార్మా కంపెనీలో సేల్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు. అతనికి ఎస్‌బీఐ, ఎస్ బ్యాంకు క్రెడిట్ కార్డులు ఉన్నాయి. ఈ నెల 25న గుర్తు తెలియని నంబరు నుంచి ట్రాఫిక్ ఉల్లంఘన పేరుతో ఒక వాట్సాప్ మెసేజ్ వచ్చింది. దాన్ని పట్టించుకోలేదు. తర్వాత రోజు అతని కారు నంబరుతో ఎం పరివాహన్ చలాన్ పెండింగ్ ఉందంటూ.. ఏపీకే ఫైల్ రూపంలో మరో మెసేజ్ వచ్చింది. కారు నంబరు ఉండటంతో దాన్ని క్లిక్ చేసి, వివరాలన్నీ నమోదు చేశారు. అతనికి తెలియకుండానే రెండు క్రెడిట్ కార్డుల ద్వారా రూ.2.1 లక్షల లావాదేవీలు జరిగిపోయాయి. దీన్ని ఆలస్యంగా గుర్తించి.. సోమవారం రాత్రి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు.

● నగరానికి చెందిన మరో వ్యాపారికి కూడా ఇదే తరహాలో ఏపీకే ఫైల్ పంపారు. దానిని క్లిక్ చేయగానే అతని క్రెడిట్ కార్డుల నుంచి రూ.3.14 లక్షలు వాడినట్లు మెసేజ్ వచ్చింది. దీనిపై ఆయన సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు.

వాటితో జరభద్రం: ఈ-చలాన్, ఎం పరివాహన్ పేరిట ఏపీకే ఫైల్స్ పంపి చరవాణులను హ్యాక్ చేస్తున్నారు. ఏపీకే ఫైల్స్ అని వస్తే.. దాన్ని అసలు క్లిక్ చేయవద్దు. ఏపీకే పేరుతో వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండండి. రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసులు ఏపీకే ఫైల్స్ రూపంలో చలాన్‌లు పంపించరు. ఎవరైనా పంపినా.. ట్రాఫిక్ పోలీసులను లేదా రవాణాశాఖ అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలని సైబర్ క్రైం పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

చోరీలకు అడ్డుకట్ట

రైల్వేస్టేషన్లలో ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

రైల్వేస్టేషన్లలో నేరాలు అరికట్టేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తుంది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఏఐ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనుంది. దొంగతనాలు అరికట్టడంతో పాటు ప్రమాదాలు, వైద్య సహాయం వంటి అత్యవసర పరిస్థితులను అంచనా వేయడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది. ప్రయాణికుల జన సమూహం ఎక్కువగా ఉన్నప్పుడు రద్దీ గుర్తించడం, నియంత్రించడంలో ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది. దీని ద్వారా రైల్వేస్టేషన్‌లో ఏ చిన్న ఘటన జరిగినా ఏఐ ఆధారిత కెమెరా ఇట్టే పసిగట్టి భద్రతా అధికారులకు సమాచారం అందిస్తుంది. విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఈ వ్యవస్థ ఏర్పాటు ద్వారా గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

నేరస్థుల గుర్తింపు: ప్రస్తుతం రైల్వేస్టేషన్‌లో దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి. టికెట్ కౌంటర్లలో రద్దీగా ఉన్న సమయాల్లో దొంగలు తమ చేతివాటం చూపుతున్నారు. ఇకపై వాటిని నియంత్రిస్తుంది. రైళ్లలో దొంగతనాలకు పాల్పడే పాత నేరస్థుల ముఖాలను ఇట్టే గుర్తు పట్టేస్తాయి. ఇంటర్నెట్ ప్రోటోకాల్(ఐపీ), కంప్యూటర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ కెమెరాలు పని చేస్తాయి. ఒక్కో కెమెరాకు ఒక ఐపీ ఆధారిత నెట్‌వర్క్‌ను అనుసంధానం చేస్తారు. లాన్, వాన్, ఇంటర్నెట్ ద్వారా డిజిటల్‌గా వీడియో డేటాను పంపుతుంది.

త్వరలో విజయవాడలో ఏర్పాటు

విజయవాడ రైల్వేస్టేషన్‌లో మరో నెలరోజుల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. వీటిని కంట్రోల్ రూమ్ ద్వారా భద్రతా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటారు.

ఏయే ప్రాంతాల్లో.. అన్ని ప్లాట్‌ఫారాలు, ద్వారాలు, సర్క్యులేటింగ్ ఏరియా, తారాపేట, పార్సిల్ కార్యాలయం తదితర కీలక ప్రాంతాల్లో ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు అమర్చనున్నారు. తొలుత రైల్వేస్టేషన్లలో ఏర్పాటు చేసి భవిష్యత్తులో రైల్వే యార్డులు, కార్యాలయాలు, వర్క్‌షాప్‌ల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

అనువాద మిత్ర మండలి సేవలు అభినందనీయం

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, ప్రసాద్, శమంతకమణి, ఇంతియాజ్, నారాయణరావు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : తెలుగు హిందీ తెలుగు కవితా మాలిక 'అనుస్వరం-2025'ను అయిదుగురు అనువాదకులు స్వేచ్ఛానువాదం చేసి.. మంచి కవిత్వాన్ని సాహితీలోకానికి అందించారని జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి గవర్నర్‌పేటలోని విజయవాడ పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో అనుస్వరం-2025, అనువేదం అనే రెండు పుస్తకాలు ఆవిష్కరించారు. జస్టిస్ వెంకట శేషసాయి మాట్లాడుతూ.. 47 కవితలున్న ఈ తెలుగు సాహిత్య పుస్తకాన్ని హిందీ, ఇతర భాషల్లోకి అనువాదం చేసేందుకు పూనుకున్న అనువాద మిత్రమండలిని అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పుస్తకాలను అనువదించి సాహిత్య ప్రియులకు అందించాలని సూచించారు. ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువాదం చేసిన వ్యాస సంపుటి 'అనువేదం' పుస్తకాన్ని తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు ప్రసాద్ తోటకూర, ప్రముఖ రచయిత్రి దుట్టా శమంతకమణిలు ఆవిష్కరించారు. సమకాలీన సమాజంలోని రాజకీయాలపై ఈ పుస్తకం అవగాహన కలిగిస్తుందని వివరించారు. అనువాద మిత్రమండలిలో భాగంగా ఉన్న శమంతకమణి వెబ్‌సైట్‌ను విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎ.ఎం.డి.ఇంతియాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు దశాబ్దాల సాహిత్య కృషిని ఈ వెబ్‌సైట్ పొందుపరిచిందని తెలిపారు. ఇందులో పుస్తకాలను ప్రపంచంలో ఎక్కడ నివసించే వారైనా ఉచితంగా చదువుకోవచ్చని వివరించారు. అనువాద మిత్రమండలి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. ఏటా అనుస్వరం కవితా మాలికలతో పాటు అనువాద పుస్తకాలను తమ బృందం సాహిత్య ప్రపంచానికి అందిస్తుందని తెలిపారు. అనుస్వరం తెలుగు కవిత్వాన్ని వడ్లమూడి పద్మావతి, హిందీ కవిత్వాన్ని గోపాల్ శ్రీవాత్సవ, అనువేదం పుస్తకాన్ని సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి కె.సత్యరంజన్ పరిచయం చేశారు.

నల్లనయ్య దర్శనం.. పులకించిన భక్తజనం

వేణుగోపాల స్వామి గ్రామోత్సవంలో అధికారులు, భక్తులు

నెమలి(గంపలగూడెం): వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఉత్తర ద్వారంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు గోపాలచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. పాలకవర్గ అధ్యక్షురాలు కాపూరి శశిరేఖ, సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో నెల సంధ్య ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ వి.రాజకుమారి, తెదేపా నాయకులు బెల్లం మధుసూదనరావు, వి.రాజశేఖర్, వి.చినబాబు, పి.కొండలరావు పాల్గొన్నారు.

2 నుంచి కృష్ణా వర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వచ్చే నెల 2 నుంచి 5వ తేదీ వరకు ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో కృష్ణా విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జట్టు ఎంపిక కమిటీ ఛైర్‌పర్సన్ మండవ అనురాధ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు మూడు సెట్ల అర్హత పత్రాలతో పాటు నాలుగు పాస్ పోర్టు సైజు ఫొటోలు, కళాశాల గుర్తింపు కార్డులతో 2వ తేదీ ఉదయం 8.30 గంటలకు మైదానంలో కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎన్.వెంకటేశ్వరరావుకు రిపోర్టు చేయాలని ఆమె సూచించారు.

జాతీయ బ్యాడ్మింటన్ పసిడి విజేతకు సన్మానం

సూర్య చరిష్మకు బహుమతి అందిస్తున్న కిషన్‌బాబు, కృష్ణ ప్రభు తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలో ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు జరిగిన జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం కైవసం చేసుకున్న నగరానికి చెందిన తమిరి సూర్య చరిష్మను మంగళవారం గురునానక్ కాలనీలోని గేట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్‌లో ఘనంగా సన్మానించారు. గేట్స్ ఛైర్మన్ టి.కిషన్ బాబు, డైరెక్టర్ కృష్ణప్రభు మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో తలపడి పసిడి పతకం సాధించడమనేది కేవలం క్రీడా నైపుణ్యమే కాకుండా.. అంకితభావానికి నిదర్శనమని అన్నారు. క్రీడా రంగంలో విజయాలు సాధించిన వారిని గౌరవించడం తమ సంస్థ ముఖ్య లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. గేట్స్ అకడమిక్ డీన్ జ్యోత్స్న, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ గుడ్లవల్లేరు

ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్ మీట్

ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లా రీజనల్ స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్ మీట్-2025లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. స్త్రీ, పురుషుల విభాగాల్లోనూ టీమ్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకుంది. పురుషుల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను బాణావతు చరణ్ తేజ, మహిళల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను డి.వర్ష వెంకట దుర్గ కైవసం చేసుకున్నారు. మంగళవారం జరిగిన కబడ్డీ ఫైనల్‌లో ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు.. ఆర్కే పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై గెలుపొందింది. వాలీబాల్‌లో నూజివీడు ప్రథమ, గుడ్లవల్లేరు ద్వితీయ, ఖోఖోలో గుడ్లవల్లేరు ప్రథమ, ఎంవీఆర్ కళాశాల ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన జట్లు, క్రీడాకారులు వచ్చే నెల 28, 29వ తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి మీట్‌లో తలపడనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి ప్రకటించారు.

భక్తులపైకి దూసుకొచ్చిన ఎద్దు

అమ్మవారి ఊరేగింపులో అపశ్రుతి

తిరుపతమ్మ గ్రామోత్సవం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పెనుగంచిప్రోలులోని నిర్వహించిన తిరుపతమ్మ గ్రామోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఓ ఎద్దు బెదిరి అక్కడున్న వారిపై పరుగులు తీసింది. దీంతో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు భయంతో నలు దిశలా పరుగులు పెట్టారు. మంగళవారం రాత్రి ప్రధాన ఆలయం నుంచి గోపయ్య, తిరుపతమ్మ ఉత్సవ మూర్తులను ఆలయ ఉప కమిషనర్ మహేశ్వరరెడ్డి, సిబ్బంది, మేళతాళాలతో ఊరేగింపుగా రథం వద్దకు తీసుకొచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారి ఉత్సవ మూర్తులను ఉంచి పూజలు చేశారు. అనంతరం ప్రారంభమైన ఊరేగింపులో రథానికి కట్టిన ఎద్దు బెదిరి భక్తులపైకి దూసుకెళ్లింది. దీంతో ఆలయ ఈఈ రమాదేవి, తిరుపతయ్య, పేరాబత్తిన గురునాథంలకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే తిరుపతయ్య, గురునాథంలను 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు, సిబ్బంది, రైతులు వెంటనే అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం యథావిధిగా గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు గోపిబాబు, పూజారి అంజిబాబు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో క్షతగాత్రులు

(c) eenadu

ఇల వైకుంఠం.. ఇదే వైభోగం..



జిల్లాలోని వైష్ణవాలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు వేకువజామునే స్వామివారి దర్శనానికి బారులుదీరారు. విజయవాడ లబ్బీపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని ఇలా ప్రత్యేకంగా అలంకరించారు. -ఈనాడు, అమరావతి

స్కానింగ్ పాయింట్ వద్ద లడ్డూల పంపిణీ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రి భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా రూ.500 టికెట్ తీసుకున్న భక్తులకు టికెట్ స్కాన్ చేసిన వెంటనే రెండు లడ్డూలు అందించే ప్రక్రియను మంగళవారం ప్రారంభించారు. గతంలో భక్తులకు టికెట్లు ఇచ్చిన తర్వాత వారు తిరిగి ఆ కౌంటరు వద్దకు వచ్చినప్పుడు మాత్రమే లడ్డూలను అందజేసేవారు. కొంత మంది భక్తులు ప్రసాదం తీసుకోకుండా వెళ్లినప్పటికీ వాటి లెక్క తేలక పోవడాన్ని పరిగణనలోకి తీసుకొని స్కానింగ్ పాయింట్ వద్ద మాత్రమే లడ్డూ ప్రసాదాలు భక్తులకు అందజేయాలని సిబ్బందికి ఈవో శీనానాయక్ ఆదేశించారు. దీంతో రూ.500 టికెట్ తీసుకున్న ప్రతి ఒక్కరికి రెండు లడ్డూలు అందుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేరాలు తగ్గించి.. న్యాయాన్ని దరిచేర్చి..

ఎన్టీఆర్ కమిషనరేట్ వార్షిక నేర గణాంక నివేదిక విడుదల

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ నేరవార్తలు

ఈ ఏడాది ఎన్టీఆర్ కమిషనరేట్‌లో నేరాల సంఖ్య తగ్గింది. గత సంవత్సరంతో పోలిస్తే 2025లో 21.66శాతం తక్కువ నమోదైంది. గతేడాది మొత్తం 11,977 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది 9,503 కేసులే రిజిస్టర్ అయ్యాయి. వార్షిక నేర గణాంకాలను ఎన్టీఆర్ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో విడుదల చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం ద్వారా తగ్గించగలిగామని సీపీ వివరించారు. గత ఏడాదితో పోలిస్తే.. ప్రాపర్టీ నేరాలు 39.83 శాతం తగ్గాయి. భౌతిక దాడులు.. 12.53 శాతం, మహిళలపై నేరాలు.. 15.11 శాతం, పోక్సో కేసులు.. 23.64 శాతం, రోడ్డు ప్రమాదాలు.. 23.39 శాతం, సైబర్ నేరాలు 45.05 శాతం మేర తగ్గాయి. ఆర్థిక నేరాలు 12.68 శాతం, నార్కోటిక్స్ కేసులు 19.57 శాతం పెరిగాయి. ☛ నేరం చేసిన నిందితులకు శిక్షలు పడే శాతంలో గణనీయమైన మెరుగుదల నమోదైంది. ప్రతి రెండో కేసులో శిక్ష పడుతోంది. 2024లో మొత్తం 1,395 శిక్షలు పడ్డాయి. శిక్షల శాతం 37శాతం ఉంది. 2025లో గణాంకాలు మెరుగయ్యాయి. 2,123 శిక్షలు పడ్డాయి. దీంతో శిక్షల శాతం 50కు పెరిగింది. యావజ్జీవ, మరణించే వరకు శిక్షలు తొమ్మిది కేసుల్లో పడ్డాయి. పదేళ్ల అంతకంటే ఎక్కువ.. 18 కేసుల్లో, 3 నుంచి 7 ఏళ్లు.. 27 కేసుల్లో శిక్షలు పడ్డాయి. ✦ రోడ్డు ప్రమాదాల్లో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని చనిపోయిన, గాయపడిన కుటుంబాలకు పరిహారం మంజూరులో కమిషనరేట్ దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.

'గ్లింప్సెస్ ఆఫ్ 2025' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీ రాజశేఖరబాబు తదితరులు

పెరుగుదల/తగ్గుదల	2024	2025	శాతం
భౌతికదాడులు			
హత్యలు	39	34	-14.71
నేరపూరిత హత్య	7	4	-75
అల్లర్లు	11	4	-175
కిడ్నాప్	54	46	-17.39
గాయపరచటం	87	71	-22.54
స్వల్పంగా "	733	655	-11.91
హత్యాయత్నం	84	88	+4.55
మహిళలపై నేరాలు			
వివాహ సంబంధ	877	796	-10
అత్యాచారం	106	103	-3
వ్యక్తిత్వానికి భంగం	823	670	-19
రోడ్డు ప్రమాదాలు			
తీవ్రమైనవి	428	357	-16.58
మరణాలు	454	366	-19.38
సాధారణ	937	738	-21.23

సైబర్ క్రైం..

	2024	2025
1930కి ఫిర్యాదులు	4797	4308
ఆపిన సొమ్ము (రూ.కోట్లు)	8.26	9.54

సైబర్ నేరాలపై పోలీసు అధికారులు విస్తృతంగా ప్రచారం చేశారు. కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాంకర్లతో కలిసి డిజిటల్ అరెస్టు, పెట్టుబడుల మోసాలు వంటి సైబర్ నేరాలపై పోస్టర్లు ముద్రించి విస్తృతంగా ప్రచారం చేశారు. గత ఏడాదితో పోలిస్తే సైబర్ నేరాల సంఖ్య తగ్గింది. రికవరీ/ ఫ్రీజ్ చేసిన సొమ్ము పెరిగింది. మొత్తం 328కు గాను 238 కేసుల్లో రూ.2కోట్ల మేర పరిహారం మంజూరైంది. ✦ 'డ్రోన్ కమాండ్ కంట్రోల్ సెంటర్' అనే డ్యాష్‌బోర్డును కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అభివృద్ధి చేశారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని డ్రోన్లను దీని ద్వారా పర్యవేక్షణకు వీలవుతుంది. ఇవి చిత్రీకరించే దృశ్యాలనూ వీక్షించేందుకు అవకాశం కలిగింది.

మృతుల్లో ద్విచక్ర వాహన చోదకులే ఎక్కువ

2025లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 366 మంది మరణించగా వారిలో పాదచారులు 107 మంది, ద్విచక్ర వాహన చోదకులు 209 మంది ఉన్నారు. వీరుకాక త్రీవీలర్స్ 18, నాలుగు చక్రాల వాహనచోదకులు 13, హెవీ వెహికల్స్ 4, ఇతర వాహనాలపై మరణాలు 15 ఉన్నాయి.

ఇటువంటి వినూత్న సాంకేతిక ఆవిష్కరణల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. తద్వారా వీరి సృజనను వివిధ అవసరాలకు వినియోగించుకునేందుకు వీలు కలుగుతోంది.

నార్కోటిక్స్

	2024	2025
నమోదు చేసిన కేసులు	111	138
పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ నమోదు	0	22

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈగల్ బృందాలు, టాస్క్‌ఫోర్స్, శాంతిభద్రతల విభాగం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టడంతో కేసులు పెరిగాయి. గంజాయి విక్రయాలతో పోలీసులకు సవాలుగా నిలిచిన వారిపై పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించారు.

ఇదిగో పింఛను.. అందుకో శుభాకాంక్షలు

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండగ నేడు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం నేపథ్యంలో 2026, జనవరి ఒకటో తేదీన ఇవ్వాల్సిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈ నెల 31వ తేదీ బుధవారం ఒక రోజు ముందుగానే ఇవ్వనున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిపై నగరంలోని కలెక్టరేట్ నుంచి మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. 303 కొత్త పింఛన్లతో కలిపి జిల్లాలో మొత్తం 2,28,592 మందికి రూ.98.95 కోట్లు పంపిణీ చేయనున్నట్టు వెల్లడించారు. ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. లబ్ధిదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని పేర్కొన్నారు. విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ, డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

కీలక ప్రగతి సూచికను ఏ+ గ్రేడ్‌కు తీసుకెళ్లాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ప్రతి కీలక ప్రగతి సూచిక (కేపీఐ)ను ఏ+ గ్రేడ్‌కు తీసుకెళ్లాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర దార్శనిక ప్రణాళికల స్ఫూర్తిని మరవొద్దని, జీడీడీపీ, తలసరి ఆదాయం వృద్ధి లక్ష్యాలపై దృష్టి సారిద్దామన్నారు. ప్రగతిని పరుగులు పెట్టిస్తూ, విశ్లేషణతో వినూత్నంగా ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు. నగరంలోని కలెక్టరేట్‌లో కేపీఐ, జిల్లా ప్రగతి, ప్రజల క్షేమం, సంక్షేమానికి ఏడాది కాలంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు, సాధించిన విజయాలు, వాటి స్ఫూర్తితో కొత్త ఏడాది కార్యాచరణపై మంగళవారం సమీక్షించారు. 12 నెలల్లో మైలురాళ్లను గుర్తుకు తెచ్చారు. రాబోవు ఏడాదిలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ముందుకెళ్లాల్సిన ఆవశ్యకతను ఉద్ఘాటించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకునే క్రమంలో సంక్షేమ పథకాల సమర్థ అమలుతో పాటు అన్ని రంగాల్లో చెప్పుకోదగ్గ ఫలితాలను సాధించామన్నారు. ఇందుకు కేపీఐలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం నిదర్శనమన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ. పక్కనే జేసీ ఇలక్కియా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

యోగాంధ్రలో ప్రపంచ రికార్డు నమోదు: ఇటీవల నిర్వహించిన యోగాంధ్రలో ప్రపంచ రికార్డు నమోదు, స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయ పురస్కారాలు, ఆకాంక్షిత మండలాల అభివృద్ధి సూచికల్లో నీతి ఆయోగ్ బంగారు పతకాల సాధన ఇలా ఎన్నో గుర్తింపులు సాధించిన అంశాలను ఉదహరించారు. జేసీ ఎస్.ఇలక్కియా, వీఎంసీ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, సీపీవో వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేపీఐ స్కోరు మండలాలు: కేపీఐలో నవంబరు వరకు ఎ.కొండూరు మండలం 129 సూచికల్లో 92 స్కోరు, నందిగామ 136 సూచికల్లో 90 స్కోరు, తిరువూరు 124 సూచికల్లో ఏ+ గ్రేడ్ సాధించినట్టు కలెక్టర్ వివరించారు.

యూరియా సరిహద్దులు దాటిస్తే చర్యలు

ఎన్టీఆర్ కలెక్టరేట్: జిల్లాకు చెందిన యూరియా కోటాను ఇక్కడి రైతులకే విక్రయించాలని, ఇతర జిల్లాలు లేదా ఇతర రాష్ట్రాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. నగరంలోని కలెక్టరేట్‌లో ఎరువుల కంపెనీల ప్రతినిధులు, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సొసైటీ సీఈవోలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నిర్ణీత ధరకు మాత్రమే యూరియాను విక్రయించాలన్నారు. ఇ-పోస్ ద్వారా విక్రయాలు జరపాలని పేర్కొన్నారు. డీఏవో విజయకుమారి పాల్గొన్నారు.

గుండెలదిరాయ్..

తోటమూలకు చెందిన గీతాంజలి విద్యాలయం బస్సు మంగళవారం అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. అదృష్టవశాత్తు పిల్లలంతా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

- న్యూస్‌టుడే, గంపలగూడెం

వివరాలు.. 6లో

కొత్త ఏడాదికి.. పాసు పుస్తకాల కానుక

జనవరి 2–9 వరకు పంపిణీ

వైకాపా రంగులు.. జగన్ చిత్రాలతో పట్టాదారు పాసుపుస్తకాన్ని గత వైకాపా సర్కారు భ్రష్టు పట్టించింది. ఇందుకు భిన్నంగా పార్టీలు, రాజకీయాల ప్రమేయం లేకుండా రాజముద్రతో, 'రైతులు, రైతు కూలీల క్షేమం- ప్రభుత్వ ధ్యేయం' నినాదంతో పాసుపుస్తకాలు అందించేందుకు కూటమి సర్కారు రంగం సిద్ధం చేసింది.

గ్రామ సభలే వేదికగా.. రీసర్వే పూర్తి చేసిన గ్రామాల్లో జనవరి 2 నుంచి 9వ వరకు మంజూరైన ప్రాంతాల్లో పంపిణీ చేయాలని నిర్ణయించారు. గతంలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన పత్రాలు మొత్తం వెనక్కి తీసుకుని ఈ పాస్‌పుస్తకాలు ఇస్తారు. పంపిణీకి గ్రామసభలు పెట్టి అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేస్తారు. రైతులు ఇవి తీసుకున్నట్లు బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న వివరాల ప్రకారం తప్పులు లేని పాసుపుస్తకాలనే ఇస్తారు. జిల్లాలో మొత్తం 21,275 పుస్తకాలు ఇవ్వనున్నారు. డివిజన్ల నుంచి మండల కేంద్రాలకు, గ్రామాలకు సరఫరా చేస్తారు. దాదాపు 10 నెలలుగా పాసు పుస్తకాలు లేక రుణాలు, క్రయవిక్రయాల విషయంలో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రభుత్వ నిర్ణయంతో ఊరట దక్కనుంది. - **ఈనాడు, అమరావతి**

డివిజన్	పుస్తకాలు
నందిగామ	11,184
తిరువూరు	9,677
విజయవాడ	414
మొత్తం	21,275

ఆకుపచ్చ కవచం.. ఆపేను ప్రమాదం..

నాలుగు, ఆరు వరుసల జాతీయ రహదారుల మధ్యలో డివైడర్ నిర్మాణానికి నిబంధన మేరకు స్థలం వదిలి అందులో మొక్కలు పెంచుతారు. దీనివల్ల పక్క వరుసలో వచ్చే వాహనాల లైట్లు ఇటు వెళ్లే వారి కళ్లపై పడకుండా రక్షణ కల్పిస్తాయి. రాత్రివేళ ప్రయాణం సాఫీగా సాగుతుంది. జాతీయ రహదారుల్లోని వంతెనపై ఇంత ఖాళీ స్థలం వదిలే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇలా రేడియం స్టిక్కర్లు ఉండే గ్రీన్ ప్యాడ్లు అమర్చుతున్నారు. **-ఈనాడు, అమరావతి**

రోడ్డు దాటాలంటే.. నిత్యం గండమే..

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిలో సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మొదలుకొని ఈడ్పుగల్లు వరకు రోడ్డుకు ఇరువైపులా పాఠశాలలు, కళాశాలలు అనేకం ఉన్నాయి. సాయంత్రం 4గంటల నుంచి 6గంటల మధ్య విద్యార్థులు రోడ్డు దాటాలంటే భయపడుతున్నారు. ఆటోలను రోడ్డు మధ్యలో నిలిపేస్తున్నారు. వాహనాలు తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గంగూరు, ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జంక్షన్ల వద్ద ఈ పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో కానిస్టేబుల్‌ను పెట్టి ట్రాఫిక్‌ను నియంత్రిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. **-ఈనాడు, కృష్ణా**

అక్రమాల జలధార

వైకాపా హయాంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో జలగలు

ఈనాడు, అమరావతి

గ్రామీణ నీటి సరఫరా శాఖలో కొందరు అధికారులు వైకాపా పాలనలో అడ్డగోలుగా దోచుకున్నారు. పైపులైన్ల పనుల చాటున ఇష్టారాజ్యంగా స్వాహా చేశారు. నాణ్యతకు నీళ్లొదిలి, నిబంధనలు గాలికొదిలారు. నాసిరకం పనులు చేయించి కొందరు గుత్తేదారులకు అక్రమంగా బిల్లులు చేయించి వారి ద్వారా లబ్ధి పొందారు.

స్వాహాకార పర్వం.. ✸ జి.కొండూరు మండలం గడ్డమణుగులో గుత్తేదారులు కొనుగోలు చేసిన పైపులకు నాణ్యతా ధ్రువపత్రాలు లేవు. ఐజీఎస్టీ చెల్లింపు పత్రాలు, బిల్లులు సవ్యంగా లేవు. అధికారులు గుత్తేదారులతో కుమ్మక్కై బిల్లులు మంజూరు చేయించి రూ.70లక్షలు స్వాహా చేశారు. ✸ గన్నవరం డివిజన్‌లోని ఎన్‌ఏపేటలో సిన్‌టెక్స్ ట్యాంకుల నిర్మాణంలో 5వేల లీటర్లకు బదులు రూ.3వేల లీటర్ల సామర్థ్యంలో నిర్మాణం చేపట్టి సొమ్ము చేసుకున్నారు. గంపలగూడెం మండలం తునికిపాడులో జడ్పీ, ఎంపీ నిధులు అనుసంధానం చేసి చేపట్టాల్సిన పైపులైను పనులకు ఎంపీ నిధులు మాత్రమే మంజూరు కాగా జడ్పీ నిధులు మంజూరు కాకుండానే టెండర్లు పిలిచారు. పనులు చేయించి గుత్తేదారులు చెల్లించే టెండర్ల డిపాజిట్ మొత్తం నుంచి రూ.లక్షల్లో బిల్లులు చెల్లించినా ఇప్పటికీ చర్యలు లేవు. ✸ పోరంకి పంచాయతీ నుంచి పురపాలికలో చేరినా ప్రజారోగ్య విభాగం చేయాల్సిన పనులను పంచాయతీ చేస్తున్నట్లు మాయ చేసి 2లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణ పనులకు రూ.58లక్షల మంజూరు చేయించారు. విషయం బయటికి రాకుండా ఆన్‌లైన్ టెండర్‌కు బదులు బాక్స్ టెండర్ పిలిచి భారీగా దోచుకున్నారు. ✸ అప్పట్లో జిల్లాలో బోర్లు, మోటార్లు ఏర్పాటు చేశారు. రూ.5లక్షలు దాటితే టెండర్లు పిలవాలని, పనుల విలువను రూ.86,500 రూ.40,290, రూ.49,000, రూ.1,81,620 విడదీసి నామినేషన్ పద్ధతిలో అక్రమంగా వారికి నచ్చిన వారితో చేయించుకున్నారు. నామినేషన్ పద్ధతిలో పనులు చేయించినా అడ్డగోలుగా రూ.13.62శాతం కాంట్రాక్టర్ ప్రాఫిట్ పేరుతో పక్కదారి పట్టించారు.

తిలాపాపం..

వైకాపా పాలనలో పని చేసిన మైలవరం, విజయవాడ, గన్నవరం డివిజన్ల పరిధిలోని ఈఈ, డీఈ, ఏఈలు అకౌంట్స్ అధికారులలో కొందరు కథ నడిపించారు. మిగిలిన వారితో పోలిస్తే ఓ ఈఈ అడ్డదిడ్డంగా దోచుకున్నారు. అప్పట్లో ఉద్యోగ విరమణ దగ్గరలో ఉండడంతో గుత్తేదారుల నుంచి రూ.లక్షల్లో మింగేసి బిల్లుల మంజూరు చేశారు. విజయవాడ నడిబొడ్డున రూ.3కోట్లతో విల్లా కొన్నారు. చివరికి కార్యాలయంలో టీవీ ఎత్తుకుపోయాడు.. తాజాగా ప్రభుత్వం ఈ అక్రమాలపై విచారణకు ఆదేశించడంతో అధికారుల గుండెల్లో గుబులు పుడుతోంది.

వంశీ కోసం ముమ్మరంగా గాలింపు

ఈనాడు - అమరావతి: వైకాపా నేత వల్లభనేని వంశీ, అతని అనుచరుల కోసం నగర పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. గన్నవరం తెదేపా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అనుచరులపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో మాచవరం పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఇందులో వంశీతో పాటు ఆయన అనుచరులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో అరెస్టు కాకుండా తప్పించుకునేందుకు గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్నారు. వైకాపా నేతను అరెస్టు చేసేందుకు మొత్తం మూడు బృందాలు రంగంలోకి దిగాయి. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరులో పోలీసులు గాలిస్తున్నారు. ఈ నగరాల్లో తలదాచుకునే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. వంశీ సన్నిహితులు, బంధువుల ఫోన్లపై నిఘా పెట్టారు. వారికి వస్తున్న కాల్స్‌ను విశ్లేషిస్తున్నారు. ఫోన్ ఉపయోగించడం లేదని భావిస్తున్నారు. ఇతరుల ఫోన్ల ద్వారా కొందరితో టచ్‌లో ఉన్నారన్న అనుమానంతో నిఘా పెట్టారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న అతని అనుచరులు కూడా ఫోన్లు స్విచాఫ్ చేసి గన్నవరం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

ఉన్నత చదువుకు.. 'విద్యాలక్ష్మి' ఆసరా

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ప్రతిభ ఉన్న విద్యార్థుల చదువు ఆర్థిక సమస్యల కారణంగా ఆగిపోకూడదన్న లక్ష్యంతో వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యాలక్ష్మి పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా రుణం ఎలా పొందాలి? ఎవరిని సంప్రదించాలి? ఏయే పత్రాలు ఉండాలో తెలుసుకుందాం.

ఎప్పుడైనా దరఖాస్తు చేయవచ్చు...

ఈ పథకానికి ఇప్పట్లో తుది గడువు అంటూ ఏమీలేదు. అవసరం ఉన్నవారు ఎప్పుడైనా దరఖాస్తు చేయవచ్చు. పేద విద్యార్థులు సైతం వినియోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. కేంద్ర ఆర్థిక శాఖ, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలు ఈ పథకం అమలుకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తెచ్చాయి. ఆసక్తిగల విద్యార్థులు www.vidyalakshmi.co.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి అడిగిన పూర్తి వివరాలు నమోదు చేయాలి. ఒక విద్యార్థి ఒకేసారి గరిష్ఠంగా మూడు బ్యాంకులకు రుణం కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. మనకు నచ్చిన బ్యాంకులు ఎంపిక చేసుకున్న తరువాత రుణ సమాచారం చరవాణి, ఈ-మెయిల్‌కు ఎప్పటికప్పుడు వస్తుంది. ఈ పథకంలో 36కు పైగా బ్యాంకులు నమోదై ఉన్నాయి. ఎస్‌బీఐ, కెనరా బ్యాంకు, ఐవోబీ, యూనియన్, సెంట్రల్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెడీఎఫ్‌సీ, ఇలా అనేక బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చు.

రూ.10 లక్షల వరకు..

ఈ పథకంలో రూ.10 లక్షల వరకు రుణం పొందడానికి అవకాశం ఉంది. రూ.4.5 లక్షల రుణం వరకు కేంద్ర ప్రభుత్వమే వడ్డీ భరిస్తుంది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.4లక్షల లోపు ఉండి డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ ఇలా వివిధ కోర్సులు చదివే వారు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏ పత్రాలు సమర్పించాలి..

విద్యా సంస్థ అందించే టీసీ, మార్కుల జాబితా, ఇప్పటి వరకు ఏవైనా ఉపకారవేతనాలు పొందితే ఆ వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన ర్యాంకు కార్డు, ప్రవేశ అనుమతి పత్రాలు, కోర్సుకు సంబంధించిన ఫీజుల అంచనా వివరాలు, తల్లిదండ్రులు, సంరక్షకుని వివరాలు అందజేయాలి. విద్యార్థి పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ప్రభుత్వ ఉద్యోగులైతే వేతన ధ్రువపత్రాలు అందించాల్సి ఉంటుంది. వీటితో పాటు నివాస ధ్రువపత్రం లేదా ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు జతచేయాలి.

పతకాల మోత... బహుమతుల ఈత

విజయవాడకు చెందిన క్రీడామణులు 2025లో జాతీయ స్థాయిలో సత్తా చాటారు. అంతర్జాతీయ వేదికపై రాణించడమే లక్ష్యంగా ముందుకు సాగారు. కుటుంబ సభ్యుల సహకారంతో సాధన చేస్తూ. . భవిష్యత్తులో అనుకున్నది సాధించాలని నిత్యం శ్రమించారు. ఒకరు షూటింగ్‌లో పతకాల మోత మోగించగా.. మరొకరు ఆక్వాటిక్స్‌లో అదరగొట్టారు. 2025లో మెరిసిన ఇద్దరి క్రీడాకారిణులపై 'న్యూస్‌టుడే' కథనం.

- న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు

షూటింగ్.. ఆక్వాటిక్స్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

కాకినాడ నుంచి నగరానికి వచ్చి..

ఇంటర్ చదువుతున్న **అక్షయి దాయం** కాకినాడకు చెందిన దాయం రాజేంద్రం, శాంతకుమారి దంపతుల కుమార్తె. కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు వద్ద శిక్షణ తీసుకుంటోంది. అందు కోసం తల్లి విజయవాడలోనే ఉంటూ ప్రోత్సహిస్తున్నారు. 2023లో కేరళలోని తిరుచనాపల్లిలో జరిగిన జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడి మిక్స్‌డ్ యూత్ కేటగిరీలో పసిడి సాధించింది. ఈ ఏడాది జూన్‌లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలో సీనియర్స్, జూనియర్స్ (అండర్-19) విభాగాల్లో రెండు రజతం, యూత్ (అండర్-17) విభాగంలో పసిడి సొంతం చేసుకుంది. అక్టోబరులో ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో తలపడి 10 మీ. పీప్ సైట్ ఈవెంట్‌లో పసిడి సాధించింది. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు 6 పసిడి, 4 రజత పతకాలు కైవసం చేసుకుంది. వచ్చే నెల 1న నుంచి 10వ తేదీ వరకు భోపాల్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తోంది

అంతర్జాతీయ వేదికపై మెరవడమే లక్ష్యం..

ఉండవల్లికి చెందిన నడకుదిటి టీటీ, గాయిత్రి శ్రీదేవి దంపతుల కుమార్తె **పావని సరయు** (16). 2013లో ఆక్వాటిక్‌లో శిక్షణ ప్రారంభించింది. అహ్మదాబాద్‌లో ఆగస్టులో జరిగిన జాతీయ స్థాయి పోటీలో 200 మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో రజతం సాధించింది. డిసెంబరు 12న దిల్లీలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీల్లో తలపడి 200 మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో రజతం కైవసం చేసుకుంది. మంగళూరులో డిసెంబరు 20 నుంచి 22వ తేదీ వరకు జరిగిన జాతీయ ఫిన్ స్విమ్మింగ్ పోటీలో 200 మీ. 'బై ఫిన్'లో పసిడి, 50 మీ. 'అప్నియా'లో రజతం, 200 మీ. 'సర్ఫేస్'లో కాంస్యం సాధించింది. ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో సుమారు 90 పసిడి, 7 రజత పతకాలు, జాతీయ స్థాయిలో సుమారు పది పసిడి, ఏడు రజత, మూడు కాంస్య పతకాలు గెలుచుకుంది. ప్రస్తుతం మంగుళూరులో కోచ్ పి.అభిలాష్ వద్ద శిక్షణ పొందుతోంది.

కొత్త విధానంలో.. ఇంటర్ పరీక్షలు

ప్రథమ ఏడాది విద్యార్థులకే మార్పులు

ఇంటర్ ప్రథమ ఏడాది విద్యార్థులకు పరీక్ష విధానంలో నూతన మార్పులు తీసుకొచ్చారు. ప్రశ్నపత్రం రూపొందించే తీరు మారింది. పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ఇప్పటికే విడుదల చేసింది. కొత్త పద్ధతి విద్యార్థులకు ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.

– ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

32 పేజీలతో బుక్‌లెట్..

భౌతిక, రసాయన శాస్త్రాలకు 85 మార్కుల ప్రశ్నపత్రం ఇస్తారు. ప్రస్తుత విధానంలో 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నలకు జవాబులు రాయాలి. ★ గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలు, చరిత్ర, కామర్స్, రాజనీతి శాస్త్రం, ఎకనామిక్స్ పరీక్ష రాసే వారికి 32 పేజీలతో కూడిన బుక్‌లెట్ ఇస్తారు. గతంలో 24 పేజీలే ఉండేవి. ప్రశ్నల సంఖ్య పెరగడంతో ఈ మార్పులు చేశారు. ★ భౌతిక, రసాయన, జీవ శాస్త్రాల్లో 29 (85) మార్కులు వస్తే ఉత్తీర్ణత సాధించనట్టే.

- ☆ జిల్లాలో ప్రభుత్వ కళాశాలలు: 10
- ☆ ప్రైవేటు: 134 ☆ ఆదర్శ: 2
- ☆ ప్లస్ వన్: 24 ☆ కేజీబీవీలు: 3
- ☆ గురుకులాలు: 8
- ☆ ఇంటర్(1) విద్యార్థులు: 36,726

100 మార్కులకే గణితం

గతంలో 150 మార్కులకు ఉండేది. ఆ తరువాత గణితం-1ఏ, 1బీగా మార్చి 75 మార్కులకు ఒక్కో పేపర్ చొప్పున ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అమలు చేశారు. ప్రస్తుతం మొదటి ఏడాది విద్యార్థులకు గణితంలో ఒకే పేపర్ విధానాన్ని తెచ్చారు. 100 మార్కులకు కుదించారు.

నమూనా పరీక్షలు నిర్వహించాం

ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు కొత్త విధానంపై అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే పలు మార్లు నమూనా పరీక్షలు నిర్వహించాం.

- **ప్రభాకర్ ఆర్ఐవో, ఉమ్మడి కృష్ణా జిల్లా**

(c) eenadu

ఏఎన్నార్ కళాశాలకు ఎ.ఎస్.నారాయణ రూ.లక్ష విరాళం

డాక్టర్ ఏ.ఎస్.నారాయణను సత్కరిస్తున్న వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస్

గుడివాడ, న్యూస్‌టుడే: అక్కినేని నాగేశ్వరరావు కళాశాలకు హైదరాబాద్‌కు చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎ.ఎస్.నారాయణ రూ.లక్ష విరాళం ఇచ్చారని కళాశాల వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్‌లో నారాయణను ఆయన మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావుకు సన్నిహితుడైన నారాయణ కళాశాల వజ్రోత్సవాలకు రాలేక పోయారన్నారు. కళాశాల అభివృద్ధికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అక్కినేని నాగేశ్వరరావు స్వగ్రామం అయిన రామాపురంలో కూడా గతంలో నారాయణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జీవితం.. యువతకు స్ఫూర్తిదాయకం

పుస్తక ఆవిష్కరణలో ఎంపీ శివనాథ్, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా, రచయిత శేఖర్‌బాబు తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు జీవిత చరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు. నగరాల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పుస్తక రచయిత బాయన శేఖర్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం చిట్టినగర్‌లోని నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి కల్యాణ మండపంలో మూడు సార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడుకు సంబంధించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో ఆదర్శవంతంగా ఉన్న నాయకుల్లో చంద్రబాబు ఒకరని అన్నారు. ఒక విజన్‌తో, 20 ఏళ్ల ముందు చూపుతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తున్నారని చెప్పారు. డ్వాక్రా సంఘాలు, నదుల అనుసంధానం, పనికి ఆహార పథకం వంటి వాటిని కేంద్రప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని దేశ వ్యాప్తంగా అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. శేఖర్‌బాబు పుస్తకం రచించడం అభినందనీయమని అన్నారు. కొండ ప్రాంత నివాసితులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా, నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎన్.వి.రావు, చిట్టినగర్ అమ్మవారి గుడి ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, సంఘం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, నాయకులు కోగంటి రామారావు, అమ్మిశెట్టి వాసు, కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అరకు కాఫీతో ఎంతో మందికి ఉపాధి

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: అరకు కాఫీతో ఎంతో మందికి జీవనోపాధి దొరుకుతోందని ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం విజయవాడలోని కొత్త ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జీసీసీ (గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి వంటి ప్రజా కేంద్రాల్లో అరకు కాఫీ అందుబాటులోకి తీసుకురావడం హర్షణీయమని తెలిపారు. రూ.పదికే కాఫీ అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వంకాయలు-20/24, టమాటా-45, బెండ-36, పచ్చిమిర్చి-40, కాకర-50, బీర-36/42, క్యాలీ ఫ్లవర్-30/25, క్యాబేజీ-22, క్యారెట్-34, దొండ-36, బంగాళదుంప-24, ఉల్లిపాయలు-30, గోరుచిక్కుళ్లు-40, దోస-32/40, సొర-18/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-24, అల్లం-76, మునగ-14/15, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-44, బీట్ రూట్-32, కీరదోస-34, బీన్స్-76, క్యాప్సికమ్-58, చింతకాయలు-60, నిమ్మ (డజను)-20/18, కొత్తిమీర-6/12, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటిధర). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

న్యూస్‌టుడే- విజయవాడ క్రీడలు

కొనూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 జిల్లా స్థాయి పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. మంగళవారం జరిగిన సెమీ ఫైనల్స్‌లో వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, నలంద డిగ్రీ కళాశాల జట్లు సీనియర్స్ విభాగంలో ఫైనల్స్‌కు ప్రవేశించగా.. జూనియర్ విభాగంలో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు తుదిపోరుకు చేరుకుంది. ఇప్పటికే ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల జట్టు ఫైనల్‌కు చేరింది.

KAMINENI HOSPITALS VIJAYAWADA

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

ఎస్.సుజన్ | జె.బన్నీ | సీహెచ్ వైభవ్ రాజ్

14 పరుగుల తేడాతో విజయం

తొలి మ్యాచ్‌లో వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 14 పరుగుల తేడాతో పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన పొట్టి శ్రీరాములు జట్టు బౌలింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన వీఆర్ సిద్ధార్థ జట్టు పది ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 71 పరుగులు చేసింది. ఎం.కుమారస్వామి 18, ఎస్.తరుణ్ సాయి 14 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్లు పి.ప్రభు ఏడు పరుగులు ఇచ్చి రెండు, పి.నిఖిల్ తొమ్మిది పరుగులు ఇచ్చి రెండు వికెట్లు కూల్చారు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన పొట్టి శ్రీరాములు కళాశాల జట్టు అయిదు వికెట్ల నష్టానికి 57 పరుగులే చేసింది. పి.ప్రభు 16 పరుగులు చేశాడు. ప్రత్యర్థి బౌలర్ ఎస్.సుజన్ పది పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎస్.సుజన్ ఎంపికయ్యాడు.

ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ.. తుది పోరు నేడే

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
NECC
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor
CITY Chalapathi Institute of Technology
AUTONOMOUS
MOTHADAKA CAMPUS
District Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Digital Partner
ETV BHARAT ఈనాడు.నెట్
FM Partner
ఈ FM Mee FM
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Organised by
ఈనాడు

బ్యాటింగ్.. బౌలింగ్‌లో రాణించి...

రెండో మ్యాచ్‌లో నలంద డిగ్రీ కళాశాల జట్టు 26 పరుగుల తేడాతో శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నలంద జట్టు పది ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. బి.నిఖిల్ 18 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. జె.బన్నీ 12 పరుగులు జోడించాడు. ప్రత్యర్థి బౌలర్ జె.రోహిత్‌బాబు పది పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీవాసవి జట్టు అయిదు వికెట్లు కోల్పోయి 54 పరుగులకే పరిమితమైంది. ఎస్‌కే రాకిత్ 20 పరుగులు చేయగా.. ప్రత్యర్థి బౌలర్లు సీహెచ్ గోకుల్, జె.బన్నీ చెరో వికెట్ పడగొట్టారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా జె.బన్నీ ఎంపికయ్యాడు.

7.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకొని..

మూడో మ్యాచ్‌లో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు ఏడు వికెట్ల తేడాతో విశ్వశాంతి జూనియర్ కళాశాల జట్టుపై గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన విశ్వశాంతి జట్టు పది ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. ఎస్.హేమనాథ్ సాయి 14, వరుణ్ కిండో 12 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ సీహెచ్ వైభవ్‌రాజ్ ఆరు పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐ జట్టు 7.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సీహెచ్ వైభవ్ రాజ్ 20 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్లు ఎండీ సిద్ధిక్, ఎ.తనూజ్‌రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సీహెచ్ వైభవ్ రాజ్ ఎంపికయ్యాడు.

నేటి ఫైనల్ మ్యాచ్‌ల వివరాలు (జిల్లా స్థాయి)

- ★ నలంద డిగ్రీ కళాశాల × వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల (మొదటి మ్యాచ్)
- ★ ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల × ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల (రెండో మ్యాచ్)

సయ్యద్ షాబుఖారీ దర్గా ఉరుసు ఉత్సవం

కొండపల్లి, న్యూస్‌టుడే : సయ్యద్ షాబుఖారీ దర్గా ఉరుసు ఉత్సవం వేలాది మంది భక్తులతో మంగళవారం కిటకిటలాడింది. వివిధ జిల్లాల నుంచి ముస్లింలు పెద్ద ఎత్తున దర్గా వద్దకు చేరుకున్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని), మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు, తెదేపా సీనియర్ నాయకుడు సీతారామయ్య దర్గా ఆవరణలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లంగర్ ఖానా ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ చైతన్య, ఏసీపీ దుర్గారావు ప్రారంభించారు. ఉరుసు మహోత్సవంలో భాగంగా గుర్రాల స్వారీ రైతుబజారు వద్ద పోటీలను నిర్వహించారు. రాత్రి సమయానికి గంధం మహోత్సవాన్ని దర్గా అభివృద్ధి కమిటీ, ఉరుసు కమిటీ, ముజావర్లు, మత పెద్దలు అల్తాఫ్ రజా ఆరంభించారు.

ముక్త్యాలలో రెండు చోట్ల చోరీ

ఓ ఇంట్లో 15 తులాల బంగారం మాయం

జగ్గయ్యపేట గ్రామీణం: మండలంలోని ముక్త్యాలలో మంగళవారం దొంగలు హల్‌చల్ చేశారు. తెల్లవారుజామున వడెల్లి దుర్గాప్రసాద్ కిరాణ దుకాణంలో రూ.20 వేలు చోరీ చేశారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో జంగాల వెంకటేశ్వర్లు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చొరబడి బీరువా తాళం పగలగొట్టి రూ.1.20 లక్షల నగదు, 15 తులాల బంగారం చోరీ చేశారు. వారు పొలం పనికి వెళ్లి ఇంటికి వచ్చి చూడగా బీరువా తాళం పగలగొట్టి ఉంది. వారి ఫిర్యాదు మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఒకే రోజే గ్రామంలో రెండు చోట్ల దొంగతనాలు జరగడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి చొరవ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి చొరవ చూపుతున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ప్రభుత్వ దార్శనికతతో పాటు, సీఎం చంద్రబాబు ఆకాంక్ష అయిన స్పీడ్ డూయింగ్ బిజినెస్, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాలకు అనుగుణంగా నడుచుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల విశాఖపట్నం పార్ట్నర్‌షిప్ సమ్మిట్-2025 సందర్భంగా ఎంవోయూ కుదుర్చుకున్న పారిశ్రామికవేత్తలతో నగరంలోని కలెక్టరేట్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయ సహకారాలపై చర్చించి, పటిష్ఠ ప్రణాళిక ప్రకారం కార్యచరణ చేపట్టాలన్నారు. విజయవాడ, నందిగామ, తిరువూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ల్యాండ్ బ్యాంకు వివరాలతో సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆర్డీవోలకు సూచించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం, జిల్లా స్థూల ఉత్పత్తి వృద్ధి తదితర లక్ష్యాలకు అనుగుణంగా పారిశ్రామికరంగ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పలువురు పారిశ్రామికవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో గద్దె అనూరాధ, ఎంపీ శివనాథ్, కార్పొరేషన్ల ఛైర్మన్లు, నాయకులు

కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆదరణ

పటమట: ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసి ప్రజాదరణ పొందుతోందని ఎంపీ కేశినేని శివనాథ్, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ అన్నారు. ఏడాదిన్నర కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను గురునానక్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులకు వెల్లడించారు. ఎంపీ మాట్లాడుతూ సూపర్ - 6 పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇమామ్, మౌజన్లు, పాస్టర్లకు వేతనాలు, గీత కార్మికులకు ఆర్థిక సాయం తదితర పథకాల గురించి వివరించారు. జనగణన తర్వాత గ్రేటర్ విజయవాడపై సీఎం నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. అనూరాధ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విధ్వంసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వికాసం వైపు నడిపిస్తున్నారని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు ఫరూక్ షిబ్లీ, సావల దేవదత్, గొట్టుముక్కల రఘురామరాజు, ఎరుబోతు రమణారావు, పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబాబుల్ ధర నేలచూపు

టన్నుకు రూ.1500 తగ్గించి కొనుగోలు ☛ భారీగా నష్టపోతున్న రైతులు

నందిగామ గ్రామీణం, జగ్గయ్యపేట, వత్సవాయి, న్యూస్‌టుడే

సుబాబుల్ కర్ర ధర మరింత పతనమైంది. మూడు నెలల క్రితం ఉన్న ధర కంటే టన్నుకు రూ.1500 తగ్గించారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కంపెనీలు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించడంతో ఇటీవల మార్కెటింగ్ శాఖ అధికారులు సమావేశం నిర్వహించి ధర తగ్గకుండా చూడాలని ఆదేశించారు. కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.

ఎన్టీఆర్ జిల్లాలో ఎక్కువగా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 40 వేల ఎకరాల్లో సుబాబుల్ తోటలు సాగు చేస్తున్నారు. ఎకరాకు సగటున 30 టన్నుల కర్ర దిగుబడి వస్తుంది. ఈ ప్రాంతంలో కొన్ని కంపెనీలు ట్రేడర్ల ద్వారా ఆర్సీపై కర్రను కొనుగోలు చేస్తున్నాయి. మూడు నెలల క్రితం టన్ను రూ.6500లకు కొనుగోలు చేశాయి. పక్షం రోజులుగా ఓ కంపెనీ టన్ను రూ.4900కు కొనుగోలు చేస్తోంది. మిగిలిన కంపెనీలు రూ.5400లకు ధరకు కొనుగోలు చేస్తున్నాయి. ఒక్కసారిగా టన్నుకు రూ.1500 ధర తగ్గడంతో రైతులు ఎకరానికి రూ.45 వేలు నష్టపోతున్నారు. గతంలో మార్కెట్ యార్డుల పర్యవేక్షణలో కర్ర కొనుగోలు చేసేవారు. కొంతకాలంగా కంపెనీలు ఆర్సీలున్న ట్రేడర్ల ద్వారా కర్రను కొనుగోలు చేస్తున్నాయి. దీని వల్ల ధర పతనం అవుతున్నా అధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఖరీఫ్ ప్రారంభంలో ధర ఆశాజనకంగా ఉండడంతో కంపెనీలు సుబాబుల్ సాగును ప్రోత్సహించాయి. ఇప్పుడు ధర తగ్గడంతో సాగుచేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ, మార్కెటింగ్ శాఖ అధికారులు కంపెనీలతో ధరపై సమీక్ష నిర్వహించి ధర స్థిరంగా ఉండేలా చూడాలని సాగు రైతులు కోరుతున్నారు.

ట్రాక్టర్లలో లోడు చేస్తున్న కర్ర

పేపరు పరిశ్రమలు ఏర్పాటు చేస్తే మేలు

నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గాల్లో ఎక్కువగా సుబాబుల్, జామాయిల్ తోటలను సాగు చేస్తున్నారు. సుబాబుల్ కర్రకు గిట్టుబాటు ధర స్థిరీకరణకు పేపరు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తే రైతులకు మేలు జరుగుతుంది.

అద్వికా కేసులో మరో ఏజెంట్ అరెస్టు

పటమట: అద్వికా ట్రేడింగ్ కంపెనీ మోసం కేసులో మరో ఏజెంట్‌ని సిట్ పోలీసులు అరెస్టు చేశారు. గుంటూరుకు చెందిన రామిరెడ్డి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అక్కడ సుమారు 140 మందితో అద్విక ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడి పెట్టించారు. దాదాపు రూ.2 కోట్ల మేర కమీషన్ రూపంలో లబ్ధి పొందాడు. ఆ నగదు తిరిగి ఇచ్చేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సిట్ పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, 166, 177 చికెన్ విత్ స్కిన్ - 304 చికెన్ స్కిన్‌లెస్ - 314.

APSRTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
ఎన్‌టీఆర్ జిల్లా పరిధిలోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు/క్యాంటిన్/ ఫాస్ట్‌ఫుడ్స్ మొ॥ వ్యాపారములు నిర్వహించుటకు ఆసక్తి కలిగిన వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది. (1) టెండరు ఫారములు ATM/PNBS మరియు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయంలలో తేది.31-12-2025 నుండి తేది.12-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥గం॥10.30 ని॥ల నుండి సా॥05.00 గం॥ల వరకు అమ్మబడును. 2) పూర్తిచేసిన టెండరు ఫారములు తేది.13-01-2026న ఉ॥గం॥10.30 ని॥ల నుండి మ॥ 2.00 గంటలలోగా జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, విజయవాడ, ఎన్‌టీఆర్ జిల్లా నందు ఏర్పాటుచేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :http://www.apsrtc.ap.gov.in(tenders) ను చూడగలరు.(4) ఎట్టి కారణము చూపకుండానే టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
రెఫ.నెం.P7/797(05)/2025-NTR/VJA, తే.29.12.2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, విజయవాడ, ఎన్‌టీఆర్ జిల్లా

మొక్కుబడి తనిఖీలు.. ఎవరి కోసం?

నాలుగు దుకాణాలకు నోటీసులిచ్చి మమ

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, నందిగామ, తిరువూరుటౌన్, విస్సన్నపేట

యూరియా అధిక ధరలకు విక్రయించడం, రాష్ట్ర సరిహద్దులు దాటించడం.. కృత్రిమ కొరత సృష్టించడం.. యూరియా ఇవ్వాలంటే ఇతర ఎరువులు కొనుగోలు చేయాలని మెలిక పెట్టడం తదితర అడ్డగోలు వ్యవహారాలపై 'యూరియా దందా.. అంతేలేదయా' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించారు. అధికారులు, డీలర్లను గట్టిగా హెచ్చరించారు. మంగళవారం టాస్క్‌ఫోర్స్, వ్యవసాయశాఖ, రెవెన్యూ అధికారులు జిల్లాలోని ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నందిగామ, విస్సన్నపేట తిరువూరు మండలం, పట్టణం పరిధిలో 10 దుకాణాల్లో తనిఖీలు చేశారు. దుకాణాల్లో ఉన్న నిల్వ, దస్త్రాల్లో నమోదు చేసిన నిల్వలు పరిశీలించగా తిరువూరులో రెండు, నందిగామలో రెండు దుకాణాల్లో వ్యత్యాసాలు కనిపించాయి. ఆయా దుకాణాల్లో నిల్వల వ్యత్యాసాలకు గల కారణాలు తెలిపే వరకు అమ్మకాలు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు.

నందిగామ : ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

అసలు విషయాలు వదిలేశారు

ఆకస్మికంగా తనిఖీలు చేసేందుకు వెళ్లిన బృందాలు కేవలం నిల్వలు, దస్త్రాలు పరిశీలించడంతోనే సరిపెట్టారు. అధిక ధరలకు విక్రయాలు, ఇతర ఎరువులు కొనాలన్న ఆంక్షలు, తెలంగాణ తరలిస్తున్న వ్యవహారాలను అసలు పట్టించుకోలేదు. దస్త్రాల పరిశీలనలో గుర్తించిన అంశాల్లోనూ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదు. నిల్వలకు, అమ్మకాలకు తేడాలున్నప్పుడు చర్యలు తీసుకోవడం మాని నోటీసులు ఇచ్చి మమ అనిపించడం ఎందుకు? నిల్వల్లో వ్యత్యాసాలు ఉన్నాయంటే లెక్కాపత్రం లేకుండా తెలంగాణకు తరలించారని స్పష్టంగా తెలుస్తున్నా నామమాత్రపు చర్యలపై విమర్శలు వస్తున్నాయి. రైతులతో మాట్లాడినా అక్రమాల గురించి లోపాయికారిగా చెప్పే పరిస్థితి ఉన్నా ఆ ప్రయత్నం చేయలేదు. వ్యవసాయశాఖ అధికారులు తనిఖీల సమాచారాన్ని దుకాణ యజమానులకు ముందే చేరవేయడంతో వారు అప్రమత్తమయ్యారని జిల్లాలో ఓ ఉన్నతాధికారి తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ..'తనిఖీలు జరుగుతూనే ఉంటాయి. అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు తీసుకుంటామని' పేర్కొన్నారు.

పండగ వేళ తప్పిన పెను ప్రమాదం

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన పాఠశాల బస్సు

గంపలగూడెం, న్యూస్‌టుడే : ముక్కోటి ఏకాదశి నాడు విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. మంగళవారం ఉదయం మండలంలోని తోటమూలకు చెందిన గీతాంజలి విద్యాలయం బస్సు పెనుగొలను నుంచి విద్యార్థులను పాఠశాలకు తీసుకొస్తుండగా, చల్లగుండ్లవారిపాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న మరో పాఠశాల బస్సుకు దారిచ్చే క్రమంలో వేగంగా దూసుకెళ్లి రోడ్డు అంచులోనున్న విద్యుత్తు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఆ సమయంలో గీతాంజలి విద్యాలయం బస్సులో సుమారు 50 మందికి పైగా విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగ్గానే చిన్నారులు భయంతో కేకలు వేయగా సమీప పొలాల్లోని వ్యవసాయ కూలీలు పరుగున వచ్చి పిల్లలను బయటకు దింపి ఓదార్చారు. బస్సును అతి వేగంగా నడపడంతోనే అదుపు తప్పి ప్రమాదానికి గురైందని తెలుస్తోంది. ప్రమాద ధాటికి 11 కేవీ తీగలు అమర్చిన స్తంభం కూడా మధ్యకు విరిగింది. అదృష్టవశాత్తు పిల్లలంతా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ సంఘటనను అధికారులు తీవ్రంగా పరిగణించక పోవడంతో విద్యాలయ యజమానులు ప్రమాద స్థలం నుంచి బస్సును తీసుకెళ్లారు.

ఘటనా స్థలంలో భయంతో విలపిస్తున్న విద్యార్థులు

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్‌కి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 93939 59907.

SHOP FOR SALE

మచిలీపట్నం AXIS బ్యాంకు ఎదుట గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 షాప్స్ & UPSTAIRSతో సహా అమ్మబడును. ✆ 98665 02268.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

COMMERCIAL

AC Sheet Shed With Varanda 3700 S.Ft With 60HP Power @Nidamanuru Opp: Ele. Substation, Vijayawada. ✆ 97034 24999.

JOBS

Wanted Telecallers for Gates Institute of Management & Sciences, VJA. Qual: Inter / Degree. Contact: ✆ 86449 93322

విజయవాడ సిటీ, ఆటోనగర్, కానూరు ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. 85004 05004, 89854 22255.

VJA అమ్మ కళ్యాణ మండపం దగ్గరలో ఉన్నGOVT. ఆఫీసర్ గారి కారు నడుపుటకు 10సం॥ అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను ✆ 98485 27537

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు & హెల్పర్లు కావలెను. విజయవాడ MG రోడ్‌లో ప్రముఖ షోరూమ్‌లో పనిచేయుటకు. జీతము గార్డ్స్‌కు 15,000/- & హెల్పర్లకు 12,000/-. ఇతర సదుపాయాలు కలవు. ✆ 80994 44758 / 96401 48367.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ప్రతిభ చాటడానికి పోటీ పరీక్షలు దోహదం

మైలవరం, న్యూస్‌టుడే : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలని స్థానిక ఎస్వీఆర్ జీఎన్నార్ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.సతీష్ పేర్కొన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా మంగళవారం ఆ పాఠశాలలోని విద్యార్థులకు జనరల్ నాలెడ్జి అంశంపై క్విజ్ పోటీలు జరిగాయి. ఇందులో షేక్ నాగుల్‌షరీఫ్(9వ తరగతి), ఎం.ఏసుబాబు(10వ తరగతి), బి.నరేష్(8వ తరగతి) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వారికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఎం.గోపాలరత్తయ్య, ఆర్వీఎస్ఆర్ రామకృష్ణారావు, ప్రకాశరావు, పి.శ్రీనివాసరావు బహుమతులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

గెలుపొందిన వారితో ఉపాధ్యాయులు

కాలమానిని.. దైనందిని ఆవిష్కరణ

మండల కేంద్రంలోని విద్యా శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ముద్రించిన 2026 సంవత్సరం దైనందిని, కాలమానిని ఎంఈవోలు ఎం.రాజశేఖర్, ఇ.కేశవరావు ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా, మండల నాయకులు ఎం.బసవయ్య, ఎన్.జార్జివాషింగ్టన్, బి.రామ్‌నాయక్, బి.జ్ఞానప్రసూన, ఎం.శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఎ.కొండూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? పాత నాగులూరులోని ఎస్సీ కాలనీలో వారం రోజులుగా వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికుడు, డేవిడ్ రాజు ✔ ఆ గ్రామంలో విద్యుత్తు లైను పనులు జరుగుతున్నాయి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - కృష్ణ నాయక్, పంచాయతీ కార్యదర్శి, పాతనాగులూరు - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

? మునగపాడు గ్రామం ఎస్సీ కాలనీలోని పంచాయతీ బోరు పాడైపోయి నీటి కోసం అవస్థలు పడుతున్నాం. - కోటేశ్వరరావు, గ్రామస్థుడు. ✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేపడతాం. - మనోజ్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు

❖ రెడ్డిగూడెం 6 వార్డులోని డ్రెయినేజీలో పూడిక పేరుకుందని, దీంతో మురుగు పారడం లేదని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం...మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎస్.నాగరాజు స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి పూడిక తీయించి సమస్య పరిష్కరించారు.

❖ రెడ్డిగూడెం పంచాయతీ 8వ వార్డులోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికులు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎస్.నాగబాబు స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి పూడిక తొలగించారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా

కొండపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని ఎన్.కోమలికను కొండపల్లి బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. ఈ నెల 27న తిరుపతిలో రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలు జరిగ్గా అందులో సైంటిఫిక్ హెరిటేజ్ అనే అంశంపై రీల్‌ను విద్యార్థిని ప్రదర్శించింది.

4న హిందూ సమ్మేళనం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నంలో జనవరి 4న హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సమ్మేళన నిర్వహణ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వారు చెప్పారు.

కళావిహీనం.. ఆహ్లాదం దూరం

సేద తీరేందుకు చోటు లేక అవస్థలు పడుతున్న ప్రజలు

కొండపల్లి, న్యూస్‌టుడే

కొండపల్లి పురపాలిక వ్యాప్తంగా ఉద్యానవనాలు కళావిహీనమయ్యాయి. పురపాలికతో పాటు ఎన్టీటీపీఎస్ కాలనీల్లో ఉన్న వాటి పరిస్థితి ఇలానే తయారయ్యింది. ముఖ్యంగా గజరాజు చెరువు, బి.కాలనీ పార్కులు చెత్త, వ్యర్థాలతో నిండిపోయాయి. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే వారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది. చిన్నారులు సైతం వీటికి దూరమయ్యారనే చెప్పాలి. ఇంతకు ముందు గజరాజు చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బెంచీలు సైతం మాయమయ్యాయి. ఇదిలా ఉంటే ఏదో విధంగా వాకింగ్ చేయాలని భావించి అక్కడికి వచ్చిన వారికి మరో సమస్య దర్శనమిస్తోంది. ఆయా ప్రదేశాల్లో ఖాళీ మద్యం బాటిళ్లు ఉండటంతో సేద తీరలేక, వాకింగ్ చేయలేక పోతున్నారు. మద్యం బాటిళ్ల వ్యర్థాలు కాళ్లలో గుచ్చుకొంటే కొత్త సమస్యను ఎదుర్కొవాలని భావించి గజరాజు చెరువుతో పాటు కాలనీ పార్కులకు దూరమై రహదారులపైనే వాకింగ్ చేస్తున్నారు. కాలనీ రోడ్ల పక్కన, పురపాలిక వీధుల్లో ఏర్పాటు చేసిన బెంచీలపైనే వీరు సేద తీరుతున్నారు.

అధ్వానంగా కొండపల్లి గజరాజు చెరువు ప్రాంగణంలోని వాకింగ్ ట్రాక్

ఎక్కడికక్కడ పగుళ్లు

ఇబ్రహీంపట్నం, ఎన్టీటీపీఎస్ కాలనీలకు చెందిన అత్యధికులు పవిత్ర సంగమం రోడ్డునే వాకింగ్‌కు, సేద తీరేందుకు ఉపయోగిస్తుంటారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితులు వీరికి ప్రతికూలంగానే ఉన్నాయి. రెండు కిలో మీటర్ల సంగమం రహదారి ఎక్కడికక్కడ భారీగా పగుళ్లు ఇచ్చింది. పర్యవేక్షణ లేక డివైడర్‌లో ఉన్న చెట్లు, గ్రీనరీ అధ్వానంగా మారాయి. దీంతో పురపాలిక వాసులు సంగమం రహదారికి వెళ్లేందుకు కూడా సాహసించడం లేదు. ఎన్టీటీపీఎస్‌కు చెందిన ఏ, సీ కాలనీల్లో పార్కులు ఉన్నాయి. అయితే వాటిల్లోకి వెళ్లేందుకు భద్రతా పరమైన నిబంధనలను సంస్థ అవలంబిస్తుండటంతో ప్రజలు వాటికి దూరంగా ఉంటున్నారు.

పరిస్థితిని పరిశీలిస్తాం

గజరాజు చెరువు పార్కులోని వాకింగ్ ట్రాక్‌ను గతంలోనే అభివృద్ధి చేశాం. వర్షాకాలంలో ఆ ప్రాంతాన్ని వినియోగించుకోక పోవడంతో కంప చెట్లు పెరిగాయి. అక్కడి ట్రాక్‌ను పరిశీలించి తిరిగి మనుగడలోకి తీసుకువస్తాం. - వెంకటరత్నం, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్, చిట్టిబాబు, ఛైర్మన్, కొండపల్లి

ఎన్నిక ఏకగ్రీవం

ఏడుకొండలును సన్మానిస్తున్న సంఘ నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పద్మశాలీయ సేవా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మైలవరానికి చెందిన దునక ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుపతిలో ఇటీవల జరిగిన సంఘం రాష్ట్ర సమావేశంలో ఈ మేరకు ఎన్నికైనట్లు ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పద్మశాలీయ సేవా సంఘం నాయకులు మంగళవారం ఆయన్ను అభినందిస్తూ సన్మానించారు.

తెదేపా నాయకుడి నేత్రదానం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని పోలిశెట్టిపాడుకు చెందిన తెదేపా నాయకుడు మల్లెల్లి శ్రీనివాసరావు(51) మంగళవారం మృతి చెందగా అతని నేత్రాలను కుటుంబ సభ్యులు విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు.

బ్యాంకుల్లో అయిదు రోజుల పని అమలు చేయండి

తిరువూరులో ఆందోళన చేస్తున్న వాణిజ్య, గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపు మేరకు మంగళవారం తిరువూరు పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ వద్ద ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. బ్యాంకుల్లో వారానికి అయిదు రోజుల పని అమలు చేయాలని, వివిధ స్థాయిల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నినాదాలు చేశారు. ఎస్బీఐ ఉద్యోగుల సంఘం ప్రాంతీయ కార్యదర్శి బీవీహెచ్.ప్రసాద్, పట్టణంలోని వాణిజ్య, గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు

గొల్లపూడి, న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతున్న వారు వైద్యం చేయించుకునేందుకు, వారికి సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన ఎల్‌వోసీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఉచిత చికిత్స చేయించుకునేందుకు వీలుగా ఎల్‌వోసీలు, బిల్లులు పొందిన వారి బిల్లులు అందిస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం అయిదురికి రూ.11 లక్షల 40 వేల ఎల్‌వోసీలను ఆయన అందించారు.


బాధితురాలికి ఎల్‌వోసీ అందిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

జి.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆయన కార్యాలయంలో మంగళవారం అందజేశారు. కుటుంబాలకు చెందిన కొండ్రు కోటేశ్వరరావుకు రూ.2.99 లక్షలు, కరికేట్ల నరేంద్రకు రూ.2 లక్షలు, వెలగలేరుకు చెందిన కొండేటి రామకృష్ణకు రూ.3 లక్షలు మంజూరు కాగా వారి కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీలను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇచ్చారు.

'తెదేపా బలోపేతానికి అంకితభావంతో పని చేస్తాం'

పార్టీలో చేరిన వారితో తెదేపా నాయకులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని కొణిజెర్లకు చెందిన వైకాపా నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొల్లా కరుణాకర రావు(బుజ్జి), పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లా సుధాకరరావు తమ అనుచరులతో మంగళవారం తెదేపాలో చేరారు. వైకాపా ఆవిర్భావం నుంచి కొణిజెర్లలో పార్టీకి కీలకంగా ఉన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టే ప్రజా సంక్షేమ పథకాలు, పరిపాలనకు ఆకర్షితులై వారిద్దరు తెదేపాలో చేరారు. తోటమూల ఎస్‌ఆర్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాజేశ్వరరావు, ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఆర్.లక్ష్మీఅనిత, పార్టీ గ్రామ అధ్యక్షుడు వి.అనిల్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు ఎన్.హరిప్రసాద్ తదితరులు పాల్గొని కరుణాకరరావు, ఆయన అనుచరులకు తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు తెదేపా బలోపేతానికి అంకితభావంతో పని చేస్తామని కరుణాకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

మైలవరం, న్యూస్‌టుడే : మైలవరానికి చెందిన విద్యార్థి నరేంద్ర ఎంబీబీఎస్ నాలుగో ఏడాది చదువుతున్నాడు. ఈ మేరకు స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని విద్యార్థి తండ్రి మంగళవారం అందజేశారు. సంఘం అధ్యక్షుడు జవ్వాది నాగిరెడ్డి, సభ్యులు సురేష్ బాబు, వెంకటేశ్వరరావు, పి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పథకాల అమలు

వస్త్రాలు పరిశీలిస్తున్న సుబ్బారావు, నాయకులు

గొల్లపూడి, న్యూస్‌టుడే : చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు పేర్కొన్నారు. శ్రీశివపాదయ అఖిల భారత హస్తకళ, చేనేత ప్రదర్శనను గొల్లపూడిలోని పద్మావతి కల్యాణ మండపంలో సుబ్బారావు మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు వీలుగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు వెల్లడించారు. నాయకులు తిరుపతిరావు, జి.కె.ప్రసాద్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

పగలే వెలుగులు.. లేవు చర్యలు!

తిరువూరు పట్టణంలో పగలు కూడా వీధి దీపాలు వెలుగుతుండటం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రధానంగా ప్యాక్టరీ సెంటర్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు వెలుగుతుండటంతో విద్యుత్తు వృథా అవుతుందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లోని ఆటోమేటిక్ సెన్సార్లు పని చేయకపోవడం, పర్యవేక్షణ లోపించడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దీపాల నిర్వహణపై దృష్టి సారించాలని, సెన్సార్లు సరి చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

రహదారిలో ఇలా.. వెళ్లేదెలా?

కొండపర్వ చిత్తపూరు ప్రధాన రహదారి ఇరువైపులా పిచ్చిచెట్లు దట్టంగా పెరిగాయి. దీంతో వాహనదారులు, గ్రామస్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ రోడ్డు వెంబడి చిత్తపూరు, తుమ్మగూడెం, జనార్దనవరం, చాట్రాయి వరకు ప్రతి రోజు వివిధ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు తిరుగుతుంటాయి. ప్రజలు చాట్రాయి నుంచి నూజివీడు వెళ్లడానికి కూడా ఇదే ప్రధాన రహదారి. ఈ నేపథ్యంలో ఆర్అండ్‌బీ అధికారులు తక్షణమే స్పందించి రెండు మండలాల వారికి ఉపయోగకరమైన మార్గం ఇరువైపులా ఉన్న పిచ్చిచెట్లను తొలగింపజేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, విస్సన్నపేట

ట్యాంకు శిథిలం.. ఎన్నటికో పదిలం

మండలంలోని హెచ్.ముత్యాలంపాడు గ్రామంలో నాలుగు దశాబ్దాలుగా సేవలందించిన కృష్ణా తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. ఈ క్రమంలో గ్రామస్థులు దినదిన భయంతో బతుకుతున్నారు. దీంతో గ్రామంలో విస్తరించిన జేపీ పైపులైన్లను అనుసంధానం చేసి కృష్ణా జలాలు, పంచాయతీ నీరు సరఫరా చేస్తున్నారు. రెండు రకాల నీటిని ఒకే పైపులైన్ల ద్వారా సరఫరా చేయడంతో శుద్ధమైన కృష్ణా జలాలు అందించడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే శిథిల ట్యాంకును తొలగించి, కొత్తది నిర్మిస్తే తమ అవస్థలు తొలగుతాయని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఇలా స్పందించారు. ట్యాంకు తొలగించేందుకు ఏర్పాటు చేశామని, నూతన ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు



వైకుంఠనాథుని దర్శనం.. సర్వపాప హరణం

వెల్లటూరు : వేణుగోపాల స్వామి

నరసాపురంలో..

గోసవీడు: మదన వేణుగోపాల స్వామి

రెడ్డిగూడెం: శ్రీరాజగోపాల స్వామి దేవాలయంలో..

జూపూడిలో..

తిరువూరులో..

మైలవరం : దర్శనానికి బారులు తీరిన భక్తులు

గంపలగూడెం రామాలయంలో..

వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లోని ఆలయాల్లో మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వేకువజాము నుంచి దేవాలయాల్లోని ఉత్తర ద్వారంలో వివిధ అవతారాల్లోని స్వామి వారిని దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, బృందం

జనాలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరు మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కె.నిర్మల అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను అధికారులు సభ ముందు ఉంచారు. పట్టణంలో అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగు నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రెయినేజీ పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. రహదారుల మరమ్మతులు, కాలువల శుభ్రతకు తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరైన ఇంటి, కుళాయి పన్నులు సకాలంలో వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఛైర్‌పర్సన్ నిర్మల మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులను ప్రాధాన్య క్రమంలో చేపట్టాలని అధికారులకు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ కె.మనోజ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, అధికారులు

పోరాటాలతో సమస్యలు పరిష్కారం

మైలవరం, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్.సుధాకర్ ఆధ్వర్యంలో మైలవరంలో మంగళవారం ద్విచక్ర వాహనాల ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నిత్యం, ఆందోళనలు పోరాటాలతో కార్మికుల పక్షాన నిలుస్తోందని సుధాకర్ తెలిపారు.

మైలవరంలో సీఐటీయూ నాయకుల బైక్ ర్యాలీ

స్నేహ పూర్వక వాతావరణం ఉండాలి

గంపలగూడెం, న్యూస్‌టుడే : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని విజయవాడ గ్రామీణ డీసీపీ బి.లక్ష్మీనారాయణ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన మంగళవారం గంపలగూడెం పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. పలు దస్త్రాలను తనిఖీ చేశారు. సిబ్బంది నిబద్ధతతో పని చేస్తూ ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రజల విశ్వాసం పొందేలా పోలీసుల పనితీరు ఉండాలని చెప్పారు. ఏసీపీ ప్రసాదరావు, ఎస్సై అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

సూచనలిస్తున్న డీసీపీ లక్ష్మీనారాయణ

మత్తు పదార్థాలతో అనర్థాలు అధికం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్ఎఫ్ఐ, జేవీవీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు వినియోగం, రవాణా చట్టపరంగా విరుద్ధమని, విద్యార్థులు వీటికి దూరంగా ఉండాలని వక్తలు సూచించారు. ఆయా సంఘాల ప్రతినిధులు వంశీ, కుమార్ నాయక్, వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం రాజారావు మాట్లాడారు.

వేడుకలు శ్రుతి మించితే చర్యలు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : నూతన ఏడాది వేడుకల పేరుతో ప్రజా శాంతికి భంగం కలిగించే దుశ్చర్యలకు పాల్పడితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి.మహాలక్ష్మణుడు హెచ్చరించారు. శబ్ద కాలుష్యం చేస్తూ అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేస్తామని తెలిపారు. వేడుకలు శ్రుతి మించినా, బహిరంగా ప్రదేశాల్లో ప్రజలకు అసౌకర్యంగా కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించినా సహించబోమన్నారు. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు మండలంలోని గ్రామాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తారన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

యూరియా అధిక ధరలకు విక్రయించరాదు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : యూరియా అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జె.సుశీలాదేవి, ఏవో డి.శ్రీనివాసరావు అన్నారు. రెండో రోజు మంగళవారం రెడ్డిగూడెం పీఏసీఎస్, సీతారామాంజనేయ ఎరువుల దుకాణంలో వారు తనిఖీలు చేపట్టారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిగూడెం పీఏసీఎస్ గోదాములో తనిఖీ చేస్తున్న తహసీల్దార్ సుశీలాదేవి

(c) eenadu

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

✦ 3వ డివిజన్ నాగార్జుననగర్ కెనరా బ్యాంకు ఏటీఎం ఎదురుగా 3-9/90 విద్యుత్ స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి జశ్వంత్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.
✦ 2వ డివిజన్ దేవీ నగర్ కొండ ప్రాంతంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి బాబూరావు మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల పొగ, మందులు చల్లించారు.
✦ నాలుగో డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి నరసింహారావు ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా సాగాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో నిర్వహించి ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. రాణిగారితోట, కృష్ణలంక, స్క్రూబ్రిడ్జి, సీతమ్మవారిపాదాలు, పద్మావతి ఘాట్ ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ప్రజారోగ్య విభాగం అధికారులకు సూచన చేస్తూ... నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాలని తెలిపారు. పద్మావతి ఘాట్‌ను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.

సంక్షేమ పథకాలకు మారుపేరు తెదేపా

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తదితరులు

కరెన్సీనగర్, పటమట, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలకు మారుపేరుగా తెదేపా నిలుస్తుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రూ.రెండుకే కిలో బియ్యం, పింఛన్ల పంపిణీ, పేదలకు పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ ప్రవేశ పెట్టారని, ఇప్పుడు సీఎం చంద్రబాబు సూపర్-6 పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గంగిరెడ్డుల దిబ్బలో ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం ముద్రించిన నూతన క్యాలెండర్‌ని మంగళవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గద్దె మాట్లాడుతూ.. ఇరిగేషన్ స్థలాల్లో నాయీ బ్రాహ్మణులు దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా అధికారులతో తాను మాట్లాడతానని అన్నారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, తాడి బాబూరావు, ద్రాక్షారపు సూరిబాబు, ఇనుపకుర్తి సత్యనారాయణ, రవిబాబు, తమరి తిరుపతిరావు, యమర్తి సత్యనారాయణ, టీవీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిరుపతిరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా పేకేటి సత్యనారాయణను ఎన్నుకున్నారు.

జంతు ప్రేమికుల సహకారం అవసరం

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతున్న చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు తదితరులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వీధి కుక్కల కోసం ఏర్పాటు చేసిన ఆహార కేంద్రాల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జంతు ప్రేమికులు సహకారం అందించాలని నగర పాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి కె.అర్జున రావు అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం వారితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ఆదేశాలపై వీధి కుక్కలకు ఆహారం అందించేందుకు నగరంలో 288 కేంద్రాలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వాటి నిర్వహణకు ఆసక్తి చూపే వారిని గుర్తించి ప్రస్తుతం మ్యాపింగ్ చేస్తున్నామన్నారు... మిగిలిన వారు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఆహార కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని, అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తామని వెల్లడించారు. అధికారులు గోపాలనాయక్, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి

సత్యనారాయణపురం (గాంధీనగర్): సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి లభిస్తుందని వేమూరు చారిటీస్ ఛైర్మన్ వేమూరు హరిహరయ్య గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక శృంగేరి శారదా పాదుకా క్షేత్రంలో జయహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని న్యాయవాది పూనూరు గౌతమ్‌రెడ్డి అన్నారు. కార్పొరేటర్ శర్మణ్యమూర్తి, లయన్స్ మాజీ గవర్నర్ గోపీనాథ్, వెంకటరెడ్డి, దాతలు పాల్గొన్నారు.

కూడళ్లు కళావిహీనం!

పని చేయని ఫౌంటెయిన్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగర పాలక సంస్థ అధికారుల వైఫల్యం కారణంగా వివిధ ప్రాంతాల్లోని ఫౌంటెయిన్లు పాడైపోయి కళావిహీనంగా మారాయి. వాటి నిర్వహణకు రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేదు. కొన్ని ప్రాంతాల్లో నీరు, తుంపర్లు వెదజల్లే యంత్రాలు మాయం కాగా, కొన్నిచోట్ల పనికిరాకుండా పోయాయి. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అవి నగరానికి శోభను తీసుకురాలేక పోతున్నాయి. ఎత్తుకెళ్లిన పరికరాల స్థానంలో అధికారులు కొత్తవి ఏర్పాటు చేయలేదు. పార్కుల్లో రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసినవీ కనుమరుగయ్యాయి.

పరికరాలు చోరీ చేయడంతో నిరుపయోగంగా..

కొన్నిచోట్ల పరిస్థితి ఇదీ..

★ పాత బస్‌స్టాండ్ వై జంక్షన్ వద్ద వర్షపు నీటి డ్రెయిన్ల పనుల శంకుస్థాపన సమయం(2016)లో రూ.8 లక్షల వ్యయంతో అందమైన ఫౌంటెయిన్ నిర్మించారు. అందులో ప్రత్యేక సామగ్రి అమర్చి అందంగా నీటి తుంపర్లు వెదజల్లేలా, సాయంత్రం విద్యుత్తు కాంతులతో మరింత సుందరంగా కనిపించేలా తీర్చిదిద్దారు. అందులోని సామగ్రి గుర్తుతెలియని వ్యక్తులు తాజాగా ఎత్తుకెళ్లిపోయారు. అధికారులు పట్టించుకోకపోవడంతో అది కళావిహీనంగా మారింది.

★ కంట్రోల్ రూం వద్ద పైవంతెన పరిసర ప్రాంతాల స్థలాన్ని 2010లో పార్కుగా అభివృద్ధి చేశారు. తరువాత రూ.50 లక్షల వ్యయంతో అవతార్ పార్కుగా తీర్చిదిద్దారు. మరింత అందం కోసం రాతి కుండీతో ఫౌంటెయిన్సు అమర్చారు. 2021లో రూ.30 లక్షల వ్యయంతో వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేసి పేరు మార్చారు. ఆ సమయంలో పార్కులోని ఫౌంటెయిన్ రాతి కుండీలను తరలించేశారు. ఫలితంగా రూ.లక్షలు నిరుపయోగం కాగా, ఆ ప్రాంతం అధ్వానంగా తయారైంది.

★ ఇందిరాగాంధీ మున్సిపల్ క్రీడా ప్రాంగణం వద్ద ఫుడ్ కోర్టును 2021-22 మధ్య కాలంలో అట్టహాసంగా అభివృద్ధి చేసేందుకు రూ.1.45 కోట్లు ఖర్చు చేశారు. ఆ సమయంలో రూ.20 లక్షల వ్యయంతో నూతన పరికరాలతో ఫౌంటెయిన్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిర్వహణ లోపంతో అది ఒక రోజు పని చేస్తే, మరో రోజు మొరాయిస్తోంది.

★ అంబేడ్కర్ పార్కులో రూ.25 లక్షల వ్యయంతో మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేశారు. 2019లో రహదారి విస్తరణలో భాగంగా పార్కు, ప్రహరీ, ఫౌంటెయిన్ ధ్వంసం అయ్యాయి. రూ.3 కోట్ల వ్యయంతో 2023లో పునరుద్ధరించారు. తాజాగా దానిని వదిలేశారు. నగరంలోని మరిన్ని ప్రాంతాల్లోనూ ఇటువంటి పరిస్థితి నెలకొంది. అధికారులు, పాలకులు స్పందించి ఫౌంటెయిన్లను సక్రమంగా నిర్వహించి నగరానికి అందాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే విజయాలు

చిట్టినగర్: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే అద్భుతమైన విజయాలను సొంతం చేసుకోవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు దీపక్ శరత్ చైతన్య సూచించారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ప్రెషర్స్‌కు అవసరమైన నియామక అర్హతలు అనే అంశంపై సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం అకడమిక్ విజ్ఞానంతో పరిమితం కాకుండా కమ్యూనికేషన్, నైపుణ్యాలకు పదును పెట్టాలని సూచించారు. ఉద్యోగ ఇంటర్వ్యూల్లో విజయం సాధించడానికి రెజ్యూమ్ ప్రజెంటేషన్ తదితర అంశాలపై వివరించారు.

వివిధ పోటీల్లో రాణింపు

బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇటీవల జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్, ఇంటర్మీడియట్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ మండవ వెంకటేశ్వర్లు తెలిపారు. తెలుగు వ్యాసరచన, ఉపన్యాస విభాగంలో పి.వేదిక మణికర, ఎల్.గుణక్ ద్వితీయ, ఆంగ్ల ఉపన్యాస విభాగంలో వి.ఋత్విక్ తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు.

పోటీ పరీక్షలతో ప్రతిభ మెరుగు

విజేతలతో ప్రిన్సిపల్ సీతారామయ్య

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : మొగల్రాజపురంలో వీర మాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు మంగళవారం నిర్వహించారు. వర్తమాన అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.ఎల్.శ్రేష్ఠ వర్మ(9వ తరగతి), ఎం.డాంబీ సాయి గణేశ్(9వ తరగతి), కె.రిథ్విక్(7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య బహుమతులు అందజేశారు. పోటీ పరీక్షలతో ప్రతిభ మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

'వైకాపా కార్యకర్త అండతో ఆస్తి ఆక్రమణ'

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : తనకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని వైకాపా కార్యకర్త అండతో తమ బంధువులు ఆక్రమించారని మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నగరానికి చెందిన నిస్సిన్ని మేరీ అర్జీ ఇచ్చారు. 'మొగల్రాజపురం సీవీఆర్ చర్చి సమీపంలోని సర్వే నంబరులో 110 గజాల భూమి ఉంది. చట్టబద్ధంగా ప్రతి ఒక్కరికీ పద్దెనిమిదిన్నర గజాల భూమి వాటా వచ్చింది. మా పెద్ద అత్త మరియమ్మ వైకాపా కార్యకర్త పరసా కృష్ణ (క్రైస్ట్) అండతో మా స్థలాన్ని ఆక్రమించుకుంది. మా స్థలంలో అక్రమంగా పునాదులు తవ్వించి గోడ నిర్మిస్తున్నారు. ఈ విషయంపై ప్రశ్నించగా... మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అంటూ క్రైస్ట్ బెదిరింపులకు దిగుతున్నారు. అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాల'ని ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేశ్‌కు మేరీ అర్జీ రూపంలో కోరారు.

ఉత్సాహంగా 2కే వాక్థాన్ ర్యాలీ

మాట్లాడుతున్న నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, చిత్రంలో ట్రాఫిక్ డీసీపీ షీరిన్ బేగం తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా 'మద్యం వద్దు - వేగం వద్దు - ప్రాణం ముద్దు' అనే నినాదంతో మంగళవారం స్థానిక ఐజీఎంసీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు ట్రాఫిక్ పోలీసులు, కంపానియన్‌షిప్ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన 2కే వాక్థాన్ ర్యాలీని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో పోలీసులు అంకితభావంతో పని చేశారని అభినందించారు. రోడ్డు ప్రమాదాలను బాగా తగ్గించగలిగామని, హెల్మెట్‌పై అవగాహన కల్పించడం వల్ల ద్విచక్ర వాహన చోదకులు చిన్న ప్రమాదాలతో బయటపడ్డారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు ఇంకా తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ డీసీపీ షీరిన్ బేగం, ట్రాఫిక్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, కంపానియన్‌షిప్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాభావం.. మార్కెటింగ్‌పై అవగాహన

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో సేవా భావంతో పాటు మార్కెటింగ్ చేసే విధానంపై అవగాహన పెంపొందిస్తున్నారు. సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ జెయింట్స్ పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, మిఠాయిలు, పండ్లను పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లలో అమ్మకానికి ప్రదర్శించారు. వాటిని తల్లిదండ్రులు, బంధువులు కొనుగోలు చేశారు. ఆ సొమ్మును వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలు, పేదలకు అందజేయనున్నట్లు డైరెక్టర్ ఫణిప్రసాద్ ముక్తేవి, ప్రిన్సిపల్ సుధాప్రవీణ తెలిపారు.

డ్రెయిన్ ఇలా... మురుగు పారేదెలా?

మహానాడు రోడ్డు పైన డ్రెయిన్లు వ్యర్థాలతో పూడుకుపోయి మురుగు పారడం నిలిచిపోయింది. రోడ్డు ఊడ్చే సిబ్బంది చెత్తాచెదారాన్ని డ్రెయిన్‌లో తోసేస్తున్నారు. దాంతో ఎక్కడి మురుగు అక్కడే ఆగిపోతోంది. రోడ్డులో భారీ వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో రోడ్డు కుంగి డ్రెయిన్లు దెబ్బతింటున్నాయి. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

వ్యర్థాల తిష్ట... దుర్వాసనతో అవస్థ

మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ శ్మశాన వాటిక వెనుక రోడ్డులో చెత్తాచెదారాన్ని డంపింగ్ చేస్తున్నారు. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోతున్నా.. సిబ్బంది తొలగించడం లేదని చెబుతున్నారు. పారిశుద్ధ్య అధికారులు స్పందించి వెంటనే వ్యర్థాలను అక్కడ నుంచి తొలగించాలని కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

ఖాళీ ప్రదేశాన్ని శుభ్రం చేయండి

కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎం పాఠశాల ప్రాంగణంలో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ఉంది. ప్రతి రోజు యువత మైదానానికి ఆడుకునేందుకు వస్తారు. ఆ కేంద్రం వెనుక ఖాళీ ప్రదేశం వ్యర్థాలతో నిండి పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా తయారైంది. పొదల మాటున పాములు సంచరించే అవకాశం ఉన్నందున ఖాళీ ప్రదేశాన్ని శుభ్రం చేయించాల్సిందిగా కోరుతున్నారు. -కృష్ణలంక, న్యూస్‌టుడే

పూడిక తీయక... దోమలతో ఇబ్బంది

కృష్ణలంక గౌతమీనగర్ 3వ లైనులో సైడు డ్రెయిన్ రోజువారీ శుభ్రం చేయాల్సి ఉండగా పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు స్థానిక ప్రజలు వాపోతున్నారు. మురుగు నిల్వ కారణంగా దోమలు వృద్ధి చెంది జనావాసాలపై దాడికి దిగుతున్నాయని, రాత్రి నిద్ర లేకుండా పోతోందని చెబుతున్నారు. తక్షణం డ్రెయిన్‌ను శుభ్రం చేయాల్సిందిగా కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

ముక్కోటి దర్శనం.. భక్తుల పరవశం

ప్రత్యేక అలంకారంలో సాయిబాబా



కృష్ణలంక: సీతారామ లక్ష్మణుల సేవలో..

లబ్బీపేట శిర్డీ సాయి బాబా ఆలయంలో..

పటమటలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

న్యూస్‌టుడే బృందం: ముక్కోటి ఏకాదశి సందర్భంగా తూర్పు నియోజకవర్గంలోని ఆలయాలు కిటకిటలాడాయి. వేలాది మంది భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకున్నారు. కొన్ని చోట్ల అన్నదానం చేశారు. తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ముఖ్యంగా లబ్బీపేట, పున్నమ్మ తోట వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు పోటెత్తారు.

నెట్‌బాల్ పోటీల్లో రాణించిన క్రీడాకారిణి

రెహానా భానును అభినందిస్తున్న ప్రిన్సిపల్ పద్మజ

విజయవాడ క్రీడలు: స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సయ్యద్ రెహానా భాను రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి పతకం కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ ఎస్.పద్మజ తెలిపారు. ఈ నెల 27, 28వ తేదీల్లో తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో రెహానాభాను జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రథమ స్థానం సాధించడానికి దోహదపడిందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర జట్టులో స్థానం లభించిందని వివరించారు. రెహానాను మంగళవారం కళాశాలలో అభినందించారు.

ఆత్మీయ సత్కారం

గవర్నర్‌పేట: వరల్డ్ ఫెడరేషన్ సొసైటీస్ ఆఫ్ అనస్తీషియాలోజిస్ట్స్ సభ్యుడిగా నగరానికి చెందిన డాక్టర్ ఎం.వి.భీమేశ్వర్ నియమితులయ్యారు. గతంలో ఆయన ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలోజిస్ట్స్ జాతీయ అధ్యక్షుడు, కార్యదర్శిగా సేవలు అందించారు. మంగళవారం ఆయన్ని పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ సత్కరించారు. ఇండియన్ రెసిస్టేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ ఛైర్మన్ డాక్టర్ చక్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

యూటీఎఫ్ డైరీ, కాలమానిని ఆవిష్కరణ

పున్నమ్మతోట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఎంజీ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆమె కోరారు. యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు మహేశ్వర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ..

విజయవాడ పీడబ్ల్యూడీ ఆర్‌అండ్‌బీ ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ- 2026 క్యాలెండర్‌ని ఎంజీ రోడ్డులోని కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జీవీ భాస్కరరావు మంగళవారం ఆవిష్కరించారు. మైలవరం, విజయవాడ ఈఈ ఎం.సిద్ధయ్య, డిప్యూటీ ఎస్ఈ జీబీఆర్ నాయుడు, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కె.జాన్సన్, కార్యదర్శి ఎల్.లక్ష్మీనర్సులు, డైరెక్టర్లు పాల్గొన్నారు. - లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

గ్రంథాలయం సందర్శన

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయాన్ని బెంగళూరుకు చెందిన శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి చల్లపల్లి లక్ష్మీ కిరణ్మయి మంగళవారం సందర్శించారు. ఈ ఫౌండేషన్ తరపున గతంలో రెండు కంప్యూటర్లు, టి.వి., చరవాణి అందజేశారు. వాటిని ఏ విధంగా వినియోగిస్తున్నారో తెలుసుకునేందుకు మంగళవారం ఇక్కడికి విచ్చేశారు. కంప్యూటర్లు వినియోగించుకుంటున్న పోటీ పరీక్షల అభ్యర్థులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. స్టడీ మెటీరియల్‌ను సైతం అందుబాటులో ఉంచామని ఆమె చెప్పారు. ఫౌండేషన్ మేనేజర్ స్వాతి, ఐ.రాజారావు, గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలం.. వినియోగిస్తే ప్రయోజనం

రెహ్మత్ కాలనీ సమీపంలో కాలువ గట్టు

నగరంలో గజం స్థలం విలువ రూ.లక్షల్లో పలుకుతోంది. ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రోజులివి. ఇప్పటికే కొన్ని చోట్ల కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో 'తూర్పు' పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని ప్రజాప్రయోజనకరంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

☛ లబ్బీపేట ప్రాంతంలోని బందరు కాలువ కట్టపై విలువైన స్థలం ఉంది. అలా వదిలేస్తే ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉంది. 19వ డివిజన్‌లోని ఆర్‌అండ్‌బీ క్వార్టర్స్, రెహ్మత్ కాలనీ ప్రాంతాల్లో బందరు కాలువ కట్ట ఉంది. ఈ ప్రాంతం ఎంజీ రోడ్డుకు సమీపంలోనే ఉంటుంది. విలువైన స్థలాలను కొన్ని నెలల నుంచి నిరుపయోగంగా వదిలేశారు. పొదలు, పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. మలమూత్రాలు విసర్జన చేయడం వల్ల దుర్వాసన వస్తోంది. కొంత మంది వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. వ్యర్థాలు వేయడం వల్ల అపరిశుభ్రత నెలకొంది.

☛ నగరంలో మైదానాలు, వాకింగ్ ట్రాక్‌లు చాలా తక్కువగా ఉన్నాయి. చాలా మంది రహదార్లపైనే ఉదయం, సాయంత్రం నడుస్తున్నారు. ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆయా ప్రాంతాలను సుందరీకరించి వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తే.. ప్రయోజనకరంగా ఉంటుందని నగర ప్రజలు భావిస్తున్నారు. వెంటనే అధికారులు, పాలకులు స్పందించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోండి

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న 'అమ్మ' అధ్యక్షుడు సతీష్‌బాబు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : మొగల్రాజపురంలోని ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) భవన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత ఫిజియోథెరపీ కేంద్రాన్ని అధ్యక్షుడు గారపాటి సతీష్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్లుగా ఉచిత జనరల్, నేత్ర వైద్య సేవలను ప్రజలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. అదే తరహాలో ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మ ఉపాధ్యక్షుడు గోనుగుంట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, కోశాధికారి అన్నే శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు బొబ్బా నారాయణరావు, యార్లగడ్డ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని దాటేసిన ధాన్యం కొనుగోళ్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్ : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం 1,50,000 మెట్రిక్ టన్నులుగా ఉండగా. . ఇప్పటి వరకు ఆ లక్ష్యాన్ని దాటి 1,52,073.320 మెట్రిక్ టన్నుల మేర కొనుగోళ్లు చేశారు. మంగళవారం ఒక్క రోజే 2,489.400 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. తాజాగా మరో 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా లక్ష్యాన్ని పెంచారు. ప్రస్తుత ఖరీఫ్ సేకరణ లక్ష్యం 1.75 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. గత (2024-25) ఖరీఫ్‌లో 1,10,738.800 మెట్రిక్ టన్నులు సేకరించారు. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత సీజను (2025-26)లో సేకరణ బాగా పెరిగింది. రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకోవచ్చని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీశ్ సూచించారు. ధాన్యం రాకను దృష్టిలో ఉంచుకుని, అవసరాన్ని బట్టి కొనుగోళ్ల లక్ష్యాన్ని ఇంకా పెంచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు 21,002 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయగా, రూ.359.97 కోట్లను 24 గంటల్లోగా వారి ఖాతాల్లో జమచేసినట్టు వెల్లడించారు.* ప్రస్తుత ఖరీఫ్ సీజనుకు సంబంధించి జిల్లాలో అక్టోబరు 17న ధాన్యం కొనుగోళ్లను ఆరంభించారు. జేసీ ఎస్.ఇలక్కియా నేతృత్వంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 148 రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 147 కేంద్రాల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయి. సరిపడా గోనె సంచులు, రవాణా వాహనాలను అందుబాటులో ఉంచారు.

కృత్రిమ మేధపై అతిగా ఆధార పడొద్దు

సునీల్‌కుమార్‌ను సత్కరిస్తున్న డీన్ రాజేశ్, రెహిమాన్

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కృత్రిమ మేధను వాడుకునే క్రమంలో మానవ మేధ మందకొడిగా మారకుండా అప్రమత్తం కావాలని బెంగళూరులోని ఆరిగో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఉపాధ్యక్షుడు ఉప్పల సునీల్ కుమార్ అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాలలో కృత్రిమ మేధ పరిణామాలపై మంగళవారం సదస్సు నిర్వహించారు. సునీల్‌కుమార్ మాట్లాడుతూ... ఎ.ఐ. అప్లికేషన్లపై అతిగా ఆధారపడకుండా జాగ్రత్త వహించాలని, విద్యార్థులు తమ సృజనాత్మక, విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలను కాపాడుకోవాలని సూచించారు. డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

శ్రీ సూరపనేని రాఘవేంద్రరావు గారు DE(Retd.)/APGENCO
శ్రీ సూరపనేని రాఘవేంద్రరావు గారు ది.12-12-2025 శుక్రవారం నాడు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...
ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, విజయవాడ-10.

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

తపస్య విజేతలతో కరస్పాండెంట్ రజని

ప్రతిభ పాఠశాల విద్యార్థులతో ప్రిన్సిపల్ మస్తాన్

క్విజ్ పోటీల్లో ప్రతిభ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ ప్రతిభ, చందాపురం తపస్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ పాఠశాల విద్యార్థులు కె.కార్తీక్(పదో తరగతి), ఎండీ అబ్దుల్‌రహీం (తొమ్మిదో తరగతి), ఎం.రాకేష్(ఎనిమిదో తరగతి) వరుసగా విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ ఎండీ మస్తాన్ బహుమతులు అందజేశారు. ★ తపస్య పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు షేక్ ఉస్మాన్, పాపోలు పవన్, చెరుకుమల్లి హేమశ్రీ విజేతలుగా నిలిచారు. వారికి కరస్పాండెంట్ శాఖమూరి రజని ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

జగ్గయ్యపేట: శ్రీచైతన్యలో ప్రిన్సిపల్ హనుమంతరావు, డీన్ కృష్ణ

లిటిల్ ఏంజెల్స్‌లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు

జగ్గయ్యపేట గ్రామీణం: జగ్గయ్యపేటలోని శ్రీచైతన్య, లిటిల్ ఏంజెల్స్ పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ, జాతీయ సంఘటనలు, నియామకాలు, రాజీనామాలు, క్రీడలు, జనరల్ నాలెడ్జ్‌పై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. శ్రీచైతన్య పాఠశాలకు చెందిన ఎస్‌కే షంసీయ, పి.పవిత్ర(8వ తరగతి) ఆర్.మనీష్‌పార్థు(9వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపల్ ఎస్.హనుమంతరావు, డీన్ వి.కృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. ★ లిటిల్ ఏంజెల్స్‌లో ఎస్.సాయిఅభిరామ్(9వ తరగతి) పి.హనుమంతరావు(7వ తరగతి) ఎస్‌కే పోహేద్(6వ తరగతి)లు గెలుపొందారు. వారికి ప్రిన్సిపల్ శ్రీనివాస్ బహుమతులు అందించారు.

కార్పొరేట్ అన్నారు.. పక్కన పెట్టేశారు..

కంచికచర్ల, చందర్లపాడు, న్యూస్‌టుడే

'ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తున్నాం. కార్పొరేట్ స్థాయికి దీటుగా వసతులు కల్పిస్తున్నాం' అంటూ గత వైకాపా ప్రభుత్వం చేసిన ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇందుకు నందిగామ నియోజకవర్గంలో గతంలో చేపట్టిన 'నాడు- నేడు' రెండో విడత పనులే తార్కాణం. పలు పాఠశాలల్లో పనులు నిధులు లేక అసంపూర్తిగా ఉండిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వీటిపై దృష్టి సారించకపోవడంతో విద్యార్థులకు ఈనాటికీ సరైన వసతులు సమకూరలేదు. చిన్నారులు ఉన్న గదుల్లోనే ఇరుక్కొపోయి కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికితోడు పాఠశాలల విలీనం కారణంగా పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండడంతో మరింత ఇబ్బందిగా మారింది. కొన్నిచోట్ల గదులకు తలుపులు, కిటికీలు ఏర్పాటు చేయకపోవడం, విద్యుత్తు సదుపాయం కల్పించకపోవడంతో నిర్మాణం పూర్తయినా వినియోగానికి పనికిరాకుండా పోయాయి. మరికొన్నిచోట్ల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాకపోవడం, పూర్తయిన వాటికి తలుపులు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో ఇంకా అందుబాటులోకి రాలేదు. మొదటి విడతలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్లు నిర్వహణ లోపంతో మూలకుచేరాయి.

నిధులు లేక పడకేసిన పనులు
విద్యార్థులకు తప్పని అవస్థలు

కంచికచర్ల హైస్కూల్‌లో అసంపూర్తి భవనం

నందిగామ నియోజకవర్గంలో పరిస్థితి

✿ చందర్లపాడు 15, కంచికచర్ల 18, నందిగామ 11, వీరులపాడు 5 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టగా ఒక్కచోట కూడా పూర్తి కాలేదు. ✿ మరుగుదొడ్లకు సంబంధించి చందర్లపాడులో 27, కంచికచర్ల 19, వీరులపాడులో 16 పాఠశాలల్లో మంజూరు కాగా.. 15 చోట్ల పూర్తయ్యాయి. నందిగామ మండలంలో 23 పాఠశాలల్లో మంజూరవగా కేవలం 16 మాత్రమే పూర్తయ్యాయి. ✿ వంటశాలల విషయానికొస్తే చందర్లపాడులో 24 మంజూరవగా 23, కంచికచర్ల 16కు 15, వీరులపాడు 16కి 16, నందిగామ 20కి 14 పూర్తయ్యాయి. ✿ నియోజకవర్గంలో వివిధ పాఠశాలల్లో అసంపూర్తి పనుల వివరాలను అధికారులు కొద్ది రోజులుగా సేకరిస్తున్నారు. ఇప్పటికైనా ఈ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సేవలు భేష్

దుప్పట్లు అందుకున్న వసతిగృహ విద్యార్థులతో దాత దేవసహాయం

నందిగామ గ్రామీణం: నందిగామ అశోక్‌నగర్ బీసీ కళాశాల వసతిగృహం విద్యార్థులకు మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో స్థానిక దూలాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కళాశాలలో ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు, బీసీ కళాశాల బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు మొత్తం 100 దుప్పట్లు అందజేశారు. చలి కాలం విద్యార్థులు ఇబ్బంది పడకుండా వీటిని అందజేశారు. వసతిగృహాల సంక్షేమాధికారులు బి.నరేష్, అరుణ సంతోషం వ్యక్తం చేశారు. ట్రస్ట్ ఛైర్మన్ దేవసహాయం, డైరెక్టర్లు రత్నవినోద్, జ్ఞానవర కుమార్, మణిఆనంద్, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు తోడు

రేషన్ సక్రమంగా ఇవ్వడం లేదని ఫిర్యాదు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కాకానినగర్‌కు చెందిన మహిళలు గత మూడు నెలలుగా సీతారాంపురంలోని చౌక డీలర్ సక్రమంగా రేషన్ ఇవ్వడం లేదని మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్‌తో కలిసి మంగళవారం తహసీల్దార్ మనోహర్‌కు ఫిర్యాదు చేశారు.

డాక్యుమెంట్ పోయినది
Cell: 98662 34275



మహా మండపంలో ఉత్సవాలు ప్రారంభం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ ముక్కోటి మహా మండపంలో వారం రోజులు నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. అర్చకుడు దీవి వెంకటరత్నమాచార్యులు తెల్లవారుజామున చెన్నకేశవస్వామి తదితర ఉత్సవ మూర్తులను మండపంలో ప్రతిష్ఠించారు. సుప్రభాతం, నాదస్వర కళాకారుల సంకీర్తనలు ఆలపించారు. ఉపనిషత్ పారాయణం చేశారు. వాసవీ విష్ణులలితా జ్ఞానవాహిని మహిళలు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీకృష్ణ చైతన్య.. 'శ్రీవైకుంఠ ఏకాదశి విశిష్టత'పై ప్రవచనం చేశారు. తెనాలికి చెందిన ముగిలిచర్ల నాగమణి భాగవతారిణి హరికథాగానం ఆకట్టుకుంది. తితిదే వేదపండితుడు దుర్భాకుల సాంబమూర్తి అవధాని నవగ్రహ జపాలను ప్రారంభించారు.

చెన్నకేశవస్వామి ఉత్సవ మూర్తులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి ఉత్తర ద్వార దర్శనానికి ఆలయ అధికారులు అనుమతి ఇచ్చారు. అమ్మవారి దీక్షా స్వాములు రాత్రంతా భజన, జాగరణ చేశారు.

పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారు

చట్టాలపై అవగాహన అవసరం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వి.సత్య లక్ష్మీప్రసన్న తెలిపారు. మంగళవారం నందిగామ బీసీ బాలికల వసతిగృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకుని వీటి ద్వారా రక్షణ పొందాలని చెప్పారు. వసతిగృహంలో వంట గది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. మెనూ అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మణిబాబు, కోశాధికారి స్టాలిన్‌బాబు, న్యాయవాదులు శ్రీనివాసరావు, వెంకటరత్నం, వీరబాబు, రవి, ఎం.శ్రీనివాసరావు, బి.ఫణికుమార్, వసతిగృహ సంక్షేమాధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి సత్యలక్ష్మీప్రసన్న తదితరులు

ప్రైవేటు ఆసుపత్రిపై విచారణ

కంచికచర్ల, వీరులపాడు, న్యూస్‌టుడే: వైద్యుని నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళ మృతి చెందిందని వచ్చిన ఫిర్యాదుపై కంచికచర్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిపై డీఎంహెచ్‌వో సుహాసిని విచారణ జరిపించారు. గత జులైలో వీరులపాడు మండలం జయంతికి చెందిన తాటి హలీమా పాము కాటుకు గురవడంతో కంచికచర్లలోని కవిరాజ్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యుడి నిర్లక్ష్యం కారణంగానే తన భార్య మృతి చెందిందని, ఆసుపత్రిపైచర్యలు తీసుకోవాలని ఆమె భర్త శ్రీనివాసరావు.. ఈ నెల 27న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుహాసినికి ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎంహెచ్‌వో విచారణకు ఆదేశించారు. ఈ మేరకు వైద్యాధికారులు రవికుమార్(అల్లూరు), వసుంధర (కంచికచర్ల)లు కవిరాజ్ ఆసుపత్రికి వెళ్లి విచారణ జరిపారు. అక్కడ ఆర్ఎంపీగా పని చేస్తున్న వ్యక్తి నిబంధనలు అతిక్రమించి చికిత్సలు అందిస్తున్నట్లు గుర్తించారు. పాము కాటు వంటి కేసులకు పరీక్షలు చేయకుండానే యాంటీ స్నేక్ వీనం ఇస్తున్నట్లు నిర్ధారించారు. ఆసుపత్రికి ప్రాథమిక చికిత్సా కేంద్రంగా అనుమతి ఉన్నా.. నిబంధనలకు విరుద్ధంగా బెడ్లు ఏర్పాటు చేసి ఇన్ పేషంట్ సేవలు అందిస్తున్నట్లు గుర్తించారు. ఆసుపత్రిలో వెంటనే బెడ్లు తొలగించి, కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని సదరు వైద్యుడికి ఆదేశాలు జారీ చేశారు.

రీసర్వేపై రైతులతో చర్చ

నందిగామ గ్రామీణం: మండలంలోని మాగల్లు గ్రామ సచివాలయంలో మంగళవారం రీసర్వేపై రైతులతో గ్రామ సర్వేయర్లు ముఖాముఖి నిర్వహించారు. రీసర్వేలో వచ్చిన కొలతలు, రికార్డుల్లో ఉన్న భూములకు ఉన్న వ్యత్యాసాలపై చర్చించారు. గ్రామంలో మొత్తం 3521 ఎకరాలను రీసర్వే చేశారు. తొలి రోజు 70 మంది రైతుల భూముల రీసర్వేపై చర్చించారు. మరో పక్షం రోజులు నిత్యం రైతులతో ముఖాముఖి ఏర్పాటు చేస్తామని, తప్పులను సరిచేస్తామని గ్రామ సర్వేయరు మణికంఠారెడ్డి తెలిపారు.

భక్తులకు మందుల పంపిణీ

నందిగామ గ్రామీణం: పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం గోళ్లమూడి పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు కె.శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు భక్తులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఆలయ ఛైర్మన్ కొత్త హనుమేశ్వరరావు ఏర్పాట్లు చేశారు.

ఉత్తర ద్వార దర్శనం.. తరించిన భక్తజనం

జగ్గయ్యపేట: రంగస్వామి దేవాలయంలో డీసీపీ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, సీఐ వెంకటేశ్వర్లు

వేదాద్రిలో లక్ష్మీనరసింహస్వామి

నందిగామ: కమ్మవారిపాలెంలో సీతారాములను దర్శించుకున్న భక్తులు

నందిగామ నెహ్రూనగర్‌లో..

వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

న్యూస్‌టుడే బృందం: నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు క్యూకట్టారు. ఉత్తర ద్వారాల గుండా స్వామివార్లను దర్శించుకున్నారు. దేవాలయ కమిటీలు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. పలుచోట్ల భజనలు, అన్నదానాలు నిర్వహించారు. కంచికచర్ల పాత శివాలయం, వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శివసాయి క్షేత్రంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో దంపతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల సమీపంలో కృష్ణా నది ఒడ్డున కొండపై వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

వీరులపాడు: జుజ్జూరులో గరుడ సేవలో భక్తులు

మాగల్లులో గరుడ వాహనంపై మదన గోపాలస్వామి

జగ్గయ్యపేటలో సంతాన వేణుగోపాలస్వామి

పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వరస్వామి

అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

నందిగామ: అయ్యప్ప స్వామికి అప్పాలతో అలంకరణ

పెనుగంచిప్రోలులో వేంకటేశ్వర స్వామి

విద్యార్థులు, మహిళలకు బియ్యం, దుస్తుల వితరణ

నందిగామ, నందిగామ గ్రామీణం: నందిగామలో మంగళవారం దూలాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మంది పేద విద్యార్థులు, మహిళలకు బియ్యం, వస్త్రాలు, ఇంటికో కోడి అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్ పగిడిపల్లి దేవసహాయం, డైరెక్టర్ డాక్టర్ మణి ఆనంద్, ఏవో పి.రత్నవినోద్, వర కుమార్, మున్నా వీటిని పంపిణీ చేశారు.

సుబ్బారావుకు అభినందన

జగ్గయ్యపేట గ్రామీణం: రాష్ట్ర బులియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా తరఫున 75 ఏళ్లుగా బంగారం వ్యాపార రంగంలో నిరంతరం సేవలందించినందుకు జగ్గయ్యపేట షరాబు వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీరాం సుబ్బారావు.. స్టార్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం పట్టణ ప్రముఖులతో కలిసి ఆయనను సత్కరించారు.

ఐదు రోజుల పని విధానం అమలుకు డిమాండ్

కంచికచర్ల: వారానికి ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ పలు బ్యాంకుల ఉద్యోగులు నిరసన తెలిపారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు కంచికచర్ల సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖా కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ఆందోళనలో పలు బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు వార్షికోత్సవం

జగ్గయ్యపేట గ్రామీణం: పట్టణంలోని సీతారాంపురంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు కార్యకలాపాలు ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం వార్షికోత్సవం నిర్వహించారు. కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని బ్యాంకు వ్యవస్థాపకులు చిదంబరం చెట్టియార్‌కు నివాళులర్పించారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్యాంకు సేవలను ప్రశంసించారు.

కాలమానిని ఆవిష్కరణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు.. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాంలను మంగళవారం వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. యూనియన్ ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండర్‌ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంఘ నాయకులు కల్యాణం కృష్ణారావు, పసుపులేటి శ్రీనివాసరావు, చిలక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం: నందిగామ ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం సంఘ 2026 కాలమానిని ఆవిష్కరించారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి రాజ్‌కుమార్, నందిగామ, చందర్లపాడు, పెనుగంచిప్రోలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.శ్రీహరి, కొండానాయక్, ఎస్.రాము, సీనియర్ నాయకుడు మందాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: కార్యక్రమంలో నెట్టెం రఘురాం, సంఘ ప్రతినిధులు

ఆమోదయోగ్యమైన నష్టపరిహారం ఇవ్వాలి

వీరులపాడు: సీపీఎం మండల కమిటీ సమావేశాన్ని వీరులపాడులోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఎర్రుపాలెం-అమరావతి రైల్వే లైన్, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల భూములు కోల్పోయే రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట కల్యాణ్ డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి చాట్ల రవి, సీనియర్ నాయకుడు వట్టికొండ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నందిగామ గ్రామీణం: తక్కెళ్లపాడులో సోమవారం రాత్రి పల్లె పండగ-2లో రూ.32 లక్షలతో నిర్మించే గ్రామ సచివాలయ భవనం, రూ.10 లక్షలతో నిర్మించే సిమెంటు రహదారుల విస్తరణ పనులకు తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి శంకుస్థాపన చేశారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌ఛార్జి సురేష్, రామచంద్రరావు, సత్యనారాయణ, రమేష్, ప్రభాకరరావు, అప్పారావు, సంగయ్య, పంచాయతీరాజ్ డీఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

అల్లూరు(వీరులపాడు): కుటుంబ కలహాల నేపథ్యంలో అల్లూరుకు చెందిన కోపూరి ఏసురత్నం(45) ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఏసురత్నం సోమవారం పురుగుల మందు తాగి వాంతులు చేసుకోవడంతో కొడుకు గమనించి తండ్రిని కంచికచర్లలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించాడు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం అతడు మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభిమన్యు తెలిపారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

జంతు ప్రేమికుల సహకారం అవసరం

మాట్లాడుతున్న చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు తదితరులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వీధి కుక్కల కోసం ఏర్పాటు చేసిన ఆహార కేంద్రాల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జంతు ప్రేమికులు సహకారం అందించాలని నగర పాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి కె.అర్జునరావు అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం వారితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాలపై వీధి కుక్కలకు ఆహారం అందించేందుకు నగరంలో 288 కేంద్రాలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వాటి నిర్వహణకు ఆసక్తి చూపే వారిని గుర్తించి ప్రస్తుతం మ్యాపింగ్ చేస్తున్నం దున... మిగిలిన వారు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఆహార కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని, అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తామని వెల్లడించారు. అధికారులు గోపాలనాయక్, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం: ✦ భవానీపురం ఐరన్‌యార్డులో కుక్కల స్వైర విహారం అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు వాటిని తరలించారు. ✦ కుమ్మరివీధులు ఐదో లైన్‌లో రోడ్డుపై చెత్త ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తీయించారు. ✦ వించిపేట నైజాంగేటు ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన మంచినీటి విభాగం అధికారులు ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలు నిర్వహించారు.

? సామారంగం చౌక్ పాతశివాలయం ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతుంది. - **నిహారిక, స్థానికురాలు.**
✔ చర్యలు తీసుకుంటాం. - **రామకృష్ణ, మంచినీటి విభాగం, ఏఈ**
? భవానీపురం స్వాతి థియేటర్ రోడ్డులో కోతులు సంచారం అధికంగా ఉంది. - **నారాయణ, స్థానికుడు.** ✔ వాటిని పట్టుకుంటాం. - **సోమశేఖర్‌రెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్**
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

దుర్గమ్మ సేవలో దౌత్యవేత్త జయరాములు

జయరాములకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను రష్యాలో దౌత్యవేత్తగా పని చేస్తున్న భారత ప్రతినిధి లియాగుట్ల జయరాములు మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఆశీర్వచన మండపంలో దర్శకుడు అనిల్ రావిపూడి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: జగన్మాత ఆశీస్సులతో 'మన శంకర వరప్రసాద్' చిత్రం విజయవంతం అవుతుందని దర్శకుడు అనిల్ రావిపూడి తెలిపారు. ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను మంగళవారం ఆయన దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. కథానాయకులు చిరంజీవి, వెంకటేష్ కలిసి నటించిన పాట ప్రేక్షకుల ఆదరణ పొందుతుందన్నారు. గుంటూరులో ఈ చిత్రానికి సంబంధించిన పాట విడుదల చేస్తున్నామన్నారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందించారు.

కూడళ్లు కళావిహీనం!

పని చేయని ఫౌంటెయిన్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

పరికరాలు చోరీ చేయడంతో నిరుపయోగంగా..

నగర పాలక సంస్థ అధికారుల వైఫల్యం కారణంగా వివిధ ప్రాంతాల్లోని ఫౌంటెయిన్లు పాడైపోయి కళావిహీనంగా మారాయి. వాటి నిర్వహణకు రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేదు. కొన్ని ప్రాంతాల్లో నీరు, తుంపర్లు వెదజల్లే యంత్రాలు మాయం కాగా, కొన్నిచోట్ల పనికిరాకుండా పోయాయి. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అవి నగరానికి శోభను తీసుకురాలేకపోతున్నాయి. ఎత్తుకెళ్లిన పరికరాల స్థానంలో అధికారులు కొత్తవి ఏర్పాటు చేయలేదు. పార్కుల్లో రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసినవీ కనుమరుగయ్యాయి.

కొన్నిచోట్ల పరిస్థితి ఇదీ..

★ పాత బస్‌స్టాండ్ వై జెంక్షన్ వద్ద వర్షపు నీటి డ్రెయిన్ల పనుల శంకుస్థాపన సమయం(2016)లో రూ.8 లక్షల వ్యయంతో అందమైన ఫౌంటెయిన్ నిర్మించారు. అందులో ప్రత్యేక సామగ్రి అమర్చి అందంగా నీటి తుంపర్లు వెదజల్లేలా, సాయంత్రం విద్యుత్తు కాంతులతో మరింత సుందరంగా కనిపించేలా తీర్చిదిద్దారు. అందులోని సామగ్రి గుర్తుతెలియని వ్యక్తులు తాజాగా ఎత్తుకెళ్లిపోయారు. అధికారులు పట్టించుకోకపోవడంతో అది కళావిహీనంగా మారింది.

★ కంట్రోల్ రూం వద్ద పైవంతెనకు ఇరువైపులా స్థలాన్ని 2010లో పార్కుగా అభివృద్ధి చేశారు. తరువాత రూ.50 లక్షల వ్యయంతో అవతార్ పార్కుగా తీర్చిదిద్దారు. మరింత అందం కోసం రాతి కుండీలతో ఫౌంటెయిన్లు అమర్చారు. 2021లో రూ.30 లక్షల వ్యయంతో వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేసి పేరు మార్చారు. ఆ సమయంలో పార్కులోని ఫౌంటెయిన్ రాతి కుండీలను తరలించేశారు. ఫలితంగా రూ.లక్షలు నిరుపయోగం కాగా, ఆ ప్రాంతం అధ్వానంగా తయారైంది.

★ ఇందిరాగాంధీ మున్సిపల్ క్రీడా ప్రాంగణం వద్ద ఫుడ్ కోర్టును 2021-22 మధ్య కాలంలో ఈట్‌స్ట్రీట్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.1.45 కోట్లు ఖర్చు చేశారు. ఆ సమయంలో రూ.20 లక్షల వ్యయంతో నూతన పరికరాలతో ఫౌన్‌టెయిన్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిర్వహణ లోపంతో అది ఒక రోజు పని చేస్తే, మరో రోజు మొరాయిస్తోంది.

★ అంబేడ్కర్ పార్కులో రూ.25 లక్షల వ్యయంతో మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేశారు. 2019లో రహదారి విస్తరణలో భాగంగా పార్కు, ప్రహరీ, ఫౌంటెయిన్ ధ్వంసం అయ్యాయి. రూ.3 కోట్ల వ్యయంతో 2023లో పునరుద్ధరించినా.. తరువాత గాలికి వదిలేశారు. నగరంలోని మరిన్ని ప్రాంతాల్లోనూ ఇటువంటి పరిస్థితే నెలకొంది. అధికారులు, పాలకులు స్పందించి ఫౌన్‌టెయిన్లను సక్రమంగా నిర్వహించి నగరానికి అందాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ఫరూఖ్ షుబ్లీ సేవలు అభినందనీయం

ఫరూఖ్ షుబ్లీని సన్మానిస్తున్న ఇర్ఫాన్ పాషా, ముతహర్ అలీ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూఖ్ షుబ్లీ సేవలు అభినందనీయమని జిల్లా పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ముతహర్ అలీలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో జరిగిన ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకల్లో ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. ఉర్దూ పాఠశాలలు, కళాశాలలకు రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు ఛైర్మన్ కృషి చేస్తున్నట్టు వివరించారు.

నెట్‌బాల్ పోటీల్లో రాణించిన క్రీడాకారిణి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సయ్యద్ రెహానా భాను రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చూపిందని ప్రిన్సిపల్ ఎస్.పద్మజ తెలిపారు. ఈ నెల 27, 28వ తేదీల్లో తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రెహానా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రథమ స్థానం సాధించడానికి దోహదపడిందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర జట్టులో స్థానం లభించిందని వివరించారు. రెహానాను మంగళవారం కళాశాలలో అభినందించారు.

ఉత్సాహంగా 2కే వాక్థాన్ ర్యాలీ

మాట్లాడుతున్న సీపీ ఎస్.వి.రాజశేఖరబాబు, చిత్రంలో ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం తదితరులు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా 'మద్యం వద్దు - వేగం వద్దు - ప్రాణం ముద్దు' అనే నినాదంతో మంగళవారం స్థానిక ఐజీఎంసీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు ట్రాఫిక్ పోలీసులు, కంపానియన్‌షిప్ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన 2కే వాక్థాన్ ర్యాలీని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంలో పోలీసులు అకుంఠిత దీక్షతో పని చేశారని అభినందించారు. రోడ్డు ప్రమాదాలను బాగా తగ్గించగలిగామని, హెల్మెట్‌పై అవగాహన కల్పించడం వల్ల ద్విచక్ర వాహన చోదకులు చిన్న ప్రమాదాలతో బయటపడ్డారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు ఇంకా తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, ట్రాఫిక్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, కంపానియన్‌షిప్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనం.. సర్వ పాపహరణం

మేలిమి వర్ణంలో వెలుగొందుతున్న శ్రీవారు

కొత్తగుళ్లలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ దంపతులు

చిట్టినగర్, విద్యాధరపురం, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వేంకటేశ్వరస్వామి వారి(చిట్టి తిరుపతి) దేవస్థానంలో కొలువుదీరిన శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు దీరారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు రత్నమాచార్యులు స్వామివారిని పుష్పాలంకరణ, వజ్రకవచంతో అలంకరించారు. విశేష పూజలు అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయ కమిటీ కార్యదర్శి హనుమంతరావు, కోశాధికారి పిల్లి శ్రీనివాసరావు, సభ్యుల ఆధ్వర్యంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. పులిహోర, చక్రపొంగలి ప్రసాదం భక్తులకు వితరణ చేశారు. ఇబ్బందులు కలగకుండా కొత్తపేట సీఐ చిన కొండలరావు పర్యవేక్షణలో ఎస్సైలు హరిప్రసాద్, కరుణ, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

★ భవానీపురంలోని పలు ఆలయాల్లో.. ★ పాతబస్తీలోని ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. కొత్తగుళ్లలో వేంకటేశ్వర స్వామిని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులతో విద్యాధరపురం పురవీధుల్లో నగరోత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బారులుదీరిన భక్తులు


కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఊంజల్ సేవ నిర్వహిస్తున్న రుత్వికులు

లక్ష్యాన్ని దాటేసిన ధాన్యం కొనుగోళ్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం 1,50,000 మెట్రిక్ టన్నులుగా ఉండగా.. ఇప్పటి వరకు ఆ లక్ష్యాన్ని దాటి 1,52,073.320 మెట్రిక్ టన్నుల మేర కొనుగోళ్లు చేశారు. మంగళవారం ఒక్క రోజే 2,489.400 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. తాజాగా మరో 25,000 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేలా లక్ష్యాన్ని పెంచారు. ప్రస్తుత ఖరీఫ్ సేకరణ లక్ష్యం 1.75 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. గత (2024-25) ఖరీఫ్‌లో 1,10,738.800 మెట్రిక్ టన్నులు సేకరించారు. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత సీజను (2025-26)లో సేకరణ బాగా పెరిగింది. రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకోవచ్చని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీశ్ సూచించారు. ధాన్యం రాశుల దృష్ట్యా ఉంచుకుని, అవసరాన్ని బట్టి కొనుగోళ్ల లక్ష్యాన్ని ఇంకా పెంచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు 21,002 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయగా, రూ.359.97 కోట్లను 24 గంటల్లోగా వారి ఖాతాల్లో జమచేసినట్లు వెల్లడించారు.

✦ ప్రస్తుత ఖరీఫ్ సీజనుకు సంబంధించి జిల్లాలో అక్టోబరు 17న ధాన్యం కొనుగోళ్లను ఆరంభించారు. జేసీ ఎస్.ఇలక్కియా నేతృత్వంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 148 రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 147 కేంద్రాల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయి. సరిపడా గోనె సంచులు, రవాణా వాహనాలను అందుబాటులో ఉంచారు.

స్పందిస్తే.. ఆదాయం మెండు

దుర్గగుడిలో దూరంగా ఆర్జిత సేవల కౌంటర్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఎగ్జిట్ మార్గంలో చీరల సేకరణ కౌంటర్

దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు అమ్మవారికి విరాళాలు, ఆర్జిత సేవలు చేయించుకోవాలని భావిస్తారు. ఆర్జిత సేవల కౌంటరు దర్శనం క్యూలైన్ల ప్రారంభం, లేదా దర్శనం చేసుకున్న తర్వాత అందరికి కనిపించే విధంగా ఉండాలి. అయితే దుర్గగుడిలో ఆర్జిత సేవా కౌంటరును ఎవరికి కనిపించని ప్రాంతంలో ఏర్పాటు చేశారు. గతంలో ఈ కౌంటరులో రోజుకు రూ.4 లక్షల ఆదాయం పూజలు, ఆర్జిత సేవల ద్వారా లభించేది. ప్రస్తుతం ఆదాయం ఇక్కడ రూ.2 లక్షలు కూడా రాని పరిస్థితి. దర్శనం చేసుకున్న భక్తులు తాము ఇచ్చిన చీరలు గుత్తేదారుకు అప్పగించేందుకు ఏర్పాటు చేసే కౌంటరును గతంలో ఆర్జిత సేవా కౌంటరు స్థానంలో ఏర్పాటు చేశారు. దీంతో ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఆర్జిత సేవా కౌంటరును దర్శనం చేసుకున్న భక్తులు చూడకుండానే వెళ్తున్నారు. దీంతో కౌంటరు ఏర్పాటు చేసిన ప్రయోజనం కలగడం లేదని దేవస్థానం ఉద్యోగులు చెబుతున్నారు.

★ దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు ఆర్జిత సేవా కౌంటరును దూరంగా ఏర్పాటు చేయడంపై ఈవో శీనానాయక్‌ను సంప్రదించగా దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు దుర్గగుడిలో ఆన్‌లైన్ సేవలను పెంచేందుకు చర్యలను తీసుకుంటున్నామన్నారు. భక్తులు నగదు రహిత లావాదేవీలు చేసేందుకు వీలుగా ఆన్‌లైన్ వ్యవస్థను సిద్ధం చేశామన్నారు. దర్శనం చేసుకున్న భక్తులు ఎటువంటి తోపులాటలకు తావు లేకుండా ఉండేందుకు ఆలయ ప్రాంగణలోని చీరల కౌంటరును ఆర్జిత సేవా కౌంటరు స్థానంలో ఏర్పాటు చేశామన్నారు.

ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే విజయాలు

చైతన్యను సత్కరిస్తున్న చంద్రశేఖరరావు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే అద్భుతమైన విజయాలను సొంతం చేసుకోవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు దీపక్ శరత్ చైతన్య సూచించారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌కు అవసరమైన నియామక అర్హతలు అనే అంశంపై సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం అకడమిక్ విజ్ఞానంతో పరిమితం కాకుండా భావవ్యక్తీకరణ, నైపుణ్యాలకు పదును పెట్టాలని సూచించారు. ఉద్యోగ ఇంటర్వ్యూల్లో విజయం సాధించాలంటే రెజ్యూమ్ ప్రజెంటేషన్ తదితర వంటి అంశాలపై వివరించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, ఎంబీఏ విభాగాధిపతి చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో నిర్వహించి ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. రాణిగారితోట, కృష్ణలంక, స్క్రూబ్రిడ్జి, సీతమ్మవారిపాదాలు, పద్మావతి ఘాట్ ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ప్రజారోగ్య విభాగం అధికారులకు సూచనలు చేస్తూ... నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాలని తెలిపారు. పద్మావతి ఘాట్‌ను మరింత పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలపై అధికారులు అలక్ష్యం చూపొద్దని ఆదేశించారు. అన్న క్యాంటీన్లను పరిశీలించారు. సహాయవైద్య అధికారి గోపాలకృష్ణ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.16.35 లక్షలతో తాగునీటి పైపులైన్ల మార్పిడి

పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు, స్థానికులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తగా తాగునీటి పైపులైన్ల మార్పిడికి సుమారు రూ. 16.35 లక్షలు వెచ్చించినట్లు 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు తెలిపారు. దాసాంజనేయ స్వామివీధి, అప్పలస్వామి వీధిలో 35 ఏళ్ల నాటి పైపులైన్ల స్థానంలో కొత్తవి వేయాలని కౌన్సిల్ దృష్టికి తెచ్చామని, వీఎంసీ కమిషనర్‌కు ప్రజలు కూడా ఫిర్యాదులు చేశారని వివరించారు. స్పందించిన కమిషనర్ ధ్యానచంద్ర సాధారణ బడ్జెట్ నుంచి నిధులు మంజూరు చేయడంతో మంగళవారం పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అబ్దుల్ ఖాదర్‌వీధి, టెక్రాప్రిళ్లై స్వామివీధి, మేకలవారివీధి, జమాల్‌వీధి తదితర ప్రాంతాల్లో కూడా పైపులైన్ల మార్పిడి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏఈ రాజేష్, సచివాలయం సిబ్బంది అశోక్, అలీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని శ్రీనగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కల్యాణ మండపంలో పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చేతుల మీదుగా శ్రీగౌతమ్ విద్యాసంస్థలకు చెందిన కాలమానిని ఆవిష్కరించినట్లు ఆ సంస్థల డైరెక్టర్ ఎన్.సూర్యారావు మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు, బీసీ ఇంటర్నేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి.రావు, హనుమంతరావు, పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులు నిబంధనలు పాటించాలి

భవానీపురం, న్యూస్‌టుడే: వాహనచోదకులు నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని ట్రాఫిక్ విభాగం భవానీపురం సెక్టార్ సీఐ సురేష్ పేర్కొన్నారు. స్థానిక జాతీయ రహదారి వెంట వాహన చోదకులకు చేరువ వాహనం ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ.. వాహనాన్ని నడిపే డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన ఉండాలని సూచించారు. వాహనానికి సంబంధించిన రికార్డులు ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా వాహనాన్ని నడపాలని సూచించారు. వాహనాలను అజాగ్రత్తగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. శిరస్త్రాణం ధరించకుండా వెళ్తున్న వారికి రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను చేరువ వాహనంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్సై గణేష్ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

గాలిపటాలు ఎగురవేయడం నిషేధం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: రైల్వే ట్రాక్షన్ లైన్ల దగ్గర గాలిపటాలు ఎగురవేయడం నిషేధమని విజయవాడ రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాక్‌లు, రైల్వే యార్డుల వద్ద గాలిపటాలు ఎగుర వేయడం వల్ల గతంలో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని.. ఓవర్ హెడ్ ట్రాక్షన్ లైన్లకు తగిలితే ప్రాణాపాయం సంభవిస్తుందని చెప్పారు. ముఖ్యంగా రైల్వే పరిసరాల్లో చైనా గాలిపటాల దారాలు ఉపయోగించడం ప్రమాదకరమన్నారు. ఓవర్ హెడ్ ట్రాక్షన్ లైన్లు అధిక విద్యుత్తు వోల్టేజీ కలిగి ఉంటాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంక్రాంతి పండగను బాధ్యతాయుతంగా చేసుకోవాలని రైల్వే అధికారులకు సహకరించాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం

సమావేశంలో కమిటీ నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: హిందు మహిళలంతా కలిసికట్టుగా ఒక తాటిపైకి వచ్చి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళనం మహిళా కమిటీ అధ్యక్షులు కోడూరి సుందరి పిలుపునిచ్చారు. రాజీవ్‌శర్మనగర్‌లోని ధారావతి ఫౌండేషన్ కార్యాలయంలో వచ్చే నెల 4న పాల ఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్లో మంగళవారం హిందూ సమ్మేళనం నిర్వహణకు కార్యాచరణ రూపొందించేందుకు హిందూ మహిళలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఇంటింటికి వెళ్లి హిందూ మాతృమూర్తులకు కరపత్రం అందించి సమ్మేళనానికి ఆహ్వానించాలని సూచించారు. సమావేశంలో బెవర లక్ష్మీకుమారి, ఊటుకూరి విజయలక్ష్మి, పిట్ట లక్ష్మి, బెవర శ్రీనివాసరావు, తెలుగుంట్ల సుధాకర్, దుర్గగుడి పాలకమండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

★ **శంబాల, అఖండ-2:** జీ-3 (రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్ (పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి (భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్ (కానూరు). ★ **ఛాంపియన్, ఈషా:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ★ **వృషభ, దండోర:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ★ **బ్యాడ్ గర్ల్స్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). ★ **పతంగ్:** పీవీపీ మాల్(బందరు రోడ్డు). ★ **అఖండ-2:** అలంకార్, శైలజ. ★ **శంబాల:** జయరామ్. - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

పారిశుద్ధ్య సిబ్బందిని గౌరవించడం బాధ్యత

సిబ్బందికి చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటరు రహంతున్నీసా, నాయకులు హయత్ షరీఫ్, మధు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఆరోగ్యాన్ని పణంగా పెట్టి విధులు నిర్వర్తించే పారిశుద్ధ్య సిబ్బందిని గౌరవించడం సామాజిక బాధ్యతగా భావించాలని 38వ డివిజన్ కార్పొరేటరు రహంతున్నీసా తెలిపారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ స్థానిక నాయకులు హయత్ షరీఫ్ మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా రహంతున్నీసా మాట్లాడుతూ.. కొవిడ్ వంటి ప్రమాదకర పరిస్థితుల్లో కూడా ధైర్యంగా సేవలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో పాతశివాలయం ట్రస్టుబోర్డు ఛైర్మన్ బొమ్మా మధు, స్థానిక నాయకులు పొదిలి చంటి, కెనడి పాల్గొన్నారు.

తల్లి, కుమారుల అదృశ్యం

భవానీపురం, న్యూస్‌టుడే: తల్లి, కుమారుల అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ రాష్ట్రం నల్లగొండలో భర్త రాముతో కలిసి భార్య చెరుకుపల్లి నాగలక్ష్మి నివాసం ఉంటున్నారు. వారికి మణిదీపక్(4), ప్రణయ్(2) సంతానం ఉన్నారు. ఈనెల 29న జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని పుట్టింటికి వచ్చేందుకు నాగలక్ష్మి బస్సు ఎక్కారు. ఈ విషయాన్ని రాము.. ఆమె తండ్రికి చెప్పడంతో ఆమె కోసం బస్టాండ్‌కు వెళ్తే కనిపించలేదు. కండక్టర్‌ను సంప్రదించగా.. ఆమె గొల్లపూడి వద్ద దిగినట్లు చెప్పాడు. దీంతో భవానీపురం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోండి

విజయవాడ సిటీ: మొగల్రాజపురంలోని ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) భవన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత ఫిజియోథెరపీ కేంద్రాన్ని అధ్యక్షుడు గారపాటి సతీష్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్లుగా ఉచిత జనరల్, నేత్ర వైద్య సేవలను ప్రజలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. అదే తరహాలో ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.9-333, పెంట్యాల ప్లాజా, బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన, గీతా మందిరం ఎదురుగా, అద్దంకి, ప్రకాశం జిల్లా - 523201.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II చెన్నై వారి ది. 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్‌గా మార్చబడినది. ఆ తర్వాత (ది. 30.11.2022 నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకోవడానికి ఆమోదం పొందినది, కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి రిజిస్టర్ చేయబడింది. రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **29 డిసెంబర్ 2025**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. పామిడి మౌనిక, భర్త: రామకృష్ణ, డి.నెం: 12-1705, అంకమ్మ చెట్టు దగ్గర, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **2. పామిడి రామకృష్ణ,** తండ్రి: లింగేశ్వరరావు, డి.నెం: 12-1705, అంకమ్మ చెట్టు దగ్గర, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **3. షేక్ జాన్ బాషా,** తండ్రి: మస్తాన్, డి.నెం: 35-355/1, 25వ వార్డు, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **4. పిల్లి రత్నకుమారి,** తండ్రి: లింగేశ్వరరావు, డి. నెం: 1-3-136, విద్యాధరపురం, బి.ఆర్. అంబేద్కర్ రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా-520003. **5. పామిడి రోహిణి,** భర్త: వెంకటయ్య, డి.నెం: 12-1705, అంకమ్మ చెట్టు దగ్గర, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **6. మద్దం రామారావు,** తండ్రి: అప్పయ్య, డి.నెం: 1-181, త్రిపురాపురం, నెకరికల్లు, గుంటూరు జిల్లా-522615.	ఋణ ఖాతా నెం. **ADDAKTF1707280008** ద్వారా రూ. **33,16,019/-** (అక్షరాలా ముప్పై మూడు లక్షల పదహారు వేల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: **29-09-2025**

ఆస్తి వివరములు
ప్రకాశం జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం: 12, పసుమర్రు గ్రామ ఖాతాల ప్రకారం, సర్వే డి.నెం: 753/ఎఫ్1, మున్సిపల్ డి.నెం: 12-1593 సమీపాన, స్థలం కొలతలు తూర్పు - పడమర: 74.5 అడుగులు, ఉత్తరం - దక్షిణం: 50 అడుగులు, మొత్తం విస్తీర్ణం: 413 చదరపు గజములు లేదా 345.268 చదరపు మీటర్లు. **హద్దులు: తూర్పు:** సన్యాసి ఆంజనేయులు మరియు ఇతరుల స్థలం, **పడమర:** రోడ్డు , **ఉత్తరం:** విక్రయదారులు పామిడి రోహిణి మరియు ఇతరులు ఉంచుకున్న స్థలం, **దక్షిణం:** కాలువ. ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం: 4200/2017 ప్రకారం మద్దం రామారావు, తండ్రి: అప్పయ్య గారి పేరున నమోదై ఉంది.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేదీ: 29-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం: మార్కాపూర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విజయవాడ మధ్య

క్విజ్ పోటీ.. ప్రతిభ చాటి..

జంధ్యాల దక్షిణామూర్తి పాఠశాలలో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తున్న మనోహరం, సుమలత

కృష్ణవేణి హైస్కూల్‌లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందిస్తున్న సాంబశివరావు, అనసూయ దేవి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ వాంబే కాలనీలోని జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.సిరాజ్ వెంకట శివ (9వ తరగతి), జె.జీవిత(9వ తరగతి), ఎం. ఉదయ్ కుమార్ (7వ తరగతి) తొలి మూడు స్థానాల్లో గెలుపొందారు. విజేతలకు ప్రిన్సిపల్ డి.మనోహరం, ఉపాధ్యాయురాలు సుమలత ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

★ అజిత్‌సింగ్‌నగర్ పీ అండ్ టీ కాలనీలోని కృష్ణవేణి హైస్కూల్‌లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్‌పై నిర్వహించిన క్విజ్ పోటీలో బాలబాలికలు చురుకుగా పాల్గొని సత్తా చాటారు. విద్యార్థులు కె.మాధవి లక్ష్మీ గాయత్రి నాగ సాయి(9వ తరగతి), ఎం. దేవి లక్ష్మి(7వ తరగతి), ఎస్.ప్రీతి(7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ టి.సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు టి.అనసూయదేవి విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

సంక్షేమం.. అభివృద్ధిలో చారిత్రక విజయాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి బాట పట్టిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2025 సంవత్సరంలో కీలక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. సూపర్-6 పథకాలతో ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరిందని చెప్పారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం-2, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు భరోసాగా నిలిచాయన్నారు. దివ్యాంగులు, రైతులు, మహిళలు, కార్మికులు, మత్స్యకారులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లకు విస్తృతంగా ఆర్థిక సాయం అందించామని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం రికార్డు స్థాయికి చేరిందన్నారు. సీఐఐ సమ్మిట్, ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. అమరావతి, విశాఖ, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్ల అభివృద్ధి, రహదారులు, పరిశ్రమలు, ఐటీ హబ్‌లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ డబుల్ డిజిట్‌కు చేరిందన్నారు. కేంద్రంతో సమన్వయం, ప్రధానమంత్రి మోదీ సహకారంతో దాదాపు 90 కేంద్ర పథకాలు పునరుద్ధరణ సాధ్యమైందన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, నీటి వనరులు, విద్యుత్తు, శాంతిభద్రతల రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని వివరించారు. 2026 సంవత్సరంలో ఇదే వేగంతో అభివృద్ధి కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి

దుప్పట్లు పంపిణీ చేస్తున్న గుప్తా

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే : సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి లభిస్తుందని వేముల చారిటీస్ ఛైర్మన్ వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక శృంగేరి శారదా పాదుకా క్షేత్రంలో జయహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పూనూరు గౌతమ్‌రెడ్డి అన్నారు. కార్పొరేటర్ శర్వాణీమూర్తి, లయన్స్ మాజీ గవర్నర్ గోపీనాథ్, వెంకటరెడ్డి, దాతలు మార్కండేయులు, వెంకటేశ్వరరావు, దివాకర్ పాల్గొన్నారు.

జంతు ప్రేమికుల సహకారం అవసరం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో వీధి కుక్కల కోసం ఏర్పాటు చేసిన ఆహార కేంద్రాల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జంతు ప్రేమికులు సహకారం అందించాలని నగర పాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కె.అర్జునరావు అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం వారితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కలకు ఆహారం అందించేందుకు నగరంలో 288 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాటి నిర్వహణకు ఆసక్తి చూపే వారిని గుర్తించి ప్రస్తుతం మ్యాపింగ్ చేస్తున్నారు దున... మిగిలిన వారు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఆహార కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని, అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తామని వెల్లడించారు. అధికారులు గోపాలనాయక్, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కూడళ్లు కళావిహీనం!

విజయవాడ నగరపాలక సంస్థ, మధురానగర్

పని చేయని ఫౌంటెయిన్లు

నగర పాలక సంస్థ అధికారుల వైఫల్యం కారణంగా వివిధ ప్రాంతాల్లోని ఫౌంటెయిన్లు పాడైపోయి కళావిహీనంగా మారాయి. వాటి నిర్వహణకు రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేదు. కొన్ని ప్రాంతాల్లో నీరు, తుంపర్లు వెదజల్లే యంత్రాలు మాయం కాగా, కొన్నిచోట్ల పనికిరాకుండా పోయాయి. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అవి నగరానికి శోభను తీసుకురాలేకపోతున్నాయి. ఎత్తుకెళ్లిన పరికరాల స్థానంలో అధికారులు కొత్తవి ఏర్పాటు చేయలేదు. పార్కుల్లో రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసినవీ కనుమరుగయ్యాయి.

పరికరాలు చోరీ చేయడంతో నిరుపయోగంగా..

కొన్నిచోట్ల పరిస్థితి ఇదీ..

★ పాత బస్‌స్టాండ్ వై జంక్షన్ వద్ద వర్షపు నీటి డ్రెయిన్ల పనుల శంకుస్థాపన సమయం(2016)లో రూ.8 లక్షల వ్యయంతో అందమైన ఫౌంటెయిన్ నిర్మించారు. అందులో ప్రత్యేక సామగ్రి అమర్చి అందంగా నీటి తుంపర్లు వెదజల్లేలా, సాయంత్రం విద్యుత్తు కాంతులతో మరింత సుందరంగా కనిపించేలా తీర్చిదిద్దారు. అందులోని సామగ్రి గుర్తుతెలియని వ్యక్తులు తాజాగా ఎత్తుకెళ్లిపోయారు. అధికారులు పట్టించుకోకపోవడంతో అది కళావిహీనంగా మారింది.

★ కంట్రోల్ రూం వద్ద పైవంతెనకు ఇరువైపులా స్థలాన్ని 2010లో పార్కుగా అభివృద్ధి చేశారు. తరువాత రూ.50 లక్షల వ్యయంతో అవతార్ పార్కుగా తీర్చిదిద్దారు. మరింత అందం కోసం రాతి కుండీలతో ఫౌంటెయిన్లు అమర్చారు. 2021లో రూ.30 లక్షల వ్యయంతో వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేసి పేరు మార్చారు. ఆ సమయంలో పార్కులోని ఫౌంటెయిన్ రాతి కుండీలను తరలించేశారు. ఫలితంగా రూ.లక్షలు నిరుపయోగం కాగా, ఆ ప్రాంతం అధ్వానంగా తయారైంది.

★ ఇందిరాగాంధీ మున్సిపల్ క్రీడా ప్రాంగణం వద్ద ఫుడ్ కోర్టును 2021-22 మధ్య కాలంలో ఈట్‌స్ట్రీట్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.1.45 కోట్లు ఖర్చు చేశారు. ఆ సమయంలో రూ.20 లక్షల వ్యయంతో నూతన పరికరాలతో ఫౌంటెయిన్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిర్వహణ లోపంతో అది ఒక రోజు పని చేస్తే, మరో రోజు మొరాయిస్తోంది.

★ అంబేడ్కర్ పార్కులో రూ.25 లక్షల వ్యయంతో మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేశారు. 2019లో రహదారి విస్తరణలో భాగంగా పార్కు, ప్రహరీ, ఫౌంటెయిన్ ధ్వంసం అయ్యాయి. రూ.3 కోట్ల వ్యయంతో 2023లో పునరుద్ధరించినా.. తరువాత గాలికి వదిలేశారు. నగరంలోని మరిన్ని ప్రాంతాల్లోనూ ఇటువంటి పరిస్థితే నెలకొంది. అధికారులు, పాలకులు స్పందించి ఫౌంటెయిన్లను సక్రమంగా నిర్వహించి నగరానికి అందాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ఉత్సాహంగా 2కే వాక్తాన్ ర్యాలీ

ప్రసంగిస్తున్న సీపీ రాజశేఖరబాబు, చిత్రంలో ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా 'మద్యం వద్దు - వేగం వద్దు - ప్రాణం ముద్దు' అనే నినాదంతో మంగళవారం స్థానిక ఐజీఎంసీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు ట్రాఫిక్ పోలీసులు, కంపానియన్‌షిప్ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన 2కే వాక్తాన్ ర్యాలీని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో పోలీసులు అకుంఠిత దీక్షతో పని చేశారని అభినందించారు. రోడ్డు ప్రమాదాలను బాగా తగ్గించగలిగామని, హెల్మెట్‌పై అవగాహన కల్పించడం వల్ల ద్విచక్ర వాహన చోదకులు చిన్న ప్రమాదాలతో బయటపడ్డారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు ఇంకా తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, ట్రాఫిక్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, కంపానియన్‌షిప్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని దాటేసిన ధాన్యం కొనుగోళ్లు

మరో 25,000 మెట్రిక్ టన్నులకు పెంపు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం 1,50,000 మెట్రిక్ టన్నులుగా ఉండగా.. ఇప్పటి వరకు ఆ లక్ష్యాన్ని దాటి 1,52,073.320 మెట్రిక్ టన్నుల మేర కొనుగోళ్లు చేశారు. మంగళవారం ఒక్క రోజే 2,489.400 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. తాజాగా మరో 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా లక్ష్యాన్ని పెంచారు. ప్రస్తుత ఖరీఫ్ సేకరణ లక్ష్యం 1.75 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. గత (2024-25) ఖరీఫ్‌లో 1,10,738.800 మెట్రిక్ టన్నులు సేకరించారు. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత సీజను (2025-26)లో సేకరణ బాగా పెరిగింది. రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకోవచ్చని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీశ్ సూచించారు. ధాన్యం రాకను దృష్టిలో ఉంచుకుని, అవసరాన్ని బట్టి కొనుగోళ్ల లక్ష్యాన్ని ఇంకా పెంచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు 21,002 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయగా, రూ.359.97 కోట్లను 24 గంటల్లోగా వారి ఖాతాల్లో జమచేసినట్టు వెల్లడించారు.

❖ ప్రస్తుత ఖరీఫ్ సీజనుకు సంబంధించి జిల్లాలో అక్టోబరు 17న ధాన్యం కొనుగోళ్లను ఆరంభించారు. జేసీ ఎస్.ఇలక్కియా నేతృత్వంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 148 రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 147 కేంద్రాల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయి. సరిపడా గోనె సంచులు, రవాణా వాహనాలను అందుబాటులో ఉంచారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

పాయకాపురం, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ అయ్యప్పస్వామి వీధిలో రోడ్డుపై చెత్త పడవేస్తున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన వార్తకు పారిశుద్ధ్య అధికారులు స్పందించారు. కార్మికులతో చెత్త తరలించారు.

? కొత్త రాజరాజేశ్వరీపేట ప్రభుత్వ గృహాల వద్ద రాత్రివేళలో ఆకతాయిలు కూర్చుని గంజాయి తాగుతున్నారు. **– రాధాకుమారి, స్థానికురాలు**

✔ అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకుంటాం. **– రమ్య, ఎస్సై, అజిత్‌సింగ్‌నగర్**

? ఇంద్రానాయక్ నగర్ రెండో వీధిలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. **– శ్రీనివాసరావు, స్థానికుడు**

✔ : సిబ్బంది తరచూ వచ్చి చెత్త సేకరించేలా చూస్తాం. **– బాబూ శ్రీనివాసన్, ఏఎంవోహెచ్, సర్కిల్–2 – న్యూస్‌టుడే, పాయకాపురం**

గ్రంథాలయం సందర్శన

గవర్నర్‌పేట: మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయాన్ని బెంగళూరుకు చెందిన శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి చల్లపల్లి లక్ష్మీ కిరణ్మయి మంగళవారం సందర్శించారు. ఈ ఫౌండేషన్ తరఫున గతంలో రెండు కంప్యూటర్లు, టి.వి., చరవాణి అందజేశారు. వాటిని ఏ విధంగా వినియోగిస్తున్నారో తెలుసుకునేందుకు మంగళవారం ఇక్కడికి విచ్చేశారు. కంప్యూటర్లు వినియోగించుకుంటున్న పోటీ పరీక్షల అభ్యర్థులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. స్టడీ మెటీరియల్‌ను సైతం అందుబాటులో ఉంచామని ఆమె చెప్పారు. ఫౌండేషన్ మేనేజర్ స్వాతి, ఐ.రాజారావు, గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

భీమేశ్వర్‌ను సన్మానిస్తున్న చక్రరావు, తారకప్రసాద్, ఠాగూర్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : వరల్డ్ ఫెడరేషన్ సొసైటీస్ ఆఫ్ అనస్తీషియాలోజిస్ట్స్ సభ్యుడిగా నగరానికి చెందిన డాక్టర్ ఎం.వి.భీమేశ్వర్ నియమితులయ్యారు. గతంలో ఆయన ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలోజిస్ట్స్ జాతీయ అధ్యక్షుడు, కార్యదర్శిగా సేవలు అందించారు. మంగళవారం ఆయన్ని పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ సత్కరించారు. కార్యక్రమంలో ఇండియన్ రెసిస్టేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ ఛైర్మన్ డాక్టర్ చక్రరావు, ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలోజిస్ట్స్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ కె.ఆర్.ఎన్.ఠాగూర్, డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : ముత్యాలంపాడు సాయిబాబా మందిరం తరఫున నిర్వహిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మందిర కమిటీ గౌరవాధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఏకేటీపీఎం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ఉమర్‌అలీ, కమిటీ సభ్యులు లక్ష్మణరావు, ఎం.సత్యశ్రీహరి పాల్గొన్నారు.

'హామీల అమలేది?'

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మంగళవారం ఆయన ఆంధ్రప్రభ కాలనీలోని కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పథకాలు అందరికీ వర్తింపజేయాలని కోరారు.

మధురానగర్ కల్యాణ రామాలయంలో పూజలు

కస్తూరిబాయిపేటలో..

విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు

గాంధీనగర్ : నగర సంకీర్తన

ముక్కోటి.. తరించిన భక్తకోటి

అంజన్న దేవాలయంలో భక్తుల రద్దీ

మాచవరంలో గోదారంగనాథులు

విజయాద్రి వేంకటేశ్వరస్వామి

పాయకాపురం : పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బొండా

కార్మికపురం అన్నదాన సమాజం రోడ్డులో..

మధురానగర్, న్యూస్‌టుడే : ముక్కోటి ఏకాదశి సందర్భంగా నగరంలోని రామాలయాలు, వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. బీసెంట్‌రోడ్డు రామాలయం, కారల్‌మార్క్స్‌రోడ్డు రామమందిరం, మధురానగర్‌లోని కల్యాణ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధురానగర్‌లోని కల్యాణ రామాలయంలో మంగళవారం రాత్రి విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు.

అజిత్‌సింగ్‌నగర్ : అజిత్‌సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరి పేటలోని ఆలయాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు తమ్మిశెట్టి కాశికా వరప్రసాద్ పాల్గొన్నారు.

సత్యనారాయణపురం(గాంధీనగర్): ముత్యాలంపాడులోని సాయిబాబా ఆలయంలో విష్ణుసహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామి వారిని ఊరేగించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. ❖ ముత్యాలంపాడులోని శ్రీకోదండ రామాలయంలో కమిటీ అధ్యక్షుడు డి.వి.ఎస్.రాజు పర్యవేక్షణలో స్వామి వారికి లక్ష తులసీదళాలతో అర్చనలు చేశారు. ❖ అయోధ్యనగర్‌లోని శివకామేశ్వరి ఆలయంలో పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమసుందర్ పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు.

పాయకాపురం: వాంబేకాలనీ హెచ్ బ్లాక్ వద్ద వెంకటేశ్వరస్వామికి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు.

పొంగుతున్న మురుగు

సూర్యారావుపేట గోపరాజు రామచంద్రరావు వీధిలో భూగర్భ డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. శైవ దేవాలయం ఎదురుగా మ్యాన్‌హోల్ నుంచి బయటకు వస్తోంది. గత వారం రోజులుగా పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సూర్యారావుపేట**

భక్తులకు కాలమానినులు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సుధాస్వామి, అయ్యప్ప స్వాములు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : లెనిన్ కూడలిలోని శిర్డీ నాగసాయిబాబా, నాగ మానసాదేవి మందిరంలో మంగళవారం శిర్డీ సంస్థాన్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఆలయ వ్యవస్థాపకుడు సుధా స్వామి నేతృత్వంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. నూతన సంవత్సరం రోజున భక్తులకు క్యాలెండర్లు అందిస్తామని ఆయన తెలిపారు. వెన్నా రామాంజనేయులు, రమాదేవి, కనకమేడల భరత్‌భూషణ్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీల్లో పసిడి పతకం

విజయవాడ క్రీడలు: ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని రెహానా భాను రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలో పసిడి పతకం కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ పద్మజ తెలిపారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో రెహానాభాను జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రథమ స్థానం సాధించడానికి దోహదపడిందని పేర్కొన్నారు.

రోడ్డుపై నిలిపిన ఆటో మాయం

పాయకాపురం: సినిమాకెళ్లి వచ్చి చూడగా, పార్కు చేసిన ప్యాసింజర్ ఆటో మాయమైన ఘటన నున్న పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పాయకాపురం ప్రాంతానికి చెందిన శ్రావణ్ కుమార్ ఆటో నడుపుతుంటారు. ఈ నెల 20న రవీంద్ర సినిమా థియేటర్‌లో సినిమా చూసేందుకు కుటుంబ సమేతంగా వెళ్లారు. సినిమా హాల్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై ఆటోను నిలిపారు. సినిమా అయ్యాక బయటకు వచ్చి చూడగా.. అది కనిపించ లేదు. అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేశారు.

ఇంట్లో బంగారం.. నగదు చోరీ

పాయకాపురం: తాళం వేసి ఉన్న ఇంటికి దొంగలు కన్నం వేసిన ఘటన వాంబే కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వాంబే కాలనీకి చెందిన బాల స్వామి కూలి పనులు చేస్తుంటారు. ఈ నెల 17న కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచలం వెళ్లి 21న తిరిగి వచ్చారు. ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించారు. రూ.23వేల నగదు, రెండు గ్రాముల బంగారం ఎవరో దొంగిలించారని పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు.

బావపై.. బావమరిది దాడి

పాయకాపురం: భార్యని కాపురానికి రమ్మని పిలవడానికి వెళ్లిన భర్తపై బావమరిది దాడి చేశాడు. నున్న పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పోల ప్రసాద్‌కు అదే ప్రాంతానికి చెందిన పుష్పకు 15 ఏళ్ల కిందట వివాహమైంది. భర్త తాపీ పని చేస్తుంటారు. 20 రోజుల కిందట భార్య అతనిపై గొడవ పడి పుట్టింటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో మంగళవారం భార్య కోసం వెళ్లిన ప్రసాద్‌పై బావమరిది దాడి చేశాడు. బాధితుడు నున్న పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు వృద్ధుల మృతి

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే : సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.. సత్యనారాయణపురంలోని జి.ఎస్.రాజు రోడ్డులో తళ్లం అలివేలు మంగతాయారు(78), రామ్మోహనరావు దంపతులు నివసిస్తున్నారు. సమీపంలోని మరో వీధిలో వారి కుమారుడు శ్రీనివాసరావు ఉంటున్నారు. ఈ నెల 24వ తేదీ ఉదయం 5 గంటల సమయంలో మంగతాయారు ఇంటి సమీపంలో నివసించే వారు.. శ్రీనివాసరావుకు ఫోన్ చేశారు. ఇంట్లో నుంచి కాలిన వాసన వస్తోందని తెలిపారు. ఆయన వెంటనే వెళ్లి చూడగా.. అప్పటికే తల్లి అలివేలు మంగతాయారు మంటలు అంటుకొని తీవ్ర గాయాలతో ఉన్నారు. దోమల నివారణకు వాడే చక్రాలను మంచం కింద పెట్టారు. దాని ద్వారా వేలాడుతున్న నవారుకు నిప్పు అంటుకుంది. మంటలు చెలరేగి వృద్ధురాలికి అంటుకున్నాయి. నగరంలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 29న మృతి చెందారు. కుమారుడు ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దీపారాధన మంటలు అంటుకొని..

ఇంటి ఆవరణలో పూజ చేస్తుండగా దీపారాధన అంటుకొని మరో వృద్ధురాలు మృతిచెందారు. శ్రీకాకుళం జిల్లా గోరింట గ్రామానికి చెందిన చింతాడ సత్యనారాయణ, సరోజిని (67) దంపతులు తిరుపతి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఈ నెల 24వ తేదీన సత్యనారాయణపురంలో నివసించే కుమారుడు శ్రీనివాస్ ఇంటికి వచ్చారు. ఉదయం తులసికోట వద్ద తల్లి సరోజిని దీపం వెలిగించారు. తర్వాత దుస్తులు ఆరేస్తుండగా దీపారాధన.. చీరకు అంటుకొని మంటలు వ్యాపించాయి. క్షణాల వ్యవధిలోనే శరీరం కాలిపోయింది. తండ్రీ కుమారులు వెంటనే ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 30వ తేదీన సరోజిని మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సత్యనారాయణపురం పోలీసులు తెలిపారు.

ప్రకటన

మా క్లయింటు, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, కానూరు సనత్ నగర్, డోర్ నెం: 16-144/1, ఫ్లాట్ నెం 201, M.మదీన రెసిడెన్సీ కాపురస్తులు, షేక్ ఇనయతుల్లా గారి కుమారుడు షేక్ మస్తాన్ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

మా క్లయింటు, విజయవాడ, పటమట, విజయనగర్ కాలనీ, డోర్ నెం: 59A-21/3-6A, కాపురస్తులైన శాయన సాంబశివరావు గారి కుమారుడు వెంకట కుటుంబ నాగభూషణరావు గారి వద్ద నుంచి ఈ దిగువ షెడ్యూలు [illegible]

Ketineni Venkateswara Rao, B.A., B.L.,
Ketineni Bharathi, B.Com., B.L., ADVOCATES
#31-4-29,Flat No: GF 1B, Surya Paradise,
GPR Street, Maruthi Nagar, Vijayawada- 520 004
email: advocateketineni@gmail.com
Cell:98491 41199, 94922 41199

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

its@eenadu.in

ఈనాడు

జేబులోని స్మార్ట్‌ఫోన్, బల్ల మీది డెస్క్‌టాప్, ఒడిలోని ల్యాప్‌టాప్, మణికట్టుకు చుట్టిన స్మార్ట్‌వాచ్, చెవిలో ఇయర్‌బడ్స్.. ఏ పరికరాలైనా కావొచ్చు. అన్నింటిలో ఒదిగిపోయి, సంచలనం సృష్టించిన ఈ ఏటి మేటి పరిజ్ఞానం కృత్రిమ మేధే. ఇవి ఒకరకంగా మన రోజువారీ పనులను పునర్ నిర్వచించాయన్నా అతిశయోక్తి కాదు. మరి ఏఐతో కూడిన ఇలాంటి డిజిటల్ పరికరాల్లో బాగా ఆకట్టుకున్నవేంటో చూద్దామా.

పరికరం టెక్కు

వన్‌ప్లస్ 13ఎస్

ఇదో కంప్యూటర్ ఫోన్. భారీ గ్రాఫిక్స్‌తో కూడిన గేమ్స్, ఒకేసారి పలు పనులకు వీలు కల్పించే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో వన్‌ప్లస్ 13ఎస్ టెక్ ప్రియులను బాగా ఆకట్టుకుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే దాదాపు రోజున్నర వరకూ వచ్చే 5850ఎంఏహెచ్ బ్యాటరీ కాలం మరో ఆకర్షణ. 80డబ్ల్యూ ఛార్జర్‌తో సత్వరం ఛార్జ్ అవుతుంది. ఆక్సిజన్‌ఓఎస్ 15తో కూడిన ఇది కొద్ది థర్డ్ పార్టీ యాప్స్‌తో క్లీన్‌గా కనిపిస్తుంది. షార్ట్ కట్స్‌ను తేలికగా వాడుకోవటానికి తోడ్పడే ప్లస్ కీ, తక్కువ కాంతిలో స్పష్టమైన చిత్రాలు తీసే 2ఎక్స్ టెలిఫోటో కెమెరా యూజర్లకు నచ్చాయి.

గూగుల్ పిక్సెల్ బడ్స్ 2ఏ

ఇవి గూగుల్ పరిచయం చేసిన రెండో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్. ఎక్కువకాలం పనిచేస్తాయి. ఫాస్ట్ పెయిరింగ్, మల్టీపాయింట్ కనెక్టివిటీ, ఆడియో స్విచింగ్, స్పేషియల్ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సెలేషన్ వంటి ఫీచర్లు.. ప్రీమియం లుక్‌తో అదరగొట్టాయి.

ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ అభిమానుల అంచనాలకు తగినట్టుగానే అవతరించింది. పూర్తి కొత్త హార్డ్‌వేర్‌తో పలకరించింది. వినూత్న ఏ19 ప్రొ చిప్ సామర్థ్యం ఆకట్టుకుంది. భారీ గేమ్స్‌ను ఆడినా, 8కే వీడియోలను ఎడిట్ చేసినా అంతరాయమనేదీ లేదు. మూడు 48ఎంపీ లెన్సులతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల స్థాయిలో ఫొటోలు వీడియోలు, తీసుకోవచ్చు. 24 ఎంపీ సెల్ఫీ కెమెరాతో కూడా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన కెమెరా బటన్, రోజంతా వచ్చే బ్యాటరీ మరింతగా ఆకర్షించాయి.

సామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7

ఇది ఫోన్ మాత్రమే కాదు, ట్యాబ్లెట్ అనీ అనుకోవచ్చు. వినూత్న మడత ఫోన్లలో ఓ మైలురాయిగా పేరు తెచ్చుకుంది మరి. పలుచగా, తేలికగా ఉండటమే కాకుండా పెద్ద తెరతో ఆకట్టుకుంది. తెరచినప్పుడు 8 అంగుళాల డైనమిక్ ఎమోలెడ్ 2ఎక్స్ తెర మినీ ల్యాప్‌టాప్‌ను తలపిస్తుంది. ఫ్లెక్స్ మోడ్‌తో తెరను వేర్వేరు పనుల కోసం విభజించుకోవచ్చు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో కూడిన దీని బ్యాటరీ సామర్థ్యం 4400ఎంఏహెచ్. ఒకసారి ఛార్జ్ చేస్తే 12 గంటలకన్నా ఎక్కువసేపు వాడుకోవచ్చు.

ఐకూ 13

గేమర్స్‌ను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇది అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, 16జీబీ ర్యామ్, 50ఎంపీ ట్రిపుల్ కెమెరా, 120డబ్ల్యూ ఛార్జింగ్ సపోర్టు గల 6000ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో ఆకట్టుకుంది.

మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4

వ్యక్తిగత, వృత్తిగత పనులేవైనా తేలికగా చేసుకోవటానికి తోడ్పడే యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 మంచి పేరు కొట్టేసింది. ఎం4 చిప్‌తో కూడిన దీని డిస్‌ప్లే చాలా షార్ప్‌గా, శోభాయమానంగా ఉండటంతో పాటు బ్యాటరీ లైఫ్ కూడా యూజర్లకు నచ్చింది. విద్యుత్తు కట్ అయినా నిరంతరాయంగా గంటల కొద్దీ వాడుకోవచ్చు.

గూగుల్ పిక్సెల్ 10

ఇది ఏఐ పవర్‌హౌజ్. వచ్చీ రావటంతోనే టెన్సర్ జీ5 చిప్, 12జీబీ ర్యామ్, 48ఎంపీ మెయిన్ కెమెరా, 4970ఎంఏహెచ్ బ్యాటరీతో అలరించింది. ఫొటోగ్రఫీ, సాఫ్ట్‌వేర్ మీద ప్రత్యేక దృష్టిసారించింది.

ఎయిర్‌పాడ్స్ ప్రొ 3

ఇవి ఇయర్‌బడ్స్ మాత్రమే కాదు, ఆరోగ్య పరికరం కూడా. వీటిల్లోని హార్ట్ రేట్ సెన్సర్ వ్యాయామం చేస్తున్నప్పుడు గుండె వేగాన్ని పసిగడుతుంది. అంతేకాదు, కేలరీలు ఖర్చవుతున్న తీరునూ గమనిస్తుంది. ఇక సౌండ్ విషయానికి వస్తే నాణ్యతకు పెట్టింది పేరు. లైవ్ ట్రాన్స్‌లేషన్ కూడా చేస్తుంది.

సైన్స్ @ 2025

ఒకవైపు మానవ ఆసక్తి, అవసరాలు. మరోవైపు జ్ఞానాన్వేషణ, అభివృద్ధి. అన్నీ కలిసి శాస్త్రరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. పలు రంగాల్లో మన అవగాహనను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలకు పురుడు పోస్తున్నాయి. ఈ సంవత్సరంలో వెలుగుచూసిన అద్భుతమైన శాస్త్రీయ ఆవిష్కరణలే ఇందుకు నిదర్శనం. వైద్యం, అంతరిక్షం, పర్యావరణం, సాంకేతిక రంగాల్లో ఇవెలాంటి ప్రభావం చూపుతున్నాయో ఓసారి మననం చేసుకుందాం.

ఆరోగ్యం అద్భుతం

- ప్రాణాంతక జీవక్రియ జబ్బుతో బాధపడుతున్న ఒక శిశువుకు ప్రత్యేక క్రిస్పర్ జన్యు సవరణ విధానంతో చికిత్స చేయటంలో వైద్యులు విజయం సాధించారు. ఐవీ ఇన్‌ఫ్యూషన్ ద్వారా ఎల్ఎన్‌పీ-ప్యాకేజ్డ్ క్రిస్పర్ చికిత్సను చేయటం ద్వారా కీలకమైన సీపీఎస్1 ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేసేలా పురికొల్పారు. అరుదైన జన్యు సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి వారి అవసరాలకు అనుగుణమైన చికిత్సలను రూపొందించటానికిది కొత్త ద్వారాలు తెరిచింది.
- ఆయా రోగులకు అనుగుణంగా క్యాన్సర్ చికిత్స చేయటంలో పరిశోధకులు గొప్ప ముందడుగు వేశారు. అరుదైన అండాశయ క్యాన్సర్ కోసం కొత్త టార్గెటెడ్ మందుల మిశ్రమానికి అమెరికాలో ఆమోదం లభించింది. మరోవైపు తీవ్ర ప్రోస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు సూచికలను లాలాజల పరీక్షతోనే గుర్తించగల 'ఉమ్మి పరీక్ష' మీద పెద్ద ఎత్తున ప్రయోగ పరీక్షలు మొదలయ్యాయి. అంతేనా? రక్తక్యాన్సర్ చికిత్సల్లో జన్యు సవరణ కార్-టి సెల్స్ అద్భుతంగా పనిచేస్తున్నట్టూ తేలింది.
- ప్రయోగశాలలో వృషణాల కణాల నుంచి 'టెస్ట్ ట్యూబ్ టెస్టిస్'ను పరిశోధకులు సృష్టించారు. సంతానలేమి చికిత్సల్లో ఇది కొత్త అవకాశాలకు ఆస్కారం కలిగించనుంది.
- నెలసరి నిలిచిన మహిళల్లో తలెత్తే వేడి ఆవిర్ల వంటి ఇబ్బందులను తొలగించటానికి హార్మోన్లతో సంబంధం లేని కొత్త మాత్ర 'ఎలింజానెటాంట్'కు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతించింది. హార్మోన్ చికిత్సకు సరిపడనివారికిది ప్రత్యామ్నాయ ఔషధంగా ఉపయోగపడుతుంది.

సాంకేతికం రయ్ రయ్

- క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శాస్త్రవేత్తలు గొప్ప ముందడుగులు వేశారు. క్వాంటమ్ తప్పులను సరిచేయటంలో, క్యూబిట్ల స్థిరత్వంలో పురోగతి సాధించారు. ఔషధాల ఆవిష్కరణ, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ ఆచరణీయ అప్లికేషన్లకు ఇది దారి చూపింది.
- ఐబీఎం సంస్థ 'క్వాంటమ్ సెంట్రిక్ సూపర్‌కంప్యూటర్' ఆర్కిటెక్చర్‌ను ప్రదర్శించింది. ఇది సంప్రదాయ సీపీయూలు, జీపీయూలతో పలు క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను అనుసంధానం చేస్తుంది.
- మైక్రోసాఫ్ట్ సంస్థ మజోరానా 1 అనే క్వాంటమ్ చిప్‌ను రూపొందించింది. పరిశ్రమల స్థాయిలో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపేలా దీన్ని రూపొందించారు. వైరింగ్ విభాగంలో పురోగతుల మూలంగా 10వేల క్యూబిట్ ప్రాసెసర్ల రూపకల్పన సాధ్యమైంది.

నవోన్మేష అంతరిక్షం

- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అంతరిక్షానికి సంబంధించి అద్భుత చిత్రాలను, సమాచారాన్ని అందిస్తూనే ఉంది. పాలపుంత ఆవల సుదూర అంతరిక్షంలోని మంచులో కర్బన అణువులను గుర్తించింది. ఈ టెలిస్కోప్ సాయంతో శాస్త్రవేత్తలు 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే2-18బీ అనే గ్రహం వాతావరణం గుండా సాగుతున్న నక్షత్ర కాంతిని విశ్లేషించి.. మిథేన్, కార్బన్ డయాక్సైడ్ గుణాలను పసిగట్టారు. దాని ఉపరితలం సముద్రంతో కూడి ఉండొచ్చని నమ్ముతున్నారు. సముద్రజీవుల నుంచి పుట్టుకొచ్చే డైమిథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లనూ కనుగొన్నారు.
- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఇంతకుముందు మనకు తెలియని మామ్-జడ్14 అనే సుదూర నక్షత్ర మండలాన్నీ గుర్తించింది. యురేనస్ చుట్టూ తిరుగుతున్న ఎస్/2025 యూ 1 అనే చిన్న చంద్రుడి జాడనూ పసిగట్టింది.
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసా అంగారకుడి అయస్కాంత క్షేత్రం, వాతావరణ వివరాలను సేకరించటానికి బ్లూ, గోల్డ్ అనే అంతరిక్ష వాహనాలతో కూడిన ఎస్కపేడ్ ప్రయోగాన్ని చేపట్టింది. మున్ముందు మానవ సహిత ప్రయోగాలకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని సంగ్రహించటం దీని ఉద్దేశం.
- మన సౌర మండలం ఆవలి నక్షత్రం చుట్టూ భ్రమిస్తున్న గ్రహాల సంఖ్య 6వేలకు దాటింది. శని గ్రహం చుట్టూ 128 కొత్త చంద్రుళ్లనూ ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు మరి. దీంతో శని గ్రహం చంద్రుళ్ల సంఖ్య 274కు చేరుకుంది.
- బెన్నూ గ్రహశకలం నుంచి సేకరించిన నమూనాల్లో ఆర్ఎన్ఏ, జీవులకు అత్యవసరమైన రైబోజ్ వంటి చక్కెరలు ఉన్నట్టు బయటపడటం గమనార్హం. జీవం పుట్టుకకు అవసరమైన అంశాలు సౌరవ్యవస్థ తొలిదశలో ఎలా ఏర్పడ్డాయో రుజువు చేసుకోవటానికిది ఉపయోగపడుతోంది.

పర్యావరణం భేష్

- ఇంగ్లాండ్‌లోని సఫోల్క్ ప్రాంతంలో ఆదిమ మానవులు మంటను పుట్టించటానికి 4లక్షల ఏళ్ల క్రితం ఉపయోగించిన పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఊహిస్తున్న దాని కన్నా చాలా ఏళ్ల కిందటే మానవులు మంటను వాడుకున్నట్టు ఇది రుజువు చేస్తోంది.
- కొత్తరకం సోడియం అయాన్, సాలిడ్ స్టేట్ బ్యాటరీలను శాస్త్రవేత్తలు రూపొందించారు. విద్యుత్ వాహనాల్లో వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీలకు ఇవి సురక్షితమైన, చవకైన ప్రత్యామ్నాయాలు కావటం గమనార్హం.
- పాత ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి బీఏఈటీపీ పదార్థాన్ని సృష్టించారు. ఇది గాలిలోంచి కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించటానికి తోడ్పడుతుంది.
- అతి చల్లటి -15 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత గల మంచులోనూ ఆల్గే కదులుతున్నట్టు పరిశోధకులు కనుగొన్నారు. ఇంత చల్లటి ఉష్ణోగ్రత వద్ద సంక్లిష్ట కణాల్లో కదలికలను గుర్తించటం ఇదే తొలిసారి. జీవుల పరిమితిని మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఇది నిరూపించింది. ఐస్‌ల్యాండ్‌లో అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావా చల్లబడిన కొద్ది గంటల్లోనే అందులో సూక్ష్మక్రిములు వృద్ధి చెందటం మొదలైనట్టూ పరిశోధకులు గుర్తించారు.

12న మన శంకర వరప్రసాద్ గారు వస్తున్నారు..

మాట్లాడుతున్న దర్శకుడు అనిల్ రావిపూడి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : మన శంకర వరప్రసాద్ గారు.. పండగకి వస్తున్నారు చిత్రం ప్రచారంలో భాగంగా దర్శకుడు అనిల్ రావిపూడి నగరానికి వచ్చారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో విలేకరుతో మాట్లాడారు. జనవరి 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని వెల్లడించారు. దర్శకుడిగా చిరంజీవితో సినిమా తీయడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. చిరంజీవిలోని అద్భుతమైన కామెడీ టైమింగ్‌ని బయటకు తీశామని తెలిపారు. నయనతార శశిరేఖ పాత్రలో జీవించిందని ప్రశంసించారు. చివరి 13 నిమిషాల్లో విక్టరీ వెంకటేష్ ప్రేక్షకులను ఆకట్టుకుంటారని పేర్కొన్నారు. త్వరలో ట్రైలర్ విడుదల చేస్తామని చెప్పారు. భగవంత్ కేసరి తరహాలో మరో డ్రామా చిత్రాన్ని నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. టికెట్ ధరల విషయమై ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమకు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున నాలుగు స్తంభాల్లాంటి వారని పేర్కొన్నారు. వారిలో ముగ్గురితో చిత్రాలు చేశానని, నాగార్జునతో హలో బ్రదర్ తరహా సినిమా చేయాలని ఉందన్నారు. ప్రభాస్ నటించిన రాజా సాబ్ చిత్రం కూడా హిట్ కావాలని ఆకాంక్షించారు.

అధికారుల్లో సమన్వయం అవసరం

దుర్గగుడి విద్యుత్తు వివాదంపై మంత్రి సూచన

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : దుర్గగుడి, విద్యుత్తు శాఖల మధ్య బిల్లుల చెల్లింపుల విషయంలో ఏర్పడ్డ వివాదంపై.. రెండు శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రెండు శాఖల అధికారులు భేటీ అయ్యారు. మంత్రి వారితో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న విషయం కావటంతో.. సమన్వయం చేసుకోవాలని చెప్పారు. సౌర విద్యుత్తును తీసుకునే విషయమై.. విద్యుత్తు శాఖాధికారులు చెప్పిన రెండు విధానాల్లో ఒక దానిని ఎంపిక చేసుకుని, వివాదాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని మంత్రి సూచించినట్లు సమాచారం. త్వరలో దీనికి ముగింపు పలకాలని మంత్రి సూచించటంతో.. అధికారులు అంగీకరించారు. తుది నిర్ణయం తీసుకుని, మరోసారి సమావేశమయ్యేందుకు వారు నిర్ణయించుకున్నారు.

ట్రాఫిక్ చలాన్ పేరుతో రూ.లక్షల్లో టోకరా

ఏపీకే ఫైల్స్ పంపి క్రెడిట్ కార్డుల హ్యాక్

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఈ-చలాన్ పేరుతో ఏపీకే ఫైల్స్ పంపి క్రెడిట్ కార్డులను హ్యాక్ చేసి సైబర్ నేరగాళ్లు దోచేస్తున్నారు. తాజాగా నగరంలో ఈ తరహా మోసాలు వెలుగులోకి వచ్చాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. కృష్ణలంకకు చెందిన ఓ వ్యక్తి (47) ఫార్మా కంపెనీలో సేల్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు. అతనికి ఎస్‌బీఐ, ఎస్ బ్యాంకు క్రెడిట్ కార్డులు ఉన్నాయి. ఈ నెల 25న గుర్తు తెలియని నంబరు నుంచి ట్రాఫిక్ ఉల్లంఘన పేరుతో ఒక వాట్సాప్ మెసేజ్ వచ్చింది. దాన్ని పట్టించుకోలేదు. తర్వాత రోజు అతని కారు నంబరుతో ఎం పరివాహన్ చలాన్ పెండింగ్ ఉందంటూ.. ఏపీకే ఫైల్ రూపంలో మరో మెసేజ్ వచ్చింది. కారు నంబరు ఉండటంతో దాన్ని క్లిక్ చేసి, వివరాలన్నీ నమోదు చేశారు. అతనికి తెలియకుండానే రెండు క్రెడిట్ కార్డుల ద్వారా రూ.2.1 లక్షల లావాదేవీలు జరిగిపోయాయి. దీన్ని ఆలస్యంగా గుర్తించి.. సోమవారం రాత్రి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు.

- నగరానికి చెందిన మరో వ్యాపారికి కూడా ఇదే తరహాలో ఏపీకే ఫైల్ పంపారు. దానిని క్లిక్ చేయగానే అతని క్రెడిట్ కార్డుల నుంచి రూ.3.14 లక్షలు వాడినట్లు మెసేజ్ వచ్చింది. దీనిపై ఆయన సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు.

వాటితో జరభద్రం: ఈ-చలాన్, ఎం పరివాహన్ పేరిట ఏపీకే ఫైల్స్ పంపి చరవాణులను హ్యాక్ చేస్తున్నారు. ఏపీకే ఫైల్స్ అని వస్తే.. దాన్ని అసలు క్లిక్ చేయవద్దు. ఏపీకే పేరుతో వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండండి. రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసులు ఏపీకే ఫైల్స్ రూపంలో చలాన్‌లు పంపించరు. ఎవరైనా పంపినా.. ట్రాఫిక్ పోలీసులను లేదా రవాణాశాఖ అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలని సైబర్ క్రైం పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

చోరీలకు అడ్డుకట్ట

రైల్వేస్టేషన్లలో ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

రైల్వేస్టేషన్లలో నేరాలు అరికట్టేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తుంది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఏఐ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనుంది. దొంగతనాలు అరికట్టడంతో పాటు ప్రమాదాలు, వైద్య సహాయం వంటి అత్యవసర పరిస్థితులను అంచనా వేయడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది. ప్రయాణికుల జన సమూహం ఎక్కువగా ఉన్నప్పుడు రద్దీ గుర్తించడం, నియంత్రించడంలో ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది. దీని ద్వారా రైల్వేస్టేషన్‌లో ఏ చిన్న ఘటన జరిగినా ఏఐ ఆధారిత కెమెరా ఇట్టే పసిగట్టి భద్రతా అధికారులకు సమాచారం అందిస్తుంది. విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఈ వ్యవస్థ ఏర్పాటు ద్వారా గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

నేరస్థుల గుర్తింపు: ప్రస్తుతం రైల్వేస్టేషన్‌లో దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి. టికెట్ కౌంటర్లలో రద్దీగా ఉన్న సమయాల్లో దొంగలు తమ చేతివాటం చూపుతున్నారు. ఇకపై వాటిని నియంత్రిస్తుంది. రైళ్లలో దొంగతనాలకు పాల్పడే పాత నేరస్థుల ముఖాలను ఇట్టే గుర్తు పట్టేస్తాయి. ఇంటర్నెట్ ప్రొటోకాల్(ఐపీ), కంప్యూటర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ కెమెరాలు పని చేస్తాయి. ఒక్కో కెమెరాకు ఒక ఐపీ ఆధారిత నెట్‌వర్క్‌ను అనుసంధానం చేస్తారు. లాన్, వాన్, ఇంటర్నెట్ ద్వారా డిజిటల్‌గా వీడియో డేటాను పంపుతుంది.

త్వరలో విజయవాడలో ఏర్పాటు

విజయవాడ రైల్వేస్టేషన్‌లో మరో నెలరోజుల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. వీటిని కంట్రోల్ రూమ్ ద్వారా భద్రతా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటారు.

ఏయే ప్రాంతాల్లో.. అన్ని ప్లాట్‌ఫారాలు, ద్వారాలు, సర్క్యులేటింగ్ ఏరియా, తారాపేట, పార్శిల్ కార్యాలయం తదితర కీలక ప్రాంతాల్లో ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు అమర్చనున్నారు. తొలుత రైల్వేస్టేషన్లలో ఏర్పాటు చేసి భవిష్యత్తులో రైల్వే యార్డులు, కార్యాలయాలు, వర్క్‌షాప్‌ల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

అనువాద మిత్ర మండలి సేవలు అభినందనీయం

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, ప్రసాద్, శమంతకమణి, ఇంతియాజ్, నారాయణరావు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : తెలుగు హిందీ తెలుగు కవితా మాలిక 'అనుస్వరం-2025'ను అయిదుగురు అనువాదకులు స్వేచ్ఛానువాదం చేసి.. మంచి కవిత్వాన్ని సాహితీలోకానికి అందించారని జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి గవర్నర్‌పేటలోని విజయవాడ పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో అనుస్వరం-2025, అనువేదం అనే రెండు పుస్తకాలు ఆవిష్కరించారు. జస్టిస్ వెంకట శేషసాయి మాట్లాడుతూ.. 47 కవితలున్న ఈ తెలుగు సాహిత్య పుస్తకాన్ని హిందీ, ఇతర భాషల్లోకి అనువాదం చేసేందుకు పూనుకున్న అనువాద మిత్రమండలిని అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పుస్తకాలను అనువదించి సాహిత్య ప్రియులకు అందించాలని సూచించారు. ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువాదం చేసిన వ్యాస సంపుటి 'అనువేదం' పుస్తకాన్ని తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు ప్రసాద్ తోటకూర, ప్రముఖ రచయిత్రి దుట్టా శమంతకమణిలు ఆవిష్కరించారు. సమకాలీన సమాజంలోని రాజకీయాలపై ఈ పుస్తకం అవగాహన కలిగిస్తుందని వివరించారు. అనువాద మిత్రమండలిలో భాగంగా ఉన్న శమంతకమణి వెబ్‌సైట్‌ను విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎ.ఎం.డి.ఇంతియాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు దశాబ్దాల సాహిత్య కృషిని ఈ వెబ్‌సైట్ పొందుపరిచిందని తెలిపారు. ఇందులో పుస్తకాలను ప్రపంచంలో ఎక్కడ నివసించే వారైనా ఉచితంగా చదువుకోవచ్చని వివరించారు. అనువాద మిత్రమండలి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. ఏటా అనుస్వరం కవితా మాలికలతో పాటు అనువాద పుస్తకాలను తమ బృందం సాహిత్య ప్రపంచానికి అందిస్తుందని తెలిపారు. అనుస్వరం తెలుగు కవిత్వాన్ని వడ్లమూడి పద్మావతి, హిందీ కవిత్వాన్ని గోపాల్ శ్రీవాత్సవ, అనువేదం పుస్తకాన్ని సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి కె.సత్యరంజన్ పరిచయం చేశారు.

నల్లనయ్య దర్శనం.. పులకించిన భక్తజనం

వేణుగోపాల స్వామి గ్రామోత్సవంలో అధికారులు, భక్తులు

నెమలి(గంపలగూడెం): వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఉత్తర ద్వారంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు గోపాలచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. పాలకవర్గ అధ్యక్షురాలు కాపూరి శశిరేఖ, సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో నెల సంధ్య ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ వి.రాజకుమారి, తెదేపా నాయకులు బెల్లం మధుసూదనరావు, వి.రాజశేఖర్, వి.చినబాబు, పి.కొండలరావు పాల్గొన్నారు.

2 నుంచి కృష్ణా వర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వచ్చే నెల 2 నుంచి 5వ తేదీ వరకు ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో కృష్ణా విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జట్టు ఎంపిక కమిటీ ఛైర్‌పర్సన్ మండవ అనురాధ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు మూడు సెట్ల అర్హత పత్రాలతో పాటు నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, కళాశాల గుర్తింపు కార్డులతో 2వ తేదీ ఉదయం 8.30 గంటలకు మైదానంలో కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎన్.వెంకటేశ్వరరావుకు రిపోర్టు చేయాలని ఆమె సూచించారు.

జాతీయ బ్యాడ్మింటన్ పసిడి విజేతకు సన్మానం

సూర్య చరిష్మకు బహుమతి అందిస్తున్న కిషన్‌బాబు, కృష్ణ ప్రభు తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలో ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు జరిగిన జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం కైవసం చేసుకున్న నగరానికి చెందిన తమిరి సూర్య చరిష్మను మంగళవారం గురునానక్ కాలనీలోని గేట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్‌లో ఘనంగా సన్మానించారు. గేట్స్ ఛైర్మన్ టి.కిషన్ బాబు, డైరెక్టర్ కృష్ణప్రభు మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో తలపడి పసిడి పతకం సాధించడమనేది కేవలం క్రీడా నైపుణ్యమే కాకుండా.. అంకితభావానికి నిదర్శనమని అన్నారు. క్రీడా రంగంలో విజయాలు సాధించిన వారిని గౌరవించడం తమ సంస్థ ముఖ్య లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. గేట్స్ అకడమిక్ డీన్ జ్యోత్స్న, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ గుడ్లవల్లేరు

ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్ మీట్

ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లా రీజనల్ స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్ మీట్-2025లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. స్త్రీ, పురుషుల విభాగాల్లోనూ టీమ్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకుంది. పురుషుల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను బాణావతు చరణ్ తేజ, మహిళల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను డి.వర్ష వెంకట దుర్గ కైవసం చేసుకున్నారు. మంగళవారం జరిగిన కబడ్డీ ఫైనల్‌లో ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు.. ఆర్కే పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై గెలుపొందింది. వాలీబాల్‌లో నూజివీడు ప్రథమ, గుడ్లవల్లేరు ద్వితీయ, ఖోఖోలో గుడ్లవల్లేరు ప్రథమ, ఎంవీఆర్ కళాశాల ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన జట్లు, క్రీడాకారులు వచ్చే నెల 28, 29వ తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి మీట్‌లో తలపడనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి ప్రకటించారు.

భక్తులపైకి దూసుకొచ్చిన ఎద్దు

అమ్మవారి ఊరేగింపులో అపశ్రుతి

తిరుపతమ్మ గ్రామోత్సవం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పెనుగంచిప్రోలులోని నిర్వహించిన తిరుపతమ్మ గ్రామోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఓ ఎద్దు బెదిరి అక్కడున్న వారిపై పరుగులు తీసింది. దీంతో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు భయంతో నలు దిశలా పరుగులు పెట్టారు. మంగళవారం రాత్రి ప్రధాన ఆలయం నుంచి గోపయ్య, తిరుపతమ్మ ఉత్సవ మూర్తులను ఆలయ ఉప కమిషనర్ మహేశ్వరరెడ్డి, సిబ్బంది, మేళతాళాలతో ఊరేగింపుగా రథం వద్దకు తీసుకొచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారి ఉత్సవ మూర్తులను ఉంచి పూజలు చేశారు. అనంతరం ప్రారంభమైన ఊరేగింపులో రథానికి కట్టిన ఎద్దు బెదిరి భక్తులపైకి దూసుకెళ్లింది. దీంతో ఆలయ ఈఈ రమాదేవి, తిరుపతయ్య, పేరాబత్తిన గురునాథంలకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే తిరుపతయ్య, గురునాథంలను 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు, సిబ్బంది, రైతులు వెంటనే అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం యథావిధిగా గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు గోపిబాబు, పూజారి అంజిబాబు పాల్గొన్నారు.



అంబులెన్స్‌లో క్షతగాత్రులు

(c) eenadu

ఈనాడు అనకాపల్లి

బుధవారం 31 డిసెంబరు 2025 5

అడ్డురోడ్డు.. నేడే తొలిఅడుగు

రెవెన్యూ డివిజన్ శ్రీకారానికి గెజిట్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి, న్యూస్‌టుడే, ఎస్.రాయవరం

ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ కేంద్రంగా నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్టు మంగళవారం సాయంత్రం ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. బుధవారం ఉదయం నుంచే ఇక్కడ పాలన ప్రారంభం కానుంది. గత కొన్నాళ్లగా మంత్రి వర్గ ఉపసంఘం నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు కోసం మంత్రివర్గ ఉపసంఘం వినతులు స్వీకరించింది. తొలుత నక్కపల్లి కేంద్రంగా నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. తర్వాత ప్రజల ఆకాంక్షలు, దూరాభారం దృష్టిలో ఉంచుకుని అడ్డురోడ్డు కూడలిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఎంపిక చేశారు. పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల, ఎలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం మండలాలతో అడ్డురోడ్డు డివిజన్ ఏర్పాటు కానుంది.

సచివాలయంలో ఆర్డీఓ కార్యాలయం.. రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటుకు తిమ్మాపురంలో అనువైన ప్రభుత్వ భవనాలు లేవు. దీంతో స్థానిక సచివాలయాన్నే డివిజన్ కార్యాలయంగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సీపట్నం ఆర్డీఓ రమణ, ఎస్.రాయవరం తహసీల్దార్ రమేష్‌బాబు, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం మంగళవారం తిమ్మాపురంలోని రైతు సేవా కేంద్రం, సచివాలయ కార్యాలయాలను పరిశీలించారు. రైతు సేవాకేంద్రం చిన్నదిగా ఉండడంతో సచివాలయ భవనంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సచివాలయం గదులు, గ్రామ రెవెన్యూ మ్యాప్‌ను పరిశీలించారు. సచివాలయానికి ముందు వెనుక ప్రభుత్వ స్థలాలు ఉండడం, భవనం పై అంతస్తులో వీడియో కాన్ఫరెన్స్‌కు అనువుగా గది ఉండటంతో అధికారులు, నాయకులు ఈ భవనాన్ని ఆర్డీఓ కార్యాలయంగా మార్చేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ మేరకు పంచాయతీ నుంచి తీర్మానం అందించాలని సర్పంచి సత్యనారాయణకు ఆర్డీఓ తెలిపారు. కొరుప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గుర్రం రామకృష్ణ, భాజపా మండల అధ్యక్షుడు జోగినాయుడు, వీఆర్ఓ గోపి, తదితరులు పాల్గొన్నారు.

★ అడ్డురోడ్డు ఇన్‌ఛార్జి ఆర్డీఓగా నర్సీపట్నం ఆర్డీఓ రమణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

రెవెన్యూ డివిజన్ కార్యాలయంగా మారనున్న సచివాలయ భవనం

ఎనిమిది వాహనాలపై ఊరేగిన వెంకన్న

నక్కపల్లి, న్యూస్‌టుడే: ముక్కోటి సందర్భంగా మంగళవారం రాత్రి ఉపమాకలో ఉపమాక వెంకన్నకు ఎనిమిది వాహనాలతో తిరువీధి సేవ జరిపారు. సాయంత్రం పుణ్యకోటి వాహనంలో రంగనాథస్వామిని, గోదాదేవిని రాజాధిరాజ, శయన పెరుమాళ్‌ను అశ్వ, సీతారాములను ఆంజనేయ, ప్రాకార పెరుమాళ్‌ను గజ, బుల్లి కృష్ణుడిని హంస, వేణుగోపాల స్వామిని పొన్న వాహనంలో, బుల్లి రాముడిని చిన్న పల్లకీలో ఉంచి భక్తుల గోవింద నామస్మరణ మధ్య మేళ తాళాలతో ఊరేగించారు. వేడుకలో అర్చకులు, తితిదే ఇన్‌స్పెక్టర్ కూర్మేశ్వరరావు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

తిరువీధుల్లో వాహనాలతో నిర్వహించిన సేవ

మరువలేని జ్ఞాపకాలతో వీడ్కోలు 2025

ఈనాడు డిజిటల్, అనకాపల్లి న్యూస్‌టుడే అచ్యుతాపురం

మరికొద్ది గంటల్లో 2025 సంవత్సరం వీడ్కోలు పలుకుతోంది. కాలగమనంలో కరిగిపోయే ఈ సంవత్సరం ఎన్నెన్నో జ్ఞాపకాలను కానుకగా అందించింది. ముఖ్యంగా జిల్లా ప్రగతి పథంలో నడిచేలా కొన్ని అడుగులు పడ్డాయి. సంక్షేమఫలాలు కూడా ప్రజలకు విరివిగా అందాయి. అలాగే కొన్ని చేదు జ్ఞాపకాలనూ ఈ సంవత్సరంలో చవిచూడాల్సి వచ్చింది.

ప్రగతిపథం

జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి కీలక అడుగులు పడ్డాయి. విశాఖలో ఇటీవల జరిగిన పెట్టుబడుల సదస్సులో జిల్లాలో 11 పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పలు కంపెనీలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. అచ్యుతాపురం మండలంలో పూడిమడక వద్ద రూ. 1.2 లక్షల కోట్లతో 60 వేలమంది ఉపాధి కల్పించే గ్రీన్ హైడ్రోహబ్‌కు స్వయంగా దేశ ప్రధాన నరేంద్రమోదీ విశాఖ నుంచి వర్చువల్‌గా జనవరి నెలలో శంకుస్థాపన చేశారు. అచ్యుతాపురంలో నాన్ సెజ్‌లో ఆరు పరిశ్రమల నిర్మాణానికి భూమిపూజ చేయడంతోపాటు మూడు పరిశ్రమలను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

సీఎం చంద్రబాబు వరాలు

జిల్లాల ఆవిర్భావం తర్వాత అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నేపథ్యంలో పాడేరులో గిరిజనులతో సీఎం మమేకం అయ్యారు. అరకు కాఫీని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పలు పర్యాటక, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనకాపల్లి జిల్లాలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో భాగంగా డిసెంబర్ 20న తాళ్లపాలెంలో సీఎం పర్యటించారు. సాంఘిక సంక్షేమ వసతిగృహ విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లా నుంచే 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోజంతా తాళ్లపాలెంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముంచిన మొంథా ...

అక్టోబర్ చివరిలో అనకాపల్లి, అల్లూరి జిల్లాలను మొంథా తుపాను మూడు రోజులు ఉక్కిరిబిక్కిరి చేసింది. ఎక్కడికక్కడ జనజీవనం స్తంభించింది. అల్లూరి జిల్లాలోని అరకు, పాడేరు, మారేడుమిల్లి ఘాట్‌రోడ్లలో చెట్లు, విద్యుత్తు స్తంభాలు ఎక్కడికక్కడ నేలకొరిగాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భారీగా పంట నష్టం వాటిల్లింది. పలు మండలాల్లో మట్టి ఇళ్లు వర్షానికి నాని.. నేలమట్టం అయ్యాయి. అనకాపల్లిలోని శారదానది ఉగ్రరూపం దాల్చింది. 65 చోట్ల గండ్లు పడ్డాయి. గండ్లు పూడ్చటానికి రూ. 58 కోట్లు అవసరమని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేశారు. మొత్తం 1,011 హెక్టార్ల పంట నీటమునిగింది. రోడ్లు, విద్యుత్తు స్తంభాలు విరిగిపడ్డాయి.

పర్యాటక కళ

ఆంధ్ర ఊటీగా పేరు గాంచిన అరకులోయలో.. ఈ ఏడాది సరికొత్త అనుభూతులను పంచింది. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కారవాన్ టూరిజంను ప్రారంభించింది. అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాల్లో ఇందుకు స్థలం కేటాయించింది. పర్యాటకులకు కొత్త అనుభూతులను పరిచయం జనవరిలో అరకులో జరిగిన చలి ఉత్సవాలు అంబరాన్నంటాయి. వీటితోపాటు వంజంగి కొండపై రూ. 25 లక్షలతో వ్యూపాయింట్ అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అనకాపల్లిలోని కొండకర్ల ఆవలో పర్యాటకుల కోసం ప్రత్యేక బోటింగ్ ఏర్పాటు చేశారు.

నేరాలు తగ్గాయి.. సైబర్ మోసాలు పెరిగాయి!

వార్షిక పోలీస్ నివేదిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో సాంకేతిక, ఇతర నేరాలు తగ్గి.. సైబర్ మోసాలు పెరిగాయి. 2025 వార్షిక పోలీస్ నివేదికను ఎస్పీ తుహిన్‌సిన్హా వెల్లడించారు. జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ 2024తో పోలిస్తే 2025లో నేరాలు 23 శాతం తగ్గాయన్నారు. సైబర్ మోసాలు 61 నుంచి 76కు చేరి 25 శాతం పెరుగుదల సూచిస్తున్నాయి. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు సైబర్ నేరాలు అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

తగ్గుదల నమోదైన అంశాలివీ..	గతేడాది	ఈ ఏడాది
మహిళలపై..	387	291
పోక్సో కేసులు	44	43
ప్రాణహాని	591	417
మాదక ద్రవ్యాలు	162	128
రోడ్డు ప్రమాదాలు	699	531

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

■ ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు 54 శాతం మేర, మోసపూరిత, నమ్మక ద్రోహం కేసులు తగ్గుముఖం పట్టాయి. ఆస్తి సంబంధిత నేరాలు పెరిగాయి. ఈ ఏడాది మూడు విడతలుగా మొబైల్ రికవరీ మేళా ద్వారా 1,880 సెల్‌ఫోన్లు బాధితులు అందించినట్లు వెల్లడించారు.

■ మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఈ ఏడాది 128 కేసులు నమోదు చేసి 411 మందిని అరెస్ట్ చేశారు. ఆరుగురు నేరస్థులపై పీటీ ఎన్‌డీపీసీ కేసులు నమోదు చేసి ఆస్తులను స్వాధీన చర్యలు చేపట్టారు. మొత్తం 312 మంది నిందితులపై అనుమానితుల జాబితా కింద నమోదు చేశారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలే పడ్డాయి. ఒకరికి మరణశిక్ష, ఇద్దరికి జీవిత ఖైదు, రెండు కేసుల్లో ఇద్దరికి 20 ఏళ్ల జైలు, 10 మందికి పదేళ్ల జైలుశిక్ష పడింది.

■ కిడ్నాప్ కేసులు 85శాతం, వరకట్న వేధింపు కేసులు 11 శాతం తగ్గుముఖం పట్టాయి. సబ్బవరం మండలం బాటజంగాలపాలెంలో జరిగిన వివాహిత హత్య, కశింకోటలో ట్రాన్స్‌జెండర్ హత్య కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి జైలుకు పంపేలా పోలీస్ సిబ్బంది చొరవ చూపారన్నారు.

■ జిల్లాలో కొత్తగా 3,573 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. పారిశ్రామిక భద్రతలో భాగంగా అచ్యుతాపురం, పరవాడ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ, అత్యవసర సాయం కోసం జియో ట్యాగ్ రిసోర్స్ మ్యాపింగ్, డ్రోన్ వినియోగాన్ని చేపట్టామన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు ఎస్పీలు దేవప్రసాద్, మోహనరావు, డీఎస్పీలు శ్రావణి, పి.శ్రీనివాసరావు, జి.ఆర్.ఆర్.మోహన్, ఈ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వెంటాడిన అవినీతి బాగోతం

అనకాపల్లి పట్టణం, కశింకోట, న్యూస్‌టుడే: నాటి వైకాపా నాయకుల అండతో కశింకోట తహసీల్దార్ కార్యాలయంలో చేసిన అవినీతి బాగోతంపై సమాధానం చెప్పాలని రెవెన్యూ అధికారులకు నోటీసులు జారీ అయ్యాయి. అప్పటి తహసీల్దార్ సుధాకర్ ఉద్యోగ విరమణ చేశారు. ఆయనతోపాటు ఉప తహసీల్దార్, ఆర్ఐ, 14 మంది వీఆర్వోలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు 10 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. నాడు చేసిన అక్రమాలకు రెవెన్యూ సిబ్బందితో ఒకేసారి ఇంతమందిపై క్రమశిక్షణ చర్యలకు ప్రభుత్వం దృష్టి సారించడంతో రెవెన్యూ వర్గాలు ఒక్కసారి ఉలిక్కిపడ్డాయి. ఎక్కువగా రెవెన్యూ శాఖలోనే అవినీతి జరుగుతోందని ప్రజల నుంచి పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవడం అవినీతిపరుల్లో వణుకు పుట్టిస్తోంది.

★ కశింకోట రెవెన్యూ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు.. వసూలు చేయడంతోపాటు అనధికార వ్యక్తులను కార్యాలయంలో ఉంచి వారిద్వారా డబ్బులు వసూలు చేసేవారు. 2020 సెప్టెంబరు 2న అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయం గుర్తించారు.

★ అప్పట్లో అధికార పార్టీ నాయకుల అండ వీరికి ఉండడంతో దీనిపై చర్యలు తీసుకోలేకపోయారు. దీంతోపాటు మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అండతో మండలంలోని బయ్యవరం గ్రామంలో ప్రభుత్వ స్థలాలను కప్పేసి లేఅవుట్లు వేశారు. అప్పటి అధికార పార్టీ నాయకులు బరితెగించి భూ ఆక్రమణలకు పాల్పడ్డారు. వీరి అక్రమాలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ సిబ్బంది వంతపాడారు.

★ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి వ్యవహారాలపై చర్యలకు సన్నద్ధమైంది. దీనిలో భాగంగా నాటి తనిఖీల్లో గుర్తించిన అంశాలపై అనిశా అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించారు. తహసీల్దార్ సుధాకర్, ఆర్.ఐ. కె. కిశోర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లకు సహాయకులుగా మణికంఠ రాజ్‌కుమార్, ఎస్. నూకేశ్వర, జి. సాయిరాంను అనధికారికంగా నియమించుకున్నట్లు అనిశా అధికారులు గుర్తించారు.

★ రెవెన్యూ అవినీతి వ్యవహారాలను వీరితో చేయిస్తున్నారని తేల్చారు. పట్టాదారు పాసు పుస్తకాలు, మ్యుటేషన్, ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించి డబ్బులు డిమాండ్ చేయడం, అవినీతిని గుర్తించిన అనిశా అధికారులు దీనిపై సమగ్ర నివేదికను తయారుచేసి ప్రభుత్వ ఉన్నతాధికారులను సమర్పించారు. ఈ మేరకు అప్పటి తహసీల్దార్ బత్తుల సుధాకర్‌తోపాటు రెవెన్యూ అధికారులపై చర్యలకు రంగం సిద్ధం చేశారు.

ఆక్వా రైతుకు బీమాతో ధీమా

పెంటకోట తీరంలో సాగవుతున్న ఆక్వా చెరువు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆక్వా సాగుచేసే రైతులకు వైపరీత్యాలు, విపత్తులు, తెగుళ్ల వంటి వాటి నుంచి నష్టం జరిగితే వారిని ఆదుకోడానికి ఐఆర్‌డీఏ- జాతీయ బీమా రంగ సంస్థలు బీమా అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా నేతృత్వంలో ఈ పథకం అమలు చేస్తోంది. వెనామీ, టైగర్, స్కాంపీ వంటి రకాల రొయ్యల సాగుకు బీమా కల్పిస్తారు. బీమా సౌకర్యం ఉంటే కొంత మేరకు నష్టాల నుంచి గట్టెందుకు వీలవుతుంది. జిల్లాలో దేవరాపల్లి, రాంబిల్లి, అచ్యుతాపురం, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట తదితర మండలాల్లో సుమారు మూడు వేల ఎకరాల్లో చెరువు ద్వారా రొయ్యలు, చేపలు వంటివి సాగు చేస్తుంటారు. వీటికి ఆయా సీజన్లు బట్టి తెగుళ్ల సోకితే ఒక్కసారిగా నష్టపోయి, అప్పులపాలై ఆస్తులు అమ్ముకున్నవారు ఎందరో ఉన్నారు. ఆక్వా రైతుల కష్టం బుడిదలో పోసిన పన్నీరులా కాకుండా బీమా ద్వారా కొంతమేర నష్టాల బారి నుంచి గట్టెందుకు అవకాశం ఉంది. ఆక్వా సాగుదారులకు దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.

బీమా రిజిస్ట్రేషన్ ఇలా.. ఆక్వా సాగు అనుమతులు, భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండాలి. అర్హత కలిగిన రైతులు నేరుగా ఎకరాకు రూ. 12 వేలు కడితే రూ. మూడు లక్షల వరకు బీమా చెల్లిస్తారు. సుమారు అయిదు ఎకరాల వరకు ఈ పథకం వర్తిస్తుంది. సాగు మొదలైన 15వ రోజు నుంచి 60 రోజుల వరకు బీమా పొందవచ్చు. అనధికార ఆక్వా సాగుకు పథకం వర్తించదు.

గ్రామ సచివాలయాల్లో సంప్రదించాలి.. బీమా సౌకర్యం కావాల్సిన రైతులు నేరుగా గ్రామ సచివాలయాల్లో మత్స్యశాఖ సిబ్బందిని సంప్రదిస్తే వివరాలు తెలియజేస్తారు. సాగు ధ్రువపత్రాలు, ప్రీమియం నగదు చెల్లిస్తే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తారు. ఆక్వా సాగుదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– శృతి, మత్స్యశాఖ అధికారిణి

బయ్యవరంలో రూ.కోటితో సోలార్ ప్రాజెక్టు పనులు

కశింకోట, న్యూస్‌టుడే: బయ్యవరంలో రూ.కోటితో వివిధ సోలార్ ప్రాజెక్టు పనులు చేపట్టనున్నట్లు తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజినీర్ జి.ప్రసాద్ తెలిపారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్‌బిజిలీ యోజనలో భాగంగా 5000 జనాభా కలిగిన గ్రామాల్లో ఎంపిక చేసిన 5 గ్రామాలకు పునరుత్పాదకశక్తి సామర్థ్య పోటీ నిర్వహించారు. వీటిలో బయ్యవరం సోలార్ మోడల్ గ్రామంగా ఎంపికైనట్లు ఈఈ తెలిపారు.

మహిళల పట్ల సమాజం వైఖరి మారాలి: రోహిణి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: మహిళ పట్ల సమాజం వైఖరి మారాలని, పురుషులతో సమానంగా చూడాలని సినీ నటి రోహిణి అన్నారు. విశాఖ బీచ్‌రోడ్డు ఏయూ ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న సీఐటీయూ 18వ జాతీయ మహాసభలు 'శ్రామిక ఉత్సవ్'లో మంగళవారం ఆమె పాల్గొని ప్రసంగించారు. 'మహిళలు సమానత్వం కోసం పోరాడుతుంటే పాలకవర్గాలు భయపడుతున్నాయి. సినీ నటిగా నాలుగు మంచి విషయాలు తెలపాలన్నదే నా ఉద్దేశం. దైవీకం వంటి నమ్మకాలను ఇతరులపై రుద్దడం సరికాదు. మాదక ద్రవ్యాలు యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. తల్లిదండ్రులు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలి' అని రోహిణి సూచించారు.

పగలూ చలేస్తోంది

అనకాపల్లి, న్యూస్‌టుడే

ఈ ఏడాది జిల్లాలో చలితీవ్రత పెరిగింది. మైదాన ప్రాంతాల్లోనూ మన్యాన్ని తలపించే విధంగా చలిగాలులు వీస్తున్నాయి. ఉదయం 10 దాటినా చలి తీవ్రత తగ్గడంలేదు. సాయంకాలం 5 గంటల నుంచి మంచు కమ్మేస్తోంది. దీంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. సాధారణం కంటే ఉష్ణోగ్రతలు రెండు, మూడు సెల్సియస్ డిగ్రీలు తక్కువగా ఉన్నట్లు వ్యవసాయ వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సాధారణంగా చలికాలంలో పగటి అత్యధిక ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల వరకు ఉంటాయి. ఈసారి 30లోపే ఉన్నాయి. చలి తీవ్రత ఎక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నా ముఖ్యంగా వర్షాలు అధికంగా కురవడం, ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీయడం వలనే ఉష్ణోగ్రతలు తగ్గాయని వాతావరణ శాస్త్రవేత్త గౌరి తెలిపారు. మరికొద్ది రోజులు ఇదే పరిస్థితి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

అనకాపల్లి పరిశోధన కేంద్రంలో అత్యల్ప ఉష్ణోగ్రతల వివరాలు

తేదీ	ఈ ఏడాది	గత ఏడాది
23	14.0	19.5
24	13.5	21.3
25	15.0	20.0
26	14.2	20.2
27	16.1	17.9
28	15.0	16.0
29	15.0	16.0
30	14.8	16.3

● జిల్లాలో జూన్ నుంచి డిసెంబరు వరకు సాధారణ వర్షపాతం 1,004 మిల్లీలీటర్లు కాగా ఈ ఏడాది 1,126 కురిసింది. మొత్తం 89 రోజులు వర్షం పడింది. గత ఏడాది 1,070 మిల్లీమీటర్లు కురిసింది. ఈఏడాది తుపానులు ఎక్కువగానే వచ్చాయి. వర్షాలు అధికంగా కురవడంతో భూగర్భ జలాలు బాగున్నాయి. దీంతో తేమ వాతావరణం ఏర్పడటంతో చలి ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలిలో తేమ శాతం ఎక్కువగానే ఉంటుంది. అత్యధికంగా 95 శాతం కాగా అత్యల్పం 47 శాతంగా ఉంది.

● చలి పెరగడం వల్ల ముఖ్యంగా కూరగాయలు, జీడి, మామిడి పంటలకు ఎక్కువగా నష్టం వచ్చే అవకాశాలు ఉన్నాయని ఉద్యాన శాఖ అధికారి రహీం తెలిపారు. ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల పూత రావడం ఆలస్యం అవుతుందని తెలిపారు. పూత, లేత చిగురు ఆకు మాడిపోతాయని, ముదురు ఆకులు గిడసబారతాయని తెలిపారు. దీనివల్ల దిగుబడులు 15 నుంచి 20 శాతం తగ్గే అవకాశం ఉందన్నారు.

కాలిపోయిన రైలు బోగీలు విజయవాడకు తరలింపు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రైల్వేస్టేషన్‌లో కాలిపోయిన టాటా-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలను మంగళవారం విజయవాడ తరలించారు. అక్కడ నుంచి నుంచి ఈ బోగీలను చెన్నై తరలించనున్నారు. చెన్నైలో రైలు బోగీలు తయారవుతాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి ఇంకా విచారణ కొనసాగుతోంది. ఎలమంచిలిలో జరిగింది ప్రాథమిక దర్యాప్తు మాత్రమేనని.. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు బోగీలను మూడు దశల్లో దర్యాప్తు చేస్తారని రైల్వే అధికారి ఒకరు చెప్పారు. స్టేషన్‌లో గుట్టలుగా పడేసిన కాలిన దుప్పట్లు రగ్గులు, తలగడ కవర్ల నుంచి నమూనాలు సేకరించారు. ముందు వీటికి నిప్పు అంటుకుని బోగీలు కాలిపోయాయా? బయట నుంచి మంటలు వచ్చాక ఇవి మంటల్లో చిక్కుకున్నాయా అన్నది వీటిని పరిశీలించి నిపుణులు వెల్లడిస్తారు. నాలుగు రోజుల తరవాత బోగీలను తరలించాలని ముందుగా అధికారులు నిర్ణయించారు. అయితే ఎలమంచిలిలో ఉంచిన బోగీలను స్థానికులు ఫొటోలు తీయడం, లోపలికి వెళ్లడం చేస్తున్నారు. వీరిని నిలువరించడం కష్టంగా మారింది. బోగీల్లో ఆధారాలు చెక్కుచెదరకుండా ఉండాలని తరలించారు. వీటిని తరలించే ముందు మరోసారి అధికారులు పరిశీలించారు.

రెండు కేసుల నమోదు : ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ అగ్ని ప్రమాదంపై తుని రైల్వే పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. బోగీలు అగ్నిప్రమాదానికి గురి కావడం, ఒకరు మృతి చెందడంపై వేర్వేరు కేసులు నమోదయ్యాయి.

● రక్షించడం నినాదం.. నరికేయడం విధానం

యండపల్లి సమీపంలో నరికేసిన చెట్లు

పచ్చదనం కాపాడాలి.. పర్యావరణం రక్షించాలంటూ ప్రభుత్వం నినాదాలిస్తుంటే శాఖల మధ్య సమన్వయ లోపంతో పచ్చదనంపై వేటు పడుతోంది. కోటవురట్ల - నర్సీపట్నం మార్గంలో దశాబ్దాల వయసు కలిగిన భారీ వృక్షాలతోపాటు, బాగా ఎదుగుదలకు వచ్చిన చెట్లు మోడుగా మారాయి. జల్లూరు, యండపల్లి, ధర్మసాగరం మధ్యన రహదారులు భవనాల శాఖ ప్రధాన రహదారికి ఇరువైపులా బాగా ఎదిగిన చింతచెట్లు ఉన్నాయి. ఉపాధి హామీ పథకం ద్వారా కొన్నేళ్ల క్రితం పెంచిన కదంబం చెట్లు పదుల సంఖ్యలో ఉన్నాయి. ఇటీవల కాలంలో నూతన విద్యుత్తు లైన్ల ఏర్పాటు చేపట్టారు. వీటి ఏర్పాటుకు అడ్డుగా ఉన్నాయని గుర్తించి ఈ భారీ వృక్షాలను ఎక్కడికక్కడే తొలగించారు. కొమ్మలను తొలగించడం మానేసి చెట్లను మోడులు మాత్రమే మిగిలేలా నరికేశారు. – నక్కపల్లి, న్యూస్‌టుడే

కానరాని మామిడి పూత.. రైతుల కలత

ఎలమంచిలి, న్యూస్‌టుడే

వాతావరణంలో మార్పులు మామిడి రైతులను కలవరపరుస్తున్నాయి. ఇప్పటికే రావాల్సిన పూత కనిపించడంలేదు. తుపానులు, అల్పపీడనాల కారణంగా వరుసగా రెండు నెలల పాటు వర్షాలు, దట్టంగా కురుస్తున్న మంచు మామిడి పంటకు ప్రతికూలంగా మారింది.

పూతరాని మామిడి చెట్ల కొమ్మలు

జిల్లాలో 22 వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. 8 వేల మంది రైతులు ఈ తోటలపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరి వద్ద మరికొంత మంది కౌలు రైతులు లీజుకు తీసుకుంటారు. అక్టోబరు, నవంబరు నెలల్లో వర్షాలు మామిడి తోటలపై ప్రభావం చూపాయి. డిసెంబరులో చలిగాలులు, మంచు ఎక్కువైంది. చిగుళ్లు కాడలుగా రూపాంతరం చెంది పూత, పిందెలు కట్టడానికి మూడు నెలల సమయం పడుతుంది. చలిగాలులు.. ఉష్ణోగ్రతల సమతుల్యత దెబ్బతినడంతో పూత రావడంలేదు. వాతావరణం అనుకూలంగా లేకపోతే పూత రావడానికి ఫిబ్రవరి వరకూ సమయం పడుతుంది. ఆలస్యమైతే దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ సీజన్‌పై రైతులు ఆశలు పెట్టుకున్నారు. పురుగులు తెగుళ్లు రాకుండా ముందుగానే మందులు జల్లి తోటలను సిద్ధం చేసుకున్నారు. వాతావరణం అనుకూలించి పూత బాగుంటే ఎకరానికి మూడు నుంచి నాలుగు టన్నుల దిగుబడి వస్తుంది. జిల్లాలో గత ఏడాది 50 టన్నుల నుంచి 60 టన్నుల మామిడి దిగుబడులు వచ్చాయి. మార్చి, ఏప్రిల్ నెలలో కాయలు కాస్తాయి.

తేనెమంచు పురుగు ఆశించే ప్రమాదం...

మామిడి పంటపై తేనెమంచు పురుగు ఈ సమయంలో ఆశించే ప్రమాదం ఉంది. రైతులు అప్రమత్తంగా ఉండాలి. దీని నివారణకు ట్రిప్లుమెజో ప్రిమ్ పది శాతం మందును జల్లుకోవాలి. రైతులు ఎప్పటికప్పుడు పంటను పరిశీలించి ఉద్యాన అధికారుల సూచనలను పాటించాలి.

– రాజశేఖర్, జిల్లా ఉద్యాన అధికారి

మంచి తరుణం.. మించితే నష్టం

నర్సీపట్నం, న్యూస్‌టుడే

అనధికార కట్టడాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గడువు సమీపిస్తోంది. జిల్లాలో ఇప్పటికే చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు అవగాహన కల్పిస్తూ దరఖాస్తు చేసేందుకు త్వరపడాలని సూచిస్తున్నారు. అనుమతుల్లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్)కు జనవరి 23, అనధికార భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్)కు మార్చి 11తో గడువు ముగియనుంది.

■ నిబంధనలకు విరుద్ధంగా వేసిన లేఅవుట్లు, చేపట్టిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణతో చట్టబద్ధత లభిస్తుంది. భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతి పొందేందుకు 14 శాతం ఖాళీ స్థలం, అభివృద్ధి ఛార్జీలు చెల్లించాల్సిన పని లేదు. బ్యాంకు నుంచి రుణం పొందవచ్చు. ఆస్తి విలువ పెరుగుతుంది. మున్సిపాలిటీల్లో అనుమతుల్లేనివి, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన వాటికి బీపీఎస్ తప్పనిసరి. 1985 జనవరి నుంచి 2025 ఆగస్టు 31 మధ్యలో పూర్తయిన నిర్మాణాలకు ఇది వర్తిస్తుంది. 2025 జూన్ 30 లోపు రిజిస్ట్రేషన్లకు ప్లాట్లదారులు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

■ నర్సీపట్నం మున్సిపాలిటీలో ఇప్పటికే 101 మంది బీపీఎస్‌కు దరఖాస్తు చేశారు. వీరి నుంచి రూ.కోటి వరకు అపరాధ రుసుం వసూలు చేసి అధికారులు అనుమతులు మంజూరు చేశారు. ఎల్ఆర్ఎస్ నిమిత్తం ఈ ఏడాది 40 మంది దరఖాస్తు చేశారు. వీరి నుంచి రూ. 18 లక్షలు పురపాలక సంఘానికి జమ అయింది. గత ఏడాది 75 దరఖాస్తులు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎల్ఆర్ఎస్‌కు నిబంధనలకు లోబడి వీఎంఆర్‌డీఏ క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తోంది.

■ మున్సిపాలిటీల్లో బీపీఎస్‌కు ముందుగా రూ. 10 వేలు రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారి (టీపీఓ) సత్యనారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని గడువులోగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతులు పొందిన వారు బ్యాంకు రుణాలు పొందడంతోపాటు అవసరమైతే ఆస్తిని విక్రయించుకోవచ్చన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం పంచాయతీల్లో కార్యదర్శులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

(c) eenadu

రేపటి నుంచి..

'కొత్త జోన్ల' కార్యకలాపాలు

వార్డులు కేటాయించిన కమిషనర్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధిలో జోన్ల సంఖ్యను 8 నుంచి 10కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నూతన జోన్ల కార్యకలాపాలు జనవరి 1 నుంచి ప్రారంభం కానున్నాయి. కొత్త జోన్లకు వార్డులను కేటాయిస్తూ కమిషనర్ కేతన్‌గార్గ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

దొరికిన నగదు పోలీసులకు అప్పగింత

ఎలమంచిలి, న్యూస్‌టుడే: దారిలో దొరికిన రూ.47 వేల నగదు పోలీసులకు అప్పగించి తన ఉదారతను చాటుకున్నాడు ఎలమంచిలికి చెందిన ఎల్లపు సురేష్ అనే యువకుడు. పోలీసుల సమక్షంలో మంగళవారం ఈ నగదును బాధితురాలికి అప్పగించారు. కునిశెట్టి రేణుక అచ్యుతాపురం గ్రామీణ బ్యాంక్‌లో రూ.47 వేలు నగదు డ్రాచేసి ఎలమంచిలి బజారుకు వచ్చి తిరిగి ఆటోలో వెళుతుండగా ఈమె డబ్బు కవరు జారిపోయింది. ఇది సురేష్‌కు దొరకగా ఆయన పట్టణంలోని ట్రాఫిక్ ఏఎస్సైకు అప్పగించారు. పోలీసులు బాధితురాలిని రప్పించి సీఐ ధనుంజయరావు సమక్షంలో ఈ నగదును ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌ను పోలీసులు అభినందించారు.

కరుణకుమారికి అభినందనల వెల్లువ

విశాఖపట్నం, న్యూస్‌టుడే : అంధ మహిళల టీ-20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో మెరిసిన క్రీడాకారిణి పి.కరుణకుమారిని మంగళవారం జడ్పీ కార్యాలయంలో సత్కరించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, జడ్పీటీసీ సభ్యులు, సీఈఓ నారాయణమూర్తి ఆమె ప్రతిభను ప్రశంసించారు. శాలువాతో సత్కరించి, క్రికెట్ కిట్‌ను బహుమతిగా అందజేశారు.

బ్యాట్‌తో పరుగులు... బంతితో వికెట్లు..!

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025' టోర్నీలో భాగంగా మంగళవారం నిర్వహించిన సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో పోటీలు ఉత్కంఠగా సాగాయి. 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా గీతం డీమ్డ్ యూనివర్సిటీ బ్యాటర్ పి.శ్యామ్(సీనియర్స్ విభాగంలో..) నిలిచాడు.

▲ **డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 'వర్సెస్' గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు (సీనియర్స్):** మొదట గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 122 పరుగుల భారీ స్కోర్ చేసింది. పి.శ్యామ్ 56, కె.సాయివర్ధన్ 31 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్ వి.రాజు ఓ వికెట్ తీశాడు. తర్వాత డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 71 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో సీహెచ్.హరీష్ 21 పరుగులు చేశాడు. గీతం జట్టు బౌలర్లు మోహన్, శ్యామ్ చెరో వికెట్ తీశారు.

గెలుపొందిన గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు (సీనియర్స్)

నేటి మ్యాచ్‌లు (31-12-25)

▲ **ఉదయం 8 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ డిగ్రీ అండ్ పీజీ × బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(సీనియర్స్) ▲ **10 గంటలకు :** అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ కాలేజ్- ఎంవీపీ(సీనియర్స్) ▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఆంధ్ర మెడికల్ కాలేజ్(సీనియర్స్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

పి.శ్యామ్ (సీనియర్స్)

▲ **గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ 'వర్సెస్' ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు- శొంఠ్యాం (సీనియర్స్) :** తొలుత గాయత్రి జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. ఎం.డి. సల్మాన్ 34 పరుగులు చేశారు. ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు బౌలర్ జి.ఉదయ్ ఓ వికెట్ తీశాడు. తర్వాత ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు క్రీడాకారులు 9.3 ఓవర్లలో 63 పరుగులు చేసి, ఆలౌటయ్యారు. జట్టులో జి.ఉదయ్ 16 పరుగులు చేశారు. గాయత్రి జట్టు బౌలర్లు ఎం.డి. సల్మాన్, అఖిల్ చెరో రెండు వికెట్లు తీశారు.

విజయం సాధించిన గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు (సీనియర్స్)

రసవత్తరంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)- 2025'

సత్తా చాటిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ జట్టు (జూనియర్స్)

▲ **శ్రీ కన్యక జూనియర్ కళాశాల 'వర్సెస్' విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కాలేజ్ (జూనియర్స్) :** శ్రీ కన్యక జూనియర్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. వి.సాయిదర్షన్ 29, సీహెచ్.బనీత్ 25 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్ కె.వర్షన్ ఓ వికెట్ తీశాడు. తర్వాత విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. జట్టులో కె.వర్షన్ 34, పవన్ 17 పరుగులు చేశారు. శ్రీ కన్యక జట్టు బౌలర్ సీహెచ్.బనీత్ ఓ వికెట్ తీశాడు.

01-01-2026 నాటి మ్యాచ్‌లు

▲ **ఉదయం 8 గంటలకు :** గీతం డీమ్డ్ యూనివర్సిటీ × గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్-రుషికొండ (సీనియర్స్) ▲ **10 గంటలకు :** క్రైస్ట్ జూనియర్ కాలేజ్ × గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కాలేజ్ (జూనియర్స్) ▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏపీటీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజ్-చింతపల్లి × సాంకేతిక పాలిటెక్నిక్ కాలేజ్- పీఎం పాలెం (జూనియర్స్)

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Gift Partner
KL UNIVERSITY
(DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU
GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ఆంధ్రప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్
BHARAT
District Sponsor
Dolphin
Diagnostic Services
TIRUMALA
విద్యాసంస్థలు
Organised by
ఈనాడు ఈతరం క్లబ్

నరహరికి కానుకల సిరి!

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువుదీరిన అప్పన్న స్వామికి భక్తులు కానుకల రూపంలో సిరులు కురిపిస్తున్నారు. సింహాద్రినాథుడి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అందుకు తగ్గట్లుగానే హుండీ ఆదాయం కూడా ఉంది. 2025లో నరహరికి భక్తులు మొక్కుబడిగా సమర్పించిన నగదు, బంగారం, వెండి పెద్ద ఎత్తున హుండీల ద్వారా లభ్యమైంది. ★ అధికారుల లెక్కల ప్రకారం 380 రోజులకు(గత ఏడాది డిసెంబరులో కొన్ని రోజులు కలిపి) గాను అప్పన్న స్వామికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన నగదు రూ.29.47 కోట్లకు పైగా ఉంది. బంగారం, వెండి కూడా భారీగా వచ్చినట్లు లెక్కలు వెల్లడిస్తున్నాయి.

ఏడాదిలో మొత్తం ఇలా..

నగదు (రూ.లలో): 29,47,22,968

బంగారం (గ్రాములు): 1,462.29

వెండి (కిలోలు): 154.275

లెక్కింపులో అత్యధిక ఆదాయం వచ్చిన కొన్ని నెలలు	నెల	నగదు (రూ.లలో)	బంగారం (గ్రాములు)	వెండి (కిలోలు)
	మే	2,61,95,966	168.200	17.900
	జూన్	3,21,38,717	203.300	18.25
	ఆగస్టు	2,78,53,475	99.500	11.130
	అక్టోబర్	2,82,18,987	79.100	13.750

ప్రసాదంలో నత్త ఘటనపై విచారణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి పులిహోర ప్రసాదంలో నత్తగుల్ల వచ్చిందని సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దీనిపై విచారిస్తామని సింహాచలం దేవస్థానం ప్రసాదాల తయారీ విభాగం ఏఈవో రమణమూర్తి తెలిపారు. యూట్యూబర్లైన భార్యాభర్తలు ఈ నెల 29న సింహాద్రి అప్పన్న స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం పులిహోర ప్రసాదం కొనుగోలు చేయగా అందులో నత్తగుల్ల ఉన్నట్లు గుర్తించారు. ఆ మేరకు ప్రసాదాల కౌంటర్ వద్ద ఈ విషయం చెప్పగా అక్కడ సిబ్బంది మరొక పొట్లం ఇచ్చి నిర్లక్ష్యంగా పంపేశారని సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్ట్ చేశారు. సంబంధిత వీడియో మంగళవారం తీవ్ర కలకలం రేపింది. ఏఈవో రమణమూర్తి స్పందిస్తూ జరిగిన ఘటనపై సంబంధిత వ్యక్తులు అధికారులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. ప్రసాదంలో నత్తగుల్ల అంశం అనుమానాస్పదంగా ఉందన్నారు. హిందూ ధర్మంపై కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని, ఒకవేళ అసత్య ఆరోపణలతో ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రాజుగారిబీడు వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న సచ్చిదానంద సరస్వతి స్వామి

అపూర్వం... ఉత్తర ద్వార దర్శనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన పట్టణంలోని పాండురంగ, వేంకటేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు తరించారు. తెల్లవారుజాము నుంచి స్వామి వార్ల దర్శనానికి బారులు తీరారు. రాజుగారిబీడులోని వేంకటేశ్వర ఆలయంలో తపోవనం సచ్చిదానంద సరస్వతి స్వామి ప్రత్యేకంగా పూజలు చేశారు. పాండురంగస్వామి ఆలయంలో అర్చకులు డాక్టర్ కృష్ణస్వామి ఆధ్వర్యంలో క్రతువు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు.

'పేట' అభివృద్ధికి మంత్రి అనిత ప్రత్యేక కృషి

నక్కపల్లి, న్యూస్‌టుడే: పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి వంగలపూడి అనిత ఎనలేని కృషి చేస్తున్నారని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అడ్డురోడ్డును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి అనిత చిత్రపటాలకు నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సదర్భంగా గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, పెదిరెడ్డి చిట్టిబాబు, గుర్రం రామకృష్ణ, పెట్ల లింగంనాయుడు తదితరులు విలేకరులతో మాట్లాడారు. ఏడాదిన్నర కాలంలో అనిత నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, దీని కొనసాగింపులో భాగంగానే పరిశ్రమలతోపాటు, అందరి ఆమోదంతో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయిస్తున్నారన్నారు. పరిశ్రమలతో లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని వైకాపా నేత ధర్మశ్రీ రెండు నియోజకవర్గాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి అనితకు వీరంతా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెలగా శ్రీను, దార్ల కృష్ణ, అల్లు నరసింహమూర్తి, జానకి శ్రీను, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు, మంత్రి అనిత చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వాడీవేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ (జడ్పీ) సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా జరిగింది. వివిధ అంశాలకు సంబంధించి అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల హాజరు నుంచి అక్రమ మట్టి తవ్వకాల వరకు పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. సభ్యుల ప్రశ్నలకు జిల్లా అధికారులు సంతృప్తికర స్థాయిలో సమాధానాలు ఇవ్వలేకపోయారు. ఆయా సందర్భాల్లో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్ జోక్యం చేసుకొని సర్ది చెప్పడంతో సభ్యులు శాంతించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు మొదలైన సమావేశం మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.1631 కోట్లతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను జడ్పీ సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

ప్రొటోకాల్ పాటించరా..?

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఇతర అధికారిక కార్యక్రమాలకు సంబంధించి పలువురు అధికారులు ప్రొటోకాల్ అంశం పరిగణలోకి తీసుకోవడం లేదని జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే.. మండల స్థాయి అధికారులు సమాధానాలు దాట వేస్తున్నారన్నారు. అనకాపల్లి మండల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడంపై ఎంపీడీఓకు నోటీసు జారీ

వివిధ అంశాలపై అధికారులను నిలదీసిన సభ్యులు

చేసినా.. నేటికీ స్పందన లేదన్నారు. ఇకపై ప్రొటోకాల్ పాటించేలా చర్యలు తీసుకుంటామని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హామీ ఇచ్చారు.

మండలాల విలీనం వద్దు..!

అడ్డురోడ్డు కేంద్రంగా ఏర్పాటయ్యే రెవెన్యూ డివిజన్‌లో రాంబిల్లి, అచ్యుతాపురం, ఎలమంచిలి మండలాలను కలపొద్దని జడ్పీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. అనకాపల్లి డివిజన్‌లో కొనసాగించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

వైద్యులు ఎక్కడ..?

ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని, క్షేత్రస్థాయిలో పని చేసే ఉద్యోగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆశా కార్యకర్తలకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని పలువురి సభ్యులు ఆందోళన తెలిపారు. అలాగే పోస్టుమార్టం కేంద్రాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

సమావేశంలో కలెక్టర్లు దినేష్‌కుమార్, విజయకృష్ణన్, హరేంధిరప్రసాద్, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర

ఆయా అంశాలపై దృష్టి సారించి, పరిష్కార చర్యలు తీసుకుంటామని అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్యాలయం(అనకాపల్లి)లో గిరిజనులకు ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, ఔషధాల కోసం రూ.20 వేల బడ్జెట్ కేటాయించామని కలెక్టర్ పేర్కొన్నారు.

కాలుష్య నివారణ చర్యలేవి..?

పరవాడ, రాంబిల్లి మండలాల పరిధిలో కాలుష్య తీవ్రత అధికంగా ఉంటోందని, లారీలు అధిక లోడుతో ప్రయాణిస్తుండడంతో రహదారులు దెబ్బతింటున్నాయని పలువురి సభ్యులు పేర్కొన్నారు. పీసీబీ అధికారులు, ఆర్టీఏ అధికారులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాల పరిష్కారానికి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు హామీ ఇచ్చారు.

ఇతర అంశాలు ఇలా..!

★ నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అనర్హులైన వారు పింఛన్లు పొందుతున్నారని, కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, దేవాదాయ శాఖ పరిధిలో అనకాపల్లిలో ఓ గుత్తేదారు ఆలయాలు నిర్మిస్తే, మరొకరికి చెక్కులు అందించారని, విద్యాశాఖ పనితీరు అధ్వానంగా ఉందని, నర్సీపట్నం పరిధిలో వసతి గృహాలను, పాఠశాలలను పట్టించుకోవడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని పలువురు ఆరోపించారు. సీపీఎం నాయకుడు అప్పలరాజుపై నమోదు చేసిన పీడీ యాక్టు కేసు ఉపసంహరించుకోవాలని కోరారు.

★ ఇటీవల మృతి చెందిన కొయ్యూరు జడ్పీటీసీ సభ్యులు వారా నూకరాజుకు సభ్యులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ వైద్య సేవలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతిరోజు కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

టోమోథెరపీ యూనిట్ ప్రారంభోత్సవంలో ఎంపీ శ్రీభరత్, ఆసుపత్రి వైద్యులు

నాటకోత్సవాల్లో కళాకారుల ప్రతిభ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో జార్జిక్లబ్ నిర్వహిస్తున్న నాటకోత్సవాల్లో కళాకారులు ప్రతిభ భూపారు. మంగళవారం నిర్వహించిన నాటికలను గవర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర ప్రారంభించారు. ఆఖరి రోజున ప్రదర్శించిన శ్రీకాకుళం జిల్లా కళాకారులు 'మాయాజాలం', పెందుర్తి కళాకారులు 'నీళ్లు, నీళ్లలో' నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జార్జిక్లబ్ అధ్యక్షులు బీఎస్ఎంకే జోగినాయుడు, కార్యదర్శి బుద్ద కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న గవర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర

ఉత్సాహంగా ప్రాంతీయస్థాయి క్రీడలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: ప్రాంతీయస్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడలు మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. బాలికల వాలీబాల్ పోటీల్లో విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ జట్టు ప్రథమ స్థానంలో, ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. చదరంగం పోటీల్లో భీమిలి మహిళా పాలిటెక్నిక్ జట్టు ప్రథమ, సాయి గణపతి పాలిటెక్నిక్ జట్టు ద్వితీయ స్థానాలు సాధించాయి. ఖో-ఖో పోటీల్లో భీమిలి జట్టు, బెహరా పాలిటెక్నిక్ జట్టు తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్నాయి. ప్రతిభ చూపిన వారిని అధ్యాపకులు, నిర్వాహకులు అభినందించారు.

EENADU
e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

న్యూఇయర్‌లో ఎలాంటి పెట్టుబడి లేకుండా నచ్చిన టైమ్‌లో బిజినెస్ చేసుకొని అధికఆదాయం పొందండి. అనుభవం, అర్హతలేదు. 9705877799, 8096225555

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.6999/Sft 3bhk Smart Flat 2450 sft Google Automation, Touch Swiches, Glass Lift, Generator, 2 parking. Ph: 7893126804

GENERAL

2BHK FLAT FOR SALE
2BHK Flat Sale in decent condition + Utility + 2 Balconies area of 1248 sft with carpark
@ DUTCH HOUSE APTS, Opp. Park Hotel, RK Beach Road, Vizag.
Agents not entertained
✆ 98440 97400

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం గోవిందపురంరోడ్డు, హైవేకి ½km తార్రోడ్డు పేసింగ్ 9ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.

TO LET

GENERAL

3BHK First Floor for Rent in East Point Colony, Two Balconies towards Main Road, available parking. Mob Number: 8142333787

JOBS

URGENTLY REQUIRED
Asst. Manager Internal Audit-1 : Min 2 Yrs Exp.
Executive Internal Audit -1
Freshers can apply
Work Location: Gambheeram, VSP
Qlfy: CA / CA Inter / CMA / M. Com / MBA
HKMCF-AP
Gambheeram, VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

WALK-IN-INTERVIEW
A Fast Growing ORG. (I.S.O. Certified) Requires the below vacancies.
❖CHIEF ADMIN. OFFICERS: M/F
☛Eligible: Min.5 years exp.in any Dept. Any Sector
☛Package: 1,10,000/- Per Month
❖OFFICE INCHARGE: M/F
☛Qlf: Any Degree, Age: 30 Years and above. Training period one Month Exp. No bar.
☛Package: 70,000/- P.M.
Note: Interviews at Office Premises and Joining Immediately.
INTERVIEWS ON: 31st - Dec & 1st Jan
Con: K.B.S. SEKHAR
DOCTORS COLONY, VSP
✆ 6304203122
9290060887

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ తీరానికి బోటు తరలింపు

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేట-బోయపాడు తీరాల మధ్య సోమవారం ఒడ్డుకు కొట్టుకొచ్చిన భారీ బోటును మంగళవారం తిరిగి సముద్ర మార్గంలో కాకినాడ తరలించారు. కాకినాడకు ప్రాంతానికి చెందిన బోటును గుర్తు తెలియని వ్యక్తులు తీసుకొచ్చి సముద్రం మధ్యలో వదిలేయడంతో ఇక్కడి తీరానికి కొట్టుకొచ్చినట్లు పోలీసులు బోటు యజమాని ద్వారా తెలుసుకున్నారు. బోటు యజమాని దీన్ని తీసుకెళ్లేందుకు మరో మూడు బోట్లను తీసుకుని మంగళవారం తీరానికి చేరుకున్నా వారి ప్రయత్నం ఫలించలేదు. చివరికి పొక్లెయిన్ సాయంతో ఒడ్డున చిక్కుకున్న బోటును సముద్రంలోకి నెట్టారు. దీంతో బోటు కాకినాడ బయలుదేరింది.

సముద్రంలోకి బోటును నెడుతున్న పొక్లెయిన్

నిందితుడికి 20 ఏళ్ల జైలు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.52 వేల జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఆ జరిమానా సొమ్ములో రూ.50 వేలను బాధితురాలికి ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ మంగళవారం అందించిన కేసు వివరాలివి. విశాఖ ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న కె.నరసమ్మ అలియాస్ నరసింగ్ (35) ఓ బాలిక(8)కు మాయమాటలు చెప్పి, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఏడాది మార్చిలో బాలికకు రక్తస్రావం జరగడంతో, కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

బంగారంపై ఆశే.. జైలుపాలుజేసింది!

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఒంటరిగా ఉన్న వృద్ధురాలి కాళ్లు, చేతులు కట్టేసి, నోటిలో వస్త్రాలు కుక్కేసి... 10 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన నలుగురు నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని డీసీపీ(క్రైం) లతామాధురి తెలిపారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...'పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం రామాయణపురం ప్రాంతానికి చెందిన ఎన్.నిర్మలకుమారి భర్త గతంలోనే చనిపోయారు. కుమార్తె లిఖితతో కలిసి ఇంటి వద్దే టిఫిన్ దుకాణంతో జీవనం సాగిస్తుంది. నిర్మల అప్పుడప్పుడు ఆరిలోవ సమీప ధారపాలెంలో అద్దె ఇంట్లో ఉంటున్న పెద్దనాన్న కొడుకు దుర్గాప్రసాద్ ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేది. అలా దుర్గాప్రసాద్ ఇంటి యజమాని ఎం.వసంత(66)తో పరిచయం పెంచుకుంది. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేసింది. కుమార్తెతో పాటు, తమ సొంతూరికి చెందిన అభిరామ్, మణిరత్నంతో కలిసి చోరీకి ప్రణాళిక సిద్ధం చేసింది. వారంతా ఈనెల 13న విశాఖ వచ్చి, అదే రోజు రాత్రి చోరీకి ప్రయత్నించి విఫలమయ్యారు. మరుసటి రోజు రాత్రి పది గంటల సమయంలో తల్లీ, కుమార్తె బయట కాపలా ఉన్నారు. యువకులు ఇద్దరూ లోపలకు వెళ్లి.. వృద్ధురాలిని కట్టేసి, ఆమె వద్ద ఉన్న సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు, 8 తులాల వెండి ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. కాసేపటికి తేరుకున్న వృద్ధురాలు ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నారు' అని తెలిపారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన సీఐ వి.చక్రధర్, సిబ్బంది రామారావు, చంద్రశేఖర్, హరికృష్ణ, రామదాసును సీపీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లతామాధురి, చిత్రంలో ఇతర పోలీసులు

భవనం నుంచి జారిపడి కార్మికుడి మృతి

అనకాపల్లి పట్టణం: పట్టణంలోని రాణిగారి పూలతోట వద్ద నిర్మిస్తున్న భవనం నుంచి జారిపడి కార్మికుడు మృతిచెందాడు. కె.కోటపాడు మండలం గరుగుబిల్లికి చెందిన గనిమిశెట్టి కాశిబాబు (52) సోమవారం భవనంపై ఐదో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందాడు. భార్య చిన్నమ్మలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	131	130
లైవ్	158	150
డ్రెస్డ్	229	270
స్కిన్‌లెస్	261	280

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: ఈషా రామచంద్ర: దండోరా, వెంకటేశ్వర: శంబాల, పర్తిసాయి: అవతార్3, సత్యనారాయణ స్క్రీన్1: ఛాంపియన్ స్క్రీన్2, అవతార్3 ఉదయం, మొదటి ఆట, దండోరా మేట్నీ , రెండోఆట, షిర్డిసాయి: అఖండ 2
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: ఛాంపియన్, స్క్రీన్-2: వృషభ

రీ సర్వేపై అవగాహన ర్యాలీ

నక్కపల్లి: జనవరి 2నుంచి మొదలయ్యే నాలుగో విడత రీ సర్వేకు సంబంధించి మండలంలోని చినదొడ్డిగల్లులో మంగళవారం అధికారులు అవగాహన ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తి మాట్లాడుతూ రీసర్వేని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగానే రైతులందరికీ సమాచారం అందిస్తామని, సూచించిన తేదీల్లో అందుబాటులో ఉంటే దగ్గరుండి సర్వే చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెలగా శ్రీనివాసరావు, వెలగా సుధాకర్, తోట సత్తిబాబు పాల్గొన్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

మట్టిరోడ్డుతో పాట్లు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గవరపాలెం బృందావన కాలనీలో మట్టిరోడ్డుతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని అధికారులు చెబుతున్నా పనులు జరగడం లేదు. సదుపాయాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. కాలనీలో రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

బృందావన కాలనీలో మట్టిరోడ్డు

మంగవరంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మంగవరం పంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టారు. రహదారికి ఇరువైపులా పెరిగిపోయిన చెత్త, వ్యర్థాలను పొక్లెయిన్ ఏర్పాటుచేసి కార్యదర్శి కొండరావు తొలగించారు. దీంతోపాటు తాగునీటి పథకాలు శుభ్రం చేయించారు. కాలువల్లో పూడికతీత చేపట్టి, బ్లీచింగ్ చల్లించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు సూచించారు.

గోతులు పూడ్చరూ!

ఎలమంచిలి, న్యూస్‌టుడే: రేగుపాలెం పాత జాతీయ రహదారిపై పడిన గోతులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. వీటిని కప్పుతున్నా పనుల్లో నాణ్యత లేక మళ్లీ అక్కడే గోతులు ఏర్పడుతున్నాయి. నిత్యం వాహనాల రాకపోకలతో ఈమార్గం రద్దీగా ఉంటుంది. ప్రమాదాలకు తావులేకుండా పక్కారోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అప్పలరాజుపై కేసులు ఎత్తేయాలి

నక్కపల్లి, న్యూస్‌టుడే: సీపీఎం నాయకుడు ఎం.అప్పలరాజుపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తేయాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రాజయ్యపేటలో మంగళవారం నిరసన తెలిపారు. కావాలనే ఆయనపై తప్పుడు కేసులు పెట్టారని అన్నారు. కార్యక్రమంలో మహేష్‌బాబు, స్వామి, నరేష్, వసంతమ్మ, లక్ష్మి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: యువకులు డ్రగ్స్ తీసుకుంటే భవిష్యత్తు నాశనమవుతుందని ఎస్సై విభీషణరావు హెచ్చరించారు. డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం శిక్షణ ... విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చెట్ల నరికివేత

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పోలిరెడ్డిపాలెం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై పలు భారీ చెట్లను అక్రమార్కులు నరికేస్తున్నారు. రాంబిల్లి మండలంలోని ప్రైవేట్ పరిశ్రమకు కలపను అందించడానికి వీలుగా రాత్రి సమయాల్లో చెట్లు నరికేసి వాహనాల్లో తరలిస్తున్నారు. అధికారులు నిఘా పెంచి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాం

కోటవురట్ల, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాం, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. పింఛన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాలు అమలు చేశామన్నారు. అడ్డురోడ్డులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.

నేడు, రేపు మద్యం దుకాణాలు మూసివేయాలని వినతి

కొత్తూరు (అనకాపల్లి): కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యాన్ని అదుపు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాణిక్యం, వరలక్ష్మి మంగళవారం జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి సుధీర్‌కు వినతి పత్రం అందజేశారు. డిసెంబర్ 31తో పాటు జనవరి ఒకటో తేదీన అన్ని మద్యం దుకాణాలు మూసివేయాలని కోరారు.

ఉపాధ్యాయ సంఘ నాయకులకు సత్కారం

నక్కపల్లి: మండలానికి చెందిన ఏపీపీటీఎఫ్ నాయకులను ఉపాధ్యాయులు మంగళవారం నక్కపల్లిలో సత్కరించారు. ఇటీవల ఏర్పాటు చేసిన జిల్లా నూతన కార్యవర్గంలో మండలానికి చెందిన ఉపాధ్యాయులు డి. కొండలరావు, ఎస్. విజయశ్రీ, ఎస్. ఫల్గుణరావు, బి. శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

నాయకులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

అతివలకు అక్షర తిలకం

'ఉల్లాస్'తో డ్వాక్రా మహిళలకు విద్య

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

డ్వాక్రా సంఘాల్లో అందరు మహిళలు అక్షరాస్యులు కావాలనేది ప్రభుత్వ లక్ష్యం. కొన్ని సంఘాల్లో ఇప్పటికీ నిరక్షరాస్యులు ఉన్నారు. వీరిని కూడా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో వివిధ డ్వాక్రా సంఘాల్లో 1941 మంది నిరక్షరాస్యులను గుర్తించారు. వీరికి చదువు నేర్పించడానికి సంఘాల్లో చదువుకున్న 191 మహిళలతో నేర్పిస్తారు. ముందుగా వీరికి శిక్షణ ఇస్తారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలను ఆర్థికంగా చేయూతను అందించేలా డిజిటల్ లక్ష్మీల పేరుతో చదువుకున్న మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు చదువురాని వారికి విద్యాబోధన అందించేలా చర్యలు చేపడుతోంది.

చదువు నేర్చుకుంటున్న మహిళలు

✦ జీవీఎంసీలో ఉల్లాస్ అమల్లో ఆలస్యం చోటుచేసుకుంది. విద్యాబోధన చేసే వాలంటీర్ల ఎంపిక ఆలస్యంకాగా.. పుస్తకాలు కూడా రాలేదు. సమస్యను గుర్తించి అధికారులు జీవీఎంసీ పరిధిలో డ్వాక్రా మహిళల్లో చదువుకున్న వారిని గుర్తించి వీరిని వాలంటీర్లుగా ఎంపిక చేశారు. జనవరి 1 నుంచి వీరికి అనకాపల్లిలో శిక్షణ ఆరంభిస్తారు. 100 గంటల పాటు విద్యాబోధన చేసి మార్చి 31న పరీక్ష నిర్వహిస్తారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా

అనకాపల్లిలో చదువురాని మహిళలను గుర్తించాం. వీరికి 100 గంటల పాటు పాఠాలు నేర్పిస్తాం. వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి మహిళలకు బోధన చేసేలా చర్యలు చేపడుతున్నాం. – చిన్నికృష్ణ, నోడల్ అధికారి, వయోజన విద్య

రహదారి విస్తరణకు వేళాయే..

పాయకరావుపేట, న్యూస్‌టుడే

పేట ప్రధాన రహదారి విస్తరణకు సన్నాహాలు ఊపందుకున్నాయి. ఎన్నో ఏళ్ల నుంచి పట్టి పీడిస్తున్న సమస్యకు త్వరలోనే మోక్షం కలగనుంది. పదేళ్ల క్రితం రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టారు. అప్పట్లోనే పనులకు బ్రేకు పడింది. అనంతరం 2014లో మరో సారి పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టినప్పటికీ కోర్టు వివాదంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చింది.

✦ ఈసారి రహదారి విస్తరణను హోం మంత్రి అనిత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. రెండు వరుసల రాదారిగా విస్తరించాలని నిర్ణయించారు. సెంటర్ లైటింగు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీనికోసం వీఎంఆర్డీఏ నుంచి రూ. 4.70 కోట్ల నిధులు మంజూరు చేయించారు. సుమారు 2 కి.మీ. పొడవైన రోడ్డును గౌతమ్ కూడలి నుంచి జాతీయ రహదారి వై కూడలి వరకు విస్తరించనున్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద తొలగించిన ఆక్రమణలు

దశలవారీగా ఆక్రమణల తొలగింపు..

ప్రధాన రహదారి వాస్తవంగా 70 నుంచి 80 అడుగుల వెడల్పుతో ఉంది. ఆక్రమణలు పెరిగిపోయాయి. రోడ్డు పక్కన ఉన్న ఇంటి యజమానులు సైతం రోడ్డును ఆక్రమించుకుని దుకాణ సముదాయాలు నెలకొల్పారు. కొంతమంది అక్రమార్కులకు రహదారి వ్యాపార కూడలిగా మారింది. దుకాణాలు ఏర్పాటు చేసి వాటిని అద్దెలకు ఇచ్చేశారు. పంచాయతీ సిబ్బంది, అన్ని పార్టీల నాయకుల సహకారం తోడైంది. ఒక్కో వ్యక్తి నాలుగైదు దుకాణాలు ఏర్పాటు చేసి అద్దెల ద్వారా రూ.లక్ష వరకు ఆర్జిస్తున్నారు. దీంతో రోడ్డు విస్తరించేందుకు అడ్డంకులు వస్తున్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హోంమంత్రి అనిత ఆక్రమణల తొలగింపు దశలవారీగా చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. తొలి విడతలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించేశారు. మిగతా చోట్ల ముందుగా విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో పాటు ఆక్రమణదారులకు తాఖీదులు జారీ చేయనున్నారు. ఇప్పటికైనా అందరి సహకారం లభిస్తే పేట రోడ్డుకు మహర్దశ పడుతుంది. వేలాది మంది పడుతున్న ట్రాఫిక్ కష్టాలకు తెరపడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గడ్డకట్టిన సిమెంట్

మునగపాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గత వైకాపా ప్రభుత్వంలో నాడు- నేడు పథకంలో రూ. 90 లక్షలతో చేపట్టిన భవనాలు నేటికీ అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఈ పాఠశాలలో ఐదు అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. వీటిని పూర్తి చేయకుండానే విడిచిపెట్టారు. పనుల కోసం నిల్వచేసిన సిమెంట్ బస్తాలు గడ్డకట్టి పాడైపోయాయి. – న్యూస్‌టుడే, మునగపాక

అసంపూర్తిగా పాఠశాల భవనం

ప్రహరీలు లేక అవస్థలు!

అనకాపల్లి గ్రామీణం, ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అనకాపల్లి మండలం తారక రామాకాలనీ, ఎలమంచిలి మండలం రేగుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలకు ప్రహరీ లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఆకతాయిలు ఆవరణలోకి ప్రవేశించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. నాడు-నేడులో నిధులు ఉన్నా అనుమతులు లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రహరీ లేని రేగుపాలెం పాఠశాల

అంగన్‌వాడీ కేంద్రానికి..

పాయకరావుపేట గ్రామీణం: మండలంలోని నామవరం అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో చిన్నారులకు రక్షణ కరవైంది. కేంద్రానికి సమీపంలోనే సాగునీటి కాలువ ఉంది. వర్షాలు పడితే ఈ కాలువలో వరదనీరు ప్రవహిస్తుంది. పిల్లలు బయటకు వెళ్తే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. దీంతోపాటు పశువులు, ఇతరులు లోనికి వస్తున్నాయని సిబ్బంది పేర్కొంటున్నారు. తాత్కాలికంగా చుట్టూ కంచె వేసినట్లు తెలిపారు. అధికారులు సమస్యపై స్పందించి మరుగుదొడ్డి, ప్రహరీ, తాగునీటి వసతులు కల్పించాలని గ్రామస్థులు, సిబ్బంది కోరుతున్నారు.

నామవరం అంగన్‌వాడీ కేంద్ర భవనం

దెబ్బతిన్న షెడ్లు.. కాలిపోయిన కేబుళ్లు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రైల్వేస్టేషన్‌లో ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ బోగీలు దగ్ధమైన ప్రమాదంలో ఆధునికీకరణ పనులకు నష్టం కలిగింది. రెండు ఏసీ బోగీలు కాలిపోయిన ప్రాంతంలో ఒకటో నంబరు ప్లాట్‌ఫాంకు చెందిన షెడ్డు పాడయ్యాయి. వేడి, దట్టమైన పొగకు రేకులు దెబ్బతిన్నాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఇక్కడ కొత్తగా షెడ్డు నిర్మించి కోచ్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటుకు వేసిన కేబుళ్లు కాలిపోయాయి. అగ్నిమాపక అధికారులు మంటలు అదుపు చేయడంతో కొత్తగా నిర్మించిన ప్రయాణికుల ఏసీ వెయిటింగ్ హాల్‌కు మంటలు వ్యాపించలేదు. స్టేషన్ బయట చెత్త కుప్పలు తొలగించి దహనం చేసే తాత్కాలిక కోడు నిర్మించారు. ఇదే ప్రాంతంలో బోగీలు దగ్ధం కావడంతో అగ్నిమాపక వాహనాలు బోగీల దగ్గరకు వెళ్లలేని గాయి. బోగీల్లో సగం కాలిపోయిన దుప్పట్లు, రగ్గులు ప్లాట్‌ఫాంపై ఒక దగ్గర కుప్పలుగా పోసి ఉంచారు.

మంటలకు దెబ్బతిన్న ఒకటో నంబరు ప్లాట్‌ఫాం పైషెడ్డు, కోచ్ డిస్‌ప్లే సామగ్రి

ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

అనకాపల్లి పట్టణం, గ్రామీణం, కొత్తూరు, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి దేమునిగుమ్మం ఆలయంలో ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు వెంకన్న అలంకరణలో దర్శనమిచ్చారు. రాజాపాలెం వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు.

అనకాపల్లిలో..

అంజయ్యకాలనీలో..

గవరపాలెంలో..

దార్లపూడిలో కల్యాణ వెంకటేశ్వరస్వామి

కశింకోట వేణుగోపాలస్వామి వాహన ఊరేగింపు

రాంబిల్లి, మునగపాక, ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వీరభద్రపేట స్వయంభూ వేంకటేశ్వరుని ఆలయం కొండ మెట్ల వద్ద భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. దిమిలిలో శ్రీలక్ష్మీనారాయణస్వామిని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు దంపతులు దర్శించుకున్నారు. మునగపాక, గవర్ల అనకాపల్లి, మూలపేట గ్రామాల్లో సీతారాములను ఊరేగించారు. పాలెపల్లి అచ్చెంపేట లక్ష్మీనృసింహస్వామికి అభిషేకాలు చేశారు.

ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల: ధర్మవరం, ఎస్.రాయవరం, తిమ్మాపురం ఆలయాల్లో స్వామి ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. నక్కపల్లి, కాగిత, చినదొడ్డిగల్లు, ఉద్దండపురం, గుల్లిపాడు, రమణయ్యపేట, రేబాక, ముకుందరాజుపేట, దోసలపాడు, వేంపాడు, గొడిచర్లలో భక్తులు స్వామి ఆలయాలకు భారీగా వెళ్లారు. చినదొడ్డిగల్లు, ఉద్దండపురం, కాగిత తదితర ప్రాంతాల నుంచి భక్తులు కాలినడకన ఉపమాక వెంకన్న ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కోటవురట్ల మండలం పాములవాక పురవీధుల్లో పల్లకీలో నగర సంకీర్తన చేశారు.

అచ్యుతాపురం, కశింకోట, ఎలమంచిలి: హరిపాలెంలో వెంకటేశ్వ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. మండలంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాలను నిర్వహించారు. కశింకోట వేంకటేశ్వర ధ్యానమందిరంలో స్వామి వజ్రకవచాలంకరణలో దర్శనమిచ్చారు. వేణుగోపాలస్వామి దేవాలయంలో 108 కలశాలతో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఎలమంచిలిలోని వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎంపీ చలపతిరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉపమాకలో రంగనాథుని అలంకరణలో స్వామి, భక్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఎలమంచిలిలో వాడపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు కూటమి నాయకులు

దేమునిగుమ్మం వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

మునగపాక రామాలయంలో..

ఉపమాకకు పోటెత్తిన భక్తులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాకకు భక్త జనమే.. ఏ నోట విన్నా గోవింద నామస్మరణే.. ఉత్తరద్వార దర్శనానికి ఉపమాక పుణ్యక్షేత్రానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చక బృందం కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు తదితరులతో కలిసి తిరువారాధనం కొండపై నిజరూపానికి అభిషేకం చేశారు. తర్వాత ఉత్సవమూర్తులను రంగనాథస్వామి అలంకరణలో శేషతల్పంపై ముస్తాబు చేసి ఉత్తర ద్వారానికి ఎదురుగా ఉంచారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. కొండపై నిత్య ఉత్తర ద్వార దర్శనమిచ్చే మూలవిరాట్‌తోపాటు రంగనాథస్వామిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామునుంచే విశాఖ, పశ్చిమ ఉన్న కాకినాడ జిల్లాలోని అనేక ప్రాంతాలనుంచి వేలాదిగా తరలి వచ్చారు. నక్కపల్లి-ఉపమాక ప్రధాన రహదారి భక్తులు, వాహనాలతో కిటకిటలాడిపోయింది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నక్కపల్లి, ఎస్.రాయవరం సీఐలు జె.మురళి, ఎల్.రామకృష్ణతో పాటు పలువురు ఎస్సైలు, అధిక సంఖ్యలో కానిస్టేబుళ్లు రెండు గ్రామాల నడుమ, ఆలయంలో గస్తీ నిర్వహించారు.

రోడ్డు పక్కన ఆక్రమణలు తొలగించండి

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల మండలంలో ప్రధాన రహదారి పక్కన ఆర్అండ్‌బీ స్థలాల ఆక్రమణలు తొలగించాలని జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి మంగళవారం విశాఖలో జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ విజయకృష్ణన్‌కు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోనే కాకుండా, పలు గ్రామాల్లో ప్రధాన రహదారుల పక్కన స్థలాలు ఆక్రమించి, దుకాణాలు నిర్మిస్తున్నారన్నారు. దీనివల్ల ట్రాఫిక్ అంతరాయంతోపాటు, వాహనాలపై ప్రయాణించే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గొల్లపేటలో కిడ్నీ వ్యాధులు ఎందుకు వస్తున్నాయో కారణాలపై అధ్యయనం చేయించాలని కలెక్టర్‌ను కోరారు.

కొరత సృష్టిస్తే చర్యలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో అవసరమైన యూరియా రైతులకు అందుబాటులో ఉంచామని పేట సబ్‌డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఉమాప్రసాద్ చెప్పారు. ఖరీఫ్‌లో పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల, ఎస్.రాయవరం, నాతవరం, మాకవరపాలెం మండలాల్లో రైతుల కోసం ప్రస్తుతం 122 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. నిపుణుల సిఫార్సు మేరకు మాత్రమే యూరియా వినియోగించాలని ఏడీఏ సూచించారు.

నక్కపల్లి, కోటవురట్ల, న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత సృష్టిస్తే ఎరువుల డీలర్లపై చర్యలు తప్పవని తహసీల్దారు ఆర్.నరసింహమూర్తి, వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ హెచ్చరించారు. నక్కపల్లి రెవెన్యూ కార్యాలయంలో డీలర్లతో మంగళవారం వీరిద్దరూ సమావేశమయ్యారు. ప్రస్తుతం పలు రైతు సేవా కేంద్రాల్లో 22 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులంతా ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు. రబీలో యూరియా అందుబాటులో ఉంచుతామని కోటవురట్ల మండల వ్యవసాయాధికారి సరోజిని తెలిపారు. కైలాసపట్నం, బీకే.పల్లి, కోటవురట్ల రైతు సేవా కేంద్రంలో ఇప్పటికే అందుబాటులో ఉంచామన్నారు. పి.కొత్తపల్లి, జల్లూరులో ప్రైవేట్ డీలర్స్ దగ్గర ఎరువు ఉందన్నారు.

ఎలమంచిలి గ్రామీణం: వరి కోతల అనంతరం అపరాల పంటలు వేసుకునే రైతులు మూడు నుంచి నాలుగు ఆకులదశలో వేప నూనె పిచికారీ చేసుకోవాలని ఏవో మోహనరావు పేర్కొన్నారు. పోతిరెడ్డిపాలెం, తెరువుపల్లిలలో పొలంబడి నిర్వహించారు.



నక్కపల్లిలో డీలర్లతో మాట్లాడుతున్న అధికారులు

ఎలమంచిలిలో ర్యాలీ

సమాచార హక్కు చట్టం ఆయుధం

ఎలమంచిలి: సమాచారహక్కు చట్టం ప్రజలకు ఒక ఆయుధం వంటిదని మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరాజు అన్నారు. సమాచార హక్కు చట్టం ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా ఎలమంచిలిలో మంగళవారం ఆయన మెప్మా సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా ప్రజలకు తమకు కావాల్సిన సమాచారం తెలుసుకోవచ్చన్నారు. మున్సిపల్ అధికారులు మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కృష్ణ చైతన్య సూచించారు. రహదారి భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ఎలమంచిలిలో సర్కిల్ పోలీసులు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐ ధనుంజయరావు, ఎస్సైలు ఉపేంద్ర, సావిత్రి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో శిక్షణ డీఎస్పీ పోలీసులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: పూడిమడక రహదారి నుంచి సాయిబాబ కోవెలకు వెళ్లే రహదారిలో ఒక వైపు కాలువలను పూర్తిగా కప్పేశారు. – బీహెచ్ఎస్‌వీ రామారావు, అనకాపల్లి, ✓: కాలువల్లో మట్టి తొలగిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని విజయరామరాజుపేట వద్ద సీసీ రహదారిపై గోతులు పడ్డాయి. – రామ్‌కుమార్, అనకాపల్లి, ✓: మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. – గోపాలకృష్ణ, జీవీఎంసీ ఈఈ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి కొమ్మాయి గుండం చెరువు వద్ద నడక మార్గం తుప్పలతో నిండిపోయింది. – శ్యామ్, ఎలమంచిలి, ✓: ఈ మార్గాన్ని శుభ్రం చేయిస్తాం. – ప్రసాదరాజు, కమిషనర్

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేట పాత పంచాయతీ కార్యాలయం ఆవరణలో తుప్పలు, ముళ్ల పొదలు పెరిగిపోయాయి. దీంతో పందులు, విషసర్పాలు సంచరిస్తున్నాయి. – సత్తిబాబు, స్థానికుడు, ✓: సిబ్బంది ద్వారా చెత్త, వ్యర్థాలు తొలగించి శుభ్రం చేయిస్తాం. – నాగార్జున, శానిటరీ మేస్త్రి

?: పట్టణంలోని స్టేట్‌బ్యాంకు ఎదురుగా సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంతంలో గతంలో కెమెరా ఉండేది. దీని తొలగించారు. – సురేష్, పేటవాసి, ✓: సంబంధిత ప్రాంతంలో కెమెరా ఏర్పాటు చేసి నేరాలు నియంత్రిస్తాం. – అప్పన్న, సీఐ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని షీలానగర్‌లో మట్టిరోడ్లపై ప్రయాణం ఇబ్బందిగా ఉంటోంది. నడిచేందుకు సైతం వీలుండం లేదు. రోడ్లు పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. – కె.రవి, స్థానికుడు, ✓: జంగిల్ క్లియరెన్సు చేపడతాం. రోడ్లకు కొత్త రూపు తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సి ఉంది. – కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పేట ప్రధాన రహదారిపై విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలి. రాత్రిపూట చీకటిలో ప్రయాణం ఇబ్బందిగా ఉంటోంది. గౌతమ్ కూడలి నుంచి రాజుగారిబీడు వరకు దీపాలు సరిగ్గా వెలగడం లేదు. – వై.సతీష్, పాయకరావుపేట, ✓: కొత్తగా విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తాం. – కె.డేవిడ్, ఈవో

అల్లూరి స్మారక జ్యోతికి ఘన స్వాగతం

కొత్తూరు (అనకాపల్లి), కశింకోట, న్యూస్‌టుడే: విశాఖలో ఈ నెల 31 నుంచి జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు కృష్ణదేవిపేట నుంచి తీసుకువెళుతున్న అల్లూరి స్మారక జ్యోతికి కొత్తూరు కళాశాల కూడలి, కశింకోటలలో ఘన స్వాగతం లభించింది. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని ప్రతినిధులు స్వాగతం పలికారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, పీఎన్‌వీ పరమేశ్వరరావు, కాళ్ల తాళయ్యబాబు, చిరంజీవి పాల్గొన్నారు. అల్లూరి వేషధారణలో అర్జున్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విశాఖలో జనవరి 4వరకు నిర్వహించనున్న సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఇక్కడ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రొంగలి రాము పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగ శేషు కోరారు. అనకాపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలంతా తప్పనిసరిగా సమావేశాలకు హాజరు కావాలని కోరారు.

కొత్తూరు కళాశాల కూడలిలో స్వాగతం పలుకున్న నాయకులు

గ్రంథాలయ ఆవరణలో గాంధీ విగ్రహావిష్కరణ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పార్కులోని శాఖాగ్రంథాలయ ఆవరణలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో దీన్ని ఏర్పాటు చేశారు. క్లబ్ గవర్నర్ కె.పూర్ణిమ, కార్యదర్శి కె.వి.ఎస్.సత్యనారాయణ, ప్రతినిధులు కె.బాబ్జీ, శేఖర్‌బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

(c) eenadu

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి 1: ఈషా, దండోరా, వృషభ, అఖండ-2, ఆడి 2: ఛాంపియన్, అనకొండ, ఆడి 3: శంబాల, బ్యాడ్ గార్ల్, ఆడి 4: అవతార్, అఖండ-2, రాజా: అఖండ-2, బంగ్లారాజు: ఈషా, శంబాల చోడవరం: శ్రీసాయిలక్ష్మి: ఛాంపియన్, సాయిలక్ష్మి: శంబాల పూర్ణ: అఖండ-2

2నుంచి నాలుగో దఫా రీసర్వే

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి మండలంలో నాలుగో దఫా భూముల రీసర్వే జనవరి 2నుంచి ప్రారంభమవుతుందని తహసీల్దారు పి.లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ దఫాలో ముషిడిపల్లి, బేతపూడి, శంభువానిపాలెం గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆమె మంగళవారం విలేకరులకు తెలిపారు. ఇప్పటి వరకు 5 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందన్నారు. తాజాగా రీసర్వే జరిగే మూడు గ్రామాల్లో కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యతల్ని మండల సర్వేయరు, రీసర్వే ఉప తహసీల్దారులకు అప్పగించామన్నారు.

శ్మశానంలో రుద్రుడి విగ్రహం ఏర్పాటు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని బోయిలకింతాడ శ్మశాన వాటికలో రుద్రుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గ్రామానికి చెందిన తెదేపా యువ నాయకుడు కదిమి నాగేశ్వరరావు తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానన్నారు. దీనికి సంబంధించిన పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు.

అయ్యన్న పర్యటన నేడు

మాకవరపాలెం, న్యూస్‌టుడే : మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8.30 గంటలకు లచ్చన్నపాలెం, 10 గంటలకు వజ్రగడ గ్రామాల్లో లబ్ధిదారులకు స్వహస్తాలతో పింఛన్లు అందజేస్తారన్నారు. వజ్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

దేవరాపల్లి: ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం రెండు గ్రామాల్లో పర్యటించనున్నారు. తెనుగుపూడిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం గరిసింగిలో నూతనంగా నిర్మించనున్న రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పేర్కొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న వాసవీ స్కూల్ ప్రిన్సిపల్ మల్లేశ్వరి

క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభ చూపారు..

చోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర, జాతీయ, ప్రపంచస్థాయిలో జనరల్‌నాలెడ్జి ప్రశ్నలకు చురుగ్గా, చక్కటి సమాధానాలు ఇస్తూ వాసవీ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. మెదడుకు పదును పెట్టి చురుగ్గా జవాబులు ఇచ్చారు. పట్టణంలోని వాసవీ స్కూల్‌లో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. ఇందులో పాల్గొనేందుకు పాఠశాల విద్యార్థులు ఉత్సాహం కనబరిచారు. విజేతలుగా నిలిచిన డి.పావని, సి.హెచ్. గౌరాంగ్, కె.తనుజాకు ప్రిన్సిపల్ సి.హెచ్. మల్లేశ్వరి బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. ఉపాధ్యాయులు సాంబమూర్తి, అప్పారావు సహకరించారు.

రెవెన్యూ క్లినిక్.. అర్జీలకు చికిత్స

నర్సీపట్నం, న్యూస్‌టుడే: రెవెన్యూ క్లినిక్‌లో సమస్యల పరిష్కారానికి అధికారులు గ్రామాల బాట పట్టారు. అర్జీలపై తక్షణం అన్నింటిని పరిశీలించి వాటి స్థితిని నివేదించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో తహసీల్దార్లే స్వయంగా మంగళవారం విచారణకు రంగంలో దిగారు. సోమవారం ఏర్పాటైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో రెవెన్యూ క్లినిక్ పేరిట మండలాల రెవెన్యూ సిబ్బంది అంతా ప్రత్యేక కౌంటర్లు నిర్వహించారు. వీటిలో దాఖలైన వినతులపై తీసుకున్న చర్యలను ప్రభుత్వానికి నివేదించాల్సి రావడంతో అధికారులు, సిబ్బంది పరుగులు తీస్తున్నారు.

★ పీజీఆర్‌ఎస్‌లో జనానికి మరింత మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ రెవెన్యూ క్లినిక్‌ను తలపెట్టింది. తొలి రోజు స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీసులో చేపట్టిన ఈ కార్యక్రమంలో అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. ఇందులో నర్సీపట్నం, గొలుగొండ మండలాల నుంచి ఆరు వినతులు అందాయి. వీటిలోని ఇద్దరిలోని ఒకరికి ఇళ్ల స్థలం పట్టాకు మరొకటి పట్టాదారు పుస్తకం మంజూరుకు వీలుగా ఆన్‌లైన్లో అవసరమైన సమాచారాన్ని నమోదు చేశారు. పరిష్కారానికి నోచుకుని సమస్యలపై అర్జీదారులకు సంబంధిత నివేదిక అందించారు.

★ సబ్‌కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్కు డివిజన్ స్థాయిలో మొత్తం 12 అర్జీలు దాఖలు అయ్యాయి. వీటిపై సంబంధిత తహసీల్దారు సిబ్బందిని వెంట బెట్టుకొని మంగళవారం క్షేత్రస్థాయిలో విచారణలు చేపట్టారు. నర్సీపట్నం తహసీల్దారు రామారావు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న గొలుగొండ మండలంలో ఓ దరఖాస్తుదారుని పాకలపాడు గ్రామంలో భూమిని స్వయంగా దగ్గర ఉండి సిబ్బందితో సర్వే చేయించారు. ఈయన మండలంలోని కొత్తఎల్లవరంలో పాసు పుస్తకం మంజూరుకు వీలుగా స్థలం సర్వే సైతం నిర్వహించారు. వీటి వివరాలన్నీ ఆన్‌లైన్లో పొందుపర్చి అర్హులైన వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తహసీల్దారు రామారావు తెలిపారు.

పీజీఆర్‌ఎస్‌లో ఏర్పాటైన రెవెన్యూ క్లినిక్‌లో రికార్డులతో హాజరైన సిబ్బంది

బహిరంగ వేలం ప్రకటన

మహారాజశ్రీ చోడవరం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
E.P. No. 41/2023 in O.S. 62/2020

Between: లెక్కల యెర్రు నాయుడు ... D.Hr.
And: వేచలపు సింహాద్రి అప్పలనాయిడు ... J.Dr.

పై నెంబరు అమలులో D.Hr కు చెల్లించవలసిన అమలు బాకీ J.Dr. చెల్లించకపోవుటచే J.Dr యొక్క ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారు 08-01-2026 ఉదయం 10-30 నిమిషముల నుండి సాయంత్రం 5 గంటల లోపు వేలం వేయాలని నిర్ణయించుకున్నారు. కావున వేలం పాటలో పాల్గొనదలచిన వారు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలం పాటలో పాల్గొనవచ్చును.

E.P. SCHEDULE

Visakhapatnam District Present at Anakapalli District Varada Village, K.Kotapadu Sub-Registrar K.Kotapadu Mandal, landed properties in the following items. **ITEM No. A.** S.No. 201-6T Dry land Extent Ac. 0-17 cents-bounded to follows. **East:** Land belongs to Vechalapu Venkunaidu, **South:** Land belongs to Mathala Ramalaxmi, **West:** Canal, **North:** Land belongs to Narava Appa Rao. **ITEM NO. B.** S.No. 201 - 6 X Dry land Extent Ac. 0-20 cents - bounded to follows: **East:** Land belongs to Narava Appa Rao, **South:** Land belongs to Vechalapu Venkunaidu, **West:** Land belongs to Narava Appa Rao **North:** Land belongs to Vechalapu Krishnam Naidu. **ITEM NO. C.** S.No. 201-6Z Land Extent Ac. 0.41 cents - bounded to follows: **East:** Land belongs to Vechalapu Sriramu, **South:** Land belongs to Vechalapu Sriramu, **West:** Land belongs to Vechalapu Venkunaidu, **North:** Land belongs to Lokkala Sriramu. **ITEM NO. A To C :** D.Hr Value: **20,49,588/-**; Field Assistant Value: **9,36,000/-**. Market Value: 11,85,000/- J.Dr Value Rs. Not Mentioned.

N.S.V.REDDY, K.JAYARAJU Advocate for D.H.R
ANAKAPALLI. Cell 93931 02036, 9848415781

2వేల మందికి ఉద్యోగాలు

చోడవరం, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో సుస్థిరత ఏర్పడిందని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. నిరుద్యోగులుగా ఉన్న ఉపాధ్యాయుల శిక్షణ పొందిన 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చామని పోలీస్‌కానిస్టేబుల్ కొలువు 5,575 మందికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం కూటమి ప్రభుత్వం 18 నెలలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన గణాంక వివరాలతో వివరించారు.

గుంపులుగా తిరుగుతూ గుబులు పుట్టిస్తున్నాయ్

దేవరాపల్లి, న్యూస్‌టుడే : రోజూ ఏదొకచోట కుక్కకాటు ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. దీనిపై ఎలాంటి చర్యలు కనిపించడంలేదు. ఇది ఒక్క దేవరాపల్లిలోనే కాదు. ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి. దీనిపై పాలకులు సత్వరం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని కొమరవోలు జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈమేరకు గ్రామానికి చెందిన 'హెల్పింగ్ పీపుల్ యూత్' ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయులు రవికిరణ్, ప్రధానోపాధ్యాయులు వాడపల్లి రమేష్ సూచనల మేరకు పరీక్షల్లో ఉపయోగపడే ప్రశ్నావళితోపాటు పుస్తక సామగ్రిని అందజేశారు. ఉపాధ్యక్షులు ఎస్.ఎన్.పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ఖరీఫ్‌సాగు

రోలుగుంట, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఖరీఫ్‌సాగు ఆశాజనకంగా ముగిసిందని దీనిలోభాగంగానే సాగువిస్తీర్ణం కూడా గణనీయంగా పెరగిందని మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. ఖరీఫ్‌సీజన్‌కి సంబంధించి మండలంలో 24 పంచాయతీలకు సంబంధించి సాధారణ విస్తీర్ణం సగటున 1550హెక్టార్లు కాగా ఈఏడాది 2273 హెక్టార్లలో వేశారన్నారు. అవాంతరాలను ఎదురొడ్డి రైతులు దిగుబడులు ఆశాజనకంగా సాధించారన్నారు.

చెత్త సేకరణకు ట్రాక్టర్ మంజూరు

మాకవరపాలెం: వీధుల్లో పేరుకుపోయిన చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ ట్రాక్టర్ వచ్చినప్పుడు వేయాలని సర్పంచి అల్లంపల్లి శిరీష అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీకి ప్రభుత్వం కొత్త ట్రాక్టర్ మంజూరు చేయడంతో సర్పంచి మంగళవారం ప్రారంభించారు. గ్రామ 12 వార్డుల్లో రోజు తప్పించి రోజు వస్తుందని ట్రాక్టర్ వచ్చినప్పుడు వాహనంలో చెత్తను వేయాలని ప్రజలను ఆమె కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి దుర్గాప్రసాద్, రమణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చోడవరం, న్యూస్‌టుడే: స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్‌టీయు) డైరీ, క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే రాజు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో బాలికోన్నత పాఠశాల హెచ్ఎం ఐ.వి. రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, పరిమితికి మించిన వేగంతో, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిని, బైకులపై ముగ్గురేసి ప్రయాణించడం ఏఎన్‌పీఆర్ కెమెరాల ఫుటేజీల ద్వారా గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామని డీఎస్పీ **పి.శ్రీనివాసరావు** తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన నర్సీపట్నం టౌన్‌స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అబీద్‌కూడలి, పెదబొడ్డేపల్లి కూడలిలో ఈ కెమెరాలు ఉన్నాయని, త్వరలో శ్రీకన్య కూడలిలోనూ ఏర్పాటు చేస్తారని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలను, వీటిని కలిగి ఉంటే ఎదుర్కొనే కేసులు, శిక్షలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు గ్రామాల్లో సైకిల్ యాత్రలు నిర్వహించాలని యోచిస్తున్నామన్నారు. జనవరి 3న విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులతో నర్సీపట్నంలో 3కే రన్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

కొత్త ఏడాది వేడుకలపై నిఘా

ఈనెల 31న నూతన సంవత్సర వేడుకలను అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. సైలెన్సర్లు తొలగించి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని యువతకు సూచించారు. తాగి వాహనాలు నడిపితే కేసు తప్పదన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కొత్త సంవత్సరం వేడుకలు చేసుకోవాలన్నారు.

నాతవరం, న్యూస్‌టుడే: సంవత్సరాంతం సంబరాల పేరట గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తే సహించబోమని ఎస్సై తారకేశ్వరావు హెచ్చరించారు. మంగళవారం సమస్యాత్మక గ్రామాలు యర్రభూపాలపట్నం, లింగంపేట, గునుపూడి, మన్యపురట్ల తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు

రోల్ మోడల్‌గా చోడవరం కోర్టు భవనాలు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరంలో కోర్టు భవనాల నిర్మాణ పనులు రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా ఉండేలా చేపట్టి పూర్తి చేయిస్తామని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. అసంపూర్తిగా మిగిలిన నాలుగు కోర్టుల భవనాలకు తిరిగి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రూ.15 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏపీపీగా నియమితులైన న్యాయవాది చీపురుపల్లి సూర్యనారాయణకు బార్ అసోసియేషన్ అభినందన కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేసింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామిరెడ్డి వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు హాజరై సూర్యనారాయణను అభినందించారు. అనంతరం న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు ఆయన మాట్లాడుతూ అధునాతన సదుపాయాలతో భవన నిర్మాణాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, బార్ అసోసియేషన్ పూర్వపు అధ్యక్షుడు పోతల ప్రకాష్, కాండ్రేగుల డేవిడ్, సీనియర్ న్యాయవాది మంథా గౌరీశంకర్, న్యాయవాదులు పి.వి.రమణమూర్తి, సింహాచలం నాయుడు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీ సూర్యనారాయణను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు, న్యాయవాదులు

జూనియర్ కళాశాల: గవరవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వసతిగృహం ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. గవరవరం జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. బోధన, సదుపాయాలపై ఆరా తీశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు(జనసేన), మాజీ సర్పంచి చప్పాగెడ్డ వెంకటస్వామినాయుడు, సేనాపతి శ్రీను, గూనూరు సురేష్, సరిపురపు రమేష్‌లు పాల్గొన్నారు.

ఆయుర్వేద భవనం: గవరవరం పీహెచ్‌సీ ప్రాంగణంలో రూ.20 లక్షలతో చేపట్టే ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే రాజు భూమి పూజ చేశారు. పీహెచ్‌సీలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఆయుర్వేద వైద్యాధికారిణి పద్మావతి, పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్ వైద్యులు భారతి, సత్యదీపికలు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

ఆలయాల్లో ముక్కోటి శోభ

చీడికాడ, కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చీడికాడ మండలం అర్జునగిరిలోని స్వయంభూ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఆలయ ఉత్తరద్వార దర్శనం కల్పించారు. గొలుగొండ మండలంలోని నాగాపురం, కొత్తమల్లంపేట, అమ్మపేట, చోద్యం గ్రామాల్లో తెల్లవారుజాము నుండి భక్తులు వీధుల్లో సీతారాముల విగ్రహాలు ఊరేగించారు.

బుచ్చెయ్యపేట, రావికమతం: బుచ్చెయ్యపేట ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ఒక రోజంతా ఏకధాటిగా భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తకోటలోని శివకేశవ స్వామి ఆలయాలు, దుర్గాదేవి ఆలయం, రావికమతం శివాలయం, చినపాచిల కోదండ రామాలయం, దొండపూడి, టి.అర్జాపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమాలు జరిపించారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లిలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు మారేపల్లి పాండవుల మెట్టపై వెలసిన శ్రీనివాసుడి ఆలయంలో ఉదయం నుంచి పంచామృతాభిషేకాలు జరిగాయి. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన తరువాత భక్తులకు ఉత్తరద్వార ప్రవేశానికి అవకాశం కల్పించారు.

మాకవరపాలెం, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే : మాకవరపాలెంలో శ్రీవారి నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. తామరం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు భక్తులు శ్రీవారి చిత్రపటం ఊరేగిస్తూ నామాలను జపించారు. చీడికాడలో తామర-తులసితో అలంకరణ చేశారు. మాడుగుల, కేజేపురం గ్రామాల్లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారుజాము నుంచి భక్తులు దర్శనానికి వరుసకట్టారు.

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణంలో కోఆపరేటివ్ కాలనీలో ఉన్న వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి జనం అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు.

రోలుగుంట, బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వెంకన్న గిరిప్రదక్షిణ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది.

గొలుగొండలో ఊరేగింపు

చోడవరంలో కేశవ స్వామి



మాకవరపాలెంలో భజనలు చేస్తున్న భక్తులు

దేవరాపల్లి కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బారులు తీరిన భక్తులు

నూనెగింజల సాగుపై రైతులకు శిక్షణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కొండెంపూడి కేవీకేలో రైతులకు మంగళవారం నూనెగింజల సాగుపై శిక్షణ నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీ పి.శ్రీధర్ మాట్లాడుతూ రబీలో అపరాలు, నూనె గింజల సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ప్రధాన శాస్త్రవేత్త రాజకుమార్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిణి విజేత, సౌజన్య, కిషోర్, బాబు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రాజకుమార్

మొక్కుబడి మరమ్మతు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లకు సోమవారం మరమ్మతు చేపట్టారు. మాడుగుల బస్టాండు ఆవరణంలో ఉన్న గుంతలో తారు జల్లి సరిపెట్టేశారు. ఇదేం పద్ధతని గ్రామస్థులు నిలదీయగా, బిరుసుగా సమాధానం చెప్పి సిబ్బంది వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. ఒమ్మలి గ్రామంలో కాటా జంక్షన్ వద్దా నాణ్యత లేకుండా పనులు చేశారు. ఒక్కరోజులోనే పిక్కంతా చెల్లాచెదురుగా అయిపోయింది. దీనిపై ఆర్‌అండ్‌బీ అధికారి సాయిశ్రీనివాసరావును వివరణ కోరగా పనులు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

చీడికాడ, న్యూస్‌టుడే: ఆర్‌అండ్‌బీ రహదారులు శిథిలమై గుంతలతో చోదకులు పడుతున్న ఇబ్బందులు తీరనున్నాయి. చీడికాడ నుంచి మంచాల మీదుగా కోనాం, తురువోలు-చీడికాడ, దేవరాపల్లి-తిమిరాం, తురువోలు-చోడవరం ఇలా ఎనిమిది రహదారులకు మరమ్మతు చేస్తున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ సాయిశ్రీనివాస్ చెప్పారు. ఈ మరమ్మతు పనులు దాదాపుగా రూ.ఏడు లక్షలతో చేస్తున్నారు. సంక్రాంతికి ముందుగానే ఈ రహదారుల్లోని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఒమ్మలి కాటా సమీపంలో నాసిరకం పనులు

రబీ పంటలకు నీటి విడుదల

బుచ్చెయ్యపేట : వడ్డాది కస్పా పొలంలో రబీ సాగుకు మంగళవారం నీటిని విడుదల చేశారు. పెద్దేరు గ్రోయిన్ నుంచి వచ్చే కస్పా కాలువపై గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. కస్పాలో సుమారు 2000 ఎకరాల ఆయకట్టు ఉంది. వడ్డాది, పోలేపల్లి, చిన్నప్పన్నపాలెం, గౌరీపట్నం, బంగారుమెట్ట గ్రామాలకు చెందిన రైతులు భూములను సాగు చేస్తున్నారు. పెద్దేరుపై ఉన్న గ్రోయిన్ ద్వారా ఆయకట్టు భూములకు నీరు ప్రవహిస్తుంది. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో పెద్దేరులో పుష్కలంగా నీరు ఉంది. ఇప్పటికే కోతలు పూర్తయిపోవడంతో రబీ సాగుకు వరినార్లు వేసుకోవడానికి రైతులు సిద్ధమవుతున్నారు. నీటిసంఘం ఛైర్మన్ దాడి గోవిందరావు, వైస్‌ఛైర్మన్ సీతా మాణిక్యం పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తకోట, రావికమతం పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కొత్తకోట, రావికమతం, మరుపాక ఏపీ మోడల్, కేజీబీవీ హైస్కూళ్లు, కళాశాలల్లో గంజాయి, మాదక ద్రవ్యాల ప్రభావంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరుపాక ఏపీ మోడల్ కళాశాలతో పాటు రావికమతం జడ్పీ హైస్కూల్లోని విద్యార్థులు ఉత్సాహంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. రావికమతం, కొత్తకోట ఎస్.ఐలు రఘు వర్మ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొత్తకోట కళాశాలలో వ్యాసరచన పోటీలు

రోలుగుంట, న్యూస్‌టుడే: భోగాపురం నుంచి కొంతలం వెళ్లేదారిలో కొంతకాలం క్రితం ఏర్పాటుచేసిన సుజల స్రవంతి పథకం మూతబడింది. ఈ కారణంగా ఇందులోని విలువైన సామగ్రి పాడైంది. పాలకులు దృష్టి సారించాలి. **– అప్పలనాయుడు, భోగాపురం,** ✔: ఈ సమస్యను ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. గ్రామంలో తాగునీటికి ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం. నిధులు సమకూరిన వెంటనే ఈ పథకాన్ని బాగుచేయించి వినియోగంలోకి తీసుకొస్తాం. – బండారు శ్రీనివాసరావు, సర్పంచి, కంచుగుమ్మల

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శంబాలా** (మార్నింగ్, ఫస్ట్ షో), **ఈషా** (మ్యాట్నీ, సెకెండ్ షో)
స్క్రీన్-2: **ఛాంపియన్**

సింహాచలం దేవస్థానం క్యాలెండర్ల ఆవిష్కరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం నూతన సంవత్సరం క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, ఏఈవో తిరుమలేశ్వరరావు, డీఈఈ హరిరాజు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణానగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీప ఫుట్‌పాత్ పక్కన కొందరు అనధికార దుకాణాలు పెట్టించి అద్దె వసూలు చేస్తున్నారు. మరోవైపు ఆ దుకాణాల వల్ల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. -రాజేశ్వరరావు, కృష్ణానగర్ ✓: సంబంధిత దుకాణాల విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటాం. -శంకర్రావు, జోనల్ కమిషనర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం గుల్లేపల్లి నుంచి కోటపాడు రోడ్డులో వ్యర్థాలు పేరుకుపోయాయి. -జి.అర్జునరావు, గుల్లేపల్లి ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -దుర్గాదేవి, గ్రామ కార్యదర్శి, గుల్లేపల్లి
?: సబ్బవరం సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరం వ్యాపార దుకాణాల ముందు తిష్ఠ వేస్తోంది. -కె.రామునాయుడు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

ఆహ్లాదమా..అదెక్కడ..!

◆ పిచ్చిమొక్కలు.. తుప్పపట్టిన ఆట పరికరాలు..
◆ రూ.30లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే

మండల కేంద్రం పరవాడ కోనాం చెరువుకు ఆనుకుని ఉన్న ఉద్యానవనం అధ్వానంగా మారింది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి అడవిని తలపించడంతో లోపల అడుగు పెట్టలేని పరిస్థితి. అందుబాటులో పార్కు ఉన్నా అధ్వానంగా మారడంతో ఆహ్లాదం కరవైందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. పార్కు నిర్వహణను అధికారులు, పాలకులు గాలికి వదిలేయడంతో దీనికి ఈ దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

★ పరవాడ ప్రాంత ప్రజలకు ఆహ్లాదం పంచాలనే లక్ష్యంతో 2018లో లుపిన్ ఫార్మా ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులు సుమారు రూ.30 లక్షలు వెచ్చించి వాకింగ్‌ట్రాక్, ఆట పరికరాలు, కుళాయిలు, బెంచీలు, ఎల్ఈడీ దీపాలు తదితర అన్ని వసతులతో కూడిన పార్కు నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. దీని నిర్వహణను అప్పట్లో పంచాయతీకి అప్పగించారు. మొదట్లో ఉద్యానవనం స్థానికులకు బాగానే ఉపయోగపడింది.

పరవాడలోని ఉద్యానవనం దుస్థితి

పార్కులో పిల్లలు ఆడుకునేవారు. పెద్దలంతా నడిచేవారు. సాయంత్రం వేళ పిల్లలు, పెద్దలతో కళకళలాడేది. క్రమేపీ దీని నిర్వహణ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా పడి ఉంది.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..: పార్కు అధ్వానంగా మారడంతో ఆట పరికరాలు, బెంచీలు తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయి. ఎల్ఈడీ విద్యుత్తు దీపాలు కనుమరుగవడంతో రాత్రి వేళ చీకటి అలముకుంటోంది. వాకింగ్ ట్రాక్ తుప్పలతో నిండిపోయింది. పార్కులోపల వ్యర్థాలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి విషపురుగులకు స్థావరంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు పార్కు అడ్డాగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుళాయిలు దెబ్బతినడంతో పాటు ప్రహరీ బీటలు వారింది. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ పార్కును అధికారులు నిరుపయోగంగా వదిలేయడం వల్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్కు అధ్వానంగా మారడంతో సాయంత్రం కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడుపుదామంటే ఆహ్లాదం కరవైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ మూడేళ్లుగా ఈ పార్కును నిర్లక్ష్యంగా వదిలేయడంతో సీఎస్ఆర్ నిధులు వృథా అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్కును శుభ్రం చేయించి వినియోగంలోకి తెస్తామని అధికారులు చెబుతున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్యకర్తల సేవలకు గుర్తింపు

ప్రశంసాపత్రాలు అందజేస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని 16 మంది తెదేపా సుపరిపాలన ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైనట్లు మండల తెదేపా అధ్యక్షుడు కన్నూరు వెంకటరమణ తెలిపారు. తానాంకు చెందిన వర్రి వసంతరావు, గొరుపూటి సింహాచలం నాయుడు, దుంగల రమణ, భరణికం గ్రామానికి చెందిన నేతల సోమేశ్వరరావు, పరవాడకు చెందిన పైలా సన్యాసినాయుడు, పైలా ప్రసాదు, లాలం హేమంత్‌కుమార్, పి.భోనంగికి చెందిన లాలం జనార్దనరావు, గొంతెన దుర్గాప్రసాదు, వాడచీపురుపల్లికి చెందిన గండి శ్రీనివాసరావు, ఎం.ఎం.నాయుడు, నాయుడుపాలెంకు చెందిన కూండ్రపు గంగునాయుడు, గెడ్డం ముత్యాలనాయుడు, చుక్క అప్పారావు, ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన అర్జిల్లి అప్పలరాజు, పెదముషిడివాడకు చెందిన నారపిన్ని సంతోష్‌కుమార్ ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికయ్యారు. వీరంతా పెందుర్తిలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు వెంకటరమణ పేర్కొన్నారు.

27న జిల్లా కమిటీ ఎన్నికలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీఓ సంఘం విశాఖ జిల్లా కమిటీ ఎన్నికలు జనవరి 27న నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని ఎన్జీఓ సంఘం కార్యాలయంలో జనవరి 5న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామపత్రాల స్వీకరణ, 6న నామపత్రాల ఉపసంహరణ ఉంటుందన్నారు. 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల అధికారిగా, సహాయ ఎన్నికల అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవీఆర్ఎస్.కిషోర్, కె.రంగాచారి, పరిశీలకునిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి రామ్‌ప్రసాద్ వ్యవహరిస్తారన్నారు.

సమన్వయంతో తీరభద్రత సాకారం

కోస్టుగార్డు ఏడీజీ డాన్ని మిఖాయిల్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఈఎన్‌సీ సీఎస్ వైస్ అడ్మిరల్ సుశీల్‌మీనన్

సింధియా, న్యూస్‌టుడే: ఉమ్మడి వ్యవస్థల సమన్వయంతో తీర ప్రాంత భద్రత సాకారం కాగలదని ఈస్టర్న్ నేవల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్ అన్నారు. ఈనెల 29న ఈఎన్‌సీ కమాండ్ కార్యాలయంలో కోస్టు గార్డు, నేవీ అధికారుల సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రాంతీయ మారిటైం రక్షణ సంబంధిత అంశాలపై నిరంతరం ఉమ్మడి నిర్ణయాలకు కట్టుబడి పరస్పరం సహకారం ఇచ్చిపుచ్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉమ్మడి సమావేశంలో కోస్టుగార్డు (ఈస్టర్న్ సీ బోర్డు) అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాన్ని మిఖాయిల్, ఇతర అధికారులు తమ ఆలోచనలను పంచుకున్నారు. ఉమ్మడి సమావేశంలో నేవీ, కోస్టుగార్డు సీనియర్ అధికారులు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే

ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు దంపతులు

పెందుర్తి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మంగళవారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువజామున 3 గంటలకు ఉత్తరద్వారంలో వేంకటేశ్వర స్వామి మూలమూర్తిని దర్శనం చేసుకున్నారు. రమేశ్‌బాబు దంపతులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి, వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

‘మైలురాయి’ దాటిన శంకర్ ఫౌండేషన్

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప శ్రీసాయిమాధవనగర్‌లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి 5లక్షల నేత్ర శస్త్ర చికిత్సల మైలురాయిని మంగళవారం దాటినట్లు ఆసుపత్రి ప్రజాసంబంధాల అధికారి కె.బంగార్రాజు తెలిపారు. 1997లో ప్రారంభమైన ఈ వైద్య శాల ఏటా శస్త్ర చికిత్సల సంఖ్య పెంచుకుంటూ నిర్దేశించిన లక్ష్యాన్ని నేటికి చేరుకుందన్నారు. ఈ ఏడాదిలోనే అత్యధికంగా 603 మెడికల్ క్యాంపులు నిర్వహించి ఎక్కువ ఆపరేషన్లు చేపట్టామన్నారు.

పవన సుతునికి జేజేలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్‌ఫార్మాసిటీలోని శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి స్వర్ణకవచ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకోదండ సీతారామచంద్ర స్వామిని ఉత్తరద్వారంలో దర్శించుకున్నారు.

ఉత్తర ద్వారంలో వైకుంఠనాథుడి దర్శనం..

ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన స్వామి, అమ్మవార్లు

వజ్రకవచ అలంకరణలో శ్రీనివాసుడు

శ్రీవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడు మంగళవారం అశేష భక్తజనానికి ఉత్తరద్వారంలో శ్రీమన్నారాయణుడిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు దేవేరుల సమేతుడైన మలయ్యప్ప స్వామిని వైకుంఠ నారాయణుడిగా అలంకరించి ఆలయ ఉత్తరం వైపు వేదికపై కొలువుదీర్చారు. అంతరాలయంలో శ్రీనివాసుడిని వజ్రకవచంతో అలంకరించారు. దేవస్థానం ఈవో నీలిమ ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. సుమారు 25వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పెందుర్తి ట్రాఫిక్ ఎస్.ఐ. నరసింహమూర్తి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

వైభవంగా గిరి ప్రదక్షిణ: ఈ సందర్భంగా మంగళవారం వేంకటాద్రి గిరి ప్రదక్షిణం వైభవోపేతంగా జరిగింది. భక్తులు మెట్లమార్గం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రదక్షిణ మొదలుపెట్టారు. పెందుర్తి బీఆర్టీఎస్ రహదారి మీదుగా పులగవానిపాలెం, అయ్యప్ప కాలనీ, వుడాకాలనీ, అంబేడ్కర్‌నగర్ మీదుగా తిరిగి మెట్లమార్గం వద్దకు చేరుకుని వేంకటాద్రికి వెళ్లారు. స్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. సుమారు 3వేల మందికి పైగా భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.

దొగ్గవానిపాలెంలో గోవిందరాజ స్వామి

చినముషిడివాడ చాణక్యనగర్‌లో సీతారాములు

భక్తుల సామూహిక భగవద్గీత పారాయణం

సాధుమఠంలో రమా సత్యనారాయణ స్వామి

నాయుడుతోటలో..

మడకపాలెంలో..

సప్తగిరినగర్‌లో అలమేలు మంగాదేవి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని మొగలిపురం, ఆరిపాక, పెదయాతపాలెం తదితర గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. బోదువలసలోని భారతీయ గోశాలలో ఆరిశెట్టి త్రిలోచన్ ఆధ్వర్యంలో గౌరీ మల్లికార్జున కల్యాణం ఘనంగా జరిగింది.

పెందుర్తి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పలు వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం శోభాయమానంగా జరిగింది. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అర్చకులు వేకువజామున దేవతామూర్తులకు ధూపదీప సేవలు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన ఉత్తర ద్వారాల్లో స్వామిని కొలువుదీర్చి భక్తులకు దర్శనాలు కల్పించారు.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ఆలయాల్లోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించాక ఉత్తర ద్వారంలో ఆశీనులు చేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.
★ ఈ.భోనంగి, మడకపాలెం ఆలయాల్లోనూ ఈ వేడుకలు జరిగాయి.

హరిహర క్షేత్రంలో శ్రీవారి తిరువీధి

లక్ష్మీపురం పోర్టుకాలనీలో..

ఈ.భోనంగిలో..

లంకెలపాలెంలో నగర సంకీర్తన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ, నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, లంకెలపాలెం, వెన్నెలపాలెం తదితర గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలతో తిరువీధి నిర్వహించి నగర సంకీర్తన చేపట్టారు. గ్రామపెద్దలు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కళాశాలలో ఉద్యోగ మేళా

పెందుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 108 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి టి.థియోఫిలస్ తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ మేళాలో 8 సంస్థలు పాల్గొన్నట్లు వివరించారు. 171 మంది హాజరు కాగా ఆయా సంస్థలు 108 మందిని ఎంపిక చేసినట్లు వివరించారు. ప్లేస్‌మెంటు అధికారి జి.కమలారాణి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులతో అధ్యాపకులు, నిర్వాహకులు

నిరాశ్రయునికి చేయూత

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పరిసర ప్రాంతాల్లో మతిస్థిమితం లేకుండా సంచరిస్తున్న గుర్తు తెలియని వ్యక్తికి స్థానిక సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతనిచ్చింది. స్థానికులు ఆ వ్యక్తి విషయం ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను దృష్టికి తీసుకురాగా ఆయన పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్‌కు తెలియజేశారు. ఆయన సూచన మేరకు అతడిని పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు. ట్రస్ట్ సభ్యుడు బయ్యవరపు సురేశ్‌తో కలిసి ఆశ్రమ నిర్వాహకుడు ప్రకాశరావుకు మంగళవారం అప్పగించారు.

పంచాయతీల ఆదాయ వనరులు పెంచుకోవాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల ఆదాయం పెంచుకోవడానికి అవసరమైన వనరులను అభివృద్ధి చేయాలని పెందుర్తి మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల స్వయం సమృద్ధిపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఆదాయ వనరులు గుర్తించాక ఆర్థిక స్వావలంబనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, వీఆర్వోలు, సర్వే ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న పరిపాలనాధికారి వెంకటరావు

ఈవీఎం గోదాముల తనిఖీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈవీఎం గోదాముల వద్ద భద్రత సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. మంగళవారం ఆయన చినగదిలిలోని ఈవీఎం గోదాములను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పని తీరు, గోదాముల సీళ్లు సరిచూశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా భద్రపర్చిన ఈవీఎంల వివరాలను ఎన్నికల విభాగం అధికారులు వివరించారు. భీమిలి ఆర్డీఓ సంగీత్ మాథుర్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చినగదిలి గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

కైలాసగిరిపై మరిన్ని అభివృద్ధి పనులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పర్యాటక సిరి కైలాసగిరిపై పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తక్షణం భద్రతాపరమైన చర్యలతోపాటు అభివృద్ధి పనులు చేపట్టాలని అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ నిపుణులైన ఇంజినీర్లతో సమగ్ర అధ్యయనం చేయించిన తరువాత పర్యావరణానికి విఘాతం కలగకుండా రాబోయే రెండేళ్లలో తాత్కాలికంగా రహదారులు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించడం, తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ పోలీసు అవుట్‌పోస్టు, మెడికల్ ఎయిడ్ సెంటర్, అగ్నిమాపక నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ఇంజినీర్ భవానీశంకర్, కార్యదర్శి మురళీకృష్ణ, భీమిలి ఆర్.డి.ఒ. సంగీత్ మాథుర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్ భరత్

ప్రశాంత వాతావరణంలో ‘నూతన’ వేడుకలు

సీఐ మల్లికార్జునరావు

పరవాడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ఈనెల 31వ తేదీ రాత్రి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ మేరకు పరవాడలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. యువత ద్విచక్ర వాహనాలను మితిమీరిన వేగంతో నడిపినా, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్స్ రద్దు చేయడమే కాక సంబంధిత వాహనాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా మండలంలోని అన్ని ప్రధాన కూడళ్లు, రహదారులపై ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ వేడుకలను ఇళ్లలోనే చేసుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల పేరిట పక్కవారికి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ఈవెంట్లు నిర్వహించరాదన్నారు.

‘చెక్కి గోధుమపిండి’ పంపిణీకి ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పట్టణ ప్రాంత రేషన్ కార్డుదారులకు జనవరి నెలలో రూ.20కే కిలో చెక్కి గోధుమ పిండి అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాకు 330 టన్నుల గోధుమపిండి వచ్చింది. చెక్కి గోధుమపిండిలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్స్, బి-కాంప్లెక్స్, ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటివి ఉంటాయని, ఆ పిండితో తయారు చేసిన వంటకాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని జిల్లా సంయుక్త కలెక్టర్ కె.మయూర్‌అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

కొత్త రోడ్లపై తవ్వకాలా?

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీలోని వివిధ విభాగాల అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా ప్రజాధనం వృథాకు దారి తీస్తోంది. జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ ప్రధాన రహదారి నుంచి చాణక్యనగర్ వెళ్లే మార్గంలో, రత్నగిరినగర్ తదితర ప్రాంతాల్లో ఇటీవల నూతన రహదారులు నిర్మించారు. ఆయా మార్గాల్లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మ్యాన్‌హోళ్లు ఉన్నాయి. రోడ్డు నిర్మించేటప్పుడు వాటిపై తారువేసి రహదారి పనులు చేపట్టారు. తాజాగా వాటిని బయటకు తీసేందుకు కొత్త రోడ్లపై సిబ్బంది తవ్వకాలు చేపట్టారు.

★ జీవీఎంసీ ఇంజినీరింగ్, యూజీడీ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల 95, 96, 97 వార్డుల పరిధిలో ఈ పరిస్థితి నెలకొంది. పలు కాలనీల్లో కొత్తగా అభివృద్ధి చేసిన రహదారులను తవ్వి యూజీడీ గొట్టాలు అమర్చుతున్నారు. ఇళ్లకు కనెక్షన్ ఇచ్చే ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఏర్పడింది. రోడ్డు నిర్మాణానికి ముందే ఆయా పనులు చేపట్టి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని కాలనీవాసులు అంటున్నారు. అధికారుల తీరుతో కొత్త దారులు నిర్మించినా వెంటనే తవ్వకాలు తప్పడం లేదని, ఈ కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

యూజీడీ మ్యాన్‌హోల్ వద్ద పనులు జరుగుతున్న దృశ్యం

విద్యార్థినులకు అభినందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ఈనెల 29వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి వృత్తి నైపుణ్య పోటీల్లో ప్రతిభ చాటారని ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న బాలికలు సీహెచ్ లాస్య, ఎస్.రుచిత, ఎన్.లీలామాధురి, ఎన్.దీక్షిత బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగంలో ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచి రూ.25 వేల నగదు బహుమతి, జ్ఞాపిక అందుకున్నారన్నారు. ఈమేరకు పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సంబంధిత బాలికలతో పాటు వృత్తి విద్య శిక్షకురాలు కె.జ్యోతిర్మయిని హెచ్ఎం రాజేశ్వరి తదితరులు అభినందించారు.

నగదు బహుమతి అందుకుంటున్న బాలికలు

తిరువీధులలో సింహాద్రినాథుడి వైభోగం

సింహాచలం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై మంగళవారం ఉదయం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వైభవోపేతంగా జరిగింది. ఉత్తర ద్వార దర్శనం అనంతరం శేషవాహనంపై కొలువైన స్వామిని వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ వయ్యారి నడకలతో సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. అర్చక స్వాములు పూలదండలతో నృత్యాలు చేస్తూ స్వామిని సేవించారు.



(c) eenadu

సీనియర్స్ విభాగంలో విజేత ఎస్ఎస్‌జీఎస్ జట్టు

జూనియర్స్ విభాగంలో విజేత ఎస్ఎస్‌బీఎన్ జట్టు

హోరెత్తిన తుది పోరు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో జిల్లాస్థాయి ఈఎస్ఎల్-2025 క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి శనివారం అనంతపురంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో జరిగిన ఫైనల్ పోటీల్లో ఎస్ఎస్‌జీఎస్, ఎస్ఎస్‌బీఎన్ జట్లు ఛాంపియన్లుగా నిలిచాయి. విజేత జట్లకు అనంతపురం ఏఎస్పీ ఇలియాజ్ బాషా, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ టీవీ చంద్రశేఖర ప్రసాద్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి తదితరులు ట్రోఫీలు ప్రదానం చేశారు.

-న్యూస్‌టుడే, అనంత క్రీడలు వివరాలు 6లో..

రేపటి నుంచి రైళ్ల వేళల్లో మార్పులు

అనంతపురం (మూడో రోడ్డు), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం మీదుగా నడిచే పలు రైళ్ల వేళల్లో మార్పులు చేశారు. మారిన రైలువేళలు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయని స్టేషన్ మేనేజర్ మాసినేని అశోక్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. యశ్వంతపూర్-మచిలీపట్నం మధ్య నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ 17212 గతంలో అనంతపురానికి సాయంత్రం 18.38 గంటలకు చేరుకునేది. రైలు సాయంత్రం 4.28 గంటలకు చేరుకొని 4.30 గంటలకు మచిలీపట్నం బయలుదేరుతుంది.

● బెంగళూరు నుంచి కల్‌బురిగికి వెళ్లే 22232 వందేభారత్ రైలు గతంలో సాయంత్రం 5.58 గంటలకు అనంతపురానికి చేరుకునేది. ఇకపై 5.33 గంటలకు అనంతపురానికి చేరుకొని 5.35 గంటలకు కల్‌బురిగికి కదులుతుంది. బెంగళూరు నుంచి దిల్లీకి వెళ్లే 12627 రైలు అనంతపురం నుంచి రాత్రి 11.30 గంటలకు బయలుదేరేది. ఈ రైలు ఇకపై 11.15 గంటలకు తిరుపతి నుంచి కదిరి దేవరపల్లికి వెళ్లే 57405 అనంతపురంలో 6.30 గంటలకు బదులుగా 6 గంటలకే బయలుదేరుతుంది. ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే 17216 రైలు గతంలో అనంతపురం నుంచి సాయంత్రం 5.55 గంటలకు కాకుండా 6.20 గంటలకు బయలుదేరుతుంది. బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే 18464 రైలు గతంలో అనంతపురం నుంచి సాయంత్రం 6.15 గంటలకు కదిలేది. ఇకపై 6.30 గంటలకు బయలుదేరుతుంది. తిరుపతి నుంచి గుంతకల్లుకు వెళ్లే 57403 రైలు గతంలో అనంతపురం నుంచి 12.50 గంటలకు కాకుండా. ఇకపై 1.50 గంటలకు బయలుదేరుతుంది. గుంతకల్లు నుంచి నుంచి తిరుపతికి వెళ్లే 57404 రైలు ఉదయం 9.15 గంటలకు బదులుగా 9.00 గంటలకు అనంతపురంలో బయలు దేరుతుంది.

అదనపు నైపుణ్యాలే కీలకం

6 సూత్రాలు పాటిస్తే మీదే కొత్త సంవత్సరం

- వర్సిటీ పరిధిలో కళాశాలలు: 140
- కోర్సులు: బీటెక్, ఎంటెక్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ
- ఏటా పట్టభద్రులు: 58 వేలు
- ప్రాంగణ నియామకాలకు ఎంపికయ్యే విద్యార్థుల శాతం: 68 (2024-25 సంవత్సరంలో జరిగిన ప్రాంగణ నియామకాల్లో 203 మంది కొలువులు సాధించారు. మరో 200 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారు.)

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్, పారిశ్రామిక రంగాల్లో ఏఐ ప్రాబల్యం పెరుగుతున్న కొద్దీ ఉద్యోగాల భర్తీలో కూడా మార్పులు సహజం. సాధించాలంటే చదువు ఒక్కటే సరిపోదు. ఆయా సంస్థలకు అనుగుణంగా అభ్యర్థులు నైపుణ్యాలు సాధించాల్సి ఉంటుంది. టెక్ యుగంలో ఏడాదికో సాంకేతిక విప్లవం తెరపైకి వస్తోంది. వీటిని అందిపుచ్చుకున్న వారికే పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. జేఎన్‌టీయూ, అనుబంధ కళాశాలల్లో ప్రాంగణ నియామకాల కోలాహలం మొదలైంది. నూతన సంవత్సరంలో కొలువుల జాతర కొనసాగనుంది. 2026లో యువత ఆ 6 సూత్రాలు ఆచరిస్తే లక్ష్యాలు అందుకోవడానికి అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

1 లక్ష్యాలపై స్పష్టత

చదువు, నైపుణ్యం, ఉద్యోగం ఏది ముఖ్యమో నిర్ణయం మనకే అందుకు అనుగుణంగా స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి. వాటిని సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవాలి.

2 కొత్త అంశాల నేర్పు

రోజువారి చదువుతోపాటు కనీసం ఒక గంట కొత్త విషయాలు నేర్చుకోవడానికి సమయం కేటాయించాలి. పుస్తకాలు, ఆన్‌లైన్ కోర్సులను తెలుసుకోవాలి. ఆన్‌లైన్ కోర్సులు చేయడం ద్వారా సరికొత్త అంశాలపై పట్టు సాధించవచ్చు. పత్రికలు చదవాలి.

3 ప్రత్యేక కోర్సుల సద్వినియోగం

కృత్రిమమేధ, క్వాంటం టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, డిజిటల్ మార్కెటింగ్, తదితర నైపుణ్యాలను, వాటిపై పట్టు సాధించాలి. ప్రభుత్వ, ప్రైవేటు నైపుణ్య కోర్సులను వినియోగించుకోవాలి.

4 సమయపాలన

ప్రతి ఒక్కరికి సమయపాలన ఎంతో అవసరం. రోజువారి టైంటేబుల్ సిద్ధం చేసుకొని ఆచరించాలి. మొబైల్, సామాజిక మాధ్యమాల వినియోగంపై నియంత్రణ ఉండాలి. మంచి స్నేహితులు, మెంటర్లను ఎంపిక చేసుకొని వారి సూచనలు పాటించాలి.

5 ఆరోగ్యంపై శ్రద్ధ

చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతే ప్రధానం. ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రోజూ వ్యాయామం చేయడం ద్వారా మానసిక ఆరోగ్యం సాధిస్తారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. ధ్యానం చేయడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది.

6 ఉద్యోగ సన్నద్ధత

విద్యార్థులు బయోడేటాను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలి. కొత్త నైపుణ్యాలన్నీ కనిపించాలి. నెలకు రెండు, మూడు అప్లికేషన్లు తయారు చేసుకోవాలి. ఉద్యోగమేళాలు, నోటిఫికేషన్లపై దృష్టి పెట్టాలి. ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తుండాలి.

పట్టు సాధిస్తేనే ప్రయోజనం...

- శ్రీనివాసులు, ప్రాంగణ నియామకాల అధికారి, జేఎన్‌టీయూ

సాఫ్ట్‌వేర్ రంగంలో ఏఐ, డేటా సైన్స్, కోడింగ్, ఐఓటీలో ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఉండాలి. సరైన అవగాహన ఉండాలి. కియా, అల్ట్రాటెక్, జిందాల్ తదితర పరిశ్రమలు జిల్లాకు అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగాలు సాధించాలంటే యాటిట్యూడ్, సాఫ్ట్‌స్కిల్స్ ఉండాలి. ఇంజినీరింగ్‌లో ప్రాథమిక అంశాలకు గుర్తు పెట్టుకోవాలి. విధిగా పట్టు సాధించాలి.

శ్రీవారి దర్శనం.. భక్తజన పరవశం

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందడి

జిల్లాలోని పలు ఆలయాల్లో మంగళవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల ఉత్తర ద్వారాన్ని సుందరంగా అలంకరించి.. దేవతామూర్తుల దర్శనభాగ్యం కల్పించారు. భారీగా తరలివచ్చిన భక్తులు బారులు తీరి.. స్వామిని దర్శించుకుని పరవశించిపోయారు.

-న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం



ప్రత్యేక అలంకరణలో అనంత ఆర్ఎఫ్ రోడ్డు గోవిందుడు

పాతూరులో చెన్నకేశవుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు

త్వరలో కందుల కొనుగోళ్లు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : కందులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. క్వింటా రూ.8 వేల చొప్పున కొనుగోలు చేస్తున్నామని ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పిన్నేశ్వరి తెలిపారు. ఇప్పటికే రైతు సేవా కేంద్రాల్లో కంది రైతులు పేర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ఇప్పటి వరకు రూ.5,759 మంది రైతులు నమోదు చేసుకున్నారు. జనవరి మొదటి వారంలో కందులు కొనుగోలు ప్రారంభిస్తాం. ఈ-పంట నమోదు తప్పనిసరి చేశారు.

స్వచ్ఛ రథం ఆపరేటర్ల నియామకానికి
దరఖాస్తుల ఆహ్వానం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పొడి చెత్త నిర్వహణను పటిష్ఠం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛరథం కింద ఆపరేటర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీపీఓ నాగరాజునాయుడు తెలిపారు. దరఖాస్తులు జనవరి 1 నుంచి 7 వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాస్థాయి కమిటీ ద్వారా ఎంపిక ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలో జిల్లాలోని అనంతపురం గ్రామీణం, తాడిపత్రి, యాడికి, డి.హీరేహాళ్ మండలాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. స్వచ్ఛరథం ఆపరేటర్లుగా దరఖాస్తు చేయనున్న అభ్యర్థులు కనీసం మూడేళ్లు పొడి చెత్త నిర్వహణలో అనుభవం కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆయా మండలాల ఎంపీడీఓలకు అందజేయాలన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, సంఘం ప్రతినిధులు

ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరణ

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సారథ్యంలో మంగళవారం కలెక్టర్ ఆనంద్ తన కార్యాలయంలో 2026 సంవత్సరం కాలమానిని (క్యాలెండర్)ఆవిష్కరించారు. అనంతం సంఘం నాయకులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఆరా తీశారు. విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కుళ్లాయప్ప, జిల్లా అధ్యక్షుడు గౌస్‌పీరా, కార్యదర్శి కిరణ్‌కుమార్, సహాధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షులు ముక్తీయార్, వినయ్‌కుమార్, కోశాధికారి వాజిద్‌బాష, నాగయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్షావలి, సంయుక్త కార్యదర్శి జయచంద్ర, నగర అధ్యక్షుడు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

శాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

ఎస్పీ జగదీశ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరం-2026 వేడుకలు తగిన జాగ్రత్తలు తీసుకుని సంతోషంగా నిర్వహించుకోవాలని, పోలీసులు తెలియజేసే సూచనలు, నిబంధనలు పాటించి సహకరించాలని ఎస్పీ జగదీశ్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

హద్దు మీరితే..

అనంతపురంతోపాటు మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల్లో ప్రత్యేక నిఘా పెట్టాం. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఉంటుంది. జిల్లా అంతటా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రత్యేక పోలీసు టీమ్‌లు పెట్టి , డ్రోన్లు ద్వారా ప్రత్యే నిఘా, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. ఆకతాయి, పోకిరి చేష్టలు ఇతరులను ఇబ్బంది పెట్టే ప్రవర్తనలకు తగిన చర్యలుంటాయి. నూతన సంవత్సరంలో అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కల్గించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రోన్లు ఎగుర వేసి అల్లర్లు, న్యూసెన్స్ చేసే, ఏవైనా వీధిలైట్లు పగులగొట్టం, ఈవ్‌టీజ్ చేయడం లాంటి ఘటనలపై నిఘా ఉంటుందన్నారు.

ఒంటి గంటలోపు ముగించాలి

వేడుకలు రాత్రి ఒంటి గంట లోపు ముగించాలని, అనంతరం కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలన్నారు. రహదారులను బ్లాక్ చేయరాదన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. టపాసులు, డీజేలు నిషిద్ధమన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

ఎంఎస్ఎంఈ పార్కులపై ప్రత్యేక శ్రద్ధ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో నిర్దేశిత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో 65వ జిల్లా పరిశ్రమలు-ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్నివిధాలా సహకారం, ప్రోత్సాహకం ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సి ఉంది. ఎస్సీ,ఎస్టీ వంటి వర్గాల వారికి రుణాలు ఇప్పించేలా ఎల్డీఎం తగిన దృష్టి సారించాలని సూచించారు. జనవరి ఆఖరు నాటికి ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఇంజినీరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.

బీటెక్ పరీక్ష ఫలితాల విడుదల

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ పరిధిలో అక్టోబరులో నిర్వహించిన బీటెక్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. వీసీ సుదర్శన రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పరీక్షల విభాగం అధికారులు నాగప్రసాద్‌నాయుడు, శివకుమార్ విడుదల చేశారు. నాలుగో సంవత్సరం మొదటి, రెండో సెమిస్టర్ల రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాల కోసం www.jntuaresults.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చన్నారు. అధికారులు శంకర్ శేఖర్‌రాజు, శ్రీధర్, అంకారావు పాల్గొన్నారు.

నెరవేరిన దశాబ్దాల కల

రెవెన్యూ డివిజన్‌గా మడకశిర ఏర్పాటు

మడకశిరలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం నిర్వహించనున్న భవనం

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, మడకశిర: మడకశిర ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుంది. దీన్ని పూర్తిస్థాయిలో నేటి నుంచి అమలులోకి వచ్చేలా అధికారిక ఉత్తర్వులు వెలువరించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మడకశిర నియోజకవర్గంలో అగళి, రొళ్ల, అమరాపురం, గుడిబండ, మడకశిర మండలాలు ఉన్నాయి. ఇవన్నీ కర్ణాటక సరిహద్దున ఉంటాయి. రవాణా, విద్య, వైద్య సదుపాయాలూ తక్కువే. ఏ సమస్య వచ్చినా.. అగళి, రొళ్ల తదితర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి వెళ్లాలంటే.. 110 కిలోమీటర్లు పైమాటే. ప్రధానంగా రవాణా సౌకర్యం లేదు. కనీసం మూడు బస్సులు మారాలి. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పెనుకొండకు వెళ్లాలన్నా. 80 కిలోమీటర్ల వరకు ప్రయాణించాలి. సమస్య పరిష్కారం కాకపోతే పలుమార్లు తిరగాల్సి వస్తోంది. దీంతో ప్రజలు వ్యయప్రయాసలకు గురయ్యేవారు.

● ఇక్కడ రెవెన్యూ సమస్యలూ అధికమే. దీనికితోడు భాష సమస్య ఉంది. ఈ ప్రాంతవాసులు కన్నడలోనే మాట్లాడతారు. అది అధికారులకు అర్థంకాక ప్రజలు ఇబ్బందులుపడేవారు. ఈనేపథ్యంలో మడకశిరను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని దశాబ్దాలుగా కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం వారి మొర విని దశాబ్దాల కలను నెరవేర్చింది. దీంతో సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అమడగూరు, గోరంట్ల మండలాల పరిధి మార్పు

గోరంట్ల మండలం పెనుకొండ నియోజకవర్గంలో ఉండేది. 2022 ఏప్రిల్‌లో శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడినప్పుడు పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోకి కలిపారు. అమడగూరు మండలం పుట్టపర్తి నియోజకవర్గం. కాని కదిరి రెవెన్యూ డివిజన్‌లో కొనసాగుతుండేది. ప్రజల అభిప్రాయం మేరకు ప్రభుత్వం గోరంట్ల మండలాన్ని పెనుకొండ, అమడగూరును పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో కలుపుతూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు గెజిట్ విడుదల చేసింది.

నేడు డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవం

మడకశిరలోని తహసీల్దార్ కార్యాలయ కొత్త భవనంలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే బుధవారం ఉదయం 10:30 గంటలకు రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ చక్రవర్తి తెలిపారు. ఇప్పటికే భవనంలో డివిజన్ అధికారుల కోసం ప్రత్యేక గదులు కేటాయించారు.

ప్రజాదర్బార్‌పై ప్రత్యేక దృష్టి

☛ పీ4, స్వర్ణాంధ్రపై కార్యాచరణ ☛ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక కార్యాలయం

పీజీఆర్ఎస్ శిక్షణలో భాగంగా ఫిర్యాదులు నమోదు చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. సంక్షేమం-అభివృద్ధి సాధనే ధ్యేయంగా ప్రత్యేక దృష్టి సారించింది. అనంత జిల్లాలో ఎనిమిది, శ్రీసత్యసాయి జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక కార్యాలయాలను నెలకొల్పనుంది. ఇప్పటికే అక్కడక్కడ ప్రత్యామ్నాయ కార్యాలయాల్లో ప్రాథమిక పనులు మొదలయ్యాయి. నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక(సీవీఏపీ) కమిటీలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఛైర్మన్‌గా, ఆ నియోజకవర్గ ప్రత్యేక అధికారి కన్వీనర్‌గా, సభ్యులుగా ఆ ప్రాంత మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ, ఇతర అన్ని శాఖల డివిజన్,మండల అధికారులు ఉంటారు. ఎక్కడికక్కడ స్థానిక ప్రజాప్రతినిధులకు సైతం భాగస్వామ్యం కల్పించారు. ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి పెట్టనున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు తమ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'తోపాటు పీ4, స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమాలపై ఈ కమిటీ శ్రద్ధ చూపించనుంది. క్షేత్ర స్థాయిలో ప్రతి శాఖలో లోపాలు, అభివృద్ధి, సంక్షేమం, అర్జీలు.. పురోగతి.. తదితర ప్రగతి సూచికలను పరిగణలోకి తీసుకోనున్నారు.

అధికారిక కార్యాలయం

ఎమ్మెల్యేలకు నియోజకవర్గ కార్యాలయాలు, క్యాంపు కార్యాలయాలు.. వంటి పేర్లతో ఎక్కడికక్కడ ఉన్నాయి. ఇందులోనే రెండు మాసాలుగా 'ప్రజాదర్బార్' పేరుతో ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా అధికారిక కార్యాలయాన్ని నెలకొల్పుతారు. గ్రామ/వార్డు సచివాలయాలను కొన్ని చోట్ల ఎంపిక చేసుకున్నారు. మరికొన్ని చోట్లా ప్రత్యేక భవనాలను తీసుకుంటున్నారు. ఇక్కడి నుంచే సదరు సీవీఏపీ కమిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.

ప్రత్యేక సామగ్రి సరఫరా

ఆయా జిల్లాల జేసీల సారథ్యంలో టెండర్లను ఆహ్వానించి ప్రతి నియోజకవర్గ కేంద్ర కార్యాలయానికి ప్రత్యేక సామగ్రిని సరఫరా చేశారు. ఇందులో కంప్యూటర్లు ఐదు, ల్యాప్‌టాప్ ఒకటి, ప్రింటర్ ఒకటి, అల్మారా, కుర్చీలు ఉన్నాయి. టేబుళ్లను స్థానికంగా కొనుగోలు చేసుకోడానికి అనుమతి ఇచ్చారు.

సిబ్బంది నియామకం

ఈ కార్యాలయానికి ప్రత్యేకంగా ఏడుగురిని సిబ్బందిని నియమించారు. ఆయా అసెంబ్లీ ప్రాంతాల పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయాల నుంచి ఐదు మంది ఉద్యోగులను డిప్యుటేషన్‌పై తీసుకున్నారు. రాష్ట్ర, కేంద్రం నుంచి యంగ్ ప్రొఫెషనల్, స్థానికంగా సాంకేతిక నిపుణుడిని నియమించారు. మొత్తంగా ఏడుగురు కార్యాలయంలో పని చేస్తారు. ఇప్పటికే సచివాలయాల ఉద్యోగులకు పీజీఆర్ఎస్ విధానంపై అనంత కలెక్టరేట్‌లో శిక్షణ ఇస్తున్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చే అర్జీలను ఎలా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి, వాటి పరిష్కారం, సంబంధిత శాఖలకు పంపించే విధానం.. వంటి వాటిపై తర్ఫీదు ఇస్తున్నారు.

అలరించిన సాయి సంగీత వందనం

పుట్టపర్తి, న్యూస్‌టుడే : సాయి నీవు అందించిన విద్యాబోధన, ఆధ్యాత్మిక, సేవభావంతో ఉన్నతికి చేరుకున్నాం.. సమాజసేవలో భాగస్వాములు అవుతామని సంగీతగానంతో భక్తులకు తెలియజేశారు. సత్యసాయి పూర్వవిద్యార్థులు సాయిసన్నిధిలో నూతన ఏడాది వేడుకలను నిర్వహించడానికి వేలాది మంది ప్రశాంతినిలయం చేరుకున్నారు. మంగళవారం సాయికుల్వంత్ మందిరంలో సంగీత కళాశాల పూర్వవిద్యార్థులు 'సాయి సంగీత వందన' సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సంప్రదాయాల సుసంపన్నమైన సంగమంలా సంగీత విభావరి సాగింది.

సంగీత కచేరీ నిర్వహిస్తున్న సాయి పూర్వ విద్యార్థులు

(c) eenadu

జిల్లాస్థాయి ఈఎస్ఎల్-2025 క్రికెట్ విజేతలు

ఎస్ఎస్‌జీఎస్, ఎస్ఎస్‌బీఎన్

ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో నిర్వహించిన జిల్లాస్థాయి ఈఎస్ఎల్-2025 క్రికెట్ ఛాంపియన్లుగా సీనియర్ విభాగంలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు, జూనియర్ విభాగంలో అనంతపురం ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల జట్టు నిలిచాయి. మంగళవారం రాయలసీమ క్రికెట్ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీల్లో ఆ జట్లు పోరాడి గెలిచాయి. ఈసారి రెండు విభాగాల్లో ఫైనల్ పోటీలు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. సీనియర్ విభాగంలో కొత్త జట్టు టైటిల్ సొంతం చేసుకోగా.... జూనియర్ విభాగంలో పాత ఫలితమే పునరావృతమైంది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

పి.నీలేంద్ర (51; 32 బంతుల్లో, ఒక వికెట్)

భానుప్రసాద్ (4 వికెట్లు)

ఐదు పరుగుల తేడాతో ఎస్ఎస్‌జీఎస్ గెలుపు

సీనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు అనంతపురం ఎస్వీ డిగ్రీ కళాశాల జట్టుపై 5 పరుగుల తేడాతో నెగ్గింది. టాస్ గెలిచిన గుంతకల్లు జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 15 ఓవర్లలో 5 వికెట్లకు 115 పరుగులు చేసింది. బ్యాటర్లు పి.నీలేంద్ర (51; 32 బంతుల్లో), ఎం.షాహిద్ (34; 26 బంతుల్లో)లు విజృంభించడంతో మూడంకెల స్కోరు చేసింది. అనంతరం 116 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన ఎస్వీ డిగ్రీ కళాశాల జట్టు 72 పరుగుల వరకు వికెట్ కోల్పోకుండా ఓపెనర్లు చక్కటి భాగస్వామ్యం నెలకొల్పారు. భువనేశ్వర్ (38), ప్రశాంత్ (30) జోడీ ఔట్ కాగానే మ్యాచ్ మలుపు తిరిగింది. అప్పటి వరకు విజయం దిశగా పయనిస్తున్న జట్టు ఒక్కసారి ఓటమి అంచుల్లో పడింది. తర్వాత వచ్చిన బ్యాటర్లు అలా వచ్చి ఇలా పెవిలియన్ చేరారు. చివరి ఓవర్‌లో విజయానికి కావాల్సిన 6 పరుగులు చేయలేక వికెట్లు సమర్పించుకున్నారు. ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్‌గా పి.నీలేంద్ర నిలిచాడు. ఫైనల్లో అత్యధిక పరుగులు చేయడమే కాకుండా ఒక వికెట్ కూడా తీశాడు. గుంతకల్లు బౌలర్లలో షాహిద్, ఇజాజ్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి మ్యాచ్ ఫలితాన్ని మార్చేశారు.

జూనియర్ విభాగంలో అదే ఫలితం పునరావృతం

జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల జట్టు 14 పరుగుల తేడాతో శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల జట్టుపై అతికష్టంపై నెగ్గింది. టాస్ గెలిచిన ఎస్ఎస్‌బీఎన్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 15 ఓవర్లలో 6 వికెట్లకు సరిగ్గా 100 పరుగులు చేసింది. బ్యాటర్లు గణేష్‌నాయక్ (33) రాణించడంతో ఆ మాత్రం స్కోరు లభించింది. సత్యసాయి జట్టు బౌలరు ఈశ్వర్ 3 వికెట్లు కూల్చాడు. ఎక్స్‌ట్రాల రూపంలో 39 పరుగులు రావడం ఎస్ఎస్‌బీఎన్ జట్టుకు కలిసొచ్చింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన శ్రీ సత్యసాయి జట్టు ఓవర్‌కు ఒక వికెట్ చొప్పున 9.5 ఓవర్లలోనే పది వికెట్లు కూలాయి. చివర్లో బన్నీ (31) విజయంపై ఆశలు రేకెత్తించినా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఎస్ఎస్‌బీఎన్ బౌలరు భానుప్రసాద్ 4 వికెట్లు కూల్చడంతో ఫలితం తారుమారైంది. ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్‌గా భానుప్రసాద్ నిలిచాడు. ఎస్ఎస్‌బీఎన్ జట్టు ఆరోసారి ఈఎస్ఎల్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఉదయం ఫైనల్ పోటీలను ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ పి.సాయికృష్ణ ప్రారంభించారు. ఇలాంటి టోర్నీల్లో ఆడితే క్రీడాకారులకు మంచి అవకాశాలు దక్కుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

హర్షిత 'మంచి ఆరోగ్యం కోసం అనుభవజ్ఞుల ప్రయత్నం' మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ 1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

పట్టుదలతో ఐపీఎల్‌కు ఆడాలి

క్రికెట్‌లో ఐపీఎల్ పోటీలకు ఎంపిక కావాలంటే కఠోర సాధన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉండాలని అనంతపురం ఏఎస్పీ ఇలియాజ్ బాష పిలుపునిచ్చారు. ఐపీఎల్ ద్వారానే ఎంతోమంది క్రీడాకారులు భారత జట్టులో స్థానం సాధించారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో నిర్వహించిన జిల్లాస్థాయి ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రికెట్‌లో స్టార్స్ కావాలంటే సాదాసీదాగా ఆడితే ప్రయోజనం లేదు. ఎదగాలన్న కసి, పట్టుదల ఉండాలన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ టీవీ చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించాలన్న లక్ష్యంతో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న అంచనాలు ఈ పోటీలతో నిజమయ్యాయని ఆయన పేర్కొన్నారు. పాఠకులకు మంచి వార్తలు అందించడమే కాకుండా రామోజీ గ్రూపు సంస్థలు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. క్రీడాకారులు గెలుపోటములు ముఖ్యం కాదని పాల్గొనడమే ప్రధానమన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం సాయినాథరెడ్డి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, పీడీలు శ్రీవాస్‌రెడ్డి, శ్రీనివాసనాయక్, బాష తదితరులు పాల్గొని ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. గత వారం రోజులుగా జరిగిన ఈ పోటీలు మంగళవారంతో విజయవంతంగా ముగిశాయి.

శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల జట్టుకు జూనియర్స్ విభాగంలో రన్నర్‌కప్‌ను అందిస్తున్న అదనపు ఎస్పీ ఇలియాస్ బాష, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

సీనియర్స్ విభాగంలో రన్నర్‌కప్‌ను అందుకుంటున్న ఎస్‌వీడీసీ కళాశాల జట్టు..

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE www.mits.ac.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యంతో భవిష్యత్తు

ద్రవిడ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ దొరస్వామినాయుడుకు జ్ఞాపిక అందజేస్తున్న ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత

ఎస్కేయూ: విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొంటూ, నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకొంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య దొరస్వామి నాయుడు పేర్కొన్నారు. ఎస్కేయూలోని లైబ్రరీ సైన్స్ విభాగంలో మంగళవారం వైవా కార్యక్రమానికి ఆయన విషయ నిపుణులుగా హాజరయ్యారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి అనితను మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి దాశరథి రవీంద్ర, వివిధ విభాగాధిపతులు ఆయనకు స్వాగతం పలికారు. తెలుగు, ఎకనామిక్స్, న్యాయశాస్త్రం, గ్రంథాలయాలను ఆయన పరిశీలించారు. గ్రంథాలయ విభాగం విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు కూడా మారాలన్నారు. కృత్రిమ మేధ, క్వాంటం టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. అందుకు అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావాలన్నారు. న్యాయశాస్త్రం విభాగంలో కలియ తిరిగారు. మాదిరి న్యాయస్థానాన్ని పరిశీలించారు. న్యాయశాస్త్రంలో విద్యార్థులు పొందే శిక్షణపై ఆరా తీశారు. విభాగంలో రాజ్యాంగం రూపకల్పన చిత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆచార్యునిగా అనేకసార్లు ఎస్కేయూ సందర్శించానని, గతానికి ప్రస్తుతానికి విశ్వవిద్యాలయం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు నరసింహన్, ప్రభాకర్‌రావు, లక్ష్మయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నచో మా వద్దకు రండి. స్మాల్ ఫ్యాక్టరీ/షిప్పింగ్ గోల్డ్ లోన్. సెల్: 7382114647.

FOR SALE
Guntakal, Automatic Car Washing, Manual Washing Machine 60 20 Iron Shed 7ft Black Bandalu All items in ready-to-use Good condition Immediate sale- Only Genuine Buyers. ✆ 9491330012

REAL ESTATE
అనంతపురంలోని టవర్‌క్లాక్ దగ్గర కమలానగర్ నందు DCMS కోల్డ్ 5 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. స్థలం 10 సెంట్లు, 17,000 Sqf పార్కింగ్ కలదు. బాడుగ నెలకు 5 లక్షలు. ✆ 9948266888

FLAT FOR SALE
నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111.

PLOT FOR SALE
హిందూపురంలో వెల్‌డెవలప్ ఓపెన్ ప్లాట్స్ బెంగళూరు రోడ్‌లో, లేపాక్షి రోడ్‌లో, సేవమందిర్ రోడ్‌లో కావాలనుకునే వారు 8143917999కి కాల్ చేయ్యండి.

JOBS
ATP టౌన్ నందు పనిచేయుటకు యువతి యువకులు అర్జెంటుగా కావలెను. Q: 10th to Degree Cell: 9703131570.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు: 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

చిరువ్యాపారం.. చింతలేని జీవనం!

తాడిపత్రి, పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉంటూ.. రుణాలందుకొని చిరు వ్యాపారాలతో ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారు. తద్వారా కుటుంబానికి అండగా ఉంటూ మరోవైపు పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు. ఇలాంటి అతివల విజయగాథపై స్ఫూర్తిదాయక కథనం.

తాడిపత్రిలోని రాగితోటపాళ్యానికి చెందిన అనిత, సుబ్రహ్మణ్యం దంపతులు స్వయం ఉపాధి కల్పించుకుని జీవనం సాగిస్తున్నారు. అనిత 20 ఏళ్లుగా స్వయం సహాయక సంఘంలో ఉంటున్నారు. రూ.2లక్షలు రుణం తీసుకుని మిఠాయిల దుకాణం నిర్వహిస్తోంది. ఈమెతో పాటు మరో ముగ్గురికి ఉపాధి కల్పిస్తూ నెలకు సుమారు రూ.20వేలు పైగానే సంపాదిస్తున్నారు. భవిష్యత్తులో ఇంకా రుణం తీసుకుని మరిన్ని మిఠాయిల దుకాణాలను ఏర్పాటు చేస్తానని చెబుతున్నారు.

తాడిపత్రిలోని కృష్ణాపురం 4వ రోడ్డుకు చెందిన లక్ష్మీదేవి, రవి దంపతులు స్వయం ఉపాధిలో రాణిస్తున్నారు. మున్సిపాలిటీలోని స్వయం సహాయక సంఘంలో ఆమె గత 20ఏళ్లుగా ఉంటోంది. పలుమార్లు రుణాలు పొంది చిన్నపిల్లల వ్యాపారాలు పెట్టుకుని కుటుంబ ఆర్థిక వృద్ధికి తన వంతు సాయపడుతోంది. ప్రస్తుతం రూ.2లక్షలు రుణం పొంది చిన్నారుల ప్లాస్టిక్ బొమ్మల దుకాణం పెట్టుకుంది. ఏళ్ల తరబడి ఉత్సవాలు జరిగే ఆలయాల వద్ద దుకాణం పెట్టి విక్రయాలు చేస్తోంది. మామూలు రోజుల్లో ఇంటి వద్దనే బొమ్మలను విక్రయిస్తుంటారు. లక్ష్మీదేవి నెలకు రూ.25వేల వరకు సంపాదిస్తోంది. పలువురికి ఉపాధి కల్పించడమే తన లక్ష్యమని ఆమె చెబుతున్నారు.

చిన్నారులు.. రవివర్మలు!

గుంతకల్లు, గుంతకల్లు పట్టణం: గుంతకల్లులోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులను మంచి చిత్రకారులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడు వెంకటేష్ విద్యాలయానికి చెందిన గురువులు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుంటూ అవసరాలు అందరూ గుర్తించే విధంగా ఇందుకు అనుగుణంగా విద్యార్థులు చిత్రాలు వేశారు. ఇక్కడ చదువుతున్న వారికి మెరుగైన శిక్షణ ఇస్తున్నారు.

గోడలకు రంగులు వేస్తున్న విద్యార్థులు

కళావిహీనంగా మారడంతో..

చిత్రలేఖనంలో శిక్షణ పొందిన విద్యార్థుల ప్రతిభను పరిశీలించడానికి ఉపాధ్యాయుడు వెంకటేశ్ పాఠశాలనే ఎన్నుకున్నారు. విద్యాలయానికి చెందిన ప్రహరీలు కళావిహీనంగా మారడంతో వాటిని అందంగా మార్చడానికి సంకల్పించారు. గోడలపై చిత్రాలు గీసే పోటీని నిర్వహించారు. అందరూ ఉత్సాహంగా పాల్గొని గోడలపై చిత్రాలు వేశారు. ప్రస్తుతం డిజిటల్ విద్య ప్రాధాన్యాన్ని తెలిపేలా చిత్రాలు వేశారు. చదువుతోపాటు చిత్రకళను నేర్చుకోవడానికి అందరూ ఉత్సాహం చూపుతున్నారు.

విద్యాలయ గోడలకు రంగుల చిత్రాలు

జాతీయస్థాయిలో అనంత విద్యార్థులు మెరిశారు

అనంతపురం విద్య: జాతీయ స్థాయి ప్రాజెక్టు ప్రదర్శనలో అనంత విద్యార్థులు మెరిశారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయ విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో అనంత విద్యార్థులు బహుమతులు సాధించారు. బీసువేపలపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు లోకేష్‌పవన్, ప్రణతిలు ప్రదర్శించిన సౌర ఆధారిత పిచికారీ యంత్రం మొదటి స్థానంలో నిలిచింది. గుత్తిలోని ఆదర్శపాఠశాల విద్యార్థులు మౌర్యశ్రీ, అంజుమ్ పర్వీన్‌లు తయారు చేసిన వెహికల్ టు వెహికల్ కమ్యూనికేషన్ ఆన్ ది మూవ్ అనే ప్రాజెక్టు మూడోస్థాయిలో నిలిచింది. సైన్స్ ప్రదర్శనలో సత్తాచాటిన ఆ విద్యార్థులను డీఈవో ప్రసాద్‌బాబు, సమగ్రశిక్షా అదనపు సమన్వయకర్త శైలజ అభినందించారు.

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

32 ద్విచక్రవాహనాలు స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవిబాబు, సీఐలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రద్దీగా ఉన్న కూడళ్లను లక్ష్యంగా ఎంచుకొని ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న అరెస్టు చేసినట్లు డీఎస్పీ రవిబాబు తెలిపారు. మంగళవారం పట్టణ సర్కిల్ కార్యాలయంలో సీఐలు హరినాథ్, నీలకంఠేశ్వర, గణేష్‌లతో కలిసి డీఎస్పీ నిందితుల వివరాలు వెల్లడించారు. కళ్యాణదుర్గం డివిజన్ తోపాటు పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాల చోరీపై ప్రత్యేక నిఘా పెట్టి విచారణ చేస్తుండగా.. మంగళవారం బ్రహ్మయ్య ఆలయం వద్ద కుందుర్పికి చెందిన పాతన్న, అనంతపురం జిల్లా కేంద్రం పాపంపేటకు చెందిన చిన్నబాబు అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని అదుపులో తీసుకుని విచారించగా ద్విచక్ర వాహనాల చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. కంబదూరు రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలోని ఓ పాత భవనంలో రూ.22.80 లక్షలు విలువైన 32 ద్విచక్రవాహనాలు కర్ణాటకకు తరలించే నిమిత్తం దాచినట్లు ఒప్పుకొన్నారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి.. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో నేర విభాగపు పోలీసులు చేసిన కృషిని ఎస్పీ అభినందించారని డీఎస్పీ పేర్కొన్నారు. సబ్‌డివిజన్ ఏఎస్ఐ గంగాధర, కానిస్టేబుళ్లు మంజునాథ్, ఖాజామొహిద్దీన్, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

Anantapuramu - Hindupur Urban Development Authority (AHUDA) e-Procurement Tender Notice

Tender Notice No: 09/2025-26/AHUDA, తేది : 30-12-2025 అహుడా పరిధి నందు చేపట్టబోవు పనికి గాను ఆన్లైన్ టెండర్లను స్వీకరించబడును.
తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్
https://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
అంచనా విలువ : Rs. 10.00 లక్షలు
Mobile No: 8977753725 Vice- Chairperson, AHUDA, Anantapuramu

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, అనంతపురము

అర్హత గల అభ్యర్థుల నుండి ఈ క్రింద తెలిపిన పోస్టులకు గాను తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
ప్రచురణ నెం. యస్.ఏ2/1477/వాటర్ అనలిస్ట్/2012 తేది. 29-12-2025

వ.సంఖ్య	పోస్ట్	విద్యార్హతలు	అనుభవము	గౌరవ వేతనం
1.	డిస్ట్రిక్ట్ లెవెల్ కన్సల్టెంట్ (WQM)	పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో కెమిస్ట్రీ / మైక్రో బయాలజీ మరియు కంప్యూటర్ నాలెడ్జి కలిగి ఉండాలి	గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ప్రయోగశాల నందు నీటి విశ్లేషణలో 5 నుండి 8 సంవత్సరముల అనుభవము కలిగి ఉండాలి	రూ. 35,000/-

ఆసక్తి గల అభ్యర్థుల దరఖాస్తులు (సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి) ఈ కార్యాలయమునకు తేది: 12-01-2026 సాయంత్రం 5 గంటల లోపు వ్యక్తిగతంగా (లేదా) పోస్ట్ ద్వారా గానీ సమర్పించవలెను. పై నిర్ణీత గడువులోపు అందని మరియు ఇంతకు మునుపు సమర్పించిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోనబడవు. అందిన దరఖాస్తులలో విద్యార్హతలు, అనుభవము మరియు ముఖాముఖి ప్రాతిపదికన సెలక్షన్ కమిటీచే అభ్యర్థుల ఎంపిక చేయబడును. ఈ ఎంపిక ప్రక్రియ నిలుపుదల చేయుటకు (లేదా) కొనసాగించుటకు ఈ క్రింద తెలిపిన అధికారి గారికి పూర్తి అధికారము కలదు.
Sd/- పర్యవేక్షక ఇంజనీర్ గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ వలయము, అనంతపురము.

షార్ట్ టెండర్ ప్రకటన

అనంతపురము జిల్లాలో 2025-26 కంది రైతుల నుండి కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసిన పిదప జిల్లాలోని వివిధ కొనుగోలు కేంద్రాల నుండి సూచించిన గోదాములకు ట్రాన్స్‌పోర్ట్ చేయుటకుగాను ఆసక్తి గల వివిధ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. టెండరు ఫారము మరియు నియమ నిబంధనల నకలును జిల్లా మేనేజర్, ఏపి మార్క్‌ఫెడ్, అనంతపురము వారి కార్యాలయము నుండి రూ. 1500/- నగదు చెల్లించి పని దినములయందు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తీసుకొనవచ్చును.
ప్రతి టెండరుదారుకు ధరావత్తు సొమ్ము (రూ.100000/-) డి.డి రూపంలో AP Markfed, Ananthapuramu పేరు మీద చెల్లుబాటు అగునట్లు టెండరు షెడ్యూలుతో పాటు జతపరచి 08-01-2026 తేది మధ్యాహ్నం 3.00 గంటల లోపు మార్క్‌ఫెడ్, అనంతపురము జిల్లా కార్యాలయములో, వారు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయగలరు. వివరములకు ఏపి మార్క్‌ఫెడ్, అనంతపురము జిల్లా కార్యాలయము నందు సంప్రదించగలరు.

టెండరు వివరములు
1. టెండరు ఫారములు విక్రయముకు చివరి తేది: 07-01-2026 మధ్యాహ్నం 1 గంటల వరకు
2. టెండరు ఫారములు ఫైలు చేయుటకు చివరి తేది: 08-01-2026 మధ్యాహ్నం 3 గంటల వరకు
3. టెండరు తెరచు తేది
టెక్నికల్ బిడ్ : 08-01-2026 సాయంత్రం 03 గంటలకు
ఫైనాన్సియల్ బిడ్ : 08-01-2026 సాయంత్రం 04 గంటలకు
4. టెండరు తెరచు స్థలము : జాయింట్ కలెక్టర్, అనంతపురము వారి కార్యాలయము నందు
సంప్రదించు ఫోన్ నెం: 8978381841
స్థలం : అనంతపురము
సం/- జిల్లా మేనేజర్, ఏపి మార్క్‌ఫెడ్ అనంతపురము జాయింట్ కలెక్టర్, అనంతపురము

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం


పాలు పోసుకున్న వడ్ల గింజలు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

● సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సహ్యాద్రి సిందూర బియ్యం

సమస్య- సమాధానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** నంబరు : 62812 84235కు ఫోన్‌చేసి తగిన సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : సెనగ పంటకు రబ్బరు పురుగులు ఆశించి, పంటను దెబ్బతీస్తున్నాయి. ఈ పురుగులను ఎలా నివారించాలి. **- బోగేశ్వరరెడ్డి, రేగడికొత్తూరు**

సమాధానం : సెనగ పంటకు ఆశించిన రబ్బరు పురుగులను నివారించడానికి రైతులు వెంటనే క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ చొప్పున లీటరు నీటికి పిచికారీ చేస్తే తెగులును అదుపు చేయవచ్చు.

సమస్య : మామిడి తోటలో అధిక దిగుబడులు సాధించాలంటే ఎరువుల యాజమాన్యం ఎలా చేపట్టాలి. **- రామకృష్ణ, రేకులకుంట**

సమాధానం : ఐదేళ్ల వయసున్న మామిడి చెట్లకు 2 కిలోల యూరియా, 6 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 1.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్, సేంద్రియ ఎరువులు కూడా వేయాలి. తద్వారా అధిక పూత, పిందె వచ్చి ఆశించిన దిగుబడి వస్తుంది.

రైతేరాజు

రసం పీల్చు పురుగులను కట్టడి చేద్దామిలా..

బుక్కరాయసముద్రం, నార్పల, న్యూస్‌టుడే : జిల్లాలో జామ తోటలు సాగు చేస్తున్న రైతులు రసం పీల్చు పురుగును సమర్థంగా అరికడితే అధిక లాభాలు పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. పంటకు ఆశించిన రసం పీల్చు పురుగులు ఆకులు, చిగురు భాగంలో రసం పీల్చడం కారణంగా ఎండిపోతాయన్నారు. ఈ తెగులు నివారణకు రైతులు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ, ఎసిఫేట్ 2 గ్రాములు, ఇమిడాక్లోప్రిడ్ 0.5 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే తెగులుని అదుపు చేయవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

చిట్కా

జంతులూరు వద్ద సాగవుతున్న జామతోట

వ్యవసాయానికి అనుబంధం.. కోళ్ల పెంపకం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : పంటలు సాగు చేసినా నష్టాలు వస్తుండడంతో వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న కోళ్ల పెంపకం వైపు మహిళా రైతు మొగ్గు చూపారు. కళ్యాణదుర్గం మండలం భట్టువానిపల్లికి చెందిన స్వాతి బ్రాయిలర్ కోళ్ల పెంపకంతో అధిక లాభాలు గడిస్తున్నారు. స్వల్ప కాలంలోనే కోళ్లను పెంచుతూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు.

షెడ్‌లో ఉన్న బ్రాయిలర్ కోళ్లు

● సొంత వ్యవసాయ క్షేత్రంలో ఎకరా విస్తీర్ణంలో రూ. 33 లక్షలు వెచ్చించి రెండేళ్ల కిందట షెడ్ ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి బ్రాయిలర్ కోళ్ల పెంపకం చేపడుతున్నారు. వీహెచ్‌ఎల్ ఎన్‌కోబ్ కంపెనీ సహకారంతో 9 వేల నుంచి 10 వేల వరకు కోడి పిల్లలను, దాణా సమకూర్చుకున్నారు. కోడి 2-3 కిలోల బరువు వరకు ఉంటాయి.

● వరి పొట్టుకు, కూలీలకు, సంరక్షణకు పదివేల కోళ్ల పెంపకం కోసం రూ. 1.10 లక్షలు వెచ్చించారు. కోడిపిల్ల 35 గ్రాములు ఉంటుంది. అది 45 రోజులకే 2-3 కిలోల బరువు పెరుగుతుంది. ఒకసారి ఖర్చులు పోను రూ. 60-90వేల వరకు లాభం ఉంటుంది. కోడిపెంటను వ్యవసాయ తోటలకు ఎరువుగా వేసుకుంటున్నారు. కోళ్ల అనారోగ్య బారిన పడితే కంపెనీ వారు వచ్చి వాటికి చికిత్సలు అందిస్తారు. కోళ్లను వారే తీసుకెళ్తారు. దీంతో రవాణా ఖర్చులు మిగులుతాయి. కోళ్ల పెంపకంతో మంచి ఆదాయాన్ని పొందుతున్నారు.

నష్టాల నుంచి బయటపడ్డా - స్వాతి, మహిళా రైతు

గతంలో పలు రకాల పంటలు సాగు చేసి రూ.లక్షలు నష్టపోయా. బంధువులు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన సమయంలో కోళ్ల పెంపకంపై ఆరా తీసి ఈ వైపు మొగ్గు చూపా. భర్త రామ్మోహన్‌తో కలిసి వ్యవసాయానికి అనుబంధంగా ఉంటున్న కోళ్ల పెంపకం చేపట్టా. రెండేళ్ల నుంచి పెంపకం చేపడుతున్నాను. స్వల్ప కాలంలోనే లాభాలు రావడంతో నష్టాల నుంచి బయటపడ్డా.

ఏఎస్ఏ మహిళా క్రికెట్ కప్ సదరన్ స్ట్రైకర్ జట్టుకే

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఏఎస్ఏ మహిళా టీ20 క్రికెట్ పోటీల్లో సదరన్ స్ట్రైకర్ యూఎస్ఏ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. మంగళవారం అనంత క్రికెట్ మైదానంలో జరిగిన ఫైనల్ పోటీలో ఆ జట్టు ఏఎస్ఏ జట్టుపై 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఏఎస్ఏ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 127 పరుగులు చేసింది. బి.నేహా (53), అర్షియా (49)లు చక్కటి బ్యాటింగ్‌తో అలరించారు. తర్వాత బ్యాటింగ్ చేసిన సదరన్ జట్టు 18 ఓవర్లలో 2 వికెట్లు చేజార్చుకుని లక్ష్యాన్ని ఛేదించింది. గీతిక (41) మరోసారి బ్యాటింగ్‌లో కదంతొక్కి జట్టును గెలిపించింది. ఐదురోజులుగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ టీసీ దీపిక, అంతర్జాతీయ క్రికెటర్ బి.అనూష, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సర్దార్, కోశాధికారి మురళీకృష్ణ, ఆర్డీటీ డైరెక్టర్ బి.నాగప్ప, ఏడీసీఏ సభ్యులు టీవీ చంద్రమోహన్‌రెడ్డి, ఎం.రామలింగారెడ్డి, ఎం.శ్రీవాస్‌రెడ్డి, ఏఎస్ఏ గ్రాస్‌రూట్ మేనేజరు వంశీకృష్ణ, ఏఎస్‌వీ ఆపరేషన్స్ మేనేజరు శ్రీదేవి పాల్గొన్నారు. అంధుల క్రికెట్‌లో కెప్టెన్‌గా వ్యవహరించి భారత జట్టును విజయపథంలో నడిపిన దీపికాకు రూ.లక్ష చెక్కును అందజేశారు. శాలువా కప్పి ఆమెను ఘనంగా సత్కరించారు.

ట్రోఫీ అందుకున్న సదరన్ స్ట్రైకర్ జట్టు సభ్యులు

రన్నరప్‌గా ఏఎస్ఏ జట్టు

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

ఎమ్మెల్యేకు సత్కారం

కళ్యాణదుర్గం గ్రామీణం: నియోజకవర్గ అభివృద్ధితోపాటు మైనార్టీల అభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. తెదేపా పార్లమెంట్ కార్యదర్శిగా షామీర్‌ను ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. మంగళవారం స్థానిక ప్రజావేదికలో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అమిలినేని సురేంద్రబాబును సత్కరిస్తున్న మైనార్టీ నాయకులు

ప్రహసనంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

అధికారులను ప్రశ్నిస్తున్న ఎన్.హనుమాపురం సర్పంచి

కణేకల్లు: 'శ్మశానవాటికను అభివృద్ధి చేయమంటే నాలుగే ట్రిప్పులు మట్టి వేసి పెడుతున్నారు. తూతూ మంత్రంగా పనులు చేపట్టి రూ.35 లక్షలు ఖర్చు చేశారు. చేసిన ఏ ఒక్క పని ప్రజలకు ఉపయోగపడేలా లేదని' ఎన్.హనుమాపురం సర్పంచి జయరామ చౌదరి మంగళవారం పీడీ సరిలావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో అధికారులను ప్రశ్నించారు. నిధుల దుర్వినియోగంపై ఎండగట్టారు. 18 గ్రామాల్లో జరిగిన రూ.11.39 కోట్ల ఉపాధిహామీ పనుల తనిఖీల్లో జొల్లగానన్న ప్రశ్నించారు. ఏపీడీ సుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పరీక్ష రాశారు.. విజేతలుగా నిలిచారు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు రాసి ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. మంగళవారం మారెంపల్లి కాలనీలోని గిరిజన గురుకుల పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలపై నిర్వహించిన పరీక్షలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు. ఈ పోటీల్లో పదో తరగతి చదువుతున్న పవన్, తొమ్మిదో తరగతి చదువుతున్న రాహుల్ నాయక్, పదో తరగతి చదువుతున్న ప్రవీణ్ కుమార్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ మసూద్, ఉపాధ్యాయులు బ్రహ్మానందయ్య తదితరులు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ మసూద్

పకడ్బందీగా రీసర్వే నిర్వహించాలి: ఆర్డీవో

భూములు పరిశీలిస్తున్న ఆర్డీవో వసంతబాబు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: ఏళంజి, శిద్దరాంపురం, గ్రామాల్లో నాలుగో విడత భూ రీసర్వేను రెవెన్యూ, సర్వే అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు తహసీల్దార్ మునివేలు, సర్వేయర్ రవి తేజలకు సూచించారు. మంగళవారం ఏళంజి జరిగిన రీసర్వే ప్రాజెక్టు సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 2న రీసర్వే జరిగిన ప్రాంతాల్లో గ్రామసభ నిర్వహించి క్యూఆర్ కోడ్ ఉన్న పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కొలగానహళ్లి, ఏళంజి గ్రామాల్లో సోలార్ హబ్‌కు కేటాయించిన భూములను, పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వో యుగంధర్, సచివాలయ సిబ్బంది ఎంపీటీసీ తిమ్మప్ప పాల్గొన్నారు.

కోట ముఖ ద్వారానికి మహర్దశ

✦ శతాబ్దాల ఆనవాళ్ల పరిరక్షణకు చర్యలు

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

రాయదుర్గం పట్టణ ముఖద్వారం పరిరక్షణకు పురావస్తు శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. కోట పరిరక్షణకు రూ.80 లక్షలు కేటాయించి తొలుత రూ.10 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించారు. చరిత్ర ఆనవాళ్లు కనుమరుగు అవుతున్నాయని ప్రజల ఆందోళనతో పురావస్తు శాఖ కోట అభివృద్ధికి చర్యలు చేపట్టింది. దీనికి ప్రధాన అడ్డంకిగా మురుగు కాలువ ఉండటంతో అధికారులు ప్రత్యామ్నాయ ఆలోచనల్లో పడ్డారు.

రాళ్లను తొలగించిన కోట ముఖద్వారం

మురుగు కాలువ మళ్లింపుపై పరిశీలన

కోట ముఖ ద్వారా పరిరక్షణ పనులు జరుగుతున్నందున మురుగు కాలువ మళ్లింపుపై ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచన మేరకు ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పరిశీలించాం. మురుగు మళ్లిస్తే ఎత్తు పెరిగే అవకాశం ఉందని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. మురుగు కాలువ మళ్లింపై చర్యలు తీసుకుంటాం. - దివాకర్‌రెడ్డి, కమిషనర్

దుర్గం వాసుల హర్షం..

సుమారు 700- 800 ఏళ్ల కిందట నిర్మించిన కోట శిథిలావస్థకు చేరడంతో 2007 నుంచి కోట ముఖ ద్వారం పరిరక్షించాలని ప్రజాప్రతినిధులు, పురావస్తుశాఖ అధికారుల దృష్టికి 'హెరిటేజ్ అసోసియేషన్' పలుమార్లు తీసుకెళ్లింది. 2019లో కోట వెనుక భాగం పాక్షికంగా వర్షానికి కూలడంతో కొన్ని రోజులు రాకపోకలు ఆపేశారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, పలు స్వచ్ఛంద సంస్థల ఫిర్యాదుతో స్పందించిన పురావస్తు శాఖ జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం చుట్టింది. వారం రోజుల నుంచి ముఖ ద్వారం పునాది రాళ్లను తొలగించి మరో ప్రాంతంలో భద్రపరుస్తున్నారు. పాతరాళ్ల నాణ్యతను పరిశీలించి, వాటి కొలతల ఆధారంగా కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెప్పడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పట్టణానికి మణిహారం..

భూపతిరాయలు దుర్గాన్ని పరిపాలిస్తున్న సమయంలో కోట ముఖ ద్వారాన్ని నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. పాత పట్టణంలోకి వెళ్లాలంటే ఐదు ప్రాకారాలు ఉన్నప్పటికి ప్రధానంగా ఈ ముఖద్వారం నుంచి వెళ్లాల్సిందే. పట్టణంలోని పురాతన ఆలయాలైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి, జంబుకేశ్వర, దశభుజమహాగణపతి దేవాలయంతో రామచంద్రస్వామి దేవాలయం, ఉత్తరాది మఠం తదితర దేవాలయాలతోపాటు కొండపై వెలసిన ఆలయాలకు వెళ్లేందుకు ఈ కోటను దాటుకుని వెళ్లాల్సిందే.

'కౌన్సిలర్లపై అనర్హత వేటు వేయండి'

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్‌ను ఉల్లంఘించిన కౌన్సిలర్లపై అనర్హత వేటు వేయాలని వైకాపా సమన్వయకర్త రంగయ్య ఆర్డీవో వసంతబాబును కోరారు. మంగళవారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ నాయకులు, వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు

డి.హీరేహాళ్: సోమలాపురం నుంచి చెర్లోపల్లి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపుల ఏపుగా పెరిగిన ముళ్లపొదలను ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, గ్రామ పెద్దలు జేసీబీ సాయంతో తొలగించారు. దీంతో చెర్లోపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

5న బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నిక

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బొమ్మనహాళ్ మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక జనవరి 5న ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు ఎంపీడీవో విజయ్ భాస్కర్ మంగళవారం తెలిపారు.

ఒంటరితనంతో యువకుడి ఆత్మహత్య

క్రైం కార్నర్

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలంలోని కడదరకుంట గ్రామానికి చెందిన వడ్డే ఎర్రిస్వామి(35) తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతిచెందగా.. ఆయన అక్కతో కలిసి ఉంటున్నాడు. కొన్నాళ్లుగా ఒంటరిగా జీవిస్తున్నానని మనోవేదనకు గురైన ఎర్రిస్వామి జీవితంపై విరక్తితో సోమవారం రాత్రి ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

'అక్రమంగా ప్రవేశించారని ఫిర్యాదు'

ఉరవకొండ: ఉరవకొండ మండలం లత్తవరం పరిధిలోని తమ భూ వివాదం కోర్టులో విచారణలో ఉండగా, కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించారని మధుబాబు అనే వ్యక్తి మంగళవారం తహసీల్దార్ మహబూబ్‌బాషాకు ఫిర్యాదు చేశారు.

నీటితొట్టిలో పడి చిన్నారి దుర్మరణం

ఇతాక్షిశ్రీ

కళ్యాణదుర్గం గ్రామీణం: ఇంటి ముందు ఆడుతుకొంటున్న చిన్నారి నీటితొట్టిలో పడి మృతిచెందింది. స్థానికుల కథనం ప్రకారం.. తూర్పుకోడిపల్లికి చెందిన రామాంజనేయులు- అశ్విణిలకు ముగ్గురు కుమార్తెల్లో చిన్న కూతురు ఇతాక్షిశ్రీ(2) మంగళవారం ఇంటి ముందు ఆడుకొంటూ నీటితొట్టి వైపు వెళ్లి అందులో పడి మృత్యువాతపడింది. తల్లిదండ్రులు 'చిట్టితల్లి లే అమ్మా' అంటూ కన్నీంటి పర్యాంతమయ్యారు.

ఎలక్ట్రికల్ పరికరాలు దగ్ధం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మంజునాథ థియేటర్ సమీపంలోని లలితమ్మ ఇంట్లో మంగళవారం విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ జరిగింది. ఫ్రిడ్జి, మిక్సీ ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు, తిండి గింజలు, దుస్తులతోపాటు వేరుసెగన కాయలు కాలిబూడిదయ్యాయి. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

మూడు దుకాణాల్లో చోరీ

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని ఉద్దేహాళ్‌లో మంగళవారం తెల్లవారుజామున ఓ దుండగుడు గుండ్లపల్లి- బళ్లారి అంతర్రాష్ట్ర రహదారి పక్కన ఉన్న మూడు దుకాణాల షెట్టర్లకు వేసిన తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డాడు. గుర్తుతెలియని వ్యక్తి రాధిక వ్యాపార సముదాయంలో మహదేవ్ ట్రేడర్స్(స్వీటు, బిస్కెట్స్ హోల్‌సేల్ అంగడి) దుకాణం, జువారి కంపెనీకి చెందిన రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణం, వస్త్ర దుకాణంలోకి చొరబడి చోరీకి పాల్పడినట్లు తెలిసింది. మంగళవారం ఉదయం దుకాణ యజమానులు చోరీ విషయం గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా... ఘటనా స్థలానికి వెళ్లి సీసీ పుటేజీలు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని వార్డుల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమిసోమశేఖర్ పర్యటించారు. వార్డుల్లోని ప్రధాన సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణభార్గవ, వార్డు కౌన్సిలర్ బాలరాజేశ్వరి, తెదేపా నాయకులు డిష్ మురళి, బసవరాజు, బాల సోము, వెంకటేష్, ప్రకాష్, రమేష్, శ్రీనివాసులు, మహేష్, రాము, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిండిన మురుగు.. నిత్యం ప్రమాదాలే!

కళ్యాణదుర్గం గ్రామీణం పట్టణంలోని రాజీవ్ బస్‌షెల్టర్ వద్ద కాలువలో చెత్తాచెదారం చేరడంతో ప్రధాన దారిపై వారం రోజులుగా మురుగు ప్రవహిస్తోంది. అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు నిత్యం మురుగు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో, బస్సు, ఇతర వాహనాల నుంచి ప్రయాణికులు కిందకు దిగాలన్నా ఇక్కట్లు తప్పడం లేదు. అటుగా వెళ్తున్న వాహనాల వల్ల మురుగు పాదచారులు, దుకాణాదారులపై చిమ్ముతోంది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మురుగు కాలువను శుభ్రం చేయించి సమస్య పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

\- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

ఆరోగ్య ఉపకేంద్రం మూత!

కుందుర్పి మండలంలోని యర్రగుంటలో మూడు దశాబ్దాల కిందట నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్ర భవనం పైకప్పు పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. వర్షాకాలంలో నీరు లీకేజీ అవుతుండటంతో సిబ్బంది ఆరోగ్య కేంద్రాన్ని గ్రామ సచివాలయంలోని ఓ ఇరుకు గదిలోకి మార్చారు. ఆరోగ్య కేంద్రానికి మరమ్మతులు చేయించి వైద్యసేవలు కొనసాగేలా తగు చర్యలు తీసుకోవాలని రోగులు, గ్రామస్థులు కోరుతున్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీఓ లక్ష్మీశంకర్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఉప కేంద్రం మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

\- న్యూస్‌టుడే, కుందుర్పి

వరాహావతార అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి

శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన జనం

బొమ్మనహాళ్‌లో రుక్మిణీ పాండురంగ స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు

కణెకల్లులో శ్రీదేవి. భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఊరేగింపు

ఉరవకొండ: పెన్నహోబిలంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వరుస కట్టిన భక్తులు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం పలు ఆలయాలకు ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు. పూజల్లో పాల్గొని స్వామిని దర్శనంచేసుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీవారిని వివిధ రకాల పూలతో అందంగా ముస్తాబు చేయడంతో పాటు పరిసరాలు సైతం ముస్తాబు చేశారు. పలు ఆలయాల్లో మూలవిరాట్‌లను పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు కొనసాగాయి. -న్యూస్‌టుడే బృందం

కళ్యాణదుర్గంలో విశేష అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహం

ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్టు

వేల్పుమడుగులో పురాతన శ్రీచెన్నకేశవస్వామి..

ప్రత్యేక అలంకరణలో కోట వీధిలో...

వజ్రకరూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

కళ్యాణదుర్గంలో కోట పట్టాభిరామస్వామి

స్వామివారి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

'వికసిత్ భారత్‌ను సాధిద్దాం'

అవీ.. ఇవీ.. అన్నీ..

రాయదుర్గం: ఆత్మనిర్భర్ కార్యక్రమంలో భాగంగా స్వదేశీ వస్తువులనే వాడదామని జిల్లా భాజపా కార్యదర్శులు కవితాశర్మ, అరుణరెడ్డి, భాజపా నాయకుడు నానిలు సూచించారు. పట్టణంలోని శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 'ఇంటింటా స్వదేశీ' కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అపూర్వ కలయిక

రాయదుర్గం పట్టణం: సంబంధాలు బలపర్చుకోవాలని పూర్వపు ప్రిన్సిపల్, ప్రస్తుత ఆర్‌జేడీ కళావతి తెలిపారు. ఆదివారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2015-18లో డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న సమ్మేళనానికి ఆమె హాజరై మాట్లాడారు.

12 లయన్స్‌క్లబ్‌లో ఆధ్వర్యంలో పోటీలు

ఉరవకొండ: స్వామి వివేకనంద జయంతి వేడుకల సందర్భంగా జనవరి 12న పట్టణంలోని లయన్స్‌క్లబ్‌లో విద్యార్థులకు వివిధ అంశాలపై ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్లు ఆయుర్ ప్రధాన కార్యదర్శి వెంకట పేర్కొన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

మహిళల ఆరోగ్యానికి 'సురక్ష'

రాయదుర్గం: పేద మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు జాతీయ అర్బన్ ఆరోగ్యమిషన్(ఎన్‌యూహెచ్ఎమ్) 'సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా కమిషనర్ దివాకర్‌రెడ్డి, మెప్మా సీఎంఎం నారాయణరెడ్డిలు తెలిపారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండెజబ్బులు, రక్తహీనత, విటమిన్ల లోపం పరీక్షలు నిర్వహించనున్నారు.

గార్మెంట్ యూనిట్ల ఏర్పాటు

జిల్లా సచివాలయం: రాయదుర్గం నియోజకవర్గ పరిధి టెక్స్‌టైల్స్ పార్కులో త్వరగా గార్మెంట్ యూనిట్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష జరిపారు

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ఉరవకొండ: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ఉన్నతాధికారులు చొరవ చూపడం లేదని ఎన్ఎంయూ డిపో కార్యదర్శి నారాయణస్వామి పేర్కొన్నారు. వాటిని పరిష్కరించాలని కడప జోన్ వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ డిపోలోనూ ఎన్ఎంయూ సభ్యులు మంగళవారం ఎర్ర రిబ్బన్లను ధరించి విధులకు హాజరయ్యారు.

విభిన్న ప్రతిభావంతునికి అభినందన

ఉరవకొండ: పట్టణంలోని కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో తర్ఫీదు పొందుతున్న విభిన్న ప్రతిభావంతుడు రాకేశ్ జిల్లాస్థాయిలో నిర్వహించిన పారా ఒలంపిక్స్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం సత్యనారాయణ, ఐఈఆర్పీ పుష్పావతి తెలిపారు.

జాతీయ శిబిరంలో చోటుపై హర్షం

కళ్యాణదుర్గం: జాతీయ సమైక్యత శిబిరంలో ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నవీన్‌కుమార్‌కు స్థానం దక్కడంతో కళాశాల ఖ్యాతి మరింత పెరిగిందని ప్రిన్సిపల్ హర్షలత పేర్కొన్నారు. జాతీయ సమైక్యత శిబిరానికి వెళ్లి వచ్చిన విద్యార్థిని మంగళవారం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

ఎస్సైకి ఘన సన్మానం

కుందుర్పి: కుందుర్పి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మహేష్‌ను మాల మహానాడు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు నరసింహులు, గౌరవాధ్యక్షుడు మహదేవప్ప, నాయకులు ఈరన్న, మోహన్ సన్మానించారు.

కాలమానినిల ఆవిష్కరణ

బెళుగుప్ప: ఎంఈవో కార్యాలయంలో కాలమానిని, దైనందినిని ఆవిష్కరించిన సందర్భంగా పలువురు యూటీఎఫ్ ఉపాధ్యాయులు మాట్లాడారు. కార్యక్రమంలో ఏంఈవో-2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

కుందుర్పి: ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎంఈఓ తిప్పేస్వామి చేతుల మీదుగా క్యాలెండర్లను ఆవిష్కరించారు.

రైతులు అందుబాటులో ఉండాలి

వజ్రకరూరు:చాబాల,గడేహోతూరు గ్రామాల్లో నాలుగో విడత భూ రీసర్వే కార్యక్రమం మంగళవారం తహసీల్దార్ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో కొనసాగింది. రైతులు హద్దులు చూపడానికి స్థానికంగా ఉండాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి, ఆర్ఐ సతీష్‌కుమార్, సర్వేయర్ సుంకన్న, వీఆర్ఓలు సురేంద్ర, ఈశ్వర్, సర్వేయర్లు వినోద్‌కుమార్,రమేష్ పాల్గొన్నారు.

ఓటర్ల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న ఈఆర్వో తిప్పేనాయక్

ఉరవకొండ: ఓటర్ జాబితాలో వివరాలను ఎస్ఐఆర్‌లో భాగంగా మ్యాపింగ్ చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నామని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ తిప్పేనాయక్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు ఓటర్లు గ్రామాల నుంచి శాశ్వతంగా వెళ్లి పోయారని, అలాంటి వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలని తెదేపా మండల కన్వీనరు విజయభాస్కర్ కోరారు. పరిశీలించి ఆ దిశగా చర్యలు చేపడుతామని ఈఆర్వో చెప్పారు.

వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

కళ్యాణదుర్గం గ్రామీణం, ఉరవకొండ, న్యూస్‌టుడే: ఈనెల 31న అర్ధ రాత్రి సమయంలో శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని డీఎస్పీ రవిబాబు మంగళవారం పేర్కొన్నారు. మద్యం తాగి రోడ్డుపై అల్లర్లు, గొడవలకు పాల్పడరాదని, ద్విచక్రవాహనాలకు సైలెన్సర్లు తొలగించి నడపరాదని, ఎక్కడపడితే అక్కడ కేక్‌లు కోయడం, గలాటాలు చేయరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు హరినాథ్, నీలకంఠేశ్వర, గణేష్‌లు పాల్గొన్నారు. ● ప్రజలు, యువకులు నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఉరవకొండ సీఐ మహానంది సూచించారు. అల్లర్లు, ఘర్షణకు అవకాశం ఇవ్వొద్దని తెలిపారు.

పౌర హక్కుల దినోత్సవం

శెట్టూరు: శెట్టూరు మండలం యాటకల్లు సచివాలయంలో పౌర హక్కుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. తహసీల్దారు ఈశ్వరమ్మ మాట్లాడుతూ పౌరుల హక్కులు, విధులు గురించి ప్రజలకు ఆమె వివరించారు. సర్పంచి ఈరన్న, ఆర్ఐ గౌతమ్, అధికార్లుపాల్గొన్నారు.

మండలస్థాయి కెరీర్ ఎక్స్‌పో పోటీలు

బొమ్మనహాళ్: ఉద్దేహాళ్ పాఠశాలలో మంగళవారం కెరీర్ ఎక్స్‌పో పోటీలు నిర్వహించారు. గోవిందవాడ, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, కేజీబీవీ విద్యార్థులు పాల్గొని వారి ప్రదర్శనలు ఎక్స్‌పోలో పెట్టారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో ఈరన్న, హెచ్ఎం ఆదిశేషయ్య, కెరీర్ గైడెన్స్ శిక్షకుడు నిరంజన్, జూనియర్ అధ్యాపకులు సుబ్బరాయుడు, ఎస్వో కమలమ్మ సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రదర్శన గురించి ఎంఈవో, హెచ్ఎంకు వివరిస్తున్న విద్యార్థిని

ఉపాధి కల్పనకు చర్యలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ నియోజకవర్గంలో మహిళలకు నైపుణ్యంతో కూడిన ఉపాధిని కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సెర్ప్ రాష్ట్ర డైరెక్టర్ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఆమె 'జీవాల పెంపకం, మాంసం ఉత్పత్తులు' అన్న అంశంపై మహిళలు, వాటి పెంపకందారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రధానంగా మహిళలకు అధునాతన మార్కెటింగ్‌కు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. గార్మెంట్సు పరిశ్రమను అందుబాటులోకి తీసుకొచ్చి దుస్తులు కుట్టడంపై ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. 34 శాతం రాయితీతో రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ శైలజ, పశుసంవర్ధక ఏడీ పెద్దన్న, తెదేపా మండల కన్వీనరు విజయభాస్కర్, నాయకులు మోపిడి గోవిందు, యర్రగుంట్ల వెంకటేశ్, నిరంజన్‌గౌడ్, పెద్దకోట్ల రాజేశ్, మాజీ ఎంపీపీ సుంకురత్నమ్మ, వెలుగు ఏసీ శివప్రసాద్, ఏపీఎంలు శివయ్య, కాలానాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సెర్ప్ రాష్ట్ర డైరెక్టర్ పద్మావతి

బాల్య వివాహాలు అరికట్టండి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: బాల్య వివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని ఐసీడీఎస్ పీడీ అరుణకుమారి పేర్కొన్నారు. ఎర్రితాత దేవాలయ ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్తలకు బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన కల్పించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం వారికి 5జీ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శ్రీదేవి, తెదేపా నాయకుడు మల్లి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న పీడీ అరుణకుమారి

ఐదు పనిదినాల అమలుకు డిమాండ్

ఉరవకొండ, న్యూస్‌టుడే: జాతీయ బ్యాంకుల్లో ఐదు పని దినాలు అమల్లోకి తీసుకురావాలని అధికారులు, ఉద్యోగులు కోరుతున్నా అమలు చేయడం లేదని ఎన్‌సీబీఈ ఉపాధ్యక్షుడు ఖాదర్‌బాష, ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం కార్యదర్శులు వినోద్, కాశీనాథ్ వాపోయారు. ఈ విధానాన్ని వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో మంగళవారం ఉరవకొండ ఎస్‌బీఐ ఎదుట వివిధ బ్యాంకుల అధికారులు, ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీకాంత్, దుర్గాశివప్రసాద్ పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే క్షయ నుంచి విముక్తి

కళ్యాణదుర్గం గ్రామీణం: వైద్యపరంగా జాగ్రత్తలతోపాటు తీసుకొనే ఆహారంతో క్షయవ్యాధి నుంచి విముక్తి పొందవచ్చునని క్షయ, కుష్ఠు నియంత్రణ జిల్లా అధికారిణి విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇన్ఫినిటి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బద్దేనాయక్, సభ్యులు ఆధ్వర్యంలో వ్యాధిగ్రస్థులకు పోషకాహారం అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యులు చరణ్, శశికళ, ట్రస్టు వైస్‌ఛైర్మన్ సురేష్‌కుమార్, కోశాధికారి అబ్దుల్‌వహాబ్ పాల్గొన్నారు.

పోషకాహారం కిట్లు అందిస్తున్న విజయలక్ష్మి, బద్దేనాయక్

గర్భగుడికి ఇత్తడి వాకిళ్ల ఏర్పాటు

ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి గర్భగుడికి రూ.4 లక్షలు విలువైన ఇత్తడి వాకిళ్లతో పాటు అలంకరణకు సంబంధించిన వెండి నామాలు, కళ్లను బళ్లారికి చెందిన సోదరులు గుమ్మనూరు లింగన్న, శ్రీనివాసులు మంగళవారం అందించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించిన దాతలను అధికారులు సన్మానించారు.

వెండి అలంకరణ వస్తువులు

(c) eenadu

గుంతకల్లు
• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

అంబరాన్నంటిన సంబరాలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలను పురస్కరించుకుని జేసీ సోదరుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతం పలికుదామని ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి అన్నారు. అనంతరం బాలికలతో కలిసి ఎమ్మెల్యే సినిమా పాటలకు డ్యాన్స్ వేశారు. ఇందులో పట్టణ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నగదు అందజేస్తున్న దాత రవి, తదితరులు

యాడికి, న్యూస్‌టుడే: మండలంలోని చింతలాయపల్లె సమీపంలోని కొత్త వెంకటరమణ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దాత యాడికికి చెందిన రవిశెట్టి రూ.1,23,456 నగదును సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గంగవరం రత్నంశెట్టి, రాజశేఖర్, గుణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో గుత్తి పాతరోడ్డులో సర్వవతి విద్యామందిరం దగ్గర పెద్ద డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ప్రవహించడం లేదు **- నాగరాజు, స్థానికుడు**

సమాధానం: పొక్లెయిన్‌తో తొలగిస్తాం. **- వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, గుంతకల్లు పురపాలక సంఘం**– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

‘డీజీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదం’

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: డీజీపీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని శింగనమల నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త శైలజానాథ్ విమర్శించారు. మంగళవారం వైకాపా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏదైనా వాహనం కొంటే బాబు ట్యాక్స్ కట్టాల్సిందే అన్నారు. వైఎస్ జగన్ పథకాల పేర్లే మార్పు చేశారన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలపై నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. పీపీపీ పేరుతో ప్రజల ఆస్తులు ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు

ట్యాంకుల శుభ్రత.. ఎప్పుడో!

◆ పాచిపట్టిన నీరే దిక్కు ◆ రోగాల బారిన పడుతున్న ప్రజలు


అబ్బేదొడ్డిలో శిథిలావస్థలో ఉపరితల ట్యాంకు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు శుద్ధజలం అందించేందుకు ప్రభుత్వం ఎన్నో నిధులు ఖర్చు చేస్తుంటుంది. కానీ గ్రామాల్లో చూస్తే తాగునీటి ట్యాంకులు శుభ్రతకు నోచుకోవడం లేదు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. నెలకు రెండు సార్లు ట్యాంకులు శుభ్రం చేయాల్సి ఉన్నా ఒక సారి కూడా చేయడంలేదు. కనీసం బ్లీచింగ్ పౌడర్ వేయడాన్ని కూడా మరిచారు. దీనిపై అధికారులు, పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

వారి మధ్య సమన్వయం లోపించి ప్రజల ఇబ్బందులు గాలికొదిలేశారు. సర్పంచులు పనులు చేయకుంటే పంచాయతీ కార్యదర్శులే చేయించాల్సి ఉన్నా వారూ పట్టించుకోవడం లేదు. గుంతకల్లు నియోజవర్గంలోని మూడు మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

నిర్వహణ గాలికి..

గుంతకల్లు నియోజకవర్గంలో దాదాపు 68 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 150కి పైగా ఉపరితల ట్యాంకులు ఉన్నాయి. గ్రామాల్లో ట్యాంకుల నిర్వహణ, పారిశుద్ధ్య పనులు పంచాయతీ కార్యదర్శి, సర్పంచులు చూసుకోవాల్సి ఉంది. నిర్ణీత సమయంలో శుభ్రం చేసి ఆ తేదీని ట్యాంకుపై రాయాలి. కానీ అవేవి జరగడంలేదు. కొన్ని చోట్ల ఉపరితల ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. గుత్తి మండలంలోని అబ్బేదొడ్డి, మామిడూరు గ్రామాల్లో ట్యాంకులు పూర్తిగా శిథిలం అయ్యాయి. ఊటకల్లు గ్రామంలో ట్యాంకు బాగున్నా దాదాపు సంవత్సరం నుంచి వినియోగించడంలేదు. బేతాపల్లి, కె.ఊబిచెర్ల, తొండపాడు, రజాపురం, పెద్దొడ్డి తదితర గ్రామాల్లో ట్యాంకులు పాచిపట్టాయి. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో పనుల్లోకి రావడం లేదు. ఫలితంగా ప్రజలు డబ్బులు చెల్లించి నీటిని కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల శుభ్రత పంచాయతీ కార్యదర్శులే చూసుకోవాలి. సమావేశాల్లో వాటి నిర్వహణ గురించి చెబుతున్నాం. ఎక్కడెక్కడ అపరిశుభ్రంగా ఉన్నాయో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- ప్రభాకర్ నాయక్, ఎంపీడీవో, గుత్తి

గుంతకల్లులో వేంకటేశ్వరస్వామి ఆలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

తాడిపత్రి: స్వామివారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

కసాపురం: ప్రాకారోత్సవంలో భక్తులు, ఆలయాధికారులు

కేశవాపురంలో లక్ష్మీచెన్నకేశవస్వామి

గోవిందా హరి గోవిందా అంటూ.. భక్తుల నామస్మరణలతో వైష్ణవ ఆలయాలు కిక్కిరిసిపోయాయి. మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజామునే స్వాములను వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి వెళ్లి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. –న్యూస్‌టుడే బృందం

కౌన్సిల్ హాలులో కొత్త సంవత్సర వేడుకలు

గుంతకల్లు, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు మున్సిపల్ అధ్యక్షురాలు భవానీ, కమిషనర్ నయీం అహమ్మద్ అన్నారు. కౌన్సిల్ హాలులో అధికారులు, కౌన్సిలర్లు కేక్ కోసి కొత్త సంవత్సరం వేడుకలు నిర్వహించారు.

75 మందికి ఉద్యోగాలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. ఇందులో 132 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పలు కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా 75 మంది ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ప్రతాప్‌రెడ్డి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు బంద్ చేయాలని వినతి

గుంతకల్లు: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు బందు చేయాలని ఐద్వా సంఘం ప్రతినిధులు గుంతకల్లు ఎక్సైజ్ సీఐ శివసాగర్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈనెల 31వ తేదీ రాత్రి నుంచి 1వ తేదీ పూర్తి అయ్యేవరకు మద్యం అమ్మకాలు జరగకుండా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షకార్యదర్శులు జ్యోతి, రంగమ్మ, ప్రతినిధులు సుగుణ, షాకీరా, సరస్వతి పాల్గొన్నారు.

తాడిపత్రి అభివృద్ధికి పెద్దపీట

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో ప్రజలకు సౌకర్యార్థం పురపాలిక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షేక్షావలి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పురపాలికలోని అన్ని వార్డులలో సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. పట్టణంలోని పలు కాలనీలలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ, వీధి దీపాలు, సీసీ దారులు, తాగునీటి పైపులైన్‌కు సంబంధించి సుమారు రూ.3.50కోట్లతో పనులు చేసేందుకు కౌన్సిల్ తీర్మానం చేశారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

గుంతకల్లు: మత్తుపదార్థాలకు యువత బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోకూడదని ప్రభుత్వ అదనపు ఖాజీ సత్తార్‌సాబ్ అన్నారు. అవగాహన కలగజేయడానికి రాష్ట్రంలో ఏర్పాటైన ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ సంస్థ శాఖను గుంతకల్లులో మంగళవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా పొట్టిశ్రీరాములు రోడ్డు కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలువురు సభ్యులు పాల్గొన్నారు.

I.D. CARD పోయినది
BESTHA MUTTHU, S/o Bestha Munaiah, D.No.16/76-A-1, Peerla Manyam, Sreenivasapuram, Tadipatri Town, Ananthapuram Dist. అను నేను తాడిపత్రి టౌన్‌లో Debit Recovery Agent at HDFC Bank Sree Finance నందు Executiveగా పని చేస్తున్నాను. 26.12.2025వ తేదీన ఫీల్డ్ వర్కులో భాగంగా సంజీవ్ నగర్‌కు వెళ్తుండగా నాకు సంబంధించిన I.D. Card (No.250703229301022) పోగొట్టుకోవడం జరిగింది. కావున నా యొక్క I.D. Card ఎవ్వరికైనా దొరికిన యెడల నాకు ఫోన్ చేసి తెలిపిన యెడల నేను వచ్చి తీసుకొంటాను. నా యొక్క Mobile Number: 7675986999.
I.D.Number 250703229301022

పదవీకాలం ముగుస్తోంది ఇప్పుడైనా స్పందించండి

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

గుత్తి, న్యూస్‌టుడే: కౌన్సిల్ పదవీకాలం ముగుస్తోంది ఇప్పటికైనా తమ వార్డుల్లో ఉన్న సమస్యలపై అధికారులు స్పందించాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. నాలున్నర ఏళ్ల నుంచి సమస్యలపై ఏకరవు పెడుతున్నా అధికారులు అప్పుడు ఇప్పుడు అంటూ తమను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మంగళవారం ఛైర్‌పర్సన్ వన్నూరుబీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు కౌన్సిలర్లు సమస్యలను ప్రస్తావించారు. ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తన వార్డులో కేవలం రూ.10వేలు వెచ్చించి రోడ్డుపై వేగనియంత్రికలను ఏర్పాటు చేయలేక పోయారని వాపోయారు. ఇప్పుడైనా పురపాలిక సొంత భవనానిక భూమి పూజ చేస్తారనుకుంటే అది కూడా కాలేదన్నారు. గుత్తిలోని శివసాగర్ వద్ద డ్రైయిన్‌లో పూడిక వల్ల మురుగు ఇళ్ల ముందు ప్రవహిస్తోందని, చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ రమణ కోరారు. తనవార్డులో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని కౌన్సిలర్ వాల్మీకి శివ సమావేశంలో వీడియోను ప్రదర్శించారు. గుత్తిఆర్.ఎస్.లోని హోరబ్ చర్చి సమీపంలో రోడ్డుపక్కన కేబుల్ ఏర్పాటుకు తవ్వకాలు చేసి పూడ్చకుండా వదిలేశారని కౌన్సిలర్ ఖాజా ఖాన్ వాపోయారు. సమస్యలు పరిష్కారం చేయకుండా అధికారులు కాలయాపన చేసినట్లు నిరసన తెలిపారు. మరికొందరు కౌన్సిలర్లు సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. కార్యక్రమంలో కమిషనర్ జబ్బార్‌మియా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, డీఈఈ హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రతిపాదన తిరస్కరించిన కౌన్సిలర్లు

కౌన్సిలర్లకు సమాధానం చెబుతున్న అధ్యక్షురాలు భవానీ, కమిషనర్ నయీం అహమ్మద్

గుంతకల్లు, న్యూస్‌టుడే: కొందరు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు ఉద్యోగ విరమణ చేయడంతో వారిస్థానంలో కొత్తవారిని నియమించే విషయంపై ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కొందరి పేర్లను సూచిస్తూ ఆమోదించాలని కోరడాన్ని అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు వ్యతిరేకించారు. మంగళవారం భవానీ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్మికుల నియామకానికి సంబంధించి డబ్బులు చేతులు మారాయన్న వదంతులు వినిపిస్తున్నాయని ఇలా అయితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెదేపా కౌన్సిలర్ పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. వెంటనే వైకాపాకు చెందిన మున్సిపల్ ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి ఈ నియమకాలను తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికుల్లో ఒకరు తప్పా మిగిలిన వారందరూ ఇతర ప్రాంతాలకు చెందిన వారేనని అన్నారు. దీనిపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామన్నారు. పట్టణంలో నీటి సరఫరా సక్రమంగా లేదని, నిధులు లేనపుడు పనులు చేయడానికి టెండర్లను నిర్వహించడం ఎంతవరకు న్యాయమని నైరుతిరెడ్డి ప్రశ్నించారు. మున్సిపాలిటీలో ఒకే గుత్తేదారుకు ఎక్కువ పనులను కట్టబెట్టడం మంచిదికాదని అన్నారు. కౌన్సిలర్ చాంద్ మాట్లాడుతూ ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించకుండా రైల్వే రోడ్డు అండర్ వంతెన పనులను చేయకూడదని, వారికి నోటీసులు కూడా ఇవ్వలేదన్నారు. గుంతబావి వద్ద నున్న మోరీని మూసేయకుండా వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వాలని చెప్పారు. మున్సిపల్ షాపింగ్ గదులకు రిపేర్లు చేయించాలని, గుత్తేదారు రాజుకు ఎక్కువ పనులను ఇవ్వడం మంచిదికాదని కౌన్సిలర్ కృపాకర్ అన్నారు. ఎస్ఎస్‌ట్యాంకు వద్ద కొందరు పందుల కోసం షెడ్లునిర్మించి పోషిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని బాషా కోరారు. కౌన్సిలర్ల గౌరవవేతనం బకాయిలను చెల్లించాలని లింగన్న అన్నారు. కౌన్సిలర్లు టూర్ వెళ్లడానికి కౌన్సిల్‌లో ఆమోదించాం. ఈ విషయంలో ఏమినిర్ణయాలు తీసుకున్నారో చెప్పాలని సుధాకర్ డిమాండ్ చేశారు. గుత్తేదారులకు రూ. 6 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని ప్రభుత్వం అనుమతిస్తే చెల్లించేందుకు ఆవకాశం ఉందని అధికారులు సమాధానమిచ్చారు. సమావేశంలో కమిషనర్ నయీం అహమ్మద్, సహాయ కమిషనర్ లక్ష్మీ, ఈఈ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ వృత్తిలో వృత్తినే దైవంగా భావించి ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా నాన్న శ్రీ V.S భాస్కర్ నారాయణ గారికి మా హార్దిక పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీ V.S భాస్కర్ నారాయణ గారు
Head Master, ZPHS Korrapadu, BKS Mandal
శ్రీమతి P.రాధ గారు SA, Maths
కుమార్తె V.సింధూజ
అల్లుడు R.రాకేష్
మనుమరాలు
మరియు కుటుంబసభ్యులు

పదవీ విరమణ శుభాకాంక్షలు

డాక్టర్ శ్రీ కాశీభట్ల మురళీకృష్ణ గారు, M.A., M.Ed., M.Phil., Ph.D.,
ప్రధానోపాధ్యాయులు, SJP ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుంతకల్లు
తేది: 31-12-2025 బుధవారం సన్మానోత్సవం మధ్యాహ్నం 2.00 గం.లకు
వేదిక: SJP ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుంతకల్లు
ఆహ్వానించువారు
పాఠశాల సిబ్బంది, పాఠశాల విద్యాకమిటీ మరియు కుటుంబసభ్యులు

15వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
P. సింధు నర్సింగ్ హోమ్
RTC బస్టాండ్ దగ్గర, 60 అడుగుల రోడ్డు, గుంతకల్లు
గుంతకల్లు ప్రజల ఆదరాభిమానాలతోపాటు వారి విశ్వాసాన్ని చూరగొన్న పి.సింధు నర్సింగ్ హోమ్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంతకల్లు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు. మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
2026 సంవత్సరం జనవరి 1వ తేది నుండి 15వ తేది వరకు ఉచిత కన్సల్టేషన్ కలదు.
ఉదయం: 9.30 గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు
మా ప్రత్యేక చికిత్సలు

డా॥ నీలకంఠారెడ్డి M.B.B.S., DCH
P.సింధు నర్సింగ్ హోమ్, గుంతకల్లు
సెల్: 7013371413, 8247038292, ఫోన్: 08552-220029

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
E.P No: 33/2024 in OS No: 265/2023
1. V.జయమ్మ W/o లేట్ శంకర రెడ్డి, DNo: 3/688-1
2. V.రాజశేఖర్ రెడ్డి S/o లేట్ శంకర రెడ్డి, DNo: 2/964-3,
3. V.అనిమిరెడ్డి S/o లేట్ శంకర రెడ్డి, DNo: 2/968-3, పైముగ్గురు, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా నివాసులు
4. M.లక్ష్మిదేవి W/o లేట్ శంకర రెడ్డి, చిక్కేపల్లి గ్రామము, పెద్దపప్పూరు మండలం, అనంతపురం జిల్లా ... పిటిషనర్లు/ డి.హెచ్.ఆర్స్
ఎదిరి
M.శ్రీనాథరెడ్డి S/o G.గురివిరెడ్డి, వరదాయపల్లె గ్రామము, పెద్దపప్పూరు మండలము, అనంతపురం జిల్లా ... రెస్పాండెంట్లు/ జె.డి.ఆర్
వేలం ప్రకటన
పై అర్జిలో అర్జిదారులు తమకు రావలసిన డిక్రి మొత్తమును రాబట్టుకొను నిమిత్తము నీ యొక్క అనుభవం, హక్కు కలిగిన క్రింది షెడ్యూలు దాఖలు భూమిని వేలంనకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలసినవారు కోర్టు షరతుల మేరకు 19.01.2026 తేదిన ఉదయం 10-30 ని॥ నుండి సాయంత్రం గం॥ 5.00 లోపు పాల్గొనవచ్చును.
షెడ్యూలు: అనంతపురం ఆర్.డి, తాడిపత్రి యస్.ఆర్.డి. ముచ్చుకోట గ్రామ పొలంలో వున్న వ్యవసాయ భూమి

S.No:	Sy No	Full Extent	Actul Extent	Nature
1	476	Ac 10-15 cents	Ac 5-40 cents	Govt Dry

చెక్కుబంది: తూర్పు: బెస్త రాముడు భూమి, పడమర: ఇదే సర్వేనెంబరులో గుత్తి ఫక్రుద్దీన్ భూమి, ఉత్తరం: బండి రస్తా, దక్షిణం: బండి రస్తా. డి.హెచ్.ఆర్. విలువ: రూ : 5,40,000/-, అమీనా విలువ రూ : 32,40,000/-, సబ్.రిజిస్ట్రారు విలువ : రూ. 10,80,000/-
"కోర్టు వారి ఉత్తర్వులు మేరకు"
శ్రీ C.రమేష్‌నాథ రెడ్డి, K.శంకర రెడ్డి,
డి.హెచ్.తరపు న్యాయవాదులు, తాడిపత్రి.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

బ్యాంకు వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఇతర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఐదురోజుల పనిదినాలను అమలుచేస్తూ బ్యాంకుల విషయాన్ని పట్టించుకోకపోవడం అన్యాయమని ఐక్య బ్యాంకు ఉద్యోగుల ఫోరం నాయకులు అన్నారు. ఐదు రోజుల పనిదినాలను అమలు చేయనందుకు నిరసనగా అన్ని బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం సాయంత్రం తిలక్‌నగర్‌లోని భారతీయ స్టేట్‌బ్యాంకు ముందు నిరసన చేపట్టారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఆరు పనిదినాలను ఐదుకు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో ఫోరం నాయకులు నరేంద్ర, సునీల్, స్వామి, రాఘవేంద్ర, షెక్షావలి, కిరణ్, హరి, రూపా, భరత్, శ్రీనివాసులు, అమృత పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

మాట్లాడుతున్న మహిళా సమాఖ్య ప్రతినిధులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మహిళల సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధమవుతున్నామని ఏపీ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు వరలక్ష్మి తెలిపారు. మంగళవారం బుక్కరాయసముద్రంలో మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఏకగ్రీవమయ్యారు. గౌరవ అధ్యక్షురాలిగా శివమ్మ, అధ్యక్షురాలిగా వరలక్ష్మి, కార్యదర్శిగా ఆజీబీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శంషాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాలక్క, ఈశ్వరమ్మ, లలిత, పద్మావతి, చందన, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా పట్టణ అధ్యక్షుడిగా హాజీవలి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడిగా టాటా హాజీవలిని ఎన్నుకున్నారు. వైకాపా ప్రభుత్వం అనేక అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా నిలబడినందుకు ఎంపిక చేసినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య నిరంతరం ఎంతో కృషిచేస్తోందని సమాఖ్య జిల్లా కౌన్సిలర్ రవిప్రసాద్, ప్రధానకార్యదర్శి రామాంజనేయులు అన్నారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద మంగళవారం క్యాలెండర్లు, డైరీలు మండల విద్యాశాఖాధికారులు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నపై తమ్ముడి దాడి

యాడికి, న్యూస్‌టుడే: అన్నపై కత్తితో తమ్ముడు దాడి చేసిన ఘటన యాడికి మండలంలోని కోన ఉప్పలపాడులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాల మేరకు..గ్రామానికి చెందిన పెయ్యాల ప్రభాకర్‌రెడ్డి, లోకేశ్‌రెడ్డి అన్నదమ్ముళ్లు. వీరికున్న మూడున్నర ఎకరాల తోటను తల్లిదండ్రుల సమక్షంలో భాగపరిష్కారాలు చేసుకున్నారు. ఒప్పందం మేరకు మూడేళ్ల తోట సాగుకు ఇంకా గడువు ఉంది. అయితే నిమ్మకాయలు కోయడానికి వీలు లేదంటూ తమ్ముడు అడ్డుతగిలాడు. వివాదం కాస్త తారస్థాయికి చేరుకోవడంతో వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచాడు. అదేవిధంగా అడ్డొచ్చిన వదినపైనా దాడికి పాల్పడ్డాడు. ఇద్దరికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం తాడిపత్రికి తరలించారు. క్షతగాత్రుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గాయపడిన మహిళ మృతి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని కొత్తపేట-ఎంగిలిబండ గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుర్తు తెలియని మహిళ(50) మరణించింది. గుత్తి-నెల్లూరు జాతీయ రహదారిలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆమెను 108 సిబ్బంది సోమవారం రాత్రి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. పోలీసులు పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో వెండి ఆభరణాల చోరీ

పామిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అనుంపల్లి గ్రామంలో వడ్డుగట్టు సుంకులమ్మ ఆలయంలో మంగళవారం వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. పోలీసుల వివరాల మేరకు అమ్మవారి గర్భగుడి తలుపులకు వేసిన తాళాలను కోసి గుర్తు తెలియని వ్యక్తులు 6కిలోల వెండి ఆభరణాలు దొంగిలించారని తెలిపారు. ఆలయ అర్చకుడు, స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హుండీ పగలగొట్టి..

శింగనమల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నజలాలపురం గ్రామంలో ఉన్న దోణరామేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు స్వామి వారి హుండీని పగలగొట్టి ఒక లక్షకు పైగా డబ్బులు, విలువైన వస్తువులు ఎత్తుకెళ్లినట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో దొంగతనం చేయడం ఇది రెండోసారి అని గ్రామస్థులు తెలిపారు. దీనిపై శింగనమల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

In The Court of The Prl. Senior Civil Judge, Anantapuramu.
E.P.No. 89/2018 in O.S.No. 361/2015
Between:-
Boya Nagamunemma W/o B.Rushingappa, R/of D/No: 6/623-29, Azad Nagar, Anantapuramu. ... Petitioner/D.Hr
And
B.Venkatalakshmi W/o B.Mallikarjuna, R/at D/No: 12/358, Dakshmina Moorthy Nagar, B.K.Samudram Village & Mandal. ... Respondent/J.Dr.
వేలం ప్రకటన
అర్జీదారురాలు తన E.P. మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెల్పిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 02-02-2026వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరయి కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
Property situated in B.K.Samudram Village & Mandal, Anantapuramu District, within the SRD of Anantapur and RD of Anantapur.
Govt. Dry S.No. 641-1, 2 Paiki AC. 0-01 D.No. 12-358 Asst. No. 2724 H.S.C.No. 0001098319.
Bounded by: East: Land in S.No. 641/6 and Gutta, West: Road, North: Shed in the plot of Jubeda Bee, South: Shed in Plot of Nagamma.
Measuring: East-West: 40 feet or 12.20 Mtrs. North - South: 15 feet or 4.57 Mtrs. In this house constructed with Teru Banda Measuring: East-West: 40 feet, North-South: 15 feet. Up-Stair Measuring: East-West: 40 feet, North-South: 15 feet.
అమీనవ్యాల్యు Rs. 8,50,000/- D.Hr వ్యాల్యు Rs. 6,00,000/-
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
డి.హనుమంతరెడ్డి, అడ్వకేటు & నోటరీ, అనంతపురం. సెల్: 7396685911

పదవీ విరమణ శుభాకాంక్షలు

M.వెంకటరమణయ్య గారు (SI)
యాడికి
భార్య: ఎం.వెంకటలక్ష్మి
కుమారులు
అల్లుళ్లు
మనుమళ్లు, మనుమరాళ్లు

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

శిల్పారామంలో రేపు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

తపోవనం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం శిల్పారామంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏవో పి.శివప్రసాద్ తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటలకు ప్రఖ్యాత కళాకారులచే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రతి శనివారం సాయంత్రం 5.30 నుంచి 7 గంటల వరకు చెక్కబొమ్మలు, తోలుబొమ్మలు, మగ్గం వస్త్రాలు, రాగి, ఇత్తడి, పింగాణీ, మట్టి వస్తువులు, ఏటికొప్పాక, కొండపల్లి, ఆళ్లగడ్డ, ధర్మవరం, కంచి, కాళహస్తి తదితర ప్రాంతాల కళాకారులచే తయారీ విధానాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించనున్నట్లు వివరించారు. జనవరి 1న శిల్పారామంలో వస్త్ర పార్కింగ్ ఫీజు వసూలుకు సంబంధించి బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు టెండరు నిర్వహిస్తామన్నారు. టెండరులో ఆసక్తిగల వారు పాల్గొనాలని సూచించారు.

సఖి వైద్య శిబిరంతో మహిళల ఆరోగ్యానికి భరోసా

అనంత నగరపాలక: మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన సఖి ఉచిత వైద్య శిబిరంతో మహిళల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారని కమిషనర్ బాలస్వామి, మెప్మా పీడీ విశ్వజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం మరువకొమ్మనగర్, రెండో రోడ్డులో ఉన్న నగరపాలక కమ్యూనిటీ ప్రాంగణంలో సఖి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ..35 సంవత్సరాలు నిండిన మహిళలకు దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధించిన రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రూ.5 లక్షల వరకు బీమా ఉన్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు అందజేస్తారన్నారు. మంగళవారం సఖి శిబిరంలో 800 మంది మహిళలు వైద్యసేవలు వినియోగించుకున్నారు. బుధవారం పాతూరు రాణినగర్ బ్రహ్మంగారి గుడి, ఫెర్రర్ నగర్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వీధి కుక్కల బారి నుంచి కాపాడండి

అనంత నగరపాలక: నగరంలోని పలు ప్రాంతాల ప్రజలను వీధి కుక్కల బారి నుంచి కాపాడాలని భాజపా మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, పవన్లు కోరారు. మంగళవారం డిప్యూటీ కమిషనర్ అంజయ్యకు సమస్యపై విన్నవించారు. ఆరో రోడ్డు, ఐదో రోడ్డు, యువజన కాలనీ, నాలుగో రోడ్డు, గంగానగర్, రజకనగర్, సునీతానగర్, సోమనాథనగర్లోని రామాలయం ప్రాంతాల్లో కుక్కలు పాఠశాలలకు వెళ్లే పిల్లల వెంట పడుతున్నాయన్నారు. సమస్యను పరిష్కారం చూపాలని కోరారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అనంతపురం విద్య: సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహంలోని పదోతరగతి విద్యార్థులకు కేవీపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు నాగేంద్ర రూ. 12 వేలు విలువ చేసే పుస్తకాలు అందజేశారు.

కాలువలు.. ఛిద్రం

ప్రకాష్ రోడ్డులో మురుగు కాలువ పూర్తిస్థాయిలో దెబ్బతిని చెత్తాచెదారం పేరుకుపోయింది. వర్షం అధికంగా కురిసిన సమయంలో మురుగు ఇళ్లలోకి వస్తోంది. చెత్త పేరుకుపోయి మురుగు రోడ్డుపైకి వస్తోంది. కాలువలకు మరమ్మతులు చేసి స్వచ్ఛంగా పారేలా చూడాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

అనంతపురం(కమలానగర్), న్యూస్టుడే: అనంత నగరం అభివృద్ధి చెందుతున్న కాలనీల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ మాత్రం అస్తవ్యస్తంగానే మారుతోంది. బాగున్న మురుగు కాలువల స్థానంలో బిల్లుల కోసం మళ్లీ నిర్మాణం చేపడుతున్న అధికారులు.. ఛిద్రం అయిన కాలువలను మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అనంత నగరంలో నిత్యం జనసంచారం ఉన్న కాలనీల్లో మురుగు కాలువలు మరమ్మతుకు చేరి, మురుగు అస్తవ్యస్తంగా పారుతోంది. తీవ్ర దుర్వాసనతో దోమలు వ్యాప్తి చెంది పలు పురు రోగాల బారిన పడుతున్నారు.

ఆదిమూర్తినగర్ జిల్లా పోలీసు కార్యాలయానికి వెళ్లే దారిలో దివ్యశ్రీ ఆసుపత్రి సమీపాన కాలువ దెబ్బతింది. పందులు తిరుగుతున్నాయి. పోలీసు కార్యాలయానికి వెళ్లే పోలీసులు సైతం ముక్కుమూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

తాగునీరు వృథా

నగరంలో నిత్యం తాగునీరు ఏదో ఒక ప్రాంతంలో వృథా అవుతున్నాయి. అధికారులు నీటి వృథాను అడ్డుకట్ట వేస్తున్న కొంతమంది నిర్లక్ష్యం వల్ల తాగునీరు వృథా అవుతున్నాయి. ఈ చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం భవానినగర్లోని ఓ ఇంటి వద్ద రెండు వీధి కొళాయిలతో పాటు బజారులో కొళాయి ఉంది. ఇదే మూడు కొళాయిల నీరు వృథాగా మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. నిత్యం నీరు వస్తున్న సమయంలో నిర్లక్ష్యంగా నీటిని వృథా చేస్తున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి నీటి వృథాను అడ్డుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్టుడే, కమలానగర్**

మురుగు కాల్వలోకి వృథాగా వెళ్తున్న తాగునీరు

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్నగర్: 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్నగర్: 9652620265

సమస్య: త్రివేణి పాఠశాల అనుసంధానంగా చేపట్టిన మురుగు కాలువ పనులతో శ్రీకంఠం కూడలి సమీపంలో మురుగు నిలబడి దుర్వాసన వస్తోంది. **- అనిల్**

సమాధానం: కాలువ నిర్మాణం వల్ల అసౌకర్యం ఏర్పడింది. ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. **(పై ప్రశ్నకు నగరపాలక ఈఈ షాకీర్ సమాధానాలు ఇచ్చారు.)** - న్యూస్టుడే, అశోక్నగర్

సమస్య: రాంనగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయం రోడ్డు తిరుమల అపార్ట్మెంట్ ముందు రహదారికి ఇరువైపులా కాలువల్లో మురుగుతో ఇళ్ల పక్కన గుంతల్లో నిండి దుర్వాసన వస్తోంది. **- శివనారాయణ, స్థానికుడు**

సమస్య: రాంనగర్లోని రామచంద్ర అపార్ట్మెంట్ ముందు నిర్మించిన కాలువపై సిమెంట్ పలకలు విరిగి కాలువలో పడిపోయాయి. వాహనాలు తిరిగేందుకు ఇబ్బందిగా ఉంది. **- శారద, రాంనగర్**

సమస్య: రాంనగర్ శ్రీనివాస అపార్ట్మెంట్ ముందు పైప్లైన్ కోసం కాలువ పక్కన తవ్వి పూడ్చారు. కాలువంతా మట్టితో నిండి పోయింది. **- నాగమణి, రాంనగర్**

సమస్య: రాంనగర్ కాంఫర్డ్ అపార్ట్మెంట్ ముందు కాలువ శుభ్రం చేయలేదు. **- వెంకటేశులు, స్థానికుడు**

సమస్య: రాంనగర్ క్రిసెంట్ పాఠశాల వెనక వైపు ఉన్న కాలనీలో మసీదు ముందు ఖాళీ స్థలంలో చెత్తదిబ్బను తొలగించలేదు **- మహమ్మద్ రఫీక్, స్థానికుడు**

సమాధానం : సిబ్బంది పంపి కాలువలు, చెత్త తొలగిస్తాం. కాలువలపై పడిపోయిన మూత పలకలను సరిచేస్తాం. **(పై ప్రశ్నలకు ఎంహెచ్వో పావని సమాధానం ఇచ్చారు.)** – న్యూస్టుడే, రాంనగర్

క్విజ్ పోటీలు.. విజ్ఞానానికి బాటలు

కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ తబస్సుమ్

అనంతపురం విద్య, న్యూస్టుడే: క్విజ్ పోటీలు విద్యార్థుల్లో విజ్ఞానానికి బాటలు వేస్తాయని పలువురు ప్రిన్సిపాళ్లు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య, హౌసింగ్బోర్డు కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలల్లో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి.

విజేతలు వీరే: కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు మణి పాలసింగ్, ప్రథమ, సన్నిహితసాయి ద్వితీయ, 7వ తరగతి విద్యార్థిని వెన్నెల తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ తబస్సుం బహుమతులు అందజేశారు.

● హౌసింగ్బోర్డు కాలనీలోని చైతన్య పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని ప్రద్యుమ్న ప్రథమ, 8వ తరగతి విద్యార్థులు మదీక ద్వితీయ, షాహిద్ తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ నేత్రావతి బహుమతులు అందజేశారు.

హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో బహుమతులు అందుకున్న విజేతలు

'స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా జెండా ఎగరేద్దాం'

రాంనగర్(అనంతపురం), న్యూస్టుడే: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం అర్బన్ క్యాంపు కార్యాలయంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 126 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులకు ప్రశంసాపత్రాలను అందించిన ఎమ్మెల్యే వారందరినీ అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు నియోజకవర్గంలోనే అనంతపురం అర్బన్ అగ్రస్థానంలో ఉందన్నారు. సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ కార్యక్రమాన్ని అనంతపురంలో విజయవంతం చేశామన్నారు. అనంతపురంలో ఏ కార్యక్రమం చేపట్టినా కార్యకర్తలు, నాయకులు అంతా కలిసికట్టుగా దిగ్విజయం చేస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదులో కూడా మనమే ముందున్నామన్నారు. అనంతపురం నియోజకవర్గంలో కష్టపడి పనిచేసిన 50 డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో తెదేపా జెండా ఎగరాలన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న కార్యకర్తలతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఎ.నారాయణపురం భూవివాదంపై స్పష్టత

అనంతపురం గ్రామీణం ఎ.నారాయణపురం పంచాయతీలో భూమి కబ్జా చేశారని వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ స్పష్టత ఇచ్చారు. వాస్తవంగా అక్కడ 2006లోనే వెంచర్ వేశారని, అప్పట్లో కొంత స్థలాన్ని పంచాయతీకి కేటాయించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించిన పత్రాలు కూడా ఉన్నాయన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే వీఆర్వో, పంచాయతీ అధికారులతో మాట్లాడామని, అందులో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అంతేకాని అక్కడ ఎవరి భూమిని ఆక్రమించలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

జేడీఏ ఉమామహేశ్వరమ్మను సన్మానిస్తున్న కలెక్టర్ ఆనంద్, ఇన్‌ఛార్జి జేడీఏ రవి, తదితరులు

సేవలే శాశ్వతం: కలెక్టర్

రాంనగర్: పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదు. విధుల్లో ఉన్నత కాలం అందించే సేవలే శాశ్వతంగా నిలిచిపోతాయని జిల్లా పరిపాలనాధికారి ఆనంద్ పేర్కొన్నారు. పదవీ విరమణ సందర్భంగా మంగళవారం రాత్రి జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ ఆవరణంలో జిల్లా వ్యవసాయాధికారుల సంఘం ఆధ్వర్యంలో జేడీఏ ఉమా మహేశ్వరమ్మకు సన్మాన సభను ఇన్‌ఛార్జి జేడీఏ రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో వ్యవసాయమే కీలకమన్నారు. రైతుకు ఎంత సేవ చేసిన తక్కువేన్నారు. రైతులకు సేవ లందించే భాగ్యం ఒక్క వ్యవసాయశాఖకే దక్కుతోందన్నారు. తామొచ్చిన రెండు, మూడు నెలల్లో జేడీఏ ఉమా మహేశ్వరమ్మ సహకారం అందించి అద్భుతంగా పనిచేశారని కలెక్టర్ కితాబిచ్చారు. వ్యవసాయశాఖలో 34 ఏళ్లు పనిచేశారని, ఆయురారోగ్యాలతో సుఖశాంతలతో శేష జీవితం గడపాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఉమామహేశ్వరమ్మ దంపతులను కలెక్టర్, జిల్లా అధికారులు ఘనంగా సత్కరించారు. వ్యవసాయాధికారుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసుప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు వెంకట్రాముడు, ప్రధాన కార్యదర్శి వెంకట్‌కుమార్, జిల్లా అధికారులు, జిల్లాలోని వ్యవసాయశాఖ ఏడీఏలు, ఏవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నిర్మిస్తే చర్యలే..

రుద్రంపేట, న్యూస్‌టుడే: రుద్రంపేట పంచాయతీ శ్రీనగర్ కాలనీలో అనుమతులు లేకుండా సర్వే నంబర్ 146-3 విస్తీర్ణం 81 సెంట్లు స్థలంలో నిర్మిస్తున్న ఐదంతస్తుల కమర్షియల్ భవన నిర్మాణం పనులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా, సచివాలయ ఇంజినీర్లతో కలసి నిర్మాణ పనులు ఆపించేశారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. అహుడా, పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ యజమానికి మూడుసార్లు నోటీసులు ఇచ్చినా నిర్మాణ పనులు ఆపలేదన్నారు. నిబంధనల ప్రకారం అనుమతులు లేకుండా నిర్మిస్తున్న యజమానిపై కోర్టులో దావా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. రుద్రంపేటలో పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా భవనాలు, వాణిజ్య సముదాయలు నిర్మాణాలు చేపడితే బాధితులపై చర్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రాయలసీమ ధీర్ఘ కవితల పోటీల ఫలితాలు

అనంత సాంస్కృతికం: రాయలసీమ సాంస్కృతికోద్యమంలో భాగంగా నిర్వహించిన తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి స్మారక రాయలసీమ ధీర్ఘ కవితల పోటీల ఫలితాలను మంగళవారం సమన్వయ కర్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి ప్రకటించారు. పోటీలకు 42 మంది కవుల నుంచి కవితలు రాగా ప్రథమ బహుమతిగా తిరుపతి డా.నాగోలు కృష్ణారెడ్డి కవిత 'నాగేటి తడి' (రూ.7వేలు) ఎంపికైందన్నారు. ద్వితీయ బహుమతిగా కల్యాణదుర్గం గురువేపల్లి నరసింహులు రాసిన 'గావుముద్ద' (రూ. 4వేలు)ఎంపికయ్యారన్నారు.

ఘనంగా క్రీడా సంబరాలు

తపోవనం: అనంతపురం గ్రామీణం రాచానపల్లిలో ఉన్న ఎరా అంతర్జాతీయ పాఠశాలలో క్రీడా సంబరాలు జరిగాయి. ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ కనుంపల్లి చిరంజీవిరెడ్డి, ఛైర్మన్ అరుణ్ కుమార్‌రెడ్డి, డైరెక్టర్ వినూత్నరెడ్డి, విశ్రాంత హెచ్ఎం శ్రీనివాసరెడ్డి హాజరై ప్రసంగించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే అంతర్జాతీయంగా గుర్తింపు వస్తుందని వారు పేర్కొన్నారు. గెలుపొందిన వారికి పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సేవలకు గుర్తింపుతోనే కమిషనరుగా అవకాశం

అనంత నగరపాలక: అనంతపురం నగరపాలకలో చేపట్టిన సేవలకు కొలమానమే ఓ ప్రాంతానికి కమిషనరుగా వెళ్లే అవకాశం పావనికి దక్కిందని అని నగర పాలక సంస్థ కమిషనరు బాలస్వామి పేర్కొన్నారు. నగరపాలక డిప్యూటీ కమిషనరు, ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ పావని పార్వతీపురం కమిషనరుగా బదిలీ కావడంపై మంగళవారం సాయంత్రం వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఏడు నెలలపాటువిధులు నిర్వహించారన్నారు.

బోధన, బోధనేతర ఉద్యోగాలు భర్తీ చేయాలి

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూలో బోధన, బోధనేతర ఉద్యోగాలు భర్తీ చేయాలని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ కోరారు. వీసీ సుదర్శనరావుకి వినతి పత్రం సమర్పించారు. అతిథి అధ్యాపకులు, ఒప్పంద అధ్యాపకులతో బోధన నిర్వహిస్తున్నందున వర్సిటీలో విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయ పరికరాల ధ్వంసం

రాప్తాడు: రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామానికి చెందిన అనిల్ తోటలో వ్యవసాయ పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు సీఐ హర్ష తెలిపారు. ఇటీవల జగన్ పుట్టినరోజు సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించిన కేసులో అరెస్టు అయిన 14 మంది నిందితులు బెయిల్‌మీద సోమవారం బయటకు వచ్చారు. ఆ కేసులో సాక్షిగా ఉన్న అనిల్ అదేరోజు వ్యవసాయ పనులు ముగించుకుని తోట నుంచి ఇంటికి వెళ్తుండగా అతన్ని చూసి కేకలు వేస్తూ ఎగతాళి చేశారు. అదేరోజు రాత్రి అనిల్‌తోటలో ఉన్న మోటార్ ఫిల్టర్, గేట్‌వాల్వ్, పైపులు ధ్వంసం అయ్యాయి. అయితే ఇటీవల బెయిల్‌పై వచ్చిన వైకాపాకు చెందిన వారిపై అనుమానం ఉన్నట్లు పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఎండిన చెట్టుతో ప్రమాదమే!

సుభాష్ రోడ్డులో ఎండిపోయిన చెట్టు కూలేందుకు సిద్ధంగా ఉంది. నిత్యం వాహన రాకపోకలు, జన సమూహంతో రహదారి రద్దీగా ఉంటున్నందున ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కార్పొరేషన్ అధికారులు ఎండిన చెట్టు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

చెత్త తొలగించకుంటే అనర్థాలే

అరవిందనగర్ -2వ క్రాస్‌లో వసతి గృహాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, అపార్టుమెంట్లు, కాలనీ వాసులు నివాసముంటున్నారు. ఈ కాలనీలోని శివాలయానికి భక్తులు రోజూ గుడికి వస్తుంటారు. అయితే నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు ఏ రోజుకురోజు చెత్తను తొలగించక పోవడంతో కాలువల్లో మురుగు నిండి దుర్వాసన వస్తోంది. ఆసుపత్రుల్లో వాడి పడేసిన వ్యర్థాలు, మిగిలిపోయిన ఆహార పదార్థాలను ఇక్కడ కొందరు ప్లాస్టిక్ కవర్లలో పడేస్తున్నారు. వీటిని తినడానికి ఆవులు వస్తున్నాయి. చెత్త కుప్పలు, మురుగు కాలువలు రోజూ శుభ్రం చేయాలని ఆ కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అరవిందనగర్**

ఐదురోజుల పనిదినాలు అమలుకు డిమాండ్

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: బ్యాంకుల్లో వారానికి 5 రోజులు పనిదినాలు విధానం అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సప్తగిరి కూడలి, సుభాష్ రోడ్డు సమీపాన యూబీఐ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) బ్యాంకు శాఖ ఆవరణలో బ్యాంకర్లు నిరసన ప్రదర్శన చేశారు. ఆర్థిక సంస్థల్లో వారానికి 5రోజులు పనిదినాలు అమలవుతున్నాయి. బ్యాంకుల్లో మాత్రం అమలు కావడం లేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రారభించిన రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఉప తహసీల్దార్ నాగమణి పేర్కొన్నారు. ఆత్మకూరు రెవెన్యూ గ్రామంలో రీసర్వేను ప్రారంభించిన సందర్భంగా ఆమె సచివాలయం-2లో ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు అడిగిన అన్ని ఆధారాలతో రైతులు సిద్ధంగా ఉండాలన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

ఆత్మకూరు: రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని హిందూపురం పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి పేర్కొన్నారు. పి.సిద్ధరాంపురంలో మంగళవారం హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో కలిసి పర్యటించిన సందర్భంగా మాట్లాడారు. హెచ్ఎన్ఎస్ఎస్ లైనింగ్ పనులు పూర్తయ్యాయన్నారు. ప్రభుత్వం కుంటలు, చెరువులకు నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

నగరపాలక డిప్యూటీ కమిషనరుగా అంజయ్య బాధ్యతలు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనరుగా అంజయ్య బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన కమిషనరు బాలస్వామిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటిదాకా డిప్యూటీ కమిషనరుగా ఉన్న పావని రిలీవ్ అయ్యారు. ఇంకా పారిశుద్ధ్యంకు సంబంధించి ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి బాధ్యతలు ఎవరికీ అప్పగించలేదు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంజయ్యను రెవెన్యూ విభాగం ఆర్ఓలు లక్ష్మీదేవి, దేవశంకర్, సిబ్బంది అభినందించారు.

శ్రీవారి సేవలో పలువురు ప్రజాప్రతినిధులు

రాంనగర్ : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం పలువురు జిల్లా ప్రజాప్రతినిధులు తిరుమల కొండపై శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, అనంతపురం జిల్లా తెదేపా అధ్యక్షుడు పూలనాగరాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులతో మంగళవారం తెల్లవారుజామున స్వామికి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.

నగరంలో నేడు..

కమలానగర్, న్యూస్‌టుడే : 3వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఏకాదశి ఉత్సవం.. వేలాదిగా దర్శనం

రాంనగర్‌లో..

ప్రత్యేకాలంకరణలో సత్యదేవుడు

చెన్నకేశవుడు

అలంకరణలో ఉత్సవమూర్తులు

హౌసింగ్‌బోర్డులో..

ఆర్ఎఫ్ రోడ్డులో శ్రీవారి గ్రామోత్సవం

సత్యదేవుడి సన్నిధిలో శ్రీనివాసుడి కల్యాణం

పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరుడు

అనంత సాంస్కృతికం: నగరంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అర్చకులు అర్ధరాత్రి 12.10కు వేదమంత్రాల మధ్య ప్రథమ పూజ చేసి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను ప్రారంభించారు. వేదపండితులు సహస్ర నామావళి, వేయినామాలు జపించారు. పాతూరు చెన్నకేశవాలయంలో అర్ధరాత్రి 1 గంట నుంచే ఉత్తర ద్వారదర్శనం ప్రారంభం కాగా మిగిలిన ఆలయాల్లో 4 గంటల నుంచి ప్రారంభం అయ్యాయి. అన్ని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. నగరంలోని ఆర్ఎఫ్ రోడ్డు లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు పురవీధుల్లో ఊరేగారు. ఆత్మకూరు పంపనూరు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అశోక్‌నగర్ సత్యదేవాలయంలో అమిలినేని సురేంద్ర కుటుంబసభ్యులు కల్యాణ దాతలుగా వ్యవహరించి వేడుకలు నిర్వహించారు.

ఆజాద్‌నగర్ : నగరంలోని పలు ఆలయాల్లో భద్రతా ఏర్పాట్లను ఎస్పీ జగదీశ్ స్వయంగా వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించారు.

నేత్రదానంతో ఇద్దరికి కంటిచూపు

కమలానగర్, న్యూస్‌టుడే : మరణం తర్వాత నేత్రాలను దానం చేయటం వల్ల ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించవచ్చునని ది ఐడియల్ లివింగ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సైకాలజిస్ట్ ఎలుగు సురేష్‌కుమార్, ఇంటియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు రాఘవేంద్ర పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ పట్టణంలో మంగళవారం వృద్ధుడు రంగయ్య మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు శ్రీధర్, స్వర్ణ, సరిత, రిత్విక్ కలిసి తమ తాత కళ్లు దానం చేయాలని భావించారు. ఈ నేపథ్యంలో ఎలుగు సురేష్, రాఘవేంద్ర ఆ ప్రాంతానికి వెళ్లి కళ్లను సేకరించారు. రంగయ్య కుటుంబ సభ్యుల ఆలోచన స్ఫూర్తిదాయకమన్నారు.

జాతీయ కుస్తీ పోటీలకు ఇద్దరి ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ కుస్తీ పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. అంతర్ కళాశాలల పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎస్కేయూ జట్టుకు ఎంపిక చేశారు. ఈ పోటీలు జనవరి 5 నుంచి 9 వరకు చండీగడ్‌లో నిర్వహించనున్నారు. ఈ పోటీలకు కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న ఎం.నవీన్, ఎస్కేయూలో చదువుతున్న బీటెక్ విద్యార్థి ఎ.ప్రశాంత్‌లు ఎంపికయ్యారు. ఈ జట్టుకు శిక్షకుడిగా డీఎస్ఏ శిక్షకుడు ఎన్.రాఘవేంద్రను నియమించారు. మంగళవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఎస్కేయూ వ్యాయామవిద్య డైరెక్టర్ బి.జెస్సీ క్రీడాకారులను అభినందించారు.

కాలమానిని, దైనందిని ఆవిష్కరణ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన దైనందిని, కాలమానిని డీఈవో ప్రసాద్‌బాబు మంగళవారం ఆవిష్కరించారు. ఉప విద్యాశాఖాధికారి మల్లారెడ్డి, ఏడీలు శ్రీనివాసులు, మునీర్‌ఖాన్, ఎస్టీయూ రమణారెడ్డి, రామాంజనేయులు, సూర్యుడు, కృష్ణమూర్తి, రాజశేఖర్, ఫణిభూషణ్ పాల్గొన్నారు.

స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

ఆజాద్‌నగర్: స్థానికంగా శ్రమ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐడీవైఓ రాష్ట్ర నాయకుడు రాఘవేంద్ర పేర్కొన్నారు. నగరంలోని ఆజాద్‌నగర్‌లో ఏఐడీవైఓ కార్యాలయంలో యువజన సదస్సు నిర్వహించారు. నిరుద్యోగులకు రూ.3 వేల భృతి చెల్లించాలనీ, మద్యం, మత్తు పదార్థాలను డ్రగ్స్‌ను నిషేధించాలని కోరారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. చదువులు పూర్తి అయి రూ.లక్షలు ఖర్చు చేసి కోచింగ్ సెంటర్లకు వెళ్తున్నారనీ, వారంతా నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. యువత పాలకుల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడకుండా వారిని ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. నాయకులు శ్రీమన్నారాయణ, రామసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

'డీజీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదం'

అనంత నగరపాలక: డీజీపీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని శింగనమల నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శైలజానాథ్ విమర్శించారు. మంగళవారం వైకాపా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏదైనా వాహనం కొంటే బాబు ట్యాక్స్ కట్టాల్సిందే అన్నారు. వైఎస్ జగన్ పథకాల పేర్లే మార్పు చేశారన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలపై నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. పీపీపీ పేరుతో ప్రజల ఆస్తులు ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు

(c) eenadu

ముక్కోటి.. మురిసె భక్తకోటి

వైకుంఠ ఏకాదశి పర్వదినం వేళ ఉత్తర ద్వార దర్శన భాగ్యంతో భక్తకోటి మురిసింది. ఇష్ట దైవాన్ని కనులారా దర్శించేందుకు తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలి వచ్చారు. దీంతో వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. రాత్రి వరకు రద్దీ కొనసాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం 50,402 మంది దర్శించుకున్నట్లు తితిదే అధికారులు తెలిపారు. రామయ్య క్షేత్రంతో పాటు తితిదే విలీన ఆలయాలైన దేవునికడపలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని 46 వేల మంది, నందలూరు సౌమ్యనాథస్వామి దివ్య మందిరాన్ని 34,679 మంది, జమ్మలమడుగు నారాపుర వేంకటేశ్వరస్వామి క్షేత్రాన్ని 27,344 మంది దర్శించుకున్నారు.

- న్యూస్‌టుడే, మదనపల్లె అర్బన్, రామసముద్రం, నందలూరు, ఒంటిమిట్ట

అంతటా కొత్త వైబ్స్

ముందస్తు సంబరం

జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెంచెరువు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులు కొత్త ఆంగ్ల సంవత్సరానికి మంగళవారం ముందస్తుగా ఆహ్వానం పలికారు. 2026 ఆకృతిలో కూర్చుని ఆకట్టుకున్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ**

కోటకు చేరిన యువతరం

గండికోట పర్యాటకపరంగా మంచి గుర్తింపు ఉంది. ఇక్కడి జలపాతం, సుందర దృశ్యాలు, ఆహ్లాదకర ప్రకృతి పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తుంటాయి. ఇవే ఇప్పుడు కొత్త ఏడాది వినూత్నంగా స్వాగతం పలకాలన్న యువతరాన్ని రా రమ్మని పిలుస్తున్నాయి. దిల్లీ, ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి పలువురు ఇప్పటికే గండికోట చేరుతున్నారు. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ**

ఆంధ్రా ఊటీకి ఆగమనం

ఆంధ్రా ఊటీగా పేరొందిన బి.కొత్తకోట మండలంలోని హార్సిలీహిల్స్ ప్రకృతి అందాలకు నెలవు. కొత్త ఏడాదికి ఆహ్వానం పలికేందుకు ఇక్కడికి పర్యాటకులు ఏటా భారీ సంఖ్యలో వస్తుంటారు. 31వ తేదీ అర్ధరాత్రి కేకులు కోసి సంబరాలు చేసుకుంటారు. తెల్లారి కొండపై అందాలను వీక్షించి తిరిగి వెళ్తుంటారు. ఈ ఏడాది కూడా వివిధ ప్రాంతాల నుంచి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ నెల 31, జనవరి ఒకటో తేదీల్లో పోలీసులు కఠినమైన ఆంక్షలు అమలు చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, బి.కొత్తకోట**

పునరుద్భవించే అన్నమయ్య..
తమసోమా జ్యోతిర్గమయ

నేటి నుంచే అమల్లోకి రానున్న ఉత్తర్వులు

ఈనాడు, కడప: జిల్లా పరిపాలన పునర్ వ్యవస్థీకరణలో భాగంగా మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య 25 మండలాలతో జిల్లాను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం బుధవారం నుంచే అమల్లోకి వస్తుందని రెవెన్యూ శాఖ స్పష్టం చేసింది. పునర్ వ్యవస్థీకరణతో అన్నమయ్య, వైఎస్సార్ కడప, తిరుపతి, చిత్తూరు జిల్లాల సరిహద్దుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులతో పరిపాలన మరింత సమర్థంగా, అభివృద్ధి వేగమంతమవుతుందని ప్రభుత్వం పేర్కొంది. మార్పులకు అనుగుణంగా విడుదలైన ఉత్తర్వులతో పరిపాలన కార్యకలాపాలకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. పీలేరు కేంద్రంగా కొత్తగా ఏర్పాటయ్యే రెవెన్యూ డివిజన్ కార్యాలయం కూడా ఒకట్రెండు రోజుల్లో ప్రారంభం కానుంది.

రేస్ కళాశాల భవన చిత్రపటాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కల్యాణి

● మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ వేదికగా జిల్లా కలెక్టర్ కార్యాలయ కార్యకలాపాలు నడవనున్నాయి. ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అక్కడి నుంచే విధులు నిర్వహించనున్నారు. ● మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో మొత్తం 11 మండలాలు ఉండనున్నాయి. అవి మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకలచెరువు, పెద్దమండ్యం, కురబలకోట, పెద్దతిప్పసముద్రం, బి.కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు.

● పీలేరులో రెవెన్యూ డివిజన్‌లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలుంటాయి. ● రాయచోటి రెవెన్యూ డివిజన్‌లో రాయచోటి, సంబేపల్లి, చిన్నమండ్యం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం కొనసాగుతాయి.

● రాయచోటి కేంద్రంగా సాగిన రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి, వీరబల్లి, రాజంపేట, నందలూరు మండలాలు తాజాగా వైఎస్సార్ కడపలోకి చేరాయి.

● రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పెనగలూరు, చిట్వేలి, పుల్లంపేట మండలాలతో కూడిన రైల్వేకోడూరు నియోజకవర్గం పూర్తిగా తిరుపతి జిల్లాలో కలిసిపోయింది.

కార్యాలయాలకు భవనాల పరిశీలన

మదనపల్లె గ్రామీణ, విద్య, న్యూస్‌టుడే: మదనపల్లెలో జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు అధికారులు భవనాల పరిశీలన చేపట్టారు. సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి బీటీ కళాశాలకు సంబంధించిన ఖాళీ భవనాలు, రుక్మిణీదేవి అరుందలే కళాశాల, పీజీ బ్లాక్‌ను మంగళవారం పరిశీలించారు. జిల్లా ల్యాండ్ సర్వే, రికార్డుల శాఖ కార్యాలయం ఏర్పాటుకు జిల్లా భూసర్వే అధికారి భరత్‌కుమార్ బీటీ కళాశాలలోని బాలుర వసతి గృహం, సీఎస్ఐ పాఠశాల ఆవరణంలోని భవనాలు, పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయంలోని ఖాళీగా ఉన్న భవనాలను పరిశీలించారు. ఐసీడీఎస్ పీడీ కార్యాలయాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ కార్యాలయంలో తాత్కాలికంగా కొనసాగిస్తారు. చిల్డ్రన్స్ ప్రొటెక్షన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు పీడీ హేమావతి పలు ప్రైవేట్ భవనాలను పరిశీలించారు. కలెక్టర్, జేసీ ఛాంబార్లకు గాను ప్రస్తుత సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆధునికీకరణ పనులు చేపట్టారు.

మదనపల్లె తరలించేందుకు సిద్ధం చేసిన దస్త్రాలు

బోసిపోయి కనిపిస్తున్న కలెక్టరేట్ ప్రాంగణం

మారిన పరిపాలన ముఖ చిత్రం

ఈనాడు, కడప: న్యూస్‌టుడే, రాయచోటి: జిల్లా పునర్విభజన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మార్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం మదనపల్లె గాంధీనగర్‌లోని ప్రస్తుత సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి పని చేయనున్నట్లు సీసీఎల్ఏ కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది. బుధవారం నుంచి ఇందుకు సంబంధించిన చిరునామాను పరిగణనలోకి తీసుకోవాలని ప్రజలకు సూచించింది.

● **సందర్శకులు లేని పాత కలెక్టరేట్:** జిల్లా కేంద్రం మార్పుతో రాయచోటిలో ఇప్పటి వరకు కొనసాగిన కలెక్టరేట్‌లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. రోజూ వివిధ పనుల నిమిత్తం ఇక్కడి వచ్చే సందర్శకులు, ఉద్యోగులతో కళకళలాడుతుండేది. మార్పుతో మంగళవారం బోసిపోయి కనిపించింది. మరో వైపు మదనపల్లెకు తరలించేందుకు అవసరమైన దస్త్రాలను సర్దే పనిలో ఉద్యోగులు నిమగ్నమయ్యారు.

పునర్విభజన తర్వాతా మూడు పురపాలికలు

మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా పరిధిలో మూడు పురపాలక సంఘాలు ఉండబోతున్నాయి. రాయచోటి కేంద్రంగా సాగిన జిల్లాలో రాయచోటి, మదనపల్లె, రాజంపేట ఉండేవి. తాజాగా రాజంపేట మున్సిపాలిటీ కడప జిల్లాలోకి వెళ్లింది. అదే సమయంలో చిత్తూరు జిల్లాలోని పుంగనూరు పురపాలక సంఘం అన్నమయ్యలోకి విలీనమైంది. దీంతో రాయచోటి, మదనపల్లె, పుంగనూరు పురపాలక సంఘాలు జిల్లాలో ఉండనున్నాయి. అయిదు నియోజకవర్గాలు, మూడు రెవెన్యూ డివిజన్లతో కూడిన 25 మండలాలతో కూడిన అన్నమయ్య జిల్లా జనాభా 14,22,605గా ఉంది. **- న్యూస్‌టుడే, రాయచోటి**

రాజంపేటలో నాలుగు మండలాలు

ఈనాడు, కడప: పరిపాలన పునర్ వ్యవస్థీకరణలో భాగంగా జిల్లా స్వరూపంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు రెవెన్యూ డివిజన్లు సంఖ్య నాలుగు నుంచి ఐదుకు పెరిగాయి. కొత్తగా రాజంపేట జిల్లాలో చేరగా అది రాజంపేట, నందలూరు, వీరబల్లి, సుండుపల్లి మండలాలకే పరిమితమైంది. ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు కడప రెవెన్యూ డివిజన్‌లో కొనసాగనున్నాయి. బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల డివిజన్లలో ఎలాంటి మార్పులు లేవు. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

సంఘీభావంగా చేతులు కలిపి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, జిల్లా సాధన సమితి నేతలు

ఆకాంక్ష నెరవేర్చిన చంద్రుడు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ఘన చరిత్ర కలిగిన మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేస్తూ ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చారని, ఆయనకు మదనపల్లె ప్రజలు ఎంతగానో రుణపడి ఉంటామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కూటమి నాయకులు, జిల్లా సాధన ఐకాస సభ్యులు మంగళవారం ఇక్కడ సమావేశమయ్యారు. ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు జిల్లా చేశారన్నారు. 2022లో వైకాపా ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సందర్భంగా ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు.

2025 తగ్గిన నేరాలు.. పెరిగిన శిక్షలు

రాయచోటి, న్యూస్‌టుడే: 'ఈ ఏడాది(2025)లో జిల్లావ్యాప్తంగా నేరాల తీవ్రత తగ్గగా.. అదే సమయంలో శిక్షల శాతం పెరిగింది' అని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇవీ ఆ వివరాలు...

మాట్లాడుతున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి.. చిత్రంలో పోలీసు అధికారులు

● జిల్లాలో జాతీయ రహదారులు ఎక్కువగా ఉన్నందున రహదారి ప్రమాదాలు పెరిగాయి. రోడ్లు భవనాల శాఖ, ఎన్‌హెచ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ● సైబర్ బూచోళ్లు: మదనపల్లె వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో సైబర్ నేరగాళ్లు కాజేసిన రూ. 48 లక్షల్లో రూ. 41 లక్షలు వరకు రికవరీ చేశాం. టుటౌన్ పరిధిలో రూ. 38 లక్షలకు గాను రూ. 32 లక్షలు రికవరీ చేసి బాధితులకు అందించాం. ● మదనపల్లెలో కిడ్నీ రాకెట్ కేసును సమర్థంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశాం. ● రాయచోటి పట్టణంలో నివాసం ఉంటున్న ఇద్దరు ఉగ్రవాదులను తమిళనాడు ఏటీఎస్ సహకారంతో అరెస్టు చేసి భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఇతర ప్రమాదకర సామగ్రి స్వాధీనం చేసుకున్నాం. ● పటిష్ఠమైన కోర్టు మానిటరింగ్‌తో శిక్షల రేటు 63 శాతం పెరిగింది. ● జిల్లాలో 12,738 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 1,017 డ్రోన్‌లతో నిరంతరం నిఘా ఉంచుతున్నాం. ● సీఈఐఆర్టీ పోర్టల్ ద్వారా 1,724 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశాం. ● నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, రాత్రి పది గంటల తర్వాత వాహనాలను రోడ్లపై వేగంగా నడపడం, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా పెద్ద శబ్దాలు చేయొద్దని సూచించారు. ● సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ రామ్‌నాథ్ హెగ్డే, డీఎస్పీలు కృష్ణమోహన్, మహేంద్ర, ఏపీపీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

11 నుంచి గండికోట ఉత్సవాలు

జిల్లా సచివాలయం(కడప), న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా గండికోట ఉత్సవాలను జనవరి 11వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై కడప కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. ఉత్సవాలను పర్యాటకులు చిరకాలం గుర్తుంచుకునేలా నిర్వహించనున్నట్లు చెప్పారు. సందర్శకులు బస చేసేలా షెల్టర్లు, వీఐపీ లాంజ్, తాత్కాలిక మరుగుదొడ్లు, దుకాణాలువంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. లైట్‌షో, విద్యుత్తు దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సెలబ్రిటీల ఆహ్వానం, అడ్వెంచర్, సాంస్కృతిక క్రీడలు పక్కాగా నిర్వహించాలన్నారు. సమీక్షలో పర్యాటక శాఖాధికారి సురేష్ కుమార్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ఎస్ఈలు భాస్కర్‌రెడ్డి, మద్దన్న తదితర అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

జల్ జీవన్ పనులు చేపట్టేందుకు సిద్ధం చేసిన తాగునీటి పైపులైన్లు

కొత్త ఏడాదిలో ప్రతి ఇంటికీ తాగునీరు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి ఇంటికీ తాగునీరందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతన ఏడాదిలో చర్యలు చేపడుతోంది. అందుకుగాను సుమారు రూ. 2,370 కోట్లతో జల్ జీవన్ కింద గండికోట జలాశయం నుంచి 2.709 టీఎంసీలు రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లెలోని 2,276 గ్రామాలకు సరఫరా చేసేలా పనులు చేపట్టనుంది. వెలిగల్లు నుంచి 0.327 టీఎంసీలు రాయచోటికి అందించనుంది. రూ. 21.16 కోట్లతో 12 రహదారులు మరమ్మతులు చేపట్టనుంది. రాయచోటి పట్టణంలోని రవ్వలగుట్ట వద్ద రూ. 10 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనుంది. రూ. 23 కోట్లతో రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది. రాయచోటి నియోజకవర్గంలో 17 పీహెచ్‌సీల మరమ్మతులకు రూ. 29.02 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

రబీకి 18,071 మెట్రిక్ టన్నుల యూరియా

చిన్నమండెం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు సంబంధించిన అన్ని పంటల సాగుకు అవసరమయ్యే యూరియా జిల్లాకు 18,071 మెట్రిక్ టన్నులు వచ్చింది. ఈ ఏడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 వరకు 7,898 మెట్రిక్ టన్నులు అవసరం అవగా.. 11.874 మెట్రిక్ టన్నులను అధికారులు అందుబాటులో ఉంచారు. అక్టోబరు 1 నుంచి ఈ నెల 29 వరకు 7,755 మెట్రిక్ టన్నులు విక్రయించారన్నారు. మూడు వారాలకు గాను 2174 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవగా.. 2928 మె.టన్నులు కో-ఆపరేటివ్ సొసైటీలు, రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్, హోల్‌సేల్ దుకాణాల్లో రైతులకు అందుబాటులో ఉంచారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు కొనుగోలు చేసే ముందు రైతులు బస్తాపై ముద్రించిన ఎమ్మార్పీ ధరలను సరిచూసుకోవాలని, రసీదు పొందాలని సూచించారు.

బోడిరెడ్డిగారిపల్లె రైతు సేవా కేంద్రంలో యూరియా కోసం వచ్చిన రైతులు

పింఛన్లకు రూ. 94.01 కోట్లు

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల నగదు జనవరి ఒకటో తేదీ కంటే ఒక రోజు ముందు బుధవారమే లబ్ధిదారులకు అందించనున్నట్లు డీఆర్డీఏ పీడీ నాగేశ్వరరావు, డీపీఎం ధర్మరాజు తెలిపారు. ఇందుకుగాను 2,16,344 మందికి రూ. 94.01 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా పంచాయతీల కార్యదర్శులు నగదు బ్యాంకుల నుంచి తీసుకొని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి అందజేశారని.. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నగదు అందిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల కొత్త పింఛన్లు 393 మంజూరయ్యాయని, ఇందులో వితంతువులు 321 మంది ఉన్నట్లు వివరించారు.

ప్రయోగం.. ఓ బ్రహ్మ పదార్థం

జనవరి 27 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తును మలుపు తిప్పేది ఇంటర్ విద్యే. భవిష్యత్తు లక్ష్య సాధనకు బాటలు పడేది ఇక్కడే. అందుకే ఎక్కువ మార్కులు సాధించేందుకు విద్యార్థులు కష్టపడుతుంటారు. చాలా కళాశాలల్లో ప్రయోగ పరీక్షలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. కొన్ని ప్రభుత్వ, కస్తూర్బా విద్యాలయాల్లో ప్రయోగశాలలే లేవు. ఈ కారణంతో థియరీలో మంచి మార్కులు తెచ్చుకున్నా ప్రయోగాల్లో వెనుకబడుతున్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్, ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు జనరల్(ఎంపీసీ, బైపీసీ) విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులు కలవర పరుస్తున్నాయి. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో చదువుతున్న బైపీసీ, ఎంపీసీ, ఒకేషనల్ విద్యార్థినులకు పూర్తి స్థాయిలో ప్రయోగశాలలు లేవు. వీరు ప్రయోగాలు చేసేందుకు సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ ప్రభావం ఇంటర్ ఫలితాలతో పాటు ప్రవేశాలపైనా పడుతోందని అధికారులు చెబుతున్నారు.

చిన్నఓరంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

☛ జిల్లాలో ప్రభుత్వ, ఆదర్శ, కేజీబీవీ, రెసిడెన్షియల్, ప్రైవేట్ కళాశాలలోని 67 కేంద్రాల్లో ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు.

☛ బైపీసీ, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,173 మంది హాజరు కానున్నారు.

☛ ఒకేషనల్ మొదటి, రెండో ఏడాది కలిసి 1,354 మంది చదువుతున్నారు.

ఆమె ప్రాణాలు తీసిన పొగ మంచు

దైవ దర్శనానికి వెళ్తుండగా దుర్ఘటన

రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా దైవ దర్శనానికి వెళ్తున్న దంపతులను విధి వంచించింది. పొగ మంచు ఆవరించిన రోడ్డుపై అనుకోకుండా చోటుచేసుకున్న ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు గాయాలతో బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . ఓబులవారిపల్లె మండలం మంగంపేటకు చెందిన ఆవుల పోతులయ్య, లక్ష్మీదేవి(36) దంపతులు. వీరికి కీర్తన, సాయికుమార్ పిల్లలు. లక్ష్మీదేవి స్థానికంగా అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తుండగా, పోతులయ్య తిరుపతిలో ప్రైవేట్ సేల్స్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దంపతులిద్దరూ తిరుపతి సమీపంలోని అప్పలాయగుంటకు మంగళవారం ఉదయాన్నే ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. శెట్టిగుంట వద్దకు రాగానే పొగ మంచు దట్టంగా అలుముకుని ఉంది. రోడ్డుపై ఉన్న గుంతను గమనించలేక వాహనాన్ని అందులోకి దింపారు. దీంతో అదుపు తప్పి లక్ష్మీదేవి రోడ్డుపై పడిపోయారు. వెనుక నుంచి వస్తున్న లారీ ఆమె మీదుగా వెళ్లిపోయింది. కళ్లెదుటే భార్య చనిపోవడంతో కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి తెలిపారు.

లక్ష్మీదేవి (పాత చిత్రం)

(c) eenadu

ప్రభుత్వ డెంటల్ కళాశాల హవా

గవర్నమెంట్ డెంటల్ కళాశాల (రిమ్స్, కడప) జట్టు 111 పరుగుల తేడాతో సునాయాస విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన డెంటల్ కళాశాల జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. జట్టులో ధనుంజయ 22 (2-ఫోర్లు, 1-సిక్స్), యమ్మిష్ 20 (2-ఫోర్లు, 1-సిక్స్), రాకేష్ అజేయంగా 15 పరుగులు చేశారు. స్ప్రింగ్స్ డిగ్రీ కళాశాల (కడప) బౌలర్ అజయ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం స్ప్రింగ్స్ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.2 ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. డెంటల్ కళాశాల బౌలర్లలో యమ్మిష్ 3 వికెట్లు, అబ్బుల్లా, జగదీష్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

అన్నమాచార్య జట్టు సఫలం

తక్కువ స్కోర్ నమోదయిన ఈ మ్యాచ్‌లో అన్నమాచార్య (రాజంపేట) కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన అన్నమాచార్య జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. ఎస్‌వీహెచ్‌ఆర్ (రాయచోటి) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 51 పరుగులు మాత్రమే చేసింది. అన్నమాచార్య కళాశాల బౌలర్లు వివేక్, తేజ అద్భుతంగా బౌలింగ్ చేసి చెరో రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం అన్నమాచార్య జట్టు బ్యాటింగ్ చేసి 6.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో తేజ 14, గణేష్ 12 పరుగులు చేశారు.

పరుగుల జోరు.. బౌలర్ల బెంబేలు

ఉత్సాహంగా ఈనాడు క్రికెట్ పోటీలు

కడప (క్రీడలు), న్యూస్‌టుడే: పది ఓవర్ల మ్యాచ్‌లో జట్టు స్కోర్ వంద పరుగులు దాటితేనే ఆ జట్టు బాగా బ్యాటింగ్ చేసిందని అంటారు. అలాంటిది పది ఓవర్ల మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్ ఒక్కడే సెంచరీ చేస్తే ఆ బ్యాటింగ్ విధ్వంసం ఎలా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం. శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి 41 బంతుల్లో అజేయంగా 101 పరుగులు చేయగా.. సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) బ్యాట్స్‌మెన్ భరత్ 37 బంతుల్లోనే 92 పరుగులు చేసి విధ్వంసం సృష్టించారు. దాదాపు ఇరువురు బ్యాట్స్‌మెన్లు 250 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. వీరిద్దరి బ్యాటింగ్ పరుగుల సునామీని తలపించింది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. కడప నగర శివార్లలోని కేఎస్‌ఆర్‌ఎం, కేఓఆర్‌ఎం క్రికెట్ మైదానాల్లో సీనియర్ మెన్స్ విభాగంలో జరుగుతున్న ఈ పోటీల్లో మంగళవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా అజయ్ సింహరెడ్డి, భరత్‌లు నిలిచారు.

భరత్ జోరు.. సీకాం గెలుపు

సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టు ఓపెనర్ భరత్ బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 37 బంతుల్లో అజేయంగా 92 పరుగులు (11-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించాడు. అతనికి అండగా మరో ఓపెనర్ లిఖిత్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేసి రాణించాడు. వీరిద్దరి జోరుతో సీకాం జట్టు పది ఓవర్లలో వికెట్లేమీ కోల్పోకుండా 144 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం 145 పరుగుల విజయ లక్ష్యంతో ఫాతిమా మెడికల్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ ఆరంభించింది. ఆ జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 79 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో మసూమ్ అజేయంగా 17 పరుగులు(3-ఫోర్లు) చేశారు. సీకాం బౌలర్ దీపక్ రెండు వికెట్లు తీసుకున్నాడు. సీకాం జట్టు 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

EENADU SPORTS LEAGUE 2025

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

అజయ్‌సింహారెడ్డి (101 పరుగులు నాటౌట్, ఒక వికెట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

భరత్ (92 పరుగులు నాటౌట్)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

(02-01-2026) శుక్రవారం నాటి మ్యాచ్‌లు : కేఎస్‌ఆర్‌ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్): ◆ **ఉదయం 8.00 గంటలకు :** ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) - అన్నమాచార్య (కడప) ◆ **ఉదయం 10.00 గంటలకు :** శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) - కేఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) ◆ **మధ్యాహ్నం 1 గంటకు :** గవర్నమెంట్ మెడికల్ కళాశాల (రిమ్స్), కడప - ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె)

కేఓఆర్‌ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్) :
◆ **ఉదయం 8.00 గంటలకు :** శ్రీసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి)-శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) ◆ **ఉదయం 10.00 గంటలకు :** ఎస్ఆర్ఎన్‌బీ డిగ్రీ కళాశాల (బద్వేలు) - పి. రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప)

వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జయభేరి

వైఎస్సార్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల (కడప)-వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్ల మధ్య క్రికెట్ పోటీ ఆసక్తికరంగా సాగింది. టాస్ గెలిచిన వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 63 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో రేవంత్‌కుమార్ 36 పరుగులు (5-ఫోర్లు)లతో రాణించాడు. ఫైన్ ఆర్ట్స్ కళాశాల బౌలర్లు మల్లికార్జున 3, రంజిత్ 2 వికెట్లు తీసుకున్నారు. 64 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన ఫైన్ ఆర్ట్స్ కళాశాల జట్టు 8.4 ఓవర్లలో అనూహ్యంగా 42 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టులో హృతిక్ 16 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్లు రాణించలేదు. వైవీయూ ఇంజినీరింగ్ బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌తో చక్కగా బౌలింగ్ చేశారు. వీరిలో రేవంత్‌కుమార్, సాయిచరణ్ చెరో మూడు వికెట్లు తీసుకోగా... క్రాంతికి 2 వికెట్లు పడ్డాయి. వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 21 పరుగుల తేడాతో గెలుపొందింది.

అఖిల్ రాణింపు.. రామిరెడ్డి గెలుపు

టాస్ గెలిచిన నిర్మల ఫార్మసీ కళాశాల (కడప) జట్టు మొదట బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో సుదర్శన్ 23 (2-సిక్స్‌లు), రోహిత్ సాయి 20 (2-ఫోర్లు), ఆది 15 పరుగులు చేశారు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల(కడప) బౌలర్లు నిఖిల్, పవన్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం రామిరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.4 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 92 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో అఖిల్ రాజ్ అజేయంగా 43 పరుగులు (7-ఫోర్లు), పవన్ 23(2-ఫోర్లు, 1-సిక్స్), వినయ్‌కుమార్ అజేయంగా 18 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అఖిల్‌రాజ్ బ్యాటింగ్‌లో రాణించడంతో పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

అజయ్‌సింహ సెంచరీ.. శ్రీహరికి విజయం

శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 41 బంతుల్లోనే అజేయంగా 101 పరుగులు (15-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించాడు. దీంతో శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు పది ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 127 పరుగులు సాధించింది. అనంతరం కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 77 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో గయాజ్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేశాడు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు బౌలర్లు సాయి ప్రణవ్ 4 వికెట్లు తీసుకోగా, అజయ్‌సింహారెడ్డి, గణేష్ చెరో వికెట్ తీసుకున్నారు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు 50 పరుగుల తేడాతో గెలుపొందింది.

నేటి నుంచి పోలీసుల ఆంక్షలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : కొత్త సంవత్సర సంబరాలను పురస్కరించుకుని హార్సిలీహిల్స్‌లో ఈ నెల 31, జనవరి ఒకటో తేదీల్లో పోలీసులు కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా డ్రోన్లతో నిఘా పెట్టారు. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను ఘాట్‌రోడ్డులోకి అనుమతించరు. బస్సులు, కార్లు, జీపుల్లోనే పర్యాటకులు రాకపోకలు సాగించాలి. మద్యాన్ని కొండపైకి తీసుకెళ్లడానికి అనుమతించరు. మరోవైపు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఇదే విషయంపై మదనపల్లె డీఎస్పీ మహేంద్ర పోలీసు అధికారులతో ఇప్పటికే సమీక్షించి మార్గదర్శకాలు జారీ చేశారు.

★ హార్సిలీహిల్స్‌కు పర్యాటకులు రాకపోకలు సాగించడానికి ఆర్టీసీ 24 బస్సులను నడుపుతోంది. మదనపల్లె, బి.కొత్తకోట, అంగళ్లు, కాండ్ల మడుగు క్రాస్‌ల నుంచి జనవరి ఒకటో తేదీన బస్సులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నడుపుతారు. పర్యాటకులు బస్సుల ద్వారా కొండపైకి చేరుకుని మళ్లీ తిరిగి స్వస్థలాలకు వెళ్లడానికి ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు అధికారులు ప్రకటించారు.

★ హార్సిలీహిల్స్ ఘాట్‌రోడ్డు ప్రారంభమయ్యే కాండ్లమడుగు వద్ద తనిఖీ కేంద్రాన్ని ఈ నెల 31వ తేదీ ప్రారంభించనున్నట్లు బి.కొత్తకోట సీఐ గోపాల్‌రెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. రెండు రోజుల పాటు ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐలు, ఎనిమిది మంది హెడ్‌కానిస్టేబుళ్లతోపాటు 30 మంది పోలీసు సిబ్బంది విధులను నిర్వర్తించనున్నారని పేర్కొన్నారు. ఎవరైనా ఆంక్షలను అతిక్రమించినా, గొడవలు చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేడుకగా తిరుమలకు పాదయాత్ర

సుండుపల్లి, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన నిమిత్తం మండలం నుంచి గోవింద మాలధారణ భక్తులు వరుసగా 17వ సంవత్సరం సుండుపల్లి నుంచి పాదయాత్రగా బయలుదేరారు. స్థానిక విరూపాక్ష, చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో సోమవారం రాత్రంతా వందలాది మంది ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా కేంద్రంగా మదనపల్లె ప్రకటనపై ఆనందోత్సవాలు

రామసముద్రం, న్యూస్‌టుడే : మదనపల్లె జిల్లా ప్రకటనపై రామసముద్రంలో మంగళవారం కూటమి నాయకులు ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్వాక్రా సంఘ మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎగువపేటలోని పెట్రోల్ బంక్ నుంచి దిగువపేట వరకు ర్యాలీ నిర్వహించారు. పీఎం మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు మద్దతుగా నినాదాలు చేశారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చెక్‌పోస్టు కూడలిలో మానవహారం చేపట్టారు. కేకు కోసి ప్రజలకు పంచిపెట్టారు. టపాసులు పేల్చి ఆనందించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్‌గౌడు, కృష్ణమరాజుయాదవ్, శివారెడ్డి, శ్రీనివాసగౌడు, శివశంకర్, రెడ్డెప్పరెడ్డి, రాజేష్, రూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు కృషితోనే జిల్లా సాధన

నిమ్మనపల్లె: ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఫలితంగా మదనపల్లె జిల్లా సాధన సాకారమైందని తెదేపా నాయకులు రాజన్న, ఆర్.జె.వెంకటేశ్, మునిరత్నం, సుధాకర్ అన్నారు. మంగళవారం నిమ్మనపల్లె బస్టాండులో మదనపల్లె జిల్లా కేంద్రం ఏర్పాటుతో కూటమి నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సహకారం మరువలేనిదన్నారు. జిల్లాకు అన్నమయ్య పేరు కాకుండా మదనపల్లె పేరును పెట్టాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వెంకటరమణ, రెడ్డెప్పరెడ్డి, శ్రీపతి, మల్లికార్జున, శంకర, రఫి, ఖాసీంఖాన్, ప్రదీప్ సింగ్, అఫ్రోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లె బస్టాండులో సంబరాలు జరుపుకొంటున్న తెదేపా నాయకులు

కురబలకోట, ములకలచెరువు : ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక సీఎం చంద్రబాబు అని తెదేపా జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు సురేంద్రయాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెకు ప్రకటించడంతో అంగళ్లు కూడలిలో కూటమి నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రయాదవ్ మాట్లాడారు. రానున్న రోజుల్లో మదనపల్లెతోపాటు తంబళ్లపల్లె నియోజకవర్గం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, రెడ్డిశేఖర్, రుద్రబాలకృష్ణ, భాస్కర్, మల్లికార్జున, రమణ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రంలో ర్యాలీ చేస్తున్న కూటమి నాయకులు

అంగళ్లు కూడలిలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తెదేపా నాయకులు

హార్సిలీహిల్స్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్.చందుర్కర్ విచ్చేశారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి కొండపై చేరుకున్న న్యాయమూర్తికి గవర్నరు బంగ్లా వద్ద ఘన స్వాగతం లభించింది. మదనపల్లె రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి పీవీఎస్ సూర్యనారాయణమూర్తి, రెండో అదనపు సివిల్ న్యాయమూర్తి కీర్తన, కోర్టు సూపరింటెండెంట్ ఎ.ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు ఎ.బావాజాన్, పర్యాటక శాఖ మేనేజరు కె.శ్రీధర్, సీఐ గోపాల్‌రెడ్డి, రెవెన్యూ, కోర్టు సిబ్బంది న్యాయమూర్తికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

హార్సిలీహిల్స్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్.చందుర్కర్‌కు స్వాగతం పలుకుతున్న తహసీల్దారు ఎ.బావాజాన్

రసాభాసగా మండల సమావేశం

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం గొప్పకాదని, ఆయా కేంద్రాల్లో బస్సులు నిలిపితేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని పెద్దమండ్యం ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక పేర్కొన్నారు. మంగళవారం పెద్దమండ్యం మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం గురించి వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ బస్సులు నిలపకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ అధికారులపై ఆరోపణలు చేయడంతో మండల సమావేశంలో సుమారు గంటసేపు ఉద్రిక్తత నెలకొంది. స్పందించిన తెదేపా నాయకుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ బస్సు నిలపకపోవడంపై ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణ చేయడం తగదన్నారు. పెద్దమండ్యం ఎస్ఐ శ్రావణి జోక్యం చేసుకుని ఇరువురికి నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఏఈలు ఆక్రమ్, రామ్మూర్తి, ఎంఈఓ మనోహర్, వ్యవసాయశాఖ ఏఓ మహేశ్‌బాబు, వాటర్‌షెడ్ పీఓ రవీంద్ర, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, తెదేపా నాయకుల మధ్య వాగ్వాదం

2 నుంచి పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

రాయచోటి, న్యూస్‌టుడే: జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే గ్రామసభల్లో నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామని కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రకటనలో తెలిపారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో రాజకీయ పార్టీ లోగోలు, పేర్లను తీసివేసి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ గ్రామసభల్లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని మండలాల తహసీల్దార్లకు రెవెన్యూ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ హేమావతి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బాలసదన్ వసతిగృహాన్ని పీడీ తనిఖీ చేశారు. విశ్రాంత, వంట గదులు, మరుగుదొడ్లను, స్టడీ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని వసతి గృహం సూపరింటెండెంట్ రమాదేవిని ఆదేశించారు. అనంతరం స్థానిక సీడీపీవో కార్యాలయంలో అర్బన్, రూరల్ క్లస్టర్ పరిధిలోని సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ సకాలంలో ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. గర్భిణులు రక్తహీనతతో బాధపడకుండా ఉండేలా పోషకాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లె, తంబళ్లపల్లె సీడీపీవోలు నాగవేణి, సుజాత, ఏసీడీపీవో సునీత, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

దస్త్రాలను తనిఖీ చేస్తున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ హేమావతి, పక్కన మదనపల్లె, తంబళ్లపల్లె సీడీపీవోలు నాగవేణి, సుజాత

రైతులకు ఎన్‌వోసీల అందజేత

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యలపై విచారించి ఎన్‌వోసీలు ఇవ్వడం జరిగిందని సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి పేర్కొన్నారు. మంగళవారం డివిజన్‌లో 22ఏకు సంబంధించి భూహక్కుదారులకు ఎన్‌వోసీలు పంపిణీ చేశారు. డివిజన్‌లోని 8 మందికి సంబంధించిన 22ఏ కింద ఉన్న 14.75 ఎకరాలకు భూ సమస్యలు పరిష్కరించినట్లు సబ్‌కలెక్టర్ పేర్కొన్నారు. ములకలచెరువుకు చెందిన అగ్రహారం బాబ్‌జాన్, కట్టుబావి బాబాజాన్, మదనపల్లెకు చెందిన వి.లక్ష్మీనరసింహారావు, సి.నరేంద్రబాబు, ఎస్.ఖాజా హుసేన్, మదనపల్లె మండలం వలసపల్లె బి.వెంకటచలపతి, బి.అనసూయ, చిన్నతిప్పసముద్రానికి చెందిన షేక్ ఫాతిమాబేగానికి సంబంధించిన భూముల సమస్యలు పరిష్కరించి ఎన్‌వోసీలు పంపిణీ చేశారు.

భూ హక్కుదారుకు ఎన్‌వోసీ పత్రం అందిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

సాఫ్ట్‌వేర్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : నాణ్యమైన సాఫ్ట్‌వేర్ అభివృద్ధిపై విద్యార్థులు దృష్టి పెట్టాలని చెన్నైకు చెందిన సీజీఐ ఇన్ కార్పొరేషన్ కంపెనీ కన్సల్టింగ్ డెలవరీ మేనేజర్ వినోత్‌కుమార్ అన్నారు. మంగళవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా (ఐఈఐ) స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో క్వాలిటీ మైండ్ సెట్ అండ్ టెస్ట్ ఆటోమేషన్ అనే అంశంపై రెండు రోజుల హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి దశలో డెవలపర్స్, టెస్టర్స్, బిజినెస్ అనలిస్ట్‌లు అందరూ కలిసి పనిచేస్తే మంచి నాణ్యత కలిగిన సాఫ్ట్‌వేర్ తయారీ అవుతుందన్నారు. టెస్ట్ ఆటోమేషన్ ద్వారా మాన్యువల్ టెస్టింగ్‌ను ఆటోమేటిక్‌గా చేయడానికి ఉపయోగపడే టూల్స్, డేటా, కీవర్డ్ వంటి ఆటోమేషన్ ఫ్రేమ్‌వర్క్, జావా, పైథాన్ వంటి సాధనాలకు అవసరమైన నైపుణ్యాల్లో కృత్రిమ మేధస్సు పాత్రపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ డాక్టర్ చంద్రప్రకాష్‌గుప్త, విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి, సమన్వయకర్తలు కె.సెంథిల్‌కుమార్, ఆర్.విజయగంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీజీఐఇన్ కార్పొరేషన్ కంపెనీ కన్సల్టింగ్ డెలవరీ మేనేజర్ వినోత్‌కుమార్

పోగొట్టుకున్న బంగారు నగల అప్పగింత

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : పోగొట్టుకున్న బంగారును బాధితులకు అప్పగించినట్లు మంగళవారం రాత్రి డీఎస్పీ మహేంద్ర తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన రవికుమార్, అతని భార్య సుజాత బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. వీరిద్దరూ ఈ నెల 27న పోరుమామిళ్లలో వివాహం ఉండటంతో మదనపల్లె మీదుగా వెళ్తూ స్థానిక సాయి గణేశ్ మెస్‌లో భోజనం చేశారు. అక్కడ తమ వద్ద ఉన్న 80 గ్రాముల బంగారు నగల బ్యాగును మరచిపోయి వెళ్లిపోయారు. దీనిపై ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీసులు మెస్‌లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించారు. 80 ఏళ్ల వృద్ధుడు బ్యాగు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. వృద్ధుడి నుంచి బంగారు నగలున్న బ్యాగు స్వాధీనం చేసుకుని మంగళవారం రాత్రి బాధితులకు అప్పగించారు. పొరపాటున వృద్ధుడు బ్యాగు తీసుకెళ్లాడని ఆయనపై ఎలాంటి కేసు వద్దని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా నగలు గుర్తించి అందజేసిన సీఐ మహమ్మద్‌రఫీ, సిబ్బంది సతీష్, రామ్మూర్తినాయక్‌లకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



బంగారు నగలను బాధితులకు అప్పగిస్తున్న డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్ రఫీ

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

TO LET

COMMERCIAL

సిద్దవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డులో ఉషా గార్డెన్, ఫంక్షన్ హాలు, రూములు బాడుగకు గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ|| 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

Wanted Wardens Male-2, Female-2 Kadapa. Contact No: 9154944970, 9154944955.

Kadapa, Proddatur Ather Showroom need Sales Executives, Service Technicians, Service Advisors Cont: 7093909123 (Sales), 9381331440 (Service)

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మదనపల్లె
•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

జిల్లా పేరు మార్చొద్దు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిగాంచిన మదనపల్లె చరిత్రను చెరిపివేయకుండా, జిల్లా పేరు మార్చవద్దని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతంకుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మదనపల్లెను జిల్లా కేంద్రంగా ఆమోదించడం అభినందనీయమైనా, జిల్లా పేరును మార్చడం బాధాకరమన్నారు. మహనీయుల పేర్లు జిల్లాలకు పెట్టడం మంచి సంప్రదాయమే. అయితే అన్నమయ్య తాళ్లపాకలో జన్మించారు. అది రాజంపేట నియోజకవర్గంలో ఉంది. ఆ నేపథ్యంలో కడపను అన్నమయ్య కడప జిల్లాగా, లేదా అన్నమయ్య వైఎస్ఆర్ కడప జిల్లాగా పేరు పెడితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఘన చరిత్ర కలిగిన మదనపల్లెను అదే పేరుతో జిల్లాగా ప్రకటించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : కురబలకోట మండలంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రూరల్ సర్కిల్ సీఐ రవినాయక్ అన్నారు. మంగళవారం ముదివేడు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా చట్టం ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంగళ్లులో మూడు ఇంజినీరింగ్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎవరైనా రోడ్లపై ఉత్సవాలు చేసినా, అల్లర్లకు పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలిగించినా చర్యలు తప్పవన్నారు. ప్రజలు రోడ్లపై గుంపులుగా చేరడం, మద్యం తాగి వాహనాలు నడపడం నిషేధమన్నారు. 31వ తేదీ రాత్రి నుంచి మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు ఉంటాయన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించమని హెచ్చరికలు చేశారు. ప్రజలు, విద్యార్థులు పోలీసులకు సహకరించి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ మధురామచంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా టెన్నికాయిట్ పోటీలు

విజేత జట్టుకు బహుమతి అందజేత

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : పీటీఎం జిల్లా పరిషత్ పాఠశాల క్రీడ మైదానంలో నిర్వహించిన టెన్నికాయిట్ టోర్నమెంట్‌లో అమీర్‌సొహైల్ ఖాదర్‌బాషా జట్టు విజేతలుగా నిలిచారు. టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్ నిర్వాహకులు విశ్రాంత ఉపాధ్యాయుడు మహమ్మద్‌మజీ విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం క్రీడ పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

పాత కక్షలతో దంపతులపై దాడి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : మండలంలోని మల్లెల గ్రామానికి చెందిన భార్యాభర్తలపై దాడికి పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామంలోని దళితవాడకు చెందిన రవితేజ, చాముండేశ్వరిలను అదే గ్రామానికి చెందిన సంతోష్, శ్రీరామ్, కిట్టు తదితరులు దాడిచేసి గాయపరిచినట్లు బాధితులు తెలిపారు. బాధితులను మదనపల్లె జిల్లా ఆసుపత్రి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోటలోని ఓ జూనియర్ కళాశాల విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ గోపాల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. బి.కొత్తకోట మండలం చెందిన విద్యార్థి ఈ నెల 29వ తేదీ కళాశాలకు వచ్చిన అతను వెళ్లాడు. ఆ తర్వాత ఇంటికి చేరకపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు ఇళ్ల వద్ద బాలుడి కోసం గాలించారు. ఆచూకీ తెలియకపోవడంతో చివరకు తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ వివరించారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మనస్తాపంతో మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన షబరిన్ (39) మంగళవారం రాత్రి చక్కెర వ్యాధి మాత్రలు అధిక మోతాదులో మింగి ఆత్మహత్యకు యత్నించింది. షబరిన్ ఇదే ప్రాంతానికి చెందిన వారి వద్ద రూ.లక్ష అప్పు చేసింది. ఆ డబ్బు ఇవ్వలేదని వారు మందలించడంతో ఆత్మహత్యకు యత్నించింది. రెండో పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

కేవలానంద స్వామి ఆరాధనోత్సవాలు

రామాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంమైన రామాపురంలో వెలసిన శ్రీకేవలానంద స్వామి ఆరాధన ఉత్సవాలు మంగళవారం నుంచి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటూ జరిగే ఈ ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. ఈ ఆరాధోత్సవాలు బుధవారం సాధు జెండా ప్రదర్శన ఉంటుంది. గురువారం తితిదే బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తన ఉంటుందని ఆలయ కమిటీ సభ్యుడు లక్ష్మీ నరసింహరాజు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి న్యాయస్థానములో: మదనపల్లి

O.E.P. No.85 of 2016 in O.S. No.369 of 2015

డిక్రీ హోల్డర్: ఎ.వనజ
తీర్పు రుణ గ్రహీత: ఎం.మేరీ

వేలం ప్రకటన

పై ఎగ్జిక్యూషన్ పిటీషన్‌లో జారీ చేయబడిన ఆదేశాల ప్రకారం, ఎగ్జిక్యూషన్ పిటీషన్ బాకీ మొత్తం రాబట్టడం కోసం షెడ్యూల్ ఆస్తిని గౌరవనీయ న్యాయస్థానం ఎదుట 29.01.2026 తేదీన ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల మధ్య వేలం వేయనున్నట్లు ప్రజలకు తెలియచేయడమైనది. షెడ్యూల్ ఆస్తి యొక్క నిబంధనలు, షరతులు మరియు విలువను గౌరవనీయ న్యాయస్థానం ఆస్తి వేలం సమయంలో నిర్ణయిస్తుంది. ఆసక్తి గల వ్యక్తులు గౌరవనీయ న్యాయస్థానం ఎదుట నిర్వహించబడే ఈ బహిరంగ వేలంలో పాల్గొనవచ్చు.

//కోర్టు ఆదేశాల మేరకు//

షెడ్యూలు

అన్నమయ్య జిల్లా (పూర్వపు చిత్తూరు జిల్లా), మదనపల్లె ఉప జిల్లా, మదనపల్లె మునిసిపాలిటీ, బండమీదకమ్మపల్లె గ్రామం, వార్డ్ నెం.3 - ప్రశాంత్ నగర్ ఎక్స్‌టెన్షన్, డి.నెం.3-145-ఎ-8-9, సర్వే నెం.133, 1వ తాకు Ac. 1.65 సెంట్లు పైకి.

సరిహద్దులు: తూర్పు: ఎం.ధనుంజయ స్థలం, **పశ్చిమం:** 20 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** షకీరున్నీసా స్థలం మరియు **దక్షిణం:** ఎం.ధనుంజయ స్థలం, **తూర్పు నుండి పశ్చిమం వరకు** 40 అడుగులు లేదా 12.2 మీటర్లు, **ఉత్తరం నుండి దక్షిణం వరకు** 13 3/4 అడుగులు లేదా 4.19 మీటర్లు పూరా మరియు పైన పేర్కొన్న కొలతలలో కొత్తగా నిర్మించిన భవనం పూరా.

డిక్రీ హోల్డర్ విలువ: రూ.25,00,000/-
ఫీల్డ్ అసిస్టెంట్ విలువ: రూ.35,00,000/-
తీర్పు రుణ గ్రహీత: ఇవ్వబడలేదు.

శ్రీ జి.మునిరెడ్డి, బి.ఎ., బి.యల్., **శ్రీ జి.బయ్యారెడ్డి,** బి.ఎ., బి.యల్.,
డిక్రీ హోల్డర్ న్యాయవాదులు, ఎ.వి.నాయుడు కాలనీ, మదనపల్లి.

ఆదాయంపై ఆర్టీసీ దృష్టి

పీలేరు ఆర్టీసీ బస్టాండులో దుకాణాల సముదాయం

నెలకు దుకాణాల నుంచి రాబడి రూ.45.96 లక్షలు

పీలేరు, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లలోని దుకాణాల ద్వారా ప్రజా రవాణా శాఖకు నెలకు రూ.45.96 లక్షలు అద్దెల రూపంలో ఆదాయం వస్తోంది. దీంతో బస్టాండ్‌ల ప్రాంగణాల్లో ఉన్న ఖాళీ స్థలాలను దుకాణాల ఏర్పాటుకు సద్వినియోగం చేసుకునే దానిపై ఆ శాఖ దృష్టి సారించింది. అదనంగా దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో బస్టాండ్లలో ఉన్న దుకాణాల నుంచి నెలకు వసూలు అవుతున్న అద్దెలు డిపోల వారీగా పరిశీలిస్తే.. మదనపల్లె-1 రూ.1.06 లక్షలు, మదనపల్లె-2 రూ.15.48 లక్షలు, పీలేరు రూ.17.83 లక్షలు, రాజంపేట రూ.1.56 లక్షలు, రాయచోటిలో రూ.6.92 లక్షలు ఆదాయం వస్తోంది. పీలేరు, మదనపల్లె బస్టాండ్లు ఎక్కువ విస్తీర్ణంలో ఉండటంతో పాటు పట్టణం మధ్యలో ఉండటం, జాతీయ రహదారులు పక్కనే వెళ్తుండటంతో బస్టాండ్లలో వ్యాపారాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకే ఆయా బస్టాండ్లలో దుకాణాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. వ్యాపారులు పోటీ పడి టెండర్లు దాఖలు చేసి దుకాణాలను చేజిక్కించుకుంటున్నారు. రాజంపేట బస్టాండులో దుకాణాలున్నా ప్రయాణికులు పాతబస్టాండు ప్రాంతంలోనే బస్సుల్లో ఎక్కుతున్నందున ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల రద్దీ తక్కువగా ఉంటోంది. రాయచోటి బస్టాండు పట్టణం మధ్యలో ఉన్నా దుకాణాల సంఖ్య తక్కువగా ఉన్నందున ఆదాయం సమకూరడం లేదు. బస్టాండ్ల దుకాణాల ఆదాయంలో పీలేరు ప్రథమం, మదనపల్లె-1 చివరిలో ఉంది. అన్ని బస్టాండ్లలోని దుకాణాల ద్వారా నెలకు అద్దెల రూపంలో రూ.51.97 లక్షలు ఆదాయం రావాలని ఆర్టీసీ అధికారులు లక్ష్యం నిర్దేశించుకోగా.. ప్రస్తుతం రూ.45.96 లక్షలు వస్తోంది. రానున్న 2026 సంవత్సరంలో అనుకున్న మేర దుకాణాల నుంచి ఆదాయం పొందాలని అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. బస్టాండ్లలో ఇంకా ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో అదనంగా దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పీటీడీ అన్నమయ్య జిల్లా అధికారి రాము తెలిపారు.

విద్యుత్తు ఉప కేంద్రం పరిశీలన

ఉప కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ఈఈ గంగాధరం, ఏఈలు రమేశ్, రామలక్ష్మణ్ తదితరులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : పట్టణంలోని విద్యుత్తు శాఖ ఉత్తర విభాగం పరిధిలోని విద్యుత్తు ఉప కేంద్రంలో చేపట్టిన ఆధునికీకరణ పనులను సోమవారం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప కేంద్రంలో ఆధునికీకరణ పనులు పూర్తయితే ప్రారంభానికి విద్యుత్తు శాఖ మంత్రిని ఆహ్వానించాలని యోచిస్తున్నామన్నారు. పట్టణంలో విద్యుత్తుశాఖ ఎస్ఈ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిపించేందుకు ఆలోచిస్తున్నామన్నారు. డివిజన్ కేంద్రంలోని విద్యుత్తు కార్యాలయ ఆవరణాన్ని ఆధునికీకరించాలని, ఆవరణాన్ని శుభ్రంగా ఉంచాలని ఈఈ గంగాధరంకు సూచించారు.

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : అందివచ్చే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి అన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పీలేరులోని సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం మెగా ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో 18 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడ ఉపాధి లభిస్తే అక్కడికి వెళ్లి ఉద్యోగం చేస్తే అవగాహన పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. పీలేరు మండలంలో 750, వాల్మీకిపురం మండలంలో 1500 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి అప్పజెప్పారన్నారు. వాటిల్లో పారిశ్రామికవాడల ఏర్పాటుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. 356 మంది మేళాకు హాజరుకాగా 159 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం పీలేరు పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమస్యలు తెలిపితే పరిష్కరిస్తాం

ఎల్లుట్లలో ప్రజలతో మాట్లాడుతున్న డీఈ శివయ్య

గుర్రంకొండ, న్యూస్‌టుడే : విద్యుత్తు సమస్యలుంటే తెలిపితే పరిష్కరిస్తామని విద్యుత్తు శాఖ డీఈ ఎం.శివయ్య పేర్కొన్నారు. లూజ్ కాంటాక్ట్, ఎల్‌టీ లైన్స్ మార్పు, దెబ్బతిన్న స్తంభాలు, ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్స్ తదితర సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మంగళవారం మండలంలోని ఎల్లుట్ల పంచాయతీలో శీలంవారిపల్లె, ఎల్లుట్ల, పసలవాండ్లపల్లె, నగిరి, నల్లగుట్టపల్లె, కల్లూరివాండ్లపల్లెలో ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈ మౌసీన్, విద్యుత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలకడ : గ్రామాల్లో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసకుంటామని విద్యుత్తు శాఖ డీఈ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గంగాపురంలో కరెంటోళ్ల జనంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ రైతులు విద్యుత్తు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈ అరుణ్‌కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రూ.6 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం

నిర్మాణాలను పరిశీలిస్తున్న డీఈఈ, ఏఈ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : నిమ్మనపల్లె సయ్యద్‌షావల్లి కట్ట వద్దకు మొక్కుబడుల నిమిత్తం వచ్చే భక్తులకు రూ.6 లక్షలతో మరుగుదొడ్లు నిర్మించారు. మంగళవారం పూర్తయి వినియోగంలోకి రానున్న వాటిని డీఈఈ రెడ్డెప్ప పరిశీలించారు. గతంలో మరుగుదొడ్లు లేక భక్తులు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం వాటి నిర్మాణంతో సమస్య తీరింది. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మిథున్‌చక్రవరి, సిబ్బంది గుర్రప్ప పాల్గొన్నారు.

బస్సులు ఆపకపోతే కఠిన చర్యలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్దేశించిన చోట ఆర్టీసీ బస్సులు ఆపకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని 1వ డిపో మేనేజరు ఎం.వి.రమణారెడ్డి హెచ్చరికలు చేశారు. మంగళవారం డిపో ఆవరణలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరు రవి, సిబ్బంది విజయ్‌బాబు, పెద్దన్న, బాబ్జి, ఏడీసీ కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా కక్షికర్త అయిన అన్నమయ్య జిల్లా, వాయల్పాడు మండలం మరియు టౌన్, కుమార్‌నగర్‌లో నివాసముండు మొగ్రంరెడ్డిగారి శ్యామ్‌కుమార్ గారి కుమారుడు మొగ్రంరెడ్డిగారి వెంకటసాయి తరపున యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా! నా కక్షికర్త 20-05-2024వ తేదీన బెంగళూరు సిటీలో కాపురముండు బి.ఈశ్వరయ్య గారి కుమారుడు సయ్యద్ మహ్మద్ ఫర్హాన్ గారి పేరిట క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి G.P.A. పత్రము వ్రాయించి యిచ్చినాడు. కాని అతడు సరియైన లెక్కలు చూపకుండా సదరు G.P.A.ని దుర్వినియోగపరచుచున్నందున నా కక్షికర్త 20-11-2025వ తేదీన వాయల్పాడు సబ్-రిజిస్ట్రారు ఆఫీసు నందు సదరు G.P.A.ని బుక్ నెం. 4/8/2025 పత్రము ద్వారా రద్దుపరచియున్నాడు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై పైన తెలిపిన సయ్యద్ మహ్మద్ ఫర్హాన్ గారి ద్వారా ఎటువంటి లావాదేవీలు జరిపియున్ననూ మరియు జరిపిననూ చట్టరీత్యా చెల్లనేరవు మరియు అటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొనబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు

అన్నమయ్య డి., వాయల్పాడు సబ్.డి., వాయల్పాడు మండలం, వాయల్పాడు గ్రామ పంచాయతీకి చేరిన వాయల్పాడు గ్రామం 8వ వార్డుకు చేరిన కొత్తపేట వీధికి చేరిన సెగ్మెంటు-1 రు లోని సర్వే నెం. 1603 రు గా వుండి ROR-1బి మేరకు సర్వే నెం. 1603-బి రు ఎ. 2.48 సెంట్లు పైకి ఎ. 1.48 సెంట్లు పైకి ఎ. 0.37 1/2 సెంట్లు లేక 1815 చదరపు గజములు గల బిడువు జాగాకు **చెక్కుబంది వివరం : తూర్పు :** అడుసుపల్లి రామలక్ష్మి గారి జమీను, **పడమర :** కె.చంద్రశేఖర్ గారి జమీను, **ఉత్తరం :** రిజర్వు ఫారెస్టు, **దక్షిణం :** మదనపల్లి - వాయల్పాడు బస్సు రోడ్డు. ఈ చెక్కుబంది మధ్యలో 1815 చదరపు గజములు గల బిడువు జాగా పూరా. ఈ ఆస్తి అసైన్‌మెంటు కాదు. ఇందులో ఎలాంటి కట్టడములు లేవు.

Sd/- A.DWARAKANATHA REDDY, B.A., B.L., ADVOCATE, VAYALPAD.

ముక్కోటికి పోటెత్తిన భక్తకోటి

● ఉత్తర ద్వార దర్శనంతో పులకించిన జనం

మదనపల్లె అర్బన్ : అలంకరణలో ప్రసన్న వేంకటరమణస్వామి

ములకలచెరువు : కోసువారిపల్లిలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి

పీలేరు : కడప రోడ్డులో శ్రీ వేంకటేశ్వరస్వామి అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

పెద్దముడియం : అలంకరణలో పాపేపల్లె లక్ష్మీనరసింహాస్వామి

కలకడ : రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. వైకుంఠ ద్వార ప్రవేశం చేసి శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామున 2 గంటలకే ఆలయాలకు చేరుకున్నారు. క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. గోవింద నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. స్వామి వారిని ఊరేగించారు. **- న్యూస్‌టుడే బృందం**

శ్రీవారి దర్శనానికి వచ్చి సొమ్మసిల్లిన వృద్ధురాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం మదనపల్లెలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి దర్శనానికి వెళ్లిన నక్కలదిన్నెకు చెందిన నారాయణమ్మ (80) క్యూ లైన్‌లో సొమ్మసిల్లి కిందపడిపోయింది. దీంతో విధి నిర్వహణలో ఉన్న పెద్దతిప్పసముద్రం ఎస్ఐ పరమేశ్వర్‌నాయక్ పోలీసు వాహనంలో ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. వృద్ధురాలికి వైద్య సిబ్బంది చికిత్సలు అందించడంతో కోలుకున్నారు. రక్తపోటు ఎక్కువ కావడం వల్ల ఆమె స్పృహతప్పి పడిపోయిందని వైద్యులు తెలిపారు.

మదనపల్లె పేరుతోనే జిల్లా ప్రకటించాలి

సబ్‌కలెక్టర్ కార్యాయం ఎదుట నిరసన చేస్తున్న సీపీఐ, కాంగ్రెస్ నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లాను మదనపల్లె పేరుతోనే ప్రకటన చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్ డిమాండు చేశారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని అన్నమయ్య పేరును పెట్టడం సమంజసం కాదన్నారు. మదనపల్లెకు చరిత్రలో ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. ప్రజల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకుని మదనపల్లె పేరుతోనే జిల్లాగా ప్రకటించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంబశివ, మురళి, రెడ్డిశేఖర్, ఎస్.కె.బాషా, గంగాధర్, బాలు, మహబూబ్‌పీర్, ఆప్ పార్టీ నాయకులు రహీం పాల్గొన్నారు.

శిథిల భవనం.. అంగన్‌వాడీ కేంద్రం

శిథిలమైన పాఠశాల గదిలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

పీలేరు, న్యూస్‌టుడే : దొడ్డిపల్లి పంచాయతీ శివరామపురం అంగన్‌వాడీ కేంద్రం భవనం శిథిలమవడంతో నిరుపయోగంగా ఉన్న ఉన్నత పాఠశాల తరగతి గదిలో నడుస్తోంది. ఈ కేంద్రానికి చెందిన భవనం నాలుగేళ్ల కిందట దెబ్బతినడంతో మరమ్మతులకు నిధులు మంజూరు చేసిన తరవాత గుత్తేదారు సామగ్రి ధరలు పెరిగాయని పనులు చేయకుండా నిలిపేశారు. దీంతో అప్పటి నుంచి పాత భవనం వినియోగించకుండా పక్కనున్న జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గదిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నడుపుతున్నారు. భవనాన్ని అంగన్‌వాడీ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు పరిశీలిస్తున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. శిథిలమైన గదిలో కేంద్రం నడుస్తున్నందున పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాత భవనాన్ని సత్వరం మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు. సమస్యపై ఐసీడీఎస్ క్లస్టర్ అధికారి రాజమ్మను వివరణ కోరగా దెబ్బతిన్న కేంద్రాల వివరాలను జిల్లా అధికారులకు పంపామని, నిధులు మంజూరైన తర్వాత బాగు చేయిస్తామన్నారు.

(c) eenadu

ప్రభుత్వ డెంటల్ కళాశాల హవా

గవర్నమెంట్ డెంటల్ కళాశాల (రిమ్స్, కడప) జట్టు 111 పరుగుల తేడాతో సునాయాస విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన డెంటల్ కళాశాల జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. జట్టులో ధనుంజయ 22 (2-ఫోర్లు, 1-సిక్స్), యష్వేష్ 20 (2-ఫోర్లు, 1-సిక్స్), రాకేష్ అజేయంగా 15 పరుగులు చేశారు. స్పిరిట్స్ డిగ్రీ కళాశాల (కడప) బౌలర్ అజయ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం స్పిరిట్స్ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.2 ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. డెంటల్ కళాశాల బౌలర్లలో యష్వేష్ 3 వికెట్లు, అబ్దుల్లా, జగదీష్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

అన్నమాచార్య జట్టు సఫలం

తక్కువ స్కోర్ నమోదయిన ఈ మ్యాచ్‌లో అన్నమాచార్య (రాజంపేట) కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన అన్నమాచార్య జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. ఎస్‌డీహెచ్ఆర్ (రాయచోటి) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 51 పరుగులు మాత్రమే చేసింది. అన్నమాచార్య కళాశాల బౌలర్లు వివేక్, తేజ అద్భుతంగా బౌలింగ్ చేసి చెరో రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం అన్నమాచార్య జట్టు బ్యాటింగ్ చేసి 6.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో తేజ 14, గణేష్ 12 పరుగులు చేశారు.

పరుగుల జోరు.. బౌలర్ల బెంబేలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: పది ఓవర్ల మ్యాచ్‌లో జట్టు స్కోర్ వంద పరుగులు దాటితేనే ఆ జట్టు బాగా బ్యాటింగ్ చేసిందని అంటారు. అలాంటిది పది ఓవర్ల మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్ ఒక్కడే సెంచరీ చేస్తే ఆ బ్యాటింగ్ విధ్వంసం ఎలా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం. శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి 41 బంతుల్లో అజేయంగా 101 పరుగులు చేయగా.. సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) బ్యాట్స్‌మెన్ భరత్ 37 బంతుల్లోనే 92 పరుగులు చేసి విధ్వంసం సృష్టించారు. దాదాపు ఇరువురు బ్యాట్స్‌మెన్లు 250 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. వీరిద్దరి బ్యాటింగ్ పరుగుల సునామీని తలపించింది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. కడప నగర శివార్లలోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రికెట్ మైదానాల్లో సీనియర్ మెన్స్ విభాగంలో జరుగుతున్న ఈ పోటీల్లో మంగళవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా అజయ్ సింహారెడ్డి, భరత్‌లు నిలిచారు.

భరత్ జోరు.. సీకాం గెలుపు

సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టు ఓపెనర్ భరత్ బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 37 బంతుల్లో అజేయంగా 92 పరుగులు (11-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించాడు. అతనికి అండగా మరో ఓపెనర్ లిఖిత్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేసి రాణించాడు. వీరిద్దరి జోరుతో సీకాం జట్టు పది ఓవర్లలో వికెట్లేమి కోల్పోకుండా 144 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం 145 పరుగుల విజయ లక్ష్యంతో ఫాతిమా మెడికల్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ ఆరంభించింది. ఆ జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 79 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో మాసుమ్ అజేయంగా 17 పరుగులు(3-ఫోర్లు) చేశాడు. సీకాం బౌలర్ దీపక్ రెండు వికెట్లు తీసుకున్నాడు. సీకాం జట్టు 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ఉత్సాహంగా ఈనాడు క్రికెట్ పోటీలు

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

అజయ్‌సింహారెడ్డి (101 పరుగులు నాటౌట్, ఒక వికెట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

భరత్ (92 పరుగులు నాటౌట్)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

(02-01-2026) శుక్రవారం నాటి మ్యాచ్‌లు : కేఎస్ఆర్ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్): ◆ ఉదయం 8.00 గంటలకు : ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) - అన్నమాచార్య (కడప) ◆ ఉదయం 10.00 గంటలకు : శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) - కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) ◆ మధ్యాహ్నం 1 గంటకు : గవర్నమెంట్ మెడికల్ కళాశాల (రిమ్స్), కడప - ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె)

కేఓఆర్ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్) : ◆ ఉదయం 8.00 గంటలకు : శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి)-శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) ◆ ఉదయం 10.00 గంటలకు : ఎస్ఆర్ఎన్‌బీ డిగ్రీ కళాశాల (బద్వేలు) - పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప)

వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జయభేరి

వైఎస్సార్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల (కడప)-వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్ల మధ్య క్రికెట్ పోటీ ఆసక్తికరంగా సాగింది. టాస్ గెలిచిన వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 63 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో రేవంత్‌కుమార్ 36 పరుగులు (5-ఫోర్లు)లతో రాణించాడు. ఫైన్ ఆర్ట్స్ కళాశాల బౌలర్లు మల్లికార్జున 3, రంజిత్ 2 వికెట్లు తీసుకున్నారు. 64 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన ఫైన్ ఆర్ట్స్ కళాశాల జట్టు 8.4 ఓవర్లలో అనూహ్యంగా 42 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టులో హృతిక్ 16 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్లు రాణించలేదు. వైవీయూ ఇంజినీరింగ్ బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌తో చక్కగా బౌలింగ్ చేశారు. వీరిలో రేవంత్‌కుమార్, సాయిచరణ్ చెరో మూడు వికెట్లు తీసుకోగా... క్రాంతికి 2 వికెట్లు పడ్డాయి. వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 21 పరుగుల తేడాతో గెలుపొందింది.

అఖిల్ రాణింపు.. రామిరెడ్డి గెలుపు

టాస్ గెలిచిన నిర్మల ఫార్మసీ కళాశాల (కడప) జట్టు మొదట బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో సుదర్శన్ 23 (2-సిక్స్‌లు), రోహిత్ సాయి 20 (2-ఫోర్లు), ఆది 15 పరుగులు చేశారు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల(కడప) బౌలర్లు నిఖిల్, పవన్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం రామిరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.4 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 92 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో అఖిల్ రాజ్ అజేయంగా 43 పరుగులు (7-ఫోర్లు), పవన్ 23(2-ఫోర్లు, 1-సిక్స్), వినయ్‌కుమార్ అజేయంగా 18 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అఖిల్‌రాజ్ బ్యాటింగ్‌లో రాణించడంతో పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

అజయ్‌సింహ సెంచరీ.. శ్రీహరికి విజయం

శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 41 బంతుల్లోనే అజేయంగా 101 పరుగులు (15-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించాడు. దీంతో శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు పది ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 127 పరుగులు సాధించింది. అనంతరం కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 77 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో గయాజ్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేశాడు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు బౌలర్లు సాయి ప్రణవ్ 4 వికెట్లు తీసుకోగా, అజయ్‌సింహారెడ్డి, గణేష్ చెరో వికెట్ తీసుకున్నారు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు 50 పరుగుల తేడాతో గెలుపొందింది.

పుల్లంపేటలో స్వయం సహాయక సంఘ సభ్యులతో మాట్లాడుతున్న స్త్రీ నిధి ఏజీఎం సంతోష్‌కుమార్

రూ.217 కోట్ల రుణాలు అందించాం

పుల్లంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో 5,694 స్వయం సహాయక సంఘాలకు రూ.217 కోట్ల రుణాలు అందించినట్లు స్త్రీ నిధి ఏజీఎం సంతోష్‌కుమార్ తెలిపారు. మంగళవారం పుల్లంపేటను విచ్చేసిన ఆయన వెలుగు సభాభవనంలో సంఘ సభ్యులు స్త్రీ నిధి రుణాలపై సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘం సభ్యుల జీవనోపాధులను మెరుగుపరిచేందుకే రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ రుణాలను బ్యాంకుల చుట్టూ తిరగకుండా అడిగిన 48 గంటల్లోనే అంతర్జాలం ద్వారా సభ్యులకు అందజేస్తున్నామన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ అభివృద్ధిపథంలో పయనించాలన్నారు. పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సీసీ ఆనంద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

2 నుంచి పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

రాయచోటి, న్యూస్‌టుడే: జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే గ్రామసభల్లో నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామని కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రకటనలో తెలిపారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో రాజకీయ పార్టీ లోగోలు, పేర్లను తీసి వేసి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ గ్రామసభల్లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని మండలాల తహసీల్దార్లకు రెవెన్యూ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

TO LET

COMMERCIAL

సిద్ధవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డులో ఉషా గార్డెన్, ఫంక్షన్ హాలు, రూములు బాడుగకు గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.

JOBS

Wanted Wardens Male-2, Female-2 Kadapa. Contact No: 9154944970, 9154944955.

Kadapa, Proddatur Ather Showroom need Sales Executives, Service Technicians, Service Advisors Cont: 7093909123 (Sales), 9381331440 (Service)

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

రాష్ట్ర స్థాయిలో చిట్వేలి విద్యార్థుల ప్రతిభ

చిట్వేలి (పుల్లంపేట), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో జరిగిన నైపుణ్యాభివృద్ధి పోటీల్లో చిట్వేలి విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయురాలు దుర్గారాణి అన్నారు. విద్యార్థినులు నవిత, చేతన రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి జ్ఞాపికలు, పతకాలు రూ.15 వేల నగదు బహుమతి అందుకోవడం జరిగిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన వృత్తి విద్యా ఉపాధ్యాయుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన సోలార్ డీ హైడ్రేటెడ్ ఫ్రూట్స్ ఇండస్ట్రీ ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి అందుకుని రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం దక్కించుకున్న విద్యార్థులను, వృత్తి విద్యా ఉపాధ్యాయుడిని మంగళవారం జరిగిన సభలో అభినందించారు. వృత్తి విద్యా కోర్సుల ప్రాముఖ్యతను గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, శివనారాయణ, చినబాబు, నాగమణి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఎవరెస్టు శిఖరం అధిరోహణకు దివ్యాంగ విద్యార్థుల ఎంపిక

రాయచోటి, న్యూస్‌టుడే: ఎవరెస్టు శిఖరం అధిరోహణకు అన్నమయ్య జిల్లా నుంచి ముగ్గురు దివ్యాంగ విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్దన్ తెలిపారు. మంగళవారం తిరుపతి ఎస్వీ జీవకోన పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జోనల్ స్థాయి ఎవరెస్టు శిఖరం అధిరోహణ కొరకు దివ్యాంగ విద్యార్థులకు శారీరక దృఢత్వ పరీక్షల కోసం క్రీడా పోటీలు నిర్వహించారన్నారు. 100, 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్ పుట్‌లలో కలకడ మండలం ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి బి.దిలీప్, పెద్దమండెం మండలం ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని కె.రామాంజులమ్మ, ఓబులవారిపల్లి మండలానికి చెందిన 8వ తరగతి విద్యార్థి ఎం.నందు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు. వీరికి కడప గండికోటలో శిక్షణ ఇచ్చి లడక్‌నందు ఆర్మీ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్దన్

ఉర్దూ సాహిత్యానికి మహమ్మద్ హసీం సేవలు చిరస్మరణీయం

రాయచోటి, న్యూస్‌టుడే: ఉర్దూ సాహిత్య రంగానికి షేక్ మహమ్మద్ హసీం అందించిన సేవలు ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం డైట్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన రచనల ద్వారా పాఠకులను ఆలోచింపజేసేలా సమాజానికి స్పష్టమైన సందేశం అందించారని ఆయన తెలిపారు. ఉర్దూ భాషా వికాసానికి ఆయన చేసిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అనంతరం డాక్టరేట్ పొందిన షేక్ మహ్మద్ హసీంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.నరసింహారెడ్డి, అసిస్టెంట్ ఏఎంవో అసాదుల్లా బాషా, షబాతుర్ రెహమాన్, జాఫర్ ఉద్దీన్, సునీర్, ఉర్దూ కవి యూనస్ తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్‌తో వరి రైతులకు ప్రయోజనం

రాజంపేట గ్రామీణ, నందలూరు, న్యూస్‌టుడే: రైతులు నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గి పంట దిగుబడులు పెరుగుతాయని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ మంగళవారం తెలిపారు. నందలూరు మండలం, చిట్వేలి మండలం పరిధిలో సాగు చేస్తున్న పంటలను ఆయన పరిశీలించారు. రైతు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని పొలాల వద్ద ఉన్న రైతులకు అవగాహన కల్పించారు. డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగులో కూలీల ఖర్చు ప్రధాన సమస్యగా మారుతుందని రైతులు చెప్పడంతో, కొన్ని పల్లెల్లో యాక్టివ్ మందును ఇసుకలో కలిపి వరి విత్తనం సాగు చేసిన 20 రోజుల్లో పొలంలో పిచికారీ చేస్తే కలుపు నివారణ ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, రైతు సేవా కేంద్రాల నుంచి ఎరువులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో రాజంపేట డివిజనల్ వ్యవసాయాధికారి ఎన్.సుబ్రహ్మణ్యం, సుబ్బారెడ్డి, శ్రీరాములు, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

నారాయణ నెల్లూరులో డ్రమ్ సీడర్ పద్ధతి వరి సాగును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ, ఏవో సుబ్రహ్మణ్యం

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని యూత్ కాంగ్రెస్ రాయలసీమ జోనల్ ఎన్నికల పరిశీలకులు సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో యువజన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనవరి 1 నుంచి జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎన్నికైన సభ్యులు జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి మన్సూర్ అలీఖాన్, పీసీసీ జనరల్ సెక్రటరీ అల్లాబకాష్, నాయకులు, దర్బార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలపడంపై విజయోత్సవాలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతూ నిర్ణయం తీసుకోవడంపై పట్టణంలో మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఐకాస అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య, రాష్ట్ర జనసే కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పాత బస్టాండు సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. తిరుపతి జిల్లాలో కలపడం వల్ల నియోజకవర్గ ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఒనగూరుతాయని వివరించారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బండాత్మకూరు సుదర్శనశర్మ, సుబ్రహ్మణ్యశర్మ తదితరులు అయ్యప్పస్వామి ఆలయం వద్ద ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు.

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, కూటమి కార్యకర్తలు

సౌమ్యనాథ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

గోవింద నామంతో మార్మోగిన సౌమ్యనాథాలయం

నందలూరు, న్యూస్‌టుడే: జిల్లాలో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధిగాంచిన నందలూరు సౌమ్యనాథాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగింది. తెల్లవారుజామున 1.30 గంటల నుంచే భక్తులు ఉత్తర ద్వార దర్శనానికి బారులుతీరారు. స్వామి వారిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆలయం కిటకిట లాడింది. లక్ష తులసీ అర్చన జరపకపోవడం, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం అన్న ప్రసాదం, కనీస తాగునీటి వసతి కూడా తితిదే అధికారులు ఏర్పాటు చేయక పోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు. పోలీసులు, స్కౌట్ విద్యార్థులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లలో పాల్గొన్నారు.

22-ఏ భూ సమస్యలపై స్పెషల్ డ్రైవ్

103.35 ఎకరాలకు పరిష్కారం: కలెక్టర్

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలోని 15 మండలాల్లోని 103.35 ఎకరాల్లో 22-ఏ భూముల సమస్యలు పరిష్కరించామని కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ భూ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోందన్నారు. గత నాలుగు నెలల్లో ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించి భూ యజమానులకు పూర్తి స్థాయి హక్కులు కల్పించామన్నారు. 31 ఎన్‌వోసీలను జారీ చేశామన్నారు. రాయచోటి డివిజన్‌కు సంబంధించి నాలుగు మండలాల్లోని అయిదుగురు లబ్ధిదారులకు 13.5 ఎకరాలకు 22-ఏ భూములకు ఎన్‌వోసీలు జారీ చేశామని ఆయన తెలిపారు. మదనపల్లె డివిజన్‌లో 28 మంది లబ్ధిదారులకు 53.74 ఎకరాలు, రాజంపేట డివిజన్‌లో 21 మంది లబ్ధిదారులకు 36.12 ఎకరాలకు సంబంధించిన ఎన్‌వోసీలు జారీ చేశామని ఆయన తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

కార్మిక సమస్యల పరిష్కారంలో ముందుంటా!

రాజంపేట, న్యూస్‌టుడే: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ముందుండి పరిష్కరిస్తానని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పుర కమిషనర్ లక్ష్మీ నారాయణను మంగళవారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సీఐటీయూ మహాసభలకు వెళ్లే కార్మికులకు సెలవు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్, పుర కార్మిక సంఘ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పురపాలక పారిశుద్ధ్య కార్మికులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందని, మీకు ఎలాంటి సమస్యలున్నా తీర్చడానికి కృషి చేస్తానన్నారు. బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తే ప్రజల నుంచి ప్రశంసలు అందుకోవచ్చునని తెలిపారు. ఇకపై ఎవరికీ అప్పగించిన పనులు వారు ప్రణాళిక బద్ధంగా నిర్వహించి పారిశుద్ధ్య సమస్యల్లేకుండా చూడాలని చెప్పారు.

పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐటీయూ, పుర కార్మిక సంఘ నాయకులు

పని భారం తగ్గించాలని కోరుతూ ఆందోళన

రాజంపేట ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు, అధికారులు

రాజంపేట, రాయచోటి, న్యూస్‌టుడే: బ్యాంకుల్లో పనిభారం పెరగడంతో ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారని ఎస్‌బీఐఎస్ యూఏసీ ప్రాంతీయ కార్యదర్శి నంద జగదీష్ తెలిపారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపు మేరకు రాయచోటి, రాజంపేట ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం ఎదుట మంగళవారం ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకుల అధికారులు, ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఉద్యోగుల్లో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు ఐదు రోజుల పనిదినాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానం ద్వారా ప్రజలకు నాణ్యమైన మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు, ఆయా బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వేడుకగా తిరుమల పాదయాత్ర

సుండుపల్లి, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన నిమిత్తం మండలం నుంచి గోవింద మాలధారణ భక్తులు వరుసగా 17వ సంవత్సరం సుండుపల్లి నుంచి పాదయాత్రగా బయలుదేరారు. స్థానిక విరూపాక్ష, చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో సోమవారం రాత్రంతా వందలాది మంది ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గోవింద నామస్మరణ, భజనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మంగళవారం వందలాది మంది మాలధారులు పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు.

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

చోదకులూ... జర జాగ్రత్త

పుల్లంపేటలో కమ్మేసిన పొగమంచుతో ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పలు ప్రాంతాల్లో వేకువజామున పొగమంచు కమ్మేస్తోంది. జాతీయ రహదారులతో పాటు పలుదారుల్లో రాకపోకలకు ఇక్కట్లు పడుతున్నారు. ఎదుటి వాహనాలు, మనుషులు కనిపించకపోవడంతో లైట్లు వేసుకుని నిదానంగా ముందుకు సాగాల్సి వస్తోంది. ఉదయం 8 గంటల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఏమాత్రం ఆదమరిచినా ముప్పు వాటిల్లే అవకాశాలు ఉన్నాయి. అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ఎంతైన ఉంది. పుల్లంపేట ప్రాంతంలో మంగళవారం పొగమంచు కమ్మేయడంతో స్థానికులు, వాహనదారులు అవస్థలు పడ్డారు.

కోదండ రాముడికి పుష్పాభిషేకం

రాజంపేట, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని రాజంపేట పట్టణం కొలిమివీధిలో వెలసిన కోదండ రామస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి స్వామి వారికి పుష్పాభిషేకం కమనీయంగా జరిగింది. వివిధ రకాల పుష్పాలను స్వయంగా భక్తులు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. కోదండ రామస్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పూల బుట్టలను తీసుకొస్తున్న భక్తులు

ప్రత్యేక పరిస్థితుల్లోనే కడపలోకి రాజంపేట

రాజంపేటలో చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జగన్‌మోహన్‌రాజు, నాయకులు

రాజంపేట, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దే క్రమంలో కడప జిల్లాలోకి రాజంపేటను కలపడం జరిగిందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. రాజంపేటను కడప జిల్లాలోకి కలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని పరిస్థితులను అధ్యయనం చేశాకే కడపలోకి రాజంపేటను కలిపారని, ఇప్పుడు కడప జిల్లాలో రాజంపేట నియోజకవర్గం కీలకం కానుందని తెలిపారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ ఎక్కడికీ పోదని, ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డి.సుబ్రహ్మణ్యం నాయుడు, మేడికొండు రవికుమార్ నాయుడు, ఆర్.వేణుగోపాల్, ఇడిమడకల కుమార్, గుగ్గిళ్ల చంద్రమౌళి, మందా శ్రీనివాసులు, చిన్న, సుబ్బరాజు, ఎస్.కె.కరీం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

వీరబల్లి, న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రభుత్వం మదనపల్లెను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడంతో పూర్వ కడప జిల్లాలోకే వీరబల్లితో పాటు రాజంపేట నియోజకవర్గాన్ని కలపడం హర్షించతగ్గ విషయమని మండల తెదేపా అధ్యక్షులు ఎం.భానుగోపాల్‌రాజు పేర్కొన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కూటమి నాయకులతో కలిసి మంగళవారం చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్, జగన్‌మోహన్‌రాజుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. థ్యాంక్యూ సీఎం సార్ అంటూ కేక్ కోసి సంబరాలు చేసుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ మండలాలను కడప జిల్లాలో కలపాలని రాజంపేట తెదేపా ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు మంత్రి వర్గ కమిటీ దృష్టికి తీసుకెళ్లి ఒప్పించారని ఆయనకు కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వై.రెడ్డెప్పరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి చలపతి, జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, భాజపా నాయకులు నరేంద్రగౌడ్, జనసేన మండల కన్వీనర్ జి.వెంకటేష్, సీనియర్ నాయకులు నాగార్జున, గ్రామ కమిటీ అధ్యక్షులు అంజనేయులురెడ్డి, రాజారాజు, ధర్మారెడ్డి, ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లి, న్యూస్‌టుడే: రాజంపేట నియోజకవర్గాన్ని పూర్వ కడప జిల్లాలో చేర్చినందుకు తెదేపా, జనసేన నాయకులు సుండుపల్లి కూడలిలో రహదారిపై మంగళవారం కేక్ కోసి సంబరాలు చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి సి.మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు సి.రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ రెడ్డిరాణి, తెదేపా నాయకులు పాల్గొన్నారు. కడపలో చేర్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సుండుపల్లిలో కేక్ కోస్తున్న తెదేపా, జనసేన నాయకులు

వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

రాజంపేట: ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి

రైల్వేకోడూరు: భక్తులకు అన్నదానం చేస్తున్న కార్యనిర్వాహకులు

గాలివీడు దేవతామూర్తులకు అలంకారం

* వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా మంగళవారం ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు దర్శనానికి బారులుతీరారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనల అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. అన్నదానాలు నిర్వహించారు. రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అన్నదానాలు నిర్వహించారు.

* వీరబల్లి మండలంలోని పుత్తావాండ్లపల్లిలోని షేక్ కొండ వెంకటేశ్వర ఆలయంలో వెంకటేశ్వరస్వామి, సమేత భూదేవి, శ్రీదేవిల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ వేదికపై ఉంచి వేద మంత్రాల నడుమ కల్యాణం నిర్వహించారు. * గాలివీడు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద వెంకటేశ్వర స్వామి ఆలయం, వెల్దుర్తిలోని ఉమ్మడి ఆలయాలు, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

* రైల్వేకోడూరులోని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి, భుజంగేశ్వరాలయంలో రామపురాపురం వద్ద ఉన్న శ్రీ రమా సమేత సత్య నారాయణస్వామి, శాంతినగర్ వద్ద ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయాల్లో భక్తులు విశేషంగా హాజరై ఉత్తర ద్వార దర్శనాలు చేసుకున్నారు.

* అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శ్రీవారి ఆలయం వద్ద ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామి దర్శనం కోసం భక్తులు భారీ ఎత్తున తరలి వచ్చారు.

* చిన్నమండెం బలిజపల్లెలోని శ్రీసీతారామ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. దేవగుడిపల్లె గ్రామంలో శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు.

* పుల్లంపేట మండల పరిధిలోని బావికాడపల్లె కృష్ణ మందిరంలో కృష్ణభగవానునికి, భద్రావత సమేత భావనారుషి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. రాత్రికి అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

* రాజంపేట మండలం పోలి గ్రామంలోని 150 సంవత్సరాల చరిత్ర గల శ్రీవరద రాజుల స్వామి ఆలయంలో మంగళవారం వైభవంగా కల్యాణం జరిగింది. మధురబారంగం మాదవకర్ల, వరలక్ష్మి ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. భారీగా భక్తులు పాల్గొన్నారు.

అన్నమయ్య విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న దాతలు

గాలివీడులో దర్శనం కోసం వరుస కట్టిన భక్తులు

చిన్నమండెంలో కల్యాణాన్ని తిలకిస్తున్న మహిళలు

డైరీ ఆవిష్కరణ

వీరబల్లి, న్యూస్‌టుడే: 2026 సంవత్సర నూతన యూటీఎఫ్ క్యాలండర్‌ను, డైరీని ఎంఈవోలు వీరనాగయ్య, కృష్ణయ్య ఆవిష్కరించారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో వారు యూటీఎఫ్ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు జి.తిరుపతి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగార్జున, అమీన్‌లు పాల్గొన్నారు.

ఉచిత అన్నదానం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం బోయనపల్లి వద్ద ఏర్పాటు చేసిన శ్రీవారి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి సందర్భంగా దాదాపు ఏడు వేల మంది భక్తులకు ఉచిత అన్నదానం బోయనపల్లి గ్రామస్థులు ఏర్పాటు చేశారు. శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తితిదే అన్న ప్రసాదం ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్థులు దాతల సహకారంతో భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. భక్తులు స్వచ్ఛందంగా శ్రీవారి సేవకు రావడంతో తితిదే అధికారులకు శ్రమ లేకుండా పోయింది. గ్రామస్థుల సహకారానికి తితిదే డిప్యూటీ ఈవో ప్రశాంతి అభినందించారు.

CHANGE OF NAME
I, SHAIK MASOOD BASHA, MY MOTHER **SHAIK SHAHINTAJ BEGUM (OLD NAME), W/o SHAIK ALLABAKASH**, R/o 18/154, KOTHAPALLI, Rayachoty Town, Annamayya Dist. I changed my MOTHER name to **SHAIK SHAMSHAD BEGUM.** Henceforth MY MOTHER will be known as **SHAIK SHAMSHAD BEGUM, W/o SHAIK ALLABAKASH (NEW NAME)**.

విద్యా క్రాంతి జ్యోతి... సావిత్రి బాయి

డీఆర్వోకు చిత్ర పటం అందజేస్తున్న నాయకులు

రాయచోటి, న్యూస్‌టుడే: చదువుల తల్లి, క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పులే అని ఆమె బాటలో పయనించి ఆదర్శంగా నిలవాలని బహుజన ఉపాధ్యాయుల సంఘం ఉద్ఘాటించింది. మంగళవారం సావిత్రి బాయి పులే చిత్ర పటాలను బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీఆర్వో మధుసూదన్‌రావు ఆవిష్కరించారు. దేశంలో స్త్రీల ఔన్నత్యాన్ని, అభివృద్ధిని వారి సుందర భవిష్యత్తును కాంక్షించి ఎన్నో కష్టనష్టాలకు అవమానాలకు ఓర్చి సంప్రదాయ ఉక్కు సంకెళ్లను తన సంకల్పంతో బద్దలు కొట్టిన మహనీయురాలని వారు కొనియాడారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలకు మొదట విడతగా 100 చిత్ర పటాలను పంపిణీ చేశామని యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లం రామ చంద్ర తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయచోటి రవిశంకర్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ అబ్దుల్ రజాక్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌దాస్, రాజశేఖర్, సి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై అవగాహన

నందలూరు, న్యూస్‌టుడే: ఎరువుల లభ్యత, సమర్థ వినియోగంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని పాటూరు పంచాయతీలో పొలం బడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నందలూరు-2 రైతు సేవా కేంద్రాన్ని, అక్కడ నిల్వ ఉన్న ఎరువుల వివరాలు సేకరించారు. ప్రైవేటు ఎరువుల దుకాణాలను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మణి, జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ శ్రీరాములు, సాంకేతిక అధికారి ఝాన్సీ, మండల వ్యవసాయాధికారి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కెవిసి ఆర్కేడ్, 13-సి, ఆర్ సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 91541 66736; ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతంలో అవసరమగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న **కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును.** ఆసక్తిగల యజమానుల నుండి **టూ బిడ్ పద్ధతిలో** ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	రాయచోటి	అన్నమయ్య	2200 చ॥అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ **https://www.canarabank.com/tenders** లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. **దరఖాస్తు సమర్పణకు చివరి తేది 17.01.2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు.** ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

ప్రదేశం : తిరుపతి
తేది : 31.12.2025
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్, తిరుపతి సర్కిల్

ఇసుక రీచ్ రద్దు చేయాలని భాజపా వినతి

మాట్లాడుతున్న రామ జగదీష్ స్వామి

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోనిన యర్రమనేని పాలెం గ్రామ పరిధిలోని ఇసుక రీచ్‌ను వెంటనే రద్దు చేయాలని భాజపా రాజంపేట అసెంబ్లీ బాధ్యుడు టి.రామ జగదీష్ స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం సుండుపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు రమణగౌడ్ అధ్యక్షతన జరిగిన నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల ఇసుక రీచ్ కారణంగా ఏర్పడనున్న అనర్థాలపై సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌లకు వినతి పత్రాలు పంపామన్నారు. ఝరికోన జలాశయం దిగువన కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో బాహుదా నదిలో ఇసుక తవ్వకాలు చేపట్టడం వల్ల బాహుదా నదిపై తీవ్ర దుష్ప్రభావం చూపనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎగువన జలాశయ కట్ట ఉండటంతో నదిలోకి ఇసుక వచ్చే అవకాశం తగ్గిపోయిందని, మండలంలోని అడవిపల్లి నుంచి కావలిపల్లి వరకు బాహుదా నదికి ఇరువైపులా ఉన్న వందలాది మంది రైతులు సాగు, తాగునీటికి బాహుదా నదిపై ఆధారపడి అనాదిగా జీవిస్తున్నారని గుర్తు చేశారు. వ్యాపార దృక్పథంతో నిత్యం భారీ టిప్పర్లతో యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నా అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ఇసుక రీచ్ ఇచ్చే ముందు ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా, ఇసుక తరలింపునకు నిబంధనలు వెల్లడించకుండా ఏడాదికి పైగా యథేచ్ఛగా నిత్యం 50 టిప్పర్లకు పైగా ఇసుక తరలిపోతోందని పరిసర ప్రాంతాల ప్రజల మునుగడ, ప్రయోజనాల నిమిత్తం ఇసుక రీచ్‌ను రద్దు చేయాలని కోరారు.

రెవెన్యూ రీసర్వేపై ర్యాలీ

చిన్నమండెం దేవగుడిపల్లెలో ర్యాలీగా వెళ్తున్న తహసీల్దారు, రైతులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దేవగుడిపల్లెలో జనవరి 2 నుంచి మొదలయ్యే రీసర్వేపై తహసీల్దారు నరసింహులుతో కలిసి రైతులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దారు నరసింహులు మాట్లాడుతూ... రీసర్వేపై ఉన్న అపోహలు వీడాలని, రీసర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. సమస్యలుంటే రైతులు పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో రీసర్వే ఉప తహసీల్దారు సురేష్, మండల సర్వేయరు శ్యామల, వీఆర్వో చరణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట గ్రామీణ: రాష్ట్ర ప్రభుత్వం రైతులు భూ సమస్యలు పరిష్కరించడం కోసం అమలు చేస్తున్న రీ సర్వే కార్యక్రమంపై ప్రజలు అవగాహన కార్యక్రమం ఊటుకూరులో నిర్వహించారు. మండల సర్వేయర్, రెవెన్యూ అధికారులు రీసర్వే వల్ల రైతులకు జరిగే ప్రయోజనాలను వివరించారు. భూముల సరిహద్దులను ఏర్పాటు చేయడం, వాటికి సంబంధించిన మ్యాప్‌లను ఇవ్వడంతో పాటు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు చెప్పారు. అనంతరం గ్రామంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్వేయర్ వెంకటసుబ్బయ్య, వీఆర్వో శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అఖండ హరినామ సంకీర్తనకు కోడూరు బృందం

తిరుమల చేరుకున్న భక్త భజన బృందం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనకు తమకు ఆహ్వానం అందిందని కోడూరు భక్త భజన బృందం అధ్యక్షుడు అదనుకోట నరసింహులు తెలిపారు. తిరుమల, తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆహ్వానం మేరకు మంగళవారం శ్రీవారి సన్నిధికి చేరుకున్నట్లు చెప్పారు. రెండు రోజులపాటు హరినామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రమణ, గంగరాజు, రాము, లక్ష్మీదేవి, రమాదేవి, మునికాంతమ్మ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

కేవలానంద స్వామి ఆరాధనోత్సవాలు

రామాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంమైన రామాపురంలో వెలసిన శ్రీకేవలానంద స్వామి ఆరాధన ఉత్సవాలు మంగళవారం నుంచి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటూ జరిగే ఈ ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. ఈ ఆరాధోత్సవాలు బుధవారం సాధు జెండా ప్రదర్శన ఉంటుంది. గురువారం తితిదే బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తన ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి శంకర్‌రెడ్డి, యాగంటి పాపయ్య, నారాయణ, భద్రప్ప, దామోదరనాయుడు, రంగారెడ్డి, రవిశంకర్‌రెడ్డి సహకరించారని ఆలయ కమిటీ సభ్యుడు లక్ష్మీ నరసింహరాజు కృతజ్ఞతలు తెలిపారు.

నిధుల మంజూరుకు వినతి

సుండుపల్లి: మండలంలోని మడితాడు గ్రామం చింతమానువడ్డెపల్లి, సుంకర వడ్డెపల్లెల నుంచి గుల్లి కుక్క బావి వరకు రహదారి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అలాగే మద్దెల వంకపై వంతెన మంజూరు చేయాలని జనసేన కేంద్ర కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేసినట్లు జనసేన నాయకుడు రామ శ్రీనివాసులు తెలిపారు. పెద్దినేని కాలువ గ్రామం భట్రాజుగారిపల్లెకు అసంపూర్తిగా ఉన్న రహదారిని మంజూరు చేయాలని విన్నవించినట్లు తెలిపారు.

మదనపల్లె వద్దు.. రాయచోటి ముద్దు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మదనపల్లెను జిల్లా కేంద్రం చేయవద్దని రాయచోటిలోనే కొనసాగించాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మూడురోడ్ల కూడలి వరకు అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లె ముద్దు.. రాయచోటి ముద్దు నినాదాలుతో పురవీధుల్లో ర్యాలీ చేశారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

రాజంపేట గ్రామీణ: రాజంపేట మండలం బోయనపల్లి గ్రామంలోని ఓ వైన్స్ సమీపంలో రాజంపేట పట్టణానికి చెందిన వెంకటేష్ (38) అనే వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు మంగళవారం చెప్పారు. మరణానికి గల కారణాలు తెలియరాలేదని, పూర్తిస్థాయి విచారణ చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

నడి రోడ్డే పానుపు.. ఏదీ మేలుకొలుపు!

పట్టణంలోని మదనపల్లె రోడ్డు మార్గంలో ప్రధాన రహదారిపై సేద తీరుతున్న పశువులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలో పశువుల యజమానుల నిర్లక్ష్యం వాహనదారుల పాలిట శాపంగా మారింది. పశువుల సంరక్షణ పట్టించుకోకుండా వదిలేయడంతో ప్రధాన రహదారులు, చెత్త కుప్పలను శాశ్వత ఆవాసాలుగా మార్చుకుని రాత్రీ, పగలు తేడా లేకుండా నిత్యం రోడ్లపై తిష్ఠ వేసి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ... ప్రమాదాలకు గురవుతూ... ఆసుపత్రుల పాలవుతున్నారు. మూగ జీవాలే కాకుండా వాహన చోదకులు మృత్యువాత పడుతున్నారు.

ఎక్కడెక్కడంటే.. : రాయచోటి పట్టణంలో పశువులు ప్రధాన రహదారులపై సంచరిస్తూ... ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఎప్పుడు రద్దీగా ఉండే గాంధీ బజారు, బస్టాండు ప్రాంతం, రాయచోటి- రాజంపేట ప్రధాన రహదారి, కడప-బెంగళూరు, చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి, రాయచోటి-గాలివీడు మార్గం, మదనపల్లె రోడ్డు, కొత్తపేట ప్రాంతాల్లో పశువులు ఎక్కువగా తిరుగుతూ.. దుకాణదారులు రోడ్డు పక్కన పారబోసిన చెత్త చెదారంలోని ఆహార వ్యర్థాలను తింటూ.. రోడ్లపైనే సేద తీరుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పశువులు కూడా ప్రమాదానికి గురై గాయపడటం, మృతి చెందడం జరుగుతోంది. నెలలో కనీసం ఒకటి రెండూ ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అధికారులు స్పందించి రోడ్లపై తిరుగుతున్న పశువుల తరలింపునకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కనీస చర్యలు శూన్యం : పట్టణంలో రహదారులపై ఎక్కడ చూసినా పశువులు సంచరిస్తూ... ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్పించడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ విషయమై పట్టణ ప్రజలు పురపాలక అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయపడుతున్నా... పశువులు మృతి చెందుతున్నా ఇవేమీ పట్టనట్లు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత ఐదేళ్లలో ఒక్క పశువును కూడా గోశాలకు తరలించలేదు. పట్టణంలో రోడ్లపై వందల సంఖ్యలో పశువులు సంచరిస్తున్నాయి. చెత్త కుండీలు ఎక్కడుంటే అక్కడ పశువులు గుంపులుగా చేరి చెత్త కుండీల్లోని వ్యర్థాలను తింటున్నాయి. ఒక్కోసారి అవి పోట్లాటకు దిగి అటుగా వెళ్తున్న వారిపై దాడి చేస్తున్నాయి. పురపాలక అధికారులు స్పందించి పశు యజమానులకు నోటీసులు అందజేసి స్పందించకపోతే పశువులను గోశాలలకు తరలించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆ దిశగా పురపాలక అధికారులు కనీస చర్యలు కూడ తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నోటీసులు జారీ చేశాం

రోడ్లపై తిరుగుతున్న పశువుల యజమానులు గుర్తించి వారికి ఇప్పటికే నోటీసులు ఇచ్చాం. పశువులు రోడ్లపై వదలకూడదని హెచ్చరికలు జారీ చేశాం. పశు యజమానులు స్పందించకపోతే రోడ్లపై తిరుగుతున్న వాటిని పట్టుకుని గోశాలలకు తరలిస్తాం.
- రవి, పురపాలక కమిషనర్, రాయచోటి

(c) eenadu

ఈనాడు బాపట్ల

బుధవారం డిసెంబరు 31, 2025

సీనియర్స్ విభాగంలో కేఎల్‌యూ జట్టు

జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల జట్టు

బరిలో దిగి.. విజేతలై నిలిచి

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే : మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల, సీనియర్స్ విభాగంలో కె.ఎల్ విశ్వవిద్యాలయం, మహిళల విభాగంలో వీవీఐటీ విశ్వవిద్యాలయం జట్లు విజేతలుగా నిలిచాయి. రన్నరప్‌గా మహిళల విభాగంలో ఏఎం రెడ్డి కళాశాల, సీనియర్స్ విభాగంలో జేసీ లా కళాశాల, జూనియర్స్ విభాగంలో ఎన్ఆర్ఐటీ జట్లు నిలిచాయి. విజేతలకు జిల్లా ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ బహుమతులు అందజేశారు.

వీవీఐటీ మహిళా జట్టుకు ట్రోఫీ ప్రదానం చేస్తున్న ఏఎస్పీ రవికుమార్, చిత్రంలో ఈనాడు యూనిట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, ధనిక్ భారత్ విద్యా సంస్థల ప్రతినిధి సాంబశివరావు, చలపతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

ధాన్యం కొనుగోలులో సమస్యలపై ఫోన్‌ఇన్ నేడు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో ఆర్ఎస్‌కేల వద్ద ధాన్యం కొనుగోలులో సమస్యలు..తేమ శాతంలో ఇబ్బందులు..నగదు చెల్లింపుల్లో జాప్యం ఉన్నా రైతులు ఫిర్యాదు చేయవచ్చు. మిల్లర్లు ఎవరైనా మోసానికి పాల్పడుతున్నా ఫోన్ కాల్‌లో నేరుగా చెప్పవచ్చు. రైతులు సమస్యలు జాయింట్ కలెక్టర్‌కు వివరించేలా 'ఈనాడు ఫోన్ ఇన్' నిర్వహిస్తోంది. కార్యక్రమంలో జేసీ భావన అందుబాటులో ఉంటారు. మీరు చేయాల్సిందల్లా ఫోన్ చేయడమే.

ఈనాడు మీతోడు

99634 79161 | 31.12.25 బుధవారం

ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటలు

ఆరుతో ఏర్పడి.. అయిదుతో ముడిపడి

న్యూస్‌టుడే, బాపట్ల

జిల్లా ఇక నుంచి ఐదు నియోజకవర్గాలతోనే కొనసాగనుంది. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం మంగళవారం జీవో జారీ చేసింది. బుధవారం నుంచే ఇది అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. అద్దంకిని విడగొడుతూ మిగిలిన ఐదు నియోజకవర్గాలతో జిల్లా కొత్త సరిహద్దులను నిర్ణయిస్తూ మ్యాప్‌ను అధికారులు రూపొందించారు. ఇప్పటి వరకు జిల్లా నుంచి అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ మంత్రులుగా ఉన్నారు. తాజా మార్పులతో గొట్టిపాటి ప్రకాశం జిల్లా నుంచి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించనున్నారు.

⊷ బాపట్ల కేంద్రంగా కొత్త జిల్లా 2022 ఏప్రిల్ 4న ఆవిర్భవించింది. బాపట్ల, చీరాల కేంద్రంగా నూతనంగా రెండు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేశారు. తర్వాత రేపల్లె కేంద్రంగా మరో రెవెన్యూ డివిజన్ ప్రారంభించారు. అద్దంకిలో మెట్ట భూములు ఎక్కువగా ఉండటంతో పారిశ్రామిక అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో సౌర విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.



మొత్తం నియోజకవర్గాలు: అయిదు (బాపట్ల, రేపల్లె, వేమూరు, చీరాల, పర్చూరు)

⊷ ప్రకాశం నుంచి విడదీసి అద్దంకిని బాపట్లలో కలపటంపై తొలినుంచి ఆ ప్రాంత ప్రజలు సంతృప్తిగా లేరు. అద్దంకి నుంచి జిల్లా కేంద్రానికి నేరుగా చేరుకోవటానికి రహదారి, రవాణా అనుసంధానం లేకపోవటం వారికి ఇబ్బందికరంగా మారింది. కలెక్టరేట్, ఎస్పీ, జిల్లా అధికారుల కార్యాలయాలకు రావటానికి రెండు, మూడు బస్సులు మారి మూడున్నర నుంచి నాలుగు గంటల సమయం పడుతోంది. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవటంతో పాటు పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశంలో కలుపుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

రెవెన్యూ డివిజన్ల సంఖ్యలో మార్పు లేకపోయినా మండలాలు మాత్రం తగ్గిపోయాయి. ఇప్పటి వరకు పది మండలాలతో ఉన్న చీరాల రెవెన్యూ డివిజన్ నుంచి అద్దంకిలోని ఐదు మండలాలు వెళ్లిపోయాయి. మిగిలిన ఐదు మండలాలతో ఈ డివిజన్ కొనసాగనుంది. బాపట్ల రెవెన్యూ డివిజన్‌లో ఆరు మండలాలు ఉండనున్నాయి. రేపల్లె డివిజన్‌లో తొమ్మిది మండలాలు యథావిధిగా ఉన్నాయి.

ఎరువుల్లో ధరల మోత

ఆర్ఎస్‌కేలు, సొసైటీల్లో తక్కువగా లభ్యం

న్యూస్‌టుడే, బాపట్ల

రబీలో పంటల సాగుకు ఎరువుల డిమాండ్ ఉండటంతో కొందరు ప్రైవేటు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తూ అన్నదాతలను దోపిడీ చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సొసైటీల్లో సరిపడా అందుబాటులో లేవు. ప్రైవేటు ఎరువుల దుకాణాలపై రైతులు ఆధారపడుతున్నారు. తనిఖీల పేరుతో వ్యవసాయాధికారులు హడావిడి చేయడం తప్ప అధిక ధరలను నియంత్రించలేకపోతున్నారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు మౌనం దాల్చడంతో వ్యాపారుల ఇష్టారాజ్యమైంది.

❖ జిల్లాలో రబీలో లక్షన్నర ఎకరాలకు పైగా మినుములు, పెసర, మొక్కజొన్న సాగు చేస్తున్నారు. 25 వేల ఎకరాల్లో దాళ్వా వరి, 32 వేల ఎకరాల్లో శనగ పండిస్తున్నారు. మరో పది వేల ఎకరాల్లో వేరుశనగ, ఎనిమిది వేల ఎకరాల్లో ఉద్యానపంటలు సాగవుతున్నాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి మొంథా తుపానుకు దెబ్బతింది. కారంచేడు, చీరాల, చినగంజాం, వేటపాలెం, చెరుకుపల్లి, కర్లపాలెం, నగరం, మండలాల్లో రబీలో వరి నాట్లు వేస్తున్నారు. ఆరుతడి పంటలకే సాగునీరు ఇవ్వనున్నామని జలవనరుల శాఖ అధికారులు ప్రకటించినా రైతులు మాత్రం దాళ్వా వరి వైపే మొగ్గు చూపుతున్నారు. ఏప్రిల్ వరకు నీరు వచ్చే అవకాశం లేదు. మొక్కజొన్న సైతం పెరుగుతోంది. దీంతో యూరియా, డీఏపీకి డిమాండ్ పెరిగింది. ఎరువుల అవసరాలను వ్యవసాయ శాఖ అధికారులు సరిగా అంచనా వేయలేకపోతున్నారు.

❖ సొసైటీలకు వారానికొకసారి ఎరువులు వచ్చినా వెంటనే అయిపోతున్నాయి. జిల్లాలో ఆర్ఎస్‌కేలు, పీఏసీఎస్‌లు, జీసీఎంఎస్‌లు ధాన్యం సేకరణలో నిమగ్నమై ఉండటంతో ఎరువుల వ్యాపారం చేయటం లేదు. దీనిని అవకాశం తీసుకుని ప్రైవేటు వ్యాపారులు యూరియా బస్తాను రూ.400కు విక్రయిస్తున్నారు. ఎంఆర్‌పీ ధర రూ.266.50 మాత్రమే. వ్యాపారులు బస్తాకు అదనంగా రూ.132 వసూలు చేస్తున్నారు. యూరియాతో పాటు గుళికలు, ఇతర మందులను రైతులకు అంటగడుతున్నారు. లేకుంటే యూరియా ఇచ్చేది లేదని వ్యాపారులు తెగేసి చెబుతున్నారు. డీఏపీ బస్తా ధర సైతం రూ.80 నుంచి 100 పెంచి విక్రయిస్తున్నారు.

❖ ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నా నియంత్రించటంలో వ్యవసాయ శాఖ విఫలమవుతోందని విమర్శలు వస్తున్నాయి. గత వారం ఎరువుల దుకాణాల్లో ఏడీఏలు, ఏవోలు తూతూమంత్రంగా తనిఖీలు చేశారు. రైతులు సైతం ఫిర్యాదు చేయటానికి ముందుకు రావటం లేదు. అధికారులకు ఫిర్యాదు చేస్తే విషయం బయటకు తెలిసి వ్యాపారులు తమకు ఎరువులు ఇవ్వరన్న భయం వారిలో నెలకొంది. సమస్యపై ఇన్‌ఛార్జి డీఏవో అన్నపూర్ణ మాట్లాడుతూ వ్యాపారులు ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు విక్రయించాలని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తుంటే రైతులు ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కోవెలలో కొలువై.. భక్తుల మదిలో నెలవై..

వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బాపట్లలోని భావనారాయణ స్వామి ఆలయంలో వేకువ నుంచే స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భక్తులు ఉత్తర ద్వారం నుంచి దర్శించుకున్నారు. మూలవిరాట్‌కు పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. - న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్ల వెస్ట్

తీరంలో కొత్త సందడికి సన్నద్ధం

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం అంటే అందరిలో ఉత్సాహం నెలకొంటుంది. దీన్ని సముద్ర తీరంలో జరుపుకోవడం అంటే ఎవరైనా సరే ఎగిరి గంతేస్తారు. బుధవారం రాత్రి నుంచి ఈ వేడుకలను నిర్వహించేందుకు వాడరేవు నుంచి పొట్టిసుబ్బయ్యపాలెం వరకు ఉన్న రిసార్ట్స్ యజమానులు సందర్శకులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేసే పనిలో ఉన్నారు. ప్రధానంగా రామాపురంలో పెద్ద ఎత్తున వేదిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఇతర ప్రాంతాలకు చెందిన అనేక మంది గదులను బుక్ చేసుకున్నారు. కొంతమంది ఇప్పటికే తీరానికి చేరుకున్నారు. కొందరు ఇక్కడికి వచ్చే సందర్శకుల కోసం వివిధ రకాల ప్యాకేజీలు అమలు చేస్తున్నారు. వీటిల్లో ఒక వ్యక్తికి అయితే ఒక విధంగా, కుటుంబ సభ్యులు ఉంటే మరో విధంగా ధరలు నిర్ణయించారు. ఇలా వచ్చేవారందరికి వెల్‌కం డ్రింక్ ఆ తరువాత క్యాంపు ఫైర్స్, డీజే సౌండ్స్, మిరుమిట్లు గొలిపే విద్యుత్తు దీపాలతో తీరం వెంట ఆకర్షణీయంగా నిర్వహించేలా సిద్ధం చేస్తున్నారు. అర్ధరాత్రి 12 గంటల తరువాత నూతన సంవత్సరానికి స్వాగతం పలికి, కేక్ కోసే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ఎన్ని గదులు ఉంటే అన్నింటికి ఒక్కో కేకును పంపిణీ చేయనున్నారు. ఇలా కొత్త సంవత్సరాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు

అనుమతి తప్పనిసరి

నూతన సంవత్సర వేడుకలకు అనుమతి తీసుకోవాలని పోలీసు శాఖ ఇప్పటికే ప్రకటించింది. ఇక మద్యం ఉండాలంటే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అనుమతి ఉండాలి. అదే సమయంలో ఇతర రాష్ట్రాల మద్యం వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆ శాఖ హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. ఇప్పటికి కొంతమంది అనుమతి తీసుకున్నట్లు సమాచారం. దీన్ని ఎంతమంది రిసార్ట్స్ నిర్వాహకులు పాటిస్తారో వేచి చూడాల్సిందే.

జీజీహెచ్‌లో వాహన పార్కింగ్ గుత్తేదారుకు నోటీసులు

ఈనాడు, అమరావతి: గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో పార్కింగ్ ఫీజు వసూళ్లమాటున గుత్తసంస్థ సిబ్బంది రోగులను ఇబ్బంది పెట్టడం, అవమానకరంగా మాట్లాడటంపై మంగళవారం 'ఈనాడు'లో 'పీడించి.. బెదిరించి..' శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించిన కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణను వివరణ కోరారు. ఆయన సంబంధిత గుత్తేదారును పిలిపించి మాట్లాడారు. రోగులను ఇబ్బంది పెట్టడంపై ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేశారు. బాధ్యులైన సిబ్బందిని తొలగించామని గుత్తేదారు చెప్పినట్లు సమాచారం.

ఈనాడు కథనానికి స్పందన

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు: ఎస్పీ

నగరం, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. వార్షిక తనిఖీలో భాగంగా నగరం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. సిబ్బంది గౌరవవందనం చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, సీజ్ చేసిన వాహనాలు, రికార్డులు, ఉమెన్ హెల్ప్ డెస్క్‌లను పరిశీలించారు. జిల్లా పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు ఐదు శక్తి బృందాలు ఏర్పాటు చేశామన్నారు. నేరస్థుల కదలికలు ఎప్పటికప్పుడూ తెలుసుకునేలా వారికి జియోటాగ్ చేసి నిఘా ఏర్పాటు చేశామన్నారు. నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో నడుచుకునేలా కౌన్సెలింగ్‌లు ఇస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు 9 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలిస్తున్నామన్నారు. ఆయన వెంట డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, సీఐ సురేష్‌బాబు, నగరం, నిజాంపట్నం, చోడాయిపాలెం, అడవులదీవి, చెరుకుపల్లి స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ ఉమామహేశ్వర్

నత్తనడకన బీపీఎస్

40 ఏళ్ల వరకు అవకాశం

జాండ్రపేట, ఎంజీసీ కాలనీ, చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణాల్లో నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం 120 రోజులపాటు అవకాశం ఇచ్చింది. ఇప్పటికే జీవో జారీ చేసి 40 రోజులు అవుతోంది. అయినా ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు. దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో ఈ పథకం నత్తనడకన సాగుతోందనే అభిప్రాయం సర్వత్రా నెలకొంది. దాదాపు ఆరేళ్ల అనంతరం బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్)ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. 2019లో అప్పటి ప్రభుత్వం ఈ పథకం కింద ముందుగా రూ.10 వేలు చెల్లించి, దరఖాస్తు చేసుకుని ఆ తరువాత పత్రాలు సమర్పించాలని సూచించింది. అన్ని రకాల పత్రాలతోనే దరఖాస్తు చేసుకోవాలని ప్రస్తుతం సూచించడంతో ఆలస్యమవుతోందని అధికారులు పేర్కొంటున్నారు.

అధికారులు గుర్తించిన భవనాలు 1399

వచ్చిన దరఖాస్తులు 125

ఈ పథకం కింద 1985 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31 లోపు ఇంటిప్లాన్, నిబంధనలు పాటించని నిర్మాణాలు అంటే దాదాపు 40 ఏళ్ల క్రితం భవనాలైనా క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం ఏర్పడింది. ఇటువంటి అవకాశం మళ్లీ రాదని అధికారులు చెబుతున్నారు. జిల్లాలోని చీరాల, అద్దంకి, బాపట్ల, రేపల్లె పట్టణాల్లో ఇటువంటివి సుమారు 1399 వరకు ఉన్నట్లు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గుర్తించారు. వీటి ద్వారా దాదాపు రూ.14.5 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు వినియోగించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 11వ తేదీ లోపు అర్జీ చేసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు ఆక్రమించి కట్టిన కట్టడాలకు మాత్రం ఇది వర్తించదని జీవోలో పేర్కొన్నారు.

పట్టణాల వారీగా...

పట్టణం	గుర్తించినవి	అపరాధ రుసుం అంచనా (రూ.కోట్లలో)	ఇప్పటి వరకు వచ్చిన అర్జీలు
చీరాల	270	4	26
అద్దంకి	220	3	25
రేపల్లె	450	3	45
బాపట్ల	459	4.50	29

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

ఉడ్‌నగర్(చీరాల అర్బన్), బాపట్ల, న్యూస్‌టుడే: అత్యాధునిక వైద్యం జిల్లా ప్రజలకు త్వరలో అందుబాటులోకి రానుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ అన్నారు. చీరాల ఏరియా వైద్యశాలలో రూ.2.5 కోట్లతో ఇండియన్ హెల్త్ ప్రమాణాలతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ల్యాబ్, రూ.23.5 కోట్లతో పనులు జరుగుతున్న క్రిటికల్ కేర్ యూనిట్లను ఆయన కలెక్టరు వినోద్ కుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. అంతకుముందు వైద్యశాల ప్రాంగణమంతా కలియతిరిగారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, సూపరింటెండెంట్ పేట శ్రీకాంత్, వైద్యులు పాల్గొన్నారు. బాపట్ల మండల పరిధిలోని వెదుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి వీరపాండ్యన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపీ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ యాప్ పని తీరు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్యం, రక్త నమూనాల సేకరణ, ల్యాబ్‌లో రక్త పరీక్షల నిర్వహణ పరిశీలించారు. రోగులకు ఏఎన్‌ఎంలు అందిస్తున్న సేవలు, ఔషధాల పంపిణీ, వైద్య పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రోగులకు అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం పీహెచ్‌సీలో 214 రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాట్లాడుతూ ప్రజల నుంచి మంచి స్పందన లభించేలా వైద్యులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, ఆర్డీవో గ్లోరియా, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిటికల్ కేర్ యూనిట్ పనులు పరిశీలిస్తున్న కమిషనరు వీరపాండ్యన్, కలెక్టర్ వినోద్ కుమార్

పత్తి కంటే.. గింజకే ధర

కొరత పేరుతో పెరిగిన డిమాండ్

ఈనాడు – అమరావతి

పత్తికి బహిరంగ మార్కెట్లో ఆశించిన ధర దక్కకపోయినా గింజలకు మాత్రం గరిష్ఠస్థాయిలో పలుకుతోంది. ప్రస్తుతం క్వింటాలు రూ.3,300-రూ.3,400 మధ్య అమ్ముడవుతున్నాయి. సాధారణంగా పత్తి చేతికొచ్చినప్పుడు గింజల లభ్యత పెరిగి ధర తగ్గుతుంది. డిసెంబరులో క్వింటాలుకు రూ.2 వేలకు ఉండేది. ఈసారి అంచనాలు మించి రూ.3వేలు దాటేసింది. ఇదింకా పెరిగే అవకాశం ఉందని మార్కెట్‌వర్గాల అంచనా. భవిష్యత్తులో కొరత ఏర్పడుతుందన్న భావనతో ధరలు పెరుగుతున్నాయని విశ్లేషిస్తున్నారు.

❖ దేశవ్యాప్తంగా పత్తి సాగు తగ్గిపోవడం, దిగుబడులు పడిపోతుండడంతో పత్తి గింజలకు కొరత ఏర్పడొచ్చని అంచనా. మొత్తం పత్తి పంటలో గింజల ఉత్పత్తి మూడో వంతు వరకు ఉంటుంది.

❖ రెండు తెలుగు రాష్ట్రాల్లో జనవరి తరువాత కూడా పంట కొనసాగితే కొంత మేర గింజలు వచ్చేవి. ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ❖ ప్రైవేటు వ్యాపారుల వద్ద పత్తి, గింజల లభ్యత తగ్గిపోయింది.

❖ సీసీఐ దగ్గర మాత్రమే గింజలు ఉన్నాయి. ఇది ఆన్‌లైన్‌లో వేలం విధానంలో విక్రయిస్తోంది.

❖ నాణ్యమైన గింజలను మహారాష్ట్ర, గుజరాత్ వ్యాపారులు ఎక్కువగా సేకరిస్తున్నారు.

❖ తెలంగాణ నుంచి మనరాష్ట్రంలోని ఆయిల్ మిల్లులకు ఏటా మాదిరిగా పత్తి గింజలు రావడం లేదని యజమానులు చెబుతున్నారు.

సాగు, దిగుబడులు తగ్గడమే కారణం...

❖ ఏటాకంటే ఈసారి లభ్యత 20 నుంచి 30 శాతం తగ్గొచ్చన్న అంచనాల నేపథ్యంలో పోటీ పెరిగింది.

❖ ఎప్పుడూ లేనివిధంగా ఈసారి గింజలను శీతల గోదాముల్లో నిల్వ చేస్తున్నారు.

మిల్లులకు ముడిసరకు..

రాష్ట్రంలో పత్తి నూనె మిల్లులకు ప్రధాన ముడిసరకు గింజలు. నవంబరు నుంచి ఏప్రిల్ వరకే లభ్యమవుతాయి. మిగిలిన పంటల మాదిరిగా శీతల గోదాముల్లో నిల్వ చేసి తరువాత వాడుకునేందుకు వీలు లేదు. అందువల్లనే నవంబరు-ఏప్రిల్ వరకే గింజల సీజన్‌గా పరిగణిస్తారు. ఈసారి వాతావరణ పరిస్థితుల వల్ల దిగుబడులు క్షీణించాయి. ధరల సమస్య వల్ల ఎక్కువమంది రైతులు పత్తిని డిసెంబరులోనే తొలగించి మొక్కజొన్న, శనగ తదితర పంటలు సాగు చేశారు. ఇది పత్తి నూనె మిల్లులకు సంకటంగా మారింది.

బయోమెట్రిక్‌తో జీవన ప్రమాణ్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తాము జీవించి ఉన్నట్లు జీవన ప్రమాణ్ పత్రాన్ని ఖజానా శాఖ కార్యాలయాల్లో అందిస్తేనే పింఛనుతో పాటు అన్నిరకాల ప్రోత్సాహకాలు అందుతాయి. జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి నెలాఖరులోపు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. అవగాహనతో సులువుగా.. జీవన ప్రమాణ్ ధ్రువపత్రాన్ని సమర్పించవచ్చు.

అదెలాగంటే.. ❖ జీవన ప్రమాణ్ యాప్ ద్వారా ప్రభుత్వ పెన్షనర్లు బయోమెట్రిక్ వేలిముద్ర లేదా ఐరిస్ విధానంలో ధ్రువీకరించుకోవచ్చు. లేదంటే ఆధార్ కార్డు, చరవాణితో సమీప ఖజానా, తపాలా, మీసేవా కేంద్రాలకు వెళ్లి పత్రాల్ని ఆన్‌లైన్లో సమర్పించవచ్చు. మంచంపై కదల్లేనిస్థితిలో ఉండి జీవన్ ప్రమాణ్ సేవలకు దరఖాస్తు చేసుకుంటే తపాలా ఉద్యోగులే ఇంటికొచ్చి బయోమెట్రిక్ తీసుకుంటారు. ❖ జిల్లాలోని సత్తెనపల్లి, చిలకలూరిపేట, గురజాల, నరసరావుపేట, పెదకూరపాడు, పిడుగురాళ్ల, రాజుపాలెం, వినుకొండ, మాచర్లలో ఉప ఖజానా కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో 11 వేలకు పైబడి రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు ఉన్నారు. సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల, చిలకలూరిపేటలోని కార్యాలయాల పరిధిలో వెయ్యి నుంచి 1,500 మంది వరకు నమోదయ్యారు. వీరికి సేవలందించేందుకు స్థానిక పెన్షనర్స్ కార్యాలయాల్లో జీవన ప్రమాణ్ ఆన్‌లైన్, ఐరిస్ ద్వారా ధ్రువీకరణకు ఏర్పాట్లు చేశారు.

❖ నిర్ణీత గడువులోపు ఖజానా కార్యాలయాల్లో జీవన ప్రమాణ పత్రాలు సమర్పించకుంటే పింఛను నిలిచిపోయే ప్రమాదం ఉంటుందని అవగాహన కల్పిస్తున్నట్లు సత్తెనపల్లి తాలుకా పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు లక్ష్మీనారాయణ, ప్రసాద్ తెలిపారు.

8న జడ్పీ స్థాయీ సంఘాలు, సర్వసభ్య సమావేశం

గుంటూరు: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు 1, 7వ స్థాయీ సంఘాల సమావేశాలతోపాటు సర్వసభ్య సమావేశాన్ని గుంటూరులోని జడ్పీ కార్యాలయంలో 2026 జనవరి 8న నిర్వహించనున్నట్లు జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన ఉదయం 9.30 గంటలకు ఒకటో స్థాయీ సంఘం, 10.30 గంటలకు 7వ స్థాయీ సంఘ సమావేశం జరుగుతాయన్నారు. అనంతరం 11.30 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో సాధారణ సర్వసభ్య సమావేశం క్రిస్టినా నిర్వహిస్తారన్నారు. అజెండాలో 2025-26 వార్షిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 వార్షిక సంవత్సరం అంచనా బడ్జెటును సభ్యులు చర్చించిన తర్వాత ఆమోదించాల్సి ఉందని వివరించారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన కలెక్టర్లు, అధికారులతో పాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

నిలిచిన మైనింగ్ సర్వర్

మార్టూరు, న్యూస్‌టుడే: జిల్లాలో నిత్యం వందలాది వాహనాల ఎగుమతులతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గ్రానైట్ పరిశ్రమ యజమానులు మైనింగ్ సర్వర్ పనిచేయక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. నాలుగు రోజులుగా మైనింగ్ బిల్లులు ఆన్‌లైన్ ద్వారా నిబంధనల మేరకు అందకపోవడంతో వ్యాపార కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయి. ఇప్పటి వరకు అమ్మకాలు, కొనుగోలు సజావుగా సాగిన తరుణంలో ఒక్కసారిగా బిల్లులు లేకుండా లారీ రోడ్డు ఎక్కించాలంటే బెంబేలెత్తుతున్నారు. తనిఖీల్లో పట్టుబడిన వాహనానికి పెద్ద ఎత్తున అపరాధ రుసుం విధించడం పరిపాటి. ఈ పరిస్థితుల్లో బిల్లు లేకుండా బండి బయటకు కదలాలంటే యజమానుల్లో వెన్నులో వణుకు పుడుతోంది. ఒకవేళ అక్రమంగా గ్రానైట్ పలకలు తరలిస్తూ అధికారులకు పట్టుబడితే యజమాని రూ.2-6 లక్షల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్ర ఖజానాకు భారీ ఎత్తున విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే మైనింగ్ సర్వర్ కొద్దిరోజులుగా స్తంభించడం, బిల్లులు లేకపోవడంతో క్వారీల నుంచి ముడిరాయి తరలించుకోలేక అక్కడే పారిశ్రామికవేత్తలు వదిలేశారు. బిల్లులు వస్తే వేగవంతంగా పరిశ్రమకు తరలించుకుందామని సర్వర్ కోసం ఎదురుచూస్తున్నారు. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ, సంతమాగులూరు ప్రాంతాల్లో 800లకు పైగా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు ఉన్నాయి. 15 వేల మంది ఇతర రాష్ట్రాల కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్నారు. 80 శాతం పరిశ్రమలు శ్లాబు పద్ధతిలో వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పరిశ్రమలోని ఉత్పత్తి అయిన గ్రానైట్ శ్లాబులను కొనుగోలు చేసేందుకు ట్రేడర్లు ముందుకు రావడం లేదు. యజమానులు కొందరు పరిశ్రమల్లో నిల్వలు పేరుకుపోవడంతో ఒక షిఫ్టు మాత్రమే యంత్రాలను నడుపుతున్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
పల్నాడు జిల్లా శాఖ
నరసరావుపేట - 522 601

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వారు ఆర్.ఈ.సీ. ఫౌండేషన్ సహకారంతో పల్నాడు జిల్లాలో మూడు సంవత్సరాల కాలానికి అమలు చేయనున్న "మీ ఇంటికి - మీ డాక్టర్" ప్రాజెక్ట్ కోసం ఈ కింది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1. డాక్టర్ - అర్హత: ఎం.బి.బి.ఎస్/ఎం.డి., నెలవారి వేతనం రూ. 80,000/-
2. నర్స్ - అర్హత: జి.ఎన్.ఎమ్./బీఎస్సీ, నెలవారి వేతం రూ. 25,000/-
3. ఫార్మసిస్ట్ - అర్హత: బి.ఫార్మా/డిప్లమో ఇన్ ఫార్మసీ, నెలవారి వేతనం రూ. 18,000/-
4. డ్రైవర్ - అర్హత: హెవీ వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, కనీసం ఐదు సంవత్సరాల అనుభవం అవసరం. నెలవారి వేతనం రూ. 18,000/-

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయో-డేటాతో కూడిన దరఖాస్తులను
palnaduredcrosssociety@gmail.com
redcrossap@gmail.com
అనే ఈమెయిల్ ఐడీలకు 15 జనవరి 2026 లోపు పంపవలసిందిగా కోరడమైనది.

జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఐ.ఆర్.సి.ఎస్., పల్నాడు జిల్లా

INDIAN RED CROSS SOCIETY
PALNADU DISTRICT BRANCH
NARASARAOPET - 522 601

Applications are invited for the posts of
1) Doctor with the qualification of MBBS/ MD, with a Monthly remuneration Rs. 80,000/-
2) Nurse with Qualification of GNM/ B.Sc., with a monthly remuneration Rs. 25,000/-
3) Pharmacist with qualification of B.Pharma/ Diploma in Pharmacy, with a monthly remuneration of Rs. 18,000
4) Driver with licence for driving heavy vehicles with five years experience with a monthly remuneration of Rs.18,000/- for the "MEE INTIKI - MEE DOCTOR" project to be implemented in Palnadu District, by the IRCS A.P. State Branch with the Support of the REC Foundation for a period of three years.

Application with Bio - Data may be sent in the email ids of
palnaduredcrosssociety@gmail.com
redcrossap@gmail.com
by January 15th, 2026

District Collector & President, IRCS, Palnadu District

(c) eenadu

తీర ప్రాంతం పర్యాటక ప్రగతికి గొప్ప అవకాశం: గవర్నర్

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు పూల మొక్క అందజేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో తీర ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు గొప్ప అవకాశాలు ఉన్నాయని గవర్నర్ ఎస్‌కే అబ్దుల్ నజీర్ అన్నారు. బాపట్ల మండలం కొత్త వాడరేవులో మూడ్రోజుల వ్యక్తిగత పర్యటన ముగించుకుని విజయవాడ వెళ్తున్న సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలెక్టర్ వినోద్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో అమలు చేస్తున్న ప్రగతి ప్రాజెక్టులు, పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తూ చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనుల తీరును ఆయనకు కలెక్టర్ వివరించారు. సూర్యలంక కేంద్రంగా పర్యాటక క్లస్టర్, నిజాంపట్నం నుంచి పొట్టిసుబ్బాయపాలెం వరకు జోన్ల ఏర్పాటు విషయాన్ని తెలియజేశారు. గవర్నర్‌కు కలెక్టర్ వీడ్కోలు పలికిన వారిలో కలెక్టరుతో పాటు ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో వేగవంతమైన అభివృద్ధి

ఎంపీ కృష్ణప్రసాద్

బాపట్ల: సీఎం చంద్రబాబు నేతృత్వంలోని పాలనలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. బాపట్లలో ఎంపీ మంగళవారం మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.పది వేల కోట్ల సాయం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 3.25 కోట్ల ప్రయాణాలు చేశారని, దీనికి ప్రభుత్వం రూ.1144 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మందికి రూ.6,310 కోట్ల సాయం చేసినట్లు చెప్పారు.

విద్య సామర్థ్యాలు పెంపే లక్ష్యం

పర్చూరు: విద్యార్థుల్లో విద్య సామర్థ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు జీఎఫ్ఎల్ఎన్ జిల్లా కో-ఆర్డినేటర్ సీహెచ్ కిశోర్ తెలిపారు. మంగళవారం పర్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 3నుంచి 5వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ప్రాథమికంగా చదవడం, రాయడం, అర్థం చేసుకునే అంశాలపై తెలుసుకోవడం, అభ్యసన సామర్థ్యాలను పెంచడమే లక్ష్యమన్నారు.

రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ చేయాలి

బాపట్ల, న్యూస్‌టుడే: మండలాల్లో పంటల సాగు ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల పంపిణీలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎరువులు బాగా పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులకు గణతంత్ర వేడుకల్లో అవార్డులు అందజేస్తామన్నారు. ఇన్‌ఛార్జి డీపీవో అన్నపూర్ణ, గృహనిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరరావు, పురపాలక కమిషనర్లు రఘునాథరెడ్డి, రవీంద్రబాబు, జోసఫ్, సాంబశివరావు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అందజేత

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బుధవారం ఉదయం 7 గంటల నుంచి పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,25,485 మంది లబ్ధిదారులకు పింఛన్ల కింద ప్రతి నెలా రూ.96.57 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. బుధవారం నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ క్లినిక్‌లతో సమస్యల పరిష్కారం

బాపట్ల: రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. అమరావతి నుంచి సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి నిర్వహించిన వీసీలో కలెక్టరేట్లో నుంచి జేసీ, కలెక్టర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంపూర్ణంగా పరిష్కరించటమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. రెవెన్యూ దస్త్రాలను డిజిటలైజేషన్ చేస్తామన్నారు. పాత దస్త్రాలన్నింటినీ అత్యంత భద్రతతో స్కానింగ్ చేసి పోర్టల్‌లో నిక్షిప్తం చేస్తామన్నారు. జేసీ భావన, ఆర్డీవో గ్లోరియా, ఏవో మల్లికార్జున్, తహసీల్దారు సలీమా పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డుల విభాగము, బాపట్ల జిల్లా.

Rc.No.A1/308/DS&LR/2025 తేది: 30.12.2025

డ్రోన్ సరఫరా చేయుటకు రెండవ విడత టెండర్లు పిలవబడుచున్నవి.

బాపట్ల జిల్లా కలెక్టర్ వారి కార్యాలయమునకు డ్రోన్ సరఫరా చేయుటకు ఆసక్తి కలిగిన వెండర్స్ (విక్రేతలు) నుండి సీల్డ్ టెండర్లు శ్రీయుత జిల్లా కలెక్టర్ బాపట్లవారి నుండి కోరబడుచున్నవి. టెండర్ ఫారములు కొరకు రూ.1,120/- రుసుమును శ్రీ జాయింట్ కలెక్టర్ అండ్ అడిషనల్ డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ బాపట్ల వారి పేరు మీద డిడి ద్వారా చెల్లించి కలెక్టర్ వారి కార్యాలయము ఆవరణములోని జిల్లా భూమి కొలతలు రికార్డుల వారి కార్యాలయంలో తేదీ.01-01-2026. నుండి పొందగలరు. పూర్తిచేసిన సీల్డ్ టెండర్లు జిల్లా సర్వే కార్యాలయంలో తేదీ. 07-01-2026. సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడును. వివరముల కొరకు ఈ క్రింది సెల్‌నెం. 63048 68949, 98486 51657ను సంప్రదించగలరు.

- కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ బాపట్ల వారి తరఫున

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను. 82.5KV కెపాసిటీగల Kirloskar, Cummins, Ashok Leyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

గుంటూరు సిటీ లిమిట్స్ నుండి కేవలం 5Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లాామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రా వారి Luxurio. 105ప్రీమియం 4BHK విల్లాలు, 4 వైవిధ్య భరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్ ఎంట్రన్స్ ఆర్చ్ 40 అ|| CC రోడ్స్ కాంపౌండ్‌వాల్ సోలార్‌ఫెన్సింగ్‌తో, CC TV, CRDA & Rera అప్రూవ్ వెంచర్. బ్యాంక్‌లోన్ కలదు. 9866833383, 8142223456.

JOBS

WANTED exp MBA-Marketing graduates to work in a well reputed real estate company. Age below 35yrs. 2wheeler is must & willing to travel extensively with in Guntur limits. Attractive salary & Inc. mail:h4hanumanth@gmail.com. ✆ 9553155743.

గుంటూరు సిటీ ప్రజలకు న్యూ ఇయర్ & సంక్రాంతి శుభాకాంక్షలు. KKR ఫుడ్ కోర్ట్, బ్రాడీపేట 5/14, గుంటూరు. స్వచ్ఛమైన నేతి జీడిపప్పు మటన్ & చికెన్ బిర్యానీలు లభించును. డ్రింక్ ఫ్రీ. ఆర్డర్స్ కొరకు. 6301895461.

అకౌంటెంట్ మరియు గుమస్తా కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. జీ: 18 to 28 వేలు. KK డిస్ట్రిబ్యూటర్, బ్రాడీపేట్ 4/2, GNT. 9393922448.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకొరకు సంప్ర. ✆ 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీ: 14000/- నుండి 21000/- వరకు. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరముల కొరకు సంప్ర. ✆ 9248713335.

అకౌంట్స్ మేనేజర్ కావలెను. బీకాం, 4సం||లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ వేయగలిగిన వారు kamathamjob@gmail.com కు పంపగలరు. వేతనం: రూ. 25,000/- నుండి రూ.30,000/-.

గుంటూరు, బ్రాడీపేటలో గల మా నెట్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న లేడీ కావలెను. ✆ 72868 42671.

గుంటూరు బార్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, వెయిటర్లు, సప్లయర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. ✆ 81431 98968, 70753 38338.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

విజేతలు హిందూ కళాశాల, కేఎల్, వీవీఐటీ విశ్వవిద్యాలయాల జట్లు

ముగిసిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే

క్రీడల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఎస్పీ ఏటీవీ రవికుమార్ పేర్కొన్నారు. మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల, సీనియర్స్ విభాగంలో కె.ఎల్ విశ్వవిద్యాలయం, మహిళల విభాగంలో వీవీఐటీ విశ్వవిద్యాలయం జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ ఏటీవీ రవికుమార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలు క్రికెట్ పోటీల్లో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. భారత మహిళా జట్టు ప్రపంచ కప్ సాధించిందని గుర్తుచేశారు. ఈనాడు గత 15 ఏళ్లుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలిస్తోందని అభినందనీయమన్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ కె.సాంబశివరావు మాట్లాడుతూ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారన్నారు. చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో మ్యాచ్‌లు జరిగాయన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 విజయవంతంగా జరగడానికి సహకరించిన చలపతి విద్యాసంస్థలు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు క్రీడల్లో స్ఫూర్తి పెంచేందుకే ఈనాడు ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు.

Aster Ramesh HOSPITALS

ఫైనల్‌లో తలపడుతున్న కేఎల్‌యూ, ఎన్‌ఆర్‌ఐటీ సీనియర్స్ జట్లు

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

సీతారామ్ ఆదిత్య రుచిత

మాట్లాడుతున్న ఎస్పీ రవికుమార్, వేదికపై ఈనాడు యూనిట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ప్రతినిధి సాంబశివరావు, చలపతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

జూనియర్స్‌లో హిందూ కళాశాల జట్టు విజేత

జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల(గుంటూరు)-ఎన్నారైటీ కళాశాల(విశదల)జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఎన్నారైటీ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 6 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. బరిలోకి దిగిన హిందూ కళాశాల జట్టు 8.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సీతారామ్ 2 కీలక వికెట్లు తీసి జట్టు విజయాన్ని అందించాడు.

సీనియర్స్ విభాగంలో కేఎల్ యూనివర్సిటీ బృందం సత్తా

సీనియర్స్ విభాగంలో జేసీ లా కళాశాల జట్టు(గుంటూరు)-కేఎల్ యూనివర్సిటీ(వడ్డేశ్వరం) జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కేఎల్ యూనివర్సిటీ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. అనంతరం 124 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జేసీ లా కళాశాల జట్టు వరుస వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలో 70 పరుగులకే పరిమితమైంది. ఆదిత్య 18 బంతులకు నాలుగు ఫోర్లు, నాలుగు సిక్స్‌లు కొట్టి 46 పరుగులు చేశాడు. 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఓ వికెట్ తీసి జట్టు గెలుపునకు ప్రధాన కారకుడయ్యాడు. అఖిల్ వరుసగా మూడు ఫోర్లు కొట్టాడు.

వీవీఐటీ యూనివర్సిటీ మహిళా జట్టుదే ట్రోఫీ

మహిళల విభాగంలో వీవీఐటీ యూనివర్సిటీ(నంబూరు)-ఏఎంరెడ్డి(నరసరావుపేట) జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఏఎంరెడ్డి కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన వీవీఐటీ జట్టు 10 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసింది. 119 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఏఎంరెడ్డి జట్టు 10 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. 54 పరుగుల తేడాతో వీవీఐటీ జట్టు విజయం సాధించింది. రుచిత 3 ఫోర్లతో 21 పరుగులు చేసి, ఒక వికెట్ తీసి జట్టు గెలుపునకు కారణమైంది.

రన్నరప్ జట్లు

ఏఎంరెడ్డి మహిళా జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

సీనియర్స్: జేసీ లా కళాశాల జట్టు

జూనియర్స్: ఎన్‌ఆర్‌ఐటీ జట్టు

రాష్ట్రస్థాయిలో మేదరమెట్ల విద్యార్థులకు ప్రథమస్థానం

బహుమతి అందుకుంటున్న విద్యార్థులు, గైడ్ టీచర్ రమ్యలత

మేదరమెట్ల, న్యూస్‌టుడే: విజయవాడలో రెండు రోజులు పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కిల్ కాంపిటేషన్‌లో మేదరమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. గైడ్ టీచర్ కె.రమ్యలత తెలిపిన వివరాల ప్రకారం.. హెల్త్‌కేర్ విభాగంలో 'వాయిస్ గైడర్ ఫర్ రిడెన్ పేషంట్స్' అనే ప్రాజెక్ట్‌కు ఈ బహుమతి లభించినట్లు చెప్పారు. విజేతలకు జ్ఞాపికతో పాటు రూ.25 వేలు నగదు అందించారన్నారు. విద్యార్థులు ఎస్‌కే.మెహసీన్ కౌసర్, జి.హర్షిణి, జి.కీర్తన, సీహెచ్.దివ్యలను హెచ్ఎం అంజనీదేవి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

మునగ సాగుతో ఆదాయం

మహిళలకు మునగ మొక్కలు అందజేస్తున్న ఏడీ ప్రసూనరాణి

బాపట్ల, న్యూస్‌టుడే: మునగ సాగుతో మహిళలు ఆదాయం పెంచుకోవాలని ఏజీ కళాశాల ఏడీ ప్రసూనరాణి అన్నారు. ఏజీ కళాశాలలో ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో మునగ సాగు ద్వారా వ్యాపార అవకాశాలపై అనే అంశంపై మహిళా రైతులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మునగలో అధిక పోషక విలువలు ఉన్నాయన్నారు. మునగ ఉత్పత్తులు తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళా రైతులకు మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఆచార్యులు శ్రీలత, ప్రశాంత్‌కుమార్, లక్ష్మీ మాధురి, స్నేహలీల తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలే

వేమూరులోని ఓ దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

వేమూరు, న్యూస్‌టుడే: ఎరువుల విక్రయాల్లో దుకాణ నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ కమిషనరేట్ ఏడీఏ వెంకటేశ్వరరావు తెలిపారు. వేమూరు, పెరవలి పీఏసీఎస్‌లలో యూరియా విక్రయంపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. విక్రయాలకు సంబంధించి పలు పత్రాలు సరిగా లేనందున 57మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలను నిలుపుదల చేశారు. రేపల్లె ఆర్డీవో శ్రీలక్ష్మి, ఏవోలు లక్ష్మారెడ్డి, ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో ఆభరణాల అపహరణ

బాధితురాలిని విచారిస్తున్న సీఐ సుబ్బరాజు

అద్దంకి, న్యూస్‌టుడే: భర్తతో కలిసి దేవాలయానికి వెళ్లివస్తున్న వృద్ధురాలి మెడలో బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు లాక్కెళ్లారు. పక్కా ప్రణాళికతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం అద్దంకిలో జరిగిన ఈ సంఘటనతో ఆ ప్రాంత ప్రజలు ఉలిక్కిపడ్డారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. పట్టణంలోని అత్తులూరివారి వీధిలో నివసిస్తున్న అమరా శ్రీరాములు-సుశీల దంపతులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా మాధవస్వామి, కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయాల్లో పూజలు చేశారు. తిరుగు ప్రయాణంలో దంపతులిద్దరూ నడిచి ఇంటికి వెళుతున్నారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు వృద్ధురాలి మెడలోని తొమ్మిది సవర్ల బంగారు ఆభరణాలను లాక్కున్నారు. ఇందులో నానుతాడు, నల్లపూసలు, ముత్యాల దండ ఉన్నాయి. ఆగంతుకులు, వృద్ధ దంపతుల మధ్య జరిగిన పెనుగులాటలో సుశీల కిందపడగా తలకు రక్తగాయాలయ్యాయి. హఠాత్పరిణామంతో దంపతులిద్దరూ షాక్‌కు గురయ్యారు. ఆభరణాలు లాక్కున్న ఆగంతుకులు బండిపై పోలీస్‌స్టేషన్ పక్కబజారులో నుంచి వెళ్లిపోయారు. వీరిని ఓ యువకుడు వెంబడించినా ప్రయోజనం లేకుండా పోయింది. గాయపడిన సుశీలను బంధువులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సీఐ సుబ్బరాజు, నిఘా అధికారుల బృందం ఆయా ప్రాంతంలో పరిశీలించింది. నిఘా కెమెరాల్లో నిక్షిప్తమైన ఫుటేజీని సేకరించే పనిలో ఉన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఫుడ్ లైసెన్స్ పేరుతో ఫోన్‌లు

అద్దంకి: అనుమతులు తీసుకోండి.. లేదా వెంటనే రూ.ఏడు వేలు ఫోన్‌పే మరో నంబరుకు చేయండి... నేను ఫుడ్ లైసెన్స్ అధికారినంటూ ఓ వ్యక్తి అద్దంకి పట్టణంలోని అల్పాహారశాలలు, బియ్యం దుకాణదారులకు మంగళవారం ఫోన్ చేశాడు. తాను ఫలానా బహుళ అంతస్తు భవనంలో ఉన్నానని, అక్కడికి వచ్చి డబ్బులు ఇచ్చి వెళ్లాలని హుకుం జారీ చేశాడు. మూడు సంవత్సరాల వరకు అనుమతి ఉన్న అల్పాహారశాల యజమానికి ఇలాంటి ఫోన్ రావడంతో ఆయన గట్టిగా మాట్లాడాడు. తనకున్న అనుమతుల గురించి వివరించాడు. దీంతో ఆ అధికారి నుంచి తిరిగి సమాధానం రాలేదు. మొత్తం మీద మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సుమారు పదిమంది వివిధ రకాల వ్యాపారులతో ఇలాగే మాట్లాడాడు. ఎవరూ డబ్బులు ఇవ్వడమో, ఫోన్‌పే చేయడమో లేకపోవడంతో తిరిగి కాల్స్ చేయలేదు. ఈ విషయమై ఫుడ్‌సేఫ్టీ అధికారి ప్రణీత్‌ను వివరణ కోరగా బాపట్ల జిల్లాలో తాను ఒక్కడినే అధికారినని, ఇలాంటి ఫేక్ ఫోన్ కాల్స్ చాలా వచ్చినట్లు తనకు సమాచారం వచ్చిందన్నారు. అధికారులు అనుమతులు లేకపోతే అపరాధ రుసుం విధిస్తారు తప్ప డబ్బులు తీసుకోరని వివరించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో తాగరాదన్నారు. జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్ల వద్ద పోలీసు పికెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయరాదన్నారు. బాణాసంచా కాల్చడం, పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయటం చట్టవిరుద్ధమన్నారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలు రోడ్లపై తిరగరాదన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ చేస్తూ వాహన, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు.

సచివాలయానికి తాళం

తాళం వేసి ఉన్న అల్లపర్రు సచివాలయం

నగరం, న్యూస్‌టుడే: అల్లపర్రు సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు మంగళవారం ఉదయం కార్యాలయానికి ఇలా వచ్చి అలా బయటకు వెళ్లిపోయారు. సుమారు రెండు గంటల పాటు సచివాలయానికి తాళం వేసి ఉండటంతో వివిధ పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయమై ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

విరాళం అందించిన చెన్నారావ్ యాదవ్

అనమనమూరు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం అనమనమూరులోని అంకమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణ పనుల కోసం మద్దిపాడు మండలం అన్నంగి గ్రామానికి చెందిన పల్లపాటి చెన్నారావ్ యాదవ్ రూ.3 లక్షల విరాళాన్ని మంగళవారం అందించారు. ఆలయ పనులు వేగంగా జరుగుతున్నాయని, రెండు నెలలో పూర్తవుతాయని సర్పంచి జంపు హరిబాబు తెలిపారు.

ఎమ్మార్పీ ఉల్లంఘనలు జరిగితే దాడులు చేయండి

నగరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండుగ సందర్భాల్లో గొడవలు, నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. నగరం స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించి మద్యం కేసుల వివరాలను సీఐ శ్రీరామ్ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మద్యం దుకాణాలు రాత్రి 10 గంటల నుంచి 12 గంటల పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎమ్మార్పీ ఉల్లంఘనలు జరగకుండా దాడులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో/కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 145, రిటైల్ ధర - 172, చికెన్ విత్‌స్కిన్ - 249, చికెన్ స్కిన్‌లెస్ - 284.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

పురస్కారం అందుకుంటున్న దాసు

ఎన్‌ఎస్‌ఎస్ అధికారికి పురస్కారం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ అధికారి దాసు చేసిన సామాజిక సేవలకు 2024- 2025 ఏడాదికి ఉత్తమ పురస్కారం పొందారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప కులపతి గంగాధర్ మంగళవారం విశ్వవిద్యాలయ స్థాయి ఉత్తమ పురస్కార ధ్రువపత్రం, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్రకుమార్ సహచర అధ్యాపకులు దాసును అభినందించారు.

డీఎస్పీ కార్యాలయంలో తనిఖీ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ ఉమామహేశ్వర్ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దస్త్రాలు నిశితంగా పరిశీలించారు. డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, గ్రామీణ, పట్టణం సీఐలు సురేష్‌బాబు, మల్లికార్జునరావు ఉన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

రేపల్లె అర్బన్: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావు హెచ్చరించారు. ఈనెల 31 రాత్రి 11 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై తిరగరాదని, బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడటం, రహదారులపై వెళ్లడం, కేకులు కోయడం చేయకూడదన్నారు. కొత్త ఏడాది సంబరాలను ప్రశాంత వాతావరణంలో చేసుకుని పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె మండలం గంగడిపాలెంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. **-వెంకటేశ్వరరావు, స్థానికుడు**
✔ వెంటనే వెలగని దీపాలను గుర్తించి ఏర్పాటు చేసేలా కృషి చేస్తాం. **-బొర్రా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి**
? రేపల్లె మండలం బేతపూడి పంచాయతీ ఉయ్యూరుపాలెంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. **-మోహనరావు, స్థానికుడు** ✔ తక్షణం వెలగని దీపాలను గుర్తించి ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. **-నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి** –న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదాల్లో మరణం.. కుటుంబం చిన్నాభిన్నం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. బయటకు వెళ్లిన వారు ఇంటికి వచ్చేవరకు నమ్మకం లేని పరిస్థితి. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం, నిబంధనలు పాటించక అనేకమంది మృత్యువాత పడుతున్నారు. ప్రమాద మరణాలతో ఆయా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. కుటుంబాల్లో పెద్ద దిక్కు పోవడంతో కుటుంబీకులు సతమతమవుతున్నారు. ప్రమాదాల్లో ఎక్కువగా మరణిస్తోంది నిరుపేదలు, చిన్న ఉద్యోగులు. ఇటీవల బాపట్ల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలు చితికిపోయాయి. వారిని పలకరిస్తే కన్నీరే కనిపిస్తుంది, వేదనే వినిపిస్తోంది.

తండ్రిని కోల్పోయిన చిన్నారులు

బాపట్ల వెలుపల గ్రామం ఆసోదివారిపాలేనికి చెందిన గోపిరెడ్డి(30) రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. అతడిది నిరుపేద కుటుంబం. కష్టపడి చదువుకొని 9ఏళ్ల క్రితం ఆర్మీలో చేరాడు. తర్వాత తన సమీప బంధువు వెంకటలక్ష్మీతో వివాహం జరిగింది. వారికి పాఠశాలకు వెళ్లని కుమార్తె, కుమారుడు ఉన్నారు. 50 రోజులు సెలవులు రావడంతో ఇంటికి వచ్చాడు. ఈ నేపథ్యంలో 216ఎ జాతీయ రహదారిలో ముందున్న వాహనాన్ని తప్పించబోయి బైక్ మీద నుంచి కిందపడి డివైడర్‌ను ఢీకొని మరణించాడు. ఎంతో సవ్యంగా సాగిపోతున్న జీవితం భర్త మరణంతో కుటుంబం ఒక్కసారిగా కుదేలైంది. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న అతడి తండ్రి బాధ వర్ణనాతీతం.

చిన్న పిల్లలతో వెంకటలక్ష్మి

కుమారులను ఏవిధంగా చదివించాలో తెలియక

ముత్తాయపాలేనికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి లుక్కా శ్రీనివరప్రసాద్ (45) వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. అతడు సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. భార్య ఉషశ్రీ, ఇద్దరు కుమారులు గౌతమ్, కార్తీక్ ఉన్నారు. గౌతమ్ గుజరాత్‌లో బీటెక్, కార్తీక్ ఇంటర్ ద్వితీయ ఏడాది చదువుతున్నాడు. భర్త అకాల మరణంతో తన పిల్లలను ఏవిధంగా చదివించాలని భార్య విలపిస్తోంది. వారి స్వగ్రామం నగరం మండలం పెదమట్లపూడి.

జీవనం సాగేదెలా..

ఆసోదివారిపాలేనికి చెందిన దొంతిన ఏడుకొండలరెడ్డి (44) రెండు నెలల క్రితం 216 జాతీయ రహదారిపై నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా బైక ఢీకొని అక్కడికక్కడే మరణించారు. అతడిది నిరుపేద కుటుంబం. భార్య **పోలేరమ్మ**, కుమారుడు గోపిరెడ్డి ఉన్నారు. భర్త మరణంతో పోలేరమ్మ నెత్తి మీద బుట్ట పెట్టుకొని కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద దిక్కు కోల్పోయిన ఆ కుటుంబ రోదనలు అంతాఇంతా కావు.

పారదర్శకంగా సేవలందించండి

తాగునీటి యంత్రాలు పరిశీలిస్తున్న విజయలక్ష్మి

అప్పికట్ల(బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిణి విజయలక్ష్మి (డీడీవో) అన్నారు. అప్పికట్ల, గుడిపూడి గ్రామాల్లో ఆమె పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల తీరును పరిశీలించారు. అప్పికట్ల గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. గుడిపూడిలో చెత్త నుంచి సంపద, తాగునీటి శుద్ధి యంత్రాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో పల్నాటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

చుండూరు: బాల్య వివాహాలతో అనర్థాలు తలెత్తుతున్నాయని చుండూరు సీఐ ఆనందరావు తెలిపారు. బాల్య వివాహాల నియంత్రణపై మున్నంగివారిపాలెం సచివాలయం వద్ద మై ఛాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో లక్ష్మీదేవి బాల్య వివాహ రహిత సమాజానికి అందరూ కృషి చేయాలని కోరారు.

త్వరలో 70 అన్న క్యాంటీన్లు ప్రారంభం

జ్ఞాపికలు అందుకున్న కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, మోదుకూరు(చుండూరు): రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో 70 అన్నక్యాంటీన్లు ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు. నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీకోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని కోరారు. తెదేపా నాయకులు జె.విజయబాబు, ఎం.మురళీకృష్ణ, టి.సాయిబాబా, టి.శివారెడ్డి, వేమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.పూర్ణకుమారి, వైస్ ఛైర్మన్ ఎ.కిశోర్ తదితరులు పాల్గొన్నారు. చుండూరు మండలం మోదుకూరులో కింగ్స్ చర్చి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

89 మందికి ఉద్యోగావకాశాలు

బాపట్ల, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకుని నిరుద్యోగ యువత ప్రతిభ చూపి కొలువులు సాధించాలని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. రాత, మౌఖిక పరీక్షల అనంతరం 89 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి మాధవి తెలిపారు.

భూమి ఆరోగ్యంతో అధిక దిగుబడులు

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త అచ్యుతరాజు

పేటేరు(రేపల్లె అర్బన్), నగరం, న్యూస్‌టుడే: మొక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బాపట్ల జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త అచ్యుతరాజు అన్నారు. రేపల్లె మండలం పేటేరు, నగరం మండలం చినమట్లపూడిలో మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ గోష్ఠి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరిమితికి మించి క్రిమిసంహారక మందులు, ఎరువులు వాడితే భూసారం దెబ్బతింటుందన్నారు. మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర పంట సాగులో పురుగు మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. యూరియా అధికంగా వాడితే కలిగే నష్టాలు వివరించారు. ఏవోలు అవ్వారు మహేష్‌బాబు, రమేశ్, ఏఈవో సుమంత్, ఆర్‌కే ప్రసాద్, రాయల్‌బాబు, శివకృష్ణ పాల్గొన్నారు.

కొబ్బరి ఆకులతో ప్రసాదం బుట్టలు

అల్లిన బుట్టలో ప్రసాదంతో భక్తురాలు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని గూడవల్లి నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు దాత పార్థు కొబ్బరి ఆకులతో తయారు చేసిన బుట్టలు అందించారు. కొబ్బరి ఆకుల మధ్యలో ఈనెలను తొలగించి కేరళ తరహాలో కొన్ని చిన్న బుట్టలు తయారీ చేయించారు. వీటిని భక్తులకు అందించగా మంచి స్పందన వచ్చింది. దీంతో వచ్చే ఏడాది కార్యక్రమానికి ఇలాంటి బుట్టల్లో ప్రసాదం అందించేలా తన వంతు ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలకు పలువురు ఆయన్ను అభినందించారు.

ముక్కోటి పర్వదినం.. పులకించిన భక్తజనం


జంపనిలో గరుడ వాహనంపై చెన్నకేశవస్వామి

అల్లూరులో లక్ష్మీనరసింహుడు

శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి

చెరుకుపల్లిలో చెన్నకేశవుడు

అలంకృత భావనారాయణ స్వామి మూలవిరాట్

సోమేశ్వర స్వామి ఉత్సవమూర్తి

జి.ఎన్.పాలెంలో వేంకటేశ్వరస్వామి

వెల్లటూరులో..

అమృతలూరులో శేషపాన్పుపై లక్ష్మీదేవి సమేత శ్రీమహావిష్ణువు

న్యూస్‌టుడే, బృందం: ముక్కోటి ఏకాదశి వేడుకలను బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకుని ఉత్తర ద్వారా స్వామి వార్లను దర్శించుకున్నారు. బాపట్ల భావనారాయణ స్వామి ఆలయంలో మూలవిరాట్‌కి ప్రత్యేక పూజలు చేశారు. రేపల్లె పట్టణంలో వేంకటేశ్వరస్వామి, పట్టాభిరామస్వామి, కోదండరామస్వామి, వేణుగోపాలస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పిట్టలవానిపాలెం మండలం అల్లూరు శ్రీలక్ష్మీనరసింహస్వామి వేమూరు మండలం జంపనిలోని శ్రీ చెన్నకేశవస్వామి, చెరుకుపల్లి మండలం గూడవల్లిలోని నృసింహస్వామి గరుడ వాహనాలపై ఉత్తర ద్వారా భక్తులకు దర్శనం ఇచ్చారు.

అల్లూరులో బారులు తీరి ఇలా..

భావనారాయణ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

గూడవల్లిలో శంకుతీర్థం స్వీకరిస్తూ..

రేపల్లె పట్టాభిరామస్వామి ఆలయంలో..

కలుషిత నీరు.. జనం బేజారు

మండల పరిధిలోని ముత్తాయపాలెం పంచాయతీ పల్లెపాలెంలో పంచాయతీ కొళాయి నుంచి తాగు నీరు కలుషితమై సరఫరా అవుతోంది. రంగు మారడంతో పాటు మట్టి నీరు రావడం వడపోతగా రెండు వైపులా దుస్తులు కట్టారు. పైపులకు దుస్తులు కడితే కొంతైనా మట్టి రాకుండా ఉంటుందని స్థానికులు తెలిపారు. తాగునీటిలో బ్లీచింగ్ కలపడం లేదని వారు వాపోతున్నారు. ఆర్వో వాటర్ తెచ్చుకోలేని వృద్ధులు మురికైనా పంచాయతీ నీరే తాగుతున్నామని ఆరోగ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాంబాబును మాట్లాడగా నీటిలో బ్లీచింగ్ కలుపుతున్నాం. కొళాయి నుంచి మురికి నీరు వచ్చే అవకాశం లేదు. మురికి నీటి విషయమై సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.
–న్యూస్‌టుడే, బాపట్ల టౌన్

రోడ్డుపైకి వస్తూ.. ఇబ్బందికి గురిచేస్తూ

మరుప్రోలువారిపాలెం పంచాయతీ మద్దిబోయినవారిపాలెంలో ముళ్లచెట్లు రోడ్డును కమ్మేశాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సగం రోడ్డును ముళ్లచెట్లు ఆక్రమించాయి. తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ వెంటనే తొలగిస్తామని చెప్పారు. –న్యూస్‌టుడే, బాపట్ల టౌన్

స్తంభం ఒరిగి.. ప్రమాదకరంగా మారి

మండల పరిధిలోని అప్పికట్ల రైల్వే స్టేషన్ సమీపంలో విద్యుత్తు స్తంభం ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. పంటలు కోతలు కోసి ఉండటం వల్ల స్తంభానికి మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. మళ్లీ వ్యవసాయం ప్రారంభమైతే మరమ్మతులు చేయలేని పరిస్థితులు ఏర్పడతాయని, అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, అప్పికట్ల (బాపట్ల టౌన్)

బరి తెగిస్తున్నారు

కొల్లూరులో బరి ఏర్పాటు చేసే ప్రాంతం చుట్టూ పాతిన జెండాలు

కొల్లూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు 15 రోజుల ముందు నుంచే మండలంలో కోడి పందేలు నిర్వహించేందుకు బరుల ఏర్పాటు ప్రారంభమైంది. కొల్లూరు శివారు బోస్ నగర్ సమీపంలో తెనాలి- వెల్లటూరు ప్రధాన రహదారి పక్కన సుమారు 15 ఎకరాల మాగాణి పొలంలో బరి ఏర్పాట్లు చేసే పనిలో తలమునకలవుతున్నారు. రెండో పంటగా మొక్కజొన్న సాగు చేసే ఈ పొలాల యజమానులకు రెండు నెలలు ముందుగానే పెద్దమొత్తంలో కౌలు చెల్లించిన నిర్వాహకులు పంట వేయకుండా ఈ పొలాలను ఖాళీగా ఉంచారు. కొన్నేళ్లుగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన వారు కోడి పందేల బరుల ఏర్పాటుకు పోటీ పడడం, చివరకు పార్టీ పెద్దల ఆశీస్సులు ఎవరికి లభిస్తే వారు బరులు ఏర్పాటు చేసి పందేలు నిర్వహించడం రివాజుగా మారింది. పండగ మూడురోజులపాటు కోడి పందేలు, కోతముక్క, గుండాట లాంటి పలు రకాల జూదాలు, లాటరీలు, మద్యం అమ్మకాలు జోరుగా సాగుతాయి. తద్వారా రూ. కోట్లు చేతులు మారడమే కాకుండా నిర్వాహకులు లక్షలాది రూపాయలు వెనుకేసుకుంటున్నారు. కొల్లూరు మండల తెదేపాలో కొన్నేళ్లుగా రెండు బలమైన వర్గాలు నువ్వా నేనా అనే రీతిలో ప్రతి విషయంలోనూ వైరి వర్గాల మాదిరిగా తలపడుతున్నాయి. బరుల విషయంలోనూ ఇదే రీతిలో పోటీ నెలకొనడంతో గతేడాది ఈ రెండు వర్గాలను సంతృప్తి పరచేందుకు రెండు బరులు ఏర్పాటుకు అనుమతి ఇవ్వక తప్పని పరిస్థితి పార్టీ పెద్దలకు ఏర్పడింది. ఇది ఆసరాగా తీసుకుని ఈ ఏడాది నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లోనూ రెండు బరులు ఏర్పాటు చేసే అవకాశం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ విషయమై స్పందించిన సీఐ వీరాంజనేయులు కోడి పందేల నిర్వహణ చట్ట విరుద్ధమైందని, వాటిని అనుమతించే ప్రశ్నేలేదని తెలిపారు. హెచ్చరికలను పట్టించుకోకుండా బరులు ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రం తీసుకొంటున్న చర్యలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరిలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య పూర్తి మద్దతు తెలియజేస్తుందని సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. మంగళవారం ఆయన చెరుకుపల్లిలో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

అపరాల సాగులో కలుపు నివారించుకోండి

కుంచాలవారిపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: రబీ సాగులో మినుము, పెసర పంటలు ప్రస్తుతం 15 నుంచి 20 రోజుల దశలో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఎండీ.ఫరూక్ అన్నారు. ఈ దశలో పలు రకాల కలుపు పెరుగుతున్నట్లు గుర్తించామన్నారు. సాగులో గడ్డిజాతి కలుపు మాత్రమే ఉంటే నివారణకు క్విజాలోఫాప్ ఇథైల్ 5 శాతం మందు ఎకరాకు 400మి.లీ తగిన నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని, గడ్డిజాతి కలుపుతో పాటు వెడల్పాటి కలుపు మొక్కలు ఉంటే ఇమజితా ఫీర్ 10 శాతం మందు ఎకరాకు 200 మి.లీ తగిన నీటిలో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా కలుపును సమర్థంగా నివారించుకోవచ్చన్నారు.

హిందూ సమ్మేళనం సన్నాహక సమావేశం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: చెరుకుపల్లిలో జనవరి 4న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేసే దిశగా మంగళవారం ఆర్ఎస్ఎస్ నాయకులు చెరుకుపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సంస్థ రేపల్లె ఖండ్ కార్యవాహ్ ఉప్పు సాంబశివరావు మాట్లాడుతూ హిందువులంతా ఏకమై సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. విశ్వ హిందూ పరిషత్తు సభ్యులు, భాజపా నాయకులు పాల్గొన్నారు.

వారానికి 5 రోజులే పని చేస్తాం

బాపట్లటౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు వారానికి ఐదు రోజులు పని దినాలు ఇవ్వాలని యు.ఎఫ్.బి.యు యూనియన్ బాపట్ల రీజనల్ కార్యదర్శి పి.యలమంద డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం వద్ద బ్యాంకు ఉద్యోగుల సమస్యలపై మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం యలమంద మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరారు.

గిరిజనులకు ఆధార్ నమోదు

బలుసులపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: ఆరుంబాక పంచాయతీ పరిధి కామినేనివారిపాలెం వద్ద కాలువ కట్టపై నివసిస్తున్న ఐదు కుటుంబాల గిరిజనులకు అధికారులు ప్రత్యేకంగా ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. గిరిజన యువత ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చౌటూరి రమేష్ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం మండలంలోని బలుసులపాలెం సచివాలయం ఆధార్ కేంద్రంలో గిరిజనులకు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అధికారులు స్పందించి ఆధార్ నమోదు చేయడంపై కలెక్టర్‌కు, అధికారులకు రమేష్ గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయండి

మాట్లాడుతున్న హరిబాబు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజలకు సులభంగా చేరవేసి పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు అన్నారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పనకు అధికారులు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో బాబురావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి నివేశన స్థలాలకు హక్కు పత్రాలు ఇచ్చే స్వామిత్వ, ఏకీకృత కుటుంబ సర్వేలతో అర్హులకు సంక్షేమ పథకాలు అమల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంత భోగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం

కొల్లూరు, న్యూస్‌టుడే: కొల్లూరులోని అనంత భోగేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 910 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం 911వ విగ్రహ ప్రతిష్ఠ వార్షిక మహోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం గోపూజ, గణపతి పూజ, 11 రకాల ద్రవ్యాలతో మహన్యాస పూర్వ ఏకవార రుద్రాభిషేకం, అనంతరం స్వామికి సామూహిక శాంతి కల్యాణం, హారతి, మంత్ర పుష్పం, భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

సదరం శిబిరంలో వసతులు లేక అవస్థలు

నేలపై కూర్చొని ఇబ్బంది పడుతున్న వృద్ధులు, దివ్యాంగులు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రాంతీయ ఆసుపత్రిలో దివ్యాంగుల అంగవైకల్య ధ్రువీకరణ నిమిత్తం నిర్వహిస్తున్న సదరం శిబిరంలో సరైన వసతులు కల్పించటంలో వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి మంగళవారం 115 మందికి పైగా వృద్ధులు, దివ్యాంగులు వచ్చారు. వారు కూర్చోవడానికి కనీసం కుర్చీలు ఏర్పాటు చేయలేదు. తాగునీటికి ఇబ్బందులు పడ్డారు. ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్ధార్థను సంప్రదించగా శిబిరానికి రోజూ 60 మంది మాత్రమే వస్తారన్నారు. మంగళవారం అనూహ్యంగా ఈ సంఖ్య రెట్టింపు కావటంతో అందరికి సరిపడా వసతులు కల్పించలేకపోయామని పేర్కొన్నారు. ఇక నుంచి ఎవరూ ఇబ్బంది పడకుండా, శిబిరానికి ఎక్కువ మంది దివ్యాంగులు వచ్చినా మంచి వసతులు కల్పిస్తామని తెలిపారు.

భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన

భవనంవారిపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: భవనంవారిపాలెం, చందోలు, ఖాజీపాలెం గ్రామాల్లో మంగళవారం రీ- సర్వేపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తహసీల్దారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సరిహద్దు భూముల రైతులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

మోపర్రు, పాంచాళవరం (అమృతలూరు): రీ-సర్వే నిర్వహించనున్న మోపర్రు, పాంచాళవరంలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు నెహ్రూబాబు కోరారు. అనంతరం గ్రామాల్లో ప్రదర్శన చేశారు.

రాజుల కాలం నాటి నాణేలు ప్రదర్శన

యడ్లపల్లి(చుండూరు), న్యూస్‌టుడే: చుండూరు మండలం యడ్లపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం రాజుల కాలం నాటి పురాతన నాణేలు, భారత దేశం, వివిధ దేశాలకు సంబంధించిన కరెన్సీ నోట్లను విద్యార్థుల ప్రదర్శనలో ఉంచారు. వీటిని సేకరించిన ఆర్టీసీ డ్రైవర్ నాగేశ్వరరావును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అభినందించారు.

నాణేలను పరిశీలిస్తున్న విద్యార్థులు

కంప్యూటర్ల అందజేత

దుద్దుకూరు (ఇంకొల్లు): దుద్దుకూరు ఆచార్య రంగా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వవిద్యార్థులు కంప్యూటర్లు బహూకరించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తల్లిదండ్రులు చెన్నుపాటి రాజేశ్వరి, డాక్టర్ మోహనరావు పేరిట కుమారుడు అనిల్ కుమార్ చెరొక కంప్యూటర్ అందజేశారు. గ్రామవికాస్ ప్రతినిధి జనార్దనరావు, ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

జంపని (వేమూరు), న్యూస్‌టుడే: జంపని ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయిని మేరీ థెరీసమ్మ ఉద్యోగ విరమణ వేడుక స్థానిక పాఠశాలలో నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయినులు మేరీ థెరీసమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు.

భట్టిప్రోలు: మండలంలోని సూరేపల్లి హెచ్ఈ పాఠశాల ఉపాధ్యాయుడు బెల్లంకొండ వాసుదేవమూర్తి మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. పాఠశాల ఆవరణలో ఆయన్ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఎంఈవో దేవరాజ్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దే అవకాశం గురువులకే దక్కుతుందని అన్నారు.

మేరీ థెరీసమ్మ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వాసుదేవమూర్తి దంపతులకు..

కారు దగ్ధం

నగరం, న్యూస్‌టుడే: సిరిపూడి సమీపంలో కారు దగ్ధమైన సంఘటన అనుమానాలకు దారి తీస్తుంది. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం. సిరిపూడి గ్రామ సమీపంలో రేపల్లె- బాపట్ల రహదారి పక్కన మంటల్లో కారు కాలిపోయి ఉంది. గుర్తించిన స్థానిక రైతులు నగరం పోలీసులకు మంగళవారం సమాచారం ఇచ్చారు. ఈ విషయమై ఎస్సై భార్గవ్ మాట్లాడుతూ సోమవారం రాత్రి సంఘటన జరిగి ఉండవచ్చని స్థానికుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

కంప్యూటర్ల బహూకరణ

దుద్దుకూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: దుద్దుకూరు ఆచార్య రంగా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వవిద్యార్థులు కంప్యూటర్లు బహూకరించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తల్లిదండ్రులు చెన్నుపాటి రాజేశ్వరి, డాక్టర్ మోహనరావు పేరిట కుమారుడు అనిల్ కుమార్ చెరొక కంప్యూటర్ అందజేశారు. గ్రామవికాస్ ప్రతినిధి జనార్దనరావు, ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు జాగర్లమూడి ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఫోన్లు అందజేత

కారంచేడు: మండలంలోని పలు ప్రాంతాల్లో చోరీకి గురైన ఐదుగురు వ్యక్తులకు చెందిన ఫోన్లను మంగళవారం కారంచేడు ఎస్సై ఖాదర్‌బాషా సదరు వ్యక్తులకు అందజేశారు. బాధితుల ఫిర్యాదుల మేరకు ఆ వాటిని గుర్తించి అందజేసినట్లు చెప్పారు.

అధికలోడు క్రమబద్ధీకరించుకోవాలి

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు మండలాల్లో విద్యుత్తు సర్వీస్ అధికలోడును ఈనెల 31వ తేదీలోపు క్రమబద్ధీకరించుకోవాలని ఆ శాఖ డీఈఈ జె.శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం 50 శాతం రాయితీతో ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అద్దంకి ప్రజల ఆకాంక్ష నెరవేరింది: మంత్రి

అద్దంకి, న్యూస్‌టుడే: మూడున్నరేళ్ల క్రితం జిల్లాల విభజనలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సవరించిందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆమేరకు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంత్రి లోకేశ్ యువగళం పాదయాత్ర నాడు ఇచ్చిన హామీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఇచ్చిన మాటను ఖాయం చేస్తూ సోమవారం ఆమోదం తెలిపారన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం వెళ్లాలన్నా, చీరాల రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చేరాలన్నా ప్రజలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రజల ఆకాంక్షను తెలుసుకుని అటు ప్రకాశం జిల్లాలో కలపడమే కాకుండా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, మంత్రివర్గ ఉపసంఘానికి అద్దంకి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేసినట్లు మంత్రి గొట్టిపాటి ప్రకటించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కారంచేడులోని పుట్టాయిపాలెం గంగమ్మతల్లి గుడి ఎదురు వీధుల్లోని డ్రైనేజీల్లో ఎక్కడికక్కడ మురుగు నిలిచి, దుర్వాసన వెదజల్లుతోంది. కాలువను శుభ్రపరచాలి. **స్థానికులు, కారంచేడు**
✔ రెండ్రోజుల్లో కాలువలను శుభ్రపరిచి, బ్లీచింగ్ చల్లిస్తాం. **కె.నేతాజీ, ఎంపీడీవో, కారంచేడు**
–న్యూస్‌టుడే, కారంచేడు.

తొలగిన చెత్త

స్పందనకు వందనం

వేటపాలెం, న్యూస్‌టుడే: ఓరుగంటిరెడ్డి వీధి నుంచి మార్కెట్ వరకు నిర్మించిన మురుగు కాలువలో చెత్త పేరుకుపోయింది. దీంతో మురుగు ముందుకు కదలడంలేదని ఆప్రాంతవాసులు ఈనెల 28న 'మేమున్నాం...మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్ర సిబ్బందిని పంపించి అక్కడ బాగుచేయించారు.

కాలువలు శుభ్రం

తిమ్మరాజుపాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: మండల పరిధి తిమ్మరాజుపాలెంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద డ్రైనేజీల్లో చెత్తాచెదారంపై స్థానికులు సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా, ఈనెల 30న వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు మంగళవారం ఆ ప్రాంతంలోని డ్రైనేజీల్లో నిలిచిన చెత్తాచెదారం తొలగించి, మురుగునీరు వెళ్లేలా చర్యలు చేపట్టి బ్లీచింగ్ చల్లించారు.

కొటికలపూడిలో అభివృద్ధి పనులకు భూమిపూజ

కొటికలపూడి(అద్దంకి), న్యూస్‌టుడే: మండలంలోని కొటికలపూడిలో పల్లెపండగలో భాగంగా 3.30 కోట్ల అంచనాతో నిర్మించే తారురోడ్డు, సిమెంటు రహదారులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. సర్పంచి పూనాటి విక్రం ఆధ్వర్యంలో కొటికలపూడి శివారు శ్రీరామ్‌నగర్ నుంచి కొటికలపూడి మీదుగా పార్వతీపురానికి రూ1.5 కోట్లు, కొటికలపూడి నుంచి తిమ్మారెడ్డిపాలెం వరకు రూ.1.50 కోట్లతో బీటీ రోడ్లు వేయనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ ఎల్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధిహామీ ఏపీవో ఐఎన్.ఎస్.కోటేశ్వరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

50 కొత్త పింఛన్ల మంజూరు

మేదరమెట్ల, న్యూస్‌టుడే: అద్దంకి నియోజకవర్గంలో 50 నూతన పింఛన్లు మంజూరయ్యాయి. బుధవారం వారికి ఈ పింఛను అందజేస్తారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో 46 మందికి స్పౌజ్ పింఛన్లు, నలుగురు కిడ్నీ బాధితులకు మంజూరయ్యాయి. లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే అందజేస్తారని మంత్రి కార్యాలయం నుంచి మంగళవారం ఓ ప్రకటన విడుదలైంది.

తనయుడి ఆశయం.. తండ్రి ఆచరణ

చందలూరు (అద్దంకి, జె.పంగులూరు), న్యూస్‌టుడే

తన కుమారుడి ఆశయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.. ఆ తండ్రి. పాఠశాలలకు తన వంతు సాయం చేయడంతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఆయనే వడ్డవల్లి వీరనారాయణ. కొడుకు పేరిట ట్రస్టు ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

జె.పంగులూరు మండలం చందలూరు గ్రామానికి చెందిన వీరనారాయణ హైదరాబాద్ వెళ్లి, చిరుద్యోగిగా జీవనం ప్రారంభించారు. కుమారుడు అజిత్‌కుమార్‌ను ఎంసీఏ వరకు చదివించారు. కొడుకు 2000లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించగా ఎందరికో ఉపాధి చూపాడు. అతను 2014లో అనారోగ్యంతో మృతిచెందగా కుమారుడి పేరిట 2017లో వడ్డవల్లి అజిత్‌కుమార్ ట్రస్టు ఏర్పాటు చేశారు. కొడుకు కోరిక మేరకు 2013 నుంచి 2019 వరకు చందలూరు పాఠశాలలో విద్యార్థులకు ఏటా నోట్ పుస్తకాలను వీరనారాయణ పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. విద్యార్థులు చదువుతో పాటు జ్ఞానాన్ని పెంపొందించుకోవడం, పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి రూ.30 లక్షలతో గ్రామంలో గ్రంథాలయ భవనం నిర్మించారు. దీనికి అవసరమైన పుస్తకాలతో పాటు బల్లలు, కుర్చీలు, ప్రొజెక్టర్, గ్రంథాలయ భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే ఏటా ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షకు అధ్యయన సామగ్రి అందించడంతో పాటు నమూనా పరీక్షను నిర్వహిస్తున్నారు. మండలంలోని మూడు పాఠశాలలకు మూడు కంప్యూటర్లు, ఒక విద్యాలయానికి ల్యాప్‌టాప్, మరో రెండింటికి ఆరు సీసీ కెమెరాలు అందించారు. రేణింగవరానికి చెందిన నందిని అనే బాలికను దత్తత తీసుకున్నారు. ఈమె తండ్రి మరణించగా, తల్లి మానసిక స్థిరత్వం లేకుండటంతో చదువు బాధ్యత తానే తీసుకున్నారు. చందలూరుకు చెందిన మరో బాలిక చదువు నిమిత్తం రూ.50 వేలు డిపాజిట్ చేశారు.

గ్రంథాలయంలోని పుస్తకాలు

వీరనారాయణ

చందలూరులో రూ.1.50 లక్షలతో వాటర్ ట్యాంకర్ నిర్మించారు. రూ.60 వేలతో వివిధ ప్రాంతాల్లో కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేశారు. రూ.75 వేలతో విష్ణు ఆలయానికి ఆర్చి నిర్మించారు. రామకృష్ణ పరమహంస మిషన్‌కు రూ.5 లక్షల విరాళం అందించారు. భవిష్యత్తులో ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృతం చేయనున్నట్లు వీరనారాయణ తెలిపారు. గణితం, సైన్స్ దినోత్సవాల రోజున మండల స్థాయి ప్రతిభ పరీక్షలు ఏటా నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోండి

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పర్చూరు, కారంచేడు ఎస్సైలు జీవీ చౌదరి, షేక్ ఖాదర్‌బాషాలు మంగళవారం తెలిపారు. రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనాలపై తిరుగుతూ అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటుచేయవద్దని సూచించారు. బుధవారం రాత్రి ప్రత్యేక పోలీసు తనిఖీలు చేపడతామని, మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

4న ప్రతిభా పాటవ పరీక్ష

అద్దంకి: విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దంకి, జె.పంగులూరు, ఇంకొల్లు మండలాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జనవరి 4న ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ తెలిపారు.

సాహిత్య-సంగీత కార్యక్రమం

అద్దంకి, న్యూస్‌టుడే: సాహితీ-కౌముది సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అద్దంకిలో సాహిత్య-సంగీత కార్యక్రమం పుట్టంరాజు కాళికేశ్వరి నిర్వహించారు. కళాకారులు అక్కిరాజు సుందరరామకృష్ణ సత్యహరిశ్చంద్ర నాటకంలోని పద్యాలు పాడి వినిపించారు. పద్యకవిత రంగంలో విశిష్ట సేవలు అందించిన యువకవి డీవీఎం.సత్యనారాయణను సత్కరించారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి-శైలజ దంపతులు, మలాది శ్రీనివాసరావు, కేవీ.పోలిరెడ్డి, చప్పిడి వీరయ్య, కూరపాటి రామకోటేశ్వరరావు, ఎం.రామదాసు పాల్గొన్నారు.

పొలాల్లో సౌర తీగల అపహరణ

బల్లికురవ, న్యూస్‌టుడే: పొలాల్లోని సోలార్ వైర్లను గుర్తు తెలియని దుండగులు అపహరించారు. ఈ ఘటన మండలంలోని కొండాయపాలెంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి ఉత్తరం వైపు ఉన్న పొలాల్లోని సోలార్ మోటారు వైర్లను, సౌర పలకలను కలిపే తీగలను కట్ చేసుకుని తీసుకెళ్లారు. ఏడుగురు రైతులకు సంబంధించినవి అపహరించినట్లు చెప్పారు.

నేడు ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి రెవెన్యూ డివిజన్ కార్యాలయం బుధవారం స్థానిక ర.భ.శాఖ అతిథి గృహంలో ప్రారంభం కానుంది. అద్దంకి, దర్శి నియోజకవర్గాలను కలుపుతూ అద్దంకి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ మేరకు తాత్కాలిక సదుపాయంలో భాగంగా స్థానిక ర.భ.అతిథి గృహం నుంచి ఆర్డీవో సేవలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఆర్డీవోగా ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నను సర్కారు నియమించింది. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం తొలుత చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖరనాయుడు అద్దంకిలో పర్యటించారు. ప్రభుత్వ వైద్యశాల భవనాలు పరిశీలించారు. తహసీల్దార్ జె.శ్రీచరణ్, దేవాదాయశాఖ ఈవో శైలేంద్ర కుమార్, ఆర్ఐ రామారావు(శంకర్), రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ర.భ.అతిథి గృహం

ప్రకృతి వ్యవసాయంతో మేలు

అడవిపాలెం (సంతమాగులూరు): ప్రకృతి వ్యవసాయంతో మేలు జరుగుతుందని మార్టూరు ఏడీఏ సుదర్శన్‌రాజు అన్నారు. అడవిపాలెంలో మంగళవారం వ్యవసాయ క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఏవో సైదా పాల్గొన్నారు.


వెల్లలచెరువు కల్యాణ వేంకటేశ్వరుడు

బల్లికురవలో..

ఉప్పుటూరులో..

చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రత్యేక అలంకరణలో శ్రీవారు


మార్టూరు: శ్రీరంగక్షేత్రంలో..

ఉత్తర ద్వార దర్శనం.. పులకించిన భక్తజనం

న్యూస్‌టుడే బృందం: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు పులకించారు. మంగళవారం వేకువ జాము నుంచే ఆలయాల వద్ద క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, పాలకమండలి సభ్యులు, పోలీసులు ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లోని ఆలయాల్లో ఏకాహం నిర్వహించారు. తిరుప్పావై పారాయణం జరిపారు. సాయంత్రం ఉత్సవమూర్తులను గ్రామోత్సవం చేశారు.

శింగరకొండ వద్ద ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు

శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో

చినగంజాం: శ్రీభావనారాయణస్వామి ఆలయంలో

పేరాల మదన గోపాలస్వామి

వెలగని వీధి దీపాలు

చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొణిజేటి చేనేతపురిని ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ పేరుతో 230 గృహాలు కట్టించారు. వీటిల్లో ప్రస్తుతం 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ప్రారంభంలో కాలనీలో ఉన్న అన్ని విద్యుత్తు స్తంభాలకు లైట్లు వేశారు. ఆరునెలల తరువాత ఒక్క లైటు వెలగడంలేదు. దీంతో చీకటి పడితే అక్కడ అంధకారం నెలకొంటోందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. దీంతో స్థానికులే కొన్ని వీధిలైట్లు కొనుగోలు చేసి, ఏర్పాటు చేసుకున్నారు. వీటిల్లో కొన్ని ప్రస్తుతం పనిచేయడంలేదు. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్లు వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే వేటపాలెం**

కాలువ తవ్వి.. చిల్లచెట్లను పడేసి

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని బల్లికురవ- కొమ్మాలపాడు రహదారిలో ఇటీవ చెన్నుపల్లి సమీపంలో రోడ్డు అంచున పొలాల పక్కన చిల్లచెట్లతో పూడిపోయిన పంట కాలువను తవ్వారు. కానీ తవ్వగా వచ్చిన చిల్లచెట్లను రహదారి అంచున పడేసి వదిలేశారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించేవారికి ఇబ్బందికరంగా ఉంది. రాత్రి వేళలో వాహనదారులకు దగ్గరకు వచ్చే వరకు ఇవి కనపడట్లేదని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

బల్లికురవ- కొమ్మాలపాడు మార్గంలో ఇలా..

ఆలయం చుట్టూ ఇనుప గ్రిల్స్ ఏర్పాటుకు విరాళం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: స్థానిక ప్రసన్నాంజనేయస్వామి గర్భాలయం చుట్టూ ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు దాత ముందుకొచ్చారు. కొరిశపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన గన్నవరపు జీవరత్నం-సులోచన, అల్లుడు-కుమార్తె తుమ్మల రామకృష్ణ-అంజని పేరుతో రూ.1.07 లక్షల చెక్కును సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడుకు అందించారు. ఆమేరకు రసీదును సహాయ కమిషనర్ అందించారు.

దాతకు రసీదు అందిస్తున్న సహాయ కమిషనర్ తిమ్మానాయుడు

అధ్వానంగా మురుగు కాలువలు

పేరాల, న్యూస్‌టుడే: పట్టణంలోని 23వ వార్డు జై ప్రకాష్‌నగర్‌లో అంతర్గత మురుగు నీటి కాలువల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. ఈ కాలువలు నిర్మించి ఏళ్లు గడవడంతో వీటి నిర్మాణానికి వినియోగించిన రాళ్లు బయటపడి, పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు ఇదే వార్డులోని కొన్నిచోట్ల రోడ్లు సైతం దెబ్బతిన్నాయి. వర్షాలు పడిన సమయంలో డ్రైనేజీ పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని స్థానికులు తెలిపారు. సమస్యను అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేదంటున్నారు. సమస్య తీవ్రతను గుర్తించి వీటికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కాకోలుకు అభినందనల వెల్లువ

వెంకటేశ్వర్లును అభినందిస్తున్న తెదేపా నాయకులు

మార్టూరు, న్యూస్‌టుడే: తెదేపా బాపట్ల పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంపికైన కాకోలు వెంకటేశ్వర్లును తెదేపా నేతలు అభినందించారు. మార్టూరు పట్టణానికి చెందిన కాకోలుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో జిల్లా స్థాయిలో పదవి వరించింది. మంగళవారం మార్టూరుకు చెందిన తెదేపా నేతలు కామినేని జనార్దన్, కన్నెగంటి శ్రీనివాసరావు, కొర్రపాటి కాజారావులు కాకోలును పూలమాలలు, శాలువాతో సన్మానించారు.

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

వేటపాలెం: కఠారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 250 మంది విద్యార్థులు ఒంగోలుకు చెందిన ఎస్వీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత తాళ్లూరి నరసింహారావు రాత పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని పద్మావతి, ఉపాధ్యాయులు ఎస్ఎస్ శ్రీనివాస్, రేణుకాదేవి, సుబ్బారావు, నారాయణరెడ్డి, లలితాంబ, ఎస్ఎంసీ ఛైర్మన్ నాగమణి పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు చర్యలు

బల్లికురవ, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే దశలో ఉందని వెంటనే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని బల్లికురవ, గుంటుపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వీఏఏ నిరోషా పాల్గొన్నారు.

మూడు టిప్పర్లు పట్టివేత

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండలం మోటుపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను మంగళవారం పట్టుకున్నట్లు తహసీల్దార్ జె.ప్రభాకరరావు తెలిపారు. వీటిని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి అప్పగించినట్లు చెప్పారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు ఫిర్యాదును హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్‌కు వీఆర్వో నాగరాజు అందజేశారు. మరో వీఆర్వో షేక్ మునీర్ పాల్గొన్నారు.

బూదవాడలో రీసర్వే

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని బూదవాడ, కొండమంజులూరు, తూర్పు తక్కెళ్లపాడు గ్రామాల్లో రీ సర్వే గ్రామ సభలు నిర్వహించారు. రీసర్వే ర్యాలీలు నిర్వహించారు. తహసీల్దారు పోపూరి శింగారావు, డిప్యూటీ తహసీల్దారు అర్జున్ పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చీరాల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన కాలమానిని, దైనందినిని ఛైర్మన్ సాంబశివరావు ఆవిష్కరించారు. నాయకులు సురేష్, భిక్షాలబాబు, సీతారామరాజు, శ్రీనివాసరావు, రాజేష్, జానీ, శ్రీను, ఎం.శ్రీనివాసరావు, పిచ్చియ్య, నాగేశ్వరరావు, సూరిబాబు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి మండల ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో కాలమానిని, దైనందిని మంగళవారం ఆవిష్కరించారు మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో-2 కేవీ.శ్రీనివాసరావు, నేతలు సీహెచ్.శ్రీనివాసమూర్తి, కరిరామయ్య, మల్లికార్జునరావు, అంకయ్య పాల్గొన్నారు.

తితిదే అన్నప్రసాదానికి కూరగాయల వితరణ

నాగులపాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం అన్నప్రసాదానికి నాగులపాలేనికి చెందిన దాతలు మంగళవారం కూరగాయలు వితరణగా అందించారు. జడ్పీటీసీ సభ్యురాలు, దివంగత కొల్లా గంగాభవానీ జ్ఞాపకార్థం ఆమె భర్త మాజీ జడ్పీటీసీ సభ్యుడు కొల్లా సుభాష్‌బాబు ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని 10 వేల 10 కిలోలతో కూడిన వివిధ రకాల కూరగాయలను అందజేశారు. తితిదే నుంచి వచ్చిన ప్రత్యేక వాహనంలో వీటిని ఉంచి, ప్రత్యేక పూజల అనంతరం గోవిందనామ స్మరణతో ర్యాలీగా వాహనాన్ని తరలించారు.

వాహనానికి ప్రత్యేక పూజలు చేస్తున్న దాతలు, భక్తులు

సమన్వయంతో పనిచేయండి

చినగంజాం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రకృతి వ్యవసాయ, డీఆర్‌డీఏ వెలుగు, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆ శాఖ బాపట్ల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ జె.మోహన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం జి.పెదసుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులు ఎన్.రాజేష్, టి.జయరావులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో అధికారులు సన్మానించారు. ఏవో చంద్రశేఖర్, చినగంజాం పీహెచ్‌సీ వైద్యాధికారి సాయిశ్రీచరణ్, ఎంఈవో బి.అజయ్‌బాబు, అంగన్వాడీ సూపర్‌వైజర్ సులోచనరాణి, మాస్టర్ శిక్షకురాలు భారతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాపూరి శారద పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, చీరాల
S.O.P. No. 10/2025

బిట్వీన్
కూరాకుల మరిమ్మ ...పిటిషనర్
ఎదిరి
మేడికొండ ధనమ్మ ...రెస్పాండెంట్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నంబరులోని పిటీషనరు కుమారుడు కూరాకుల చిట్టిబాబు, S/o. ప్రభాకరరావు ది.06-02-24న మరణించి నారు. అతని మరణానంతరము రావలసియున్న ప్రావిడెంట్ ఫండ్ వగైరాల కొరకు గాను కావలసిన వారసత్వపు హక్కుపత్రము కొరకు పై కోర్టు వారి ముందు S.O.P.No.10/2025ను దాఖలు చేసియున్నారు. ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల వారు ది.22-01-2026న ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి యందు హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును. లేనిచో ఎవ్వరికి ఎట్టి అభ్యంత రములు లేవని భావించి శ్రీ కోర్టు వారు తగు ఉత్తర్వులు జారీ చేయగలరు.

"ఆదేశానుసారముగా"
స్థలం: చీరాల
తేది: 15-12-25

బూదరాజు శశికిరణ్
ఉల్లి పావని
న్యాయవాదులు, చీరాల, బాపట్ల జిల్లా
Cell No. 92474 66776

విద్యార్థినులకు ఆర్థిక సాయం

రామ్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే: విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు బండి సాహితీ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బండి అశోక్‌రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ బీటెక్ చదువుతున్న రిజ్వాన, షావింగ్‌లకు రూ.50 వేల చెక్కును ఆయన మంగళవారం రామ్‌నగర్‌లో అందించారు. డాక్టర్ ఐకేవీ ప్రసాద్, ప్రొఫెసర్ మస్తాన్, అబ్దుల్ కలాం వాకర్స్ గ్రూపు సభ్యులు ఆజాద్, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాలికలకు చెక్కు అందజేస్తున్న అశోక్‌రెడ్డి

వైభవంగా గ్రామోత్సవం

ధేనువకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామం ధేనువకొండలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల్లోని ఉత్సవమూర్తులకు మంగళవారం గ్రామోత్సవం నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధేనువకొండ, పేరాయపాలెం, బొమ్మనంపాడు తదితర గ్రామాల్లోని దేవతామూర్తులను ఊరేగించారు. ధేనువకొండలో 'నాగినేని' కుటుంబీకులు ఆనవాయితీగా తొలిపూజ చేశారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ సంచాలకుడు నాగినేని రామకృష్ణ నేతృత్వంలో సహకార సంఘం అధ్యక్షుడు అన్నాబత్తిన అజయ్‌బాబు, నీటిసంఘం అధ్యక్షులు నాగినేని రంగా, వేణుబాబు పాల్గొన్నారు.

రైతు బజారు ఏర్పాటుపై స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరులో రైతు బజారు ఏర్పాటుపై మంగళవారం మార్కెటింగ్ శాఖ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఆర్అండ్‌బీ అతిథి భవనం వెనుక గల స్థలాన్ని మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్, తహసీల్దార్ పి.బ్రహ్మయ్యతో పాటు పలువురు అధికారులు పరిశీలించి, వివరాలు నమోదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం నియోజకవర్గ కేంద్రాల్లో రైతు బజారులు నిర్మించే క్రమంలో భాగంగా స్థలాన్ని పరిశీలించినట్లు ఏడీ రమేష్ తెలిపారు. పరిశీలనలో తెదేపా నేత షేక్ షంషుద్దీన్, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ ఈఈ పవన్ కుమార్, ఏఈ రాజారావు, కార్యదర్శి సీతారామయ్య, వీఆర్వో వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

2,67,481 మందికి రూ.115.17 కోట్లు

నేడే పింఛన్ల పంపిణీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా ఒక్క రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం 2,67,481 మందికి రూ. 115.17 కోట్లు అందజేయనున్నారు. ఈ మొత్తాన్ని మంగళవారమే బ్యాంకుల నుంచి విత్‌డ్రా చేసి క్షేత్రస్థాయి సిబ్బందికి అందజేశారు. జిల్లాకు మంజూరైన వాటిలో 390 కొత్త పింఛన్లు ఉన్నట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి తెలిపారు.

గుట్ట గుటుక్కు

చిత్తూరు మండలంలోని గువ్వకల్లు పంచాయతీ దిగువకండ్రిగలో దృశ్యమిది. ఇక్కడ ఎకరం భూమి విలువ రూ.25 లక్షల పైనే ఉంది. అలాంటి ప్రాంతంలో ఓ వ్యక్తి రెండు ఎకరాల మేర ఉన్న గుట్ట చదును చేసి గుట్టుగా మట్టి తరలించాడు. రోజుకు 40 ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు గుట్టపై ఏకంగా మామిడి మొక్కలు సైతం నాటేశాడు. కేవలం దిగువకండ్రిగలోనే కాకుండా ఇదే మండలంలోని చెన్నమ్మగుడిపల్లి చెరువులోనూ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని చిత్తూరు అర్బన్ తహసీల్దారు కల్యాణి తెలిపారు. – ఈనాడు– చిత్తూరు

ముక్కోటి.. తరించె భక్తకోటి

కనులపండువగా సాగిన రథోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వీవీఐపీలు, వీఐపీలు అనంతరం ఈ-డిప్ కలిగిన భక్తులను దర్శనానికి అనుమతించారు. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు వీఐపీలకు ప్రారంభమైన దర్శనం ఉదయం 7.30 గంటల వరకు కొనసాగింది. తితిదే అధికారులు ముందుగా ప్రకటించిన సమయం కన్నా రెండు గంటలు ఎక్కువ సమయం పట్టింది.

ఆలయం వద్ద ఆకట్టుకున్న ఫల పుష్పాలంకరణ

ఆలయం ఎదుట సినీ కథానాయిక శ్రీలీల

టోకెన్లు కలిగిన భక్తులనే అనుమతించడంతో త్వరితగతిన దర్శనం లభించింది. క్యూలైన్‌లోని భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా అన్నప్రసాదాలు, పానీయాలను అందిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు 44,854 మంది భక్తులు దర్శించుకున్నారు.

అఖిలాండం వద్ద భక్తుల హారతులు

భక్తులతో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

కట్టుదిట్ట భద్రత

సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ, సీవీఎస్‌వో

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: శ్రీవారి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల, తిరుపతితోపాటు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డు, భక్తుల ప్రవేశ పాయింట్లు, క్యూలైన్లు తదితర కీలక ప్రాంతాలను పరిశీలించారు.

ఆలయం వద్ద భక్తులు

కొత్త జిల్లాలకు శ్రీకారం

- రాష్ట్రంలో అత్యధిక జనాభా తిరుపతిలోనే
- పలమనేరు డివిజన్ పరిధిలో ఐదు మండలాలే
- మంగళవారమే తుది నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: జిల్లాల పునర్విభజనకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం మంగళవారమే విడుదల చేసింది. ఈ నెల 31న గెజిట్ విడుదల చేస్తారని భావించినా ఒకరోజు ముందుగానే ఉత్తర్వులు ఇచ్చింది. బుధవారం నుంచే జిల్లా, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు అమలులోకి వస్తాయని పేర్కొంది.

విశేషాలివీ

- గెజిట్ ప్రకారం రాష్ట్రంలోనే అత్యధిక జనాభా తిరుపతి జిల్లాలోనే ఉంది. మూడు రెవెన్యూ డివిజన్లు, 36 మండలాలతో 29,47,547 మంది జనాభా ఉండనున్నారు.
- చిత్తూరు జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లు ఉన్నా 28 మండలాలే ఉన్నాయి.
- పుంగనూరులోని నాలుగు మండలాలు అన్నమయ్య జిల్లాలో చేరడంతో 2,29,727 జనాభా తగ్గింది. ప్రస్తుతం 16,43,224 జనాభానే ఉండనుంది.

నియోజకవర్గానికే డివిజన్ పరిమితం

పలమనేరు డివిజన్‌లో గతంలో పది మండలాలు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 5కు తగ్గింది. పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం మండలాలు అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లలోకి వెళ్లగా బంగారుపాళ్యం చిత్తూరులో చేరింది. దాంతో పలమనేరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలే పలమనేరు డివిజన్‌లో ఉంటాయి. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు కుప్పం రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి.

తిరుపతి ఆర్డీవోపై పెరగనున్న భారం

కలెక్టరేట్‌కు వచ్చే రెవెన్యూ అర్జీల్లో సింహభాగం తిరుపతి డివిజన్ పరిధిలోనే ఉన్నాయి. తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో భూమి విలువ ఎక్కువగా ఉండటంతో సమస్యలూ అధికంగానే ఉన్నాయి. ఇప్పుడు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు చేరడంతో ఈ రెవెన్యూ డివిజన్‌లోని మండలాల సంఖ్య 14కు చేరనుంది. దీంతో తిరుపతి ఆర్డీవో కార్యాలయంపై మరింత పనిభారం పెరగనుంది. ఇందుకు అనుగుణంగా సిబ్బంది ఉంటేనే రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయి.

డివిజన్ల వారీగా మండలాలిలా..

సూళ్లూరుపేట (11): ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ, వాకాడు, చిట్టమూరు, బీఎన్‌కండ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు.

శ్రీకాళహస్తి (11): శ్రీకాళహస్తి, తొట్టంబేడు, రేణిగుంట, ఏర్పేడు, కేవీబీపురం, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, బాలాయపల్లి, వెంకటగిరి, డక్కిలి.

తిరుపతి (14): తిరుపతి అర్బన్, తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, యర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు, వడమాలపేట, పుత్తూరు, కోడూరు, పెనగలూరు, చిట్వేల్, పుల్లంపేట, ఓబులవారిపల్లె.

25 మండలాలతో అన్నమయ్య జిల్లా

మదనపల్లె కేంద్రంగా ఏర్పాటయ్యే అన్నమయ్య జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు, 25 మండలాలున్నాయి. మదనపల్లెలో 11, కొత్తగా ఏర్పాటైన పీలేరులో ఎనిమిది, రాయచోటి డివిజన్‌లో ఆరు మండలాలు ఉన్నాయి.

రబీకి సరిపడా యూరియా నిల్వలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న రబీ సీజన్‌కు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. మంగళవారం వీసీలో వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. త్వరలో 500 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని తెలిపారు.

పల్లె రహదారులకు మహర్దశ

గత వైకాపా పాలనలో రహదారులను పట్టించుకోలేదు. పంచాయతీలతోపాటు జిల్లా, రాష్ట్ర రహదారులూ అధ్వానంగా ఉన్నాయి. ప్రస్తుతం వీటి మరమ్మతులు, నిర్వహణపై శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ ఏడాది చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లకు కలిపి రూ. 225.98 కోట్లు విడుదల చేశారు. మే నెలలో వచ్చిన నిధులతో కొంతవరకు పనులు పూర్తి చేశారు. తాజాగా డిసెంబరులో మరికొంత సొమ్ము వచ్చింది.

- పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బీ రహదారులకు ఇచ్చిన నిధులు: రూ.225.98 కోట్లు

అతివలకు భరోసా

తగ్గిన నేరాలు..

వార్షిక నివేదిక వెల్లడించిన ఎస్పీ తుషార్‌డూడి

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

జిల్లాలో మారుమూల గ్రామాల్లో డ్రోన్ కెమెరాలు, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలను తగ్గించామని ఎస్పీ తుషార్‌డూడీ పేర్కొన్నారు. గతేడాది కంటే కేసులు తగ్గాయన్నారు. సైబర్ నేరాల్లో రూ. 68.44 లక్షలు, చోరీల్లో రూ. 8.39 కోట్లు రికవరీ సాధించామన్నారు. రూ. 2.4 కోట్ల విలువైన చరవాణులను బాధితులకు అప్పగించామన్నారు. చిత్తూరు పోలీసు అతిథి గృహంలో మంగళవారం వార్షిక నివేదికను ఎస్పీ విడుదల చేశారు.

మహిళలకు అండగా..

జిల్లాలో మహిళలకు భరోసా కల్పించేలా వ్యవస్థను పటిష్ఠం చేశాం. వారి భద్రత కోసం చిత్తూరులో 3, నగరి, కుప్పం, పలమనేరులో ఒక్కొక్క శక్తి బృందాలను ఏర్పాటు చేశాం. చిత్తూరు నగరంలో బాలికను సామూహిక అత్యాచారం చేసిన నిందితులను తర్వాత రోజే అరెస్టు చేశాం.

మహిళలపై నేరాలు	
2024	507
2025	443

ముఖ్యమైన కేసులు.. • మహిళలపై నేరాలు: 443 • పోక్సో: 56 • సైబర్ క్రైం: 19 • అత్యాచారం: 7 • యాసిడ్ దాడులు: 1 • పీడీ యాక్టు: 1

రూ.2.77 కోట్ల జరిమానా..

రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ఠాణాల పరిధిలో అవగాహన కల్పించాం. శిరస్త్రాణం, మద్యం, బ్లాక్‌స్పాట్‌ల గురించి తెలియజేస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపిన 2,772 మందికి రూ. 10 వేల చొప్పున రూ. 2.77 కోట్ల జరిమానా విధించాం. మైనర్ డ్రైవింగ్‌లో 100 వాహనాలను సీజ్ చేసి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చాం.

జిల్లాలో కేసులు	
ఏడాది	మొత్తం
2024	7,034
2025	5,216

చోరీల వివరాలు..

- కేసులు: 426
- పోగొట్టుకున్నది: రూ.11.52 కోట్లు
- ఛేదించినవి: 207
- రికవరీ: రూ.8.39 కోట్లు

- న్యూస్‌టుడే, చిత్తూరు (నేరవార్తలు)

నవోదయం! 2026

ఎల్‌జీ యూనిట్ పనులు ప్రారంభిస్తున్న మంత్రి లోకేశ్, కంపెనీ ప్రతినిధులు

ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్.. ఆహారశుద్ధి గమ్యస్థానం

తిరుపతి జిల్లాను ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్, చిత్తూరు జిల్లాను ఆహారశుద్ధి పరిశ్రమల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడ్డాయి. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రానికి వచ్చిన తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి తిరుపతి జిల్లాకే వచ్చింది. ఎల్‌జీ కంపెనీ, 5 అనుబంధ యూనిట్లకు కలిపి రూ. 5,840 కోట్ల పెట్టుబడి పెట్టారు. విశాఖ వేదికగా జరిగిన సదస్సు, కేబినెట్ ఆమోదించిన వాటితో కలిపి ఇప్పటివరకు తిరుపతి జిల్లాలో 77 సంస్థలు పెట్టుబడులకు ఆసక్తి చూపాయి. రూ. 96వేల కోట్లతో 1.88 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇందులో 80 శాతం 2026లో గ్రౌండింగ్ అవుతాయని, 20 శాతం ఉత్పత్తి ప్రారంభిస్తాయని అధికారులు భావిస్తున్నారు.

- చిత్తూరులో 25 కంపెనీలు రూ. 14వేల కోట్ల పెట్టుబడులకు ముందుకురాగా 47వేల మందికి ఉపాధి దొరుకుతుంది. వీటిలో 70 శాతం కార్యరూపం దాలుస్తాయని, 30 శాతం కంపెనీలు ఉత్పత్తి మొదలుపెడతాయని అంచనా.

- ఈ ఏడాది జిల్లాలో సాగు నీటి పరవళ్లు.. పెట్టుబడుల హోరు
- కొనసాగిస్తే కొత్త ఏడాదిలో సమగ్రాభివృద్ధికి బాటలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఆరు నెలలు నిస్తేజంగా ఉన్న వివిధ శాఖల్లో కదలిక తెచ్చింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి గేర్ మార్చి ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడంతోపాటు దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆహ్వానించే పరుగులో పడింది. సాగునీటి ప్రాజెక్టులకు పట్టిన గ్రహణాన్ని తొలగిస్తూ వచ్చింది. ఇదే వేగం కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. ఉమ్మడి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్లడం ఖాయం.

- ఈనాడు- చిత్తూరు, తిరుపతి

గాలేరు- నగరి కదిలితేనే

శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు చివర్లో ఉన్న కుప్పానికి చేరాయి. అనంతరం పలమనేరు, పుంగనూరు జలకళ సంతరించుకొన్నాయి. గాలేరు- నగరి ప్రాజెక్టు మాత్రం అడుగు ముందుకు పడలేదు. అటవీ శాఖ అడ్డంకుల కారణంగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించినా ప్రభుత్వం మాత్రం పాలనామోదం ఇవ్వలేదు. మరోవైపు హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. నిధులు ఖర్చు చేస్తే వచ్చే ఏడాది జూన్ నాటికి పీలేరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు రైతాంగానికి కష్టాలు తీరుతాయి.

చిరు వ్యాపారికి రూ.12.30 కోట్ల పెనాల్టీ?

చిత్తూరు (జిల్లా పంచాయతీ): జిల్లాలో తుక్కు మాఫియా అక్రమాలు పెరిగిపోయాయి. రూ. 400 కోట్లు అక్రమంగా రిటర్న్స్ తీసుకున్నట్లు విచారణ అధికారులు ఇప్పటికే తేల్చారు. వందల మంది అమాయకుల పేరుతో నకిలీ సంస్థలను రిజిస్ట్రేషన్ చేసి, చేయని వ్యాపారం చేసినట్లు లెక్క చూపి రిటర్న్స్ కాజేశారు. దీంతో కొందరు బాధితులు అజ్ఞాతంలోకి వెళ్లిపోగా, మరికొందరు పోలీసులను ఆశ్రయించి రక్షించాలని వేడుకుంటున్నారు. తాజాగా నగరంలో తోపుడు బండిపై వీధి వ్యాపారం చేసుకునే వ్యక్తికి రూ. 12.30 కోట్లు పెనాల్టీ నోటీసులు జారీ అయ్యాయని, ఆయన కోసం ఇంటెలిజెన్స్ అధికారులు గాలిస్తున్నారన్న వార్తలు మంగళవారం నగరంలో సంచలనమయ్యాయి.

8లో రైతేరాజు

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

కేంద్ర నిధులపై మీ పెత్తనం ఏమిటి?

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

జడ్పీ స్థాయీ సంఘ సమావేశంలో ఛైర్మన్ నిరసన

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడం ఏమిటని.. కేంద్ర నిధులపై మీ పెత్తనం ఏమిటని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ప్రశ్నించారు. ఆయన తన కార్యాలయంలో జడ్పీ ఒకటి, ఏడు, రెండు, నాలుగు స్థాయీ సంఘ సమావేశాలను మంగళవారం నిర్వహించారు. ఆర్థిక సంఘం నిధులు విడుదలై ఏడాదిన్నర కాగా.. ఇప్పుడు నిలిపివేయడాన్ని తప్పుబట్టారు. ప్రజాప్రతినిధులను అగౌరవపర్చినందుకు నిరసన తెలుపుతున్నట్లు ప్రకటించారు.

- తాగునీటి బోర్లకు విద్యుత్ సరఫరాకు రెండు, మూడు స్తంభాలు అవసరమైతే అధికారులు ఇవ్వడం లేదని పలువురు జడ్పీటీసీ సభ్యులు ఫిర్యాదు చేశారు. పుంగనూరు-సదుం, పీలేరు-భాకరాపేట వయా యల్లమంద, కుప్పం-కొలమాసనపల్లె రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ప్రస్తావించారు. మూడు, ఆరు స్థాయీ సంఘ సమావేశాలు జడ్పీ వైస్ ఛైర్మన్ ధనంజయరెడ్డి, ఐదో స్థాయీ సంఘం ఛైర్‌పర్సన్, తవణంపల్లె జడ్పీటీసీ సభ్యులు భారతి అధ్యక్షతన జరిగింది.

- సమావేశాలకు రెండు, మూడు శాఖలు మినహా మిగిలిన అధికారులు హాజరు కాలేదు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు సంబంధించి గైర్హాజరైన అధికారులను గుర్తించి కారణం తెలుసుకోవాలని ఛైర్మన్ జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటనారాయణను ఆదేశించారు.

యాంత్రీకరణకు ఎదురుచూపులేనా..?

సర్వేకే పరిమితమైన పథకం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రైతన్నకు తోడ్పాటు అందించాల్సిన యాంత్రీకరణ పథకం పేరుకే అన్నట్లుగా మిగిలిపోయింది. వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇస్తున్నా.. రైతులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. గతంలో ఉమ్మడి జిల్లాకు రూ. 35కోట్లకు పైగా కేటాయించేవారు. జిల్లాల విభజన తర్వాత రూ. 10కోట్లకే పరిమితమైంది.

జిల్లాలో సాగు వివరాలు హెక్టార్లలో	
ఖరీఫ్	79 వేలు
రబీ	29 వేలు
ఉద్యాన పంటలు	79 వేలు

ఉపకరణాలే కీలకం..

ఖరీఫ్ ముగిసింది.. రబీ మూడు నెలలు గడిచిపోయింది.. ఇంతవరకు యంత్రాల ఊసే లేదు. పథకం అమలు చేయాలంటే ఏయే ఉపకరణాలు సరఫరా చేయాలి? వాటి నాణ్యత ప్రమాణాలు, ధరల నిర్ణయం, సరఫరాదారుల ఎంపిక, టెండర్లు పిలవడం.. రైతులకు తెలియజేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం ఇలా ఎన్నో దశలున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రకటన జారీ చేసినా.. రైతులకు యంత్ర పరికరాలు అందాలంటే కనీసం నెల రోజులకు పైగా సమయం పడుతుంది.

ముందుకు సాగని సర్వే

జిల్లాలో యాంత్రీకరణ సర్వే ముందుకు సాగలేదు. వ్యవసాయ శాఖ ప్రస్తుతం జిల్లాలో ఉన్న సాగు యాంత్రీకరణ పరికరాలు, ఇంకా ఏం అవసరం, ఎన్ని కావాలి.. తదితర అంశాలపై జిల్లాలోని 314 రైతు సేవా కేంద్రాల పరిధిలో సర్వే చేపట్టారు. ఇప్పటి వరకు కేవలం 6,534 మంది రైతుల సర్వే వివరాలు మాత్రమే నమోదు పూర్తయ్యింది.

అధిక నిధులిస్తేనే.. ఫలితం

గతేడాది యాంత్రీకరణ పథకానికి వ్యవసాయ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 75కోట్లు కేటాయించింది. ఆర్థిక సంవత్సరం చివరలో పథకం అమలు కావడంతో ఎక్కువ మందికి ప్రయోజనం కలగలేదు. ఈ ఏడాది కేటాయింపులు పెంచాలని అన్నదాతలు కోరుతున్నారు. సకాలంలో రాయితీపై ట్రాక్టర్లు, వివిధ రకాల మడకలు, స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు అందించాల్సిన అవసరం ఉంది.

1 నుంచి జీవన ధ్రువపత్రాల సమర్పణ

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనర్లు తమ జీవన ధ్రువపత్రాలను జనవరి ఒకటి నుంచి ఫిబ్రవరి 28 లోపు సమర్పించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 1 నుంచి పింఛను నిలిపేస్తారని జిల్లా ఖజానా శాఖ అధికారి రామచంద్ర తెలిపారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్, వ్యక్తిగత సీఎఫ్ఎంఎస్ లాగిన్, ఏదైనా ఉప ఖజానా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పింఛనర్లు ఆధార్, చరవాణి (ఓటీపీ కోసం), పీపీవో సంఖ్య, బ్యాంకు ఖాతాలు సరిచూసుకోవాలన్నారు.

మంచి అలవాట్లతో జీవనశైలిలో మార్పులు

మహిళకు ధ్రువపత్రం ఇస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్

పూతలపట్టు, న్యూస్‌టుడే: పరిశుభ్రమైన అలవాట్లు జీవన శైలిని మారుస్తాయని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్ పేర్కొన్నారు. మండలంలోని గువ్వలకాలనీలో మంగళవారం గిరిజన వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఎన్ని కష్టాలున్నా పిల్లలను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. పిల్లలు చదివితే కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా మెరుగుపడుతుందన్నారు. కార్యదర్శులు వారంలో రెండు రోజులు గ్రామంలో పరిశుభ్రతను పరిశీలించాలని సూచించారు. సర్పంచి మసలామణి, తహసీల్దారు రమేష్‌బాబు, వైద్యులు ప్రియాంక, నాయకులు దొరబాబుచౌదరి, చంద్రమౌళి, మురళి, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు:
80085 13290

(c) eenadu

పరుగుల వరద.. ప్రేక్షకుల కేరింత

☛ ఉత్సాహంగా.. 'ఈనాడు' క్రికెట్ మ్యాచ్‌లు

ఎస్వీయూ తారకరామ మైదానంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల , సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్ల మధ్య మ్యాచ్

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లతో పరుగుల వరద పారించగా.. బౌలర్లు తేలిపోయారు. ఫలితంగా బ్యాటర్లు సత్తా చాటిన జట్లు విజేతలుగా నిలిచాయి. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ మ్యాచ్‌లు మంగళవారం ఇలా సాగాయి.

గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం

బౌలింగ్‌లో మెరిసిన ఎస్‌డీహెచ్‌ఆర్

విజేత తిరుపతి ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల జట్టు

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఆర్. తేజేస్(4 వికెట్లు సాధించాడు)

వేదవ్యాస డిగ్రీ కళాశాల పుత్తూరు, ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల తిరుపతి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన వేదవ్యాస బౌలింగ్ ఎంచుకుంది. ఎస్‌డీహెచ్‌ఆర్ నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. తర్వాత వేదవ్యాస జట్టు 8.1 ఓవర్లలో కేవలం 33 పరుగులకు ఆలౌట్ కావడంతో ఎస్‌డీహెచ్‌ఆర్ 65 పరుగుల భారీ తేడాతో గెలిచింది. జట్టులో తేజేష్ 4 పరుగులిచ్చి 4 వికెట్లు తీసి ఉత్తమ బౌలర్‌గా నిలిచాడు.

పీవీకేఎన్‌కు.. వాక్ ఓవర్

వాక్ ఓవర్ పొందిన పీవీకేఎన్ చిత్తూరు జట్టు

ఆదిశంకర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ గూడూరు, పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చిత్తూరు జట్ల మధ్య జరగాల్సి ఉండగా, ఆదిశంకర జట్టు గైర్హాజరు కావడంతో పీవీకేఎన్ జట్టుకు వాక్ ఓవర్ ఇచ్చారు. దీంతో పీవీకేఎన్ జట్టు తదుపరి మ్యాచ్‌కు అర్హత సాధించింది.

లిఖిత్ మెరుపులు.. బీఎస్ఆర్ గెలుపు

సత్తాచాటిన బీఎస్ఆర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బి.లిఖిత్ కుమార్

బీఎస్ఆర్ డిగ్రీ కళాశాల తిరుపతి, విజయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చిత్తూరు జట్ల మధ్య మ్యాచ్ పోటాపోటీగా సాగింది. టాస్ గెలిచిన బీఎస్ఆర్ బౌలింగ్‌ను ఎంచుకోగా, విజయం 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. 67 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బీఎస్ఆర్ 5 ఓవర్లలో లక్ష్యాన్ని అందుకుని 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో బి.లిఖిత్ కుమార్ 2 ఓవర్లలో 1 మెయిడెన్, 2 వికెట్లతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు.

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

విజయం సాధించిన.. ఎస్వీ ఆర్ట్స్

విజేత తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల జట్టు

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ విష్ణు వర్ధన్ (41 పరుగులు)

ఎస్వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సూళ్లూరుపేట, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల తిరుపతి మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఎస్వీఎస్ఎస్‌సీ బౌలింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన ఎస్వీ ఆర్ట్స్ 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన ఎస్వీఎస్ఎస్‌సీ 10 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 75 పరుగులకే పరిమితమైంది. 23 పరుగుల తేడాతో ఎస్వీ ఆర్ట్స్ విజయం సాధించింది. జట్టులో విష్ణువర్ధన్ (32 బంతుల్లో 4×5), 41 పరుగులతో ఉత్తమ బ్యాటర్‌గా నిలిచాడు.

ఏడు వికెట్ల తేడాతో.. సిద్ధార్థ సత్తా

విజయం సాధించిన సిద్ధార్థ సి.గొల్లపల్లి విద్యార్థులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఆశిష్ రెడ్డి

మోహన్‌బాబు యూనివర్సిటీ రంగంపేట, సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సి.గొల్లపల్లి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచిన సిద్ధార్థ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన మోహన్‌బాబు వర్సిటీ నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 94 పరుగులు చేసింది. లక్ష్యాన్ని సిద్ధార్థ 8.4 ఓవర్లలో 97 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో ఆశిష్ రెడ్డి (15 బంతుల్లో 4×5) 31 పరుగులు, బౌలింగ్‌లో 1 వికెట్‌తో ఆల్ రౌండర్‌గా నిలిచారు.

అత్యధిక స్కోర్‌తో.. ఎస్వీయూ

గెలుపొందిన ఎస్వీయూ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా జె.చిన్న

విజయం డిగ్రీ కళాశాల చిత్తూరు, ఎస్వీయూ కాలేజ్ తిరుపతి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎస్వీయూ అత్యధిక స్కోర్ నమోదు చేసింది. టాస్ గెలిచిన విజయం కళాశాల బౌలింగ్ చేయగా, బ్యాటింగ్ చేసిన ఎస్వీయూ నిర్ణీత 10 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. తర్వాత బరిలో దిగిన విజయం 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 36 పరుగులకే పరిమితమైంది. ఎస్వీయూ 118 పరుగుల తేడాతో విజయం సాధించింది. జట్టులో జె.చిన్న (34 బంతుల్లో 4×12) 72 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
FM Partner
TV Partner
Organised by ఈనాడు

నేడు 31.12.2025

గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్, జూనియర్స్)

ఉదయం 8:00: సీకాం డిగ్రీ కళాశాల, తిరుపతి × ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు (సీనియర్స్)
ఉదయం 10:30: ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, తిరుపతి × గీతం జూనియర్ కళాశాల, రామాపురం (జూనియర్స్)
మధ్యాహ్నం 2:00: శ్రీవివేకానంద జూనియర్ కళాశాల, పలమనేరు × ప్రభుత్వ ఐటీఐ, శాంతిపురం (జూనియర్స్)

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

ఉదయం 8:00: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి × వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పి.కొత్తకోట
ఉదయం 10:30: చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి × నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, గూడూరు
మధ్యాహ్నం 2:00: సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి × ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం

రేపు 01.01.2026

గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (జూనియర్స్)

ఉదయం 8:00: బీఎస్ఆర్ జూనియర్ కళాశాల, తిరుపతి × సీకాం జూనియర్ కళాశాల, తిరుపతి
ఉదయం 10:30: ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల, తిరుపతి × అక్షర జూనియర్ కళాశాల, నాగలాపురం
మధ్యాహ్నం 2:00: ప్రభుత్వ జూనియర్ కళాశాల, నాగలాపురం × ప్రభుత్వ జూనియర్ కళాశాల, వరదయ్యపాలెం

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (జూనియర్స్)

ఉదయం 8:00: ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తిరుపతి × గీతం జూనియర్ కళాశాల, తిరుపతి భవానీనగర్.
ఉదయం 10:30: వేము పాలిటెక్నిక్ కళాశాల, పి.కొత్తకోట × ఆర్కే విద్యాలయ జూనియర్ కళాశాల, చిత్తూరు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిత్తూరు జిల్లా కేంద్రంలోని చర్చివీధి శ్రీకృష్ణ మందిరంలో విశేష పూజలు చేశారు. శ్రీకృష్ణుడు వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.
- న్యూస్‌టుడే, చిత్తూరు (సంతపేట)

SRI VENKATESWARA UNIVERSITY:: TIRUPATI
e-Procurement Short Tender Notice (7 Days)
Tender No.31/UEO-HD/SVU/TPT/ 2025-26, Dt:29-12-2025. For details log on to https://www.tender.apeprocurement.gov.in and Tender Schedule Down-load Ending and Bid submission closing Date:05-01-2026 at 09.30 A.M & 10.30 A.M from Nit No.241 to 248
Sd/ M. Bhupathi Naidu
REGISTRAR
S.V. University, Tirupati

పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా మాధవయ్య

మాట్లాడుతున్న నాగేశ్వరరావు, చిత్రంలో మాధవయ్య తదితరులు

పుత్తూరు, న్యూస్‌టుడే: పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా గంజి మాధవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్రాధ్యక్షుడు జి.వి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. సంఘ రాష్ట్ర సమావేశం మంగళవారం పుత్తూరులో నిర్వహించారు. మాధవయ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్నారని, గతంలో పుత్తూరు ఎంపీపీగా, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేశారన్నారు. మాధవయ్య మాట్లాడుతూ.. పద్మశాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

గజాసురుడిపై గజముఖుడు

పురవీధుల్లో ఊరేగుతున్న వినాయకస్వామి

కాణిపాకం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి గజాసుర వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో మంగళవారం రాత్రి ఊరేగారు. ఉభయదారులతో స్వామివారి మూలమూర్తికి సంప్రదాయబద్ధంగా అభిషేకం నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు అలంకార మండపం వద్ద పూజలు చేశారు. ఆలయ పర్యవేక్షకుడు కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రవి, భక్తులు పాల్గొన్నారు.

పలమనేరు పట్టణ ప్రణాళికకు ఆమోదం

మొదలు కానున్న సర్వే పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరు మున్సిపాలిటీ మాస్టర్‌ప్లాన్ అమలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎప్పటి నుంచో ప్లాన్ అమలు చేయడానికి అధికారులు యత్నిస్తున్నారు. కాలయాపన చేసినా కూటమి ప్రభుత్వంలో కార్యరూపం దాల్చింది. ప్రస్తుతం అధికారులు పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మరో రెండు నెలల్లో ఈ పనులు పూర్తి చేసి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

రోడ్డు విస్తరణ ఇలా..
ఎంబీటీ రహదారి: 200 అడుగుల
గుడియాత్తం, మదనపల్లె రోడ్డు: 100 అడుగులు
బజారువీధి, జవిలివీధులు: 60

పలమనేరు ఏరియల్ వ్యూ

లాభమేంటి..?

పట్టణంలో ఎప్పుడో 20 ఏళ్ల కిందటి జనాభాకు తగ్గట్లు రోడ్లు ఉన్నాయి. పెరిగిన జనాభాకు అనుగుణంగా వాటిని విస్తరించాల్సి ఉంది. ఈ ప్లాన్ ద్వారా ఇరుకుగా ఉన్న రోడ్లను మరో 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా వెడల్పు చేసి రాకపోకలు సులభతరం చేయడానికి పనులు చేపడతారు.

సర్వేలో గుర్తించే అంశాలు

సర్వే చేసే సమయంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను మొదట గుర్తిస్తారు. ఇక ఎంత విస్తీర్ణంలో నిర్మాణాలు ఉన్నాయనే విషయాలకు అనుగుణంగా ఆస్తి పన్ను వసూలు ఉంటుంది.

త్వరలో పనులు ప్రారంభం..

మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సర్వే త్వరలో ప్రారంభిస్తాం. ప్రజల అవసరాలు, ఇబ్బందులను గుర్తిస్తాం. దానికి అనుగుణంగా మరో 20 సంవత్సరాలకు ఉపయోగపడేలా మొదట రోడ్లను అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం దీనికి సంబంధించి జీవో వచ్చింది. ఇంకా ఉన్నతాధికారుల నుంచి ఆమోదం రావాల్సి ఉంది.
- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

వరసిద్ధుడి సన్నిధిలో ప్రముఖులు

ఆలయ నిర్మాణ దాతలు ఐకా రవి, శ్రీనివాస్‌కు జ్ఞాపికను ఇస్తున్న ఏఈవో రవీంద్రబాబు

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవిదేవి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆలయ పునర్‌నిర్మాణ దాతలు ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్, పెడన ఎమ్మెల్యే కాగితపు కృష్ణప్రసాద్, ఆర్టీఐ కమిషనర్ చావలి సునీల్ పూజల్లో పాల్గొన్నారు. ఈవో పి.కిశోర్, ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు స్వాగతం పలికారు. ● వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. పాలకమండలి ఛైర్మన్ ఎం.మణినాయుడు, ఈవో పి.కిశోర్, సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించారు.

EENADU e Classifieds

AGRI BUSINESS
మామిడి, ఇతర పంటల తెగుళ్ల నివారణకు వేప నూనె మా వద్ద లభించును (Water soluble) - SR ఆర్గానిక్స్, చిత్తూరు. సెల్: 94403 92641.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
గూడూరుకు 5 కి.మీ. పరిధిలో 1 3/4 ఎకరము పొలము అమ్మబడును. వివరములకు సెల్: ✆ 96522 14810.

PLOT FOR SALE
GENERAL
తిరుపతికి అతి సమీపంలో చెన్నై to తిరుపతి హైవే పక్కన కమర్షియల్ ప్లాట్ కొలతలు 100 x 170 (472 అం.) వెంగలరాజు కండ్రిగ. ✆7993145689.

JOBS
డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.
తిరుపతి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. 85004 05004, 89854 22255.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రోత్సాహముంది.. పరిశ్రమించాలి

ఔత్సాహికులకు పెద్ద ఎత్తున రాయితీ రుణాలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: వ్యాపారం చేయాలని.. పరిశ్రమ పెట్టాలనే ఆలోచన ఉన్న వారికి ప్రభుత్వం జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ప్రోత్సాహాన్నిస్తోంది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఈ అవకాశం కల్పిస్తోంది. రాయితీ రుణాలతోపాటు వివిధ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయి.

సంవత్సరం 2024-25
లక్ష్యం 71
గ్రౌండింగ్ 173

కావాల్సినవి: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు విద్యార్హత పత్రాలు, పరిశ్రమ ప్రాజెక్టు రిపోర్టు, రేషన్ కార్డు, కుల/ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్, పాన్‌కార్డు వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి. రుణం పొందాలనుకుంటున్న బ్యాంకు, వ్యక్తిగత వివరాలు అందించాలి. ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు, ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. యూనిట్ల స్థాపన, రుణాల మంజూరుకు సిఫార్సు చేస్తారు.

యూనిట్లు: ఆహార ప్రాసెసింగ్, తయారీ, టైలరింగ్, అగరుబత్తీలు, కలబంద ఉత్పత్తులు, వాటర్ సర్వీసింగ్, స్టేషనరీ, సబ్బులు, ఫర్నీచర్, కొబ్బరి పీచు ఉత్పత్తులు, కుండలు, చెక్కబొమ్మలు, ప్రింటింగ్, హార్డ్‌వేర్, కంప్యూటర్, మొబైల్ సర్వీసింగ్, అల్యూమినియం, స్టీలు పాత్రల తయారీ ఇలా 120 లఘు పరిశ్రమల్ని ప్రారంభించవచ్చు. పర్యావరణానికి హాని కలిగించే యూనిట్లకు అనుమతులు ఇవ్వరు.

రుణాలు ఇలా: సేవా పరిశ్రమలకు రూ.20 లక్షలు, ఉత్పత్తి పరిశ్రమలకు రూ.50 లక్షల వరకు రుణాలు అందిస్తారు. గతంలో రూ.10 లక్షలు, రూ.25 లక్షల చొప్పున ఇచ్చేవారు. ఈసారి రుణాల పరిమితిని పెంచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులకు రుణంలో 35 శాతం రాయితీ దక్కుతుంది. జనరల్ కేటగిరీతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి 25 శాతం రాయితీ అందిస్తారు.

■ స్వయం ఉపాధి ద్వారా రాణించాలనుకునే వారికి పీఎంఈజీపీ పథకం నిరుద్యోగులకు ప్రయోజనకారి అని జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సూరిబాబు తెలిపారు.

దొరవారి చెరువు కట్ట.. ఆక్రమిస్తే ఎట్టా..?

దొరవారి చెరువు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటినగరం సంస్థానాధీశులు నిర్మించిన దొరవారి చెరువు కట్ట ఆక్రమణలకు గురవుతోంది. సంస్థానాధీశులు గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండడానికి చుట్టూ చెరువులను, కుంటలను తవ్వి వర్షపునీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. కళ్లెదుటే ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకున్న నాథుడే కరవయ్యాడు.

దక్షిణ భారత దేశంలోనే పెద్దదైన స్కంధ పుష్కరిణిలో నీరు నిల్వ ఉండేలా దొరవారి చెరువు అప్పట్లో తవ్వించారు. ఈ చెరువులో నీరుంటే పుష్కరిణిలోకి ఊట నీరు చేరుతుంది. వైకాపా పాలనలో కొందరు దళారులు ఈ చెరువు కట్టను తవ్వి మట్టి విక్రయించేసి సొమ్ము చేసుకున్నారు. చెరువు కట్ట దెబ్బతినడంతో ఇందులో నీరు పూర్తి స్థాయిలో నిలవడం లేదు. దీని చుట్టూ కొందరు రైతులు ఆక్రమణలకు పాల్పడ్డారు. చెరువులో ఏకంగా పంట పొలాలకు దారి ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. దీన్ని ఇష్టారాజ్యంగా తవ్వేయడంతో పాటు గ్రామంలోని వ్యర్థాలను ఇక్కడే వేస్తుండటంతో చెరువులో నీరు కలుషితమవుతోంది. తితిదే పరిధిలో ఉన్న పుష్కరిణిలోకి ఈ కలుషిత నీరు చేరుతుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెరువును సమగ్రంగా సర్వే చేసి ఆక్రమణలు తొలగించడంతో పాటు చెరువులో వ్యర్థాలు పడేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హద్దులు ఏర్పాటు చేస్తాం..

దొరవారి చెరువును వెంటనే సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయిస్తాం. వ్యర్థాలు చెరువులో వేయకుండా చర్యలు తీసుకుంటాం. - నాగరాజు, తహసీల్దారు

వేడుకల్లో అత్యుత్సాహం వద్దు: ఎస్పీ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రజలందరూ నూతన సంవత్సరం వేడుకలను వారి ఇళ్లల్లోనే ఆనందంగా జరుపుకోవాలి. ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డిసెంబరు 31వ తేదీ రాత్రి జిల్లా అంతటా వాహనాల తనిఖీలను ముమ్మరం చేయనున్నాం. రాత్రి మద్యం దుకాణాలను నిర్దేశించిన సమయంలోనే మూసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కేకు కోయడం, బాణసంచా పేల్చకూడదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడినా కేసులు నమోదు చేయనున్నామని తెలిపారు. ముఖ్యంగా హోటళ్లు, ప్రైవేటు స్థలాల్లో ఏదైనా వేడుకలు చేయాలంటే అనుమతితో పాటు సీసీ కెమెరాల నిఘా ఉండాలన్నారు. అతిక్రమించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం


సోమశేఖర్ (పాతచిత్రం)

పుంగనూరు గ్రామీణ: ఆరు నెలల కిందటే వివాహమైంది. భార్య నాలుగు నెలల గర్భవతి. ఎంతో ఆనందంగా గడుస్తున్న ఆ కుటుంబంలో రోడ్డు ప్రమాదంతో తీవ్ర విషాదం నెలకొంది. గూడూరుపల్లె సమీపం బైపాస్ రోడ్డు మలుపులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందారు. వివరాల మేరకు.. మండలంలోని గుడిసెబండకు చెందిన సోమశేఖర్(28) పట్టణంలోని ఓ ట్రాన్స్‌పోర్టులో మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఇతనికి ఆరు నెలల కిందటే వివాహమైంది. భార్య గర్భవతి. ఇలా ఉండగా మంగళవారం పనులు ముగించుకుని స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. పలమనేరు నుంచి పుంగనూరుకు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో సోమశేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

యాదమరి, న్యూస్‌టుడే: అప్పులు తీర్చలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఈశ్వర్ వివరాల మేరకు.. ఎన్.ఆర్.కండ్రిగకు చెందిన జె.డిల్లీబాబు (45) చిత్తూరు నగరంలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో రూ.4.65 లక్షలు రుణం తీసుకున్నాడు. మరికొందరి నుంచి మరో రూ.4 లక్షలు తీసుకున్నాడు. అప్పు తీర్చకపోవడంతో ఫైనాన్స్ సంస్థ నుంచి డిల్లీబాబు, ఆయన భార్యపై వారెంట్ జారీ అయ్యింది. ఇప్పటికే నోటి క్యాన్సర్‌తో బాధ పడుతున్న ఆయన అప్పు తీర్చేదారిలేక సోమవారం రాత్రి ఉరేసుకొని ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన భార్య ఉష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

టిప్పర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

నగరి, న్యూస్‌టుడే: టిప్పరు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రంలోని గొల్లకుప్పంకు చెందిన చెంచుగాన్ (29) సొంత పనిమీద మంగళవారం నగరి వచ్చాడు. తిరిగి వెళ్తుండగా ముడిపల్లి వద్ద టిప్పర్ వెనుకభాగం తగిలి రోడ్డుపై పడిపోయాడు. తీవ్రగాయాలతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు.

బిందు సేద్యం లక్ష్యాలు చేరుకోవాలి

చిత్తూరు (వ్యవసాయం): జిల్లాలో బిందు, తుంపర్ల సేద్యం పథకం లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని సూక్ష్మనీటిసాగు పథకం రాష్ట్ర ప్రాజెక్టు మేనేజరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం డ్రిప్ కంపెనీల జిల్లా కో ఆర్డినేటర్లతో సమీక్షించారు. రానున్న మూడు నెలల్లో నిర్దిష్ట ప్రణాళికలు అమలు చేయాలన్నారు. పరికరాల సరఫరా, అమర్చడంలో జాప్యం చేయొద్దని సూచించారు. ఏపీఎంఐపీ పీడీ రమణ, అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు వద్దు

నింద్ర, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చర్యలు చేపడతామని ఎస్సై మల్లికార్జున హెచ్చరించారు. రాత్రి 12.30 గంటల్లోపు వేడుకలు ముగించుకోవాలన్నారు. మద్యం మత్తులో వాహనం నడిపినా, రోడ్లపై బైక్ రేసింగ్ చేసినా చర్యలు చేపడతామన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: గ్రామాల్లో విద్యుత్తు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'కరెంటోళ్ల జనబాట' నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యుత్తుశాఖ బాధ్యుడు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెదురుకుప్పంలో ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. లోవోల్టేజీ, సరఫరాలో అంతరాయం, బిల్లు చెల్లింపులు, నియంత్రికల ఏర్పాటు, మార్పిడి తదితరాల గురించి వివరించారు. ఈఈ చంద్రబాబు, ఏఈ రియాజ్‌అహ్మద్ ఉన్నారు.

పరిసరాలు శుభ్రం

పాలసముద్రం: వినాయకపురంలో మురుగు కాలువ, పరిసరాలను శుభ్రం చేయించారు. ఈనాడులో వార్త ప్రచురితమవగా డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ స్పందించారు.

ఇల వైకుంఠం.. కనులకు భాగ్యం

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

యాదమరిలో గరుడ వాహనంపై ఇంద్రవరదుడు

న్యూస్‌టుడే, బృందం: మహావిష్ణువుకు ప్రీతికరమైన వైకుంఠ ఏకాదశి పూజలు జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిత్తూరు వెంకన్న కోదండరామ దేవస్థానంలో గోపుర దర్శన సేవ చేపట్టారు. వేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గిరింపేట దుర్గాంబ అన్నపూర్ణదేవిగా కనిపించారు. ❖ వెదురుకుప్పంలోని పచ్చికాపల్లం కోదండ రామాలయం, వడమాలపేట అప్పలాయగుంట ప్రసన్న వెంకన్న ఆలయం, పుత్తూరులోని కామాక్షి సమేత సదాశివేశ్వరాలయం, బంగారుపాళ్యంలోని నల్లగాంపల్లెలో దేవదకొండపై ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ❖ పూతలపట్టు మండలంలోని కమ్మగుట్టపల్లె నరసింహస్వామిని పలమనేరు, చిత్తూరు, దెందులూరు ఎమ్మెల్యేలు కె.మురళీమోహన్, ఎన్.అమరనాథరెడ్డి, జగన్మోహన్, చింతమనేని ప్రభాకర్, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఆక్టోపస్ కడప ప్రాంతీయ అధ్యక్షుడు నాగరాజు తదితరులు దర్శించుకున్నారు. ❖ నగరిలోని కరియమాణిక్య స్వామి ఆలయం, తవణంపల్లె మండలంలోని అరగొండ కోదండ రామాలయం, పెనుమూరు కలికిరికొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో గరుడసేవ నిర్వహించారు. ❖ యాదమరిలో ఇంద్రవరదునికి గరుడోత్సవం నిర్వహించారు. మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. చిత్తూరులోని బీఎన్‌ఆర్‌పేట కొదండరామ వీరాంజనేయ ఆలయంలో ఉత్సవ విగ్రహాలను మాడ వీధుల్లో ఊరేగించారు. ❖ కార్వేటినగరంలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో, గంగాధరనెల్లూరులోని వేపంజేరి లక్ష్మీనారాయణ ఆలయంలో తిరుప్పావైపాశుర సేవలు చేశారు. ఎస్‌ఎస్‌కొండ సిద్ధేశ్వర ఆలయంలో శ్రీకృష్ణుని కల్యాణం వైభవంగా నిర్వహించారు.

చిత్తూరు: గరుడ వాహన సేవలో కోదండరాముడు


పూతలపట్టు మండలంలోని కమ్మగుట్ట పల్లెలో అలంకరణలో నరసింహస్వామి

పుత్తూరు పట్టణంలో పూజలు అందుకుంటున్న సదాశివేశ్వరుడు

పెనుమూరులో గరుడ వాహనంపై లక్ష్మీనారాయణ స్వామి

చిత్తూరులోని బీఎన్‌ఆర్‌పేటలో శ్రీనివాసునికి పూజలు



బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సేవా సమాఖ్యకు రాష్ట్రస్థాయిలో అపూర్వ గౌరవం దక్కిందని తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి బాలాజీ శర్మ, సంయుక్త కార్యదర్శి బాలాజీరావు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సమాఖ్య గౌరవ సలహాదారు ఆలూరు రామకృష్ణను మంగళవారం సత్కరించారు. బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని రామకృష్ణ పేర్కొన్నారు. సమాఖ్య అధ్యక్షుడు ఇ.కామేశ్వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో పుత్తూరు అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ హరి

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు అభివృద్ధికి అందరూ సహకరించాలని పురాధ్యక్షుడు హరి పేర్కొన్నారు. పురపాలిక సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యాలయం ముందు గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఉపాధ్యక్షుడు జయప్రకాశ్ మాట్లాడుతూ.. పట్టణంలో కుక్కల బెడదతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, శస్త్ర చికిత్సలు చేయాలని కోరారు. పుర పార్కులో మరుగుదొడ్లు నిర్మించాలని రెండేళ్లుగా ప్రస్తావిస్తున్నా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు వాపోయారు. 2026- 27కు రూ.15.42 కోట్ల అంచనా బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. కమిషనర్ నాగేశ్వరరావు, డీఈఈ లోకేశ్, ఏఈలు కార్తిక్, రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

దారంతా గోతులు.. ప్రమాదాలకు నిలయాలు

అగరమంగళం సమీపంలో గుంతలమయమైన తారు రోడ్డు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో తారు రోడ్లు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లు పాడవడంతో రాళ్లు తేలిపోయాయి. కొన్నిచోట్ల తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టి అధికారులు వదిలేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

ప్రమాదాల జోరు

గత రెండు నెలల్లో 39 ప్రమాదాల్లో 13 మంది చనిపోగా, 32 మంది క్షతగాత్రులుగా మారారు. ఇంకా పోలీస్‌స్టేషన్‌లో నమోదు కాని కేసులు ఎన్నో. ఇందుకు ప్రధానంగా రోడ్ల గుంతలు కావడంతో పాటు వాహనచోదకుల అతి వేగం కారణాలుగా తెలుస్తోంది.

నియోజకవర్గ పరిధిలో..

గంగాధరనెల్లూరు మండలంలో జీడీనెల్లూరు- ఎస్‌ఎస్‌కొండ, జీడీనెల్లూరు- అంబోధరపల్లె, బొమ్మవారిపల్లె మలుపు- పాపిరెడ్డిపల్లె మార్గాలు, వెదురుకుప్పం మండలంలో కార్వేటినగరం- పచ్చికాపల్లం, చవటగుంట- బ్రాహ్మణపల్లె మార్గాలు, శ్రీరంగరాజపురం మండలంలో పుల్లూరు- ఎగువ కాల్వ, పాలసముద్రం మండలంలో సింహరాజపురం- పాలసముద్రం, ఆముదాల- బాలకృష్ణాపురం మార్గాలు, కార్వేటినగరం మండలంలో ఆర్‌కేపేట, కోదండరామాపురం, సీడీ కండిగ, లక్ష్మీపురం మార్గాలు, పెనుమూరు మండలంలో పెనుమూరు- పోలవరం, బండకిందపల్లె- ఎర్రమట్టిపల్లె రోడ్లు గుంతలుగా మారాయి.

మరమ్మతులు చేపడతాం

తారుమార్గాల్లో ఏర్పడిన గుంతల బాగుకు అవసరమైన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయి. గుత్తేదారుడుతో మరమ్మతులు త్వరితంగా చేపట్టి.. రోడ్డు ప్రమాదాలను నివారిస్తాం - **సుజాత, ఆర్ అండ్‌బీ డీఈ, చిత్తూరు డివిజన్**

పిల్లలను సన్మార్గం వైపు నడిపించాలి

ఐరాల, న్యూస్‌టుడే: భగవంతుడిని దర్శించుకోవడానికి సిఫార్సులు ఎందుకని, నేరుగా ఆలయానికి వెళ్తే పుణ్యం కలుగుతుందని గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామి పేర్కొన్నారు. ఐరాలలో జరిగిన హిందూ సమ్మేళన సభలో పాల్గొని మాట్లాడారు. ఆలయాల్లో ప్రశాంతత లభిస్తుందన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే భక్తిమార్గం వైపు నడపాలని సూచించారు. హిందూ ధర్మాన్ని దశదిశలా వ్యాప్తి చేయాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు సీతాపతినాయుడు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో మేలు

పుత్తూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో అమలు చేస్తున్న సూపర్ 6 పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనతో యువతకు ఉద్యోగాలు కల్పించేలా పనిచేస్తున్నట్లు చెప్పారు.

ముఖ్యప్రకటన

నా కక్షిదారు అయిన టీ.ఎస్.దినకర్, తండ్రి లేట్ టీ.వి.శంకర్రాజు, డీ.నెం: 1–38, గాజులపల్లి గ్రామం, గండుపల్లి పంచాయతీ, తవణంపల్లి మండలం, చిత్తూరు జిల్లా వారి తరఫున ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా!

నా కక్షిదారు అయిన టి.ఎస్.దినకర్, అతని తండ్రి లేట్ టి.వి.శంకర్రాజు అనువారు హిందూ అవిభక్త జాయింటు కుటుంబ సభ్యులుగా ఉంటూ, నా కక్షిదారు తల్లి ద్వారా సంక్రమించిన నిధుల నుండి మరియు నా కక్షిదారు సంపాదన నుండి ఈ క్రింది వివరించు షెడ్యూల్ దాఖలా ఆస్తులను విక్రయించుకొని తమ స్వాధీన అనుభవంలో ఉంచుకొని, నా కక్షిదారు తండ్రి టి.వి.శంకర్రాజు మరణాంతరం నా కక్షిదారు హిందూ జాయింటు ఫ్యామిలీ ద్వారా సంక్రమించి పూర్తి హక్కులు కలిగివున్నవి. ఇట్లుండగా, నా కక్షిదారు తండ్రిగారి రెండవ భార్య అయిన శ్రీమతి టి.పరిమళ, నా కక్షిదారు ప్రస్తుతం బెంగళూరులో ఉద్యోగరీత్యా కాపురం ఉండగా, తన యొక్క తాత్కాలిక గైర్హాజరును ఆసరాగా తీసుకొని, కొంతమంది నా కక్షిదారుకు తెలియకుండా తప్పుడు విషయములతో రెవెన్యూ వారికి అర్జీలు ఇచ్చి తన పేరు మీద షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులకు నామమాత్రం రెవెన్యూ రికార్డులు పొంది, సదరు రెవెన్యూ రికార్డుల సహకారముతో పుంగనూరు పట్టణంలోని కొంతమంది స్వార్థపరుల ప్రోద్బలంతో అక్రమ లాభం పొందవలెననే దురుద్దేశంతో ఈ క్రింద వివరించి షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులను సదరు శ్రీమతి టి.పరిమళ కు ఎటువంటి హక్కు, అనుభవం లేకున్నను, పుంగనూరులో కాపురమున్న కె.మునిరత్నం కుమారుడు కడియాల సురేష్ పేరు మీద క్రింద వివరించి షెడ్యూల్ దాఖలా స్థిరాస్తుల పైకి S.No. 484/10B విస్తీర్ణం Ac. 0.42 cents భూమిని మరియు పుంగనూరు పట్టణంకు చెందిన వై.ప్రవీణ్ కుమార్ భార్య అయిన యాథం నందిని గారి పేరు మీద S.No. 484/10 ఎ 0.30 సెంట్ల భూమిని No.5885/2024 మరియు 5780/2024 అను పత్రముల నెంబర్ల ద్వారా పుంగనూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ చేయడం జరిగినది, అందుపై నా కక్షిదారు పై తెలిపిన ఆస్తులు మరియు షెడ్యూల్ దాఖలా ఆస్తులతో కలిపి రాజశ్రీ గౌరవ రెండవ అదనపు జిల్లా జడ్జి, మదనపల్లి వారి కోర్టు నందు OS No. 17/2024 అను కేసును తన హక్కు స్థాపనకై కేసు వేసి, సదరు కేసు పెండింగులో వున్నది. తర్వాత నా కక్షిదారు సదరు శ్రీమతి టి.పరిమళ పేరుమీద ఉన్న రెవిన్యూ రికార్డులను రద్దు పరచవలెనని పలమనేరు RDO కోర్టు నందు రెవిన్యూ అప్పీల్ ROC No.C/632/2025 దాఖలు చేసి వుండగా, సదరు రెవిన్యూ అప్పీల్ పెండింగ్‌లో వుండగా, పై తెలిపిన శ్రీమతి టి.పరిమళ సదరు అప్పీల్‌ను రద్దు పరచవలెనని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు, అమరావతి నందు WP No.7536/2025 అను కేసును దాఖలు చేసి సదరు కేసులో IA No.1/2025 నందు గౌరవ హైకోర్టు వారు షెడ్యూల్ దాఖలా విషయమై కచ్చితంగా అన్ని పార్టీలు "యధాస్థితిని" పాటించవలెనని 01.04.2025వ తేదీన వుత్తర్వులు జారీచేసివున్నారు. తర్వాత శ్రీమతి టి.పరిమళ నా కక్షిదారు పై రాజశ్రీ గౌరవ రెండవ అదనపు జిల్లా జడ్జి, మదనపల్లి వారి కోర్టు నందు షెడ్యూల్ దాఖలా ఆస్తులపైన మరియు ఇతర ఆస్తుల పైన భాగ పరిష్కారం కోరుతూ OS No.5/2025 అను కేసును దాఖలు చేసి సదరు కేసు పెండింగులో వున్నది. పై తెలిపిన కేసులు మరియు హైకోర్టు యధాస్థితి వుతర్వులు అమలులో వుండగా, సదరు శ్రీమతి టి.పరిమళ ఉద్దేశపూర్వకంగా గౌరవ హైకోర్టు వుతర్వులను ఉల్లంఘించి షెడ్యూలు దాఖలా item No. 9 నుండి 12 వరకు గల భూమిని పుంగనూరు పట్టణములో కాపురముండు కే.రవి శేఖర్ రెడ్డి భార్య కే.అరుంధతి పేరు మీద Doc.No.8110/2025 గా పుంగనూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ చేయడం జరిగినది మరియు S.No.512/2D సర్వే నెంబర్‌లో ఎ 0.35 సెంట్ల భూమిని పుంగనూరు పట్టణంలో కాపురముండు భూసినయుని హరినాథ్ గారి కుమారుడు భూసినయుని పునీత్ పేరు మీద పత్రం No.8178/2025 గా రిజిస్టర్ చేయడం జరిగినది. సదరు శ్రీమతి టి.పరిమళ పై తెలిపిన వారి పేరు మీద షెడ్యూల్ దాఖలా ఆస్తులను విక్రయించి హైకోర్ట్ ఉతర్వుల వుల్లంఘనకు పాల్పడినందున నా కక్షిదారు సదరు శ్రీమతి టి.పరిమళ మీద కోర్టు వుతర్వుల ఉల్లంఘన కేసును హైకోర్ట్ నందు వేయబోతున్నాడు. పై తెలిపిన పత్రముల వలన పై కొన్న వారి పేరు మీద రెవిన్యూ లెక్కలు ఆటో మ్యుటేషన్ ప్రకారం ఏర్పడి పై కొన్న వ్యక్తులు షెడ్యూల్ దాఖలా ఆస్తులను ఇతరుల పేరుమీద నామమాత్ర పత్రములు రిజిస్టర్ చేయుటకు ప్రయత్నం చేయుచున్నారు. అట్లు పై వారు చేసిన క్రయ విక్రయములు ఎంతమాత్రం చెల్లవు. సదరు క్రయ విక్రయముల వలన ఎవరుకైనా ఎలాంటి హక్కులు, అనుభవము పొందుటకు వీలు లేదు. సదరు క్రయ విక్రయములు నా కక్షిదారు పై వర్తించవు. కావున, షెడ్యూల్ దాఖలా ఆస్తుల విషయమై నా కక్షిదరునికి తెలియకుండా క్రయ విక్రయములు జరిగిన, నా కక్షిదారు అట్టి వారి పై తీసుకోనుబోవు యావత్తు చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులుగా వుంటారని తెలియజేయడమైనది.

SCHEDULE

Chittoor District, Punganur Sub District, Punganur Mandal, Punganur Revenue Village Dhakala

Sl.No.	Survey No.	Classification	Extent (In Acrs)
1.	487-4A	Dry	0.400
2.	487-3A	Wet	0.340
3.	487-2A	Wet	0.470
4.	487-1	Wet	0.500
5.	486/6	Dry	0.080
6.	486/5	Wet	0.600
7.	486/3	Wet	1.580
8.	485/8	Wet	0.070
9.	512/3A	Wet	0.480
10.	512/10A	Wet	0.130
11.	511/2A	Dry	0.110
12.	510/3A	Wet	0.220
13.	484/3A	Wet	0.380
14.	486/7	Wet	0.940
15.	512/2	Wet	1.230
16.	513/1	Wet	0.300
17.	513/2	Wet	0.050
18.	485/7	Wet	0.100
19.	484/10	Wet	0.730

Sd/- B.VENKATAMUNI, B.Com., B.L.,
Enrollment No. 986/1985
Advocate, Punganur. Cell No: 9618983949



రీ సర్వేతో రైతులకు ఉపయోగం

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: రీసర్వేతో భూ సమస్యల పరిష్కారం అవుతాయని, సర్వేకు సహకరించాలని తహసీల్దారు లోకనాథపిళ్లై అన్నారు. మండలంలోని కటికపల్లి, మంగుంట, వేణుగోపాలపురం, వెంకటాపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. సర్వే నిమిత్తం దగ్గరుండి అధికారులకు తమ భూముల వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సూచనలు ఇస్తున్న ఆర్డీవో అనుపమ

బాల్య వివాహాలను అడ్డుకోవాలి

నగరి, న్యూస్‌టుడే: గ్రామాల్లో బాల్య వివాహాలను అడ్డుకోవాలని నగరి ఆర్డీవో అనుపమ సూచించారు. నియోజకవర్గ స్థాయి అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. ప్రజలకు చట్టాల గురించి వివరించాలన్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, కార్యదర్శులు, పోలీసులు, రెవెన్యూ, పోలీసు శాఖ సిబ్బంది కమిటీలుగా ఏర్పడాలన్నారు. అధికారులు సుబ్రహ్మణ్యం, మంజుల, మహేశ్వరరావు, ఇందిర ప్రియదర్శిని, చందూరాణి, శివశంకర్ ఉన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి కృషి

పెనుమూరు, పాలసముద్రం, గంగాధరనెల్లూరు, యాదమరి, గుడిపాల, నింద్ర, న్యూస్‌టుడే: గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కృష్ణయానాది కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచి డి.వెంకటేష్, ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి, తహసీల్దారు శ్రావణ్‌కుమార్, వైద్యాధికారి హర్షవర్ధన్, తెదేపా అధ్యక్షుడు రుద్రయ్యానాయుడు పాల్గొన్నారు. * పాలసముద్రం మండలంలోని సన్నగుంటలో ఎంపీడీవో సతీష్‌రాజు, గంగాధరనెల్లూరు మండలంలోని దాసరాపల్లెలో వ్యాధినిరోధక టీకాల జిల్లా అధికారి హనుమంతరావు, ఎంపీడీవో మనోహర్‌గౌడ్, ఎస్సీసెల్ జిల్లా అధికారి వెంకటేశ్, యాదమరి మండలంలోని ఓటివారిపల్లి, కీనాటంపల్లిలో సర్పంచి భగవతి, తహసీల్దారు పార్థసారథి, గుడిపాల మండలంలోని ఏఎల్‌పురంలో ఆర్డీవో శ్రీనివాసులు, నింద్రలో వైద్యురాలు సుమలత, ఎంపీపీ భాస్కరరెడ్డి అవగాహన కల్పించారు.

ముగ్గురు నిందితుల అరెస్టు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలో చరవాణులు చోరీ చేసే ముగ్గురు నిందితులను చిత్తూరు రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. చరవాణుల చోరీపై ఫిర్యాదు అందడంతో చిత్తూరు సీఐ నెట్టికంటయ్య నగరంలో నిఘా ఉంచారు. పక్కా సమాచారంతో మంగళవారం స్థానిక పీవీకేఎన్ కళాశాల వద్ద రాజేష్, లోకేశ్, రాకేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. వారి నుంచి ఆరు చరవాణులు, ఓ కత్తిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

మహిళ అదృశ్యం

విజయపురం, న్యూస్‌టుడే: మండలంలోని పన్నూరుకు చెందిన ఓ మహిళ(23) కనిపించడం లేదని ఆమె భర్త ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై గోవిందరాజులు తెలిపారు. పిల్లలను అంగన్‌వాడీలో వదిలేసి వస్తానని వెళ్లి రాలేదన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

గుడిపాల, న్యూస్‌టుడే: తమిళనాడు నుంచి రేషన్ బియ్యం చిత్తూరు తరలిస్తున్న నిందితుడు అరుణ్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పక్క రాష్ట్రంలో తక్కువ ధరకు కొని ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి కిలో రూ.20 చొప్పున స్థానికంగా విక్రయిస్తున్నట్లు చెప్పారు. అందిన సమాచారం మేరకు రెట్టగుంట హైవే సమీపంలో ఆయనను అదుపులోకి తీసుకున్నామన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు వి.రాజగోపాల్ నాయుడు, అల్లమ్మ దంపతులు రూ.40 వేలు విలువచేసే ఉపకరణాలను వితరణగా అందించారు. పాఠశాలకు అవసరమైన 10 కుర్చీలు, మైక్ సెట్, బీరువాను సమకూర్చారు. కార్యక్రమంలో ఎంఈఓలు, మాజీ ఎంపీపీ షణ్ముఖ వర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గోపాల్ నాయుడు, హెచ్‌ఎం ధనుంజయరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

చిత్తూరు (వ్యవసాయం): జిల్లాలోని ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక తనిఖీ అధికారి సాలురెడ్డి పర్యవేక్షణలో తవణంపల్లె, పలమనేరు, పెద్దపంజాణి, పుంగనూరు మండలాలో తనిఖీలు జరిగాయి. 'ఓ'ఫామ్ లేకుండా విక్రయిస్తున్న రూ.12.39 లక్షల విలువైన 13 టన్నుల కాంప్లెక్స్ ఎరువుల అమ్మకాలను నిలిపేశారు.

సంక్షేమానికి ప్రాధాన్యం

చిత్తూరు (జిల్లా పంచాయతీ): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రజల మన్ననలు పొందుతోందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధులు సురేంద్రకుమార్, సప్తగిరిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడారు.

'వైకాపా అసత్య ప్రచారాలను నమ్మొద్దు'


సమావేశంలో ఎమ్మెల్యే జగన్మోహన్, షణ్ముగరెడ్డి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సూపర్ 6 హామీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్- 60 పథకాలు అమలు చేసిందని ఎమ్మెలే గురజాల జగన్మోహన్, చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం నాయకులతో సమావేశమై మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా అసత్య ప్రచారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, తెదేపా నాయకులు చంద్రప్రకాశ్, జయచంద్రనాయుడు, మోహన్‌రాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో మేలైన ఫలితాలు

వెదురుకుప్పం: రైతులు భూసార పరీక్షలు చేస్తే సాగులో మంచి ఫలితాలు వస్తాయని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం అధికారిణి లక్ష్మీప్రసన్న తెలిపారు. మంగళవారం వేణుగోపాలపురంలో సస్యరక్షణ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. వాతావరణ మార్పుల దృష్ట్యా రైతులు పంటలు వేయాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ వినియోగాన్ని వివరించారు. ఏవో వనిత, రైతులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ రూపొందించిన కాలమానిని, దైనందినిని డీఈవో రాజేంద్రప్రసాద్ తన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. డీఈవోను ఏపీటీఎఫ్ నాయకులు సత్కరించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జగదీష్, ప్రభాకర్, నాయకులు గోపి, చంద్రశేఖర్‌నాయుడు, అఫ్జల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పలమనేరు
•పలమనేరు • కుప్పం •పుంగనూరు

ఆకట్టుకున్న వెంకన్న చిత్రం

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని గుడుపల్లె మండలానికి చెందిన పురుషోత్తం శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రాన్ని రెండు చెట్ల మధ్య ప్లాస్టిక్ ఇన్సులేషన్ టేపు వేసి స్వామి వారి చిత్రాన్ని చిత్రీకరించారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

అధికారులతో సమీక్షిస్తున్న కడా పీడీ వికాస్ మర్మత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని వడ్డిపల్లెలో నిర్మిస్తున్న ఎన్టీఆర్ క్రీడా మైదానాన్ని కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ మంగళవారం పరిశీలించారు. అభివృద్ధి పనులను శరవేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడా మైదానం ప్రతిపాదించిన విధంగా నిర్మించాలని, ఆక్రమణలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నెరవేర్చారు

సోమల, న్యూస్‌టుడే: మండలంలో నెల రోజుల కిందట కురిసిన వర్షాలకు ఇరికిపెంట పంచాయతీ చెన్నపట్నంచెరువు మొరవ పారింది. నీటి ఉద్ధృతికి దిగువన ఉన్న దారి కొట్టుకుపోయింది. అప్పట్లో కలెక్టర్ సుమిత్‌కుమార్ దారిని పరిశీలించేందుకు వచ్చి.. గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారు పలు సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ మధుసూదన్ మంగళవారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి గిరిజనులకు ఇళ్లు, సాగు చేసుకొంటున్న భూ పట్టాలు, మరణ ధ్రువపత్రాలు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, పీఏసీసీ ఛైర్మన్ శివశంకర్, సర్పంచి రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు పట్టాలు అందజేస్తున్న శ్రీనివాసులు నాయుడు తదితరులు

అభివృద్ధిలో ఆదర్శంగా కుప్పం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం పట్టణం: అనేక పరిశ్రమలు స్థాపిస్తూ... అభివృద్ధికి ఆదర్శంగా కుప్పాన్ని నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం ఎమ్మెల్సీ మాట్లాడారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందన్నారు. వైకాపా పాలనలో ఉన్న పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలిపోయాయని విమర్శించారు. దీంతో నిరుద్యోగ సమస్య తలెత్తిందన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, ఏపీడీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ రాజశేఖర్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్ బాబు, ఏఎంసీ ఛైర్మన్ రాజు పాల్గొన్నారు.

తీరనున్న.. దాహార్తి..!
✦ ఏళ్ల సమస్యకు పరిష్కారం ✦ జనవరి నుంచి సరఫరాకు యత్నం

పలమనేరు, న్యూస్‌టుడే: కౌండిన్య ప్రాజెక్టు నుంచి పలమనేరు పట్టణానికి మంచినీటిని సరఫరా చేయడానికి అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. పంప్‌హౌస్ వద్ద బెడ్ మార్చడానికి చాలా కాలం మీనమేషాలు లెక్కించారు. ప్రస్తుతం గుత్తేదారు ముందుకురావడంతో ఎట్టకేలకు బెడ్ మార్చే పనులు పూర్తి చేస్తున్నారు. మున్సిపాలిటీలోని కొన్ని కాలనీలకు ఇప్పటికీ ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారు. తాజాగా ఆ కాలనీలకు కూడా పైపులైను వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సిల్కుఫారం, షికారీ కాలనీ ప్రాంతాలకు నీటి సమస్య తీరనుంది.

అంతరాయం లేకుండా..

ప్రాజెక్టు నీటిని ప్రజలకు సరఫరా చేయడానికి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. జనవరి 1 నుంచి ప్రాజెక్టు నీటిని ఇవ్వడానికి అధికారులు యత్నిస్తున్నారు. ఇందుకోసం పైపులైను లీకవుతున్న ప్రాంతాలను గుర్తించారు. వాటిని మరమ్మతు చేసి సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తున్నారు.

సమృద్ధిగా నీరు

ప్రాజెక్టు నిండి ఏడు నెలలవుతోంది. నీరు సమృద్ధిగా ఉంది. రాబోయే వేసవిలో కూడా ఇబ్బంది లేదు. ప్రస్తుతం ఉన్న నీరు పట్టణ అవసరాలకు సరిపోతుంది. ఈ లోపు వర్షాలు కురిస్తే నీటి ఎద్దడి లేకుండా ఉంటుంది.
- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

ప్రాజెక్టులో నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పైపులైను
85 పవర్ బోర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు
పైపులైను ఉన్నది: 40 కి.మీ
కావాల్సింది: మరో 20 కి.మీ

వివరాలిలా..
పట్టణ జనాభా: 53 వేలు
ప్రాజెక్టులోని నీరు: 0.04 టీఎంసీ
పంప్‌హౌస్‌లో నీటి నిల్వ సామర్థ్యం: 10 ఎంఎల్‌డీ
ప్రజలకు అందించాల్సిన నీరు: 4 ఎంఎల్‌డీ(నిత్యం)
ప్రస్తుతం ఇస్తుంది: 4 ఎంఎల్‌డీ

కూటమితో ఏపీ ట్రెండ్ మారింది

పలమనేరు: కూటమితో ఏపీ ట్రెండ్ మారిందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఆర్థిక ఒడిదుడుకులు ఉన్నా.. ఇచ్చిన హామీల మేరకు సూపర్‌సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.

చిరు ధాన్యాల సాగుపై శిక్షణ

శాంతిపురం: చిరు ధాన్యాల సాగుపై అటుకులపల్లిలో రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రెడ్డిరామ, రాజేష్, నాగమణి రాగి సాగు సస్యరక్షణపై అవగాహన కల్పించారు.

'ఆస్తి అమ్ముతుంటే అడ్డుపడుతున్నారు'

పలమనేరు, న్యూస్‌టుడే: 'నా భర్త ఆస్తి నేను అమ్ముకుంటే తెదేపా పుంగనూరు ఇన్‌ఛార్జి చల్లా బాబు, తెదేపా నాయకులు వెంకటమని, శ్రీకాంత్ అడ్డుపడుతున్నారని పుంగనూరుకు చెందిన పరిమళ అనే మహిళ కలెక్టర్ సుమిత్‌కుమార్, ఆర్డీవో భవానికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆర్డీవో భవాని మాట్లాడుతూ... ఆస్తికి సంబంధించిన రికార్డులు చూసి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

కల్లూరు: శ్రీనివాసపురం ఎస్టీ కాలనీకి గిరిజన వికాస్ ప్రాజెక్టులో భాగంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తహసీల్దారు జయసింహ తెలిపారు. మంగళవారం శ్రీనివాసపురంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

పుంగనూరు: స్థానిక అంబేడ్కర్ భవన్ ఆవరణలో జరుగుతున్న అతిథి గృహ భవన నిర్మాణ పనులను పురపాలక ఛైర్మన్ అలీంబాషా మంగళవారం పరిశీలించారు. ఎంపీ మిథున్‌రెడ్డి ఎంపీ నిధులు రూ.20లక్షలు మంజూరు చేశారని ఛైర్మన్ తెలిపారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఉత్తర ద్వార దర్శనం.. భక్తుల పారవశ్యం..!

✦ పుంగనూరు: ప్రత్యేకాలంకారంలో కల్యాణ వెంకటరమణ స్వామి ✦ చౌడేపల్లె: కల్యాణ మూర్తులుగా రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ✦ పలమనేరు: కమ్మగుట్టపల్లె నరసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి దంపతులు

రామకుప్పం: ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ వేంకటేశ్వర స్వామి

శాంతిపురం: దండికుప్పం కొండపై..
✦ బైరెడ్డిపల్లె: కడపనత్తంలో విష్ణుఅవతారంలో..

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కుప్పం, పలమనేరు, పుంగనూరులోని పలు ఆలయాల్లో శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. సోమల: కమ్మపల్లెలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిర్వహించారు. భక్తులు ఆలయంలో వైకుంఠ ద్వారం ద్వారా ఉత్తర ద్వారంలో ఏర్పాటు చేసిన సతీసమేతస్వామివారిని దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే బృందం

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు: సమస్య: పట్టణంలోని ముత్తాచ్చారిపాళ్యం రెండో సందులో కాలువల నుంచి తీసిన మురుగును రోడ్ల మీదే వదిలేశారు. దీంతో దుర్వాసన వస్తోంది. – వాసు
సమాధానం: సిబ్బందిని పంపి వెంటనే మురుగు తొలగిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: కుప్పం పురపాలిక పరిధిలోని శాంతి లే-అవుట్‌లో వీధిదీపాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – బాషా, కుప్పం
సమాధానం: విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – ప్రభాకర్, డీఈ, ట్రాన్స్‌కో, కుప్పం

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: పుంగనూరు మండలంలోని కురవూరు కూడలిలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. – తులసి
సమాధానం: గ్రామంలో కాలువలు శుభ్రం చేయిస్తాం. – పంచాయతీ అధికారి

షికారీ కాలనీలో పారిశుద్ధ్య పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని షికారీ కాలనీలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించి ఫాగింగ్ చేశారు.

స్పందనకు వందనం

కూటమి నేతల హర్షం

రొంపిచెర్ల: కేకు కోస్తున్న తెదేపా నాయకులు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మదనపల్లె జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రొంపిచెర్లలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. మండల కన్వీనర్ రమణ, నాయకులు అమరనాథరెడ్డి, అంజాద్, మురళి, గౌస్‌పీర్ ఖాన్ పాల్గొన్నారు. పుంగనూరు: మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా పేరును ప్రకటించడంతో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ కూడలిలో కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఏఎంసీ ఛైర్మన్ సమీపతి యాదవ్ నాయకులు సీవీ రెడ్డి, గిరిబాబు, సుకుమార్, వెంకటముని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: ఎన్టీఆర్ కూడలిలో కూటమి నాయకుల సంబరాలు

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

కల్లూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా వ్యవసాయ పరిశోధన కేంద్రం వ్యవసాయాధికారిణి మాధవి, మండల వ్యవసాయాధికారి లీలాకుమారి తెలిపారు. మంగళవారం కల్లూరు రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రకృతి సాగుపై అవగాహన కల్పించారు.

ప్రమాద సూచికలేవీ..?

పలమనేరు-కుప్పం రహదారిలో కమ్మనపల్లె సమీపంలో మూడు ప్రధాన పాఠశాలలున్నాయి. ఈ దారిలో వాహనాల రాకపోకలు అధికమే. అయితే ఈ ప్రాంతంలో ప్రమాద సూచికలు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పిల్లల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, పలమనేరు

జంగాలపల్లెలో నీటి కష్టాలు

పలమనేరు మండలం జంగాలపల్లెలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఖాళీ బిందెలతో గ్రామంలో నిరసన చేపట్టారు. మూడు నెలల నుంచి నీటి సరఫరా ఆగిపోయిందని వాపోయారు. గ్రామంలోని బోరు పాడవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. సమస్యను పంచాయతీ అధికారులకు చెప్పినా స్పందన లేదన్నారు.
– న్యూస్‌టుడే, పలమనేరు

ఈ గొయ్యిని పూడ్చరూ..?

పుంగనూరు-చౌడేపల్లె మార్గంలో చదళ్ల బస్‌స్టాప్ వద్ద ప్రధాన రహదారిపై గొయ్యి ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో విద్యాసంస్థల వాహనాలు, బోయకొండకు యాత్రికులను తరలించే వాహనాలు ఎక్కువ సంఖ్యలో తిరుగుతుంటాయి. ఇక్కడ ప్రమాదం జరగక ముందే గొయ్యిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

వాహనదారులు జర భద్రం

రోజురోజుకీ చలితో పాటు మంచు విపరీతంగా కురుస్తోంది. ఉదయం 8 గంటలైనా మంచు తెరలు వదలడం లేదు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధాన, జాతీయ రహదారుల్లో ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపకపోతే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. తక్కువ వేగంతో ప్రయాణించడంతో పాటు హెడ్‌లైట్లు వేసుకోవడం ఉత్తమం. మలుపుల్లో జాగ్రత్తగా ఉండాలని రవాణాశాఖాధికారులు పేర్కొంటున్నారు.
– న్యూస్‌టుడే, పుంగనూరు

కల్లూరు వాసికి డాక్టరేట్ ప్రదానం

పట్టా అందుకుంటున్న తులసికుమార్

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలం కల్లూరు ఈరసానివారిపల్లెకు చెందిన తులసికుమార్‌కు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ ప్రకాష్‌బాబు మంగవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ఆయన పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.

అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

పెద్దపంజాణి: ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ప్రత్యేకాధికారి, ఏడీఏ సాయిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేపట్టారు. దుకాణంలోని ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులు, ధరల పట్టికను పరిశీలించారు. కొనుగోలుదారులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. ఏవోలు హేమలత, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఏడీఏ సాయిరెడ్డి, ఏవో సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు. అనుమతి లేని రూ.4.87 లక్షల విలువ చేసే 12.5 టన్నుల ఎరువుల అమ్మకాలను ఆపేశారు. పలమనేరు వ్యవసాయ అధికారి సంధ్య పాల్గొన్నారు.

కడపనత్తం ఆలయం వద్ద నూతన కాలమానిని ఆవిష్కరిస్తున్న తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు రాధమ్మ
– న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

గిరిజన వికాసానికి ప్రభుత్వం కృషి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గిరిజన వికాసానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని మండల ప్రజా పరిషత్ ఏవో ఆనందబాబు పేర్కొన్నారు. తిమ్మయ్యగారిపల్లెలో మంగళవారం నిర్వహించిన గిరిజన వికాస కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

కడపల్లె ఎస్టీకాలనీలో..

పెద్దపంజాణి: కడపల్లె ఎస్టీ కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గిరిజన వికాసంలో భాగంగా ఎస్టీలకు వైద్య సేవలు అందించారు. వైద్యాధికారి మురళి పాల్గొన్నారు.

ఎస్టీల సమస్యలు పరిష్కారం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించినట్లు తహసీల్దారు కిరణ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా పెద్దగొట్టిగల్లు పంచాయతీలోని కొండారెడ్డిగారిపల్లెను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మంగళవారం గ్రామంలో అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పలువురు గ్రామస్థులు అధికారులకు తమ సమస్యలు విన్నవించారు

దివ్యాంగుల భవితకు భరోసా
✦ అవగాహన లేక కొరవడుతున్న సేవలు

చిన్నారికి ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అడుగు తీసి అడుగు వేయలేరు. తమ పనులు తాము చేసుకోలేరు. సరిగ్గా మాట్లాడలేరు. అలాంటి చిన్నారులకు విద్యతో పాటు వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'భవిత కేంద్రాలు' ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. జిల్లాలో భవిత కేంద్రాల ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్నా సరైన అవగాహన లేక కొందరు వాటిని అందిపుచ్చుకోలేకపోతున్నారు. భవిత కేంద్రాల్లో ప్రతి సోమవారం ఫిజియోథెరపీ, శనివారం చిన్నారుల ఇళ్లకు వెళ్లి గృహ ఆధారిత విద్య నేర్పిస్తున్నారు. చాలా మందికి ఈ విషయం తెలియకపోవడంతో సేవలు వినియోగించుకోలేకపోతున్నారు.

జిల్లా వివరాలిలా..
దివ్యాంగుల పిల్లల సంఖ్య: 3,700
భవిత కేంద్రాలు: 31
శిక్షణ పొందుతున్న వారి సంఖ్య: 662
పని చేస్తున్న సిబ్బంది: 62

కృషి చేస్తాం..

భవిత కేంద్రాల సేవలపై విస్తృత ప్రచారం జరపాల్సి ఉంది. వైకల్యం కలిగిన ఎందరో పిల్లల తల్లిదండ్రులకు సరైన అవగాహన లేక సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు రవాణా భత్యం కూడా ప్రభుత్వం చెల్లిస్తుంది. అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాం. – వెంకటరమణ, జిల్లా అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని హైస్కూల్ వీధికి చెందిన ఇర్ఫాన్‌బాష కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై మంగళవారం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గుర్తించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృత్యువాత

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని గడ్డూరు, పెద్దపురం గ్రామాల్లో విద్యుత్తు తీగలు తెగిపడటంతో రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. గడ్డూరుకు చెందిన రాజేంద్ర ఆవు సోమవారం రాత్రి విద్యుత్తు షాక్‌కు గురైంది. వీధిలో విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేసిన తీగలు తెగి రేకుల షెడ్డుపై పడటంతో ఈ ఘటన జరిగింది. అలాగే పెద్దపురంలో ఆనంద అనే రైతు మంగళవారం మామిడితోటలో ఆవులను మేతకు తీసుకెళ్లగా విద్యుత్తు తీగ తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.

విజిలెన్స్ తనిఖీలు

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలంలో ఉపాధి హామీ పథకం పనులపై విజిలెన్స్ తనిఖీలు కొనసాగాయి. మంగళవారం 106రామిరెడ్డిగారిపల్లె, గడ్డంవారిపల్లె పంచాయతీల్లో పంట సంజీవిని కుంటలను అధికారులు పరిశీలించారు.

మామిడి చెట్లపై ఒంటరి ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: దేవళంపేట గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో ఒంటరి ఏనుగు మంగళవారం రాత్రి సంచరించి మామిడి కొమ్మలను విరిచేసింది. చిన్ననగరి గ్రామానికి చెందిన గడ్డం వెంకటరమణ తోటలోని 10 మామిడి చెట్ల కొమ్మలను ధ్వంసం చేసింది.

నిలకడగా టమాటా ధరలు

పుంగనూరు, న్యూస్‌టుడే: అన్ సీజన్ అయినా టమాటా ధరలు నిలకడగా ఉండటంతో రైతులు హర్షిస్తున్నారు. రెండు నెలల కిందట వర్షాల కారణంగా రైతులు ఎక్కువ ఎకరాల్లో టమాటా నాటలేకపోయారు. నెల రోజులుగా కిలో టమాటా రూ.37 నుంచి రూ.50ల వరకు పలుకుతోంది. సీజన్ వరకు ధరలు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

పలమనేరులో నృత్యోత్సవం

పలమనేరు: తెలుగు సాహిత్య సంస్కృతి సమితి ఆధ్వర్యంలో నృత్యోత్సవం నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తులసినాథంనాయుడు మంగళవారం తెలిపారు. జనవరి 11న శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. 15 సంవత్సరాల పిల్లలు అర్హులన్నారు. పాల్గొనే వారు వారి పేర్లను జనవరి 5లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ప్రజల సాకారంతో మెరుగైన పారిశుద్ధ్యం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజల సహకారంతోనే మెరుగైన పారిశుద్ధ్యం సాధ్యమని తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘుచంద్రగుప్తా అన్నారు. లక్కనపల్లెలో మంగళవారం పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడిచెత్త సేకరణకు వీలుగా ప్లాస్టిక్ డబ్బాలను పంపిణీ చేశారు. కార్యదర్శి ప్రభుదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

its@eenadu.in ఈనాడు

జేబులోని స్మార్ట్‌ఫోన్, బల్ల మీది డెస్క్‌టాప్, ఒడిలోని ల్యాప్‌టాప్, మణికట్టుకు చుట్టిన స్మార్ట్‌వాచ్, చెవిలో ఇయర్‌బడ్స్.. ఏ పరికరాలైనా కావొచ్చు. అన్నింటిలో ఒదిగిపోయి, సంచలనం సృష్టించిన ఈ ఏటి మేటి పరిజ్ఞానం కృత్రిమ మేధే. ఇవి ఒకరకంగా మన రోజువారీ పనులను పునర్ నిర్వచించాయన్నా అతిశయోక్తి కాదు. మరి ఏఐతో కూడిన ఇలాంటి డిజిటల్ పరికరాల్లో బాగా ఆకట్టుకున్నవేంటో చూద్దామా.

పరికరం టెక్కు

వన్‌ప్లస్ 13ఎస్

ఇదో కంప్యూటర్ ఫోన్. భారీ గ్రాఫిక్స్‌తో కూడిన గేమ్స్, ఒకేసారి పలు పనులకు వీలు కల్పించే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో వన్‌ప్లస్ 13ఎస్ టెక్ ప్రియులను బాగా ఆకట్టుకుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే దాదాపు రోజున్నర వరకూ వచ్చే 5850ఎంఏహెచ్ బ్యాటరీ కాలం మరో ఆకర్షణ. 80డబ్ల్యూ ఛార్జర్‌తో సత్వరం ఛార్జ్ అవుతుంది. ఆక్సిజన్‌ఓఎస్ 15తో కూడిన ఇది కొద్ది థర్డ్ పార్టీ యాప్స్‌తో క్లీన్‌గా కనిపిస్తుంది. షార్ట్ కట్స్‌ను తేలికగా వాడుకోవటానికి తోడ్పడే ప్లస్ కీ, తక్కువ కాంతిలో స్పష్టమైన చిత్రాలు తీసే 2ఎక్స్ టెలిఫొటో కెమెరా యూజర్లకు నచ్చాయి.

గూగుల్ పిక్సెల్ బడ్స్ 2ఏ

ఇవి గూగుల్ పరిచయం చేసిన రెండో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్. ఎక్కువకాలం పనిచేస్తాయి. ఫాస్ట్ పెయిరింగ్, మల్టీపాయింట్ కనెక్టివిటీ, ఆడియో స్విచింగ్, స్పేషియల్ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సెలేషన్ వంటి ఫీచర్లు.. ప్రీమియం లుక్‌తో అదరగొట్టాయి.

ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ అభిమానుల అంచనాలకు తగినట్టుగానే అవతరించింది. పూర్తి కొత్త హార్డ్‌వేర్‌తో పలకరించింది. వినూత్న ఏ19 ప్రొ చిప్ సామర్థ్యం ఆకట్టుకుంది. భారీ గేమ్స్‌ను ఆడినా, 8కే వీడియోలను ఎడిట్ చేసినా అంతరాయమనేదీ లేదు. మూడు 48ఎంపీ లెన్సులతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల స్థాయిలో ఫొటోలు వీడియోలు, తీసుకోవచ్చు. 24 ఎంపీ సెల్ఫీ కెమెరాతో కూడా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన కెమెరా బటన్, రోజంతా వచ్చే బ్యాటరీ మరింతగా ఆకర్షించాయి.

సామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7

ఇది ఫోన్ మాత్రమే కాదు, ట్యాబ్లెట్ అనీ అనుకోవచ్చు. వినూత్న మడత ఫోన్లలో ఓ మైలురాయిగా పేరు తెచ్చుకుంది మరి. పలుచగా, తేలికగా ఉండటమే కాకుండా పెద్ద తెరతో ఆకట్టుకుంది. తెరచినప్పుడు 8 అంగుళాల డైనమిక్ ఎమోలెడ్ 2ఎక్స్ తెర మినీ ల్యాప్‌టాప్‌ను తలపిస్తుంది. ఫ్లెక్స్ మోడ్‌తో తెరను వేర్వేరు పనుల కోసం విభజించుకోవచ్చు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో కూడిన దీని బ్యాటరీ సామర్థ్యం 4400ఎంఏహెచ్. ఒకసారి ఛార్జ్ చేస్తే 12 గంటలకన్నా ఎక్కువసేపు వాడుకోవచ్చు.

ఐకూ 13

గేమర్స్‌ను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇది అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, 16జీబీ ర్యామ్, 50ఎంపీ ట్రిపుల్ కెమెరా, 120డబ్ల్యూ ఛార్జింగ్ సపోర్టు గల 6000ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో ఆకట్టుకుంది.

మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4

వ్యక్తిగత, వృత్తిగత పనులేవైనా తేలికగా చేసుకోవటానికి తోడ్పడే యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 మంచి పేరు కొట్టేసింది. ఎం4 చిప్‌తో కూడిన దీని డిస్‌ప్లే చాలా షార్ప్‌గా, శోభాయమానంగా ఉండటంతో పాటు బ్యాటరీ లైఫ్ కూడా యూజర్లకు నచ్చింది. విద్యుత్తు కట్ అయినా నిరంతరాయంగా గంటల కొద్దీ వాడుకోవచ్చు.

గూగుల్ పిక్సెల్ 10

ఇది ఏఐ పవర్‌హౌజ్. వచ్చీ రావటంతోనే టెన్సర్ జీ5 చిప్, 12జీబీ ర్యామ్, 48ఎంపీ మెయిన్ కెమెరా, 4970ఎంఏహెచ్ బ్యాటరీతో అలరించింది. ఫొటోగ్రఫీ, సాఫ్ట్‌వేర్ మీద ప్రత్యేక దృష్టిసారించింది.

ఎయిర్‌పాడ్స్ ప్రొ 3

ఇవి ఇయర్‌బడ్స్ మాత్రమే కాదు, ఆరోగ్య పరికరం కూడా. వీటిల్లోని హార్ట్ రేట్ సెన్సర్ వ్యాయామం చేస్తున్నప్పుడు గుండె వేగాన్ని పసిగడుతుంది. అంతేకాదు, కేలరీలు ఖర్చవుతున్న తీరునూ గమనిస్తుంది. ఇక సౌండ్ విషయానికి వస్తే నాణ్యతకు పెట్టింది పేరు. లైవ్ ట్రాన్స్‌లేషన్ కూడా చేస్తుంది.

సైన్స్ @ 2025

ఒకవైపు మానవ ఆసక్తి, అవసరాలు. మరోవైపు జ్ఞానాన్వేషణ, అభివృద్ధి. అన్నీ కలిసి శాస్త్రరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. పలు రంగాల్లో మన అవగాహనను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలకు పురుడు పోస్తున్నాయి. ఈ సంవత్సరంలో వెలుగుచూసిన అద్భుతమైన శాస్త్రీయ ఆవిష్కరణలే ఇందుకు నిదర్శనం. వైద్యం, అంతరిక్షం, పర్యావరణం, సాంకేతిక రంగాల్లో ఇవెలాంటి ప్రభావం చూపుతున్నాయో ఓసారి మననం చేసుకుందాం.

ఆరోగ్యం అద్భుతం

- ఆయా రోగులకు అనుగుణంగా క్యాన్సర్ చికిత్స చేయటంలో పరిశోధకులు గొప్ప ముందడుగు వేశారు. అరుదైన అండాశయ క్యాన్సర్ కోసం కొత్త టార్గెటెడ్ మందుల మిశ్రమానికి అమెరికాలో ఆమోదం లభించింది. మరోవైపు తీవ్ర ప్రోస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు సూచికలను లాలాజల పరీక్షతోనే గుర్తించగల 'ఉమ్మి పరీక్ష' మీద పెద్ద ఎత్తున ప్రయోగ పరీక్షలు మొదలయ్యాయి. అంతేనా? రక్తక్యాన్సర్ చికిత్సలో జన్యు సవరణ కార్-టి సెల్స్ అద్భుతంగా పనిచేస్తున్నట్టూ తేలింది.
- నెలసరి నిలిచిన మహిళల్లో తలెత్తే వేడి ఆవిర్ల వంటి ఇబ్బందులను తొలగించటానికి హార్మోన్లతో సంబంధం లేని కొత్త మాత్ర 'ఎలింజానెటాంట్'కు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతించింది. హార్మోన్ చికిత్సకు సరిపడనివారికిది ప్రత్యామ్నాయ ఔషధంగా ఉపయోగపడుతుంది.
- ప్రాణాంతక జీవక్రియ జబ్బుతో బాధపడుతున్న ఒక శిశువుకు ప్రత్యేక క్రిస్పర్ జన్యు సవరణ విధానంతో చికిత్స చేయటంలో వైద్యులు విజయం సాధించారు. ఐవీ ఇన్‌ఫ్యూషన్ ద్వారా ఎల్ఎన్‌పీ-ప్యాకేజ్డ్ క్రిస్పర్ చికిత్సను చేయటం ద్వారా కీలకమైన సీపీఎస్1 ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేసేలా పురికొల్పారు. అరుదైన జన్యు సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి వారి అవసరాలకు అనుగుణమైన చికిత్సలను రూపొందించటానికిది కొత్త ద్వారాలు తెరిచింది.
- ప్రయోగశాలలో వృషణాల కణాల నుంచి 'టెస్ట్ ట్యూబ్ టెస్టిస్'ను పరిశోధకులు సృష్టించారు. సంతానలేమి చికిత్సలో ఇది కొత్త అవకాశాలకు ఆస్కారం కలిగించనుంది.

సాంకేతికం రయ్ రయ్

- క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శాస్త్రవేత్తలు గొప్ప ముందడుగులు వేశారు. క్వాంటమ్ తప్పులను సరిచేయటంలో, క్యూబిట్ల స్థిరత్వంలో పురోగతి సాధించారు. ఔషధాల ఆవిష్కరణ, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ ఆచరణీయ అప్లికేషన్లకు ఇది దారి చూపింది.
- ఐబీఎం సంస్థ 'క్వాంటమ్ సెంట్రిక్ సూపర్‌కంప్యూటర్' ఆర్కిటెక్చర్‌ను ప్రదర్శించింది. ఇది సంప్రదాయ సీపీయూలు, జీపీయూలతో పలు క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను అనుసంధానం చేస్తుంది.
- మైక్రోసాఫ్ట్ సంస్థ మజోరానా 1 అనే క్వాంటమ్ చిప్‌ను రూపొందించింది. పరిశ్రమల స్థాయిలో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపేలా దీన్ని రూపొందించారు. వైరింగ్ విభాగంలో పురోగతుల మూలంగా 10వేల క్యూబిట్ ప్రాసెసర్స్ రూపకల్పన సాధ్యమైంది.



నవోన్మేష అంతరిక్షం

- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అంతరిక్షానికి సంబంధించి అద్భుత చిత్రాలను, సమాచారాన్ని అందిస్తూనే ఉంది. పాలపుంత ఆవల సుదూర అంతరిక్షంలోని మంచులో కర్బన అణువులను గుర్తించింది. ఈ టెలిస్కోప్ సాయంతో శాస్త్రవేత్తలు 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే2-18బీ అనే గ్రహం వాతావరణం గుండా సాగుతున్న నక్షత్ర కాంతిని విశ్లేషించి.. మిథేన్, కార్బన్ డయాక్సైడ్ గుణాలను పసిగట్టారు. దాని ఉపరితలం సముద్రంతో కూడి ఉండొచ్చని నమ్ముతున్నారు. సముద్రజీవుల నుంచి పుట్టుకొచ్చే డైమిథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లనూ కనుగొన్నారు.
- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఇంతకుముందు మనకు తెలియని మామ్-జడ్14 అనే సుదూర నక్షత్ర మండలాన్నీ గుర్తించింది. యురేనస్ చుట్టూ తిరుగుతున్న ఎస్/2025 యూ 1 అనే చిన్న చంద్రుడి జాడనూ పసిగట్టింది.
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసా అంగారకుడి అయస్కాంత క్షేత్రం, వాతావరణ వివరాలను సేకరించటానికి బ్లూ, గోల్డ్ అనే అంతరిక్ష వాహనాలతో కూడిన ఎస్కపేడ్ ప్రయోగాన్ని చేపట్టింది. మున్ముందు మానవ సహిత ప్రయోగాలకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని సంగ్రహించటం దీని ఉద్దేశం.
- మన సౌర మండలం ఆవలి నక్షత్రం చుట్టూ భ్రమిస్తున్న గ్రహాల సంఖ్య 6వేలకు దాటింది. శని గ్రహం చుట్టూ 128 కొత్త చంద్రుళ్లనూ ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు మరి. దీంతో శని గ్రహం చంద్రుళ్ల సంఖ్య 274కు చేరుకుంది.
- బెన్నూ గ్రహశకలం నుంచి సేకరించిన నమూనాల్లో ఆర్ఎన్ఏ, జీవులకు అత్యవసరమైన రైబోజ్ వంటి చక్కెరలు ఉన్నట్టు బయటపడటం గమనార్హం. జీవం పుట్టుకకు అవసరమైన అంశాలు సౌరవ్యవస్థ తొలిదశలో ఎలా ఏర్పడ్డాయో రుజువు చేసుకోవటానికిది ఉపయోగపడుతోంది.

పర్యావరణం భేష్

- ఇంగ్లాండ్‌లోని సఫోల్క్ ప్రాంతంలో ఆదిమ మానవులు మంటను పుట్టించటానికి 4లక్షల ఏళ్ల క్రితం ఉపయోగించిన పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఊహిస్తున్న దాని కన్నా చాలా ఏళ్ల కిందటే మానవులు మంటను వాడుకున్నట్టు ఇది రుజువు చేస్తోంది.
- కొత్తరకం సోడియం అయాన్, సాలిడ్ స్టేట్ బ్యాటరీలను శాస్త్రవేత్తలు రూపొందించారు. విద్యుత్ వాహనాల్లో వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీలకు ఇవి సురక్షితమైన, చవకైన ప్రత్యామ్నాయాలు కావటం గమనార్హం.
- పాత ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి బీఏఈటీఏ పదార్థాన్ని సృష్టించారు. ఇది గాలిలోంచి కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించటానికి తోడ్పడుతుంది.
- అతి చల్లటి -15 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గల మంచులోనూ ఆల్గే కదులుతున్నట్టు పరిశోధకులు కనుగొన్నారు. ఇంత చల్లటి ఉష్ణోగ్రత వద్ద సంక్లిష్ట కణాల్లో కదలికలను గుర్తించటం ఇదే తొలిసారి. జీవుల పరిమితిని మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఇది నిరూపించింది. ఐస్‌ల్యాండ్‌లో అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావా చల్లబడిన కొద్ది గంటల్లోనే అందులో సూక్ష్మ క్రిములు వృద్ధి చెందటం మొదలైనట్టూ పరిశోధకులు గుర్తించారు.

జామ తోట.. లాభాల బాట

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపాలిటీలోని చిన్నరాజుకుప్పం గ్రామానికి చెందిన బొల్లిని భూషణం నాయుడు నాలుగు ఎకరాల్లో గత అక్టోబరులో జామ తోట సాగు చేశాడు. ఖమ్మం నుంచి నాలుగు వేల మొక్కలు కొనుగోలు చేశారు. తైవాన్ రకం ఒక్కొక్కటి రూ.48 చొప్పున కొనుగోలు చేసి తెప్పించుకున్నాడు. ఎకరానికి 1000 మొక్కలు చొప్పున నాటారు. ఈ మొక్కలు నాటేందుకు సుమారు రూ.40వేలు, మొక్కల పోషణకు వేప పిండి బస్తా రూ.1000 చొప్పున మరో రూ.30 వేలు వరకు పెట్టుబడి అయ్యింది.

సాగు విధానం.. అంతర్జాలంలో వేస్ట్ డీకంపోజర్‌ను రూ.40 చొప్పున కొనుగోలు చేశారు. దీనికి 2.50కిలోల బెల్లం కలిపి 500 లీటర్ల డ్రమ్ము నీటిలో వేసి అరటి, జామ తొక్క పలు రకాల పండ్లు వేసి ఒక రోజు బాగా కలిపి 15 రోజులు మగ్గబెట్టారు. ఈ ఎరువు తయారీకి రూ.1000 ఖర్చు అయ్యింది. ఈ మందును బిందుసేద్యం ద్వారా జామ మొక్కలకు అందించాడు. దీనికి తోడు పుల్లటి మజ్జిగ, ఆవు మూత్రంతో తయారు చేసుకున్న ద్రావణాన్ని పిచికారీ చేస్తున్నాడు. 10.10.10 రకం ఎరువు మూడు బస్తాలు, 10.26.26 రెండు బస్తాలు, 14.35.35 రెండు బస్తాలు ఎరువులు సుమారు రూ.30వేలు ఖర్చు చేశాడు. కలుపు, రక్షణ కూలీలకు రూ.80వేలు ఖర్చయింది. వేప నూనె, సోప్ ఆయిల్ కలిపి పిచికారీ చేశాడు. నాటిన ఏడాది పాటు పోషణ చేసే వరకు నాలుగెకరాలకు రూ.4లక్షల పెట్టుబడి పెట్టారు.

రెండేళ్లలో ఖర్చులు



ఈ ఏడాది జామ దిగుబడి ప్రారంభమైంది. మొదటి కాపులో నాలుగు ఎకరాల్లో 250 బాక్సులు వచ్చాయి. బాక్సుకు 22 కిలోలు ఉంటాయి. కిలో రూ.40చొప్పున రూ.2.20లక్షలు వరకు చేతికందింది. జామకాయలకు కవర్లు తొడగడం వల్ల ఎలాంటి పురుగు ఆశించలేదు. మంచి ధర పలుకుతుంది. రెండేళ్లల్లో పెట్టుబడి, ఖర్చు మొత్తం వచ్చేస్తుంది. ఆరు సంవత్సరాల వరకు దిగుబడి వస్తుంది.

- బొల్లిని భూషణంనాయుడు, రైతు

రైతేరాజు

ప్రశ్న జవాబు

ప్రశ్న: వరి పంటలో ఆకులపైన ఆకుపచ్చ లేదా తుప్పురంగులో మచ్చలు ఏర్పడుతున్నాయి. దీనికి కారణమేమిటి? నివారణ తెలపగలరు? **- రమణయ్య, రైతు, గాజులమండ్యం**

జవాబు: రాత్రి పూట చలి వాతావరణం, పగటిపూట వేడి వాతావరణంతో సన్నరకాలలో మైట్స్ పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు ఎకరా భూమికి ప్రొపర్గైట్ 57ఈసీ 400 ఎంఎల్‌ను 200 లీటర్ల నీటిలో సాయంత్రం వేళలో పిచికారీ చేసుకోవాలి.

- సునీల్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

నత్తలు బాబోయ్ నత్తలు

వి.కోట, న్యూస్‌టుడే: రైతు పొలంలో సాయంత్రం నాటిన నారు ఉదయం వచ్చి చూసే సరికి కనిపించడం లేదు. అక్కడక్కడ మిగిలి ఉన్న నారు సైతం ఆ మరుసటి రోజు ఉదయం లోపు మాయమౌతుంది. ఎన్నిసార్లు నాటినా ఇదే తంతు. పొలంలో నార్లపై రాత్రి వేళల్లో నత్తలు దాడి చేయడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి.

వాతావరణ పరిస్థితులే కారణం

నత్తల ఉద్ధృతికి మారుతున్న వాతావరణ పరిస్థితులు ప్రధాన కారణం. వాతావరణంలో తేమ అధికంగా ఉండడం మరో కారణం. నత్తల నివారణకు సరైన మందులు లేక పోవడంతో వీటి సంతతి పెరుగుతోంది.

ఏ పంటలను ఆశిస్తాయి

నత్తలు ముఖ్యంగా టమోటా, బంతి, చామంతి, వంగ, క్యాబేజీతో పాటు విత్తనం నుంచి మొలకెత్తిన నార్లను తినేస్తున్నాయి. కాస్త పెరిగిన మొక్కలపై సైతం నత్తల దండు దాడి చేస్తున్నాయి.

నివారణ చర్యలు

నత్తల నివారణకు స్థానిక వ్యవసాయశాఖ అధికారి అప్పోజీ కొన్ని సూచనలు చేస్తున్నారు. నత్తలపై ఉప్పుద్రావణాన్ని పిచికారీ చేయాలి, లేదా పొలం చుట్టూ ఉప్పుతో సన్నపాటి గీతను గీసుకోవాలి. కాపర్, ఐరన్ లేదా ఫార్ములా 4 సూక్ష్మపోషకాల ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలి. కనిపించిన మొక్కలను ఒకొక్కటిగా ఏప్పటి కప్పుడు ఏరివేసి, ఉప్పు ద్రావణంలో వేసుకోని నివారించవచ్చు.

పురుగు మందుల వాడకంలో జాగ్రత్తలు



శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురుగు మందులు, రసాయనాలు వాడకంలో రైతులు సరైన జాగ్రత్తలు పాటించకుంటే ప్రాణాంతకమయ్యే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి. రైతులు అవగాహనతో ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్ ఏడీఏ రమేష్‌రెడ్డి తెలిపారు.

■ పైరుకు చీడపీడలు ఆశించినప్పుడు వ్యవసాయాధికారులు, ఉద్యానశాఖాధికారులు సిఫార్సు చేసిన మందులను వాడాలి. ■ పిచికారీ చేసే సమయంలో ఆకులపై, కింది భాగంలో తడిసేలా చూడాలి. ■ నిల్వ ఉంచిన, కాలం చెల్లిన మందులను వాడరాదు. ■ రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులను కలిపి వాడాల్సిన పరిస్థితి ఏర్పడితే వాటి తత్వాన్ని గమనించి మాత్రమే కలపాలి. ■ మందులను కలపడానికి కొలమానికలు విధిగా ఉపయోగించాలి. వివిధ డబ్బాలు, మూతలు, సీసా మూతలు వాడకూడదు. ■ పిచికారీ చేయాల్సిన మందును తొలుత డ్రమ్ములో లేదా బకెట్‌లో కలుపుకుని అనంతరం స్ప్రేయర్‌లో నింపుకోవాలి. ■ రసాయన మందులు విషపూరితం కావడంతో చిన్న పిల్లలకు దూరంగా ఉంచాలి. ■ వాడేసిన సీసాలు, డబ్బాలు అలాగే పడేయకుండా శుద్ధి చేసి పడేయాలి. తద్వారా ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉండదు. ■ పిచికారీ చేసే సమయంలో రక్షణ దుస్తులు విధిగా ఉపయోగించాలి. ■ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడేవాళ్లు పిచికారీ చేయకూడదు. ■ డ్రమ్ములు, పాత్రల్లో మందులను కలిపే సమయంలో చేతిని వాడకూడదు. కర్రలను వాడితే మంచిది. ■ మందుల సీసా మూతను నోటితో తీయరాదు. స్ప్రేయర్ నాజిల్‌కి ఏదైనా అడ్డుపడితే నోటితో ఊది తీయరాదు. ■ మందును చల్లేటప్పుడు గాలికి ఎదురుగా చల్లకూడదు. మందు చల్లుతూ సిగరెట్, తమలపాకు, బీడీ వంటివి తీసుకోరాదు. ■ కాలపరిమితి దాటిన మందును వాడరాదు. పురుగుల మందు వాడే ముందు లేబుల్‌ను వివరణ పత్రాన్ని పూర్తిగా చదివాక మాత్రమే వినియోగించాలి. ■ వాడిన మందు తరచూ వాడకుండా మార్చి వాడాలి. కల్తీ మందులను ఎలాంటి పరిస్థితుల్లోను వాడరాదు. ■ మందులను పిచికారీ చేసే సమయంలో ఉప్పునీటిని వాడరాదు.

మీ బండిపై ఎన్ని చలానాలు ఉన్నాయో తెలుసా..?

రేణిగుంట, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించే వాహనాలకు చలానాలు వేయడం ఇటీవల కాలంలో ఎక్కువగా పెరిగాయి.. తరచూ చలానాలు పడుతున్నా తెలియక కొందరు వాటి సంఖ్య పెరిగాక భారీగా చెల్లించి ఇబ్బంది పడుతుంటారు. వీటి గురించి కనీస అవగాహన కలిగి ఉండాలి.

మన వాహనాలపై ఎన్ని చలానాలున్నాయో తెలుసుకోవాలంటే parivahan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ఇందులో ఇ-చలాన్ పేమెంట్‌పై క్లిక్ చేస్తే.. వాహనం, చలాన్, డ్రైవింగ్ లైసెన్స్ నంబర్లు మనకు కనిపిస్తాయి. వీటిలో ఏదైనా ఒకటి నమోదు చేసి.. అందుకు తగ్గ క్యాప్చా ఎంట్రీ చేస్తే సరిపోతుంది. వెంటనే మీ వాహనంపై ఉన్న చలాన్ల సమాచారం కనిపిస్తుంది. ఫోన్‌పే ద్వారా వీటిని కట్టే అవకాశం ఉంది.

పెరిగిన చలాన్లు.. ఇటీవలే కాలంలో హెల్మెట్ అంశంపై పోలీసు శాఖ, నిబంధనలు ఉల్లంఘనపై రవాణా శాఖ, పోలీసు శాఖలు కలిసి చలానాలు వేస్తున్నాయి. నో పార్కింగ్ ప్రదేశాలు, రాంగ్ ఎంట్రీ, సిగ్నల్ అతిక్రమణ తదితర అంశాల్లో నిత్యం ఎక్కువగా మనకు చలానాలు పడుతుంటాయి. అవి లేదనుకోని వెళ్లిపోతుంటారు చాలామంది. చాలా ప్రదేశాల్లో సంబంధిత అధికారులు కూడా మొదటి మూడు చలానాల వరకు విడిచిపెట్టినా తర్వాత వదలడం లేదు. మొత్తం చెల్లించిన తర్వాత వారి వాహనాలను తిరిగిస్తున్నారు. ఎప్పకటికప్పుడు చలానాలు తెలుసుకుని వెంటనే చెల్లిస్తే సరిపోతుంది. పేరుకుపోతే భారీ మొత్తంలో చెల్లించడానికి వాహనదారులకు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

▸ మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ ▸ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీజర్ తివారి కుటుంబం ▸ కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.సుమలత కుటుంబం ▸ కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశోక్ ఎస్.కినగి కుటుంబం

శ్రీవారి సేవలో హైకోర్టుల న్యాయమూర్తులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ మంగళవారం దర్శించుకున్నారు. వేకువజామున కుటుంబసభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న సీజేకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకోగా తితిదే అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు శ్రీవారిని వైకుంఠ ద్వారం గుండా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అశోక్ ఎస్.కినగి, జస్టిస్ సి.సుమలత, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీరజ్ తివారీ దర్శించుకున్నారు.

జిల్లా వార్తలు

వైకాపా నాయకులకే దర్శనాలంటూ
సోషల్ మీడియాలో హల్‌చల్

తిరుమల, న్యూస్‌టుడే: వైకాపా నాయకులకు వీఐపీ కేటగిరీలో వైకుంఠద్వార దర్శనాలు ఎక్కువగా కల్పించారని సోషల్ మీడియాలో మంగళవారం నకిలీ సమాచారం కొందరు వ్యక్తులు ప్రచారం చేశారు. దీంతోపాటు వైకాపా మాజీ మంత్రులకు శ్రీవారి దర్శనంతోపాటు మహద్వారం ఎదురు గేటు గుండా వెలుపలకు పంపారని, మిగిలిన వారిని పట్టించుకోలేదని తితిదే అధికారులపై విమర్శలు గుప్పించారు. దీనిపై తితిదే స్పందిస్తూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకాపా నాయకులకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ కోటాలో మాత్రమే ఇతరుల తరహాలోనే వారికి కూడా దర్శనాలు కల్పించామని తితిదే స్పష్టం చేసింది. వైకాపా నేతలకు నిబంధనలకు విరుద్ధంగా దర్శనాలు కల్పిస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవం కాదని తితిదే ఓ ప్రకటనలో ఆక్షేపించింది.

15లోపు స్వచ్ఛ రథం ఏర్పాటు చేయండి

సూచనలు చేస్తున్న జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, జనవరి 15లోపు స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలతో సమావేశమయ్యారు. సీఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వం రూపొందించిన విధానంలో స్వచ్ఛ రథం ఉండాలన్నారు. రేషన్ సరఫరా వాహనాలను వినియోగించుకోవాలని సూచించారు. వాటి నిర్వహణ, డ్రైవర్ వేతనంగా నెలకు రూ.25 వేలు చెల్లించే అవకాశం ఉందన్నారు. జడ్పీ డిప్యూటి సీఈవో వెంకటనారాయణ, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడూ ఆధ్యాత్మిక అనుభూతి పొందాలి

మాట్లాడుతున్న సుచిత్ర ఎల్ల

ఈనాడు డిజిటల్, తిరుపతి: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమలకు విచ్చేసే ప్రతి భక్తుడూ పరమానందభరితమైన ఆధ్యాత్మిక అనుభూతి పొందాలన్నదే తమ బోర్డు ప్రధాన ఉద్దేశమని తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల పేర్కొన్నారు. మంగళవారం వైకుంఠ ద్వార దర్శనం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ పవిత్ర సమయంలో స్వామివారి సేవలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. 'ఈ పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేయనుంది. జనవరి 2వ తేదీ నుంచి సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలి. స్వామి కృపతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. భారతదేశం ప్రపంచంలోనే అత్యున్నత స్థానానికి చేరుకోవాల'ని ఆమె ఆకాంక్షించారు.

శ్రీవారి భక్తులతో తితిదే ఛైర్మన్ మాటామంతీ

తిరుమల: శ్రీవారి వైకుంఠద్వార దర్శనానికి చేపట్టిన ఏర్పాట్లపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆలయ ఆవరణలో భక్తులను ఆరా తీశారు. మంగళవారం సాయంత్రం శ్రీవారి ఆలయం ఎదుట చేరుకున్న ఛైర్మన్, బోర్డుసభ్యులు వైకుంఠద్వార దర్శనం పూర్తిచేసుకుని వెలుపలకు వచ్చిన భక్తులతో దర్శన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తితిదే బ్రహ్మాండంగా ఏర్పాట్లు, సదుపాయాలు, అలంకరణలు చేపట్టిందని, శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు నిరంతరాయంగా అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. నాదనీరాజనం వేదికపై కళాకారులు నృత్య ప్రదర్శనలను, శ్రీ రంగనాథస్వామి ఆలయ సెట్టింగ్‌ను పరిశీలించారు. ఛైర్మన్‌తోపాటు బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జానకీదేవి, నరేష్, శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

భక్తుల బారులు.. ముక్కోటి కాంతులు

వాడపల్లికి పోటెత్తిన భక్తజనం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం భక్తజనంతో శోభిల్లింది. తెల్లవారు జామునే స్వామి, అమ్మవార్లను శేషవాహనంపై ఉత్తర ముఖంగా ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాడ వీధుల్లో గరుడ వాహనంపై విహరిస్తూ అభయ ప్రదానం చేశారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకట రాజు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కూటమి నాయకులు దర్శించుకున్నారు.

శేషవాహనంపై ఉత్తర ద్వారం నుంచి దర్శనం ఇస్తున్న శ్రీవారు

క్యూలైన్లలో భక్తులు

వాట్సాప్‌లో బస్ టికెట్లు

మీ కోసం

సంక్రాంతి పండగ సమీపిస్తోంది. ముందస్తుగా టిక్కెట్ బుక్ చేసుకుంటే ఒత్తిడి లేకుండా ప్రయాణం చేయవచ్చు. చరవాణి ద్వారా బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని ప్రజా రవాణాధికారులు చెబుతున్నారు.

పొందడం ఇలా..: వాట్సాప్‌లో 95523 00009 నంబరును సేవ్ చేసుకుని హాయ్ అని సందేశం పంపాలి. పలు రకాల సేవలు కనిపిస్తాయి. ఏపీఎస్ ఆర్టీసీ సేవలపై క్లిక్ చేయాలి. దానిలో టికెట్ బుకింగ్‌ను ఎంపిక చేసుకుని ప్రయాణ తేదీ, ఎక్కడకు వెళ్లాలి, ప్రయాణికుల సమాచారం, నమోదు చేయాలి. ఆన్‌లైన్ చెల్లింపులో టికెట్ ధరను చెల్లించాలి. ఆర్టీసీ క్యూఆర్ కోడ్‌ను చరవాణిలో స్కాన్ చేయడం ద్వారానూ టికెట్ బుక్ చేసుకునే వెసులుబాటు ప్రజా రవాణా సంస్థ కల్పిస్తుంది. **-న్యూస్‌టుడే, అల్లవరం**

అన్నం పెట్టే రైతుకు అండగా ప్రభుత్వం

శంకరగుప్తం డ్రెయిన్ పనుల శంకుస్థాపన సందర్భంగా పవన్‌కల్యాణ్

మలికిపురం, న్యూస్‌టుడే: శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ పనులకు రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మంగళగిరి నుంచి వర్చువల్‌గా మంగళవారం శంకుస్థాపన చేశారు. కేశనపల్లిలో తుపాను ఆశ్రయ భవనం వద్ద రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కలెక్టర్ ఆర్. మహేశ్‌కుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

వర్చువల్‌గా శంకుస్థాపన అనంతరం పవన్‌కల్యాణ్ ప్రసంగాన్ని కేశనపల్లిలో తిలకిస్తున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కలెక్టర్ మహేష్‌కుమార్

అన్నంపెట్టే రైతుకు వెన్నుదన్ను

ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రైతుకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. కేశనపల్లిలో కొబ్బరి తోటల దుస్థితిని ప్రత్యక్షంగా చూసి సీఎం చంద్రబాబునాయుడికి పరిస్థితిని వివరించగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా.. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. తన చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. డ్రెయిన్ ఆక్రమణల తొలగింపునకు కలెక్టరుకు సూచించామని, సర్పంచులకు చర్యలు తీసుకుంటారన్నారు. కోనసీమలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటు గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. అనంతరం కేశనపల్లిలో సర్పంచి యెనుముల నాగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాజోలు పర్యటనలో 45 రోజుల్లో సమస్య పరిష్కరిస్తానన్న హామీ మేరకు నెల రోజుల్లోనే శంకుస్థాపన చేయడంపై ఆయనకు, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డీవో మాధవి, డ్రెయినేజీ ఎస్‌ఈ గోపీనాథ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం.వి.వి.కిషోర్, డీఈఈ బి.మోహన్, ఏఈ ఆనందకిరణ్, సెంట్రల్ డెల్టా నీటి ప్రాజెక్టు ఛైర్మన్ చెల్లుబోయిన శ్రీనివాస్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

నేరాల కట్టడికి.. ఫలించిన వ్యూహం

ఈ ఏడాది గణాంకాలు వెల్లడించిన ఎస్పీ రాహుల్‌మీనా

అమలాపురం పట్టణం: జిల్లాలో సమన్వయ, చురుకైన పోలీసింగ్ కార్యాచరణతో నేరాల శాతం తగ్గిందని ఎస్పీ రాహుల్‌మీనా పేర్కొన్నారు. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025లో నమోదైన కేసుల వివరాలను వెల్లడించారు. వ్యూహాత్మక స్థానాల్లో సిబ్బంది మోహరింపు, సమర్థ బీట్ వ్యవస్థ, ప్రత్యేక డ్రైవ్‌లు, త్వరితగతిన ప్రతిస్పందన, సమయానుకూల జోక్యం, ముందస్తు నిఘాతో ఫలితాలు సాధించామన్నారు. ఈ ఏడాది 3,500 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. దీనివల్ల కేసుల సంఖ్య పెరిగిందన్నారు. క్రైమ్‌రేటు మాత్రం 14 శాతం తగ్గిందన్నారు. ద్విచక్ర వాహనాల చోరీలు పెరుగుతున్నాయి. 240 కేసులు ఛేదించి రూ. 1,66,87,700 స్వాధీనం చేసుకున్నారు.

అమలాపురం ఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌మీనా, చిత్రంలో డీఎస్పీ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు

గ్రీవెన్స్‌లో అర్జీలు:	2,224
పరిష్కారం:	2,120
వాట్సాప్‌లో ఫిర్యాదులు:	13
డయల్ 112కు:	9,026
పరిష్కారం:	9,012

రహదారి ప్రమాదాలు

ఏడాది	కేసులు	మృతులు	క్షతగాత్రులు
2024	572	185	606
2025	612	242	620

గంజాయి రవాణా, విక్రయం కేసులు:	18
అరెస్టులు:	72 మంది
ఎస్‌ఈబీ కేసులు:	51
అరెస్టులు:	63 మంది
జరిమానా:	రూ.1.13 కోట్లు

ఏడాది	కేసులు	హత్యలు	అట్రాసిటీ	చోరీలు	సైబర్‌క్రైమ్	శిక్షలు
2024	6,747	9	58	416	44	2,159
2025	8,393	13	49	439	42	4,342

642 ఈ ఏడాది మహిళలు, బాలికలపై జరిగిన నేరాల సంఖ్య ఇది. 2024లో జరిగిన 680తో పోల్చితే 38 కేసులు తగ్గాయి.

రూ.1.10 కోట్లు ఈ ఏడాది పోలీసులు 550 సెల్‌ఫోన్లు రికవరీ చేశారు. వాటి విలువ ఇది. 2024లో రికవరీ చేసిన రూ.45.30 లక్షల విలువైన 302 సెల్‌ఫోన్లతో పోల్చితే దీని విలువ రెట్టింపు కన్నా ఎక్కువ.

8,041 ఈ ఏడాది లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసుల సంఖ్య ఇది. 2024లో 3,165తో పోల్చితే భారీ పెరుగుదల నమోదైంది.

జూదం కేసులు:	430
అరెస్టులు:	1957 మంది
సీజ్‌చేసిన నగదు:	రూ.25.26 లక్షలు
కోడిపందాల కేసులు:	278
అరెస్టులు:	724 మంది
నగదు సీజ్:	రూ.4.11 లక్షలు
పట్టుకున్న కోళ్లు:	582

కొత్తగా మరో పోలీస్ సబ్‌డివిజన్

'తూర్పు'లో మండపేట కలవడంతో మార్పులు

ఈనాడు, అమలాపురం: మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాలు.. మండపేట పట్టణం తూర్పుగోదావరిలో విలీనం అవుతున్న విషయం తెలిసిందే. ఆయా పోలీస్‌స్టేషన్లు చేరనున్నాయి. వీటిని తాత్కాలికంగా ఏదో ఒక పోలీస్ సబ్ డివిజన్‌లో కలపడమా ఇప్పటికే జిల్లాలో ఉన్న పోలీస్‌స్టేషన్లతో కలిపి కొత్తగా మరో సబ్ డివిజన్ ఏర్పాటుచేయడమా అన్న యోచనలో ఉన్నతాధికారులు ఉన్నారు. తూర్పు డివిజన్‌లో (ఈస్ట్ జోన్) తాత్కాలికంగా కలిపి..ఆ తరువాత కొత్తగా డివిజన్ ఏర్పాటుచేయాలని యోచిస్తున్నారు. అనపర్తి, మండపేట నియోజకవర్గం పరిధిలోని పోలీస్‌స్టేషన్లతో పాటు బొమ్మూరు, కడియం స్టేషన్లను కలిపి కొత్తగా సబ్‌డివిజన్ ఏర్పాటు చేయడమా లేదా వాటితో రాజానగరం, కోరుకొండ, టూటౌన్ కలిపితే ఎలా ఉంటుందనే అంశంపై పరిశీలిస్తున్నారు. తూర్పు దక్షిణ మండలంతో పాటు మండపేట నియోజకవర్గంలోని స్టేషన్లు కలిపి మూడు సబ్ డివిజన్లుగా ఏర్పాటుచేసే అవకాశం ఉంది.

పెద్దాపురం డివిజన్‌లోకి సామర్లకోట విలీనం

పెద్దాపురం: పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లోకి సామర్లకోట మండలాన్ని విలీనం చేస్తూ క్యాబినెట్ సోమవారం ఆమోదం తెలిపింది. ఇంతవరకు సామర్లకోట కాకినాడ డివిజన్‌లో ఉండేది. మండలంలోని గ్రామాల ప్రజలు సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకినాడకు వెళ్లేవారు. పెద్దాపురంలో కలపడంతో 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోకి ఆర్డీవో కార్యాలయం ఉంటుంది. గతంలో పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లో 12 మండలాలు ఉండేవి. గతంలో జరిగిన జిల్లాల విభజనలో రంగంపేట మండలం తూర్పుగోదావరి జిల్లాలోకి వెళ్లిపోవడంతో 11 మండలాలకు పెద్దాపురం డివిజన్ పరిమితమైంది. ఇప్పుడు సామర్లకోట కలపడంతో 12 మండలాలకు చేరింది.

'పరీక్షా పే చర్చా' నమోదులో ప్రథమం

జిల్లా నుంచి 1.13 లక్షల రిజిస్ట్రేషన్లు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లాలో 1.32 లక్షల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రిజిస్ట్రేషన్ చేసుకుని రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని డీఈవో పి.నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థులకు పరీక్షల పట్ల ఆందోళన లేకుండా.. వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి ప్రధాన మంత్రితో ఫోన్‌లో మాట్లాడే అవకాశం కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లాలో 1,02,894 మంది విద్యార్థులు, 6,837 మంది ఉపాధ్యాయులు, 3,911 మంది తల్లిదండ్రులు కలిసి 1,32,642 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. జనవరి 11వ తేదీ వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉందని డీఈవో తెలిపారు. అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, సీఆర్‌ఎంటీ, ఐటీ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం ద్వారా అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయన్నారు. తనతో పాటు సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీ పర్యవేక్షించారని డీఈఓ తెలిపారు.

విందు.. వినోదం

నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాటు

- అమలాపురంలోని ఓ రెస్టారెంట్ నిర్వాహకులు ఈ ఏడాది ముగింపు వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆహార పదార్థాలపై భారీ ఆఫర్లు ప్రకటించారు.
- పట్టణంలో సాధారణ రోజుల్లో రూ. 200కు దొరికే ఫ్రై పీస్ బిర్యానీ డిసెంబర్ 31న కొందరు రూ. 89కే ఇస్తామని ప్రకటించారు.
- కామనగరువు- రోళ్లపాలెం బైపాస్ రహదారిలోని ఓ ప్రైవేటు స్థలంలో టాలీవుడ్ పార్టీవేర్ పేరుతో వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ కేటగిరీలుగా విభజించి టికెట్లు విక్రయిస్తున్నారు.

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ఈ ఏడాదికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేలా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రైవేటు రిసార్టుల్లో గదులు బుకింగ్ చేసుకుని అక్కడే వేడుకలు జరుపుకొనేలా కొందరు, మినీ థియేటర్లు, ప్రైవేటు పార్టీ హాళ్లలో నిర్వహించేలా ఇంకొందరు సన్నద్ధమవుతున్నారు.

కామనగరువు-రోళ్లపాలెం బైపాస్ రోడ్డులో వేడుకలకు సిద్ధమవుతున్న వేదిక

డిసెంబరు 31 వచ్చిందంటే చాలు... బిర్యానీ రుచి చూడాలనే కోరిక అందరిలో ఉంటుంది. రకరకాల బిర్యానీలను ఒకేసారి రుచి చూసేందుకు కొందరు తహతహలాడుతుంటే.. మరికొందరు సుదూరమైనా సరే ప్రయాణం చేసి సరికొత్త రుచులను ఇంటికి తీసుకెళ్లేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అమలాపురం పట్టణంలో ఈసారి సరికొత్త రుచులను పరిచయం చేసేందుకు రెస్టారెంట్ల నిర్వాహకులు సన్నద్ధమయ్యారు. వీరికి పోటీగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు విభిన్న రకాల రుచులను సిద్ధం చేస్తున్నాయి. రూ. 99 నుంచి రూ. 800 వరకు రకరకాల బిర్యానీలు, స్టార్టర్స్‌ను తయారు చేసి ఆహార ప్రియులను నోరూరించే పనుల్లో ఉన్నారు.

మైమరిచి తినేలా..

కాట్రేనికోనలోని దూపుడుపోతు బిర్యానీ, రావులపాలెంలో కుండ బిర్యానీ, అమలాపురంలోని అరిటాకు కోడి బిర్యానీ.. ఇలా అనేక రకాల రుచులు సిద్ధమవుతున్నాయి. పి.గన్నవరం, రాజోలు, రామచంద్రపురం, ముమ్మిడివరం, మండపేట ప్రాంతాల్లోనూ డిసెంబరు 31 వేడుకలకు విభిన్న రుచుల తయారీలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

శరవేగం.. అన్నక్యాంటీన్ల నిర్మాణం

న్యూస్‌టుడే, పి.గన్నవరం, మలికిపురం

పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. జిల్లాలో ఇప్పటికే కొన్ని ఏర్పాటు చేయగా మరిన్ని నిర్మాణాలకు అనుమతి ఇచ్చింది. ఇందుకు అవసరమైన నిధులు కేటాయించింది. పనులు వేగంగా పూర్తిచేసే దిశగా సంకల్పించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో నాలుగు చోట్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. పి.గన్నవరం, రాజోలు, కొత్తపేట, ముమ్మిడివరంలో వివిధ దశల్లో ఉన్నాయి. వీటికి ప్రభుత్వ స్థలాలు కేటాయించడంలో స్థానిక ఎమ్మెల్యేలు చొరవ తీసుకున్నారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ. 61 లక్షలు కేటాయించారు.

పి.గన్నవరంలో నిర్మాణంలో భవనం

నిర్మాణం ఇలా..

భవనం నిర్మించి చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేస్తారు. లోపల డైనింగ్ హాల్, సర్వీస్ రూము, క్లీనింగ్ రూము, జిప్సంతో సీలింగ్, విద్యుత్తు సదుపాయం, ఫర్నిచర్, రెండు మరుగుదొడ్లు.. ఇలా అన్ని వసతులతో రూపుదిద్దుకునే విధంగా రూపకల్పన చేశారు. పబ్లిక్‌హెల్త్ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి.

అన్ని సదుపాయాలతో..

జిల్లాలో నాలుగు చోట్ల నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ల భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. వచ్చే జనవరి మాసాంతానికి మొత్తం పూర్తవుతాయి. అన్ని సదుపాయాలతో రూపుదిద్దుకుంటాయి.

- ఎం.టి.హుస్సేన్, ఈఈ, పబ్లిక్‌హెల్త్ ఇంజినీరింగ్ విభాగం, అమలాపురం

పండగకు అదనపు ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ రద్దీ నేపథ్యంలో వివిధ గమ్యస్థానాల మధ్య వచ్చేనెల ఆయా తేదీల్లో తొమ్మిది అదనపు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు మంగళవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 10, 12, 17, 19 తేదీల్లో విశాఖపట్నం-చర్లపల్లి(08511), 11, 13, 18, 20 తేదీల్లో చర్లపల్లి-విశాపట్నం(08512) ప్రత్యేక రైళ్లు నడుస్తాయన్నారు. ఇవి ఉమ్మడి జిల్లా పరిధిలోని సామర్లకోట, అనపర్తి, రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ఆగుతాయన్నారు. 18వ తేదీన అనకాపల్లి-వికారాబాద్(07416) ప్రత్యేక రైలు నడుస్తుందని, ఇది తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ఆగుతుందని తెలిపారు. ఈ రైళ్లలో ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని వివరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

1,18,66,523 మంది ప్రయాణికులు

స్త్రీశక్తి పథకంలో రాకపోకలు సాగించిన మహిళలు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకంలో అంచనాకు మించి మహిళలు ప్రయాణాలు సాగించారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి వచ్చిన ఈ పథకాన్ని భారీ సంఖ్యలో వినియోగించుకుంటున్నారు. జిల్లాలోని నాలుగు ఆర్టీసీ డిపోల్లో ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయి. డిసెంబరు నెలాఖరు వరకు కోటి మందికి పైగానే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారు.

అమలాపురం ఆర్టీసీ బస్టాండులో పల్లెవెలుగు బస్సు వద్ద మహిళల రద్దీ

నాలుగు డిపోల పరిధిలో..

జిల్లాలో అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రపురం ఆర్టీసీ డిపోలున్నాయి. స్త్రీ శక్తి పథకానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 183 బస్సులు ఆర్టీసీ నడుపుతోంది. వీటిల్లో రోజూ భారీగా ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ పథకాన్ని అత్యధికంగా రామచంద్రపురం ఆర్టీసీ డిపో పరిధిలోని మహిళలు వినియోగించుకోగా.. అత్యల్పంగా రాజోలు డిపోలో ప్రయాణాలు చేశారు. అమలాపురం, రావులపాలెం డిపోల పరిధిలో ఒకే తీరుగా మహిళా ప్రయాణికుల సంఖ్య నమోదైంది.

గతంకంటే పెరిగి..

జిల్లాలో స్త్రీ శక్తి పథకం అమలుకు ముందు బస్సుల్లో ఆక్యుపెన్సీ 60 నుంచి 65 శాతం మాత్రమే ఉండేది. ప్రస్తుతం 82 శాతంగా ఉంది. ఈ పథకంలో మహిళా ప్రయాణికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న సర్వీసులు చాలక ప్రయాణికులు కాస్త ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్య పెంచాలని వినతులొస్తున్నాయి. ఏమేరకు పెంచుతారో వేచిచూడాలి.

జిల్లా వివరాలు

డిపో	ప్రయాణికులు	మహిళలు	ఆదాయం (రూ.)	ఆదా చేసిన సొమ్ము
అమలాపురం	49,63,776	28,93,630	39,59,88,011	10,93,59,908
రామచంద్రపురం	50,50,261	35,50,254	14,18,70,796	8,52,46,501
రావులపాలెం	49,88,282	35,36,972	19,92,45,558	10,72,87,686
రాజోలు	28,44,787	18,85,676	14,39,21,262	4,98,01,300

ప్రమాదాలకు.. స్వాగతం పలకొద్దు..!

న్యూస్‌టుడే, అల్లవరం, అమలాపురం గ్రామీణం

కొద్ది గంటల్లో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టనున్నాం. ఈ నేపథ్యంలో యువత వేడుకల్లో మునిగితేలడం ఏటా చూస్తున్నాం. ఉరకలేసే ఉత్సాహంలో కొందరు ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్త సంవత్సరంతో ప్రమాదాలకు స్వాగతం పలికి కుటుంబాల్లో విషాదం నింపుతున్నారు.

వేగం వద్దు..

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనే వారిలో ఎక్కువ శాతం యువత ఉంటున్నారు. మత్తులో ద్విచక్ర వాహనాలు వేగంగా నడపడం, స్కిడ్‌లు వేయడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ఏడాది 612 ప్రమాదాల్లో 242 మంది మృత్యువాత పడగా, 620 మంది క్షతగాత్రులయ్యారు.

మత్తు పదార్థాలకు దూరంగా..

గంజాయి వినియోగదారుల్లో ఎక్కువ శాతం మంది యువతే ఉంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ మద్యం లభిస్తోంది. కొంత మంది యువత అధిక మత్తు కోసం రెండు మూడు రకాల మద్యాన్ని కలిపి కాక్‌టైల్ పేరుతో తాగుతున్నారు. దీంతో నిమిషాల వ్యవధిలో మత్తులోకి జారుకుంటున్నారు. ఆ సమయంలో విచక్షణ కోల్పోయి గొడవలకు దిగుతున్నారు. వాహనాలపై వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

తీరంలో అప్రమత్తంగా

కొంత మంది నూతన సంవత్సర వేడుకలు సముద్ర తీరం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో నిర్వహించుకునేందుకు ఇష్టపడుతుంటారు. మద్యం మత్తులో స్నానాలకు దిగడం వంటి చర్యలకు పాల్పడవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను ప్రభావంతో నదీతీరాల్లో గుంతలు ఏర్పడ్డాయి. సముద్ర తీరం కోతకు గురై ప్రమాదకరంగా ఉంది.

పోలీసుశాఖ సూచనలు..

- తల్లిదండ్రులు పిల్లలను వేడుకలకు బయటకు పంపొద్దు.
- మైనర్లకు ద్విచక్ర వాహనం ఇవ్వొద్దు.
- ట్రిపుల్ రైడింగ్ చేసినా.. సైలెన్సర్లు తీసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా వాహనం స్వాధీనం చేసుకుంటారు.
- కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇంకెక్కడైనా డీజేలతో హోరెత్తించడం నిషేధం.
- రహదారులు, కూడళ్లలో గుమికూడి కేకులు కోయడం, బాణసంచా కాల్చడం చేయొద్దు.
- మితిమీరిన ఉత్సాహంతో ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దు.
- వాహనాలపై వేగంతో వెళ్లి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తీసుకుంటారు.
- బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధం.

మేమున్నామని.. నీకేం కాదని!

- **ప్రమాదంలో గాయపడ్డ వైద్య విద్యార్థికి అండగా దాతలు**

యర్రంరాజును పరామర్శిస్తున్న విశ్రాంత డీఎంఈ నరసింహారావు, రంగరాయ ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

ఈనాడు, కాకినాడ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైద్య విద్యార్థికి సహచరులతో పాటు పూర్వ విద్యార్థులు, వైద్యులు అండగా నిలిచారు. ప్రమాదం జరిగిన ఒక్కరోజులోనే రూ. 19 లక్షల వరకు సమీకరించి వైద్యఖర్చులు, కోలుకోవడానికి ఆర్థికంగా ఆదుకుని మానవత్వం చాటారు. సామర్లకోటకు చెందిన బెహర యర్రంరాజు రంగరాయ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ ఆఖరి ఏడాది చదువుతున్నాడు. మంచి ప్రతిభ కలిగిన ఈ విద్యార్థి ఫిజియాలజీలో గోల్డ్ మెడల్ సాధించాడు. శనివారం సామర్లకోట నుంచి కాకినాడకు ద్విచక్రవాహనంపై వస్తుండగా కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమీప ఆసుపత్రిలో చేర్చి ఢీకొట్టినవారు వెళ్లిపోయారు. ఓ కాలు పూర్తిగా విరిగిపోయింది. పాదాన్ని తొలగించే పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు. యువకుని కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. వైద్య ఖర్చుల కోసం ఎంతో కొంత సాయం చేస్తే బాగుంటుందని ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ కళాశాల పీజీ, ఇంటర్న్, ఆర్‌ఎంసీ, జీజీహెచ్, ఐఎంఏ, రాంకానా, రాంకోసా వాట్సప్ గ్రూపులలో పోస్టు చేశారు. పలువురు సాయం అందించారు. ఒక్క రోజు వ్యవధిలోనే రూ. 17.17 లక్షలు సమకూరాయి. సోమ, మంగళవారాల్లో దాతలు ఇచ్చిన డబ్బులతో కలిపి రూ. 19 లక్షలు దాటింది. మెరుగైన వైద్యం అందించడంతో పాటు కోలుకునే వరకు ఆ డబ్బు ఉపయోగించేలా ఏర్పాటు చేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

జనవరి 4, 5 తేదీల్లో నీటి పక్షుల గణన

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ అటవీ శాఖ ఆధ్వర్యంలో జనవరి 4, 5 తేదీల్లో అంతర్జాతీయ నీటి పక్షుల గణన-2026 కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరింగ అభయారణ్యం, పరిసర మడ అడవులు, పరిసర ప్రాంతాల్లో ఈ గణన చేపట్టనున్నామన్నారు. భారతదేశ నలుమూలల నుంచి వివిధ సంస్థల నుంచి నిపుణులు, వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్లు హాజరవుతారని చెప్పారు.

1,454 ఖాతాల్లో రూ.4.05 కోట్లు

మనుగడలోలేని ప్రభుత్వ శాఖల అకౌంట్ల పరిస్థితి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని పలు శాఖలకు సంబంధించి కార్యాలయాల నిర్వహణ, ఇతర పథకాల అమలుకు బ్యాంకుల్లో తెరిచిన ఖాతాలు మనుగడలో లేక వాటిలోని రూ.కోట్ల నిధులు అక్కరకు రాకుండా పోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ప్రజలకు సేవలు అందించే శాఖలు 74 వరకు ఉన్నాయి. వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిర్వహణ, ఇతర ఖర్చులు, సంక్షేమ పథకాల అమలుకు పలు పద్దుల కింద నిధులు విడుదల చేస్తాయి. అవసరం మేరకు విత్ డ్రాచేసి ఆ బిల్లులను సంబంధిత శాఖకు పంపిస్తారు. మిగిలిన నిధులు అలాగే ఉండి పోతున్నాయి.

అధికారులు మారితే..

అధికారులు మారుతున్న సమయంలో ఖాతాను కొత్త అధికారి పేరిట బదిలీ చేయకపోవడంతో మనుగడ కోల్పోతున్నాయి. బదిలీపై వచ్చిన అధికారి మరో ఖాతా తెరిచి లావాదేవీలు నిర్వహిస్తున్నారు. దీంతో పాత ఖాతా అలానే ఉండిపోతుంది. జిల్లాలో పలు బ్యాంకుల్లోని 1,454 ఖాతాల్లో రూ. 4.05 కోట్లు ఉండి పోయాయి.

నవీకరించుకోవాలి

పలు శాఖల పరిధిలో జిల్లా ఉన్నతాధికారుల పేరుతో ఉన్న బ్యాంకు ఖాతాలను ఈ నెల 31 లోగా నవీకరించుకోవాలి. మనుగడలో లేని ఖాతాల గురించి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చాం. ప్రస్తుతం విధుల్లో ఉన్న అధికారి ఆధార్‌తో బ్యాంకుకు వెళ్లి ఈకేవైసీ చేయించుకుంటే మనుగడలోకి వస్తాయి. వాటిలో ఉన్న నిధులు వినియోగించుకునే వెసులుబాటు ఉంటుంది.

-రామనాథం, జిల్లా ఖజానా, అకౌంట్స్ అధికారి

ఎమ్మెల్సీ తోటకు ఎక్స్‌అఫీషియో సభ్యుడి హోదా తొలగింపు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

మండపేట, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మండపేట మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యుడి హోదాను తొలగిస్తూ సాధారణ పరిపాలన (ప్రొటోకాల్) శాఖ ఉత్తర్వులు జారీచేసింది. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రొటోకాల్ నిబంధన పాటించలేదని త్రిమూర్తులు నిరసనకు దిగారు. సభలో కూర్చొని మాట్లాడాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు స్వయంగా కోరినా ఆయన తిరస్కరించి నిల్చొనే మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆయన కోరిక మేరకు మండపేట మున్సిపాలిటీతో పాటు కాకినాడ పట్టణాభివృద్ధి సంస్థ సమావేశాల్లో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా పరిగణిస్తూ ఆయనకు ప్రొటోకాల్, గౌరవ మర్యాదలు కల్పించాలని ప్రభుత్వం అప్పట్లో ఉత్తర్వులు జారీచేసింది. ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తేదీ నాటికి గవర్నర్ ద్వారా నామినేట్ అయినట్లుగా మున్సిపల్ చట్ట ప్రకారం ఆయన పట్టణంలో ఓటరుగా నమోదుకాలేదని గుర్తించి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా గతంలో ఇచ్చిన ప్రొటోకాల్ ఆదేశాలను తాజాగా ప్రభుత్వం సవరించింది. ఎక్స్‌అఫీషియో సభ్యుడి హోదాను తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

(c) eenadu

ఆలమూరు: జనార్దనస్వామి ఆలయంలో రంగనాథుడు

భక్తజన కంఠం.. భజించె వైకుంఠం

అమలాపురంలో ప్రణీత, ఆరాధ్యల నృత్యారాధన

ముక్కోటి దేవతల కరుణాకటాక్షాలు లభిస్తాయనే ఆశాభావంతో అంతా ఆలయాలకు కదిలి వచ్చారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మంగళవారం జిల్లా అంతటా భక్తజన కోటి బ్రహ్మాండ నాయకుడి సేవలో తరించారు. కోవెలలు విద్యుత్ దీప, పుష్ప అలంకరణలతో శోభిల్లాయి. ఇష్టదైవాలకు అర్చకులు వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు జరిపించారు. కొలువుదీరిన కమనీయ మూర్తులను దర్శించుకుని పిల్లాపెద్దా పులకించారు. వెంకన్న ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే బృందం, కోనసీమ

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయంలో దివ్యమూర్తులు

అమలాపురం: వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణ

వాహనమే ప్రచార సాధనం

తన ద్విచక్రవాహనాన్నే ప్రచార సాధనంగా చేసుకుని ప్రజల్ని చైతన్యవంతులను చేస్తున్నారు అమలాపురం గ్రామీణ మండలం బండారులంకకు చెందిన ఉప్పుగంటి భాస్కరరావు. అంబాజీపేటలోని కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థ ప్రతినిధి అయిన ఈయన ఎన్నికల సమయంలో డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం.. ఓట్లు కొనడం నేరమని, స్వేచ్ఛా భారత్, సున్నాశాతం అక్షరాస్యత సాధన, పేదరిక నిర్మూలన, నిరుద్యోగ నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. రైతులతో జరిగే ప్రతి సభ, సమావేశాలకు వెళ్లి వివరిస్తుంటారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

అర్ధ సెంచరీలతో అలరించి.. విజయతీరాలకు చేర్చి

▲ ఉత్కంఠ రేకెత్తిస్తున్న 'ఈనాడు' క్రికెట్ పోటీలు

రాజానగరం, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: బ్యాటర్లు మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డారు. సిక్సర్లు, ఫోర్లతో మోత మోగించారు. ఆఖరికి నన్నయ యూనివర్సిటీ బ్యాటర్లు కొట్టిన సిక్సర్లకు రెండు బంతులు కనిపించకుండా పోయాయి. తుని, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ అంతర్జాతీయ టీ-20ని తలపించింది. ముగ్గురు బ్యాటర్లు అర్ధ సెంచరీలతో అలరించారు. రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ) క్రీడా మైదానాల్లో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రజెంట్స్) ఈనాడు స్పోర్ట్స్ లీగ్ - 2025 క్రికెట్ టోర్నీ మంగళవారం ఉత్కంఠభరితంగా సాగాయి.

EENADU SPORTS LEAGUE 2025

పైడా సిక్సర్ల మోత..

విజేతగా నిలిచిన పైడా ఇంజినీరింగ్ కళాశాల జట్టు (కాకినాడ)

రెండో మ్యాచ్‌లో పైడా ఇంజినీరింగ్ జట్టు (కాకినాడ), బీవీసీ ఎస్‌ఆర్ వీఎస్‌ఎం డిగ్రీ కళాశాల జట్టు (మురమళ్ల) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పైడా జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పైడా జట్టు 2 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. ఈ జట్టులో జె.మాధవ్ 36 బంతుల్లో 68 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బీవీసీఎస్‌ఆర్ జట్టు కేవలం 48 పరుగులు మాత్రమే చేసి ఆలౌటయ్యారు. పైడా కళాశాల జట్టు బౌలర్లు వై.శ్యాం, కె.నాని చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

విజయం సాధించిన వీఎస్‌ఎం కళాశాల జట్టు.

వీఎస్‌ఎం వీరోచిత పోరాటం..

జేఎన్‌టీయూకే కాకినాడ - వీఎస్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల రామచంద్రపురం మధ్య జరిగిన పోటీలో వీఎస్‌ఎం కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 110 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూకే జట్టు ఏడు వికెట్లు కోల్పోయి 50 పరుగులు మాత్రమే చేసింది. 60 పరుగుల ఆధిక్యంతో వీఎస్‌ఎం కళాశాల జట్టు విజయం సాధించింది.

33 బంతుల్లో 73 పరుగులు..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే.. దీక్షిత్ (73 పరుగులు)

మైదానం-1లో ఆదర్శ ఇంజినీరింగ్ కళాశాల - ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆదర్శ కళాశాల జట్టు టాస్ గెలిచి ఎస్‌కేవీటీ బ్యాటింగ్‌కు ఆహ్వానించగా ఎస్‌కేవీటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 125 పరుగులు చేసింది. ఈ జట్టులో దీక్షిత్ (ఎస్‌కేవీటీ) 33 బంతుల్లో 73 పరుగులు సాధించారు. 6 ఫోర్లు, 4 సిక్సర్లతో పరుగుల వరద సృష్టించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆదర్శ కళాశాల జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 89 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారీ లక్ష్య ఛేదనలో ఆదర్శ జట్టు ఎక్కువ వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. దీంతో ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల జట్టు 34 పరుగుల ఆధిక్యంతో ఘన విజయం సాధించింది.

విజయం సాధించిన ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల జట్టు

ఓపెనర్లు.. వంద పరుగుల భాగస్వామ్యం

ఎస్‌ఏపీఎం డిగ్రీ కళాశాల - నన్నయ విశ్వవిద్యాలయం జట్ల మధ్య జరిగిన పోటీలో నన్నయ యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. ఎస్‌ఏపీఎం టాస్ గెలిచి నన్నయ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించగా ఓపెనర్లు ధనవర్ధన్ (28), మురళీసాయి ప్రసాద్ రెడ్డి (72) బౌలర్లకు చుక్కలు చూపించారు. సాయిప్రసాద్‌రెడ్డి కొట్టిన రెండు భారీ సిక్సర్లకు రెండు బంతులు కనిపించకుండా పోయాయి. నన్నయ జట్టు 10 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 140 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఎస్‌ఏపీఎం జట్టు 6 వికెట్లు నష్టపోయి కేవలం 70 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.

ఘన విజయం సాధించిన నన్నయ విశ్వవిద్యాలయం జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే.. సాయిప్రసాద్‌రెడ్డి (72 పరుగులు)

విజేతగా నిలిచిన రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు (ఆర్ట్స్)

ఒక్క పరుగుతో ఆర్ట్స్ కళాశాల అదుర్స్..

మైదానం-2లో ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్), ప్రభుత్వ డిగ్రీ కళాశాల (తుని) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఒక్క పరుగు తేడాతో ఆర్ట్స్ కళాశాల జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్ట్స్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తుని డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసి ఒక్క పరుగుతో ఓటమి పాలైంది. తుని డిగ్రీ కళాశాల జట్టు ఆఖరి ఓవర్‌కు 13 పరుగులు కొట్టాల్సి ఉండగా మొదటి బంతికి వికెట్ కోల్పోగా రెండో బంతికి కీపర్ వెనుకనున్న హెల్మెట్‌కు తగలటంతో న్యాయనిర్ణేతలు 5 పరుగులు ప్రకటించారు. మూడో బంతికి మరో వికెట్ కోల్పోయింది. నాలుగో బంతికి 4 పరుగులు రాగా 5వ బంతికి ఒక్క పరుగు కూడా రాలేదు. ఆఖరి బంతికి నాలుగు పరుగులు కొట్టాల్సి ఉండగా రెండు పరుగులు చేసి మూడో రన్‌కు రనౌట్‌గా వెనుదిరిగారు. ఆ ఒక్క పరుగు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. దీంతో ఆర్ట్స్ కళాశాల క్రీడాకారులు సంబరాలు చేసుకున్నారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE) UNIVERSITY
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
Medical Partner: GSL
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
FM Partner: Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

నేటి మ్యాచ్‌లు (31.12.2025)

గ్రౌండ్ - 1

ఉదయం 8 గంటలకు: గైట్ ఇంజినీరింగ్ కళాశాల (రాజమహేంద్రవరం) x ఏకేఆర్‌జీ డిగ్రీ కాలేజీ (నల్లజర్ల). ▲ ఉదయం 11 గంటలకు: గైట్ డిగ్రీ కళాశాల (రాజమహేంద్రవరం) x వీఎస్ఎం డిగ్రీ కాలేజీ (రామచంద్రపురం). ▲ మధ్యాహ్నం 2 గంటలకు: ఏబీఎన్, పీఆర్ఆర్ కళాశాల (కొవ్వూరు) x అవంతి డిగ్రీ కాలేజీ (రాజమహేంద్రవరం).

గ్రౌండ్ - 2

ఉదయం 8 గంటలకు: కైట్ (2) ఇంజినీరింగ్ కళాశాల x ఐడియల్ కాలేజీ (ఇంద్రపాలెం). ▲ ఉదయం 11 గంటలకు: ఆదిత్య యూనివర్సిటీ x జీఎస్ఎల్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ.

రేపటి మ్యాచ్‌లు (01.01.2026)

గ్రౌండ్-1

ఉదయం 8 గంటలకు : ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల(సూరంపాలెం) x బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(భట్లపాలెం). ▲ ఉదయం 11 గంటలకు : ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (కాకినాడ) x చైతన్య ఇంజినీరింగ్ కళాశాల(కాకినాడ). ▲ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల (కాకినాడ) x బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(ఓడలరేవు).

గ్రౌండ్-2లో..

8 గంటలకు : గైట్ ఇంజినీరింగ్ కళాశాల(రాజమహేంద్రవరం) x కైట్ ఇంజినీరింగ్ కళాశాల. ▲ ఉదయం 11 గంటలకు : ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల(రాజమహేంద్రవరం) x వీఎస్ఎమ్ ఇంజినీరింగ్ కళాశాల(రామచంద్రపురం).

కొబ్బరిచిప్పల బొగ్గు తయారీ నిలిపివేత

● ఆందోళనలో నిర్వాహకులు

న్యూస్‌టుడే – పి.గన్నవరం, అంబాజీపేట

తయారైన బొగ్గు నిల్వ

కుళ్లిన కొబ్బరితో ఉప ఉత్పత్తులు, చిప్పలతో బొగ్గు తయారీ కారణంగా కాలుష్యం ఏర్పడుతోందని పోలీసులకు ఒక వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ ప్రక్రియను నిలిపివేశారు. పది రోజులుగా ఉత్పత్తి నిలిచిపోవడంతో నిర్వాహకులు గగ్గోలు పెడుతున్నారు. పి.గన్నవరం మండలం ముంజవరం, అంబాజీపేట మండలం పోతాయిలంక గ్రామాల పరిధిలో సుమారు 200 కుటుంబాలు కుళ్లిన కొబ్బరి కాయలను ఆధారంగా చేసుకుని సుమారు యాభై సంవత్సరాలుగా ఉపాధి పొందుతున్నాయి. కుళ్లిన కొబ్బరికాయల ద్వారా వచ్చిన వ్యర్థాలను కచ్చెం, బాడు, డాగు, పుర్రు.. ఇలా నాలుగు విభాగాలుగా విభజించి విక్రయిస్తుంటారు. వీటిని అంబాజీపేటలో కొందరు వ్యాపారులు కొనుగోలు చేస్తుంటారు. ఏడాదిలో నవంబరు మొదలుకుని సుమారు అయిదు నెలలపాటు కొబ్బరి చిప్పలతో సుమారు 100 టన్నుల బొగ్గు తయారు చేస్తారు. ఈ బొగ్గును తమిళనాడు నుంచి వర్తకులు వచ్చి కొనుగోలు చేస్తుంటారు.

వ్యర్థాల నుంచి ఉప ఉత్పత్తులు..

కుళ్లిన కొబ్బరి కాయల నుంచి వచ్చే వ్యర్థనీటిని పీపాల్లో పోసి నిల్వ ఉంచుతారు. దీనిని పుర్రుగా వ్యవహరిస్తారు. సుమారు 200 లీటర్ల వ్యర్థ జలాల ద్వారా పది నుంచి పదిహేను రోజులకు ఏడు నుంచి ఎనిమిది కిలోల నూనె తేలుతుంది. లీటరు నూనె మార్కెట్‌ను బట్టి రూ.70 చొప్పున విక్రయిస్తారు. ఈ నూనె కొనుగోలు చేసిన టోకు వ్యాపారులు తమిళనాడులో సబ్బులు తయారు చేసే సంస్థలకు విక్రయిస్తారు. కుళ్లిన వ్యర్థాల నుంచి వచ్చే బాడు కిలో రూ.80, డాగు రూ.20, కచ్చెం రూ.20 చొప్పున తమిళనాడులో టోకు వ్యాపారులకు విక్రయిస్తారు.

గతంలో ఇచ్చింది..

గతంలో వైకాపా నాయకులు ఇబ్బంది పెట్టారు. ఇపుడు ఒక వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కొబ్బరి బొగ్గు తయారీని ఆపేయమన్నారు. మూడు రోజుల క్రితం కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వచ్చి చూశారు. యాభై ఏళ్లుగా కుటీర పరిశ్రమగా చేసుకుంటున్నాం. ఎప్పటిలా బొగ్గు తయారీకి అధికారులు, పాలకులు సహకరించాలి.

- మట్టపర్తి రామకృష్ణ, పుచ్చకాయల శివయ్య, ముత్యాల బాజ్జీ, నిర్వాహకులు

లేడీస్ హాస్టల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ, కాకినాడ జిల్లా,
RC. No. మెస్, టెండర్స్/ఆర్.ఎమ్.సి.ఎల్.హెచ్/కాకినాడ తేది: 30-12-2025

టెండరు ప్రకటన

డిప్యూటీ వార్డెన్, లేడీస్ హాస్టల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ, కాకినాడ జిల్లా వారు లేడీస్ హాస్టల్ ఆవరణలో గల విద్యార్థినీలకు మెస్‌కు సుమారు 500 మంది విద్యార్థినిలకు కావలసిన భోజన సదుపాయములు మెనూ ప్రకారము హాస్టల్ ఆవరణలోనే తయారు చేసి అందించుటకు 01 (ఒకటి) సంవత్సరము కాలపరిమితి కాంట్రాక్టుకుగాను సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
టెండరు షెడ్యూలు ధర : రూ.6,000/- (నాన్ రిఫండబుల్)
(హాస్టల్ ఆఫీస్‌లో చెల్లించాలి)
టెండరు షెడ్యూలు అమ్ముట : తేది 31-12-2025 నుండి 15-01-2026 వరకు
(పని దినములలో మరియు సూచించిన వేళలయందు మాత్రమే)
(టెండరు షెడ్యూల్స్‌ను లేడీస్ హాస్టల్ వారి కార్యాలయము, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ వారి ఆవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చును)
ప్రీబిడ్ మీటింగ్ : తేది 17-01-2026 సాయంత్రం 5 గంటలకు
టెండరు సమర్పించుట : తేది.. 19-01-2026 నుండి 22/01/2026 సాయంత్రం 5 గంటలకు
(లేడీస్ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో మాత్రమే వెయ్యాలి)
సీల్డు (టెక్నికల్) టెండర్లు తెరుచు తేదీ: 23-01-2026 మధ్యాహ్నం 12 గంటలకు
టెక్నికల్ బిడ్‌లలో పూర్తి అర్హత పొందిన వారిని మాత్రమే ఫోన్ ద్వారా ఫైనాన్షియల్ బిడ్లకు ఆహ్వానింపబడుదురు.
టెండర్లను ఏ కారణమును చెప్పకుండానే ఏ సమయములోనైనా రద్దు చేయుటకు గాని, తిరస్కరించుటకు గాని మరియు తేదీని మార్చుటకు గాని ఈ క్రింది సంతకముదారులకు పూర్తి అధికారము కలదు.
PRINCIPAL, Addl. Director/ చీఫ్ వార్డెన్

అంతర్వేది ఆలయంలో రద్దీ

అంతర్వేది, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. పల్లిపాలెం అగ్నికులక్షత్రియులు ఆనవాయితీ ప్రకారం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఉత్సవమూర్తులను కంచుగరుడ, పంచముఖ ఆంజనేయ స్వామి వాహనాలపై పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో క్యూలైన్లు నిండిపోయి ఇబ్బందులు పడ్డారు.

కంచుగరుడ వాహనంపై ఊరేగుతున్న అంతర్వేది లక్ష్మీనరసింహుడు (అంతర చిత్రం) ఉత్తర ద్వారం వద్ద అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ సేవలు

విశాఖపట్నం(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: విశాఖ మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30 కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. ఇది వేగవంతమైన ప్రక్రియ కావడంతో ఒకే రోజులో ఎక్కువ మంది రోగులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతిరోజు కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

టోమోథెరపీ యూనిట్ ప్రారంభోత్సవంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, వైద్యులు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్పీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాహుల్‌మీనా హెచ్చరించారు. బుధవారం రాత్రి గుంపులుగా తిరగవద్దని సూచించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మద్యం తాగి, సైలెన్సర్లు లేకుండా వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామన్నారు. అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. చట్టానికి అందరూ సమానమేనని, వాహనాలపై యువకులు తిరగకూడదన్నారు. కోడిపందేలు, జూదక్రీడలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. బహిరంగ వేడుకలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు.

హైదరాబాద్‌లో హత్య.. కోనసీమలో మృతదేహం

● విగతజీవిగా వృద్ధురాలిని వైనతేయ నదిలో గుర్తింపు

మామిడికుదురు, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని మల్లాపూర్ బాబానగర్‌లో ఒంటరిగా ఉంటున్న సూరెడ్డి సుజాత(65) ఈ నెల 19న హత్యకు గురైన నేపథ్యంలో ఆమె మృతదేహాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం పెదపట్నం పరిధి వైనతేయ నదీ తీరంలోని మధ్యలంకలో మంగళవారం గుర్తించారు. అక్కడ్నించి వచ్చిన నాచారం సీఐ ధనుంజయ, పోలీసులు పడవలపై వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. వివరాలను నమోదు చేశాక రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మామిడికుదురు మండలం నగరం ఎస్సై చైతన్యకుమార్, స్థానిక పోలీసులు వీరికి సహకరించారు. నాచారం సీఐ ధనుంజయ తెలిపిన వివరాల ప్రకారం.. హతురాలు సుజాత ఇంట్లో అద్దెకున్న తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారానికి చెందిన కారుడ్రైవర్ ఎం.అంజిబాబు ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతి గాజులు కాజేసేందుకు ఈ నెల 19న రాత్రి గొంతునులిమి హత్య చేశాడు. ఒంటిపైనున్న 11 తులాల బంగారం దోచుకుని గోనెసంచిలో మృతదేహాన్ని చుట్టి అక్కడే పెట్టి ఇంటికి తాళం వేశాడు. తన స్నేహితులైన ఖండవిల్లిలోని నుక్కంటి యువరాజు, అనకాపల్లికి చెందిన ఎన్.దుర్గారావుతో కలిసి 21న మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకుని కోనసీమ పరిధిలోని వైనతేయ నదిలో విసిరేశారు. దూరంగా ఉన్న ఇక్కడి నదిలో పారేస్తే మృతదేహం సముద్రంలోకి కొట్టుకుపోతుందని భావించారు. ఫోన్ చేసినా సుజాత స్పందించకపోవడంతో మొయినాబాద్‌లో ఉంటున్న బంధువులు ఈ నెల 24న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హత్యోదంతం వెలుగుచూసింది. ఈ ఘటనలో నిందతులను ఇప్పటికే అరెస్టు చేసి బంగారం స్వాధీనం చేసుకున్నామని, తదుపరి దర్యాప్తు జరుగుతోందని సీఐ వెల్లడించారు.

నాణ్యతా ప్రమాణాలతో బైపాస్ పనులు పూర్తి చేయాలి

మామిడికుదురు: వాహనాల రద్దీని నియంత్రించేందుకు శివకోటి-పాశర్లపూడి మధ్య కొత్తగా ఏర్పాటు చేసిన 216 బైపాస్ రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్.మహేశ్‌కుమార్ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. మామిడికుదురు మండలం పాశర్లపూడిలోని వై.జంక్షన్ వద్ద విస్తరణ పనులను అమలాపురం ఆర్డీవో కె.మాధవితో కలిసి మంగళవారం పరిశీలించారు. విస్తరణ పనులు పూర్తయితే వాణిజ్య పరంగానూ రవాణా మరింత వేగవంతం అవుతుందన్నారు. ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జడ్పీలో 10 మందికి ఉద్యోగోన్నతులు

కాకినాడ నగరం: జడ్పీలో ఆఫీస్ సబార్డినేట్లుగా పనిచేస్తున్న 10 మందికి రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, సీఈవో వీవీఎస్ లక్ష్మణరావులు వారికి ఉత్తర్వులు అందజేశారు. ఏవో సుబ్రహ్మణ్యం, ఉద్యోగ సంఘ నాయకులు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	140-00
రిటైల్ లైవ్	167-00
డ్రెస్డ్	242-00
స్కిన్‌లెస్	276-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

న్యూఇయర్‌లో ఎలాంటి పెట్టుబడి లేకుండా నచ్చిన టైమ్‌లో బిజినెస్ చేసుకొని అధికఆదాయం పొందండి. అనుభవం, అర్హతలేదు. 97058 77799, 80962 25555.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

రాజమండ్రి గాడాల లోరల్ స్కూల్‌కు ఎదురుగా E/F 2 BHK ఇండిపెండెంట్‌హౌస్ రెడిటు ఆక్యూపై 37 లక్షలు మాత్రమే. 90% బ్యాంక్ లోన్. Note: IT రిటర్న్స్, శాలరీ స్లిప్స్ అవసరంలేదు. ✆ 89190 84655, 98850 28899.

JOBS

WANTED TIFFIN & TEA Master Immediately to work in Peddapuram Restaurant. Contact: ✆ 91215 34545.

URGENTLY REQUIRED
ASST. MANAGER ACCOUNTS-1 (Sarpavaram, Kakinada)
EXECUTIVE ACCOUNTS - 1 (Perumallapuram, East Godavari)
HKMCF-AP GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

కొత్తగా ఇంటర్నెట్ బాక్సులు వేయుటకు 10 మంది ఫీల్డ్ స్టాఫ్ కావలెను. నెలకు 15K (12+3). వేద నెట్, సత్యవతినగర్, కొవ్వూరు, కాంటాక్ట్ సెల్: 99899 55770.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీః 23,000 టు 29,000. వః 18-35. ✆ 77309 58410.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు (1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ (2) డెలివరి బాయ్స్ ★ లొకేషన్ అమలాపురం, రాజోలు, రాజమండ్రి. Age: 18-45. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 88861 23489, 95059 31234.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-20 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పారదర్శకంగా ఉపాధిహామీ పనులు: పీడీ

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని డ్వామా పీడీ మధుసూదన్ అన్నారు. సఖినేటిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై మంగళవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. 16 గ్రామాల క్షేత్రసహాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మస్టర్లలో లోపాలు గుర్తించి రూ.2,538 రికవరీ చేయించారు. పనులు చేయించడంలో ప్రథమ స్థానంలో సఖినేటిపల్లి మండలం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లిబాబు, జిల్లా అంబుడ్స్‌మెన్ శ్రీనివాసరావు, విజిలెన్స్ అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో రాజకుమార్, సింహాద్రి, ఏపీవో నాగప్రసాద్ పాల్గొన్నారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి: డీఎస్పీ

రాజోలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ అన్నారు. రాజోలులో మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 31వ తేదీ రాత్రి రోడ్లపైకి వచ్చి హంగామా సృష్టించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినా, లైసెన్స్ లేకపోయినా కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యం తాగి నడిపితే పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామన్నారు. ప్రజలు ఇబ్బందులు కలగకుండా ప్రధాన కూడళ్ల వద్ద నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరైనా కించపరుస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే చర్యలు ఉంటాయన్నారు. సీఐ నరేష్‌కుమార్, ఎస్సై రాజేష్‌కుమార్ ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
రాజోలు : 80085 74174
పి.గన్నవరం : 80085 74229
కొత్తపేట : 90323 93884
ఉ॥ 10 - మ॥ 1

డ్రెయిన్‌లో పూడికతీత

స్పందనకు వందనం

రావులపాలెం పట్టణం: కొత్తకాలనీలోని డ్రెయిన్లలో పూడిక పేరుకుపోయి మురుగు నిలిచి దుర్వాసన వెలువడుతున్న సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా పూడిక తీయించారు.

సాగునీటి ఇబ్బందులు తీరాయి

రావులపాలెం గ్రామీణం: గోపాలపురం పంట బోదెల్లో గుర్రపుడెక్క పేరుకుపోయి సాగునీరు పారక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి సాయిపట్టాభిరామయ్య దృష్టికి తీసుకుని వెళ్లగా ఉపాధి కూలీలతో పూడిక తీయించారు.

వీధి దీపాలకు మరమ్మతులు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాడులో వీధి దీపాలు రాత్రి సమయంలో పూర్తిస్థాయిలో వెలగకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి వీరమాత దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

కొత్త సంవత్సరాన్ని ప్రశాంతంగా ఆహ్వానిద్దాం

మద్యం, మత్తు పదార్థాల రహితంగా కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిద్దామని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. యువతను మద్యం బారినుంచి కాపాడుదాం.. ప్రమాదాల నుంచి రక్షిద్దాం అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మలికిపురం ప్రధాన కూడలి వద్ద ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ ఇ.ఆర్.సుబ్రహ్మణ్యం, వారణాసి సత్యనారాయణ, డాక్టర్ రాంప్రసాద్, పీవీవీ ప్రసాద్, సీహెచ్ తులసీరావు, బాబ్జి, ఫిలిప్‌రాజు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

బైపాస్‌కు తుది మెరుగులు

శివకోటి నుంచి పాశర్లపూడి వరకు సుమారు 21 కిలోమీటర్ల మేర చేపట్టిన బైపాస్‌కు స్థానిక కైకాలపేటలోని వైఎస్సార్ వద్ద చివరి దశ పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు. ఇక్కడ రహదారి అనుసంధానమయ్యే చోట పెట్టిన మట్టి గుట్టలను పూర్తిగా తొలగించి విభాగిని ఏర్పాటుతో రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దుతున్నారు. దీనిని ఆనుకుని ఆక్రమణల్లో ఉన్న పూరిళ్లను పూర్తిగా తొలగించడంపై దృష్టి పెట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

దూదూబసవన్న.. ఫోన్‌పే ఉందన్నా..!

సంక్రాంతి వచ్చిందంటే హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ హరిదాసులు గంగిరెద్దులను అందంగా అలంకరించి గ్రామాల్లో తిరుగుతూ కుటుంబాలను ఆశీర్వదించడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. దాతల నుంచి నగదు స్వీకరించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. పి.గన్నవరం మండలం ముంజవరంలో గంగిరెద్దు కొమ్ముల మధ్యలో క్యూఆర్ కోడ్‌ను ఉంచడం ఆకట్టుకుంది. మహిళ స్కానర్ ద్వారా నగదు పంపిస్తున్నారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

ప్రభల తీర్థాలకు భారీ బందోబస్తు కల్పిస్తాం

● 'ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన

న్యూస్‌టుడే, అంబాజీపేట

ఈనాడు మీ తోడు

కోనసీమ వ్యాప్తంగా కనుమ రోజు(జనవరి 16)న నిర్వహించే ప్రభల ఉత్సవాలకు సంబంధించి డ్రోన్ కెమెరాలతో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేస్తామని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు తెలిపారు. మంగళవారం నిర్వహించిన 'ఈనాడు ఫోన్ ఇన్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఉత్సవాల సమయంలో తలెత్తే ఇబ్బందులు, ఇతర సమస్యలను పలువురు వారి దృష్టికి తీసుకెళ్లారు.

కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ | పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు

? ఈశ్వరుడి ప్రతిరూపాలుగా భావించే ప్రభలపై సినీ, రాజకీయ నాయకుల చిత్రాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై అసంతృప్తి వ్యక్తమవుతోంది.
- భీమాల హిమజ, గృహిణి, నాగుల్లంక

✓ ఉత్సవ కమిటీ సభ్యులతో చర్చిస్తాం. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటాం. ఇబ్బంది లేకుండా చూస్తాం.

? ఉత్సవాలను తిలకించేందుకు కొత్తపేట, జగ్గన్నతోట ప్రాంతాలకు పెద్దఎత్తున వచ్చే భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- రాంబాబు, మొసలపల్లిగరువు

✓ ఈసారి ఒక్క జగ్గన్నతోటలోనే 300 మందిని బందోబస్తుకు నియమిస్తున్నాం. సంక్రాంతి రోజున కొత్తపేటలో నిర్వహించే బాణసంచా కాల్పులకు ప్రత్యేక పోలీసు దళాలను ఏర్పాటు చేస్తున్నాం.

? ముక్కామల నుంచి జగ్గన్నతోట వరకు రహదారులకు ఇరువైపులా వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. ఏం చర్యలు తీసుకుంటారు.
- దూనబోయిన శ్రీను, నేదునూరు

✓ అర కిలోమీటరు దూరంలో ముందుగా గుర్తించిన ప్రాంతాల్లోనే వాహనాలు నిలుపుదల చేసుకునేలా చర్యలు తీసుకుంటాం.

? జగ్గన్నతోటలో ప్రభలను తీసుకొచ్చే సమయంలో కొంతమంది యువకులు బిగ్గరగా కేకలు వేయడంతో పాటు కర్రలు, మట్టి విసురుతున్నారు. ఇబ్బంది పడుతున్నాం. భక్తులు ఇబ్బంది పడుతున్నారు.
- వీరంశెట్టి సతీష్, ఇరుసుమండ

✓ దీనిని అదుపు చేసేందుకు కౌశిక నదిలోంచి బయటకు వచ్చిన తరువాత కర్రలు తీసేసుకుంటాం. తిరిగి వెళ్లే సమయంలోనే ఇస్తాం.

? గంగలకుర్రు, గంగలకుర్రుఅగ్రహారం ప్రభలు వచ్చి వెళ్లే సమయాల్లో రహదారులకు అడ్డంగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. నియంత్రించండి.
- ఐ.పి.కుమార్, గంగలకుర్రుఅగ్రహారం

✓ దీనిపై ముందుగానే అన్ని శాఖల అధికారులతో సమగ్రంగా చర్చిస్తాం.

? ప్రభలకు దగ్గర్లోనే మాంసం దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఇబ్బంది ఏర్పడుతోంది.
- శ్రీను, గంగలకుర్రుఅగ్రహారం

✓ ఎంపీడీవో, తహసీల్దార్లతో చర్చించి వాటికోసం ప్రత్యేక స్థలం ఉండేలా చూస్తాం.

? కొంతమంది మద్యంతాగి మోటారు సైకిళ్లపై ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు.
- తోలేటి వెంకటస్వామినాయుడు, పి.గన్నవరం

✓ ఇటువంటి వారిని గుర్తించేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నాం. ఆ రోజున మద్యం దుకాణాలకు అనుమతి ఉండదు.

? తీర్థంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు వారి చెంతకు వచ్చి పెద్ద బూరలతో శబ్దాలు చేస్తూ విసిగిస్తున్నారు.
- ఎన్.ఎస్.ఎన్.వర్మ, పుల్లేటికుర్రు

✓ ప్రత్యేక శక్తి టీమ్‌ల ద్వారా గుర్తించి కంట్రోల్ రూమ్‌కు తరలిస్తాం.

? చిరుతపూడి ప్రభల ఉత్సవానికి పోలీసు బందోబస్తు తక్కువగా ఇస్తున్నారు. ఈ ఏడాది ఏమైనా పెంచుతారా.
- డి.శ్రీను, చిరుతపూడి

✓ గతంలో కంటే ఈసారి రెట్టింపు నియమిస్తాం.

? కనీసం ప్రభకు ప్రభకు 50 మీటర్ల దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- పెద్దిరెడ్డి సతీష్, గంగలకుర్రు అగ్రహారం

✓ అన్ని ఉత్సవ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

ఎమ్మెల్యేకు పవన్‌కల్యాణ్ ప్రశంస

మలికిపురం: శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సందర్భంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఉప్పునీటితో కొబ్బరి తోటలు నాశనమై తీవ్రంగా నష్టపోయిన అంశంపై అక్కడి రైతులు, ప్రజలతో మమేకమై సమస్యను తన దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవడంలో చొరవ చూపారని కొనియాడారు. ఎమ్మెల్యే కృషికి తనకు చాలా ఆనందం, గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాగే ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దామని ప్రత్యేకంగా అభినందించారు.

గ్రామాల్లో 'వాడవాడకు ఎమ్మెల్యే'

అయినవిల్లి: 'వాడవాడకు ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాగం, పోతుకుర్రు, క్రాప గ్రామాల ప్రజలు పింఛన్లు, ఇంటిస్థలం, రుణాలు ఇప్పించాలని కోరుతూ 170 మంది వినతిపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన బ్యాటరీ రిక్షా, కుర్చీలను దివ్యాంగులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, సర్పంచి సయ్యపురాజు సుబ్బలక్ష్మి, తహసీల్దార్ విద్యాపతి, ఎంపీడీవో సరోవర్, రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గౌస్ మొహిద్దీన్‌కు పురస్కారం

మామిడికుదురు, న్యూస్‌టుడే: దిల్లీకి చెందిన అఖిల భారతీయ ప్రతిభా మహాసమ్మేళన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈ నెల 28న జరిగిన కార్యక్రమంలో మామిడికుదురు సర్పంచి గౌస్ మొహిద్దీన్‌కు డాక్టర్ అబ్దుల్ కలాం పురస్కారం అందజేశారు. దీనికి సంబంధించి పతకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు మంగళవారం మామిడికుదురులో ఆయన తెలిపారు. సర్పంచిగా, సామాజిక అంశాల పరంగా చేసిన సేవలకు గుర్తింపుగా పురస్కారం ఇచ్చారన్నారు. ఆయనను పలువురు అభినందించారు.

భూముల రీసర్వేపై అవగాహన

మలికిపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరుగుతున్న భూముల రీసర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ టి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. మలికిపురం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం అవగాహన సమావేశం, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గెడ్డం రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కె.సీతామహాలక్ష్మి, ఉప తహసీల్దార్ ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, ఆలమూరు, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన దురుపూడి సిద్ధార్థ, వెంకటఅభిరామ్ కుటుంబ సభ్యులు మంగళవారం రూ.1,02,000 విరాళం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు. ● చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయంలో రాజగోపుర నిర్మాణం నిమిత్తం గ్రామానికి చెందిన గొడవర్తి కృష్ణమూర్తి, అనంతలక్ష్మి దంపతులు రూ.50,116 విరాళంగా ఈవో ఉండవల్లి వీర్రాజుచౌదరి, గ్రామ పెద్దలకు అందించారు.

వినియోగదారులకు త్రీఫేజ్ సౌకర్యం

మలికిపురం, న్యూస్‌టుడే: లోవోల్టేజీ తదితర సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల్లో భాగంగా మలికిపురం, వీవీమెరక, మోరి, శృంగవరప్పాడు, మోరిపోడు, కేశవదాసుపాలెం గ్రామాల్లో త్రీఫేజ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏడీఈ బి.వి.కృష్ణంరాజా, ఏఈ బి.ప్రసాద్ మంగళవారం చెప్పారు. మలికిపురం సబ్‌స్టేషన్‌లో రెండు ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు సమస్యల కారణంగా తరచూ ఎల్ఆర్(లోడు రిలీఫ్) తీసుకోవడం వంటి అసౌకర్యం ఉండబోదని చెప్పారు.

నదిలో ఆవు కళేబరం తొలగింపు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట మండలం జగ్గన్నతోట వద్ద ఎగువ కౌశిక నదిలో పడేసిన ఆవు కళేబరాన్ని తొలగించినట్లు డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 28న 'కౌశిక నదిలో ఆవు కళేబరం' శీర్షికన ప్రచురితమైన చిత్రవార్తకు ఆయన స్పందించారు. కళేబరం తొలగించి ఆ ప్రాంతంలో సిబ్బందితో శుభ్రం చేయించారు.

ఉద్యోగోన్నతి సత్కారం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలో ఎంఈవోగా పనిచేసి కొత్తపేట డీవైఈవోగా ఉద్యోగోన్నతిపై వెళ్తున్న కాండ్రేగుల వెంకటేశ్వరరావు తొలినుంచి అంకితభావంతో పనిచేశారని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సరిదే సత్యపల్లం రాజు, కన్వీనర్ బోనం వెంకటగంగాధర్, జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, ప్రధాన కార్యదర్శి కారుపల్లి కల్యాణ్‌బాబు అన్నారు. ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు కుంపట్ల సుబ్బారావు అధ్యక్షతన మంగళవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఆయన సత్కార సభ నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి మోకా ప్రకాష్, మండల ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి ఎండీఎన్ఎం షరీఫ్, బళ్ల శివ, మట్టా ధనలక్ష్మి పాల్గొన్నారు.

2 నుంచి భూముల రీసర్వే

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి నాలుగో విడత భూముల రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని కేశవదాసుపాలెం, అంతర్వేదిపాలెం, వీవీమెరక, శృంగవరప్పాడులో మంగళవారం గ్రామసభలు, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామరాజు, వీఆర్వోలు, స్థానికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల డైరీల ఆవిష్కరణ

మామిడికుదురు: స్థానిక మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఐక్య ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు మంగళవారం ఆవిష్కరించారు. పూర్తి అవగాహన కోసం ఇందులో సమగ్ర విద్యా సమాచారం పొందుపరిచినట్లు సంఘ నాయకులు తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి సీహెచ్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘ క్యాలెండర్లను ఎంఈవోలు ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు చిక్కం రవికుమార్, నేల వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కారుపల్లి కల్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరద్వార దర్శనం.. నయనానందకరం



అప్పనపల్లి బాలబాలాజీస్వామికి వేదపఠనం

మామిడికుదురు, ఆలమూరు, కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం, రావులపాలెం గ్రామీణం, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి, మలికిపురం, రాజోలు, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను పూలతో శోభాయమానంగా అలంకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పలుచోట్ల అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు.

జొన్నాడలో..

పుష్పాలంకరణలో ర్యాలి జగన్మోహనుడు

వానపల్లిలో..

అంబాజీపేటలో లక్ష చామంతుల పూజ

ముక్తేశ్వరంలో కేశవస్వామి

లంకలగన్నవరంలో..

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

మామిడికుదురు: ఆర్.ఎస్.ఎస్. ఆవిర్భవించి నూరేళ్లు పూర్తయిన సందర్భంగా మామిడికుదురు మండలం పాశర్లపూడిలో జనవరి 4న ఉదయం 9 గంటలకు జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పాశర్లపూడిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రపంచ వాసవి పీఠాధిపతి శ్రీధర్ స్వామీజీ విచ్చేస్తున్నారన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జాతీయ రహదారిపై కారు బోల్తా

మామిడికుదురు: పాశర్లపూడి పెట్రోలు బంకు సమీపంలో 216 జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున ఓ కారు బోల్తా పడింది. అమలాపురం నుంచి రాజోలు వైపు వెళ్తూ మలుపులో అదుపుతప్పి కొబ్బరి చెట్టును ఢీకొట్టి నుజ్జయింది. ఇందులో ఉన్న నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అతివేగం, మంచు కారణంగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

కూటమి పాలనలో సమర్థంగా హామీల అమలు

మామిడికుదురు: కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి అందరి ఆదరణ పొందిందని జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు అన్నారు. మగటపల్లిలో మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం అన్నింటా ప్రగతిపథంలో ఉందన్నారు. నామన నాగేశ్వరరావు, చెల్లింగి సింహాచలం, కుంపట్ల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవా మార్గంలో నడవాలి

రావులపాలెం పట్టణం: సత్యసాయిబాబా సేవామార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. జిల్లాలోని సత్యసాయి సేవా సంస్థల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో విజేతలకు రావులపాలెంలో మంగళవారం జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథులుగా రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు అడబాల కొండబాలు హాజరయ్యారు. 101 విద్యాసంస్థల నుంచి 3200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి ధ్రువపత్రం, ప్రశంసాపత్రాలు అందించారు. వీరిని నీటి సంఘం అధ్యక్షుడు చిన్న కె.వి., సత్యసాయి విద్యాసంస్థల డైరెక్టర్ నడింపల్లి చందు, పెచ్చేటి చిన్నారావు, కొవ్వూరి వివేకానందరెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, సిద్ధిరెడ్డి రామకృష్ణ, మన్యం పర్వతవర్ధనరావు తదితరులు అభినందించారు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

బ్యాంకు ఉద్యోగుల నిరసన

రాజోలు, రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపు మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం రాజోలు బ్రాంచి వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఐదు రోజుల పని దినాల విధానాన్ని అమలు చేయాలని, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జోనల్ కార్యదర్శి కానూరి సురేష్‌కుమార్, యూనియన్ జనరల్ కార్యదర్శి గణేశ్వరరావు, కొమ్మాళ్లపల్లి రవిరామారావు, సత్యసాగర్, వై.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ✦ రావులపాలెంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం తగ్గించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సురేష్‌కుమార్, గణేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

భారత రాజ్యాంగంతో సామాజిక న్యాయం

రాజోలు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం సామాజిక, ఆర్థిక న్యాయాన్ని ప్రతిబింబిస్తుందని సంస్కార భారతి సంఘం కోనసీమ జిల్లా అధ్యక్షుడు కూచిమంచి కృష్ణ అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక మానవవనరుల కేంద్రంలో రాజోలు మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మైలవరపు శ్రీదేవి, ఎంఈవోలు మనోహరం, ప్రసాదరావు, వలవల రెడ్డినాయుడు, వి.సాయిలక్ష్మి, మానేపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజేత విద్యార్థులతో సంఘ సభ్యులు

తెదేపాలో కష్టపడిన వారికి గుర్తింపు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: కష్టపడి పనిచేసిన వారికి తెదేపాలో గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పి.గన్నవరం నియోజకవర్గ కోకన్వీనర్లు మోకా ఆనందసాగర్, దాసరి వీరవెంకటసత్యనారాయణ అన్నారు. సుపరిపాలకు తొలి అడుగు కార్యక్రమాన్ని బూత్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపిన పి.గన్నవరం, మొండెపులంక కన్వీనర్లు పరమట సత్యనారాయణ, కడలి శ్రీరామనర్సింహమూర్తిని అధిష్ఠానం గుర్తించి ప్రశంసాపత్రాలు పంపింది. వీటిని మంగళవారం పి.గన్నవరంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారికి అందజేసి సత్కరించారు. ఇటీవల అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ కమిటీలో పి.గన్నవరం నియోజకవర్గం నుంచి వివిధ పదవులకు ఎంపికైన మొల్లేటి శ్రీనివాసరావు, కొక్కిరి లక్ష్మి, చుట్టుగుల్ల దుర్గావతి, ఆకుల సూర్యనారాయణలను సైతం సత్కరించారు. రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, చొల్లంగి సత్యనారాయణమూర్తి, బోనం బాబు, ఆరుమిల్లి సాయిబాబు, పడాల వెంకటేశ్వరరావు, గుత్తుల రామకృష్ణ, ప్రత్తిపాటి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం పొందిన వారితో పార్టీ నాయకులు

మైత్రేయ
మల్లాయి దొడ్డి, పెట్రోల్ బంక్ ఎదురుగా, రావులపాడు(వి), రావులపాలెం.
మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ & కిడ్స్ ప్లేజోన్
63005 85325
డిసెంబర్ 31 & జనవరి 1 ఆఫర్స్
స్టాటర్స్ ఆఫర్
ఏదైన 2 వెజ్ స్టాటర్స్ కొనుగోలుపై, 1 వెజ్ మంచూరియా ఫ్రీ
ఏదైన 2 నాన్ వెజ్ స్టాటర్స్ కొనుగోలుపై 1 చికెన్ వింగ్స్ రోస్ట్ ఫ్రీ
తందూరి ఆఫర్
చికెన్ ఆల్‌ఫామ్ + 250ఎమ్‌ల్ సాఫ్ట్ డ్రింక్ (ఫుల్ చికెన్ బాడి) 550/- 499/-
ఫిష్ టిక్కా (ఫుల్ ఫిష్) 340/- 299/-
కౌజు పిట్ట డ్రై రోస్ట్ (2 బర్డ్స్) 400/- 299/-
బిర్యాని ఆఫర్
చికెన్ ఫ్రై పీస్ బిర్యాని (సింగిల్) 99/-
చికెన్ దమ్ బిర్యాని (సింగిల్) 139/-
2 నాన్ వెజ్ బిర్యాని కొనుగోలుపై, 750ఎమ్‌ల్ సాఫ్ట్ డ్రింక్ ఫ్రీ
(ఎగ్, చికెన్ ఫ్రై పీస్, చికెన్ దమ్ బిర్యాని తప్ప)
3 నాన్ వెజ్ బిర్యాని కొనుగోలుపై, 1 చికెన్ ఫ్రై పీస్ బిర్యాని / చికెన్ ఫ్రైడ్ రైస్ + 750ఎమ్‌ల్ సాఫ్ట్ డ్రింక్ ఫ్రీ
(ఎగ్, చికెన్ ఫ్రై పీస్, చికెన్ దమ్ బిర్యాని తప్ప)
బర్గర్ & పిజ్జా ఆఫర్
ఏదైన 2 బర్గర్స్ (1 ఆలూ టిక్కి స్టాటర్ ఫ్రీ) 320/- 199/-
ఏదైన 2 వెజ్ పిజ్జాలు (1 ఆలూ టిక్కి స్టాటర్ ఫ్రీ) 540/- 349/-
ఏదైన 2 నాన్ వెజ్ పిజ్జాలు (1 ఆలూ టిక్కి స్టాటర్ ఫ్రీ) 640/- 399/-
చాట్ ఆఫర్
పాని పూరి, పావ్ బాజి, ఆలూ టిక్కి
1 కొంటే 1 ఫ్రీ
Happy New Year

అమలాపురం
• అమలాపురం • ముమ్మిడివరం

కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపన

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోనసీమ ప్రాంతంలో కొబ్బరి ముడి సరకు ఆధారంగా పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపన, కోకోనట్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు. ఇక్కడి రైతులు కేవలం కొబ్బరి కాయలు ఎగుమతిపై మాత్రమే ఆధారపడుతున్నారన్నారు. దీనిని అధిగమించేందుకు ఏపీఐఐసీ, జిల్లా పరిశ్రమల శాఖ, నాబార్డు సహాయంతో కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉప్పలగుప్తం, మామిడికుదురు మండలాల్లో భూములను ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాటా - 44, వంకాయలు నలుపు - 30, వంకాయలు తెలుపు - 26, బెండకాయలు - 45, పచ్చిమిర్చి - 42, కాకరకాయ - 46, బీరకాయలు - 50, కాలీఫ్లవర్ - 26, క్యాబేజీ - 32, క్యారెట్ - 34, దొండకాయలు - 38, బంగాళదుంపలు - 18, ఉల్లిపాయలు - 20, 30, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 24, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 32, కీరదోసకాయలు - 35, అల్లం - 75, క్యాప్సికం - 65, పెండలదుంపలు - 40, గుమ్మడి - 30, ములగ -45, ఖర్జూ -80, నిమ్మకాయలు -30, ఆనపకాయ -28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -20, ఆకుకూరలు కట్ట -10, 15, కొత్తిమీర కట్ట - 15, కొబ్బరికాయ - 25.

ఛైర్మన్, సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని ఉమా సూర్యేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఉమా సూర్యేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా జంధ్యాల సాంబశివకుమార్, సభ్యులుగా మట్టపర్తి రజనీకుమారి, దుత్తూరి జ్యోతి, జనిపల్లి సత్యనారాయణ, రాళ్లి నాగేంద్రబాబు, వేములవలస అప్పారావు, అన్నాబత్తుల బాను, విడిలూరి ఉదయకృష్ణ, శీలం శ్రీనివాసరావు, అర్చక ప్రతినిధి సభ్యులుగా కొత్తలంక సూర్యభద్రరాజులచే ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీదేవిభూదేవి సమేత కేశవస్వామి వారి గ్రామోత్సవంలో ఎమ్మెల్యే బుచ్చిబాబు, ఎంపీ హరీష్‌మాధుర్ స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలను నియంత్రించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లాలో మద్యం అమ్మకాలను నియంత్రించాలని ఐద్వా ప్రతినిధులు కోరారు. సోమవారం వారు కలెక్టరేట్‌లో ఏవో విశ్వేశ్వరరావుకు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎక్కువగా యువత మద్యం తాగి రహదారులపై వాహనాలను ప్రమాదకరంగా నడుపుతూ ప్రజలకు భయభ్రాంతులను గురిచేస్తున్నారన్నారు.

సరిపల్లిలో క్రిస్మస్ వేడుకలు

ఉప్పలగుప్తం: సరిపల్లి గ్రేస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ చర్చిలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు సందడిగా సాగాయి. సర్పంచి గెద్దం స్వరూపరాణి, సురేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్థులు కేకును కోసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.

కేకును కట్ చేస్తున్న సర్పంచి స్వరూపరాణి, తదితరులు

కాట్రేనికోన: ఉప్పూడిలోని జీసమ్మగుల దేవుని సంఘం చర్చిలో క్రిస్మస్ వేడుకను ఇస్సాకు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజలంతా ఏసుక్రీస్తు బోధనలను అనుసరించి ఒకరిపై ఒకరు ప్రేమ, కరుణ కలిగి ఉండాలన్నారు. కేకు కోసి పంచి పెట్టారు. పిల్లల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి సురేష్, జొన్నాడ రాజారావు, బండారు ఏసు, అబ్రహం సంఘవిశ్వాసులు స్థానికులు పాల్గొన్నారు.

చెత్త సమస్యకు మోక్షం..!

అమలాపురం డంపింగ్ యార్డులో ప్లాస్మా కేంద్రం ఏర్పాటు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అమలాపురం పట్టణం పరిధిలో రోజువారీగా పోగవుతున్న చెత్త, ఇతర వ్యర్థాలను వేసేందుకు సరిపడా స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం పట్టణం నుంచి సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డు పరిసరాల్లో రహదారుల వెంబడి వేస్తున్నారు. ఈ సమస్యలపై 'ఈనాడు'లో వెలువడిన వరుస కథనాలకు స్పందించిన అధికారులు పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారు.

డంపింగ్ యార్డులో నిర్మాణమవుతున్న ప్లాస్మా కేంద్రం

ఈనాడు స్పందన

ఆధునిక సాంకేతికతతో ప్లాస్మా కేంద్రం

డంపింగ్ యార్డులో చెత్తను శుభ్రం చేసేందుకు ఇక్కడ ఆధునిక సాంకేతికతతో ప్లాస్మా కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. విద్యుత్తు ఆధారంగా పనిచేసే ఈ కేంద్రంలో రోజూ 10 టన్నుల వ్యర్థాలను కాల్చి బూడిద చేస్తారు. పట్టణం పరిధిలో పోగవుతున్న చెత్తను ప్రత్యేక తొట్లలో వేస్తారు. దానిని ప్లాస్మా కేంద్రంలో అమర్చిన విద్యుత్తు ఆధారిత పొయ్యిల ద్వారా 1500 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు వేడి చేసి బూడిద చేస్తారు. తర్వాత దానిని గుంతలు తీసి పూడ్చి పెడతారు. కొన్ని నెలల తర్వాత అది మట్టిగా రూపాంతరం చెందుతుంది. ఈ ప్రక్రియతో డంపింగ్ యార్డులో చెత్త సమస్య ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

వివరాలు	
వార్డులు	30
జనాభా	70 వేలు
రోజువారీ చెత్త	34 టన్నులు
తడిచెత్త	23 టన్నులు
పొడిచెత్త	11 టన్నులు

6 ప్లస్ 4 విధానంలో..

ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ప్లాస్మా కేంద్రం అందుబాటులోకి వచ్చిన తర్వాత అమలాపురం పురపాలిక పరిధిలో సేకరించిన చెత్త నుంచి 6 టన్నులు, సమీపంలోని పంచాయతీల నుంచి 4 టన్నుల చెత్తను కాల్చి బూడిద చేస్తారు.

రూ.7 కోట్లు విడుదల

ప్లాస్మా కేంద్రం ఏర్పాటుకు కలెక్టర్ రూ.7 కోట్లు సీఎస్ఆర్ నిధులు విడుదల చేశారు. వీటితో పనులు జరుగుతున్నాయి.

జనవరి 26 నుంచి ప్రారంభం

డంపింగ్ యార్డులో ఏర్పాటు చేస్తున్న ప్లాస్మా కేంద్రాన్ని జనవరి 26 నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మరో 15 రోజుల్లో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తాం.

-నిర్మల్ కుమార్, కమిషనర్ అమలాపురం పురపాలిక

కూటమి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో గాడిలో పెట్టిందని అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు అన్నారు. అమలాపురంలో మంగళవారం తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రాభివృద్ధి జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆనందరావు రెండు వంతెనలు నిర్మిస్తున్నారని, త్వరలో మరో రెండు వంతెనలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ, అధ్యాపకదర్శిని పుస్తకాన్ని అమలాపురంలోని విద్యా వనరుల కేంద్రంలో డీవైఈవో గబ్బల సూర్యప్రకాశం మంగళవారం ఆవిష్కరించారు. అధ్యాపకదర్శిని పుస్తకాన్ని చక్కగా తీర్చిదిద్దారని అభినందించారు. సంఘ గౌరవాధ్యక్షుడు పి. వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు సీహెచ్. మేరీరూత్, మండల అధ్యక్షుడు ఎం. ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.వి.ఎన్.గౌడ్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కె. శిరీష, అసోసియేట్ అధ్యక్షుడు టి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఆర్థిక కార్యదర్శి కె. కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీవైఈవో

పోటీలతో ప్రతిభకు పట్టం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణం భూపయ్య అగ్రహారం ఏఎస్ఎన్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్‌లో నిర్వహించిన రాత పోటీల్లో పాల్గొన్నారు. వేగేష్ట వెంకట గాయత్రి, పి. దుర్గ, పీఎస్ వైష్ణవి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను కళాశాల ప్రిన్సిపల్ ఏవీఎస్. మహాలక్ష్మి, అధ్యాపకులు జి. కమల, టి. కృష్ణ పద్మిని, అకొండి ధన్వంతరి అందజేశారు.

ఏఎస్ఎన్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

బహుమతులు పొందిన విజేతలతో ఏఎస్ఎన్ కళాశాల అధ్యాపకులు కమల, కృష్ణ పద్మిని, ధన్వంతరి

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అమలాపురం గ్రామీణం : కామనగరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను మంగళవారం నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్, వర్తమాన అంశాల్లో జరిగిన పోటీల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. దాసరి నిత్యవైష్ణవి, కోమటి వీరసత్యజగదీష్, సమనస మోహన్‌సత్య మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. చక్రధరరావు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండుమేను శ్రీనివాసరావు, దాకరపు రత్నకుమార్, సీహెచ్. ఎన్. ఎస్. శేఖరం, నరసింహరాజు, నరేంద్ర, మాకే బాలార్జున సత్యనారాయణ పాల్గొన్నారు.

విజేతలతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రధరరావు, ఉపాధ్యాయులు

ఎస్‌బీఐ ఉద్యోగుల ఆందోళన

యానాం: కేంద్ర ప్రభుత్వం జాతీయ బ్యాంకులకు ఐదు రోజులు పని దినాల విధానం అమలు చేయాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు యానాం స్టేట్ బ్యాంకు వద్ద ఉద్యోగులు మంగళవారం సాయంత్రం నిరసన ప్రదర్శన చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలంటూ యానాం ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం కార్యదర్శులు పసుపులేట్ వెంకటేష్, ప్రుధ్వీరాజ్ నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు.

నాయకులు, కార్యకర్తల కృషి ప్రశంసనీయం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించి లక్ష్యాన్ని సాధించడంలో నాయకులు, కార్యకర్తల కృషి ప్రశంసనీయమని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు అర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో అమలాపురం ఎంపీ హరీష్‌మాథుర్‌తో కలిసి బుచ్చిబాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాష్ట్రానికి పెట్టుబడులు సాధిస్తుంటే మాజీ సీఎం జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎంపీ హరీష్ మాథుర్ మాట్లాడుతూ కోనసీమ కొబ్బరి రైతులను ఆదుకోవడానికి అనుబంధ పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నానన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతిభ చూపిన వారికి అవార్డులు అందజేశారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, దాట్ల బాబు, తాడి నరసింహారావు, సాగిరాజు సూరిబాబురాజు, కట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక యాత్రకు పయనం

యాత్రను ప్రారంభిస్తున్న పరిపాలనాధికారి అంకిత్‌కుమార్

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్, శారదా విద్యా నికేతన్, యానాం పబ్లిక్‌స్కూల్ విద్యార్థినులు రాజమహేంద్రవరం సైన్స్ సెంటర్, ఇతర దర్శనీయ ప్రదేశాలను మంగళవారం సందర్శించారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ, మిషన్ శక్తి ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పఢావో (బీబీబీపీ) పథకం ద్వారా 85 మంది విద్యార్థినులతో బయలుదేరిన బస్సును పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ ప్రారంభించారు. సంక్షేమశాఖాధికారి ఎస్. రాజేంద్ర, మిషన్‌శక్తి కోఆర్డినేటర్ రిప్కారోజిలిన్ బృందం కార్యక్రమానికి నేతృత్వం వహించారు.

ఓటు నమోదుపై సమావేశం

యానాం, న్యూస్‌టుడే: యానాంలో జరుగుతున్న ఓటర్ల పరిశీలన, నమోదు ప్రక్రియ నిర్వహణపై పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 2002 జాబితాలో పేర్లులేని 2,589 మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చామని, వారు తమ దావాలను, అభ్యంతరాలను స్వీకరించడానికి డిసెంబరు 31 నుంచి జనవరి 15 వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. భాజపా అధ్యక్షుడు కనకాల రాజు, అన్నాడీఎంకే కార్యదర్శి మంచాల సత్యసాయికుమార్, కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్, డీఎంకే కన్వీనర్ ఎస్ఎంటీ బాషా, అధికారులు బాలశ్రీ, రత్నరాణి, ఆనివిల్లి వాసు, ఎన్. వంశీ పాల్గొన్నారు. ● 2025 ఓటర్ల జాబితాలో పేరు ఉన్నప్పటికీ, వచ్చే జనవరి 1 ముసాయిదా జాబితాలో పేరు లేకుంటే వివరాలకు https:/// ceopuduchedrry.py.gov.in/voters2025 వెబ్‌సైటు పరిశీలించాలని ఓటర్ల నమోదు అధికారి అంకిత్‌కుమార్ సూచించారు. అలాంటి వారు ఫారం-6 దరఖాస్తును సమర్పించాలన్నారు.

మార్కెట్‌లో పనుల పరిశీలన

యానాం, న్యూస్‌టుడే: స్థానిక ఇందిరాగాంధీ మార్కెట్‌లో రూ.26 లక్షలు ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులతో జరుగుతున్న పనుల్ని మున్సిపల్ కమిషనర్ రాఘవన్ మంగళవారం పరిశీలించారు. చేపల మార్కెట్లో పాలరాతి గచ్చుపై నడుస్తూ జారిపడి గంగాధర్ అనే వ్యక్తి సోమవారం గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ ఆదేశాల మేరకు కమిషనర్ రాఘవన్ చేపల విక్రయ విభాగాన్ని పరిశీలించారు. మార్కెట్లో పాలరాయి గచ్చును తొలగించి టైల్స్ వేయించడంతో పాటు, చుట్టూ గ్రిల్స్, నీరు సక్రమంగా ప్రవహించేందుకు ఏర్పాట్లు చేయాల్సి ఉంది. వ్యాపారులు సహకరిస్తే వారం పది రోజుల్లో పని పూర్తి చేస్తామని కమిషనర్ రాఘవన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. వర్క్ఇన్‌స్పెక్టర్ పోలిశెట్టి ఆదినారాయణ, గుత్తేదారు కొండమూరి పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

యానాం, న్యూస్‌టుడే: యానాం ఎస్పీ వరదరాజన్ నేతృత్వంలో మంగళవారం రాత్రి పురవీధుల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనల్ని అతిక్రమించి వ్యవహరిస్తే వాహన నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం ఆయన పరిపాలనాధికారి కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. అర్ధరాత్రి 12.30 తర్వాత వీధుల్లో తిరగకూడదన్నారు. సైలెన్సర్ తీసేసి వాహనాల్ని నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. అన్ని వీధుల్లో బుధవారం సాయంత్రం నుంచి గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఐ షణ్ముగ సుందరం, ఎస్సైలు పునీత్‌రాజ్, నూకరాజు బృందం పాల్గొన్నారు.

ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్పీ బృందం

ఆలయాల్లో ముక్కోటి సందడి

ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకున్న భక్తులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరం మండలంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పల్లిపాలెంలో శ్రీహరి సాకేత వేంకటేశ్వరస్వామి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు దంపతులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. వీరిని ఆలయ కమిటీ ఛైర్మన్ పెన్మత్స చిట్టిరాజు సత్కరించారు. 216 జాతీయ రహదారి నుంచి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉచితంగా ఆటో సర్వీసు ఏర్పాటు చేశారు. కిలోమీటర్ల మేర భక్తులు బారులుతీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ముమ్మిడివరంలోని శ్రీదేవి, భూదేవి సమేత కేశవస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొత్తలంకలోని శ్రీరమా సత్యనారాయణస్వామి, చినకొత్తలంకలోని కోదండరామస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అన్నంపల్లి, కొమానపల్లి, సీహెచ్ గున్నేపల్లి, అయినాపురం, సోమిదేవరపాలెం, ఠాణేలంక గ్రామాల్లోని కేశవ ఆలయాలకు భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

పల్లిపాలెంలో ఎమ్మెల్యే బుచ్చిబాబు పూజలు

యానాం : ఏకాదశి సందర్భంగా యానాం విష్ణాలయం వీధిలోని బాలాలయంలో కొలువుదీరిన మీసాల వెంకన్నను భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాట్రేనికోన: కుండలేశ్వరాలయం, నడవపల్లి రామాలయం, కాట్రేనికోన, పల్లంకుర్రు, గెద్దనపల్లి, కొప్పిగుంట, చెయ్యేరు, చింతల మెరక సహ పలు చోట్ల శ్రీవెంకటేశ్వర స్వామి, రామాలయం, శివాలయం, అమ్మవారి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

అమలాపురం పట్టణం : ముక్కోటి ఏకాదశి సందర్భంగా అమలాపురంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో లక్ష చామంతి పూజలతో పూజ చేశారు. ఎంపీ గంటి హరీష్‌మాథుర్, ఎస్పీ రాహుల్‌మీనా, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, అల్లాడ స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జనసేన నాయకులు నల్లా శ్రీధర్, డీఎస్పీ టీఆర్ఎస్‌కె. ప్రసాద్, భాజపా నాయకులు నల్లా పవన్‌కుమార్, మోకా సుబ్బారావు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంచిపల్లి అబ్బులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహిళల కోలాటం, చిన్నారుల కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి. కొందరు అడ్డదారిలో ఆలయంలోకి ప్రవేశించడంతో సామాన్య భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులను క్యూలో నిల్చోబెట్టి నాయకులకు కండువాలు కప్పుతూ కబుర్లు చెప్పుకోవడంపై విమర్శలు వెలువెత్తాయి. ● గండువీధి, రవణంవీధి, రవణం మల్లయ్యవీధిలోని ఆలయాల ప్రాంగణాల్లో పూజలు జరిగాయి. రాత్రికి అఖండ దీపారాధన నిర్వహించారు.

ముమ్మిడివరంలో రుక్మిణి పాండురంగ స్వామి

అమలాపురంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎంపీ హరీష్, పల్లంరాజు తదితరులు

అమలాపురంలో స్వామికి ఎస్పీ రాహుల్‌మీనా పూజలు

యానాంలో మీసాల వెంకన్న దివ్యరూపం

సత్తా చాటిన యానాం క్రీడాకారులు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి తవలకుప్పంలో సోమ, మంగళవారాలలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలలో యానాం విద్యార్థినులు పరుగుల విభాగంలో సత్తా చాటారు. రీజెన్సీ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని డి.స్వాతిపూర్ణిత అండర్- 14 విభాగంలో 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ అంశాలలో ప్రథమ స్థానం, 200 మీటర్ల పరుగులో తృతీయ స్థానం, 100 మీటర్ల రిలేలో ద్వితీయ స్థానం సాధించినట్లు జోనల్ గేమ్స్ కార్యదర్శి కొప్పనాతి భాస్కర్ తెలిపారు. అథ్లెటిక్స్ కోచ్ పబ్బినీడి శేఖర్ వద్ద శిక్షణ పొందిన స్వాతిపూర్ణిత అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ సాధించి ముఖ్యమంత్రి ఎన్. రంగసామి చేతుల మీదుగా కప్పు అందుకుంది. సీహెచ్ మోనిక లాంగ్ జంప్‌లో, వైష్ణవి 600 మీటర్ల పరుగులో తృతీయ స్థానంలో నిలిచారు. 100 మీటర్ల రిలే పరుగులో యానాం క్రీడాకారిణులు ద్వితీయ స్థానం సాధించారు.

సీఎం రంగసామి నుంచి కప్పు అందుకుంటున్న స్వాతి పూర్ణిత

బాల్యవివాహాలను అడ్డుకోవాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని.. వీటిని ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని పలువురు న్యాయవాదులు అన్నారు. ముమ్మిడివరంలోని డా.ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్యానల్ అడ్వకేట్ ఎ. వలియాబాబా అధ్యక్షతన మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు దాసరి సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ పీఎల్ ప్రశాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్యానల్ అడ్వకేట్ సత్యనారాయణ

రీ-సర్వేను వినియోగించుకోవాలి

కాట్రేనికోన : వచ్చే జనవరి 2 నుంచి చేపట్టనున్న రీ-సర్వేను గ్రామాల్లో రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దారు రవికిరణ్ పేర్కొన్నారు. రీ-సర్వేపై పల్లంకుర్రు పంచాయతీ ఆవరణలో సర్పంచి నాతి అలివేణి అధ్యక్షతన మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. పల్లంకుర్రు, చిర్రయానం, చెయ్యేరు గ్రామాల్లో జనవరి 2 నుంచి రీసర్వే చేపడుతున్నామన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐ. వెంకటేశ్వరరావు, సూరిబాబు, కాశి శ్రీనివాస్, బడుగు పుల్లారావు, ఐ. రాంబాబు, వెంకటరమణ, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామంలో అవగాహన ర్యాలీ

పశువులకు పోషకాల దాణా

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కంపెనీలతో సంప్రదింపులు జరిపి జిల్లాకు నాణ్యమైన పశువుల దాణా తీసుకువచ్చినట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. మగళవారం కలెక్టరేట్‌లో పశు సంవర్ధక, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 630 టన్నుల ధాన్యం 67 పీఏసీఎస్‌ల ద్వారా రాయితీపై పాడి రైతులకు అందించినట్లు తెలిపారు.

సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎలా..?

నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల పశ్న

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ సిబ్బంది ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. ఉన్నతాధికారులు పట్టించుకోకపోతే ప్రజలకు సేవలు ఎలా అందుతాయని ముమ్మిడివరం నగర పంచాయతీ ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో ఇన్‌ఛార్జి ఛైర్మన్ వేటుకూరి బోసురాజు అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 5వ వార్డులో విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు పడినా.. లైన్‌మేన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. 15వ వార్డులో చెట్ల కొమ్మలు తొలగించాలని నెల రోజులుగా చెబుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బాలకృష్ణ కోరారు. సంక్రాంతి వస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలని ఫ్లోర లీడర్ సూచించారు. 9వ వార్డు కౌన్సిలర్ అడబాల సతీష్‌కుమార్ మాట్లాడుతూ సోమిదేవరపాలెంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. విద్యుత్తు సమస్యలపై చర్యలు తీసుకుంటామని ఏఈ శివ శంకర్ తెలిపారు. అక్రమ లే అవుట్ల క్రమ బద్ధీకరణ (ఎల్ఆర్ఎస్), బీఆర్ఎస్‌లకు ప్రభుత్వం అవకాశం కల్పించినా.. నగర పంచాయతీలో ప్రక్రియ సజావుగా సాగడం లేదని కౌన్సిలర్లు బొంతు బుజ్జిబాబు, కడలి సౌజన్య అన్నారు. కౌన్సిలర్లు దివి మహాలక్ష్మి, గంజా శ్రీనివాసరావు, కోటుం జయలక్ష్మిలు ఆయా వార్డులకు సంబంధించి పారిశుద్ధ్య సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. కమిషనర్ పి. రవివర్మ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి రీ సైక్లింగ్ కోసం కాకినాడకు చెత్తను తరలిస్తున్నామన్నారు. వైస్ ఛైర్‌పర్సన్ రెడ్డి హేమసుందరి, కౌన్సిలర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మిడివరం నగర పంచాయతీ సమావేశం

హిందువులపై దాడులు ఆపాలి

అల్లవరం : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టి, వారికి రక్షణ కల్పించాలని బజరంగదళ్ సభ్యులు కోరారు. మంగళవారం బెండమూర్లంక గ్రామంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. అల్లు అజయ్, చిన్ని, కటికిరెడ్డి బాబీ, గూడాల పుల్లయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

కాగడాల ప్రదర్శన

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

వేడుకల్లో హద్దు మీరొద్దు..

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో బాధ్యతాయుతంగా నిర్వహించుకోవాలని, హద్దు మీరొద్దని మండపేట గ్రామీణ సీఐ పి.దొరరాజు కోరారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, అతి వేగంగా వెళ్లొద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించినవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా వేడుకలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, ఆలమూరు: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన దురుపూడి సిద్ధార్థ, వెంకటఅభిరామ్ కుటుంబ సభ్యులు మంగళవారం రూ.1,02,000 విరాళం సమర్పించారు.

సామాజిక పింఛన్ల పంపిణీ

రాయవరం: జనవరి ఒకటో తేదీన పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగా బుధవారం పంపిణీ చేయనున్నామని ఎంపీడీవో ఎన్.కీర్తిస్పందన తెలిపారు. మండలంలోని పన్నెండు గ్రామాల్లో రూ.4.26 కోట్లను ఇంటింటా లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఈనెల 31న గృహాల్లో అందుబాటులో లేని పింఛనుదార్లకు 2026 జనవరి 2వ తేదీన నగదు పంపిణీ చేస్తామని వివరించారు.

నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

మండపేట: మండపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం, బడ్జెట్‌పై ప్రతిపాదనల చర్చ సమావేశాలను బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో అభివృద్ధి అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | రామచంద్రపురం: 80085 74191

తొలగిన పూడిక

సమస్య: తాపేశ్వరం శివాలయం వీధి డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉంది.
– జె.రాంబాబు, తాపేశ్వరం

పరిష్కారం: సమస్యను ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పి.రమేష్‌కు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి పూడిక తొలగించే పనులు చేయించారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

మూడేళ్లుగా వృథాగా వదిలేశారు..

చెత్త బదిలీ కేంద్రంపై నిర్లక్ష్యం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణంలో రోజూ ఉత్పత్తయ్యే చెత్తను దూరంగా ఏర్పాటుచేసిన డంపింగ్‌యార్డుకు తరలించడానికి ఇబ్బందిగా ఉంటుందనే ఉద్దేశంలో ఆర్టీసీ కాంప్లెక్సుకు సమీపంలో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ (జీటీఎస్) నిర్మించారు. దీనికి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.45 లక్షలు వెచ్చించారు. అరకొర పనులతో మూడేళ్లుగా దీన్ని నిరుపయోగంగానే వదిలేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనంటూ ఏదైనా ఉందంటే దీన్నే పేర్కొనాలి. అయితే పనులు పూర్తి చేయలేకపోయారు. క్లీన్ ఏపీ (క్లాప్) కార్యక్రమంలో భాగంగా పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టిన కార్యక్రమాల్లో ఇదొకటి. పనులు ప్రారంభించిన సమయంలోనే అంటే మూడేళ్ల క్రితమే ప్రతి ఇంటికి మూడు రంగుల చెత్తడబ్బాలు పంపిణీచేశారు. ఆకుపచ్చ రంగుది తడిచెత్త, నీలం పొడిచెత్త, ఎరుపు రంగుది బయో వ్యర్థాల కోసం అందించారు. ఇలా మూడు రకాలుగా సేకరించిన చెత్తను వాహనాల్లో చెత్త బదిలీ కేంద్రానికి తరలిస్తారు. అక్కడ నిల్వచేసిన తర్వాత దూరంగా ఉన్న డంపింగ్‌యార్డుకు చేరవేస్తారు. వాహనాలతో నేరుగా వెళ్లి వ్యర్థాలను డంప్‌చేసేలా పెద్ద ప్లాట్‌ఫారం నిర్మించారు. ఇక్కడి నుంచి బైపాస్ రోడ్డులోని డంపింగ్‌యార్డుకు తరలించి తడిచెత్త, పొడిచెత్తగా వేరు చేయాల్సి ఉన్నా ఆ ప్రక్రియకు మంగళం పాడేశారు. పట్టణంలోని 28 వార్డుల పరిధిలో చెత్తను సేకరించి.. తరలించేందుకు 10 ఈ-ఆటోలు సమకూర్చినా ఇందులో ఎనిమిది మూలకు చేరడంతో లక్ష్యం నెరవేరడం లేదు. ఈఆటోల బ్యాటరీలకు ఛార్జింగ్ చేసే విద్యుత్తు పరికరాలు లేని కారణంగా అరకొరగా పనిచేస్తున్నాయి.

అరకొరగా నిర్మించిన గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్

మరో రూ.15 లక్షలతో వినియోగంలోకి..

రామచంద్రపురం పట్టణంలో నిర్మించిన జీటీఎస్ నిర్మాణం పూర్తవడానికి మరో రూ.15 లక్షలు అవసరం. ప్రతిపాదనల మేరకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తున్నాం. పెద్దాపురం సమీపంలో చెత్తశుద్ధి కర్మాగారం త్వరలోనే ప్రారంభం కానుంది. పట్టణంలోని చెత్తను అక్కడికి తరలించేందుకు పాయింట్‌గా దీన్ని ఉపయోగంలోకి తెస్తాం. అప్పటివరకు వాహనాల నిలుపుదలకు వీలుగా ఉపయోగిస్తాం. రూ.15 లక్షల నిధులతో మిగిలిన పనులను త్వరలోనే పూర్తిచేస్తాం.
– కె.వి.ఆర్.ఆర్.రాజు, మున్సిపల్ కమిషనర్, రామచంద్రపురం

కొత్త సంవత్సర కానుకగా విలీనం: ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేస్తూ ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఈ ప్రక్రియతో తన జన్మధన్యమైందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వ్యాఖ్యానించారు. డిసెంబర్ 31వ తేదీ నుంచే విలీన ప్రక్రియ అమల్లోకి వస్తోందని, జిల్లా మారినట్లేనని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు నియోజకవర్గంలోని 43 పంచాయతీల్లో ఈ విషయమై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించి సహకరించిన వార్డుసభ్యులు, సర్పంచులను అభినందించారు.

సేవలతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు

మండపేట, న్యూస్‌టుడే: ఏ హోదాలో ఉన్నా ప్రజలకు చేసిన సేవలతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. మున్సిపల్ రెవెన్యూ అధికారిగా పని చేసి పదవీ విరమణ చేసిన జేవీఎస్ శాస్త్రి దంపతులను మంగళవారం పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో కలిసి ఆమె సత్కరించారు. కమిషనర్ టి.వి.రంగారావు మాట్లాడుతూ బిల్లు కలెక్టరుగా చేరిన ఆయన 42 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేశారని గుర్తుచేశారు. మున్సిపల్ డీఈ కె.శ్రీనివాస్, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్వో శాస్త్రి దంపతులను సత్కరిస్తున్న ఛైర్‌పర్సన్ రాణి, కమిషనర్ రంగారావు తదితరులు

రబీలో సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: గోదావరి తూర్పు డెల్టా పరిధిలో రబీ సాగుకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తూర్పు డెల్టా సర్వసభ్య సమావేశంలో సభ్యులు కోరారు. నీటి పారుదల శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు సాగునీటి లభ్యత, విడుదల అంశాలపై చర్చించారు. భవిష్యత్తు కాలంలో కాలువల అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్, వైస్‌ఛైర్మన్ తమలంపూడి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాళ్ల డీసీ మాజీ అధ్యక్షుడు త్రిపురశెట్టి వెంకటేశ్వరరావును సభ్యులు, రైతులు సత్కరించారు. కార్యక్రమంలో ఈఈ వి.వి.రామకృష్ణ, డీఈఈ వి.రమేష్, డ్రైనేజీ డీఈఈ ఆర్.పోచారావు, ఏఈలు, డీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న రైతులు

ఉపాధ్యాయ సంఘాల డైరీల ఆవిష్కరణ

మామిడికుదురు: స్థానిక మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఐక్య ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు మంగళవారం ఆవిష్కరించారు. పూర్తి అవగాహన కోసం ఇందులో సమగ్ర విద్యా సమాచారం పొందుపరిచినట్లు సంఘ నాయకులు తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి సీహెచ్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘ క్యాలెండర్లను ఎంఈవోలు ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు చిక్కం రవికుమార్, నేల వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కారుపల్లి కల్యాణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేదు..

పామర్రు, న్యూస్‌టుడే: రాబోయే రబీ సీజన్ పంటల సాగుకు ఎరువుల కొరత లేదని, అవసరం మేరకు యూరియా, ఇతర ఎరువులను సిద్ధం చేస్తున్నామని వ్యవసాయ శాఖ రామచంద్రపురం ఏడీ బి.నాగకుమార్ చెప్పారు. అవసరమైన వాటికన్నా ఎక్కువ కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన కోరారు. మంగళవారం కె.గంగవరం మండలం పామర్రు, అముజూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దమ్ములోనే పొటాష్, డీఏపీ ఎరువులు వేయడం ద్వారా ఆరోగ్యకర పంట వస్తుందని పేర్కొన్నారు. కొనుగోలు చేసే ప్రతి విత్తనం, ఎరువు, పురుగుమందులకు డీలర్ల నుంచి రసీదులు పొందాలని సూచించారు. వాటిని కోతలు పూర్తయ్యేవరకూ భద్రపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టరు నేమాని సత్తిబాబు, రాహుల్ భూషణం, పలువురు రైతులు పాల్గొన్నారు.

అముజూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏడీఏ, ఏవో, రైతులు

మహిళకు చక్రాలకుర్చీ అందజేత

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పక్షవాతానికి గురై నడవడానికి ఇబ్బంది పడుతున్న మహిళకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం చక్రాలకుర్చీని అందించారు. పట్టణంలోని గణేష్‌నగర్‌కు చెందిన ముత్తాబత్తుల చిట్టమ్మ కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఆమె దీనస్థితిని దివ్యాంగుల హక్కుల వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు సత్యం దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. మెరుగైన వైద్యం అందించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌కేపీపీ విద్యా ట్రస్టు ఛైర్మన్ సలాది నాయుడు, పట్టణ తెదేపా ఉపాధ్యక్షుడు చందమామ వాసు, కంచుమర్తి బాబూరావు, కవల నానాజీ, టేకుమూడి సత్యనారాయణ, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

చిట్టమ్మకు చక్రాలకుర్చీని అందించిన సత్యం

డాక్టర్ కొండమూరి సేవలు చిరస్మరణీయం

అంగర, న్యూస్‌టుడే: గ్రామీణ వైద్య రంగంలో డాక్టర్ కొండమూరి నరసింహమూర్తి సేవలు చిరస్మరణీయమని పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ల రాంబాబు అన్నారు. కపిలేశ్వరపురం మండలం అంగరలో కొండమూరి విగ్రహం ఏర్పాటుచేసి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామపెద్దలతో కలిసి ఆయన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చుట్టుపక్కల మండలాలతో కలిపి దాదాపు 150 మందిని గ్రామీణ వైద్యులుగా తయారుచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కుక్కల శ్రీనివాస్, కొమ్మిశెట్టి సాయి, మందపల్లి నారాయణరావు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న రాంబాబు తదితరులు

దీటైన జవాబులు.. బహుమతులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం మండపేట పట్టణంలోని శ్రీగౌతమి మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. జాతీయ, అంతర్జాతీయ సమూహాలు, నియామకాలు, రాజధానులు, క్రీడలు, ప్రముఖుల మరణాలు, పుస్తకాలు, రచయితలు, సినిమాలు, ముఖ్య దినోత్సవాలు, ఎన్నికలు, వేషన్లు, రాష్ట్రాలు.. వాటి రాజధానులు, ఆవిష్కరణలు, ఆవిష్కర్తలు, జనరల్ నాలెడ్జికి సంబంధించిన క్విజ్ పోటీల్లో పోటాపోటీగా సమాధానాలు రాశారు. 8వ తరగతి విద్యార్థి కె.సాయిచరణ్‌కుమార్ ప్రథమ బహుమతి, 9వ తరగతి విద్యార్థి కె.తమన్ కార్తిక్ ద్వితీయ బహుమతి, 7వ తరగతి విద్యార్థి జి.హర్షవర్ధన్ తృతీయ బహుమతి సాధించారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.అజిత, కె.మహాలక్ష్మి, ఎల్.ప్రసాద్ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

పోటీలో గౌతమి మున్సిపల్ పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందించిన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్

పట్టణంలోని మెహర్ విద్యానికేతన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ప్రతిభ చాటారు. పలు అంశాలతో పాటు జనరల్ నాలెడ్జికి సంబంధించిన క్విజ్ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరిలో 8వ తరగతి విద్యార్థిని గంప జెస్సీవికాస్ ప్రథమ బహుమతి, 9వ తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతి, 9వ తరగతి విద్యార్థి కేతా వీర పవన్‌సాయి తృతీయ బహుమతికి ఎంపికయ్యారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను కరస్పాండెంట్ వి.మెహర్ చైతన్య, ప్రిన్సిపల్ కె.అబ్బులు అందజేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా బి.ప్రవీణ, ఏఎల్ తులసి, డి.సుధ వ్యవహరించారు.

మెహర్ విద్యానికేతన్‌లో..

సమాధానాలు రాస్తున్న మెహర్ చైతన్య పాఠశాల విద్యార్థులు

విజేతలతో కరస్పాండెంట్ మెహర్ చైతన్య

శివలింగం ధ్వంసంపై పెల్లుబికిన నిరసన

ద్రాక్షారామంలో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ సంఘం ప్రతినిధులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలోని కపాలేశ్వరస్వామిని కొలిచే శివలింగాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై పలువురు తీవ్రంగా స్పందించారు. నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ద్రాక్షారామలో మంగళవారం రాత్రి నిరసన ర్యాలీ నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, భాజపా నేతలు మాట్లాడుతూ ఇలాంటి దాడులను సహించేది లేదన్నారు. ర్యాలీ కూడలి నుంచి రంగా విగ్రహం, గీతామందిరం మీదుగా సాగింది. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీప్రసన్న, జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, నాయకులు నాగిరెడ్డి సతీష్‌రావు, దూడల శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దర్యాప్తు ముమ్మరం..

శివలింగం ధ్వంసంచేసిన ఘటనలో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రత్యేక పోలీసు బృందాలు నియమించినట్లు చెప్పారు. కేసును అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని, దోషులను త్వరలోనే అరెస్టు చేస్తామని వివరించారు. ఘటనపై ఎలాంటి అపోహలకు తావులేదని, సంయమనం పాటించి శాంతి భద్రతలు కాపాడాలని కోరారు.

ముక్కోటి.. తరించిన భక్తజన కోటి

108 దివ్యదేశాల క్షేత్రం కోటలో రాజగోపాలస్వామి

మండపేట, రామచంద్రపురం బృందాలు, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వైష్ణవాలయాలతో పాటు శివాలయాలు, ఆంజనేయస్వామి, అమ్మవార్ల ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. వైకుంఠ నారాయణుడి దర్శనార్థం మంగళవారం వేకువజాము నుంచే భక్తులు ఉత్తరద్వారాల ముందు బారులుదీరారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచే ప్రత్యేక పూజల అనంతరం భక్తుల దర్శనాలకు ఏర్పాట్లు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువుదీరిన వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్న భక్తులు తన్మయత్వంతో వెనుదిరిగారు. శ్రీనివాసా.. గోవిందా.. శ్రీవెంకటేశా.. గోవిందా.. అంటూ స్వామివారి నామస్మరణతో ఆయాలు మారుమోగాయి. సూర్యోదయానికి ముందే ఆలయాల్లో నెలకొన్న రద్దీ రోజంతా కొనసాగింది. సాయంత్రం మళ్లీ భక్తులు పోటెత్తారు. రాత్రి 10 గంటల వరకు ఆలయాలను తెరిచి ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించారు. మండపేట కలువపువ్వు సెంటర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం ఆనంద నిలయంలో ఐఎస్‌డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తితిదే ఆస్థాన సంగీత విద్వాంసులు వారణాసి వెంకటేశ్వరశర్మ బృందం సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంది. ● పామర్రులోని 108 దివ్య దేశాల నమూనాలున్న ఆలయంగా ప్రఖ్యాతిపొందిన కోట రాజగోపాలస్వామి ఆలయంలో స్వామివారిని ఉత్తరద్వారం నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పామర్రు పట్టాభిరామ స్వామి ఆలయంలో గోవిందనామాలతో వెంకటేశ్వరుని ముఖాన్ని అలంకరించి దీపాలు వెలిగించారు. పామర్రు, యండగండి, అముజూరు, కె.గంగవరం, కోటిపల్లి గ్రామాల్లో ఏకాహం భక్తి కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.
● మండపేట ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సామూహిక లక్షతులసి పూజ నిర్వహించారు. అంగర వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని చందనంతో ప్రత్యేకంగా అలంకరించారు. వేణుగోపాల స్వామి ఆలయంలో లక్ష చామంతులతో పూజలు చేశారు. ● రాయవరంలోని విజయ దుర్గా పీఠంలో విజయ వేంకటేశ్వర స్వామిని ఉత్తరద్వారం ద్వారా దర్శించుకుని భక్తులు పులకించారు. అష్టోత్తర, సహస్రనామాలతో కుంకుమపూజలు, పుష్పార్చనలు, తులసీదళార్చనలు నిర్వహించారు. పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం (గాడ్) ప్రత్యేక హారతులు ఇచ్చారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో దశావతారాల్లో తొమ్మిదో రోజు బలరామావతారంలో స్వామివారు దర్శనమిచ్చారు. లొల్ల గ్రామానికి చెందిన సుతాపల్లి పద్మరాజు, శిరీష దంపతులు శ్రీదేవి, భూదేవి, శ్రీవారికి గోవిందనామాలు, అష్టోత్తరాలు లిఖించిన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాకినాడ అన్నమాచార్య ప్రాజెక్ట్ సంగీత విద్వాంసులు యింటి రామ్‌కుమార్, సుజాత దంపతులు శ్రీవారిని కీర్తిస్తూ ఆలపించిన ఆధ్యాత్మిక గీతాలు భక్తులను అలరించాయి. ● రామచంద్రపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏడు ద్వారాలు ఏర్పాటుచేయడంతో ఉత్తరద్వారంలో భక్తులు మధ్యాహ్నం 12 గంటల వరకు బారులుదీరారు. ● ద్రాక్షారామ కందులపాలెం శ్రీవేంకటేశ్వరస్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు ఉత్తరద్వారం ద్వారా దర్శించుకున్నారు. భీమేశ్వరాలయంలో కొంపెల్ల భరణీరాజ్‌కుమార్ ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం జరిగింది. ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో లక్ష్మీనారాయణుడికి ప్రత్యేకంగా లక్ష తులసిపూజ చేశారు.

అర్తమూరులో విశేష అలంకరణలో..

పామర్రు: ఆకట్టుకున్న గోవింద నామాల అలంకరణ

మండపేట: ఉత్తరద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

రామచంద్రపురం మార్కెట్ సెంటర్లో

ద్రాక్షారామ: కందులపాలెం వేంకటేశ్వరస్వామి

అంగరలో..

మండపేట కలువపువ్వు సెంటర్‌లో

బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఏడిద, కేశవరం, ద్వారపూడి గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు బాల్య వివాహ నిషేధ చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళా న్యాయవాది బిన్ని సంజు మాట్లాడుతూ అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయ్యే వరకు వివాహం చేయకూడదని చెప్పారు. మైనర్లకు వివాహం చేస్తే చట్ట ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో యు.పూర్ణిమ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టిసారించి భవిష్యత్‌లో ఉన్నతస్థానానికి చేరడానికి కృషి చేయాలన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం గురించి వివరించారు. అనంతరం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ అన్నందేవుల సూర్యచంద్రరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పి.సునీత, సీహెచ్.శ్రీదేవి, మహిళా కార్యదర్శులు శ్యామలగౌరి, కల్యాణి పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

పారదర్శకంగా ఉపాధి హామీ పనులు: పీడీ

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని డ్వామా పీడీ మధుసూదన్ అన్నారు. సఖినేటిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై మంగళవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. 16 గ్రామాల క్షేత్రసహాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మస్తర్లలో లోపాలు గుర్తించి రూ.2,538 రికవరీ చేయించారు. పనులు చేయించడంలో ప్రథమ స్థానంలో సఖినేటిపల్లి మండలం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లిబాబు, జిల్లా అంబుడ్స్‌మెన్ శ్రీనివాసరావు, విజిలెన్స్ అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో రాజ్‌కుమార్, సింహాద్రి, ఏపీవో నాగప్రసాద్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో హామీల అమలు

మామిడికుదురు: కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి అందరి ఆదరణ పొందిందని జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు అన్నారు. మగటపల్లిలో మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం అన్నింటా ప్రగతిపథంలో ఉందన్నారు. నామన నాగేశ్వరరావు, చెల్లింగి సింహాచలం, కుంపట్ల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

మామిడికుదురు: ఆర్.ఎస్.ఎస్. ఆవిర్భవించి నూరేళ్లు పూర్తయిన సందర్భంగా మామిడికుదురు మండలం పాశర్లపూడిలో జనవరి 4న ఉదయం 9 గంటలకు జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పాశర్లపూడిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రపంచ వాసవి పీఠాధిపతి శ్రీధర్ స్వామీజీ విచ్చేస్తున్నారన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

రీ-సర్వేను వినియోగించుకోవాలి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: వచ్చే జనవరి 2 నుంచి చేపట్టనున్న రీ-సర్వేను గ్రామాల్లో రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దారు రవికిరణ్ పేర్కొన్నారు. రీ-సర్వేపై పల్లంకుర్రు పంచాయతీ ఆవరణలో సర్పంచి నాతి అలివేణి అధ్యక్షతన మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. పల్లంకుర్రు, చిర్రయానం, చెయ్యేరు గ్రామాల్లో జనవరి 2 నుంచి రీసర్వే చేపడుతున్నామన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐ.వెంకటేశ్వరరావు, సూరిబాబు, కాశి శ్రీనివాస్, బడుగు పుల్లారావు, ఐ.రాంబాబు, వెంకటరమణ, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సామగ్రి అందజేత

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మొండిపోరలో తాటాకిల్లు దగ్ధమైన ఘటనలో బాధితులు జగడం నానిబాబు కుటుంబానికి పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. రూ.12 వేలతో సంస్థ సమకూర్చిన నిత్యావసరాలు, వంట, కిరాణా సామగ్రిని మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు గంటి సుధాకర్ చేతుల మీదుగా అందించారు. వెంకటేష్, శ్రీనివాస్, రాంజీ, మల్లికార్జునరావు, నందిక శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ లింకు దస్తావేజు పడిపోయినది

డా॥ B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, పాలతోడు గ్రామ కాపురస్తులు పూసల నూకరాజు గారి కుమార్తె పురం నవీన, W/o పురం వెంకట శివదుర్గా సాయికుమార్ గారు వారి తండ్రి గార్కి పవర్ ఆఫ్ అటార్నీ వ్రాయటం జరిగింది. దీని యొక్క లింకు దస్తావేజు నెంబర్ 2790/2025 గలది తాపేశ్వరం గ్రామంలో జిరాక్స్ కాపీలను తీసుకోవడానికి వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పూసల నూకరాజు, S/o సత్యనారాయణ
D.No.1-187, పాలతోడు, మండపేట మండలం, సెల్: 98669 12942

విష్ణు రూపం.. భక్తుల అభయం

సీతంపేట రామాలయంలో దర్శనమిస్తున్న శ్రీవారు

తెప్పోత్సవంలో స్వామివారు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

విష్ణుమూర్తికి అత్యంత ప్రీతిపాత్రమైన ధనుర్మాసంలో వచ్చిన వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం గోదారి తీరంలోని వైష్ణవాలయాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. గౌతమ ఘాట్‌లోని శ్రీరంగధామంలో సాయంత్రం గోదావరి నదికి పాలు, పెరుగు, పసుపు, కుంకుమ, చందనం సమర్పించారు. స్వామివారి పాదాలను స్పృశించి గోదావరి మాతకు వస్త్రాలు, పూలజడ సమర్పణ చేశారు. నదిపై ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి వైభవంగా తెప్పోత్సవం జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు.

జిల్లా మీదుగా అదనపు ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం: సంక్రాంతి రద్దీ నేపథ్యంలో వివిధ గమ్యస్థానాల మధ్య వచ్చేనెల ఆయా తేదీల్లో తొమ్మిది అదనపు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు మంగళవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 10, 12, 17, 19 తేదీల్లో విశాఖపట్నం-చర్లపల్లి(08511), 11, 13, 18, 20 తేదీల్లో చర్లపల్లి-విశాపట్నం(08512) ప్రత్యేక రైళ్లు నడుస్తాయన్నారు. ఇవి సామర్లకోట, అనపర్తి, రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ఆగుతాయన్నారు. 18వ తేదీన అనకాపల్లి-వికారాబాద్(07416) ప్రత్యేక రైలు నడుస్తుందని, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ఆగుతుందని తెలిపారు. ఈ రైళ్లలో ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని వివరించారు.

ప్రతి ఒక్కరూ సమాజ పురోగతికి తోడ్పడాలి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): కొత్త సంవత్సరం జిల్లాలో శాంతి, అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరింత బలోపేతం కావాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజ పురోగతికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలను సంయమనం, సామాజిక బాధ్యతతో విలువలు ప్రతిబింబించేలా నూతన సంప్రదాయానికి ప్రతీకగా జరుపుకోవాలని సూచించారు. శుభాకాంక్షలు తెలియజేసే వారు పుష్పగుచ్ఛాలు, పూలదండలు, శాలువాలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా రాత పుస్తకాలు, పెన్నులు, విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు కానుకగా అందించాలన్నారు.

కొత్తగా మరో పోలీస్ సబ్‌డివిజన్

ఈనాడు, రాజమహేంద్రవరం: జిల్లాల పునర్విభజనలో భాగంగా తూర్పుగోదావరిలో మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాలు. మండపేట పట్టణం విలీనం అవుతున్న విషయం తెలిసిందే. ఆయా పోలీస్‌స్టేషన్లు కూడా అదనంగా చేరనున్నాయి. వీటిని తాత్కాలికంగా ఏదో ఒక పోలీస్ సబ్‌డివిజన్‌లో కలపడమా? ఇప్పటికే జిల్లాలో ఉన్న పోలీస్‌స్టేషన్లతో కలిపి కొత్తగా మరో సబ్ డివిజన్ ఏర్పాటుచేయడమా అన్న యోచనలో ఉన్నతాధికారులు ఉన్నారు. తాత్కాలికంగా ఇప్పటికే ఉన్న తూర్పు డివిజన్‌లో (ఈస్ట్ జోన్) కలిపి.. ఆ తరువాత కొత్తగా డివిజన్ ఏర్పాటుచేయాలని యోచిస్తున్నారు. అనపర్తి, మండపేట నియోజకవర్గం పరిధిలోని పోలీస్‌స్టేషన్లతోపాటు బొమ్మూరు, కడియం స్టేషన్లను కలిపి కొత్తగా సబ్‌డివిజన్ ఏర్పాటు చేయడమా? లేదా వాటితో రాజానగరం, టూటౌన్ కలిపితే ఎలా ఉంటుందనే అంశంపై వివిధ కోణాల్లో పరిశీలిస్తున్నారు. తూర్పు, దక్షిణ మండలంతోపాటు మండపేట నియోజకవర్గంలోని స్టేషన్లు కలిపి మూడు సబ్ డివిజన్లుగా ఏర్పాటుచేసే అవకాశం ఉంది.

'తూర్పు'లో మండపేట కలవడంతో మార్పులు

నగరంలో నయా జోష్

నేటి రాత్రి భారీ ఈవెంట్ల నిర్వహణకు సిద్ధం

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

కోటి ఆశలతో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు చారిత్రక నగరం ముస్తాబవుతోంది. పలు ప్రధాన ప్రాంతాల్లో కొత్త ఈవెంట్లు, డీజేలతో ఉర్రూతలూగేందుకు యువత సిద్ధమైంది. దీనికి తగ్గట్లుగా నగరంలోని పలు సంస్థలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇప్పటికే ఆయా ఈవెంట్లకు సంబంధించి ప్రవేశానికి టిక్కెట్లు దాదాపు అమ్ముడుపోవడం విశేషం.

ఈ సారి థీమ్ ఈవెంట్లతో నిర్వాహకులు ముందుకొస్తున్నారు. లైవ్ డీజే, ఫుడ్ ఫెస్టివల్, స్టాండప్ కామెడీతోపాటు మ్యూజిక్ షో, ఫ్యాషన్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. కొన్ని చోట్ల యువత మాత్రమే

గతేడాది కంటే భిన్నంగా..

మెచ్చేలా మరి కొన్ని కుటుంబ సమేతంగా ఆస్వాదించేలా రూపొందిస్తున్నారు. కొన్ని ఈవెంట్లకు సెలబ్రిటీ గాయకులు, ప్రముఖ హాస్యనటులను తీసుకొస్తున్నట్లు ప్రకటించారు.

నగరంలోని ఓ హోటల్ వద్ద అలంకరణ

ఇవే వేదికలు: ◆ జైలు రోడ్డు, తాడితోట, జేఎన్‌రోడ్డు, ఏవీఏ రోడ్డు, కంబాలచెరువు, వీఎల్‌పురం, లాలాచెరువు, దివాన్‌చెరువు, శేషయ్యమెట్ట తదితర ప్రాంతాల్లోని అయిదు, మూడు నక్షత్రాల హోటళ్లు, పబ్బులు, రెస్టారెంట్లల్లో ప్రత్యేక సెట్‌లు వేస్తున్నారు. రూ.1500 నుంచి రూ.4 వేలు వరకు ఎంట్రీ ఫీజులు నిర్ణయించారు. ◆ మరికొన్ని ప్రైవేటు స్థలాల్లో ఈవెంట్ల నిర్వహణకు ప్రణాళికలు చేశారు. గోల్డు, ప్రీమియం, సిల్వర్ విభాగాల్లో టిక్కెట్ల ధరలు నిర్ణయించారు.

ప్రత్యేకత ఉండేలా..

లాలాచెరువు, దివాన్‌చెరువు, ఏవీఏ రోడ్డులోని కొన్ని సంస్థలు నిర్వహిస్తున్న టెంట్ క్యాంపింగ్, ఫైర్ క్యాంపులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, మాల్స్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ ప్లేస్‌లు కుర్రకారును ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. బేకరీల్లో కేకుల తయారీలోనూ వెరైటీలకు ప్రాధాన్యమిస్తున్నారు. కొన్నిచోట్ల రెస్టారెంట్లలో అన్‌లిమిటెడ్ ఫుడ్, డ్రింక్స్ ఆఫర్లు యువతలో మరింత జోష్ పెంచుతున్నాయి.

దూకుడొద్దు బ్రో

◆ రాజమహేంద్రవరం సుబ్బారావు నగర్‌కు చెందిన యువకులు 2022 డిసెంబర్ 31న మద్యం తాగి ద్విచక్ర వాహనంతో లాలాచెరువు సమీపంలో కారును అపశవ్య దిశలో ఢీకొన్నారు. ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.

◆ సింహాచలనగర్‌కు చెందిన ముగ్గురు 2023 డిసెంబర్ 31వ తేదీ రాత్రి మద్యం తాగి వేగంగా, నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ఏవీఏ రోడ్డు సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

సంతోషం, ఉత్సాహం, కోటి ఆశలతో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించాలి. కొంతమంది మద్యం, గంజాయి, డ్రగ్స్ మత్తులో వాహనాలతో రోడ్లపై చక్కర్లు కొడుతూ తాము ప్రమాదాల బారిన పడటమే కాకుండా ఎదుటి వారిని కష్టాల్లోకి నెడుతున్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి సరదాగా గడపాలనే ఉత్సాహంలో కుటుంబాల్లో విషాదం నింపుతున్నారు. ఆనందోత్సాహంతో గడపాల్సిన రోజున ఆసుపత్రుల్లో అయినా వారి కోసం కాసుకుకూర్చునే పరిస్థితి తీసుకొస్తున్నారు. ఈ సారైనా అటువంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతగా పోలీసు అధికారుల నిబంధనలు పాటిస్తూ వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రోడ్ కం రైలు వంతెనపై ప్రమాదంలో గాయపడిన యువకులు (పాతచిత్రం)

నిజమైన వేడుకలు ఇలా..

కుటుంబ సభ్యుల మధ్య సమయం గడపాలి. స్నేహితులతో సురక్షిత ప్రదేశాల్లో మత్తు లేకుండా మితంగా వేడుకలు జరుపుకోవాలి. వాహనం నడపాల్సి వస్తే కచ్చితంగా శిరస్త్రాణం ధరించాలి. స్వచ్ఛంద సేవ, పేదలకు సహాయం వంటి మంచి పనులతో ఏడాదిని మొదలు పెట్టాలి. మంచి లక్ష్యాలను పెట్టుకుని ముందుకు కదలాలి. యువతకు ప్రేమతో, స్నేహపూర్వకంగా మితిమీరిన వేడుకలు వద్దని చెప్పాలి.

- ఎం.గోపాలకృష్ణ, మానసిక నిపుణుడు, రాజమహేంద్రవరం

ప్రశాంతంగా ఆహ్వానిద్దాం..

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా కొత్త ఏడాదికి ఆహ్వానం పలుకుదామని ఎస్పీ డి.నరసింహ కిషోర్ సూచించారు.

■ యువత మద్యం తాగి రోడ్లపై ద్విచక్రవాహనాలు నడిపితే భారీ జరిమానాలతో కేసులు నమోదు చేయడంతోపాటు వారం రోజులు జైలు అనుభవించాల్సి ఉంటుంది. ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించినా చర్యలు తప్పదు. బహిరంగంగా మద్యం తాగడం నిషేధించాం.

■ రాజమహేంద్రవరం నగరంలో బహిరంగంగా జరిగే పార్టీలు, ఈవెంట్లలో సౌండ్, డీజేలు, లౌడ్ స్పీకర్లు వినియోగానికి అనుమతులు లేవు. ఈవెంట్ల నిర్వాహకులు ఆయా చోట్ల తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. శాంతిభద్రతల సమస్యలు రాకుండా బాధ్యత వహించాలి.

■ మద్యం సీసాలు రోడ్లపై పగులగొట్టడం, మద్యం మత్తులో గొడవలు, వేరే వ్యక్తులపై దాడులు చేయడం వంటివి చేస్తూ హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. ద్విచక్రవాహనాలకు సైలెన్సర్లు తొలగించి రోడ్లపై అధిక శబ్దం చేస్తూ విన్యాసాలు, రేసింగ్‌లు వంటివి చేసిన వారిపై షీట్లు తెరుస్తాం. జిగ్‌జాగ్, ర్యాష్ డ్రైవింగ్‌లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

■ రోడ్లపై కేకులు కోయడం, బాణసంచా కాల్చడం వంటివి పూర్తిగా నిషేధం. రాత్రి 01:30 గంటలు దాటిన తరువాత ఎలాంటి కారణం లేకుండా బయట తిరిగే వారిని ఉపేక్షించం.

■ జిల్లాలో 18 డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాం. ఎవరైనా ఇష్టానుసారం ప్రవర్తించి అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే నగరంలోని సీసీ కెమెరాలు, డ్రోన్ల ఆధారంగా నిందితులను గుర్తిస్తాం. ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులపై పోలీసు పికెట్‌లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. నగరమంతా పెట్రోలింగ్ జరుగుతుంది.

–న్యూస్‌టుడే, కంబాలచెరువు

ఈవీఎంల భద్రతపై నిరంతర పర్యవేక్షణ

వి.ఎల్.పురం: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఈవీఎంల భద్రతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాజమహేంద్రవరం లాలాచెరువు సమీపంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాములను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. ఇక్కడి స్ట్రాంగ్ రూమ్‌లు, సీసీకెమెరాల పనితీరు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సంబంధిత దస్త్రంలో సంతకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల భద్రతపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం సీసీ కెమెరాల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ జరుపుతున్నామన్నారు. ఈ తనిఖీల్లో రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, అర్బన్ తహసీల్దారు పాపారావు, తెదేపా, భాజపా ప్రతినిధులు ఆనంద్, రామచంద్రరావు, ఎన్నికల విభాగం, భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి, తదితరులు

ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకోవాలి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహక పథకాలు, అవకాశాలను సమర్థంగా వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీవాణిధర్ రామన్ సూచించారు. రాజమహేంద్రవరం ప్రాంతీయ సాంకేతిక ఆవిష్కరణ కేంద్రం(ఆర్‌టీఐహెచ్), జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ (ఎన్ఆర్‌డీసీ) సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్, ఆర్‌ఏఎంపీ కార్యక్రమం కింద 'ఆవిష్కరణ ద్వారా ఎంఎస్ఎంఈఎస్, స్టార్టప్‌ల బలోపేతం' అంశంపై మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఒకరోజు కార్యశాల(వర్క్‌షాప్) జరిగింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈఎస్), కొత్త ఆలోచనలతో ప్రారంభదశలో ఉన్న వ్యాపార సంస్థలు(స్టార్టప్)కు మేధోసంపత్తి హక్కులు (ఐపీఆర్), సాంకేతిక బదిలీ, ఆవిష్కరణల వాణిజ్యీకరణ అంశాలపై అవగాహన కల్పించారు. స్టార్టప్‌లకు పరిశ్రమల శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. కార్యశాలతో ఎన్ఆర్‌డీసీ సైంటిస్ట్ అండ్ హెడ్ భవ్యమంజీరా, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి(ఐపీవో) టి.వి.సూర్యప్రకాశ్, ప్రాజెక్టు హెడ్ సుధ, ఎన్ఆర్‌డీసీ ఓఆర్‌సీ భువనేశ్వర్, వ్యాపారవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, ఆవిష్కరణకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం శ్రీవాణిధర్

ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

◆ రద్దీ ప్రాంతాలు గుర్తించి జోన్లు ◆ మల్టీలెవెల్ కార్ పార్కింగ్ ప్రతిపాదనలు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

రాజమహేంద్రవరం నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు నగరపాలక సంస్థ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా రద్దీగా ఉండే రోడ్లు, ఎక్కడెక్కడ అంతరాయం ఏర్పడుతుందనే దానిపై నివేదిక రూపొందించి నియంత్రణకు ప్రతిపాదనలు రూపొందించారు. ద్విచక్రవాహనాలు నిలిపేందుకు ప్రత్యేక జోన్‌లు ఎంపిక చేయగా, కార్లు నిలిపే నిమిత్తం మల్టీలెవెల్ పార్కింగ్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గ్రీన్, రెడ్ జోన్‌లుగా విభజించి అక్కడ మాత్రమే పార్కింగ్ చేసే విధంగా నిబంధనలు అమలు చేయనున్నారు. గ్రీన్ జోన్‌లలో వాహనాలు పార్కింగ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. రెడ్ జోన్‌లలో నిలపకూడదు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తారు. నగరంలో వీధి వ్యాపారులను గుర్తించి ప్రత్యేకంగా ప్రాంతాలను కేటాయిస్తున్నారు. అక్కడ వాహనాల నిలిపేందుకు కూడా జోన్లను ఏర్పాటు చేస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 240 చోట్ల కెమెరాలు ఉన్నాయి. ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్, నిబంధనలు మీరి వేగంగా వెళ్లే వాహనాలను కెమెరాల్లో గుర్తించి నంబరు ఆధారంగా ఆన్‌లైన్‌లోనే అపరాధ రుసుం విధిస్తారు. రానున్న రెండు మూడు నెలల్లో ఈ విధానం పూర్తిగా అందుబాటులోకి రానుంది.

దానవాయిపేటలో మల్టీలెవల్ కార్ పార్కింగ్‌కు స్థల పరిశీలన చేస్తున్న డిప్యూటీ సీపీ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు

ఎక్కడెక్కడంటే..

దానవాయిపేట, ప్రకాశంనగర్, తిలక్ రోడ్డు, కోటగుమ్మం, కోటిపల్లి బస్టాండ్, మెయిన్ రోడ్డు, పుష్కరఘాట్, కంబాలచెరువు, దేవీచౌక్ , తాడితోట రద్దీ ప్రాంతాల్లో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్‌కు ఏర్పాటు చేయనున్నారు. తొలిదశలో మూడు చోట్ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు దానవాయిపేట, ప్రకాశంనగర్, ఏవీఏ రోడ్లలో మున్సిపల్ స్థలాలను ఎంపిక చేశారు. ఆధునిక పద్ధతిలో పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. పీపీపీ విధానంలో వీటి నిర్వహణ చేస్తారు. జపాన్ టెక్నాలజీని వినియోగించుకొని అమలు చేస్తారు. పుష్కరాల నాటికి నగరంలో పది చోట్ల పార్కింగ్ విధానం అందుబాటులోకి తీసుకురానుంది.

రాజమహేంద్రవరం నగరంలో ◆ జనాభా: 4.5 లక్షలు ◆ ద్విచక్ర వాహనాలు: 1.85 లక్షలు ◆ కార్లు: 94,130 ◆ ఆటోలు: 65,120 ◆ రద్దీ ప్రాంతాలు: 24 (గుర్తించినవి)

రాజమహేంద్రవరం చుట్టూ రింగ్ రోడ్డు

మాట్లాడుతున్న ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రుడా ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. నగరపాలక కార్యాలయంలో మంగళవారం జరిగిన రుడా బోర్డు సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 24 కి.మీ మేర రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూసేకరణ, ఆటంకాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. భూమి ఇచ్చిన వారికి టీడీఆర్ బాండ్లు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. పుష్కరాల నాటికి రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. రుడా మాస్టర్ ప్లాన్ పూర్తిస్థాయిలో అమలుకు కసరత్తు జరుగుతోందన్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీ నియమించేందుకు టెండర్ల ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రుడా పరిధిలో సమాంతర అభివృద్ధి ధ్యేయంగా పనులు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయా ముంపు సమస్యపై అధికారులు దృష్టి సారించాల్సి ఉందన్నారు. రోడ్లు వెడల్పు, కాలువల విస్తరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో బలభద్రపురంలో రూ.1.50 కోట్లతో చేపట్టిన వాకింగ్ ట్రాక్, రివిట్మెంట్ పనులు లోపభూయిష్టంగా ఉన్నాయన్నారు. అనంతరం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో అర్బన్ డెవలప్‌మెంట్ ... కిరణ్, రుడా వైస్ ఛైర్మన్ వై.మేఘా స్వరూప్, కార్యదర్శి సాయిబాబా, ప్రణాళికాధికారి జీవీఎస్ మూర్తి, ఆర్డీఏ ... నాగ నర్సింహారావు, ఆర్‌డీటీసీ జి.సుబ్బారావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు పాల్గొన్నారు.

సుమారు 24 కి.మీ మేర నిర్మాణానికి ప్రతిపాదనలు

మేమున్నామని.. నీకేం కాదని!

● ప్రమాదంలో గాయపడ్డ వైద్య విద్యార్థికి అండగా దాతలు

ఈనాడు, కాకినాడ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైద్య విద్యార్థికి సహచరులతో పాటు పూర్వ విద్యార్థులు, వైద్యులు అండగా నిలిచారు. ప్రమాదం జరిగిన ఒక్కరోజులోనే రూ.19 లక్షల వరకు సమీకరించి వైద్యఖర్చులు, కోలుకోవడానికి ఆర్థికంగా ఆదుకుని మానవత్వం చాటారు. సామర్లకోటకు చెందిన బెహర యర్రంరాజు రంగరాయ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ ఆఖరి ఏడాది చదువుతున్నారు. ప్రతిభ కలిగిన ఈ విద్యార్థి పిజియాలజీలో గోల్డ్ మెడల్ సాధించారు. శనివారం సామర్లకోట నుంచి కాకినాడకు ద్విచక్రవాహనంపై వస్తుండగా కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమీప ఆసుపత్రిలో చేర్చి ఢీకొట్టినవారు వెళ్లిపోయారు. ఓ కాలు పూర్తిగా విరిగిపోయింది. పాదాన్ని తొలగించే పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు. యువకుని కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. వైద్య ఖర్చుల కోసం ఎంతో కొంత సాయం చేస్తే బాగుంటుందని ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ కళాశాల పీజీ, ఇంటెర్న్, ఆర్ఎంసీ, జీజీహెచ్, ఐఎంఏ, రాంకానా, రాంకోసా వాట్సప్ గ్రూపులలో పోస్టు చేశారు. పలువురు సాయం అందించారు. ఒక్క రోజు వ్యవధిలోనే రూ.17.17 లక్షలు సమకూరాయి. సోమ, మంగళవారాల్లో దాతలు ఇచ్చిన డబ్బులతో కలిపి రూ.19 లక్షలు దాటింది. మెరుగైన వైద్యం అందించడంతో పాటు కోలుకునే వరకు ఆ డబ్బు ఉపయోగించేలా ఏర్పాటు చేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

యర్రంరాజును పరామర్శిస్తున్న విశ్రాంత డీఎంఈ నరసింహారావు, రంగరాయ ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

కీలకం.. అయినా మందగమనమే

సిటిజన్ ఈకేవైసీ నవీకరణపై దృష్టి సారించని యంత్రాంగం

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా, సక్రమంగా అందాలంటే సిటిజన్ ఈకేవైసీ నవీకరణ(అప్‌డేట్) అనేది చాలా కీలకం. పౌరుల వివరాలు, చిరునామా ఆధార్ వంటి డిజిటల్ పద్ధతుల ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియను గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో పూర్తి చేయాల్సి ఉండగా జిల్లాలో ఇది ముందుకు సాగడం లేదు. అర్హులైన పౌరులకు సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేసేందుకు ఈ ప్రక్రియ తప్పనిసరని ఉన్నతాధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లిప్తత కారణంగా ఆయా మండలాల్లో నవీకరించాల్సిన శాతం ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,48,969 సిటిజన్ ఈకేవైసీలకుగాను ఇప్పటి వరకు కేవలం 43,306 మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 1,05,663 పెండింగ్‌లో ఉన్నాయి. ఆయా సచివాలయాల పరిధిలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సిటిజన్ ఈకేవైసీ అప్‌డేట్ చేయాల్సి ఉండగా అది పూర్తిస్థాయిలో జరగడం లేదు. కొందరు సిబ్బంది ఆయా కుటుంబ సభ్యులను ఆధార్‌కార్డులతో సచివాలయాలకు రప్పించి ఈకేవైసీ అప్‌డేట్ చేస్తుండగా కొన్నిచోట్ల అదీ జరగడం లేదు. దీనిపై చాలామంది ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల ఈకేవైసీ చేయించుకోలేని పరిస్థితి.

సిటిజన్ ఈకేవైసీ పెండింగ్ శాతం ఇలా..	
రాజమహేంద్రవరం డివిజన్	72
కొవ్వూరు డివిజన్	69

ఇలాగైతే ఇబ్బందే..

సిటిజన్ ఈకేవైసీ నవీకరణ ప్రక్రియ పూర్తి కాకుంటే ప్రభుత్వ పథకాల అమలుపై ప్రతికూల ప్రభావం ఉంటుంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్ల సేవలో వంటి సంక్షేమ పథకాలతో పాటు రైస్‌కార్డు సంబంధిత సేవలు, దీపం పథకం గ్యాస్ రాయితీతోపాటు కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ విఫలమై ప్రభుత్వ పథకాల ధ్రువీకరణ ప్రక్రియ నిలిచిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పని చేసి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా సంప్రదించి సిటిజన్ ఈకేవైసీ ప్రాధాన్యతను వివరించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్సీ తోటకు ఎక్స్‌అఫీషియో సభ్యుడి హోదా తొలగింపు

మండపేట, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మండపేట మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యుడి హోదాను తొలగిస్తూ సాధారణ పరిపాలన (ప్రొటోకాల్) శాఖ ఉత్తర్వులు జారీచేసింది. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రొటోకాల్ నిబంధన పాటించలేదని త్రిమూర్తులు నిరసనకు దిగారు. సభలో కూర్చొని మాట్లాడాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు స్వయంగా కోరినా ఆయన తిరస్కరించి నిల్చొనే మాట్లాడారు.

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆయన కోరిక మేరకు మండపేట మున్సిపాలిటీతో పాటు కాకినాడ పట్టణాభివృద్ధి సంస్థ సమావేశాల్లో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా పరిగణిస్తూ ఆయనకు ప్రొటోకాల్, గౌరవ మర్యాదలు కల్పించాలని ప్రభుత్వం అప్పట్లో ఉత్తర్వులు జారీచేసింది. ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తేదీ నాటికి గవర్నర్ ద్వారా నామినేట్ అయినట్లుగా మున్సిపల్ చట్ట ప్రకారం ఆయన పట్టణంలో ఓటరుగా నమోదుకాలేదని గుర్తించి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా గతంలో ఇచ్చిన ప్రొటోకాల్ ఆదేశాలను తాజాగా ప్రభుత్వం సవరించింది. ఎక్స్‌అఫీషియో సభ్యుడి హోదాను తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

జనవరి 4, 5 తేదీల్లో నీటి పక్షుల గణన

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ అటవీ శాఖ ఆధ్వర్యంలో జనవరి 4, 5 తేదీల్లో అంతర్జాతీయ నీటి పక్షుల గణన-2026 కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరింగ అభయారణ్యం, పరిసర మడ అడవులు, పరిసర ప్రాంతాల్లో ఈ గణన చేపట్టనున్నామన్నారు. భారతదేశ నలుమూలల నుంచి వివిధ సంస్థల నుంచి నిపుణులు, వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్లు హాజరవుతారని చెప్పారు.

పదవీవిరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ శిష్ట్ల మాధవరావు గారు
జిల్లా వ్యవసాయ అధికారి, రాజమహేంద్రవరం
గత 33 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, అందరి మన్ననలు పొందుతూ, నేడు పదవీవిరమణ చేయుచున్న సందర్భంగా వారి భావిజీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ..
భార్య: శ్రీమతి శ్యామల
కుమారుడు: శిష్ట్ల ప్రశాంత్ కోడలు: శిష్ట్ల లావణ్య
మరియు బంధుమిత్రులు

(c) eenadu

టోమోథెరపీ యూనిట్ ప్రారంభోత్సవంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, వైద్యులు

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ సేవలు

విశాఖపట్నం(దొండపర్తి), న్యూస్‌టుడే: విశాఖ మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భవనంలో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రేడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. ఇది వేగవంతమైన ప్రక్రియ కావడంతో ఒకే రోజులో ఎక్కువ మంది రోగులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదే నన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతిరోజు కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (వెయ్యింటికి)	ధర (రూపాయల్లో)
కొత్తకొబ్బరి పండు (వెయ్యింటికి)	17,000
పాతకాయ గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ గండేరా	26,000
గటగట	24,000
సీడ్ కాయ (వెయ్యింటికి) పాత	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	140-00
రిటైల్ లైవ్	167-00
డ్రెస్డ్	242-00
స్కిన్‌లెస్	276-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

జడ్పీలో ఉద్యోగోన్నతులు

కాకినాడ నగరం: జడ్పీలో ఆఫీస్ సబార్డినేట్లుగా పనిచేస్తున్న 10 మందికి రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, సీఈవో వీవీఎస్ లక్ష్మణరావులు వారికి ఉత్తర్వులు అందజేశారు. ఏవో సుబ్రహ్మణ్యం, ఉద్యోగ సంఘ నాయకులు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్ధ సెంచరీలతో అలరించి.. విజయతీరాలకు చేర్చి

▲ ఉత్కంఠ రేకెత్తిస్తున్న 'ఈనాడు' క్రికెట్ పోటీలు

రాజానగరం, శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: బ్యాటర్లు మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డారు. సిక్సర్లు, ఫోర్లతో మోత మోగించారు. ఆదివారి నన్నయ యూనివర్సిటీ బ్యాటర్లు కొట్టిన సిక్సర్లకు రెండు బంతులు కనిపించకుండా పోయాయి. తుని, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ అంతర్జాతీయ టీ-20ని తలపించింది. ముగ్గురు బ్యాటర్లు అర్ధ సెంచరీలతో అలరించారు. రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ) క్రీడా మైదానాల్లో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రజెంట్స్) ఈనాడు స్పోర్ట్స్ లీగ్ - 2025 క్రికెట్ పోటీలు మంగళవారం ఉత్కంఠభరితంగా సాగాయి.

EENADU SPORTS LEAGUE 2025

పైడా సిక్సర్ల మోత..

రెండో మ్యాచ్‌లో పైడా ఇంజినీరింగ్ జట్టు (కాకినాడ), బీవీసీ ఎస్‌ఆర్ వీఎల్‌ఎం డిగ్రీ కళాశాల జట్టు (దేవరపల్లి) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పైడా జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పైడా జట్టు 2 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. ఈ జట్టులో జె.మూర్తి 36 బంతుల్లో 68 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బీవీసీఎస్‌ఆర్ జట్టు కేవలం 48 పరుగులు మాత్రమే చేసి ఆలౌటయ్యారు. పైడా కళాశాల జట్టు బౌలర్లు వై.శ్యామ్, కె.సాయి చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

విజేతగా నిలిచిన పైడా ఇంజినీరింగ్ కళాశాల జట్టు (కాకినాడ)

విజయం సాధించిన వీఎస్ఎం కళాశాల జట్టు.

వీఎస్ఎం వీరోచిత పోరాటం..

జేఎన్‌టీయూకే కాకినాడ - వీఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల రామచంద్రపురం మధ్య జరిగిన పోటీలో వీఎస్ఎం కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 110 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూకే జట్టు ఏడు వికెట్లు కోల్పోయి 50 పరుగులు మాత్రమే చేసింది. 60 పరుగుల ఆధిక్యంతో వీఎస్ఎం కళాశాల జట్టు విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే.. దీక్షిత్ (73 పరుగులు)

33 బంతుల్లో 73 పరుగులు..

మైదానం-1లో ఆదర్శ ఇంజినీరింగ్ కళాశాల - ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆదర్శ కళాశాల జట్టు టాస్ గెలిచి ఎస్‌కేవీటీని బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఎస్‌కేవీటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 125 పరుగులు చేసింది. ఈ జట్టులో దీక్షిత్ (ఎస్‌కేవీటీ) 33 బంతుల్లో 73 పరుగులు సాధించారు. 6 ఫోర్లు, 4 సిక్సర్లతో పరుగుల వరద సృష్టించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆదర్శ కళాశాల జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 89 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారీ లక్ష్య ఛేదనలో ఆదర్శ జట్టు త్వరత్వరగా వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. దీంతో ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల జట్టు 34 పరుగుల ఆధిక్యంతో ఘన విజయం సాధించింది.

విజయం సాధించిన ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల జట్టు

విజేతగా నిలిచిన రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు (ఆర్ట్స్)

ఒక్క పరుగుతో ఆర్ట్స్ కళాశాల అదుర్స్..

మైదానం-2లో ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్), ప్రభుత్వ డిగ్రీ కళాశాల (తుని) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఒక్క పరుగు తేడాతో ఆర్ట్స్ కళాశాల జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్ట్స్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తుని డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసి ఒక్క పరుగుతో ఓటమి పాలైంది. తుని డిగ్రీ కళాశాల జట్టు ఆఖరి ఓవర్‌కు 13 పరుగులు కొట్టాల్సి ఉండగా మొదటి బంతికి వికెట్ కోల్పోగా రెండో బంతికి కీపర్ వెనుకనున్న హెల్మెట్‌కు తగలటంతో న్యాయనిర్ణేతలు 5 పరుగులు ప్రకటించారు. మూడో బంతికి మరో వికెట్ కోల్పోయింది. నాలుగో బంతికి 4 పరుగులు రాగా 5వ బంతికి ఒక్క పరుగు కూడా రాలేదు. ఆఖరి బంతికి నాలుగు పరుగులు కొట్టాల్సి ఉండగా రెండు పరుగులు చేసి మూడో రన్‌కు రనౌట్‌గా వెనుదిరిగారు. ఆ ఒక్క పరుగు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. దీంతో ఆర్ట్స్ కళాశాల క్రీడాకారులు సంబరాలు చేసుకున్నారు.

ఓపెనర్లు.. వంద పరుగుల భాగస్వామ్యం

ఎస్‌వీఎమ్ డిగ్రీ కళాశాల - నన్నయ విశ్వవిద్యాలయం జట్ల మధ్య జరిగిన పోటీలో నన్నయ యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. ఎస్‌వీఎమ్ టాస్ గెలిచి నన్నయ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఓపెనర్లు ధనవర్ధన్ (28), మురళీసాయి ప్రసాద్ రెడ్డి (72) బౌలర్లకు చుక్కలు చూపించారు. సాయిప్రసాద్‌రెడ్డి కొట్టిన రెండు భారీ సిక్సర్లకు రెండు బంతులు కనిపించకుండా పోయాయి. నన్నయ జట్టు 10 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 140 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఎస్‌వీఎమ్ జట్టు 6 వికెట్లు నష్టపోయి కేవలం 70 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.

ఘన విజయం సాధించిన నన్నయ విశ్వవిద్యాలయం జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే.. సాయిప్రసాద్‌రెడ్డి (72 పరుగులు)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat

Medical Partner: GSL

District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు

FM Partner: Mee FM

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

నేటి మ్యాచ్‌లు (31.12.2025)

గ్రౌండ్ - 1

ఉదయం 8 గంటలకు: గైట్ ఇంజినీరింగ్ కళాశాల (రాజమహేంద్రవరం) x ఏకేఆర్‌జీ డిగ్రీ కాలేజీ (నల్లజర్ల). ▲ ఉదయం 11 గంటలకు: గైట్ డిగ్రీ కళాశాల (రాజమహేంద్రవరం) x వీఎస్ఎం డిగ్రీ కాలేజీ (రామచంద్రపురం). ▲ మధ్యాహ్నం 2 గంటలకు: ఏబీఎన్, పీఆర్‌ఆర్ కళాశాల (కొవ్వూరు) x అవంతి డిగ్రీ కాలేజీ (రాజమహేంద్రవరం).

గ్రౌండ్ - 2

ఉదయం 8 గంటలకు: కైట్ (2) ఇంజినీరింగ్ కళాశాల x ఐడియల్ కాలేజీ (ఇంద్రపాలెం). ▲ ఉదయం 11 గంటలకు: ఆదిత్య యూనివర్సిటీ x జీఎస్‌ఎల్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ.

రేపటి మ్యాచ్‌లు (01.01.2026)

గ్రౌండ్-1

ఉదయం 8 గంటలకు : ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల(సూరంపాలెం) x బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(భట్లపాలెం). ▲ ఉదయం 11 గంటలకు : ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (కాకినాడ) x చైతన్య ఇంజినీరింగ్ కళాశాల(కాకినాడ). ▲ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల (కాకినాడ) x బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(ఓడలరేవు).

గ్రౌండ్-2లో..

8 గంటలకు : గైట్ ఇంజినీరింగ్ కళాశాల(రాజమహేంద్రవరం) x కైట్ ఇంజినీరింగ్ కళాశాల. ▲ ఉదయం 11 గంటలకు : ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల(రాజమహేంద్రవరం) x వీఎస్ఎమ్ ఇంజినీరింగ్ కళాశాల(రామచంద్రపురం).

ఎన్జీవో సంఘ జిల్లా కార్యవర్గం ఎన్నిక

వి.ఎల్.పురం: ఏపీ ఎన్జీవో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా మీసాల మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా విజయకృష్ణ, కోశాధికారిగా సత్యనారాయణరాజు, సహాధ్యక్షుడిగా త్రినాథ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ధర్మేంద్ర, ఖాసింసాహెబ్, కేదారేశ్వరరావు, సత్తార్, ఆశావల్లి, ఉపాధ్యక్షురాలిగా కమల, కార్యనిర్వాహక కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ప్రతాప్, ఆనందరావు, కృష్ణప్రియ, ఆంజనేయులు, షఫియా, మహిళా సంయుక్త కార్యదర్శిగా సూర్యకల్పన ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రాంప్రసాద్ మంగళవారం తెలిపారు. సహాయ ఎన్నికల అధికారిగా రామకృష్ణ, పరిశీలకుడిగా నాగూర్‌షరీఫ్ వ్యవహరించారు. రాష్ట్ర జేఏసీ కార్యదర్శి మాధవరావు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు రామోహనరావు, కార్యదర్శి మూర్తిబాబు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, రామారావు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

వేదికపై నూతన కార్యవర్గ సభ్యులు

హైదరాబాద్‌లో హత్య.. కోనసీమలో మృతదేహం

మామిడికుదురు: హైదరాబాద్‌లోని మల్లాపూర్ బాబానగర్‌లో ఒంటరిగా ఉంటున్న సూరెడ్డి సుజాత(65) ఈ నెల 19న హత్యకు గురైంది. ఆమె మృతదేహాన్ని మామిడికుదురు పరిధి వైనతేయ గోదావరి లంకలో మంగళవారం గుర్తించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన నాచారం సీఐ ధనుంజయ, పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. రాజోలు ఆసుపత్రి వైద్యులతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. నగరం ఎస్సై చైతన్యకుమార్, స్థానిక పోలీసులు వారికి సహకరించారు. సీఐ ధనుంజయ వివరాల ప్రకారం.. హతురాలు సుజాత ఇంట్లో అద్దెకున్న తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కొత్తపల్లికి చెందిన కారుడ్రైవర్ అంజిబాబు ఆమె ఆభరణాలు కాజేసేందుకు గొంతునులిమి చంపేశాడు. గోనెసంచిలో మృతదేహాన్ని చుట్టి స్నేహితులు యువరాజు, దుర్గారావుతో కలిసి కారులో తెచ్చి ఇక్కడ పడేశారు. దూరంగా ఉన్న ఇక్కడి నదిలో పారేస్తే మృతదేహం సముద్రంలోకి కొట్టుకుపోతుందని భావించారు.

ఇలా వెల్లడి.. ఫోన్ చేసినా సుజాత స్పందించకపోవడంతో ముంబయి, హైదరాబాద్‌లో ఉంటున్న బంధువులు ఈ నెల 24న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హత్యోదంతం వెలుగు చూసింది. ఈ ఘటనలో నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి బంగారం స్వాధీనం చేసుకున్నామని, తదుపరి దర్యాప్తు జరుగుతోందని సీఐ వెల్లడించారు.

లేడీస్ హాస్టల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ, కాకినాడ జిల్లా,

RC. No. మెస్, టెండర్స్/ఆర్.ఎమ్.సి.ఎల్.హెచ్/కాకినాడ తేది: 30-12-2025

టెండరు ప్రకటన

డిప్యూటీ వార్డెన్, లేడీస్ హాస్టల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ, కాకినాడ జిల్లా వారు లేడీస్ హాస్టల్ ఆవరణలో గల విద్యార్థినీలకు మెస్‌కు సుమారు 500 మంది విద్యార్థినిలకు కావలసిన భోజన సదుపాయములు మెనూ ప్రకారము హాస్టల్ ఆవరణలోనే తయారు చేసి అందించుటకు 01 (ఒకటి) సంవత్సరము కాలపరిమితి కాంట్రాక్టుకుగాను సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండరు షెడ్యూలు ధర : రూ. 6,000/- (నాన్ రిఫండబుల్)
(హాస్టల్ ఆఫీస్‌లో చెల్లించాలి)

టెండరు షెడ్యూలు అమ్ముట : తేది 31-12-2025 నుండి 15-01-2026 వరకు
(పని దినములలో మరియు సూచించిన వేళలయందు మాత్రమే)

(టెండరు షెడ్యూల్స్‌ను లేడీస్ హాస్టల్ వారి కార్యాలయము, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ వారి ఆవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చును)

ప్రీబిడ్ మీటింగ్ : తేది 17-01-2026 సాయంత్రం 5 గంటలకు

టెండరు సమర్పించుట : తేది.. 19-01-2026 నుండి 22/01/2026 సాయంత్రం 5 గంటలకు
(లేడీస్ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో మాత్రమే వెయ్యాలి)

సీల్డు (టెక్నికల్) టెండర్లు తెరచు తేదీ: 23-01-2026 మధ్యాహ్నం 12 గంటలకు

టెక్నికల్ బిడ్‌లలో పూర్తి అర్హత పొందిన వారిని మాత్రమే ఫోన్ ద్వారా ఫైనాన్షియల్ బిడ్లకు ఆహ్వానింపబడుదురు.

టెండర్లను ఏ కారణమును చెప్పకుండానే ఏ సమయములోనైనా రద్దు చేయుటకు గాని, తిరస్కరించుటకు గాని మరియు తేదీని మార్చుటకు గాని ఈ క్రింది సంతకముదారులకు పూర్తి అధికారము కలదు.

PRINCIPAL, Addl. Director/ చీఫ్ వార్డెన్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం: 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09.11.2022న సి.పి.నెం: 69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేశారు. తదనంతరం ది.30.11.2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్.బి.ఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ ఆఫీస్ **రాజమండ్రి-1**, మరియు చిరునామా డి.నెం.12-22-16, 1వ అంతస్తు, కళావతి కళ్యాణ మండపం ఎదురుగా, మెయిన్ రోడ్డు, ఆర్యాపురం, రాజమహేంద్రవరం-533104, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **29 డిసెంబర్ 2025**న స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. గుదే రఘు నరేష్, తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 69-2-1, భాస్కర్ నగర్, సి.టి.ఆర్.ఐ., రాజమహేంద్రవరం-533104, తూర్పు గోదావరి జిల్లా. **2. గుదే శశి కళా దేవి,** భర్త: రఘు నరేష్, డి.నెం. 69-2-1, భాస్కర్ నగర్, సి.టి.ఆర్.ఐ., రాజమహేంద్రవరం-533104, తూర్పు గోదావరి జిల్లా. **3. కడియం దుర్గా రవి ప్రసాద్,** తండ్రి: వెంకట రావు, డి.నెం. 82-9-10/1, పోస్ట్ ఆఫీస్ వీధి, 5వ లైను, విద్యుత్ కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం-533106, తూర్పు గోదావరి జిల్లా.	ఋణ ఖాతా నెం. **RAJA2TF1506240004** ద్వారా రూ. **97,75,769/-** (అక్షరాలా తొంభై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: **26-09-2025**

ఋణగ్రహీతలు లేదా హామీదారులకు చెందిన ఆస్తి వివరములు:

గుదే రఘు నరేష్ గారు తనఖా ఉంచిన వైడ్ డాక్యుమెంట్ నెం. 6870/2015 (ఎం.ఓ.డి) ఎస్.ఆర్.ఓ రాజమండ్రి ఆర్.ఓ.

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, గాంధీ ప్రకాష్ నగర్ పంచాయతీ, ప్రస్తుతం రామదాసుపేట పంచాయతీ, ప్రస్తుత రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని జిరాయితీ పొడి భూమి, ఆర్.ఎస్. నెం. 110 లో ఉన్న మొత్తం ఎకరా 8.11 సెంట్ల విస్తీర్ణం నుండి ఎకరా 0.50 సెంట్లు విస్తీర్ణం లేఅవుట్‌గా అభివృద్ధి చేయబడింది. ఇందులో **ప్లాట్ నెం. 1** లో ఉన్న 1008 చదరపు గజాల విస్తీర్ణం నుండి పశ్చిమ వైపు ఉన్న 322.64 చదరపు గజాలు లేదా 269.75 చదరపు మీటర్ల విస్తీర్ణంతో పాటు, 800 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి. భవనం బేరింగ్ డి.నెం. 69-2-1, అసెస్‌మెంట్ నెం. 1064047618 ను కొలిచి హద్దులను నిర్ణయించారు: **హద్దులు: తూర్పు:** ఈ ప్లాట్‌లో మిగిలిన ఆస్తి 72 అడుగులు, **దక్షిణం:** రోడ్డు 40.33 అడుగులు, **పడమర:** ఈ ఆస్తిలోని షాపులు 70 అడుగులు, **ఉత్తరం:** రెడ్డి మురళి గారి ఆస్తి 40.33 అడుగులు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికీ ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 29.12.2025 ప్రదేశం: రాజమండ్రి

అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032. ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్8(1)ప్రకారం **భౌతిక స్వాధీనత ప్రకటన**
(స్థిరాస్తికొరకు)

రిఫరెన్స్:లోన్ అకౌంట్ నెం. **NDVL1TF2210220001**

మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై అదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది).మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్‌ది ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(54 ఆఫ్ 2002)మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1)గుంటుపల్లి చిన రాజాకాంతం, భర్త.ముత్యాల రావు ,శ్రీ గణపతి మెడికల్ & జనరల్ స్టోర్ & రాజాకాంతం కెటిల్ ఫీడ్ బిజినెస్, డి.నెం.10-45, కాపుల రామాలయం, కాట కోటేశ్వరం, తాడిమళ్ళ,నిడదవోలు మండలం - 534 305,తూర్పుగోదావరి జిల్లా.

2)గుంటుపల్లి రేణుకా దేవి, తండ్రి.ముత్యాల రావు , డి.నెం.10-45, కాపుల రామాలయం, కాట కోటేశ్వరం, తాడిమళ్ళ,నిడదవోలు మండలం - 534 305,తూర్పుగోదావరి జిల్లా.

3)గుంటుపల్లి ముత్యాల రావు, తండ్రి.రంగారావు , వెటర్నరి డాక్టర్,డి.నెం.10-45, కాపుల రామాలయం, కాట కోటేశ్వరం, తాడిమళ్ళ,నిడదవోలు మండలం - 534 305,తూర్పుగోదావరి జిల్లా.

4)గుంటుపల్లి రమేష్ తండ్రి.పేరయ్య ,ఫుడ్ కేటరింగ్ బిజినెస్, డి.నెం.10-30, బందారు స్ట్రీట్, కాట కోటేశ్వరం, నిడదవోలు మండలం - 534 301,తూర్పుగోదావరి జిల్లా.

వారు చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ. 32,80,284/-(అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై వేల రెండు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ చార్జీలతో కలిపి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 28.05.2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)ప్రకారం గౌరవనీయులైన చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కమ్ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) ఏలూరు సిఆర్ఎల్.ఎమ్.పి.నెం666/2025,తేది.07.11.2025 ద్వారా సదరు చట్టములోని సెక్షన్ 14 కు అనుబంధమైన సదరు రూల్స్, 2002 నందలి రూలు 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 29 డిసెంబర్ 2025 న** స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు ప్రత్యేకించి సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ. 32,80,284/-(అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై వేల రెండు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)** + ఇప్పటివరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

తనఖా ఉంచిన ఆస్తి యొక్క వివరములు

నిడదవోలు సబ్ రిజిస్ట్రార్ దస్తావేజు నెం.8416/2022 ద్వారా గుంటుపల్లి రేణుకా దేవి గారిచే తనఖా ఉంచిన ఆస్తి:

పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు సబ్-జిల్లా, నిడదవోలు మండలం,కాట కోటేశ్వరం గ్రామపంచాయితీ, కాట కోటేశ్వరం హెచ్/ఓ. తాడిమళ్ళ గ్రామం ఆర్.ఎస్ నెం. 963/5 లోని 775 చ॥గ॥లో ఉన్న పెంకుటిల్లు మరియు స్థలము డి.నెం.10-43నకు కొలతలు మరియు నీటి మార్గములు ఈఆస్తి వలన కలుగు అన్నీ హక్కులు **హద్దులు : తూర్పు:** గుంటుపల్లి పెదపేరయ్య గారి స్థలము **దక్షిణం:** బందారు రాము గారి స్థలము **పడమర:** రోడ్,**ఉత్తరం:** బెజవాడ కృష్ణయ్య మరియు ఇతరుల స్థలము.

ప్రదేశం:రాజమండ్రి తేది:29.12.2025

సం/-అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032. ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్8(1)ప్రకారం **భౌతిక స్వాధీనత ప్రకటన**
(స్థిరాస్తికొరకు)

రిఫరెన్స్:లోన్ అకౌంట్ నెం. **NDVL1TF2103270002**

మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై అదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది).మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్‌ది ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(54 ఆఫ్ 2002)మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1)చుక్కపల్లి రాధాకృష్ణ తండ్రి.ప్రసాదరావు ,ఫౌల్ట్రీ ఫామ్ బిజినెస్, డి.నెం.11-91/1, నందిని అపార్ట్‌మెంట్, 2వ అంతస్థు, ఆదిత్య నగర్,రాజమండ్రి- 533 105,తూర్పుగోదావరి జిల్లా.

2)జ్యేష్ట లెనిన్ చౌదరి, తండ్రి.రంగనాయకులు, ఫౌల్ట్రీ ఫామ్ బిజినెస్, డి.నెం.2-61,బస్టాండ్ దగ్గర, వెదుళ్ళకుంట -534316, గోపాలపురం మండలం,పశ్చిమగోదావరి జిల్లా.

3)అట్లూరి కృష్ణ తండ్రి.వెంకటేశ్వరరావు ,ఫిష్ ట్యాంక్స్ బిజినెస్, డి.నెం. 11-91/1,నందిని అపార్ట్‌మెంట్, 2వ అంతస్థు, ఆదిత్య నగర్,రాజమండ్రి- 533 105,తూర్పుగోదావరి జిల్లా.

వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం **రూ. 38,18,039/-(అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ చార్జీలతో కలిపి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 29.02.2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)ప్రకారం గౌరవనీయులైన చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కమ్ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) ఏలూరు సిఆర్ఎల్.ఎమ్.పి.నెం668/2025,తేది.07.11.2025 ద్వారా సదరు చట్టములోని సెక్షన్ 14 కు అనుబంధమైన సదరు రూల్స్, 2002 నందలి రూలు 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 27 డిసెంబర్ 2025 న** స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు ప్రత్యేకించి సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ. 38,18,039/-(అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + ఇప్పటివరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

తనఖా ఉంచిన ఆస్తి యొక్క వివరములు

అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ దస్తావేజు నెం.1503/2021 ద్వారా జ్యేష్ట లెనిన్ చౌదరి, గారిచే తనఖా ఉంచిన ఆస్తి:

పశ్చిమ గోదావరి జిల్లా, అనంతపల్లి సబ్-జిల్లా, దేవరపల్లి మండలం, యాదవోలు గ్రామపంచాయితీ మరియు గ్రామఖాతాలో గల పొడి భూమిలోని ఆర్.ఎస్ నెం. 357/2 ని సబ్ డివిజన్ చేసిన తరువాత ఆర్.ఎస్ నెం. 357/2సి లోని మొత్తం య॥ 2.38 సెంట్లు విస్తీర్ణములో య॥ 1.87 సెంట్లు అమ్మగా మిగిలిన య॥ 0.50 సెంట్లు లేదా 2420 చ॥గ॥ స్థలములో ఉన్న ఎసిసి షెడ్స్ నకు కొలతలు మరియు **హద్దులు: తూర్పు:** పుంత 72 అ॥, **దక్షిణం:** జ్యేష్ట సతీష్ గారి స్థలము 379 అ॥ **పడమర:** ఎమ్. సత్యనారాయణ గారి స్థలము 72 అ॥.,**ఉత్తరం:** ఎమ్. సత్యనారాయణ గారి స్థలము 379 అ॥.

ప్రదేశం:రాజమండ్రి తేది:27.12.2025

సం/-అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

న్యూఇయర్‌లో ఎలాంటి పెట్టుబడి లేకుండా నచ్చిన టైమ్‌లో బిజినెస్ చేసుకొని అధికఆదాయం పొందండి. అనుభవం, అర్హతలేదు. 97058 77799, 80962 25555.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

రాజమండ్రి, గాడాల లోరల్ స్కూల్‌కు ఎదురుగా E/F 2 BHK ఇండిపెండెంట్‌హౌస్ రెడిటు ఆక్యూపై 37 లక్షలు మాత్రమే. 90% బ్యాంక్ లోన్. Note: IT రిటర్న్స్, శాలరీ స్లిప్స్ అవసరంలేదు. ✆ 89190 84655, 98850 28899.

JOBS

WANTED TIFFIN & TEA Master Immediately to work in Peddapuram Restaurant. Contact: ✆ 91215 34545.

URGENTLY REQUIRED
ASST. MANAGER ACCOUNTS-1 (Sarpavaram, Kakinada)
EXECUTIVE ACCOUNTS - 1 (Perumallapuram, East Godavari)
HKMCF-AP GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

కొత్తగా ఇంటర్నెట్ బాక్సులు వేయుటకు 10 మంది ఫీల్డ్ స్టాఫ్ కావలెను. నెలకు 15K (12+3). వేద నెట్, సత్యవతినగర్, కొవ్వూరు, కాంటాక్ట్ సెల్: 99899 55770.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000 టు 29,000. వ: 18-35. ✆ 77309 58410.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు (1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ (2) డెలివరి బాయ్స్ ★ లొకేషన్ అమలాపురం, రాజోలు, రాజమండ్రి. Age: 18-45. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 88861 23489, 95059 31234.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-20 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

ప్లాటినం జూబ్లీ లోగో ఆవిష్కరణ

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 75 ప్లాటినం జూబ్లీ లోగోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కోలా సత్యనారాయణ, జిల్లా నాయకులు కేవీ రమణారావు, మంగిన రామారావు, పల్లి రాజు, గణపతి రావు, ఎస్‌రమేష్ పాల్గొన్నారు.

క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినులు

విద్యార్థులకు క్రీడా పోటీలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: మేరా యువ భారత్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు క్రీడా పోటీలు జరిగాయి. గతంలో బ్లాక్ లెవల్ పోటీల్లో విజేతలకు వాలీబాల్, కబడ్డీ, పరుగుపందెం పోటీలు నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ఎస్‌కేవీటీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో యువ భారత్ యూత్ వాలంటరీ సత్యసాయి, మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్, భాజపా రాజానగరం అసెంబ్లీ కన్వీనర్ వీరన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సంతృప్తిస్థాయి అంతంతే..

ఐవీఆర్ఎస్‌లో పలు శాఖల సేవల తీరుపై ప్రజాభిప్రాయమిది..

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న సేవల విషయంలో ప్రజల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావడం లేదు. వీటిలో కొన్ని అంతంత మాత్రంగానే ఉండడంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కిందస్థాయిలో కొంతమంది సిబ్బంది పనితీరు మారకపోవడం వల్ల పౌరసేవలు మెరుగుపడడం లేదు. ప్రజల సంతృప్తిస్థాయి పెరగడం లేదు. పౌరసేవలపై ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం(ఐవీఆర్ఎస్) ద్వారా ప్రభుత్వం అభిప్రాయ సేకరణ చేపట్టి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, ఆరోపణలను ప్రతినెలా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పెద్దగా మార్పు కన్పించకపోగా ఇంకా ప్రజల నుంచి ప్రతికూలత వ్యక్తమవుతూనే ఉంది. ప్రస్తుత నెలలో ఐవీఆర్ఎస్ ద్వారా పలు శాఖల సేవలపై సేకరించిన ప్రజాభిప్రాయ వివరాలు పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. క్షేత్రస్థాయిలో సక్రమంగా సేవలు అందక అనేకమంది ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వస్తూనే ఉన్నారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందించే సేవల విషయంలో ఐవీఆర్ఎస్‌లో సంతృప్తిస్థాయి నూరుశాతం ఉండాలని, ఆ మేరకు సేవల మెరుగు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఇటీవల సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొన్ని శాఖలకు సంబంధించి ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం సేకరించిన ప్రజాభిప్రాయ వివరాలు ఇలా ఉన్నాయి.

క్షేత్రస్థాయిలో సంతృప్తికరమైన సేవలు అందక పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులిచ్చేందుకు కలెక్టరేట్‌కు వస్తున్న ప్రజలు (పాత చిత్రం)

దీపం-2 గ్యాస్ డెలివరీ..

? గ్యాస్ డెలివరీ బాయ్ ప్రవర్తన బాగుందా?
- అవును /బాగుంది - 84.3%
- బాగాలేదు/లేదు - 15.7%

? గ్యాస్ డెలివరీ బాయ్ రసీదులో ఉన్న ధర కంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేశారా?
- 37.1% ■ 62.9%

ఆర్టీసీ సేవలు..

? ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ప్రవర్తన ఎలా ఉంది.?
- 75.5% ■ 24.5%

? బస్టేషన్ పరిశుభ్రత సీటింగ్, వెయిటింగ్ ప్రాంతాల నిర్వహణతో మీరు సంతృప్తి చెందారా?
- 58.8% ■ 41.2%

? తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా?
- 55.7% ■ 44.3%

? మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో ఉందా?
- 69.2% ■ 30.8%

సామాజిక భద్రతా పింఛన్లు

? ఈ నెల పింఛను పంపిణీలో పంపిణీ అధికారి మీ దగ్గర డబ్బులు వసూలు చేశారా?
- 6.9% ■ 93.1%

? పింఛను అందించిన అధికారి ప్రవర్తన ఎలా ఉంది?
- 89.3% ■ 10.7%

రేషన్ పంపిణీ..

? మీరు ఈ నెల రేషన్ సరకులు తీసుకున్నారా?
- 82% ■ 18%

పారిశుద్ధ్య నిర్వహణ..

? వారానికి కనీసం రెండు సార్లయినా ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నారా?
- 65.7% ■ 34.3%

రిజిస్ట్రేషన్..

? రిజిస్ట్రేషన్ సేవలన్నీ డిజిటల్ రూపంలో అందుబాటులో ఉన్నాయని మీకు తెలుసా?
- 73.2% ■ 26.8%

? సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయానికి మీరు వెళ్లినప్పుడు సిబ్బంది మర్యాద, సహాయ పూర్వకంగా ఉన్నారా?
- 83.8% ■ 16.2%

? డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ సులభతరంగా ఉందా?
- 76.4% ■ 23.6%

? రిజిస్ట్రేషన్లలో అనధికార చెల్లింపులు ఉన్నాయని మీరు భావిస్తున్నారా?
- 41.6% ■ 58.4%

విస్తృతంగా సామాజిక కార్యక్రమాలు

పరికరాలు అందజేస్తున్న గెయిల్ అధికారులు

టి.నగర్, న్యూస్‌టుడే: గెయిల్ ఇండియా 2025-26 ఏడాదికిగాను సీఎస్ఆర్ నిధులతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 5 లక్షల విలువైన పాథాలజీ పరికరాలను అందించారు. ఆసుపత్రి వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో గెయిల్ చీఫ్ జనరల్ మేనేజరు వి.ఎస్.రావు చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంటు పి.వి.వి.సత్యనారాయణకు పరికరాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గెయిల్ సామాజిక కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెయిల్ అధికారులు వై.ఎ.కుమార్, కేబీ నారాయణ, ప్రభాకర్, వైవీఎస్ మూర్తి, జి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయంగా ఆర్ఎంఎస్ సేవలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రధాన తపాలా కార్యాలయం ఆవరణలోని రైల్వే మెయిల్ సర్వీసు(ఆర్ఎంఎస్) సేవలు నిరంతరాయంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డివిజనల్ సూపరింటెండెంట్ కోట శేషారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ప్రధాన తపాలా కార్యాలయం ఆవరణలో ఉన్న ఆర్ఎంఎస్ కేంద్రంలో 24 గంటలు స్పీడ్, పార్శిళ్లు బుక్ చేసుకునే సదుపాయం కల్పించేందుకు రెండు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సవరించిన కొత్త పని వేళల ప్రకారం ఇక్కడ ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు స్పీడ్ పోస్టు, పార్శిళ్ల బుకింగ్ సదుపాయం ఉంటుందన్నారు. అదే ప్రాంగణంలోని ఆర్ఎంఎస్ బుకింగ్ కౌంటర్ రాత్రి 7.30 నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

విజయవంతంగా సూపర్ సిక్స్ పథకాల అమలు

టి.నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందని రుడా ఛైర్మన్, తెదేపా జిల్లా నూతన అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. అర్హులకు కొత్తగా పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో జరిగిన సమ్మిట్‌లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 16 లక్షల ఉద్యోగాలు యువతకు వస్తాయన్నారు. మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కూటమి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పోలవరం ప్రాజెక్టు కూటమితోనే పూర్తవుతుందన్నారు. రుడాలో అధికారుల అవినీతిపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందించారు. విచారణ చేస్తే తక్షణ చర్యలు చేపడతామన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా అవసరాలను గుర్తించి పాలన అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం యువతకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిందన్నారు. తాము యువత చేతిలో ల్యాబ్ ట్యాప్‌లు పెడతామంటే వాళ్లు కత్తులు పెడతామనడం దారుణమన్నారు.

మాట్లాడుతున్న రుడా ఛైర్మన్, జిల్లా నూతన అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రతిభ చూపి.. విజేతగా నిలిచి..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో మంగళవారం క్విజ్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ బాలాత్రిపుర సుందరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై పట్టు సాధించాలని, నిత్యం పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ పోటీల్లో డి.డేనియల్, వీవీ భాస్కర శ్రీరాం (8వ తరగతి), ఎం.ఉక్షయ (9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను డైరెక్టర్లు బాలాత్రిపురసుందరి, గూడూరు రూప అందించారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం

భాష్యం స్కూల్లో..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక బొమ్మూరులోని భాష్యం స్కూల్లో క్విజ్ పోటీలు మంగళవారం జరిగాయి. ఈ పోటీల్లో కె.పూజిత హసిని (8వ తరగతి), ఎన్.అనంతసాయి (9వ తరగతి), కె.హర్షిత (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ పి.దుర్గాప్రసాద్, జోనల్ విభాగాధిపతి వి.అంజనేయులు అందించారు.

విజేతలతో భాష్యం పాఠశాల సిబ్బంది

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ మురళీకృష్ణ

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎన్నుకొని, సాధనకు కృషి చేయాలని ఏఎస్పీ ఎన్.బి.ఎం. మురళీకృష్ణ అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన కె.మురళీ మోహన్‌రాజు ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై సదస్సు నిర్వహించారు. ఏఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అన్యాయాలను ఎదిరిస్తూ విద్యార్థులు లక్ష్యం దిశగా పయనించాలన్నారు. సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులపై ఎక్కువగా ఉందని, దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి జి.వి.ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంత వరకు తమ కళాశాల నుంచి రిపబ్లిక్ డే పెరేడ్‌కు 20 మంది విద్యార్థులు వెళ్లారని, ప్రస్తుతం 21వ ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా హరిప్రియ దిల్లీలో పెరేడ్‌లో పాల్గొనేందుకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పూడిక తీయక.. మురుగు పారక

స్థానిక సీటీఆర్ఐ రోడ్డులోని సుబ్రహ్మణ్యనగర్‌లో డ్రెయిన్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి చర్చి వెనుక వీధిలో నెలల తరబడి డ్రెయిన్లు శుభ్రం చేయకపోవడంతో పూడికతో నిండిపోయి మురుగు పారడం లేదు. దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమలు పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడి డ్రెయిన్లు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నాచు కట్టి.. ప్రమాదకరంగా

స్థానిక జవహర్ లాల్ నెహ్రూ రోడ్డు నుంచి మోరంపూడి వంతెన వైపుగా వచ్చే మార్గంలో జాతీయ రహదారి వెంబడి మురుగు నీరు రోడ్డుపైకి చేరుతుండడంతో ఆ ప్రాంతమంతా నాచు కట్టింది. ఎగువ నుంచే మురుగు పెద్ద ఎత్తున రహదారిపై చేరి నిలిచిపోవడంతో నిత్యం వాహనదారులకు అవస్థలు తప్పట్లేదు. రాత్రి సమయంలో వాహనదారులు ఏమరపాటుగా ఉంటే నాచుపట్టిన మార్గంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురికావల్సి వస్తుంది. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

నిబంధనలు బేఖాతరు

ఇసుక తరలింపు సమయంలో బరకం కప్పాలన్న ఆదేశాలు బేఖాతరవుతున్నాయి. క్యాబిన్ పైవరకు ఇసుకతో లారీలు దూసుకుపోతున్నాయి. అవి గుంతల్లో పడినప్పుడు, వేగనిరోధకాలు దాటుతున్న సమయంలో ఇసుక కిందపడుతోంది. గట్టిగా గాలివేస్తే పైకి ఎగురుతోంది. అది వెనుక వస్తున్న వాహనదారుల కళ్లలో పడుతుండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. శ్వాస తీసుకోవడానికీ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఇసుక తరలింపు లారీలపై బరకం విధిగా కప్పేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు: ఎస్పీ

ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సత్కరించిన ఎస్పీ నరసింహకిషోర్, పోలీసులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. జిల్లా పరిధిలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన డి.సత్యనారాయణ(ఎస్సై, కోరుకొండ), జి.రామకృష్ణ పరమహంస(ఎస్సై, నిడదవోలు), కె.జయలక్ష్మి(మహిళా ఎస్సై, మూడోపట్టణ), ఎం.రాధాకృష్ణ(ఏఆర్ఎస్సై)లను జిల్లా పోలీసు కార్యాలయంలో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుశాఖలో ఉద్యోగ విరమణ చేసిన అధికారుల సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు ఎన్‌బీఎం మురళీకృష్ణ, ఎల్.చెంచురెడ్డి, డీఎస్పీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని మానవత స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కడియం గాంధీ మాస్టర్ అన్నారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, మానవత సంస్థ, హెచ్‌డీఎఫ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ తిరుపణ్యం, అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సమన్వయంతో నిర్వహించిన కార్యక్రమంలో కె.వి.రామకృష్ణ, పి.వి.బి.సంజీవరావు, ఎస్.రాజ్‌కుమార్, బూరగడ్డ మురళి, కంబాల రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు.

అయిదు రోజుల పని దినాలు అమలు చేయాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్(యూఎఫ్‌బీయూ)ఉద్యోగుల చిరకాల డిమాండ్ అయిన అయిదు రోజుల పనిదినాలను ప్రభుత్వాలు అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా సమన్వయకర్త లక్ష్మీపతి పేర్కొన్నారు. యూఎఫ్‌బీయూ పిలుపు మేరకు రాజమహేంద్రవరంలోని కంబాలచెరువు ఎస్బీఐ శాఖ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. పదేళ్లుగా పోరాడుతున్నా తమ డిమాండ్‌ను పెడచెవిన పెడుతున్నారన్నారు. మిగతా సెక్టార్ల మాదిరిగానే తమకూ అయిదు రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూఎఫ్‌బీయూ నాయకులు పాపారావు, ప్రసాద్, అప్పారావు, శ్రీనివాస్, ఎంఎస్ఎన్ రాజు, స్వాతి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, DABBIRU RADHIKA W/o DABBIRU HARIKRISHNA, Resident of D.No.D-4/2, APPM inside Quarters, Opp : Water Tank, Sriram Nagar, Rajamahendravaram, East Godavari District, Andhra Pradesh, India. I have changed my name from BHASURU RADHIKA (Old Name) to DABBIRU RADHIKA (New Name) Hence I am being called DABBIRU RADHIKA As per Affidavit dated 18.12.2025 for all purposes K.V.S.SURYANARAYANA Advocate- Notary, E.G.Dt., A.P.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం, ఉచ్చిలి గ్రామ వాస్తవ్యులు బైర్రాజు వరలక్ష్మీదేవి గారి సంజాయిషీపై తన కుమార్తె బైర్రాజు దివ్యసోనికకు చెందిన KNVR Classic అపార్టుమెంటులోని ప్లాటు No. 503 & 504 యొక్క డోరు No. 71-12-7/1, R.S.No.194/2 రాజమండ్రి ఆస్తికి చెందిన ఒరిజినల్ Sale Deeds 1312/21 & 1313/2021 తేది.22-12-2025న II Town PS ఎదురుగా ఉన్న జిరాక్సు షాపు వద్దకు సదరు బైర్రాజు వరలక్ష్మీదేవి గారు తీసుకెళ్లగా, పై రెండు ఒరిజినల్ డాక్యుమెంట్స్ పడిపోయినవి అని తెలిపిరి. పై డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరుకు ఫోన్ ద్వారా తెలిపినచో తగిన బహుమతి ఇవ్వబడును.
రాజమండ్రి, బి.రమేష్, అడ్వకేట్
తేది:30-12-2025. రాజమండ్రి, 533101
Cell No. 98480 96082.

మార్మోగిన గోవింద నామస్మరణ

దేవీచౌక్ వేంకటేశ్వరమఠంలో..

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం వైష్ణవాలయాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచి సుప్రభాతం, అర్చన, అభిషేకాలు విశేష అలంకారం, హారతి సమర్పించారు. భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఇన్నీసుపేట రెడ్డి రామాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి పూజలు చేశారు. ఇస్కాన్ మందిరంలో గోవింద శ్రీనివాసునికి అభిషేకం, దర్శనపూజ, భాగవత ప్రవచనం, భగవద్గీత పారాయణం జరిగాయి. రాధాకృష్ణులు, జగన్నాథ బలరామ సుభద్రాదేవి, గోవింద శ్రీనివాసులకు విశేష అలంకారం, హారతి వేడుక నిర్వహించారు. నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ క్షేత్రపాలక వేణుగోపాలస్వామి, ఆర్యాపురం సత్యనారాయణ స్వామి, దేవీచౌక్ వేంకటేశ్వర మఠం, దశావతార రామమందిరంలో పూజలు చేసి ఆశీస్సులు అందుకున్నారు.

వంకాయలవారివీధిలోని లక్ష్మీనారాయణులు

ఏవీఏరోడ్డు: రాజమహేంద్రవరంలోని శ్రీరంగధామంలో ఉత్సవ మూర్తులు

వేణుగోపాలస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి

దేవీచౌక్, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక లలితానగర్‌లోని అసోసియేషన్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా చింతలపూడి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా కాలెపు సత్యసాయిరామ్, గవర వీరవెంకట సత్యనారాయణ, కార్యదర్శి యెజ్జు వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఒమ్మి రామారావులతోపాటు ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని సభ్యులు కోరారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

అవగాహన ఒప్పందంతో విస్తృత అవకాశాలు

కలెక్టర్ సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాల మార్పిడి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్టీఐహెచ్), రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మధ్య మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా ఆవిష్కరణలు, ఔత్సాహిక వ్యాపారాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య సహకారం మరింత బలోపేతం కానున్నట్లు తెలిపారు. ఇన్నోవేషన్ హబ్ డైరెక్టర్, జేసీ వై.మేఘాస్వరూప్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశ్రమ అనుభవం, పరిశోధన, సామర్థ్యాభివృద్ధి వంటి విస్తృత అవకాశాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇన్నోవేషన్ హబ్, ప్రభుత్వ కళాశాల మధ్య అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాయోగిక జ్ఞానం, ఔత్సాహిక నైపుణ్యాలు అభివృద్ధి చెందనున్నాయని, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఇన్నోవేషన్ హబ్ నోడల్ అధికారి టి.వి.సూర్యప్రకాశ్, ఇంక్యుబేటర్ హెడ్ కె.చంద్రశేఖర్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర ఆర్.కె, కళాశాల అధ్యాపకులు, ఆర్టీఐహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలతో ప్రమాదాలు దూరం

రక్తదానం చేసి సర్టిఫికెట్లు అందుకున్న డ్రైవర్లతో అధికారులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు(ఎంవీఐ) సంపత్‌కుమార్, రవికుమార్ అన్నారు. ఆర్టీసీ ఆన్‌కాల్డ్ డ్రైవరు, హైర్ బస్సు డ్రైవర్లకు గత నెల 28 నుంచి స్థానిక డిపో ఆవరణలోని జోనల్ ట్రైనింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రమాద రహిత డ్రైవింగ్ శిక్షణ తరగతులు ముగింపు దశకు చేరుకున్నాయి. సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంవీఐలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆర్టీసీ ఆన్‌కాల్డ్, హైర్‌బస్సు డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాద రహిత డ్రైవింగ్ నైపుణ్యం గురించి వివరించారు. ఆర్టీసీ ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఈ నెల రోజులు బ్యాచ్‌ల వారీగా ఆయా డిపోల పరిధిలో మొత్తం 1,050 మంది డ్రైవర్లకు ప్రమాద రహిత డ్రైవింగ్ మెళకువలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. అనంతరం అక్కడి ఆర్టీసీ డిస్పెన్సరీ వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎంవీఐలు, డీపీటీవోలతోపాటు 32 మంది రక్తదానం చేశారు ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ప్రసూనాంబ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

నరసన్నను దర్శించుకున్న డిప్యూటీ కలెక్టర్ పోసిబాబు

స్వామి వారి దర్శనంలో డిప్యూటీ కలెక్టర్ దంపతులు

కోరుకొండ: ముక్కోటి పర్వదినం పురస్కరించుకుని విజయవాడ డిప్యూటీ కలెక్టర్(రెవెన్యూ) కె.పోసిబాబు కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామివారిని మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. గతంలో ఈయన కోరుకొండ తహసీల్దారుగా పని చేశారు. ఆలయ అర్చక స్వాములు ఆయన్ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారు.

ఆలయానికి రూ.2 లక్షల విరాళం

ఆలయ ఉద్యోగికి చెక్కు అందజేస్తున్న దాతలు

కోరుకొండ: చారిత్రాత్మక లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ అభివృద్ధి పనులకు దాతలు ముందుకు వస్తున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన యార్లగడ్డ సురేశ్, తనూజా దేవి దంపతులు(ఉత్తమ లక్ష్మీ ఆసుపత్రి నిర్వాహకులు) రూ.2 లక్షలు విరాళం చెక్కును ఆలయ ఉద్యోగి శ్రీనివాసుకు అందజేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

రంగంపేట: చట్టాలపై అవగాహన పెంచుకుని సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థి దశ నుంచి కృషి చేయాలని ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కుందేటి వెంకటరమణ అన్నారు. మంగళవారం రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. వివిధ చట్టాలు, వాటి వినియోగంపై వెంకటరమణతోపాటు ప్రిన్సిపల్ బి.హేమ, సంస్థ వ్యవస్థాపకుడు అయ్యంకి సురేష్‌బాబు అవగాహన కల్పించారు.

ఎమ్మెల్యేను కలిసిన సొసైటీ ఛైర్మన్

అనపర్తి గ్రామీణం: కుమారప్రియం సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన ప్రత్తిపాటి వీరవెంకట సత్యనారాయణ కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

కడియం: పర్యావరణానికి హాని కలిగించే కాలుష్యాన్ని నివారించాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి సూచించారు. కడియం మండలం వేమగిరిలోని సర్వరాయ షుగర్స్ కంపెనీలో మంగళవారం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 'ప్రొటెక్ట్ టుడే - సెక్యూర్ టుమారో' అనే గోడపత్రికను ఆవిష్కరించారు. కాలుష్యం వల్ల కలిగే నష్టాలను వివరించారు. న్యాయ సమస్యలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి నాగజ్యోతి, కంపెనీ జీఎం కె.కృష్ణమూర్తి, సీఏవో శ్రీధర్, సంస్థ కార్మికులతో పాటు లీగల్ సర్వీసెస్ కౌన్సిల్ పాల్గొన్నారు.

రామనామ తలంబ్రాలకు అంకురార్పణ

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం జి.మామిడాడ గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు, సూక్ష్మకళాకారుడు ద్వారంపూడి యువరాజరెడ్డి 16వ రామనామ తలంబ్రాలకు మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంకురార్పణ చేశారు. ఇప్పటి నుంచి తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో బియ్యపు గింజలపై రామ అనే మంత్రాన్ని మార్కర్ పెన్నుతో రాయడం జరుగుతుందన్నారు. వీటిని శ్రీరామనవమిని స్థానిక కోదండ రాముని కల్యాణ మహోత్సవంలో స్వామి వారికి తలంబ్రాల ఘట్టంలో వినియోగిస్తారన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో శ్రుతిమించొద్దు

ధవళేశ్వరం, హుకుంపేట, రాజానగరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని సీఐలు గణేశ్, ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ హెచ్చరించారు. ధవళేశ్వరం, రాజానగరం పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, తాగి వాహనాలు నడిపితే వాహనాన్ని స్టేషన్‌కు తరలించడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. డిసెంబరు 31 రాత్రి ఒంటి గంట తరువాత ఎవరూ రోడ్లపై తిరగరాదని బయటకు వస్తే నిర్దిష్ట కారణం చూపాల్సి ఉంటుందన్నారు. తోటి వారికి ఇబ్బందులు కలిగించకుండా పండగ వాతావరణంలో సంప్రదాయబద్ధంగా నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలని వారు సూచించారు. రాత్రంతా పోలీసుల గస్తీ ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

పాటించాల్సిన నియమాలు

✦ మైనర్లు వాహనాలు నడపరాదు. వారికి వాహనాలు ఇచ్చిన యజమానులపై చర్యలతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ✦ డీజేలు, బాణసంచాల మోతలతో ప్రజలకు ఇబ్బంది కలిగించరాదు. ✦ ద్విచక్రవాహనాలకు సైలెన్సర్లు తీసి నడపరాదు. ✦ ప్రత్యేక కార్యక్రమాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి. ✦ ఏపీ పబ్లిక్ సేఫ్టీ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్టు 2013 ప్రకారం ప్రత్యేక కార్యక్రమాలు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చాలి. ✦ వేడుకల్లో అశ్లీల నృత్యాలు ప్రదర్శించరాదు. ✦ నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించకూడదు. ✦ జూదాల నిర్వహణ, ఆడడం చేయరాదు. ✦ నూతన సంవత్సర వేడుకల్లో అశ్లీలత, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్‌స్టేషన్‌కు లేదా 112కు సమాచారం అందించాలని సూచించారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఈగల్ టీమ్

కోరుకొండ, న్యూస్‌టుడే: స్థానిక రాజాబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ పీవీ సూర్య మోహనరావు, ఎస్సై బి.నరేశ్‌కుమార్ పాల్గొని యువత డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను పాడు చేసుకుంటున్నారన్నారు. యువత సన్మార్గంలో నడిచి దేశ భవిష్యత్తును కాపాడాలని కోరారు. ప్రిన్సిపల్ డి.కృష్ణ కిషోర్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పౌష్టికాహారలోపం లేకుండా చూడాలి: ఎమ్మెల్యే

కార్యకర్తకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పక్కాగా పంపిణీ చేయాలని అంగన్వాడీలకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సూచించారు. అనపర్తి మండలం రామవరంలో పెదపూడి మండలంలోని అచ్యుతాపురత్రయం, శహపురం గ్రామాల్లోని మినీ అంగన్‌వాడీల కార్యకర్తలు బుద్దాల బాంధవి, పాలపర్తి కామేశ్వరిలు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని మంగళవారం కలిశారు. వీరికి అంగన్‌వాడీల కార్యకర్తలుగా పదోన్నతి కల్పిస్తూ ధ్రువీకరణపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

నారాయణతే.. నమో..!

వైష్ణవాలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు

రాయుడుపాకలులో పూలతో అలంకరించిన శంఖుచక్ర నామాలు, స్వామి, అమ్మవార్లు

న్యూస్‌టుడే, బృందం: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి వైష్ణవాలయాలు భక్తులతో సందడిగా మారాయి. రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి మధ్యాహ్నం.. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఉత్తరద్వార దర్శనానికి భక్తులు బారులుతీరారు. ✦ బొమ్మూరు వెంకటేశ్వరనగర్‌లోని భూసమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుప్రభాత సేవ అనంతరం ఉత్తరద్వారం గుండా స్వామిని దర్శించుకున్నారు. వెంకటగిరి కొండపై శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మూలమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుకుంపేట మాడుగుల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు విష్ణుసహస్ర నామాలు పఠించారు. ✦ కడియపులంకలో శ్రీహరి హర మహాక్షేత్రంలో రాత్రి జరిగిన స్వామివారి కళ్యాణం భక్తులకు కనువిందు చేసింది. రంగంపేట మండలం వడిశలేరులోని భజేనారాయణ స్వామి ఆలయంలో దశావతార మహోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ✦ కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. బూరుగుపూడి ద్వారకా శిర్డీ సాయిబాబా ఆలయంలో పుష్పాలంకరణ ఆకట్టుకుంది. అనపర్తి కెనాల్‌రోడ్డు వెంకటేశ్వరస్వామి ఆలయం, పాతవూరు జనార్దనస్వామి ఆలయంలో పుష్పాలు, తులసీదళాలతో స్వామివారిని అలంకరించారు. గోకవరం తంటికొండ వెంకటగిరి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరుని ఆలయం, గుమ్మళ్లదొడ్డి శ్రీరామగిరి ఆలయాలకు అధిక సంఖ్యలో విచ్చేశారు.

కడియపులంకలో వెంకటేశ్వరస్వామి

కోరుకొండ: అలంకరణలో సాయినాథుడు



పెదపూడి: అలంకరణలో సంపర వెంకటేశ్వరస్వామి

జీవశాస్త్ర ఉపాధ్యాయురాలికి ప్రశంస

రమ్యసుధను అభినందిస్తున్న హెచ్‌ఎం

రంగంపేట: రంగంపేటలోని శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వి.రమ్యసుధను పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ సదస్సులో జాతీయ ఉత్తమ పరిశోధన ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రమ్యసుధను హెచ్‌ఎం వి.పార్థశారధి అభినందించారు. జపాన్, మలేసియా, నేపాల్ వంటి దేశాల్లోనూ ఈమె సదస్సుల్లో పాల్గొని నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు.

అంతర్జాతీయ ఎగుమతులకు ఊతమివ్వాలి

కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న రత్నం అయ్యప్ప

కడియం, న్యూస్‌టుడే: కడియం నర్సరీ రైతులకు అంతర్జాతీయ ఎగుమతుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ కీర్తి చేకూరిని కడియం నర్సరీ సంఘ అధ్యక్షుడు రత్నం అయ్యప్ప కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ సంఘం కార్యవర్గ సభ్యులు ఆమెతో మంగళవారం భేటీ అయ్యారు. ఎగుమతులు, ప్రభుత్వం తరఫున అందించాల్సిన ఇతర సాంకేతిక పరిజ్ఞాన విధానాలపై కలెక్టర్‌కు సంఘం అధ్యక్షుడు రత్నం అయ్యప్ప వివరించారు. రైతులకు అవసరమైన సోలార్ విద్యుత్తు మోటార్ కనెక్షన్లు రాయితీపై అందించాలని కలెక్టర్‌ను కోరారు. అందుకు ఆమె స్పందిస్తూ మట్టిరహిత విధానంపై రైతులు దృష్టి సారించాలని, టిష్యూ కల్చర్ ల్యాబ్, కోకోపిట్ వినియోగంపై చర్చించారు. జేసీ మేఘ స్వరూప్, రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ డైరెక్టర్ వడగల బుచ్చిరాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు, మండల శాఖ అధికారి లావణ్య, కార్యవర్గ సభ్యులు బోడపాటి గోపి, నాగు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపారు.. పతకాలు సాధించారు..

ధవళేశ్వరం, మోరంపూడి: ఇటీవల కాకినాడలో జరిగిన ఫస్ట్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో రాజమహేంద్రవరం గ్రామీణ ప్రాంతానికి చెందిన వివిధ పాఠశాలల(ప్రభుత్వ, ప్రైవేటు) విద్యార్థులు ప్రతిభతో పతకాలు సాధించారు. మంగళవారం తనను కలిసిన విద్యార్థులను కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. ఆమె మాట్లాడుతూ అమ్మాయిలు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలన్నారు. విజేతల్లో జాక్వెస్, వెంకట కావ్యశ్రీ ఉన్నారు. కోచ్‌లు అరుణ్‌కుమార్, సుధీర్‌కుమార్, అనూష తేజశ్వని, స్కూల్ డైరెక్టర్ సూర్యకుమారి, ఉమెన్స్ కళాశాల పీడీ సుధారాణి పాల్గొన్నారు.

రోడ్డు పక్కన వాహనాలు నిలిపితే చర్యలు

నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటుచేయిస్తున్న పోలీసులు

గోకవరం, న్యూస్‌టుడే: పరిశ్రమలకు వచ్చే వాహనాలను రోడ్డు పక్కన నిలిపితే చర్యలు తప్పవని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. గోకవరం నుంచి కోరుకొండ వెళ్లే దారిలో హెచ్‌పీ గ్యాస్, ఆయిల్ టెర్మినల్, ఇండెన్ గ్యాస్ టెర్మినల్, ఇథనాల్ పరిశ్రమలకు రోజూ పెద్దఎత్తున వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆయా పరిశ్రమల వద్ద రోడ్డుకు ఇరువైపులా నిలుపుతున్న లారీల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆయా ప్లాంట్లకు చెందిన పార్కింగ్ ప్రదేశాలలో తప్ప రోడ్డు పక్కన నిలపకూడదని మంగళవారం పరిశ్రమల ప్రతినిధులకు పోలీసులు నోటీసులు అందజేశారు. దీంతో పాటు నోపార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేశారు.

కనువిందు చేస్తున్న పుష్పగుచ్ఛాలు

రూ.2, 3 వేలల్లో పలుకుతున్న పుష్పగుచ్ఛాలు

కడియం, న్యూస్‌టుడే: విరుల రాజధానిగా పేరు గాంచిన కడియపులంకలో నూతన సంవత్సర వేడుకల సందడి మొదలైంది. విభిన్న రకాల పూలతో ప్రత్యేక పుష్పగుచ్ఛాల తయారీలో ఇక్కడి పూల వర్తకులు నిమగ్నమయ్యారు. రెండు రోజుల ముందు నుంచి వీటి తయారీపై శ్రద్ధ చూపుతున్నారు. ఇప్పటికే సమీప జిల్లాల నుంచి భారీగా ఆర్డర్లు రావడంతో రాత్రి, పగలు తేడా లేకుండా పలు రకాల బొకేలను తయారు చేస్తున్నారు. రూ.500 నుంచి రూ.5వేల వరకు విలువైన పుష్పగుచ్ఛాలను అందుబాటులో ఉంచారు. వినూత్నంగా నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపే వారికి అనుగుణంగా ప్రత్యేక బొకేలను సిద్ధం చేశామని దుకాణదారులు వివరించారు. కడియపులంక రహదారి సమీపంలో కొలువైన పలు దుకాణాలలో వీటిని తిలకించి నచ్చిన వాటిని ముందుగానే కొనుగోలు చేస్తున్నారు.

మృదంగంలో ప్రభుత్వోపాధ్యాయుడి ప్రతిభ

మోరంపూడి: శాటిలైట్ సిటీ ఏ-బ్లాక్ ప్రభుత్వ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు చక్రవర్తి మృదంగంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి మంగళవారం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ధ్రువపత్రం అందుకున్నారు. నాలుగేళ్ల కోర్సు పూర్తి చేసుకుని, శ్రీవిజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో జూన్‌లో నిర్వహించిన పరీక్షల్లో విజయం సాధించానన్నారు. సంగీత కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసశర్మ, గురువు కృష్ణమూర్తి, ఎంఈవోలు తులసీదాస్, కిరణ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

చిన్నారుల క్రిస్మస్ సందడి

బొమ్మూరు: నేతాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో క్రిస్మస్ వేడుక నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ తాత, ఏంజెల్స్ వేషధారణల్లో అలరించారు. అనంతరం కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థన చేశారు.

మృతుని కుటుంబానికి పరిహారం అందించేందుకు అంగీకారం

రాజానగరం: నగర శివారులోని ఒక పరిశ్రమ కార్యాలయంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న జోగిప్రసాద్ విధి నిర్వహణలో గుండెపోటుతో మరణించాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సదరు కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. చర్చలు ఫలించకపోవడంతో వారు మంగళవారం ఆ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఎట్టకేలకు మృతుని కుటుంబానికి రూ. రెండు లక్షల ఆర్థికసాయం అందించేందుకు కంపెనీ యాజమాన్యం అంగీకరించడంతో వారు ఆందోళన విరమించారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారం తగ్గించాలి

రాజానగరం: ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, యాప్‌ల భారం తగ్గించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని, ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు సౌకర్యాన్ని సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయడం ద్వారా ఉపశమనం కలిగించే మార్గం సుగమం చేయాలని ఏపీ ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.డి.సత్యనారాయణ రెడ్డి, అన్ను వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజానగరంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల డ్రాపౌట్ రేట్ తగ్గించడానికి ప్రతి దళిత వాడలో పాఠశాలల పని వేళల అనంతరం విద్యా బోధనకు ట్యూటర్‌ను నియమించాలని, 12 పీఆర్సీని ప్రకటించి మధ్యంతర భృతిని సంక్రాంతి కానుకగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ముఖ్య సలహాదారు పి.దుర్గారావు, గౌరవ అధ్యక్షులు కె.డేనియల్, కోశాధికారి ఎ.అప్పన్న పాల్గొన్నారు.

జీఎస్ఎల్ విద్యార్థుల ప్రతిభ

విజేతలను అభినందిస్తున్న డా.గన్ని భాస్కరరావు

రాజానగరం, న్యూస్‌టుడే: హైదరాబాద్ వేదికగా నిర్వహించిన జాతీయ సమైక్యతా శిబిరంలో రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం తమ ప్రతిభను ప్రదర్శించి విజేతలయ్యారు. ఈ నెల 22 నుంచి 28 వరకు శిబిరం కొనసాగింది. డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధి నుంచి ఎంపికైన ప్రత్యేక బృందం ఈ శిబిరంలో పాల్గొంది. ఈ బృందానికి జీఎస్ఎల్ వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.వాణిమాధవి నేతృత్వం వహించారు. విశ్వవిద్యాలయం పరిధి నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కాగా అందులో ముగ్గురు జీఎస్ఎల్ వైద్య కళాశాలకు చెందిన షేక్ షాహీద్, కె.హర్షవర్ధన్, డి.సిరిచంద్రిక కావడం విశేషం. ఈ శిబిరంలో మన రాష్ట్ర సంప్రదాయాలు, జానపద నృత్యాలు, పాటలను ఇతర రాష్ట్రాల వారికి పరిచయం చేయడంతో పాటు వారి సంస్కృతిని మన విద్యార్థులు తెలుసుకున్నారని ఆమె మంగళవారం తెలిపారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు వర్షిణి ఎంపిక

రాజానగరం: జనవరి ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి మహిళల అండర్ - 19 క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు మండలంలోని పాలచర్ల గ్రామానికి చెందిన గంగిశెట్టి వర్షిణి బయలుదేరి వెళ్లింది. మధ్యప్రదేశ్‌లోని శివపురి పట్టణంలో ఈ పోటీలు నిర్వహించనున్నారని ఆమె తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలోని కె.ఆర్.స్టేడియంలో నవంబరు 6, 7, 8 తేదీలలో జరిగిన 69వ ఎస్‌టీఎఫ్ఐ రాష్ట్రస్థాయి అండర్ - 19 క్రికెట్ పోటీల్లో ఆల్‌రౌండర్‌గా ప్రతిభ కనబరచడంతో వర్షిణి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను దివాన్‌చెరువులోని ఓక్‌ఉడ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతూ మరోవైపు ఓ కోచింగ్ సెంటర్‌లో తర్ఫీదు తీసుకుంటున్నట్లు తెలిపింది. రైతు కుటుంబానికి చెందిన గంగిశెట్టి రాజేంద్ర, రత్నగౌతమి దంపతుల కుమార్తె వర్షిణి. తన కుమార్తెకు క్రికెట్‌పై ఉన్న ఆసక్తిని గమనించి చదువుతోపాటు క్రికెట్‌లో మంచి శిక్షణ అందించానని రాజేంద్ర తెలిపారు.

వైద్య కళాశాలలో ఉత్సాహంగా క్రీడాపోటీలు

రాజానగరం: ఆటలు పోటీ పడే స్వభావాన్ని, క్రీడాస్ఫూర్తిని సహోద్యోగుల పట్ల స్నేహ సంబంధాలను పెంచుతాయని, జీఎస్ఎల్ విద్యా సంస్థల ఛైర్మన్ డా.గన్ని భాస్కరరరావు అన్నారు. జీఎస్ఎల్ వైద్య, విద్యా సంస్థల్లో మొదటిసారిగా బోధనేతర సిబ్బందికి మంగళవారం క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు ఫైనాన్స్ డైరెక్టర్ జి.రామకృష్ణ బహుమతులు అందజేసారు. సంస్థలో మొత్తం 643 మంది బోధనేతర సిబ్బంది ఉండగా వారిలో సుమారు 120 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో బొమ్మలకొలువు

రాజానగరం: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రాజెక్టు కార్యాలయాల్లో రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆయా కేంద్రాల్లో బొమ్మలు, చిత్రాలను అందరికీ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. అంగన్‌వాడీ కేంద్రంలోకి ప్రవేశించిన వెంటనే ఆయా బొమ్మలను సులభంగా అర్థం చేసుకునే విధంగా వాటిని తీర్చిదిద్దారు. రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ బొమ్మల కిట్లను అందజేశారు. సఖి - వన్‌స్టాప్ సమావేశాల ఉద్దేశం, లెక్కలు సులువుగా నేర్చుకోవడం, బాల్యవివాహాలతో ఎదురయ్యే ముప్పు, వివిధ కార్యక్రమాల సంసిద్ధతకు సంబంధించిన బొమ్మలతో కొలువు ఏర్పాటు చేశారు. కేంద్రంలోకి వెళ్ళిన వెంటనే ఈ బొమ్మల కొలువు అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది.

ఆకర్షణీయంగా బొమ్మల కొలువు

ప్రయాణికుల్లా ఎక్కుతారు.. దొరికిందంతా దోచేస్తారు

● అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ ● రూ.75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బస్సులు, ఆటోల్లో ప్రయాణిస్తూ ప్రయాణికుల సంచుల్లో ఉన్న బంగారు నగలు దొంగిలించే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. కడప శివారున ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. ఇటీవల ఎర్రగుంట్లలో ఓ చోరీ కేసు నమోదైంది. ఆ విచారణలో భాగంగా ఈ ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగదు, ఒకటిన్నర కిలో వెండి, రూ.61 వేలు నగదు, ఒక కారు, రెండు చరవాణులు జప్తు చేశారు. ఈ ముఠాపై కడప జిల్లాలో 23 కేసులున్నాయి. ఈ ముఠాలో పదుల సంఖ్యలో కేసులు నమోదైన ముగ్గురిపై మొదటిసారిగా జిల్లా పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నారు. అరెస్టైన వారిలో తూర్పు గోదావరి జిల్లా గోకవరం, రాజమహేంద్రవరంలోని టి.నగర్‌కు చెందిన పోసమ్మ, పోతురాజు, అంబటి లక్ష్మీ అలియాస్ పిచ్చిలక్ష్మీ, పులివెందులకు చెందిన అరుణ, చేబ్రోలు మండలం వడ్లమూడికి చెందిన పాల శ్రీకాంత్, పాలసుమతి, పాలవంశీ, పాల ప్రేమ్‌కుమార్, కాకినాడ జిల్లా ఏలేశ్వరానికి చెందిన నాగళ్ల శివకుమార్ ఉన్నారు. అరెస్టైన వారిలో పోషమ్మపై 15 కేసులు, ఆమె భర్త పోతురాజుపై 42, అంబటి సీత అలియాస్ పిచ్చి లక్ష్మీపై 10 కేసులు, కావేటి అరుణ, పాలశ్రీకాంత్‌పై ఒక్కో కేసు చొప్పు నమోదయ్యాయని చెప్పారు. ముఠాలో మొదటి సారిగా జిల్లా పోలీసులు పోషమ్మ, ఆమె భర్త పోతురాజు, వీరి అనుచరురాలు అంబటి సీత అలియాస్ పిచ్చి లక్ష్మీలపై పీడీ యాక్టు నమోదు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ విశ్వనాథ్‌రెడ్డి ఎస్సై నాగమురళి, ఏఎస్సై రాజారెడ్డి, సిబ్బంది అల్ఫ్రెడ్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్, వీర పోతులూరయ్య, మునీంద్ర, రామచంద్ర, చంద్ర, జయంతి, వల్లీ, ఉన్నారు.

దారి దోపిడీ కేసులో ఒకరి అరెస్ట్

కడియం: దారి దోపిడీకి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 25న మాధవరాయుడుపాలెం చైతన్యనగర్‌కు చెందిన దువ్వారపు శాంతమ్మ రాత్రి రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో దిగి వేమగిరి జక్కంపూడినగర్‌కు చెందిన దాసరి వీరవెంకట దుర్గాప్రసాద్‌ను చైతన్యనగర్‌లో దించాలని కోరారు. వాహనంపై తీసుకువెళ్తున్న క్రమంలో కత్తితో బెదిరించి బంగారు చెవిదుద్దులు, రూ.5 వేలు లాక్కుని ఆమెను వదిలేసి పరారయ్యాడు. బాధితురాలు కడియం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నాగదుర్గాప్రసాద్ చోరీ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి రెండు బంగారపు చెవిదుద్దులు, నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తణుకు (00925), యర్రమిల్లివారివీధి, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది. (స్థిరాస్తి కొరకు)

ఋణగ్రహీత: (1) మెసర్స్ రాధాకృష్ణ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ తేతల దినేష్ రెడ్డి, తండ్రి: శ్రీ తేతల వెంకట కృష్ణారెడ్డి, డోర్‌నెం. 36-3-142/1, ఫ్లాట్‌నెం1, గ్రౌండ్ ఫ్లోర్, కొమ్ముల పెద్దిరాజు ప్లాజా, పైడిపర్రు, రెవెన్యూ వార్డు నెం. 15, శ్రీరామ్‌నగర్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211, (2) మెసర్స్ రాధాకృష్ణ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ నీలపాల శివరామకృష్ణ, తండ్రి: గంగరాజు, డోర్‌నెం. 36-3-142/1, ఫ్లాట్‌నెం1, గ్రౌండ్ ఫ్లోర్, కొమ్ముల పెద్దిరాజు ప్లాజా, పైడిపర్రు రెవెన్యూ వార్డు నెం. 15, శ్రీరామ్‌నగర్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా

హామీదారులు : (1) శ్రీ తేతల దినేష్‌రెడ్డి, తండ్రి : శ్రీ తేతల వెంకట కృష్ణారెడ్డి, డోర్‌నెం. 2/1ఎ, గాంధీ బొమ్మ వీధి, బిక్కవోలు మండలం, కోమరిపాలెం, తూర్పుగోదావరి జిల్లా - 533 346, (2) శ్రీ నీలపాల శివరామకృష్ణ, తండ్రి : గంగరాజు, బోర్డు స్కూలు దగ్గర, చక్రద్వారబంధం, రాజానగరం, తూర్పుగోదావరి జిల్లా -533 294. (EB-MSME-CC-USUAL CREDIT DISPEN A/c No.43543966715)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 25-13-17/1, యర్రమిల్లివారి వీధి, మెయిన్‌రోడ్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి తేది. 15-09-2025న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,48,46,136/- (మూడు కోట్ల నలభైఎనిమిది లక్షల నలభైఆరు వేల ఒకవంద ముప్పదిఆరు రూపాయలు మాత్రమే) తేది. 14-09-2025 వరకు తేది 15-09-2025 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 18-11-2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 20-11-2025న ప్రజాశక్తి (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోపు తిరిగి చెల్లించకపోతే, క్రింద వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా పెట్టిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లు / కొటేషన్లను ఆహ్వానించడం ద్వారా బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని మీకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.

బ్యాంకువారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు

శ్రీ నీలపాల శివరామకృష్ణ, తండ్రి: శ్రీ గంగరాజు, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5682/2011 తేది 11-7-2011 మరియు రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5925/2011 తేది 18-07-2011.

గతంలో తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ గ్రామీణ మండలం, ఇంద్రపాలెం, సూర్యారావు పేటలోని ఆర్.ఎస్. నెం.23/4లో మొత్తం 195 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆస్తి మొత్తం రెండు అంశాలలో (183 చదరపు గజాలు + 12 చదరపు గజాలు) ఉంది. ఇందులో డోర్‌నెం.5-108గల ఆర్.సి.సి. నివాస భవనంలోని అన్ని సౌలభ్య హక్కులు, నీటి వనరులు మొదలైనవి ఉన్నాయి.

ఐటమ్ నెం.1 : 183 చ॥గ॥లకు స్థలమునకు సరిహద్దులు : **తూర్పు:** గీసాల చిన్న కామ రాజు యొక్క దారి మరియు ఇల్లు మరియు స్థలము, **పడమర** : రోడ్, **దక్షిణం:** కేతా సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం, **ఉత్తరం:** నీలపాల సూర్య భవాని గారి ఇల్లు మరియు స్థలం.

ఐటమ్‌నెం.2: 12 చ॥గ॥లకు స్థలమునకు సరిహద్దులు : **తూర్పు** : గీసాల కామరాజుగారి ఇల్లు, **పడమర** : ఐటమ్ నెం1 చెందిన ఇల్లు మరియు స్థలం. **దక్షిణం** : కేత సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం. **ఉత్తరం** : నీలపాల సూర్యభవాని గారి ఇల్లు మరియు స్థలం

1 మరియు 2 అంశాల మొత్తం విస్తీర్ణం 195 చదరపు గజాలు, ఆర్.సి.సి. భవనం మరియు దానిపై ఉన్న అన్ని సులభతర హక్కులతో కలిపి.

తేది : 24-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం : తణుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

ఉండ్రాజవరం: పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయటానికి కృషి చేస్తున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి స్మృతి సమ్మేళనంలో భాగంగా మంగళవారం ఉండ్రాజవరంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఏపీ ప్రైవేట్‌పాఠశాలల సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు తదితరుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించటానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. నాయకులు కె.సత్యనారాయణ, సీహెచ్ బాలాజీ, మొర్ల ప్రమోద్, బళ్ల లీలాకృష్ణ, అత్తిన శివరామకృష్ణ, వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దుర్గేష్ పర్యటన

నేడు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు నియోజకవర్గంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ నెల 31న మంత్రి కందుల దుర్గేష్ పాల్గొంటారు. ఉదయం 6 గంటలకు పెరవలి మండలం అన్నవరప్పాడు, 7.30 గంటలకు ఉండ్రాజవరం మండలం పడమర, 9 గంటలకు నిడదవోలు మండలం రావిమెట్ల గ్రామాల్లో పర్యటిస్తారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నిడదవోలు: పురుషోత్తపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని విజ్జేశ్వరం గ్రామానికి ఈ నెల 31న విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు నిడదవోలు డివిజన్ ఈఈ ఎస్.నారాయణ అప్పారావు మంగళవారం తెలిపారు. ఆర్డీఎస్‌ఎస్ పనుల నిమిత్తం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

పొగాకు పంటకు తెగుళ్ల బెడద

పొగాకు తోటను దున్నేస్తున్న రైతు

గోపాలపురం: ఈ ఏడాది పొగాకు పంట మొదట్లోనే రైతులకు ఎదురుదెబ్బ తగిలింది. ఉదయం ఎంతో నిగనిగలాడే పొగాకు మొక్కలు సాయంత్రానికి వాడిపోయి, తెల్లవారేసరికి చనిపోతున్నాయి. మార్కెట్‌లో దొరికే అన్ని మందులు పిచికారీ చేసినా ప్రయోజనం ఉండటం లేదు. తెగులు సోకిన మొక్కలు ఎక్కువగా ఉండటంతో గోపాలపురానికి చెందిన రైతు టి.సత్యనారాయణ సుమారు రెండు ఎకరాల పంటను మంగళవారం ట్రాక్టరుతో దున్నేశారు. లక్షలాది రూపాయల నష్టం వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సీఐటీయూ మహాసభల విజయవంతానికి పిలుపు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు అన్నారు. ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం కొవ్వూరు పురపాలక కార్యాలయం వద్ద సంఘ జెండాను ఆవిష్కరించారు. పురపాలకసంఘ కార్మిక నాయకురాలు అల్లం వెంకటలక్ష్మి, సంగంరెడ్డి వెంకటరమణ, కల్యాణిపద్మ పాల్గొన్నారు.

తాగి నడపొద్దు.. ప్రాణాలపైకి తెచ్చుకోవద్దు

- కొత్త వత్సర వేళ పోలీసుల హెచ్చరిక
- ప్రమాద మృతుల్లో యువతే అధికం

న్యూస్‌టుడే – కొవ్వూరు పట్టణం

మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం కారణంగా రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రాణాలు కోల్పోతున్న వారిలో 30 ఏళ్ల లోపు వారు ఎక్కువగా ఉండటం గమనార్హం. మద్యం మత్తులో వేగంగా దూసుకెళ్లడం, అదుపు తప్పి రహదారి విభాజకాలను ఢీకొట్టడం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇతర వాహన చోదకుల మృతికి కూడా కారణమవుతున్నారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు తీరని వ్యథ మిగులుస్తున్నారు. కొందరు అవయవాలను కోల్పోయి జీవనానికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నూతన సంవత్సర వేడుకల వేళ యువత మద్యం మత్తులో వాహనాలు నడిపే అవకాశం ఉండటంతో నియంత్రించడంపై పోలీసులు దృష్టి పెట్టారు.

చోదకుడి పరిస్థితిపై తనిఖీ చేస్తున్న కొవ్వూరు గ్రామీణ సీఐ విజయ్‌బాబు

- సబ్ డివిజను: కొవ్వూరు
- సర్కిళ్లు: కొవ్వూరు, నిడదవోలు, దేవరపల్లి
- పోలీసు స్టేషన్లు: 11

ఎక్కడికక్కడ తనిఖీలు..

కొవ్వూరు బస్టాండు, గామన్, రోడ్ కం రైలు వంతెన, విజయవిహార్, మెరకవీధి కూడలి, నిడదవోలు గణేష్‌చౌక్, బస్టాండు సమీపం, పాటి మీద, దేవరపల్లి డైమండ్ జంక్షన్, బస్టాండు వద్ద, గోపాలపురం, ఏలూరు వైపు వెళ్లే కూడలి, అన్ని స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్లలోనూ తనిఖీలు చేపడుతున్నారు.

ఏడాది కాలంలో..

- నిబంధనల ఉల్లంఘనలపై ఈ–చలానాలు: 11,135
- చలానాల ద్వారా ఆదాయం: రూ.56.06 లక్షలు
- బహిరంగంగా మద్యం తాగిన కేసులు: 4,188
- మద్యం మత్తులో డ్రైవింగ్: 188

శ్వాస పరీక్షలు.. వేలిముద్రలు..

కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో పోలీసు తనిఖీలను ముమ్మరం చేశారు. చోదకులకు శ్వాస పరీక్షలు చేసి ఎంత శాతం మద్యం తాగారన్నది గుర్తిస్తున్నారు. వేలిముద్రల ద్వారా గతంలో ఉన్న చలానాల వివరాలు తెలుసుకుంటున్నారు. కేసుల్లో పట్టుకున్న కొందరిని న్యాయస్థానాల్లో హాజరుపరచగా రూ.10 వేలు జరిమానా విధించారు. ● అతిగా మద్యం తాగి వాహనం నడిపిన వారిని రెండు నుంచి వారం రోజులు జైలుకు పంపించారు. నిబంధనలు అతిక్రమించిన కొందరితో స్వచ్ఛత పనులు చేయించారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు

మద్యం మత్తులో వాహనం నడిపితే నియంత్రణ శక్తి కోల్పోతారు. ఏడాదంతా తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారి నుంచి అపరాధ రుసుము వసూలు చేశాం. కొత్త సంవత్సరం ప్రారంభమయ్యే తరుణంలో మద్యం జోలికి పోవద్దని యువతకు సూచిస్తున్నాం. రహదారి నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

– జి.దేవకుమార్, డీఎస్పీ, కొవ్వూరు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి నిడదవోలుకు చెందిన దిద్దిపూడి సిద్ధార్థ్, వెంకటఅభిరామ్ కుటుంబ సభ్యులు మంగళవారం రూ.1,02,000 విరాళం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

ఆప్కాబ్ ఛైర్మన్‌ను కలిసిన నేతలు

దేవరపల్లి: దేవరపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘం వందో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన క్యాలెండర్‌ను అందించినట్లు సొసైటీ ఛైర్మన్ ఉప్పులూరి రామారావు తెలిపారు. నాయకులు గన్నమని హరికృష్ణ, కార్యదర్శి కల్లూరి శ్రీనివాస్‌శర్మ, సురేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.

ప్రతిభ చూపారు.. ప్రశంసలు పొందారు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉత్సాహంగా పోటీలు

విజేతలతో మద్దూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పైడితల్లి

క్విజ్ పోటీల్లో విద్యార్థులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు మండల పరిధిలోని మద్దూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలను మంగళవారం నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని సమాధానాలను రాసి ప్రతిభను చాటారు. విద్యార్థులు వి.పుష్పలతఅరుణ (9వ తరగతి), డి.గణేష్ (7వ తరగతి), ఎం.వెంకటేశ్వరరావు (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.పైడితల్లి చేతుల మీదుగా విజేతలకు అందించారు. పీడీ పీవీ అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎంఎంఎం ఉన్నత పాఠశాలలో..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణ పరిధిలోని పీఎంఎంఎం ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలను మంగళవారం నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని సమాధానాలను రాసి ప్రతిభకు సానబెట్టారు. సీహెచ్ శివరామ్ (10వ తరగతి), జి.శ్యామ్‌కిరణ్ (10వ తరగతి), ఎస్.సతీష్ (7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

విజేతలతో పీఎంఎంఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పుష్కరాలు శోభాయమానంగా నిర్వహిస్తాం

ఎంఈవో సుధాకర్‌కు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రాబోయే పుష్కరాలను శోభాయమానంగా జరిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. 2025లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై కొవ్వూరు తెదేపా కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. పుష్కరాల నేపథ్యంలో సుమారు రూ.470 కోట్లతో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న పనులపై వివరించారు. కొవ్వూరు రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు రూ.17 కోట్లు మంజూరు కానున్నాయని, పట్టణ వాసులకు రూ.70 కోట్లతో తాగునీటి పథకాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, కొవ్వూరు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు అర్జెల్లి రామకృష్ణ, బేతిన నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

చాగల్లు: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరులోని పార్టీ కార్యాలయంలో ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఊనగట్ల సొసైటీ ద్వారా అధ్యక్షుడు బొల్లిన శివనాగేంద్ర అందించిన రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ఎంఈవో సుధాకర్‌కు అందించారు. అదనపు తరగతుల నిర్వహణ నేపథ్యంలో విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ఈ నిధులు అందిస్తున్నట్లు శివనాగేంద్ర తెలిపారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల హరిబాబు, తదితరులు ఉన్నారు.

డీలర్ల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దూదిపాల

నల్లజర్ల: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చౌకడిపో డీలర్ల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ప్రకాశరావుపాలేనికి చెందిన డీలర్ దూదిపాల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా చీమకుర్తి నరసింహమూర్తి ఎన్నికయ్యారు. జిల్లా సంఘ అధ్యక్షుడు బంగ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం డీలర్లకు ఇచ్చే కమీషన్ పెంచాలని, ప్రతిడిపోలో సహాయకుడిని ఏర్పాటు చేయాలని, ఆకస్మికంగా డీలరు మృతిచెందితే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి వెంకన్న విజ్ఞప్తి చేశారు.

విద్యుత్తు ఉద్యోగుల సంఘ కార్యవర్గం

నిడదవోలు: నిడదవోలు విద్యుత్తు కార్మిక భవనంలో ఏపీఈఈ యూనియన్(1104) సర్వసభ్య సమావేశాన్ని డివిజన్ అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. డిస్కం అధ్యక్షుడు వీవీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్-2ను జూనియర్ లైన్‌మెన్‌గా డిపార్టుమెంట్‌లో విలీనం చేశారని, ఇది జేఏసీ సాధించిన విజయమన్నారు. రెండేళ్ల కాలానికి డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పీవీ సత్యనారాయణ, కార్యదర్శిగా గంటా సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వి.చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పీఎం ముసలయ్య, పిల్లి జగదీష్ ఎన్నికయ్యారు. సంఘ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎస్.నరసింహారావు, కార్యదర్శి మలకలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యులను అభినందిస్తున్న సంఘ నాయకులు

ముక్కోటి.. పులకించిన భక్తకోటి

దేవరపల్లిలో స్వామివారి తిరుచ్చి ఉత్సవం

ఖండవల్లిలో స్వామివార్ల గ్రామోత్సవం

న్యూస్‌టుడే బృందం

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వైష్ణవ ఆలయాల్లో స్వామి వారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున సుప్రభాతసేవ, విష్ణు సహస్రనామ పారాయణ, తిరుప్పావై పాశుర పఠనం, వేద పారాయణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పలు వాహనాల్లో గ్రామోత్సవాలు నిర్వహించారు. ఆలయాల్లో భజనలు చేశారు. కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం, దేవరపల్లి, చాగల్లు, పెరవలి, తాళ్లపూడి, నల్లజర్ల, ఉండ్రాజవరం మండలాల్లో వేంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి, శ్రీరాముడు, మదనగోపాలస్వామి, వరదనాథస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు. పలు ఆలయాల వద్ద అన్నసమారాధనలు నిర్వహించారు.

అనంతపల్లిలో మదనగోపాలస్వామి గ్రామోత్సవం

తాళ్లపూడి: పుష్పాలంకరణలో..

గోపాలస్వామికి పూజ చేస్తున్న అర్చకులు

మునిపల్లిలో..

వెలగదుర్రులో..

పెరవలి మండలంలో కలకలం

పెరవలి: తెలంగాణలోని నాచారంలో వృద్ధురాలిని హత్యచేసిన కేసులో నిందితుడు అంజిబాబు పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి చెందినవాడని తెలిసి గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గ్రామంలో ఇతని తండ్రి వెంకన్న వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అంజిబాబుపై గంజాయి, ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులు ఉన్నట్లు చెబుతున్నారు. వృద్ధురాలి హత్య కేసులో మరో నిందితుడు ఖండవల్లికి చెందిన యువరాజుపైనా ద్విచక్ర వాహనాల చోరీ కేసులు ఉన్నాయంటున్నారు. బైక్ మెకానిక్‌లైన వీరిద్దరూ పెరవలి మంలానికి చెందిన వారు కావడంతో కలకలం రేగింది.

APSFC

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

విజయవాడ బ్రాంచి

1వ అంతస్థు, ప్లాటు నెం.ఓహెచ్‌టి-2, యల్ఐఆర్-3, ఇండస్ట్రియల్ ఎస్టేట్, జవహర్ ఆటోనగర్, విజయవాడ-520007, ఫోన్: 0866-2463934, 9491285898, E-mail: vijayawada@apsfc.com

స్వాధీనతా ప్రకటన

(అనుబంధము IV చట్టములోని రూల్ 8(1)) (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము **ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు ప్రకారం సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : మెస్సర్స్ ఆశిష్ అమృత్‌లాల్ పౌల్ట్రీ ఫామ్,** యస్.నెం.46/1ఎ & 46/2, రామన్నపాలెం గ్రామము, కాకార్ల గ్రామపంచాయితీ, యన్.టి.ఆర్. జిల్లా వార్లను నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.30-09-2025** నాటికి **రూ.1,84,14,647/- (అక్షరాల ఒక్క కోటి ఎనభైనాలుగు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల నలభైఏడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ & ఇతర ఖర్చులు మొ॥నవి ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.13-10-2025 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.** ఋణగ్రహీత/హామీదారు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత/ఆస్తి యజమాని మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.26-12-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ అస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **ది.30-11-2025 నాటికి రూ.1,89,03,304/- (అక్షరాల ఒక్క కోటి ఎనభైతొమ్మిది లక్షల మూడు వేల మూడు వందల నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్టులు మొ॥నవి **ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, విజయవాడ శాఖ** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా-534350, కొవ్వూరు, నందమూరి రోడ్, హెచ్.పి. గ్యాస్ గోడౌన్ దగ్గర సర్వే నెం.637/3, అసెస్‌మెంట్ నెం.1076006754, డి.నెం.4-2-57/1/1 లోని 200 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమి మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన ఆస్తి. దీనికి హద్దులు : తూర్పు : శ్రీ కంఠమణి అప్పారావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి; **పడమర :** కొవ్వూరు నుండి నందమూరు వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** శ్రీ పుప్పాల కిషోర్‌కు చెందిన ఆస్తి, **దక్షిణం :** 6 అ॥ల వెడల్పుగల రోడ్డు/ ఉమ్మడి నడకమార్గం.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 26-12-2025 సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్.

ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్లలో నాదెళ్ల శ్రీనివాసరావు కుటుంబం తీర్థయాత్రలకు వెళ్లడంతో దుండగులు ఇంటి తాళాలను పగలగొట్టి బీరువాలో ఉన్న 12 కాసుల బంగారు ఆభరణాలు, నగదు చోరీ చేశారు. మంగళవారం ఉదయం వారు ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగలగొట్టి ఉన్నట్లు గుర్తించారు. బంగారం, నగదు అపహరణపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్టు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

పెంకుటింట్లో అగ్నిప్రమాదం

గోపాలపురం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దాపురం గ్రామంలో సాలి లక్ష్మికి చెందిన పెంకుటిల్లు సోమవారం రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా పాక్షికంగా దగ్ధమైంది. మంటలు వ్యాపించడంతో ఇంట్లోనివారు అప్రమత్తమై బయటకు వచ్చేశారు. ఇంట్లోని సామగ్రి కాలిపోయింది. బాధితులను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, నాయకులు కొర్లపాటి అన్నవరం, సూరిబాబు పరామర్శించి బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. ఆర్‌అండ్‌ఎం ఫౌండేషన్ ఛైర్మన్ ఘంటా మధుకృష్ణ రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

గోపాలపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి అంటేనే పల్లె పండుగ అని, ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో పలు పోటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. వేళ్లచింతలగూడెంలో ఏటా సంక్రాంతి సంబరాలు పేరుతో నిర్వహించే క్రికెట్ పోటీలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. గత ఐదేళ్ల నుంచి ఆర్‌అండ్‌ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని సంస్థ ఛైర్మన్ ఘంటా మధుకృష్ణను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, సర్పంచి గోళ్ళ కుమార్, గ్రామస్థులు పిన్నమనేని చిన్నబాబు, పరిమి జగదీష్, గోపాలకృష్ణ, యిల్లూరి రాము, పిన్నమనేని నాగేంద్ర, దుగ్గిరాల సుబ్బారావు, శ్రీనివాసరావు, చిట్టిబాబు, కొర్లపాటి అన్నవరం, గన్నిన మురళీ తదితరులు ఉన్నారు. ● వేళ్లచింతలగూడెంలో ఎమ్మార్పీఎస్-ఎండీఎస్ ఆధ్వర్యంలో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అక్కడే ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రయాణికుల మినీ విశ్రాంతి భవనం నిర్మాణానికి పనులు ప్రారంభించారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

ఆర్థిక సాయం అందజేత

నల్లజర్ల: ఇటీవల సుభద్రపాలెంకు చెందిన తిప్పనబోయిన శ్రీనివాసరావు ఆయిల్‌పాం గెలలు కోస్తుండగా చేతితో ఉన్న ఇనుపరాడ్‌కు విద్యుత్తు సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మంగళవారం త్రీఆయిల్‌పాం సంస్థ రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు అందించారు.

విధ్వంసం సృష్టిస్తే జైలు ఖాయం: ఎమ్మెల్యే మద్దిపాటి

నల్లజర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రాజారెడ్డి పాలన సాగడం లేదని అంబేడ్కర్ రాజ్యాంగం ఉందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మంగళవారం ప్రకాశరావుపాలెం తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జగన్ జన్మదిన వేడుకలకు వైకాపా శ్రేణులు వేటకొడవళ్లు పట్టుకుని మూగజీవాల గొంతులు కోసే సంస్కృతిని తీసుకొచ్చి రక్తాన్ని ఫ్లెక్సీలపై చిమ్మి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. పోలీసులు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పోలీసులు, ప్రభుత్వాన్ని భయపెట్టేలా మాట్లాడారని, ఒక ఇరిగేషన్ ఇంజినీర్‌ను చెంపదెబ్బ కొట్టిన విషయం ఆయనకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. రప్పారప్పా అంటే చట్టం చూస్తూ ఊరుకోదని, కత్తులతో విధ్వంసం సృష్టిస్తే జైలుకెళ్లడం ఖాయమన్నారు. దళితులకు శిరోముండనం చేసిన తోట త్రిమూర్తులు, డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబు ఆ పార్టీకి చెందిన వారేనని విమర్శించారు. యువకుడు బొంతా మహేంద్ర మరణానికి మాజీ మంత్రి తానేటి వనిత కారణమన్నారు. పోలీసులను బెదిరించడం వల్ల త్వరలో జైలుకెళ్లడం ఖాయమన్నారు. హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్, ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, లంకా సత్యనారాయణ, రొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఉత్తర ద్వార విలాసం!

ఇస్కాన్ ఆలయ ప్రవేశానికి బారులుతీరిన భక్తులు

శేషశైలవాసుడు.. శ్రీవేంకటేశ్వరుడి దర్శన భాగ్యానికి ఉత్తర ద్వారం దాటుకుని అడుగిడిన వేళ.. 'భక్తి' తాండవమాడింది. లక్షలాది భక్తులు ఇటు బెంగళూరు నుంచి.. అటు శ్రీరంగపట్టణం వరకు సాగించిన గోవింద నామస్మరణ యాత్ర అపూర్వం. వైకుంఠ ఏకాదశి పుణ్యక్షణాల్లో రాష్ట్రంలోని వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. భక్తుల ఆనందం మిన్నంటింది. అందులోని కొన్ని ఘట్టాలను ఇక్కడ చూడొచ్చు.

- న్యూస్‌టుడే, సదాశివనగర

బెంగళూరులోని తిరుమల తిరుపతి ఆలయ ప్రవేశభాగ్యం

పారిశ్రామిక రథం,, కొత్త పుంతలు

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక అంటేనే శాస్త్ర సాంకేతిక (ఐటీ) రంగానికే పరిమితమన్న వాదన చెరిగిపోయి దశాబ్ద కాలం దాటింది. నేడు ప్రపంచశ్రేణి పెట్టుబడిదారులు భారత్‌కు వచ్చారంటే బెంగళూరులో అడుగుపెట్టకుండా తరలి వెళ్లే పరిస్థితి లేదు. దిల్లీ, ముంబయి, పుణె, గుజరాత్‌లోని కొన్ని నగరాలకు పోటీగా కర్ణాటక నగరాలు సిద్ధమయ్యాయి. పెట్టుబడుల సాధనలో దూసుకుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం

కన్నడనాట నూతన విధానం

రాష్ట్ర ప్రభుత్వం 2025-30 నూతన పారిశ్రామిక విధానాన్ని ఇటీవలే ప్రకటించింది. ఐదేళ్ల పారిశ్రామిక విధానానికి శ్రీకారం చుట్టే 2026లో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, ఆటో, విద్యుత్ వాహనం, అంతరిక్ష, డీప్‌టెక్ రంగాలకు గణనీయమైన నిధులు సమకూరనున్నాయి. ఈ విధానం అమలు కోసం లక్ష్యంగా పెట్టుకున్న రూ. 7.5 లక్షల కోట్లలో తొలిదశ నిధులు 2026 మార్చినాటికి విడుదల కానున్నాయి. 2026 ఏడాదిని పారిశ్రామిక విస్తరణ ఏడాదిగా ప్రకటించిన సర్కారు అందుకు తగిన ప్రోత్సాహకాలు అందించేందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధమైంది.

దేశ, విదేశీ పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చర్చలతో ఫలితం భళా (పాతచిత్రం)

● నవ్య పారిశ్రామిక విధానానికి ఆహ్వానం పలికే.. 2026

ఏటేటా సవరించి ప్రకటించే నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేసేందుకు 2026 ఎదురుచూస్తోంది. అంతరిక్షం నుంచి అంకురాల వరకు, విద్యుత్తు వాహనం నుంచి వైమానిక ఉత్పాదన వరకు రాష్ట్రంలో బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ ఏర్పాటైన నేపథ్యంలో రానున్న ఏడాది ఆర్థిక ప్రగతి పరుగుపెట్టటం ఖాయంగా కనిపిస్తోంది.

కంపెనీల దూకుడు

2025-30 నూతన పారిశ్రామిక విధానాన్ని అందిపుచ్చుకుని పెట్టుబడుల పంట పండించేందుకు దేశ విదేశీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇందులో ప్రముఖ ఐఫోన్ల తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ రూ. 2,500 కోట్లు, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ రూ. 1,100 కోట్లు, టాటా పవర్ రెన్యువబుల్ సంస్థ రూ. 950 కోట్లు, వోల్వో రూ. 1,400 కోట్లు, టీవీఎస్ మోటార్ రూ. 1,200 కోట్లు, హావెల్స్ రూ. 710 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాయి.

ఫిబ్రవరి నాటి 'ఇన్వెస్ట్ కర్ణాటక' వేదిక వద్ద ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ తదితరులు

లీప్ నిధులు: స్థానిక ఆర్థికతను మెరుగుపరిచే కార్యక్రమం(లీప్) 2026లోనే మొదలు పెట్టనున్నారు. ఐదేళ్లలో కనీసం ఐదు లక్షల మందికి ఉపాధి అందించటం, బెంగళూరుతో పాటు మైసూరు, మంగళూరు, హుబ్బళ్లి- ధార్వాడ, తుమకూరు, కలబురగి, శివమొగ్గ క్లస్టర్లలో పెట్టుబడుల విస్తరణ, ఎలివేట్, పరిశోధన అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, అంకురాలకు నిధులు అందిస్తారు. లీప్ ద్వారా పారిశ్రామిక వికేంద్రీకరణలో భాగంగా కళాశాలల్లోనే ఇన్నోవేషన్ ల్యాబులు, హ్యాకథాన్‌లు, బూట్ క్యాంప్‌లు, డిజిటల్ క్లినిక్‌లు, కొత్తతరం అంకురాలకు వాణిజ్య వేదికలు సృష్టిస్తారు. ఇందుకు రూ. 1000 కోట్లు కేటాయిస్తారు.

ఏకగవాక్ష విధానానికి రెక్కలు

పెట్టుబడులు, పరిశ్రమకు అనుమతులు ఇచ్చే క్రమంలో సరళీకృత విధానం అమలయ్యేది 2026లోనే. ఈ ఏడాదిలో ఉద్యోగ్ మిత్ర అసిస్టెంట్, సింగిల్ విండో సిస్టమ్(ఎస్‌డబ్ల్యూఎస్)తో 150 వ్యాపార సేవలు, 30 శాఖలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఏకకాలంలో అనుమతి ఇచ్చే వ్యవస్థ రూపుదిద్దుకోనుంది.

కన్నడనాట పెట్టుబడుల దూకుడుకు చిహ్నం

ఉత్పాదక రంగానికి అఫిడవిట్ ఆధారిత అనుమతి(ఏబీపీ) విధానం అమలు చేయటం వల్ల పరిశ్రమలు వేగంగా ప్రారంభించే వీలుంది. వీటికి తోడు కేఐఏడీబీ డిజిటల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ప్రారంభించిన నేపథ్యంలో 2026లో పారిశ్రామిక రంగం వేగం పెంచుకోనుంది.

అంకురాలకు వెన్నుదన్ను

ప్రపంచవ్యాప్తంగా బలమైన ఏఐ పర్యావరణ వ్యవస్థలున్న తొలి 50 నగరాల్లో ఒకటైన బెంగళూరులో డీప్‌టెక్ స్టార్టప్ రంగానికి రూ. 600 కోట్లు ప్రకటించారు. ఏఐతో పాటు మిషన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, రోబోటిక్స్‌లో డీప్‌టెక్ వాడకానికి ఈ నిధులు వినియోగిస్తారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా యూనికార్న్ జాబితాలో చేరిన వంద అంకురాల్లో 40 అంకురాలు బెంగళూరుకు చెందినవి కాగా ఈ ఏడాది వాటి సంఖ్య 50కి చేరేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తారు.

ఆశల వేదిక

ఎంఎస్ఎంఈ ఎగుమతుల ప్రోత్సాహక మండలి నివేదిక ప్రకారం రాష్ట్రంలో పెట్టుబడులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ప్రగతి గత ఐదేళ్లలో 15 శాతం పెరగగా బలమైన ఆర్థిక వాతావరణం కారణంగా 2025లో రూ. 12,01,175 కోట్ల పెట్టుబడులను రాష్ట్రం ఆకర్షించింది. ఇందులో 2025 ఏడాది చివరి నాటికి రూ. 1.50 లక్షల కోట్ల ప్రాజెక్టులు పూర్తవగా మిగిలిన ప్రాజెక్టులు 2026లో పూర్తవుతాయి. దేశ ఎగుమతుల్లో 20 శాతం వాటా కలిగిన కర్ణాటక అంతరిక్ష, వైమానిక, యంత్రోపకరణాల్లో కనీసం 55 శాతం, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల్లో 42 శాతం వాటా కలిగి ఉంది. ఈ వాటా నుంచి 65శాతం పెంచేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు వచ్చే ఏడాది లభించనున్నాయి.

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని సూచించే ఓ వేదిక

మాయదారి మొగుడు!

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : చూడబోతే పెద్ద సంస్థలో ఉద్యోగం. అదీ.. మానవ వనరుల విభాగానికి ఆయన అధిపతి. ప్రేమిస్తున్నానని ఆయనే చెబితే.. ఆ సంస్థలో ఉద్యోగి ఏమంటుంది? బాగానే ఉన్నాడనుకుని ఆమె సరేనంది. ఇద్దరి మనసులూ ఒక్కటయ్యాయి. పెద్దలూ తలలూపడంతో పెళ్లిమేళాలు మోగాయి. అక్షింతలు పడిన ఉత్తర క్షణం నుంచి అతని విశ్వరూప సందర్శన ఆమెకు భయానకంగా మారింది. నిత్యం ఒంటిపై నూలుపోగు లేకుండా ఇంట్లో తిరుగుతున్న ఆయనను చూసి ఆమె గుండెలు ఆగినంత పనైంది. ఇంట్లో అంటే పరవాలేదు.. వసారాలోనూ అదే రూపం. చూడలేక చచ్చిపోయేంత పరిస్థితి. దానికి తోడు.. అశ్లీల చిత్రాల పిచ్చి. అందులో కనిపించే రీతులన్నీ 'కావాలి'.. అంటూ ఆమెను అసభ్య శృంగారానికి ఒత్తిడి చేయడంతో ఇక ఆగలేకపోయింది. 'ఈ మొగుడితో వేగలేను' అంటూ అత్తామామలకు చెబితే స్పందన లేదు. 'బాబు చెప్పినట్లు చేస్తే నీ సొమ్మేం పోతుంది?' అంటూ వెటకారపు మాటలు ఎదురుకావడంతో ఆమె పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా మారింది. ఇటీవల పరిస్థితి మరీ దిగజారిందట. ఓ సంబరంలో వేదికపై నృత్యం చేస్తూ అందరూ చూస్తుండగానే ఆయన అర్ధనగ్నంగా నర్తించడం తీవ్ర దుమారమే రేపింది. చదువుకున్న ఆమె.. చివరికి మంగళవారం బెంగళూరు కేంద్ర విభాగ మహిళా ఠాణా మెట్లెక్కింది. భర్త మంజునాథ్ తీరును వివరిస్తూ ఆమె అందించిన ఫిర్యాదు చూసి అవాక్కైన పోలీసులు.. చివరికి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

సంస్కరణల నివేదిక సిద్ధం

నివేదికను ప్రదర్శిస్తున్న సిద్ధరామయ్య, దేశ్‌పాండే, ఎంబీ పాటిల్, శాలిని రజనీశ్ తదితరులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : కర్ణాటక పాలన సంస్కరణల కమిషన్ 10వ నివేదికను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం అందుకున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆర్‌వీ దేశ్‌పాండే నేతృత్వంలోని కమిషన్ ఈ నివేదికను సిద్ధం చేసింది. గత ఏడాది మేలో 8వ నివేదిక, ఈ ఏడాది అక్టోబరులో 9వ నివేదికను ప్రభుత్వానికి అందించానని దేశ్‌పాండే తెలిపారు. ఇప్పటి నివేదికతో కలిపి తాను 992 సిఫార్సులు చేశానని చెప్పారు. పది నివేదికలతో కలిపి 5039 సిఫార్సులు ప్రభుత్వానికి అందగా వాటిలో 199 మాత్రమే అమలులోకి వచ్చాయని, తాను శ్రద్ధ తీసుకుని మరో 1500 సిఫార్సులు ఈ ఏడాది అమలులోకి తీసుకువచ్చానని తెలిపారు. మంత్రి ఎంబీ పాటిల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్ తదితరులకు ఆయన నివేదిక ప్రతులను అందజేశారు.

చీకటి పడితే.. సంబరాలే!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కొత్త ఏడాది ప్రారంభ శుభవేళ విచ్చేస్తోందంటే.. బెంగళూరు నగరమే నర్తిస్తుంది! అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఇక్కడి నూతన సంవత్సర ఉత్సవాల్లో పాల్గొనేందుకు దేశ, విదేశీ యువత లక్షల్లో విచ్చేస్తారనే సమాచారంతో నగర పోలీసులు అప్రమత్తమై అనేక భద్రత చర్యలు చేపట్టారు. ప్రత్యేకించి ఎంజీ రోడ్డు, బ్రిగేడ్‌రోడ్డు ప్రత్యేకతలు మాటలకందవు. బుధవారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డు, చర్చివీధి, కోరమంగల, ఎలక్ట్రానిక్ సిటీ, వైట్‌ఫీల్డ్ ప్రదేశాల్లో ఎవరూ ఆటంకాలు సృష్టించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారు. మద్యం తాగి మత్తులో తేలియాడే వారిని వారి నివాసాలకు చేర్చడానికి ఈసారి ప్రత్యేక వాహనాలను అందుబాటులోకి తెస్తున్నారు.

✦ బుధవారం రాత్రి 10 గంటల నుంచి నగరంలోని 18 ఉపరితల వంతెనలపై వాహనాల రాకపోకలను బంద్ చేస్తారు. హెబ్బాళ ఉపరితల వంతెనపై మరిన్ని ప్రత్యేక జాగ్రత్తలకు సిద్ధమయ్యారు. అక్కడే పోలీసులు నిఘా పెంచారు.

✦ రాత్రి 9 గంటల నుంచి ఎంజీరోడ్డు అనిల్‌కుంబ్లే కూడలి మీదుగా ట్రినిటి సర్కిల్ వరకు.. మరోవైపు ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్, రిచ్‌మండ్ కూడలి వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు.

✦ రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటలవరకు ఎంజీ రోడ్డు మెట్రో స్టేషన్ మూసివేస్తారు. ప్రయాణికులు ట్రినిటి కూడలి మీదుగా రాకపోకలు సాగించాలని అధికారులు సూచించారు.

✦ సాయంత్రం 6 గంటల నుంచే నగరంలోని 280 కూడళ్లు, 28 ప్రధాన రహదారులపై పోలీసుల తనిఖీలు ప్రారంభమవుతాయని కొత్వాల్ సీమంత్‌కుమార్ సింగ్ వెల్లడించారు. వీలింగ్ చేసినా, తాగివాహనాలు నడిపినా జరిమానాలు విధించి అక్కడికక్కడే వసూలు చేస్తారు.

✦ బార్‌అండ్ రెస్టారెంట్లు, పబ్‌లు హోటళ్లలో రౌడీషీటర్ల ప్రవేశం కట్టడి చేయాలని సీసీబీ పోలీసులు రంగంలోకి దిగారు. నిరుడు కోరమంగలలో రౌడీషీటర్ల స్వైరవిహారం తీవ్ర సమస్యలు సృష్టించిన విషయం తెలిసిందే.

✦ ఎంజీ రోడ్డు, కోరమంగల, వైట్‌ఫీల్డ్, ఇందిరానగర పరిధిలో వేడుకల్లో పాల్గొనే వారి కోసం బీఎంటీసీ ఆరువందల బస్సులను అందుబాటులోకి తేనుంది. వాటితో పాటు పోలీసులు వెయ్యి ప్రైవేట్ టెంపో ట్రావెల్స్‌ను సిద్ధం చేయడం గమనార్హం.

బ్రిగేడ్ రోడ్డుకు కొత్తందాలు.. నూతన సంవత్సరానికి స్వాగతం పలికే దీపతోరణాలు..

బెంగళూరును ముంచెత్తే ఇలాంటి నూతన వేడుక కోసమే అందరి ఎదురుచూపులు (పాతచిత్రం)

అమ్మా.. నన్ను క్షమించు..

✦ నటి నందిని లేఖ గుర్తింపు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కన్నడ, తెలుగు, తమిళ ధారావాహికల్లో నటిస్తూ రాజరాజేశ్వరినగరలోని పీజీలో ఆత్మహత్య చేసుకున్న బుల్లి తెర నటి సీఎం నందిని డైరీ (దినచరి)ని పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఆమె ధారావాహికల్లో నటిస్తూనే హెసరఘట్టలోని ఒక కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతోందని పోలీసులు తెలిపారు. తండ్రి ప్రభుత్వ పాఠశాల ఉద్యోగి. తనలాగే కుమార్తె కూడా బోధనను వృత్తిగా తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుకునే వారు. 'అమ్మా నన్ను క్షమించు. నాకు ప్రభుత్వ ఉద్యోగం చేయడం ఇష్టం లేదు. నటన అంటేనే నాకు చాలా ఇష్టం. ఇంట్లో ఎవరూ నా మాట వినడం లేదు. నన్ను క్షమించండి.' అని లేఖ రాసుకుని ఆత్మహత్య చేసుకుందని రాజరాజేశ్వరినగర ఠాణా పోలీసులు తెలిపారు. ఆ మాటల అర్థాన్ని విశ్లేషిస్తున్నారు. ఉద్యోగం చేయమన్నంతనే ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఎందుకు తలెత్తింది? మరణానికి మరేమైనా కారణాలున్నాయా అనే కోణంలో విచారిస్తున్నారు.

రోడ్డుప్రమాదంలో తండ్రీకుమారుల మృతి

బస్సు కిందకు వెళ్లిన బైకు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి, కార్వార రోడ్డు అంచటగేరి సమీపాన మంగళవారం ఉదయం సంభవించిన రోడ్డుప్రమాదంలో మెహబూబ్ ఖాన్ ఉస్తాది (36), ఆయన కుమారుడు అస్నేన్ (2) దుర్మరణం పాలయ్యారు. ఆయన కుమార్తె అజీజా (4) తీవ్రంగా గాయపడింది. కుమారుడు, కుమార్తెతో కలిసి బైకుపై వెళుతుండగా, ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తండ్రీ, కుమారులు అక్కడికక్కడే మరణించారు. అజీజాను చికిత్స కోసం కిమ్స్‌కు తరలించారు. హుబ్బళ్లి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వింజో'పై ఈడీ పంజా

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : వింజో గేమింగ్ యాప్ వంచన కేసులో ప్రధాన నిందితుడు పవన్ నంద విచారణను ఈడీ అధికారులు మంగళవారంతో పూర్తి చేశారు. పవన్ నందా, ఇతర నిందితుల ఖాతాల్లోని రూ. 500 కోట్ల నగదును జప్తు చేశామని ఈడీ అధికారులు బెంగళూరులో మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. వింజో గేమింగ్ యాప్ సహ వ్యవస్థాపకురాలు సౌమ్య సింగ్ ఖాతా నుంచి గత నంబరులోనే పెద్ద మొత్తంలో నగదు జప్తు చేసిన విషయం తెలిసిందే.

వీరేంద్ర పప్పికి ఊరట

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : అక్రమంగా బెట్టింగ్ నిర్వహణ, నగదు బదిలీలు, లెక్కలోకి రాని నగదు, నగలు ఉంచుకున్న ఆరోపణలతో అరెస్టయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పికి చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం షరతులతో కూడిన బెయిలు మంగళవారం మంజూరు చేసింది. ఈడీ అధికారులు ఆయన ఖాతాల నుంచి రూ. 55 కోట్ల నగదును జప్తు చేశారు. బెయిలు కోసం పలుసార్లు వేసుకున్న అర్జీలను న్యాయస్థానాలు తిరస్కరించాయి. ఎట్టకేలకు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం ఆయనకు బెయిలు మంజూరు చేసింది.

లోకాయుక్త వలలో న్యాయవాది

కలబురగి : కలబురగి హైకోర్టు పీఠం ఆవరణలోనే రూ. 25 వేలు లంచం తీసుకుంటూ ప్రభుత్వ న్యాయవాది రాజమహేంద్ర లోకాయుక్త వలలో పడ్డాడు. కులం పేరిట దూషణలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న నవీన్ అనే వ్యక్తిని రాజమహేంద్ర రూ. 50 వేలు డిమాండ్ చేశాడు. అతని నుంచి బయానాగా రూ. 25 వేలు తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు.

అక్రమార్కుల ఆటలు సాగనివ్వం: డీకే

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : రాజధాని నగర శివారు కోగిలు ప్రాంతంలో అక్రమ ఇళ్ల నిర్మాణాల కూల్చివేత వ్యవహారం పాలక- విపక్ష పార్టీల మాటల యుద్ధానికి తెరలేపింది. కేరళ రాష్ట్ర నేతల ఒత్తిడికి కర్ణాటక తలొగ్గిందనే వాదనలు సిద్ధు సర్కారును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అక్రమ వలసదారులకు, ఒక సముదాయానికి చెందిన వారికి ఇళ్లు ఇస్తున్నామని భాజపా నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. కృష్ణా జలభాగ్య నిగమ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కలిసి పాల్గొన్నారు. జలవనరుల ప్రగతిపై సమీక్షించాక.. 'కోగిలు' వ్యవహారాలపై మాట్లాడారు. ముస్లింలు, ఇతర అల్పసంఖ్యాకులను మెప్పించవలసిన అవసరం ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని, ఇళ్లు, షెడ్లు వేసుకున్న వారిని తమ ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఆయన మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, 2016కు ముందు ఫకీర్ లేఅవుట్, వసీం లేవుట్లు లేవని జీబీఏ అధికారులు గూగుల్ మ్యాప్‌ల సాయంతో గుర్తించారని చెప్పారు. అక్రమంగా ఇళ్లు నిర్మించుకుని వాటిని కోల్పోయిన వారిలో కన్నడిగులు ఉంటే.. వారికి రాష్ట్రంలో మరెక్కడా నివాసం లేకపోతే మానవతా దృష్టి కింద గృహ నిర్మాణ శాఖ నిర్మించిన ఇళ్లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కర్ణాటకలో అక్రమ వలసదారులను గుర్తించి, ఎప్పటికప్పుడు ఏరివేతకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వస్తోందని చెప్పారు.

కృష్ణా జలభాగ్య నిగమ అధికారుల సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్

కేరళ ప్రభావమే..

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కేరళ అసెంబ్లీకి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కర్ణాటకలో హడావిడి ప్రారంభమైందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె ఎద్దేవా చేశారు. ఇతర దేశాల నుంచి అక్రమంగా వలస వస్తున్న వారిని నియంత్రించడంలో, మాదక ద్రవ్యాల విక్రయాలను అరికట్టడంతో ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని విమర్శించారు. పార్టీ కార్యాలయం జగన్నాథ భవన్‌లో రాజ్యసభ సభ్యుడు లెహర్‌సింగ్ సిరోయా, ఇతర నాయకులతో కలిసి ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కోగిలులో ప్రభుత్వ భూములను కబ్జా చేసుకున్న వారిని తొలగించడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం, కేరళ ముఖ్యమంత్రి ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. పేద కన్నడిగుల కోసం నిర్మిస్తున్న ఇళ్లను అక్రమ వలసదారులకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

విలేకరులతో మాట్లాడుతున్న శోభాకరంద్లాజె

సంస్థ ప్రతినిధులతో కేంద్ర మంత్రి బృంద చిత్రం

ఆనందం.. ఆకాశమంత!

హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్- హెచ్ఏఎల్ ఘన ప్రగతికి తార్కాణంగా 'ధ్రువ్ ఎన్‌జీ హెలికాప్టర్‌'ను జాతికి అంకితం చేసిన వేళ.. ఉద్యాననగరిలో సందడి నెలకొంది. చక్కని పనితీరు కనబరుస్తూ సహ లోహ విహంగాలతో కలిసి 'ధ్రువ్' ఆకాశమార్గంలో విహరించి భూమాతను తాకినవేళ.. జలపుంజాలతో ఘన స్వాగతం పలికారు. ఆత్మనిర్భర భారత్‌కు అద్దం పట్టే ఈ వాహనం.. హెచ్ఏఎల్ పనితీరుకు దర్పణమని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రస్తుతించారు. వాహనానికి పూజలు చేసి, వాయుయానానికి సిద్ధం చేసిన వేళ నిపుణులను అభినందనలతో ముంచెత్తారు. వైమానిక ప్రగతిలో విశ్వవ్యాప్తంగా జాతి గర్వంగా తలెత్తుకునే ఆ కార్యక్రమ నేపథ్య చిత్రాల్లో ఇవీ కొన్ని.

- న్యూస్‌టుడే, బెంగళూరు గ్రామీణ

లోహవిహంగానికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక ఏర్పాట్లు

పవిత్రాగౌడకు ఇంటి భోజనం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో విచారణ ఖైదీలుగా ఉన్న నటి పవిత్రా గౌడ (ఏ1)తో పాటు నాగరాజు, లక్ష్మణ్‌లకు ఇంటి నుంచి భోజనాన్ని తెప్పించుకునేందుకు న్యాయస్థానం అనుమతించింది. రోజులో ఒకసారి మాత్రమే వీరు ఇంటి భోజనాన్ని తెప్పించుకునేందుకు న్యాయమూర్తి అవకాశం కల్పించారు. కారాగారంలో అందిస్తున్న ఆహారంతో ఆరోగ్యం పాడైందని, ఇంటి భోజనానికి అవకాశం కల్పించాలని వారు వేసుకున్న అర్జీని న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకుని ఈ ఆదేశాలు ఇచ్చారు. మరో వైపు విచారణ అధికారుల తీరుకు సంబంధించి రేణుకాస్వామి తల్లి రత్నప్రభ ఇచ్చిన వాంగ్మూలం గతంలో ఇచ్చిన దానితో తేడా ఉందని ప్రభుత్వ న్యాయవాది ప్రసన్నకుమార్ అభ్యంతరం తెలిపారు. దీనిపై జనవరి 5న తీర్మానం తీసుకుంటామని న్యాయమూర్తి పేర్కొన్నారు.

తల్లిని చేసి.. పెళ్లికి నాటకాలు

మంగళూరు, న్యూస్‌టుడే : ఒక యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి, ఆమె ఒక బిడ్డకు తల్లి అయ్యేలా చేసిన పుత్తూరు భాజపా నాయకుడు జగన్నివాస్ రావు కుమారుడు కృష్ణ మళ్లీ తనను వంచిస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. ఆ బిడ్డకు తనకు ఎటువంటి సంబంధం లేదని న్యాయస్థానం ముందు చెప్పడంతో డీఎన్ఏ పరీక్షకు న్యాయమూర్తి ఆదేశించారు. పరీక్షల్లో ఆ బిడ్డకు కృష్ణ తండ్రి అని తేలింది. విధి లేని పరిస్థితుల్లో వివాహం చేసుకుంటానని ప్రకటించి ఆరు నెలలైనా ఇప్పటి వరకు బాధితురాలికి ముఖం చాటేస్తూ వచ్చాడు. వివాహం చేసుకుంటేనే, కారాగారానికి వెళ్లకుండా తప్పించుకోవచ్చని పలువురు అతనికి హితవు పలికినా, మళ్లీ మొహం చాటేస్తున్నాడని బాధిత యువతి మంగళవారం పుత్తూరు ఠాణాలో ఫిర్యాదు చేసింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

గుండెపోటుతో ఏఎస్సై మృతి

చామరాజనగర, : విధులు ముగించుకుని సోమవారం వేకువ జామున ఇంటికి చేరుకున్న ఏఎస్సై నాగరాజు (50) గుండెపోటుతో మరణించారు. సంతేమరహళ్లి ఠాణాలో ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని కుటుంబ సభ్యులు తెలిపారు. కానిస్టేబుల్‌గా 1999లో విధుల్లో చేరిన ఆయన ఉత్తమ సేవలతో పదోన్నతి పొందుతూ ఏఎస్సైగా గతేడాది విధుల్లో చేరారు. పోలీసు అధికారులు, ఆయన మృతికి సంతాపాన్ని తెలిపారు.

తుంగభద్ర క్రస్ట్‌గేట్ల బిగింపు పనులను పరిశీలించి వస్తున్న మండలి అధ్యక్షుడు ఎస్.ఎన్.పాండే, కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఇంజినీర్లు

పనుల పురోగతిపై సమీక్ష

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్ర కొత్త క్రస్ట్‌గేట్ల బిగింపు పనులను మంగళవారం మండలి అధ్యక్షుడు ఎస్.ఎన్.పాండే పరిశీలించారు. కార్యదర్శి రామకృష్ణారెడ్డి, పర్యవేక్షక ఇంజినీర్ నారాయణ్ నాయక్ ఆయన వెంట ఉన్నారు. 18వ గేటు బిగింపు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది మే నెల చివరికల్లా 33 గేట్ల బిగింపు పనులను పూర్తిచేయాలని సూచించారు. కార్యదర్శి రామకృష్ణారెడ్డి వివరాలందిస్తూ ఎక్కువ సంఖ్యలో నిపుణ కార్మికులను వినియోగించి పనులను చేయిస్తున్నామని తెలిపారు. ఇంజినీర్లు జ్ఞానేశ్వర్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకాస్వామి కేసులో వాదనలు షురూ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో వాదనలు 57వ సీసీహెచ్ న్యాయస్థానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. దర్శన్ తరఫు న్యాయవాది సీవీ నాగేశ్ ఇద్దరు సాక్షులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. పవిత్రా గౌడ తరఫు న్యాయవాది బాలన్ ఈ కేసులో ఏడు, ఎనిమిదో సాక్షులైన రేణుకాస్వామి తల్లిదండ్రులను విచారించారు.

హత్య కేసులో నాలుగేళ్ల శిక్ష

శివమొగ్గ, న్యూస్‌టుడే : తన నివాసంలోకి అనుమతి లేకుండా ప్రవేశించి, చరవాణిని ఛార్జింగ్ చేసుకుంటున్న ఆగంతకుడిని ప్రశ్నించిన తిమ్మప్ప అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. నేరం రుజువు కావడంతో హంతకుడికి నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.13 వేల జరిమానా విధిస్తూ సాగరలోని 5వ అదనపు జిల్లా, ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానం ఆదేశించింది. సాగర తాలూకా మార్కల్ మాదతి గ్రామంలో 2022 నవంబరు 7న తిమ్మప్ప నివాసంలోకి సిద్దప్ప అనే వ్యక్తి ప్రవేశించాడు. ప్రశ్నించిన ఇంటి యజమానిపై దాడి చేసి నిందితుడు పరారయ్యాడు. చికిత్స కోసం బాధితుడ్ని ఉడుపిలోని ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ నవంబరు 11న మరణించాడు. కార్గల్ ఠాణా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి, అభియోగపత్రాన్ని దాఖలు చేశారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయి

మాజీ మంత్రి శ్రీరాములు ధ్వజం

మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, చిత్రంలో కార్పొరేటర్లు ఇబ్రహీంబాబు, శ్రీనివాస్ మోత్కార్, హనుమంతప్ప, కల్పన, ఈరమ్మ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం కౌల్‌బజార్‌లో 10 వేల మందికిపైగా బంగ్లాదేశ్ ప్రజలు స్థిరపడ్డారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగంతో విచారణ చేయించాలని మాజీ మంత్రి బి.శ్రీరాములు డిమాండ్ చేశారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కౌల్‌బజార్ ప్రశాంతమైన ప్రదేశం, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాద కార్యకలాపాలకు బాధ్యత వహిస్తారని తెలిపారు. వారి వద్ద ఆధార్‌కార్డులు, గుర్తింపు కార్డులు ఉన్నాయని తెలిపారు. కౌల్‌బజార్‌లో డబ్బాల దుకాణాల్లో మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో శాంతిభద్రతలు లోపించాయని, జూదం, మట్కా, ఇసుక అక్రమ రవాణా వంటివి జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. బెంగళూరు సమీపంలోని కొగళి ప్రదేశంలో ఏళ్ల తరబడి ఉన్న ఇళ్లను ప్రభుత్వం తొలగించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కొగళి ప్రదేశంలో కూల్చివేసిన ఇళ్లను నిర్మించాలి. సమగ్రంగా విచారణ చేయించాలని శ్రీరాములు డిమాండ్ చేశారు. మైనార్టీలను సంతృప్తి పరచాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ చేసిన ట్వీట్‌కు ప్రతిస్పందనగా ఓటు బ్యాంకు కోసం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని విమర్శించారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి బదులు నేడు సుర్జేవాలా రాష్ట్రంలో సూపర్ సీఎంలా ఉంటున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర పోలీసులు రాష్ట్రంలో మూడు డ్రగ్ పరిశ్రమలను గుర్తించి సీజ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతోందా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం వాల్మీకి కూడలిలో ఒక విగ్రహం తమ ప్రభుత్వంలో ప్రతిష్ఠించామని, మరో విగ్రహం అవసరం లేదన్నారు.

జాతిపితకే అవమానం

బెళగావి : హిండలగ రహదారిలోని గాంధీచౌక్ వద్ద మహాత్ముని విగ్రహం తలకు కొందరు ఆకతాయిలు శాంతాక్లాజ్ టోపీని తగిలించారు. డిసెంబరు 27న రాత్రి ఈ టోపీని పెట్టి పరారైన ఆదిత్య నవజీత్ హెడా, ఫిలిప్ సిమోన్ సప్పరపుల అనే వ్యక్తులను అరెస్టు చేశామని బెళగావి క్యాంప్ ఠాణా పోలీసులు మంగళవారం వెల్లడించారు. మద్యం తాగి వారు టోపీని పెడుతున్న వీడియోలు స్థానిక సీసీ కెమెరా టీవీలో రికార్డయ్యాయని పోలీసులు గుర్తించారు.

'పెడతోవ పట్టించే ధోరణులు సరికాదు'

హావేరి: కొన్ని ఛానెళ్లలో వస్తున్న ధారావాహికలే మహిళలను పెడతోవ పట్టించేలా ఉన్నాయని హావేరి జిల్లా ఎస్పీ యశోద విచారం వ్యక్తం చేశారు. అత్త కోడళ్లు, తండ్రీ కొడుకుల మధ్య కక్షలు, కార్పణ్యాలు ఉన్నట్లు తీస్తున్న ధారావాహికలను చూసి, అలా చేయడం తప్పులేదని కొందరు మహిళలు అభిప్రాయపడుతున్నారని వాపోయారు. హావేరిలో శ్రీ హుక్కేరి మఠం జాతర మహోత్సవంలో ఆమె మాట్లాడారు. రోజుకు ఐదు మంది నుంచి పన్నెండు ధారావాహికలను చూసే వారు ఉండడం గమనార్హమన్నారు. ఒక రోజు సీరియల్‌ను చూడకపోతే, ఇతర కుటుంబ సభ్యులతో చికాకుగా వ్యవహరించే మహిళలూ ఉన్నారని తెలిపారు. సినిమాలు, హాస్య, భక్తి ప్రధాన కార్యక్రమాలను చూడడం మంచిదని ఆమె హితవు పలికారు.

చక్కని జంట.. కట్నం చిచ్చు

తల్లిదండ్రులతో కలిసి ధర్నాలో కూర్చున్న ప్రీతి

రామనగర, న్యూస్‌టుడే : కట్నం కోసం తనను, భర్తను విడదీశారని ఆరోపిస్తూ ప్రీతి అనే యువతి మాగడిలోని తన మామ గంగరాజు నిర్వహిస్తున్న మారుతి విద్యా సంస్థ ఆవరణలో తల్లిదండ్రులతో కలిసి ధర్నాకు దిగింది. వివాహమైన ఏడాది గడిచినా తన భర్తతో కలిసి ఉండేందుకు అత్తామామలు అవకాశం కల్పించడం లేదని ఆమె మంగళవారం ఆరోపించింది. తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆమె ఆక్రోశించింది. తనకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కొనసాగిస్తానని వెల్లడించింది.

దినపత్రికల పఠనం తప్పనిసరి

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు నిత్యం దినపత్రికలు చదవడాన్ని తప్పనిసరి చేయాలని బాలల హక్కుల రక్షణ కమిషన్ అధ్యక్షుడు శశిధర్ కూసంబె ప్రభుత్వానికి సూచించారు. డిజిటల్ యుగంలో బాలలు ఇంటర్నెట్ లోనే అన్నీ చూస్తూ, ఎక్కువ సమయం వృథా చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. బడికి వచ్చే విద్యార్థులు నిత్యం కనీసం 15 నిమిషాలు దినపత్రికలు చదివేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

హులికల్ కొండను ఢీకొన్న బస్సు

నుజ్జయిన బస్సు ముందు భాగం

శివమొగ్గ, న్యూస్‌టుడే: దావణగెరె నుంచి మంగళూరుకు వెళుతున్న దుర్గాంబ ట్రావెల్స్ బస్సు హులికల్ ఘాట్‌లో మంగళవారం ప్రమాదానికి గురైంది. రహదారి పక్కనే ఓవైపు కొండవైపు బస్సు దూసుకెళ్లి, దెబ్బతిని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ఓ బాలుడు (3) మరణించగా, శరీఫాబి (57), ఇమామ్ సాబ్ (73), సఫానె (28) అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం ఉడుపిలోని ఆదర్శ ఆసుపత్రిలో చేర్పించారు. డ్రైవరు నిద్రమత్తుతోనే వాహనంపై నియంత్రణ కోల్పోయాడని పోలీసులు అంచనాకు వచ్చారు. హొసనగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదంలో చిన్నారి దుర్మరణం

అయ్యో పాపం.. విషాద మరణం

హుబ్బళ్లి, న్యూస్‌టుడే: చర్మం పూర్తిగా అభివృద్ధి చెందకుండానే పుట్టిన నవజాత శిశువు శరీరం లోపల నుంచి పేగులు, మూత్రపిండాలు బయటకు వచ్చేశాయి. కొప్పళ జిల్లా కుకునూరు తాలూకా బూదగుంప గ్రామానికి చెందిన మల్లప్ప, విజయలక్ష్మి దంపతులకు జిల్లా ఆసుపత్రిలో డిసెంబరు 27 రాత్రి ఈ బిడ్డ జన్మించింది. జీరో ట్రాఫిక్‌లో తల్లీ బిడ్డలను హుబ్బళ్లిలోని కిమ్స్‌కు తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆ మగబిడ్డ మంగళవారం మరణించాడు.

చిత్రలేఖన సంతకు వేళాయె!

చిత్ర సంతకు ఎంపిక చేసిన కొన్ని చిత్రలేఖనాలను ప్రదర్శిస్తున్న బీఎల్ శంకర్, ప్రభాకర్ తదితరులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ప్రభుత్వ చిత్రకళా పరిషత్తులో 23వ వార్షిక చిత్రసంతను జనవరి 4న ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహిస్తామని సంస్థ అధ్యక్షుడు బీఎల్ శంకర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి ఎంసీ సుధాకర్, లోక్‌సభ సభ్యుడు పీసీ మోహన్, ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, రిజ్వాన్ అర్షద్, పారిశ్రామికవేత్త ఎస్ఎన్ అగర్వాల్ సంయుక్తంగా ప్రారంభిస్తారని వివరించారు. ఈ అంశంపై మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో చిత్రకళా పరిషత్తు ప్రిన్సిపాల్ డాక్టర్ గోమతి గౌడ, సంస్థ ప్రతినిధులు టి.ప్రభాకర్, భృగుకుమార్ శర్మ, శశిధర్ తదితరులతో కలిసి చిత్రసంతలో ఉంచే కొన్ని చిత్రాలను ప్రదర్శించి మాట్లాడారు. చిత్రసంత ప్రక్రియను సరళం చేసేందుకు అందుబాటులోకి తెచ్చిన వెబ్‌సైట్‌లోనే పేర్లు నమోదు చేసుకోవలసి ఉంటుందని, లాటరీ విధానంలోనూ పారదర్శకత పాటిస్తున్నామని చెప్పారు. మెజెస్టిక్, మంత్రి మాల్, విధానసౌధ మెట్రో స్టేషన్ల నుంచి శివానంద కూడలి వరకు ఫీడర్ బస్ సేవలు ఆ రోజు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శివానంద కూడలి నుంచి విండ్సర్ మ్యానర్ కూడలి వరకు, క్రిసెంట్ రోడ్డులో కొంత భాగం, సేవాదళ మైదానం, చిత్రకళా పరిషత్తులో కొన్ని స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇంటికో చిత్రం ఉండాలన్న నినాదంతో చిత్రసంతను ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ ఏడాది 1500 మంది కళాకారులు తమ చిత్రాలు విక్రయించుకునేందుకు అవకాశం కల్పిస్తుండగా, సుమారు ఐదు లక్షల మంది సందర్శకులు చిత్రసంతకు వస్తారని అంచనా వేశామని తెలిపారు.

బీడీసీసీ బ్యాంక్ అధికారి ఇంటిపై లోకాయుక్త దాడులు

హొసపేటె: హొసపేటెలో ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న బళ్లారి జిల్లా సహకార కేంద్ర (బీడీసీసీ) బ్యాంక్ అధికారి మంజునాథ్‌కి చెందిన హగరిబొమ్మనహళ్లి నివాసంపై మంగళవారం లోకాయుక్త పోలీసులు దాడులు చేశారు. హొసపేటె ప్రధాన కార్యాలయంలో ఇన్‌ఛార్జిగా సేవలందిస్తున్న మంజునాథ్ హగరిబొమ్మనహళ్లిలో నివాసం ఉంటున్నారు. అక్రమ ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదులు అందడంతో లోకాయుక్త డీఎస్పీ సచిన్ నేతృత్వంలో అధికారులు దాడులు చేశారు. ఆయన స్వస్థలం అదే తాలూకా అడవి ఆనందహళ్లిలోని నివాసంపై కూడా దాడులు చేశారు. మధ్యాహ్నం వరకూ అధికారులు సోదాలు కొనసాగించారు.

కారాగారంలో ఆర్‌డీ పాటిల్ గొడవ

కలబురగి : ఎస్సై పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన ప్రధాన నిందితుడు ఆర్‌డీ పాటిల్ మళ్లీ కారాగారం సిబ్బందితో వాగ్యుద్ధానికి దిగాడు. అతను ఉన్న బ్యారక్‌లో సోదాలకు వెళ్లిన సిబ్బందిని అడ్డుకుని, అనుచితంగా ప్రవర్తించాడని కారాగారం సూపరింటెండెంట్ ఆర్.అనిత ఫరతాబాద్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

వేంకటేశ్వర స్వామికి విశేష అలంకరణ

బళ్లారి: బళ్లారి నగరం సత్యనారాయణపేటె రహదారిలోని వెలిసిన శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రతి భక్తుడు ప్రత్యేక ద్వారం మీదుగా స్వామిని దర్శనం చేసుకునే ఏర్పాటు చేశారు.

శిరాడిఘాట్ రైల్వే మార్గం విద్యుదీకరణ

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు నుంచి మంగళూరుకు వెళ్లే రైల్వేలైను పూర్తిగా విద్యుదీకరణ చేసే పనులు పూర్తయ్యాయని నైరుతి రైల్వే అధికారులు ప్రకటించారు. ఘాట్‌లో సకలేశపుర నుంచి సుబ్రహ్మణ్య రోడ్డు మధ్యలో 55 కిలోమీటర్ల పనులు పూర్తి చేసేందుకు ఎక్కువ సమయం పట్టింది. ఈ మార్గంలో ఒక చోట 50 శాతం వాలు, 57 సొరంగాలు, 258 వంతెనలు, 108 మలుపులు ఉన్నాయి. ఎక్కువగా కొండచరియలు విరిగిపడే మార్గం కావడంతో పలు జాగ్రత్తలు తీసుకుని పనులు పూర్తి చేశారు. ప్రయోగాత్మకంగా లోకో రైలు ఇంజిన్‌ను ఈ మార్గంలో విజయవంతంగా నడిపారు. ఈ పనులను 2023 డిసెంబరు ఒకటిన ప్రారంభించి రూ.93.55 కోట్ల ఖర్చుతో పూర్తి చేశారు. గంటకు 120 కిమీ వేగంతో ప్రయాణించేలా రైలు పట్టాలను సరిదిద్దారు.

పూర్తయిన మార్గంలో విద్యుత్తు ఇంజిను పరుగులు

సుబ్రహ్మణ్యరోడ్డు సమీపాన పనుల కొనసాగింపు

బళ్లారి : వేంకటేశ్వర స్వామికి పుష్పాలతో ముస్తాబు

దర్శనమిచ్చిన వేంకన్న శ్రీదేవి, లక్ష్మి

బళ్లారి : శ్రీదేవి అమ్మవారు

బళ్లారి : పూజలు అందుకున్న లక్ష్మీదేవి

బళ్లారి గ్రామీణ : లక్ష్మీ బాలాజీ పద్మావతి అమ్మవార్లకు పుష్పాలంకరణ

బళ్లారి గ్రామీణ : కమింగురోడ్డులో పాండురంగస్వామి

బళ్లారి గ్రామీణ : నాగులచెర్వులో ..

శ్రీనివాస రూపంలో యంత్రోద్ధారకుడు

హొసపేటె: తులసీ దళాల అలంకరణలో భక్తులకు దర్శనం

సిరుగుప్ప: శ్రీనగర్ క్యాంపులో శ్రీపట్టాభిరామ స్వామికి అలంకరణ

వైకుంఠ ద్వార దర్శనం.. భక్తజన పరవశం

కంప్లి: దావణగెరెలోని విద్యానగర షామియానా ఆవరణలో వేంకటేశ్వర స్వామి

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మంగళవారం వైకుంఠ ఏకాదశిని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వేంకటేశ్వర దేవస్థానాలు భక్తులతో కిటకిటలాడాయి. వైకుంఠ ద్వారం గుండా వెళ్లి స్వామిని దర్శనం చేసుకుని పరవశులయ్యారు. బళ్లారి నగర శివారు ప్రాంతమైన హొసపేటె రహదారిలోని రామేశ్వరి నగరలో వెలసిన శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవిలకు అభిషేకం నిర్వహించి, ప్రత్యేకంగా ఆభరణాలు, పుష్పాలతో అలంకరించారు. సర్వదర్శనం కోసం వచ్చిన వారితో పాటు వీఐపీ భక్తులకూ వేర్వేరుగా వైకుంఠ ద్వారాలను ఏర్పాటు చేశారు. బళ్లారి నగరం నుంచే కాకుండా వేణివీరాపురం, కుడతిని, కృష్ణానగర క్యాంపు, కొళగల్లు, యరంగలి, అల్లీపురం, బెళగల్లు, హరగినడోణి, జానెకుంటే, కురుగోడు, సిద్ధమ్మనహళ్లి తదితర ప్రాంతాలు నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాదయాత్రగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయం నుంచి 63వ జాతీయ రహదారి వరకు భక్తులు బారులు తీరారు. ముందు జాగ్రత్తగా నగర, గ్రామీణ, తోరణగల్లు డీఎస్పీలు నేతృత్వంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ డా.శోభారాణి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఇష్టారాజ్యంగా వీఐపీ దర్శనానికి వదలకుండా సామాన్య భక్తులకు ఇబ్బంది కాకుండా చూడాలని ట్రస్టీ సభ్యులకు సూచించారు. కేఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. స్థానిక సత్యనారాయణపేటె ప్రధాన రహదారిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, పటేల్‌నగరంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానం తదితర చోట్ల వైకుంఠ ఏకాదశి పూజలు అత్యంత వైభవంగా సాగాయి. రామేశ్వరినగర్‌లోని శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు చేయడంలో దేవస్థానం ట్రస్ట్ సభ్యులు, పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. లక్షమందికిపైగా భక్తులు తరలివస్తారని ముందుగానే గుర్తించినా.. రూ.200 టికెట్లు, వీఐపీ దర్శనం కోసం ఏర్పాటు చేసిన ద్వారాల్లో ఇష్టారాజ్యంగా విడిచి పెట్టారు. దీంతో దర్శనం చేసుకుని బయటకు వచ్చే భక్తులకు ఎదురుగా వీఐపీలు ద్వారం పెట్టడంతో ఇబ్బందిగా మారింది. తాగునీరు, ఇతర వసతులు లేక కొంత మంది భక్తులు సొమ్మసిల్లి పడిపోయారు.

బళ్లారి గ్రామీణ: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని బాలాజీ క్యాంపులో వెలసిన లక్ష్మీ బాలాజీ పద్మావతి ఆలయంలో మంగళవారం స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. బెంగళూరు నుంచి తెచ్చిన పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో వందలాది భక్తులు సామూహిక విష్ణుసహస్రనామ పఠనం చేశారు. భక్తులందరికీ ఆలయ ధర్మకర్త వేములపల్లి రాధాప్రసాదు దంపతులు లడ్డూలను పంచిపెట్టారు. కమింగు రోడ్డు రుక్మాబాయి పాండురంగ ఆలయంలో వైకుంఠద్వార దర్శనం, తదితర పూజలు వైభవంగా చేశారు. అమ్మస్వామి వార్లను అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పటేల్‌నగర్ వేంకటేశ్వర ఆలయం, యంత్రోద్ధారక, సంజీవరాయ వేంకటేశ్వర ఆలయం, నాగులచెర్వు శ్రీనివాస ఆలయం, రాఘవేంద్ర కూడలి లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం, సంగనకల్లు వేంకటేశ్వర ఆలయంలో శ్రీవారికి పుష్పాలతో అలంకరించారు. భక్తులకు ప్రత్యేకంగా చేపట్టిన వైకుంఠద్వారంలో దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, అర్చకులు పాల్గొన్నారు.

హొసపేటె: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని స్వామివారి ఆలయాల్లో భక్తులు సందడి చేశారు. అమరావతిలో ఉన్న వేంకటేశ్వర స్వామివారిని తులసీదళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రధానవీధిలో వడకరాయ ఆలయ ఆవరణలో ఉన్న వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. హంపీ మార్గంలోని ఆలయంలో ఉదయం నుంచి వైకుంఠ ఏకాదశి పూజలు మిన్నంటాయి. ఎస్పీ జాహ్నవి, డీఎస్పీ మంజునాథ్ అమరావతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

సిరుగుప్ప: సిరుగుప్ప తాలూకా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశిని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. సిరుగుప్ప పట్టణం, తెక్కెలకోట, గ్రామీణ ప్రాంతాలు, తెలుగు క్యాంపుల్లో మంగళవారం భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి సమీపంలో ఆలయాలకు వెళ్లి వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి, శ్రీనివాస, ఆంజనేయ, శనైశ్వర ఆలయాల్లో వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి భక్తులకు స్వామి వారి దర్శనభాగ్యం కల్పించారు. శ్రీనగర్ క్యాంపులో పట్టాభిరామ ఆలయంలో వైకుంఠ ఏకాదశిని ఆలయ పూజారి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆచరించారు.

సింధనూరు: సింధనూరు తాలూకా గాంధీనగర్, భీమరాజ్‌క్యాంపు, వెంకటేశ్వర పైక్యాంపు, పగడదిన్ని క్యాంపు, బూదిహాళ క్యాంపుల్లో మంగళవారం ముక్కోటి ఏకాదశిని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. గాంధీనగర్ పంచాతన క్షేత్రంలో శ్రీలక్ష్మీనారాయణులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఉత్తరద్వారం వద్ద కీర్తనలను ఆలపించి, సహస్రనామాలు పఠించారు.

కంప్లి: కంప్లి సత్యనారాయణ పేటె లక్ష్మీ వెంకటరమణ ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి భక్తిశ్రద్ధలతో జరిగింది. పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామ మహాపూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్నారు. శ్రీమన్నారాయణ ఆశ్రమ విద్యాభారతి స్వామీజీ నేతృత్వం వహించారు. స్థానిక అమృతశిలా రామచంద్ర ఆలయంలో గురురాజ సేవా మండలి వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించింది.

● దావణగెరెలో: దావణగెరెలోని విద్యానగర షామియానా ఆవరణలో వికాస తరంగిణి వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించింది. వివిధ పూజల అనంతరం ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజలు ఉత్తర ద్వార దర్శనంలో స్వామిని దర్శించుకున్నారు. చినజీయర్ స్వామి ఆశీర్వాదంతో మూడు దశాబ్దాలుగా ధనుర్మాస, వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహిస్తున్నామని వికాస తరంగిణి ప్రతినిధులు తెలిపారు.

● శ్రీరామనగర్ ప్రాంతంలో: శ్రీరామనగర్ ప్రాంతంలోని కోటయ్య పుర, శ్రీరామనగర్, గుండూరు క్యాంపు, హొసకేర క్యాంపు తదితర గ్రామాల్లోని వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు జరిగాయి. ప్రజలు ఉపవాస దీక్షలతో ఉత్తర ద్వార ద్వారా స్వామి దర్శనం చేసుకున్నారు.

● కారటగిలో: వైకుంఠ ఏకాదశి సందర్భంగా కారటగిలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామి దర్శనం కోసం ప్రజలు ఉదయం నుంచే ఆలయానికి చేరుకున్నారు.

మాన్వి: పట్టణంతో పాటు తాలూకా వ్యాప్తంగా ఉన్న క్యాంపుల్లోని దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి ఆలయ సమితులు ఏర్పాట్లు చేశాయి.

సింధనూరు గాంధీనగర్ ఆలయంలో శ్రీలక్ష్మీ నారాయణులకు పూజలు చేస్తున్న భక్తులు

హొసపేటె: అమరావతిలోని వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

కంప్లి: ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి

శ్రీరామనగర్: కోటయ్య పుర ఆలయంలో...

బళ్లారి : దర్శనానికి బారులు తీరిన భక్తులు

బళ్లారి : జాతీయ రహదారి వరకు వేచి ఉన్న భక్తులు

బళ్లారి : తరలివచ్చిన భక్తులకు ప్రసాదం వితరణ చేస్తున్న సమితి సభ్యులు

బళ్లారి గ్రామీణ : బాలాజీ క్యాంపులో దర్శనానికి వరుసలో నిల్చున్న భక్తులు

బళ్లారి గ్రామీణ : శ్రీవారిని దర్శించుకుంటున్న భక్తులు

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

కరాటే పోటీల్లో సత్తా చాటిన హొసపేటె

పతకాలు అందుకున్న క్రీడాకారులతో నిర్వాహకులు

హొసపేటె, న్యూస్‌టుడే: గదగ్‌లో ఈ నెల 28న నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో హొసపేటె క్రీడాకారులు సత్తాచాటారు. స్థానిక హొయ్సళ కరాటే సంస్థకు చెందిన విద్యార్థులు కటా, కుమితె విభాగాల్లో పాల్గొని పలు బహుమతులు సొంతం చేసుకున్నారు. కటా విభాగంలో క్రీడాకారుడు యతిన్ మొదటి స్థానంలో నిలిచాడు. ఆనయ్, కులకర్ణి, వినోద్, విహాన్, శార్వరి ద్వితీయస్థానం సొంతం చేసుకున్నారు. కుమితె విభాగంలో క్రీడాకారుడు యతిన్ మొదటి స్థానం, విజయ, వినోద్, ప్రతి, రియార్ద్, రోహిత్ ద్వితీయ స్థానంలో నిలిచారు. శిక్షకుడు వి.ఎస్.అశోక్‌కుమార్ వీరికి తర్ఫీదు ఇచ్చారు.

ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని మెట్రి శరణమ్మ దొడ్డయ్య ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మెట్రి క్లస్టర్ స్థాయి ప్రతిభా పోటీలు జరిగాయి. అర్ధనారీశ్వర్, సాలుమరద తిమ్మక్క, ఏకలవ్య, వాల్మీకి తదితర మహనీయుల వేషధారణల్లో విద్యార్థులు ఆకట్టుకున్నారు. చిత్రలేఖనం, రంగోలి, వ్యాసరచన, భరత నాట్యం తదితర 45 విభాగాల్లో పోటీలు జరిగాయి. క్లస్టర్ పరిధి 13 పాఠశాలలకు చెందిన 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణల్లో ఉన్న చిన్నారులతో ఉపాధ్యాయులు

కొప్పళ జాతరకు బియ్యం తరలింపు

కారటగి, న్యూస్‌టుడే: కొప్పళ గవి సిద్ధేశ్వర జాతర అన్న సంతర్పణకు కారటగి వ్యాపారులు, భక్తులు మంగళవారం లారీ బియ్యం పంపించారు. స్థానిక ప్రముఖులు శశిధర గౌడ పాటిల్, యంకారెడ్డప్ప, జి.యంకన గౌడ తదితరులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా కారటగి పట్టణం, చుట్టుపక్కల గ్రామాల భక్తుల నుంచి సేకరించిన లారీ లోడు బియ్యాన్ని కొప్పళ గవి మఠానికి పంపిస్తున్నామన్నారు. వ్యాపారులు, భక్తులు పాల్గొన్నారు.

కొప్పళకు లారీలో బియ్యం తరలిస్తున్న వ్యాపారులు, భక్తులు

నెట్‌బాల్‌లో సాహిత్యకు బంగారు పతకం

గంగావతి,న్యూస్‌టుడే: పంజాబ్‌దేశ్‌లో జాతీయ నెట్‌బాల్ పోటీల్లో కొప్పళకు చెందిన సాహిత్య గొండబాళ ప్రథమ స్థానంతో బంగారు పతకం సొంతం చేసుకుంది. మంగళూరు భారత్ స్కౌట్స్ గైడ్స్ కేంద్రంలో ఈ నెల 25 నుంచి 29 దాకా ఈ పోటీలు జరిగాయి. స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర విద్యాశాఖ ఈ పోటీలు నిర్వహించాయి. రాష్ట్రం నుంచి ఎంపికైన 12 మందిలో సాహిత్య ఒకరు. మంజునాథ్, జ్యోతి గొండబాళ కుమార్తె అయిన ఆమె కొప్పళ వివేకానంద పీయూ కళాశాలలో అభ్యసిస్తోంది.

జాతీయ నెట్‌బాల్ పోటీల్లో బంగారు పతకం అందుకుంటున్న సాహిత్య గొండబాళ

చదువరి మనోజ్.. సేంద్రియ సాగులో జోష్

ఆరోగ్యకర పంటల ఉత్పత్తితో ఆదర్శం

బళ్లారి, న్యూస్‌టుడే: అధిక దిగుబడి కోసం రసాయన ఎరువులు, క్రిమిసంహారక ఔషధాలు ఉపయోగించడంతో మనం తినే ఆహారం విషమయంగా మారుతోంది. విష పదార్థాలను తీసుకోవడంతో చిన్న వయస్సుకే రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. సేంద్రియ పద్ధతిలో లభించే ఆహార పదార్థాల కోసం భూతద్దం పెట్టి వెతకాల్సిన పరిస్థితి నెలకొంది. జీవనం మనతోపాటు పలువురికి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను ఓ యువ రైతు పండిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఉన్నత చదువులు చదివి, కార్పొరేట్ కంపెనీలో ఐటీ ఉద్యోగం చేస్తూ దాన్ని వదిలివేసి పాడి ఉత్పత్తితో పాటు తనకు ఉన్న మూడు ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో ఎండు మిరపను సాగు చేశాడు. దిగుబడి తగ్గినా..

విరగగాసిన మిరప కాయలు

ఆరోగ్యకరమైన ఎండు మిరప పండించడంతో సంతోషంగా ఉంటున్నాడు యువ రైతు మనోజ్‌కుమార్. కురుగోడు తాలూకా సిద్ధమ్మనహళ్లి గ్రామానికి చెందిన శివరామ్, సులోచన కుమారుడు మనోజ్‌కుమార్ ఉన్నత చదువులు చదివాడు. ఓ కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం చేశాడు. వ్యవసాయంపై మక్కువతో సేంద్రియ సాగు విధానాలపై కన్నెరబంలో శిక్షణ పొందాడు. అనంతరం ఎనిమిది నాటు ఆవులను పెంచాడు. వాటి నుంచి వచ్చే గోమూత్రంతో పంటలో క్రిమికీటకాల నివారణకు మందును పిచికారి చేశాడు. ఆవు పేడను ఎరువుగా ఉపయోగిస్తూ మూడెకరాల్లో ఎండు మిరప, మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నాడు. పక్క పొలాల రైతులు ఎకరాకు 25 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తే మనోజ్‌కుమార్ ఏకంగా 45 క్వింటాళ్ల దిగుబడి సాధించి శభాష్ అనిపించుకున్నాడు. గుంటూరు రకం మిరపను సాగు చేసిన ఆయన పిడికెడు రసాయన ఎరువులను వేయకుండా సేంద్రియ రీతిలో సాగు చేశాడు. మరో 30 రోజుల్లో ఈసారి పంట దిగుబడి వస్తుందని చెబుతున్నాడు.

ఇంటి వద్ద ఎరువుల తయారీ

ఇంటి వద్ద నాటు ఆవులను పెంచడం వల్ల గోమూత్రం, మజ్జిగ, పాలు, ఆర్గానిక్ బెల్లం, ఎండుచేపలు, మునగ ఆకులు, కాయలు, జాలి కాయలు, ఆకులతో సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నాడు. లీటరు గోమూత్రం రూ.20లకు చొప్పున, నెలకు 400 నుంచి 500 లీటర్లు వేర్వేరు రైతులు, ఆయుర్వేద వైద్యులు, ఔషధ దుకాణాల యజమానులు కొనుగోలు చేస్తున్నారు. ఇటు ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలతోపాటు ఆరోగ్యకరమైన పాలు, నెయ్యి, నుంచి ఆదాయం పొందుతున్నాడు. మనోజ్‌కుమార్ గురువుగా 25 ఏళ్లుగా సేంద్రియ పద్ధతిలో

సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన మిరప

వ్యవసాయం సాగు చేస్తున్న ఈరప్పయ్య కూడా పూర్తిగా సహకరించడంతో మార్కెట్‌కు అనుకూలంగా మారింది. ఈ ఏడాది కారం పొడిని ఇంటి వద్ద చేసి విక్రయించడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే వైద్యులు, తదితర ముందుగానే కారం పొడిని బుక్ చేసుకున్నారు.

ఆరంభంలో ఇబ్బందులు ఉంటాయి

సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తానంటే కొందరు నవ్వుకుంటారు. కుటుంబ సభ్యులు సహకరించడం కష్టంగా ఉంటుంది. మూడేళ్లుగా తల్లిదండ్రులకు సేంద్రియ పద్ధతిపై అవగాహన కల్పించడంతో ఈ ఏడాది నాట్లు మొదలుకుని కోత వరకు వారే దగ్గరుండి చూసుకుంటున్నారు. నేను ఆవులను చూసుకోవడం, సేంద్రియ ఎరువుల తయారుతో అనుకూలంగా మారింది. వచ్చే ఏడాది నుంచి మరో మూడు ఎకరాలను సాగు చేస్తా. ఒక ఆవు ఉంటే 15 నుంచి 20 ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయం చేయవచ్చు. - **మనోజ్‌కుమార్, యువ రైతు, సిద్ధమ్మనహళ్లి**

రాజస్థాన్, యూపీల నుంచి దోపిడీ ముఠాలు

మాన్వి, న్యూస్‌టుడే: రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి దోపిడీ ముఠాలు జిల్లాలో సంచరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఏఎస్ఐ శివలింగప్ప ఆధ్వర్యంలో పోలీసులు పట్టణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక బంగారం, నగల వ్యాపారులను కలిసి వారికి నోటీసులు అందించారు. దుకాణాల్లో విలువైన ఆభరణాలకు రక్షణ కల్పించుకోవాల్సిందిగా సూచించారు. జ్యువెలరీ షాపుల వద్ద సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఇనుప తలుపులు బిగించుకోవాలని, సెన్సార్లను అమర్చుకోవాలని కోరారు. షాపులు బంద్ చేసిన తర్వాత విలువైన ఆభరణాలను సాధ్యమైనంత మేరకు ఇళ్లకు తీసుకెళ్లాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే తక్షణం 112కి సమాచారం అందించాలన్నారు. ఏఎస్ఐ వెంట కానిస్టేబుళ్లు రవిగౌడ, బసవరాజ్, చరణరాజ్ ఉన్నారు.

బంగారం వ్యాపారులకు నోటీసులు అందిస్తున్న పోలీసులు

కంప్లి తాలూకాలో నాలుగు హిందూ సమ్మేళనాలు

కంప్లి, న్యూస్‌టుడే: హిందూ సముదాయాన్ని సంఘటితపరచి భారతదేశాన్ని విశ్వ గురువుగా రూపొందించే విషయమై హిందువుల్లో జాగృతి కలిగించేందుకు కంప్లి తాలూకాలో నాలుగు హిందూ సమ్మేళనాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని సమ్మేళన సమితి తాలూకా అధ్యక్షుడు పత్రయ్య స్వామి తెలిపారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మంగళవారం జరిగిన సమితి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ ప్రబోధన, సామరస్య జీవనం, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, పరిసర స్వచ్ఛత, ప్రజల కర్తవ్యం అన్న పంచ అంశాలను వివరిస్తామన్నారు. జనవరి 17న ఉద్భవ గణపతి ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమై కమ్మ సంఘం ఎదురుగా స్థలంలో సమావేశం జరగనుంది. వివిధ మఠాధీశులు పాల్గొంటారని తెలిపారు. తాలూకాలోని రామసాగర, 10.ముద్దాపుర, సణాపుర గ్రామాల్లో సైతం సమ్మేళనాలు జరుగుతాయన్నారు. ప్రతినిధులు యణ్ణి వెంకటేశ్, డి.వి.సత్యనారాయణ, జి.శ్రీనివాస్, కరిబసయ్య స్వామి, వీరేశ్, గోవింద రాజు, కోనేరు రఘురాం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పత్రయ్య స్వామి

క్విజ్ పోటీలతో ఎంతో ఉపయోగం

మాన్వి,న్యూస్‌టుడే: స్థానిక నేతాజీ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు విషయ ఆధారిత క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన సంస్థ కార్యదర్శి కె.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు అభ్యసిస్తున్న విషయాల్లో ఏ మేరకు అర్థం చేసుకున్నది వారు తెలుసుకునేందుకు అంతర్‌పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. క్విజ్ పోటీల్లో తాలూకాలోని 16 ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు జనవరి 10న నేతాజీ పదవీ పూర్వ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా బహుమతులను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కేఈ నరసింహ, సహకార్యదర్శి కె.రవిశర్మ, డాక్టర్ వినయ, అనీస్‌ఫాతిమ, బసవరాజ్, రహింపాషా, ఆరీఫ్, ప్రశాంతి, హనుమంత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న నిర్వాహకులు

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

30-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1610.37	1626.78
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	245
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,911	9,035
నీటి నిల్వ (టి.ఎం.సి)	38.307	82.462

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

చిరుధాన్యాల వినియోగం పెరగాలి

హొసపేటె, న్యూస్‌టుడే: చిరుధాన్యాల వినియోగం పెరిగనప్పుడే వాటిని పండించిన రైతులు క్షేమంగా ఉంటారని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల వంటకాల పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో చిరుధాన్యాలను పండించే రైతుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. వాటిని వాడేవారి సంఖ్య పెరగడంలేదని విచారం వ్యక్తం చేశారు. చిరుధాన్యాల వాడకంతో కలిగే ఆరోగ్య లాభాలపై పెద్దఎత్తున ప్రచారం చేపట్టాలని ఆమె వ్యవసాయ అధికారులకు సూచించారు. సుమారు 50 మంది మహిళలు పాల్గొని చిరుధాన్యలతో ఉప్మా, పెసరట్టు, పాయసం, రొట్టెలు, ఉంటలు తయారు చేశారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నెగ్గినవారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవుతారని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు మంజునాథ్ తెలిపారు. ఆ శాఖ ఉపసంచాలకుడు నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సిద్ధం చేసిన వంటకాల రుచి చూస్తున్న పాలనాధికారి కవితా మన్నికేరి

ఘనంగా అల్లీపురం మహదేవ తాత మహారథోత్సవం

అల్లీపురం మహదేవ తాత తొట్టెల పూజ

మహదేవ తాతకు అలంకరణ

బళ్లారి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా నగర శివారు ప్రాంతంలో ఉన్న అల్లీపురం మహదేవతాత మహా రథోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం తాతకు అభిషేకం, విశేష అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. హొసపేటె రహదారిలోని రామేశ్వర నగరలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానం వైకుంఠ ఏకాదశి పూజలు జరగడం వల్ల వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకోవడానికి వెళ్లిన భక్తులు మహదేవతాత మఠానికి తరలిరావడంతో తాతను దర్శనం చేసుకోవడానికి ప్రధాన జాతీయ రహదారి వరకు బారులు తీరారు. సాయంత్రం 5.30 గంటలకు ఉత్సవ మూర్తిని రథంలో ప్రతిష్ఠించి ఊరేగింపు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పండ్లు, పూలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

రథోత్సవానికి తరలివచ్చిన భక్తులు

గ్యాస్ లీకై స్నానాలగదిలో యువతి మృతి

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: స్నానం చేయడానికి గదిలోకి వెళ్లిన నూతన (20) అనే యువతి గ్యాస్ లీకేజీ అయ్యి అక్కడే స్పృహతప్పి పడిపోయి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం జరిగిందని పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు... ఇక్కడ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం బీఎస్సీ చదువుతున్న నూతన ఉదయం స్నానం చేసి రావడానికి స్నానాల గదిలోకి వెళ్లి గ్యాస్‌గీజర్‌ను ఆన్ చేసింది. ఆమె గది తలుపులు, కిటకీలు బిగించుకొన్నారు. గీజర్ నుంచి గ్యాస్ లీకు కావడంతో ఆమె అక్కడే స్పృహతప్పి పడిపోయింది. ఎంత సేపటికీ ఆమె స్నానాలగది నుంచి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులను విరగొట్టి చూడగా నూతన అక్కడ అచేతనంగా పడి ఉంది. వెంటనే యువతిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఈ ఘటనతతో కుటుంబ సభ్యుల దుఃఖానికి అంతులేకుండా పోయింది. నగర ఠాణాలో పోలీసులు కేసును నమోదు చేసుకొన్నారు.

నూతన మృతదేహంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యుల ఆవేదన

ద్విచక్ర వాహనంపై నుంచి పడి ఏఎస్సై దుర్మరణం

చెళ్ల కెర,న్యూస్‌టుడే: చెళ్లకెర తాలూకా హెగ్గెర గ్రామం వద్ద హిరియూరు రహదారిలో వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనానికి అడ్డంగా వచ్చిన కుక్కను తప్పించబోయి అదుపు తప్పి కింద పడిన సహాయక సబ్ ఇన్‌స్పెక్టర్ మంజునాథ్ (50) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన మంగళవారం జరిగిందని పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మంజునాథ్ హిరియూరు తాలూకా ఐమంగళ సమీప పోలీసు శిక్షణ కళాశాలకు వెళ్లి పనులు ముగించుకొని వెనుదిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకొందన్నారు. ఆయనతో పాటుగా వాహనంపై కూర్చున్న ఆయన సహోదరి, పోలీసు కానిస్టేబుల్ సూర్యప్రభ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను చెళ్లకెర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మంజునాథ్ పరశురాంపురం పోలీసు ఠాణాలో విధులను నిర్వహిస్తున్నారు. చెళ్లకెర పోలీసు ఠాణాలో కేసును నమోదు చేసుకొన్నారు.

మంజునాథ్, సహాయక సబ్ ఇన్‌స్పెక్టర్

వేడుకగా వైకుంఠ ఏకాదశి

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని వేంకటేశ్వర దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హొళల్కెర ఎమ్మెల్యే ఎం.చంద్రప్ప తన కుటుంబ సభ్యులతో కలిసి హొసదుర్గం తాలూకా గాలి రంగప్పన హట్టిలోని వేంకటేశ్వర దేవాలయంలో పూజలు చేశారు.

వేంకటేశ్వర దేవాలయంలో పూజలు చేస్తున్న హొళల్కెర ఎమ్మెల్యే చంద్రప్ప కుటుంబం

జనవరి 2 నుంచి మధ్యవర్తిత్వంపై ప్రచారం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి, విజయనగర జిల్లాల్లోని అన్ని తాలూకా, జిల్లా న్యాయస్థానాల్లో మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడానికి జనవరి 2 నుంచి 90 రోజులపాటు ప్రత్యేక ప్రచారం కోసం మధ్యవర్తిత్వం-2.0 ప్రారంభిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సమితి అధ్యక్షురాలు కె.జి.శాంతి తెలిపారు. జాతీయ న్యాయసేవా ప్రాధికార సంస్థ, సుప్రీంకోర్టు కమిటీ సహకారంతో 'దేశం కోసం మధ్యవర్తిత్వం-2.0' ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర న్యాయసేవా ప్రాధికార సంస్థ బెంగళూరు, జాతీయ న్యాయసేవా ప్రాధికార సంస్థ మధ్యవర్తిత్వం అండ్ ఆర్బిట్రేషన్ ప్లానింగ్ కమిటీ జనవరి 2 నుంచి మీడియేషన్ ఫర్ ది నేషన్-2.0 కోసం కాల పరిమితిని నిర్ణయించాయి. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించగల క్రిమినల్, సివిల్ కేసులను జనవరి 2 నుంచి బళ్లారి, విజయనగర జిల్లాల్లోని అన్ని కోర్టుల్లో పరిష్కరిస్తారన్నారు. రెండు జిల్లాల న్యాయవాదులు, కూడా ఈ ప్రచారంలో సహకరిస్తారని ప్రధాన న్యాయమూర్తి వివరించారు.

కె.జి.శాంతి,జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నాటకాలతో కుటుంబ జీవనం ప్రతిబింబం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: నాటకాల ప్రదర్శనతో కుటుంబాలు, గ్రామాల జీవన విధానం తెలుసుకుని ఉత్తమ మార్గంలో పయనించేందుకు దోహదపడుతుందని రంగభూమి కళాకారుడు నరసన గౌడ పేర్కొన్నారు. తాలూకా సరిహద్దున ఉన్న భైరగామదిన్ని గ్రామంలో సోమవారం రాత్రి కారంత రంగలోక కళాత్మక సంస్థ ఏర్పాటు చేసిన టింగర బుడ్డణ్ణ నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. సాన్వి బృందం ప్రదర్శించిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు తరలివచ్చి వీక్షించారు.

బి.జి.దిన్ని గ్రామంలో టింగర్ బుడ్డణ్ణ నాటకంలో ప్రదర్శన

కొత్త సంవత్సరానికి కేకులు సిద్ధం

మాన్వి,న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం ఆచరణలో ప్రధానమైన కేకులు సిద్ధమవుతున్నాయి. బేకరీలు వివిధ రకాల కేకుల తయారీలో తలమునకలవుతున్నాయి. అర కేజీ నుంచి 5కేజీల తూకం వరకు రంగురంగుల, వివిధ ఆకృతుల కేకులు సిద్ధమయ్యాయి. కొత్త ఏడాది ఆచరణ కోసం యువత ముందుగానే ఆర్డరిచ్చి కేకులు తయారు చేయించుకుంటున్నారు. బేకరీలు వినియోగదారులతో సందడిగా మారాయి.

కేకులు తిలకిస్తున్న యువకులు

కలికాహబ్బ ద్వారా విద్యార్థుల్లో ప్రతిభ ప్రదర్శన

సిరుగుప్ప, న్యూస్‌టుడే: కలికా హబ్బ కార్యక్రమాలతో విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచేందుకు సాధ్యపడుతుందని విద్యాశాఖ సంయోజకుడు గజేంద్ర పేర్కొన్నారు. కెంచనగుడ్డ తాండా ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఫిర్కాస్థాయి కలికాహబ్బ కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపకశక్తి, గణితం, విజ్ఞానం, బొమ్మలు గీయడం, సదస్సు తదితర పోటీలను నిర్వహించారు. 11 పాఠశాలల నుంచి 120 మంది పోటీల్లో పాల్గొన్నారు.

కలికాహబ్బ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బస్సులు దండి.. సాహసం ఎందుకండీ!

సింధనూరులో బస్సులకు కొరత లేదు. స్థానిక డిపోలోనే 100 బస్సులున్నాయి. రోడ్డు రవాణాకు కేంద్ర బిందువైన సింధనూరుకు అన్ని మార్గాల నుంచి బస్సులు వచ్చి, వెళ్తుంటాయి. అన్ని గ్రామాలకు సకాలంలో బస్సులు సంచరిస్తుంటాయి. ఇంతటి సదుపాయం ఉన్నా సింధనూరు జనం మాత్రం సాహసాలు చేస్తూనే ఉన్నారు. కిక్కిరిసిన ఆటోల్లో తమ గమ్యస్థానాలకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆటో చాలకుని సీట్లోనే ఆయన పక్కన ముగ్గురు కూర్చుంటారు. మధ్యలో అర డజనుకు పైగా, ఇక వెనుకవైపు ముగ్గురు కూర్చోగా..వాళ్ల మీద పడిపోతూ మరో ముగ్గురు నిలబడ్డారు. ఈ దృశ్యాన్ని చూసే వాళ్లు మారరా..ఈ జనం ఇక మారరా అంటున్నారు. అపరాధాల నియంత్రణ మాసోత్సవం ఆచరిస్తున్న పోలీసులు ఇటువంటి వాటిపై దృష్టి పెట్టడం లేదని జనం నిట్టూరుస్తున్నారు. -సింధనూరు, న్యూస్‌టుడే

సింధనూరు ముఖ్య రహదారిలో ఆటో వెనుక నించుని ప్రయాణిస్తున్న జనం

రేపటితరం తుంగభద్రను కాపాడుకుందాం

సింధనూరు, న్యూస్‌టుడే: మన నిర్లక్ష్యం కారణంగా నేటికీ ఎన్నో నదులు కనుమరుగై కాలగర్భంలో కలసిపోయాయి..వాటి జాబితాలోకి తుంగభద్ర చేరకూడదని నేడు ప్రారంభించిన నిర్మల తుంగభద్ర అభియాన్ జరుపుతున్న వారంతా పెద్దవాళ్లే..వయసు రీత్యా వాళ్లకు ఈ జల పోరాటం పెద్దగా అవసరం లేదు. అయితే ఎంతో పెద్దమనసుతో రేపటి తరానికైనా తుంగభద్ర అవసరమని భావించి జాగృతి యాత్ర ఆరంభించడం అభినందనీయమని సిద్ధగంగా మఠం శివసిద్ధశ్రీ స్వామి పేర్కొన్నారు. నిర్మల తుంగభద్ర అభియాన్ పేరిట జల జాగృతి-జన జాగృతి కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సింధనూరులో ప్రారంభించి మాట్లాడారు. నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్రకు సింధనూరులో ఘనస్వాగతం లభించింది. స్థానిక ఏపీఎంసీ నుంచి కార్యక్రమం జరిగే శ్రీసత్యాగార్డెన్స్ వరకు పెద్ద ఎత్తున జరిగిన ఊరేగింపులో హుబ్బళ్లి నుంచి వచ్చిన కళా బృందాలు ఆకర్షణగా నిలిచాయి. ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, మఠాధిపతులు, వందలసంఖ్యలో విద్యార్థులు ఊరేగింపులో పాల్గొని తుంగభద్ర జలాశయం రక్షణకు నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాదర్లి, కె.విరుపాక్షప్ప, నాడగౌడ, మాజీ ఎమ్మెల్యే మహిమా పాటిల్, లలితారాణి శ్రీరంగదేవరాయలు, తదితరులు మంత్రాలయం వరకు ఆపై శ్రీశైలం చేరాల్సిన అభియాన్ యాత్రకు ఘనంగా వీడ్కోలు పలికారు.

సింధనూరు శ్రీసత్యాగార్డెన్స్‌లో తుంగభద్ర అభియాన్ ప్రారంభిస్తున్న సిద్ధగంగ శివసిద్ధశ్రీ

తుంగభద్రపై జనజాగృతి యాత్రలో కళా బృందాలు

(c) eenadu

జాతిపితకే అవమానం

బెళగావి, న్యూస్‌టుడే : హిండలగ రహదారిలోని గాంధీచౌక్ వద్ద మహాత్ముని విగ్రహం తలకు కొందరు ఆకతాయిలు శాంతాక్లాజ్ టోపీని తగిలించారు. డిసెంబరు 27న రాత్రి ఈ టోపీని పెట్టి పరారైన ఆదిత్య నవజోత్ హెడా, ఫిలిప్ సిమోన్ సల్దాన్హ అనే వ్యక్తులను అరెస్టు చేశామని బెళగావి క్యాంప్ ఠాణా పోలీసులు మంగళవారం వెల్లడించారు. మద్యం తాగి వారు టోపీని పెట్టినట్లు వీడియోలు స్థానిక సీసీ కెమెరా టీవీలో రికార్డయ్యాయని పోలీసులు గుర్తించారు.

'పెడతోవ పట్టించే ధోరణులు సరికాదు'

హావేరి, న్యూస్‌టుడే : కొన్ని చానెళ్లలో వస్తున్న ధారావాహికలో మహిళలను పెడతోవ పట్టించేలా ఉన్నాయని హావేరి జిల్లా ఎస్పీ యశోద వంటగోడి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మకూరులో ... తండ్రి కొడుకుల మధ్య భక్తులు, కార్యకర్తలు ఉన్నట్లు తీస్తున్న ధారావాహికలను చూసి, అలా చేయడం తప్పులేదని కొందరు మహిళలు అభిప్రాయపడుతున్నారని వాపోయారు. హావేరిలో శ్రీ హుక్కేరి మఠం జాతర మహోత్సవంలో ఆమె మాట్లాడారు. రోజుకు ఎనిమిది నుంచి పన్నెండు ధారావాహికలను చూసే వారు ఉండడం శోచనీయమన్నారు. ఒక రోజు సీరియల్‌ను చూడకపోతే, ఇతర కుటుంబ సభ్యులతో చికాకుగా వ్యవహరించే మహిళలు ఉన్నారని తెలిపారు. సినిమాలు, హాస్య, భక్తి ప్రధాన కార్యక్రమాలను చూడడం మంచిదని ఆమె హితవు పలికారు.

రేణుకాస్వామి కేసులో వాదనలు షురూ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో వాదనలు 57వ సీసీహెచ్ న్యాయస్థానంలో మంగళవారం మలివిడత ప్రారంభమయ్యాయి. దర్శన్ తరఫు న్యాయవాది సీవీ నాగేశ్ ఇద్దరు సాక్షులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. పవిత్రా గౌడ తరఫు న్యాయవాది బాలన్ ఈ కేసులో ఏడు, ఎనిమిదో సాక్షులైన రేణుకాస్వామి తల్లిదండ్రులను విచారించారు.

హత్య కేసులో నాలుగేళ్ల శిక్ష

శివమొగ్గ, న్యూస్‌టుడే : తన నివాసంలోని అనుమతి లేకుండా ప్రవేశించి, చరవాణి ఛార్జింగ్ చేసుకున్నట్లు ఆగంతుకుడిని ప్రశ్నించిన తిమ్మప్ప అనే వృద్ధుని హత్యకు గురయ్యారు. నేరం రుజువు కావడంతో హంతకునికి నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.13 వేల జరిమానా విధిస్తూ సాగరలోని 5వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయస్థానం ఆదేశించింది. సాగర తాలూకా మార్కల్ మాడకి గ్రామంలో 2022 నవంబరు 7న తిమ్మప్ప నివాసంలోకి సిద్ధప్ప అనే వ్యక్తి ప్రవేశించాడు. ప్రశ్నించిన ఇంటి యజమానిపై దాడి చేసి నిందితుడు పరారయ్యాడు. చికిత్స కోసం బాధితుడ్ని ఉడుపిలోని ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ నవంబరు 11న మరణించాడు. కార్గల్ ఠాణా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి, అభియోగపత్రాన్ని దాఖలు చేశారు.

జేపీనగర: కొలువుదీరిన శ్రీవేంకటేశ్వరస్వామి

జయనగర ఎనిమిదో బ్లాకులో వెంకన్న మూలవిరాట్

సంపంగి రామనగర: ప్రసన్న గణపతి, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకుడు

రాజాజీనగర : శ్రీరామ సేవా మండలి ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారం వద్ద భక్తులు

ఇస్కాన్ ఆలయంలో వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

రాజాజీనగర : కైలాస వైకుంఠ వేంకటేశ్వర ఆలయంలో స్వామివారు

ముక్కోటి దేవతల చక్కని వేడుక!

వేంకటేశ్వరాలయాల్లో గోవింద నామస్మరణ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: గోవింద.. హరి గోవింద.. అంటూ వైష్ణవాలయాలు మంగళవారం తెల్లవారుజాము నుంచే ప్రతిధ్వనించాయి. వణికించే చలిని లెక్కచేయక వేవేల భక్తులు శ్రీవేంకటేశ్వరుడి ఆలయాల దిశగా అడుగులు వేశారు. బెంగళూరు నగరంలోని అన్ని వేంకటేశ్వరుని ఆలయాల వద్ద సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం రాత్రి వరకు రద్దీ కొనసాగింది. పలు ఆలయాల్లో ప్రత్యేకంగా వైకుంఠ ద్వారాలను ఏర్పాటు చేశారు. వయ్యాలి కావల్ తిరుమల తిరుపతి దేవస్థానం, ఇస్కాన్, రాజాజీనగర కైలాస వైకుంఠ వేంకటేశ్వరాలయం, జేపీనగర తిరుమలగిరిలోని ప్రసన్న లక్ష్మీ వేంకటేశ్వరాలయం, సిటీ మార్కెట్ సమీపంలోని కోట వెంకటరమణ స్వామి, మాగడి రోడ్డు ఎంఈ రైల్వే కాలనీలో విజయ వేంకటేశ్వరస్వామి, మహాలక్ష్మీ లేఅవుట్‌లోని వేంకటేశ్వరుని ఆలయం, దొమ్మలూరులోని శ్రీదేవి భూదేవి సమేత చొక్కనాథ స్వామి, మహదేవపురలోని భూనీళా సమేత చెన్నరాయస్వామి, కోరమంగలలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి, ఆర్‌టీ నగర మఠదహళ్లిలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, రాజాజీనగర రామమందిర, సంపంగి రామనగరలోని వేంకటేశ్వరుని ఆలయం, మైలసంద్ర లేని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం, ఉడుపి జిల్లా కార్కళలోని పడు తిరుపతి, మాలూరు సమీపంలోని చిక్క తిరుపతి, మేలుకోటే చెలువ నారాయణ స్వామి ఆలయాల్లో భక్తుల దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బెంగళూరు, మైసూరులోని ఆలయాల్లో భక్తులకు లడ్డూ ప్రసాదాలను వితరణ చేశారు. కొన్నిచోట్ల పది వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, తిరిగి ఆలయంలో 65 వేల మంది భక్తులు దర్శనాలు చేసుకున్నారు. రద్దీకి అనుగుణంగా ఆలయాల వద్ద అంబులెన్సులు, తాగునీటి సదుపాయాలు, పోలీసుల భద్రతను కల్పించారు. మాజీ ప్రధాని దేవేగౌడ, కేంద్ర మంత్రి శోభ కరంద్లాజె, దేవాదాయ శాఖ మంత్రి రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ శరవణ, ఎమ్మెల్యే ఎస్టీ సోమశేఖర్ తదితరులు వేర్వేరు ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసుకున్నారు.

బలమురి శేషగణపతి ఆలయంలో శ్రీనివాసుడు

గోవిందనామ స్మరణతో మార్మోగిన వైష్ణవాలయాలు

బెంగళూరు (సాంస్కృతికం): వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం నగరంలోని వైష్ణవాలయాల్లో తెల్లవారుజాము నుంచే దేవతలు వేదమంత్ర ఘోష మధ్య వైభవ్య పోడపోసారాలు ప్రారంభమయ్యాయి. పురుషసూక్త హోమాలు, పంచామృత అభిషేకాలు, సుందర పుష్పమాలికలతో వేంకటేశ్వరుడు, శ్రీనివాసుడు, శ్రీరాముడు, వరాహస్వామి, నరసింహస్వామి, తదితర వైష్ణ రూప విగ్రహమూర్తుల అలంకారాలను భక్తులు వీక్షించారు. తెలతెలవారక ముందే ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. నమో వెంకటేశ అంటూ ప్రతి భక్త హృదయం ఆర్తితో విష్ణుమూర్తిని స్తుతించింది. చిక్కలసంద్రలోని సత్యనారాయణ దేవస్థానంలో మాజీ కార్పొరేటర్ వెంకటస్వామినాయుడు, యువనేత పావలూరి హరి తదితరులు దర్శనం చేసుకున్నారు. వేలంబూరి శేషమహాగణపతి ఆలయం ప్రాంగణం అలంకార సౌందర్యం, వేంకటేశ్వరుడు, పద్మావతి అమ్మవార్ల అలంకారాలు ప్రత్యేకంగా సంతరించుకుని భక్తుల మదిన్ని దోచాయి. ఆనంద తిరుపతి దేవాలయంలో భారీ వేంకటేశ్వరుడి విగ్రహ అలంకారం, విస్తృత, వరాహ వేంకటేశ్వర దేవస్థానంలో స్వామివారి దర్శనానికి సుమారు 20 వేల మందికి పైగా భక్తులు బారులు తీరారు. కేంబ్రిడ్జ్ రోడ్డులోని రామేశ్వర ఆలయంలో కొలువైన సీతారామ లక్ష్మణ స్వామివారి దర్శనం మరో ఆనంద వెల్లువ. ప్రతి ఆలయంలో ఉత్తర ద్వారదర్శనం, ఆలయ ప్రాంగణాలు విద్యుత్తు దీపాల తోరణాలతో వైభవమయ పుష్పాలతో చేసిన అలంకారాలు కనువిందు చేశాయి.

జేపీనగర తిరుమలగిరి : వెంకన్న దర్శనం చేసుకుని తిరిగి వెళుతున్న మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ

మహాలక్ష్మి లేఅవుట్ : వేంకటేశ్వరాలయంలో భక్తులు

భక్తమండలి సభ్యురాళ్లచే విష్ణుసహస్రనామ స్తోత్రాలు

సత్యనారాయణ స్వామి సన్నిధిలో నిర్వాహకుల ప్రముఖులు

కోరమంగల : ఆలయంలో ఉత్సవమూర్తి

మంగళూరు కారాగారంలో చరవాణులు, సిమ్ కార్డు

మంగళూరు, న్యూస్‌టుడే : రేవునగరిలోని కారాగార ప్రధాన కేంద్రంపై పోలీసులు సోమవారం అర్ధరాత్రి దాటిన అనంతరం దాడులు చేశారు. కారాగారంలో 2 చరవాణులు, ఒక సిమ్ కార్డు, ఒక ఫోన్ ఛార్జర్ లభించాయి. దాడులకు సంబంధించిన వివరాలను కారాగార శాఖ ఐజీపీ అలోక్‌కుమార్‌కు నివేదిక ఇవ్వడంతో పాటు బర్కె ఠాణాలో కేసు నమోదు చేశామని కారాగారం అధికారి శరణ బసప్ప తెలిపారు.

కారాగారంలో ఆర్‌డీ పాటిల్ గొడవ

కలబురగి, న్యూస్‌టుడే : ఎస్సై పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన ప్రధాన నిందితుడు ఆర్‌డీ పాటిల్ మళ్లీ కారాగారం సిబ్బందితో వాగ్యుద్ధానికి దిగాడు. అతను ఉన్న బ్యారక్‌లో సోదాలకు వెళ్లిన సిబ్బందిని అడ్డుకుని, అనుచితంగా ప్రవర్తించాడని కారాగారం సూపరింటెండెంట్ ఆర్. అనిత ఫరతాబాద్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

మార్జాలాన్ని రక్షించిన అగ్నిమాపకదళ సిబ్బంది

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : అపార్ట్‌మెంట్ కిటికీలో చిక్కుకుపోయిన పిల్లిని అగ్నిమాపకదళ సిబ్బంది సోమవారం సాయంత్రం రక్షించారు. చందాపురలోని మహేంద్ర ఆర్య అపార్ట్‌మెంట్ వెలుపల కిటికీ ఊచల మధ్య చిక్కుకుని కేకలు పెడుతున్న పిల్లిని స్థానికులు గుర్తించారు. ఎలక్ట్రానిక్ సిటీ ఠాణా పోలీసులకు సమాచారం అందించగా, అగ్నిమాపకదళ సిబ్బందితో అక్కడకు వచ్చి దాన్ని రక్షించారు.

యశ్‌పాల్ సువర్ణ వాట్సప్ ఖాతా 'హ్యాక్'

ఉడుపి : ఉడుపి ఎమ్మెల్యే యశ్‌పాల్ సువర్ణ వాట్సప్ ఖాతా హ్యాక్ అయింది. తన చరవాణిలోని కాంటాక్టులకు నిందితులు సందేశాలు పంపించి నగదు అడుగుతున్నట్లు గుర్తించి, సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. నగదు పంపించాలని చరవాణిలో విన్నపాలు వచ్చినా స్పందించవద్దని ఆయన పౌరులను, కార్యకర్తలు, అభిమానులను కోరారు.

గుండెపోటుతో ఏఎస్సై మృతి

చామరాజనగర, న్యూస్‌టుడే : విధులు ముగించుకుని సోమవారం వేకువ జామున ఇంటికి చేరుకున్న ఏఎస్సై నాగనాయక (50) గుండెపోటుతో మరణించారు. సంతేమరహళ్లి ఠాణాలో ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని కుటుంబ సభ్యులు తెలిపారు. కానిస్టేబుల్‌గా 1999లో విధుల్లో చేరిన ఆయన ఉత్తమ సేవలతో పదోన్నతి పొందుతూ ఏఎస్సైగా గతేడాది విధుల్లో చేరారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఆయన మృతికి సంతాపాన్ని తెలిపారు.

సాహసమే ఊపిరిగా పర్వతారోహణ

బస చేడానికి కొండపై ఏర్పాట్లు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: పర్వతాలు, కొండలు గుట్టలు ఎక్కడం యువతకు ఫ్యాషన్‌గా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న కొండలు ఎక్కేందుకు యువత సిద్ధమౌతోంది. వివిధ ప్రాంతాల్లో కొండలు ఎక్కేందుకు 8358 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని అటవీశాఖ అధికారులు తెలిపారు. నూతన సంవత్సరం జనవరి1న కొండలు ఎక్కి ఆనందం పొందాలనే తపన వారిలో నెలకొంది. గత ఏడాది ఆరువేల మంది కొండలు ఎక్కేందుకు తమ పేర్ల నమోదు చేసుకోగా 5729 మంది కొండలు ఎక్కినట్లు అధికారులు తెలిపారు. దీని వల్ల పరిసరాలు నాశనమవుతున్నాయని పరిసరవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రెక్కర్ల సంఖ్య నానాటికీ పెరుగుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం పలుఆంక్షలు విధించింది. నవంబరు నుంచి ట్రెక్కింగ్ ప్రారంభమైంది. అక్టోబరు వరకు పర్వతశ్రేణులు, అటవీ ప్రాంతాల్లో ట్రెక్కింగ్ చేసేందుకు అనుమతించకుండా ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధించిన విషయం తెల్సిందే.

ప్రకృతిఒడిలో ట్రెక్కర్ల ఆనందం

కుమారపర్వతానికి అధిక బుకింగ్‌లు

ప్రస్తుతం ప్రధానంగా పడమటి కనుమల్లో అతి ఎత్తైన రెండో పర్వతంగా గుర్తింపు పొందిన కుమార పర్వతానికి యువత ఎక్కువ సంఖ్యలో వెళ్తున్నారు. నూతన సంవత్సరం వేడుకలను కొండలపై గడిపేందుకు బెంగళూరు, మైసూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, మంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి యువతీ యువకులు ఎక్కువ సంఖ్యలో పేర్లు నమోదు చేసుకున్నారు. యువత అక్కడే టెంట్లు వేసుకుని రాత్రంతా అక్కడ గడిపారు. వన్యమృగాలు దాడి చేస్తే ఏమి కావాలని పెద్దలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా వుంటే వెంట తెచ్చుకునే ప్లాస్టిక్ సంచులు సీసాలు ఆహార పదార్థాలతో పాటు కొందరు మందు సీసాలను అక్కడే పారవేస్తున్నారు. అధిక సంఖ్యలో ట్రెక్కర్ల రాకతో పరసరాలతో పాటు సమీపంలో ఉండే గ్రామాలపై ఆ ప్రభావం పడుతుందని పరిసరవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు యువత ట్రెక్కింగ్ చేసేటప్పుడు ఆహ్లాదకరంగా చుట్టూ పచ్చదనం, పొగమంచుతో కూడిన మేఘాల తదితర రమణీయమైన ప్రకృతి దృశ్యాలను తిలకించేందుకు పోటీ పడుతున్నారు.



పర్వత శిఖరం

చక్కని జంట.. కట్నం చిచ్చు

తల్లిదండ్రులతో కలిసి ధర్నాలో కూర్చున్న ప్రీతి

రామనగర, న్యూస్‌టుడే : కట్నం కోసం తనను, భర్తను విడదీశారని ఆరోపిస్తూ ప్రీతి అనే యువతి మాగడిలో తన మామ గంగరాజు నిర్వహిస్తున్న మారుతి విద్యా సంస్థ ఆవరణలో తల్లిదండ్రులతో కలిసి ధర్నాకు దిగింది. వివాహమై ఏడాది పూర్తయినా తన భర్తతో కలిసి ఉండేందుకు అత్తామామలు అవకాశం కల్పించడం లేదని ఆమె మంగళవారం ఆరోపించింది. తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆమె ఆక్రోశించింది. తనకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కొనసాగిస్తానని వెల్లడించింది. ఈ నిరసన తీవ్ర చర్చకు కారణమయ్యింది.

దినపత్రికల పఠనం తప్పనిసరి

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు నిత్యం దినపత్రికలు చదవడాన్ని తప్పని సరి చేయాలని బాలల హక్కుల రక్షణ కమిషన్ అధ్యక్షుడు శశిధర్ కూసంబె ప్రభుత్వానికి సూచించారు. డిజిటల్ యుగంలో బాలలు ఇంటర్నెట్‌లోనే అన్నీ చూస్తూ, ఎక్కువ సమయం వృథా చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. బడికి వచ్చే విద్యార్థులు నిత్యం కనీసం 15 నిమిషాలు దినపత్రికలు చదివేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

హులికల్ కొండను ఢీకొన్న బస్సు

నుజ్జయిన బస్సు ముందు భాగం

శివమొగ్గ, న్యూస్‌టుడే: దావణగెరె నుంచి మంగళూరుకు వెళుతున్న దుర్గాంబ ట్రావెల్స్‌కు సంబంధించిన బస్సు హులికల్ ఘాట్‌లో మంగళవారం ప్రమాదానికి గురైంది. రహదారి పక్కనే ఓవైపు కొండ వైపు బస్సు దూసుకెళ్లి, దెబ్బతిని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ఓ బాలుడు (3) మరణించగా, శరీఫాబి (57), ఇమామ్ సాబ్ (73), సఫానె (28) అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం ఉడుపిలోని ఆదర్శ ఆసుపత్రిలో చేర్పించారు. డ్రైవరు నిద్రమత్తుతోనే వాహనంపై నియంత్రణ కోల్పోయాడని పోలీసులు అంచనాకు వచ్చారు. హొసనగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదంలో చిన్నారి దుర్మరణం

అయ్యో పాపం.. విషాద మరణం

హుబ్బళ్లి, న్యూస్‌టుడే: చర్మం పూర్తిగా అభివృద్ధి చెందకుండానే పుట్టిన నవజాత శిశువు శరీరం లోపల నుంచి పేగులు, మూత్రపిండాలు బయటకు వచ్చేశాయి. కొప్పళ జిల్లా కుకనూరు తాలూకా బూదగుంప గ్రామానికి చెందిన మల్లప్ప, విజయలక్ష్మి దంపతులకు జిల్లా ఆసుపత్రిలో డిసెంబరు 27 రాత్రి ఈ బిడ్డ జన్మించింది. జీరో ట్రాఫిక్‌లో తల్లీ బిడ్డలను హుబ్బళ్లిలోని కిమ్స్‌కు తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆ మగబిడ్డ మంగళవారం మరణించాడు.

చిత్రలేఖన సంతకు వేళాయె!

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ప్రభుత్వ చిత్రకళా పరిషత్తులో 23వ వార్షిక చిత్రసంతను జనవరి 4న ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహిస్తామని సంస్థ అధ్యక్షుడు బీఎల్ శంకర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి ఎంసీ సుధాకర్, లోక్‌సభ సభ్యుడు పీసీ మోహన్, ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, రిజ్వాన్ అర్షద్, పారిశ్రామికవేత్త ఎస్ఎన్ అగర్వాల్ సంయుక్తంగా ప్రారంభిస్తారని వివరించారు. ఈ అంశంపై మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో చిత్రకళా పరిషత్తు ప్రిన్సిపాల్ డాక్టర్ గోమతి గౌడ, సంస్థ ప్రతినిధులు టి.ప్రభాకర్, భృగుకుమార్ శర్మ, శశిధర్ తదితరులతో కలిసి చిత్రసంతలో ఉంచే కొన్ని చిత్రాలను ప్రదర్శించి మాట్లాడారు. చిత్రసంత ప్రక్రియను సరళం చేసేందుకు అందుబాటులోకి తెచ్చిన వెబ్‌సైట్‌లోనే పేర్లు నమోదు చేసుకోవలసి ఉంటుందని, లాటరీ విధానంలోనూ పారదర్శకత పాటిస్తున్నామని చెప్పారు. మెజెస్టిక్, మంత్రి మాల్, విధానసౌధ మెట్రో స్టేషన్ల నుంచి శివానంద కూడలి వరకు ఫీడర్ బస్ సేవలు ఆ రోజు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శివానంద కూడలి నుంచి విండ్సర్ మ్యానర్ కూడలి వరకు, క్రిసెంట్ రోడ్డులో కొంత భాగం, సేవాదళ మైదానం, చిత్రకళా పరిషత్తులో కొన్ని స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇంటికో చిత్రం ఉండాలన్న నినాదంతో చిత్రసంతను ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ ఏడాది 1500 మంది కళాకారులు తమ చిత్రాలు విక్రయించుకునేందుకు అవకాశం కల్పిస్తుండగా, సుమారు ఐదు లక్షల మంది సందర్శకులు చిత్రసంతకు వస్తారని అంచనా వేశామని తెలిపారు.

చిత్ర సంతకు ఎంపిక చేసిన కొన్ని చిత్రలేఖనాలను ప్రదర్శిస్తున్న బీఎల్ శంకర్, ప్రభాకర్ తదితరులు

గులాబీలు, చేమంతులు, ఇతర పూల అలంకరణలో బనశంకరి అమ్మవారు

బనశంకరికి మహాపూజలు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : బనశంకరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మంగళవారం శ్రీలక్ష్మీ హృదయ హోమం, మహా సుదర్శన హోమాలను నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృతాభిషేక సేవలను కొనసాగించారు. జనవరి ఏడున అమ్మవారికి నిర్వహించే మహాభిషేకంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయం నిర్వహణ సమితి అధ్యక్షుడు జీఎన్ఆర్ మోహన్ తెలిపారు.

శిరాడిఘాట్ రైల్వే మార్గం విద్యుదీకరణ

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు నుంచి మంగళూరుకు వెళ్లే రైల్వేలైను పూర్తిగా విద్యుదీకరణ చేసే పనులు పూర్తయ్యాయని నైరుతి రైల్వే అధికారులు ప్రకటించారు. ఘాట్‌లో సకలేశపుర నుంచి సుబ్రహ్మణ్య రోడ్డు మధ్యలో 55 కిలోమీటర్ల పనులు పూర్తి చేసేందుకు ఎక్కువ సమయం పట్టింది. ఈ మార్గంలో ఒక చోట 50 శాతం వాలు, 57 సొరంగాలు, 258 వంతెనలు, 108 మలుపులు ఉన్నాయి. ఎక్కువగా కొండచరియలు విరిగిపడే మార్గం కావడంతో పలు జాగ్రత్తలు తీసుకుని పనులు పూర్తి చేశారు. ప్రయోగాత్మకంగా లోకో రైలు ఇంజిన్‌ను ఈ మార్గంలో విజయవంతంగా నడిపారు. ఈ పనులను 2023 డిసెంబరు ఒకటిన ప్రారంభించి రూ. 93.55 కోట్ల ఖర్చుతో పూర్తి చేశారు. గంటకు 120 కిమీ వేగంతో ప్రయాణించేలా రైలు పట్టాలను సరిదిద్దారు.

పూర్తయిన మార్గంలో విద్యుత్తు ఇంజిను పరుగులు

సుబ్రహ్మణ్యరోడ్ సమీపాన పనుల కొనసాగింపు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	65
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	70
టమాటా(సాధారణ)-	55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

బనశంకరిదేవికి బన్నద పౌర్ణమి పూజలు

పట్టణంలోని బనశంకరి బడావణిలోని బనశంకరి ఆలయంలో బన్నద పౌర్ణమి సందర్భంగా ఐదు రోజుల పాటు విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తామని దేవస్థాన సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. మంగళవారం కొల్లాపుర మహాలక్ష్మి అలంకారం, రెండో రోజు కరగ అలంకారం, మూడో రోజు శాకాంబరి అలంకారం, నాలుగో రోజు పూల అలంకారం, చివరి రోజు శనివారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బన్నద పౌర్ణమి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పావగడ

‘నాణ్యత విషయంలో రాజీ పడొద్దు’

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రులు, అధికారులకు సూచించారు. తన నివాస కార్యాలయం కృష్ణలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రైల్వే పథకాల ప్రగతి, భూసేకరణ ప్రక్రియకు సంబంధించి జరుగుతున్న పనులపై ఆయన సమీక్షించారు. ప్రతి నియోజకవర్గానికి రూ.25 కోట్లు చొప్పున 2023-24లో రూ.3510 కోట్లు విడుదల చేయగా, 58 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. వర్షంతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు 2024-25లో రూ.1890 కోట్లు కేటాయించగా, అందులో రూ.250 కోట్లు విడుదలయ్యాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకంలో కింద 2025-26లో రూ.8666.50 కోట్లు ప్రకటించి, రూ. వెయ్యి కోట్లు విడుదల చేశామని వివరించారు. కుడచి-బాగలకోట, తుమకూరు-దావణగెరె, బేలూరు-హాసన, శివమొగ్గ-రాణిబెన్నూరు, ధార్వాడ-బెళగావి మధ్య పనులు పూర్తయిన ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

మంత్రులు, అధికారులు సమావేశంలో సిద్ధరామయ్య

బెంగళూరు (సాంస్కృతికం) : తిరుమల శ్రీవారిని దర్శించుకున్న టీ.ఎ.శరవణ

బెంగళూరు (యశ్వంతపుర) : శ్రీవారిని పూజిస్తున్న భక్తులు

సంప్రదాయ పద్ధతుల్లో ముస్తాబైన ధారవాడ ఇస్కాన్ దేవస్థానం వద్ద భక్తులు

తుమకూరు : దర్శనానికి పోటెత్తిన భక్తులు

వైకుంఠవాసా పాహిమాం..పాహిమాం

రాజాజీనగరలో కుమార్తెతో కలిసి స్వామివారిని దర్శించుకున్న యడియూరప్ప

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం విధాన పరిషత్ సభ్యుడు, జేడీఎస్ నాయకుడు టీ.ఎ.శరవణ తిరుమలలో శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఏటా ఈ పర్వదినం రోజు శ్రీవారిని దర్శించడం మానసిక తృప్తిని కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని వేంకటేశ్వరుని కోరుకున్నట్లు తెలిపారు.

బెంగళూరు (యశ్వంతపుర) : అమృతహళ్లిలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి కొనసాగింది. తెల్లవారుజామున మూడు గంటల నుంచి దేవస్థానంలో పూజలు మొదలయ్యాయి. ఆలయం, దేవుడి విగ్రహాన్ని వివిధ పుష్పాలతో అలంకరించారు. 25 వేల మంది దర్శనం చేసుకున్నట్లు దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీ కె.రామాంజినేయరావు తెలిపారు. రెవెన్యూ మంత్రి కృష్ణభైరేగౌడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బెంగళూరు (జేపీనగర) : వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని కోణనకుంటెలోని రంగోలి కళాకారుల వ్యవస్థాపకుడు శశిధర రంగుల ముగ్గులతో వేంకటేశ్వరుని చిత్రాన్ని గీచారు. పన్నెండు అడుగుల ఎత్తు, ఆరడుగుల వెడల్పుతో తిరుమల ఆలయంలోని విగ్రహాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ చిత్రాన్ని గీచినట్లు ఆయన తెలిపారు.

బెంగళూరు (యశ్వంతపుర) : హుబ్బళ్లి-ధారవాడ ఇస్కాన్ దేవస్థానంలో మంగళవారం వైభవంగా వైకుంఠ ఏకాదశి నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు దేవస్థానం ద్వారాలు తెరిచి లక్ష్మీనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణ గ్రూపు సంస్థల అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్.వి.ఎస్.వి ప్రసాద్, ఇస్కాన్ అధ్యక్షుడు రాజీవ్ లోచన దాసు కలిసి ద్వారాలు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రంగుల ముగ్గుల్లో కొలువుదీరిన వేంకటేశ్వరుడు

చిత్రదుర్గం : కన్యకాపరమేశ్వరి ఆలయంలో విష్ణువు

బేరికె : అలంకరణలో లక్ష్మీవెంకటరమణస్వామి

భీమనకుప్పెలో లక్ష్మీనారాయణస్వామి అలంకారం

బెంగళూరు (కెంగేరి) : రాజాజీనగర శ్రీరామ మందిరం సమీపంలోని కైలాస వైకుంఠ క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్.యడియూరప్ప తన కుమార్తెతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శనానికి బారులు తీరారు. అధ్యక్షుడు ఎస్.హరీశ్, మాజీ మేయర్ జి.పద్మావతి, ప్రముఖులు హెచ్.సోమశేఖర్, మల్లికార్జున్, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు (క్రీడలు) : కెంగేరి సమీపంలోని భీమనకుప్పే గ్రామంలో స్వంత లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించారు. స్తంభంలో పవళింపులో ఉన్న స్వామి విగ్రహానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆలయం వైకుంఠద్వారం కాలానుగుణ ఆవిష్కరించారు. నాయకులు కె.మణి, సుధీంద్రరావు, ఎస్.ఎన్.శంకర్, జి.శ్రుతి ఆలయ ముఖ్యులు పాల్గొన్నారు.

తుమకూరు : జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశిని అత్యంత వైభవంగా ఆచరించారు. వేంకటేశ్వరుని దేవాలయాల్లో గోవింద నామస్మరణ ఆలయాలు మారుమోగాయి. మధుగిరి రోడ్డులోని ఆలయంలో భక్త మండలి ఆధ్వర్యంలో భూవరాహస్వామి, లక్ష్మీదేవిని అలంకరించారు. శిరలోని గణేశుని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద భక్తులు దర్శనానికి బారులు తీరారు.

చిత్రదుర్గం : వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలో విష్ణు దేవాలయాల వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం నుంచి దేవాలయాలు వందలాది మంది భక్తులతో కిటకిటలాడాయి. వెంకటేశ్వరస్వామి దేవాలయం, బాలాజీ దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దర్శన ఏర్పాట్లు చేశారు.

పావగడ : తాలూకాలోని పలు వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం, పూజలు వైభవంగా జరిగాయి. పట్టణంలోని శిరా రహదారిలోని దేవగిరి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మాజీ మంత్రి వెంకటరమణప్ప, మాజీ పురపాలక అధ్యక్షుడు రాజేశ్, సమ్మద రవి తదితరులు పూజలాచరించుకున్నారు. భజంత్రీవీధిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం, వేణుగోపాలస్వామి దేవాలయం, కృష్ణాపురంలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం (చిన్న తిరుపతి)లో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

డెంకణికోట : డెంకణికోట, తళి, అంచెట్టి, కెలమంగలం, రాయకోట ప్రాంతాల్లోని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డెంకణికోట తేరుపేటలోని సౌందర్యవల్లి సమేత బేటరాయస్వామి ఆలయంలో ఉత్సవమూర్తికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం ప్రధాన వీధుల్లో ఊరేగించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బేరికె : బేరికె సమీపంలోని ఎస్. తట్నపల్లిలో చెన్నరాయస్వామి ఆలయంలో ధర్మకర్త మురళీ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు కనులపండువగా నిర్వహించారు. బేరికెలోని ప్రసన్న లక్ష్మీవెంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాగలూరు సమీపంలోని గుడిచెట్లు గ్రామంలో తిమ్మరాయస్వామి దేవాలయంలో ధర్మకర్త చొక్కనాథరాజు ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

డెంకణికోట : ఉత్సవమూర్తిని ఊరేగిస్తున్న భక్తజనం

పావగడ : దేవగిరి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో వెంకటరమణప్ప, ప్రముఖులు

సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభిస్తున్న జిల్లాధికారి శుభాకల్యాణ్, జడ్పీ సీఈవో తదితరులు

‘కన్నడభాష ఘనతను చాటిచెప్పాలి’

తుమకూరు, న్యూస్‌టుడే : నేటి బాలలే రేపటి పౌరులని పెద్దలు చెపుతుంటారని, కేవలం మార్కుల కోసం కాకుండా క్రమశిక్షణతో కూడిన సమాజస్థాపన కోసం పాటుపడాలని జిల్లాధికారి శుభాకల్యాణ్ పేర్కొన్నారు. తరతరాల చరిత్ర ఉన్న కన్నడ భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. తుమకూరు అమాని చెరువు ఆవరణలోని గ్లాస్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కన్నడ సాహిత్య సమ్మేళనం రెండో రోజు విద్యార్థుల సాంస్కృతిక, పిల్లల గోష్ఠి కార్యక్రమాన్ని అతిథులతో కలిసి జిల్లాధికారి ప్రారంభించారు. జిల్లాలో 10 తాలూకాల నుంచి ఎంపికైన ఉన్నత పాఠశాలల విద్యార్థులు పిల్లల గోష్ఠిలో పాల్గొని కన్నడనాడు గొప్పతనాన్ని పరిచయం చేస్తారన్నారు. పాఠ్యాంశాలతో పాటు సామాజిక జ్ఞానం, జీవన విలువలు నేర్పే సాహిత్యం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి జి.ప్రభు మాట్లాడుతూ సమాజం ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థులు బాటలు వేసుకోవాలని, కన్నడ సమ్మేళనాలు జిల్లాలకే పరిమితం కాకుండా తాలూకాల్లో నిర్వహించాలన్నారు. బాలల కవిగోష్ఠిలో హొళవనహళ్లి కేపీఎస్ పాఠశాల విద్యార్థులు తనుజ రాజవంతి, మహమ్మద్ అయాస్, నమ్రతా చొట్టనహళ్లి, సహన చేళూరు తదితరులు కన్నడ భాషా పాండిత్యాలను వినిపించారు. కార్యక్రమంలో జిల్లా కన్నడ సాహిత్య సమ్మేళనం అధ్యక్షుడు సిద్ధలింగప్ప నాలుగు సమ్మేళన తీర్మానాలను ప్రవేశపెట్టారు. విద్యార్థినుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అలరించిన విద్యార్థినుల నృత్యప్రదర్శన

శ్రీవారి సేవలో హైకోర్టుల న్యాయమూర్తులు

తిరుమల, న్యూస్‌టుడే : వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని శ్రీవారిని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ మంగళవారం దర్శించుకున్నారు. వేకువజామున కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న సీజేకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం వైకుంఠద్వార దర్శనం చేసుకోగా తితిదే అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు శ్రీవారిని వైకుంఠ ద్వారం గుండా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అశోక్ ఎస్.కినగి, జస్టిస్ సి.సుమలత, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీరజ్ తివారీ దర్శించుకున్నారు.

కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.సుమలత కుటుంబం

ప్రారంభ వేదికలో రమేశ్, కార్తిక్‌థల్లం, ప్రకృత్ తదితరులు

మురిపించిన యక్షగాన ప్రదర్శన

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : నాగరబావిలోని ప్రముఖ విద్యాసంస్థ ‘ఆక్స్‌ఫర్డ్’లో సాంస్కృతిక వేడుకలు సోమవారం ఉదయం నుంచి పెద్దఎత్తున నిర్వహించారు. విద్యాలయ వార్షికోత్సవాలు సెంట్రల్ కళాశాల పరిధి ‘జ్ఞానజ్యోతి సభాభవనం’లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బెంగళూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బి.రమేశ్, ముఖ్య అతిథులుగా కాంబోడియా దేశ విద్యావేత్త కార్తిక్‌థల్లం, రాజరాజేశ్వరి వైద్య కళాశాల నేత్ర వైద్యనిపుణుడు డాక్టర్ బి.ఆర్.ప్రకృత్ పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేకించి యక్షగాన ప్రదర్శన ఆబాల గోపాలాన్నీ మురిపించింది.

డాక్టర్ సూరిరాజ్‌కు ఐఎంఏ పురస్కారం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలోని రీగల్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ సూరిరాజ్‌కు భారతీయ వైద్య మండలి (ఐఎంఏ) నుంచి ఉత్తమ వైద్యుడిగా పురస్కారాన్ని స్వీకరించారు. ఆ సంస్థకు ఆయన కర్ణాటక విభాగానికి కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ ఐఎంఏ వందేళ్లు నిండిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సేవలను గుర్తించి పురస్కారాన్ని అందజేశారు. అవార్డు స్వీకరించడం ద్వారా బాధ్యతలు మరింత పెరిగాయని, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు శ్రమిస్తానని డాక్టర్ సూరిరాజ్ తెలిపారు.

పురస్కారం అందుకున్న డాక్టర్ సూరిరాజ్

తైక్వాండోలో పూజశ్రీకి బంగారు పతకాలు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : కృషి పట్టుదలతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే లక్ష్యాలను సాధించవచ్చని తైక్వాండో క్రీడకారిణి డాక్టర్ **పూజశ్రీ** నిరూపించారు. దాసరహళ్లి నియోజకవర్గంలోని చిక్కబానువార పురసభ పరిధిలో నివాసం ఉంటున్న బి.ఎం.చిక్కణ్ణ కుమార్తె డాక్టర్ పూజశ్రీ గుజరాత్‌లోనే అహ్మదాబాద్‌లో ఈ నెల 27 నుంచి జరుగుతున్న 40వ జాతీయ తైక్వాండో పోటీల్లో కోచ్ నవీన్‌కుమార్ మార్గదర్శకత్వంలో పూజశ్రీ రెండు బంగారు పతకాలు, సొంతం చేసుకుంది.

సప్తగిరి విశ్వవిద్యాలయంలో ప్రాజెక్ట్ ప్రదర్శన

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : సప్తగిరి ఎన్‌పీఎస్ విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రాజెక్ట్ ఎక్స్‌పోను రిజిస్ట్రార్ హెచ్.రామకృష్ణ ప్రారంభించారు. హర్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌తో సహా వివిధ విభాగాల నుంచి 450 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సెమిస్టర్ విద్యార్థులకు థియరీ, ప్రాక్టీకల్స్‌లో నేర్చుకున్న ప్రాజెక్టులను ప్రదర్శించాలన్నారు. విద్యార్థులు శిక్షణతో పాటు కౌశల్యంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సంచాలకులు ఎస్.ఎస్.రేఖ, కె.వి.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న రామకృష్ణ తదితరులు

దినచరి ఆవిష్కరించిన సీఎం, డీసీఎం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ప్రభుత్వ ముద్రణాలయం, ఉద్యోగుల సంఘం సంయుక్తంగా రూపొందించిన దినచరి, కాలమానిని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ విధానసౌధలో మంగళవారం విడుదల చేశారు. ప్రభుత్వ సెలవులు, ఆయా శాఖల ఫోన్ నంబర్లు, చిరునామాలు దినచరిలో పొందుపరిచారు. మంత్రులు జమీర్ అహ్మద్ ఖాన్, మధు బంగారప్ప, ఎమ్మెల్యేలు బసనగౌడ దద్దల్, నజీర్ అహ్మద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దినచరిని ప్రదర్శిస్తున్న సిద్ధరామయ్య, శివకుమార్, మంత్రులు, సంఘం ప్రతినిధులు

తెలుగు కాలమానిని విడుదల

విడుదల చేస్తున్న పాస్టర్ మోసెస్, తదితరులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగరంలోని రామచంద్రపురలో ఉన్న తెలుగు బాప్టిస్ట్ చర్చి (టీబీసీ)లో మంగళవారం తెలుగు, కన్నడ, తమిళ భాషల 2026 సంవత్సరం కాలమానిని పాస్టర్ రెవరెండ్ ఎంబీ మోసెస్ తదితరులు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను నైతిక విలువలు ఆధారంగా జీవించే విధంగా ఆధ్యాత్మిక విలువలతో కూడిన కాలమానిని రూపొందించామన్నారు. జనవరి ఒకటో తేదీ రాత్రి చర్చి ఆవరణలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతామని, తెలుగు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొంటారని వివరించారు.

వసతి గృహాల్లో నాణ్యత పాటించకపోతే చర్యలు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : విద్యార్థుల వసతి గృహాలు, అంగనవాడీ కేంద్రాల్లో సరఫరా చేసే ఆహారంలో నాణ్యత పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ అధ్యక్షుడు హెచ్.కృష్ణ హెచ్చరించారు. మంగళవారం ఇక్కడ ఇందిరాగాంధీ గురుకుల పాఠశాలను ఆయన అకస్మిక తనిఖీ చేసిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలో 350 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి కనీస సదుపాయాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు లింగరాజు కోటే, మారుతి, దొడ్డలింగణ్ణ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డీడీ విజయకుమార్, వ్యవసాయ శాఖ జేడీ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల క్రికెట్ ఛాంపియన్స్‌గా కర్ణాటక

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : దక్షిణ భారత దివ్యాంగుల క్రికెట్ పోటీలో కర్ణాటక దివ్యాంగుల క్రికెట్ జట్టు విజేతగా జ్ఞాపికను అందుకొంది. ఈ పోటీలో దక్షిణ భారత నుంచి వేర్వేరు రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయని రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఆర్.హేమచంద్ర తెలిపారు. కెప్టెన్ జి.ఎస్.శివశంకర్ నాయకత్వంలో కర్ణాటక జట్టు విజయం సాధించిందని, కోచ్ సంతోశ్‌రాముగౌడ మార్గదర్శకంలో ఆటగాళ్లపై ఉంచుకున్న నమ్మకం నిజమైందన్నారు. రవికాంత్‌చౌహాన్ క్రికెట్ బోర్డ్, క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు.

జ్ఞాపికతో కర్ణాటక దివ్యాంగుల క్రికెట్ జట్టు

ముగ్గురు పోలీస్ ఇన్‌స్పెక్టర్ల సస్పెన్షన్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలో డ్రగ్స్ ఫ్యాక్టరికి సంబంధించి ముగ్గురు పోలీసు ఇన్‌స్పెక్టర్లను నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ సస్పెండ్ చేశారు. కొత్తనూరు పోలీసుఠాణా ఇన్‌స్పెక్టర్ చేతన్‌కుమార్, ఆవలహళ్లి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, బాగలూరు ఇన్‌స్పెక్టర్ శబరీశ్‌లను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వారి స్థానాల్లో కొత్త ఇన్‌స్పెక్టర్లను నియమించారు. ఇటీవల మహారాష్ట్ర ఏఎన్‌ఎఫ్ పోలీసులు నగరంలోని మూడు ప్రాంతాల్లో ఉన్న మాదకద్రవ్యాలు తయారు చేసే ఫ్యాక్టరీలను గుర్తించి రూ.55.88 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. వాటికి సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. తమ పరిధిలో గట్టుచప్పుడు కాకుండా మాదక ద్రవ్యాలు తయారు చేసే ఫ్యాక్టరీలు ఉన్నప్పటికీ వాటిని గుర్తించడంలో ఆయా పోలీసుఠాణాల ఇన్‌స్పెక్టర్లు విఫలం కావడంతో వారిపై వేటు వేశారు.

● సస్పెండ్ అయిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను నగదు కోసం బెదిరించిన ప్రైవేట్ వార్త ఛానల్ పాత్రికేయుడు శరత్‌శర్మను బాగలూరు పోలీసులు అరెస్టు చేశారు. తలా రూ.5 లక్షలు ఇవ్వాలని లేక పోతే మీపై రూపొందించిన కథనం ప్రసారం చేస్తామని బెదిరించారు. నిందితుడి ఆడియో రికార్డు చేసి దాని ఆధారంగా అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ఒంటరి ఏనుగు దాడితో రైతు బలి

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు ఊడేదుర్గం పంచాయతీ గవిపురం గ్రామానికి చెందిన రైతు **వెంకటేశ్** (60) మంగళవారం వేకువజామున పొలం నుంచి తిరిగి వస్తుండగా ఉప్పుపళ్లం వద్ద ఒక ఒంటరి ఏనుగు దాడి చేయడంతో రైతు అక్కడే చనిపోయాడు. కెలమంగలం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లారీ బోల్తా-విద్యార్థి దుర్మరణం

బెళగావి, న్యూస్‌టుడే : రాయబాగ తాలూకా హాళ శిరగోళ గ్రామం వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో అమిత కాంబళే (11) అనే విద్యార్థి మరణించాడు. అంజలి, అవినాశ అనే విద్యార్థులు చిన్నగాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. బీబీ బావి ప్రభుత్వ ప్రాథమికోతన్నత పాఠశాలకు మంగళవారం ఉదయం వీరు నడుచుకుని వెళుతుండగా సిమెంటు లోడుతో వెళుతున్న లారీ బోల్తా కొట్టడంతో ప్రమాదం సంభవించింది. లారీ కింద నలిగి విద్యార్థి చనిపోయాడు. బాధితులిద్దరినీ హారోగేరిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కుడచి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలోని బెళ్లందూరు, వైట్‌ఫీల్డ్, కె.ఆర్.పురం సంచార పోలీసుఠాణాల పరిధిలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. బెళ్లందూరు ఇబ్లూరు కూడలి వద్ద అతివేగంగా సంచరిస్తున్న ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడటంతో సచిన్‌వాసన (27) మృతి చెందారు. వైట్‌ఫీల్డ్ పోలీసుఠాణా పరిధిలో అతివేగంగా సంచరిస్తున్న ఆటో బోల్తా పడటంతో డ్రైవర్ స్వామి (58) మరణించారు. కె.ఆర్.పురం పోలీసుఠాణా పరిధిలో గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో దేవసంద్ర నివాసి వెంకటస్వామి (65) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

బైలాంజనప్ప సేవలు అభినందనీయం

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : సమాజంలో చెడుమార్గంలో పయనిస్తున్న వారిని చైతన్యవంతులను చేస్తున్న బైలాంజనప్ప సేవలు అభినందనీయమని బిషప్ డాక్టర్ ఎం. బెంజమన్ పేర్కొన్నారు. మత్తికెరెలోని రసూల్ మెమోరియల్ తెలుగు ప్రార్థనాలయంలో కేటీసీఎంఎఫ్ నేతృత్వంలో బైలాంజనప్పకు రెవరెండ్ పట్టా ప్రదానం చేశారు. కార్యక్రమంలో బెంజమన్, ఆనందరావు, జయానందం, మామిడి సలేమాన్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టా ప్రదానంలో బెంజమన్, తదితరులు

రక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అబ్బిగిరి వినోద్

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : ఇరవై ఏళ్లుగా కన్నడ భాషాభ్యున్నతికి కృషిచేసిన అబ్బిగిరి వినోద్‌ను కర్ణాటక కన్నడ రక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు అధ్యక్షుడు బి.ఎ.నారాయణగౌడ తెలిపారు. కన్నడ భాష బలోపేతానికి, సమస్యలపై పోరాటాలు చేశారని కొనియాడారు. అబ్బిగిరి వినోద్‌ను పలువురు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో బెంగళూరు నగర జిల్లా సంఘటన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, మహిళా నాయకురాళ్లు, కన్నడ అభిమానులు పాల్గొన్నారు.

అబ్బిగిరి వినోద్‌ను అభినందిస్తున్న నారాయణగౌడ, తదితరులు

(c) eenadu

బళ్ళారి

అందుబాటులో ఈశాన్య ఉపాధ్యాయ ఓటర్ల జాబితా

రాయచూరు: జిల్లా పాలనాధికారి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలు, రాయచూరు నగరపాలక సంస్థ కచేరి వద్ద అందుబాటులో ఉంచిన ఈశాన్య ఉపాధ్యాయ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పేరు ఉందో, లేదో చూసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికారి శివానంద సూచించారు. ఆయన మంగళవారం జిల్లా పాలనాధికారి కార్యాలయం సభా భవనంలో ఓటర్ల అంతిమ జాబితా నిర్వహించిన సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. పక్షపుంగానే తాజా జాబితాను రూపొందించినట్లు తెలిపారు. 16 కిలోమీటర్ల పరిధిలో, కనీసం 30 మంది ఓటు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 145 పోలింగ్ కేంద్రాలను నెలకొల్పినట్లు వెల్లడించారు. నామినేషన్ల ప్రారంభమయ్యే తేదీ ముందు రోజు వరకు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జడ్పీ ప్రణాళిక నిర్దేశకుడు శరణ బసవరాజ, లింగసుగూరు విభాగం సహాయక కమిషనర్ బసవణ్ణప్ప, రాయచూరు తహసీల్దార్ సురేష్ వర్మ, సింధనూరు నగరసభ కమిషనర్ శ్రుతి పాల్గొన్నారు.

కొత్త సంవత్సరానికి కేకులు సిద్ధం

మాన్వి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర ఆచరణలో ప్రధానమైన కేకులు సిద్ధమవుతున్నాయి. బేకరీలు వివిధ రకాల కేకుల తయారీలో తలమునకలవుతున్నాయి. అర కేజీ నుంచి 5 కేజీల దాకా వరకు రంగు రంగుల, వివిధ ఆకృతుల కేకులు సిద్ధమయ్యాయి. కొత్త ఏడాది ఆచరణ కోసం యువత ముందుగానే ఆర్డరిచ్చి కేకులు తయారు చేయించుకుంటున్నారు. బేకరీలు వినియోగదారులతో సందడిగా మారాయి.

తిలకిస్తున్న యువకులు

కన్నడ సాహిత్యాన్ని ఇనుమడింపజేసిన కువెంపు

రాయచూరు, న్యూస్‌టుడే: శ్రుతి సాహిత్య మేళా ఆధ్వర్యంలో స్థానిక జమాకీదార్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్ర జాతి కవి కువెంపు, ప్రముఖ గాయకుడు అశ్వత్ జయంతిని ఆచరించారు. సాహితీవేత్త, రాష్ట్ర ఉత్సవ పురస్కార గ్రహీత జయలక్ష్మి మంగళమూర్తి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నిర్వాహకులతో కలసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కన్నడ సాహిత్య రంగాన్ని కువెంపు హిమాలయమంత ఎత్తుకు తీసుకెళ్లారని కీర్తించారు. ప్రపంచ, యుగ కవి, తత్వజ్ఞాని, కన్నడ సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కించిన ఆయన జీవితాన్ని యువ రచయితలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పామరులను సైతం మెప్పించిన గాన గంధర్వుడు అశ్వత్ అని కొనియాడారు. మేళా అధ్యక్షుడు మురళీధర్ కులకర్ణి ప్రసంగిస్తూ గానామృతంతో కన్నడిగుల హృదయాలను గెలుచుకున్న అశ్వత్ 1993-94లో రాయచూరులో జరిగిన సంగీత కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. జ్ఞానపీఠ్ గ్రహీత కువెంపు జీవిత్యాన్ని నేటి తరానికి తెలపాల్సిన అవసరముందన్నారు. పాత్రికేయుడు జయకుమార్ దేశాయి, జిల్లా బ్రాహ్మణ సమాజం ప్రతినిధి రమేష్ కులకర్ణి, ప్రముఖులు రవీంద్ర కులకర్ణి, ప్రసన్న ఆలంపల్లి వేదికను అలంకరించారు.

మహనీయులకు నివాళులు

రాజస్థాన్, యూపీల నుంచి దోపిడీ ముఠాలు

మాన్వి, న్యూస్‌టుడే: రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి దోపిడీ ముఠాలు జిల్లాలో సంచరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఏఎస్ఐ శివలింగప్ప ఆధ్వర్యంలో పోలీసులు పట్టణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక బంగారం, నగల వ్యాపారులను కలిసి వారికి నోటీసులు అందించారు. దుకాణాల్లో విలువైన ఆభరణాలకు రక్షణ కల్పించుకోవాల్సిందిగా సూచించారు. జ్యువెలరీ దుకాణాల వద్ద సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఇనుప తలుపులు బిగించుకోవాలని, సెన్సార్లను అమర్చుకోవాలని కోరారు. దుకాణాలు బంద్ చేసిన తర్వాత విలువైన ఆభరణాలను సాధ్యమైనంత మేరకు ఇళ్లకు తీసుకెళ్లాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే తక్షణం 112కి సమాచారం అందించాలన్నారు. ఏఎస్ఐ వెంట కానిస్టేబుళ్లు రవిగౌడ, బసవరాజ్, చరణరాజ్ ఉన్నారు.

బంగారం వ్యాపారులకు నోటీసులు అందిస్తున్న పోలీసులు

గోవింద నామస్మరణం.. పులకించిన భక్తజనం

• వైభవంగా వైకుంఠ ఏకాదశి • కిటకిటలాడిన ఆలయాలు • పూజల్లో పాల్గొన్న మంత్రి బోసురాజు

ఉత్సవమూర్తులకు భక్తుల పూజలు

రాయచూరు, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని వైష్ణవ దేవాలయాలు గోవింద నామ స్మరణతో ప్రతి ధ్వనించాయి. వేకువజాము నుంచే ఆలయ ప్రాంగణాలు రద్దీగా మారాయి. ఎల్ల లోకాలను తన భుజ స్కంధాలపై మోసే పరమ పావనుడైన శ్రీనివాసుడిని కనులారా తిలకించాలన్న భక్తులు ఉవ్విళ్లూరారు. ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశం చేయడం తెల్లవారుజామునుంచే బారులు తీరారు. ఉత్సవమూర్తులైన శ్రీనివాసుడు, భూదేవి, శ్రీదేవికి నమస్కరించిన తర్వాత ఏడుకొండల వాడిని దర్శించి పునీతులయ్యారు. నగర పరిధిలోని నవోదయ వేంకటేశ్వర దేవస్థానం ఉదయం నుంచి రాత్రి వరకు భక్త జనులతో కిక్కిరిసింది. దేవాలయ సమితి అధ్యక్షుడు సుంకి రాజేంద్రరెడ్డి, ట్రస్టీ సుంకి స్వాతిరెడ్డి, డైరెక్టర్ సుంకి అమృతరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్, మేనేజర్ మోహనరెడ్డి తదితరులు బ్రహ్మ ముహూర్తాన ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. 5 గంటల నుంచి దర్శనాలు మొదలయ్యాయి. సమయం పెరిగే కొద్దీ భక్తుల సంఖ్య రెట్టింపు కావడంతో బారికేడ్లు, వీఐపీ ప్రవేశం ద్వారా నిండిపోయాయి. చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు, కాంగ్రెస్ నాయకులు రుద్రప్ప అంగడి, శివమూర్తి, రాయచూరు తాలూకా కమ్మ వారి సంఘం మాజీ అధ్యక్షుడు సంక్రాంతి వెంకటేశ్వరావు, నారాయణపేట (తెలంగాణ) ప్రముఖులు శ్రీవారి సన్నిధిలో గడిపారు.

పూజా సామగ్రి తీసుకెళ్తున్న ఆలయ ధర్మకర్తలు

రాజమాత ఆలయంలో..

ఆశాపూర రహదారి దగ్గరలోని రాజమాత వెంకన్న ఆలయానికి గతంలో ఎన్నడూ లేనంత విధంగా పోటెత్తారు. అర్చకులు రాఘవేంద్రాచార్య, పవనస్వామి శ్రీవారికి అర్చనలు చేశారు. మేనేజర్ సతీష్ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకున్నారు. సిరివార తాలూకా అత్తనూరు క్యాంపు కోదండ రామాలయంలో సీతారాములకు అర్చకుడు బసవలింగయ్య స్వామి వివిధ రకాల పూలతో అర్చన చేశారు. ఉదయం అభిషేకం జరిగింది. క్యాంపు పెద్దలు మేకా శ్రీనివాస్, నూతక్కి అజయకుమార్, వింటూరి సత్తిబాబు, జి.దొరయ్య చౌదరి, సీహెచ్ బ్రహ్మాజీ, రాంబాబు, సూరిబాబు, డాక్టర్ వాసు పర్యవేక్షించారు. కృష్ణగిరి హిల్స్‌లోని ఇస్కాన్ ఆలయంలో రాధాకృష్ణులను దివ్యంగా అలంకరించారు. మేనేజర్ సారధి తదితరులు పాల్గొన్నారు.

దర్శనానికి బారులు తీరిన భక్తులు


మాన్వి: అమరేశ్వరక్యాంపులో స్వామివారికి పూలతో అలంకరణ

మాన్వి: పట్టణంతో బాటు తాలూకా వ్యాప్తంగా ఉన్న క్యాంపుల్లోని దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి ఆలయ సమితులు ఏర్పాట్లు చేశాయి. భక్తులు ఉత్తర ద్వార ప్రవేశం చేసి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఉత్తర ద్వారా దర్శనానికి బారులు తీరారు. దేవాలయాల్లో విగ్రహాలకు, ఉత్సవ విగ్రహాలకు విశేష పూల అలంకరణలతో తీర్చిదిద్దారు.

రేపటి తరం కోసమైనా తుంగభద్రను కాపాడుకోవాలి

జనజాగృతి యాత్రలో కళా బృందాలు

సింధనూరు, న్యూస్‌టుడే: మన నిర్లక్ష్యం కారణంగా నేటికీ ఎన్నో నదులు కనుమరుగై కాలగర్భంలో కలసిపోయాయి.. వాటి జాబితాలోకి తుంగభద్ర చేరకూడదని నేడు ప్రారంభించిన నిర్మల తుంగభద్ర అభియాన్ జరుపుతున్న వారంతా పెద్దవాళ్లే.. వయసు రీత్యా వాళ్లకు ఈ జల పోరాటం పెద్దగా అవసరం లేదు. అయితే ఎంతో పెద్దమనసుతో రేపటి తరానికైనా తుంగభద్ర అవసరమని భావించి జాగృతి యాత్ర ఆరంభించడం అభినందనీయమని సిద్ధగంగా మఠం శివసిద్ధశ్రీ స్వామి పేర్కొన్నారు. నిర్మల తుంగభద్ర అభియాన్ పేరిట జల జాగృతి-జన జాగృతి కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సింధనూరులో ప్రారంభించి మాట్లాడారు. నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్రకు సింధనూరులో ఘనస్వాగతం లభించింది. స్థానిక ఏపీఎంసీ నుంచి కార్యక్రమం జరిగే శ్రీసత్యాగార్డెన్స్ వరకు పెద్ద ఎత్తున జరిగిన ఊరేగింపులో హుబ్బళ్లి నుంచి వచ్చిన కళా బృందాలు ఆకర్షణగా నిలిచాయి. ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, మఠాధిపతులు, వందలసంఖ్యలో విద్యార్థులు ఊరేగింపులో పాల్గొని తుంగభద్ర జలాశయం రక్షణకు నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాదర్లి, కె.విరుపాక్షప్ప, నాడగౌడ, మాజీ ఎమ్మెల్యే మహిమా పాటిల్, లలితారాణి శ్రీరంగ దేవరాయలు, తదితరులు మంత్రాలయం వరకు ఆపై శ్రీశైలం చేరాల్సిన అభియాన్ యాత్రకు ఘనంగా వీడ్కోలు పలికారు.

సత్యాగార్డెన్స్‌లో అభియాన్‌ను ప్రారంభిస్తున్న సిద్ధగంగ శివసిద్ధశ్రీ

కాపరులకు పరికరాల పంపిణీ

రాయచూరు, న్యూస్‌టుడే: తాలూకా సగమకుంటా పంచాయతీ పరిధి గ్రామాల్లోని కాటి కాపరులకు వృత్తికి సంబంధించిన ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటైన కార్యక్రమంలో సగంకుంటా, యరగుంటా, మామిడిదొడ్డి, కొర్తకుందా, కొర్విహాళ్, ఇబ్రహీం దొడ్డి గ్రామాల కాపరులకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జీపీ అధికారి కరెప్ప మాట్లాడుతూ ఉపకరణాలను కొనుగోలు చేసే ఆర్థికశక్తి లేనందునే పంచాయతీ నిధితో కొన్న గడారు, పార, గ్లౌజులు, బూట్లను ఇస్తున్నామని వివరించారు. మామిడిదొడ్డి శ్మశానవాటిక వద్ద విశ్రాంత గదిని కట్టిస్తామని, మిగిలిన గ్రామాల్లో దశల వారీగా నిర్మిస్తామని, యరగుంటా, కొర్విహాళ శ్మశాన భూమిలో ఆక్రమణలు తొలగిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ అధ్యక్షురాలు పార్వతమ్మ, ఉపాధ్యక్షుడు రామప్పనాయక్, కార్యదర్శి గోపాలయ్య, కాటి కాపారుల కార్మిక సంఘం జిల్లా సంచాలకుడు కె.జి.వీరేశ్, ప్రతినిధులు రంగప్ప, నాగప్ప హాజరయ్యారు.

కార్యక్రమంలో కాటి కాపరులు

బస్సులు దండి.. సాహసం ఎందుకండీ!

సింధనూరులో బస్సులకు కొరత లేదు. స్థానిక డిపోలోనే 100 బస్సులున్నాయి. రోడ్డు రవాణాకు కేంద్ర బిందువైన సింధనూరుకు అన్ని మార్గాల నుంచి బస్సులు వచ్చి, వెళ్తుంటాయి. అన్ని గ్రామాలకు సకాలంలో బస్సులు సంచరిస్తుంటాయి. ఇంతటి సదుపాయం ఉన్నా సింధనూరు జనం మాత్రం సాహసాలు చేస్తూనే ఉన్నారు. కిక్కిరిసిన ఆటోల్లో తమ గమ్యస్థానాలకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆటో చాలకుని సీట్లోనే ఆయన పక్కన ముగ్గురు కూర్చుంటారు. మధ్యలో అర డజనుకు పైగా, ఇక వెనుకవైపు ముగ్గురు కూర్చోగా.. వాళ్ల మీద పడిపోతూ మరో ముగ్గురు నిలబడ్డారు. ఈ దృశ్యాన్ని చూసే వాళ్లు మారరా.. ఈ జనం ఇక మారరా అంటున్నారు. అపరాధాల నియంత్రణ మాసోత్సవం ఆచరిస్తున్న పోలీసులు ఇటువంటి వాటిపై దృష్టి పెట్టడం లేదని జనం నిట్టూరుస్తున్నారు. **- న్యూస్‌టుడే, సింధనూరు**

ప్రశస్తి ప్రదానం చేసిన నిర్వాహకులు

దినకరరావ్‌కు జీవనసాఫల్య పురస్కారం

కలబురగి(రాయచూరు), న్యూస్‌టుడే: కలబురగి వంశపారంపర్య వైద్యుడు, హిందూ మహాసభ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు దినకరరావ్ నారాయణరావ్ కులకర్ణి శ్రేష్ఠ జీవనసాఫల్య జాతీయ పురస్కారాన్ని స్వీకరించారు. దావణగెరెలో నిర్వహించిన రాష్ట్ర భావైక్యత ఆరో సమ్మేళనంలో ఈ ప్రశస్తిని ప్రదానం చేశారు. ఆయన చేసిన సామాజిక, ధార్మిక, సాంస్కృతిక సేవల ఆధారంగా విశ్వ దర్శన్ సంస్థ (హుబ్బళి) 2025-26 ఏడాది పురస్కారానికి ఎంపిక చేసింది. సంస్థ ముఖ్యుడు డాక్టర్ ఎస్.ఎస్.పాటిల్, మఠాల స్వామీజీలు, ప్రముఖులు ప్రశస్తిని ప్రదానం చేశారు. అష్టగి(కలబురగి) లక్ష్మి దేవస్థానం ట్రస్ట్ ప్రతినిధులు నారాయణరావ్‌ను అభినందించారు.

బాలల ప్రతిభకు ప్రోత్సాహం

రాయచూరు, న్యూస్‌టుడే: బాలల్లో దాగిన ప్రతిభను ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు వెలికి తీయాలని సాహితీవేత్త డాక్టర్ శీలా దాస్ సూచించారు. రాయచూరు దక్షిణ వలయ స్థాయి ప్రతిభా కారెంజి పోటీలు మంగళవారం నగరంలోని బసవశ్రీ పాఠశాల మైదానంలో మొదలయ్యాయి. ఆమె పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఏదో ఒక విషయం పట్ల ఆసక్తిని పసిగట్టి ప్రోత్సహించాలన్నారు. సామర్థ్యం ఉన్నా వెలుగులోకి రాని వారిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన పోటీల్లో పాల్గొని తమ సత్తా చూపాలని బాలలను కోరారు. దేశంలో, రాష్ట్రంలో మారుతున్న విద్యా విధానాలు, పెరుగుతున్న పోటీకి అనుగుణంగా పిల్లలను తీర్చిదిద్దాలని గురువులకు సూచించారు. జిల్లా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షుడు వీరభద్రప్ప, పాఠశాల సంస్థాపకురాలు లలిత, డాక్టర్ బసనగౌడ, సీఆర్‌పీ (క్లస్టర్ రీసోర్స్ పర్సన్) రావుతరావ్ బరూరు హాజరయ్యారు.

ప్రసంగిస్తున్న శీలాదాస్

క్విజ్ పోటీలతో ఎంతో ఉపయోగం

మాన్వి,న్యూస్‌టుడే: స్థానిక నేతాజీ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు విషయ ఆధారిత క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన సంస్థ కార్యదర్శి కె.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తాము అభ్యసిస్తున్న విషయాల్లో ఏ మేరకు అర్థం చేసుకున్నది వారు తెలుసుకునేందుకు అంతర్‌పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. క్విజ్ పోటీల్లో తాలూకాలోని 16 ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు జనవరి 10న నేతాజీ పదవీ పూర్వ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా బహుమతులను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కేఈ నరసింహ, సహకార్యదర్శి కె.రవిశర్మ, డాక్టర్ వినయ, అనీస్‌ఫాతిమ, బసవరాజ్, రహింపాషా, ఆరీఫ్, ప్రశాంతి, హనుమంత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

రేణుకాస్వామి కేసులో వాదనలు షురూ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో వాదనలు 57వ సీసీహెచ్ న్యాయస్థానంలో మంగళవారం మలివిడత ప్రారంభమయ్యాయి. దర్శన్ తరఫు న్యాయవాది సీవీ నాగేశ్ ఇద్దరు సాక్షులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. పవిత్రా గౌడ తరఫు న్యాయవాది బాలన్ ఈ కేసులో ఏడు, ఎనిమిదో సాక్షులైన రేణుకాస్వామి తల్లిదండ్రులను విచారించారు.

శిరాడిఘాట్ రైల్వే మార్గం విద్యుదీకరణ

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు నుంచి మంగళూరుకు వెళ్లే రైల్వేలైను పూర్తిగా విద్యుదీకరణ చేసే పనులు పూర్తయ్యాయని నైరుతి రైల్వే అధికారులు ప్రకటించారు. ఘాట్‌లో సకలేశపుర నుంచి సుబ్రహ్మణ్య రోడ్డు మధ్యలో 55 కిలోమీటర్ల పనులు పూర్తి చేసేందుకు ఎక్కువ సమయం పట్టింది. ఈ మార్గంలో ఒక చోట 50 శాతం వాలు, 57 సొరంగాలు, 258 వంతెనలు, 108 మలుపులు ఉన్నాయి. ఎక్కువగా కొండచరియలు విరిగి పడే మార్గం కావడంతో పలు జాగ్రత్తలు తీసుకుని పనులు పూర్తి చేశారు. ప్రయోగాత్మకంగా లోకో రైలు ఇంజిన్‌ను ఈ మార్గంలో విజయవంతంగా నడిపారు. ఈ పనులను 2023 డిసెంబరు ఒకటిన ప్రారంభించి రూ.93.55 కోట్ల ఖర్చుతో పూర్తి చేశారు. గంటకు 120 కిమీ వేగంతో ప్రయాణించేలా రైలు పట్టాలను సరిదిద్దారు.

పూర్తయిన మార్గంలో విద్యుత్తు ఇంజిన్ పరుగులు

సుబ్రహ్మణ్యరోడ్ సమీపాన కొనసాగుతున్న పనులు

చిత్రలేఖన సంతకు వేళాయె!

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ప్రభుత్వ చిత్రకళా పరిషత్తులో 23వ వార్షిక చిత్రసంతను జనవరి 4న ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహిస్తామని సంస్థ అధ్యక్షుడు బీఎల్ శంకర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి ఎంసీ సుధాకర్, లోక్‌సభ సభ్యుడు పీసీ మోహన్, ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, రిజ్వాన్ అర్షద్, పారిశ్రామికవేత్త ఎస్ఎన్ అగర్వాల్ సంయుక్తంగా ప్రారంభిస్తారని వివరించారు. ఈ అంశంపై మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో చిత్రకళా పరిషత్తు ప్రిన్సిపాల్ డాక్టర్ గోమతి గౌడ, సంస్థ ప్రతినిధులు టి.ప్రభాకర్, భృగుకుమార్ శర్మ, శశిధర్ తదితరులతో కలిసి చిత్రసంతలో ఉంచే కొన్ని చిత్రాలను ప్రదర్శించి మాట్లాడారు. చిత్రసంత ప్రక్రియను సరళం చేసేందుకు అందుబాటులోకి తెచ్చిన వెబ్‌సైట్‌లోనే పేర్లు నమోదు చేసుకోవలసి ఉంటుందని, లాటరీ విధానంలోనూ పారదర్శకత పాటిస్తున్నామని చెప్పారు. మెజెస్టిక్, మంత్రి మాల్, విధానసౌధ మెట్రో స్టేషన్ల నుంచి శివానంద కూడలి వరకు ఫీడర్ బస్ సేవలు ఆ రోజు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శివానంద కూడలి నుంచి విండ్సర్ మ్యానర్ కూడలి వరకు, క్రిసెంట్ రోడ్డులో కొంత భాగం, సేవాదళ మైదానం, చిత్రకళా పరిషత్తులో కొన్ని స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇంటికో చిత్రం ఉండాలన్న నినాదంతో చిత్రసంతను ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ ఏడాది 1500 మంది కళాకారులు తమ చిత్రాలు విక్రయించుకునేందుకు అవకాశం కల్పిస్తుండగా, సుమారు ఐదు లక్షల మంది సందర్శకులు చిత్రసంతకు వస్తారని అంచనా వేశామని తెలిపారు.

చిత్ర సంతకు ఎంపిక చేసిన కొన్ని చిత్రలేఖనాలను ప్రదర్శిస్తున్న బీఎల్ శంకర్, ప్రభాకర్ తదితరులు

సాహసమే ఊపిరిగా పర్వతారోహణ

బస చేయడానికి కొండపై ఏర్పాట్లు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: పర్వతాలు, కొండలు గుట్టలు ఎక్కడం యువతకు ఫ్యాషన్‌గా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న కొండలు ఎక్కేందుకు యువత సిద్ధమౌతోంది. వివిధ ప్రాంతాల్లో కొండలు ఎక్కేందుకు 8358 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని అటవీశాఖ అధికారులు తెలిపారు. నూతన సంవత్సరం జనవరి1న కొండలు ఎక్కి ఆనందం పొందాలనే తపన వారిలో నెలకొంది. గత ఏడాది ఆరువేల మంది కొండలు ఎక్కేందుకు తమ పేర్ల నమోదు చేసుకోగా 5729 మంది కొండలు ఎక్కినట్లు అధికారులు తెలిపారు. దీని వల్ల పరిసరాలు నాశనమవుతున్నాయని పరిసరవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రెక్కర్ల సంఖ్య నానాటికీ పెరుగుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం పలుఆంక్షలు విధించింది. నవంబరు నుంచి ట్రెక్కింగ్ ప్రారంభమైంది. అక్టోబరు వరకు పర్వతశ్రేణులు, అటవీ ప్రాంతాల్లో ట్రెక్కింగ్ చేసేందుకు అనుమతించకుండా ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధించిన విషయం తెల్సిందే.

ప్రకృతిఒడిలో ట్రెక్కర్ల ఆనందం

కుమారపర్వతానికి అధిక బుకింగ్‌లు

ప్రస్తుతం ప్రధానంగా పడమటి కనుమల్లో అతి ఎత్తైన రెండో పర్వతంగా గుర్తింపు పొందిన కుమారపర్వతానికి యువత ఎక్కువ సంఖ్యలో వెళ్తున్నారు. నూతన సంవత్సరం వేడుకలను కొండలపై గడిపేందుకు బెంగళూరు, మైసూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, మంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి యువతీ యువకులు ఎక్కువ సంఖ్యలో పేర్లు నమోదు చేసుకున్నారు. యువత అక్కడే టెంట్లు వేసుకుని రాత్రంతా అక్కడ గడిపారు. వన్యమృగాలు దాడి చేస్తే ఏమి కావాలని పెద్దలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే వెంట తెచ్చుకునే ప్లాస్టిక్ సంచులు సీసాలు ఆహార పదార్థాలతో పాటు కొందరు మందు సీసాలను అక్కడే పారవేస్తున్నారు. అధిక సంఖ్యలో ట్రెక్కర్ల రాకతో పరసరాలతో పాటు సమీపంలో ఉండే గ్రామాలపై ఆ ప్రభావం పడుతుందని పరిసరవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు యువత ట్రెక్కింగ్ చేసేటప్పుడు ఆహ్లాదకరంగా చుట్టూ పచ్చదనం, పొగమంచుతో కూడిన మేఘాల తదితర రమణీయమైన ప్రకృతి దృశ్యాలను తిలకించేందుకు పోటీ పడుతున్నారు.


పర్వత శిఖరం

(c) eenadu

నేడు, రేపు శ్రీక్షేత్రంలో విస్తృత ఏర్పాట్లు

విశ్వప్రసిద్ధ శ్రీక్షేత్రం కళకళ

గోపాలపూర్, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరారంభంలో జగన్నాథ దర్శనం శుభకరం, ఫలప్రదమన్న నమ్మకం అందరిలో ఉంది. బుధ (డిసెంబరు 31), గురువారాల్లో (జనవరి 1) పూరీ శ్రీక్షేత్రానికి పెద్దసంఖ్యలో భక్తులొస్తారన్న అంచనాతో యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. సోమవారం రాత్రి ఆలయ కార్యాలయంలో పాలనాధికారి అరవిందపాఢి అధ్యక్షతన అధికారుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిఢ, ఎస్పీ ప్రతీక్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాత్రి 11 గంటలకు పవళింపు సేవ

బుధవారం (31న) రాత్రి 11 గంటలకు పురుషోత్తముని పవళింపు సేవ జరుగుతుంది. తర్వాత రాత్రి 2 గంటలకు ఆలయం తలుపులు తెరిచి స్వామి దైనందిన సేవలు, ధనుర్మాసం ప్రత్యేక సేవలు, పొహెలి భోగి తదితరాలు చేపట్టిన తర్వాత భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి.

25 ప్లటూన్ల బలగాలతో పోలీసు బందోబస్తు

గురువారం (జనవరి 1న) రోజంతా స్వామిని దర్శించుకునే అవకాశం ఉంటుంది. జనవరి 3న పుష్య పౌర్ణమి పర్వదినం నేపథ్యంలో గర్భగుడిలో దేవాభిషేకం (సున్నాభెషా) వేడుక జరుగుతుంది. 4 ఆదివారం సెలవు వల్ల సందర్శకులు పూరీకి పెద్ద సంఖ్యలో వస్తారు. డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు శ్రీక్షేత్రం భక్తజనంతో కిటకిటలాడుతుందన్న అంచనాతో యంత్రాంగం గట్టి బందోబస్తుకు శ్రీకారం చుట్టింది.

సింహద్వారం మీదుగా ప్రవేశం

సమావేశానంతరం పాలనాధికారి అరవిందపాఢి విలేకర్లతో మాట్లాడుతూ జనవరి 4 వరకు భక్తులు సింహద్వారం మీదుగా ఆలయ ప్రవేశం చేస్తారన్నారు. మరో మూడు ద్వారాల మీదుగా వెలుపలికి వస్తారని చెప్పారు. గురువారం (జనవరి 1న) సుమారు 5 లక్షల మంది స్వామి సన్నిధికి వస్తారన్న అంచనా ఉందని, ఈమేరకు ఏర్పాట్లు చేశామన్నారు. ధనుర్మాసం ప్రత్యేక సేవలకు అంతరాయం లేకుండా నిర్ణీత వేళల్లో అన్నీ జరిగేలా సేవాయత్‌లను ఆదేశించినట్లు తెలిపారు.

అన్నిచోట్లా గట్టి నిఘా

ఎస్పీ సింగ్ మాట్లాడుతూ పూరీ అంతటా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, 25 ప్లటూన్ల బలగాల నిఘా ఉంటుందని చెప్పారు. తీరం వద్ద లైఫ్‌గార్డులు, అగ్నిమాపక జవానులను నియమిస్తున్నామన్నారు. ఆలయం లోపల తొక్కిసలాట జరగకుండా సాధారణ దుస్తుల్లో పోలీసులు ఉంటారని, పరిస్థితి సమీక్షిస్తారని చెప్పారు.

వెనక్కి తగ్గిన యంత్రాంగం

31 (బుధవారం) రాత్రి జగన్నాథుని పవళింపు సేవ లేకుండా త్వరగా సేవలన్నీ ముగించి భక్తుల దర్శనాలకు అనుమతించాలని తొలుత యంత్రాంగం నిర్ణయించింది. ఆంగ్ల నూతన సంవత్సరం దర్శనాల పేరిట స్వామి పవళింపు సేవ చేపట్టకుండా జాగరణతో ఉంచడం ధర్మ విరుద్ధమని ప్రముఖులు ఆక్షేపించారు. దీనిపై ఆలయ యంత్రాంగానికి లేఖలందాయి. దీంతో వెనక్కి తగ్గిన అధికారులు నిర్ణీత వేళల్లో అన్ని సేవలు చేపట్టాలని నిర్ణయించారు.

విలేకర్ల సమావేశంలో అరవింద పాఢి, దివ్యజ్యోతి పరిఢ, ఎస్పీ ప్రతీక్‌సింగ్

శుభాకాంక్షలు చెప్పడానికి రావద్దు

సీఎం మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి మంగళవారం సాయంత్రం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాష్ట్ర ప్రజలకు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు జనవరి 1న (గురువారం) ప్రభుత్వోద్యోగులంతా విధులు నిర్వహించాలని, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడానికి తన కార్యాలయానికి (సీఎంఓ) రావద్దని కోరారు. ఉద్యోగుల మాదిరిగా తానూ విధులు నిర్వహిస్తానని, ఈ నేపథ్యంలో ప్రత్యేకించి సీఎంఓకు రావద్దన్నారు.

అవినీతికి దూరంగా ఉండండి

ప్రభుత్వ సిబ్బందికి సీఎం మోహన్ ఉద్బోధ

భర్తీ అయిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న సీఎం మోహన్, పక్కన ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అవినీతికి పాల్పడి సమాజంలో గౌరవం కోల్పోయి శిక్ష అనుభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిజాయతీగా విధులు నిర్వహించాలని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పేర్కొన్నారు. మంగళవారం భువనేశ్వర్‌లోని రైల్వే ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సీఎం విద్య, సాధారణ పాలన (జీఏ), వ్యవసాయ శాఖల్లో కొత్తగా నియమితులైన 1,543 మందికి ధ్రువపత్రాలు (జాయినింగ్ ఆర్డర్లు) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం విజిలెన్స్ దాడుల్లో ఒక అడిషనల్ తహసీల్దార్ నివాసంలో రూ.75 లక్షలు నగదు పట్టుబడిన సంగతి ఉదహరించారు. అవినీతి మూలాలు పెకలించి స్వచ్ఛమైన పాలన ప్రజలకు అందించాలన్నది తమ ప్రభుత్వ ధ్యేయమని, ఉద్యోగులు నిజాయతీగా విధులు నిర్వహించాలని, రాష్ట్ర గౌరవం పెంచాలని పిలుపునిచ్చారు. వికసిత్ ఒడిశా ధ్యేయంగా కార్యక్రమాలు ప్రారంభం కాగా సక్రమంగా అమలుపరచాల్సిన బాధ్యత ఉద్యోగులందరిపై ఉందన్నారు. కొత్తగా నియమితులైనవారిని సీఎం అభినందించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రులు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడ, మంత్రులు సురేష్‌పూజారి (రెవిన్యూ, విపత్తుల నివారణ శాఖలు), నిత్యానంద్ గొండ్ (విద్య), ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

5న సీఎం వినతుల స్వీకరణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జనవరి 5న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం కార్యాలయం అధికారవర్గాలు మంగళవారం తెలిపాయి. ప్రజలు ముందస్తుగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తులు చేయొచ్చని, సీఎంతోపాటు ఇతర శాఖల మంత్రులు, అధికారులు వినతుల స్వీకరణలో పాల్గొంటారని పేర్కొన్నాయి.

రాయిరోఖోల్ బైపాస్ నిర్మించండి

కేంద్రమంత్రికి ధర్మేంద్ర లేఖ

రాయగడ పట్టణం, భువనేశ్వర్, న్యూస్‌టుడే: వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని రాయిరఖోల్ బైపాస్ రహదారిని నిర్మించాలంటూ కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ మరో మంత్రికి విన్నవించారు. ఈమేరకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన లేఖ రాశారు. బైపాస్ నిర్మాణం అవసరాన్ని నొక్కిచెబుతూ రాయిరఖోల్‌కు చెందిన స్థానికులు, బార్ సంఘం, ట్రక్కు యజమానుల సంఘం, సీనియర్ సిటిజన్ ఫోరం, స్థానిక విలేకరులు తదితర సంఘాలు డిమాండ్‌ను వినిపిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాంతం మీదుగా ఉన్న ఎన్‌హెచ్-55 నిత్యం వాహనాల రద్దీతో ఉంటుందని ప్రధాన్ గుర్తు చేశారు. సబ్‌డివిజనల్ కార్యాలయం, సబ్ డివిజనల్ ఆసుపత్రి, భీమబోయి డిగ్రీ కళాశాల తదితర వాటి ఏర్పాటుతో పట్టణానికి రాకపోకలు విపరీతంగా పెరుగుతున్నాయని లేఖలో ప్రస్తావించారు.

చౌక్రా బిశోయి అమరజీవి

స్పీకర్ సురమాపాఢి

అమరవీరుని విగ్రహం వద్ద సభాపతి సురమాపాఢి శ్రద్ధాంజలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకించి గిరిజనంతో కలిసి పోరాటం సాగించిన విప్లవవీరుడు చౌక్రా బిశోయి చరిత్ర పుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని శాసన సభాపతి సురమా పాఢి పేర్కొన్నారు. మంగళవారం ఆ మహనీయుని 203వ జయంతిని పురస్కరించుకుని అసెంబ్లీకి చేరువలోని సహీద్ ఘాట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సభాపతి చౌక్రాబిశోయి విగ్రహం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించి సేవలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో శాసన సభ కార్యదర్శి సత్యవ్రత రౌత్, సమాచార, పౌరసంబంధాల శాఖ సంచాలకుడు అనూజ్‌కుమార్‌దాస్ పట్నాయక్, సహాయ సంచాలకురాలు సుచేత ప్రియదర్శిని తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి తీసుకురండి... మీరే మోసుకెళ్లండి

కొరాపుట్ జిల్లాలోని ప్రధాన దవాఖానాల్లో సమస్యల రోగాలు

– న్యూస్‌టుడే, కొరాపుట్

జిల్లాలో ఆరోగ్య సేవలు అందని ద్రాక్షలా మారుతున్నాయి. సాంకేతికత మారింది, భారీ భవనాలు నిర్మించారు. వైద్య కళాశాల ఏర్పాటు చేయడంతో ఇక మా సమస్యలు తీరినట్లే అనుకున్న సామాన్య ప్రజలు అత్యవసర సమయంలో నరకం చూస్తున్నారు. వైద్య సేవలకు అటు భువనేశ్వర్ లేదా ఇటు విశాఖపట్నం పరుగులు తీయాల్సిన పరిస్థితి తప్పిందని హర్షం వ్యక్తం చేసిన వారు ఇప్పుడు ఉన్నచోట కనీస సేవలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదీ జిల్లా కేంద్రం కొరాపుట్‌లో ఆసుపత్రుల పరిస్థితి.

★ జిల్లా కేంద్రంలో లక్ష్మణ నాయక్ వైద్య కళాశాల, అటు జయపురం జిల్లా ఆసుపత్రిలోనూ అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి. కనీసం చక్రాల కుర్చీలు, స్ట్రెచర్లు గాని అందుబాటు లేకపోవడంతో రోగులు, వారి బంధువుల బాధలు వర్ణనాతీతం.

★ తాజాగా జయపురం జిల్లా ఆసుపత్రికి కొట్పాడ్ నుంచి ఒక రోగిని తీసుకు రాగా స్ట్రెచర్లు లేక వైద్య సహాయం కోసం కుటుంబీకులు మోసుకుంటూ మూడో అంతస్తుకు తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు.

స్ట్రెచర్ లేక రోగిని మూడో అంతస్తుకు మోసుకెళ్తున్న కుటుంబీకులు

★ వైద్యం అందిస్తుండగా రోగి ప్రాణాలు కోల్పోయి ఉంటే ఏమైనా అనుకోవచ్చు. కేవలం మౌలిక సౌకర్యాలు లేక ప్రాణాలు కోల్పోవడం నిత్యకృత్యంగా మారుతుండటంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిపై అధికారులు స్పందించకపోవడం కొసమెరుపు.

సందేశాత్మక నృత్యాలు

పుడమితల్లిని కాపాడాలన్న సందేశంతో ఒడిస్సీ నృత్యరూపకం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ధరిత్రీ మాత రక్షణ మనందరి కర్తవ్యమని, భూతాపం వల్ల విపత్తులు చుట్టుముడుతున్న నేపథ్యంలో అప్రమత్తం కావాలన్న సందేశంతో ఒడిస్సీ నృత్యతారలు సోమవారం రాత్రి కార్యక్రమాలు ప్రదర్శించారు. భువనేశ్వర్‌లోని రవీంద్ర మండపంలో అంతర్జాతీయ ఒడిస్సీ నృత్యోత్సవాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా నృత్య గురువు పుణ్యామహంతి పర్యవేక్షణలో శివతాండవం, గజేంద్ర మోక్షం, మోహినీ భస్మాసుర తదితర నృత్య రూపకాలను ప్రదర్శించిన కళాకారిణులు కళామతల్లికి నీరాజనాలర్పించారు. రవాణా, పట్టణాభివృద్ధి శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషాపాఢి, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయకేతన్ ఉపాధ్యాయ, ఎంఎస్‌ఎంఈ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ప్రశాంతకుమార్ రెడ్డి తదితర ప్రముఖులు, సందర్శకులు పెద్దసంఖ్యలో వేడుకలు తిలకించారు.

హస్తిన గణతంత్ర వేడుకల్లో ఒడిశా శకటం

దిల్లీ ఉత్సవంలో ప్రదర్శించనున్న రాష్ట్ర శకటం నమూనా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జనవరి 26 గణతంత్ర వేడుకల్లో హస్తినలోని కర్తవ్యపథ్‌లో ఒడిశా శకటం ప్రదర్శించనున్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో స్వదేశీ ఉత్పత్తులకు కేంద్రం ప్రాధాన్యమిస్తోంది. ఈ క్రమంలో సమృద్ధ ఒడిశా ధ్యేయంగా చేసుకున్న ప్రభుత్వం గణతంత్ర వేడుకల్లో ప్రదర్శితమయ్యే శకటంలో కొరాపుట్ కాఫీ, సెమీ కండక్టర్ల తయారీ వరకు ప్రదర్శించాలని నిర్ణయించింది. వ్యవసాయ క్షేత్రాలు, ప్రముఖ సందర్శనీయ స్థలాలు, రాష్ట్ర గౌరవంతో ముడిపడిన అంశాలన్నీ శకటంలో ఉంటాయి. దీనికి సంబంధించిన నమూనాను సమాచార పౌరసంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) దిల్లీ యంత్రాంగానికి సమర్పించింది. దీన్ని రక్షణ శాఖ ఆమోదించింది. ప్రముఖ శిల్పి కీర్తిచంద్ర మహరణ తన 30 మంది సహాయకులతో శకటం తీర్చిదిద్దే బాధ్యత చేపట్టారు. జనవరి 19 కల్లా దీన్ని సిద్ధం చేయాల్సి ఉంది. 2024 గణతంత్ర వేడుకల్లో ప్రదర్శితమైన శకటాల్లో ఒడిశా ప్రథమ బహుమతి సాధించింది. 2025లో ప్రదర్శనలో పాల్గొనే అవకాశం కలగలేదు. 2026లో ప్రదర్శించే అర్హత పొందిన నేపథ్యంలో కర్తవ్యపథ్‌లో రాష్ట్ర శకటం మెరియనుంది.

తులసీరావు హత్య కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్

మీడియాతో ఎస్‌డీపీఓ ధీరజ్ ఠాకూర్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: సంచలనం రేపిన సివక్ పోలీస్ తులసీరావు హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తృణముల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే సుజయ్ హజ్రా ప్రతినిధి మండలి బృందం పట్టణ పోలీస్ స్టేషన్ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. తులసీరావు (ఉదయ్) హత్య కేసుపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం రాత్రి ఎస్‌డీపీఓ ధీరజ్ ఠాగూర్ మీడియాతో మాట్లాడారు. తులసీరావు హత్య కేసును ఒక వర్గం సంప్రదాయ రంగు పులుముతోందని, ఇది సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఈ హత్య కేసుపై ఎలాంటి వదంతులు నమ్మొద్దని కోరారు. తులసీరావు తమ కుటుంబ సభ్యుడని, ఆయన హత్య కేసును త్వరలో ఛేదిస్తామన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఇద్దరిని అరెస్ట్ చేశామని మిగిలిన వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు.

విజిలెన్స్ వలలో ఇద్దరు

బారంగ్‌లో పండాకు చెందిన విలాసవంతమైన భవనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అవినీతి, అక్రమాలకు పాల్పడి కోట్లకు పడగలెత్తిన ప్రభుత్వోద్యోగులు వరుసగా విజిలెన్స్ అధికారులకు చిక్కుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం మరో ఇద్దరు అధికారులు దొరికారు.

★ కటక్ జిల్లా బారంగ్ అడిషనల్ తహసీల్దార్ జితేంద్రకుమార్ పండా కటక్, భువనేశ్వర్, ఖుర్దా ప్రాంతాల్లో అక్రమాస్తులు సంపాదించారన్న అభియోగం మేరకు అధికారులు సోదాలు చేశారు. ఆయాచోట్ల విలాసవంతమైన భవనాలు, ప్లాట్లు, నగలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు, సంపద లెక్కింపు కొనసాగుతోంది. వాటి విలువ, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జితేంద్రకుమార్ పండా

జితేంద్రకుమార్ జెనా

★ కేంఝర్ జిల్లా హతడిహి సమితి పీఈఓ జితేంద్ర కుమార్ జెనాకు హతడిహి, బిద్యాధర్‌పూర్, కేంఝర్‌లలో ఖరీదైన భవంతులు, ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఖరీదైన నగలు, నగదు అధికారులు స్వాధీనం చేసుకొని తనిఖీలు కొనసాగిస్తున్నారు. సంపద వివరాలు అధికారికంగా తెలియాల్సి ఉంది.

ఎవర్నీ వదలం

మరోవైపు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి మంగళవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ అవినీతికి పాల్పడుతున్నవారు ఎంత ఉన్నతస్థానంలో ఉన్నా విడిచిపెట్టే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. విజిలెన్స్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చామని, దాడులు కొనసాగుతాయని చెప్పారు.

జెనా నివాసంలో నగలు, నగదు

ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు



శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి అలంకరణ

రథంపై స్వామివారి తిరువీధి.. మహిళల కోలాటం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: శ్రీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం బ్రహ్మపురలోని పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానాల ఆధ్వర్యంలో జరిగిన 'ఉత్తర ద్వార దర్శనానికి' భక్తులు పోటెత్తారు. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్వహించిన మహోత్సవంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ దంపతులు పాల్గొని, స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో రథంపై దేవతామూర్తులతో నిర్వహించిన తిరువీధి కనుల పండువగా సాగింది. ఊరేగింపులో మహిళలు కోలాటం ప్రదర్శించారు. శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తిరువీధి మహోత్సవం నిర్వహించారు. దేవస్థానం ఆవరణలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

ధాన్యం సేకరణలో గందరగోళం

యంత్రాన్ని కాలితో నెడుతున్న రైతు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కల్యాణ సింగుపూర్ సమితి బుడ్డగూడ పంచాయతీలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ల్యాంప్ సహాయంతో ఆర్‌ఎంసీ అధికారులు అనుసరిస్తున్న విధానంపై రైతుల్లో గందరగోళం ఏర్పడింది. ధాన్యం గ్రేడింగ్ చేపట్టి తేమ శాతం తెలుసుకునేందుకు తీసుకొచ్చిన విద్యుత్తు యంత్రాలను రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో చేపట్టిన విధానం అమలు చేయకుండా కొత్తగా ఈ యంత్రాలేంటని ప్రశ్నిస్తున్నారు. ఇందుకు తాము అంగీకరించేది లేదని ఆర్‌ఎంసీ అధికారులకు స్పష్టం చేశారు. యంత్రాలను ధ్వంసం చేయడానికి సిద్ధపడ్డారు. మరోవైపు ఇప్పటి వరకు రైతులకు ధాన్యం అమ్మకాలకు సంబంధించి టోకెన్లు పూర్తిగా అందలేదు. సమితిలో పూజారిగూడ, సునఖండి, పోలమ పంచాయతీకి చెందిన కొంత మంది రైతులకు టోకెన్లు అందడంతో మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొచ్చారు. ప్రతి ఒక్క బస్తా 51 కిలోల 250 గ్రాములు తప్పనిసరిగా ఉండాలని అధికారులు తెలపడంతో రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్‌ఎంసీ మేనేజర్ ప్రదీప్‌కుమార్‌పాల్‌కు రైతులు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అన్నదాతల్లో అనుమానాలు తొలగించి పాత విధానం ద్వారా ధాన్యం సేకరించాలని రైతు కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస చౌదరి పేర్కొన్నారు.

తండ్రి హత్యతో అనాథలుగా బాలికలు

పంకజ్ (పాతచిత్రం)

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: తండ్రి హత్యకు గురి కావడంతో ఐదుగురు కుమార్తెలు అనాథలుగా మారిన హృదయ విదారక ఘటన సోన్‌పూర్ జిల్లాలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... ఉలుండ సమితి నువాపల్లి గ్రామానికి చెందిన పంకజ్ జగదాల (45)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. గ్రామంలో చెరువు సమీపాన ఆయన మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. తలపై తీవ్ర గాయాలున్న నేపథ్యంలో పంకజ్‌పై దాడి చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయన తండ్రి సరుబాబు జగదాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఐఐసీ సారంగధర్ పాణిగ్రహి తెలిపారు. పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉంటుందన్న సందేహంతో ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పాణిగ్రహి వెల్లడించారు. గతంలో పంకజ్ తల్లి, భార్య చనిపోవడంతో ఐదుగురు మైనర్ కుమార్తెలు అనాథలుగా మిగిలారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండు వర్గాల ఘర్షణ: 10 మందికి గాయాలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రెండు హిజ్రావర్గాల మధ్య తలెత్తిన ఘర్షణలో 10 మంది గాయపడిన ఘటన భద్రక్‌లో మంగళవారం చోటు చేసుకుంది. దీంతో ఓ వర్గానికి చెందిన హిజ్రాలు పోలీసు స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొంతమంది హిజ్రాలు వారి ఇళ్లకు వెళుతున్న క్రమంలో మరో వర్గానికి చెందిన హిజ్రాలు మారణాయుధాలతో దాడికి పాల్పడ్డారు. చౌరంపా దొగరసాహి ప్రాంతంలో ఈ ఘర్షణ జరిగింది. ఇందులో ఓ వర్గానికి చెందిన వారు గాయాలతోనే పోలీసు స్టేషన్‌కు చేరుకొని న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. మరో వర్గంతో ప్రాణభయం ఉందని గతంలో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు కానరాలేదని బాధిత హిజ్రాలు ఆరోపిస్తున్నారు.

నీళ్ల ట్యాంకులో పడి బాలుడి మృతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నీళ్ల ట్యాంకులో పడి బాలుడు మృతిచెందిన ఘటన నవరంగపూర్ జిల్లా డాబుగావ్ సమితి కొయిలారి పంచాయతీ జాలియాగూడ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గోవర్ధన్ బొత్ర కుమారుడు పప్పు బొత్ర(7) మంగళవారం స్నేహితులతో సరదాగా ఆడుకుంటూ హఠాత్తుగా కనిపించకుండాపోయాడు. పలుచోట్ల వెతకగా, ఇంటి వెనక భాగంలో ట్యాంకు వద్ద ఆయన దుస్తులు కనిపించాయి. ట్యాంకులో బాలుడు తేలుతుండగా తీసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చిన్నారి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

ధర లేక వి'పత్తి'

నాణ్యత లేమితో తగ్గిన ధరలు

– న్యూస్‌టుడే, గుణుపురం–రాయగడ

రాయగడ జిల్లా గుణుపురం ప్రాంతంలో తెల్ల బంగారంగా పిలిచే పత్తి ఈ ఏడాది మండీల నుంచి వెనక్కి వస్తోంది. తేమ అధికంగా ఉందని, పత్తి నాణ్యత బాగా లేదని కొనుగోలుకు సీసీఐ అధికారులు పలు కారణాలు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. అకాల వర్షాలు కారణంగా కొంత నాణ్యత తగ్గింది. విపరీతమైన మంచుతో తేమ ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. దీంతో విధి లేక రైతులు తక్కువ ధరకు దళారుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సన్నద్ధం అవుతున్నారు.

★ గుణుపురం జిల్లాలో పత్తిని వాణిజ్య పంటగా సాగు చేస్తుంటారు. ఈ ప్రాంతంలో పండిన తెల్ల బంగారానికి ఎంతో గుర్తింపు ఉండటంతో సీసీఐ కూడా ఇక్కడే కొనుగోలు చేస్తుంది. ఈ సంవత్సరం జిల్లాలో 24,700 హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్నారు. మండీల ద్వారా విక్రయిస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఎంతగానో సంబరపడ్డారు. సీసీఐ పలు కారణాలతో వారి ఆశలపై నీళ్లు జల్లింది.

★ ప్రభుత్వం వంద కిలోల పత్తి ధర రూ.8,110లుగా నిర్ణయించింది. నాణ్యత బాగా ఉండి 21 శాతంకంటే తేమ అధికంగా ఉంటే అంగీకరించొచ్చని మార్గదర్శకాలు ఉన్నాయి. ఈ ఏడాది మొత్తం 1,523 మంది రైతులు మండీల్లో పత్తి ఇచ్చేందుకు పేర్లు నమోదు చేసుకున్నా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

★ సీసీఐ గతేడాది రైతుల నుంచి 34,552 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ప్రస్తుతం రైతుల నుంచి కేవలం 14,055 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు సమాచారం. తేమ శాతం కొంత అధికంగా ఉన్నా ప్రభుత్వం తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పత్తిని ఆరబెడుతున్న కూలీలు

(c) eenadu

ఉత్సవాల విజయవంతానికి అండగా ఉంటాం

రాయగడ, న్యూస్‌టుడే: రాయిగడ వంటి బారీ ఉత్సవాలు ఎప్పుడు చేసినా జిల్లాలో ఉన్న బారీ పరిశ్రమల తరఫున అండగా ఉంటామని పరిశ్రమల అధ్యక్షుడు, సీఈఓలు హామీ ఇచ్చారు. సోమవారం రాత్రి రాయిగడ నాలుగో రోజు సదస్సులో అతిథులుగా పాల్గొన్నారు. స్పందన నృత్య పాఠశాల విద్యార్థినులు చేసిన మహిషాసుర మర్దిని కూచిపూడి నృత్యం, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. కలెక్టర్ అశుతోష్ కులకర్ణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాకారులు, అతిథులను సత్కరించారు. దివ్యాంగులకు ఆర్థిక సహకారం అందించారు.

స్పందన నృత్య పాఠశాల శిక్షకురాలు దీప్తి, కళాకారులను సత్కరిస్తున్న అతిథులు

ఉత్సాహంగా సంగీత విభావరి

నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి డీఎస్‌కే ప్రాంతంలో సోమవారం రాత్రి కొత్త సంవత్సర కార్యక్రమాల్లో భాగంగా సంగీత విభావరి జరిగింది. గాయకులు ఆలపించిన తన బృందంతో పాటలు ప్రేక్షకులను అలరించాయి. - న్యూస్‌టుడే, నవరంగపూర్

ఒడిస్సీ నృత్యగురువుకు సన్మానం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్‌లోని ఒడిస్సీ నృత్య మండలికి అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. ఇక్కడ శిక్షణ పొందినవారు దేశవిదేశాల్లో మన్ననలందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రపంచ ఖ్యాతిగాంచిన గురు ఆశిష్‌ను సన్మాన కార్యక్రమం జరిగింది. గురు (డాక్టర్) చిత్తరంజన్ సహనీ, రుద్రప్రసాద్ నాయక్, మమతా ఖుయా, కాజల్ మహాపాత్ర్, మధుస్మిత పండా తదితర సంగీత, నాట్య గురువులు ఆశిష్‌దాస్ కళామతల్లికి చేస్తున్న సేవలు ప్రస్తుతించారు.

గురు ఆశిష్‌ను సన్మానించిన ఒడిస్సీ నృత్య కళాకారులు

టాటాపవర్‌కి వ్యతిరేకంగా వ్యాజ్యం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: టాటాపవర్‌కి వ్యతిరేకంగా మంగళవారం హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం (పిల్) దాఖలైంది. స్మార్ట్ మీటర్లు, అడిషనల్ డిపాజిట్లు వసూలు వెంటనే రద్దు చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. టాటాపవర్, ఓఈఆర్‌సీ, విద్యుత్తుశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శులను కక్షిదారులుగా పేర్కొన్న పిటిషనర్ విద్యుత్తు నియమావళికి వ్యతిరేకంగా అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ వసూలు తగదన్నారు. స్మార్ట్ మీటర్లు వినియోగదారులపై భారం మోపేవి కాగా ఈ దిశగా కోర్టు న్యాయం చేయాలని కోరారు.

'ఇది వైఫల్య ప్రభుత్వం'

కాశీనగర్, న్యూస్‌టుడే: కాశీనగర్ నోటిఫైడ్ ఏరియా కౌన్సిల్(ఎన్ఏసీ) బిజద తరఫున స్వర్గన్ని పెంపుతా ఎన్నికకుండు బాజపా పాలనను ఎండగడుతున్నందున తనను పదవి నుంచి తొలగించారని ఎన్ఏసీ ఉపాధ్యక్షుడు రఘురాం సాహు ఆరోపించారు. తన పేరిట 2021లో కాంట్రాక్టు ఉండదే సాకుతో రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి షోకాజ్ నోటీసు ఇచ్చారన్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు ఎన్నికల ముందు జరిగిన సమావేశంలో నిరూపించాల గడువు కోరినప్పటికీ, ప్రభుత్వం ఇవ్వకుండా తనపై ఇలాంటి చర్యలకు పాల్పడిందని విలేకర్ల సమావేశంలో మండిపడ్డారు. కౌన్సిలర్ కటికి రామారావు, జీవరత్నం, కరిమి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రఘురాం సాహు తదితరులు

దొరగూడలో యామిని పర్యటన

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి దొరగూడ ఉత్కళ అల్యూమిన కంపెనీలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి కార్యదర్శి యామిని షడంగి కలెక్టరు అశుతోష్ కులకర్ణితో కలిసి సోమవారం పర్యటించారు. ఉత్కళ అల్యూమిన, హిండల్కో ఇండస్ట్రీస్ అదిత్యా బిర్లాగ్రూప్ అనుబంధ ప్రాజెక్టులను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన సోలార్ శీతల గిడ్డంగుల వివరాలు తెలుసుకున్నారు. వీటి ద్వారా 180 మంది రైతులకు లాభం చేకూరుందని కంపెనీ ప్రతినిధులు ఆమెకు వివరించారు. కంపెనీ సీఎస్ఆర్ హెడ్ లోపముద్ర తదితరులు పాల్గొన్నారు.

సౌరశక్తి కోల్డు స్టోరేజి వద్ద యామిని, కంపెని ప్రతినిధులు

నారాయణ నమోస్తుతే...

వైకుంఠ ఏకాదశి సందర్భంగా దక్షిణ ఒడిశాలోని ప్రధాన పట్టణాలు, నగరాల్లోని వైష్ణవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎటు చూసినా గోవింద నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఉత్సవ విగ్రహాల ఊరేగింపు అనంతరం ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామి దర్శించుకున్నారు.
-న్యూస్‌టుడే, పర్లాఖెముండి, రాయగడ, జయపురం, కొరాపుట్, సిమిలిగుడ, ఖరగ్‌పూర్

పర్లాఖెముండిలో గరుడ వాహనంలో శ్రీనివాసుడు

రాయగడలో సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్న రాజేశ్ ఆచార్యులు

కొరాపుట్ ప్రత్యేక అలంకరణలతో జగన్నాథుడు

జయపురం: జగన్మోహిని అవతారంలో గోవిందుడు

ఖరగ్‌పూర్ పాతకోళే శ్రీ బాలాజీ మందిరంలో

పర్లాఖెముండిలో మండీ ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి, పక్కన ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా హన్నాగ తదితరులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని ప్రాంతీయ మార్కెటింగ్ కమిటీ గోదాంలో మంగళవారం ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి, ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా హన్నాగ మండీ ప్రారంభించారు. ఎమ్మెల్యే రూపేష్ మాట్లాడుతూ గతేడాది ధాన్యం విక్రయించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అదే తరహా సమస్య కాకుండా చూడాలన్నారు. అనంతరం జడ్పీ సభ్యుడు ఎస్.బాలరాజు మాట్లాడుతూ అధికారులు ప్రతి ఏడాది ధాన్యం కొనుగోలు సమావేశంలో రైతులకు రవాణా ఖర్చు, సంచులు ఇస్తామని చెబుతున్నారే తప్ప ఇప్పటివరకు ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాది మాత్రం ఆ సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లాలోని 45 ప్రదేశాల్లో మండీలు ప్రారంభించామని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని సబ్ కలెక్టర్ అనూప్ పండా స్పష్టం చేశారు. సమావేశంలో జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి రైతుల సమస్యలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా నందహండి, పపదహండి సమితిల్లో వివిధ మండీలను మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు డా.లిపికా మాఝి నేతృత్వంలో నేతలు సందర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే భుజబల్ మాఝి, బృంద త్రిపాఠి తదితరులు ఉన్నారు.

జిల్లా వైద్యాధికారికి సత్కారం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా వైద్యాధికారి డా.సంతోష్‌కుమార్ పండాను మంగళవారం ఉమ్మర్‌కోట్ సీనియర్ సిటిజన్ మోర్చా సత్కరించింది. ఇటీవల రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆయనకు సూపర్ టైమ్ పే గ్రేడ్(డైరెక్టర్ స్థాయి)కి ఉద్యోగోన్నతి ప్రకటించింది. ఈ సందర్భంగా మోర్చా సభ్యుడు, సీనియర్ రాజకీయ నేత జయదేవ్ పరిడా, రాష్ట్ర భాజపా ఉపాధ్యక్షుడు రమేష్‌చంద్రసాహు తదితరులు వైద్యుడ్ని అభినందిస్తూ సత్కరించారు.

పశుసంరక్షణకు రూ.25 లక్షల నిధులు

కొరాపుట్, న్యూస్‌టుడే: జయపురం పురపాలక పరిధిలో పశుసంరక్షణ, పశు గ్రాసం, ప్రమాదాలకు గురైన మూగజీవాల సంరక్షణ కోసం రూ.25 లక్షలు నిధులను చెక్కు రూపంలో కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ పురపాలక అధికారులకు అందజేశారు.

విద్యుత్తు కనెక్షన్లకు డిపాజిట్ల వసూళ్లపై ఆందోళన

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రూపక్ తురుక్ అధ్యక్షతన కార్యకర్తలు టాటా పవర్ కార్యాలయాన్ని ముట్టడించారు. టాటాపవర్ సిబ్బంది విద్యుత్తు కనెక్షన్లకు వసూలు చేస్తున్న సెక్యూరిటీ డిపాజిట్ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

డిగ్రీ కళాశాల తెరవాలని వినతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా చందహండి సమితిలో డిగ్రీ కళాశాలను తెరవాలని కోరుతూ యువ సంఘ సభ్యులు మంగళవారం పాలనాధికారి మహేశ్వర్ స్వాయికి వినతిపత్రం అందజేశారు. సమితిలో పనబెడ, దొడిపానిలో మాత్రమే ప్లస్2 కళాశాలలు ఉన్నాయని, డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు కలహండి, నువాపడ, నవరంగపూర్‌లకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యల కారణంగా కొందరు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలని నిరసన

నవరంగపూర్, న్యూస్‌టుడే: మహిళా పించనుదారులకు నెలకు రూ.3 వేలు పెన్షన్, 20 కిలోల బియ్యం ఇవ్వాలని, ఇతరత్రా డిమాండ్లు నెరవేర్చాలని నవరంగపూర్ జిల్లా చందహండి సమితి పించన్ దారుల సంఘ అధ్యక్షురాలు పార్వతి దురువా డిమాండ్ చేశారు. ఆమె నేతృత్వంలో మంగళవారం వందలాది మంది మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి, పాలనాధికారిని ఉద్దేశిస్తూ బీడీఓ సుకంత కుమార్ పట్నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ర్యాలీలో పాల్గొన్న పింఛనుదారులు

విరుచుకుపడిన చలిపులి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: జంగల్ మహల్ జిల్లాల్లో చలి విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీలకు పడిపోవడంతో పొగ మంచు, చలిగాలులు విపరీతంగా ఉన్నాయి. ఉష్ణోగ్రతలు ఇంకా తగ్గొచ్చని రాష్ట్ర వాతావరణ కేంద్రం ప్రకటించింది. పలుచోట్ల చలిమంటలు వేసుకుని తప్పించుకుంటున్నారు

వ్యర్థాలు పారబోయకండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాలుష్యం అంతకంతకు పెరుగుతోందని, ఇది ఆందోళనకరమని, ప్రజలు అప్రమత్తం కావాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి గణేశ్‌రామ్‌సింగ్ ఖుంటియా చెప్పారు. మంగళవారం మంత్రి భువనేశ్వర్‌లో విలేకర్లతో భువనేశ్వర్, అనుగుల్, బాలేశ్వర్‌లలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) క్రమేణ పెరగడం ఆరోగ్యకరం కాదన్నారు. దీనిపై కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ) యంత్రాంగానికి అప్రమత్తం చేశామన్నారు. ప్రజలు పిక్నిక్‌ల పేరిట అటవీ ప్రాంతాలు, పర్యాటక కేంద్రాల్లో వ్యర్థాలు పారబోయరాదన్నారు.

రూ.4 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ విమానాశ్రయంలో మంగళవారం కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేసిన సమయంలో ఒక వ్యక్తి బ్యాగులో రూ.4 కోట్ల విలువైన గంజాయి (మార్జువానా) స్వాధీనం చేసుకుని, ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఈ వ్యక్తిని అధికారులు విచారిస్తున్నారు.

కళ్లు తెరవక ముందే తిరిగిరాని లోకాలకు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: తల్లి గర్భంలో నవ మాసాల నుంచి ఎప్పుడెప్పుడు ఈ లోకంలో అడుగుపెడతా అని ఆశపడిన ఆ శిశువుకు అదే ఆఖరి ఊపిరైంది. ఎంతో ఆత్రుతతో ఈ భూమి మీదకు వద్దామనుకున్న బిడ్డ కళ్లు తెరవక ముందే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. ఫలానా తల్లి కన్నబిడ్డ అని ఈ ప్రపంచానికి పరిచయం కాకుండానే తనువు చాలించాల్సి వచ్చింది. ఈ ఘటన రాయగడలో మంగళవారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వ్యర్థాల నడుమ పడి ఉన్న ఓ నవజాత శిశువు మృతదేహం స్థానికంగా కలకలం రేపింది. రాయగడ మహిళా కళాశాల గోడను ఆనుకొని రహదారి పక్కన పడి ఉన్న శిశువు మృతదేహాన్ని చూసి పలువురు చలించిపోయారు. కనీసం ఆఖరి మజిలీకైనా నోచుకోవాలన్న ఆశతో ఆ మృతదేహంపై తెల్లటి వస్త్రాన్ని కప్పి ఉంచారు. ముక్కుపచ్చలారని మగ బిడ్డను ఇలా రహదారి పక్కన పారేయడానికి వారికి మనసెలా వచ్చిందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వస్త్రం కప్పి ఉన్న శిశువు మృతదేహం వద్ద స్థానికులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

హిందువులపై దాడులు సరికాదు

జయపురం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువుల హత్యలను నిరసిస్తూ కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ హిందూ సురక్ష మోర్చా సభ్యులు మంగళవారం ముఖ్యమంత్రిని ఉద్దేశిస్తూ అదనపు తహసీల్దార్ బోయిన సతీష్, ఎస్‌డీపీఓ సత్యబ్రత లెంకాలకు వినతిపత్రాలు అందజేశారు. దళిత అణగారిన హిందువులపై దారుణంగా దాడి చేసి సజీవ దహనం చేస్తున్నారని మోర్చా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

హుగ్లీ జిల్లా మహేశ్ ప్రాంతానికి చెందిన మహేశ్ తెలుగు విద్యార్థుల సంఘం ఆత్మీయ కలయిక శ్రీపొట్టి శ్రీరాములు ఆంధ్ర ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి గురువులను సన్మానించారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యార్థులంతా ఐక్యతతో మెలగాలని సంస్థ అధ్యక్షుడు ఆనెం జనార్దన్‌రావు కోరారు. – న్యూస్‌టుడే, ఖరగ్‌పూర్

వృద్ధులకు దుస్తుల పంపిణీ

రాయగడ గ్రామీణం,న్యూస్‌టుడే: ఆరోగ్యకరమైన సమాజం నిర్మించడంలో పాత్రికేయులు కీలక పాత్ర వహించాలని రాయగడ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చంద్రకాంత్ మాఝి అన్నారు. మంగళవారం రాయగడ పాత్రికేయ సంఘం వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. రాయగడ సమితి కొత్తపేట వృద్ధుల శరణాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం తరపున దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు.

అంతర్ వర్సిటీ వెయిట్‌లిఫ్టింగ్‌లో కీర్తికి రజతం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: పంజాబ్ విశ్వవిద్యాలయం (చండీగఢ్) ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెక్టార్‌లో జరుగుతున్న ఉత్తర -తూర్పుజోన్ అంతర్‌వర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్ర లిఫ్టరు మరో పతకం సాధించింది. సోమవారం నిర్వహించిన 86 కిలోల కేటగిరీలో కిట్ విశ్వవిద్యాలయానికి చెందిన లిఫ్టరు మాగంటి కీర్తి స్నాచ్‌లో 81 కిలోలు, క్లీన్‌జర్క్‌లో 106 కిలోలు బరువులెత్తి రెండోస్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకుంది.

రజత పతకంతో మాగంటి కీర్తి

జంషెడ్‌పూర్‌కు రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టు

క్రీడాకారులకు జెర్సీలు అందజేస్తున్న క్రీడా శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, ఇతరులు: చిత్రంలో జట్టు క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: జంషెడ్‌పూర్‌లో ఈ నెల 31 నుంచి జనవరి 8 వరకు జరుగుతున్న రిలయన్స్ ఫౌండేషన్ డెవలప్‌మెంట్ లీగ్ (ఆర్ఎఫ్‌డీఎల్) ఫుట్‌బాల్ టోర్నీకి రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టు సిద్ధమైంది. ఈ మేరకు భువనేశ్వర్‌లోని కళింగమైదానంలో సోమవారం రాష్ట్ర క్రీడా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సచిన్ యాదవ్ జట్టు క్రీడాకారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త స్పోర్ట్స్ ఒడిశా జెర్సీని విడుదల చేసి వారికి అందజేశారు.

బ్రహ్మపుర ఎమ్మెల్యే ఎలెవెన్ గెలుపు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని మహాత్మాగాంధీ క్రీడామైదానంలో కొనసాగుతున్న అటల్ బిహారీ వాజ్‌పేయీ స్మారక క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం రెండు స్నేహపూర్వక మ్యాచులు జరిగాయి. ఇందులో బ్రహ్మపుర ఎమ్మెల్యే ఎలెవెన్, బీఈఎంసీ మేయరు ఎలెవెన్, రాజ్‌పుత్ జట్లు తలపడ్డాయి. తొలి మ్యాచులో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన బీఈఎంసీ మేయరు ఎలెవెన్ జట్టు 15 ఓవర్లలో 97 పరుగులు చేసి ఆలౌటైంది. తరువాత బ్యాటింగ్‌కు దిగిన బ్రహ్మపుర ఎమ్మెల్యే ఎలెవెన్ జట్టు 13.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసి మ్యాచు గెలుపొందింది. తరువాత రాజ్‌పుత్ క్లబ్ జట్టుతో ఎమ్మెల్యే జట్టు తలపడింది. మ్యాచులో బీఈఎంసీ కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజెషిర్కె, పలువురు కార్పొరేటర్లు, బీఈఎంసీ సిబ్బంది, భాజపా యువనాయకులు ఆడారు. తరువాత జరిగిన మ్యాచులో ఎమ్మెల్యే కె.అనిల్‌కుమార్ బ్యాటింగ్ చేశారు.

మ్యాచులో తలపడిన జట్లతో ఎమ్మెల్యే అనిల్‌కుమార్, మేయరు దొళాయి, కమిషనర్ రాజెషిర్కె

ప్రారంభానికి ముందే సమస్యల స్వాగతం

రాయగడ జిల్లా గుణుపురం సమితిలో జగన్నాథ్‌పూర్ పంచాయతీలో పలు కమ్యూనిటీ కేంద్రాలు ప్రారంభానికి ముందే సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో స్వయం సహాయక, యువ సంఘాలకు గ్రామాల్లో సభలు సమావేశాల నిర్వహణకు కమ్యూనిటీ కేంద్రాలు నిర్మించింది. ప్రస్తుతం పలు కేంద్రాలు ప్రారంభించకముందే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. సమితి జగన్నాథ్‌పూర్ పంచాయతీ పరిధిలో ఒకే గ్రామంలో రెండు కేంద్రాలు, మాచ్ కొంటి గ్రామంలో, బేగమ్‌పూర్ గ్రామాల్లో రూ.లక్షల ఖర్చుతో నిర్మించిన కమ్యూనిటీ కేంద్రాలు పొదలు, పనికిరాని మొక్కలతో దర్శనమిస్తున్నాయి. దీనిపై విభాగం అధికారులు స్పందించకపోవడం గమనార్హం. – న్యూస్‌టుడే, గుణుపురం

బనబాసి కమార్ సమాజ్ వార్షికోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న సమాజ్ సభ్యులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కుంద్రా సమితి అస్న పంచాయతీ పఖనాగూడ గ్రామంలో మంగళవారం బనబాసి కమార్ సమాజ్ జిల్లాస్థాయి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు భగవాన్ గొలారి అధ్యక్షతనలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొట్పాడ్ ఎమ్మెల్యే రూపుబొత్ర తదితర భాజపా నేతలు పాల్గొన్నారు. దాదాపు 15 ఏళ్లుగా కమార్ సమాజ్‌కు ఆదివాసీ హోదా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామని, పట్టించుకోవడం లేదని వాపోయారు. భాజపా ప్రభుత్వం తమ సమాజ్‌కు ఆదివాసీ హోదా కల్పిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లాలో 14 సమితులకు చెందిన సమాజ్ సభ్యులు దాదాపు 4 వేల మంది పాల్గొన్నారు.

ఒడిశా యువకునిపై దాడిని ఖండించిన సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడిశాకు చెందిన సూరజ్ (20) అనే యువకునిపై తమిళనాడులో చెన్నై-తిరుత్తని లోకల్ రైలులో ఒక యువకుడు దాడి చేసిన ఘటన మంగళవారం సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. గాయపడిన సూరజ్‌కు తిరువల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స జరుగుతున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ఈ ఘటనను ఖండించారు. మరోవైపు రాష్ట్ర భాజపా అధికార ప్రతినిధి అనిల్ బిశ్వాల్ భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వం అసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. దీనికి ఆ రాష్ట్ర హోంశాఖ మంత్రి జవాబుదారీ అన్నారు. దీనిపై త్వరగా సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి తమిళనాడు పోలీసులు నలుగురు యువకుల్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

ఫుట్‌బాల్, అథ్లెటిక్ మైదానాల పరిశీలన

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని తమాండోలోని ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల వద్ద నిర్మాణమవుతున్న ఫుట్‌బాల్, సింథటిక్ ట్రాక్ అథ్లెటిక్స్ మైదానం పనులను రాష్ట్ర క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్ పరిశీలించారు. ఆయన సోమవారం మైదానాన్ని సందర్శించి కొనసాగుతున్న పనులు చూసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ మైదానం పనులు స్వయంగా పరిశీలించిన మంత్రి నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని, వీటిని అనుకున్న గడువులోగా శరవేగంగా పూర్తి చేయలని అధికారులకు చెప్పారు.

సందడిగా సాంబదశమి పూజలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: సాంబదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పూరీ జిల్లాలోని అర్కక్షేత్రం, దీనికి చేరువలోని చంద్రభాగ తీరం భక్తుల పూజలతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. పుష్య మాసం శుక్లపక్షమి దశమినాడు ఆదిత్యున్ని ఆరాధిస్తే శుభాలు కలుగుతాయని, శారీరక రుగ్మతలు తొలగుతాయన్న నమ్మకం ఉంది. ద్వాపరంలో శ్రీకృష్ణుని కుమారుడు సాంబుడు కుష్టురోగం బారిన పడి తండ్రి సూచనల మేరకు సూర్యున్ని ఆరాధించి ఆరోగ్యవంతుడవుతాడు. సాంబుడు చంద్రభాగ తీరం వద్ద పూజలు చేశాడని నమ్ముతారు. ఈ నేపథ్యంలో సముద్ర స్నానాలు చేసే భక్తులు భాస్కరునికి అర్కక్షేత్రంలో పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో కోణార్క్‌కు పెద్దసంఖ్యలో భక్తులొచ్చారు. ముఖ్యంగా తల్లులు చిన్నారుల శారీరక రుగ్మతలు తొలగిపోవడానికి సాంబదశమి నాడు పూజలు చేసి మొక్కుబడులు సమర్పించుకుంటారు. ఈ పూజలు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు తమ స్వగృహాల్లోనూ చేపట్టారు.

కోణార్క్ బాలునిచే మొక్కుబడి సమర్పించుకుంటున్న తల్లి

కోణార్క్ ఆలయం గోడపై సూర్యనారాయణమూర్తి

తమాండోలో అత్యాధునిక ఇండోర్ స్విమ్మింగ్‌పూల్

బ్రహ్మపుర క్రీడలు, భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని తమాండోలో ఉన్న ప్రభుత్వ వ్యాయామ విద్యా మహాకళాశాల (జీసీపీఈ) ప్రాంగణంలో అత్యాధునిక 25 మీటర్ల ఇండోర్ స్విమ్మింగ్ పూల్ కేంద్రానికి శుభారంభం జరిగింది. దీన్ని సోమవారం క్రీడల శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈతలో అధిక పతకాలు సాధించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో పదమూడు జిల్లాల్లో స్విమ్మింగ్‌పూల్‌లు నిర్మాణ పనులు చేపడుతోందని ఆయనన్నారు. కార్యక్రమంలో క్రీడా శాఖ అదనపు కార్యదర్శి బిజయకుమార్ స్వాయిన్, ఖుర్దా అదనపు జిల్లా పాలనాధికారి ప్రతాప్ బెహురా, సహకార్యదర్శి స్వరూపానంద సాహు, ఖుర్దా జిల్లా క్రీడాధికారి గీతాంజలి పండా, జీసీపీఈ ప్రిన్సిపల్ సురేష్ మహాపాత్ర్ తదితరులు పాల్గొన్నారు. ఒడిశా బ్రిడ్జి, నిర్మాణ కార్పొరేషన్ సంస్థ (ఓబీసీసీ)చే రూ.11.69 కోట్ల వ్యయంతో స్విమింగ్ పూల్ నిర్మించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

ఈత కొలనును పరిశీలిస్తున్న మంత్రి సూర్యవంశీ. చిత్రంలో అతిథులు, తదితరులు

క్రమశిక్షణతోనే క్రీడల్లో రాణింపు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అప్పుడే క్రీడల్లో రాణించగలరని డీఎస్పీ అల్మా లక్ర అన్నారు. స్థానిక మహామాయి మహిళా మహా విద్యాలయ 22వ వార్షిక క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కళాశాల ఆవరణలో రెండు రోజులు నిర్వహిస్తున్న వీటిని డీఎస్పీ లక్ర ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు క్రీడలకు సమయం కేటాయించి నిత్య సాధన చేయాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ నివేదిత మహాపాత్ర్ అధ్యక్షతన ఏర్పాటైన ఇందులో కళాశాల పరిపాలనాధికారి జయంతి రాణి పండా, ఇతర కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థినులు క్రీడాజ్యోతిని తీసుకొచ్చి డీఎస్పీకి అందజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న పోటీల్లో పరుగు, జావెలిన్, షాట్‌పుట్, డిస్కస్ త్రోలు, లాంగ్, హైజంప్ తదితర అంశాలు చేపడుతున్నారు.

జావెలిన్ విసురుతున్న క్రీడాకారిణి

వాలీబాల్ పోటీల్లో సత్తా

సిమిలిగుడ, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో నాల్కో ఆధ్వర్యంలో జరిగిన అంతర విభాగం వాలీబాల్ పోటీల్లో స్మెల్టర్ ప్లాంట్ జట్టు గెలుపొందింది. కార్పొరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో దమన్‌జోడీ మైన్స్ అండ్ రిఫైనరీ, భువనేశ్వర్‌కు చెందిన కార్పొరేట్, అనుగుల్‌కు చెందిన స్మెల్టర్ ప్లాంట్‌లకు చెందిన 16 జట్లు పాల్గొన్నాయి. సోమవారం రాత్రి జరిగిన తుది పోరులో స్మెల్టర్ ప్లాంట్, దమన్‌జోడీ గనుల జట్లు తలపడగా స్మెల్టర్ ప్లాంట్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాల్కో పీఅండ్‌టీ డైరెక్టర్ జగదీశ్ ఆరోరా, ఇతర అతిథులు పాల్గొని విజేతలకు బహుమతులందజేశారు.

విజేత స్మెల్టర్ ప్లాంట్ జట్టుతో అతిథులు

ధాన్యం కొనాలంటే కోతలు తప్పనిసరి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సబ్‌డివిజనల్ పరిధిలో ఖరీఫ్ మండీల వద్ద కోతలు జరుగుతున్నాయని, క్వింటాళ్లకు దాదాపు 2-5 కిలోల ధాన్యం కోత విధిస్తున్నారని అన్నదాతలు వాపోతున్నారు. మండీ ప్రారంభమై 15 రోజుల తర్వాత ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యాయి. మండీల ప్రారంభానికి దాదాపు 20 రోజుల ముందే ధాన్యం కోతల ప్రక్రియ పూర్తయిందని, ప్రతిసారి మండీల వద్ద నాణ్యత గల ధాన్యం మాత్రమే మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారని, అందుకోసం ముందు జాగ్రత్తగా ధాన్యం బాగా ఆరబెట్టి విక్రయించటానికి తీసుకొచ్చినా ఇంకా కోతలు విధిస్తున్నారని రైతులు వాపోతున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గత్యంతరం లేక మండీల వద్దకు తీసుకెళ్లిన ధాన్యం విక్రయిస్తున్నామని పేర్కొంటున్నారు. ఈ విషయంపై సరఫరా అధికారుల వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా నాణ్యత గల ధాన్యం మాత్రమే మిల్లర్లు కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు.

మండీల వద్ద ధాన్యం బస్తాలు

కల్యాణి స్కూల్‌లో భగవద్గీత శ్లోకాలను చదువుతున్న విద్యార్థి

ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకుంటే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని ఏవో రాణి, ప్రిన్సిపల్ బిందు మాధవి అన్నారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కవిటిలోని కల్యాణి స్కూల్‌లో ఆధ్యాత్మిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిలువెత్తు నిర్లక్ష్యం.. అల్లుకుంటోంది

మక్కువ మండలంలో మంచినీటి పథకాలు నిర్వహణ లేక అధ్వానంగా మారుతున్నాయి. చప్పబుచ్చింపేట పంచాయతీ పరిధి మొహరువలస గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం గతంలో రక్షిత పథకం నిర్మించారు. నిర్వహణ లేకపోవడంతో లతలు అల్లుకుని ఇలా దర్శనమిస్తున్నాయి. ట్యాంకు నుంచి నీరు కారుతుండడంతో నాచు పట్టింది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి పోలినాయుడును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. శుభ్రం చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, మక్కువ

రాళ్లు తేలి.. గుంతలుగా మారి..

సాలూరు పట్టణం లోని కోటవీధి నుంచి మెంటాడ వీధి, పెదహరిజనపేటకు వెళ్లే దారి రాళ్లుతేలి అధ్వానంగా మారింది. 15 ఏళ్ల కిందట నిర్మించిన రహదారి పూర్తిగా రాళ్లు తేలి అధ్వానంగా మారింది. దీంతో పాదచారులు, వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.6.50 లక్షలతో టెండర్లు ఖరారయ్యాయి. త్వరలో పనులు చేయిస్తామని పుర కమిషనర్ రత్నకుమార్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కందిలి, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వక్తలు కోరారు. కందిలిలో మంగళవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్ వద్దు బ్రో.. ఆరోగ్యం ముద్దు బ్రో' నినాదాలతో సైకిల్ యాత్ర నిర్వహించారు. సీఐ మంగరాజు, ఎస్సై పారినాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు రామారావు పాల్గొన్నారు.

విజ్ఞానం విరిసి.. మేధస్సు మెరిసి..!

న్యూస్‌టుడే, టెక్కలి

48 గంటలు.. 18 రాష్ట్రాలు.. 53 విద్యార్థి బృందాలు.. సరికొత్త ప్రాజెక్టులతో ఆవిష్కార్ సీజన్-3 ఆకట్టుకుంది. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల వేదికగా మూడురోజులపాటు జరిగిన ఈ విజ్ఞాన ప్రదర్శనలో యువత నవ్య ఆవిష్కరణలకు ప్రాణం పోశారు. 48 గంటల పాటు సాగిన హ్యాకథాన్ సోమవారంతో ముగిసింది. ఐఐటీ హైదరాబాద్ డీన్ సి. మల్లారెడ్డి ముఖ్య న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి మార్గనిర్దేశం చేసి.. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్ఎల్ నాయుడు, కోశాధికారి నాగరాజు, ఐతమ్ రైజ్ సీఈవో మనోజ్‌కుమార్ బడగర్వాలా పాల్గొన్నారు.

నానో ఉపగ్రహం.. పక్కా లోకల్

తమిళనాడులోని సత్యభామ విశ్వవిద్యాలయం విద్యార్థులు నవీన్‌కుమార్, సమీర్ దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో నానో ఉపగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నారు. 'ఇది ఒక గ్రహం నుంచి మరో గ్రహానికి ప్రయాణించగలదు. వ్యవసాయ, రక్షణశాఖలకు పూర్తి సమాచారం ఇస్తుంది. ఇందులోని అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉపగ్రహాల ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించొచ్చు. పూర్తిగా దేశీయ ఇంధనం, ఉపకరణాలతో తయారు చేస్తున్నాం' అని వారు తెలిపారు.

క్యాన్సర్ నిర్ధారణకు మోసంబీ..

అండాశయ క్యాన్సర్ బాధితులు ఏటా పెరుగుతున్నారు. కృత్రిమ మేధ ద్వారా వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు 'మైక్రో ఫ్లెడిడిక్ చిప్'ను రూపొందిస్తున్నారు తమిళనాడులోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీఐటీ) విద్యార్థులు. కృతిదోషి, రచిత్ ఉపాధ్యాయ మోసంబీ పేరుతో రూపొందిస్తున్న ప్రాజెక్టులో బయో మైక్రోచిప్ వినియోగిస్తున్నారు.

వెబ్‌సైట్‌తో ఊరట..

విశాఖపట్నంలోని ఎన్ఎస్ఆర్ ఐటీలో చదువుతున్న చైతన్య, సాయికుమార్, జయంత్, ప్రసన్నకుమార్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఓ వెబ్‌సైట్‌ను రూపొందించారు. క్యూవిజన్ పేరుతో అభివృద్ధి చేస్తున్న ఈ పోర్టల్‌లో ఎక్స్‌రేను అప్‌లోడ్ చేస్తే ఫలితాలొస్తాయి. కృత్రిమ మేధ ద్వారా రోగి ఆరోగ్య పరిస్థితిని గుర్తిస్తారు. క్యాన్సర్ మరణాలను తగ్గించేందుకు ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు.

ఐతమ్‌లో అబ్బురపరిచిన ఆవిష్కార్ సీజన్-3

బెలగాం ఉన్నత పాఠశాలలో వంటశాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మ

వంటశాల నిర్మాణంతో తీరనున్న కష్టాలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: వంటశాల నిర్మించడంతో వంట కార్మికులకు ఇబ్బందులు తీరాయని ఎంపీపీ కడియాల పద్మ అన్నారు. బెలగాం జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్తు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.50 లక్షలతో నిర్మించిన వంటశాలను మంగళవారం ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్మన్ మణిచంద్ర ప్రకాష్, జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళో, సర్పంచి, ఎంపీటీసీ ప్రతినిధులు ఈశ్వరరావు, సంతోష్ పట్నాయక్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నీలయ్య, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి కోరారు. సంబరాల పేరుతో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఒక ప్రకటనలో హెచ్చరించారు. 31న రాత్రి బహిరంగ ప్రదేశాలు, రహదారులపై వేడుకలు నిర్వహించవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, అతివేగంగా వెళ్లినా, బైక్ రేసులు, ట్రిపుల్ రైడింగ్ చేసినా కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వొద్దని సూచించారు. ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బందోబస్తు, పికెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించడం, ఈవ్ టీచింగ్, మహిళలు, యువతులను వేధించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థను నమ్ముకుని 15 ఏళ్లుగా పని చేస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి నెలవారీ వేతనాలు ఇవ్వాలని మీటర్ రీడర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.ఓంకార్, డి.భాస్కరరావు కోరారు. ఈ మేరకు మంగళవారం రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా ఉపాధ్యక్షుడు జె.ప్రేమ్ భూషణ్ రెడ్డి, పి.లోకనాథం, నీలకంఠేశ్వరరావు, సంతోష్ పండా, జి.ఆనంద్, ఎం.హరిష్, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో లాభాల సిరులు

రైతేరాజు

వీరఘట్టం, న్యూస్‌టుడే: కంకర గుట్టలను చదును చేసి.. ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయల పంటలు పండిస్తూ.. సిరులు కురిపిస్తున్నారు వీరఘట్టం మండలం జె.గోపాలపురానికి చెందిన అరుణరావు. ప్రభుత్వం ఇచ్చిన డి.పట్టాభూమిని బాగుచేసుకుని వివిధ పంటలతోపాటు చేపల పెంపకంతో ఆశించిన లాభాలను ఆర్జిస్తున్నారు.

గ్రామంలో ఉన్న 1.07 ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లను సాగుచేస్తున్నారు. తనే సొంతంగా నారు తయారు చేసుకుంటున్నారు. పూర్తిగా ప్రకృతి సాగు విధానాన్ని అనుసరిస్తున్నారు. రూ.లక్ష బ్యాంకు రుణం తీసుకుని ఆవు కొనుగోలు చేశారు. ఆవు పేడ, మూత్రం వినియోగించుకొని పంటకొసం వివిధ కషాయాలను స్వయంగా క్షేత్రం వద్ద తయారు చేసుకుంటున్నారు. పంటలను చీడపీడల నుంచి రక్షించుకునేందుకు పొలం గట్లపై బీమ పెంచటం, ఆవుల పండిస్తూ అదనపు ఆదాయం పొందుతున్నారు.

క్షేత్రంలో ఆనప కాయల సాగు

పెట్టుబడులు.. లాభాలు..: చిక్కుడు 35 సెంట్లలో వేశారు. 117 కిలోల దిగుబడికిగాను రూ.7 వేల లాభం వచ్చింది. బీర 35 సెంట్లలో వేయగా 117 కిలోల దిగుబడి రూ.7వేలు వచ్చింది. పొలం గట్లపై 10 మీటర్ల పొడవునా ఆనపకాయలు వేస్తే 240 కిలోల దిగుబడి వచ్చింది. కిలో రూ.40 వంతున విక్రయించగా రూ.9,600 వచ్చింది. డ్రాగన్‌ఫ్రూట్ 5 సెంట్లలో పండించారు. ప్రస్తుతం 190 పూత దశలో ఉన్నాయి. ఆనప 10 సెంట్లలో వేయగా 120 కాయలు పండాయి. రూ.2400 లాభం అందుకున్నారు. 22 సెంట్లలో కంది, పసుపు, ఉలవ వేశారు. కంది పంట చేతికి అందాల్సి ఉంది. పసుపు, ఉలవ విక్రయించగా రూ.14 వేల వరకు లాభం వచ్చింది.

చేపలతో రూ.27వేలు: పొలంలో చిన్న చెరువు తవ్వించుకున్నారు. ఇందులో 1400 బంగారు పాపలు, బొచ్చులు, రోగంద చేపపిల్లలు పెంచారు. అవి వృద్ధి చెంది 90 కిలోల దిగుబడి అందాయి. కిలో రూ.150 వంతున విక్రయించారు. రూ.13,500 వచ్చింది. ఏడాదికి రెండు పంటలకు రూ.27 వేల లాభం పొందారు.

గిట్టుబాటు బాగుంది: ప్రకృతి సాగులో పెట్టుబడి తక్కువగా ఉంది. ఉత్పత్తులు కుటుంబ అవసరాలకు పోనూ మిగిలినవి విక్రయిస్తున్నాం. ఇలా పండించడం వల్ల ఆరోగ్యంతో పాటు నాణ్యమైన పంటకు లాభం వస్తోంది. అన్ని పంటలపై సుమారు రూ.లక్ష వరకు లాభం వస్తోంది. - అరుణరావు, జె.గోపాలపురం

మిత్రపురుగులను కాపాడుకోండి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పురుగు మందుల వాడకంతో హానికర చీడపీడలతో పాటు పైర్లకు మేలు చేసే మిత్ర పురుగులు చనిపోతాయని, వీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.తేజేశ్వరరావు సూచించారు. ★ పైర్లకు హాని కలిగించే పురుగులను కొన్ని మిత్రపురుగులు తినడంతో పాటు వాటి సంతానవృద్ధిని అడ్డుకుంటాయి. ★ సాలీడు, పచ్చ, తెల్లపురుగు, దోమలు, ఆకుముడత, రెల్లరాల్చే, కాండం తొలిచే పురుగులను మిత్ర పురుగులైన తోడేలు, సాలీడు, శిలంగి సాలీడు, నాలుగు దవడల సాలీడు, అక్షింతల పురుగులు భక్షిస్తాయి. నేల బూజు, పెంకుపురుగు, భక్షక బంతింక, రెక్కల నీటి నల్లులు, తూనీగలు, అక్షింత మిడత, చెపిరాక్ కెల్ల తదితర పురుగులు రైతులకు మేలు చేస్తాయి. ★ చీడపీడల నివారణకు పురుగు మందులకు బదులు వేప సంబంధ కషాయాలను వాడితే మిత్రపురుగులను కాపాడుకోవచ్చు.

ధాతు లోపాన్ని గుర్తిస్తే లాభం

అరటి పంటలో సూక్ష్మధాతు పోషక లోపాలు అధికంగా ఉంటాయి. ఎరువులను సమపాళ్లలో వేసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చు. లీటరు నీటిలో 5 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా సల్ఫేట్ ఆఫ్ పొటాష్, 0.5 మి.లీ. జిగురుతో కలిపి ఆకుల మీద 4 నుంచి 5 సార్లు పిచికారీ చేయాలి. గెలలు వేసిన తోటల్లో ఆఖరి హస్తం విచ్చుకున్న తర్వాత ఒకసారి, 10 రోజుల తర్వాత మరోసారి లీటరు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రాముల నీటిలో కలిపివేయాలి. శీతాకాలంలో గెలలు సరిగ్గా వృద్ధి చెందకపోతే కాయలు పండుబారుతాయి. నివారణకు లీటరు నీటిలో పొటాషియం ఆర్థోసైట్ 5 గ్రాములు కలిపి గెలపై వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేస్తే మంచి దిగుబడి పొందవచ్చని రస్తాకుంటుబాయి కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

సస్యరక్షణతో చీడపీడలు దూరం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: జీడి, మామిడి తోటల్లో ఎదుర్కొనే సమస్యల నుంచి తొలగించి ముందస్తుగా సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే చీడపీడల నుంచి రక్షణ పొంది అధిక దిగుబడులు పొందొచ్చని మన్యం జిల్లా ఉద్యాన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్ తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

? : ప్రశ్న: మామిడి తోటల్లో పూత దశలో చెద పురుగులు పడుతున్నాయి. వీటి బారి నుంచి ఎలా కాపాడుకోవాలి? - కె.రాము, దెంకాడ మండలం

సమాధానం: చెద పురుగుల నుంచి చెట్లను కాపాడుకునేందుకు 19 లీటర్ల నీటిలో లీటరు క్లోరిపైరిపాస్-సి (20 శాతం ఈసీ) కలిపి చెట్ల మొదళ్లలో మట్టి తడిసేలా వేయాలి. కాండం మీటరు వరకు తడపాలి. చెట్ల మొదల్లో ఒక పాలిథిన్ షీట్ చుట్టి, దానికి గ్రీజు రాస్తే పురుగు ఆశించదు.

? : జీడి పూత నిలవాలంటే ఏం చేయాలి? - తవిటినాయుడు, సీతంపేట

☛ : తొల గించిన కొమ్మల గాయాలపై లీటరు నీటికి బ్లైటాక్స్ 10 గ్రా. కలిపి పిచికారీ చేయాలి. దీనివల్ల తెగుళ్లు సోకవు. కొత్త చిగుళ్ల వచ్చి పూత వస్తుంది. పశువుల గెత్తం 50 కిలోలు, సూపర్ పాస్పేట్ 2 కిలోలు, పొటాష్ కిలో చొప్పున కలిపి ఒక్కో చెట్టుకు వేయడంతో దిగుబడి బాగా వస్తుంది. లీటరు నీటికి మోనోక్రొటోపాస్ లేదా క్లోరిపైరిపాస్ 1.5 మి.లీ. సాఫ్ పౌడి 2 గ్రా. కలిపి చెట్ల తెగుళ్లు, పురుగులను నివారించొచ్చు.

? : ఆయిల్ పామ్‌లో ఎలాంటి అంతర పంటలు వేసుకోవచ్చు? - వెంకటనాయుడు, కొమరాడ

☛ : వెలుతురు, నీరు, పోషక పదార్థాల కోసం పామాయిల్ మొక్కతో పోటీ పడని పంటను ఎంచుకోవాలి. సాధారణంగా కూరగాయలు, పొట్టి అరటి, పూల మొక్కలు, పొగాకు, మిర్చి, పసుపు, అల్లం, అనాస మొదలైనవి అంతర పంటగా వేయడానికి అనువైనవి. కోకో, మిరియాలు పండించవచ్చు.

కిడ్నీలు కుంగుతూ.. కన్నీళ్లు ఇంకుతూ..!

టెక్కలి మండలంలో చాపకిందనీరులా విస్తరిస్తున్న మహమ్మారి

ముఖలింగాపురం పంచాయతీ పాలసింగి గ్రామానికి చెందిన జన్ని మోహనరావుకు ఇటీవల వివాహమైంది. ఆ తర్వాత కొన్ని రోజులకే కిడ్నీ సమస్యతో బాధపడుతున్నట్లు తెలియడంతో టెక్కలి జిల్లా ఆసుపత్రిలో వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటున్నారు. భర్త మంచం పట్టడంతో భార్య కూలి పనులకు వెళ్లి వైద్యం చేయిస్తోంది.

గూడెం పంచాయతీ సన్యాసి నీలాపురానికి చెందిన నీలాపు రవికుమార్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులకు వెళ్తుంటారు. నాలుగేళ్ల కిందట కిడ్నీ సమస్య తలెత్తడంతో ఇంటికే పరిమితమయ్యారు. అప్పులు చేసి వైద్యం చేయించుకోవాల్సి పరిస్థితి వస్తోంది. భార్య, ఇద్దరు ఆడపిల్లలతో ఎలా బతకాలో [illegible] వెట్టబరాలాల్లో అర్థం కావట్లేదని కన్నీటి పర్యంతమవుతున్నారు.

న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ఆ పల్లెల్లో ఏ కుటుంబాన్ని కదిలించినా గుండెలు పిండేసే దీన గాథలు వినిపిస్తున్నాయి. ఇంటి పెద్దను కోల్పోయి కొందరు.. అంతుచిక్కని మహమ్మారితో పోరాడుతూ మరి కొందరు.. అయినోళ్ల ఆకలి తీర్చలేక, వైద్యమైపోతుంటే చూడలేక ఇంకొందరు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఉప్పుల అమ్ముకుని.. అప్పులపాలై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. టెక్కలి మండలంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న కిడ్నీ మహమ్మారిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

● టెక్కలి జిల్లా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలిస్తే మండలంలో మహమ్మారి ఏ విధంగా విజృంభిస్తుందనేది అర్థమవుతుంది. డయాలసిస్ చేయించుకునేవారిలో ఎక్కువ మంది టెక్కలి మండలానికి చెందిన వారే ఉంటున్నారు. టెక్కలి, తొలుసూరుపల్లి, తిర్లంగి, శాసనాం, సరియాపల్లి, బూరగాం గ్రామాల్లోనూ బాధితులు పెరుగుతున్నారు.

మండలం: టెక్కలి

వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న పంచాయతీలు: గూడెం, ముఖలింగాపురం, పోలవరం, లింగాలవలస.

గ్రామాలు: పాలసింగి, సన్యాసినీలాపురం, గూడెం, కిట్టాలపాడు, సోమనాథపురం, పిట్టలసరియా.

మృతులు: 104 మంది (2019 నుంచి ఇప్పటి వరకు)

డయాలసిస్ రోగులు: 27 మంది

● పాలసింగి గ్రామంలో 18 కుటుంబాలు ఉండగా.. అందులో ముగ్గురు డయాలసిస్ చేయించుకుంటున్నారు. మరో ఇద్దరు ఇటీవలే వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్నారు.

'కిడ్నీ సమస్యలున్న గ్రామాల్లో తాగునీటి సరఫరాకు చర్యలు చేపడుతున్నాం కిట్టాలపాడులో శుద్ధ జల ప్లాంటును ఏర్పాటు చేశాం' ఆర్‌డబ్ల్యూఎస్ టెక్కలి ఏఈ మోహన్ తెలిపారు.

● వ్యాధికి కారణాలు అంతుచిక్కని ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు లేకపోవడంతోనే సమస్యలు వస్తోందని కొంత మంది భావిస్తుండగా, మితిమీరిన మందుల ప్రభావంతో కిడ్నీలు దెబ్బతింటున్నట్లు ఇంకొందరు చెబుతున్నారు.

ప్రమాద సంకేతంగా చెట్టు

ఇచ్ఛాపురం పుర పరిధి గోర్జీవీధిలో విద్యుత్తు తీగల స్థాయికి ఎదిగిన చెట్టు ప్రమాద సంకేతంగా మారింది. గాలి వీచినా, చినుకులు పడినా ప్రమాదం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్టుకొమ్మలు కత్తిరించాలని కోరుతున్నారు. సమస్యను విద్యుత్తు ఉపకేంద్ర ఏఈ కేవీ గోవిందరావు వద్ద ప్రస్తావించగా నిర్వహణ పనుల సమయంలో అవసరమైన చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పొలం గట్టే ప్రధాన దారి

కొండవూరు పంచాయతీ తుంబవానిపేటకు నేటికీ కనీస రహదారి సౌకర్యం లేదు. దశాబ్దాలుగా పొలం గట్టునే కొంత వెడల్పు చేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడ 35 నివాసాలుండగా.. 100 మంది వరకు నివసిస్తున్నారు. 108, 104 వంటి సేవలు వీరికి కరవయ్యాయి. గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించాలంటూ కోరుతున్నారు. దీనిపై పీఆర్ జేఈ నాగభూషణ్‌ను వివరణ కోరగా రహదారి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

స్తంభం వాలింది.. సరిచేయండి..

చినవంక ప్రాథమిక పాఠశాల ప్రహరీపై విద్యుత్తు స్తంభం వాలి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. పాత స్తంభం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ముఖ ద్వారం నుంచి వెళ్లాలంటే భయపడుతున్నామని విద్యార్థులు వాపోయారు. స్తంభం తొలగించేలా చొరవ తీసుకుంటున్నట్లు విద్యుత్తు శాఖ మండల ఏఈ వెంకటరమణ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఈ భవనం పూర్తయ్యేదెప్పుడో..?

కవిటి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద పదేళ్ల కిందట సర్వశిక్షా అభియాన్ పథకం కింద అదనపు భవనం మంజూరైంది. పనులు ప్రారంభించి సగంలోనే వదిలేశారు. దీంతో ఎమ్మార్సీలో చిన్న గదిలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. దీనిపై ఎంఈవో ధనంజయ మజ్జిని వివరణ కోరగా అసంపూర్తి భవనంపై ఉన్నతాధికారులకు తెలియజేశామని, నిధులు రాగానే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

సంయుక్త కలెక్టరుకు వినతిపత్రం అందిస్తున్న మరికి పంచాయతీ గ్రామస్థులు

గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపరం మండలం పెదమరికి పంచాయతీలోని కొత్తవూరు, చందలింగి, శివ్వందొరవలసను కలిపి కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు కోరారు. మంగళవారం జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ మూడు గ్రామాల్లో 900 మంది జనాభా ఉంటారని, గిరిజనులే అధికంగా ఉన్నందున ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలని కోరారు. పరిశీలించి ప్రతిపాదనలు రూపొందిస్తామని జేసీ హామీ ఇచ్చారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ వైద్య సేవలు

విశాఖ పట్నం(విశాలాక్షి నగర్), న్యూస్‌టుడే: విశాఖ మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30 కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. ఇది వేగవంతమైన ప్రక్రియ కావడంతో ఒకే రోజులో ఎక్కువ మంది రోగులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతిరోజు కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

టోమోథెరపీ యూనిట్ ప్రారంభోత్సవంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, ఆసుపత్రి వైద్యులు

ఇంట్లో చోరీ.. 12 గంటల్లో పట్టుబడ్డ నిందితుడు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా భంజనగర్ ఠాణా పరిధిలోని భంజనగర్ బైపాస్ రోడ్డు సమీపాన సోమవారం వేకువన గిరిధారి స్వయిన్ అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడి తల్లి రోజులాగే వేకువన 3 గంటలకు పూలు కోసేందుకు ఇంటి పెరటివైపు తలుపు తీసి వెళ్లగా, ఇంట్లో మిగతా కుటుంబ సభ్యులు పడుకుని ఉన్నారు. ఆ సమయంలో లోపలికి ప్రవేశించిన దొంగ ఇంట్లోని బీరువాలో భద్రపరిచిన సుమారు రూ.40 వేలు నగదు, బంగారు ఆభరణాలు, వెండి సామగ్రి తదితరాలు చోరీ చేసి పరారయ్యాడు. పూలు కోసుకుని ఇంటికి వచ్చిన గిరిధారి తల్లి ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించింది. దీనిపై ఆమె కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు గ్రామంలో వివిధ చోట్ల స్థానికులతో కలిసి గాలించి, 12 గంటల్లోగా నిందితుడ్ని పట్టుకుని చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఠాణా అధికారి జీబనానంద జెనా విలేకరులకు చెప్పారు. స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం ఆభరణాలు తదితరాలు బాధితులకు అందజేశామని ఆయన పేర్కొన్నారు.

స్వాధీనం చేసుకున్న బంగారం ఆభరణాలు, నగదు

పాఠశాలకు స్థలం కేటాయింపు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: గోపీవల్లభాపురంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి పదిహేను సెంట్ల స్థలం కేటాయించినట్లు పలాస ఆర్ఐ ప్రసాద్ తెలిపారు. ఆ స్థలాన్ని పంచాయతీరాజ్‌శాఖాధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.

250 గ్రాముల గంజాయి స్వాధీనం

★ ఇద్దరు యువకుల అరెస్టు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మంగళవారం అరెస్టు చేసినట్లు గ్రామీణ ఎస్సై కిశోర్ తెలిపారు. వివరాలు ఇలా.. ఏపీలోని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం యల్లమంద సమీపంలోని ఓ స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన సత్యజిత్‌దాస్, యల్లమంద గ్రామానికి చెందిన ఓర్సు వేణు గుంటూరు-కర్నూలు రాష్ట్ర రహదారిలో యల్లమంద బైపాస్ వద్ద గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. గంజాయి విక్రయిస్తే జైలుకేనని, యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదన్నారు.

(c) eenadu

గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర శకటానికి అనుమతి

చెన్నై, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర శకటం పాల్గొనడానికి అనుమతి లభించింది. దిల్లీలో 2026 జనవరి 26న జరుగనున్న గణతంత్ర దిన వేడుకల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన శకటాల ప్రదర్శన ఉంటుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రీన్ ఎనర్జీ అంశంతో రూపొందించిన శకటం పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గత ఏడాది రాష్ట్ర శకటానికి అనుమతి రాకపోవడం వివాదాస్పదమైన విషయం తెలిసిందే.

ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పునకు 7.32 లక్షల దరఖాస్తులు

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పునకు ఇప్పటివరకు 7.32 లక్షల దరఖాస్తులు అందాయి. తుది ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు, సవరణల నిమిత్తం దరఖాస్తు ఫారాలను జనవరి 18లోపు అందించాలని ఎన్నికల కమిషన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు పేర్ల చేర్పునకు 7.32 లక్షల మంది, తొలగింపునకు 9,450 మంది దరఖాస్తులు సమర్పించినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

ఆవిన్ పాల ప్యాకెట్లపై ప్రచారం

టీనగర్: కన్నియాకుమరి జిల్లాలో ఓటర్ల జాబితాలో మార్పులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం తరపున ఆవిన్ పాల ప్యాకెట్లపై ప్రచారం చేస్తున్నారు. సంబంధిత పత్రాలను సమర్పించేందుకు గడువు జనవరి 18వ తేదీ తదితర వివరాలు ముద్రించారు. ఆ పాల ప్యాకెట్లు సోమవారం నుంచి వినియోగంలోకి వచ్చాయి. కలెక్టర్ అళగుమీనా మాట్లాడుతూ ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారి కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, జనవరి 3, 4 తేదీలలో అన్ని పోలింగ్‌బూత్‌ల వద్దకెళ్లి పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

టీవీకే కూటమిలోకి ఓపీఎస్, టీటీవీ: సెంగోట్టైయన్

చెన్నై, న్యూస్‌టుడే: త్వరలో తమ కూటమిలోకి ఒ.పన్నీర్‌సెల్వం, టీటీవీ దినకరన్ వస్తారంటూ టీవీకే నిర్వహణ కమిటీ చీఫ్ కో-ఆర్డినేటరు సెంగోట్టైయన్ తెలిపారు. ఈరోడు జిల్లాలోని పెరుంతురైలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ... జిల్లాలోని 8 శాసనసభ నియోజకవర్గాల్లోనూ టీవీకే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మతానికి, భాషలకు టీవీకే అతీతమైన పార్టీ అంటూ వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ చేసిన ఆరోపణలపై స్పందించారు. పేదల జీవితాలను మెరుగుపరిచి, సమానత్వాన్ని ధ్రువీకరించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం, టీటీవీ దినకరన్‌కు చెందిన ఏఎంఎంకే పార్టీని త్వరలో టీవీకే కూటమిలో చూడొచ్చన్నారు. పొంగల్‌కు ముందే కూటమిలోకి వారు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం చెన్నై టీనగర్‌లోని తితిదే ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొంటున్న భక్తులు, ప్రముఖులు

ప్రత్యేక అలంకరణలో శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు

చెన్నై తిరువల్లిక్కేణి పార్థసారథి స్వామి ఆలయం వద్ద భక్తుల సందడి

భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు

ఒక కన్ను భారత్.. మరొకటి మాతృభాష తమిళం

ప్యారిస్, న్యూస్‌టుడే: కాశి, రామేశ్వరాన్ని ఎవరూ విడదీయలేరని ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ తెలిపారు. రామేశ్వరంలో జరిగిన కాశి తమిళ సంగమం 4.0 ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. మనకు ఒక కన్ను దేశమైతే మరొకటి మాతృభాష తమిళమని తెలిపారు. వాటిని మార్చడం ఎవరితరం కాదన్నారు. తమిళ సంస్కృతి ఉన్నతమైనదని, భాష గొప్పదని, తమిళ సంగమం ద్వారా ప్రపంచంలోని ప్రాచీన భాషను, పురాతన నగరాల్లో ఒకటైన కాశిని కలిపిందని ప్రధాని మోదీ అన్నారని చెప్పారు. ప్రపంచంలో భారత్ శిఖరాగ్రానికి చేరుకున్నప్పుడు దేశంలో తమిళనాడు అగ్రస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. గవర్నర్ ఆర్‌ఎన్ రవి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, వేదికపై గవర్నర్ ఆర్‌ఎన్ రవి తదితరులు

బహుళార్థ సాధక కేంద్రాలు ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: కౌన్సిలర్ డివిజన్ అభివృద్ధి పథకం కింద 174వ డివిజన్‌లోని వసంత ప్రెస్‌రోడ్డులో రూ.9.62 లక్షలు, బెసెంట్‌నగర్ 5వ అవెన్యూలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన బహుళార్థ సాధక కేంద్రాలను మంగళవారం మంత్రి మా.సుబ్రమణియన్ ప్రారంభించారు. వాటిలో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాల్లో కార్డుదారులకు సరకులను అందించారు. శాస్త్రినగర్ 4వ జంక్షన్‌లో 174వ డివిజన్ కౌన్సిలరు డివిజన్ అభివృద్ధి నిధి నుంచి రూ.10.77 లక్షల వ్యయంతో నిర్మించిన బహుళార్థ సాధక కేంద్రాన్ని ప్రారంభించి అదే భవనంలో కొనసాగుతున్న శాస్త్రినగర్ 2వ రేషన్ దుకాణంలో రేషన్‌కార్డుదారులకు సరకులు అందించారు.

బెసెంట్ నగర్‌లో రేషన్ సరకులు అందిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

విద్యుత్తు వాహనాల అమ్మకాలు రయ్..రయ్

బైక్‌లదే అగ్రస్థానం

ఈనాడు-చెన్నై: విద్యుత్తు వాహనాల అమ్మకాలు రాష్ట్రంలో జోరందుకుంటున్నాయి. ఇవి పర్యావరణహితంగా కీలకపాత్ర పోషిస్తున్నాయి. అన్నింటికీనా ద్విచక్రవాహనాల రిజిస్ట్రేషన్లే భారీగా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో 2020 వరకు ఈవీ వాహనాలపై జనాలు పెద్దగా ఆసక్తి చూపలేదు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాయితీలిస్తేనే వాటిని కొనేశక్తి ప్రజల్లో పెరుగుతుందని దేశవ్యాప్తంగా డిమాండు వచ్చాయి. రాష్ట్రంలోనూ ఇదే హవా కొనసాగడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. 2020 నవంబరు నుంచి విద్యుత్తు, బ్యాటరీ వాహనాలు కొనుగోలు చేసేవారికి మోటారు వాహనాల పన్నును 100శాతం మినహాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ప్రజల్లో వాటిని కొనేందుకు ఆసక్తి పెరిగింది. పలువురు పన్ను మినహాయింపు గడువుల్ని పెంచుకుంటూ వచ్చారు. ఈ రాయితీలతో 2023-24లో రూ.390.75కోట్లు, 2024-25లో రూ.319.82కోట్ల భారాన్ని ప్రభుత్వం భరించింది.

ఏడాది	రిజిస్ట్రేషన్లు
2020	5,698
2021	30,030
2022	66,955
2023	90,242
2024	1,31,455
2025 (డిసెంబరు 29నాటికి)	1,49,271

ప్రభుత్వ ప్రోత్సాహంతో..

ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం రావడంతో గత ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు వాహనాల అమ్మకాలు బాగా పెరిగాయి. ప్రత్యేకించి ద్విచక్రవాహనాల విక్రయాలు జోరుగా సాగాయి. 2021లో వాటి అమ్మకాలు సుమారు 24వేలు కాగా ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ వచ్చింది. అమ్మకాల వృద్ధి 4ఏళ్లలో 414.47శాతం పెరిగింది. మరో వైపు ఇతర ద్విచక్ర వాహనాలతో పోల్చితే విద్యుత్తు ద్విచక్రవాహనాల వాటా 2021లో 1.98శాతం ఉండగా.. 2023కు 5.60శాతం, 2024కు 7.60శాతం, 2025కు 8.20శాతంగా పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది చూస్తే విద్యుత్తు ఆటో విక్రయాలు బాగా పెరిగింది. మొత్తం ఆటోల అమ్మకాల్లో వాటి వాటా 22.28శాతంగా ఉంది.



జాతీయ సగటుకు దిగువనే..

ప్రస్తుత గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఈ ఏడాది జరిగిన అన్ని వాహనాల రిజిస్ట్రేషన్లతో పోల్చితే, విద్యుత్తు వాహనాల వాటా 7.68 శాతంగా ఉంది. జాతీయ సగటు 7.89శాతంగా ఉంది. గణాంకాలు దిగువన ఉన్నా.. ఈవీ రిజిస్ట్రేషన్లలో అగ్ర రాష్ట్రాలతో తమిళనాడు పోటీపడుతూ ముందుకెళ్తోంది. అత్యధికంగా త్రిపుర రాష్ట్రంలో 2025 రిజిస్ట్రేషన్లలో 18.36శాతం విద్యుత్తు వాహనాలే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఇప్పుడున్న అన్ని రకాల వాహనాలతో పోల్చితే(పూర్వ అమ్మకాలతో కలిపి).. రాష్ట్రంలో విద్యుత్తు వాహనాల శాతం కేవలం 2.21గా మాత్రమే ఉంది. ఈ కోవలో చూస్తే రాష్ట్రం దేశంలోనే 16వ స్థానంలో ఉంది.

వీటికే డిమాండ్(శాతంలో) .. ద్విచక్రవాహనాలు - 86.5 ఆటోలు - 6.6 కార్లు - 6.4 ఇతర - 0.86 బస్సులు - 0.09

గడువు పెంచకపోతే ఇబ్బందే

విద్యుత్తు, బ్యాటరీ వాహనాల కొనుగోళ్లలో పన్ను రాయితీ గడువు డిసెంబరు 31తో ముగియనుంది. పొడిగించకపోతే ప్రజల ఆసక్తిపై ప్రభావం పడుతుందని వాణిజ్యరంగ నిపుణులు చెబుతున్నారు. పర్యావరణహిత ఉద్దేశం సన్నగిల్లే ప్రమాదం ఉందని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే తమిళనాడు ఈవీ విక్రయాల్లో జాతీయ సగటు కన్నా తక్కువగానే ఉంది, దాన్నుంచి బయటపడాలంటే ప్రభుత్వం మరింతగా వినియోగదారుల్ని ప్రోత్సహించాలని కోరుతున్నారు. పన్ను రాయితీతో పాటు రిజిస్ట్రేషన్ ఛార్జీల్ని ఎత్తివేస్తేనే వేగవంతమైన మార్పులు వస్తాయంటున్నారు. కేంద్ర ప్రభుత్వం గూడ్స్ సర్వీస్ ట్యాక్సు తగ్గించడంతో సాధారణ కార్ల ధరలు తగ్గుముఖం పడుతున్నాయి, ఈ నేపథ్యంలో విద్యుత్తు వాహనాలకు డిమాండ్ తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని ఈవీ రంగ నిపుణులు వెల్లడిస్తున్నారు.

విద్యుత్తు ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్లు	
2021	23,934
2022	61,626
2023	78,422
2024	1,14,767
2025	1,23,134

నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రజలు ఆమోదించారు

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

ప్యారిస్: నూతన విద్యా విధానాన్ని తమిళనాడు ప్రజలు ఆమోదించారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. మదురై విమానాశ్రయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా కాశి తమిళ సంగమం నిర్వహిస్తోందని చెప్పారు. ఉత్తర భారతదేశం నుంచి విద్యార్థులు ఇక్కడికొచ్చి తమిళం నేర్చుకుంటున్నారని తెలిపారు. తమిళనాడు నుంచి ఉపాధ్యాయులు ఉత్తర భారతదేశానికి వచ్చి తమిళం నేర్పిస్తున్నారన్నారు.

కొత్త ఆర్థిక సూత్రాలు అవసరం

మామల్లపురం, న్యూస్‌టుడే: దేశం నిజమైన అభివృద్ధిని అర్థం చేసుకోవడానికి కొత్త ఆర్థిక సూత్రాలు అవసరమని గవర్నర్ ఆర్ఎన్ రవి పేర్కొన్నారు. చెంగల్పట్టు జిల్లా పల్లావరం వేల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో ఇండియన్ ఎకనామిక్ అసోషియేషన్ 108వ వార్షికోత్సవం ఈనెల 27న ప్రారంభమై 30వ తేదీ సాయంత్రం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ భారత ఆర్థికవృద్ధిపై చింతించాల్సిన పనిలేదని, సరైన దిశలో పయనిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ముద్ర రుణ పథకం ద్వారా దేశంలో 52 కోట్ల మంది ప్రయోజనం పొందారని, ఇప్పటి వరకు రూ.33 లక్షల కోట్ల రుణాలు పంపిణీ చేశారని, అందులో తమిళనాడులోనే రూ.3.25 లక్షల కోట్లు అందించారని తెలిపారు. వేల్స్ ఎడ్యుకేషన్ గ్రూప్ ఛైర్మన్ ఐసరి గణేశ్, వీఐటీ వ్యవస్థాపకుడు జి.విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న గవర్నర్ ఆర్‌ఎన్ రవి

జనవరి 2న ఉప రాష్ట్రపతికి సన్మాన కార్యక్రమం

సైదాపేట, న్యూస్‌టుడే: భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు చెన్నైలో జనవరి 2వ తేదీ సన్మాన కార్యక్రమం జరుగనుంది. సీపీ రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా జనవరి 2న చెన్నైకి రానున్నారు. ఈ నేపథ్యంలో చెన్నై కలైవానర్ అరంగంలో భాజపా, అన్నాడీఎంకే తదితర పలు పార్టీలు, పలు సంస్థల తరపున సన్మానించనున్నారు.

ఆరాధన హక్కును అణగదొక్కుతున్న డీఎంకే

పూర్ణచంద్రన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎల్ మురుగన్

ప్యారిస్, న్యూస్‌టుడే: హిందువుల ఆరాధన హక్కును డీఎంకే ప్రభుత్వం అణచివేస్తోందని కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ ఆరోపించారు. మదురై తిరుప్పరంకుండ్రం ఆలయంలో మంగళవారం ఆయన స్వామి దర్శనం చేసుకున్నారు. తిరుప్పరంకుండ్రం కొండపై దీపం వెలిగించాలని ఆత్మాహుతి చేసుకున్న పూర్ణచంద్రన్ ఇంటికి వెళ్లి ఆయన ఫొటోకు నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ధర్మాన్ని కాపాడాలనుకుంటే ప్రాణాలతో ఉండి పోరాడాలని తెలిపారు. పూర్ణచంద్రన్ త్యాగం ఒకరోజు విజయమవుతుందన్నారు. ఆయన మృతికి డీఎంకే ప్రభుత్వం కారణమని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో డీఎంకేకు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. దీపం వెలిగించాలనేది ఆరాధన హక్కు అని, రాజ్యాంగాన్ని డీఎంకే ప్రభుత్వం గౌరవించడంలేదన్నారు.

మైలాపూర్‌లోని భారతీయ విద్యా భవన్‌లో మార్గళి ఉత్సవంలో భాగంగా మంగళవారం భరతనాట్యం చేస్తున్న మలయాళ సినీ నటి నవ్యనాయర్
- ఆర్కేనగర్, న్యూస్‌టుడే

రష్యాలో అరెస్టైన వైద్యుడు

మూడు నెలల తర్వాత స్వదేశానికి రాక

ప్యారిస్, న్యూస్‌టుడే: రష్యాలో అరెస్టైన తమిళనాడు వైద్యుడు జైలు జీవితం అనంతరం స్వదేశానికి చేరుకున్నారు. తిరువళ్లూరుకి చెందిన డాక్టరు జగదీశ్వరన్ సెప్టెంబరు 15న స్నేహితుడితో కలిసి రష్యా పర్యాటకానికి వెళ్లాడు. విమానాశ్రయంలో అతని పాస్‌పోర్ట్ తనిఖీ చేయగా ఉక్రెయిన్‌లో వైద్య విద్య చదివినట్లు తెలియడంతో దర్యాప్తు చేశారు. జగదీశ్వరన్ స్నేహితుడిని పది రోజుల అనంతరం విడిచిపెట్టారు. జగదీశ్వరన్‌పై పలు ఆరోపణలు పేర్కొంటూ అరెస్టు చేశారు. ఈ విషయం తెలిసి కుటుంబీకులు అతన్ని విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారులు డాక్టర్ జగదీశ్వరన్‌కు ప్రస్తుతం ఉక్రెయిన్‌తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేయడంతో విడుదల చేశారు. అనంతరం ఆయన సోమవారం రాత్రి చెన్నై విమానాశ్రయానికి చేరుకున్నారు. జగదీశ్వరన్ మాట్లాడుతూ ... రష్యా ఇమ్మిగ్రేషన్ అధికారులు అనుమానంతో అరెస్టు చేశారని, తన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ తదితర వాటిని తీసుకున్నారని, 15 రోజులపాటు తాను ఎవరినీ సంప్రదించలేకపోయినట్లు తెలిపారు. తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేసి మూడు నెలలు జైల్లో ఉంచారన్నారు. రష్యా వెళ్లాలనుకునే వారు ఆ దేశ చట్టాల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న డాక్టర్ జగదీశ్వరన్

దురుద్దేశంతో గూండా చట్టం ప్రయోగిస్తే చర్యలు చేపట్టాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: దురుద్దేశంతో గూండాచట్టం ప్రయోగిస్తే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. సబ్-రిజిస్ట్రార్‌ను నగదు ఇవ్వాలని బెదిరించినట్లు యూట్యూబర్ వరాహి అనే వ్యక్తిని మైలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. అతనిపై గూండాచట్టం కింద చర్యలు చేపడుతూ పోలీసు కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ వరాహి భార్య నీలిమ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు వరాహికి మూడు నెలల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. 12 వారాల్లో పోలీసులు జవాబివ్వాలని, దురుద్దేశంతో గూండాచట్టం ప్రయోగించే పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చింది.

రామదాస్, అన్బుమణి వర్గీయుల ఘర్షణ

టీకొట్టు వద్ద గుమిగూడిన జనం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రామదాస్-అన్బుమణి వర్గాల మధ్య గొడవలు రచ్చకెక్కాయి. పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి మధ్య ఏడాదిగా అభిప్రాయ బేధాలు ఉన్నాయి. పార్టీ రెండువర్గాలుగా విడిపోయింది. సోమవారం సేలంలో నిర్వహించిన పీఎంకే సర్వసభ్య సమావేశంలో రామదాస్ పెద్ద కుమార్తె శ్రీకాంతిమతి కుమారుడు సుగంధన్ అన్బుమణిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ.. సుగంధన్ దిండివనానికి వస్తే అడ్డుకుంటామని అన్బుమణి మద్దతుదారుడైన రాజేష్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. ఈ పోస్టు విషయమై మంగళవారం ఉదయం రామదాస్ ఇంటి సమీపంలోని టీకొట్టు వద్ద ఇరు వర్గీయులు ఘర్షణలకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకుని టీకొట్టును ధ్వంసం చేశారు. దిండివనం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలతో చర్చలు జరిపి శాంతింపజేశారు. రాజేష్ చేతికి గాయమవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కోవైలో వన్యప్రాణుల పునరావాస కేంద్రం

ట్రిప్లికేన్, కోయంబత్తూర్, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ జిల్లాలోని తమిళనాడు అటవీ శిక్షణా సంస్థ ప్రాంగణంలో మంగళవారం వివిధ ప్రాజెక్టులను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించారు. అటవీదళ ఆధునికీకరణ ప్రాజెక్ట్ కింద రూ.5.30 కోట్లతో 123 రైఫిళ్లు, 19 పిస్టళ్లు సహా ఇతర ఆయుధాలను అటవీశాఖకు అప్పగించారు. సిరుముగై పెత్తికుట్టైలో రూ.19.5 కోట్లతో ఏర్పాటుచేసిన వన్యప్రాణుల మార్పిడి, చికిత్స కేంద్రాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఇది అటవీ జంతువుల కోసం ఏర్పాటుచేసిన తొలి ప్రత్యేక చికిత్స, పునరావాస కేంద్రం. చాడివయల్‌లో రూ.8 కోట్లతో ఏర్పాటుచేసిన ఏనుగుల శిబిరాన్ని, రూ.2 కోట్లతో నిర్మించిన ఎలక్ట్రానిక్ ఆర్కైవ్ స్టోరేజ్‌ను కూడా ఉదయనిధి స్టాలిన్ అందుబాటులోకి తెచ్చారు. ఎలక్ట్రానిక్ ఆర్కైవ్ ద్వారా దాదాపు 200 ఏళ్ల నాటి పత్రాలను వీక్షించవచ్చు. అనంతరం ఆర్ఎస్‌పురం కార్పొరేషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రాంగణంలో రూ.9.67 కోట్లతో కృత్రిమ టర్ఫ్ పిచ్‌తో కూడిన హాకీ స్టేడియం సహా రూ.162.52కోట్ల విలువైన 107 పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఆ తర్వాత కాసేపు హాకీ ఆడారు.

హాకీ ఆడుతున్న ఉదయనిధి స్టాలిన్

ఏనుగుల శిబిరం

ప్రేమ వివాహం స్టాక్ మార్కెట్‌లాంటిది

మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రేమ వివాహం స్టాక్ మార్కెట్‌లా హెచ్చు తగ్గులు కలిగి ఉంటుందని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం తెలిపింది. తిరుచ్చికి చెందిన ఓ నర్సు చెన్నైలోని ప్రముఖ ఆస్పత్రిలో పని చేస్తోంది. ఆమె గతనెల ఇంటికొచ్చిన నేపథ్యంలో కనిపించకుండా పోయింది. ఆమె తండ్రి మదురై ధర్మాసనంలో హెబియస్ కార్పస్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. గత విచారణ సమయంలో యువతిని కోర్టులో హాజరుపరచాలని న్యాయమూర్తులు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ కేసు మంగళవారం న్యాయమూర్తులు జస్టిస్ వేల్‌మురుగన్, జస్టిస్ జ్యోతిరామన్ ధర్మాసనంలో విచారణకు వచ్చింది. ఆ యువతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైంది. అనంతరం న్యాయమూర్తులు విచారించగా ఆమె తనతో పాటు పనిచేసే పశ్చిమబెంగాల్‌కి చెందిన యువకుడిని వివాహం చేసుకున్నట్లు, తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని తెలిపింది. అనంతరం న్యాయమూర్తులు.. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు చదివిస్తున్నారని, ప్రేమించేందుకు కాదన్నారు. భర్తతో వెళ్లి తల్లిదండ్రులను సమాధాన పరచాలని ఆమెకు సూచించారు. అది విన్న తల్లిదండ్రులు తమకు వయసైపోయిందని, చూసుకునేందుకు ఎవరూలేరని కన్నీరు పెట్టుకున్నారు. అందుకు న్యాయమూర్తులు.. అమ్మాయి వివాహ వయసుకు చేరుకుందని, పెళ్లై భర్తతో వెళ్లిపోయిందని అందులో జోక్యం చేసుకోలేమని తెలిపారు.

ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న కార్మికులు

పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై కార్పొరేషన్‌లో జోన్ 5, 6లలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రైవేటీకరణ మానుకోవాలని తదితర పలు డిమాండ్లతో కొద్దిరోజులుగా ఆందోళన కొనసాగిస్తున్నారు. మంగళవారం డీఎంకే ప్రధాన కార్యాలయమైన అన్నా అరివాలయాన్ని ముట్టడించి ఆందోళన చేయడానికి యత్నించారు. వారిని పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లారు. తర్వాత చెన్నై మెరీనా బీచ్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి కలైజ్ఞర్ స్మారకం వద్ద ఆందోళనకు దిగారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేసి పక్కనే ఉన్న సామాజిక భవనానికి తరలించారు. ఆందోళన సమయంలో కొంతమంది మహిళలు స్పృహకోల్పోయారు. ఆందోళన కారణంగా కలైజ్ఞర్ స్మారకం వద్దకు వెళ్లేందుకు పర్యాటకులకు అనుమతివ్వలేదు.

(c) eenadu

కోవైలో కుంటుపడుతున్న అభివృద్ధి

వళ్లిగుమ్మి ఆడుతున్న నాగేంద్రన్, అన్నామలై

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే ప్రభుత్వంలో కోయంబత్తూరులో అభివృద్ధి కుంటుపడుతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. చేపట్టిన ఎన్నికల ప్రచారయాత్ర సోమవారం రాత్రి కోయంబత్తూరు జిల్లా మేలుపాళ్యంపట్టిలో జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్రన్ మాట్లాడుతూ... చెన్నై తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కోయంబత్తూరులో లైంగిక నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం అధికమయ్యాయని, దీంతో అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. కూటమి విజయానికి తాను, అన్నామలై కలిసి పనిచేయనున్నట్లు చెప్పారు. ప్రధాని స్వయంగా ఉత్తరప్రదేశ్‌లో తమిళం నేర్పించాలని ఆదేశించారని తెలిపారు. ఇక్కడ మాత్రం తమిళాన్ని అమ్ముకుంటున్నారని విమర్శించారు. భాజపా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అరవింద్ మేనన్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులతో కలిసి నయినార్ నాగేంద్రన్, అన్నామలై తదితరులు వళ్లిగుమ్మి నృత్యం చేశారు.

గంజాయి విక్రయాలపై సమాచారమివ్వండి

చెన్నై, న్యూస్‌టుడే: గంజాయి చలామణిపై విశ్వసనీయ సమాచారం ఇస్తే తగిన చర్యలు చేపట్టనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. తిరుత్తణి రైల్వేస్టేషన్ సమీపాన గంజాయి మత్తులో ఉన్న నలుగురు బాలురు ఉత్తరాది యువకుడిపై కత్తులతో దాడిచేసిన ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. దీనిపై పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తుండటంతో వాటికి రాష్ట్ర మంత్రి సుబ్రమణియన్ స్పందించారు. అన్నాడీఎంకే హయాంలో మత్తుపదార్థాల చలామణి అత్యధికంగా ఉండన్నారు. డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత నివారణ చర్యలు చేపట్టిందని, ప్రస్తుతం మత్తుపదార్థాల రహిత రాష్ట్రంగా తమిళనాడు మార్పిందని, గంజాయిని రాష్ట్రంలో లేకుండా చేసిందని తెలిపారు. గంజాయి చలామణి గురించి ప్రతిపక్షాలు విశ్వసనీయ సమాచారం అందిస్తే దానిని గోప్యంగా ఉంచి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

టోల్‌ప్లాజాలో ప్రభుత్వ బస్సును నిలిపేసిన సిబ్బంది

అర్ధరాత్రి ప్రయాణికుల అవస్థ

టీనగర్, న్యూస్‌టుడే: కన్నియాకుమరి నుంచి సోమవారం అర్ధరాత్రి నాగర్‌కోవిల్‌కు వెళ్తున్న ప్రభుత్వ బస్సును నాంగునేరి టోల్‌ప్లాజా వద్ద సిబ్బంది అడ్డుకున్నారు. బస్సుకు టోల్ బకాయిలు చెల్లించలేదని, ఫాస్టాగ్‌లో తగినంత బ్యాలెన్స్ లేనందున వెంటనే ఆ మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్, కండక్టర్ వారితో మాట్లాడినా వినలేదు. దీంతో బస్సు అక్కడే నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు బస్సు డ్రైవర్, కండక్టర్లతో గొడవకు దిగారు. దీంతో వేరే దారి లేక కండక్టర్ తన సొంత డబ్బు చెల్లించి బస్సును అక్కడి నుంచి విడిపించారు.

ఉత్తరాది వ్యక్తి కావడంతో దాడి చేశారనడం అసత్యం

ఐజీ అస్రా గార్గ్

విలేకరులతో మాట్లాడుతున్న ఐజీ అస్రా గార్గ్

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుత్తణి ఘటనకు సంబంధించి ఉత్తరాది వ్యక్తి కావడంతో దాడి జరిగిందనేది అసత్యమని నార్త్ జోన్ ఐజీ అస్రా గార్గ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... దాడికి గురైన ఒడిశా యువకుడు రాష్ట్రంలో గత రెండు నెలలుగా ఉంటున్నాడని, ఘటన జరిగిన వెంటనే ఆయనకు వైద్య సాయం అందించినట్లు తెలిపారు. ఉత్తరాది వ్యక్తి కావడంతోనే దాడి చేశారనడంలో నిజం లేదన్నారు. బాలురు రైల్లో రీల్స్ చేస్తుండగా వారినే చూస్తున్నారని దాడి చేశారన్నారు. బాధితుడు మృతిచెందాడని తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని, ఆయన చికిత్స పొంది సొంతూరికి వెళ్లాడని చెప్పారు. దాడికి పాల్పడిన బాలురు మత్తుపదార్థాలు వాడారా? లేదా? అనే విషయమై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెన్నైలో డబుల్ డెక్కర్ మార్గం నిర్మాణం

కిళాంబాక్కం, చెట్టిపున్నియం మధ్య ప్రాజెక్టు ■ ప్రణాళికలు చేపట్టిన 'ఎన్‌హెచ్‌ఏఐ'

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై మహానగరంలోని జీఎస్టీ రోడ్డు మహీంద్రా సిటీ సమీపంలో ఉన్న కిళాంబాక్కం, చెట్టిపున్నియంలోని కలైజ్ఞర్ సెంటినరీ బస్ టెర్మినస్ (సీఎంబీటీ) మధ్య 18.4 కి.మీ దూరానికి దేశంలోనే అతి పొడవైన డబుల్ డెక్కర్ వయాడక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ)కి సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. దిగువ డెక్‌లో ఆరు వరుసలతో కూడిన హైవే, భవిష్యత్తులో మెట్రో మార్గానికి వీలుగా ఆరు వరుసల మార్గ నిర్మాణం జరుగనుంది.

దేశంలోనే పొడవైన కారిడార్

ప్రస్తుతం మెట్రో కేటగిరీలో పొడవైన డబుల్ డెక్కర్ వయాడక్ట్ నాగ్‌పూర్‌లోని మెట్రో ప్రాజెక్టులో భాగంగా కాంప్టీ రోడ్డులో 5.6 కి.మీ దూరానికి మార్గం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందిన తర్వాత ఇటీవల రాష్ట్ర రహదారులశాఖ, సీఎంఆర్‌ఎల్, ఎన్‌హెచ్‌ఏఐ, ఇతర విభాగాల అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్.మురుగానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు.

డబుల్ డెక్కర్ మార్గ నమూనా

త్వరలో టెండర్లు

సమగ్ర నివేదికలో సవరణలు చేసిన తర్వాత టెండర్లను ఆహ్వానిస్తారు. కేంద్రం నుంచి విమానాశ్రయం నుంచి కేసీబీటీ వరకు 15.46 కి.మీ దూరానికి మెట్రో లైనుకు ఆమోదం రాలేదని, ఇది పూర్తయిన తర్వాత కేసీబీటీ నుంచి చెంగల్పట్టు వరకు మెట్రో ప్రాజెక్టు రెండో దశను చేపడతామని అధికారులంటున్నారు. ప్రస్తుతం సీఎంఆర్‌ఎల్ రెండో దశలోని మాధవరం నుంచి షోలింగనల్లూరు వరకు ఐదో మార్గం, మౌంట్ - పూనమల్లి రోడ్డులోని మొగలివాక్కం, రామాపురం మధ్య 3.14 కి.మీ పొడవైన, నాలుగు లేన్లతో కూడిన పైవంతెనను నిర్మించింది.

రద్దీ నియంత్రణకు 'బీఆర్టీఎస్'

దక్షిణ చెన్నైలో రద్దీ నియంత్రణకు భూసేకరణ లేకుండా హైవే వెంబడి బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (బీఆర్టీఎస్)ను ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే కేసీబీటీ నుంచి చెట్టిపున్నియం వరకు 18.4 కి.మీ దూరానికి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఏకి సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. మెట్రో విస్తరణకు అదనపు ఖర్చులను భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని ఎన్‌హెచ్‌ఏఐ అధికారి ఒకరన్నారు. దక్షిణ చెన్నై భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై 2022లోనే చర్చలు ప్రారంభమయ్యాయి. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,400 కోట్లు. రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం చెన్నై మెట్రో బ్లూలైన్‌ను విమానాశ్రయం నుంచి కేసీబీటీ వరకు విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. పల్లావరం, క్రోంపేట, తాంబరం, వండలూరులో స్టేషన్ల నిర్మాణానికి కూడా ప్రణాళికలు జరిగాయి. భూసేకరణ, యుటిలిటీ బదిలీల కోసం కూడా నిధులు కేటాయించింది.

జనవరి 5 నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళన

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ జనవరి 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నట్లు తిరువళ్లూరు కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ ప్రకటించారు. ఆయన తిరువళ్లూరులో విలేకరులతో మాట్లాడారు. పేద, సామాన్య ప్రజలు లబ్ధి పొందాలనే ఉన్నత ఆశయంతో యూపీఏ సర్కారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఆ పథకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆయన దేశంలోని అణు విద్యుత్తు కేంద్రాలను ప్రైవేటీకరణ చేసేందుకు యత్నిస్తున్నారని, ఇది ప్రమాదకరమని హెచ్చరించారు. తిరువళ్లూరు రైల్వేస్టేషన్లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగి వెళ్లాలని, కడంబత్తూరు స్టేషన్ వద్ద మధ్యంతరంగా నిలిచిన సబ్ వే పనులను వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు.

జోరుగా అన్నాడీఎంకే దరఖాస్తుల విక్రయం

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే తరఫున పోటీ చేయాలనుకునే ఆశావహులకు దరఖాస్తుల విక్రయం జోరుగా సాగుతోంది. పూర్తి చేసిన దరఖాస్తులను పలువురు సమర్పించారు. పార్టీ ప్రధాన కార్యాలయం నిర్వాహకులు, కార్యకర్తలతో సందడిగా కనిపించింది.

జనవరిలో పాఠశాలలకు 14రోజులు సెలవులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం జనవరిలో పాఠశాల విద్యార్థులకు 14 రోజులు సెలవులు రానున్నాయి. అర్ధవార్షిక పరీక్షల అనంతరం ఈనెల 24న ప్రారంభమైన సెలవులు జనవరి 4 వరకు ఉంటాయి. 10 శనివారం, 11 ఆదివారం, జనవరి 15న పొంగల్, 16న తిరువళ్లువర్ దినం, 17న రైతు దినోత్సవం, ఆదివారం.. ఇలా వరుసగా సెలవులు రానున్నాయి. 24, 25, 26న గణతంత్ర దినోత్సవంతోపాటు 31న శనివారం సెలవులు వస్తున్నాయి.

మాట్లాడుతున్న పళనిసామి ● ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ వైదొలగడం ఖాయం

ఈపీఎస్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ వైదొలగడం ఖాయమని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. 'మక్కళైకాప్పోం తమిళగత్తై మీట్పోం' పేరిట ఆయన చేపట్టిన ఎన్నికల ప్రచారయాత్ర సోమవారం రాత్రి తిరువళ్లూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ప్రకటన వెలువడేలోగా డీఎంకే కూటమి విచ్ఛిన్నం కావడం ఖాయమని, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ సన్నిహితుడు, కాంగ్రెస్ నేత ప్రవీణ్ చక్రవర్తి ఎక్స్‌లో తమిళనాడు ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించడం అందుకు నిదర్శనమని గుర్తు చేశారు. సభా ప్రాంతానికి ప్రకటించిన సమయానికన్నా చాలా ఆలస్యంగా రావడం, విపరీతమైన మంచు కారణంగా పళనిసామి మాట్లాడే సమయంలో చాలా మంది బయటకు వెళ్లిపోవడంతో కుర్చీలు ఖాళీగా కనిపించాయి.

బహిరంగ చర్చకు సిద్ధం

టీనగర్: తిరుత్తణిలో సోమవారం రాత్రి నిర్వహించిన ప్రచార సభలో ఈపీఎస్ మాట్లాడుతూ.. అన్నాడీఎంకే హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు ఇప్పుడు డీఎంకే వారు స్టిక్కర్లు వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, డ్రగ్స్ వినియోగం అధికమైందని విమర్శించారు. ఉపాధ్యాయులు, నర్సులు, ప్రభుత్వ ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. స్టాలిన్ ఇటీవల చేసిన విమర్శలకు స్పందిస్తూ.. తాను బహిరంగ చర్చకు సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

తిరుత్తణి ఘటన వీడియోను షేర్ చేయొద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుత్తణిలో వలస కార్మికులపై కత్తులతో బాలురు దాడికి పాల్పడిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో ఎవరూ షేర్ చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సూచించింది. గత 27వ తేదీ రైలులో నలుగురు బాలురు భయంగొలిపేలా రీల్స్ చేస్తుండగా తోటి ప్రయాణికుడు మందలించాడు. దీంతో ఆగ్రహించిన బాలురు తిరుత్తణి రైల్వే స్టేషన్‌లో మందలించిన ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడిని బలవంతంగా దించి రైల్వే క్వార్టర్స్ ప్రాంతానికి తీసుకెళ్లి కత్తులతో దాడి చేశారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బాధితుడి ఫిర్యాదు మేరకు తిరుత్తణి పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నలుగురు నిందితులను అరెస్టు చేసి జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు. ముగ్గురిని చెంగల్పట్టులోని హోంకి తరలించారు. ఒకరిని బెయిల్‌పై విడుదల చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో... ఈ ఘటన మినహా ఇతర రాష్ట్రాల వ్యక్తులపై దాడి ఘటనలు ఇటీవలి కాలంలో జరగలేదని, ఇతర రాష్ట్రాల ప్రజల భద్రత, ఇక్కడ సురక్షితంగా ఉండేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని తెలిపింది. వారి భద్రతను నిర్ధారించుకునేందుకు వారుండే ప్రాంతాల్లో, పనిచేసే చోట పోలీసులు గస్తీ చేపడుతున్నట్లు పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపడతామని తెలిపింది. అదేవిధంగా ఈ ఘటన స్వభావాన్ని పరిగణలోకి తీసుకుని దాడికి సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో 'షేర్' చేయొద్దని, అలా చేస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని తెలిపింది.

తిరుచెంగోడు అర్ధనారీశ్వరర్ ఆలయానికి కొత్త రథం

పాత రథం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా తిరుచెంగోడులోని ప్రసిద్ధ అర్ధనారీశ్వరర్ ఆలయ వైకాశి విశాఖ రథోత్సవం ఏటా కనులపండువగా నిర్వహిస్తారు. మైసూరు మహారాజు తయారు చేయించి ఇచ్చిన రథంపై సుమారు 450 ఏళ్ల నుంచి స్వామివారిని ఊరేగిస్తున్నారు. ఈ రథంలోని కొయ్య ఇరుసు, చక్రాలను తొలగించి ఇనుప ఇరుసు, చక్రాలను అమర్చారు. ఈ నేపథ్యంలో రథం పాతదవడంతో రూ.2.17 కోట్ల వ్యయంతో కొత్తది తయారు చేశారు. దీన్ని జనవరి 25వ తేదీ ప్రయోగాత్మకంగా నడపనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. పాత రథం గురించి భావి తరాలవారు తెలుసుకునే విధంగా ఆలయం ముందున్న షెడ్‌లో ఉంచారు.

ముఖ్యమంత్రితో పలువురి భేటీ

స్టాలిన్‌తో అదనపు ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి పొందిన ఐఏఎస్ అధికారులు

చెన్నై, న్యూస్‌టుడే: ఇటీవల ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి పొందిన ఐఏఎస్ అధికారులు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమిళ న్యూస్ రీడర్స్ సంఘం కొత్త నిర్వాహకులుగా ఎన్నికైన అధ్యక్షుడు షణ్ముగవేల్, ప్రధానకార్యదర్శి క్రిస్టోఫర్ దేవనేసన్, కోశాధికారి బాలసుబ్రమణి, ఉపాధ్యక్షులు గీతా సంపత్‌కుమార్ తదితరులు సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మూక్కైయూర్ చర్చి పాస్టర్ ఆఫ్ పారిష్ జీవ ఆశీర్వాదం జేసురాజా, పలు మత్స్యకారులు సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి మూక్కైయార్ గ్రామంలోని సెయింట్ యాకోబు దేవాలయాన్ని రూ.1.42 కోట్లతో పునర్నిర్మించనున్నట్లు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిబ్రవరిలో మద్రాసు వర్సిటీ తెలుగుశాఖ అంతర్జాతీయ సదస్సు


బ్రోచర్ ఆవిష్కరణలో అతిథులు, నిర్వాహకులు

సైదాపేట, న్యూస్‌టుడే: మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తరఫున ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు జరగనుంది. వర్సిటీ తెలుగుశాఖ విడుదల చేసిన ప్రకటనలో.. 'మాస్టర్ శార్వరి సాహిత్యం- సమాలోచన' పేరిట జరిగే సదస్సు బ్రోచర్‌ను మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. శార్వరి స్థాపించిన 'యోగాలయ'లో ఈ కార్యక్రమం జరిగింది. పొంగులేటి సుధాకర్‌రెడ్డి, విశ్వర్షి వాసిలి వసంతకుమార్, మాస్టర్ శార్వరి కుటుంబ సభ్యులు, శిష్యులు పాల్గొన్నారు. మాస్టర్ శార్వరితో వారికి ఉన్న అనుబంధం గుర్తు చేసుకున్నారు.

బాలికపై అత్యాచారం కేసు

ఆరుగురు మహిళా పోలీసులకు రూ.9 లక్షల జరిమానా

ప్యారిస్, న్యూస్‌టుడే: బాలికపై జరిగిన అత్యాచారం కేసులో నిందితులపై చర్యలు చేపట్టని మహిళా పోలీసులకి రూ.9 లక్షల జరిమానా విధిస్తూ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉత్తర్వులు ఇచ్చింది. వేలూర్‌కి చెందిన మోహనప్రియ 2022లో తన ఇంటికి ఓ బాలికను తీసుకెళ్లింది. అప్పుడు సంతోష్‌కుమార్ అనే వ్యక్తి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అదేవిధంగా వ్యభిచారం చేయాలని మోహనప్రియ బెదిరించడంతో పాటు కొట్టి చిత్రహింసలకు గురిచేసింది. దీనిపై పోలీసులకి ఫిర్యాదు అందగా కేసు నమోదు చేశారు. తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ క్రమంలో వేలూర్ ఆల్ ఉమెన్ పోలీసు స్టేషన్‌లోని పోలీసులపై మానవ హక్కుల కమిషన్‌లో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన కమిషన్.. బాధితురాలికి నెలలోగా రూ.9 లక్షలు పరిహారం ఇవ్వాలని, ఆ మొత్తాన్ని పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు షాకినీ, వాసుకి, ఎస్సై సత్యవాణి, వేలూర్ సౌత్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టరు శ్యామలా తదితరుల నుంచి తలా రూ.2 లక్షలు, కానిస్టేబుళ్లు దయమంతి, జయసుధ నుంచి తలా రూ.50 వేలు వసూలు చేయాలని ఆదేశించింది. అదేవిధంగా ఆ ఆరుగురిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని, ఈ కేసు వ్యవహారమై డీఎస్పీ హోదా ఉన్న అధికారి మళ్లీ దర్యాప్తు చేసి మూడు నెలల్లోగా సంబంధిత కోర్టులో నివేదిక దాఖలు చేయాలని సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

కాంచీపురం అన్నా పోలీస్ మైదానంలో మంగళవారం కలైజ్ఞర్ క్రీడా ఉపకరణాల కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి గాంధీ పాల్గొని క్రీడాకారులకు ఉపకరణాలు అందజేశారు.
- కాంచీపురం, న్యూస్‌టుడే

నేడు చెన్నై నుంచి 330 ప్రత్యేక బస్సులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాది సందర్భంగా ప్రభుత్వ రవాణా సంస్థల తరఫున బుధవారం పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. కిళాంబాక్కంలోని కలైజ్ఞర్ సెంటినరీ బస్ టెర్మినల్ నుంచి తిరువణ్ణామలై, తిరుచ్చి, కుంభకోణం, మదురై, తిరునెల్వేలి, నాగర్‌కోవిల్, కన్నియాకుమరి, తూత్తుకుడి, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్ ప్రాంతాలకు బుధవారం 255 బస్సులు తిరుగుతాయి. కోయంబేడు నుంచి తిరువణ్ణామలై, నాగపట్టినం, వేళాంకణ్ణి, హోసూర్, బెంగళూర్‌కు బుధవారం 55 బస్సులు, మాధవరం నుంచి 20 బస్సులు నడుస్తాయి. సొంతూర్లకు వెళ్లినవారు తిరిగి చెన్నై, బెంగళూర్ వెళ్లేందుకు జనవరి 3వ తేదీ 525 బస్సులు, 4వ తేదీ 765 బస్సులు నడపనున్నట్లు స్టేట్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఎండీ మోహన్ తెలిపారు.

పొంగల్ కానుకగా రూ.3 వేలు?

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలు సంతోషంగా జరుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా పొంగల్ కానుక అందజేస్తుంది. స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2022లో సంక్రాంతికి పచ్చి బియ్యం, బెల్లం సహా 20 వస్తువులతో కూడిన కిట్ అందజేశారు. 2023, 2024లో కిట్‌తో పాటు రూ.1,000 నగదు ఇచ్చారు. గతేడాది నగదు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికలు దగ్గర పడుతుండటంతో రానున్న పండుగకు కిట్‌తో పాటు రూ.3 వేలు లేదా రూ.4 వేలు ఇస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే చీర, ధోవతులను రేషన్ దుకాణాలకు పంపుతున్నారు. నగదు, చెరక గడ గురించి ప్రకటన వెల్లడైన తర్వాత పంపిణీకి టోకెన్లు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర జాలర్లు ముగ్గురి అరెస్టు

చెన్నై, న్యూస్‌టుడే: రామేశ్వరంలోని మండపం ప్రాంతానికి చెందిన ముగ్గురు జాలర్లను 2 రోజుల కిందట శ్రీలంక నావికా దళం అరెస్టు చేయడంతో వారిని విడిపించాలంటూ కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రికి ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ రాశారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున మరో ముగ్గురు జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది.

దేవాదాయశాఖ నిర్లక్ష్య వైఖరి సరికాదు

సైదాపేట, న్యూస్‌టుడే: హిందూ దేవాదాయశాఖ నిర్లక్ష్య వైఖరి సరికాదని భాజపా సీనియర్ నేత హెచ్.రాజా మండిపడ్డారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... కుంభకోణం శ్రీనివాస పెరుమాళ్ ఆలయంలో జరిగే గరుడ సేవకు ఖ్యాతి ఉందని, ఈ ఆలయ కొలనును సక్రమంగా నిర్వహించకపోవటంతో మురుగు కలిసి దుర్వాసన వస్తోందని చెప్పారు. దీంతో చాలా రోజులు తెప్పోత్సవం నిర్వహించలేదని, దీని గురించి హైకోర్టులో పిటిషన్ వేయగా విచారించిన కోర్టు.. పూడిక తీసి పరిరక్షించాలని తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేవాదాయశాఖ తరఫున పూడికతీత పనులు చేపట్టారని, అయితే మురుగు కలవకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో మళ్లీ కొలనులో మురుగునీరు కలిసి దుర్వాసన వస్తోందని చెప్పారు.

రాజకీయాల్లో అందరూ ఎంజీఆర్ కాలేరు

ప్యారిస్, న్యూస్‌టుడే: రాజకీయాల్లో అందరూ ఎంజీఆర్ కాలేరని అన్నాడీఎంకే మాజీ మంత్రి సెల్లూర్ రాజు టీవీకే అధ్యక్షుడు విజయ్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. మదురైలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... డీఎంకే పాలనలో మహిళలకు భద్రత ఉందని ముఖ్యమంత్రి చెప్పకూడదని, సామాన్య ప్రజలు చెప్పాలన్నారు. డీఎంకే, టీవీకే మధ్యనే పోటీ ఉంటుందా? అని విలేకరులు ప్రశ్నించగా.. నిన్న వచ్చిన విజయ్‌కు జవాబు ఇవ్వడం కుదరదన్నారు. నటుడు వచ్చాడంటే చూడటానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారని చెప్పారు. టీఆర్ భాగ్యరాజ్, శివాజీ గణేశన్, కమల్‌హాసన్ తదితర ప్రముఖులు జనాలను చూసి పార్టీ పెట్టారని, కానీ ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. కమల్‌హాసన్ అవినీతిని వ్యతిరేకిస్తారని చెప్పి ఎన్నికల్లో పోటీ చేశారని, కాని ఒక్క సీటు కోసం వెళ్లిపోయారన్నారు. అలా విజయ్ వెళ్లకూడదని తెలిపారు.

కోవై కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ కలెక్టర్ కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా 23వ సారిగా మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. సమాచారం మేరకు బాంబు స్క్వాడ్, పోలీసులు కలెక్టరేట్‌లో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దర్యాప్తు చేస్తున్నారు.

పుదుచ్చేరిలో నూతన సంవత్సర వేడుకలకు 2వేల మంది పోలీసులతో భద్రత

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం వేడుకలకు పుదుచ్చేరిలో 2వేల మంది పోలీసులు భద్రతా విధులు చేపట్టనున్నారు. బీచ్‌రోడ్డులో ప్రభుత్వ పర్యాటకశాఖ తరఫున పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు పుదుచ్చేరికి చేరుకోవడంతో హోటళ్లు, అతిథిగృహాలు, రిసార్టులు నిండిపోయాయి. వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతోంది. పుదుచ్చేరి సరిహద్దులో బయటి రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను తనిఖీ తర్వాతే అనుమతిస్తామని డీఐజీ సత్యసుందరం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు 50 నిఘా కెమెరాలు అమర్చామన్నారు. ద్విచక్రవాహనాల్లో ముగ్గురు ప్రయాణించకూడదని, బైక్‌లపై రేస్‌లు చేయకూడదని హెచ్చరించారు.

యువతను హింసా మార్గంలో నడుపుతున్న డీఎంకే

ఓ.పన్నీర్‌సెల్వం

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే ప్రభుత్వం యువకులను హింసా మార్గంలో నడుపుతోందని మాజీ ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వం ఆరోపించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్ర యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి, ప్రశాంతమైన వాతావరణం తదితరాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. అయితే డీఎంకే ప్రభుత్వం ఇందులో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా డ్రగ్స్ చలామణి జరుగుతోందని, శాంతిభద్రతలు క్షీణించాయని తెలిపారు. ఇందుకు తిరుత్తణి ఘటనే ఉదాహరణగా తెలిపారు.

మెట్రో రైళ్ల సేవలకు అంతరాయం

టీనగర్, న్యూస్‌టుడే: సాంకేతిక లోపం కారణంగా మంగళవారం ఉదయం చెన్నై మెట్రో రైళ్ల సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా సెంట్రల్ నుంచి కోయంబేడు మీదుగా విమానాశ్రయానికి నేరుగా నడిచే రైళ్లను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు సీఎంఆర్‌ఎల్ ప్రకటించింది. ప్రయాణికులు ఆలందూర్ స్టేషన్‌లో దిగి మరో ప్లాట్‌ఫారానికి వెళ్లి రైళ్లను ఎక్కాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులు గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా లగేజీతో విమానాశ్రయానికి వెళ్లేవారు, వృద్ధులు రైళ్లు మారాల్సి రావడంతో అవస్థలు పడ్డారు.

విగ్రహాలు అప్పగించాలి

దేవతా ప్రతిమలు

రాగి పలకలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: మయిలాడుతురై జిల్లా సీర్కాళిలో ధర్మపురం ఆధీనంకు సొంతమైన సట్టైనాథర్ ఆలయాన్ని ఆధీనం 27వ గురుమహా సన్నిధానం శ్రీలశ్రీ కయిలై మాసిలామణి దేశిక జ్ఞానసంబంధ పరమాచార్య స్వాములు దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీర్కాళి ఆలయంలో 2023లో కుంభాభిషేకం సందర్భంగా రాగి పలకలు, దేవతా విగ్రహాలు దొరికాయన్నారు. వాటిని ఆధీనానికి అప్పగించడానికి బదులు ఆలయంలోని ప్రత్యేక గదిలో ఉంచి సీలు వేశారన్నారు. వాటిని ధర్మపురం ఆధీనానికి అప్పగిస్తే అందరూ తిలకించేలా గ్యాలరీ ఏర్పాటు చేస్తామన్నారు.

అది నిజమైన సమావేశం కాదు: మాజీ ఎమ్మెల్యే కార్తి

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లాలో పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ నేతృత్వంలో జరిగిన సర్వసభ్య సమావేశం నిజయమైనది కాదని అన్బుమణి మద్దతుదారుడు, మాజీ ఎమ్మెల్యే కార్తి ఆరోపించారు. మంగళవారం ఆయన సేలంలో విలేకర్లతో మాట్లాడారు. రామదాస్‌కు తప్పుడు సమాచారం అందించి పార్టీని చీల్చాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యేలు జీకే మణి, అరుళ్ పథకం ప్రకారం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అన్బుమణిని తక్కువ చేసి మాట్లాడటం సరికాదన్నారు.

దిల్లీ సీబీఐ కార్యాలయంలో టీవీకే నిర్వాహకుల హాజరు

బుస్సి ఆనంద్, నిర్మల్ కుమార్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ దుర్ఘటన వ్యవహారంపై దిల్లీ సీబీఐ కార్యాలయంలో రెండో రోజు మంగళవారం టీవీకే నిర్వాహకులు హాజరయ్యారు. సోమవారం హాజరైన టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ ఎన్నికల ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున్, ఉమ్మడి ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్, కరూర్ జిల్లా కార్యదర్శి మదియళగన్ తదితరులను 8 గంటలకుపైగా విచారించారు.

నిషేధిత దుకాణాల్లో ఔషధ విక్రయాలు

పుదువైలో అన్నాడీఎంకే ఆందోళన

మందులు పడేస్తున్న అన్బళగన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి బుస్సి వీధిలో నిషేధం విధించిన మూడు ఫార్మసీలలో మందులు విక్రయిస్తుండటంతో అన్నాడీఎంకే రాష్ట్ర కార్యదర్శి అన్బళగన్ నేతృత్వంలో మంగళవారం ఆందోళన చేశారు. దుకాణాల్లోని మందులు బయటికి విసిరేసి వాటిని మూసేశారు. ఫార్మసీల్లో నకిలీ మందులు విక్రయించొద్దని, ప్రజల జీవితాలతో ఆటలాడొద్దని ఆయన కోరారు.

ప్రమాదం జరిగిన వెంటనే లైసెన్సు స్వాధీనం చేసుకోకూడదు: మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవింగ్ లైసెన్సు స్వాధీనం చేసుకోవడం సరికాదని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం తెలిపింది. దిండిగల్, తిరుచ్చి ప్రభుత్వ రవాణా సంస్థల డ్రైవర్లు దాఖలు చేసిన పిటిషన్‌లో ...తాము బస్సులు నడుపుతుండగా ప్రమాదం జరిగిందని, తమ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పిటిషన్లపై జస్టిస్ జీఆర్ స్వామినాథన్ సోమవారం విచారణ జరిపారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రమాదం జరిగినప్పుడు విచారించి, సంబంధిత వ్యక్తులు వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇచ్చాకే స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే దర్యాప్తు ప్రారంభంలోనే డ్రైవింగ్ లైసెన్సు స్వాధీనం చేసుకోవడం సరికాదని, పిటిషనర్ల లైసెన్సులను వెంటనే అప్పగించాలన్నారు.

పథకాల అమలుపై దృష్టి సారిస్తున్నాం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పథకాల అమలుపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం మంగళవారం కరువడికుప్పంలో జరిగింది. పలువురిని రంగసామి జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ... ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని చెప్పారు.

(c) eenadu

తిరువణ్ణామలై: గరుడ వాహనంపై భూత నారాయణుడు ● కాంచీపురం: స్వర్గద్వారం గుండా భక్తులకు దర్శనమిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత అష్టభుజ పెరుమాళ్ ● వేళచ్చేరి: గోవిందరాజ పెరుమాళ్ ● ఊత్తుకోట: అలంకరణలో సుందర వరదరాజ పెరుమాల్ ● టీనగర్: విద్యుద్దీపాలంకరణలో జీఎన్ చెట్టి రోడ్‌లోని పద్మావతి అమ్మవారి ఆలయం ● వేళచ్చేరి: అలంకరణలో రాధాకృష్ణులు

వైకుంఠవాసా.. గోవిందా..

కాంచీపురం, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైష్ణవాలయాల్లో మంగళవారం వైకుంఠ ద్వారాన్ని తెరిచారు. కాంచీపురంలోని అష్టభుజ పెరుమాళ్ ఆలయంలో మంగళవారం తెల్లవారు జామున స్వామివారు దేవేరులతో కలిసి స్వర్గ ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ■ **వేళచ్చేరి:** కడలూర్ జిల్లా చిదంబరం నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలోని గోవిందరాజ పెరుమాళ్ ఆలయంలో మంగళవారం తెల్లవారు జామున పరమపద వాసల్‌గా పిలువబడే వైకుంఠ ద్వారాన్ని అర్చకులు తెరిచారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక తిరుమంజనం, పూజలు నిర్వహించి వైకుంఠ ద్వారం గుండా బయటకు తీసుకొచ్చారు. పెద్ద ఎత్తున గుమిగూడిన భక్తులు దర్శించుకున్నారు. ■ **ఊత్తుకోట:** తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోటలోని శ్రీ సుందరవల్లి సమేత సుందర వరదరాజ పెరుమాల్ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున 4 గంటలకు స్వర్గవాసల్ తెరవగా పెద్ద సంఖ్యలో భక్తులు లోనికి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. ■ **పళ్లిపట్టు:** తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టులోని శ్రీదేవి, భూదేవి సమేత వరద నారాయణ పెరుమాళ్ ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజామున ఆలయాన్ని తెరిచారు. వైకుంఠ ద్వారం గుండా భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు. ■ **తిరువణ్ణామలై:** తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేణుగోపాలస్వామి సన్నిధిలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ■ **తిరువణ్ణామలై:** తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయ మాడ వీధిలో ఉన్న భూత నారాయణస్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుక జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగించారు. ■ **వేలూరు:** వేలూరు సమీపం పల్లికొండ వద్ద ఉన్న ఉత్తర రంగనాథస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి నాగాభరణంతో భక్తులను అనుగ్రహించారు. ■ **వేళచ్చేరి:** చెంగల్పట్టు జిల్లా షోలింగనల్లూరు ఈసీఆర్ అక్కరై ప్రాంతంలోని ఇస్కాన్ ఆలయంలో దేవతా ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

టీనగర్, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నైలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని దేవాలయాలు భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. టీనగర్ వెంకటనారాయణ రోడ్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున 3 గంటలకే వైకుంఠ ద్వారం తెరుచుకుంది. విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల విదేశీ పుష్పాలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలయ స్థానిక సలహా మండలి మాజీ అధ్యక్షులు శ్రీకృష్ణతో పాటు నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ■ చెన్నై జీఎన్ చెట్టి రోడ్‌లోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలోనూ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారికి ఉదయాన్నే సుప్రభాత సేవ, తోమాల సేవ నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమ్మవారు ప్రత్యేక వస్త్రాలు, ఆభరణాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ సూపరింటెండెంట్ పుష్పలత ఆధ్వర్యంలో నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు.

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవకు స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తీశ్వర స్వామిని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ఏఈవో మోహన్, స్థానిక 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆలయం తరఫున తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తారాసురం ఆలయాన్ని దర్శించిన కేంద్ర మంత్రి

ఆలయ ప్రాంగణంలో మంత్రి జైశంకర్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా కుంభకోణంలోని తారాసురంలో చోళులు నిర్మించిన ఐరావతీశ్వర ఆలయం ఉంది. ఈ క్షేత్రాన్ని మంగళవారం కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ దర్శించారు. ఆలయ శిల్ప సౌందర్యాన్ని తిలకించారు. అనంతరం స్వామిమలై ఆలయాన్ని సందర్శించారు. తర్వాత గంగైకొండ చోళపురానికి వెళ్లారు. జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు ఆలయాలను ఆయన దర్శించనున్నట్లు అధికారులు తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పింఛను పథకాల గురించి అధ్యయన నివేదికను ఆ కమిటీ ఛైర్మన్ గగన్‌దీప్ సింగ్ బేడీ మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందజేశారు. చిత్రంలో మంత్రి తంగం తెన్నరసు, సీఎస్ మురుగానందం తదితరులు ఉన్నారు.
- న్యూస్‌టుడే, చెన్నై

భూసేకరణ ఆపేయాలి

కలెక్టరేట్‌కు వస్తున్న రైతులు

వేలూరు, న్యూస్‌టుడే: కాట్పాడి నియోజకవర్గంలోని మహిమండలం వద్ద సిప్కాట్ ఏర్పాటుకు వ్యవసాయ భూములు సేకరించకూడదని రైతులు వ్యతిరేకిస్తున్నారు. జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఇప్పటికే వివిధ ప్రాజెక్టుల కోసం సాగు భూములను సేకరించారని గుర్తుచేశారు. భూసేకరణ వెంటనే ఆపేయాలని కలెక్టర్ సుబ్బులక్ష్మికి వినతిపత్రం అందించారు.

క్రీడా ఉపకరణాల పంపిణీ

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తమిళనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కలైజ్ఞర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మంగళవారం ఈరోడ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. తిరునెల్వేలి జిల్లా పాళయంగోట్టయ్ వివోసీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సభాపతి అప్పావు క్రీడాకారులకు కిట్లను అందజేశారు.

ధర్మపురిలో జోరుగా మట్టి కుండల తయారీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ధర్మపురిలో మట్టి కుండల తయారీ ముమ్మరంగా సాగుతోంది. పండుగ రోజు మట్టి కుండలో పొంగలి వండి సూర్యుడిని ఆరాధించడం ఆనవాయితీ. ధర్మపురి జిల్లా అదియమాన్ కోట్టై, కృష్ణాపురం, ధర్మపురి నగరంలోని కుప్పాగౌండర్ వీధి, పెన్నాగరం సమీపంలోని నలపరంపట్టి తదితర ప్రాంతాలలో తయారు చేస్తున్నారు. ప్రస్తుతం తయారు చేస్తున్న కుండలు రెండు, మూడు రోజులలో ధర్మపురి తదితర ప్రాంతాల్లో విక్రయిస్తామని తయారీదారులు తెలిపారు.

రెండో రోజుగా పులుల గణన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సత్యమంగళం పులుల అభయారణ్యంలోని సత్యమంగళం, ఆసనూర్‌వలైక్కోట్టైలోని 10 అటవీ సర్కిళ్లలో పులుల గణన పనులు రెండో రోజుగా కొనసాగాయి. బన్నారి అటవీ ప్రాంతంలో పనులు చేపడుతున్న సమయంలో అరుదైన నక్షత్ర తాబేలును అటవీశాఖ సిబ్బంది గుర్తించారు. వన్య ప్రాణుల గణన రిజిస్టర్‌లో నమోదు చేశారు. నక్షత్ర తాబేళ్లు వన్య మృగాల ఉమ్మిని ఆహారంగా తీసుకుంటాయని తెలిపారు. తద్వారా అక్కడ చిరుతలు, పులులు సంచారాన్ని నిర్ధారించారు.

ప్రవాస తమిళుల దినోత్సవ నిర్వహణపై సమాలోచన

సైదాపేట,: ప్రవాస తమిళుల దినోత్సవం-2026 ఘనంగా నిర్వహించడంపై సమాలోచన మంగళవారం చెన్నై సచివాలయంలో జరిగింది. ప్రవాస తమిళులు, మైనారిటీల సంక్షేమశాఖ మంత్రి నాజర్ అధ్యక్షత వహించారు. ఇందులో ప్రజా పునారావాస విభాగ కార్యదర్శి రీటా హరీష్ తక్కర్, ప్రవాస తమిళుల సంక్షేమ విభాగ కమిషనర్ వళ్లలార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపంలోని శ్రీపురంలో శ్రీశక్తి అమ్మన్ 50వ పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. శ్రీనారాయణి గ్రూప్ డైరెక్టర్ బాలాజీ పోటీలు ప్రారంభించారు. వేలూరు పరిసరాలకు చెందిన 100 మందికిపైగా బాలబాలికలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు, ధ్రువీకరణపత్రాలు అందించారు.

రోడ్డు బాగు చేయాలని రాస్తారోకో

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీపం వయలూరులో సుమారు 6వేల మంది నివసిస్తున్నారు. గ్రామంలో పదేళ్ల క్రితం నిర్మించిన రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి. రోడ్లను బాగు చేయాలని గ్రామస్థులు కడంబత్తూరు బీడీవో కార్యాలయంలో విన్నవించినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇందుకు నిరసనగా మంగళవారం వయలూరు రోడ్డులో రాస్తారోకో చేపట్టారు.

బిడ్డను కనే ఆలోచన లేదు: వరలక్ష్మి

చెన్నై, న్యూస్‌టుడే: సినీ నటుడు శరత్‌కుమార్ కుమార్తె, నటి వరలక్ష్మికి పెళ్లయిన నేపథ్యంలో బిడ్డను కనే ఆలోచన లేదంటూ తన సామాజిక మాధ్యమ పేజీలో వెల్లడించారు. ఓ బిడ్డను కనడం ద్వారా మాత్రమే మాతృత్వాన్ని పొందగలమని చెప్పలేమన్నారు. తనకు ఇప్పుడు బిడ్డను కనే ఆలోచన లేదని, భవిష్యత్తులో అభిప్రాయం మారవచ్చని తెలిపారు. ఇప్పటికే చెల్లెలు, మిత్రులు, శునకాలకు అమ్మగా ఉన్నానని, ఈ నేపథ్యంలో మరో బిడ్డకు అమ్మగా మారలేనని పేర్కొన్నారు. ఒకరు బిడ్డను కనకూడదని నిర్ణయిస్తే అదే బెస్ట్ పేరెంటింగ్ నిర్ణయంగా ఉంటుందని తెలిపారు.

మంచి సందేశాత్మక చిత్రం సిరై: శంకర్

చెన్నై, న్యూస్‌టుడే: సురేశ్ రాజకుమారి దర్శకత్వంలో విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రలో నటించిన 'సిరై' చిత్రం క్రిస్మస్‌కు విడుదలైన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని చూసి పలువురు సినీ రంగ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలో దిగ్గజ దర్శకుడు శంకర్ తన 'ఎక్స్'లో... 'సిరై' ఓ మంచి చిత్రమన్నారు. చిత్రంలోని పలు సన్నివేశాలు తన కళ్లను చెమర్చేలా చేశాయని, అన్ని కథాపాత్రలు మనసులో నిలబడేలా నటులు నటించారని తెలిపారు. విక్రమ్ ప్రభు క్యారెక్టరు చిత్రమంతా దృఢత్వంతో కనిపించగా అక్షయ్‌కుమార్, అనిషా నటన ఆ కథాపాత్రల అమాయకత్వాన్ని ప్రతిబింబించాయని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్తమ చిత్రాన్ని నిర్మించిన లలిత్‌కుమార్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. దర్శకత్వం వహించిన తొలి చిత్రంతోనే సురేశ్ రాజకుమారి తనను నిరూపించుకున్నారని తెలిపారు. క్లైమాక్స్‌లోని సన్నివేశం చెప్పిన సందేశం దృఢమైనదని, అత్యంత అవసరమని పేర్కొన్నారు. తమిళ సినిమా ఈ ఏడాది ఓ ఉత్తమ విజయంతో పూర్తి చేసుకుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఐటీఐ విద్యార్థుల మృతి

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా ఇడిందకర్రై సమీపం పెరియతాళై కాలనీకి చెందిన యోసువా(21), సాలమన్(20) ఐటీఐ చదువుతున్నారు. సోమవారం రాత్రి ఇద్దరూ ద్విచక్ర వాహనంపై ఉవరి ప్రాంతం నుంచి ఇంటికి వెళ్తూ ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో లారీ ఢీకొనడంతో దూరంగా పడ్డారు. గాయపడిన వారిని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు తెలిపారు. ఉవరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి...

రాజశేఖర్ (పాతచిత్రం)

పెరియపాళ్యం: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం పనపాక్కానికి చెందిన రాజశేఖర్(34) ద్విచక్ర వాహనంపై మంగళవారం వెంగల్ బయలుదేరాడు. వడమదురైలో ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు పెరియపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి పడి కార్మికుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీపం కీళచ్చేరిలోని ప్రైవేటు కార్మాగారంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహేశ్ పాశ్వాన్(58) కార్మికుడిగా పనిచేస్తున్నారు. ఈయన మంగళవారం భవనంపై నిలబడి పనిచేస్తుండగా అదుపుతప్పి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తోటి కార్మికులు మప్పేడు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు...

కిశోర్ (పాతచిత్రం)

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వేలూరు నగరంలోని జీవానగర్‌కు చెందిన నందగోపాల్ మాజీ సైనికుడు. ఈయనకు భార్య నిశాంతి, ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు కిశోర్(14) ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా సోమవారం బాలుడు స్నేహితులతో కలిసి ఇంటి సమీపంలో క్రికెట్ ఆడటానికి వెళ్లాడు. ఆట ముగిసిన తరువాత సమీపంలో ఉన్న బావి వద్దకు ఒంటరిగా స్నానానికి వెళ్లాడు. అక్కడ కాలుజారి బావిలో పడ్డాడు. ఈత రాకపోవడంతో మునిగిపోయాడు. కుమారుడు ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో తల్లి బాగాయం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మంగళవారం ఉదయం బావిలో కిశోర్ మృతదేహం తేలింది. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

లారీ ఢీకొని విశ్రాంత రైల్వే ఉద్యోగి...

అరక్కోణం: రాణిపేట జిల్లా అరక్కోణం పట్టణం ఏబీఎం చర్చి ప్రాంతానికి చెందిన నరసింహులు(66) విశ్రాంతి రైల్వే ఉద్యోగి. ఈయన మంగళవారం పింఛను తీసుకోవడానికి ద్విచక్ర వాహనంపై షోలింగర్ రోడ్డులోని ఎస్‌బీఐ బ్యాంకుకు బయల్దేరారు. బ్యాంక్ సమీపంలోని పెట్రోలు బంకులో డీజిల్ కొట్టించుకుని బయటకు వస్తున్న లారీ నరసింహులు బైకెను ఢీకొంది. ప్రమాధంలో నరసింహులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమర్టానికి తరలించి లారీ డ్రైవర్‌ని అరెస్టు చేశారు.

వివాహిత హత్య

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా ఏర్కాడు సమీపం సూరమంగళం గ్రామానికి చెందిన షణ్ముగం(32), సుమతి(30) దంపతులు. సుమతి ఇటీవల అదృశ్యమవడంతో కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో.. ఆమెకు స్థానికంగా నివసిస్తున్న వెంకటేశ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిసింది. సుమతితో ఏర్పడిన గొడవ కారణంగా వెంకటేశ్ ఇటీవల ఆమెను గొంతు నులిమి హత్య చేశాడని,య మృతదేహాన్ని ఏర్కాడు కొండ ప్రాంతంలోని లోయలో విసిరేశాడని గుర్తించారు. అతనిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు.

బస్సు కిందపడి వృద్ధురాలు...

వేలూరు: తిరుపత్తూరు సమీపంలోని వాణియంబాడి మదనంచ్చేరి గ్రామానికి చెందిన సాలమ్మాళ్(60) పువ్వులు అమ్ముతుండేది. నిత్యం తెల్లవారుజామున గ్రామం నుంచి వాణియంబాడికి వచ్చి పువ్వులను విక్రయించి వెళుతుండేది. సోమవారం సాయంత్రం వాణియంబాడి నుంచి వేలతికమణిపెండకు వెళ్తున్న ప్రైవేటు మినీ బస్సు ఎక్కేందుకు ప్రయత్నించింది. అదుపుతప్పి కిందపడటంతో బస్సు ఆమెపై నుంచి వెళ్లింది. సాలమ్మాళ్‌కు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. వాణియంబాడి పోలీసులు కేసు నమోదు చేసుకుని బస్సు డ్రైవర్ మెహన్(42)ను అరెస్టు చేశారు.

క్రైం కార్నర్

కాపలాదారుడి ఆత్మహత్య

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం పాలవాక్కానికి చెందిన మురళి(51) తేర్వాయ్‌కండ్రిగై సిప్కాట్ పారిశ్రామికవాడలోని ఓ ప్రైవేటు కంపెనీలో కాపలాదారుడిగా పనిచేస్తున్నారు. ఈయనకు భార్య ఎళిల్‌శీలి, ఇద్దరు కుమార్తెలున్నారు. కుమార్తెలకు ఇటీవల వివాహం జరిగింది. ఇందుకోసం మురళి ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకున్నారు. నెలవారీ వాయిదాలు సరిగా కట్టకపోవడంతో ఫైనాన్స్ సంస్థకు చెందిన ఇద్దరు వ్యక్తులు మంగళవారం మురళి ఇంటికి వెళ్లారు. పరువు పోతుందన్న భయంతో మురళి ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఊత్తుకోట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి మందలించడంతో ప్లస్‌టూ విద్యార్థిని...

శుభశ్రీ (పాతచిత్రం)

వేళచ్చేరి: విళుప్పురం జిల్లా విక్రవాండి సమీపం కీళ్‌కొండై గ్రామానికి చెందిన సురేష్, శాంతి దంపతులు. వీరి కుమార్తె శుభశ్రీ (17) చింతామణి ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలలో ప్లస్‌టూ చదువుతోంది. అర్ధవార్షిక పరీక్షలు ముగియడంతో ప్రస్తుతం పాఠశాలకు సెలవులు ఇచ్చారు. ఇదిలా ఉండగా సోమవారం ఇంట్లో పనిచేయమని శాంతి కుమార్తెను మందలించినట్లు తెలుస్తోంది. దీంతో మనస్తాపానికి గురైన బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విక్రవాండి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.

గాలిపటం కోసం రైలు పైకెక్కిన బాలుడు విద్యుదాఘాతానికి గురై గాయాలు

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నై వ్యాసర్‌పాడి ప్రాంతం సత్యమూర్తి నగర్‌కు చెందిన 12ఏళ్ల బాలుడు స్నేహితులతో కలిసి గాలిపటం ఎగురవేస్తున్నాడు. ఈ క్రమంలో గాలిపటం దారం తెగి వ్యాసర్‌పాడి గూడ్స్ షెడ్ సమీపంలోని రైల్వే విద్యుత్ తీగలకు చిక్కుకుంది. తీగలు ఎత్తులో ఉండటంతో బాలుడు అక్కడ నిలిపి ఉంచిన ఓ రైలు బోగీ పైకి ఎక్కాడు. గాలిపటాన్ని తీసే క్రమంలో పైన ఉన్న హై ఓల్టేజీ విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని స్థానికులు కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

వంతెన పైనుంచి దూకిన యువకుడికి గాయాలు

వంతెనపై నుంచి దూకుతున్న యువకుడు

మామల్లపురం, న్యూస్‌టుడే: ఆవడి సమీపం నెమిలిచ్చేరి క్రాస్‌లోని వడలూర్-మీంజూర్ ఔటర్ రింగ్ రోడ్డులో సుమారు 60 అడుగుల ఎత్తైన వంతెన ఉంది. మంగళవారం ఉదయం దీని పైనుంచి పోలీసులు వారిస్తున్నా ఓ యువకుడు ఇంటర్నెట్ తీగలను పట్టుకొని కిందకు దూకడానికి యత్నించాడు. ఈ క్రమంలో అతని బరువుకు తీగలు తెగడంతో రోడ్డుపై పడ్డాడు. తీవ్రంగా గాయపడటంతో పోలీసులు ఆస్పత్రికి తరలించారు.

నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి డబ్బులు లేక దోపిడీ

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా పశ్చిమ తాంబరం రంగాపురం ప్రాంతానికి చెందిన మైఖేల్(55) విశ్రాంత సైనికుడు. ప్రస్తుతం గిండిలోని ఎస్‌బీఐ బ్యాంకులో సెక్యూరిటీగా పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి నడిచి వెళుతుండగా తాంబరం బస్టాండు వద్ద వెంబడించిన నలుగురు యువకులు ఆయనపై దాడి చేసి ఖరీదైన సెల్‌ఫోన్ లాక్కెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తాంబరం పోలీసులు దర్యాప్తు జరిపి నిందితులు చెన్నై సెంట్రల్‌కు చెందిన రవిభారతి, గూడువాంజేరికి చెందిన కుమరేశన్, కృష్ణగిరి జిల్లాకు చెందిన హరిహరన్, శ్రీపెరుంబుదూర్‌కు చెందిన మునుసామిని అరెస్టు చేశారు. నూతన సంవత్సర వేడుకలు స్టార్ హోటల్‌లో జరుపుకోవడానికి డబ్బులు లేకపోవడంతో దోపిడీకి పాల్పడినట్లు చెప్పారు. అనంతరం వారిని తాంబరం కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

చెరకు తోట దగ్ధం

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం లచ్చివాక్కానికి చెందిన రవి కుమార్ రైతు. ఈయన 15 ఎకరాల్లో చెరకు సాగు చేశారు. పంటపై తక్కువ ఎత్తులో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. మంగళవారం బలమైన గాలి వీచడంతో విద్యుత్తు తీగలు ఒకదానికొకటి రాసుకుని నిప్పు రవ్వలు రాలి పడటంతో చెరకు తోట దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సుమారు 6 గంటలపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈలోగా తోట పూర్తిగా దగ్ధమైంది. ఊత్తుకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగం పేరిట రూ.6.30లక్షల మోసం హెచ్‌ఎంపై దంపతుల ఫిర్యాదు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపం పూటుతాకు వద్ద ఉన్న ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల్లో 2022లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన ఎబినేజర్‌తో అదే ప్రాంతానికి చెందిన ఎయిల్‌వానన్(31), అతని భార్య కన్మణి(29)కి స్నేహితుడి ద్వారా పరిచయం ఏర్పడింది. ఎబినేజర్ భార్యాభర్తలకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి రూ.6.30లక్షలు తీసుకున్నాడు. నాలుగేళ్లయినా ఉద్యోగం ఇప్పించకపోవడంతో దంపతులు వారిచ్చిన డబ్బులు తిరిగివ్వాలని ఎబినేజర్‌ను అడిగారు. దీంతో అతను ఇద్దరిని హత్య చేస్తానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో భార్యాభర్తలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

పోక్సో కేసులో కార్మికుడికి 20 ఏళ్ల జైలుశిక్ష

వేలూరు, న్యూస్‌టుడే: విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. వేలూరు జిల్లా గుడియాత్తం సమీపంలోని అగ్రహారం రంగసముద్రం గ్రామానికి చెందిన ఆనందకుమార్(23) తోళ్ల పరిశ్రమలో పనిచేసేవాడు. పేర్నాంబట్టు ప్రాంతానికి చెందిన 17ఏళ్ల ప్లస్‌టూ విద్యార్థినిని ప్రేమించాడు. పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి 2024 ఆగస్టులో అత్యాచారం చేశాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేర్నాంబట్టు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆనందకుమార్‌ను అరెస్టు చేశారు. కేసు విచారణ సోమవారం వేలూరు పోక్సో కోర్టులో జరిగింది. ఆనందకుమార్‌పై అభియోగాలు రుజువైన నేపథ్యంలో న్యాయమూర్తి రాధాకృష్ణన్ నిందితుడికి 20ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మరో రెండేళ్ల అదనంగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు.

కుమార్తె ప్రేమ నచ్చని తల్లిదండ్రులు సైనైడ్ తాగి ఆత్మహత్యాయత్నం

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు సమీపంలోని బత్తూరు ప్రాంతానికి చెందిన పప్పురికన్(50) నగల వ్యాపారి. ఈయన కుమార్తె(23) జోలార్‌పేట సమీపంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిప్లొమా నర్సింగ్ చదివే సమయంలో ఓ యువకుడితో ప్రేమలో పడింది. విషయం తెలిసి యువతి తల్లిదండ్రులు మందలించారు. అనంతరం కుమార్తెను ఉన్నత చదువుల కోసం కోయంబత్తూరులోని ఓ కళాశాలలో చేర్పించారు. ఆమె ప్రేమను కొనసాగిస్తూనే ఉంది. సెలవులకు ఇటీవల యువతి ఇంటికొచ్చింది. పప్పురికన్ నగల తయారీకి ఉపయోగించే సైనైడ్‌ను దానిమ్మ రసంలో కలిపి భార్య, కుమార్తెకు ఇచ్చి తానూ తాగాడు. చేదుగా ఉందని కుమార్తె రసాన్ని కిందపారబోసింది. తండ్రిని ప్రశ్నించగా.. ఆమె ప్రేమ వ్యవహారం నచ్చలేదని అందుకే ముగ్గురం ఒకేసారి చనిపోయేందుకు రసంలో సైనైడ్ కలిపానని చెప్పారు. వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్‌చేసి తల్లితండ్రిని తిరుపత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లింది. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం కృష్ణగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉన్నారు. తిరుపత్తూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

హాస్టల్ స్నానాల గదిలో రహస్య కెమెరా పెట్టిన ప్రేమజంటపై గూండా చట్టం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా ఉత్తనపల్లి సమీపం లాలిక్కల్ గ్రామంలో ప్రైవేట్ మహిళా వసతిగృహం ఉంది. ఇందులోని స్నానపు గదిలో రహస్య కెమెరా అమర్చిన కేసులో అక్కడే ఉంటున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన నీలుకుమారి గుప్తా(22), పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఆమె ప్రియుడు రవిప్రతాప్ సింగ్(29)ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరిని గూండా చట్టం కింద అరెస్ట్ చేయాలని జిల్లా ఎస్పీ తంగదురై కలెక్టరుకు సిఫారసు చేశారు. ఆ మేరకు కలెక్టర్ దినేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం రవిప్రతాప్ సింగ్‌ని సేలం సెంట్రల్ జైలుకి, నీలుకుమారి గుప్తాని కోవై మహిళా జైలుకి తరలించారు.

రూ.2 కోట్ల విలువైన ఓజీ గంజాయి స్వాధీనం

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై నార్త్ బీచ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు సోమవారం ప్యారిస్ రాజాజీ సాలైలోని ఓ టీ దుకాణం వద్ద నిఘా ఉంచారు. అప్పుడు కారు, ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులపై అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న సంచిని తనిఖీ చేసి రూ.2 కోట్ల విలువైన 2.3 కిలోల ఓజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి అమ్రుద్దీన్, నవీన్ కుమార్‌లను అరెస్టు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

క్రీడలతో మానసికోల్లాసం: ఎస్పీ

మాట్లాడుతున్న ప్రతాప్ శివకిశోర్; చిత్రంలో ఆశ్రం సీఈవో కె.హనుమంతరావు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం శ్రీకాంత్, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమి డైరెక్టర్ శ్రీనివాస వర్మ, 'ఈనాడు' తాడేపల్లిగూడెం యూనిట్ ఇన్‌ఛార్జి ఎన్.శ్రీనివాసులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక వికాసంతో పాటు మానసికోల్లాసం పొందవచ్చని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్-2025 ఆధ్వర్యంలో.. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుమల ఐఐటీ, మెడికల్ అకాడమి సహకారంతో.. స్థానిక ఆశ్రం వైద్య కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. సీనియర్ల విభాగంలో ఏలూరు రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జూనియర్ల విభాగంలో నూజివీడు ట్రిపుల్ ఐటీ జట్లు విజయం సాధించాయి. ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్ల క్రీడాకారులకు ట్రోఫీలు అందజేశారు.

విజేతల వివరాలు 6లో

ద్వారకాతిరుమల ఈవోగా భద్రాజీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఈవోగా వై.భద్రాజీకి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఈవోగా పనిచేస్తున్న ఎన్‌వీఎస్ఎన్ మూర్తి ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం డిప్యూటీ ఈవోగా పనిచేస్తున్న వై.భద్రాజీని పూర్తి అదనపు బాధ్యతలతో ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జనవరి 1 నుంచి ఈయన బాధ్యతలు స్వీకరిస్తారు.

నేటి నుంచి మొఖాసాకలవపూడి రైల్వేగేటు మూత

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం మొఖాసాకలవపూడి శింగనపూడి రోడ్డులోని రైల్వే గేటును ఏడు రోజుల పాటు మూసివేస్తున్నట్లు సెక్షన్ ఇంజినీరు అబ్దుల్ రహమాన్ తెలిపారు. గేటు, ట్రాక్ మరమ్మతుల కారణంగా ఈ నెల 31 ఉదయం 7 గంటల నుంచి జనవరి 6 సాయంత్రం 5 గంటల వరకు మూసి ఉంచుతున్నట్లు వివరించారు. రైతులు, గ్రామస్థులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించాల్సిందిగా కోరారు.

కనులారా దర్శించి.. మనసారా పులకించి..

పోటెత్తిన శేషాచల క్షేత్రం

స్వామికి గరుడోత్సవం, అంతరచిత్రంలో వెండి వాహనంపై శ్రీవారు

వీఐపీ గేటు వద్ద కిక్కిరిసిన భక్తులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన ద్వారకా తిరుమల భక్తజన సంద్రమైంది. గరుడ వాహనంపై సర్వాలంకార భూషితుడైన శ్రీనివాసుడిని ఉత్తర ద్వారం నుంచి దర్శించిన భక్తకోటి పులకించింది. తెల్లవారుజామున 4 గంటలకు అర్చకులు, పండితులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయిదు గంటల సమయంలో ఉత్తర ద్వారాలు తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం గర్భాలయంలోని శ్రీవారి నిజ రూప దర్శనం చేసుకున్నారు. 8 గంటల తర్వాత గరుడ వాహనంపై స్వామి పురవీధుల్లో ఊరేగారు. గోవిందస్వాములు స్వామిని దర్శించి ఇరుముడులు సమర్పించారు. వీఐపీల తాకిడి ఎక్కువగా ఉండటంతో సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు 5 గంటలకు పైగా పట్టింది. ఎమ్మెల్యే, ఈవో, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించి అల్పాహారం, మంచినీరు, చిన్నారులకు పాలు అందాయా లేదా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు.

పసుపుతో అలంకరించి.. భక్తితో పూజించి!

అమ్మవారికి పూజలు

ఏలూరు తూర్పువీధి గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం మేడల ప్రాంగణంలో వేదికపై అమ్మవారిని కొలువుదీర్చారు. పుష్పాలు, పసుపు కొమ్ములతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య సామూహిక పసుపు కొమ్ముల పూజలు చేశారు. మేడల ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. జాతర కమిటీ కన్వీనర్ వంకినేని భానుప్రకాశ్ పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

పాల్గొన్న మహిళలు

ఆక్వా.. వహ్వా

ఉమ్మడి పశ్చిమలోనే 50 శాతం సాగు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆక్వా రంగం అనగానే రాష్ట్ర వ్యాప్తంగా ఠక్కున గుర్తొచ్చేది ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా. సాగులో రాష్ట్ర వాటా దేశంలో 70 శాతం కాగా రాష్ట్రంలో జిల్లా 50 శాతం ఉంది. 2024-25 ఏడాదిలో జిల్లాల వారీగా ఆక్వా ఉత్పత్తులు ఎంత మేర జరిగాయనే గణాంకాలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. దానిలో ఏలూరు జిల్లా మొదటి స్థానంలో, పశ్చిమ గోదావరి మూడో స్థానంలో నిలిచాయి. ఏలూరులో చేపల ఉత్పత్తి ఎక్కువగా ఉంటే, రొయ్యల సాగులో పశ్చిమ ముందంజలో ఉంది. సముద్ర తీరం ఉండటం వల్ల వివిధ రకాల ఉప్పునీటి రొయ్యలు, చేపలను కూడా సాగు చేస్తున్నారు.

జిల్లాల వారీగా ఉత్పత్తి వివరాలు (టన్నుల్లో)
పశ్చిమ 8.51 లక్షలు
ఏలూరు 12.45 లక్షలు

జిల్లా	మొత్తం విస్తీర్ణం	రొయ్యలు	చేపలు
పశ్చిమగోదావరి	1.30లక్ష ఎకరాలు	80 వేలు	50 వేలు
ఏలూరు	1.60	50 వేలు	1.10 లక్షలు

స్మార్ట్‌గా వ్యాపారులకు టోపీ
స్పిల్ ఛానల్‌లో తప్పిన ప్రమాదం 6లో

సాకారానికి శ్రీకారం

అభివృద్ధికి బాటలు వేసిన 2025

ఈనాడు-ఏలూరు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు ప్రయోజనం కలిగే పలు అభివృద్ధి ప్రాజెక్టులు 2025లో పట్టాలెక్కగా మరికొన్ని తుదిదశలో ఉన్నాయి. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని లక్షలాది మంది ప్రజానీకానికి మేలు చేసే ఆరు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం, రెండు జిల్లాల యంత్రాంగం ఈ ఏడాది శ్రీకారం చుట్టింది. లక్ష్యం మేర జరిగేలా తీసుకున్న చర్యలతో ఇప్పటికే పలు పనులు పూర్తి కాగా మరికొన్ని త్వరలో కొలిక్కి రానున్నాయి. వీటిల్లో ప్రధానమైనవి.

నిర్వాసితులకు అండగా..

పోలవరం నిర్వాసితులకు ఒక్క ఏడాదిలో రూ.1900 కోట్ల నష్టపరిహారం, ప్యాకేజీ సొమ్ములు విడుదల చేసి ప్రభుత్వం వారికి అండగా నిలిచింది. పునరావాస కాలనీల్లో పనులను వేగవంతం చేసింది. 79లో 49 కాలనీల్లో పనులు పూర్తయ్యాయి. మిగిలిన కాలనీల్లో పనుల నిర్వహణకు ఈ ఏడాది నవంబరులో రూ.739 కోట్లతో టెండర్లు పిలిచారు. ప్రాజెక్టు పనులు ఈ ఏడాది వేగవంతమయ్యాయి. ఇప్పటికే 88 శాతానికి పైగా పూర్తి చేసి 2027 డిసెంబరు నాటికి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో రేయింబవళ్లు పనులు జరుగుతున్నాయి.

అడ్డుతొలగిన ఆటంకాలు

ఖమ్మం-దేవరపల్లి, జీలుగుమిల్లి-పోలవరం, కైకలూరు-ఆకివీడు-భీమవరం మధ్య జాతీయ రహదారుల నిర్మాణాలకు అడ్డంకిగా ఉన్న కోర్టు కేసులను యంత్రాంగం పరిష్కరించి పనులను వేగవంతం చేశాయి. తాడేపల్లిగూడెం నుంచి భీమవరం వరకు రహదారి విస్తరణకు రూ.99 కోట్లు మంజూరయ్యాయి.

ఇన్నాళ్లకు దారిన పడిందీ

గుంతల రోడ్ల పునరుద్ధరణ, నూతన రహదారుల కోసం ఒక్క ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలోనే ఈ ఏడాది రూ.250 కోట్లు వెచ్చించారు. సంక్రాంతికల్లా మరికొన్ని రహదారులకు మరమ్మతులు చేయాలని ఏలూరు జిల్లాకు రూ.23.10 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాకు రూ.32.33 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో వెయ్యి కి.మీ పరిధిలో గుంతలు పూడ్చారు.

తుది దశలో సర్వే

దశాబ్దాల నాటి కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపటానికి ఈ ఏడాది జూన్‌లో సాధికార కమిటీ పర్యటించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంది. ఇప్పటికే సరిహద్దుల నిర్ధారణకు కొల్లేరు రెండు జిల్లాల పరిధిలో సర్వే ముమ్మరంగా సాగుతోంది. రెండు జిల్లాల పరిధిలో ఉప్పుటేరు చుట్టూ ఆక్రమణలు తిష్ట వేయగా వాటిని కొంతమేర తొలగించి కొల్లేరు నీరు ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్లేలా కాలువల ఆధునికీకరణ పనులు చేశారు.

2 నుంచి నాలుగో విడత రీ సర్వే

64 గ్రామాల్లో నిర్వహణ

ఏలూరు ఆర్‌ఆర్ పేట, న్యూస్‌టుడే: జిల్లాలో జనవరి 2 నుంచి నాలుగో విడత రీ సర్వే ప్రారంభం కానుంది. ఇప్పటికే రెవెన్యూ యంత్రాంగం ఆయా గ్రామాల్లో సభలు నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 22 మండలాల్లో 64 గ్రామాలను ఎంపిక చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం పేరిట అర్ధాంతరంగా చేపట్టిన రీ సర్వేతో కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి. వాటిని సరిదిద్ది రైతులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గతేడాది జనవరిలో తొలి, ఏప్రిల్‌లో రెండు, అక్టోబరులో మూడో విడత రీ సర్వే నిర్వహించింది.

జిల్లా వివరాలిలా..

మండలాలు:	22
ఎంపిక చేసిన గ్రామాలు:	64
మొత్తం భూమి(ఎకరాల్లో):	2,73,962

మూడో విడత పూర్తవ్వకుండా..

మొదటి, రెండో విడతల్లో చిన్న గ్రామాలను ఎంపిక చేశారు. తక్కువ విస్తీర్ణం ఉండటంతో సకాలంలో సాఫీగా సర్వే పూర్తి చేశారు. మూడో విడత నుంచి ఎక్కువ విస్తీర్ణమున్న గ్రామాలను ఎంపిక చేశారు. ఈ విడత పూర్తవ్వకుండానే నాలుగో విడత ప్రారంభిస్తున్నారు. విస్తీర్ణం ఎక్కువ ఉండటం, దూర ప్రాంతాల్లోని యజమానులను పిలిపించడం, భూ విస్తీర్ణం తగిన అధికారి అందనిదా రెండు మూడు సార్లు కొలతలు వేయాల్సి ఉంది. రీ సర్వే గడువు పెంచాలని రైతులు, వీఆర్వోలు, సర్వేయర్లు కోరుతున్నారు.

పెరటి కోడి.. ఇంటి రాబడి!

చేబ్రోలులో మహిళకు కోడి అందజేస్తున్న సర్పంచి లక్ష్మీసునీత

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నామమాత్రపు పెట్టుబడి వ్యయంతో మహిళలు పెరటి కోళ్లు పెంచి ఆర్థికాభివృద్ధి సాధించేలా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. వీటి పెంపునకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు అనుసంధాన, స్త్రీనిధి ద్వారా రుణాలిస్తోంది. రుణ కంతుల చెల్లింపునకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యేక ఆదాయ మార్గాలూ చూపుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ చేసి.. ఇంటి వద్దే పెంచడం ద్వారా అటు ఆరోగ్యం, ఇటు ఆదాయం పొందడానికి తోడ్పాటునిస్తోంది.

జిల్లా సమాచారమిలా..

మొత్తం స్వయం సహాయక సంఘాలు: 41,553

సభ్యులు:	లక్ష్యం:	గ్రౌండింగ్ చేసినవి:
4,06,660	5 వేలు యూనిట్లు	200

యూనిట్ విలువ రూ.5 వేలు..

పెరటి కోళ్ల పెంపకం పథకాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ద్వారా అమలు చేస్తోంది. ఒక్కో యూనిట్ విలువ రూ.5 వేలు. డ్వాక్రా సభ్యులు అర్హులు. యూనిట్‌కు 10 కోళ్లు (6 పెట్టలు, 4 పుంజులు), 25 కిలోల మేత, మెడికల్ కిట్, కోళ్ల రవాణా పెట్టె అందజేస్తారు. ఒక్కో కోడి కిలో నుంచి 1.250 కిలోల బరువు ఉంది. ఆర్నెల్లు వయసున్న కోడి పెట్టలకు సరిపడా మేత వేసి పెంచితే 30 నుంచి 45 రోజుల్లోనే గుడ్లు పెడతాయి. ఒక్కో గుడ్డు రూ.15-20 వరకు విక్రయించవచ్చు. కిలో మాసం రూ.500 వరకు పలుకుతోంది. 'పెరటి కోళ్ల పెంపకంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వస్తుంది. స్వయం సహాయక సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని' డీఆర్డీఏ పీడీ విజయరాజు తెలిపారు.

వైద్యులు పోలవరం కావాలని కోరుకోవడం లేదు : డీసీహెచ్ఎస్

సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగుల వార్డు పరిశీలిస్తున్న పాల్‌సతీశ్ కుమార్

పోలవరం, న్యూస్‌టుడే: అలవెన్సులు వస్తున్నా.. వైద్యులెవరూ పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయడానికి ముందుకు రావడం లేదని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ బి.పాల్‌సతీశ్‌కుమార్ అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించి రోగుల వార్డు, ఐటీడీఏ నిర్మించిన వార్డు, ఎస్ఎన్‌సీయూ సెంటర్, నూతన భవనాన్ని పరిశీలించారు. రోగుల వార్డు ఖాళీగా ఉండటంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మందుల వివరాలు అడిగి తెలుసుకుని లేని వాటిని బయట కొనుగోలు చేసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రోగుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయని జాగ్రత్తగా పనిచేయాలని హెచ్చరించారు. అనంతరం కలిసిన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ వైద్యుల నియామకం, నూతన భవన నిర్మాణం విషయం రాష్ట్ర అధికారుల దృష్టిలో ఉందన్నారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం, చింతలపూడి ఆసుపత్రుల నుంచి ఇద్దరు గైనకాలజిస్టులు, ఇద్దరు జనరల్ సర్జన్లు వారానికి రెండు రోజులు వచ్చి పనిచేసే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన పీజీ వైద్యుల నియామకం జరుగుతుందన్నారు. ఇప్పటికే పలు చోట్ల వైద్యుల పోస్టులు భర్తీ కావడంతో పోలవరం వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ పి.రాంబాబుదొర, వైద్యులు గుణశేఖర్ ఉన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా పోలవరం

ఆదివాసీల ఆకాంక్ష తీర్చే దిశగా ప్రభుత్వం ప్రకటన

కుక్కునూరు, కొయ్యలగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తామని 2024 ఎన్నికల్లో సీఎం చంద్రబాబు ప్రకటించారు. అప్పటి నుంచి ఈ ప్రాంత ఆదివాసీలు జిల్లా అవుతుందనే ఆశతో ఎదురు చూశారు. అయితే భౌగోళిక పరిస్థితులు, జనాభా తదితర సమస్యలతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం పేరుతో కొత్త జిల్లాను ఏర్పాటు చేసింది. పోలవరం పరిసర ప్రాంతాలు లేకుండా, ఆ పేరుతో జిల్లా ఏర్పాటుపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.

పోలవరం కేంద్రంగా రంపచోడవరం, చింతూరు, పోలవరం నియోజకవర్గాలతో ప్రత్యేక ఆదివాసీ జిల్లా ఏర్పాటుకు గిరిజన సంఘాలు పట్టుబట్టాయి. ఇందుకోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. డిసెంబరు 22న మన్యం బంద్ కూడా పాటించాయి. రెండు రోజుల కిందట పోలవరం పట్టణ బంద్ కూడా పాటించాయి. ఇక మన్యం మండలాల్లో ప్రదర్శనలు, నిరసనలతో తమ ఆందోళనలు ఉద్ధృతం చేశాయి. అయితే ప్రభుత్వం పాలనా సౌలభ్యం రీత్యా పాలకులు తీసుకున్న నిర్ణయానికే కట్టుబడింది. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా పాలన గురువారం నుంచి ప్రారంభం కాబోతోంది.

జిల్లాను ఏర్పాటు చేయలేని పరిస్థితుల్లో పోలవరం కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. త్వరలో ఈ తీపికబురు అందిస్తామని మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించింది. ప్రస్తుతం పోలవరం నియోజకవర్గంలోని మండలాలన్నీ జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి. గిరిజన, మైదాన ప్రాంతాల కలయికతో కొనసాగుతున్న ఈ డివిజన్ నుంచి మన్యం మండలాలను వేరు చేసి కొత్త డివిజన్ ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి.

అయిదు మండలాలతో..

పోలవరం నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉండగా, అందులో కొయ్యలగూడెం, టి.నరసాపురం నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాలు, పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు గిరిజన మండలాలు. కొత్త డివిజన్ ఏర్పాటు చేస్తే ఈ అయిదు అందులో చేరతాయి. దీంతో గిరిజన డివిజన్ అయినా పొందగలిగామనే ఉపశమనం లభించింది.

గతంలో కుక్కునూరు డివిజన్

గతంలో కుక్కునూరు రెవెన్యూ డివిజన్‌గా ఉండేది. 2022లో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో ఈ డివిజన్ ఎత్తివేసి జంగారెడ్డిగూడెంలో ఆ ప్రాంతాన్ని విలీనం చేశారు. ఇప్పుడు పోలవరం డివిజన్ రూపుదిద్దుకుంటే, జిల్లాలో మరో డివిజన్ ఏర్పడుతుంది.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ కారణంగా సంక్రాంతికి అదనంగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో నస్రత్ ఎం.మండ్రూపాకర్ తెలిపారు. జనవరి 10, 12, 17, 19 తేదీల్లో విశాఖపట్నం- చర్లపల్లి (08511), 11, 13, 18, 20 తేదీల్లో చర్లపల్లి- విశాఖపట్నం (08512), 18న అనకాపల్లి- వికారాబాద్ (07416) రైళ్లు నడపనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హామీల అమలు ఘనత కూటమి ప్రభుత్వానిదే

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెదేపా జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. ఇదే పంథాను నూతన సంవత్సరంలోనూ కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాస్, అధికార ప్రతినిధి పి.నిరంజన్, కార్యదర్శి జె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరేఖ దాటితే దండనే

కన్నవారికీ అనుమతి కరవే

బిడ్డ వచ్చినా గేటు ఇవతల, అవతల ఉండి మాట్లాడుకోవాల్సిందే

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న తమ బిడ్డ బాగోగులు చూసి తెలుసుకొనేందుకు వెళ్లిన ఓ తల్లిదండ్రులు ఆ బడి ప్రధాన గేటు వద్దనే నిలిచిపోయారు. ఎందుకంటే లోపలికి వెళ్లేందుకు వారికి అనుమతి లేదు. అక్కడే నిలబడి, ఎదురు చూడాల్సిందే.. ఇది ఆ తల్లిదండ్రులు ఒక్కరి అనుభవమే కాదు.. ఆ పాఠశాలలో చదువుతున్న 200లకు పైగా విద్యార్థినుల అమ్మానాన్నలది అదే పరిస్థితి. వచ్చిన వారిని ఎవరో ఒకరు గమనించి, సమాచారం అందిస్తే.. లోపల ఉన్న పిల్లలు గేటు వద్దకు వచ్చి మాట్లాడుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రస్తుతం ఈ పరిస్థితి కొనసాగుతోంది. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్షాలను కట్టడి చేసేందుకు జారీ చేసిన చీకటి జీవో ఇప్పటికీ అమలవుతోంది. దానిని అడ్డుపెట్టుకొని సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో అక్రమాలు సాగిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

నకిలీ ట్రేడింగ్ యాప్‌తో

రూ.31.59 లక్షలకు టోకరా

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సైబర్ కేటుగాళ్లు వలపన్ని రూ.31.59 లక్షలకు టోకరా వేసిన ఘటన ఆగిరిపల్లిలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. ఆగిరిపల్లికి చెందిన 35 ఏళ్ల ఓ ప్రైవేటు ఉద్యోగి ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా దానిలో వచ్చిన ఆన్‌లైన్ ట్రేడింగ్ యాడ్‌కు ఆకర్షితుడయ్యాడు. అందులో చూపిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. వివరాలు అన్నీ నమోదు చేశాడు. వారు ఓ వాట్సప్ గ్రూప్‌లో అతనిని జాయిన్ చేశారు. తొలుత రూ.10 వేలు దానిలో ఇన్వెస్ట్ చేయడానికి కట్టమనడంతో చెల్లించాడు. దానికి రూ.50 వేలు లాభం వచ్చినట్లు చూపించి నమ్మించారు. దాంతో అతనిని రూ.6 లక్షలు చెల్లించమనడంతో లాభం వస్తుంది కదా అని కట్టారు. దఫదఫాలుగా నెల రోజుల వ్యవధిలో రూ.31 లక్షలు కట్టినా లాభం రాలేదు. మరో రూ.11 లక్షలు ఇన్వెస్ట్ చేయమని చెప్పడంతో మోసపోయినట్లు గ్రహించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ నగదు సంపాదించాలన్న ఆశతో ఇంట్లో దాచుకున్న సొమ్మే కాకుండా గోల్డ్ లోన్, బయట అప్పులు చేసి తెచ్చిన సొమ్ము ట్రేడింగ్ యాప్‌లో పెట్టగా మొత్తం పోయిందని లబోదిబోమంటున్నాడు. ఆయన ఫిర్యాదు మేరకు మంగళవారం ఎస్సై కె.శుభశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూజివీడులో ప్రతిష్ఠాత్మక ఐఐపీఎం

నూజివీడు, న్యూస్‌టుడే: నూజివీడులో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 9.96 ఎకరాల భూమి కేటాయించింది. కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతిష్ఠాత్మక సంస్థ నూజివీడు ప్రాంతానికి రావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కర్ణాటక, అసోం రాష్ట్రాల్లో ఐఐపీఎం కేంద్రాలు ఉన్నాయి.

నిధుల కేటాయింపు: కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ సంస్థకు కేంద్రం నిధులు విడుదల చేస్తుంది.

ముఖ్య ఉద్దేశం: ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (తోటల పెంపకం నిర్వహణ)లో ఉన్నత విద్య, పరిశోధన, నైపుణ్య అభివృద్ధి, శిక్షణను అందిస్తుంది.

ఇది ఎవరికి ఉపయోగం: వ్యవసాయం, తోటల పెంపకం రంగంలో ఉన్నవారికి, ఈ రంగంలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రాణించాలనుకునే వారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఏర్పాటుకు కారణాలు..

నూజివీడు ప్రాంతంలో 60 వేల ఎకరాల్లో మామిడి విస్తరించి ఉంది. వ్యవసాయ, ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి. రాజధాని అమరావతి, మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కు, అమరావతి ఓఆర్ఆర్‌కు సమీపంలో ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణాలుగా చెబుతున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

క్రీడా పోటీల విజేత ఏలూరు సీఆర్‌రెడ్డి

విజేతలతో ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్‌శంకర్‌రెడ్డి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి జిల్లా ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2025 క్రీడలు మంగళవారంతో ముగిశాయి. ఏపీ నిట్ రిజిస్ట్రార్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి, ఆర్‌జేడీటీఈ జీవీ రామచంద్రరావులు తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఫణీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఛాంపియన్‌షిప్‌ను ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

వేగంగా ఓటర్ల జాబితా సవరణ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల మార్పు, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితరాలపై మంగళవారం రెవెన్యూ అధికారులతో సమీక్షించి మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణపై అందిన ఫారం-6, 7, 8 దరఖాస్తులను పరిశీలించి నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

విధి నిర్వహణలో అంకితభావంతో పలు హోదాలలో విశిష్ట సేవలందించి పలువురి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న మీకు ఇవే మా శుభాకాంక్షలు.

శ్రీమతి & శ్రీ బోడపాటి సీమోను (సైమన్) గారు
క్యాష్ ఇన్‌ఛార్జ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ద్వారకాతిరుమల

భార్య: స్వప్న
తల్లి: సరోజని
కుమారులు: బోడపాటి జీవన్, బోడపాటి నవీన్
కోడళ్ళు: కీర్తి, సుష్మ
మనుమరాండ్రు: జాహ్నవి, షాన్వి మరియు బంధుమిత్రులు

సన్మాన సభ: ది 31.12.2025 బుధవారం సాయంత్రం 6 గం॥లకు ద్వారకాతిరుమల హోటల్ వైష్ణవి నందు జరుగును

(c) eenadu

హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ గోపాలకృష్ణారావులకు స్వాగతం పలుకుతున్న ఆలయ ఈవో సత్యనారాయణమూర్తి, అర్చకులు

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ వి.గోపాలకృష్ణారావు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా వారికి అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం చేయించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ హోం మంత్రి తానేటి వనిత తదితరులు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

మద్ది క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పోటెత్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. క్షేత్రంలోని ఉపాలయమైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.4,45,370 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో రూ.20 కోట్ల సెస్ బకాయిలు

రికార్డులు పరిశీలిస్తున్న శేఖర్‌బాబు

ఉండి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో గ్రంథాలయాలకు స్థానిక సంస్థల నుంచి రూ.20 కోట్ల వరకూ సెస్ బకాయిలు ఉన్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు వెల్లడించారు. ఉండిలో శాఖా గ్రంథాలయాన్ని పరిశీలించడానికి మంగళవారం సాయంత్రం వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 74 గ్రంథాలయాలున్నాయని, 129 పాలకుల పోస్టులకు 69 ఖాళీ ఉన్నాయన్నారు. 19 మందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నామని తెలిపారు. ఏలూరులో మూడంతస్తుల భవనంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పగుళ్లు తీసిందన్నారు. పునర్నిర్మాణానికి రూ.3 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. ఉండిలో రూ.60 లక్షలతో గతంలో అంచనా వేశారని, తాజాగా ప్రతిపాదనలు లేవని తెలిపారు. కొన్నిచోట్ల భవనాల మరమ్మతులు చేయాలని చెప్పారు. ఏలూరు నగర పాలక సంస్థే రూ.11 కోట్ల వరకూ బకాయిలు చెల్లించాలని వివరించారు.

నేడు పింఛన్ల పంపిణీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛన్లను బుధవారం పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. నూతన సంవత్సరాది సందర్భంగా జనవరి 1న సెలవు కారణంగా ఒకరోజు ముందుగానే నగదు అందజేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 2,59,151 మంది లబ్ధిదారులకు రూ.113.68 కోట్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. 5,039 మంది సిబ్బంది ఉదయం 7 గంటలకే లబ్ధిదారుల ఇళ్ల వద్దకెళ్లి పింఛను సొమ్ము ఇస్తారన్నారు. అనివార్య కారణాలతో పింఛను పొందలేని వారికి జనవరి 2న అందజేస్తారని ఆమె మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రన్నర్స్‌గా నిలిచిన భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు క్రీడాకారులు | జూనియర్ల విభాగంలో గెలుపొందిన నూజివీడు ట్రిపుల్ ఐటీ జట్టు | రన్నర్స్ జట్టు భీమవరం సీతా పాలిటెక్నిక్ క్రీడాకారులు

'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్-2025 విజేతగా నిలిచిన ఏలూరు రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ క్రీడాకారుల(సీనియర్ల విభాగం)కు ట్రోఫీ ఇస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, వర్షిణి ఆశ్రం సీఈవో కె.హనుమంతరావు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం శ్రీకాంత్, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసవర్మ, 'ఈనాడు' తాడేపల్లిగూడెం యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు

బ్యాటర్లు విజృంభించి.. విజయ తీరాలకు చేర్చి!

ముగిసిన ఈఎస్ఎల్-2025 క్రికెట్ పోటీలు

ఏలూరు నగరం, అర్బన్, న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్- 2025 పోటీలు మంగళవారంతో ముగిశాయి. స్థానిక ఆశ్రం వైద్య కళాశాల మైదానంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో తుది పోరు హోరాహోరీగా సాగింది. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ముఖ్య అతిథిగా హాజరై విన్నర్స్, రన్నర్స్ జట్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. ఉన్నత ఆశయాలు, విలువలున్న వ్యక్తుల అడుగుజాడల్లో నడిచి విజయాలు సాధించాలని తిరుమల ఐఐటీ, మెడికల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసవర్మ ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలని ఆశ్రం వైద్య కళాశాల సీఈవో కె.హనుమంతరావు సూచించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో యువతకు క్రీడలతో పాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు 'ఈనాడు' తాడేపల్లిగూడెం యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు తెలిపారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం శ్రీకాంత్, ఆశ్రం వైద్య కళాశాల పీడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ASRAM HOSPITALS

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ప్లేయర్ ఆఫ్ ది డే జయంత్ సాయి ఫణీంద్ర(67 పరుగులు)

నూజివీడు ట్రిపుల్ ఐటీదే ట్రోఫీ.. ఉదయం జూనియర్ల విభాగంలో నూజివీడు ఐఐఐటీ కళాశాల, భీమవరం శ్రీమతి బి.సీత పాలిటెక్నిక్ కళాశాల జట్ల మధ్య ఫైనల్స్ నిర్వహించారు. తొలుత టాస్ గెలిచిన ట్రిపుల్ ఐటీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసింది. ఆ జట్టులో ఎ.సాయితేజ 24 పరుగులు సాధించారు. 95 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రత్యర్థి జట్టు 57 పరుగులకే పరిమితమైంది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో రాణించిన ట్రిపుల్ ఐటీ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని ముద్దాడింది.

ఏలూరు రామచంద్ర గెలుపు.. మధ్యాహ్నం సీనియర్ల విభాగంలో ఏలూరు రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్ల మధ్య ఫైనల్స్ జరిగాయి. మొదటగా టాస్ గెలిచిన విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు బ్యాటింగ్‌కు దిగింది. 6 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. బౌలింగ్‌లో హర్ష, ఫణి మూడేసి వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. ఆపై బ్యాటింగ్ ప్రారంభించిన రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు ధనాధన్ ఇన్నింగ్ ఆడింది. వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో కీలక ఆటగాడు జయంత్ సాయి ఫణీంద్ర 30 బంతుల్లో 67 పరుగులు చేశాడు. మొదటి ఓవర్‌లో జయంత్ సాయి ఇచ్చిన క్యాచ్‌ను ప్రత్యర్థి జట్టు చేజార్చడంతో.. అతడు ఆకాశమే హద్దుగా చెలరేగి జట్టును విజయతీరాలకు చేర్చారు. అంపైర్లుగా వై.శ్రీహర్ష, సింగవరపు రవితేజ, స్కోరర్‌గా ముత్యాల మేఘనాథ్ వ్యవహరించారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV
Organised by ఈనాడు

ఏలూరు విధానాలు.. రాష్ట్రంలో అమలు

2025 అవలోకనం

ఈనాడు-ఏలూరు: ఈ ఏడాది జిల్లాలో సారా నిర్మూలనకు కలెక్టర్ వెట్రి సెల్వి, నేరాల కట్టడికి ఎస్పీ కేపీఎస్ కిశోర్ జిల్లా స్థాయిలో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రవ్యాప్తంగా అమలుకు నాంది పలికాయి. అవి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన్ననలు అందుకున్నాయి. అవి ఇవీ..

నేరాల నియంత్రణకు ఎఫ్ఆర్ఎస్.. ఇళ్లు, వ్యాపార, వర్తక సంస్థలు, బ్యాంకుల్లో చోరీలకు పాల్పడిన దొంగలు చివరిగా బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడి నుంచి పరారవుతారని ఎస్పీ కేపీఎస్ కిశోర్ భావించి వారిని గుర్తించటానికి ఏలూరు రైల్వేస్టేషన్, బస్టాండ్, ప్రధాన రహదారుల్లో పలుచోట్ల ముఖ గుర్తింపు కెమెరాలు(ఎఫ్ఆర్ఎస్) ఏర్పాటు చేశారు. పాత నేరస్థులు ఎవరైనా ఆ కెమెరాల్లో పడితే చాలు వెంటనే వారి ఫొటో కమాండ్ కంట్రోల్ రూంలో డిస్‌ప్లే అవుతుంది. ఈ విధానం ద్వారా అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్నారు. సెప్టెంబరులో జరిగిన కలెక్టర్, ఎస్పీల సమీక్షలో ఏలూరు ఎస్పీ అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్ కెమెరాలను అన్ని జిల్లాల ఎస్పీలు తమ పరిధిలో ఏర్పాటు చేసుకుని నేరగాళ్లను పట్టుకోవాలని దాని అమలుకు సీఎం ఆదేశించారు.

సారా కట్టడికి 'మార్పు'.. సారా తయారుచేసి విక్రయిస్తున్న వారిని గుర్తించి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపించి కొంత వరకు దాన్ని కట్టడి చేయడంలో కలెక్టర్ వెట్రి సెల్వి కృషి సఫలమైంది. వివిధ పథకాల కింద తయారీదారులకు రుణాలిప్పించి సారాయేతర వృత్తుల్లో స్థిరపడేలా ఏలూరు కలెక్టర్ అమలు చేస్తున్న విధానం రాష్ట్రవ్యాప్తంగా మార్పు పేరుతో అమలుకు ఇటీవల కలెక్టర్, ఎస్పీల సమీక్షలో సీఎం ఆదేశించారు. నవోదయం 2.0 పేరుతో 140 గ్రామాల్లో సారా నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు.

సైబర్ నేరగాళ్ల ముఠాగుట్టు రట్టు.. డిజిటల్ అరెస్టుల పేరుతో వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులను బెదిరించి వందల కోట్లు సొమ్ము చేసుకున్న అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లకు ఏలూరు పోలీసులు ఝలక్ ఇచ్చారు. ఏలూరుకు చెందిన ఓ మహిళా న్యాయవాదిని సైబర్ ముఠా మోసం చేయగా ఫిర్యాదు అందుకుని దేశంలో పలు ప్రాంతాల్లో ఉండగా 15 మందిని అరెస్టు చేసి కటకటాలపాల్జేశారు.

శాస్త్ర విజ్ఞానానికి కేంద్ర బిందువుగా నూజివీడు ట్రిపుల్ ఐటీ

క్వాంటమ్ టెక్ జైటీకు హాజరైన జ్ఞాన్ ఎల్లా, రామ్ చింతలపూడి, ఏవో, డీన్ తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శాస్త్ర విజ్ఞానానికి కేంద్ర బిందువుగా నూజివీడు ట్రిపుల్ ఐటీలోని విద్యార్థులు నిలుస్తారని డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం క్వాంటం టెక్నాలజీపై ట్రిపుల్‌ఐటీలో టెక్‌జైట్ కార్యక్రమం నిర్వహించారు. ఐక్యూలీప్ రీసెర్చ్ ఫౌండర్ జ్ఞాన్ ఎల్లా, గ్లోబల్ స్ట్రాటజిస్ట్ రామ్ చింతలపూడి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపించే ఈ ప్రాజెక్టులు విద్యార్థుల ఆలోచన శక్తిని ప్రతిబింబింప చేస్తాయన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. చిత్రలహరి బ్యాండ్ సంగీత కార్యక్రమం సందర్శకులను ఆకట్టుకుంది. పరిపాలన అధికారి లక్ష్మణరావు, డీన్ అకడమిక్స్ ఎస్.చిరంజీవి పర్యవేక్షించారు.

పర్యావరణ పరిరక్షణ పౌరుల బాధ్యత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ పౌరులందరి బాధ్యతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో పర్యావరణ పరిరక్షణపై 'నేటి రక్షణ- రేపటి భద్రత'పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోడపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రకృతిని కాలుష్యం బారి నుంచి కాపాడి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ప్రజా చైతన్యంతోనే పర్యావరణాన్ని కాపాడుకోగలమని ఈఈ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

5, 6 తేదీల్లో క్రికెట్ ఎంపికలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏపీ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జనవరి 5, 6 తేదీల్లో అండర్-14 బాలుర టాలెంట్ స్పాట్ క్రికెట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ ఉమ్మడి జిల్లా త్రీమెన్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 2011 సెప్టెంబరు 1 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. 2025-26 జిల్లా జట్టుకు అర్హత పొందిన వారు అనర్హులన్నారు. మారుమూల ప్రాంతాల్లోని యువ క్రికెటర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డీలర్ల సమస్యలు పరిష్కరిస్తాం: డీఎస్వో

మాట్లాడుతున్న విలియమ్స్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని రేషన్ డీలర్ల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని డీఎస్వో విలియమ్స్ అన్నారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో జిల్లాలోని రేషన్ డీలర్లతో మంగళవారం సమావేశమై మాట్లాడారు. రేషన్ డీలర్లు కార్డుదారులతో సఖ్యతగా మెలగాలన్నారు. నిత్యావసర సరకులను సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. డీలర్ల పనితీరుపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా వివరాలు సేకరిస్తోందన్నారు. జిల్లా కేంద్రంలోని రేషన్ కార్డుదారులకు జనవరిలో బియ్యం, పంచదారతోపాటు గోధుమ పిండి పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి తెలిపారు. ఏలూరు సీఎస్ డీటీ రమేశ్‌కుమార్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజులపాటి గంగాధరరావు, కార్యదర్శి కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.

స్మార్టుగా వ్యాపారులకు టోపీ

ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌ల పేరిట మోసం

● గతంలో ముదినేపల్లిలోని అడితిలో కర్రలు కొని తమ యజమాని నగదు ఫోన్‌కు వేస్తారని, ఆ నంబరుకు ఒక్క రూపాయి వేయాలని కోరారు. తీరా మర్నాడు చూస్తే దాదాపు రూ.63 వేలు అడితి యజమాని ఖాతా నుంచి వెళ్లిపోవడంతో మోసపోయామని తెలుసుకుని ఫిర్యాదు చేశారు.

● సింగరాయపాలెంలోని ఓ మద్యం దుకాణానికి వచ్చిన ఓ యువకుడు ఖరీదైన మద్యం ఫుల్ బాటిల్ తీసుకుని ఫోన్‌లోని యాప్ ద్వారా స్కాన్ చేశాడు. దాదాపు రూ.10 వేలు కావడంతో ఖాతాలో చూస్తే నగదు రాలేదు. మరో రెండు రోజుల తర్వాత తాను దూరంగా ఉండి మరో వ్యక్తిని పంపి అదే విధంగా ఖరీదైన మద్యం సీసా తీసుకుని స్కాన్ చేశాడు. అయితే అతనిని పంపించిన వ్యక్తిని గుర్తు పట్టిన దుకాణదారులు ఇద్దరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రెండు రోజుల క్రితం ఇరువురు యువకులు ద్విచక్రవాహనంపై వచ్చి ముదినేపల్లి దుకాణంలో రూ.2,500, గురజలోని మరో దుకాణంలో రూ.1500 సరకులు కొనుగోలు చేసి యూపీఐ యాప్‌ద్వారా స్కాన్ చేసి వెళ్లిపోయారు. తీరా చూస్తే డబ్బు ఖాతాలోకి రాలేదు.

● సులువుగా సంపాదన..

ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది చదువుకున్న యువతే ఉండటం గమనార్హం. విలాసవంత జీవితానికి అలవాటు పడి కొందరు, అడ్డదారిలో డబ్బు సంపాదించాలని మరికొందరు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఇక ఆన్‌లైన్ రమ్మీ, గేమ్స్ వంటి జూదక్రీడలకు బానిసలై అప్పులు తీర్చలేని స్థితిలో చోరీలకు పాల్పడుతున్న వారూ ఉన్నారు. ఒకవేళ పోలీసులకు చిక్కినా నామమాత్రంగా కేసులు నమోదు చేయడం వల్ల వీరి ప్రవర్తనలో మార్పు రావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. యథేచ్ఛగా పాతదారిలోనే నడుస్తూ మరికొందరిని ఈ ఊబిలోకి దింపుతున్నారు.

● అందుబాటులో టోల్‌ఫ్రీ నంబరు..

దేశవ్యాప్తంగా సైబర్ మోసాలపై ఫిర్యాదు చేసేందుకు 1930 టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంది. బాధితుడికి ఫిర్యాదు సంఖ్య ఎస్ఎంఎస్ ద్వారా పంపుతారు. ఈ సమయంలో అపహరణకు గురైన ఖాతాలో నగదు లావాదేవీలు జరగకుండా బ్యాంకు అధికారులతో మాట్లాడి నిలిపివేస్తారు.

అప్రమత్తత అవసరం..

సాంకేతిక పెరుగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్ లావాదేవీలపై వ్యాపారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తెలియని వ్యక్తులు ఫోన్‌చేస్తే వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా నంబర్లు, ఓటీపీ చెప్పకూడదు. స్కాన్ చేసిన నగదు తమ ఖాతాలోకి వచ్చిందా లేదా నిర్ధారించుకున్నాకే వారు కొన్న సరకులు ఇవ్వాలి.

- శ్రావణ్‌కుమార్, డీఎస్పీ, ఏలూరు

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన టి.నరసాపురం మండలం కేతవరంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పి.యశ్వంత్ (20) కోళ్ల ఎరువు దింపేందుకు తోటి కూలీలతో కలిసి లారీపై మంగళవారం సాయంత్రం కేతవరం చేరాడు. ఒక రైతు పొలంలో ఎరువు దించుతుండగా లారీ పైభాగం నుంచి వెళ్లిన విద్యుత్తు తీగకు అతని చేతులు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. సహచరులు వెంటనే అతడిని చింతలపూడి ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయబాబు తెలిపారు.

కారుతో ఢీకొట్టి.. పత్తా లేకుండా పోయారు

ప్రాణాపాయస్థితిలో ఆదివాసీ యువకులు

చికిత్స పొందుతున్న సోనోరామ్

కుక్కునూరు, న్యూస్‌టుడే: కారుతో ఇద్దరు ఆదివాసీ యువకులను ఢీ కొట్టి.. కేసు పెట్టొద్దు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తామని చెప్పి ఆ తర్వాత అడ్రసు లేకుండా పోయిన ఉదంతమిది. ఆదివారం మధ్యాహ్నం అల్లిగూడెం అటవీ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై నడిచి వెళ్తున్న ఇద్దరు యువకులను వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కవాసి సోనోరామ్, అనే పేరుగల ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కటేకల్యాణ్ తాలూకా టిటోపార గ్రామానికి చెందిన ఈ ఇద్దరు యువకులు కూలిపనుల కోసం ఇక్కడకు వచ్చారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీరిని భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. కారు యజమాని కేసు వద్దు, వైద్య ఖర్చులు భరిస్తానని తెలపటంతో, పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఆసుపత్రిలో చేర్చిన కొద్దిగంటలకే కారు యజమాని కనిపించకుండా వెళ్లిపోయాడు. గ్రామస్థులు ఆయనను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నా అందుబాటులోకి రావటం లేదని తెలిపారు. ప్రస్తుతం ఇద్దరు యువకులు భద్రాచలంలోని ఆసుపత్రిలో ఐసీయూ విభాగంలో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ గుట్టురట్టు

డబ్బాలు, స్టిక్కర్లు పరిశీలిస్తున్న ఎస్సై, వీఆర్వోలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లిలో గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసిన నకిలీ ఇంజిన్ ఆయిల్ నిల్వలను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఇటీవల వచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిఘా వేసి గుట్టురట్టు చేశారు. సేకరించిన వివరాలు ప్రకారం.. రజకుల చెరువు సమీపంలో నివసించే కొండపల్లి వెంకట సురేశ్ తన నివాసంలో పరసా నరేంద్రతో కలిసి వివిధ రకాల ప్రసిద్ధి కంపెనీల పేరుతో నకిలీ ఇంజిన్ ఆయిల్‌ను లీటరు డబ్బాలు, పది లీటర్ల డబ్బాలు, జేసీబీ హైడ్రాలిక్ ఆయిల్ తయారు చేస్తున్నారు. ఆయా కంపెనీలకు దీటుగా ప్యాకింగ్, సీల్ వేస్తున్నారు. దీనికోసం అధునాతన లేజర్ యంత్రాలను వినియోగించడం పోలీసులనే ఆశ్చర్యపరిచింది. ఆయా కంపెనీలకు సంబంధించి స్టిక్కర్లు వేలల్లో దొరికాయి. రెండు భవనాలు నిండా ఇంజిన్ ఆయిల్ డబ్బాలు ఉన్నాయి. వాటి విలువ లెక్క తేల్చడంలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, 166, 177 చికెన్ విత్ స్కిన్ - 304 చికెన్ స్కిన్‌లెస్ - 314.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

సీనియర్ సహాయక కొలువుల భర్తీకి వినతి

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న వీఆర్వోల సంఘ నాయకులు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో సీనియర్ సహాయక కొలువులను అర్హులైన వీఆర్వోలతో భర్తీ చేయాలని ఏపీ వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్విని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న 16 మంది గ్రేడ్-1 వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు, 36 మంది గ్రేడ్-2 వీఆర్వోలకు ప్రొబిషన్ డిక్లేర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు: ఎస్పీ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా ప్రజలు నూతన సంవత్సరాది వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకొని పోలీసులకు సహకరించాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ విజ్ఞప్తి చేశారు. గతేడాది కంటే కొత్త సంవత్సరంలో మెరుగైన, స్నేహపూర్వక, పారదర్శక పోలీసు సేవలందిస్తామని భరోసా ఇచ్చారు. బుధవారం రాత్రి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు విధిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు.

జిల్లా కేంద్రం కోసం రిలే దీక్షలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పోలవరంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. పోలవరం జిల్లాగా ప్రకటించి ఉపయోగం లేదని ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా కేంద్రం చేయాలని సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. అప్పటి వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు.

సమగ్ర విచారణ చేయండి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అధికారి వేధింపులకు గురిచేస్తున్నారని ఓ మహిళా ఫార్మసిస్టు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ఏపీ మహిళా కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు సోమవారం జిల్లా ఎస్పీకి ఉత్తర్వులు పంపింది. జంగారెడ్డిగూడెం పట్టణంలో ఓ మహిళా ఫార్మసిస్టు నడుపుతున్న మందుల దుకాణానికి గత ఏడాది ఓ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ నిమిత్తం వచ్చారు. అనంతరం తనతో చరవాణి ద్వారా సదరు అధికారి పలుమార్లు సందేశాలు, ఫోన్‌కాల్స్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. సదరు బాధితురాలికి రక్షణ కల్పించడంతోపాటు పారదర్శకంగా విచారణ జరిపి నివేదిక పంపించాలని ఏపీ మహిళా కమిషన్ ఉత్తర్వుల్లో పేర్కొంది.

13న ఏపీఎన్జీవోల సంఘం ఎన్నికలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీఎన్జీవోల సంఘం జిల్లా ఎన్నికలను జనవరి 13న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి, సంఘ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె.శరత్‌బాబు తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులతోపాటు సహాధ్యక్షుడు, కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కోశాధికారి పదవులు భర్తీ చేయనున్నట్లు చెప్పారు. 5న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక డీసీఎంఎస్ హాలులో నామపత్రాలు స్వీకరిస్తామన్నారు. 6న నామపత్రాల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తామని, పోటీ అనివార్యమైతే డీసీఎంఎస్ హాలులో 13న ఎన్నికలుంటాయని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చరవాణి హ్యాక్.. రూ.10 లక్షల దోపిడీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: సంక్షిప్త సందేశాల్లో ఓటీపీలు పంపి చరవాణిని హ్యాక్ చేసి నిమిషాల వ్యవధిలో రూ.10 లక్షలు దోచుకున్న ఘటనపై మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యలమంచిలికి చెందిన రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి) కాజలో ఏటా దీపావళి రోజుల్లో బాణసంచా వ్యాపారం నిర్వహిస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 21న రాత్రి అతడి చరవాణికి వరుసగా ఓటీపీలు రావడంతో వాటిని తనిఖీ చేశారు. తరువాత రెండు నిమిషాల వ్యవధిలో రూ.5 లక్షల చొప్పున రెండు సార్లు రూ.10 లక్షలను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. ఆయన వెంటనే బ్యాంక్ టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వడంతో ఆ ఖాతా నుంచి లావాదేవీలు నిలిచిపోయేలా చేశారు. తరువాత బ్యాంకు అధికారులు విచారణ చేపట్టారు. చరవాణి హ్యాక్ కావడంతోనే ఇలా జరిగిందని, తమ పరిధిలో ఎలాంటి సేవా లోపం లేదని ఇటీవల బ్యాంకు అధికారులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ జి.శ్రీనివాస్ కేసు నమోదు చేశారు.

స్పిల్ ఛానల్‌లో తప్పిన ప్రమాదం

అదుపు తప్పి నీటిలోకి ఒరిగిపోయిన టిప్పర్

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌ఛానల్‌లో 902 కొండ, మహానందీశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో భారీ వాహనాల రాకపోకలకు వీలుగా రోడ్డు నిర్మించారు. మంగళవారం ఆ రోడ్డులో టిప్పర్‌ను డ్రైవర్ వెనక్కి మళ్లించే క్రమంలో అంచులో వేసిన గ్రావెల్ కుంగిపోవడంతో నీటిలోకి ఒరిగిపోయింది. డ్రైవర్ చాకచక్యంగా బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. ఏజెన్సీల ప్రతినిధులు వెంటనే పొక్లెయిన్ ఏర్పాటు చేసి టిప్పర్‌ను బయటకు తీయించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

LEASE/ RENT

ఏలూరులో విజయబార్ ఎదురు (మ్యాడ్నో ఐస్‌క్రీమ్స్ పైన) 1000 చ.గ. విస్తీర్ణంగల 1వ, 2వ ఫ్లోర్లు షాపులకు/ ఆఫీసులకు/ అద్దె/ లీజుకు లిఫ్ట్‌తో కలదు. © 99596 21166.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.20 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ప్రవచనం చెబుతున్న కోటేశ్వరరావు

గోవింద నామస్మరణతో సర్వ పాపహరణం: చాగంటి

గోపీనాథపట్నం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: 'మూడు కోట్ల సాధారణ ఏకాదశి రోజుల్లో గోవింద నామస్మరణ చేస్తే ఎంత పుణ్యం వస్తుందో.. వైకుంఠ ముక్కోటి ఏకాదశి రోజున గోవిందుడిని స్మరిస్తే అంతే పుణ్యం వస్తుంది. ఆ నామం సర్వ పాపహరణం' అని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. గోపీనాథపట్నంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో ముక్కోటి మహోత్సవాల సందర్భంగా మంగళవారం ఆయన ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. అంతకుముందు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యాన గోవింద పట్టాభిషేకం చేపట్టారు.

రోగులకు మెరుగైన సేవలు: డీఎంహెచ్‌వో

వివరాలు తెలుసుకుంటున్న గీతాబాయి

గణపవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులకొచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలని పశ్చిమ గోదావరి జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి జి.గీతాబాయి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఆసుపత్రి ప్రగతిని వైద్యాధికారి ఓంకార్‌నాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రయోగశాలలో రోజువారీ చేస్తున్న పరీక్షలు, నివేదికలు, ఓపీ తదితరాలు ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. సీహెచ్‌వో విల్సన్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

ముక్కోటి.. పరవశించే భక్తకోటి!

ఏలూరు: అగ్రహారంలో జనార్దనస్వామి

సోమవరప్పాడులో..

ఏలూరు: స్వామివారి దర్శనానికి బారులుదీరి..

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పట్టణాలు, గ్రామాల్లోని వైష్ణవాలయాలకు భక్తులు తరలివచ్చారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని తరించారు. ఏలూరు, రామచంద్రరావుపేట, అగ్రహారం, పడమరవీధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. దొండపాడు శ్రీనం దత్తనాథ క్షేత్రంలో లక్ష్మీనారాయణస్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. పెదపాడు, పెదవేగి, గణపవరం, ఉంగుటూరు, దెందులూరు, నిడమర్రు, భీమడోలు మండలాల్లోని శ్రీనివాసుడి దేవాలయాల్లో రద్దీ నెలకొంది. **- న్యూస్‌టుడే బృందం**

ఏలూరు: దర్శనానికి వేచి ఉన్న భక్తులు

పెదపాడు: చందనం అలంకారంలో..

ఉంగుటూరు: భక్తాంజనేయస్వామి

గణపవరం: శ్రీనివాసుడి దర్శనం

విరిసిన సృజన

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సిద్ధార్థ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కొలంబ్ ఆప్టికల్స్, జనరల్ నాలెడ్జ్‌పై జరిగిన ప్రశ్నావళి పోటీలో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్.సాయి శ్రీకుమార్(ప్రథమ), పి.గీతికృష్ణ(ద్వితీయ), ఎన్.వైష్ణవ్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. వారికి ప్రధానాచార్యులు పీఎస్‌ఆర్ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు పి.రమాదేవి, కె.లక్ష్మి, బి.జోసెఫ్ పర్యవేక్షించారు.

బహుమతులిస్తున్న సిద్ధార్థ పాఠశాల ప్రధానాచార్యుడు కుమార్

✦ స్థానిక సీఆర్‌ఆర్ పాఠశాలలో నిర్వహించిన ప్రశ్నావళి పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. టి.షణ్ముఖ్, పి.సాయిదీప్య, బి.షణ్ముఖ్‌నాథ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వారికి ప్రధానాచార్యులు పి.సాయికుమారి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు కె.మహేశ్వరి, బి.విజయలక్ష్మి పర్యవేక్షించారు.

విజేతలతో సీఆర్‌ఆర్ పాఠశాల ప్రతినిధులు

వెన్నుపూస సమస్యతో..



నా పేరు పోతోలు వెంకట సత్యనారాయణ. మాది నిడమర్రు మండలం అడవికొలను. పొలాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుంటారు. ఇటీవల తీవ్ర వెన్నుపూస నొప్పి వచ్చింది. ఎన్ని మందులు వాడినా నయం కాలేదు. వివరాల అప్పు చేసి శస్త్రచికిత్స చేయించుకున్నా. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకొన్నా. రూ.1,80,817 సాయం అందింది.

చేతిలో చిల్లిగవ్వలేదు

నా పేరు నక్కా భీమయ్య. మాది గణపవరం మండలం అర్ధవరం. లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నా. గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి వెళితే శస్త్రచికిత్స చేయాలన్నారు. చేతిలో చిల్లిగవ్వలేదు. వైద్య ఖర్చులకు ఎల్‌వోసీ దరఖాస్తు చేసుకున్నా. ఎమ్మెల్యే ధర్మరాజు చొరవతో రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఇటీవలే శస్త్రచికిత్స చేయించుకున్నా.

సహాయనిధి.. పేదల పెన్నిధి!

437 మందికి రూ.3.97 కోట్ల అందజేత

ఉంగుటూరు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతూ.. ఆర్థికంగా వైద్యం పొందలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) అండగా నిలుస్తోంది. అర్హులకు వరంలా మారుతోంది. గత వైకాపా హయాంలో ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ.. సర్కారు ఆసరా కోసం పలువురు కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగి అలిసిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విరివిగా ఆర్థిక సాయం అందిస్తుండటంతో.. బాధితులకు సాంత్వన లభిస్తోంది.

ముందస్తుగా ఎల్‌వోసీ

ఉంగుటూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 473 మందికి రూ.3,97,31,111 మేర సీఎంఆర్‌ఎఫ్ నిధులు అందజేశారు. వీరిలో 25 మంది ఎల్‌వోసీల ద్వారా రూ.68,81,054 సాయం పొందారు. ఆర్థిక స్తోమత లేని పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముందుగానే ఎల్‌వోసీ అందజేస్తారు. ఈ హామీ పత్రాన్ని ఆసుపత్రుల్లో అందజేసి వైద్యం పొందొచ్చు. బాధితులకు సత్వరం ఆర్థిక సాయం అందేలా స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

బాధితులకు చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

వివరాలు(రూ.లో)

మండలం	లబ్ధిదారులు	సాయం
ఉంగుటూరు	157	1,12,69,297
భీమడోలు	57	41,22,462
నిడమర్రు	120	81,32,717
గణపవరం	114	93,25,581

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? స్థానిక చేపల మార్కెట్‌లో పారిశుద్ధ్యం లోపించింది. రోజుల తరబడి శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. మార్కెట్‌కొచ్చే వారు ముక్కులు మూసుకొని కొనుగోలు చేయాల్సి వస్తోంది. **- రంగారావు**

✔ మార్కెట్‌లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం. దుర్వాసన రాకుండా చూస్తాం. **- భానుప్రతాప్, కమిషనర్**

దెందులూరు, న్యూస్‌టుడే: ?గోపన్నపాలెంలో దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. రాత్రివేళ కంటిమీద కునుకు వేయలేకపోతున్నాం. సమస్య పరిష్కరించండి. **- గంగరాజు**

✔గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. దోమల నివారణకు మందులు చల్లిస్తాం. **- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

ఎట్టకేలకు చెత్త తొలగింపు

నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: పెదనిండ్రకొలను విద్యుత్తు ఉప కేంద్రం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎట్టకేలకు తొలగించారు. 'చెత్త కుప్ప.. సమస్యల తిప్ప' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు స్పందించారు. పొక్లెయిన్ ఏర్పాటు చేయించి, వ్యర్థాల తొలగింపు చేపట్టారు.

స.హ.చట్టం పాశుపతాస్త్రం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం సామాన్యులకు పాశుపతాస్త్రమని జిల్లా ఆర్టీఐ కార్యకర్తల సమాచార ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు యు.సురేంద్రనాథ్ అన్నారు. స.హ.చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో.. స్థానిక జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. అనంతరం స.హ.చట్టంపై అవగాహన ప్రదర్శన చేపట్టారు. డివిజనల్ పీఆర్‌వో దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రయ వేళలు సవరించొద్దు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాల వేళలు సవరించడం తగదని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.హైమావతి, ఎ.శ్యామలరాణి అన్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 30 నుంచి జనవరి 1 అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలకు అనుమతినివ్వడంతో యువత చెడిపోయే ప్రమాదముందన్నారు. మద్యం దుకాణాలు రాత్రి 7 గంటల తర్వాత దుకాణాలు మూసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన హోంగార్డు కె.సూరిబాబు కుమారుడు సాయి దీపక్ క్రికెట్ అండర్-14 జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ బాలుడిని జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. జాతీయ పోటీల్లో రాణించి అంతర్జాతీయ స్థాయి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సాయిదీపక్‌కు క్రికెట్ కిట్ బహూకరించారు.

సాయిదీపక్‌తో మాట్లాడుతున్న ఎస్పీ

సమస్యల పరిష్కారానికి వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇటీవల ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బదిలీయైన స్కూల్ అసిస్టెంట్లను టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో నమోదు చేయడంలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నారని ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్షుడు ఇ.రామ్మోహన్ తెలిపారు. ఈ సమస్యను త్వరితం పరిష్కరించాలని మంగళవారం డీఈవో వెంకట లక్ష్మమ్మకు వినతిపత్రం ఇచ్చారు.

నూనె గింజల సాగుతో ఆర్థిక వృద్ధి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నూనె గింజల పంట సాగుతో ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని ఏలూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.ఫణికుమార్ అన్నారు. మాదేపల్లిలో నువ్వుల సాగులో యాజమాన్య పద్ధతులపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నూనె గింజలు పండించడం ద్వారా నాణ్యమైన పోషక విలువలున్న నూనె ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. సార్వాలో వరి తర్వాత నూనె గింజలు పండించడం లాభదాయకమని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు గ్రామంలో అవగాహన ప్రదర్శన చేపట్టారు. మండల వ్యవసాయాధికారిణి సంధ్య, రైతులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న వ్యవసాయాధికారులు, రైతులు

మండల సమగ్రాభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న నాగేంద్రకుమార్

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో టి.నాగేంద్రకుమార్ అన్నారు. పెదవేగి మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. దెందులూరు ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు ఎంపీపీ తాతా రమ్య, జడ్పీ వైస్ ఛైర్మన్ పి.విజయ్‌బాబు, వైకాపా ఎంపీటీసీ సభ్యులు కార్యాలయానికి వచ్చి.. సమావేశానికి హాజరైనట్లు సంతకాలు చేసి వెళ్లారు.

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం

నిడమర్రు, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో పదో తరగతి కీలకమని తహసీల్దార్ బి.దుర్గాప్రసాద్ అన్నారు. పెదనిండ్రకొలను జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. 'పది' విద్యార్థులతో మాట్లాడి ప్రత్యేక తరగతులు, పరీక్షల సన్నద్ధతపై ఆరా తీశారు. పరీక్షలు ముగిసే వరకూ టీవీలు, సామాజిక మాధ్యమాలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, పోషకాలున్న ఆహారం తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు డి.సత్యేంద్రకుమార్ రెడ్డి, ఆర్ఐ జీవన్ కుమార్, వీఆర్‌వోలు నాగయ్య, ధర్మరాజు ఉన్నారు.

నీరుగారిన నిర్వహణ

భీమడోలు మండలం సూరప్పగూడెంలో మంచినీటి చెరువు పసర్లు కట్టింది. నీటిపైన దట్టంగా నాచు పేరుకుపోయి కలుషితమవుతోంది. గ్రామంలో సుమారు 4 వేల మంది నివసిస్తుండగా.. వారు తాగేందుకు ఈ నీరే గతి. మంచినీటి చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమడోలు**

కోతుల బెడద

పెదపాడు మండలం పెతోటగూడెంలో కోతుల బెడద ఎక్కువ ఉంది. నివాసిత ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గృహాల్లోకి చొరబడి ఆహార పదార్థాలు, చిన్నపాటి వస్తువులు లాక్కెళ్తున్నాయి. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ.. చిన్నారులు, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. **- న్యూస్‌టుడే, పెదపాడు**

ముందుకెళ్లని మురుగు

ఏలూరు ఆమీనాపేట బాలికల వసతి గృహం వద్ద మురుగు కాలువ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. రాత్రివేళ దోమలు విజృంభిస్తుండటంతో.. విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంటి మీద కునుకు వేయలేని పరిస్థితి నెలకొంది. **- న్యూస్‌టుడే, ఏలూరు వన్‌టౌన్**

తేలిన కంకర

ఏలూరు అరుంధతీపేట నుంచి పాలతూము కూడలి వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. దారంతా కంకర తేలడంతో.. పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

ఆకట్టుకున్న నాణేల ప్రదర్శన

భీమడోలు, న్యూస్‌టుడే: స్థానిక మానస పాఠశాలలో నాణేలు, కరెన్సీ నోట్ల సేకరణకర్త అలీఖాన్ ఆధ్వర్యాన మంగళవారం నాణేల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పురాతన, రిజర్వ్ బ్యాంకు వివిధ ప్రత్యేక సందర్భాల్లో విడుదల చేసిన నాణేలు; దేశ, విదేశాలకు చెందిన కరెన్సీ నోట్లు ప్రదర్శించారు. కరెన్సీ నోట్లపై ముద్రించే వరుస నంబర్లు, వాటి ప్రత్యేకత, నోట్లపై భాషలు తదితరాలపై అలీఖాన్ విద్యార్థులకు వివరించారు. ఎంఈవో ఇ.శ్రీనివాసరావు, యలమర్తి రవీంద్రకుమార్, కె.వి.ఎల్.తనూజ, పి.యుగంధర్, టి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య విధుల బహిష్కరణ

నినాదాలు చేస్తున్న కార్మికులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని దెందులూరు, భీమడోలు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, పోలవరం, బుట్టాయగూడెం సామాజిక భద్రత కేంద్రాలు, ఏలూరు సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్య సిబ్బంది మంగళవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఏఐటీయూసీ నాయకుడు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ.. కార్మికులకు ఏజెన్సీ గుత్తేదారు మూణ్నెల్లుగా జీతాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. అపరిష్కృత పీఎఫ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘ సంయుక్త కార్యదర్శి వి.దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.

వసతుల కల్పనకు ఆందోళన

నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సుందరయ్య కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అక్కడి ప్రజలు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళనకు దిగారు. గోదావరి జలాలు సరఫరా చేయాలని, అసంపూర్తి రోడ్లు, పైపులైన్ల పనులు పూర్తిచేయాలని, గృహాల పైనుంచి వెళ్తున్న విద్యుత్తు తీగలు సరిచేయించాలని నినాదాలు చేశారు. అనంతరం కమిషనర్ భానుప్రతాప్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీ సంఘాధ్యక్షుడు వెంపటాపు శంకరరావు, కార్యదర్శి పిల్లి రాజు, స్థానికులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచార యత్నం

గణపవరం, న్యూస్‌టుడే: ఏడేళ్ల బాలికపై యువకుడు అత్యాచారానికి యత్నించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఓ గ్రామానికి చెందిన యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో వరసకు సోదరైన బాలికపై మంగళవారం అఘాయిత్యానికి యత్నించాడు. ఇంటి వద్దకు కొందరు స్థానికులు రావడాన్ని గమనించి.. అక్కణ్నుంచి పరారయ్యాడు. వెళ్తూవెళ్తూ రొయ్యల చెరువు వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని అపహరించుకెళ్లాడు. బాధితురాలి బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం.మణికుమార్ కేసు నమోదు చేశారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీవారపుపేటకు చెందిన కె.సూర్యకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆర్‌ఆర్‌పేట వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చారు. ఆలయం వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆరేళ్ల కుమారుడు నవీశ్వర్ తప్పిపోయాడు. ఎంత వెతికినా కనిపించకపోవడంతో.. కుటుంబ సభ్యులు అక్కడే విధులు నిర్వర్తిస్తున్న శక్తి బృంద సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు చుట్టుపక్కల గాలించగా బాలుడు దొరికాడు. రెండో పట్టణ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ సమక్షంలో బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

కేంద్రం నిర్లక్ష్య వైఖరి తగదు

ధర్నా చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: బ్యాంకు ఉద్యోగులకు వారానికి అయిదు రోజుల పని దినాలు కల్పించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మోహన్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌ఆర్ పేటలోని ఇండియన్ బ్యాంకు ఎదుట సంఘం ఆధ్వర్యాన మంగళవారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. నాయకులు ఎం.లక్ష్మణరావు, విమల్, ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి

పెదపాడు, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2 నుంచి నిర్వహించే రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దారు రామారావు కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో రీ సర్వేపై మంగళవారం గ్రామసభ నిర్వహించి మాట్లాడారు.

నిడమర్రు: దేవరగోపవరంలో రీ సర్వేపై మంగళవారం గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ బి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రీ సర్వేలో రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

దెందులూరు: కొవ్వలిలో భూముల రీ సర్వేపై మంగళవారం అవగాహన ప్రదర్శన చేపట్టారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ బి.సుమతి అధ్యక్షత వహించి మాట్లాడారు.

కాలిబాటతో సత్ఫలితాలు

నిడమర్రు (గ్రామీణం, న్యూస్‌టుడే: వరి నాట్ల సమయంలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు చొప్పున కాలిబాట వేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇంగర్ ఆశీర్వాదం సూచించారు. చానమిల్లి రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 1,125 ఎకరాల్లో వరి నాట్లు పూర్తయినట్లు వివరించారు. మండలంలో ఎక్కడా యూరియా కొరత లేదని, రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని ఆమె పేర్కొన్నారు.

అక్రమ కేసుల ఎత్తివేతకు డిమాండ్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గిరిజనులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట మంగళవారం వివిధ సంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ, పోలీసు అధికారులు దౌర్జన్యంగా దున్నేసిన గిరిజనుల పంటకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనకాపల్లి జిల్లాకు చెందిన రైతు సంఘ నాయకుడు ఎం.అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్టు ఉపసంహరించాలని, ఆయన్ను జైలు నుంచి విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఈషా
అంబిక మినీ	వృషభ
సాయి బాలాజీ	ఛాంపియన్
బాలాజీ	శంబాల
సత్యనారాయణ 1	అవతార్3
సత్యనారాయణ 2	అఖండ2
సత్యనారాయణ 3	పతంగ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	దండోర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	అనకొండ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	బ్యాడ్ గర్ల్స్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఛాంపియన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	శంబాల

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

అమ్మకు ఆర్థిక భరోసా..!

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: మాతృమూర్తులను ఆర్థికంగా ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొచ్చాయి. గర్భిణుల ప్రసవ ఖర్చులకు ప్రధాన మంత్రి మాతృవందన యోజన(పీఎంఎంవీవై) పేరుతో ఆర్థిక సాయం చేయనుంది. పేద గర్భిణులు ప్రసవ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండటంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపు, మరణాల సంఖ్య తగ్గింపునకు ఈ నిర్ణయం తీసుకుంది. అర్హత కలిగిన మహిళలు పేర్లు నమోదు చేసుకుంటే ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది.

గతంలో పీఎంఎంవీఐ పథకాన్ని వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించేవారు. ప్రస్తుతం మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి తీసుకొచ్చారు. తొలిసారి గర్భం దాల్చిన మహిళ అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలి. మొదటి కాన్పులో రూ.5 వేలు నేరుగా మహిళ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే రూ.6 వేలు పొందే అవకాశం ఉంది.

ప్రతి గర్భిణికి పీఎం ఎంవీవై పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్రస్థాయిలో గర్భిణుల పేర్లను అంగన్‌వాడీ సిబ్బంది నమోదు చేస్తున్నారు. **- సత్యవతి, సీడీపీవో, చింతలపూడి.**

అంగన్‌వాడీలకు బాధ్యత.. గతంలో గర్భిణుల నమోదు నుంచి వారికి సాయం అందించే వరకు బాధ్యతను వైద్యఆరోగ్యశాఖ చేపట్టేది. ప్రస్తుతం స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు బదలాయించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణుల పేర్లు నమోదును కార్యకర్తలకు అప్పగించారు. చింతలపూడి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని లింగపాలెం, టి.నర్సాపురం, చింతలపూడి మండలాల పరిధిలో 1,214 మంది బాలింతలు, 865 మంది గర్భిణులు నమోదై ఉన్నారు. వీరిలో మాతృవందన యోజన పథకానికి అర్హులను ఎంపిక చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

వాహనాల తనిఖీ

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: జీలుగుమిల్లిలో జాతీయ రహదారిపై మంగళవారం ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. వాటి దస్త్రాలు పరిశీలించారు. అధిక లోడుతో వెళ్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

కామవరపుకోట, న్యూస్‌టుడే: వాహనదారులకు నరకం చూపిస్తున్న ఏలూరు-జంగారెడ్డిగూడెం రోడ్డు అభివృద్ధి పనులకు ఎట్టకేలకు మంగళవారం శ్రీకారం చుట్టారు. కామవరపుకోట నుంచి తడికలపూడి వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు ర.భ.శాఖ ఏఈ సుందరరావు తెలిపారు.

కోడి కాలు దువ్వుతోంది

సంక్రాంతి పందేలకు జోరుగా ఏర్పాట్లు

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: పండగ దగ్గర పడుతున్న తరుణంలో మన్యం, మెట్ట మండలాల్లోని గ్రామాల్లో సందడి మొదలైంది. పందేల్లో పుంజులను బరిలో దించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొందరు పిల్ల దశ నుంచే కోళ్లను ప్రత్యేకంగా పెంచుతుండగా.. మరికొందరు ధర ఎంతైనా వెనుకాడకుండా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం శిబిరాల్లో కోడి పుంజుల క్రయ విక్రయాలు జోరందుకున్నాయి.

పోలీసుల హెచ్చరికల నేపథ్యంలో లింగపాలెం, చింతలపూడి, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం మండలాల్లో గుట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కోడిపుంజులు సిద్ధమయ్యాయి. గతేడాది సంక్రాంతి పండగ మూడు రోజులూ చింతలపూడి నియోజకవర్గంలో బరుల్లో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి మరీ రాత్రి పగలు పందేలు నిర్వహించారు.

లింగపాలెంలో అమ్మకానికి సిద్ధంగా పందెం కోళ్లు

ప్రత్యేకంగా పెంపకం.. లింగపాలెం, చింతలపూడి, జంగారెడ్డిగూడెంలోని ఆయిల్‌పాం తోటల్లో ప్రత్యేకంగా పుంజుల పెంపకం కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిల్లో కోడి పుంజుల క్రయవిక్రయాల ద్వారా రూ.లక్షల్లో నగదు చేతులు మారుతున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి పుంజులు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు.

ముందస్తు కసరత్తు.. పందెం రాయుళ్లు కోడి పుంజులను పందేలకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా మండలాల్లో ఏఏ ప్రాంతాల్లో బరులు ఏర్పాటు చేయాలనే దానిపై కసరత్తు ప్రారంభించారు. లింగపాలెం మండలంలో కలరాయనగూడెం, అయ్యపరాజుగూడెం, లింగపాలెం, చింతలపూడి మండలంలో రాఘవాపురం, చింతంపల్లి, కామవరపుకోట మండలంలో తాడిచర్ల, రావికంపాడు, జంగారెడ్డిగూడెంలో శ్రీనివాసపురం ప్రాంతాల్లో పందేలు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్లు తెలుస్తోంది.

సంక్రాంతి పండగ కుటుంబ సభ్యులతో సంతోషంగా చేసుకోవాలి. సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ.. జూదాలకు దూరంగా గడపాలి. కోడిపందేలకు ఎటువంటి అనుమతి లేదు. నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతాం. **- క్రాంతికుమార్, సీఐ, చింతలపూడి.**

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

పోలవరం, న్యూస్‌టుడే: ? మనుగోపుల గ్రామంలో మోటారు పాడవటంతో వారం రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. **- ఎస్.రాంబాబు, మనుగోపుల**
✔ వెంటనే పంచాయతీ వారికి చెప్పి మోటారు బాగు చేయిస్తాం. **- సీహెచ్.శ్రీనివాసబాబు, ఎంపీడీవో, పోలవరం**

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధుల నివారణ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా నివారించుకోవచ్చని జంగారెడ్డిగూడెం నిర్మలా ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణురాలు టి.గౌతమి సూచించారు. బుట్టాయగూడెంలో విద్యారోహిణి పాఠశాల ఆవరణలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భాజపా నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

'మీకోసం'లో ఫిర్యాదుపై విచారణ

కామవరపుకోట, న్యూస్‌టుడే: అనర్హులైన పాలక వర్గం, సిబ్బంది నియామకం కారణంగా కామవరపుకోట సహకార సంఘం నష్టాల పాలవ్వకుండా చర్యలు తీసుకోవాలంటూ ఆరుమళ్ల ధర్మాంజనేయులు మీకోసం- ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం విచారణాధికారిగా నూజివీడు అసిస్టెంటు రిజిస్ట్రార్ వి.శ్రీకృష్ణ కామవరపుకోటలో విచారణ చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాత్రి ఫిర్యాదుదారుని విచారణ కొనసాగింది.

కార్యకర్తలే తెదేపాకు వెన్నుదన్ను

బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: తెదేపాకు ఎల్లప్పుడూ కార్యకర్తలే వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ట్రైకార్ ఛైర్మన్, నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించి ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన వారికి బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లిలో నియోజకవర్గ స్థాయిలో మంగళవారం పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, పోలవరం మండలాల అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, పారేపల్లి రామారావు, మంగిన వెంకటరమణ, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి, జీసీసీ రాష్ట్ర డైరెక్టర్ మడకం కన్నపరాజు, తెలుగురైతు జిల్లా కార్యదర్శి గద్దే అబ్బులు, జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో 48 మందికి ఉత్తమ కార్యకర్త పురస్కారాలు అందజేసినట్లు ఎస్సీ సెల్ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.బాలు తెలిపారు.

పురస్కారం అందజేస్తున్న ట్రైకార్ ఛైర్మన్ శ్రీనివాసులు

ముక్తిదాయకం.. వైకుంఠ దర్శనం

న్యూస్‌టుడే బృందం: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని వైష్ణ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తజన సంద్రంగా మారింది. స్వామివారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఆధ్వర్యంలో సీఐ సుభాశ్, ఎస్సైలు వీరప్రసాద్, సతీశ్, జబీర్, చెన్నారావులు, ఇతర పోలీస్ సిబ్బంది అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు తెలిపారు. ఈవో శ్రీనివాస్, ఛైర్మన్ అల్లూరి రామకృష్ణలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం శ్రీరామ మందిరంలో సామూహిక సత్యవ్రతాలు నిర్వహించారు. కామవరపుకోట మండలం తూర్పుయడవల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. పోలవరం మండలం గూటాలలో లక్ష్మీనృసింహస్వామిని సింహ, గరుడ, హనుమద్ వాహనాలపై ఊరేగించారు. బుట్టాయగూడెం మండలం కామవరం అడవిలోని గుబ్బలమంగమ్మ విశేష అలంకరణలో దర్శనమిచ్చారు.

పారిజాతగిరిలో స్వామి ఉత్తర ద్వార దర్శనం

గూటాలలో లక్ష్మీనృసింహస్వామి ఊరేగింపు

తూర్పుయడవల్లిలో..

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయాన్ని ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికిన అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ధర్మరాజుకు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ ఈవో ఆర్వీ చందన స్వామి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

కష్టపడినవారికి గుర్తింపు

చింతలపూడి, న్యూస్‌టుడే: కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించిన కార్యకర్తలను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్కె ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలంటే ఇప్పటి నుంచే గ్రామాల్లో ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఈ సందర్భంగా 51 మంది కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. నాయకులు చింతం విష్ణు, చలపతి, సత్యనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ★ నియోజకవర్గంలోని 24 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రోషన్ కుమార్ పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే రోషన్ కుమార్‌తో సత్కారం పొందిన కార్యకర్తలు

'భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేము'

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నౌకాదళ ఆయుధాగారం ఏర్పాటు ప్రతిపాదనల నేపథ్యంలో తమ భూములను కాపాడాలని కోరుతూ కొయ్యలగూడెం మండలం బోడిగూడెం గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆందోళనకు దిగారు. తహసీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. ఆయుధ డిపో ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించకుండా, రైతులకు తెలియకుండా అధికారులు ప్రయత్నించడం తగదన్నారు. చింతలపూడి ఎత్తిపోతల కాలువల కోసం ఇప్పటికే భూములు కోల్పోయామని, ఉన్న కొద్దిపాటి పంట పొలాలను కోల్పోవడానికి సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు. డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీకుమారికి వినతిపత్రం అందజేశారు.

ఉప తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

గడ్డికి నిప్పు.. పర్యావరణానికి ముప్పు..

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: పంట పొలాల్లోని గడ్డికి రైతులు నిప్పు పెట్టి చేతులారా భూసారానికి నష్టం తెస్తున్నారు. పోలవరం నియోజకవర్గంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 29,830 ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. చేతికొచ్చిన పంటను రైతులు యంత్రాలతో కోయించారు. నూర్పిడి అయిన తర్వాత ఆ గడ్డిని దాదాపు పొలాల్లోనే తగలబెడుతున్నారు. ఇలా చేయడంతో కాలుష్యం పెరగడంతో పాటు, భూసారం కూడా తగ్గిపోతోందని వ్యవసాయాధికారులు చెప్పారు.

వసంతవాడలో కోతల తర్వాత నిప్పు పెట్టిన చేను

వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో..

ఒకప్పుడు కోతలు అయ్యాక, పశువులతో నూర్పులు చేపట్టి, గడ్డిని వాటికి మేతగా వినియోగించేవారు. కొంత మంది వ్యాపారులు వరి గడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్లపై దూర ప్రాంతాలకు తరలించేవారు. భూసారం పెంచేందుకు రైతులు పొలంలో వేసి, కలియదున్నేవారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. నూర్పిడి చేసేటప్పుడు గడ్డిని యంత్రాలు తొక్కడంతో పశువులు తినడానికి ఆసక్తి చూపట్లేదు. దీంతో వరి గడ్డి వినియోగించకుండా తగలబెడుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం.. కోత, నూర్పిళ్లు చేసిన తర్వాత ఎండు గడ్డిని పొలంలో వేసి కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కొంత మంది అవగాహన లేకపోవడంతో మంటలు పెడుతున్నారు. **- సమీరజ, వ్యవసాయాధికారిణి, వేలేరుపాడు**

శాంతి భద్రతల పరిరక్షణకు వాహనాలు కీలకం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు వాహనాలు కీలకమని డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలోని స్వగృహం వద్ద కరాటం రాంబాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆయన సొంత నిధులు సుమారు రూ.10 లక్షలతో జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌కు నూతన వాహనాన్ని రాంబాబు అందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోలీస్‌శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలనే ఉద్దేశంతో ఈ వాహనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. జంగారెడ్డిగూడెం సీఐ సుభాశ్, ఎస్సైలు వీరప్రసాద్, జబీర్ కృతజ్ఞతలు చెప్పారు.

పోలీసులకు వాహనాన్ని అందిస్తున్న కరాటం రాంబాబు, కుటుంబ సభ్యులు

ఘనంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై కొలువుతీర్చి విశేషంగా అలంకరించారు. అనంతరం నిత్యకల్యాణ మండపంలోకి తీసుకెళ్లారు. అక్కడ వేదికపై ఏర్పాటు చేసిన సింహాసనంపై స్వామి, అమ్మవార్లను ఉంచి అభిషేకాలు నిర్వహించారు. తిరుమంజనాలు జరిపి స్వామి, అమ్మవార్లకు హారతులిచ్చారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది.

స్వామి, అమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చకులు

హామీల అమలు కోరుతూ ప్రదర్శన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు మంగళవారం అంకాలగూడెంలో ప్రదర్శన చేశారు. కనీస వేతనాలను రూ.26 వేలకు పెంచాలని కోరారు.

3న విశాఖలో మహాసభ.. వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జనవరి 3న జరగబోయే సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సంఘం మండల కన్వీనర్ లత కోరారు. మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన సంవత్సర క్యాలెండర్‌లను అందజేశారు.

మోటారు దొంగల అరెస్టు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధిలోని పైడిపాక పునరావాసకాలనీ ఎదురుగా చేపల చెరువు వద్ద ఏర్పాటు చేసిన మోటారు ఎత్తుకు పోయినట్లు సోమవారం రాత్రి గ్రామానికి చెందిన మాగంటి రాము పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఆటోలో వచ్చి మోటారు తీసుకెళ్లినట్లు గుర్తించి పైడిపాకకు చెందిన ఉప్పల ప్రమోద్‌కుమార్, ఆటో డ్రైవర్ డి.అనిల్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్సై పవన్‌కుమార్ మంగళవారం చెప్పారు.

నరక దారులు

భోగోలు(చింతలపూడి), న్యూస్‌టుడే: లింగపాలెం మండలం భోగోలు గ్రామంలో అంతర్గత దారులు అధ్వానంగా మారడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాయన్న కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం జరగకపోవటంతో ఇళ్ల మధ్యే పిచ్చిమొక్కలు పెరిగి అటవిని తలపిస్తోంది. ఇళ్ల నుంచి బయటకు వస్తే రహదారి మొత్తం గోతులతో దర్శనమిస్తోంది. కనీసం గ్రావెల్‌తో అయినా రహదారిని సరిచేయాలని కాలనీ వాసులు కోరుతున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు. వర్షాకాలం వస్తే రహదారి మొత్తం బురదమయంగా తయారై కనీసం నడిచేందుకు కూడా వీలులేకుండా పోతుందని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ జగన్నాథరావు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

భోగోలులో ఇలా..

కౌలు రైతుల సమావేశం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పొగాకు బోర్డు ఆవరణలో పొగాకు కౌలు రైతుల సమావేశం మంగళవారం నిర్వహించారు. రైతులు బ్యారన్ లైసెన్సు రెన్యూవల్ కొరకు సంబంధిత బ్యాంకుల నుంచి అప్పు లేనట్లుగా ధ్రువపత్రాన్ని తీసుకురావాలని బోర్డు అధికారులు ఈ ఏడాది తీసుకున్న నిర్ణయంపై కౌలు రైతులు చర్చించారు. ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎంపీ పుట్టా మహేశ్‌ను కలిసి గోడు చెప్పుకొనేందుకు సమాయత్తమయ్యారు. ఈ సందర్భంగా బోర్డు అధికారులకు రైతులు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రైతులు గడ్డమణుగు సత్యనారాయణ, పరిమి రాంబాబు, వామిశెట్టి హరిబాబు, అట్లూరి సతీశ్, పసుమర్తి భీమశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి తొలగింపు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: రామవరం అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్, ఆయాను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 3న రామవరం అంగన్‌వాడీ కేంద్రం వద్ద పాముకాటుకు గురై హన్సీక్(5) మృతి చెందారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వీరిద్దరికీ సస్పెన్షన్ నోటీసులను మంగళవారం కుక్కునూరు ఐసీడీఎస్ సీడీపీవో అనంతలక్ష్మి అందజేశారు.

KVB Karur Vysya Bank
ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్
డి.నెం.5-1-11, ధనవర్షన కాంప్లెక్స్, ఎస్‌ఎన్ రోడ్, విజయనగరం-535001
స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))
[illegible]
తేది : 29.12.2025
ప్రదేశం : విజయనగరం
సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
విజయనగరం బ్రాంచ్

దైనందిని, కాలమానినిల ఆవిష్కరణ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ సంఘం ఏపీటీఎఫ్ రూపొందించిన దైనందిని పుస్తకాలు, కాలమానినిలను కొయ్యలగూడెం మండల విద్యాధికారులు జె.సురేశ్‌బాబు, సీహెచ్.వెంకటేశ్వరరావులు స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు.

కొయ్యలగూడెంలో..

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బక్కినవారిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2026 కాలమానిని ఆ సంఘం ఛైర్మన్ సూర్యనారాయణ మంగళవారం ఆవిష్కరించారు.

కేసులు ఎత్తివేయాలని ధర్నా

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గిరిజనులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట మంగళవారం వివిధ సంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ, పోలీసు అధికారులు దౌర్జన్యంగా దున్నేసిన గిరిజనుల పంటకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనకాపల్లి జిల్లాకు చెందిన రైతు సంఘ నాయకుడు ఎం.అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్టు ఉపసంహరించాలని, ఆయన్ను జైలు నుంచి విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

48 గంటల్లో రైతుకు రొక్కం..!

కొనుగోలు కేంద్రాల్లో జోరుగా విక్రయాలు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో ధాన్యం అమ్మిన నగదు కోసం నెలల తరబడి కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 48 గంటల్లోపు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండటంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. దీంతో వరి సాగు చేసిన వేలేరుపాడు మండలంలోని వివిధ గ్రామాల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి తద్వారా ఉపశమనం పొందుతున్నారు.

కొనుగోలు కేంద్రంలో ఎగుమతికి సిద్ధంగా ధాన్యం బస్తాలు

రూ.2.35 కోట్లు జమ.. పోలవరం మండలంలోని మేడేపల్లి, రామవరం పంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అధిక విస్తీర్ణంలో వరి సాగు చేశారు. పుట్టిన చోటల్లా అప్పులు చేసి సాగు చేసిన వరి చేలు వాతావరణం అనుకూలించడంతో ఆశించిన మేర దిగుబడి సాధించారు. అయితే తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టాలకు గురి కాకుండా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మేడేపల్లిలో గత నెల 29న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇదే అదునుగా భావించిన అన్నదాతలు వరి కోసిన అనంతరం తేమ శాతం అధికంగా ఉండకుండా నిబంధనలకు అనుగుణంగా కల్లాల్లో ఆరబెట్టి విక్రయించడంతో ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు గిట్టుబాటు ధర రూ.2,369 పొందగలిగారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు 9903 కింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2.35 కోట్లు జమ అయింది.

ఊహించని విధంగా.. ఈ ఏడాది పెదవాగు ప్రాజెక్టు పరీవాహకంలోని ఎకరం భూమిలో వరి సాగు చేశా. 24 బస్తాల దిగుబడి వచ్చింది. మేడేపల్లి రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించగా, ఊహించని విధంగా ధాన్యం దిగుమతి అయిన 24 గంటల్లోనే రూ.54 వేలు బ్యాంకు ఖాతాలో జమ అయింది. **- కారం మల్లేశ్, కమ్మరిగూడెం**

సద్వినియోగం చేసుకోండి.. 'రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. దళారులకు విక్రయించి నష్టాల బారిన పడకుండా గిట్టుబాటు ధర పొందాలి.' అని ఏవో సమీరజా సూచించారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

మానసిక స్థైర్యం నింపండి

భవిత కేంద్రంలో చిన్నారితో ఎంఈవో సురేశ్ కుమార్

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల్లో మానసిక స్థైర్యాన్ని నింపాలని ఎంఈవో సురేశ్‌కుమార్ తెలిపారు. లోకుమూడి భవిత కేంద్రంలో మంగళవారం ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల ప్రత్యేక శిబిరాన్ని పరిశీలించారు. వ్యాయామం ద్వారా మంచి ఫలితాలు సాధించే వీలుందన్నారు. ఇక్కడ మెరుగైన చికిత్స ద్వారా అంగ వైకల్యాన్ని తగ్గించేందుకు అవకాశాలు ఉన్నాయని వివరించారు. శిబిరంలో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు లోకజ్ఞానం అవసరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు లోకజ్ఞానం ఎంతైనా అవసరమని నూజివీడు మండలం మీర్జాపురం న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల డైరెక్టర్ రత్నశేఖర్ తెలిపారు. మంగళవారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ స్థానం జి.ఆశ్రయ (7వ తరగతి), ద్వితీయ- డి.అక్షయ(9వ తరగతి), తృతీయ స్థానం ఎస్.రిషిత(9వ తరగతి) దక్కించుకున్నారు. విజేతలకు డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు:93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు :73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి :90594 84862	ముదినేపల్లి: 8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు ఎన్టీ కాలనీ నుంచి సాయిబాబా ఆలయానికి వెళ్లే మార్గంలో డ్రైనేజీ మురుగు నీరు నిలిచి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్థానికుడు అర్జున్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో పనీరాజు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆమె మురుగు నీరు మళ్లించి సమస్య పరిష్కరించారు.

పూల బొకేల తయారీలో ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పూలబొకేల తయారీలోనూ భాగస్వాములు అయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డి.అన్నపూర్ణ పర్యవేక్షణలో వివిధ రకాల పూల బొకేలను సిద్ధం చేస్తున్నారు. 1న నూజివీడులోని చిన్నగాంధీ బొమ్మ, పెద్దగాంధీ బొమ్మ, బస్ స్టాండ్ సెంటర్ వద్ద వీటిని ఏర్పాటు చేసి విక్రయిస్తారని తెలిపారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వస్తున్న ప్రతి ఒక్కరు వీటిని కొనుగోలు చేసి పూల పంటలను పండిస్తున్న రైతులను, బొకేలను సిద్ధం చేసిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలని కోరారు. అవసరమైన వారు ముందుగానే తమను మొబైల్ నంబరు 8790276583లో సంప్రదిస్తే పూల బొకేలను సిద్ధం చేస్తామని చెప్పారు.

ప్రతి అక్షరం.. ప్రజా పక్షం..

'ఈనాడు' కథనాలకు స్పందించిన యంత్రాంగం

ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి, న్యూస్‌టుడే: 'ఈనాడు' నిత్యం ప్రజలకు తోడుగా నిలుస్తోంది. 51 ఏళ్ల ప్రస్థానంలో నిరంతరం ప్రజా సమస్యలపై కలం కదిలించింది. ఎక్కడ సమస్య ఉన్నా నేనున్నా అంటూ ముందు నిలిచి ప్రజల మన్ననలు అందుకుంది. ప్రజల పక్షాన నిలుస్తూ ఎక్కడ.. ఎవరికి సమస్య ఎదురైనా నిరంతరం కథనాలతో అధికారులను కదిలించింది. 2025 లోనూ ఎన్నో సమస్యల పరిష్కారంలో ముందుండగా.. నూజివీడు నియోజకవర్గంలో కొన్ని పరిష్కారాలు మీ ముందుకు..

జ్వరాలు తగ్గుముఖం పట్టాయి..!: నూజివీడు నియోజకవర్గంలో వైరల్ జ్వరాలు చాపకింద నీరులా వ్యాపించి పల్లెలను వణికించాయి. డెంగీ, టైఫాయిడ్, మలేరియా కేసులు నమోదుతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఈ ఏడాది సెప్టెంబరు 2న 'ఈనాడు'లో 'పల్లెలను వణికిస్తున్న జ్వరాలు..!' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దానిపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు స్పందించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. జ్వరాలు తగ్గుముఖం పట్టాయి. ఈ కథనం ద్వారా నియోజకవర్గంలోని 25 వేల మందికి ప్రయోజనం చేకూరింది.

బడిలో తటాకం తొలగింది.. నూజివీడు నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో క్రీడా మైదానాలు అస్తవ్యస్తంగా ఉండి విద్యార్థులు ఆటలకు ఇబ్బందులు పడుతున్నారు. ఆగిరిపల్లి మండలం అడవి నెక్కలం జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వర్షం వస్తే తటాకాన్ని తలపిస్తోంది. దాంతో ఈ ఏడాది జూన్ 28న 'బడి మైదానాలు.. కాదు తటాకాలు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అక్కడ మెరక చేయడంతో పాఠశాలలో క్రీడా మైదాన సమస్య తీరింది. 500 మంది విద్యార్థులకు మేలు చేకూరింది.

అవస్థల ప్రయాణానికి చెల్లు.. నూజివీడు-గన్నవరం విమానాశ్రయానికి వెళ్లే ప్రధాన రహదారి ఆగిరిపల్లి వద్ద ధ్వంసమై రాకపోకలకు ప్రజలు అవస్థలు పడ్డారు. పెద్ద పెద్ద గుంతల్లో కంకర రాళ్లు, దుమ్ము మయం వదిలి వేయడంతో దుమ్ము లేచి ప్రజలకు అవస్థలు తప్పలేదు. ఈ ఏడాది ఏప్రిల్ 7న 'ఈనాడు'లో 'అవస్థల ప్రయాణం' శీర్షికతో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. రహదారికి మరమ్మతులు పూర్తి చేయడంతో ప్రజలు హర్షం తెలిపారు. వేలాది మంది ప్రయాణికులకు మేలు జరిగింది.

రహదారి పనులు చేపట్టారు..: జనార్దనవరం-తుమ్మగూడెం రహదారిలో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేసి ఏడాది అయ్యింది. ఆ పనులకు రూ.2 కోట్ల నిధులు కేటాయించారు. కానీ పనులు చేపట్టకపోవడంపై అక్టోబరు 1న 'ఈనాడు'లో 'నిధులున్నా.. చేసింది శూన్యం!' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట..!: చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం, పర్వతాపురం, చిన్నంపేట నుంచి తెలంగాణకు ఇసుక అక్రమంగా తరలిపోయేది. రేయీ పగలూ తేడా లేకుండా ఇసుక లారీలతోనే ఆ విషయమై సెప్టెంబరు 17న 'ఈనాడు'లో 'హద్దులేవ్.. పొద్దులేవ్' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కృష్ణారావుపాలెంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకున్నారు.

మీర్జాపురంలో సంక్రాంతి సంబరాలు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు, నాయకులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మీర్జాపురంలో జనవరి 9, 10, 11 తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ముసునూరు మండల తెదేపా అధ్యక్షులు యనమదల వాసు, గద్దె రాములు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో 9వ తేదీన కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించినవారికి రూ.30వేలు, ద్వితీయకు రూ.20 వేలు, తృతీయకు రూ. 10 వేలు బహుమతులు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 10వ తేదీన పాడి పశువుల పాల పోటీలు, ఆవుదూడల అందాల పోటీలు ఉంటాయన్నారు. ప్రథమ స్థానానికి రూ.25వేలు, ద్వితీయ స్థానానికి రూ.15వేలు, తృతీయకు రూ.15 వేలు బహుమతిగా ఇస్తామన్నారు. 11వ తేదీన మహిళలకు ముగ్గుల పోటీలు ఉంటాయని, మొదటి విజేతకు రూ.25వేలు, ద్వితీయకు రూ.15వేలు, తృతీయ స్థానం సాధించినవారికి రూ.10వేలు బహుమతి ఇస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు కరపత్రంలో ఉన్న మొబైల్ ఫోన్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఆదినారాయణ, జి.లోకేశ్, డి.రవి, ఎం.శంకర్, జి.శంకర్‌లు పాల్గొన్నారు.

సనాతన హైందవ ధర్మ పరిరక్షణకు కృషి

మాట్లాడుతున్న వెంకటస్వామి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సనాతన హైందవ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లాటి వెంకటస్వామి నాయుడు అన్నారు. ముదినేపల్లిలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా పుట్టి కిశోర్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా వడ్లాని ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా భూపాల రామసుబ్రహ్మణ్యం, కోశాధికారిగా కారుమూరి వెంకటేశ్వరరావు, ఉపప్రధాన కార్యదర్శిగా జన్ను రాయల్, పలువురు కార్యకర్తలను నియమించారు. వీహెచ్‌పీ కార్యదర్శి వర్రే రాజశేఖర్, దుర్గావాహిని ప్రముఖ్, అంబడి వసుంధర, రెడ్డి రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏపీటీఎఫ్ దైనందిని, కాలమానిని ఎస్సై వీరభద్రరావు, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబటి వైద్యుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి, సమస్యలపై ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులను అందరూ గౌరవించాలని, అలాగే వారు ఆ వృత్తికి వన్నె తెచ్చేలా నడుచుకోవాలన్నారు. ఆ సంఘ జిల్లా నాయకుడు బేతాళ రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు అంబటి కృపాకర్, కార్యదర్శి వెంకటరత్నం, వైద్యుడు అంబుల మనోజ్, నాయకులు బి.జాన్సన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం శ్లాబ్ పెచ్చులూడుతోంది

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వం వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 1997లో వెనకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ప్రభుత్వం నిర్మించింది. అప్పటి ఎమ్మెల్యే కోటగిరి హనుమంతరావు, కలెక్టరు చిత్రా రామచంద్రన్ ఈ భవనాన్ని ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల వసతి గృహంగానే కొనసాగుతోంది. ప్రస్తుతం శ్లాబ్ మొత్తం ధ్వంసం అయింది. పలు చోట్ల పెచ్చులూడి విద్యార్థులు నిద్రించే గదుల్లో వరండాల్లో పడుతున్నాయి. విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. ఏ క్షణాన ఏ కబురు వినాల్సి వస్తోందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై వసతి గృహ అధికారులు అనేకసార్లు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. సంబంధిత అధికారులు అంచనాలు రూపొందించి పంపారు. నిధుల విడుదలలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. కలెక్టరు, బీసీ సంక్షేమశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మంత్రి స్పందించి విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కూలే దశలో ప్రభుత్వ భవనం

చాట్రాయి, న్యూస్‌టుడే: చుట్టూ పిచ్చి చెట్ల మధ్య శిథిలమైన భవనాన్ని చూశారా.. ఇది చాట్రాయిలోని బూరుగుగూడెం రోడ్డులో మండల వ్యవసాయాధికారి కార్యాలయం. గతంలో ఇక్కడ నిర్వహిస్తుండగా భవనం మరమ్మతులకు చేరింది. సకాలంలో నిధులు మంజూరు చేయక కూలే దశలో ఉండగా మండల పరిషత్తు సమీపంలో ఓ ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్నారు. గత వైకాపా పాలనలో రైతు భరోసా కేంద్రాల నిర్మాణ సమయంలో ఇక్కడ భవనాన్ని తొలగించారు. కొత్త భవనాన్ని నిర్మించకుండా వెలుగు కార్యాలయం పక్కనే నిర్మించారు. కాగా వ్యవసాయాధికారి మాత్రం పరాయి భవనంలో విధుల్లో ఉన్నారు. అప్పట్లో భవన నిర్మాణానికి దాత గడ్డం వీరారెడ్డి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఇకనైనా ఇక్కడ వ్యవసాయాధికారి కార్యాలయాన్ని నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

అంతా మా ఇష్టం.. శ్యాంప్‌డ్రెయిన్‌లో చెత్తేస్తాం..

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం లోకుమూడి శ్యాప్ డ్రెయిన్‌లో ఇష్టారాజ్యంగా చెత్తను డంప్ చేస్తున్నారు. మూడు రోడ్ల సముదాయంలో పెద్దఎత్తున దుకాణాలు, హోటళ్లలో పెద్దఎత్తున వచ్చే చెత్తను శ్యాంప్ డ్రెయిన్‌లో వేస్తున్నారు. పెరికెగూడెం నుంచి 14 కిలో మీటర్లు ప్రయాణం చేసి కొల్లేరులో కలుస్తుంది. సుమారు 8 వేల ఎకరాల చేపల చెరువుల మురుగు నీటిని కొల్లేరులో కలిపే ఈ డ్రెయిన్ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. వంతెనకు ఇరువైపులా భారీ ఎత్తున ప్లాస్టిక్‌తో పాటు, ఇతర వ్యర్థాలను పారవేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి గిరిజను వివరణ కోరగా చెత్తను తొలగించి కారకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రీ సర్వేకు రైతులు సహకరించండి

ముసునూరు, న్యూస్‌టుడే: రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ ప్రశాంతి అన్నారు. మంగళవారం ముసునూరు మండలం చెక్కపల్లిలో రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. భూములు పరిమితులు, హక్కులు, హద్దులు సరిచూడటం, పొలాల్లో వాస్తవిక వివరాలను నమోదు చేయడం లక్ష్యంగా ఈ సర్వే కొనసాగుతుందని వివరించారు. నోటీసులు తీసుకున్న రైతులందరూ జనవరి 2న తగిన పత్రాలతో తమ పొలాల్లో అందుబాటులో ఉండాలని కోరారు. రీ సర్వే డీటీ పురుషోత్తం శర్మ, సర్పంచి తల్లిబోయిన రాధిక పాల్గొన్నారు.

కొనసాగుతున్న ట్రిపుల్‌ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన దీక్ష ఆరో రోజుకు చేరింది. అవస్థలు పడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షను విఫలం చేయడానికి ఉన్నతాధికారులు డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఛాన్స్‌లర్ కేసీ రెడ్డి జీతం పెంచమని చెప్పిన ప్రతిసారీ పిట్ట కథలు వినిపించి ఏడు సంవత్సరాలుగా మోసం చేశారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ప్రతి పదిహేను రోజులకు ఒక ఫైల్ క్లియర్ చేస్తుంటే ఇక్కడ ఛాన్స్‌లర్ జీతాల పెంపు ఫైల్‌ను మాత్రం మూడు నెలలుగా తొక్కిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జీయూకేటీ ఉపకులపతి విజయ్‌కుమార్ రెడ్డి ఇప్పటికీ క్యాంపస్‌లో అడుగు పెట్టలేదన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు నూజివీడు ట్రిపుల్ ఐటీలో ప్రదర్శన నిర్వహించి, సెంట్రల్ పరిపాలనాధికారి బండి ప్రసాద్, ఏవో లక్ష్మణరావులకు వినతి పత్రాలను అందించి సమస్యలను పరిష్కరించాలని నినదించారు. ఈ ఆందోళనలో సీతాపతి, వేణుగోపాల్, దుర్గాబాబు, వెంకటేశ్వర్లు, చింతం నాయుడు, గణేష్, జడ సుబ్బారావు, విజయశ్రీ, దీప్తి సాహు, సుధీర్, మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణరావు, వై.శ్రీను, వి.నాయుడు, కృష్ణ, సతీశ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్వపాప హరణం.. ముక్కోటి దర్శనం

కైకలూరులో గరుడ వాహనంపై భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇస్తున్న మీసాల వెంకన్న

గురజ వేణుగోపాలస్వామి..

ఆగిరిపల్లి: గ్రామోత్సవంలో శోభనాచలుడు

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లోని గ్రామాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. కైకలూరులోని మీసాల వేంకన్న నూజివీడు పట్టణంలోని వెంకటాచలస్వామి దేవస్థానంలో స్వామి, ఆగిరిపల్లిలోని శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం, అన్ని గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ప్రజలు దర్శనం చేసుకున్నారు. అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

నూజివీడు: వెంకటాచలస్వామిని దర్శించుకున్న జడ్జి కృష్ణమూర్తి దంపతులు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

★ ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు.. వాహన తనిఖీలు: డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్

నూజివీడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల పేరిట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ హెచ్చరించారు. 'న్యూస్‌టుడే'తో ఆయన మాట్లాడుతూ.. సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, తాగి వాహనాలు నడిపితే వాహనాన్ని స్టేషన్‌కు తరలించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రాత్రి ఒంటి గంట తర్వాత అనుమతి లేదు..

డిసెంబర్ 31 రాత్రి ఒంటి గంట తర్వాత ఎవరూ రోడ్లపై తిరగరాదని, బయటకు వస్తే నిర్ణీత కారణం చూపాల్సి ఉంటుందన్నారు. తోటి వారికి ఇబ్బందులు కలిగించకుండా పండగ వాతావరణంలో సంప్రదాయబద్ధంగా నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు.

ఇవి విధిగా పాటించాలి..

మైనర్లు వాహనాలు నడపరాదు. వారికి వాహనాలు ఇచ్చిన యజమానులపై చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ● డీజేలు, బాణసంచాల మోతలతో ప్రజలకు ఇబ్బంది కలిగించరాదు. ● ప్రత్యేక కార్యక్రమాలకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. ● ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి నడపరాదు. ● వేడుకల్లో అశ్లీల నృత్యాలు ప్రదర్శించకూడదు. ● నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించకూడదు. ● జూదాల నిర్వహణ, ఆడటం చేయరాదు. ● బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదు.

సమాచారం ఇవ్వండి..

'నూతన సంవత్సర వేడుకలను డివిజన్‌లోని ప్రజలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలి. వేడుకల ముసుగులో అశ్లీలత, జూదాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా హెల్ప్‌లైన్ నంబరు 112కు సమాచారం అందించండి' అని డీఎస్పీ ప్రసాద్ తెలిపారు.

సిబ్బందిని వాకబు చేస్తున్న అధికారులు

ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై విచారణ

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడంపై జిల్లా వైద్యాధికారులు శోభ, బాలుప్రకాశ్, నరేంద్రల కమిటీ మంగళవారం విచారణ నిర్వహించింది. స్థానిక ఆసుపత్రిలో ఈ నెల 22న ఆర్టికల్ 28 నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన కార్యక్రమాలు నిర్వహించడంపై ప్రజావాణిలో కలెక్టర్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ నిర్వహించిన వైద్యులు నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించామని వివరించారు.

చదువుతోనే ఉజ్వల భవిత

కోరుకొల్లు (కలిదిండి), న్యూస్‌టుడే: చదువుతోనే ఉజ్వల భవిత ఉంటుందని విశ్రాంత ఏఎస్పీ చన్నంశెట్టి చక్రపాణి తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో చిన్నారులకు 'తల్లిదండ్రులు - గురువులు' అంశంపై అవగాహన కల్పించారు. బిడ్డలపై అమ్మానాన్న ఎన్నో ఆశలు పెంచుకుంటారని.. వాటిని నెరవేర్చే దిశగా ఉపాధ్యాయులు బాటలు వేస్తారని చెప్పారు. క్రమశిక్షణ, పట్టుదల, నిర్దుష్టమైన లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ఎం ఎన్ రాము, సీఆర్పీ సీహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

మహాసభ విజయవంతం చేయండి

మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో, బీసీ, ఓబీసీ ఉద్యోగులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జనవరి 4న నిర్వహిస్తున్న బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉద్యోగుల మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఈవో-2 కె.నరేశ్‌కుమార్ కోరారు. ముదినేపల్లిలో జిల్లా నాయకులతో కలిసి మంగళవారం ఆయన మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇటువంటి కార్యక్రమాలు ద్వారా ఉద్యోగులు సంఘటితాన్ని చాటాలని కోరారు. జిల్లా నాయకులు కనుమూరి ఆంజనేయప్రసాద్, శొంఠి రామోజీ, అనగాని మల్లేశ్వరరావు, వల్లూరు సత్యనారాయణ, పుట్టి గణేశ్‌బాబు, ఎన్జీవో నాయకులు మల్లంపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ సభలకు తరలిరండి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు నిర్వహిస్తున్న 18వ సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను సింగరాయపాలెం, ముదినేపల్లిలో పంపిణీ చేశారు. నాయకులు బస్సా రామనాగేంద్రరావు, పత్తివాడ పెద్దిరాజు, కౌలు రైతు సంఘం నాయకులు దాకరపు నాగేశ్వరరావు, యర్రంశెట్టి ప్రసాద్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జంగం బాలు, పెరుమాళ్ల అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు వేలం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం బలివే రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గన్నవరం తనిఖీదారు దేవదాయ శాఖ అధికారిణి కె.అనురాధ పర్యవేక్షణలో సోమవారం రాత్రి తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో ఆలయ భూమికి సంబంధించి ఆర్ఎస్ 104/11 నందు 3.3 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన పిల్లి రెడ్డియ్య రూ.16,50,000కు వేలంలో దక్కించుకున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రూ.3,40,000 ఆదాయం వచ్చిందన్నారు. కొబ్బరి చెక్కలు పోగు చేసుకునే హక్కుకు రాయన్నపాలేనికి చెందిన దేవినేని రవీంద్ర రూ.1,67,000కు దక్కించుకున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రూ.37 వేలు ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు. స్వామివారికి చెందిన నాలుగు శాశ్వత హుండీలను తెరిచి లెక్కించగా రూ.4,13,105 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు పాల్గొన్నారు.

విచక్షణారహితంగా పురుగు మందులు వాడొద్దు

వలసపల్లిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ముసునూరు, న్యూస్‌టుడే: మిరప పంటలో విచక్షణా రహితంగా పురుగు మందులు పిచికారీ చేయడం ద్వారా పేను నిరోధక శక్తిని పెంచుకొని, పేను ఉద్ధృతి తీవ్రమవుతుందని ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ముసునూరు మండలం వలసపల్లిలో మిరప, రమణక్కపేటలో మామిడ పంటలపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మిరపలో పురుగు మందుల మీదనే ఆధారపడకుండా రైతులకు అందుబాటులో ఉన్న అన్ని పద్ధతులను సమగ్రంగా వినియోగించుకోవడం ద్వారానే చీడపీడల నివారణ, సాగు, ఖర్చు తగ్గి, రైతులకు నికర లాభం వస్తుందన్నారు. నల్ల తామర పురుగు నివారణకు సస్య రక్షణ చర్యలు వివరించారు. ఉద్యానశాఖ అధికారిణి హేమ మాట్లాడుతూ.. మామిడి కవర్లు రాయితీలో అందుబాటులో ఉన్నాయని ఎకరాకు 6,000 కవర్లు ఇస్తామని, మొత్తం ఖర్చు రూ.12 వేలు అవుతుందన్నారు. ఉద్యానశాఖ నుంచి రాయితీ రూ.8,500 వస్తుందని తెలిపారు. మామిడిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు వివరించారు.

అవి ఇవి అన్నీ

మినుము పైరులో పచ్చ క్రిమి నివారణకు బ్రహ్మాస్త్రం.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం మండల ఇన్‌ఛార్జి గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మాస్త్రం కషాయం తయారీపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లలో మినుము పైరులో ఎక్కువగా ఆశించే పచ్చ క్రిమి, పొగాకు లద్దె పురుగు నివారణకు బ్రహ్మాస్త్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆర్ఎస్‌కేలో వీఏఏల ద్వారా ఈ కషాయాలను పొందవచ్చని సూచించారు. ఐసీఆర్పీ సుధాకర్, ట్రైనింగ్ ఐసీఆర్పీ శ్రావణ సంధ్య, రైతులు సత్యనారాయణ, గేలం నరేశ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అర్థమయ్యే రీతిలో బోధన చేయాలి.. ముసునూరు, న్యూస్‌టుడే: సుదూర ప్రాంతాల నుంచి వచ్చి గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని, విద్యార్థినులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు అన్నారు. మంగళవారం ముసునూరు బాలికల గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. శక్తి సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ అన్ని తరగతుల విద్యార్థినులపై దృష్టి పెట్టాలని, సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని సూచించారు. మెరుగైన బోధన చేపట్టాలని కోరారు. పదిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. తరగతి గదులు, ల్యాబ్, మరుగుదొడ్లు, వంట గది పరిసరాలను పరిశీలించారు.

స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు.. కలిదిండి, న్యూస్‌టుడే: ఉప్పుటేరు తీరాన ఉన్న కొండంగి - మద్వానిగూడెం రహదారికి కూటమి నేతలు, నీటి సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం స్వచ్ఛందంగా మరమ్మతులు నిర్వహించారు. ఈ రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనదారులు రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతున్నారు. పొక్లెయిన్‌తో గుంతలు సరి చేసి నీటితో తడిపారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే కామినేని మాట ఇచ్చినట్లు స్థానిక నేతలు తెలిపారు.

జూదాలపై ఉక్కుపాదం.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలంలో జూదాలపై ఉక్కుపాదం మోపామని, గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై కె.శుభశేఖర్ స్పష్టం చేశారు. కనసానపల్లిలో జూదాలపై మంగళవారం పోలీసులు నిర్వహించిన దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ. 4,100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.శుభశేఖర్ వెల్లడించారు.

సారా నిందితుల బైండోవర్.. చాట్రాయి, న్యూస్‌టుడే: ఎక్సైజ్ నేరాలకు పాల్పడుతున్న నాటు సారా నిందితులను మంగళవారం తహసీల్దారు ఈశ్వరరావు ఎదుట నూజివీడు ఎక్సైజ్ పోలీసులు హాజరుపరిచారు. దారావతూ నాగరాజు, దారావతూ కుమార్, హసావతు విజయ(పోతనపల్లి), సుగ్గుల రవికుమార్(పోలవరం), బెజవాడ శ్రీనివాసరావు(జనార్దనవరం)ను హాజరుపరిచారు. ఏడాది కాలంలో ఎలాంటి నేరాలకు పాల్పడినా రూ.లక్ష జరిమానా విధించి ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తామని తహసీల్దారు వారిని హెచ్చరించారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న వాలంటీర్లు

బోర్వంచ, రావిచర్లలో ఎన్ఎస్ఎస్ శిబిరాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో మండలంలోని బోర్వంచ, రావిచర్ల గ్రామాల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పీవీ లక్ష్మణరావు, ప్రోగ్రాం అధికారి బి.లక్ష్మణరావు హాజరై వాలంటీర్లను ఉత్సాహ పరిచారు. రహదార్లకు ఇరువైపులా చెత్తను తొలగించడం, పాఠశాలకు రంగులు వేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. యూనిట్-3 ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఆయా పంచాయతీలు తమ సహకారాన్ని వాలంటీర్లకు అందించారు. డైరెక్టర్, ఏవో, అకడమిక్ డీన్‌లు అభినందించారు.

(c) eenadu

ఈనాడు
కాకినాడ
బుధవారం డిసెంబరు 31, 2025

భక్తుల బారులు.. ముక్కోటి కాంతులు

శేషపాన్పుపై అలంకరణలో సత్యదేవుడు, అనంతలక్ష్మీ అమ్మవార్లు

అన్నవరం, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శేషపాన్పుపై పవళించిన శ్రీమహావిష్ణువు, ఆయన పాదాల చెంత మహాలక్ష్మీదేవి అలంకరణలో సత్యదేవుడు, అనంతలక్ష్మీ అమ్మవార్లు భక్తులు దర్శించుకుని పరవశం చెందారు. ఉత్తర ద్వారం గుండా ప్రత్యేక అలంకారంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న తర్వాత స్వామి, అమ్మవారు, పరివేష్టులు మూలవిరాట్‌ను దర్శించుకున్నారు. తెల్లవారుజాము 4 గంటలకు ప్రత్యేక పూజలు అనంతరం 5 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. సాయంత్రం 5 గంటల వరకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి భక్తులకు అవకాశం కల్పించారు. సుమారు 30 వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

వాడపల్లికి పోటెత్తిన భక్తజనం

వాడపల్లి(ఆత్రేయపురం): ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం భక్తకోటితో శోభిల్లింది. తెల్లవారుజామునే స్వామి, అమ్మవార్లను శ్రీదేవి భూదేవి సమేతంగా ఉత్తర ముఖంగా ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాడ వీధుల్లో గరుడ వాహనంపై విహరిస్తూ అభయ ప్రదానం చేశారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఈవో నల్లం సూర్య చక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వాడపల్లిలో క్యూలైన్లలో భక్తులు

మోసపోయిన వారే ఎక్కువ!

● హింసాత్మక కేసులు తగ్గాయి..
● వార్షిక నేర గణాంక వివరాలు వెల్లడించిన ఎస్పీ బిందుమాధవ్

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, మసీదు సెంటర్: జిల్లాలో గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హింసాత్మక, మహిళలకు వ్యతిరేకంగా నేరాలు తగ్గాయి. అదే సమయంలో సైబర్ నేరాలు, చీటింగ్ కేసులు, దొంగతనాలు పెరిగాయి. మొత్తంగా గతేడాది కంటే 2.15 శాతం నేరాల రేటు తగ్గినట్లు ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వార్షిక నేర గణాంక నివేదిక వివరాలను ఆయన వెల్లడించారు.

ఏడాది	2024	2025
మొత్తం నేరాలు	7,947	7,776

రౌడీల పనిబట్టారు..

● గతేడాది 105 మందిపై రౌడీషీట్లు తెరిస్తే ఈ ఏడాది 229 మందిపై తెరిచారు. అనుమానాస్పద చర్యలు, దొంగతనాలకు పాల్పడేవారిపై గతేడాది 119 మందిపై సస్పెక్ట్ షీట్లు తెరిస్తే ఈ ఏడాది 161 మందిపై తెరిచారు. రోడ్లపై దాడులకు పాల్పడే వారిని అదుపులోకి తీసుకుని పలు కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. మరికొందరు పరారీలోకి వెళ్లిపోయారు.

నేర గణాంక వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ బిందు మాధవ్, ఎస్‌డీపీవో దేవరాజ్ మనీష్ పాటిల్, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి..

గతేడాదితో పోల్చితే రోడ్డు ప్రమాదాలు స్వల్పంగా తగ్గినా మృతుల సంఖ్య పెరిగింది. ఈ ప్రమాదాలను కట్టడికి ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో ఏఎస్పీ(అడ్మిన్) ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ ఎస్‌డీపీవో దేవరాజ్ మనీష్‌పాటిల్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన హత్యలు..

ఏడాది	2024	2025
హత్యలు	28	33
హత్యాయత్నాలు	38	46

అంశాల వారీగా..

నేరం	2024	2025
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ	65	46
హింసాత్మక ఘటనలు	770	656
రోడ్డు ప్రమాదాలు	859	787
మహిళలకు వ్యతిరేకంగా	664	659
మోసం	292	319
సైబర్ నేరాలు	55	62
ఎన్‌డీపీఎస్	35	43
ఆస్తులకు సంబంధించి	738	1000

సైబర్ నేరాల్లో రూ.12.96 కోట్లు మాయం..

● ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 62 పోలీసు కేసులు నమోదు చేశారు. బాధితులు రూ.12.96 కోట్లు పోగొట్టుకున్నారు. అందులో రూ.95.24 లక్షలు మాత్రమే రికవరీ చేయగలిగారు. మరో రూ.2.23 కోట్లు ఖాతాల నుంచి విత్‌డ్రా చేయకుండా నిలపగలిగారు.

● గొల్లప్రోలు, సామర్లకోట మండలాల్లో మూడేసి హత్యలు నమోదయ్యాయి. వివాహేతర సంబంధాలే హత్యలకు కారణమయ్యాయి. పోలీసులు వీటిని వెంటనే ఛేదించారు.

● ఈ ఏడాది ఎప్పటిలాగే దొంగలు చెలరేగిపోయారు. వాటిలో సింహభాగం రికవరీ చేశారు. ఇటీవల నగరంలో ఓ పచారీ దుకాణంలో చోరీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకుని నిందితుడిని జైలుకు పంపించారు.

అన్నం పెట్టే రైతుకు అండగా ప్రభుత్వం

శంకరగుప్తం డ్రెయిన్ పనుల శంకుస్థాపన సందర్భంగా పవన్‌కల్యాణ్

మలికిపురం, న్యూస్‌టుడే: శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ పనులకు రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మంగళగిరి నుంచి వర్చువల్‌గా మంగళవారం శంకుస్థాపన చేశారు. కేశనపల్లిలో తుపాను ఆశ్రయ భవనం వద్ద రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కలెక్టర్ ఆర్.మహేశ్‌కుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రైతును కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. కేశనపల్లిలో కొబ్బరి తోటల దుస్థితిని ప్రత్యక్షంగా చూసి సీఎం చంద్రబాబునాయుడికి పరిస్థితిని వివరించగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా.. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. డ్రెయిన్ ఆక్రమణల తొలగింపునకు కలెక్టరుకు సూచించామని, సర్వే చేసి చర్యలు తీసుకుంటారన్నారు. కోనసీమలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటు గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం కేశనపల్లిలో సర్పంచి యెనుముల నాగు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాజోలు పర్యటనలో 45 రోజుల్లో సమస్య పరిష్కరిస్తానన్న హామీ మేరకు నెల రోజుల్లోనే శంకుస్థాపన చేయడంపై ఆయనకు, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ తోటకు ఎక్స్‌అఫీషియో సభ్యుడి హోదా తొలగింపు

మండపేట, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మండపేట మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యుడి హోదాను తొలగిస్తూ సాధారణ పరిపాలన (ప్రొటోకాల్) శాఖ ఉత్తర్వులు జారీచేసింది. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రొటోకాల్ నిబంధన పాటించలేదని త్రిమూర్తులు నిరసనకు దిగారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆయన కోరిక మేరకు మండపేట మున్సిపాలిటీతో పాటు కాకినాడ పట్టణాభివృద్ధి సంస్థ సమావేశాల్లో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా పరిగణిస్తూ ఆయనకు ప్రొటోకాల్, గౌరవ మర్యాదలు కల్పించాలని ప్రభుత్వం అప్పట్లో ఉత్తర్వులు జారీచేసింది. ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తేదీ నాటికి గవర్నర్ ద్వారా నామినేట్ అయినట్లుగా మున్సిపల్ చట్ట ప్రకారం ఆయన పట్టణంలో ఓటరుగా నమోదుకాలేదని గుర్తించి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా గతంలో ఇచ్చిన ప్రొటోకాల్ ఆదేశాలను తాజాగా ప్రభుత్వం సవరించింది. ఎక్స్‌అఫీషియో సభ్యుడి హోదాను తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

ఆదరణ.. ఆదాయం

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

బస్సుల ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల పెంపుపై దృష్టి సారించింది. అందులో భాగంగా కార్గో సేవలను ప్రారంభించింది. జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల పరిధిలో 50 కిలోల బరువు ఉన్న పార్సిళ్లను డోర్ డెలివరీ ద్వారా ఇళ్ల వద్దకు చేరుస్తున్నారు. దీనిని ప్రజలకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. జనవరి 19వ తేదీవరకు జరిగే ప్రచార మాసోత్సవంలో పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల వాసులకు మరింత అవగాహన కల్పిస్తున్నారు.

కాకినాడ బస్టాండ్‌లో కార్గో కౌంటర్ వద్ద వినియోగదారుల రద్దీ

ఆర్థిక సంవత్సరం	ఆదాయం (రూ.కోట్లలో)
2022-23	3.19
2023-24	3.05
2024-25	3.86

ఆర్టీసీ కార్గో రవాణాపై విస్తృత ప్రచారం

కాకినాడ బస్టాండులో ప్రధాన కార్యాలయంతోపాటు నగర పరిధిలో సర్పవరం జంక్షన్, జీజీహెచ్ వద్ద, కలెక్టర్ కార్యాలయం వద్ద, రమణయ్యపేట, పిఠాపురంలో రెండు కేంద్రాలు, సామర్లకోట, పెద్దాపురం, తాళ్లరేవులో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 కార్గో పార్సిల్ కేంద్రాలు, కౌంటర్లు అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకున్న పార్సిల్స్‌కు ఆన్‌లైన్ ట్రాకింగ్ విధానం అమలు చేస్తున్నారు. ఫోన్ ద్వారానూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తున్నారు. దీంతో ఇతర రవాణా సంస్థల కంటే ఆర్టీసీ వైపు వినియోగదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ సేవలను పల్లె ప్రాంతాలకు విస్తరించేందుకు అధికారులు కృషిచేస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది కార్గో ఆదాయం సుమారు రూ.17 లక్షల మేర పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఈ ప్రాంతాల్లో..

కొత్త కౌంటర్లు ఏర్పాటు..

కాకినాడ డిపో పరిధిలో ఇప్పటికే ఉన్న కౌంటర్లతో పాటు అదనంగా కాకినాడ గ్రామీణం ఇంద్రపాలెం రిలయర్స్ వద్ద ఒకటి, కరపలో మరో పార్సిల్ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు డిపో అధికారులు తెలిపారు.

త్వరలో ఇంటి వద్దే నుంచే పార్సిల్ సేకరణ

ఆర్టీసీ కొరియర్, పార్సిల్ రవాణా సేవలకు మంచి ఆదరణ లభిస్తోంది. కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం పార్సిళ్లను డోర్ డెలివరీ చేసే సదుపాయం అందుబాటులో ఉంది. ఇక ఇంటి వద్ద నుంచే సేకరణకు ప్రయత్నాలు చేస్తున్నాం. త్వరలో ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తాం.

- ఎం.శ్రీనివాసరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి, కాకినాడ

మేమున్నామని.. నీకేం కాదని!

● ప్రమాదంలో గాయపడ్డ వైద్య విద్యార్థికి అండగా దాతలు
● ఒక్క రోజులోనే రూ.19 లక్షల సాయం

ఆసుపత్రిలో చికిత్స పొందిన యర్రంరాజును పరామర్శిస్తున్న విశ్రాంత డీఎంఈ నరసింహారావు, రంగరాయ ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్

ఈనాడు, కాకినాడ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైద్య విద్యార్థికి సహచరులతో పాటు పూర్వ విద్యార్థులు, వైద్యులు అండగా నిలిచారు. ప్రమాదం జరిగిన ఒక్కరోజులోనే రూ.19 లక్షల వరకు సమీకరించి వైద్యఖర్చులు, కోలుకోవడానికి ఆర్థికంగా ఆదుకుని మానవత్వం చాటారు. సామర్లకోటకు చెందిన బెహర యర్రంరాజు రంగరాయ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ఆఖరి ఏడాది చదువుతున్నాడు. మంచి ప్రతిభ కలిగిన ఈ విద్యార్థి పిజియాలజీలో గోల్డ్ మెడల్ సాధించాడు. శనివారం సామర్లకోట నుంచి కాకినాడకు ద్విచక్రవాహనంపై వస్తుండగా కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమీప ఆసుపత్రిలో చేర్చి ఢీకొట్టినవారు వెళ్లిపోయారు. ఓ కాలు పూర్తిగా విరిగిపోయింది. పాదాన్ని తొలగించే పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు.

వాట్సాప్‌లో అభ్యర్థనతో..

యర్రంరాజు వైద్య ఖర్చుల కోసం ఎంతో కొంత సాయం చేస్తే బాగుంటుందని ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ కళాశాల పీజీ, ఇంటెర్న్స్, ఆర్ఎంసీ, జీజీహెచ్, ఐఎంఏ, రాంకానా, రాంకోసా వాట్సప్ గ్రూపులలో పోస్టు చేశారు. యర్రంరాజుతో చదువుకున్న విద్యార్థులు మొదలుకొని ఎక్కడెక్కడో స్థిరపడిన వైద్య నిపుణులు సైతం తమ వంతు సాయం అందించారు. ఒక్క రోజు వ్యవధిలోనే రూ.17.17 లక్షలు సమకూరాయి. సోమ, మంగళవారాల్లో దాతలు ఇచ్చిన డబ్బులతో కలిపి సుమారు రూ.19 లక్షలు దాటింది. మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఆ విద్యార్థి కోలుకునేవరకు ఉపయోగించేలా ఏర్పాటు చేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

కొత్తగా మరో పోలీస్ సబ్‌డివిజన్

'తూర్పు'లో మండపేట కలవడంతో మార్పులు

ఈనాడు, అమలాపురం: మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాలు.. మండపేట పట్టణం తూర్పుగోదావరిలో విలీనం అవుతున్న విషయం తెలిసిందే. ఆయా పోలీస్‌స్టేషన్లూ చేరనున్నాయి. వీటిని తాత్కాలికంగా ఏదో ఒక పోలీస్ సబ్‌డివిజన్‌లో కలపడమా? ఇప్పటికే జిల్లాలో ఉన్న పోలీస్‌స్టేషన్లతో కలిపి కొత్తగా మరో సబ్‌డివిజన్ ఏర్పాటుచేయడమా అన్న యోచనలో ఉన్నతాధికారులు ఉన్నారు. తూర్పు డివిజన్‌లో (ఈస్ట్ జోన్) తాత్కాలికంగా కలిపి.. ఆ తరువాత కొత్తగా డివిజన్ ఏర్పాటుచేయాలని యోచిస్తున్నారు. అనపర్తి, మండపేట నియోజకవర్గం పరిధిలోని పోలీస్‌స్టేషన్లతోపాటు బొమ్మూరు, కడియం స్టేషన్లను కలిపి కొత్తగా సబ్‌డివిజన్ ఏర్పాటు చేయడమా? లేదా వాటితో రాజానగరం, టూటౌన్ కలిపితే ఎలా ఉంటుందనే అంశంపై పరిశీలిస్తున్నారు.

వేడుకల పేరుతో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు: ఎస్పీ

మసీదు సెంటర్ (కాకినాడ): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 31న రాత్రి ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని ఎస్పీ బిందుమాధవ్ సూచించారు. మద్యం తాగి వాహనాలతో రోడ్లపైకి వస్తే చాట తీస్తామని హెచ్చరించారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ రోడ్లపై కేకులు కట్‌చేసినా చర్యలు తప్పవన్నారు. పని లేకుండా బయటకొస్తే అరెస్ట్ చేసి దగ్గరలోని పోలీసుస్టేషన్‌లో ఉంచి, మరుసటి రోజు పంపిస్తామని పేర్కొన్నారు.

వ్యసనం.. వదిలిస్తున్నారు!

బాధితులకు అండగా డి-అడిక్షన్ కేంద్రం

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

● పిఠాపురం మండలానికి చెందిన 19 ఏళ్ల యువకుడు కాకినాడలో డిగ్రీ మొదటి ఏడాది చదువుతున్నాడు. ఆకతాయిలతో తిరిగి ఏడాదిన్నర నుంచి మద్యానికి బానిసయ్యాడు. తల్లిదండ్రులు అతడిని జీజీహెచ్‌లోని డీఅడిక్షన్ ఓపీకి తీసుకొచ్చారు. యువకునికి ఇక్కడి వైద్యులు చికిత్స అందించి, కౌన్సెలింగ్ చేసి పంపారు.

● తాళ్లరేవు మండలానికి చెందిన 18 ఏళ్ల యువకుడు ఇంటర్ చదివి మానేశాడు. తర్వాత గంజాయికి బానిసయ్యాడు. తల్లిదండ్రులనూ లెక్క చేయడం లేదు. దాంతో వారు గత అక్టోబర్‌లో జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. ఇక్కడ ప్రత్యేక చికిత్స అందించి, మందులు ఇచ్చారు.

ప్రస్తుత చాలా మంది సరదాగా అంటూ సిగరెట్ తాగడం మొదలుపెడుతున్నారు. ఆ తర్వాత గుట్కా, మందు అలవాటు అవుతున్నాయి. ఆ వ్యసనం అక్కడితో ఆగకుండా గంజాయి వరకూ వెళుతోంది. ప్రధానంగా యువత వీటి బారినపడి తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొందరు గంజాయి విక్రయాలు చేస్తున్నారు. ఒక్కసారి వీటి బారిన పడితే భవిష్యత్తు ఉండదని అధికారులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వ్యసనపరుల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం 2020 మేలో వ్యసన విముక్తి కేంద్రం(డి-అడిక్షన్) సెంటర్‌ను ఏర్పాటు చేసింది. గత ఆరేళ్లుగా ఓపీ, ఐపీ సేవలు అందిస్తున్నారు. కొందరు ఇక్కడ చికిత్స పొందుతున్నారు. మరికొంతమంది భయంతో, అందరికీ తెలిసిపోతుందనే కారణంతో రావడం లేదు. ప్రస్తుతం ఇక్కడ ఒక వైద్యుడు, ఇద్దరు నర్సులు, ఇద్దరు కౌన్సిలర్లు అందుబాటులో ఉన్నారు. వ్యసనవిముక్తి కేంద్రాన్ని వినియోగించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

జీజీహెచ్‌లో ప్రత్యేక చికిత్స..

జీజీహెచ్‌లోని డి-అడిక్షన్ వార్డు

గత ఆరేళ్లుగా సేవలిలా..

ఏడాది	2020	2021	2022	2023	2024	2025
ఓపీ	1181	3013	3653	3486	3382	3185
ఐపీ	8	113	331	363	324	309

పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలి..

పిల్లల ప్రవర్తనలో మార్పు ఉంటే తల్లిదండ్రులు గమనించాలి. విపరీతమైన కోపం, కళ్లు ఎర్రబడటం, సరైన సమయానికి తిండి, నిద్ర లేకపోవడం, తనలో తాను మాట్లాడుకోవడం, భ్రమలు వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి. కొంతమందికి కౌన్సెలింగ్, మరి కొంతమందికి మందులతో ఇక్కడ చికిత్స అందిస్తున్నారు.

- డాక్టర్ వి.వరప్రసాద్, మానసిక వైద్యనిపుణుడు, జీజీహెచ్

పెద్దాపురం డివిజన్‌లోకి సామర్లకోట విలీనం

పెద్దాపురం: పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లోకి సామర్లకోట మండలాన్ని విలీనం చేస్తూ క్యాబినెట్ సోమవారం నిర్ణయించి ఆమోదం తెలిపింది. ఇంతవరకు సామర్లకోట కాకినాడ డివిజన్‌లో ఉండేది. ప్రతి పనికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకినాడకు వెళ్లేవారు. ప్రస్తుతం పెద్దాపురంలో కలపడంతో సుమారు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఆర్డీవో కార్యాలయం ఉంటుంది. దీంతో సామర్లకోట వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లో 12 మండలాలు ఉండేవి. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజనలో రంగంపేట మండలం తూర్పుగోదావరి జిల్లాలోకి వెళ్లిపోవడంతో 11 మండలాలకు పెద్దాపురం డివిజన్ పరిమితమైంది. ఇప్పుడు సామర్లకోట మండలం కలపడంతో తిరిగి 12 మండలాలకు చేరింది.

జిల్లామీదుగా అదనపు ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం: సంక్రాంతి పండగ రద్దీ నేపథ్యంలో వివిధ గమ్యస్థానాల మధ్య వచ్చేనెల ఆయా తేదీల్లో తొమ్మిది అదనపు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు మంగళవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 10, 12, 17, 19 తేదీల్లో విశాఖపట్నం-చర్లపల్లి(08511), 11, 13, 18, 20 తేదీల్లో చర్లపల్లి-విశాపట్నం(08512) ప్రత్యేక రైళ్లు నడుస్తాయన్నారు. ఇవి ఉమ్మడి జిల్లా పరిధిలోని సామర్లకోట, అనపర్తి, రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ఆగుతాయన్నారు. 18వ తేదీన అనకాపల్లి-వికారాబాద్(07416) ప్రత్యేక రైలు నడుస్తుందని, ఇది తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ఆగుతుందని తెలిపారు. ఈ రైళ్లలో ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని వివరించారు.

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి..

మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

సాంబమూర్తినగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన దరఖాస్తులకు పారదర్శకంగా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు 2513 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 2104 పరిశ్రమలకు మంజూరు చేశామన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సహించేలా వివిధ రాయితీల కింద 8 యూనిట్లకు రూ.23 లక్షల ప్రయోజనాల జారీకి ఆమోదించారు. పరిశ్రమల శాఖ జీఎం గణపతి, ఏడీ విజయకుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణమూర్తి, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీల్లో విద్యార్థుల సత్తా

చెక్కు అందుకుంటున్న విద్యార్థులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలో వృత్తి విద్య నైపుణ్యాలను పెంపొందించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను అమలు చేస్తోంది. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఇటీవల గాంధీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి నైపుణ్య ప్రతిభా పోటీలను నిర్వహించారు. జిల్లా నుంచి 10 ట్రేడ్‌లకు సంబంధించి ప్రాజెక్టులను సోమవారం అమరావతిలో నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రదర్శించగా మూడింటికి బహుమతులు దక్కాయి. కాకినాడ గాంధీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల తరపున ప్రదర్శించిన 'రిటైల్ ట్రేడ్' ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ.25 వేలు, 'ఆటోమోటివ్ ట్రేడ్'లో పెద్దాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచి రూ.15 వేలు, 'హెల్త్‌కేర్ ట్రేడ్' మల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల తృతీయ స్థానంతో రూ.10వేలు దక్కించుకుంది. విద్యార్థులను డీఈవో పిల్లి రమేష్, జీసీడీవో ఉమామహేశ్వరి, జిల్లా వృత్తివిద్య సమన్వయకర్త సయ్యద్ అభినందించారు.

జనవరి 4, 5 తేదీల్లో నీటి పక్షుల గణన

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ అటవీ శాఖ ఆధ్వర్యంలో జనవరి 4, 5 తేదీల్లో అంతర్జాతీయ నీటి పక్షుల గణన-2026 కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరింగ అభయారణ్యం, పరిసర మడ అడవులు, పరిసర ప్రాంతాల్లో ఈ గణన చేపట్టనున్నామన్నారు. భారతదేశ నలుమూలల నుంచి వివిధ సంస్థల నుంచి నిపుణులు, వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్లు హాజరవుతారని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

శిథిల భవనాల్లో భయం భయంగా విధులు

న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ప్రభుత్వ కార్యాలయాలు, పశు వైద్యశాలలు, సచివాలయాలు చాలాచోట్ల శిథిలావస్థలకు చేరాయి. వాటిలోనే విధులు నిర్వహించాల్సివస్తుండడంతో సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. వివిధ పనుల కోసం వచ్చే ప్రజలదీ అదే పరిస్థితి. ఆయా భవనాలకు కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎప్పుడే ముప్పు ముంచుకొస్తుందోనని హడలిపోతున్నారు. కొత్త భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు చేస్తున్నా.. ఏళ్ల తరబడి కార్యరూపం దాల్చడం లేదని వాపోతున్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయ దుస్థితిపై కమిషనర్ శ్రీనివాసులును అడగ్గా భవన నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలంకోసం ప్రతిపాదనలు చేశామనానరు.

గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలమై పెచ్చులూడుతున్న స్లాబు

ఎక్కడెక్కడ ఎలా ఉందంటే?

● గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం, ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయం: భవనం శిథిలమై స్లాబు పెచ్చులూడి పడుతున్నాయి. తలుపులు, కిటికీలు చెదలు పట్టాయి ● పశువైద్యశాల: మందులు నిల్వచేసే గోదాము బీటలు వారి కూలిపోయేలా ఉంది. ● 1, 2 సచివాలయాలు: భవనం పైకప్పు నుంచి వర్షపునీరు కారుతుండడంతో బరకాలు కప్పారు. ● చేబ్రోలు, దుర్గాడ పశువైద్యశాలలు: భవనాలు శిథిలమయ్యాయి. గుమ్మాలు, కిటికీలు చెదలు పట్టాయి ● చేబ్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయం: భవనం శిథిలమైపోయి కూలేలా ఉంది ● పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం: పురాతన పెంకుటిల్లు కావడంతో కూలే స్థితికి చేరింది, పైకప్పుపై బరకాలు కప్పారు ● యు.కొత్తపల్లి పశువైద్యశాల, తుపాను రక్షిత భవనం: నిర్మాణం ఛిద్రమైపోయింది, రక్షితం కాని భవనంలోనే సచివాలయం ఉంది ● పెదపూడి పైన గ్రామంలో పశు వైద్యశాల: ఎప్పుడు కూలుతుందో తెలియని భవనంలో సిబ్బంది, రైతులు ఉంటున్నారు.

ఆకారాలు వేరైనా 5, 10, 20 నాణేలు చెల్లుతాయ్

న్యూస్‌టుడే – తుని

ప్రస్తుతం మార్కెట్‌లో పలు రకాల డిజైన్లలో రూ.5, రూ.10, రూ.20 ఇలా అనేక నాణేలు చెలామణీలో ఉన్నాయి. అయితే కొందరు వ్యాపారులకు సరైన అవగాహన లేక కొనుగోలుదార్ల నుంచి కొన్నింటిని తీసుకోకుండా తిరస్కరిస్తున్నారు. దీనిపై పూర్తిగా అవగాహన కలిగించడానికి నేరుగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రంగంలోకి దిగింది.

లఘు చిత్రాలతో ప్రచారం

చలామణీలో ఉన్న రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 ఇలా ఆయా నాణేలన్నీ చెల్లుబాటు అవుతాయని చెబుతూ ఓ లఘు చిత్రాన్ని విడుదల చేసింది. దీనిలో పలువురు ఆయా వస్తువులు కొనుగోలు చేసి వ్యాపారికి నాణేలు ఇస్తే అవి చెల్లవని అంటారు. ఇలాంటి పుకార్లు నమ్మవద్దని కార్టూన్ల ద్వారా చెబుతూ లఘుచిత్రాన్ని ముగించారు. దీనిని ఆయా బ్యాంకు ఖాతాదారుల వాట్సాప్‌కు ఆర్‌బీఐ పేరుతో సందేశాలు పంపుతున్నారు.

మీ కోసం

ఆర్‌బీఐ సూచనలు..

● సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని, ఎవరికీ ఏవిధమైన ఓటీపీ, పాస్‌వర్డ్ వంటివి చెప్పవద్దని ఆర్‌బీఐ సూచిస్తోంది.
● జనవరి 3వ తేదీ నుంచి చెక్కులు క్లియరెన్స్ మరింత వేగవంతం చేసి కొన్ని గంటల్లోనే ఖాతాలో జమచేసే సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నారు. చెక్ బౌన్స్ నివారించడానికి ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచాలని చెబుతున్నారు. ● పదేళ్లకు పైబడి బ్యాంకు ఖాతా వినియోగించకుండా వదిలేసినా, అందులోని సొమ్ము పొందడానికి కూడా వెసులుబాటు కల్పించారు. పాత ఖాతా ఉన్న సదరు బ్యాంకుకు ఖాతాదారుడే వెళ్లి కేవైసీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఖాతాదారుడు మృతి చెంది వారి కుటుంబ సభ్యులు పొందొచ్చు.

(c) eenadu

పిఠాపురం: చిత్రాడ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆధ్యాత్మిక సందడి

ఉత్తర ద్వారంలో దర్శనం ఇస్తున్న సర్పవరం రాజ్యలక్ష్మీసమేత భావనారాయణస్వామి

ఇల వైకుంఠమాయె.. అల భక్తజనం మురిసె..

ముక్కోటి దేవతల కరుణాకటాక్షాలు లభిస్తాయనే ఆకాంక్షతో అంతా ఆలయాలకు కదిలివచ్చారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా అంతటా భక్తజన కోటి బ్రహ్మాండ నాయకుడి సేవలో తరించారు. కోవెలలు విరులు, విద్యుద్దీప అలంకరణలతో శోభిల్లాయి. [illegible] వారిని అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు జరిపించారు. కొలువుదీరిన కమనీయ మూర్తుల సన్నిధిలో పిల్లాపెద్దా పులకించారు. ఇతర ఆలయాలను దర్శించుకున్నారు. వెరసి ఇల వైకుంఠమైనట్లు అనిపించిన చిత్రమాలిక ఇది. - న్యూస్‌టుడే బృందం

గండేపల్లి: తాళ్లూరు మఠంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

సేవాశ్రీనిధి.. పేదల పెన్నిధి

- న్యూస్‌టుడే, సర్పవరం(కాకినాడ గ్రామీణం)

మహిళలకు స్వయం ఉపాధి మార్గం చూపుతున్న ప్రతినిధులు

కాకినాడ అర్బన్ మధురానగర్‌కు చెందిన నూలు కరుణ కుటుంబమిషన్ ద్వారా వచ్చిన ఆదాయంతో వృద్ధుల ఆశ్రమాల్లో సేవా కార్యక్రమాలు చేశారు. [illegible]

ఇంటి ఖర్చులు తగ్గించి పొదుపు..: [illegible]

సేవలు విస్తరిస్తాం..: మహిళల నెలవారీ పొదుపు సొమ్ముతోపాటు సేవల అవసరాన్ని బట్టి నిధులు సేకరిస్తున్నాం. మాకు స్నేహితులు, బంధువులు, విదేశాల్లో ఉన్నవారు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రతినిధి కరుణ చెబుతున్నారు.

అర్ధ సెంచరీలతో అలరించి.. విజయతీరాలకు చేర్చి

▲ ఉత్కంఠ రేకెత్తిస్తున్న 'ఈనాడు' క్రికెట్ పోటీలు

రాజానగరం, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: బ్యాటర్లు మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డారు. సిక్సర్లు, ఫోర్లతో మోత మోగించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ బ్యాటర్లు కొట్టిన సిక్స్‌లకు రెండు బంతులు కనిపించకుండా పోయాయి. తుని, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ అంతర్జాతీయ టీ-20ని తలపించింది. ముగ్గురు బ్యాటర్లు అర్ధ సెంచరీలతో అలరించారు. రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ) క్రీడా మైదానాల్లో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ - 2025 క్రికెట్ టోర్నీ మంగళవారం ఉత్కంఠభరితంగా సాగాయి.

పైడా సిక్సర్ల మోత..

రెండో మ్యాచ్: పైడా ఇంజినీరింగ్ జట్టు (కాకినాడ), బీహెచ్ఎస్ఆర్ వీఎల్ఎం డిగ్రీ కళాశాల జట్టు (దేవరపల్లి) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పైడా జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పైడా జట్టు 2 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. ఈ జట్టులో జె.మాధవ్ 36 బంతుల్లో 68 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బీహెచ్ఎస్ఆర్ జట్టు కేవలం 48 పరుగులు మాత్రమే చేసి ఆలౌటయ్యారు. పైడా కళాశాల జట్టు బౌలర్లు వై.శ్యాం, కె.నాని చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

విజేతగా నిలిచిన పైడా ఇంజినీరింగ్ కళాశాల జట్టు (కాకినాడ)

విజయం సాధించిన వీఎస్ఎం కళాశాల జట్టు.

వీఎస్ఎం వీరోచిత పోరాటం..

జేఎన్‌టీయూ కాకినాడ - వీఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల రామచంద్రపురం మధ్య జరిగిన పోటీలో వీఎస్ఎం కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ జట్టు నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 110 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూకే జట్టు ఏడు వికెట్లు కోల్పోయి 50 పరుగులు మాత్రమే చేసింది. 60 పరుగుల ఆధిక్యంతో వీఎస్ఎం కళాశాల జట్టు విజయం సాధించింది.

33 బంతుల్లో 73 పరుగులు..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే.. దీక్షణ్ (73 పరుగులు)

మైదానం-1లో ఆదర్శ ఇంజినీరింగ్ కళాశాల - ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆదర్శ కళాశాల జట్టు టాస్ గెలిచి ఎస్‌కేవీటీని బ్యాటింగ్‌కు ఆహ్వానించగా ఎస్‌కేవీటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 125 పరుగులు చేసింది. ఈ జట్టులో దీక్షణ్ (ఎస్‌కేవీటీ) 33 బంతులలో 73 పరుగులు సాధించాడు. 6 ఫోర్లు, 4 సిక్సర్లతో పరుగుల వరద సృష్టించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆదర్శ కళాశాల జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 89 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారీ లక్ష్య ఛేదనలో ఆదర్శ జట్టు త్వరత్వరగా వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. దీంతో ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల జట్టు 34 పరుగుల ఆధిక్యంతో ఘన విజయం సాధించింది.

విజయం సాధించిన ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల జట్టు

విజేతగా నిలిచిన రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు (ఆర్ట్స్)

ఒక్క పరుగుతో ఆర్ట్స్ కళాశాల అదుర్స్..

మైదానం-2లో ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్), ప్రభుత్వ డిగ్రీ కళాశాల (తుని) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఒక్క పరుగు తేడాతో ఆర్ట్స్ కళాశాల జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్ట్స్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తుని డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసి ఒక్క పరుగుతో ఓటమి పాలైంది. తుని డిగ్రీ కళాశాల జట్టు ఆఖరి ఓవర్‌కు 13 పరుగులు కొట్టాల్సి ఉండగా మొదటి బంతికి వికెట్ కోల్పోగా రెండో బంతికి కీపర్ వెనుకనున్న హెల్మెట్‌కు తగలటంతో న్యాయనిర్ణేతలు 5 పరుగులు ప్రకటించారు. మూడో బంతికి మరో వికెట్ కోల్పోయింది. నాలుగో బంతికి 4 పరుగులు రాగా 5వ బంతికి ఒక్క పరుగు కూడా రాలేదు. ఆఖరి బంతికి నాలుగు పరుగులు కొట్టాల్సి ఉండగా రెండు పరుగులు చేసి మూడో రన్‌కు రనౌట్‌గా వెనుదిరిగారు. ఆ ఒక్క పరుగు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. దీంతో ఆర్ట్స్ కళాశాల క్రీడాకారులు సంబరాలు చేసుకున్నారు.

ఎస్‌పీఎం డిగ్రీ కళాశాల - నన్నయ విశ్వవిద్యాలయం జట్ల మధ్య జరిగిన పోటీలో నన్నయ యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. ఎస్‌పీఎం టాస్ గెలిచి నన్నయ్య జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించగా ఓపెనర్లు ధనవర్ధన్ (28), మురళీసాయి ప్రసాద్ రెడ్డి (72) బౌలర్లకు చుక్కలు చూపించారు. సాయిప్రసాద్‌రెడ్డి కొట్టిన రెండు భారీ సిక్సర్లకు రెండు బంతులు కనిపించకుండా పోయాయి. నన్నయ జట్టు 10 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 140 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఎస్‌పీఎం జట్టు 6 వికెట్లు నష్టపోయి కేవలం 70 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.

ఓపెనర్లు.. వంద పరుగుల భాగస్వామ్యం

ఘన విజయం సాధించిన నన్నయ విశ్వవిద్యాలయ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే.. సాయిప్రసాద్‌రెడ్డి (72 పరుగులు)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
Medical Partner: GSL
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

నేటి మ్యాచ్‌లు (31.12.2025)

గ్రౌండ్ - 1

ఉదయం 8 గంటలకు: గైట్ ఇంజినీరింగ్ కళాశాల (రాజమహేంద్రవరం) x ఏకేఆర్‌జీ డిగ్రీ కాలేజీ (నల్లజర్ల). ▲ ఉదయం 11 గంటలకు: గైట్ డిగ్రీ కళాశాల (రాజమహేంద్రవరం) x వీఎస్ఎం డిగ్రీ కాలేజీ (రామచంద్రపురం). ▲ మధ్యాహ్నం 2 గంటలకు: ఏబీఎన్, పీఆర్ఆర్ కళాశాల (కొవ్వూరు) x అవంతి డిగ్రీ కాలేజీ (రాజమహేంద్రవరం).

గ్రౌండ్ - 2

ఉదయం 8 గంటలకు: కైట్ (2) ఇంజినీరింగ్ కళాశాల x ఐడియల్ కాలేజీ (ఇంద్రపాలెం). ▲ ఉదయం 11 గంటలకు: ఆదిత్య యూనివర్సిటీ x జీఎస్ఎల్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ.

రేపటి మ్యాచ్‌లు (01.01.2026)

గ్రౌండ్-1

ఉదయం 8 గంటలకు : ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల(సూరంపాలెం) x బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(భట్లపాలెం). ▲ ఉదయం 11 గంటలకు : ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (కాకినాడ) x చైతన్య ఇంజినీరింగ్ కళాశాల(కాకినాడ). ▲ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల (కాకినాడ) x బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(ఓడలరేవు).

గ్రౌండ్-2లో..

8 గంటలకు : గైట్ ఇంజినీరింగ్ కళాశాల(రాజమహేంద్రవరం) x కైట్ ఇంజినీరింగ్ కళాశాల. ▲ ఉదయం 11 గంటలకు : ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల(రాజమహేంద్రవరం) x వీఎస్ఎమ్ ఇంజినీరింగ్ కళాశాల(రామచంద్రపురం).

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

● జిల్లా తెదేపా అధ్యక్షుడు నవీన్‌కుమార్

కాకినాడ నగరం: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లని జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే 90 శాతం హామీలను నెరవేర్చి 60 అద్భుత విజయాలను సాధించిందని మంగళవారం పేర్కొన్నారు. కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. గంజాయి, మద్యం, మాదక ద్రవ్యాల మాఫియాను అరికట్టామని, భూకబ్జాలు అరికట్టారని చెప్పారు.

జడ్పీలో 10 మందికి ఉద్యోగోన్నతి

కాకినాడ నగరం: జడ్పీలో ఆఫీస్ సబార్డినేట్లుగా పనిచేస్తున్న 10 మందికి రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, సీఈవో వీవీఎస్ లక్ష్మణరావులు వారికి ఉత్తర్వులు అందజేశారు. ఏవో సుబ్రహ్మణ్యం, ఉద్యోగ సంఘ నాయకులు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

లేడీస్ హాస్టల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ, కాకినాడ జిల్లా,
RC. No. మెస్, టెండర్స్/ఆర్.ఎమ్.సి.ఎల్.హెచ్/కాకినాడ తేది: 30-12-2025
టెండరు ప్రకటన
డిప్యూటీ వార్డెన్, లేడీస్ హాస్టల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ, కాకినాడ జిల్లా వారు లేడీస్ హాస్టల్ ఆవరణలో గల విద్యార్థినిలకు మెస్‌కు సుమారు 500 మంది విద్యార్థినిలకు కావలసిన భోజన సదుపాయములు మెనూ ప్రకారము హాస్టల్ ఆవరణలోనే తయారు చేసి అందించుటకు 01 (ఒకటి) సంవత్సరము కాలపరిమితి కాంట్రాక్టుకుగాను సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
టెండరు షెడ్యూలు ధర : రూ. 6,000/- (నాన్ రిఫండబుల్)
(హాస్టల్ ఆఫీస్‌లో చెల్లించాలి)
టెండరు షెడ్యూలు అమ్ముట : తేది 31-12-2025 నుండి 15-01-2026 వరకు
(పని దినములలో మరియు సూచించిన వేళలయందు మాత్రమే)
(టెండరు షెడ్యూల్స్‌ను లేడీస్ హాస్టల్ వారి కార్యాలయము, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ వారి ఆవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చును)
ప్రీబిడ్ మీటింగ్ : తేది 17-01-2026 సాయంత్రం 5 గంటలకు
టెండరు సమర్పించుట : తేది.. 19-01-2026 నుండి 22/01/2026 సాయంత్రం 5 గంటలకు
(లేడీస్ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో మాత్రమే వెయ్యాలి)
సీల్డు (టెక్నికల్) టెండర్లు తెరుచు తేదీ: 23-01-2026 మధ్యాహ్నం 12 గంటలకు
టెక్నికల్ బిడ్‌లలో పూర్తి అర్హత పొందిన వారిని మాత్రమే ఫోన్ ద్వారా ఫైనాన్షియల్ బిడ్లకు ఆహ్వానింపబడుదురు.
టెండర్లును ఏ కారణమును చెప్పకుండానే ఏ సమయములోనైనా రద్దు చేయుటకు గాని, తిరస్కరించుటకు గాని మరియు తేదీని మార్చుటకు గాని ఈ క్రింది సంతకముదారులకు పూర్తి అధికారము కలదు.
PRINCIPAL, Addl. Director/ **చీఫ్ వార్డెన్**

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము (పంచాయతీ విభాగము), కాకినాడ జిల్లా
రి.క.నెం. 63822/ఏ1/2025 తేది: 30-12-2025.
టెండర్ ప్రకటన
కాకినాడ జిల్లాలో 1. గండేపల్లి 2. కాకినాడ రూరల్ 3. కరప 4. పెద్దాపురం 5. పిఠాపురం 6. రౌతులపూడి 7. సామర్లకోట మరియు 8. తాళ్ళరేవు మండల యూనిట్‌లలో స్వచ్ఛ రథం నిర్వహణ కోసం దరఖాస్తులు అర్హులైన వ్యక్తులు/సంస్థలు/స్క్రాప్ డీలర్లు/ఆపరేటర్ల నుండి ఆహ్వానించడమైనది. ప్రతి మండలము ఒక యూనిట్ కనుక విడివిడిగా దరఖాస్తులు చేసుకొనవలెను. వర్తించే గరిష్ట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ నెల ఒక్కింటికి రూ. 25,000/-
దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ 06-01-2026 సాయంత్రం 5 గంటలలోపు
• స్క్రాప్ డీలింగ్, ఘన వ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు (3) సంవత్సరాల ధృవీకరించదగిన అనుభవం.
• స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల డీలింగ్ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్/ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి
దరఖాస్తుదారుడు దరఖాస్తునకు ఈ క్రింది పత్రములు జతపరచవలెను.
• ఆధార్ / పాన్ కాపీ. • నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు. • అనుభవ ధృవీకరణ పత్రం మరియు సహాయక పత్రాలు. • స్క్రాప్ డీలింగ్/MRF ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్. • GST రిజిస్ట్రేషన్ (వర్తిస్తే). • గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్‌మెంట్ మరియు IT రిటర్న్‌లు. • స్వచ్ఛ రథం కోసం ప్రతిపాదించబడిన వాహనం వివరాలు (RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం, బీమా ధృవీకరణ పత్రం, ఫిట్‌నెస్ సర్టిఫికేట్). • బ్యాంక్ పాస్‌బుక్. • ఉమ్మడి ఆపరేషన్ వివరాలు, వర్తిస్తే (ఆపరేటర్+వాహన యజమాని + స్క్రాప్ డీలర్ అమరిక). • అధికారుల నుండి నెలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందడానికి బిడ్డర్ కోట్ చేసిన మొత్తం రూ.25,000/- మించకూడదు. • పాస్‌పోర్ట్-సైజు ఫోటోగ్రాఫ్ మరియు సంప్రదింపు వివరాలు. • దరఖాస్తు రుసుము కింద రూ. 10,000 చెల్లించాలి, ఇది తిరిగి చెల్లించబడదు.
టెండర్లు ఆమోదించుటకు లేదా రద్దుపరచుటకు మరియు వాయిదా వేయుటకు జిల్లా పంచాయితీ అధికారి మరియు కన్వీనర్ వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయపు ఫోన్ నెం.88861 46899 నందు సంప్రదించవలెను.
సం/- **యం.బాలామణి**
జిల్లా పంచాయతీ అధికారి (పూ.అ.భా.) & కన్వీనర్, కాకినాడ జిల్లా.

ఆక్వా రంగం అభివృద్ధికి కృషి చేస్తా

కొండబాబును సత్కరిస్తున్న అధికారులు, పాలకులు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఆక్వా రంగం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ఆక్వా అథారిటీ డైరెక్టర్ వంకా కొండబాబు అన్నారు. జనసేన పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న కొండబాబుకు కూటమి ప్రభుత్వం డైరెక్టర్ పదవి బాధ్యత అప్పగించింది. దాంతో తొలిసారిగా కాకినాడలో జిల్లా మత్స్యశాఖ కార్యాలయానికి వెళ్లి సిబ్బంది, అధికారులను పరిచయం చేసుకున్నారు. కొండబాబును ఆ శాఖ అధికారులు, సిబ్బంది సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ కృష్ణారావు, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, ఓదూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ సేవలు

టోమోథెరపీ యూనిట్ ప్రారంభోత్సవంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, వైద్యులు

విశాఖపట్నం (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: విశాఖ మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. ఇది వేగవంతమైన ప్రక్రియ కావడంతో ఒకే రోజులో ఎక్కువ మంది రోగులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతిరోజు కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

మానవ వికాసానికి మహర్షి తత్వం అనుసరణీయం

ఆశ్రమంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న డా.కృష్ణ చరణానంద భారతీస్వామి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రమణమహర్షి జీవితమే ఉన్నతమైన సమాజానికి మార్గదర్శనమని అఖిలాంధ్ర సాధుపరిషత్ ప్రధాన కార్యదర్శి డా.కృష్ణచరణానంద భారతీ స్వామి అన్నారు. మనిషి వికాస గమనానికి మహర్షితత్వం అనుసరణీయమన్నారు. రాచపల్లిలోని శ్రీరమణ సేవాశ్రమంలో మహర్షి జయంతి పీఠాధిపతి స్వామి రామానంద ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఆధ్యాత్మిక సభలో భారతీస్వామి ప్రసంగిస్తూ రమణుల జీవిత విశేషాలు తెలుసుకుంటే ఎన్నో జీవన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. పలు ఆశ్రమాల స్వామీజీలు సుమిత్రానంద సరస్వతీ మాతాజీ, స్వామి లక్ష్మణానంద, విజ్ఞానానంద గిరి మాతాజీ, సాధక మహేశ్ స్వామి, అరుణాచల ఉదయ్‌స్వామి మహర్షి బోధనలను వివరించారు. లయన్స్ మాజీ గవర్నర్ డీవీఎస్ రమేష్‌రాజు అధ్యక్షత వహించారు. శిశుసంక్షేమ అధికారిణి పద్మావతి, ఉపాధ్యాయుడు గోరస దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమంలో ప్రణవ పతాకాన్ని వాసుదేవానందగిరి స్వామీజీ ఆవిష్కరించారు.

థాంక్యూ సీఎం సార్..

సాంబమూర్తినగర్: పాస్టర్లకు 12 నెలల గౌరవ వేతనం విడుదల చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ క్రిస్టియన్ కౌన్సిల్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహం ఆధ్వర్యంలో మంగళవారం దుమ్ములపేట విక్టర్ రివైవల్ సెంటర్ వద్ద 'థాంక్యూ సీఎం సార్..' కార్యక్రమం నిర్వహించారు. అబ్రహం మాట్లాడుతూ తమను గుర్తించిన ప్రభుత్వానికి ఎప్పుడూ విధేయులుగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బిషప్ పీఎన్ లాజరస్, పాస్టర్ కె.మోజేష్ కుమార్, ఎస్.ప్రభాకర్, సుభాష్, ఇమ్మానియేల్, పి.సాల్మన్‌రాజు, ఆకాన్ ఏసుదాసు, జార్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో క్రైస్తవ ప్రతినిధులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	140-00
రిటైల్ లైవ్	167-00
డ్రెస్డ్	242-00
స్కిన్‌లెస్	276-00

1 నుంచి నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: వికాస ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీ నుంచి వాకలపూడి డీడీయూజీకేవై సెంటర్‌లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన 18 నుంచి 30 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులన్నారు. టూ వీలర్ టెక్నీషియన్, వేర్ హౌస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులకు 3 నెలల శిక్షణ అనంతరం ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం కల్పిస్తారని పేర్కొన్నారు. అదనంగా బేసిక్ కంప్యూటర్ కోర్సు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారని చెప్పారు ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 10వ తేదీలోగా 83284 83297, 89784 75164 నంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

ప్రయాణికుల్లా ఎక్కుతారు.. దొరికిందంతా దోచేస్తారు

● అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ ● రూ.75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బస్సులు, ఆటోల్లో ప్రయాణిస్తూ ప్రయాణికుల సంచుల్లో ఉన్న బంగారు నగలు దొంగిలించే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. కడప శివారున ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. ఇటీవల ఎర్రగుంట్లలో ఓ చోరీ కేసు నమోదైంది. ఆ విచారణలో భాగంగా ఈ ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగదు, ఒకటిన్నర కిలో వెండి, రూ. 61 వేలు నగదు, ఒక కారు, రెండు చరవాణులు జప్తు చేశారు. ఈ ముఠాపై కడప జిల్లాలో 23 కేసులున్నాయి. ఈ ముఠాలో పదుల సంఖ్యలో కేసులు నమోదైన ముగ్గురిపై మొదటిసారిగా జిల్లా పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నారు. అరెస్టైన వారిలో తూర్పు గోదావరి జిల్లా గోకవరం, రాజమహేంద్రవరంలోని టి.నగర్‌కు చెందిన పోసమ్మ, పోతురాజు, అంబటి లక్ష్మీ అలియాస్ పిచ్చిలక్ష్మీ, పులివెందులకు చెందిన అరుణ, చేబ్రోలు మండలం వడ్లమూడికి చెందిన పాల శ్రీకాంత్, పాలసుమతి, పాలవంశీ, పాల ప్రేమ్‌కుమార్, కాకినాడ జిల్లా ఏలేశ్వరానికి చెందిన నాగళ్ల శివకుమార్ ఉన్నారు. అరెస్టైన వారిలో పోషమ్మపై 15 కేసులు, ఆమె భర్త పోతురాజుపై 42, అంబటి సీత అలియాస్ పిచ్చి లక్ష్మీపై 10 కేసులు, కావేటి అరుణ, పాలశ్రీకాంత్‌పై ఒక్కో కేసు చొప్పు నమోదయ్యాయని చెప్పారు. ముఠాలో మొదటిసారిగా జిల్లా పోలీసులు పోషమ్మ, ఆమె భర్త పోతురాజు, వీరి అనుచరురాలు అంబటి సీత అలియాస్ పిచ్చి లక్ష్మీలపై పీడీ యాక్టు నమోదు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ విశ్వనాథ్‌రెడ్డి ఎస్సై నాగమురళి, ఏఎస్సై రాజారెడ్డి, సిబ్బంది అల్ఫ్రెడ్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్, వీర పోతులూరయ్య, మునీంద్ర, రామచంద్ర, చంద్ర, జయంతి, వల్లీ, ఉన్నారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER
న్యూఇయర్‌లో ఎలాంటి పెట్టుబడి లేకుండా నచ్చిన టైమ్‌లో బిజినెస్ చేసుకొని అధికఆదాయం పొందండి. అనుభవం, అర్హతలేదు. 97058 77799, 80962 25555.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
రాజమండ్రి గాడాల లోరల్ స్కూల్‌కు ఎదురుగా E/F 2 BHK ఇండిపెండెంట్‌హౌస్ రెడిటు ఆక్యూపై 37 లక్షలు మాత్రమే. 90% బ్యాంక్ లోన్. Note: IT రిటర్న్స్, శాలరీ స్లిప్స్ అవసరంలేదు. ✆ 89190 84655, 98850 28899.

JOBS
WANTED TIFFIN & TEA Master Immediately to work in Peddapuram Restaurant. Contact: ✆ 91215 34545.

URGENTLY REQUIRED
ASST. MANAGER ACCOUNTS-1 (Sarpavaram, Kakinada)
EXECUTIVE ACCOUNTS - 1 (Perumallapuram, East Godavari)
HKMCF-AP GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

కొత్తగా ఇంటర్నెట్ బాక్సులు వేయుటకు 10 మంది ఫీల్డ్ స్టాఫ్ కావలెను. నెలకు 15K (12+3). వేద నెట్, సత్యవతినగర్, కొవ్వూరు, కాంటాక్ట్ సెల్: 99899 55770.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000 టు 29,000. వ: 18-35. ✆ 77309 58410.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు (1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ (2) డెలివరి బాయ్స్ ★ లొకేషన్ అమలాపురం, రాజోలు, రాజమండ్రి. Age: 18-45. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్. ✆ 88861 23489, 95059 31234.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-20 పైసలు
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

తెరపై ఈనాడు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినీమాస్ 4స్క్రీన్- ఈషా, అవతార్ ఫైర్ అండ్ యాష్, గుర్రం పాపిరెడ్డి, దురంధర్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఛాంపియన్, అనకొండ, పతంగ్, లక్ష్మి- ఈషా, సత్యగౌరి - అవతార్ ఫైర్ అండ్ యాష్, తిరుమల- వృషభ, సీఅండ్‌సీ 1- శంబాల, సీఅండ్‌సీ 2- దండోరా, శ్రీప్రియ - జల్సా(ఉ), ఛాంపియన్, పద్మప్రియ- అఖండ 2, సూర్య1(వాకలపూడి) - ఈషా, సూర్య 2.- శంబాల.

జిల్లా ఇన్‌ఛార్జి పంచాయతీ అధికారిణిగా బాలామణి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి డీపీవో(జిల్లా పంచాయతీ అధికారి)గా డి.బాలామణిని నియమించారు. పెద్దాపురం డీఎల్‌పీవోగా పనిచేస్తోన్న ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ షాన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ డీపీవోగా పనిచేస్తోన్న వి.రవికుమార్ ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన తిరిగి విధుల్లో చేరేవరకు బాలామణి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు.

కాకినాడ తీరానికి బోటు తరలింపు

నక్కపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట-బోయపాడు తీరాల మధ్య సోమవారం ఒడ్డుకు కొట్టుకొచ్చిన భారీ బోటును మంగళవారం తిరిగి సముద్ర మార్గంలో కాకినాడ తరలించారు. కాకినాడకు చెందిన బోటును గుర్తు తెలియని వ్యక్తులు తీసుకొచ్చి సముద్రం మధ్యలో వదిలేయడంతో ఇక్కడి తీరానికి కొట్టుకొచ్చినట్లు బోటు యజమాని తెలిపారు. ఆయన దీనిని తీసుకెళ్లేందుకు మరో మూడు బోట్లను తీసుకుని మంగళవారం తీరానికి చేరుకున్నా వారి ప్రయత్నం ఫలించ లేదు. స్థానిక మత్స్యకార నాయకులు వాసుపల్లి నూకరాజు తదితరులు ఇక్కడి బల్క్‌డ్రగ్ పనులు చేస్తున్న ఎస్.ఆర్.ఆర్. ప్రతినిధి రమేష్‌తో మాట్లాడగా ఆయన పొక్లెయిన్ పంపించారు. దీని సాయంతో చాలాసేపు శ్రమించి ఒడ్డున ఉన్న బోటును సముద్రంలోనికి నెట్టడంతో కాకినాడ బయలుదేరి వెళ్లింది.

ప్రభుత్వ విద్య బలోపేతంలో హెచ్‌ఎంల పాత్ర కీలకం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలోని సీఎం కార్యాలయంలో సోమవారం రాత్రి ప్రధానోపాధ్యాయుల సంఘ డైరీ, క్యాలెండర్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు. తరగతులు సక్రమంగా నడిచేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి విద్యా ప్రమాణాలను పెంచాలని సూచించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెవ్వూరి రవి, ప్రధాన కార్యదర్శి గుత్తా శ్రీనివాసరావు, సీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యల జోరు.. ప్రజల బేజారు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆకర్షణీయ నగరంగా పేరొందిన కాకినాడలో ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. 41వ డివిజన్ అచ్యుతాపురం రైల్వే గేటు సమీపంలోని పెనుమూడి వారి వీధిలో సుమారు 100 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. ఈ రహదారికి ఆనుకుని ఉన్న నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలం డంపింగ్ యార్డులా మారిపోయింది. అందులో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. అందులోంచి పాములు, విష కీటకాలు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ రహదారిని విస్తరణ చేపట్టేందుకు గతంలో కొంత మేర శుభ్రం చేశారు. తర్వాత నిధుల కొరతతో పనులు ఆగిపోయాయి. సర్పవరం నుంచి ఇంద్రపాలెం వెళ్లేందుకు అచ్యుతాపురం రైల్వేగేటు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. గేటు వేస్తే ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీంతో రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేశారు. కొంతమంది మధ్యలో అక్కడక్కడా రాళ్లను తొలగించి అపసవ్య దిశలో రాకపోకలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలమవుతోంది. ఇక్కడ పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇక పట్టాభి వీధి, రామాలయం వీధి, ఓటేటి వారివీధి, చావలవారి వీధి తదితర ప్రాంతాల్లో పాత కాలంనాటి కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మురుగు పారక ఇబ్బందులు పడుతున్నారు. వెంకటనారాయణ వీధిలో కల్వర్టు దెబ్బతింది. ఆరునెలలుగా అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని వీధుల్లో తారు రోడ్లు దెబ్బతిన్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు.

చిట్టడవిని తలపిస్తున్న పెనుమూడి వారి వీధి ప్రాంతం

సకాలంలో పన్నులు కడుతున్నా..

ఈ డివిజన్లలో ప్రజలందరూ ఇంటి, కొళాయి పన్నులను సకాలంలో చెల్లిస్తున్నారు. అయినా సమస్యలను పరిష్కరించడం లేదు. అభివృద్ధి విషయంలో ఈ ప్రాంతం వెనుకబడి ఉంది. అధికారులు స్పందించి ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించాలి.

-గోడి వెంకట్, 41వ డివిజన్ భాజపా నాయకుడు

రివార్డులు అందుకున్న పోలీసు అధికారులతో ఎస్పీ బిందుమాధవ్ తదితరులు

పోలీసు అధికారులకు రివార్డులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐవోసీఎల్) సుజాగ్ ప్రహరి ప్రోత్సాహన్ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రివార్డులు అందించారు. కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఎస్పీ బిందుమాధవ్ హాజరై ఐవోసీఎల్ ప్రతినిధుల సమక్షంలో పెద్దాపురం ఎస్‌డీపీవో డి.శ్రీహరిరాజు, తుని రూరల్ సీఐ జి.చెన్నకేశవరావు, తొండంగి ఎస్సై బి.జగన్‌మోహన్‌రావు, పీసీలు సీహెచ్ మణి వీరకంఠ, జీవీకే దొర, పి.శివ తదితరులకు నగదు బహుమతి, సర్టిఫికెట్లను అందజేశారు. ఐవోసీఎల్ పైపులైన్లు చోరీకి గురైన కేసులను త్వరితగతిన ఛేదించినందుకు వీటిని అందజేశారు. ఐవోసీఎల్ ప్రతినిధులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుతో ఎంతో ఆదా

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తుతో ఖర్చు ఎంతో ఆదా అవుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చెక్కపల్లి వీరభద్రరావు(చంటి) అన్నారు. మంగళవారం కాకినాడ బార్ అసోసియేషన్ భవనంతో సోలార్ ప్రాజెక్ట్‌ను వారు ప్రారంభించారు. ఈప్రాజెక్టుకు సీనియర్ న్యాయవాది దివంగత సామవేదం రఘునాథ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రాజేంద్ర రూ.2లక్షలు, ఎస్ఆర్ఎంటీ అధినేత కంటిపూడి సారథి రూ.2లక్షలు, మాజీ వినియోగదారుల సంఘ ఛైర్మన్ సీహెచ్ రాధాకృష్ణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కిషోర్‌కుమార్ రూ.లక్ష అందించారన్నారు. కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సంఘ అధ్యక్ష, కార్యదర్శులు

'వైకుంఠ' వాసా.. గోవిందా

అష్టలక్ష్మీ ఆలయంలో లక్ష్మీ నారాయణుడు

గాంధీనగర్, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం నగరంలోని ఆలయాలన్నీ భక్తజనంతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వారాలను తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించారు. జగన్నాథపురం వేంకటేశ్వర స్వామి, దేవాలయం వీధిలోని వేణుగోపాల స్వామి, గాంధీనగర్, వెంకట్‌నగర్, శ్రీరామ్‌నగర్, సాంబమూర్తినగర్, సూర్యనారాయణపురం, గొడారిగుంట, బాలాజీచెరువు, రామారావుపేట, మెహర్‌నగర్ వంటి ప్రాంతాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. భక్తులు పెదసంఖ్యలో తరలివచ్చి బారులుదీరారు. జగన్నాథపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కె.నాగేశ్వరరావు, ఆలయ ఈవో సత్యవాణి, పోలీసులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు.

దేవాలయం వీధిలో వేణుగోపాలస్వామి పల్లకీ సేవలో భక్తులు

బారులు తీరిన భక్తులు

ప్రతిభ చాటారు.. బహుమతులు పట్టారు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కళాశాలస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై క్విజ్, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో సిహెచ్.హేమ కిరణ్(ఇంటర్ ప్రథమ) ప్రథమ, సిహెచ్.రిషిరాజ్ ద్వితీయ, ఎం.శివ తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్స్ ఎస్‌వీఎస్ఎన్ కిరణ్, జి.శ్రీను బహుమతులు అందజేశారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్స్ ఎస్‌వీఎస్ఎన్ కిరణ్, జి.శ్రీను

కర్రసాములో ప్రతిభ

కాకినాడ నగరం : నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కర్రసాము పోటీలలో స్థానిక శ్రీరామ్‌నగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంగళవారం నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జి గట్టి సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు. హెచ్.ఎం. పీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given that the partnership firm **SRIKARI ASSOCIATES**, having its address at 70-14-51, Sundarasiva Colony, Jayendra Nagar, Kakinada, East Godavari, Andhra Pradesh, has been dissolved by mutual consent. Any person having claims or objections, if any, against the said firm shall submit the same in writing within 7 days from the date of publication of this notice, failing which the dissolution shall be treated as final.

నూతన కార్యవర్గానికి అభినందన

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఏపీ ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన జి.రామ్మోహన్ రావు, పాలపర్తి మూర్తి బాబు, ఇతర సభ్యులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం నాయకులు మంగళవారం కలిసి అభినందించారు. అనంతరం శాలువా, పూలమాలతో సత్కరించారు. కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్వీఎస్కే వర్మ(ఆర్ ఎంసీ), అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఈసీ మెంబర్ జి.రాంబాబు(జీపీటీ), చిన్ని, పి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

కార్యవర్గాన్ని అభినందిస్తున్న ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు

అంబేడ్కర్ అందరివాడు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాజ్యాంగాన్ని రచించిన బీఆర్ అంబేడ్కర్ ఏ ఒక్క వర్గానికో పరిమితం కాదని విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పూర్వ వీసీ డాక్టర్ కె.బాబ్జి అన్నారు. అంబేడ్కర్ భావజాల ప్రచారకుడు, ఇంజినీరు పిల్లి రామారావు రూపొందించిన 2026 క్యాలెండర్‌ను స్థానిక బాలాజీచెరువు అంబేడ్కర్ కళాశాల వసతి గృహ ఆవరణలో వారు ఆవిష్కరించారు. అయితాబత్తుల రామేశ్వరరావు, దడాల సుబ్బారావు, డా.పవన్‌కుమార్, డా.భానుమతి, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో అలసత్వం వద్దు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే బుధవారం సామాజిక పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఉదయం 6.30 గంటల నుంచే పింఛన్లను పంపిణీ చేయాలని, అలసత్వం వహించవద్దని సూచించారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, టీపీఆర్‌వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన కార్యవర్గం

మసీదుసెంటర్ : కాకినాడ న్యాయవాద గుమాస్తాల సంఘ నూతన కార్యవర్గం మంగళవారం బాధ్యతలు చేపట్టింది. అధ్యక్షుడిగా యండూరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా ఎన్.వెంకట రమణమూర్తి, కార్యదర్శిగా కె.చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీగా సీహెచ్ చిన్న అప్పారావు, కోశాధికారిగా వెంకటరమణ, కమిటీ సభ్యులుగా గోపాలకృష్ణమూర్తి, శ్రీనివాస్, మోహన్‌కృష్ణ, రమేష్, నాగేంద్ర తదితరులు బాధ్యతలు చేపట్టారు.

104 ఉద్యోగుల ఆందోళన

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం ఎదుట 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఉద్యోగులు మంగళవారం రాత్రి ధర్నా చేపట్టారు. సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు గతంలో తగ్గించిన వేతనాలు తిరిగి చెల్లించకపోవడం, రద్దు చేసిన క్యాజువల్ లీవులను ఇప్పటి వరకూ పునరుద్ధరించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్ల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి త్రిమూర్తులు, కోశాధికారి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

ప్రమాదం.. వేలాడుతోంది

కాకినాడ గొడారిగుంటలోని ఓ వీధిలో విద్యుత్తు స్తంభం నుంచి ఓ భవనానికి వేసిన విద్యుత్తు తీగ రహదారిపై కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉంది. దాంతో ఆ రహదారి గుండా రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ ప్రమాదం బారిన పడతామోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

మురుగు కదలక.. పూడిక తొలగక

కొకినాడ పల్లం రాజునగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన ప్రధాన కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా దర్శనమిస్తోంది. దాంతో మురుగు పారే వీలులేకుండా ఉంది. గతకొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

పెట్రోలు పోసుకుని వ్యక్తి ఆత్మహత్య

మసీదుసెంటర్(కాకినాడ) : వ్యక్తిగత కారణాలతో ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం కాకినాడ గ్రామీణ మండలంలో చోటుచేసుకుంది. వాకలపూడి, శ్రీనివాసనగర్‌కి చెందిన బొరుసు రమేష్(43)కి వివాహం కాలేదు. రెండు నెలల కిందట అతని సోదరుడు మృతిచెందాడు. అప్పటి నుంచీ బెంగ పెట్టుకుని, బంధువుల వద్ద అన్నయ్య వద్దకు వెళ్లిపోతానని చెప్పేవాడు. మంగళవారం ఇంటిలో ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఒళ్లంతా తీవ్రంగా కాలినగాయాలు కావడంతో కాకినాడ జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. దీనిపై సర్పవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉరేసుకుని యువతి బలవన్మరణం..

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ మండలం చీడిగకి చెందిన యువతి(21) వ్యక్తిగత కారణాలతో ఇంటి వద్ద ఉరేసుకుంది. ఆమెను కుటుంబ సభ్యులు కాకినాడ జీజీహెచ్‌కు తీసుకురాగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. దీనిపై ఇంద్రపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

మత్తులో వాహనం నడిపిన వారికి జైలు, జరిమానా

మసీదు సెంటర్ (కాకినాడ) : మద్యం తాగి వాహనం నడిపిన అయిదుగురిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామని కాకినాడ వన్‌టౌన్ సీఐ నాగదుర్గారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిలో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని వెల్లడించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికితీయాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలని కాకినాడ రంగరాయ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.డీఏవీఎస్ శశి అన్నారు. ఏడీబీ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో 'స్టీమ్ ఎక్స్పో-2025' వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపల్ ధృవీణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాష్యం పాఠశాలల జోనల్ ఇన్‌ఛార్జి గోవింద రాజు పాల్గొన్నారు. ఎలక్ట్రికల్ విండో, చంద్రయాన్-3, వాతావరణ కాలుష్య నివారణ వంటి అంశాలపై విద్యార్థులు తయారు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నమూనాలు పరిశీలిస్తున్న డా.శశి, గోవిందరాజు

అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

గాంధీనగర్ : ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలంటూ నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భానుగుడి సెంటర్ నుంచి నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మెయిన్‌రోడ్డు, జగన్నాథపురం వంతెన, దేవాలయం వీధి మీదుగా కలెక్టరేట్‌కు ప్రదర్శన చేరుకుంది. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మెస్సార్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకట్రావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిహెచ్.పద్మ మాట్లాడుతూ కార్మికవర్గమంతా ఏకమై నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకూ పోరాడదామన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తిరాజు, ఇతర సంఘాల నాయకులు డి.ప్రసాద్, మలకా వెంకటరమణ, పలివెల వీరబాబు, హరనాథ్, రామలక్ష్మి, శ్యామ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

అవీ ఇవీ అన్నీ

రక్తదానం అభినందనీయం

గాంధీనగర్: శ్రీయువసేన ఆధ్వర్యంలో వందమందికి పైగా యువత రక్తదానం చేయడం అభినందనీయమని ట్రస్టు ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఎస్.సి.హెచ్.ఎస్.రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్లాస్‌హౌస్ సెంటర్‌లోని శ్రీయువసేన బ్లడ్‌బ్యాంకులో అధ్యక్షుడు బొల్లం సతీష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీయువసేన సహాయనిధి ద్వారా పేద విద్యార్థుల చదువుకు ఆయన రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. సంస్థ అధ్యక్షుడు సతీష్, తదితరులున్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

గాంధీనగర్ : హెటిరో డ్రగ్స్ సంస్థ మంగళవారం కాకినాడ లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులు 392మంది ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు తెలిపారు. విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాలల కార్యదర్శి ఎన్.సుగుణారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అభినందనలు తెలిపారు.

మానవ హక్కులపై అవగాహన

గాంధీనగర్ : మానవ హక్కులు, వినియోగదారులు హక్కులు, పోక్సో చట్టం వంటి వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఫౌండర్, జాతీయాధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు అన్నారు. మంగళవారం రామారావుపేటలోని రాఘవ ఆసుపత్రిలో జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ నెక్కంటి నగేష్ బాధ్యతలు స్వీకరించారు. ఆర్.శ్రీనివాసరావు, తురగా సూర్యారావు, లక్ష్మి, బి.కృష్ణవేణి, జయమణి, రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రుణ పద్ధతులపై సదస్సు

సాంబమూర్తినగర్(కాకినాడ): వాతావరణ మార్పులకనుగుణంగా చేపట్టవలసిన బ్యాంకింగ్ రుణ పద్ధతులపై నాబార్డు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రీయ సహకార బ్యాంకు ప్రాంగణంలో మంగళవారం ఒకరోజు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డీడీఎం డా.వైఎస్ నాయుడు, కోఆర్డినేటర్ శ్రీహర్ష, సీడీఎం శ్రీనివాస్, శాస్త్రవేత్తలు, ఎన్‌జీవోలు, రైతులు పాల్గొన్నారు.

ఉదారంగా సాయం అందించాలి

సాంబమూర్తినగర్(కాకినాడ) : జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించే దిశగా దాతలు, వితరణశీలురు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక వేత్తలు, అధికారులు, ప్రజలు ఉదారంగా సాయం అందించాలని కలెక్టర్ షాన్ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో 100 సంక్షేమ హాస్టళ్లలో 15 వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. తనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసే వారు విరాళాలను ధన రూపంలో, దోమ తెరలు, ఆర్వో ప్లాంట్లు, లైట్లు, ఫ్యాన్లు తదితర వస్తు రూపంలోగాని అందజేయవచ్చని చెప్పారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

చిన్నారులతో నాట్యాచార్యులు పిల్లా సత్యనారాయణ

చిన్నారులతో గజ్జెల పూజ

గొల్లప్రోలు: గొల్లప్రోలు కరణంగారితోటలోని శ్రీ షిర్డీ సాయి కళ్యాణ మండపంలో 23 మంది చిన్నారులకు మంగళవారం గజ్జెల పూజ నిర్వహించారు. మొదటగా వినాయకునికి వేదపండితులు పూజ చేశారు. నటరాజస్వామికి పూజ అనంతరం భరతనాట్య శిక్షణ పొందుతున్న చిన్నారులకు గజ్జె కట్టి మొదటగా చిన్నయ్యను నృత్య ప్రదర్శన చేశారు. నటరాజ నృత్య నికేతన్ నాట్యాచార్యులు పిల్లా సత్యనారాయణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రమణయ్యపేటలో అయ్యప్ప పడిపూజ

సర్పవరం: రమణయ్యపేటలో మంగళవారం రాజారపు వెంకట రమణయ్య గురుస్వామి శిష్యులు స్వామి అయ్యప్పకు భక్తిశ్రద్ధలతో పడిపూజ నిర్వహించారు. స్వామికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పడి మెట్లపై కర్పూరం వెలిగించారు. నాని, శ్రీనివాసరెడ్డి, భరత్‌కుమార్, విజయబాస్కర్, శ్రీధర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు

బడ్జెట్ సమావేశం

పిఠాపురం: పిఠాపురం పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. 2025-26 సవరించిన బడ్జెట్ అంచనాలు, 2026-27 బడ్జెట్ ప్రతిపాదనలు కౌన్సిల్ ఆమోదం కోసం ప్రవేశపెడతామన్నారు. వార్డుల్లో సమస్యలపైనా చర్చ జరగనుందన్నారు. అధికారులు, కౌన్సిలర్లు తప్పక హాజరుకావాలన్నారు.

గొల్లప్రోలు నగర పంచాయతీలో చర్చ

గొల్లప్రోలు: గొల్లప్రోలు నగర పంచాయతీ బడ్జెట్ ప్రత్యేక సమావేశం బుధవారం ఉదయం 11 గంటల నుంచి జరుగుతుందని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఛైర్‌పర్సన్ గండేటి మంగతాయారు అధ్యక్షతన జరిగే సమావేశంలో 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్, 2026-27 సంవత్సర అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెడతామన్నారు. బడ్జెట్ సమావేశం అనంతరం జరిగే అత్యవసర సమావేశంలో 10 అంశాలపై సభ్యులు చర్చిస్తారన్నారు. పాలకవర్గ సభ్యులు బడ్జెట్ ప్రతులు, అత్యవసర సమావేశ అజెండా అందజేసినట్లు చెప్పారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

సామర్లకోట గ్రామీణం: సామర్లకోట పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ ప్రకాశ్ ఓ ప్రకటనలో తెలిపారు. జగనన్న కాలనీ, రవిసెంటర్, బలుసులపేట, పోలీస్‌స్టేషన్ ఏరియా, గాంధీనగర్, బ్రాహ్మణనగర్, సాయినగర్, మాజేటి నగర్, సత్యనారాయణపురం, సంఘంగేట్, నిమ్మతోట, అయోధ్య రామపురం, వీరాంజపురం, గొల్లపేట, స్టేషన్ సెంటర్, భీమవరంపేట, గోలివారి వీధి, కొత్తూరు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి

ముద్దాయిల యోగక్షేమాలు అడుగుతున్న చంద్రమౌళీశ్వరి

పెద్దాపురం: పెద్దాపురం సబ్ జైలును ఏపీ అదనపు జిల్లా జడ్జి జె.చంద్రమౌళీశ్వరి మంగళవారం సందర్శించారు. ముద్దాయిల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ డి.శ్రీహరి రాజు, సామాజిక సంక్షేమశాఖాధికారిణి వాణి, ఉప విద్యాశాఖాధికారి ఇ.ప్రభాకరరావు, జలవనరులశాఖ ఈఈ శేషగిరిరావు, వైద్యాధికారిణి జగదాంబ, న్యాయవాదులు ఏపీపీ నల్లి వైదకుమార్, జైలు సూపరింటెండెంట్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి దూరంగా నూతన సంవత్సర వేడుకలు

గొల్లప్రోలు: మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా కుటుంబసభ్యులతో కలిసి యువత నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్.సూర్యనారాయణ పిలుపునిచ్చారు. జనవిజ్ఞాన వేదిక, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో గొల్లప్రోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మంగళవారం కరపత్రాలు పంచుతూ నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావు, అధ్యాపకులు సర్వేశ్వరరావు, విశ్వేశ్వరరావు, విజయకుమార్ పాల్గొన్నారు.

అంతా ఆయన ఇష్టమే..

సామర్లకోటలో చక్రం తిప్పుతున్న ఓ ఇంజినీరింగ్ సిబ్బంది

న్యూస్‌టుడే, సామర్లకోట గ్రామీణం

సామర్లకోట పట్టణంలోని అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడింది. గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పనులు పూర్తి నాసిరకంగా చేస్తున్నా అధికారులు సైతం వారికే వత్తాసు పలుకుతున్నారు. మండల వ్యాప్తంగా పలు చోట్ల రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ పనుల వెనుక ప్రజాప్రతినిధులతో పరిచయాలు ఉన్న ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న సిబ్బంది ఒకరు చక్రం తిప్పుతున్నారు. వారి బంధువులకే అధిక కాంట్రాక్టులు వచ్చే విధంగా చేయడం, ప్రజాప్రతినిధులతో పరిచయాలను ఆసరాగా చేసుకొని అధికారులను సైతం గుప్పెట్లో పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారో అధికారి. ఈ క్రమంలోనే పనుల్లో నాణ్యతను పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మొత్తం ఇసుకే..

బోయినపూడిలో డ్రెయినేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతను గాలికి వదిలేశారు. గ్రామంలో ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో గుత్తేదారు డ్రెయినేజీ అడుగు భాగంలో నాలుగు అంగుళాల మేర కాంక్రీటు వేయాల్సి ఉండగా క్వారీ డస్ట్ వేసి పైన నాసిరకంగా ఉన్న కాంక్రీటును కొంత మేర వేశారు. వాల్స్ నిర్మాణానికి ఉపయోగించే కాంక్రీటు సైతం అధ్వానంగా ఉంది. మొత్తం ఇసుకమయంగా ఉన్న కాంక్రీటుతో నిర్మాణం చేస్తున్నారు. ఈ రకంగా పనులు చేస్తే ముందుగు నీటికి కాలువలు కోతకుపోయే పరిస్థితి ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈమేరకు మండల ఇంజనీరింగ్ అధికారి రత్నంను వివరణ కోరగా పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బోయినపూడిలో నాసిరకంగా డ్రెయినేజీ పనులు

పట్టణంలోనూ ఇదే తీరు నిఘా

పట్టణ పరిధిలోని జగదీశ్వర స్వామి ఆలయం వద్ద కల్వర్టు నిర్మాణ పనులు ఇటీవలే జరుగుతున్నాయి. గొల్లపేట ఇళ్లలోనికి వెళ్లే మేజర్ డ్రెయినేజీ. కల్వర్టు నిర్మాణానికి రూ.8లక్షల వ్యయంతో పనులు చేపట్టారు. ఈ పనుల్లో నాణ్యత లోపించింది. గుత్తేదారు కాలువలో సైడ్ వాల్ నిర్మాణంలో మందం తగ్గించి పనులు చేస్తున్నారని, సన్నని ఊసలు వాడుతున్నారని, రాత్రివేళల్లో పనులు చేస్తున్నారని, స్లాబు మందం తక్కువగా వేశారని స్థానికులు పనులను అడ్డగించారు. ఈవిషయమై మున్సిపల్ కమిషనర్ డీఈఈ శేఖర్ మాట్లాడుతూ పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

సామర్లకోట జగదీశ్వర స్వామి ఆలయ సమీపంలో నిర్మాణం చేసిన కల్వర్టు

మేమున్నాం.. మీకు తోడుగా

ఫోన్ చేయండి: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ. 10 - మ. 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: వలసపాకలపేటలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నిలిచిపోయి దుర్గంధం వస్తోంది. - భద్రరావు, స్థానికుడు
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలపగా కార్మికులతో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: పిఠాపురంలో రథాలపేట ఏరియాలో డ్రెయినేజీల్లో పూడికతో మురుగునీరు పారడం లేదు. - రాంబాబు
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో కాలువలు శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: గొల్లప్రోలు ఉపరి కాలనీ ప్రాథమిక పాఠశాల పక్కన కాలువ నిండి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. - స్థానికులు
పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రమణప్రసాద్ సిబ్బందితో కాలువలో వ్యర్థాలను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: వలసపాకల గంగరాజు నగర్ నాలుగో రోడ్డులో మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - శేషారావు
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు చెప్పగా సిబ్బందితో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: గొర్రిపూడి పెద్దపంత పాఠశాల వెనుక వీధిలో చెట్ల కొమ్మలు తీగలకు తగిలి విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - చక్రరావు
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వీరబాబుకు చెప్పగా తీగల సమీపంలో చెట్ల కొమ్మలు తొలగించారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: కొత్తపల్లి పంచాయతీ ఎస్సీపేటలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

రంగనాగ్‌కు సత్కారం

నిమ్మకాయల రంగనాగ్‌ను సత్కరిస్తున్న జనసేన నాయకులు

సామర్లకోట గ్రామీణం: పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప తనయుడు రంగనాగ్ తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా మంగళవారం సామర్లకోట జనసేన నాయకులు కలిసి సత్కరించారు. అచ్చంపేటలోని ఆయన నివాసంలో జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పిట్టా జానకిరామయ్య, సామర్లకోట పట్టణ అధ్యక్షుడు సరోజ్ వాసు, తుమ్మల ప్రసాద్, చినబాబు, కృష్ణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

స్వదేశీ అంశాలపై బాధ్యతగా ఉండాలి

సామర్లకోట గ్రామీణం: ప్రతి ఒక్కరూ సామాజిక సమరసత, పౌర విధులు, స్వదేశీ అంశాలపై బాధ్యతగా ఉండాలని గీతా ఆశ్రమం స్వామీజీ దివ్యానంద సరస్వతి స్వామీజీ తెలిపారు. మండలంలోని నవరలో మంగళవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందు సమ్మేళనం నిర్వహించారు. సివిల్ సప్లై డైరెక్టర్ తుమ్మల పద్మజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దివ్యానంద సరస్వతి స్వామిజీ

నాటిక పోటీల కరపత్రాల ఆవిష్కరణ

పెద్దాపురం: పెద్దాపురం మండలం చంద్రమాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 24 నుంచి 26 వరకు నిర్వహించనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీల కరపత్రాలను మంగళవారం పెద్దాపురం ఎస్సై వి.మౌనిక ఆవిష్కరించారు. పరిషత్ అధ్యక్షుడు జి.రాజా, పండు, ఎస్.నానాజీ, కేదారి నాగు, పి.సత్తిబాబు, రేలంగి బుజ్జి, పాపేశ్వరరావు, కొమ్మిరెడ్డి బుజ్జి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ చికిత్సకు రూ.కోట్లు ఖర్చు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: పేదలకు ఆరోగ్యశ్రీ చికిత్స అందించడంలో కూటమి ప్రభుత్వం ఏటా రూ.కోట్లలో ఖర్చు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. మంగళవారం పిఠాపురం తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ చికిత్సకు ప్రభుత్వం నుంచి ప్రయివేటు ఆసుపత్రులు బిల్లులు పొందుతూ, రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అదనంగా డబ్బులు వసూలు చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టుతున్నారన్నారు. ఇటువంటి సమస్యలు ఎక్కడైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మూడు మండలాల నాయకులు బొజ్జ సతీష్, సకుమళ్ల గంగాధర్, సోము సత్యనారాయణ, బద్ది అప్పారావు, కొండ్రపు శ్రీను, సూరాడ రాజు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given that the partnership firm **SRIKARI ASSOCIATES**, having its address at 70-14-51, Sundarasiva Colony, Jayendra Nagar, Kakinada, East Godavari, Andhra Pradesh, has been dissolved by mutual consent. Any person having claims or objections, if any, against the said firm shall submit the same in writing within 7 days from the date of publication of this notice, failing which the dissolution shall be treated as final.

రామనామ తలంబ్రాలకు అంకురార్పణ

పెదపూడి: జి.మామిడాడ గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు, సూక్ష్మకళాకారుడు ద్వారంపూడి యువరాజారెడ్డి 16వ రామనామ తలంబ్రాలకు మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంకురార్పణ చేశారు. ఇప్పటి నుంచి తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో బియ్యపు గింజలపై రామ అనే మంత్రాన్ని మార్కర్ పెన్నుతో రాయడం జరుగుతుందన్నారు.

నిబంధనలు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి స్వాగతం పలికే పేరుతో డిసెంబర్ 31న నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించేవారిపై కఠిన చర్యలు చేపడతామని గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు. బుధవారం అర్ధరాత్రి మద్యం సేవించి రోడ్లపై సంచరించేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగప్రదేశాల్లో డీజే వంటి వాటిని ఏర్పాటు చేసినా చర్యలు తప్పవన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

తాళ్లరేవు: క్షేత్ర స్థాయిలో పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. సీతారామపురం, పెదబొడ్డువెంకటాయపాలెం, లక్ష్మీపతిపురం, పత్తిగొంది, గోవలంక గ్రామాల్లో రాష్ట్ర ఆరోగ్యశాఖ నిధులు రూ.2 కోట్లతో హెల్త్ వెల్‌నెస్ క్లినిక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మంగళవారం భూమి పూజ చేశారు. తాళ్లరేవు సీహెచ్‌సీలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నిధులు రూ.29 లక్షలతో మరమ్మతు పనులకు భూమి చేశారు. పత్తిగొంది జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. ఎంపీపీ రాయుడు సునీత, జడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి సామ్యూల్ సాగర్, తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, సర్పంచులు రెడ్డి అరుణ సుహాసినిదేవి, పెయ్యల మంగేష్, కామాడి గోవలక్ష్మీ, కోరుకొండ సింహాద్రమ్మ, డి.సుబ్బారావు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు రివార్డులు

రివార్డులు అందుకున్న పోలీసు అధికారులతో ఎస్పీ బిందుమాధవ్ తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐవోసీఎల్) సుజల్ ప్రహరి ప్రోత్సాహన్ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రివార్డులు అందించారు. కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఎస్పీ బిందుమాధవ్ హాజరై ఐవోసీఎల్ ప్రతినిధుల సమక్షంలో పెద్దాపురం ఎస్‌డీపీవో డి.శ్రీహరిరాజు, తుని రూరల్ సీఐ జి.చెన్నకేశవరావు, తొండంగి ఎస్సై బి.జగన్‌మోహన్‌రావు, పీసీలు సీహెచ్ మణి వీరకంఠ, జీవీకే దొర, పి.శివ తదితరులకు నగదు బహుమతి, సర్టిఫికెట్లను అందజేశారు. ఐవోసీఎల్ పైపులైన్లు చోరీకి గురైన కేసులను త్వరితగతిన ఛేదించినందుకు వీటిని అందజేశారు. ఐవోసీఎల్ ప్రతినిధులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై దాడి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారున అక్రమ గ్రావెల్ తవ్వకాలపై పోలీస్, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది సోమవారం రాత్రి దాడి చేశారు. చెందుర్తి పంచాయతీ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు అందిన సమాచారంపై సిబ్బంది ఆకస్మికంగా దాడిచేశారు. గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తున్న పొక్లెయిన్, లారీని స్వాధీనపరుచుకున్నారు. స్వాధీనపరుచుకున్న లారీని గొల్లప్రోలు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిబ్బంది నుంచి ఫిర్యాదు రాగానే కేసు నమోదు చేస్తామని ఎస్సై రామకృష్ణ మంగళవారం తెలిపారు.

అధికారులు స్వాధీనపరుచుకున్న పొక్లెయిన్, లారీ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తణుకు (00925), యర్రమిల్లివారివీధి, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది. (స్థిరాస్తి కొరకు)

ఋణగ్రహీత: (1) మెసర్స్ రాధాకృష్ణ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ తేతల దినేష్ రెడ్డి, తండ్రి: శ్రీ తేతల వెంకట కృష్ణారెడ్డి, డోర్‌నెం. 36-3-142/1, ఫ్లాట్‌నెం1, గ్రౌండ్ ఫ్లోర్, కొమ్ముల పెద్దిరాజు ప్లాజా, పైడిపర్రు, రెవెన్యూ వార్డు నెం. 15, శ్రీరామ్‌నగర్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211, **(2) మెసర్స్ రాధాకృష్ణ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ నీలపాల శివరామకృష్ణ,** తండ్రి: గంగరాజు, డోర్‌నెం. 36-3-142/1, ఫ్లాట్‌నెం1, గ్రౌండ్ ఫ్లోర్, కొమ్ముల పెద్దిరాజు ప్లాజా, పైడిపర్రు రెవెన్యూ వార్డు నెం. 15, శ్రీరామ్‌నగర్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా

హామీదారులు : (1) శ్రీ తేతల దినేష్‌రెడ్డి, తండ్రి : శ్రీ తేతల వెంకట కృష్ణారెడ్డి, డోర్‌నెం. 2/1ఎ, గాంధీ బొమ్మ వీధి, బిక్కవోలు మండం, కోమరిపాలెం, తూర్పుగోదావరి జిల్లా - 533 346, **(2) శ్రీ నీలపాల శివరామకృష్ణ,** తండ్రి : గంగరాజు, బోర్డు స్కూలు దగ్గర, చక్రద్వారబంధం, రాజానగరం, తూర్పుగోదావరి జిల్లా -533 294. **(EB-MSME-CC-USUAL CREDIT DISPEN A/c No.43543966715)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 25-13-17/1, యర్రమిల్లివారి వీధి, మెయిన్‌రోడ్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి తేది. 15-09-2025న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ.3,48,46,136/- (మూడు కోట్ల నలభైఎనిమిది లక్షల నలభైఆరు వేల ఒకవంద ముప్పదిఆరు రూపాయలు మాత్రమే) తేది. 14-09-2025 వరకు తేది 15-09-2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. **18-11-2025న** స్వాధీనం చేసుకున్నారు. సదరు **స్వాధీనత నోటీసును తేది. 20-11-2025న** ప్రజాశక్తి (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోపు తిరిగి చెల్లించకపోతే, క్రింద వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా పెట్టిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లు / కొటేషన్లను ఆహ్వానించడం ద్వారా బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని మీకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.

బ్యాంకువారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు

శ్రీ నీలపాల శివరామకృష్ణ, తండ్రి: శ్రీ గంగరాజు, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5682/2011 తేది 11-7-2011 మరియు రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5925/2011 తేది 18-07-2011.

[illegible]

ఐటమ్ నెం.1: 183 చ॥గ॥లకు స్థలమునకు సరిహద్దులు: [illegible] దారి మరియు ఇల్లు మరియు స్థలము, **పడమర :** రోడ్, **దక్షిణం:** కేతా సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం, **ఉత్తరం:** నీలపాల సూర్య భవాని గారి ఇల్లు మరియు స్థలం.

ఐటమ్‌నెం.2: 12 చ॥గ॥లకు స్థలమునకు సరిహద్దులు : **తూర్పు :** గీసాల కామరాజుగారి ఇల్లు, **పడమర :** ఐటమ్ నెం1 చెందిన ఇల్లు మరియు స్థలం. **దక్షిణం :** కేత సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం. **ఉత్తరం :** నీలపాల సూర్యభవాని గారి ఇల్లు మరియు స్థలం

1 మరియు 2 అంశాల మొత్తం విస్తీర్ణం 195 చదరపు గజాలు, ఆర్.సి.సి. భవనం మరియు దానిపై ఉన్న అన్ని సులభతర హక్కులతో కలిపి.

తేది : 24-12-2025 ప్రదేశం : తణుకు
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

పిఠాపురం: పిఠాపురం మండలం ఎఫ్‌కేపాలెంలో చదువుకున్న పూర్వ విద్యార్థి బావిశెట్టి లక్ష్మీనారాయణ మంగళవారం విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష అట్టలు, పెన్నులు, ఐడీ కార్డులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 1975 నుంచి 80 వరకు అదే పాఠశాలలో చదువుకుని నేడు ఉపాధ్యాయుడిగా కిర్లంపూడి మండలం తామరాడలో పని చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, ఎంఈవో గంటా శ్యాంబాబు పాల్గొన్నారు.

4న సామర్లకోటలో హిందూ సమ్మేళనం

సామర్లకోట గ్రామీణం: సామర్లకోటలో జనవరి 4న జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి అధ్యక్షురాలు కటకం రత్నకుమారి పేర్కొన్నారు. స్థానిక ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల క్రీడామైదానంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ హాజరవుతారన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సామర్లకోట గ్రామీణం: సూర్య బలిజ కులస్థులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రీయ సూర్యబలిజ కులస్థుల ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గణపతినగరంలోని సంఘ కార్యాలయంలో సంఘ సమావేశం జివికే.మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. సూర్యబలిజ కులస్థుల కుల గణన కోసం రూపొందించిన వెబ్‌సైట్‌ను ఆ సంఘ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షుడు న్యాయవాది సుబ్రహ్మణ్యం ప్రారంభించారు.

పార్టీ బలోపేతానికి కృషి

కరప: చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించి గ్రామీణం స్థాయిలోనూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెదేపా కాకినాడ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు చంద్రు వెంకన్నరాయచౌదరి అన్నారు. వేళంగిలో మంగళవారం వెంకన్నరాయ చౌదరిని దేవళ్ల సుధాకర్, శాకా శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

పుష్పాలంకరణలో సర్పవరం వేంకటేశ్వరస్వామి

పిఠాపురం కుంతీమాధవస్వామి ఆలయం వద్ద భక్తులు

పెద్దాపురం: దీపాలు వెలిగిస్తున్న మహిళలు

సర్పవరం, కాజులూరు, కరప, పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట గ్రామీణం, గొల్లప్రోలు, పెదపూడి, తాళ్లరేవు: కాకినాడ గ్రామీణం, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో వైష్ణవాలయాలు మంగళవారం ముక్కోటి పూజలతో కిక్కిరిశాయి. సర్పవరం భావనారాయణస్వామిని తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 25 వేలమంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ కమిటీ తెలిపింది. ● పిఠాపురంలోని వేణుగోపాలస్వామిని వివిధ రకాల ఫలాలతో ఆలయ ప్రధాన అర్చకుడు విజయ జనార్దనాచార్యులు ప్రత్యేకంగా అలంకరించారు. ● పెద్దాపురం మండలం తిరుపతి శృంగార వల్లభస్వామిని ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి దర్శించుకున్నారు. ● పెద్దాపురం పట్టణంలో వేంకటేశ్వరస్వామికి శ్రీలలితా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ అధినేత మట్టే శ్రీను, విద్యుల్లత దంపతులు స్థానిక ఆంజనేయ స్వామి గుడి నుంచి పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామికి సమర్పించారు. ● పిఠాపురం కుంతీమాధవస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ దంపతులు, తెదేపా నేతలు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ● గొల్లప్రోలులోని విష్ణాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సీతారామస్వామివారికి తెల్లవారుజాము నుంచి అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, తిరుప్పావై పారాయణం నిర్వహించారు. ● సామర్లకోట పట్టణ పరిధిలోని వేంకటేశ్వర వేణుగోపాల స్వామి దేవస్థానం, మాండవ్య నారాయణ స్వామి దేవస్థానంలోనూ తెల్లవారు జామున అర్చనలు నిర్వహించి ఉత్తరద్వార దర్శనాలు ఏర్పాటు చేశారు.

యండమూరులో..

సామర్లకోటలో..

సంపర వెంకన్న

వివిధ రకాల ఫలాలతో వేణుగోపాలస్వామి


దుర్గాడ కల్యాణ వేంకటేశ్వరస్వామి

పట్టణం దాటాలంటే ప్రయాసే

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. వాహనాల రాకపోకలు పెరగడం, రోడ్లపై దుకాణాలు ఏర్పాటు కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పట్టణం దాటి బయటకు వెళ్లాలంటే ప్రయాస తప్పడం లేదు. పట్టణం మీదుగా ఇటు కాకినాడ-అటు కత్తిపూడి, మరోవైపు సామర్లకోట, ఉప్పాడ నిత్యం వాహనాలు తిరుగుతుంటాయి. ముఖ్యంగా ఉప్పాడ రైల్వే గేటు మీదుగా రోజుకు 50 పైగా రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ సమయంలో రైల్వే గేటు మూసివేసిన ప్రతిసారీ కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. ఈ ప్రభావంతో పట్టణమంతా ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది.

ప్రధాన రహదారిపై నిలిచిన వాహనాలు

ఉదయం, సాయంత్రం వేళల్లో..

ముఖ్యంగా పిఠాపురంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. పాఠశాలలకు వచ్చే బస్సులు ట్రాఫిక్ ఆంక్షలు పాటించకుండా ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నాయి. దాంతో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటలకు ప్రభుత్వాసుపత్రి వద్ద నుంచి ఉప్పాడ సెంటర్ మీదుగా, కోటగుమ్మం, మున్సిపల్ కార్యాలయం నుంచి సాయిబాబా గుడి వరకు ఇబ్బందులు పడుతున్నారు.

ఆక్రమణలతో అవస్థ

పిఠాపురంలో సాయిబాబా గుడి నుంచి ఉప్పాడ సెంటర్ వరకు ఆక్రమణలు ఎక్కువయ్యాయి. పలుమార్లు పట్టణ ప్రణాళిక విభాగం, పోలీసులు హెచ్చరించిన వ్యాపారుల తీరు మారడం లేదు. డ్రెయినేజీల మీద సైతం దుకాణాలు ఏర్పాటు చేశారు. సీఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా పండగవేళ ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉప్పాడ సెంటర్, కోటగుమ్మం, చర్చి సెంటర్ ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆక్రమణలు తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

తుని, న్యూస్‌టుడే: వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కౌన్సిల్ అత్యవసర సమావేశం జరగనుంది. ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరుకావాలని పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు కోరారు.

పోక్సో చట్టంపై అవగాహన

కోటనందూరు, న్యూస్‌టుడే: కోటనందూరు మండల పరిషత్ కార్యాలయంలో పడాల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల రక్షణ, హక్కులు, భద్రతా చర్యలు వంటి అంశాల గురించి సభ్యులు కశ్యప్, లక్ష్మీ దేవి వివరించారు. ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివక్ష చూపితే శిక్షే..!

మాట్లాడుతున్న న్యాయమూర్తి గోపీనాథ్

ప్రత్తిపాడు: కుల వివక్షకు శిక్ష తప్పదని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ స్పష్టం చేశారు. ప్రత్తిపాడు ఉపకారాగారాన్ని తనిఖీ చేశారు. జైలులోని వంటశాల, ఆవరణ, తదితరాలను పరిశీలించారు. ఏ ఇబ్బంది ఉన్నా ఫిర్యాదుపెట్టె ద్వారా తెలియజేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, సీహెచ్‌సీ వైద్యాధికారిణి సౌమ్య, ఎస్సై లక్ష్మీకాంతం తదితర అధికారులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. జైలులో ఉన్నంత కాలం సత్ప్రవర్తనతో మెలగాలని, నైతిక విలువలతో బయటకు వెళ్లి జీవించాలన్నారు. ఎటువంటి వివక్షకు గురిచేసినా చట్టం ఊరుకోదన్నారు. న్యాయవాది బుగత శివ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్నవరంలో కోటి తులసి పత్రిపూజకు ప్రణాళిక

స్వామి, అమ్మవార్లకు గతంలో నిర్వహించిన కోటితులసి పత్రి పూజ

అన్నవరం: లోక కల్యాణార్థం అన్నవరం దేవస్థానంలో కోటి తులసి పత్రిపూజను మరోసారి నిర్వహించేందుకు ప్రణాళిక చేస్తున్నారు. పండితులతో ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాథరావులు మంగళవారం చర్చించారు. పూజ ప్రారంభించేందుకు అనుకూలంగా ఉన్న రెండు తేదీలను తెలపాలని పండితులను కోరారు. 2022 ఫిబ్రవరి 17 నుంచి పది రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో 50 మంది రుత్వికులతో శాస్త్రోక్తంగా పూజ నిర్వహించారు. చివరి రోజు ధన్వంతరీ, రుద్రహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. భక్తులు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనే విధంగా ప్రణాళిక చేసి రుసుం నిర్ణయించారు. ఆన్‌లైన్లో టికెట్ బుక్ చేసుకుని పరోక్షంగా పూజలో పాల్గొనే భక్తులకు పూజ జరిగిన పది రోజుల్లో వారు కోరిన రోజున వారి పేరు మీద పూజ చేసి ప్రసాదం, తదితరాలను పోస్టల్ ద్వారా పంపించారు. ఇదే తరహాలో పూజను నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు.

బీటీ రోడ్డు నాణ్యత పరిశీలన

జగ్గంపేట గ్రామీణం: రాజపూడి నుంచి మన్యంవారిపాలెం బీటీ రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజినీర్ (ఎస్ఈ) ఎవియస్ శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. 'ఉపాధి' నిధులు రూ.1.25 కోట్లతో 2.2 కి.మీ. మేర నిర్మిస్తున్న పనులకు సంబంధించి కొలతలు, నాణ్యతను పరిశీలించారు. నాణ్యత విషయంలో రాజీపడొద్దని స్థానిక అధికారులు, గుత్తేదారునికి సూచించారు. రోడ్డు వెడల్పు కొలతలు, ఉపయోగిస్తున్న సామగ్రిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈఈ ఉమాశంకర్, జేఈ నారాయణ, గుత్తేదారు ఉన్నారు.

రాజుపూడి-మన్యంవారిపాలెం రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న ఎస్ఈ శ్రీనివాస్

సవాళ్లన్నీ సైబర్ నేరాలతోనే..!

రోడ్డు ప్రమాద మృతులూ ఎక్కువే

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు, ఏలేశ్వరం

రోడ్డుపై భద్రంగా ప్రయాణించడం.. అంతర్జాలంతో అప్రమత్తంగా ఉండడంతోనే నేరాలు అదుపులో ఉంటాయని గడచిన కాలం చెబుతోంది. ఉపప్రణాళిక మన్యం, ఏలేశ్వరం నగర పంచాయతీ, 67 పంచాయతీల్లో ఉన్న 126 గ్రామాలు, 35 కి.మీ హైవే ఉన్న ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్‌లో 2025 నేరాల లెక్కలు కొంత ఆసక్తిగా.. ఎంతో ఆవేదనను మిగుల్చుతున్నాయి. రోడ్డు ప్రమాదాల సంఖ్య గతేడాది కన్నా 22 తగ్గినా మృతుల సంఖ్య పెరగడం చోదకుల నిర్లక్ష్యంగా తేలింది. హత్యోదంతాలకు అడ్డుకట్ట పడినా.. అదృశ్యమైన కేసులు అడపాదడపా నమోదవుతున్నాయి. వాటిని పోలీసులు ఛేదించగలుగుతున్నారు. చోరీలు తదితర ఆస్తి నేరాలు కంగారు పెట్టినా సొత్తు రికవరీలో ప్రత్తిపాడు సర్కిల్ పోలీసులు ప్రతిభ చూపారు. దీంతో సీఐ సూర్య అప్పారావు డీజీపీ రజత పతకం రావడానికి ఇదో కారణం. చరవాణి ఉన్న ప్రతి ఒక్కరి అరచేతిలో కంటికి కనిపించని శత్రువులు, మోసగాళ్లు ఉన్నారని గమనించాలని జరిగిన నేరాలు చెబుతున్నాయి. గతేడాది కన్నా సైబర్ నేరాలు రెట్టింపయ్యాయి. తెలియని లింకులు నొక్కి పెద్ద మొత్తంలో నష్టపోయిన కేసులు మూడు వరకూ జరిగాయి. లింకు క్లిక్ చేయడం వల్ల నగదు నాలుగైదు ఖాతాలు మారి క్రిప్టో కరెన్సీ రూపంలో విదేశాలకు తరలిపోతోందని పోలీసులు పేర్కొంటున్నారు. మరోపక్క సిబ్బంది కొరత నియోజకవర్గంలోని నాలుగు పోలీస్ స్టేషన్లకు పెద్ద సవాలుగా ఉంది.

నేరాలు	2024	2025
హత్యలు	2	0
ఆస్తి తగాదాలు	70	56
రోడ్డు ప్రమాదాలు	98	76
మృతులు	46	50
చోరీ సొత్తు(రూ.కోట్లలో)	2.14	1.05
రికవరీ (రూ.కోట్లలో)	1.28	0.75
అదృశ్యం కేసులు	4	3
సైబర్ నేరాలు	2	5

రికవరీ సొత్తును చూపుతున్న సీఐ..

ప్రమాదాల నుంచి పాఠాలు నేర్వరే..

హైవే వెంబడి ప్రమాదాలను విశ్లేషించి చర్యలు తీసుకోకపోవడం నియోజకవర్గ హైవేపై ఉంది. కూడళ్లలో విద్యుద్దీపాలు లేక ప్రాణాలు పోతుంటే హైవే అథారిటీ చర్యలు తీసుకోవడం లేదు. రాచపల్లి అడ్డురోడ్డు కూడలిలో ఐదుగురు, ప్రత్తిపాడు వివేకానంద బొమ్మ కూడలిలో ఐదుగురు మృత్యువాతపడిన ఘటనలు జరిగాయి.

నిబంధనలు తప్పారు.. రూ.కోటికి పైగా చెల్లించారు..!

రేఖవానిపాలెంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ చెన్నకేశవరావు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు 2025లో కొరడా ఝుళిపించారు. రహదారిపై తనిఖీలు చేస్తూ నిబంధనలు పాటించనివారిపై అపరాధ రుసుము విధించడంతో వాహనచోదకుల నుంచి రూ. 1.21 కోట్లు అపరాధ రుసుం కింద వసూళ్లయింది. తుని నియోజకవర్గ పరిధిలో ఉన్న తుని, తొండంగి, కోటనందూరు పోలీసుస్టేషన్ల పరిధిలో ఈ ఏడాదిలో మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై 504 కేసులు నమోదు చేసి ఒక్కొక్కరి నుంచి రూ. 10 వేలు చొప్పున, శిరస్త్రాణం ధరించని వారిపై 202 కేసులు నమోదు చేసి ఒక్కొక్కరి నుంచి రూ.1,035 చొప్పున, ఇతర ఉల్లంఘనలపై 4,500 కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి స్వల్పంగా రూ.200 నుంచి 4,500 వరకు అపరాధ రుసుము విధించడం ద్వారా మొత్తంగా రూ.1,21,81,000 వరకు జరిమానా విధించినట్లు రూరల్ సీఐ చెన్నకేశవరావు తెలిపారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

మల్లిసాలలో కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

కత్తిపూడిలో వేణు మాధవస్వామి

చిల్లంగిలో...

అన్నవరం మండపం వద్ద ఆకట్టుకున్న అలంకరణ

అంతటా నారాయణ మంత్రమే!

ఉత్తరద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

అన్నవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, తుని గ్రామీణం, తుని, శంఖవరం, కిర్లంపూడి, తొండంగి, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శేషసాయిపై పవళించే శ్రీమహావిష్ణువుగా సత్యదేవుడు, ఆయన పాదాల చెంత శ్రీలక్ష్మీదేవిగా అమ్మవారు అలంకరణలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాథరావులు పూజల్లో పాల్గొన్నారు. ఒమ్మంగిలో వెంచేసి ఉన్న శ్రీఅలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏకాహం జరిగింది. ఉత్తరకంచిలో శ్రీవెంకటేశ్వరుడు అమ్మవార్లను, ప్రత్తిపాడులోని రుక్మిణీ సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి, ధర్మవరం రాజగోపాలస్వామి భక్తులకు ఉత్తర ముఖంగా దర్శనమిచ్చారు. ఏలేశ్వరంలోని అనంతలక్ష్మీ సమేత సత్యనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో గోపూజ నిర్వహించారు. ✦ తుని పట్టణంలోని పాతబజారులో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో విశేష పూజలు నిర్వహించారు. ✦ తిమ్మాపురంలో కొలువై ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, ఎన్.అన్నవరంలో కొలువు తీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, నెల్లిపూడి శివారు టి.అగ్రహారంలోని వెంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఏవీనగరం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, విజయలక్ష్మి దంపతులు, ఆలయ ధర్మకర్త యనమల నాగేశ్వరరావు, రామలక్ష్మి దంపతులు స్వామికి విశేషపూజలు చేశారు. ✦ చిల్లంగిలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

ఉత్తరకంచి వేంకటేశ్వరుడు

తొండంగి: ఏవీనగరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి యనమల

తిరునాళ్లలా రమణ జయంతి

ప్రత్తిపాడు: రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమం, అరుణాచలేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. రమణులను స్మరిస్తూ అరుణాచల శివ మంత్రాన్ని జపిస్తూ తిరునాళ్లను కళ్లకు కట్టారు. దాట్ల సూరపరాజు, చేకూరి సీతారామరాజు దంపతులు గోపూజ చేశారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులు అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు స్వామి రామానంద నేతృత్వంలో ఆశ్రమ వర్గాలు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

రమణ ఆశ్రమంలో గోపూజ

అరుణాచలేశ్వరుడు

గోవింద నామస్మరణ.. గిరి ప్రదక్షిణ

కోటనందూరు, రౌతులపూడి: ఎస్.కొట్టాంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవంగా జరిగింది. కోదండరాముడు కొలువైన శ్రీరామగిరిపై గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. 1.5 కి.మీ. మేర ప్రదక్షిణ అనంతరం భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భజనలు, గోవింద నామ సంకీర్తనలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

గిరి ప్రదక్షిణలో భక్తులు (అంతరచిత్రం) ములగపూడి శ్రీరామగిరిపై స్వామి,అమ్మవారు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ఉ.10 - మ.1 ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పూడిక తొలగించరూ..!

సమస్య: పీతలవన్నాయిపాలెం సచివాలయం పక్కనే ఉన్న మురుగు కాలువలు పూడికతో నిండి ఉన్నాయి.
- రాము, గ్రామస్థుడు

సమాధానం: ఒకటి, రెండు రోజుల్లో పంచాయతీ సిబ్బందికి తెలియజేసి కాలువల్లో పూడిక తీయిస్తాం.
- సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తొండంగి

కాలువలను శుభ్రం చేయరూ..!

సమస్య: గ్రామంలో మురుగు కాలువలు దుర్గంధంగా ఉన్నాయి. కాలువల్లో చెత్తతో మురుగు ప్రవాహం లేదు. కాలువల్లోని చెత్త తొలగించాలి.
- రాజేష్, పేరవరం

సమాధానం: మురుగు కాలువల్లో పూడిక తీయిస్తాం. మురుగు ప్రవహించేందుకు పనులు చేయిస్తాం.
- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం.

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

తుప్పుపట్టిన స్తంభం తొలగించారు..

ఈనాడు కథనానికి స్పందన

జగ్గంపేట గ్రామీణం: కాట్రావులపల్లిలో ఏగులమ్మ గుడివీధిలో తుప్పు పట్టి ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్తు స్తంభాన్ని తొలగించారు. సమస్యపై 'యమపాశాలు.. భయపెడుతున్నాయ్..!' శీర్షికతో ప్రచురించిన కథనానికి విద్యుత్తు అధికారులు స్పందించారు. కొత్త స్తంభం అమర్చారు.

భవనం వద్ద శుభ్రతాచర్యలు

గండేపల్లి: సింగరంపాలెం వెల్లరోడ్డులో 2011లో రూ.5లక్షల నిధులతో మండల సమైక్య భవనం నిర్మించారు. దీనిపై మంగళవారం ఈనాడులో వచ్చిన వార్తలకు ఎంపీడీవో హరికృష్ణసత్యారెడ్డి స్పందించారు. పంచాయతీ కార్యదర్శి ఫణీంద్రకు ఆదేశాలిచ్చి, భవనం ముందు శుభ్రతా చర్యలు చేపట్టి మహిళా సమైక్య పీడీకి లేఖ పెట్టినట్లు తెలిపారు.

పార్టీ పటిష్టతకు కృషి

తుని పట్టణం: క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ అన్నారు. కొండవారిపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మళ్ల గణేష్, సిద్ధాంతపు సత్తిబాబు, తాటిక సురేష్, డేగల నాగార్జున, గూటాల ఆనందరావు, పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ అందరికీ ఆదర్శం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పేదప్రజల ఆకలి తీర్చడంలోనే సంతృప్తి ఉంటుందని భూపతి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేట పాతపోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసైనికులు మేడుబోయిన శ్రీను, మాదారపు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారుల అలసత్వం

✦ మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల అసహనం

గండేపల్లి, న్యూస్‌టుడే: అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధుల ప్రశ్నలతో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గండేపల్లిలో మంగళవారం సమావేశం నిర్వహించారు. యూరియా కొరతగా ఉందని కొందరు రైతులు ఏవో వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్‌శాఖలో వేస్తున్న సీసీ రోడ్లు త్వరితగతిన పూర్తిచేయాలని, 'నాడు-నేడు' అసంపూర్తి భవనాలను పూర్తిచేయాలని సభ్యులు కోరారు. మండలంలో 1438 మంది డ్వాక్రా గ్రూపులు ఉండగా అందులో 14,300 మంది సభ్యులకు రూ.40 కోట్లు నిధులు బ్యాంక్ లింకేజ్ అవ్వాల్సి ఉందని ఏపీఎం సన్యాసీరావు అన్నారు. మండలంలో 10,300 మంది కార్డులు ఉండగా ప్రస్తుతం 12 వేల మందికి పని కల్పిస్తున్నట్లు ఏపీవో కృష్ణంరాజు తెలిపారు. 2026-27 ఏడాదికి సంబంధించి ఎంపీడీవో హరికృష్ణసత్యారెడ్డి 30.34 లక్షలు బడ్జెట్‌ను విడుదల చేశారు. ఎంపీపీ చలగళ్ల దొరబాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, మండల అధికారులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశానికి వైకాపా ప్రతినిధుల డుమ్మా

తుని గ్రామీణం: మండల పరిషత్తు సమావేశానికి ఎంపీడీవో హాజరుకాకపోవడంతో వైకాపా ఎంపీటీసీ, సర్పంచి సభ్యులు సమావేశాన్ని బహిష్కరించారు. తుని మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే కోర్టు పనిపై ఎంపీడీవో సాయినవీన్ వెళ్లడంతో గత రెండు సమావేశాల్లో మేము చెప్పిన సమస్యను నేటికి పరిష్కరించలేదని దీంతో తమకు సమాధానం చెప్పేవారు లేకపోవడంతో బహిష్కరించినట్లు వైస్‌ఎంపీపీ సత్యనారాగేశ్వరావు తెలిపారు. సమావేశాన్ని బహిష్కరించిన వారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. దీంతో కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో మరిడయ్య తెలిపారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల పరిశీలన

ఏలేశ్వరం: రమణయ్యపేటలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో మండల పరిషత్ నుంచి రూ.5 లక్షలను కేటాయించామన్నారు. పనులు నాణ్యతతో ఉండాలని ఎంపీపీ సూచించారు.

రివార్డులు అందుకున్న అధికారులతో ఎస్పీ బిందుమాధవ్ తదితరులు

పోలీసు అధికారులకు రివార్డులు

మసీదు సెంటర్ (కాకినాడ): ఐవోసీఎల్ సుజాగ్ ప్రహరి ప్రోత్సాహన్ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రివార్డులు అందించారు. పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఎస్పీ బిందుమాధవ్ హాజరై ఐవోసీఎల్ ప్రతినిధుల సమక్షంలో ఎస్‌డీపీవో డి.శ్రీహరిరాజు, తుని రూరల్ సీఐ జి.చెన్నకేశవరావు, తొండంగి ఎస్సై బి.జగన్‌మోహన్‌రావు, పీసీలు సీహెచ్ మణి వీరకంఠ, జీవీకే దొర, పి.శివ తదితరులకు నగదు, సర్టిఫికెట్లను అందజేశారు. ఐవోసీఎల్ పైపులైన్లు చోరీకి గురైన కేసులను ఛేదించినందుకు వీటిని అందజేశారు.

గ్రామాల్లో హరిదాసుల సందడి

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని తెల్లవారుజామునే హరిదాసులు ఇంటింటికి వెళ్లి హరికీర్తనలు వినిపిస్తున్నారు. సంక్రాంతికి నెలరోజుల ముందుగానే గ్రామాల్లో కాషాయ వస్త్రాలు, చేతిలో చిడతలు, కాలికి గజ్జెలు, పట్టువస్త్రాలు ధరించే హరిదాసు భక్తిగీతాలు, కీర్తనలతో సందడి నెలకొంది. అక్షయపాత్రతో ఇంటి ముందుకు వచ్చి ప్రజలను ఆశీర్వదించగా బియ్యం, పండ్లు, నగదు అందించడం సంప్రదాయంగా కనిపిస్తుంది. ఉదయాన్నే హరిదాసు రాకకోసం చిన్నారులు ఎదురుచూస్తూ సందడి చేస్తున్నారు. జానపద కళారూపంలో భాగమైన ఈ పద్యాలు, కీర్తనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

హరిదాసు అక్షయపాత్రలో బియ్యం వేస్తున్న మహిళ

భూమిపై వాస్తవ విస్తీర్ణమే ఖరారు: ఆర్డీవో

మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీరమణి

జగ్గంపేట గ్రామీణం: ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వేల్లో భూమిపై వాస్తవంగా ఉన్న విస్తీర్ణమే తుది రికార్డుల్లో నమోదవుతుందని ఆర్డీవో శ్రీరమణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రీ-సర్వేల్లో ఎదురవుతున్న సమస్యలపై వీఆర్వో, సర్వేయర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. భూయజమానులకు పాత రెవెన్యూ రికార్డులు/రిజిస్ట్రేషన్ దస్తావేజుల్లో ఉన్న విస్తీర్ణంతో భిన్నంగా ఉంటున్నాయి. పాతకాలంలో జరిగిన సర్వేలు, పాత పద్ధతుల వల్ల కొంత తేడా వస్తుంది. ప్రస్తుతం ఆధునిక పరికరాలతో కచ్చితంగా కొలతలు వస్తుండడంతో వాస్తవ విస్తీర్ణం నమోదవుతుంది. కార్యక్రమంలో గండేపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, రీ- సర్వే డిప్యూటీ తహసీల్దార్లు ఎల్.నాగేశ్వరరావు, పార్థసారధి, సర్వేయర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

కోటనందూరు: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లోనూ ధాన్యం కొనుగోలు ప్రారంభించామని సహాయ సంచాలకులు కె.జె.చంద్రశేఖర్ అన్నారు. కె.ఎ.మల్లవరంలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది'లో ఆయన పాల్గొని మాట్లాడారు. ధాన్యం అమ్మకాలు జరిగిన రెండు రోజుల్లో సొమ్ములు వారి ఖాతాల్లో జమ అవుతాయని రైతులకు సూచించారు. మొక్కజొన్న పంటకు యూరియా అందుబాటులో ఉందని, అపరాల పంట రైతులకు నానో యూరియా అందిస్తామని ఏఈవో జగ్గఅప్పారావు తెలిపారు.

పెరటి తోటల పెంపకంతో అధిక ఆదాయం

శంఖవరం: పెరటి తోటల పెంపకాలతో అధిక ఆదాయం పొందవచ్చని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. పెదమల్లాపురం, ధారమల్లాపురం గ్రామాల్లో మంగళవారం పెరటితోటలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వివరించారు. అనంతరం గ్రామస్థులు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఉత్పత్తులను పరిశీలించారు. ఏఈవో శ్రీనివాస్, సహాయక సిబ్బంది ఉన్నారు.

రబీ నారుమళ్ల తయారీలో మెలకువలు

కిర్లంపూడి: రబీ నారుమళ్ల తయారీలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారిణి సుధామాధురి తెలియజేశారు. సోమరాయణింపేటలో మంగళవారం రైతులకు రబీ సాగుపై అవగాహనా సమావేశాన్ని నిర్వహించారు.

ప్రతిభతో మెరిశారు.. బహుమతులు అందుకున్నారు

తుని, న్యూస్‌టుడే: 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ప్రతిభాపాటవ (క్విజ్) పోటీలు మంగళవారం జరిగాయి. 'కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్' అంశాల్లో ఉన్న ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. న్యాయ నిర్ణేతలుగా స్కూలు ఉపాధ్యాయులే వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈపోటీల్లో గండిలోచన ఓజస్విని, గీసాల నీతు నిర్మల్, వంగలపూడి సాయికీర్తన మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఈనాడు సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను విజేతలకు స్టేట్, సీబీఎస్ఈ విభాగాల హెచ్‌ఎంలు బి.సీతారాణీ, బి.ప్రసూన మౌళి అందజేశారు.

బహుమతులు అందుకున్న విజేతలు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం, ఇతరులు

✦ తుని పట్టణంలోని సీతారాంపురంలో ఉన్న శ్రీచక్కా సూర్యనారాయణ పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో ఎస్.చరణ్ తేజ (ప్రథమ), వి.సంజన దిన (ద్వితీయ), పి.అనిల్‌కుమార్ (తృతీయ) స్థానాలు కైవసం చేసుకున్నారు. హెచ్‌ఎం డివివి సత్యనారాయణ, ఉపాధ్యాయుడు ఈవివి సత్య వరప్రసాద్‌లు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

శ్రీప్రకాష్‌లో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

సీతారాంపురం ఉన్నత పాఠశాలలో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

రబీలో యూరియా

నియోజకవర్గంలో 7500 ఎకరాల్లో సాగు

తుని గ్రామీణం, తొండంగి, న్యూస్‌టుడే: రైతులకు యూరియా అందించేందుకు వ్యవసాయశాఖ పకడ్బందీగా చర్యలు చేపట్టింది. విడతల వారీగా అందించనున్నారు. రబీ సాగు చేసే రైతులు ఈ క్రాప్ ద్వారా నమోదు చేయించుకుంటే ఆ ప్రకారం కార్డులు అందజేస్తున్నారు. దీంతో పారదర్శకంగా యూరియాను రైతులు పొందవచ్చు.

ఈ క్రాప్ నమోదు ప్రకారం..

తుని, తొండంగి, కోటనందూరు మండలాల పరిధిలో రబీలో వరిపంట సాగుకు ఎమ్మెల్యే యనమల దివ్య పంపా ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపట్టారు. దీంతో తొండంగి మండల పరిధిలో సుమారు 6 వేలు ఎకరాలకు, తుని, కోటనందూరు మండలాల పరిధిలో మరో 1000 ఎకరాల్లో వరిపంట సాగుకు అన్నదాతలు సిద్ధమైయ్యారు. దీంతోపాటు మొక్కజొన్న మరో 500 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. దీంతో ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు మొక్కజొన్న పంటకు ఎకరాకు 4 బస్తాలు, వరికి 3 బస్తాల చొప్పున యూరియా అందించేందుకు ప్రత్యేకంగా కార్డులు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్డులు చూపించి రైతుసేవా కేంద్రం, పీఏసీఎస్‌లు, ప్రైవేటు డీలర్ల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన రాయితీ ధరకు యూరియా తీసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి ఆశోక్‌కుమార్, ఏవో పద్మశ్రీ, ఏఈవో సతీష్, ఆత్మకమిటీ ఛైర్మన్ సూర్యప్రకాశ్ తెలిపారు.

విద్యుత్తు కార్మికులకు త్రుటిలో తప్పిన ప్రమాదం

జగ్గంపేట గ్రామీణం: గొల్లలగుంటలో విద్యుత్తు స్తంభంపై పనులు చేస్తున్న ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలివీ.. రామచంద్రపురం కాలనీలో కొత్త లైనుకు తీగలు ఏర్పాటు చేస్తుండగా విద్యుత్తు సరఫరా కావడంతో ప్రమాదం చోటుచేసుకుంది. కార్మికులు స్తంభంపైన ఉండగా విద్యుత్తు సరఫరా అవ్వడంతో ఒకరు స్తంభం పైనుంచి కిందపడగా మరో వ్యక్తి స్తంభంపైనే స్పృహ కోల్పోయాడు. వెంటనే విద్యుత్తు నిలుపుదల చేసి సహకార్మికులు స్తంభంపై పడివున్న వ్యక్తిని తాళ్ల సాయంతో జాగ్రత్తగా కిందికి దించి ప్రథమ చికిత్స అందించారు. ఇద్దరికి తీవ్రగాయాలు అవడంతో ఆసుపత్రికి తరలించారు.

వేడుకలను ఆనందంగా నిర్వహిద్దాం: సీఐ

వాహనచోదకులను అప్రమత్తం చేస్తున్న సీఐ

జగ్గంపేట గ్రామీణం: నూతన సంవత్సర, సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని అపశ్రుతులకు తావొద్దని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ యువతకు హెచ్చరికలు జారీ చేశారు. మోటారు సైకిళ్లకు సైలెన్సర్లు తొలగించడం, మద్యం తాగి వాహనాలు నడపడం, అల్లర్లు చేస్తూ రోడ్లపై తిరగడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. వేడుకలను కుటుంబసభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

ఎనిమిది మంది జూదరుల అరెస్టు

జగ్గంపేట గ్రామీణం: మల్లిసాల శివారు తిరుమలాయపాలెం వెళ్లే మార్గంలో రహస్యంగా నిర్వహిస్తున్న జూద శిబిరంపై దాడిచేసి 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. సిబ్బందితో దాడిచేసి వారి వద్ద నుంచి రూ.13,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

(c) eenadu

అవకాశాలు అందిపుచ్చుకొంటే అందలం

● ముగిసిన ఈఎస్ఎల్ క్రికెట్ పోరు

మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్. వేదికపై ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి.చెన్నకేశవరెడ్డి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, డీఎస్‌డీవో భూపతిరావు, 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి

శాంతిరామ్ మెడికల్ కళాశాల జట్టు సభ్యుల విజయోత్సవం

కర్నూలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: నేటి సాంకేతిక యుగంలో వస్తున్న అవకాశాలను యువత అందిపుచ్చుకొంటే ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానాలకు చేరొచ్చని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. ఎనిమిది రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈఎస్ఎల్-2025 క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి అలి అధ్యక్షతన బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఐపీఎల్ రాకతో ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారని చెప్పారు. యువత, విద్యార్థులు ఇంటర్నెట్, కృత్రిమ మేధ (ఏఐ)ను సరైన దిశలో వినియోగిస్తే.. విద్య, ఉద్యోగాల్లో విజయం సాధించే అవకాశం ఉందని వివరించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా. కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ.. క్రికెట్ ట్రోఫీ కోసం రెండు మెడికల్ కళాశాలల జట్లు పోటీ పడటం చూస్తే వైద్య విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడారు. అతిథులు ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం చెన్నకేశవరెడ్డితో కలిసి బహుమతులు అందజేశారు.

అఫ్రిన్.. గెలిచెన్

చురుకుదనం.. సమయస్ఫూర్తి.. వ్యూహం.. వేగంగా స్పందించడం.. వెరసి ఆటల్లో గెలుపు సాధ్యమవుతుంది. ఇలాంటి వాటిపై పట్టు సాధించి ఖోఖోలో గెలుపు బావుటా ఎగరేస్తోంది ఆదోని మండల పెద్దతుంబళం గ్రామానికి చెందిన క్రీడాకారిణి అఫ్రిన్‌బాను. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. తండ్రి సుభాన్ మేస్త్రీ కూలీ పనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుమార్తె ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహరాజు, రమేశ్‌లు.. అఫ్రిన్‌కు ఖోఖోలో మెలకువలు నేర్పిస్తూ సాధన చేయిస్తున్నారు. మైదానంలో అడుగు పెడితే ఛేజ్ చేయడంలో తనకు సాటి లేరని అఫ్రిన్‌బాను నిరూపిస్తోంది. కర్నూలు జిల్లా ఖోఖో జట్టులో స్థానం సంపాదించుకుంది. ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరిగిన 58వ రాష్ట్రస్థాయి ఖోఖో సీనియర్ విభాగంలో జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటింది. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తన లక్ష్యమని అఫ్రిన్‌బాను చెబుతోంది. – న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

ఇంటి పన్నుకు వడ్డీ మాఫీ

● నేటితో ముగియనున్న గడువు

పురపాలక సంఘాల్లో అర్ధ వార్షిక ఆస్తి పన్ను చెల్లింపులపై కూటమి ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటించింది. 2025 అక్టోబరు నుంచి 2026 మార్చి వరకు ఆరు నెలల ఆస్తి పన్నును వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం కల్పించింది. డిసెంబరు 31వ తేదీ వరకే కల్పించింది. చెల్లించాల్సిన ఆస్తి పన్ను గడువు దాటితే.. ప్రతి నెలా మొత్తం విలువపై రెండు శాతం వడ్డీ పెరుగుతూ పోతుంది.

● 2025-26 ఆర్థిక ఏడాదికి సంబంధించి పురపాలక సంఘాల్లో ఆస్తి పన్ను వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవు. ఉమ్మడి జిల్లాలో మొత్తం పది పురపాలికలున్నాయి. పన్ను వసూళ్లు నేటికీ 50 శాతం దాటలేదు. లక్ష్యం చేరేందుకు చివరి నిమిషంలో పుర సిబ్బంది ప్రజలపై ఒత్తిడి తేవడం.. బకాయిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అడగడం వంటివి చేస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'కూటమి' ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

అంశం	కర్నూలు	నంద్యాల
	(రూ.కోట్లలో)	
ఆస్తిపన్ను లక్ష్యం	155.30	67.65
వసూలైంది	63.67	25.87

బడి ఎలా ఉంది?

“బడిలో గదుల కొరత ఉందా..? క్రీడా మైదానం విస్తీర్ణం ఎంత..? విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా శౌచాలయాలు ఉన్నాయా..? మధ్యాహ్న భోజనం ఎక్కడ వండుతారు..? పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత పరిస్థితి..? తదితర అంశాలపై సర్వే చేస్తున్నారు. సోషల్ ఆడిట్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 105 అంశాలు సేకరిస్తున్నారు. ఆయా వివరాలను సీఆర్పీలు (సీఆర్పీలు) ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,779 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 3,98,910 మంది చిన్నారులు చదువుకుంటున్నారు. ఆయా బడుల్లో విద్యార్థుల నమోదు, హాజరు, డ్రాపౌట్లు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల భద్రత, బోధన, స్కూల్ గ్రాంట్స్, ఎస్ఎంసీ నిధులు, దస్త్రాల నిర్వహణ తదితర అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు కలిసి చర్చిస్తారు. కర్నూలు జిల్లాలో 1,104, నంద్యాలలో 1,001 పాఠశాలల్లో సర్వే పూర్తయింది. సర్వేలో వెల్లడైన అంశాలకు అనుగుణంగా భవిష్యత్తులో నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

సేవా రుసుము స్వాహా

● రూ.13.07 లక్షలు వాడుకున్న సచివాలయ సిబ్బంది

గ్రామ, వార్డు సచివాలయాల్లో 520 సేవలు అందించాల్సి ఉన్నా.. ప్రస్తుతం అందుతోంది అరకొరే. జనన, మరణ, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, అడంగల్, విద్యుత్తు మీటర్ మార్పు, బియ్యం కార్డు, ఈసీ, పట్టాదారు పాసుపుస్తకం తదితర సేవలు అందించి.. కనీస రుసుము వసూలు చేస్తున్నారు. ఇలా ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్మును ఏ రోజుకారోజు సీఎఫ్ఎంఎస్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇది అమలు కావడం లేదు. చాలామంది సచివాలయ సిబ్బంది ఈ సొమ్మును సొంతానికి వాడుకుంటున్నారు. కొందరు ఆలస్యంగా చెల్లిస్తుండగా.. మరికొందరు పూర్తిగా ఎగ్గొట్టినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

● ఉమ్మడి జిల్లాలో 1188 గ్రామ, వార్డు సచివాలయాల్లో 9558 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వివిధ సేవలకు సంబంధించి 2020 నుంచి ఇప్పటి వరకు ప్రజల నుంచి వసూలు చేసిన రుసుము మొత్తంలో ఇంతవరకు రూ.13,07,611 ప్రభుత్వ ఖజనాకు జమ చేయలేదు. కర్నూలు జిల్లాలో రూ.7,79,519, నంద్యాల జిల్లాలో రూ.5,28,092 చెల్లించలేదు.

● సచివాలయ సేవల ద్వారా వసూలైన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు చెల్లించని ఉద్యోగులకు ఎంపీడీవోలు మొక్కుబడి తాఖీదులిచ్చి వదిలేస్తున్నారు. కొందరు ఎంపీడీవోలు ఈ అంశాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా గోప్యంగా ఉంచుతున్నారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారితో పాటు డీఎల్‌డీవోలు సచివాలయాలను తనిఖీ చేసి సొమ్ము చెల్లించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నా పట్టించుకోకపోవడం లేదు. – న్యూస్‌టుడే, కర్నూలు జడ్పీ

దూదేకొండలో టమాట శుద్ధి కర్మాగారం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పత్తికొండ మండలం దూదేకొండలో ఇంటిగ్రేటెడ్ టమాట ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పేందుకు ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసింది.

అల్లుకున్న అవినీతి తీగలు

● పునాది లేని ఇళ్లకు విద్యుత్తు సౌకర్యం
● వృథాగా రూ. కోట్ల విలువైన సామగ్రి

నంద్యాల పట్టణం, పాణ్యం, న్యూస్‌టుడే: ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తున్నట్లు గత వైకాపా సర్కారులో ఆర్భాటం చేశారు. గుట్టలు.. కొండలు.. బంజరు పొలాల్లో కాలనీలు నిర్మించారు. అక్కడ ఒక్క లబ్ధిదారుడు కూడా ఇల్లు నిర్మించుకోకున్నా విద్యుత్తు సౌకర్యం పేరుతో రూ.కోట్లు వెచ్చించారు. ఓ గుత్తేదారు సంస్థకు లబ్ధి చేకూర్చే క్రమంలో 'వెలుగుల'మాటున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. చేసిన పనులు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. విలువైన సామగ్రిని కొన్నిచోట్ల దొంగలు ఎక్కడికక్కడ ఎత్తుకెళ్తున్నారు.

గడివేముల: గడివేములలో 450 మందికి ఇళ్లపట్టాలిచ్చారు. ఇప్పటి వరకు కేవలం 10 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. కొందరు పునాది వరకు నిర్మించి వదిలేశారు. ఈ కాలనీలో విద్యుత్తు సౌకర్యం కోసం రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు.

రూ.450 కోట్ల వరకు ఖర్చు

▸ ఉమ్మడి జిల్లాలోని జగనన్న కాలనీల్లో గత ప్రభుత్వ హయాంలో విద్యుదీకరణ పేరుతో రూ. 450 కోట్లకు పైగా ఖర్చు చేశారు. లబ్ధిదారులు పునాదులు కూడా నిర్మించలేదు. ఉమ్మడి జిల్లాలో 716 కాలనీలకు సంబంధించి 10,125 విద్యుత్తు సర్వీసులు ఇచ్చారు. నంద్యాలలో 9432 ఇళ్లకు 3,615, కర్నూలులో 19,121 గృహాలకు 9,104 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి.

▸ ఒక్కో కాలనీలో 100 కేవీ నియంత్రికలు ఐదు వరకు అమర్చారు. ఒక్కోదానికి రూ.4 లక్షల వరకు ఖర్చు చేశారు. తీగలకు ప్రతి కి.మీ. సుమారు రూ.80 వేల వరకు ఖర్చు పెట్టారు. ఒక్కో స్తంభానికి రూ.4 వేలు వెచ్చించారు. నియంత్రికలు, ఇతర సామగ్రి తదితరాలన్నీ కలిపి ప్రతి కి.మీ.కు సరాసరిన రూ.2.50 లక్షలు ఖర్చువుతుంది. ఇంత చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికే కొన్నిచోట్ల విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. నియంత్రికలు అలంకారప్రాయంగా మారాయి.

కన్నేసిన దొంగలు

▸ బండిఆత్మకూరులోని కాలనీలో ఇళ్ల నిర్మాణానికి కనీసం బేస్‌మెంట్ పడలేదు. విద్యుత్తు, నియంత్రికలు, స్తంభాలు, తీగలు, ఇతర పరికరాలు ఏర్పాటు చేశారు. మూడేళ్ల కిందట రూ.12 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇక్కడ కంచెవేసిన తప్ప ఏమీ లేవు. ప్రస్తుతం కేవలం నాలుగు గృహాలు మాత్రమే ఉన్నాయి.

▸ ఉమ్మడి జిల్లాలోని పలు జగనన్న కాలనీల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలు, పరికరాలు, వస్తువులు చోరీకి గురయ్యాయి. కాలనీల్లో నిర్మాణాలు జరగకపోవడంతో చాలాచోట్ల విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వలేదు. ఇదే అదనుగా దొంగలు వీటిని అపహరించారు.

ఇలా వినియోగిస్తే బాగు

▸ ఉమ్మడి జిల్లాలో గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ.1,200 కోట్లతో ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద పనులు చేపట్టారు. గుత్తేదారు సంస్థ నిర్వాకంతో ఇవి ఆగిపోయాయి. పనుల్లో భాగంగా త్రీఫేజ్ విద్యుత్తు నియంత్రికలు అవసరమవుతాయి. ప్రస్తుతం జగనన్న కాలనీల్లో వృథాగా ఉన్న నియంత్రికలను ఆర్‌డీఎస్ఎస్‌కు వినియోగిస్తే ఎలా ఉంటుందన్న చర్చ ఆరు నెలల కిందట జరిగింది.

▸ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో వివిధ సెక్షన్ల పరిధిలో నూతన సర్వీసులు, ఇప్పటికే ఉన్నవాటిపై అదనపు లోడు కోసం దరఖాస్తులు వచ్చాయి. వీటి గడువు డిసెంబరు 31వ తేదీ నాటికి ముగియనుంది. ఇప్పటికీ ఏ నిర్ణయం తీసుకోలేదు.

షాడో కలెక్టర్‌పై బదిలీ వేటు?

ఈనాడు, కర్నూలు: షాడో కలెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఓ ఉద్యోగిపై బదిలీ వేటు పడుతోందన్న సమాచారం కలెక్టరేట్‌లో చర్చనీయాంశంగా మారింది. ఆయన తీరుపై కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆగ్రహ వ్యక్తం చేయడంతో సెలవుపై వెళ్లిపోయారు. సదరు అధికారి కలెక్టర్ వీరపాండియన్ హయాం నుంచి కలెక్టరేట్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. తానే కలెక్టర్ అన్న భ్రమ కలిగే స్థాయిలో అధికారులు, ఇతర ఉద్యోగులపై పెత్తనం చేస్తున్నారు. సదరు ఉద్యోగి రెవెన్యూశాఖకు సంబంధించిన వ్యక్తి కావడంతో ఆశాఖ మినహా మిగిలిన వారిపై బెదిరింపులకు దిగుతారన్న ఆరోపణలు ఉన్నాయి. కలెక్టర్ పిలవకపోయినా కార్యాలయానికి రమ్మని గంటల తరబడి కూర్చోబెట్టిన సందర్భాలున్నాయి. ఆయన్ను వ్యతిరేకిస్తే కలెక్టర్‌కు వ్యతిరేక ఫీడ్‌బ్యాక్ ఇస్తారన్న భయంతో ఎవరికి వారు మిన్నకుండిపోయేవారు. కోటేశ్వరరావు కలెక్టర్‌గా ఉన్న సమయంలో బదిలీ చేశారు. తర్వాత కలెక్టర్‌గా సృజన వచ్చారు. ఆ సమయంలోనూ కలెక్టరేట్‌లోకి తీసుకోలేదు. రంజిత్‌బాషా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత షాడో కలెక్టర్ కీలక పదవిలోకి వచ్చి చేరారు. ఇందుకు ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఉన్న ఓ కీలక ఐఏఎస్ అధికారితో సిఫార్సు ఉన్నట్లు సమాచారం. కలెక్టర్ పేరుతో కొందరు అధికారులకు ఫోన్లు చేసి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలున్నాయి. ఇవన్నీ గమనించిన ప్రస్తుత కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి సదరు ఉద్యోగిపై ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది.

కృష్ణానగర్‌లోని శ్రీనివాస మందిరం ఎదుట

ఆదోని నగరేశ్వర స్వామి ఆలయంలో... కర్నూలు వెంకటరమణ కాలనీలో...

ముక్కోటి ఏకాదశి.. మురిసిన భక్తకోటి

జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. మూలవిరాట్టులను వివిధ రకాల విరులతో అలంకరించారు. పలు ఆలయాల వద్ద అన్నదానం చేశారు. – న్యూస్‌టుడే బృందం

ఏబీసీడీలు చెప్పకపోతే ఎలా..?

దేవనకొండ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు ఏబీసీడీలు కూడా చెప్పకపోతే ఎలా ? అని కలెక్టర్ ఎ.సిరి ప్రశ్నించారు. దేవనకొండ మండలం మాచాపురంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉదయం 9:30 గంటలవుతున్నా.. ఒక్కరే రావడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

చిన్నారితో మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.సిరి

రెండు మండలాల కేంద్రాలు ఆదోనిలోనే

ఈనాడు, కర్నూలు, ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోనిలోనే రెండు మండల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. పెద్దహరివాణం మండలం ఏర్పాటును 16 గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. మండల కేంద్రంగా చేస్తే అక్కడికి వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వం వారి అభ్యంతరాలను నిశితంగా అధ్యయనం చేసి.. ఆదోని-1, ఆదోని-2 మండలాలుగా విభజించింది. దీంతో రెండు మండల కేంద్రాలూ ఆదోనిలోనే ఉంటే ఎలాంటి సమస్య ఉండదన్న ఉద్దేశంతో అందరికీ ఉపయుక్తంగా ఉండేలా నిర్ణయం తీసుకుంది. ఆదోని-1కు 24, ఆదోని-2కు 22 గ్రామాలను కేటాయించింది. దీంతో నెల రోజులుగా జరుగుతున్న ఆందోళనలకు అడ్డుకట్టపడినట్లైంది. ఆదోని-2 మండల కేంద్రాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఈ రెండూ ఒకే భవనంలో కొనసాగనున్నాయి. ఆదోని తహసీల్దారు కార్యాలయ భవనంలోని నాలుగు గదులను ఆదోని-2 తహసీల్దారు కార్యాలయానికి ప్రత్యేకంగా కేటాయించారు. మంగళవారం రాత్రి నూతన కార్యాలయానికి యుద్ధప్రాతిపదికన ఒక తహసీల్దారు, డీటీ, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంటు, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు అటెండర్లను కేటాయించారు. ఆదోని-2 మండలానికి కేటాయించిన గ్రామాల్లో విధులు నిర్వర్తించే వీఆర్వోలు, వీఆర్ఏలు బుధవారం నుంచి తహసీల్దారు-2 పరిధిలోకి రానున్నారు. అన్ని శాఖల కార్యాలయాలను కూడా దశలవారీగా ఆదోనిలో ఏర్పాటు చేయనున్నారు. ఆ మేరకు ఆయా ప్రభుత్వశాఖల నుంచి ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది.

జీవన ప్రమాణ పత్రాలు సమర్పించాలి

రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్, ఫ్యామిలీ పింఛనుదారులు జీవన ప్రమాణ పత్రాలు 2026 సంవత్సరం జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీలోగా అందించాలని జిల్లా ఖజానాధికారి బి.రామచంద్రరావు తెలిపారు.

● జీవన్ ప్రమాణ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా లేదా ఏదైనా ఖజానా కార్యాలయంలో సమర్పించాలన్నారు. నవంబరు, డిసెంబరులో సమర్పించిన జీవన ప్రమాణ పత్రాలు చెల్లవన్నారు.

● కర్నూలు జిల్లాలో 17,440 మంది, నంద్యాలలో 10,925 మంది కలిపి ఉమ్మడి జిల్లాలో 28,365 మంది పెన్షనర్లు ఉన్నారన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా జీవన ప్రమాణ పత్రాలు సమర్పించకుంటే వచ్చే ఏప్రిల్ 1న ఇచ్చే మార్చి నెల పెన్షన్ నిలిపివేస్తారన్న విషయాన్ని పింఛన్‌దారులు గమనించాలన్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

కాలం కాలరాసిన జీవితాలు

ఈ ఏడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరిగాయి.. యువప్రాయం వేగంగా ఊపిరిపోయింది.. జిల్లాలో గతేడాదితో పోలిస్తే.. 2025లో రహదారి ప్రమాదాలు, చోరీలు, దోపిడీలు పెరిగాయి. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్కువ కేసులు నమోదయ్యాయి. అతివలపై వేధింపులు కాస్త తగ్గుముఖం పట్టాయి.

– న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం

అదుపుతప్పిన ద్విచక్రవాహనాలు

● తనిఖీలు ముమ్మరం చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఎక్కువగా నమోదు చేసినా ఫలితం లేకపోయింది. ఈ ఏడాది ఎక్కువ మంది మృతి చెందిన రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగాయి. మృతుల్లో ఎక్కువమంది ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం.

● 2025లో 9196 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 71,705 మంది వాహనదారులకు రూ.2.77 కోట్ల జరిమానా విధించారు.

● చెట్లమల్లాపురం వద్ద జాతీయ రహదారిపై అక్టోబరు 24న జరిగిన బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనమైన ఘటన సంచలనం సృష్టించింది.

రోడ్డు	2004	2025 (నవంబరు)
ప్రమాదాలు	547	666
మృతులు	300	307
క్షతగాత్రులు	653	731

దొంగలు రెచ్చిపోయారు

జిల్లాలో దోపిడీ, దొంగతనాలు పెరిగాయి. దొంగలను పట్టుకోలేక కొందరు పోలీసు అధికారులు కేసుల నమోదు చేసే విషయంలో జాప్యం చేశారు. 2025లో రూ. 8. 90 కోట్ల సొత్తు అపహరణకు గురికాగా రూ. 6. 07 కోట్ల రికవరీ చేశారు. రూ. 3. 7 కోట్ల విలువ చేసే 1,873 సెల్‌ఫోన్లు రికవరీ చేశారు.

	2024	2025
దకాయిటీ	1	4
రాబరీ	4	8
చోరీలు	290	283
పగటి దొంగతనాలు	26	46
రాత్రి చోరీలు	117	119

అతివలకు అభయం

కూటమి ప్రభుత్వం మహిళలపై దాడులు, వేధింపుల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించింది. ఆపద సమయాల్లో వారిని ఆదుకునేందుకు శక్తి యాప్, వాట్సప్ నంబరు, శక్తి బృందాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యా సంస్థల వద్ద ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేక బీట్‌ను అమలు చేస్తూ నిఘా పెంచారు. విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. పోక్సో ఇతర అత్యాచారం కేసులు త్వరగా విచారణకు రావడం, నిందితులకు శిక్షలు పడటం వంటి కారణాలతో జిల్లాలో మహిళలపై జరిగే నేరాలు తగ్గుముఖం పట్టాయి.

అంశం	2024	2025
వరకట్న హత్యలు	3	3
అత్యాచారాలు	10	5
పోక్సో కేసులు	61	37

రౌడీషీటర్ల బహిష్కరణ

పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారిపై పోలీసులు రౌడీషీట్ తెరిచారు. నేర ప్రవృత్తిని మార్చుకోని వారికి జిల్లా బహిష్కరణ విధిస్తున్నారు. కర్నూలులో తెదేపా నాయకుడు సంజన్నను హత్య చేసిన కేసులో నిందితులైన వడ్డె రామాంజనేయులు, ఇతని ముగ్గురు కుమారులకు కలెక్టర్ జిల్లా బహిష్కరణ శిక్ష విధించారు. 2,539 మంది పాతనేరస్థులు, వివాదాస్పద వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేశారు.

సంవత్సరం	హత్యలు	హత్యాయత్నాలు	కిడ్నాప్
2024	34	41	16
2025	29	29	17

గంజాయి కట్టడి

2024లో 9 కేసుల్లో 33 మందిని అరెస్టు చేసి 55. 38 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది 13 కేసులు నమోదు చేసి 41 మందిని అరెస్టు చేసి 44. 66 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చిప్పగిరి మండలంలో అంతర పంటగా గంజాయి సాగు చేయడం సంచలనమైంది.

సైబరోళ్లపై కన్ను

సైబర్‌నేరాలను నియంత్రించేందుకు 'నేను సైబర్ స్మార్ట్' పేరుతో అవగాహన సదస్సులు నిర్వహించారు. దీంతో ప్రజల్లో అవగాహన పెరిగి కేసులు తగ్గుముఖం పట్టాయి. 2024లో 107 కేసులు నమోదవగా ఈ ఏడాది 64 కేసులే నమోదయ్యాయి. రూ. 82. 90 లక్షలు రికవరీ చేశారు.

నేరాల కట్టడికి పటిష్ఠ చర్యలు

● ఎస్పీ విక్రాంత్‌పాటిల్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

నేరాల నియంత్రణే లక్ష్యంగా పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ చెప్పారు. జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కర్నూలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి.. జిల్లా వార్షిక నేర గణాంక నివేదిక-2025ను వెల్లడించారు. గత సంవత్సరం నమోదైన కేసులు, ఈ ఏడాది నమోదైన కేసులతో పోల్చి వివరించారు. 2024లో మొత్తం కేసులు 4,022 నమోదయ్యాయి. 2025లో డిసెంబరు 30 వరకు 4,051 కేసులు నమోదు కావడంతో 0.7 శాతం పెరిగాయన్నారు. 2026లో నేరాలను తగ్గించేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని ఎస్పీ చెప్పారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం

త్వరలో మద్దతు ధరకు కందుల కొనుగోలు

● నేటి నుంచి ఆర్ఎస్‌కేల్లో పేర్లు నమోదు చేసుకోవాలి

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : మద్దతు ధరకు కందులను విక్రయించేందుకు ఆసక్తి చూపే రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని మార్క్‌ఫెడ్ డీఎం రాజు కోరారు. ఈనెల 31వ తేదీ నుంచి ఆర్ఎస్‌కే సిబ్బందిని సంప్రదించి సీఎం యాప్‌లో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఎన్‌సీసీఎఫ్ సంస్థ మద్దతు ధరతో కందులను కొనుగోలు చేయనుందన్నారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో డీసీఎంఎస్, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి కందులను క్వింటా రూ.8 వేల మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నారు. కర్నూలు 14,788, నంద్యాల జిల్లాలో 25,875 టన్నుల చొప్పున కొనుగోలు చేయనున్నారు. ఇప్పటికే గోనె సంచుల కొనుగోలుకు టెండర్లు పిలిచారు.

కొవ్వు కేకులతో భద్రం

మరికొద్ది గంటల్లో 2025 ముగియనుంది.. 2026 ఏడాదికి ఘనంగా స్వాగతం పలికేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. 'కొత్త' సమయంలో నోరూరించే కేకులు కోసి సంబరాలు చేసుకునే సంస్కృతి.. పట్టణాల నుంచి పల్లెల వరకు పాకింది. ఈ నేపథ్యంలో వినియోగదారులను ఆకట్టుకోవడానికి తయారీదారులు రాయితీలు ప్రకటించారు. తక్కువ ధరకు వస్తుండటంతో పలువురు ఇబ్బడిముబ్బడిగా కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాగా.. ఇవి ఆరోగ్యకరమైనవా లేక హానికరమైనవా.. అని ఒకటికి రెండుసార్లు ఆలోచించి కొనుగోలు చేయాలంటున్నారు వైద్య నిపుణులు.

– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్, వైద్యాలయం

నూనెకు బదులు..

● సాధారణంగా వాడే రిఫైన్డ్ ఆయిల్‌కు బదులు.. నెయ్యిని పరిమితంగా వాడితే ఆరోగ్యానికి మంచిది. కేక్ మెత్తగా వచ్చేందుకు నూనెకు బదులు పెరుగు వాడొచ్చు. నూనె వాడకుండా కేవలం బాదం పొడితో చేసే ఆల్మండ్ కేక్.. తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది.

బెల్లంతో మంచి ఆరోగ్యం

● తెల్లగా ఉండే పంచదారకు బదులు సహజ తీపి పదార్థాలైన బెల్లం పొడి లేదా తురిమిన బెల్లం మంచి రుచి, ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఎండు కర్జూరం లేదా మెత్తని కర్జూరాన్ని పేస్ట్‌లా చేసి వాడితే కేక్‌కు సహజమైన తీపి, తేమ అందుతుంది. బాగా పండిన అరటి పండ్లను గుజ్జుగా చేసి వాడడం ద్వారా పంచదార వాడకాన్ని తగ్గించొచ్చు.

● కేకల తయారీలో ఇతర ఆరోగ్యకరమైన వాల్‌నట్స్, బాదం, రకరకాల డ్రైఫ్రూట్స్ చేర్చడం ద్వారా మంచి ప్రొటీన్లు అందుతాయి. చాక్లెట్ కేక్ కావాలనుకుంటే నేరుగా చాక్లెట్ వాడకుండా నాణ్యమైన అన్-స్వీటెండ్ కోకో పౌడర్ వాడటం మంచిది.

నోరూరించే ఆకర్షణీయమైన కేకులు

వీటితో తయారీ.. మేలే

● కేక్ తయారీలో ఉపయోగించే మైదా పిండి, పంచదార, కృత్రిమ రంగులు ఆరోగ్యానికి ఎంతో హానికరం. వీటి బదులు ఇంట్లోనే రుచికరమైన కేకులు తయారు చేసుకోవచ్చు. మైదా పిండికి బదులుగా గోధుమ పిండిని వినియోగిస్తే జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఐరన్, క్యాల్షియం అధికంగా ఉండే రాగి పిండితో చేసే కేకులు పిల్లలకు చాలా బలాన్నిస్తాయి. తక్కువ కేలరీలు ఉండే కేక్ కోసం ఓట్స్ వాడొచ్చు.

రంగులతో పొంచి ఉన్న ప్రమాదం

● కేకులను ఆకర్షణీయంగా మార్చేందుకు కృత్రిమ రంగులు వాడుతుంటారు. వాటితో ఆరోగ్యానికి ముప్పే. కొందరికి అలర్జీ కలుగుతుంది.. పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు ఏర్పడుతాయి.

● మార్కెట్‌లో లభించే ప్యాక్ చేసిన కేక్‌లను ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా ప్రిజర్వేంటివ్స్ కలుపుతారు. ఇవి ఆరోగ్యానికి హానికరం. బేకింగ్ పౌడర్, సోడా.. పరిమితికి మించి వాడితే గ్యాస్ లేదా ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి.

● రంగులతో జీర్ణకోశ సంబంధిత జబ్బుల బారిన పడే ప్రమాదముందని గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా. మోహన్‌రెడ్డి పేర్కొంటున్నారు. చిన్న పిల్లలు ఎక్కువగా శీతల పానీయాలు తాగడం ద్వారా జలుబు, ఊపిరి ఆడని సమస్యలతో ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

● ప్రతి కేక్‌పై తయారు చేసిన తేదీ, కాలం చెల్లిన తేదీ తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. తయారు చేసిన తేదీ నుంచి నిర్ణీత కాలవ్యవధిలో ఉందా.. లేదా అని పరిశీలించుకొని కొనుగోలు చేయాలని ఆహార భద్రత అధికారులు సూచిస్తున్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

విధి నిర్వహణలో అంకితభావంతో విద్యాశాఖ Z.P.H.స్కూల్, అల్లుగుండు (V), వెల్దుర్తి (M) కర్నూలు జిల్లా నందు 40 సం॥రాలు పనిచేస్తూ అందరి మన్ననలు పొంది ఎందరో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన శ్రీమతి బి.వెంకటలక్ష్మమ్మ గారు నేడు పదవీ విరమణ చేయు శుభవేళ వారికి ఇవే మా పదవీ విరమణ శుభాకాంక్షలు...

బి.వెంకట లక్ష్మమ్మ, B.A., B.Ed.
School Asst. (Social Studies)
W/o. A. మల్లికార్జున, B.Sc., (Ag.)

కూతురు: మాధవి అల్లుడు: ఉషాకిరణ్
మనుమరాలు: యువిష్క, మనుమడు: యక్షిత్
కుటుంబసభ్యులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

ధాటిగా ఆడారు.. విజేతలుగా నిలిచారు

☛ ఉత్కంఠగా ముగిసిన ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

☛ సీనియర్స్‌లో శాంతిరామ్, జూనియర్స్‌లో టౌన్ జూనియర్ కళాశాల గెలుపు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

★ సీనియర్ విభాగంలో: హర్షిత్ (16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 38 పరుగులు)

★ జూనియర్ విభాగంలో: అరవింద్ (20 బంతుల్లో 5 ఫోర్లతో 33 పరుగులు)

ఈసీఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు అంపైర్లుగా వ్యవహరించిన వి.రవికుమార్, శివ, కె.రామ్, ఎస్. ప్రవీణ్‌కుమార్‌లను అభినందిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన తుది పోరులో విజయమే లక్ష్యంగా ఆటగాళ్లు హోరాహోరీగా ఆడారు. పోటీలు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరిగాయి. ఫైనల్ మ్యాచ్‌లలో కూడా బ్యాటర్ల జోరు కొనసాగింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్ల ఆటగాళ్లు ధాటిగా ఆడి మంచి స్కోరు చేశారు. తర్వాత బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేసి ప్రత్యర్థి జట్లను కట్టడి చేశారు. దీంతో రెండో బ్యాటింగ్ చేసిన జట్లు లక్ష్యాన్ని ఛేదించలేకపోయాయి. ఈ పోరులో సీనియర్స్ విభాగంలో నంద్యాల శాంతిరామ్ మెడికల్ కాలేజ్, జూనియర్స్ విభాగంలో కర్నూలు ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్లు విజేతలుగా నిలిచాయి.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

శాంతిరామ్ వైద్య కళాశాల జయకేతనం

సీనియర్ విభాగంలో ఫైనల్ మ్యాచ్ కర్నూలు వైద్య కళాశాల, శాంతిరామ్ వైద్య కళాశాల (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన శాంతిరామ్ వైద్య కళాశాల జట్టు 7 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. హర్షిత్ 16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 38, అభి 13 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో 34, అనంత్ 11 బంతుల్లో 2 ఫోర్లతో 17 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు గోకుల్ 3, దినేష్ 3 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కర్నూలు వైద్య కళాశాల జట్టు 3 వికెట్ల నష్టానికి 100 పరుగులే చేసింది. ప్రత్యర్థి జట్టు బౌలర్ శశివర్ధన్ 30 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. నంద్యాల శాంతిరామ్ వైద్య కళాశాల జట్టు 7 పరుగుల తేడాతో గెలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది.

MEDICOVER HOSPITALS KURNOOL

సీనియర్స్ విభాగంలో విన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న శాంతిరామ్ మెడికల్ కళాశాల (నంద్యాల) జట్టు

సీనియర్స్ విభాగంలో రన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న కర్నూలు మెడికల్ కళాశాల జట్టు ఆటగాళ్లు

టౌన్ జూనియర్ కళాశాల విజయభేరి

జూనియర్స్ విభాగంలో ఫైనల్ మ్యాచ్.. ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (నంద్యాల), ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. అరవింద్ 20 బంతుల్లో 5 ఫోర్లతో 33, మల్లికార్జున 14 బంతుల్లో 4 ఫోర్లతో 28 పరుగులు, అల్లాబకాష్ 6 బంతుల్లో 4 ఫోర్లతో 23 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు ముజాహిద్ 3, లోకేశ్ 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 5 వికెట్లు కోల్పోయి 107 పరుగులే చేసింది. నవీన్ 31 బంతుల్లో 5 ఫోర్లతో 45, ముజాహిద్ 13 బంతుల్లో 6 ఫోర్లతో 29 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు ఉపేంద్ర 2 వికెట్లు తీశాడు. 14 పరుగుల తేడాతో ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు విజేతగా నిలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది.

జూనియర్స్ విభాగంలో విజేతగా నిలిచిన ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల (కర్నూలు) జట్టుకు విన్నర్స్ ట్రోఫీ అందజేస్తున్న జేసీ నూరుల్ ఖమర్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా.కేజీ గోవిందరెడ్డి. చిత్రంలో 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి.చెన్నకేశవరెడ్డి, డీఎస్‌డీవో భూపతిరావు, టౌన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి

జూనియర్స్ విభాగంలో రన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (నంద్యాల) జట్టు

పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచండి

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : సంక్రాంతి నాటికి పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ అధికారులను ఆదేశించారు. అమరావతి నుంచి మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఉప సీఈవో సుబ్బారెడ్డి, ఎంపీడీవోలు, డీపీవో భాస్కర్, డీఎల్‌పీవోలు లక్ష్మి, తిమ్మక్క, ఈవోఆర్డీలతో సమీక్షించారు. సంక్రాంతికి వివిధ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వచ్చే ప్రజలను ఆకర్షించే విధంగా వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని చెప్పారు. ప్రతి మండల కేంద్రంలో జనవరి 17వ తేదీ నుంచి స్వచ్ఛరథం ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కర్నూలు జిల్లాలో తొలి దశలో ఆదోని, ఆస్పరి, కోడుమూరు, కృష్ణగిరి, పత్తికొండ, కల్లూరు మండల కేంద్రంలో స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని సీఈవో తెలిపారు.

జగన్ పుట్టిన రోజు వేడుకల్లో ఏపీఎంఎస్ఐడీసీ ఉద్యోగులు

◆ వారి తీరుపై విమర్శలు

ఈనాడు, కర్నూలు : కర్నూలులోని ఏపీఎంఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్) ఉద్యోగులు ఈనెల 21వ తేదీన ఓ ప్రభుత్వ కార్యాలయ శిథిల భవనంలో (ఓల్డ్ డయాగ్నొస్టిక్ బ్లాక్) సమావేశమై వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం వివాదాస్పదంగా మారింది. జగన్ ఫొటోతో ఉన్న ఒక కేకును గుత్తేదారులు తీసుకొచ్చారు. వారి సమక్షంలోనే పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఆయా వేడుకల్లో కార్యాలయానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్లు రాహుల్‌కుమార్, సెల్వకుమార్, శివలింగం, జూనియర్ అసిస్టెంటు వెంకటేశ్, ఆఫీస్ సబార్డినేట్ రవిప్రకాశ్‌లు పాల్గొన్నట్లు ఫొటోలు బయటకు వచ్చాయి. కార్యాలయంలో కాంట్రాక్టులు చేసే గుత్తేదారులు రవీందర్ రెడ్డితోపాటు ఉద్యోగ విరమణ చేసిన జూనియర్ అసిస్టెంట్ ఆనంద్, మరో ఇద్దరు వ్యక్తులు కూడా పాల్గొన్నారు. వారితోపాటు కార్యాలయంలో విధులు నిర్వర్తించే మరికొందరు ఉద్యోగులు, అధికారులు కూడా పాల్గొన్నట్లు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. వారు పాల్గొన్నట్లు నిరూపించే ఫొటోలుగానీ, వీడియోలు బయటకు రాలేదు. తటస్థంగా ఉండాల్సిన ఉద్యోగులు బహిరంగంగానే ఒక పార్టీకి కొమ్ముకాస్తున్నట్లు వ్యవహరించడం వివాదాస్పదంగా మారింది. వైకాపా హయాంలో వారిలో కొందరు భారీగా లబ్ధి పొందినట్లు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. వెంకటేశ్, రవికుమార్‌లు తమ బంధువులతో కలిసి ఒక ఏజెన్సీ నిర్వహిస్తూ ఏపీఎంఎస్ఐడీసీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించే కాంట్రాక్టు పొందారు. వాస్తవానికి ఉద్యోగులుగా విధులు నిర్వర్తించేవారు తమ కుటుంబసభ్యుల పేర్లతో ఇతర కాంట్రాక్టులు చేపట్టకూడదన్న నిబంధన ఉన్నా గత వైకాపా ప్రభుత్వంలో కొందరు పెద్దల సిఫార్సులతో వేతనాల కాంట్రాక్టును పొందారు. వైఎస్సార్ కడప జిల్లాకు చెందినవారు రాష్ట్రవ్యాప్తంగా సుమారు వంద మందికిపైగా సిబ్బంది ఏపీఎంఎస్ఐడీసీలో ఒప్పంద ప్రాతిపదికపై ఉద్యోగులుగా చేస్తున్నట్లు తెలుస్తోంది. కర్నూలు ఏపీఎంఎస్ఐడీసీలో విధులు నిర్వర్తిస్తున్న వారిలో నలుగురు బంధువులే కావడం గమనార్హం. వారిలో ముగ్గురు ఒకే గ్రామానికి చెందినవారు. వైకాపా పెద్దల అండదండలతో వారు ముగ్గురూ ఒకే ప్రభుత్వ కార్యాలయంలో పోస్టింగులు పొందారు. వైకాపా హయాంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టులు పొందినవారు ఆయా కార్యాలయాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇతరులకు అందిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఆయా అంశాలపై సమగ్ర వివరాలతో ఓ వ్యక్తి మంత్రి లోకేశ్‌కు కూడా ఫిర్యాదు చేయడంతో కర్నూలు ఏపీఎంఎస్ఐడీసీ కార్యాలయ గుట్టు మొత్తం బయటపడింది.

పాల్గొన్న కర్నూలు ఏపీఎంఎస్ఐడీసీ ఉద్యోగులు, గుత్తేదారులు తదితరులు

మెరిసిన 'తెల్లబంగారం'

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన వ్యాపారంలో పత్తి ధరలు పెరిగాయి. 3,424 క్వింటాళ్ల పత్తి దిగుబడులు అమ్మకానికి వచ్చాయి. క్వింటాలు కనిష్ఠంగా రూ.4,216, గరిష్ఠంగా రూ.7,928, మధ్య ధర రూ.7,439 పలికాయి. పైమార్కెట్లో పత్తి గింజల ధరలు స్వల్పంగా పెరగడంతో ధరలు పెరిగాయి. క్వింటాలు పత్తి గింజలు రూ.3,700 ఉండేది, రూ.3,800లకు చేరింది.

బోయబొంతిరాళ్ల కొండల్లో చిరుత కలకలం

బోయబొంతిరాళ్ల (కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండలంలోని బోయబొంతిరాళ్ల గ్రామ సమీపంలోని కుమ్మరివానిగుండ్ల కొండల్లో చిరుత గ్రామానికి చెందిన రైతు కె.మాదన్నకు చెందిన రూ.30వేలు విలువ చేసే పొట్టేళును చంపితిన్నట్లు సర్పంచి రవిమోహన్, బాధితుడు మాదన్న తెలిపారు.

గ్రామోత్సవంలో ఛైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు

శ్రీగిరిలో ముక్కోటి ఏకాదశి ఉత్సవం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవం నేత్రశోభితంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి ఆలయ ముఖమండపంలో ఉత్తర ముఖంగా కొలువుదీర్చారు. సంప్రదాయం ప్రకారం ఉత్తర ద్వార తలుపులు తెరిచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలే ధ్యేయం

☛ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ఆర్టీసీ ధ్యేయమని సంస్థ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. పత్తికొండ ఆర్టీసీ డిపోను, బస్సు ప్రాంగణాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. అధికారులతో కలిసి బస్సుల్లో ఎక్కి ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీశక్తి పథకం అమలు తీరును మహిళా ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1050 నూతన ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో కర్నూలు జిల్లాకు సుమారు 50 బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. బస్సు ప్రాంగణాల్లో ప్రయాణికుల భద్రత నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. అనంతరం డిపో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మొక్క నాటారు. ఆర్టీసీ సమస్యలపై పలు సంఘాలు, పార్టీల నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. ఆయన వెంట ఈడీ ఆపరేషన్ అధికారి అప్పలనాయుడు, ఈడీ పరిపాలన అధికారి బ్రహ్మానందరెడ్డి, ప్రాంతీయ ఈడీ అధికారి పైడి చంద్రశేఖర్, రీజినల్ మేనేజర్ టి.శ్రీనివాసులు, పత్తికొండ డీఎం రఫిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ బస్టాండులో పరిస్థితులు తెలుసుకుంటున్న ఎండీ ద్వారకా తిరుమలరావు

ఆదోని బస్టాండును ఆధునికీకరిస్తాం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఆర్టీసీ కొత్త బస్టాండును అన్ని హంగులతో ఆధునికీకరిస్తామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఆదోని ఆర్టీసీ బస్టాండు, డిపోను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. బస్టాండు ఆవరణ.. పరిసరాల అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్టాండుల్లో ఖాళీ స్థలాలు లీజుకు ఇచ్చి ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్గో సేవలు సైతం విస్తృతం చేయడంతో పాటు మెరుగైన సేవలు అందేలా చూస్తామన్నారు. బస్టాండు ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట డీఎస్పీ హేమలత, ఆదోని డీఎం మహమ్మద్ రఫిక్, ఎస్టీఐ మల్లికార్జున ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే బాధితురాలి మరో లేఖ

కర్నూలు, న్యూస్‌టుడే : కర్నూలు మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ తనను వేధించారంటూ నగరానికి చెందిన ఓ ఫ్యాషన్ డిజైనర్ ఈనెల 23న రాష్ట్ర మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్‌లకు మరో లేఖ రాసిన విషయం వెలుగుచూసింది. నవంబరు 27న ఆమె హఫీజ్‌ఖాన్‌పైన ఆయా కమిషన్లకు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. మాజీ ఎమ్మెల్యే తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని, నగ్న పూజలు చేయించే యత్నం చేశారని, రూ.కోట్ల డబ్బు తీసుకుని కార్పొరేటర్ సీటు ఇవ్వకుండా మోసగించడంతో పాటు తనను హత్య చేయించేందుకు యత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయా కమిషన్ సభ్యులు స్పందించి నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించాయి. ఈ నేపథ్యంలో ఈనెల 23న రాసిన మరో లేఖలో ఆమె పలువురు పోలీసు అధికారులపై కూడా ఆరోపణలు చేసినట్లు తెలిసింది. నవంబరు 27వ తేదీ ఫిర్యాదు చేసిన తర్వాత కర్నూలు డీఎస్పీ కార్యాలయంలో తన వాఙ్మూలాన్ని నమోదు చేశారని, ఓ పోలీసు అధికారికి ఆధారాలు సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి విచారణ అధికారులను మార్చాలని, ఓ అధికారి వైకాపా విధేయుడని, గతంలో ఆ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం యత్నించారని ఆరోపించారు. హఫీజ్‌ఖాన్‌పై ఫిర్యాదు చేసినప్పటి నుంచి తనకు బెదిరింపులు, వేధింపులు ఎక్కువయ్యాయని, రక్షణ కల్పించాలని కోరారు.

మొక్కుబడిగా చేపల వేలం

❍ గ్రామస్థుల మధ్య వాగ్వాదం

వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ మండలంలోని పందికోన హంద్రీనీవా జలాశయంలో చేపలు పట్టేందుకు నిర్వహించిన వేలం మొక్కుబడిగా సాగింది. పత్తికొండ మండల పరిషత్తు సమావేశ భవనంలో మంగళవారం జరిగిన చేపల వేలం 11 గంటలకు జరగాల్సి ఉండగా గ్రామస్థుల మధ్య తలెత్తిన విభేదాల కారణంగా రెండు మూడు సార్లు వాయిదా పడింది. మధ్యాహ్న సమయంలో మరోసారి వేలం పాట నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కాగా ఓ వర్గం వారు వ్యతిరేకించి, సమావేశం బహిష్కరిస్తూ బయటకు వెళ్లిపోయారు. దీంతో అధికారులు ఎట్టకేలకు వేలం ప్రక్రియ చేపట్టారు. ఇదిలా ఉండగా.. ఆరు నెలల కాలానికి గాను నిర్వహించిన వేలంలో ఇద్దరే పాటదార్లు పాల్గొనగా రూ.4.05లక్షలకు మహేశ్‌నాయుడు వేలం దక్కించుకున్నారు. పందికోన, కొత్తపల్లి గ్రామాల మధ్య కుదిరిన సయోధ్య కారణంగా వారికి పోటీగా పాడే వారు లేకుండా కాచేశారన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు నాగరాజు, మద్దిలేటి, హంద్రీనీవా జలాశయం ఇరిగేషన్ ఏఈ విజయకుమారి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు విజయ్, స్వాతి, మత్స్యశాఖ గ్రామ అధికారిణి చంద్రకళ పాల్గొన్నారు.

గుడారాలు ఏర్పాటు చేస్తే చర్యలు

రాబోయే ఆరు నెలల్లో జలాశయంలో చేపలు పట్టే సమయంలో ఎవరూ గుడారాలు ఏర్పాటు చేయరాదని హంద్రీనీవా జలాశయ ఇరిగేషన్ అధికారిణి విజయకుమారి వేలందారులను ఆదేశించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా చేపల వేలం గడువు ముగియడానికి 20 రోజుల ముందే తిరిగి వేలం నిర్వహించాలని గ్రామ పెద్దలు అధికారులకు విన్నవించారు. ఆలస్యం కావడం వల్ల ఇతర వ్యక్తులు జలాశయంలోకి చొరబడి అక్రమంగా చేపలు పడుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు జిల్లా అధికారులతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఐదున్నర తులాల బంగారం చోరీ

కోసిగి, న్యూస్‌టుడే: పట్టపగలే ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు రెండు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి ఐదున్నర తులాల బంగారం, 74 తులాల వెండి దొంగిలించినట్లు బాధితులు కురువ సిద్దమ్మ, కుమారుడు గర్జప్ప తెలిపారు. కోసిగి మండలం సజ్జలగూడెం గ్రామంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సజ్జలగూడెం గ్రామానికి చెందిన కురువ సిద్దమ్మ, ఆమె కుమారుడు గర్జప్ప ఇళ్లు పక్కపక్కనే ఉన్నాయి. మంగళవారం గర్జప్ప గుడికి, ఆయన భార్య కూలీ పనులకు వెళ్లింది. గర్జప్ప తల్లి ఆరోగ్యం బాగోలేక ఆర్ఎంపీ వైద్యుడి దగ్గరకు వెళ్లింది. అది గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు రెండు ఇళ్లల్లో బీరువా, ఇనుప పెట్టె తాళాలు పగలగొట్టి ఐదున్నర తులాల ఆభరణాలు, 74 తులాల వెండి చోరీ చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై రమేష్‌రెడ్డి అన్నారు.

దొంగలు పగలగొట్టిన బీరువా

126 కిలోల గంజాయి దహనం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లాలో 27 కేసుల్లో పట్టుపడిన 126 కిలోల గంజాయిని పోలీసు అధికారులు దహనం చేశారు. కోర్టు అనుమతితో జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా పర్యవేక్షణలో మంగళవారం కర్నూలు మండల దిన్నెదేవరపాడు పరిధిలోని ఫైరింగ్ రేంజ్ ఆవరణలో గంజాయికి నిప్పంటించారు. దహనం చేసిన గంజాయి విలువ రూ.10.33 లక్షలు ఉంటుందని అదనపు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఆబ్కారీశాఖ జిల్లా అధికారి సుధీర్‌బాబు, కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, సహాయ పర్యవేక్షణాధికారి రామకృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కాలిపోతున్న గంజాయిని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ, అధికారులు

రైలు ఢీకొని గార్గేయపురం వాసి దుర్మరణం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం పంచలింగాల వద్ద మంగళవారం సాయంత్రం రైలు ఢీకొన్న ఘటనలో గార్గేయపురానికి చెందిన రెడ్డిపోగు మోజెస్ (42) మృతి చెందారు. ఇంటర్ సిటీ రైలు కర్నూలు నుంచి కాచిగూడకు వెళ్తుండగా మోజెస్ అకస్మాత్తుగా పట్టాలపైకి రావడంతో ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. లోకో పైలట్ ఇచ్చిన సమాచారం మేరకు కర్నూలు రైల్వే పోలీసుస్టేషన్ ఎస్సై లలిత ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పంచలింగాలలో ఉన్న మృతుడి బంధువులు అతన్ని గుర్తించడంతో వివరాలు వెలుగుచూశాయి. మోజెస్ సెంట్రింగ్ పనిచేసేవారని, ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన మృతికి గల కారణాలపై కుటుంబ సభ్యులను విచారించాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు.

బస్సు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి..

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగర శివారులోని కృష్ణానగర్ సమీపంలో ఉన్న ఆదిత్యనగర్ వద్ద 44వ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఆయన్ను బెంగళూరు వైపు వెళ్తున్న ఎస్ఎల్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్త వల్ల ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. 45 ఏళ్ల వయసున్న మృతుడు ఎవరన్నది తెలియక పోవడంతో చుట్టపక్కల కాలనీల్లో విచారిస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన గాదిలింగప్ప(22) అనే వ్యక్తి విద్యుదాఘాతానికి గురై మంగళవారం మృతి చెందినట్లు ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామంలో ట్రాక్టరులో గరుసును అన్‌లోడ్ చేసేందుకు వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడ్డాడు. గుర్తించిన గ్రామస్థులు చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు గాదిలింగప్ప మృతి చెందినట్లు నిర్ధారించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

గాదిలింగప్ప (పాత చిత్రం)

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆97039 71968.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

ఆదోని జిల్లాపై నిర్దిష్టమైన హామీ ఇవ్వాల్సిందే

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దిష్టమైన హామీ ఇవ్వకపోతే ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని ఆదోని జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడ, కోదండ, ఛత్ర గిరినాయుడు, టి.వీరేశ్, కుంకుమరం వీరేశ్, సుబ్బా నమ్మ అన్నారు. ఆదోని పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మంత్రులతో భేటీ అయిన తర్వాత కూడా ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో ఆదోని జిల్లా కోసం కాంగ్రెస్ పార్టీ ఆలూరు మండల కన్వీనర్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు లక్ష్మన్న మంగళవారం దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి నాయకులు వీరన్న, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు మద్దతు తెలిపారు.

విద్యుత్తు సమస్యలకు సత్వర పరిష్కారం

అల్లుగుండు(వెల్దుర్తి), న్యూస్‌టుడే: జనజాబ్ కార్యక్రమంతో విద్యుత్తు సమస్యలు వేగవంతంగా పరిష్కారమవుతాయని కర్నూలు డీఈ శేషాద్రి, వెల్దుర్తి ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. అల్లుగుండు గ్రామంలో మంగళవారం వారు పర్యటించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా.. అధికారుల దృష్టికి తేవచ్చన్నారు. కార్యక్రమంలో జేఈ సాధన తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని రైల్వేస్టేషన్ రహదారిలో మర్చంట్ క్లబ్ ముందు రహదారిలో మురుగు కాల్వ కల్వర్టుపై వేసిన గ్రిల్స్ విరిగిపోయి రంధ్రాలు పడ్డాయి. వాహనాలు అందులో ఇరుక్కుపోతున్నాయి. - ఫణి, ఆదోని

✔: ఆ ప్రాంతంలో పర్యటించి సమస్య పరిష్కరిస్తాం. - కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

చిప్పగిరి: ?: సంగాలలోని బీసీ కాలనీలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజూ నీరు సరఫరా చేయాలి. - భీమలింగప్ప, సంగాల

✔: చింతకుంట ఎస్ఎస్ ట్యాంకు నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నాం. ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాం. - వెంకట రమణి, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ చిప్పగిరి

ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

కావేటి రంగనాయకులు

చిప్పగిరి, న్యూస్‌టుడే: గుంటూరులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు చిప్పగిరి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు కావేటి రంగనాయకులకు ఆహ్వానం అందింది. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో 2026 జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు జరగనున్నట్లు ఉపాధ్యాయుడు కావేటి రంగనాయకులు తెలిపారు.

రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకం

మద్దికెర, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 9లోగా మండలంలోని ఏడు రెవెన్యూ పరిధిలోని 2,280 మంది రైతులకు రాజముద్ర ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, తహసీల్దారు గుండాల నాయక్ పేర్కొన్నారు. మద్దికెరలో మంగళవారం వారు ప్రత్యేక రెవెన్యూ సదస్సులను పరిశీలించారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: మండలంలోని కైరుప్పల, బిళేకల్లు గ్రామాల్లో భూముల రీసర్వేపై ర్యాలీ, రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దారు బీమేశ్ మార్కెట్ యార్డు ఛైర్మన్ బిళేకల్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వోలు గోవిందు, బలరాం, గోవిందరాజులు, నాయకులు శేషిరెడ్డి, పెద్దయ్య పాల్గొన్నారు.

రైల్వే భూములుగా చూపారు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం కుప్పగల్ గ్రామంలో జరిగిన రీసర్వేలో పట్టా భూములను రైల్వే భూములుగా చూపారని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న అన్నారు. ఆదోని తహసీల్దారు శేషఫణిని కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. దశాబ్దాలుగా రైతులు భూములు సాగు చేసుకుంటున్నారు, బ్యాంకుల్లో కూడా రుణాలు పొందారన్నారు. ప్రస్తుతం రైల్వే భూములుగా చూపడంతో రుణాలు, సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆన్‌లైన్‌లో పట్టా భూములుగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు నరసప్ప, సుభాన్, కప్పయ్య, నారాయణస్వామి, కుమారస్వామి, బొజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండకు బస్సు నడపాలని వినతి

దేవనకొండ, న్యూస్‌టుడే: ఆదోని నుంచి దేవనకొండకు బస్సులు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, నరసారావు పత్తికొండలో ఆర్టీసీ ఎండీ ద్వారా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. నిత్యం దేవనకొండ నుంచి ఆదోనికి వందల మంది ప్రయాణం చేస్తుంటారని, రహదారి ఉన్నా బస్సులు లేక పత్తికొండ వచ్చి వెళ్తున్నారని తెలిపారు. మండల కేంద్రాల్లోని బస్టాండులు నిరుపయోగంగా, ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయని తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల వినియోగంలోకి తేవాలన్నారు.

ఆలూరు ఎమ్మెల్యేకు శస్త్రచికిత్స

చిప్పగిరి, న్యూస్‌టుడే: ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హైదరాబాద్‌లో మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులు, బంధువులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు చిప్పగిరి భోగేశ్వర ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి చరవాణిలో ఎమ్మెల్యేతో మాట్లాడారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం జిల్లా విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. విజయ పద్మలక్ష్మీ దుకాణంలో దస్త్రాల నిర్వహణ సరిగా లేదని విజిలెన్స్ సీఐ పవన్‌కిశోర్, విజిలెన్స్ వ్యవసాయ అధికారి విశ్వనాథ్ తెలిపారు. దుకాణంలో నిల్వ చేసిన రూ.75,953 విలువ చేసే 285 బస్తాల యూరియాను స్వాధీనం చేసుకున్నామన్నారు. డీలరుపై 6(ఎ) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

తెదేపాకు కార్యకర్తలే బలం

★ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. ఆదోని పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో ప్రతిభ కనబరిచిన 47 మంది తెదేపా కార్యకర్తలకు తెదేపా అధిష్ఠానం ఉత్తమ కార్యకర్త అవార్డు ప్రకటించింది. ఆదోని పట్టణంలో మంగళవారం ఈ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు జిందే శంకర్, గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టరు రామకృష్ణ, నాయకులు రామస్వామి, రంగస్వామినాయుడు, లక్ష్మీనారాయణ, జయరాం పాల్గొన్నారు.

అవార్డులతో తెదేపా కార్యకర్తలు, జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు తదితరులు

శివారు దారులు.. మారనున్న రూపురేఖలు

మహాయోగి లక్ష్మమ్మనగర్‌లో నేటికి మట్టి దారులే దిక్కు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారు కాలనీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వివిధ అవసరాల నిమిత్తం జనం పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారు. నివాసాల సంఖ్యతో పాటు కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయి. అవసరాలు పెరుగుతున్నాయి. స్థానిక నిధుల లభ్యత తక్కువగా ఉండటం, అభివృద్ధి లేక జనం అవస్థల మధ్య కాలం గడుపుతున్నారు. అమరావతి నగర్, న్యూ అమరావతి నగర్, మైనార్టీ కాలనీ, మహాయోగి లక్ష్మమ్మనగర్, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కాలనీ, పైకొట్టాలు, విక్టోరియపేట తదితర ప్రాంతాలు అసౌకర్యాలతో సతమతమవుతున్నాయి. కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా.. నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది పరిస్థితి. దీంతో ప్రజలు సైతం అభివృద్ధి కానరాక అసంతృప్తిగా ఉన్నారు. పీజీఆర్ఎస్‌లో సైతం అధికంగా మౌలిక వసతులు కల్పించాలనే వాటిపైనే వినతులు వస్తున్నాయి.

పురపాలిక: ఆదోని వార్డులు: 42
శివారు ప్రాంతాలు: 15-18
జనాభా: 45 వేలు

ప్రజా సౌకర్యాలకే ప్రాధాన్యం

కూటమి ప్రభుత్వం ప్రజలకు వసతులు సమకూర్చేందుకే ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా విస్తరిస్తున్న శివారు కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని సంకల్పించింది. ఇందుకు నిధుల ప్రణాళిక చేయాలని సూచించారు. అవసరమైన నిధులు, చేయాల్సిన పనులపై డీపీఆర్ తయారు చేసి, ప్రతిపాదనలతో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ద్వారా ప్రభుత్వానికి నివేదించే దిశగా చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసేందుకు మార్గం సుగమం అవుతుంది. ఇలా సుమారు రూ.3-5 కోట్ల వరకు నిధులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. నిధులు విడుదలైతే శివారులోని పాతిక వేలకు పైగా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయి.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

శివానిని సత్కరిస్తున్న పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్

మద్దికెర, న్యూస్‌టుడే: మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, తహసీల్దారు గుండాల నాయక్ అన్నారు. మద్దికెరకు చెందిన శివాని రాష్ట్రపతి చేతుల మీదుగా బాలపురస్కార్ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. స్వగ్రామం చేరుకున్న శివానిని వారు సత్కరించారు.

విద్యార్థుల ప్రయాణం.. ప్రాణాలు పణం

పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రాణాలు పణంగా పెట్టి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మద్దికెర మండలం పెరవలిలో మంగళవారం రద్దీగా ఉన్న రహదారిలో ఓ ఆటోలో అధిక సంఖ్యలో విద్యార్థులు టాపుపైనా, వెనుక వైపు నిలబడి వేలాడుతూ ప్రమాదకర పరిస్థితిలో వెళ్తూ కనిపించారు. ఏదైనా కుదుపులకు గురైతే ఆటో నుంచి 20-30 మంది కిందపడే ప్రమాదం ఉంది. ఆ మార్గంలో అజాగ్రత్తగా ఉన్నా అంత మంది పిల్లలు ప్రమాదంలో పడతారని చూసినవారు ఆందోళన వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, పెరవలి (మద్దికెర)

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : పత్తికొండ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం ఆవరణలో నిర్మిస్తున్న కల్యాణ మండపానికి తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బీటీ గోవిందు, ఆయన కుమార్తె మాజీ ఎంపీపీ బీటీ వరలక్ష్మి రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయ కమిటీ, కల్యాణ మండప నిర్మాణ కమిటీ నాయకులకు తెదేపా సీనియర్ నాయకులు కె.సాంబశివారెడ్డి చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, నిర్మాణ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

రూ.లక్ష చెక్కును అందజేస్తున్న మాజీ ఎంపీపీ బీటీ వరలక్ష్మి

న్యాయవాదుల మౌన ప్రదర్శన

నోటికి గుడ్డ కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: చిప్పగిరి మండలం గంజాయి కేసు నిందితుడి విషయంలో ఎస్సైల అనుచిత ప్రవర్తనపై పత్తికొండలో న్యాయవాదులు మంగళవారం మౌన ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారులు ఎస్సైలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం సభ్యులు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

భగవద్గీత మానవ జీవితానికి మార్గదర్శి

చిప్పగిరి, న్యూస్‌టుడే: భగవద్గీత మానవ జీవితానికి శాశ్వత మార్గదర్శి అని బళ్లారికి చెందిన ప్రముఖ భగవద్గీత ఉపన్యాసకులు శాంతమ్మ మంగళవారం పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా చిప్పగిరి తిమ్మప్పస్వామి దేవాలయంలో బళ్లారి శాంతమ్మ 30 మంది భక్తిబృందంతో భగవద్గీత పారాయణం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీరాఘవచార్ తెదేపా నాయకురాలు యల్లంకి రజనీ, కుందనగుర్తి శ్రీలక్ష్మి, ఆదిలక్ష్మి, నీరజ, పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణం చేస్తున్న శాంతమ్మ బృందం

అబాకస్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల నిర్వాహకులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం జీఎస్ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బసవరాజు, మల్లికార్జున జిల్లా స్థాయి గణితం అబాకస్ పోటీలో ప్రతిభ కనబరచి తృతీయ, ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయిని సత్యశ్రీ, కో-ఆర్డినేటరు వెంకటేశు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా?

పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.సిరి

హొళగుంద, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలు అర్థమవుతున్నాయా..? సరిపడ భోజనం పెడుతున్నారా..? అని కలెక్టర్ ఎ.సిరి స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులను అడిగారు. మంగళవారం ఆమె మండలంలో పర్యటించారు. పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకించి మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో వంద రోజుల ప్రణాళిక అమలు తీరును ప్రధానోపాధ్యాయుని జీవీ సాయిని అడిగారు. బాగా చదువుకొని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చౌకధర దుకాణం, పింఛను పంపిణీపై ఆరా తీశారు. స్థానికులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఎల్లార్తి గ్రామంలోని జిల్లా పరిషత్తు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఈవో సుధాకర్, డీఎస్‌వో రాజా రఘువీర్, సమగ్ర శిక్ష ఏపీసీ లోకరాజ్, ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, ఇన్‌ఛార్జి తహసీల్దారు నిజాముద్దీన్, ఎంపీడీవో విజయలలిత, మండల విద్యాధికారి సుధారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్‌నీలా, ఎవో ఆనంద్ లోక్‌దళ్, తదితరులు పాల్గొన్నారు.

'కక్షగట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారు'

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు పోలీసులు తమపై కక్ష గట్టి అక్రమ కేసులు బనాయించి, తమను వేధిస్తున్నారని అరికెర గ్రామస్థులు అధికారుల ఎదుట మొరపెట్టుకున్నారు. కలెక్టర్ ఎ.సిరి మంగళవారం హొళగుంద పర్యటన ముగించుకుని అరికెర మీదుగా ఆలూరుకు వెళ్తుండగా.. గ్రామానికి చెందిన మహిళలు ఆమె వాహనానికి అడ్డుగా నిలిచే ప్రయత్నం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. వారి సమస్య తెలుసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్‌ను ఆదేశించారు. దీనిపై సర్పంచి నాగరాజు, స్థానికులు మాట్లాడుతూ.. తమ చెరువులో మట్టిని పొలాలకు, గ్రామంలో గుంతలు పూడ్చేందుకు తరలిస్తుండగా.. పోలీసులు మాత్రం ఇసుక తరలిస్తున్నారని తమపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

సబ్ కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న అరికెర గ్రామస్థులు

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని డిమాండు చేస్తూ.. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు మంగళవారం సాయంత్రం ఆదోని పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ముందు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌బీఈఈ నాయకులు రవికుమార్, రాజశేఖర్, ఏఐబీఈఏ నాయకులు నాగరాజు, కార్యదర్శులు కె.లక్ష్మి, కె.సుజాత, సురేశ్‌బాబు, జగన్నాథ్ గైక్వాడ్, ఆర్.మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

హత్తిబెళగల్ (ఆలూరు, గ్రామీణ) న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తూ.. నాణ్యమైన విద్యబోధిస్తున్నారని, అవకాశాలు అందిపుచ్చుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు, ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాగరాజు అన్నారు. హత్తిబెళగల్‌లోని ఆదిఆంధ్ర పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు భోజన కంచాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు గీత, భాగ్యమ్మ, నాగరాజు, సూర్యనారాయణ, సురేంద్ర, నాగరాజు, ఎస్ఎంసీ ఛైర్మన్ సురేశ్ పాల్గొన్నారు.

ప్లేట్లు అందజేస్తున్న సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయులు

ఉత్తర ద్వార దర్శనం.. ఉత్తమోత్తమం

ఆదోని: మండిగిరిలోని తిరుమలనగర్‌లో వెంకటేశ్వరస్వామి

ఆదోని హాథీరాం బాబాజీ మఠంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి

పత్తికొండ: పూజల్లో పాల్గొన్న జడ్జి జ్యోత్స్నదేవి

ఆలూరు గ్రామీణం: కాత్రికిలో వెంకటేశ్వరస్వామికి విశేషాలంకరణ

హొళగుంద: హెబ్బటం గ్రామం వెంకటేశ్వర స్వామి మూలవిరాట్టు

వెల్దుర్తిలో తులసి మాలలతో స్వామివారి విగ్రహం

ఆదోని కోట వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట భక్తులు

మద్దికెర: పెరవలిలో రంగనాథస్వామి ఆలయంలో..

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మూలవిరాట్టులను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భజన బృందం సభ్యులు స్వామి వారి కీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు. స్వామివారి కల్యాణోత్సవం కమనీయంగా చేపట్టారు. మంగళవారం వేకువజామున నుంచే స్వామి, అమ్మవార్ల దర్శనానికి బారులు తీరారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. పలు చోట్ల అన్నదానం చేశారు.

– న్యూస్‌టుడే, బృందం

దేవనకొండ: పుష్పాలంకరణలో ఆలయం

ఆస్పరి: కూర్మనారాయణ ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణ

భగ్గుమన్న పెద్దహరివాణం

★ మండల ప్రకటనకు కట్టుబడి ఉండాలి

★ ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

కార్యాలయం ఎదుట పెద్దహరివాణం గ్రామస్థుల ఆందోళన

ఆదోని గ్రామీణం, నేరవార్తలు, న్యూస్‌టుడే: పెద్దహరివాణం మండలాన్ని ప్రభుత్వం ప్రకటించాలని ఆ గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం పెద్దహరివాణం గ్రామస్థులు ఆందోళనకు దిగారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నెల కిందట పెద్దహరివాణం మండల ప్రకటన చేసిందని, తిరిగి ఎలా రద్దు చేస్తారని గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. మండలంగా ప్రకటించే వరకు గ్రామంలోకి రాజకీయ నాయకులను ఎవరినీ రానివ్వమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సైతం బహిష్కరిస్తామన్నారు. రాత్రి సైతం నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో ఆదినారాయణ, రేణుకాచార్య స్వామి, రామన్న, బసవరాజు, నాగరాజు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామ పెద్దలు ఆదినారాయణ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. మద్దతుగా ప్రధాన రహదారిలో రాస్తారోకో చేసి, ఆందోళన చేపట్టారు. ద్విచక్ర వాహనానికి నిప్పుపెట్టారు. టైరు కాల్చి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి, గ్రామస్థులకు సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రణాళికబద్ధంగా చదవాలి

ఆదోని గ్రామీణం: విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని ఆదోని ఎంపీడీవో నాగరాజుస్వామి తెలిపారు. ఆదోని మండలం బైచిగేరి జడ్పీ పాఠశాలను ఎంపీడీవో నాగరాజుస్వామి మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు బోధన, పదో తరగతి విద్యార్థుల సాధన, వంద రోజుల ప్రణాళిక అమలుపై ఆరా తీశారు.

రంగాపురంలో బండలాగుడు పోటీలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: శ్రీరంగాపురం సమీపంలోని పాలుట్ల రంగస్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం భజన, బండలాగుడు పోటీలు నిర్వహించారు. భజన పోటీల్లో ఉయ్యాలవాడ మూలపెద్దమ్మ భజన బృందం, మండ్లవానిపల్లి రామాంజనేయ, గుర్రంబాడు లక్ష్మీనరసింహ, పుల్లగుమ్మి వీరబ్రహ్మేంద్ర స్వామి, పెట్నంకోట సీతరామాంజనేయ, పి.కొత్తూరు మారుతి, పుల్లగుమ్మి నీలకంఠేశ్వర భజన బృందాలు వరుస స్థానాలలో నిలిచాయి. బండలాగుడు పోటీల్లో పాణ్యం మండలం, కొత్తూరు బి.ఎస్.ఎస్.రెడ్డి వృషభాలు, బేతంచెర్ల బానుజా, ప్యాపిలి మండలం, పీఆర్‌పల్లి శ్రీరాములయాదవ్, బేతంచెర్ల సుబ్బారెడ్డి, వనపర్తి పెద్దరంగడు వృషభాలు వరుస స్థానాలలో గెలుపొందాయి.

ఎంపీటీసీ సభ్యురాలి మృతికి నివాళి

రత్నపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: రత్నపల్లి ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి(73) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. కోడుమూరు మండలం, ప్యాలకుర్తిలోని కుమార్తె ఇంటికి 15 రోజుల కిందట వెళ్లారు. మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, వైకాపా నాయకులు సమీర్‌కుమార్ రెడ్డి సంతాపం తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న భాజపా నాయకురాళ్లు

భాజపా ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి జన్మదినం పురస్కరించుకుని భాజపా నాయకులు మంగళవారం వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. క్రాంతినగర్ ఆంజనేయస్వామి కల్యాణ మండపంలో మూత్రపిండాలు, గుండె సంబంధ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో బాలింతలకు, రోగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సభ్యుడు విట్టా రమేశ్, జిల్లా నాయకులు నీలకంఠ, దేశాయి చంద్రన్న, నాగరాజుగౌడ్, ఉపేంద్రకుమార్, మునిస్వామి, వార్డు కౌన్సిలర్లు లలితామధుసూదన్ శర్మ, పద్మ, సురేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా విజయం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మండలాన్ని రెండుగా విభజన చేస్తూ.. ప్రభుత్వం ప్రకటించడం 16 గ్రామాల విజయమని ఆదోని తెదేపా సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, గోనేహాలు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పంపాపతి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు తిక్కన్న అన్నారు. పెద్దహరివాణం మండలంలో కలిసేందుకు 16 గ్రామాల ప్రజలు నిరాకరించి, ఆందోళన బాట పట్టిన విషయం విదితమే. ఆందోళన ఫలితంగానే ఆదోని మండలం-1, ఆదోని మండలం-2 గా ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

జోనల్ ఆఫీస్: హైదరాబాద్, #3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ రోడ్డు, హైదర్ గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029, ఫోన్:040-23287211/244/262

లీజుపై ఆవరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్ హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా, గుండ్లకొండ నందు తమ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయుటకు గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ॥అ॥లు – 1463 చ॥అ॥లు కార్పెట్ ఏరియా కలిగి ఉన్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. అన్ని వసతులు మరియు తగిన విద్యుత్ సరఫరా గల ప్రాంగణం వెంటనే లేదా 3-6 నెలల లోపు స్వాధీనం చేయుటకు సిద్ధంగా ఉండాలి. ఉద్దేశించిన ఆఫర్లు పైన తెలిపిన చిరునామాకు తేది: 13-01-2026 లోగా లేదా అంతకు ముందుగా 'టెక్నికల్ బిడ్' మరియు 'ప్రైస్ బిడ్' రెండు వేర్వేరు సీల్డ్ కవరులలో సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్ల విభాగంలో లాగిన్ అవ్వగలరు.

ఎటువంటి కారణాలు చూపకుండానే ఏదైనా ఆఫర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించే హక్కు బ్యాంకు వారికి కలదు.

ఆఫర్లు/ బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 13-01-2026, మధ్యాహ్నం 03:00 గం॥ వరకు.

సం/- జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం

రైతులకు చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

నందవరం, న్యూస్‌టుడే: రైతుల అభివృద్ధే సహకార సంఘాల లక్ష్యమని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 23 మంది రైతులకు రూ.1.13 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమైనట్లు ఆరోపించారు. అనంతరం నందవరంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద కొత్తగా ఏర్పాటు చేయనున్న స్వచ్ఛ తాగునీరు ప్లాంట్లకు భూమిపూజ చేశారు. నూతన తెదేపా కార్యాలయంను ప్రారంభించారు. ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా బీవీ మోహన్ రెడ్డి స్మృతిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మండల సహకార సొసైటీ ఛైర్మన్ ధర్మపురం గోపాల్, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ పుష్పవతి, మండల కన్వీనర్ కాశీంవలి, సీనియర్ నాయకులు బండేగురుస్వామి, చిన్నరాముడు, కురువ వీరేశ్, పెద్దరాముడు, లచ్చప్ప, వడ్డే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాడాలి

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: కష్ట జీవుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కార్మికుల వ్యతిరేక చట్టాలపై పోరాడాలని బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జనవరి 10వ తేదీన కర్నూలులో జరిగే బీకేఎంయూ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, తిమ్మప్ప, ఉరుకుందు, రాముడు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణం వేగవంతం

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని హాల్వి-కౌతాళం రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రహదారి నిర్మాణానికి రూ.2కోట్ల నిధులను మంజూరు చేసింది. దీంతో 5కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.8,640

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.8,640 మధ్యస్థ ధర రూ.7,009 కనిష్ఠ ధర రూ.4,420లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.6,093 (రెండు ఒకటే) కనిష్ఠ ధర రూ.5,950 పలికింది. కందులు క్వింటా గరిష్ఠ ధర రూ.6,622కు కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574913

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం. -వీరన్న, నౌలేకల్.

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం.

-ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

సర్వేలో తప్పులు.. రైతులకు తిప్పలు

■ కార్యాలయాల చుట్టూ తిరిగినా స్పందన కరవు

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణ న్యూస్‌టుడే: భూములకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాల్లో సర్వే నంబర్లలో తప్పులు, కొలతల్లో తేడాలు, భూమి ఉన్న కొందరికి పాసు పుస్తకాల్లో నమోదు చేయకపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదు కూడా చేశారు. అయినా సమస్యలు పరిష్కారం కాలేదు. రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడంతో సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు ఆశిస్తున్నారు.

రెవెన్యూ సదస్సుల్లో అధికారులకు విన్నవిస్తున్న రైతులు

న్నారు. ఇప్పటికే దాదాపు 100కు పైగానే దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో చాలా సార్లు అధికారుల చుట్టూ తిరిగిన వారే అధికంగా ఉన్నట్లు రైతులు వాపోయారు.

100కు పైగానే ఫిర్యాదులు

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపు 1.30లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. అంతేకాక కొండలు, వంకలు, అటవీ శాఖ, బనవాసి ఫారం భూములు దాదాపు ఏడు వేల ఎకరాలకు పైగానే ఉంది. ఎమ్మిగనూరు మండలంలో దాదాపు 34 గ్రామాలు, 19 రెవెన్యూ వార్డులు ఉన్నాయి. ప్రస్తుతం కోటేకల్, గుడేకల్ పరిధిలో భూ సర్వేలు సాగుతున్నాయి. సర్వేలో తప్పులు అధికంగా ఉన్నాయి. కొందరు వీఆర్వోల తప్పిదంతో తప్పులు దొర్లాయని రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. అడంగల్, ఆన్‌లైన్ ఖాతాలు, సర్వేలో తక్కువ చూపిన భూములు, సర్వే నంబర్లు తప్పులు, ఇతర సమస్యలపై విన్నపాలు చేస్తు

నంబరు తప్పుగా రాసి..

– గోపాల్, టీఎస్ కూలూరు

మాది టీఎస్ కూలూరు గ్రామం. మాకు మూడు ఎకరాలు ఉంది. సర్వే నంబర్ 70-సీ అని ఉండాలి. ఇక్కడ సర్వే చేసిన తరువాత కొత్తగా 163-బి-3 అనే సర్వే నంబరుతో పాసు పుస్తకంలో ఉంది. సర్వే నంబర్‌లో తప్పులు దొర్లాయని అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేదు. అదిగో ఇదిగో చేస్తామంటూ తిప్పుకున్నారు. ఇప్పుడు సర్వేలో తప్పులు ఉన్నాయని విన్నవించాను.

భూమి విస్తీర్ణం తక్కువ చూపి..

–షేక్‌షావలి, కందనాతి

నాకు కందనాతిలో సర్వే నంబర్ 529లో 2 ఎకరాల పొలం ఉంది. రిజిస్ట్రేషన్ పత్రాలు అన్నీ ఉన్నాయి. రీ సర్వే చేసిన తరువాత 1.73 సెంట్ల భూమి ఉందని చూపించారు. 27 సెంట్ల భూమి నాకు చూపించలేదు. నా పొలాన్ని ఇతరులు ఆక్రమణలు చేశారని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. దీనిపై చర్యలు తీసుకోవాలి.

రైతులకు న్యాయం చేస్తాం

– మధుసూదన్‌రెడ్డి, రెవెన్యూ ప్రత్యేక అధికారి ఎమ్మిగనూరు

రైతుల పాసు పుస్తకాల్లో తప్పులు దొర్లినా.. రీసర్వేలతో భూమి కొలతల్లో తేడాలు వంటి సమస్యలపై అధికంగా వినతులు వచ్చాయి. వీటిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తాం. సాధ్యంకాని వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న ఆర్టీసీ ఎండీ

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్య క్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని మంగళవారం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయన ఇక్కడికి వచ్చారు. అనంతరం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆశీర్వాదం తీసు

రాఘవేంద్ర స్వామి సన్నిధిలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

కున్నారు. పీఠాధిపతి ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామిని దర్శించుకున్నారు. ఈయన వెంట మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి, సీఐ రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కొరత తీర్చండి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయం నియోజకవర్గంలో ఆర్టీసీ సమస్యలను, బస్సుల కొరత, గ్రామాలకు సర్వీసులు కల్పించాలని మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్ర రెడ్డి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు వినతి పత్రం అందజేశారు. మంత్రాలయానికి వచ్చిన ద్వారకా తిరుమలరావును కలిసి ఆర్టీసీ బస్టాండులో మౌలిక సదుపాయాలు, బస్సుల కొరత గురించి వివరించారు. అనంతరం మంత్రాలయం నియోజకవర్గంలోని వివిధ చర్చిల పాస్టర్లకు క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా దుస్తులను రాఘవేంద్ర రెడ్డి పంపిణీ చేశారు. వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కార్యకర్తలను పార్టీ అధిష్ఠానం గుర్తించిందని అన్నారు. నియోజకవర్గంలో 49 మందికి ఉత్తమ కార్యకర్తలుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమాల్లో రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రఘునాథ్, సింగిల్‌విండో అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మంత్రాలయం టౌన్ అధ్యక్షుడు వరద రాజులు, జనసేన బాధ్యుడు లక్ష్మన్న, ఎంపీటీసీ వెంకటేష్, నేతలు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి, చావిడి వెంకటేష్, జ్ఞానేష్, తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి వైభవం..

ఏడుకొండల స్వామి విగ్రహాలతో వస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, భక్తులు

ఏడుకొండల స్వామి

నరసింహ ఈరన్న స్వామి

రాళ్లదొడ్డిలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

మంత్రాలయం: వేంకటేశ్వర స్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

ఎమ్మిగనూరు, మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: గోవింద నామస్మరణతో ముక్కోటి ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయాలను అందంగా అలంకరించారు. వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వారా ప్రవేశం కల్పించారు. ఎమ్మిగనూరులో సూర్యప్రభ రథోత్సవంపై స్వామికి ఊరేగింపు నిర్వహించారు. వెంకటసాయి దేవాలయంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మంత్రాలయం పాత పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు పూజలు నిర్వహించారు. మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి తదితరులు దర్శించుకున్నారు. ఉరుకుంద శ్రీనరసింహ ఈరన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మిగనూరు వెంకటసాయి దేవాలయంలో భక్తుల రద్దీ

వర్కూరులో స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

వెంకటసాయి ఆలయ రథోత్సవంలో భక్తులు

అల్లుకొని.. ఆపద పెరిగి

విద్యుత్తు స్తంభాలకు తీగలు అల్లుకోవడంతో ప్రమాదకరంగా మారింది. పట్టణంలో రాఘవేంద్ర కాలనీ ఐదో లైన్‌లో ఉన్న విద్యుత్తు స్తంభం, దీపానికి తీగలు పాకాయి. వీటితో విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉంది. తీగలు అల్లుకోవడంతో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు వాపోయారు. తీగలు తొలగించాలని స్థానికులు కోరారు.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

రోడ్డుపై వేచి చూడాల్సిందే

నగర పంచాయతీలోని పాత బస్టాండ్ సర్కిల్ వద్ద కర్నూలు-ఎమ్మిగనూరు వెళ్లే మార్గంలో ప్రయాణికుల కోసం బస్‌షెల్టర్ ఏర్పాటు చేశారు. కానీ బస్‌షెల్టర్ వద్ద అడ్డంకులు ఉండటం, ఆటోలు, తోపుడు బండ్లు నిలుపుతున్నారు. బస్సులను షెల్టర్ దగ్గర నిలిపేందుకు వీలు లేకపోవడంతో ప్రధాన రహదారిపైనే ఆపుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ఎక్కువ సేపు బస్సులు నిలపడం లేదు. ప్రయాణికులు రోడ్డుపైనే ఎండలో నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

–న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

పైన పడితే.. ప్రమాదమే..

మండల విద్యాశాఖ కార్యాలయం ముందు భాగం పైకప్పు శిథిలావస్థకు చేరింది. తరచూ పెచ్చులూడుతుండటంతో ముందు భాగం కడ్డీలు తేలి రంధ్రాలు ఏర్పడ్డాయి. కార్యాలయానికి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు వస్తుంటారు. అక్కడి వచ్చిన వారు, ఎమ్మార్సీ సిబ్బంది సైతం అక్కడే నిలబడుతుంటారు. ప్రమాదం జరగక ముందే మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

మూలనపడ్డ తాగునీటి యంత్రం

మండలంలోని చిన్నకడబూరు ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి యంత్రం మూలన పడింది. దీంతో పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా పాలనలో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు పనిచేసి. . మరమ్మతులకు గురికావడంతో మూలనపడింది. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, పెద్దకడబూరు

స్థలం పరిశీలన

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో జనవరి 3వ తేదీన నిర్వహించే ఉల్లి రైతులకు నష్ట పరిహారం అందించే కార్యక్రమానికి ఆర్డీవో కే.సందీప్ కుమార్ స్థల పరిశీలన చేశారు. ఖరీఫ్ సీజన్‌లో పంట నమోదు చేసుకొని.. ఉల్లి పంట వేసి నష్టపోయిన రైతులకు హెక్టార్‌కు రూ.50 వేలు అందిస్తారని అన్నారు.

స్థలం పరిశీలిస్తున్న ఆర్డీవో సందీప్ కుమార్

మంగళవారం కోడుమూరు పట్టణంలోని జీవీఆర్ పాఠశాల మైదానం, ఎస్సీ వసతి గృహం ఎదుట ఉన్న స్థలం, తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని స్థలంను పరిశీలన చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి రాజాకృష్ణ రెడ్డి, తహసీల్దార్ నాగరాజు, ఏఓ రవిప్రకాశ్, ఎం.మదన్మోహన్ అధికారి తదిరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై 96 వినతులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులో మంగళవారం మునగాల, మల్లాపురం గ్రామాలకు సంబంధించి 96 అర్జీలను స్వీకరించినట్లు తహసీల్దారు వెంకటేష్ నాయక్ తెలిపారు. ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు మొత్తం 187 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. డీటీ ధనుంజయ రెడ్డి, సర్వేయర్ బాలునాయక్ ,ఆర్‌ఐ సందీప్ నాయక్ పాల్గొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్ తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వెంకటలక్ష్మీ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. బ్రాహ్మణదొడ్డి గ్రామం నుంచి 46మంది, బురాన్‌దొడ్డి గ్రామం నుంచి 24మంది, 70మంది రైతులు చుక్కలు భూముల క్రమబద్ధీకరణ కోసం అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పాత కక్షలతో దాడి చేసి కులం పేరుతో దూషించారని గోవిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రవీణ్, బందెనవాజ్, నరసింహలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై డీవై స్వామి తెలిపారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగా పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో రాముడు తెలిపారు.

ఇనగండ్ల (సి.బెళగల్) న్యూస్‌టుడే: మండలంలోని ఇనగండ్ల గ్రామంలో తహసీల్దారు వెంకటలక్ష్మీ అధ్యక్షతన మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు.

గోనెగండ్ల,న్యూస్‌టుడే: మండలంలోని కైరవాడి గ్రామ వీర్వోని బదిలీ చేయకుండా కొనసాగించాలని భాజపా నాయకుడు భీమనాయుడు, నాగరాజు, రామాంజినేయులు వీరశేఖర్ తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు.

మారందొడ్డి, ఈర్లదిన్నె (సి.బెళగల్),న్యూస్‌టుడే: మండలంలోని మారందొడ్డి, ఈర్లదిన్నె గ్రామాల్లో వెలసిన ఎల్లమ్మ ఆలయాల్లో ఆయా పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా జరిపారు.

మొక్కజొన్నకు ఎండు తెగులు

పంటను పరిశీలిస్తున్న ఎమ్మిగనూరు ఏడీఏ మహ్మద్‌ఖాద్రి

గోనెగండ్ల,న్యూస్‌టుడే: మొక్కజొన్న పంటకు టర్సికం ఎండు తెగులు ఆశిస్తోందని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహ్మద్‌ఖాద్రి అన్నారు. మంగళవారం వేముగోడు గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ తెగులు వల్ల మొక్క ఆకులపై ఎర్రటి మచ్చలు ఏర్పడి ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. నివారణకు ప్రొపికొనజోల్ ఒక మిల్లీ లీటరుకు లీటరు నీటిలో కలుపుకొని ఆకులపై పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి హైమలత, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు కాల్వ నిర్మాణం చేపట్టాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలోని నాయీబ్రాహ్మణ కాలనీలో అధ్వాన స్థితిలో ఉన్న గంజహళ్లి రోడ్డులో మురుగు నివారణ కోసం డ్రైనేజీ కాల్వతో పాటు రోడ్డు నిర్మాణం చేయాలని మండల కాంగ్రెస్ నాయకుడు కాశీంవలి డిమాండు చేశారు. మంగళవారం అధ్వాన స్థితిలో ఉన్న రోడ్డు వద్ద నిరసన తెలిపారు. ఏళ్ల తరబడి సమస్య వేధిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో శేషాద్రి, ముస్తాఫా, మాబు, హాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా చేయాలని ధర్నా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లా చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు ఏపీ వీరన్న డిమాండు చేశారు. పట్టణంలో సోమప్ప కూడలిలో ఐకాస ఏర్పాటు చేసిన శిబిరంలో మంగళవారం విశ్రాంత ఉద్యోగులు దీక్షలో కూర్చొన్నారు. ఏపీ వీరన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం

దీక్షలో కూర్చున్న విశ్రాంత ఉద్యోగులు

స్పందించి తక్షణమే జిల్లా కేంద్రం చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణ, జగదీష్‌కుమార్, నాగభూషణం, క్రిష్ణయ్య, సుందరీబాయి, శ్రీనివాసులు, బసవరాజు, సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం కనబరిస్తే ఉద్యోగాలు సాధ్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సాంకేతిక నైపుణ్యాభివృద్ధిలో రాణిస్తే ఉద్యోగాలు సాధించడం సులభమని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా అన్నారు. ఏపీ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా

ఉద్యోగాలు సాధించిన యువత

జాబ్ మేళా నిర్వహించారు. ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ సమాజంలో సాఫ్ట్‌వేర్ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. డేటా బేస్ ఎంట్రీలు, ఇతర కోడింగ్‌లు నేర్చుకుంటే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అనంతరం వివిధ కంపెనీల ప్రతినిధులు యువతీయువకులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుశీలమ్మ, న్యూటన్‌రాజు, మద్దిలేటి, సాయితేజ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమంగా చేయాలి

కోసిగి, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధించడంలో పశ్చిమ ప్రాంత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కోసిగిలో జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ.. ఆదోనిని రెండు మండలాలుగా విభజించడం వల్ల ఒరిగేదేమీ లేదని విమర్శించారు. ప్రజలు మేల్కొని జిల్లా

మాట్లాడుతున్న ఆదోని జిల్లా సాధన ఐకాస నాయకులు రాజు

సాధన ప్రజా ఉద్యమంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంజునాథ్, కృష్ణ, కోసిగయ్య, కరీంస్వామి, ముత్తన్న, నాగేష్, మారి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సంస్కృతి, ధర్మాన్ని పాటించాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: హిందూ ధర్మాన్ని, సంస్కృతిని

మాట్లాడుతున్న జిల్లా గ్రామీణ వికాస్ సహ సంయోజక్ మురళి

పాటించి భారత్‌ను విశ్వ గురువుగా నిలపాలని కర్నూలు చిన్మయి మిషన్ సుప్రేమానంద సరస్వతి మాతాజీ అన్నారు. మంగళవారం మండలంలోని కైరవాడి గ్రామంలో శ్రీదుర్గమ్మ అవ్వ కట్ట వద్ద జిల్లా గ్రామీణ వికాస్ సహ సంయోజక్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. హిందూ సమాజాన్ని చైతన్యపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జగదీష్, శ్రీనివాసరెడ్డి, శివశంకర్, సత్యనారాయణశెట్టి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు విన్నవించండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజలకు తాగునీటి సరఫరాను గంట పాటు ఇస్తున్నట్లు పురపాలక కమిషనర్ గంగిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఎక్కడైనా నీటి సమస్య ఉంటే సమయాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. జాతరలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. సమస్యలను ప్రజలు నేరుగా పురపాలక కార్యాలయంలో అందజేయాలన్నారు. కంపోస్టు యార్డుకు స్థలం చాలకపోవడంతో కొత్త యార్డుకు అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. పట్టణంలో స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్త పరీక్షల్లో ముందంజ

● నెలకు దాదాపు 30వేలు..

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి రెండు నియోజకవర్గాలకు ప్రాణదాతగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. ఆసుపత్రి స్థాయి పెరగంతో రోగుల రాక పెరిగింది. రోగనిర్ధారణలో కీలకమైన రక్త పరీక్షలు ఎక్కువగా నిర్వహిస్తూ ముందు వరుసలో ఉంది. అయితే సిబ్బంది కొరత వేధిస్తోంది. కీలకమైన కొన్ని పరీక్షలు జరగక రోగులు బయట చేయించుకోవాల్సి వస్తోంది.

నెల	ల్యాబ్‌లో చేసిన పరీక్షలు
ఆగస్టు	32,208
సెప్టెంబరు	40,778
అక్టోబరు	28,165
నవంబరు	36,639

రక్త నమూనా సేకరిస్తూ..

■ **ఆసుపత్రిలో 78 పరీక్షలు**

ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల నుంచి రోగులు వైద్యం కోసం వస్తున్నారు. ఆసుపత్రిలో రక్త పరీక్ష ల్యాబ్‌లో ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో 121 పరీక్షలకు గాను ప్రస్తుతం 78 పరీక్షలు నిర్వహిస్తున్నారు. మధుమేహం, సీబీపీ, ఎల్‌ఎఫ్‌టీ, ఆర్‌ఎఫ్‌టీ, సీఆర్పీ, మలేరియా, డెంగీ వంటి పరీక్షలు చేస్తున్నారు. వీటిని బయట ప్రైవేట్ ల్యాబ్‌ల్లో చేయించుకోవాలంటే రూ.500ల నుంచి రూ.1000 వరకు ఖర్చువుతుంది. థైరాయిడ్, విటమిన్ బీ12, పాము కరిస్తే దానికి సంబంధించిన పరీక్షకు అవసరమైన కెమికల్స్ లేక చేయడం లేదు. రోగులు బయట చేయించుకోవాల్సి వస్తోంది.

■ **వేధిస్తున్న సిబ్బంది కొరత**

ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు 18వేల పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఓపీ 500నుంచి 700లకు పైగా ఉంటుంది. నెలకు 30వేల నుంచి 40వేల వరకు పరీక్షలు చేస్తున్నారు. రక్త, ఇతర పరీక్షలు నిర్దేశించిన వాటి కన్నా రెట్టింపు జరుగుతున్నాయి. ఐపీహెచ్‌ఎల్ (ఇంటిగ్రేటెడ్ ప్రజారోగ్య ల్యాబరేటరీ)లో ఏడుగురికి గాను ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు పని చేస్తున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, అటెండర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. సిబ్బందిని భర్తీ చేసి మిగిలిన పరీక్షలు అందుబాటులోకి వస్తాయి.

సాగునీరు విడుదల చేయాలి

◆ సర్వసభ్య సమావేశంలో వినతి

మాట్లాడుతున్న ఎంపీడీవో మణిమంజరి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలోని మండల పరిషత్తు సమావేశ భవనంలో ఎంపీపీ నసురుద్దీన్ అధ్యక్షతన మండలాధికారిణి మణిమంజరి మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎరువుల కొరత ఉందని సమస్య పరిష్కరించాలని అగ్రహారం సర్పంచి రంగారెడ్డి నిలదీశారు. మండలంలో అన్ని రైతుసేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయాధికారిణి హేమలత సమాధానం ఇచ్చారు. రబీలో 12,500 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు గాజులదిన్నె జలాశయం ఏఈ చిన్నఅలీ చెప్పారు. మార్చి ఆఖరు వరకు సాగునీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తుంగభద్ర దిగువ కాల్వ కింద రబీలో సాగు చేసిన పంటలకు సాగునీరు జనవరి 10వ తేదీన నిలిచిపోతుందని మండల ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి చెప్పారు. ఎల్‌ఎల్‌సీ కాల్వ కింద ఉన్న ఎంఎల్ఎస్సీ డిస్ట్రిబ్యూటర్‌కు గాజులదిన్నె జలాశయం నుంచి సాగునీరు విడుదల చేయాలని రైతులు కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ప్రాజెక్టు ఏఈ సమాధానం ఇచ్చారు. మినీ గోకులం షెడ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని కైరవాడి పశుసంవర్ధకశాఖ వైద్యురాలు నిర్మల చెప్పారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

కోదండరాముడి సేవలో ప్రముఖులు

రామాలయంలో కుటుంబ సభ్యులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు మంగళవారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్రం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దువ్వాడ శ్రీదేవి, కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, సినీనటి అంజలి, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణలు వేర్వేరుగా సీతారాములను దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతా రామలక్ష్మణ మూలవరులను దర్శించి పూజలు చేశారు.

కాలమానిని ఆవిష్కరణ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : భారత న్యాయవాదుల సంఘం నూతన సంవత్సర కాలమానిని, డైరీలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి మంగళవారం స్థానిక న్యాయ సేవా సదన్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగనాథ్, రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, జిల్లా కార్యదర్శి రవికాంత్‌ప్రసాద్, జిల్లా కోశాధికారి దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే :

?: బుధవారపేట వీధుల్లో మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలి. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. - గణేష్

?: చెన్నమ్మకూడలి ఫ్లైఓవర్ కింద రహదారి అధ్వానంగా మారింది. మరమ్మతులు చేయాలి. - అరుణ్

✔: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. -నగరపాలక అధికారులు

పోటీలతో అభ్యసన సామర్థ్యాల మెరుగు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయని డీన్ డా.మమత మోహన్ పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా అబ్బాస్‌నగర్‌లోని రవీంద్ర బాలికల పాఠశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. అఫిఫా ఫిర్దౌస్, జి.రిత్విక (తొమ్మిదో తరగతి), హుమైర (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల డీన్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

క్విజ్ పోటీల్లో రవీంద్ర పాఠశాల విద్యార్థినులు

బహుమతులు అందుకున్న విజేతలు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా స్థానిక కేవీఆర్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ఎండీ అదిల్ (ఏడో తరగతి), సి.కీర్తి (ఎనిమిదో తరగతి), ఎస్.అఫ్సానా (పదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల డైరెక్టర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

పోటీల్లో కేవీఆర్ పాఠశాల విద్యార్థులు

విజేతలతో ఉపాధ్యాయులు

శనగ.. చిన్నబోయింది

◆ రబీలో 3,135 హెక్టార్లకు పడిపోయిన సాగు ◆ మిగతా పంటలూ 36 శాతానికే పరిమితం

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే : రబీలో ఏటా వేలాది ఎకరాల్లో సాగయ్యే శనగ పంట ఈసారి చిన్నబోయింది. నష్టాలకు వెరసి కర్షకులు సాగుకు వెనకాడారు. ఖరీఫ్‌లో పత్తితో పాటు వివిధ రకాల పంటలు సాధారణం కంటే అధికంగానే సాగయ్యాయి. అధిక వర్షాలతో పండిన పంటలు చేతికి రాని పరిస్థితి తలెత్తింది. వచ్చిన అరకొర దిగుబడులకు కూడా గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులకు అప్పులే మిగిలాయి. ఈ ప్రభావం రబీ సీజన్‌పై పడింది. అన్ని పంటల సాగు సాధారణం కంటే తగ్గింది. ప్రధానంగా శనగ సాగు భారీగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

మండలాల వారీగా రబీలో శనగ సాగు వివరాలు..

మండలం	సాధారణం	సాగైంది (హెక్టార్లలో)
కర్నూలు రూరల్	2,557	1,003
కర్నూలు అర్బన్	35	65
కల్లూరు	2,033	554
కోడుమూరు	2,977	350
ఓర్వకల్లు	2,807	820

రబీలో కల్లూరు మండలంలో సాగు చేసిన శనగ

8,579 హెక్టార్ల పొలాలు బీడు

కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్‌లో రబీలో అన్నిరకాల పంటల సాధారణ సాగు 26,244 హెక్టార్లు. ఇప్పటి వరకు 9,428 హెక్టార్లలో 36 శాతం మాత్రమే సాగయ్యాయి. శనగ పంట సాధారణ సాగు 11,714 హెక్టార్లు కాగా.. ఇప్పటి వరకు 3,135 హెక్టార్లలో 26 శాతమే సాగైంది. డివిజన్‌లో 8,579 హెక్టార్లలో విత్తనం పడలేదు. మిగిలిన పంటల సాగు కూడా అంతంత మాత్రంగానే ఉంది. సీజన్ ప్రారంభం నుంచి తుపాను, ఆ తర్వాత వర్షాభావం తదితర కారణాలతో ఈ పరిస్థితి తలెత్తింది.

అన్ని పంటలూ అంతంత మాత్రమే

- వరి, గోధుమ, సజ్జ, రాగి, కంది, పెసలు, ఉలవలు, సోయాబీన్ పొద్దుతిరుగుడు, ఆముదాలు, చెరకు, టమాట, మిరప తదితర పంటలు ఈ సీజన్‌లో డివిజన్ మొత్తంలో ఒక్క హెక్టారు కూడా సాగు కాకపోవడం గమనార్హం.
- జొన్నపంటను 664 హెక్టార్లలో, మొక్కజొన్న 2,769, కొర్ర 370, మినుము 272, వేరుసెనగ 100, పొగాకు 1,953, ఉల్లి 15, వాము 59, ఇతర పంటలను 86 హెక్టార్లలో రైతులు సాగు చేశారు.
- కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్‌లోని ఏడు మండలాల పరిధిలో రబీ సాధారణ సాగు 26,244 హెక్టార్లు కాగా గడచిన మూడు నెలల్లో 9,428 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. 16,816 హెక్టార్లలో అన్నదాతలు పంటలను సాగు చేయనేలేదు. ఈసారి వ్యవసాయశాఖ అధికారులు అంచనాలు తలకిందులయ్యాయి.

శిరస్త్రాణం ఉంటేనే పెట్రోలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నుంచి 'నో హెల్మెట్- నో పెట్రోలు' విధానం అమలు చేస్తున్నారు. శిరస్త్రాణం లేని ద్విచక్ర వాహనదారులకు పెట్రోలు పోయవద్దని కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ అన్ని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు పలు పెట్రోలు బంకుల వద్ద ఉండి ఈ విధానం అమలయ్యేలా పర్యవేక్షించారు.

సహకార సంస్థలు బలోపేతం చేద్దాం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : వ్యవసాయ అనుబంధ రంగాల సమన్వయంతో సహకార సంస్థలను బలోపేతం చేద్దామని జిల్లా సహకార అధికారి జి.వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం- 2025 సందర్భంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సహకార సంస్థల మధ్య సహకారంపై మంగళవారం కార్యశాల నిర్వహించారు. డీసీసీబీ సీఈవో పి.రామాంజనేయులు, పశు సంవర్ధక, చేనేత, జౌళి శాఖ, మత్స్య సహకార సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటరమణకాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బంగారు తొడుగు అలంకరణలో స్వామివారు

సూర్యనారాయణస్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ

లలితాపీఠంలో సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం

బి.క్యాంపులోని విజ్ఞాన మందిరంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

దేవనగర్‌లో పూజలందుకున్న రమా సహిత సత్యనారాయణస్వామి

బి.క్యాంపు విజ్ఞాన మందిరంలో పార్థసారథికి పుష్పాలంకరణ

ఉత్తర ద్వారం.. వైకుంఠ దర్శనం

కృష్ణానగర్‌లోని శ్రీనివాస మందిరంలో..

రాజరాజేశ్వరి ఆలయంలో వేంకటేశ్వరస్వామి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కర్నూలు నగరంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం గుండా మంగళవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. వెంకటరమణ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాసుడు, పద్మావతి అమ్మవార్లకు బంగారు తొడుగుతో ప్రత్యేక అలంకరణ చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కృష్ణానగర్‌లోని శ్రీనివాస మందిరానికి భక్తులు పోటెత్తారు. గోదాగోకుల క్షేత్రం, సంకల్‌బాగ్ హరిహర క్షేత్రం, సత్యనారాయణస్వామి, సూర్యనారాయణ ఆలయం, బి.క్యాంపు విజ్ఞానపీఠం పార్థసారథి ఆలయం, నెహ్రూనగర్ సత్యసాయి మందిరం, పాతబస్తీలోని చెన్నకేశవ ఆలయం, పేట రాముల ఆలయం, గణేశ్ నగర్ సీతారామాంజనేయస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీల వారు ఏర్పాట్లు చేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు బృందం

కృష్ణానగర్ శ్రీనివాస మందిరంలో ఉత్తరద్వార దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

రోగులకు సమతుల ఆహారం అందించాలి

కర్నూలు వైద్యాలయం : సర్వజన వైద్యశాలలో రోగులకు సమతుల ఆహారం అందించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సూపరింటెండెంట్ ఛాంబర్‌లో మంగళవారం జరిగిన సర్వజన వైద్యశాల డైట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

In the Court of the Addl. Sr. Civil Judge, Kurnool.
E.P.No.109/2022 In O.S.No.154/2018
R.Sudhakar Reddy -D.Hr
- Vs -
V.Rama Gopal Reddy -J.Dr

వేలం ప్రకటన

పై నెంబర్ E.Pలో D.Hr తన E.P. మొత్తం రాబట్టుకొనుటకు J.Dr తాలూకు షెడ్యూలు ఆస్తిని వేలంనకు తెచ్చినాడు. వేలం వాయిదా 19.01.2026 తేదీన ఉన్నది. సవాలుదారులు పైవేలం తేదీన పగలు 10.30 గం॥ నుండి పైకోర్టులో జరిగే వేలంలో పాల్గొని సవాలు పాడవచ్చును.

షెడ్యూలు : 1. Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration, 87 Ward in Kallur Sy. No.660/A2 in Plot No.S 22, 23, 24 vide Plan Approval No: R.O.C.No.: 5031/2003 G-2 Near H.No.87/1344 in Pavan Residency Kallur, Kurnool District to an extent of 500-00 Sq. Feet. Bounded by: East : Other land sold by Yella Goud, West : 40 Feet Road, North : Plot No.27, 28, South: Plot No.21. East-West: 60-00 Sq.Feet., North-South: 75-00 Sq. Feet.
Market Value: 65,00,000/-
Ameena Value: 95,00,000/-
2.Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration in Kallur Sy. No.641/3G, 641/3F Total Extent 37.05 Cents of Land. Boundaries: East : Kurnool to Nandyal Road, West : Land of Perugu Rami Reddy, North : Land of S.A.Naseer, South: Land of Golla Krishnudu. Total Extent: 1815 Sq.Yards.
Market Value: 2,72,25,000/-
Ameena Value: 4,00,00,000/-
కోర్టువారి ఉత్తర్వు మేరకు
K.Ramakrishna, D.Shankarsingh
Advocates for the D.Hr., Kurnool.
Cell: 97052 28173

In the Court of the Addl. Sr. Civil Judge, Kurnool.
E.P.No.107/2022 In O.S.No.148/2018
R.Muralidhar Reddy -D.Hr
- Vs -
V.Rama Gopal Reddy -J.Dr

వేలం ప్రకటన

పై నెంబర్ E.Pలో D.Hr తన E.P. మొత్తం రాబట్టుకొనుటకు J.Dr తాలూకు షెడ్యూలు ఆస్తిని వేలంనకు తెచ్చినాడు. వేలం వాయిదా 19.01.2026 తేదీన ఉన్నది. సవాలుదారులు పైవేలం తేదీన పగలు 10.30 గం॥ నుండి పైకోర్టులో జరిగే వేలంలో పాల్గొని సవాలు పాడవచ్చును.

షెడ్యూలు : 1. Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration, 87 Ward in Kallur Sy. No.660/A2 in Plot No.S 22, 23, 24 vide Plan Approval No: R.O.C.No.: 5031/2003 G-2 Near H.No.87/1344 in Pavan Residency Kallur, Kurnool District to an extent of 500-00 Sq. Feet. Bounded by: East : Other land sold by Yella Goud, West : 40 Feet Road, North : Plot No.27, 28, South: Plot No.21. East-West: 60-00 Sq.Feet., North-South: 75-00 Sq. Feet.
Market Value: 65,00,000/-
Ameena Value: 95,00,000/-
2.Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration in Kallur Sy. No.641/3G, 641/3F Total Extent 37.05 Cents of Land. Boundaries: East : Kurnool to Nandyal Road, West : Land of Perugu Rami Reddy, North : Land of S.A.Naseer, South: Land of Golla Krishnudu. Total Extent: 1815 Sq.Yards.
Market Value: 2,72,25,000/-
Ameena Value: 4,00,00,000/-
కోర్టువారి ఉత్తర్వు మేరకు
K.Ramakrishna, D.Shankarsingh
Advocates for the D.Hr., Kurnool.
Cell: 97052 28173

కొండారెడ్డి బురుజు పరిశీలన

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి రాజేశ్‌కుమార్ సింగ్ మంగళవారం కర్నూలులోని కొండారెడ్డి బురుజును సందర్శించారు. ఈ సందర్భంగా బురుజు ప్రాధాన్యం, నిర్మాణ వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. రాష్ట్రంలో పర్యాటక, వారసత్వ, చారిత్రక కట్టడాలను అధ్యయనం చేయడంలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు రోజులుగా పర్యటిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఓర్వకల్లు మండలంలోని రాతివనాన్ని సందర్శించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీపీవో భాస్కర్, డీఎల్‌పీవో లక్ష్మి తదితరులు ఉన్నారు.

కొండారెడ్డి బురుజును పరిశీలిస్తున్న కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ సంయుక్త కార్యదర్శి రాజేశ్‌కుమార్ సింగ్. చిత్రంలో జడ్పీ సీఈవో, డీపీవో

కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంచండి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : నీరు, వాయు, నేల, శబ్ద కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి ఆయా శాఖల అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలపై నగరంలోని న్యాయ సేవా సదన్‌లో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఈవో శ్రీధర్‌బాబు, ఇంటర్మీడియట్ విద్యాధికారి లాలప్ప, నీటి సరఫరా విభాగం ఏఈ వెంకటసాయికిషోర్, డీసీపీవో శారద, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

In the Court of the Addl. Sr. Civil Judge, Kurnool.
E.P.No.110/2022 In O.S.No.152/2018
R.Sudhakar Reddy -D.Hr
- Vs -
V.Rama Gopal Reddy -J.Dr

వేలం ప్రకటన

పై నెంబర్ E.Pలో D.Hr తన E.P. మొత్తం రాబట్టుకొనుటకు J.Dr తాలూకు షెడ్యూలు ఆస్తిని వేలంనకు తెచ్చినాడు. వేలం వాయిదా 19.01.2026 తేదీన ఉన్నది. సవాలుదారులు పైవేలం తేదీన పగలు 10.30 గం॥ నుండి పైకోర్టులో జరిగే వేలంలో పాల్గొని సవాలు పాడవచ్చును.

షెడ్యూలు : 1. Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration, 87 Ward in Kallur Sy. No.660/A2 in Plot No.S 22, 23, 24 vide Plan Approval No: R.O.C.No.: 5031/2003 G-2 Near H.No.87/1344 in Pavan Residency Kallur, Kurnool District to an extent of 500-00 Sq. Feet. Boundaries: East : Other land sold by Yella Goud, West : 40 Feet Road, North : Plot No.27, 28, South: Plot No.21. East-West: 60-00 Sq.Feet., North-South: 75-00 Sq. Feet.
Market Value: 65,00,000/-
Ameena Value: 95,00,000/-
2.Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration in Kallur Sy. No.641/3G, 641/3F Total Extent 37.05 Cents of Land. Bounded by: East : Kurnool to Nandyal Road, West : Land of Perugu Rami Reddy, North : Land of S.A.Naseer, South: Land of Golla Krishnudu. Total Extent: 1815 Sq.Yards.
Market Value: 2,72,25,000/-
Ameena Value: 4,00,00,000/-
కోర్టువారి ఉత్తర్వు మేరకు
K.Ramakrishna, D.Shankarsingh
Advocates for the D.Hr., Kurnool.
Cell: 97052 28173

సులభ పద్ధతిలో పాఠాలు బోధించండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యేలా సులభ పద్ధతిలో బోధించాలని జేసీ నూరుల్ ఖమర్ ఉపాధ్యాయులకు సూచించారు. నగరంలోని బి.క్యాంపులో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక రూపొందించుకొని సన్నద్ధం చేయాలని చెప్పారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్

ముగిసిన రగ్బీ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగర శివారులోని ఆదర్శ విద్యా మందిరంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల రగ్బీ పోటీలు మంగళవారం ముగిశాయి. బాలుర విభాగంలో జరిగిన తుది పోరులో నెల్లూరు జట్టు కర్నూలుపై గెలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో గుంటూరు జట్టు శ్రీసత్యసాయి జిల్లా జట్టుపై గెలుపొంది ట్రోఫీ సాధించింది. కర్నూలు జట్టు మూడో స్థానంలో నిలిచింది. గెలుపొందిన జట్లకు ఆదర్శ విద్యా మందిర్ డైరెక్టర్ డా.హరికిషన్, రగ్బీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు ట్రోఫీలు, జ్ఞాపికలు అందజేశారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలని డీఈవో సుధాకర్ ఆదేశించారు. ఎస్టీయూ 2026 నూతన సంవత్సరం కాలమానిని, దైనందినిని స్థానిక తన కార్యాలయంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. పాఠశాలల్లో సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడు గోకారి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, జిల్లా అధ్యక్షుడు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరిస్తున్న డీఈవో సుధాకర్

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : జీఎన్ఆర్ ఆసుపత్రి డైరెక్టర్ జి.నాగేశ్వరయ్య తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్థానిక విజ్ఞాన పీఠంలోని అనాథ పిల్లలకు మంగళవారం అన్నదానం చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, కావ్య, చందన, కౌశిక్ కృష్ణ, వంశీకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న జీఎన్ఆర్ ఆసుపత్రి డైరెక్టర్ నాగేశ్వరయ్య

ఉపాధి అవకాశాల సాధనకు పోరాడాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువత పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక సీఆర్ భవన్‌లో నాయకుడు బీసన్న అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జనవరి 5న నిర్వహించే యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : తెదేపా కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గంలో 76 మంది తెదేపా కార్యకర్తలకు మంగళవారం మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఉత్తమ పురస్కారాలను అందజేశారు. ఇందులో భాగంగా యువ నాయకుడు గౌరు జనార్దన్‌రెడ్డి ఉత్తమ కార్యకర్త పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెదేపా బలోపేతానికి పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

In the Court of the Addl. Sr. Civil Judge, Kurnool.
E.P.No.108/2022 In O.S.No.150/2018
R.Rajasekhar Reddy -D.Hr
- Vs -
V.Rama Gopal Reddy -J.Dr

వేలం ప్రకటన

పై నెంబర్ E.Pలో D.Hr తన E.P. మొత్తం రాబట్టుకొనుటకు J.Dr తాలూకు షెడ్యూలు ఆస్తిని వేలంనకు తెచ్చినాడు. వేలం వాయిదా 19.01.2026 తేదీన ఉన్నది. సవాలుదారులు పైవేలం తేదీన పగలు 10.30 గం॥ నుండి పైకోర్టులో జరిగే వేలంలో పాల్గొని సవాలు పాడవచ్చును.

షెడ్యూలు : 1. Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration, 87 Ward in Kallur Sy. No.660/A2 in Plot No.S 22, 23, 24 vide Plan Approval No: R.O.C.No.: 5031/2003 G-2 Near H.No.87/1344 in Pavan Residency Kallur, Kurnool District to an extent of 500-00 Sq. Feet. Bounded by: East : Other land sold by Yella Goud, West : 40 Feet Road, North : Plot No.27, 28, South: Plot No.21. East-West: 60-00 Sq.Feet., North-South: 75-00 Sq. Feet.
Market Value: 65,00,000/-
Ameena Value: 1,10,00,000/-
2.Kurnool District, Kurnool Sub Division, Kurnool Municipal Corporation limits, Kallur Sub Registration in Kallur Sy. No.641/3G, 641/3F Total Extent 37.05 Cents of Land. Boundaries: East : Kurnool to Nandyal Road, West : Land of Perugu Rami Reddy, North : Land of S.A.Naseer, South: Land of Golla Krishnudu. Total Extent: 1815 Sq.Yards.
Market Value: 2,72,25,000/-
Ameena Value: 4,00,00,000/-
కోర్టువారి ఉత్తర్వు మేరకు
K.Ramakrishna, D.Shankarsingh
Advocates for the D.Hr., Kurnool.
Cell: 97052 28173

కష్టం చూడండి.. కనికరం చూపండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : దశాబ్దాలుగా పలు గ్రామాల్లో మౌలిక వసతులు కరవయ్యాయి. రోడ్లు, కాలువలు సైతం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.. కొందరు నిరుపేదలకు సొంత ఇల్లు కరవైంది. అన్ని అర్హతలున్నా ఏళ్ల తరబడి అధికారులు వీరికి పక్కాగృహం మంజూరు చేయడం లేదు. మరోవైపు గ్రామాల్లో భూ సంబంధిత సమస్యలు.. ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. ఆయా సమస్యలను ఎదుర్కొంటున్న బాధితులు.. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరినా ప్రయోజనం లేదంటున్నారు. ఇప్పటికైనా తమ కష్టాలు చూసి సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్‌కు వచ్చి అధికారులకు విన్నవించారు.

సౌకర్యాల్లేక సతమతం

వీరు కర్నూలు రూరల్ మండలం దిన్నెదేవరపాడు గ్రామం అంబేడ్కర్‌నగర్‌లో దళిత కాలనీలో నివసిస్తున్నారు. మూడు దశాబ్దాలుగా కాలనీలో రహదారులు, మురుగు కాలువలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల ముందు మురుగునీరు నిలవడంతో రోగాలు ముసురుకుంటున్నాయి. తమ కాలనీలో రహదారులు, కాలువల నిర్మించాలని ఎన్నిసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరినా పట్టించుకోవడం లేదని వీరు వాపోతున్నారు. తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీవాసులు భాగ్యలక్ష్మి, రేణుక, దేవమ్మ, లలిత తదితరులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు విన్నవించారు.

గూడులేక గోడు

ఈమె పేరు బి.లక్ష్మీదేవి. కల్లూరు మండలం యాపర్లపాడులో నివసిస్తున్నారు. దశాబ్దాలుగా గ్రామంలో ఉంటున్నా సొంత ఇల్లు మాత్రం లేదంటున్నారు. అన్ని అర్హతలున్నా గత ప్రభుత్వంలో తమకు ఇంటి స్థలం, పక్కాగృహం మంజూరు చేయలేదని ఈమె వాపోతున్నారు. ఈ ప్రభుత్వమైనా తమకు నివేశన స్థలం మంజూరు చేసి.. ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని ఈమె కోరుతున్నారు.

జీవనాధారాన్ని కాపాడండి



ఓర్వకల్లు మండలం కొమరోలు గ్రామానికి చెందిన ఇతని పేరు పి.రామాంజనేయులు. సోమయాజులపల్లె గ్రామ పరిధిలోని 4, 17, 18, 20, 25, 29 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమిని ఏళ్ల తరబడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూములపై కన్నేసిన కొందరు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఆ భూములు తమవంటూ బెదిరించి ఆక్రమిస్తున్నారని ఈయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న తమకు న్యాయం చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు మొరపెట్టుకున్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

35 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది నేడు పదవీ విరమణ చేయనున్న శ్రీమతి నాయకల్ సరోజమ్మ గారికి మా హార్దిక శుభాకాంక్షలు.

అక్క - బావ
N.జయమ్మ - J.విజయనాథం
Retd. H.M. - ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్
తమ్ముడు - మరదలు
N.కిరణ్ - B.ప్రమలత
కుమార్తె: డా॥ C.కీర్తి, MBBS, MD
కుమారుడు: చెన్నూరు వినీత్
మనవరాలు: నాయకల్ సృజన
మేనల్లుడు: N.సందీప్ కుమార్

శ్రీమతి నాయకల్ సరోజమ్మ గారు
స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ZPHS, గార్గేయపురం (గ్రామం)
కర్నూలు
W/o. Late. శ్రీ చెన్నూరు భాస్కర్
Cell: 94947 36055

(c) eenadu

అవకాశాలు అందిపుచ్చుకొంటే అందలం

● ముగిసిన ఈఎస్ఎల్ క్రికెట్ పోరు

మాట్లాడుతున్న కర్నూలు జేసీ నూరుల్ ఖమర్. వేదికపై ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి.చెన్నకేశవరెడ్డి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, డీఎస్‌డీవో భూపతిరావు, 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి

శాంతిరామ్ మెడికల్ కళాశాల జట్టు సభ్యుల విజయోత్సవం

కర్నూలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: నేటి సాంకేతిక యుగంలో వస్తున్న అవకాశాలను యువత అందిపుచ్చుకొంటే ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానాలకు చేరొచ్చని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. ఎనిమిది రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈఎస్ఎల్-2025 క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈసందర్భంగా జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ అలి అధ్యక్షతన బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఐపీఎల్ రాకతో ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారని చెప్పారు. యువత, విద్యార్థులు ఇంటర్నెట్, కృత్రిమ మేధ (ఏఐ)ను సరైన దిశలో వినియోగిస్తే.. విద్య, ఉద్యోగాల్లో విజయం సాధించే అవకాశం ఉందని వివరించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా.కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ.. క్రికెట్ ట్రోఫీ కోసం రెండు మెడికల్ కళాశాలల జట్లు పోటీ పడటం చూస్తే వైద్య విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు శారీరక వ్యాయామం తప్పనిసరని పేర్కొన్నారు.

అఫ్రిన్.. గెలిచెన్

చురుకుదనం.. సమయస్ఫూర్తి.. వ్యూహం.. వేగంగా స్పందించడం.. వెరసి ఆటల్లో గెలుపు సాధ్యమవుతుంది. ఇలాంటి వాటిపై పట్టు సాధించి ఖోఖోలో గెలుపు బావుటా ఎగరేస్తోంది ఆదోని మండల పెద్దతుంబళం గ్రామానికి చెందిన క్రీడాకారిణి అఫ్రిన్‌బాను. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. తండ్రి సుభాన్ మేస్త్రీ కూలీ పనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుమార్తె ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహరాజు, రమేశ్‌లు.. అఫ్రిన్‌కు ఖోఖోలో మెలకువలు నేర్పిస్తూ సాధన చేయిస్తున్నారు. మైదానంలో అడుగు పెడితే ఛేజ్ చేయడంలో తనకు సాటి లేరని అఫ్రిన్‌బాను నిరూపిస్తోంది. కర్నూలు జిల్లా ఖోఖో జట్టులో స్థానం సంపాదించుకుంది. ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరిగిన 58వ రాష్ట్ర స్థాయి ఖోఖో సీనియర్ విభాగంలో జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటింది. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తన లక్ష్యమని అఫ్రిన్‌బాను చెబుతోంది. - న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

అల్లుకున్న అవినీతి తీగలు

● పునాది లేని ఇళ్లకు విద్యుత్తు సౌకర్యం
● వృథాగా రూ. కోట్ల విలువైన సామగ్రి

నంద్యాల పట్టణం, పాణ్యం, న్యూస్‌టుడే : ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తున్నట్లు గత వైకాపా సర్కారులో ఆర్భాటం చేశారు. గుట్టలు.. కొండలు.. బంజరు పొలాల్లో కాలనీలు నిర్మించారు.. అక్కడ ఒక్క లబ్ధిదారుడు కూడా ఇల్లు నిర్మించకున్నా విద్యుత్తు సౌకర్యం పేరుతో రూ.కోట్లు వెచ్చించారు. ఓ గుత్తేదారు సంస్థకు లబ్ధి చేకూర్చే క్రమంలో 'వెలుగుల'మాటున అక్రమాలకు పాల్పడ్డారు. చేసిన పనులు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. విలువైన సామగ్రిపై కన్నేసిన దొంగలు ఎక్కడికక్కడ ఎత్తుకెళ్తున్నారు.

గడివేముల: గడివేములలో 450 మందికి ఇళ్లపట్టాలిచ్చారు. ఇప్పటి వరకు కేవలం 10 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. కొందరు పునాదుల వరకు నిర్మించి వదిలేశారు. ఈ కాలనీలో విద్యుత్తు సౌకర్యం కోసం రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు.

కన్నేసిన దొంగలు

▸▸ బండిఆత్మకూరులోని కాలనీలో ఇళ్ల నిర్మాణానికి కనీసం బేస్‌మెంట్లు పడకున్నా.. విద్యుత్తు, నియంత్రికలు, స్తంభాలు, తీగలు, ఇతర పరికరాలు ఏర్పాటు చేశారు. మూడేళ్ల కిందట రూ.12 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇక్కడ కంపచెట్లు తప్ప ఏమీ లేవు. ప్రస్తుతం కేవలం నాలుగు గృహాలు మాత్రమే ఉన్నాయి.

▸▸ ఉమ్మడి జిల్లాలోని పలు జగనన్న కాలనీల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలు, పరికరాలు, వస్తువులు చోరీకి గురయ్యాయి. కాలనీల్లో నిర్మాణాలు జరగకపోవడంతో చాలాచోట్ల విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వలేదు. ఇదే అదనుగా దొంగలు వీటిని అపహరించారు.

ఇలా వినియోగిస్తే బాగు

▸▸ ఉమ్మడి జిల్లాలో గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ. 1,200 కోట్లతో ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద పనులు చేపట్టారు. గుత్తేదారు సంస్థ నిర్వాకంతో ఇవి ఆగిపోయాయి. పనుల్లో భాగంగా త్రీఫేజ్ విద్యుత్తు నియంత్రికలు అవసరమవుతాయి. ప్రస్తుతం జగనన్న కాలనీల్లో వృథాగా ఉన్న నియంత్రికలను ఆర్‌డీఎస్ఎస్‌కు వినియోగిస్తే ఎలా ఉంటుందన్న చర్చ.. ఆరు నెలల కిందట జరిగింది.

▸▸ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో వివిధ సెక్షన్ల పరిధిలో నూతన సర్వీసులు, ఇప్పటికే ఉన్నవాటిపై అదనపు లోడు కోసం దరఖాస్తులు వచ్చాయి. వీటి గడువు డిసెంబరు 31వ తేదీ నాటికి ముగియనుంది. ఇప్పటికీ ఏ నిర్ణయం తీసుకోలేదు.

రూ.450 కోట్ల వరకు ఖర్చు

▸▸ ఉమ్మడి జిల్లాలోని జగనన్న కాలనీల్లో గత ప్రభుత్వ హయాంలో విద్యుదీకరణ పేరుతో రూ.450 కోట్లకు పైగా ఖర్చు చేశారు. లబ్ధిదారులు పునాదులు కూడా నిర్మించుకోలేదు. ఉమ్మడి జిల్లాలో 716 కాలనీలకు సంబంధించి 10,125 విద్యుత్తు సర్వీసులు ఇచ్చేశారు. నంద్యాలలో 9432 ఇళ్లకు 3,615, కర్నూలులో 19,121 గృహాలకు 9,104 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి.

▸▸ ఒక్కో కాలనీలో 100 కేవీ నియంత్రికలు ఐదు వరకు అమర్చారు. ఒక్కోదానికి రూ.4 లక్షల వరకు ఖర్చు చేశారు. తీగలకు ప్రతి కి.మీ. సుమారు రూ.80 వేల వరకు ఖర్చు పెట్టారు. ఒక్కో స్తంభానికి రూ.4 వేలు వెచ్చించారు. నియంత్రికలు, ఇతర సామగ్రి తదితరాలన్నీ కలిపి ప్రతి కి.మీ.కు సరాసరిన రూ.2.50 లక్షలు ఖర్చవుతుంది. ఇంత చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికే కొన్నిచోట్ల విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. నియంత్రికలు అలంకారప్రాయంగా మారాయి.

టాపుపై ప్రయాణం.. తప్పదు మూల్యం

దైవ దర్శనాలకు వెళ్లే భక్తులు ఆటోల్లో ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా వాహనాల టాపుపై కూర్చొని రాకపోకలు చేస్తున్నారు. వాహనం ఏ మాత్రం అదుపు తప్పినా పెను ప్రమాదం తప్పదు. మంగళవారం అహోబిలానికి వెళ్లే ఆటో టాపుపై చిన్నారులు ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తూ కనిపించారు. పుణ్యక్షేత్రాలకు అధిక లోడుతో వెళ్లే వాహనాలను పోలీసులు కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.
- న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఇంటి పన్నుకు వడ్డీ మాఫీ

● నేటితో ముగియనున్న గడువు

పురపాలక సంఘాల్లో అర్ధ వార్షిక ఆస్తి పన్ను చెల్లింపులపై కూటమి ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటించింది. 2025 అక్టోబరు నుంచి 2026 మార్చి వరకు ఆరు నెలల ఆస్తి పన్నును వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం కల్పించింది. డిసెంబరు 31వ తేదీ వరకే కల్పించింది. చెల్లించాల్సిన ఆస్తి పన్ను గడువు దాటితే.. ప్రతి నెలా మొత్తం విలువపై రెండు శాతం వడ్డీ పెరుగుతూ పోతుంది.

● 2025-26 ఆర్థిక ఏడాదికి సంబంధించి పురపాలక సంఘాల్లో ఆస్తి పన్ను వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవు. ఉమ్మడి జిల్లాలో మొత్తం పది పురపాలికలున్నాయి. పన్ను వసూళ్లు నేటికీ 50 శాతం దాటలేదు. లక్ష్యం చేరేందుకు చివరి నిమిషంలో పుర సిబ్బంది ప్రజలపై ఒత్తిడి తేవడం.. బకాయిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అడగడం వంటివి చేస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'కూటమి' ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.- న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

అంశం	కర్నూలు	నంద్యాల
	(రూ.కోట్లలో)	
ఆస్తిపన్ను లక్ష్యం	155.30	67.65
వసూలైంది	63.67	25.87

బడి ఎలా ఉంది?

"బడిలో గదుల కొరత ఉందా..? క్రీడా మైదానం విస్తీర్ణం ఎంత..? విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా శౌచాలయాలు ఉన్నాయా..? మధ్యాహ్న భోజనం ఎక్కడ వండుతారు..? పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత పరిస్థితి..? తదితర అంశాలపై సర్వే చేస్తున్నారు. సోషల్ ఆడిట్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 105 అంశాలు సేకరిస్తున్నారు. ఆయా వివరాలను సీఆర్ఎంటీలు (సీఆర్పీలు) ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,779 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 3,98,910 మంది చిన్నారులు చదువుకొంటున్నారు. ఆయా బడుల్లో విద్యార్థుల నమోదు, హాజరు, డ్రాపౌట్లు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల భద్రత, బోధన, స్కూల్ గ్రాంట్స్, ఎస్ఎంసీ నిధులు, దస్త్రాల నిర్వహణ తదితర అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు కలిసి చర్చిస్తారు. కర్నూలు జిల్లాలో 1,104, నంద్యాలలో 1,001 పాఠశాలల్లో సర్వే పూర్తయ్యింది. సర్వేలో వెల్లడైన అంశాలకు అనుగుణంగా భవిష్యత్తులో నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

ముక్కోటి ఏకాదశి.. మురిసిన భక్తకోటి

నంద్యాల సంజీవనగర్‌లోని కోదండరామాలయంలో క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయాలను విద్యుత్తు దీపాలు, పూల హారాలతో ముస్తాబు చేశారు. మూలవిరాట్టుకు వివిధ రకాల విరుతో అలంకరించారు. అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దర్శనానికి సమయం పట్టింది. పలు ఆలయాల వద్ద అన్నదానం చేశారు.
- న్యూస్‌టుడే, బృందం

గోవిందా.. గోవిందా

■ 5.83 కిలోల వెండి ఆభరణాల అపహరణ
■ పోలీసుల అదుపులో ఆలయ అర్చకులు

నకిలీ ఆభరణాల అలంకరణలో స్వామి

చాగలమర్రి, న్యూస్‌టుడే: మండలంలోని మద్దూరు గ్రామంలో వెలసిన లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఇంటి దొంగలను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడన్నట్లు ఆలయ అర్చకుడే దొంగిలించినట్లు తేలింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం వేకువజామున ఈవో సాయిజయచంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో స్వామికి అభిషేకం చేసి ఆభరణాలు అలంకరించే సమయంలో ఈ వ్యవహారం బయటపడింది.

విశ్రాంత ఈవో పాత్ర ఉన్నట్లు అనుమానం

స్వామి వారికి దాతలు, భక్తులు ఇచ్చిన 5.83 కిలోల వెండి ఆభరణాలు అపహరణకు గురైనట్లు గ్రామ పెద్దలు గుర్తించారు. అసలు ఆభరణాల స్థానంలో నకిలీవి ఉండడంతో అర్చకుడు కిశోర్‌శర్మను నిలదీశారు. దీంతో స్వామివారికి చెందిన కొద్దిమేర సొత్తును ఆళ్లగడ్డలోని ఓ దుకాణంలో విక్రయించినట్లు ఒప్పుకున్నాడు. విషయం బయటకు రావడంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయ అర్చకుడు కిషోర్‌శర్మను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టామని ఎస్సై సురేష్ మంగళవారం తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. స్వామికి సంబంధించి రెండు రకాల్లో ఒకరకం 5.83 కిలోలు, మరోరకం 1.3 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. అందులో 5.83 కిలోల ఆభరణాలు అపహరణకు గురైనట్లు కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారన్నారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించిన అన్ని ఆభరణాలు నకిలీవేనని గుర్తించామన్నారు. ఆలయ అర్చకులు కొద్దిమేర వెండి ఆభరణాలను ఓ దుకాణంలో విక్రయించినట్లు తెలిసిందని, మిగిలిన ఆభరణాలను కూడా విక్రయించాడా? లేక ఇందులో ఇంకెవరి హస్తమైనా ఉందా? అన్న కోణంలో విచారణ చేపడుతున్నామన్నారు. గతంలో ఈ గ్రూపు దేవాలయాల ఈవోగా పని చేసి పదవీ విరమణ పొందిన వ్యక్తి హస్తం ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ విశ్రాంత ఈవో హస్తం ఉందా? అన్న కోణంలోనూ పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

సేవా రుసుము స్వాహా

● రూ.13.07 లక్షలు వాడుకున్న సచివాలయ సిబ్బంది

గ్రామ, వార్డు సచివాలయాల్లో 520 సేవలు అందించాల్సి ఉన్నా.. ప్రస్తుతం అందుతోంది అరకొరే. జనన, మరణ, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, అడంగల్, విద్యుత్తు మీటర్ మార్పు, బియ్యం కార్డు, ఈసీ, పట్టాదారు పాసుపుస్తకం తదితర సేవలు అందించి.. కనీస రుసుము వసూలు చేస్తున్నారు. ఇలా ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్మును ఏ రోజుకారోజు సీఎఫ్ఎంఎస్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇది అమలు కావడం లేదు. చాలామంది సచివాలయ సిబ్బంది ఈ సొమ్మును సొంతానికి వాడుకుంటున్నారు. కొందరు ఆలస్యంగా చెల్లిస్తుండగా.. మరికొందరు పూర్తిగా ఎగ్గొట్టినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

● ఉమ్మడి జిల్లాలో 1188 గ్రామ, వార్డు సచివాలయాల్లో 9558 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వివిధ సేవలకు సంబంధించి 2020 నుంచి ఇప్పటి వరకు ప్రజల నుంచి వసూలు చేసిన రుసుము మొత్తంలో ఇంతవరకు రూ.13,07,611 ప్రభుత్వ ఖజానాకు జమ చేయలేదు. కర్నూలు జిల్లాలో రూ.7,79,519, నంద్యాల జిల్లాలో రూ.5,28,092 చెల్లించలేదు.

● సచివాలయ సేవల ద్వారా వసూలైన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు చెల్లించని ఉద్యోగులకు ఎంపీడీవోలు మొక్కుబడి తాఖీదులిచ్చి వదిలేస్తున్నారు. కొందరు ఎంపీడీవోలు ఈ అంశాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా గోప్యంగా ఉంచుతున్నారు. జిల్లా జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారితో పాటు డీఎల్‌డీవోలు సచివాలయాలను తనిఖీ చేసి సొమ్ము చెల్లించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉన్నా పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. - న్యూస్‌టుడే, కర్నూలు జడ్పీ

కొవ్వు కేకులతో భద్రం

మరికొద్ది గంటల్లో 2025 ముగియనుంది.. 2026 ఏడాదికి ఘనంగా స్వాగతం పలికేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. 'కొత్త' సమయంలో నోరూరించే కేకులు కోసి సంబరాలు చేసుకునే సంస్కృతి.. పట్టణాల నుంచి పల్లెల వరకు పాకింది. ఈ నేపథ్యంలో వినియోగదారులను ఆకట్టుకోవడానికి తయారీదారులు రాయితీలు ప్రకటించారు. తక్కువ ధరకు వస్తుండటంతో పలువురు ఇబ్బడి ముబ్బడిగా కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాగా.. ఇవి ఆరోగ్యకరమైనవా లేక హానికరమైనవా.. అని ఒకటికి రెండుసార్లు ఆలోచించి కొనుగోలు చేయాలంటున్నారు వైద్య నిపుణులు.

బెల్లంతో మంచి ఆరోగ్యం

● తెల్లగా ఉండే పంచదారకు బదులు సహజ తీపి పదార్థాలైన బెల్లం పొడి లేదా తురిమిన బెల్లం మంచి రుచి, ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఎండు కర్జూరం లేదా మెత్తని కర్జూరాన్ని పేస్ట్‌లా చేసి వాడితే కేక్‌కు సహజమైన తీపి, తేమ అందుతుంది. బాగా పండిన అరటి పండ్లను గుజ్జుగా చేసి వాడడం ద్వారా పంచదార వాడకాన్ని తగ్గించొచ్చు.

నోరూరించే ఆకర్షణీయమైన కేకులు..

నూనెకు బదులు..

● సాధారణంగా వాడే రిఫైన్డ్ ఆయిల్‌కు బదులు. . నెయ్యిని పరిమితంగా వాడితే ఆరోగ్యానికి మంచిది. కేక్ మెత్తగా వచ్చేందుకు నూనెకు బదులు పెరుగు వాడొచ్చు. నూనె వాడకుండా కేవలం బాదం పొడితో చేసే ఆల్మండ్ కేక్.. తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది.

● కేకల తయారీలో ఇతర ఆరోగ్యకరమైన వాల్‌నట్స్, బాదం, రకరకాల డ్రైఫ్రూట్స్ చేర్చడం ద్వారా మంచి ప్రొటీన్లు అందుతాయి. నేరుగా చాక్లెట్ వాడకుండా నాణ్యమైన అన్-స్వీటెండ్ కోకో పౌడర్ వాడటం మంచిది.

వీటితో తయారీ.. మేలే

● కేక్ తయారీలో ఉపయోగించే మైదా పిండి, పంచదార, కృత్రిమ రంగులు ఆరోగ్యానికి ఎంతో హానికరం. వీటి బదులు ఇంట్లోనే రుచికరమైన కేకులు తయారు చేసుకోవచ్చు. మైదా పిండికి బదులుగా గోధుమ పిండిని వినియోగిస్తే జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఐరన్, క్యాల్షియం అధికంగా ఉండే రాగి పిండితో చేసే కేకులు పిల్లలకు చాలా బలాన్నిస్తాయి. గ్లూటెన్-ఫ్రీ, తక్కువ కేలరీలు ఉండే కేక్ కోసం ఓట్స్ వాడొచ్చు.
- న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్, వైద్యాలయం

రంగులతో పొంచి ఉన్న ప్రమాదం

● కేకులను ఆకర్షణీయంగా మార్చేందుకు కృత్రిమ రంగులు వాడుతుంటారు. వాటితో ఆరోగ్యానికి ముప్పే. కొందరికి అలర్జీ కలుగుతుంది..
● మార్కెట్‌లో లభించే ప్యాక్ చేసిన కేక్‌లను ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా ప్రిజర్వేటివ్స్ కలుపుతారు. ఇవి ఆరోగ్యానికి హానికరం. బేకింగ్ పౌడర్, సోడా.. పరిమితికి మించి వాడితే గ్యాస్ లేదా ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి.
● రంగులతో జీర్ణకోశ సంబంధిత జబ్బులబారిన పడే ప్రమాదముందని గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.మోహన్ రెడ్డి పేర్కొంటున్నారు.

బనగానపల్లిలో ఆర్డీవో కార్యాలయం

ఈనాడు, నంద్యాల: బనగానపల్లి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కార్యకలాపాలు బుధవారం నుంచే ప్రారంభం కానున్నాయి. బనగానపల్లి నియోజకవర్గంలోని ప్రజలు ఆర్డీవో కార్యాలయంలో పనుల నిమిత్తం వెళ్లాలంటే.. డోన్, నంద్యాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడేవారు. రెవెన్యూ డివిజన్‌ను బనగానపల్లిలో ఏర్పాటు చేయడంతో అన్ని గ్రామాల వారికి వ్యయప్రయాసలు తగ్గనున్నాయి. బనగానపల్లి కొత్త రెవెన్యూ డివిజన్ పరిధిలో సంజామల, కొలిమిగుండ్ల, బనగానపల్లి, అవుకు, కోవెలకుంట్ల మండలాలు ఉంటాయి.

జీవన ప్రమాణ పత్రాలు సమర్పించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్, ఫ్యామిలీ పింఛనుదారులు జీవన ప్రమాణ పత్రాలను (లైఫ్ సర్టిఫికెట్లు) 2026సంవత్సరం జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీలోగా జీవన్ ప్రమాణ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా లేదా ఏదైనా ఖజానా కార్యాలయంలో సమర్పించాలని జిల్లా ఖజానాధికారి బి.రామచంద్రరావు తెలిపారు. నవంబరు, డిసెంబరు నెలలో సమర్పించిన జీవన ప్రమాణ పత్రాలు చెల్లవని తెలియజేశారు. కర్నూలు జిల్లాలో 17,440 మంది, నంద్యాలలో 10,925 మంది కలిపి ఉమ్మడి జిల్లాలో 28,365 మంది పెన్షనర్లు ఉన్నారన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా జీవన ప్రమాణ పత్రాలు సమర్పించకుంటే వచ్చే ఏప్రిల్ 1న ఇచ్చే మార్చి నెల పెన్షన్ నిలిపివేస్తారన్న విషయాన్ని పింఛన్‌దారులు గమనించాలన్నారు. అనారోగ్యంతో నడవలేని పింఛనుదారులు సమాచారం ఇస్తే సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి జీవన ప్రమాణ పత్రాలను జారీ చేస్తారన్నారు.

రోడ్డున పడిన జీవితాలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లాలో గత సంవత్సరంతో పోలిస్తే 17 శాతం వరకు నేరాలు తగ్గాయి. 2024లో 5,468 కేసులు నమోదవగా.. 2025లో 4,523 వరకు ఎస్పీ సునీల్ షొరాణ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మరోవైపు రహదారి ప్రమాదాలు పెరగడం.. అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. పెద్దఎత్తున అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా.. నిబంధనలను వివరిస్తూ చైతన్యపరుస్తున్నా చాలామంది వీటిని పాటించడం లేదు. ఫలితంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు.

యువప్రాయం మృత్యువేగం

జిల్లాలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రహదారి ప్రమాదాలు పెరిగాయి. పోలీసు అధికారులు నిత్యం తనిఖీలు జరుపుతూ కేసులు నమోదు చేస్తున్నా పరిస్థితి అదుపులోకి రావడం లేదు. ప్రాణాలు కోల్పోతున్న వారిలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు ఉంటున్నారు. చాలా మంది శిరస్త్రాణం ధరించకపోవడంతో తలకు బలమైన గాయాలై చనిపోతున్నారు.

సంవత్సరం	ప్రమాదాలు	మరణాలు
2024	528	271
2025	542	279

సైడర్

జిల్లా వాసులను సైబర్ నేరగాళ్లు వణికిస్తున్నారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని వల పన్నుతున్నారు. చాలామంది వారి ఉచ్చులో పడి తమ వ్యక్తిగత వివరాలు చెబుతున్నారు. వీటి ఆసరాగా ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. కాగా గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం సగం వరకు నష్టం తగ్గింది.

▸▸ పోలీసు పీజీఆర్ఎస్‌కు ఈ ఏడాది 4,313 ఫిర్యాదులు అందగా అందులో 4,156 వరకు పరిష్కరించారు.

సంవత్సరం	కేసులు	నష్టం(రూ.)	ఫ్రీజ్ చేసింది(రూ.)	రికవరీ(రూ.)
2024	19	5,28,76,787	34,65,794	19,67,674
2025	19	2,53,23,302	60,22,192	32,50,300

▸▸ 2024లో 357 ఆస్తికి సంబంధించిన నేర కేసులు నమోదవగా.. 2025లో 285 కేసులు ఉన్నాయి.

▸▸ 2024లో రాబరీ కేసులు 6 వరకు నమోదయ్యాయి. ఈ ఏడాది 8 నమోదవగా.. అందులో 6 కేసులను రికవరీ చేశారు.

▸▸ 2024లో 546 కేసుల్లో నిందితులను శిక్ష పడింది. 2025లో 941 కేసుల్లో శిక్ష పడిందని ఎస్పీ వివరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

ధాటిగా ఆడారు.. విజేతలుగా నిలిచారు

☛ ఉత్కంఠగా ముగిసిన ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

☛ సీనియర్స్‌లో శాంతిరామ్, జూనియర్స్‌లో టౌన్ జూనియర్ కళాశాల గెలుపు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

★ సీనియర్ విభాగంలో : హర్షిత్ (16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 38 పరుగులు)

★ జూనియర్ విభాగంలో : అరవింద్ (20 బంతుల్లో 5 ఫోర్లతో 33 పరుగులు)

ఈసీఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు అంపైర్లుగా వ్యవహరించిన వి.రవికుమార్, శివ, కె.రామ్, ఎస్. ప్రవీణ్‌కుమార్‌లను అభినందిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన తుది పోరులో విజయమే లక్ష్యంగా ఆటగాళ్లు హోరాహోరీగా ఆడారు. పోటీలు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరిగాయి. ఫైనల్ మ్యాచ్‌లలో కూడా బ్యాటర్ల జోరు కొనసాగింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్ల ఆటగాళ్లు ధాటిగా ఆడి మంచి స్కోరు చేశారు. తర్వాత బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేసి ప్రత్యర్థి జట్లను కట్టడి చేశారు. దీంతో రెండో బ్యాటింగ్ చేసిన జట్లు లక్ష్యాన్ని ఛేదించలేకపోయాయి. ఈ పోరులో సీనియర్స్ విభాగంలో నంద్యాల శాంతిరామ్ మెడికల్ కాలేజ్, జూనియర్స్ విభాగంలో కర్నూలు ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్లు విజేతలుగా నిలిచాయి.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV
Organised by ఈనాడు

శాంతిరామ్ వైద్య కళాశాల జయకేతనం

సీనియర్ విభాగంలో ఫైనల్ మ్యాచ్ కర్నూలు వైద్య కళాశాల, శాంతిరామ్ వైద్య కళాశాల (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన శాంతిరామ్ వైద్య కళాశాల జట్టు 7 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. హర్షిత్ 16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 38, అబి 13 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో 34, అనంత్ 11 బంతుల్లో 2 ఫోర్లతో 17 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు గోకుల్ 3, దినేష్ 3 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కర్నూలు వైద్య కళాశాల జట్టు 3 వికెట్ల నష్టానికి 100 పరుగులే చేసింది. ప్రత్యర్థి జట్టు బౌలర్ శశివర్ధన్ 30 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. నంద్యాల శాంతిరామ్ వైద్య కళాశాల జట్టు 7 పరుగుల తేడాతో గెలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది.

MEDICOVER HOSPITALS KURNOOL

సీనియర్స్ విభాగంలో విన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న శాంతిరామ్ మెడికల్ కళాశాల (నంద్యాల) జట్టు

సీనియర్స్ విభాగంలో రన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న కర్నూలు మెడికల్ కళాశాల జట్టు ఆటగాళ్లు

టౌన్ జూనియర్ కళాశాల విజయభేరి

జూనియర్స్ విభాగంలో ఫైనల్ మ్యాచ్.. ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (నంద్యాల), ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. అరవింద్ 20 బంతుల్లో 5 ఫోర్లతో 33, మల్లికార్జున 14 బంతుల్లో 4 ఫోర్లతో 28 పరుగులు, అల్లాబకాష్ 6 బంతుల్లో 4 ఫోర్లతో 23 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు ముజాహిద్ 3, లోకేశ్ 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 5 వికెట్లు కోల్పోయి 107 పరుగులే చేసింది. నవీన్ 31 బంతుల్లో 5 ఫోర్లతో 45, ముజాహిద్ 13 బంతుల్లో 6 ఫోర్లతో 29 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు ఉపేంద్ర 2 వికెట్లు తీశాడు. 14 పరుగుల తేడాతో ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు విజేతగా నిలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది.

జూనియర్స్ విభాగంలో విజేతగా నిలిచిన ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల (కర్నూలు) జట్టుకు విన్నర్స్ ట్రోఫీ అందజేస్తున్న జేసీ నూరుల్ ఖమర్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా.కేజీ గోవిందరెడ్డి. చిత్రంలో 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి.చెన్నకేశవరెడ్డి, డీఎస్‌డీవో భూపతిరావు, టౌన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి

జూనియర్స్ విభాగంలో రన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (నంద్యాల) జట్టు

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సునీల్ షొరాణ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వేడుకలు నిర్వహించేవారు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. రాత్రి 10 గంటలు దాటితే డీజే వినియోగించరాదన్నారు. మద్యం దుకాణాలను సమయానికి మూసి వేయాలన్నారు. డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. మద్యం మత్తులో వాహనాలను నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు
చిరునామా: 4వ అంతస్తు, కెఎస్ ఐకాన్ షాపె, బెస్ట్ ప్రైస్ వెనుక వైపు, బిర్లా కాంపౌండ్, కర్నూలు 518002

బ్యాంకు శాఖకు లీజుపై ఆవరణ (ప్రాంగణం) కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నంద్యాల జిల్లాలోని ఉడుమాల్పురం శాఖకు బాగుగా నిర్మించబడి, ప్రాధాన్యత పరంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో, ముందు ఖాళీ ప్రదేశంతో, మెయిన్ రోడ్డుకు సులువుగా చేరుకునేలా ఉండి, లిఫ్ట్, తగినంత పార్కింగ్ సౌకర్యం మరియు బ్యాంకుకు అవసరమైన మంచి ముఖద్వారం, ఇతర సౌకర్యాలు / సదుపాయాలను కలిగి, "స్వాధీనతకు సిద్ధంగా ఉన్న" లేదా "నిర్మాణంలో ఉన్న" వాణిజ్య ఆవరణ లేదా స్వాధీనతకు సిద్ధంగా ఉన్న "బ్యాంక్ స్పెసిఫికేషన్ల మేరకు వాణిజ్య ఆవరణను నిర్మించుటకు సంసిద్ధత కలిగియున్న యజమానుల నుండి - ఖాళీ ప్లాట్" కావలెను.

ప్రదేశం	జిల్లా	కార్పెట్ ఏరియా (చ.అ.లలో)
ఉడుమాల్పురం	నంద్యాల	1200 + / - 10%

ఔత్సాహిక యజమాని / యజమానులు లేదా యజమానుల తరపున బేరసారాలు జరుపుటకు అధికారం గలవారు సాంకేతిక బిడ్ మరియు ప్రైస్ బిడ్ నమూనాలను దిగువ తెలిపిన చిరునామా వద్ద 31.12.2025 నుండి కార్యాలయ వేళల్లో పొందవచ్చును లేదా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లేదా eprocure.gov.in నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చును. ఒక కవరుపై "ఉడుమాల్పురం శాఖ కొరకు సాంకేతిక బిడ్" మరియు 2వ కవరుపై "ఉడుమాల్పురం శాఖ కొరకు ప్రైస్ బిడ్" అని వ్రాసి, ఆవరణ యొక్క సంబంధిత బిడ్ / ఆఫరును ఆరెండు వేర్వేరు కవర్లలో ఉంచి సీలువేసి, ఆరెండు సీల్డు కవర్లను మూడవ (ప్రధాన) కవరులో ఉంచి, దానిపై "ఉడుమాల్పురం శాఖ కొరకు లీజుపై ఆవరణ నిమిత్తం దరఖాస్తు" అని వ్రాసి, దానికి కూడా సీలు వేసి దిగువ తెలిపిన చిరునామా వద్ద దాఖలు చేయవలెను.
చిరునామా: ప్రాంతీయ అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, 4వ అంతస్తు, కె.ఎస్.ఐకాన్ షాపె, బెస్ట్‌ప్రైస్ వెనుకవైపు, బిర్లా కాంపౌండ్, కర్నూలు –518002.
బిడ్ దాఖలుకు చివరి తేదీ : 21.01.2026 సా. 4.00 గంటల లోపు. బిడ్స్ తేదీ: 21.01.2026 సాయంత్రం 4.30 గంటలకు పైన తెలిపిన చిరునామా వద్ద యజమానులు / వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడతాయి. టెండరు ప్రకటనలో నిర్దేశించబడిన బిడ్స్ దాఖలుకు చివరి తేదీ మరియు సమయం తర్వాత వచ్చిన బిడ్స్ అంగీకరించబడవు. బ్రోకర్లు లేదా మధ్యవర్తులు అనుమతించబడరు. ఎట్టి కారణములను తెలుపకనే ఏదేని లేదా అన్ని బిడ్స్ / ఆఫర్లను అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు బ్యాంకుకు కలదు. ఏదేని తదుపరి సమాచారం, సవరణలు మరియు దిద్దుబాట్లు (అమెండ్మెంట్లు) ఉన్నట్లయితే బ్యాంకు వెబ్‌సైట్ నందు మాత్రమే ఉంచబడతాయి.
తేదీ: 30.12.2025 ప్రాంతీయ అధికారి

అహోబిలంలో గరుడోత్సవం

దిగువ అహోబిలంలో పూజలందుకుంటున్న స్వామి, అమ్మవార్లు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు విశేష అలంకరణలో మంగగిరి పీఠంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రహ్లాదవరదస్వామి గరుత్మంతుడిపై కొలువుదీరి ఆలయ తిరువీధుల్లో విహరించారు. ఎగువ అహోబిలంలో జ్వాలానృసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, సీఏవో రామానుజన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

అహోబిలంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

మద్దిలేటి స్వామి కల్యాణ వైభోగమే

ఆర్.ఎస్.రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారు జామునుంచే భక్తులతో ఆలయం కిక్కిరిసి పోయింది. ఆలయ ఈవో రామాంజనేయులు, మాజీ ఛైర్మన్ ఉస్సం ఎల్లనాగయ్య ఆధ్వర్యంలో స్వామి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం కల్యాణం వైభవంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన హయగ్రీవాచార్యులు కల్యాణ ఘటం గురించి వివరించారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. స్వామి, అమ్మవారికి కర్నూలు పట్టణానికి చెందిన చికెన్ మద్దిలేటి రూ.70 వేల విలువ చేసే తాళిబొట్లను అందజేశారు. అదే విధంగా బెంగళూరు పట్టణానికి చెందిన మద్దిలేటి కాలిమెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో కసాపురం ఆలయ సూపరిండెంట్ రామ్మోహన్, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వెంకటేశ్వరరావు, బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, సర్పంచి శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి అమ్మవారికి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కల్యాణానికి హాజరైన వేలాది మంది భక్తులు

శ్రీగిరిలో ముక్కోటి ఏకాదశి ఉత్సవం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవం నేత్రశోభితంగా జరిగింది. ఉత్సవాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచారు. 3.30 గంటలకు సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజలు, 4.30 గంటలకు మహామంగళహారతి సేవ నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తర ముఖంగా కొలువుదీర్చారు. సంప్రదాయం ప్రకారం ఉత్తర ద్వార తలుపులు తెరిచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారం గుండా వెలుపలికి తీసుకొచ్చి రావణ వాహనంపై అధిష్ఠింపజేసి ఊరేగించారు. భక్తుల శివనామస్మరణల మధ్య గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్త గంగమ్మ, సీఐ జీవన్ గంగనాథ్‌బాబు పాల్గొన్నారు.



ఆలయం నుంచి ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తీసుకొస్తున్న ఛైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు తదితరులు

పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచండి

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : సంక్రాంతి నాటికి పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ అధికారులను ఆదేశించారు. అమరావతి నుంచి మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఉప సీఈవో సుబ్బారెడ్డి, ఎంపీడీవోలు, డీపీవో భాస్కర్, డీఎల్‌పీవోలు లక్ష్మి, తిమ్మక్క, ఈవోఆర్డీలతో సమీక్షించారు. సంక్రాంతికి వివిధ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వచ్చే ప్రజలను ఆకర్షించే విధంగా వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని చెప్పారు. ప్రతి మండల కేంద్రంలో జనవరి 17వ తేదీ నుంచి స్వచ్ఛరథం ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కర్నూలు జిల్లాలో తొలి దశలో ఆదోని, ఆస్పరి, కోడుమూరు, కృష్ణగిరి, పత్తికొండ, కల్లూరు మండల కేంద్రంలో స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని సీఈవో తెలిపారు.

ఈవీఎం గోదాము తనిఖీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో ఉన్న ఈవీఎం గోదామును కలెక్టర్ రాజకుమారి మంగళవారం పరిశీలించారు. పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల భద్రతకు సంబంధించిన రక్షణ చర్యలను పరిశీలించారు.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
బనగానపల్లె బ్రాంచి (00591)
APSRTC బస్టాండ్ ఎదురు, పెండెకంటినగర్, బనగానపల్లె, నంద్యాల జిల్లా, ఎ.పి.
email: ubin0800597@unionbankofindia.bank.in

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

Ref: 00591/CRLD/DN-01/2025-26
దిగువవారికి:
1) ఋణగ్రహీత/లు: శ్రీ నాసారి వెంకట సుబ్బయ్య, ఇంటి నం. 9-18, ఖాదీ ఆఫీసు దగ్గర, జుమ్మా మసీదు రోడ్డు, బనగానపల్లె, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్–518124. 2) హామీదారు/లు: శ్రీ నల్లగట్ల వెంకటేశ్వర్లు, తండ్రి. ఎస్. వెంకట నరసింహులు, ఇంటి నం. 4-157, అస్థానం రోడ్డు దగ్గర, బనగానపల్లె, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్–518124.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మా బనగానపల్లె శాఖ (00591) నుండి దిగువ రుణసదుపాయాలను ఇందులో చిరునామాదారు నెం.1 అయిన మీరు వినియోగించుకున్నారు మరియు బకాయి / వాయిదా / వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున / సదరు ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ షరతుల ప్రకారం RBI మార్గదర్శకాలననుసరించి మీ ఖాతా/లు 23-12-2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి. 23-12-2025 తేదీనాటికి మొత్తం రూ.18,71,965.91 (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయలు మరియు తొంభై ఒకటి పైసలు మాత్రమే) మీ ఖాతా/లలో బకాయిగా ఉన్నది.
పైన పేర్కొన్న ఖాతాలకు సంబంధించి నెం.1 అయిన మీ నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

సదుపాయం రకం	NPA తేది అనగా 23-12-2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	అపరాధ వడ్డీ	బ్యాంక్ యొక్క వ్యయం / ఛార్జీలు	మొత్తం బకాయి
Housing Loan. 005930100142288	రూ. 18,32,600.00	రూ. 39,365.91	0.00	0.00	రూ. 18,71,965.91

బకాయి మొత్తం: రూ.18,71,965.91 (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయలు మరియు తొంభై ఒకటి పైసలు మాత్రమే)
బ్యాంకుకు చెల్లించాల్సిన లేదా చెల్లించాల్సి వచ్చే సొమ్మును తిరిగి చెల్లించడానికి హామీగా, శ్రీ వెంకట సుబ్బయ్య నాసారి గారు తేది: 22-03-2019 నాటి డాక్యుమెంట్ నం. 853/2019 ద్వారా పత్రాలను వ్రాసి ఇచ్చారు మరియు ఈ క్రింది రూపంలో సెక్యూరిటీ ఇంట్రెస్‌ను కల్పించారు:
తనఖాపుంచిన సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి
నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా మరియు బనగానపల్లె సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని, బనగానపల్లె మండలం, జుమ్మా మసీదు రోడ్డు, ఖాదీ ఆఫీసు దగ్గర, ఇంటి నం. 9-18, సర్వే నం. 163/1 నందు శ్రీ నాసారి వెంకట సుబ్బయ్య, తండ్రి పెద్ద సుంకన్న గారికి చెందిన 155 చదరపు గజాల నివాస స్థలం మరియు అందలి భవనంనకు సంబంధించిన యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సర్కార్ రోడ్డు, పడమర: అబ్బాస్ హుస్సేన్ ఇల్లు, ఉత్తరం: సర్కార్ రోడ్డు, దక్షిణం: పోలా సలాం ఇల్లు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) ననుసరించి ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీచే అమలు చేయబడిన లోన్ డాక్యుమెంట్లలో నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేటువంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి రూ.18,71,965.91 (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయలు మరియు తొంభై ఒకటి పైసలు మాత్రమే) మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మరియు మీ బకాయిలను పూర్తిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొని పై సదరు సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనుట మాకు తప్పనిసరి అవుతుంది. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత మీరు బ్యాంకు అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను అమ్మకుండా లేదా వాటితో వ్యవహరించకుండా నిరోధించబడ్డారు / నియంత్రించబడ్డారు. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను మీరు గమనించాలని కోరడమైనది.
తేదీ: 24-12-2025 ప్రదేశము: కర్నూలు
సం/–అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆలయ అభివృద్ధికి కృషి

గడివేముల, న్యూస్‌టుడే: శ్రీదుర్గాభోగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. ఆలయ కాలమాన పట్టికను ఎమ్మెల్యేతోపాటు గౌరు వెంకటరెడ్డి కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో రూ.2 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆలయ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించాలని జిందాల్ పరిశ్రమ అధికారులకు సూచించారు. స్థపతితో పాటు ఆలయ ఇంజినీరు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఈవో చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కంది శ్రీనివాసులు, అర్చకుడు శ్యామ్‌సుందరశర్మ తదితరులు పాల్గొన్నారు.

కాలమాన పట్టికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి తదితరులు

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలే ధ్యేయం

● ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ఆర్టీసీ ధ్యేయమని సంస్థ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. పత్తికొండ ఆర్టీసీ డిపోను, బస్సు ప్రాంగణాన్ని మంగళవారం పరిశీలించారు. బస్సుల్లో ఎక్కి స్త్రీశక్తి పథకం అమలు తీరును మహిళా ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1050 నూతన ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో కర్నూలు జిల్లాకు సుమారు 50 బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. బస్సు ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ సమస్యలపై పలు సంఘాలు, పార్టీల నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. ఈడీ ఆపరేషన్ అధికారి అప్పలనాయుడు, ఈడీ పరిపాలన అధికారి బ్రహ్మానందరెడ్డి, ప్రాంతీయ ఈడీ అధికారి పైడి చంద్రశేఖర్, రీజినల్ మేనేజర్ టి.శ్రీనివాసులు, పత్తికొండ డీఎం రఫిక్ అహ్మద్ పాల్గొన్నారు.

పత్తికొండ బస్టాండులో పరిస్థితులు తెలుసుకుంటున్న ఎండీ ద్వారకా తిరుమలరావు

ఆదోని బస్టాండును ఆధునికీకరిస్తాం

ఆదోని ఎస్కేడీ కాలనీ: పట్టణంలోని ఆర్టీసీ కొత్త బస్టాండును అన్ని హంగులతో అధునికీకరిస్తామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఆదోని ఆర్టీసీ బస్టాండు, డిపోను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. పరిసరాల అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డీఎస్పీ హేమలత, డీఎం మహమ్మద్ రఫిక్, ఎస్‌టీఐ మల్లికార్జున ఉన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని మీరాపురంలో జరిగింది. సోఫియాబీ (34) అనే మహిళ ఇంట్లో ఉరి వేసుకున్నట్లు ఎస్సై కల్పన మంగళవారం తెలిపారు. కుటుంబ సమస్యల కారణంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణానికి పాల్పడిందన్నారు. మృతురాలికి భర్త మహబూబ్ బాషా, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. మృతురాలి బంధువులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని ఆమె వెల్లడించారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.
JOBS
ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆97039 71968.
THE EENADU WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అత్తింటి వేధింపులతోనే ఆత్మహత్య

☛ తల్లి, పెద్ద కుమార్తె మృతదేహాలు లభ్యం

గడివేముల, న్యూస్‌టుడే : ఇద్దరు బిడ్డలతో సహా తల్లి ఎస్సార్బీసీలో దూకేసిన ఘటనలో తల్లి, పెద్ద కుమార్తె మృతదేహాలు మంగళవారం లభ్యమయ్యాయి. అత్తింటి వేధింపులతోనే ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఒండుట్ల గ్రామానికి చెందిన బుగ్గానిపల్లె రమణయ్య, ఎల్లా లక్ష్మి నాలుగేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. మొదటి కాన్పులో పెద్ద కుమార్తె వైష్ణవి (3) జన్మించింది. మూడు నెలల కిందట చిన్న కుమార్తె సంగీతకు జన్మనిచ్చింది. అప్పటి నుంచి ఎల్లా లక్ష్మికి వేధింపులు మొదలయ్యాయి. ఆడపిల్లలు పుట్టారని, తనకు కుమారుడు కావాలని.. నీవు చనిపోతే మరో వివాహం చేసుకుంటానని భర్త వేధించేవాడు. "మీ అమ్మ.. మీనాన్న వద్ద ఉండకుండా వెళ్లిపోయింది.. నువ్వు వెళ్లిపోతే నా కుమారునికి మరో వివాహం చేస్తా" అంటూ అత్త నాగలక్ష్మితో పాటు ఆడపడుచు రామలక్ష్మి వేధింపులకు పాల్పడ్డారు. ఈ బాధలు భరించలేక 28వ తేదీన లక్ష్మి.. మంచాలకట్ట గ్రామం వద్దకు చేరుకుని ఎస్సార్బీసీలో ఇద్దరు పిల్లలను తోసి తాను దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి మద్దిలేటి ఫిర్యాదు మేరకు వేధింపులకు పాల్పడిన రమణయ్య, నాగలక్ష్మి, రామలక్ష్మిపై కేసు నమోదు చేసినట్లు సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

పెద్దకుమార్తె వైష్ణవితో తల్లి ఎల్లా లక్ష్మి (పాత చిత్రం)

● ఈనెల 28న తల్లి.. తన ఇద్దరు చిన్నారులను తోసి ఆత్మహత్య చేసుకోవడంతో వారి మృతదేహాల కోసం ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది గాలించారు. మంగళవారం ఉదయం మొదట లక్ష్మి మృతదేహం, తర్వాత పెద్దకుమార్తె వైష్ణవి మృతదేహం లభ్యమైంది. చిన్నకుమార్తె సంగీత ఆచూకీ కానరాలేదు.

ఆటో బోల్తాపడి మహిళ మృతి

☛ మరో నలుగురికి గాయాలు

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని అలెబాద్- గార్లదిన్నె గ్రామాల మధ్యలో ఆటో బోల్తా పడి ఓ మహిళ మృతి చెందగా. . నలుగురు మహిళలకు గాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా నంద్యాల జిల్లా నూనెపల్లెకు చెందిన ఏడుగురు మహిళలు ఆటోలో అవుకు మండలంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి వచ్చారు. స్వామి వారికి పూజలు జరిపించి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా.. అలెబాద్, గార్లదిన్నె గ్రామాల మధ్యకు చేరుకునే సరికి ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో సుబ్బనర్సమ్మ(54)కు తీవ్ర గాయాలు కావడంతో బనగానపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో నలుగురు మహిళలకు స్వల్ప గాయాలైనట్లు పేర్కొన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాచర్ల పోలీసులు వివరించారు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

రైతులకు న్యాయం చేస్తాం

నదీతీరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో భవనాశి వాగు ఉప్పొంగి నష్టపోయిన పరివాహక ప్రాంత రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో నాగజ్యోతి అన్నారు. భవనాశి నదీతీరాన్ని మంగళవారం ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. వాగు ఉప్పొంగితే జరిగే నష్టంపై ఆరా తీశారు. నివేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ హేమలత తదితరులు పాల్గొన్నారు.

నేడు పురపాలక కౌన్సిల్ సమావేశం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక సాధారణ కౌన్సిల్ సమావేశం.. ఛైర్‌పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన బుధవారం నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ బండి శేషన్న మంగళవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెప్పారు.

విద్యార్థుల సమస్యలపై పోరాటం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధీర్, పట్టణ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై గత 55 ఏళ్లుగా పోరాడుతున్నట్లు చెప్పారు. వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 5న ప్రదర్శన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర రైతుల సమస్యలపై జనవరి 5న నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మహేశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పెద్ద అంకాల్‌రెడ్డి తెలిపారు. ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాలను వారు మంగళవారం ఆవిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం : ?: పట్టణంలోని టెక్కె, గాంధీనగర్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. దోమల బెడద ఎక్కువగా ఉంది - **గజేంద్ర, రాజశేఖర్, స్థానికులు**

?: సలీంనగర్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ప్రజలను గాయపరుస్తున్నాయి.. - **మంజు**

✔: కాల్వలను శుభ్రం చేయిస్తాం, త్వరలోనే కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. - **లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఆత్మకూరు పట్టణం : ?: కప్పలకుంటలో వాహనాల రద్దీ ఉంది. ప్రవేశ మార్గంలో ఇనుప పైపు ఏర్పాటుచేస్తే ట్రాఫిక్ తగ్గే అవకాశముంది. - **నాగేశ్వరరావు**

✔: ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. - **వెంకట నారాయణ, ఎస్సై** ?: గరీబ్‌నగర్ ప్రాంతంలో ఉన్న గుండ్లకమ్మ కాలువలో పూడిక, వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - **రాజశేఖర్**

✔: పూడిక తొలగించేలా చూస్తాం. - **జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు** **మిడుతూరు** : ?: తలముడిపిలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లపైనే మురుగు ప్రవహిస్తోంది. - **వెంకటయ్య** ✔: మురుగు ప్రవహించకుండా చర్యలు చేపడుతాం. - **కరీం, గ్రామ కార్యదర్శి** ?: మిడుతూరులో సహకార సంఘం పక్కనున్న విద్యుత్తు స్తంభానికి రక్షణ వలయం లేదు. - **హమీద్** ✔: రక్షణ కంచె ఏర్పాటు చేసేలా చూస్తాం. - **క్రాంతికుమార్, ఏఈ**

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సమయపాలన అలవరుచుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. స్థానిక ఫంక్షన్ హాల్‌లో రావూస్ కళాశాల 33వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాల వైపు విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రావూస్ కళాశాల ఛైర్మన్ ఏఎంవీ అప్పారావు, అదనపు ఎస్పీ యుగంధర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మార్కెట్‌యార్డు ఛైర్మన్ హరిబాబు, ప్రిన్సిపల్ సుంకయ్య, మిట్నాల రవి, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న మంత్రి ఫరూక్

వెన్నులో వణుకే

☛ ఇష్టానుసారంగా వేగ నిరోధకాల ఏర్పాటు

సీసీ రహదారులు : 191 కి.మీ.లు
తారు రోడ్లు : 3 కి.మీ.లు
మట్టి మార్గాలు : 62 కి.మీ.లు
నిత్యం వాహనాల రాకపోకలు : 50 వేలకుపైగా

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణ పరిధిలో 3 లక్షల మందికిపైగా నివసిస్తున్నారు. నిత్యం రహదారులన్నీ వాహనదారులతో కిక్కిరిసి ఉంటాయి. మరోవైపు ఎక్కడ పడితే అక్కడ వేగ నిరోధకాలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా మార్గాల్లో రెండు వందలకుపైగా వేగ నిరోధకాలున్నాయి. ఇందులో 150కిపైగా అనధికారికంగా ఏర్పాటు చేసినవే కావడం గమనార్హం. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఎత్తుగా ఏర్పాటు చేస్తూ..

రహదారులపై ప్రమాదాలు నివారించేందుకు పలు ప్రాంతాల్లో వేగ నిరోధకాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా పాఠశాలలు, ఆసుపత్రులు, మలుపుల వద్ద, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో వీటిని తప్పనిసరిగా నిర్మించాల్సి ఉంది. పట్టణంలోని పలు వీధుల్లో ప్రజలు, వ్యాపారులు ఇష్టానుసారంగా వేగ నిరోధకాలు ఏర్పాటు చేయడం గమనార్హం. దీనికితోడు ఎత్తుగా నిర్మించడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వారి వెన్నుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వెన్ను నొప్పి సమస్యలతో పలువురు ఆస్పత్రుల పాలవుతున్నారు. పట్టణంలోని నౌమాన్ నగర్, సాయిబాబా నగర్, ఎన్జీవోస్ కాలనీ, ఎస్బీఐ కాలనీ, ఉప్పరిపేట, ఆత్మకూరు బస్టాండు ప్రాంతం తదితర ప్రాంతాల్లో అనధికారికంగా ఏర్పాటు చేశారు.

ఉప్పరిపేట వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన వేగ నిరోధకం

ఎక్కడా కానరాని గుర్తులు

- వేగ నిరోధకాలు ఏర్పాటు చేసినప్పుడు తప్పనిసరిగా వాటికి రంగులు వేయాలి. వాహనదారులకు స్పష్టంగా కనపడేలా రేడియం స్టిక్కర్లు అతికించాలి. ఫలితంగా జనం దూర ప్రాంతం నుంచే గుర్తించి తమ వాహనాలను మెల్లగా నడుపుతారు. ఎలాంటి ప్రమాదాలు జరగవు. చాలా ప్రాంతాల్లో వీటిని గుర్తించేలా చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా కొందరు వాహనదారులు వేగంగా వచ్చి ఒక్కసారిగా బ్రేక్ వేస్తుండటంతో అదుపు తప్పి పడిపోయి తీవ్రంగా గాయపడుతున్నారు.
- ఈ విషయమై పురపాలక కమిషనర్ శేషన్న మాట్లాడుతూ వీటిపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని.. అనధికారికంగా ఏర్పాటు చేసిన వాటిని గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : అయ్యలూరి మెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇమ్రాన్ లాంగ్‌జంప్‌లో బంగారు పతకం, షాట్‌పుట్‌లో ఉమామహేశ్వరి, అఖిల్‌లు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ హరిప్రసాదరెడ్డి తెలిపారు. జనవరిలో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన క్రీడాకారులను మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి అభినందించారు.

ప్రతిభ చూపిన క్రీడాకారులతో కళాశాల ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి తదితరులు

అనుమానాస్పద స్థితిలో మృతి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలో రైలు పట్టాలపై ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. శిరివెళ్ల మండలం గంగవరం గ్రామానికి చెందిన రాజకుమార్ (23) మృతదేహం నంద్యాల-గిద్దలూరు వెళ్లే రైలు పట్టాలపై పడి ఉందని పోలీసులకు సమాచారం అందించారు. నంద్యాల రైల్వే పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో పలువురికి గాయాలైన సంఘటన పాములపాడు నుంచి మిట్టకందాల వెళ్లే దారిలో మంగళవారం చోటుచేసుకుంది. రుద్రవరం గ్రామానికి చెందిన చిన్నారుల కోలాటం బృందం గడివేముల మండలంలోని గడిగరేవులకు ఆటోలో వెళుతుండగా అదుపు తప్పి బోల్తా పడింది. ఆటో డ్రైవర్‌తోపాటు 20 మంది చిన్నారులు, ఐదుగురు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నాటు సారా స్వాధీనం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: 10 బొల్లవరం గ్రామంలో అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పట్టుకుని పది లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మధుకర్ తెలిపారు. నందికొట్కూరు పట్టణానికి చెందిన నీలిపాకు సురేశ్ సోమవారం రాత్రి సీసాల్లో నాటు సారా విక్రయిస్తుండగా పట్టుకున్నామన్నారు. అక్రమంగా నాటు సారా తయారు చేయడం, అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష తులసి దళార్చన

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న కోట్లి సుబ్బమ్మ బాలాజీ కల్యాణ మండపంలో మంగళవారం లక్ష తులసి దళార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామికి ఉదయం పంచామృతాభిషేకం చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఉపాధ్యక్షుడు కోట్లి చంద్రశేఖర్, వరలక్ష్మిగుప్త, కార్యదర్శి నారాయణ శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు

సంజీవనగర్‌లోని కోదండ రామాలయంలో స్వామి, అమ్మవార్లకు పండ్లతో అలంకారం

ప్రత్యేక అలంకరణలో సుభద్రాదేవి, బలభద్రుడు, జగన్నాథుడు, రాధాకృష్ణులు

బండిఆత్మకూరు : వెన్నకేశవస్వామి ఆలయంలో విశేష అలంకరణ

ఆత్మకూరు : వెంకటేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నందికొట్కూరు, గ్రామీణ : 10 బొల్లవరం శివారులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో...

బిలకలగూడూరు గ్రామంలో...

వైకుంఠ ద్వార దర్శనం.. పరమ పావనం

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల వ్యాప్తంగా వేడుకలు అంబరాన్నంటాయి. పలు క్షేత్రాలను అందంగా అలంకరించారు. స్వామి, అమ్మవార్లను ఉత్తర ద్వారంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన వేదికలపై కొలువుదీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. తెల్లవారుజాము నుంచే వేలాదిమంది బారులుతీరి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు తగిన చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, నంద్యాల బృందం

మహానంది : ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న దేవస్థానం అధికారులు, భక్తులు

సంక్షిప్త సమాచారం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని ఇన్‌ఛార్జి తహసీల్దారు శివరాం కోరారు. పాణ్యంలో జనవరి 2వ తేదీ నుంచి చేపట్టనున్న రీసర్వేపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే: పగిడ్యాల మండల సహకార సంఘం డైరెక్టర్‌గా లక్ష్మాపురం గ్రామానికి చెందిన రమణమ్మ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. సహకార సంఘం ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, సీఈవో ఖాజామొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్నపల్లె(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: ప్రతి రోజూ పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత దూరమవుతుందని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రమాదేవి పేర్కొన్నారు. మహిళలు, గర్భిణులు, బాలింతలు ప్రతి రోజూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పార్నపల్లెలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ, బాల్య వివాహ ముక్త భారత్ అంశాలపై ఆమె అవగాహన కల్పించారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు పూర్తి చేయాలని ఆర్డీవో నాగజ్యోతి సూచించారు. స్థానిక తన కార్యాలయంలో తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, ఆర్ఐలు, వీఆర్వోలతో ఆమె మంగళవారం సమావేశం నిర్వహించారు. మ్యుటేషన్, కోర్టు కేసులు, రీసర్వే, పీజీఆర్ఎస్ తదితర వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: మిడుతూరులోని సీహెచ్‌సీలో సికిల్ సెల్ కార్యక్రమం ప్రారంభమైనట్లు వైద్యాధికారి తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఓ గర్భిణికి మంగళవారం పరీక్షలు విజయవంతంగా చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుష్మ, శారద, మునిస్వామి, సిబ్బంది ముత్తు, సువేద పాల్గొన్నారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: యువ ఆపద మిత్ర పథకం కింద జనవరిలో 21 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ పూర్తి చేసుకున్న మాస్టర్ ట్రైనర్లు స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని నడిగడ్డలో నజీమ ఉర్దూ ప్రింటర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉర్దూ కాలమాన పట్టికను సభ్యులు సయ్యద్ సలాముల్లా, మౌలానా అబ్దుల్లా, మౌలానా హుసేన్ మంగళవారం ఆవిష్కరించారు.

మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యంలోని విజయానికేతన్ పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపిన 14 మంది మహిళలను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, ఎంఈవో-2 సుబ్రహ్మణ్యం మంగళవారం తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైనవారు జనవరి 2 నుంచి 5వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. వీరికి బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వసుంధరాదేవి క్రీడా దుస్తులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సభ్యులు రామేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపల్ మురళీధర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారిణులతో ఎంఈవో-2 సుబ్రహ్మణ్యం తదితరులు

సెక్యూరిటీ గార్డు ఆత్మహత్యాయత్నం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల దేవస్థానంలో ఏజెన్సీ తరపున విధులు నిర్వర్తించే శివ అనే సెక్యూరిటీ గార్డు మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మేకలబండకు సమీపంలోని దేవస్థానం స్థలంలో ఇళ్లు నిర్మించుకునే విషయంలో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు సెల్ఫీ వీడియో ద్వారా బాధితుడు తెలిపారు. దేవస్థానం రెవెన్యూ విభాగంలో ఇద్దరు ఉద్యోగుల తీరుతో ఈ ఘటనకు పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. అతడిని హుటాహుటిన దేవస్థానం వైద్యశాలలో చేర్చగా ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : పట్టణంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ నేత మురళీధర్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాలలో ఇళ్లు లేని నిరుపేదలకు గుర్తించి వారి ద్వారా తహసీల్దారుకు అర్జీలు ఇప్పించినట్లు పేర్కొన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాముడు, లక్ష్మీదేవి, డి.శ్రీనివాసులు, సుశీలమ్మ, ధనుంజయ్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష పుష్పోత్సవం

ఉత్సవమూర్తులకు విశేష సేవ

మహానంది, న్యూస్‌టుడే : మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన సీతాకోదండ రామాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం ఘనంగా లక్ష పుష్పోత్సవం నిర్వహించారు. దేవస్థానం వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు విశేష పూజలు జరిపారు. ఉత్సవానికి 500 కిలోలకుపైగా వివిధ రకాల పూలను నంద్యాల మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, రామపుల్లమ్మ దంపతులు విరాళంగా అందజేశారు.

యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

నందిపల్లె (మహానంది), న్యూస్‌టుడే: రైతులు యాజమాన్య పద్ధతులతో పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయాధికారి బి.నాగేశ్వరరెడ్డి సూచించారు. నందిపల్లె గ్రామంలో మంగళవారం పొలంబడి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరి నారు కొనలను తుంచి నాటడం ద్వారా కాండం తొలుచు పురుగు ఉద్ధృతిని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత మహేశ్వరరెడ్డి, ఏఈవో వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

మహాసభల జయప్రదానికి పిలుపు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై సీఐటీయూ అఖిల భారత మహాసభల్లో చర్చిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మంగళవారం తెలిపారు. విశాఖపట్నంలో 31 నుంచి జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

మాదకద్రవ్యాలతో ఆరోగ్యానికి ముప్పు

సమావేశం నిర్వహిస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించాలి.. విద్యాలయాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఏఎస్పీ యుగంధర్‌బాబు సూచించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం, నిల్వలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకూరు, డోన్, నంద్యాల, నందికొట్కూరు పరిధిలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టి కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కెవిసి ఆర్కేడ్, 13-సి, ఆర్ సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 91541 66736; ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

శ్రీశైలంలో మా బ్యాంక్ హాలిడే హోమ్ కొరకు అవసరముగు పవర్‌లోడ్, జనరేటర్ బ్యాకప్, తగినంత పార్కింగ్ మరియు లిఫ్ట్ మొదలగు వాటితో పై అంతస్తులలో నివాసయోగ్యంగా, వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ ప్రాంగణం (ప్రాధాన్యంగా హోటల్స్) శ్రీశైలంలో కావలెను. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి. వివరములు దిగువున తెలుపబడినవి.

ప్రాంతం & ప్రదేశం	అవసరమైనవి
శ్రీశైలం (నంద్యాల జిల్లా)	1 సూట్ రూమ్ మరియు 3 ఎయిర్ కండీషన్డ్ రూమ్‌లు (1 ఎగ్జిక్యూటివ్ రూములు & 3 డీలక్స్ రూమ్‌లు) డబుల్ బెడ్‌లు, అటాచ్డ్ బాత్ రూమ్‌తో పాటు అదనపు బెడ్‌లను అందిచడం ద్వారా ఒక కుటుంబం లేదా 4 వ్యక్తులు సమూహంగా ఉండుటకు వీలుగా.

బ్యాంక్ వెబ్‌సైట్ http://www.canarabank.com/tenders.aspx నుండి అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లు, వివరములను పొందవచ్చును. బిడ్ సమర్పించుటకు చివరి తేది 17.01.2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

ప్రదేశం : తిరుపతి
తేది : 31.12.2025
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
తిరుపతి సర్కిల్

పల్లె రోడ్లకు పండగ

☛ తీరనున్న జనం కష్టాలు

చాబోలు గ్రామ పరిధిలో అభివృద్ధికి నోచుకోనున్న రహదారి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : నంద్యాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న అంతర్గత రహదారులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. నిధులు మంజూరు చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత వైకాపా పాలనలో గ్రామీణ రహదారులు పూర్తిగా రూపు కోల్పోయాయి. అడుగడుగునా గుంతలమయమైనా పట్టించుకోలేదు. జనం విన్నవించినా బేఖాతరు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించింది.

రూ.5.45 కోట్లు మంజూరు

- గ్రామాల్లో అంతర్గత సిమెంటు రహదారులు, కాల్వల నిర్మాణానికిగాను పల్లె పండగ-1 పేరుతో గతేడాది 36 పనులకు రూ.3.5 కోట్లు నిధులు మంజూరు చేశారు. దాదాపు అన్నీ ప్రాంతాల్లో పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం పల్లె పండగ-2లో భాగంగా 76 పనులకు 5.45 కోట్లు మంజూరు చేయడం విశేషం.
- అయ్యలూరు గ్రామంలో సిమెంటు రహదారుల నిర్మాణాలకు సంబంధించి 6 పనులకు రూ.30 లక్షలు కేటాయించారు. భీమవరంలో సీసీ రహదారులు, కాలువల పనులకు రూ.30 లక్షలు, బిల్లలాపురం పరిధిలో 4 పనులకు రూ.40 లక్షలు మంజూరవడం విశేషం.
- కానాల గ్రామానికి రూ.60 లక్షలు, కొత్తపల్లె పరిధిలో పనులు చేపట్టేందుకు రూ.35 లక్షలు కేటాయించారు. వివిధ గ్రామాలకు సైతం నిధులు మంజూరయ్యాయి.

త్వరలో ప్రారంభించేలా..

గ్రామీణ రహదారుల బాగుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో త్వరలో జనం కష్టాలు తీరనున్నాయి. చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. దశాబ్దాలుగా జనం ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. వీటిని పరిశీలించిన ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించింది. ఈ నేపథ్యంలో పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంత ప్రజలు విన్నవిస్తున్నారు.

అభివృద్ధి పనులకు సహకారం అవసరం

గోస్పాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ ఆర్థర్ సైమన్ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఆర్థర్ సైమన్ అధ్యక్షతన ఎంపీడీవో అమానుల్లా మంగళవారం నిర్వహించారు. ఏవో స్వప్నిక మాట్లాడుతూ రబీలో 6 వేల ఎకరాలు వరినాట్లు వేస్తారని.. కావాల్సినంత యూరియా సరఫరా అవుతుందని చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్య నివారించేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తహసీల్దారు మొహిద్దీన్ మాట్లాడుతూ జనవరి 2 నుంచి గ్రామ సభల ద్వారా కొత్త పాసు పుస్తకాలు అందిస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు జగదీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ ఆర్థర్ సైమన్

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

పనుల ప్రారంభోత్సవంలో తెదేపా నాయకుడు మద్దిలేటిరెడ్డి

సంజామల: మారుమూల గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెదేపా మండల నాయకుడు మంచాల మద్దిలేటిరెడ్డి అన్నారు. మండలంలోని రామిరెడ్డిపల్లె చేరువంక వాగులో రూ.19 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

నూతన రేషన్‌కార్డుల దరఖాస్తుకు అవకాశం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నూతన రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ విజయశ్రీ మంగళవారం తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. నూతనంగా వివాహమైన వారు సమీప సచివాలయంలో దరఖాస్తు చేసుకుని ఈ-కేవైసీ పూర్తి చేయించుకుంటే నెల రోజుల్లోగా కొత్తకార్డు వస్తుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ?: ఎన్‌ఎన్ కాలనీలో ప్రైవేట్ డిగ్రీ కళాశాల వద్ద ప్రధాన రహదారి మధ్యలో తవ్వి పూడ్చకుండా వదిలేశారు. **-సురేంద్ర, ఎన్‌ఎన్ కాలనీ**

?: వైఎస్ఆర్ నగర్‌లో ఇళ్లలో వినియోగించే నీరంతా రోడ్డుపైకి ప్రవహిస్తోంది. రోడ్డుపై వాల్వు ఉన్నందున తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. **- సుధాకర్, వైఎస్ఆర్ నగర్**

✔: ఎన్‌ఎన్ కాలనీలో ప్యాచీ పనులు చేయిస్తాం. వైఎస్ఆర్ నగర్‌లో వాల్వ్ ఉన్న వీధిని పరిశీలించి.. ఆ ప్రాంతంలో కాల్వల ఏర్పాటుకు కృషి చేస్తాం. **- సురేష్, మున్సిపల్ ఏఈ**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని వీరారెడ్డిపల్లె, గంగవరం గ్రామాల్లో శునకాల బెడద ఎక్కువగా ఉంది. **- నాగలక్ష్మి, స్థానికురాలు**

✔: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో, శిరివెళ్ల**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో స్టేట్‌బ్యాంకు సమీపంలో తాగునీటి పైపు లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతోంది. **- పట్టణ ప్రజలు, బేతంచెర్ల**

✔: తాగునీటి సిబ్బందితో లీకేజీలకు మరమ్మతులు చేయిస్తాం. **- హరిప్రసాద్, కమిషనర్**

?: డోన్ రహదారిలోని చెక్కల డిపోనకు వెళ్లే దారిలో చెత్త తొలగించాలి. **- స్థానికులు**

✔: పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. **- మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు నుంచి ప్యాపిలి వెళ్లే రహదారిలో వంతెనపై గుంత ప్రమాదకరంగా మారింది. **- మద్దిలేటి స్వామి**

✔: పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం. **- కుమార్ రెడ్డి, ఈవో**

మేధో వికాసానికి పోటీలు దోహదం

విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయినులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు ఎంతో దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపల్ ఎంఈ గీత పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పట్టణ సమీపంలోని డా.బి.ఆర్. అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు మంగళవారం క్విజ్ పోటీలను నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో సి.టి.మేఘన(పదో తరగతి), జి.ప్రతీక్ష(9వ తరగతి), టి.సుమశ్రీ(పదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ఉపాధ్యాయినులు ఎం. జ్యోతి, కె.పద్మావతి, ఎ.సుస్మిత, ఇ.శాంతకుమారి, కె.ప్రభావతి, డి.విజయాపుష్పమణి చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు.

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

మురుగు సమస్యకు పరిష్కారం
• ఈనాడు ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

హోటల్ నిర్వాహకురాలితో మాట్లాడుతున్న కమిషనర్ కిశోర్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సమస్యలను గుర్తించేందుకు ఆళ్లగడ్డ పుర కమిషనర్ పి.కిశోర్ 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. పట్టణంలో అతిపెద్ద శివారు కాలనీల్లో ఒకటిగా ఉన్న కోవెలకుంట్ల రోడ్డుతో పాటు సద్దాం కాలనీ పరిధిలో పర్యటించి పలు సమస్యలను గుర్తించారు. టీపీవో రాణెమ్మ, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు బాలస్వామి, ఇంజినీర్ సెక్షన్ అధికారులతో కలిసి పలు విభాగాలకు చెందిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. కొన్ని చోట్ల ఆక్రమణలను గుర్తించి హెచ్చరికలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా ప్రజలతో ఆయన నేరుగా మాట్లాడారు. వ్యర్థాలను నేరుగా మురుగు కాల్వల్లోకి వదులుతున్న హోటల్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

?: మా కాలనీలో మురుగు వ్యవస్థ సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నాం. కాల్వల్లో మురుగు ముందుకు కదలక దోమలు పెరిగిపోతున్నాయి. –మాబున్ని, కోవెలకుంట్ల రోడ్డు

?: కోవెలకుంట్ల రోడ్డులో ఆక్రమణలతో కాల్వల్లో పూడిక సైతం తీయలేకపోతున్నారు. సమస్య తీవ్రంగా ఉంది. –వెంకట లక్ష్మమ్మ, అశోక్ నగర్

?: సద్దాం కాలనీ పరిధిలోని పలు వీధుల నుంచి వచ్చే మురుగు అంతా ప్రధాన రోడ్డు కల్వర్టు వద్దనే నిలిచిపోతోంది. – రామాంజనేయులు, ఎంవీ నగరం

?: కోవెలకుంట్ల రోడ్డు నుంచి అశోక్ నగర్‌కు మట్టి రోడ్డే ఉంది. ఎన్నో వీధులకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు వేయాలి. – ఖలీల్, సద్దాం కాలనీ

?: మాకు స్థలం ఉంది, కొత్త ఇంటికి దరఖాస్తు ఎలా చేసుకోవాలి. –సుజాత, డిపో రామసుబ్బారెడ్డి వీధి

?: మా ప్రాంతంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. బయటకు పిల్లలను పంపాలంటే భయమేస్తోంది. – హుసేన్ బీ, అభ్యుదయ కాలనీ

?: మా ప్రాంతంలో ఖాళీ స్థలాల్లో ముళ్ల పొదలు పెరిగాయి. దీంతో పాములు సంచరిస్తున్నాయి. – సాలమ్మ, కోవెలకుంట్ల రోడ్డు

ఆక్రమణదారులకు నోటీసులిస్తాం
–పి.కిశోర్, పుర కమిషనర్

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తాం. మురుగు కాల్వల్లో పూడిక తీయిస్తాం. వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం. కుక్కల సమస్యకు చెక్‌పెట్టేందుకు త్వరలోనే 'ఏబీసీ' (ఆనిమల్ బర్త్ కంట్రోల్) కార్యక్రమం ప్రారంభిస్తాం. స్థలం ఉన్న వారు ఇంటి నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తును వారి సమీప సచివాలయాల్లో ఇవ్వవచ్చు.

వైకుంఠ ద్వార దర్శనం.. భక్త పరవశం

శిరివెళ్ల: ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న వెన్నకేశవుడు

ఉయ్యాలవాడ: మాంగల్యం చుట్టుకున్న దేవదాసీమకుడు అనంతశర్మ

చాగలమర్రి: ఆలయం వద్ద బారులుతీరిన భక్తులు

రుద్రవరం: కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వాడవాడలా వైష్ణవ క్షేత్రాలు భక్తజనసంద్రమయ్యాయి. పలు క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. స్వామి వార్ల కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి, కొలిమిగుండ్ల, డోన్, బనగానపల్లి గ్రామీణం, దొర్నిపాడు, రుద్రవరం, కోవెలకుంట్ల, చాగలమర్రి, బేతంచెర్ల, సంజామల, ఉయ్యాలవాడ, ఆళ్లగడ్డ

కొలిమిగుండ్ల: ఉత్తర ద్వారం వద్ద క్యూలో భక్తులు

పేరుసోములలో పూజల్లో కాంగ్రెస్ నాయకుడు బాలయాదవ్

డోన్: వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు

డోన్: పూజలు అందుకున్న వెంకటేశ్వరస్వామి

అవుకు: చెన్నకేశవస్వామి ఆలయంలో అలంకరణ

ఆదర్శ పాఠశాలకు అదనపు బస్సు సర్వీసు
స్పందనకు వందనం

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి ఆదర్శ పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం అదనపు బస్సును ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఇబ్బందులపై 'ఈనాడు'లో ఈ నెల 17న 'మరో బస్సును ఏర్పాటు చేయరూ..' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. దీంతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్పందించారు. ఆర్టీసీ డీఎం శశిభూషణ్‌తో మాట్లాడి ఇప్పుడు నడుపుతున్న రెండు బస్సులకు తోడు మరొకటి ఏర్పాటు చేయించారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రహదారి నిబంధనలు పాటించాలి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: కడప- కర్నూలు 40వ జాతీయ రహదారిలోని శిరివెళ్లమెట్ట వద్ద ఎస్సై చిన్న పీరయ్య యాదవ్, సిబ్బందితో కలిసి మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. శిరస్త్రాణం ధరించని ద్విచక్ర వాహనదారులు, పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు అపరాధ రుసుం విధించారు.

సంక్షిప్త సమాచారం

శిరివెళ్ల: పిల్లల ఎదుగుదలలో టీకాలు కీలకపాత్ర పోషిస్తాయని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు ముఖేష్ కుమార్, ఆంజనేయులు నాయక్ పేర్కొన్నారు. పీహెచ్‌సీలో వైద్యాధికారులు మాట్లాడారు.

పలుకూరు(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ఇష్టపడి చదివితే విజయం సొంతమవుతుందని జేకేఆర్ సంస్థ అధ్యక్షుడు బ్రహ్మానందరావు పేర్కొన్నారు. మండలంలోని పలుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆయన 'మెరుగైన ర్యాంకుకు వంద సూత్రాలు' అనే పుస్తక ప్రతులను పంపిణీ చేశారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, ఏడు నెలల నుంచి మూడేళ్ల లోపు పిల్లలకు సరుకులు అందించేందుకు కోసం ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి అని ఐసీడీఎస్ సీడీపీవో నాగజ్యోతి సూచించారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలోని సమావేశ భవనంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: స్థానిక లెప్రసీ కాలనీలో మంగళవారం ప్రార్థనా సమయంలో నిర్వాహకులు జానప్రభాకర్ సహకారంతో పేదలకు దుప్పట్లు అందజేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం యూటీఎఫ్ అని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ పేర్కొన్నారు. యూటీఎఫ్ ప్యాపిలి మండల శాఖ అధ్యక్షుడు రాజేంద్ర అధ్యక్షతన మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మండల విద్యాధికారులు మహేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లుతో కలిసి యూటీఎఫ్ డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు.

డోన్, న్యూస్‌టుడే: పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందుతుందని విద్యుత్తు ఎస్‌ఈ సుధాకర్‌కుమార్ అన్నారు. మంగళవారం యు.కొత్తపల్లె సబ్‌స్టేషన్‌లో నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు.

ఆళ్లగడ్డ (గ్రామీణం): ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. ఇందుకు జేబీఎస్ కంపెనీ వారు ముందుకు రావడంతో భూమి పూజ చేసినట్లు వైద్యాధికారి స్వాతి తెలిపారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం): దిగువ అహోబిలంలో యోగివేమారెడ్డి అన్నదాన సత్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆళ్లగడ్డ వెంకటసుబ్బారెడ్డి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

పైపునకు మరమ్మతులు.. రోడ్డుకు గాయాలు

మండలంలోని దిగువ అహోబిలం గ్రామంలో ప్రధాన రహదారిలో గుంత ప్రమాదకరంగా మారింది. నీటి పైపు లీకేజీ కావడంతో మరమ్మతులు కోసం సీసీ రోడ్డును ధ్వంసం చేశారు. అయితే దాని సరిగా పూడ్చకుండా కేవలం రాళ్లు వేసి వదిలేశారు. వాహనాలు ఇక్కడ అదుపుతప్పి కింద పడే ప్రమాదముంది. అధికారులు గుంతను పూర్తిగా పూడ్చివేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

వంతెన దిగువ.. ప్రమాదం ఎక్కువ

గుత్తి రోడ్డువైపు ఉన్న ఉపరితల వంతెన దిగువ భాగంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. వంతెన దిగువ భాగంలో వాహనాలు తిప్పుకొనేటప్పుడు ఇతర వాహనాలు అడ్డదిడ్డంగా వెళ్తుండటం వల్ల ప్రమాదకరంగా మారుతోంది. ఆ ప్రాంతంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ప్రమాదాలు జరగకముందే స్పందించాల్సిన అవసరముంది.
– న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

విద్యార్థులకు ఆటంకం

తుడుమలదిన్నె ప్రాథమిక పాఠశాల పరిసరాల్లో రైతులు వ్యవసాయ పరికరాలు ఉంచారు. దీంతో విద్యార్థులు ఆటలు ఆడుకోవటానికి అవకాశం లేకుండా పోయింది. వ్యవసాయ పైపులు, ఇతర పరికరాలు నిల్వ ఉంచటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పాఠశాల పరిశుభ్రత, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వాటిని తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, తుడుమలదిన్నె(ఉయ్యాలవాడ)

జాతీయ స్థాయిలో ప్రతిభ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి యంగ్‌మూడోలో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ సిస్టర్ గీతా అన్నారు. ఇటీవల ముంబయిలో జరిగిన ఈ పోటీల్లో తమ విద్యార్థులు 8 మంది రాష్ట్రం తరఫున పాల్గొని బంగారు, వెండి పతకాలతోపాటు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని గెలుచుకున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు శిక్షకుడు ఓబులేసును అభినందించారు.

పతకాలతో విద్యార్థులు, ప్రిన్సిపల్

టెక్నికల్ కోర్సులకు ఉచిత శిక్షణ

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 3 నెలల సెక్యూరిటీ అనలిస్ట్ కోర్సులకు ఉచిత శిక్షణ కోసం జనవరి 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డా.ఇంద్రావతి మంగళవారం తెలిపారు. కంప్యూటర్ సబ్జెక్టు కలిగి డిగ్రీ లేదా పీజీ, బీఈ, బీటెక్, ఎంఐఎం టెక్ కోర్సులు చేసి 2 ఏళ్ల అనుభవం కలిగిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పత్రాలతో కళాశాలలో హాజరు కావాలన్నారు.

ఉపాధిలో రూ.7 లక్షల అక్రమాలు

అవుకులో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

అవుకు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించిన పనులకు సంబంధించి రూ.6.99 లక్షలు అక్రమాలు జరిగినట్లు అధికారులు నిర్ధారించి ఈ మేరకు రికవరీకి ఆదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 21 గ్రామ పంచాయతీల్లో రూ.10.02 కోట్లు ఖర్చు చేసి 1,016 పనులు చేశారు. దస్త్రాల నిర్వహణలో క్షేత్రసహాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించి దుర్వినియోగమైన నిధులను తిరిగి జమచేయడానికి అధికారులు ఆదేశించారు. అత్యధికంగా మన్నేనాయక్‌తండాలో రూ.15,915, అత్యల్పంగా కునుకుంట్లలో రూ.3,085 దుర్వినియోగమైనట్లు గుర్తించారు. జిల్లా నీటి యాజమాన్యసంస్థ సంచాలకుడు సూర్యనారాయణ, సహాయ నిఘా అధికారి పరమేశ్వరుడు, ప్రాజక్టు అధికారి నరేంద్ర, ఎంపీడీవో రామకృష్ణవేణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారాభివృద్ధికి ప్రభుత్వం అండ

యూనిట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా అధికారులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ (పీఎంఎఫ్ఎంఈ) పథకం ద్వారా లబ్ధిదారుల వ్యాపారాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, ఉద్యానశాఖ డీడీ నాగరాజు, ఎల్‌డీఎం రవీందర్ అన్నారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద కోవెలకుంట్లలో లబ్ధిదారు బొమ్మిరెడ్డి లక్ష్మి రూ.12 లక్షలతో ఏర్పాటు చేసుకున్న నూనె మిల్లు ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. మండలానికి 10 యూనిట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శేఖర్, యూనియన్ బ్యాంకు మేనేజర్ కిరణ్, డీపీఎం బాబూరావు, డీఆర్పీలు రవికుమార్, మద్దిలేటి, వీవోఏలు పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధి దిశగా ఎన్నో విజయాలు సాధించిందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మంగళవారం పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పట్టుదల, కేంద్రప్రభుత్వం మద్దతు రాష్ట్రానికి కొత్త భరోసానిచ్చాయన్నారు. గత కొద్దికాలంగా నిలిచిపోయిన అభివృద్ధి చక్రం ఇప్పుడు తిరిగి వేగంగా తిరుగుతోందని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వం రూ.10,090 కోట్లు చెల్లించిందన్నారు. స్త్రీశక్తి కింద మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని తెలిపారు. ఇంకా పలు పథకాల గురించి వివరించారు.

దాతల సాయం సద్వినియోగం చేసుకోవాలి

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దాతలు సాయాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు రాణించాలని ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇల్లూరుకొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారికి పాఠశాల పూర్వ విద్యార్థులు జాకీర్‌హుసేన్, చంద్రమౌళిలు మంగళవారం రూ.5 వేలు విలువజేసే గ్లౌజ్‌లు వితరణ ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, పీడీ శేఖర్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలపై ఆందోళన

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో ఓ వ్యక్తి చేసిన వ్యాఖ్యలపై ముస్లిం వర్గీయులు మంగళవారం రాత్రి కోవెలకుంట్లలో ధర్నా నిర్వహించారు. వారి సామాజిక వర్గాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. దీంతో ముస్లింలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీఐ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. గ్రామ పంచాయితీ కూడలిలో రోడ్డుపై కూర్చుని ధర్నా చేశారు. వెంటనే సీఐ హనుమంతనాయక్ అక్కడకు చేరుకొని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈలోగా ఆ వ్యక్తి క్షమాపణలు కోరుతూ మరో వీడియోను విడుదల చేయడంతో ముస్లింలు ధర్నాను విరమించుకున్నారు. ఆందోళన నేపథ్యంలో కొద్దిసేపు ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న ముస్లింలు

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

బేతంచెర్ల: 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భద్రతను మరింత కఠినతరం చేసినట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

చౌక దుకాణం సీజ్

ఆర్.జమ్మలదిన్నె(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: ఆర్.జమ్మలదిన్నె రేషన్‌షాపులో నిత్యావసర సరుకుల నిల్వల్లో వ్యత్యాసం ఉండటంతో మంగళవారం తహసీల్దార్ ప్రసాదు బాబు సిబ్బందితో వెళ్లి సీజ్ చేశారు. సరకు నిల్వల్లో తేడాలు గుర్తించి అధికారులు చర్యలు తీసుకున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ హనుమంతనాయక్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని స్కంధ కాలనీకి చెందిన రవికుమార్ 29న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో బాధితుడి చిన్నాన్న వెంకటరామయ్య ఫిర్యాదు చేశారన్నారు.

ప్రసవాలు సరే.. వైద్యులేరీ?
◆ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టుల కొరత

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గతంతో పోలిస్తే ప్రసవాల సంఖ్య పెరిగింది. అయితే వైద్యుల కొరత వేధిస్తోంది. నాలుగు నెలల కిందట ఇక్కడ ప్రసూతి వైద్యులు లేకపోవడంతో ప్రసవాల సంఖ్య పూర్తిగా పడిపోయింది. ప్రతి నెలా సుమారు వంద వరకు ప్రసవాలు చేయాల్సి ఉండగా.. కేవలం 20 నుంచి 30కి తగ్గిపోయింది. ఇక్కడ పనిచేస్తున్న ముగ్గురు గైనకాలజిస్టుల్లో ఒకేసారి ఇద్దరు బదిలీపై వెళ్లడం, మరో వైద్యురాలు సెలవులో ఉండటం ప్రభావం చూపింది. ప్రస్తుతం ఒకరే ఉన్నారు. ఒక పోస్టు ఖాళీగా ఉంది. సెలవుపై వెళ్లిన వైద్యురాలు వస్తే కొంత ఇబ్బందులు తీరుతాయి.

ఆసుపత్రిలో ప్రసవాల వార్డు

సిబ్బంది కొరత ఇలా..

ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులు 24 మందికి గాను 18 మంది మాత్రమే ఉన్నారు. ఇక ల్యాబ్‌లో ఒక పోస్టు ఖాళీగా ఉంది. దంత వైద్యుడు సెలవులో ఉండటంతో సంబంధిత రోగులు ఇబ్బందులు పడుతున్నారు. చర్మ వ్యాధి వైద్యులు ఇద్దరికిగాను ఒకరే ఉన్నారు.

మంత్రి బీసీ చొరవతో..

ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్టు వైద్యుల కొరత ఉందని రోగుల నుంచి ఫిర్యాదులు రావడంతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్పందించి బదిలీపై వెళ్లిన ఓ వైద్యురాలిని తిరిగి ఇక్కడికి రప్పించారు. దీంతో గర్భిణులకు కొంత మేర సేవలు అందాయి. ఇక్కడ వైద్యులు లేకపోవడంతో ప్రసవాల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రూ.వేలకు వేలు ఖర్చుపెట్టి ఆర్థికంగా నష్టపోయారు. ఆసుపత్రిలో శుద్ధ జలం సమస్య ఉండగా మంత్రి సొంత నిధులతో మంచి నీటి సౌకర్యం కల్పించారు. గత నెలలో ఆసుపత్రికి అవసరమైన కంప్యూటర్లు ఇతర వస్తువులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆర్థోపెడిక్ పరికరాలు, ఇతర పరికరాలు వస్తే రోగులకు పూర్తి స్థాయిలో సేవలు అందనున్నాయి.

త్వరలోనే పరికరాలు తెప్పిస్తాం
– ఉమాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్

ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందులను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి తెలియజేశాం. ఆయన చొరవచూపి పలు సౌకర్యాలు కల్పించారు. మరో రెండు నెలల్లో ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల వైద్యపరికరాలు అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే అవసరమైన పరికరాల కోసం ఇండెంట్ పెట్టాం. సిబ్బంది కొరత కూడా తీరనుంది.

(c) eenadu

వీవీఐటీ మహిళా జట్టు..

సీనియర్స్ విభాగంలో కేఎల్‌యూ జట్టు..

జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల జట్టు..

బరిలో దిగి.. విజేతలై నిలిచి..

గుంటూరు క్రీడలు, తాడికొండ: మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల, సీనియర్స్ విభాగంలో కె.ఎల్ విశ్వవిద్యాలయం, మహిళల విభాగంలో వీవీఐటీ విశ్వవిద్యాలయం జట్లు విజేతలుగా నిలిచాయి. రన్నరప్‌గా మహిళల విభాగంలో ఏఎంరెడ్డి కళాశాల, సీనియర్స్ విభాగంలో జేసీ లా కళాశాల, జూనియర్స్ విభాగంలో ఎన్ఆర్ఐటీ జట్లు నిలిచాయి. విజేతలకు జిల్లా ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ బహుమతులు అందజేశారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ సాంబశివరావు, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమాల పని పట్టి.. అభివృద్ధికి దారి చూపి

ఈనాడు తోడుగా.. సమస్యల పరిష్కారం



ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే బృందం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'ఈనాడు-న్యూస్‌టుడే బృందం' ఈ ఏడాది పలు కథనాలు ప్రచురించింది. వరుస కథనాలతో అధికారుల్లో చలనం తెచ్చింది. ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని వాటికి ఓ దారి చూపింది. 2025లో ఈనాడులో వచ్చిన కథనాలతో పలు పనులు పూర్తయ్యాయి.

❖ నాగార్జునసాగర్ బోటింగ్‌కు సంబంధించి లాంచీలు మరమ్మతులకు గురయ్యాయి. పర్యాటకశాఖ అధికారులు పట్టించుకుంటే ఆదాయం వస్తుందని ఆగస్టు ఒకటిన లంగరేసిన పర్యాటకం శీర్షికన కథనంతో సమస్యను వెలుగులోకి తీసుకురావడంతో అధికారుల్లో కదలిక వచ్చింది. రూ.4 లక్షలతో మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తీసుకొచ్చారు.

❖ అమరావతి-బెల్లంకొండ 42 కిలోమీటర్ల రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయి. దీంతో మూడు మండలాల వాసుల అవస్థలను జులై, ఆగస్టులో వరుస కథనాలతో సమస్యను ఆర్‌అండ్‌బీ అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అక్టోబరులో రూ.25 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. పనులు జరుగుతున్నాయి.

❖ దాచేపల్లి-తంగెడ రోడ్డు 18. కి.మీ గుంతలతో వాహనదారులు ఇబ్బందిపడుతుండడంపై వరుస కథనాలకు ప్రభుత్వం స్పందించి రూ.5.70కోట్లు మంజూరు చేయగా అధికారులు పనులు పూర్తి చేశారు.

❖ జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కోడెల స్టేడియం నిర్వహణ కొరవడి అధ్వానంగా ఉంది. నవంబరు 13న 'ఆటస్థలంతో ఆడుకుంటున్నారు' కథనానికి కలెక్టర్ స్వయంగా స్టేడియంలో పర్యటించి, కంపచెట్లు, గడ్డి తొలగించి, చదును చేయించి, పూర్వ వైభవం తెచ్చారు.

❖ చిలకలూరిపేట పోస్టాఫీసు కార్యాలయానికి గతంలో ఎంపీడీవో ఆఫీసు వెనుక స్థలం కేటాయించారు. కానీ నిధుల లేమితో నిర్మించలేదు. అద్దెభవనంలో దశాబ్దాలుగా, సమస్యలతో కొనసాగుతోందని వరుస కథనాలు ఇవ్వడంతో రూ.2.50 కోట్లు మంజూరయ్యాయి. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వచ్చి ఈ ఏడాది శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

❖ సత్తెనపల్లిలోని లక్కరాజుగార్లపాడు రోడ్డులో ప్రభుత్వ డొంక పోరంబోకు 8.12 ఎకరాల భూమిని రియల్ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టడాన్ని దర్జాగా కబ్జా శీర్షికన వెలుగులోకి తీసుకురాగా జేసీ స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేయించారు. కేసు నమోదు చేశారు.

ఉత్తర ద్వార దర్శనం.. మోక్షదాయకం

యడ్లపాడు: సొలసలో రంగనాయకస్వామి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం నుంచి స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు. నరసరావుపేట ఇస్కాన్ మందిరంలో రాధాకృష్ణులను ప్రత్యేకంగా అలంకరించారు. సొలసలోని శ్రీభూసమేత రంగనాయక స్వామి ఆలయంలో పూజలు వైభవంగా నిర్వహించారు. - న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్, యడ్లపాడు, వినుకొండ

నరసరావుపేట: ఇస్కాన్ మందిరంలో దేవతామూర్తుల అలంకరణ

వినుకొండ: దర్శనం కోసం వరుసలో భక్తులు

పత్తి కంటే.. గింజకే ధర

కొరత పేరుతో పెరిగిన డిమాండ్

ఈనాడు, అమరావతి

పత్తికి బహిరంగ మార్కెట్లో ఆశించిన ధర దక్కకపోయినా గింజలకు మాత్రం గరిష్ఠస్థాయిలో పలుకుతోంది. ప్రస్తుతం క్వింటాలు రూ.3,300-రూ.3,400 మధ్య అమ్ముడవుతున్నాయి. సాధారణంగా పత్తి చేతికొచ్చినప్పుడు గింజల లభ్యత పెరిగి ధర తగ్గుతుంది. డిసెంబరులో క్వింటాలుకు రూ.2 వేలకు ఉండేది. ఈసారి అంచనాలు మించి రూ.3వేలు దాటేసింది. ఇదింకా పెరిగే అవకాశం ఉందని మార్కెట్‌వర్గాల అంచనా. భవిష్యత్తులో కొరత ఏర్పడుతుందన్న భావనతో ధరలు పెరుగుతున్నాయని విశ్లేషిస్తున్నారు.

సాగు, దిగుబడులు తగ్గడమే కారణం... ✦ దేశవ్యాప్తంగా పత్తి సాగు తగ్గిపోవడం, దిగుబడులు పడిపోతుండడంతో పత్తి గింజలకు కొరత ఏర్పడొచ్చని అంచనా. మొత్తం పత్తి పంటలో గింజల ఉత్పత్తి మూడో వంతు వరకు ఉంటుంది. ✦ రెండు తెలుగు రాష్ట్రాల్లో జనవరి తరువాత కూడా పంట కొనసాగితే కొంతమేర గింజలు వచ్చేవి. ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ✦ ప్రైవేటు వ్యాపారుల వద్ద పత్తి, గింజల లభ్యత తగ్గిపోయింది. ✦ సీసీఐ దగ్గర మాత్రమే గింజలు ఉన్నాయి. ఇది ఆన్‌లైన్‌లో వేలం విధానంలో విక్రయిస్తోంది. ✦ ఏటాకంటే ఈసారి లభ్యత 20 నుంచి 30 శాతం తగ్గొచ్చన్న అంచనాల నేపథ్యంలో పోటీ పెరిగింది. ✦ ఎప్పుడూ లేనివిధంగా ఈసారి గింజలను శీతల గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ✦ నాణ్యమైన గింజలను మహారాష్ట్ర, గుజరాత్ వ్యాపారులు ఎక్కువగా సేకరిస్తున్నారు. ✦ తెలంగాణ నుంచి మనరాష్ట్రంలోని ఆయిల్ మిల్లులకు ఏటా మాదిరిగా పత్తి గింజలు రావడం లేదని యజమానులు చెబుతున్నారు.

మిల్లులకు ముడిసరకు ..

రాష్ట్రంలో పత్తి నూనె మిల్లులకు ప్రధాన ముడిసరకు గింజలు. నవంబరు నుంచి ఏప్రిల్ వరకే లభ్యమవుతాయి. మిగిలిన పంటల మాదిరిగా శీతల గోదాముల్లో నిల్వ చేసి తరువాత వాడుకునేందుకు వీలు లేదు. అందువల్లనే నవంబరు-ఏప్రిల్ వరకే గింజల సీజన్‌గా పరిగణిస్తారు. ఈసారి వాతావరణ పరిస్థితుల వల్ల దిగుబడులు క్షీణించాయి. ధరల సమస్య వల్ల ఎక్కువమంది రైతులు పత్తిని డిసెంబరులోనే తొలగించి మొక్కజొన్న, శనగ తదితర పంటలు సాగు చేశారు. ఇది పత్తి నూనె మిల్లులకు సంకటంగా మారింది.

బయోమెట్రిక్‌తో జీవన ప్రమాణ్

సత్తెనపల్లి, నాదెండ్ల, న్యూస్‌టుడే

వేలిముద్రలు పడని వారికి ఐరిస్‌తో జీవన ప్రమాణ్ నమోదు

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తాము జీవించి ఉన్నట్లు జీవన ప్రమాణ్ పత్రాన్ని ఖజానా శాఖ కార్యాలయాల్లో అందిస్తేనే పింఛనుతో పాటు అన్నిరకాల ప్రోత్సాహకాలు అందుతాయి. జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి నెలాఖరులోపు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. అవగాహనతో సులువుగా.. జీవన ప్రమాణ్ ధ్రువపత్రాన్ని సమర్పించవచ్చు.

అదెలాగంటే.. ❖ జీవన ప్రమాణ్ యాప్ ద్వారా ప్రభుత్వ పెన్షనర్లు బయోమెట్రిక్ వేలిముద్ర లేదా ఐరిస్ విధానంలో ధ్రువీకరించుకోవచ్చు. లేదంటే ఆధార్ కార్డు, చరవాణితో సమీప ఖజానా, తపాలా, మీసేవా కేంద్రాలకు వెళ్లి పత్రాల్ని ఆన్‌లైన్లో సమర్పించవచ్చు. మంచంపై కదల్లేనిస్థితిలో ఉండి జీవన్ ప్రమాణ్ సేవలకు దరఖాస్తు చేసుకుంటే తపాలా ఉద్యోగులే ఇంటికొచ్చి బయోమెట్రిక్ తీసుకుంటారు.

❖ జిల్లాలోని సత్తెనపల్లి, చిలకలూరిపేట, గురజాల, నరసరావుపేట, పెదకూరపాడు, పిడుగురాళ్ల, రాజుపాలెం, వినుకొండ, మాచర్లలో ఉప ఖజానా కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో 11 వేలకు పైబడి రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు ఉన్నారు. సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల, చిలకలూరిపేటలోని కార్యాలయాల పరిధిలో వెయ్యి నుంచి 1,500 మంది వరకు నమోదయ్యారు. వీరికి సేవలందించేందుకు స్థానిక పెన్షనర్స్ కార్యాలయాల్లో జీవన ప్రమాణ్ ఆన్‌లైన్, ఐరిస్ ద్వారా ధ్రువీకరణకు ఏర్పాట్లు చేశారు.

నిర్ణీత గడువు లోపు ఖజానా కార్యాలయాల్లో జీవన ప్రమాణ పత్రాలు సమర్పించకుంటే పింఛను నిలిచిపోయే ప్రమాదం ఉంటుందని అవగాహన కల్పిస్తున్నట్లు సత్తెనపల్లి తాలుకా పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు లక్ష్మీనారాయణ, ప్రసాద్ తెలిపారు.

విధులకు డుమ్మా కొట్టిన వారికి షోకాజ్ నోటీసులు

ఈనాడు కథనానికి స్పందన

వినుకొండ రూరల్: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో రవి హెచ్చరించారు. వినుకొండ మండలం ఏనుగుపాలెం పీహెచ్‌సీలో ఈనెల 29న ఒక్కరు తప్ప సిబ్బంది విధుల్లో లేకపోవడం, గ్రామాల్లోని ఉప కేంద్రాలన్నింటికీ తాళాలు వేయడంపై ఈనెల 30న 'సోమవారం వైద్యానికి సెలవు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించి మంగళవారం ఏనుగుపాలెం వచ్చి విచారణ నిర్వహించారు. ఇంత జరుగుతున్నా వైద్యులు ఏమి చేస్తున్నారని, సిబ్బందిని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత లేదా? అని నిలదీశారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కుదరదని, సమయపాలన పాటించాల్సిందేనని హెచ్చరించారు. స్థానిక వైద్యశాలతో పాటు వినుకొండ కోలొకేటెడ్ వైద్యశాలల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది, ఉప కేంద్రాలకు తాళాలు వేసిన సిబ్బంది దీనిపై వివరణ ఇవ్వాలని సంజాయిషీ నోటీసులు జారీ చేశారు.

వైద్యులను విచారిస్తున్న డీఎంహెచ్‌వో రవి

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

- కలెక్టర్ కృతికాశుక్లా

నరసరావుపేట అర్బన్: జిల్లా అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనించేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లాలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు, 2025లో సాధించిన ప్రగతి, జిల్లా సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈనెల 18న ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ప్రగతికి సంబంధించిన 13 సూచికల్లో జిల్లా రెండోస్థానం, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రకటించారన్నారు. జిల్లాకు వచ్చే నిధులు పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని మరిన్ని నిధులు ఇతర జిల్లాల నుంచి కేటాయించాలని కోరామన్నారు. వ్యవసాయ రంగంలో 40వేల ఎకరాలు అదనంగా సాగు చేసినట్లు తెలిపారు. సాగర్ జలాశయం నీటితో చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాలు 4.6 మీటర్ల ఎత్తుకు పెరిగాయన్నారు. రైతులు ఉద్యానపంటలను సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రగతిశీల రైతు కార్యక్రమం కింద జిల్లాలో ప్రతి గ్రామంలో ఒక రైతును ఎంపిక చేసి లాభసాటి వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినియోగంపై అవగాహన కల్పిస్తామన్నారు.

ఆరు నెలల్లో జిల్లాకు పరిశ్రమలు

రానున్న ఆరు నెలల్లో 6 బయోగ్యాస్ ప్లాంట్లు జిల్లాకు వస్తున్నాయన్నారు. రిలయన్స్ సంస్థకు 500 ఎకరాలు భూమిని ఇచ్చామన్నారు. సీఐఐ సదస్సులో పలు ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయన్నారు. పర్యాటక రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సాగర్ నుంచి చీరాల వరకు టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో జనవరి 2 నుంచి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ఉంటుందన్నారు.

జిల్లాలో 9 వేల ఎకరాల భూసమీకరణ

రాజధాని అమరావతి కోసం జిల్లాలో 9వేల ఎకరాలు భూసమీకరణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొండమోడు-పేరేచర్ల జాతీయ రహదారి, 167ఎ, 544డి వినుకొండ-గుంటూరు రహదారి విస్తరణతో జిల్లా రూపురేఖలు మారుతాయన్నారు. రోడ్ల అనుసంధానంతో పరిసర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయన్నారు. రాజధాని ప్రభావంతో పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాలు, జిల్లా కేంద్రం కారణంగా నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. 167ఎ భూసేకరణకు సంబంధించి కోర్టు తీర్పునకు లోబడి పరిహారం అందజేస్తామన్నారు.

పట్టాలెక్కిన ప్రగతి.. పనుల్లో పురోగతి

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: పాలన, అభివృద్ధిపనుల పరంగా జిల్లాకు 2025 సంవత్సరం కలిసొచ్చింది. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు పెద్ద ప్రాజెక్టుల చిక్కుముడులు వీడడమే కాకుండా పనులు ప్రారంభోత్సవానికి నోచుకుని పురోగతిలో ఉండటం విశేషం. రెండు దశాబ్దాలుగా కలగా ఉన్న వరికపూడిశెల ఎత్తిపోతల, కొండమోడు-పేరేచర్ల జాతీయ రహదారి పనులకు అడ్డంకులు తొలగిపోయి ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని మాచర్ల ఎత్తిపోతల జలపాతం వద్ద జిప్‌లైన్ పనులు జోరందుకున్నాయి.

❖ ఈ ఏడాది జూన్‌లో కొండమోడు-పేరేచర్ల జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. జాతీయ రహదారి 167ఏజీ విస్తరణలో భాగంగా మన జిల్లాలో 49 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయి. భూసేకరణ ఇతర అన్నీ కలిపి మొత్తం రూ.881.61 కోట్లతో పనుల్ని కేంద్రం చేపడుతోంది. పిడుగురాళ్ల సమీపం కొండమోడు నుంచి గుంటూరు జిల్లా పేరేచర్ల వరకు రోడ్డు ఇరుకుగా, గుంతలతో ఉండేది. హైదరాబాద్ వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. కొన్నేళ్లుగా విస్తరించాలని ప్రతిపాదనలు, గతేడాది శంకుస్థాపన చేసినా పనులు మొదలుకాలేదు. రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేలా గుత్తేదారు పనులు దక్కించుకుని చేస్తున్నారు.

❖ దశాబ్దాలుగా పలుమార్లు శంకుస్థాపనలకే పరిమితమై ఎన్నికల అస్త్రంగా ఉండే వరికపూడిశెలకు ఈ ఏడాదే మోక్షం కలిగింది. జులైలో రూ.14 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖకు చెల్లించడంతో భూసేకరణకు అడ్డంకులు తొలగి పనులు ప్రారంభమయ్యాయి. నవంబరు నుంచి హద్దు రాళ్లు వేసి పనులు చేస్తున్నారు.

❖ చిలకలూరిపేట బైపాస్ ఈ ఏడాది అందుబాటులోకి వచ్చింది.

❖ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రం దర్శన్ 2.0 కింద రూ.25 కోట్లు మంజూరు చేసింది. అంతేకాకుండా రూ.కోటితో మాచర్ల ఎత్తిపోతల జలపాతం వద్ద అందాలను వీక్షించేందుకు జిప్‌లైన్ పనులు సాగుతున్నాయి.

❖ రాజధాని అమరావతికి సంబంధించి అవుటర్ రింగ్ రోడ్డు, రైల్వే లైను జిల్లా మీదుగా వెళ్లేలా అలైన్‌మెంట్ రూపొందించారు. దీనికి సంబంధించి అమరావతి, పెదకూరపాడు మండలాల్లో భూసేకరణ జరుగుతోంది.

పేట బైపాస్ భూసేకరణకు తొలగిన అడ్డంకులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: నరసరావుపేట బైపాస్ రహదారి పనులకు అడ్డంకులు తొలగినట్లే. భూసేకరణ విషయంలో ముందుకెళ్లొచ్చని ప్రభుత్వానికి అనుకూలంగా హైకోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారి 167ఏడీకి సంబంధించి పనులు చిలకలూరిపేట వరకే పూర్తయ్యాయి. చిలకలూరిపేట నుంచి నకరికల్లు వరకు మొదలు కావాల్సి ఉన్నా నరసరావుపేట బైపాస్ విషయంలో పరిహారం విషయంలో స్థానిక రైతులు కొందరు హైకోర్టుకు వెళ్లారు. దీంతో రెండేళ్లుగా పనులు ఆగిపోయాయి. కోర్టు కేసుల్ని త్వరగా పరిష్కరించుకోవాలని కేంద్రం సూచన మేరకు జిల్లా అధికారులు చొరవ చూపారు. కొత్త ఏడాదిలో పనులు పట్టాలెక్కనున్నాయి.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
పల్నాడు జిల్లా శాఖ
నరసరావుపేట - 522 601

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వారు ఆర్.ఈ.సీ. ఫౌండేషన్ సహకారంతో పల్నాడు జిల్లాలో మూడు సంవత్సరాల కాలానికి అమలు చేయనున్న "మీ ఇంటికి - మీ డాక్టర్" ప్రాజెక్ట్ కోసం ఈ కింది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1. డాక్టర్ - అర్హత: ఎం.బి.బి.ఎస్/ఎం.డి., నెలవారి వేతనం రూ. 80,000/-
2. నర్స్ - అర్హత: జి.ఎన్.ఎమ్./బీఎస్సీ, నెలవారి వేతం రూ. 25,000/-
3. ఫార్మసిస్ట్ - అర్హత: బి.ఫార్మా/డిప్లమో ఇన్ ఫార్మసీ, నెలవారి వేతనం రూ. 18,000/-
4. డ్రైవర్ - అర్హత: హెవీ వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, కనీసం ఐదు సంవత్సరాల అనుభవం అవసరం. నెలవారి వేతనం రూ. 18,000/-

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయో-డేటాతో కూడిన దరఖాస్తులను
palnaduredcrosssociety@gmail.com
redcrossap@gmail.com
అనే ఈమెయిల్ ఐడీలకు 15 జనవరి 2026 లోపు పంపవలసిందిగా కోరడమైనది.

జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఐ.ఆర్.సి.ఎస్., పల్నాడు జిల్లా

INDIAN RED CROSS SOCIETY
PALNADU DISTRICT BRANCH
NARASARAOPET - 522 601

Applications are invited for the posts of
1) Doctor with the qualification of MBBS/ MD, with a Monthly remuneration Rs. 80,000/-
2) Nurse with Qualification of GNM/ B.Sc., with a monthly remuneration Rs. 25,000/-
3) Pharmacist with qualification of B.Pharma/ Diploma in Pharmacy, with a monthly remuneration of Rs. 18,000
4) Driver with licence for driving heavy vehicles with five years experience with a monthly remuneration of Rs.18,000/- for the "MEE INTIKI - MEE DOCTOR" project to be implemented in Palnadu District, by the IRCS A.P. State Branch with the Support of the REC Foundation for a period of three years.

Application with Bio - Data may be sent in the email ids of
palnaduredcrosssociety@gmail.com
redcrossap@gmail.com
by January 15th, 2026

District Collector & President, IRCS, Palnadu District

ముగిసిన పిన్నెల్లి సోదరుల కస్టడీ

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: రెండురోజుల పిన్నెల్లి సోదరుల పోలీసు కస్టడీ మంగళవారంతో ముగిసింది. నెల్లూరు కేంద్ర కారాగారంలోనే మాచర్ల గ్రామీణ పోలీసులు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని సోదరుడు వెంకట్రామిరెడ్డిని విచారించారు. తెదేపా నేతల జంటహత్య కేసులో ఏ6, ఏ7గా వారిద్దరు రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. పలు ప్రశ్నలు రాబట్టాలనుకున్నా.. అన్నిటికీ తెలియదు, మాకు సంబంధం లేదు.. గుర్తులేదనే సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవెల్ -3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్). ముంబాయి - 400051, ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: https://www.shriramfinance.in/auction
రీజనల్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032.
కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 & బ్రాంచ్ ఆఫీస్: మెయిన్ రోడ్, వినుకొండ.

శ్రీ బిజ్జం వేణుగోపాలరెడ్డి గారికి చెందిన స్థిరాస్తుల వేలం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) & 8(6) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా 'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్'కు తనకా వుంచిన/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు 'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్' (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే స్వాదీనం చేసుకోబడినవి మరియు దిగువ పట్టికలో పేర్కొనబడిన విధంగా సదరు ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయి రాబట్టుకొనుటకు ది.31-01-2026 న ఉ॥ 11.00 గం॥ల నుండి మ. 1.00 గం॥ల మధ్య "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. ఋణగ్రహీతలు, హామీదారుల వివరములు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎంకంబరెన్స్‌లు, స్వాదీనత రకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మరియు బిడ్ పెంపుదల దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రస్తుల / సహ ఋణగ్రస్తులు / హామీదారులు / తనఖాదారుల పేరు	తేదీ & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	శ్రీ బిజ్జం వేణుగోపాల రెడ్డికి చెందిన ఆస్తి వివరాలు	ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇ.ఎం.డి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) బిజ్జం వేణుగోపాలరెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి, డి.నెం.1/167, బ్రాహ్మణపల్లి, వినుకొండ, గుంటూరు-522647. 2) బిజ్జం సుకన్య, భర్త: వేణుగోపాల రెడ్డి, డి.నెం.1/167, గ్రామ ఎంట్రన్స్, బ్రాహ్మణపల్లి, వినుకొండ, గుంటూరు-522647. 3) దొడ్డా శ్రీనివాసరెడ్డి, తండ్రి: దొడ్డాపెద్ద యోగిరెడ్డి, డి.నెం.1-141, మెయిన్ బజార్, విఠంరాజుపల్లె, బ్రాహ్మణపల్లి, గుంటూరు-522647.	చెల్లించాల్సిన మొత్తం లోన్ నెం. VNKN3TF2211290002 కు గాను లోన్ అగ్రిమెంట్ నెం ప్రకారం ది.20-05-2025 నాటికి రూ.43,66,853/- (అక్షరాల నలభైమూడు లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు. డిమాండ్ నోటీసు ది.20-05-2025	పల్నాడు జిల్లా(పూర్వం గుంటూరు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ జిల్లా, వినుకొండ మండలం, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతి ఏరియా, బ్రాహ్మణపల్లి గ్రామం, డి.నెం.118/ఎ మరియు రెవిన్యూ రికార్డుల ప్రకారం బ్రాహ్మణపల్లి యొక్క డి.నెం.118/ఎ1 నందలి ఎ.0.43 సెంట్లు లేదా 2081.2 చ॥గ॥ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు : బాట, పడమర : మారం కాసిరెడ్డి వగైరాల యొక్క స్థలం, ఉత్తరం : ఏరువ రామిరెడ్డి వగైరాల యొక్క భూమి, దక్షిణం : బిజ్జం కృష్ణారెడ్డి యొక్క భూమి. పైన తెలిపిన హద్దుల మధ్య ఎ.0.43 సెంట్లు లేదా 2081.2 చ॥గ॥లు విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి వినుకొండ యస్ఆర్ఒ లోని దస్తావేజు నెం.4256/2012కు చెందినది). రిజర్వు ధర మొత్తం : రూ.93,65,400/- (అక్షరాల తొంభై మూడు లక్షల అరవైఐదు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) ధరావత్తు సొమ్ము : రూ.9,36,540/- (అక్షరాల తొమ్మిది లక్షల ముప్పైఆరు వేల ఐదు వందల నలభై రూపాయలు మాత్రమే) బిడ్ బిడ్ పెంపుదల : రూ. 25,000/- మరియు ధరావత్తు సొమ్ము చెల్లించుటకు చివరి తేది : 30-01-2026, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయబడుతుంది.	31-01-2026 సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥1.00 గం॥ల మధ్య	శ్రీ కాశీ వీరాంజనేయులు 9885888929 కస్టమర్ కేర్ : 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేదీ: 29-01-2026, వరకు సమయం : ఉ॥11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఇ-వేలం ప్రక్రియపై శిక్షణ మొ॥లగు వాటి గురించి సహాయం కోరే ఆసక్తిగల బిడ్డర్లు మెస్సర్స్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ నందు శ్రీ గౌరవ్ నంబూద్రి, ఫోన్: 9833922941, ఇ-మెయిల్: gaurav.n@samil.in నందు సంప్రదించవచ్చును మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా వివరాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, శ్రీ కాశీ వీరాంజనేయులు, ఫోన్: 9885888929 నందు ఆఫీసు పనిదినములలో సంప్రదించవచ్చును. ఎటువంటి కారణములు చూపకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం ప్రక్రియ మా ఇ-వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home)లో నిర్వహించబడుతుంది. టెండరు సమర్పించు స్థలం/బిడ్ ఫారం/టెండరు ఫారం ఓపెన్ & వేలం గురించిన వివరములకు వెబ్‌సైటును సందర్శించగలరు. అమ్మకం యొక్క వివరణాత్మకమైన నియమ నిబంధనల & షరతుల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ https://eauctions.Samil.in/homeలో పొందుపరచబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

ప్రదేశం : గుంటూరు, తేది : 29-12-2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఫ్యాక్షన్‌పై ఉక్కుపాదం.. అల్లర్లు తగ్గుముఖం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, మల్లమ్మసెంటర్

నిరుడితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో శాంతిభద్రతల పరంగా చాలా మెరుగయ్యామని, సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌పై దృష్టి పెట్టి, సీసీ కెమెరాలు, డ్రోన్ల వినియోగం పెంచామని ఎస్పీ కృష్ణారావు అన్నారు. వార్షిక నివేదికపై మంగళవారం ఎస్పీ కార్యాలయంలో మాట్లాడారు. గతేడాది 622 కేసుల్లో శిక్షలు పడితే.. ఈసారి 862 కేసుల్లో నిందితులకు జైలుశిక్ష పడిందన్నారు.

ఫ్యాక్షన్ తగాదాలు తగ్గుముఖం.. ❖ జిల్లాలో 11 మండలాల్లోని 41 గ్రామాల్లో గతేడాది 28 ఫ్యాక్షన్ ఘటనలు చోటుచేసుకోగా.. ఈ ఏడాది 8కే పరిమితం. 15 మంది రౌడీషీటర్లకు శిక్షలు ఖరారయ్యాయి. 2024లో 157 అల్లర్లు జరిగితే ఈ ఏడాది 18 మాత్రమే జరిగాయి. ❖ సైబర్ నేరాలు జిల్లాలో 2024లో 13 కేసులు నమోదైతే.. ఈ ఏడాది 22 నమోదయ్యాయి.

పెరిగిన రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు

మహిళలపై వేధింపుల పర్వం..

ఈ ఏడాది మహిళలపై వేధింపులు, దాడులు పెరిగాయి. అత్యాచారం కేసులు అయితే తగ్గాయి. పోక్సో కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కుటుంబంలో భార్యాభర్తల తగాదాలు పెరిగాయని, ఈ నేపథ్యంలో వారిపై దాడులు, వేధింపులు ఎక్కువయ్యాయని పోలీసులు చెబుతున్నారు.

కేసులు	2024	2025	శాతం
అత్యాచారం	32	26	–18.75
పోక్సో	50	73	+ 46
దాడులు	150	154	+ 2.66
వేధింపులు	299	350	+ 17

దొంగతనాలు పెరిగి.. రికవరీ తగ్గింది

నిరుడితో పోలిస్తే ఈ ఏడాది దొంగతనాలు పెరిగాయి. రికవరీలో పోలీసుశాఖ వైఫల్యం ఉన్నట్లు వార్షిక నివేదిక చెబుతోంది. 2024లో దొంగతనాల పరంగా రూ.6.33 కోట్లు ప్రజలు పోగొట్టుకుంటే రూ.3.46 కోట్లు రాబట్టారు. ఈ ఏడాది 6.24 కోట్లు నష్టం వాటిల్లితే, రూ.2.99 కోట్లే రికవరీ చేశారు.

ఏడాది	కేసులు	గుర్తింపు	రికవరీ శాతం
2024	520	334	64.23
2025	598	289	48.33

✷ ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు జిల్లాలో ఎక్కువ జరిగాయి. అందులో మృతులు కూడా అధికంగా ఉన్నారు. వారిలో ద్విచక్ర వాహనదారులే ఎక్కువ. రోడ్డు ప్రమాదాలు తగ్గించాల్సిన బాధ్యత పోలీసుశాఖపై ఉందని నివేదిక చెబుతోంది.

రోడ్డు ప్రమాదాలు	2024	2025	శాతం
మృత్యువాత పడినవి	347	366	+5
గాయాలైనవి	265	297	+12

(c) eenadu

'మాట నిలుపుకొన్న ఘనత మాదే'

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళలు, రైతులకు సూపర్‌సిక్స్ హామీలిచ్చి ఎన్నికల్లో విజయం సాధించాక వాటిని నెరవేర్చి మాట నిలుపుకొన్న ఘనత కూటమి ప్రభుత్వానిదని తెదేపా జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ సైదా అన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2025లో ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేందుకు సమావేశమైనట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో 60 విజయాలు సాధించినట్లు పేర్కొన్నారు. [illegible] పంచాయతీరాజ్ వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చారు. విశాఖ టీసీఎస్, గూగుల్, ఇన్ఫోసిస్ సంస్థలను తీసుకురావడంలో మంత్రి లోకేశ్ కీలకపాత్ర పోషించారన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారన్నారు. దివ్యాంగులు, చేనేత, మత్స్య, గీత కార్మికులు ఇలా అన్ని వర్గాలకు న్యాయం చేసినట్లు వెల్లడించారు. గత వైకాపా పాలనలో ఇచ్చిన మొత్తం తాము ఏడాదిలో అందజేశామన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు. సమావేశం అనంతరం ఆయన పార్టీ కార్యాలయానికి వచ్చారు. [illegible] కార్యాలయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ సైదా

కఠోర సాధన చేసి.. కబడ్డీలో మెరిసి..

పేదింటి బిడ్డల పతకాల వేట

సాధన చేస్తున్న క్రీడాకారులు

నరసరావుపేట క్రీడలు, మాచర్ల, న్యూస్‌టుడే

కఠోర సాధన, పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని నిరూపిస్తున్నారు వీరు. గ్రామీణ ఆటను మెరుగు పరుచుకుంటూ ప్రతి పోటీలో పతకాలు సాధిస్తున్నారు. పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని రుజువు చేస్తూ విశ్వవిద్యాలయం, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమకు జన్మనిచ్చిన గ్రామాలకు, విద్యాబుద్ధులు నేర్పుతున్న సంస్థలకు పేరు తెస్తున్నారు. తాజాగా కర్నూలు జిల్లా పంచలింగాలలో ముగిసిన అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికైన సీనియర్ పురుషుల కబడ్డీ జట్టుకు వీరు ప్రాతినిధ్యం వహించారు.

పీడీ కావాలని లక్ష్యం

రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పి.కార్తిక్ కబడ్డీలో డిఫెండర్‌గా పాయింట్లు తీసుకురావడంలో నేర్పరిగా పేరు తెచ్చుకున్నాడు. 2018లో ఏఎన్‌యూ విశ్వవిద్యాలయానికి, 2025లో తెలంగాణలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పురుషుల జట్టుకు ఎంపికయ్యాడు. అంతేగాక సీనియర్ జిల్లా జట్టుకు రెండుసార్లు ఎంపికయ్యాడు. భవిష్యత్తులో క్రీడా కోటాలో పీడీ కావాలన్న లక్ష్యం పెట్టుకుని నిత్యం సాధన చేస్తున్నాడు.

ఆల్‌రౌండర్‌గా గుర్తింపు

పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన వి.ఇమ్మాన్యుయేల్‌కు కబడ్డీ అంటే ఇష్టం. ఆల్‌రౌండర్‌గా మెరుపులు మెరిపిస్తున్నాడు. 2023, 2024లో ఏఎన్‌యూ విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికయ్యాడు. 2024లో తన జట్టును క్వార్టర్ ఫైనల్ వరకు తీసుకొచ్చాడు. సీనియర్ నేషనల్ జట్టుకు ఎంపికై మహారాష్ట్రలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటాడు. ఆర్మీలో ఉద్యోగ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు.

జాతీయ జట్టులో ఆడాలని..

దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామానికి చెందిన ఎం.నంద కృష్ణ రైడర్‌గా డిఫెండర్‌గా జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. 2024లో ఏఎన్‌యూ విశ్వవిద్యాలయం కబడ్డీ జట్టుకు, 2024 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఇండియా జట్టుకు ఆడాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాల నుంచి మహారాష్ట్రలో [illegible] అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు.

చిన్నతనం నుంచి ఆటే ప్రాణం

మాచర్లకు చెందిన చదలవాడ ధనుష్‌కు చిన్నతనం నుంచి కబడ్డీ అంటే ఇష్టం. ఆల్‌రౌండర్‌గా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. 2025లో యువ ఆంధ్ర సిరీస్‌కు, 2024లో ఒంగోలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ప్రోకబడ్డీ జట్టుకు ఎంపిక కావాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నాడు.

Andhra Pradesh Medical Services & Infrastructure Development Corporation

Amaravathi Road, Guntur. CELL No. 9550426321.

CORRIGENDUM

Postponement of Tender Opening In Continuation of this office Tender Notice No.16/EE/APMSIDC/GNT/2025-26/Equipment, Dt. 27-12-2025.

In the above Tender Notice, for the work "Supply and installation of the certain equipment for Community Health Center at Macherla in Palnadu District" is postponed due to administrative grounds as detailed below. All other conditions stipulated in the Tender Notice remains unaltered.

Description	Earlier Schedule	Revised Schedule
Bid document issuing start date.	27-12-2025 10.30am On words	27-12-2025 10.30am On words
Last date & time for receipt of bids	03-01-2026 upto 11.00am	12-01-2026 upto 3.00pm
Price Bid opening of date	03-01-2026 upto 11.30am	12-01-2026 upto 3.30pm

Sd/-Sri M.H Naik, Executive Engineer, APMSIDC Dvn., Guntur.

ప్రశాంతతకు భంగం వాటిల్లనీయొద్దు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: కొత్త ఏడాది ప్రారంభ వేడుకలను ప్రజలు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించుకోవాలని ఎస్పీ బి.కృష్ణారావు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయం విడుదల చేసిన ఓ ప్రకటనలో జిల్లా వాసులకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబరు 31న రాత్రి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, రోడ్లపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ కార్యక్రమాలు నిర్వహించేవారు తప్పనిసరిగా పోలీసుశాఖ నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. రహదారులపై టపాసులు, బాణసంచా కాల్చరాదన్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగి ఇబ్బందులు ఎదురైతే వెంటనే 112కు సమాచారం ఇవ్వాలన్నారు. సురక్షిత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.

SHRIRAM శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

[illegible]

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

[illegible]

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఏవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 29-12-2025 అధీకృత అధికారి

ప్రదేశం: మార్కాపూర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకోం

దాచేపల్లి స్టేషన్ పరిసరాలు పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణారావు

దాచేపల్లి, న్యూస్‌టుడే: చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం దాచేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రికార్డులు, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను శ్రద్ధగా విని, వృద్ధులు, నిరుపేదలు, మహిళలకు తొలి ప్రాధాన్యతతో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పనిచేయని సీసీ కెమెరాలకు వెంటనే మరమ్మతులు చేయించాలని, హైవేలు, స్టేషన్ పరిసరాలు, నేర ప్రాంతాల్లో నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. నేర నియంత్రణతోపాటు గంజాయి అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అనంతరం పొందుగల, తంగెడ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ఎస్పీ తనిఖీ చేశారు. సీఐ భాస్కర్, ఎస్సైలు పాపారావు, ఖాసీంవలి పాల్గొన్నారు.

గోకులం నిర్మాణాలు వేగవంతం చేయాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకం కింద రెండో విడత చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని డ్వామా పీడీ పి.సిద్ధలింగమూర్తి తెలిపారు. శావల్యాపురంలో నిర్మాణంలో ఉన్న షెడ్లను ఆయన మంగళవారం పరిశీలించి మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 912 షెడ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామని ఇప్పటి వరకు 365 నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, వీటి పనులను మరింత వేగంగా చేపట్టి నిర్ణీత సమయం లోగా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయనతో పాటు ఏపీవో పి.వి.ఆంజనేయులు, సిబ్బంది లావణ్య, అశోక్, క్షేత్ర సహాయకుడు చెరుకూరి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

రెండుగా చీలిన సీసీ రోడ్డు పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: వైకాపా పాలకుల ధన దాహం... కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. కారణంగా నరసరావుపేట ఎనిమిదో వార్డులోని వెంకటరెడ్డినగర్ ప్రాంతంలో 2023లో నిర్మించిన సీసీ రోడ్డు రెండేళ్లకే పగుళ్లిచ్చింది. దీనిపై 'ఈనాడు'లో 'రెండేళ్లకే రెండుగా చీలింది' శీర్షికన ఈనెల 30న ప్రచురితమైన కథనానికి కమిషనర్ రవికుమార్ స్పందించారు. సీసీ రోడ్డును మంగళవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ సమయంలో బేస్‌లో నాణ్యత తక్కువగా ఉండటం వల్ల రోడ్డు దెబ్బతిందని, నాణ్యత విభాగం అధికారులతో దీనిపై తనిఖీ చేయించి, అప్పటి గుత్తేదారును పిలిపించి తిరిగి రోడ్డుకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట డీఈ రఫీ, ఏఈ జ్యోతి ఉన్నారు.

636.05 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

నిల్వ పరిశీలిస్తున్న బృంద సభ్యులు ఏడీఏ మురళీకృష్ణ, వ్యవసాయాధికారి వెంకట్రావు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎరువుల దుకాణాలు, గోదాముల్లో ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రూ.2.31 కోట్లు విలువ చేసే 636.05 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపి వేయగా, రూ.44.63 లక్షలు విలువ చేసే 160.9 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసి, రెండు 6ఏ కేసులు నమోదు చేసినట్లు జిల్లా వ్యవసాధికారి ఎం.జగ్గారావు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఏడీఏ మురళీకృష్ణ, వ్యవసాయాధికారి కె.వెంకట్రావుతో కూడిన ప్రత్యేక బృందం రెండ్రోజులుగా జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ ఎరువుల వ్యాపారులు అధిక ధరలకు అమ్మినా, అవసరం లేని ఉత్పత్తులు అంట గట్టినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు బస్తాపై ఎమ్మార్పీ ధరలు చూసుకుని చెల్లించాలన్నారు. నానో డీఏపీ, యూరియా సంప్రదాయ ఎరువులకు నూరుశాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 10,270 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఎక్కడైనా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే స్థానిక ఏడీఏ, ఏవోల దృష్టికి తీసుకురావాలన్నారు.

రసవత్తరంగా ఒంగోలు జాతి ఎడ్ల పోటీలు

విజేతకు నగదు, జ్ఞాపిక అందజేస్తున్న చదలవాడ, మాణిక్యరావు, పార్టీనేతలు

సత్తా చాటుతున్న ఎడ్లు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయంలో ఎడ్ల పందేలు భాగమని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, గుంటూరు, పల్నాడు జిల్లాల తెదేపా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, షేక్ జానీసైదా అన్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో నిర్వహిస్తున్న అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు మంగళవారం ఆరో రోజుకు చేరాయి. పోటీలను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, వేములపల్లి నర్సయ్య, కొల్లి బ్రహ్మయ్య తదితరులు తిలకించారు. అతిథులకు ఎమ్మెల్యే అరవిందబాబు శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

సబ్ జూనియర్ విభాగంలో విజేతలు..

ప్రత్తిపాడు మండలం పెద్దగొట్టిపాడుకు చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్లు 3,905 అడుగు దూరాన్ని లాగి మొదటి బహుమతిగా రూ.60వేలు సొంత చేసుకున్నాయి. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఎడ్ల జత 3,600 అడుగుల దూరం లాగి రూ.50వేలు, రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం తుర్కంపల్లికి చెందిన రోహన్‌బాబు ఎడ్లు 3,302 అడుగుల దూరం లాగి రూ.40వేలు, బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన వజ్రాల తేజశ్రీరెడ్డి, కొప్పురావూరుకు చెందిన తోట శ్రీనివాసరావు ఎడ్లు 3,179 అడుగుల దూరం లాగి రూ.35వేలు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారికి నగదు, జ్ఞాపికలను ఎమ్మెల్యే చదలవాడ, అతిథులు అందజేశారు.

హత్య కేసులో నిందితుడి పట్టివేత

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండలోని శృంగారపువనంలో ఈనెల 24న మద్యం మత్తులో బావమరిదిని కొట్టి హత్య చేసిన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం శృంగారపువనంకు చెందిన రాచపూడి షారోన్, క్రోసూరు మండలం ఊటుకూరుకు చెందిన చిలకా గోపి బావ, బావమరుదులు. గోపి భార్య అలిగి వినుకొండలో పుట్టింటికి వచ్చింది. దీంతో గోపి ఈనెల 23న ఆమె వద్దకు వచ్చాడు. 24న గోపి, షారోన్ ఇద్దరూ కలిసి మద్యం మత్తులో గొడవపడ్డారు. కోపోద్రిక్తుడైన గోపి 5 కిలోల గ్యాస్ సిలిండర్‌తో షారోన్‌ను కొట్టగా మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితుడు వినుకొండలోనే ఉన్నట్లు సమాచారం రావడంతో ఎస్సై బాలకృష్ణ, సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశామని పట్టణ సీఐ ప్రభాకర్ తెలిపారు.

ఘర్షణ కేసులో 9 మందికి జైలు, జరిమానా

నరసరావుపేట లీగల్: ఘర్షణ, దాడి కేసులో నేరం రుజువు కావటంతో ఇరు వర్గాలకు చెందిన తొమ్మిది మందికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి ఆశీర్వాదంపాల్ మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు నరసరావుపేట మండలం ఇక్కుర్రు గ్రామంలో 2018 ఫిబ్రవరి 21న మురుగు కాలువలో నీరు పారే విషయమై ఇరువర్గాల మధ్య వివాదం నెలకొంది. అది కాస్తా ముదిరి పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గ్రామీణ పోలీసులు నిందితులను అరెస్టు చేసి ప్రాథమిక దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావటంతో నిందితులు ఎం.ఆదిలక్ష్మి, సామ్రాజ్యం, రంగారావు, వెంకాయమ్మ, వీరాంజనేయులు, రామచందర్, మోహన్‌రావు, కామేశ్వరి, వెంకట అఖిలేశ్వరలింగంకు ఒక్కొక్కరికి ఏడాది జైలు, రూ.వెయ్యి జరిమానా విధించారు. ఏపీపీ కల్పన ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను. 82.5KV కెపాసిటీగల Kirloskar, Cummins, Ashok Leyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

గుంటూరు సిటీ లిమిట్స్ నుండి కేవలం 5Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రా వారి Luxurio. 105ప్రీమియం 4BHK విల్లాలు, 4 వైవిధ్య భరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్ ఎంట్రన్స్ ఆర్చ్ 40 అ|| CC రోడ్స్ కాంపౌండ్‌వాల్ సోలార్‌ఫెన్సింగ్‌తో, CC TV, CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్. బ్యాంక్‌లోన్ కలదు. 9866833383, 8142223456.

JOBS

WANTED exp MBA-Marketing graduates to work in a well reputed real estate company. Age below 35yrs. 2wheeler is must & willing to travel extensively with in Guntur limits. Attractive salary & Inc. mail:h4hanumanth@gmail.com. ✆ 9553155743.

గుంటూరు సిటీ ప్రజలకు న్యూ ఇయర్ & సంక్రాంతి శుభాకాంక్షలు. KKR ఫుడ్ కోర్ట్, బ్రాడీపేట 5/14, గుంటూరు. స్వచ్ఛమైన నేతి జీడిపప్పు మటన్ & చికెన్ బిర్యానీలు లభించును. డ్రింక్ ఫ్రీ. ఆర్డర్స్ కొరకు. 6301895461.

అకౌంటెంట్ మరియు గుమస్తా కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. జీ: 18 to 28 వేల. KK డిస్ట్రిబ్యూటర్, బ్రాడీపేట్ 4/2, GNT. 9393922448.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జిస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకొరకు సంప్ర. ✆ 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జిస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జిగా పని చేయుటకు పురుషులు కావలెను. జీ: 14000/- నుండి 21000/- వరకు. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరముల కొరకు సంప్ర. ✆ 9248713335.

అకౌంట్స్ మేనేజర్ కావలెను. బీకాం, 4సం||లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ వేయగలిగిన వారు kamathamjob@gmail.com కు పంపగలరు. వేతనం: రూ. 25,000/- నుండి రూ.30,000/-.

గుంటూరు, బ్రాడీపేటలో గల మా నెట్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న లేడీ కావలెను. ✆ 72868 42671.

గుంటూరు బార్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, వెయిటర్లు, సప్లయర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. ✆ 81431 98968, 70753 38338.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బియ్యం బొక్కేసి.. నగదు ఇచ్చేసి!

ఒకటో తేదీకి ముందే 20 శాతం పంపిణీ

రేషన్ బియ్యం బస్తాలు

మాచవరం, న్యూస్‌టుడే: రేషన్ డీలర్లు పోటీ పడి బియ్యం పంపిణీ చేస్తున్నారు. కార్డుదారులపై ఎనలేని ప్రేమ కనబరుస్తున్నారు. ప్రతినెలా 26వ తేదీ నుంచి నెలాఖరు వరకు వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల ఇళ్లకు వెళ్లి రేషన్ అందజేయాలని ప్రభుత్వం చెబితే, దాన్ని అవకాశంగా తీసుకుని కొందరు డీలర్లు సాధారణ కార్డుదారులకు అందజేస్తున్నట్లు చూపెడుతున్నారు. బియ్యం బదులు డబ్బులిస్తూ పోటీలు పడి ఇంటింటికీ తిరుగుతున్నారు. మండలంలో 37 రేషన్ దుకాణాలు, 17,259 కార్డులు ఉన్నాయి. గడిచిన అయిదు రోజుల్లోనే 3,196 కార్డులకు పైగా బియ్యం పంపిణీ చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఒకటో తేదీకి ముందే ఇరవై శాతంపైగా సరకులు పంపిణీ చేసేశారు. పనిలో పనిగా డీలర్లకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు పోర్టబులిటీకి తిలోదకాలు ఇస్తున్నారు. కొందరు డీలర్లు ఏకంగా తమ వద్ద బియ్యానికి బదులు డబ్బులు తీసుకోకుంటే కార్డులు రద్దు చేయిస్తామని బెదిరిస్తున్నా, రెవెన్యూ సిబ్బంది విషయాన్ని 'మామూలు'గా తీసుకుంటున్నారు. దీనిపై తహసీల్దారు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థినికి వేధింపులు.. యువకుడిపై పోక్సో కేసు

సత్తెనపల్లి: ఇంటర్ విద్యార్థినిని వేధిస్తున్న యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. క్రోసూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక పట్టణంలోని కళాశాలలో ఇంటర్ చదువుతోంది. పట్టణానికి చెందిన యువకుడు బాలిక వెంటపడుతూ వేధిస్తున్నాడు. దీంతో బాలిక తల్లి సహాయంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యువకుడిపై కేసు నమోదైంది.

క్రీడలతో మానసిక దృఢత్వం

విజేత జట్టుకు జ్ఞాపిక ఇస్తున్న కె.ఎల్.వర్సిటీ ప్రోఛాన్సలర్ డాక్టర్ జగన్నాథరావు తదితరులు

నరసరావుపేట క్రీడలు: శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందిస్తాయని కె.ఎల్ యూనివర్సిటీ ప్రోఛాన్సలర్ డాక్టర్ కె.జగన్నాథరావు అన్నారు. మండలంలో పెట్లూరివారిపాలెంలోని ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఏఎంఆర్ ఇగ్నైటెడ్ మైండ్స్ 2కె క్రీడోత్సవాల విజేతలకు మంగళవారం బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. కళాశాల ఛైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి అట్లూరి శాంతి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో విస్తృతంగా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, ఖోఖో తదితర పోటీల్లో విజేత జట్లకు అతిథులు ట్రోఫీలు, ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భర్గభూషణ్‌రావు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున్, డిప్లొమా కళాశాల ప్రిన్సిపల్ కె.కృష్ణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎ.పావని తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ జాతీయ పోటీలకు ముప్పాళ్ల విద్యార్థి

రాము

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విద్యార్థి ఎస్.రాము ఆలిండియా విశ్వవిద్యాలయాల పురుషుల బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చుండు వెంకటరావు తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల బేస్‌బాల్ పోటీల్లో ఇతను ప్రతిభ చూపి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల బేస్‌బాల్ జట్టులో స్థానం సంపాదించినట్లు ఆయన తెలిపారు. జనవరిలో మహారాష్ట్రలో జరిగే ఆలిండియా విశ్వవిద్యాలయాల పురుషుల బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు.

తితిదే కల్యాణ మండపం నిర్మాణానికి సానుకూలం

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుకు లేఖ ఇస్తున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ ఎన్నెస్పీ కాలనీలో తితిదే కల్యాణ మండపం నిర్మాణానికి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు అంగీకరించారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో మంగళవారం శ్రీవారి దర్శనం అనంతరం ఆయన ఛైర్మన్‌ను కలిశారు. కల్యాణ మండపం నిర్మాణానికి రూ.3.2కోట్లు నిధులివ్వాలని కోరుతూ వినతిపత్రంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన సిఫార్సు లేఖను ఆయనకు అందజేశారు. వాటిని పరిశీలించి నిధులు ఇచ్చేందుకు మౌఖికంగా ఛైర్మన్ నాయుడు అంగీకరించినట్లు తెలిపారు. ఇందుకు ఛైర్మన్‌తో పాటు ముఖ్యమంత్రికి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

భర్త దాడిలో గాయపడిన భార్య మృతి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: భర్త దాడిలో గాయపడి గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మహిళ మంగళవారం మృతిచెందినట్లు చిలకలూరిపేట గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన అల్లడి సాల్మన్‌రాజు తన భార్య పుష్ప (34)పై అనుమానం పెంచుకున్నాడు. ఆమె నిద్రిస్తున్న సమయంలో సోమవారం తెల్లవారుజామున రోకలిబండతో తలపై మోది హత్యాయత్నం చేశాడు. తీవ్ర గాయాలైన ఆమె చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.



91.9 FM Vijayawada Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
[illegible]	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వు నేను	ఉ. 11 - మ. 2
[illegible]	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

గంజాయి సాగు కేసులో నిందితుడికి అయిదేళ్ల జైలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం జంగాలపల్లి గ్రామంలో గంజాయి సాగు చేసిన వ్యక్తికి కోర్టు అయిదేళ్ల జైలుశిక్ష విధించింది. చిలకలూరిపేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ కె.వినయ్ కుమార్ తెలిపిన మేరకు వివరాలు.. గ్రామంలో రామన్నచేను డొంక రోడ్డులోని మిరప పొలంలో గ్రామానికి చెందిన కాటం శ్రీనివాసరావు 2018 జనవరిలో 34 గంజాయి మొక్కలు సాగు చేశారు. అప్పటి నరసరావుపేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్టు చేశారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడికి గుంటూరు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వి.ఎ.ఎల్.సత్యవతి అయిదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

ఇద్దరు విక్రేతల అరెస్టు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మంగళవారం అరెస్టు చేసినట్లు గ్రామీణ ఎస్సై కిషోర్ తెలిపారు. వివరాలు ఇలా.. మండలంలో యల్లమంద సమీపంలోని ఓ స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన సత్యజిత్‌దాస్, యల్లమంద గ్రామానికి చెందిన ఓర్సు వేణు గుంటూరు-కర్నూలు రాష్ట్ర రహదారిలో యల్లమంద బైపాస్ వద్ద గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. గంజాయి విక్రయిస్తే జైలుకేనని, యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

ప్రత్యేక పంచాయతీ తీర్మానం ఆమోదం

వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే : వేల్పూరు పంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని గ్రామ సర్పంచి బీర్నీడి రత్నగిరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి మేరిబాయి తెలిపారు. పంచాయతీలో శివారు గ్రామంగా ఉన్న గంటావారిపాలెంను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయడానికి అవసరమైన తీర్మానాన్ని ఈ సందర్భంగా ప్రవేశపెట్టారు. పంచాయతీ మొత్తం మీద 14 మంది వార్డు సభ్యులు ఉండగా, సమావేశానికి సర్పంచితో కలిపి 11 మంది హాజరయ్యారు. వీరంతా వేల్పూరు పంచాయతీ నుంచి గంటావారిపాలెంను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయడానికి అంగీకారం తెలియచేశారు. దీంతో తీర్మానం నెగ్గినట్లు కార్యదర్శి పేర్కొన్నారు. గంటావారిపాలెంలో 2వేల మంది జనాబా, 1500 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నేరం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం చట్ట రీత్యానేరమని ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రొంపిచర్ల, ఆరేపల్లిలో ఒక్కొక్కటి చొప్పున మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ సీఐ డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి మద్యం నిల్వలు పరిశీలించారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా సీసాలు తనిఖీ చేసి వాటి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సారా, కల్తీ మద్యం, గంజాయి తదితర మాదక ద్రవ్యాలు, కల్తీ కల్లు విక్రయాలపై ఎలాంటి సమాచారం ఉన్నా తమకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఫ్లెక్సీలపై 'గుస్సా'

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చ

సమావేశంలో ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో పలు చోట్ల అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛైర్మన్ దస్తగిరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో వైకాపా సభ్యులు మాట్లాడుతూ తమ పార్టీ ఫ్లెక్సీలను ఎందుకు తొలగించారని ప్రశ్నించడంతో ఈ అంశంపై చర్చ సాగింది. తాము ప్రత్యేకంగా ఎవరి ఫ్లెక్సీలు తొలగించాలని సూచించలేదని ఛైర్మన్‌తో పాటు కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ వివరణ ఇచ్చారు. అనుమతి లేకుండా దుకాణాలకు అడ్డంగా ఫ్లెక్సీల ఏర్పాటు తగదని వారు సూచించారు. ముస్లిం శ్మశానవాటికలో విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ.4లక్షలు చెల్లించినప్పటికీ ఇప్పటి వరకు ఎందుకు పనులు మొదలు పెట్టలేదని కౌన్సిలర్ బాషా ప్రశ్నించారు. వార్డుల్లో మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమేయం లేకుండా అనధికార వ్యక్తులు సామాజిక పింఛన్లు పంచడంపై పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వీధి కుక్కలను బంధించి శస్త్రచికిత్సలు చేయించడంలో రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. నిధుల దుబారా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎజెండాలో పేర్కొన్న 14 అంశాలను ఒకటి మినహా మిగిలిన వాటిని ఆమోదించినట్లు ఛైర్మన్ ప్రకటించారు. సమావేశం ముగిసాక మున్సిపల్ కార్యాలయం గేటు బయట మున్సిపల్ కార్మికులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చూసిన ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే దానిని తొలగించాలని సిబ్బందిని ఆయన ఆదేశించడంతో ఏఐటీయూసీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక చేసేది లేక ఛైర్మన్ మిన్నకుండిపోయారు.

పట్టణ పరిశుభ్రత సమష్టి బాధ్యత

మాట్లాడుతున్న మున్సిపల్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో మధులత

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో మధులత అన్నారు. [illegible] ప్రజలు తమ సమస్యలను మున్సిపల్ కార్యాలయం లేదా కమాండ్ కంట్రోల్ రూం ఫోన్ నంబర్లకు తెలియజేయవచ్చన్నారు. సమావేశంలో కమిషనర్ రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామకోటయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. [illegible] కార్మికులకు అందజేయాలన్నారు. ప్రధాన రహదారులు, రోడ్ల అంచుల్లో చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలుంటే తొలగించి శుభ్రంగా ఉంచాలన్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని, అలా వినియోగించే [illegible] విధిస్తామన్నారు.

సమస్యలు ఏకరవు పెట్టిన కౌన్సిలర్లు

ప్రసంగిస్తున్న ఛైర్మన్ ఎస్కే రఫాని

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ అత్యవసర సమావేశం ఛైర్మన్ ఎస్కే రఫాని ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. [illegible] అనధికారిక కుళాయి కనెక్షన్లు గుర్తించి నెలా చూస్తామన్నారు. ఛైర్మన్ రఫాని మాట్లాడుతూ ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో ఎజెండాలో రూ.2 కోట్ల పనులు పెట్టామన్నారు. మరో రూ.7 కోట్లతో త్వరలో వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

2న రేషన్ దుకాణం ప్రారంభం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : [illegible] స్వచ్ఛందంగా పార్కును శుభ్రం చేసుకోవడం, వాకింగ్ ట్రాక్, షటిల్ కోర్టు ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామమన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశం

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: మండలంలో కనుమలచెరువు గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై గ్రామస్థులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది జులైలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు నిర్వహించకుండా పంచాయతీ ఖాతాలోని రూ.6లక్షలు నిధులు ఇతరుల వ్యక్తిగత ఖాతాలకు మళ్లించి దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.

రీ సర్వేతో భూవివాదాలు పరిష్కారం

నూజండ్ల: అగ్రహార భూములకు రీ సర్వేతో రైతులకు హక్కులు కల్పిస్తామని తహసీల్దార్ రమేష్‌కుమార్ అన్నారు. దీంతో భూ వివాదాలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. అగ్రహారం అప్పాపురంలో రీ సర్వేపై అవగాహనకు మంగళవారం గ్రామంలో ప్రదర్శన నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేశారు. రైతులంతా సహకారం అందిస్తే త్వరితగతిన సర్వే పూర్తవుతుందన్నారు. డీసీ ఛైర్మన్ నక్కా బుల్లీశ్వరరెడ్డి, మండల సర్వేయర్ చండీరాణి, ఆర్ఐ సైదా, కంచుమాటి తిరుపాలు, సుబ్బారావు, సుబ్బారెడ్డి, అల్లూరిరెడ్డి పాల్గొన్నారు.

యడ్లపాడు: చెంఘిజ్‌ఖాన్‌పేటలో అలంకృతుడైన బాలకృష్ణుడు

నరసరావుపేట: శేషతల్పంపై పాండురంగడు

చిలకలూరిపేట: శ్రీలక్ష్మీనృసింహుడు

చిలకలూరిపేట: శ్రీ పద్మావతి గోదా సమేత కల్యాణ వేంకటేశ్వరుడు

చిలకలూరిపేట: రాజ్యలక్ష్మి సమేత వేంకటేశ్వరస్వామి

వైష్ణవాలయాల్లో ముక్కోటి సందడి

వినుకొండ: అలంకరించిన విష్ణు రూపం

నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని పట్టణాలు, పల్లెల్లో వైష్ణవాలయాలు భక్తులతో మంగళవారం కిటకిటలాడాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. వేకువజామున ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులను ఆలయాల వెలుపలికి తెచ్చి దర్శనం కల్పించారు. హరేరామ సంకీర్తనలతో ఏకాహం నిర్వహించారు. గోవిందనామ స్మరణ చేశారు. రంగురంగుల పూలతో విష్ణువు, శ్రీకృష్ణుడి భారీ రూపాలను తీర్చిదిద్దారు. దర్శనం కోసం వచ్చిన భక్తులను పోలీసులు, శ్రీవారి సేవకులు వరుసలో పంపించారు. ఆలయ కమిటీలు భక్తులకు తీర్థప్రసాదాలు, అల్పాహారం పంపిణీ, అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలతో కనుల పండువగా గ్రామోత్సవాలు నిర్వహించారు. ఆలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

– న్యూస్‌టుడే, నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గ బృందం

వినుకొండ: శ్రీవారు, పెరుమాళ్లకు మహిళల దీపార్చన

వినుకొండ: తిమ్మాయిపాలెం రంగనాయకుడు

చిలకలూరిపేట: బొప్పూడి కొండపై కల్యాణ వేంకటేశ్వరస్వామి

నూజండ్ల: పూజలందుకున్న లక్ష్మీ చెన్నకేశవస్వామి

నూజండ్ల: గురపనాయుడుపాలెంలో దీపాలంకరణ

శావల్యాపురం: ప్రత్యేక అలంకరణలో మావురాల ఎల్లమ్మ

బొల్లాపల్లి: రేమిడిచర్లలో పూజలు

నేడు గణపవరంలో కలెక్టర్ పర్యటన

చిలకలూరిపేట గ్రామీణ: నాదెండ్ల మండలం గణపవరంలో జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా బుధవారం పర్యటించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొంటారన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

వినుకొండ బ్రాంచ్, ఇంటి నెం.29-156, కొత్తపేట, రాధా డిగ్రీ కాలేజ్ పక్కన, సురేష్ మహల్ రోడ్, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర..-522647

ముందస్తు అమ్మకపు నోటీసు

దిగువ వారికి,

(01) మెస్సర్స్ శ్రీ సాయి వెంకటేశ్వర ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహించు ఏకైక ప్రొప్రయిటర్: **శ్రీ వి.అశ్వథనారాయణ,** ఇంటి నెం.3-148/1, కుమ్మరి బజార్, చేపల భవనం వీధి ఎదురుగా, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522647 మరొక చిరునామా : శ్రీ అశ్వథనారాయణ, తండ్రి: గాలయ్య, ఇంటి నెం.6-86, మెయిన్ బజార్, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522647. ...ఋణగ్రహీత

(02) శ్రీ వెల్చూరి వెంకట నారాయణ, తండ్రి: శ్రీ గాలయ్య, ఇంటి నెం.24-107, పాత మార్కెట్ వీధి, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522647. ...హామీదారు

(03) శ్రీ చితిరాల వెంకట పుల్లారావు, తండ్రి: శ్రీ సత్యనారాయణ, ఇంటి నెం:1-103-104, ఆఫు బావి బజార్, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522647.**హామీదారు కమ్ టైటిల్ హోల్డర్**

(04) శ్రీమతి వేల్చూరి పార్వతి, భర్త: బాల వెంకట సుబ్రహ్మణ్యం, ఫ్లాట్ నెం.106, డైమండ్ టవర్స్, ఏనుగుపాలెం రోడ్, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522647. **హామీదారు కమ్ టైటిల్ హోల్డర్**

(05) శ్రీమతి వెల్చూరి లక్ష్మి సునీత, భర్త: శ్రీ అశ్వథనారాయణ, ఇంటి నెం.6-86, మెయిన్ బజార్, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522647 ...**హామీదారు కమ్ టైటిల్ హోల్డర్**

డియర్ సార్ / మేడం,

విషయం : మా చే తేది.18-12-2025న మెస్సర్స్ శ్రీ సాయి వెంకటేశ్వర ఏజెన్సీస్ (ఖాతా నెం. 4888223000000121) వారి సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకోబడిన సదరు స్థిరాస్తుల అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్‌కు అధీకృత అధికారిగా దిగువ తెలిపిన విధంగా మీకు నోటీసు ఇవ్వడమైనది.

క్రింది సంతకందారుడు **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్,** వినుకొండ బ్రాంచ్‌కు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం)లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని **తేది.03-10-2025**న ఋణగ్రహీతలకు ఒక డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. మీరు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి మొత్తం అగు **రూ.1,20,59,283.09 పై.** (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై మూడు రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే) [illegible]

ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	దిగువ తెలిపిన తేదీ నాటికి బకాయి మొత్తం	దిగువ తెలిపిన తేదీ నుండి వడ్డీ
ఓపెన్ క్యాష్ క్రెడిట్	4888223000000121	తే.30-11-2025 నాటికి రూ.1,23,94,381.09 పై.	01-12-2025

[illegible]

ప్రదేశం : వినుకొండ
తేది : 30.12.2025

సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ప్రతిభ చాటి.. ప్రశంస పొంది..

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

విజేతలతో ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ ప్రసాద్, ప్రిన్సిపల్ అబ్దుల్‌రజాక్

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాల, కళాశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పోటీల్లో భాగంగా మంగళవారం నరసరావుపేట మండలం శంకరభారతిపురం జడ్పీ ఉన్నత పాఠశాల, చిలకలూరిపేట చైతన్య జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీ నిర్వహించారు. జడ్పీ పాఠశాలలో విద్యార్థులు ఆశాబీ, హర్షవర్ధన్ (9వ తరగతి), భవేష్ (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని పార్వతి బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఉపాధ్యాయుడు పురుషోత్తమరాజు, తదితరులు ఉన్నారు. ✦ చిలకలూరిపేట చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఎం.దుర్గాభవాని (సీనియర్ ఇంటర్), విద్యార్థులు ఐ.నిరీక్షణ్ (జూనియర్ ఇంటర్), సీహెచ్ గణేష్‌కుమార్ (సీనియర్ ఇంటర్) వరుసగా తొలి మూడు స్థానాలు పొందారు. విజేత విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ పి.ఎస్.వి.ప్రసాద్, ప్రిన్సిపల్ ఎస్కే అబ్దుల్ రజాక్ బహుమతులు, ప్రశంసపత్రాలు అందించి అభినందించారు.

వాసవీ అమ్మవారికి వెండి కిరీటం బహూకరణ

గ్రామంలో దాతల ప్రదర్శన

రొంపిచర్ల, న్యూస్‌టుడే: గ్రామంలో కొలువుదీరిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి రొంపిచర్లకు చెందిన కోడూరి అంకారావు, లక్ష్మీకుమారి దంపతులు మంగళవారం రూ.1.50లక్షలు విలువైన వెండి కిరీటం బహూకరించారు. తొలుత దాత కుటుంబ సభ్యులు వెండి కిరీటంతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి కిరీటాన్ని అలంకరించారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు.

184మందికి వైద్య పరీక్షలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని జాలాదిలో తెదేపా నేత కందిమళ్ల రఘురామారావు ఆధ్వర్యంలో కాటూరి బోధనాసుపత్రి సౌజన్యంతో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. 184 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. తెదేపా నేతలు అల్లు నాగవరప్రసాద్, కూరాకుల బాబు, గోరంట్ల మహేష్‌బాబు తదితరులు పర్యవేక్షించారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలని వినతి

చిలకలూరిపేట పట్టణం: బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ విగ్రహాన్ని చిలకలూరిపేట 34వ వార్డు కమిటీ హాలు సమీపంలో ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని సుగాలీ సంఘ పెద్దలు కమిషనర్ శ్రీహరిబాబును మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం సానుకూలంగా స్పందించాలని కోరారు. వి.కోటి, బి.రాంజీనాయక్, నారాయణ నాయక్ తదితరులు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

ఆదర్శ పాఠశాలకు బల్లల విరాళం

సమావేశంలో వేదికపై ప్రముఖులు

రొంపిచర్ల: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఈవో షేక్ సుభాని అన్నారు. మండలంలో వి.రెడ్డిపాలెంలోని పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్‌కు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన వరికూటి ఓబుల్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, ప్రవాసాంధ్రుడు వరికూటి శ్రీనివాసరెడ్డి రూ.2లక్షలు విలువ చేసే 30 బెంచీలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.రవినాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయాలన్న తపన అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో డి.బ్రహ్మేశ్వరరావు, గ్రామ పెద్దలు పిచ్చిరెడ్డి, సైదులు రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఎంసీ ఛైర్మన్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

రొంపిచర్ల, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు వీఆర్వో యువరాజు ఆర్థిక సాయంతో సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అందించారు. దీనిని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని కోరారు. హెచ్ఎం సుభాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

వినుకొండ బ్రాంచ్, ఇంటి నెం.29-156, కొత్తపేట, రాధా డిగ్రీ కాలేజ్ పక్కన, సురేష్ మహల్ రోడ్, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర..-522647

ముందస్తు అమ్మకపు నోటీసు

దిగువ వారికి,

(01) : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్, ఏకైక ప్రొప్రైటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ ఎ.వెంకట సుబ్బారావు, ఇంటి నెం.4/8, త్రిపురాంతకం మెయిన్ రోడ్, వెల్లంపల్లి, ప్రకాశం జిల్లా, [illegible] ...ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్

(02) : [illegible] ...హామీదారు

డియర్ సార్ / మేడం,

విషయం : మా చే తేది.18-12-2025న మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్ (ఖాతా నెం. 4888280000000282) [illegible]

[illegible]

ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	దిగువ తెలిపిన తేదీ నాటికి బకాయి మొత్తం	దిగువ తెలిపిన తేదీ నుండి వడ్డీ
సెక్యూర్డ్ ఓవర్ డ్రాఫ్ట్	4888280000000282	తే.30-11-2025 నాటికి రూ.13,36,278.64 పై.	01-12-2025

[illegible]

ప్రదేశం : వినుకొండ
తేది : 30.12.2025

సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

సత్తెనపల్లి

ఉత్తమ విద్యార్థులుగా ఎదగండి

మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన తెదేపా రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలన్నారు. ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆర్ఐవో జి.సునీత, ఆర్జేడీ పద్మ, జిల్లా ఇంటర్ విద్యాధికారి నీలావతి దేవి, ఎస్‌హెచ్‌వో గోపి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

అన్నదానం చేస్తున్న స్మైల్ ఫౌండేషన్ సభ్యులు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గురజాలలోని పాతపాటమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అన్నదానానికి జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ యూత్ సహకారం అందించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధులు కాశీవిశ్వనాథం, రవి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? గోగులపాడు వడ్డెర బజారులో చెత్త తొలగించడం లేదు. అధికారులు స్పందించి చెత్త తొలగించాలి. - **స్థానికులు**
✔ రెండురోజులకోసారి చెత్త తొలగిస్తున్నాం. - **మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

? పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో వాణిజ్య పన్నులశాఖ కార్యాలయం సమీపంలో అపార్ట్‌మెంట్‌ల వద్ద చెత్త, వ్యర్థాలను రోడ్డు పక్కనే పడుస్తున్నారు. - **స్థానికులు**
✔ చెత్త, వ్యర్థాలు తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా మార్చేలా చర్యలు తీసుకుంటాం. - **విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
– న్యూస్‌టుడే, సత్తెనపల్లి

కొళాయిలకు మూతల బిగింపు

ఈనాడు కథనానికి స్పందన

మాచవరం, న్యూస్‌టుడే: తాగునీటి వృథాకు అడ్డుకట్ట పడింది. 'మూతలు లేక.. వృథా' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో వచ్చిన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. కృష్ణానది మంచినీటి పథకంలో భాగంగా మాచవరంలో ఏర్పాటు చేసిన కొళాయిలకు మూతలు ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

'దుష్ప్రచారం సరికాదు'

గురజాల, న్యూస్‌టుడే: గురజాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని వైద్యుడు సాయికర్ణ తెలిపారు. తనపై కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

అనాథ చిన్నారులపై 'వాత్సల్యం'

ఆర్థిక సాయంతో పోషణ, చదువు

సత్తెనపల్లి, మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

★ సత్తెనపల్లిలో శ్రామికులు నివాసముండే ప్రాంతానికి చెందిన దంపతులు హెచ్ఐవీతో మృతి చెందారు. వారి కుమారుడు, కుమార్తె ఆరు, నాలుగో తరగతి చదువుతున్నారు. తల్లి తండ్రి లేని ఆ పిల్లలకు తాతయ్య, అమ్మమ్మలే దిక్కయ్యారు. వృద్ధులు కావడంతో పోషణకు ఇబ్బంది పడుతుండగా మిషన్ వాత్సల్య అండగా నిలిచింది. ఒక్కో చిన్నారికి రూ.48 వేలు చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సాయం అందింది.

★ సత్తెనపల్లి మండలం కందులవారిపాలెం గ్రామానికి చెందిన రోజువారీ కూలీ విద్యుత్తు షాక్‌తో మృతి చెందాడు. ఆయన భార్యపై కుటుంబ భారం పడింది. కుమార్తె చదువుకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. మిషన్ వాత్సల్య సహకారంతో ఆమె కుమార్తెను ఇంటర్ చదివిస్తోంది. బాల్య వివాహం చేయకుండా చదువుకు ప్రభుత్వాల సాయం దోహదం చేసింది.

★ క్రోసూరుకు చెందిన దంపతులు కొవిడ్‌తో మృతి చెందారు. ఆ దంపతుల కుమారుడు మూడో తరగతి చదువుతున్నాడు. అతడి పోషణను నాయనమ్మ చూస్తుండగా, పేదరికం కారణంతో మొన్నటివరకు ఇబ్బంది పడ్డారు. రెండు విడతలుగా రూ.48 వేలు సాయం అందడంతో పిల్లాడిని చదివించి ప్రయోజకుడిని చేస్తానని ఆమె చెబుతున్నారు.

పథకంపై అవగాహన కల్పిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ సంతోషకుమారి

హెచ్ఐవీ, ఎయిడ్స్, కొవిడ్ వంటి రోగాలతోపాటు ఊహించని ప్రమాదాలతో అనాథలైన చిన్నారులకు మిషన్ వాత్సల్య పథకం భరోసానిస్తోంది. పూర్తి, పాక్షిక అనాథ బాలబాలికలకు ఈ పథకం కింద నెలకు రూ.4 వేలు ఆర్థిక సహాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు 12 నెలలకు సంబంధించి రూ.48 వేలు చొప్పున జమైంది. ఆ సొమ్ము పిల్లల పోషణ, చదువుకు ఎంతగానో ఉపయోగపడుతోంది.

★ సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల పరిధిలో ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. సత్తెనపల్లి ప్రాజెక్టు పరిధిలో 61 మంది, క్రోసూరులో 62, గురజాలలో 23, మాచర్లలో 72, పిడుగురాళ్ల ప్రాజెక్టు పరిధిలో 36 మంది చిన్నారులకు సహాయం అందించారు. ప్రభుత్వం అందజేసిన నగదు సద్వినియోగం చేస్తున్నారా లేదా అనే పరిశీలనను అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సిబ్బంది చేస్తున్నారు. ఇంకా ఎవరైనా మిషన్ వాత్సల్య పథకానికి అర్హులుగా ఉంటే, గుర్తించి సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆ కార్యక్రమ జిల్లా కోఆర్డినేటర్ సంతోషకుమారి తెలిపారు.

నియంత్రికల చోరీలపై నిఘా

రైతులకు సూచనలిస్తున్న విద్యుత్తు అధికారులు

మాచర్ల (కారంపూడి): విద్యుత్తు నియంత్రికల చోరీలపై రైతులు నిఘా ఉంచాలని ఏడీఏ రామయ్య తెలిపారు. మంగళవారం మాచర్ల మండలం రాయవరం, నెహ్రూనగర్‌తండాల్లో విద్యుత్తు నియంత్రికల చోరీలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ గడిచిన రెండు నెలల్లో రాయవరం గ్రామంలో 35 నియంత్రికలు చోరీకి గురయ్యాయన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎఫ్ఆర్‌వో రామకృష్ణ, ఏఈ వెంకటేశ్వనాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి

అమరావతి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులను మానసికంగా, నైతికంగా తీర్చిదిద్దేలా బోధనలు ఉండాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని లేమల్లె వీనస్ హైస్కూల్‌కు నూతనంగా సీబీఎస్ఈ అనుమతులు రావడంతో సంబంధిత బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. సీబీఎస్ఈ అనుమతి పొందడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరం లాంటిదని ఆయన అన్నారు. ఎన్ఆర్ఐ విద్యాసంస్థల ఈడీ తిలక్, పాఠశాల ఛైర్మన్ సాంబశివరావు, డైరెక్టర్ యశ్వంత్, థామస్‌కుక్, వెంకట్, శివరంజని పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి.. మురిసిన భక్తకోటి

బెల్లంకొండలో మూలమూర్తి | మాచర్లలో.. | దేవరంపాడు నేతి వేంకన్న | ఇనిమెట్ల కల్యాణ వేంకటేశ్వరుడు | రెంటచింతలలో.. | సత్తెనపల్లి: స్వర్ణ కవచ అలంకారంలో శ్రీవారు | సత్తెనపల్లిలో.. | చాగంటివారిపాలెంలో.. | పిడుగురాళ్లలో.. | దాచేపల్లి: నృసింహ స్వామి ఆలయంలో

వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామికి దర్శించుకుని భక్తులు మురిసిపోయారు. తెల్లవారుజామునే పెద్దసంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బృందం

అమరేశ్వరుని గ్రామోత్సవం | దాచేపల్లి: పూజలు చేస్తున్న పండితులు | మాచవరంలో స్వామిని దర్శించుకుంటూ.. | జంగమహేశ్వరపురంలోని లక్ష్మీనరసింహస్వామి | దుర్గిలో వేణుగోపాలస్వామి | పిడుగురాళ్లలో .. | వడ్డవల్లిలో భక్తుల బారులు

ప్రతిభ చూపారు.. ప్రశంసలు పొందారు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భాష్యం పాఠశాలలో ప్రతిభ పాటవ పోటీలు మంగళవారం నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలపై 7,8,9 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షేక్ హర్షియా కౌసర్, కె.వైష్ణవి, ఎం.హేమంత్ తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శంకర్‌నారాయణ బహుమతులు అందజేశారు. భాష్యం పాఠశాలలో ఎ.నాగవిష్ణువర్ధన్‌రెడ్డి, పి.లలిత సహస్ర, కారుణ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ఈశ్వర్, ప్రధానోపాధ్యాయిని వి.లక్ష్మీ బహుమతులు ప్రదానం చేశారు.

మాచర్ల (కారంపూడి): మాచర్ల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థినులు వసంత, శ్రీవల్లి, నందిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ దుర్గాభవాని, వెంకటేశ్వర్లు, నాగమల్లేశ్వరి, లక్ష్మీదేవి బహుమతులు ప్రదానం చేశారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో విజేతలు, ఉపాధ్యాయులు

భాష్యం పాఠశాలలో..

మాచర్ల: విజేతలతో ఉపాధ్యాయులు

వేడుకల పేరుతో ఇబ్బంది పెట్టొద్దు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజల్ని ఇబ్బందికి గురిచేసేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్లపై కేకులు కోసి రాకపోకలకు ఆటంకం కలిగించడం, శబ్దాలు వచ్చేలా వాహనాలతో తిరగడం, మద్యం తాగి వాహనాలు నడిపితే ఊరుకునేది లేదన్నారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు చేసుకోవాలని ప్రజల్ని ఆయన కోరారు.

జంగమహేశ్వరపురం విభజనపై స్టే

గురజాల, న్యూస్‌టుడే: గురజాల నగర పంచాయతీ నుంచి జంగమహేశ్వరపురాన్ని విభజించి, ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలన్న అంశంపై హైకోర్టు 10 రోజులపాటు స్టే విధించింది. గ్రామానికి చెందిన పలువురు నగర పంచాయతీలోనే కలిపి ఉంచాలన్న అభిప్రాయంతో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. అలాగే సెలవులో ఉన్న ఛైర్‌పర్సన్ పోలు పవన్మయికి కౌన్సిల్‌లో ఓటు హక్కు లేదని పేర్కొనడంపైనా మరో పిటిషన్‌ను హైకోర్టులో దాఖలు చేశారు.

మొక్కజొన్నకు కత్తెర పురుగు

రైతులకు సూచనలిస్తున్న ప్రధాన శాస్త్రవేత్త సత్యగోపాల్

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: మొక్కజొన్న పంటను కత్తెర పురుగు ఆశించి దెబ్బతీస్తోందని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ) పీవీ సత్యగోపాల్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుతున్న మొక్కజొన్న పంటను మంగళవారం ఆయన పరిశీలించారు. సమగ్ర సస్యరక్షణలో భాగంగా గుడ్డు దశలో లేదా గొంగళి పురుగు ప్రారంభ దశలో గుర్తించి ఎకరానికి ఒక లీటరు వేప నూనె 5 శాతం వేప గింజల కషాయం పిచికారీ చేయాలన్నారు. తొలిదశ గొంగళి పురుగులు నివారించడానికి ఎకరానికి 500 మి.లీ.క్లోరిపైరిఫాస్ వాడవచ్చన్నారు. పురుగు ఉనికి గుర్తించేందుకు ఎకరానికి నాలుగు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏవో శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షల పురుగు మందులు సీజ్

తనిఖీలు చేస్తున్న అధికారులు

నకరికల్లు, న్యూస్‌టుడే: వ్యవసాయ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృంద సభ్యులు మురళీకృష్ణ, కె.కొండలరావు తదితరులు నకరికల్లులోని ఓ ఎరువుల దుకాణంలో మంగళవారం తనిఖీలు చేపట్టారు. స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు, అనుమతి పత్రాలు, నిల్వలను పరిశీలించారు. అనుమతులు, బిల్లులు లేని రూ.15 లక్షల విలువైన పురుగు మందులు, ఎరువులను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. దుకాణదారుపై 6ఏ కేసు నమోదు చేశామన్నారు.

తూకాల్లో వ్యత్యాసాలపై చర్యలు

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరులోని బేకరీలు, సరుకుల దుకాణాల్లో తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ జాన్‌సైదా మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గరిష్ఠ చిల్లర ధరకు మించి సరుకులు విక్రయిస్తున్నారా అని వినియోగదారులతో ఆరా తీశారు. ఓ బేకరీలో కేజీ కేకులో 800 గ్రాములు ఉండటంతో యజమానికి జరిమానా విధించారు. తూకాల్లో వ్యత్యాసాలుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గోడెక్కిన చెట్టు



పట్టణంలోని మూడోవార్డు పాత సుగాలికాలనీలో ఓ పాతబడిన ఇంటి గోడపై రావిచెట్టు మహావృక్షంగా మారింది. ఏళ్ల తరబడి తొలగించకపోవడంతో వేర్లు దాటికి గోడలు బలహీనపడి పగుళ్లు ఇచ్చాయి. గోడను చీల్చుకుంటూ చెట్టు పెరగడాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి

ప్లాస్టిక్ వ్యర్థాలతో ముప్పు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లతో ముప్పు వాటిల్లుతోంది. మూగజీవాల పాలిట శాపంగా మారుతోంది. ఆవులు, ఎద్దులు, గేదెలు, ఇతర మూగజీవాలు రోడ్ల పక్కన కనిపించే వ్యర్థాల్ని తింటున్నాయి. ఈ క్రమంలో ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లను మూగజీవాలు తినడం ప్రాణాంతకంగా మారుతోంది. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని మీసేవా కేంద్రం (వార్డు సచివాలయం) వెనుక నుంచి దోబీ ఘాట్‌లో వెళ్లే రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలుగా వేశారు.

ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరణ

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ఎస్టీయూ మండల శాఖ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎంఈవో సుధారాణి మంగళవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ఆ సంఘ బాధ్యులు మహబూబ్ సుభాని, రామారావు, సూరిబాబు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో-2 శివ నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఎంఈవో కార్యాలయంలో ఎస్టీయూ నూతన డైరీని ఆవిష్కరించారు. నాయకులు నాగేశ్వరరావు, బేబిరాణి, బీమయ్య, శ్రీను, వెంకటేష్, ఈషాక్, జానీ, అమలేశాబు, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

మాచర్ల (కారంపూడి): ఏపీటీఎఫ్ కాలమానిని, డైరీనిని మాచర్ల ఎంఈవో సురేష్ మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. సంఘం నాయకులు రామకృష్ణ, కృష్ణనాయక్, బోస్, కృష్ణారావు, రవికుమార్, రమేష్, కోర్లయ్య, వెంకి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక చేయూత

గుడిపూడి(సత్తెనపల్లి గ్రామీణ): గుడిపూడి గ్రామానికి చెందిన బూర్లు గురవయ్య (41) ప్రమాదవశాత్తు ఇటీవల మరణించారు. ఆయనకు దివ్యాంగురాలైన కుమార్తె, చదువుకుంటున్న కుమారుడు ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాన్ని ఆదుకునేందుకు సత్తెనపల్లి టీడీపీ సంఘాల నాయకుడు గురవయ్య రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. టీసీ సంఘాల నాయకులు గోవిందు, శివ, హరికృష్ణ, దస్తగిరి, దుర్గారావు, చిన్న షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణాలపై ఉక్కుపాదం

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు నిర్మూలించి వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆయన తలపెట్టిన '100 రోజులు వంద గ్రామాలు' కార్యక్రమం తమ్మవరంలో మంగళవారం నిర్వహించారు. ప్రజా సమస్యలను ఆయన అర్జీల రూపంలో స్వీకరించి, అధికారుల సమక్షంలో కొన్ని పరిష్కరించారు. జలజీవన్ పనులు గుత్తేదారు మధ్యలోనే నిలిపి వేశారని, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పారిశుద్ధ్యం మెరుగు, పంట కాలువలో పూడిక చేపట్టాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రూ.7 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇప్పటివరకు అందించామన్నారు. నాయకులు ఏటుకూరి బ్రహ్మయ్య, ఏటుకూరి రత్నకుమార్, పాటిబండ్ల బాలయ్య, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన నాయకులకు పదవులు.. వైకాపా అకృత్యాలపై పోరాడి, కూటమి విజయానికి కష్టించిన తెలుగు మహిళలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ తెదేపా కార్యదర్శిగా నియమితులైన పెదకూరపాడుకు చెందిన నాదెండ్ల కల్పన కూటమి నేతలు, మహిళలతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను క్యాంపు కార్యాలయంలో కలిశారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యేను సత్కరించారు. పదవీ అలంకారం కాదని, కూటమి ప్రభుత్వ పటిష్టతకు, మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి సూచించారు.

నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశం

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: మండలంలో కనుమలచెరువు గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై గ్రామస్థులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది జులైలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు నిర్వహించకుండా పంచాయతీ ఖాతాలోని రూ.6లక్షలు నిధులు ఇతరుల వ్యక్తిగత ఖాతాలకు మళ్లించి దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

పల్నాడు ఔన్నత్యాన్ని చాటిచెబుదాం

సభ్యులతో చర్చిస్తున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి చరిత్ర ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. మంగళవారం మాచర్లలోని రామాలయంలో సాంస్కృతిక, సాహిత్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చరిత్రను భావితరాలకు తెలిసేలా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పల్నాడు అంటే కక్షలు, కార్పణ్యాలు, ఫ్యాక్షనిజం కాదని రాజకీయం ఉంటుందని ప్రజల్లో ఉన్న అపోహను తొలగించాలన్నారు. పల్నాడు ఎంతో గొప్పదని ఈ ప్రాంతంలో కళలు, సాహిత్యం, సామాజిక ఐక్యత వర్ధిల్లాయన్నారు. వచ్చే జనవరి చివర్లో పల్నాడు చరిత్ర కాంగ్రెస్ పేరున రెండు రోజులపాటు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్, రామకృష్ణ, నాగయ్య, మోహనరావు, జగన్నాథాచార్యులు, సతీష్, ఆదినారాయణ, కిరీటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్

నకరికల్లు: త్రిపురాపురం బీసీకాలనీ ప్రాంతంలోని కెనాల్ వద్ద మంగళవారం ద్విచక్ర వాహనాన్ని మట్టి టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. నకరికల్లుకు చెందిన ఆబ్బూరి శ్రీనివాసరావు పొలం పనుల నిమిత్తం త్రిపురాపురం వెళ్లారు. తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన మట్టి టిప్పర్ ఢీకొట్టింది. దీంతో వాహనంతోపాటు అతను కింద పడ్డారు. శ్రీనివాసరావు కాళ్లపైనుంచి టిప్పర్ వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పడిపోయిన ద్విచక్ర వాహనదారుడు

సమగ్ర భూసర్వేపై అవగాహన

పణిదెంలో ప్రదర్శన

పణిదెం(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: నాలుగో విడత సమగ్ర భూసర్వే ప్రక్రియ ద్వారా పొరపాట్లకు తావు లేకుండా భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ కె.ఎస్.చక్రవర్తి అన్నారు. సత్తెనపల్లి మండలం పణిదెం, పెదమక్కెనల్లో సమగ్ర భూసర్వేపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రైతుల సందేహాలు నివృత్తి చేశారు. తొలుత గ్రామాల్లో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సర్పంచులు వి.బుల్లిబాబు, ఎం.అన్నపూర్ణమ్మ, జి.అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల: జనవరి 2వ తేదీ నుంచి మండలంలో జరిగే నాలుగో విడత రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ నగేష్ తెలిపారు. మాదలలో మంగళవారం రీసర్వేపై అవగాహన కల్పించారు. రైతు సమక్షంలోనే భూమి కొలతలు నిర్వహిస్తామని చెప్పారు. తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చేతిరాత.. మార్చేను భవిత

జంగమహేశ్వరపురం (గురజాల గ్రామీణ), న్యూస్‌టుడే:

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నాయి. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆయా సబ్జెక్టులపై పట్టుతోపాటు చేతిరాత కూడా ముఖ్యమేనని ఉపాధ్యాయులు చెబుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పలు పాఠశాలల్లో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో 2,378 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు.

ఇలా చేస్తే మేలు.. అక్షరాలు గుండ్రంగా రాస్తే.. సమాధాన పత్రాలు దిద్దే ఉపాధ్యాయులకు మంచి అభిప్రాయం కలుగుతుంది. మొదటి పేపరు నుంచి, చివరి పేపరు వరకు గుండ్రంగా అక్షరాలు రాయాలి. రెండు పదాల మధ్య ఒక అక్షరం లేదా 0 పట్టేంత ఖాళీ స్థలం ఉండాలి. రెండు వరుసల మధ్య అంగుళం దూరం వదలాలి. ప్రతి అక్షరం ఒకే పరిమాణంలో రాయాలి. కలన్ని గట్టిగా పట్టుకుని రాయడం మంచిది కాదు. కొట్టివేతలు వద్దు. దిద్దివేతలు ఉంటే వాటిని ఆకట్టుకునే విధంగా శీర్షికలు, ఉప శీర్షికలు స్పష్టంగా కనిపించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. పేజీ పైభాగంలో ఒక అంగుళం, ఎడమవైపు అదే స్థాయిలో మార్జిన్ వదలాలి.

సాధన చేస్తున్న విద్యార్థులు

అక్షరాలు ఎలా రాయాలో అవగాహన వచ్చింది

పరీక్షల్లో అక్షర దోషాలు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. కొట్టివేతలు, దిద్దివేతలు లేకుండా సాధన చేయిస్తున్నారు. దీంతో పరీక్షల్లో జవాబులు ఎలా రాయాలో స్పష్టత వచ్చింది. మొదట్లో కొంత తడబడినా ఇప్పుడు అక్షరాలు గుండ్రంగా నేర్చుకున్నా.

- **నాగయశ్వంత్ కుమార్, పదో తరగతి, జంగమహేశ్వరపురం**

నిత్యం సాధన చేస్తున్నా.. - సావిత్రి, పదో తరగతి

జంగమహేశ్వరపురం జడ్పీ పాఠశాలలో ఆంగ్లం, హిందీ, తెలుగు భాషల్లో చేతిరాతపై నిత్యం సాధన చేస్తున్నా. పరీక్షల్లో ఒత్తిడి లేకుండా చక్కగా రాసేలా, అక్షర దోషాలు లేకుండా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. దాంతో అక్షరాలు గుండ్రంగా రాయగలుగుతున్నా. పబ్లిక్ పరీక్షల్లో మార్కులు పెరుగుతాయని భావిస్తున్నా.

NOTE FOR PASSPORT CORRECTION
I, Kakumanu Rama Subbarao S/o Venkata Ramakotaiah, R/o D.No. 9-147, Municipal Office Bazar, Piduguralla Town, Palnadu Dist, A.P., hereby declare that My Father's name in my Aadhar Card, Pan Card and Education Certificates My Birth Certificate as "Kakumanu Venkata Ramakotaiah". But in my passport my Father's name was printed as "Kakumanu Venkata Ramamotaiah". Kindly note that My Father's correct name is "Kakumanu Venkata Ramakotaiah"

NOTE FOR PASSPORT CORRECTION
I, KAKUMANU RATNAKUMARI, W/o Kakumanu Rama Subbarao, a resident of Door No 9-147, Municipal Office Bazar, Piduguralla Town, Palnadu District, A.P.-522413, do hereby declare the following on oath. That my maiden name is Telaprolu Ratnakumari and my mother's name is TELAPROLU SEETARAVAMMA this both names are mentioned in my Birth Certificate. After my marriage, my name has changed to KAKUMANU RATNAKUMARI. This name was mentioned in my Aadhar Card and PAN Card. But in my Passport No. K3703903 my name was mentioned as RATNAKUMARI (without surname) and my mother's name is "TELAPROLU SEETHAMMA". I wish to continue my name as per my Aadhar as "KAKUMANU RATNAKUMARI" and my mother's name as per my birth certificate as "TELAPROLU SEETARAVAMMA".

(c) eenadu

its@eenadu.in
ఈ-నాడు

జేబులోని స్మార్ట్‌ఫోన్, బల్ల మీది డెస్క్‌టాప్, ఒడిలోని ల్యాప్‌టాప్, మణికట్టుకు చుట్టిన స్మార్ట్‌వాచ్, చెవిలో ఇయర్‌బడ్స్.. ఏ పరికరాలైనా కావొచ్చు. అన్నింటిలో ఒదిగిపోయి, సంచలనం సృష్టించిన ఈ ఏటి మేటి పరిజ్ఞానం కృత్రిమ మేధే. ఇవి ఒకరకంగా మన రోజువారీ పనులను పునర్ నిర్వచించాయన్నా అతిశయోక్తి కాదు. మరి ఏఐతో కూడిన ఇలాంటి డిజిటల్ పరికరాల్లో బాగా ఆకట్టుకున్నవేంటో చూద్దామా.

పరికరం టెక్కు

ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ అభిమానుల అంచనాలకు తగినట్టుగానే అవతరించింది. పూర్తి కొత్త హార్డ్‌వేర్‌తో పలకరించింది. వినూత్న ఏ19 ప్రొ చిప్ సామర్థ్యం ఆకట్టుకుంది. భారీ గేమ్స్‌ను ఆడినా, 8కే వీడియోలను ఎడిట్ చేసినా అంతరాయమనేదీ లేదు. మూడు 48ఎంపీ లెన్సులతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల స్థాయిలో ఫొటోలు వీడియోలు, తీసుకోవచ్చు. 24 ఎంపీ సెల్ఫీ కెమెరాతో కూడా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన కెమెరా బటన్, రోజంతా వచ్చే బ్యాటరీ మరింతగా ఆకర్షించాయి.

వన్‌ప్లస్ 13ఎస్

ఇదో కంప్యూటర్ ఫోన్. భారీ గ్రాఫిక్స్‌తో కూడిన గేమ్స్, ఒకేసారి పలు పనులకు వీలు కల్పించే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో వన్‌ప్లస్ 13ఎస్ టెక్ ప్రియులను బాగా ఆకట్టుకుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే దాదాపు రోజున్నర వరకూ వచ్చే 5850ఎంఏహెచ్ బ్యాటరీ కాలం మరో ఆకర్షణ. 80డబ్ల్యూ ఛార్జర్‌తో సత్వరం ఛార్జ్ అవుతుంది. ఆక్సిజన్‌ఓఎస్ 15తో కూడిన ఇది కొద్ది థర్డ్ పార్టీ యాప్స్‌తో క్లీన్‌గా కనిపిస్తుంది. షార్ట్ కట్స్‌ను తేలికగా వాడుకోవటానికి తోడ్పడే ప్లస్ కీ, తక్కువ కాంతిలో స్పష్టమైన చిత్రాలు తీసే 2ఎక్స్ టెలిఫొటో కెమెరా యూజర్లకు నచ్చాయి.

గూగుల్ పిక్సెల్ బడ్స్ 2ఏ

ఇవి గూగుల్ పరిచయం చేసిన రెండో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్. ఎక్కువకాలం పనిచేస్తాయి. ఫాస్ట్ పెయిరింగ్, మల్టీపాయింట్ కనెక్టివిటీ, ఆడియో స్విచింగ్, స్పేషియల్ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ వంటి ఫీచర్లు.. ప్రీమియం లుక్‌తో అదరగొట్టాయి.

సామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7

ఇది ఫోన్ మాత్రమే కాదు, ట్యాబ్లెట్ అనీ అనుకోవచ్చు. వినూత్న మడత ఫోన్లలో ఓ మైలురాయిగా పేరు తెచ్చుకుంది మరి. పలుచగా, తేలికగా ఉండటమే కాకుండా పెద్ద తెరతో ఆకట్టుకుంది. తెరచినప్పుడు 8 అంగుళాల డైనమిక్ ఎమోలెడ్ 2ఎక్స్ తెర మినీ ల్యాప్‌టాప్‌ను తలపిస్తుంది. ఫ్లెక్స్ మోడ్‌తో తెరను వేర్వేరు పనుల కోసం విభజించుకోవచ్చు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో కూడిన దీని బ్యాటరీ సామర్థ్యం 4400ఎంఏహెచ్. ఒకసారి ఛార్జ్ చేస్తే 12 గంటలకన్నా ఎక్కువసేపు వాడుకోవచ్చు.

ఐకూ 13

గేమర్స్‌ను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇది అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, 16జీబీ ర్యామ్, 50ఎంపీ ట్రిపుల్ కెమెరా, 120డబ్ల్యూ ఛార్జింగ్ సపోర్టు గల 6000ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో ఆకట్టుకుంది.

మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4

వ్యక్తిగత, వృత్తిగత పనులేవైనా తేలికగా చేసుకోవటానికి తోడ్పడే యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 మంచి పేరు కొట్టేసింది. ఎం4 చిప్‌తో కూడిన దీని డిస్‌ప్లే చాలా షార్ప్‌గా, శోభాయమానంగా ఉండటంతో పాటు బ్యాటరీ లైఫ్ కూడా యూజర్లకు నచ్చింది. విద్యుత్తు కట్ అయినా నిరంతరాయంగా గంటల కొద్దీ వాడుకోవచ్చు.

గూగుల్ పిక్సెల్ 10

ఇది ఏఐ పవర్‌హౌజ్. వచ్చీ రావటంతోనే టెన్సర్ జీ5 చిప్, 12జీబీ ర్యామ్, 48ఎంపీ మెయిన్ కెమెరా, 4970ఎంఏహెచ్ బ్యాటరీతో అలరించింది. ఫొటోగ్రఫీ, సాఫ్ట్‌వేర్ మీద ప్రత్యేక దృష్టిసారించింది.

ఎయిర్‌పాడ్స్ ప్రొ 3

ఇవి ఇయర్‌బడ్స్ మాత్రమే కాదు, ఆరోగ్య పరికరం కూడా. వీటిల్లోని హార్ట్ రేట్ సెన్సర్ వ్యాయామం చేస్తున్నప్పుడు గుండె వేగాన్ని పసిగడుతుంది. అంతేకాదు, కేలరీలు ఖర్చవుతున్న తీరునూ గమనిస్తుంది. ఇక సౌండ్ విషయానికి వస్తే నాణ్యతకు పెట్టింది పేరు. లైవ్ ట్రాన్స్‌లేషన్ కూడా చేస్తుంది.

సైన్స్ @ 2025

ఒకవైపు మానవ ఆసక్తి, అవసరాలు. మరోవైపు జ్ఞానాన్వేషణ, అభివృద్ధి. అన్నీ కలిసి శాస్త్రరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. పలు రంగాల్లో మన అవగాహనను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలకు పురుడు పోస్తున్నాయి. ఈ సంవత్సరంలో వెలుగుచూసిన అద్భుతమైన శాస్త్రీయ ఆవిష్కరణలే ఇందుకు నిదర్శనం. వైద్యం, అంతరిక్షం, పర్యావరణం, సాంకేతిక రంగాల్లో ఇవెలాంటి ప్రభావం చూపుతున్నాయో ఓసారి మననం చేసుకుందాం.

ఆరోగ్యం అద్భుతం

- ఆయా రోగులకు అనుగుణంగా క్యాన్సర్ చికిత్స చేయటంలో పరిశోధకులు గొప్ప ముందడుగు వేశారు. అరుదైన అండాశయ క్యాన్సర్ కోసం కొత్త టార్గెటెడ్ మందుల మిశ్రమానికి అమెరికాలో ఆమోదం లభించింది. మరోవైపు తీవ్ర ప్రొస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు సూచికలను లాలాజల పరీక్షతోనే గుర్తించగల 'ఉమ్మి పరీక్ష' మీద పెద్ద ఎత్తున ప్రయోగ పరీక్షలు మొదలయ్యాయి. అంతేనా? రక్తక్యాన్సర్ చికిత్సలో జన్యు సవరణ కార్-టి సెల్స్ అద్భుతంగా పనిచేస్తున్నట్టూ తేలింది.
- నెలసరి నిలిచిన మహిళల్లో తలెత్తే వేడి ఆవిర్ల వంటి ఇబ్బందులను తొలగించటానికి హార్మోన్లతో సంబంధం లేని కొత్త మాత్ర 'ఎలింజానెటాంట్'కు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతించింది. హార్మోన్ చికిత్సకు సరిపడనివారికిది ప్రత్యామ్నాయ ఔషధంగా ఉపయోగ పడుతుంది.
- ప్రాణాంతక జీవక్రియ జబ్బుతో బాధపడుతున్న ఒక శిశువుకు ప్రత్యేక క్రిస్పర్ జన్యు సవరణ విధానంతో చికిత్స చేయటంలో వైద్యులు విజయం సాధించారు. ఐవీ ఇన్ఫ్యూషన్ ద్వారా ఎల్ఎన్‌పీ-ప్యాకేజ్డ్ క్రిస్పర్ చికిత్సను చేయటం ద్వారా కీలకమైన సీపీఎస్1 ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేసేలా పురికొల్పారు. అరుదైన జన్యు సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి వారి అవసరాలకు అనుగుణమైన చికిత్సలను రూపొందించటానికిది కొత్త ద్వారాలు తెరిచింది.
- ప్రయోగశాలలో వృషణాల కణాల నుంచి 'టెస్ట్ ట్యూబ్ టెస్టిస్'ను పరిశోధకులు సృష్టించారు. సంతానలేమి చికిత్సల్లో ఇది కొత్త అవకాశాలకు ఆస్కారం కలిగించ నుంది.

సాంకేతికం రయ్ రయ్

- క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శాస్త్రవేత్తలు గొప్ప ముందడుగులు వేశారు. క్వాంటమ్ తప్పులను సరిచేయటంలో, క్యూబిట్ల స్థిరత్వంలో పురోగతి సాధించారు. ఔషధాల ఆవిష్కరణ, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ ఆచరణీయ అప్లికేషన్లకు ఇది దారి చూపింది.
- ఐబీఎం సంస్థ 'క్వాంటమ్ సెంట్రిక్ సూపర్‌కంప్యూటర్' ఆర్కిటెక్చర్‌ను ప్రదర్శించింది. ఇది సంప్రదాయ సీపీయూలు, జీపీయూలతో పలు క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను అనుసంధానం చేస్తుంది.
- మైక్రోసాఫ్ట్ సంస్థ మజోరానా 1 అనే క్వాంటమ్ చిప్‌ను రూపొందించింది. పరిశ్రమల స్థాయిలో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపేలా దీన్ని రూపొందించారు. వైరింగ్ విభాగంలో పురోగతుల మూలంగా 10వేల క్యూబిట్ ప్రాసెసర్స్ రూపకల్పన సాధ్యమైంది.

నవోన్మేష అంతరిక్షం

- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అంతరిక్షానికి సంబంధించి అద్భుత చిత్రాలను, సమాచారాన్ని అందిస్తూనే ఉంది. పాలపుంత ఆవల సుదూర అంతరిక్షంలోని మంచులో కర్బన అణువులను గుర్తించింది. ఈ టెలిస్కోప్ సాయంతో శాస్త్రవేత్తలు 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే2-18బీ అనే గ్రహం వాతావరణం గుండా సాగుతున్న నక్షత్ర కాంతిని విశ్లేషించి.. మిథేన్, కార్బన్ డయాక్సైడ్ గుణాలను పసిగట్టారు. దాని ఉపరితలం సముద్రంతో కూడి ఉండొచ్చని నమ్ముతున్నారు. సముద్రజీవుల నుంచి పుట్టుకొచ్చే డైమిథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లనూ కనుగొన్నారు.
- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఇంతకుముందు మనకు తెలియని మామ్-జడ్14 అనే సుదూర నక్షత్ర మండలాన్నీ గుర్తించింది. యురేనస్ చుట్టూ తిరుగుతున్న ఎస్/2025 యూ 1 అనే చిన్న చంద్రుడి జాడనూ పసిగట్టింది.
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసా అంగారకుడి అయస్కాంత క్షేత్రం, వాతావరణ వివరాలను సేకరించటానికి బ్లూ, గోల్డ్ అనే అంతరిక్ష వాహనాలతో కూడిన ఎస్కపేడ్ ప్రయోగాన్ని చేపట్టింది. మున్ముందు మానవ సహిత ప్రయోగాలకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని సంగ్రహించటం దీని ఉద్దేశం.
- మన సౌర మండలం ఆవలి నక్షత్రం చుట్టూ భ్రమిస్తున్న గ్రహాల సంఖ్య 6వేలకు దాటింది. శని గ్రహం చుట్టూ 128 కొత్త చంద్రుళ్లనూ ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు మరి. దీంతో శని గ్రహం చంద్రుళ్ల సంఖ్య 274కు చేరుకుంది.
- బెన్నూ గ్రహశకలం నుంచి సేకరించిన నమూనాల్లో ఆర్ఎన్ఏ, జీవులకు అత్యవసరమైన రైబోజ్ వంటి చక్కెరలు ఉన్నట్టు బయటపడటం గమనార్హం. జీవం పుట్టుకకు అవసరమైన అంశాలు సౌరవ్యవస్థ తొలిదశలో ఎలా ఏర్పడ్డాయో రుజువు చేసుకోవటానికిది ఉపయోగపడుతోంది.

పర్యావరణం భేష్

- ఇంగ్లాండ్‌లోని సఫోల్క్ ప్రాంతంలో ఆదిమ మానవులు మంటను పుట్టించటానికి 4లక్షల ఏళ్ల క్రితం ఉపయోగించిన పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఊహిస్తున్న దాని కన్నా చాలా ఏళ్ల కిందటే మానవులు మంటను వాడుకున్నట్టు ఇది రుజువు చేస్తోంది.
- కొత్తరకం సోడియం అయాన్, సాలిడ్ స్టేట్ బ్యాటరీలను శాస్త్రవేత్తలు రూపొందించారు. విద్యుత్ వాహనాల్లో వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీలకు ఇవి సురక్షితమైన, చవకైన ప్రత్యామ్నాయాలు కావటం గమనార్హం.
- పాత ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి బీఏఈటీఏ పదార్థాన్ని సృష్టించారు. ఇది గాలిలోంచి కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించటానికి తోడ్పడుతుంది.
- అతి చల్లటి -15 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గల మంచులోనూ ఆల్గే కదులుతున్నట్టు పరిశోధకులు కనుగొన్నారు. ఇంత చల్లటి ఉష్ణోగ్రత వద్ద సంక్లిష్ట కణాల్లో కదలికలను గుర్తించటం ఇదే తొలిసారి. జీవుల పరిమితిని మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఇది నిరూపించింది. ఐస్‌ల్యాండ్‌లో అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావా చల్లబడిన కొద్ది గంటల్లోనే అందులో సూక్ష్మ క్రిములు వృద్ధి చెందటం మొదలైనట్టూ పరిశోధకులు గుర్తించారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్

డీఎస్పీ హనుమంతరావుకు మొక్క అందించి స్వాగతం పలుకుతున్న ఎస్సై, సిబ్బంది

రొంపిచర్ల: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్ తెరుస్తామని నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు హెచ్చరించారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన రొంపిచర్ల పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు ఇటీవల కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. కొంత మంది సత్ప్రవర్తనతో నడుచుకోవటంతో రూరల్ సీఐ సుబ్బారావు, ఎస్సై సూచనల మేరకు వారిపై రౌడీషీట్ తొలగించనున్నామని, త్వరలో కొత్త రౌడీషీట్లు తెరవనున్నామని పేర్కొన్నారు. తొలుత స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు డీఎస్పీకి స్వాగతం పలికారు. నూతనంగా వచ్చిన ఎస్సై లోకేశ్వరరావు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై అభినందించారు.

ఎంబీఏ చదివింది.. పిచ్చిగా ప్రవర్తిస్తోంది

కుమార్తెపై పోలీసులకు తల్లి ఫిర్యాదు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: అల్లారుముద్దుగా పెంచిన కుమార్తెతో ప్రాణహాని ఉందని పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన ఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని నాలుగోవార్డుకు చెందిన యువతి ఎంబీఏ పూర్తి చేసింది. చదువులో ప్రతిభ కలిగిన కుమార్తెను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. పెళ్లి చేసి పంపించబోయే తరుణంలో మానసికంగా ఆ యువతి ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. మానసిక సమస్యల నుంచి కాపాడేందుకు ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. వైద్యానికి ఎంతో ఖర్చు చేశారు. యువతికి పిచ్చి ఎక్కువై తల్లిదండ్రులపై దాడి చేయడం, కత్తితో పొడుస్తానని భయపెట్టడం, కేకలు వేస్తూ భయాందోళనకు గురి చేయడం వరకు వెళ్లింది. ఫోన్లుచేసి పోలీసుల సహాయం తీసుకున్నా పరిస్థితిలో మార్పు రాలేదు. దీంతో తమ కుమార్తె బారి నుంచి కాపాడాలని, ఆమె ఆరోగ్యాన్ని మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని యువతి తల్లి పోలీసులను ఆశ్రయించారు. చట్టప్రకారం యువతి మానసికస్థితి మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

గుజరాత్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



హర్షవర్ధన్‌రెడ్డి (పాత చిత్రం)

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుగ్గిరాల హర్షవర్ధన్‌రెడ్డి (23) సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. హర్షవర్ధన్‌రెడ్డి గుజరాత్‌లో టీసీఎస్ కంపెనీలో 18 నెలల కిందట ఉద్యోగంలో చేరాడు. విహారయాత్ర నిమిత్తం నలుగురు మిత్రులతో కలిసి కారులో జార్ఖండ్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కారు రాయిని ఢీకొని బోల్తా పడింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బంధువులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అతడి మృతదేహాన్ని మంగళవారం రాత్రి రెంటచింతలకు తీసుకొచ్చారు. యువకుడి తండ్రి, పీహెచ్‌సీ ఉద్యోగి సీతారామిరెడ్డి 2024 సెప్టెంబరు 19న గుండెనొప్పితో మృతి చెందాడు. తల్లి శ్రీవాణి ఉపాధ్యాయిని. రెండేళ్లలోనే ఆ కుటుంబంలో తండ్రీ, కుమారుడు మృతి చెందడంతో విషాదం అలుముకుంది.

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం

ఎస్టీయూ డైరీ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ డీఈవో తదితరులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణసింగ్ స్థానిక ఎంఈవో కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 79 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం, పాఠశాలల పరిరక్షణ ధ్యేయంగా ఎస్టీయూ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, అసోసియేషన్ అధ్యక్షుడు బొంత రవి, కౌన్సిల్ సభ్యులు జె.విజయ్‌కుమార్, షేక్ మస్తాన్‌వలి, వడితే రమణ నాయక్, నాని, జయప్రకాష్, శామ్యూల్, కె.వేదమణి, అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలు హిందూ కళాశాల, కేఎల్, వీవీఐటీ విశ్వవిద్యాలయాల జట్లు

ముగిసిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్

EENADU SPORTS LEAGUE 2025

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే

క్రీడల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ పేర్కొన్నారు. మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల, సీనియర్స్ విభాగంలో కె.ఎల్ విశ్వవిద్యాలయం, మహిళల విభాగంలో వీవీఐటీ విశ్వవిద్యాలయం జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలు క్రికెట్ పోటీల్లో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. ఇటీవల భారత్ మహిళల జట్టు ప్రపంచ కప్ సాధించిందని గుర్తుచేశారు. ఈనాడు గత 15 ఏళ్లుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడం అభినందనీయమన్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ కె.సాంబశివరావు మాట్లాడుతూ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారన్నారు. చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో మ్యాచ్‌లు జరిగాయన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 విజయవంతంగా జరగడానికి సహకరించిన చలపతి విద్యాసంస్థలు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు క్రీడల్లో స్ఫూర్తి పెంచేందుకే ఈనాడు ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Regional Sponsor
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT

TV Partner
ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

సీతారామ్ ఆదిత్య రుచిత

మాట్లాడుతున్న ఏఎస్పీ రవికుమార్, వేదికపై ఈనాడు యూనిట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ప్రతినిధి సాంబశివరావు, చలపతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

ఫైనల్‌లో తలపడుతున్న కేఎల్‌యూ, ఎన్‌ఆర్ఐటీ సీనియర్స్ జట్లు

జూనియర్స్‌లో హిందూ కళాశాల జట్టు విజేత

జూనియర్స్ విభాగంలో హిందూ కళాశాల(గుంటూరు)-ఎన్నారైటీ కళాశాల(విశదల)జట్ల మధ్య ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఎన్నారైటీ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 6 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. బరిలోకి దిగిన హిందూ కళాశాల జట్టు 8.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సీతారామ్ 2 కీలక వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు.

సీనియర్స్ విభాగంలో కేఎల్ యూనివర్సిటీ బృందం సత్తా

సీనియర్స్ విభాగంలో జేసీ లా కళాశాల జట్టు(గుంటూరు)-కేఎల్ యూనివర్సిటీ(వడ్డేశ్వరం) జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కేఎల్ యూనివర్సిటీ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. అనంతరం 124 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జేసీ లా కళాశాల జట్టు వరుస వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలో 70 పరుగులకే పరిమితమైంది. ఆదిత్య 18 బంతులకు నాలుగు ఫోర్లు, నాలుగు సిక్స్‌లు కొట్టి 46 పరుగులు చేశాడు. 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఓ వికెట్ తీసి జట్టు గెలుపునకు ప్రధాన కారకుడయ్యాడు. అఖిల్ వరుసగా మూడు ఫోర్లు కొట్టాడు.

వీవీఐటీ యూనివర్సిటీ మహిళా జట్టుదే ట్రోఫీ

మహిళల విభాగంలో వీవీఐటీ యూనివర్సిటీ(నంబూరు)-ఏఎంరెడ్డి(నరసరావుపేట) జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఏఎంరెడ్డి కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన వీవీఐటీ జట్టు 10 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసింది. 119 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఏఎంరెడ్డి జట్టు 10 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. 54 పరుగుల తేడాతో వీవీఐటీ జట్టు విజయం సాధించింది. రుచిత 3 ఫోర్లతో 21 పరుగులు చేసి, ఒక వికెట్ తీసి జట్టు గెలుపునకు కారణమైంది.

ఏఎంరెడ్డి మహిళా జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

సీనియర్స్: జేసీ లా కళాశాల జట్టు



జూనియర్స్: ఎన్‌ఆర్ఐటీ జట్టు

(c) eenadu

సిక్సర్లు, ఫోర్లతో బ్యాట్‌ను ఝుళిపించింది కొందరు.. బుల్లెట్ల మాదిరి బంతులు వేసి వికెట్లు తీసింది మరికొందరు.. విజయమే లక్ష్యంగా యువ తరం శ్రమించింది. 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో సందడిది.
– న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

వివరాలు 6 లో

వజ్రకవచధర గోవిందా

వైకుంఠవాసుడి ఉత్తరద్వార దర్శనానికి జిల్లావ్యాప్తంగా వైష్ణవ ఆలయాలకు భక్తులు మంగళవారం పోటెత్తారు. ఆలయ ప్రాంగణాలు హరినామస్మరణతో నిండిపోయాయి. సాలూరులో వజ్రకవచధర అలంకరణలో వెంకన్నను కనులారా వీక్షించి భక్తజనం పులకించారు. – న్యూస్‌టుడే, సాలూరు

మత్స్యకార సంఘం ఎన్నికల్లో
కూటమి ఘన విజయం.. 6 లో

అక్షరం.. ఆయుధం.. అభివృద్ధి

నిత్యం ప్రజల పక్షాన నిలిచే 'ఈనాడు' ఈ ఏడాది జిల్లాలో పలు సమస్యలు భుజానకెత్తుకుంది. రూ. లక్షలు, కోట్ల విలువైన పనులను కథనాలతో కదలించింది. జిల్లా వాసులకు అభివృద్ధి ఫలాలు చేరువ చేసింది. ఊళ్లకు దారులొచ్చాయి.. ఆసుపత్రికి శాశ్వత గూడు సమకూరింది.. అన్నదాతకు కొనుగోలు కేంద్రం చేరువైంది.. వసతిగృహ విద్యార్థినులకు కష్టాలు దూరమయ్యాయి. – న్యూస్‌టుడే, పాలకొండ, భామిని, సాలూరు, పార్వతీపురం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం

- పాలకొండ పట్టణంలో అర్బన్ హెల్త్‌సెంటర్ ఇరుకు గదుల్లో కొనసాగేది. శాశ్వత భవనం వైకాపా ప్రభుత్వ హయాంలో అర్ధాంతరంగా నిలిచిపోయింది. వరస కథనాలపై స్పందించిన కూటమి ప్రభుత్వం **రూ.91 లక్షలతో** నూతన భవనం అందుబాటులోకి తెచ్చింది.
- పాలకొండ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది శిథిల భవనంలో అవస్థలపై పలు కథనాలు ప్రచురితం కావడంతో స్పందించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ **రూ.1.26 కోట్ల** మంజూరుకు చర్యలు తీసుకున్నారు.
- భామిని మండలంలో ఏబీ రోడ్డు 26 కి.మీ. మేర వైకాపా ప్రభుత్వ హయాంలో అధ్వానంగా మారింది. కథనాలపై ఎమ్మెల్యే చొరవతో **రూ.3.40 కోట్లతో** రహదారి మెరుగుపడింది.
- భామిని మండలంలో 4,800 ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నా కొనుగోలు కేంద్రం లేక తలెత్తుతున్న ఇబ్బందులపై కథనాలకు స్పందించిన అధికారులు కేంద్రం ఏర్పాటు చేశారు.
- మరుగుదొడ్లు, స్నానపు గదులకు తలుపులు లేక, మరమ్మతుల్లోని సాలూరు కళాశాల బాలికల గిరిజన వసతి గృహం సమస్యపై 'చున్నీలే తలుపులై.. కన్నీళ్లే తలపులై' శీర్షికన ఇచ్చిన కథనంపై మంత్రి సంధ్యారాణి స్పందించి **రూ.2.50 లక్షలతో** మరమ్మతులు చేసి, తలుపులు వేయించారు. మరో 8 స్నానపు గదులు, 8 మరుగుదొడ్ల నిర్మాణానికి **రూ.16 లక్షలు** మంజూరు చేశారు.

రూ.3 కోట్లతో పునరుద్ధరించిన అంతర మండల రోడ్డు

- గుమ్మలక్ష్మీపురం మండలం పి.ఆమిటి రహదారి సమస్య ఎమ్మెల్యే జగదీశ్వరి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి **రూ.1.20 కోట్లు** మంజూరు చేయించి, పనులు ప్రారంభించారు.
- పార్వతీపురం మండలంలోని బందలుప్పి నుంచి పులిగుమ్మి మీదుగా చిన్నారాయుడుపేట రోడ్డు నాలుగు మండలాల పరిధి 50 గ్రామాల ప్రజలకు ఆధారం. గత పాలకులు మొక్కుబడిగా రూ.75 వేలు మంజూరు చేసి వదిలేశారు. అయిదు కి.మీ.దారి రూపుకోల్పోయింది. 'ఈనాడు' కథనాలపై స్పందించిన ఎమ్మెల్యే విజయచంద్ర రోడ్డు పనులకు **రూ.3.10 కోట్లు** నిధులు మంజూరు చేయించారు.

సంబరాల పేరిట నిబంధనల అతిక్రమణ వద్దు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి కోరారు. సంబరాల పేరుతో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఒక ప్రకటనలో హెచ్చరించారు. 31న రాత్రి బహిరంగ ప్రదేశాలు, రహదారులపై వేడుకలు నిర్వహించవద్దన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, అతివేగంగా వెళ్లినా, బైక్ రేస్‌లు, ట్రిపుల్ రైడింగ్ చేసినా కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బందోబస్తు, పికెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించడం, ఈవ్ టీజింగ్, మహిళలు, యువతులను వేధించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాలుగుచోట్ల పశువుల వసతి గృహాలు

సాలూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు పాడి రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఇప్పటికే గోశాలలు మంజూరు చేసింది. ప్రస్తుతం నియోజకవర్గానికో పశువుల వసతి గృహం మంజూరు చేసింది.

గ్రామాల్లో రోడ్లు, పాఠశాల, ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ, ఖాళీ స్థలాల్లో పశువులను కడుతుండడంతో ఆ ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. సేంద్రియ ఎరువు, బయోగ్యాస్ తయారీకి వినియోగించే పేడ సైతం వృథా అవుతోంది. ఇక నుంచి అలాకాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పశు వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. రైతుల అభిప్రాయంతో శాసన సభ్యుల నిర్ణయం మేరకు నియోజకవర్గాల్లో వసతి గృహాలు ఏర్పాటు కానున్నాయి.

రూ.10 లక్షలతో..

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నాలుగు వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరైంది. 20 నుంచి 24 పశువులు ఇక్కడ పెంచుకునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పిస్తారు. నీరు, పశుగ్రాసంతో పాటు పాలు పితికే, గడ్డికోసే యంత్రాలు అందుబాటులో ఉంటాయి. స్థలం లేని రైతులకు ఇది ఉపయుక్తం కానుంది. రహదారులపై తిరిగే పశువులను వసతి గృహంలో ఉంచుతారు.

సామాజిక బాధ్యతగా.. పశువులను రోడ్లపై కట్టకుండా సామాజిక బాధ్యతగా వసతి గృహంలో ఉంచాలి. వీటి నిర్వహణ బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించాలని నిర్ణయించారు. పేడ నుంచి బయోగ్యాస్, ఎరువు తయారీ, పాల ఉత్పత్తి పెంచడం ద్వారా అధిక ఆదాయం తీసుకురావడమే ధ్యేయం. – మన్మథరావు, సంయుక్త సంచాలకుడు, పశుసంవర్ధకశాఖ



(c) eenadu

ఈఎస్ఎల్ విజేతలు జీసీఎస్ఆర్, ఎంవీజీఆర్

- యువతుల విభాగంలో సీతం జట్టు సత్తా
- ముగిసిన 'ఈనాడు' ఛాంపియన్‌షిప్ పోటీలు

టాస్ వేస్తున్న ఆశ డెంటల్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ సుష్మ, డాక్టర్ దినేష్ మాథూర్

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: విజయనగరం వేదికగా వారం పాటు ఉత్కంఠగా సాగిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్- ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)- 2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు యువకుల జూనియర్స్, సీనియర్స్, యువతుల విభాగాల్లో ఆరు జట్లు ఫైనల్స్‌లో తలపడ్డాయి. ముందుగా ఆశ డెంటల్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ సుష్మ, డాక్టర్ దినేష్ మాథూర్ టాస్ వేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మూడు మ్యాచ్‌లు ఆద్యంతం అలరించాయి. జీసీఎస్ఆర్(రాజాం), ఎంవీజీఆర్(చింతలవలస), సీతం(విజయనగరం) కళాశాలల జట్లు జయకేతనం ఎగుర వేసి, ట్రోఫీలను దక్కించుకున్నాయి. శ్రీచైతన్య(రామన్‌భవన్-విజయనగరం), అవంతీస్(భోగాపురం), సత్య(విజయనగరం) కళాశాలల బృందాలు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.

SUKHIBHAVA Hospitals
CARING FOR LIVES
17-15-90, Jonnaguddi Road, Beside Reliance Mall, BALAJI JUNCTION, VIZIANAGARAM AP 535002
Contact : 7901224433

ఓటమే గెలుపునకు పునాది..

ముగింపు కార్యక్రమానికి హాజరైన చింతలవలస 5వ బెటాలియన్ కమాండెంట్ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటమే గెలుపునకు పునాది అన్నారు. బృందంగా ముందుకెళితే ఎక్కడైనా విజయం సాధ్యమన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చెప్పారు. ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్న 'ఈనాడు' యాజమాన్యం, సహకరిస్తున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. యంగ్ ఇండియా స్థాపనకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డీజీఎం రావుల రవీంద్ర అన్నారు. క్రికెట్ సంఘం జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజుతో కలిసి విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందించారు. త్వరలో జోనల్, రాష్ట్రస్థాయి పోటీలు కూడా జరుగుతాయని 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి చెప్పారు. రాష్ట్రస్థాయిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్‌కు ఎంపికైతే ద్విచక్ర వాహనాలు అందిస్తామని వెల్లడించారు. క్రికెట్ సంఘం ప్రతినిధులు నాయుడు, శేఖర్, మృత్యుంజయ, కృష్ణవేణి, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ సభ్యులు హేమంత్, బాలు, సుఖీభవ ఆసుపత్రి సిబ్బంది సేవలు అందించారు.

EENADU SPORTS LEAGUE 2025

సీతం ఇంజినీరింగ్ కళాశాల జట్టుకు ట్రోఫీ అందిస్తున్న కమాండెంట్ రవిశంకర్‌రెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డీజీఎం రావుల రవీంద్ర, 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి ఎస్.కె.వలి

సీతం జయకేతనం

యువతుల విభాగంలో సీతం ఇంజినీరింగ్ కళాశాల(గాజులరేగ), సత్య డిగ్రీ కళాశాల(విజయనగరం) జట్లు ఫైనల్లో తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన సత్య క్రీడాకారిణులు 25 పరుగులు మాత్రమే చేశారు. అనంతరం బరిలోకి దిగిన సీతం జట్టు 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి, ట్రోఫీ గెలిచింది.

రన్నర్స్: సత్య డిగ్రీ కళాశాల బృందం

అతిథుల నుంచి ట్రోఫీ అందుకుంటున్న జీసీఎస్ఆర్ కళాశాల క్రీడాకారులు

జీసీఎస్ఆర్ ప్రతిభ..

జూనియర్స్ విభాగంలో టాస్ గెలిచిన జీసీఎస్ఆర్ కళాశాల(జీఎంఆర్- రాజాం) జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల(రామన్‌భవన్- విజయనగరం) క్రీడాకారులు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 64 పరుగులు చేశారు. అనంతరం క్రీజులోకి వచ్చిన జీసీఎస్ఆర్ బృందం వికెట్లేమీ కోల్పోకుండానే లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్లు అజయ్‌రెడ్డి 17 బంతుల్లో 19, చరణ్ 20 బంతుల్లో 35 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించారు. చరణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ద్వితీయస్థానంలో నిలిచిన శ్రీచైతన్య జట్టు

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAHMENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

ట్రోఫీ అందుకుంటున్న ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

ఎంవీజీఆర్ మెరుపులు

సీనియర్స్ విభాగంలో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల(చింతలవలస) జట్టు నిర్ణీత ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 102 పరుగుల భారీ స్కోరు చేసింది. జగదీష్ రెండు ఫోర్లు, మూడు సిక్స్‌ర్లతో 33 బంతుల్లో 48 పరుగులు చేసి, నాటౌట్‌గా నిలిచాడు. డేవిడ్(19 బంతుల్లో 29) సహకారం అందించాడు. అనంతరం బరిలోకి దిగిన అవంతీస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీ(భోగాపురం) వరుసగా వికెట్లు కోల్పోయి 55 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఎంవీజీఆర్‌కు ట్రోఫీ దక్కింది. జగదీష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

క్లీన్ బౌల్డ్ అయిన క్రీడాకారుడు..

లెగ్ స్పిన్నర్..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

ఎం.చరణ్

జి.జగదీష్

రెండో స్థానం సాధించిన అవంతీస్ జట్టు సభ్యులు

చిరుధాన్యాలతో ఆరోగ్యభాగ్యం

మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త పాత్రో

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిఒక్కరూ చిరుధాన్యాలను వినియోగించాలని విజయనగరంలోని వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త టీఎస్ఎస్‌కె.పాత్రో సూచించారు. మంగళవారం స్థానిక కేంద్రంలో పరిశోధనా స్థానం, సబల ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యశాలలో మాట్లాడారు. సాగు, ఉత్పాదకత, భూసారం, ఆరోగ్య సంరక్షణపై రైతులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి, వ్యాపారాలు ప్రారంభించాలన్నారు. చిరుధాన్యాలకు సంబంధించిన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సబల సంస్థ అధ్యక్షురాలు ఎం.సరస్వతి కోరారు. శుద్ధి యంత్రాలు సమకూర్చితే ప్రాసెసింగ్ ప్రక్రియ వేగవంతమవుతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు ఎన్.అనురాధ, వై.సంధ్యారాణి, యు.త్రివేణి, ఎం.స్వాతి, ఎం.త్రివేణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డ్రోన్ ద్వారా పురుగు మందు పిచికారీ విధానాన్ని వ్యవసాయ క్షేత్రంలో వివరించారు.

బొబ్బిలి రథోత్సవాన్ని పునఃప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

రథం చిత్రపటాన్ని చూపుతున్న బేబినాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి వేణుగోపాలుడి రథోత్సవాన్ని పునః ప్రారంభించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తల వారసుడు, ఎమ్మెల్యే బేబినాయన వెల్లడించారు. మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1930కి ముందు పూర్వీకులు దీపావళి రోజున స్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించేవారన్నారు. అప్పట్లో రాజుల ఆధ్వర్యంలో జరిగేదని, దీంతో స్వాతంత్ర్యోద్యమ సమయంలో బొబ్బిలి కూడలిలో జరిగిన ఓ సభకు హాజరైన జవహర్‌లాల్ నెహ్రూ నిలిపివేశారన్నారు. ఇటీవల చిన జీయర్ స్వామి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా.. మళ్లీ ప్రారంభించాలని సూచించారన్నారు. రథం తయారీకి రూ.40 లక్షల వరకు ఖర్చవుతుందని శిల్పులు తెలిపారని, భక్తులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా విరాళాలు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 27 అడుగుల ఎత్తుతో దీపావళి నాటికి సిద్ధం చేస్తామన్నారు. ఈవో లక్ష్మణరావు పాల్గొన్నారు.

బస్తా మార్చమన్నాడని అన్నదాతపై దాడి

పార్వతీపురం పట్టణం, బలిజిపేట, న్యూస్‌టుడే: చిరిగిన యూరియా బస్తాను మార్చాలని కోరినందుకు ఓ రైతుపై దాడి జరిగిన ఘటన బలిజిపేట మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుడి వివరాల మేరకు.. అజ్జాడ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో కె.శంకరరావు యూరియా బస్తా కొన్నారు. దానికి రంధ్రం ఉండటంతో మార్చాలని అడిగాడు. సరేనని, సిబ్బంది అంగీకారం తెలిపారు. ఇంతలో అదే గ్రామానికి చెందిన సీహెచ్.రవి వచ్చి.. ఏ బస్తా ఇస్తే అదే పట్టుకెళ్లని గదమాయించాడు. 'మధ్యలో నీకెందుకు' అని బాధితుడు అనడంతో కోపోద్రిక్తుడై దాడి చేసి గాయపర్చాడు. స్థానికులు స్పందించి, వెంటనే అతడిని పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.

మత్స్యకార సంఘం ఎన్నికల్లో కూటమి ఘన విజయం

- పదిహేనేళ్ల తరువాత పగ్గాలు
- బొత్స అనుచరులకు షాక్

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, అర్బన్

ఉమ్మడి జిల్లా మత్స్యకార సహకార సంఘం పాలక మండలి ఎన్నికల్లో కూటమి నాయకులు రికార్డు విజయం సాధించారు. సుమారు పదిహేనేళ్ల తరువాత అధికారం మారింది. కొన్నేళ్లుగా సీట్లు వదలని బొత్స అనుచరులను సభ్యులంతా గద్దె దించారు. దీంతో కొత్త పాలక మండలి కొలువుదీరనుంది.

ఒక్కరే గైర్హాజరు..

విజయనగరంలోని ఆక్వాల్యాబ్‌లో మంగళవారం ఉదయం నామినేషన్లను స్వీకరించారు. ఉప సంహరణ, పరిశీలన అనంతరం ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో పెట్టారు. మధ్యాహ్నం 3 గంటలకు చేతులెత్తే విధానంలో ఎన్నికలు నిర్వహించారు. 66 సహకార సంఘాల అధ్యక్షుల్లో 65 మంది హాజరయ్యారు. వీరంతా ముందుగా డైరెక్టర్లను, అనంతరం వారిలో నుంచే అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. 57 మంది కూటమికి మద్దతు తెలపగా.. ఆరుగురు మాత్రమే వైకాపా వైపు నిలిచారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

సొసైటీలు	72
నిర్వహణలో లేనివి	03
ఎన్నికలు జరగనివి	03
ఓటింగ్‌కు నమోదు	66
హాజరు	65
కూటమికి మద్దతు	57
వైకాపాకు	06

పాలక మండలి అధ్యక్షుడు పాపారావు, ఉపాధ్యక్షుడు లక్ష్మణరావుకు నియామక పత్రం ఇస్తున్న అధికారులు

విజేతలు వీరే.. 11 డైరెక్టర్ల స్థానాలకు కూటమి నుంచి 11 మంది, వైకాపా నుంచి ముగ్గురు నామినేషన్లు వేశారు. ఓటింగ్ అనంతరం అరజల్ల నరసింహారావు, ఆకేటి ఈశ్వరరావు, కంచి వెంకటరావు, జానా మహేష్, పెద్దశెట్టి గోపి, పొట్నూరు బాల, బెహరా గున్నారావు, పటక సింహాచలం, మేడ అప్పయ్యమ్మ, **సింగిడి పాపారావు**, **లక్ష్మణరావు**ను ఎన్నుకున్నారు. వీరంతా కూటమి సభ్యులే కావడం గమనార్హం.

ఏళ్ల నుంచి వారే..

గత పదిహేనేళ్ల నుంచి కాంగ్రెస్, వైకాపాకు చెందిన వారే సొసైటీ డైరెక్టర్లుగా, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఉండేవారు. వీరిలో బొత్స అనుచరులే ఎక్కువ. ఆయనకు సంబంధించిన వ్యక్తే అధ్యక్షుడిగా కొనసాగారు. ఈ ఎన్నికల్లో వారంతా ఓటమి పాలయ్యారు. నాటి అధ్యక్ష, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను సభ్యులంతా గద్దె దించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఇది తొలి విజయమని తెదేపా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. రానున్న పోరుకు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తామన్నారు.

- నెల్లిమర్ల మండలం సారిపల్లి సొసైటీకి చెందిన పాపారావు అధ్యక్షుడిగా, పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి సొసైటీకి చెందిన లక్ష్మణరావు ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎంఎస్ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఏపీ ఎన్జీజీవో నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన సురేష్, శ్రీధర్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఏపీఎన్జీజీవో) జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నికను మంగళవారం విజయనగరంలోని ఎన్జీవో హోంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎ.సురేష్, కార్యదర్శిగా శ్రీధర్, కోశాధికారిగా చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షురాలిగా ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, బి.రామారావు, ఎల్.తవుడు, కె.బి.శ్రీనివాసరావు, ఎ.ప్రవీణ్, ఎ.ప్రవీణ్‌కుమార్, ఎ.కళావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేష్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కె.రాజు, ఎం.సూర్యనారాయణమూర్తి, కె.రాధిక, ఆర్.సత్యారావు, జి.అనంతరావు, ఆర్.స్వప్న ఎన్నికయ్యారు. కోనసీమ జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.కోట్ల భూమి కబ్జాకు యత్నం

పరిశీలిస్తున్న తహసీల్దారు రమణ, అధికారులు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు జరుగుతుండటంతో సమీప మండలాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో ఆక్రమణలకు తెరలేచింది. పూసపాటిరేగ మండలంలోని చోడమ్మ అగ్రహారం రెవెన్యూలో జాతీయ రహదారికి ఆనుకుని సర్వే నంబరు 32-6లోని (ఎల్పీ నంబరు- 555) 1.66 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అద్దెకు ఇచ్చేస్తున్నారు. దీని విలువ సుమారు రూ.15 కోట్ల పైమాటే. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. 'న్యూస్‌టుడే' తహసీల్దార్ ఎన్వీ.రమణ దృష్టికి తీసుకెళ్లగా రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టొద్దని చెప్పామని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

బెంగళూరులో ఘటన

సాయిరాం (పాతచిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండగకు ఇంటికి వచ్చేందుకు బెంగళూరులో రైలు ఎక్కిన గుర్ల మండలం గొలగాం గ్రామానికి చెందిన యువకుడు కంది సాయిరాం(26) ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన విశ్వనాథం వ్యవసాయం చేస్తుంటారు. ఈయనకు ఇద్దరు కుమారులు. పెద్దవాడు స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడు సాయిరాం బీటెక్ మధ్యలో ఆపేశాడు. మూడేళ్లుగా బెంగళూరులోని ఓ ఇంటర్నేషనల్ ప్రైవేటు కళాశాలలో ట్యూటర్‌గా పనిచేస్తున్నాడు. స్వగ్రామానికి వచ్చేందుకు సోమవారం రాత్రి రైలు ఎక్కాడు. కొంత దూరం వచ్చాక ప్రమాదవశాత్తూ జారిపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం పోస్టుమార్టం జరిగిందని, మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని బాధితులు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురి అరెస్టు

ఎండాడ(విశాఖపట్నం), న్యూస్‌టుడే: క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు నిందితులను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వారి వివరాల ప్రకారం.. విశాఖ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన బొడ్డపాటి రాజేష్‌బాబు, విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన అదపాక రామకోటేశ్వరరావు, ఉండ్రాళ్ల అప్పలరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్రీమియం ఒగోబాముషు సాకి (బెన్నిన్) ముడి జీడిపప్పు (RCN) అత్యుత్తమ నాణ్యత, సరసమైన ధర, నేరుగా సరఫరా. బిజినెస్ వీసా, వసతి సౌకర్యాలు మేము ఏర్పాటు చేస్తాం. సంప్ర॥ 7893732377.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ విజయనగరం, విశాఖ పరిసర ప్రాంతాలలో VMRDA అప్రూవల్ స్థలములు, తక్కువ ధరలో, అమ్మకమునకు కలవు. ✆9182660474.

మార్కెటింగ్‌లో స్థిరపడాలనుకుంటున్నారా, ప్రముఖ కంపెనీలో ఇంటివద్ద నుండి, పనిచేయుటకు మార్కెటింగ్ లీడర్స్ కావలెను. ✆ 9618595746.

JOBS

విజయనగరంలో ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతి యువకులు కావలెను. జీతం - 10,000-13,500. Ph: 9030588502, 9154296345.

REAL ESTATE

PLOT FOR SALE

పార్వతీపురం మున్సిపాలిటీ ఏరియా బెలగాం సుందరనారాయణపురం అగ్రహారం 300Sqyds దక్షణం రోడ్ రెసిడెన్షియల్ ప్లాట్ (45x60) అమ్మకం ✆9440343727/ 9337662059.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

3న చిన జీయర్ స్వామి రాక

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలంలోని సీది గ్రామంలో జనవరి 3న మన్య ప్రగతి, వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో గిరిజనులు, వృద్ధులు, పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరగనుందని మన్య ప్రగతి అధ్యక్షుడు గేదెల జనార్దనరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక ఉపదేశకులు చిన జీయర్ స్వామి హాజరవుతారన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సంక్రాంతి పండగకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

- వికారాబాద్- పార్వతీపురం(07461) ప్రత్యేక రైలు జనవరి 9, 11వ తేదీల్లో వికారాబాద్‌లో రాత్రి 8.30 గంటలకు బయలుదేరి 12 వ తేదీ మధ్యాహ్నం 2.30కు పార్వతీపురం చేరుకుంటుంది.
- పార్వతీపురం- వికారాబాద్(07462) 10న సాయంత్రం 6.30కు పార్వతీపురంలో బయలుదేరి 11న ఉదయం 11.30కు వికారాబాద్ చేరుకుంటుంది.
- పార్వతీపురం- కాకినాడ టౌన్(07463) ప్రత్యేక రైలు 12న సాయంత్రం 6.30కు పార్వతీపురంలో బయలుదేరి 13న మధ్యాహ్నం ఒంటి గంటకు కాకినాడ పట్టణానికి చేరుతుంది.
- సికింద్రాబాద్- పార్వతీపురం(07464) 8న రాత్రి 10కి సికింద్రాబాద్‌లో బయలుదేరి 9న మధ్యాహ్నం 2.30 గంటలకు పార్వతీపురం చేరుకుంటుంది. అదే రోజు సాయంత్రం 6.30కు ఇక్కడ బయలుదేరి, 10న ఉదయం 10కి సికింద్రాబాద్ చేరుతుంది.

పిల్లల్లోని నైపుణ్యాలను వెలికితీయాలి

విద్యార్థినికి బహుమతి ఇస్తున్న డీఈవో బ్రహ్మాజీ

కొమరాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజన, పోటీతత్వాన్ని పెంపొందించడానికి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ అన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కొమరాడ మండలం అర్తాంలో నిర్వహించిన విక్రాంపురం క్లస్టర్ మేళా విద్యా సదస్సులో మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో ఓ నైపుణ్యం ఉంటుందని, దాన్ని వెలికితీసి ప్రోత్సహిస్తే గురువుల గౌరవం పెరుగుతుందన్నారు. ఈ సదస్సుల్లో క్విజ్, వేమన పద్యాలు, గేయాల ఆలాపనతో పాటు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. దుగ్గి ప్రాథమిక పాఠశాల విద్యార్థి కె.శ్రీశైలం 30 వేమన పద్యాలు చెప్పి ప్రథమ స్థానంలో నిలిచాడు. సర్పంచి జి.శ్రీనివాసరావు, ఉప విద్యాశాఖాధికారి రాజ్‌కుమార్, ఏపీసీ తేజేశ్వరరావు, ఎంఈవోలు నారాయణస్వామి, చినతిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర కళాశాలల పోటీలు

ప్రతిభ చూపిన క్రీడాకారులతో ఉప కులపతి సుబ్బారావు, విశ్వవిద్యాలయం ప్రతినిధులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభమైన అంతర కళాశాలల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. విద్యాలయానికి అనుబంధంగా ఉన్న 18 ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల నుంచి 200 మందికి పైగా అథ్లెట్లు తరలివచ్చి, హోరాహోరీగా తలపడ్డారు. ఈ టోర్నమెంటు ద్వారా విశ్వవిద్యాలయ స్థాయి పోటీలకు ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయడమే ప్రధాన ఉద్దేశమని ఉపకులపతి డా.వి.వి.సుబ్బారావు పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ జి.జయసుమ, ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు ఆర్.రాజేశ్వరరావు, విద్యాలయం క్రీడల సమన్వయకర్త జి.అప్పలనాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ సేవలు

యూనిట్‌ను ప్రారంభిస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్, ఆసుపత్రి వైద్యులు

విశాఖపట్నం(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: విశాఖలోని మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీ కాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30 కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.మురళీకృష్ణ మట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. ఇది వేగవంతమైన ప్రక్రియ కావడంతో ఒక్క రోజులో ఎక్కువ మంది రోగులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి రోజూ కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

(c) eenadu

రాళ్ల రహదారి..!

కురుపాం మండలంలోని కోసంగూడ, తోలుంగూడ వెళ్లే ఘాట్ రహదారి దుస్థితి ఇది. గత ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణానికి రాళ్లు వేసి.. బిల్లుల సమస్యతో వదిలేశారు. దీంతో ఏళ్లుగా గిరిజనులు ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏఈ అప్పారావు తెలిపారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

కల్వర్టు నిర్మించరు.. అవస్థలు తీర్చరు

సాలూరు పట్టణంలోని శివాలయంలో రూ.10 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మించారు. కానీ, ప్రధాన కాలువకు అనుసంధానం చేసే కల్వర్టు నిర్మించలేదు. దీంతో మురుగు పారక దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని పుర డీఈ ప్రసాద్ చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు

నిర్మించినా.. నిరుపయోగమేనా?

తుమరాడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-3 నిర్మాణం ఏడేళ్లుగా అసంపూర్తిగా ఉంది. రూ.8 లక్షలు మంజూరు చేయగా, అప్పటి సర్పంచి నిధులకు సరిపడా పనులను పూర్తి చేశారు. గచ్చులు, ప్లాస్టింగు, తుది మెరుగులు చేయకుండా వదిలేశారు. దీంతో అప్పటినుంచి అలానే ఉంది. నిధులు ఖర్చయినా వినియోగానికి నోచుకోలేదు. త్వరలో పనులు పూర్తి చేస్తామని జేఈ అంబేడ్కర్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

236 మందికి నేత్ర పరీక్షలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: కొత్త బెలగాంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 236 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేశారు. 11 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించామని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం అధికారి సూర్య కౌశిక్, నేత్ర వైద్యాధికారి నగేష్ రెడ్డి తెలిపారు. ఏపీవో మురళీధర్, ఐటీడీఏ ఉప వైద్యాధికారిణి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా 92 సబ్ డిపోలు

నిల్వలు పరిశీలిస్తున్న అశోక్‌కుమార్

పాచిపెంట, సాలూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి నుంచి జిల్లాలో కొత్తగా 92 సబ్ డిపోలు ప్రారంభించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి బి.అశోక్‌కుమార్ తెలిపారు. పాచిపెంటలో ఎంఎల్‌ఎస్ గోదాంను తనిఖీ చేసి, మాట్లాడారు. వచ్చే నెల ఏఏవై కార్డుకు కిలో చొప్పున పంచదార రూ.20కి అందిస్తున్నట్లు చెప్పారు. సాలూరు పట్టణంలోని పెదకోమటిపేటలో రేషన్ డిపో, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని ఎంఎల్‌ఎస్ గోదాంను తనిఖీ చేశారు. వృద్ధుల ఇళ్లకు సరకులు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ఏఎం బాలసరస్వతి, సీఎస్‌డీటీలు హేమలత, కిరీటి తదితరులు ఉన్నారు.

ట్యాంకు శుభ్రం

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ మండలంలోని మోసూరువలస గ్రామంలో తాగునీటి ట్యాంకును శుభ్రం చేశారు. మంగళవారం 'ఈనాడు'లో 'నిలువెత్తు నిర్లక్ష్యం.. అల్లుకుంటోంది' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి పోలినాయుడు సిబ్బందితో ట్యాంకు శుభ్రం చేయించారు.

ఈనాడు కథనానికి స్పందన

స్పందించారు.. నీరందించారు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో నెలపర్తి పంచాయతీ పుల్లేరుగుడ్డివలస గ్రామంలోని గిరిజనుల తాగునీటి కష్టాలు ఎట్టకేలకు తీరాయి. మోటారు మరమ్మతులకు గురై దాదాపు 15 రోజులైంది. కుళాయిల ద్వారా నీరందక సమీపంలోని గెడ్డ వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై ఈ నెల 14న 'గుక్కెడు నీటి కోసం కడివెడు కష్టం' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు.

కొత్త కుళాయి ఏర్పాటు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పెద బొండపల్లి ప్రధాన వీధిలో కుళాయి పాడై నీరు వృథాగా పోయేది. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన వార్తకు ఈవోపీఆర్డీ పాపారావు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది కొత్త కుళాయిని ఏర్పాటు చేశారు.

వాహనం బాగు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలో మూలకు చేరిన కాంపాక్టర్ వాహనాన్ని పురపాలక సంఘం వినియోగంలోకి తీసుకువచ్చింది. ఈనెల 2న 'ఈనాడు'లో 'లక్షలు వ్యయం-నిరుపయోగం' శీర్షికన వచ్చిన కథనానికి కమిషనరు కిషోర్‌కుమార్, పారిశుద్ధ్య అధికారి పకీరురాజు స్పందించారు. రెండో వాహనాన్ని కొన్ని రోజుల్లో బాగుచేస్తామని తెలిపారు.

ఊర్లన్నారు.. ఉసూరుమనిపించారు

న్యూస్‌టుడే-పాలకొండ, గ్రామీణం

లేఅవుట్‌లో అసంపూర్తి నిర్మాణాలు

గత ప్రభుత్వ హయాంలో ఊర్లు నిర్మిస్తామంటూ పట్టణ పేదలకు ఇచ్చిన అర్బన్ లేఅవుటులో నిర్మాణాలు సాగడం లేదు. ఇక్కడ 1,500 మందికి పట్టాలు అందించి.. 1,200 గృహాలు మంజూరు చేశారు. వీటిలో 200 వరకు గృహనిర్మాణాలు పూర్తయినా నివాసం ఉంటున్నది మాత్రం పదుల సంఖ్యలోనే. మౌలిక వసతులు లేకపోవడం, పట్టణానికి దూరంగా ఉండడం తదితర కారణాలతో లబ్ధిదారులు ముందుకు రావడం లేదు.

రూ.కోట్లలో వ్యయం

2020లో వైకాపా ప్రభుత్వం లేఅవుటు నిర్మాణానికి రూ.కోట్లలో ఖర్చు చేసింది. రూ.పది కోట్లతో ప్రైవేటు వ్యక్తుల నుంచి 24 ఎకరాలను కొనుగోలు చేసింది. మట్టి రహదారుల నిర్మాణానికి రూ.65 లక్షలు, తాత్కాలికంగా నీరందించేందుకు సంపులు ఏర్పాటు చేసేందుకు రూ.80 లక్షలు.. ఇలా లేఅవుట్‌కి రూ.11.45 కోట్లు వరకు వ్యయం చేశారు.

తాగునీటి కష్టాలు..

పట్టణానికి దూరంగా ఏర్పాటు చేసిన లేఅవుటుకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. సమీపంలో ఎటువంటి రక్షిత నీటి వనరులు లేవు. గతంలో నిర్మాణాలు ప్రారంభించకపోతే పట్టాలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించడంతో పనులు మొదలుపెట్టి, అసంపూర్తిగా విడిచిపెట్టారు.

నిర్మాణానికి తిప్పలు..

ప్రస్తుతం లేఅవటులో నిర్మాణాలకు నీరు అందుబాటులో లేదు. గతంలో సమీపంలోని ఓనిగెడ్డ నుంచి మోటార్ల ద్వారా కాలనీలోని సంపులకు నీటిని అందించేవారు. తరచూ మోటార్లు మరమ్మతులకు గురవుతుండడంతో సరఫరా నిలిచిపోయింది. కాలనీలో నిర్మించిన సంపులు కొన్ని చోట్ల శిథిలమయ్యాయి. వర్షాకాలంలో ఓనిగెడ్డలో నీరు ప్రవహిస్తేనే నిర్మాణాలు జరిగే పరిస్థితి. కొంత కాలం నగరపంచాయతీ ట్యాంకర్లతో నిర్మాణాలకు నీటి సరఫరా జరిగింది. ప్రస్తుతం ఈ సరఫరా నిలిచిపోయింది.

నిరుపయోగంగా నీటి సంపు

సౌకర్యాలు కల్పిస్తాం

త్వరలో కాలనీ వాసులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. తాగునీరు అందించేందుకు రక్షిత మంచినీటి పథకం నిర్మిస్తున్నాం. పాలకొండ పట్టణానికి మంజూరైన నాన్ అమృత్ పథకం అమలైతే పూర్తిస్థాయిలో నీరు సరఫరా అవుతుంది. అప్పటివరకు నిర్మాణాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తాం. – రత్నరాజ్, కమిషనర్, నగరపంచాయతీ పాలకొండ

సమస్యలపై స్పందించండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఐటీడీఏ పరిధిలో చేపట్టిన పనులు, పథకాలు అనుకున్న సమయానికి పూర్తికావాలని ఐటీడీఏ పీవో, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంక్షేమ ఇంజినీరింగు, పాలనా విభాగాల ప్రగతిపై సమీక్షించారు. లక్ష్యాన్ని చేరుకోవడంలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాత్రివేళల్లో వసతి గృహాల్లో సంరక్షణాధికారులు లేదా ఉపాధ్యాయులు బస చేసేలా చూడాలని ఆదేశించారు. శుభ్రత, తాగునీటి కల్పన వంటి అంశాలపై అజాగ్రత్తగా వ్యవహరించకూడదని హెచ్చరించారు. లక్ష్యాలకు అనుగుణంగా పనుల్లో ప్రగతి కనిపించాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. డీడీ విజయశాంతి, ఈఈ మణికుమార్ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ ప్రగతిపై సమీక్షిస్తున్న పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి

ప్రతిభ చూపారు.. విజేతలయ్యారు

పాలకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఎల్.రుషిత (ద్వితీయ ఎంపీసీ), ఎస్.నందిని (మొదటి బైపీసీ), బి.శ్రావణి (ద్వితీయ ఎంపీహెచ్‌జీ) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ బి.రేణుక, అధ్యాపకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. – న్యూస్‌టుడే, పాలకొండ

పదోన్నతులు చేపట్టాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖలో పీఈటీలు, భాషా పండితులకు.. పాఠశాల సహాయకులు, పీడీ స్థాయి కల్పించాలని గత మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిన విషయం విదితమే. ఈ నిర్ణయాన్ని అమలుచేసే దిశగా గిరిజన సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ మేరకు ఐటీడీఏల్లో ఉపాధ్యాయుల పదోన్నతులకు వీలుగా చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ డిమాండు చేశారు.

గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయరూ..

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం మండలం పెదమరికి పంచాయతీలోని కొత్తవూరు, చందలింగి, శివ్వాం దొరవలసను కలిపి కొత్త పంచాయతీని ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు కోరారు. మంగళవారం జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ మూడు గ్రామాల్లో 900 మంది జనాభా ఉంటారని, గిరిజనులే అధికంగా ఉన్నందున ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలని కోరారు. పరిశీలించి ప్రతిపాదనలు రూపొందిస్తామని జేసీ హామీ ఇచ్చారు.

వైకుంఠవాస.. వేంకటేశా

తోటపల్లిలో కొలువుదీరిన సీతారామలక్ష్మణులు

సీతానగరంలో వేణుగోపాలుడు

సాలూరు: స్వర్ణాభరణ అలంకరణలో కామాక్షి

పాలకొండ వేంకటేశ్వరస్వామి గుడిలో..

సాలూరు పట్టణంలోని వాసుదేవునికి పుష్పాలంకరణ

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహావిష్ణువును దర్శించుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. పలుచోట్ల మహిళలు, చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. సీతానగరం సువర్ణముఖి నది సమీప వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి పల్లకీ సేవ జరిగింది. గరుగుబిల్లి తోటపల్లి కోదండ రామాలయానికి ఉత్తరాంధ్రతోపాటు ఒడిశా నుంచి భక్తులు తరలివచ్చారు. పార్వతీపురం కొత్తవీధిలోని త్రినాథస్వామి గుడిలో అఖండ హరినామ సంకీర్తన, తిరువీధి నిర్వహించారు. – న్యూస్‌టుడే బృందం

పార్వతీపురం: రాధాకృష్ణ మందిరంలో బాలికల నృత్యం

ఏపీవో మాస్టారు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(ఏపీవో) జి.చిన్నబాబు మంగళవారం కాసేపు ఉపాధ్యాయుడి అవతారమెత్తారు. బుడగరాయి ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆయన పదో తరగతి విద్యార్థుల విద్యాస్థాయిని పరిశీలించారు. వారికి గణితం పాఠాలు బోధించారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

వీరఘట్టం: రబీలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడీ శారద అన్నారు. కిమ్మిలో రైతులకు వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించారు. ఏవో సౌజన్య, ఏఈవో రాజేష్, వీఏఏ నవీన్ పాల్గొన్నారు.

మద్యం కొనుగోలుకు వెళ్తే దాడి

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యం కావాలని వెళ్లిన వ్యక్తిపై దాడి చేసి గాయపర్చిన ఘటన పార్వతీపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కె.ములగ గ్రామానికి చెందిన జి.సింహాచలం మద్యం తాగేందుకు పక్క ఊరు వెలగవలసలోని పెద్దరాజు వద్దకు వెళ్లాడు. 'ఇక్కడికి ఎందుకొచ్చావు.. విక్రయాలు చేస్తున్నట్లు గతంలో రెండుసార్లు పోలీసులకు సమాచారం ఇచ్చా'వంటూ ఆయనపై దాడి చేసి గాయపర్చాడు. బాధితునికి జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

చెరకు పంట దగ్ధం

బలిజిపేట గ్రామీణం: పి.చాకరాపల్లి రెవెన్యూ పరిధిలో మురగడాం గ్రామానికి చెందిన మరిశర్ల వెంకటినాయుడు సాగు చేస్తున్న 5 ఎకరాల చెరకు పంట అగ్ని ప్రమాదంలో దగ్ధమైనట్లు వీఆర్వో ఎం.తవిటినాయుడు తెలిపారు. సుమారు రూ.2 లక్షలు నష్టం జరిగినట్లు రైతు వాపోయారు.

'మా స్థలాలు ఆక్రమిస్తున్నారు'

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రావికోన పంచాయతీ అడ్డూరివలసలోని తమ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని పలువురు గ్రామస్థులు ఆరోపించారు. మంగళవారం సర్పంచి ఖడ్రక రామస్వామి ఆధ్వర్యంలో తహసీల్దారు ఎం.సురేష్‌కు వినతిపత్రాన్ని అందించారు.

ఉచిత న్యాయ సేవలు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రిమాండ్ ఖైదీలకు ఉచిత న్యాయసేవలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని పాలకొండ జూనియర్ సివిల్ జడ్జి చందక హరిప్రియ అన్నారు. పాలకొండ ఉప కారాగారాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఖైదీల శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూపరింటెండెంట్ జోగులను ఆదేశించారు.

మాట్లాడుతున్న హరిప్రియ

ఆకట్టుకున్న ప్రదర్శనలు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ తమ్మినాయుడు పాఠశాలలో మంగళవారం ప్రగ్య-2025 పేరిట సైన్సు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలు ఆకట్టుకున్నాయి. విద్యా సంస్థల అధ్యక్షురాలు ఎస్.నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకోవాలన్నారు.

స్వర్ణాంధ్ర సాధనే కూటమి లక్ష్యం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే బి.విజయచంద్ర పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తెదేపా పార్టీ కార్యాలయంలో అరకు పార్లమెంట్ ఇన్‌ఛార్జి తేజోవతితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. రోడ్డు పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. కూటమితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. జీవీ నాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయచంద్ర, తేజోవతి

మహిళల కళ్లలో ఆనందం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో మహిళలు ఆనందంగా ఉన్నారని తెదేపా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంటా సంతోష్‌కుమార్ అన్నారు. పాలకొండలో విలేకరులతో మాట్లాడారు. స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ తదితర ప్రభుత్వ పథకాలతో మహిళలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అనిల్‌దత్, శ్రీను, జవరాజు, బాజ్జీ, వెంకటరమణ, పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ధ్యేయంగా వైద్యం

సిబ్బందితో మాట్లాడుతున్న జగన్మోహన్‌రావు

బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజారోగ్యమే ధ్యేయంగా మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా ఎన్‌సీడీ అధికారి టి.జగన్మోహన్‌రావు సూచించారు. అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని చెప్పారు. హెల్త్ సర్వే, ఆన్‌లైన్ నమోదు తదితరాలపై సూచనలు చేశారు. రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఆరోగ్య కేంద్రాలు, ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యాధికారిణి ఎం.శివగాయత్రి, హెచ్‌వీ సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాను ఆదర్శంగా మార్చుదాం

పార్వతీపురం గ్రామీణం: స్వచ్ఛ గ్రామాల అమలులో జిల్లా ఆదర్శంగా నిలవాలని డీజీపీవో కొండలరావు అన్నారు. తన కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ దూర దృశ్య శ్రవణ సమావేశంలో అధికారులతోపాటు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన స్వచ్ఛ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డీఎల్‌పీవో నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో కొండలరావు తదితరులు

మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకురావాలి

ప్రతాప్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండలో సామూహిక మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని సభ్యులు డి.పాపినాయుడు, రమణ, మోహన్ తదితరులు అధికారులకు విన్నవించారు. నగర పంచాయతీ పాలకవర్గ సమావేశం అధ్యక్షురాలు ఎ.మల్లీశ్వరి అధ్యక్షతన మంగళవారం జరిగింది. సభ్యులు పలు సమస్యలపై చర్చించారు. ఇటీవల మృతిచెందిన నగర పంచాయతీ ఉపాధ్యక్షుడు పల్లా ప్రతాప్ చిత్రపటానికి అంతా నివాళులర్పించారు. కమిషనర్ రత్నరాజ్, వివిధ శాఖల అధికారులు, సభ్యులు ఉన్నారు.

విద్యార్థులకు పోటీ పరీక్షలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎల్విన్‌పేట సీఐ హరి సూచించారు. అభ్యుదయంలో భాగంగా మంగళవారం కురుపాం పోలీసు స్టేషన్‌లో విద్యార్థులకు సమాజంపై గంజాయి, మాదక ద్రవ్యాల ప్రభావం, వాటి నివారణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, మద్యంతో కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఎస్సై నారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం సాకారం

కలెక్టరేట్ భవనం

- నేటి నుంచే జిల్లా పాలన ప్రారంభం
- పునరావాస కేంద్రంలో కలెక్టరేట్ ఏర్పాటు

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మార్కాపురం జిల్లా ఎట్టకేలకు ఆవిష్కృతమైంది. బుధవారం నుంచే కొత్త పాలనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో కొత్త ఏడాది సంబరాలు పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో ముందే ప్రారంభమైనట్లయింది. తమ కల నెరవేరినందుకు చాలా ఆనందంగా ఉందని ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. -ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం

కొత్త జిల్లా పాలన జనవరి 1వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురావాలని భావించగా, ఒక రోజు ముందే పాలన ప్రారంభించేవిధంగా మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి అనుబంధంగా మార్కాపురం శివారు తర్లుపాడు రోడ్డులోని పునరావాస కాలనీలో కలెక్టరేట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. వెలిగొండ ముంపు బాధితుల కోసం ఇక్కడ పునరావాస కాలనీని నిర్మించారు. ఇక్కడ ప్రాంగణంలో మూడు భవనాలుండగా, 24 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి. కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, సర్వే, పౌరసరఫరాలు, సీపీవో, పౌరసంబంధాల తదితరాలు తప్పనిసరి ఏర్పాటు చేయాల్సి ఉన్నందున, ఇక్కడ సరిపోతుందని భావిస్తున్నారు. మిగిలిన జిల్లా కార్యాలయాలకు సంబంధించి ఆయా డివిజన్ అధికారులకు వెతుకులాడే బాధ్యతను కలెక్టర్ ఇప్పటికే నిర్వహించిన సమీక్షలో అప్పగించారు. ఇప్పుడున్న డివిజన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలా.. లేక ప్రైవేటు భవనాలు అద్దెకు తీసుకోవాలనేది నిర్ణయించనున్నారు. ప్రస్తుతం మార్కాపురం జిల్లా కేంద్రంగా పరిపాలన ప్రారంభమవుతుందని తెలియడంతో రాజకీయ పార్టీల నేతలు, వివిధ సంఘాలకు చెందినవారు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.

ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎవరు?

ప్రస్తుతం ప్రకాశం కలెక్టర్ రాజాబాబు బుధవారం మార్కాపురానికి వచ్చి కొత్త జిల్లా పాలనకు శ్రీకారం చుట్టే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఒంగోలు నుంచి వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు కూడా హాజరుకానున్నారు. కొత్త జిల్లా కలెక్టర్ ఎవరనేది స్పష్టత రాలేదు. ఇప్పుడున్న కలెక్టర్ రాజాబాబు ఇన్‌ఛార్జిగా ఆయనే కొనసాగుతారా.. లేక కొత్తవారు ఎవరైనా నియమితులవుతారనేది తేలలేదు. మరోవైపు ప్రకాశం సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా నియమించినట్లు ప్రచారం నడుస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కాలనీలో కలెక్టరేట్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి పేర్కొన్నారు. .

మళ్లీ పాత ప్రకాశం

అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు నాడు ప్రకాశం జిల్లాలో ఉండగా, జిల్లాల పునర్విభజనలో దూరమయ్యాయి. ప్రస్తుతం తిరిగి కలపడంతో పాత ప్రకాశం జిల్లాకు ఊపిరిపోసినట్లయిందని ఇక్కడివారు చెబుతున్నారు. తాము ప్రతి పనికి ఒంగోలు వైపు చూసేవారిమని, కొన్నాళ్లు దూరం కాగా, ఇప్పుడు మళ్లీ తమకు అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. పాలనా సౌలభ్యంలో భాగంగా అద్దంకి, కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు బుధవారమే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఇతర కార్యాలయాల భవనాలు

గోవిందా.. గోవిందా

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంగోలు నగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీగిరి వెంకటస్వామి సన్నిధిలో బారులు తీరిన భక్తులను చిత్రంలో చూడొచ్చు. -ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, బృందం

అన్నీ శుభ శకునాలే!

- ప్రాజెక్టుల పూర్తితో ప్రజలకు ప్రయోజనం
- అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు

వెలిగొండ ప్రాజెక్టులో నిర్మాణమవుతున్న సొరంగం

కాలచక్రంలో ఒక ఏడాది ముగియనుంది. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. కొత్త ఏడాది తమకు కలిసి రావాలని, అంతా మంచే జరగాలని ప్రార్థిస్తున్నారు. మరో వైపు కీలకమైన ప్రాజెక్టులు చివరి దశకు చేరుకుని ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. లక్షలాది మందికి మేలు జరగనుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. -ఈనాడు, ఒంగోలు

రైలు కూత షురూ

వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని బయట ప్రాంతాలతో అనుసంధానం చేసే నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైను జిల్లా పరిధిలో చాలా వరకు పూర్తయింది. త్వరలో పామూరు వరకు రైలు మార్గం పూర్తికానుండడంతో ఇక్కడి వరకు రైలు పరుగులు పెట్టిస్తామని అధికారులు ఇటీవల పరిశీలనకు వచ్చినప్పుడు పేర్కొన్నారు. మరోవైపు బెంగళూరు-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనులు జిల్లాలో చాలా వరకు పూర్తయ్యాయి. కొత్త ఏడాదిలో వాహనాలు పరుగులు తీయనున్నాయి.

కృష్ణమ్మ పరుగులు

ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న మార్కాపురం ప్రాంత వాసుల చిరకాల వెలిగొండ ప్రాజెక్టు గొప్ప వరమే. దశాబ్దాలుగా ఎదురుచూపులు చూస్తున్న ఇక్కడి ప్రజలకు తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు నూతన సంవత్సరంలో పూర్తికానుండటంతో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

పంటలకు జలం

నాగార్జునసాగర్ జలాశయం పూర్తిగా నీటితో నిండి ఉండటం, మొంథా తుపాను నేపథ్యంలో కురిసిన వర్షాలకు జిల్లాలో నూరు శాతం చెరువులు నిండటంతో జలకళ సంతరించుకుంది. సాగర్ నుంచి జిల్లాకు 57 టీఎంసీల నీరు కేటాయించగా, ఇప్పటి వరకు 34 టీఎంసీలు విడుదల చేశారు. మరో 23 టీఎంసీల జలాలు రానున్న కాలంలో పంటలకు విడుదల చేయనున్నారు.

కొత్త కొలువులు

పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవి కాలం త్వరలో ముగియనుండడంతో కొత్త ఏడాదిలో ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక పాలనలో కీలకమైన పల్లె, పట్టణ పీఠాలకు పోటీ రసవత్తరంగా సాగుతుంది. స్థానిక సంస్థలు కొత్తగా కొలువుదీరనుండడంతో మొత్తం మీద పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది.

ప్రగతి పరుగులు

15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చే మార్చి నెలలోగా ఖర్చు చేయాల్సి రావడంతో అన్నిచోట్లా పనులు ఊపందుకున్నాయి. మండల పరిషత్తు పాలకవర్గాల్లో రాజకీయ ఆధిపత్య పోరు ఉన్న చోట తప్ప తమ ఊరి బాగుకు మేలు చేయాలనే సంకల్పంతో అభివృద్ధి పనులు చేపట్టారు. మరోవైపు ఒంగోలు నగరంలో రహదారులు, కాలువల నిర్మాణం, ముఖ్యమైన కూడళ్ల సుందరీకరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

ఉద్యోగుల సర్దుబాటుకు కసరత్తు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా ఏర్పాటైన నేపథ్యంలో అక్కడ ప్రారంభం కానున్న నూతన కలెక్టరేట్‌తోపాటు ఇతర జిల్లా కార్యాలయాలకు ప్రకాశం జిల్లాకు చెందిన ఉద్యోగులను సర్దుబాటు చేసేందుకు ఉన్నతాధికారులు మంగళవారం కసరత్తు ప్రారంభించారు. ఒంగోలులోని అన్ని శాఖల నుంచి ఉద్యోగుల పూర్తి సమాచారం సేకరిస్తున్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంగా మంగళవారం నుంచి కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు ఇప్పటికే కలెక్టర్ రాజాబాబు అధికారికంగా ప్రకటించారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను నియమించేందుకు మరి కొంత సమయం పట్టనుంది. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రకాశం జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన సెకండ్ లెవల్ అధికారులు మార్కాపురంలోని కార్యాలయాలకు జిల్లా అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు అధికారులు అక్కడ వెళ్లేందుకు సమాచారం అందించారు. త్వరలో నూతన జిల్లా కార్యాలయాల్లో పలువురిని కొనసాగించనున్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో దాని పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో పనిచేస్తున్న రెవెన్యూతో పాటు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు భవిష్యత్తులోనూ అక్కడే కొనసాగాల్సి వస్తోందేమోనన్న ఆందోళనతో తూర్పు ప్రకాశంలోకి వచ్చేందుకు పైరవీలు ప్రారంభించారు.

ప్రజాభీష్టం మేరకే కొత్త జిల్లా ఏర్పాటు

ఒంగోలు, న్యూస్‌టుడే: ప్రజాభీష్టం మేరకు అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం క్షుణ్నంగా అధ్యయనం చేసి నూతన జిల్లాలు ప్రకటించిందని, అందులో భాగంగానే పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసుల చిరకాల కోరికైన మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిందని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కేవలం గిరిజనుల కోసమే మూడు జిల్లాలు ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. తిరుపతి నుంచి కుటుంబ సమేతంగా విజయవాడ వెళ్తున్న ఆయన ఒంగోలులో తన మిత్రుడు లింగమనేని వెంకట్రామయ్య నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గూగుల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ రాష్ట్రానికి రావడం చంద్రబాబు దార్శనికతకు తార్కాణమన్నారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు జన్మదినోత్సవాల పేరిట బహిరంగంగా జంతువులను బలిచ్చి రప్పారప్పా చిందులేమిటని ప్రశ్నించారు. ఇటువంటి పోకడలను నియంత్రించలేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న 11 సీట్ల నుంచి సున్నాకు పడిపోతారన్నారు. వైకాపా పాలనలో గ్రానైట్ రంగాన్ని ధ్వంసం చేశారని, బెదిరింపులు, దందాలతో సంస్థలను స్వాధీనం చేసుకున్నారని మంత్రి ఆరోపించారు.

2022లో జరిగిన జిల్లాల పునర్విభజనలో ప్రకాశం జిల్లా 14,322 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా నిలిచింది. తాజాగా కూటమి ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజనలో ఆరు నియోజకవర్గాలతో ప్రకాశం జిల్లా, మరో నాలుగు నియోజకవర్గాలతో మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఆవిర్భవించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తుది నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 39 మండలాలుండగా; తాజాగా 28 మండలాలకు పరిమితం కానుంది. రెవెన్యూ డివిజన్ల వారీగా ఒంగోలు- 11, కందుకూరు-7తో పాటు కొత్తగా ఏర్పాటైన అద్దంకి-10 మండలాలు ఉండనున్నాయి. కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలు తిరిగి ప్రకాశంలోకి రానున్నాయి.

- న్యూస్‌టుడే, కలెక్టరేట్

అలా మారాయి!

- ఆరు నియోజకవర్గాలతో ప్రకాశం
- నాలుగింటితో మార్కాపురం జిల్లా

రామాయపట్నం ఓడరేవు

1970లో ఒంగోలు... 1972లో ప్రకాశం

గుంటూరు జిల్లాలోని ఒంగోలు, అద్దంకి, చీరాల, నెల్లూరు జిల్లాలోని కందుకూరు, కనిగిరి, దర్శి, పొదిలి, కర్నూలు జిల్లాలోని మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు తాలుకాలతో 1970 ఫిబ్రవరి 2వ తేదీన ఒంగోలు జిల్లాగా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1972లో జిల్లాకు టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లాగా నామకరణం చేశారు. జిల్లా ఏర్పడిన తొలి రోజుల్లో 4 లక్షల కుటుంబాలుండగా, 19,19,995 మంది జనాభా ఉన్నారు. 2011 జనాభా గణన ప్రకారం జిల్లాలో 8,60,463 కుటుంబాలుండగా, 33,97,448 మంది జనాభా ఉన్నారు. 2021లో మరో విడత జన గణన జరగాల్సి ఉండగా కొవిడ్ దృష్ట్యా వాయిదా పడింది.

రామాయపట్నం ఓడరేవుతో...

కందుకూరు నియోజకవర్గం కలయికతో జిల్లాలోకి పరిశ్రమలు రానున్నాయి. గుడ్లూరు మండలం రామాయపట్నం ఓడరేవు సుమారు రూ.3,500 కోట్లతో నిర్మాణమవుతోంది. ఇప్పటికే ఓడరేవు మొదటి బెర్తు పూర్తికాగా, మరో మూడు బెర్తులు నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. దీంతోపాటు సుమారు రూ.లక్ష కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీపీసీఎల్ పరిశ్రమ కూడా రానుంది. చేవూరు వద్ద సౌరఫలకల పరిశ్రమ (ఇండోసోల్) ఉత్పత్తిని ప్రారంభించింది. ఇవి పూర్తయితే 30 వేల మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం 5 మండలాల పరిధిలో 50 కిలోమీటర్ల మేర విశాలమైన సముద్ర తీరం ఉంది. కొత్తపట్నం, సింగరాయ కొండ మండలం పాకల బీచ్‌లు ఉన్నాయి. కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు, గుడ్లూరు మండలాల పరిధిలోని తీర ప్రాంతాల కలయికతో మరో 12 కిలోమీటర్ల విస్తీర్ణం పెరగనుంది. రాళ్లపాడు రిజర్వాయర్, మోపాడు, పీబీ ఆయకట్టు, వీఆర్ కోట తదితర మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల కింద 44,257 ఎకరాల సాగు చేస్తున్నారు. రాళ్లపాడు రిజర్వాయర్, వీఆర్ కోట సప్లయ్ ఛానల్ ఆయకట్టు తిరిగి ప్రకాశం జిల్లాలోకి రానుంది.

శ్రుతిమించితే కఠిన చర్యలు

న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవాలని, రోడ్లపైకి వచ్చి ప్రజాజీవనానికి భంగం కలిగించేవిధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఇలా చేయొద్దు

- బహిరంగంగా రహదారులపై కేక్ కటింగ్‌లు, డీజేల ఏర్పాటు, లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదు. బాణసంచా కాల్చకూడదు.
- ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, ఇతర సున్నితమైన ప్రాంతాల్లో ఎటువంటి లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదు.
- ద్విచక్రవాహనాలకు సైలెన్సర్లు తీసేసి అధిక శబ్దాలతో రాష్ డ్రైవింగ్ చేయకూడదు.
- ట్రిపుల్ రైడింగ్, బైక్, కార్ రేసింగ్‌లు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.
- సంబరాల పేరిట రౌడీయిజం చేసినా, ప్రజలతో దురుసుగా ప్రవర్తించ కూడదు.
- బహిరంగ మద్యపానం చేయకూడదు. మద్యం మత్తులో వాహనాలు నడిపినా, ప్రజారవాణాకు అడ్డంకులు సృష్టించేలా వాహనాలు నడిపినా చట్టప్రకారం శిక్షార్హులు.
- మద్యం దుకాణాలు, బార్లు, అవుట్‌లెట్లు, వ్యాపార సముదాయాలు నిర్ణీత సమయంలోగా మూసివేయాలి.

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏర్పాటు

- జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో డీఎస్పీల పర్యవేక్షణలో 31వ తేదీ సాయంత్రం నుంచి బందోబస్తు నిర్వహిస్తారు.
- జిల్లా వ్యాప్తంగా ముఖ్య కూడళ్లలో 136 పోలీసు పికెట్లు, 56 మొబైల్ పార్టీల ఏర్పాటు.
- మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని నియంత్రించేందుకు 30 ప్రత్యేక బృందాల నియామకంతోపాటు రాత్రి గస్తీ బృందాలు
- జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా, బైక్, కార్ రేసర్లపై సీసీ కెమెరా, డ్రోన్ కెమెరాలతో నిఘా.

ఒంగోలు నగరంలో..: 31వ తేదీ రాత్రి 10 గంటల నుంచి కర్నూలు రోడ్డు వంతెనను పూర్తిగా మూసివేస్తారు. పాత జాతీయ రహదారిపై రాకపోకలను నియంత్రిస్తారు. • నగరంలోని కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులుంటాయి. • కొప్పోలు రోడ్డు, మంగమూరురోడ్డు, పేర్నమిట్ట రోడ్లలో చెక్‌పోస్టుల ఏర్పాటు. • అనుమానిత వాహనాలను తనిఖీ చేస్తారు. • అనవసర సంచారాన్ని నిలువరించేందుకు నగరమంతా డ్రోన్ పెట్రోలింగ్ చేపడతారు. • అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను నిరోధించ డానికి ఫింగర్ ప్రింట్ వెరిఫికేషన్ (ఎంఎస్‌ఎండీ) పరికరాలను విస్తృతంగా వినియోగిస్తారు.

మేమే నంబర్ వన్

- మూడేళ్లుగా ఖోఖో విజేత కనిగిరి
- సత్తా చాటుతున్న క్రీడాకారిణులు

జిల్లా ఖోఖో మహిళా జట్టు సభ్యులు

2022-23... 2023-24..... 2025-2026.. ఇలా వరుసగా రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విజయం సాధించారు కనిగిరికి చెందిన క్రీడాకారిణులు. ఇటీవల గుడివాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో కృష్ణా జిల్లా జట్టుతో తుది పోరులో తలపడి ప్రకాశం జిల్లా ఖోఖో మహిళా జట్టు విజేతగా నిలచింది. జిల్లా జట్టు సభ్యులందరూ కనిగిరి క్రీడాకారిణులే కావడం విశేషం.. చదువుకుంటూ శిక్షణ పొందుతూ రాణిస్తున్నారు. -న్యూస్‌టుడే, కనిగిరి

శిక్షణ పొందుతున్నా

నా పేరు **పురందేశ్వరి.** మాది కనిగిరి మండలం నల్లారెడ్డిపల్లి. తల్లిదండ్రులు పిచ్చిరెడ్డి, వెంకటనారాయణమ్మ. నాకు చిన్నప్పటి నుంచి ఖోఖో అంటే ఇష్టం. ఖోఖో క్రీడలో శిక్షణ పొందాలని కనిగిరిలోనే ఇంటర్మీడియట్ చదువుతున్నాను. రెండేళ్లుగా రాష్ట్ర, జాతీయస్థాయి అండర్-17, అండర్ -19, విభాగాల్లో పాల్గొని జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాను. క్రీడాపోటీల్లో మరింత రాణించి క్రీడాకోటాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది నా లక్ష్యం.

పోలీసు ఉద్యోగం సాధిస్తా

నా పేరు **యశోద**. మాది కనిగిరి. అమ్మానాన్నలు వీరాంజనేయులు, వరలక్ష్మి. నేను స్థానిక డిగ్రీ కళాశాలలో బీఏ చదువుతున్నాను. జూనియర్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 4 సార్లు, అండర్-19లో రెండు సార్లు, సీనియర్ల విభాగంలో రెండు సార్లు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారిణిగా అవార్డు పొందాను. పోలీసు ఉద్యోగం సాధించాలన్నది నా ఆశయం.

ఖోఖో అంటే నాకు ప్రాణం

నా పేరు **శివనాగలక్ష్మి**. మాది కనిగిరి. తల్లిదండ్రులు హరిబాబు, రమాదేవి. ఖోఖో అంటే నాకు ప్రాణం. బీపీడీ చేస్తూ శిక్షణ పొందుతున్నాను. విశ్వవిద్యాలయం, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారిణిగా నాలుగుసార్లు పురస్కారాలు అందుకున్నాను. క్రీడాకోటాలో రైల్వేలో ఉద్యోగం సాధించాలన్నది నా ధ్యేయం.

వరండా చదువులు

చిత్రంలో కనిపిస్తున్నవారు కంభం బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులు. ఇక్కడ కనీస వసతులేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 474 మంది బాలికలు చదువుతున్నారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో కొన్నేళ్ల కిందట పై అంతస్తులో రేకుల షెడ్లు నిర్మించారు. మొత్తం 12 సెక్షన్లు ఉండగా, పది గదుల్లో బాలికలను కూర్చోబెడుతుండగా, మరో రెండు తరగతుల విద్యార్థినులకు వరండాలే దిక్కవుతున్నాయి. ఇక్కడ గదుల కొరత తీవ్రంగా ఉందని, తరగతి గదులు, గోడలు దెబ్బతిన్నాయని, బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయురాలు అమూల్య తెలిపారు. -న్యూస్‌టుడే, కంభం

ఉద్యాన పంటల ఎగుమతులపై అవగాహన

ఒంగోలు నగరం: అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండుకు అనుగుణంగా ఉద్యాన పంటలు సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని సీనియర్ శాస్త్రవేత్త ఎం.రవీంద్రబాబు పేర్కొన్నారు. పంట ఉత్పత్తుల ఎగుమతులు, ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలపై స్థానిక ఉద్యానశాఖ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కూరగాయలు, పూలపెంపకంలో సరైన హైబ్రిడ్ విత్తనాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. సదస్సులో ఎగుమతుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పెద్దిస్వామి, ఉద్యాన పంటల నిపుణులు విజయభాస్కర్, నాబార్డ్ డీజీఎం రవికుమార్, ఎల్‌డీఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నరాలుతెగే ఉత్కంఠ.. సూపర్‌లో గెలుపురాత 6లో

ఇవేం చెత్త పనులు

చీమకుర్తి మండలం ఇలపావులూరులో ఇంటింటి చెత్త సేకరణకు వినియోగించే రిక్షాలను ఇలా బస్సుషెల్టరులో మూలన పడేశారు. చాలా కాలం నుంచి ఇందులోనే ఉండటంతో ఇవి తుప్పుపట్టి పనికిరాకుండా పోతున్నాయి. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం జరిగే కార్యక్రమంలో వీధులను శుభ్రం చేసేటప్పుడు వినియోగించుకోవాల్సి ఉంది.

- ఈనాడు, ఒంగోలు



నేరాలు మరింత తగ్గిస్తాం!

◆ వార్షిక నేర గణాంకాల నివేదిక విడుదల ◆ వివరాలు వెల్లడించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, పక్కన ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

జిల్లా పోలీసుశాఖ తీసుకున్న పటిష్ఠమైన చర్యలు, ప్రణాళికాబద్ధ కృషితో 20224తో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ఇదే ఒరవడిని ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్‌ను అందిస్తామని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన వార్షిక నేర గణాంకాల నివేదికను విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా 2024లో 8,371 కేసులు నమోదైతే 2025లో 7,818 కేసులు నమోదు కావడం ద్వారా 6.61 శాతం తగ్గుదల కనిపించిందన్నారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

2025లో జిల్లాలో 425 కేసుల్లో నిందితులకు శిక్షలు విధిస్తూ న్యాయస్థానాలు తీర్పులిచ్చాయి. వీటిలో మూడు కేసుల్లో జీవితఖైదు, పదేళ్లకు పైగా శిక్ష పడిన కేసులు రెండు, పదేళ్లలోపు శిక్షలు పడిన కేసులు 8 ఉన్నాయి. • ఈ ఏడాది 632 చోరీ కేసుల్లో రూ.8.70 కోట్ల సొత్తు దొంగలపాలైంది. ఇందులో రూ.4.41 కోట్ల సొత్తును పోలీసులు రికవరీ చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీసులు పలు కేసులు ఛేదించారు. వేలిముద్రల విశ్లేషణ ద్వారా 35, సీసీటీవీ ఫుటేజీల ద్వారా 37, ఇతర సాంకేతిక పద్ధతుల ద్వారా మరో 32 కేసులు ఛేదించారు. రాత్రి గస్తీ, విజిబుల్ పోలీసింగ్, సీసీ కెమెరా డ్రోన్ కెమెరా నిఘాతో నేరాలను నియంత్రిస్తున్నాం..

• ఈ ఏడాది 136 బాలికల మిస్సింగ్ కేసులు నమోదు కాగా, 129 మందిని (94.85 శాతం) గుర్తించాం. 292 మంది మహిళలు అదృశ్యం కాగా వారిలో 264 (90.41శాతం) మంది ఆచూకీ గుర్తించాం. . మహిళలు, చిన్నారుల రక్షణకు నిర్దిష్ట చర్యలు చేపట్టాం..

• ప్రకృతి విపత్తులు, ఇతర కార్యక్రమాల్లో తక్షణం స్పందిస్తున్నాం.. భవిష్యత్తులో మరింత పకడ్బందీ ప్రణాళికతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తాం..

వివిధ రకాల నేరాలు	2024	2025	తగ్గుదల/ పెరుగుదల శాతం
దోపిడీలు, దొంగతనాలు, తదితరాలు	763	632	- 17.16
హత్యలు, హత్యాయత్నాలు, మరణానికి ప్రేరేపణ	1,451	1,122	- 22.67
అత్యాచారం, అత్యాచారయత్నం, అపహరణ	855	709	- 17.07
రహదారి ప్రమాదాలు	873	757	- 13.29
నార్కొటిక్ కేసులు	29	31	7
సైబర్ క్రైమ్‌లు	97	44	- 54.63

(c) eenadu

EENADU SPORTS LEAGUE 2025

నరాలుతెగే ఉత్కంఠ.. సూపర్‌లో గెలుపురాత

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రమశిక్షణతో మెలగాలని క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు హితవు పలికారు. మంగళవారం సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్ ఐటీ కళాశాలలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ (ఈఎస్ఎల్-2025) పోటీలు నరాలు తెగే ఉత్కంఠకు గురిచేశాయి. మంగళవారం జరిగిన సెమీ ఫైనల్ సీనియర్స్ విభాగంలో పోటీ హోరాహోరీగా సాగింది. సూపర్ ఓవర్‌తో పేస్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు, జూనియర్స్ విభాగంలో బాల్ ఔట్‌లో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల, కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్లు గెలుపొందాయి.

Medical Partner: వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్ SINCE 1989 CARING YOUR LIFE
Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు ఉత్తరం క్షేత్

చెమటోడ్చి గెలిచిన పేస్: మంగళవారం సీనియర్స్ విభాగంలో పేస్, ఎస్.ఎస్.ఎన్ జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. సూపర్ ఓవర్‌లో పేస్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన పేస్ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఎస్.ఎస్.ఎన్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. సుధాకర్ 13 బంతుల్లో 20, తేజ 16 బంతుల్లో 16, సాయి 14 బంతుల్లో 14 పరుగులు చేశారు. బౌలింగ్‌లో సయ్యద్ ఇబ్రహీం, వి.భరత్‌సాగర్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. ఎన్.అఖిల్ 15 బంతుల్లో 17, సాయి 10 బంతుల్లో 13, బ్రహ్మతేజ 16 బంతుల్లో 11 పరుగులు చేశారు. బౌలింగ్‌లో ఎస్.ఎస్.ఎన్ క్రీడాకారులు సుధాకర్, తేజ రెండేసి వికెట్లు తీసుకున్నారు. ఇరు జట్లు సమాన స్కోర్ సాధించడంతో ఫలితం కోసం అంపైర్లు సూపర్‌ఓవర్‌కు వెళ్లారు. పేస్ జట్టు 6 బంతులకు వికెట్ కోల్పోయి 13 పరుగులు చేయగా, ఎస్.ఎస్.ఎన్ జట్టు ఆరు బంతులకు వికెట్ కోల్పోయి 6 పరుగులు మాత్రమే చేయడంతో పేస్ విజయం సాధించింది. వి.భరత్‌సాగర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

విజేత పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

వి.భరత్‌సాగర్

ఎడతెగని పోరాటం.. పేస్ పాలిటెక్నిక్ విజయతీరం: పేస్ పాలిటెక్నిక్, ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జట్ల మధ్య పోటీ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. తొలుత మ్యాచ్ డ్రా కాగా, సూపర్ ఓవర్ పెట్టారు. అక్కడా డ్రా కాగా మరో సూపర్ ఓవర్ పెట్టారు. చివరకు బాల్ ఔట్ పెట్టగా అక్కడా ఫలితం తేలలేదు. దీంతో మరో బాల్ ఔట్‌లో ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టుపై పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగింది. 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దీపక్ 10 బంతుల్లో 18, వెంకటేష్ 8 బంతుల్లో 10 పరుగులు చేశారు. బౌలింగ్‌లో యశ్వంత్, బాషా, వెంకీ తలో రెండు వికెట్లు తీశారు. వెంటనే బ్యాటింగ్‌కు దిగిన పేస్ పాలిటెక్నిక్ జట్టు 9.5 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి 80 పరుగులతో మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. షేక్ అభిలాష్ 17 బంతుల్లో 20 పరుగులు, మోహన్ 9 బంతుల్లో 17, సురేంద్ర 9 బంతుల్లో 10 పరుగులు చేశారు. బౌలింగ్‌లో పేస్ జట్టు రామ్ కేశవులు 3 వికెట్లు, అర్ఫాజ్‌ఖాన్ రెండు, పవన్ రెండు వికెట్లు తీశారు. అనంతరం పేస్ జట్టు 8.4 ఓవర్లకు 77 పరుగులు చేసింది. చేతిలో ఇంకా నాలుగు వికెట్లున్నాయి. గెలవడానికి కావాల్సింది కేవలం 4 పరుగులు మాత్రమే. ఆ సమయంలో ఆంధ్రకేసరి జట్టు బౌలర్లు ఎదురుదాడికి దిగి 80 పరుగులకు కట్టడి చేయడంతో మ్యాచ్ డ్రా అయ్యింది. దీంతో సూపర్ ఓవర్‌లో పేస్ జట్టు ఒక ఓవర్‌కు వికెట్ కోల్పోయి 10 పరుగులు చేయగా, ఆంధ్రకేసరి జట్టు సైతం ఒక ఓవర్‌కు 10 పరుగులు చేయడంతో డ్రా అయ్యింది. మరోమారు సూపర్ ఓవర్‌లోనూ ఇదే ఫలితం వచ్చింది. దీంతో మొదటి బాల్ ఔట్‌కు వెళ్లగా.. అక్కడా ఫలితం తేలలేదు. దీంతో మరోమారు బాల్ ఔట్‌కు వెళ్లగా.. ఎట్టకేలకు పేస్ పాలిటెక్నిక్ జట్టు విజేతగా నిలిచింది. వి.మోహన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

రేపటి మ్యాచ్ (జనవరి 1)
ఉదయం 9 గం.లకు : రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) Vs క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ

గెలిచిన పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

వి.మోహన్

కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు జయకేతనం

సత్తాచాటిన కొండపి: మూడో మ్యాచ్‌లో కొండపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు చాణిక్య జూనియర్ కళాశాల (కొండపి) జట్టుపై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రభుత్వ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగి 8 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. చరణ్ 26 బంతుల్లో 28 పరుగులు చేశాడు. ఎక్స్‌ట్రాల రూపంలో 36 పరుగులొచ్చాయి. బ్యాటింగ్‌కు దిగిన చాణిక్య జట్టు 8 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. డి.వేణు 8 బంతుల్లో 15, కె.వరుణ్ 10 బంతుల్లో 13, సతీష్ 8 బంతుల్లో 11 పరుగులు చేశారు. జి.చరణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

జి.చరణ్

ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల క్రీడలు

మాట్లాడుతున్న సాంకేతిక విద్య ఆర్‌జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గత రెండు రోజులుగా స్థానిక డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయి. ప్రిన్సిపల్ నర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ ఆర్జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ అలవడుతాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్ విభాగంలో చీరాల సెయింట్‌ఆన్స్ కళాశాల విజేతగా నిలిచింది. కబడ్డీలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విజయం సాధించింది. బాలుర విభాగంలో వ్యక్తిగత క్రీడా ఛాంపియన్‌గా కంభం ఎస్‌వీకేపీ కళాశాల విద్యార్థి జస్వంత్‌నాయక్ బహుమతి అందుకున్నాడు. స్పోర్ట్స్ ఛాంపియన్‌ను అదే కళాశాల కైవసం చేసుకుంది. గేమ్స్ ఛాంపియన్‌ను చీరాల సెయింట్‌ఆన్స్ కళాశాల సాధించింది. రీజియన్ స్థాయి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య జాయింట్ సెక్రటరీ డీఎస్‌వీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమమే ధ్యేయం

ఒంగోలు, న్యూస్‌టుడే: విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమమే ధ్యేయమని, వారి అనుభవాలను తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు అన్నారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం జిల్లా ఆరో వార్షికోత్సవం ఒంగోలులోని పోలీసు కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి ప్రజల భద్రత కోసం పనిచేసిన అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు. 75 ఏళ్ల వయస్సు పైబడిన 14 మంది విశ్రాంత అధికారులను ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.రామమూర్తి, ప్రధాన కార్యదర్శి కె.వి.సుబ్బారావు, షేక్ అల్లా భక్షు, షేక్ ఖాశింసాహెబ్ పాల్గొన్నారు.

సత్కార గ్రహీతలైన విశ్రాంత పోలీసు అధికారులతో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

సామర్థ్యాల పెంపుదలకు ప్రణాళికాబద్ధంగా కృషి

మాట్లాడుతున్న విద్యాశాఖ ఏడీ సుబ్బారెడ్డి, పక్కన అధికారులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయడం ద్వారా వారిలో ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని పాఠశాల విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌ఎంటీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి 100 రోజుల ప్రణాళిక, ప్రాథమిక పాఠశాల స్థాయి జీఎఫ్ఎల్ఎన్ అంశాల పనితీరుపై అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉదయం 8నుంచి సాయంత్రం 5గంటల వరకు అంశాల వారీగా రెమిడియల్ సెషన్స్, ఎసెస్‌మెంట్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు, వివిధ మండలాల ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, డీఆర్వో ఓబులేసు, అధికారులు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్ నుంచి జిల్లాలోని ఆర్డీవోలు, మండల తహసీల్దార్లు, ఇతర అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 29 నుంచి క్లినిక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పీజీఆర్ఎస్‌కు వస్తున్న అర్జీల్లో 70 శాతం మేర రెవెన్యూ సంబంధిత అంశాలపైనే వస్తున్నట్లు వివరించారు. వంట గ్యాస్ డెలివరీ, రేషన్ సరకుల సరఫరాపై ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు వస్తే విచారణ చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు, రైతులు ఇబ్బంది పడకుండా లక్ష్యం మేర కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉగాది నాటికి గృహ ప్రవేశాలు ఉండనున్న నేపథ్యంలో నిర్మాణ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఓబులేసు, ఎస్‌డీసీలు శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, మాధురి, కళావతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

దర్శి, ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: దర్శి మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లును జిల్లా విద్యాశాఖాధికారి సస్పెండ్ చేశారు. అతని తీరుతో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు మంగళవారం పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడ్డారు. ఎంఈవో ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు; ఉపాధ్యాయుడి ఫిర్యాదు మేరకు దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

ది ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు.
PDCCB
కొండపి బ్రాంచ్

లాకర్ బ్రేక్ ఓపెన్ చేయుటకు బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియచేయటం ఏమనగా క్రింద కనపరిచిన వినియోగదారులు ది ప్రకాశం జిల్లా కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్. కొండపి బ్రాంచ్ నందు లాకర్ సదుపాయం పొంది ఉన్నారు. సవరించిన లాకర్ ఒప్పందం సమర్పించుటకు మరియు అద్దె బకాయి చెల్లింపు గురించి పలుమార్లు మా శాఖ వారు నోటీసులు పంపించిననూ వారి వద్ద నుండి ఎటువంటి స్పందనా లేదు. సవరించిన లాకర్ ఒప్పందం పొందుపరచని కారణంగా మరియు అద్దె బకాయి ఉన్న కారణంగా లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేయుటకు బ్యాంక్ యాజమాన్యం నిర్ణయించుటమైనది. క్రింద పేర్కొన్న వ్యక్తులు తేది: 15/01/2026లోపు మా శాఖను సంప్రదించి సవరించబడిన లాకర్ ఒప్పందం/ బకాయిలను ఇతర ఛార్జీలను చెల్లించి లాకర్ సౌకర్యం పునరుద్ధారణ/ రద్దు చేసుకోవాలని మనవి. అలా చేయని పక్షంలో తేది: 17/01/2026న లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేసి అందులోని వస్తువులను తదుపరి నోటీస్ లేకుండా బహిరంగ వేలంలో విక్రయించాల్సి ఉంటుందని మరియు తద్వారా అయ్యే ఖర్చులు అద్దె బకాయిలు మరియు ఇతర ఖర్చులు వేలం ద్వారా వచ్చిన ఆదాయం నుండి వసూలు చేయబడతాయి అని తెలియచేయడమైనది.

క్రమ సంఖ్య	ఖాతాదారుని పేరు చిరునామా	లాకర్ నెంబర్
1.	కొప్పరపు వెంకటబాలసుబ్బారావు S/o సత్యనారాయణ, గాంధీరోడ్, ఒంగోలు	1 (Small)
2.	స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కొండపి	14 (Big)
3.	మన్నం చినకొండయ్య S/o సింగయ్య, నేతివారిపాలెం, కొండపి	22 (Small)
4.	నన్నూరి వెంకటేశ్వర్లు S/o రమణయ్య నేతివారిపాలెం, కొండపి	25 (Small)
5.	అనంతజ్యోతి వెంకటరమణయ్య S/o రాధాకృష్ణయ్య ఒంగోలు	39 (Big)

గమనిక:
1) పైన పేర్కొన్న ఖాతాదారులలో ఎవరికైనా ఏ కారణం చేతైనా బ్యాంక్ పంపిన నోటీసులు అందని యెడల, అట్టివారికి ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయుటమైనదిగా భావించవలెను.
2) ఖాతాదారులలో ఎవరైనా మరణించి యుండిన వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయుటమైనదిగా భావించవలెను.

తేది: 31-12-2025
ఇట్లు/- మేనేజర్,
ఫోన్: 79896 08343 ది ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, కొండపి

'ప్రజలు తిరస్కరించినా తీరు మారని వైకాపా'

మాట్లాడుతున్న మంత్రి స్వామి

టంగుటూరు, న్యూస్‌టుడే: పొదిలి ఘటన విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు వైకాపా నాయకులు కుట్రలు పన్నుతున్నారని, జనం తిరస్కరించినా ఆ పార్టీ నేతల వైఖరిలో ఏమాత్రం మార్పు రాలేదని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయం నుంచి ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. వ్యాపారులపై స్థానిక ఎస్సై దుందుడుకు చర్యపై కూటమి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుందన్నారు. సంఘటన జరిగిన రోజే జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి బాధితులను కలిసి మాట్లాడారన్నారు. ఎస్సైను జిల్లా ఎస్పీ వీఆర్‌కు పంపించారన్నారు. ఈ ఘటనపై స్వయంగా హోంమంత్రి అనిత బాధితులతో ఫోన్‌లో మాట్లాడారన్నారు. తమ ప్రభుత్వం వ్యాపారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్పు చేస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు గుణపాఠం నేర్పినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాలేదని, కులాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను మానుకోవాలన్నారు.

కొత్త సాంకేతికతతో ప్రగతి బాట

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో చిరంజీవి, పాల్గొన్న ఎంపీడీవోలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎంపీడీవోలు ఉద్యోగ బాధ్యత సక్రమంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో చిరంజీవి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోపాటు; వృత్తి రీత్యా మార్పులు, చేర్పులు వస్తున్న నేపథ్యంలో ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. తాగునీటి పథకాలు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా ప్రగతి నివేదికలపై సమీక్షించారు.

గుండ్లకమ్మలో పడి రాజస్థాన్ వాసి మృతి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గుండ్లకమ్మ నదిలో పడి రాజస్థాన్ వాసి మృతిచెందారు. ఈ సంఘటన ముండ్లమూరు మండలం మారెళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్సై వెంకటేశ్వరరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. రాజస్థాన్ రాష్ట్రం బర్మీర్ ప్రాంతానికి చెందిన ఆనందరామ్(58) కుమారులు మారెళ్లలో టీ స్టాల్ నడుపుతున్నారు. దీంతో ఆనంద్‌రామ్ కొంతకాలం క్రితం ఇక్కడికి వచ్చారు. ఆయనకు మతిస్థిమితం లేదు. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోగా, కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేసి చుట్టుపక్కల గ్రామాల్లో వెతికారు. మంగళవారం గ్రామ సమీపంలోని గుండ్లమకమ్మ నదిలో ఓ మృతదేహం కన్పించడంతో బాధితులు ఆనంద్‌రామ్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

బార్లు, మద్యం దుకాణాల వేళల పెంపు

ఒంగోలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31, జనవరి ఒకటో తేదీల్లో జిల్లాలోని మద్యం దుకాణాలు, బార్ల సమయాలను పొగిడిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఆయేషా బేగం తెలిపారు. ఈ రెండు రోజుల్లో మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు, బార్లు అర్ధరాత్రి ఒంటిగంట వరకు లావాదేవీలు నిర్వహించుకునే వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు.

యూట్యూబ్ ఛానెల్‌పై ఎంపీ మాగుంట ఫిర్యాదు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధిపై ఒంగోలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో మంగళవారం రాత్రి కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా కలిగిరి కేంద్రంగా మాగుంట రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూముల విషయంపై మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి ఒక యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధి మురళి ద్వారా ఎంపీ మాగుంట, ట్రస్ట్ ప్రతినిధులపై పలు ఆరోపణలు, తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. తన ప్రతిష్ఠతకు భంగం కలిగేలా తనపై అనుచిత వ్యాఖ్యానాలు ప్రసారం చేసిన యూట్యూబ్ ఛానెల్, అందులో వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎంపీ కార్యాలయం నుంచి అందిన ఫిర్యాదు మేరకు సీఐ మేడా శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 145, రిటైల్ లైవ్ - 172, చికెన్ విత్ స్కిన్ - 249, చికెన్ స్కిన్‌లెస్- 284

లైంగిక దాడికి పాల్పడి చంపేశారు!

బాలిక హత్య కేసును ఛేదించిన పోలీసులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: బాలికకు బలవంతంగా మద్యం తాగించి, ఆపై లైంగికదాడి చేసి హత్యచేసిన కేసులో ముగ్గురు నిందితులను ఒంగోలు గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. మద్దిపాడు మండలం దొడ్డవరప్పాడు పరిధిలోని కపిల్ లేఔట్స్‌లో 2024 జూన్ 23న గుర్తుతెలియని బాలిక మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో గుర్తించారు. వీఆర్వో దండేల మౌనిక ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదికలో లైంగికదాడి చేసి హత్యచేసినట్లు వెల్లడైంది. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, గ్రామీణ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకబృందం ఏర్పాటుచేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. సింగరాయకొండకు చెందిన బాలిక(14)గా గుర్తించారు. పొన్నలూరు మండలం విప్పగుంట గ్రామానికి చెందిన దుద్దెల చెన్నకృష్ణ, దేవరాజు వంశీ, అదే గ్రామానికి చెందిన, సింగరాయకొండలో జ్యూస్ సెంటర్ నిర్వహించే డబ్బుగొట్టు కోటయ్యల పాత్ర ఉన్నట్లు తేలింది. వీరంతా సింగరాయకొండలో పలురకాల పనులు చేసేవారు. కోటయ్య, తనకు పరిచయమైన బాధిత బాలికను ఒంగోలు రావాలని చెప్పి రైల్వేస్టేషన్ నుంచి మద్దిపాడు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ స్నేహితులు చెన్నకృష్ణ, వంశీలతో కలిసి మద్యం తాగించి, అనంతరం లైంగికదాడికి పాల్పడ్డారు. ఆమె పోలీసులకు చెబుతుందనే భయంతో హత్యచేసి పరారయ్యారు. హైదరాబాద్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, గుంటూరు, నెల్లూరు తదితర ప్రాంతాలకు మారుతూ పనులు చేసుకుంటూ పోలీసుల కళ్లుగప్పి తిరిగారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన సీఐ శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్సై జి.వి.సూర్య, సిబ్బంది వి.హనుమంతరావు, ఆర్.కృపానందకుమార్, షేక్ కరీం, సద్దాంహుస్సేన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

మోగనున్న చరవాణులు

మారుమూల గ్రామాలకూ నెట్‌వర్క్

చరవాణి సిగ్నల్ సమస్యకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలోని మారుమూల, ఏజెన్సీ ప్రాంతాల్లో సంపూర్ణంగా సెల్‌ఫోన్ నెట్‌వర్కును అందుబాటులోకి తేనుంది. ఇందుకోసం 38 మండలాల పరిధిలో కొత్తగా 54 సెల్ టవర్ల నిర్మాణం చేపట్టనుంది. డిజిటల్ భారత్ నిధి పథకంలో భాగంగా కేంద్రం ఈ ఖర్చును భరించనుండగా.. స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. ఈ పథకం కింద ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌తో పాటు ప్రైవేటు సంస్థలు జియో, ఎయిర్‌టెల్ టవర్లను త్వరలో ఏర్పాటు చేయనున్నారు.- న్యూస్‌టుడే, అర్ధవీడు

మారుమూల ప్రాంతాల్లో సిగ్నళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పల్లెల్లో 4జీ నెట్‌వర్క్ కల్పించనున్నారు. సెల్‌ఫోన్ల సంఖ్య పెరగడంతో ఇప్పటికే ఉన్న టవర్ల సామర్థ్యం సరిపోవడం లేదు. అలాంటి ప్రాంతాల్లో సిగ్నల్ సమస్య ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో అటవీ ఏజెన్సీ ప్రాంతాలతో పాటు తరచూ సిగ్నల్ సమస్య ఎదురయ్యే మారుమూల పల్లెల్లోనూ టవర్లను నెలకొల్పుతున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని అర్ధవీడు, బేస్తవారపేట లోయ, గిద్దలూరు మండలాలతో పాటు, యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దారవీడు, పెద్దదోర్నాల, పుల్లలచెరువు తదితర మండలాల్లోనూ టవర్ల సామర్థ్యం సరిపోక చరవాణులు పనిచేయవు. ఇక్కడి అటవీ ప్రాంతాల్లో ఉండే పల్లెల్లోనూ సిగ్నల్ సమస్య ఉంటుంది. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో టవర్ల ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు స్థలాలను గుర్తించారు. వీటి నిర్మాణ పనుల సైతం ఆయా సంస్థలకు అప్పగించడంతో.. కొత్త ఏడాదిలో పనులు వేగవంతం కానున్నాయి.



సిగ్నల్ పనిచేయని వెలగలపాయ గ్రామం

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

DRIVERS
బాక్స్ ఆటోకి- 2 డ్రైవర్లు కావలెను. అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండవలెను. ✆ 97034 02722

SECURITY GUARDS
సెక్యూరిటి గార్డులు (స్త్రీ/ పురుషులు) కావలెను. ఒంగోలు అద్దంకి బస్టాండ్ ఏరియాలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో 30 రోజులు పని చేయుటకు. రోజుకి రూ|| 500/-. సంప్ర : 7285963951/ 8099444758.

JOBS
Wanted: Administration Staff - 2, Food Products Marketing Executives - 2. Contact: 97034 02722

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728

గుంటూరు మార్కెటింగ్ కంపెనీకి ఒంగోలు నందు ... పని ... కావలెను. నుండి 15000/- ... ✆ 89784 80429.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ...

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

క్షీరాభిషేకాలు.. సంబరాలు

మొదలైన జిల్లా ఆవిర్భావ వేడుకలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయడంపై జిల్లా వ్యాప్తంగా తెదేపా శ్రేణులు సంబరాలు చేపట్టాయి. గిద్దలూరులో తెదేపా నియోజకవర్గ నాయకుడు ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బుడతా మధుసూదన్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదిలి: పెద్దబస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు అంజిరెడ్డి, ఖుద్దూస్, ఏఎంసీ ఛైర్మన్ ఇమాంసాహెబ్, రసూల్ పాల్గొన్నారు.

వై.పాలెం: చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, నేతలు, కార్యకర్తలు

దొనకొండను మార్కాపురం జిల్లాలో కలపాలి

కంభం, న్యూస్‌టుడే: దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతూ కంభానికి చెందిన న్యాయవాది చెన్ను శివప్రసాద్ సచివాలయంలో సోమవారం విద్యుత్తు శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

మంత్రి రవికి వినతి పత్రం అందజేస్తున్న చెన్ను శివప్రసాద్

గిద్దలూరు పట్టణం: చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు విడుదల చేయడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. మార్కాపురం పట్టణంలోని 33-35 వార్డుల్లో జరిగిన జిల్లా ఏర్పాటుకు కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎంను కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటరెడ్డి, కూటమి నాయకుడు కందుల రామిరెడ్డి, పి.వి.కృష్ణారావు, భారీ సంఖ్యలో మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

◗ మార్కాపురం చెరువు కట్టపై చెట్లను తొలగించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పరిశీలించారు. సమస్యలు తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని అభినందిస్తున్న తెదేపా నాయకులు

సమస్యలు పరిష్కరించాలని బ్యాంకర్ల ఆందోళన

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మార్కాపురంలో ఆందోళన చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఎదుట అన్ని రకాల బ్యాంకులకు చెందిన ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజానాయక్, రమణారెడ్డిలు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పని చేసే ఉద్యోగులకు వారానికి అయిదు రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు కాశిరెడ్డి, గౌస్‌బాషా, మస్తాన్‌వలీ, ఫణి, శివాంజనేయ రెడ్డి, రాఘవేంద్ర, షరీఫ్, గీతాంజలి, దయాకర్, హరి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం: ఎస్‌బీఐ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకర్లు, యూనియన్ నాయకులు

శనగ సేద్యం.. కష్టాలే నిత్యం

☛ ఓవైపు నీటి కొరత, మరోవైపు తెగుళ్లతో రైతన్న కలత

న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

ఆరుగాలం శ్రమించే రైతన్నలకు ఎటూ చూసిన కష్టాలు తప్పడం లేదు. ఒక సంవత్సరం అధిక వర్షాలు, మరో సంవత్సరం అరకొర వర్షాలతో వారి బాధలు వర్ణాతీతంగా ఉంటున్నాయి. ఈ ఏడాది మార్కాపురం డివిజన్‌లో ఎంతో ఆశగా శనగ సాగు చేపట్టిన రైతులకు నిరాశే మిగిలేలా పరిస్థితులు నెలకొంటున్నాయి.

డివిజన్‌లో పప్పుశనగ పంట సాగు వివరాలు	
మండలం	హెక్టార్లు
మార్కాపురం	1086
తర్లుపాడు	628
కంభం	1310
అర్ధవీడు	548
పెద్దారవీడు	32

పైపుల నుంచి నీటి తడులు..

విత్తనం వేసే వరకు వర్షాలు బాగానే కురిసినప్పటికీ తరువాత వర్షాలు లేకపోవడంతో రైతన్నలు పాట్లు అన్నీ ఇన్నీ కావు. పంటకు పదును అందక పైపుల నుంచి నీటి తడులను పెడుతున్నారు. మరోవైపు పచ్చపురుగు పంటను తినేస్తుండటంతో ట్రాక్టర్లతో మందును పిచికారీ చేస్తున్నారు. గత సంవత్సరం సరైన ధరలు లేక ఇప్పటికీ కొంత మంది రైతులు శీతల గిడ్డంగుల్లోనే ఉంచుకున్నారు. కనీసం ఈ ఏడాదైనా పప్పుశనగ పంటకు మద్దతు ధరను పెంచి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. మార్కాపురం వ్యవసాయ సబ్ డివిజన్‌లోని 5మండలాల్లో 3,605 హెక్టార్లలో ఈ ఏడాది పప్పుశనగ పంట సాగు చేపట్టారు.

తర్లుపాడులో శనగపంటకు నీరు పెడుతున్న రైతు

ఈ ఏడాదైనా గిట్టుబాటు ధర కల్పించాలి

గత సంవత్సరం పప్పుశనగ పంటతో పూర్తిగా నష్టపోయాం. ప్రతి సంవత్సరం ఖర్చులు పెరుగుతున్నాయే కానీ పండించిన పంటకు మాత్రం గిట్టుబాటు ధర రావడం లేదు. మూడు సంవత్సరాలుగా ఈ పంటకు సరైన ధర లేదు. కనీసం ఈ సంవత్సరమైనా ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – ఎస్.వెంటేశ్వర్లు, రైతు, సీతానాగులవరం, తర్లుపాడు

మహిళాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: పొదుపు మహిళలు అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వాటిని ఉపయోగించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నారాయణ అన్నారు. కొనకనమిట్ల మండలంలోని చినమనగుండం గ్రామంలో పొదుపు గ్రూపు మహిళా జ్యోతి రాయితీపై మంజూరైన ఆవు డెయిరీ ఫామ్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీడీ నీలకంఠారెడ్డి, ఏపీఎం సధాకర్, మండల మహిళ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే

?: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల పారిశ్రామిక వాడలో వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో అక్కడి ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట వెలుతురు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తక్షణమే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.
– ఎస్.వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే సిబ్బందిని అక్కడకు పంపించి లైట్ల బాగుచేయించి సమస్యను పరిష్కరిస్తాం.
– డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

ఉత్తమ కార్యకర్తకు ప్రశంస

త్రిపురాంతకం గ్రామీణం: మండలంలోని మేడపి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త తాళ్లూరి వెంకటేశ్వర్లుకు మంత్రి నారా లోకేష్ పంపించిన ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.

అధిక ఎరువులతో నష్టం

కంభం: మోతాదుకు మించి ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తే లాభం కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని వ్యవసాయాధికారి ఎస్‌కే మహమ్మద్ అన్నారు. మండలంలోని చిన్నకంభం, హజరత్‌గూడెం గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.

పారదర్శక 'ఉపాధి'కే ప్రజా వేదిక

బేస్తవారపేట: గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా, నిబంధనల ప్రకారం అమలు చేసేందుకే ఏటా సామాజిక తనిఖీ నిర్వహించి ప్రజావేదికలో సమీక్షిస్తున్నట్లు జిల్లా డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అన్నారు. బేస్తవారపేటలోని స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆయన అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 785 పనులకు రూ.15 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు సామాజిక తనిఖీ సభ్యులు తెలిపారు. పెద్దఓబినేనిపల్లిలో మస్తర్లలో కూలీల సంతకాలు, హాజరు లేకుండానే వారి సంతకాలు, వేలిముద్రలను ఫోర్జరీ చేసి చెల్లింపులు జరిపారని తెల్చారు. కార్యక్రమంలో డీవీవో ఎ.అశ్వనీకుమార్, అంబుడ్స్‌మన్ మనోహరరావు, ఎస్సార్పీ మల్లికార్జున, ఏపీడీ భాస్కరరావు, ఎంపీడీవో రంగనాయకులు, ఏపీవో గురువరకుమార్, టీఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

వసతి గృహాల్లో సౌకర్యాలపై ఆరా

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలోని స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాల, ఎస్సీ బాలుర, బాలికల, బీసీ బాలుర వసతి గృహాలను జిల్లా డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అధికారులతో కలిసి మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. అక్కడి మౌలిక వసతులు, మెనూపై విద్యార్థుల నుంచి ఆరా తీశారు. ఇక్కట్లు తెలుసుకున్నారు.

రైతులకు ఉచితంగా జింక్ సల్ఫేట్

రాచర్ల, న్యూస్‌టుడే : నేల ఆరోగ్యం, పరిరక్షణ పథకంలో భాగంగా రైతులకు ఉచితంగా జింక్ సల్ఫేట్ ఉచితంగా అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి ఎస్‌కే. మహబూబ్‌బాష తెలిపారు. మండలంలోని పాలకవీడు, పలు గుంటిపల్లి గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ◗ పెద్దదోర్నాల: పంటల సాగులో సాంకేతికతను వినియోగించాలని మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ కోరారు. కటకానిపల్లె, రామచంద్రకోట గ్రామాల్లో సాగు చేసిన మినుము, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు.

వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

దగిద్దలూరు పట్టణం: గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దంపతులు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు తెదేపా నాయకులు నంది శ్రీనివాసులు, శ్రీనివాసచౌదరి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామి ఆలయం ఎదుట ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి దంపతులు

మంచి పౌరులుగా నడుచుకోండి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: జైలు జీవితం అనుభవించిన ఖైదీలు విడుదలైన తరువాత మంచి పౌరులుగా నడుచుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎ.ఓంకార్ కోరారు. ఆయన మంగళవారం గిద్దలూరు సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేసి ఖైదీలతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కష్టపడి సంపాదించిన డబ్బును తాగుడు, ఇతర వ్యసనాలకు ఖర్చుచేసి ఒంటిని, ఇంటిని గుల్ల చేసుకోవద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో సబ్‌జైలు పర్యవేక్షకుడు యూ.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎన్.అహల్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎ.ఓంకార్

కల్వర్టు ప్రమాదకరం.. జర భద్రం

నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే పెద్దదోర్నాల-శ్రీశైలం రహదారిలోని అటవీశాఖ చెక్‌పోస్టు సమీపంలో కల్వర్టు రక్షణ గోడ పడిపోయి ప్రమాదకరంగా మారింది. ఇటీవల ఓ వాహనం ఢీకొనడంతో రక్షణ గోడ పడిపోయింది. మరమ్మతులు చేయకుండా హైవే అధికారులు అలాగే వదిలేశారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో వాహన చోదకులు అక్కడ గుంతను సూచిస్తూ కర్రకు వస్త్రం కట్టి ఉంచారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు రక్షణ గోడ నిర్మించాలని వాహన చోదకులు కోరుతున్నారు. పెద్దదోర్నాల, న్యూస్‌టుడే

దారంతా గుంతలు.. వాహనదారులకు గాయాలు

బేస్తవారపేట మండలంలోని గొట్టమిండ్ల సమీపంలోని చెన్నయ్యమఠం తదితర ప్రాంతాల్లో రహదారంతా తారు లేచిపోవడంతో గుంతలమయంగా మారి రాకపోకలు ఇబ్బందిగా ఉంటోంది. సుమారు కిలో మీటర్ పైగానే ఉన్న ఈ రహదారిలో అక్కడక్కడ ఏర్పడిన లోతైన గుంతల కారణంగా ఇటీవల పలువురు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడి గాయాలపాలయ్యారు. అధికారులు స్పందించి వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బేస్తవారపేట, న్యూస్‌టుడే

రోడ్డు ప్రమాదంలో చోదకుడికి గాయాలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ట్రాలీ ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చింతలపాలెం సమీపంలో అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. బేస్తవారపేటకు చెందిన దూదేకుల నన్నే సాహెబ్ ట్రాలీ ఆటోలో సరకులను లోడ్ చేసుకునేందుకు కంభం నుంచి బేస్తవారపేటకు బయలుదేరారు. చింతలపాలెం సమీపం వద్ద ముందు వెళ్తున్న లారీని అధిగమించగానే లారీ అదుపుతప్పి ఒక్కసారిగా అతను ప్రయాణిస్తున్న ట్రాలీ ఆటోను వెనుకవైపున ఢీకొట్టింది. దీంతో ట్రాలీ వాహనం రహదారి పక్కన ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ట్రాలీ చోదకుడు నన్నే సాహెబ్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం స్థానికులు మొదట కంభం ప్రభుత్వ వైద్యశాలకు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలించారు.

మద్యం గొలుసు దుకాణాలపై దాడులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: దోర్నాలలోని బెల్టు దుకాణాలపై ఎస్సై వెంకట రమణయ్య సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యకిని అరెస్టు చేసి ఫుల్ బాటిల్, 19 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

◗ కంభం: మండలంలోని చిన్నకంభం గ్రామంలో గొలుసు దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై శివ కృష్ణారెడ్డి తెలిపారు. నిందితుడి నుంచి 24 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

పురుగు మందు తాగి వ్యక్తి బలవన్మరణం

కంభం: పురుగు మందు తాగి వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండలంలోని తురిమెళ్లలో సోమవారం చోటు చేసుకోగా, వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్సై శివ కృష్ణారెడ్డి కథనం మేరకు.. గ్రామానికి చెందిన కె.నాగరాజు (43)కు కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేదు. సోమవారం తెల్లవారుజామున పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు గుర్తించి గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మాజీ సైనికుల సేవ ఎనలేనిది

కంభం, న్యూస్‌టుడే: స్థానిక విశ్రాంత సైనికుల సంఘం వద్ద వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కాలమానిని ఎస్సై శివ కృష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఎస్సై మాట్లాడుతూ మాజీ సైనికులు దేశం కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శెట్లం వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు అంకయ్యగౌడ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎస్సై శివ కృష్ణారెడ్డి, మాజీ సైనికులు

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

కొనకనమిట్ల: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఎంపీపీ మురళీకృష్ణ అన్నారు. ఆయన అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. విలేజ్ క్లినిక్ కేంద్రంలో అసంపూర్తి భవనాలు పూర్తి చేయాలని సొసైటీ ఛైర్మన్ వెంకటేశ్వరరెడ్డి సభ దృష్టి తెచ్చారు. ఎంపీడీవో ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఉన్నతాధికారులు తెలిపిన ప్రకారం పనులు చేశామన్నారు. ఎపీవో బులేన్‌రావు, ఏవో ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ మురళీకృష్ణ

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

బేస్తవారపేట: యూటీఎఫ్ 2026కి సంబంధించిన నూతన కాలమానిని, డైరీలను ఎంఈవోలు మధుసూదన్‌రెడ్డి, సీ.వి రమణారెడ్డిలు మంగళవారం స్థానిక ఎంఈవో కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. యూటీఎఫ్ మార్కాపురం జిల్లా గౌరవాధ్యక్షులు అధ్యక్షుడు ఐ.వి రామిరెడ్డి సమస్యలపై మాట్లాడారు. మండల అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖాసింవలి, గౌరవాధ్యక్షులు నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొదిలి: పొదిలి యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ కాలమానిని జిల్లా సహాధ్యక్షులు బాలవెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల్లోని సభ్యులకు డైరీలు అందజేశారు.

మహిళలు ఆర్థిక శక్తులుగా ఎదగాలి

పొదిలి, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పొదిలిలో డీఆర్‌డీఏ వెలుగు, కెనరా బ్యాంకు ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన అరకు కాఫీ యూనిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే కాఫీ కొనుగోలుచేసి తాగారు. పీడీ టి.నారాయణ మాట్లాడుతూ రూ.6.60 లక్షల విలువతో పీఎంఎఫ్‌ఎంఈ పథకం ద్వారా డ్వాక్రా గ్రూపు సభ్యురాలు బండి ప్రసన్నకు అరకు కాఫీ యూనిట్‌ను మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీడీ నీలకంఠారెడ్డి, డీపీఎం దానం, ఎస్‌వీఈపీ ఏపీఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలకు ప్రింటర్ల అందజేత

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు సచివాలయాల్లో ప్రింటర్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలు దఫాలుగా సమస్యను ప్రభుత్వానికి తెలపడంతో స్పందించిన ఉన్నతాధికారులు ఎట్టకేలకు వాటిని తెప్పించారు. ఈ సందర్భంగా మంగళవారం వీటిని స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయా సచివాలయాలకు అందజేశారు. మొత్తం 10ప్రింటర్లు రాగా వాటిని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వై.పాలెం పట్టణం: వెంకటాద్రిపాలెంలో గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాచర్ల : జేపీ చెరువులో రంగనాయకస్వామి ఉత్సవం

పొదిలి: వేణుగోపాల స్వామి ఊరేగింపు

కంభం : స్వామి దర్శనానికి బారులు తీరిన వైనం

కమనీయం.. శ్రీవారి దర్శనం

ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, గిద్దలూరు తదితర ప్రాంతాల్లోని వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఘనంగా పూజలు జరిగాయి. ఉత్తర ద్వారా దర్శనం కోసం తెల్లవారు జామునుంచే భక్తులు వేచి చూశారు. ◗ పెద్దదోర్నాల: దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలో స్థానిక లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వేకువ జాము నుంచే భక్తులతో కిటకిటలాడింది. ◗ మార్కాపురం పట్టణం: మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తెదేపా నాయకులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మార్కాపురం పట్టణం: శేషవాహనంపై చెన్నకేశవస్వామి

న్యూస్‌టుడే, తర్లుపాడు, త్రిపురాంతకం గ్రామీణం

(c) eenadu

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

దర్శి, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్, నేహ దంత వైద్యశాల ఆధ్వర్యంలో దర్శి కస్తూర్బా విద్యాలయంలో మంగళవారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ షమీల్ విద్యార్థినులకు దంత పరీక్షలు నిర్వహించి... వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. రోటరీ సభ్యులు నాగేశ్వరరెడ్డి, కేవీ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ అరుణ పాల్గొన్నారు.

రగ్బీ పోటీలో ప్రతిభ

తాళ్లూరు: కర్నూలులో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో బొద్దికూరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సబ్ జూనియర్స్ విభాగంలో విద్యార్థులు జి.అభినయ్‌రెడ్డి, కె.ఓబులేసురావు, ఎం.రామ్‌చరణ్‌లు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. తృతీయస్థానంలో జట్టును నిలపడంలో కీలకంగా వ్యవహరించారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రత్యేక జిల్లాతో పశ్చిమంలో మరింత ప్రగతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, పక్కనే డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి తదితరులు

కనిగిరి, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పశ్చిమ ప్రకాశం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. కనిగిరి ఎకో పార్కులో మంగళవారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు... నాలుగు నియోజకవర్గాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆ మేరకు ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం అనంతపురానికి కేటాయించినట్లుగా వెనుకబడిన మార్కాపురానికి సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయిస్తాయని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టునూ సత్వరం పూర్తి చేస్తారని... తద్వారా నీటి సమస్యలు ఉండవని వివరించారు. బయోగ్యాస్, ఎంఎస్ఎంఈ పార్కు, ట్రిపుల్ ఐటీ, గ్రీన్‌ఫీల్డ్ హైవే, నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణాలు వేగవంతమైనందున కొత్త సంవత్సరంలో కనిగిరి ప్రాంతం మరింత ప్రగతి సాధిస్తుందని వెల్లడించారు. సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, తెదేపా నాయకులు షేక్ షరీఫ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కొండా కృష్ణారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, వెంకట సుబ్బారెడ్డి, రవి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పైకి దాబా తీరు... లోపల బారు!

జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కొన్ని దాబాల్లో యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. బిట్రగుంట, ఆ పరిసర ప్రాంతాల్లో రాత్రీ, పగలన్న తేడాలేకుండా ఈ వ్యవహారం సాగుతోంది. పలు దాబాలు ఏకంగా బార్లను తలపించేలా నిర్వహిస్తున్నారన్న విమర్శలున్నాయి. లారీలు, ఇతర వాహనదారులు ఇక్కడ చేరి మద్యం తాగి ఆ మత్తులో వాహనాలు నడుపుతుండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆయా ప్రాంతాల్లో రహదారిపైనే వాహనాలు నిలుపుతుండడంతో మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ విషయమై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారులెవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, జరుగుమల్లి

కీలక మార్గం... అవస్థలే నిత్యం!

దర్శి, సంతనూతలపాడు నియోజకవర్గాలను అనుసంధానించడంతో పాటు ఇరవై గ్రామాల ప్రజల రాకపోకలకు ఆధారంగా ఉన్న బొద్దికూరపాడు - మర్రిచెట్లపాలెం ప్రధాన రహదారి దుస్థితి. అడుగడుగునా గోతులతో పాటు దేవరపాలెం, వెలుగువారిపాలెం అడ్డరోడ్డు వద్ద దారి కోతకు గురైంది. గాడివాగు చప్టా పూర్తిగా శిథిలావస్థకు చేరి రాకపోకలకు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళ తరచూ ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. విజయవాడ - బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే ఈ రోడ్డు ప్రాధాన్యం మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో రహదారి అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తాళ్లూరు

కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీధర్

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పర్వతనేని శ్రీధర్... మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అందరి సహకారంతో పట్టణం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యుత్తు సమస్యలపై తక్షణం స్పందించాలి

తాళ్లూరు, న్యూస్‌టుడే: [illegible] దృష్టి సారించాలని దర్శి ఈఈ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. తాళ్లూరులోని విద్యుత్తు ఉప కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. ఏఈ రామకృష్ణారెడ్డి, ఎల్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒక రోజు ముందుగానే పింఛన్ల పండగ

పీసీపల్లి: ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో జీవీ కృష్ణారావు తెలిపారు. పీసీపల్లి మండలంలో 4,738 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.2.13 కోట్లు అందజేయనున్నట్లు చెప్పారు.

వైకాపా నేత కబ్జాలు అడ్డుకోండి

శ్మశానవాటిక స్థలంలో నిరసన తెలుపుతున్న గిరిజనులు, ప్రజా సంఘాల నాయకులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజనుల రుద్రభూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వైకాపా నాయకుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గిరిజనులు, ప్రజా సంఘాల నాయకులు మంగళవారం నిరసన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు కొట కోటి మాదిగ మాట్లాడుతూ... పాత సింగరాయకొండ సర్వే నంబరు 105లోని 4.50 ఎకరాల దేవాదాయశాఖ భూమిని మల్లికార్జుననగర్, బాలిరెడ్డినగర్, పోతుల చెంచయ్య కాలనీల గిరిజనులకు రెవెన్యూ అధికారులు గతంలో కేటాయించారన్నారు. సోమరాజుపల్లికి చెందిన వైకాపా నాయకుడు నకిలీ పట్టాలు సృష్టించి స్థలం ఆక్రమణకు యత్నించగా అప్పట్లో అట్రాసిటీ కేసు నమోదైందన్నారు. అప్పటి నుంచి ఆ భూమిని శ్మశానవాటికగా వినియోగిస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం సదరు నాయకుడు అనుచరులతో వచ్చి భూమిని చదును చేస్తుండగా గిరిజనులు అడ్డుకున్నారు... వారిపై దాడికి పాల్పడి కులం పేరుతో దూషించారని పేర్కొన్నారు. అతడిపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని డీటీ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా రైతు కూలీ సంఘం నాయకుడు నాంచార్లు, బంగారుబాబు, వెంకటేశ్వర్లు, నాగమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బీకేపాడులో రక్త నమూనాల సేకరణ

తాళ్లూరు, న్యూస్‌టుడే: బొద్దికూరపాడులో మంగళవారం రాత్రి ఫైలేరియా పరీక్షలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి ఎస్.మధుసూదన్ సూచనల మేరకు రోజుకు వంద మంది రక్త నమూనాలు సేకరిస్తున్నట్లు తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కె.మౌనిక, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రత్యేక వైద్య సేవలందించనున్నట్లు తెలిపారు. దర్శి సబ్ యూనిట్ అధికారి బసవారెడ్డి, హెచ్‌ఈవో కె.చంద్రశేఖరరాబు, హెచ్ఏ గోపీనాయక్ పాల్గొన్నారు.

కనిగిరిలో విజేత కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో దర్శి కళాశాల అధ్యాపకులు

క్విజ్‌లో ప్రతిభ చాటారు

న్యూస్‌టుడే – దర్శి, కనిగిరి, సింగరాయకొండ గ్రామీణం: 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా పలు విద్యాలయాల్లో మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీలు సందడిగా సాగాయి. దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కనిగిరిలోని విజేత, మూలగుంటపాడులోని గాయత్రి జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఇచ్చిన ప్రశ్నావళికి చక్కగా సమాధానాలిచ్చారు. దర్శిలో జి.శివాని, పి.పూజిత, ఎం.కోమలి... వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ జోనాథన్, అధ్యాపకుడు కోటయ్య తదితరుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ❖ కనిగిరిలో అబ్దుల్ రహీమ్, వనజలక్ష్మి, మేనక సత్తా చాటారు. కరస్పాండెంట్ అరుణోదర్, ప్రిన్సిపల్ శ్రీరాములు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు మాధవరావు, నారాయణ, వలి, వంశీప్రసాద్, వినయ్, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. ❖ మూలగుంటపాడులో షేక్ మెహబూబ్ జాన్, ఎన్.హావీలా, బి.అనుప్రియ... ప్రతిభ చాటారు. వీరికి కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ బాలవెంకట్, అధ్యాపకులు నరసింహారావు, షంషేర్ బహుమతులు అందజేశారు. ❖ సింగరాయకొండ గురుకులంలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థినులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన టి.మోక్షప్రియ, జె.నీహారిక, జి.హర్షిణిలకు... వైస్ ప్రిన్సిపల్ పి.సుభాషిణి, ఉపాధ్యాయినులు కోటేశ్వరమ్మ, వినయ్‌శాంతి చేతులమీదుగా బహుమతులు పంపిణీ చేశారు.

విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న గాయత్రి కళాశాల ప్రతినిధులు

సింగరాయకొండ గురుకులం బాలికలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయినులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114, దర్శి: 9848671678, కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **తాళ్లూరు:** తూర్పుగంగవరం శివారు ఎస్సెస్పీ కాలనీ మార్గంలోని దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నాం. – **వెంకటేశ్వర్లు**

✓: మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం.
– **మల్లీశ్వరి, పంచాయతీ కార్యదర్శి**

?: **టంగుటూరు:** ఎం.నిడమానూరులో ఉప్పలపాడు మార్గంలోని చేతిపంపు నుంచి మురుగు నీరు వస్తోంది. – **బెజవాడ హరిబాబు**

✓: మండల వ్యాప్తంగా బాగు చేయాల్సిన బోర్లను గుర్తిస్తున్నాం. అన్నిటికీ మరమ్మతులు చేపడతాం.
- **వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

చేతిపంపులకు మరమ్మతులు

స్పందనకు వందనం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండలో చేతి పంపులు మరమ్మతులకు గురై స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయమై... 'సింగరాయకొండలో నీరందక కలత' శీర్షికన 'ఈనాడు'లో సోమవారం ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పాడైన వాటికి మంగళవారం మరమ్మతులు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌బాబు పర్యవేక్షించారు.

రీసర్వేకు అంతా సహకరించాలి

తాళ్లూరు: వివాదాలకు తావులేకుండా రీసర్వే చేపట్టేందుకు అందరూ సహకరించాలని తహసీల్దారు బీవీ రమణారావు పేర్కొన్నారు. రీసర్వే విషయమై సోమవరప్పాడులో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. సర్వే విధానంపై అవగాహన కల్పించారు. రైతులు వారి భూహక్కు పత్రాలతో వచ్చి పూర్తి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. రీసర్వే విభాగం డీటీ ఎం.ప్రశాంత్, ఆర్ఐ సుధీర్, సర్వేయర్ మహేష్, వీఆర్వో రమణారెడ్డి పాల్గొన్నారు.

❖ **హనుమంతునిపాడు:** జనవరి రెండో తేదీ నుంచి ఉమ్మనపల్లి పంచాయతీ పెద్దివెంకటాయపల్లిలో చేపట్టనున్న భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని ఆర్ఐ కృష్ణచైతన్య కోరారు. మంగళవారం నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. రైతులు పూర్తి వివరాలతో వచ్చి పారదర్శకంగా ప్రక్రియ సాగేలా చూడాలన్నారు. వీఆర్వో కాశయ్య, సర్వేయర్లు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

సింగరాయకొండ గ్రామీణం: మూలగుంటపాడు విద్యానగర్ ఎనిమిదో వీధిలో మంగళవారం మధ్యాహ్నం ఓ ద్విచక్ర వాహనం నుంచి మంటలు రేగి దగ్ధమైంది. షేక్ అఫ్జల్ అనే యువకుడు తమ నివాసం ముందు వాహనం నిలిపి గేటుకు తాళం వేస్తుండగా... ఒక్కసారిగా శబ్దం వచ్చి మంటలు రేగాయి. కుటుంబీకులు వెంటనే స్పందించి మంటలను అదుపు చేశారు.

మద్యం అమ్మకాలు నియంత్రించాలని వినతి

కనిగిరి, న్యూస్‌టుడే: డిసెంబరు 30 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు మద్యం అమ్మకాలను రాత్రి ఏడు గంటల వరకే పరిమితం చేయాలని ఐద్వా ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. నూతన సంవత్సర వేడుకల పేరిట యువత, ఇతరులు అతిగా మద్యం తాగి రోడ్లపై వీరంగం సృష్టించడంతో పాటు... ప్రమాదాలకు కారణమవుతున్నందున తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మల్లీశ్వరి, శాంతకుమారి, ప్రమీల, లాలీబీ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలపై దాడి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: నాయుడుపాలెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో సిబ్బందితో కలిసి ఎస్సై కమలాకర్ మంగళవారం రాత్రి దాడులు చేశారు. ఓ ఇంటిలో అనధికారికంగా నిల్వ చేసిన 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని... విక్రేతలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

❖ **తాళ్లూరు, న్యూస్‌టుడే:** రజానగరంలో నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణంపై ఎస్సై మల్లికార్జునరావు సిబ్బందితో కలిసి దాడి చేశారు. 12 సీసాలను స్వాధీనం చేసుకుని విక్రేత షేక్ చినకాలేషాను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

దాతల చొరవతో శ్మశానవాటిక అభివృద్ధి

జేసీబీతో చిల్లచెట్ల తొలగింపు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పామూరు రహదారిలోని హిందూ శ్మశానవాటికను సి.ఎస్.పురం గ్రామానికి చెందిన సంగిశెట్టి శ్రీనువాసులు (వాసు), తోట వెంకట్రావు తమ సొంత నిధులతో బాగు చేయించారు. ఆ ప్రాంతమంతా చిల్ల చెట్లు పెరిగి వ్యర్థాలతో అధ్వానంగా మారి... దహన సంస్కారాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జేసీబీతో చదును చేయించి మొత్తం ఆవరణను శుభ్రం చేయించారు. సంక్రాంతి నేపథ్యంలో పెద్దలను స్మరించుకునేందుకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఈ పనులు చేపట్టినట్లు దాతలు తెలిపారు.

నరాలుతెగే ఉత్కంఠ.. సూపర్‌లో గెలుపురాత

EENADU SPORTS LEAGUE 2025

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రమశిక్షణతో మెలగాలని క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు హితవు పలికారు. మంగళవారం సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్ ఐటీ కళాశాలలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ (ఈఎస్‌ఎల్-2025) పోటీలు నరాలు తెగే ఉత్కంఠకు గురిచేశాయి. మంగళవారం జరిగిన సెమీ ఫైనల్ సీనియర్స్ విభాగంలో పోటీ హోరాహోరీగా సాగింది. సూపర్ ఓవర్‌తో పేస్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు, జూనియర్స్ విభాగంలో బాల్ ఔట్‌లో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల, కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్లు గెలుపొందాయి.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు

Medical Partner
వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్ SINCE 1989 CARING YOUR LIFE

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE
Digital Partner: ఈనాడు.net, ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

చెమటోడ్చి గెలిచిన పేస్: మంగళవారం సీనియర్స్ విభాగంలో పేస్, ఎస్.ఎస్.ఎన్ జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. సూపర్ ఓవర్‌లో పేస్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన పేస్ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఎస్.ఎస్.ఎన్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. సుధాకర్ 13 బంతుల్లో 20, తేజ 16 బంతుల్లో 16, సాయి 14 బంతుల్లో 14 పరుగులు చేశారు. బౌలింగ్‌లో సయ్యద్ ఇబ్రహీం, వి.భరత్‌సాగర్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. ఎన్.అఖిల్ 15 బంతుల్లో 17, సాయి 10 బంతుల్లో 13, బ్రహ్మతేజ 16 బంతుల్లో 11 పరుగులు చేశారు. బౌలింగ్‌లో ఎస్.ఎస్.ఎన్ క్రీడాకారులు సుధాకర్, తేజ రెండేసి వికెట్లు తీసుకున్నారు. ఇరు జట్లు సమాన స్కోర్ సాధించడంతో ఫలితం కోసం అంపైర్లు సూపర్‌ఓవర్‌కు వెళ్లారు. పేస్ జట్టు 6 బంతులకు వికెట్ కోల్పోయి 13 పరుగులు చేయగా, ఎస్.ఎస్.ఎన్ జట్టు ఆరు బంతులకు వికెట్ కోల్పోయి 6 పరుగులు మాత్రమే చేయడంతో పేస్ విజయం సాధించింది. వి.భరత్‌సాగర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

విజేత పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

వి.భరత్‌సాగర్

ఎడతెగని పోరాటం.. పేస్ పాలిటెక్నిక్ విజయతీరం: పేస్ పాలిటెక్నిక్, ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జట్ల మధ్య పోటీ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. తొలుత మ్యాచ్ డ్రా కాగా, సూపర్ ఓవర్ పెట్టారు. చివరకు బాల్ ఔట్ పెట్టగా అక్కడా ఫలితం తేలలేదు. దీంతో మరో బాల్ ఔట్‌లో ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టుపై పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగింది. 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దీపక్ 10 బంతుల్లో 18, వెంకటేష్ 8 బంతుల్లో 10 పరుగులు చేశారు. బౌలింగ్‌లో యశ్వంత్, బాషా, వెంకీ తలో రెండు వికెట్లు తీశారు. వెంటనే బ్యాటింగ్‌కు దిగిన పేస్ పాలిటెక్నిక్ జట్టు 9.5 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. షేక్ అభిలాష్ 17 బంతుల్లో 20 పరుగులు, మోహన్ 9 బంతుల్లో 17, సురేంద్ర 9 బంతుల్లో 10 పరుగులు చేశారు. బౌలింగ్‌లో పేస్ జట్టు రామ్ కేశవులు 3 వికెట్లు, అబ్దుల్‌ఖాన్ రెండు, పవన్ రెండు వికెట్లు తీశారు. అనంతరం పేస్ జట్టు 8.4 ఓవర్లకు 77 పరుగులు చేసింది. చేతిలో ఇంకా నాలుగు వికెట్లున్నాయి. గెలవడానికి కావాల్సింది కేవలం 4 పరుగులు మాత్రమే. ఆ సమయంలో ఆంధ్రకేసరి జట్టు బౌలర్లు ఎదురుదాడికి దిగి 80 పరుగులకు కట్టడి చేయడంతో మ్యాచ్ డ్రా అయింది. దీంతో సూపర్ ఓవర్‌లో పేస్ జట్టు ఒక ఓవర్‌కు వికెట్ కోల్పోయి 10 పరుగులు చేయగా, ఆంధ్రకేసరి జట్టు సైతం ఒక ఓవర్‌కు 10 పరుగులు చేయడంతో డ్రా అయింది. మరోమారు సూపర్ ఓవర్‌లోనూ అదే ఫలితం వచ్చింది. దీంతో మొదటి బాల్ ఔట్‌కు వెళ్లగా.. అక్కడా ఫలితం తేలలేదు. దీంతో మరో మారు బాల్ ఔట్‌కు వెళ్లగా.. ఎట్టకేలకు పేస్ పాలిటెక్నిక్ జట్టు విజేతగా నిలిచింది. వి.మోహన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

గెలిచిన పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

వి.మోహన్

రేపటి మ్యాచ్ (జనవరి 1)
ఉదయం 9 గం.లకు: రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) Vs క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ

కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు జయకేతనం

సత్తాచాటిన కొండపి: మూడో మ్యాచ్‌లో కొండపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు దాతిక్య జూనియర్ కళాశాల (కొండపి) జట్టుపై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రభుత్వ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగి 8 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. చరణ్ 26 బంతుల్లో 28 పరుగులు చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 36 పరుగులొచ్చాయి. బ్యాటింగ్‌కు దిగిన దాతిక్య జట్టు 8 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. డి.వెంకట 8 బంతుల్లో 15, కె.వరుణ్ 10 బంతుల్లో 13, సతీష్ 8 బంతుల్లో 11 పరుగులు చేశారు. జి.చరణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

జి.చరణ్

ప్రకృతి విధానాలతో బహుళ ప్రయోజనం

జరుగుమల్లి, న్యూస్‌టుడే: రైతులంతా ప్రకృతి వ్యవసాయ విధానం వైపు మళ్లేలా సిబ్బంది కృషి చేయాలని సింగరాయకొండ సబ్ డివిజన్ ఏడీఏ నిర్మల పేర్కొన్నారు. రైతు సాధికార సంస్థ, ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుమల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ విభాగ సమన్వయ సమావేశంలో మాట్లాడారు. కొత్తగా ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రకృతి సేద్యం పెరిగేలా చూడాలన్నారు. ఈ విధానంలో ఖర్చులు తగ్గి, ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడిగా వస్తాయని ఏవో కాశీవిశ్వనాథ్ తెలిపారు. మహిళా సంఘాల వారు తమ ఇళ్ల ముందు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ సూచించారు. మైరాడ ఎన్‌జీవో రాణి, ఆయా విభాగాల సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కేసులు

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరులోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలను ఏవో బి.ప్రసాదరావు మంగళవారం తనిఖీ చేశారు. నిల్వ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వేడుకల్లో హద్దు మీరితే కఠిన చర్యలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో ఎవరైనా హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఎస్సై కె.మాధవరావు హెచ్చరించారు. రహదారులపై వేడుకల నిర్వహించడం, ఈవ్‌టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అందరూ సంతోషంగా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

మత్తుతో జీవితాలు నాశనం

కనిగిరి, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల జోలికి ఎవరూ వెళ్లొద్దని వెలిగండ్ల ఎస్సై కృష్ణపావని పేర్కొన్నారు. కనిగిరి మోడల్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన 'డ్రగ్స్ వద్దు... జీవితమే ముద్దు' అవగాహన సదస్సులో మాట్లాడారు. మత్తుకు అలవాటు పడితే కెరీర్ నాశనమై జీవితం అంధకారంగా మారుతుందన్నారు. అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయిని తులసి పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై కృష్ణపావని

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

దర్శి, ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: దర్శి మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లును జిల్లా విద్యాశాఖాధికారి సస్పెండ్ చేశారు. అతని తీరుతో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు మంగళవారం పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడ్డారు. ఎంఈవో ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు; ఉపాధ్యాయుడి ఫిర్యాదు మేరకు దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

PDCCB
ది ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు.
కొండపి బ్రాంచ్

లాకర్ బ్రేక్ ఓపెన్ చేయుటకు బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియచేయటం ఏమనగా క్రింద కనపరిచిన వినియోగదారులు ది ప్రకాశం జిల్లా కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్. కొండపి బ్రాంచ్ నందు లాకర్ సదుపాయం పొంది ఉన్నారు. సవరించిన లాకర్ ఒప్పందం సమర్పించుటకు మరియు అద్దె బకాయి చెల్లింపు గురించి పలుమార్లు మా శాఖ వారు నోటీసులు పంపించిననూ వారి వద్ద నుండి ఎటువంటి స్పందనా లేదు. సవరించిన లాకర్ ఒప్పందం పొందుపరచని కారణంగా మరియు అద్దె బకాయి ఉన్న కారణంగా లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేయుటకు బ్యాంక్ యాజమాన్యం నిర్ణయించుటమైనది. క్రింద పేర్కొన్న వ్యక్తులు తేది: 15/01/2026లోపు మా శాఖను సంప్రదించి సవరించబడిన లాకర్ ఒప్పందం/ బకాయిలను ఇతర ఛార్జీలను చెల్లించి లాకర్ సౌకర్యం పునరుద్ధారణ/ రద్దు చేసుకోవాలని మనవి. అలా చేయని పక్షంలో తేది: 17/01/2026న లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేసి అందులోని వస్తువులను తదుపరి నోటీస్ లేకుండా బహిరంగ వేలంలో విక్రయించాల్సి ఉంటుందని మరియు తద్వారా అయ్యే ఖర్చులు అద్దె బకాయిలు మరియు ఇతర ఖర్చులు వేలం ద్వారా వచ్చిన అదాయం నుండి వసూలు చేయబడతాయి అని తెలియచేయడమైనది.

క్రమ సంఖ్య	ఖాతాదారుని పేరు చిరునామా	లాకర్ నెంబర్
1.	కొప్పరపు వెంకటబాలసుబ్బారావు S/o సత్యనారాయణ, గాంధీరోడ్, ఒంగోలు	1 (Small)
2.	స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కొండపి	14 (Big)
3.	మన్నం చినకొండయ్య S/o సింగయ్య, నేతివారిపాలెం, కొండపి	22 (Small)
4.	నన్నూరి వెంకటేశ్వర్లు S/o రమణయ్య నేతివారిపాలెం, కొండపి	25 (Small)
5.	అనంతజ్యోతి వెంకటరమణయ్య S/o రాధాకృష్ణయ్య ఒంగోలు	39 (Big)

గమనిక:
1) పైన పేర్కొన్న ఖాతాదారులలో ఎవరికైనా ఏ కారణం చేతైనా బ్యాంక్ పంపిన నోటీసులు అందని యెడల, అట్టివారికి ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయుటమైనదిగా భావించవలెను.
2) ఖాతాదారులలో ఎవరైనా మరణించి యుండిన వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయుటమైనదిగా భావించవలెను.

తేది: 31-12-2025
ఇట్లు/- **మేనేజర్,**
ఫోన్: 79896 08343 ది ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, కొండపి

తూర్పుగంగవరంలో విశేష అలంకరణలో వాసవీ మాత

పాత సింగరాయకొండలో...

పామూరులో మదన వేణుగోపాలుడి ఊరేగింపు

టంగుటూరులో..

తాళ్లూరులో..

ముక్కోటి... పులకించిన భక్తకోటి

పామూరులో చిన్నారుల కోలాటం

ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం వైష్ణవాలయాలకు భక్తులు పోటెత్తారు. దక్షిణ సింహాచలంగా పేరొందిన పాత సింగరాయకొండలోని నరసింహస్వామి క్షేత్రం, మిట్టపాలెం నారాయణస్వామి, పృథులగిరి లక్ష్మీ నరసింహస్వామి, కనిగిరిలోని శ్రీవారి దేవస్థానం, పామూరులోని మదన వేణుగోపాలస్వామి, చలివేంద్రలోని వేంకటేశ్వరస్వామి, కురిచేడు కొండపై వెలసిన రాజ్యలక్ష్మీ సమేత కోన వల్లభరాయుడు తదితర ఆలయాలు వేకువజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారంలో దేవేరులతో కొలువుదీరిన స్వామివారిని దర్శించి పులకించారు. పలు గ్రామాల్లో రథోత్సవం, గ్రామోత్సవం కనులపండువగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం, భజనలు అలరించాయి. అన్ని చోట్లా ప్రసాద వితరణ చేశారు. కనిగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, టంగుటూరులో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పూజలు నిర్వహించారు. - న్యూస్‌టుడే బృందం

మిట్టపాలెంలో...

కనిగిరి బొడ్డుచావిడి కూడలిలో స్వామి వారి దర్శనానికి భక్తుల బారులు

'ప్రజలు తిరస్కరించినా తీరు మారని వైకాపా'

టంగుటూరు, న్యూస్‌టుడే: పొదిలి ఘటన విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు వైకాపా నాయకులు కుట్రలు పన్నుతున్నారని, జనం తిరస్కరించినా ఆ పార్టీ నేతల వైఖరిలో ఏమాత్రం మార్పు రాలేదని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయం నుంచి ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. వ్యాపారులపై స్థానిక ఎస్సై దుందుడుకు చర్యపై కూటమి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుందన్నారు. సంఘటన జరిగిన రోజే జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి బాధితులను కలిసి మాట్లాడారన్నారు. ఎస్సైను జిల్లా ఎస్పీ వీఆర్‌కు పంపించారన్నారు. ఈ ఘటనపై స్వయంగా హోంమంత్రి అనిత బాధితులతో ఫోన్‌లో మాట్లాడారన్నారు. తమ ప్రభుత్వం వ్యాపారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్పు చేస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు గుణపాఠం నేర్పినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాలేదని, కులాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను మానుకోవాలన్నారు.

మాట్లాడుతున్న మంత్రి స్వామి

హెడ్ కానిస్టేబుల్‌కు సత్కారం

పీసీపల్లి: పోలీసు శాఖలో 35 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం.రామచంద్రారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా... పీసీపల్లి స్టేషన్‌లో మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన అందించిన సేవలను సీఐ శ్రీనివాసులు, ఎస్సైలు కోటయ్య, మాధవరావు కొనియాడారు. సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌సీ రామచంద్రారెడ్డిని సత్కరిస్తున్న డీఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, ఇతర అధికారులు

హక్కుల సద్వినియోగంతో ప్రయోజనం

తాళ్లూరు, న్యూస్‌టుడే: పౌరులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని డీటీ జి.ఫణీంద్ర పేర్కొన్నారు. రజానగరంలో మంగళవారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలువల శుభ్రత, వీధి కుక్కలు, వెలగని దీపాలు తదితర సమస్యలను స్థానికులు తెలియజేశారు. సర్పంచి కాలేషావలి, వీఆర్వో నాగూర్‌బీ, కార్యదర్శి శేషమ్మ పాల్గొన్నారు.

గుండ్లకమ్మలో పడి రాజస్థాన్ వాసి మృతి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గుండ్లకమ్మ నదిలో పడి రాజస్థాన్ వాసి మృతిచెందారు. ఈ సంఘటన ముండ్లమూరు మండలం మారెళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్సై వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. రాజస్థాన్ రాష్ట్రం బర్‌మీర్ ప్రాంతానికి చెందిన ఆనందరామ్(58) కుమారులు మారెళ్లలో టీ స్టాల్ నడుపుతున్నారు. దీంతో ఆనంద్‌రామ్ కొంతకాలం క్రితం ఇక్కడికి వచ్చారు. ఆయనకు మతిస్థిమితం లేదు. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోగా, కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేసి చుట్టుపక్కల గ్రామాల్లో వెతికారు. మంగళవారం గ్రామ సమీపంలోని గుండ్లమకమ్మ నదిలో ఓ మృతదేహం కన్పించడంతో బాధితులు ఆనంద్‌రామ్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

బార్లు, మద్యం దుకాణాల వేళల పెంపు

ఒంగోలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31, జనవరి ఒకటో తేదీల్లో జిల్లాలోని మద్యం దుకాణాలు, బార్ల సమయాలను పొగిడిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఆయేషా బేగం తెలిపారు. ఈ రెండు రోజుల్లో మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు, బార్లు అర్ధరాత్రి ఒంటిగంట వరకు లావాదేవీలు నిర్వహించుకునే వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు.

లైంగిక దాడికి పాల్పడి చంపేశారు

▶ బాలిక హత్య కేసును ఛేదించిన పోలీసులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: బాలికకు బలవంతంగా మద్యం తాగించి, ఆపై లైంగికదాడి చేసి హత్యచేసిన కేసులో ముగ్గురు నిందితులను ఒంగోలు గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. మద్దిపాడు మండలం దొడ్డవరప్పాడు పరిధిలోని కపిల్ లేఔట్స్‌లో 2024 జూన్ 23న గుర్తుతెలియని బాలిక మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో గుర్తించారు. వీఆర్వో దండేల మౌనిక ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదికలో లైంగికదాడి చేసి హత్యచేసినట్లు వెల్లడైంది. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, గ్రామీణ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకబృందం ఏర్పాటుచేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. సింగరాయకొండకు చెందిన బాలిక(14)గా గుర్తించారు. పొన్నలూరు మండలం విప్పగుంట గ్రామానికి చెందిన దుద్దెల చెన్నకృష్ణ, దేవరాజు వంశీ, అదే గ్రామానికి చెందిన, సింగరాయకొండలో జ్యూస్ సెంటర్ నిర్వహించే డబ్బుగొట్టు కోటయ్యల పాత్ర ఉన్నట్లు తేలింది. వీరంతా సింగరాయకొండలో పలురకాల పనులు చేసేవారు. కోటయ్య, తనకు పరిచయమైన బాధిత బాలికను ఒంగోలు రావాలని చెప్పి రైల్వేస్టేషన్ నుంచి మద్దిపాడు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ స్నేహితులు చెన్నకృష్ణ, వంశీలతో కలిసి మద్యం తాగించి, అనంతరం లైంగికదాడికి పాల్పడ్డారు. ఆమె పోలీసులకు చెబుతుందనే భయంతో హత్యచేసి పరారయ్యారు. హైదరాబాద్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, గుంటూరు, నెల్లూరు తదితర ప్రాంతాలకు మారుతూ పనులు చేసుకుంటూ పోలీసుల కళ్లుగప్పి తిరిగారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన సీఐ శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్సై జి.వి.సూర్య, సిబ్బంది వి.హనుమంతరావు, ఆర్.కృపానందకుమార్, షేక్ కరీం, సద్దాంహుస్సేన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఉత్సాహంగా ముగిసిన క్రికెట్ పోటీలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా డీజీపేటలో ఈ నెల 23 నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు పడతాయన్నారు. వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన పామూరు సైలెంట్ కిల్లర్స్, డీజీపేట సీవైసీపీ, సి.ఎస్.పురం పోస్టాఫీసు జట్లకు... తులబందల చిన్న గురవయ్య కుమారులు సురేంద్ర, రవీంద్ర; ఊటుకూరి ప్రసాద్, పావలి తిరుపతయ్య (పెద్దాయన) సహకారంతో నగదు బహుమతులు అందజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు బి.రమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు బి.నారాయణరెడ్డి, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూట్యూబ్ ఛానెల్‌పై ఎంపీ మాగుంట ఫిర్యాదు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధిపై ఒంగోలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో మంగళవారం రాత్రి కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా కలిగిరి కేంద్రంగా మాగుంట రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూముల విషయంపై మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి ఒక యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధి మురళి ద్వారా ఎంపీ మాగుంట, ట్రస్ట్ ప్రతినిధులపై పలు ఆరోపణలు, తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. తన ప్రతిష్ఠతకు భంగం కలిగేలా తనపై అనుచిత వ్యాఖ్యానాలు ప్రసారం చేసిన యూట్యూబ్ ఛానెల్, అందులో వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎంపీ కార్యాలయం నుంచి అందిన ఫిర్యాదు మేరకు సీఐ మేడా శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 145, రిటైల్ లైవ్ - 172, చికెన్ విత్ స్కిన్ - 249, చికెన్ స్కిన్‌లెస్- 284

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS
Wanted: Administration Staff - 2, Food Products Marketing Executives - 2. Contact: 97034 02722

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర. ✆ 89784 80429.

DRIVERS
బాక్స్ ఆటోకి- 2 డ్రైవర్లు కావలెను. అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండవలెను. ✆ 97034 02722

SECURITY GUARDS
సెక్యూరిటి గార్డులు (స్త్రీ/ పురుషులు) కావలెను. ఒంగోలు అద్దంకి బస్టాండ్ ఏరియాలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో 30 రోజులు పని చేయుటకు. రోజుకి రూ|| 500/-. సంప్ర : 7285963951/ 8099444758.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?: మద్దిపాడు మండలం గుండ్లాపల్లి జలాశయానికి వెళ్లే మార్గంలో ఉన్న ఎస్సీ కాలనీలో విద్యుత్తు దీపాల ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు తక్కువ ఎత్తులో అమర్చారు. –జె.శ్రీనివాసరావు గ్రామస్థుడు

✓: సిబ్బందిని పంపించి వెంటనే ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు ఎక్కువ ఎత్తులో అమర్చేలా చర్యలు తీసుకుంటాం. – చెన్నారెడ్డి, ఏఈ

?: మద్దిపాడు మండలం ఘడియాపూడి ఎస్సీ కాలనీ రహదారిలో రాకపోకలకు అడ్డంగా దారిలో ఇసుక, కంకర పోశారు. దీని వల్ల ఆ మార్గంలో గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దారికి అడ్డంగా ఉన్న వాటిని తొలగించి రాకపోకలకు ఇబ్బందులను తొలగించాలి. –స్థానికులు

✓: రహదారిలో రాకపోకలకు అడ్డంగా దారిలో ఇసుక, కంకర పోసిన వారికి, రోడ్డుకు అడ్డంగా వస్తువులను ఉంచిన వారితో మాట్లాడి అడ్డంకులను తొలగిస్తాం. –సురేష్, పంచాయతీ కార్యదర్శి

?: ఒంగోలు నగరంలోని నిర్మల్‌నగర్ పార్కు రోడ్డులో కాలువ పక్కన ఏర్పాటు చేసిన తాగు నీటి కుళాయికి మూత లేక నీరంతా వృథాగా పోతుంది. మూతను బిగించి నీరు వృథా కాకుండా చేయాలి. –లత, స్థానికురాలు

✓: కుళాయి పంపునకు మూతను ఏర్పాటు చేసి నీరు వృథా కాకుండా చేస్తాం. –నరసింహారావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్

?: కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలోని ప్రకాశం కాలనీకి ఎంతో కాలం నుంచి వ్యర్థాలు తరలించే వాహనాలు రావడం లేదు. దీంతో రోడ్ల పక్కనే పారబోయాల్సి వస్తుంది. అధికారులు స్పందించి చెత్త సేకరణ వాహనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. –రమణమ్మ, కాలనీవాసి

✓: వాహనాలు రాని ప్రాంతాలకు ట్రాక్టర్ పంపించి వ్యర్థాలను తొలగిస్తాం.
–వేణుగోపాల కృష్ణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో

–న్యూస్‌టుడే, మద్దిపాడు, ఒంగోలు అంజయ్యరోడ్డు, కొత్తపట్నం

నీటి వృథాకు అడ్డుకట్ట

స్పందనకు వందనం

ఒంగోలు అంజయ్య రోడ్డు: ఒంగోలు నగరంలోని కబాడీపాలెం వద్ద లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా పోతున్న పరిస్థితి. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 26న 'తాగునీరు' వృథా అనే శీర్షికన ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. నీరు వృథాగా పోకుండా వాల్వ్‌కు మూత ఏర్పాటు చేశారు.

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

అద్దంకి ఇన్‌ఛార్జి ఆర్డీవోగా లక్ష్మీప్రసన్న

ఒంగోలు గ్రామీణం: ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నకు అద్దంకి ఇన్‌ఛార్జి ఆర్డీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావడంతో నూతన ఆర్డీవోను నియమించే వరకు ఆమె కొనసాగనున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

మద్దిపాడు: విద్యార్థులు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండేలా వసతిగృహ అధికారులు చర్యలు తీసుకోవాలని మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అన్వేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో మద్దిపాడులోని ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ బాలుర వసతి గృహలను సందర్శించారు విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇచ్చారు. వసతి గృహంలో ప్రతి గదిని పరిశీలించి శుభ్రత గురించి వివరించారు. రెండు వసతి గృహాల్లో ఉన్న 102 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్, ఈఎన్‌టీ పరీక్షలతో పాటు బరువు, ఎత్తులను చూశారు.

వేడుకల్లో అత్యుత్సాహం వద్దు

నాగులుప్పలపాడు: ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్సై రజియా సుల్తానా సూచించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. బాణసంచా కాల్చడం నిషేధమని, ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని హెచ్చరించారు.

FLAT FOR SALE
2 BHK, East Facing, 4th Floor, Car Parking, Santhapet, beside Veterinary Hospital, (Agrigold Fortune sivani apartment). Price:36 lakhs.
Ph:789 3339 129

ప్రధాన దారి... చీకటిగా మారి

చీమకుర్తి ప్రధాన రహదారిలోని పలు ప్రాంతాల్లో అలముకుంటున్న చీకట్లతో వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా ఇసుకవాగు ప్రాంతం నుంచి పశ్చిమ బైపాస్ రహదారి కూడలి వరకు, స్టేట్‌బ్యాంకు నుంచి నెహ్రూనగర్ వైపు తరచుగా వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో ఆయా ప్రాంతాలు చీకటిమయంగా మారుతున్నాయి. మంగళవారం రాత్రి స్థానిక ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం వద్ద నుంచి ఎన్నెస్పీ కాలనీ వరకు రహదారి చీకటిమయంగా మారింది. పురపాలక సంఘం అధికారులు వెంటనే వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలని పట్టణవాసులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, చీమకుర్తి

మంచినీరు.. రోడ్డుపాలు

ఒంగోలు నగరంలోని సంతపేట నుంచి అన్నవరప్పాడు వెళ్లే మార్గంలో వీనస్ కళాశాల ఎదురుగా కనిపించే చిత్రమిది. పైపులైన్ లీకేజీ కారణంగా నెలరోజులుగా నీరు వృథాగా పోతుంది. పది రోజులుగా ఎక్కువ మోతాదులో నీరు వృథా అవుతుంది. రోడ్డుపై నీరు నిలిచిపోతుండడంతో ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. పాదచారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి నీరు వృథా కాకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

4 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

చీమకుర్తి: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని తెలుగు యువత ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ నుంచి చీమకుర్తిలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నాయకులు యడ్లపల్లి సురేష్ తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.50 వేలు, 25 వేలు అందజేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు జనవరి రెండో తేదీ లోపు తమ వివరాలు పంపించాలన్నారు.

ఒంగోలులో నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

అయిదు రోజుల పనివిధానం ప్రకటించాలని ఆందోళన

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగులకు వారానికి అయిదు రోజుల పనివిధానాన్ని తక్షణమే అమలు చేయాలని యూఎఫ్‌బీయూ కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్ డిమాండ్ చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నెల్లూరు బస్టాండ్ యూనియన్ బ్యాంకు వద్ద ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాల మధ్య డిసెంబర్ 2023లో అయిదు రోజుల పని దినాల ఒప్పందం కుదిరిందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇంకా తుది నోటిఫికేషన్ విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జాప్యాన్ని నిరసిస్తూ యూఎఫ్‌బీయూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, శ్రీనివాస్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు అనుమతి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జీజీహెచ్ ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. వ్యక్తిగత కారణాల వల్ల స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేస్తున్నట్లు తెలుపుతూ ఆ శాఖ ఉన్నతాధికారులను అనుమతి కోరారు. బుధవారం ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు.

అక్కడే చదివి.. అక్కడే ఉద్యోగ విరమణ చేసి

మద్దిపాడు: విద్యార్థిగా చదివిన చోటే ఉద్యోగ విరమణ చేయడం అరుదుగా లభించే అదృష్టమని మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అన్నారు. ఈ కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడు మసనం ఆదినారాయణరావు ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. 1976-82 మధ్య కాలంలో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇదే విద్యాలయంలో చదివి 33 సంవత్సరాల పాటు పలు చోట్ల విధులు నిర్వర్తించి చివరకు ఇక్కడే ఉద్యోగ విరమణ చేయడం అరుదుగా లభించే అవకాశమన్నారు. జిల్లాలోని పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు, వ్యాయామ అధ్యాపకులు, ఆయన శిష్యులు, బంధువులతో పాటు కళాశాల విద్యార్థులు, సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు.

ఆదినారాయణరావు దంపతులను సత్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360), గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఒంగోలు - 523001.
ఫోన్: 08592-233172/284080, E-mail: iob0360@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360) (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:29-12-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.23,31,396/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360) యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో వున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.21-01-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్థుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ వలీ ఆటో మోటివ్స్, ప్రొప్రయిటర్: శ్రీ సయ్యద్ వలీ, తండ్రి : సయ్యద్ సైదా, ఆర్.ఎస్.నెం.389/1బి1, 389/1బి2, డోర్ నెం.6-27 & 6-28, రత్నం గోల్డెన్ టవర్స్, నార్త్ బైపాస్ రోడ్డు, ఎన్‌హెచ్5 ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ సయ్యద్ వలీ, తండ్రి : సయ్యద్ సైదా, డోర్ నెం.1-179/బి, 2వ లైన్, గోపాల్ నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.

NPA తేది. 31.03.2017 డిమాండ్ నోటీసు తేది : 06.07.2019

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.05.07.2019 నాటికి రూ.8,89,441/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 22-11-2019 స్వాధీనత నోటీసు ప్రచురించబడిన తేది: 27.11.2019

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.22.11.2019 నాటికి రూ.9,39,443/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, ఒంగోలు, బైపాస్ రోడ్డు పడమర వైపు, ఎస్.సి. నెం.4353405089426, డి.నెం.6-27, 6-28 దగ్గర, ఆర్.ఎస్.నెం.389/1బి1, 389/1బి2 వద్ద 83.1/m చ॥గ॥ల మొత్తం భూమి విస్తీర్ణంలో 10 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భూమి అందు ఆర్‌సిసి నిర్మాణంతో 748 చ॥అ॥ల విస్తీర్ణంతో, షట్టర్‌తో గల అండర్‌గ్రౌండ్ గోడౌన్ షాప్ యావత్తు ఆస్తి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.18199/2011 ప్రకారం శ్రీ సయ్యద్ వలీ, తండ్రి : సయ్యద్ సైదా గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: బైపాస్ రోడ్డు ఈ వైపు 15 అ॥ల 8 ఇంచులు, దక్షిణం : జి. రాము మరియు కె. వీరబ్రహ్మం గార్ల స్థలం ఈ వైపు 47 అ॥లు, పడమర: రోడ్డు 15 అ॥ల 8 ఇంచులు, ఉత్తరం : రోడ్డు ఈ వైపు 47 అ॥ల 6 ఇంచులు.

రిజర్వుధర: రూ.8,64,000/- ధరావత్తు ధర : రూ.86,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం తేది మరియు సమయం: తేది.21-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 21-01-2026, మ॥ 1.00 గంటలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.31-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:31-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.21-01-2026, మ॥ 1.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360), గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఒంగోలు - 523001. ఫోన్: 08592-233172/284080, E-mail: iob0360@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 29-12-2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



(c) eenadu

EENADU SPORTS LEAGUE 2025

నరాలుతెగే ఉత్కంఠ.. సూపర్‌లో గెలుపురాత

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రమశిక్షణతో మెలగాలని క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు హితవు పలికారు. మంగళవారం సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్ ఐటీ కళాశాలలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్-2025) పోటీలు నరాలు తెగే ఉత్కంఠకు గురిచేశాయి. మంగళవారం జరిగిన సెమీ ఫైనల్ సీనియర్స్ విభాగంలో పోటీ హోరాహోరీగా సాగింది. సూపర్ ఓవర్‌లో పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు, జూనియర్స్ విభాగంలో బాల్ బౌట్‌లో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల, కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు గెలుపొందాయి.

Medical Partner: వెంకటరమణ
Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు జయకేతనం

సత్తాచాటిన కొండపి: మూడో మ్యాచ్‌లో కొండపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు దాచేపల్లి జూనియర్ కళాశాల (కొండపి) జట్టుపై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రభుత్వ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగి 8 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. వరుణ్ 26 బంతుల్లో 28 పరుగులు చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 36 పరుగులొచ్చాయి. బ్యాటింగ్‌కు దిగిన దాచేపల్లి జట్టు 8 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. డి.వేణు 8 బంతుల్లో 15, కె. వరుణ్ 10 బంతుల్లో 13, సతీష్ 8 బంతుల్లో 11 పరుగులు చేశారు. జి.చరణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

జి.చరణ్

చెమటోడ్చి గెలిచిన పేస్: మంగళవారం సీనియర్స్ విభాగంలో పేస్, ఎస్.ఎస్.ఎన్ జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. సూపర్ ఓవర్‌లో పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన పేస్ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఎస్.ఎస్.ఎన్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. సుధీర్ 13 బంతుల్లో 20, తేజ 16 బంతుల్లో 16, సాయి 14 బంతుల్లో 14 పరుగులు చేశారు. బౌలింగ్‌లో సయ్యద్ ఇబ్రహీం, వి.భరత్‌సాగర్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. ఎన్.అఖిల్ 15 బంతుల్లో 17, సాయి 10 బంతుల్లో 13, ప్రద్యుమ్న 16 బంతుల్లో 11 పరుగులు చేశారు. బౌలింగ్‌లో ఎస్.ఎస్.ఎన్ క్రీడాకారులు సుధీర్, తేజ రెండేసి వికెట్లు తీసుకున్నారు. ఇరు జట్లు సమాన స్కోర్ సాధించడంతో ఫలితం కోసం అంపైర్లు సూపర్‌ఓవర్‌కు వెళ్లారు. పేస్ జట్టు 6 బంతులకు వికెట్ కోల్పోయి 13 పరుగులు చేయగా, ఎస్.ఎస్.ఎన్ జట్టు ఆరు బంతులకు వికెట్ కోల్పోయి 6 పరుగులు మాత్రమే చేయడంతో పేస్ విజయం సాధించింది. వి.భరత్‌సాగర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

విజేత పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

వి.భరత్‌సాగర్

ఎడతెగని పోరాటం.. పేస్ పాలిటెక్నిక్ విజయతీరం: పేస్ పాలిటెక్నిక్, ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జట్ల మధ్య పోటీ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. తొలుత మ్యాచ్ డ్రా కాగా, సూపర్ ఓవర్ పెట్టారు. అక్కడా డ్రా కాగా మరో సూపర్ ఓవర్ పెట్టారు. చివరకు బాల్ బౌట్ పెట్టగా అక్కడా ఫలితం తేలలేదు. దీంతో మరో బాల్ బౌట్‌లో ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టుపై పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగింది. 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దీపక్ 10 బంతుల్లో 18, వెంకటేష్ 8 బంతుల్లో 10 పరుగులు చేశారు. బౌలింగ్‌లో యశ్వంత్, బాషా, వెంకీ తలో రెండు వికెట్లు తీశారు. వెంటనే బ్యాటింగ్‌కు దిగిన పేస్ పాలిటెక్నిక్ జట్టు 9.5 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. షేక్ అలీషా 17 బంతుల్లో 20 పరుగులు, మోహన్ 9 బంతుల్లో 17, సురేంద్ర 9 బంతుల్లో 10 పరుగులు చేశారు. బౌలింగ్‌లో పేస్ జట్టు రామ్ శేషు 3 వికెట్లు, ఆర్యాకిషన్ రెండు, పవన్ రెండు వికెట్లు తీశారు. అనంతరం పేస్ జట్టు 8.4 ఓవర్లకు 77 పరుగులు చేసింది. చేతిలో ఇంకా నాలుగు వికెట్లున్నాయి. గెలవడానికి కావాల్సింది కేవలం 4 పరుగులు మాత్రమే. ఆ సమయంలో ఆంధ్రకేసరి జట్టు బౌలర్లు ఎదురుదాడికి దిగి 80 పరుగులకు కట్టడి చేయడంతో మ్యాచ్ డ్రా అయ్యింది. దీంతో సూపర్ ఓవర్‌లో పేస్ జట్టు ఒక ఓవర్‌కు వికెట్ కోల్పోయి 10 పరుగులు చేయగా, ఆంధ్రకేసరి జట్టు సైతం ఒక ఓవర్‌కు 10 పరుగులు చేయడంతో డ్రా అయ్యింది. మరోమారు సూపర్ ఓవర్‌లోనూ అదే ఫలితం వచ్చింది. దీంతో మొదటి బాల్ బౌట్‌కు వెళ్లారు. అక్కడా ఫలితం తేలలేదు. దీంతో మరో మారు బాల్ బౌట్‌కు వెళ్లగా.. ఎట్టకేలకు పేస్ పాలిటెక్నిక్ జట్టు విజేతగా నిలిచింది. వి. మోహన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

గెలిచిన పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

వి.మోహన్

రేపటి మ్యాచ్ (జనవరి 1) ఉదయం 9 గం.లకు : రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) Vs క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ

ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల క్రీడలు

మాట్లాడుతున్న సాంకేతిక విద్య ఆర్‌జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గత రెండు రోజులుగా స్థానిక డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయి. ప్రిన్సిపల్ నర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ ఆర్జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ అలవడుతాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్ విభాగంలో చీరాల సెయింట్‌ఆన్స్ కళాశాల విజేతగా నిలిచింది. కబడ్డీలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విజయం సాధించింది. బాలుర విభాగంలో వ్యక్తిగత క్రీడా ఛాంపియన్‌గా కంభం ఎస్‌వీకేపీ కళాశాల విద్యార్థి జస్వంత్‌నాయక్ బహుమతి అందుకున్నాడు. స్పోర్ట్స్ ఛాంపియన్‌ను అదే కళాశాల కైవసం చేసుకుంది. గేమ్స్ ఛాంపియన్‌ను చీరాల సెయింట్‌ఆన్స్ కళాశాల సాధించింది. రీజియన్ స్థాయి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య జాయింట్ సెక్రటరీ డీఎస్‌వీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమమే ధ్యేయం

ఒంగోలు, న్యూస్‌టుడే: విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమమే ధ్యేయమని, వారి అనుభవాలను తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు అన్నారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం జిల్లా ఆరో వార్షికోత్సవం ఒంగోలులోని పోలీసు కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి ప్రజల భద్రత కోసం పనిచేసిన అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు. 75 ఏళ్ల వయస్సు పైబడిన 14 మంది విశ్రాంత అధికారులను ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.రామమూర్తి, ప్రధాన కార్యదర్శి కె.వి.సుబ్బారావు, షేక్ అల్లా భక్షు, షేక్ ఖాశింసాహెబ్ పాల్గొన్నారు.

సత్కార గ్రహీతలైన విశ్రాంత పోలీసు అధికారులతో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగుల ధర్నా

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 104 వాహన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద మంగళవారం రాత్రి ధర్నా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బూరి వాసు మాట్లాడుతూ.. 104 ఉద్యోగులపై యాజమాన్య సంస్థ వేధింపులు, సంజాయిషీ నోటీసులు, సస్పెన్షన్ చర్యలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసిన 15 సీఎల్స్‌ను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. అయిదేళ్ల కాల పరిమితి పూర్తి చేసుకున్న 104 వాహన డ్రైవర్లకు నూతన స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తగ్గించిన పీఎఫ్ స్లిప్పులు, నియామక పత్రాలు అందించాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యంతోపాటు, పని భారాన్ని తగ్గించాలని కోరారు.

బస్సులో నగదు అపహరణ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలి దృష్టి మళ్లించి నగదు కాజేసిన సంఘటన మంగళవారం జరిగింది. ఒకటో పట్టణ పోలీసుల కథనం మేరకు.. ఒంగోలు జడ్పీ కాలనీకి చెందిన వి.నాగశ్రీ స్థానిక బస్టాండ్ నుంచి పొదిలి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కారు. మార్గం మధ్యలో ఆమె బ్యాగును గుర్తుతెలియని దొంగలు కత్తిరించి రూ.57,900 అపహరించుకుని వెళ్లారు. ఈ విషయాన్ని గుర్తించిన బాధితురాలు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ నాగరాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, డీఆర్వో ఓబులేసు, అధికారులు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్ నుంచి జిల్లాలోని ఆర్డీవోలు, మండల తహసీల్దార్లు, ఇతర అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 29 నుంచి క్లినిక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పీజీఆర్ఎస్‌కు వస్తున్న అర్జీల్లో 70 శాతం మేర రెవెన్యూ సంబంధిత అంశాలపైనే వస్తున్నట్లు వివరించారు. వంట గ్యాస్ డెలివరీ, రేషన్ సరకుల సరఫరాపై ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు వస్తే విచారణ చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయడంతోపాటు, రైతులు ఇబ్బంది పడకుండా లక్ష్యం మేర కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉగాది నాటికి గృహ ప్రవేశాలు ఉండనున్న నేపథ్యంలో నిర్మాణ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఓబులేసు, ఎస్‌డీసీలు శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, మాధురి, కళావతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తీరప్రాంత పర్యటనలపై నిషేధం

ఒంగోలు, న్యూష్‌టుడే: డిసెంబర్ 31, జనవరి ఒకటో తేదీల్లో తీరప్రాంతాల పర్యటనలు తాత్కాలికంగా నిషేధించినట్లు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నిషేధం జిల్లాలోని కొత్తపట్నం, ఈతముక్కల, ఊళ్లపాలెం, సింగరాయకొండ బీచ్, టంగుటూరు, నాగులుప్పలపాడు మండలాల్లోని అన్ని బీచ్‌ల్లో అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. డిసెంబర్ 31 మధ్యాహ్నం ఒంటి గంట నుంచి జనవరి ఒకటో తేదీ రాత్రి పది గంటల వరకు ప్రజలు, పర్యాటకులు సముద్రంలోకి వెళ్లడం, ఈత కొట్టడం, బృందాలుగా బీచ్‌ల వద్ద గుమిగూడటం నిషిద్ధమని పేర్కొన్నారు.

PDCCB
ది ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు.
కొండపి బ్రాంచ్

లాకర్ బ్రేక్ ఓపెన్ చేయుటకు బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియచేయటం ఏమనగా క్రింద కనపరిచిన వినియోగదారులు ది ప్రకాశం జిల్లా కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్. కొండపి బ్రాంచ్ నందు లాకర్ సదుపాయం పొంది ఉన్నారు. సవరించిన లాకర్ ఒప్పందం సమర్పించుటకు మరియు అద్దె బకాయి చెల్లింపు గురించి పలుమార్లు మా శాఖ వారు నోటీసులు పంపించిననూ వారి వద్ద నుండి ఎటువంటి స్పందనా లేదు. సవరించిన లాకర్ ఒప్పందం పొందుపరచని కారణంగా మరియు అద్దె బకాయి ఉన్న కారణంగా లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేయుటకు బ్యాంక్ యాజమాన్యం నిర్ణయించుటమైనది. క్రింద పేర్కొన్న వ్యక్తులు తేది: 15/01/2026లోపు మా శాఖను సంప్రదించి సవరించబడిన లాకర్ ఒప్పందం/ బకాయిలను ఇతర ఛార్జీలను చెల్లించి లాకర్ సౌకర్యం పునరుద్ధరణ/ రద్దు చేసుకోవాలని మనవి. అలా చేయని పక్షంలో తేది: 17/01/2026న లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేసి అందులోని వస్తువులను తదుపరి నోటీస్ లేకుండా బహిరంగ వేలంలో విక్రయించాల్సి ఉంటుందని మరియు తద్వారా అయ్యే ఖర్చులు అద్దె బకాయిలు మరియు ఇతర ఖర్చులు వేలం ద్వారా వచ్చిన ఆదాయం నుండి వసూలు చేయబడతాయి అని తెలియచేయడమైనది.

క్రమ సంఖ్య	ఖాతాదారుని పేరు చిరునామా	లాకర్ నెంబర్
1.	కొప్పరపు వెంకటబాలసుబ్బారావు S/o సత్యనారాయణ, గాంధీరోడ్, ఒంగోలు	1 (Small)
2.	స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కొండపి	14 (Big)
3.	మన్నం చినకొండయ్య S/o సింగయ్య, నేతివారిపాలెం, కొండపి	22 (Small)
4.	నన్నూరి వెంకటేశ్వర్లు S/o రమణయ్య నేతివారిపాలెం, కొండపి	25 (Small)
5.	అనంతజ్యోతి వెంకటరమణయ్య S/o రాధాకృష్ణయ్య ఒంగోలు	39 (Big)

గమనిక:
1) పైన పేర్కొన్న ఖాతాదారులలో ఎవరికైనా ఏ కారణం చేతైనా బ్యాంక్ పంపిన నోటీసులు అందని యెడల, అట్టివారికి ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయుటమైనదిగా భావించవలెను.
2) ఖాతాదారులలో ఎవరైనా మరణించి యుండిన వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయుటమైనదిగా భావించవలెను.

తేది: 31-12-2025 ఇట్లు/- మేనేజర్,
ఫోన్: 79896 08343 ది ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, కొండపి

'ప్రజలు తిరస్కరించినా తీరు మారని వైకాపా'

మాట్లాడుతున్న మంత్రి స్వామి

టంగుటూరు, న్యూస్‌టుడే: పొదిలి ఘటన విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు వైకాపా నాయకులు కుట్రలు పన్నుతున్నారని, జనం తిరస్కరించినా ఆ పార్టీ నేతల వైఖరిలో ఏమాత్రం మార్పు రాలేదని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయం నుంచి ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. వ్యాపారులపై స్థానిక ఎస్సై దుందుడుకు చర్యపై కూటమి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుందన్నారు. సంఘటన జరిగిన రోజే జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి బాధితులను కలిసి మాట్లాడారన్నారు. ఎస్సైను జిల్లా ఎస్పీ వీఆర్‌కు పంపించారన్నారు. ఈ ఘటనపై స్వయంగా హోంమంత్రి అనిత బాధితులతో ఫోన్‌లో మాట్లాడారన్నారు. తమ ప్రభుత్వం వ్యాపారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్పు చేస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు గుణపాఠం నేర్పినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాలేదని, కులాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను మానుకోవాలన్నారు.

కొత్త సాంకేతికతతో ప్రగతి బాట

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో చిరంజీవి, పాల్గొన్న ఎంపీడీవోలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎంపీడీవోలు ఉద్యోగ బాధ్యత సక్రమంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో చిరంజీవి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోపాటు; వృత్తి రీత్యా మార్పులు, చేర్పులు వస్తున్న నేపథ్యంలో ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. తాగునీటి పథకాలు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా ప్రగతి నివేదికలపై సమీక్షించారు.

గొలుసు దుకాణం, జూద శిబిరంపై దాడి

ఒంగోలు న్యూస్‌టుడే: ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణంపై తాలూకా పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేశారు. 11 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఫిరోజ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ◗ సంతనూతలపాడు మండలం మంగమూరు శివారులో నిర్వహిస్తున్న కోతముక్క శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేశారు. స్థానికంగా కోతముక్క శిబిరం నిర్వహిస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఇన్‌ఛార్జి సీఐ యు.సుధాకర్ ఆధ్వర్యంలో బృందం ఆకస్మికంగా దాడిచేసింది. ఈ దాడిలో అక్కడ జూదం ఆడుతున్న అయిదుగురిని పట్టుకుని వారినుంచి రూ.4,160 స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సుదర్శన్, ఏఎస్సై మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బార్లు, మద్యం దుకాణాల వేళల పెంపు

ఒంగోలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31, జనవరి ఒకటో తేదీల్లో జిల్లాలోని మద్యం దుకాణాలు, బార్ల సమయాలను పొగిడిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఆయేషా బేగం తెలిపారు. ఈ రెండు రోజుల్లో మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు, బార్లు అర్ధరాత్రి ఒంటిగంట వరకు లావాదేవీలు నిర్వహించుకునే వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు.

యూట్యూబ్ ఛానెల్‌పై ఎంపీ మాగుంట ఫిర్యాదు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధిపై ఒంగోలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో మంగళవారం రాత్రి కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా కలిగిరి కేంద్రంగా మాగుంట రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూముల విషయంపై మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి ఒక యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధి మురళి ద్వారా ఎంపీ మాగుంట, ట్రస్ట్ ప్రతినిధులపై పలు ఆరోపణలు, తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. తన ప్రతిష్ఠతకు భంగం కలిగేలా తనపై అనుచిత వ్యాఖ్యానాలు ప్రసారం చేసిన యూట్యూబ్ ఛానెల్, అందులో వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎంపీ కార్యాలయం నుంచి అందిన ఫిర్యాదు మేరకు సీఐ మేడా శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 145, రిటైల్ లైవ్ - 172, చికెన్ విత్ స్కిన్ - 249, చికెన్ స్కిన్‌లెస్- 284

ఇల వైకుంఠం.. పులకించిన భక్తజనం!

ఒంగోలు చెన్నకేశవస్వామి దేవాలయంలో భక్తులు

కోదండరామస్వామి ఆలయంలో మహిళల కోలాటం

ఒంగోలు నగరం, సంతనూతలపాడులోని పలు ఆలయాల్లో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. నగరంలోని శ్రీగిరిపై వెలసిన వేంకటేశ్వరస్వామి దేవస్థానం, ప్రసన్న చెన్నకేశవస్వామి ఆలయాల్లో ఉదయం నుంచే భక్తులు స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దంపతులు శ్రీగిరితోపాటు, నగరంలోని పలు ఆలయాలను సందర్శించి స్వామివార్లను దర్శించుకున్నారు. ◗ సీతారామపురం కొండపై వేంచేసిన కోదండరామ స్వామి దేవస్థానంలో గర్నెపూడి విష్ణుప్రియ శిష్యబృందం ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం విష్ణుప్రియ ముక్కోటి విశిష్టతను భక్తులకు వివరించారు. ◗ మద్దిపాడు మండలం మల్లవరంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ మార్నేని రాఘవ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు నారాయణం వెంకటాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. గట్టినేని కుటుంబ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామి వారిని మల్లవరం పురవీధుల్లో ఊరేగించారు. ◗ చీమకుర్తి హరిహర క్షేత్రంలోని వేంకటేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి, అగ్రహారం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు. శ్రీవారి మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా పాండురంగారావు, వెంకటేశ్వర ప్రసాద్, సాయిబాబు సుధాకర్, సురేష్ కుమార్, వెంకట బాలాజి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ◗ నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

–న్యూస్‌టుడే, బృందం

లైంగిక దాడికి పాల్పడి చంపేశారు

◗ బాలిక హత్య కేసును ఛేదించిన పోలీసులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: బాలికకు బలవంతంగా మద్యం తాగించి, ఆపై లైంగికదాడి చేసి హత్యచేసిన కేసులో ముగ్గురు నిందితులను ఒంగోలు గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. మద్దిపాడు మండలం దొడ్డవరప్పాడు పరిధిలోని కపిల్ లేఅవుట్స్‌లో 2024 జూన్ 23న గుర్తుతెలియని బాలిక మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో గుర్తించారు. వీఆర్వో దండేల మౌనిక ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదికలో లైంగికదాడి చేసి హత్యచేసినట్లు వెల్లడైంది. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, గ్రామీణ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకబృందం ఏర్పాటుచేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. సింగరాయకొండకు చెందిన బాలిక(14)గా గుర్తించారు. పొన్నలూరు మండలం విప్పగుంట గ్రామానికి చెందిన దుద్దెల చెన్నకృష్ణ, దేవరాజు వంశీ, అదే గ్రామానికి చెందిన, సింగరాయకొండలో జ్యూస్ సెంటర్ నిర్వహించే డబ్బుగొట్టు కోటయ్యల పాత్ర ఉన్నట్లు తేలింది. వీరంతా సింగరాయకొండలో పలురకాల పనులు చేసేవారు. కోటయ్య, తనకు పరిచయమైన బాధిత బాలికను ఒంగోలు రావాలని చెప్పి రైల్వేస్టేషన్ నుంచి మద్దిపాడు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ స్నేహితులు చెన్నకృష్ణ, వంశీలతో కలిసి మద్యం తాగించి, అనంతరం లైంగికదాడికి పాల్పడ్డారు. ఆమె పోలీసులకు చెబుతుందనే భయంతో హత్యచేసి పరారయ్యారు. హైదరాబాద్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, గుంటూరు, నెల్లూరు తదితర ప్రాంతాలకు మారుతూ పనులు చేసుకుంటూ పోలీసుల కళ్లుగప్పి తిరిగారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన సీఐ శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్సై జి.వి.సూర్య, సిబ్బంది వి.హనుమంతరావు, ఆర్.కృపానందకుమార్, షేక్ కరీం, సద్దాంహుస్సేన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

Wanted: Administration Staff - 2, Food Products Marketing Executives - 2. Contact: 97034 02722

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర. ✆ 89784 80429.

DRIVERS

బాక్స్ ఆటోకి- 2 డ్రైవర్లు కావలెను. అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండవలెను. ✆ 97034 02722

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు (స్త్రీ/ పురుషులు) కావలెను. ఒంగోలు అద్దంకి బస్టాండ్ ఏరియాలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో 30 రోజులు పని చేయుటకు. రోజుకి రూ|| 500/-. సంప్ర : 7285963951/ 8099444758.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

its@eenadu.in
ఈ-నాడు

జేబులోని స్మార్ట్‌ఫోన్, బల్ల మీది డెస్క్‌టాప్, ఒడిలోని ల్యాప్‌టాప్, మణికట్టుకు చుట్టిన స్మార్ట్‌వాచ్, చెవిలో ఇయర్‌బడ్స్.. ఏ పరికరాలైనా కావొచ్చు. అన్నింటిలో ఒదిగిపోయి, సంచలనం సృష్టించిన ఈ ఏటి మేటి పరిజ్ఞానం కృత్రిమ మేధే. ఇవి ఒకరకంగా మన రోజువారీ పనులను పునర్ నిర్వచించాయన్నా అతిశయోక్తి కాదు. మరి ఏఐతో కూడిన ఇలాంటి డిజిటల్ పరికరాల్లో బాగా ఆకట్టుకున్నవేంటో చూద్దామా.

పరికరం టెక్కు

వన్‌ప్లస్ 13ఎస్

ఇదో కంప్యూటర్ ఫోన్. భారీ గ్రాఫిక్స్‌తో కూడిన గేమ్స్, ఒకేసారి పలు పనులకు వీలు కల్పించే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో వన్‌ప్లస్ 13ఎస్ టెక్ ప్రియులను బాగా ఆకట్టుకుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే దాదాపు రోజున్నర వరకూ వచ్చే 5850ఎంఏహెచ్ బ్యాటరీ కాలం మరో ఆకర్షణ. 80డబ్ల్యూ ఛార్జర్‌తో సత్వరం ఛార్జ్ అవుతుంది. ఆక్సిజన్‌ఓఎస్ 15తో కూడిన ఇది కొద్ది థర్డ్ పార్టీ యాప్స్‌తో క్లీన్‌గా కనిపిస్తుంది. షార్ట్ కట్స్‌ను తేలికగా వాడుకోవటానికి తోడ్పడే ప్లస్ కీ, తక్కువ కాంతిలో స్పష్టమైన చిత్రాలు తీసే 2ఎక్స్ టెలిఫొటో కెమెరా యూజర్లకు నచ్చాయి.

ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ అభిమానుల అంచనాలకు తగినట్టుగానే అవతరించింది. పూర్తి కొత్త హార్డ్‌వేర్‌తో పలకరించింది. వినూత్న ఏ19 ప్రొ చిప్ సామర్థ్యం ఆకట్టుకుంది. భారీ గేమ్స్‌ను ఆడినా, 8కే వీడియోలను ఎడిట్ చేసినా అంతరాయమనేదీ లేదు. మూడు 48ఎంపీ లెన్సులతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల స్థాయిలో ఫొటోలు వీడియోలు, తీసుకోవచ్చు. 24 ఎంపీ సెల్ఫీ కెమెరాతో కూడా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన కెమెరా బటన్, రోజంతా వచ్చే బ్యాటరీ మరింతగా ఆకర్షించాయి.

గూగుల్ పిక్సెల్ బడ్స్ 2ఏ

ఇవి గూగుల్ పరిచయం చేసిన రెండో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్. ఎక్కువకాలం పనిచేస్తాయి. ఫాస్ట్ పెయిరింగ్, మల్టీపాయింట్ కనెక్టివిటీ, ఆడియో స్విచింగ్, స్పేషియల్ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సెలేషన్ వంటి ఫీచర్లు.. ప్రీమియం లుక్‌తో అదరగొట్టాయి.

సామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7

ఇది ఫోన్ మాత్రమే కాదు, ట్యాబ్లెట్ అనీ అనుకోవచ్చు. వినూత్న మడత ఫోన్లలో ఓ మైలురాయిగా పేరు తెచ్చుకుంది మరి. పలుచగా, తేలికగా ఉండటమే కాకుండా పెద్ద తెరతో ఆకట్టుకుంది. తెరచినప్పుడు 8 అంగుళాల డైనమిక్ ఎమోలెడ్ 2ఎక్స్ తెర మినీ ల్యాప్‌టాప్‌ను తలపిస్తుంది. ఫ్లెక్స్ మోడ్‌తో తెరను వేర్వేరు పనుల కోసం విభజించుకోవచ్చు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో కూడిన దీని బ్యాటరీ సామర్థ్యం 4400ఎంఏహెచ్. ఒకసారి ఛార్జ్ చేస్తే 12 గంటలకన్నా ఎక్కువసేపు వాడుకోవచ్చు.

ఐకూ 13

గేమర్స్‌ను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇది అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, 16జీబీ ర్యామ్, 50ఎంపీ ట్రిపుల్ కెమెరా, 120డబ్ల్యూ ఛార్జింగ్ సపోర్టు గల 6000ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో ఆకట్టుకుంది.

మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4

వ్యక్తిగత, వృత్తిగత పనులేవైనా తేలికగా చేసుకోవటానికి తోడ్పడే యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 మంచి పేరు కొట్టేసింది. ఎం4 చిప్‌తో కూడిన దీని డిస్‌ప్లే చాలా షార్ప్‌గా, శోభాయమానంగా ఉండటంతో పాటు బ్యాటరీ లైఫ్ కూడా యూజర్లకు నచ్చింది. విద్యుత్తు కట్ అయినా నిరంతరాయంగా గంటల కొద్దీ వాడుకోవచ్చు.

గూగుల్ పిక్సెల్ 10

ఇది ఏఐ పవర్‌హౌజ్. వచ్చీ రావటంతోనే టెన్సర్ జీ5 చిప్, 12జీబీ ర్యామ్, 48ఎంపీ మెయిన్ కెమెరా, 4970ఎంఏహెచ్ బ్యాటరీతో అలరించింది. ఫొటోగ్రఫీ, సాఫ్ట్‌వేర్ మీద ప్రత్యేక దృష్టిసారించింది.

ఎయిర్‌పాడ్స్ ప్రొ 3

ఇవి ఇయర్‌బడ్స్ మాత్రమే కాదు, ఆరోగ్య పరికరం కూడా. వీటిల్లోని హార్ట్ రేట్ సెన్సర్ వ్యాయామం చేస్తున్నప్పుడు గుండె వేగాన్ని పసిగడుతుంది. అంతేకాదు, కేలరీలు ఖర్చవుతున్న తీరునూ గమనిస్తుంది. ఇక సౌండ్ విషయానికి వస్తే నాణ్యతకు పెట్టింది పేరు. లైవ్ ట్రాన్స్‌లేషన్ కూడా చేస్తుంది.

సైన్స్ @ 2025

ఒకవైపు మానవ ఆసక్తి, అవసరాలు. మరోవైపు జ్ఞానాన్వేషణ, అభివృద్ధి. అన్నీ కలిసి శాస్త్రరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. పలు రంగాల్లో మన అవగాహనను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలకు పురుడు పోస్తున్నాయి. ఈ సంవత్సరంలో వెలుగుచూసిన అద్భుతమైన శాస్త్రీయ ఆవిష్కరణలే ఇందుకు నిదర్శనం. వైద్యం, అంతరిక్షం, పర్యావరణం, సాంకేతిక రంగాల్లో ఇవెలాంటి ప్రభావం చూపుతున్నాయో ఓసారి మననం చేసుకుందాం.

ఆరోగ్యం అద్భుతం

- ఆయా రోగులకు అనుగుణంగా క్యాన్సర్ చికిత్స చేయటంలో పరిశోధకులు గొప్ప ముందడుగు వేశారు. అరుదైన అండాశయ క్యాన్సర్ కోసం కొత్త టార్గెటెడ్ మందుల మిశ్రమానికి అమెరికాలో ఆమోదం లభించింది. మరోవైపు తీవ్ర ప్రోస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు సూచికలను లాలాజల పరీక్షతోనే గుర్తించగల ‘ఉమ్మి పరీక్ష’ మీద పెద్ద ఎత్తున ప్రయోగ పరీక్షలు మొదలయ్యాయి. అంతేనా? రక్తక్యాన్సర్ చికిత్సలో జన్యు సవరణ కార్-టి సెల్స్ అద్భుతంగా పనిచేస్తున్నట్టూ తేలింది.
- నెలసరి నిలిచిన మహిళల్లో తలెత్తే వేడి ఆవిర్ల వంటి ఇబ్బందులను తొలగించటానికి హార్మోన్లతో సంబంధం లేని కొత్త మాత్ర ‘ఎలింజానెటాంట్’కు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతించింది. హార్మోన్ చికిత్సకు సరిపడనివారికిది ప్రత్యామ్నాయ ఔషధంగా ఉపయోగపడుతుంది.
- ప్రాణాంతక జీవక్రియ జబ్బుతో బాధపడుతున్న ఒక శిశువుకు ప్రత్యేక క్రిస్పర్ జన్యు సవరణ విధానంతో చికిత్స చేయటంలో వైద్యులు విజయం సాధించారు. ఐవీ ఇన్‌ఫ్యూషన్ ద్వారా ఎల్ఎన్‌పీ-ప్యాకేజ్డ్ క్రిస్పర్ చికిత్సను చేయటం ద్వారా కీలకమైన సీపీఎస్1 ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేసేలా పురికొల్పారు. అరుదైన జన్యు సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి వారి అవసరాలకు అనుగుణమైన చికిత్సలను రూపొందించటానికిది కొత్త ద్వారాలు తెరిచింది.
- ప్రయోగశాలలో వృషణాల కణాల నుంచి ‘టెస్ట్ ట్యూబ్ టెస్టిస్’ను పరిశోధకులు సృష్టించారు. సంతానలేమి చికిత్సల్లో ఇది కొత్త అవకాశాలకు ఆస్కారం కలిగించనుంది.

సాంకేతికం రయ్ రయ్

- క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శాస్త్రవేత్తలు గొప్ప ముందడుగులు వేశారు. క్వాంటమ్ తప్పులను సరిచేయటంలో, క్యూబిట్ల స్థిరత్వంలో పురోగతి సాధించారు. ఔషధాల ఆవిష్కరణ, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ ఆచరణీయ అప్లికేషన్లకు ఇది దారి చూపింది.
- ఐబీఎం సంస్థ ‘క్వాంటమ్ సెంట్రిక్ సూపర్‌కంప్యూటర్’ ఆర్కిటెక్చర్‌ను ప్రదర్శించింది. ఇది సంప్రదాయ సీపీయూలు, జీపీయూలతో పలు క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను అనుసంధానం చేస్తుంది.
- మైక్రోసాఫ్ట్ సంస్థ మజోరానా 1 అనే క్వాంటమ్ చిప్‌ను రూపొందించింది. పరిశ్రమల స్థాయిలో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపేలా దీన్ని రూపొందించారు. వైరింగ్ విభాగంలో పురోగతుల మూలంగా 10వేల క్యూబిట్ ప్రాసెసర్ల రూపకల్పన సాధ్యమైంది.

నవోన్మేష అంతరిక్షం

- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అంతరిక్షానికి సంబంధించి అద్భుత చిత్రాలను, సమాచారాన్ని అందిస్తూనే ఉంది. పాలపుంత ఆవల సుదూర అంతరిక్షంలోని మంచులో కర్బన అణువులను గుర్తించింది. ఈ టెలిస్కోప్ సాయంతో శాస్త్రవేత్తలు 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే2-18బీ అనే గ్రహం వాతావరణం గుండా సాగుతున్న నక్షత్ర కాంతిని విశ్లేషించి.. మిథేన్, కార్బన్ డయాక్సైడ్ గుణాలను పసిగట్టారు. దాని ఉపరితలం సముద్రంతో కూడి ఉండొచ్చని నమ్ముతున్నారు. సముద్రజీవుల నుంచి పుట్టుకొచ్చే డైమిథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లనూ కనుగొన్నారు.
- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఇంతకుముందు మనకు తెలియని మామ్-జడ్14 అనే సుదూర నక్షత్ర మండలాన్నీ గుర్తించింది. యురేనస్ చుట్టూ తిరుగుతున్న ఎస్/2025 యూ 1 అనే చిన్న చంద్రుడి జాడనూ పసిగట్టింది.
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసా అంగారకుడి అయస్కాంత క్షేత్రం, వాతావరణ వివరాలను సేకరించటానికి బ్లూ, గోల్డ్ అనే అంతరిక్ష వాహనాలతో కూడిన ఎస్కపేడ్ ప్రయోగాన్ని చేపట్టింది. మున్ముందు మానవ సహిత ప్రయోగాలకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని సంగ్రహించటం దీని ఉద్దేశం.
- మన సౌర మండలం ఆవలి నక్షత్రం చుట్టూ భ్రమిస్తున్న గ్రహాల సంఖ్య 6వేలకు దాటింది. శని గ్రహం చుట్టూ 128 కొత్త చంద్రుళ్లనూ ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు మరి. దీంతో శని గ్రహం చంద్రుళ్ల సంఖ్య 274కు చేరుకుంది.
- బెన్నూ గ్రహశకలం నుంచి సేకరించిన నమూనాల్లో ఆర్ఎన్ఏ, జీవులకు అత్యవసరమైన రైబోజ్ వంటి చక్కెరలు ఉన్నట్టు బయటపడటం గమనార్హం. జీవం పుట్టుకకు అవసరమైన అంశాలు సౌరవ్యవస్థ తొలిదశలో ఎలా ఏర్పడ్డాయో రుజువు చేసుకోవటానికిది ఉపయోగపడుతోంది.

పర్యావరణం భేష్

- ఇంగ్లాండ్‌లోని సఫోల్క్ ప్రాంతంలో ఆదిమ మానవులు మంటను పుట్టించటానికి 4లక్షల ఏళ్ల క్రితం ఉపయోగించిన పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఊహిస్తున్న దాని కన్నా చాలా ఏళ్ల కిందటే మానవులు మంటను వాడుకున్నట్టు ఇది రుజువు చేస్తోంది.
- కొత్తరకం సోడియం అయాన్, సాలిడ్ స్టేట్ బ్యాటరీలను శాస్త్రవేత్తలు రూపొందించారు. విద్యుత్ వాహనాల్లో వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీలకు ఇవి సురక్షితమైన, చవకైన ప్రత్యామ్నాయాలు కావటం గమనార్హం.
- పాత ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి బీఏఈటీఏ పదార్థాన్ని సృష్టించారు. ఇది గాలిలోంచి కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించటానికి తోడ్పడుతుంది.
- అతి చల్లటి -15 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత గల మంచులోనూ ఆల్గే కదులుతున్నట్టు పరిశోధకులు కనుగొన్నారు. ఇంత చల్లటి ఉష్ణోగ్రత వద్ద సంక్లిష్ట కణాల్లో కదలికలను గుర్తించటం ఇదే తొలిసారి. జీవుల పరిమితిని మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఇది నిరూపించింది. ఐస్‌ల్యాండ్‌లో అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావా చల్లబడిన కొద్ది గంటల్లోనే అందులో సూక్ష్మక్రిములు వృద్ధి చెందటం మొదలైనట్టూ పరిశోధకులు గుర్తించారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో 2026 సంవత్సరం ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవోలు డి.వి. నరసింహారావు, కె.శివాజీలు ఆవిష్కరించారు. బండ్లమూడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర శాస్త్రి, మండల శాఖ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

అభివృద్ధి, సంక్షేమం.. సమతూకం!

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతిభ చూపిన క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 60 అంశాలతో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిందన్నారు. గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోతే వైకాపా నిర్లక్ష్యం వదిలేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వెంటనే గేట్ల మరమ్మతులను పూర్తి చేసినట్లు తెలిపారు. నియోజక వర్గంలో రూ.8 కోట్ల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. రూ.4 కోట్లతో సీసీ రోడ్లు, సైడు కాలువల పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సాగర్ కారుమంచి మేజరుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో డిజైన్‌లు పూర్తి చేసి ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య చైర్మన్ ఎం.జయంత్‌బాబు, ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరిప్రసాద్, బాపట్ల పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తేళ్ల మనోజ్‌కుమార్, అబ్బూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలతో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

ఎన్టీఆర్ వర్ధంతి ఏర్పాట్లపై దామచర్ల సమీక్ష

ఒంగోలు గ్రామీణం: జనవరి 18న ఒంగోలులోని తెదేపా కార్యాలయంలో నిర్వహించనున్న ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సూచించారు. స్థానిక గుంటూరు రోడ్డులోని తెదేపా కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ రోజు సభకోసం 10 వేల మందికి అన్నదానం చేయనున్నట్టు తెలిపారు. స్థానిక అద్దంకి బస్టాండ్‌లో ఆధునికీకరణ పనులు పూర్తి కావడంతో అదే రోజున ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కె.శ్రీనివాసరావు, వైవీ.సుబ్బారావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. కొప్పోలులో రూ.2.30 కోట్లతో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ భవనాన్ని ఎమ్మెల్యే జనార్దన్ ప్రారంభించారు. మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఉప మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360), గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఒంగోలు - 523001.
ఫోన్: 08592-233172/284080, E-mail: iob0360@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 ఆఫ్ 2022) క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను “ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే” & “ఏది ఉంటే అది” అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. ఉంగరాల వెంకట సుబ్బారావు, తండ్రి : కృష్ణయ్య, ఫ్లాట్ నెం.208, మేటర్స్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సంతపేట, సాయిబాబా గుడి దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా. 2. లక్ష్మీ పార్వతి బింకం, భర్త : బింకం చెంచు రాజు, ఇ.నెం.58-7-26, సంతపేట, ఒంగోలు. తనఖాదారులు/హామీదారుల పేరు మరియు చిరునామా: 1. ఉంగరాల శ్రీనివాసరావు, తండ్రి : కృష్ణయ్య, ఫ్లాట్ నెం.203, మహాలక్ష్మి గోల్డెన్ టవర్స్, సంతపేట, ఒంగోలు.

ఉంగరాల వెంకట సుబ్బారావు గారి ఖాతా నెం.036002000002287 ప్రకారం

బకాయి మొత్తం : తేది.26.12.2025 నాటికి రూ.75,92,615.14 పై, NPA తేది. 31.10.2020, డిమాండ్ నోటీసు తేది : 16.04.2021

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.15-04-2021 నాటికి రూ.66,26,059.33 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 05.11.2022, స్వాధీనత నోటీసు ప్రచురించబడిన తేది: 07.11.2022

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.04-11-2022 నాటికి రూ.81,42,027/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

లక్ష్మీ శివ పార్వతి బింకం గారి ఖాతా నెం.036002000002291 ప్రకారం

బకాయి మొత్తం : తేది.26.12.2025 నాటికి రూ.46,16,493.91 పై, NPA తేది. 30.06.2018, డిమాండ్ నోటీసు తేది : 16.04.2021

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.15-04-2021 నాటికి రూ.51,27,770.47 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 05.11.2022, స్వాధీనత నోటీసు ప్రచురించబడిన తేది: 07.11.2022

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.04-11-2022 నాటికి రూ.55,75,366.73/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, రైల్‌పేట, రైల్వే స్టేషన్ రోడ్డు దగ్గర, ఎ.బి.ఎమ్. హై స్కూల్ కాంపౌండ్ తూర్పు వైపు, వెంకటేశ్వర లాడ్జి వెనుక, సమీప డోర్ నెం.54-1-2, టి.ఎస్.నెం.469 లోని 425.77 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ ఉంగరాల శ్రీనివాసరావు, తండ్రి : కృష్ణయ్య, నివాసం : సంతపేట, ఒంగోలు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : ఉంగరాల శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి మరియు మారెళ్ళ రంగయ్య గార్ల స్థలం, దక్షిణం : ఎ.బి.ఎమ్. హై స్కూల్ ఆస్తి, పడమర : షేక్ రహమాన్ సాహెబ్ గారి ఆస్తి, ఉత్తరం : మన్నెం వెంకటరావు మరియు 8'4" బాట.

రిజర్వుధర: రూ.54,43,000/- ధరావత్తు ధర : రూ.5,44,300/-

ఇ-వేలం తేది మరియు సమయం: తేది.21-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 21-01-2026, మ॥ 1.00 గంటలోపు బదిలీ చేయవలెను.

బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/- | బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.31-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:31-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.21-01-2026, మ॥ 1.00 గం॥ వరకు

* (ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360), గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఒంగోలు - 523001. ఫోన్: 08592-233172/284080, E-mail: iob0360@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 29-12-2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

2 నుంచి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలో రీ సర్వే పూర్తయిన పది రెవెన్యూ గ్రామాల్లో జనవరి 2 నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య తెలిపారు. 2న గాడిపర్తివారిపాలెం, నేకునంబాదు, 3న పి.నాయుడుపాలెం, బండ్లమూడి, 6న పిడతలపూడి, జీఎల్‌పురం, 7న టి.గుడిపాడు, కె.అగ్రహారం, 8న బూసరపల్లి, రాజుపాలెం లక్ష్మీపురం గ్రామాల్లో నిర్వహించే సభల్లో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ● మండలంలోని ఇలపావులూరు, చంద్రపాడు, పల్లామల్లి రెవెన్యూ గ్రామాల్లో జనవరి రెండు నుంచి రీసర్వే ప్రారంభం కానుందని తహసీల్దారు తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకాలు ఇతర ధ్రువీకరణ పత్రాలతో హాజరై సర్వేకు సహకరించాలని ఆయన కోరారు.

నిందితుడిని అరెస్టు చేయాలని ఆందోళన

ఒంగోలు కలెక్టరేట్: దళిత యువతి నళినీ ఆత్మహత్య కేసులో నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ.. మత్స్యకార కులానికి చెందిన సింగోతు శ్రీనివాస్ పదేళ్లగా మైరాల నళినీని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించినట్లు ఆరోపించారు. దీంతో ఈ నెల 7న ఆమె బలవన్మరణానికి పాల్పడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు పోలీసులు దర్యాప్తు చేపట్టగా పూర్తి ఆధారాలు లభించినట్లు వివరించారు. అయినా ఇంతవరకు నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు యాదాల రాజశేఖర్, కె.సుధ, జమున, కె.రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు.

ఈతముక్కల కళాశాల జట్టు విజయకేతనం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: మండలంలోని ఈతముక్కల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరిగిన క్రీడాపోటీలు మంగళవారంతో ముగిశాయి. జిల్లాలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు వివిధ పోటీల్లో తలపడి తమ సత్తా చాటారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా ఈతముక్కల కళాశాల జట్టు నిలిచింది. ముగింపు వేడుకలో బత్తుల జీవన్‌కుమార్, డీఎన్‌వీ రత్నబాబు చేతుల మీదుగా క్రీడాకారులు ట్రోఫీ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యేసు ప్రసాదరావు, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360), గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఒంగోలు - 523001.
ఫోన్: 08592-233172/284080, E-mail: iob0360@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 ఆఫ్ 2022) క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను “ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే” & “ఏది ఉంటే అది” అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ వరసిద్ధి వినాయక గ్రానైట్స్ (ప్రొప్రయిటర్ : ఇరగంరెడ్డి సంధ్యారాణి) ఎస్.నెం. 576/2, రీ -ఎస్.నెం.1051/3ఎ, 1051/2, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా., శ్రీమతి ఇరగంరెడ్డి సంధ్యారాణి, భర్త : హనుమంత్ ప్రసాద్ రెడ్డి, రామ్ నగర్ రెండవ లైన్, రిమ్స్ హాస్పిటల్ ఎదురుగా, ఒంగోలు, ప్రకాశం జిల్లా (ఋణగ్రహీత/తనఖాదారు).
తనఖాదారులు/హామీదారుల పేరు మరియు చిరునామా: శ్రీ/శ్రీమతి ఇరగంరెడ్డి సంధ్యారాణి, భర్త : హనుమంత్ ప్రసాద్ రెడ్డి, రామ్ నగర్ రెండవ లైన్, రిమ్స్ హాస్పిటల్ ఎదురుగా, ఒంగోలు, ప్రకాశం జిల్లా (ఋణగ్రహీత/తనఖాదారు). శ్రీ ఇరగంరెడ్డి హనుమంత్ ప్రసాద్ రెడ్డి, రామ్ నగర్ రెండవ లైన్, రిమ్స్ హాస్పిటల్ ఎదురుగా, ఒంగోలు, ప్రకాశం జిల్లా (హామీదారు). కోంపల్లి వెంకట రమణ, డోర్ నెం.58-11-4(ఎస్), పూర్ణ దాస్ వీధి, వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా, సంతపేట, ఒంగోలు (హామీదారు)

బకాయి మొత్తం : తేది.29.12.2025 నాటికి రూ.73,41,157/-, NPA తేది. 11.05.2023, డిమాండ్ నోటీసు తేది : 15.05.2023

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.12-05-2023 నాటికి రూ.53,04,268.74/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 17.07.2023 స్వాధీనత నోటీసు ప్రచురించబడిన తేది: 18.07.2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.17-07-2023 నాటికి రూ.54,04,193.74/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

ఆస్తుల వివరములు: ఐటమ్ నెం.1 : ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, చీమకుర్తి గ్రామం మరియు మండలం, గెలాక్సీ గ్రానైట్స్ దగ్గర, సర్వే నెం.576/2, సవరించిన సర్వే నెం.1051/3ఎ, 1051/2 లోని 3049.20 చ॥గ॥లు విస్తీర్ణం గల కమర్షియల్ భూమి మరియు భవనం యావత్తు ఆస్తి మెస్సర్స్ శ్రీ వరసిద్ధి వినాయక గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి ఐ. సంధ్యా రాణి, భర్త : హనుమంత్ ప్రసాద్ రెడ్డి పేరున కలదు. హద్దులు: తూర్పు : 20 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : శానికొమ్ము మహేశ్వరి గారి భూమి.
ఐటమ్ నెం.2 : ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, చీమకుర్తి నగర పంచాయితీ మరియు మండలం, గెలాక్సీ గ్రానైట్స్ దగ్గర, సర్వే నెం.576/2, సవరించిన సర్వే నెం.1051/3ఎ, 1051/2లోని షెడ్ వద్ద గల ప్లాంట్ & మెషినరీ.

రిజర్వుధర: రూ.1,10,22,000/- ధరావత్తు ధర : రూ.11,02,200/-

ఇ-వేలం తేది మరియు సమయం: తేది.21-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 21-01-2026, మ॥ 1.00 గంటలోపు బదిలీ చేయవలెను.

బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/- | బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.31-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:31-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.21-01-2026, మ॥ 1.00 గం॥ వరకు

* (ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 0360), గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఒంగోలు - 523001. ఫోన్: 08592-233172/284080, E-mail: iob0360@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 29-12-2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం డిసెంబరు 31, 2025

నవశకానికి నాంది

నాలుగు డివిజన్లు, 36 మండలాలతో పాలన

న్యూస్‌టుడే, నెల్లూరు: నూతన భౌగోళిక స్వరూపంతో పరిపాలనకు జిల్లా సిద్ధమైంది. ఇప్పటికే దీనిపై నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం- మంగళవారం అధికారికంగా ప్రకటించింది. నాలుగు రెవెన్యూ డివిజన్లు.. 36 మండలాలతో బుధవారం ఉదయం నుంచే పరిపాలన సాగించాలని ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు పూర్తిగా ప్రకాశం జిల్లాలో చేరగా.. గూడూరు నియోజకవర్గంలోని కోట, చిల్లకూరు, గూడూరు మండలాలను నెల్లూరులో కలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాపురం, వరికుంటపాడు మండలాలను కావలి రెవెన్యూ డివిజన్‌లో చేర్చారు. ఇక గూడూరు నియోజకవర్గంలోని వాకాడు, చిట్టమూరు మండలాలను తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్‌లో కలిపారు.

అతిచిన్న రెవెన్యూ డివిజన్‌గా గూడూరు

జిల్లాలో కావలి, నెల్లూరు, ఆత్మకూరు, గూడూరు రెవెన్యూ డివిజన్లు ఉండగా- కావలి, నెల్లూరు 12 మండలాలతో పెద్ద డివిజన్లుగా, కేవలం మూడు మండలాలతో గూడూరు అతిచిన్న రెవెన్యూ డివిజన్‌గా ఉంది.

సీఎం.. ప్రజల ఆకాంక్ష నెరవేర్చారు

ర్యాలీగా సాగుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్, ఇతర నాయకులు

గూడూరు పట్టణం: గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలన్న ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి లోకేశ్ నెరవేర్చారని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని రహదారి కూడలి నుంచి గడియార స్తంభం వరకు ర్యాలీ నిర్వహించి.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ భారీ కటౌట్లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల కోరికను తీర్చిన మంత్రివర్గ కమిటీ సభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు బీద రవిచంద్ర, తెదేపా నేత గంగాప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శాంతియుత పోరాటం చేసిన ఐకాస నాయకులను అభినందించారు.

పింఛన్ల పంపిణీ నేడే

నెల్లూరు(కలెక్టరేట్): ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను బుధవారం జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరానికి ఒక రోజు ముందే లబ్ధిదారులకు నగదు అందించనున్నారు. జిల్లాలో అన్ని రకాల పింఛనుదారులు 3,09,465 మంది ఉండగా- రూ. 133.59 కోట్లు మంజూరయ్యాయి. సచివాలయ ఉద్యోగులు మంగళవారమే బ్యాంకుల నుంచి పింఛను నగదు డ్రా చేసుకున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేయనున్నారు.

ఆదమరిస్తే.. అంతే!

ఆత్మకూరు నుంచి నాగులపాడు మీదుగా మహిమలూరుకు వెళ్లే మార్గంలో బొగ్గేరుపై ఉన్న కాజివే ప్రమాద భరితంగా ఉంది. ఒక పక్క సిమెంట్ రోడ్డు దెబ్బతింది. రక్షణ దిమ్మెలు లేవు. ఇటీవల కురిసిన వర్షాలకు బొగ్గేరు పొంగి ప్రవహించడంతో కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి సమయాల్లో బిక్కుబిక్కుమని ప్రయాణించాల్సి వస్తోందని, కొత్తవారు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందని వాహనచోదకులు వాపోతున్నారు. పంచాయతీరాజ్ ప్రాజెక్ట్ విభాగం ఏఈ మవేక్‌రెడ్డి స్పందిస్తూ శాశ్వత మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

అల వైకుంఠం.. ఇల మనోహరం

జిల్లా వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు అంబరాన్ని అంటాయి. ఆలయాలను నిర్వాహకులు శోభాయమానంగా తీర్చిదిద్ది.. ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేకువ జాము నుంచే స్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. నెల్లూరులోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయం భక్తజన సంద్రాన్ని తలపించింది. ఏకంగా పెన్నా బ్యారేజీపైకి బారులు తీరి కనిపించారు. మరోవైపు మూలాపేటలోని ఆలయంలో మంగళవారం రాత్రి స్వామివారి తెప్పోత్సవం కనుల పండువగా సాగింది. – ఈనాడు, నెల్లూరు

జలనిధి.. తరుణమిది!

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సోమశిల జలాశయం పరిధిలో వరద కాలం పూర్తయింది. ఎగువ ప్రాంతాల నుంచి భారీ ప్రవాహం ఇక వచ్చే పరిస్థితి లేదు. దీంతో రక్షణ కట్టడాలను పటిష్ఠపరిచే పనులు చేపట్టేందుకు ఇదే అనుకూలమైన సమయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రెండు సార్లు మొదలై.. నిలిచి..

సుమారు రూ. 99 కోట్లతో ఈ పనులు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 22 కోట్ల విలువైనవి చేసి.. ఆపై ఆపేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణలు జలాశయాన్ని సందర్శించారు. పనులు తిరిగి మొదలయ్యేలా చూశారు. గుత్తేదారు రూ. ఏడు కోట్ల వరకు చేసి.. తిరిగి ఆపేశారు. ఇంకా రూ. 70 కోట్లపైనే విలువైన పనులు చేయాల్సి ఉంది. కారణాలు ఏవైనా.. అధికారులు నోటీసులు ఇస్తున్నా.. గుత్తేదారు మాత్రం నేడు, రేపు అంటూ కాలం వెల్లదీస్తున్నారు.

జలాశయం ఆప్రాన్ ప్రాంతం

మోక్షమెన్నడో..

ఇప్పటి వరకు ఆప్రాన్ పనులే చేశారు. పైన ఫ్లోరింగ్, స్లాబ్ వేయాల్సి ఉంది. స్టిల్లింగ్ బేసిన్‌లో రెండు దిమ్మెలు కొట్టుకుపోయాయి. ఈ వ్యవస్థను బలోపేతం చేయాల్సి ఉన్నా. . ఇప్పటి వరకు ఆ ఊసేలేదు. స్టెప్డ్ ఆప్రాన్ పనులు మిగిలే ఉన్నాయి. రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఇప్పటికే ఉన్న దాన్ని పటిష్ఠం చేయడం, పైలాన్, ప్రాజెక్టు కాలనీ రక్షణ గోడ నిర్మాణం తదితరాలు మిగిలే ఉన్నాయి.

● దీనిపై సోమశిల ప్రాజెక్టు ఎస్‌ఈ బి. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. గుత్తేదారుకు నోటీసులు ఇచ్చాం. త్వరలో చేపట్టే అవకాశం ఉంది అని అన్నారు.

> “ప్రస్తుతం జలాశయంలో 74.13 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు నుంచి 4,407 క్యూసెక్కులు మాత్రమే వస్తోంది. ఆదినిమ్మాయపల్లి వద్ద 2,440 క్యూసెక్కులుగా ఉంది. కృష్ణానదికి వచ్చే ఏడాది జూన్‌లో, పెన్నాకు ఆగస్టులో వరద వచ్చే అవకాశాలు అధికం. అంటే.. ఇప్పుడు పనులు ప్రారంభిస్తే సుమారు ఎనిమిది నెలల కాలంలో ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేసే అవకాశం ఉంటుంది.”

పట్టా.. రాజసంగా

జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు గ్రామాల్లో అందజేత



ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాజముద్ర, భూ యజమాని చిత్రంతో రూపొందించిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు గ్రామాల వారీగా వీటిని ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందించనున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే ఆర్డీవో కార్యాలయాలకు చేరిన పుస్తకాలను.. తహసీల్దారు కార్యాలయాలకు సరఫరా చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి.. వైకాపా ప్రభుత్వ హయాంలో ‘జగనన్న భూహక్కు- భూరక్ష పథకం’ పేరిట భూముల రీసర్వే చేపట్టారు. ఈ ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో రైతులకు భూహక్కు పత్రం పేరిట.. అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రంతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు. దీంతో పాటు రీసర్వేలో లోపాలు సరిచేయకుండా వదిలేయడంతో. . రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎన్నికల ముందు కూటమి నాయకులు రాజముద్ర, భూ యజమాని చిత్రంతో పాస్‌పుస్తకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు రాజముద్రతో కొత్తవి తయారు చేయించారు. జిల్లాలో మొదటి విడతలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని 1,05,600 మంది రైతులకు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

155 గ్రామాలు.. 4 లక్షల ఎకరాలు

2 నుంచి నాలుగో విడత రీసర్వే

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్ : జిల్లాలో నాలుగో విడత భూముల రీసర్వేకు రంగం సిద్ధమైంది. గతంలోని పొరపాట్లు పునరావృతం కాకుండా.. పక్కా కొలతలతో.. ఎక్కడా వివాదాలకు తావులేని కచ్చిత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. జనవరి రెండో తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి 155 గ్రామాలను ఎంపిక చేశారు. మొత్తం 4 లక్షల ఎకరాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. జిల్లాలో వచ్చిన మార్పులు, చేర్పుల కారణంగా.. గ్రామాల సంఖ్యలో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

68 గ్రామాల్లో పూర్తి.. పాత జిల్లా ప్రకారం.. 38 మండలాలు ఉండగా.. 737 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. భూ విస్తీర్ణం 24,80,354.98 ఎకరాలు కాగా.. 730 గ్రామాల్లో డ్రోన్ ఫ్లై పూర్తయింది. దీని విస్తీర్ణం 23,62,100.17 ఎకరాలు. ఇప్పటి వరకు 327 గ్రామాల్లో ఫైనల్ ఆర్‌వోఆర్ పూర్తి చేయగా.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి, రెండు విడతల్లో 68 గ్రామాల్లో పూర్తి చేశారు. మూడో విడతలో 34 గ్రామాల్లో 89,367 విస్తీర్ణంలోని భూమిని రీసర్వే చేశారు. నాలుగో విడత 155 గ్రామాల్లో 4 లక్షల ఎకరాల్లో సర్వే చేయాలని ప్రతిపాదించారు. వచ్చే ఏడాది జులై 2 నాటికి రైతులకు భూ హక్కు చట్టం ప్రకారం రికార్డులు రూపొందిస్తారని జిల్లా సర్వేశాఖ అధికారి నాగశేఖర్ తెలిపారు.

మరో ఆశ.. అవకాశం

ఈమె పేరు **గౌసియా.** ఊరు కడప. మంచానికే పరిమితమైన నేను.. రెండు సార్లు మా జిల్లాలో నిర్వహించిన సదరం శిబిరాల్లో వైద్య పరీక్షలు చేయించుకున్నా. అనుకున్న విధంగా రాలేదు. మూడోసారి అవకాశం ఇవ్వడంతో పొదలకూరు సీహెచ్‌సీలో నమోదు చేసుకున్నా అని తెలిపారు.

న్యూస్‌టుడే, పొదలకూరు

దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే.. గతంలో నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా ఆసుపత్రికో.. సమీపంలోని సీహెచ్‌సీలోనో పరీక్ష చేయించుకునేవారు. గత వైకాపా ప్రభుత్వంలో ధ్రువీకరణ పత్రాల జారీలో జరిగిన అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం.. జనవరి నుంచి జులై వరకు ప్రత్యేక సదరం శిబిరాలు నిర్వహించింది. ఆ క్రమంలో పొదలకూరు సీహెచ్‌సీలో 2,400 మంది వరకు పరీక్షలు చేయించుకుని.. వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందారు. ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు గతంలో ఇచ్చిన ధ్రువీకరణ పత్రంలోని వివరాలతో సంతృప్తి చెందని వారికి ప్రభుత్వం మరో అవకాశం ఇవ్వగా.. దివ్యాంగులు పొరుగు జిల్లాల్లో జరిగే శిబిరాలకు హాజరవుతున్నారు. ఆ క్రమంలోనే పొదలకూరు సీహెచ్‌సీకి చిత్తూరు, కడప, అనంతపురం, గుంటూరు, బాపట్ల జిల్లాల వారు తరలివచ్చారు.

● దీనిపై సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో శిబిరానికి హాజరై.. ఇచ్చిన వైకల్య ధ్రువీకరణ పత్రంతో సంతృప్తి చెందని వారు.. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పరీక్షల కోసం వస్తున్నారు. జిల్లా ఆసుపత్రితో పాటు పొదలకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు సామాజిక ఆసుపత్రుల్లో సోమ, బుధ, గురు, శుక్రవారాల్లో జరిగే సదరం శిబిరాలకు హాజరవుతారన్నారు.

ఈయన పేరు **సోమశేఖర్.** ఊరు అనంతపురం. తోడు లేకుంటే కదల్లేరు. గతంలో మా జిల్లాలో పరీక్ష చేయించుకుంటే అనుకున్నంత వికలత్వ శాతం రాలేదు. మూడుసార్లు అవకాశం ఉండటంతో.. ఇక్కడికి పొదలకూరుకు వచ్చామని చెప్పారు.

పారిశ్రామిక ప్రగతితో యువతకు ఉపాధి

కొడవలూరు, న్యూస్‌టుడే: ఇఫ్కో- కిసాన్ సెజ్‌లో ఖాళీగా ఉన్న భూముల్లో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి లభిస్తుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. కిసాన్ సెజ్‌లో మెస్సర్స్ రామ్కీ బయో ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్ అండ్ అలైడ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలపై మంగళవారం రేగడిచెలికలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్థానికులు పరిశ్రమల ఏర్పాటుకు సానుకూలంగా ఉండటం శుభపరిణామమన్నారు. అర్హతను బట్టి ప్రభుత్వం ద్వారా స్థానిక యువతకు శిక్షణ, రుణాలు మంజూరు చేస్తామన్నారు. పారిశ్రామిక పార్కులో మిధీనీ కంపెనీకి ఇచ్చిన భూములపై ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, పరిశ్రమలు ఏర్పాటు చేయకుంటే వేరే కంపెనీలకు అప్పగిస్తామన్నారు. మెస్సర్ రామ్కీ బయో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. రూ. 356 కోట్ల పెట్టుబడి పెట్టి.. రోజుకు 370 కిలో లీటర్ల ఇథనాల్, 7.25 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తామన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మెస్సర్ గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్ కంపెనీ ప్రతినిధులు.. రూ. 260 కోట్ల పెట్టుబడి పెడతామని, రోజుకు 200 కిలో లీటర్ల ఇథనాల్‌తో పాటు 6 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తామన్నారు. సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలున్నాయని వివరించారు.

● పరిశ్రమల కాలుష్యంతో స్థానిక ప్రజలు, రైతులకు ముప్పు వాటిల్లుతుందని సీపీఎం నాయకులు దయాకర్, శేషయ్య తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. నార్తురాజుపాళెం నుంచి ప్రజాభిప్రాయ సేకరణ సభకు ర్యాలీగా వెళ్లేందుకు యత్నించిన సీపీఎం నాయకులను పోలీసులు అడ్డుకుని.. కోవూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, చిత్రంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ

మళ్లీ పులి.. ఉలిక్కిపడి

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి- బండగానిపల్లి ఘాట్ రోడ్డు పరిసర ప్రాంత ప్రజలను పెద్దపులి వణికిస్తోంది. కొద్ది రోజులుగా ఘాట్ రోడ్డు, దుర్గం అడవి, కొర్సుకొండ ప్రాంతాల్లో అది సంచరిస్తుండటంతో హడలిపోతున్నారు. మరోవైపు అటవీశాఖ అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. మంగళవారం కూడా బండగానిపల్లి ఘాట్ రోడ్డులోని దిగువ ప్రాంతంలో.. అటవీశాఖ నాటిన వనాల వద్ద పులి సంచరించినట్లు ప్రచారం జరిగింది. ఉదయగిరి నుంచి జి. అయ్యవారిపల్లి, బిజ్జంపల్లి గ్రామాలకు ద్విచక్ర వాహనాలపై వెళుతున్న రవీంద్ర, ఫరీద్ అటవీశాఖ ప్లాంటేషన్ వద్దకు వెళ్లగానే.. ఆవుల మంద పరుగులు తీయడాన్ని గమనించి.. అక్కడే ఆగిపోయారని, ఆ వెంటనే పెద్దపులి వెళ్లిందని స్థానికులు తెలిపారు. అటవీశాఖ అధికారులు మాత్రం కొత్తపల్లి, శకునాలపల్లి బీట్ అటవీ ప్రాంతం వైపు వెళ్లిందంటున్నారు. రాత్రిళ్లు అడవిలో చుక్కల దుప్పులు, ఎలుగుబంట్లతో పాటు ఇతర వన్యప్రాణుల అరుపులు వినిపిస్తున్నాయని సమీప పల్లెల ప్రజలు చెబుతున్నారు. పులి ఎక్కడ గ్రామాలపైకి వస్తుందోనన్న ఆందోళనతో.. చీకటి పడితే ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు.

నగరపాలన గాడిన పడేనా?

నేడు సర్వసభ్య సమావేశం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య లోపం వేధిస్తోంది. పలు ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా అవుతోంది. గత పాలకులు నాలుగేళ్లలో ఏడు కౌన్సిల్ సమావేశాలు మాత్రమే నిర్వహించగా.. అవి కూడా చేసిన పనుల ఆమోదానికే సరిపోయాయి. ఒక్కో సమావేశం నిర్వహణకు రూ. 5.50 లక్షల వరకు ఖర్చు చేసినా.. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన.. చర్చించిన దాఖలాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో.. మారిన పరిణామాల నేపథ్యంలో.. నెల్లూరు నగరపాలక సంస్థలో బుధవారం ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం కావడంతో ఆసక్తి నెలకొంది. 127 అంశాలతో అజెండాను కార్పొరేటర్లకు పంపించారు. సప్లిమెంటరీ అజెండాగా మరో 29 అంశాలను పెట్టనున్నారు.

నెల్లూరుకు చేరిన ఈ-ఆటో

స్వచ్ఛ రథం.. చెత్త రహితం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో మార్పులు తీసుకొస్తూ.. కూటమి ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ మేరకు జనవరి 17వ తేదీ నుంచి ప్రతి మండలంలో స్వచ్ఛ రథాలు(ఆటోలు) అందుబాటులోకి రానున్నాయి. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీటి నిర్వహణకు చర్యలు తీసుకోనున్నారు.

5 నుంచి గ్రామసభలు...

స్వచ్ఛ పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం జనవరి 5వ తేదీ నుంచి అన్ని పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులకు రేడియం జాకెట్లతో పాటు ప్రత్యేక కిట్లను అందించనున్నారు. తరచూ చెత్త వేసే ప్రాంతాలను రెడ్‌స్పాట్‌లుగా గుర్తించి.. అక్కడ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించనున్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో..

పంచాయతీల్లోని 15వ ఆర్థిక సంఘం నిధులను పారిశుద్ధ్య కార్యక్రమాల మెరుగునకు, కార్మికుల జీతాల చెల్లింపునకు, విద్యుత్తు బిల్లులు, తాగునీటి పథకాల నిర్వహణకు వాడుకోవాలని జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు అందాయి. మరోవైపు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తగా 8 ఎలక్ట్రిక్ ఆటోలు మంగళవారం జిల్లాకు చేరాయి. వరికుంటపాడు, గుడ్లూరు, వింజమూరు, కోవూరు, సంగం, దక్షిణమోపూరు తదితర మండలాలకు కేటాయించారు.

(c) eenadu

బంతి బంతికి ఉత్కంఠ

కొనసాగుతున్న 'ఈఎస్ఎల్'

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం)

బంతి బంతికి ఉత్కంఠ నెలకొంది. విజయం కోసం జట్లు శ్రమించాయి. ధనిక్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025) క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలోని గ్రౌండ్-1, గ్రౌండ్-2ల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మంగళవారం జరిగిన పోటీల్లో పలు కళాశాలలకు చెందిన జట్లు బ్యాటింగ్, బౌలింగ్‌తో అదరగొడుతున్నాయి. సిక్స్‌లు, ఫోర్ల మోత మోగుతోంది.

నారాయణ మెడికల్ కాలేజీ & హాస్పిటల్ చింతారెడ్డిపాలెం, నెల్లూరు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వర్చుస రియల్ ఎస్టేట్ మేనేజర్ శివాజీ

రావూస్ కళాశాలదే పైచేయి

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

ఎంకే రెడ్డి

సీనియర్స్ విభాగంలో రావూస్ డిగ్రీ, పీజీ కళాశాల(నెల్లూరు), జవహర్ భారతి డిగ్రీ కళాశాల (కావలి) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న రావూస్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత పది ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేయగలిగింది. ఎంకే రెడ్డి అనే బ్యాట్స్‌మెన్ 29 బంతుల్లో ఒక సిక్స్, ఎనిమిది ఫోర్లతో 47 పరుగులు చేశారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన జవహర్ భారతి కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 91 పరుగులే చేయగలిగింది. దాంతో రావూస్ డిగ్రీ, పీజీ కళాశాల జట్టు విజయం సాధించింది.

కళాశాల క్రీడాకారులు

బీఎస్ఆర్ జూనియర్ కళాశాల జట్టు విజయకేతనం..

బీఎస్ఆర్ ఆత్మకూరు జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

ఎస్.కె.అనాస్

జూనియర్స్ విభాగంలో బీఎస్ఆర్ జూనియర్ కళాశాల (ఆత్మకూరు), విజ్ఞాన్ జూనియర్ కళాశాల (పొదలకూరు) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన విజ్ఞాన్ జూనియర్ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన బీఎస్ఆర్ జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన విజ్ఞాన్ జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. 21 పరుగుల తేడాతో బీఎస్ఆర్ జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. అనాస్ 4వికెట్లు తీసినందుకు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ గెలుచుకున్నాడు.

గెలుపొందిన బిట్రగుంట ప్రభుత్వ కళాశాల జట్టు..

క్రీడాకారులు

జూనియర్స్ విభాగంలో వివేకానంద జూనియర్ కళాశాల (అరవింద నగర్), ప్రభుత్వ జూనియర్ కళాశాల (బిట్రగుంట) జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. వివేకానంద జూనియర్ కళాశాల జట్టు రాకపోవడంతో.. ప్రభుత్వ జూనియర్ కళాశాల బిట్రగుంట జట్టును విజేతగా ప్రకటించారు.

డీబీఎస్ పాలిటెక్నిక్ జట్టు విజయ దరహాసం..

డీబీఎస్ జట్టు

జూనియర్స్ విభాగంలో డీబీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, కావలి), రామకృష్ణ జూనియర్ కళాశాల (అల్లూరు) జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. రామకృష్ణ జూనియర్ కళాశాల జట్టు రాకపోవడంతో డీబీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టును విజేతగా ప్రకటించారు.

ఆదిత్య కళాశాల ప్రభంజనం

డిగ్రీ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

నవీన్

సీనియర్స్ విభాగంలో శ్రీచైతన్య డిగ్రీ కళాశాల (కావలి), ఆదిత్య డిగ్రీ కళాశాల (నెల్లూరు) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలుచుకున్న శ్రీచైతన్య డిగ్రీ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆదిత్య కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీచైతన్య డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 66 పరుగులే సాధించింది. దాంతో ఆదిత్య డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నవీన్ నిలిచారు.

సూపర్ ఓవర్‌లో గాయత్రి విజయం..

సీనియర్స్ విభాగంలో గాయత్రి డిగ్రీ కళాశాల(కందుకూరు), జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాల((నెల్లూరు) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న జెనెక్స్ విజన్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత పది ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన గాయత్రి డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేయగలిగింది. మ్యాచ్ డ్రా కావడంతో సూపర్ ఓవర్ ఆడారు. ఈ క్రమంలో ఒక్క ఓవరులో గాయత్రి కళాశాల జట్టు తొమ్మిది పరుగులు చేయగా, జెనెక్స్ విజన్ కళాశాల జట్టు రెండు వికెట్లు కోల్పోయి కేవలం నాలుగు పరుగులకే పరిమితమైంది. సూపర్ ఓవరులో గాయత్రి కళాశాల జట్టు విజయం సాధించింది. దినకర్ 31 పరుగులు చేసి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్


దినకర్

గాయత్రి డిగ్రీ కళాశాల జట్టు

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT ETV ఆంధ్రప్రదేశ్
District Sponsor
RAO'S EDUCATIONAL INSTITUTIONS NELLORE
Organised by ఈనాడు ఉత్తరం క్లబ్

ఎన్నికైన నూతన కార్యవర్గం

ఏపీఎన్జీవో నూతన కార్యవర్గం ఏకగ్రీవం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాఘవులు తెలిపారు. మంగళవారం నెల్లూరులోని ఎన్జీవో భవనంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. 17 పదవులకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా బండారుపల్లి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షుడిగా ఎన్. ఆంజనేయవర్మ, ఉపాధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్, కిరణ్‌కుమార్, సతీష్‌బాబు, జనార్దన్‌రావు, మల్లికార్జునరావు, కరుణమ్మ, కార్యదర్శిగా గాదిరాజు రామకృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శిగా లక్కాకుల పెంచలయ్య, సంయుక్త కార్యదర్శులుగా పి. రవికుమార్, ఎన్. గిరిధర్, సీహెచ్ వీరబ్రహ్మేశ్వరరావు, సురేష్, రాజేంద్ర, రమ్య, కోశాధికారిగా వీఎంవీ ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు.

ఈవీఎం గోదాముల వద్ద పటిష్ఠ భద్రత

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఈవీఎం గోదాముల వద్ద పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులకు సూచించారు. మంగళవారం నెల్లూరు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలోని ఈవీఎం గోదాములను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన మూడు గోదాములను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు ఈవీఎం గోదాముల వద్ద అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, ఆర్డీవో అనూష, తహసీల్దారు షఫిమాలిక్, తెదేపా, భాజపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, పి. కోటేశ్వర్‌రెడ్డి, బాలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759
స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 20.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఇ-వేలం తేది: 20.01.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 19.01.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.
ఋణగ్రహీతలు/పార్టనర్లు/హామీదారులు: 1. M/s పర్ణీనియా యాంటీ కొరోసివ్ పెయింట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు పార్ట్‌నర్స్ : శ్రీ సేతుదీప్ చంద్రమౌళి, తండ్రి : డి. సుమిత్రప్ప, 2. శ్రీ జెనుదీప్ చంద్రమౌళి, తండ్రి : డి. సుమిత్రప్ప.
బకాయి మొత్తం: తేది. 30.11.2025 నాటికి రూ. 84,19,214.07/- + తేది. 01.12.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధి, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, గుడిపల్లిపాడు ఏరియా, పట్టానెం. 56, సర్వే నెం. 70 నందు విస్తీర్ణం ఎ. 0.60 సెంట్లులో దక్షిణం వైపు ఎ. 62.5 అంకణములు లేదా 418.06 చ॥మీ॥ లేదా 500 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: స్వర్ణ సుప్రవీణ యొక్క స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: నేతాజీనగర్ కాలనీ వైపు రోడ్డు, ఉత్తరం: స్వర్ణ సుప్రవీణ యొక్క స్థలం.
రిజర్వు ధర: రూ. 73,44,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 7,34,400/-
గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com
తేది: 30.12.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759
స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 05.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఇ-వేలం తేది: 05.02.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 04.02.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.
[illegible]
రిజర్వు ధర: రూ. 87,71,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 8,77,100/-
గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com
తేది: 30.12.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

లోపాలు సరిదిద్దితేనే బిల్లులు

గృహ నిర్మాణశాఖ ఎండీ అరుణ్‌బాబు

ఈనాడు, నెల్లూరు: 'ఆప్షన్-3లో నిర్మించిన ఇళ్లలో నాణ్యత లేనివి గుర్తించాం. సుమారు 6,899 ఇళ్లలో స్లాబులు, గోడలు, బేస్‌మెంట్లు నాణ్యత లేకుండా నిర్మించారు. యుద్ధ ప్రాతిపదికన వాటికి మరమ్మతులు చేయాలి. వాటిని పూర్తి చేస్తేనే గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేస్తా'మని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్‌బాబు స్పష్టం చేశారు. ఏజెన్సీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని.. ఇది చివరి అవకాశంగా భావించి ఆప్షన్-3 ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ హిమాన్షుశుక్లాతో కలిసి ఆయన జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులు, గుత్తేదారులతో సమీక్షించారు.

గృహనిర్మాణశాఖ అధికారులతో సమీక్షిస్తున్న ఎండీ అరుణ్‌బాబు, కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఉగాది నాటికి లక్ష్యం పూర్తి చేయాల్సిందే...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉగాదిలోపు అయిదు లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారని, ఆ మేరకు జిల్లాకు కేటాయించిన 27,820 ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోజూ ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఇళ్లలో చేరిన లబ్ధిదారులకు అవసరమైన అదనపు సాయం ప్రభుత్వం అందిస్తోందని.. ఫ్యాన్లు, లైట్లకు, అదనపు నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పీఎంఏవై 2.0లో మంజూరైన ఇళ్లను మొదలు పెట్టించాలన్నారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. రానున్న మూడు నెలలు అధికారులు పోటీతత్వంతో పనిచేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయితే బిల్లులు త్వరగా మంజూరు అవుతాయన్నారు. సమావేశంలో గృహనిర్మాణశాఖ అధికారులు మోహన్‌రావు, మాధవరావు, ఏఈలు, డిజిటల్ అసిస్టెంట్లు, వివిధ ఏజెన్సీల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని చిన్నబజారు, నవాబుపేట పోలీసు స్టేషన్లను ఎస్పీ అజిత వేజెండ్ల మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయా పోలీసు స్టేషన్లలో రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల పరిష్కారం, నేర నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. మూడు సంవత్సరాల కాలంలో నమోదైన నేరాల సీడీ ఫైల్స్ పరిశీలించి మాట్లాడారు. వాణిజ్యపరమైన అన్ని దుకాణాలు, ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల కుటుంబ తగాదాలు, మిస్సింగ్ కేసులపై తక్షణమే స్పందించాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్టులు, పాత నేరస్థులపై నిఘా పెంచాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వరరావు, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ అజిత వేజెండ్ల

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 13,171
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,05,368
వెండి గ్రాము :	రూ. 245. 40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	162
లేయర్	100
బ్రాయిలర్స్	282
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	310
లేయర్ మాంసం	170

ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వ నిర్ణయం

రాపూరు, న్యూస్‌టుడే: ప్రజల అభీష్టం మేరకే రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను నెల్లూరు జిల్లాలోనే కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం రాపూరులోని దీక్షా శిబిరం వద్ద సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ తదితరుల చిత్రపటాలకు ఐకాస ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాపూరులో ప్రసంగిస్తున్న కురుగొండ్ల

ఖాజా మస్తాన్‌ను అభినందిస్తున్న మిత్రులు

భాజపా జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ లాల్ ఖాజా మస్తాన్

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: భాజపా జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ లాల్ ఖాజా మస్తాన్‌ను నియమించారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి ఆయనకు నియామకపత్రం అందించారు. కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు భరత్ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడి మృతదేహం లభ్యం

సంగం, న్యూస్‌టుడే: సంగంలో ఈనెల 26వతేది అర్ధరాత్రి ఇంటి నుంచి అదృశ్యమైన టి.పవన్‌కుమార్(34) మృతదేహాన్ని మర్రిపాడు వద్ద బెజవాడ పాపిరెడ్డికాలువలో మంగళవారం గ్రామస్థులు గుర్తించారు. పోలీసులకు సమాచారమందించడంతో ఎస్సై పి.రాజేష్ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని వెలికితీయించారు. పవన్‌కుమార్‌గా నిర్ధారించారు. మృతుడికి భార్య లక్ష్మితో పాటు, ఇద్దరు సంతానం ఉన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వీఆర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: వీఆర్ హైస్కూల్‌లో విద్యార్థుల ప్రతిభ చూస్తుంటే సంతోషంగా ఉందని మంత్రి నారాయణ తెలిపారు. మంగళవారం నగరంలోని వీఆర్ హైస్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న విద్యపై ఆరా తీశారు. మెరుగైన విద్యావిధానంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. నగరంలోని ప్రభుత్వ హైస్కూళ్ల అభివృద్ధిపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. సైన్స్‌ఫేర్‌లో ప్రతిభ చాటిన 15 మంది చిన్నారులకు అవార్డులు, బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ నందన్, డీఈవో బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని అయిదో డివిజన్ వైకుంఠపురంలో పర్యటించారు.

EENADU e Classifieds
REAL ESTATE
HOUSE FOR SALE
నెల్లూరు, హరినాథపురం, 2వ వీధి నాగసాయి మందిరం రోడ్డు దగ్గర 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. నెలకు 80 వేలు అద్దె వచ్చును. ✆ 98490 54028, 80950 83977.
అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు.. నెల్లూరు 80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును
LEASE/ SALE
LEASE OR SALE
నెల్లూరులో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న Fully Functional, GYMS లీజు లేదా సేల్‌కు ఇవ్వబడును.
99494 03797 99481 99494
JOBS
ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూం నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు Tally Person కావలెను. అమృత మోటార్స్, బుజబుజ నెల్లూరు. 95812 99916,94929 34103
గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును(ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర. ✆ 89784 80429.
నెల్లూరు మా ఆటో ఫైనాన్స్ నందు పనిచేయుటకు డిగ్రీ / ఇంటర్, కంప్యూటర్ నైపుణ్యం గల యువతీ, యువకులు కావలెను. ✆ 94402 61088
DRIVERS
గూడ్స్ ఆటోకి అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగిన డ్రైవర్లు కావలెను. శ్రీ దుర్గా ఫుడ్స్, నెల్లూరు. Contact ✆ 88854 23099
SECURITY GUARDS
Secur సెక్యూరిటీ సర్వీసెస్ నెల్లూరు, నారాయణరెడ్డిపేట పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ ASOలు, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కావలెను. 96665 83141
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ముక్కోటి.. మొక్కులు తీరగా



కావలి: ఉత్తర ద్వార దర్శనంలో స్వామి.. బిట్రగుంట: ప్రసన్నుడు.. సీతారామపురం: శ్రీదేవిభూదేవి సమేత మహావిష్ణువు.. కలిగిరి: అలంకరణలో వెంకటేశ్వరస్వామి

కందుకూరుపట్టణం: ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన జనార్దన స్వామి.. జలదంకి: చెన్నకేశవస్వామి గ్రామోత్సవం.. గుడ్లూరులో వేణుగోపాల స్వామిని దర్శించుకుంటున్న భక్తులు.. వింజమూరు: చెన్నకేశవస్వామి ఆలయంలో బారులుదీరిన భక్తులు

న్యూస్‌టుడే బృందం, కావలి, కందుకూరు, ఉదయగిరి: ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని అన్నిప్రాంతాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి బారులుతీరారు. నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

కందుకూరు పట్టణం: కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న 80 మంది ఉత్తమ కార్యకర్తలకు మంగళవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి: 80080 51666, 91548 46698
కందుకూరు: 70939 81624, ఉదయగిరి: 80085 73944

సమస్య: పాతూరు వివేకానంద పార్కు సమీపంలో పైపులైన్ లీకైంది. నిరంతరం వృథాగా పోతోంది. **- శివ, రాజీవ్‌గాంధీ బొమ్మ కూడలి**

సమాధానం: ఈ విషయమై దృష్టికి రాలేదు. వెంటనే సిబ్బందిని పంపి లీకేజీని మరమ్మతులు చేయిస్తాం. **- జి.శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి - న్యూస్‌టుడే, కావలి**

? మార్గమధ్యంలో చేతి పంపుకు స్పందు బిగించినా సిమెంటు నిర్మాణం లేకపోవడంతో ఉపయోగించుకోలేకున్నాం. **- రవి, బాపనపల్లి**

✓ సమస్య మా దృష్టికి రాలేదు. పరిశీలించి పరిష్కరిస్తాం. **-శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో -న్యూస్‌టుడే, కొండాపురం**

? లింగసముద్రంలో కోతుల బెడద అధికంగా ఉంది. ఇళ్లలోకి వస్తున్నాయి. నివారణ చర్యలు చేపట్టాలి. **- శ్రీనివాసులు, గ్రామస్థుడు**

✓ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. **- మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, లింగసముద్రం - న్యూస్‌టుడే, లింగసముద్రం**

అక్రమం.. అధికారుల సహకారం

పట్టణంలోని మందాటి చెరువు అలుగు వాగు వద్ద ఆక్రమిత స్థలాన్ని ప్రైవేట్ సంస్థ చరవాణి టవర్ నిర్మాణానికి లీజుకి ఇవ్వడం వివిధ శాఖల మధ్య ఆరోపణలు, వివాదాలకు తావిస్తోంది. అది తమ స్థలమంటూ జలవనరుల శాఖ స్పష్టం చేస్తోంది. సందేహాల నివృత్తికి సర్వే చేయించగా, జలవనరుల శాఖ స్థలమేనని నిర్ధారించారు. ఇప్పటి చరవాణి టవర్‌తో పాటు ఆ ప్రాంతంలో రెండంతస్తుల భవనాలు సైతం ఆక్రమమేనని వెల్లడించారు. టవర్ నిర్మాణానికి ఎన్‌ఓసీలు, భవనాల ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇస్తారని మున్సిపల్ అధికారుల తీరుపై పట్టణంలో దుమారం రేగుతోంది.

కావలి, న్యూస్‌టుడే

పాపిరెడ్డిలో వెలసిన నిర్మాణాలు

రద్దీ రహదారుల్లో ట్రాఫిక్ సమస్య జటిలం కావడానికి ఇరువైపులా ఆక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు ప్రధాన కారణం. ఇరుకు సందుల్లో కూడా భారీ భవనాలు నిర్మిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. వీటికి అనుమతి వ్యవహారంలో నియమావళిని విస్మరిస్తున్నారు. భారీ భవనాలకు పార్కింగ్ సదుపాయం ఉండడం లేదు. ఈక్రమంలో ఆ దారుల్లో వెళ్లే ఇతర వాహనదారులకు సమస్యలు ఎదురవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో అంబులెన్సులు సైతం వెళ్లేందుకు అనుకూలం లేని పరిస్థితి. పాదచారులు కూడా ఇదే దుస్థితి ఎదుర్కొంటున్నారు. నీటి వనరుల పోరంబోకు భూముల్లో నిర్మాణాలు తగదని దేశ సర్వోన్నత న్యాయస్థానం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. పాపిరెడ్డి, ముసునూరు వంటి వాటిల్లో యథేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీంతో ఇవి ఆచూకీ కోల్పోతున్నాయి.

వేలల్లో నిర్మాణాలు

పట్టణంలో మొత్తం 30 వేల వరకు నిర్మాణాలు ఉన్నాయి. వీటిలో మూడు వేలకు పైగా అక్రమమేనని తెలుస్తోంది. వీటిని గుర్తించిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. వీటిలో ఎక్కువ భాగం ప్రభుత్వ స్థలాల్లో నిర్మించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అడ్డగోలుగా నిర్మాణాలు

కాలువలు, రోడ్ల మార్జిన్లలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. వీటితో అనర్థాలు వెంటాడుతున్నా ఎవరికీ పట్టడం లేదు. ఏ చిన్న దుర్ఘటనజరిగినా విద్యుత్తు సరఫరా కావాలంటే దీన్ని అధికారుల పురపాలక సంఘం నుంచి ఏదైనా ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. నిర్మాణాలకు పత్రం లేకుంటే పన్ను చెల్లింపు పత్రంతోనే కనెక్షన్లు ఇస్తున్నారు. దీన్ని స్పష్టం చేస్తుంది. ఈక్రమంలో ఆక్రమణలను నేడూ పురపాలకం ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణలు వస్తున్నాయి. పట్టణ ప్రణాళికా విభాగం ఇలాంటి వ్యవహారాలపై దృష్టిపెట్టిన్నట్లు ఉన్నా ఆమేరకు తీసుకోవడం లేదు.

ఎన్‌వోసీ ఇవ్వడం తప్పిదమే

ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేట్ నిర్మాణాలకు ఎన్‌వోసీ ఇవ్వడం తప్పే. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఆక్రమ నిర్మాణాలను ఉపేక్షించం. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. ఈమేరకు చర్యలు తీసుకుంటాం. - ఎం.సి.న్నివంశీకృష్ణ, ఆర్వీవ్, ప్రత్యేకాధికారి, కావలి పురపాలక సంఘం

పైపులైనుకు మరమ్మతులు

అల్లూరు, న్యూస్‌టుడే: గ్రామంలో తాగునీటి పైపులైన్ లీకుకు పంచాయతీ అధికారులు మరమ్మతులు చేశారు. కొత్తరాజుగారి రామకృష్ణ విద్యా సంస్థల వద్ద అల్లూరుపేటలో తాగునీరు లీకవుతోంది. దీనికి ఎట్టకేలకు అధికారులు మరమ్మతులు చేయడంతో వృథా నిలిచిపోయింది.

తహసీల్దారుల బదిలీలు

కందుకూరు (గ్రామీణం, లింగసముద్రం), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని కందుకూరు, లింగసముద్రం తహసీల్దార్లు బి.లావణ్య, ఎం.కోటేశ్వరరావులు డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు. కావలిలోని ఏపీ మారిటైంబోర్డ్ ప్రత్యేక ఉపకలెక్టర్ కార్యాలయంలో పనిచేయనున్నారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు వీరిని బదిలీ చేశారు. వీరి స్థానంలో తహసీల్దార్లుగా స్థానిక కార్యాలయాల్లో ఉండేవారికి అదనపు బాధ్యతలు అప్పగించాలని కందుకూరు సబ్‌కలెక్టర్ హిమాన్షుశుక్లా ఆదేశించారు. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. లింగసముద్రం మండల డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న హనుమయ్యకు ఇన్‌ఛార్జి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు.

ఉద్యోగులకు సత్కారం

కావలి: ఉద్యోగాల్లో ఉన్నతి సాధించిన వారికి కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. సేవా సమితి అధ్యక్షులు మాకినేని మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, రావెళ్ల వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఉత్సవాలకు చాటింపు

అల్లూరు, న్యూస్‌టుడే: అల్లూరుపేటలో పోలేరమ్మ ఉత్సవానికి మంగళవారం పెద్దల సమక్షంలో మొదటి చాటింపు వేశారు. మూడో మంగళవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

కట్టు తప్పారో కటకటాల్లో వేస్తాం: సీఐ

ఉదయగిరి: నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకట్రావు హెచ్చరించారు. మంగళవారం గ్రామంలోని తన కార్యాలయంలో ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డితో కలిసి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం, బైక్ రేసింగ్ నిషేధమని హెచ్చరించారు. సున్నితప్రాంతాల్లో పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉల్లంఘిస్తే కేసులు నమోదుచేస్తామని స్పష్టంచేశారు.

5 రోజుల పనిదినాల అమలుకు డిమాండ్

కావలి, న్యూస్‌టుడే: బ్యాంకుల వారానికి ఐదు రోజులు మాత్రమే పనిచేసేలా చూస్తామన్న హామీని పాలకులు అమలుచేయాలని యూఎఫ్‌బీయూ నాయకులు శ్రీనివాసులురెడ్డి, లక్ష్మీనారాయణ, దిలీప్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద ధర్నా చేపట్టారు.

అవును.. వాళ్లిద్దరూ కలిశారు!

బిట్రగుంట, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీద రవిచంద్ర, ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి మధ్య విభేదాలు ఉన్నాయని, కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వాళ్లిద్దరూ కలిశారు. మంగళవారం ముత్తుకూరు పర్యటనలో పైడా రాజాలో రవిచంద్ర నివాసానికి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి వెళ్లి అభినందించారు. నియోజకవర్గంలో అభివృద్ధిపై చర్చించారు.

బీదను అభినందిస్తున్న ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి

కరెంటోళ్ల జనం బాట

కావలి, న్యూస్‌టుడే: కరెంటోళ్ల జనం బాట కార్యక్రమాన్ని మండలంలోని రుద్రకోట, తుమ్మలపెంట గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఈ, డీఈఈ, ఏఈ తదితరులు ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈఈ జెన్నర్, డీఈ రవికుమార్, ఏఈ చేజర్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఈ, డీఈ, ఏఈ, తదితరులు

ముందస్తు అరెస్టులు దారుణం

ఉదయగిరి, న్యూస్‌టుడే: పర్యావరణానికి హానికరంగా మారే ఇథనాల్ కంపెనీ ఏర్పాటుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనకుండా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం దారుణమని సీపీఎం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా పోలీసులు నోటీసులు జారీ చేసి గృహ నిర్బంధం చేయడం అన్యాయమన్నారు. పరిశ్రమ ఏర్పాటుతో ప్రజలు, పర్యావరణానికి తీవ్ర ముప్పు ఉంటుందన్నారు.

శిథిల భవనం.. విధులు కష్టం

మండలంలోని సిరిపురం సచివాలయం శిథిల భవనంలో నిర్వహిస్తున్నారు. కిటికీలు ధ్వంసమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాలకు జల్లులు కురుస్తున్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్వర్ణ గ్రామంగా సచివాలయాన్ని పేరు మార్చింది. ఈక్రమంలో త్వరలో భవనం సమస్యను కొలిక్కి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. **-కావలి, న్యూస్‌టుడే**

మార్కెట్ యార్డా.. అడవా!

గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు అధ్వానంగా తయారైంది. ఆవరణలో అంతర్గత రోడ్లు అసౌకర్యంగా మారాయి. ఇరువైపులా పిచ్చి చెట్లు పెరిగాయి. దీంతో సీజనులో ధాన్యం ఆరబోతకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వీటిని తొలగించాలని కోరుతున్నారు. **- అల్లూరు, న్యూస్‌టుడే**

వంతెన లేక.. రాకపోకలు చేయలేక

మండలంలోని పెద్దిపాడు నుంచి శిద్దన కొండూరు వెళ్లే మార్గంలో మూడు వాగులు ఉన్నాయి. వర్షాలు పడితే వాగులు నిండుగా ప్రవహించడంతో రాకపోకలు నిలుస్తున్నాయి. కనీసం తూములు ఏర్పాటుచేసినా రాకపోకలు సాగుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. ఇవి లేకపోవడంతో 10 కి.మీ తిరిగి రావాల్సి వస్తోందని వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, కలిగిరి**

రహదారిని కమ్మేసిన కంప చెట్లు

అల్లూరు నుంచి కావలికి పోయే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు భారీగా పెరిగాయి. రహదారిని కమ్మేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనం అంచుకుపోతే గాయాలవుతున్నాయి. చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **- అల్లూరు, న్యూస్‌టుడే**

పంచాయతీ బోరు.. పరులపాలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: అయ్యవారిపల్లి పంచాయతీ పరిధి మాలకొండలో పంచాయతీ నిధులతో బోరు వేసి పాలకులు పరులపాలైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూడేళ్ల క్రితం వేల రూపాయలతో వేసి చేతి పంపు బిగించలేదు. దీంతో ఇతరులు మోటారు బిగించుకుని వాడుకుంటున్నారని తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రవిని వివరణ కోరగా పరిశీలించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాలలు.. విజ్ఞాన కాంతులు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీసాయి విద్యానికేతన్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. వీటిలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విజేతలుగా ఎ.శరణ్య, డి.లీలాధర్, కె.జస్విత నిలిచారు. వారికి కరస్పాండెంట్ కె.కృష్ణారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

విజేతలతో ఉపాధ్యాయులు

రైతులకు అందుబాటులో ఎరువులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : స్థానిక కొటాలపల్లి సొసైటీ కార్యాలయంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఈవో పోలయ్య మంగళవారం తెలిపారు. పాస్ఫేట్, డీఏపీ, యూరియా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. అవసరమైన వారు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జెరాక్స్‌లతో వస్తే ఇస్తామన్నారు. **సీతారామపురం :** సీతారామపురంలోని మారంరెడ్డిపల్లి సొసైటీలో మంగళవారం యూరియా పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు రాజశేఖర్, తెదేపా నాయకులు వికాస్ బాబు చేతుల మీదుగా అందజేశారు.

ప్రజారోగ్యం మెరుగుపై దృష్టి

కలిగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కలిగిరి పంచాయతీలో మంగళవారం దోమల నివారణ చర్యలను పంచాయతీ పాలకులు చేపట్టారు. ట్రాక్టరుకు ఏర్పాటుచేసిన స్ప్రేయర్‌తో కాలువలు, అపరిశుభ్ర పరిసరాలు, దోమల స్థావరాలతో పాటు వీధుల్లో మందు పిచికారీ చేయించారు. ప్రజారోగ్యంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో రవిచంద్ర, ఉపసర్పంచి పి.కొండారెడ్డి తెలిపారు.

వైభవంగా హిందూ సమ్మేళనం

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని గండిపాలెంలో కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో ఆర్‌ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ శుద్ధ చైతన్యానందగిరి స్వామిజీ భక్తులకు సందేశమిచ్చారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్ఎస్ జిల్లా నాయకుడు బాల మురళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలుగుల్ల విజయలక్ష్మి, ప్రాజెక్టు ఛైర్మన్ వెంకటసుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రసాద్, మన్నేటి శ్రీనివాసులురెడ్డి, జిల్లా విభాగ్ శారీరక్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీ శుద్ధ చైతన్యానందగిరి స్వామిజీ

మహిళ ఆత్మహత్య

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మహదేవపురం గ్రామానికి చెందిన వై.బసవమ్మ మంగళవారం బావిలో శవమై కనిపించారు. గ్రామీణ ఎస్సై బాలమహేంద్ర నాయక్ తెలిపిన వివరాల మేరకు కొద్ది రోజులుగా ఆమె ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ కారణంగానే బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ మేరకు భర్త మాల్యాద్రి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మద్యం స్వాధీనం.. కేసు నమోదు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాచవరం గ్రామంలో మంగళవారం మద్యం గొలుసు దుకాణంపై ఎక్సైజ్ అధికారులు దాడి చేశారు. ఎస్సై తేజేస్వర్ తెలిపిన వివరాల మేరకు కేజీటీ రహదారిలో మాచవరం దగ్గర మాలకొండయ్య అనే వ్యక్తి దుకాణం నిర్వహిస్తున్నారు. అక్కడ తనిఖీలు చేసి 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోలేరమ్మ ఆలయంలో చోరీ

కలిగిరి, న్యూస్‌టుడే: మండలంలోని నరసారెడ్డిపాలెం పోలేరమ్మ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దుండగులు వరండాలోని హుండీ పగలగొట్టి అందులోని సొమ్ము అపహరించారు. స్థానికులు మంగళవారం ఉదయం విషయం తెలుసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై ఉమాశంకర్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు.

మాజీ ఎమ్మెల్యే వర్ధంతి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే డి.నరసింహం వర్ధంతి మండలంలోని కాకొల్లువారిపల్లెలో మంగళవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ధనెంకుల బ్రహ్మయ్య, సందిరెడ్డి మాలకొండయ్య, కాకొల్లు గణేశ్వరరావు, సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

'పరిశీలించకుండానే నివేదిక'

వరికుంటపాడు, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే గుత్తేదారుకు అనుకూలంగా ఉన్నతాధికారులకు మైనింగు అధికారులు నివేదికలు ఇచ్చారని సర్పంచి కొండెపోగు దిలీప్‌కుమార్ ఆరోపించారు. స్థానిక పల్లతిప్ప వద్ద మంగళవారం స్థానికులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ కర్నూలుకు చెందిన పోచా వెంకటరెడ్డి మైనింగు అనుమతికి దరఖాస్తు చేసుకోగా ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్థులు వ్యతిరేకించారన్నారు. జంగంరెడ్డిపల్లె, వరికుంటపాడు గ్రామాల నుంచి 150 వినతులను అధికారులకు అందించామని తెలిపారు. అయినా మైనింగు ఏడీ శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వెంట గ్రామస్థులు పలువురు ఉన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

క్రికెట్ ఆడుతున్న తహసీల్దారు ఫాజిహా

సీతారామపురం, న్యూస్‌టుడే : యువత అన్నిరంగాల్లో రాణించాలని తహసీల్దారు ఫాజిహా సూచించారు. గ్రామంలోని విద్యుత్తు ఉపకేంద్రం ఎదుట ప్రాంగణంలో క్రికెట్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ మొదటి బహుమతి రూ.20 వేలు తెదేపా మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు తులబందుల సురేష్, మూడో బహుమతి రూ.5 వేలు కొండమూరి పవన్‌కుమార్ అందజేయనున్నట్లు తెలిపారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

సీతారామపురం, న్యూస్‌టుడే : మండలంలోని ప్రాచీన శైవక్షేత్రం ఘటికసిద్ధేశ్వరంలో గిరిజనులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. దాతలు బడితల శేషయ్య, కోటేశ్వరమ్మ, కంచి శ్రీనివాసులు, సుగుణమ్మ సహకారంతో కాశీనాయన సిద్ధయ్య స్వామి హుస్సేనమ్మ అన్నదానం ట్రస్టు ఆధ్వర్యంలో 200 మంది గిరిజనులకు అందజేశారు. కార్యక్రమంలో పూజారులు సిద్ధయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

గానుగపెంటపల్లిలో రెవెన్యూ గ్రామసభ

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గానుగపెంటపల్లి సచివాలయంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. వివిధ సమస్యలపై రైతులు 25 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో మాలకొండయ్య, సర్వేయర్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణ చతుర్భుజితో అభివృద్ధికి బాటలు వేసిన వాజ్‌పేయీ

కావలి, న్యూస్‌టుడే: స్వర్ణ చతుర్భుజి పేరుతో జాతీయ రహదారుల విస్తరణతో దేశాభివృద్ధికి దివంగత వాజ్‌పేయీ బాటలు వేశారని భాజపా రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలో అటల్ స్మృతి సమ్మేళన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షులు లక్కరాజు భాస్కర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, మందా కిరణ్, సీవీసీ సత్యం పాల్గొన్నారు.

ఘనంగా జయంతి వారోత్సవాలు

వింజమూరు : గ్రామంలోని డిగ్రీ కళాశాలలో దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా కార్యదర్శి మారెళ్ల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వాజ్‌పేయీ గాడినపెట్టి అభివృద్ధి పథంలో నడిపారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్‌రెడ్డి, నాయకులు యల్లాల రఘురామిరెడ్డి, ఎం.నాగేశ్వరరావు, దాసరి ప్రసాద్, ఎం, కొండారెడ్డి పాల్గొన్నారు. **భాజపా నూతన కమిటీ ఎంపిక:** మండల భాజపా నూతన కమిటీని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎంపిక చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు అంబటి ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శులుగా మల్లం కొండారెడ్డి, మెడబలిమి రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా మాదినేని నాగేశ్వరరావు, గంగిశెట్టి హజరత్తయ్య, కార్యదర్శులుగా సింగంరెడ్డి, సుధాకర్, రాజారమేష్, సభ్యులను ఎంపిక చేశారు.

చెరువులు ఓటి కుండలు

ఇది కావలి పెద్ద చెరువు. తూము ధ్వంసంతో తాత్కాలికంగా రింగ్ బండ్ వేశారు. గతంలో దీన్ని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేస్తామన్నారు. నిధులు మంజూరైతే సమస్యలన్నీ పరిష్కారానికి నోచుకుంటాయి. కానీ నిధుల సమస్యతో తాత్కాలిక చర్యలతో సరిపెడుతున్నారు.

కావలి, న్యూస్‌టుడే

వరుసగా వచ్చిన 'మొంథా', 'దిత్వా' తుపాన్లతో భారీ వర్షాలు కురిశాయి. కావలి ప్రాంతంలోని చెరువుల్లో ప్రమాద ఘంటికలు మోగాయి. గతంలో వచ్చిన వరదలకు దెబ్బతినగా ప్రమాదం అంచున ఉన్నాయి. వర్షాలు కురిసినా, పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసుకోలేదు. చాలా వాటి నుంచి వృథాగా నీరంతా పోవడంపై రైతులు ఆవేదన చెందుతున్నారు. కావలి డివిజన్‌లో సుమారు 50 చోట్ల ఇదే పరిస్థితి. భారీ వర్షాలు కురిస్తే గండ్లు పడే ప్రమాదం ఉంది.

వైకాపా నిర్లక్ష్యం

గత వైకాపా పాలనలో చెరువులు, కాలువల బాగు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో వివిధ పనులు చేపడుతున్నా, వాటితో పూర్తిస్థాయి ప్రయోజనాలు లేవు. గత నెలలో కలిగిరి మండలంలో చెరువుకి ఒక్కసారిగా సమస్య ఎదురై, భారీగా నీరు వృథాగా పోయింది. ఈక్రమంలో యుద్ధప్రాతిపదికన వీటి బాగుకు చర్యలు తీసుకోవాలి. చలంచర్ల పంచాయతీలో పరిస్థితి దారుణంగా ఉంది. గౌరవరంలో కట్ట సరిగా లేకపోవడంతో ధ్వంసమైతే నీరు జాతీయ రహదారిపైకి చేరుతుంది. బుడమగుంటలో రైల్వే లైన్ చెంతనే ఉంది. దీనికి అత్యవసరంగా మరమ్మతులు చేయాల్సి ఉంది.

కావలి డివిజన్‌లో	
మొత్తం చెరువులు	280
నీటి నిల్వ సామర్థ్యం	6.5 టీఎంసీలు
ఆయకట్టు	24,809 ఎకరాలు
ప్రస్తుత నిల్వ	3.7 టీఎంసీలు

నివేదికలు పంపించాం

శాశ్వత చర్యలకు నిధులు మంజూరు కావాలి. విడుదలైతే పనులు చేస్తాం. కొత్తసత్రం చెరువుకు రూ.5 లక్షలు మంజూరైనా, పరిస్థితులు మెరుగుపడతాయి. కావలి పెద్ద చెరువు తూము బాగుకు రూ.35 లక్షలు అవసరమవుతాయి. **కిరణ్, ఏఈ, జలవనరుల శాఖ**

(c) eenadu

వాజ్‌పేయీ జీవితం అందరికీ ఆదర్శం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జీవితం అందరికీ ఆదర్శమని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో భాజపా కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో అటల్ స్మృతి సమ్మేళనం నిర్వహించారు. వాజ్‌పేయీ దేశానికి చేసిన సేవలు వివరించారు.

సాగులో జాగ్రత్తలు పాటించండి

విడవలూరు, న్యూస్‌టుడే: వేరు సెనగలో రక్షక పంటలైన సజ్జ, జొన్న పంటలు, ఎర పంటలుగా బంతి, ఆముదం మొక్కలు వేసుకోవాలని కోవూరు ఏడీఏ అనిత సూచించారు. ఊటుకూరు, వీరారెడ్డిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్త కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏవో సిహెచ్‌ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

వైకాపా నాయకులపై కేసు నమోదు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు మండలానికి చెందిన ముగ్గురు వైకాపా నాయకులపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. మూడు రోజులుగా తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో పాటు ఇతర నాయకులపై రెచ్చగొట్టే ధోరణిలో మీడియా సమావేశాలు పెట్టి వ్యాఖ్యలు చేయడంపై రమణారెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజాద్‌బాషాలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మేమున్నాం... మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : తోటపల్లిగూడూరు మండలం చెన్నపల్లిపాలెం నుంచి వెంకన్నపాళేనికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. వర్షాలకు గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. –శ్రీకాంత్, స్థానికుడు

సమాధానం : సమస్య పరిశీలించి రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – రమేష్, పంచాయతీరాజ్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం ఈదూరు సమీపంలో వ్యర్థాలు పడేస్తున్నారు. రోడ్డు పక్కనే వేయడంతో వర్షాలకు దుర్గంధమయంగా మారింది. –వెంకటేష్,స్థానికుడు

✓ సమస్య పరిశీలించి వ్యర్థాల తొలగించేలా సిబ్బందికి చెప్పి చర్యలు తీసుకుంటాం. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీ మూడో వీధిలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. –అంజయ్య, స్థానికుడు

✓ సిబ్బందికి శుభ్రం చేయిస్తాం. –యశ్వంత్ సింగ్ పంచాయతీ కార్యదర్శి

? విడవలూరులో ప్రధాన రహదారిలో పైపులు లీకై తాగునీరుకలుషితమవుతోంది. –స్థానికులు

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – జగదీష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

? కోవూరు పట్టణంలోని నిక్కదలవారి వీధిలో పందుల సంచారం అధికంగా ఉంది. – స్థానికులు

✓ పెంపకందారులతో మాట్లాడి సంచరించకుండా చూస్తాం.– శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

? మర్రిపాడు మండలం, బెడుసుపల్లికి వెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – రవి

✓ మరమ్మతుల విషయమై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం. – మవేక్‌రెడ్డి, పీఆర్ ప్రాజెక్టు ఏఈ

? సంగం మండలం దువ్వూరులో నెల్లూరు ముంబయి జాతీయరహదారి సమీపంలో ఎస్సీలకు కేటాయించిన మరుభూమిలో వర్షపు నీరు నిలుస్తోంది.– శ్రీనివాసులు, దువ్వూరు

✓మెరక చేయిస్తాం.– షాలెట్, ఎంపీడీవో

? పొదలకూరు మండలం అల్లూర్తి-కనుపర్తి గ్రామాలను కలిపే లింకురోడ్డు కొన్ని చోట్ల గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.–నర్సయ్య

✓ వెంటనేనిర్మిస్తాం. –సుధాకర్,పీఆర్ ఏఈ

రూ.5.41 కోట్ల పనుల్లో రూ.1.63 లక్షల రికవరీకి ఆదేశం

నామమాత్రంగా సాగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

పాల్గొన్న గ్రామస్థులు, సిబ్బంది

మనుబోలు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనులకు సంబంధించిన నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ గంగాభవాని హెచ్చరించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో సుమారు రూ.5.41 కోట్లతో ఉపాధి హామీ పనులు చేపట్టారన్నారు. వీటి ద్వారా పంచాయతీరాజ్, సర్వశిక్షా అభియాన్, పంట కాలువల అభివృద్ధి పనులు చేశారన్నారు. పలు పంచాయతీల్లో పనులు సక్రమంగా చేయలేదని సామాజిక తనిఖీలో బయటపడిందన్నారు. దీంతో సుమారు రూ.1.63 లక్షలు నగదును క్షేత్రసహాయకుల నుంచి రికవరీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఏపీడీ గాయత్రీదేవి, ఎంపీడీవో జలజాక్షి, డీడీఓ విజయలక్ష్మి, ఏపీవో రాజమ్మ, ఎస్‌ఆర్‌పీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైంది ఇద్దరే...

ఉపాధి హామీ పనులకు సంబంధించిన ఏ గ్రామాల్లో ఎలాంటి పనులు చేశారు, సక్రమంగా జరిగాయా లేదా.. ఎక్కడైనా అవకతవకలు పాల్పడ్డారనే విషయాలను తెలుసుకునేందుకు ప్రతి ఏడాది సామాజిక తనిఖీ చేపడతారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి ఏమైనా అభ్యంతరాలున్నాయా నమోదు చేసుకుంటారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించి అందులోని లోటుపాట్లను గ్రామస్థుల ముందు వివరిస్తారు. అయితే ప్రజావేదికకు ఉపాధి హామీ సిబ్బందితో పాటు ఒక్కరిద్దరు గ్రామస్థులు మాత్రమే హాజరయ్యారు. సామాజిక తనిఖీ మొక్కుబడిగా సాగింది. మండలానికి సంబంధించి రూ.5.41 కోట్ల పనులకు సంబంధించి కేవలం రూ.1.63 లక్షల మాత్రమే రికవరీకి ఆదేశించడంపై విమర్శలు వస్తున్నాయి.

సర్వేయర్ల మాయాజాలం.. హక్కుదారుల సతమతం

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, కోవూరు

కాలువ వద్ద సర్వే చేస్తున్న సిబ్బంది

రెవెన్యూ శాఖలో కీలకమైన సర్వే విభాగం గొలుసు తప్పుతోంది. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో బాధితుల అవసరాలను సొమ్ము చేసుకొని ఇష్టారాజ్యంగా నగదు వసూలు చేస్తున్నారు. రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల పరిధిలో పైసలిస్తేనే పొలంలోకి వస్తున్నారు. కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేటలో నెలల తరబడి పొలాల్లో హద్దులు తేల్చక కాలయాపన చేస్తూ రైతులను తిప్పుకుంటున్నారు. ఏదైనా ప్రభుత్వ స్థలాలు క్రయ విక్రయాల్లో సర్వే ధ్రువపత్రం కీలకం. అయితే నిబంధనలకు మేరకు రుసుము చెల్లిస్తున్నా సర్వేకు వచ్చినపుడు భారీగా డిమాండ్ చేస్తున్నారు.

పర్యవేక్షణ ఏదీ.. గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే రైతులను చిక్కుల్లోకి నెట్టింది. సాగు విస్తీర్ణం తగ్గించి చూపడం, పట్టా భూములను అసైన్డ్ భూములుగా నమోదు చేయడంతో మళ్లీ సర్వేలు చేయించాల్సి వస్తోంది. ఎక్కువగా జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు అధికంగా ఉన్నాయి. ఒక సర్వే నంబరులోని భూమి మొత్తం ఒకే రైతు పేరుపై చూపడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఎక్కువ అర్జీలు రావడంతో జాయింట్ ఎల్‌పీఎంలను సబ్ డివిజన్ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇక్కడే సర్వేయర్లు చేతివాటం చూపుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. ప్రైవేట్ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు సర్వే, అనుమతులు వేగవంతంగా జరుగుతుంటే, ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమించారని ఫిర్యాదు వస్తే క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించేందుకు నెలలుగా గడుస్తున్నా కనీసం పరిశీలిస్తున్న దాఖలాలు లేవు.

● తోటపల్లిగూడూరు మండల పరిధిలోని ఒక గ్రామంలో ప్రభుత్వ భూములను స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించి వెంచర్ వేశారు. సర్వే చేసి నివేదిక ఇవ్వాలని అధికారులు చెప్పారు. సర్వేయర్లు ఏకంగా రైతుల భూముల సర్వే నెంబర్లు వేసి సక్రమమని తేల్చారు. బాధితులు కొన్నేళ్లుగా సమస్య పరిష్కారం కాక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

● పొదలకూరు పట్టణ పరిధిలో ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఒకరు ఆక్రమించారు. ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాలతో పలువురు అధికారులు పరిశీలించారు. సర్వే చేసి పాఠశాల స్థలమేనని తేల్చారు. చిన్న సమస్య తేల్చడానికి 20 నెలలు పట్టింది.

● కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం పట్టణ పరిధిలోని పలు చోట్ల జాతీయ రహదారి, వివిధ కాలువల సమీపంలో భూములు కొందరు అక్రమార్కులు ఆక్రమించారు. సర్వే చేయాలని విన్నవించినా పట్టించుకునేవారే లేరు.

● ఇందుకూరుపేట మండలంలో గత వైకాపా పాలనలో రిజిస్ట్రేషన్ రుసుము తగ్గించేందుకు ఒక కమర్షియల్ భవనాన్ని సాగులో లేని భూమి సర్వే నంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేశారు. అధికారులకు ఫిర్యాదు అందడంతో ఉన్నతాధికారులు సర్వేచేసి నిగ్గుతేల్చి కూల్చేశారు.

జెండా మోసిన కార్యకర్తలకు అండగా ఉంటాం

తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: పార్టీజెండా మోసిన నిజమైన కార్యకర్తలకు అండగా ఉంటామని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చి పురపాలక పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసిన కార్యకర్తలను తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరోసారి నియామకమైన చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డితో పాటు జిల్లా పార్టీ పదవులు స్వీకరించిన శేషయ్య, విజయ్‌కుమార్, వెంకటరమణమ్మ, చెంచుకిషోర్ తదితరులను సన్మానించారు. ఛైర్‌పర్సన్ సుప్రజ, సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న ఐకాస సభ్యులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయిని నెల్లూరు జిల్లాలో ఉండేలా ప్రభుత్వం ప్రకటించడంతో ఐకాస సభ్యులు కలువాయమ్మకు 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కలువాయి బస్టాండ్ కూడలిలో సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రామకృష్ణ చిత్రపటాలకు కూటమి నాయకులు, ఐకాస సభ్యులు పాలాభిషేకం చేశారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సైదాపురం మండల తెదేపా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు అన్నారు. మండల పరిధిలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముక్కోటి.. భక్తజన కోటి

పెంచలకోనలో తిరుచ్చి ఉత్సవం

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: వైష్ణవ దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో పలు ఆలయాల్లో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై ఉంచి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటుచేశారు. దాతల సహకారంతో ఆలయం వద్ద అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

పొదలకూరులో మహిళా భక్తులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు, హరినామ స్మరణతో పట్టణంలోని వీధులు మార్మోగాయి. పెంచలకోనలో భక్తులు కానుకలు సమర్పించారు. బుచ్చి, విడవలూరు, ముత్తుకూరు, మనుబోలు, సైదాపురం, కలువాయి, సంగం, చేజర్ల, ఆత్మకూరు, కోవూరు మండలాల్లో స్వామి వారికి పల్లకీసేవ జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పొదలకూరు: రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మనుబోలులో...

విడవలూరులో..

ఆత్మకూరులో..

బుచ్చిరెడ్డిపాళెంలో..

తెదేపాతోనే అభివృద్ధి

మనుబోలు, న్యూస్‌టుడే: తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో తూములు దెబ్బతిన్నా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. యూరియా పుష్కలంగా దొరుకుతుందన్నారు. నాయకులు కిరణ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, రాజాగౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మార్పులను గమనిస్తూ ముందుకెళ్లాలి

వెంకటాచలం, న్యూస్‌టుడే: సమాజంలో వేగంగా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ముందుకు వెళితే మంచి ఫలితాలు సాధించవచ్చని వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత తెలిపారు. వీఎస్‌యూ ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో 12 రోజులుగా 'సృజనాత్మక రచన వృత్తిపరమైన కంటెంట్ అభివృద్ధి' అనే అంశంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. చివరిరోజు కార్యక్రమానికి హాజరైన రిజిస్ట్రార్ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసి మాట్లాడారు.

పూడిక తీయించండి సారూ..

కోవూరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో మురుగు కాలువలు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. పీటర్ కాలువ నిర్మిస్తుండగా వాహనాలన్నీ రైల్వే రోడ్డు సమీపంలోని వీధుల్లో నుంచి నెల్లూరుకు వెళుతున్నారు. అయితే మలుపు వద్ద కాలువ పూడిక తీయక దుర్వాసన వస్తోంది. పంచాయతీ అధికారులు స్పందించి కాలువలు శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

ఖాళీ స్థలాలు.. వ్యాధులకు నిలయాలు

ఖాళీ స్థలాలు వ్యాధులకు నిలయాలుగా మారుతున్నాయి. ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు ప్రబలి వ్యాధులు వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని సాయికృష్ణా నగర్ వద్ద వందలాది గృహాలు ఉన్నాయి. అక్కడ లేఅవుట్లలోని ఖాళీ స్థలంలో వర్షపు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని, మండల అధికారులు పరిశీలించి రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

మాలేరు వాగుపై వంతెన నిర్మించరూ..!

పొదలకూరు నుంచి సైదాపురం వెళ్లే మార్గంలో ఉన్న మాలేరు వాగులపై వంతెన లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా చూద్దాం.. చేద్దామంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదు. కొద్దిపాటి వర్షానికే లోలెవల్ వంతెనపై నీటి ప్రవాహంతో కొన్ని రోజులు రాకపోకలు స్తంభిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వంతెన నిర్మించాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

శిథిలమవుతున్నా పట్టించుకోరా..?

ముత్తుకూరులో చెత్త తరలించేందుకు లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి పలు వాహనాలు కొనుగోలు చేశారు. వాటిలో కొన్ని మూలన పడ్డాయి. మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వచ్చే అవకాశముందని పలువురు విన్నవిస్తున్నా బేఖాతరు చేస్తున్నారు. కనీసం వేలం నిర్వహించి ప్రభుత్వ నగదును ఖజానాకు జమ చేసుకునే అవకాశమున్నా పట్టించుకునే వారే లేరు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

మందుబాబులకు అడ్డా

రాపూరు-గూడూరు మార్గంలోని చెర్లోపల్లి రోడ్డు పాయింట్ వద్ద నిర్మించి ఉన్న బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరింది. సుమారు మూడు దశాబ్దాల క్రితం ప్రయాణికుల కోసం ఏర్పాటు చేయగా వసతుల్లేక అధ్వానంగా మారింది. రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. అధికారులు స్పందించి ప్రయాణికులకు ఉపయోగపడేలా వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కుక్క దాడిలో చిన్నారులకు గాయాలు

గాయం చూపుతున్న చిన్నారి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని పొట్లపూడిలో శునకాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే చిన్నారులపై కుక్కలు దాడి చేస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి పాఠశాలకు పిల్లలు కొంత దూరం నడిచి వెళ్లాలి. దారిలో కుక్కలు పిల్లల వెంట పడి కరుస్తున్నాయి. రెండు రోజుల క్రితం ముగ్గురు చిన్నారులు కుక్కకాటుకు గురై గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చికిత్స తీసుకొని ఇంటికి రాగా దీప అనే విద్యార్థిని నెల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. వృద్ధురాలు ఈశ్వరమ్మతో పాటు వృద్ధుడు కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. కొద్ది రోజులుగా కుక్కల బెడద ఉందని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. వీరితో పాటు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లోపం కనిపిస్తోంది. అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి పిల్లలను కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

సంగం, న్యూస్‌టుడే: వెంగారెడ్డిపాళెం సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సదరు వ్యక్తి ద్విచక్ర వాహనంపై నెల్లూరు ముంబయి జాతీయరహదారి మీదుగా వెళుతున్నారు. ముందున్న వాహనాన్ని అధిగమించే క్రమంలో ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యారు. క్షతగాత్రుడ్ని 108 వాహనం ద్వారా నెల్లూరు వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

చేజర్ల: రహదారిపై ఉన్న గుంతలను తప్పించబోయి కారు పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటన మంగళవారం ఆదూరుపల్లి సమీపంలో జరిగింది. నెల్లూరు నుంచి కలువాయి వెళుతున్న కారు ఆదూరుపల్లి గోపవరం మధ్యలో ఉన్న గోతులు తప్పించే ప్రయత్నంలో పక్కకు దూసుకెళ్లింది. ఎదురుగా వాహనాలు రాకపోవటంతో కారులో ఉన్న వారు క్షేమంగా బయట పడ్డారు.

విద్యార్థుల ప్రతిభ.. అధ్యాపకుల అభినందన

కోవూరు టీఎన్‌సీ కళాశాలలో విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

కోవూరు, విడవలూరు, న్యూస్‌టుడే: కోవూరు పట్టణంలోని టీఎన్సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో సత్తా చాటారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'స్పెల్‌బీ' కార్యక్రమం మూడు దశలలో జరిగిన పోటీలలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న గాయత్రి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఎంపీసీ విద్యార్థిని నేహా నిపేక్ష ఆగ్రాలో జరిగిన జాతీయ క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టులో పాల్గొని రన్నరప్‌గా నిలిచారు. సీఈసీ విద్యార్థి మహేంద్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో కాంస్య పతకం సాధించారు. విజేతలను ప్రిన్సిపల్ సికిందర్ బాషా, అధ్యాపకులు గౌస్‌బాషా. సిబ్బంది మంగళవారం అభినందించారు. ● జిల్లా స్థాయి స్పెల్‌బి పోటీల్లో వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సాదిక అంబరిన్ ద్వితీయ స్థానంలో నిలిచింది. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆర్ఐఓ ప్రసాదరావు విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమానికి ముందు నిర్వహించిన 'మెడికల్ కౌన్సిలింగ్'లో ప్రముఖ అంకాలజిస్ట్ వైద్యురాలు హరి ప్రియ విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ● పొదలకూరు మండలం మొగుళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. తొమ్మిదో తరగతి చదువుతున్న లోకేశ్ జిల్లాలో ప్రథమ స్థానం సాధించి జోనల్ స్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం అల్తాఫ్ తెలిపారు. అలాగే ఏడో తరగతి చదువుతున్న కుసుమశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు బహుమతులు అందజేసి అభినందించినట్లు పేర్కొన్నారు.

ఇరుకు వంతెన.. ప్రమాదాల చెంతన

మైపాడు మార్గంలో ప్రయాణిస్తున్న వాహనాలు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే : కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లోని పలు వంతెనలు శిథిలావస్థకు చేరి అధ్వానంగా మారాయి. మైపాడు- నెల్లూరు మార్గంలో డేవిస్‌పేట పంచాయతీ పరిధిలోని మొత్తలు గ్రామం వద్ద దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెన ఇరుకుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం వంతెన కింది భాగం నుంచి చెట్లు పెరిగి రహదారిని కమ్మేయడంతో ఎదురెదురుగా రెండు వాహనాలు ప్రయాణించే పరిస్థితి లేదు. ఈ మార్గంలోనే నిత్యం మైపాడుకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రమాదవశాత్తు వంతెన కూలితే రాకపోకలు స్తంభిస్తున్నాయి. ఇటుగా ప్రయాణించే వారు భయాందోళనకు గురవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని విన్నవిస్తున్నారు.

కాకాణిపై కేసులో తదుపరి చర్యలు నిలుపుదల

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ

ఈనాడు, అమరావతి: నెల్లూరు జిల్లా వీ.సత్రం పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ప్రెస్‌మీట్‌లో సాక్షులను బెదిరించేలా కాకాణి మాట్లాడారంటూ రాధాకృష్ణనాయుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో తదుపరి చర్యలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ప్రతివాదులకు నోటీసులిస్తూ విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ఆత్మకూరు : యువత నిబంధనలకు లోబడి నూతన సంవత్సరం వేడుకలను జరుపుకోవాలని సీఐ గంగాధర్‌రావు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రోడ్లపై కేకులు కోయడం, బాణసంచా కాల్చడం, సంబరాలు చేయడం, సైలెన్సర్‌లో రాళ్లు పెట్టి పెద్ద శబ్దాలు వచ్చేలా బైక్‌లు నడపడం, నిషేధమన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పండగలకు స్వగ్రామాలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇస్తే వారి ఇళ్లపై నిఘా ఉంచుతామన్నారు. ఆయన వెంట ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని ఫిర్యాదు

ముత్తుకూరు: మద్యం విక్రయాలపై అసత్య కథనాలు ప్రసారం చేయడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కుట్ర పన్నుతున్నారంటూ ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఛానల్‌పై మంగళవారం కేసునమోదు చేసినట్లు ముత్తుకూరు ఎస్సై ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

పోలేరమ్మ ఆలయంలో చోరీ

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయి ఎస్సీ కాలనీలో ఉన్న పోలేరమ్మ గుడిలో సోమవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. అమ్మవారి మెడలోని మంగళ సూత్రాలు, హుండీలో నగదును అపహరించారు. సమాచారం అందుకున్న పోలీసులు దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

సీపీఎం నాయకులను అడ్డుకున్న పోలీసులు

కోవూరు పోలీసు స్టేషన్ వద్ద సీపీఎం నాయకులు

కోవూరు, కొడవలూరు, న్యూస్‌టుడే: కొడవలూరు మండలం రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని, ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ సీపీఎం నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టడంతో నార్త్‌రాజుపాలెం వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. మూలి వెంగయ్య, జొన్నలగడ్డ వెంకమరాజు, ఎంమోహన్‌రావు, తుళ్లూరు గోపాల్, గండవరపు శేషయ్య, సీపీఐ ఎంఎల్ నాయకులు లక్ష్మీరెడ్డి, సీపీఐ న్యూడెమోక్రసీ నాయకులు సాగర్, గోని దయాకర్ తదితరులను అరెస్టు చేసి కోవూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారి పేర్లు నమోదు చేసుకొని అనంతరం వదిలేశారు.

మూలకు చేరిన పథకాలు.. తాగునీటికి కష్టాలు

న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆత్మకూరు నియోజకవర్గంలో గత తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాలు నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజలకు నీటికి కష్టాలు తప్పడం లేదు. ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, అనుమసముద్రంపేట మండలాల్లో వీటిని ఏర్పాటు చేశారు. అనంతసాగరం మినహా మిగిలిన చోట్ల వినియోగంలో లేవు. వీటి అవసరాల కోసం 24 ట్యాంకర్లను అందుబాటులోకి తెచ్చారు. వాటిలో ఎన్ని ఉన్నాయో, ఎన్ని పనిచేస్తున్నాయో తెలియని స్థితి నెలకొంది. మరోవైపు నీటిశుద్ధి విభాగాల నిర్వహణను ఏళ్ల తరబడి పట్టించుకోకపోవడంతో అవీ మూలనపడ్డాయి.

ఇదీ పరిస్థితి

● ఆత్మకూరు మండలంలోని ఎన్టీఆర్ సుజల పథకాన్ని చెర్లోయడవల్లి వద్ద ఏర్పాటు చేశారు. లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాకాలంలో వాహనాలు సజావుగా వెళ్లడం లేదు. ఈ పథకానికి వేసిన బోరులో నీటి లభ్యత కూడా తగినంత లేదు. దాంతో ఇప్పుడు పూర్తిగా మూత పడింది. దీనికి అనుబంధంగా గ్రామాల్లో నిర్మించిన నీటి పంపిణీ యూనిట్లు సైతం నిరుపయోగంగా మారాయి. మిగిలిన మండలాల్లో ఇదే దుస్థితి నెలకొంది. ● ఈ పథకాలు నిర్మించిన గుత్తేదారులు ఐదేళ్లు నిర్వహణ చేయాలి. అయితే వీరు ఆదాయం వచ్చే పనులు చేసి మిగిలిన నిర్వహణను వదిలేసి వెళ్లి పోయారు. గత వైకాపా ప్రభుత్వం వీటిని పూర్తిగా పట్టించుకోకపోవడంతో.. శుద్ధి విభాగాలు, యంత్రాలు తుప్పుపడుతున్నాయి. ట్యాంకర్లు పనికిరాని పరిస్థితికి వచ్చాయి. జనరేటర్లు మరమ్మతులకు గురవుతున్నాయి. అనంతసాగరం మండలంలో దాతల సహకారంతో పనిచేస్తోంది.

ఆత్మకూరు: టైర్లు దెబ్బతిని తుప్పుపడుతున్న ట్యాంకర్

● **నివేదికలు ఇచ్చాం: మోహన్‌రావు, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్, ఆత్మకూరు**

ఎన్టీఆర్ సుజల పథకాల ప్రస్తుత స్థితిపై ఉన్నత అధికారులకు నివేదికలు ఇచ్చాం. వాటిని ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

(c) eenadu

మెప్మా సభ్యులకు విరివిగా రుణాలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మెప్మా ద్వారా సభ్యులందరికీ గతంలో కంటే అధికంగా బ్యాంకు రుణాలు అందిస్తున్నారని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 25వ డివిజన్ బుజబుజనెల్లూరులో మెప్మా ఆధ్వర్యంలో సమాఖ్యల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెప్మా సభ్యులంతా రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, నాయకులు శేషుయాదవ్, మాతంగి కృష్ణ, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: పొదలకూరు మండల బిరదవోలు చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం. సుధాకర్‌రావు మంగళవారం నగరంలోని పేదలకు వస్త్రాలకు పంపిణీ చేశారు ఆలయాల ముందు ఉంటున్న నిరాశ్రయులకు చీరలు, దుప్పట్లు, పంచె, చొక్కాలు అందజేశారు.

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షం

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వెలసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామిని మంత్రి నారాయణ సతీమణి రమాదేవితో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి వచ్చిన మంత్రికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. స్వామి, అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా నరసింహకొండపై వైకుంఠ ఏకాదశి సందర్భంగా తమ కుటుంబం ఉభయం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఆలయంలో మంత్రి నారాయణ దంపతుల పూజలు

లింకు డాక్యుమెంట్ పోయినది

తుమ్మల రమేష్‌బాబు S/o లేట్ తుమ్మల గోపాలకృష్ణయ్య, D.No: 1-86/1/4, FF202, Yendada, శ్రీనివాస అపార్ట్‌మెంట్, రెవెన్యూ వార్డు 6, విశాఖపట్నం రూరల్, విశాఖపట్నం జిల్లా - 530045, AP. నేను 17-12-2025 తేదీన నెల్లూరు దర్గామిట్ట KVR పెట్రోల్ బంకు దగ్గర జెరాక్స్ కోసం వెళ్ళుచుండగా నెల్లూరు వార్డు నెం: 17, ... 22 1/2 అంకణాల ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్ నెం: 2676/1998 యొక్క లింకు డాక్యుమెంట్ నెం: 836/1965 పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

తుమ్మల రమేష్‌బాబు

Cell: 83094 31114

కలువాయిని జిల్లాలో కొనసాగించడంపై హర్షం

ఎంపీని సత్కరిస్తున్న మండల నాయకులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తెదేపా మండల పార్టీ కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, మల్లికార్జున తదితరులు శాలువాలతో సత్కరించి పూలమొక్కలను అందించారు. ఎంపీ.. కలెక్టర్ హిమాన్షు శుక్లాతో భేటీ అయ్యారు. జిల్లాకు సంబంధించిన వివిధ అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

కలుషిత జలం.. వ్యాధుల భయం

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ, పద్మావతిసెంటర్)

పద్మావతి సెంటర్లో లీకవుతున్న తాగునీరు

నెల్లూరు నగరంలో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పైపులైన్ల కారణంగా తాగునీరు కలుషితం అవుతోంది. ప్రధానంగా పొదలకూరు రోడ్డు, జీఎన్‌టీ రోడ్డు పొడవునా పైపులైనుకు రంధ్రాలు పడటంతో నిత్యం వేలాది లీటర్ల నీరు వృథాగా పోతోంది. ఒక్క పొదలకూరు రోడ్డులోనే మంగళవారం నాలుగుచోట్ల లీకేజీ అయ్యాయి. పైపులైన్ల లీకేజీలు, గొట్టాల్లోకి మురుగు చేరడం వల్ల తాగునీరు కలుషితమవుతోందని ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కలుషిత నీటితో దాహార్తి తీర్చుకుంటున్న ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. నగరంలో 9.5 కిలోమీటర్ల మేర తాగునీటి పైపులైను మురుగు కాలువల నుంచి వెళుతున్నాయి. 406 కుళాయిలు డ్రైనేజీ కాలువలోనే ఉన్నాయి. మురుగునీటిలో గొట్టాలు తుప్పుపట్టి రంధ్రాలు పడుతున్నాయి. అందులోకి మురుగునీరు చేరడంతో కలుషితమై వ్యాధులు వస్తున్నాయి.

20 రోజులుగా సమస్య

నగరంలోని పొదలకూరు రోడ్డు లేక్యా కాలనీలో నగర పాలక సంస్థ సరఫరా చేస్తున్న తాగునీరు ఎర్రగా కలుషితమై వస్తున్నాయని అక్కడి స్థానికులు చెబుతున్నారు. కాలనీలో 11, 12 వీధుల్లో సమస్య ఉంది. పైపులైను ఆరు నెలల క్రితం వేశారు. ప్రస్తుతం రోజుకు పది లీటర్ల నీరే వస్తోందని చెబుతున్నారు. 20 రోజుల నుంచి నీరు కలుషితంగా వస్తున్నాయని, వాటిని తాగడం వల్ల జ్వరాల బారిన పడుతున్నామన్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు.

లేక్యాకాలనీ 12వ వీధిలో బకెట్లలో కలుషిత నీరు

బ్లీచింగ్ కలపడం లేదు

మురికినీరు రావడంతో తాగలేక అల్లాడుతున్నామని, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా నీటిలో కలపడం లేదు. తప్పని పరిస్థితుల్లో ఆ నీరే తాగుతున్నాం. అధికారులు చర్యలు తీసుకోవాలి. - ఉలిసి, లేక్యా కాలనీ

చర్యలు తీసుకుంటున్నాం

పైపులైన్ల లీకేజీలు ఎప్పటికప్పుడు అరికడుతున్నాం. శుభ్రం చేసిన నీటినే సరఫరా చేస్తున్నాం. తాగునీటి సరఫరాలో సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాం. - రామ్మోహన్‌రావు, నగరపాలక సంస్థ ఎస్‌ఈ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు

టిడ్కో గృహ సముదాయంలో ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: టిడ్కో గృహ సముదాయాల్లో తాగునీటి వసతి, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై నిరంతరం సంబంధిత సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. మంగళవారం అల్లీపురంలోని టిడ్కో గృహాల సముదాయాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాల్లోని ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మాధురి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిటీప్లానర్ రఘునాథరావు, ఏసీపీలు, టీపీబీవోలు తదితరులు పాల్గొన్నారు.

దావా నోటీసు

నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు

I.A. No. 211 of 2025
I.A. No. 482 of 2015
O.S.No. 360 of 2014

శ్రీమతి పోలూరు నాగరత్నమ్మ మరియు ఇతరులు .. పిటీషనర్లు/ వాదులు

Vs.

1. చిట్టమూరు మునిలక్ష్మి @ లక్ష్మి D.No. 28-7-83, సాదావారిపాళెం, 3వ మైలు సెంటర్, మైపాడు రోడ్, నెల్లూరు. మరియు ఇతరులు .. రెస్పాండెంట్లు

పై నెంబరు కేసులో పిటీషనర్లు, కోర్టువారి ద్వారా పార్టీషన్ చేయబడి, పిటీషనర్లకు కేటాయించిన భాగ దామాషా ఆస్తిని వారికి స్వాధీనము చేయమని కోరినందున, మీలో 1వ వారికి నోటీసు నిమిత్తము తే: 28-01-2026దిన వాయిదా వేసియున్నారు. మీలో 1వ వారు సదరు తేదిన ఉదయం 10.30 గం॥కు కోర్టుకు హాజరై స్వయంగా కానీ లాయరు ద్వారా కానీ సమాధానం చెప్పని పక్షంలో మీ పరోక్షములో కేసు తీర్మానించబడును.

నెల్లూరు
30.12.2025

ఆర్.సత్యనారాయణ, B.Sc., B.L., అడ్వకేట్, నెల్లూరు. సెల్: 98661 89907

ద్వార దర్శనం.. భక్తుల తన్మయం

శబరి శ్రీరామ క్షేత్రంలో గురుడుడిపై స్వామివారు.. కొత్తూరు వెంకయ్యస్వామి ఆశ్రమంలో ఆదిశేషుడిపై స్వామివారు.. బాలాజీనగర్‌లో స్వామివారి దర్శనానికి వెళుతున్న భక్తులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలో మంగళవారం ముక్కోటి ఏకాదశిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బాలాజీనగర్ సీతారామ మందిరంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వరస్వామి దర్శనమిచ్చారు. ఏడు ద్వారాల నుంచి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. వికాస్ ప్రజాహిత సేవాసమితి వ్యవస్థాపకులు కర్తం ప్రతాప్‌రెడ్డి, ఇతర సభ్యులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. నవాబుపేటలోని శ్రీకృష్ణ ధర్మరాజస్వామి ఆలయంలో వేడుకలు జరిగాయి. వేదాయపాలెం త్యాగరాజ స్వామి మందిరంలో ప్రాకారోత్సవం జరిగింది. ద్వార దర్శనం కల్పించారు. మూలాపేట వేణుగోపాలస్వామి దేవస్థానం, శబరి శ్రీరామక్షేత్రంలో స్వామివార్లకు విశేషపూజలు నిర్వహించారు. పొదలకూరురోడ్డులో ఆనందస్వామి ఆశ్రమంలో ఆదిశేషుడిపై రంగనాథుడు పవళించిన రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

సీతారామ మందిరంలో స్వామివారు

శేషవాహనసేవ

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు రూరల్ మండలం శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం శేషవాహనంపై నరసింహస్వామి గిరిప్రదక్షిణ జరిగింది. ఆలయ ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో గోపి తదితరులు పాల్గొన్నారు.

శేష వాహనంపై విహరిస్తున్న నరసింహస్వామి

'విమర్శలు చేస్తే సహించేది లేదు'

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: రాజకీయ అనుభవం లేక ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మంత్రి నారాయణపై తప్పుడు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం అయిదో డివిజన్ వైకుంఠపురంలో మాట్లాడారు. చెప్పుడు మాటలు విని విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్‌పై కూడా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏ వ్యాపారమైనా ప్రారంభిస్తే లాభాలు రావడానికి కొంత సమయం పడుతుందని అన్నారు. రాజకీయ అనుభవం లేక తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో మంగళవారం ప్రకృతి, పర్యావరణ, విశ్వం గురించిన శాస్త్రీయ దృక్పథ ప్రచార, అవగాహన సంబంధించిన నూతన క్యాలెండర్‌ను జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాలేషా సాహెబ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి.చలపతి, విజయ్‌కుమార్, డాక్టర్ శ్రీనునాయక్, కృష్ణారెడ్డి, కామయ్య, విద్యాచరణ్, కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలపై అర్హులైన ప్లాట్ల, భవన యజమానులకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీఎస్ పథకం ద్వారా అనుమతులను అతిక్రమించి కట్టిన కట్టడాలను పూర్తిస్థాయిలో యాజమాన్యపు హక్కును పొందడమే కాకుండా ఆస్తి, కుళాయి పన్ను, విద్యుత్తు బిల్లు తదితర వాటిలో అధిక మొత్తం అపరాధ రుసుం చెల్లించకుండా సడలింపు పొందేందుకుఅర్హులు అవుతారన్నారు. అదనపు కమిషనర్ హిమబిందు, ఇన్‌ఛార్జి సిటీప్లానర్ రఘునాథరావు, ఏసీపీలు, ఎల్‌టీపీలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

కానాల అనురాధ భర్త శ్రీనివాసరెడ్డి మరియు రాచంరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ప్రస్తుత నివాసం: అంబేద్కర్‌నగర్, బుచ్చిరెడ్డిపాళెం విలేజ్ & మండల్, SPSR నెల్లూరు జిల్లా అను మేము యావన్మందికి తెలియజేయునది ఏమనగా SPSR నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం కాకుపల్లి బిట్-1 గ్రామ పంచాయతిలో చేరిన 21.11 అంకణముల స్థలంలో గల RCC హౌస్‌కు సంబంధించి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా 19-1-2023వ తేదీన SRO, నెల్లూరు (Ro)లో మా పేరన రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం. 937/2023కు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 2029/2015 తేది 9-12-2015 (GPA Deed) 15-12-2025వ తేదీన నెల్లూరు నవాబ్‌పేటలోని జెరాక్స్ సెంటర్‌లో జెరాక్స్ తీసుకొని వచ్చుచుండగా మార్గమధ్యమున పోయినది. ఎవ్వరికైనా దొరికినచో పై అడ్రస్‌న తెలియపరచ ప్రార్థన.

ఇట్లు: కానాల అనురాధ, రాచంరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.
Cell No: 95538 28635

In the Court of the I Addl. Senior Civil Judge, Nellore

E.P.No. 29/2022
O.S.No. 494/2016

Kadivety Ashok Reddy S/o. Subbarami Reddy - D.Hr./ Plaintiff

Vs.

Kommuru Jayaraju S/o. Devaraju - J.Dr./ Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీహోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి తేది: 12-01-2026న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District - Nellore Sub-Registration - Nellore Municipal Corporation, Kondayapalem Grama Panchayat Area, Sy. No. 404, Plot No. 43, with an extent of 33 1/2 ankanams - within the following boundaries. **East:** Plot No. 42, **South:** Plot No. 62, **West:** Plot No. 44, **North:** Layout.

NB : In above schedule land there is a nearly 45 ankanams of RCC Roofed construction. The EP Schedule property was mortgaged in favour of Ravilla Srinivasulu Naidu for a sum of Rs. 5,90,000-00 the mortgage filed his counter that he has calculated the interest against Rs. 5,90,000-00 at 24 % p.a. from 10.6.2014 to 10.3.2024 arrived Rs. 19,70,600-00. Hence the sale is subject to mortgage .

D.Hr. Value of Rs. 40,00,000/-
Amin value of Rs. 1,04,00,000/-

ఈదూరు భాస్కరయ్య, B.Com., B.L., డిక్రీహోల్డరు తరపు అడ్వకేట్, S.B.I. ఎదురుగా, ఆచారివీధి, నెల్లూరు. సెల్: 94402 02889

డ్రైవింగ్ పరీక్ష కేంద్రంలో పిచ్చి మొక్కలు

నెల్లూరు నగరం భక్తవత్సల నగర్‌లోని ఉప రవాణా శాఖ కార్యాలయంలో సెన్సార్ డ్రైవింగ్ పరీక్షల కేంద్రంలో పిచ్చి మొక్కలు పెద్ద ఎత్తున పెరిగాయి. డ్రైవింగ్ పరీక్షలకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల కారణంగా వాహనాలు సరిగా నడపలేకపోతున్నామని వాహనదారులు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకొని వాటిని తొలగించాలన్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(రవాణా)

పూడికతో మురుగు కాలువలు

నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద మాగుంట లేఅవుట్ నుంచి ఇస్కాన్ సిటీ వైపు వెళ్లే మురుగు కాలువలో చెత్తా చెదారం, పూడిక, చెట్లతో నిండిపోయింది. దీంతో మురుగు నిలిచి దుర్వాసనతో అల్లాడుతున్నామని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు

అల్లుకున్న నిర్లక్ష్యం

నగరంలోని రాజేంద్ర నగర్ సబ్‌స్టేషన్‌కు వెంట పొర్లుకట్ట ప్రాంతంలో విద్యుత్తు స్తంభానికి, తీగలకు మొక్కల తీగలు అల్లుకొని ప్రమాదభరితంగా ఉన్నాయి. కొన్ని నెలలుగా ఇలాగే ఉన్నా విద్యుత్తు శాఖ సిబ్బంది వీటిని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇక్కడ వైర్ల నుంచి మంటలు చెలరేగాయని తెలిపారు. -న్యూస్‌టుడే, నెల్లూరు (విద్యుత్తు)

నిరంతర వెలుగులు

నగరంలోని రాజేంద్ర నగర్ సబ్‌స్టేషన్‌ను ఆనుకొని ఉన్న పొర్లుకట్ట ప్రాంతంలో పగలు, రాత్రి వీధి దీపాలు వెలుగుతున్నాయి. అటు కార్పొరేషన్ అధికారులు, ఇటు విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోయారు. ఇటీవల ఇంధన పొదుపు వారోత్సవాలు చేపట్టిన విద్యుత్తు శాఖ అధికారులు.. వృథాను పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. -న్యూస్‌టుడే, నెల్లూరు (విద్యుత్తు)

కారుణ్య నియామకాలు చేపట్టాలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేయాలని ఏపీ హంస నాయకులు డీఎంహెచ్ఓ సుజాతను కోరారు. నెల్లూరు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కార్యాలయంలో మంగళవారం డీఎంహెచ్ఓను కలిసిన నాయకులు పలు సమస్యలను చర్చించారు. ఉద్యోగులకు సంబంధించిన ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు జాప్యం లేకుండా విడుదల చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్ఓ ఖాదర్‌వల్లి, ఏపీ హంస అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి కమల్‌కిరణ్, నాయకులు శేషగిరిరావు, మజార్, మురళి, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిశ్రమలు వద్దు

నోటీసులు చూపుతున్న సీపీఐ నాయకులు

నెల్లూరు(ఏసీ నగర్), న్యూస్‌టుడే: ప్రజలకు నష్టం కలిగించే పరిశ్రమలు జిల్లాలో స్థాపించొద్దన్నందుకు సీపీఐ నాయకులను హౌస్ అరెస్టులు చేయడం తగదని ఆ పార్టీ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆ కార్యాలయంలో పోలీసులు ఇచ్చిన నోటీసులను ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ రాచర్లపాడులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు ఉంటాయని దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అహ్మద్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు షాజహాన్, మహిళా సంఘ నాయకులు శిరీష తదితరులు పాల్గొన్నారు. **నెల్లూరు (విద్య):** జిల్లాలోని రాచర్లపాడులో నిర్మిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేందుకు వెళుతున్న వామపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. మంగళవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. **నెల్లూరు (ఏసీ నగర్):** సీపీఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ మంగళవారం నగరంలోని అపోలో ఆసుపత్రి సెంటర్‌లో ఆ పార్టీ గ్రామీణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

ఎట్టకేలకు రహదారికి మోక్షం

జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో సిమెంట్ రోడ్డు పనులు

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం నుంచి ముత్తుకూరు వెళ్లే ప్రధాన మార్గంలో అపోలో సమీపంలో కూడలి వద్ద ఎట్టకేలకు గుంతలు పడ్డ రోడ్డుకు మోక్షం కలిగింది. కూడలి నుంచి జాతీయ రహదారి వైపు వెళ్లే మార్గంలో భారీ వాహనాల రాకపోకలతో పెద్ద గుంతలు పడ్డాయి. పలు మార్లు ఇక్కడ కంకరపొడి పోయడం వంటి తాత్కాలిక పనులు చేయడం.. కొద్దిరోజులకే మళ్లీ గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గుంతల కారణంగా వాహనదారులు పడుతున్న ఇబ్బందులు, వారు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితం అయ్యాయి. ప్రస్తుతం గుంతలు పడ్డ చోట శరవేగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: కొండాయపాలెం రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ద్విచక్రవాహన చోదకులు, పాదచారులపై దాడులు చేస్తున్నాయి. గుంపులుగా తిరుగుతున్నాయి. - రంగయ్యనాయుడు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. - డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? కొత్తూరు శ్రీలంక కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీటితో నిండిపోయాయి. దుర్వాసన వస్తోంది. - రుక్మిణి

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. - డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

-న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

దాడి కేసులో రౌడీ షీటరు అరెస్టు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నెల్లూరుగ్రామీణ మండలంలోని జాతీయ రహదారి వద్ద ఓ కేఫ్ వెనక ఈ నెల 28న ప్రసన్న అనే వ్యక్తిని రౌడీ షీటరు రవికిరణ్ చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన గ్రామీణ పోలీసులు మంగళవారం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

కీలక ప్రాంతం.. సమస్యలు ఆసాంతం

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నగరంలో కీలక ప్రాంతమైన ఆచారివీధిలో సమస్యలు తిష్ట వేశాయి. ఇక్కడ కలెక్టరేట్‌తోపాటు జిల్లా ట్రెజరీ, డీఆర్‌డీఏ, పౌరసరఫరాలశాఖ తదితర కార్యాలయాలు ఉన్నాయి. ఓ వైపు ట్రంకు రోడ్డు, మరో పక్క బారకాస్ ఉన్న ఈ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటాడుతున్నాయి. కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు రూపురేఖలు లేకుండా పోయింది. చిన్నపాటి వర్షమొచ్చినా నీరు నిలిచిపోతోంది. స్థానికంగా ఉన్న కార్పొరేషన్ క్లబ్ భవనం వద్ద డ్రైనేజీ నీరు పొంగి రోడ్డుపైకి వస్తోందని స్థానికులు లబోదిబోమంటున్నారు. ఇందుకు సంబంధించిన కాలువలపై పలుచోట్ల మూత వేస్తున్నారు. స్థానిక మెయిన్‌రోడ్డులోనే కొందరు స్కూటర్ల రిపేర్లకు ఉపయోగిస్తున్నారు. ఇతర కారణాలతో రోడ్డు భాగం ఆక్రమిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయానికి వెళ్లే మలుపుమార్గంలో పాదచారులు, వాహన చోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. అప్పటికే ఓ కర్రను హెచ్చరికగా ఏర్పాటు చేసినా ప్రయోజనం లేదు. అదే ప్రాంతంలో కాలువపై ఉన్న కల్వర్టును ధ్వంసం చేయడంతో ఇనుపకమ్ములు బయట పడ్డాయి. ఎవరైనా ఆదమరిచి అటుగా వెళితే ప్రమాదం తప్పదు.

కలెక్టరేట్ సమీపంలో రూపుకోల్పోయిన రోడ్డు తీరిది

ప్యాచ్ పనులు విస్మరించారు: ఈ మార్గంలో రోడ్డు పలుచోట్ల గుంతలమయంగా మారిపోయింది. కనీసం ప్యాచ్ పనులైనా చేయాలని ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు కోరుతున్నారు. స్థానికంగా ఉన్న ఓ ప్రముఖ హోటల్ ఎదురుగా ఇరిగేషన్ కాలువ పూర్తిగా పూడిపోయింది. దాన్ని ఆక్రమించేందుకు కొందరు కన్నేశారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విలువైన స్థలాలను జలవనరులశాఖ అధికారులు కాపాడుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి వీధిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు మంగళవారం మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. సంతపేట మాగుంట నగర్‌లో షేక్ మీరా మొహిద్దీన్ (54) నివాసం ఉంటున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఓ మహిళతో సహ జీవనం చేస్తున్నారు. నాలుగేళ్లుగా ఆయన పక్షవాతంతో బాధపడుతున్నారు. ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మనస్తాపానికి గురై ఈ నెల 26న ఇంట్లో ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి అన్న షేక్ అబ్దుల్ ఖాదర్ సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

(c) eenadu

సీనియర్స్ విభాగంలో విజేత ఎస్ఎస్‌జీఎస్ జట్టు

జూనియర్స్ విభాగంలో విజేత ఎస్ఎస్‌బీఎన్ జట్టు

హోరెత్తిన తుది పోరు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో జిల్లాస్థాయి ఈఎస్ఎల్-2025 క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. శనివారం అనంతపురంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో జరిగిన ఫైనల్ పోటీల్లో ఎస్ఎస్‌జీఎస్, ఎస్ఎస్‌బీఎన్ జట్లు ఛాంపియన్లుగా నిలిచాయి. విజేత జట్లకు అనంతపురం ఏఎస్పీ ఇలియాజ్ బాషా, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ టీవీ చంద్రశేఖర ప్రసాద్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి తదితరులు ట్రోఫీలు ప్రదానం చేశారు. - న్యూస్‌టుడే, అనంత క్రీడలు వివరాలు 6లో..

వైకుంఠ ద్వార దర్శనం.. మురిసిన భక్తజనం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుక మంగళవారం వైభవంగా జరిగింది. వైకుంఠ ద్వారంలో ఖాద్రీశుని దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వానికి లోనయ్యారు. ఆలయంలో అర్ధరాత్రి నుంచే స్వామి దర్శనానికి భక్తులు బారులుదీరారు. స్వామి అలంకరణ, ఆస్థాన పూజలు చేశారు. పల్లకిలో శ్రీదేవి, భూదేవి, ఖాద్రీశులను ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు సురేష్ బాబు, ఎం.ఎస్.పార్థసారథి తదితరులు ఉత్తర గోపుర ద్వారానికి మోసుకెళ్లారు. తెల్లవారు జామున నిర్ణయించిన సుహూర్తం 3.30 గంటలకు వైకుంఠ ద్వారంలో కొలుదీర్చారు. పూజల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దంపతులు, కలెక్టరు శ్యామ్‌ప్రసాద్, సంయుక్త కలెక్టరు భరద్వాజ్ మౌర్య, ఆర్డీఓ వీవీఎస్‌శర్మ, పురప్రముఖులు, అధికారులు దర్శించుకున్నారు.

ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత ఖాద్రీశుడు

బారులు దీరిన భక్తులు

నేడు పింఛన్ల పంపిణీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం రానుండటంతో ఒక రోజు ముందుగానే నేడు (బుధవారం) లబ్ధిదారులకు పింఛన్ల సొమ్మును అందజేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఉదయం 7 గంటల నుంచి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది 2,62,533 మందికి రూ.115 55 కోట్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తారని డీఆర్‌డీఏ పీడీ నరసయ్య తెలిపారు. 31వ తేదీ పింఛను సొమ్ము తీసుకుని వారికి జనవరి 2న పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

2నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు..

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను కొత్త ఏడాది జనవరి 2 నుంచి పంపిణీకి శ్రీకారం చుట్టనుంది. రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతుల కష్టాలు తీర్చేలా రాజముద్రతో కూడిన నూతన పాసుపుస్తకాలు కలెక్టరేట్ నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు చేరాయి. జిల్లాలోని ధర్మవరం, కదిరి, పెనుకొండ, పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ల పరిధిలో రీసర్వే చేసిన గ్రామాల్లో 31,368 పాసుపుస్తకాలను పంపిణీకి సిద్ధం చేశారు. అత్యధికంగా పెనుకొండ డివిజన్‌కు 16,209, అత్యల్పంగా పుట్టపర్తి డివిజన్‌కు 2,818 వచ్చాయి. గ్రామసభల ద్వారా 2 నుంచి 9వ తేదీ వరకు రైతులకు అందజేయనున్నారు.

అదనపు నైపుణ్యాలే కీలకం

6 సూత్రాలు పాటిస్తే మీదే కొత్త సంవత్సరం

- వర్సిటీ పరిధిలో కళాశాలలు: 140
- కోర్సులు: బీటెక్, ఎంటెక్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ
- ఏటా పట్టభద్రులు: 58 వేలు
- ప్రాంగణ నియామకాలకు ఎంపికయ్యే విద్యార్థుల శాతం: 68 (2024-25 సంవత్సరంలో జరిగిన ప్రాంగణ నియామకాల్లో 203 మంది కొలువులు సాధించారు. మరో 200 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారు.)

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్, పారిశ్రామిక రంగాల్లో ఏఐ ప్రాబల్యం పెరుగుతున్న కొద్దీ ఉద్యోగాల భర్తీలో కూడా మార్పులు సహజం. సాధించాలంటే చదువు ఒక్కటే సరిపోదు. ఆయా సంస్థలకు అనుగుణంగా అభ్యర్థులు అదనపు నైపుణ్యాలు సాధించాల్సి ఉంటుంది. టెక్ యుగంలో ఏడాదికో సాంకేతిక విప్లవం తెరపైకి వస్తోంది. వీటిని అందిపుచ్చుకున్న వారికే పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. జేఎన్‌టీయూ, అనుబంధ కళాశాలల్లో ప్రాంగణ నియామకాల కోలాహలం మొదలైంది. నూతన సంవత్సరంలో కొలువుల జాతర కొనసాగనుంది. 2026లో యువత ఆ 6 సూత్రాలు ఆచరిస్తే లక్ష్యాలు అందుకోవడానికి అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

లక్ష్యాలపై స్పష్టత

1 చదువు, నైపుణ్యం, ఉద్యోగం ఏది ముఖ్యమో నిర్ణయించుకొని అందుకు అనుగుణంగా స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి. వాటిని సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవాలి.

కొత్త అంశాల నేర్పు

2 రోజువారి చదువుతోపాటు కనీసం ఒక గంట కొత్త విషయాలు నేర్చుకోవడానికి సమయం కేటాయించాలి. పుస్తకాలు, ఆన్‌లైన్ కోర్సులను తెలుసుకోవాలి. ఆన్‌లైన్ కోర్సులు చేయడం ద్వారా సరికొత్త అంశాలపై పట్టు సాధించవచ్చు. పత్రికలు చదవాలి.

ప్రత్యేక కోర్సుల సద్వినియోగం

3 కృత్రిమమేధ, క్వాంటం టెక్నాలజీ డేటా అనలిటిక్స్, డిజిటల్ మార్కెటింగ్, తదితర నైపుణ్యాలను, వాటిపై పట్టు సాధించాలి. ప్రభుత్వ, ప్రైవేటు నైపుణ్యం కోర్సులను వినియోగించుకోవాలి.

సమయపాలన

4 ప్రతి ఒక్కరికి సమయపాలన ఎంతో అవసరం. రోజువారి టైంటేబుల్ సిద్ధం చేసుకొని ఆచరించాలి. మొబైల్, సామాజిక మాధ్యమాల వినియోగంపై నియంత్రణ ఉండాలి. మంచి స్నేహితులు, మెంటార్లను ఎంపిక చేసుకొని వారి సూచనలు పాటించాలి.

ఆరోగ్యంపై శ్రద్ధ

5 చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతే ప్రధానం. ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రోజూ వ్యాయామం చేయడం ద్వారా మానసిక ఆరోగ్యం సాధిస్తారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. ధ్యానం చేయడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది.

ఉద్యోగ సన్నద్ధత

6 విద్యార్థులు బయోడేటాను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలి. కొత్త నైపుణ్యాలన్నీ కనిపించాలి. నెలకు రెండు, మూడు అప్లికేషన్లు తయారు చేసుకోవాలి. ఉద్యోగమేళాలు, నోటిఫికేషన్లపై దృష్టి పెట్టాలి. ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తుండాలి.

పట్టు సాధిస్తేనే ప్రయోజనం...

- శ్రీనివాసులు, ప్రాంగణ నియామకాల అధికారి, జేఎన్‌టీయూ

సాఫ్ట్‌వేర్ రంగంలో ఏఐ, డేటాసైన్స్, కోడింగ్, ఐఓటీలో ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఉండాలి. సరైన అవగాహన ఉండాలి. కియా, అల్ట్రాటెక్, జిందాల్ తదితర పరిశ్రమలు జిల్లాకు అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగాలు సాధించాలంటే యాటిట్యూడ్, సాఫ్ట్‌స్కిల్స్ ఉండాలి. ఇంజినీరింగ్‌లో ప్రాథమిక అంశాలకు గుర్తు పెట్టుకోవాలి. విధిగా పట్టు సాధించాలి.

జనవరి రెండోవారం నుంచి కంది కొనుగోళ్లు

పుట్టపర్తి: శ్రీసత్యసాయి జిల్లాలో కంది పంటను కనీస మద్దతు ధర రూ.8 వేలతో జనవరి రెండో వారం నుంచి కొనుగోలు చేయనున్నట్లు ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ గీతమ్మ తెలిపారు. అన్నదాతలు ముందుగా రైతు సేవా కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోవాలి. ఈ-పంటలో నమోదైన రైతుల నుంచి మాత్రమే కొనుగోలు చేస్తామని ఆమె పేర్కొన్నారు.

జిల్లాసుపత్రి సూపరింటెండెంట్‌గా రాజగోపాల్

హిందూపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా ఎస్.రాజగోపాల్‌ను నియమిస్తూ డీసీహెచ్ జి.డేవిడ్ సిల్వాన్‌రాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సి.అన్నపూర్ణ కొనసాగుతున్నారు.

స్వచ్ఛ రథం నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పొడి చెత్త నిర్వహణను మరింత పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం స్వచ్ఛరథం కార్యక్రమం అమలు చేస్తోందని జిల్లా పంచాయతీ అధికారి సమత తెలిపారు. స్వచ్ఛరథం ఆపరేటర్ల ఎంపిక కోసం జనవరి 6వ తేదీలోపు ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి 9వ తేదీ జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిబంధనల మేరకు అర్హతలున్న వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. మొదటి దశలో జిల్లాలోని సోమందేపల్లి, చిలమత్తూరు, కదిరి, ముదిగుబ్బ మండలాల్లో స్వచ్ఛరథం కార్యక్రమం అమలు చేస్తామన్నారు. ఇతర వివరాలకు డీపీవో కార్యాలయ డీఆర్‌పీ సుధాకర్ చరవాణి : 9652120800ను సంప్రదించాలని కోరారు.

మడకశిరలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం నిర్వహించనున్న భవనం

నెరవేరిన దశాబ్దాల కల

రెవెన్యూ డివిజన్‌గా మడకశిర ఏర్పాటు

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, మడకశిర: మడకశిర ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుంది. దీన్ని పూర్తిస్థాయిలో నేటి నుంచి అమలులోకి వచ్చేలా అధికారిక ఉత్తర్వులు వెలువరించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మడకశిర నియోజకవర్గంలో అగళి, రొళ్ల, అమరాపురం, గుడిబండ, మడకశిర మండలాలు ఉన్నాయి. ఇవన్నీ కర్ణాటక సరిహద్దున ఉంటాయి. రవాణా, విద్య, వైద్య సదుపాయాలూ తక్కువే. ఏ సమస్య వచ్చినా.. అగళి, రొళ్ల తదితర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి వెళ్లాలంటే.. 110 కిలో మీటర్లు పైమాటే. ప్రధానంగా రవాణా సౌకర్యం లేదు. కనీసం మూడు బస్సులు మారాలి. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పెనుకొండకు వెళ్లాలన్నా.. 80 కిలోమీటర్ల వరకు ప్రయాణించాలి. దీంతో ప్రజలు వ్యయప్రయాసలకు గురయ్యేవారు. ★ ఇక్కడ రెవెన్యూ సమస్యలూ అధికమే. దీనికితోడు భాష సమస్య ఉంది. ఈ ప్రాంతవాసులు కన్నడలోనే మాట్లాడతారు. అది అధికారులకు అర్థంకాక ప్రజలు ఇబ్బందులుపడేవారు. ఈనేపథ్యంలో మడకశిరను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని దశాబ్దాలుగా కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం వారి మొర విని దశాబ్దాల కలను నెరవేర్చింది.

అమడగూరు, గోరంట్ల మండలాల పరిధి మార్పు: గోరంట్ల మండలం పెనుకొండ నియోజకవర్గంలో ఉండేది. 2022 ఏప్రిల్‌లో శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడినప్పుడు పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోకి కలిపారు. అమడగూరు మండలం పుట్టపర్తి నియోజకవర్గం. కాని కదిరి రెవెన్యూ డివిజన్‌లో కొనసాగుతుండేది. ప్రజల అభిప్రాయం మేరకు ప్రభుత్వం గోరంట్ల మండలాన్ని పెనుకొండ, అమడగూరును పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో కలుపుతూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు గెజిట్ విడుదల చేసింది.

నేడు డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవం: మడకశిరలోని తహసీల్దార్ కార్యాలయ కొత్త భవనంలో ఆర్డీఓ కార్యాలయాన్ని బుధవారం ఉదయం 10:30 గంటలకు రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ చక్రవర్తి తెలిపారు.

జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తాం

'ఈనాడు-ఈటీవీ' ముఖాముఖిలో కలెక్టర్, ఎస్పీ

ఈనాడు, పుట్టపర్తి

అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని శ్రీసత్యసాయి జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తామని **కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్** పేర్కొన్నారు. వీరు ఈఏడాది సెప్టెంబరులో బదిలీపై జిల్లాకు వచ్చారు. ప్రజాసంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు మీకోసం..

1. మీరు గుర్తించిన ప్రధాన సమస్యలేంటి?
2. కొత్త సంవత్సరంలో మీ ప్రణాళికలు
3. లక్ష్యాలు నిర్దేశించుకున్నారా?
4. కొత్త కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారా?
5. ప్రజల నుంచి కోరుకునే సహకారం?

1 **కలెక్టర్:** జిల్లాలో వర్షపాతం తక్కువ ఉండటంతో నీటి సమస్య ఉంది. హాస్టళ్లలో వార్డెన్ల పర్యవేక్షణ కొరవడింది. బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయి. ఉపాధి మెరుగుపడాల్సి ఉంది.

2 గుర్తించిన ప్రధాన సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం. హాస్టళ్లకు సంబంధించి మండలానికో ప్రత్యేక అధికారిని నియమించి పిల్లలకు సౌకర్యాలు మెరుగుపరచడం. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి క్లినిక్‌లు కొనసాగిస్తాం. నిర్ణీత గడువు లోగా పరిష్కారమయ్యేలా చూస్తాం. 14 పరిశ్రమల స్థాపన పనులను మొదటి నెలలోనే చేపడతాం.

3 అక్టోబరు చివరి నాటికి కోటి మొక్కలు నాటాలని నిర్ణయించాం. రైతుల ఆదాయం రెట్టింపయ్యేలా కొత్తరకం వంగడాలు, బిందు సేద్యానికి ప్రాధాన్యం. పరిశ్రమల కోసం 30 వేల ఎకరాలు సేకరించాలన్నది లక్ష్యం. ఇప్పటికే పదివేల ఎకరాలు సేకరించాం. పదో తరగతి ఫలితాలను 73 నుంచి 85 శాతానికి తీసుకురావడానికి కృషి చేస్తాం.

4 బాల్య వివాహాలను నిరోధించడానికి 'మేము సైతం' పేరుతో గ్రామ కమిటీలను పెట్టి 18 ఏళ్లు వచ్చే వరకు పిల్లలకు పెళ్లి చేయమని తల్లిదండ్రులతో అఫిడవిట్ తీసుకుంటాం. రోడ్డు ప్రమాదాల నివారణకు 18 నుంచి 'నో హెల్మెట్.. నో ప్యూయల్' అమలు చేస్తాం. నీటి సంరక్షణకు 'మన పల్లె.. మన నీరు' తదితర కార్యక్రమాలు చేపడతాం.

5 అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో బాధ్యతగా భాగస్వాములవ్వాలి. ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ అందుబాటులో ఉందన్న విషయం గుర్తించుకోవాలి. రెవెన్యూ సమస్యల్లో కొన్ని జటిలం ఉండొచ్చు. ఆ సమయంలో కొంత సంయమనం పాటించాలి.

1 **ఎస్పీ:** కర్ణాటక ప్రాంతం దగ్గరగా ఉండటంతో అంతర్రాష్ట్ర నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రధానంగా కదిరి, హిందూపురం, ధర్మవరం ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటున్నాయి. రోడ్డు ప్రమాదాలు, ఐదారు ప్రాంతాల్లో జూదశిబిరాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించాం.

2 ప్రజలకు పోలీసులపై సదాభిప్రాయం వచ్చేలా పని చేస్తాం. రౌడీయిజం అనేది వినపించకుండా చేస్తాం. మహిళలకు రక్షణ కల్పించడం, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయాలి. సాంకేతిక ఆధారిత బందోబస్తుతో సత్ఫలితాలు సాధించడం.

4 మహిళా రక్షణ కోసం 'మీభద్రత.. మా బాధ్యత' కార్యక్రమాన్ని చేపడుతున్నాం. 'వారధి' కార్యక్రమంతో ప్రొజెక్టర్ల ద్వారా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. సున్నిత సమస్యలు తలెత్తకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో అన్నివర్గాలతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం.

5 పోలీసులను చూసి భయపడాల్సిన అవసరం లేదు. పోలీసు మంచివాళ్లకు మిత్రుడు.. చెడ్డవాడికి శత్రువు. కుల, మత, రాజకీయ ద్వేషాలతో గొడవలకు పాల్పడకుండా ఉండాలి.

రేపటి నుంచి రైళ్ల వేళల్లో మార్పులు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం మీదుగా నడిచే పలు రైళ్ల వేళల్లో మార్పులు చేశారు. మారిన రైలువేళలు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయని స్టేషన్ మేనేజర్ మాసినేని అశోక్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. యశ్వంతపూర్-మచిలీపట్నం మధ్య నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ 17212 గతంలో అనంతపురానికి సాయంత్రం 18.38 గంటలకు చేరుకునేది. రైలు సాయంత్రం 4.28 గంటలకు చేరుకొని 4.30 గంటలకు మచిలీపట్నం బయలుదేరుతుంది.

★ బెంగళూరు నుంచి కల్‌బురిగికి వెళ్లే 22232 వందేభారత్ రైలు గతంలో సాయంత్రం 5.58 గంటలకు అనంతపురానికి చేరుకునేది. ఇకపై 5.33 గంటలకు అనంతపురానికి చేరుకొని 5.35 గంటలకు కల్‌బురిగికి కదులుతుంది. బెంగళూరు నుంచి దిల్లీకి వెళ్లే 12627 రైలు అనంతపురం నుంచి రాత్రి 11.30 గంటలకు బయలుదేరేది. ఈ రైలు ఇకపై 11.15 గంటలకు తిరుపతి నుంచి కదిరి దేవరపల్లికి వెళ్లే 57405 అనంతపురంలో 6.30 గంటలకు బదులుగా 6 గంటలకే బయలుదేరుతుంది. ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే 17216 రైలు గతంలో అనంతపురం నుంచి సాయంత్రం 5.55 గంటలకు కాకుండా 6.20 గంటలకు బయలుదేరుతుంది. బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే 18464 రైలు గతంలో అనంతపురం నుంచి సాయంత్రం 6.15 గంటలకు కదిలేది. ఇకపై 6.30 గంటలకు బయలు దేరుతుంది. తిరుపతి నుంచి గుంతకల్లుకు వెళ్లే 57403 రైలు గతంలో అనంతపురం నుంచి 12.50 గంటలకు కాకుండా. ఇకపై 1.50 గంటలకు బయలుదేరుతుంది. గుంతకల్లు నుంచి నుంచి తిరుపతికి వెళ్లే 57404 రైలు ఉదయం 9.15 గంటలకు బదులుగా 9.00 గంటలకు అనంతపురంలో బయలు దేరుతుంది.

ఇసుక అక్రమ రవాణాపై ఆరా

గోరంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బూదిలి సమీపంలో ప్రవహించే చిత్రావతి నదిలో ఇటీవల ఇసుక అక్రమ రవాణా భారీగా జరుగుతుండడంతో రైతులు సోమవారం కలెక్టర్‌కు ప్రజాఫిర్యాదుల కార్యక్రమంలో వినతి ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం తహసీల్దార్ మారుతిప్రసాద్ చిత్రావతి నదిని పరిశీలించారు. ఎక్కడి నుంచి ఏఏమార్గాల్లో ఇసుక తరలిస్తున్నారని ఆరా తీశారు. తరలించడానికి వీల్లేకుండా ఆప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దారులను తవ్వించారు. ముఖ్యంగా బూదిలి, పాపిరెడ్డిపల్లి, రామన్నపల్లి, తండా, బూడిదగడ్డపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు ఫిల్టర్‌బోర్లు వేసుకుని వివిధ రకాల పంటలు సాగుచేసుకుంటున్నారు. ఇసుక తరలించడం ద్వారా తమబోర్లు ఎండిపోతాయని వారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

పీజీఆర్ఎస్ శిక్షణలో భాగంగా ఫిర్యాదులు నమోదు చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

ప్రజాదర్బార్‌పై ప్రత్యేక దృష్టి

☛ పీ4, స్వర్ణాంధ్రపై కార్యాచరణ ☛ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక కార్యాలయం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. సంక్షేమం-అభివృద్ధి సాధనే ధ్యేయంగా ప్రత్యేక దృష్టి సారించింది. అనంత జిల్లాలో ఎనిమిది, శ్రీసత్యసాయి జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక కార్యాలయాలను నెలకొల్పనుంది. ఇప్పటికే అక్కడక్కడ ప్రత్యామ్నాయ కార్యాలయాల్లో ప్రాథమిక పనులు మొదలయ్యాయి. నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక(సీవీఏపీ) కమిటీలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఛైర్మన్‌గా, ఆ నియోజకవర్గ ప్రత్యేక అధికారి కన్వీనర్‌గా, సభ్యులుగా ఆ ప్రాంత మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ, ఇతర అన్ని శాఖల డివిజన్,మండల అధికారులు ఉంటారు. ఎక్కడికక్కడ స్థానిక ప్రజాప్రతినిధులకు సైతం భాగస్వామ్యం కల్పించారు. ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి పెట్టనున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు తమ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'తోపాటు పీ4, స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమాలపై ఈ కమిటీ శ్రద్ధ చూపించనుంది. క్షేత్ర స్థాయిలో ప్రతి శాఖలో లోపాలు, అభివృద్ధి, సంక్షేమం, అర్జీలు.. పురోగతి.. తదితర ప్రగతి సూచికలను పరిగణలోకి తీసుకోనున్నారు.

అధికారిక కార్యాలయం

ఎమ్మెల్యేలకు నియోజకవర్గ కార్యాలయాలు, క్యాంపు కార్యాలయాలు.. వంటి పేర్లతో ఎక్కడిక్కడ ఉన్నాయి. ఇందులోనే రెండు మాసాలుగా 'ప్రజాదర్బార్' పేరుతో ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా అధికారిక కార్యాలయాన్ని నెలకొల్పుతారు. గ్రామ/వార్డు సచివాలయాలను కొన్ని చోట్ల ఎంపిక చేసుకున్నారు. మరికొన్ని చోట్లా ప్రత్యేక భవనాలను తీసుకుంటున్నారు. ఇక్కడి నుంచే సదరు సీవీఏపీ కమిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.

ప్రత్యేక సామగ్రి సరఫరా

ఆయా జిల్లాల జేసీల సారథ్యంలో టెండర్లను ఆహ్వానించి ప్రతి నియోజకవర్గ కేంద్ర కార్యాలయానికి ప్రత్యేక సామగ్రిని సరఫరా చేశారు. ఇందులో కంప్యూటర్లు ఐదు, ల్యాప్‌టాప్ ఒకటి, ప్రింటర్ ఒకటి, అల్మారా, కుర్చీలు ఉన్నాయి. టేబుళ్లను స్థానికంగా కొనుగోలు చేసుకోడానికి అనుమతి ఇచ్చారు.

సిబ్బంది నియామకం

ఈ కార్యాలయానికి ప్రత్యేకంగా ఏడుగురిని సిబ్బందిని నియమించారు. ఆయా అసెంబ్లీ ప్రాంతాల పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయాల నుంచి ఐదు మంది ఉద్యోగులను డిప్యుటేషన్‌పై తీసుకున్నారు. రాష్ట్ర, కేంద్రం నుంచి యంగ్ ప్రొఫెషనల్, స్థానికంగా సాంకేతిక నిపుణుడిని నియమించారు. మొత్తంగా ఏడుగురు కార్యాలయంలో పని చేస్తారు. ఇప్పటికే సచివాలయాల ఉద్యోగులకు పీజీఆర్ఎస్ విధానంపై అనంత కలెక్టరేట్‌లో శిక్షణ ఇస్తున్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చే అర్జీలను ఎలా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి, వాటి పరిష్కారం, సంబంధిత శాఖలకు పంపించే విధానం.. వంటి వాటిపై తర్ఫీదు ఇస్తున్నారు.

అలరించిన సాయి సంగీత వందనం

పుట్టపర్తి, న్యూస్‌టుడే : సాయి నీవు అందించిన విద్యాబోధన, ఆధ్యాత్మిక, సేవభావంతో ఉన్నతికి చేరుకున్నాం.. సమాజసేవలో భాగస్వాములు అవుతామని సంగీతగానంతో భక్తులకు తెలియజేశారు. సత్యసాయి పూర్వవిద్యార్థులు సాయిసన్నిధిలో నూతన ఏడాది వేడుకలను నిర్వహించడానికి వేలాది మంది ప్రశాంతినిలయం చేరుకున్నారు. మంగళవారం సాయికుల్వంత్ మందిరంలో సంగీత కళాశాల పూర్వవిద్యార్థులు 'సాయి సంగీత వందన' సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సంప్రదాయాల సుసంపన్నమైన సంగమంలా సంగీత విభావరి సాగింది.

సంగీత కచేరీ నిర్వహిస్తున్న సాయి పూర్వ విద్యార్థులు

(c) eenadu

జిల్లాస్థాయి ఈఎస్ఎల్-2025 క్రికెట్ విజేతలు ఎస్ఎస్‌జీఎస్, ఎస్ఎస్‌బీఎన్

ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో నిర్వహించిన జిల్లాస్థాయి ఈఎస్ఎల్-2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్‌గా సీనియర్ విభాగంలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు, జూనియర్ విభాగంలో అనంతపురం ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల జట్టు నిలిచాయి. మంగళవారం రాయలసీమ క్రికెట్ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీల్లో ఆ జట్లు పోరాడి గెలిచాయి. ఈసారి రెండు విభాగాల్లో ఫైనల్ పోటీలు అద్భుతం ఆసక్తిగా సాగాయి. సీనియర్ విభాగంలో కొత్త జట్టు టైటిల్ సొంతం చేసుకోగా... జూనియర్ విభాగంలో పాత ఫలితమే పునరావృతమైంది.

ఐదు పరుగుల తేడాతో ఎస్ఎస్‌జీఎస్ గెలుపు

సీనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు అనంతపురం ఎస్కే డిగ్రీ కళాశాల జట్టుపై 5 పరుగుల తేడాతో నెగ్గింది. టాస్ గెలిచిన గుంతకల్లు జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 15 ఓవర్లలో 5 వికెట్లకు 115 పరుగులు చేసింది. బ్యాటర్లు పి.నీలేంద్ర (51; 32 బంతుల్లో), ఎం.షాహిద్ (34; 26 బంతుల్లో)లు విజృంభించడంతో మూడంకెల స్కోరు చేసింది. అనంతరం 116 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన ఎస్కే డిగ్రీ కళాశాల జట్టు 72 పరుగుల వరకు వికెట్ కోల్పోకుండా ఓపెనర్లు చక్కటి భాగస్వామ్యం నెలకొల్పారు. భువనేశ్వర్ (38), ప్రశాంత్ (30) జోడీ ఔట్ కాగానే మ్యాచ్ మలుపు తిరిగింది. అప్పటి వరకు విజయం దిశగా పయనిస్తున్న జట్టు ఒక్కసారి ఓటమి అంచుల్లో పడింది. తర్వాత వచ్చిన బ్యాటర్లు అలా వచ్చి ఇలా పెవిలియన్ చేరారు. చివరి ఓవర్‌లో విజయానికి కావాల్సిన 6 పరుగులు చేయలేక వికెట్లు సమర్పించుకున్నారు. ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్‌గా పి.నీలేంద్ర నిలిచాడు. ఫైనల్లో అత్యధిక పరుగులు చేయడమే కాకుండా ఒక వికెట్ కూడా తీశాడు. గుంతకల్లు బౌలర్లలో షాహిద్, ఇజాజ్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి మ్యాచ్ ఫలితాన్ని మార్చేశారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

పి.నీలేంద్ర (51; 32 బంతుల్లో, ఒక వికెట్)

భానుప్రసాద్ (4 వికెట్లు)

జూనియర్ విభాగంలో అదే ఫలితం పునరావృతం

జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల జట్టు 14 పరుగుల తేడాతో శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల జట్టుపై అతికష్టంపై నెగ్గింది. టాస్ గెలిచిన ఎస్ఎస్‌బీఎన్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 15 ఓవర్లలో 6 వికెట్లకు సరిగ్గా 100 పరుగులు చేసింది. బ్యాటర్లు గణేష్‌నాయక్ (33) రాణించడంతో ఆ మాత్రం స్కోరు లభించింది. సత్యసాయి జట్టు బౌలరు ఈశ్వర్ 3 వికెట్లు కూల్చాడు. ఎక్స్‌ట్రాల రూపంలో 39 పరుగులు రావడం ఎస్ఎస్‌బీఎన్ జట్టుకు కలిసొచ్చింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన శ్రీ సత్యసాయి జట్టు ఓవర్‌కు ఒక వికెట్ చొప్పున 9.5 ఓవర్లలోనే పది వికెట్లు కూలాయి. చివర్లో బన్నీ (31) విజయంపై ఆశలు రేకెత్తించినా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఎస్ఎస్‌బీఎన్ బౌలరు భానుప్రసాద్ 4 వికెట్లు కూల్చడంతో ఫలితం తారుమారైంది. ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్‌గా భానుప్రసాద్ నిలిచాడు. ఎస్ఎస్‌బీఎన్ జట్టు ఆరోసారి ఈఎస్ఎల్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఉదయం ఫైనల్ పోటీలను ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ పి.సాయికృష్ణ ప్రారంభించారు. ఇలాంటి టోర్నీల్లో ఆడితే క్రీడాకారులకు మంచి అవకాశాలు దక్కుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

సీనియర్స్ విభాగంలో రన్నరప్ ట్రోఫీని అందుకుంటున్న ఎస్‌కే డిగ్రీ కళాశాల జట్టు..

పట్టుదలతో ఐపీఎల్‌కు ఆడాలి

క్రికెట్‌లో ఐపీఎల్ పోటీలకు ఎంపిక కావాలంటే కఠోర సాధన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉండాలని అనంతపురం ఏఎస్పీ ఇలియాజ్ బాషా పిలుపునిచ్చారు. ఐపీఎల్ ద్వారానే ఎంతోమంది క్రీడాకారులు భారత జట్టులో స్థానం సాధించారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో నిర్వహించిన జిల్లాస్థాయి ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రికెట్‌లో స్టార్ కావాలంటే సాదాసీదాగా ఆడితే ప్రయోజనం లేదు. ఎదగాలన్న కసి, పట్టుదల ఉండాలన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ టీవీ చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించాలన్న లక్ష్యంతో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న అంచనాలు ఈ పోటీలతో నిజమయ్యాయని ఆయన పేర్కొన్నారు. పాఠకులకు మంచి వార్తలు అందించడమే కాకుండా రామోజీ గ్రూపు సంస్థలు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. క్రీడాకారులు గెలుపోటములు ముఖ్యం కాదని పాల్గొనడమే ప్రధానమన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం సాయినాథ్‌రెడ్డి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, పీడీలు శ్రీరామ్‌రెడ్డి, శ్రీనివాసనాయక్, బాలు క్రీడాకారులు పాల్గొని ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. గత వారం రోజులుగా జరిగిన ఈ పోటీలు మంగళవారంతో విజయవంతంగా ముగిశాయి.

శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల జట్టుకు జూనియర్ విభాగంలో రన్నరప్ ట్రోఫీని అందిస్తున్న అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

హర్షిత

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

కెరీర్ ఎగ్జిబిషన్‌లో 248 నమూనాల ప్రదర్శన

రాష్ట్ర స్థాయికి 13 ఎంపిక

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రం అందిస్తున్న ఏపీసీ దేవరాజ్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి వాటిని అందుకునే ప్రయత్నం చేయాలని సమగ్రశిక్ష ఏపీసీ దేవరాజ్ పేర్కొన్నారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి కెరీర్ గైడెన్స్ ప్రదర్శనలో 13 విభాగాలకు సంబంధించి 248 నమూనాలు ప్రదర్శించారు. ప్రతివిభాగం నుంచి మొదటి బహుమతి పొందిన 13 మంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. మొదటి, మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ చాయేంద్ర, ఫైనాన్స్ అధికారి ఆనంద్, జీసీడీవో అనిత, జిల్లా సైన్సు అధికారి తనూజ్ కుమార్, వృత్తి విద్య సమన్వయకర్త మధు, హెల్త్ కౌన్సిలర్ మనోహర్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపికైనవి ఇవే..

● ఆరోగ్య పరిరక్షణ విభాగంలో జడ్పీహెచ్ఎస్ బాలికలు, పెనుకొండ, ● వ్యవసాయం : ఎంజేపీ-2, రొద్దం, ● ఇంజినీరింగ్ : కేజీబీవీ, గోరంట్ల, ● బ్యాంకింగ్ : కేజీబీవీ, కదిరి, ● పబ్లిక్ సెక్టార్ : జడ్పీహెచ్ఎస్ చాలకూరు, ● విద్య : గురుకుల పాఠశాల, అమరాపురం, ● స్కిల్ ట్రేడ్స్ : కేజీబీవీ, రొద్దం, ● పర్యాటకం : జడ్పీహెచ్ఎస్ హేమావతి, ● మీడియా : జడ్పీహెచ్ఎస్ దేమకేతేపల్లి ● వృత్తి విద్య : జడ్పీహెచ్ఎస్, కనగానపల్లి, ● ప్రభుత్వ సేవలు : కేజీబీవీ, పరిగి, ● పోస్టర్ తయారీ : కేజీబీవీ, బత్తలపల్లి, ● డిఫెన్స్ పోలీస్ : జడ్పీహెచ్ఎస్, దేమకేతేపల్లి

EENADU Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

FOR SALE
Guntakal, Automatic Car Washing, Manual Washing Machine 60 20 Iron Shed 7ft Black Bandalu All items in ready-to-use Good condition Immediate sale- Only Genuine Buyers. ✆ 9491330012

REAL ESTATE
అనంతపురంటౌన్‌లో టవర్‌క్లాక్ దగ్గర కమలానగర్ నందు DCMS రోడ్లో 5 అంతస్థుల కమర్షియల్‌బిల్డింగ్ అమ్మకానికి కలదు. స్థలం 10 సెంట్లు. 17,000 Sqf సెల్లార్ పార్కింగ్ కలదు. బాడుగలు నెలకు 5 లక్షలు. ✆ 9948266888

FLAT FOR SALE
నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111.

PLOT FOR SALE
హిందూపురంలో వెల్‌డెవలప్ ఓపెన్ ప్లాట్స్ బెంగళూరు రోడ్‌లో, లేపాక్షి రోడ్‌లో, సేవమందిర్ రోడ్‌లో కావాలనుకునే వారు 8143917999కి కాల్ చేయ్యండి.

JOBS
ATP టౌన్ నందు పనిచేయుటకు యువతి యువకులు అర్జెంటుగా కావలెను. Q: 10th to Degree Cell: 9703131570.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలోనే తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

నేరనియంత్రణే లక్ష్యం

జిల్లా వార్షిక నేరాల నివేదిక వెల్లడించిన ఎస్పీ

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, అదనపు ఎస్పీ అంకితా సురానీ

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: గతేడాదితో పోలిస్తే శ్రీసత్యసాయి జిల్లాలో రెండు శాతం నేరాలు పెరిగాయని ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ అంకితా సురానీతో కలిసి 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నేరాల నివేదికను వెల్లడించారు. జిల్లాలో ఇప్పటికే మట్కా, జూదం, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపామన్నారు. జూదానికి సంబంధించి ఆయా కేసుల్లో నిందితుల వద్ద నుంచి రూ.52,04,473 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేరాలకు అడ్డుకట్టవేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్లకు అధునాతన డ్రోన్లను అందజేశామన్నారు. 2026లో అన్ని రకాల నేరాల నియంత్రణే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

2025లో సాధించిన పురోగతి

హిందూపురం బ్యాంక్ దొంగతనం కేసులో నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 5.5 కిలోల బంగారాన్ని స్వాధీనం చేశామన్నారు. రైతులను మోసం చేసి రూ.300 కోట్లు కాజేసిన దాల్‌మిల్ సూరిని అరెస్ట్ చేసి పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు వివరించారు. శ్రీసత్యసాయిబాబా శతజయంతికి హాజరైన ప్రముఖులకు పటిష్ఠమైన భద్రత కల్పించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందామన్నారు. ధర్మవరంలో జరిగిన హత్యకేసు ఛేదనకు గాను డీజీపీ నుంచి ఏబీసీడీ పురస్కారం అందుకున్నామని ఎస్పీ తెలిపారు.

గాయాల కేసులు	894
మహిళలపై నేరాలు	825
ఆస్తి తగాదాలు	411
రోడ్డు ప్రమాదాలు	549
వాహన నిబంధనల ఉల్లంఘన	23,429
సైబర్ నేరాలు	22
ఆర్థిక..	215
జూదం..	536

శక్తి బృందాలతో భరోసా

మహిళలపై నేరాలు పెరిగిన నేపథ్యంలో నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. శక్తి బృందాలతో మహిళలకు, బాలికలకు, వారి తల్లిదండ్రులకు ప్రతి గ్రామంలోనూ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోక్సో కేసుల్లో త్వరితగతిన విచారణ జరిపి నిందితులకు శిక్షపడేలా చేస్తామన్నారు.

● రోడ్డు ప్రమాదాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ సీఐ నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉచిత న్యాయసాయం

జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్

హిందూపురం, న్యూస్‌టుడే: అర్హులైన వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఉపకారాగారాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ రికార్డులు పరిశీలించి కారాగారంలో నిందితులకు సిద్ధం చేసిన ఆహారం, నిత్యావసర సరకులు, తాగునీరు, ఫిర్యాదుల పెట్టెలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎప్పటి నుంచి ఏఏ నేరాల కింద కారాగారంలో ఉన్నారనే విషయాలు నిందితుల నుంచి తెలుసుకొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని వారు తమకు ఫిర్యాదు చేస్తే ఉచిత న్యాయసహాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా న్యాయస్థానం విడుదల చేసిన టోల్‌ఫ్రీ నంబర్ల గోడప్రచార పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపకారాగారం అధికారి హనుమన్న, న్యాయవాది నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆహార నాణ్యత పరిశీలిస్తున్న జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి

Anantapuramu - Hindupur Urban Development Authority (AHUDA) e-Procurement Tender Notice

Tender Notice No: 09/2025-26/AHUDA, తేది : 30-12-2025 అహుడా పరిధి నందు చేపట్టబోవు పనికి గాను ఆన్లైన్ టెండర్లను స్వీకరించబడును.
తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
అంచనా విలువ : Rs. 10.00 లక్షలు
Mobile No: 8977753725 Vice- Chairperson, AHUDA, Anantapuramu

AP Markfed
Andhra Pradesh State Co-operative Marketing Federation Ltd., DISTRICT OFFICE: D.No: 1-117, Ujwala Villas, Near Indian Petrol bank, Puttaparthy-515134
Phone: 9100797320 e-mail: puttaparthy.markfed@gmail.com
Date : 29-12-2025
ఎపి మార్క్‌ఫెడ్, శ్రీ సత్యసాయి జిల్లా ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాలో కంది కొనుగోలు కేంద్రాల నుండి గోదాముల వరకు కందిని రవాణ చేయుటకు షార్ట్ టెండర్ ప్రకటన ద్వారా ఆసక్తి మరియు అర్హత కలిగిన రవాణదారులను ఆహ్వానించుటమైనది. కాల పరిమితి 7 రోజులు నుండి 30.12.2025 నుండి 06.01.2026వ తేది లోపు టెండర్‌లో పాల్గొనదలచినవారు దరఖాస్తు కొరకు ఎపి మార్క్‌ఫెడ్, శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి కార్యాలయం నందు సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నెంబర్: 9100797320
సం/- జిల్లా మేనేజర్, ఎపి మార్క్‌ఫెడ్, శ్రీ సత్యసాయి జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, అనంతపురము
అర్హత గల అభ్యర్థుల నుండి ఈ క్రింద తెలిపిన పోస్ట్‌లకు గాను తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
ప్రచురణ నెం. యస్.ఏ2/1477/వాటర్ అనలిస్ట్/2012 తేది. 29-12-2025

వ.సంఖ్య	పోస్ట్	విద్యార్హతలు	అనుభవము	గౌరవ వేతనం
1.	డిస్ట్రిక్ట్ లెవెల్ కన్సల్టెంట్ (WQM)	పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో కెమిస్ట్రీ / మైక్రో బయాలజీ మరియు కంప్యూటర్ నాలెడ్జి కలిగి ఉండాలి	గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ప్రయోగశాల నందు నీటి విశ్లేషణలో 5 నుండి 8 సంవత్సరముల అనుభవము కలిగి ఉండాలి	రూ. 35,000/-

ఆసక్తి గల అభ్యర్థుల దరఖాస్తులు (సర్టిఫికేట్లు గెజిటెడ్ అధికారిచే ద్రువీకరించి) ఈ కార్యాలయమునకు తేది: 12-01-2026 సాయంత్రం 5 గంటల లోపు వ్యక్తిగతంగా (లేదా) పోస్ట్ ద్వారా గానీ సమర్పించవలెను. పై నిర్ణీత గడువులోపు అందని మరియు ఇంతకు మునుపు సమర్పించిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోనబడవు. అందిన దరఖాస్తులలో విద్యార్హతలు, అనుభవము మరియు ముఖాముఖి ప్రాతిపదికన సెలక్షన్ కమిటిచే అభ్యర్థుల ఎంపిక చేయబడును. ఈ ఎంపిక ప్రక్రియ నిలుపుదల చేయుటకు (లేదా) కొనసాగించుటకు ఈ క్రింద తెలిపిన అధికారి గారికి పూర్తి అధికారము కలదు.
Sd/- పర్యవేక్షక ఇంజనీర్ గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ వలయము, అనంతపురము.

సేవాతత్పరుడు ఏఎం లింగన్న

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: సమాజ హితం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి, సేవాతత్పరుడు ఏఎం.లింగన్న అని, ఆయన ఆశయ బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సేవామందిర్‌లో సంస్థ అధ్యక్షుడు కేటీ శ్రీధర్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులను చేరదీసి వారికి విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా వారి భవిష్యత్తును బంగారు బాట చేసేందుకు ఏఎం.లింగన్న విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శివనంది అవార్డు గ్రహీత కె.రామలింగప్పను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసిరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్స్, కేబీ రామలింగప్ప, శ్రీనివాసులు, ఆంధ్రోపన్యాసకులు డా.బి.నారాయణ, విశిష్ట అతిథులు దత్తులూరి బాబుబాలాజీ, దత్తులూరి రామలాలిత్య, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, శేషాచలం, ఉపాధ్యాయులు రామలింగయ్య, కురుబ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, బాలాజీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

సహ్యాద్రి సిందూర బియ్యం

● సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సమస్య- సమాధానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** నంబరు : 62812 84235కు ఫోన్‌చేసి తగిన సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : సెనగ పంటకు రబ్బరు పురుగులు ఆశించి, పంటను దెబ్బతీస్తున్నాయి. ఈ పురుగులను ఎలా నివారించాలి.

- బోగేశ్వరరెడ్డి, రేగడికొత్తూరు

సమాధానం : సెనగ పంటకు ఆశించిన రబ్బరు పురుగులను నివారించడానికి రైతులు వెంటనే క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మీ.లీ చొప్పున లీటరు నీటికి పిచికారీ చేస్తే తెగులును అదుపు చేయవచ్చు.

సమస్య : మామిడి తోటలో అధిక దిగుబడులు సాధించాలంటే ఎరువుల యాజమాన్యం ఎలా చేపట్టాలి. **- రామకృష్ణ, రేకులకుంట**

సమాధానం : ఐదేళ్ల వయసున్న మామిడి చెట్లకు 2 కిలోల యూరియా, 6 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 1.5 కిలోల యూరేట్ ఆఫ్ పోటాష్, సేంద్రియ ఎరువులు కూడా వేయాలి. తద్వారా అధిక పూత, పిందె వచ్చి ఆశించిన దిగుబడి వస్తుంది.

రైతేరాజు

రసం పీల్చు పురుగులను కట్టడి చేద్దామిలా..

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జిల్లాలో జామ తోటలు సాగు చేస్తున్న రైతులు రసం పీల్చు పురుగును సమర్థంగా అరికడితే అధిక లాభాలు పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. పంటకు ఆశించిన రసం పీల్చు పురుగులు ఆకులు, చిగురు భాగంలో రసం పీల్చడం కారణంగా ఎండిపోతాయన్నారు. ఈ తెగులు నివారణకు రైతులు ప్రొఫినోఫాస్ 2 మి.లీ, ఎసిఫేట్ 2 గ్రాములు, ఇమిడాక్లోప్రిడ్ 0.5 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే తెగులుని అదుపు చేయవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

చిట్కా

జంతులూరు వద్ద సాగవుతున్న జామతోట

వ్యవసాయానికి అనుబంధం.. కోళ్ల పెంపకం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : పంటలు సాగు చేసినా నష్టాలు వస్తుండడంతో వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న కోళ్ల పెంపకం వైపు మహిళా రైతు మొగ్గు చూపారు. కళ్యాణదుర్గం మండలం భట్టువానిపల్లికి చెందిన స్వాతి బ్రాయిలర్ కోళ్ల పెంపకంతో అధిక లాభాలు గడిస్తున్నారు. స్వల్ప కాలంలోనే కోళ్లను పెంచుతూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు.

షెడ్‌లో ఉన్న బ్రాయిలర్ కోళ్లు

● సొంత వ్యవసాయ క్షేత్రంలో ఎకరా విస్తీర్ణంలో రూ.33 లక్షలు వెచ్చించి రెండేళ్ల కిందట షెడ్ ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి బ్రాయిలర్ కోళ్ల పెంపకం చేపడుతున్నారు. వీహెచ్ఎల్ ఎన్‌కోబ్ కంపెనీ సహకారంతో 9 వేల నుంచి 10 వేల వరకు కోడి పిల్లలను, దాణా సమకూర్చుకున్నారు. కోడి 2-3 కిలోల బరువు వరకు ఉంటాయి.

● వరి పొట్టుకు, కూలీలకు, సంరక్షణకు పదివేల కోళ్ల పెంపకం కోసం రూ.1.10 లక్షలు వెచ్చించారు. కోడిపిల్ల 35 గ్రాములు ఉంటుంది. అది 45 రోజులకే 2-3 కిలోల బరువు పెరుగుతుంది. ఒకసారి ఖర్చులు పోను రూ.60-90వేల వరకు లాభం ఉంటుంది. కోడిపెంటను వ్యవసాయ తోటలకు ఎరువుగా వేసుకుంటున్నారు. కోళ్ల అనారోగ్యం బారిన పడితే కంపెనీ వారు వచ్చి వాటికి చికిత్సలు అందిస్తారు. కోళ్లను వారే తీసుకెళ్తారు. దీంతో రవాణా ఖర్చులు మిగులుతాయి. కోళ్ల పెంపకంతో మంచి ఆదాయాన్ని పొందుతున్నారు.

నష్టాల నుంచి బయటపడ్డా - స్వాతి, మహిళా రైతు

గతంలో పలు రకాల పంటలు సాగు చేసి రూ.లక్షలు నష్టపోయా. బంధువులు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన సమయంలో కోళ్ల పెంపకంపై ఆరా తీసి ఈ వైపు మొగ్గు చూపా. భర్త రామ్మోహన్‌తో కలిసి వ్యవసాయానికి అనుబంధంగా ఉంటున్న కోళ్ల పెంపకం చేపట్టా. రెండేళ్ల నుంచి పెంపకం చేపడుతున్నాను. స్వల్ప కాలంలోనే లాభాలు రావడంతో నష్టాల నుంచి బయటపడ్డా.

ఏఎస్ఏ మహిళా క్రికెట్ కప్ సదరన్ స్ట్రైకర్ జట్టుకే

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఏఎస్ఏ మహిళా టీ20 క్రికెట్ పోటీల్లో సదరన్ స్ట్రైకర్ యూఎస్ఏ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. మంగళవారం అనంత క్రికెట్ మైదానంలో జరిగిన ఫైనల్ పోటీలో ఆ జట్టు ఏఎస్ఏ జట్టుపై 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఏఎస్ఏ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 127 పరుగులు చేసింది. బి.నేహా (53), అర్షియా (49)లు చక్కటి బ్యాటింగ్‌తో అలరించారు. తర్వాత బ్యాటింగ్ చేసిన సదరన్ జట్టు 18 ఓవర్లలో 2 వికెట్లు చేజార్చుకుని లక్ష్యాన్ని ఛేదించింది. గీతిక (41) మరోసారి బ్యాటింగ్‌లో కదంతొక్కి జట్టును గెలిపించింది. ఐదురోజులుగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ టీసీ దీపిక, అంతర్జాతీయ క్రికెటర్ బి.అనూష, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సర్దార్, కోశాధికారి మురళీకృష్ణ, ఆర్డీటీ డైరెక్టర్ బి.నాగప్ప, ఏడీసీఏ సభ్యులు టీవీ చంద్రమోహన్‌రెడ్డి, ఎం.రామలింగారెడ్డి, ఎం.శ్రీవాస్‌రెడ్డి, ఏఎస్ఏ గ్రాస్‌రూట్ మేనేజరు వంశీకృష్ణ, ఏఎస్‌వీ ఆపరేషన్స్ మేనేజరు శ్రీదేవి పాల్గొన్నారు. అంధుల క్రికెట్‌లో కెప్టెన్‌గా వ్యవహరించి భారత జట్టును విజయపథంలో నడిపిన దీపికాకు రూ.లక్ష చెక్కును అందజేశారు. శాలువా కప్పి ఆమెను ఘనంగా సత్కరించారు.

ట్రోఫీ అందుకున్న సదరన్ స్ట్రైకర్ జట్టు సభ్యులు

రన్నరప్‌గా ఏఎస్ఏ జట్టు

(c) eenadu

యూటీఎఫ్ మాదిరి ప్రశ్నపత్రాల పంపిణీ

మోడల్‌పేపర్స్ అందజేస్తున్న యూటీఎఫ్, కూటమి నాయకులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీబాలికల ఉన్నతపాఠశాల, జడ్పీసెంట్రల్ ఉన్నత పాఠశాల, ఏపీగిరిజన బాలికల గురుకులం, ఎంజేపీ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు కూటమి నాయకుల సహకారంతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మాదిరి ప్రశ్నపత్రాల (మోడల్ పేపర్స్) పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మాధవనాయుడు, రామకృష్ణ, శ్రీనివాసులు, ఎంఈవో సుధాకర్, యూటీఎఫ్ నాయకులు సుధాకర్, నారాయణస్వామి, నబి, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

అలరించిన విష్ణు సహస్రనామ పఠనం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని మెయిన్‌బజార్‌లో ఉన్న పేట వెంకటరమణస్వామి ఆలయం ఆవరణలో మంగళవారం 'పురం' మహిళా మండలి నిర్వాహకురాలు, ఆధ్యాత్మిక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు విష్ణుసహస్ర నామ పారాయణం పఠించారు. స్వామి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడు ఆసక్తిగా తిలకించారు.

పారాయణంలో మహిళా మండలి సభ్యులు

చదువులో మేటి.. క్రీడల్లో సత్తాచాటి

రాష్ట్రస్థాయిలో శిరివరం విద్యార్థుల ప్రతిభ

లేపాక్షి, న్యూస్‌టుడే: క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది. విద్యార్థుల ఆసక్తి ఉన్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం వరంగా మారింది. రిజర్వేషన్ కల్పిస్తుండటంతో విద్యార్థుల్లో క్రీడలపట్ల ఆసక్తి పెరుగుతోంది. విద్యార్థుల ఆసక్తిని గుర్తించి పాఠశాలల ప్రత్యేక శిక్షణ ఇస్తుండటంతో చదువుతో పాటు క్రీడల్లోనూ కొందరు రాణిస్తున్నారు. లేపాక్షి మండలం శిరివరం ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీల్లోనూ పాల్గొని పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు.

వ్యాయామ ఉపాధ్యాయురాలిని అవుతా

జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్నా. తల్లిదండ్రులు అరుణ, ఆది నారాయణలు కూలీ పనులు చేసుకుంటూ నన్ను చదివిస్తున్నారు. పీడీ సంపత్‌కుమార్ ప్రోత్సాహంతో నెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటా. భవిష్యత్తులో క్రీడాకోటాలోనే వ్యాయామ ఉపాధ్యాయుడినై నిరుపేద విద్యార్థులకు ఉచితంగా క్రీడల్లో శిక్షణ ఇస్తా. **-పవిత్ర**

రైల్వేలో ఉద్యోగమే లక్ష్యం

తిరుమలదేవరపల్లి నుంచి రోజూ పాఠశాలకు సైకిల్‌పై వస్తాను. 9వ తరగతి చదువుతున్న తన తల్లి మీనాక్షమ్మ అంగన్‌వాడీ కార్యకర్త, తండ్రి సుధాకర్ మగ్గం పనికి హిందూపురానికి వెళ్తాడు. నెట్‌బాల్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటా. క్రీడల్లో రాణించి రైల్వేలో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. **-శుభశ్రీ, 9వతరగతి, తిరుమలదేవరపల్లి**

జాతీయ స్థాయిలో ఆడతా

మాది గోపిందేవరపల్లి. 9వ తరగతి చదువుతున్నా. తల్లిదండ్రులు రాధ, ఆదెప్ప కూలీ పనులు చేస్తూ నన్ను చదివిస్తున్నారు. వెయిట్ లిఫ్టింగ్ అంటే ఎంతో ఇష్టం. నా ఆసక్తిని గుర్తించి ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, వ్యాయామోపాధ్యాయుడు సంపత్ కుమార్‌లు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జాతీయస్థాయి పోటీల్లో ఆడటమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. **-మైత్రి, 9వతరగతి, గోపిందేవరపల్లి**

సమకాలీన అంశాలపై పట్టు సాధించాలి

మడకశిర, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్న వయసు నుంచే సమకాలీన అంశాలపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు శకుంతల సూచించారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు పెట్టారు. ఇందులో 9వ తరగతి విద్యార్థి శాంతప్ప ప్రథమ, 8వ తరగతి విద్యార్థులు రోజాలి ద్వితీయ, సంధ్య తృతీయస్థానం సాధించారు. గెలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు నాగరత్న, యామినిలు బహుమతులు అందజేశారు.

సర్వోదయ జూనియర్ కళాశాలలో..

ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పట్టణం లోని సర్వోదయ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఇంటర్ విద్యార్థులు మౌనిక ప్రథమ, రమ్య ద్వితీయ, పవిత్ర తృతీయ స్థానంలో నిలిచారు. కరస్పాండెంట్ దివిత్, ప్రిన్సిపల్ కుమార్‌లు ధ్రువీకరణ పత్రాలు బహుమతులు అందజేశారు.

విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఉపాధ్యాయులు

విజేతలతో ప్రిన్సిపల్ కుమార్, అధ్యాపకులు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: హిరేతుర్పి ఎస్సీ కాలనీలో మురుగు ప్రవహిస్తోంది. **-లోకేశ్**
సమాధానం: హరితరాయబారులతో తొలగిస్తాం. **-గౌరమ్మ, సర్పంచి, కలికెర**
సమస్య: సింగేపల్లి బీసీ కాలనీలో అంధకారం నెలకొంది. **-రంగధామప్ప**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటుచేస్తాం. **-నాగరాజునాయక్, ఉప ఎంపీడీవో, గుడిబండ**

–న్యూస్‌టుడే, గుడిబండ

సమస్యలు పరిష్కారం

స్పందనకు వందనం

గుడిబండ: హెచ్ ఆర్‌హట్టిలో సర్పంచి సతీశ్‌బాబు వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ముతుకూరు బీసీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి అమరీశ్ హరితరాయబారుల ద్వారా చెత్త తొలగింపజేశారు. మోపురుగుండు బీసీ కాలనీలో సర్పంచి కరుణాకర్ గౌడు, దిన్నేహట్టి బీసీ కాలనీలో సర్పంచి అశ్వర్థ, కురుబరపల్లి బీసీ కాలనీలో కార్యదర్శి అమరీశ్ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. పీఎన్‌పాళ్యం నీటి ట్యాంకు వద్ద ఉన్న అపరిశుభ్రతను కార్యదర్శి అమరీశ్, తిమ్మలాపురం ఎస్సీకాలనీలో సర్పంచి రంగస్వామి హరితరాయబారులతో తొలగింపజేశారు. దాసరపల్లి ఎస్సీకాలనీలో పంచాయతీ కార్యదర్శి కలందర్ బాషా తాగునీటి సమస్య పరిష్కరించారు. దీంతో 'ఈనాడు'కు స్పందించిన బాధ్యులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

హిందూపురం గ్రామీణం : 'ఈనాడు'లో ప్రచురితమయ్యే మేమున్నాం-మీకుతోడుగా దృష్టికి ప్రజలు కిరికెర పంచాయతీలోని సర్కారు నగర్‌లో పంచాయతీ కుళాయిల్లో సక్రమంగా నీరు రావడం లేదనే సమస్యను తీసుకొచ్చారు. సర్పంచి భాగ్యమ్మ స్పందించి మరమ్మతులు చేయించారు. సజావుగా నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలోని పెనుకొండ రోడ్డు నుంచి హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రహదారి చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి కందూరికాంప్లెక్స్ వరకు కాలువలను శుభ్రం చేయడం లేదు. పారిశుద్ధ్య అధికారి శంకర్ మున్సిపల్ కార్మికులను పంపి చెత్తాచెదారం తొలగించడమే కాక కాలువలు శుభ్రం చేయించారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రొళ్ల, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి యంజారప్ప, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మంగళవారం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు తిప్పేస్వామి, సుధాకర్, నారాయణరెడ్డి, ప్రశాంత్, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, చంద్రబాబు, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక రాజీవ్‌కాలనీకి చెందిన ఓ వివాహిత కుటుంబ సమస్యల నేపథ్యంలో మంగళవారం విషద్రావకం తాగింది. గుర్తించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్సలు చేసి హిందూపురం పంపించారు.

చట్టాలపై అవగాహన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మారుతిప్రసాద్

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రతిమనిషి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ఎలాంటి సమస్య ఎదురైనా పరిష్కరించుకోగల్గుతారని తహసీల్దార్ మారుతిప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పులేరు దళితవాడలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో వివక్షలు ఉండరాదని చట్టానికి అందరూ సమానమే అన్నారు. అనంతరం కొన్నిచట్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసనాయక్, ఉమాశంకర్, ఎస్సై రామచంద్రయ్య, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్నానది ప్రాంతాన్ని ఆక్రమించారంటూ ఫిర్యాదు

రొద్దం, న్యూస్‌టుడే : మండలంలోని చిన్నమంతూరు గ్రామ సమీపంలో ఉన్న పెన్నానది పరివాహక ప్రాంతాన్ని, దేవుని మాణ్యానికి సంబంధించిన ఎకరా భూమిని సర్పంచి తనయుడు, వైకాపా నాయకుడు రామచంద్రారెడ్డి, రిత్విన్‌కుమార్‌రెడ్డిలు కలిసి ఆక్రమించారని తహసీల్దారు ఉదయశంకర్ రాజుకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో 60 సర్వే నంబరులో ఉన్న పెన్నానది పరివాహక ప్రాంతానికి కబ్జా చేసి ఆక్రమించుకోవడంతో నామరూపాల్లేకుండా పోయింది. ప్రభుత్వ పరివాహక ప్రాంతాన్ని వంద అడుగుల వెడల్పు ఉండే ఈ పరివాహక ప్రాంతాన్ని ప్రస్తుతం పూర్తిగా కుదించుకుని పోయిందని తహసీల్దారు ఎదట మాజీ సర్పంచి వెంకటేశులతో పాటు పలువురు గ్రామస్థులు ఆరోపించారు. అదేవిధంగా గ్రామంలో 20-5 సర్వే నంబర్‌లో దేవుని మాణ్యానికి చెందిన ఎకరా భూమిని దొంగ పట్టా పేరుతో ఆక్రమించారని, పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. రికార్డులను పరిశీలించి, ఆక్రమించిన వ్యక్తికి నోటీసులు జారీ చేయాలని తహసీల్దార్ వీఆర్వోను ఆదేశించారు. నాలుగు రోజుల్లో కబ్జాదారులపై చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇవ్వడంతో వారు వెళ్లిపోయారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

పంటల గురించి రైతులకు తెలియజేస్తున్న శాస్త్రవేత్త రామసుబ్బయ్య

టేకులోడు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: రైతులందరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని శాస్త్రవేత్త రామసుబ్బయ్య సూచించారు. టేకులోడు గ్రామంలో మంగళవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో మట్టి నమూనాలు సేకరించి ఫలితాలకు అనుగుణంగా ఎరువులను వాడాలని తెలిపారు. మొక్కజొన్న పంటకు దుక్కిలో ఒక బ్యాగ్ యూరియ, 20-30 రోజుల్లో, 40-45 రోజుల్లో మరో బ్యాగ్‌ను చివరగా వెన్ను వచ్చేటప్పుడు వివిధ దశల్లో వేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి కవితారాణి, డీఆర్సీ ఏవో చైతన్య, ఏఈవో శ్రీవిద్య, వీహెచ్‌ఏ బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల కన్యకపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉత్తరద్వార దర్శనం

సోమందేపల్లిలో వరుసలో భక్తులు

అమరాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో వేచి ఉన్న భక్తులు

కొత్త తిరుపతికి పాదయాత్రగా భక్త బృందం

భక్తిశ్రద్ధలతో వైకుంఠద్వార దర్శనం

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని వైష్ణవ ఆలయాల్లో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పెనుకొండలోని పలు ఆలయాల్లో మంత్రి సవిత వైకుంఠద్వారగుండా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీఘనగిరి ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు. **-న్యూస్‌టుడే బృందం**

పెనుకొండలోని నగరేశ్వరాలయంలో మంత్రి సవిత

హిందూపురం: ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న ఆర్యవైశ్య మహిళలు, భక్తులు

కొత్త తిరుపతిలో వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తిని ఊరేగిస్తున్న కమిటీ సభ్యులు, భక్తులు

హిందూపురంలోని బాలాజీ నగర్‌లో..

నీలకంఠాపురంలో ఉత్తరద్వార ప్రవేశం చేస్తున్న రఘువీరారెడ్డి దంపతులు

బకాయి వేతనాలు చెల్లించాలని కార్మికుల వినతి

పెనుకొండ: స్థానిక నగరపంచాయతీలో 3 నెలలుగా బకాయిపడిన వేతనాలు చెల్లించాలని, సర్వీస్‌లో మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని మంగళవారం సీఐటీయూ, కార్మిక సంఘాల నాయకులు కమిషనర్ సతీశ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి లక్ష్మీనారాయణ, బాబావలి, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ఆంగ్ల అధ్యాపకురాలి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ మహాత్మా జ్యోతిబాపులే బీసీ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థినులకు ఆంగ్ల బోధన చేసేందుకు అనుభవం, నైపుణ్యం కలిగిన మహిళా అధ్యాపకురాలి (అతిథి) పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.మంజుళ తెలిపారు. ఆంగ్లంలో పీజీ, బీఈడీ చేసి టెట్‌లో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. వివరాలకు mjpap-bcwrjcgudibanda@gmail.com లో చూడాలన్నారు. అదే విధంగా ప్రిన్సిపల్ ఫోన్:6303745918కు సంప్రదించవచ్చన్నారు.

మేకల అపహరణ

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని కేఎన్‌పల్లిలో రామరెడ్డి అనే రైతుకు చెందిన 15 మేకలను సోమవారం రాత్రి అపహరించుకుని వెళ్లారు. రైతు పాకలో 60 మేకలు ఉంచారు. సమీపంలోనే ఉన్న ఇంటి వద్ద నిద్రిస్తుండగా ఇంటి తలుపునకు గొళ్లెం పెట్టి బయటకు రాకుండా చేసి శబ్దం లేకుండా 15 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వాటి విలువ రూ.1.50 లక్షల ఉంటుందని, బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కొత్తపల్లి చెరువు తనిఖీ

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కొత్తపల్లి గ్రామ చెరువు పరిస్థితిని మంగళవారం గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు అమీర్ బాషా, రియాల్టీ ఇన్‌స్పెక్టర్ షేక్ ఖాజావలి తదితరులు కలిసి తనిఖీ చేశారు. సోమవారం వైకాపా నాయకులు ధర్నా చేయడంతో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్పందించి, వెంటనే అక్కడి చెరువును పరిశీలించి నివేదిక అందించాలని గనుల శాఖ ఏడీ, ఆర్‌ఐలకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ మండల ఇన్‌ఛార్జి ఏఈ వినోద్‌కుమార్, మాగేచెరువు వీఆర్‌వో సోమ్లానాయక్‌లతో కలిసి గనుల శాఖ అధికారులు కొత్తపల్లి చెరువు దుస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం స్థానిక చెరువులో మట్టిని తవ్వినట్లుగా ఆనవాళ్లు లేవని, నెల కిందట తవ్వి తరలించినట్లు గుర్తించామని ఏడీ అమీర్ బాషా తెలిపారు. ఇక్కడి చెరువు పరిస్థితిపై కలెక్టర్‌కు నివేదిక అందించనున్నట్లు ఆయన తెలియజేశారు.

కొత్తపల్లి చెరువులో పరిశీలిస్తున్న గనుల శాఖ ఏడీ అమీర్‌బాషా, ఆర్‌ఐ ఖాజావలి, ఏఈ వినోద్ కుమార్

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

రొళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని రొళ్ల చెరువు ప్రాంతాన ఆటో అదుపు తప్పి ముగ్గురు గాయాలపాలయ్యారు. రొళ్లకు చెందిన లక్ష్మి వారం క్రితం చంటిపాపకు జన్మనిచ్చింది. చిన్నారి చెకప్ నిమిత్తం కర్ణాటక ప్రాంతం శిరకు ఆటోను అద్దెకు తీసుకుని వెళ్లారు. తిరుగు ప్రయాణంలో డ్రైవర్ నిర్లక్ష్యంగా చరవాణిలో మాట్లాడుతూ ఆటోను బోల్తా కొట్టించాడు. అందులో ప్రయాణిస్తున్న చంద్రమ్మ, లక్ష్మి, చంటిబిడ్డకు స్వల్ప గాయాలయ్యాయి. రాఘవేంద్రపై ఆటో పడటంతో తల, కాలుకు గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 34వార్డులో ఉన్న ప్రాథమిక ఆస్పత్రి, మున్సిపల్ ఖాళీ స్థలానికి నూతన ప్రహరీ నిర్మాణానికి ఛైర్మన్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం రూ.25 లక్షల నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగమణి, వార్డు ఇన్‌ఛార్జి అమీన్, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

విరుపన్న విగ్రహానికి నూతన సొబగులు

పూలమాల వేస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయ నిర్మాత విరుపన్న విగ్రహం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి ప్రాంతమంతా కళావిహీనంగా ఉండేది. దీన్ని గమనించిన ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ప్రత్యేక చొరవ తీసుకుని మంగళవారం విగ్రహం చుట్టూ పిచ్చి మొక్కలను తొలగింపచేశాడు. విగ్రహానికి రంగులద్ది నూతన సొబగులు దిద్ది పూజలు చేశారు.

ఉత్తమ కార్యకర్తలను ఆదర్శంగా తీసుకోవాలి

హిందూపురం, న్యూస్‌టుడే: నిరంతరం కష్టపడుతూ పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేసే ఉత్తమ కార్యకర్తలను ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణం నాల్గోవార్డు లోని సీతారామాంజినేయ స్వామి దేవాలయం సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 32 యూనిట్ ఉత్తమ కార్యకర్తలను మున్సిపల్ ఛైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్, మైనార్టీ రాష్ట్ర కమిషన్ డైరెక్టర్ షఫీవుల్లా, హజ్‌కమిటీ డైరెక్టర్ బాబా ఫకృద్దీన్, మాజీ పట్టణాధ్యక్షులు అమర్‌నాథ్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు అన్వర్, బీసీసెల్ అధ్యక్షుడు రాజు తదితరులు ఉత్తమ కార్యకర్తలను సత్కరించారు.


సత్కారం అందుకొన్న ఉత్తమ కార్యకర్తలతో పట్టణ పార్టీ అధ్యక్షుడు, నాయకులు

యువత.. సేవలో చేయూత

మడకశిర, న్యూస్‌టుడే : యువకులు సాధారణంగా సినిమాలు, షికార్లతో కాలం గడుపుతుండగా మరికొంత మంది వ్యసనాలకు బానిసలై పెడదారిన పడుతున్నారు. అయితే వీరు మాత్రం తమకున్నదాంట్లో కొద్ది మొత్తాన్ని, చాలకపోతే దాతల సహకారాన్ని తీసుకుని సేవా మార్గాన్ని ఎంచుకున్నారు. వివిధ సేవా కార్యక్రమాలతో పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం ఇటికేపల్లికి చెందిన నాగరాజు(చిరు), శాంతకుమార్, జానీ, బసవరాజు, రఘు, రాయుడు, పవన్‌లు 2014లో చిరంజీవి యువత సంఘం ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉంటున్నారు.

చలిలో పడుకున్న యాచకులకు దుప్పట్లు అందిస్తున్న యువత

సేవా కార్యక్రమాలు ఇలా..

ప్రతి ఏటా చిరంజీవి జన్మదినంతో పాటు మరో రెండుసార్లు వృద్ధాశ్రమాలకు నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో అట్టలు, పెన్నులు అందజేశారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనం కూడా అందజేశారు. 2021లో గుడిబండ మండలం ఉప్పరపల్లిలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు కాలిపోవడంతో ఆర్థికసాయం చేసి ఔదార్యం చాటుకున్నారు. మందలపల్లి ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో రూ.12 వేలు వేతనం ఇచ్చి వాలంటీరును నియమించి విద్యాబోధన చేయించారు. 2023లో మందలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి సంతోష్ వైద్య ఖర్చుల కోసం రూ.30వేలు ఆర్థికసాయం చేశారు. వీటితో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించి బెంగళూరు, తుమకూరు, అనంతపురం, హిందూపురం, పెనుకొండ తదితర పట్టణాల్లోని ఆసుపత్రులు, రక్తనిధి కేంద్రాలకు రక్తాన్ని పంపుతున్నారు. ప్రతి ఏటా చలి కాలంలో రోడ్లపై చలికి వణుకుతున్న యాచకులకు దుప్పట్లు అందిస్తున్నారు. ఈ ఏడాది మడకశిర పట్టణంలో చలి తీవ్రం కావడంతో 40 మంది యాచులకు దుప్పట్లు అందజేశారు.

యూటీఎఫ్ రాజీలేని పోరాటం

కొడిగెనహళ్లి (పరిగి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ మండలశాఖ రాజీలేని పోరాటం చేస్తుందని సంఘం మండల అధ్యక్షురాలు సత్యవతి, ప్రధాన కార్యదర్శి సురేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ శాఖ రాష్ట్ర కౌన్సిలర్ మహేంతేశ్వర్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ఓబులేషు ఆధ్వర్యంలో యూటీఎఫ్ కాలమానిని, దైనందిని విడుదల చేశారు.

సీఎం సహాయ నిధి పంపిణీ

చిలమత్తూరు: ఆదేపల్లికి చెందిన ధనుష్ ఆరు నెలల కిందట ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకున్నాడు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం ద్వారా సీఎం సహాయనిధి రూ.40వేలు ధనుష్ కుటుంబ సభ్యులకు మంగళవారం మండల తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు చెక్కును అందజేశారు. చంద్రమోహన్, కృష్ణమూర్తి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

1న దీపికకు ఘన సన్మానం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికకు జనవరి 1న నీలకంఠాపురం గ్రామంలో సీడబ్ల్యూసీ సభ్యులు, నీలకంఠాపురం దేవాలయాల ఛైర్మన్ ఎన్.రఘువీరారెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

(c) eenadu

సీఐని సత్కరిస్తున్న తెదేపా నాయకులు

శాంతిభద్రతలకు సహకరిస్తాం

నల్లమాడ, న్యూస్‌టుడే: నల్లమాడ మండల నూతన సి.ఐ.గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌గౌడ్‌ను మండలంలోని తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తదుపరి పూలమాలలతో నూతన సి.ఐ.ను సన్మానించారు. అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు అతీతంగా సహకరిస్తామన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు గడ్డం రమణరెడ్డి, డా. భట్టి నాగభూషణ నాయుడు, సీనియర్ మైనార్టీ తెదేపా నాయకులు పఠాన్ సలాంఖాన్, గడ్డం రమణరెడ్డి, ఎన్సీసెల్ నాయకులు రామచంద్ర, నాగేంద్ర పాల్గొన్నారు.

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

నేడు మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

ధర్మవరం న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ముదిగుబ్బలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు ముదిగుబ్బ పీహెచ్‌సీ వద్ద నూతనంగా నిర్మించిన బ్లడ్ బ్యాంక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. తర్వాత ముదిగుబ్బ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. రామస్వామి తండాలో పింఛన్ల పంపిణీ చేయనున్నారు. రామస్వామి తండాలో సచివాలయం, రైతు సేవా కేంద్రం, హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలను మంత్రి ప్రారంభించనున్నారు. రాళ్ల అనంతపురం, కొడవండ్లపల్లి వద్ద పూర్వస్థలం కాజ్‌వే వంతెనను మంత్రి ప్రారంభించనున్నారని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: చెన్నేకొత్తపల్లి మండలం చండ్రాయి గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న కాలువలో మురుగు నీరు పోయి దుర్వాసన వస్తోంది. - **నారాయణ, స్థానికుడు**

సమాధానం: కాలువ శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. **లక్ష్మీరెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: చండమూరులో పోతలయ్య స్వామి ఆలయానికి దారి నుంచి నీటి ట్యాంకు వరకు ఉన్న విద్యుత్తు స్తంభాల తీగలపై చెట్ల కొమ్మలు వాలిపోయాయి. - **శివయ్య, స్థానికుడు**

సమాధానం: పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం. - **రామాంజనేయులు, మండల విద్యుత్తు అధికారి**

– న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

చేనేత పురి.. ట్రాఫిక్ కిరికిరి!

వాహనాల రద్దీతో నిత్యం సమస్య

మార్కెట్‌లోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద అడ్డంగా వాహనాలు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ పెరిగిపోతోంది. ఉమ్మడి జిల్లాలోనే వేగంగా విస్తరిస్తున్న పట్టణాల్లో ధర్మవరం ఒకటి. ఇక్కడ చేనేత పరిశ్రమతో పాటు వివిధ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. జిల్లాలోనే అతి పెద్ద సంతమార్కెట్ ఉంది. దీంట్లో సోమవారమే కాకుండా ప్రతి రోజు కాయగూరలు, ఇతరత్రా నిత్యావసరాల సరకుల వ్యాపారం బాగా జరుగుతుంది. ధర్మవారానికి పట్టణంతోపాటు సుమారుగా 6,7 మండలాల ప్రజలు వస్తూ పోతుంటారు. ఈక్రమంలో వాహనాలు, జనం రద్దీ ఎక్కువ ఉంటోంది. ఈక్రమంలో ట్రాఫిక్ స్తంభించిపోతోంది.

రోడ్ల విస్తరణ లేకపోవడంతో..

పట్టణంలో పెరిగిన రద్దీకి అనుగుణంగా రోడ్లను విస్తరించకపోవడంతో ఇరుకుదారుల్లో ప్రయాణం కొనసాగుతోంది. పట్టణానికి వచ్చే వినియోగదారులు, గ్రామీణులు వాహనాలను ఎక్కడ జాగా కన్పిస్తే అక్కడే వాహనాలను నిలబెట్టుతున్నారు. వీటిని దాటుకుని రావాలంటే ప్రజలు నరకయాతనకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నా ప్రధాన కూడలిలో మాత్రమే సిబ్బంది రద్దీని కట్టడి చేస్తున్నారు.

బయటికి రావాలంటే హడల్

పట్టణంలోని సంతమార్కెట్‌లో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉంది. కార్యాలయానికి వచ్చే విక్రయదారులు ద్విచక్ర వాహనాలను మార్కెట్‌లో అడ్డంగా ఉంచి వెళ్తున్నారు. వీటిని దాటుకుని మార్కెట్‌లోకి రావాలంటే వినియోగదారులు నానా కష్టాలు పడుతున్నారు. దీనికి తోడు ఈ దారి గుండానే పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. తంతితపాలా, విద్యుత్తు కార్యాలయాలు కూడా మార్కెట్‌లోనే ఉన్నాయి. స్టేట్‌బ్యాంకుతోపాటు, రెండు, మూడు బ్యాంకులు కూడా ఇదే దారిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● ప్రభుత్వ ఆసుపత్రిలోని రెండో గేట్ వద్ద కూడా ద్విచక్ర వాహనాలను అడ్డంగా నిలబెడుతున్నారు. పీఆర్‌స్ట్రీట్, కళాజ్యోతి సర్కిల్, గాంధీనగర్, శ్రీదేవి థియేటర్, అంజుమన్ సర్కిల్‌లో ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది.

ట్రాఫిక్ సమస్యను నియంత్రిస్తాం

-హేమంత్‌కుమార్, డీఎస్పీ, ధర్మవరం

ప్రధాన కూడలిలో మాత్రమే సిబ్బంది ఉంటున్నారనేది నాదృష్టికి వచ్చింది. ఇక నుంచి పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో సిబ్బందిని నియమించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం.

కూటమి ప్రభుత్వంతో జవాబుదారీ పాలన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం జవాబుదారీ పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన 2025లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల సందర్భంగా చేసిన సూపర్‌సిక్స్ హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. వైకాపా పాలనలో జగన్ అభివృద్ధి చేయక పోగా చెత్తను మిగిల్చి పోయారని విమర్శించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయన్నారు.

తొగటవీర క్షత్రియ సేవా సంఘం కాలమానిని ఆవిష్కరణ

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణ తొగటవీర క్షత్రియ సేవా సంఘం 2026 నూతన సంవత్సర కాలమానిని కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. సేవా సంఘం ఆధ్వర్యంలో కొత్త ఏడాది మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. తొగటవీర క్షత్రియ సేవా సంఘం ధర్మవరం పట్టణ అధ్యక్షుడు గుట్టిటి రాము, ప్రధాన కార్యదర్శి గుండా పుల్లయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేష్, అంజినేయులు, వాసుదేవ, గట్టు గంగాధర్, పోలా గంగాధర్, శివరామ్, బాలాజీ, లక్ష్మీనారాయణ, ఫణీంద్ర పాల్గొన్నారు.

యువమోర్చా జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కదిరి, న్యూస్‌టుడే: భాజపా యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు పొందిన కుళ్లాయప్ప యాదవ్‌ను నాయకులు సన్మానించారు. కదిరిలో మంగళవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాయకులు పార్థసారథి, గంగాధర్, కేశవరెడ్డిలు శాలువా, పూలమాలతో సత్కరించారు. నాయకులు రామకృష్ణ, షమీవుల్లా, దస్తగిరి, అశోక్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఛిద్రం

ధర్మవరం చెరువు ఒకటో మరువ వద్ద ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. ధర్మవరం నుంచి ఈ మార్గంలో 20 గ్రామాల ప్రజలు రాకపోకలు చేస్తున్నారు. ఏడాది కిందట భారీ వర్షాలకు చెరువు నిండి మొదటి మరువ వద్ద భారీ ప్రవాహం రావడంతో సీసీ రోడ్డు పగుళ్లిచ్చింది. రహదారి మొత్తం పగుళ్లు ఉండటంతో వాహనదారులు ఇక్కట్లు పడుతూ రాకపోకలు చేస్తున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ధర్మవరం

రైతుల భూముల భద్రతకే రీసర్వే

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు కూడలిలో రీసర్వేపై తహసీల్దార్ బాలాంజినేయులు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది రైతులతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ప్రతి రైతు రీసర్వే సమయంలో పొలం దగ్గరకు రావాలని కోరారు. రీసర్వే కార్యక్రమంతో భూమి కొలతలు, విస్తీర్ణం, ఇతర సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మండలంలో ఇప్పటికే 10 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం మూడో విడతలో ఆరు గ్రామాల్లో రీసర్వే చేస్తామని తెలిపారు. ముందస్తుగా రైతులకు సమాచారం అందిస్తామని సహకరించాలని కోరారు. మండల సర్వేయర్ సురేష్, వీఆర్వో నజీర్, మేజరు పంచాయతీ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, గ్రామ సర్వేయర్ భార్గవ్ పాల్గొన్నారు.

నంబులపూలకుంట : రీసర్వే ప్రాజెక్ట్ ద్వారా రైతుల భూములకు భద్రత కల్పించడం జరుగుతుందని డీటీ శారద పేర్కొన్నారు. వంకమద్దిలో మంగళవారం రెవెన్యూ అధికారులు రైతులతో కలసి ర్యాలీ నిర్వహించి, రీసర్వేపై అవగాహన కల్పించారు. మండల సర్వేయర్ ప్రభంజన్‌రెడ్డి, వీఆర్‌ఓ అనూష, సచివాలయ సర్వేయర్ యశ్వంత్‌రెడ్డి, రైతులు నరసింహులు, నాగేంద్ర, సూరి, తదితరులు పాల్గొన్నారు.

కూడలిలో ప్రదర్శన నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

తెదేపా ఉత్తమ కార్యకర్తలకు సన్మానం

ఉత్తమ తెదేపా కార్యకర్తలను పూలమాలలతో సత్కరించి అభినందిస్తున్న తెదేపా నాయకులు

ధర్మవరం న్యూస్‌టుడే: తెదేపా కార్యక్రమాల్లో కీలకంగా పాల్గొని పార్టీకి సేవలందించిన 135 మందికి ఉత్తమ కార్యకర్తలుగా ప్రశంసాపత్రాలను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కమతం కాటమయ్య, తెదేపా నాయకులు అందజేశారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 135 మంది తెదేపా కార్యకర్తలను పూలమాలలతో సన్మానించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రాలతో ఉన్న జ్ఞాపికలను కార్యకర్తలకు అందజేశారు. తెదేపా పట్టణ, గ్రామీణ అధ్యక్షులు సుధాకర్, లక్ష్మన్న, తెదేపా నాయకులు ఫణికుమార్, నాగూర్ హుసేన్, సంధా రాఘవ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఏడాది వేడుకల్లో నిబంధనలు తప్పనిసరి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఏడాది వేడుకల సందర్భంగా ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు, తనిఖీలు నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపితే రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధిస్తామన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, బైక్ రేసులు, అధిక శబ్దం చేసే సైలెన్సర్లను ఉపయోగించడం, రోడ్లపైన కేకులు కోయడం, టపాసులు కాల్చడం డీజేలు పెట్టడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. వేడుకలను శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ముదిగుబ్బ ఎస్సైగా కేతన్న బాధ్యతలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ ఎస్సైగా కేతన్న మంగళవారం బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ అప్‌గ్రేడ్ అయి రెండేళ్లయినా ఎస్సై పోస్టు ఖాళీగా ఉండేది. మొదటిసారి ధర్మవరం నుంచి బదిలీపై వచ్చిన కేతన్న ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.

పీటీఎల్‌యూ అధ్యక్షుడిగా జంషీర్

కదిరి, న్యూస్‌టుడే: ప్రైవేట్ టీచర్స్, అధ్యాపకుల యూనియన్ కదిరి డివిజన్ కన్వీనర్‌గా తనను ఎన్నుకున్నారని జంషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అంబేడ్కర్, రాజులకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రైవేట్ టీచర్లు, అధ్యాపకులకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అందరి సహకారంతో సమస్యలు తీర్చుకుందామని తెలిపారు.

మినుము సాగుపై అవగాహన

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మినుము పంట క్షేత్ర దినోత్సవాన్ని మంగళవారం వెలిచెలమలలో వ్యవసాయశాఖలోని ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు సనావుల్లా, ఏఓ లోకేశ్వరరెడ్డి, ఆత్మ సిబ్బంది మౌనిక, సేవాకేంద్రం సిబ్బంది రాధ, నారాయణస్వామి,రైతులు విజయకుమార్, చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కౌశల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బీఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన చైతన్యలక్ష్మి అనే విద్యార్థిని కౌశల్ పోటీల్లో సత్తాచాటింది. ఈ నెల 26వ తేదీ తిరుపతి సంస్కృత విద్యా పీఠంలో రాష్ట్ర వ్యాప్త కౌశల్ పోటీలు జరిగాయి. పోటీల్లో చైతన్య లక్ష్మి ఉత్తమ ప్రతిభను చూపి 4వ స్థానంలో నిలిచింది. విద్యార్థినికి నిర్వాహకులు జ్ఞాపిక, నగదు పురస్కారం అందజేశారు. మంగళవారం విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయురాలు సుకన్య అభినందించారు.

జూడో పోటీల్లో కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థినులతో పీఈటీ మహేశ్వరి

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలో జరిగిన జోనల్ స్థాయి జూడో పోటీల్లో చెన్నేకొత్తపల్లి కస్తూర్బా విద్యాలయ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ చాటినట్లు ఎస్ఓ సువర్ణ పేర్కొన్నారు. పథకాలు సాధించిన విద్యార్థినులను స్థానిక విద్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి అభినందించారు. ఎస్ఓ మాట్లాడుతూ.. ఈ నెల 27, 28 తేదీల్లో పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో వివిధ విభాగాలలో జూడో పోటీలు నిర్వహించారన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు నాలుగు బంగారు పథకాలు, రెండు వెండి, నాలుగు కాంస్య పథకాలు సాధించారన్నారు. తొమ్మిదో తరగతికి చెందిన ముత్యాలమ్మ, నిత్యశ్రీ, ఆరో తరగతికి చెందిన సారుణ్య, ప్రణవి బంగారు పథకాలు, ఏడో తరగతి శ్రీలలిత, తొమ్మిదో తరగతి అక్షర వెండి పథకాలు, ఎనిమిదో తరగతికి చెందిన లిసా, ఏడో తరగతి వెన్నెల, హేమలత, శ్యామల కాంస్య పథకాలు సాధించినట్లు వివరించారు. వీరిని రెండో మండల విద్యాధికారి ప్రసూన్‌కుమార్ నాయుడు, విద్యాలయ ఉపాధ్యాయినులు, విద్యార్థినులు అభినందనలు తెలిపారు.

ధ్వజస్తంభంపై వైకుంఠ దీపం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్నం గ్రామంలోని పురాతన చెన్నకేశవ స్వామి ఆలయ ధ్వజ స్తంభంపై వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం భక్తులు, గ్రామస్థులు దీపం వెలిగించారు. ఆలయంలోని ధ్వజ స్తంభంపై దీపం వెలిగించడం ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలు పాడి, పంటలు, సుఖసంతోషాలతో ఉంటారని దశాబ్దాలుగా స్థానికుల నమ్మకం. ఈకార్యక్రమంలో ఉప ఎంపీపీ ఆనంద్ నాయక్, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి

ఉత్తర ద్వార దర్శనం.. ముక్తిమార్గం

కదిరి :ఖాద్రీశుడిని పల్లకిలో ఉత్తర ద్వారానికి తీసుకొస్తున్న అధికారులు, ప్రముఖులు

కదిరి : స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, యశోదాదేవి దంపతులు

కనగానపల్లిలో వెంకటేశ్వర స్వామి

చెన్నేకొత్తపల్లిలో చెన్నకేశవస్వామి

ధర్మవరంలో లక్ష్మీచెన్నకేశవస్వామిని ఉత్తరద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

పుట్టపర్తి, ధర్మవరం, కదిరి నియోజకవర్గాల్లో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పలు ఆలయాల్లో మంగళవారం ఉత్తర ద్వారం గుండా వైకుంఠవాసుడిని భక్తులు దర్శించుకున్నారు. అర్ధరాత్రి నుంచి స్వామి దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. స్వామి దర్శన భాగ్యంతో భక్తజనం పులకించిపోయారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. –న్యూస్‌టుడే బృందం

ధర్మవరంలో లక్ష్మీచెన్నకేశవస్వామి దర్శనం కోసం భక్తులు

తాడిమర్రి : ప్రత్యేక అలంకరణలో చెన్నకేశవస్వామి

బత్తలపల్లి మండలం దంపెట్లలో పూజలందుకుంటున్న మధురాపురి చెన్నకేశవస్వామి

పుట్టపర్తి : వెంకటేశ్వరుడి రూపంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

బుక్కపట్నం :ఉత్తర ద్వారంలో లక్ష్మీనారాయణుడిని దర్శించుకుంటున్న భక్తులు

మెరుగైన వైద్యసేవలందించండి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని మలకవేముల ప్రభుత్వాసుపత్రిని డీఎంహెచ్‌వో ఫైరోజా బేగం మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. డాక్టర్ నాగేంద్రనాయక్, ఎంపీహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, అలివేలమ్మ, వినయ్‌కుమార్, మహబూబ్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్నం పీహెచ్‌సీని మంగళవారం డీఎంహెచ్‌వో డాక్టర్ ఫైరోజ బేగం తనిఖీ చేశారు. పీహెచ్‌సీకి అనుబంధంగా ఉన్న స్థలంలో ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అవసరమైన అదనపు నిర్మాణాలు చేపట్టడానికి స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడంతో స్థల పరిశీలన చేశారు. అనంతరం ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండరాదని, ప్రజలకు మరిన్ని సేవలు

కదిరి గ్రామీణం :దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ ఫైరోజా బేగం

హంద్రీనీవా కాలువలో మృతదేహం

బుక్కపట్నం: సిద్ధరాంపురం సమీపంలోని హంద్రీనీవా కాలువలో నంజమ్మ(80) మృతదేహం లభ్యమైంది. కాలవలోని ముళ్లపొదల్లో చిక్కుకుని ఉన్న వృద్ధురాలి మృతదేహాన్ని మంగళవారం పోలీసులు వెలికితీశారు. ఆమె జానకంపల్లికి వాసిగా గుర్తించారు. ఆమె క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, వారం రోజులకు ముందే ఇంటినుంచి వెళ్లిపోయారు. పోలీసులు కుమారుడు రమణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ నారాయణ తెలిపారు.

జూద కేంద్రంపై దాడి...ఏడుగురి అరెస్టు

రామగిరి: మండల పరిధిలోని ఏటి గడ్డ తిమ్మాపురం సమీపంలో జూదం ఆడుతున్నట్లు రామగిరి పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ ప్రదీప్‌రాజ్ సిబ్బందితో కలసి జూద కేంద్రంపై దాడిచేశారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 5,370 నగదు ఏడు చరవాణిలు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. ఒకరికి గాయాలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం ప్రభుత్వ డిగ్రీకళాశాల సమీపంలో జాతీయరహదారి 42పై ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్రవాహన చోదకుడు రాజశేఖర్ గాయపడ్డారు. తలుపులకు చెందిన రాజశేఖర్ వ్యక్తిగత పనిమీద కదిరికి వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొంది. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

ధర్మవరం చెరువులో మృతదేహం లభ్యం

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం చెరువు మొదటి మరువ వద్ద గుర్తుతెలియని ఓ వ్యక్తి(45) మృతదేహం మంగళవారం లభ్యమైంది. నీటిలో మృతదేహం తేలియాడుతుండటం గమనించిన స్థానికులు ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోలీసులు వెలికితీశారు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో మృతుడు ఎవరైంది తెలియరాలేదని పోలీసులు పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు జారిపడ్డాడా? లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

క్రైం కార్నర్

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం రైల్వేస్టేషన్‌లో మంగళవారం పార్శిల్ కార్యాలయం సమీపంలో గుర్తుతెలియని ఓ వ్యక్తి (45) మృతి చెందాడు. జీఆర్పీ పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు.

కాపర్‌తీగల చోరీ

బత్తలపల్లి న్యూస్‌టుడే : మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను కింద పడేసి అందులోని ఆయిల్, కాపర్ తీగలు చోరీకి గురైనట్లు ఏఈ శివయ్య తెలిపారు. ఆర్డీటీ సమీపంలోని ఇండస్ట్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందకు పడేసి అందులోని 55 లీటర్ల ఆయిల్, కాపర్ తీగలు ఎత్తుకెళ్లారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సర్వసభ్య సమావేశం.. అధికారుల నివేదికలతోనే సరి

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: మండల సాధారణ సర్వసభ్య సమావేశం అధికారుల నివేదికలు చదివి వినిపించడం తప్ప సమస్యలపై ఎలాంటి చర్చ జరగలేదు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అంజలి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు తమ శాఖల పురోగతి, క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న పథకాల గురించి విశదీకరించారు. తాము చేసిన పనులకు కొన్ని నెలలుగా బిల్లులు మంజూరు చేయడంలేదని, ఈఓఆర్డీ కాలయాపన చేస్తున్నారంటూ సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు.

కాలమానినిల ఆవిష్కరణ

కదిరి, ముదిగుబ్బ: ఏపీటీఎఫ్ కొత్త ఏడాది డైరీ, కాలమానిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు.

● ముదిగుబ్బలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కాలమాఇని, డైరీ ఆవిష్కరించినట్లు ఎంఈవో-2 రమణప్ప తెలిపారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఈశ్వరయ్య, నారాయణస్వామి, సురేంద్ర, రాజు, కేశప్ప, సాయినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతిచెందినా మరొకరికి చూపు!

ముదిగుబ్బ: అంధత్వంతో బాధపడుతున్న వారి జీవితాల్లో వెలుగునివ్వాలని తాను చనిపోయిన తర్వాత నేత్రాలను దానం చేశారు.. ముదిగుబ్బకు చెందిన చిలమకూరి రంగయ్య శెట్టి(70). ఈయన మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. చనిపోయినా మరి కొందరికి చూపునివ్వాలని ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుమారుడు శ్రీధర్, మనువడు రిత్విక్ అంగీకరించారు. ప్రాణదాత సేవాసంస్థ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు ముదిగుబ్బకు వచ్చిన నేత్రాలను సేకరించి ఎల్వీప్రసాద్ కంటిఆసుపత్రికి తరలించారు.

బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ

పులివెందుల వైపు వెళ్లే బస్టాండులో ప్రయాణికుల పడిగాపులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కదిరి ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. పులివెందుల, రాయచోటి, మదనపల్లె, హిందూపురం,పుట్టపర్తి ప్రాంతాల నుంచి కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రయాణికుల రద్దీకి తగినన్ని బస్సులు లేకపోవడంతో బస్టాండు జనంతో నిండిపోయింది. బస్సు వచ్చిందంటే సీట్ల కోసం పరుగులు పెట్టడం, బస్సులోని ప్రయాణికులు కిందకు దిగకుండానే సీటుకోసం బస్సు ఎక్కడంతో పరస్పరం వాగ్వాదానికి దిగారు. నల్లచెరువు, తనకల్లు, మదనపల్లె, తలుపుల, పులివెందుల బస్టాండుల్లో నిలబడానికి స్థలం లేనంతగా ప్రయాణికులతో నిండిపోయింది. హిందూపురం, అనంతపురం బస్టాండులోనూ ప్రయాణికుల రద్దీ కొనసాగింది.

సీటు కోసం పరుగులు

ఉపాధి పనుల్లో నాణ్యత ఉండాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే : శ్రీసత్యసాయి జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు, నీటి సంరక్షణ కార్యక్రమాలు, ఇసుక అక్రమ తవ్వకాల నియంత్రణతో పాటు గ్రామీణాభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

వేమన సమాధిని సందర్శించిన కలెక్టర్

గాండ్లపెంట : విద్యార్థులు చక్కగా చదువుకొని పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. కటారుపల్లి కస్తూర్బా పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం కటారుపల్లి యోగివేమన సమాధిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్‌ను వేమన పీఠాధిపతి నందవేమారెడ్డి సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.

‘పూలబొకేలు తీసుకురావద్దు’

పుట్టపర్తి: నూతన ఏడాది సందర్భంగా 2026 జనవరి 1న శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ సంస్థల ప్రతినిధులు పూల బొకేలు, శాలువాలు, పండ్లు వంటి సంప్రదాయ బహుమతులు తీసుకురావద్దని ,వాటికి బదులుగా సమాజానికి ఉపయోగపడే సేవా భావంతో ముందుకు రావాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఉన్నత ఉద్యోగల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, దుప్పట్లు, వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్లు అందించడం నిజమైన శుభాకాంక్షలుగా భావించాలని కలెక్టర్ తెలిపారు.

నల్లచెరువు: కలెక్టర్‌ను సత్కరిస్తున్న అర్చకులు

నల్లచెరువు: పాలపాటిదిన్నె ఆంజినేయస్వామిని ముకోటి ఏకాదశి సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం కలెక్టర్‌ను శాలువా అందించి సత్కరించారు.

(c) eenadu

2 నుంచి కొత్త పాస్‌పుస్తకాల పంపిణీ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పాత భూహక్కు పత్రాల స్థానంలో కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 2 నుంచి 9 వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించి అందజేస్తామని పేర్కొన్నారు. 652 గ్రామాల్లో 2,54,218 పాస్‌పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.


శ్రీకాకుళం నగరంలోని నారాయణ తిరుమల వేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారం వద్ద దర్శనమిస్తున్న శ్రీవారు

వైకుంఠ వైభవం..

వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లాలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. వైష్ణవాలయాలన్నీ హరినామస్మరణతో మార్మోగాయి. ఉత్తరాభిముఖంగా స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. కలియుగ వైకుంఠ వైభవాన్ని చూసి తరించేందుకు ఎక్కడికక్కడ భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేశారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

అరసవల్లి క్షేత్రంలో తిరువీధికి పోటెత్తిన భక్తులు

మత్తు.. భవిత చిత్తు

మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు నిర్వహిస్తున్న అభ్యుదయం సైకిల్‌యాత్ర మంగళవారం సోంపేట చేరుకుంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి గాంధీ మండపం కూడలి వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శివాజీ, జనసేన నేత దాసరి రాజు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యాత్ర ముగింపు కార్యక్రమం జనవరి 5న ఇచ్ఛాపురంలో భారీగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆ కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి అనిత, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, శ్రీనివాస్, పోలీసు ఉన్నతాధికారులు హాజరుకానున్నారని స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, సోంపేట

పండక్కి వెళ్దాం.. ప్రయాస పడకుండా..!

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

సంక్రాంతికి ఊరెళ్లామనుకుంటున్నారా.. ఎప్పటిలాగే విపరీతమైన రద్దీ ఉంటుందని.. బస్సుల్లో సీటు దొరుకుతుందో లేదోనని ఆలోచిస్తున్నారా.. మరేం పర్వాలేదు.. టికెట్ కోసం క్యూలైన్లో గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా.. ఆన్‌లైన్ బుకింగ్‌కు బస్టాండ్, నెట్ సెంటర్‌కు వెళ్లి సమయం వృథా చేసుకోవాల్సిన పని లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మన మిత్ర- వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సులువుగా టికెట్ పొందే అవకాశం కల్పిస్తోంది. సంక్రాంతి సీజన్‌తో పాటు సాధారణ సమయాల్లోనూ ఈ సేవలు పొందొచ్చు.

హాయ్‌గా సేవలు..

★ వాట్సప్ ద్వారా ఆర్టీసీ టికెట్లు బుక్ చేసుకోవాలంటే 95523 00009 నంబరును మొబైల్‌లో సేవ్ చేసుకోవాలి. అనంతరం వాట్సప్‌లో 'హాయ్' అని పంపాలి. ప్రభుత్వ సేవల జాబితా వస్తుంది.

★ ఏపీఎస్ఆర్టీసీ సర్వీసెస్ ఎంపిక చేసి.. టికెట్ బుకింగ్ ఆప్షన్‌ను సెలెక్ట్ చేయాలి.

★ ప్రయాణం ప్రారంభమయ్యే స్థలం, గమ్యస్థానం, తేదీ, బస్సు రకం వంటి వివరాలను నమోదు చేయాలి.

★ ప్రయాణ వివరాలు నమోదు చేసిన వెంటనే అందుబాటులో ఉన్న బస్సుల జాబితా కనిపిస్తుంది.

★ అవసరమైన బస్సులో కావాల్సిన సీట్లను ఎంపిక చేసుకోవచ్చు.

★ ప్రయాణికుల పేరు, వయసు, చరవాణి నంబరు తదితర వివరాలు నమోదు చేయాలి.

★ యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు పూర్తి చేయగానే.. ఈ-టికెట్ నేరుగా వాట్సాప్‌కే వచ్చేస్తుంది.

అదిగో కేకు.. అదిరే లుక్కు...

పూలకుండీల ఆకారంలో తయారుచేసిన కేకులు

కొత్త సంవత్సర వేడుకలంటే కేక్ ఉండాల్సిందే కదా.. అది సాధారణంగా ఉంటే ఎలా మరి.. అందుకే ముచ్చటగొలిపే ఆకారాలు.. వివిధ ఫ్లేవర్లతో కొత్త రకాల కేకులు తయారు చేస్తున్నారు. శ్రీకాకుళం నగరంలోని ఓ బేకరీలో నయా ఆకృతుల్లో తయారు చేసిన కొన్ని కేకులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

భల్లోకగిరి.. అక్రమార్కులకు సిరి

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మందస మండలం పిడిమందస రెవెన్యూ పరిధిలోని 100 ఎకరాల భల్లోకగిరి కొండపై అక్రమార్కుల కన్ను పడింది. కొన్ని నెలల నుంచి కొండకు తూర్పు, దక్షిణ భాగాల్లో నల్లరాయి క్వారీల్లో అనుమతికి మించి రాళ్లు పేల్చి క్రషర్లకు తరలిస్తున్నారు. పశ్చిమ, ఉత్తర భాగాల్లో ఉన్న కంకర నిల్వలను ఎలాంటి అనుమతులు లేకుండా కొల్లగొడుతున్నారు. రాత్రి వేళ టిప్పర్లలో తరలిస్తున్నారు.

తవ్వకాలతో రూపుమారిన కొండ

రాత్రి వేళ తరలింపు..: బహాడపల్లి సమీపంలో ప్రైవేటు వెంచరుకు ఇటీవల వందల టిప్పర్ల కంకర తరలించారు. పలాస, సోంపేట మండలాల్లో ప్రైవేటు అభివృద్ధి పనులకు రవాణా చేస్తున్నారు. వారం రోజుల నుంచి రాత్రివేళ తరలిస్తున్నారని తెలిసి గ్రామస్థులు ఇటీవల అడ్డుకుని అక్రమార్కులతో వాగ్వాదానికి దిగారు. దీంతో మధ్యలో ఒక రోజు రాత్రి ఆపి మళ్లీ కొనసాగిస్తున్నారు.

వారే అని తెలిసినా..: వైకాపా మండలస్థాయి నాయకుల కనుసన్నల్లోనే అక్రమ దందా జరుగుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులైనా అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 'పిడిమందస దరి కొండలో అక్రమంగా కంకర తవ్వకాలు జరుగుతున్నాయని ఫిర్యాదు వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. అక్రమార్కులపై కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేస్తామని' గనులశాఖ టెక్కలి ఏడీ విజయలక్ష్మి తెలిపారు.

మేలి మలుపులు.. కొన్ని కుదుపులు..!

ఇంకొన్ని గంటల్లో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నాం. ఏడాది కాలంలో సిక్కోలు ప్రగతే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో అడుగులు వేసింది. ప్రజాసంక్షేమం దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. భావితరాలను దృష్టిలో పెట్టుకుని కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఆ తీపి జ్ఞాపకాలు.. చేదు అనుభవాలను ఓ సారి మననం చేసుకుందాం రండి..

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

నెరవేరనున్న జలఆశయం..

వంశధార, ఆఫ్‌షోర్ జలాశయం పనులు ఊపందుకున్నాయి. రూ.2078.87 కోట్ల అంచనాలతో ప్రారంభమైన వంశధార జలాశయం పనులు 96 శాతం పూర్తయ్యాయి. ఆఫ్‌షోర్ నిర్మాణం కూడా పట్టాలెక్కింది. ఇది పూర్తయితే 108 గ్రామాల్లో 24,600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించొచ్చు.

కష్టాలు.. కన్నీళ్లు..

★ కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో నవంబరు 1న జరిగిన తొక్కిసలాటలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది.

★ మేలో మెళియాపుట్టి ఓ క్వారీలో పేలుళ్ల ధాటికి ముగ్గురు కార్మికులు మృత్యువాత పడ్డారు.

★ డిసెంబరులో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో శ్రీకాకుళం నగరంలో వాయుకాలుష్యం పెరుగుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.

★ అక్టోబరు ఆఖరిలో మొంథా తుపాను ధాటికి జిల్లాలోని అన్నదాతలు విలవిల్లాడిపోయారు. సుమారు 2 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగింది.

★ అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు నాగావళి, వంశధార పోటెత్తాయి. ముగ్గురు మృతి చెందారు.

★ కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత నంబాళ్ల కేశవరావు మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందారు.

ఐటీ పార్కులొస్తున్నాయ్..

ఉత్తరాంధ్రను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని కూటమి సర్కారు నిర్ణయించింది. అందులో భాగంగా జిల్లాను భాగస్వామ్యం చేస్తూ.. ఐటీ పార్కుల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తోంది. అధికారులు ఇప్పటికే రణస్థలం, లావేరు, పొందూరు, ఎచ్చెర్ల, పాతపట్నం, మండలాల్లో సుమారు 3,200 ఎకరాలను ప్రాథమికంగా గుర్తించారు.

పల్లెల్లో రోడ్ల పండగ..

గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల రాత మార్చేందుకు 'పల్లె పండగ' పనులు చేపట్టారు. ఉపాధి హామీ పథకం నిధుల్ని సమర్థంగా వినియోగించుకున్న జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. రూ.721.47 కోట్లు అంచనాలతో 5,644 పనులు మంజూరయ్యాయి. వాటిల్లో 2,942 పనులు పూర్తి చేశారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి.

2025లో ఆశాజనకంగా సిక్కోలు ప్రయాణం

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

మత్స్యకార గ్రామాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు 'మత్స్యసాగర మాల' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. రూ.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మొదటి దశలో 1,600 సోలార్ విద్యుత్తు దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే కుందువానిపేట, భేతాళపురం, కొత్తచెరువు గ్రామాల్లో రూ.15 లక్షలతో పనులు చేయించారు. వేట నిషేధ సమయంలో 15,548 మంది మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున మొత్తం రూ.31.09 కోట్ల ఆర్థిక సాయం అందజేశారు.

మరెన్నో ప్రయోజనాలిలా..

★ జిల్లాలోని 2,79,100 రైతులు 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.372.26 కోట్లు లబ్ధి పొందారు.

★ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కేవలం 24 గంటల్లోనే సొమ్మును వారి ఖాతాల్లో జమ చేశారు.

★ నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాల నిర్వహణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఏడాదిలో 26 జాబ్ మేళాలు నిర్వహించి 5,359 మందికి ఉద్యోగావకాశాలను కల్పించారు.

★ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణాల్లో జిల్లా రెండో స్థానంలో నిలిచింది. మొత్తం 77,496 ఇళ్లు మంజూరు కాగా.. 50,849 నిర్మాణాలు పూర్తిచేశారు. 13,097 వివిధ దశల్లో ఉన్నాయి.

★ మూలపేట పోర్టు నిర్మాణం 70 శాతం పూర్తయ్యింది. రైల్వే లైన్, ఎన్‌హెచ్-16 అనుసంధాన పనులు జరుగుతున్నాయి.

★ పది వేల ఎకరాల్లో పోర్టుకు అనుసంధానంగా పారిశ్రామిక వాడ పరిశ్రమల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.



రూ.20కే కిలో గోధుమ పిండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో వచ్చే నెల 2 నుంచి చౌకధరల దుకాణాల ద్వారా ఒక్కో రేషన్ కార్డుకు కిలో గోధుమ పిండిని సరఫరా చేయనున్నట్లు సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కిలో రూ.20కే అందజేస్తారని.. ఈ అవకాశాన్ని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఒకరోజు ముందుగానే పింఛన్లు..

– న్యూస్‌టుడే, పలాస

ప్రభుత్వం పింఛనుదారులకు కొత్త సంవత్సర వేళ తీపి కబురు చెప్పింది. ఒకరోజు ముందుగా లబ్ధిదారులకు నగదు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచే పంపిణీ ప్రారంభించాలని ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పాత పింఛన్లతో పాటుగా కొత్తగా 471 మంది కిడ్నీ బాధితులు, దివ్యాంగులు, వితంతువులకు లబ్ధి చేకూర్చనున్నారు. వృద్ధాప్య, ఒంటరి మహిళలతో పాటు ఇతరులకు త్వరలో మంజూరవుతాయని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో వివరాలిలా..

పింఛనుదారులు: **3,09,385**

చెల్లించే నగదు: రూ. **131.78** కోట్లు

కొత్త ఫించన్లు: **471**

చెల్లించే నగదు: రూ. **22.66** లక్షలు

తగ్గిన నేరాలు.. పెరిగిన ఘోరాలు..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

'జిల్లాలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గింది. అందులో భాగస్వాములైన వారికి న్యాయస్థానాల్లో శిక్షలు పెరిగాయి' అని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం వార్షిక నేర నివేదిక-2025 విడుదల చేసి.. వివరాలను వెల్లడించారు. 'పోలీసు శాఖ చేపట్టిన చర్యల్లో భాగంగా 34 శాతం మేర నేరాలు తగ్గాయి. గంజాయి, మాదకద్రవ్యాల నిరోధానికి చేపట్టిన చర్యలు మంచి ఫలితాలిచ్చాయి. పోక్సో, దంపతుల వివాదాలకు సంబంధించిన కేసులు పెరిగాయి. 2024లో అన్ని రకాల కేసులు 9,555 నమోదు కాగా 2025లో 6,314కు తగ్గాయి. అరసవల్లిలో రథసప్తమి వేడుకలు, శ్రీముఖలింగంలో చక్రతీర్థ స్నానం, కోటబొమ్మాళిలో కొత్తమ్మ తల్లి ఉత్సవాలు సమర్థంగా నిర్వహించాం' అని ఎస్పీ వివరించారు.

ఎక్కువ హత్యలు అందుకే..

ఈ ఏడాది 26 హత్య కేసులు నమోదైతే వాటిలో 14 కేసులు వివాహేతర సంబంధాలతోనే జరిగాయి. గతేడాది 17 మాత్రమే నమోదయ్యాయి.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి, చిత్రంలో పోలీసు అధికారులు

206 మంది దుర్మరణం

ఈ ఏడాది 702 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా 266 మంది మృతి చెందారు. 801 మంది క్షతగాత్రులయ్యారు. గతేడాది కంటే 21 శాతం రహదారి ప్రమాదాలు తగ్గాయి.

భారీగానే దోచేశారు..

ఎన్నో నేరాలకు బాధ్యులైన నేరస్థులను సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పట్టుకున్నారు. 400 చోరీ కేసుల్లో బాధితులు రూ.4.08 కోట్ల విలువైన సొత్తు పోగొట్టుకోగా రూ.3.71 కోట్లు రికవరీ చేసి అప్పగించారు.

తగ్గని గంజాయి కేసులు..

ఏడాదిలో 137 గంజాయి కేసులు నమోదు కాగా.. 1,774 కిలోల సరకు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాకు చెందిన 80 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన 199 మందిని అరెస్టు చేశారు.

★ మహిళలు, యువతులు, బాలికలు అదృశ్యంపై నమోదైన 353 కేసుల్లో 303 ఛేదించారు. 2019-24 మధ్య 47 కేసుల్లో బాధితులను స్వస్థలాలకు తీసుకొచ్చారు.

★ ప్రేమ పేరిట బాలికల్ని మోసం చేస్తుండటంతో పోక్సో కేసులు నమోదవుతున్నాయి. చిన్నారులపై అఘాయిత్యాలకు సంబంధించి 6 కేసులు నమోదయ్యాయి.

★ పొందూరు, సోంపేట హత్య కేసుల్లో నిందితులకు యావజ్జీవ శిక్ష పడింది. నేర చరిత్ర కలిగిన 2,389 మందిపై రౌడీషీట్ కొనసాగిస్తున్నారు.

నేరాలు	2024	2025
హత్య, ఘర్షణలు	812	666
మహిళలపై అఘాయిత్యాలు	477	482
పోక్సో కేసులు	39	54
ఆస్తి వ్యవహారాలు	411	396
రహదారి ప్రమాదాలు	887	702
అట్రాసిటీ	66	44
సైబర్ నేరాలు, మోసం	171	148
గంజాయి	52	137
అదృశ్యం	408	353
అగ్ని ప్రమాదాలు	23	13

(c) eenadu

ఉత్తర ద్వార దర్శనం..
పులకించిన భక్తజనం

నరసన్నపేట: వైకుంఠ నారాయణుడి అలంకారంలో వెంకటేశ్వరస్వామి

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా వైష్ణవాలయాలు కళకళలాడాయి. తెల్లవారుజామున ఉత్తర ద్వారం తెరవగానే ఓం నమో నారాయణాయ...గోవిందా గోవిందా అంటూ భక్తులు చేసిన హరినామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. విశేషాలంకరణలో వైకుంఠనాథుడిని దర్శించుకుని పులకించిపోయారు. మధ్యాహ్నం వరకు క్యూలైన్లు రద్దీగా కనిపించాయి. ఉత్సవ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. - న్యూస్‌టుడే, లావేరు, ఇచ్ఛాపురం, సోంపేట, నరసన్నపేట, హిరమండలం, శ్రీకాకుళం (పాతబస్టాండ్)

శ్రీకాకుళం నగరం నారాయణ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హిరమండలం: రమా సత్యనారాయణస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన

సోంపేటలో వైభవ వేంకటేశ్వరస్వామి

ఇచ్ఛాపురంలో వైభవ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వరుస కట్టిన భక్తులు

లావేరు రామాలయంలో పూజలందుకున్న సీతారాములు

తీరానికి కొట్టుకొచ్చిన సొర

ఎచ్చెర్ల మండలం డీమత్స్యలేశం పంచాయతీ కొత్తమత్స్యలేశం సముద్ర తీరానికి మంగళవారం ఓ భారీ సొర చేప కొట్టుకొచ్చింది. కొన ఊపిరితో ఉన్న దాన్ని రక్షించేందుకు స్థానికులు సముద్రంలోకి నెట్టి ప్రయత్నం చేశారు. అప్పటికే తీవ్రంగా గాయపడటంతో ముందుకు కదల్లేని పరిస్థితుల్లో చనిపోయింది. సుమారు 300 కిలోలకు పైగా బరువు, 12 అడుగుల పొడవు ఉన్నట్లు మత్స్యకారులు తెలిపారు.
– న్యూస్‌టుడే ఎచ్చెర్ల

తెదేపాలో 950 కుటుంబాల చేరిక

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి పాతపట్నం నియోజకవర్గంలో పలువురు వైకాపా నాయకులు తెదేపా తీర్థం పుచ్చుకొంటున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. మంగళవారం పాతపట్నం జడ్పీటీసీ సభ్యురాలు లింగాల ఉషారాణితో పాటు అనుచరవర్గం సుమారు 500 కుటుంబాలు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జెన్ని అప్పన్నతో పాటు 100 కుటుంబాలు, సీతారాంపల్లి సర్పంచి ధర్మాన కుమార్‌రెడ్డితో పాటు సుమారు 250 కుటుంబాలు, కనకల కర్రెన్న, ఎన్ని తిరుపతిరావుతో పాటు సుమారు 100 కుటుంబాలు ఆ పార్టీలో చేరాయి.

ఉద్యోగావకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి: ఎన్ఈఆర్

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు, అర్హత ఆధారంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా ఉద్యోగ మేళా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మేళాకు హాజరైన యువత వేతనం చూసుకోకుండా ముందుగా అనుభవం సంపాదించేందుకు ఉద్యోగాల్లో చేరి నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో వెయ్యిమందికి పైగా యువతకు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించామన్నారు. రణస్థలంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుచేస్తున్నామన్నారు. మేళాకు 621 మంది హాజరుకాగా 311 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.సుధ, కళాశాల డైరెక్టర్ డా. బుడుమూరు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఉద్యోగి దుర్మరణం

కాశీబుగ్గ, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: పలాస మండలం టెక్కలిపట్నం-రేగులపాడు గ్రామాల మధ్య సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సవర నాగేశ్వరరావు (40) మృతి చెందినట్లు కాశీబుగ్గ సీఐ వై.రామకృష్ణ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే మెళియాపుట్టి మండలం నందవతొవ్వూరుకు చెందిన నాగేశ్వరరావు కూరగాయలు కొనుగోలు చేసేందుకు టెక్కలిపట్నం వచ్చి తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గేదె అడ్డంగా రావడంతో అదుపుతప్పి రహదారిపై పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు గాయాలవడంతో తొలుత పలాస ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నామని సీఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

రణస్థలం, న్యూస్‌టుడే: మండలంలోని పైడిభీమవరం అరబిందో పరిశ్రమ వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఓ మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చోడమ్మ అగ్రహారానికి చెందిన శీల అచ్చియ్యమ్మ(54) ఉదయం 6 గంటలకు ఆటో దిగి విధులకోసం రహదారి దాటుతుండగా విశాఖ వైపు నుంచి వస్తున్న వాహనం ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

యువకుడి మృత్యువాత

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట మండలం శ్యామలాపురం ఆర్ఆర్ కాలనీకి చెందిన శృంగవరపు **యుగంధర్**(24) సోమవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సరుబుజ్జిలి ఏఎస్సై సీహెచ్. చంద్రినాయుడు వివరాల ప్రకారం.. హిరమండలం నుంచి రెండో ఆట సినిమా చూసి ద్విచక్రవాహంపై వస్తుండగా గ్రామానికి సమీపంలోని చెట్టుకు బలంగా ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చేతికందిన కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో విశ్రాంత ఉద్యోగి
రూ.1.30 కోట్లు దోపిడీ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ రోటరీనగర్‌కు చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల బారినపడి రూ.1.30 కోట్లు పోగొట్టుకున్నారు. దీనికి సంబంధించి సీఐ వై.రామకృష్ణ చెప్పిన వివరాల ప్రకారం. విశ్రాంత ఆర్మీ ఉద్యోగి డి.షణ్ముఖరావు చరవాణికి ఈ ఏడాది మార్చి 13న అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. మానవ అక్రమ రవాణా కేసులో మీ పేరుందని, చరవాణి నంబరు సైతం నమోదైందని, కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశాడు. షణ్ముఖరావు భయపడి తన వద్ద ఉండే కొంత నగదు తొలుత అపరిచిత వ్యక్తి చెప్పిన బ్యాంకు ఖాతాలకు పంపారు. తర్వాత కుటుంబ సభ్యులు వద్ద ఉండే బంగారం విక్రయించి, అప్పులు చేసి, బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని పలు దఫాలుగా మొత్తం రూ.1,30,85,000 సైబర్ నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశారు. చివరకు మోసం జరిగిందని గుర్తించిన బాధితుడు మంగళవారం పోలీసులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే ఊరుకోం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం తాగి వాహనాలు నడిపితే ఊరుకోబోమని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంట్లోనే వేడుకలు నిర్వహించుకోవాలని యువతకు సూచించారు. తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలకు కారణమవుతారని హెచ్చరించారు. తనిఖీల్లో తాగి బండి నడుపుతున్నట్లు గుర్తిస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు.

రబీలో వేరుశనగపై ఆసక్తి..!

రైతేరాజు

– న్యూస్‌టుడే, జలుమూరు

మొక్క దశలో ఉన్న వేరుశనగ పంట

ఖరీఫ్‌లో వరి చేతికి అందిన తరువాత రబీలో వేరుశనగ వేసేందుకు జిల్లాలో రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. లాభదాయకంగా ఉండటంతో మొగ్గు చూపుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఏడాది 13 వేల నుంచి 15 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు చెప్పిన వ్యవసాయాధికారులు.. 4 వేల క్వింటాళ్ల విత్తనాలు రైతులకు సరఫరా చేసినట్లు చెప్పారు. జలుమూరు మండలం కెల్లివానిపేట గ్రామానికి చెందిన రైతు కెల్లి గోవిందరావు తన రెండెకరాల్లో రబీ సమయంలో ఎనిమిదేళ్లుగా వేరుశనగా పండిస్తున్నట్లు తెలిపారు. నవంబరు, డిసెంబరులో విత్తనం వేసుకుంటే మంచి దిగుబడులు వస్తాయని, చీడ పీడలు దరి చేరవన్నారు. విత్తనం వేసిన 140 రోజుల్లో పంట చేతికందుతుందన్నారు.

★ రెండెకరాలకు 150 కిలోల విత్తనాల కొనుగోలు, దుక్కి చేయడం, విత్తనం వేయడం, పురుగుమందు, కలుపు నివారణతోపాటు పంట చేతికందే వరకు రూ.40 వేలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. 46 కిలోల బస్తా రూ.3000 వేలు పలుకుతుందని, రెండెకరాలకు 46 బస్తాల పంట వస్తుందన్నారు. పెట్టుబడి మినహాయిస్తే రూ.98 వేలు లాభం వస్తుందన్నారు.

★ సస్య రక్షణ చర్యలకు కార్బండైజమ్, ట్రైకోడెర్మా మందుతో విత్తన శుద్ధి చేయాలి. ఎకరాకు సూపర్ పాస్ఫేట్ -100 కిలోలు, యూరియా- 25 కిలోలు, భాస్వరం-25 కిలోలు వేసుకోవాలి. నీరు నిల్వలేని నేలను ఎంచుకోవాలి. పంట చివరి వరకు ఆరు సార్లు నీటి తడులు అందించాలి. రసం పీల్చేపురుగు ఆశిస్తే ఇమిడోక్లోప్రిడ్-100 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. గొంగళి పురుగు నివారణకు ప్రొఫినోఫాస్-400 మి.లీ ద్రావణాన్ని 200 లీటర్లు నీటిలో కలిపి కొట్టాలి. మొక్క పూత దశ, ఊడలు వేసే దశలో జిప్సం -200 కిలోలు వేసుకుంటే మంచి దిగుబడి సాధ్యమవుతుంది.

అంతర్ పంటతో భూసారం.. ఆదాయం

జగన్నాథపురంలో రైతు అప్పారావుతో విత్తనాలు వేయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

సారవకోట, న్యూస్‌టుడే: రబీ పంటగా వేసిన అపరాలతోపాటు పలు రకాల కూరగాయలు సాగు చేస్తే భూసారంతోపాటు పలు పంటల వల్ల ఆదాయం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ అధికారులు చెబుతున్న మాట. ఈ విధానాన్ని సారవకోట మండలంలోని ధర్మలక్ష్మీపురం, జగ్గయ్యపేట, జగన్నాథపురం, కురిడింగి, కేలవలస, పద్మాపురం, అలుదు తదితర గ్రామాల్లో అమలు చేసినట్లు మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ శిక్షకుడు తోట రమణ వెల్లడించారు. దీన్ని 'రబీ డ్రై సోయింగ్' పద్ధతిగా పేర్కొన్నారు.

సాగు విధానం: వరి చేను కోత చేయడానికి మూడు, నాలుగు రోజుల ముందు భూమి తడిగా ఉంచి పెసర, మినప వంటి విత్తనాలు వేస్తారు. ఎకరాకు 12 కిలోల పెసర, మినప విత్తనాలు తీసుకుని అందులో గోంగూర, తోటకూర, గోరుచిక్కుడు, పాలకూర, కంది, ఆముదాం, మొక్కజొన్న వంటి విత్తనాలు రెండున్నర కిలోలు కలిపి పైపాటుగా చల్లాలి. పాలకూర 20 రోజులకు, తోటకూర నెలరోజులకు చేతికి అందుతుందని చెప్పారు. 70 రోజుల్లో అపరాల పంట చేతికి అందిన తరువాత మిగతా పంటలు కోతకు వస్తాయన్నారు. సాగుకు ఇదే సమయమని, రైతులంతా దృష్టి సారించాలని కోరారు.

జొన్నలో కత్తెర పురుగు నివారణ

జొన్న పంటలో కత్తెర పురుగును మొక్క దశలోనే గుర్తిస్తే పురుగు ఉద్ధృతిని నివారించొచ్చని కేవీకే శాస్త్రవేత్త బి.స్వాతి తెలిపారు. మొదటి నెల రోజుల వ్యవధిలో ఎకరా పొలంలో మోనోక్రొటోఫాస్ లేదా క్వినాల్‌ఫాస్ మందును లీటరు నీటికి 2 మి.లీ. మందు, లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనెను కలిపి వేయాలి. పురుగు తగ్గుముఖం పట్టకపోతే ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రా. లీటరు వేప నూనెతో జోడించి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరం పొలంలో సాయంత్రం వేళల్లో పిచికారీ చేస్తే తగ్గుముఖం పడుతుందన్నారు.
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఈ రకాలతో నువ్వు పంటలో అధిక దిగుబడులు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.జ్యోతిబసు తెలిపారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

? : ప్రశ్న: నువ్వు పంట వేయాలి అనుకుంటున్నాం. తగిన రకాలు తెలియజేయండి. **-ధర్మారావు, రైతు, ఇసకలపాలెం**

☛ : సమాధానం: నువ్వు పంటలో అధిక దిగుబడి పొందేందుకు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వైఎల్ఎం 66, వైఎల్ఎం 146 అనే రకాలు అందుబాటులో ఉన్నాయి.

? : వేరుశనగ పూత దశకు చేరుకుంది. తాలుకాయలు రాకుండా ఉండేందుకు చేపట్టాల్సిన మెలకువలు తెలియజేయండి **-ఆనందరావు, రైతు (కోటబొమ్మాళి)**

☛ : వేరుశనగ పంట గరిష్ఠ పూత దశకు చేరుకున్నప్పుడు(45 రోజుల వ్యవధిలో) ఎకరానికి 200 కిలోల జిప్సం వేసి గొప్పు తీసి మట్టిని మొక్కల మొదళ్లపైకి ఎగదోస్తే కాయ బాగా ఊరి లోపల గింజ బాగా తయారవుతుంది.

? : మొక్కజొన్న వేసి 20 రోజులు అవుతుంది. పొలంలో తుంగ కలుపు ఎక్కువగా కనిపిస్తోంది. **-చంద్రశేఖర్, రైతు, చల్లబంద**

☛ : మొక్కజొన్న వేసిన 18 రోజులు తరువాత కలుపు నివారణకు హాలో సల్ఫూర్యాన్ మిథైల్ అనే మందును ఎకరాకు 36 గ్రాములు చొప్పున 200 లీటర్లు నీటికి కలిపి నేలంతా సమానంగా తడిసేట్లు పిచికారీ చేయాలి.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వచ్చే వారం సాగులో చీడపీడల నివారణ, కొత్త వంగడాలు, ఇతర సమస్యలపై ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.స్వాతి 7989611987 చరవాణి నంబరును సంప్రదించగలరు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి దస్త్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఈవీఎం గోదాం పరిశీలన

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) భద్రంగా ఉన్నాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఈవీఎం గోదాంను పరిశీలించారు. అనంతరం పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. 8 నియోజకవర్గాల పరిధిలో 18,92,149 మంది ఓటర్లు ఉన్నారని.. పోలింగ్ కేంద్రాల స్థితిని వివరించారు. డీఆర్వో లక్ష్మణమూర్తి, ఎన్నికల విభాగ పర్యవేక్షకుడు రాజేశ్వరరావు, వివిధ పార్టీల ప్రతినిధులు పీఎంజే బాబు, భూపతి అర్జున్ కుమార్, సురేష్‌సింగ్, శంకరరావు, సోమేశ్వరరావు గోవిందరావు, ఈశ్వరి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	285	305

శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్
విశాఖ డెయిరీ, విశాఖపట్నం
విశాఖ డెయిరీ పరిధిలో గల వివిధ గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలకు ఒక గది మరియు వరండాతో (4.11 Mtr x 6.47 Mtrs) RCC స్లాబ్ భవనము నిర్మించుటకు GST కలిగిన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరడమైనది. వివరములకు www.visakhadairy.com ను సందర్శించగలరు.
Ph: 0891-2517230 / 2517290 - Ext.No. 36
మేనేజింగ్ డైరెక్టర్

ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడిగా సాయిరాం

వరుసగా ఆరోసారి ఎన్నిక

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడిగా ప్రభుత్వ వైద్య కళాశాలలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న హనుమంతు సాయిరాం ఎన్నికయ్యారు. 2011 నుంచి ఆయన ఆ పదవిలో కొనసాగుతున్నారు. వరుసగా ఆరోసారి ఏకగ్రీవంగా ఎన్నికవడంతో మరో మూడేళ్ల పాటు ఆ హోదాలో కొనసాగనున్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్జీవో హోంలో మంగళవారం నిర్వహించిన జిల్లా సంఘ కార్యవర్గ ఎన్నికకు సంబంధించిన ప్రక్రియలో సాయిరాం ప్యానల్ మాత్రమే నామినేషన్లు నమోదు చేయడంతో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన విశాఖ జిల్లా ఎన్జీవో సంఘ కార్యదర్శి ఆర్.రవిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

కార్యవర్గంలో చోటు దక్కించుకున్న వారు: ప్రధాన కార్యదర్శిగా చల్లా శ్రీనివాసరావు, సహాధ్యక్షులుగా కె.జయరావు, టి.సోమేశ్వరరావు, పి.జానకిరామ్, డి.శ్రీరామ్‌కుమార్, ఎల్.జగన్మోహనరావు, పి.శ్రావణి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆర్.గోవింద పట్నాయక్, సంయుక్త కార్యదర్శులుగా ఏజేఎం రాధాకృష్ణ, కె.మోహనరావు, బి.వెంకటేశ్వరరావు, కె.మన్మథరావు, కేవీవీ సత్యనారాయణ, జి.లలిత, కోశాధికారిగా బడగల పూర్ణచంద్రరావు కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం సాయిరాంను అన్ని శాఖల ఉద్యోగులు పూలమాలలతో ముంచెత్తారు. విశ్రాంత ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ఛైర్మన్ చౌదరి పురుషోత్తమనాయుడు అభినందించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమ కార్యాచరణను రాష్ట్ర కమిటీ మార్గదర్శకాల మేరకు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

1 నుంచి పింఛనుదారుల జీవన ప్రమాణ ధ్రువపత్రాలు అందజేయాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పింఛనుదారుల జీవన ప్రమాణ ధ్రువపత్రాలను వచ్చే నెల 1 నుంచి అందజేయాలని ఖజానా శాఖ ఉప సంచాలకుడు సీహెచ్ రవికుమార్ తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారు, కుటుంబ పింఛనుదారులు జీవన్ ప్రమాణ్ పోర్టల్, పింఛనర్ల వ్యక్తిగత సీఎఫ్ఎంఎస్ లాగిన్/ఖజానా కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 28లోగా అందజేయకపోతే మార్చి పింఛను నిలిపివేస్తామని స్పష్టం చేశారు.

గెజిటెడ్, నాన్ గెజిటెడ్ రాష్ట్ర కౌన్సిల్‌గా వెంకట రమణ

పొందూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్‌గా పొందూరుకు చెందిన బగాది వెంకటరమణను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఆయన ప్రస్తుతం పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు.

ఏడాదిలో అనేక విజయాలు సాధించాం: ఎంపీ కలిశెట్టి

మాట్లాడుతున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

రణస్థలం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండో ఏడాది 2025లో అనేక విజయాలు సాధించినట్లు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళవారం జేఆర్‌పురంలోని తన ఇంటి వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 'సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్ అయ్యాయి. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ10,090 కోట్లు జమచేశాం. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఇచ్చాం. దీపం పథకానికి ఏడాదికి మూడు సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు పంపిణీ చేశాం. మత్స్యకార భరోసాలో 1.25 లక్షల మందికి ఏడాదికి రూ.20 వేల చొప్పున రూ.250 కోట్లు అందజేశాం. ఆటో డ్రైవర్ల సేవలో, గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, ఎస్సీ వర్గీకరణ, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్, జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక సాయం, మెగా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకం ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం' అని కలిశెట్టి పేర్కొన్నారు. వచ్చే ఏడాదిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు.

పాఠశాలకు ఒక అధికారి..!

న్యూస్‌టుడే, సోంపేట

పదో తరగతిలో శత శాతం ఫలితాలు సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే 100 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని రోజూ పర్యవేక్షించేలా ప్రత్యేకాధికారులను నియమించి బాధ్యతలు అప్పగించింది. బోధన, సాధన, పరీక్షలు, ఇతర అంశాలను పరిశీలించి మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోనున్నారు.

పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించేలా పర్యవేక్షణ

కంచిలి ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతిని పరిశీలిస్తున్న ఎంఈవో ప్రసాద్

రోజూ తనిఖీలు

❖ జిల్లాలో 414 ఉన్నత పాఠశాలల్లో 21,343 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

❖ తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణం, వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యాన, ఇతర శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు, మండల ప్రత్యేకాధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తూ పాఠశాలలను కేటాయించారు.

❖ హెచ్‌ఎం, ఎంఈవో, డిప్యూటీ డీఈవో, డీఈవో, సమగ్ర శిక్షా అధికారులను సమన్వయం చేసుకుంటూ 100 రోజుల ప్రణాళిక మెరుగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకుంటారు.

❖ ప్రధానంగా రోజూ నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు సాధిస్తున్న మార్కులు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయించడం, సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అంచనా వేయడం, ఇతర అంశాలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించాలి.

❖ రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, ఇతర అంశాలను పరిశీలిస్తారు. పరీక్షల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఉపాధ్యాయులతో చర్చిస్తారు.

❖ ఎక్కువ రోజులు పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులు తీసుకున్న చర్యలు పరిశీలించి తల్లిదండ్రులతో మాట్లాడతారు.

❖ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా పర్యవేక్షించడానికి, సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులను నియమించినట్లు డీఈవో ఎ.రవిబాబు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ వైద్య సేవలు

టోమోథెరపీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్, ఆసుపత్రి వైద్యులు

విశాఖపట్నం న్యూస్‌టుడే: విశాఖ మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతి రోజు కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
ప్రీమియం ఒగోబాముష సాకి (బెన్నిన్) ముడి జీడిపప్పు (RCN) అత్యుత్తమ నాణ్యత, సరసమైన ధర, నేరుగా సరఫరా. బిజినెస్ వీసా, వసతి సౌకర్యాలు మేము ఏర్పాటు చేస్తాం. సంప్ర॥ 7893732377.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడదాం

పలాస కోర్టులో మొక్క నాటుతున్న జూనియర్ సివిల్ జడ్జి మాధురి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి పిలుపునిచ్చారు. కోర్టు ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నివారించి కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. పలువురు న్యాయవాదులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందాం

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వక్తలు కోరారు. కంచిలిలో మంగళవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్ వద్దు బ్రో.. ఆరోగ్యం ముద్దు బ్రో' నినాదాలతో సైకిల్ యాత్ర నిర్వహించారు. సీఐ మంగరాజు, ఎస్సై పారినాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు రామారావు, రమేష్ రెడ్డి, హరిబాబు, చిన్నబాబు, సూర్యనారాయణ, సుమన్, లోకనాథం పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

విజ్ఞానంతోనే భవిష్యత్తు

విజ్ఞానంతోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని సూర్యతేజ జూనియర్, డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ దానేటి పద్మజ కామేశ్వరరావు అన్నారు. కళాశాల ఆవరణలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. వి. హారిక (ఇంటర్ ప్రథమ), ఐ. హసిని(ప్రథమ), బి.మోహిని(ప్రథమ) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అధ్యాపకులు వి.మురళీరామ్, కె.చిరంజీవి, హెచ్.కవిత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించండి

సోంపేట, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని, నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సోంపేట సీఐ మంగరాజు, ఇచ్ఛాపురం గ్రామీణ ఎస్సై ఆర్.జనార్దనరావు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ డీజే పార్టీలకు అనుమతి లేదని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఈవ్‌టీజింగ్, మద్యం తాగి అసభ్య ప్రవర్తన, గొడవలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే తమకు సమాచారమివ్వాలని సూచించారు.

సమగ్ర సమాచారం.. ప్రగతికి సోపానం

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురం గ్రామీణం

ఆధార్ కార్డు మాదిరిగా ప్రయోజనకారిగా ఉపయోగ పడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతకు కొలమానం కాదు. వైకాపా ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా నిర్వహించిన హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో తప్పులు దొర్లడంతో చాలా మంది అర్హులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వేతో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించేందుకు కాకుండా ఆర్థిక, సామాజిక ప్రగతికి సోపానం దిశగా పయనించేందుకు చర్యలు చేపట్టింది.

దోకులపాడులో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో రమేష్‌నాయుడు

పారదర్శకంగా ఏకీకృత కుటుంబ సర్వే

★ ఈ సర్వేతో ఇంట్లో ఎంత మంది ఉన్నారు, వారు ఏం చేస్తున్నారు.. ఏ పథకాలు అవసరం కోసం ఎదురు చూస్తున్నారు.. కుటుంబ సభ్యుల్లో ఎవరు ప్రభుత్వ పథకాలకు అర్హులు.. ఇలా ప్రతి సమాచారాన్ని సేకరించి యాప్‌లో పొందుపరుస్తారు. ఈ మేరకు సచివాలయం సిబ్బంది ఒక్కొక్కరు 250 కుటుంబాలను పరిశీలిస్తున్నారు. ఆధార్, పేరు, చిరునామా నంబరు, జనన తేదీ, ఉమ్మడి కుటుంబ స్థాయిలో స్థితి, భర్త, తండ్రి పేరు, కులం, మతం, విద్యార్హత నమోదు చేస్తున్నారు. ఆదాయం, వైవాహిక, ఉపాధి, ఎల్పీజీ కనెక్షన్, వాహనాలు, పశువులు, ఆస్తుల వంటి సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు.

నియోజకవర్గాల వివరాలు

మండలం	సచివాలయాలు	ఉద్యోగులు	కుటుంబాలు
ఇచ్ఛాపురం	26	[illegible]	25,264
కవిటి	22	160	17,012
సోంపేట	24	179	24,239
కంచిలి	22	138	20,983
వజ్రపుకొత్తూరు	27	198	27,600
మందస	29	209	27,551
పలాస	16	110	14,611

కుటుంబ ప్రయోజిత కార్డు ఇలా..

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. సామాజిక పింఛన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకార భృతి, ఆటో డ్రైవర్ల సేవ తదితర పథకాలతోపాటు రేషన్, గుర్తింపు కార్డులు అందిస్తోంది. వీటితో పాటు కుటుంబ ప్రయోజిత (ఫ్యామిలీ బెనిఫిట్) కార్డు అందించనుంది. వీటి ఆధారంగా ఏయే పథకాలు.. ఎవరు ఎవరికి అందించనున్నారో పొందుపరచవచ్చు. దీంతో అర్హులు నష్టపోకుండా పథకాలు అందుకునేలా రూపకల్పన చేస్తోంది.

ప్రజలు సహకరించాలి

ఏకీకృత కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి. అందుకు అవసరమైన వివరాలు సర్వే బృందాలకు అందించాలి. ప్రభుత్వం అందించే కుటుంబ ప్రయోజిత కార్డు సద్వినియోగం చేసుకోవాలి. వీటితో అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుంది. ఎలాంటి తప్పులు దొర్లకుండా సమగ్రంగా సర్వే ప్రక్రియ సాగేలా సిబ్బందికి అవగాహన కల్పించాం. పర్యవేక్షణ చేపడుతున్నాం. – రమేష్ నాయుడు, ఎంపీడీవో, వజ్రపుకొత్తూరు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పట్టణంలోని గొల్లవీధిలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. - కె.రామారావు, ఇచ్ఛాపురం

సమాధానం: ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశాం. మరోసారి పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - కేవీ గోవిందరావు, ఏఈ, ఇచ్ఛాపురం –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పాఠశాలకు స్థలం కేటాయింపు

పలాస గ్రామీణం: గోపీవల్లభపురంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి 15 సెంట్ల స్థలం కేటాయించినట్లు ఆర్‌వీ ప్రసాద్ తెలిపారు. ఆ స్థలాన్ని పంచాయతీరాజ్‌శాఖాధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పాఠశాలకు రూ. కోటి, అంగన్వాడీ కేంద్రానికి రూ.20 లక్షలు, నిర్వాసిత కాలనీలో రోడ్లు, కాలువల నిర్మాణానికి రూ.3.85 కోట్లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. మహేంద్రతనయ ఆఫ్‌షోర్ జలాశయం కారణంగా నిర్వాసితులైన వాళ్లలో కొంతమందికి గోపీవల్లభపురంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈ నాగభూషణ్, పంచాయతీ కార్యదర్శి రవి, చంద్రశేఖర్, దశరథ పాల్గొన్నారు.

మురుగు నిలయం.. వ్యాధుల భయం

ఇచ్ఛాపురం పురపాలిక బెల్లుపడ కాలనీ హాడీ వీధి వద్ద సీసీ రోడ్డు నిర్మించి, మురుగు కాలువ విస్మరించారు. దీంతో వాడుక నీరు కచ్చా కాలువలో నిల్వ ఉంటోంది. రోజుల తరబడి మురుగు కదలకపోవడంతో రెండు వీధుల ప్రజలు దుర్గంధం, దోమలతో అవస్థలు పడుతున్నారు. పక్కా కాలువను నిర్మించి, మురుగునీరు తరలించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు చేస్తామని కమిషనర్ రమేష్ అన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బోరు బాగు చేయరూ..

మండపల్లి గార పోలమ్మ ఆలయ సమీపంలో తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. దీంతో వేరే ప్రాంతాలకు వెళ్లి నీటిని సేకరించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. దీనిపై ఏవో కె.రామారావును వివరణ కోరగా త్వరలోనే బోరుకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

వృథాగా నీరు.. ఇదేం తీరు

సోంపేట బాలికోన్నత పాఠశాల రోడ్డు మధ్యలో మంచినీటి సరఫరా పైపు లీకేజీతో తాగు నీరు నెలరోజులుగా వృథాగా పోతోంది. పైపు మరమ్మతులకు గురవ్వడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కవిటి వన్‌వే మార్గం నుంచి రాకపోకలు సాగించేందుకూ ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పంచాయతీ ఈవో శాంతికుమారిని వివరణ కోరగా గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

ఈ భవనం పూర్తయ్యేదెప్పుడో!

కేసరపడ సచివాలయం నిర్మాణం సగంలోనే నిలిచిపోయింది. దీంతో తమకు ఇబ్బందులు తప్పడం లేదని సచివాలయ సిబ్బంది, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతు సేవా కేంద్రంలోనే సచివాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం పీఆర్ ఏఈ ప్రదీప్ వద్ద ప్రస్తావించగా ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే నిర్మాణ పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

గడ్డి ట్రాక్టర్లతో ఇబ్బందులు

పూండి ఉద్దానం ప్రాంతంలో తరలిస్తున్న గడ్డి ట్రాక్టర్లతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల మేరకు వీటిని తరలించాల్సి ఉన్నా మితిమీరి గడ్డిని ఎక్కించి తరలిస్తుండటంతో పక్కన మరో వాహనం వెళ్లలేని పరిస్థితి. మరో వైపు విద్యుత్తు వైర్లకు గడ్డి తగిలి ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీనిపై ఎస్సై నిహార్‌ని వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

గోవిందా గోవిందా..

పలాస వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొన్న భక్తులు

ఇచ్ఛాపురంలో భక్తుల రద్దీ

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. కోదండ రామస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, గౌతు శివాజీ పాల్గొన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, పలాస, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం/ గ్రామీణం, సోంపేట, మందస, కంచిలి

విశేషాలంకరణలో వాసుదేవ పెరుమాళ్

బొడ్డకాళిలో పూజలు అందుకుంటున్న వేంకటేశ్వర స్వామి

కొల్లూరులో జగన్నాథస్వామి

వాసుదేవాలయంలో ఉత్తర ద్వార దర్శనార్థం ఏర్పాటు చేసిన శివలింగం

రాష్ట్రాన్ని మత్తులో ముంచిన వైకాపా

సోంపేట, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం నిర్వాకం వల్లే రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగం పెరిగిందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మండిపడ్డారు. మంగళవారం సోంపేటలో సీఐ మంగరాజు అధ్యక్షతన నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్ర అనంతరం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. అభ్యుదయ సైకిల్ యాత్రికులను అభినందించారు. మాజీ మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ మాట్లాడుతూ సమాజాన్ని మత్తు బారి నుంచి కాపాడాల్సిన బాధ్యత యువత పైనే ఉందన్నారు. ర్యాలీ సందర్భంగా నటరాజనాట్యమండలి చిన్నారులు, ఇతర విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, తహసీల్దార్ అప్పలస్వామి, ఎస్సై లోవరాజు, కూటమి నాయకులు కుమార్, చంద్రమోహన్, నాగేషు, శేఖర్, జగదీష్‌పట్నాయక్, తమ్మయ్య, సూర్యనారాయణ, ప్రదీప్ పాల్గొన్నారు.

సభలో పాల్గొన్న విప్ అశోక్, మాజీ మంత్రి శివాజీ

ర్యాలీలో విద్యార్థుల ప్రదర్శన

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

సోంపేట, పలాస, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని తెదేపా రాష్ట్ర కార్యదర్శి చంద్రమోహన్, టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. మంగళవారం సోంపేట, పలాసలో వారు మాట్లాడారు. నాయకులు కుమార్, పాపారావు, ప్రదీప్, శ్రీను, లోకనాథం, లక్ష్మి పాల్గొన్నారు.

భగవద్గీత పోటీలు.. కవిటి గ్రామీణం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా కవిటిలోని కల్యాణి స్కూల్‌లో మంగళవారం భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు. ఏవో రాణి, ప్రిన్సిపల్ బిందు మాధవి పాల్గొన్నారు.

అడిగినా చెప్పరా...?

పలాస-కాశీబుగ్గ పురాధ్యక్షుడు గిరిబాబుకు డిసెంట్ పత్రాన్ని అందిస్తున్న వైకాపా కౌన్సిలర్లు

పలాస, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులుగా మేం అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదని కౌన్సిలర్ దుర్గాశంకర్‌పండా మంగళవారం ధ్వజమెత్తారు. గతంలో అభివృద్ధి పథకాల నిమిత్తం బోర్డులు ఏర్పాటు చేశామని, కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని తొలగించారని, అవి ఎక్కడ ఉన్నాయనే విషయాలను అడుగుతుంటే చెప్పడం లేదని మండిపడ్డారు. జంట పట్టణాల్లో దీపాలు, రంగుల కోసం సాధారణ నిధులు ఏ విధంగా డ్రా చేస్తారని, గతంలో కేటీ రోడ్డులో డ్రా చేశారనే అంశంతో నిధులు విడుదల చేయకుండా ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పురాధ్యక్షుడు గిరిబాబు, కమిషనర్ ఇ.శ్రీనివాసులకు అజెండాలో 27, 28 అంశాలపై వేర్వేరుగా డిసెంట్ పత్రాలు అందజేశారు. డీఈఈ కనకరాజు, ఏఈలు కిరణ్, శ్రీకర్, కౌన్సిలర్లు డి.ఆనంద్, ఎస్.గీత, కోఆప్షన్ సభ్యుడు బి. సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

విద్యార్థినికి నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు

కవిటి గ్రామీణం, వజ్రపుకొత్తూరు గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మాణిక్యపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో 10వ తరగతి చదువుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ప్రధానపుట్టుగకు చెందిన విద్యార్థిని బిసాయి భూదేవికి రూ. 16,200 ఆర్థిక సాయం అందజేశారు. బాలిక తండ్రి చిన్నతనంలోనే మరణించగా.. తల్లి వ్యవసాయ రోజువారీ కూలీ. ★ సుంకరజగన్నాథపురానికి చెందిన గాడి రాజేశ్వరి భర్త మృతి చెందడంతో కొమరల్తాడకు చెందిన అభ్యుదయ సేవా సమితి సభ్యులు బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ★ కొళిగాం జడ్పీ ఉన్నత పాఠశాలలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు రూ.20వేలు విలువైన ఇన్వెర్టర్‌ను పాఠశాలకు అందించారు. ప్రధానోపాధ్యాయిని ప్రమీల కుమారి పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు.. కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పారసాంబ సమీప జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో హర్ష అనే వ్యక్తి గాయాలపాలయ్యారు. మెళియాపుట్టి మండలం పరసురాంపురానికి చెందిన కృష్ణారావు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బోల్తాపడ్డాడు. స్థానికులు క్షతగాత్రుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు.

జాతీయ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ

పలాస క్రీడలు: నాందేడ్(మహారాష్ట్ర)లో మంగళవారం జరిగిన రోలర్ స్కేటింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-10 విభాగంలో జక్కల తోషినిరాయ్ 300మీటర్ల అంశంలో బంగారు పతకం సాధించిందని శిక్షకురాలు చంద్రావతి తెలిపారు. ఈ సందర్భంగా బాలికను పలువురు అభినందించారు.

జక్కల తోషినిరాయ్(మధ్యలో)

గిరిజనులకు గ్యాస్ పంపిణీ

కంచిలి: గిరిజనులకు గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెదేపా మండలాధ్యక్షుడు రామారావు, ఐటీడీపీ మండలాధ్యక్షుడు రమేష్ తెలిపారు. మంగళవారం నువాగడ పంచాయతీ తుట్టాసాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ప్రజల నమ్మకంతోనే వృద్ధి

పలాస మొగిలిపాడు వద్ద ప్రారంభిస్తున్న గ్లో కార్యదర్శి, నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి

పలాస, న్యూస్‌టుడే: ప్రజల నమ్మకంతోనే ఏ సంస్థ అయినా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని గ్లో కార్యదర్శి, తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకన్నచౌదరి అన్నారు. పలాస మొగిలిపాడు కూడలి వద్ద ఫార్చ్యూన్ సూట్స్ కన్వెన్షన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. పురాధ్యక్షుడు బళ్ల గిరిబాబు, ఫార్చ్యూన్ సూట్స్ అధినేతలు మల్లా సంతోష్‌కుమార్, మల్లా సూర్యనారాయణగుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ మల్లా కృష్ణారావు, టీపీసీ ఛైర్మన్ బాబూరావు, జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ విఠల్ పాల్గొన్నారు.

ఉపాధితో ఊతం.. పరిశుభ్రతకు పట్టం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పల్లెల్లో స్వచ్ఛ సంకల్పానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఉపాధి హామీ పథకంలో ఇళ్ల వద్దే ఉచితంగా కంపోస్టు గుంతలు నిర్మించేందుకు సంకల్పించింది. ఇంట్లో తడి, పొడి చెత్తను గుంతల్లో వేసి సేంద్రియ ఎరువుల తయారీకి కార్యాచరణ సిద్ధం చేసింది. తద్వారా ఇళ్లలో చెత్త రోడ్డుపైకి రాకుండా గ్రామాల పరిశుభ్రతకు చర్యలు తీసుకుంది. గృహాలు, పశువుల పాకలు నుంచి వచ్చే వ్యర్థాలను ఎరువుగా మార్చడంతోపాటు గ్రామీణ ప్రజలకు ఆదాయ వనరుగా మార్చేందుకు ఇప్పటికే లబ్ధిదారులను గుర్తించారు. వారి ఇళ్ల వద్ద కంపోస్టు గుంతల నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి.

లండారిపుట్టుగలో ఇంటి ఆవరణలో తవ్విన సేంద్రియ గుంతలు

★ ఇళ్ల వద్ద సేంద్రియ గుంతల తవ్వకం

ఎరువుల తయారీపై అవగాహన

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో 39,133 కంపోస్టు గుంతలు లక్ష్యం పెట్టుకొని అన్ని గుంతల తవ్వకాలు పూర్తి చేశారు. ఇంటి పరిసరాల్లో అనువైన ప్రాంతంలో మీటరు పొడవు, వెడల్పు, అడుగు లోతున వృత్తాకారంలో లేదా చతురస్రాకారంలో గుంత తవ్వారు. కూరగాయల వ్యర్థాలు, చెట్ల ఆకులు, ఇతర చెత్త అందులో వేసే విధంగా మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. వ్యర్థాలతో తయారైన సేంద్రియ ఎరువును మొక్కల పెంపకానికి, వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చని వివరిస్తున్నారు.

పలాస క్లస్టర్ వివరాలు

మండలం	పంచాయతీలు	లక్ష్యం
కవిటి	23	7,889
ఇచ్ఛాపురం	21	5,041
కంచిలి	31	6,389
సోంపేట	23	7,684
పలాస	19	4,157
మందస	41	7,973

సద్వినియోగం చేసుకోవాలి

కంపోస్టు గుంతలపై ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. కావాల్సిన వారు ఉపాధి హామీ సిబ్బందిని సంప్రదిస్తే వారికి సంబంధించిన స్థలం చూసి కూలీలతో గుంతలు తీస్తారు. పశువుల పాకల ముంగిట, ఇంటి ప్రాంగణంలో వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– సీహెచ్.శ్రీనివాస్ రెడ్డి, ఏపీడీ, పలాస క్లస్టర్

ఖోఖో పోటీలకు రిఫరీగా తిరుమల

పలాస క్రీడలు, న్యూస్‌టుడే: బెంగళూరులో బుధవారం నుంచి జరగనున్న 44వ జాతీయ ఖోఖో పోటీలకు రిఫరీగా పలాసకు చెందిన శిక్షకుడు బి.తిరుమల హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ముగ్గురు ఎంపిక కాగా అందులో తిరుమల ఒకరు. తొలిసారి జాతీయ పోటీలకు రిఫరీ కావడం నా క్రీడా ప్రస్థానంలో మరువలేని జ్ఞాపకమని తిరుమల అన్నారు.

వంటశాల నిర్మాణంతో తీరనున్న కష్టాలు..

కవిటి గ్రామీణం: వంటశాల నిర్మించడంతో వంట కార్మికులకు ఇబ్బందులు తీరాయని ఎంపీపీ పద్మ అన్నారు. బెలగాం జడ్పీ ఉన్నత పాఠశాలలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.50 లక్షలతో నిర్మించిన వంటశాలను మంగళవారం ప్రారంభించారు.

స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీ పాత్ర కీలకం

సోంపేట: స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పాత్ర కీలకమైనదని జిల్లా విశ్రాంత విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య అన్నారు. సోంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ముప్పన దండాసి మాస్టారు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఈశ్వరరావు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నేతాజీ విగ్రహావిష్కరణలో మంగళవారం పాల్గొని నివాళులర్పించారు.

మహాసభల విజయవంతానికి పిలుపు.. మందస: విశాఖలో 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. వీరగున్నమ్మపురం, బైరిసారంగపురం గ్రామాల్లో మంగళవారం ప్రచారం చేపట్టారు.

శ్రీకాకుళం జట్టు విజయం

మకరాంపురంలో నిర్వహిస్తున్న అంతరరాష్ట్ర టీ-20 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం శ్రీకాకుళం, గుణుపూర్ జట్లు తలపడగా.. గుణుపూర్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. శ్రీకాకుళం జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేయగా.. గుణుపూర్ జట్టు 15.2 ఓవర్లలో 98 పరుగులు చేసి ఆలౌటైంది. శ్రీకాకుళం జట్టుకు చెందిన హర్మీత్ కార్తికేయకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

సామాజిక సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయం

సోంపేట, వజ్రపుకొత్తూరు, మందస న్యూస్‌టుడే: శ్రీశయన చైతన్య దీపిక ఆధ్వర్యంలో సామాజిక వికాసం కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శివాజీ అన్నారు. మంగళవారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దీపిక గౌరవాధ్యక్షుడు ఏవీ రామకృష్ణ, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మోహన్ రావు, వీర్రాజు పాల్గొన్నారు. ★ వజ్రపుకొత్తూరులో ఏపీటీఎఫ్(1938) శాఖ రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని, దైనందినిని ఎంఈవో వెంకటరమణ ఆవిష్కరించారు. ★ మందసలో యూటీఎఫ్ కాలమానిని, దైనందినిని జిల్లా కార్యదర్శి జయరాం ఆవిష్కరించారు.

శ్రీశయన చైతన్యదీపిక కాలమానిని ఆవిష్కరిస్తున్న అశోక్, శివాజీ

మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థను నమ్ముకుని 15 ఏళ్లుగా పని చేస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి నెలవారీ వేతనాలు ఇవ్వాలని మీటర్ రీడర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.ఓంకార్, డి.భాస్కరరావు కోరారు. ఈ మేరకు మంగళవారం రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా ఉపాధ్యక్షుడు జె.ప్రేమ్ భూషణ్ రెడ్డి, పి.లోకనాథం, నీలకంఠేశ్వరావు, సంతోష్ పండా, జి.ఆనంద్, ఎం.హరిష్, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ప్రతిభకు పట్టం

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో ఉపకరిస్తాయని డా. బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి అన్నారు. మంగళవారం ప్రహరాజపాలెంలోని పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. సమకాలీన అంశాలపై నిర్వహించిన పోటీల్లో 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో 8వ తరగతికి చెందిన పి.లక్ష్మీదుర్గ, వై.ఇందు, జె.శైలజలు విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ భార్గవి, ఉపాధ్యాయులు సౌజన్య, ధనలక్ష్మి, అరుణ, నాగమణిలు విజేతలకు బహుమతులు అందించారు. - న్యూస్‌టుడే,పాతపట్నం

అన్ని రంగాల్లో రాణించాలి

సంతబొమ్మాళిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు సొంతమవుతుందని ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటరావు పేర్కొన్నారు. ఆర్.దీక్ష (9వ తరగతి), ఎస్.రిషిత (7వ తరగతి), కె.రోచిర్మయి (8వ తరగతి) విద్యార్థులు మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం.

ఆత్మరక్షణ.. మానసిక ఉల్లాసం



పాగోడు ఉన్నత పాఠశాలలో బాలికలకు శిక్షణ ఇస్తున్న సింహాచలం

కుంటే, బాలిక వెంటనే తన రెండు చేతుల వేళ్లతో కళ్ల పొడవడం, నడుము ఇంటికి వెళ్తున్నప్పుడు చున్నీ లాగితే బాలిక వెనక్కి తిరిగి పిడికిలితో గుండెపై గుద్ది తప్పించుకోవడం లాంటి అంశాలపై ప్రధానంగా శిక్షకులు దృష్టి సారిస్తున్నారు.

న్యూస్‌టుడే, జలుమూరు

బాలికలకు నేటి రోజుల్లో ఆత్మ రక్షణ ఎంతో అవసరం. తమను కాపాడుకునేందుకు ఆకతాయిలను ఎదిరించేందుకు మార్షల్ ఆర్ట్స్‌పై అవగాహన తప్పనిసరి. దీన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు ఆత్మరక్షణ విద్యపై శిక్షణ ఇస్తున్నారు. తద్వారా శారీరక దృఢత్వం, ధైర్యంతోపాటు మానసిక ఉల్లాసం కలిగి చదువుపై ఆసక్తి కలుగుతుంది. రెండు నెలపాటు ఈ కార్యక్రమం జరుగనుంది. మొత్తం 10 పాఠశాలలను ఎంపిక చేసి, ఒక్కొక్క బడిలో 15 తరగతులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు శిక్షకుడు యజ్జల సింహాచలం తెలిపారు.

ఏం నేర్పుతున్నారు

ఆకతాయి రెండు చేతులతో బాలిక మెడను పట్టు

రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ కార్యక్రమం ద్వారా అందించిన శిక్షణతో కొంతమేర అవగాహన వచ్చింది. ఆకతాయిల బారినుంచి ఎలా రక్షించుకోవాలన్నదానిపై పలు అంశాలు తెలుసుకున్నాను. - గొల్లంగి లహరి, 8వ తరగతి విద్యార్థిని

ప్రతిరోజూ కొంత సమయం వెచ్చించి అన్ని పాఠశాలల్లో త్రైక్వాండోపై శిక్షణ ఇస్తున్నాం. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినులకు ఆకతాయిల బారి నుంచి రక్షించుకునేలా మెలకువలు నేర్పుతున్నాం.' అని శిక్షకుడు యజ్జల సింహాచలం తెలిపారు.

పాఠశాలకు వంద వసంతాలు

మొక్కలు నాటుతున్న అతిథులు

జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు మండలం పాగోడు ప్రాథమిక పాఠశాలలో శత జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 1925లో అప్పటి ఉపాధ్యాయుడు పీవీజేఎస్ శర్మ సమక్షంలో పాఠశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొన్నేళ్ల తరువాత ప్రభుత్వంలో విలీనమైందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

టెక్కలి డివిజన్‌లోకి నందిగాం మండలం

టెక్కలి, న్యూస్‌టుడే : పలాస డివిజన్ నుంచి నందిగాం మండలం టెక్కలి రెవెన్యూ డివిజన్‌లోకి మారింది. ఈ మేరకు ప్రభుత్వం 514 జీవో జారీ చేసింది. బుధవారం నుంచి నందిగాం మండలం రెవెన్యూ కార్యకలాపాలన్నీ టెక్కలి డివిజన్ పరిధిలోనే జరుగుతాయని ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

న్యూస్‌టుడే, నందిగాం: • ప్రశ్న: నందిగాం మండలం మర్లపాడు గ్రామంలో సీతమ్మ తల్లి గుడి నుంచి శ్మశాన వాటికకు వెళ్లే దారిలో వీధిదీపాలు లేవు. - దత్తి వెంకట్, స్థానికుడు

• సమాధానం: విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి, దీపాలు అమర్చుతాం. - నేతాజీ, జేఈ, విద్యుత్తు శాఖ, నందిగాం

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎమ్మెల్యే గోవిందరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు

హరిపురం(మందస), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ఎమ్మెల్యే ఎం.గోవిందరావు అన్నారు. మంగళవారం స్థానిక సభాభవనంలో ఒక ప్రైవేటు భవనంలో కొత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మినీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చుతూ పత్రాలను కార్యకర్తలకు అందజేశారు. 35 కేంద్రాల కార్యకర్తలకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

అన్యమత ప్రచారంపై అభ్యంతరం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : పిల్లిపాపయ్య కోనేరుగట్టు వీధిలో అన్యమత ప్రచారంపై స్థానికుల నుంచి మంగళవారం అభ్యంతరం వ్యక్తమైంది. ఆ ప్రాంతంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజాము నుంచి స్థానికులు తులసి పీసు వద్ద భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమీపంలోనే ఓ మహిళ సమావేశం ఏర్పాటు చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు.

ఎవరికి చెప్పుకోవాలి?

జలుమూరు మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఉన్నప్పటికీ మరుగుదొడ్లు సదుపాయం లేకపోవడంతో పనుల నిమిత్తం వచ్చే ఉపాధ్యాయులు అత్యవసరమైతే సుదూర ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా మరుగు దొడ్ల నిర్మాణానికి మోక్షం కలగలేదు. అధికారులు స్పందించి నిర్మించాలని కోరుతున్నారు. నిధులు మంజూరైతే కడతామని ఎంఈవోలు మాధవరావు, ప్రసాదరావులు తెలిపారు.

– న్యూస్‌టుడే, జలుమూరు

అందే ఎత్తులో ప్రమాదం

నందిగాం మండలం కణితివూరు గ్రామం బీసీ కాలనీకి సమీపంలో రహదారి పక్కనే 3 అడుగుల ఎత్తులో విద్యుత్తు నియంత్రిక ఉంది. అందే ఎత్తులో ఉన్నా.. రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కంచె ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కరిస్తామని విద్యుత్తు శాఖ జేఈ నేతాజీ తెలిపారు.

– న్యూస్‌టుడే, నందిగాం

బాధ్యత మరిచారా?

కొత్తూరు మండలంలోని పారాపురం-కలిగాం కూడలి మధ్యలో ఏబీ రహదారి పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తున్నారు. అవి గాలికి ఎగరడం, పశువులు తినేస్తుండడంతో స్థానికులు అగచాట్లు పడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి, తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఎంపీడీవో బీవీఆర్ ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా తొలగిస్తామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

స్పందించారు.. ఆకలి తీర్చారు

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట ఉన్నత పాఠశాలలో 'పది' విద్యార్థులకు స్థానిక పాఠశాల ఉపాధ్యాయినులు కల్యాణి, తేజేశ్వరిలు మంగళవారం అల్పాహారం అందించి ఆకలి తీర్చారు. అల్పాహారం లేక ఇబ్బందులు పడుతుండటంపై 'ఈనాడు'లో ఈ నెల 19న 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఉపాధ్యాయినులు బిస్కెట్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం ఆర్.రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయండి

టెక్కలి, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని స్కూల్‌టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినేని చందనరావు అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో కాలమానిని మంగళవారం ఆవిష్కరించారు. రోజూ అత్యవసరం పేరుతో బోధనేతర పనులను చేయిస్తూ విద్యాశాఖను అత్యవసర శాఖగా మార్చేశారని విమర్శించారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి

సారవకోటలో..

టెక్కలి: వైభవవేంకటేశ్వరస్వామి ఆలయ ముఖ మండపంలో భక్తుల రద్దీ

ఎల్ఎన్‌పేట: తాయిమాంబపురంలో లక్షదీపారాధన

నరసన్నపేట: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల కోలాహలంతో వైష్ణవ ఆలయాలు కిటకిటలాడాయి. వేకువ నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. కిలోమీటరు దూరం వరకు భక్తులు వరుస కట్టారు. స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, బృందం

అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలికి తాఖీదులు

జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు మండలం చల్లవానిపేట పంచాయతీ పంగవానిపేట అంగన్‌వాడీ కార్యకర్త రజని, సహాయకురాలు సీతమ్మకు తాఖీదులు ఇస్తున్నట్లు మాతా శిశు సంక్షేమశాఖ పీడీ ఐ.విమల తెలిపారు. గ్రామానికి చెందిన పి. ధనుంజయరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు మధ్య సఖ్యత లేకపోవడంతో తరచు గొడవలు పడి చిన్నారులకు ఇబ్బంది కలిస్తున్నట్లు గుర్తించామన్నారు.

మహిళను మోసగించిన వ్యక్తి అరెస్టు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలానికి చెందిన మహిళతో సన్నిహితంగా మెలిగి ఆమె నగదును తీసుకుని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ ఎన్.సన్యాసినాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఒడిశాకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ వృత్తిలో ఎనలేని సేవలందించి ఎందరో విద్యార్థులకు ఉత్తములుగా తీర్చిదిద్ది అందరి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీమతి కోట వరలక్ష్మి గారికి మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు.. మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షిస్తూ..

శ్రీమతి & శ్రీ కోట వరలక్ష్మి గారు
సెకండరీ గ్రేడ్ టీచర్ (SGT)
MPP స్కూల్, సంతలక్ష్మీపురం, పోలాకి మండలం

మీ ఉపాధ్యాయ మిత్ర బృందం

ఆర్. శ్రీనివాసనాయక్ MEO-I, పోలాకి	ఎస్.శ్రీనివాసరెడ్డి MEO-II, పోలాకి
తెలుగు నాగేశ్వరరావు Retd. MEO	చింతాడ దిలీప్‌కుమార్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ APTF - 1938
నేతేటి వల్లయ్యనాయుడు Retd. Teacher	B.V.N. జితేంద్ర జిల్లా కార్యదర్శి, APTF - 1938
అధ్యక్ష, కార్యదర్శులు APTF - 257, పోలాకి మండలం	ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (UTF) పోలాకి మండల శాఖ
పంగ అప్పలనాయుడు - జానకిదేవి, PRTU - పోలాకి	మెట్ట హనుమంతరావు జిల్లా కార్యదర్శి, APTF - 1938
కూరాకుల ఆదినారాయణ Retd. Teacher, నరసన్నపేట	ప్రగడ గోవిందరావు - అన్నపూర్ణ Teachers, డోల రోడ్
కవిటి తిరుపతిరావు - లావణ్య స్కూల్ అసిస్టెంట్స్ (ఇంగ్లీష్), మెట్టపేట	సింగూరు రాజ్‌కుమార్ - వేదవతి Teachers, ఉర్లాం
పసపల శ్రీధర్ - దివ్యజ్యోతి Teachers, నరసన్నపేట	పాగోటి రామచంద్రరావు PSHM, MPPS, దీర్ఘాశి
మూల శ్రీనివాసరావు అధ్యక్షులు: APTF - 1938, పోలాకి మండల శాఖ	శ్రీమతి సూరపు లక్ష్మీకుమారి HM, MPPS, పోలాకి
తాడేల నారాయణరావు Rtd. MEO, పోలాకి	వేదుల సుధారాణి HM, MPPS, మొగిలివిల్లిపేట
కొయ్యాన వెంకటరమణ SGT, MPPS, కోడూరు	తూలుగు శ్రీనివాసరావు HM,MPPS, మగతాపాడు
గురవెల్లి జనార్ధనరావు HM,MPPS, బార్జిపాడు	తర్ర వెంకటరమణమూర్తి HM,MPPS, పాతూరు
బాడాన రాజారావు Rtd. PS, HM, డోల రోడ్	కాతోర ఎర్రన్నాయుడు Rtd. PS, HM, పోలాకి
మార్పు ముకుందరాజులు Rtd. HM, డోల	మార్పు వరదరాజులు Rtd. HM, డోల
ఈసర్ల రవికుమార్ డేటా ఎంట్రీ ఆపరేటర్, MRC -పోలాకి	రోణంకి అప్పలనాయుడు M.I.S. - MRC - పోలాకి
C.R.M.T's & అటెండర్ MRC - పోలాకి	B. ఢిల్లీశ్వరరావు Rtd. Education Clerk, పోలాకి
శ్రీమతి గంగు లక్ష్మి SGT, MPPS, సంతలక్ష్మీపురం	వండాన ప్రసన్నకుమారి HM, MPPS పల్లిపేట కాలనీ

వంద రోజుల ప్రణాళికపై ఆరా

ఉపాధ్యాయులతో సమీక్షిస్తున్న ఎంఈవో శాంతారావు

నరసన్నపేట, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల సామర్థ్యం వంద రోజుల ప్రణాళిక ద్వారా పెరిగేలా చూడాలని ఎంఈవో శాంతారావు సూచించారు. సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులతో సమీక్షించి వందరోజుల ప్రణాళికపై చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై పరిశీలించారు. ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయిని వకుళారత్నమాల పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేదు

ఎల్ఎన్‌పేట: రబీ పంటకు ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి కిరణ్‌వాణి తెలిపారు. మండల కేంద్రంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. దస్త్రాలు, స్టాకు వివరాలు పరిశీలించారు. నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు.

జాతీయ గట్కా పోటీలకు విద్యార్థిని ఎంపిక

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక పీఎంశ్రీ పాఠశాల విద్యార్థిని టెంక హారిక జాతీయ స్థాయి గట్కా పోటీలకు ఎంపికైంది. పంజాబ్‌లో జనవరి మొదటి వారంలో జరిగే పోటీల్లో పాల్గొననుంది. మంగళవారం ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటరావు, పీడీలు రమణ, గణపతిరావు, సాయిశ్రీనివాస్‌శర్మ అభినందించారు.

ఆంగ్ల సంవత్సరం వద్దు.. ఉగాది ముద్దు..!

తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవడానికి వీలుగా ఆంగ్ల సంవత్సరం వద్దు.. ఉగాది ముద్దు. . అని పేర్కొంటూ మండలంలోని అవలింగి గ్రామ జేబీటీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించారు.– న్యూస్‌టుడే, సారవకోట

ప్రభుత్వాలు కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నాయి

జీపుజాతాలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

టెక్కలి, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మికులను పొట్టకొడుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు అజయ్ కుమార్ అన్నారు. మందసలో ప్రారంభమైన జీపుజాతా మంగళవారం టెక్కలి చేరుకుంది. సీఐటీయూ మహాసభల్లో కార్మికుల జీవోలపై చర్చిస్తామన్నారు. సమరశీల పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Public are hereby informed that my client **M/s. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED, SRIKAKULAM BRANCH, one Smt.Bogi Satyamani, W/o Suneelkumar R/at Karlemma Village, Kotturu Mandalam, Srikakulam District**, approached for loan she got the Schedule property through Registered Settlement Deed No.2491/2021, dt.01-11-2021, from Sri.Bhogi Kishore Kumar, S/o late Venkatesam, there are 4 link documents for the schedule property, in that **Registered Sale Deed No.1526/2017, dt.21-10-2017, Registered Sale Deed No.1046/2008, dt.24-10-2008, Registered Sale Deed No.295/2006, dt.25-03-2006** in the travelling by Auto unfortunately she lost the link documents Originals **Registered Sale Deed No.1526/2017, dt.21-10-2017, Registered Sale Deed No.1046/2008, dt.24-10-2008, Registered Sale Deed No.295/2006, dt.25-03-2006** and the same is not deposited elsewhere. Hence if anybody has found the document shall come forward within 7 days from this date.

Schedule

The Slabbed House is covered in Sy.No.196-11, is situated at Srikakulam District, Hiramandalam Sub-Division, Kotturu Mandalam, Karlemma Panchayathi, Karlemma Vilalge, of vacant Site extent 0.14 Cents measuring East to West 60 feet or 18.3 mtrs, North-South 12 feet or 3.66 mtrs, width, length to an extent of 80 Sq.yards or 67.2 Sq.mtrs, vacant site in which is constructed slabbed house measuring Door No.3-66, Assessment No.318, Ground Floor measuring East-West 60 feet or 18.3 mtrs, North-South 12 feet or 3.66 mtrs, width, length to an extent of 720 Sq.feet, First Floor measuring Door No.3-66A, Assessment No.319, East-West 60 feet or 18.3 mtrs, North-South 12 feet or 3.66 mtrs, width, length to an extent of 720 Sq.feet, Second Floor measuring Door No.3-66B, Assessment No.320, East-West 60 feet or 18.3 mtrs, North-South 12 feet or 3.66 mtrs to an extent of 720 Sq.feet is having Boundaries **East:** Alikam Battili Road; **West:** Vacant Site of Vysyaraju Tirumala Ramana Raju; **North:** Road; **South:** Slabbed southern wall average of Malla Venkatarao;

KARANAM APPALA NAIDU
Advocate, Srikakulam
Ph.No.8464967756

Dt.30-12-2025

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

సేవలు మెరుగ్గా ఉండాలి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్

గార (శాలిహుండం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందజేసే సేవలు పారదర్శకంగా.. మరింత మెరుగ్గా ఉండాలని శిక్షణ కలెక్టర్ డి.పృథ్వీరాజ్‌కుమార్ అన్నారు. గార మండలం శాలిహుండం పంచాయతీ గ్రామంలో మంగళవారం సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శించారు. తంగళ్లపేట అంగన్‌వాడీ కేంద్రం, కొత్తపేట వద్ద సామాజిక మరుగుదొడ్డి, శాలిహుండం సచివాలయాన్ని సందర్శించి సేవలపై సిబ్బందికి సూచనలు చేశారు. వేణుగోపాలపురంలో లబ్ధిదారులతో మాట్లాడారు. తహసీల్దార్ ఎం.చక్రవర్తి, డిప్యూటీ ఎంపీడీవో రమ, సర్పంచి కొంక్యాణ ఆదినారాయణ, గుండ భాస్కరరావు, అధికారులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

కిన్నెర: వృషభ కీర్తన: అనకొండ కీర్తి: దండోరా మారుతి: శంబాల సూర్య: అవతార్ సన్ మ్యాక్స్: ఈషా ఎస్‌వీసీ(రామలక్ష్మణ): అఖండ-2 సరస్వతి: ఛాంపియన్

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మంగళవారం శారద కల్యాణ మండపంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులతో ఆయన అధ్యక్షతన ఇష్టాగోష్ఠి నిర్వహించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నారా లోకేశ్ ఇచ్చిన అభినందన పత్రాలను అందించారు. నాయకులు మొదలవలస రమేష్, పీరుకట్ల విశ్వప్రసాద్, ఆనెపు రామకృష్ణ, తమ్మినేని గీతాసాగర్, రామ్మోహనరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు



కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. జె.ఇశ్వర్య, జి.లాస్య (9వ తరగతి), పి.కోమలి (8వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు రమామణి తదితరులు బహుమతులు అందజేశారు.

సత్తా చాటి.. బహుమతులు పట్టి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎస్.దేవీవరప్రసాద్, బి.అనిల్ (ద్వితీయ ఇంటర్) కె.సాయిభార్గవ్ (ప్రథమ ఇంటర్) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తదితరులు బహుమతులు అందజేశారు.

క్రమబద్ధీకరణ.. చూద్దాంలే..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

బీపీఎస్
అనధికారిక, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు: 2వేలకు పైనే
ఇప్పటి వరకు వచ్చిన బీపీఎస్ దరఖాస్తులు: 130

ఎల్ఆర్ఎస్
అనధికారిక లేఅవుట్లు: 915
వచ్చిన దరఖాస్తులు: 708

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కు ఆసక్తి చూపని నిర్మాణదారులు

పురపాలక, నగరపాలక సంస్థల పరిధిలో అక్రమ నిర్మాణాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజ్ స్కీం)తో అనుమతి లేని, ప్లానుకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు, ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)తో అనధికారిక లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోవచ్చు. కానీ శ్రీకాకుళం నగర పరిధిలో ఈ రెండు పథకాలపై యజమానులు ఆసక్తి చూపడం లేదు.

శ్రీకాకుళం నగరపాలక పరిధిలో అనధికారిక, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు, లేఅవుట్లపై చర్యలు లేకపోవడంతో నిర్మాణదారులు ఆసక్తి చూపడం లేదు. అటువంటి వాటిని గుర్తించి నోటీసులు జారీ చేసి బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులే పట్టించుకోవడం లేదు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ ద్వారా పురపాలక సంఘాలకు ఆదాయం సమకూరనుంది.

ప్రయోజనాలున్నా..

భవనాలు క్రమబద్ధీకరించుకోవడం ద్వారా వందశాతం అపరాధ రుసుంతో పన్ను పన్నుల నుంచి విముక్తితో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ఆస్కారం ఉంటుంది. లేఅవుట్ల క్రమబద్ధీకరణ ద్వారా యజమానులు సకాలంలో ప్లాట్లు అమ్ముకోవచ్చు. ప్లాట్లు కొనుగోలు చేసుకునే వారికి ప్లాను మంజూరు కావడంతో పాటు బ్యాంకు రుణాలు పొందే ఆస్కారముంది.

చర్యలు తీసుకుంటాం..

నగరంలో పూర్తిస్థాయిలో అనధికారిక, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన భవనాలు, లేఅవుట్లను డివిజన్ల వారీగా సర్వే చేసి గుర్తించాం. ఈ విషయమై వారికి నిర్దిష్ట గడువులోగా అవగాహన కల్పించి దరఖాస్తులు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం.
– పి.వి.వి.డి.ప్రసాదరావు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్

నిబంధనలతో సమస్యలు

గతంలో బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కు రూ.10వేల రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకుంటే పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని అపరాధ రుసుం కట్టించుకుని క్రమబద్ధీకరించేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం బీపీఎస్‌కు లైసెన్స్‌డ్ సర్వేయర్, ఇంజినీర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వారు భవనాన్ని పరిశీలించి ఇంటి నిర్మాణం విలువ లెక్కించి అందుకనుగుణంగా అపరాధ రుసుం చెల్లించాలి. యజమానుల వద్ద బహుశా పత్రాలు, పాత ప్లాన్ వంటి పత్రాలు అవసరం ఉండటంతో చాలా మంది ముందుకు రావడం లేదు.

తరుగు లేకుండా డిపోలకు సరకులు అందించాలి

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రేషన్ డిపోలకు గోదాం ద్వారా రేషన్ సక్రమంగా అందించాలని పౌరసరఫరాల సంస్థ డీఎస్‌వో సూర్యప్రకాశరావు అన్నారు. పొందూరులో రేషన్ సరకుల నిల్వ గోదామును ఆయన మంగళవారం పరిశీలించి మాట్లాడారు. పొందూరు గోదాం వద్ద విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతోపాటు భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో అసహనం వ్యక్తం చేశారు.

తెదేపాలో పలువురి చేరిక

రణస్థలం, న్యూస్‌టుడే: పైడిభీమవరం పంచాయతీలో పీఏసీఎస్ అధ్యక్షురాలు డి.సుశీల, సర్పంచి ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు సమక్షంలో పలువురు వైకాపా నుంచి తెదేపాలో చేరారు. 12 వార్డు సభ్యుడు కొల్లు సూర్యనారాయణతో పాటు వంద కుటుంబాలు పార్టీలో చేరినట్లు తెలిపారు. టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు సురేష్‌రాజు, నాయకులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..

పొందూరు మండలం మలకాం గ్రామంలో వేప చెట్టు మధ్య నుంచి విద్యుత్తు తీగలు వేలాడుతూ కనిపిస్తున్నాయి. గాలి రాపిడికి నిప్పులు కిందకు రాలుతున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై విద్యుత్తుశాఖ ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ఇక్కడో కాలువ ఉంది..

ఆమదాలవలస మండలం ఎన్టీవాడ గ్రామంలో కాలువలో పూడిక తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రధాన రహదారిలోని కాలువలో పచ్చని గడ్డి, పనికిరాని మొక్కలు పేరుకుపోయి అధ్వానంగా మారింది. సమస్యను పరిష్కరిస్తామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

అక్రమ నిర్మాణాలు తొలగించండి..

మండలంలోని పెంట గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో మడ్డువలస కుడికాలువ స్థలంలో అక్రమంగా రేకుల షెడ్డు, ఇతర నిర్మాణాలు చేపట్టారు. దీంతో మడ్డువలస కుడికాలువ నుంచి సాగునీరు పోయేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ సరిత వద్ద ప్రస్తావించగా పరిశీలించిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, జి.సిగడాం

ప్రాంగణ నియామకాల్లో 38 మంది ఎంపిక

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: హెటెరో ప్రాంగణ నియామకాల్లో కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 38 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ వేణుగోపాల్, డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి తెలిపారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం వారిని అభినందించారు. ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా తర్ఫీదు ఇస్తున్నామని తెలిపారు.

తీరిన విద్యుత్తు సమస్య

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీనివాసాచార్యులపేట, అక్కులపేట పంచాయతీలు విద్యుత్తు సమస్యతో ఇబ్బందులు పడుతుండేవి. దీనిని ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ.1.60 లక్షలతో విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు ఏర్పాటు చేసి, ప్రారంభించినట్లు విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్ తెలిపారు. శ్రీనివాసాచార్యులపేట సర్పంచి బొడ్డేపల్లి గౌరీపతి, ఎంపీటీసీ ప్రతినిధి లక్ష్మీనారాయణ, బొడ్డేపల్లి గోపి పాల్గొన్నారు.

భాజపా మహిళా మోర్చాలో చేరికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: భాజపా మహిళా మోర్చా జిల్లా విభాగంలో నగరానికి చెందిన పలువురు చేరారు. భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.పైడి సింధూర ఆధ్వర్యంలో పలువురు మహిళలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, జిల్లా మాజీ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు

కార్మికులకు వేతన బకాయిల చెల్లింపు

శ్రీకాకుళం అర్బన్: పలు దుకాణాలు, వ్యాపార సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాల చట్టం అనుసరించి చెల్లించాల్సిన బకాయిలను మంగళవారం కార్మిక శాఖ ఉప కమిషనర్ కె.దినేష్‌కుమార్ యజమానుల నుంచి వసూలు చేశారు. 22 మందికి సంబంధించి రూ.1.07 లక్షలను రికవరీ చేసి డీడీల రూపంలో అందజేశారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా పలువురికి నియామక పత్రాలిచ్చారు. వారి పేర్లు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేశారు.

బహిరంగంగా మద్యం తాగిన ముగ్గురికి జైలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో మహాలక్ష్మీనగర్ కాలనీకి చెందిన దువ్వు సాయి పవన్, గంగరాపు రాజశేఖర్, అంబటి తరుణ్ బహిరంగ ప్రదేశంలో మద్యం తాగి అసభ్యకరంగా ప్రవర్తించారని ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై హరికృష్ణ తెలిపారు. వారిని మంగళవారం అరెస్టు చేసి శ్రీకాకుళం సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శివరామకృష్ణ ఎదుట హాజరు పరచగా వారం రోజుల పాటు జైలు శిక్ష విధించారని చెప్పారు.

రాఘవదాసుకు నివాళులు

స్వాతంత్ర్య సమరయోధుడు త్రిపురాన రాఘవదాసు జయంతి సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని గాంధీ మందిరం-స్వాతంత్ర్య సమరయోధులు స్మృతివనంలో మంగళవారం ఆయన విగ్రహానికి మాజీ మంత్రి త్రిపురాన వెంకటరత్నం తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలగ సంక్షేమ సంఘం నాయకుడు జీవీ రమణ, జీఎన్ నాయుడు, బి.శ్యాం పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

మరమ్మతులు కరవు..

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో 200 మంది జనాభా ఉన్న గ్రామాల్లో 5 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన సౌరశక్తి ఆధారిత మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా వీటి నిర్వహణ గాలికొదిలేసింది. లావేరు మండలం పెద్దరావుపల్లి పంచాయతీ ఆరంగిపేటలో నీటి పథకానికి సంబంధించి మోటారు మరమ్మతులకు గురికావడంతో మూలకు చేరింది. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. విషయం పంచాయతీ కార్యదర్శి రమణమ్మ వద్ద ప్రస్తావించగా పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, లావేరు

నమో నారాయణాయ..

డీసీసీబీ కాలనీలో భూసమేత వేంకటేశ్వరస్వామి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజకవర్గాల పరిధిలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. ప్రాంగణాలన్నీ గోవింద నామస్మరణ మారుమోగింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి ఆలయాల ముందు భక్తులు పెద్దఎత్తున బారులుతీరారు. ఉత్తరద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సందడే కనిపించింది. శ్రీకాకుళం నగరంలోని నారాయణ తిరుమల జనసంద్రంగా మారింది. డీసీసీబీ కాలనీ, బ్యాంకర్స్ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగింది. అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదిత్యుని దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కూర్మనాథ క్షేత్రంలో ఉత్సవ మూర్తుల శోభాయాత్ర కనులపండువగా సాగింది. – న్యూస్‌టుడే, బృందం

శ్రీకాకుళం చిన్న బజారులోని వేంకటేశ్వరస్వామి


ఫరీదుపేటలో శేషపాన్పుపై పూజలందుకొంటున్న శ్రీరంగనాథ స్వామి

శివబాలాజీ ఆలయంలో పుష్పాలంకరణ సేవ

నారాయణ తిరుమలలో స్వామిని దర్శించుకుని వరుసలో వస్తున్న భక్తులు

ప్లాంటు పనులు అడ్డుకున్న గ్రామస్థులు

నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు

రణస్థలం, న్యూస్‌టుడే: నగరపాలెం సమీపంలో ఏర్పాటు చేస్తున్న శీతలపానీయాల ప్లాంటు పనులను మంగళవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. శ్రీకాకుళం నుంచి 15 మంది రౌడీలను తీసుకొచ్చి పనులు ప్రారంభించగా అడ్డగించడంతో తమపై దాడి చేశారని రైతులు వాపోయారు. ఈ ప్లాంటు వల్ల వ్యవసాయ బోర్లు అడుగంటుతాయని, సాగు కష్టతరమవుతుందని వెంటనే పనులను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.

పోలీసుల అదుపులో ఆకతాయిలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం హయాతీనగరంలో అంబేడ్కర్ విగ్రహం చేతి భాగాన్ని ధ్వంసం చేసిన ఆకతాయిలను ఒకటో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. అదే ప్రాంతానికి చెందిన మురళి, సాయి మద్యం తాగి ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు గుర్తించారని తెలిసింది.

స్థలం లేక..ఆటలు ఆడలేక..!

రహదారిపై నిలిపిన సైకిళ్లు

పురపాలక సంఘం పరిధిలోని సుమారు 1200 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలకు క్రీడా మైదానం లేక వారంతా ఆటలు ఆడేందుకు దూరమవుతున్నారు. ఒక్కో తరగతి గదిలో సుమారు 80 విద్యార్థులు ఇరుకు గదుల్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సైకిళ్లు కూడా నిలపలేని పరిస్థితి. దీంతో వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మండల విద్యాశాఖాధికారి కేవీ రాములు వద్ద ప్రస్తావించగా లక్ష్మీనగర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న క్రీడామైదానం లేకపోవడంతో కొంత ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం



(c) eenadu

ప్రత్యేక విమానాల తాకిడి

రేణిగుంట, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చిన ప్రముఖులు, విమానాలతో రేణిగుంట విమానాశ్రయం కిక్కిరిసింది. ఒక్క సోమవారమే ఇక్కడికి భారీగా విమానాలు వచ్చాయి. సాధారణ రోజుల్లో సుమారు 15 విమానాలు పలు ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో రాను పోను ప్రయాణికుల సంఖ్య 3500 మంది వరకు ఉంటుంది. వారంలో ఒకరోజు ఒక ప్రత్యేక విమానం రాకపోకలు సాగిస్తుంది. సోమవారం ఇక్కడ తీరు మారింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ ప్రయాణికులు, విమానాల సంఖ్య కాకుండా ప్రత్యేక విమానాలే 19 రావడం గమనార్హం. ఇందులో 77 మంది ప్రముఖులు వచ్చారు. విమానాల రద్దీతో విమానాశ్రయంలో అప్రాన్ నిండిపోయింది.

ఆకాంక్ష సాకారం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలనే ఇక్కడి ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ నెరవేర్చారని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని జాతీయ రహదారి కూడలి నుంచి గడియార స్తంభం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించి, క్రేన్‌లతో సీఎం, మంత్రి లోకేశ్ భారీ కటౌట్‌లకు క్షీరాభిషేకం చేశారు. ప్లకార్డులు పట్టుకొని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్గ కమిటీ సభ్యులకు, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, తెదేపా నేత గంగాప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తున్న తెదేపా శ్రేణులు

కొత్త జిల్లాలకు శ్రీకారం

- రాష్ట్రంలో అత్యధిక జనాభా తిరుపతిలోనే
- పలమనేరు డివిజన్ పరిధిలో ఐదు మండలాలే
- మంగళవారమే తుది నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: జిల్లాల పునర్విభజనకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం మంగళవారమే విడుదల చేసింది. ఈ నెల 31న గెజిట్ విడుదల చేస్తారని భావించినా ఒకరోజు ముందుగానే ఉత్తర్వులు ఇచ్చింది. బుధవారం నుంచే జిల్లా, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు అమలులోకి వస్తాయని పేర్కొంది.

విశేషాలివీ

- గెజిట్ ప్రకారం రాష్ట్రంలోనే అత్యధిక జనాభా తిరుపతి జిల్లాలోనే ఉంది. మూడు రెవెన్యూ డివిజన్లు, 36 మండలాలతో 29,47,547 మంది జనాభా ఉండనున్నారు.
- చిత్తూరు జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లు ఉన్నా 28 మండలాలే ఉన్నాయి.
- పుంగనూరులోని నాలుగు మండలాలు అన్నమయ్య జిల్లాలో చేరడంతో 2,29,727 జనాభా తగ్గింది. ప్రస్తుతం 16,43,224 జనాభానే ఉండనుంది.

నియోజకవర్గానికే డివిజన్ పరిమితం

పలమనేరు డివిజన్‌లో గతంలో పది మండలాలు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 5కు తగ్గింది. పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం మండలాలు అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లలోకి వెళ్లగా బంగారుపాళ్యం చిత్తూరులో చేరింది. దాంతో పలమనేరు నియోజకర్గంలో ఉన్న ఐదు మండలాలే పలమనేరు డివిజన్‌లో ఉంటాయి. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు కుప్పం రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి.

తిరుపతి ఆర్డీవోపై పెరగనున్న భారం

కలెక్టరేట్‌కు వచ్చే రెవెన్యూ అర్జీల్లో సింహభాగం తిరుపతి డివిజన్ పరిధిలోనే ఉన్నాయి. తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో భూమి విలువ ఎక్కువగా ఉండటంతో సమస్యలూ అధికంగానే ఉన్నాయి. ఇప్పుడు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు చేరడంతో ఈ రెవెన్యూ డివిజన్‌లోని మండలాల సంఖ్య 14కు చేరనుంది. దీంతో తిరుపతి ఆర్డీవో కార్యాలయంపై మరింత పనిభారం పెరగనుంది. ఇందుకు అనుగుణంగా సిబ్బంది ఉంటేనే రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయి.

డివిజన్ల వారీగా మండలాలిలా..

సూళ్లూరుపేట (11): ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ, వాకాడు, చిట్టమూరు, బీఎన్‌కండ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు.

శ్రీకాళహస్తి (11): శ్రీకాళహస్తి, తొట్టంబేడు, రేణిగుంట, ఏర్పేడు, కేవీబీపురం, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, బాలాయపల్లి, వెంకటగిరి, డక్కిలి.

తిరుపతి (14): తిరుపతి అర్బన్, తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, యర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు, వడమాలపేట, పుత్తూరు, కోడూరు, పెనగలూరు, చిట్వేల్, పుల్లంపేట, ఓబులవారిపల్లె.

25 మండలాలతో అన్నమయ్య జిల్లా

మదనపల్లె కేంద్రంగా ఏర్పాటయ్యే అన్నమయ్య జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు, 25 మండలాలున్నాయి. మదనపల్లెలో 11, కొత్తగా ఏర్పాటైన పీలేరులో ఎనిమిది, రాయచోటి డివిజన్‌లో ఆరు మండలాలు ఉన్నాయి.

1 నుంచి జీవన ధ్రువపత్రాల సమర్పణ

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనర్లు తమ జీవన ధ్రువపత్రాలను జనవరి ఒకటి నుంచి ఫిబ్రవరి 28 లోపు సమర్పించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 1 నుంచి పింఛను నిలిపేస్తారని జిల్లా ఖజానా శాఖ అధికారి రామచంద్ర తెలిపారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్, వ్యక్తిగత సీఎఫ్‌ఎంఎస్ లాగిన్, ఏదైనా ఉప ఖజానా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పింఛనర్లు ఆధార్, చరవాణి (ఓటీపీ కోసం), పీపీవో సంఖ్య, బ్యాంకు ఖాతాలు సరిచూసుకోవాలన్నారు.

రైతేరాజు 8లో

ముక్కోటి.. తరించె భక్తకోటి

కనులపండువగా సాగిన రథోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వీవీఐపీలు, వీఐపీల అనంతరం ఈ-డిప్ కలిగిన భక్తులను దర్శనానికి అనుమతించారు. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు వీఐపీలకు ప్రారంభమైన దర్శనం ఉదయం 7.30 గంటల వరకు కొనసాగింది. తితిదే అధికారులు ముందుగా ప్రకటించిన సమయం కన్నా రెండు గంటలు ఎక్కువ సమయం పట్టింది.

ఆలయం వద్ద ఆకట్టుకున్న ఫల పుష్పాలంకరణ

ఆలయం ఎదుట సినీ కథానాయిక శ్రీలీల

టోకెన్లు కలిగిన భక్తులకే అనుమతించడంతో దర్శనం త్వరితగతిన లభించింది. క్యూలైన్‌లోని భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా అన్నప్రసాదాలు, పానీయాలను అందిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు 44,854 మంది భక్తులు దర్శించుకున్నారు.

అఖిలాండం వద్ద భక్తుల హారతులు

భక్తులతో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

కట్టుదిట్ట భద్రత

సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ, సీవీ ఎస్వో

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: శ్రీవారి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల, తిరుపతితోపాటు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం తితిదే సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డు, భక్తుల ప్రవేశ పాయింట్లు, క్యూలైన్లు తదితర కీలక ప్రాంతాలను పరిశీలించారు.

ఆలయం వద్ద భక్తులు

నవోదయం! 2026

ఎల్‌జీ యూనిట్ పనులు ప్రారంభిస్తున్న మంత్రి లోకేశ్, కంపెనీ ప్రతినిధులు

ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్.. ఆహారశుద్ధి గమ్యస్థానం

తిరుపతి జిల్లాను ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్, చిత్తూరు జిల్లాను ఆహారశుద్ధి పరిశ్రమల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడ్డాయి. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రానికి వచ్చిన తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి తిరుపతి జిల్లాకే వచ్చింది. ఎల్‌జీ కంపెనీ, 5 అనుబంధ యూనిట్లకు కలిపి రూ.5,840 కోట్ల పెట్టుబడి పెట్టారు. విశాఖ వేదికగా జరిగిన సదస్సు, కేబినెట్ ఆమోదించిన వాటితో కలిపి ఇప్పటివరకు తిరుపతి జిల్లాలో 77 సంస్థలు పెట్టుబడులకు ఆసక్తి చూపాయి. రూ.96వేల కోట్లతో 1.88 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇందులో 80 శాతం 2026లో గ్రౌండింగ్ అవుతాయని, 20 శాతం ఉత్పత్తి ప్రారంభిస్తాయని అధికారులు భావిస్తున్నారు.

- చిత్తూరులో 25 కంపెనీలకు రూ.14వేల కోట్ల పెట్టుబడులకు ముందుకురాగా 47వేల మందికి ఉపాధి దొరుకుతుంది. వీటిలో 70 శాతం కార్యరూపం దాలుస్తాయని, 30 శాతం కంపెనీలు ఉత్పత్తి మొదలుపెడతాయని అంచనా.

- ఈ ఏడాది జిల్లాలో సాగు నీటి పరవళ్లు.. పెట్టుబడుల హోరు
- కొనసాగిస్తే కొత్త ఏడాదిలో సమగ్రాభివృద్ధికి బాటలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఆరు నెలలు నిస్తేజంగా ఉన్న వివిధ శాఖల్లో కదలిక తెచ్చింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి గేర్ మార్చి ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడంతోపాటు దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆహ్వానించే పరుగులో పడింది. సాగునీటి ప్రాజెక్టులకు పట్టిన గ్రహణాన్ని తొలగిస్తూ వచ్చింది. ఇదే వేగం కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. ఉమ్మడి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్లడం ఖాయం.

\- ఈనాడు- చిత్తూరు, తిరుపతి

గాలేరు- నగరి కదిలితేనే

శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు చివర్లో ఉన్న కుప్పానికి చేరాయి. అనంతరం పలమనేరు, పుంగనూరు జలకళ సంతరించుకోనున్నాయి. గాలేరు- నగరి ప్రాజెక్టు మాత్రం అడుగు ముందుకు పడలేదు. అటవీ శాఖ అడ్డంకుల కారణంగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించినా ప్రభుత్వం మాత్రం పాలనామోదం ఇవ్వలేదు. మరోవైపు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రధాన కాలువ నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. నిధులు ఖర్చు చేస్తే వచ్చే ఏడాది జూన్ నాటికి పీలేరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు రైతాంగానికి కష్టాలు తీరుతాయి.

పల్లె రహదారులకు మహర్దశ

గత వైకాపా పాలనలో రహదారులను పట్టించుకోలేదు. పంచాయతీలతోపాటు జిల్లా, రాష్ట్ర రహదారులూ అధ్వానంగా ఉన్నాయి. ప్రస్తుతం వీటి మరమ్మతులు, నిర్వహణపై శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ ఏడాది చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లకు కలిపి రూ.225.98 కోట్లు విడుదల చేశారు. మే నెలలో వచ్చిన నిధులతో కొంతవరకు పనులు పూర్తి చేశారు. తాజాగా డిసెంబరులో మరికొంత సొమ్ము వచ్చింది.

- పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బీ రహదారులకు ఇచ్చిన నిధులు: రూ.225.98 కోట్లు

మద్యం విక్రయ వేళల పొడిగింపు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం విక్రయ వేళలు పొడిగించినట్లు జిల్లా ఈఎస్ నాగమల్లీశ్వరరెడ్డి పేర్కొన్నారు. డిసెంబర్ 31, జనవరి 1వ తేదీ రాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు, ఆ రెండు రోజుల్లో రాత్రి 1 గంట వరకు బార్లకు విక్రయ వేళలు పొడిగించినట్లు చెప్పారు. డ్యూటీ చెల్లించని మద్యం, అక్రమ నిల్వలు.. విక్రయాలు పూర్తి నిషేధమని తెలిపారు. నూతన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా లైసెన్సుదారులు, నిర్వాహకులు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.

వేడుకల్లో డీజే, అశ్లీల నృత్యాలు నిషేధం: ఎస్పీ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు మంగళవారం కోరారు. ప్రధాన రహదారులపై పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. వేడుకలకు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరని పేర్కొన్నారు. డీజేలు, అశ్లీల నృత్యాలను పూర్తిగా నిషేధించామని, ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో కేకు కటింగ్, పార్టీలు, రంగులు చల్లుకోవడం, టపాకాయలు కాల్చడం నిషేధించినట్లు తెలిపారు. 31వ తేదీ రాత్రి 9:30 నుంచి బ్రీత్ అనలైజర్ల ద్వారా తనిఖీలు చేస్తామన్నారు. 31వ తేదీ రాత్రి 9 నుంచి జనవరి 1వ తేదీ ఉదయం 4 గంటల వరకు గరుడ వారధిపై వాహనాలను అనుమతించమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాల నిఘాతో పర్యవేక్షిస్తామని తెలిపారు.

మహిళల పక్షపాతి సీఎం చంద్రబాబు: పనబాక లక్ష్మి

మాట్లాడుతున్న పనబాక లక్ష్మి, చిత్రంలో డాలర్ దివాకర్‌రెడ్డి, ఆర్సీ మునికృష్ణ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ వైపు శరవేగంగా నడిపిస్తోందని తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి అన్నారు. మంగళవారం నగరంలోని పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా గుర్తింపు పొందామన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతి అని, మహిళలను ఆర్థికంగా నిలబెడుతున్నారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంపై మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్లుగా పెండింగ్‌లోని శెట్టిపల్లె భూముల సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ, యశ్వంత్ రెడ్డి, కార్తీక్, లక్ష్మిపతిరాజు పాల్గొన్నారు.

ఫలితాలు ఇచ్చారు.. పత్రాలు మరిచారు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ దూర విద్యా విధానంలో చదువుకున్న విద్యార్థులకు మూడేళ్లు ఆలస్యంగా ఈ ఏడాదిలో పరీక్షలు నిర్వహించి, 8 నెలల తర్వాత డిసెంబర్‌లో ఫలితాలు వెల్లడించారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ప్రొవిజనల్ సర్టిఫికేట్లు వస్తాయనుకునేలోపు వర్సిటీలోని డీడీఈ , ఎగ్జామినేషన్ విభాగం మధ్య ఆధిపత్య పోరుతో అందని పరిస్థితి నెలకొంది.

అసలు సమస్య ఇక్కడే..: అభ్యర్థుల నుంచి ఫీజుల బకాయిలు రావాల్సి ఉందని, వాటిని వసూలు చేసుకునేందుకు సర్టిఫికెట్ల పంపిణీని తమ విభాగానికి అప్పగించాలని డీడీఈ బోధనేతర సిబ్బంది పట్టుబడుతున్నారు. దీనికి పరీక్షల నిర్వహణ సిబ్బంది ససేమిరా ఒప్పుకోవడం లేదు. ఫీజుల బకాయిలు ఉంటే.. అసలు పరీక్షలకే అనుమతి ఉండదని ఎగ్జామినేషన్ విభాగం సిబ్బంది వాదన. దీంతో ధ్రువపత్రాల పంపిణీ నిలిచిపోయినట్లు తెలిసింది.

రెక్టార్ ఛాంబర్‌లో చర్చలు: సమస్య తెలుసుకున్న వర్సిటీ రెక్టార్ అప్పారావు ఇరువర్గాలను తన ఛాంబర్‌కు పిలిచి విచారించారు. పరీక్షల నిర్వహణ విభాగం సిబ్బంది.. ధ్రువపత్రాల్లో కొన్ని పేర్లు తప్పుగా ఉన్నాయని, వాటిని సవరించాలని, అభ్యర్థులనే నేరుగా పిలిచి వాటిని సరిచేసి అందిస్తామని చెప్పినట్లు సమాచారం. డీడీఈ సిబ్బంది మాట్లాడుతూ చాలా మంది అభ్యర్థులు ఫీజులు చెల్లించలేదని, సర్టిఫికెట్ల పంపిణీ తమకు అందజేస్తే.. వాటిని రాబడతామని చెప్పినట్లు తెలిసింది. ఈ సమస్యపై రెక్టార్ ఆచార్య అప్పారావును న్యూస్‌టుడే వివరణ కోరగా..పరీక్షల విభాగం ఉత్తీర్ణత జాబితా, సర్టిఫికెట్లు ముద్రించి.. డీడీఈ విభాగానికి అందించాలని చెప్పినట్లు తెలిపారు. అందులోని లోటుపాట్లు సరిచూసుకుని వారు. . అభ్యర్థులను నేరుగా పిలిచి సర్టిఫికెట్లు అందజేస్తారని వివరించారు.

కేంద్ర నిధులపై మీ పెత్తనం ఏమిటి?

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

జడ్పీ స్థాయీ సంఘ సమావేశంలో ఛైర్మన్ నిరసన

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడం ఏమిటని.. కేంద్ర నిధులపై మీ పెత్తనం ఏమిటని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ప్రశ్నించారు. ఆయన తన కార్యాలయంలో జడ్పీ ఒకటి, ఏడు, రెండు, నాలుగు స్థాయీ సంఘ సమావేశాలను మంగళవారం నిర్వహించారు. ఆర్థిక సంఘం నిధులు విడుదలై ఏడాదిన్నర కాగా.. ఇప్పుడు నిలిపివేయడాన్ని తప్పుబట్టారు. ప్రజాప్రతినిధులను అగౌరవపర్చినందుకు నిరసన తెలుపుతున్నట్లు ప్రకటించారు.

- తాగునీటి బోర్లకు విద్యుత్ సరఫరాకు రెండు, మూడు స్తంభాలు అవసరమైతే అధికారులు ఇవ్వడం లేదని పలువురు జడ్పీటీసీ సభ్యులు ఫిర్యాదు చేశారు. పుంగనూరు-సదుం, పీలేరు-భాకరాపేట వయా యల్లమంద, కుప్పం-కొలమాసనపల్లె రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ప్రస్తావించారు.
- సమావేశాలకు రెండు, మూడు శాఖలు మినహా మిగిలిన అధికారులు హాజరు కాలేదు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు సంబంధించి గైర్హాజరైన అధికారులను గుర్తించి కారణం తెలుసుకోవాలని ఛైర్మన్ జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటనారాయణను ఆదేశించారు.

మూడు, ఆరు స్థాయీ సంఘ సమావేశాలు జడ్పీ వైస్ ఛైర్మన్ ధనంజయరెడ్డి, ఐదో స్థాయీ సంఘం ఛైర్‌పర్సన్, తవణంపల్లె జడ్పీటీసీ సభ్యులు భారతి అధ్యక్షతన జరిగింది.

చిరు వ్యాపారికి రూ.12.30 కోట్ల జరిమానా?

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: జిల్లాలో తుక్కు మాఫియా అక్రమాలు పెరిగిపోయాయి. రూ.400 కోట్లు అక్రమంగా రిటర్న్స్ తీసుకున్నట్లు విచారణ అధికారులు ఇప్పటికే తేల్చారు. వందల మంది అమాయకుల పేరుతో నకిలీ సంస్థలను రిజిస్ట్రేషన్ చేసి, చేయని వ్యాపారం చేసినట్లు లెక్క చూపి రిటర్న్స్ కాజేశారు. దీంతో కొందరు బాధితులు అజ్ఞాతంలోకి వెళ్లిపోగా, మరికొందరు పోలీసులను ఆశ్రయించి రక్షించాలని వేడుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా నగరంలో తోపుడు బండిపై వీధి వ్యాపారం చేసుకునే వ్యక్తికి రూ.12.30 కోట్లు పెనాల్టీ నోటీసులు జారీ అయ్యాయని, ఆయన కోసం ఇంటెలిజెన్స్ అధికారులు గాలిస్తున్నారన్న వార్తలు మంగళవారం నగరంలో సంచలనమయ్యాయి. సదరు వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. దీనిపై అధికారులు ఎవరూ అధికారికంగా ధ్రువీకరించలేదు.

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499



(c) eenadu

పరుగుల వరద.. ప్రేక్షకుల కేరింత

☛ ఉత్సాహంగా.. 'ఈనాడు' క్రికెట్ మ్యాచ్‌లు

ఎస్వీయూ తారకరామ మైదానంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్ల మధ్య మ్యాచ్

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: బ్యాటర్ల ఫోర్లు, సిక్సర్లతో పరుగుల వరద పారించగా.. బౌలర్లు తేలిపోయారు. ఫలితంగా బ్యాటర్ల సత్తా చాటిన జట్లు విజేతలుగా నిలిచాయి. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ మ్యాచ్‌లు మంగళవారం ఇలా సాగాయి.

EENADU SPORTS LEAGUE 2025

గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం

బౌలింగ్‌లో మెరిసిన ఎస్డీహెచ్ఆర్

విజేత తిరుపతి ఎస్డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాల జట్టు

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఆర్. తేజేస్(4 వికెట్లు సాధించాడు)

వేదవ్యాస డిగ్రీ కళాశాల పుత్తూరు, ఎస్డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాల తిరుపతి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన వేదవ్యాస బౌలింగ్ ఎంచుకుంది. ఎస్డీహెచ్ఆర్ నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. తర్వాత వేదవ్యాస జట్టు 8.1 ఓవర్లలో కేవలం 33 పరుగులకు ఆలౌట్ కావడంతో ఎస్డీహెచ్ఆర్ 65 పరుగుల భారీ తేడాతో గెలిచింది. జట్టులో తేజేష్ 4 పరుగులిచ్చి 4 వికెట్లు తీసి ఉత్తమ బౌలర్‌గా నిలిచాడు.

పీవీకేఎన్‌కు.. వాక్ ఓవర్

వాక్ ఓవర్ పొందిన పీవీకేఎన్ చిత్తూరు జట్టు

ఆదిశంకర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ గూడూరు, పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చిత్తూరు జట్ల మధ్య జరగాల్సి ఉండగా, ఆదిశంకర జట్టు గైర్హాజరు కావడంతో పీవీకేఎన్ జట్టుకు వాక్ ఓవర్ ఇచ్చారు. దీంతో పీవీకేఎన్ జట్టు తదుపరి మ్యాచ్‌కు అర్హత సాధించింది.

లిఖిత్ మెరుపులు.. బీఎస్ఆర్ గెలుపు

సత్తాచాటిన బీఎస్ఆర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బి.లిఖిత్ కుమార్

బీఎస్ఆర్ డిగ్రీ కళాశాల తిరుపతి, విజయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చిత్తూరు జట్ల మధ్య మ్యాచ్ పోటాపోటీగా సాగింది. టాస్ గెలిచిన బీఎస్ఆర్ బౌలింగ్‌ను ఎంచుకోగా, విజయం 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. 67 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బీఎస్ఆర్ 5 ఓవర్లలో లక్ష్యాన్ని అందుకుని 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో బి.లిఖిత్ కుమార్ 2 ఓవర్లలో 1 మెయిడెన్, 2 వికెట్లతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు.

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

విజయం సాధించిన.. ఎస్వీ ఆర్ట్స్

విజేత తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల జట్టు

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ విష్ణు వర్ధన్ (41 పరుగులు)

ఎస్వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సూళ్లూరుపేట, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల తిరుపతి మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఎస్వీఎస్ఎస్‌సీ బౌలింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన ఎస్వీ ఆర్ట్స్ 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన ఎస్వీఎస్ఎస్‌సీ 10 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 75 పరుగులకే పరిమితమైంది. 23 పరుగుల తేడాతో ఎస్వీ ఆర్ట్స్ విజయం సాధించింది. జట్టులో విష్ణువర్ధన్ (32 బంతుల్లో 4×5), 41 పరుగులతో ఉత్తమ బ్యాటర్‌గా నిలిచాడు.

ఏడు వికెట్ల తేడాతో.. సిద్ధార్థ సత్తా

విజయం సాధించిన సిద్ధార్థ సి.గొల్లపల్లి విద్యార్థులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఆశిష్ రెడ్డి

మోహన్‌బాబు యూనివర్సిటీ రంగంపేట, సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సి.గొల్లపల్లి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచిన సిద్ధార్థ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన మోహన్‌బాబు వర్సిటీ నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 94 పరుగులు చేసింది. లక్ష్యాన్ని సిద్ధార్థ 8.4 ఓవర్లలో 97 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో ఆశిష్ రెడ్డి (15 బంతుల్లో 4×5) 31 పరుగులు, బౌలింగ్‌లో 1 వికెట్‌తో ఆల్ రౌండర్‌గా నిలిచారు.

అత్యధిక స్కోర్‌తో.. ఎస్వీయూ

గెలుపొందిన ఎస్వీయూ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా జె.చిన్న

విజయం డిగ్రీ కళాశాల చిత్తూరు, ఎస్వీయూ కాలేజ్ తిరుపతి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎస్వీయూ అత్యధిక స్కోర్ నమోదు చేసింది. టాస్ గెలిచిన విజయం కళాశాల బౌలింగ్ చేయగా, బ్యాటింగ్ చేసిన ఎస్వీయూ నిర్ణీత 10 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. తర్వాత బరిలో దిగిన విజయం 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 36 పరుగులకే పరిమితమైంది. ఎస్వీయూ 118 పరుగుల తేడాతో విజయం సాధించింది. జట్టులో జె.చిన్న (34 బంతుల్లో 4×12) 72 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.net FM Partner TV Partner
Organised by ఈనాడు

తేదీ 31.12.2025

గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్, జూనియర్స్)

ఉదయం 8:00: సీతం డిగ్రీ కళాశాల, తిరుపతి × ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు (సీనియర్స్)

ఉదయం 10:30: ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, తిరుపతి × గీతం జూనియర్ కళాశాల, రామాపురం (జూనియర్స్)

మధ్యాహ్నం 2:00: శ్రీవివేకానంద జూనియర్ కళాశాల, పలమనేరు × ప్రభుత్వ ఐటీఐ, శాంతిపురం (జూనియర్స్)

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

ఉదయం 8:00: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి × వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పి.కొత్తకోట

ఉదయం 10:30: చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి × నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, గూడూరు

మధ్యాహ్నం 2:00: సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి × ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం

తేదీ 01.01.2026

గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (జూనియర్స్)

ఉదయం 8:00: బీఎస్ఆర్ జూనియర్ కళాశాల, తిరుపతి × సీతం జూనియర్ కళాశాల, తిరుపతి

ఉదయం 10:30: ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల, తిరుపతి × అక్షర జూనియర్ కళాశాల, నాగలాపురం

మధ్యాహ్నం 2:00: ప్రభుత్వ జూనియర్ కళాశాల, నాగలాపురం × ప్రభుత్వ జూనియర్ కళాశాల, వరదయ్యపాలెం

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (జూనియర్స్)

ఉదయం 8:00: ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తిరుపతి × గీతం జూనియర్ కళాశాల, తిరుపతి భవానీనగర్.

ఉదయం 10:30: వేము పాలిటెక్నిక్ కళాశాల, పి.కొత్తకోట × ఆర్కే విద్యాలయ జూనియర్ కళాశాల, చిత్తూరు

సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

జన, కులగణనలపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

తిరుపతి (భవానీనగర్) న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ అంశమని, మోదీ నాయకత్వంలో సంస్కరణలు జరగడంతో అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గొప్ప స్థానం లభించిందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన తరగతుల ప్రజలు కులగణన తర్వాత రాజ్యాధికారం పొందబోతున్నారని, దేశంలో గొప్ప మార్పులు వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సీఎం చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. త్వరలో 5-10 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో జల్లి మధుసూదన్, శ్రీధర్, మల్లేష్, శశికుమార్, రాజశేఖర్, సురేష్ పాల్గొన్నారు.

ప్రోత్సాహముంది.. పరిశ్రమించాలి

■ ఔత్సాహికులకు పెద్ద ఎత్తున రాయితీ రుణాలు

తిరుపతి గాంధీరోడ్డు, న్యూస్‌టుడే: వ్యాపారం చేయాలని.. పరిశ్రమ పెట్టాలనే ఆలోచన ఉన్నవారికి ప్రభుత్వం జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ప్రోత్సాహాన్నిస్తోంది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఈ అవకాశం కల్పిస్తోంది. రాయితీ రుణాలతోపాటు వివిధ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయి.

☛ **యూనిట్లు:** ఆహార ప్రాసెసింగ్, తయారీ, టైలరింగ్, అగరుబత్తీలు, కలబంద ఉత్పత్తులు, వాటర్ సర్వీసింగ్, స్టేషనరీ, సబ్బులు, ఫర్నీచర్, కొబ్బరి పీచు ఉత్పత్తులు, కుండలు, చెక్కబొమ్మలు, ప్రింటింగ్, హార్డ్‌వేర్, కంప్యూటర్, మొబైల్ సర్వీసింగ్, అల్యూమినియం, స్టీలు పాత్రల తయారీ ఇలా 120 లఘు పరిశ్రమల్ని ప్రారంభించవచ్చు. పర్యావరణానికి హాని కలిగించే యూనిట్లకు అనుమతులు ఇవ్వరు.

☛ **కావాల్సినవి:** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు విద్యార్హత పత్రాలు, పరిశ్రమ ప్రాజెక్టు రిపోర్టు, రేషన్ కార్డు, కుల/ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్, పాన్‌కార్డు వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి. రుణం పొందాలనుకుంటున్న బ్యాంకు, వ్యక్తిగత వివరాలు అందించాలి. ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు, ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. యూనిట్ల స్థాపన, రుణాల మంజూరుకు సిఫార్సు చేస్తారు.

రుణాలు ఇలా..

సేవా పరిశ్రమలకు రూ.20 లక్షలు, ఉత్పత్తి పరిశ్రమలకు రూ.50 లక్షల వరకు రుణాలు అందిస్తారు. గతంలో రూ.10 లక్షలు, రూ.25 లక్షల చొప్పున ఇచ్చేవారు. ఈసారి రుణాల పరిమితిని పెంచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులకు రుణంలో 35 శాతం రాయితీ దక్కుతుంది. జనరల్ కేటగిరీతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి 25 శాతం రాయితీ అందిస్తారు.

నూతనంగా నిర్మిస్తున్న క్యూలైన్లను పరిశీలిస్తున్న కమిషనర్ రామచంద్రమోహన్

'మన మిత్ర'పై ప్రచారం అవశ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: భక్తులకు సులభంగా వసతులు అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం రూపకల్పన చేసిన 'మన మిత్ర' వాట్సప్ సేవలపై మరింత ప్రచారం కల్పించాలని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ సూచనలు చేశారు. ముక్కంటి ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయన మంగళవారం భక్తుల వసతులపై తనిఖీ చేశారు. ఆన్‌లైన్ సేవలపై మైకులు, సూచిక బోర్డులతో మరింత ప్రచారం కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆలయ ఆవరణలో 300 పూల కుండీలు ఏర్పాటు చేసి పచ్చదనం విస్తరణ చర్యలు తీసుకోవాలన్నారు. బహుళ స్థాయి ప్రయోజనాలతో నిర్మిస్తున్న క్యూలైన్లు, కౌంటర్లను పరిశీలించారు. ఆలయ అభివృద్ధిపై ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు దండి రాఘవయ్యలతో చర్చించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ఈఈ శ్రీనివాసులరెడ్డి, ఏఈవోలు విద్యాసాగర్‌రెడ్డి, మోహన్, హేమమాలిని ఉన్నారు.

గజాసురుడిపై గజముఖుడు

పురవీధుల్లో ఊరేగుతున్న వినాయకస్వామి

కాణిపాకం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి గజాసుర వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో మంగళవారం రాత్రి ఊరేగారు. ఉభయదారులతో స్వామివారి మూలమూర్తికి సంప్రదాయబద్ధంగా అభిషేకం నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అలంకార మండపం వద్ద పూజలు చేశారు. ఆలయ పర్యవేక్షకుడు కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రవి, భక్తులు పాల్గొన్నారు.

తెప్పలపై శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అభయం

తిరుపతి (తితిదే): తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామి వారి తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారు కపిలతీర్థం పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు తెప్పోత్సవం కనుల పండువగా జరిగింది. విద్యు దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారు పుష్కరిణిలో ఐదు చుట్లు తిరిగారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

ఆదిదేవుడికి ఛత్రమైన ఆదిశేషుడు

అన్ని ఏకాదశల్లోకి సర్వోత్కృష్టమైన ముక్కోటి ఏకాదశి రోజున ఆదిదేవుడికి ఆదిశేషుడు ఛత్రమయ్యాడు. ఈ విశేషాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆదిదేవుడు ఆదిశేషుని పడగనీడన, జ్ఞానాంబిక అమ్మవారు యాళి వాహనంపై కొలువుదీరారు. మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవమూర్తుల ఊరేగింపు ఆద్యంతం రమణీయంగా సాగింది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

రాష్ట్రస్థాయి వృత్తివిద్యా పోటీల్లో సత్తా

బహుమతి అందుకుంటున్న చంద్రగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విజయవాడలో సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి వృత్తి విద్య నైపుణ్య పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు సత్తాచాటి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. మొత్తం పది అంశాల్లో జిల్లాకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు మూడు గ్రూపుల్లో బహుమతులు కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయి వృత్తి విద్య విభాగంలో, ఐటీ, ఐటీఎస్‌లో చంద్రగిరి జీహెచ్ఎస్ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు కె.ఖలీల్, సాయి విశాల్, ఎస్.చైతన్య; ఫుడ్ ప్రాసెసింగ్ పోటీల్లో వెంకటగిరి జెడ్పీహెచ్ఎస్ తొమ్మిదో తరగతి విద్యార్థులు జె.జగదీష్‌కుమార్, వి.జగన్, ఎన్.హనీశ్వర్ ప్రథమ స్థానంలో నిలిచారు. రేణిగుంట జీహెచ్ఎస్ ఒకేషనల్ విద్యార్థిని ఎస్.రషీదా (హైస్కూల్ ప్లస్), పదో తరగతి విద్యార్థినులు ఇ.ధరహాసిని, ఎం.భాగ్యశ్రీ ద్వితీయ బహుమతి అందుకున్నారు.

SRI VENKATESWARA UNIVERSITY:: TIRUPATI
e-Procurement Short Tender Notice (7 Days)
Tender No.31/UEO-HD/SVU/TPT/ 2025-26, Dt:29-12-2025. For details log on to https://www.tender.apeprocurement.gov.in and Tender Schedule Down-load Ending and Bid submission closing Date:05-01-2026 at 09.30 A.M & 10.30 A.M from Nit No.241 to 248
Sd/ M. Bhupathi Naidu
REGISTRAR
S.V. University, Tirupati

APSRTC
TENDER NOTICE
పల్లె వెలుగు
Applications are invited for Civil Works at YSR Kadapa and Tirupathi Districts. Last date of receipt of applications is **07.01.2026.** Tender Schedules issued between **10.30 AM to 5.00 PM on 08.01.2026 and on 09.01.2026 up to 12.00 Hours only.** Filled and sealed tenders will be received on **09.01.2026 up to 14.00 Hours** at Executive Engineer (Civil)'s Office, Kadapa and will be opened on the same day at **15.00 Hours.** For full Tender Notice please visit website **http://www.apsrtc.ap.gov.in.** APSRTC reserves the right to cancel / postpone /reject any or all the tenders in part or full without assigning any reason what so ever.
NIT No.18/EE/KDP/2025-26, Dt.29.12.2025 Sd/- Executive Engineer(C), Kadapa.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

యాదమరి, న్యూస్‌టుడే: అప్పులు తీర్చలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఈశ్వర్ వివరాల మేరకు.. ఎన్.ఆర్.కండ్రిగకు చెందిన జె.డిల్లీబాబు (45) చిత్తూరు నగరంలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో రూ.4.65 లక్షలు రుణం తీసుకున్నాడు. మరికొందరి నుంచి మరో రూ.4 లక్షలు తీసుకున్నాడు. అప్పు తీర్చకపోవడంతో ఫైనాన్స్ సంస్థ నుంచి డిల్లీబాబు, ఆయన భార్యపై వారెంట్ జారీ అయ్యింది. ఇప్పటికే నోటి క్యాన్సర్‌తో బాధ పడుతున్న ఆయన అప్పు తీర్చేదారిలేక సోమవారం రాత్రి ఉరేసుకొని ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన భార్య ఉష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

నగరి, న్యూస్‌టుడే: టిప్పరు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రంలోని గొల్లకుప్పంకు చెందిన చెంచుగాన్ (29) సొంత పనిమీద మంగళవారం నగరి వచ్చాడు. తిరిగి వెళ్తుండగా ముడిపల్లి వద్ద టిప్పర్ వెనుకభాగం తగిలి రోడ్డుపై పడిపోయాడు. తీవ్రగాయాలతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు.

దామినేడు వద్ద భూముల పరిశీలన

భూములను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి జేసీ మౌర్య తదితరులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు సమీపంలోని దామినేడు వద్ద జిల్లా కోర్టు కాంప్లెక్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన భూములను అధికారులు పరిశీలించారు. ఇందులో భాగంగా ఇన్‌ఛార్జి జేసీ మౌర్య, తుడా ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, పీవో దేవి కుమారి, ఈఈ శివారెడ్డి, గ్రామీణ తహసీల్దార్ జనార్దన్‌రాజు పరిశీలించి.. దామినేడు మాస్టర్ ప్లాన్ రోడ్డు అలైన్‌మెంట్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు.

జియో ట్యాగ్‌తో బాలుడి అప్పగింత

బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున తిరుమలలో తప్పిపోయిన బాలుడిని పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మహారాష్ట్రకు చెందిన కుటుంబం తిరుమల వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం అన్నదాన సత్రం సమీపంలో తల్లిదండ్రుల నుంచి వారి బాలుడు ఉత్కర్ష్ (4) తప్పిపోయాడు. పోలీసు శాఖ అప్పటికే బాలుడికి జియో ట్యాగ్ వేశారు. బాలుడు కనబడలేదని తెలుసుకున్న పోలీస్ ఫైల్డ్ ట్యాగ్ సిబ్బంది వివరాల ద్వారా తక్కువ సమయంలోనే బాలుడిని గుర్తించారు. తర్వాత తల్లిదండ్రులకు అప్పగించారు.

ఏకాదశి దర్శనానికి వెళుతూ మృత్యువాత

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని వెళుతున్న మహిళను గుర్తు తెలియని కారు మృత్యు రూపంలో కబళించింది. ఎస్ఐ స్వాతి వివరాల మేరకు.. 'తిరుపతి సంజయ్‌గాంధీ కాలనీలో నాగరాజు, చంద్రకళ (48) దంపతులు నివసిస్తున్నారు. మంగళవారం వేకువజామున ఇంటి నుంచి బైక్‌పై అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి దర్శనానికి బయలుదేరారు. కపిలతీర్థం వద్ద ఫ్లైఓవర్ ఎక్కి శ్రీనివాసం వసతి సముదాయాల సమీపంలో వెళుతుండగా.. వెనుక నుంచి గుర్తు తెలియని కారు ఢీకొంది. ద్విచక్ర వాహనంలో వెనుక కూర్చున్న చంద్రకళ ఎగిరి వంతెన పిట్టగోడపై పడి తలకు తీవ్రగాయాలతో మృతి చెందింది. నాగరాజుకు గాయాలయ్యాయి. పోలీసులు మృతదేహాన్ని రుయా ఆస్పత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న'ట్లు ఎస్ఐ తెలిపారు.

EENADU Classifieds

AGRI BUSINESS
మామిడి, ఇతర పంటల తెగుళ్ల నివారణకు వేప నూనె మా వద్ద లభించును (Water soluble) - SR ఆర్గానిక్స్, చిత్తూరు. సెల్: 94403 92641.

JOBS
డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.
తిరుపతి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. 85004 05004, 89854 22255.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
గూడూరుకు 5 కి.మీ. పరిధిలో 1 3/4 ఎకరము పొలము అమ్మబడును. వివరములకు సెల్: ✆ 96522 14810.

PLOT FOR SALE
GENERAL
తిరుపతికి అతి సమీపంలో చెన్నై to తిరుపతి హైవే పక్కన కమర్షియల్ ప్లాట్ కొలతలు 100 x 170 (472 అం.) వెంగలరాజు కండ్రిగ. ✆7993145689.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

తిరుచ్చిపై శ్రీపద్మావతీ అమ్మవారు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారు మంగళవారం రాత్రి తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి అలంకార శోభితురాలైన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవలో సూపరింటెండెంట్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా సేవలు

పాకాల, న్యూస్‌టుడే: రాత్రిపూట సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై గాదంకి టోల్ ప్లాజా వద్ద సేవలందిస్తున్నట్లు చిత్తూరు-మల్లవరం(ఎన్‌హెచ్‌ఐటీ-ఎన్‌ఎస్‌పీపీఎల్) ప్రాజెక్టు మేనేజరు శివ నాగరాజు తెలిపారు. ఉచితంగా తేనీటిని అందజేసి వారిని జాగృతం చేస్తున్నారు. నిద్ర మత్తు లేకుండా ముఖం కడుక్కునేందుకు వారికి మంచినీరు అందిస్తున్నారు.

వాహన చోదకులను అప్రమత్తం చేస్తున్న సిబ్బంది

శిల్పారామంలో నూతన సంవత్సర వేడుకలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: శిల్పారామంలో జనవరి 1న నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఏవో సుధాకర్ తెలిపారు. మంగళవారం శిల్పారామంలో ప్రచార కరపత్రాలు ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

ఎ.రంగంపేటలో నిర్మిస్తున్న మోడల్ స్కూల్ భవనం గురించి ఆరాతీస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

నారావారిపల్లిలో కలెక్టర్ పరిశీలన

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నారావారిపల్లెకు రానున్నందున స్వర్ణ నారావారిపల్లి ప్రత్యేక అధికారి సుశీలదేవి, జిల్లా అధికారులతో కలిసి మూడు పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ వెంకటేశ్వర్ మంగళవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్న భవనాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు, గుత్తేదారులకు సూచనలు చేశారు. తహసీల్దార్ శివరామసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జేడీ ప్రసాద్‌రావు, పశుసంవర్ధక శాఖ జేడీ రవికుమార్, డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్, డీఈవో కుమార్ పాల్గొన్నారు.

శ్రీనివాసమంగాపురంలో బంగారు తిరుచ్చిపై శ్రీహరి

చంద్రగిరి: గరుడ వాహనంపై మహావిష్ణువుగా శ్రీరామచంద్రమూర్తి

నేంద్రగుంటలో..

తుమ్మలగుంటలో..

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లోని వైష్ణవాలయాలకు మంగళవారం భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకున్నారు. ఉత్సవమూర్తులను ఊరేగించారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. **-న్యూస్‌టుడే బృందం**

అలిపిరిలో బారులు తీరిన వాహనాలు

చంద్రగిరి: స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు

విద్యార్థికి సత్కారం

పాకాల: ఓబులశెట్టివారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి రాజశేఖర్ జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు అర్హత సాధించాడు. మంగళవారం పాఠశాలలో ఎంఈవో బాబ్జీ చేతుల మీదుగా విద్యార్థితో పాటు గైడ్ టీచర్ మాధవి, హెచ్‌ఎం కుమార్‌రెడ్డిని సత్కరించారు. ఉపాధ్యాయురాలు బి.ఇందిర నరసింహారెడ్డి దంపతులు రూ.5 వేలు ఇచ్చారు.

జ్ఞానాన్ని పంచుకోవాలి

తిరుపతి(మంగళం): తెలిసిన జ్ఞానాన్ని నలుగురితో పంచుకోవాలని ఆధ్యాత్మికవేత్త త్యాగదుర్గం మునిరత్నం చెప్పారు. కోటకొమ్మల వీధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శిష్య, మిత్ర బృంద సభ్యులు సత్కరించారు. ఆధ్యాత్మిక వికాసి అనే బిరుదును ప్రదానం చేయడంతో పాటు జీవిత సాఫల్య పురస్కారం, జ్ఞాపిక అందజేశారు.

ఎస్టీయూ కార్యవర్గంలో ప్రాధాన్యం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: కడపలో సోమవారం జరిగిన ఎస్టీయూ 79వ రాష్ట్ర వార్షిక కౌన్సిల్ సమావేశంలో తిరుపతి డివిజన్‌కు చెందిన గాజుల నాగేశ్వరరావు సంఘం రాష్ట్ర సహాధ్యక్షులుగా, రేణుకా దేవి రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. డివిజన్ కన్వీనర్లుగా తిరుపతి డివిజన్ నుంచి బి.మురళి, నాగూర్ (శ్రీకాళహస్తి), వి. వెంకటరమణ (పుత్తూరు), చెంచు రత్తయ్య (వెంకటగిరి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పి.నాగేశ్వరరావు, రేణుకా దేవి

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఈయూ నాయకులు

ఈయూ కాలమానిని ఆవిష్కరణ

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) తిరుమల డిపో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. మాజీ ఛైర్మన్ శ్రీధర్ రాయల, తిరుమల డిపో గౌరవాధ్యక్షుడు నైనారు శ్రీనివాసులు క్యాలెండర్లు, టిఫిన్ బాక్సులు అందించారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ ఉష, అధ్యాపకులు

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 55 మంది విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎ.ఉష తెలిపారు. కళాశాల ఛైర్మన్ డీవీఎస్ చక్రవర్తిరెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

విద్యార్థినుల నృత్యం

అశ్వమేధ కళాశాలలో నూతన వేడుకలు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతి అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కచ్ఛపి ఆడిటోరియంలో ముందస్తుగా నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. అశ్వమేధ డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, గోవర్ధన్, ఏజీఎం మోహన్ బాబు, ప్రిన్సిపల్ సుమతి పాల్గొన్నారు.

మహాసభల గోడప్రతుల ఆవిష్కరణ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీపద్మావతీ అతిథి గృహం వద్ద మంగళవారం విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభల గోడప్రతులను రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆవిష్కరించారు. జనవరి 4న జరిగే మహాసభలకు రావాలంటూ ఆయన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి ఆహ్వానించారు.

చెక్కు అందుకుంటున్న సభ్యులు

రుణ మంజూరు పత్రాల పంపిణీ

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మిట్టవీధి కార్యాలయంలో మంగళవారం రుణ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తిరుమల శ్రీవారి ఆలయ పోటులో పని చేస్తున్న 31 మంది సభ్యులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.44 కోట్ల రుణ మంజూరు పత్రాలను బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఛైర్మన్, బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కలపటపు బుచ్చిరాం ప్రసాద్ అందజేశారు. సొసైటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ పి.ఆర్.ఎల్.కుమార్, సీనియర్ అసిస్టెంట్ కార్తీక్, ఎగ్జిక్యూటివ్ డి.లీలావతి, గవర్నమెంట్ బాడీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు. మంగళవారం నగరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు చేసి అందరి మన్ననలు పొందిందన్నారు.

జ్ఞాపిక అందజేస్తున్న ఆర్‌సీ మునికృష్ణ

అదనపు కమిషనర్‌ను కలిసిన ఉప మేయర్

తిరుపతి(నగరపాలిక): నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శారదాదేవిని ఉప మేయర్ ఆర్.సి.మునికృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తిరుపతి అభివృద్ధికి కట్టుబడి ఉందని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఫ్లెక్సీలు తొలగించండి.. తిరుపతి (గ్రామీణం): అవిలాల పంచాయతీ అంబేడ్కర్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి అడ్డుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని ఎస్సీ నాయకులు డిమాండు చేశారు.



(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

నూనె గింజలతో అధిక దిగుబడులు

సమావేశంలో మాట్లాడుతున్న రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వి.దివ్య

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులు నూనె గింజలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులతో పాటు లాభాలు ఆర్జించవచ్చునని రాస్ అనుబంధ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ దివ్య అన్నారు. రైతు మహిళతో మంగళవారం రాస్ కేంద్రంలో సమావేశం అయ్యారు. వేరుసెనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు తదితర పంటల సాగుతో ఆదాయాన్ని ఆర్జించవచ్చునని తెలిపారు. సమావేశంలో రాస్ మహిళా ప్రగతి సిబ్బంది, మహిళా రైతులు పాల్గొన్నారు.

చీకట్లు తొలగించారు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: మండలంలోని జ్ఞానాంబకండ్రిగలో కొద్ది నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు చీకట్లు అలుముకున్నాయి. సమస్యపై 'మేమున్నాం- మీకు తోడుగా'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కార్యదర్శి దెబ్బతిన్న విద్యుత్తు దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు.

పిచ్చి మొక్కల తొలగింపు

ఏర్పేడు, న్యూస్‌టుడే: వికృతమాల సమీపంలోని నీలాద్రి గృహ సముదాయంలో అధికారులు మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈనాడులో 'సరిహద్దు వివాదం.. అభివృద్ధికి దూరం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఏర్పేడు తహసీల్దార్ భార్గవి ఆధ్వర్యంలో అధికారుల బృందం పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

ఏళ్లు నిరీక్షణ.. ప్రగతి వీక్షణ

● అభివృద్ధి పరిచిన కూటమి

శ్రీకాళహస్తి, నాగలాపురం, న్యూస్‌టుడే: ప్రజా సంబంధ వ్యవస్థలతో ముడిపడ్డ రంగాల్లో అభివృద్ధిని వైకాపా పూర్తిగా గాలికి వదిలేసింది. మాటలు కోటలు దాటిస్తూ వచ్చినా క్షేత్ర స్థాయిలో అన్నింటినీ పూర్తిగా విస్మరించింది. దీంతో ప్రజలు సమస్యలతో సహజీవనం చేయాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ ప్రజాభీష్టానికి పెద్దపీట వేస్తూ గతేడాదిలో ప్రగతిని చేతల్లో చూపించింది. శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్‌రెడ్డి, సత్యవేడులో కోనేటి ఆదిమూలంలు ఏడాది కాలంలో ప్రభుత్వ పరంగా నిధులు తెప్పించి నియోజకవర్గాల అభివృద్ధికి కంకణ బద్ధులయ్యారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధి పరంపర, నిధులు మంజూరును పరిశీలిస్తే..

తొట్టంబేడు మండలం చియ్యవరం కొత్త ఇళ్ల కాలనీలో సిమెంటు రోడ్డు

స్కిట్ విలీనం

వైకాపా హయాంలో మూతపడ్డ స్కిట్ ఇంజినీరింగ్ కళాశాలను జేఎన్‌టీయూ అనంతపురంలో విలీనం చేయడంలో సత్ఫలితాన్ని సాధించారు. అభివృద్ధి జరగకపోవడం, ఆలస్యంగా కౌన్సిలింగ్ అనుమతి కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గినా వాళ్ల అభీష్టానికి తగ్గట్టుగా కలికిరి కళాశాలలో చేర్పించి చదువుకునే అవకాశం కల్పించింది.

భక్తుల వసతులకు పెద్దపీట

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులకు అవసరమైన సదుపాయాల కల్పనలో భాగంగా రూ.2 కోట్లతో ముక్కంటి ఆలయం చుట్టూ రోడ్ల అభివృద్ధి, విస్తరణ, భక్తులు ఆకట్టుకునే ఏర్పాట్లు. రూ.2.5 కోట్లతో కనీస వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పించింది. ఈ తరహా అభివృద్ధితో రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడి ఆలయం ర్యాంకింగ్‌లో ప్రథమ స్థానంలో నిలుస్తూ వస్తోంది.

అక్రమార్కుల ఆటకట్టు

ఆది, అంతం లేకుండా పోయిన రాజీవ్‌నగర్‌లో అక్రమార్కుల చేతుల్లో పట్టాలను వెలికి తీసేందుకు వీలుగా రెండు దఫాలు ఇంటింటా సర్వే చేయించింది. 800 మేర ఖాళీ స్థలాలను అక్రమార్కుల చెర నుంచి తీసుకుని లబ్ధిదారులకు ఇచ్చేందుకు సన్నాహాలు సిద్ధం అవుతున్నాయి.

వ్యర్థాలకు విముక్తి

మురుగునీటి కాల్వల్లో గుట్టలుగా పేరుకు పోయిన వ్యర్థాల తొలగింపునకు తుడా సహకారంతో చర్యలు చేపట్టారు. దాదాపు రూ.75 లక్షల వ్యయంతో ఏళ్ల నాటి వ్యర్థాలకు విముక్తి కల్పించారు. అంతేకాకుండా తాగునీటి సరఫరా, వీధిదీపాలు, మురుగునీటి కాల్వల నిర్మాణానికి నిధులు సమకూర్చారు.

పల్లెలకు పండుగ

దిగువ సన్నిధివీధిలో ఏర్పాటు చేస్తున్న డివైడర్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెసీమల్లోనూ పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. దాదాపు రూ.5 కోట్లు వ్యయంతో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సిమెంటు రోడ్ల అభివృద్ధి.

❖ రూ.50 లక్షలతో చెరువులకు తాత్కాలిక అభివృద్ధి పనులు ❖ రూ.2.50 కోట్లతో మినీ గోకులాల అభివృద్ధి. ❖ రూ.50 లక్షలతో ఎస్సీ, రూ.62 లక్షలతో బీసీ సంక్షేమ గృహాల అభివృద్ధి. ❖ తొట్టంబేడు మండలం కల్లిపూడి వద్ద రూ.18 లక్షలతో తెలుగు గంగ కాల్వపై వంతెన ఏర్పాటు. ❖ రూ.1.5 కోట్లతో కాసరం రోడ్డు ఆధునికీకరణ, రూ.16 లక్షలతో ఏర్పేడు ఎంపీడీవో కార్యాలయ అభివృద్ధి ❖ ఏర్పేడు మండలంలోని అత్యంత పురాతనమైన గుడిమల్లం ఆలయ అభివృద్ధి లక్ష్యంగా పాపానాయుడుపేట-గుడిమల్లం బైపాస్ రోడ్డుకు రూ.2 కోట్లు నిధులు, రూ.22 లక్షల వ్యయంతో ఆలయ అభివృద్ధి.

సత్యవేడులో..

నాగలాపురం మండలంలో గొడ్డేరువాగు కాజ్‌వే నిర్మాణం

సత్యవేడు నియోజకవర్గంలో ప్రగతి పరుగులకు ఆశల వారధి కాలంగా 2025వ సంవత్సరం నిలిచింది.

● నియోజకవర్గంలో కీలకమైన కాజ్‌వేలకు రూ.20 కోట్ల మేర నిధులు మంజూరైయ్యాయి. పిచ్చాటూరు, నాగలాపురం మండలాలను అనుసంధానించే గొడ్డేరు వాగు కాజ్‌వే, సత్యవేడు మండలాన్ని నాగలాపురంతో అనుసంధానించే గోపాలపురం కాజ్‌వే పనులు తుదిదశకు చేరుకున్నాయి. ద్వారకానగర్ కాజ్‌వే పనులకు భూమిపూజ చేశారు. ● నారాయణవనంలోని ప్రఖ్యాత లక్ష్మీనరసింహ స్వామిని అనుసంధానించే రహదారి పనులు రూ.4 కోట్ల అంచనాతో చేపట్టారు. కేంద్ర, పర్యాటక, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నారాయణవనం మండలంలో సుమారు రూ.20 కోట్ల అంచనాతో సిమెంటు రహదారులు, మురుగునీటి కాలువల పనులు జరుగుతున్నాయి. ● శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి. మరో 20కి పైగా కంపెనీల ఏర్పాటుకు ఎంవోయూలు, పదిహేను పరిశ్రమల ఏర్పాటుకు భూమి పూజలు పూర్తయ్యాయి. ● బీఎన్‌కండ్రిగలో గుంతలమయంగా ఉన్న బజారును రూ.30 లక్షలతో సిమెంటు రహదారిగా ఆధునికీకరించడంతో పాటు నీర్పాకోటలో ఏళ్ల తరబడి కొనసాగిన తాగునీటి ఇబ్బందులకు ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మాణంతో పరిష్కారం లభించింది. ● సత్యవేడు మండలాన్ని నాగలాపురంతో అనుసంధానించే కన్నావరం రహదారి, తమిళనాడుకు కలిపే దాసుకుప్పం రహదారి పనులు రూ.6.5 కోట్లతో జరుగుతున్నాయి. నాగలాపురం మండలంలో కీలకమైన టీపీకోట రహదారికి రూ.11 కోట్ల అంచనాతో భూమి పూజ చేశారు. ● నాగలాపురం వేదనారాయణ స్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ పనుల తుదిదశలో గోపురకలశాలకు బంగారు తాపడం పనులు ప్రారంభమై మరో రెండు నెలల్లో కుంబాభిషేకానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సత్యవేడులో ఏళ్ల తరబడి ప్రతిపాదనలకే పరిమితమైన తితిదే కల్యాణ మండప పనులు రూ.2 కోట్ల అంచనాతో పనులు జరుగుతున్నాయి. ● సత్యవేడు మండలంలోని చమర్తి కండ్రిగలో విద్యుత్‌ఉపకేంద్ర నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి.

దుప్పట్ల పంపిణీ

రేణిగుంట, న్యూస్‌టుడే: స్థానిక అక్షయ క్షేత్రంలో తిరుపతికి చెందిన న్యాయవాది వైబీఎస్ బాపూజీ మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో ఇబ్బంది పడుతున్న వృద్ధులు, దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు ఉన్న వారికి దుప్పట్లు పింపిణీ చేసినట్లు తెలిపారు. నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెకు బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నేతలు

'సమస్యలు పరిష్కరించడంలో కూటమికి సాటిరారు'

సత్యవేడు: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఇళ్ల పట్టాలకు 110, పింఛన్లకు 26, తాగునీటి బోరుకు, డ్రైనేజీలకు 03, మొత్తం 139 ఫిర్యాదులు అందాయి. వీర్‌కండ్రిగ ఎస్టీ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. మదనపల్లి బస్సు సర్వీసును ఎమ్మెల్యే పునఃప్రారంభించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ, నేతలు రమణ, రాజా, సురేష్, పళని తదితరులు పాల్గొన్నారు.

గాడిన పెట్టిన ఘనత సీఎందే

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన దేవాలయాల పరిపాలనను గాడిన పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందని రాష్ట్ర శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. ముక్కంటీశుని దర్శనానికి వచ్చిన ఆయన దర్శనానంతరం మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో భక్తులకు మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సంకల్పించారని తెలిపారు. ఇందుకోసమని సాంకేతికతను వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం అన్ని ఆలయాల కంటే శ్రీకాళహస్తి ఆలయం ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, తాను ఇద్దరూ అన్నదమ్ముల్లా ఉండేవారమని తెలిపారు. అప్పట్లో ఆయన వేసిన పునాదులు ప్రస్తుత ఆలయ ఆదారం రూ.250 కోట్లకు తీసుకెళ్లిందని, మరింతగా ఇక్కడి ఆలయం అభివృద్ధి చెందడం ఖాయమని తెలిపారు.

పోటీల్లో నెగ్గి.. పతకాలు చేపట్టి..

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' సంయుక్తంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థులు తమదైన ప్రతిభను కనబరిచారు. కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన పోటీల్లో కళాశాలకు చెందిన హర్షవర్ధన్, బండారు ఓజస్విని, సయ్యద్ సానియాలు విజేతలుగా నిలిచారు. వీరికి ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ వీఎస్‌రత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు. పాఠశాలలో మౌని, భువన, నందినీప్రియలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ఎంజీఎం విద్యాసంస్థల డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. పధానోపాధ్యాయులు మునిరత్నంనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాశాల విజేతలతో

పాఠశాల విజేతలతో ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య

రాష్ట్ర స్థాయిలో విద్యార్థినుల ప్రతిభ

రేణిగుంట, న్యూస్‌టుడే: తమ పాఠశాల విద్యార్థినుల సత్తా చాటినట్లు రేణిగుంట పీఎం శ్రీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ సోమవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీల్లో 26 జిల్లాల నుంచి 10 ట్రేడ్లలో 260 ప్రాజెక్టులు పోటీలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో తమ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రషీదబాను, దరహాసిని, పదవ తరగతి చదువుతున్న భాగ్యశ్రీ ఆపేరల్ ట్రేడ్‌లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. వీరికి జ్ఞాపికలు, పతకాలతో పాటు రూ.15 వేలు నగదు బహుమతిని అందజేశారని తెలిపారు. గైడ్ చేసిన ఉపాధ్యాయులు స్రవంతిని అభినందించారు.

జ్ఞాపికలు, చెక్కును అందుకుంటున్న విద్యార్థినులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: మండలంలోని పిచ్చాటూరు ఉపకేంద్ర పరిధిలో బుధవారం ఉదయం 9 నుంచి 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ సుబ్రహ్మణ్యం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త విద్యుత్తులైన్ల ఏర్పాటు పనుల కారణంగా మండలంలో విద్యుత్తుకోత విధిస్తున్నట్లు తెలిపారు.

భూసార పరీక్షలు చేస్తున్న కళాశాల విద్యార్థినులు

అవగాహనతో అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.రాజశేఖర్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో భూసార పరీక్షలు నిర్వహించారు. భూసార కిట్లతో టెస్టింగ్ చేయించి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ దీనదయాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సచివాలయం-2లో పంపిణీకి నోచుకోని రేషన్ కార్డులు

ఈ కార్డుల పరిస్థితి ఇంతేనా..?

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలో ఆరు నెలల కిందట నూతన రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. కార్డులను డీలర్లు, వీఆర్వోలు, వీఆర్‌ఏల సమన్వయంతో లబ్ధిదారులకు అందించాల్సిన సచివాలయ సిబ్బంది ఇదుగో ఇలా కార్యాలయంలోని టేబుల్‌పై పడేసి విస్మరించారు.

శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడితో ఆలయ అధికారులు ● రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో దర్శనార్థం వచ్చిన వీరికి మంగళవారం ఆలయ అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు గుర్రప్పశెట్టి, గోపీనాథ్, లక్ష్మమ్మ, ప్రొటోకాల్ ఏఈవో మోహన్ పాల్గొన్నారు. **అటెండర్ అత్యుత్సాహం..:** స్పీకర్ దర్శనార్థం వచ్చే సమయంలో అటెండర్ స్థాయి ఉద్యోగి తనతో వచ్చిన వాళ్లను దర్శనార్థం తీసుకెళ్లడంతో స్పీకర్ కొంత సమయం నిరీక్షించాల్సి వచ్చింది. అటెండర్ అత్యుత్సాహంపై అక్కడి అధికారులు ఈవో బాపిరెడ్డికి ఫిర్యాదు చేశారు. గతంలోనూ ఇతనిపై పలు వివాదాలు ఉండటం గమనార్హం. ● మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్రమోహన్ శ్రీవాస్తవ వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబీకులతో వచ్చిన ఆయనకు ఆలయ ఏఈవో మోహన్, స్థానిక 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణిలు దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ● బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎమ్మెల్సీ సభ్యులు ఎన్.రమణారావులు వేర్వేరుగా వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ● రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చిన ఈయనకు మంగళవారం స్థానిక న్యాయమూర్తులు శ్రీనివాసనాయక్, బేబీరాణి, కృష్ణప్రియలకు ఆలయ ఏఈవో మోహన్ దగ్గరుండి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ● రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ ముక్కంటీశుని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఈమెకు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ● సినీ నిర్మాత బండ్ల గణేష్ కుటుంబ సభ్యులతో ముక్కంటీశుని దర్శించుకున్నారు.

వరదుని దర్శనం.. మహద్భాగ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని అన్ని వైష్ణవాలయాలు ఇల వైకుంఠంతో పాటు భక్తజన సంద్రంగా మారాయి. మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో అత్తి వరదుడికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో విశేష అలంకరణలు చేపట్టారు. ● **శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు):** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో వెలిసిన వైష్ణవ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుడిమల్లంలో శ్రీవేంకటేశ్వరస్వామి

● **సత్యవేడు:** స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి భాస్కర్, సంపత్, కరుణాకర్, దయాళన్, కుమార్, దేవా తదితరులు పాల్గొన్నారు. ● **వరదయ్యపాళెం:** స్థానిక శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగాయి. ● **నాగలాపురం:** స్థానిక వేదనారాయణస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఆలయంలోని బాలాలయంలో కొలువైన మూలవర్లతో పాటు ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి ఆస్థానం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఏర్పాట్లను ఆలయాధికారులు చెంగల్రాయులు పర్యవేక్షించారు.

వరదయ్యపాళెం: శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి

నేడు వైకుంఠ ద్వార దర్శనం

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వాదశి పర్వదినం సందర్భంగా బుధవారం భక్తులకు ఉత్తర వాకిలి దర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారి నాగరాజు తెలిపారు. శ్రీరంగం తర్వాత నారాయణవనంలో వైకుంఠ ద్వాదశి పర్వదినం రోజున స్వామి వారు బుధవారం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు భక్తులను వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతి ఇస్తామని ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు.

❖ శ్రీకాళహస్తి: గరుడుడిపై ఆశీనులైన శ్రీభూ సమేత వరదరాజస్వామి ❖ సత్యవేడు: శ్రీవేణుగోపాలస్వామి సమేత ఉత్సవమూర్తుల ఊరేగింపు ❖ నారాయణవనం: కల్యాణ వేంకన్న ఆలయం ❖ నాగలాపురం: ఆలయంలో నేతిదీపాలు వెలిగిస్తున్న భక్తులు

భక్తులకు సేవలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రసన్న వరదరాజస్వామి ఆలయంతో పాటు, తొండమానుపురంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్కౌట్స్ విద్యార్థులు సేవలందించారు. క్యూలైన్ల నియంత్రణతో పాటు భక్తులకు తాగునీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాస్టర్లు మహేంద్ర, మణి, విద్యాసాగర్, జయసింహ, పద్మావతి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

రేణిగుంట, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం కేవీఎమ్ ఆస్పత్రి కూడలి నుంచి రేణిగుంట వైపు వస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్థానిక ఎల్లమ్మ ఆలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బందితో అడ్డుకున్నారు. అనుమతులు లేవని గుర్తించడంతో తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక


రవి, అధ్యక్షుడు

తంగరాజ్, ప్రధాన కార్యదర్శి

నాగలాపురం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ నాగలాపురం మండలాధ్యక్షుడిగా రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ ఎన్నికలను రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌నాయుడు, జిల్లా కార్యదర్శి శేఖర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఆదర్శ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సంఘ గౌరవాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా తంగరాజ్, కోశాధికారిగా రాజగోపాల్, సహాధ్యక్షులుగా చెంచమ్మ, ఈశ్వర్‌లు ఎన్నికయ్యారు. శిరీషకుమారి, కామాక్షయ్య, వాసు, భూషణం, నందకుమార్, మునిరత్నంలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ దైనందిని, కాలమానపట్టికల ఆవిష్కరణ

నూతన ఆంగ్ల సంవత్సర కాలమాన పట్టికలను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మార్సీ భవనంలో మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర కాలమానపట్టికలు, దైనందినిలను ఆవిష్కరించారు. రానున్న నూతన సంవత్సరంలో కొత్త ఆశయాలతో విద్యారంగాన్ని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కంకణబద్ధులు కావాలని ఎంఈవో ఆకాంక్షించారు. యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశికుమార్, సురేష్ భగవాన్, ప్రతినిధులు గుర్రప్ప, రుషేంద్ర, కొండలరావు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: అనుమానాస్పదంగా ఓ మహిళ మృతి చెందిన ఘటన శ్రీకాళహస్తి మండలం ఊరందూరు ఎస్టీకాలనీ సమీపంలో చోటు చేసుకుంది. గ్రామీణ పోలీసుల కథనం మేరకు.. ఈదుల కాలువలో ఓ మహిళ(48)మృత దేహం ఉన్నట్లు స్థానికులు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించామన్నారు. మృతదేహాన్ని కాలువలో నుంచి ఒడ్డుకు తీసుకొచ్చి పరిశీలించగా గుర్తుపట్టలేని విధంగా ఉందన్నారు. శవ పంచనామా నిమిత్తం శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో చోరీ

నారాయణవనం, న్యూస్‌టుడే: మండలంలోని తిరువట్యం గ్రామ శివారులోని మూల స్థాన ఎల్లమ్మ ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం ఉదయం ఆలయానికి వెళ్లిన పూజారి, భక్తులు ఆలయ తలుపులు తెరచి ఉన్న విషయాన్ని గమనించారు. అమ్మవారికి అలంకరించిన 15 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు హుండీలో భక్తులు వేసిన కానుకలను దుండగులు అపహరించుకుపోయారు. సమీప వ్యవసాయ పొలంలో ప్రాజెక్ట్ కాలువ వద్ద దుండగులు పడేసిన ఖాళీ హుండీని గుర్తించారు. ఈ విషయమై గ్రామస్తులు ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాసులు ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

పాత కక్షలతో కత్తితో ఇద్దరిపై దాడి

సత్యవేడు, న్యూస్‌టుడే: పాతకక్షలను మనసులో పెట్టుకుని కత్తితో ఇద్దరిపై దాడి చేసిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. గాంధీనగర్‌కు చెందిన ఆరుముగం కుమారులు విశాల్, రతీష్‌కు కోమటిగుంటకు చెందిన ప్రవీణ్, అశ్వంత్‌లకు సెల్‌ఫోన్ విషయమై గతంలో గొడవలు చోటు చేసుకున్నాయి. సోమవారం సాయంత్రం ప్రవీణ్, అశ్వంత్‌లపై విశాల్, రతీష్‌లు కత్తులతో గాయ పరిచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

జవాబు చెప్పి.. బహుమతి పొంది

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు మంగళవారం జరిగాయి. క్విజ్ పోటీల్లో విద్యార్థులు రేష్మా, చరిష్మా, లోహిత్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ నవకోటేశ్వరయ్య, ఉపాధ్యాయులు వారికి బహుమతులు అందించారు. నారాయణ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో జరిగిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పి.ఖ్యాతి, ఎ.మన్విత, యం.వేదప్రియా గెలుపొందారు. ప్రిన్సిపల్ తులసీ, ఉపాధ్యాయులు వారికిని బహుమతులిచ్చారు.

ఉపాధ్యాయుల నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 15 నుంచి రూ. 20 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 15 వరకు

స్పందనకు వందనం

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జలసావడ గ్రామంలో ఫ్యూజు క్యారియర్లు లేవు కరెంటు సక్రమంగా రాదు అనే వార్త ఈనాడులో ప్రచురించడంతో స్పందించిన ఏఈ జగదీష్ సిబ్బందితో వెళ్లి మరమ్మతులు చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

? పట్టణంలోని 17వ వార్డు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక చెత్త నిల్వలు పేరుకుపోయాయి. దుర్గంధం వస్తోంది. –వెంకటేశ్వర్లు, వెంకటగిరి

సమాధానం: చెత్త నిల్వలు తొలగిస్తాం. –రామారావు, శానిటరి ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

? పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. –దుర్యోధన, వెంకటగిరి

సమాధానం: చర్యలు తీసుకుంటాం. –రామారావు, శానిటరి ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

? అగ్రహారపేట వీధిలో ఓ పాఠశాల వద్ద కొళాయి నీరు వృథాగా పోతోంది. –వెంకటరమణయ్య, స్థానికుడు

? గాంధీ మందిరం పరిసర వీధుల్లో చెత్త అధికంగా ఉంది. –శివ, స్థానికుడు

? శ్రీరామ్ నగర్‌లోని వీధి అపరిశుభ్రంగా ఉంది. –స్థానికుడు

? దర్గా నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకూ పశువులు రోడ్డుపై గందరగోళం చేస్తున్నాయి. –శ్రీనివాసులు, స్థానికులు

సమాధానం: సమస్యలన్నీ పరిష్కరిస్తాం. –పుర కమిషనర్ ఎస్.కె.వి.జయలుల్లా

సమస్యల వెల్లువ

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని జమీన్‌కొత్తపాలెం ఎస్సీ కాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారులు నిర్వహించారు. తహసీల్దారు ఇక్బాల్‌కు కాలనీ వాసులు పలు సమస్యలు విన్నవించారు. ఏవో శ్రీనివాసులు, ఎంఈవో నసీం అలీ, ఆర్ఐ అఖిల్ పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

తడ, న్యూస్‌టుడే: దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా తడలోని ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం నిరసన చేపట్టారు. స్థానిక స్టేట్‌బ్యాంకు వద్ద వారంలో ఐదు రోజుల పనిదినాలు మాత్రమే ఉండాలని అన్నారు. స్టేట్‌బ్యాంకు మేనేజరు హరీష్ కుమార్, సీనియర్ సహాయకుడు శిరీష్ పాల్గొన్నారు.

మూడు మండలాలే..

✦ డివిజన్ కేంద్రంగా శ్రీకాళహస్తి

గూడూరు పట్టణం, వాకాడు, వెంకటగిరి గ్రామీణం (బాలాయపల్లి), న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గంలోని రెండు మండలాల ప్రజలను ఆయోమయంలోకి నెట్టేసింది. మంత్రి మండలి సమావేశంలో గూడూరు నియోజకవర్గ ప్రజలు తొలి నుంచి ఆశించిన మేరకు తిరుపతి జిల్లాలో కాకుండా నెల్లూరు జిల్లాలో కలిపేందుకు ఆమోదించారు. అయితే ఈ పరిధిలోని గూడూరు, చిల్లకూరు, కోట మండలాలను నెల్లూరులో కలిపి.. వాకాడు, చిట్టమూరు మండలాలను తిరుపతిలోనే కొనసాగించాలనే నిర్ణయం స్థానికులకు మింగుడు పడటంలేదు.

సమస్యలెన్నో

వాకాడు- కోటకు మధ్య దూరం నాలుగు కిలోమీటర్లు.. ప్రస్తుతం వాకాడులో కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు కలిపి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎక్సైజ్ సీఐ, ఉప ఖజానా కార్యాలయాలు ఉన్నాయి. కోటలో సబ్ రిజిస్టర్, జూనియర్ సివిల్ కోర్టు, రభ, పంచాయతీరాజ్ డీఈలు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పునర్విభజన నిర్ణయాలతో సమీపంలోని కోటలో ఉన్న కోర్టు, సబ్ రిజిస్టర్, ఐసీడీఎస్ ఇతర సబ్ డివిజనల్ కార్యాలయాలను కోల్పోయి నాయుడుపేట, సూళ్లూరుపేట వంటి దూర ప్రాంతాలకు వెళ్లాలని ఇక్కడి ప్రజలు అంటున్నారు.

వాకాడు గ్రామం

అటూ.. ఇటూ

వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి తిరుపతిలో రాపూరు, కలువాయి, సైదాపురం నెల్లూరు జిల్లాలో ఉంచేలా నిర్ణయించారు. గత నెల 27న ఇచ్చిన నోటిఫికేషన్‌లో నెల్లూరు జిల్లాలోని మూడింటిని తిరుపతిలో చేర్చి గూడూరు రెవెన్యూ డివిజన్‌లో కలపాలని పేర్కొన్నారు.

శ్రీకాళహస్తికి

వెంకటగిరి మండలాలకు శ్రీకాళహస్తిని డివిజన్‌గా నిర్ణయించారు. గూడూరును నెల్లూరులో విలీనం చేశాక వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లికి డివిజన్ సమస్య ఏర్పడింది. సూళ్లూరుపేట డివిజన్‌లో కలుపుతారని స్థానికులు భావించారు. పైపెచ్చు సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయానికి నాయుడుపేటలో రూ.5 కోట్లతో భవనం నిర్మించి వాడుకలోకి తేలేదు.

నేతల మాట

వైకాపా నేత రామ్‌కుమార్‌రెడ్డి మంత్రి రామనారాయణరెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడారు. గతంలో ఆనం జోక్యం చేసుకొని రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరులో ఉంచారని ఒకే రెవెన్యూ డివిజన్‌గా గూడూరుకు ప్రతిపాదించిన దృష్ట్యా ఇప్పుడేమి చేస్తారని ప్రశ్నించారు.

హర్షం వ్యక్తం చేస్తున్న తెదేపా నాయకులు

సీఎం చిత్రానికి క్షీరాభిషేకాలు

కోట, న్యూస్‌టుడే: స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మంగళవారం తెదేపా నాయకులు గూడూరు నియోజకవర్గంలోని మూడు మండలాలను నెల్లూరులో కలపడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, పార్లమెంటరీ కార్యదర్శి కొండేపాటి గంగాప్రసాద్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, బాలకృష్ణయ్య యాదవ్, అశోక్‌కుమార్, జలీల్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తమ్మినపట్నంలో.. ✦ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ✦ వాకాడులో.. ✦ సిద్దాగుంటలో..

వైభవంగా వైకుంఠ ఏకాదశి

న్యూస్‌టుడే బృందం: వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. తమ్మూరు శ్రీదేవి, భూదేవి సమేత కరిమాణిక్యస్వామి ఆలయంలో తితిదే ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. చింతవరంలో చెన్నకేశవుని గ్రామోత్సవం నిర్వహించారు. తమ్మినపట్నం కోదండరామస్వామి ఆలయంలో విశేష పుష్పాలంకరణ చేశారు. సూళ్లూరుపేట పట్టణంలోని షార్ బస్టాండ్ వద్ద ఉన్న ఆలయంలో వెంకటేశ్వరస్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారు. డక్కిలి మండలం వెంబులూరు వద్ద పెదకొండ లక్ష్మీసమేత యోగానరసింహ ఆలయంలో అన్న సంతర్పణ నిర్వహించారు. కోట, చిట్టమూరు మండలాల్లోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో మంగళవారం నిర్వహించారు. వాకాడులో శ్రీ అలమేలుమంగ, శ్రీ చెన్నకేశవస్వామి ఆలయాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు. **వెంకటగిరి** తూర్పు వీధిలో ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.

గరుడ వాహనంపై వెంకటేశ్వరస్వామి

మురుగు తొలగించరా..?

సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాల ముందున్న డ్రైనేజీ కాలువ సకాలంలో పూడిక తీయకపోవడంతో మురుగు ఎక్కువగా చేరి దుర్వాసన వస్తోంది. దోమలబెడద ఎక్కువగా ఉంది. విద్యార్థులు జ్వరాల బారిన పడుతున్నారని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. పురపాలక సంఘ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

తిరుపతిలో కొనసాగింపు శుభపరిణామం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు, చిట్టమూరు మండలాలను తిరుపతి జిల్లాలోనే కొనసాగించడం ఎంతో శుభపరిణామమని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి కంచం దయాకర్ అన్నారు. మండలాన్ని తిరుపతిలో ఉంచడంపై పార్టీ మండల అధ్యక్షుడు దువ్వూరు మధురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బ్యారేజీ వద్ద అభినందన సమావేశం నిర్వహించారు. మోహన్‌నాయుడు, శ్రీనివాసులురెడ్డి, గోపినాయుడు, బుజిగేంద్ర, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం లేకుండా విభజన

వాకాడు, న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజన ప్రజాభిప్రాయం లేకుండా చేశారని వెంకటగిరి వైకాపా సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గూడూరు నియోజకవర్గం మొత్తం నెల్లూరులో కలుపుతామని చెప్పి ఇప్పుడు మోసం చేశారన్నారు. వాకాడు మండల అధ్యక్షుడు ఏనుగు సుధాకర్‌నాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, నాగూర్‌రెడ్డి, షణీల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు.. లోపిస్తున్న పారిశుద్ధ్యం

ప్రకాశం కాలనీలో గత కొద్ది రోజులుగా మురుగు రోడ్డుపై పారుతోంది. దోమలు పెరుగుతున్నాయి. స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు వినతులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్య పనులు చేయించి సమస్యను పరిష్కారం చేయవలసిన అవసరముంది. ఈ విషయమై ఎంపీడీవో దిలీప్ కుమార్‌ను వివరణ కోరగా వెంటనే సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. –కోట, న్యూస్‌టుడే

మూడునాళ్ల ముచ్చటే..

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెట్రోల్ బంకుల్లో 'నో హెల్మెట్.. నో పెట్రోల్' బోర్డులు ఏర్పాటు చేసి మూడునాళ్ల ముచ్చటగా వదిలేశారు. పోలీసులు దాడులు చేస్తున్నా.. జరిమానాలు విధిస్తున్నా.. వాహనచోదకుల్లో మార్పు రావడం లేదు. బంకుల్లో శిరస్త్రాణం లేకున్నా పెట్రోలు నింపుతున్నారు. ఈ విషయమై ఎస్సై చినబలరామయ్యను వివరణ కోరగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. బంకు యజమానులతో మాట్లాడి సమస్య లేకుండా చూస్తాం అన్నారు.

ఆగిన పనులు.. ప్రజలకు అవస్థలు

కోట మండలం కొత్తపాళెం నుంచి అల్లంపాడు వరకు వేసే ర.భ రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డు పనులు నిలిపివేయడంతో రోడ్డుపై కంకరరాళ్లు తేలాయి. దీంతో వాహనచోదకులు ఈ మార్గంలో వెళ్లాలంటే భయపడుతున్నారు. చిన్న పాటి వర్షం వచ్చినా పాదచారులు సైతం అడుగు వేయలేని పరిస్థితి. అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చేయాల్సిన అవసరముంది. ఈ విషయమై ర.భ అధికారులు.. త్వరలో పనులు చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, కోట

ఉపాధి పనులపై తనిఖీ

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనులపై మంగళవారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పీడీ శ్రీనివాసప్రసాద్ తనిఖీ నిర్వహించారు. పలు పంచాయతీల్లో అవకతవకలను గుర్తించి రూ. 76వేలు రికవరీకి ఆదేశించారు. ఎంపీడీవో గోవర్ధన్, ఉప ఎంపీపీ గోపాల్ రెడ్డి, ఏపీవో ఉషారాణి, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ లోకేశ్, డీఆర్పీలు బాలాజీ, ఇంతియాజ్, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల.. పరిశీలన

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఏవో వేణుగోపాల్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎరువుల రేట్లు, రికార్డులను పరిశీలించారు. కల్తీ విత్తనాలు నాటి పలువురు రైతులు నష్టపోయారని తెలిపారు. నాణ్యతలేని ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. **వెంకటగిరి, న్యూస్‌టుడే:** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక స్క్వాడ్ బృందం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. మంగళవారం ఏడీఏ వెంకటేష్, చిత్తూరు జిల్లా వ్యవసాయాధికారి వేణు ఎరువుల దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయాధికారిణి సుజాత తదితరులు పాల్గొన్నారు.

రహదారులిలా.. వెళ్లేదెలా..

గూడూరు నియోజకవర్గం పరిధిలోని రహదారులు అధ్వానంగా ఉన్నాయి. గూడూరు- దుగరాజపట్నం, నాయుడుపేట- దుగరాజపట్నం ర.భ రోడ్లకు పలుచోట్ల గుంతలు పడటంతో రాకపోకలకు కష్టంగా మారింది. ర.భ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

పట్టాదారు పుస్తకాల పంపిణీ

డక్కిలి, న్యూస్‌టుడే: రీసర్వే చేసిన గ్రామాల్లో గురువారం నుంచి 9వ తేదీ నాటికి 2,153 పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. లింగసముద్రం, పాతనాలపాడు, కోనేశ్వరభట్లపల్లి, స్వర్ణయాచసముద్రం, యెల్లావజ్జులపల్లి, వీరకుమారయాచసముద్రం, వెలంపల్లి, వెంపటివారిపల్లి, చాపలపల్లి, కందలవారిపల్లి, చెర్లోపల్లి, సూరాయపాళెం రైతులకు ఇస్తామని తెలిపారు.

వికాస నాయకుల నిరసన

కోట, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద మంగళవారం వాకాడు, చిట్టమూరు మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలపాలని జేఏసీ నాయకులు నిరసన చేశారు. మీజూరుమాధవ్, జమ్మిప్రసాద్, హేమంత్, భూపతి సాయి, తదితరులు పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్వీఎస్ఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రెడ్ రిబ్బన్ క్లబ్ సూళ్లూరుపేట వారి ఆధ్వర్యంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎల్‌బీ శంకర్ శర్మ, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ శ్రీమతి ఎమ్ అమ్మాజీ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద మంగళవారం కౌన్సిలర్ లక్ష్మి, ఆమె భర్త శ్రీను ఆందోళన చేశారు. కౌన్సిలర్ చెల్లెలు కుమారుడు కార్తిక్ ఓ మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో అతడి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు.

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	162
లేయర్	100
బ్రాయిలర్స్	282
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	310
లేయర్ మాంసం	170

నేడు పింఛన్ల అందజేత

వెంకటగిరి, న్యూస్‌టుడే: మండలంలోని అమ్మపాళెం పంచాయతీ పరిధిలోని కుప్పంపల్లి గ్రామంలో బుధవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామకృష్ణ పాల్గొంటారని వివరించారు. **బాలాయపల్లి:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారమే ఇవ్వాలని మండల తెదేపా అధ్యక్షుడు రాయి సత్యనారాయణ కోరారు.

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా తిరుపతి జిల్లా నందలి శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, కోట బ్రాంచికి అనుబంధ సంఘం అయిన చిట్టేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. L1177 చిట్టేడు నందు ఈ క్రింది తెలుపబడిన బకాయిదారుడు తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకుని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై చిట్టేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. 1177, చిట్టేడు వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తములు రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తులను సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీలో బహిరంగముగా ఆయా ప్రదేశములో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులను ముఖ్య కార్యనిర్వాహణాధికారి, చిట్టేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, చిట్టేడు వారి వద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్ వారి కార్యాలయము జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు బకాయిదారుని పేరు, చిరునామా	జప్తు పిటిషను నెంబరు	రావలసిన బకాయి మొత్తము	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: సర్వే నెంబరు	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: విస్తీర్ణం ఎకరాలలో	వేలము వేయబడు తేది మరియు సమయము	వేలము వేయబడు స్థలము
1.	చిట్టేటి కోదండరామయ్య తండ్రి లక్ష్మయ్య చిట్టేడు (గ్రా.) కోట మండలము తిరుపతి జిల్లా	1) 290/24-25 2) 269/24-25	రూ. 3762935 + వడ్డీ + ఇతర ఖర్చులు	129-16 129-17 129-4 129-5 167-1 వెరశి	0.06 0.15 0.07 1.17 0.09 1.54	తేది 05-1-2026 ఉదయం 11.00 గం॥లకు	గ్రామ సచివాలయం చిట్టేడు కోట (మం) తిరుపతి జిల్లా

CEO : చిట్టేడు PACS
Cell: 9441037414

జి.వెంకట్, సేల్ ఆఫీసర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, నెల్లూరు. సెల్: 99515 30046





తరచూ మార్పులతో.. సేవలకు అంతరాయం

నాయుడుపేట, న్యూస్‌టుడే: కొత్త జిల్లాల పునర్విభజన, తరచూ రెవెన్యూ డివిజన్ల మార్పులతో గూడూరు డివిజన్ పరిధిలో రెవెన్యూ సేవలకు అంతరాయం తప్పడం లేదు. స్వాతంత్ర్యం అనంతరం గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏర్పడింది. గూడూరు డివిజన్‌లో మొదట 15 మండలాలు ఉండేవి. ఇక్కడ పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, జలవనరులు, ఉపవిద్యాశాఖ, జిల్లా అదనపుకోర్టు, రిజిస్ట్రార్, పోలీస్ సబ్‌డివిజన్, ఏరియా ఆసుపత్రి, డీఎల్‌పీవో కార్యాలయాలు ఉన్నాయి. 2013లో ఇదే డివిజన్‌లో ఉన్న నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు, సూళ్లూరుపేట, తడ దొరవారిసత్రం మండలాలు వేరు చేసి ఆరు మండలాలకు నాయుడుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారు. దీంతో గూడూరు డివిజన్ తొమ్మిది మండలాలకే పరిమితమైయింది.

నాయుడుపేటలో ఆర్డీవో కార్యాలయం కోసం నిర్మించిన భవనం

భవనం నిర్మించిన తరువాత తరలింపు..

నాయుడుపేట కేంద్రంగా రూ.5 కోట్లతో భవనం నిర్మించారు. ఇక్కడ పలు మండలాలకు రెవెన్యూ డివిజన్ కార్యాలయం అందుబాటులో ఉండేది. 2022లో కొత్త జిల్లాలు ఏర్పాటు సందర్భంగా వైకాపా ప్రభుత్వం నాయుడుపేటలో ఉన్న రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని సూళ్లూరుపేటకు రాజకీయంగా తరలించి.. అక్కడ ఇరుకుగా ఉన్న సహకార భవనంలో ఏర్పాటు చేసింది. ఈ డివిజన్ పరిధిలోకి సత్యవేడు, వరదయపాళెం, బీఎన్ కండ్రిగ మండలాలను చేర్చింది. అయినప్పటికీ చాలా కార్యాలయాలు గూడూరు కేంద్రంగానే ఉన్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న గూడూరు డివిజన్‌ను తిరిగి నెల్లూర్లులో విలీనం చేసింది. ఇదే డివిజన్ పరిధిలో వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు మండలాలను శ్రీకాళహస్తిలోకి.. వాకాడు, చిట్టమూరు మండలాలను సూళ్లూరుపేట డివిజన్‌లోకి విలీనం చేస్తుండడంతో సబ్ కలెక్టర్ కార్యాలయ పరిధి మూడు మండలాలుకే పరిమితం కానున్నది. మొత్తం డివిజన్ల మార్పు చేర్పులు కారణంగా తరచుగా రెవెన్యూ రికార్డులు, సిబ్బంది ఒకచోట నుంచి మరోచోటకు బదిలీలు కావడంతో గందరగోళం నెలకొంటోంది.

its@eenadu.in

ఈనాడు

జేబులోని స్మార్ట్‌ఫోన్, బల్ల మీది డెస్క్‌టాప్, ఒడిలోని ల్యాప్‌టాప్, మణికట్టుకు చుట్టిన స్మార్ట్‌వాచ్, చెవిలో ఇయర్‌బడ్స్.. ఏ పరికరాలైనా కావొచ్చు. అన్నింటిలో ఒదిగిపోయి, సంచలనం సృష్టించిన ఈ ఏటి మేటి పరిజ్ఞానం కృత్రిమ మేధే. ఇవి ఒకరకంగా మన రోజువారీ పనులను పునర్ నిర్వచించాయన్నా అతిశయోక్తి కాదు. మరి ఏఐతో కూడిన ఇలాంటి డిజిటల్ పరికరాల్లో బాగా ఆకట్టుకున్నవేంటో చూద్దామా.

పరికరం టెక్కు

ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ అభిమానుల అంచనాలకు తగినట్టుగానే అవతరించింది. పూర్తి కొత్త హార్డ్‌వేర్‌తో పలకరించింది. వినూత్న ఏ19 ప్రొ చిప్ సామర్థ్యం ఆకట్టుకుంది. భారీ గేమ్స్‌ను ఆడినా, 8కే వీడియోలను ఎడిట్ చేసినా అంతరాయమనేదీ లేదు. మూడు 48ఎంపీ లెన్సులతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల స్థాయిలో ఫొటోలు వీడియోలు, తీసుకోవచ్చు. 24 ఎంపీ సెల్ఫీ కెమెరాతో కూడా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన కెమెరా బటన్, రోజంతా వచ్చే బ్యాటరీ మరింతగా ఆకర్షించాయి.

వన్‌ప్లస్ 13ఎస్

ఇదో కంప్యూటర్ ఫోన్. భారీ గ్రాఫిక్స్‌తో కూడిన గేమ్స్, ఒకేసారి పలు పనులకు వీలు కల్పించే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో వన్‌ప్లస్ 13ఎస్ టెక్ ప్రియులను బాగా ఆకట్టుకుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే దాదాపు రోజున్నర వరకూ వచ్చే 5850ఎంఏహెచ్ బ్యాటరీ కాలం మరో ఆకర్షణ. 80డబ్ల్యూ ఛార్జర్‌తో సత్వరం ఛార్జ్ అవుతుంది. ఆక్సిజన్‌ఓఎస్ 15తో కూడిన ఇది కొద్ది థర్డ్ పార్టీ యాప్స్‌తో క్లీన్‌గా కనిపిస్తుంది. షార్ట్ కట్స్‌ను తేలికగా వాడుకోవటానికి తోడ్పడే ప్లస్ కీ, తక్కువ కాంతిలో స్పష్టమైన చిత్రాలు తీసే 2ఎక్స్ టెలిఫొటో కెమెరా యూజర్లకు నచ్చాయి.

గూగుల్ పిక్సెల్ బడ్స్ 2ఏ

ఇవి గూగుల్ పరిచయం చేసిన రెండో టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్. ఎక్కువకాలం పనిచేస్తాయి. ఫాస్ట్ పెయిరింగ్, మల్టీపాయింట్ కనెక్టివిటీ, ఆడియో స్విచింగ్, స్పేషియల్ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సెలేషన్ వంటి ఫీచర్లు.. ప్రీమియం లుక్‌తో అదరగొట్టాయి.

సామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7

ఇది ఫోన్ మాత్రమే కాదు, ట్యాబ్లెట్ అనీ అనుకోవచ్చు. వినూత్న మడత ఫోన్లలో ఓ మైలురాయిగా పేరు తెచ్చుకుంది మరి. పలుచగా, తేలికగా ఉండటమే కాకుండా పెద్ద తెరతో ఆకట్టుకుంది. తెరచినప్పుడు 8 అంగుళాల డైనమిక్ ఎమోలెడ్ 2ఎక్స్ తెర మినీ ల్యాప్‌టాప్‌ను తలపిస్తుంది. ఫ్లెక్స్ మోడ్‌తో తెరను వేర్వేరు పనుల కోసం విభజించుకోవచ్చు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌తో కూడిన దీని బ్యాటరీ సామర్థ్యం 4400ఎంఏహెచ్. ఒకసారి ఛార్జ్ చేస్తే 12 గంటలకన్నా ఎక్కువసేపు వాడుకోవచ్చు.

ఐకూ 13

గేమర్స్‌ను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇది అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, 16జీబీ ర్యామ్, 50ఎంపీ ట్రిపుల్ కెమెరా, 120డబ్ల్యూ ఛార్జింగ్ సపోర్టు గల 6000ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్లతో ఆకట్టుకుంది.

మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4

వ్యక్తిగత, వృత్తిగత పనులేవైనా తేలికగా చేసుకోవటానికి తోడ్పడే యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 మంచి పేరు కొట్టేసింది. ఎం4 చిప్‌తో కూడిన దీని డిస్‌ప్లే చాలా షార్ప్‌గా, శోభాయమానంగా ఉండటంతో పాటు బ్యాటరీ లైఫ్ కూడా యూజర్లకు నచ్చింది. విద్యుత్తు కట్ అయినా నిరంతరాయంగా గంటల కొద్దీ వాడుకోవచ్చు.

గూగుల్ పిక్సెల్ 10

ఇది ఏఐ పవర్‌హౌజ్. వచ్చీ రావటంతోనే టెన్సర్ జీ5 చిప్, 12జీబీ ర్యామ్, 48ఎంపీ మెయిన్ కెమెరా, 4970ఎంఏహెచ్ బ్యాటరీతో అలరించింది. ఫొటోగ్రఫీ, సాఫ్ట్‌వేర్ మీద ప్రత్యేక దృష్టిసారించింది.

ఎయిర్‌పాడ్స్ ప్రొ 3

ఇవి ఇయర్‌బడ్స్ మాత్రమే కాదు, ఆరోగ్య పరికరం కూడా. వీటిల్లోని హార్ట్ రేట్ సెన్సర్ వ్యాయామం చేస్తున్నప్పుడు గుండె వేగాన్ని పసిగడుతుంది. అంతేకాదు, కేలరీలు ఖర్చవుతున్న తీరునూ గమనిస్తుంది. ఇక సౌండ్ విషయానికి వస్తే నాణ్యతకు పెట్టింది పేరు. లైవ్ ట్రాన్స్‌లేషన్ కూడా చేస్తుంది.

సైన్స్ @ 2025

ఒకవైపు మానవ ఆసక్తి, అవసరాలు. మరోవైపు జ్ఞానాన్వేషణ, అభివృద్ధి. అన్నీ కలిసి శాస్త్రరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. పలు రంగాల్లో మన అవగాహనను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలకు పురుడు పోస్తున్నాయి. ఈ సంవత్సరంలో వెలుగుచూసిన అద్భుతమైన శాస్త్రీయ ఆవిష్కరణలే ఇందుకు నిదర్శనం. వైద్యం, అంతరిక్షం, పర్యావరణం, సాంకేతిక రంగాల్లో ఇవెలాంటి ప్రభావం చూపుతున్నాయో ఓసారి మననం చేసుకుందాం.

ఆరోగ్యం అద్భుతం

- ఆయా రోగులకు అనుగుణంగా క్యాన్సర్ చికిత్స చేయటంలో పరిశోధకులు గొప్ప ముందడుగు వేశారు. అరుదైన అండాశయ క్యాన్సర్ కోసం కొత్త టార్గెటెడ్ మందుల మిశ్రమానికి అమెరికాలో ఆమోదం లభించింది. మరోవైపు తీవ్ర ప్రోస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు సూచికలను లాలాజల పరీక్షతోనే గుర్తించగల 'ఉమ్మి పరీక్ష' మీద పెద్ద ఎత్తున ప్రయోగ పరీక్షలు మొదలయ్యాయి. అంతేనా? రక్తక్యాన్సర్ చికిత్సలో జన్యు సవరణ కార్-టి సెల్స్ అద్భుతంగా పనిచేస్తున్నట్టూ తేలింది.
- నెలసరి నిలిచిన మహిళల్లో తలెత్తే వేడి ఆవిర్ల వంటి ఇబ్బందులను తొలగించటానికి హార్మోన్లతో సంబంధం లేని కొత్త మాత్ర 'ఎలింజానెటాంట్'కు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతించింది. హార్మోన్ చికిత్సకు సరిపడనివారికిది ప్రత్యామ్నాయ ఔషధంగా ఉపయోగపడుతుంది.
- ప్రాణాంతక జీవక్రియ జబ్బుతో బాధపడుతున్న ఒక శిశువుకు ప్రత్యేక క్రిస్పర్ జన్యు సవరణ విధానంతో చికిత్స చేయటంలో వైద్యులు విజయం సాధించారు. ఐవీ ఇన్‌ఫ్యూషన్ ద్వారా ఎల్‌ఎన్‌పీ-ప్యాకేజ్డ్ క్రిస్పర్ చికిత్సను చేయటం ద్వారా కీలకమైన సీపీఎస్1 ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేసేలా పురికొల్పారు. అరుదైన జన్యు సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి వారి అవసరాలకు అనుగుణమైన చికిత్సలను రూపొందించటానికిది కొత్త ద్వారాలు తెరిచింది.
- ప్రయోగశాలలో వృషణాల కణాల నుంచి 'టెస్ట్ ట్యూబ్ టెస్టిస్'ను పరిశోధకులు సృష్టించారు. సంతానలేమి చికిత్సలో ఇది కొత్త అవకాశాలకు ఆస్కారం కలిగించనుంది.

సాంకేతికం రయ్ రయ్

- క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శాస్త్రవేత్తలు గొప్ప ముందడుగులు వేశారు. క్వాంటమ్ తప్పులను సరిచేయటంలో, క్యూబిట్ల స్థిరత్వంలో పురోగతి సాధించారు. ఔషధాల ఆవిష్కరణ, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ ఆచరణీయ అప్లికేషన్లకు ఇది దారి చూపింది.
- ఐబీఎం సంస్థ 'క్వాంటమ్ సెంట్రిక్ సూపర్‌కంప్యూటర్' ఆర్కిటెక్చర్‌ను ప్రదర్శించింది. ఇది సంప్రదాయ సీపీయూలు, జీపీయూలతో పలు క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను అనుసంధానం చేస్తుంది.
- మైక్రోసాఫ్ట్ సంస్థ మజోరానా 1 అనే క్వాంటమ్ చిప్‌ను రూపొందించింది. పరిశ్రమల స్థాయిలో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపేలా దీన్ని రూపొందించారు. వైరింగ్ విభాగంలో పురోగతుల మూలంగా 10వేల క్యూబిట్ ప్రాసెసర్ల రూపకల్పన సాధ్యమైంది.

నవోన్మేష అంతరిక్షం

- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ అంతరిక్షానికి సంబంధించి అద్భుత చిత్రాలను, సమాచారాన్ని అందిస్తూనే ఉంది. పాలపుంత ఆవల సుదూర అంతరిక్షంలోని మంచులో కర్బన అణువులను గుర్తించింది. ఈ టెలిస్కోప్ సాయంతో శాస్త్రవేత్తలు 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న కే2-18బీ అనే గ్రహం వాతావరణం గుండా సాగుతున్న నక్షత్ర కాంతిని విశ్లేషించి.. మిథేన్, కార్బన్ డయాక్సైడ్ గుణాలను పసిగట్టారు. దాని ఉపరితలం సముద్రంతో కూడి ఉండొచ్చని నమ్ముతున్నారు. సముద్రజీవుల నుంచి పుట్టుకొచ్చే డైమిథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లనూ కనుగొన్నారు.
- జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఇంతకుముందు మనకు తెలియని మామ్-జడ్14 అనే సుదూర నక్షత్ర మండలాన్నీ గుర్తించింది. యురేనస్ చుట్టూ తిరుగుతున్న ఎస్/2025 యూ 1 అనే చిన్న చంద్రుడి జాడనూ పసిగట్టింది.
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసా అంగారకుడి అయస్కాంత క్షేత్రం, వాతావరణ వివరాలను సేకరించటానికి బ్లూ, గోల్డ్ అనే అంతరిక్ష వాహనాలతో కూడిన ఎస్కపేడ్ ప్రయోగాన్ని చేపట్టింది. ముందుముందు మానవ సహిత ప్రయోగాలకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని సంగ్రహించటం దీని ఉద్దేశం.
- మన సౌర మండలం ఆవలి నక్షత్రం చుట్టూ భ్రమిస్తున్న గ్రహాల సంఖ్య 6వేలకు దాటింది. శని గ్రహం చుట్టూ 128 కొత్త చంద్రుళ్లనూ ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు మరి. దీంతో శని గ్రహం చంద్రుళ్ల సంఖ్య 274కు చేరుకుంది.
- బెన్నూ గ్రహశకలం నుంచి సేకరించిన నమూనాల్లో ఆర్‌ఎన్‌ఏ, జీవులకు అత్యవసరమైన రైబోజ్ వంటి చక్కెరలు ఉన్నట్టు బయటపడటం గమనార్హం. జీవం పుట్టుకకు అవసరమైన అంశాలు సౌరవ్యవస్థ తొలిదశలో ఎలా ఏర్పడ్డాయో రుజువు చేసుకోవటానికిది ఉపయోగపడుతోంది.

పర్యావరణం భేష్

- ఇంగ్లాండ్‌లోని సఫోల్క్ ప్రాంతంలో ఆదిమ మానవులు మంటను పుట్టించటానికి 4లక్షల ఏళ్ల క్రితం ఉపయోగించిన పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఊహిస్తున్న దాని కన్నా చాలా ఏళ్ల కిందటే మానవులు మంటను వాడుకున్నట్టు ఇది రుజువు చేస్తోంది.
- కొత్తరకం సోడియం అయాన్, సాలిడ్ స్టేట్ బ్యాటరీలను శాస్త్రవేత్తలు రూపొందించారు. విద్యుత్ వాహనాల్లో వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీలకు ఇవి సురక్షితమైన, చవకైన ప్రత్యామ్నాయాలు కావటం గమనార్హం.
- పాత ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి బీఏఈటీఏ పదార్థాన్ని సృష్టించారు. ఇది గాలిలోంచి కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించటానికి తోడ్పడుతుంది.
- అతి చల్లటి -15 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత గల మంచులోనూ ఆల్గే కదులుతున్నట్టు పరిశోధకులు కనుగొన్నారు. ఇంత చల్లటి ఉష్ణోగ్రత వద్ద సంక్లిష్ట కణాల్లో కదలికలను గుర్తించటం ఇదే తొలిసారి. జీవుల పరిమితిని మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఇది నిరూపించింది. ఐస్‌ల్యాండ్‌లో అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావా చల్లబడిన కొద్ది గంటల్లోనే అందులో సూక్ష్మ క్రిములు వృద్ధి చెందటం మొదలైనట్టూ పరిశోధకులు గుర్తించారు.

జామ తోట.. లాభాల బాట

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపాలిటీలోని చిన్నరాజుకుప్పం గ్రామానికి చెందిన బొల్లిని భూషణం నాయుడు నాలుగు ఎకరాల్లో గత అక్టోబరులో జామ తోట సాగు చేశాడు. ఖమ్మం నుంచి నాలుగు వేల మొక్కలు కొనుగోలు చేశారు. తైవాన్ రకం ఒక్కొక్కటి రూ.48 చొప్పున కొనుగోలు చేసి తెప్పించుకున్నాడు. ఎకరానికి 1000 మొక్కలు చొప్పున నాటారు. ఈ మొక్కలు నాటేందుకు సుమారు రూ.40వేలు, మొక్కల పోషణకు వేప పిండి బస్తా రూ.1000 చొప్పున మరో రూ.30 వేలు వరకు పెట్టుబడి అయ్యింది.

సాగు విధానం.. అంతర్జాలంలో వేస్ట్ డీకంపోజర్‌ను రూ.40 చొప్పున కొనుగోలు చేశారు. దీనికి 2.50కిలోల బెల్లం కలిపి 500 లీటర్ల డ్రమ్ము నీటిలో వేసి అరటి, జామ తొక్క పలు రకాల పండ్లు వేసి ఒక రోజు బాగా కలిపి 15 రోజులు మగ్గబెట్టారు. ఈ ఎరువు తయారీకి రూ.1000 ఖర్చు అయ్యింది. ఈ మందును బిందుసేద్యం ద్వారా జామ మొక్కలకు అందించాడు. దీనికి తోడు పుల్లటి మజ్జిగ, ఆవు మూత్రంతో తయారు చేసుకున్న ద్రావణాన్ని పిచికారీ చేస్తున్నాడు. 10.10.10 రకం ఎరువు మూడు బస్తాలు, 10.26.26 రెండు బస్తాలు, 14.35.35 రెండు బస్తాలు ఎరువులు సుమారు రూ.30వేలు ఖర్చు చేశాడు. కలుపు, రక్షణ కూలీలకు రూ.80వేలు ఖర్చయింది. వేప నూనె, సోప్ ఆయిల్ కలిపి పిచికారీ చేశాడు. నాటిన ఏడాది పాటు పోషణ చేసే వరకు నాలుగెకరాలకు రూ.4లక్షల పెట్టుబడి పెట్టారు.



రెండేళ్లలో ఖర్చులు

ఈ ఏడాది జామ దిగుబడి ప్రారంభమైంది. మొదటి కాపులో నాలుగు ఎకరాల్లో 250 బాక్సులు వచ్చాయి. బాక్సుకు 22 కిలోలు ఉంటాయి. కిలో రూ.40చొప్పున రూ.2.20లక్షలు వరకు చేతికందింది. జామకాయలకు కవర్లు తొడగడం వల్ల ఎలాంటి పురుగు ఆశించలేదు. మంచి ధర పలుకుతుంది. రెండేళ్లలో పెట్టుబడి, ఖర్చు మొత్తం వచ్చేస్తుంది. ఆరు సంవత్సరాల వరకు దిగుబడి వస్తుంది.

- బొల్లిని భూషణంనాయుడు, రైతు

రైతేరాజు

ప్రశ్న జవాబు

ప్రశ్న: వరి పంటలో ఆకులపైన ఆకుపచ్చ లేదా తుప్పురంగులో మచ్చలు ఏర్పడుతున్నాయి. దీనికి కారణమేమిటి? నివారణ తెలపగలరు? **- రమణయ్య, రైతు, గాజులమండ్యం**

జవాబు: రాత్రి పూట చలి వాతావరణం, పగటిపూట వేడి వాతావరణంతో సన్నరకాలలో మైట్స్ పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు ఎకరా భూమికి ప్రొపర్‌గైట్ 57ఈసీ 400 ఎంఎల్‌ను 200 లీటర్ల నీటిలో సాయంత్రం వేళలో పిచికారీ చేసుకోవాలి.

- సునీల్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట



నత్తలు బాబోయ్ నత్తలు

వి.కోట, న్యూస్‌టుడే: రైతు పొలంలో సాయంత్రం నాటిన నారు ఉదయం వచ్చి చూసే సరికి కనిపించడం లేదు. అక్కడక్కడ మిగిలి ఉన్న నారు సైతం ఆ మరుసటి రోజు ఉదయం లోపు మాయమౌతుంది. ఎన్నిసార్లు నాటినా ఇదే తంతు. పొలంలో నార్లపై రాత్రి వేళల్లో నత్తలు దాడి చేయడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి.

వాతావరణ పరిస్థితులే కారణం

నత్తల ఉద్ధృతికి మారుతున్న వాతావరణ పరిస్థితులు ప్రధాన కారణం. వాతావరణంలో తేమ అధికంగా ఉండడం మరో కారణం. నత్తల నివారణకు సరైన మందులు లేక పోవడంతో వీటి సంతతి పెరుగుతోంది.

ఏ పంటలను ఆశిస్తాయి

నత్తలు ముఖ్యంగా టమోటా, బంతి, చామంతి, వంగ, క్యాబేజీతో పాటు విత్తనం నుంచి మొలకెత్తిన నార్లను తినేస్తున్నాయి. కాస్త పెరిగిన మొక్కలపై సైతం నత్తల దండు దాడి చేస్తున్నాయి.

నివారణ చర్యలు

నత్తల నివారణకు స్థానిక వ్యవసాయశాఖ అధికారి అప్పోజీ కొన్ని సూచనలు చేస్తున్నారు. నత్తలపై ఉప్పుద్రావణాన్ని పిచికారీ చేయాలి, లేదా పొలం చుట్టూ ఉప్పుతో సన్నపాటి గీతను గీసుకోవాలి. కాపర్, ఐరన్ లేదా ఫార్ములా 4 సూక్ష్మపోషకాల ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలి. కనిపించిన మొక్కలను ఒకొక్కటిగా ఏప్పటి కప్పుడు ఏరివేసి, ఉప్పు ద్రావణంలో వేసుకోని నివారించవచ్చు.



పురుగు మందుల వాడకంలో జాగ్రత్తలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురుగు మందులు, రసాయనాలు వాడకంలో రైతులు సరైన జాగ్రత్తలు పాటించకుంటే ప్రాణాంతకమయ్యే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి. రైతులు అవగాహనతో ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్ ఏడీఏ రమేష్‌రెడ్డి తెలిపారు.

■ పైరుకు చీడపీడలు ఆశించినప్పుడు వ్యవసాయాధికారులు, ఉద్యానశాఖాధికారులు సిఫార్సు చేసిన మందులను వాడాలి. ■ పిచికారీ చేసే సమయంలో ఆకులపై, కింది భాగంలో తడిసేలా చూడాలి. ■ నిల్వ ఉంచిన, కాలం చెల్లిన మందులను వాడరాదు. ■ రెండు లేదా అంత కంటే ఎక్కువ మందులను కలిపి వాడాల్సిన పరిస్థితి ఏర్పడితే వాటి తత్వాన్ని గమనించి మాత్రమే కలపాలి. ■ మందులను కలపడానికి కొలమానికలు విధిగా ఉపయోగించాలి. వివిధ డబ్బాలు, మూతలు, సీసా మూతలు వాడకూడదు. ■ పిచికారీ చేయాల్సిన మందును తొలుత డ్రమ్ములో లేదా బకెట్‌లో కలుపుకుని అనంతరం స్ప్రేయర్‌లో నింపుకోవాలి. ■ రసాయన మందులు విషపూరితం కావడంతో చిన్న పిల్లలకు దూరంగా ఉంచాలి. ■ వాడేసిన సీసాలు, డబ్బాలు అలాగే పడేయకుండా శుద్ధి చేసి పడేయాలి. తద్వారా ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉండదు. ■ పిచికారీ చేసే సమయంలో రక్షణ దుస్తులు విధిగా ఉపయోగించాలి. ■ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడేవాళ్లు పిచికారీ చేయకూడదు. ■ డ్రమ్ములు, పాత్రల్లో మందులను కలిపే సమయంలో చేతిని వాడకూడదు. కర్రలను వాడితే మంచిది. ■ మందుల సీసా మూతను నోటితో తీయరాదు. స్ప్రేయర్ నాజిల్‌కి ఏదైనా అడ్డుపడితే నోటితో ఊది తీయరాదు. ■ మందును చల్లేటప్పుడు గాలికి ఎదురుగా చల్లకూడదు. మందు చల్లుతూ సిగరెట్, తమలపాకు, బీడీ వంటివి తీసుకోరాదు. ■ కాలపరిమితి దాటిన మందును వాడరాదు. పురుగుల మందు వాడే ముందు లేబుల్‌ను వివరణ పత్రాన్ని పూర్తిగా చదివాక మాత్రమే వినియోగించాలి. ■ వాడిన మందు తరచూ వాడకుండా మార్చి వాడాలి. కల్తీ మందులను ఎలాంటి పరిస్థితుల్లోను వాడరాదు. ■ మందులను పిచికారీ చేసే సమయంలో ఉప్పునీటిని వాడరాదు.

మీ బండిపై ఎన్ని చలానాలు ఉన్నాయో తెలుసా..?

రేణిగుంట, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించే వాహనాలకు చలానాలు వేయడం ఇటీవల కాలంలో ఎక్కువగా పెరిగాయి.. తరచూ చలానాలు పడుతున్నా తెలియక కొందరు వాటి సంఖ్య పెరిగాక భారీగా చెల్లించి ఇబ్బంది పడుతుంటారు. వీటి గురించి కనీస అవగాహన కలిగి ఉండాలి.

మన వాహనాలపై ఎన్ని చలనాలున్నాయో తెలుసుకోవాలంటే parivahan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ఇందులో ఇ-చలాన్ పేమెంట్‌పై క్లిక్ చేస్తే.. వాహనం, చలాన్, డ్రైవింగ్ లైసెన్స్ నంబర్లు మనకు కనిపిస్తాయి. వీటిలో ఏదైనా ఒకటి నమోదు చేసి.. అందుకు తగ్గ క్యాప్చా ఎంట్రీ చేస్తే సరిపోతుంది. వెంటనే మీ వాహనంపై ఉన్న చలాన్ల సమాచారం కనిపిస్తుంది. ఫోన్‌పే ద్వారా వీటిని కట్టే అవకాశం ఉంది.

పెరిగిన చలాన్లు.. ఇటీవలే కాలంలో హెల్మెట్ అంశంపై పోలీసు శాఖ, నిబంధనలు ఉల్లంఘనపై రవాణా శాఖ, పోలీసు శాఖలు కలిసి చలానాలు వేస్తున్నాయి. నో పార్కింగ్ ప్రదేశాలు, రాంగ్ ఎంట్రీ, సిగ్నల్ అతిక్రమణ తదితర అంశాల్లో నిత్యం ఎక్కువగా మనకు చలానాలు పడుతుంటాయి. అవి లేదనుకోని వెళ్లిపోతుంటారు చాలామంది. చాలా ప్రదేశాల్లో సంబంధిత అధికారులు కూడా మొదటి మూడు చలానాల వరకు విడిచిపెట్టినా తర్వాత వదలడం లేదు. మొత్తం చెల్లించిన తర్వాత వారి వాహనాలను తిరిగిస్తున్నారు. ఎప్పకటికప్పుడు చలానాలు తెలుసుకుని వెంటనే చెల్లిస్తే సరిపోతుంది. పేరుకుపోతే భారీ మొత్తంలో చెల్లించడానికి వాహనదారులకు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

▸ మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ ▸ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీజర్ తివారి కుటుంబం ▸ కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.సుమలత కుటుంబం ▸ కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశోక్ ఎస్.కినగి కుటుంబం

జిల్లా వార్తలు

శ్రీవారి సేవలో హైకోర్టుల న్యాయమూర్తులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ మంగళవారం దర్శించుకున్నారు. వేకువజామున కుటుంబసభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న సీజేకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకోగా తితిదే అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు శ్రీవారిని వైకుంఠ ద్వారం గుండా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అశోక్ ఎస్.కినగి, జస్టిస్ సి.సుమలత, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీరజ్ తివారీ దర్శించుకున్నారు.

వైకాపా నాయకులకే దర్శనాలంటూ
సోషల్ మీడియాలో హల్‌చల్

తిరుమల, న్యూస్‌టుడే: వైకాపా నాయకులకు వీఐపీ కేటగిరీలో వైకుంఠద్వార దర్శనాలు ఎక్కువగా కల్పించారని సోషల్ మీడియాలో మంగళవారం నకిలీ సమాచారం కొందరు వ్యక్తులు ప్రచారం చేశారు. దీంతోపాటు వైకాపా మాజీ మంత్రులకు శ్రీవారి దర్శనంతోపాటు మహద్వారం ఎదురు గేటు గుండా వెలుపలకు పంపారని, మిగిలిన వారిని పట్టించుకోలేదని తితిదే అధికారులపై విమర్శలు గుప్పించారు. దీనిపై తితిదే స్పందిస్తూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకాపా నాయకులకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ కోటాలో మాత్రమే ఇతరుల తరహాలోనే వారికి కూడా దర్శనాలు కల్పించామని తితిదే స్పష్టం చేసింది. వైకాపా నేతలకు నిబంధనలకు విరుద్ధంగా దర్శనాలు కల్పిస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవం కాదని తితిదే ఓ ప్రకటనలో ఆక్షేపించింది.

15లోపు స్వచ్ఛ రథం ఏర్పాటు చేయండి

సూచనలు చేస్తున్న జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, జనవరి 15లోపు స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలతో సమావేశమయ్యారు. సీఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వం రూపొందించిన విధానంలో స్వచ్ఛ రథం ఉండాలన్నారు. రేషన్ సరఫరా వాహనాలను వినియోగించుకోవాలని సూచించారు. వాటి నిర్వహణ, డ్రైవర్ వేతనంగా నెలకు రూ.25 వేలు చెల్లించే అవకాశం ఉందన్నారు. జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటనారాయణ, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడూ ఆధ్యాత్మిక అనుభూతి పొందాలి



మాట్లాడుతున్న సుచిత్ర ఎల్ల

ఈనాడు డిజిటల్, తిరుపతి: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమలకు విచ్చేసే ప్రతి భక్తుడూ పరమానందభరితమైన ఆధ్యాత్మిక అనుభూతి పొందాలన్నదే తమ బోర్డు ప్రధాన ఉద్దేశమని తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల పేర్కొన్నారు. మంగళవారం వైకుంఠ ద్వార దర్శనం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ పవిత్ర సమయంలో స్వామివారి సేవలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. 'ఈ పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేయనుంది. జనవరి 2వ తేదీ నుంచి సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలి. స్వామి కృపతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. భారతదేశం ప్రపంచంలోనే అత్యున్నత స్థానానికి చేరుకోవాల'ని ఆమె ఆకాంక్షించారు.

శ్రీవారి భక్తులతో తితిదే ఛైర్మన్ మాటామంతీ

తిరుమల: శ్రీవారి వైకుంఠద్వార దర్శనానికి చేపట్టిన ఏర్పాట్లపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆలయ ఆవరణలో భక్తులను ఆరా తీశారు. మంగళవారం సాయంత్రం శ్రీవారి ఆలయం ఎదుట చేరుకున్న ఛైర్మన్, బోర్డుసభ్యులు వైకుంఠద్వార దర్శనం పూర్తిచేసుకుని వెలుపలకు వచ్చిన భక్తులతో దర్శన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తితిదే బ్రహ్మాండంగా ఏర్పాట్లు, సదుపాయాలు, అలంకరణలు చేపట్టిందని, శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు నిరంతరాయంగా అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. నాదనీరాజనం వేదికపై కళాకారులు నృత్య ప్రదర్శనలను, శ్రీ రంగనాథస్వామి ఆలయ సెట్టింగ్‌ను పరిశీలించారు. ఛైర్మన్‌తోపాటు బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జానకీదేవి, నరేష్, శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు విశాఖపట్నం

బుధవారం 31 డిసెంబరు 2025 సిటీ 5

వైకుంఠ ఏకాదశి శోభ

సింహాచలం అప్పన్న కొండకు మంగళవారం భక్తులు తరలివచ్చారు. వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో ఉత్తర ద్వార దర్శనం నిమిత్తం పెద్ద సంఖ్యలో భక్తులు రాగా... అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. -న్యూస్‌టుడే, సింహాచలం

ఎర్రదండు కవాతు

సీఐటీయూ మహాసభల నేపథ్యంలో మంగళవారం ఉదయం బీచ్ రోడ్‌లో 'ఎర్రదండు' కవాతు నిర్వహించింది. -న్యూస్‌టుడే, పెదవాల్తేరు

అటు తవ్వకాలు.. ఇటు కూల్చివేతలు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 74వ వార్డు దల్లివానిపాలెం సెంటర్ నుంచి సమతానగర్ మీదుగా వెంపల్లినగర్ వెళ్లే మార్గంలో పనులు చూస్తే ఇదేం దారుణం అన్నట్లుంది. మూడు విభాగాలు ఇక్కడ విరుచుకు పడుతున్నట్లు పనులు సాగిస్తున్నాయి. జీవీఎంసీ పట్టణ ప్రణాళిక సిబ్బంది కాలువలపై ఆక్రమణలను జేసీబీ సాయంతో కూల్చివేస్తున్నారు. మరో వైపున భూగర్భ విద్యుత్తు పనుల పేరుతో ఆ విభాగం తవ్వకాలు చేస్తోంది. ఇది చాలదన్నట్లు జీవీఎంసీ నీటి సరఫరా సిబ్బంది పైపులైన్ల లీకులను సరిచేసేందుకు పెద్ద పెద్ద గుంతలు తవ్వి దారి లేకుండా చేస్తున్నారు. దీంతో స్థానికులు ఇళ్లల్లోంచి బయటకు రాలేకపోతున్నారు.

సమతానగర్ వద్ద రహదారి దుస్థితి

పదిరోజులకో హత్య!!

- ★ 2025 గణాంకాలు వెల్లడించిన సీపీ
- ★ నగరంలో 11.78 శాతం తగ్గిన నేరాలు
- ★ ఏప్రిల్ నుంచి 'ఏఐ కళ్లు'
- ★ ట్రాఫిక్ నియంత్రణకు సరికొత్త చర్యలు

రాష్ట్రంలో మొత్తం నేరాలు 6.17% తగ్గితే విశాఖ కమిషనరేట్ పరిధిలో 11.78% తగ్గాయి.



హత్యలు 45.08% పెరిగాయి... అత్యాచారాలు 43% తగ్గాయ్!

ఈనాడు-విశాఖపట్నం, జగదాంబ-న్యూస్‌టుడే: 'నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాం. వచ్చే ఏప్రిల్ నుంచి విశాఖలో ఏఐ బేస్డ్ ట్రాఫిక్ నియంత్రణ అమలు చేస్తాం' అని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ప్రజలతో ముఖాముఖి, మతిస్థిమితంలేని, భిక్షాటన చేస్తున్నవారి కోసం ఉద్దేశించిన ఆపరేషన్ జ్యోతిర్గమయ, డ్రగ్స్ నియంత్రణకు నవ సమాజ నిర్మాణం, రోడ్డు ప్రమాద బాధితులకు పరిహార కేంద్రం, బాధితులు పోగొట్టుకున్న వస్తువులు తిరిగి ఇచ్చే రికవరీ మేళా, డ్రోన్ పోలీసింగ్, దాతల సాయంతో సీసీ కెమేరాలు, సైబర్ నేరాల ఛేదన.. ..ఇలా పలు అంశాలతో 2025 ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు.

★ దేశంలోనే మహిళా భద్రతా నగరంగా విశాఖను గుర్తిస్తూ 'నారీ' విభాగం నివేదిక ఇచ్చింద న్నారు. వార్షిక నేర సమీక్ష వివరాలను మంగళవారం సీపీ విడుదల చేశారు.

క్రైం	2024	2025
హత్యలు	24	35
(ఆస్తికోసం హత్యలు	1	3
నేరపూరిత హత్యలు)	6	12
కిడ్నాప్‌లు	27	17
హత్యాయత్నాలు	159	135
గాయపరచడం	473	439
అత్యాచారాలు	126	63
మహిళలపై వేధింపులు	643	499
వరకట్న మరణాలు	4	2
ఆత్మహత్యకు ప్రేరేపించడం	14	11
పోక్సో కేసులు	8	5

2025లో దొంగతనాలు ఇలా..

దోపిడీ: 30	స్నాచింగ్: 68
హౌస్‌బ్రేకింగ్ (పగలు): 36	ద్విచక్ర వాహనాలు: 296
హౌస్‌బ్రేకింగ్ (రాత్రి): 147	అపహరించిన ఆటోలు: 10

★ సైబర్ నేరాల్లో 2024లో 160 మందిని అరెస్ట్ చేయగా, ఈఏడాది 205 మందిని అరెస్ట్ చేశారు. సైబర్ మోసాల బారినపడిన బాధితులకు ఈ ఏడాది రూ.14.64కోట్లు రికవరీ చేసి అందించారు. ఇందులో ఆన్‌లైన్ లోన్ యాప్ బాధితులు 126 మందికి రూ.56లక్షలు వెనక్కి ఇచ్చారు. సైబర్ క్రైం ఛేదనలో రాష్ట్రంలో విశాఖ కమిషనరేట్‌కు ఏబీసీడీ అవార్డు సైతం వచ్చింది.

★ 15 డ్రోన్‌లతో బుక్ చేసిన కేసులు: 453 (అసాంఘిక కార్యకలాపాలపై)

★ దాతల సాయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు: 13,284

సైబర్ నేరాల ఛేదనలో అవార్డు!!

ఈ ఏడాది రూ.5.21 కోట్ల విలువైన 10,147కేజీల గంజాయి, 19లీటర్ల హాష్ ఆయిల్, కేజీ నల్లమందు స్వాధీనం చేసుకున్నారు



వివరాలు వెల్లడిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో

చలానాల విలువ: రూ.17కోట్లు
రద్దుకు సిఫార్సు చేసిన డ్రైవింగ్ లైసెన్స్‌లు: 1,84,945
సీజ్ చేసిన ధ్వని కాలుష్య బైక్‌లు: 181



తీరంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

కాంక్రీట్ కట్టడాన్ని తొలగిస్తూ..

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బీచ్‌రోడ్డులో సీఆర్‌జడ్ నిబంధలను ఉల్లంఘించి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి చేపట్టిన అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించే పనులను జీవీఎంసీ మంగళవారం ప్రారంభించింది. హోటల్ కోసం నేహారెడ్డికి చెందిన కంపెనీ వర్గాలు చేపట్టిన శాశ్వత నిర్మాణాలను తొలగించాలని కోరుతూ జీవీఎంసీ కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ హైకోర్టులో కేసు వేశారు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు ఇటీవల జీవీఎంసీ కొంతమేర నిర్మాణాలను తొలగించింది. ఇందుకయ్యే ఖర్చులను నేహారెడ్డి భరించాలని ఆదేశించింది. ఆ సొమ్మును ఆమె జీవీఎంసీకి జమ చేయడంతో జీవీఎంసీ నియమించిన గుత్తేదారు జేసీబీల సహాయంతో పునాదుల నిర్మాణాలను తొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

బరిలో దిగితే.. రికార్డుల మోతే!!

అంతర్జాతీయ వేదికలపై విశాఖ క్రీడాకారుల సత్తా

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ క్రీడాకారులు ఎంపిక చేసుకున్న క్రీడల్లో అవకాశాలు అందిపుచ్చుకున్నారు. ఆటంకాలను అధిగమించి.. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రేక్షకులు ఉర్రూతలూగే ఆటలు కాకపోయినా.. అంతగా ప్రోత్సాహం అందకపోయినా.. వెనకడుగు వేయలేదు. ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ.. పొరుగు దేశాల్లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తున్నారు. **2025లో కొందరు విశాఖ క్రీడాకారులు సాధించిన విజయాల గురించి తెలుసుకుందామా.**

పరుగులో జ్యోతి రికార్డులు..

విశాఖకు చెందిన **జ్యోతి యర్రాజీ** ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా.. అంతర్జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఇప్పటి వరకు తొమ్మిది సార్లు జాతీయ రికార్డులు తిరగరాసింది. 20కి పైగా అంతర్జాతీయ పతకాలు సాధించింది. ఇప్పటికే భారత్‌లో వేగంగా పరిగెత్తే మహిళా హర్డ్‌లర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్ 12.96 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణం సాధించింది. 13 సెకన్లలోపు దీన్ని సాధించిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది. స్టేడియంలో అంతగా ప్రేక్షకులు లేకున్నా.. ఆమె అద్భుత ప్రదర్శనతో దేశానికే గర్వకారణంగా నిలిచింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో ఆమె పేరు మార్మోగిపోయింది. ఇన్ని రికార్డులు, పతకాలు సాధిస్తున్నా ఇప్పటికీ తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించట్లేదని క్రీడాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'స్కేటింగ్'లో గ్రీష్మ వెలుగులు..

విశాఖకు చెందిన క్రీడాకారిణి **దొంతర గ్రీష్మ** రోలర్ స్కేటింగ్‌తోపాటు ఎన్‌సీసీ, కూచిపూడిలోనూ రాణిస్తోంది. అంతర్జాతీయ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ చాటుతూ.. పతకాలు సాధిస్తోంది. ఎన్‌సీసీ రిపబ్లిక్ డే క్యాంప్-2025లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంది. నాలుగేళ్ల వయసు నుంచే స్కేటింగ్ సాధన చేస్తున్న ఈ విద్యార్థిని విశాఖ వ్యాలీ పాఠశాలలో 12వ తరగతి చదువుతోంది. జులైలో దక్షిణ కొరియాలో జరిగిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించింది. గాయంతో పోరాడుతూనే అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఇటీవల విశాఖలో జరిగిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో వివిధ విభాగాల్లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించింది.

వాలీబాల్‌లో చరణ్ మెరుపులు

వ్యవసాయ కుటుంబానికి చెందిన అట్టాడ చరణ్ వాలీబాల్‌లో సత్తా చాటుతున్నాడు. పలాసకు చెందిన **చరణ్** కూర్మన్నపాలెంలో మేనమామల ఇంట్లో ఉంటున్నాడు. విశాఖలోని స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) అకాడమీలో మెలకువలు నేర్చుకున్నాడు. తాజాగా చైనాలో నిర్వహించిన ఐఎస్ఎఫ్ వరల్డ్ స్కూల్స్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. చరణ్ నేతృత్వంలో భారత జట్టు కాంస్య పతకం సాధించింది. ఈ ఏడాది థాయ్‌లాండ్‌లో జరిగిన ఆసియన్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్యం సాధించింది. ఆ జట్టులో కీలకంగా నిలిచాడు. ప్రపంచ కప్‌నకు పోటీ పడే జాతీయ అండర్-17 వాలీబాల్ జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. 2026లో ఖతార్‌లో జరిగే ప్రపంచ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాణించేందుకు వీలుగా కోచ్ ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్నాడు.

రేపటి నుంచి..

'కొత్త జోన్ల' కార్యకలాపాలు

వార్డులు కేటాయించిన కమిషనర్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధిలో జోన్ల సంఖ్యను 8 నుంచి 10కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నూతన జోన్ల కార్యకలాపాలు జనవరి 1 నుంచి ప్రారంభం కానున్నాయి. కొత్త జోన్లకు వార్డులను కేటాయిస్తూ కమిషనర్ కేతన్‌గార్గ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జోన్ పేరు	వార్డుల వివరాలు
భీమిలి	1, 2, 3, 4.
మధురవాడ	5, 6, 7, 8, 98.
తూర్పు	9 నుంచి 23 (14 మినహా), 28.
ఉత్తరం	14, 24, 25, 26, 42 నుంచి 55 (52 మినహా).
దక్షిణం	27, 29 నుంచి 39, 41.
పశ్చిమం	40, 52, 56 నుంచి 63, 89 నుంచి 92.
పెందుర్తి	88, 93 నుంచి 97.
గాజువాక	64 నుంచి 76, 86, 87.
అగనంపూడి	77, 78, 79, 85.
అనకాపల్లి	80 నుంచి 84.

ఆ ఆహారంపై... తస్మాత్ జాగ్రత్త!

కల్తీ ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఆహారభద్రత అధికారులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఉరుకుల పరుగుల నగర జీవితంలో బయట ఆహారం తీసుకునేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు ఆహార కల్తీలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా రోజుల తరబడి నిల్వ ఉంచిన మాంసాహారాన్ని ఫ్రిజ్‌లో ఉంచి వేడి చేసి వడ్డిస్తున్నట్లు తనిఖీల్లో ఆహార భద్రత అధికారులు గుర్తించారు. లాభాలు ఆర్జించడానికి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. నిల్వ ఆహారంతోపాటు బూజు పట్టిన, హానికర రంగులు కలిపిన వంటలు తయారు చేయడం, మరిగించి కాలం చెల్లిన నూనెలు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఇలాంటి ఆహారం క్యాన్సర్, ఉదర సంబంధిత వ్యాధులకు కారణమవుతోందని జిల్లా సహాయ ఆహార భద్రత అధికారి కల్యాణచక్రవర్తి తెలిపారు.

★ సరదాగా హోటళ్లు, రెస్టారెంట్లకు వెళ్తున్న వారు ఈ విషయంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

★ ఏమాత్రం అనుమానం వచ్చినా తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ ఏడాది నగర వ్యాప్తంగా జరిగిన తనిఖీల్లో ఆహార భద్రత ప్రమాణాలు ఉల్లంఘించిన వారిపై 52 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఈ ఏడాదిలో ఇలా..

అధికారుల తనిఖీలు: 161	
ఫిర్యాదులపై సోదాలు: 24	
ఆహారం నిల్వ చేయడంపై కేసులు: 21	కలుషిత ఆహారంపై కేసులు: 31
జరిమానా: 34 మందికి	
వసూలు చేసిన జరిమానా: రూ.4.25 లక్షలు	

కుర్రకారు... వద్దన్నా వినరు!!

ఈ రోడ్డుపై కన్పిస్తున్న మెలికల్లాంటి గీతలు పెయింటర్ వేసినవి కాదు. ద్విచక్ర వాహనాలను ఇష్టారాజ్యంగా నడిపితే ఏర్పడినవి. ముడసర్లోవ జలాశయం సమీపంలో విశాల రహదారులున్నాయి. పోలీసులు పెద్దగా ఇటువైపు రారు. దీంతో కొందరు యువకులు ఈ తరహా విన్యాసాలు సాగిస్తున్నారు. దానికి రుజువే ఈ చిత్రం. ఈ విన్యాసాలు ఒక్కోసారి శ్రుతిమించి ప్రమాదాలు జరుగుతున్నాయి. – ఈనాడు, విశాఖపట్నం

నరహరికి కానుకల సిరి!

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువుదీరిన అప్పన్న స్వామికి భక్తులు కానుకల రూపంలో సిరులు కురిపిస్తున్నారు. సింహాద్రినాథుడి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అందుకు తగ్గట్లుగానే హుండీ ఆదాయం కూడా ఉంది. 2025లో నరహరికి భక్తులు మొక్కుబడిగా సమర్పించిన నగదు, బంగారం, వెండి పెద్ద ఎత్తున హుండీల ద్వారా లభ్యమైంది.

★ అధికారుల లెక్కల ప్రకారం 380 రోజులకు(గత ఏడాది డిసెంబరులో కొన్ని రోజులు కలిపి) గాను అప్పన్న స్వామికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన నగదు రూ.29.47 కోట్లకు పైగా ఉంది. బంగారం, వెండి కూడా భారీగా వచ్చినట్లు లెక్కలు వెల్లడిస్తున్నాయి.

ఏడాదిలో మొత్తం ఇలా..

నగదు (రూ.లలో): 29,47,22,968
బంగారం (గ్రాములు): 1,462.29
వెండి (కిలోలు): 154.275

లెక్కింపులో అత్యధిక ఆదాయం వచ్చిన కొన్ని నెలలు	నెల	నగదు (రూ.లలో)	బంగారం (గ్రాములు)	వెండి (కిలోలు)
	మే	2,61,95,966	168.200	17.900
	జూన్	3,21,38,717	203.300	18.25
	ఆగస్టు	2,78,53,475	99.500	11.130
	అక్టోబర్	2,82,18,987	79.100	13.750

కరుణకుమారికి అభినందనల వెల్లువ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అంధ మహిళల టీ-20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో మెరిసిన క్రీడాకారిణి పి.కరుణకుమారిని మంగళవారం జడ్పీ కార్యాలయంలో సత్కరించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, జడ్పీటీసీ సభ్యులు, సీఈఓ నారాయణమూర్తి ఆమె ప్రతిభను ప్రశంసించారు. శాలువాతో సత్కరించి, క్రికెట్ కిట్‌ను బహుమతిగా అందజేశారు.

కరుణకుమారిని సత్కరించిన జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, కలెక్టర్లు హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, తదితరులు

బంగారంపై ఆశ... జైలుపాలు చేసింది!

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఒంటరిగా ఉన్న వృద్ధురాలి కాళ్లు, చేతులు కట్టేసి, నోటిలో వస్త్రాలు కుక్కేసి... 10 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన నలుగురు నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని డీసీపీ(క్రైం) లతామాధురి తెలిపారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...'పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం సమీప రామాయణపురం ప్రాంతానికి చెందిన ఎన్.నిర్మలకుమారి భర్త గతంలోనే చనిపోయారు. కుమార్తె లిఖితతో కలిసి ఇంటి వద్దే టిఫిన్ దుకాణంతో జీవనం సాగిస్తుంది. నిర్మల అప్పుడప్పుడు ఆరిలోవ సమీప ధారపాలెంలో అద్దె ఇంట్లో ఉంటున్న పెద్దనాన్న కొడుకు దుర్గాప్రసాద్ ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేది. అలా దుర్గాప్రసాద్ ఇంటి యజమాని ఎం.వసంత(66)తో పరిచయం పెంచుకుంది. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేసింది. కుమార్తెతో పాటు, తమ సొంతూరికి చెందిన అభిరామ్, మణిరత్నంతో కలిసి చోరీకి ప్రణాళిక సిద్ధం చేసింది. వారంతా ఈనెల 13న విశాఖ వచ్చి, అదే రోజు రాత్రి చోరీకి ప్రయత్నించి విఫలమయ్యారు. మరుసటి రోజు రాత్రి పది గంటల సమయంలో తల్లీ, కుమార్తె బయట కాపలా ఉన్నారు. యువకులు ఇద్దరూ లోపలకు వెళ్లి.. వృద్ధురాలిని కట్టేసి, ఆమె వద్ద ఉన్న సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు, 8 తులాల వెండి ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. కాసేపటికి తేరుకున్న వృద్ధురాలు ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నారు' అని తెలిపారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన సీఐ వి.చక్రధర్, ఇతర సిబ్బంది రామారావు, చంద్రశేఖర్, హరికృష్ణ, రామదాసును విశాఖ సీపీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లతామాధురి, చిత్రంలో ఇతర పోలీసులు

గాజు వంతెన.. గంటలకొద్దీ నిరీక్షణ!

వీఐపీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై విమర్శలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : కైలాసగిరిపై ఇటీవల ప్రారంభించిన తేలియాడే గాజు వంతెన వద్దకు సందర్శకులు పోటెత్తుతున్నారు. క్రిస్మస్ నుంచి వరస సెలవులు రావడంతో ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు నగరానికి తరలివస్తున్నారు. కైలాసగిరికి వచ్చిన వారిలో అధిక శాతం గాజు వంతెన ఎక్కేందుకు క్యూ కడుతున్నారు. రూ.250 వసూలు చేస్తున్నా కొత్త అనుభూతి కోసం ముందుకు వస్తున్నారు. భద్రత దృష్ట్యా దీనిపైకి ఒకసారి 25 నుంచి 30 మందిని మాత్రమే అనుమతిస్తున్నారు. వెళ్లిన వారు 10నిమిషాలు అక్కడ ఉండి తీర అందాలు వీక్షించడానికి అవకాశం కల్పిస్తున్నారు. గంటకు 100 మంది వరకే అవకాశం ఉంటోంది. ప్రారంభంలో బాగానే ఉన్నా.. ఇప్పుడు రాజకీయ నాయకులు, వీఎంఆర్డీఏ అధికారుల సిఫార్సు లేఖలు, రూ.1000 వీఐపీ టికెట్లు ఉన్న వారిని ముందుగా పంపిస్తుండడంతో మిగతా వారు రెండు, మూడు గంటలు వేచి ఉండాల్సి వస్తోంది. అలా కాకుండా వీఐపీలను కొంత మందిని, రూ.250టికెట్లు ఉన్న వారిని కొంత మందిని విడతల వారీగా పంపిస్తే గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గాజువంతెన నిర్వహణను నిర్వాహకులపై వదిలేయకుండా వీఎంఆర్‌డీఏ అధికారులు కూడా పర్యవేక్షించి సందర్శకులకు అసౌకర్యం లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

గాజు వంతెనపైకి వెళ్లడానికి నిరీక్షిస్తున్న పర్యాటకులు

దగ్ధమైన బోగీలు విజయవాడ తరలింపు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఎలమంచిలి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదానికి గురై దగ్ధమైన టాటా-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలను మంగళవారం విజయవాడ తరలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి ఇంకా విచారణ కొనసాగుతోంది. బోగీల్లో మంటలు ఎలా వచ్చాయో తెలుసుకోవడానికి రైల్వే అధికారులు లోతుగా విచారణ చేస్తున్నారు. విజయవాడ నుంచి ఈ బోగీలను చెన్నై తరలించనున్నారు. చెన్నైలో రైలు బోగీలు తయారవుతాయి. అక్కడ దీనిపై సమగ్ర దర్యాప్తు చేయనున్నారు. ఎలమంచిలిలో జరిగింది ప్రాథమిక దర్యాప్తు మాత్రమేనని.. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు బోగీలను మూడు దశల్లో దర్యాప్తు చేస్తారని రైల్వే అధికారి ఒకరు చెప్పారు. స్టేషన్‌లో గుట్టలుగా పడేసిన కాలిన దుప్పట్లు రగ్గులు, తలగడ కవర్ల నుంచి నమూనాలు సేకరించారు. నాలుగు రోజుల తరవాత బోగీలను తరలించాలని ముందుగా అధికారులు నిర్ణయించారు. అయితే ఎలమంచిలిలో ఉంచిన బోగీలను స్థానికులు ఫొటోలు తీయడం, లోపలికి వెళ్లడం చేస్తున్నారు. వీరిని నిలువరించడం కష్టంగా మారింది. బోగీల్లో ఆధారాలు చెక్కుచెదరకుండా ఉండాలని తరలించారు. ఈ ప్రక్రియకు ముందు మరోసారి అధికారులు పరిశీలించారు.

రెండు కేసుల నమోదు: ఈ ప్రమాదంపై తుని రైల్వే పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. బోగీలు అగ్నిప్రమాదానికి గురి కావడం, ఒకరు మృతి చెందడంపై వేర్వేరు కేసులు నమోదయ్యాయి.

(c) eenadu

బ్యాట్‌తో పరుగులు... బంతితో వికెట్లు..!

రసవత్తరంగా ‘ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)- 2025’

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో ‘ఈనాడు- ఈతరం క్లబ్’ ఆధ్వర్యంలో జరుగుతున్న ‘ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్’ ప్రజెంట్స్ ‘ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025’ టోర్నీలో భాగంగా మంగళవారం నిర్వహించిన సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో పోటీలు ఉత్కంఠంగా సాగాయి. ‘ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే’గా గీతం డీమ్డ్ యూనివర్సిటీ బ్యాటర్ పి.శ్యామ్(సీనియర్స్ విభాగంలో..) నిలిచాడు.

▲ **డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ‘వర్సెస్’ గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు (సీనియర్స్):** మొదట గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 122 పరుగుల భారీ స్కోర్ చేసింది. పి.శ్యామ్ 56, కె.సాయివర్ధన్ 31 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్ వి.రాజు ఓ వికెట్ తీశారు. తర్వాత డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 71 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో సీహెచ్.హరీష్ 21 పరుగులు చేశారు. గీతం జట్టు బౌలర్లు మోహన్, శ్యామ్ చెరో వికెట్ తీశారు.

గెలుపొందిన గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు (సీనియర్స్)

నేటి మ్యాచ్‌లు (31-12-25)

▲ **ఉదయం 8 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ డిగ్రీ అండ్ పీజీ × బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(సీనియర్స్) ▲ **10 గంటలకు :** అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ కాలేజీ- ఎంవీపీ(సీనియర్స్) ▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఆంధ్ర మెడికల్ కాలేజ్(సీనియర్స్)

‘ధనిక్ భారత్’ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

పి.శ్యామ్ (సీనియర్స్)

▲ **గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ ‘వర్సెస్’ ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు- శొంఠ్యాం (సీనియర్స్):** తొలుత గాయత్రి జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. ఎండీ.సల్మాన్ 34 పరుగులు చేశారు. ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు బౌలర్ జి.ఉదయ్ ఓ వికెట్ తీశారు. తర్వాత ఎన్ఎస్ఆర్ఐటీ జట్టు క్రీడాకారులు 9.3 ఓవర్లలో 63 పరుగులకు చేసి, ఆలౌటయ్యారు. జట్టులో జి.ఉదయ్ 16 పరుగులు చేశారు. గాయత్రి జట్టు బౌలర్లు ఎండీ.సల్మాన్, అఖిల్ చెరో రెండు వికెట్లు తీశారు.

విజయం సాధించిన గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు (సీనియర్స్)

సత్తా చాటిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు (జూనియర్స్)

▲ **శ్రీ కశ్యప్ జూనియర్ కళాశాల ‘వర్సెస్’ విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కాలేజ్ (జూనియర్స్):** శ్రీ కశ్యప్ జూనియర్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. వి.సాయివర్ధన్ 29, సీహెచ్.బసీత్ 25 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టు బౌలర్ కె.వర్ధన్ ఓ వికెట్ తీశారు. తర్వాత విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. జట్టులో కె.వర్ధన్ 34, పవన్ 17 పరుగులు చేశారు. శ్రీ కశ్యప్ జట్టు బౌలర్ సీహెచ్.బసీత్ ఓ వికెట్ తీశారు.

01-01-2026 నాటి మ్యాచ్‌లు

▲ **ఉదయం 8 గంటలకు :** గీతం డీమ్డ్ యూనివర్సిటీ × గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్-రుషికొండ (సీనియర్స్) ▲ **10 గంటలకు :** కైట్స్ జూనియర్ కాలేజ్ × గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కాలేజ్ (జూనియర్స్) ▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏపీటీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజ్-చింతపల్లి × సాంకేతిక పాలిటెక్నిక్ కాలేజ్- పీఎం పాలెం (జూనియర్స్)

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ETV
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

ప్రసాదంలో నత్త ఘటనపై విచారణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి పులిహోర ప్రసాదంలో నత్తగుల్ల వచ్చిందని సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దీనిపై విచారిస్తామని సింహాచలం దేవస్థానం ప్రసాదాల తయారీ విభాగం ఏఈవో రమణమూర్తి తెలిపారు. యూట్యూబర్లైన భార్యాభర్తలు ఈ నెల 29న సింహాద్రి అప్పన్న స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం పులిహోర ప్రసాదం కొనుగోలు చేయగా అందులో నత్తగుల్ల ఉన్నట్లు గుర్తించారు. ఆ మేరకు ప్రసాదం కౌంటర్ వద్ద ఈ విషయం చెప్పగా అక్కడ సిబ్బంది మరొక పొట్లం ఇచ్చి నిర్లక్ష్యంగా పంపేశారని సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్ట్ చేశారు. సంబంధిత వీడియో మంగళవారం తీవ్ర కలకలం రేపింది. ఏఈవో రమణమూర్తి స్పందిస్తూ జరిగిన ఘటనపై సంబంధిత వ్యక్తులు అధికారులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. ప్రసాదంలో నత్తగుల్ల అంశం అనుమానాస్పదంగా ఉందన్నారు. హిందూ ధర్మంపై కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని, ఒకవేళ అసత్య ఆరోపణలు ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.52 వేల జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఆ జరిమానా సొమ్ములో రూ.50 వేలను బాధితురాలికి ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ మంగళవారం అందించిన కేసు వివరాలివి. విశాఖ ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న కె.నరసమ్మ అలియాస్ నరసింగ్ (35) ఓ బాలిక(8)కు మాయమాటలు చెప్పి, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఏడాది మార్చిలో బాలికకు రక్తస్రావం జరగడంతో, కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ వైద్య సేవలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవా భావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీ కాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలో కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి ప్రతిరోజు కణిత ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

టోమోథెరపీ యూనిట్ ప్రారంభోత్సవంలో ఎంపీ శ్రీభరత్, ఆసుపత్రి వైద్యులు

సమతుల్యత ద్వారానే దేశాభివృద్ధి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దేశం, ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని ఎంపీ, గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ముఖ్యంగా పర్యాటకం, మైనింగ్ అవసరాలు, రహదారుల నిర్మాణంలో అటవీ ప్రాంతాలను తొలగించే సందర్భాల్లో అడవుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీలో గిరిజన యువ సమ్మేళనం మంగళవారం ప్రారంభమైంది. పలు రాష్ట్రాల యువతతో జరిగే ముఖాముఖీలో వారి సందేహాలను నివృత్తి చేశారు. అభివృద్ధి పేరుతో చేపట్టే కార్యక్రమాలు ప్రకృతి సహకారంతోనే జరగాలన్నారు. ★ ఐఏఎస్, ఐపీఎస్ వంటి సర్వీసుల్లోకి ప్రవేశం చాలంటే ఉన్నత లక్ష్యంతో చదువు పూర్తిచేసి పోటీ పరీక్షల ద్వారా ఎంపిక కావాలన్నారు. గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించి గీతంలో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు. దీనికి గీతం ప్రవేశపరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఏపీలోని గిరిజన విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పలు కోర్సుల్లో సైతం గిరిజన విద్యార్థులు పరీక్ష ద్వారా చేరొచ్చన్నారు. డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

గీతం అధ్యక్షుడు శ్రీభరత్‌ను సత్కరిస్తున్న అధికారులు

వాడీవేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

వివిధ అంశాలపై అధికారులను నిలదీసిన సభ్యులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ (జడ్పీ) సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా జరిగింది. వివిధ అంశాలకు సంబంధించి అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల హాజరు నుంచి అక్రమ మట్టి తవ్వకాల వరకు పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. సభ్యుల ప్రశ్నలకు జిల్లా అధికారులు సంతృప్తికర స్థాయిలో సమాధానాలు ఇవ్వలేకపోయారు. ఆయా సందర్భాల్లో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్ జోక్యం చేసుకొని సర్ది చెప్పడంతో సభ్యులు శాంతించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు మొదలైన సమావేశం మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.1631 కోట్లతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను జడ్పీ సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

ప్రొటోకాల్ పాటించరా..? ★ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఇతర అధికారిక కార్యక్రమాలకు సంబంధించి పలువురు అధికారులు ప్రొటోకాల్ అంశం పరిగణలోకి తీసుకోవడం లేదని జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే.. మండల స్థాయి అధికారులు సమాధానాలు దాట వేస్తున్నారన్నారు. అనకాపల్లి మండల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడంపై ఎంపీడీఓకు నోటీసు జారీ చేసినా.. నేటికీ స్పందన లేదన్నారు. ఇకపై ప్రొటోకాల్ పాటించేలా చర్యలు తీసుకుంటామని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హామీ ఇచ్చారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్లు దినేష్‌కుమార్, విజయకృష్ణన్, హరేంధిరప్రసాద్, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర

కాలుష్య నివారణ చర్యలేవి..? పరవాడ, రాంబిల్లి మండలాల పరిధిలో కాలుష్య తీవ్రత అధికంగా ఉంటోందని, లారీలు అధిక లోడుతో ప్రయాణిస్తుండడంతో రహదారులు దెబ్బతింటున్నాయని పలువురి సభ్యులు పేర్కొన్నారు. పీసీపీ అధికారులు, ఆర్టీఏ అధికారులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాల పరిష్కారానికి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు హామీ ఇచ్చారు.

★ ఇటీవల మృతి చెందిన కొయ్యూరు జడ్పీటీసీ సభ్యులు వారా నూకరాజుకు సభ్యులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైద్యులు ఎక్కడ..? ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని, క్షేత్రస్థాయిలో పని చేసే ఉద్యోగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆశా కార్యకర్తలకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని పలువురి సభ్యులు ఆందోళన తెలిపారు. అలాగే పోస్టుమార్టం కేంద్రాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆయా అంశాలపై దృష్టి సారించి, పరిష్కార చర్యలు తీసుకుంటామని అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం మంగళవారం మహారాణిపేటలోని సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షునిగా దాడి సత్యనారాయణ, కన్వీనర్‌గా తాతారావు, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్.అప్పారావు, కార్యనిర్వాహక అధ్యక్షునిగా సీహెచ్.రమణ, కోశాధికారిగా సన్యాసిరావు, మరో 40 మంది సభ్యులు ప్రమాణం చేశారు.

ప్రమాణం చేస్తున్న సంఘం సభ్యులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జనవరి నెలలో జిల్లా పర్యటనకు రానున్న పార్లమెంటరీ స్థాయి కమిటీల (రైల్వే, వాణిజ్యం, రక్షణ) పర్యటనలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖలు, సంస్థల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో ఇండియన్ కోస్టుగార్డు కమాండర్, డీఐజీ రాజేష్ మిత్తల్, ఎంపెడా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కందన్, కాంకర్ ప్రతినిధి కె.అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ★ ఎంపీ సీఎం రమేష్ ఛైర్మన్‌గా ఉన్న రైల్వే స్థాయి కమిటీ జనవరి 3 నుంచి 5 వరకు జిల్లాలో పర్యటించనుంది. ★

కమిటీల పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

ఎంపీ డోలా సేన్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న వాణిజ్యం స్థాయి కమిటీ జనవరి 5 నుంచి 7 వరకు జిల్లాలో పర్యటిస్తుంది. ★ ఎంపీ రాధామోహన్‌సింగ్ ఆధ్వర్యంలో రక్షణశాఖ స్థాయి కమిటీ జనవరి 19 నుంచి 21 వరకు జిల్లాలో పర్యటిస్తుంది.

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో కోస్టుగార్డు డీఐజీ రాజేష్ మిత్తల్

శేషవాహనంపై... చిరుమందహాసంతో

ఉత్తర ద్వారంలో భక్తులను అనుగ్రహించిన సింహాద్రినాథుడు

సింహాచలం, న్యూస్‌టుడే: శంఖు చక్రాలు, గదాయుధాన్ని ధరించి.. వరదాభయ హస్తంతో.. శేషవాహనంపై దేవేరులతో కలిసి చిరుమంద హాసంతో ఉత్తర ద్వారంలో వైకుంఠ నారాయణుడిగా అనుగ్రహించిన సింహాద్రినాథుడిని దర్శించుకున్న భక్తజనం ఆధ్యాత్మిక పరవశులయ్యారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సింహాచలం క్షేత్రంలో అప్పన్న స్వామి ఉత్తర ద్వార దర్శనం కనులపండువగా జరిగింది. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని వైకుంఠ నారాయణుడిగా అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. బేడా మండపం తిరువీధి అనంతరం తెల్లవారుజామున 4.40 గంటలకు స్వామిని పూర్వాచారం ప్రకారం ఆలయ ఉత్తర ద్వారంలో కొలువుదీర్చి ధూపదీప సేవలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కుటుంబం నుంచి ఆయన కుమార్తె, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఆనందగజపతిరాజు సతీమణి సుధా గజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజుకు తొలి దర్శనం కల్పించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు స్వామిని దర్శించుకున్నారు. అనంతరం 5.10 గంటలకు శోభాయమానంగా అలంకరించిన ఆలయ ఉత్తర గోపురంలోని వైకుంఠ ద్వారంలో స్వామిని అధిష్ఠింపజేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. అశేష భక్తజనం సింహాద్రినాథుడిని దర్శించుకుని ధన్యులయ్యారు. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో దేవస్థానం ఈఈలు సీహెచ్.రమణ, బి.రాంబాబు, డీఈఈ హరిరాజు, ఇంజినీరింగ్ అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణ ఆకట్టుకున్నాయి. గోపాలపట్నం సీఐ ఎల్.ఎస్‌నాయుడు, ట్రాఫిక్ సీఐ సురేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ★ దేవస్థానం క్యాలెండర్లను కొండపై అధికారులు, ప్రజాప్రతినిదులు ఆవిష్కరించారు.

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తదితరులు

ముగ్గురు సైబర్ నిందితుల అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టు పేరిట సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను సైబర్ క్రైం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆ వివరాలిలా.. నిందితులంతా ఒక ముఠాగా ఏర్పడి టెలిగ్రామ్ ద్వారా వివిధ వ్యక్తుల నుంచి బ్యాంకు ఖాతాలను సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా డిజిటల్ అరెస్టు పేరిట భయభ్రాంతులకు గురి చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. విశాఖలో బ్యాంక్ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు నగరంలో ఉన్న పార్థపు పైడిరాజు, బి.రాజు, ఆసనాల జాన్సన్ అనే నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి డెబిట్ కార్డులు, బ్యాంక్ ఖాతా పుస్తకాలు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.

క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు...

ఎండాడ, న్యూస్‌టుడే: క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు నిందితులను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాలిలా.. విశాఖ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన బొడ్డపాటి రాజేష్ బాబు, విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన అడపాక రామకోటేశ్వరరావు, ఉండ్రాళ్ల అప్పలరాజులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.
శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.
BUSINESS OFFER
న్యూఇయర్‌లో ఎలాంటి పెట్టుబడి లేకుండా నచ్చిన టైమ్‌లో బిజినెస్ చేసుకొని అధికఆదాయం పొందండి. అనుభవం, అర్హతలేదు. 9705877799, 8096225555
REAL ESTATE
FLAT FOR SALE
SEETHAMMADHARA
Rs.6999/Sft 3bhk Smart Flat 2450 sft Google Automation, Touch Swiches, Glass Lift, Generator, 2 parking. Ph: 7893126804
GENERAL
2BHK FLAT FOR SALE
2BHK Flat Sale in decent condition + Utility + 2 Balconies area of 1248 sft with carpark
@ DUTCH HOUSE APTS, Opp. Park Hotel, RK Beach Road, Vizag.
Agents not entertained
✆ 98440 97400
LAND FOR SALE
GENERAL
పూసపాటిరేగ మం గోవిందపురంరోడ్డు, హైవేకి ½km తార్రోడ్డు ఫేసింగ్ 9ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.
TO LET
GENERAL
3BHK First Floor for Rent in East Point Colony, Two Balconies towards Main Road, available parking. Mob Number: 8142333787
JOBS
URGENTLY REQUIRED
Asst. Manager Internal Audit-1 : Min 2 Yrs Exp.
Executive Internal Audit -1
Freshers can apply
Work Location:
Gambheeram, VSP
Qlfy: CA / CA Inter / CMA / M. Com / MBA
HKMCF-AP
Gambheeram,VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above
WALK-IN-INTERVIEW
A Fast Growing ORG. (I.S.O. Certified) Requires the below vacancies.
❖CHIEF ADMIN. OFFICERS: M/F
☛Eligible: Min.5 years exp.in any Dept. Any Sector
☛Package: 1,10,000/- Per Month
❖OFFICE INCHARGE: M/F
☛Qlf: Any Degree, Age: 30 Years and above. Training period one Month Exp. No bar.
☛Package: 70,000/- P.M.
Note: Interviews at Office Premises and Joining Immediately.
INTERVIEWS ON: 31st - Dec & 1st Jan
Con: K.B.S. SEKHAR DOCTORS COLONY, VSP
✆ 6304203122 9290060887
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వైకాపా నాయకులది రాజకీయ దివాలాకోరుతనం

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

మాట్లాడుతున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు రాజకీయ దివాలాకోరుతనంతో వ్యవహరిస్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎంవీపీకాలనీలోని తన నివాసంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశవిదేశాల్లోని పెట్టుబడుదారులకు ఆంధ్రప్రదేశ్ గుర్తుకు వస్తోందన్నారు. దీనికి అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు సీఎంగా ఉండటమే కారణమన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు వైకాపా మద్దతు ఇవ్వకపోగా దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. రుషికొండ భవనాలపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదన్నారు. ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు చెప్పినట్లు స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ నిర్ణయం ఉంటుందన్నారు. సింహాచలం ప్రసాదంలో నత్త ఉందని ఓ జంట వీడియోతీసి సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేసిన అంశంపై ఈవోతో మాట్లాడానన్నారు. అందులో నిజం లేదని తెలితే పోలీసు చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్‌బాబు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట మోసం.. వ్యక్తిపై కేసు

గురుద్వారా, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు కాజేసిన వ్యక్తిపై నాలుగోపట్టణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. సీఐ ఉమాకాంత్ తెలిపిన వివరాలిలా.. కోటా అరుణ్‌కుమార్ అనే వ్యక్తి కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు (మిలటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్), రైల్వేలో డ్రైవర్, వంటమాస్టర్ వంటి ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి యువతను నమ్మబలికాడు. ఈ మేరకు సుమారు 70 మంది నుంచి రూ.50 లక్షల వరకు రాబట్టాడు. అనంతరం వీరికి నకిలీ ఉద్యోగ నియామకపత్రాలు అందజేశాడు. నాటి నుంచి ఉద్యోగంలో చేరేందుకు కాలయాపన చేయడంతో ఆయన్ను నిలదీశారు. స్పందించకపోవడంతో మోసపోయామని గ్రహించి బాధితులంతా నాలుగోపట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

‘మహిళల పట్ల సమాజం వైఖరి మారాలి’

శ్రామిక ఉత్సవ్‌లో మాట్లాడుతున్న సినీనటి రోహిణి... కళాకారుల సాంస్కృతిక కార్యక్రమం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: మహిళల పట్ల సమాజ వైఖరి మారాలని, పురుషులతో సమానంగా చూడాలని సినీ నటి రోహిణి అన్నారు. ఏయూ ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న సీఐటీయూ 18వ జాతీయ మహాసభలు ‘శ్రామిక ఉత్సవ్’లో మంగళవారం ఆమె పాల్గొని ప్రసంగించారు. ‘మహిళలు సమానత్వం కోసం పోరాడుతుంటే పాలకవర్గాలు భయపడుతున్నాయి. సమానత్వం కోసం పోరాడుతున్న కమ్యూనిస్టుల పట్ల నాకు గౌరవభావం ఉంది. పెరియార్, అంబేడ్కర్, కమ్యూనిస్టుల భావాల స్ఫూర్తితో నన్ను తీర్చిదిద్దుకున్నా. అధికారం చెలాయించాలనుకునే పురుషులు, స్త్రీలను తమ అదుపులో ఉంచాలనుకుంటున్నారు. సినీ నటిగా నాలుగు మంచి విషయాలు తెలపాలన్నదే నా ఉద్దేశం. దైవీకం వంటి నమ్మకాలను ఇతరులపై రుద్దడం సరికాదు. మాదక ద్రవ్యాలు యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. తల్లిదండ్రులు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలి’ అని రోహిణి సూచించారు. సినీ నటుడు మాదాల రవి మాట్లాడుతూ దురదృష్టవశాత్తూ విద్య, వైద్యం వ్యాపారం అయ్యాయన్నారు. ప్రస్తుత తరుణంలో అభ్యుదయ శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా గాయకుడు వంగపండు ప్రసాదరావు తనయుడు దుష్యంత్ తండ్రి పాటలను ఆలపించి సభను ఉత్తేజపరిచారు. అనంతరం కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	131	130
లైవ్	158	150
డ్రెస్‌డ్	229	270
స్కిన్‌లెస్	261	280

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శంబాలా** (మార్నింగ్, ఫస్ట్ షో), **ఈషా** (మ్యాట్నీ, సెకెండ్ షో)

స్క్రీన్-2: **ఛాంపియన్**

సింహాచలం దేవస్థానం క్యాలెండర్ల ఆవిష్కరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం నూతన సంవత్సరం క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, ఏఈవో తిరుమలేశ్వరరావు, డీఈఈ హరిరాజు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణానగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీప ఫుట్‌పాత్ పక్కన కొందరు అనధికార దుకాణాలు పెట్టించి అద్దె వసూలు చేస్తున్నారు. మరోవైపు ఆ దుకాణాల వల్ల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. -రాజేశ్వరరావు, కృష్ణానగర్ ✓: సంబంధిత దుకాణాల విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటాం. -శంకర్రావు, జోనల్ కమిషనర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం గుల్లేపల్లి నుంచి కోటపాడు రోడ్డులో వ్యర్థాలు పేరుకుపోయాయి. -జి.అర్జునరావు, గుల్లేపల్లి ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -దుర్గాదేవి, గ్రామ కార్యదర్శి, గుల్లేపల్లి

?: సబ్బవరం సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరం వ్యాపార దుకాణాల ముందు తిష్ఠ వేస్తోంది. -కె.రామునాయుడు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

ఆహ్లాదమా..అదెక్కడ..!

◆ పిచ్చిమొక్కలు.. తుప్పుపట్టిన ఆట పరికరాలు..

◆ రూ.30లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే

మండల కేంద్రం పరవాడ కోనాం చెరువుకు ఆనుకుని ఉన్న ఉద్యానవనం అధ్వానంగా మారింది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి అడవిని తలపించడంతో లోపల అడుగు పెట్టలేని పరిస్థితి. అందుబాటులో పార్కు ఉన్నా అధ్వానంగా మారడంతో ఆహ్లాదం కరవైందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. పార్కు నిర్వహణను అధికారులు, పాలకులు గాలికి వదిలేయడంతో దీనికి ఈ దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

★ పరవాడ ప్రాంత ప్రజలకు ఆహ్లాదం పంచాలనే లక్ష్యంతో 2018లో లుపిన్ ఫార్మా ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులు సుమారు రూ.30 లక్షలు వెచ్చించి వాకింగ్‌ట్రాక్, ఆట పరికరాలు, కుళాయిలు, బెంచీలు, ఎల్ఈడీ దీపాలు తదితర అన్ని వసతులతో కూడిన పార్కు నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. దీని నిర్వహణను అప్పట్లో పంచాయతీకి అప్పగించారు. మొదట్లో ఉద్యానవనం స్థానికులకు బాగానే ఉపయోగపడింది.

పరవాడలోని ఉద్యానవనం దుస్థితి

పార్కులో పిల్లలు ఆడుకునేవారు. పెద్దలంతా నడిచేవారు. సాయంత్రం వేళ పిల్లలు, పెద్దలతో కళకళలాడేది. క్రమేపీ దీని నిర్వహణ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా పడి ఉంది.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..: పార్కు అధ్వానంగా మారడంతో ఆట పరికరాలు, బెంచీలు తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయి. ఎల్ఈడీ విద్యుత్తు దీపాలు కనుమరుగవడంతో రాత్రి వేళ చీకటి అలముకుంటోంది. వాకింగ్ ట్రాక్ తుప్పలతో నిండిపోయింది. పార్కులోపల వ్యర్థాలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి విషపురుగులకు స్థావరంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు పార్కు అడ్డాగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుళాయిలు దెబ్బతినడంతో పాటు ప్రహరీ గేటు విరిగింది. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ పార్కును అధికారులు నిరుపయోగంగా వదిలేయడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్కు అధ్వానంగా మారడంతో సాయంత్రం కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడుపుదామంటే ఆహ్లాదం కరవైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ మూడేళ్లుగా ఈ పార్కును నిర్లక్ష్యంగా వదిలేయడంతో సీఎస్ఆర్ నిధులు వృథా అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్కును శుభ్రం చేయించి వినియోగంలోకి తెస్తామని అధికారులు చెబుతున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్యకర్తల సేవలకు గుర్తింపు

ప్రశంసాపత్రాలు అందజేస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని 16 మంది తెదేపా సుపరిపాలన ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైనట్లు మండల తెదేపా అధ్యక్షుడు కన్నూరు వెంకటరమణ తెలిపారు. తానాంకు చెందిన వర్రి వసంతరావు, గొరుపూటి సింహాచలం నాయుడు, దుంగల రమణ, భరణికం గ్రామానికి చెందిన నేతల సోమేశ్వరరావు, పరవాడకు చెందిన పైలా సన్యాసినాయుడు, పైలా ప్రసాదు, లాలం హేమంత్‌కుమార్, పి.భోనంగికి చెందిన లాలం జనార్దనరావు, గొంతెన దుర్గాప్రసాదు, వాడచీపురుపల్లికి చెందిన గండి శ్రీనివాసరావు, ఎం.ఎం. నాయుడు, నాయుడుపాలెంకు చెందిన కూండ్రపు గంగునాయుడు, గెడ్డం ముత్యాలనాయుడు, చుక్క అప్పారావు, ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన అర్జిల్లి అప్పలరాజు, పెదముషిడివాడకు చెందిన నారపిన్ని సంతోష్‌కుమార్ ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికయ్యారు. వీరంతా పెందుర్తిలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు వెంకటరమణ పేర్కొన్నారు.

27న జిల్లా కమిటీ ఎన్నికలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీఓ సంఘం విశాఖ జిల్లా కమిటీ ఎన్నికలు జనవరి 27న నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని ఎన్జీఓ సంఘం కార్యాలయంలో జనవరి 5న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామపత్రాల స్వీకరణ, 6న నామపత్రాల ఉపసంహరణ ఉంటుందన్నారు. 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల అధికారిగా, సహాయ ఎన్నికల అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవీఆర్ఎస్.కిషోర్, కె.రంగాచారి, పరిశీలకునిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి రామ్‌ప్రసాద్ వ్యవహరిస్తారన్నారు.

సమన్వయంతో తీరభద్రత సాకారం

కోస్టుగార్డు ఏడీజీ డాన్ని మిఖాయిల్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఈఎన్‌సీ సీఎస్ వైస్ అడ్మిరల్ సుశీల్‌మీనన్

సింధియా, న్యూస్‌టుడే: ఉమ్మడి వ్యవస్థల సమన్వయంతో తీర ప్రాంత భద్రత సాకారం కాగలదని ఈస్టర్న్ నేవల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్ అన్నారు. ఈనెల 29న ఈఎన్‌సీ కమాండ్ కార్యాలయంలో కోస్టుగార్డు, నేవీ అధికారుల సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రాంతీయ మారిటైం రక్షణ సంబంధిత అంశాలపై నిరంతరం ఉమ్మడి నిర్ణయాలకు కట్టుబడి పరస్పరం సహకారం ఇచ్చిపుచ్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉమ్మడి సమావేశంలో కోస్టుగార్డు (ఈస్టర్న్ సీ బోర్డు) అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాన్ని మిఖాయిల్, ఇతర అధికారులు తమ ఆలోచనలను పంచుకున్నారు. ఉమ్మడి సమావేశంలో నేవీ, కోస్టుగార్డు సీనియర్ అధికారులు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే

ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు దంపతులు

పెందుర్తి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మంగళవారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువజామున 3 గంటలకు ఉత్తరద్వారంలో వేంకటేశ్వర స్వామి మూలమూర్తిని దర్శనం చేసుకున్నారు. రమేశ్‌బాబు దంపతులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి, వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

'మైలురాయి' దాటిన శంకర్ ఫౌండేషన్

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప శ్రీసాయిమాధవనగర్‌లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి 5లక్షల నేత్ర శస్త్ర చికిత్సల మైలురాయిని మంగళవారం దాటినట్లు ఆసుపత్రి ప్రజాసంబంధాల అధికారి కె.బంగార్రాజు తెలిపారు. 1997లో ప్రారంభమైన ఈ వైద్య శాల ఏటా శస్త్ర చికిత్సల సంఖ్య పెంచుకుంటూ నిర్దేశించిన లక్ష్యాన్ని నేటికి చేరుకుందన్నారు. ఈ ఏడాదిలోనే అత్యధికంగా 603 మెడికల్ క్యాంపులు నిర్వహించి ఎక్కువ ఆపరేషన్లు చేపట్టామన్నారు.

పవన సుతునికి జేజేలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్‌ఫార్మాసిటీలోని శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి స్వర్ణకవచ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకోదండ సీతారామచంద్ర స్వామిని ఉత్తరద్వారంలో దర్శించుకున్నారు.

ఉత్తర ద్వారంలో వైకుంఠనాథుడి దర్శనం..

ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన స్వామి, అమ్మవార్లు

వజ్రకవచ అలంకరణలో శ్రీనివాసుడు

శ్రీవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడు మంగళవారం అశేష భక్తజనానికి ఉత్తరద్వారంలో శ్రీమన్నారాయణుడిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు దేవేరుల సమేతుడైన మలయ్యప్ప స్వామిని వైకుంఠ నారాయణుడిగా అలంకరించి ఆలయ ఉత్తరం వైపు వేదికపై కొలువుదీర్చారు. అంతరాలయంలో శ్రీనివాసుడిని వజ్రకవచంతో అలంకరించారు. దేవస్థానం ఈవో నీలిమ ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. సుమారు 25వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. పెందుర్తి సీఐ కె.వి. సతీశ్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పెందుర్తి ట్రాఫిక్ ఎస్.ఐ. నరసింహమూర్తి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

వైభవంగా గిరి ప్రదక్షిణ: ఈ సందర్భంగా మంగళవారం వేంకటాద్రి గిరి ప్రదక్షిణం వైభవోపేతంగా జరిగింది. భక్తులు మెట్లమార్గం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రదక్షిణ మొదలుపెట్టారు. పెందుర్తి బీఆర్టీఎస్ రహదారి మీదుగా పులగవానిపాలెం, అయ్యప్ప కాలనీ, వుడాకాలనీ, అంబేడ్కర్‌నగర్ మీదుగా తిరిగి మెట్లమార్గం వద్దకు చేరుకుని వేంకటాద్రికి వెళ్లారు. స్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. సుమారు 3వేల మందికి పైగా భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.

దొగ్గవానిపాలెంలో గోవిందరాజ స్వామి

చినముషిడివాడ చాణక్యనగర్‌లో సీతారాములు

భక్తుల సామూహిక భగవద్గీత పారాయణం



సాధూమఠంలో రమా సత్యనారాయణ స్వామి

నాయుడుతోటలో..

మడకపాలెంలో..

సప్తగిరినగర్‌లో అలమేలు మంగాదేవి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని మొగలిపురం, ఆరిపాక, పెదయాతపాలెం తదితర గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. బోదువలస లోని భారతీయ గోశాలలో ఆరిశెట్టి త్రిలోచన్ ఆధ్వర్యంలో గౌరీ మల్లికార్జున కల్యాణం ఘనంగా జరిగింది.

పెందుర్తి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పలు వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం శోభాయమానంగా జరిగింది. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అర్చకులు వేకువజామున దేవతామూర్తులకు ధూపదీప సేవలు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన ఉత్తర ద్వారాల్లో స్వామిని కొలువుదీర్చి భక్తులకు దర్శనాలు కల్పించారు.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ఆలయాల్లోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించాక ఉత్తర ద్వారంలో ఆశీనులు చేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ★ ఈ.భోనంగి, మడకపాలెం ఆలయాల్లోనూ ఈ వేడుకలు జరిగాయి.

హరిహర క్షేత్రంలో శ్రీవారి తిరువీధి

లక్ష్మీపురం పోర్చుకాలనీలో..

ఈ.భోనంగిలో..

లంకెలపాలెంలో నగర సంకీర్తన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ, నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, లంకెలపాలెం, వెన్నెలపాలెం తదితర గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలతో తిరువీధి నిర్వహించి నగర సంకీర్తన చేపట్టారు. గ్రామపెద్దలు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కళాశాలలో ఉద్యోగ మేళా

పెందుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 108 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి టి.థియోఫిలస్ తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ మేళాలో 8 సంస్థలు పాల్గొన్నట్లు వివరించారు. 171 మంది హాజరు కాగా ఆయా సంస్థలు 108 మందిని ఎంపిక చేసినట్లు వివరించారు. ప్లేస్‌మెంటు అధికారి జి.కమలారాణి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులతో అధ్యాపకులు, నిర్వాహకులు

నిరాశ్రయునికి చేయూత

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పరిసర ప్రాంతాల్లో మతిస్థిమితం లేకుండా సంచరిస్తున్న గుర్తు తెలియని వ్యక్తికి స్థానిక సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతనిచ్చింది. స్థానికులు ఆ వ్యక్తి విషయం ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను దృష్టికి తీసుకురాగా ఆయన పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్‌కు తెలియజేశారు. ఆయన సూచన మేరకు అతడిని పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు. ట్రస్ట్ సభ్యుడు బయ్యవరపు సురేశ్‌తో కలిసి ఆశ్రమ నిర్వాహకుడు ప్రకాశరావుకు మంగళవారం అప్పగించారు.

పంచాయతీల ఆదాయ వనరులు పెంచుకోవాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల ఆదాయం పెంచుకోవడానికి అవసరమైన వనరులను అభివృద్ధి చేయాలని పెందుర్తి మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల స్వయం సమృద్ధిపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఆదాయ వనరులు గుర్తించాక ఆర్థిక స్వావలంబనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, వీఆర్వోలు, సర్వే ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న పరిపాలనాధికారి వెంకటరావు

ఈవీఎం గోదాముల తనిఖీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈవీఎం గోదాముల వద్ద భద్రత సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. మంగళవారం ఆయన చినగదిలిలోని ఈవీఎం గోదాములను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పని తీరు, గోదాముల సీళ్లు సరిచూశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా భద్రపర్చిన ఈవీఎంల వివరాలను ఎన్నికల విభాగం అధికారులు వివరించారు. భీమిలి ఆర్డీఓ సంగీత్ మాథుర్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చినగదిలి గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

కైలాసగిరిపై మరిన్ని అభివృద్ధి పనులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పర్యాటక సిరి కైలాసగిరిపై పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తక్షణం భద్రతాపరమైన చర్యలతోపాటు అభివృద్ధి పనులు చేపట్టాలని అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ నిపుణులైన ఇంజినీర్లతో సమగ్ర అధ్యయనం చేయించిన తరువాత పర్యావరణానికి విఘాతం కలగకుండా రాబోయే రెండేళ్లలో తాత్కాలికంగా రహదారులు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించడం, తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ పోలీసు అవుట్‌పోస్టు, మెడికల్ ఎయిడ్ సెంటర్, అగ్నిమాపక నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ఇంజినీర్ భవానీశంకర్, కార్యదర్శి మురళీకృష్ణ, భీమిలి ఆర్.డి.ఒ. సంగీత్ మాథుర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్ భరత్

ప్రశాంత వాతావరణంలో 'నూతన' వేడుకలు

సీఐ మల్లికార్జునరావు

పరవాడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ఈనెల 31వ తేదీ రాత్రి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ మేరకు పరవాడలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. యువత ద్విచక్ర వాహనాలను మితిమీరిన వేగంతో నడిపినా, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్స్ రద్దు చేయడమే కాక సంబంధిత వాహనాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా మండలంలోని అన్ని ప్రధాన కూడళ్లు, రహదారులపై ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ వేడుకలను ఇళ్లలోనే చేసుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల పేరిట పక్కవారికి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ఈవెంట్లు నిర్వహించరాదన్నారు.

'చెక్కి గోధుమపిండి' పంపిణీకి ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పట్టణ ప్రాంత రేషన్ కార్డుదారులకు జనవరి నెలలో రూ.20కే కిలో చెక్కి గోధుమ పిండి అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాకు 330 టన్నుల గోధుమపిండి వచ్చింది. చెక్కి గోధుమపిండిలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్స్, బి-కాంప్లెక్స్, ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటివి ఉంటాయని, ఆ పిండితో తయారు చేసిన వంటకాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని జిల్లా సంయుక్త కలెక్టర్ కె.మయూర్‌అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

కొత్త రోడ్లపై తవ్వకాలా?

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీలోని వివిధ విభాగాల అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా ప్రజాధనం వృథాకు దారి తీస్తోంది. జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ ప్రధాన రహదారి నుంచి చాణక్యనగర్ వెళ్లే మార్గంలో, రత్నగిరినగర్ తదితర ప్రాంతాల్లో ఇటీవల నూతన రహదారులు నిర్మించారు. ఆయా మార్గాల్లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మ్యాన్‌హోళ్లు ఉన్నాయి. రోడ్డు నిర్మించేటప్పుడు వాటిపై తారువేసి రహదారి పనులు చేపట్టారు. తాజాగా వాటిని బయటకు తీసేందుకు కొత్త రోడ్లపై సిబ్బంది తవ్వకాలు చేపట్టారు.

★ జీవీఎంసీ ఇంజినీరింగ్, యూజీడీ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల 95, 96, 97 వార్డుల పరిధిలో ఈ పరిస్థితి నెలకొంది. పలు కాలనీల్లో కొత్తగా అభివృద్ధి చేసిన రహదారులను తవ్వి యూజీడీ గొట్టాలు అమర్చుతున్నారు. ఇళ్లకు కనెక్షన్ ఇచ్చే ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఏర్పడింది. రోడ్డు నిర్మాణానికి ముందే ఆయా పనులు చేపట్టి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని కాలనీవాసులు అంటున్నారు. అధికారుల తీరుతో కొత్త దారులు నిర్మించినా వెంటనే తవ్వకాలు తప్పడం లేదని, ఈ కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

యూజీడీ మ్యాన్‌హోల్ వద్ద పనులు జరుగుతున్న దృశ్యం

విద్యార్థినులకు అభినందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ఈనెల 29వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి వృత్తి నైపుణ్య పోటీల్లో ప్రతిభ చాటారని ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న బాలికలు సీహెచ్ లాస్య, ఎస్.రుచిత, ఎన్.లీలామాధురి, ఎన్.దీక్షిత బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగంలో ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచి రూ.25 వేల నగదు బహుమతి, జ్ఞాపిక అందుకున్నారన్నారు. ఈమేరకు పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సంబంధిత బాలికలతో పాటు వృత్తి విద్య శిక్షకురాలు కె.జ్యోతిర్మయిని హెచ్ఎం రాజేశ్వరి తదితరులు అభినందించారు.



నగదు బహుమతి అందుకుంటున్న బాలికలు

తిరువీధులలో సింహాద్రినాథుడి వైభోగం

సింహాచలం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై మంగళవారం ఉదయం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వైభవోపేతంగా జరిగింది. ఉత్తర ద్వార దర్శనం అనంతరం శేషవాహనంపై కొలువైన స్వామిని వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ వయ్యారి నడకలతో సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. అర్చక స్వాములు పూలదండలతో నృత్యాలు చేస్తూ స్వామిని సేవించారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గజేశ్- అవతార్
రామమయ్య- శంబాల
తాతా- ఈషా
సప్తగిరి- ఛాంపియన్

జనవరి 2 నుంచి గ్రామ సభలు

పద్మనాభం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కె.ఆనందరావు తెలిపారు. 2న అయినాడ, 3న చిన్నాపురం, 6న తిమ్మాపురం, 7న తునివలస, నరసాపురం, 8న బుడ్డివలస అగ్రహారం, 9న విజయరాంపురం గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి పాత పట్టాదారు పాసు పుస్తకాలను సేకరించి, కొత్తవి అందించడం జరుగుతుందన్నారు.

నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పథకం కింద వివిధ వర్గాలకు అందించే సామాజిక భద్రత పింఛన్లను బుధవారం పంపిణీ చేయనున్నారు. ఆయా ప్రాంతాల్లోని సచివాలయ సిబ్బంది తెల్లారి ఆరున్నర నుంచి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందించనున్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో నిర్ణీత సమయానికి ఒక్కరోజు ముందే పంపిణీ చేసేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. 14 కేటగిరీల్లో జనరల్ పింఛన్లు, మరో 13 కేటగిరీల్లో హెల్త్ పింఛన్లు సహా మొత్తం 27 రకాల పింఛన్లను అందించనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ముసలయ్యపాలెం(సాగర్‌నగర్)లో మంచినీటి కుళాయిల వద్ద తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - కోన గోపి
✓: మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, మంచినీటి ఏఈ

?: ఓజోన్‌వ్యాలీ (మారికవలస)లో రోడ్లు గతుకులమయంగా ఉన్నాయి. - స్థానికులు
✓: త్వరలో రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, ఇంజినీరింగ్ ఏఈ

?: గాయత్రీనగర్(పీఎంపాలెం)లో ఉన్న జీవీఎంసీ పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. - కాలనీవాసులు
✓: సంబంధిత ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తాం. - పీఎంపాలెం గస్తీ పోలీసులు

?: రెవెన్యూకాలనీ(మధురవాడ)లో పందుల బెడద తీవ్రంగా ఉంది. - లేఅవుట్ వాసులు
✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: ఎండాడ ట్యాంక్‌బండ్ (చెరువు) ప్రాంతంలో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు పాడైపోయాయి. - ఎండాడ వాసులు
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - అయ్యప్పనాయుడు, జెడ్సీ

స్పందనకు వందనం

పందుల నివారణకు చర్యలు

ఎండాడ, న్యూస్‌టుడే: నమ్మివానిపేట (తగరపువలస), శిరుడునగర్(ఎండాడ)లో పందుల బెడద తీవ్రంగా ఉందని 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఆరోగ్య అధికారి రాజారవికుమార్ తమ సిబ్బందితో పందులను కట్టి వేయించారు.

కానరాని కాలువలు.. దుర్వాసనతో అవస్థలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

నగరంలోని చిట్టివలస, చిల్లపేట, జీరుపేట ప్రాంతాల్లో పలుచోట్ల కాలువలు లేక దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. తగరపువలస-భీమిలి రోడ్డులోని ఈ గ్రామాలు జీవీఎంసీ ఒకట్రెండు వార్డుల్లో అంతర్భాగంగా ఉన్నా కనీస సదుపాయాలు లేవు. నివాసాల ముంగిట, ప్రధాన రోడ్డును ఆనుకుని ఉన్న మట్టి కాలువల్లో మురుగు నిలిచిపోతున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రాంతీయులు ఆరోపిస్తున్నారు. నాచు పట్టి ఈగలు, దోమలు స్వైరవిహారం చేస్తుండటంతో రోగాలబారిన పడాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు.

■ **సిమెంట్ కాలువలు లేక..:** చిల్లపేట నుంచి జీరుపేట మీదుగా చిట్టివలస చెరువు వరకూ దాదాపు కిలోమీటరు మేర ప్రధాన డ్రైను ఇప్పటికీ మట్టిదే కావడంతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. పదేళ్ల నుంచి ఇదే ప్రధాన సమస్యగా ఉన్నా కనీసం సిమెంటు డ్రైన్లు నిర్మించకపోవడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

చిల్లపేట-జీరుపేట మధ్యలో నివాసాల ముందు నిలిచిన మురుగు

■ ఇక చిట్టివలస శివారు ప్రాంతాలు, కాలనీల్లోనూ కాలువలు లేక నివాసాల ముందే వాడుక నీరు, వర్షపునీరు నిలిచిపోతోంది. చిట్టివలస చెరువు చుట్టూ ఉన్న పలు కాలనీల్లోనూ ముందుకు కదలడం లేదు.
■ బొగ్గురోడ్డులోని ఉద్యోగ వర్గాలు నివాసముండే సుఖీభవ గేటెడ్ కమ్యూనిటీ కాలనీలోనూ వర్షపు నీరు పారక జలదిగ్బంధంగా మారుతోంది.

■ **శాశ్వత పరిష్కారం చూపాలి:** ఈ మూడు ప్రధాన ప్రాంతాల్లో సిమెంటు కాలువలు నిర్మించడం, పాడైనవి ఆధునికీకరించడం వంటి పనులు చేపట్టాలి. ఎక్కడికక్కడ అవుట్‌లెట్‌లు ఏర్పాటు చేసి వాడుక నీరు, వర్షపునీరు కాలనీల నుంచి సాఫీగా బయటకు పోయేలా చూడాలి. ■ తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లోని మిగిలిన కాలనీల మాదిరిగా మురుగునీటి కాలువలను ప్రధాన అవుట్‌లెట్‌లకు అనుసంధానం చేస్తే సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు చెబుతున్నారు.

పెట్టుబడుల రాకతో పెరగనున్న కొలువులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో పెట్టుబడులు వెల్లువలా రానుండటంతో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రూ.12 కోట్లతో నూతనంగా నిర్మించిన భవన సముదాయాల్లో పరిపాలనా భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసి ప్రయోగశాల భవనాన్ని ప్రారంభించిన ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రతిభ ఆధారంగానే విద్యాసంస్థల్లో సీట్లు, పరిశ్రమలు, సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. ఇందు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల అవకాశాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రాంగణంలో నిర్మించిన పరిపాలనా భవనంతో పాటు ప్రయోగశాలను వీరిరువురు కలసి సందర్శించారు. కళాశాల ప్రధానాచార్యులు డా.సి.హెచ్.మురళీకృష్ణ, తహసీల్దారు పి.రామారావు, మూడోవార్డు కార్పొరేటర్ జి.అప్పలకొండ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ప్రయోగశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా, ఎంపీ శ్రీభరత్

కాపులుప్పాడ డంపింగ్‌యార్డు సందర్శన

జిందాల్ సంస్థ నిర్వాహకులకు సూచనలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

కొమ్మాది, న్యూస్‌టుడే: సర్వే నిమిత్తం మరికొద్ది రోజుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం రానుండటంతో కాపులుప్పాడ డంపింగ్‌యార్డ్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన బృందంతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పచ్చదనంతో పాటు జిందాల్ కర్మాగారాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అవసరమైన చోట్ల సూచిక బోర్డులను స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం ఏర్పాటు చేయాలన్నారు. బయోగ్యాస్, జిందాల్, సీఅండ్‌డీ వేస్ట్, లెగసీ వేస్ట్ ప్లాంట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. సీ అండ్ వేస్ట్ ప్లాంట్ ఆపరేషన్ చేసేందుకు ఔత్సాహికులను ఆహ్వానించాలన్నారు. లెగసీ వేస్ట్‌కు సంబంధించి ఇప్పటి వరకు ఎంత బయోమైనింగ్ చేశారని, ఇంకా ఎంత తొలగించాల్సి ఉందో అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ ప్రధాన ఇంజినీరు సత్యనారాయణరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్‌కుమార్, జెడ్సీ అయ్యప్పనాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్ రత్నాకర్‌రెడ్డి, యూఎన్‌డీపీ ప్రతినిధి శ్రీనివాస్‌రాజమణి, మెకానికల్ విభాగం ఉపకార్యనిర్వహక ఇంజినీరు పి.ఎస్.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

ఆలయంలో అయ్యవారి సేవలో స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

ఆలయ ఉత్తర ద్వారంలో ఎమ్మెల్యే గంటా దంపతులు

సింహాచలం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం పలువురు ప్రముఖులు సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, పశ్చిమ బెంగాల్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ మంథా, సేల్స్ ట్యాక్స్ ట్రైబ్యునల్ న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, సింహాచలం పూర్వ ఈవో సింగాల శ్రీనివాసమూర్తి, మాజీ ట్రస్టీ గంట్ల శ్రీనుబాబు, తదితరులు స్వామిని దర్శించుకున్నారు.

★ **వైభవంగా అయ్యవారి సేవ..:** సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా వేకువ జామున అయ్యవారి సేవ వైభవంగా జరిగింది. సింహాద్రినాథుడిని వైకుంఠ నారాయణుడిగా అలంకరించి బేడామండపంలో వయ్యారి నడకలతో ఊరేగించారు. తొలుత తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం జరిగింది.

అయ్యవారి సేవలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పి.గణబాబు

మేలి ముసుగులో స్వామిని ఉత్తర ద్వారంలోకి తిరువీధిగా తీసుకొస్తున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలసలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సంఘం నేతలు కొత్త సంవత్సరం క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. సీఐటీయూ విశాఖ జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కార్మికులు, రైతులు, ఉద్యోగులు, బడుగు వర్గాలకు నూతన సంవత్సరంలో మంచి జరగాలని ఆకాంక్షించారు. సీఐటీయూ, సీఎంఎం నేతలు ఎన్.అప్పలనాయుడు, పడాల సూర్యనారాయణ, రవ్వ నర్సింగరావు, దామోదర బాబ్జీ పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా సేవలు

ఎండాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా రుషికొండ శ్రీవారి ఆలయంలో గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆయా విభాగాధిపతులు డాక్టర్ జి.లక్ష్మీనారాయణ, కెప్టెన్ ఆర్‌బీ అనంతరావు ఆధ్వర్యంలో విద్యార్థులు భక్తులకు సేవలందించారు. సుమారు 120 మంది విద్యార్థులు భక్తులకు సేవలందించారు. కళాశాలకు చెందిన మూడు బస్సులను భక్తుల సౌకర్యార్థం దిగువ బీచ్‌రోడ్డు నుంచి కొండపై ఉన్న ఆలయం వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు నడిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కోడింగ్ లోపాలే సైబర్‌దాడులకు మూలం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దేశంలో పెరుగుతున్న సైబర్ సెక్యూరిటీ దాడులకు మూలకారణం సాఫ్ట్‌వేర్ కోడింగ్‌లో లోపాలేనని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖకు చెందిన సైంటిస్ట్-జీ, గ్రూప్ కో-ఆర్డినేటర్ (సైబర్ సెక్యూరిటీ) సవిత ఉత్రేజా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీలో సీ-డాక్, ఐబీటీ (బిలాయ్) సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. భారత్‌లో ఏటా దాదాపు 20 లక్షలకు పైగా సైబర్‌భద్రతా ఘటనలు నమోదవుతున్నాయన్నారు. దేశంలో సైబర్ భద్రతా ఘటనలపై స్పందించేందుకు 'ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ- ఇన్)ను కేంద్రప్రభుత్వం జాతీయసంస్థగా నియమించిందన్నారు. ఐఐఐటీ (హైదరాబాద్) డైరెక్టర్ ప్రొఫెసర్ సందీప్‌కుమార్ శుక్లా, సీ-డాక్ (హైదరాబాద్) కేంద్ర విభాగాధిపతి డాక్టర్ పీఆర్ లక్ష్మీశ్వరి మాట్లాడారు. గీతం ప్రో-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, సీ-డాక్ శాస్త్రవేత్త ఎన్.సత్యనారాయణ, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.తిరుపతిరావు, సదస్సు కన్వీనర్ డాక్టర్ కె.నవీన్‌కుమార్ మాట్లాడారు.

సైంటిస్ట్ సవిత ఉత్రేజాను సత్కరిస్తున్న ప్రొఫెసర్లు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస అవంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజయనగరం ఎంవీజీఆర్ కళాశాల క్రీడామైదానంలో ఇటీవల జరిగిన అంతర జిల్లాల పాలిటెక్నిక్ కళాశాలల ప్రాంతీయ క్రీడా పోటీల్లో సత్తాచాటారు. మంగం బ్లెస్సీ (షటిల్), బర్నాల జ్యోతి (హైజంప్), దాసరి రేవతి (100, 200 మీటర్ల పరుగు పందెం) పోటీల్లో విజేతలుగా నిలిచారు. జనవరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు ఎంపికయ్యారు. మరికొందరు వివిధ విభాగాల్లో ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచి పతకాలు అందుకున్నారు. అవంతి విద్యా సంస్థల ఛైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వీరిని అభినందించారు. అవంతి సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రియాంక, ప్రిన్సిపల్ డా.మురళీకృష్ణ, డైరెక్టర్ డా.చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫర్నీచర్‌ను అందిస్తున్న దివీస్ సీఎస్ఆర్ మేనేజరు సురేశ్‌కుమార్

ఆరోగ్య కేంద్రానికి ఫర్నీచర్ వితరణ

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ యాజమాన్యం పోలిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.3.50 లక్షల విలువైన ఫర్నీచర్‌ను మంగళవారం వితరణగా అందించింది. సంస్థ సీఎస్ఆర్ మేనేజర్ సురేశ్‌కుమార్ దేవళ్ల మాట్లాడుతూ తాగునీటి పరికరాలు, టేబుళ్లు, మిషన్లు, రిఫ్రిజరేటర్, కుర్చీలు, ఐరన్ అల్మరాలు, తదితరాలను అందించడం జరిగిందన్నారు. వైద్యులు మనస్వి, లక్ష్మణ, దివ్య, స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరగట్టుపై అన్నసమారాధన

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతరగట్టుపై వెలిసిన దుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం రెండో రోజు మంగళవారం ఘనంగా కొనసాగింది. దుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు చేపట్టారు. మధ్యాహ్నం జగుపిల్లి వారి కుటుంబసభ్యుల ఆర్థిక సాయంతో అన్నసమారాధన నిర్వహించారు. చంద్రంపాలెం శ్రీబంగారమ్మ మహిళా కోలాటం బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. సూర్యనారాయణ, ఎం.వెంకటరావు ఆధ్వర్యంలో భక్తిగీతాలను ఆలపించారు. ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, శ్రీదుర్గాలమ్మ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షకార్యదర్శులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, అన్నదాతలు జగుపిల్లి నాని, అప్పారావు, అప్పలరాజు, వెంకటదుర్గా అప్పారావు, పోతిన సత్యం తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధనను ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ బృందం

సింహాచలం దేవస్థానం క్యాలెండర్ల ఆవిష్కరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం నూతన సంవత్సరం క్యాలెండర్లను మంగళవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, ఏఈవో తిరుమలేశ్వరరావు, డీఈఈ హరిరాజు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ పాల్గొన్నారు.

రమణమహర్షి జయంతి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో భగవాన్ రమణమహర్షి జయంతి మంగళవారం నిర్వహించారు. స్థానిక తోటవీధిలోని శ్రీ నారాయణ ధ్యానమందిరంలో జరిగిన కార్యక్రమంలో రమణమహర్షి చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్య అతిథిగా రామకృష్ణానంద ప్రవచనాలు చెప్పారు. కార్యక్రమాన్ని కాళ్ల రమణ, జరజాపు సురేష్ కుమార్ నిర్వహించారు. భజన కార్యక్రమం చేపట్టారు.

హరేరామ.. హరేకృష్ణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా సాగర్‌నగర్ బీచ్‌రోడ్డులోని ఇస్కాన్ మందిరం, మొగధారమ్మ మహాలక్ష్మీ పద్మాలయంలో మంగళవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్(విశాఖ) అధ్యక్షుడు సాంబాదాస్, ఆలయ ధర్మకర్త సూరపనేని లక్ష్మీప్రసాద్ సమక్షంలో ఆయా ఆలయాల్లో ఉత్సవమూర్తులను పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించారు.


మొగధారమ్మ మహాలక్ష్మీ పద్మాలయంలో..

సింహగిరిపై ఆకట్టుకున్న వైకుంఠ నారాయణుడి అలంకరణ

ఉత్తర ద్వారంలో సింహాద్రినాథుడిని దర్శించుకుంటున్న భక్తజనం
– న్యూస్‌టుడే, సింహాచలం

సింహాచలంలో ఉత్తరద్వారంలో దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

దాకమర్రిలో..

గొల్లల ఎండాడలో..

శ్రీఅష్టలక్ష్మీదేవాలయంలో..

శ్రీవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

ముక్కోటి వైభవం.. ఉత్తర ద్వార దర్శనం

భీమిలిలోని ఐశ్వర్య వేంకటేశ్వరుని దేవాయంలో..

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలం దేవస్థానం ఉపదేవాలయం వేంకటేశ్వరస్వామి కోవెలలో ఉత్తర ద్వార దర్శనం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు ఉత్సవమూర్తులను వైకుంఠ వాసుడిగా అలంకరించి శేషవాహనంపై కొలువుదీర్చారు. ఆలయ ఉత్తర ద్వారంలో దేవతామూర్తులను అధిష్ఠింపజేసి భక్తులకు దర్శనం కల్పించారు. సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్సు వరకు క్యూలైన్లు బారులుతీరాయి. గోపాలపట్నం పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఎండాడ, న్యూస్‌టుడే: రుషికొండలో మహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రం(తితిదే)లో వైకుంఠ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కొండ దిగువ నుంచి మెట్ల మార్గం, ఆలయ వెనుక రోడ్డు వరకు భక్తులు పోటెత్తారు. శ్రీవారి ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఏర్పాట్లను ఆలయ ఏఈఓ జగన్మోహనాచార్యులు పర్యవేక్షించారు. సూపరింటెండెంట్ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం హరినామ స్మరణతో మార్మోగిపోయింది. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వారం నుంచి దర్శనాలు కల్పించారు. కొండ దిగువున ఉన్న కుంతీమాధవ స్వామి ఆలయంలో సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగించారు. అనంతరం లక్ష పూల పూజ నిర్వహించారు.

ఎండాడ, న్యూస్‌టుడే: గొల్లల ఎండాడలో భూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త జాస్తి విజయశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేశారు. తెదేపా నాయకుడు సారిపిల్లి శ్రీనివాసరావు భక్తులకు ప్రసాద వితరణ అందించారు. 8వ వార్డు కార్పొరేటర్ ఎల్.అప్పారావు, గ్రామ అధ్యక్షుడు ఎన్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅనంత పద్మనాభ స్వామి ఆలయంలో..

రుషికొండ తితిదే ఆలయంలో..

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాది అన్నంరాజునగర్‌లో కొలువైన అష్టలక్ష్మీదేవాలయంలో లక్ష్మీనారాయణస్వామికి ప్రధాన అర్చకులు చామర్తి శ్రీధర్‌స్వామి పుష్పాలతో అలంకరించారు. ధర్మకర్త అన్నంరాజు సత్యనారాయణమూర్తి, రమాదేవి దంపతులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధురవాడ కూడలిలో ఉన్న సిద్ధేశ్వరస్వామి పీఠం ఆవరణలో లక్ష్మీనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎ.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో తెల్లవారుజాము నుంచి భక్తులకు ఉత్తర ద్వారం నుంచి దర్శనాలను కల్పించారు. సాగర తిరుమల క్షేత్రంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: చిట్టివలస జ్యూటుమిల్లు రామాలయంలోనూ, తగరపువలస ప్రధానరోడ్డులోని సీతారామాలయాలకు భక్తులు పోటెత్తారు. జాతీయ రహదారిలోని వేంకటేశ్వరస్వామి కొండపైకి భక్తులు భారీగా తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనాలు చేసుకున్నారు. దాకమర్రిలోని లక్ష్మీ వల్లభ నారాయణస్వామి (విష్ణుమూర్తి) ఆలయంలో ఏకాదశి పూజలు జరిగాయి.

రుషికొండ తితిదే ఆలయానికి పోటెత్తిన భక్తులు

తిరువీధులలో సింహాద్రినాథుడి వైభోగం

సింహాచలం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై మంగళవారం ఉదయం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వైభవోపేతంగా జరిగింది. ఉత్తర ద్వార దర్శనం అనంతరం శేషవాహనంపై కొలువైన స్వామిని వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ వయ్యారి నడకలతో సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. అర్చక స్వాములు పూలదండలతో నృత్యాలు చేస్తూ స్వామిని సేవించారు. అశేష భక్తజనం దేవదేవుడిని తిరువీధులలో దర్శించుకుని గోవింద నామస్మరణ చేశారు.

వయ్యారి నడకలతో స్వామివారి గ్రామ తిరువీధి వేడుక

శోభిల్లిన అప్పన్నస్వామి ఆలయం

సింహాచలం, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అప్పన్న స్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం, ధ్వజస్తంభం, ఉత్తరం గోపురం ఆకట్టుకున్నాయి.

ఆలయ ధ్వజస్తంభం, గరుడ మండపం వద్ద పుష్పాలంకరణ

ఆకట్టుకుంటున్న అప్పన్న ఆలయం

(c) eenadu

విశాఖ తూర్పు

27న ఏపీ ఎన్జీజీ సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీజీ సంఘం విశాఖ జిల్లా కమిటీ ఎన్నికలు జనవరి 27న నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని సంఘం కార్యాలయంలో జనవరి 5న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నామపత్రాల స్వీకరణ, 6న నామపత్రాల ఉపసంహరణ ఉంటుందన్నారు. 27న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల అధికారిగా, సహాయ ఎన్నికల అధికారిగా జీవీఆర్ఎస్.కిషోర్, కె.రంగారావు వ్యవహరిస్తారన్నారు.

పర్యావరణ హితంగా అభివృద్ధి పనులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పర్యాటక సిరి కైలాసగిరిపై సందర్శకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తక్షణం భద్రతాపరమైన చర్యలతోపాటు అభివృద్ధి పనులు చేపట్టాలని అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ నిపుణులైన ఇంజినీర్లతో సమగ్ర అధ్యయనం చేయించిన తరువాత పర్యావరణానికి విఘాతం కలగకుండా రాబోయే రెండేళ్లలో తాత్కాలికంగా రహదారులు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించడం, తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ పోలీసు అవుట్‌పోస్టు, మెడికల్ ఎయిడ్ సెంటర్, అగ్నిమాపక నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ఇంజినీర్ భవానీశంకర్, కార్యదర్శి మురళీకృష్ణ, భీమిలి ఆర్.డి.ఒ. సంగీత్ మాథుర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్ భరత్

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 19వ వార్డు లాసన్స్‌బేకాలనీ పోస్టాఫీస్ ప్రాంతంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వెదజల్లుతోంది. – నవీన్‌కుమార్, లాసన్స్‌బేకాలనీ ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – శ్రీధర్ వాసర్షి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీ కాలనీ ఫిషర్‌మెన్ కాలనీలో యూజీడీ పనుల కోసం తవ్విన గోతులు సరిగా పూడ్చలేదు. – గరికిన ఎల్లాజీ, ఫిషర్‌మెన్ కాలనీ ✓: యూజీడీ పనులు చివరిదశలో ఉన్నాయి. త్వరలో సమస్యను పరిష్కరిస్తాం. – అప్పలనాయుడు, ఏఈ.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: ఇందిరానగర్ ప్రధాన గెడ్డలో పందులు అధికమయ్యాయి. పారిశుద్ధ్యం దిగజారుతోంది. – హరినారాయణ దాసు, రాజీవ్‌నగర్. ✓: పెంపకందార్లపై కఠినంగా వ్యవహరించి పందులు రాకుండా చర్యలు తీసుకుంటాం. – డాక్టర్ రాజారవి కుమార్, పశుసంవర్ధక అధికారి.

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదో వార్డు పరిధి సుందరీనగర్ సంపత్ వినాయకుని ఆలయం ఎదురుగా ఉన్న వివేకానందనగర్ పార్కు పక్కనున్న చెత్తకుండి నిండిపోయిందని సోమవారం 'ఈనాడు'లో వార్త వచ్చింది. దీనికి జీవీఎంసీ సహాయ వైద్యాధికారి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ నాయుడు మంగళవారం సిబ్బందితో చెత్తచెదారాలు తొలగించి పరిసరాల్లో బ్లీచింగ్ చల్లించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 23వ వార్డు చైతన్యనగర్ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

పర్యాటకులు కిటకిట.. వసతులు కటకట..!

కైలాసగిరిపై ఇదీ పరిస్థితి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పర్యాటకంగా పేరొందిన విశాఖ నగరానికి రాష్ట్రం నుంచే కాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు వస్తుంటారు. ఆర్కే బీచ్, రుషికొండ, తెన్నేటిపార్కు, వుడాపార్కు, కైలాసగిరి ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. వీటన్నింటిలోకీ కైలాసగిరి ఎక్కువ ప్రాచుర్యం పొందింది. సెలవు రోజుల్లో రోజుకు వేల మంది అక్కడి సందర్శనకు వస్తుంటారు. అలాంటి ప్రాంతంలో వసతుల కల్పనలో వీఎంఆర్డీఏ విఫలం అవుతుందనే విమర్శలున్నాయి.

పడకేసిన అద్దాల రైలు

వారం రోజులుగా ఇలా..
- సందర్శించిన పర్యాటకులు: సుమారు 35వేలు
- రోప్‌వేకు: 7వేలు
- గాజు వంతెనకు: 10వేలు
- ఆదాయం: రూ.20 లక్షలు
- జిప్‌లైనర్, స్కైసైక్లింగ్‌కు: 2వేలు
- ఆదాయం: రూ.6 లక్షలు

✦ మరుగుదొడ్లు రెండు చోట్లే..: గత వారం రోజులుగా కైలాసగిరికి పర్యాటకులు పోటెత్తుతున్నారు. రోప్‌వే, అద్దాల వంతెన, స్కై సైక్లింగ్, జిప్‌లైనర్‌ను రోజుకు సరాసరి వెయ్యి నుంచి 1500 మంది సందర్శిస్తున్నారు. ఇక్కడ ప్రవేశద్వారం వద్ద, శివపార్వతుల విగ్రహాల వద్ద మాత్రమే సామాజిక మరుగుదొడ్లు ఉన్నాయి. తెలుగు మ్యూజియం దారిలో, శంఖుచక్ర నామాల వద్ద రెండు బయోటాయిలెట్లు ఏర్పాటు చేసినా నిరుపయోగంగా మారాయి. అద్దాల రైలు స్టేషన్, రాడార్ వద్ద నిర్మించిన మరుగుదొడ్లు ప్రారంభించలేదు. దీంతో అత్యవసరమైతే పర్యాటకులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొంత మంది ఆరుబయటకు వెళ్తున్నారు. దీంతో ఆ ప్రాంతం దుర్వాసన వెదజల్లుతోంది. మరుగుదొడ్ల సంఖ్య పెంచి విశాఖ ప్రతిష్ఠ ఇనుమడింపచేయాలని సందర్శకులు కోరుతున్నారు.

ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్డి

✦ తాగునీటికీ ఇబ్బందులే: కైలాసగిరి ప్రవేశద్వారం వద్ద ఇటీవల డీడీఎస్ సంస్థ సమకూర్చిన శుద్ధజల ప్లాంటు ఒకటి ఉంది. తర్వాత తెలుగు మ్యూజియం వరకు ఒక్క చోటకూడా మంచినీటి సౌకర్యం లేదు. దీంతో సందర్శకులు దుకాణాల్లో కొనుగోలు చేసుకుని తాగుతున్నారు. అక్కడ రూ. 20 మంచినీటి సీసా రూ. 30కు విక్రయిస్తున్నారు. మరిన్ని చోట్ల శుద్ధజల ప్లాంట్లు ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

❚ సౌకర్యాలు పెంచాలి: కైలాసగిరిపై దివ్యాంగులకు ప్రత్యేకంగా ఏర్పాట్లు లేవు. దివ్యాంగులు, వృద్ధులు తిరిగేందుకు మరిన్ని బ్యాటరీ కార్లు సమకూర్చాలి. మరుగుదొడ్ల సంఖ్య తక్కువగా ఉండటంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అద్దాల రైలు తరచూ మరమ్మతులకు గురవుతోంది. ఇప్పటికైనా వీఎంఆర్డీఏ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలి. – ప్రకాష్, అక్కయ్యపాలెం

క్విజ్‌లో ప్రతిభ చూపి.. బహుమతులు పొంది..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై ఇంటర్ విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను కనబరిచారు. వారిలో కె.లోకేష్ (ఇంటర్ ద్వితీయ) ప్రథమ, కె.యశ్వంత్ (ఇంటర్ ద్వితీయ) ద్వితీయ, కె.రాజ్ కుమార్ (ఇంటర్ ద్వితీయ) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ పి.మురళీ, వైస్ ప్రిన్సిపల్ ఎస్.లక్ష్మణరావు, అధ్యాపకులు బహుమతులు అందించి అభినందించారు.

క్విజ్ పోటీల్లో పాల్గొన్న గురుకుల కళాశాల విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ మురళీ తదితరులు

కూటమి పాలనలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

మద్దిలపాలెం, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి అడుగులు పడుతున్నాయని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. విశాఖ ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా మారుతోందన్నారు. 15,941 ఉపాధ్యాయ ఉద్యోగాలు, 5,757 కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీచేసినట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టారన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడి నుంచైనా పింఛను తీసుకునే సదుపాయం కల్పించామన్నారు. విశాఖలో యోగాంధ్ర నిర్వహణ. రాష్ట్రమంతా ఒకేరోజు గ్రామ సభల నిర్వహణ, గిరిజన తండాలకు రహదారుల నిర్మాణం, పంచాయతీరాజ్ వ్యవస్థలో పదోన్నతులు, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్ల అభివృద్ధి, దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు చేపట్టామని వివరించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం నూతన సంవత్సరం క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, ఏఈవో తిరుమలేశ్వరరావు, డీఈఈ హరిరాజు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనం.. భక్తజన పరవశం

ఎంవీపీకాలనీ సెక్టార్-6 ఆలయంలో విష్ణువు అవతారంలో..

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని ఆలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. చినగదిలి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు మేలుకొలుపు సేవ, అర్చనలు, నిత్య పూజలు జరిగాయి. అనంతరం భక్తులు ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఉదయం 9.30 గంటలకు పల్లకీ సేవ, విశేష తులసీ దళార్చన నిర్వహించామని ఆలయ ధర్మాచార్యులు పి.వి.నరసింహాచార్యులు తెలిపారు. చినగదిలి నార్త్ శిర్డీ సాయిబాబా ఆలయంలో శిర్డీ సాయిబాబాను విశేషంగా అలంకరించారు. ఆరిలోవ భరత్‌నగర్‌లోని అలమేలుమంగ, పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం, తోటగరువు శ్రీకృష్ణుని ఆలయంలో భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామివార్లను దర్శనం చేసుకున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

చినగదిలి వేంకటేశ్వర స్వామికి తులసీ దళాలతో అలంకరణ

శ్రీకాంత్‌నగర్‌లో శ్రీభక్త వరద వేంకటేశ్వరస్వామి..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి వారిని విశేషంగా అలంకరించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం వద్ద గరుడ వాహనంపై ఉన్న స్వామిని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామిని విష్ణువు అవతారంలో అలంకరించారు. తెల్లవారుజాము 4గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

✦ హెచ్‌బికాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: 16వ వార్డు సీతమ్మధార త్రిమూర్తిక ఆలయంలో స్వామిని పుష్పాలతో సుందరంగా అలంకరించి ఉత్తర ద్వారంలో ప్రతిష్ఠించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణాచార్యులు, గోపాలకృష్ణ, వంశీకృష్ణ ఆధ్వర్యంలో వైదిక క్రతువులు నిర్వహించారు.

స్వామి, అమ్మవార్లకు అలంకరణ

✦ కొత్తవెంకోజీపాలెంలోని కోదండరామాలయంలో, హెచ్‌బీకాలనీ శివాలయం ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు.

లాసన్స్‌బేకాలనీ ఆలయంలో..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదోవార్డు వెటర్నరీకాలనీ లక్ష్మీనారాయణ ఆలయం, హనుమంతువాక భక్తతుకారాం రామాలయం, విశాలాక్షినగర్ కోదండ రామాలయం, ఇందిరానగర్ దశరథ రామాలయం, ఎస్ఐజీ రామాలయంలో ఉత్తరద్వారంలో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తులకు దర్శనాలు కల్పించారు. మూల విరాట్‌లను విశేషంగా అలంకరించారు. సాయంత్రం పురవీధులలో తిరువీధి ఉత్సవం నిర్వహించారు.

వేంకటేశ్వరునిగా శిర్డీ సాయిబాబా..

ఎంవీపీకాలనీలో స్వామివారికి అలంకరణ..

వెటర్నరీకాలనీ లక్ష్మీనారాయణ స్వామి..

ఈవీఎం గోదాము వద్ద కలెక్టర్ హరేంధిర ప్రసాద్, నాయకులు

ఈవీఎం గోదాము తనిఖీ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మంగళవారం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో కలిసి తనిఖీ చేశారు. వారి సమక్షంలో సీళ్లు తీసి ఈవీఎంలు, వీవీ ప్యాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారు తదితర వివరాలపై ఆరా తీశారు. రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. తిరిగి నాయకుల సమక్షంలో సంతకాలు పెట్టి సీళ్లు వేయించారు. కూటమి నాయకులు గాడి సత్యం, మద్దిల రాజేష్, కేవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాల రాబడి రూ.1940 కోట్లు

★ విలువలో ఈ ఏడాది రుణాత్మక వృద్ధి
★ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ప్రసాద్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఈ ఏడాది జిల్లాలో మద్యం అమ్మకాల ద్వారా ఇప్పటి వరకు రూ. 1940.37 కోట్ల రాబడి వచ్చిందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రసాద్ తెలిపారు. సిరిపురం వీఎంఆర్డీఏ ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. '2024 సంవత్సరంతో పోల్చిచూస్తే ఈ ఏడాది మద్యం అమ్మకాలు 1.74 శాతం రుణాత్మక వృద్ధి నమోదైంది. గత సంవత్సరం 20.91 లక్షల మద్యం కేసులు, 11.90 లక్షల బీరు కేసులు విక్రయం కాగా, ఈ ఏడాది 23.32లక్షల మద్యం కేసులు, 17.22 లక్షల బీరు కేసుల అమ్మకాలు జరిగాయి. మద్యం అమ్మకాల్లో 11 శాతం, బీరు అమ్మకాల్లో 44.8 శాతం వృద్ధి కనిపించినప్పటికీ విలువలో చూస్తే రుణాత్మక వృద్ధి నమోదైంది. 2025లో లైసెన్స్ ఫీజుల ద్వారా రూ. 204 కోట్ల ఆదాయం వచ్చింది. 2024లో పోలిస్తే ఇది 20 శాతం అధికం. వీటితో పాటు వివిధ నేరాల్లో పట్టుబడిన 14 వాహనాలను జప్తు చేయడం ద్వారా రూ. 2.43 లక్షలు, బైండోవర్ ఉల్లంఘనలపై రూ. 2.15 లక్షలు, లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం ద్వారా రూ. 30.188 లక్షలు వచ్చాయి. 2025లో పర్మిట్ రూమ్స్ ద్వారా రూ. 8.77 కోట్లు, ఒక రోజు ఈవెంట్ పర్మిట్ ద్వారా రూ. 14.82 లక్షలు వచ్చాయ'ని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు.

✦ నేరాలు ఇలా..: ఈ ఏడాది ఇప్పటి వరకు 442 అనధికార మద్యం షాపులపై కేసులు నమోదు చేసి 883.72 లీటర్ల మద్యం, 6,565 లీటర్ల బీరు, 3 వాహనాలు సీజ్‌చేసి 443 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. 8 గంజాయి కేసుల్లో 15 మందిని అరెస్టు చేసి 67.23 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. నూతన ఏడాది వేడుకలను పురస్కరించుకొని డిసెంబరు 31 నుంచి జనవరి 1 వరకు మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు, బార్లు, వన్‌డే ఈవెంట్ పర్మిట్‌లు రాత్రి 1 గంట వరకు తెరుచుకొనేలా అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు.

క్రీడలతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: క్రీడలతో విద్యార్థులలో క్రమశిక్షణ, సమష్టి కృషి, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని జేసీ మయూర్ అశోక్ అన్నారు. గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల విశాఖవ్యాలీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన క్రీడాదినోత్సవం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల విన్యాసాలు తిలకించి విజేతలకు బహుమతులందించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగా, కరాటే, విలువిద్య, పిరమిడ్స్, డంబుల్స్, జుంబా డ్యాన్స్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ కమల్ జీత్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆర్.సీహెచ్ శ్రీనివాస్, విశాఖవ్యాలీ పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరీప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న జేసీ మయూర్ అశోక్

నిరుద్యోగుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల పోరాట సమితి-2026 క్యాలెండర్‌ను మంగళవారం దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్, జి.వి.సుబ్బారావు, టి.నాగరాజు, నిరుద్యోగుల పోరాట సమితి సభ్యులు డి.సత్యనారాయణ, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్, తదితరులు

మట్టి రోడ్డుతో అవస్థలు

కామాక్షినగర్‌కు వెళ్లే రోడ్డు ఇలా..

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పైనాపిల్‌కాలనీ ఎదురుగా ఉన్న కామాక్షినగర్‌కు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదు. దశాబ్దకాలంగా మట్టి రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నామని, వీధి దీపాలు అమర్చలేదని స్థానికులు వాపోయారు. శివారు ప్రాంతాలను జీవీఎంసీ పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రాత్రివేళ తెచ్చి..గుట్టలుగా వేసేసి..!

కారాగారం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో..

ఆరిలోవ, న్యూస్‌టుడే: కేంద్ర కారాగారం ఎదురుగా బీఆర్టీఎస్ పక్కనున్న ఖాళీ స్థలంలో భవన నిర్మాణ వ్యర్థాలను పోగులుగా వేస్తున్నారు. పలువురు రాత్రి సమయంలో లారీల్లో తెచ్చి పడేసి వెళ్లిపోతున్నారని స్థానికులు తెలిపారు. ఒకప్పుడు రైల్వేజోన్‌కి వెళ్లే మార్గంలో వేసేవారు. ప్రస్తుతం అక్కడ జోన్ కార్యాలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ ప్రాంతంలో నిఘా ఉండటంతో శివారు ప్రాంతాల్లో ఎక్కడ ఖాళీ కనిపిస్తే అక్కడ రాత్రి సమయంలో గుట్టుగా పడేస్తున్నారు. బాధ్యులపై జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

భోపాల్ జాతీయ న్యాయ వర్సిటీ వీసీ ఏయూ సందర్శన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భోపాల్ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.సూర్యప్రకాశ్ మంగళవారం ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్యా సంబంధిత అవగాహన ఒప్పందం(ఎం.ఒ.యు.)పై చర్చించారు. ఇందులో బోధనపరంగా సహకారం, పరిశోధన కార్యక్రమాల నిర్వహణ, ఉమ్మడిగా కోర్సుల నిర్వహణ, పరిశోధనల్లో సహ పర్యవేక్షణ, అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి, ఉమ్మడి ప్రాజెక్టులు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య సూర్యప్రకాశ్‌కు జ్ఞాపిక అందిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

ఏయూ సమాచారం

క్రీడాకారులతో ఆచార్య ఎన్.విజయమోహన్

పురుషుల బేస్‌బాల్ జట్టు ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనే ఏయూ పురుషుల బేస్‌బాల్ జట్టును మంగళవారం జిమ్నాజియం మైదానంలో ఎంపిక చేశారు. మహారాష్ట్రలోని పుణె బారామతి టీసీ కళాశాలలో జనవరి 2 నుంచి 6వ తేదీవరకు ఈ పోటీలు జరగనున్నాయని ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ తెలిపారు. ఏయూ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. కోచ్‌లు, గొన్నా కళాశాల సహాయ ప్రిన్సిపల్ కరుణ, ఏబీవీపీ జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

జనవరిలో 'చెక్కి గోధుమ పిండి' పంపిణీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పట్టణ ప్రాంత రేషన్ కార్డుదారులకు జనవరి నెలలో రూ. 20కే కిలో చెక్కి గోధుమపిండి అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాకు 330 టన్నుల గోధుమపిండి వచ్చింది. చెక్కి గోధుమపిండిలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్స్, బి-కాంప్లెక్స్, ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటివి ఉంటాయని, ఆ పిండితో తయారు చేసిన వంటకాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని జిల్లా సంయుక్త కలెక్టర్ కె.మయూర్‌అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

వేగంగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో ఎంఎస్ఎంఈ నానో పార్కుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని, కొత్త సంస్థలకు సంబంధించి అన్ని రకాల అనుమతులను వారం రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే గుర్తించిన స్థలాల్లో కార్యకలాపాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. విశాఖ ఉత్తరం, దక్షిణం నియోజకవర్గాల పరిధిలో స్థలాలను గుర్తించాల్సి ఉందన్నారు. భూకేటాయింపులు పూర్తయిన పరిశ్రమలు ఆరు నెలల్లోపు ఏర్పాటు చేయాలని, లేకుంటే నోటీసులు జారీ చేయాలన్నారు. దువ్వాడ వీసెజ్‌లోని ఓ సంస్థలో ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని సూచించారు. పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఏపీఐఐసీ జెడ్‌ఎం సింహాచలం, ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో ఎర్రదండు కవాతు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సీఐటీయూ 18వ జాతీయ మహాసభల సందర్భంగా మంగళవారం ఉదయం బీచ్‌రోడ్డులో రెడ్‌షర్టు కవాతు నిర్వహించారు. ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం నుంచి కవాతు ప్రారంభమైంది. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, కులమతాలు నశించాలని, కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలని నాయకులు నినాదాలు చేశారు. ఫ్లెక్సీ, జెండాలు పట్టుకొని ఏయూ కన్వెన్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఏవీ నాగేశ్వరరావు, కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ నూతన కార్మికచట్టాలను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆర్.కె.ఆర్.మూర్తి, లోకనాథం, శ్రీనివాసరావు, ఐద్వా నాయకులు డి.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న సీఐటీయూ కార్యకర్తలు

PUBLIC NOTICE

This is to inform general public that Sri. Kovvuri Srinivasa Reddy S/o. Late K.Ramireddy, residing at Door No.10-257, Visalakshi Nagar, Visakhapatnam-530043, intends to mortgage the below schedule mentioned property in favor of M/s.Union Bank of India, Lawson's bay Colony Branch, Visakhapatnam to secure the loan to be availed by Sri. Kovvuri Srinivas Reddy.

Therefore, anyone having an objection with regard to the proposed mortgage in favor of my client or claim with regard to the schedule property may notify the same to the undersigned within one week from the date of this publication in writing with documentary proof. In case if no objections are received, my client shall proceed with the mortgage and any claim or objection raised thereafter shall not bind my client.

SCHEDULE

All that site measuring an extent of 133 Sq.yds or 111.20 Sq.mts out of total extent of 483 Sq.yds together with A.C. Sheets House bearing Door no.53-20-6(1) Eastern Part, having Assessment no. 100003/22195, Electricity Service Connection No. 112419M042 367915 situated in Survey No.54/9 of Resapuvanipalem Village, Ward No.14, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam SRO, Visakhapatnam District and bounded by :- **East** : 30 feet Wide Road; **South** : 30 feet wide Road; **West** : Property of Kovvuri Srinivasa Reddy; **North** : Property of Madeti Raju.

H.R.DORA, Advocate,
D.No. 9-2-11/4, MIG-3/4, Pithapuram Colony, Visakhapatnam-530003, Cell: 9440115189

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

మాట్లాడుతున్న వెస్ట్ ట్రాఫిక్ సీఐ దాశరథి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను నియంత్రించగలమని వెస్ట్ ట్రాఫిక్ సీఐ దాశరథి అన్నారు. ఐ.టి.ఐ.కూడలి వద్ద మంగళవారం జరిగిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. ఆటో డ్రైవర్లు ఎక్కడికక్కడ ఇష్టారీతిన ఆటోలు ఆపవద్దని దానివల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీఐ సూచించారు. ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు రోజుల పనిదినాలు అమలుచేయాలి

గురుద్వారా, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా పరిష్కారమవ్వని బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కన్వీనర్ ఆర్.వసంతరావు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సీతమ్మధార యూనియన్ బ్యాంకు దగ్గర ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో సిబ్బంది నియామకాలు లేక ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. సంఘం నాయకులు త్రినాథ్, మహేంద్ర, శ్రీనివాస్, రమేశ్, సుధాకర్, శేఖర్, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం నాయకుడు వసంతరావు

రద్దీ మార్గాలు.. నిత్యం ఇక్కట్లు..!

అసహనం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో...

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ నగరంలోని పలు రహదారుల్లో సాయంత్రం సమయంలో వాహనాలపై రాకపోకలు సాగించేవారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత రద్దీగా ప్రాంతాల్లో ఎక్కువ సమయం ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో నగరవాసులు అవస్థలకు గురవుతున్నారు.

ఇదీ పరిస్థితి..!

★ మద్దిలపాలెం నుంచి పాతపోస్టాఫీసు వరకు, గురుద్వారా నుంచి డాబాగార్డెన్స్ మీదుగా పాతపోస్టాఫీసు వరకు ఉన్న మార్గాల్లో రోజూ ఉదయం, సాయంత్రం తీవ్ర రద్దీ ఉంటోంది. ★ ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, సినిమా థియేటర్లు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, కలెక్టర్ కార్యాలయం, కేజీహెచ్, ఆర్కేబీచ్‌కు వెళ్లే మార్గం... ఇలా అన్నీ అనుసంధానమై ఉండడంతో ఎక్కువమంది రాకపోకలు సాగిస్తుంటారు. ★ఆయా సమయంలో వాహనాలను క్రమబద్ధీకరించడానికి ట్రాఫిక్ పోలీసులు నానా అవస్థలు పడుతున్నారు. ★ ఈ సమస్యను పరిష్కరించాలంటే, ప్రత్యామ్నాయ రహదారిని ఎంపిక చేయడం లేదా, ప్రస్తుతం ఉన్న రహదారిని విస్తరించాల్సి ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇలా చేస్తే మేలు...!

★ మద్దిలపాలెం నుంచి ఆర్టీసీకాంప్లెక్స్ వరకు ప్రస్తుతం ఉన్న బీఆర్టీఎస్ రహదారిలో ఆటోలను నియంత్రించాలి. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం పక్కన ఉన్న మార్గాన్ని వన్‌వేగా మార్చాలి. ★ సత్యంకూడలి వైపు నుంచి వచ్చే వాహనాలను నేరుగా రామాటాకీస్ వైపు మళ్లిస్తే, మద్దిలపాలెం, ఆర్టీసీకాంప్లెక్స్ రహదారిపై కాస్త రద్దీ తగ్గుతుంది. ★ ప్రభుత్వ మహిళా కళాశాల కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, జగదాంబ వైపు వెళ్లే బస్సులు, ఇతర వాహనాలను సెవెన్‌హిల్స్ ఆసుపత్రి, సెయింట్ ఆన్స్ పాఠశాల, గ్రీన్ పార్కు హోటల్ మీదుగా మళ్లిస్తే సమస్య పరిష్కారమవుతుంది. ★ జగదాంబకూడలి నుంచి పాతపోస్టాఫీసు వరకు ఇటీవల రహదారిని విస్తరించినా, నడకమార్గాలను మాత్రం మళ్లీ ఆక్రమించేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే ఆక్రమణలు తొలగించాల్సి ఉంటుంది.

హాజరైన ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు, సత్తా చాటిన వారికి బహుమతులు అందజేసిన అధ్యాపకులు

విజ్ఞానం వికసించే... విజేతలై మురిసే...!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీప జైల్‌రోడ్డులోని విశాఖ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో, డాబాగార్డెన్స్ పెన్‌స్కూల్లో విద్యార్థులకు మంగళవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జికి సంబంధించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జూనియర్ కళాశాలలో ప్రతిభ చూపిన ఎం.చంద్రలేఖ, పి.దుర్గ, యు.భానుకు ప్రిన్సిపల్ జె.విజయ, అధ్యాపకులు బి.శైలజ, పి.సుమతి, ఎ.ఆశాజ్యోతి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పెన్‌స్కూల్లో సత్తా చాటిన చిన్నారులు ఎస్.విఘ్నేష్, కె.కార్తికేయ, ఈ.జనార్దన్‌కు పాఠశాల ప్రిన్సిపల్ పి.అనిత, ఉపాధ్యాయురాలు ఏ.జయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న పెన్ పాఠశాల విద్యార్థులు

ప్రతిభ చూపిన వారితో ఉపాధ్యాయులు

'హద్దు మీరితే చర్యలు తప్పవు'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల పేరిట ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా, హద్దు మీరి ప్రవర్తించినా... చర్యలు తప్పవని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ ఎర్రన్నాయుడు హెచ్చరించారు. మంగళవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత అత్యుత్సాహంతో ప్రమాదం బారిన పడకుండా, అత్యంత అప్రమత్తంగా వేడుకల్లో పాల్గొనాలన్నారు. వేడుకలను బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.30 గంటల్లోపు ముగించాలన్నారు.

సీతంపేట, న్యూస్‌టుడే : రాజేంద్రనగర్ ప్రిజమ్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం ఏఐ సహాయంతో జీవశాస్త్రంలో బయో ఇన్ఫర్మేటిక్స్ ఉపయోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గీతం విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగం నుంచి డాక్టర్ కృష్ణ చైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అంశాలను వివరించారు. కళాశాల కరస్పాండెంట్ డి.సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి.విజయ, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఏఐ'తో బహుళ ప్రయోజనాలు

'చెక్కి గోధుమపిండి' పంపిణీకి ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పట్టణ ప్రాంత రేషన్ కార్డుదారులకు జనవరి నెలలో రూ.20కే కిలో చెక్కి గోధుమపిండి అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాకు 330 టన్నుల గోధుమపిండి వచ్చింది. చెక్కి గోధుమపిండిలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్స్, బి-కాంప్లెక్స్, ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటివి ఉంటాయని, ఆ పిండితో తయారు చేసిన వంటకాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని జిల్లా సంయుక్త కలెక్టర్ కె.మయూర్‌అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎట్టకేలకు వేగ నిరోధకాల నిర్మాణం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీ కే.ఎన్.ఎం. పాఠశాలకు వెళ్లే మార్గంలో ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు వేగ నిరోధకాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సంబంధిత ప్రాంతంలో వాహనాలు మితిమీరిన వేగంతో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని గతంలో స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

సేఫ్టీ కోర్సుల సామగ్రి అందజేత

కంచరపాలెం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏడాది సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రియల్ సేఫ్టీ, కెమికల్ సేఫ్టీ కోర్సుల్లో చేరారు. వారందరికీ తరగతుల సామగ్రిని ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన ఎంతో మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత కెమికల్ విభాగాధిపతి డాక్టర్ బి.వి.లక్ష్మణరావు, కరిక్యులమ్ కోఆర్డినేటర్ ఎ.వరహాలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తదితరులు

ఉత్సాహంగా 'ఆఫ్వాన్ ఫెస్ట్'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరంలోని ఏవీఎన్ కళాశాలలో జరుగుతున్న 'ఆఫ్వాన్ ఫెస్ట్' రెండో రోజు మంగళవారం ఉత్సాహంగా జరిగింది. సినీ నటుడు సమీర్ ముఖ్యఅతిథిగా హాజరై, తన ప్రసంగంలో సినీ డైలాగ్‌లు చెప్పి విద్యార్థులను అలరించారు. ఇంద్రజాలికులు బి.ఎస్.రెడ్డి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కళాశాల ప్రతినిధుల ఆధ్వర్యంలో అతిథులను సత్కరించారు. కళాశాల కరస్పాండెంట్ ఏవీ.అదీప్ భానోజీరావు, ప్రిన్సిపల్ కృష్ణకుమారి, హెచ్‌పీసీఎల్ జనరల్ మేనేజర్ జి.కిరణ్‌కుమార్, అధ్యాపకులు మురళీకృష్ణ, పూర్వవిద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నటుడు సమీర్‌ను సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : శాంతిపురంలోని క్రైస్ట్ జూనియర్ కళాశాల వార్షిక క్రీడా పోటీలు మంగళవారం ఉదయం గీతం డీమ్డ్ వర్సిటీ మైదానంలో ప్రారంభమయ్యాయి. ఎంపీ శ్రీభరత్, గీతం డీన్ డాక్టర్ పప్పు రాజాఫణి, క్రైస్ట్ కళాశాల నిర్వాహకులు గాల్లోకి బెలూన్లు ఎగురవేసి, పోటీలను ప్రారంభించారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు సాగే పోటీల్లో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కళాశాల డైరెక్టర్లు ఎన్.బి.ఎస్.ప్రసాద్, కె.కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ జె.త్రినాథ్, వైస్ ప్రిన్సిపల్ కె.అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

బెలూన్లు ఎగురవేస్తున్న గీతం డీమ్డ్ వర్సిటీ డీన్ రాజాఫణి, కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం

ప్రతిభకు గుర్తింపు

కొరాడ రాంబాబు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : తెలుగు మహాసభల్లో భాగంగా నిర్వహించిన జాతీయస్థాయి కార్టూన్ పోటీల్లో నగరానికి చెందిన కార్టూనిస్ట్ కొరాడ రాంబాబు ప్రతిభకు గుర్తింపు దక్కింది. మూడు నెలల కిందట అంతర్జాలంలో జరిగిన పోటీకి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 165 మంది కార్టూనిస్టులు కార్టూన్లు పంపగా, అందులో ఆరు కార్టూన్లను ఎంపిక చేశారు. వాటిల్లో రాంబాబు గీసిన కార్టూన్ ఉత్తమ బహుమతికి ఎంపికైంది.

27న జిల్లా కమిటీ ఎన్నికలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీఓ సంఘం విశాఖ జిల్లా కమిటీ ఎన్నికలు జనవరి 27న నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షుడు కె.ఈశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని ఎన్జీఓ సంఘం కార్యాలయంలో జనవరి 5న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామపత్రాల స్వీకరణ, 6న నామపత్రాల ఉపసంహరణ ఉంటుందన్నారు. 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల అధికారిగా, సహాయ ఎన్నికల అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవీఆర్ఎస్.కిషోర్, కె.రంగాచారి, పరిశీలకునిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి రామ్‌ప్రసాద్ వ్యవహరిస్తారన్నారు.

వేగంగా 'ఎంఎస్‌ఎంఈ పార్కుల' ఏర్పాటు

అధికారులు, పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో ఎంఎస్ఎంఈ నానో పార్కుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని, కొత్త సంస్థలకు సంబంధించి అన్ని రకాల అనుమతులను వారం రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే గుర్తించిన స్థలాల్లో కార్యకలాపాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. విశాఖ ఉత్తరం, దక్షిణం నియోజకవర్గాల పరిధిలో స్థలాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఆటోనగర్, మధురవాడ ఐటీ పార్కుల్లో బస్‌స్టాప్‌లు నిర్మించి, ప్రత్యేక బస్సులు నడపాలన్నారు. తుంగ్లాం రైల్వేట్రాక్‌ల సమీప స్థలాన్ని వినియోగించుకోవడంతో, ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు విషయమై రైల్వే శాఖకు లేఖ రాయాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద చేపట్టిన ఆర్వోబీ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. భూ కేటాయింపులు పూర్తయిన పరిశ్రమలు ఆరు నెలల్లోపు ఏర్పాటు చేయాలని, లేకుంటే నోటీసులు జారీ చేయాలన్నారు. దువ్వాడ వీసెజ్‌లోని ఓ సంస్థలో ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని సూచించారు. పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఏపీఐఐసీ జెడ్ఎం సింహాచలం, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల హాజరుపై దృష్టి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికుల హాజరుపై నిత్యం పరిశీలన ఉండాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రజారోగ్యం విభాగం అధికారులతో సమావేశంపై పలు అంశాలపై సమీక్షించారు. త్వరలో జరిగే స్వచ్ఛసర్వేక్షణ్ సర్వేకు అధికారులు, సిబ్బంది సన్నద్ధం కావాలన్నారు. ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఎక్కడికక్కడ పేరుకుపోతున్న వ్యర్థాలను సేకరించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, వార్డు కార్యదర్శుల హాజరు తక్కువగా ఉండడంపై సహాయ వైద్యాధికారులు, పారిశుద్ధ్య సూపర్‌వైజర్లపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. సమీక్షలో అదనపు కమిషనర్ డీవీ.రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్, చిత్రంలో జీవీఎంసీ అధికారులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు..

మాధవధార: అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన శంకర్, గౌరి మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై ఎన్ఏడీ వెళ్తుండగా పంజాబ్ హోటల్ బస్‌స్టాప్ వద్ద అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించే క్రమంలో అదుపు తప్పి పడిపోయారు. వారికి గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

ఈవీఎం గోదాముల పరిశీలన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈవీఎం గోదాముల వద్ద భద్రత సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. మంగళవారం ఆయన చినగదిలిలోని ఈవీఎం గోదాములను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పని తీరు, గోదాముల సీళ్లు సరిచూశారు. భీమిలి ఆర్డీఓ సంగీత్ మాథుర్, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన నలుగురి అరెస్టు

గురుద్వారా, న్యూస్‌టుడే: దాడి కేసులో నలుగురిని ద్వారకా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆ వివరాలిలా.. జాలారిపేటకు చెందిన రాజు తన స్నేహితులతో కలసి మంగళవారం తెల్లవారజామున కాంప్లెక్స్ దరి టీ తాగడానికి వచ్చారు. ఆ సమయంలో సీతంపేటకు చెందిన ధర్మతేజ(20), మణికంఠ(22), ప్రసాద్(31), కిరణ్ అలియాస్ పండు(23) రాగా ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. అక్కడున్న వారు సర్ది చెప్పి పంపించిన కాసేపటికే సీతంపేట ప్రధాన రహదారిపై రాజు, నెలియాలను పదునైన ఇనుప వస్తువుతో నలుగురు తీవ్రంగా కొట్టి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిపై ఎస్ఐ సంతోశ్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

అంబికాబాగ్ సీతారామస్వామి ఆలయంలో...

జగన్నాథస్వామి ఆలయంలో..

అల్లిపురం సమీప బల్లిగిరిపై...

మాధవధారలో

వైభవ వేంకటేశ్వరుడి దివ్య క్షేత్రంలో..

'ఉత్తర ద్వారం'... కనులారా స్వామి దర్శనం..!

భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన భక్తులు

సూర్యనగర్‌లో...

సీతమ్మధారలో..

వన్‌టౌన్, న్యూస్‌టుడే : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం విశాఖ దక్షిణం పరిధిలోని పలు ఆలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకున్నాయి. తెల్లవారు జాము నుంచే విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఉత్తరద్వారంలో దర్శనాలు చేసుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ★ అంబికాబాగ్ రామాలయంలో సీతారామచంద్రస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ శోభారాణి, ఏఈఓ ఆనంద్‌కుమార్, ఈఈ సీహెచ్.వి.రమణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ★ ఇసుకకొండ సత్యనారాయణస్వామి ఆలయం, మెయిన్‌రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయంలోనూ పూజలు జరిగాయి.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : గణేష్‌నగర్ త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన దేవస్థానంలో అర్చకులు ఎస్.సూర్యనారాయణ, వీఎస్.కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో ఆలయ అధ్యక్షుడు టి.ఎస్.ఎన్.మూర్తి, సభ్యులు కృష్ణ, ప్రకాశరావు, సోమిరెడ్డి పాల్గొన్నారు.

అల్లిపురం, న్యూస్‌టుడే : బల్లిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు జి.రాఘవాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

పాతనగరం వాసవీ కల్యాణ మండపంలో...

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : వాసవీ కల్యాణ మండపంలో వేంకటేశ్వరస్వామి భక్తమండలి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. మండలి అధ్యక్షులు నూకరాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్య క్షేత్రంలో ఉదయం 5 గంటలకు భూదేవి శ్రీదేవి సమేత స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి పూజలు చేశారు. అనంతరం 6.15 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనాలను ప్రారంభించారు. రాత్రి 9 గంటల వరకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. 200 మంది వివిధ సేవా సంఘాల సభ్యులు సేవలు అందించారు. 50వేల మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారని ఈవో బండారు ప్రసాద్ తెలిపారు. ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, గణబాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తెదేపా విశాఖ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడు పట్టాభిరామ్, సీఎంఆర్ అధినేత వెంకటరమణ దర్శించుకున్నారు.

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కైలాసపురంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేడుకలు జరిగాయి.

మాధవధార, న్యూస్‌టుడే: సూర్యనగర్ వద్ద కొలువైన శ్రీ యోగ సిద్ధాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాధవస్వామి, వేణుగోపాలస్వామి, అప్పయ్యనగర్‌లో వెలసిన శ్రీ భూసమేత విజయ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార త్రిమూర్తి వేంకటేశ్వరస్వామి ఆలయంలో, సాయిబాబా మందిరంలో పూజలు జరిగాయి.

కార్పొరేషన్, వన్‌టౌన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మంగళవారం తిరుమలలో ఉత్తరద్వారం నుంచి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, పూజలు చేశారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని నాట్యరవళి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నృత్య దర్శకుడు ఉమ్మిడి మహేష్ పంచాంగంతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమీప సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్ వి.సన్యాసిరావు, ఆధ్యాత్మిక కార్యకర్త ఎంవీ.రాజశేఖర్, ప్రతినిధులు సన్‌మూర్తి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: మ్యూజిక్ అండ్ డ్యాన్స్ సంఘం నూతన సంవత్సరం-2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం సీతమ్మధార నాట్యకేంద్రంలో జరిగింది.

క్యాలెండర్ ప్రదర్శిస్తున్న ప్రతినిధులు



బాలల చట్టాలపై అవగాహన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీ సీతమ్మధార మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం బాలల చట్టాలపై ఉపాధ్యాయులకు, కౌన్సిలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈఓలు డి.రామారావు, కె.ఎ.బాలమణి ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆయా అంశాలను బాలలకు వివరించాలని సూచించారు. అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ కె.నీలిమ, సూపర్‌వైజర్లు వినీష, సత్యవతి, డీసీపీయూ సిబ్బంది బి.మమత, కె.శకుంతల, కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఈఓలు రామారావు, బాలమణి, ఉపాధ్యాయులు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధ్యాపకులు

ఉత్సాహంగా ప్రాంతీయస్థాయి క్రీడలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : ప్రాంతీయస్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడలు మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. బాలికల వాలీబాల్ పోటీల్లో విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ జట్టు ప్రథమ స్థానంలో, ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. చదరంగం పోటీల్లో భీమిలి మహిళా పాలిటెక్నిక్ జట్టు ప్రథమ, సాయిగణపతి పాలిటెక్నిక్ జట్టు ద్వితీయ స్థానాలు సాధించాయి. ఖో-ఖో పోటీల్లో భీమిలి జట్టు, బెహరా పాలిటెక్నిక్ జట్టు తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్నాయి. ప్రతిభ చూపిన వారిని అధ్యాపకులు, నిర్వాహకులు అభినందించారు.

కూటమి పాలనలో విలువలకు ప్రాధాన్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం విలువలకు ప్రాధాన్యం ఇస్తుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళవారం రాత్రి ఆయన విశాఖ రైల్వేస్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం రాజకీయ నిరుద్యోగులకు పునరావాసం కల్పించేలా సలహాదారుల నియామకం చేపడితే, కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివిధ రంగాల్లో అనుభవం కలిగిన వారికి అవకాశం కల్పించిందన్నారు.

అదనపు బోగీలు, గమ్యాల కుదింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : సంక్రాంతి నేపథ్యంలో సంబల్‌పూర్-నాందేడ్(20809/10), సంబల్‌పూర్- ఈరోడ్ (08311/12), భువనేశ్వర్-కెఎస్ఆర్ బెంగళూర్(18463/64), భువనేశ్వర్-తిరుపతి (22879/80), పూరీ-యశ్వంత్‌పూర్(22883/84), విశాఖ- తిరుపతి(08547/48), విశాఖ-చర్లపల్లి(08579/80), విశాఖ-ఎస్ఎంవీ బెంగళూర్(08581/82), విశాఖ-గుణుపూర్ (58506/05) రైళ్లకు అదనపు బోగీలు జత చేయనున్నారు. ★ జనవరిలో నిర్ణీత రోజుల్లో విశాఖ-బ్రహ్మపుర (58532) రైలు గమ్యస్థానాన్ని కుదించడంతో పాటు, మరికొన్ని రోజులు రద్దు చేయనున్నారు. నిర్ణీత తేదీల్లో హావ్‌డా- సికింద్రాబాద్ (12703), ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- హావ్‌డా (12840) రైళ్ల ఆలస్యంగా బయలు దేరనున్నాయి.

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

'ఉద్యమాలతో సంస్థను కాపాడాం'

షిప్‌యార్డు గేటు వద్ద ప్రచారం చేస్తున్న సిటూ కార్యకర్తలు

సింధియా, న్యూస్‌టుడే: రక్షణ శాఖకు చెందిన నాలుగు ఎల్‌పీడీల ఆర్డర్లను హిందుస్థాన్ షిప్‌యార్డుకు కేటాయించాలని సంస్థ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం గేటు వద్ద చేపట్టిన సిటూ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. షిప్‌యార్డులో సిటూ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఉద్యమాలు చేపట్టి కంపెనీని కాపాడమని గుర్తుచేశారు. ప్రచారంలో సిటూ ప్రతినిధులు సత్యనారాయణ, వి.ప్రసాద్, బీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాల ముగింపు

శిబిరాల ముగింపు వేడుకల్లో జిల్లా నోడల్ అధికారిణి భాగ్యలక్ష్మి, తదితరులు

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం సెయింట్ ఆన్స్ కాలేజీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు కొనసాగిన జాతీయ సేవా పథకం శిబిరాలు మంగళవారంతో ముగిశాయి. పలు వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమకుమారి, ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్, తెదేపా నాయకులు మజ్జి సోమేష్ హాజరై వాలంటీర్ల సూచించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు, జిల్లా నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, పీవోలు అనసూయదేవి, అంజలీదేవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: గాజువాక వుడారోడ్డులో సాయంత్రమైతే ఆకతాయిల అల్లరి ఎక్కువగా ఉంటోంది. కళాశాల విద్యార్థులు గుంపులుగా చేరి అరుపులు, అల్లరిచేష్టలతో ఇబ్బంది కలిగిస్తున్నారు. –వెంకటలక్ష్మి, సత్యనారాయణ, పాత గాజువాక, **సమాధానం:** సాయంత్ర వేళ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఉంచుతాం. –పార్థసారథి, సీఐ, ?: హైస్కూలురోడ్డు, జోగవానిపాలెంలో కాలువలు శుభ్రత లేక మురుగునీరు పోవడం లేదు.–సరోజిని, గాజువాక ✔: సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చాం. –కిరణ్ కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 92వ వార్డు రామకృష్ణనగర్ కొండల ప్రాంతంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. – నాగరాజు, రామకృష్ణనగర్ ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – గోవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ?: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో కాలువల నిర్మాణంలో నాణ్యత కొరవడింది. – సోములు, కొత్తపాలెం, ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – ఎస్.వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

కొత్త సంవత్సర కానుక.. చిక్కులకు సెలవిక..

రేపటి నుంచి అందుబాటులోకి అగనంపూడి జోన్

కొత్త జోనల్ కార్యాలయం ఇదే..

గాజువాక, అగనంపూడి, న్యూస్‌టుడే : ఇంటి పన్నులు మార్చుకోవాలన్నా, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా రెండు, మూడు బస్సులుమారి గాజువాక జోనల్ కార్యాలయానికి వచ్చే పరిస్థితి ఉండేది. అక్కడ అధికారులు అందుబాటులో లేకపోతే ఉస్సూరంటూ వెనుదిరగాల్సి వచ్చేది. సేవలు పొందాలంటే చుక్కలు చూడాల్సిన దుస్థితి నుంచి కొత్త సంవత్సర కానుకగా అగనంపూడి జోనల్ కార్యాలయం శివారు కాలనీవాసులకు చేరువలోకి రాబోతోంది. ఇప్పటికే అధికార వికేంద్రీకరణ, సిబ్బంది సర్దుబాటు, వార్డుల కేటాయింపు కొలిక్కిరావడంతో ఆయా నివాసితుల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

4 వార్డులతో కొత్త కొత్తగా..: ఇంతవరకూ 20 వార్డులతో గాజువాక జోన్ కొనసాగుతోంది. 240 చ.కి. విస్తీర్ణంలో ఉన్న దీని నుంచి కొన్ని వార్డులను వేరు చేసి అగనంపూడి జోన్ పేరుతో కొత్తగా జోన్‌ను ఏర్పాటు చేశారు. అంటే.. గాజువాక జోన్‌లో 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 86, 87 (108.115 చ.కి విస్తీర్ణం) వార్డులు, అగనంపూడి జోన్‌లో 77, 78, 79, 85 (102.830 చ.కి. విస్తీర్ణం) వార్డులున్నాయి. అలాగే 88వ వార్డును మాత్రం పెందుర్తి జోన్‌లో కలిపారు. గాజువాక, అగనంపూడి జోన్లు గాజువాక, పెందుర్తి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్‌బాబుల పరిధిలో ఉన్నాయి.

అగనంపూడి జోనల్ కమిషనర్‌గా నియమితులై మంగళవారం బాధ్యతలు స్వీకరించిన మనీషా త్రిపాఠిని అభినందిస్తున్న కూటమి నాయకులు

పూర్తయిన కార్యాలయ పనులు: పెదమడక కాలనీలోని రాజీవ్ కల్యాణ మండపాన్ని తాత్కాలికంగా వినియోగిస్తున్నారు. కేవలం 20 రోజుల వ్యవధిలోనే భవనానికి మరమ్మతులు చేపట్టి జోనల్ కార్యాలయంగా మార్పు చేశారు. ఇందుకోసం జీవీఎంసీ నుంచి దాదాపు రూ. 50లక్షల నిధులు కేటాయించారు. వివిధ విభాగాల ఏర్పాటుకు వీలుగా తీర్చిదిద్దారు. కమిషనర్, ప్రధాన ఇంజినీరింగ్ అధికారులకు వేర్వేరుగా ఛాంబర్లు ఏర్పాటు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ విభాగం, సమావేశాల నిర్వహణకు ప్రత్యేక గదులు కేటాయించారు. సెంట్రలైజ్డ్ ఏసీ సదుపాయంతో ఆధునికంగా గదులను తీర్చిదిద్దారు. ప్లంబింగ్, విద్యుత్తు సౌకర్యాల పనులు తుది దశకు చేరుకున్నాయి. లోపల గదులకు రంగులు వేసి అందుబాటులోకి తీసుకువస్తామని సాంకేతిక విభాగం అధికారులు తెలిపారు.

రేపటి అవసరాలకు అనుగుణంగా విద్యాబోధన

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : వేగంగా మారుతున్న సాంకేతికత, ఆర్థిక, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు విద్యనందించడంలో శ్రిష్టి వరల్డ్ స్కూల్ ఒక ఐకాన్‌గా నిలిచిందని పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘన కంభం అన్నారు. పాఠశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పాఠశాల స్థాపించి 30 ఏళ్లు అయిన సందర్భంగా ఈరోజు ఆలోచన-రేపటి రూపకల్పన శీర్షికతో జనవరి 3వ తేదీ 5 గంటల నుంచి ఫ్యూచరైజ్-2026 కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి.సుశీలరాణి, సహాయ డైరెక్టర్ ఇ.చంద్రిక, సంతోష్ కుమార్, కిరణ్ దేవగిరి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేఘన కంభం

జనవరి 20న నూతన కార్యవర్గం ఎన్నికలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3): విశాఖ ఉక్కు అధికారుల సంఘం 2026-28 రెండేళ్ల కాలానికి నూతన కార్యవర్గ ఎన్నికలు జనవరి 20న నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారి జె.రాహుల్ తెలిపారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారితో పాటు మరో 34 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోనున్నారు. జనవరి 6 నుంచి నామపత్రాలు స్వీకరిస్తారని, 8వ తేదీన ఉపసంహరణ ఉంటుందని, అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు సీ భవన్ బోర్డులో ప్రదర్శిస్తారన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం 12.30 నుంచి 3.30 వరకూ, తిరిగి సాయంత్రం 5.30 నుంచి 8.30 వరకూ సీ భవన్‌లో పోలింగ్ జరుగుతుందని, అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని తెలిపారు.

కార్మికులకు చేసిన సేవలతోనే గుర్తింపు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : కార్మిక నాయకునిగా, కార్మికులకు చేసిన సేవలు గుర్తింపునిస్తాయని, ఉక్కు పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు కార్మిక వర్గం ఎల్లప్పుడూ గుర్తించుకుంటుందని ఉక్కు కార్మిక సంఘాల నాయకులు అన్నారు. కర్మాగారంలోని ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగంలో కార్మికునిగా, ఏఐటీయూసీ సీనియర్ నాయకులుగా పనిచేసి బుధవారంతో ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా భాస్కర నాయుడును మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్.రావు, చీకటి శ్రీనివాస్, నాగబాబు, ఎన్.రామచంద్రరావు, వి.రామ్మోహన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వెల్డింగ్ కార్యాలయం ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : ఆటోనగర్‌లో నూతనంగా నిర్మించిన ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు కరణం కనకారావు, చట్టి వెంకటరమణ పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సృజనకు పదును.. ప్రతిభకు గుర్తింపు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో గాజువాక హెచ్ఎం విజయప్రశాంతి, ఉపాధ్యాయులు; క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గాజువాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 18 మార్కులు, జనరల్ నాలెడ్జికి 7 మార్కులు ఇవ్వగా.. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన గిరీష్మ, మహిత, హాసినిలకు పాఠశాల హెచ్ఎం కె.విజయప్రశాంతి, ఉపాధ్యాయులు పి.విశ్వేశ్వరరావు, ఎం.పాండవులు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

బాపూజీ విద్యానికేతన్‌లో..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : దిబ్బపాలెంలోని బాపూజీ విద్యానికేతన్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి కింద 25 మార్కులు ఇవ్వగా అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన దీక్షిత, మణికంఠ, యశ్వంత్‌లకు పాఠశాల డైరెక్టర్ ఎం.సత్యనారాయణ, ఇన్‌ఛార్జి వెంకటనాయుడు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

విజేతలతో బాపూజీ విద్యానికేతన్ ప్రతినిధులు; క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వద్దన్నా అక్కడే 'క్లాప్'..!

ఓపెన్ ఆడిటోరియం ముందు వాహనాలు

వినాయకనగర్ (పెదగంట్యాడ), న్యూస్‌టుడే: ఇంటింట చెత్త తీసుకెళ్లే క్లాప్ వాహనాలు మళ్లీ వినాయకనగర్ వుడాకాలనీ ఓపెన్ ఆడిటోరియం ముందు నిలిపివేయడంతో నివాసితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త తరలింపు పని ముగిశాక సుమారు 40 వరకూ క్లాప్ వాహనాలను జీవీఎంసీ సిబ్బంది తెచ్చి ఆవరణలో పార్కు చేస్తున్నారు. ఆడిటోరియానికి వచ్చేవారంతా అక్కడి తీరుచూసి ముక్కున వేలేసుకుంటున్నారు. సుమారు రూ.4 కోట్లతో నిర్మించిన దీన్ని పార్కింగ్ యార్డుగా మార్చడం తగదంటూ నివాసితులు జీవీఎంసీ కమిషనర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.

ప్రజాదర్బార్‌తో ప్రజల ముందుకు: పల్లా

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజాదర్బార్ ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గాజువాక క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నివాసితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు చేరువకావడం లక్ష్యంగా ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న గాజువాక తహసీల్దారు శ్రీనివాసరావు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం గాజువాక తహసీల్దారు శ్రీనివాసరావు సందర్శించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ ఏడాది 100 రోజుల ప్రణాళికతో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలకు స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న ఆయనకు విద్యార్థులు సిలబస్ తదితర అంశాలు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కాంతం, ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు రూ.2 లక్షల వితరణ

చెక్కు అందిస్తున్న సూర్యమూర్తి, ట్రస్ట్ ప్రతినిధులు

గాజువాక, న్యూస్‌టుడే: స్వామివివేకానంద, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాజువాక శివారులో శ్రీమన్నారాయణ నిరాశ్రయుల ఆశ్రమ నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన శ్రీజ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధినేత సూర్యమూర్తి మంగళవారం రూ.2లక్షలు విరాళం అందజేశారు. గాజువాకలో ట్రస్ట్ సామాజిక సేవలను గుర్తించి ఈ సాయం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ ప్రతినిధులు సోమయాజుల కనకలింగేశ్వరరావు, పెన్మత్స ఆదినారాయణరాజు, దాసరి బుజ్జి, జోగినాయుడు, కొయిలాడ సరస్వతి, కల్యాణి, కొయిలాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ డ్రైవ్

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక ప్రధాన రహదారిలో అనధికార దుకాణాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో గాజువాక ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కఠిన చర్యలకు దిగారు. ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ పేరుతో కొత్తగాజువాక నుంచి పాత గాజువాక వరకూ దుకాణాలను ఖాళీ చేయించారు. ఫుట్‌పాత్‌లను దాటి రోడ్డుమీదకు వ్యాపారులు రాకూడదని, వాహనదారులు నిర్దేశిత పార్కింగ్‌లోనే తమ వాహనాలను పార్కు చేయాలని ట్రాఫిక్ సీఐ షేక్ హుస్సేన్ కోరారు. పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాలుపంచుకున్నారు.

ట్రాఫిక్ డ్రైవ్‌లో పాల్గొన్న సీఐ హుస్సేన్, తదితరులు

పెందుర్తి జోన్‌లో విలీనంపై పునరాలోచించాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జోన్‌ల పునర్విభజనలో గాజువాక నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలను పెందుర్తిలో విలీనం చేయడం పట్ల వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ వీవీ కృష్ణారావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రీన్‌సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గాజువాకకు కూతవేటు దూరంలో ఉన్న గ్రీన్‌సిటీని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా గాజువాకలో ఉన్న కాలనీలను పెందుర్తిలో కలపడం వల్ల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. పలు పనుల కోసం దూరంలో ఉన్న పెందుర్తి జోన్‌కు వెళ్లాలంటే వ్యయప్రయాసలు తప్పవన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆయా గ్రామాలు గాజువాకలో కొనసాగేలా చొరవ తీసుకోవాలని కోరారు.

అప్పన్న స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం పలువురు ప్రముఖులు సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, పశ్చిమ బెంగాల్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ మంథా, సేల్స్ ట్యాక్స్ ట్రైబ్యునల్ న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, సింహాచలం పూర్వ ఈవో సింగాల శ్రీనివాసమూర్తి, మాజీ ట్రస్టీ గంట్ల శ్రీనుబాబు, తదితరులు స్వామిని దర్శించుకున్నారు.

వైభవంగా అయ్యవారి సేవ..: సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా వేకువజామున అయ్యవారి సేవ వైభవంగా జరిగింది. సింహాద్రినాథుడిని వైకుంఠ నారాయణుడిగా అలంకరించి బేడామండపంలో వయ్యారి నడకలతో ఊరేగించారు. తొలుత తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం జరిగింది.

అయ్యవారి సేవలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పి.గణబాబు

డాక్‌యార్డు సందర్శించిన విజ్ఞాన్ విద్యార్థినులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : విద్యార్థులకు విద్యాపరమైన అంశాలపై అవగాహన పెంపొందించుకునేందుకు కాపుజగ్గరాజుపేట విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు ప్రేరణాత్మక పర్యటన చేపట్టారు. మంగళవారం నేవల్ డాక్‌యార్డుకు వెళ్లారు. ఐఎన్ఎస్ కిల్టన్ నౌక సందర్శించడంతోపాటు విండ్‌షీల్డ్ టూర్ నిర్వహించారు. నౌకాదళ కార్యకలాపాలు, సముద్ర ఇంజినీరింగ్ వ్యవస్థలు, నౌకల నిర్వహణ విధానం, నౌకాదళంలో శిక్షణ వంటి అంశాలను తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ బి.అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డాక్‌యార్డు అధికారులు

జారిపడి కార్మికుడి మృతి

సింధియా, న్యూస్‌టుడే: ఎంఈఎస్ మల్కాపురం క్వార్టర్స్‌లో రాడ్‌బెండర్‌గా పనిచేస్తున్న ఓ కార్మికుడు జారిపడి మృతిచెందిన సంఘటనపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గానగర్‌కు చెందిన చంటి(27) ఈనెల 29న ఎంఈఎస్ క్వార్టర్స్‌లో నాలుగో అంతస్తులో రాడ్‌బెండ్ పనులు చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆర్కే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మంగళవారం ఉదయం కుటుంబీకుల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుని సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలోని దివ్యజ్యోతి భవనంలో ప్రజాపిత బ్రహ్మకుమారీ సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండరును అగనంపూడి జోనల్ కమిషనర్ మనీషా త్రిపాఠి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజలందరికీ శుభం కలగాలని కోరారు. జోనల్ కమిషనర్‌తో పాటు ఏపీ ఈపీడీసీఎల్ డీఈ కె.ప్రసన్నరాణిలను బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులు రామకోటి, రాజు, రాములు ఘనంగా సత్కరించారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మనీషా త్రిపాఠి తదితరులు

తెదేపా బలోపేతానికి కార్యకర్తల కృషి

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : క్షేత్రస్థాయిలో తెదేపా బలోపేతానికి కార్యకర్తలే కీలకమని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన ఉత్తమ కార్యకర్తలను మంగళవారం గోపాలపట్నంలోని సుకన్య కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్కరించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పంపించిన ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు తెదేపా ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాపు జోగికి ఉత్తమ కార్యకర్తగా ప్రశంసాపత్రాన్ని గణబాబు తన పార్టీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాడి వెంకటరమేశ్, బొమ్మిడి రమణ, ఎస్.రాజశేఖర్, జి.చిన్నా, వార్డు తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, మహిళలు పాల్గొన్నారు.

ఏడాదిన్నరకాలంగా సుపరిపాలన..: ఏడాదిన్నరలో పశ్చిమంలో సుపరిపాలన అందిందని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. మంగళవారం గోపాలపట్నంలోని ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో సుమారు రూ.450 కోట్ల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. జీవో 30 ప్రకారం 5 వేలమందికి ఉచిత పట్టాలను లబ్ధిదారులకు అందించామన్నారు. ఎల్జీ పాలిమర్స్ బాధిత గ్రామాలకు పరిహారం ఇప్పించామని తెలిపారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న కార్యకర్తలతో ఎమ్మెల్యే గణబాబు

సమన్వయంతో తీరభద్రత సాకారం

కోస్టుగార్డు ఏడీజీ డాన్ని మిఖాయిల్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఈఎన్‌సీ సీఎస్ వైస్ అడ్మిరల్ సుశీల్‌మీనన్

సింధియా, న్యూస్‌టుడే: ఉమ్మడి వ్యవస్థల సమన్వయంతో తీరప్రాంత భద్రత సాకారం కాగలదని ఈస్టర్న్ నేవల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్ అన్నారు. ఈనెల 29న ఈఎన్‌సీ కమాండ్ కార్యాలయంలో కోస్టుగార్డు, నేవీ అధికారుల సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రాంతీయ మారిటైం రక్షణ సంబంధిత అంశాలపై నిరంతరం ఉమ్మడి నిర్ణయాలకు కట్టుబడి పరస్పరం సహకారం ఇచ్చిపుచ్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉమ్మడి సమావేశంలో కోస్టుగార్డు (ఈస్టర్న్ సీబోర్డు) అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాన్ని మిఖాయిల్, ఇతర అధికారులు తమ ఆలోచనలను పంచుకున్నారు. ఉమ్మడి సమావేశంలో నేవీ, కోస్టుగార్డు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

వాంబేకాలనీలో శేషశయనస్వామి

మాజీ సైనికుల కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న గణబాబు

ఉక్కునగరంలో..

జాబిలిహిల్స్ కాలనీలో..

వుడాకాలనీలో..

ముక్కోటి.. తరించే భక్తకోటి

కిక్కిరిసిన వేంకటేశ్వరస్వామి ఆలయాలు

చందన అలంకరణలో స్వామి వారు

గాజువాక, పెదగంట్యాడ, ఉక్కునగరం, సింధియా, గోపాలపట్నం, మల్కాపురం, అక్కిరెడ్డిపాలెం, అగనంపూడి, కరాస, కూర్మన్నపాలెం న్యూస్‌టుడే: పవిత్ర ముక్కోటి ఏకాదశి సందర్భంగా గాజువాక, పశ్చిమ నియోజకవర్గాల్లో మంగళవారం పలుచోట్ల శ్రీవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేంకటేశ్వరస్వామి ఆలయాల వద్ద పూజలకు భక్తులు పోటెత్తారు. వుడాకాలనీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, చట్టివానిపాలెం, హౌసింగ్ బోర్డుకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిరుమల బాలాజీ ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాటం

కొత్తపాలెంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

కూర్మన్నపాలెంలో..

కంచరపాలెం బీఆర్టీఎస్ రహదారిపై..



ఈనాడు విజయనగరం

బుధవారం డిసెంబరు 31, 2025 5

న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

డ్రైవింగ్ స్కూల్స్ డేంజర్ బెల్స్

జిల్లాలోని ప్రైవేటు డ్రైవింగ్ స్కూళ్లు నిబంధనలు పాటించడం లేదు. ఎక్కడికక్కడే ఏర్పాటు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడం, వినియోగదారులతో కొందరి దురుసు ప్రవర్తన, అధిక వసూళ్లపై వచ్చిన ఫిర్యాదులతో ఎట్టకేలకు అధికారులు రంగంలోకి దిగారు. ఇటీవల తనిఖీలు చేపట్టారు. ఉన్నవాటిల్లో సగం మేర విరుద్ధంగా నడుస్తున్నాయని తేల్చారు.

విజయనగరంలోని ఓ డ్రైవింగ్ స్కూల్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

నిబంధనలు పాటించని 15 కేంద్రాలపై చర్యలు

ప్రస్తుతం ఇలా..

★ జిల్లావ్యాప్తంగా 27 వరకు కేంద్రాలున్నాయి. ★ ఇటీవల జరిగిన దాడుల్లో మూడింటిని రద్దు చేశారు. మరో 12 కేంద్రాల లైసెన్సులను సస్పెండ్ చేశారు. వీటిల్లో పూర్తిస్థాయిలో శిక్షణ గదుల్లేవు. ఒకటి, రెండున్నా వాటిలో కార్యాలయాలు నడుపుతున్నారు. ★ అర్హతల్లేని శిక్షకులు కొనసాగుతున్నారు. కొన్నేళ్లుగా వారే తర్ఫీదు ఇస్తున్నారు. ★ యంత్రాలు, పరికరాలు కానరావడం లేదు. ★ ఒక్క కేంద్రానికీ విశాలమైన ప్రాంగణం లేదు. జాతీయ రహదారులు, గ్రామీణ దారుల్లో వెళ్తున్నారు. ★ అన్నిచోట్లా పాత వాహనాలే ఉన్నాయి. ★ నిబంధనలు పాటించని 15 కేంద్రాలపై చర్యలు.

★ నగరానికి చెందిన ఇద్దరు యువకులు ఓ శిక్షణ కేంద్రానికి వెళ్లారు. నెలకు రూ.4 వేలతో పాటు అదనంగా మరో రూ.5 వేలు కడితే లైసెన్సు కూడా వచ్చేలా చేస్తామని యజమాని తెలిపాడు. వద్దని చెబితే.. రెండూ కలిపి తీసుకోవాలని పట్టుబట్టాడు. ఎక్కడికెళ్లినా అంతేనని పేర్కొనడంతో తప్పక శిక్షణ తీసుకున్నారు

నిబంధనలు ఇలా..

● పాఠశాల నిర్వహించేవారికి విశాలమైన ప్రాంగణాలుండాలి. నాలుగు చక్రాలైతే ఎకరా స్థలం తప్పనిసరి. ప్రభుత్వ గుర్తింపు అవసరం. శిక్షకుడు కనీసం డిప్లొమా కానీ, చోదక రంగంలో అయిదేళ్ల అనుభవం ఉంటేనే లైసెన్సు మంజూరు చేస్తారు.

● ట్రేడ్ మార్కు నమోదు చేసుకోవాలి. ఎంఎస్ఎంఈ, బీమా పాలసీ, పాన్, టాన్‌లతో పాటు సంబంధిత ఆర్టీవో నుంచి డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ లైసెన్సు పొందాలి.

● తరగతుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలి. ముందుగా వారం పాటు తరగతులు నిర్వహించాలి. థియరీ కోసం కనీసం 8 గంటలైనా కేటాయించాలి.

● క్లచ్, బ్రేక్, యాక్సిలరేటర్.. తదితరాలను ఎలా ఉపయోగించాలో నేర్పించాలి. శిక్షణ తరగతుల్లో వాటిని చూపాలి. రోడ్డు నిబంధనలు, సంకేతాలు, సైన్ బోర్డులపై అవగాహన తప్పనిసరి.

నచ్చినట్లు రుసుములు.. కొన్ని కేంద్రాల నిర్వాహకులు లైసెన్సులు ఇప్పిస్తామంటూ అదనంగా నగదు వసూలు చేస్తున్నారు. ఆర్టీవో నిర్ణయించిన ప్రకారం శిక్షణ సొమ్ము వసూలు చేయాలి. కానీ నచ్చినట్లు తీసుకుంటున్నారు. ఇకనుంచి ఆ పరిస్థితి లేకుండా చూస్తామని రవాణాశాఖ ఉప కమిషనర్ మణికుమార్ తెలిపారు. నిబంధనలు పాటిస్తేనే లైసెన్సులు పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. రోడ్ల పక్కన నడుపుతున్నవారు, గదులు, యంత్రాలు లేనివారు తప్పనిసరిగా అన్నీ సమకూర్చుకోవాలని చెప్పారు.

న్యూస్‌టుడే, రాజాం, మయూరి కూడలి

ఒక రోజు ముందే పండగ

నేడు పింఛన్ల పంపిణీ

నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ సందర్భంగా ప్రభుత్వం ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం పంపిణీ చేయనుంది. అవసరమైన నిధులను సచివాలయాల వారీగా సమకూర్చింది. జిల్లాలో వార్డు, గ్రామ సచివాలయాలు కలిపి 626 ఉన్నాయి. విజయనగరం నగర పాలిక, రాజాం, బొబ్బిలి, నెల్లిమర్ల పట్టణాలతో పాటు 27 మండలాలకు 2,71,697 మందికి రూ.116.26 కోట్లు పంపిణీ చేయనున్నారు. బుధవారం ఒక్క రోజులోనే పంపిణీ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసపాణి తెలిపారు.

నియోజకవర్గం	అర్హులు	లబ్ధి (రూ.కోట్లలో)
బొబ్బిలి	42,032	18.15
ఎస్.కోట	40,544	17.13
గజపతినగరం	39,518	16.68
రాజాం	38,412	16.44
నెల్లిమర్ల	38,104	16.33
చీపురుపల్లి	37,184	16.00
విజయనగరం	28,527	12.41
మెంటాడ (సాలూరు నియోజకవర్గం)	7,376	3.12

ఉపాధికి ప్రోత్సాహం

విజయనగరం మయూరి కూడలి: స్వయం ఉపాధికి తగిన ప్రోత్సాహం అందిస్తామని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. సీడాప్, డీఆర్డీఏ ఆధ్వర్యంలో డీడీయూ- జీకేవై ద్వారా కంప్యూటర్ విభాగంలో తర్ఫీదు పొందిన వారికి మంగళవారం విజయనగరంలోని టీటీడీసీ మహిళా ప్రాంగణంలో ధ్రువీకరణ పత్రాలు అందించారు. పలు సంస్థల్లో కొలువులు సాధించిన వారికి నియామకపత్రాలిచ్చారు.

క్రికెట్.. ఇదిగో వికెట్

న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట: సిక్సర్లు, ఫోర్లతో బ్యాట్‌ను ఝుళిపించింది కొందరు.. బుల్లెట్ల మాదిరి బంతులు వేసి వికెట్లు తీసింది మరికొందరు.. విజయమే లక్ష్యంగా యువతరం శ్రమించింది. 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో సందడిది. - వివరాలు 6లో

గిరి.. భక్తజన సిరి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం గిరిప్రదక్షిణ జరిగింది. ఉదయం 9 గంటలకు నీలాచలం కొండ వద్ద మెట్లోత్సవం, గిరిప్రదక్షిణను ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, అదితి విజయలక్ష్మి గజపతిరాజు ప్రారంభించారు. గిరి శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈవో వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

వెంకటేశం.. వైకుంఠవాసం

వైకుంఠవాసుడి ఉత్తరద్వార దర్శనానికి జిల్లావ్యాప్తంగా వైష్ణవ ఆలయాలకు భక్తులు మంగళవారం పోటెత్తారు. విజయనగరం వివేకానంద కాలనీలో పుష్పాలంకరణలో శ్రీదేవి, భూదేవి, సమేత వేంకటేశ్వరస్వామి ఇలా దర్శనమిచ్చారు. – న్యూస్‌టుడే, విజయనగరం ఉడా కాలనీ

రాజాం పట్టణంలోని పాలకొండ రహదారి

కథనాలు 2025 కదిలెను రూ.కోట్ల పనులు

పడుతూలేస్తూ సాగిన ప్రయాణాల నుంచి చోదకులకు ఉపశమనం.. గిరి శిఖరాల్లో తప్పిన డోలీ మోతలు.. సాకారమైన వారధులు .. ప్రజాపక్షమే పరమావధిగా నిత్యం అక్షర క్రతువు సాగించే 'ఈనాడు' 2025లో జిల్లాలో పలు ప్రధాన సమస్యలు కళ్లకు కడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులను కదిలించింది. రూ.కోట్ల ఖర్చుతో కూడుకున్న పనులకు నెలల వ్యవధిలో పరిష్కారం చూపి ఏళ్లుగా ప్రజలు పడుతున్న కష్టాలను దూరం చేసేందుకు తనవంతు ప్రయత్నం చేసింది.

న్యూస్‌టుడే, బొబ్బిలి, రాజాం, సంతకవిటి, శృంగవరపుకోట, జామి, గరివిడి, గజపతినగరం

● వైకాపా ప్రభుత్వ హయాంలో వేగావతి నదిపై భోజరాజపురం వద్ద **రూ.15 కోట్లతో** మంజూరు చేసిన వంతెన పునాదుల దశలోనే ఆగిపోయింది. సమస్యను వరుస కథనాలతో 'ఈనాడు' కళ్లకు కట్టడంతో కూటమి ప్రభుత్వం స్పందించి, నిర్మాణం వేగవంతం చేసింది.

● బొబ్బిలి- తెర్లాం, ఉత్తరావల్లి- బొబ్బిలి(వయా రామభద్రపురం) రహదారులకు **రూ. 4.5 కోట్ల** చొప్పున నిధులు విడుదల చేయడంతో తారు రోడ్డు మరమ్మతుల పనులు జరుగుతున్నాయి.

● పారాది వద్ద వేగావతి నదిపై నూతన వంతెనకు **రూ.13.40 కోట్లు** మంజూరు కావడంతో పనులు ప్రారంభమై జోరుగా జరుగుతున్నాయి. సుమారు 60 శాతం పైగా పనులు పూర్తయ్యాయి.

● రాజాం పట్టణంలో బొబ్బిలి కూడలి వరకు **రూ.20 కోట్లతో** రహదారి పనులు చేపట్టాల్సి ఉండగా, వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి చెల్లించక పోవడంతో గుత్తేదారుకు రూ.6 కోట్ల వరకు బకాయి పడింది. 'ఈనాడు' వరుస కథనాలతో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ స్పందించారు. గుత్తేదారు బకాయిలు మంజూరు చేయించారు. రెండు రహదారులు 80 అడుగుల వెడల్పున సువిశాలంగా అద్దంలా తీర్చిదిద్దారు.

● 2022లో రూ.87 కోట్ల అంచనా వ్యయంతో సంతకవిటి మండలం వాల్తేరు-శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం ఇసుకలపేట గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన పనులు మొదలు పెట్టారు. రూ.12 కోట్లు బిల్లు చెల్లింపులు చేయక పోవడంతో 2023లో వంతెన పనులను గుత్తేదారు నిలిపేశారు. పనులను పట్టాలెక్కించేందుకు 'ఈనాడు' నడుంకట్టింది. వరుస కథనాలతో వెంటబడింది. **రూ.12 కోట్లు** బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. వంతెన పనుల్లో మళ్లీ కదలిక వచ్చింది. దీంతో 40 గ్రామాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

● చీపురుపల్లి నుంచి గర్భాం వెళ్లేందుకు 14 కి.మీ రహదారి నిర్మాణానికి **రూ.8.76 కోట్లుతో** చేపట్టిన పనులు 2024 జులైలో నిలిపివేయడంపై కథనాలు ప్రచురించడంతో కూటమి ప్రభుత్వం స్పందించి పనులు పూర్తిచేసింది.

● ఎస్.కోట నియోజకవర్గంలో మూలబొడ్డవర పంచాయతీ గిరిశిఖర చిట్టంపాడు గ్రామానికి రహదారి సౌకర్యం లేక ఆరు నెలల వ్యవధిలో ముగ్గురు మృతి చెందడంపై వరుస కథనాలు వెలువడడంతో కూటమి ప్రభుత్వం స్పందించి **రూ.11.30కోట్లు** మంజూరు చేసింది.

● శృంగవరపుకోట గిరిశిఖర రేగపుణ్యగిరికి రహదారి సౌకర్యం లేక డోలీ కట్టి గర్భిణిని మోసుకువస్తుండగా మార్గమధ్యలో ప్రసవం జరిగింది. దీంతో పాటు వేపాడ మండలం మారిక గిరిశిఖర గ్రామం రహదారి విషయంపై వెలువడిన కథనంపై ఎమ్మెల్యే లలితకుమారి స్పందించారు. రేగపుణ్యగిరికి **రూ.4కోట్లు**, మారికకు **రూ.7కోట్లు** నిధులు మంజూరయ్యారు. ● జామి మండలంలో శాశనాపల్లి-పెదవేమలి మధ్యలో వంతెన లేక ఇబ్బందులపై 'ఈనాడు' కథనాలకు స్పందించి మంత్రి కొండపల్లి **రూ.6 కోట్లు** మంజూరు చేయించారు. ● గరివిడి నుంచి గర్భాం వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతోమూడు మండలాలకు చెందిన ప్రజలు పడుతున్న ఇబ్బందులపై జూన్, జులై, ఆగస్టు నెలల్లో పలుమార్లు కథనాలు ప్రచురించడంతో **రూ.3 కోట్లు** మంజూరయ్యాయి. ● దత్తిరాజేరు మండలం పెదమానాపురం ఆర్వోబీ పనులపై ఇచ్చిన కథనాలపై స్పందించి **రూ.40 కోట్లతో** వంతెన పూర్తిచేశారు.

పరిశ్రమించేలా.. నైపుణ్యం సాధించేలా..

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఉపకులపతి, రిజిస్ట్రార్, సంస్థ ప్రతినిధులు

పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కల్పించే లక్ష్యంగా జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం, బెంగళూరుకు చెందిన ఎంఎస్ఏఆర్‌టీ ల్యాబ్స్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. విజయనగరంలోని విద్యాలయంలో మంగళవారం వర్సిటీ ఉపకులపతి వి.వి.సుబ్బారావు, రిజిస్ట్రార్ జి.జయసుమ, సంస్థ వ్యవస్థాపకుడు డా.కృష్ణకాంత్ పత్రాలను మార్చుకున్నారు. విద్యార్థులకు వీఎల్ఎస్ఐ చిప్ డిజైన్, సెమీకండక్టర్ టెక్నాలజీ, ఆధునిక ఎలక్ట్రానిక్స్.. తదితర విభాగాల్లో శిక్షణ కార్యక్రమాలు, కార్యశాలలు, సర్టిఫికేషన్ కోర్సులు, పరిశోధన కార్యకలాపాలు నిర్వహించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఉపకులపతి సుబ్బారావు అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. – న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి

మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్, చిత్రంలో ఏఎస్పీ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది సంక్షేమానికి అన్నివిధాలా కృషి చేస్తున్నట్లు ఎస్పీ దామోదర్ అన్నారు. ఇందులో భాగంగానే జిల్లా పోలీసు ఉద్యోగుల క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం నగరంలోని కార్యాలయంలో నిర్వహించిన సొసైటీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పిల్లల చదువులు, వివాహాలు, గృహ నిర్మాణాలు, మరమ్మతులు, అత్యవసర వైద్య ఖర్చుల కోసం తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. షేర్ క్యాపిటల్, డిపాజిట్లపై త్వరలో వడ్డీ జమ చేస్తామని ప్రకటించారు. సభ్యత్వం, సర్వీసు ఆధారంగా వ్యక్తిగత రుణంగా రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలు, వివాహాలకైతే రూ.8 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్‌లో ఎక్కువ మార్కులు వస్తే ఉపకార వేతనాలు అందిస్తున్నామన్నారు. త్వరలో సొసైటీకి భవనం నిర్మిస్తామని వెల్లడించారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఏఆర్ డీఎస్పీ ఇ.కోటిరెడ్డి, ఎస్బీ సీఐలు ఏవీ.లీలారావు, ఎస్.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం మండవకురిటి సచివాలయంలో రూ.50 వేల పింఛను నగదు మాయమైన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జనవరి నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒక రోజు ముందే పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

రూ.50 వేలు పింఛన్ల సొమ్ము మాయం

ఘటనపై పలు అనుమానాలు

దీంతో బ్యాంకుల నుంచి నగదు తీసుకొచ్చి భద్రపర్చుకునేందుకు సిద్ధమయ్యారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి పి.సురేష్ కుమార్ రూ.33.45 లక్షల చెక్కును వెల్ఫేర్ అసిస్టెంట్ హరిబాబుకు ఇచ్చారు. ఆయన ఆరోగ్యం బాగోలేదని సంబంధిత చెక్కును సచివాలయ సర్వేయర్ పి.కాంతారావుకు ఇచ్చారు. ఆయన సిరిపురం యూనియన్ బ్యాంకు నుంచి నగదు తీసుకొచ్చి పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. కార్యదర్శి డబ్బులను సిబ్బందికి పంపిణీ చేసే సమయంలో రూ.50 వేలు తక్కువగా ఉందని గుర్తించారు. అప్పటికే ఇద్దరు సిబ్బందికి ఇచ్చేసిన నగదు కూడా వెనక్కి తీసుకున్నారు. అయినా లెక్క సరిపోలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సచివాలయానికి వెళ్లి దర్యాప్తు చేశారు. నగదు బాధ్యత సచివాలయ సిబ్బందిదేనని ఎంపీడీవో కె.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. బ్యాంకు నుంచి తీసుకొచ్చిన సమయంలో మాయమైందా.. తీసుకొచ్చాక మాయమైందా అనేది తేలాల్సి ఉంది.

మత్స్యకార సంఘం ఎన్నికల్లో కూటమి ఘన విజయం.. 6లో

రైతులూ టార్పాలిన్లు వచ్చాయి..

● జిల్లాకు **2,600** కేటాయింపు

బొబ్బిలి, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతుల ఇబ్బందులు తీర్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. పంటలు ఆరబెట్టుకునేందుకు టార్పాలిన్లు అందజేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లాకు 2,600 టార్పాలిన్లు కేటాయించారు. జిల్లాలోని 8 మార్కెట్ కమిటీలకు వీటిని చేరవేశారు. కమిటీల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు తరలించనున్నారు. కావాల్సిన రైతులు ఆర్ఎస్‌కేలకు వెళ్లి తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించారు. అవసరాలు తీరాక మళ్లీ రైతుసేవా కేంద్రాలకు అప్పగించాల్సి ఉంటుంది. మార్కెట్ కమిటీ నిధులతో పౌరసరఫరాల అధికారులు వీటిని కొనుగోలు చేశారు.

గతంలో ఇలా..

గత ప్రభుత్వం హయాంలో సరఫరా చేసిన టార్పాలిన్లకు లెక్కలు లేవు. అవసరాలు తీరాక కమిటీలకు చేర్చలేదు. కొంతమంది రైతులు తీసుకెళ్లినా మళ్లీ అప్పగించక లెక్కలు తేలలేదు. చాలావరకు పాడయ్యాయని చెప్పడంతో అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి. అలాంటి పరిస్థితులు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోనున్నారు. అవసరమైన రైతులకు అందిస్తామని మార్కెటింగ్ శాఖ జిల్లా సహాయక సంచాలకుడు రవికిరణ్ తెలిపారు.

చింతపల్లి తీరంలో మృతిచెందిన తాబేళ్లు

అయ్యో.. ఆలివ్‌రిడ్లే

అరుదైన ఆలివ్ రిడ్లే తాబేళ్లు చనిపోతున్నాయి. జిల్లాలోని తీర ప్రాంత మండలాలైన పూసపాటిరేగ, భోగాపురంలోని చింతపల్లి, పులిగెడ్డ, ముక్కాం, కంచేరు తీరాలకు పదుల సంఖ్యలో మృత తాబేళ్లు కొట్టుకొస్తున్నాయి. ఏటా అక్టోబరు నుంచి జనవరి వరకు తీరాల్లోని ఇసుక తిన్నెల్లో గుడ్లు పెట్టేందుకు కిలోమీటర్లు దాటి వస్తాయి. ఈ క్రమంలో పరిశ్రమ వ్యర్థాలు, బోట్ల పంకాలు తగిలి.. వలలకు చిక్కి మృత్యువాత పడుతున్నాయి. దీనిపై డివిజన్ అటవీశాఖ అధికారి మధుమోహన్ మాట్లాడుతూ మృతిచెందిన రిడ్లేలను పూడ్చిపెడుతున్నామన్నారు. గుడ్లు పెట్టడానికి వచ్చే సమయంలో సంరక్షణ చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పూసపాటిరేగ

రాష్ట్రస్థాయి కౌశల్ విజేతలకు అభినందన

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయంలో ఈనెల 26 నుంచి రెండురోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో జిల్లాకు చెందిన ఎ. సాయి వైష్ణవి, డి.తనుశ్రీ, జి.భార్గవి, సీహెచ్.సూర్యప్రకాష్ ప్రతిభ చూపారు. మంగళవారం వీరిని డీఈవో మాణిక్యం నాయుడు విజయనగరంలో అభినందించారు. గైడ్ ఉపాధ్యాయులుగా కె.సుబ్రహ్మణ్యం, ఎస్.బంగారయ్య, కె.సూర్యప్రభ, జీబీ మురళీకృష్ణ ఉన్నారు.

(c) eenadu

ఈఎస్ఎల్ విజేతలు జీసీఎస్ఆర్, ఎంవీజీఆర్

- యువతుల విభాగంలో సీతం జట్టు సత్తా
- ముగిసిన 'ఈనాడు' ఛాంపియన్‌షిప్ పోటీలు

టాస్ వేస్తున్న ఆశ డెంటల్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ సుష్మ, డాక్టర్ దినేష్ మాథూర్

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: విజయనగరం వేదికగా వారం పాటు ఉత్కంఠగా సాగిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్- ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు యువకుల జూనియర్స్, సీనియర్స్, యువతుల విభాగాల్లో ఆరు జట్లు ఫైనల్స్‌లో తలపడ్డాయి. ముందుగా ఆశ డెంటల్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ సుష్మ, డాక్టర్ దినేష్ మాథూర్ టాస్ వేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మూడు మ్యాచ్‌లు ఆద్యంతం అలరించాయి. జీసీఎస్ఆర్(రాజాం), ఎంవీజీఆర్(చింతలవలస), సీతం(విజయనగరం) కళాశాలల జట్లు జయకేతనం ఎగుర వేసి, ట్రోఫీలను దక్కించుకున్నాయి. శ్రీచైతన్య(రామన్‌భవన్-విజయనగరం), అవంతీస్(భోగాపురం), సత్య(విజయనగరం) కళాశాలల బృందాలు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.

SUKHIBHAVA Hospitals CARING FOR LIVES 17-15-90, Jonnaguddi Road, Beside Reliance Mall, BALAJI JUNCTION, VIZIANAGARAM AP 535002 Contact : 7901224433

ఓటమే గెలుపునకు పునాది..

ముగింపు కార్యక్రమానికి హాజరైన చింతలవలస 5వ బెటాలియన్ కమాండెంట్ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటమే గెలుపునకు పునాది అన్నారు. బృందంగా ముందుకెళితే ఎక్కడైనా విజయం సాధ్యమన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చెప్పారు. ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్న 'ఈనాడు' యాజమాన్యం, సహకరిస్తున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. యంగ్ ఇండియా స్థాపనకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డీజీఎం రావుల రవీంద్ర అన్నారు. క్రికెట్ సంఘం జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజుతో కలిసి విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందించారు. త్వరలో జోనల్, రాష్ట్రస్థాయి పోటీలు కూడా జరుగుతాయని 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి చెప్పారు. రాష్ట్రస్థాయిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్‌కు ఎంపికైతే ద్విచక్ర వాహనాలు అందిస్తామని వెల్లడించారు. క్రికెట్ సంఘం ప్రతినిధులు నాయుడు, శేఖర్, మృత్యుంజయ, కృష్ణవేణి, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ సభ్యులు హేమంత్, బాలు, సుఖీభవ ఆసుపత్రి సిబ్బంది సేవలు అందించారు.

EENADU SPORTS LEAGUE 2025

సీతం ఇంజినీరింగ్ కళాశాల జట్టుకు ట్రోఫీ అందిస్తున్న కమాండెంట్ రవిశంకర్‌రెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డీజీఎం రావుల రవీంద్ర, 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి ఎస్.కె.వలి

అతిథుల నుంచి ట్రోఫీ అందుకుంటున్న జీసీఎస్ఆర్ కళాశాల క్రీడాకారులు

సీతం జయకేతనం

యువతుల విభాగంలో సీతం ఇంజినీరింగ్ కళాశాల(గాజులరేగ), సత్య డిగ్రీ కళాశాల(విజయనగరం) జట్లు ఫైనల్స్‌లో తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన సత్య క్రీడాకారిణులు 25 పరుగులు మాత్రమే చేశారు. అనంతరం బరిలోకి దిగిన సీతం జట్టు 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి, ట్రోఫీ గెలిచింది.

రన్నర్స్: సత్య డిగ్రీ కళాశాల బృందం

జీసీఎస్ఆర్ ప్రతిభ..

జూనియర్స్ విభాగంలో టాస్ గెలిచిన జీసీఎస్ఆర్ కళాశాల(జీఎంఆర్- రాజాం) జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల(రామన్‌భవన్-విజయనగరం) క్రీడాకారులు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 64 పరుగులు చేశారు. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన జీసీఎస్ఆర్ బృందం వికెట్లేమీ కోల్పోకుండానే లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్లు అజయ్‌రెడ్డి 17 బంతుల్లో 19, చరణ్ 20 బంతుల్లో 35 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించారు. చరణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ద్వితీయస్థానంలో నిలిచిన శ్రీచైతన్య జట్టు

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ట్రోఫీ అందుకుంటున్న ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

ఎంవీజీఆర్ మెరుపులు

సీనియర్స్ విభాగంలో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల(చింతలవలస) జట్టు నిర్ణీత ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 102 పరుగుల భారీ స్కోరు చేసింది. జగదీష్ రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 33 బంతుల్లో 48 పరుగులు చేసి, నాటౌట్‌గా నిలిచాడు. డేవిడ్(19 బంతుల్లో 29) సహకారం అందించాడు. అనంతరం బరిలోకి దిగిన అవంతీస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీ(భోగాపురం) వరుసగా వికెట్లు కోల్పోయి 55 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఎంవీజీఆర్‌కు ట్రోఫీ దక్కింది. జగదీష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

క్లీన్ బౌల్డ్ అయిన క్రీడాకారుడు..

లెగ్ స్పిన్నర్..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

ఎం.చరణ్

జి.జగదీష్

రెండో స్థానం సాధించిన అవంతీస్ జట్టు సభ్యులు

చిరుధాన్యాలతో ఆరోగ్యభాగ్యం

మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త పాత్రో

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిఒక్కరూ చిరుధాన్యాలను వినియోగించాలని విజయనగరంలోని వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త టీఎస్ఎస్‌కె.పాత్రో సూచించారు. మంగళవారం స్థానిక కేంద్రంలో పరిశోధనా స్థానం, సబల ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యశాలలో మాట్లాడారు. సాగు, ఉత్పాదకత, భూసారం, ఆరోగ్య సంరక్షణపై రైతులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి, వ్యాపారాలు ప్రారంభించాలన్నారు. చిరుధాన్యాలకు సంబంధించిన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సబల సంస్థ అధ్యక్షురాలు ఎం.సరస్వతి కోరారు. శుద్ధి యంత్రాలు సమకూర్చితే ప్రాసెసింగ్ ప్రక్రియ వేగవంతమవుతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు ఎన్.అనురాధ, వై.సంధ్యారాణి, యు.త్రివేణి, ఎం.స్వాతి, ఎం.త్రివేణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డ్రోన్ ద్వారా పురుగు మందు పిచికారీ విధానాన్ని వ్యవసాయ క్షేత్రంలో వివరించారు.

బొబ్బిలి రథోత్సవాన్ని పునఃప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

రథం చిత్రపటాన్ని చూపుతున్న బేబినాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి వేణుగోపాలుడి రథోత్సవాన్ని పునః ప్రారంభించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తల వారసుడు, ఎమ్మెల్యే బేబినాయన వెల్లడించారు. మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1930కి ముందు పూర్వీకులు దీపావళి రోజున స్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించేవారన్నారు. అప్పట్లో రాజుల ఆధ్వర్యంలో జరిగేదని, దీంతో స్వాతంత్ర్యోద్యమ సమయంలో బొబ్బిలి కూడలిలో జరిగిన ఓ సభకు హాజరైన జవహర్‌లాల్ నెహ్రూ నిలిపివేశారన్నారు. ఇటీవల చిన జీయర్ స్వామి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా.. మళ్లీ ప్రారంభించాలని సూచించారన్నారు. రథం తయారీకి రూ.40 లక్షల వరకు ఖర్చవుతుందని శిల్పులు తెలిపారని, భక్తులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా విరాళాలు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 27 అడుగుల ఎత్తుతో దీపావళి నాటికి సిద్ధం చేస్తామన్నారు. ఈవో లక్ష్మణరావు పాల్గొన్నారు.

బస్తా మార్చమన్నాడని అన్నదాతపై దాడి

బలిజిపేట: చిరిగిన బస్తాను మార్చాలని కోరినందుకు ఓ రైతుపై దాడి జరిగిన ఘటన బలిజిపేట మండలంలో జరిగింది. అజ్జాడ రైతు సేవా కేంద్రంలో కె.శంకరరావు యూరియా బస్తా కొన్నారు. రంధ్రం ఉండటంతో మార్చాలని అడిగారు. ఇంతలో స్థానికుడు సీహెచ్.రవి వచ్చి.. ఏ బస్తా ఇస్తే అదే పట్టుకెళ్లని గదమాయించాడు. 'మధ్యలో నీకెందుకు' అని బాధితుడు అనడంతో దాడి చేశాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్
విశాఖ డెయిరీ, విశాఖపట్నం
విశాఖ డెయిరీ పరిధిలో గల వివిధ గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలకు ఒక గది మరియు వరండాతో (4.11 Mtr x 6.47 Mtrs) RCC స్లాబ్ భవనము నిర్మించుటకు GST కలిగిన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరడమైనది. వివరములకు www.visakhadairy.com ను సందర్శించగలరు. Ph: 0891-2517230/2517290 - Ext.No. 36
మేనేజింగ్ డైరెక్టర్

మత్స్యకార సంఘం ఎన్నికల్లో కూటమి ఘన విజయం

- పదిహేనేళ్ల తరువాత పగ్గాలు
- బొత్స అనుచరులకు షాక్

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, అర్బన్

ఉమ్మడి జిల్లా మత్స్యకార సహకార సంఘం పాలక మండలి ఎన్నికల్లో కూటమి నాయకులు రికార్డు విజయం సాధించారు. సుమారు పదిహేనేళ్ల తరువాత అధికారం మారింది. కొన్నేళ్లుగా సీట్లు వదలని బొత్స అనుచరులను సభ్యులంతా గద్దె దించారు. దీంతో కొత్త పాలక మండలి కొలువుదీరనుంది.

ఒక్కరే గైర్హాజరు..

విజయనగరంలోని ఆక్వాల్యాబ్‌లో మంగళవారం ఉదయం నామినేషన్లను స్వీకరించారు. ఉప సంహరణ, పరిశీలన అనంతరం ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో పెట్టారు. మధ్యాహ్నం 3 గంటలకు చేతులెత్తే విధానంలో ఎన్నికలు నిర్వహించారు. 66 సహకార సంఘాల అధ్యక్షుల్లో 65 మంది హాజరయ్యారు. వీరంతా ముందుగా డైరెక్టర్లను, అనంతరం వారిలో నుంచే అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. 57 మంది కూటమికి మద్దతు తెలపగా.. ఆరుగురు మాత్రమే వైకాపా వైపు నిలిచారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

సొసైటీలు	72
నిర్వహణలో లేనివి	03
ఎన్నికలు జరగనివి	03
ఓటింగ్‌కు నమోదు	66
హాజరు	65
కూటమికి మద్దతు	57
వైకాపాకు	06

పాలక మండలి అధ్యక్షుడు పాపారావు, ఉపాధ్యక్షుడు లక్ష్మణరావుకు నియామక పత్రం ఇస్తున్న అధికారులు

ఏళ్ల నుంచి వారే..

గత పదిహేనేళ్ల నుంచి కాంగ్రెస్, వైకాపాకు చెందిన వారే సొసైటీ డైరెక్టర్లుగా, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఉండేవారు. వీరిలో బొత్స అనుచరులే ఎక్కువ. ఆయనకు సంబంధించిన వ్యక్తే అధ్యక్షుడిగా కొనసాగారు. ఈ ఎన్నికల్లో వారంతా ఓటమి పాలయ్యారు. నాటి అధ్యక్ష, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను సభ్యులంతా గద్దె దించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఇది తొలి విజయమని తెదేపా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. రానున్న పోరుకు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తామన్నారు.

విజేతలు వీరే.. 11 డైరెక్టర్ల స్థానాలకు కూటమి నుంచి 11 మంది, వైకాపా నుంచి ముగ్గురు నామినేషన్లు వేశారు. ఓటింగ్ అనంతరం అరజల్ల నరసింహారావు, ఆకేటి ఈశ్వరరావు, కంచి వెంకటరావు, జానా మహేష్, పెద్దశెట్టి గోపి, పొట్నూరు బాల, బెహరా గున్నారావు, పటక సింహాచలం, మేడ అప్పయ్యమ్మ, **సింగిడి పాపారావు**, **లక్ష్మణరావు**ను ఎన్నుకున్నారు. వీరంతా కూటమి సభ్యులే కావడం గమనార్హం.

- నెల్లిమర్ల మండలం సారిపల్లి సొసైటీకి చెందిన పాపారావు అధ్యక్షుడిగా, పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి సొసైటీకి చెందిన లక్ష్మణరావు ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎంఎస్ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఏపీ ఎన్జీజీవో నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన సురేష్, శ్రీధర్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అండ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఏపీఎన్జీజీవో) జిల్లా శాఖనూతన కార్యవర్గం ఎన్నికను మంగళవారం విజయనగరంలోని ఎన్జీవో హోంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎ.సురేష్, కార్యదర్శిగా శ్రీధర్, కోశాధికారిగా చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షురాలిగా ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, బి.రామారావు, ఎల్.తవుడు, కె.బి.శ్రీనివాసరావు, ఎ.ప్రవీణ్, ఎ.ప్రవీణ్‌కుమార్, ఎ.కళావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేష్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కె.రాజు, ఎం.సూర్యనారాయణమూర్తి, కె.రాధిక, ఆర్.సత్యారావు, జి.అనంతరావు, ఆర్.స్వప్న ఎన్నికయ్యారు. కోనసీమ జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.కోట్ల భూమి కబ్జాకు యత్నం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు జరుగుతుండటంతో సమీప మండలాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో ఆక్రమణలకు తెరలేచింది. పూసపాటిరేగ మండలంలోని చోడమ్మ అగ్రహారం రెవెన్యూలో జాతీయ రహదారికి ఆనుకుని సర్వే నంబరు 32-6లోని (ఎల్పీ నంబరు- 555) 1.66 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అద్దెకు ఇచ్చేస్తున్నారు. దీని విలువ సుమారు రూ.15 కోట్ల పైమాటే. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. 'న్యూస్‌టుడే' తహసీల్దార్ ఎన్వీ.రమణ దృష్టికి తీసుకెళ్లగా రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టొద్దని చెప్పామని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పరిశీలిస్తున్న తహసీల్దారు రమణ, అధికారులు

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

బెంగళూరులో ఘటన

సాయిరాం (పాతచిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండగకు ఇంటికి వచ్చేందుకు బెంగళూరులో రైలు ఎక్కిన గుర్ల మండలం గొలగాం గ్రామానికి చెందిన యువకుడు కంది సాయిరాం(26) ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన విశ్వనాథం వ్యవసాయం చేస్తుంటారు. ఈయనకు ఇద్దరు కుమారులు. పెద్దవాడు స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడు సాయిరాం బీటెక్ మధ్యలో ఆపేశాడు. మూడేళ్లుగా బెంగళూరులోని ఓ ఇంటర్నేషనల్ ప్రైవేటు కళాశాలలో ట్యూటర్‌గా పనిచేస్తున్నాడు. స్వగ్రామానికి వచ్చేందుకు సోమవారం రాత్రి రైలు ఎక్కాడు. కొంత దూరం వచ్చాక ప్రమాదవశాత్తూ జారిపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం పోస్టుమార్టం జరిగిందని, మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని బాధితులు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురి అరెస్టు

ఎండాడ(విశాఖపట్నం), న్యూస్‌టుడే: క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు నిందితులను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వారి వివరాల ప్రకారం.. విశాఖ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన బొడ్డపాటి రాజేష్‌బాబు, విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన అదపాక రామకోటేశ్వరరావు, ఉండ్రాళ్ల అప్పలరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
JOBS
REAL ESTATE
PLOT FOR SALE
గమనిక
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

3న చిన జీయర్ స్వామి రాక

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలంలోని సీది గ్రామంలో జనవరి 3న మన్య ప్రగతి, వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో గిరిజనులు, వృద్ధులు, పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరగనుందని మన్య ప్రగతి అధ్యక్షుడు గేదెల జనార్దనరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక ఉపదేశకులు చిన జీయర్ స్వామి హాజరవుతారన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సంక్రాంతి పండగకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

- వికారాబాద్- పార్వతీపురం(07461) ప్రత్యేక రైలు జనవరి 9, 11వ తేదీల్లో వికారాబాద్‌లో రాత్రి 8.30 గంటలకు బయలుదేరి 12 వ తేదీ మధ్యాహ్నం 2.30కు పార్వతీపురం చేరుకుంటుంది.
- పార్వతీపురం- వికారాబాద్(07462) 10న సాయంత్రం 6.30కు పార్వతీపురంలో బయలుదేరి 11న ఉదయం 11.30కు వికారాబాద్ చేరుకుంటుంది.
- పార్వతీపురం- కాకినాడ టౌన్(07463) ప్రత్యేక రైలు 12న సాయంత్రం 6.30కు పార్వతీపురంలో బయలుదేరి 13న మధ్యాహ్నం ఒంటి గంటకు కాకినాడ పట్టణానికి చేరుతుంది.
- సికింద్రాబాద్- పార్వతీపురం(07464) 8న రాత్రి 10కి సికింద్రాబాద్‌లో బయలుదేరి 9న మధ్యాహ్నం 2.30 గంటలకు పార్వతీపురం చేరుకుంటుంది. అదే రోజు సాయంత్రం 6.30కు ఇక్కడ బయలుదేరి, 10న ఉదయం 10కి సికింద్రాబాద్ చేరుతుంది.

పిల్లల్లోని నైపుణ్యాలను వెలికితీయాలి

విద్యార్థినికి బహుమతి ఇస్తున్న డీఈవో బ్రహ్మాజీ

కొమరాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజన, పోటీతత్వాన్ని పెంపొందించడానికి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ అన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కొమరాడ మండలం అర్తాంలో నిర్వహించిన విక్రాంపురం క్లస్టర్ మేళా విద్యా సదస్సులో మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో ఓ నైపుణ్యం ఉంటుందని, దాన్ని వెలికితీసి ప్రోత్సహిస్తే గురువుల గౌరవం పెరుగుతుందన్నారు. ఈ సదస్సుల్లో క్విజ్, వేమన పద్యాలు, గేయాల ఆలాపనతో పాటు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. దుగ్గి ప్రాథమిక పాఠశాల విద్యార్థి కె.శ్రీశైలం 30 వేమన పద్యాలు చెప్పి ప్రథమ స్థానంలో నిలిచాడు. సర్పంచి జి.శ్రీనివాసరావు, ఉప విద్యాశాఖాధికారి రాజ్‌కుమార్, ఏపీసీ తేజేశ్వరరావు, ఎంఈవోలు నారాయణస్వామి, చినతిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర కళాశాలల పోటీలు

ప్రతిభ చూపిన క్రీడాకారులతో ఉప కులపతి సుబ్బారావు, విశ్వవిద్యాలయం ప్రతినిధులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభమైన అంతర కళాశాలల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. విద్యాలయానికి అనుబంధంగా ఉన్న 18 ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల నుంచి 200 మందికి పైగా అథ్లెట్లు తరలివచ్చి, హోరాహోరీగా తలపడ్డారు. ఈ టోర్నమెంటు ద్వారా విశ్వవిద్యాలయ స్థాయి పోటీలకు ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయడమే ప్రధాన ఉద్దేశమని ఉపకులపతి డా.వి.వి.సుబ్బారావు పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ జి.జయసుమ, ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు ఆర్.రాజేశ్వరరావు, విద్యాలయం క్రీడల సమన్వయకర్త జి.అప్పలనాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో టోమోథెరపీ సేవలు

విశాఖపట్నం(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: విశాఖలోని మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సేవాభావంతో ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎంవీపీ కాలనీలోని ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన రూ.30 కోట్ల విలువైన అత్యాధునిక టోమోథెరపీ రెడిక్సాక్ట్ ఎక్స్-9 వైద్య పరికరాన్ని మంగళవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య పరికరం సహాయంతో క్యాన్సర్ రోగి శరీరంలోని కణితిని గుర్తించి రేడియేషన్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. ఇది వేగవంతమైన ప్రక్రియ కావడంతో ఒక్క రోజులో ఎక్కువ మంది రోగులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ వైద్యవిధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తొలి క్యాన్సర్ ఆసుపత్రి తమదేనన్నారు. ఈ విధానం ద్వారా రక్త, ఎముక మజ్జ క్యాన్సర్లకు సంబంధించి రోజూ కణితి ఏ స్థాయిలో ఉంది, ఇంకా ఎలాంటి చికిత్స అందించాలి తదితర వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

యూనిట్‌ను ప్రారంభిస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్, ఆసుపత్రి వైద్యులు

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

శతశాతం ఫలితాల సాధనే లక్ష్యం

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

రామభద్రపురం, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని డీఈవో మాణిక్యంనాయుడు అన్నారు. మంగళవారం రామభద్రపురం ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చక్కగా చదువుకోవాలన్నారు. గతేడాది 87 శాతం ఉత్తీర్ణత సాధించామని, ఈ ఏడాది శతశాతం సాధించేలా ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో మంగళవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో).. ★ టమాటా: 62 ★ వంకాయలు: 41 ★ దొండ: 42 ★ బీర: 53 ★ బెండ: 55 ★ కాకర: 50 ★ చిక్కుడు: 50 ★ అనపకాయ (ఒకటి): 30 ★ అరటి (జత): 20 ★ మునగ: 100 ★ ఉల్లి: 36 ★ బంగాళదుంపలు: 25 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 120 ★ పచ్చిమిర్చి: 68 ★ క్యాబేజీ: 30/38 – న్యూస్‌టుడే, రాజాం

జనవరి 5న ఎంపీపీ ఎన్నిక

బాడంగి: బాడంగి మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అక్టోబరులో పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో పదవులు తొలగిస్తున్నట్లు ఇటీవల ఉత్తర్వులు వచ్చాయి. ఈ రెండు పదవులకు జనవరి 5న ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ మంగళవారం తెలిపారు. ఎన్నికల అధికారిగా కిరణ్‌కుమార్ వ్యవహరించనున్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

గరివిడి, న్యూస్‌టుడే: పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్. రాఘవులు అన్నారు. మంగళవారం శివరాం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కుల వివక్ష, అంటరానితనం, వృద్ధులు, మైనార్టీ, దళిత, వెనుకబడిన వర్గాల హక్కుల గురించి వివరించారు. ఆర్డీవో సత్యవాణి, చీపురుపల్లి సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ★ చీపురుపల్లి: రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో జీవీ సత్యవాణి అధ్యక్షతన విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. అట్రాసిటీ కేసులపై డీఎస్పీ, సీఐలు, ఎస్సైలు, తహసీల్దార్లతో సమీక్షించారు.

ఆశావహుల జాబితా సిద్ధం చేయాలి

నారాయణరావును సత్కరిస్తున్న నాయకులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆశావహుల జాబితాలు సిద్ధం చేయాలని సిద్ధం చేయాలని నేతలతో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, నీటిపారుదల కార్పొరేషన్ డైరెక్టర్ కోటగిరి నారాయణరావు అన్నారు. మంగళవారం బొబ్బిలి నియోజకవర్గ భాజపా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కూటమిలో పోటీచేయాల్సి ఉన్నందున జాబితాలు ముందుగానే తయారు చేసుకోవాలన్నారు. భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుల్లెల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమకోటి గిరిబాబు, కార్యదర్శి ముగడ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం పాట్లు.. తెర్లాం, న్యూస్‌టుడే: ముక్కజొన్న పంటకు యూరియా వేసేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. మంగళవారం లోచర్ల ఆర్ఎస్‌కేలో ఎరువు పంపిణీ చేశారు. రైతులు అధిక సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. ఎస్సై సాగర్‌బాబు సిబ్బందితో వెళ్లి రైతులకు నచ్చజెప్పారు. ఇంతవరకు మండలంలో 520 టన్నుల యూరియా పంపిణీ చేశామని, రైతులకు అవసరమైతే ఎరువు తీసుకొస్తామని వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు.

లక్ష్యం మరుగున పడేశారు..!

రాజాం నియోజకవర్గంలోని రాజాం, సంతకవిటి, రేగిడి, వంగర మండలాల్లో స్వచ్ఛభారత్‌లో 2016- 17లో 23,875 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 35.87 కోట్లు వెచ్చించింది. వినియోగించకపోవడంతో చుట్టూ తుప్పలతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. తలుపులు ఊడి పాడైపోతున్నాయి. మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరాయి. స్థానికులు ఇంటి సామగ్రి దాచుకోవడానికి, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. చాలావరకు పల్లెల్లో నేటికీ అధ్వాన పరిస్థితులే ఉన్నాయి. ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. అధికారులూ దీనిపై పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఏర్పాటు చేసిన గ్రామాలివే..

సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురం, బొద్దూరు, బిల్లాణి, తలతంపర, హొంజారం, మామిడిపల్లి, సిరిపురం, జావాం.. రాజాం మండలం గుయ్యానవలస, పొగిరి, అమరాం, కంచరాం, దోసరి, పెనుబాక, బొద్దాం.. రేగిడి మండలం తాటిపాడు, చేటాయివలస, లచ్చయ్యవలస, తోకలవలస, లింగావలస, తునివాడ..

న్యూస్‌టుడే– సంతకవిటి, రాజాం గ్రామీణం, రేగిడి, వంగర

గ్రామాలను పరిశుభ్రంగా మార్చేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గతంలో ఇంటింటికీ మరుగుదొడ్లు మంజూరు చేశారు. సొంత స్థలం లేనివారికి గ్రామంలోని ఓ చోట సామూహికంగా నిర్మించి ఇచ్చారు. దీని కోసం రూ. కోట్లలో వెచ్చించారు. కొన్ని ప్రాంతాల్లో నీటి సదుపాయం లేక వినియోగించడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో దూరంగా ఉండడం, ప్రజలకు అవగాహన లేకపోవడం తదితర కారణాలతో నిరుపయోగంగా మారాయి.

రాజాం మండలం గుయ్యానవలసలో మరుగుదొడ్ల దుస్థితి

వంగర మండలం కింజంగి, అరసాడ, జగన్నాథవలస తదితర గ్రామాల్లో ఒకేచోట వందలాది మరుగుదొడ్లు నిర్మించారు. దాదాపు అన్నీ నిరుపయోగంగానే ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వమైనా చర్యలు తీసుకుంటే స్వచ్ఛ గ్రామాల లక్ష్యం నెరవేరుతుంది.

చర్యలు తీసుకుంటాం..

గ్రామాల్లో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పలుమార్లు మండల స్థాయి అధికారులకు ఆదేశించాం. నీటి సదుపాయం లేని చోట్ల సదుపాయం కల్పించాలని చెప్పాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటాం.

– హేమసుందర్, డీడీవో, చీపురుపల్లి

రాజాం నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

మండలం	నిర్మించిన మరుగుదొడ్లు
సంతకవిటి	7,600
రేగిడి	7,825
రాజాం	5,500
వంగర	2,950

భవనం ప్రారంభించేదెన్నడో..?

రేగిడి మండలం దేవుదల కేజీబీవీ కళాశాల భవన నిర్మాణం పూర్తయినా తరగతులు ప్రారంభం కాలేదు. గత ప్రభుత్వ హయాంలో రూ.1.62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం ప్రారంభించారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో మధ్యలోనే ఆపేశారు. ఇటీవల ఇంకో గుత్తేదారుకు అప్పగించడంతో పనులు పూర్తిచేశారు. కొంత మేర బిల్లులు అందకపోవడంతో ప్రారంభానికి నోచుకోవడంలేదు. చర్యలు తీసుకుంటామని జేఈ రమణమూర్తి అన్నారు. – న్యూస్‌టుడే, రేగిడి

కోనేరు.. ఏమిటీ తీరు..?

రాజాం పట్టణంలోని మెంతిపేట కోనేరు పూడికలు, వ్యర్థాలతో అధ్వానంగా ఉంది. రాజాం- చీపురుపల్లి ప్రధాన రహదారిలో ఉన్న ఈ కోనేరులో పలువురు వ్యర్థాలు వేస్తున్నారు. గుర్రపు డెక్క, నాచు పెరిగిపోయాయి. దోమల బెడద అధికమై అనారోగ్యాల బారిన పడుతున్నామని, దుర్వాసన భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి, వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ రామచంద్రరావు అన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

పరిసరాలు ఇలా.. చదివేదెలా.!

గంట్యాడ మండలం నీలావతి గ్రామంలోని పాఠశాల సమీపంలో వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయాయి. దీంతో పాటు బహిరంగ మలవిసర్జన చేస్తుండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తరగతి గదుల తలుపులు మూసివేయాల్సి వస్తోందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. విషయం గంట్యాడ డిప్యూటీ ఎంపీడీవో విజయ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, వ్యర్థాలను తొలగింపజేస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

పింఛను మంజూరు చేయాలి

రాజాం, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణుల్లో 50 ఏళ్లు నిండినవారికి పింఛను మంజూరు చేయాలని ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పసుపురెడ్డి వెంకటరమణ, కొండేటి దుర్గారావు కోరారు. మంగళవారం రాజాం పట్టణంలోని వారపుసంత తోటలో సమావేశం నిర్వహించారు. కొత్త సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. రేడియో ఆర్టిస్టు పత్రం పొందిన సుందరపల్లి రాజేష్, త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాల నిర్వాహకుడు తవిటయ్యను సత్కరించారు. ఉపాధ్యక్షుడు కొమరగిరి వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

పండగ ముందు సరకులు ఇవ్వాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సరకులు సంక్రాంతికి ముందే సరఫరా చేయాలని తహసీల్దారు శ్రీను అన్నారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. బియ్యం, పంచదారతో పాటు రాగులు కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మిగిలిపోయిన స్మార్టు కార్డులు పండగకు వచ్చేవారికి అందించాలన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

గరివిడి, న్యూస్‌టుడే: విశాఖలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గరివిడి ఆర్వోబీ నుంచి చీపురుపల్లి వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. సిటు జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ, మండల ప్రధాన కార్యదర్శి గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ దత్తిరాజేరు: సిటు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి ఆధ్వర్యంలో పెదమానాపురం నుంచి కోమటిపల్లి వరకు జాతీయ రహదారిపై ఆటో ర్యాలీ నిర్వహించారు.

చీపురుపల్లి: ప్రత్యేకాలంకరణలో వేంకటేశ్వరస్వామి

మెంటాడ: ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

పూల అలంకరణలో మానసాదేవి

బొబ్బిలి: గొర్లెసీతారాంపురంలో దేవతామూర్తులు

గజపతినగరం: ఉత్తరద్వార దర్శనం

శ్రీనివాసా.. గోవిందా..!

న్యూస్‌టుడే బృందం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా బొబ్బిలి, రాజాం, చీపురుపల్లి, గజపతినగరం నియోజకవర్గాల్లోని ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ఉదయం నుంచి స్వామివార్లను ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. పూలు, తలసీదళాల అలంకరణల్లో స్వామి, అమ్మవార్లు దర్శనమిచ్చారు. ★ రామభద్రపురం మండలంలోని కొట్టక్కిలో భక్తుడు ముల్లు లక్ష్మంనాయుడు రూ.లక్ష విలువైన వేంకటేశ్వరస్వామి విగ్రహాలను ఆలయానికి బహూకరించారు.

గంట్యాడ: కల్యాణ వేంకటేశ్వరుడు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

గుర్ల: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై పి.నారాయణరావు అన్నారు. గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఏఎస్సై కామేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పంచాయతీ ఏర్పాటుచేయాలని వినతి

మెంటాడ, న్యూస్‌టుడే: పిట్టాడ పంచాయతీ వాణిజ గ్రామాన్ని పంచాయతీగా మార్చాలని గ్రామస్థులు కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వాణిజ, చీపురువలస, మిర్తివలస గ్రామాల్లో సుమారు 500 మంది జనాభా ఉన్నామని తెలిపారు. పిట్టాడ మాజీ సర్పంచి బి.సన్యాసిరావు, బాకా వెంకటి, శ్రీనివాసరావు, జాను ఉన్నారు.

60 మంది పేదలకు రగ్గుల పంపిణీ

గరివిడి: వెదుళ్లవలసలో 60 మంది నిరుపేద వృద్ధులకు మానవీయత సంస్థ ఆధ్వర్యంలో రూ.10 వేల విలువైన రగ్గులను అందజేశారు. అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు, ఉపాధ్యక్షుడు జి.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

తెర్లాం: ప్రభుత్వ పింఛనుదారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 లోగా సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో అందజేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.శివుడునాయుడు, మజ్జి రమణ కోరారు. తెర్లాం సబ్‌ట్రెజరీ కార్యాలయంలో మాట్లాడారు.

రహదారుల మరమ్మతులకు నిధులు

మెంటాడ: నాలుగు మండలాల్లో ర.భ.శాఖకు చెందిన ఎనిమిది రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం రూ.8 లక్షలు మంజూరు చేసిందని ఏఈ అజయ్‌భార్గవ్ తెలిపారు. మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో మూడేసి రహదారులు, బొండపల్లి, గజపతినగరం మండలాల్లోని ఒక్కో రోడ్డుకు మరమ్మతులు చేయనున్నట్లు చెప్పారు.

ప్రమాద కారణాలపై ఆరా

వంగర, న్యూస్‌టుడే: తలగాం గ్రామంలో 11 కేవీ విద్యుత్తు లైను తీగలు తగిలి సోమవారం పైల చక్రపాణి తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. మంగళవారం డీఈఈ తిరుపతిరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ప్రమాదాలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామసభలు వినియోగించుకోవాలి

రేగిడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపడుతున్న రీసర్వే గ్రామసభలను ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ ఐ.కృష్ణలత, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరరావు అన్నారు. మంగళవారం అప్పాపురం, పుర్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్వేయర్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.54 లక్షలతో కాలువల నిర్మాణం

గజపతినగరం: గజపతినగరంలోని జాతీయ రహదారి నుంచి మెంటాడ రోడ్డులో రైల్వే ట్రాకు వరకు 540 మీటర్ల మేర ఇరువైపులా రూ.54 లక్షలతో సిమెంటు కాలువల నిర్మాణానికి చర్యలు ప్రారంభించారు. మంగళవారం కొలతలు తీశారు. నాలుగు అడుగుల వెడెల్పు, రెండున్నర అడుగుల ఎత్తు ఉండేలా నిర్మిస్తామని ఏఈ అప్పలనాయుడు తెలిపారు.

కారు చక్రం మాయం

బొబ్బిలి: పాత వెంకటకృష్ణా థియేటర్ పక్కన పార్కింగ్‌లో ఉన్న విశ్రాంత బ్యాంకు ప్రబంధకుడు బొమ్మి కాశినాయుడుకు చెందిన కారు చక్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు సేకరిస్తున్నామని సీఐ సతీష్ కుమార్ తెలిపారు.

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కార్యకర్తలే పార్టీకి వెన్నెముకని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల బూత్, క్లస్టర్, యూనిట్ స్థాయిల్లో చురుగ్గా పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందనలు తెలియజేసే కార్యక్రమం మంగళవారం చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మేలు చేస్తూ.. ప్రతిపక్షంలో ప్రజల తరపున సమస్యలపై పోరాటం చేస్తున్నారని కొనియాడారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామ్మల్లిక్‌నాయుడు, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

మెరకముడిదాం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పల్లెపండగ 2.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. మెరకముడిదాం మండలం పూతికవలసలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సచివాలయ భవనానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నాయకులు టి.సన్యాసినాయుడు, కె.మోతీలాల్, ఏఎంసీ ఛైర్మన్ టి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులు పాటించాలి.. రామభద్రపురం: పంటల సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించొచ్చని గాజులరేగ వ్యవసాయ క్షేత్రం శాస్త్రవేత్త తేజేశ్వరరావు అన్నారు. మంగళవారం రావివలస రైతుసేవా కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. సాగు, నీటి యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఏడీఏ మధుసూదనరావు, ఏవోలు అమరశివ, పి.నిర్మల పాల్గొన్నారు.

కంచరాం.. అభివృద్ధికి ఆమడ దూరం

కంచరాం ప్రధాన రహదారి పక్కన మురుగు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న కంచరాం గ్రామంలో సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి. మురుగు కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. రహదారుల పక్కన, వీధుల్లో మురుగు పోయే వీల్లేక పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. గోరు వీధి, ఎంపీపీ పాఠశాల ప్రాంతం, రామాలయం తదితర వీధుల్లో కాలువలు లేవు. గ్రామంలో తాగునీటి సమస్య వెంటాడుతోంది. రెండు, మూడు రోజులకొకసారి తాగునీరు అందిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుక్కెడు నీటికి తీవ్ర అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. కొల్ల, దిగువ, రామాలయం వీధుల్లో సమస్య మరింత తీవ్రంగా ఉందని చెబుతున్నారు.

కాలువలు నిర్మిస్తాం..

కంచరాం గ్రామంలో మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించాం. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి, తాగునీటి సమస్య లేకుండా చూస్తాం. – ఆనందరావు, ఎంపీడీవో

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బేబినాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బేబినాయన మంగళవారం కోటలో ఆవిష్కరించారు. రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జేసీ రాజు, మండలశాఖ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, పట్టణశాఖ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ★ ఏపీటీఎఫ్ (1938) క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మార్పు బాలకృష్ణమ్మ ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పింఛనర్ల శ్రేయస్సు కోసం జీవిత్యాన్ని త్యాగం చేశారన్నారు. రాష్ట్ర కార్యదర్శి పి.ధనుంజయరావు, కార్యవర్గ సభ్యుడు దాసరి వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేపై రైతులకు అవగాహన

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండలంలో జనవరి 2 నుంచి 8 వరకు రీసర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దారు వరప్రసాద్ తెలిపారు. 29వ తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం వాడాడ, పినపెంకి, రేజేరు, కోటిపల్లి, ఆకులకట్ట గ్రామాల్లో సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. ★ గుర్ల: గూడెం, నడుపూరు, కొండగండ్రేడు గ్రామాల్లో రీసర్వేపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. రైతులు సిబ్బందికి సహకరించాలని సర్వేయర్ శివ కోరారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

రామభద్రపురం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్వీ రమణమూర్తి అన్నారు. మంగళవారం ఆరికతోట, రామభద్రపురం, పాతరేగ, బూసాయవలస జడ్పీ ఉన్నత పాఠశాలల ఆవరణలో 200 మొక్కలు నాటారు. హెచ్ఎం గుళ్లిపల్లి కృష్ణవేణి, యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు విజయగౌరి, భాస్కరరావు, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబరు 31న నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీలు, రోడ్డుషోలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ భవ్యారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం బొబ్బిలిలో మాట్లాడారు. గజపతినగరం, బొబ్బిలి సర్కిళ్ల పరిధిలో వాహన తనిఖీలకు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ★ సంతకవిటి, బాడంగి, తెర్లాం, గంట్యాడ గ్రామీణం: తాగి వాహనాలు నడిపినా.. రహదారులపై, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించినా కేసులు నమోదు చేసి, జైలుకు పంపిస్తామని సంతకవిటి, బాడంగి, తెర్లాం, గంట్యాడ ఎస్సైలు ఆర్.గోపాలరావు, తారకేశ్వరరావు, బి.సాగర్‌బాబు, సాయికృష్ణ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.



(c) eenadu

విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల • ఎస్.కోట

కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే లలితకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఎల్.కోటలో విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాదిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. 2026లోనూ ఇంతకు మించిన వేగంతో అభివృద్ధి జరిగేలా కార్యాచరణ తయారైందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

మాట్లాడుతున్న కమిషనర్ నల్లనయ్య

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఓటర్ల వివరాలు సరిపోల్చే ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 2002 ఓటర్ల జాబితాతో ఈ ఏడాది జాబితాను సరిపోల్చాలన్నారు. ★ నగర పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, నీటి ఛార్జీలను వెంటనే చెల్లించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

గోవిందం... పరమానందం

జామి మండలంలోని పుష్పగిరిలో..

రింగురోడ్డులో..

వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లాలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. జామి మండలంలోని వెంకటేశ్వర ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు.

– న్యూస్‌టుడే బృందం


ఎస్.కోటలో లక్ష పుష్ప, తులసీ దళార్చన

రింగురోడ్డులో బాలికల నృత్యాలు

శృంగవరపుకోటలో స్వామికి పూజలు

రింగురోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనానికి వేచిఉన్న భక్తులు

కాలనాయుడు మందిరంలో నవనీత సేవ

విజయనగరంలోని వెంకన్న ఆలయంలో దీపారాధన

రామయ్య క్షేత్రం.. భక్తజన సంద్రం

[illegible]


ఉత్తర ద్వారం వద్ద పూజలందుకుంటున్న స్వామివారు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రామతీర్థం దేవస్థానంలో ఉదయం 5 గంటలకు స్వామివారిని ఉత్తర ద్వారం వద్ద పల్లకిలో ఉంచి భక్తులకు దర్శనం కల్పించారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా స్వామివారు ఊరేగింపుగా దేవస్థానం, సీతారామునిపేట కూడలి, గ్రామ కాలనీ మీదుగా సాగింది. పెద్ద ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విశాఖ తెదేపా ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, ఏపీయస్ రాజు, గ్రంథ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ, రామతీర్థం సేవా సంఘం వ్యవస్థాపకుడు జ్యోతిప్రసాద్, జనసేన నాయకుడు లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. భోగాపురం గ్రామీణ సీఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సైలు బి.గణేష్, ఎ.సన్యాసినాయుడు, దుర్గాప్రసాద్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

జామి: మండలంలోని భీమసింగి బాలాజీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, రాజు మాస్క్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు 224 మంది హాజరవగా, 63 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్మెంట్ అధికారి భాస్కర్, ప్రిన్సిపల్ పార్వతీశం ఉన్నారు.

వాహనాలకు పత్రాలు తప్పనిసరి

అయ్యన్నపేట: రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులంతా సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలని విజయనగరం గ్రామీణ సీఐ బి.లక్ష్మణరావు స్పష్టం చేశారు. మంగళవారం జమ్ము కూడలిలో తనిఖీలు చేపట్టి అవగాహన కల్పించారు. విధిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. తాగి నడిపితే కేసులు తప్పవని హెచ్చరించారు. ★ **వేపాడ:** బక్కునాయుడుపేటలో వల్లంపూడి ఎస్సై సుదర్శన్ తనిఖీలు చేసి మద్యం తాగి నడుపుతున్న ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. పత్రాలు లేకపోవడంతో 30 మందికి అపరాధ రుసుం విధించారు.

యూరియా పంపిణీపై తనిఖీలు

నెల్లిమర్ల(డెంకాడ), న్యూస్‌టుడే: యూరియా పంపిణీపై మండల ప్రత్యేకాధికారి కె.చిట్టిబాబు మండలంలోని అక్కివరంలోని ఎరువుల దుకాణంలో మంగళవారం దస్త్రాలను తనిఖీ చేశారు. సక్రమంగా యూరియా అందుతుందా లేదా అన్నది పరిశీలించారు. భూమి విస్తీర్ణం ప్రకారం రైతులకు సరఫరా చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎ. నాగభూషణరావు, మండల వ్యవసాయాధికారిణి టి. సంగీత, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

[illegible] మండలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసియున్నారు. కావున పై లింకు డాక్యుమెంట్ ఎవ్వరికైనా దొరికిన క్రింది అడ్రస్‌వారికి సమాచారం ఇవ్వగలరని పై డాక్యుమెంట్‌తో ఎవరైనా ఎటువంటి వ్యవహారము జరిపిన అది చెల్లుబాటు కాదని మరియు నా క్లయింటును బంధింపజాలదని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

K.H.V.A.Naidu, B.Com,B.L Advocate & Notary
5-5-6, Gavara Veedhi, Vizianagaram - 535 001
Cell: 94401 43107, Ph:08922-233107

ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలి

నిరసన తెలియజేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: బ్యాంకుల్లో వారానికి ఐదు రోజులే పని విధానం అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంగళవారం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో విజయనగరంలోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. డిజిటలైజేషన్ వల్ల ఖాతాదారులకు 24 గంటలూ సేవలు అందుతాయని చెప్పారు. జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్షుడు బి.వి.ప్రసాద్, కార్యదర్శి మురళీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైకాపా జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో మాట్లాడారు. వచ్చే సంవత్సరంలో ప్రజల తరఫున పోరాటాలు చేస్తామన్నారు. ఉత్తరాంధ్రలో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసి కక్ష సాధింపు చర్యలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. నిర్మాణ, పారిశ్రామిక రంగాలు కుంటుపడుతున్నాయన్నారు. నాయకులు సూర్యనారాయణ రాజు, జైహింద్‌కుమార్, నర్సింహమూర్తి, నెక్కల నాయుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మజ్జి శ్రీనివాసరావు

గాంధీ పేరు తొలగింపు సరికాదు

కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయకులు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం నుంచి దేశానికి స్వాతంత్య్రం సాధించిన జాతిపిత మహాత్మాగాంధీ పేరును చరిత్ర పుటల్లోంచి తొలగించేందుకు కుట్ర జరుగుతోందని గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రౌంగలి పోతన్న ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరంలోని ప్రజా గ్రంథాలయంలో మంగళవారం మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న ఆయన పేరును రద్దు చేసి, కొత్తది తీసుకురావడం సరికాదన్నారు. దేశంలో సమైక్యత దెబ్బతింటోందన్నారు. ప్రజా విజయం పార్టీ వ్యవస్థాపకుడు పి.షణ్ముఖరావు మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం, విద్య అందించాలని డిమాండు చేశారు. అనంతరం కాలమానిని ఆవిష్కరించారు. నాయకులు బంగార్రాజు, కాంతారావు, విజయ్ కుమార్, సత్యనారాయణ తదదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కాలమానిని, దైనందిని ఆవిష్కరణ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎమ్మార్సీ ఆవరణలో మంగళవారం యూటీఎఫ్ కాలమానిని, దైనందిని, ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్ పుస్తకాలను ఎంఈవోలు బి. నర్సింగరావు, పీజీ లక్ష్మి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి జీవీ రమణ, రాష్ట్ర కౌన్సిలర్ జి.వెంకటరావు, మండలాధ్యక్షుడు ఎంవీఎస్ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎ.రాము, నాయకులు ఎం.కొండలరావు, సహాధ్యక్షుడు శ్రీనివాస్, ఏవీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు విడుదల చేస్తున్న ఎంఈవోలు నర్సింగరావు, లక్ష్మి

90 మందికి సత్కారం.. కొత్తవలస: కుమ్మరవీధి సమీప సీతారామాలయం మండప నిర్మాణానికి సాయపడిన దాతలు, నిర్మాణంలో భాగస్వాములైన మేస్త్రీలు, కూలీలు 90 మందిని ఆలయ కమిటీ సత్కరించింది. గౌరవాధ్యక్షుడు ఎం.సన్యాసిరావు, ప్రధాన అర్చకుడు ప్రతాప్ పాల్గొన్నారు.



Karur Vysya Bank
ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
డి.నెం.5-1-11, ధనవర్ధన కాంప్లెక్స్, ఎన్‌సిఎస్ రోడ్, విజయనగరం-535001

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్టు 54, 2002) ప్రకారం **ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్, విజయనగరం బ్రాంచ్,** విజయనగరం అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: 1) మెస్సర్స్ శ్రీ మద్ది ఆంజనేయ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్,** ప్రొప్రయిటిక్స్ **శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ,** షాప్ నెం.117 & 217, మెడ్‌ప్లస్ ఎదురుగా, కంటోన్మెంట్, విజయనగరం 535003. **2) శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, భర్త : లేటు రుక్మయ్య,** కొత్త డి.నెం.11-2-189, పాత డి.నెం. 8-3-84, ఏలూరు వారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447. **3) శ్రీ మహంకాళి రూపేష్ గుప్తా, తండ్రి : లేటు రుక్మయ్య,** కొత్త డి.నెం.11-2-189, పాత డి.నెం.8-3-84, ఏలూరు వారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447. **4) శ్రీ ప్రగడ సోంప్రకాష్, తండ్రి: పి.ఆంజనేయులు,** డి.నెం.4-80, దేవులపల్లె గ్రామం, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447 వారి బకాయి సొమ్ము **రూ.1,66,44,536.25 పై (అక్షరాల ఒక కోటి అరవై ఆరు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల ముప్పై ఆరు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) (ఖాతా నెం.1436280000000706 రూ.1,57,79,134.87 పై. + ఖాతా నెం.1436809000000290 రూ.8,65,401.38 పై.)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేదీ.18.09.2025** న డిమాండు నోటీసును జారీచేయబడినది.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.29.12.2025** న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **రూ.1,66,59,735.25 పై (అక్షరాల ఒక కోటి అరవై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) (ఖాతా నెం.1436280000000706 రూ.1,57,71,417.87 పై. + ఖాతా నెం.1436809000000290 రూ.8,88,317.38 పై.) + తేది.06.12.2025** నుండి దానిపై వడ్డీ + ఖర్చులతో సహా **ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్, విజయనగరం బ్రాంచ్, విజయనగరం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ : ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం గ్రామం మరియు మండలం, సుబ్బారెడ్డి కాలనీ, ఏలూరివారి వీధి, కొత్త డి.నెం.11-2-189, పాత డి.నెం. 8-3-84, అసెస్మెంట్ నెం. 1142003519, ఆర్.ఎస్.నం.298/2 మరియు 3 రెవెన్యూ వార్డ్ నెం.11 వద్ద ఉన్న 496.37 చదరపు గజాలలో (342.19 చదరపు గజాలలో ఐటమ్-1, 135.62 చదరపు గజాలలో ఐటమ్-2 మరియు 18.56 చదరపు గజాలలో ఐటమ్-3) స్థలము అందుగల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, భర్త : లేటు రొక్మయ్య గారి పేరున రిజిష్టర్డు పార్టేషన్ డీడ్ నెం. 7998/2010, తేది.18.11.2010 & రెక్టిఫికేషన్ డీడ్ నెం.624/2018, తేది.03.03.2018 ప్రకారం కలదు. మరియు మా బ్యాంకు వారికి ఎమ్ఓడి నెం.5663/2018, తేది.07.09.2018 ప్రకారం తనఖా చేయబడినది దీనికి హద్దులు :

ఐటమ్ నెం.1 : 342.19 చ.గ.లు విస్తీర్ణం ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 68 అడుగులు--- కొండూరి కృష్ణారావు గారి స్థలము మరియు భవనము, **తూర్పు** : 44.6 అడుగులు--- దిగువ ఐటమ్ నెం.2 లో తెలిపిన స్థలము, **పడమర** : 45.9 అడుగులు --- పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : 68.6 అడుగులు --- మహంకాళి రామం గారి స్థలము.

ఐటమ్ నెం.2 : 135.62 చ.గ.లు విస్తీర్ణం ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 31.9 అడుగులు--- కొండూరి కృష్ణారావు గారి స్థలము మరియు భవనము మరియు దిగువ తెలిపిన ఐటమ్ నెం.3 స్థలము, **తూర్పు** : 45.6 అడుగులు---మహంకాళి గంగరాజు గారి ప్రహరీగోడ, **పడమర** : 44.6 అడుగులు---పైన ఐటమ్ నెం.1 లో తెలిపిన స్థలము, **దక్షిణం** : 22.6 అడుగులు --- మహంకాళి రామం గారి స్థలము మరియు భవనము.

ఐటమ్ నెం.3 : 18.56 చ.గ.లు విస్తీర్ణం ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 18.9 అడుగులు--- చిత్తపూడి రామకృష్ణ గారి స్థలము, **తూర్పు** : 6 అడుగులు -- మహంకాళి గంగరాజు గారి ప్రహరీగోడ, **పడమర** : 17.3 అడుగులు---కొండూరి కృష్ణారావు గారి స్థలము మరియు ఇల్లు, **దక్షిణం** : 10 అడుగులు --- ఐటమ్ నెం.2 లో తెలిపిన స్థలము.

ఈ పై హద్దుల మధ్య 496.37 చ.గ.లు (ఐటమ్-1 - 342.19 చ.గ.లు, ఐటమ్-2- 135.62 చ.గ.లు మరియు ఐటమ్-3- 18.56 చ.గ.లు) అన్ని ఉపయోగ యాజిమెంట్ హక్కులు మొదలగు వాటితో కలదు.

తేది : 29.12.2025
స్థలం : విజయనగరం

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
విజయనగరం బ్రాంచ్

బరువులెత్తేస్తాం.. పతకాలు పట్టేస్తాం

క్రీడల్లో రాణిస్తున్న యువతులు

– న్యూస్‌టుడే, జరజాపుపేట(నెల్లిమర్ల), ఎస్.కోట

గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారిణులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు పంట పండిస్తున్నారు. కొండవెలగాడ గ్రామంలో గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు క్రీడాకారులు ప్రతిభ చూపడంతో విజయనగరం ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచింది.

తండ్రి ఆశయ సాధనలో తనయ..

నెల్లిమర్లకు చెందిన **బి.రాజేశ్వరి** రైల్వేలో టీసీగా ఉద్యోగం చేస్తున్నారు. తండ్రి బైరెడ్డి రమణ, తల్లి సరోజని వ్యవసాయం చేస్తుంటారు. రమణకు క్రీడలంటే ఆసక్తి. ఆయన కోరిక మేరకు చల్లా రాము వద్ద వెయిట్‌లిఫ్టింగ్ శిక్షణ పొందింది. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తోంది. కొండవెలగాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం, 2024లో తమిళనాడులో జాతీయస్థాయి పోటీల్లో రజతం, ముంబయిలో ఆల్ ఇండియా రైల్వే పోటీల్లో పసిడి, 2025లో ఆల్ ఇండియా విశ్వవిద్యాలయ పోటీల్లో కాంస్యం గెలుచుకుంది. రాష్ట్రస్థాయి పోటీల్లో 15 వరకు పతకాలను వరించాయి.

ప్రభుత్వ కొలువే లక్ష్యం..

ప్రభుత్వ కొలువే లక్ష్యంగా వెయిట్‌లిఫ్టింగ్‌లో రాణిస్తున్నారు **బి.చంద్రిక.** కొండవెలగాడలో పోటీల్లో కాంస్య పతకం సాధించారు. తండ్రి రమణ, అక్క రాజేశ్వరి ప్రోత్సాహంతో ప్రతిభ చూపుతున్నట్లు చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌లో జాతీయస్థాయి పోటీల్లో 49 కిలోల కేటగిరీ జూనియర్ విభాగంలో రజతం, 2023లో అరుణాచల్‌ప్రదేశ్‌లో జాతీయస్థాయి ఖేలో ఇండియా పోటీల్లో కాంస్యం గెలుచుకున్నారు.

అంతర్జాతీయ క్రీడాకారుల స్ఫూర్తితో..

అంతర్జాతీయ క్రీడాకారుల స్ఫూర్తితో సాధన చేసి వెయిట్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటుతున్నారు అక్కాచెల్లెళ్లు బి.భార్గవి, హారిక. కొండవెలగాడల రాష్ట్రస్థాయి పోటీల్లో ఇద్దరూ బంగారు పతకాలు సాధించారు. ఈ ఏడాది సెప్టెంబరులో ఫిజీ దేశంలో జరిగిన కామన్‌వెల్త్ యూత్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఇద్దరికీ రజత పతకాలు వరించాయి.

బ్యాడ్మింటన్‌లో ప్రతిభ..

ఎస్.కోటకు చెందిన భర్ణికాణ హారిక షటిల్ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటుతున్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వచ్చేనెల 5 నుంచి రాజమండ్రిలో జరగనున్న దక్షిణ భారత ఇంటర్ విశ్వవిద్యాలయం సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరఫున పాల్గొననున్నారు. ఈమె పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో ఏడాది చదువుతోంది.

జనసేనలో 200 కుటుంబాల చేరిక

పార్టీలో చేరినవారితో యశస్వి తదితరులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయతీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్న జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి అన్నారు. మంగళవారం నగరంలోని 1, 19 డివిజన్లకు చెందిన 200 వైకాపా కుటుంబాల వారు జనసేనలో చేరగా కండువాలు వేసి, ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

రణస్థలం, న్యూస్‌టుడే: పైడిభీమవరం అరబిందో పరిశ్రమ వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఓ మహిళ మృతి చెందింది. పూసపాటిరేగ మండలం చోడమ్మ అగ్రహారానికి చెందిన శీల అచ్చియ్యమ్మ(54) మంగళవారం ఉదయం 6 గంటలకు ఆటో దిగి విధుల కోసం రహదారి దాటుతుండగా విశాఖ వైపు నుంచి వస్తున్న వాహనం ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే మరణించింది. కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

విజయవంతానికి పిలుపు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న చోదకులు, నాయకులు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సిటూ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.జగన్‌మోహన్ రావు, బి.రమణ పిలుపునిచ్చారు. మంగళవారం కోట కూడలిలో ఆటో చోదకులతో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు. ★ నెల్లిమర్ల(డెంకాడ), ఎల్.కోట, భోగాపురం: డెంకాడలో జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ, బి.నర్సినాయుడు, ఎన్.సూర్యనారాయణ, ఎల్.కోటలో సిటూ జిల్లా నాయకుడు చల్లా జగన్, భోగాపురంలో జిల్లా కార్యదర్శి సూర్యనారాయణమూర్తి ప్రచారం చేశారు.

ధాన్యం నగదు సకాలంలో చెల్లించాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ధాన్యం విక్రయించిన రైతులకు కొనుగోలు కేంద్రాలు సకాలంలో నగదు చెల్లించడం లేదని వామపక్ష నాయకులు అన్నారు. మంగళవారం నెల్లిమర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ధాన్యం సేకరించి 20 రోజులు అవుతున్నా డబ్బులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు ఎం.పాపారావు, కె.రామారావు, కె.పద్మనాభం పాల్గొన్నారు.

నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ

విజయనగరం గ్రామీణం: ఎయిర్‌ఫోర్స్ వెటరన్స్ జిల్లా అసోసియేషన్ సభ్యులు పొట్నూరు శ్రీనివాసరావు, హరికృష్ణ, విశ్రాంతి ఉపాధ్యాయుడు బొడ్డేపల్లి రామకృష్ణారావు, నవజీవన్ ట్రస్ట్ ప్రబంధకుడు బి.శ్రీనివాసరావు నగరంలోని పలువురు నిరాశ్రయులకు రగ్గులు, దుప్పట్లు అందించారు.

4న దేవాడలో హిందూ సమ్మేళనం

కొత్తవలస: దేవాడ సంఘ ఉపమండలం ఆధ్వర్యంలో జనవరి 4న దేవాడలోని శ్రీకృష్ణ ఆలయం ఎదురుగా హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు సీహెచ్. నర్సింగరావు తెలిపారు. ఉత్తరాంధ్ర కనకదుర్గమ్మ ఆలయ ధర్మకర్త వెంకటరమణ మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

కొత్తవలస: పిఠాపురానికి చెందిన అయిదుగురు కారులో పర్యాటక ప్రాంతం అరకు వెళ్లి మంగళవారం తిరిగొస్తుండగా విశాఖపట్నం-అరకు జాతీయ రహదారిలో అడ్డూరువానిపాలెం సమీపంలో ప్రమాదానికి గురైంది. ఎవరికీ ఏం కాలేదు. వీరు ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడంతో కారు చోదకుడు పక్కకు తిప్పడంతో లోయ దగ్గరకెళ్లి ఆగిపోయింది. పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

వి-డెంటల్‌లో అత్యాధునిక వైద్య సేవలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న వి-డెంటల్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. రోటరీ క్లబ్ ప్రతినిధి అజయ్‌కుమార్, శివ జ్యోతి గ్రూప్ ప్రతినిధి జి.జ్యోతి రిబ్బను కత్తిరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్సలు చేస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మాడుగుల జాన్ పేర్కొన్నారు. డైరెక్టర్ కేఎంకే. రమేష్, కార్పొరేట్ మేనేజర్ పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పాము కలకలం

ఎల్.కోట: కళ్లేపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి పాము ప్రవేశించడంతో చిన్నారులు భయాందోళనకు గురయ్యారు. గ్రామస్థుడు ఒకరు దాన్ని చంపారు. ప్రహరీ లేక తరచు ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు.

ప్రభుత్వ భూమిలో పాఠశాల నిర్మాణం

పూసపాటిరేగ: కొప్పెర్ల పంచాయతీలోని కోనాడ కూడలి వద్ద ప్రభుత్వ భూమిలో ప్రైవేటు పాఠశాల నిర్మించినట్లు స్థానికులు తహసీల్దార్ ఎన్వీ రమణకు ఇటీవల ఫిర్యాదు చేశారు. మంగళవారం సర్వే చేసిన అధికారులు సాయి కొరియన్ స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ పాఠశాల ఉన్న స్థలంలో ఆరు సెంట్లు ఆర్అండ్‌బీకి చెందినదిగా గుర్తించారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని అధికారులు ఆదేశించారు. హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

(c) eenadu

జనవరిలో గోధుమ పిండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని రేషన్ దుకాణాల ద్వారా జనవరి నుంచి గోధుమ పిండి సరఫరా చేయనున్నట్లు జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 33,363 కార్డుదారులకు కిలో రూ.20 చొప్పున అందించనున్నట్లు చెప్పారు. సేంద్రియ సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో దూర దృశ్య సమావేశం నిర్వహించారు. రబీ సాగుకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక వికాసంతో పాటు మానసికోల్లాసం పొందవచ్చని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్-2025 ఆధ్వర్యంలో.. చలసాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుమల ఐబీటీ, మెడికల్ అకాడమీ సహకారంతో.. స్థానిక ఆశ్రం వైద్య కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. సీనియర్ల విభాగంలో ఏలూరు రామచంద్ర కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్, జూనియర్ల విభాగంలో నూజివీడు ట్రిపుల్ ఐటీ జట్లు విజయం సాధించాయి. ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్ల క్రీడాకారులకు ట్రోఫీలు అందజేశారు.

విజేతల వివరాలు 6లో

క్రీడలతో మానసికోల్లాసం

మాట్లాడుతున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్; చిత్రంలో ఆశ్రం సీఈవో కె.హనుమంతరావు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం శ్రీకాంత్, తిరుమల ఐబీటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసరావు, 'ఈనాడు' తాడేపల్లిగూడెం యూనిట్ ఇన్‌ఛార్జి ఎన్.శ్రీనివాసులు

కనులారా దర్శించి.. మనసారా పులకించి..

పాలకొల్లు: వెంకటేశ్వరస్వామి



ద్వారకాతిరుమలలో గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన ద్వారకా తిరుమల భక్తజన సంద్రమైంది. గరుడ వాహనంపై సర్వాలంకార భూషితుడైన శ్రీనివాసుడిని ఉత్తర ద్వారం నుంచి దర్శించిన భక్తకోటి పులకించింది. తెల్లవారుజామున నాలుగు గంటలకు అర్చకులు, పండితులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయిదు గంటల సమయంలో ఉత్తర ద్వారాలు తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం గర్భాలయంలోని శ్రీవారి నిజరూప దర్శనం చేసుకున్నారు. ఎనిమిది గంటల తర్వాత గరుడ వాహనంపై స్వామి పురవీధుల్లో ఊరేగారు. గోవిందస్వాములు స్వామిని దర్శించి ఇరుముడులు సమర్పించారు.

అక్షరమే ఆయుధమై.. అభివృద్ధికి ఆయువై..

ప్రజలకు తోడుగా ఈనాడు

ఈనాడు డిజిటల్, భీమవరం, న్యూస్‌టుడే బృందం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ఈనాడు' సామాన్యుడి పక్షాన నిలుస్తూ కలం కదిలించింది. నిత్య జీవితంలో ఎదుర్కొనే ఇబ్బందులను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటికి మోక్షం కల్పించింది. బాధితులే నేరుగా అధికారులకు ఫోన్ చేసి సమస్యలు చెప్పుకొనేలా ఫోన్‌ఇన్ కార్యక్రమాలు, కాలనీల్లో బాధలను స్వయంగా పరిశీలించి పరిష్కరించేలా వాక్‌విత్ కమిషనర్.. మేమున్నాం.. మీకు తోడు ద్వారా వారధిగా నిలిచింది.

తలుపులొచ్చాయి

యలమంచిలి మండలం వడ్డిలంకలో నక్కల డ్రెయిన్‌పై అవుట్‌ఫాల్ స్లూయిజ్ తలుపులు 20 ఏళ్లుగా పనిచేయక ఏటా వరదల సమయంలో 25 వేల ఎకరాలు నీట మునిగి అన్నదాతలు తీవ్రంగా నష్టపోయేవారు. దీనిపై ఈనాడులో వరుస కథనాలు రాగా మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించి రూ.45 లక్షలతో కొత్త తలుపులు ఏర్పాటు చేయించారు

వీధులకు వెలుగులు.. తణుకు పురపాలక సంఘం పరిధిలో ప్రధాన దారులు, పట్టణ వీధులు, కాలనీల్లో దీపాలు వెలగక పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. దీనిపై వరుస కథనాలు ఇవ్వగా 225 వీధి దీపాలు కొత్తవి ఏర్పాటు చేశారు.

వేసవి జలాశయం పనులు చకచకా

జలాశయం పనులు మొదలు: తాడేపల్లిగూడెంలోని కుంచనపల్లిలో రెండో వేసవి జలాశయం రెండు దశాబ్దాలుగా కొలిక్కి రాలేదు. ఇది పూర్తయితే 26 ప్రాంతాలకు నీరు అందుతుంది. సమస్యను ఎమ్మెల్యే బొలిశెట్టి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వరుస కథనాలు ఇవ్వగా ఆయన చొరవతో అమృత్ 2.0లో 54.93 ఎకరాలలో రూ.73.43 కోట్లతో చెరువు పని మొదలైంది.

రహదారులకు మోక్షం.. పర్యాటకులకు ఉపయోగపడే ముత్యాలపల్లి-పేరుపాలెం రహదారి నిర్మాణం రెండేళ్లుగా ఆగింది. దీనిపై కథనాలివ్వగా రూ.28 కోట్లతో పనులు పూర్తి చేశారు. చించినాడ -లోసరి రహదారికి రూ.20 లక్షలతో మరమ్మతులు, వీధి దీపాలు ఏర్పాటు చేశారు. భీమవరంలో గుంతల రహదారుల సమస్యను ఎమ్మెల్యే పులపర్తి దృష్టికి తీసుకెళ్లగా మున్సిపాలిటీ నిధులు మంజూరు చేశారు. శ్రీరామపురం (జువ్వలపాలెం రోడ్డు నుంచి బలుసుమూడి వరకు), లోసరి-గొల్లపాడు మార్గాలను రూ.2.70 కోట్లతో సీసీ రోడ్లుగా మార్చారు.

రూ.9.89 లక్షల ఆదాయం.. మొగల్తూరులో దేవస్థానం భూములు 16.75 ఎకరాలు ముంపు కారణంగా పదేళ్లుగా సాగుకు దూరమయ్యాయి. చేపల చెరువులుగా మార్చేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపినా ఆమోదం రాలేదు. ఈనాడు వరుస కథనాలతో ఉపసభాపతి రఘురామ దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి వేలం నిర్వహించడంతో రూ.9.89 లక్షల ఆదాయం సమకూరింది.

పింఛన్ల సొమ్ము విడుదల

నరసాపురం, భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు ఒక రోజు ముందు బుధవారం అందిస్తామని కలెక్టర్ నాగరాణి తెలిపారు. జిల్లాలో 2,24,521 మందికి రూ.97.19 కోట్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు సొమ్ము అందించాలని ఆదేశించారు. పంపిణీలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఇక వాసవీ పెనుగొండ నేటి నుంచి అమల్లోకి

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ గ్రామం పేరును 'వాసవీ పెనుగొండ'గా ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మార్పు బుధవారం నుంచి అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చోరీ నిందితుల అరెస్టు 6లో

అడగాలా.. మళ్లీ మళ్లీ రావాలా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తోన్న వినతులపై దృష్టి పెట్టండి. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఎప్పటికప్పుడే పరిష్కరించండి. ఇందులో అధికారులు అలసత్వం వహించవద్దు. - కలెక్టర్ నాగరాణి

కలెక్టర్ చెబుతున్నా అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం

శాఖల వారీగా పెండింగ్‌లో అర్జీలు	
రెవెన్యూ	3,330
డీఆర్‌డీఏ	2,210
పంచాయతీరాజ్	295
రీసర్వే	159
పోలీసు	101
పట్టణాలు	56
గ్రామీణ నీటి సరఫరా	65
గృహ నిర్మాణం	48
పౌర సరఫరాలు	34
మత్స్య శాఖ	28

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్జీల పరిష్కారంపై కలెక్టర్, జేసీ తరచు సమావేశాలు నిర్వహించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నారు. అయినా.. క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు.. ఉద్యోగులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు ఎంత చెబుతున్నా పూర్తిస్థాయిలో ఫలితాలు రావడం లేదు.

- మా ప్రాంతంలో రోడ్డు, డ్రెయిన్ ఆక్రమణలపై ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికే అనేక సార్లు ఫిర్యాదు చేశా. 15న జరిగిన పీజీఆర్ఎస్‌లోనూ మరోమారు అర్జీ ఇచ్చా. **- వెంకటబాలాజీ, పెదఅమిరం**
- మా గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. దీని గురించి చాలా కాలంగా స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. తాజాగా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశా. అదే సమయంలో కలుషిత నీరు తాగి గ్రామస్థులు అనారోగ్యం పాలవుతున్నారు. **- వి.నాగరాజు, తోకతిప్ప**

'మా గ్రామంలో డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించమని మూడేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు అని' దొడ్డనపూడి గ్రామానికి చెందిన జె.పోతురాజు వాపోయారు.

ఆరో స్థానం.. ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో అర్జీల పరిష్కారంలో జిల్లా ఆరో స్థానంలో ఉంది. ఇటీవల జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సదస్సులో జిల్లాల వారీగా గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కలెక్టర్, జేసీ పరిస్థితిని చక్కదిద్దే చర్యలు చేపట్టారు.

ఈ ఏడాది మార్చి 1 నుంచి నవంబరు 30 వరకు జిల్లాలో 17,753 అర్జీలు పరిష్కరించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 4061 పెండింగ్‌లో ఉండిపోయాయి. రెవెన్యూ శాఖలో ఎక్కువ ఉన్నట్లు కలెక్టర్ గుర్తించి పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు.

రోడ్లపై పడనీ.. ఏమైనా కానీ



మట్టి అక్రమ రవాణా ఏ స్థాయిలో జరుగుతుందో ఈ చిత్రమే చక్కటి నిదర్శనం. నిబంధనలకు విరుద్ధంగా.. అధికారులు చూసీచూడనట్లు వదిలేయడంతో అక్రమార్కులు ట్రాక్టర్లపై పరిమితికి మించి మట్టి వేసుకుని దూసుకెళ్తున్నారు. కనీసం ట్రక్కుపై టార్పాలిన్ వేయకపోవడంతో రోడ్డుపై పడుతోంది. దాని వల్ల ప్రయాణికులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియడం లేదు. మంగళవారం సీసలి వద్ద జాతీయ రహదారి పొడవునా మట్టి జారిపోవడంతో వాహనదారులు ఇబ్బందికి గురయ్యారు. **- న్యూస్‌టుడే, సీసలి (కాళ్ల)**

పశ్చిమ ప్రశాంతమే

- గతేడాదితో పోలిస్తే తగ్గిన నేరాలు
- నేర సమీక్షలో ఎస్పీ వెల్లడి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రశాంతమైన వాతావరణం పశ్చిమ గోదావరి జిల్లా సొంతం. 2025 ఏడాదికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికే వేళ పోలీసు శాఖ పరంగా ఓసారి మననం చేసుకుందాం. ఏడాది ఆరంభంలో కోడిపందేల హడావుడితో మొదలై, ఎన్నో సవాళ్లు, కేసుల ఛేదనలు, అవార్డులు, మరోవైపు రాష్ట్రవ్యాప్త సంచలనాలతో ఏడాదికి వీడ్కోలు పలికింది. గతంతో పోల్చితే 19.03 శాతం నేరాలు తగ్గాయని ఎస్పీ అద్నాన్ నయిం అస్మి మంగళవారం ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో వెల్లడించారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న అద్నాన్ నయిం అస్మి, పాల్గొన్న డీఎస్పీలు

జాతీయ పురస్కారం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పెట్టెలో శవం కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీ ఆర్.జి.జయసూర్య, ఉండి ఎస్సై ఎండీ నజీరుల్లాకు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా కేంద్ర గృహ మంత్రి దక్షత పతకాలను కేంద్ర హోంశాఖ అందజేసింది. నేర పరిశోధనలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన ఎస్పీ అద్నాన్ నయిం అస్మి నేతృత్వంలో జిల్లా యంత్రాంగాన్ని డీజీపీ ఈ ఏడాది ఏప్రిల్‌లో అభినందించి ప్రతిష్ఠాత్మక ఎ.బి.సి.డి అవార్డు అందజేశారు.

	2023	2024	2025
ఎస్సీ, ఎస్టీ	104	70	33
రహదారి ప్రమాదాలు	545	538	528
మహిళలపై నేరాలు	797	768	697
పోక్సో కేసులు	91	93	63
డ్రంక్, డ్రైవ్	964	922	815
ఈ- చలానాలు	-	61,084	31,208

మహిళలకు రక్షణ.. మహిళల భద్రతకు పటిష్ఠ చర్యలు చేపట్టారు. పోక్సో కేసులు నమోదైతే వాటిని వెంటనే పరిష్కరించి నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షలు అమలు చేశారు. లైంగిక నేరాలకు పాల్పడిన 68 మందిపై రౌడీషీట్లు తెరిచారు.

ఓ వైపు కేసుల ఛేదనలో సత్ఫలితాలు సాధిస్తూనే పోలీసు సంక్షేమానికి కృషి చేశారు. 1272 మంది సిబ్బందికి రూ.8.90 లక్షల విలువైన ఆరోగ్య పరీక్షలు చేయించారు.

డ్రోనాస్త్రం.. సాంకేతికతతో రూ.77.25 లక్షల విలువైన 515 చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో 3742 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో 32 ప్రధాన కేసుల ఛేదనలో సహకరించాయి. డ్రోన్లను ఉపయోగించి బహిరంగ మద్యపానం, జూదాలకు పాల్పడుతున్న 186 మందిపై కేసులు నమోదు చేశారు.

పీడీ యాక్టు.. జిల్లాలోని 343 రౌడీషీట్లు ఉండగా.. నలుగురిపై పీడీ యాక్టు అమలు చేశారు. మత్తు పదార్థాల సరఫరాపై పోలీసు, అబ్కారీ అధికారులు నిఘా ఉంచి 60 మందిని అరెస్టు చేసి, 1236 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.

కీలక కేసుల ఛేదన

- నరసాపురం ప్రాంతంలో ఆధారాలు లేని కుళ్లిపోయిన మృతదేహం కేసును డీఎన్ఏ సాంకేతికతతో నరసాపురం డీఎస్పీ శ్రీవేద ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించారు. నిందితుడ్ని అరెస్టు చేశారు.
- భీమవరం ఒకటో పట్టణానికి చెందిన ఓ వ్యక్తిని చంపి తూర్పుగోదావరి జిల్లాలోని ఓ పంట కాలువలో పడేశారు. అప్పటి డీఎస్పీ జయసూర్య, సీఐ నాగరాజు చాకచక్యంగా కూపీ లాగి నిందితుల్ని అరెస్టు చేశారు.

చూపిస్తారు బొమ్మ

నూతన సంవత్సరం నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల వల!

ఈనాడు డిజిటల్, భీమవరం, న్యూస్‌టుడే, అత్తిలి: ప్రతి పండగను, సందర్భాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్న సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం 'నూతన సంవత్సర శుభాకాంక్షల' పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

డిసెంబరు 31 అర్ధరాత్రి నుంచే ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోవడం సహజం. ఈ క్రమంలో సాధారణంగా కాకుండా రకరకాల చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకుని పంపొచ్చని, ఇందు కోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని సెల్‌ఫోన్లకు సందేశాలు వస్తున్నాయి. పొరపాటున వాటిని క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవు. హ్యాపీ న్యూఇయర్ అంటూ వచ్చే ఫేక్ మెసేజ్‌లలో డాట్ ఏపీకే పదం కనిపిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కొత్త నంబర్లతో వచ్చిన ఫొటోలను, వీడియోలను తెరవొవద్దని చెబుతున్నారు. అందులోని బైనరీ కోడ్ ఆధారంగా మాల్‌వేర్ ప్రవేశిస్తుంది. దాంతో బ్యాంకు ఖాతా మొదలుకొని వ్యక్తిగత సమాచారం వరకు హ్యాక్ చేసే కొత్త ట్రిక్కులతో సైబర్ నేరగాళ్లు ముందుకు రాబోతున్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు. నూతన సంవత్సరాన్ని చేదు జ్ఞాపకాలతో ప్రారంభించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు.

జిల్లాలో ఏడాది కాలంలో
సైబర్ నేరాలు 30
కోల్పోయిన నగదు రూ.9 కోట్లు
హోల్డ్‌లో పెట్టిన నగదు రూ.96 లక్షలు
బాధితులకు తిరిగి ఇచ్చింది రూ.42.లక్షలు

ఆక్వా.. వహ్వా

ఉమ్మడి పశ్చిమలోనే 50 శాతం సాగు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆక్వా రంగం అనగానే రాష్ట్రవ్యాప్తంగా ఠక్కున గుర్తొచ్చేది ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా. సాగులో రాష్ట్ర వాటా దేశంలో 70 శాతం కాగా రాష్ట్రంలో జిల్లా 50 శాతం ఉంది. 2024-25 ఏడాదిలో జిల్లాల వారీగా ఆక్వా ఉత్పత్తులు ఎంత మేర జరిగాయనే గణాంకాలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. దానిలో ఏలూరు జిల్లా మొదటి స్థానంలో. . పశ్చిమ గోదావరి మూడో స్థానంలో నిలిచాయి. ఏలూరులో చేపల ఉత్పత్తి ఎక్కువగా ఉంటే, రొయ్యల సాగులో పశ్చిమ ముందంజలో ఉంది. సముద్ర తీరం ఉండటం వల్ల వివిధ రకాల ఉప్పునీటి రొయ్యలు, చేపలను కూడా సాగు చేస్తున్నారు.

జిల్లా	పశ్చిమ	ఏలూరు
విస్తీర్ణం లక్షల్లో..	1.30	1.60
రొయ్యలు	80 వేలు	50 వేలు
చేపలు	50 "	1.10 లక్షలు

క్షీరపురి.. ఉద్యాన సిరి!

పాలకొల్లు యడ్లబజార్ ప్రాంతంలో అబ్దుల్ కలాం పార్కులో సిద్ధం చేసిన ఈతకొలను ఇది. పార్కు మధ్యలో ఉన్న మరో కొలనులో షికారు చేయడానికి పడవలు సైతం ఏర్పాటు చేశారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, వాణిజ్య కేంద్రంగా వెలుగొందుతున్న క్షీరపురి ఉద్యాన శోభ సంతరించుకొంది. పట్టణంలో ఉద్యానాలు లేని లోటు ఎన్నో దశాబ్దాల తర్వాత నెరవేరుతోంది. రెండు పార్కులను ఒకే సమయంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా వచ్చే సంక్రాంతి నాటికి వీటిని ప్రారంభించేలా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది.

రూ.10 కోట్ల వ్యయం.. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో రెండు పార్కులను అభివృద్ధి చేశారు. ఆహ్లాదంతో పాటు పిల్లల ఆటపాటలకు, పెద్దలు వ్యాయామం చేసుకోవడానికి అనువుగా వీటిలో పరికరాలు ఏర్పాటు చేశారు. రెండు చోట్లా తేనీరు, ఇతర ఆరోగ్యకర ఆహారాలు విక్రయించేందుకు దుకాణ సముదాయాలు నిర్మించారు.

పాలకొల్లు బస్టాండ్‌కు కూతవేటు దూరంలో ఉన్న రామగుండం పార్కు ఇది. అందమైన మొక్కలు, ఆకట్టుకొనే ఆకృతులతో ఆహ్లాదకర వాతావరణం అందించేలా దీనిని తీర్చిదిద్దారు. నేటి తరానికి మన సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేలా పలు కళాకృతులను ఏర్పాటు చేశారు. రూ.లక్షల విలువ చేసే మొక్కలను కడియం నర్సరీలు, పూణె వంటి ప్రాంతాల నుంచి తీసుకొచ్చి పార్కుల్లో నాటించారు.

వద్దన్నా.. వినరా..!!

ఉండి, న్యూస్‌టుడే: ఇక్కడ భారీ వాహనాలకు ప్రవేశం లేదని చిలుకూరు, గరగపర్రు గ్రామాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా కొందరు వాహనచోదకులు మాత్రం వినడం లేదు. వద్దన్నా.. చిలుకూరు నుంచి ఉండి వైపు వచ్చిన ఒక భారీ లారీ వెలివర్రు వెళ్లే మార్గంలో బొండాడ మేజర్ డ్రెయిన్‌పై ఉన్న వంతెన వద్ద ఇరుక్కుపోయింది. దీంతో సుమారు అర గంటకు పైగా వాహనాల రాకపోకలు స్తంభించాయి. వాహన చోదకులు, స్థానికులు అతికష్టంపై ఆ వాహనాన్ని వెనక్కి నెట్టారు.

మావుళ్లమ్మ ఆలయ ధర్మకర్తల మండలి నియామకం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయానికి 13 మంది సభ్యులతో ధర్మకర్తల మండలిని నియమిస్తూ దేవదాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా బొండాడ నాగభూషణం, రామాయణం శ్రీనివాసరావు, ఉడిసి మణికంఠమీనాక్షి, అతికిల ఆంజనేయప్రసాద్, గుడిసి జానకినాగశిరీష, కరెంపూడి ఆదిలక్ష్మి, అరసవల్లి బాలసుబ్రహ్మణ్యం, మిర్తిపాటి గుణేశ్వరరావు, మల్లువలస లక్ష్మీనిర్మల, గొంతెన రమణ, యండ సత్యవతి, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, పాపోలు ఏడుకొండలు, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మలు నియమితులయ్యారు.

ఇదీ అసలు లోగుట్టు

ఇష్టమొచ్చినట్లు చెరువులో మట్టి తవ్వకం

ట్రాక్టర్‌లో మట్టి పోస్తున్న పొక్లెయిన్

ఆకివీడు, న్యూస్‌టుడే: అనుకున్నది ఒక్కటి.. అయిందొక్కటి. ఆకివీడు నడిబొడ్డున అయిదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న దొరగారి చెరువులో మట్టి తవ్వకం పనుల తీరు చూస్తే తెలుస్తోంది. పట్టణ జనాభాకు తగట్టు తాగునీరు సరఫరా చేయడానికి దీన్ని అభివృద్ధి చేయాలని భావించారు. ఈ పనులు అధికారులు చేపట్టకుండా.. ఒక ప్రైవేటు వ్యక్తికి అప్పగించారు. అతను చెరువులో సుమారు 15 అడుగుల లోతున మట్టిని తవ్వేసి ట్రాక్టర్లతో బయటకు తరలించేశారని స్థానిక నాయకులు ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు దృష్టికి తీసుకెళ్లారు. పనులు చూసిన ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి నిబంధనల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు.

చెరువును లోతుగా తవ్వేయడంతో బలమైన గట్టు జారిపోతోంది. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు గట్టును ఆనుకుని కొత్తగా మరొకటి వేస్తున్నారు. ఇష్టానుసారంగా చేస్తున్న పనుల వల్ల గతేడాది రూ.35 లక్షలతో పచ్చదనం.. సుందరీకరణ సంస్థ ఆధ్వర్యంలో చెరువు చుట్టూ అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, సిమెంటు కట్టడాలు, ఇనుప మెస్ ధ్వంసం అయ్యాయి. ఇప్పటికే ఆక్రమణకు గురై కొంత చెరువు విస్తీర్ణం తగ్గిపోయింది. ఇప్పుడు గట్టు వెడల్పు, నీటి సామర్థ్యం కూడా తగ్గిపోనుంది.

పాత గట్టును చేర్చి కొత్తగా నిర్మాణం

మరో మార్గం లేదు.. చెరువును లోతు పెట్టేశారు. అందులో నీరు నింపితే పాత గట్టు జారిపోతుంది. లోతు 8 అడుగుల లోపే ఉండాలని సూచించాం. ఆ మేరకు పనులు పూర్తయితే విస్తీర్ణం రెండు ఎకరాలలోపే ఉంటుంది. ఆక్రమణల విషయం నగర పంచాయతీ అధికారులు చూడాలి. **- విజయ్, డీఈ, ప్రజారోగ్య, భీమవరం**

(c) eenadu

14 నుంచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి రుస్తుంబాదలో జనవరి 14 నుంచి 18వ తేదీ వరకు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకి రామ్ తెలిపారు. గోగులమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, గోగులమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 1992 నుంచి ఏటా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 1996లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారా రామ్మూర్తినాయుడు రాష్ట్ర స్థాయి పోటీలకు అనుమతి ఇచ్చారన్నారు. 2002 నుంచి ఈ పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న 25 పురుష, 25 మహిళా జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని కబడ్డీ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు వీర్లవెంకయ్య తెలిపారు.

క్రీడాకారులతో కళాశాల నిర్వాహకులు

బాల్‌బ్యాడ్మింటన్ అంతర వర్సిటీ పురుషుల జట్టు ఎంపిక

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బాల్‌బ్యాడ్మింటన్ ఇంటర్ కాలేజియేట్ కమ్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల జట్టు ఎంపికలను కళాశాల ప్రిన్సిపల్, టోర్నమెంట్ ఛైర్మన్ టి.అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. వారిలో ఎంపికైన ఎస్‌కేవీటీ, డీఆర్‌జీ, కాకినాడ ఆదిత్య, తాడేపల్లిగూడెం పీఆర్ డిగ్రీ కళాశాల క్రీడాకారులు ఎంపికయ్యారు. వారు భారతీ దాసన్ విశ్వవిద్యాలయం, తిరుచనాపల్లిలో నిర్వహించనున్న 14వ అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని వివరించారు. ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నామని తెలియజేశారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.సత్యనారాయణ, ఎంపిక కమిటీ సభ్యులు కేవీ సత్యనారాయణ, పి.అరుణ, రాంగోపాల్ పాల్గొన్నారు.

5, 6 తేదీల్లో క్రికెట్.. ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏపీ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జనవరి 5, 6 తేదీల్లో అండర్-14 బాలుర టాలెంట్ స్పాట్ క్రికెట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ ఉమ్మడి జిల్లా త్రీమెన్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 2011 సెప్టెంబరు 1 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. 2025-26 జిల్లా జట్టుకు అర్హత పొందిన వారు అనర్హులన్నారు. మారుమూల ప్రాంతాల్లోని యువ క్రికెటర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అథ్లెటిక్స్‌లో రాణించి.. ఎవరెస్టు వైపు చూపు

బేస్ క్యాంపునకు మోగల్లు విద్యార్థి ఎంపిక

పాలకోడేరు, న్యూస్‌టుడే: పట్టుదల, ఆత్మస్థైర్యం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని నిరూపించాడు మోగల్లుకు చెందిన కె.రామకృష్ణ. స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతూ ఆటలపై మక్కువ పెంచుకున్నాడు. వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ పొందుతూ పలు విభాగాల్లో రాణిస్తున్నాడు. ఇటీవల భీమవరంలో జరిగిన జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో సత్తా చాటి మూడింటిలోనూ మొదటి స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకున్నాడు. ఎవరెస్టు శిఖరం ఎక్కాలనే పట్టుదలతో ఇటీవల అమలాపురంలో జరిగిన జోనల్ లెవెల్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు సెలక్షన్లలో ప్రతిభ చూపాడు. త్వరలో కడపలో జరిగే శిక్షణ తరగతులకు హాజరయ్యేందుకు అవసరమైన సాధన మొదలుపెట్టాడు రామకృష్ణ. ఎవరెస్టు శిఖరంపై జాతీయ జెండా ఎగరవేయడమే తన లక్ష్యమని తెలిపాడు.

రామకృష్ణ

'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్-2025 విజేతగా నిలిచిన ఏలూరు రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ క్రీడాకారుల(సీనియర్ల విభాగం)కు ట్రోఫీ ఇస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, పక్కన ఆశ్రం సీఈవో కె.హనుమంతరావు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం శ్రీకాంత్, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమి డైరెక్టర్ శ్రీనివాసవర్మ, 'ఈనాడు' తాడేపల్లిగూడెం యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు

రన్నర్స్‌గా నిలిచిన భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు క్రీడాకారులు

జూనియర్ల విభాగంలో గెలుపొందిన నూజివీడు ట్రిపుల్ ఐటీ జట్టు

రన్నర్స్ జట్టు భీమవరం సీతా పాలిటెక్నిక్ క్రీడాకారులు

బ్యాటర్లు విజృంభించి.. విజయ తీరాలకు చేర్చి!

ముగిసిన ఈపీఎల్-2025 క్రికెట్ పోటీలు

ఏలూరు నగరం, అర్బన్, న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్- 2025 పోటీలు మంగళవారంతో ముగిశాయి. స్థానిక ఆశ్రం వైద్య కళాశాల మైదానంలో సీనియర్, జూనియర్ల విభాగాల్లో తుది పోరు హోరాహోరీగా సాగింది. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ముఖ్య అతిథిగా హాజరై విన్నర్స్, రన్నర్స్ జట్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. ఉన్నత ఆశయాలు, విలువలున్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విజయాలు సాధించాలని తిరుమల ఐఐటీ, మెడికల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసవర్మ ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలని ఆశ్రం వైద్య కళాశాల సీఈవో కె.హనుమంతరావు సూచించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో యువతకు క్రీడలతో పాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు 'ఈనాడు' తాడేపల్లిగూడెం యూనిట్ ఇన్‌ఛార్జి నెక్కంటి శ్రీనివాసులు తెలిపారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం శ్రీకాంత్, ఆశ్రం వైద్య కళాశాల మీడీ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ప్లేయర్ ఆఫ్ ది డే జయంత్ సాయి ఫణీంద్ర(67 పరుగులు)

నూజివీడు ట్రిపుల్ ఐటీదే ట్రోఫీ.. ఉదయం జూనియర్ల విభాగంలో నూజివీడు ఐఐటీ కళాశాల, భీమవరం శ్రీమతి బి.సీత పాలిటెక్నిక్ కళాశాల జట్ల మధ్య ఫైనల్స్ నిర్వహించారు. తొలుత టాస్ గెలిచిన ట్రిపుల్ ఐటీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసింది. ఆ జట్టులో ఎ.సాయితేజ 24 పరుగులు సాధించారు. 95 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రత్యర్థి జట్టు 57 పరుగులకే పరిమితమైంది. ఇటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో రాణించిన ట్రిపుల్ ఐటీ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని ముద్దాడింది.

ఏలూరు రామచంద్ర గెలుపు.. మధ్యాహ్నం సీనియర్ల విభాగంలో ఏలూరు రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్ల మధ్య ఫైనల్ జరిగింది. మొదట టాస్ గెలిచిన విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 6 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. బౌలింగ్‌లో హర్ష, పవన్ మూడేసి వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు దనాదన్ ఇన్నింగ్స్ ఆడింది. వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో కీలక ఆటగాడు జయంత్ సాయి ఫణీంద్ర 30 బంతుల్లో 67 పరుగులు చేశారు. మొదటి ఓవర్లో జయంత్ సాయి ఇచ్చిన క్యాచ్‌ను ప్రత్యర్థి జట్టు వదిలేసింది.. అతడు ఆకాశమే హద్దుగా చెలరేగి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అంపైర్లుగా వై.శ్రీహర్ష, సింగవరపు రవితేజ, స్కోరర్‌గా ముత్యాల మేఘనాథ్ వ్యవహరించారు.

ASRAM HOSPITALS
Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్ · TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

క్రీడ.. భవితకు నీడ

న్యూస్‌టుడే, ఏపీనిట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్): అవకాశాలను అందిపుచ్చుకొని చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు విద్యార్థులు. ప్రభుత్వ, ప్రైవేటు సాంకేతిక కళాశాలల్లో విద్యనభ్యసిస్తూనే జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఓవైపు తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటూ తమ భవిత బాటలు వేసుకుంటున్నారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా కొనసాగిన అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2025 మంగళవారంతో ముగిసింది. ఇందులో కబడ్డీ, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థుల మనోభావాలు వారి మాటల్లోనే..

కబడ్డీ పోటీలో తలపడుతున్న ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల జట్టు

దేశానికి పేరు తెస్తా

నా పేరు కల్వకొల్లు రాజేశ్. మాది పెదవేగి మండలం రామచంద్రాపురం. నేను సీఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. కబడ్డీలో సత్తా చాటి దేశానికి పేరు తీసుకొస్తా.

ఉద్యోగమే లక్ష్యంగా..

నా పేరు భాగ్యలక్ష్మి. మాది విశాఖపట్నం. సీఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. వాలీబాల్ క్రీడ అంటే ఇష్టం. క్రీడల్లో రాణించి ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

సాఫ్ట్‌వేర్ ఇంజినీరు అవుతా

నా పేరు యువ సత్య. మాది విజయవాడ. నేను శశి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్నా. బాల్‌బ్యాడ్మింటన్ అంటే నాకు ఇష్టం. క్రీడలతో శారీరక దారుఢ్యం మెరుగుపరుచుకోవచ్చు. సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కావాలనేది నా ఆశయం.

వ్యాయామోపాధ్యాయినిగా స్థిరపడాలని..

నా పేరు జ్ఞాన ప్రతిభ. మాది కాకినాడ. భీమవరం డీఎన్ఆర్ కళాశాలలో పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. పరుగు పందెం అంటే నాకు ఇష్టం. క్రీడల్లో సత్తా చాటి వ్యాయామ ఉపాధ్యాయినిగా స్థిరపడాలనేది నా కోరిక.

రూ.1.6 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భవ్య భీమవరానికి మరో మణిహారంగా డిజిటల్ లైబ్రరీ, చిల్డ్రన్ పార్కు నిర్మాణం చేపట్టారు. భీమవరం శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, డాక్టర్ బీవీరాజు ఫౌండేషన్ సహకారంతో చేపట్టనున్న రూ.1.60 కోట్లు విలువైన పనులకు కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం శంకుస్థాపన చేశారు. బీఆర్ అంబేడ్కర్ కూడలి దగ్గర 47 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న డీఎన్ఆర్ ఉద్యానవనం, దానికి వెనుక ఉన్న 39 సెంట్లలో కమ్యూనిటీ లైబ్రరీ ప్రాజెక్టు నిర్మాణాలు చేస్తారు. జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, విష్ణు కళాశాల స్టూడెంట్ విభాగ డైరెక్టర్ పి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ నాగరాణి, పాల్గొన్న అధికారులు

బాలలను ఆటల్లో ప్రోత్సహించాలి.. భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ బాగా ప్రోత్సహించాల్సిన అవసరముందని కలెక్టర్ నాగరాణి అన్నారు. రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీల్లో సత్తా చాటిన చెరుకువాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారిని అభినందించి మాట్లాడారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ శ్యాంసుందర్, డీఈవో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల విజేత ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల జట్టు

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా కొనసాగిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2025 క్రీడలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్య గౌరవ అతిథులుగా ఏపీనిట్ రిజిస్ట్రార్ పి.దినేశ్‌శంకర్ రెడ్డి, ఆర్జేడీ టెక్ జీవీ రామచంద్రరావు క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఫణీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఫణీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఛాంపియన్‌షిప్‌ను ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులు 2026 జనవరి 28, 29, 30 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

రంగులు వాడొద్దు.. నిల్వ ఉంచొద్దు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని మిఠాయి తయారీ దుకాణాలను ఆహార భద్రత తనిఖీ అధికారి ఎ.ఎస్.ఆర్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన కేకులు విక్రయించొద్దని, మిఠాయిలు తయారీలో రంగులు వాడొద్దని యజమానులకు సూచించారు.

చోరీ నిందితుల అరెస్టు

సొత్తు స్వాధీనం చేసుకున్న పోలీసులు

విశాఖపట్నం(జగదాంబకూడలి), న్యూస్‌టుడే: ఒంటరిగా ఉన్న వృద్ధురాలి కాళ్లు, చేతులు కట్టేసి, నోటిలో వస్త్రాలు కుక్కేసి.. ఆమె వద్ద ఉన్న 10 తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన నలుగురు నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని డీసీపీ(క్రైం) లతామాధురి తెలిపారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. 'పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం సమీప రాయలంపూడి ప్రాంతానికి చెందిన ఎన్.నిర్మలకుమారి భర్త గతంలోనే చనిపోయారు. కుమార్తె లిఖితతో కలిసి ఇంటి వద్దే టిఫిన్ దుకాణం నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. నిర్మల అప్పుడప్పుడు విశాఖలోని ఆరిలోవ సమీప ప్రాంతంలో అద్దె ఇంట్లో ఉంటున్న పెద్దనాన్న కొడుకు దుర్గాప్రసాద్ ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేది. అలా దుర్గాప్రసాద్ ఇంటి యజమాని ఎం.వసంత(66)తో పరిచయం పెంచుకుని, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేసింది. కుమార్తెతో పాటు, తమ సొంతూరికి చెందిన అభిరామ్, మణిరత్నంతో కలిసి చోరీకి ప్రణాళిక సిద్ధం చేసింది. వారంతా ఈనెల 13న విశాఖ వచ్చి, అదే రోజు రాత్రి చోరీకి ప్రయత్నించి విఫలమయ్యారు. మరుసటి రోజు రాత్రి పది గంటల సమయంలో తల్లీ, కుమార్తె బయట కాపలా ఉన్నారు. యువకులు ఇద్దరూ లోపలకు వెళ్లి.. వృద్ధురాలిని కట్టేసి, ఆమె వద్ద ఉన్న సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు, 8 తులాల వెండి ఆభరణాలను బలవంతంగా లాక్కున్నారు. ఆ తర్వాత నలుగురు పరారయ్యారు. కాసేపటికి తేరుకున్న వృద్ధురాలు స్థానిక ఆరిలోవ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నారని..'' డీసీపీ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లతామాధురి

ఉమ్మడి జిల్లాలో రూ.20 కోట్ల సెస్ బకాయిలు

ఉండి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో గ్రంథాలయాలకు స్థానిక సంస్థల నుంచి రూ.20 కోట్ల వరకు సెస్ బకాయిలు ఉన్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు వెల్లడించారు. ఉండిలో శాఖా గ్రంథాలయాన్ని పరిశీలించడానికి మంగళవారం సాయంత్రం వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 74 గ్రంథాలయాలున్నాయని, 129 పాలకుల పోస్టులకు 69 ఖాళీ ఉన్నాయన్నారు. 19 మందిని ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నామని తెలిపారు. ఏలూరులో మూడంతస్తుల భవనంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పగుళ్లు తీసిందన్నారు. పునర్నిర్మాణానికి రూ.3 కోట్ల అవసరమని అంచనా వేశామన్నారు. ఉండిలో రూ.60 లక్షలతో గతంలో అంచనా వేశారని, తాజాగా ప్రతిపాదనలు పంపించామన్నారు. కొన్నిచోట్ల భవనాల మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. ఏలూరు నగర పాలక సంస్థ రూ.11 కోట్ల వరకు బకాయిలు చెల్లించాలని వివరించారు.

రికార్డులు పరిశీలిస్తున్న శేఖర్‌బాబు

సీనియర్ ఎస్పీగా ఉద్యోగోన్నతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కాగా జనవరి 1 నుంచి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా పిలుస్తారు. ఈ సందర్భంగా ఎస్పీ అస్మికి అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీలు, సీఐలు అభినందనలు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకలను శాంతియుత వాతావరణంలో ఆనందంగా చేసుకోవాలని ఎస్పీ అద్నాన్ నయిం అస్మి కోరారు. వేడుకల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలకు అసౌకర్యం కలిగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అన్నిచోట్లా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయన్నారు. వేగంగా వాహనాలు దూసుకెళ్లినా చర్యలు ఉంటాయన్నారు.

10 నుంచి ఎస్‌వీకేపీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాలు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలో ఎస్‌వీకేపీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాలను జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో 1974లో ఈ కళాశాలను స్థాపించారన్నారు. 1983లో ఏయూ పరిధిలో ఎలక్ట్రానిక్స్, 1984లో దేశంలోనే తొలిసారిగా డిగ్రీ స్థాయిలో కంప్యూటర్ సైన్స్ కోర్సులను ప్రారంభించిన తొలి విద్యాసంస్థగా పెనుగొండ కళాశాల నిలిచిందన్నారు. 1993లో పీజీ కోర్సులను ప్రారంభించినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే స్వర్ణోత్సవాలకు సుమారు 5 వేల మంది పూర్వ విద్యార్థులు హాజరవుతారన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు నూలి లక్ష్మణస్వామి, సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్స్ వైవీవీ అప్పారావు, కొల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

పోడూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు అందడంతో పోడూరు మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (ఎస్జీటీ) ఎం.నాగేశ్వరరావును సస్పెండ్ చేస్తూ డీఈవో నారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని గత శనివారం ఆ పాఠశాలకు చెందిన 4, 5 తరగతుల విద్యార్థినులు మహిళా పోలీసుకు చెప్పారు. ఆమె బాలికల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు సోమవారం పాఠశాలకు వచ్చి హెచ్ఎంను నిలదీయడంతో పాటు ఎంఈవో-1కు, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామాల్లో పొడి చెత్త నిర్వహణ మరింత పటిష్ఠం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'స్వచ్ఛ రథం' పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో స్వచ్ఛ రథం ఆపరేటర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్‌నాథ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 6వ తేదీలోగా దరఖాస్తులు సంబంధిత జిల్లా పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

వెంటనే పీఆర్‌సీ ప్రకటించాలి

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్) న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పీఆర్‌సీ ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. కడకట్లలోని కోడె వెంకట్రావు పురపాలకోన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి లంక రాజు అధ్యక్షతన నిర్వహించిన ఏపీటీఎఫ్ తాడేపల్లిగూడెం మండల, పట్టణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన ఐఆర్ ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న 4 డీఏ బకాయిలు చెల్లించాలన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు డి.ఝాన్సీ విజయకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అనంతరం మండల, పట్టణ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా కె.రమేష్‌బాబు, కార్యదర్శిగా నాగ రాట్నాలు, మండల అధ్యక్షుడిగా ఎస్.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కె.నాగరాజును ఎన్నుకున్నారు.

చరవాణి హ్యాక్.. రూ.10 లక్షల దోపిడీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: సంక్షిప్త సందేశాల్లో ఓటీపీలు పంపి చరవాణిని హ్యాక్ చేసి నిమిషాల వ్యవధిలో రూ.10 లక్షలు దోచుకున్న ఘటనపై మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యలమంచిలికి చెందిన రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి) కాజలో ఏటా దీపావళి రోజుల్లో బాణసంచా వ్యాపారం నిర్వహిస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 21న రాత్రి అతడి చరవాణికి వరుసగా ఓటీపీలు రావడంతో వాటిని తనిఖీ చేశారు. తరువాత రెండు నిమిషాల వ్యవధిలో రూ.5 లక్షల చొప్పున రెండు సార్లు రూ.10 లక్షలను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. ఆయన వెంటనే బ్యాంక్ టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వడంతో ఆ ఖాతా నుంచి లావాదేవీలు నిలిచిపోయేలా చేశారు. తరువాత బ్యాంకు అధికారులు విచారణ చేపట్టారు. చరవాణి హ్యాక్ కావడంతోనే ఇలా జరిగిందని, తమ పరిధిలో ఎలాంటి సేవా లోపం లేదని ఇటీవల బ్యాంకు అధికారులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ జి.శ్రీనివాస్ కేసు నమోదు చేశారు.

స్పిల్ ఛానల్‌లో తప్పిన ప్రమాదం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌ఛానల్‌లో 902 కొండ, మహానందీశ్వరస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో భారీ వాహనాల రాకపోకలకు వీలుగా రోడ్డు నిర్మించారు. మంగళవారం ఆ రోడ్డులో టిప్పర్‌ను డ్రైవర్ వెనక్కి మళ్లించే క్రమంలో అంచులో వేసిన గ్రావెల్ కుంగిపోవడంతో నీటిలోకి ఒరిగిపోయింది. డ్రైవర్ చాకచక్యంగా బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. ఏజెన్సీల ప్రతినిధులు వెంటనే పొక్లెయిన్ ఏర్పాటు చేసి టిప్పర్‌ను బయటకు తీయించారు.

అదుపు తప్పి నీటిలోకి ఒరిగిపోయిన టిప్పర్

ఎట్టకేలకు సమకూరిన ట్రక్కులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఈ ఏడాది ప్రారంభంలో ట్రాక్టర్లు సమకూర్చింది. జిల్లా వ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలకు రూ.4.61 కోట్లతో సమకూర్చిన ట్రాక్టర్లకు ట్రక్కులు అందజేయకపోవడంతో నెలలుగా అవి నిరుపయోగంగా ఉన్నాయి. దీనిపై 'ఈనాడు' దినపత్రికలో పలుమార్లు ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.1.42 కోట్లతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ పంచాయతీలకు ట్రక్కులు అందజేసిందని జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

నవుడూరు పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సమకూరిన ట్రాక్టర్ ట్రక్కు

మిఠాయి దుకాణం యజమానికి జరిమానా

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే : స్థానిక కె.ఎన్.రోడ్డులోని సాయిరాం మిఠాయి దుకాణానికి చెందిన కార్ఖానాలో మంగళవారం మధ్యాహ్నం తాడేపల్లిగూడెం పురపాలక కమిషనర్ ఏసుబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిఠాయిలు తయారు చేసే స్థలంలో బూజు పట్టి, ఈగలు వాలుతూ.. మురుగు కాల్వపై మూతలు లేకుండా అపరిశుభ్రంగా ఉండడాన్ని గుర్తించారు. తినుబండారాలు తయారుచేసే పనివారు కూడా శుభ్రత పాటించకుండా ఉండడంతో మున్సిపల్ కమిషనర్ దుకాణం యజమానికి రూ.10,000 జరిమానా విధించారు. ప్రజలు నాణ్యమైన ఆహారం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

కార్ఖానాలో తనిఖీలు నిర్వహిస్తున్న కమిషనర్ ఏసుబాబు

EENADU Classifieds
BUSINESS SERVICES
REAL ESTATE
LAND FOR SALE
LEASE/ RENT
గమనిక
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS
బులియన్ ధరలు [illegible]
92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

మొరాయించిన ఉండి రైల్వే గేటు

ఉండి(కాళ్ల), న్యూస్‌టుడే: నిత్యం వందలాది వాహనాలు తిరిగే జాతీయ రహదారిపై ప్రయాణం అత్యంత ఇబ్బందిగా మారుతోంది. ఒక పక్క ఉండిలో పై వంతెన పనులు.. మరోపక్క రైల్వే గూడ్స్ రైళ్ల అధిక సంఖ్యలో తిరగడంతో ఎక్కువ సమయం గేటు మూసి ఉంటుంది. ఇటీవల ఉండి అప్పుడప్పుడూ గేటు మొరాయించడంతో వాహన చోదకులు నిరుత్సాహానికి గురవుతున్నారు. మంగళవారం ఉదయం వేసిన రైల్వే గేటు ఎంతకీ తెరుచుకుని మరొకటి ఆలస్యంగా తెరుచుకోవడంతో ట్రాఫిక్ స్తంభించి ప్రజలు ఇబ్బంది ఎదుర్కొన్నారు.

నేడు పాలకవర్గ సమావేశం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ పాలకవర్గ సభ్యుల సమావేశాన్ని బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహించనున్నట్లు కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు.

భీమవరం

• భీమవరం • ఉండి

చిన్నవయసులో వివాహాలు వద్దు

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుధారాణి

కొమరాడ(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో వారి ఆరోగ్యం దెబ్బతింటుందని భీమవరం సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధారాణి తెలిపారు. భీమవరం మండలం కొమరాడలో మంగళవారం జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. చిన్నవయసులో గర్భం దాల్చడంతో శారీరకంగా ఎన్నో ఇబ్బందులు వస్తాయన్నారు. ఆడపిల్లలకు 18, మగవారికి 21 ఏళ్లు రాకుండా వివాహాలు చేయకూడదన్నారు. పర్యావరణ పరిరక్షణపైనా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భీమవరం బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు న్యూటన్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్‌లో మెరిశారు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని డాక్టర్ బీవీరాజు పురపాలకసంఘ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. క్విజ్ పోటీలో పి.బాబూరావు(10వ తరగతి), జి.పవన్‌కుమార్(10వ తరగతి), టి.కార్తీక్(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా హెచ్ఎం. వి.విశ్వనాథరాజు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ✦ శ్రీవిద్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎండీ సాదియా, పి.అనుశ్రీ, ఎ.శ్రీధర్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్ వి.లక్ష్మీభవాని బహుమతులు అందజేశారు.

విద్యార్థులతో డాక్టర్ బీవీరాజు పురపాలక పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయిని

బహుమతులు అందిస్తున్న శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు

ట్రాఫిక్ సమస్య జటిలం

వీరవాసరం, న్యూస్‌టుడే: 165వ జాతీయ రహదారిపై నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గ్రామంలో సుమారు 3 కిలోమీటర్ల పొడవునా విస్తరించిన రహదారిపై రోజూ వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. సంక్రాంతి సీజన్ కావడంతో కొద్ది రోజులుగా రద్దీ మరింత ఎక్కువైంది. ట్రాఫిక్ అంతరాయం కారణంగా ఒక్కోసారి పెద్దఎత్తున రహదారిపై వాహనాలు బారులు తీరుతున్నాయి.

ఇదీ పరిస్థితి: గ్రామంలో రహదారి వెంబడి ఉన్న వ్యాపార సముదాయాలు, హోటళ్లు, మాంసం దుకాణాల వద్ద వాహనాలు నిలిపి ఉంచడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతోపాటు ట్రాఫిక్ నిలిచిపోతుంది. రహదారి వెంబడి ఉన్న మాంసం దుకాణాల వద్ద వీధి కుక్కల సంచారంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రహదారి వెడల్పు తక్కువగా ఉన్న చోట భారీ వాహనాలు రహదారికి ఇరువైపులా నిలిపి ఉంచడంతో ట్రాఫిక్ నిలిచిపోతుంది. జాతీయ రహదారి నుంచి మత్స్యపురి వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి ముఖ ద్వారం తక్కువ వెడల్పుతో ఉండటంతో ఇక్కడ భారీ వాహనాలు మలుపు తిరిగే సమయంలో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. వీరవాసరం తూర్పు చెరువు సెంటర్‌లో రహదారి అంచులను ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన దుకాణాల కారణంగా సమస్య తలెత్తుతోంది. దీనిపై వీరవాసరం ఎస్సై ఎం.రాజ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై గ్రామంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానన్నారు. వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వీరవాసరంలో మత్స్యపురి రహదారి వద్ద రద్దీ

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

వీరవాసరం, న్యూస్‌టుడే: ? వెలమపేట రామాలయం వీధిలో డ్రెయిను లేకపోవడంతో మురుగు నీరు ఇళ్ల మధ్యనే నిలిచిపోతుంది. **- అప్పారావు**

✔డ్రెయిను నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తా. మురుగు నిల్వ ఉండకుండా కచ్చా డ్రెయిను తవ్విస్తా. **- లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, వీరవాసరం**

? అండలూరు ఎస్సీ కాలనీ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడంలేదు. **- శ్రీనివాసరావు**

✔పరిశీలించి మరమ్మతులు చేయిస్తా. **- మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి**

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? బేతనిపేట పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. **- వై.ప్రసాద్, స్థానికుడు**

✔ గునుపూడి బ్రాహ్మణ వీధిలో డ్రెయినేజీ సరిగా తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. **- కె.సత్యనారాయణ, స్థానికుడు**

? గునుపూడి సోమగుండం చెరువు కుడివైపు ఆదిలక్ష్మి ఆలయానికి వెళ్లే కూడలిలో వారం రోజులుగా చెత్త గుట్టలుగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. **- ఆర్.రామకృష్ణ, స్థానికుడు**

✔ కుక్కల సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తాం, సోమగుండం చెరువు కూడలిలో చెత్త తొలగింపు, బ్రాహ్మణ వీధిలో డ్రెయినేజీ సమస్యకు చర్యలు తీసుకుంటాం. **- జె.సత్యనారాయణరాజు, పురపాలక పారిశుద్ధ్య అధికారి.**

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొవ్వాడపుంత రోడ్డులో తాగునీరు సరిపడా రావడం లేదు **- సత్యనారాయణ**

✔ పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం **-శ్యాం, పంచాయతీ కార్యదర్శి**

ఉండి, న్యూస్‌టుడే: ? ఉండి అక్విడెక్టు ప్రాంతంలో బొండాడ మేజర్ డ్రెయిన్‌లో చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. **- కె.సత్యనారాయణ, ఉండి.**

✔ చెత్త ప్రక్షాళన పనులు ఎప్పటికప్పుడు చేయిస్తున్నాం. మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- జయప్రకాష్, ఏఈ, మురుగునీటి పారుదలశాఖ భీమవరం.**

వేంకన్న సేవలో కలెక్టర్ నాగరాణి కుటుంబ సభ్యులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : ముక్కోటి ఏకాదశి సందర్భంగా హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణి, కుమారుడు భరత్‌చంద్ర, తల్లిదండ్రులతో మంగళవారం ఉత్తర ద్వారంలో స్వామివార్లను దర్శించుకున్నారు. వారికి అర్చకుడు శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం అందించారు. ఎమ్మెల్యే రామాంజనేయులు పలువురు కూటమి ప్రతినిధులు దర్శించుకున్నారు.

హౌసింగ్‌బోర్డు కాలనీ వేంకన్న సన్నిధిలో కలెక్టర్ నాగరాణి, కుమారుడు, తల్లిదండ్రులు

ఆకట్టుకున్న క్రిస్మస్ వేడుకలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హౌసింగ్‌బోర్డు కాలనీ సమీపాన జంక్షన్ రైల్వేస్టేషన్ క్వార్టర్స్ ప్రాంగణంలో వీధి క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి అందరినీ ఆకట్టుకున్నాయి. లేమెన్స్ ఇవాంజలికల్ ఫెలోషిప్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో పాస్టర్ సి.జయంతరావు ప్రత్యేక ప్రార్థన చేసి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. అనంతరం చిన్నారుల నృత్యాలు, స్త్రీల సమాజం, యూత్ సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు.

ఘనంగా వార్షిక వేడుక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సర వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ యు.రామచంద్రరాజు మాట్లాడారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రతిభతో ఉత్తమ ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రీఫైనల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

అవినీతిపై చర్యలు తీసుకోండి : ఐద్వా

ఆకివీడు, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా ఆకివీడు పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఉదయకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డ్వాక్రా సంఘాల మహిళలను బురిడీ కొట్టించి యానిమేటర్లు నగదును స్వాహా చేసిన అంశంపై అధికారులు వేగవంతంగా విచారణ పూర్తిచేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డి.పద్మ, బి.కళ్యాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ దారులకు మంచి రోజులు : ఎమ్మెల్యే

వీరవాసరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని పీఏసీ ఛైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. పల్లె పండగ 2.0లో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రూ.2.74 కోట్లతో చేపట్టనున్న రహదారుల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ వైకాపా పాలనలో గ్రామీణ రహదారులు దయనీయంగా మారాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పల్లె పండుగ పేరుతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్‌నాయుడు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, ఉప ఎంపీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, సర్పంచి చికిలే మంగతాయారు, ఎంపీటీసీ సభ్యులు వీరవల్లి కనక ఉషారాణి, బి.జోత్స్న, తెదేపా జిల్లా కార్యదర్శి రాయపల్లి వెంకట్, నాయకులు వీరవల్లి చంద్రశేఖర్, ఆదిరెడ్డి గంగారావు, ఎంపీడీవో వైభవతి, తహసీల్దార్ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, పంచాయతీరాజ్ డీఈ స్వామినాయుడు, ఏఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న రామాంజనేయులు

విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి.. **భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ -2026 డైరీని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మంగళవారం ఆవిష్కరించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు ఇతోధికంగా కేటాయిస్తుందన్నారు. విద్యార్థులకు చక్కటి బోధన చేసి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం, ఉపాధ్యక్షుడు జి.ప్రసన్నకుమార్, భీమవరం మండల అధ్యక్షుడు ఐ.శ్రీనివాసు, పి.పీటర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నాచువారి కూడలిలో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నామ పూజల అనంతరం దాతల సహకారంతో అన్నసమారాధన నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తెలిపారు.

గిన్నిస్‌బుక్‌లో చెరుకువాడ బాలికకు చోటు

చెరుకువాడ(ఉండి), న్యూస్‌టుడే: కూచిపూడి నృత్య ప్రదర్శనతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో తమ కుమార్తె దివ్యాన్ ఫణిశ్రీ వెలిగట్లకు చోటు దక్కిందని ఆమె తండ్రి సత్యప్రసాద్ తెలిపారు. చెరుకువాడకు చెందిన సత్యప్రసాద్ ఈమేరకు మంగళవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో పదో తరగతి చదువుతున్న తమ కుమార్తె కూచిపూడి నృత్యంలో గత మూడేళ్ల నుంచి శిక్షణ పొందుతోందని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 27న ఏడు వేలమంది చిన్నారులతో నిర్వహించిన సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రతిభ చూపి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ధ్రువపత్రాన్ని దివ్యాన్ ఫణిశ్రీ సొంతం చేసుకుందని వివరించారు. ఆ విద్యార్థినిని పలువురు అభినందించారు.

హైదరాబాద్‌లో జ్ఞాపిక అందుకున్న దివ్యాన్ ఫణిశ్రీ

రీ-సర్వే సమస్యలకు త్వరలో పరిష్కారం

ఉండి, న్యూస్‌టుడే: రీ-సర్వే సమస్యలకు త్వరలో పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తహసీల్దార్ కె.నాగార్జున తెలిపారు. ఆరేడు గ్రామ సర్పంచి కత్రెడ్డి బ్రహ్మానందం అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రైతులు తమ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యుడు రుద్రరాజు యువరాజు, మాజీ సర్పంచి పిప్పిరిశెట్టి పోలేశ్వరరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు సాగి కృష్ణంరాజు, డీసీ మాజీ వైస్ ఛైర్మన్ మంతెన సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు.

ఆరేడులో ప్రదర్శనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కాలమానిని ఆవిష్కరణ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్‌ను కలెక్టర్ నాగరాణి మంగళవారం ఆమె క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మోహనరావు, జక్రయ్య, ఉమర్‌అలీషా తదితరులు పాల్గొన్నారు.

నయనానందం... ఉత్తర ద్వార దర్శనం

కిటకిటలాడిన ఆలయాలు

కాళ్ల కూరు(కాళ్ల), న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని ఆలయాలన్నీ గోవిందనామ స్మరణతో మార్మోగాయి. ఉత్తరద్వారం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కాళ్లకూరు వేంకటేశ్వరస్వామితోపాటు ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం పోటెత్తింది. ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

జేపీరోడ్డు పద్మావతీ వేంకటేశ్వరస్వామికి పుష్పాలంకరణ

భీమవరం ఆధ్యాత్మికం: జువ్వలపాలెం రోడ్డులో ఉన్న పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివార్లను ఉత్తర ద్వారం నుంచి భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద సంక్రాంతి పండగను తలపించే విధంగా ఏర్పాటు చేసిన ఎద్దుల బండితో రైతు, వివిధ ఆకృతులతో మహిళల ప్రతిమలు, వేంకన్న, దేవతమూర్తుల ప్రతిమలు అందరినీ ఆకట్టుకున్నాయి. ✦ పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన నంది వాహనంపై శివపార్వతులు, గరుడ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీ జనార్దనస్వామివార్ల గ్రామోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ✦ దాసాంజనేయస్వామి ఆలయంలో లక్ష చామంతి అర్చన నిర్వహించారు. రామాయణం సుబ్బన్నతోటలో కోదండ రామాలయంలో సీతారాములకు రామాయణం పద్మనాభం దంపతులు సుమారు కిలో వెండితో కిరీటాలు సమర్పించి స్వామివారికి తులసీదళార్చన పూజలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కాళ్లకూరు: ప్రత్యేక అలంకరణలో స్వామి వారు, భక్తులతో పోటెత్తిన ఆలయ ప్రాంగణం

ఆకివీడు(కాళ్ల), పాలకోడేరు, ఉండి, న్యూస్‌టుడే: ఆకివీడులోని పలు ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు. మాదివాడ శివాలయం కిటకిటలాడింది. పెన్నాడ దాసాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపారు. ఉండి బాలాజీరావుపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తరద్వారంలో ప్రతిష్ఠించిన స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉప్పులూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలొచ్చారు.

మాదివాడ: గరుడ వాహనంపై పుష్పాలంకరణలో వేంకటేశ్వరస్వామి

మహాసభలు విజయవంతం చేయాలంటూ ప్రదర్శన

వీరవాసరం, న్యూస్‌టుడే: విశాఖపట్టణంలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రం వీరవాసరంలో మంగళవారం ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన చేశారు. ర్యాలీని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్ జెండా ఊపి ప్రారంభించారు.

గోవింద నామస్మరణతో సర్వ పాపహరణం: చాగంటి

గోపీనాథపట్నం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: 'మూడు కోట్ల సాధారణ ఏకాదశి రోజుల్లో గోవింద నామస్మరణ చేస్తే ఎంత పుణ్యం వస్తుందో.. వైకుంఠ ముక్కోటి ఏకాదశి రోజున గోవిందుడిని స్మరిస్తే అంతే పుణ్యం వస్తుంది. ఆ నామం సర్వ పాపహరణం' అని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. గోపీనాథపట్నంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి మహోత్సవాల సందర్భంగా మంగళవారం ఆయన ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. అంతకుముందు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యాన గోవింద పట్టాభిషేకం చేపట్టారు.

ఘనంగా మండోదరమ్మ జాతర

గుమ్ములూరు(ఆకివీడు), న్యూస్‌టుడే: గుమ్ములూరు గ్రామ దేవత మండోదరమ్మ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించారు. అధిక సంఖ్యలో గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

స్థిరాస్తి వేలం ప్రకటన

3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, భీమవరం

E.P.No. 145/2025 in O.S.No. 66/2018

D.Hrs: కర్రి గౌరీపార్వతి (died) and others

J.Drs: మేడిచర్ల సత్యనారాయణ వగైరా

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై కోర్టు వారి ఎదుట ది. 19-01-2026 సం. తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలం వేయబడును. వలయువారు వచ్చి షరతులు తెలుసుకొని వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి: వీరవాసరం సబ్ రిజిస్ట్రారు పరిధిలో పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, బొబ్బనపల్లి గ్రామ పరిధిలో సర్వే నంబరు 930/1Dలో గల య. 0.57 సెంట్లకు హద్దులు. **తూర్పు:** మేడిచర్ల సత్యనారాయణ గారి భూమి (First J.Dr. herein), **దక్షిణం:** మేడిచర్ల సత్యనారాయణ గారి భూమి (first J.Dr. herein), **పడమర:** పంట బోదె, **ఉత్తరం:** బాలగుడవల చిన్నయ్యగారి భూమి. ఈ హద్దుల మధ్య భూమిన్ని సకల యీజుమెంటు హక్కులతో సహా

D.Hr. Value: 10,00,000/-

అమీనా Value: 25,00,000/-

Sd/- **K.S.S.Prasad,** అడ్వకేట్

భీమవరం పెద్దాడవారి వీధి
29-12-2025 శ్రీరాంపురం, భీమవరం

నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సీనియర్ నెట్‌బాల్ పోటీల్లో భీమవరం కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాల విద్యార్థిని డి.నాగనవ్య ప్రతిభ కనబరిచిందని ప్రిన్సిపల్ డి.రాఘవ తెలిపారు. ఈ నెల 27 నుంచి 29 వరకు రావులపాలెంలో జరిగిన పోటీల్లో జట్టు కాంస్య పతకం సాధించడంలో కీలకంగా వ్యవహరించిన విద్యార్థినిని కళాశాల సెక్రటరీ మెంటే రామ్‌మోహన్, అధ్యాపకులు మంగళవారం అభినందించారన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గునుపూడి బ్రాంచ్-18307, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ బోసం నాగ వెంకట ప్రసాద్, తండ్రి : నాగ వెంకట సత్యనారాయణ, డోర్ నెం.1-104/1, మెయిన్ రోడ్, కోమటి గుంట, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534237. ఆస్తి చిరునామా : శ్రీ బోసం నాగ వెంకట ప్రసాద్, తండ్రి : నాగ వెంకట సత్యనారాయణ, ఫ్లాట్ నెం.503, డోర్ నెం.25-2-9, దాశరధి నిలయం లెక్చరర్ వీధి, DNR కాలేజ్ రోడ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.

హౌసింగ్ లోన్ ఖాతా నెం.40146079056 & సురక్ష లోన్ ఖాతా నెం.41497897938

(II) బకాయి మొత్తం: తేది.24.12.2025 నాటికి మొత్తం రూ.26,52,355/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై రెండు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.25.12.2025 నుండి పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను.

(III) డిమాండ్ నోటీసు తేది: 26.12.2025 NPA తేది: 24.12.2025

షెడ్యూలు ఆస్తి వివరములు

స్థలం : ఐటమ్ నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మున్సిపాలిటీ యొక్క రెవెన్యూ వార్డు నెం.1, పాత 33వ వార్డు, కొత్త 30వ వార్డు వద్ద పాత ఆర్ ఎస్ నెం.444/1, సబ్-డివిజన్ ఆర్ ఎస్ నెం.444/1A నందు విస్తీర్ణం 819.90 చ॥గ॥లు లేదా 685.56 చ॥మీ॥లు స్థలంలోని అవిభాజ్యమైన విస్తీర్ణం 35 చ॥గ॥లు లేదా 29.25 చ॥మీ॥లు స్థలం మరియు ఆర్ ఎస్ నెం.443 నందు మొత్తం 864.4 చ॥గ॥లులోని విస్తీర్ణం 199.408 చ॥గ॥లు ఇందులో రోడ్డు విస్తరణ కొరకు 46 చ॥గ॥ల స్థలం భీమవరం మున్సిపాలిటీకి బహుమతిగా ఇవ్వబడిన తరువాత మిగిలిన స్థలం శ్రీ బోసం నాగ వెంకట ప్రసాద్, తండ్రి : నాగ వెంకట సత్యనారాయణ గారికి చెందినది, ఎస్ఆర్ఓ భీమవరం డాక్యుమెంట్ నెం.3233/2021, తేది.23.04.2021 ప్రకారం హద్దులు : తూర్పు : సూకాల కృష్ణాజీ ఇతరులు యొక్క స్థలం, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, పడమర : కె. కనకరాజు ఇతరులు యొక్క స్థలం, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.

ఫ్లాట్ : ఐటమ్ నెం.2 : పైన చెప్పబడిన విస్తీర్ణం 819.90 చ॥గ॥లు లేదా 685.56 చ॥మీ॥లు స్థలం నందు నిర్మించబడిన దాశరధి నిలయం అను పేరుతో బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1008 చ॥అ॥లుతో కామన్ ఏరియా, కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి ఫ్లాట్ నెం.503 తో గల టూ బెడ్ రూమ్స్ ఫ్లాట్ కలదు. హద్దులు : తూర్పు : శూన్యాకాశం, దక్షిణం : మెట్లు మరియు లిఫ్ట్, పడమర : శూన్యాకాశం, ఉత్తరం : ఫ్లాట్ నెం.504.

పైన చెప్పబడిన ఋణగ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గునుపూడి బ్రాంచ్ (18307), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్ధక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది: 26.12.2025, ప్రదేశం: గునుపూడి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శరవేగంగా రహదారి అభివృద్ధి పనులు

మహదేవపట్నం(ఉండి), న్యూస్‌టుడే : దీర్ఘకాలంగా వేధిస్తున్న ప్రధాన సమస్య జడ్పీ రహదారి నిర్మాణంతో పరిష్కారమవుతోందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెలివర్రులోని వీరపేరంటాలమ్మ ఆలయ నుంచి ముక్కువానిచెరువు(వెలివర్రు గరువు), రామచంద్రపురం మీదుగా మహదేవపట్నం గ్రామంలోని లక్ష్మిదేవి ఆలయ ప్రాంగణం వరకూ రహదారి అభివృద్ధికి ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేశారని వెలివర్రు, మహదేవపట్నం గ్రామాల సర్పంచులు పెన్మెత్స అంజనీదేవి, వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి శ్రీనివాస్‌లు తెలిపారు. మూడు కిలోమీటర్ల పరిధిలోని ఈ మార్గంలో ముక్కువానిచెరువు, రామచంద్రపురం, మహదేవపట్నం ప్రారంభ నివాసిత ప్రాంతాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. మిగిలినచోట్ల బీటీ రహదారి పనులు చేపట్టనున్నారని వివరించారు.

ముక్కువానిచెరువు వద్ద పూర్తయిన రోడ్డు పనులు

విద్యాసామగ్రి అందజేత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఇందిరమ్మ కాలనీలోని పురపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి, పండ్లను మానవతా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. సంస్థ డైరెక్టర్ పెన్మెత్స రామ్మోహనవర్మ మాట్లాడుతూ సంస్థ అధ్యక్షుడు చింతలపాటి రామకృష్ణంరాజు మనుమలు హర్షిత్‌వర్మ, హనీష్‌వర్మ అమెరికాలో ఉంటున్నారని, భీమవరం వచ్చిన ఆ ఇరువురి సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.

శ్రుతి మించకండి..చిక్కుల్లో పడకండి : సీఐ

ఆకివీడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా..సురక్షితంగా నిర్వహించుకోవాలని ఆకివీడు సీఐ వి.జగదీశ్వరావు తెలిపారు. ఆకివీడు సర్కిల్ పరిధిలోని ఆకివీడు, ఉండి, కాళ్ల మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రత్యేక పోలీసు బృందాలు మోహరింపు, డ్రోన్ నిఘా, సీసీ కెమెరాల పర్యవేక్షణ, నిరంతరం పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ప్రత్యేక డ్రైవ్‌లు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

ఏడుగురి అరెస్టు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండోపట్టణంలోని ఓ బహుళఅంతస్తు భవనంలో జూదాలాడుతున్న ఏడుగుర్ని అరెస్టు చేశామని సీఐ జి.కాళీచరణ్ తెలిపారు. వారి నుంచి రూ.31,150, రెండు ద్విచక్రవాహనాలు, 7 చరవాణులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ముక్కు మూసుకుని వెళ్లాల్సిందేనా

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు సిద్ధాపురం రైల్వే గేటు పక్క నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారి పక్కన చెత్త, వ్యర్థాలు గుట్టగా ఉన్నాయి. ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు ముక్కుమూసుకుని వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకిత్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా చెత్త తొలగించేందుకు, ఆ ప్రాంతంలో చెత్త పారవేయకుండా రైల్వే అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఇలా ఉంటే రోగాలు రావా?

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరంలో మురుగునీటి వ్యవస్థ అధ్వానంగా ఉంది. చాలా ప్రాంతాల్లో డ్రెయిన్లు లేకపోవడంతో మురుగు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లో కాకుండా అవసరం లేని ప్రాంతాల్లో రహదారులు, డ్రెయిన్లు నిర్మిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చాలా చోట్ల సిమెంటు రహదారులపై మళ్లీ రహదారి నిర్మిస్తున్నారే తప్ప అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్ల నిర్మాణం చేయడంలేదని విమర్శిస్తున్నారు.

సత్కారం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు ఎంఈవో-2 సీతారామయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. సీతారామయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ గోపిమూర్తి, డీఈవో నారాయణ, ఎంపీసీ శ్యామ్‌కుమార్, డీవైఈవో రమేష్, ఎంఈవో-1 రవీంద్ర, నారాయణ, రాంబాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

మహాసభల విజయవంతానికి పిలుపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో వచ్చే నెల 4న నిర్వహించనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ కోరారు. మొగల్తూరులోని పాతకాలువ కూడలిలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు.

పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: పెనుగొండ, వడలి, సిద్ధాంతం గ్రామాల్లో మహాసభల ప్రచారంలో భాగంగా సీఐటీయూ నాయకులు ప్రదర్శనలు నిర్వహించి ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాడతామని నాయకులు పేర్కొన్నారు.

ఉపాధ్యాయినికి పూలే అవార్డు

నందిని

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: సావిత్రీబాయి పూలే అవార్డుకు పాలకొల్లు జీవీఎస్ వీఆర్ఎం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని జి.నందిని ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఆర్.భవానీ ప్రసాద్ మంగళవారం తెలిపారు. గురుబ్రహ్మ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జనవరి 3న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమంలో ఆమె ఈ అవార్డు అందుకుంటారని చెప్పారు. విద్యాబోధనతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పడంలో ఉత్తమ పనితీరుకు గుర్తింపుగా ఆమె ఈ అవార్డుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

ఇల వైకుంఠం.. ముక్కోటి వైభవం!

కొడమంచిలిలో వేంకటేశ్వరస్వామి రథోత్సవం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురంలోని ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి, రాజగోపాల స్వామి, మదన గోపాల స్వామి ఆలయాల్లో మంగళవారం తెల్లవారుజాము నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. మొగల్తూరు రోడ్డులో ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. రుస్తుంబాద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు.

ఆచంట, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వైష్ణవాలయాలు మంగళవారం తెల్లవారుజాము నుంచి భక్తులతో పోటెత్తాయి. ఆచంటలో వేంకటేశ్వరస్వామి, మదనగోపాల స్వామి ఆలయాల్లో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. కొడమంచిలిలో వేంకటేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. తెదేపా నాయకుడు, పితాని వెంకట్‌తో పాటు కొడమంచిలికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

నరసాపురం: ఆదికేశవ పెరుమాళ్ స్వామి

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలిలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో తిరునాళ్లకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భజన మండలి ఆధ్వర్యంలో ఏకాహం నిర్వహించారు.

యలమంచిలి ఆంజనేయస్వామి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పమ్మిరి వీధి శివాలయం వద్ద డ్రెయిన్ పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. - కేఎల్ శ్రీనివాసాచార్యులు, నరసాపురం

✔ చర్యలు తీసుకుంటాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? మొగల్తూరు- కొత్తపాలెం రోడ్డులో ఉచ్చింతకాలువ వద్ద విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. - కె.వెంకటేశులు, మొగల్తూరు

✔ తొలగింపు పనులు చేయిస్తాం. - ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి ఏఈ

వర్తమాన అంశాలపై అవగాహన తప్పనిసరి

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మొగల్తూరు, న్యూస్‌టుడే: సమాజంలో వర్తమాన అంశాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. మొగల్తూరు మండలం [illegible] జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్ అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో సుందర నితిక్ (ఆరో తరగతి), బి.ప్రణీదేవి (ఎనిమిదో తరగతి), పి.గుణదీపిక (పదో తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు అంగర మురళీధర్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం వేములదీవి పరిధి కాపులకొడప జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉంగరాల ఊర్మిళా దేవి, ఒడుగు మార్టిన్ లూథర్, ఎస్.శృతి, బి.రాగిణి విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు వీరవల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.రాంబాబు, ఎం.శివప్రసాద్, ఎండీ అలీ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

భయపెడుతున్న బడి భవనాలు

తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్య

పాలకొల్లు పట్టణ పరిధిలోని [illegible] పురపాలక పాఠశాల భవనం ఇది. నిర్వహణ లేకపోవడంతో శిథిలావస్థకు చేరి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. చిన్నపాటి వర్షం కురిసినా నీరు గదుల్లోకి లీకవుతోంది. విశాలమైన ప్రాంగణంలో ఉన్న ఈ బడిలో కేవలం నలుగురు విద్యార్థులుండగా వారి కోసం ఒక ఉపాధ్యాయిని, ఆయా, వంట నిర్వాహకురాలు పనిచేస్తున్నారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులోని పలు ప్రాంతాల్లో పురపాలక పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరాయి. కిటికీలు, తలుపులు ఊడిపోతూ, శ్లాబులు, గోడలు బీటలువారి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడానికి ఇది కూడా ఒక కారణమని పలువురు చెబుతున్నారు. పట్టణంలో పలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను అనేక సమస్యలు వెంటాడుతున్నాయి.

నిర్వహణ లేమితోనే..

కొన్నేళ్లుగా నిర్వహణ లేకపోవడంతో ఆయా పాఠశాలల ప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు, పొదలు పెరిగిపోయి చిట్టడవులు కనిపిస్తున్నాయి. కొన్ని పాఠశాలలకు కిటికీ తలుపులు ఊడిపోయినా బాగు చేయించిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రహరీలు దెబ్బతిని, ఎండిన చెట్లు, వ్యర్థాలతో పాఠశాలల ప్రాంగణాలు చిందరవందరగా తయారయ్యాయి. నిర్వహణ నిధులు రాకపోవడంతో కనీసం కలుపు నివారణ మందు కూడా కొట్టించలేకపోతున్నామని ఉపాధ్యాయులు వాపోతున్నారు. దీనిపై ఎంఈవో గంగాధరశర్మ స్పందిస్తూ పాత భవనాలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

శంభునిపేట పాఠశాల మైదానం ఇలా..

గ్రంథాలయానికి భవనం కేటాయించాలని వినతి

ఆర్డీవో రాజుకు సమస్య తెలియజేస్తున్న శేఖర్‌బాబు తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రథమశ్రేణి గ్రంథాలయం ఏర్పాటుకు భవనం కేటాయించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేఖర్‌బాబు ఆర్డీవో దాసి రాజు, పురపాలక కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డిని కోరారు. ఆయన మంగళవారం స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. ప్రస్తుతం గ్రంథాలయం ఉన్న భవనాన్ని ఖాళీ చేయాలని యజమాని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో సమస్య పరిష్కారం నిమిత్తం ఆయన స్థానికులతో మాట్లాడారు. అనంతరం అధికారులను కలిసి సమస్యను వివరించారు. గ్రంథాలయాధికారిణి కేజేఎస్ఎల్ కుమారి, విశ్రాంత శాస్త్రవేత్త రంగినీడి సుబ్బారావు, ఆత్మూరి రమ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

కొరత లేదన్నా.. యూరియా కోసం హైరానా!

ఆచంట, న్యూస్‌టుడే: కొరత లేదంటూ అధికారులు భరోసా ఇస్తున్నా.. యూరియా కోసం అన్నదాతలు హైరానా పడుతున్నారు. దుకాణాలకు స్టాకు వచ్చిన వెంటనే కొనుగోలు చేసి తరలిస్తున్నారు. సహకార సంఘాలు ఉన్న గ్రామాల్లో ఎరువుల సరఫరా మెరుగ్గా ఉంది. అవి లేని గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని చిన్న రైతులు వాపోతున్నారు. ఆచంట మృత్యుంజయ సహకార పరపతి సంఘం పరిధిలో మండలంలోని పెనుమంచిలి, శేషమ్మచెరువు, కందరవల్లి గ్రామాలు ఉన్నాయి. పోడూరు మండలం మినిమించిలిపాడు రైతులు కూడా దీని పరిధిలోనే ఉన్నారు. పెదమల్లం, కోడేరు, భీమలాపురం గ్రామాల్లో కూడా సహకార సంఘాలు లేవు. ఆచంట మండలంలోని సొసైటీల్లో 85 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు చెబుతుండగా పలుకుబడి ఉన్న పెద్ద రైతులు ముందుగానే తరలించుకుపోతున్నారని చిన్న రైతులు, కౌలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై మండల వ్యవసాయాధికారి నాగరాజును సంప్రదించగా కొందరు అవసరానికి మించి యూరియాను ముందుగానే కొనుగోలు చేస్తున్నారన్నారు. సహకార సంఘాలు లేని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో జనవరి 3 నాటికి అన్ని ఎరువులను అందుబాటులో ఉంచుతామన్నారు.

వేంకన్నను దర్శించుకున్న న్యాయమూర్తి

స్వామి సన్నిధిలో పదో అదనపు జిల్లా జడ్జి వాసంతి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేములదీవి పరిధి కాపులకొడపలో కొలువైన వైభవ వేంకటేశ్వరస్వామి శ్రీమహావిష్ణువు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పదో జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ.వాసంతి స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆయన సోదరుడు సునీల్ మంగళవారం తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు కుటుంబ సభ్యులతో కలిసి ద్వారకాతిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

పాత కార్యాలయమే దిక్కు!

ఆరోగ్య ఉప కేంద్రానికి విద్యుత్తు సరఫరా నిలుపుదల

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండలం వద్దిపర్రులో రూ.16.50 లక్షలతో చేపట్టిన ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. విద్యుదీకరణ, ప్లంబింగ్, రంగులు, ఫ్లోరింగ్ పనులు చేయాల్సి ఉండగా వీటికి రూ.6 లక్షలు అవసరమని అంచనాలు రూపొందించారు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని తాత్కాలికంగా పాత పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్తు సరఫరాను సోమవారం నుంచి నిలుపుదల చేశారు. దీంతో విధుల నిర్వహణకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఫ్రిజ్‌లో ఉన్న వ్యాక్సిన్‌లు పాడయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. సమస్యను సర్పంచి రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లామని, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఏఎన్ఎం తెలిపారు.

నిధుల్లేక.. కొలిక్కిరాక!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: నడిపూడిలో రైతు సేవా కేంద్ర నిర్మాణం నిధుల్లేక ఏళ్ల తరబడి అసంపూర్తిగా మిగిలింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.17.50 లక్షలతో ఈ భవన నిర్మాణాన్ని చేపట్టారు. కొంత మేర నిధులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. దీంతో స్థానిక సొసైటీ ప్రాంగణంలో రైతు సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ నవీన్ స్పందిస్తూ నిధులు మంజూరుకాగానే భవన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

తాగునీరు.. మురుగుపాలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పరిధి చిత్రాయి చెరువుగట్టు వద్ద తాగునీటి పైపులైను పగలి నీరు డ్రెయినేజీలోకి పోతోంది. పైపులైను శివారు ప్రాంతాల్లో కుళాయిలకు పూర్తి స్థాయిలో నీరు చేరడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనిపై పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి పాలా శ్రీనివాస్‌ను వివరణ కోరగా పరిశీలించి మరమ్మతులు చేస్తామని తెలిపారు.

మొదటికొస్తున్న పూడిక సమస్య

నత్తారామేశ్వరం-మల్లిపూడి మధ్య గోస్తనీ వంతెన వద్ద పేరుకుపోయిన గుర్రపు డెక్క

గోస్తనీ డ్రెయిన్‌లో పూడిక సమస్య మళ్లీ మొదటికొస్తోంది. ఇటీవల ఈ డ్రెయిన్‌లో కిక్కిస, తూడు తొలగించి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. కానీ కొద్దిరోజుల్లోనే ఎక్కడిక్కడ మళ్లీ తూడుతో పాటు కిక్కిస పెరుగుతోంది. దీంతో పరివాహక ప్రాంతాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ డ్రెయిన్లో అవరోధాల కారణంగా వర్షాకాలంలో పొలాలు మునిగి రైతులు నష్టపోయారు. ఆక్రమణలు పెరిగిపోవడం, గ్రామాల్లో చెత్తను కాలువ వెంబడి వేస్తుండటంతో సమస్య జఠిలంగా మారుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గుర్రపు డెక్క, కిక్కిసను నిర్మూలించాలని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెనుమంట్ర

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం!

బాక్సు కల్వర్టు వద్ద డ్రెయిన్‌లో వ్యర్థాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ పరిధి 23వ వార్డులో రామారావు పేట, కొత్తకాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. రహదారులపై చెత్త పేరుకుపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు చెబుతున్నారు. గోరింటాడ బాక్స్ ఛానల్‌పై కొందరు వ్యర్థాలు వేస్తున్నారు. కొన్ని వీధుల్లో డ్రెయిన్లను శుభ్రం చేయకపోవడంతో మురుగు నిలిచిపోయి దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- హరిరామజోగయ్య కాలనీ, రామారావు పేట, కొత్త కాలనీల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. అవి రహదారులపై సంచరిస్తూ పాదచారులపై దాడి చేస్తున్నాయి. ఇళ్ల మధ్య ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు, చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది. దీనికి తోడు వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. వార్డులో క్షేత్ర పరిశీలన చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ బి.విజయసారథి తెలిపారు.

23 వార్డు నివేదన

జనాభా : 1800

ప్రాంతాలు: రామారావు పేట, కొత్తకాలనీ, హరి రామ జోగయ్య కాలనీలో కొంత ప్రాంతం

లేసు మహిళల్లో నూతనోత్సాహం

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 28న నిర్వహించిన మన్ కీ బాత్‌లో నరసాపురం లేసు కళను ప్రత్యేకంగా ప్రస్తావించి లేసు అల్లికల మహిళల్లో నూతనోత్సాహం నింపారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండుకు అనుగుణంగా కొత్త ఉత్పత్తుల రూపకల్పనపై స్థానిక మహిళలకు సాంకేతిక శిక్షణ అందిస్తే ఈ రంగానికి పూర్వ వైభవం వస్తుందని అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వాలు సీతారామపురంలో ఏర్పాటు చేసిన లేసుపార్కు, రుస్తుంబాదలో నెలకొల్పిన లేసు ట్రేడ్ సెంటర్ ద్వారా ఈ కళను సజీవంగా నిలిపి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా అధికారులు కృషి చేస్తున్నారు.

నమ్మకం ఏర్పడింది

ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో ఈ ప్రాంత లేసు అల్లికల గురించి ప్రస్తావించడం ఈ రంగం ప్రత్యేకతను చాటి చెప్పేలా చేసింది. తాజా పరిణామాలతో లేసు అల్లికలకు మంచి భవిష్యత్తు ఉంటుందనే నమ్మకం ఏర్పడింది. మెరుగైన శిక్షణతో మరింత మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది.
- లోకం లక్ష్మి, కొత్తపాలెం

ప్రత్యేక శిక్షణ అవసరం

నూతన ఒరవడులకు అనుగుణంగా లేసు అల్లికల మహిళలకు ప్రత్యేక శిక్షణ అందించాలి. రేపటి తరం ఈ రంగంలోకి వచ్చే అవకాశాలు తగ్గుతున్నాయి. వస్త్ర పరిశ్రమ తరహాలోనే దీనికి కూడా భవిష్యత్తులో ఆదరణ ఉంటుంది. ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయి. ఈ కళ సజీవంగా ఉంటుంది.
- మణిమెట్ల మధులత, రుస్తుంబాద

అవకాశాలు మెరుగు

ప్రధాని మోదీ లేసు కళ గురించి మాట్లాడటంతో దీని గురించి జాతీయ స్థాయిలో అందరికీ తెలిసింది. ఈ క్రమంలో లేసు అల్లికలకు ఆదరణ పెరిగే అవకాశాలు ఉన్నాయి. మేం రూపొందించిన లేసు ఉత్పత్తులను రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయి ప్రదర్శనల్లో దుకాణాల ద్వారా విక్రయిస్తున్నాం. ఇకపై విక్రయాలు మెరుగు పడే అవకాశం ఉంది.
- పులపర్తి మహాలక్ష్మి, పసలదీవి

పేదలకు దుప్పట్ల పంపిణీ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని ఎంబెరు మానార్ ఆలయం వద్ద యూకే వనిత క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల తన తండ్రి పానకాలరావు జ్ఞాపకార్థం దుప్పట్లు సమకూర్చగా తెదేపా నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి వాటిని పేదలకు అందజేశారు.

ఉచితంగా ఔషధాలు..

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి పాలకొల్లు వాకర్స్‌క్లబ్ సభ్యులు రూ.42 వేలు విలువైన మందులు, వినికిడి పరికరాన్ని మంగళవారం పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆర్టీఐ(సమాచార హక్కు చట్టం) సంఘ క్యాలెండర్‌ను మంగళవారం సీఐ రాయుడు విజయకుమార్ ఆవిష్కరించారు. సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు పి.కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు జి.ఆనంద్‌కుమార్, ఆచంట, పాలకొల్లు కన్వీనర్లు వై.నాగేశ్వరరావు, కె.భూపతి, సభ్యులు పాల్గొన్నారు.

అవినీతిపై చర్యలు తీసుకోండి : ఐద్వా

ఆకివీడు, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా ఆకివీడు పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఉదయకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డ్వాక్రా సంఘాల మహిళలను బురిడీ కొట్టించి యానిమేటర్లు నగదును స్వాహా చేసిన అంశంపై అధికారులు వేగవంతంగా విచారణ పూర్తిచేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న శ్రీమతి ఆర్.బేబి శ్రీలక్ష్మి గార్కి పదవీ విరమణ శుభాకాంక్షలు.
శ్రీ బి.మెహర్ కృష్ణంరాజు - శ్రీమతి ఆర్. బేబి శ్రీలక్ష్మి గార్లు
Rtd JTO MPDO, M.A., B.Ed., గణపవరం
కుమార్తె: రమ్యాంజలి అల్లుడు: సునీల్ వర్మ మనుమరాలు: వెరోనిక వర్మ USA
కుమారుడు: సుమంత్ వర్మ కోడలు: ధరణి హర్షప్రియ మనుమడు: ఇవాన్ష్ వర్మ USA
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ గోలి రాజశ్రీ గారు B.A., B.Ed
సాంఘికశాస్త్ర సహాయోపాధ్యాయురాలు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడపాడు, యలమంచిలి (మం), పశ్చిమ గోదావరి జిల్లా
విధి నిర్వహణలో అంకితభావంతో 40సం॥రాలు ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
కుమారుడు : పి. విజ్ఞాన్ ప్రవీణ్ SBI
కోడలు : సౌమ్య UBI
కుమార్తె : తాడి విజయ సిరి SBI
అల్లుడు : చైతన్య వికాస్ SBI
మనుమలు : అయాన్ విఖ్యాత్, శ్రేయాన్ష కృత్విక్
చెల్లెలు: పిళ్లా పద్మజ
మరిది : పి.ఎస్. కుమార్ జిల్లా నోడల్ అధికారి, గ్రామ/వార్డు సచివాలయశాఖ అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆపత్కాలంలో.. మేమున్నామంటూ!

2 వేల మందికి రక్తదానం

రక్తదానం చేస్తున్న సభ్యులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానంతో ఊపిరి పోస్తున్నారు పాలకొల్లు పరిసర ప్రాంతాలకు చెందిన కొందరు యువత. 'ఎస్‌డీపీ లైఫ్ సేవర్స్' సంస్థ ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకొని ఏ ప్రాంతంలో వారికైనా రక్తదానం చేస్తున్నారు. గత నాలుగేళ్ల నుంచి ఈ సంస్థ సభ్యులు సుమారు 2వేల మందికి రక్తదానం చేశారు. ఈ బృందంలో ఎక్కువ శాతం మంది కనీసం 20సార్లు రక్తదానం చేశారు.

అయిదేళ్లలో 40 సార్లు

గత అయిదేళ్లలో 40 సార్లు రక్తదానం చేసా. కొన్ని సందర్భాల్లో ప్లేట్‌లెట్లు, రక్త కణాల కోసం కూడా రక్తదానం చేశా. 100 సార్లు అయినా రక్తదానం చేసి మరింత మంది ప్రాణాలు కాపాడాలన్నదే నా లక్ష్యం. ఎక్కడ.. ఎవరికి అవసరమైనా రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నా.
- ఏవీవీ సాయి సతీశ్, పాలకొల్లు

ఎక్కడికైనా వెళ్తాం

రక్తదానం చేసేందుకు మా మిత్రబృందమంతా ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. గత నాలుగేళ్లలో 29 సార్లు రక్తదానం చేశా. అవసరమైతే దూర ప్రాంతాలకు సైతం వెళ్లి రక్తదానం చేస్తున్నాం.
- జి.క్రాంతి కుమార్, కవిటం

అపోహలు వద్దు

రక్తదానం విషయంలో ఎలాంటి అపోహలకు తావివ్వొద్దు. నేను ఇప్పటి వరకు 27 సార్లు రక్తం ఇచ్చా. ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు. దూర ప్రాంతాల్లో రోగులకు రక్తం అవసరమైనప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా అక్కడి యువతతో సంప్రదించి రక్తదానం చేయిస్తున్నాం.
- ఎం.సత్యసాయికుమార్, పాలకొల్లు

సేవా భావంతో..



రక్తదానంతో మరొకరిని ప్రాణాపాయ స్థితిని బయటపడేయడంతో పాటు దాతలకు కూడా ఆరోగ్య పరంగా మేలు జరుగుతుంది. సేవ చేయాలనే ఆలోచనతో వాట్సప్ గ్రూప్ ద్వారా గత నాలుగేళ్లు వేల మందికి రక్తదానం చేయడం ఎంతో సంతృప్తి నిచ్చింది. రాబోయే రోజులో సేవలను మరింత విస్తృతం చేస్తాం.
- టి.దుర్గాప్రసాద్, అడవిపాలెం

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

15 రోజుల్లో నాట్లు పూర్తి చేయండి

ఇరగవరం, న్యూస్‌టుడే: రబీ వరినాట్లు వేయడం ఇప్పటికే జాప్యమైందని, 15 రోజుల్లో పూర్తి చేయాలని వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు రైతులకు సూచించారు. మండలంలో 14,050 ఎకరాల ఆయకట్టులో రబీ సాగవుతోందన్నారు. కె.ఇల్లిందలపర్రు, రేలంగి గ్రామాల్లో వరి నాట్లు వేగంగా కొనసాగుతున్నాయన్నారు.

జనవరి 3 నుంచి ఉరుసు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని హజరత్ కాలే మస్తాన్ షాఔలియా 109వ ఉరుసు మహోత్సవాలు జనవరి- 3 నుంచి 5 వరకు నిర్వహిస్తామని దర్గా నిర్వాహకురాలు అబ్బిన నాగమణి మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా సంధల్(గంధం) ఊరేగింపు, దీపాల మహోత్సవం, విద్యార్థులకు బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాళ్లముదునూరుపాడు ఎస్సీకాలనీలో కుళాయి నీరు చాలక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే సమస్య పరిష్కరించండి. - **లక్ష్మణ్**

✔ సమృద్ధిగా నీరు అందేలా చేస్తాం. - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? తాడేపల్లిగూడెం శేషమహల్ రోడ్డులోని చిన ఆంజనేయస్వామి ఆలయం వెనుక రోడ్డులో మురుగు కాలువ పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దోమల బెడద తీవ్రంగా ఉంది. - **సంజయ్**

✔ మురుగు సాఫీగా సాగేలా చర్యలు చేపడతాం. దోమల మందు పిచికారీ చేస్తాం. - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కొత్త సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ డి.విశ్వనాథ్ సూచించారు. వేడుకల పేరుతో అల్లర్లకు దిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దన్నారు.

అత్తిలి గ్రామీణం: అత్తిలి మండలంలో డిసెంబరు 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై ప్రేమరాజు సూచించారు. వేడుకల పేరుతో రహదారులపై హంగామా చేసినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, నిబంధనలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

కాలమానిని ఆవిష్కరణ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్‌ను కలెక్టర్ నాగరాణి మంగళవారం ఆమె క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మోహనరావు, జక్రయ్య, ఉమర్‌అలీషా తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో బ్యాంకు ఉద్యోగులు

పని దినాలు 5 రోజులకు కుదించాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: బ్యాంకు ఉద్యోగులకు పని దినాలు వారంలో 5 రోజులకు కుదించాలని కోరుతూ మంగళవారం సాయంత్రం కె.ఎన్.రోడ్డులో ఉన్న ఎస్బీఐ ఈ-కార్నర్ దగ్గర బ్యాంకు ఉద్యోగులు నిరసన తెలిపారు. బ్యాంకు యూనియన్లు ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కరించడం లేదని పలువురు నాయకులు ఆరోపించారు. పలు బ్యాంకు సంఘాల నాయకులు వి.ఆర్.ఎస్.ఎన్.శాస్త్రి, బి.దివ్య రజని, లింగంపల్లి గాంధీ, ఎం.కిరణ్, డానియెల్, కె.శ్రీనివాస్, ఎం.వీరబాబు, నాగరాజు, దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

పరిమెళ్లకు జ్వరమొచ్చింది

కలుషిత నీరు, పారిశుద్ధ్య లోపం వల్లే

పెంటపాడు (తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే : పెంటపాడు మండలం పరిమెళ్లలో గ్రామస్థులు జ్వరాల బారిన పడుతూ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. కలుషిత నీటి సరఫరా, పారిశుద్ధ్య లోపమే దీనికి ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు కనిపించడం లేదు. పారిశుద్ధ్య లోపం వల్ల రాత్రింబవళ్లు దోమలు దండయాత్ర చేస్తుండడంతో స్థానికులు తరచూ అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రధానంగా సచివాలయం సమీపాన, మండల పరిషత్తు పాఠశాల వీధి తదితర ప్రాంతాల్లో డెంగీ లక్షణాలతో కేసులు అధికంగా నమోదవుతున్నాయి. అత్యధికంగా ఈ లక్షణాలతో బాధ పడుతున్నట్లు జ్వర బాధితులు వాపోతున్నారు. ఎర్ర రక్త కణాలు పడిపోవడం, అధిక జ్వరం, కాళ్లు చేతులు లాగడం, తీవ్రమైన నీరసం తదితర లక్షణాలతో పలువురు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఇల్లు.. ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారు.

రహదారిపై చేరిన మురుగు


ఫిల్టర్‌బెడ్‌లో రంగు మారిన నీరు

శుద్ధి చేయని తాగునీరు

గ్రామంలో అంతర్గత మురుగు కాలువలు సరిగా లేవు. ఎటు చూసినా చెత్త పేరుకుపోయి కనిపిస్తోంది. మురుగు రహదారులపై పారుతోంది. డ్రెయినేజీల్లో మంచినీటి పైపులైన్లు ఉండడంతో తాగునీరు కలుషితమవుతోంది. మంచినీటి చెరువుల నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉండగా... ఆ దిశగా చొరవ చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి చేయి దాటక ముందే శుభ్రతకు పెద్దపీట వేయాలని కోరుతున్నారు.

గ్రామంలో వెంటనే పారిశుద్ధ్య పనులు చేపడతాం. డ్రెయిన్లు శుభ్రం చేయిస్తాం. మంచినీరు క్లోరినేషన్ చేయించి సరఫరా చేస్తాం. గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. **- రాంప్రసాద్, ఎంపీడీవో**

మెరిసిన ప్రతిభ

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రూరల్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్ధమాన అంశాలు, సాధారణ పరిజ్ఞానంపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన కె.సోహిల్, ఎం.గీతిక, ఎస్.నమ్రత వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.కె.త్రిపాఠి, డైరెక్టర్ వి.విద్యాకాంత్, ఎస్.సుధాకర్ వర్మ బహుమతులు అందజేశారు.

పల్లె రోడ్డుకు మోక్షం

ఇరగవరం, న్యూస్‌టుడే: కావలిపురం నుంచి రాతి చెరువు పుంత మీదుగా ఐరగవరం వరకు చేరే 3.6 కిలోమీటర్ల రహదారి అడుగడుగునా గోతులతో ఉండటం ప్రయాణికులు, రైతులు అవస్థలు పడుతున్నారు. 'పుంత దారి అధ్వానంగా మారి' శీర్షికన 'ఈనాడు'లో సెప్టెంబర్ 12న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చొరవతో రూ.1.38 కోట్ల నాబార్డు నిధులు మంజూరవడంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని పంచాయతీరాజ్ ఏఈ (ప్రాజెక్ట్) సత్య రుషి 'న్యూస్‌టుడే'కు చెప్పారు. సంక్రాంతి నాటికల్లా ప్రయాణానికి అనువుగా చేస్తామన్నారు.

పనులు కొనసాగుతున్న కావలిపురం- ఐరగవరం రహదారి

దాతృత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1981-82లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు రూ.50 వేలతో పాఠశాలకు అవసరమైన 4 ఐరన్ ర్యాక్‌లు, 2 బీరువాలు, 1 టేబుల్, 1 కలర్ ప్రింటర్‌ను పాఠశాలకు సమకూర్చారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతికి వాటిని అందజేశారు. పూర్వ విద్యార్థులు బలగం సోమేశ్వరరావు, పంపన సూర్యనారాయణ, లక్ష్మీ నారాయణ, రామినీడు ప్రభాకర్, చీర్ల శ్రీనివాస్, సుధీర్, నాగులకొండ శ్రీనివాస్, రామారావు, సత్యనారాయణ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

వస్తువులను ప్రధానోపాధ్యాయిని పద్మావతికి అందజేస్తూ..

వాసవీ ఆలయంలో కొలువైన వేంకన్న

తాడేపల్లిగూడెం: అలంకరణలో మారుతీస్వామి

తణుకు గ్రామీణం: మండపాక కేశవస్వామి

వేల్పూరులో..

ఇరగవరంలో..

ఈడూరులో..

ముక్కోటి దర్శనం.. సర్వ పాపహరణం

ముక్కోటి పర్వదినం సందర్భంగా మంగళవారం తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లోని వైష్ణవాలయాలు భక్తజనంతో పోటెత్తాయి. ఉత్తర ద్వారం గుండా స్వామి దర్శనానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా స్వామివార్లతోపాటు ఆలయ ప్రాంగణాలను వివిధ పుష్పాలు, మామిడి తోరణాలు, అరటి మొక్కలు, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. పలు ఆలయాల వద్ద అన్నప్రసాద వితరణ చేశారు. భారీ స్థాయిలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి గ్రామోత్సవాలు ఘనంగా నిర్వహించారు. హరినామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. **- న్యూస్‌టుడే బృందం**

అత్తిలి గ్రామీణం: భూ సమేత వేంకటేశ్వరుడు

తాడేపల్లిగూడెం: భక్తాంజనేయ ఆలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

తణుకు: ముళ్లపూడి రేణుక దంపతులకు సత్కారం

'కేసులు పెట్టే సంస్కృతి కారుమూరిదే'

తణుకు, న్యూస్‌టుడే: కేసులు పెట్టే సంస్కృతి మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుదేనని తణుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొండేటి శివ విమర్శించారు. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపైన కేసులు పెట్టించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తేతలి సొసైటీ అధ్యక్షుడు మట్టా వెంకట్ మాట్లాడుతూ తేతలి జైజంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని గత ఐదేళ్లలో ఎందుకు ప్రారంభించలేకపోయారని ప్రశ్నించారు. తాను వైకాపాలో ఉన్నప్పుడే తనపై 3 అట్రాసిటీ కేసులు నమోదు చేయించారని గుర్తు చేశారు.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించాలి

తాడేపల్లిగూడె అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్తు పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మైదానం చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన మొక్క నాటి శ్రీకారం చుట్టారు. అనంతరం వాటర్ ఫౌంటెయిన్ ప్రారంభించారు.

కూటమి పాలనలో ఎన్నో విజయాలు

తణుకు, న్యూస్‌టుడే: కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2025లో సూపర్-6 పథకాల పేరుతో ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించి సూపర్‌హిట్‌గా నిలిచిందన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఈ పథకానికి రూ.1,144 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, దీపం-2, మత్స్యకార భరోసా తదితర పథకాలతోపాటు రహదారుల మరమ్మతులు చేపట్టి రూ.వేల కోట్లలో నిధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలో బుధవారం జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఎంపీడీవో శామ్యూల్ తెలిపారు. ఉదయం 7 గంటలకు పాలి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొంటారని అనంతరం అత్తిలి, ఆరవల్లి, దంతుపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఎంపీడీవో తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తణుకు (00925), యర్రమిల్లివారివీధి, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది. (స్థిరాస్తి కొరకు)

ఋణగ్రహీత: (1) మెసర్స్ రాధాకృష్ణ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ తేతల దినేష్ రెడ్డి, తండ్రి: శ్రీ తేతల వెంకట కృష్ణారెడ్డి, డోర్‌నెం. 36-3-142/1, ఫ్లాట్‌నెం1, (గ్రౌండ్ ఫ్లోర్, కొమ్ముల పెద్దిరాజు ప్లాజా, పైడిపర్రు, రెవెన్యూ వార్డు నెం. 15, శ్రీరామ్‌నగర్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211, **(2) మెసర్స్ రాధాకృష్ణ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ నీలపాల శివరామకృష్ణ**, తండ్రి: గంగరాజు, డోర్‌నెం. 36-3-142/1, ఫ్లాట్‌నెం1, (గ్రౌండ్ ఫ్లోర్, కొమ్ముల పెద్దిరాజు ప్లాజా, పైడిపర్రు రెవెన్యూ వార్డు నెం. 15, శ్రీరామ్‌నగర్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా

హామీదారులు : (1) శ్రీ తేతల దినేష్‌రెడ్డి, తండ్రి : శ్రీ తేతల వెంకట కృష్ణారెడ్డి, డోర్‌నెం. 2/1ఎ, గాంధీ బొమ్మ వీధి, బిక్కవోలు మండం, కొమరిపాలెం, తూర్పుగోదావరి జిల్లా - 533 346, **(2) శ్రీ నీలపాల శివరామకృష్ణ**, తండ్రి : గంగరాజు, బోర్డు స్కూలు దగ్గర, చక్రద్వారబంధం, రాజానగరం, తూర్పుగోదావరి జిల్లా -533 294. **(EB-MSME-CC-USUAL CREDIT DISPEN A/c No.43543966715)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 25-13-17/1, యర్రమిల్లివారి వీధి, మెయిన్‌రోడ్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి తేది. 15-09-2025న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ.3,48,46,136/- (మూడు కోట్ల నలభైఎనిమిది లక్షల నలభైఆరు వేల ఒకవంద ముప్పైఆరు రూపాయలు మాత్రమే) తేది. 14-09-2025 వరకు తేది 15-09-2025** నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తరువరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. **18-11-2025**న స్వాధీనం చేసుకున్నారు. సదరు **స్వాధీనత నోటీసును తేది. 20-11-2025**న **ప్రజాశక్తి (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు) దినపత్రికలలో** రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోపు తిరిగి చెల్లించకపోతే, క్రింద వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా పెట్టిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లు / కొటేషన్లను ఆహ్వానించడం ద్వారా బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని మీకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.

బ్యాంకువారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు

శ్రీ నీలపాల శివరామకృష్ణ, తండ్రి: శ్రీ గంగరాజు, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5682/2011 తేది 11-7-2011 మరియు రిజిస్ట్రర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5925/2011 తేది 18-07-2011.

గతంలో తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ గ్రామీణ మండలం, ఇంద్రపాలెం, సూర్యారావు పేటలోని ఆర్.ఎస్. నెం.23/4లో మొత్తం 195 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆస్తి మొత్తం రెండు అంశాలలో (183 చదరపు గజాలు + 12 చదరపు గజాలు) ఉంది, ఇందులో డోర్‌నెం.5-108గల ఆర్.సి.సి. నివాస భవనంలోని అన్ని సౌలభ్య హక్కులు, నీటి వనరులు మొదలైనవి ఉన్నాయి.

ఐటమ్ నెం.1 : 183 చ॥గ॥లకు స్థలమునకు సరిహద్దులు : **తూర్పు:** గీసాల చిన్న కామ రాజు యొక్క దారి మరియు ఇల్లు మరియు స్థలము, **పడమర :** రోడ్, **దక్షిణం:** కేతా సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం, **ఉత్తరం:** నీలపాల సూర్య భవాని గారి ఇల్లు మరియు స్థలం.

ఐటమ్‌నెం.2: 12 చ॥గ॥లకు స్థలమునకు సరిహద్దులు : **తూర్పు :** గీసాల కామరాజుగారి ఇల్లు, **పడమర :** ఐటమ్ నెం1 చెందిన ఇల్లు మరియు స్థలం. **దక్షిణం :** కేత సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం. **ఉత్తరం :** నీలపాల సూర్యభవాని గారి ఇల్లు మరియు స్థలం

1 మరియు 2 అంశాల మొత్తం విస్తీర్ణం 195 చదరపు గజాలు, ఆర్.సి.సి. భవనం మరియు దానిపై ఉన్న అన్ని సులభతర హక్కులతో కలిపి.

తేది : 24-12-2025
ప్రదేశం : తణుకు

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పేదల కాలనీల్లో సమస్యల తాండవం

న్యూస్‌టుడే, వేల్పూరు (తణుకు గ్రామీణం)

తణుకు మండలం వేల్పూరు గ్రామంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన పేదల కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ లేఅవుట్లలో అనేక మంది ఇళ్ల నిర్మాణం చేపట్టి కొందరు నివాసం ఉంటున్నారు. కాలనీలో తాగునీటి పైపులైన్లు, ప్రధాన, అంతర్గత రహదారులు, డ్రెయినేజీలు, వీధి దీపాలు తదితర కనీస సదుపాయాలు కల్పించకుండా ఎలా నివాసం ఉండాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

• ప్రస్తుతం ఆయా కాలనీల్లో పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవుల్ని తలపిస్తున్నాయి. విష సర్పాలు సంచరిస్తూ ఇళ్లలోకి వస్తున్నాయని పలువురు కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కానరాని మౌలిక సదుపాయాలు..

పేదల కాలనీల పేరుతో గత వైకాపా ప్రభుత్వం లేఅవుట్లు వేసి ఆర్భాటంగా పట్టాలు పంపిణీ చేసింది. ఆచరణలోకి వచ్చే సరికి కనీస సౌకర్యాలు కల్పించకుండా గాలికి వదిలేసింది. ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని అధికారులు ఒత్తిడి తేవడంతో అనేక మంది లబ్ధిదారులు అప్పు చేసి మరీ ఇళ్లు కట్టుకున్నారు. • డ్రెయినేజీలు లేక మురుగు నీరు రోజుల తరబడి ఇళ్ల సమీపంలో నిలిచిపోవడంతో దోమలు విజృంభించి తరచూ విష జ్వరాల బారిన పడుతున్నామని కొందరు వాపోతున్నారు. • అంతర్గత రోడ్లు నిర్మించకపోవడం వల్ల కొద్దిపాటి వర్షం పడినా ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. • దీనికి తోడు గతంలో వేసిన విద్యుత్తు దీపాలు పాడైపోవడంతో రాత్రి వేళల్లో అవస్థలు పడుతున్నామని, వాటిని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని ఆందోళన చెందుతున్నారు.

అంతర్గత రోడ్డు దుస్థితి

వేంకన్న సేవలో కలెక్టర్ నాగరాణి కుటుంబ సభ్యులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : ముక్కోటి ఏకాదశి సందర్భంగా హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణి, కుమారుడు భరత్‌చంద్ర, తల్లిదండ్రులతో మంగళవారం ఉత్తర ద్వారంలో స్వామివార్లను దర్శించుకున్నారు. వారికి అర్చకుడు శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం అందించారు. ఎమ్మెల్యే రామాంజనేయులు పలువురు కూటమి ప్రతినిధులు దర్శించుకున్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన పద్మావతి

తణుకు, న్యూస్‌టుడే: విద్యతోపాటు, విలువలు నేర్పించే గురువు స్థానం ఎంతో గొప్పదని, ఆ స్థానానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కందుకూరి పద్మావతి వన్నె తెచ్చారని డీవైఈవో డి.మురళి సత్యనారాయణ కొనియాడారు. మంగళవారం నిర్వహించిన తణుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి ఉద్యోగ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. జిల్లాలోనే అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో ఆమె చూపిన శ్రద్ధ అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పద్మావతి దంపతులను పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సత్కరించారు. ఎంఈవో బండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి సిమెంట్ బెంచీల వితరణ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పాత ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో ఉన్న ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయానికి వచ్చే పాఠకుల కోసం సిమెంటు బెంచీలను ఎల్ఐసీ విశ్రాంత ఉద్యోగి గరికపాటి బాపయ్యశర్మ మంగళవారం అందజేశారు. గ్రంథాలయాధికారి వై.వి.సాయిబాబు, విశ్రాంత ఉద్యోగులు, గ్రంథాలయ సిబ్బంది బాపయ్యశర్మను సత్కరించారు.

సీఐటీయూ మహాసభలపై ప్రచారం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో సీఐటీయూ అఖిల భారత మహా సభలకు తాడేపల్లిగూడెం పట్టణం నుంచి కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సభలు, సదస్సులు, ర్యాలీలు, కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలో అఖిల భారత మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. జనవరి 4న విశాఖపట్నంలో బహిరంగసభ ఉంటుందని చెప్పారు. జవాద్ శ్రీనివాస్, మడకరాజు, దేశంశెట్టి సతీష్, సిద్ధిరెడ్డి శేషు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: పోరాడితేనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వాన్‌బరి పరిశ్రమ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించి సీఐటీయూ మహాసభలు విజయవంతం కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, హర్షవర్ధన్, గోపి, బ్రహ్మాజీ, రామకృష్ణ, సత్యనారాయణ, దక్షిణామూర్తి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

రోగులకు మెరుగైన సేవలు: డీఎంహెచ్‌వో

గణపవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులకొచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలని పశ్చిమ గోదావరి జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి జి.గీతాబాయి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఆసుపత్రి ప్రగతిని వైద్యాధికారి ఓంకార్‌నాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రయోగశాలలో రోజువారీ చేస్తున్న పరీక్షలు, నివేదికలు, ఓపీ తదితరాలు ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. సీహెచ్‌వో విల్సన్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న గీతాబాయి

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం వారి కోర్టులో

SUCCESSION O.P No : 9/2025

బిట్వీన్ :
1. శ్రీమతి సింగం పరలక్ష్మి
2. శ్రీ సింగం పవన్ కుమార్
3. ఎలుఖుడి ప్రియాంక
4. శ్రీమతి సింగం కుమారి
5. శ్రీ సింగం వీరబాబు
6. శ్రీ సింగం జానకిరామయ్య ... పిటిషనర్స్

మరియు

డి. A.P. స్టేట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ (APPTD) కు ప్రాతినిధ్యం వహిస్తున్న వారి డిపో మేనేజర్, A.P.S.R.T.C, నరసాపురం, ప॥గో॥జిల్లా. ... రెస్పాండెంట్

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్లుగా ఉన్నవారు **మరణించిన సింగం ఈశ్వరుడు** నకు వారసులముగా మమ్ములను ప్రకటించమనిన్నూ మరియు సదరు **సింగం ఈశ్వరుడు** నకు మరణానంతర ప్రయోజనాలు మరియు అప్పులు, సెక్యూరిటీల సొమ్ము మొత్తం డిపో మేనేజర్, APPTD (APSRTC), నరసాపురం, ప॥గో॥జిల్లా వారి నుండి తీసుకొనుటకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినారు. ఇందుపై ఎవరికైనా ఏవిధమైన ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో **ది.08-01-2026 నం॥ తేదీన ఉదయం 10:30 గంటలకు** స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరయి వారి వారి అభ్యంతరములు ఉన్నచో తెలుపవలెను. లేనియెడల పై నెంబరు పిటిషన్‌లో ఎక్స్ పార్టీ ఉత్తర్వులు జారీ చేయబడును అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

తాడేపల్లిగూడెం
30-12-2025

శ్రీ అడ్డంకి విజయరత్నం
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్ : 92901 88928

తాడేపల్లిగూడెంలో ఆకతాయిల ఆగడాలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలో ఆకతాయిల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. సాయంత్రం సమయాల్లో కొన్ని ప్రాంతాల్లో పలువురు యువకులు ఖాళీ స్థలాలు, పార్కుల వెంబడి పబ్జీలు, అంతర్జాల గేమ్‌లు ఆడుతూ స్థానికుల్ని, పదచారుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. ప్రశ్నించేవారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కృష్ణుడి చెరువు ప్రాంతం, ఎస్వీఆర్ కూడలిలో ఆకతాయిల ఆగడాలు పెచ్చుతీరుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పోలీసుల పహారా లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పుర ప్రజలు కోరుతున్నారు.

దంపతులపై కేసు

తణుకు, న్యూస్‌టుడే: చెరువు తగాదాలో దాడి చేసిన దంపతులపై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్సై ప్రేమరాజు తెలిపారు. అత్తిలి మండలం దంతుపల్లి గ్రామానికి చెందిన కుడిపూడి దానమ్మ, భీమవరం మండలం వెంప గ్రామానికి చెందిన సానబోయిన రాంబాబు, లలిత కుమారి దంపతులకు చెరువు తగాదాలున్నాయి. ఈ క్రమంలో సోమవారం దంతుపల్లి వచ్చిన రాంబాబు, లలిత కుమారి సమస్యను పరిష్కరించుకుని అనంతరం దానమ్మ ఇంటికి వెళ్లి దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారు. అలాగే అడ్డు వచ్చిన తన చిన్న కుమార్తె, అల్లుడిపై కూడా దాడి చేసినట్లు దానమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అత్తిలి పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై.. తణుకు, న్యూస్‌టుడే: వ్యక్తి అదృశ్యంపై మంగళవారం కేసు నమోదు చేశామని ఎస్సై పి.ప్రేమరాజు తెలిపారు. అత్తిలి మండలం కంచుమర్రు గ్రామానికి చెందిన ఎస్.కె.సాహెబ్ ఈ నెల 13న ఇంటి నుంచి పని మీద బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం వెతికినా కనబడకపోవడంతో భార్య ఎస్.కె.మస్తాన్ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మొరాయించిన ఉండి రైల్వే గేటు

ఉండి, న్యూస్‌టుడే: నిత్యం వందలాది వాహనాలు తిరిగే జాతీయ రహదారిపై ప్రయాణం ఇబ్బందిగా మారుతోంది. ఒక పక్క ఉండిలో పై వంతెన పనులు.. మరోపక్క రైళ్లు, గూడ్స్ రైళ్లు అధిక సంఖ్యలో తిరగడంతో ఎక్కువ సమయం గేటు మూసి ఉంటుంది. మంగళవారం ఉదయం వేసిన రైల్వే గేటు ఒకటి తెరచుకుని మరొకటి ఆలస్యంగా తెరచుకోవడంతో ట్రాఫిక్ స్తంభించి ప్రజలు ఇబ్బంది ఎదుర్కొన్నారు.

ఆంధ్రా సుగర్స్‌లో మాక్ డ్రిల్

తణుకు, న్యూస్‌టుడే: ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ హెచ్‌టీపీబీ పరిశ్రమలో మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. పరిశ్రమలోని బుటాడిన్ రసాయనాల వినియోగంలో ఉత్పన్నమయ్యే విపత్కర పరిస్థితుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై విజయవాడకు చెందిన డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో పరిశ్రమలోని సిబ్బందితో అవగాహన మాక్ డ్రిల్ చేపట్టారు. ఈ సందర్భంగా విజయవాడ ఎన్డీఆర్ఎఫ్ అధికారి భూపేంద్ర కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాసరావు, వైద్యాధికారి రాజ్ నాగభూషణ్ సిబ్బందితో కలిసి రసాయన పరిశ్రమలో ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్, అదనపు కార్యదర్శి పి.వి.యస్.విశ్వనాథ కుమార్, జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) ఎం.సాంబశివరావు, అడ్వైజర్ (టెక్నికల్) జి.రంగారావు, ప్లాంట్ సూపరింటెండెంట్ వేడి రాజేంద్ర వరప్రసాద్, భద్రతా అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

పరిశ్రమను పర్యవేక్షిస్తున్న అధికారులు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వ రంగ సంస్థ)

తిరుపతిపురం బ్రాంచి - 7231, D.No. 2-82, బ్యాంక్ వీధి, అత్తిలి మండలం, ప॥గో॥జిల్లా, సెల్: 93901 46331

బంగారు నగలు వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారు నగలు ది. 12-01-2026 సోమవారం సా॥ 4.00 గం॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకోబడును. వేలములో పాల్గొనదలచినవారు ది. 12-01-2026 మధ్యాహ్నం 2.00 గం॥ల లోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ. 5,000/- ధరావతుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
723130049212846	కొమరగిరి పెద్దిరాజు, S/o. సుబ్బారావు, బల్లిపాడు	15.5 గ్రా॥
723130049214420	సత్తి సూర్యావతి D/o. అప్పారావు, కోమర్రు	50.0 గ్రా॥
723130049214413	సత్తి సూర్యావతి D/o. అప్పారావు, కోమర్రు	36.0 గ్రా॥

తేది: 30-12-2025
ప్రదేశం: తిరుపతిపురం

సం/- అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, తిరుపతిపురం బ్రాంచి

(c) eenadu



ముక్కోటి.. మురిసె భక్తకోటి

ఒంటిమిట్ట, మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినం వేళ ఉత్తర ద్వార దర్శన భాగ్యంతో భక్త కోటి మురిసింది. ఇష్ట దైవాన్ని కనులారా దర్శించాలని తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు పోటెత్తారు. దీంతో వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. రాత్రి వరకు రద్దీ కొనసాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం 50,402 మంది దర్శించుకున్నారు. రామయ్య క్షేత్రంతో పాటు తితిదే విలీన ఆలయాలైన దేవుని కడపలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని 46 వేల మంది, నందలూరు సౌమ్యనాథస్వామి దివ్య మందిరాన్ని 34,679 మంది, జమ్మలమడుగు నారాపుర వేంకటేశ్వరస్వామి క్షేత్రాన్ని 27,344 మంది దర్శించుకున్నట్లు తితిదే అధికారులు తెలిపారు.

అంతటా కొత్త వైబ్స్

ముందస్తు సంబరం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెంచెరువు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులు కొత్త ఆంగ్ల సంవత్సరానికి మంగళవారం ముందస్తుగా ఆహ్వానం పలికారు. 2026 ఆకృతిలో కూర్చుని ఆకట్టుకున్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.



కోటకు చేరిన యువతరం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోటకు పర్యాటకపరంగా మంచి గుర్తింపు ఉంది. ఇక్కడి జలపాతాలు, సుందర దృశ్యాలు, ఆహ్లాదకర ప్రకృతి పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తుంటాయి. ఇవే ఇప్పుడు కొత్త ఏడాదిని వినూత్నంగా స్వాగతించాలన్న యువతరాన్ని రా రమ్మని పిలుస్తున్నాయి. దిల్లీ, ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి పలువురు ఇప్పటికే గండికోట చేరుకున్నారు.

ఆంధ్రా ఊటీకి ఆగమనం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: ఆంధ్రాఊటీగా పేరొందిన బి.కొత్తకోట మండలంలోని హార్సిలీ హిల్స్ ప్రకృతి అందాలకు నెలవు. కొత్త ఏడాదికి ఆహ్వానం పలకడానికి ఇక్కడికి పర్యాటకులు ఏటా భారీ సంఖ్యలో వస్తుంటారు. 31వ తేదీ అర్ధరాత్రి కేకులు కోసి సంబరాలు చేసుకుంటారు. తెల్లారి కొండపై అందాలను వీక్షించి తిరిగి వెళ్తుంటారు. ఈ ఏడాది కూడా వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 31, జనవరి ఒకటో తేదీల్లో పోలీసులు కఠినమైన ఆంక్షలు అమలు చేస్తున్నారు.

చర్చిలు సుందరం

నాగరాజుపేట(కడప), న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా చర్చిలను సుందరంగా అలంకరించారు. విద్యుత్తు వెలుగులతో ముస్తాబు చేశారు. బుధవారం అర్ధరాత్రి వరకు ప్రత్యేక ప్రార్థనల నిర్వహణకు ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక అలంకరణతో చర్చిలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.

రండి.. సందడి చేద్దాం!

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కేకులు కోయడం.. శుభాకాంక్షలంటూ ద్విచక్ర వాహనాలపై రయ్‌మంటూ తిరగడం.. అలసి సొలసి ఇళ్లకు చేరడం. ఈ తరహా నూతన సంవత్సర వేడుకలతో ఈసురోమంటున్న యువత కోసం కడప నగరంలో కొత్త వేడుక మొదలైంది. ఆంగ్ల నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలకడానికి ‘గోల్డెన్ గాలా’ పేరుతో నగర పాలక క్రీడా మైదానంలో కళాకారుల ఆటపాటలతో సందడి చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మెట్రోపాలిటన్ నగరాల తరహాలో వేడుకల నిర్వహణకు యువతను ఆహ్వానిస్తోంది. అదే సమయంలో కడప వాసులు ఆంగ్ల నూతన సంవత్సరానికి సామూహికంగా స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు.

పునరుద్భవించే అన్నమయ్య.. తమసోమా జ్యోతిర్గమయ

నేటి నుంచే అమల్లోకి రానున్న ఉత్తర్వులు

మదనపల్లె కేంద్రంగా పాలన పునర్ మొదలు

ఈనాడు, కడప: జిల్లా పరిపాలన పునర్ వ్యవస్థీకరణలో భాగంగా మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య 25 మండలాలతో జిల్లాను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం బుధవారం నుంచే అమల్లోకి వస్తుందని రెవెన్యూ శాఖ స్పష్టం చేసింది. పునర్ వ్యవస్థీకరణతో అన్నమయ్య, వైఎస్సార్ కడప, తిరుపతి, చిత్తూరు జిల్లాల సరిహద్దుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులతో పరిపాలన మరింత సమర్థంగా, అభివృద్ధి వేగమం తమవుతుందని ప్రభుత్వం పేర్కొంది. మార్పులకు అనుగుణంగా విడుదలైన ఉత్తర్వులతో పరిపాలన కార్యకలాపాలకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. పీలేరు కేంద్రంగా కొత్తగా ఏర్పాటయ్యే రెవెన్యూ డివిజన్ కార్యాలయం కూడా ఒకట్రెండు రోజుల్లో ప్రారంభం కానుంది.

● మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ వేదికగా జిల్లా కలెక్టర్ కార్యాలయ కార్యకలాపాలు నడవనున్నాయి. ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అక్కడి నుంచే విధులు నిర్వహించనున్నారు. ● మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో మొత్తం 11 మండలాలు ఉండనున్నాయి. అవి మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకలచెరువు, పెద్దమండ్యం, కురబలకోట, పెద్ద తిప్పసముద్రం, బి.కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు. ● పీలేరులో రెవెన్యూ డివిజన్‌లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలుంటాయి. ● రాయచోటి రెవెన్యూ డివిజన్‌లో రాయచోటి, సంబేపల్లి, చిన్నమండ్యం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం కొనసాగుతాయి. ● రాయచోటి కేంద్రంగా సాగిన రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి, వీరబల్లి, రాజంపేట, నందలూరు మండలాలు తాజాగా వైఎస్సార్ కడపలోకి చేరాయి. ●రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పెనగలూరు, చిట్వేలి, పుల్లంపేట మండలాలతో కూడిన రైల్వేకోడూరు నియోజకవర్గం పూర్తిగా తిరుపతి జిల్లాలో కలిసిపోయింది.

రేస్ కళాశాల భవన చిత్రపటాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కల్యాణి

కార్యాలయాలకు భవనాల పరిశీలన

మదనపల్లె గ్రామీణ, విద్య, న్యూస్‌టుడే: మదనపల్లెలో జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు అధికారులు భవనాల పరిశీలన చేపట్టారు. సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి బీటీ కళాశాలకు సంబంధించిన ఖాళీ భవనాలు, రుక్మిణీదేవి అరుంధలే కళాశాల, పీజీ బ్లాక్‌ను మంగళవారం పరిశీలించారు. జిల్లా ల్యాండ్ సర్వే, రికార్డుల శాఖ కార్యాలయం ఏర్పాటుకు జిల్లా భూసర్వే అధికారి భరత్‌కుమార్ బీటీ కళాశాలలోని బాలుర వసతి గృహం, సీఎస్ఐ పాఠశాల ఆవరణంలోని భవనాలు, పంచాయతీ రాజ్ ఈఈ కార్యాలయంలోని ఖాళీగా ఉన్న భవనాలను పరిశీలించారు. ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయాన్ని స్త్రీశిశు సంక్షేమ శాఖ పీడీ కార్యాలయంలో తాత్కాలికంగా కొనసాగిస్తారు. చిల్డ్రన్స్ ప్రొటెక్షన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు పీడీ హేమావతి పలు ప్రైవేట్ భవనాలను పరిశీలించారు. కలెక్టర్, జేసీ ఛాంబర్‌లకు గాను ప్రస్తుత సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆధునికీకరణ పనులు చేపట్టారు.

కార్యాలయాన్ని సిద్ధం చేస్తున్న కార్మికులు

రాజంపేటలో నాలుగు మండలాలు

ఈనాడు, కడప: పరిపాలన పునర్ వ్యవస్థీకరణలో భాగంగా జిల్లా స్వరూపంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. రెవెన్యూ డివిజన్ల సంఖ్య నాలుగు నుంచి ఐదుకు పెరిగాయి. కొత్తగా జిల్లాలో చేరిన రాజంపేట నందలూరు, వీరబల్లి, సుండుపల్లి మండలాలకే పరిమితమైంది. ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు కడప రెవెన్యూ డివిజన్‌లో కొనసాగనున్నాయి. బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల డివిజన్లలో ఎలాంటి మార్పులు లేవు. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

పునర్విభజన తర్వాతా మూడు పురపాలికలు

రాయచోటి, న్యూస్‌టుడే: మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా పరిధిలో మూడు పురపాలక సంఘాలు ఉండబోతున్నాయి. రాయచోటి కేంద్రంగా సాగిన జిల్లాలో రాయచోటి, మదనపల్లె, రాజంపేట ఉండేవి. తాజాగా రాజంపేట మున్సిపాలిటీ కడప జిల్లాలోకి వెళ్లింది. అదే సమయంలో చిత్తూరు జిల్లాలోని పుంగనూరు పురపాలక సంఘం అన్నమయ్యలోకి విలీనమైంది. దీంతో రాయచోటి, మదనపల్లె, పుంగనూరు పురపాలక సంఘాలు జిల్లాలో ఉండనున్నాయి. అయిదు నియోజకవర్గాలు, మూడు రెవెన్యూ డివిజన్లతో కూడిన 25 మండలాలతో కూడిన అన్నమయ్య జిల్లాలో జనాభా 14,22,605గా ఉంది.

11 నుంచి గండికోట ఉత్సవాలు

జిల్లా సచివాలయం(కడప), న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా గండికోట ఉత్సవాలను జనవరి 11వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై కడప కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. ఉత్సవాలను పర్యాటకులు చిరకాలం గుర్తుంచుకునేలా నిర్వహించనున్నట్లు చెప్పారు. సందర్శకులు బస చేసేలా షెల్టర్లు, వీవీఐపీ లాంజ్, తాత్కాలిక మరుగుదొడ్లు, దుకాణాలు, రహదారులు, విద్యుత్తు నీటి సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. లైట్‌షో, విద్యుత్తు దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సెలబ్రిటీల ఆహ్వానం, అడ్వెంచర్, సాంస్కృతిక క్రీడలు పక్కాగా నిర్వహించాలన్నారు. సమీక్షలో పర్యాటక శాఖాధికారి సురేష్ కుమార్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ఎస్ఈలు భాస్కర్‌రెడ్డి, మద్దన్న తదితర అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఉదయం 7 నుంచే పింఛన్ల పంపిణీ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ బుధవారం నుంచి మొదలవుతుందని కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. డిసెంబరు మాసానికి సంబంధించి 18 రకాల పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. 31న తీసుకోలేనివారు జనవరి రెండో తేదీన పొందవచ్చని సూచించారు. డిసెంబరు నెలకు సంబంధించి 2.55,083 మందికి రూ. 111.10 కోట్లు విడుదల చేశామని.. బుధవారం ఉదయం 7 గంటల నుంచే పంపిణీ చేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

ఆమె ప్రాణాలు తీసిన పొగ మంచు

రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా దైవ దర్శనానికి వెళ్తున్న దంపతులను విధి వంచించింది. పొగ మంచు ఆవరించిన రోడ్డుపై అనుకోకుండా చోటుచేసుకున్న ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు గాయాలతో బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఓబులవారిపల్లె మండలం మంగంపేటకు చెందిన ఆవుల పోతులయ్య, **లక్ష్మీదేవి**(36) దంపతులు. వీరికి కీర్తన, సాయికుమార్ పిల్లలు. లక్ష్మీదేవి స్థానికంగా అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తుండగా, పోతులయ్య తిరుపతిలో ప్రైవేట్ సేల్స్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దంపతులిద్దరూ తిరుపతి సమీపంలోని అప్పలాయగుంటకు మంగళవారం ఉదయాన్నే ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. శెట్టిగుంట వద్దకు రాగానే పొగ మంచు దట్టంగా అలుముకుని ఉంది. రోడ్డుపై ఉన్న గుంతను గమనించలేక వాహనాన్ని అందులోకి దింపారు. దీంతో అదుపు తప్పి లక్ష్మీదేవి రోడ్డుపై పడిపోయారు. వెనుక నుంచి వస్తున్న లారీ ఆమె మీదుగా వెళ్లిపోయింది. కళ్లెదుటే భార్య చనిపోవడంతో కన్నీటి పర్యంతమయ్యారు.

సమృద్ధిగా ఎరువులు.. ఆందోళన వద్దు

బేతాయపల్లె రైతుసేవా కేంద్రానికి వచ్చిన పది టన్నుల యూరియా బస్తాలు

● కావాల్సినవి, అందుబాటులో ఉన్న నిల్వలు(మెట్రిక్ టన్నులు)...

	అవసరం	ఉన్నవి
యూరియా	4,143	8,224
డీఏపీ	1,364	1,989
ఎంవోపీ	817	3,669
కాంప్లెక్స్	8,126	14,448
ఎస్ఎస్‌పీ	688	2,111

గోపవరం, న్యూస్‌టుడే: ఎండనక, వాననక. పగలనక, రాత్రనక అహర్నిశల కష్టపడి పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న అన్నదాతకు గత వైకాపా ప్రభుత్వంలో సరిపడా ఎరువులు అందక ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితులు పునరావృతం కాకూడదని కూటమి ప్రభుత్వం భావించింది. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రబీ పంట కాలానికి కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచింది. ఈ విషయమై వ్యవసాయ శాఖ జేడీ చంద్రానాయక్ మాట్లాడుతూ.. దళారులను నమ్మి, తొందరపడి రైతులు అధిక ధరకు కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు. కావాల్సిన మేర అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. డీలర్లు ఎవరైనా అధిక ధరకు విక్రయిస్తే సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చలిమతోనే చెలిమి

చలిమ నుంచి బిందెలోకి నీటిని తోడుతున్న కలమల్ల పంచాయతీ వార్డు సభ్యురాలు సౌభాగ్యలక్ష్మి

ప్రస్తుతం ప్రతి గ్రామంలో శుద్ధి జల కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అధిక శాతం జనాభా వాటి పైనే ఆధార పడుతున్నారు. చలిమలంటే కూడా తెలియని యువత ఉన్న ఈ కాలంలోనూ ఎర్రగుంట్ల సమీపంలోని ఆర్టీపీపీ పరిసర ప్రాంత వాసులు కొందరు ఇంకా వాటినే వినియోగిస్తున్నారు. సున్నపురాళ్ల పల్లె పంచాయతీ పరిధిలోని వంకలో ఏర్పాటు చేసిన చలిమ నుంచి వీరు నీటిని ఇళ్లకు తీసుకెళ్తుంటారు. ఆర్టీపీపీలో విధులు నిర్వహించే ఉన్నత స్థాయి అధికారులు కూడా కారుల్లో వచ్చి నీటిని తీసుకెళ్తుండటం విశేషం. **- న్యూస్‌టుడే, ఎర్రగుంట్ల**

భయపెట్టిన రోడ్లు.. తగ్గిన నేరాలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ‘జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థంగా పని చేయడంతో గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది అన్ని రకాల నేరాలు జిల్లాలో తగ్గుముఖం పట్టాయి. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాదిలోనూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాం. ఫ్యాక్షన్ గ్రామాలపై నిరంతరం నిఘా ఉంచాం. 93 పల్లెనిద్రలు, 50 గ్రామసభలు, కళాజాత బృందాలతో 42 అవగాహన ప్రదర్శనలు చేపట్టాం’ అని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. 2025 ఏడాదికి సంబంధించిన నేరాల వార్షిక వివరాలను కడప జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన వెల్లడించారు. ఇవీ ఆ వివరాలు...

● 9,704 ఫిర్యాదుల్లో 9,300 సకాలంలో పరిష్కరించాం. ● 374 అక్రమ మద్యం కేసులు నమోదు చేసి 423 మందిని అరెస్టు చేశాం. 1,450 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నాం. ● మహిళల భద్రతపై 3,079 అవగాహన కార్యక్రమాలు చేపట్టాం. మాదక ద్రవ్యాలతో వాటిల్లే నష్టాలపై పాఠశాలలు, కళాశాలల్లో 1,290 అవగాహన సదస్సులు నిర్వహించాం. ● 495 సీసీ కెమెరాలు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 650 మ్యాట్రిక్స్ కెమెరాలు, ప్రజలు ఏర్పాటు చేసుకున్నవి 4,732 కెమెరాలు జిల్లాలో ఉన్నాయి. ● నలుగురు కరుడుగట్టిన నేరస్థులపై పీడీ యాక్టులు నమోదు చేశాం.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్.. చిత్రంలో ఏఎస్పీ ప్రకాష్ బాబు, ఎస్బీ డీఎస్పీ సుధాకర్

● 312 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయ్యాయి. 351 మంది మృతి చెందగా, 164 మంది గాయపడ్డారు. ● 575 వివిధ రకాల చోరీ కేసులు నమోదయ్యాయి. రూ. 8,59,60,862 సొత్తు చోరీ అయింది. అందులో రూ. 4.15 కోట్లు మాత్రమే రికవరీ చేయగలిగాం. ● క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా, కోడిపందేలపై దాడులు చేసి 767 కేసులు నమోదు చేశాం. 3,473 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 1,65,57,268 స్వాధీనం చేసుకున్నాం. ● తొమ్మిది ఎర్రచందనం కేసులు నమోదు చేసి 55 మందిని అరెస్టు చేశాం. 1,979 కిలోల దుంగలు స్వాధీనం చేసుకున్నాం. అయిదు వాహనాలు జప్తు చేశాం. ● 22 గంజాయి కేసులు నమోదు చేసి 67 మందిని అరెస్టు చేశాం. 46.27 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నాం. ● ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 77,899 కేసులు నమోదు చేసి రూ. 2,06,82,743 జరిమానా విధించాం. ● 57 సైబర్ కేసులు నమోదవ్వగా.. 33 ఛేదించి 62 మంది నిందితులను అరెస్టు చేశాం. బాధితులు రూ. 16.47 కోట్లు నష్టపోగా.. రూ. 21.52 లక్షలు ఇప్పించాం. 135 బ్యాంకు ఖాతాలకు చెందిన 4,693 లావాదేవీలను గుర్తించి రూ. 3.05 కోట్లు స్తంభింపజేశాం. ● రూ. 1.3 కోట్ల విలువైన 1,555 చరవాణులను రికవరీ చేసి బాధితులకు అందజేశాం. ● 657 అదృశ్యం కేసుల్లో 593 మంది ఆచూకీ గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించాం.



చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా నాయకులు

కడపలో కొనసాగింపునకు క్షీరాభిషేకం

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలో కొనసాగించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సిద్దవటంలో తెదేపా నాయకులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రాజంపేటను కడపలో విలీనం చేయడం చారిత్రక నిర్ణయమని కొనియాడారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

ప్రమాదంలో ప్రజారోగ్యం

హోటళ్లలో ఇష్టారీతిన ఆహార పదార్థాలు ◆ మితిమీరుతున్న నిర్వాహకుల ఆగడాలు

● లెమన్ రైస్ చల్లగా ఉందని అడిగిన ఓ వినియోగదారునితో.. నువ్వు వచ్చావని ఇప్పుడు వండి పెడతారా? అంటూ వన్‌టౌన్ కూడలిలోని ఒక ప్రముఖ టీహోటల్ నిర్వాహకుడు దురుసుగా సమాధానమిచ్చారు.

● కాఫీ కప్పు ఒకటి అదనంగా ఇవ్వమన్నందుకు.. ఇచ్చేదే లేదు తాగితే తాగు లేకపోతే వెళ్లిపొమ్మంటూ మరో హోటల్‌లో గెంటేశారు.

● బిరియానీలో చికెన్ ముక్కలు దుర్వాసన వస్తున్నాయని అడిగినందుకు.. ఎక్కువగా మాట్లాడుతున్నావు పెట్టింది తింటే తిను లేకపోతే బయటికి పో అంటూ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లోని ఒక హోటల్ నిర్వాహకులు గద్దించారు.

ఓ హోటల్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగరంలో దాదాపు 200 వరకు చిన్న, పెద్ద హోటళ్ల వంటశాలల్లో పారిశుద్ధ్యం అత్యంత అధ్వానంగా ఉందని అధికారుల పరిశీలనలో తేలింది. పశుసంవర్ధక శాఖ అధికారుల ధ్రువీకరణ లేకుండా వధిస్తున్న మేకలు, గొర్రెలు, ఇతర జంతువుల మాంసాన్ని వంటల్లో వినియోగిస్తున్నట్లు వెల్లడైంది. దీనికి తోడు రోజుల పాటు నిల్వ చేసిన మాంసం, మిగిలిపోయిన మాంసాహారాన్ని మళ్లీ వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నారని గుర్తించారు. కొందరు నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనేందుకు ఇవి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ఉదారంగా వ్యవహరిస్తున్న అధికారులు

ధరల నియంత్రణ, ఇచ్చే ఆహార పరిమాణం, తినుండారాల నాణ్యతను పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, తూనికలు కొలతల శాఖ, ఆహార తనిఖీ నియంత్రణ, నగరపాలక వైద్య విభాగాలు హోటళ్లు, బేకరీలు, బార్ అండ్ రెస్టారెంట్ల విషయంలో ఉదారంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదనుగా కొందరు నాణ్యతకు తిలోదకాలిచ్చి జేబులు నింపుకొంటున్నారు. తాజాగా వీరి ఆగడాలకు కేకుల విక్రేతలు కూడా కొందరు తోడయ్యారు. ప్రజారోగ్యానికి తీవ్ర హానికరమైన రంగులు, రసాయనాలను కలిపి తయారు చేస్తున్నారు. ఈ విషయాలపై నగరపాలక వైద్యాధికారి డాక్టర్ రమేశ్‌ను ‘న్యూస్‌టుడే’ ప్రశ్నించింది. ఆయన మాట్లాడుతూ.. ఫుడ్ సేఫ్టీ అధికారిణి హరితతో కలిసి రెండు ప్రధాన హోటళ్లు, మరో రెండు బేకరీల్లో ఇటీవల తనిఖీలు చేశామని చెప్పారు. నిబంధనలు పాటించకపోవడంతో నోటీసులు జారీ చేసి అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు.

(c) eenadu

ప్రభుత్వ డెంటల్ కళాశాల హవా

గవర్నమెంట్ డెంటల్ కళాశాల (రిమ్స్, కడప) జట్టు 111 పరుగుల తేడాతో సునాయాస విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన డెంటల్ కళాశాల జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. జట్టులో ధనుంజయ 22 (2-ఫోర్లు, 1-సిక్స్), యష్మీష్ 20 (2-ఫోర్లు, 1-సిక్స్), రాకేష్ అజేయంగా 15 పరుగులు చేశారు. స్పిరిట్స్ డిగ్రీ కళాశాల (కడప) బౌలర్ అజయ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం స్పిరిట్స్ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.2 ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. డెంటల్ కళాశాల బౌలర్లలో యష్మీష్ 3 వికెట్లు, అబ్దుల్లా, జగదీష్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

అన్నమాచార్య జట్టు సఫలం

తక్కువ స్కోర్ నమోదయిన ఈ మ్యాచ్‌లో అన్నమాచార్య (రాజంపేట) కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన అన్నమాచార్య జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. ఎస్‌డీహెచ్‌ఆర్ (రాయచోటి) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 51 పరుగులు మాత్రమే చేసింది. అన్నమాచార్య కళాశాల బౌలర్లు వివేక్, తేజ అద్భుతంగా బౌలింగ్ చేసి చెరో రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం అన్నమాచార్య జట్టు బ్యాటింగ్ చేసి 6.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేదించింది. జట్టులో తేజ 14, గణేష్ 12 పరుగులు చేశారు.

పరుగుల జోరు.. బౌలర్ల బెంబేలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: పది ఓవర్ల మ్యాచ్‌లో జట్టు స్కోర్ వంద పరుగులు దాటితేనే ఆ జట్టు బాగా బ్యాటింగ్ చేసిందని అంటారు. అలాంటిది పది ఓవర్ల మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్ ఒక్కడే సెంచరీ చేస్తే ఆ బ్యాటింగ్ విధ్వంసం ఎలా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం. శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి 41 బంతుల్లో అజేయంగా 101 పరుగులు చేయగా.. సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) బ్యాట్స్‌మెన్ భరత్ 37 బంతుల్లోనే 92 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. దాదాపు ఇరువురు బ్యాట్స్‌మెన్లు 250 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. వీరిద్దరి బ్యాటింగ్ పరుగుల సునామీని తలపించింది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. కడప నగర శివార్లలోని కేఎస్‌ఆర్‌ఎం, కేఓఆర్‌ఎం క్రికెట్ మైదానాల్లో సీనియర్ మెన్స్ విభాగంలో జరుగుతున్న ఈ పోటీల్లో మంగళవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా అజయ్ సింహారెడ్డి, భరత్‌లు నిలిచారు.

ఉత్సాహంగా ఈనాడు క్రికెట్ పోటీలు

భరత్ జోరు.. సీకాం గెలుపు

సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టు ఓపెనర్ భరత్ బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 37 బంతుల్లో అజేయంగా 92 పరుగులు (11-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించాడు. అతనికి తోడుగా మరో ఓపెనర్ లిఖిత్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేసి రాణించాడు. వీరిద్దరి జోరుతో సీకాం జట్టు పది ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 144 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం 145 పరుగుల విజయ లక్ష్యంతో ఫాతిమా మెడికల్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ ఆరంభించింది. ఆ జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 79 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో మాసూమ్ అజేయంగా 17 పరుగులు (3-ఫోర్లు) చేశాడు. సీకాం బౌలర్ రిషిత్ రెండు వికెట్లు తీసుకున్నాడు. సీకాం జట్టు 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

అజయ్‌సింహారెడ్డి (101 పరుగులు నాటౌట్, ఒక వికెట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

భరత్ (92 పరుగులు నాటౌట్)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

(02-01-2026) శుక్రవారం నాటి మ్యాచ్‌లు : కేఎస్‌ఆర్‌ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్): ◆ **ఉదయం 8.00 గంటలకు :** ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) - అన్నమాచార్య (కడప) ◆ **ఉదయం 10.00 గంటలకు :** శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) - కేఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) ◆ **మధ్యాహ్నం 1 గంటకు :** గవర్నమెంట్ మెడికల్ కళాశాల (రిమ్స్), కడప - ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె)

కేఓఆర్‌ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్) :
◆ **ఉదయం 8.00 గంటలకు :** శ్రీసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి)-శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) ◆ **ఉదయం 10.00 గంటలకు :** ఎస్‌ఆర్‌ఎన్‌బీ డిగ్రీ కళాశాల (బద్వేలు) - పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప)

వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జయభేరి

వైఎస్సార్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల (కడప)-వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్ల మధ్య క్రికెట్ పోటీ ఆసక్తికరంగా సాగింది. టాస్ గెలిచిన వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 63 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో రేవంత్‌కుమార్ 36 పరుగులు (5-ఫోర్లు)లతో రాణించాడు. ఫైన్ ఆర్ట్స్ కళాశాల బౌలర్లు మల్లికార్జున 3, రంజిత్ 2 వికెట్లు తీసుకున్నారు. 64 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన ఫైన్ ఆర్ట్స్ కళాశాల జట్టు 8.4 ఓవర్లలో అనూహ్యంగా 42 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టులో హృతిక్ 16 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్లు రాణించలేదు. వైవీయూ ఇంజినీరింగ్ బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌తో చక్కగా బౌలింగ్ చేశారు. వీరిలో రేవంత్‌కుమార్, సాయిచరణ్ చెరో మూడు వికెట్లు తీసుకోగా... క్రాంతికి 2 వికెట్లు పడ్డాయి. వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 21 పరుగుల తేడాతో గెలుపొందింది.

అఖిల్ రాణింపు.. రామిరెడ్డి గెలుపు

టాస్ గెలిచిన నిర్మల ఫార్మసీ కళాశాల (కడప) జట్టు మొదట బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో సుదర్శన్ 23 (2-సిక్స్‌లు), రోహిత్ సాయి 20 (2-ఫోర్లు), ఆది 15 పరుగులు చేశారు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల(కడప) బౌలర్లు నిఖిల్, పవన్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం రామిరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.4 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 92 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో అఖిల్‌రాజ్ అజేయంగా 43 పరుగులు (7-ఫోర్లు), పవన్ 23(2-ఫోర్లు, 1-సిక్స్), వినయ్‌కుమార్ అజేయంగా 18 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అఖిల్‌రాజ్ బ్యాటింగ్‌లో రాణించడంతో పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

అజయ్‌సింహ సెంచరీ.. శ్రీహరికి విజయం

శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 41 బంతుల్లోనే అజేయంగా 101 పరుగులు (15-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించాడు. దీంతో శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు పది ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 127 పరుగులు సాధించింది. అనంతరం కేఓఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 77 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో గయాజ్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేశాడు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు బౌలర్లు సాయి ప్రణవ్ 4 వికెట్లు తీసుకోగా, అజయ్‌సింహారెడ్డి, గణేష్ చెరో వికెట్ తీసుకున్నారు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు 50 పరుగుల తేడాతో గెలుపొందింది.

9 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మైదుకూరు: సంక్రాంతి పురస్కరించుకుని జనవరి 9వ తేదీ నుంచి మైదుకూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జనవరి 7వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పంచాయతీ విభజనపై కుదరని ఏకాభిప్రాయం

జమ్మలమడుగు గ్రామీణ: మండల పరిధిలోని పొన్నతోట పంచాయతీ విభజనపై గ్రామాల ప్రజల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ పంచాయతీలో పొన్నతోట, ఎన్.కొట్టాల, ఆర్.కొట్టాల, దప్పెర్ల గ్రామాలుండేవి. ఇప్పుడు ఆర్అండ్ఆర్ కాలనీ కూడా చేరింది. దీంతో మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో జయకుమారుడు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పొన్నతోట, ఆర్అండ్ఆర్ కాలనీని పంచాయతీగా చేయాలని కోరుతూ అనుకూలంగా కొందరు, వ్యతిరేకంగా మరికొందరు సంతకాలు చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన గ్రామ పంచాయతీ సమావేశంలో సర్పంచి గురుస్వామి, ఆరుగురు వార్డు సభ్యులు పంచాయతీ విభజనను తిరస్కరిస్తూ డిప్యూటీ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ రెండు నివేదికలను ఉన్నతాధికారులకు పంపించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి మధు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

Wanted Wardens Male-2, Female-2 Kadapa. Contact No: 9154944970, 9154944955.

Kadapa, Proddatur Ather Showroom need Sales Executives, Service Technicians, Service Advisors Cont: 7093909123 (Sales), 9381331440 (Service)

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.

TO LET

COMMERCIAL

సిద్ధవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డులో ఉషా గార్డెన్, ఫంక్షన్ హాలు, రూములు బాడుగకు గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ|| 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

7వ వర్ధంతి

కీ||శే|| వెల్లాల లింగారెడ్డి (అబ్బగారి)
టి.డి.పి. నాయకులు, చౌటిపల్లె గ్రామం, ఆర్.యస్.కొండాపురం (మం).
జననం: 23.08.1950 మరణం: 31.12.2018

మంచితనానికి మారుపేరుగా నిలిచిన కీ||శే|| వెల్లాల లింగారెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: **వెల్లాల లక్ష్మీదేవి**

కుమారులు:	కోడళ్లు:
వెల్లాల రామలింగేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్, చౌటిపల్లె	వెల్లాల జయలక్ష్మి Ex. MPTC., చౌటిపల్లె
వెల్లాల రామమోహన్‌రెడ్డి, మణికంఠ సీడ్స్, ప్రొద్దుటూరు.	వెల్లాల శ్రీలత
వెల్లాల అమరనాథరెడ్డి, Software Engineer, U.S.A.	వెల్లాల స్వాతి Software Engineer, U.S.A.
వెల్లాల నాగార్జునరెడ్డి, శివశంకర్ సప్లయర్స్, PDTR	వెల్లాల అనిత

మరియు కుటుంబ సభ్యులు

'మాజీ సీఎం జగన్‌పై అవినీతి కేసులు'

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: దేశంలో ఏ రాజకీయ పార్టీ నాయకుడికి లేనన్ని అవినీతి కేసులు మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై ఉన్నాయని అందుకే ఆయనతో పొత్తు పెట్టుకునేందుకు ఏ పార్టీ ఇష్టపడదని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి వైఎస్.జబివుల్లా విమర్శించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా జగన్ సొంత పార్టీ కాదని కె.శివకుమార్ అనే వ్యక్తిదని తెలిపారు. వైకాపాను అసహ్యించుకుని ప్రజలే ఓడించారనే విషయాన్ని గుర్తు చేశారు. రాచమల్లు ఎన్నో హామీలు ఇచ్చి ప్రొద్దుటూరులో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. జగనన్న కాలనీ, ఆర్టీపీపీ వంతెన, కూరగాయల మార్కెట్ అసంపూర్తిగా వదిలేశారని ఆరోపించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి తలారి పుల్లయ్య, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైఎస్ జబివుల్లా పక్కన నాయకులు

హార్సిలీహిల్స్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్.చందుర్కర్ విచ్చేశారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి కొండపై చేరుకున్న న్యాయమూర్తికి గవర్నరు బంగ్లా వద్ద ఘన స్వాగతం లభించింది. మదనపల్లె రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి పీవీఎస్ సూర్యనారాయణమూర్తి, రెండో అదనపు సివిల్ న్యాయమూర్తి కీర్తన, కోర్టు సూపరింటెండెంట్ ఎ.ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు ఎ.బావాజాన్, పర్యాటక శాఖ మేనేజరు కె.శ్రీధర్, సీఐ గోపాల్‌రెడ్డి, రెవెన్యూ, కోర్టు సిబ్బంది న్యాయమూర్తికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్.చందుర్కర్‌కు స్వాగతం పలుకుతున్న తహసీల్దారు బావాజాన్

పారదర్శకంగా ఉపాధి పనులు

అట్లూరు, న్యూస్‌టుడే : మండలాల్లో రైతు సంబంధిత పనులు వేగవంతం చేయాలని డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి సూచించారు. మంగళవారం రైతు పొలాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. మండలంలో ఉద్యానవన పనులు బాగున్నాయని ఇలాగే కొనసాగిస్తే రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఇంకుడు గుంతలు, మినీ గోకులాలు, పండ్ల తోటలు, మొక్కల పెంపకం, తదితర పనులు వేగవంతం చేయాలన్నారు.

భర్త స్కూటీ తాకట్టు పెట్టాడని మనస్తాపం / పిల్లల ఎదుటే ఉరేసుకుని తల్లి బలవన్మరణం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: క్షణికావేశానికి గురైన ఓ వివాహిత కన్నబిడ్డల ఎదుటే ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మంగళవారం జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెండ్లిమర్రి మండలం పాత సంగటిపల్లెకు చెందిన కిరణ్‌కుమార్ మైదుకూరు మండలం లెక్కవారిపల్లెకు చెందిన బోగిరెడ్డి మంజుల(30)ను ఆరేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి కుమారుడు, కుమార్తె సంతానం. కిరణ్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కడప శివారులోని చలమారెడ్డిపల్లెలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ద్విచక్ర వాహనాన్ని (స్కూటీ) తాకట్టు పెట్టారు. ఈ విషయమై దంపతుల మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం కిరణ్‌కుమార్ ఇంటి నుంచి బయటికి వెళ్లగా.. మంజుల పిల్లలిద్దరితో ఇంట్లోనే ఉన్నారు. భర్త తాను చెప్పిన మాట వినలేదని మనస్తాపానికి గురై ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు. అదే సమయంలో కిరణ్‌కుమార్ ఫోన్ చేయగా కుమారుడు లిఫ్ట్ చేశాడు. అమ్మ ఏం చేస్తుందని అడగ్గా ఉరికి వేలాడుతున్న తల్లిని చూపించడంతో వెంటనే అక్కడికి చేరుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకున్న తల్లి పక్కనే విలపిస్తున్న కుమారుడు

APSRTC
TENDER NOTICE
Applications are invited for Civil Works at YSR Kadapa and Tirupathi Districts. Last date of receipt of applications is **07.01.2026.** Tender Schedules issued between **10.30 AM to 5.00 PM on 08.01.2026 and on 09.01.2026 up to 12.00 Hours only.** Filled and sealed tenders will be received on **09.01.2026 up to 14.00 Hours** at Executive Engineer (Civil)'s Office, Kadapa and will be opened on the same day at **15.00 Hours.** For full Tender Notice please visit website **http://www.apsrtc.ap.gov.in.** APSRTC reserves the right to cancel / postpone /reject any or all the tenders in part or full without assigning any reason what so ever.
NIT No.18/EE/KDP/2025-26, Dt.29.12.2025 Sd/- Executive Engineer(C), Kadapa.

పోగొట్టుకున్న బంగారం నగల అప్పగింత

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : పోగొట్టుకున్న బంగారం నగలను బాధితులకు అప్పగించినట్లు మంగళవారం డీఎస్పీ మహేంద్ర తెలిపారు. పోరుమామిళ్లకు చెందిన రవికుమార్, అతని భార్య సుజాత బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. వీరిద్దరూ ఈ నెల 27న పోరుమామిళ్లలో వివాహం ఉండటంతో మదనపల్లె మీదుగా వెళ్తూ స్థానిక సాయి గణేశ్ మెస్‌లో భోజనం చేశారు. అక్కడ తమ వద్ద ఉన్న 80 గ్రాముల బంగారు నగల బ్యాగును మరిచి పోయారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. మెస్‌లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించారు. 80 ఏళ్ల వృద్ధుడు బ్యాగు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. బంగారం నగలను స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

ప్రొద్దుటూరు వైద్యం: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడు (62) మృతి చెందారు. ఈ నెల 22న అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఆచూకీ తెలిసిన వారు ఉంటే సంప్రదించాలన్నారు.

మృతురాలి ఆచూకీ లభ్యం

ప్రొద్దుటూరు నేరవార్తలు: స్థానిక గాంధీరోడ్డులో ఓ హోటల్ పక్కన పట్టణానికి చెందిన లక్ష్మమ్మ (60) అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. మొదట ఆమె ఎవరనేది తెలియలేదు. మూడో పట్టణ ఠాణా ఏఎస్ఐ సుబ్బన్న అక్కడి వెళ్లి పరిశీలించారు. ఆమె సంచిలో ఫోన్ నంబరు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం వారు మృతదేహాన్ని తీసుకెళ్లారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం: పులివెందుల

పులివెందుల ఎస్.ఆర్.ఓ (ఆర్.ఓ) ప్రకారం డాక్యుమెంట్ నెం.4406/2023లోని డి.భవ్యకు చెందిన
స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము తేది: **28.10.2024** నాటికి **రూ.51,20,702/-** లను + **తేది:29.10.2024** నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది **28.10.2024**న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: **13.02.2026 ఉదయం 11.గం||లకు నుండి మ.1.00 గం||ల** మధ్య విక్రయించుటకు నిర్ణయించినారు.

అగ్రిమెంటు నెం.: PLVDLTF2308280004, రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా :-1) **డి.భవ్య** భర్త వై.ఎస్.గణేష్‌రెడ్డి డి.నెం.4-2-122, మాధురి ఐస్‌ఫ్యాక్టరీ, పులివెందుల, కడప జిల్లా-516390, 2) **వై.ఎస్.గణేష్‌రెడ్డి,** డి.భవ్యగారి భర్త, అక్కాయపాలెం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా-530016, 3) **కె.సాయిప్రదీప్‌రెడ్డి,** తండ్రి కె.చెన్నక్రిష్ణారెడ్డి, డి.నెం.2-45-ఎ, తాతిరెడ్డిపల్లి, పులివెందుల, కడప జిల్లా - 516396

స్థిరాస్తుల యొక్క వివరణ: (పులివెందుల ఎస్.ఆర్.ఓ(ఆర్.ఓ) నందు డి.భవ్యపేరున రిజిష్టరు కాబడిన పత్రంనెం.4406/2023 ప్రకారం):- వైయస్ఆర్ కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా,పులివెందుల సబ్‌జిల్లా, భాకరాపురం గ్రామలెక్కదాఖలా సర్వేనెం.5/2, ప్లాటు నెం.57 & 58పార్ట్ లోని ఖాళీ స్థలంయొక్క విస్తీర్ణం 500 చ.గ. హద్దులు: ప్లాటు నెం.56 & 55, పడమర: 30అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరంం ప్లాటునెం.58 పార్ట్,దక్షిణం: 30అ. వెడల్పు గలరోడ్డు, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 60అ. లేదా 18.288మీ. ఉత్తరం నుండి దక్షిణం: 75అ. లేదా 22.860మీ. వెరశి 500 చ.గ. **తాకట్టు రుణభారాలు: లేవు.**

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది:
PLVDLTF2308280004	రూ.54,48,000/- (యాభై నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)	రూ.5,44,800/-(ఐదు లక్షల నలభైనాలుగు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25000	13.02.2026	12.02.2026	11.02.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ నంబూద్రి సెల్: 9833922941,** ఈమెయిల్ **<gaurav.n@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీఎం.గంగాధర, సెల్: +91 9959463246** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.

ప్రదేశము: కడప, తేది:30.12.2025 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము
పొలతల, గంగనపల్లె గ్రామం, పెండ్లిమర్రి మం||, కడప జిల్లా.
ఇ-టెండర్ కం సీల్డ్ కొటేషన్ కం బహిరంగ వేలం ప్రకటన

వై.యస్.ఆర్. కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం, గంగనపల్లె గ్రామంలో వెలసియున్న **శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము మరియు అనుబంధ దేవస్థానములు శ్రీ అక్క దేవతల దేవస్థానము, శ్రీ బండెన్న స్వామి దేవస్థానమునకు** హక్కు భుక్తము గల (మహా శివరాత్రి పండుగ మరియు విడి దినముల యందు) ఈ క్రింద తెలిపిన హక్కులను 08.01.2026వ తేదీ గురువారం ఉదయం గం|| 10.00లకు శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము, పొలతల నందు ఇ-టెండరు కం సీల్డ్ కొటేషన్ కం బహిరంగ వేలం నిర్వహించబడును.
హక్కు వివరములు :

వ. నెం.	వివరములు	లీజు కాలము	డిపాజిట్	
1.	తలనీలాలు సేకరించుకొను హక్కు (ఒక సంవత్సరము కాలం పాటు)	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,00,000-00	ఇ-టెండర్ కం సీల్డు కొటేషన్ కం బహిరంగ వేలం
2.	మహాశివరాత్రి పండుగ సందర్భంగా 4 రోజులు టెంకాయలు విక్రయించుకొను హక్కు	14.02.2026 నుండి 17.02.2026 వరకు	రూ.1,00,000-00	ఇ-టెండర్ కం సీల్డు కొటేషన్ కం బహిరంగ వేలము
3.	విడి దినముల యందు టెంకాయలు విక్రయించుకొను హక్కు	01.02.2026 నుండి 13.02.2026 వరకు మరియు 18.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.1,00,000-00	
4.	విడి దినముల యందు టోల్ గేట్ వసూలు చేసుకొను హక్కు	01.02.2026 నుండి 13.02.2026 వరకు మరియు 18.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.1,00,000-00	
5.	మహాశివరాత్రి సందర్భంగా 4 రోజులు టోల్ గేట్ వసూలు చేయుట	14.02.2026 నుండి 17.02.2026 వరకు	రూ.1,00,000-00	
6.	కొబ్బరి గిన్నెలు సేకరించుకొను హక్కు (భక్తులు సమర్పించిన టెంకాయలో అర్ధభాగము పై భాగం సేకరించుకొనుట)	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.1,00,000-00	
7.	శ్రీ మల్లేశ్వరస్వామి మరియు అక్కదేవతల గుడి యందు భక్తాదులచే సమర్పించబడు వస్త్రములు, చీరలు, పంచలు, టవళ్లు, జాకెట్ పీసులు సేకరించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,000-00	
8.	శ్రీ మల్లేశ్వరస్వామి మరియు అక్కదేవతల గుడి యందు భక్తాదులచే సమర్పించబడు బియ్యం, బ్యాడలు వగైరా సేకరించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,000-00	
9.	గోవుల పేడ సేకరించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,000-00	
10.	దేవుని పటాలు, యంత్రాలు, దారాలు విక్రయించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు (14.02.2026 నుండి 17.02.2026 మినహాయించి)	రూ.10,000-00	

పాట పూర్తి అయిన వెంటనే హెచ్చుపాట మొత్తం చెల్లించవలెను. ఇతర షరతులు వేలం నందు తెలుపబడును.
శిరిగిరెడ్డి రాజారెడ్డి, చైర్మెన్ మరియు పాలక మండలి సభ్యులు. Cell : 9908045774
ఇతర వివరములు www.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూడగలరు
ఇట్లు మూడే క్రిష్ణ నాయక్, కార్యనిర్వహణాధికారి. Cell : 9618655061

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

శోభా యాత్రలో చిన్నారుల కోలాటం ప్రదర్శన

కలసపాడులో హిందూ సమ్మేళనం

కలసపాడు (పోరుమామిళ్ల) న్యూస్‌టుడే: రామాయణం, మహాభారతం, ఇతిహాసాల గురించి పిల్లలకు తల్లిదండ్రులు చెప్పాలని తోట్లపల్లి అచలానంద ఆశ్రమం పీఠాధిపతి విరజానందస్వామి సూచించారు. కలసపాడులో మంగళవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. శోభాయాత్రలో చిన్నారుల కోలాటం, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పెద్ద ఎత్తున హిందువులు హాజరయ్యారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

బద్వేలు, న్యూస్‌టుడే: పేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. బద్వేలు తెదేపా కార్యాలయంలో మంగళవారం సాయంత్రం చింతలచెరువు గ్రామ పంచాయతీ శివరామనగర్‌కు చెందిన మజ్జారి వెంకటరామయ్యకు రూ.95,000 విలువైన చెక్కును అందజేశారు. తెదేపా నాయకులు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రాజుపాళెం: వెల్లాలలో చెన్నకేశవ స్వామి

జమ్మలమడుగు: నారాపుర వేంకటేశ్వరస్వామి

కొండాపురం మండలం బెడుదూరులో..

మైదుకూరులో మాధవరాయస్వామి

బద్వేలు మండలం లక్ష్మీపాళెంలో శ్రీవారు

దువ్వూరు : గుడిపాడు వేంకటేశ్వరస్వామి

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. **- న్యూస్‌టుడే ప్రొద్దుటూరు క్లస్టర్ బృందం**

బద్వేలు: శ్రీవారి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, భక్తులు

ప్రొద్దుటూరు శ్రీకృష్ణాలయంలో పూజలు

ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో భక్తులు

ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసలు

కార్యకర్తకు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: తెదేపాలో కష్టపడిన కార్యకర్తలకు ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కామిశెట్టి కళాశాల ఆవరణలో 83 మంది ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి జబివుల్లా, పట్టణాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, నాయకులు ఈవీ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రొద్దుటూరు నేరవార్తలు, జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, మైదుకూరు, న్యూస్‌టుడే : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు డీఎస్పీలు భావన, వెంకటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్‌లు యువతకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో వేడుకలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి 12.30 గంటలలోపు వేడుక పూర్తి కావాలని, టపాసులు పేల్చవద్దన్నారు. పెద్ద శబ్దాలు చేస్తూ వాహనాలు నడపడం, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. బుధవారం రాత్రి 10 గంటల తర్వాత వాహనాల తనిఖీలు నిర్వహిస్తామన్నారు. గండికోటలో పోలీసు ఆంక్షలు మరింత కఠినంగా అమలు చేస్తున్నట్లు సీఐ నరేష్‌బాబు తెలిపారు. బెంగళూరు, హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి గండికోటకు ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని నిఘా పెంచామని పోలీసులు స్పష్టం చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాల సంజీవరాయుని స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే నెల 15న సంక్రాంతి సందర్భంగా పార్వేట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ జీఎల్ నారాయణ రెడ్డి, ఈవో రమణ తెలిపారు. ఈ మేరకు పార్వేటకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థుల సత్తా

మైదుకూరు : విజేతలతో శారదా హైస్కూల్ ప్రిన్సిపల్ పి.సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ ఎస్.అఫ్సానా

ఖాజీపేట: ప్రశంసాపత్రాలు అందుకున్న ఆదర్శపాఠశాల విద్యార్థులతో ప్రిన్సిపల్ ఎం.విజయ నరసింహ, ఉపాధ్యాయులు

ఖాజీపేట: బహుమతులు అందుకున్న ఆదర్శ పాఠశాలలోని కళాశాల విద్యార్థులతో ప్రిన్సిపల్ ఎం.విజయ నరసింహ

మైదుకూరు, న్యూస్‌టుడే : ఈనాడు ఆధ్వర్యంలో మంగళవారం శారదా హైస్కూల్‌లో విద్యార్థులకు వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో జి.తహర, ఎం.చరణ్‌తేజ్, పి.వెంకట హారిక వరుస విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ పి.సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ ఎస్.అఫ్సానా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఖాజీపేట : ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా మంగళవారం ఏపీ ఆదర్శ పాఠశాలలో వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కె.వెంకట ఉష, కె.భావన, కె.లక్ష్మీదేవి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.విజయ నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ✶ ఈనాడు ఆధ్వర్యంలో మంగళవారం ఏపీ ఆదర్శ పాఠశాలలో పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎ.ఆంజినేయులు, బి.శిరివెన్నెల, కె.రమ్యశ్రీలు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.విజయ నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు నిధుల మంజూరు

సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, ఎంపీపీ థామస్, అధికారులు

మైదుకూరు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భరత్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ కడప థామస్ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి తాగునీటికి రూ.17 వేలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.36 వేలు, ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ.17 వేలు మంజూరైనట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సీడీపీవో శ్రీదేవి కోరారు. కేసీ కాలువ ఏఈ గురుమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీ కాలువ ఆయకట్టు కింద వరిసాగు చేయవద్దని ఆరుతడి పంటకే పరిమితం కావాలన్నారు. సాగునీటి అభివృద్ధి కమిటీ నిర్ణయం మేరకు మార్చి చివరి వరకే నీటి సరఫరా చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో తెలుగు గంగ ఏఈ రామమోహన్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న ఏపీజీబీ మేనేజర్ కిషోర్‌కుమార్

గోపవరం, న్యూస్‌టుడే: ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం గోపవరం మండలం రామాపురం పంచాయతీలో ఏపీజీబీ అధికారులు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బీమా కలిగి ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల పి.శివయ్య అనారోగ్యంతో మృతి చెందగా అతనికి బీమా ఉండటంతో బాధిత కుటుంబసభ్యులకు రూ.2లక్షలు అందించినట్లు మేనేజర్ కిషోర్‌కుమార్ తెలిపారు. సమావేశంలో బ్యాంకు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన ఏది?

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాలు సమయ పాలన పాటించడం లేదని ఎంపీజే సంస్థ ప్రతినిధులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం జిన్నా రోడ్డు, వెదుర్లబజారు, నడింపల్లె, లైన్‌మసీదు, మోడంపల్లె ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించగా మధ్యాహ్న సమయానికే మూసివేశారు. ఈ కేంద్రాలను తనిఖీ చేయగా మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగించాల్సిన కేంద్రాలను మూసివేశారన్నారు. సూపర్‌వైజర్లు, సీడీపీవోలు కేంద్రాలను నిరంతరం తనిఖీ చేసి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సంఘ ప్రతినిధులు హుస్సేన్‌బాషా, రఫిక్, ముక్తార్, అల్లాబకాష్ పరిశీలనలో పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లొద్దు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లి ఉజ్వల జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కుర్రా చెన్నయ్య విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో చెడు వ్యసనాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒత్తిడి ఎలా అధిగమించాలో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామిరెడ్డి, అధ్యాపకులు రఫి, బాలరాజు, సువర్ణ, రామయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

(c) eenadu

ప్రభుత్వ డెంటల్ కళాశాల హవా

గవర్నమెంట్ డెంటల్ కళాశాల (రిమ్స్, కడప) జట్టు 111 పరుగుల తేడాతో సునాయాస విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన డెంటల్ కళాశాల జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. జట్టులో ధనుంజయ 22 (2-ఫోర్లు, 1-సిక్స్), యస్వేష్ 20 (2-ఫోర్లు, 1-సిక్స్), రాకేష్ అజేయంగా 15 పరుగులు చేశారు. స్పిరిట్ డిగ్రీ కళాశాల (కడప) బౌలర్ అజయ్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం స్పిరిట్ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.2 ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. డెంటల్ కళాశాల బౌలర్లలో యస్వేష్ 3 వికెట్లు, అబ్బుల్లా, జగదీష్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

అన్నమాచార్య జట్టు సఫలం

తక్కువ స్కోర్ నమోదయిన ఈ మ్యాచ్‌లో అన్నమాచార్య (రాజంపేట) కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో మన విజయం సాధించింది. టాస్ గెలిచిన అన్నమాచార్య జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. ఎస్‌ఓవీసీఈటీ (రాయచోటి) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 51 పరుగులు మాత్రమే చేసింది. అన్నమాచార్య కళాశాల బౌలర్లు వివేక్, తేజ అద్భుతంగా బౌలింగ్ చేసి చెరో రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం బరిలోకి దిగిన అన్నమాచార్య జట్టు బ్యాటింగ్ చేసి 6.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో తేజ 14, గణేష్ 12 పరుగులు చేశారు.

పరుగుల జోరు.. బౌలర్ల బెంబేలు

ఉత్సాహంగా ఈనాడు క్రికెట్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: పది ఓవర్ల మ్యాచ్‌లో జట్టు స్కోర్ వంద పరుగులు దాటితేనే ఆ జట్టు బాగా బ్యాటింగ్ చేసిందని అంటారు. అలాంటిది పది ఓవర్ల మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్ ఒక్కడే సెంచరీ చేస్తే ఆ బ్యాటింగ్ విధ్వంసం ఎలా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం. శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి 41 బంతుల్లో అజేయంగా 101 పరుగులు చేయగా.. సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) బ్యాట్స్‌మెన్ భరత్ 37 బంతుల్లోనే 92 పరుగులు చేసి విధ్వంసం సృష్టించారు. దాదాపు ఇరువురు బ్యాట్స్‌మెన్లు 250 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. వీరిద్దరి బ్యాటింగ్ పరుగుల సునామీని తలపించింది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రెజెంట్స్) ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ టోర్నీ ఉత్సాహంగా సాగుతున్నాయి. కడప నగర శివార్లలోని కేఎస్‌ఆర్‌ఎం, కేఓఆర్‌ఎం క్రికెట్ మైదానాల్లో సీనియర్ మెన్స్ విభాగంలో జరుగుతున్న ఈ పోటీల్లో మంగళవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా అజయ్ సింహారెడ్డి, భరత్‌లు నిలిచారు.

భరత్ జోరు.. సీకాం గెలుపు

సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టు ఓపెనర్ భరత్ బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టించారు. అతను కేవలం 37 బంతుల్లో అజేయంగా 92 పరుగులు (11-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించారు. అతనికి అండగా మరో ఓపెనర్ లిఖిత్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేసి రాణించారు. వీరిద్దరి జోరుతో సీకాం జట్టు పది ఓవర్లలో వికెట్లేమీ కోల్పోకుండా 144 పరుగులు భారీ స్కోర్ సాధించింది. అనంతరం 145 పరుగుల విజయ లక్ష్యంతో ఫాతిమా మెడికల్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ ఆరంభించింది. ఆ జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 79 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో మాసూమ్ అజేయంగా 17 పరుగులు(3-ఫోర్లు) చేశారు. సీకాం బౌలర్ దీపక్ రెండు వికెట్లు తీసుకున్నారు. సీకాం జట్టు 65 పరుగుల తేడాతో మన విజయం సాధించింది.

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

అజయ్‌సింహారెడ్డి (101 పరుగులు నాటౌట్, ఒక వికెట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

భరత్ (92 పరుగులు నాటౌట్)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY, MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

(02-01-2026) శుక్రవారం నాటి మ్యాచ్‌లు : కేఎస్‌ఆర్‌ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్): ◆ ఉదయం 8.00 గంటలకు : ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) - అన్నమాచార్య (కడప) ◆ ఉదయం 10.00 గంటలకు : శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) - కేఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) ◆ మధ్యాహ్నం 1 గంటకు : గవర్నమెంట్ మెడికల్ కళాశాల (రిమ్స్), కడప - ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె)
కేఓఆర్‌ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్) : ◆ ఉదయం 8.00 గంటలకు : శ్రీసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి)-శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) ◆ ఉదయం 10.00 గంటలకు : ఎస్‌ఆర్‌ఎస్‌వీ డిగ్రీ కళాశాల (బద్వేలు) - పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప)

వైవీయూ ఇంజనీరింగ్ కళాశాల జయభేరి

వైఎస్సార్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల (కడప)-వైవీయూ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్ల మధ్య క్రికెట్ పోటీ ఆసక్తికరంగా సాగింది. టాస్ గెలిచిన వైవీయూ ఇంజనీరింగ్ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 63 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో రేవంత్‌కుమార్ 36 పరుగులు (5-ఫోర్లు)తో రాణించారు. ఫైన్ ఆర్ట్స్ కళాశాల బౌలర్లు మల్లికార్జున 3, రంజిత్ 2 వికెట్లు తీసుకున్నారు. 64 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన ఫైన్ ఆర్ట్స్ కళాశాల జట్టు 8.4 ఓవర్లలో అనూహ్యంగా 42 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టులో హృతిక్ 16 పరుగులు చేశారు. మిగిలిన బ్యాట్స్‌మెన్లు రాణించలేదు. వైవీయూ ఇంజనీరింగ్ బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌తో చక్కగా బౌలింగ్ చేశారు. వీరిలో రేవంత్‌కుమార్, సాయిచరణ్ చెరో మూడు వికెట్లు తీసుకోగా.. క్రాంతి 2 వికెట్లు పడ్డాయి. వైవీయూ ఇంజనీరింగ్ కళాశాల జట్టు 21 పరుగుల తేడాతో గెలుపొందింది.

అఖిల్ రాణింపు.. రామిరెడ్డి గెలుపు

టాస్ గెలిచిన నిర్మల ఫార్మసీ కళాశాల (కడప) జట్టు మొదట బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో సుదర్శన్ 23 (2-సిక్స్‌లు), రోహిత్ సాయి 20 (2-ఫోర్లు), ఆది 15 పరుగులు చేశారు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల(కడప) బౌలర్లు నిఖిల్, పవన్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం రామిరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 7.4 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 92 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో అఖిల్ రాజ్ అజేయంగా 43 పరుగులు (7-ఫోర్లు), పవన్ 23(2-ఫోర్లు, 1-సిక్స్), వినయ్‌కుమార్ అజేయంగా 18 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అఖిల్‌రాజ్ బ్యాటింగ్‌లో రాణించడంతో పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల జట్టు 9 వికెట్ల తేడాతో మన విజయం సాధించింది.

అజయ్‌సింహ సెంచరీ.. శ్రీహరి విజయం

శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) బ్యాట్స్‌మెన్ అజయ్‌సింహారెడ్డి ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. కేవలం 41 బంతుల్లోనే అజేయంగా 101 పరుగులు (15-ఫోర్లు, 6-సిక్స్‌లు) సాధించారు. దీంతో శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు పది ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 127 పరుగులు సాధించింది. అనంతరం కేఓఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 77 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో గయాజ్ 34 పరుగులు (3-ఫోర్లు, 2-సిక్స్‌లు) చేశాడు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు బౌలర్లు సాయి ప్రణవ్ 4 వికెట్లు తీసుకోగా, అజయ్‌సింహారెడ్డి, గణేష్ చెరో వికెట్ తీసుకున్నారు. శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టు 50 పరుగుల తేడాతో గెలుపొందింది.

పుష్పగిరిలో నిలిచిన ఉత్తర ద్వార దర్శనం

వల్లూరు: పుష్పగిరి గ్రామంలో ఓ వ్యక్తి మృతి చెందడంతో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కొండపై వెలసిన చెన్నకేశవస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని మంగళవారం నిలిపివేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు.

ప్రయాణికుల్లా ఎక్కుతారు.. దొరికిందంతా దోచేస్తారు

● అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ ● రూ.75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బస్సులు, ఆటోల్లో ప్రయాణికుల్లా ఎక్కి ప్రయాణికుల సంచుల్లో ఉన్న బంగారు నగలు దొంగిలించే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. ముద్దనూరు-కడప ప్రధాన రహదారి మధ్యలో వలసపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. దొంగల ముఠా వివరాలను మంగళవారం తన కార్యాలయంలో ఎస్పీ వెల్లడించారు. ఇటీవల ఎర్రగుంట్లలో ఓ చోరీ కేసు నమోదైందన్నారు. దాని ఆధారంగా జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పోలీసు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారన్నారు. గాలింపు చర్యల్లో భాగంగా తొమ్మిది మంది అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.75 లక్షల విలువైన 507 గ్రాముల బంగారు నగదు, ఒకటిన్నర కిలో వెండి, రూ.61 వేలు నగదు, ఒక కారు, రెండు చరవాణులు జప్తు చేశారు. ఈ ముఠాపై కడప జిల్లాలో 23 కేసులు నమోదయ్యాయి. అరెస్టైన వారిలో తూర్పుగోదావరి జిల్లా గోకవరం, టి.నగర్‌కు చెందిన పోసమ్మ, పోతురాజు, అంబటి లక్ష్మీ అలియాస్ పిచ్చిలక్ష్మీ, పులివెందులకు చెందిన అరుణ, చేబ్రోలు మండలం వడ్లమూడికి చెందిన పాల శ్రీకాంత్, పాలసుమతి, పాలవంశీ, పాల ప్రేమ్‌కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరానికి చెందిన నాగళ్ల శివకుమార్‌లు ఉన్నారు. అరెస్టైన వారిలో ముగ్గురిపై పీడీ యాక్టు నమోదు చేస్తున్నామన్నారు.

రికవరీ చేసిన సొత్తు వివరాలను పరిశీలిస్తున్న ఎస్పీ విశ్వనాథ్, చిత్రంలో పోలీసు అధికారులు

EENADU eClassifieds

BUSINESS SERVICES

JOBS

Wanted Wardens Male-2, Female-2 Kadapa. Contact No: 9154944970, 9154944955.

Kadapa, Proddatur Ather Showroom need Sales Executives, Service Technicians, Service Advisors Cont: 7093909123 (Sales), 9381331440 (Service)

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ॥ 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

TO LET

COMMERCIAL

సిద్ధవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డులో ఉషా గార్డెన్, ఫంక్షన్ హాలు, రూములు బాడుగకు గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భర్త స్కూటీ తాకట్టు పెట్టాడని మనస్తాపం

పిల్లల ఎదుటే ఉరేసుకుని తల్లి బలవన్మరణం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: క్షణికావేశానికి గురైన ఓ వివాహిత కన్నబిడ్డల ఎదుటే ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మంగళవారం జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెండ్లిమర్రి మండలం పాతసంగటిపల్లెకు చెందిన కిరణ్‌కుమార్ మైదుకూరు మండలం లెక్కవారిపల్లెకు చెందిన బోగిరెడ్డి మంజుల(30)ను ఆరేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి కుమారుడు, కుమార్తె సంతానం. కిరణ్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కడప శివారులోని చలమారెడ్డిపల్లెలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ద్విచక్ర వాహనాన్ని (స్కూటీ) తాకట్టు పెట్టారు. ఈ విషయమై దంపతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం కిరణ్‌కుమార్ ఇంటి నుంచి బయటికి వెళ్లగా.. మంజుల పిల్లలిద్దరితో ఇంట్లోనే ఉన్నారు. భర్త తాను చెప్పిన మాట వినలేదని మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు. అదే సమయంలో కిరణ్‌కుమార్ వీడియో కాల్ చేయగా కుమారుడు లిఫ్ట్ చేశాడు. అమ్మ ఏం చేస్తుందని అడగ్గా ఉరికి వేలాడుతున్న తల్లిని చూపించడంతో వెంటనే అక్కడికి చేరుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకున్న తల్లి పక్కనే విలపిస్తున్న కుమారుడు

31 నుంచి గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగర శివారులోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 31 నుంచి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలకు బ్యూటీపార్లర్ (35 రోజులు), టైలరింగ్ (31 రోజులు)లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆరిఫ్ తెలిపారు. 18 నుంచి 45 ఏళ్ల లోపు వయసు కలిగిన మహిళలు శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. శిక్షణకు హాజరయ్యేవారు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, చదువుకున్న సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలన్నారు. ట్రైనింగ్ సమయంలో ఉచితంగా భోజనం అందిస్తామన్నారు. వివరాలకు 94409 05478, 99856 06866 మొబైల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

సుందర కడపనే లక్ష్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి, చిత్రంలో తెదేపా నగర అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్

అరవిందనగర్ (కడప): కడప నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. నగరంలోని తన నివాసంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గంజాయి, మత్తు లేని నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తానని.. తాను ఎవరికీ భయపడేది లేదని చెప్పారు. కొన్ని శతాబ్దాల తర్వాత ఒక మహిళగా తనను నగర ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని అందులో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఆరు నెలల్లో షహమీరియా, న్యాయ కళాశాలల వద్ద వంతెన నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. రూ.69 కోట్లతో వాటర్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. నగరంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పూర్తి చేసేందుకు బ్రహ్మంసాగర్ నుంచి నీటిని తెచ్చేందుకు జిందాల్ కంపెనీతో రూ.800 కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. బుగ్గవంక సుందరీకరణలో భాగంగా ఇరువైపులా రహదారి, స్ట్రీట్ లైట్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు.

హార్సిలీహిల్స్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్.చందుర్కర్ విచ్చేశారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి కొండపై చేరుకున్న న్యాయమూర్తికి గవర్నరు బంగ్లా వద్ద ఘన స్వాగతం లభించింది. మదనపల్లె రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి పీవీఎస్ సూర్యనారాయణమూర్తి, రెండో అదనపు సివిల్ న్యాయమూర్తి కీర్తన, కోర్టు సూపరింటెండెంట్ ఎ.ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు ఎ.బావాజాన్, పర్యాటక శాఖ మేనేజరు కె.శ్రీధర్, సీఐ గోపాల్‌రెడ్డి, రెవెన్యూ, కోర్టు సిబ్బంది న్యాయమూర్తికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్.చందుర్కర్‌కు స్వాగతం పలుకుతున్న తహసీల్దారు ఎ.బావాజాన్

రాములోరి సేవలో ప్రముఖులు

ఒంటిమిట్ట: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు మంగళవారం సీతారాములను సందర్శించారు. తెలంగాణ రాష్ట్రం హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ దువ్వాడ శ్రీదేవి, కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధీ, కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, సినీనటి అంజలి, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణలు వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణ మూలవరులను దర్శించి పూజలు చేశారు.

ఒంటిమిట్ట రామాలయంలో తెలంగాణ రాష్ట్రం హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ దువ్వాడ శ్రీదేవి

కుటుంబ సభ్యులతో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధీ

APSRTC
TENDER NOTICE
పల్లె వెలుగు
Applications are invited for Civil Works at YSR Kadapa and Tirupathi Districts. Last date of receipt of applications is **07.01.2026.** Tender Schedules issued between **10.30 AM to 5.00 PM on 08.01.2026 and on 09.01.2026 up to 12.00 Hours only.** Filled and sealed tenders will be received on **09.01.2026 up to 14.00 Hours** at Executive Engineer (Civil)'s Office, Kadapa and will be opened on the same day at **15.00 Hours.** For full Tender Notice please visit website **http://www.apsrtc.ap.gov.in.** APSRTC reserves the right to cancel / postpone /reject any or all the tenders in part or full without assigning any reason what so ever.
NIT No.18/EE/KDP/2025-26, Dt.29.12.2025 Sd/- Executive Engineer(C), Kadapa.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం: పులివెందుల

పులివెందుల ఎస్.ఆర్.ఓ (ఆర్.ఓ) ప్రకారం డాక్యుమెంట్ నెం.4406/2023లోని డి.భవ్యకు చెందిన

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము **తేది: 28.10.2024 నాటికి రూ.51,20,702/- లను + తేది:29.10.2024** నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు **తేది 28.10.2024**న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను **"ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: 13.02.2026 ఉదయం 11.గం॥లకు నుండి మ.1.00 గం॥ల మధ్య** విక్రయించుటకు నిర్ణయించినారు.

అగ్రిమెంటు నెం.: PLVDLTF2308280004, రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా **:-1) డి.భవ్య** భర్త వై.ఎస్.గణేష్‌రెడ్డి డి.నెం.4-2-122, మాధురి ఐస్‌ఫ్యాక్టరీ, పులివెందుల, కడప జిల్లా-516390, **2) వై.ఎస్.గణేష్‌రెడ్డి,** డి.భవ్యగారి భర్త, అక్కాయపాలెం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా-530016, **3) కె.సాయిప్రదీప్‌రెడ్డి,** తండ్రి కె.చెన్నక్రిష్ణారెడ్డి, డి.నెం.2-45-ఎ, తాతిరెడ్డిపల్లి, పులివెందుల, కడప జిల్లా - 516396

స్థిరాస్తుల యొక్క వివరణ: (పులివెందుల ఎస్.ఆర్.ఓ(ఆర్.ఓ) నందు డి.భవ్యపేరున రిజిష్టరు కాబడిన పత్రంనెం.4406/2023 ప్రకారం):- వైయస్ఆర్ కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా,పులివెందుల సబ్‌జిల్లా, భాకరాపురం గ్రామలెక్కదాఖలా సర్వేనెం.5/2, ప్లాటు నెం.57 & 58పార్ట్ లోని ఖాళీ స్థలంయొక్క విస్తీర్ణం 500 చ.గ. హద్దులు: ప్లాటు నెం.56 & 55, పడమర: 30అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరంం ప్లాటునెం.58 పార్ట్,దక్షిణం: 30అ. వెడల్పు గలరోడ్డు, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 60అ. లేదా 18.288మీ. ఉత్తరం నుండి దక్షిణం: 75అ. లేదా 22.860మీ. వెరశి 500 చ.గ. **తాకట్టు రుణభారాలు: లేవు.**

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది:
PLVDLTF2308280004	రూ.54,48,000/- (యాభై నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)	రూ.5,44,800/-(ఐదు లక్షల నలభైనాలుగు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25000	13.02.2026	12.02.2026	11.02.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్ట్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ నంబూద్రి సెల్: 9833922941,** ఈమెయిల్ **<gaurav.n@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ.ఎం.గంగాధర, సెల్: +91 9959463246** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.

ప్రదేశము: కడప, తేది:30.12.2025 **సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము

పాలతల, గంగనపల్లె గ్రామం, పెండ్లిమర్రి మం॥, కడప జిల్లా.

ఇ-టెండర్ కం సీల్డ్ కొటేషన్ కం బహిరంగ వేలం ప్రకటన

వై.యస్.ఆర్. కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం, గంగనపల్లె గ్రామంలో వెలసియున్న **శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము మరియు అనుబంధ దేవస్థానములు శ్రీ అక్క దేవతల దేవస్థానము, శ్రీ బండన్న స్వామి దేవస్థానమునకు** హక్కు భుక్తము గల (మహా శివరాత్రి పండుగ మరియు విడి దినముల యందు) ఈ క్రింద తెలిపిన హక్కులను 08.01.2026వ తేదీ గురువారం ఉదయం గం॥ 10.00లకు శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము, పాలతల నందు ఇ-టెండరు కం సీల్డ్ కొటేషన్ కం బహిరంగ వేలం నిర్వహించబడును.

హక్కు వివరములు :

వ. నెం.	వివరములు	లీజు కాలము	డిపాజిట్	
1.	తలనీలాలు సేకరించుకొను హక్కు (ఒక సంవత్సరము కాలం పాటు)	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,00,000-00	ఇ-టెండర్ కం సీల్డు కొటేషన్ కం బహిరంగ వేలం
2.	మహాశివరాత్రి పండుగ సందర్భంగా 4 రోజులు టెంకాయలు విక్రయించుకొను హక్కు	14.02.2026 నుండి 17.02.2026 వరకు	రూ.1,00,000-00	
3.	విడి దినముల యందు టెంకాయలు విక్రయించుకొను హక్కు	01.02.2026 నుండి 13.02.2026 వరకు మరియు 18.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.1,00,000-00	
4.	విడి దినముల యందు టోల్ గేట్ వసూలు చేసుకొను హక్కు	01.02.2026 నుండి 13.02.2026 వరకు మరియు 18.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.1,00,000-00	ఇ-టెండర్ కం సీల్డు కొటేషన్ కం బహిరంగ వేలము
5.	మహాశివరాత్రి సందర్భంగా 4 రోజులు టోల్ గేట్ వసూలు చేయుట	14.02.2026 నుండి 17.02.2026 వరకు	రూ.1,00,000-00	
6.	కొబ్బరి గిన్నెలు సేకరించుకొను హక్కు (భక్తులు సమర్పించిన టెంకాయలో అర్థభాగము పై బాగం సేకరించుకొనుట)	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.1,00,000-00	
7.	శ్రీ మల్లేశ్వరస్వామి మరియు అక్కదేవతల గుడి యందు భక్తాదులచే సమర్పించబడు వస్త్రములు, చీరలు, పంచలు, టవళ్లు, జాకెట్ పీసులు సేకరించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,000-00	
8.	శ్రీ మల్లేశ్వరస్వామి మరియు అక్కదేవతల గుడి యందు భక్తాదులచే సమర్పించబడు బియ్యం, బ్యాడలు వగైరా సేకరించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,000-00	
9.	గోవుల పేడ సేకరించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు	రూ.10,000-00	
10.	దేవుని పటాలు, యంత్రాలు, దారాలు విక్రయించుకొను హక్కు	01.02.2026 నుండి 31.01.2027 వరకు (14.02.2026 నుండి 17.02.2026 మినహాయించి)	రూ.10,000-00	

పాట పూర్తి అయిన వెంటనే హెచ్చుపాట మొత్తం చెల్లించవలెను. ఇతర షరతులు వేలం నందు తెలుపబడును.
శిలిగిరెడ్డి రాజారెడ్డి, చైర్మెన్ మరియు పాలకే మండలి సభ్యులు. Cell : 9908045774
ఇతర వివరములు www.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూడగలరు
ఇట్లు మూడే క్రిష్ణ నాయక్, కార్యనిర్వహణాధికారి. Cell : 9618655061

విద్యార్థి గిరీష్‌ను అభినందిస్తున్న డీఈవో షంషుద్దీన్

విద్యార్థికి అభినందనలు

కడప విద్య, న్యూస్‌టుడే: దక్షిణ భారత సైన్స్‌ఫేర్‌కి ఎన్నికైన కడప నగరం అంగడివీధి జడ్పీహెచ్‌ఎస్ తొమ్మిదో తరగతి విద్యార్థి గిరీష్‌ను మంగళవారం డీఈవో షంషుద్దీన్ తన కార్యాలయంలో అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి వేపూరి ఎబినేజర్ మాట్లాడుతూ.. 'స్మార్ట్ బైక్ అలెర్ట్' అనే ప్రదర్శనతో గైడ్ ఉపాధ్యాయుని మాధవినారాయణ్ మార్గదర్శకత్వంలో విద్యార్థి గిరీష్ దక్షిణ భారత సైన్స్‌ఫేర్‌కి ఎన్నికయ్యారన్నారు. విజయవాడలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌లో ఈ ఎన్నిక జరిగిందన్నారు.

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

జడ్పీ స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న కడప ఎమ్మెల్యే మాధవి, జడ్పీ ఛైర్మన్ రామగోవిందరెడ్డి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదురుగా ఉన్న జడ్పీ స్థలంలో మరో కాంప్లెక్స్ నిర్మాణానికి జడ్పీ ఛైర్మన్ రామగోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందన్నారు. అనంతరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదురుగా ఉన్న జడ్పీ ఖాళీ స్థలంలో భూమి పూజ, శంకుస్థాపన చేశారు. త్వరలోనే కళాక్షేత్రం వద్ద ఖాళీగా ఉన్న జడ్పీ స్థలంలో కూడా నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, జడ్పీ వైస్ ఛైర్మన్ పిట్టు బాలయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో భక్తులకు దర్శనమిచ్చిన సీతారామలక్ష్మణులు

కడప హబీబుల్లా వీధిలో కొలువుదీరిన సీతారామలక్ష్మణులు

కమలాపురం: ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

ఉత్తర ద్వారం వద్ద పూజలు చేసి ప్రారంభిస్తున్న పుత్తా నరసింహారెడ్డి దంపతులు

పులివెందుల మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి దంపతులకు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

ఉత్తర ద్వార దర్శనంతో పులకించిన జనం

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల్లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. వైకుంఠ ద్వార ప్రవేశం చేసి శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామున 2 గంటలకే ఆలయాలకు చేరుకున్నారు. క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. గోవింద నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. స్వామి వారిని ఊరేగించారు. - **న్యూస్‌టుడే బృందం**

పులివెందులలోని శ్రీకృష్ణ ఆలయంలో స్వామివారి ప్రాకారోత్సవంలో కోలాటం

దేవుని కడప ఆలయం వద్ద బారులు తీసిన భక్తులు

నగర శివారు భూములపై డేగల కన్ను

పట్టించుకోని అధికారులు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరం, శివారు ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో రిమ్స్ రహదారిలోని బిలిబిల్లె సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆలయం పేరిట కొందరు ఆక్రమించుకునేందుకు కొందరు పన్నాగం పన్నుతున్నారు. ఈ విషయమై స్థానికులు జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు ప్రభుత్వ భూమి అని తేల్చినా ఆక్రమణదారులు నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

నిర్మాణంలో కట్టడాలు

● నగర పరిధిలోని బిలిబిల్లె-పెద్దముసలరెడ్డిపల్లె తారు రోడ్డుకు ప్రభుత్వ భూమిలో 25 సెంట్ల స్థలాన్ని అధికారులు కేటాయించారు. మరో 28 సెంట్ల భూమి బీడుగా ఉన్నప్పటికీ అందులో పంపు షెడ్డు, తాగునీటి ట్యాంకు నిర్మించారు. మిగిలిన కొంత భూమి ఆక్రమణకు గురైంది. అందులో కట్టడాలు జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

హోరాహోరీగా హాకీ పోటీలు

ప్రథమ స్థానంలో నిలిచిన కర్ణాటక జట్టు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణంలో జరిగిన సౌత్ జోన్ హాకీ పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రథమ స్థానంలో కర్ణాటక హాకీ జట్టు నిలవగా, ద్వితీయ స్థానంలో ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టు నిలిచింది. తృతీయ స్థానంలో తమిళనాడుకు చెందిన హాకీ జట్టు నిలిచింది. వీరికి హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌లు కప్‌ను మంగళవారం అందజేశారు. పులివెందుల గ్రామీణ సీఐ ఎన్వీ రమణ, హాకీ ఏపీ ట్రెజరర్ థామస్, హాకీ కడప డైరెక్టర్ శ్రీనివాసరావు, హాకీ కడప కార్యదర్శి శేఖర్‌లు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా బండ లాగుడు ప్రదర్శన

పోటీలను ప్రారంభిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల మండలం ఉలిమెల్ల సమీపంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారికి ప్రత్యేక పూజలు అనంతరం ఎడ్లతో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండలాగుడు పోటీలలో చెన్నూరు మండలం ఓబుళంపల్లెకు చెందిన సానపురెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఎద్దులు ప్రథమస్థానాన్ని దక్కించుకున్నాయి. ద్వితీయ స్థానాన్ని అక్కంపల్లెకు చెందిన ఇంద్రారెడ్డి ఎద్దులు, కడపకు చెందిన విద్యా ఓబుళరెడ్డికి చెందిన తృతీయ స్థానం ఎద్దులు నిలిచాయి. విజేతలకు నగదు బహుమతులు అందించారు.

స్వచ్ఛ కడప-సుందర గడప

ఆఫీసర్స్ క్లబ్‌లో లాన్‌ను ప్రారంభిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి

మారుతీనగర్, న్యూస్‌టుడే: నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, నగరంలో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ ఆవరణంలో సభ్యులు, పరిశ్రమల శాఖ విశ్రాంత జనరల్ మేనేజరు భామా సుబ్బారావు దంపతులు రూ.1.25 లక్షల విరాళంతో ఏర్పాటు చేసిన లాన్‌ను నగర కమిషనర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో నగరాభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడం సాధ్యమవుతుందని, నగర ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ ప్రాంతాలను సుందరంగా తీర్చుదిద్దుతామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు లేబాక మధు, రమణయ్య, సోమిరెడ్డి, జానమద్ది, రవీంద్ర, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో భాజపా అభివృద్ధికి కృషి

అశోక్‌కుమార్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలో భాజపా అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామని భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి నుంచి మంగళవారం ఆయన పదవికి సంబంధించిన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి ఇచ్చారని.. పార్టీ బలోపేతానికి తన వంతుగా న్యాయం చేస్తామన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

చక్రాయపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించని వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఆ సమయంలో కార్యాలయం తలుపులు మూసివేసి ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న సిబ్బంది ద్వారా కార్యాలయంలోకి ప్రవేశించి ఉద్యోగుల విధులపై ఆరా తీశారు.

మోసం కేసు నమోదు

పులివెందుల, న్యూస్‌టుడే : మదనపల్లెకు చెందిన సూర్య హర్ష, సూర్య వెంకటసాయిలపై పులివెందుల పోలీసుస్టేషన్‌లో మంగళవారం మోసం కేసు నమోదైంది. పులివెందులకు చెందిన జ్యోతి అనే మహిళ నుంచి వారిద్దరూ రూ.66 లక్షలు అప్పుగా తీసుకున్నారు. తిరిగి చెల్లించపోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదైంది.

1 నుంచి లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఫ్యామిలీ పింఛన్లు జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు తమ లైఫ్ సర్టిఫికెట్లు డిజిటల్ విధానంలో జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో సమర్పించాలని జిల్లా ఖజానా అధికారి వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందుకు సంబంధించి ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్, పింఛన్ పాసుపుస్తకం, బ్యాంకు పాసు పుస్తకంతో సమీపంలోని ఉప ఖజానా కార్యాలయంలోగానీ.. మీ సేవ కేంద్రాల్లో, ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ప్రాంతంలో, పింఛనర్ల సంఘం వద్ద తమ వివరాలు అందించి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయించుకోవాలని సూచించారు.

జానపద కళలను ఆదరించండి

మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పూర్వం నుంచి మన సంస్కృతిని చాటి చెబుతున్న జానపద కళలను నేటితరం ఆదరించాలని జడ్పీటీసీ సభ్యుడు అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి అన్నారు. ఒంటిమిట్టలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా చిన్నకొత్తపల్లికి చెందిన కళాకారులు చెక్కభజన నృత్య ప్రదర్శన చేశారు. గురువులు కృష్ణయ్య, సుబ్బయ్య ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ.. తరతరాలుగా నోటి మాట ద్వారా పాటలు గానం చేసుకుంటూ ఆనందంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సమ్మె కాలపు హామీల అమలుకు కార్మికుల డిమాండ్

మాట్లాడుతున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు

మారుతీనగర్, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికులు 2025 జూలైలో జరిగిన సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసి 12వ పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. స్థానిక హోచిమిన్ భవన్‌లో మంగళవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 60 ఏళ్లు దాటిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇచ్చి ప్రభుత్వ నిబంధనలు ఉన్న నగరపాలక అధికారులు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నూతన నగర అధ్యక్షుడిగా జనార్దన్, నగర కార్యదర్శిగా వికాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, నరసింహులు, తారక రామారావు, ఈశ్వరయ్య, అశోక్ పాల్గొన్నారు.

సాంస్కృతిక వారసత్వంపై వ్యాస రచన పోటీలు

పదో తరగతి విద్యార్థిని హాసినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఇంటాక్ రిసోర్స్‌పర్సన్ గునిశెట్టి శ్రీనివాసులు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి మన సంస్కృతి, వారసత్వంపై అవగాహన కలిగి ఉండాలని అందుకోసం ఇంటాక్ హెరిటేజ్ క్లబ్బులు, హెరిటేజ్ క్విజ్, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇంటాక్ రిసోర్స్‌పర్సన్ గునిశెట్టి శ్రీనివాసులు అన్నారు. స్థానిక జయనగర్ కాలనీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని హాసిని భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఆధ్వర్యంలో జరిగిన క్విజ్ పోటీ జోన్ విజేతగా నిలిచారు. ఆ మేరకు మంగళవారం ఉదయం పాఠశాల ప్రార్థనా సమయంలో గునిశెట్టి శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డిల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు. ఇంటాక్ ప్రతినిధి బోగాల కొండారెడ్డి వ్యక్తిత్వ వికాసం, ప్రేరణ పుస్తకాలను బాలికకు అందించారు. ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో తెదేపా, ఐకాస నాయకుల సంబరాలు

ఒంటిమిట్టలో కొబ్బరికాయలు కొడుతున్న తెదేపా నాయకులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను వైఎస్సార్ కడప జిల్లాలోనే కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తెదేపా, జేఏసీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఒంటిమిట్టలో మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం కోదండ రామాలయం ముంగిట్లో ఉన్న మాల ఓబన్న మండపం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, రామదాసు, గంగిరెడ్డిలు పాల్గొన్నారు.

చిన్నారుల్లో మానసిక సమస్యలపై అవగాహన

చిన్నారులను పరీక్షిస్తున్న వైద్యులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: చిన్నారుల్లో మానసిక సమస్యలపై రీజినల్ లెవల్ శిక్షణ పొందిన స్పెషలిస్ట్ వైద్యులంతా విజ్ఞానం పుట్టిన చిన్నారులకు సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్‌కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రిమ్స్‌లోని బాల భవిత కేంద్రంలో చిన్నపిల్లల మానసిక సమస్యలపై రీజినల్ లెవల్ శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని.. దాని యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీవోటీఎస్‌లకు శిక్షణ జరిగిందన్నారు. కార్యక్రమంలో డీపీఎంవో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఆర్బీఎస్‌కే పీవో డాక్టర్ హరీష్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్, జిల్లా ప్రోగ్రాం మేనేజరు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

హిందూ ఐక్యతకు కృషి చేద్దాం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పసుపులేటి శంకర్

చక్రాయపేటలో హాజరైన ప్రజలు

చక్రాయపేట, న్యూస్‌టుడే: సమాజసేవలో హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని కడప జిల్లా భువనేశ్వరి పీఠం చలమారెడ్డిపల్లె పీఠాధిపతి నాగేంద్ర మహోదర స్వామి అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర రాచరాయస్వామి దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. **మారుతీనగర్:** దేశంలోని సంస్కృతి హిందూ ధర్మంగా నేడు ప్రపంచంలోని మానవాళిని ప్రభావితం చేస్తుందని హిందూ ధర్మ సొసైటీ టెంపుల్ ప్రేయర్ ఆర్గనైజేషన్ జాతీయ ఛైర్మన్ డా.పసుపులేటి శంకర్ అన్నారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో వెలసిన కోదండరామాలయంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. **వేముల:** హిందూ ఐక్యతకు అంతా కృషి చేయాలని హిందువులంతా తీర్మానం చేశారు. మండల కేంద్రమైన వేములలోని శివాలయం వద్ద సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు ప్రసంగించారు.

కూటమి ప్రభుత్వం అన్నింటా విఫలం

వేంపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నింటా విఫలమైందని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన ఏ పంటలకు గిట్టుబాటు ధర లభించలేదన్నారు. 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వానికి విఫలనామ సంవత్సరంగా మారిందన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం చూపండి

లింగాల, న్యూస్‌టుడే: కుళాయిల నుంచి లీకైన నీరు వీధుల్లో పారుతుందని.. దీంతో అపారిశుద్ధ్యం తాండవిస్తోందని శాశ్వత పరిష్కారం చూపాలని మురారిచింతల వాసులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కోరారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ఆయన గ్రామంలోని రామాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట బాబురెడ్డి, సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలి

కడప విద్య, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసుయాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెదేపా మహానాడులో ఆరు నెలల్లో ఉక్కు పరిశ్రమ నిర్మాణం పనులు మొదట పెడతామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణ పనులు జరగలేదన్నారు. ఈ విధానం అమలయితే పేద, మధ్యతరగతి వారు మెడికల్ విద్య చదువుకోవడానికి అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో నాయకులు మధు, రెడ్డిసాయి, టోనీ పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: స్థానిక కోఆపరేటివ్ కాలనీలో జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహీర్ ఆధ్వర్యంలో 'సేవ్ గర్ల్ ఛైల్డ్, ఆత్మహత్యలు వద్దు.. ప్రాణాలు ముద్దు' అనే నినాదంతో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మంగళవారం ఆవిష్కరించారు. నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనరు రాకేష్ చంద్ర, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ నజీముద్దీన్, టీడీపీ నగర అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, ఆలిండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ జిల్లా అధ్యక్షుడు రమణలు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగులకు అయిదు రోజుల పనిదినాలు కల్పించాలి

నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు, నాయకులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: బ్యాంకు ఉద్యోగులకు అయిదు రోజులు పని దినాలు కల్పించాలని జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. కడప ఏడురోడ్ల కూడలి వద్ద పలు బ్యాంకుల ఉద్యోగ నాయకులు, ఉద్యోగులు మంగళవారం సాయంత్రం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... 12వ వేతన సవరణ ఒప్పందంలో భాగంగా బ్యాంకులకు అయిదు రోజుల పని దినాలు అమలు చేస్తామని 2024 మార్చిలో ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. గత నెల 21న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్ కోడ్‌లు కూడా కార్మిక వర్గానికి నష్టపరిచే విధంగా ఉన్నాయన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్షుడు దస్తగిరి, ఉపాధ్యక్షులు అజీజ్, అనిల్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎస్‌బీఐ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చదువు చెప్పే సమయాన్ని హరిస్తున్న విద్యాశాఖ

మాట్లాడుతున్న బహుజన టీచర్స్ యూనియన్ (బీటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖలో ఉపాధ్యాయులకు యాప్స్ పని ఎక్కువగా పెడుతూ విద్యార్థులకు చదువు చెప్పే సమయాన్ని హరించివేయడం బాధాకరమని బహుజన టీచర్స్ యూనియన్ (బీటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేకల శివార్జున మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను చెప్పడంలోనూ మాతృభాషలో ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూ, గణితంలో చతుర్విధ ప్రక్రియలను విద్యార్థులకు నేర్పించడంలో స్వేచ్ఛనివ్వాలన్నారు. అనంతరం చక్రాయపేట బీటీయూ మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు (బయాలాజికల్ సైన్స్), ప్రధాన కార్యదర్శిగా మనోహర్ (ఎస్‌జీటీ), కోశాధికారిగా మురళి (పాఠశాల సహాయకులు తెలుగు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌బాబు, జిల్లా అధ్యక్షుడు గంగరాజు, కార్యనిర్వాహక సభ్యులు జయరాముడు, మనోహర్, మురళి పాల్గొన్నారు.

కడప మట్టిలో పుట్టిన కథ డైమండ్ డెకాయిట్

మాట్లాడుతున్న చిత్ర కథానాయకుడు గోపాల్ యాదవ్, డైరెక్టర్ సూర్య యాదవ్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప మట్టిలో నుంచి పుట్టిన కథ 'డైమండ్ డెకాయిట్' అని సినీ హీరో గోపాల్ యాదవ్, డైరెక్టర్ సూర్య జి.యాదవ్‌లు అన్నారు. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం డైమండ్ డెకాయిట్ చిత్రం టీజర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నిజాయతీతో తీసిన సినిమా అని కొనియాడారు. ఈ సినిమా కథకు ప్రేరణ రాయలసీమ ప్రాంతమేనన్నారు. గ్రామీణ ప్రాంత నేపథ్యంలో సినిమా తీశామన్నారు.

సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాక
03, 04.01.2026వ తేదీన మొదటి శని, ఆదివారము కడప "బొల్లినేని డయాగ్నస్టిక్ సెంటర్" నందు
డా॥ సి.యస్.శ్రీనివాసరాజు, M.D., D.M., గుండె వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్
బీపీ, గుండె దడ, చెమట పట్టడము, ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి, స్టంట్లు వేయబడును.
బొల్లినేని డయాగ్నస్టిక్ సెంటర్
పాలెం పాపయ్య వీధి, కడప.
Ph : 08562-273698, Cell : 9848120449

(c) eenadu